ఈనాడు అల్లూరి సీతారామరాజు

శనివారం 8 నవంబరు 2025

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు, రేపు క్షత్రియ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

● తెలుగింటి వివాహ పరిచయాలక ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' క్షత్రియ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. విశాఖ నగరం అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది. ● వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, నవంబరు 08న), రేపు (ఆదివారం, నవంబరు 09న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ● మరిన్ని వివరాలకు 9154918858, 8008001616 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. – న్యూస్‌టుడే, విశాఖపట్నం

స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పాడేరులో శుక్రవారం రాష్ట్రస్థాయి విలువిద్య పోటీలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో విల్లు ఎక్కుపెట్టిన కలెక్టర్ దినేష్‌కుమార్, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, సహాయ కలెక్టర్ సాహిత్, డీఈఓ బ్రహ్మాజీరావు, ఏసీపీ స్వామినాయుడు తదితరులు..

7లో

చలికాలం.. జరభద్రం

❑ జిల్లావాసులూ... జాగ్రత్తలు పాటించండి
❑ డీఎంహెచ్ఓ కృష్ణమూర్తి నాయక్

పాడేరు, చింతపల్లి, న్యూస్‌టుడే: జిల్లాలో గత కొద్దిరోజులుగా రాత్రిపూట ఉష్ణోగ్రతలు క్రమంగా పడిపోతున్నాయి. ఉదయం ఎనిమిది గంటల వరకు మంచు కురుస్తోంది. ఈ పరిస్థితుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకోవడంపై దృష్టి సారించాల్సి ఉంది. పిల్లలు, వృద్ధులు ఆరోగ్య సూత్రాలు పాటించాలని, చిన్నపాటి ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తే ఎలాంటి ఇబ్బందులూ తలెత్తవని జిల్లా వైద్యాధికారి **డాక్టర్ కృష్ణమూర్తి నాయక్** పేర్కొన్నారు. శీతాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. ఆ వివరాలు డీఎంహెచ్ఓ మాటల్లోనే..

తగ్గుతున్న ఉష్ణోగ్రతలు: చింతపల్లిలో శుక్రవారం 16.5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ అప్పలస్వామి తెలిపారు. జి.మాడుగులలో 15.1, హుకుంపేట 15.4, డుంబ్రిగుడ, అరకులోయలో 15.6 డిగ్రీల చొప్పున నమోదయ్యాయి.

సీజనల్ పండ్లను తింటే రోగాలబారిన పడకుండా జాగ్రత్తగా ఉండొచ్చు.

తక్షణ చికిత్స: ఈకాలంలో పిల్లలు, వృద్ధులు న్యూమోనియా బారిన పడతారు. దీనికి దూరంగా ఉండాలంటే చల్లని వాతావరణంలో ఎక్కువ సేపు ఉండొద్దు. మంచు కురిసే వేళల్లో బయటకు వెళ్లకుండా జాగ్రత్త పడాలి. ఈ వ్యాధి బారిన పడకుండా పిల్లలకు టీకా వేయించాలి. వృద్ధులు ఆరోగ్యపరమైన సమస్యలు వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించాలి. చలికాలంలో శరీరంలో రక్త ప్రసరణ తగ్గి గుండెపోటు వచ్చే అవకాశం ఉంది. ఈ సమస్యలను అధిగమించేందుకు ఆరోగ్య సూత్రాలు పాటించాలి. ఎప్పటికప్పుడు వచ్చే ఆరోగ్య సమస్యలపై తక్షణం చికిత్స తీసుకుంటే శీతాకాలం నుంచి గట్టెక్కినట్లే..

లంబసింగిలో అలుముకున్న పొగమంచు

సమస్యలు అధిగమించేలా...: శీతాకాలంలో ఏళ్లనాటి ఒంటినొప్పులు మళ్లీ వస్తుంటాయి. అనేక మంది కీళ్ల నొప్పులతో సతమతమవుతుంటారు. మోకాళ్ల నొప్పి నివారణకు ఎక్కువగా జిగురు పదార్థాలు తీసుకోవాలి. భుజం నొప్పి రాకుండా చేయిని అటూ, ఇటు తిప్పాలని డీఎంహెచ్‌వో సూచించారు.

పరుగు, నడక అవసరం.. : చలికాలంలో ఎక్కువగా జలుబు, జ్వరం, దగ్గు వంటి వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. ఈ కాలంలో శరీరంలో సరైన రక్త ప్రసరణ జరగక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయి. రక్త ప్రసరణ సక్రమంగా జరిగేందుకు నిత్యం వాకింగ్, రన్నింగ్ అలవాటు చేసుకోవాలి. ఉదయం పూట వేడి నీరు తాగాలి.

★ గత నాలుగు రోజులుగా జలుబు, పొడి దగ్గు సమస్యలతో బాధపడుతూ పాడేరు జిల్లా ఆసుపత్రికి సుమారు 100 మంది వచ్చారు. ఓపీకి వస్తున్నవారిలో రోజూ 30 నుంచి 40 వరకు ఈ రకమైన అనారోగ్యంతో వస్తున్నట్లు పేర్కొన్నారు.

ఉన్ని దుస్తులు వినియోగించాలి : చలికాలంలో ఇళ్లలో వెచ్చగా ఉండటానికి గదిలోనే మంటలు పెట్టుకుంటారు. దీనివల్ల కార్బన్ మోనాక్సైడ్ విడుదలై.. చిన్నపిల్లల్లో శ్వాసకోశ ఇబ్బందులు తలెత్తుతాయి. కొన్ని సందర్భాల్లో ప్రాణాపాయం కూడా కలగవచ్చు. చలి నుంచి ఉపశమనం పొందడానికి ఉన్ని దుస్తులు, దుప్పట్లు వినియోగించాలి. పిల్లల్లో దగ్గు, జ్వరం, శ్వాస ఇబ్బందులు ఉంటే వెంటనే సమీపంలోని వైద్యులను సంప్రదించాలి – **డాక్టర్ రామరాజ్యం, జిల్లా ఆసుపత్రి చిన్నపిల్లల వైద్య నిపుణురాలు**

నానుస్తారా.. తేలుస్తారా?

▮ కాఫీ సేకరణలో జీసీసీ డైలమా
▮ ధర నిర్ణయంలో 'అపెక్స్' కమిటీ జాప్యం

పాడేరు/పట్టణం, న్యూస్‌టుడే

గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఏటా సేకరించే కాఫీ సేకరణ ప్రక్రియను ఇప్పటికీ ప్రారంభించకపోవడంతో పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కాఫీ సేకరణకు సంబంధించి ధర నిర్ణయించే 'అపెక్స్' కమిటీ సమావేశం ఈ ఏడాది ఇంతవరకు జరగకపోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. మరోవైపు గతేడాది సరైన ప్రమాణాలు పాటించకుండా నాణ్యత లేని కాఫీ గింజలు కొనుగోలు చేయడంతో అమ్ముడు కాని సరకు నిల్వలు గోదాముల్లో పేరుకుపోయింది. దీంతో సంస్థ ఈ ఏడాది కొనుగోలుకు ముందుకురావడం లేదనే ప్రచారం సాగుతోంది.

■ ఏజెన్సీలో ప్రతి ఏటా 18 వేల టన్నుల కాఫీ ఉత్పత్తి జరుగుతోంది. నవంబరు చివరి వారంలో దిగుబడి మొదలై జనవరి నెలాఖరు వరకూ క్రయవిక్రయాలు జోరుగా జరుగుతాయి. 2.52 లక్షల మంది రైతులు ఈ సాగుపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. జీసీసీ ఆధ్వర్యంలో 2024-25 సీజన్‌లో రెండు వేల టన్నులు కాఫీ సేకరించాలని లక్ష్యంగా చేసుకున్నారు. ఈ ఏడాది లక్ష్యాలపై అపెక్స్ కమిటీ స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

■ **శీతల గోదాముల్లో నిల్వలు:** 2024-25 ఆర్థిక సంవత్సరంలో కాఫీ సీజన్‌లో జీసీసీ నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకునే పనిలో కొన్ని సొసైటీల్లో నాణ్యత లేని సరకు కొనుగోలు చేసేశారనే విమర్శలున్నాయి. క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సరకును క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే సేకరించాలి. అలా కాకుండా కొంతమంది వ్యాపారుల నుంచి నిబంధనలకు వ్యతిరేకంగా సరకు కొనుగోలు చేయడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని భావిస్తున్నారు. గత ఏడాది కాఫీ సేకరణ లక్ష్యం రెండు వేల టన్నులుగా నిర్ణయించారు. ఇందులో పార్చ్‌మెంట్, చెర్రీ రకాలు ఉన్నాయి. గత ఏడాది మార్కెట్ బాగుడటంతో నాణ్యమైన పార్చ్‌మెంట్ రకం అమ్ముడైపోయింది. చెర్రీ రకం నిల్వలు గోదాముల్లో పేరుకుపోయాయి. ప్రస్తుతం సీజన్‌లో ఈ సరకును విక్రయించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

■ జీసీసీ ఆధ్వర్యంలో సేకరించే కాఫీ సేకరణకు ప్రతి ఏటా అపెక్స్ కమిటీ సమావేశమై అప్పుడున్న పరిస్థితులకు అనుగుణంగా ధర నిర్ణయిస్తుంది. ఈ కమిటీలో గిరిజన సంక్షేమశాఖ కమిషనర్‌తోపాటు జీసీసీ మేనేజింగ్ డైరెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు భాగస్వాములై ఉంటారు. వీరంతా సమావేశమై పార్చ్‌మెంట్, చెర్రీ రకాల కాఫీ కొనుగోలుకు కేజీకి ధర నిర్ణయిస్తారు. గతేడాది ఈ సమయానికి అపెక్స్ కమిటీ సమావేశం నిర్వహించి, ధర నిర్ణయంతోపాటు సేకరణ లక్ష్యాన్ని కూడా నిర్దేశించారు.

ముమ్మరంగా వరి కోతలు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. మొంథా తుపానుతో అక్కడక్కడ వరిపంట దెబ్బతిన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం వాతావరణం నిలకడగా ఉండటంతో రైతులు కోతలు ప్రారంభించారు. ముందుజాగ్రత్తలో భాగంగా కోతలు ముగిసిన వెంటనే వరి దుబ్బులు కుప్పలుగా వేయకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరిచి ధాన్యాన్ని ఇళ్లకు తరలిస్తున్నారు. ఈ ఖరీఫ్‌లో జిల్లాలో లక్షన్నర హెక్టార్లలో వరి పంటను వేసినట్లు ప్రాథమిక అంచనా వేశారు. ఈ నెల ప్రారంభమైన నూర్పుళ్ల పనులు డిసెంబరు చివరి నాటికి సంపూర్ణంగా పూర్తవుతాయని రైతులు పేర్కొంటున్నారు.

ధాన్యాన్ని గాలి పట్టిస్తున్న రైతులు

సివిల్ సర్వీస్ ఉద్యోగులకు క్రీడా ఎంపిక పోటీలు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: ప్రభుత్వ సివిల్ సర్వీస్ ఉద్యోగులకు వివిధ క్రీడల్లో ఈనెల 11 నుంచి 13 వరకు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారిణి జూన్ గాల్లోయట్ తెలిపారు. మహిళలు, పురుషుల విభాగాల్లో ఎంపికలు జరుపుతామన్నారు.



స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణ 'వందేమాతరం'

పాడేరు, న్యూస్‌టుడే: వందేమాతరం గీతం రచనకు 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలు, కళాశాలల్లో ఉదయం 10 గంటలకు ఈ గీతాన్ని ఆలపించారు. ఈ గీతం దేశ స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణగా నిలిచిందని, ప్రతి భారతీయుడు దాని అర్థాన్ని, ఆత్మను గుండెల్లో దాచుకోవాలని కలెక్టర్ దినేష్‌కుమార్, సహాయ కలెక్టర్ సాహిత్, డీఎస్పీ షహబాజ్ అహ్మద్ పేర్కొన్నారు. పాడేరు పట్టణంలో పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండు కూడలిలో వందేమాతరం గీతం ఆలపిస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఐటీడీఏ సమావేశ మందిరంలో సిబ్బంది గీతాన్ని ఆలపించారు. అనంతరం ఐటీడీఏ కార్యాలయం నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. డీఈఓ బ్రహ్మాజీరావు, ఏసీపీ స్వామినాయుడు, పాడేరు సీఐ దీనబంధు, ఎస్సై సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాడేరు పాతబస్టాండు కూడలిలో స్థానికులతో కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపిస్తున్న డీఎస్పీ షహబాజ్ అహ్మద్, పోలీసులు

జడిగుడలో జలసవ్వడి

ముంచంగిపుట్టు మండలం బాబుసాల పంచాయతీలోని జడిగుడ గ్రామ సమీపంలో ఉన్న జలపాతం అందాలు అబ్బురపరుస్తున్నాయి. పచ్చని కొండల మధ్య ఎత్తయిన బండరాళ్లపై జాలువారుతున్న జలపాతాన్ని తిలకించేందుకు పర్యాటకులు ఉత్సాహం చూపుతున్నారు. పచ్చని కొండల మధ్య మూడంచెలుగా పాల నురగల తీరులో ప్రవాహం దర్శనమిస్తోంది. ముంచంగిపుట్టు మండల కేంద్రం నుంచి 20 కి.మీల దూరంలో ఉన్న ఈ జలపాతం వద్ద కనీస సదుపాయాలు కొరవడటం సందర్శకులను నిరుత్సాహ పరుస్తోంది. ఉమ్మడి రాష్ట్రంలో ఈ జలపాతంపై మినీ జలవిద్యుత్తు కేంద్రం నిర్మాణానికి అధికారులు ప్రతిపాదించారు. కానీ కార్యరూపం దాల్చలేదు. కూటమి ప్రభుత్వం స్వదేశీ దర్శిని కింద పర్యాటకంగా అభివృద్ధి చేస్తే స్థానిక గిరిజన యువతకు ఉపాధి, పర్యాటకులకు సదుపాయాలు సమకూరుతాయి. – ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

రాష్ట్ర జట్టుకు గిరిజన విద్యార్థినుల ఎంపిక

చింతపల్లి, న్యూస్‌టుడే: జనజాతీయ గౌరవ దివస్, భగవాన్ బిర్సాముండా జయంతిని పురస్కరించుకుని పాడేరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎంపిక పోటీల్లో చింతపల్లి గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభచూపి రాష్ట్రస్థాయి జట్టులో స్థానం సాధించారు. అండర్-14 విభాగంలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థినులు మర్రి శ్రావణి, వంతల ప్రియ, గెమ్మలి చిన్నారి మెరుగైన ఆటతీరును ప్రదర్శించి రాష్ట్రస్థాయి బాలికల వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు చింతపల్లి గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.ఎస్.ఎన్.రాజు, వ్యాయామ ఉపాధ్యాయురాలు వరలక్ష్మి తెలిపారు. తమ పాఠశాల నుంచి వెళ్లిన జట్టు జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించిందన్నారు. విజయం సాధించిన విద్యార్థులను వార్డెన్ నూక రత్నం, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రథమ బహుమతి సాధించిన చింతపల్లి విద్యార్థినులతో ఉపాధ్యాయులు

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

గంగవరం, న్యూస్‌టుడే: గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే శిరీషాదేవి చెప్పారు. మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో లక్ష్మణరావు అధ్యక్షతన శుక్రవారం ప్రజాదర్బారు నిర్వహించి వినతులు స్వీకరించారు. గంగవరం సర్పంచి కలుముల అక్కమ్మ, జనసేన మండల అధ్యక్షుడు సిద్ధ, మాజీ ఎంపీపీ సత్యప్రభ, ప్రజాప్రతినిధులు, ప్రజలు సంయుక్తంగా భూపతిపాలెం జలాశయం కాలువ ద్వారా సాగునీరు, జాతీయ రహదారిపై వీధి దీపాలు, శ్మశానం అభివృద్ధికి వినతులు అందజేశారు. తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు ఆదినారాయణ, ఏసీవో ప్రకాశ్, ఏపీఎం అప్పలకొండ, ఏవో విశ్వనాథ్, నాయకులు రాంబాబు, అర్జున్, వెంకటరెడ్డి, ఎస్సై వెంటేష్ తదితరులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే శిరీషాదేవి

పకడ్బందీగా పది పరీక్షల నిర్వహణ

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మార్చిలో నిర్వహించనున్న పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా సహాయ కమిషనర్ (పరీక్షలు) శశికుమార్ అన్నారు. స్థానిక బాలురు (1, 2), బాలికల ఆశ్రమ పాఠశాలలు, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. పది పరీక్షలు నిర్వహించే తరగతి గదులు తదితర సౌకర్యాలు పరిశీలించారు. పరీక్షలకు ఇంకా నాలుగు నెలల గడువు ఉందని, విద్యార్థులను ఇప్పటినుంచే సంసిద్ధం చేయాలన్నారు. అన్ని పాఠ్యాంశాలపై విద్యార్థులు పట్టు సాధించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని, రోజూ ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ఎంఈఓలు పనసల ప్రసాద్, బోడం నాయుడు, ప్రధానోపాధ్యాయుడు రామరాజు పడాల్ పాల్గొన్నారు.

జి.మాడుగుల, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా శశికుమార్ తెలిపారు. జి.మాడుగుల మండలంలోని గురుకుల, ప్రభుత్వ ఉన్నత, ఆశ్రమ బాలురు, బాలికల పాఠశాలల్లో పదో తరగతి పరీక్ష కేంద్రాలను శుక్రవారం తనిఖీ చేశారు. మౌలిక వసతులు గూర్చి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. మండల విద్యాశాఖాధికారి-2 వి.రమణమూర్తి పాల్గొన్నారు.

చింతపల్లి పాఠశాలను పరిశీలిస్తున్న జిల్లా అసిస్టెంట్ కమిషనర్ శశికుమార్

(c) eenadu

ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ఏకలవ్య విద్యార్థులు

చింతూరు, న్యూస్‌టుడే: మారేడుమిల్లిలో ఇటీవల నిర్వహించిన కల్చరల్ ఫెస్ట్‌లో పలు విభాగాల్లో బహుమతులు సాధించి లక్కవరంలోని ఏకలవ్య పాఠశాల ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించిందని ప్రిన్సిపల్ దలీప్‌సింగ్ తెలిపారు. సంగీతం, కళలు, సాహిత్యం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నాలుగు ప్రథమ, గీతం, గాత్ర సంగీతం, సెమీ క్లాసికల్ సోలో, స్వదేశీ బొమ్మలు, ఆటలు, చేతి పనుల విభాగంలో ఆరు ద్వితీయ, ఇంగ్లిష్, హిందీ డిబేట్, వాక్చాతుర్యం పోటీల్లో తృతీయ స్థానాల్లో నిలవడంతోపాటు 41 మంది విద్యార్థులు బహుమతులు అందుకున్నారన్నారు.

ఏకలవ్య విద్యార్థులు

మహిళా శాస్త్రవేత్తలూ.. మీ కోసమే!

ఐఐఎంలో అయిదు రోజుల శిక్షణ

ఈనాడు, విశాఖపట్నం

దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ఆవిష్కరణలు పెరగడానికి మహిళలు కృషి చేస్తున్నారు. తమకు ఎదురవుతున్న అడ్డంకులు అధిగమిస్తూ మార్పు తీసుకొస్తున్నారు. కానీ శాస్త్ర, సాంకేతికత రంగాల్లో వ్యవస్థాగత అడ్డంకులు, వ్యక్తిగత సమస్యలు తదితర కారణాలతో ఇప్పటికీ సవాళ్లు ఎదురవుతున్నాయి. వీటిని సమర్థమంతంగా ఎదుర్కొనేందుకు ఆత్మవిశ్వాసం, వ్యూహాత్మక నాయకత్వ నైపుణ్యాలు అవసరం. ఈ నేపథ్యంలో ఆయా రంగాల్లో మహిళలను ప్రోత్సహించేందుకు కేంద్ర శాస్త్ర, సాంకేతికత మంత్రిత్వ శాఖ (డీఎస్టీ) కృషి చేస్తోంది. అందులో భాగంగా విశాఖ శివారులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)లో డిసెంబరులో రెసిడెన్షియల్ కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం నిర్వహించనున్నారు.

ఐఐఎం ప్రాంగణం

ఎప్పుడు: డిసెంబరు 8 నుంచి 12 వరకు

ఎక్కడ: ఐఐఎం విశాఖపట్నం, గంభీరం

దరఖాస్తు ఎలా..?: training.dst.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

ఎంత చెల్లించాలి..? శిక్షణ ఖర్చును డీఎస్టీ భరిస్తుంది. పాల్గొనేవారికి ఐఐఎం ప్రాంగణంలో భోజనం, వసతి సదుపాయం కల్పిస్తారు. ప్రయాణ ఖర్చులను మాత్రం అభ్యర్థులే భరించాలి.

ఎవరు అర్హులు: పీహెచ్‌డీ లేదా ఎంటెక్ చదివి, పరిశోధన, అభివృద్ధి (ఆర్‌అండ్‌డీ)లో చురుగ్గా పాల్గొంటున్న మహిళా విద్యావేత్తలు, ప్రొఫెసర్లు అర్హులు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, స్వయం ప్రతిపత్తి, పరిశోధన, డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూషన్స్, పరిశోధన ప్రయోగశాలల్లోని శాస్త్రీయ విభాగాల్లో పనిచేస్తున్న మహిళా శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఏం చెబుతారు?

- మహిళా శాస్త్రవేత్తలు, సాంకేతికత నిపుణులను కీలకమైన నాయకత్వ సామర్థ్యాలతో సన్నద్ధం చేయడం, స్వీయ అవగాహన, విశ్వాసం పెంపొందించడం ద్వారా వారికి సాధికారత కల్పించనున్నారు. వీటిపై బృంద చర్చలు నిర్వహిస్తారు.
- సవాళ్లతో కూడిన పరిస్థితులు, పరిపాలన బాధ్యతలు, వృత్తిపరమైన అడ్డంకులను అభివృద్ధికి అవకాశాలుగా ఎలా మార్చుకోవచ్చో నేర్పిస్తారు.
- లింగ భేదాలు, పక్షపాతాలను అధిగమించడానికి వ్యూహాలను అందించడం, పరిశోధనల్లో బృందాలను శక్తిమంతం చేయడానికి అవసరమైన నాయకత్వ లక్షణాలపై అవగాహన కల్పిస్తారు.

అర్జీదారులు సంతృప్తి చెందేలా సరైన పరిష్కారం

పాడేరు, న్యూస్‌టుడే: మీ కోసంలో వచ్చిన ఫిర్యాదులకు అధికారులు పూర్తిస్థాయిలో పరిష్కారం చూపాలని కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశించారు. స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం)లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి 146 ఫిర్యాదులను కలెక్టర్, ఇతర అధికారులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు వ్యక్తిగతంగా క్షేత్రస్థాయిలో పర్యటించి అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలన్నారు. మీకోసంలో ఎక్కువగా రెవెన్యూ, ఆర్‌ఓఎఫ్‌ఆర్, ఉపాధి కోసం, సీసీరోడ్లు, తారు రోడ్లు, అంగన్‌వాడీ భవనాలు మంజూరు చేయాలని వినతులు వచ్చాయి. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి శ్రీపూజ, సహాయ కలెక్టర్ సాహిత్, జిల్లా రెవెన్యూ అధికారి పద్మలత, ఆర్డీఓ లోకేశ్వరరావు వినతులు స్వీకరించారు. గిరిజన సంక్షేమ శాఖ ఉప.సంచాలకులు పరిమళ, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్.నంద్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కృష్ణమూర్తి నాయక్, రహదారుల భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ బాలసుందరబాబు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఆర్.వి.రమణరావు తదితరులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్, సహాయ కలెక్టర్ సాహిత్ తదితరులు

★ జిల్లాలో సేంద్రియ రైతు సంఘాలను ఏర్పాటుచేసి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ స్పష్టం చేశారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రధానమంత్రి ధనధాన్య కృషి పథకాల బలోపేతానికి అత్యవసర సమావేశం నిర్వహించారు. 36 రకాల ప్రభుత్వ పథకాలను వినియోగించుకుని జిల్లా వ్యవసాయాభివృద్ధి సాధించాలన్నారు. పంట మార్పిడి విధానం ద్వారా పంట దిగుబడులు సాధించవచ్చని చెప్పారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. మండలాల్లో వ్యవసాయాధికారులు అందుబాటులో ఉండాలన్నారు. జిల్లా వ్యవసాయాధికారి నంద్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మాతునాయుడు, జిల్లా ఉద్యాన అధికారి కర్ర తదితరులు పాల్గొన్నారు.

కాఫీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

గూడెం కొత్తవీధి, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారం కోరుతూ ఆర్వీనగర్‌లోని డివిజన్ కార్యాలయం ఎదుట కాఫీ కార్మికులు శుక్రవారం నిరసన తెలిపారు. కాఫీ కార్మిక సంఘం జిల్లా మాజీ కార్యదర్శి ఎ.బుజ్జిబాబు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం తీవ్రమైన నిర్లక్ష్యం వహిస్తోందనిఅన్నారు. తక్షణమే అధికారులు చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాఫీ కార్మికుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాజు, కార్మికులు పాల్గొన్నారు.

దంత వైద్య పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

పాడేరు, న్యూస్‌టుడే: జిల్లాలో ఖాళీగా ఉన్న డెంటల్ అసిస్టెంట్ సర్జన్ ఉద్యోగాల భర్తీకి అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి డి.కృష్ణమూర్తి నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోస్టులను తాత్కాలిక పద్ధతిపై భర్తీ చేయనున్నట్లు డీఎంహెచ్‌ఓ తెలిపారు.

అతిథి అధ్యాపకుడి అరెస్టు

నర్సీపట్నం అర్బన్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థినిని ప్రేమ పేరుతో వేధించాడన్న ఆరోపణలపై అతిథి అధ్యాపకుడు కోన నారాయణరావును పోలీసులు అరెస్టు చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన విద్యార్థిని వాంగ్మూలం మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని నర్సీపట్నం కోర్టులో హాజరుపరిచినట్లు పట్టణ సీఐ గోవిందరావు చెప్పారు.

కలలను సాకారం చేసుకోండి

చింతూరు, న్యూస్‌టుడే: జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించి కలలను సాకారం చేసుకోవాలంటే పట్టుదలతో చదవాలని ఎస్సై హేమంత్ విద్యార్థులకు సూచించారు. స్థానిక డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల నృత్యాలతో సందడి చేశారు. తెదేపా మండల అధ్యక్షుడు జమాల్‌ఖాన్, ప్రిన్సిపల్ రత్న మాణిక్యం, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రమేశ్ అధ్యాపకులు హారతి, శకుంతల, పద్మ, మౌనిక, ఆనంద్ పాల్గొన్నారు.

ఎస్సైని సన్మానిస్తున్న అధ్యాపకులు, తెదేపా మండల అధ్యక్షుడు

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

క్రీడలకూ సమయం కేటాయించండి

చింతూరు, న్యూస్‌టుడే: విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలకూ కొంత సమయం కేటాయించాలని ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్ సూచించారు. బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా శుక్రవారం చింతూరులో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విశాఖపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలకు ఏడుగురు చొప్పున బాలబాలికలు ఎంపికయ్యారన్నారు. పెయింటింగ్, జావెలిన్‌త్రోతోపాటు పలు క్రీడల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారన్నారు. అనంతరం వ్యాసరచన, డిబేట్, మాక్ పార్లమెంట్, గిరిజన (ట్రైబల్) ఫ్యాషన్ షో నిర్వహించారు. గిరిజన సంస్కృతి ఉట్టిపడేలా చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఏపీవో తులసి, ఏపీ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ గిరిజనుల వేషధారణలో చిన్నారులతో ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్

క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు

రైతు బాంధవుడు ఎన్జీరంగా

చింతపల్లి, న్యూస్‌టుడే: రైతు బాంధవుడిగా ఆచార్య ఎన్జీ రంగా సుస్థిర స్థానం పొందారని చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం సేద్య విభాగం శాస్త్రవేత్త బీవీ సందీప్ నాయక్ అన్నారు. ఎన్జీరంగా 125వ జయంతి వేడుకలను శుక్రవారం పరిశోధనాస్థానంలో నిర్వహించారు. స్వాతంత్య్ర పోరాటంలో పాల్గొనడంతోపాటు సభ్యునిగా రంగా రైతుకోసం అమలు చేసిన అనేక సంస్కరణలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. శాస్త్రవేత్త జోగారావు, వ్యవసాయ పాలిటెక్నిక్ బోధనా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జయంతి వేడుకల్లో ఎన్జీరంగా చిత్రపటం వద్ద శాస్త్రవేత్తలు, వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు

త్వరితగతిన ఆసుపత్రి భవన నిర్మాణం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణం త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డీసీహెచ్‌ఎస్ పద్మావతి అన్నారు. నూతనంగా నిర్మిస్తున్న ఈ భవనం నిర్మాణాన్ని శుక్రవారం ఆమె పరిశీలించారు. అక్కడి సిబ్బందితో మాట్లాడారు. గర్భిణుల వసతిగృహాన్ని సందర్శించారు. వారికి అందుతున్న పోషకాహారం, తాగునీరు తదితర సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణులు ప్రసవానికి పదిరోజులు ముందుగా వసతి గృహంలో చేరాలని కోరారు. ఆసుపత్రిలో పలు సౌకర్యాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న డీసీహెచ్‌ఎస్ పద్మావతి

పాఠశాలలకు సీసీ రోడ్లు

గూడెం కొత్తవీధి: స్థానిక ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్, ఎంపీయూపీ పాఠశాలలకు వెళ్లే సీసీ రోడ్లకు నిర్మాణానికి ఎంపీపీ కుమారి శంకుస్థాపన చేశారు. ఏకలవ్య పాఠశాలకు ఉపాధి హామీ నిధులు రూ.40 లక్షలతో సీసీ రహదారి నిర్మించనున్నారు. గిరిజన సంక్షేమ శాఖ డీఈ రఘు, ఏఈఈ యాద కిశోర్, ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపల్ రమణారావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'మన మిత్ర'

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా 'మనమిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ దోహదపడుతుందని డీపీవో చంద్రశేఖర్ చెప్పారు. కించుమండ పంచాయతీ కేంద్రంలో సంపద కేంద్రాలతోపాటు సంత పరిసరాలను శుక్రవారం పరిశీలించారు. అనంతరం మనమిత్ర సేవలపై అవగాహన కల్పించారు. ఎంపీడీవో ప్రేమ్ సాగర్, అరకు పార్లమెంట్ కోశాధికారి నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి విజయ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ధారకొండ మండలం ఏర్పాటుకు వినతి

సీలేరు: ధారకొండ కేంద్రంగా కొత్త మండలాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్‌కు మండల సాధన కమిటీ సభ్యులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. పాడేరులో నిర్వహించిన ప్రజా సమస్యలు పరిష్కారవేదిక కార్యక్రమానికి వెళ్లిన వీరు నాలుగు పంచాయతీలు కలుపుతూ ధారకొండను మండల కేంద్రంగా కొత్త మండలం ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదించాలన్నారు. మండల సాధన కమిటీ నాయకులు శోభా జగన్, బి.సుందర్రావు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మండల సాధన కమిటీ నాయకులు

ప్రాణం తీసిన చిట్టీలు

గడ్డి మందు తాగి వ్యాపారి ఆత్మహత్య

ఎటపాక, న్యూస్‌టుడే: చిట్టీల వ్యాపారం ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. ఈ ఘటన ఎటపాక మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై అప్పలరాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఎటపాకకు చెందిన **భూక్యా బాల్య** (60) భద్రాచలంలో మహాలక్ష్మీ ఏజెన్సీస్ పేరుతో రెండు దశాబ్దాలుగా వ్యాపారం చేస్తున్నారు. బాగా పరిచయం ఉన్న వారితో చిట్టీలు కట్టించారు. పాట పాడిన వారు ఏడాదిగా సక్రమంగా చెల్లింపులు చేయకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టాయి. సుమారు రూ.ఐదు కోట్ల వరకు వసూలు కావాల్సి ఉండటం, బయట నుంచి ఒత్తిళ్లు అధికం కావడంతో ఈ నెల 6వ తేదీ రాత్రి భోజనం చేశాక గదిలోకి వెళ్లి గడ్డి మందు తాగారు. కొద్దిసేపటికి వాంతి చేసుకోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన భద్రాచలంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు ఖమ్మం తీసుకువెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడని ఎస్సై చెప్పారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. కుమారుడు కిరణ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

అనుమానాస్పదస్థితిలో యువకుడి మృతి

పాడేరు, న్యూస్‌టుడే: అనుమానాస్పదస్థితిలో ఓ యువకుడు మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. పాడేరు ఎస్సై సురేష్ కథనం ప్రకారం.. హుకుంపేట మండలం మత్స్యపురం పంచాయతీ పెద్దబూరుగుల గ్రామానికి చెందిన సీదరి బాబి (17) పాడేరు మండలం ఐనాడ పంచాయతీ గుల్లుపల్లి గ్రామంలో బంధువుల ఇంటికి ఈ నెల ఒకటిన వెళ్లాడు. అయిదో తేదీన గ్రామ శివారు అడవిలోని ఓ చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికులు తెలిపారని ఎస్.ఐ. చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న యువకుడి కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని చూసి విలపించారు. తమ కుమారుడిని హత్య చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తూ పాడేరు పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. యువకుడి మృతదేహాన్ని పాడేరు జిల్లా ఆసుపత్రికి తీసుకువచ్చారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఆర్టీసీ బస్సులో వృద్ధుడు..

అరకులోయ, న్యూస్‌టుడే: అరకులోయ ఆర్టీసీ కాంప్లెక్స్‌లో బస్సు ఎక్కిన వృద్ధుడు బస్సులో మృతిచెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. విజయనగరం జిల్లా శృంగవరపుకోట సమీపంలోని మధుపాడకు చెందిన మాదాబత్తుల అప్పారావు వారపు సంతలో చిన్నచిన్న వస్తువులు విక్రయిస్తుంటారు. అరకు శుక్రవారం సంతకు వచ్చిన ఆయన తిరిగి స్వగ్రామానికి వెళ్లేందుకు అరకులో ఆర్టీసీ బస్సు ఎక్కారు. బస్సు అరకులోయ వచ్చేసరికి హఠాత్తుగా గుండెపోటు రావడంతో కూర్చున్న సీటులోనే ప్రాణాలొదిలేశారు. బంధువులకు సమాచారం ఇచ్చి మృతదేహాన్ని అంబులెన్స్‌లో స్వగ్రామానికి తరలించారు.

ఎంత ఇచ్చినా.. నష్టం పూడ్చలేం

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు ఎంతిచ్చినా వారికి జరిగిన నష్టం పూడ్చలేమని తెదేపా డివిజన్ నాయకులు జమాల్‌ఖాన్ అన్నారు. సీతంపేటలో ముత్యాల జయలక్ష్మి, రమణయ్య కుటుంబాలకు శుక్రవారం ట్రస్టు ద్వారా రూ.మూడు వేల నగదు, బియ్యం అందజేశారు. ఇళ్ల నిర్మాణానికి ముడి సరకు అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఏఎస్‌డీఎస్ సంస్థ ఆధ్వర్యంలో బాధితులకు టార్పాలిన్లు, దుప్పట్లు, బకెట్లు పంపిణీ చేశారు. తెదేపా మండల అధ్యక్షులు నరేశ్, నరసింహారావు, చంద్రయ్య, రామారావు, చంద్రశేఖర్, సిద్దు, ఏఎస్‌డీఎస్ సంస్థ ప్రతినిధి రవి, ప్రసాద్ పాల్గొన్నారు.

టార్పాలిన్లు ఇస్తున్న నాయకులు

ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి లక్ష్యం

అరకులోయ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పని చేస్తోందని ఆర్టీసీ జోన్ ఛైర్మన్ దొన్నుదొర అన్నారు. అరకులోయలో శుక్రవారం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాల పరిధిలోని ప్రజలు తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాలను అందజేశారు. ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని దొన్నుదొర అన్నారు. ఉరుములు నుంచి లోతేరు, బోందుగుడ నుంచి చంద్రపాదొర్ వరకు రహదారి నిర్మాణం చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా 32 సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, 12 బీటీ రోడ్లు నిర్మించాలని, 17 గ్రామాల్లో తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ ప్రజలు విన్నవించారు. తెదేపా నాయకులు మహదేవ్, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తున్న ఆర్టీసీ జోన్ ఛైర్మన్ దొన్నుదొర

స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలి

పాడేరు, న్యూస్‌టుడే: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో శత శాతం విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గిడ్డి ఈశ్వరి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కుమ్మరిపుట్టులోని ఆమె నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తెదేపా విజయానికి శక్తివంచన లేకుండా శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గంలో అత్యధిక స్థానాలు సాధించుకున్నప్పుడే అభివృద్ధికి అధిక నిధులు రాబట్టుకోగలుతామన్నారు. పాడేరు నియోజకవర్గం తెదేపా నాయకులు, కార్యకర్తలు, బూత్ స్థాయి కమిటీ సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నియోజకవర్గ స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న గిడ్డి ఈశ్వరి, తెదేపా సీనియరు నాయకులు

రెండు బైక్‌లు ఢీ.. ఒకరికి తీవ్ర గాయాలు

గాయపడి విలపిస్తున్న డొంబూ

హుకుంపేట, న్యూస్‌టుడే: రెండు బైకులు ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ప్రమాదం హుకుంపేటలోని టీచర్ కాలనీ వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. తాడిపుట్టు గ్రామానికి చెందిన బొండా ధనుంజయ్ బైక్‌పై వస్తూ ఎదురుగా కామయ్యపేట నుంచి ద్విచక్ర వాహనంపై వస్తున్న పాంగి డొంబూను బలంగా ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడిన డొంబూను స్థానికులు ఆటోలో పాడేరు ఆసుపత్రికి తరలించారు.

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: జడ్డంగి శివార్లలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజమహేంద్రవరానికి చెందిన రెహమాన్‌కు గాయాలయ్యాయి. రాజవొమ్మంగి నుంచి ద్విచక్ర వాహనంపై రాజమహేంద్రవరం వెళ్తుండగా అదుపుతప్పి పడిపోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. క్షతగాత్రుడికి జడ్డంగి పీహెచ్‌సీలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం తరలించారు. అయితే ఈ ఘటనపై తమకు ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

ఉపాధి హామీ బకాయిలు చెల్లించాలి

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో ఉద్యాన రైతులకు బకాయిలు వెంటనే చెల్లించాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారయణ డిమాండ్ చేశారు. సీపీఎం కార్యాలయ ఆవరణలో లబ్ధిదారులతో శుక్రవారం సమావేశమయ్యారు. పండ్ల తోటల పెంపకానికి మొక్కలను పంపిణీ చేయగా.. గోతులు తవ్వి నాటి నెల రోజులు అవుతున్నా.. ఇప్పటివరకు చెల్లింపులు చేయకపోతే ఎలా అని ప్రశ్నించారు మోహన్ దాస్, సద్దు, ధనుర్జయ్, జగన్నాథం పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంలో పెద్దల పంచాయితీ!

మాకవరపాలెం: అత్త సొమ్ము.. అల్లుడు దానం చేసిన చందంగా తూటిపాలలో ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన స్థలంలో ఓ వ్యక్తి ఇంటికి రాకపోకలు సాగించేందుకు దారి ఇవ్వాలంటూ గ్రామ పెద్దలు చెప్పడం గమనార్హం. 2022లో నాడు-నేడు నిధులతో భవనాలతోపాటు ఆవరణను సుందరంగా తీర్చిదిద్దారు. పాఠశాలను ఆనుకుని ఉన్న ఓ వ్యక్తి తాను రాకపోకలు సాగించేందుకు ఉత్తరం వైపు దారివ్వాలని అప్పట్లో గొడవకు దిగి పనులు అడ్డుకున్నాడు. ఈ పంచాయితీ గ్రామపెద్దల ముందుకు వెళ్లగా.. దారి వదిలేయాలంటూ ఉపాధ్యాయులకు సూచించారు. ఇటీవల ప్రహరీ నిర్మాణం, ఇనుప గేట్ల ఏర్పాటు పనులు చేపట్టారు. ప్రవేశ ద్వారం వద్దా దారివ్వాలంటూ అడ్డుకోవడంతో పనులు నిలిచిపోయాయి.

సందడిగా వన సమారాధన

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం వన సమారాధన సందడిగా జరిగింది. విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రిన్సిపల్ షీలా సూచించారు. విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

విద్యార్థినుల నృత్య ప్రదర్శన

పాడేరు, న్యూస్‌టుడే: కార్తిక వన సమారాధన వారోత్సవాలు పండగ వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ పిలుపునిచ్చారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. వన సమారాధన నిర్వహణపై అధికారులతో కలెక్టర్ శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆహ్లాదకరమైన వాతారణంలో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. డీఆర్‌డీఏ పీడీ మురళి, డ్వామా పీడీ విద్యాసాగర్, ఐసీడీఎస్ పీడీ ఝాన్సీరామ్ పడాల్, జిల్లా ఉద్యాన అధికారి బాలకర్ణ, గృహనిర్మాణ సంస్థ అధికారి బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రాఊటీలో పర్యాటక సందడి

అరకులోయ, న్యూస్‌టుడే: ఆంధ్రాఊటీ అరకులోయ పర్యాటక సందడితో కళకళలాడుతోంది. కార్తికమాసం కావడంతో అరకులోయ అందాలు తిలకించేందుకు పెద్దసంఖ్యలో సందర్శకులు విచ్చేస్తున్నారు. కార్తిక వన భోజనాలు చేసుకునేందుకు వీలుగా అరకులోయని అధికశాతం మంది ఎన్నుకుంటున్నారు. శని, ఆదివారాలు రెండు రోజులు సెలవులు కావటంతో అరకులోయ శుక్రవారం సాయంత్రం నుంచి రద్దీగా మారింది. సందర్శిత ప్రాంతాలు పర్యాటకశోభని సంతరించుకున్నాయి.

నిర్వాసితుల ఖాతాలకు పరిహారం జమ

దేవీపట్నం, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వం పోలవరం నిర్వాసితుల బాగోగులు పట్టించుకోకపోవడంతో ముంపు గ్రామాల్లో వారంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఇటీవల రూ.వెయ్యి కోట్ల పరిహారం మంజూరు చేయగా జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పంపిణీ ప్రారంభించిన విషయం తెలిసిందే. దేవీపట్నం మండలం చినరమణయ్యపేట పంచాయతీ ఎ.వీరవరంలో నిర్వాసితులకు 2012లో అప్పటి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ రూ.1.55 లక్షలకు అప్పట్లో రూ.94 వేలు మాత్రమే బ్యాంకు ఖాతాలకు జమ చేశారు. అప్పట్నుంచి 13 ఏళ్లుగా మిగిలిన ప్యాకేజీ రూ.55 వేల కోసం వారంతా కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. వారందరికీ గురువారం సాయంత్రం నుంచి నగదు జమ కావడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొండమొదలు పంచాయతీ కత్తనాపల్లి గ్రామానికి చెందిన వారి ఖాతాలకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీతోపాటు పాత ఇళ్లకు పరిహారం జమైంది. పి.గొందూరులో నిర్వాసితుల్లో కొందరికి ప్యాకేజీ మొత్తం జమ చేశారు.

పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించాలి

సీలేరు, న్యూస్‌టుడే: జాతీయ రహదారిలో భూములు కోల్పోయిన కాఫీ రైతులకు పూర్తిస్థాయిలో నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పెదవలస వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం రైతులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాఫీ రైతులకు ఏపీఎఫ్‌డీసీ అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ కలెక్టర్, ప్రజాప్రతినిధులను పలుసార్లు కలిసామని, రిలే నిరహార దీక్షలు చేశామని.. అయినా అతి తక్కువ పరిహారాన్ని చెల్లించి నిర్మాణ పనులు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు రెండు గంటలపాటు జాతీయ రహదారిపై వాహనాలను అడ్డుకున్నారు. లంబసింగి రమేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక లోపంలో నిలిచిన సరకుల పంపిణీ

రంపచోడవరం, న్యూస్‌టుడే: స్థానిక డీఆర్ డిపో వద్ద శుక్రవారం మధ్యాహ్నం బయోమెట్రిక్ పరికరంలో సాంకేతిక లోపం తలెత్తడంతో రేషన్ సరకుల పంపిణీ నిలిచిపోయింది. సరకుల కోసం వచ్చిన కార్డుదారులు ఇబ్బందులు పడ్డారు. జీసీసీకి చెందిన డీఆర్ డిపో వద్ద ప్రతి నెలా 15వ తేదీ వరకు రేషన్ సరకులు పంపిణీ చేస్తారు. లబ్ధిదారుల వేలిముద్రలు బయోమెట్రిక్ పరికరంలో నమోదైతేనే సరకులు ఇస్తారు. ఈ నెలలో మూడు సార్లు పరికరం మరమ్మతుకు గురై వేలిముద్రలు పడలేదు. అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కార్డుదారులు కోరుతున్నారు.

రంపచోడవరం రేషన్ డిపో వద్ద లబ్ధిదారులు

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	108	105
లైవ్	135	125
డ్రెస్డ్	196	220
స్కిన్‌లెస్	223	230

JOBS
ఉచిత శిక్షణ, భోజనం& వసతి సౌకర్యం & ఉద్యోగావకాశాలు గాజువాకలో, అర్హత: ITI, డిప్లొమో పాస్ (పురుషులు మాత్రమే) ✆ 9573366611, 9959617457.

అతిథిగృహాల ప్రైవేటీకరణ విరమించుకోవాలి

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: పర్యాటక శాఖ పరిధిలోని అతిథిగృహాల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని పొరుగు సేవలు, ఒప్పంద కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంగరాజు డిమాండు చేశారు. పున్నమి, మయూరి అతిథిగృహాల్లో పని చేస్తున్న సిబ్బందితో కలిసి శుక్రవారం నిరసన తెలిపారు. గత నెల 25న అరకులోయ పర్యటక యూనిట్లకు వచ్చిన ఉన్నతాధికారులు టైడా, అనంతగిరి, అరకులోయ, లంబసింగి పరిధిలోని ఐదు యూనిట్లను ప్రైవేటీకరించనున్నట్లు సమాచారం ఇచ్చారన్నారు. ఐదో షెడ్యూల్డ్ ప్రాంతంలో చట్టాలకు వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. సంఘం నాయకులు అంజలిరావు, బాబూరావు, జాన్, ధర్మ, చంద్రమ్మ, జయంతి, అప్పలస్వామి, నాయుడు పాల్గొన్నారు.

వసతులు కల్పించాలని వినతి

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: పీఎం జన్‌మన్ పథకంలో భాగంగా పీవీటీజీ గ్రామాల్లో 11 రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సుంకరమెట్ట సర్పంచి చిన్నబాబు కోరారు. పాడేరులో శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో అధికారులకు పీవీటీజీ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రస్తావిస్తూ వినతిపత్రం అందజేశారు.

అరకులోయ పున్నమి అతిథిగృహం ఎదుట నినాదాలు చేస్తున్న కార్మికులు

ఆశ్రమంలో సం'క్షేమం' ఎక్కడ?

- వసతుల్లేక ఇబ్బందులు
- పారిపోతున్న విద్యార్థులు

కూనవరం, న్యూస్‌టుడే

ఏజెన్సీలో అక్షరాస్యతా శాతాన్ని పెంచేందుకు ఏర్పాటు చేసినవే ఆశ్రమ పాఠశాలలు. రెండు దశాబ్దాల కిందటి అక్షరాస్యతతో పోలిస్తే ఇప్పుడు రెట్టింపు అయింది. ప్రస్తుతం గ్రామాల్లో 90 శాతం మంది పిల్లలు బడి బాట పట్టారు. పాఠశాలల్లో వారంతా క్షేమంగా ఉంటారని భావిస్తున్న తల్లిదండ్రులకు ఇటీవల చోటుచేసుకుంటున్న కొన్ని పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి.

▸ విద్యార్థులు ఎవరికీ చెప్పకుండా పాఠశాలల నుంచి పారిపోవడం అందర్నీ కలవరపరుస్తోంది. కూనవరం మండలం రేపాక బాలుర ఆశ్రమ పాఠశాల నుంచి ఇటీవల ఓ విద్యార్థి పారిపోవడం, సిబ్బంది ఫిర్యాదుతో పోలీసులు గంటల వ్యవధిలోనే పట్టుకోవడం తెలిసిందే. గూడెంకొత్తవీధి మండలం రింతాడ బాలికల ఆశ్రమ పాఠశాల నుంచి ముగ్గురు బాలికలు అదృశ్యం కావడం, వారిని పోలీసులు పట్టుకుని పాఠశాలకు అప్పగించారు.

బాత్‌రూమ్‌లు సరిపడా లేక బయట స్నానాలు చేస్తున్న విద్యార్థులు

మంచిచెడు చెప్పకపోవడంతో..: విద్యార్థుల కదలికలను ఎప్పటికప్పుడు గమనించాల్సిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మిన్నకుండి పోతుండటంతో సమస్య మొదలవుతోంది. పిల్లల ప్రవర్తనలో వస్తున్న మార్పులను గుర్తించి మొదట్లోనే హెచ్చరిస్తే వారికి మంచిచెడులు తెలుస్తాయి. ఇళ్ల వద్ద స్నేహాలు ఎవరితో ఎంత వరకు ఉంటున్నాయో తెలుసుకోవడంలో తల్లిదండ్రులు చూపుతున్న అశ్రద్ధ పిల్లల్లో లేని ధైర్యాన్ని నింపుతోంది.

▮ తరగతులయ్యాక పిల్లలు ఎలా ఉంటున్నారో పరిశీలించకపోవడం ఉపాధ్యాయుల తప్పిదం. ఎప్పటికప్పుడు స్ఫూర్తిదాయక కథనాలు చెబుతూ అవగాహన కల్పిస్తేనే విద్యార్థులు ఉన్నత లక్ష్యం దిశగా అడుగులు వేస్తారు.

వసతుల్లేకపోవడమే కారణమా?..: పాఠశాలల నుంచి విద్యార్థులు పారిపోయేందుకు అరకొర వసతులే ప్రధాన కారణం. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వసతులు ఉండటం లేదు. రేపాక ఆశ్రమ పాఠశాలలో 220 మంది విద్యార్థులు ఉండగా.. మరుగుదొడ్లు ఆరు మాత్రమే ఉన్నాయి. దీంతో వారంతా ఆరుబయట స్నానాలు చేయాల్సి వస్తోంది. ఉన్న కొద్దిపాటి స్థలంలోనే భవన నిర్మాణాలు చేయడంతో ఆట స్థలాలు లేకుండా పోతున్నాయి.

▮ ఉదయం నుంచి రాత్రి వరకు చదువులకే పరిమితం చేయడంతో వారంతా నిరాశ, నిస్పృహలకు లోనవుతూ అనవసర ఆలోచనలు చేస్తున్నారు. ఆటపాటలతో గడవాల్సిన బాల్యాన్ని చదువుల పేరుతో బంధించడం సరికాదు.

ఏం చేయాలంటే..

▮ ఆశ్రమ పాఠశాలల్లో వసతులపై దృష్టిసారించాలి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులను పెంచాలి. ▮ రక్షిత తాగునీటి సదుపాయం కల్పించాలి. సరిపడా మరుగుదొడ్లు నిర్మించాల్సిన అవసరముంది.

▮ దోమకాటు బారిన పడకుండా అన్ని గదుల్లో ఫ్యాన్లు ఉండేలా చూడాలి. తరగతులు అయ్యాక ఇద్దరు, ముగ్గురు ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఉండాలి. ▮ క్రీడా మైదానాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టాలి. విద్యార్థులు ఆడుకునేందుకు క్రీడా సామగ్రిని అందుబాటులో ఉంచాలి.

ఇదీ పరిస్థితి

▮ చింతూరు డివిజన్‌లో 22 ఆశ్రమ పాఠశాలలుండగా.. వాటిలో ఒక్కచోటా రక్షిత తాగునీటి సదుపాయం లేదు. ఫలితంగా విద్యార్థులు చేతిపంపు నీటినే తాగాల్సి వస్తోంది. కొన్నిచోట్ల వాచ్‌మెన్లు లేకపోవడం, ప్రహరీల ఎత్తు తక్కువగా ఉండటంతో విద్యార్థులు గోడ దూకి పారిపోతున్నారు.

▮ విద్యార్థుల అనారోగ్యానికి గురైతే మందులు ఇచ్చేందుకు గతంలో ఆరోగ్య దీపికలు ఉండేవారు. ప్రస్తుతం వారు లేకపోవడంతో ఏ సమస్య వచ్చినా ఉపాధ్యాయులు ఆసుపత్రికి తీసుకువెళ్లాల్సి వస్తోంది. ఆరోగ్య సమస్య ఉన్నా.. వెంటనే ఉపాధ్యాయులకు చెప్పకపోవడంతో కొన్నిసార్లు పరిస్థితులు చేయిదాటి పోతున్నాయి.

అ.వీ.ఇ.వీ

10న ఐటీడీఏ ముట్టడి

రంపచోడవరం, న్యూస్‌టుడే: ప్రాంతీయ ఆసుపత్రిలో వైద్యం నిర్లక్ష్యంపై ఈ నెల 10న ఐటీడీఏ ముట్టడి చేపట్టనున్నట్లు ఆదివాసీ సంక్షేమ పరిషత్ ప్రధాన కార్యదర్శి శ్రీను చెప్పారు. పోక్సుపేట, నరసాపురం గ్రామాల్లో శుక్రవారం సంఘ ప్రతినిధులతో కలిసి పర్యటించారు. ఏజెన్సీ ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలు అందని దుస్థితిలో ఉన్నాయన్నారు. ప్రాంతీయ ఆసుపత్రిలో మాతా, శిశు మరణాలు చోటుచేసుకుంటున్నా అధికారులు పట్టడం లేదని ఆరోపించారు. నూకరాజు, ప్రదీప్‌కుమార్ దొర, ప్రసాద్, ఏడుకొండలరావు, వీరభద్రరావు, అరుణకుమారి, పండమ్మ, బాబూరావు, అబ్బాయి దొర పాల్గొన్నారు.

18న గిరిజన సమాఖ్య మహాసభ

కొయ్యూరు, న్యూస్‌టుడే: మారేడుమిల్లి వర్తక సంఘం భవనంలో ఈ నెల 18న గిరిజన సమాఖ్య జిల్లా మహాసభ నిర్వహించనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సత్యనారాయణ తెలిపారు. గిరిజన సమాఖ్య నేతలు ఐ.దేముడు, డి.సతీష్‌లతో కలిసి శుక్రవారం ఇక్కడి విలేకర్లతో మాట్లాడారు. ముఖ్య అతిథులుగా సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు జేవీ సత్యనారాయణమూర్తి, గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి వై.ఎల్.రామాంజనేయులు, అధ్యక్షులు కారంధారయ హాజరవుతారన్నారు.

లైసెన్సు లేకుండా విక్రయిస్తే చర్యలు

దేవీపట్నం, న్యూస్‌టుడే: లైసెన్సుల్లేకుండా ఎరువులు, పురుగు మందుల విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఇందుకూరుపేటలోని నారాయణ ఎరువుల దుకాణాన్ని శుక్రవారం తనిఖీ చేశారు. నాణ్యతా ప్రమాణాల నిర్ధారణకు రెండు రకాల ఎరువుల నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపనున్నట్లు చెప్పారు.

అమరులను స్మరించుకుందాం

రంపచోడవరం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నక్సల్బరీ, తెలంగాణ సాయుధ పోరాటం, గోదావరి లోయ, ప్రతిఘటన తదితర ఉద్యమాల్లో ప్రాణ త్యాగం చేసిన వారిని స్మరించుకుందామని సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీ జిల్లా నాయకుడు పల్లాల లచ్చిరెడ్డి అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం భూసిగూడెంలో సంస్మరణ సభ నిర్వహించారు. సర్పంచి ఆదిలక్ష్మి, అశోక్, బాలురెడ్డి, కృష్ణదొర, బాలు తదితరులు పాల్గొన్నారు.

వైద్యకళాశాలల ప్రైవేటీకరణ తగదు

అనంతగిరి, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఆలోచనను విరమించుకోవాలని ఎమ్మెల్యే మత్స్యలింగం డిమాండు చేశారు. ఎగువ శోభలో శుక్రవారం రచ్చబండ నిర్వహించారు. పీపీపీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేపట్టారు. ఎంపీపీ నీలవేణి, సూర్యనారాయణ పాల్గొన్నారు.

శిరస్త్రాణం తప్పనిసరి

రంపచోడవరం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహన చోదకులు విధిగా శిరస్త్రాణం ధరించాలని సీఐ సన్యాసినాయుడు స్పష్టం చేశారు. స్థానిక అంబేడ్కర్ కూడలిలో శుక్రవారం వాహనచోదకులతో కలిసి ర్యాలీ చేశారు. హెల్మెట్ లేకుండా రాకపోకలు సాగిస్తున్న వారిని ఆపి అవగాహన కల్పించారు. పోలీసుల సూచన మేరకు కొందరు అక్కడికక్కడే హెల్మెట్లను కొనుగోలు చేశారు. ఎస్సైలు వెంకటరావు, రాజ్‌కోటి, సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి పథకం నిర్మాణానికి శంకుస్థాపన

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక సాడీపేట వీధి ప్రజలు తాగునీటి కష్టాలు తీర్చేందుకు తాగునీటి పథకం నిర్మిస్తున్నట్లు జడ్పీటీసీ సభ్యులు పోతురాజు బాలయ్య తెలిపారు. సర్పంచి పుష్పలత, తెదేపా గ్రామకమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్‌తో కలిసి తాగునీటి పథకం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పెసా కమిటీ మండల అధ్యక్షుడు దూరి రామకృష్ణ, కూటమి నాయకులు నాగభూషణం, నాజర్‌వల్లీ, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

ఎలుగెత్తి పాడుదాం ‘వందేమాతరం’

వాడవాడలా 150 ఏళ్ల వేడుక

వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు, మానవహారాలు, గీతాలాపనలు శుక్రవారం ఘనంగా జరిగాయి. దేశ భక్తిని ఇనుమడింపజేసిన గీతమని రంపచోడవరం ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్ పేర్కొన్నారు. కార్యాలయ ఆవరణలో అధికారులు, సిబ్బంది, విద్యార్థులతో కలిసి ఆలపించారు. ఆర్డీవో అంబేడ్కర్, డీఎస్పీ సాయిప్రశాంత్, ఏపీవో రమణ, డీడీ రుక్మాంగదయ్య, ఈఈ శ్రీనివాసరావు, ఏడీఎంహెచ్‌వో సరిత తదితరులు పాల్గొన్నారు. ▼ గంగవరంలో ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే శిరీషాదేవి హాజరయ్యారు. లోయరు సీలేరు ప్రాజెక్టులోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండా ఉత్సాహ విద్యార్థులతో కలిసి అధికారులు, సిబ్బంది వందేమాతరం గీతం పాడారు. మారేడుమిల్లి, వరరామచంద్రపురం, కూనవరం, అడ్డతీగల, ఎటపాక, చింతూరు మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, పోలీసు స్టేషన్లు, పాఠశాలల్లో సామూహికంగా గీతాలాపన కొనసాగింది. ▼ ముంచంగిపుట్టులో జాతీయ రహదారిపై గిరిజన బాలిక ఆశ్రమ పాఠశాల విద్యార్థులు వందేమాతరం గీతం ఆలపిస్తూ ర్యాలీ చేశారు. ముంచంగిపుట్టు నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడ్డారు. అరకులోయ, అనంతగిరి, హుకుంపేట మండల కేంద్రాల్లోనూ ర్యాలీలు, మానవహారాలు జరిగాయి. ▼ సీలేరు జలవిద్యుత్కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి జెన్కో ఎస్‌ఈ చంద్రశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జి.మాడుగుల, కొయ్యూరు మండలాల్లో ఆశ్రమ పాఠశాలల్లో వందేమాతరం గీతాన్ని ఆలపించారు. – న్యూస్‌టుడే, పాడేరు, అరకులోయ, రంపచోడవరం బృందం

రంపచోడవరంలో పీవో స్మరణ్‌రాజ్, ఆర్డీవో, డీడీ, డీఎస్పీ అధికారులు, విద్యార్థులు

ముంచంగిపుట్టులో..

మోతుగూడెంలో జాతీయ జెండా ఎగురవేస్తూ గీతాలాపన చేస్తున్న విద్యార్థులు, అధికారులు

సీలేరు జలవిద్యుత్కేంద్రంలో..

మేమున్నాం.. మీకు తోడుగా
పాడేరు 89853 66570 | అరకులోయ: 63034 86346 | రంపచోడవరం: 94908 77172

మారేడుమిల్లి, మారేడుమిల్లి - చింతూరు ఘాట్ రోడ్డులో ప్రమాదకర మలుపుల వద్ద రక్షణ చర్యలు చేపట్టాలి. – యాకోబురెడ్డి, వాలమూరు, ✓: మలుపులను పరిశీలించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపడతాం. – ప్రదీప్, ఆర్‌అండ్‌బీ ఏఈ

ముంచంగిపుట్టు, పెదపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వసతుల్లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. భవనాలు, మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలి. – దామోదర్, పెదపేట, ✓: నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపాం. మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేస్తాం. – కృష్ణమూర్తి, ఎంఈవో

రంపచోడవరం, న్యూస్‌టుడే: రంపచోడవరం నుంచి పెదగెద్దాడ వెళ్లే దారిలో వర్షపు నీరు నిలుస్తోంది. – వీరబాబు, పెదగెద్దాడ, ✓: ఆ ప్రాంతాన్ని పరిశీలించి నీరు నిల్వ ఉండకుండా పనులు చేస్తాం. – ప్రదీప్, ఆర్‌అండ్‌బీ ఏఈ

విలువిద్య అకాడమీ ఏర్పాటుకు ప్రతిపాదన

పాడేరు, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14, 17, 19 బాలబాలికల విలువిద్య(ఆర్చరీ) పోటీలను విజయవంతంగా నిర్వహించినందుకు కలెక్టర్ ఎ.ఎస్.దినేష్‌కుమార్ నిర్వాహకులను అభినందించారు. పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి విలువిద్య పోటీలను కలెక్టర్ దినేష్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, సహాయ కలెక్టర్ సాహిత్ ప్రారంభించారు. క్రీడా మైదానంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. క్రీడాకారుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ‘వందేమాతరం’ గీతాన్ని ఆలపించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో మూడు ఇండోర్ స్టేడియాల నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. విలువిద్య అకాడమీ జిల్లాలో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. ఈ క్రీడా పోటీల్లో 13 ఉమ్మడి జిల్లాల నుంచి మొత్తం 637 మంది హాజరయ్యారని తెలిపారు. ఎంపీపీ రత్నకుమారి, జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీరావు, రాష్ట్ర పరిశీలకుడు రమణ, నారాయణరావు, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జగన్మోహన్‌రావు, ఆర్చరీ అసోసియేషన్ ఛైర్మన్ సత్యనారాయణ, జనరల్ కార్యదర్శి రమణ పాల్గొన్నారు.

వేధింపులను ధైర్యంగా ఎదుర్కోండి

అడ్డతీగలలో అవగాహన కల్పిస్తున్న ఎస్సై వినోద్

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: ఆకతాయిలు, సంఘవ్యతిరేక శక్తుల నుంచి ఎదురవుతున్న వేధింపులను ధైర్యంగా ఎదుర్కోవాలని సీఐ గోపీ నరేంద్రప్రసాద్ విద్యార్థినులకు సూచించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు వివిధ అంశాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఎస్సై శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ కర్ణారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలపై సదస్సు

అడ్డతీగల, న్యూస్‌టుడే: గిరిజన గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎస్సై వినోద్‌కుమార్ సూచించారు. అంగన్‌వాడీ కార్యకర్తలతో శుక్రవారం సమావేశమయ్యారు. బాలికలు, మహిళల చట్టాలు, బాల్య వివాహాలు చేయడం వల్ల చట్టపరమైన ఇబ్బందులు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. గంజాయి సాగు, రవాణా నేరమన్నారు. సీడీపీవో క్రాంతి కుమారి, సూపర్‌వైజర్లు సుందరి, అరుణలత, బాపనమ్మ, స్వర్ణ పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

అడ్డతీగల, న్యూస్‌టుడే: క్యాన్సర్‌ను ముందుగా గుర్తిస్తే నివారణ సాధ్యమేనని వైద్యాధికారి సతీష్ చెప్పారు. స్థానిక సీహెచ్‌సీలో శుక్రవారం రోగులకు క్యాన్సర్‌ను గుర్తించడం, నివారణ, చికిత్సపై అవగాహన కల్పించారు. డాక్టర్ ప్రసన్న, రేష్మ, కౌన్సిలర్ వాసు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ అనర్థాలపై ప్రచారం

చింతూరు, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ వినియోగం వల్ల ఎదురయ్యే అనర్థాలను వివరిస్తూ లిడ్స్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులు శుక్రవారం ఏడుగురాళ్లపల్లి సంతలో ప్రచారం నిర్వహించారు. సచివాలయ, సీఆర్పీఎఫ్, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

సాధనతో చక్కని దస్తూరి

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: చదవడంతోటు చక్కగా రాయడంలో విద్యార్థులందరూ ప్రావీణ్యం సాధించాలని అకడమిక్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జాన్సన్ శామ్యూల్ సూచించారు. సాధనతో చక్కని దస్తూరి సొంతమవుతుందని, తద్వారా పరీక్షల్లో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించవచ్చని చెప్పారు. మారేడుమిల్లిలో గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను శుక్రవారం పరిశీలించారు. ప్రిన్సిపల్ వెంకయ్య, వైస్ ప్రిన్సిపల్ పుల్లారావు, ఆనంద్, ప్రభాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి గురుకుల విద్యార్థులతో మాట్లాడుతున్న జాన్సన్‌శామ్యూల్

విద్యార్థులకు అభ్యసన సామగ్రి అందజేత

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: బలపం పంచాయతీలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు పీఆర్‌టీయూ సభ్యులు (రాయవరం) సహకారంతో ఉచితంగా అభ్యసన సామగ్రి అందజేశామని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు యూవీ గిరి శుక్రవారం తెలిపారు. పీఆర్‌టీయూ నాయకులు, దాతలు సహకారంతో దిగజనబ, చెరువూరు, గిన్నెలబంద, తడ్డపల్లి, బలపం, కోరుకొండ, కుడుముల, రాళ్లగెడ్డ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పలకలు, స్టేషనరీ ఉచితంగా అందజేశామన్నారు. ఏపీ సీపీఎస్ ప్రధాన కార్యదర్శి కుడుముల వెంకటరమణ, మండల అధ్యక్షుడు కోరాబు సంజీవరావు, చింతర్ల మధుబాబు, సింహాచలం, రాయవరం బృందం పాల్గొన్నారు.

కాఫీ శుద్ధి కేంద్రం కొయ్యూరులోనే పెట్టాలి

కొయ్యూరు, న్యూస్‌టుడే: కాఫీ శుద్ధి కేంద్రాన్ని కొయ్యూరు మండలంలోనే ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీ జి.మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. వైకాపా ప్రభుత్వ హయాంలో డౌనూరులో కాఫీ శుద్ధి కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. కూటమి ప్రభుత్వం దీన్ని మాకవరపాలెంలో పెట్టడానికి సన్నాహాలు చేస్తోందని ఆరోపించారు. డౌనూరులో కేవలం గోదాము పెడతామని అంటున్నారని దీని వల్ల గిరిజనులకు ఉపాధి లభించదన్నారు. గిరిజన ప్రాంతంలోనే గిరిజనులకు ఉపయోగ పడేలా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాయనున్నట్లు పేర్కొన్నారు.

రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలి

అడ్డతీగల, న్యూస్‌టుడే: రెవెన్యూ గ్రీవెన్స్‌కు సమస్యలపై వచ్చే వినతులను పరిశీలించి సత్వర పరిష్కారం చూపాలని రంపచోడవరం ఆర్డీవో పి.అంబేడ్కర్ సూచించారు. తహసీల్దారు కార్యాలయంలో అడ్డతీగల, గంగవరం రెవెన్యూ సిబ్బందితో శుక్రవారం సమావేశమయ్యారు. తహసీల్దారు దొరకయ్య, శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న ఆర్డీవో అంబేడ్కర్

పీఆర్‌టీయూ అధ్యక్షుడిగా చినబాబు

కమిటీ సభ్యులతో అప్పలరాజు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: పీఆర్‌టీయూ మండల కార్యవర్గం ఎన్నిక అంజోడ సిల్క్‌ఫాంలో శుక్రవారం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పలరాజు అధ్యక్షతన జరిగిన ఎన్నికకు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్ పరిశీలకునిగా వ్యవహరించారు. ఆ మండల అధ్యక్షుడిగా చినబాబు, ప్రధాన కార్యదర్శిగా పోలన్న, కార్యదర్శిగా సింహాద్రి, కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహిళా అధ్యక్షురాలిగా మహాలక్ష్మి, కార్యదర్శిగా సరోజినిని ఎన్నుకున్నారు. సంఘ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వృత్తివిద్యలో ప్రావీణ్యంతో మంచి భవిష్యత్తు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: వృత్తివిద్యలో నైపుణ్యాభివృద్ధి సాధించిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని సమగ్ర శిక్ష ఏపీసీ స్వామినాయుడు పేర్కొన్నారు. తలారిసింగి ఆశ్రమోన్నత పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం వృత్తివిద్యా కోర్సుకు సంబంధించి జిల్లా స్థాయి నైపుణ్యాభివృద్ధి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు పది ట్రేడ్ల నుంచి 142 బృందాలు, 300 మంది విద్యార్థులు హాజరయ్యారు. కలెక్టర్ దినేష్‌కుమార్, సహాయ కలెక్టర్ సాహిత్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన వృత్తివిద్యా నైపుణ్యాభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టుల ప్రదర్శన తిలకించారు. చక్కని ప్రాజెక్టులు ప్రదర్శించిన విద్యార్థులకు సమగ్ర శిక్షణ ఏపీసీ స్వామినాయుడు, జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీరావు బహుమతి, ప్రశంసా పత్రాలను అందించారు. పది ట్రేడ్‌లకు సంబంధించి పది చొప్పున విద్యార్థులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు.

మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందజేస్తున్న ఏపీసీ స్వామినాయుడు

విద్యార్థులు, వైద్య సిబ్బంది ర్యాలీ

సేవా భావం అలవర్చుకోండి

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా విద్య, వైద్య శాఖల ఆధ్వర్యంలో పట్టణంలో గురువారం వైద్య కళాశాల విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయం నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్, అంబేడ్కర్ కూడళ్ల మీదుగా ఈ ర్యాలీ సాగింది. వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హేమలత, జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రతి ఒక్కరూ సేవా భావం అలవర్చుకోవాలని సూచించారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హేమలత, ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి నిర్మూలనకు సహకరించండి

అనంతగిరి, న్యూస్‌టుడే: మన్యంల గంజాయి సాగు, రవాణా, విక్రయాలను కట్టడి చేసేందుకు సహకారం అందించాలని ఎస్సై శ్రీనివాసరావు కోరారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలతో శుక్రవారం సమావేశమయ్యారు. గంజాయి రహిత జిల్లాగా అల్లూరిని తీర్చిదిద్దాలన్న లక్ష్యానికి అనుగుణంగా పనిచేయాలని సూచించారు. సీడీపీఓ సుగుణ తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ, న్యూస్‌టుడే: గంజాయి వంటి మత్తు పదార్థాలతో గిరి యువత జీవితాలు నాశనం చేసుకోవద్దని ఎస్ఐ గోపాలరావు హితవు పలికారు. మండలంలోని లోతేరులో శుక్రవారం పరివర్తన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలపై యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. కొద్దిమంది వ్యక్తులు తమ స్వార్థానికి గిరి యువతని ప్రలోభాలకు గురిచేస్తూ గంజాయి రవాణాకు ఉపయోగించుకుంటున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని గిరి యువత ఉన్నతంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. గంజాయి కేసు నమోదైన వ్యక్తులపై రౌడీషీట్ తెరుస్తున్నామన్నారు. ఎంపీడీవో లవరాజు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎస్సై శ్రీనివాసరావు

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

మాట్లాడుతున్న భీమసింగి పాకలపాడు గురుదేవుల ఆశ్రమ నిర్వాహకురాలు దేవి

జి.మాడుగుల, న్యూస్‌టుడే: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత సిద్ధిస్తుందని భీమసింగి పాకలపాడు గురుదేవుల ఆశ్రమ నిర్వాహకురాలు దేవి పేర్కొన్నారు. జి.మాడుగుల రామాలయంలో శుక్రవారం విద్యాభారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్, విజ్ఞాన భారతి పాఠశాల ఆధ్వర్యంలో సప్తశక్తి సంఘం, మాతృమూర్తుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. ఆధ్యాత్మికతను అలవర్చుకుంటే అన్ని సాధించగలరని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. పాఠశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ సుదీప్ష, తెదేపా నాయకుడు మత్స్యరాజు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

విశ్వశాంతికి పాదయాత్ర

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: విశ్వశాంతి, లోక కల్యాణార్థం పాదయాత్ర చేస్తున్నట్లు భగవాన్ దామరాజు వెంకటరామ యోగేంద్రుల పీఠాధిపతి రామానందస్వామీజీ పేర్కొన్నారు. కృష్ణాపురం బాబుగారి ఆశ్రమం నుంచి శుక్రవారం భక్తులతో కలిసి పాదయాత్ర ప్రారంభించారు. చింతపల్లి, గూడెంకొత్తవీధి, కొయ్యూరు, జి.మాడుగుల, పాడేరు, హుకుంపేట మండలాల మీదుగా ఈ పాదయాత్ర ఉంటుందన్నారు. ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని దేవుని ప్రార్థిస్తూ, భజనలు చేస్తూ ఈ పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ఈ నెల 19 వరకు పాదయాత్ర నిర్వహిస్తామని స్వామీజీ తెలిపారు.

కృష్ణాపురంలో పాదయాత్ర ప్రారంభించిన శ్రీరామానంద స్వామీజీ

ఎంఈవో మృతికి సంతాపం

మౌనం పాటిస్తున్న కేజీబీవీ విద్యార్థినులు

మారేడుమిల్లి, రంపచోడవరం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో వై.రామవరం మండల విద్యాశాఖాధికారి తాతబ్బాయిదొర మృతికి గిరిజన విద్యార్థినులు సంతాపం వ్యక్తం చేశారు. గుర్తేడు మండలంలో గ్రామసభకు హాజరై, కారులో తిరిగి వస్తుండగా చెట్టును ఢీకొన్న ఘటనలో ఎంఈవో మృతి చెందిన విషయం తెలిసిందే. స్థానిక కేజీబీవీ విద్యార్థులు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. పాఠశాల ప్రత్యేకాధికారిణి మయూరి లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు. ఎంఈవో తాతబ్బాయిదొర రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందడం బాధాకరమని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ వేణుగోపాల్, నాయకులు నాగభూషణం, లక్ష్మయ్య, కృష్ణ పేర్కొన్నారు. రంపచోడవరంలో శుక్రవారం సాయంత్రం సంతాప సభ నిర్వహించి నివాళులర్పించారు.

తెదేపా సీనియరు నేత మృతికి..

ఎటపాక, న్యూస్‌టుడే: త్రిపురపెంట వీడుకు చెందిన తెదేపా సీనియరు నాయకులు వల్లభనేని భద్రరావు(70) శుక్రవారం మృతి చెందారు. కొన్నాళ్లుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారని కుటుంబ సభ్యులు చెప్పారు. ఎటపాక మండల నాయకులు, కార్యకర్తలు సంతాపం తెలిపారు.



భద్రరావు (పాతచిత్రం)

(c) eenadu

బాలలు బ్రహ్మలై.. సృజనశీలురై..

గుంటూరు సాంస్కృతికం, పెదకాకాని, న్యూస్‌టుడే: అక్కడ బాలలు కళాస్రష్టలుగా అవతరించారు. సృజన రసధునులను రవళించారు. పసిబుగ్గల చిన్నారులు.. చిట్టి చిట్టి చేతులతో జీవం పోసిన వర్ణచిత్రాలు, గానం చేసిన గీతాలు, పలికిన పలుకులు, రవళించిన అందెల మోతలు.. అన్నీ రంగరించి ఒక అద్భుత కళాలోకం ఆవిష్కృతమైన ఉత్సవమది. ప్రపంచ బాలల పండగ పేరున వీవీఐటీయూ ఆధ్వర్యంలో బాలోత్సవం శుక్రవారం ప్రారంభమైంది. మొత్తం 23 అంశాల్లో పోటీలు జరిగాయి. 11 వేల మంది తొలి రోజున వచ్చారు. ప్రాంగణం ఎటు చూసినా కళాసరస్వతి సిరిమువ్వల చిరునవ్వులు వెల్లివిరుస్తున్నట్లు పలు రకాల పోటీలకు వేషధారణలతో వచ్చిన బాలలు కనువిందు చేశారు.

ఉత్సాహంగా వీవీఐటీయూ బాలోత్సవ్

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

అమరావతికి అద్దం పడుతూ.. ప్రాంగణంలోకి అడుగుపెడుతూనే అమరావతి ప్రత్యేకతలు కళ్లెదుట నిలిచాయి. ధ్యాన బుద్ధ విగ్రహం పసుపు, ఎరుపు వన్నెల పుష్పాలంకరణ మధ్య.. కొండపల్లి ఎడ్ల బండి సరసన చూడముచ్చటగా కనిపిస్తూ.. నవ్యాంధ్ర రాజధాని అమరావతి విశిష్టతలకు అద్దం పడుతోంది. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చిన్న కుటీరం సెల్ఫీ పాయింట్ ఎంతో ఆకర్షణీయంగా ఉంది.

కార్యక్రమానికి తరలివచ్చిన విద్యార్థులు, తల్లిదండ్రులు

నింగి కెగిరిన రంగుల బుడగలు: బాలోత్సవ్ పోటీలను ముఖ్య అతిథిగా పాల్గొన్న అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ రంగుల బుడగలను ఎగురవేసి ప్రారంభించారు. పోటీకొచ్చిన బాలల కేరింతల నడుమ బాలోత్సవ్ విజయ సూచికగా నింగికెగిరాయి. కార్యక్రమంలో ఏపీ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య కె.మధుమూర్తి, ఏపీఎస్ఆర్‌టీ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ వేమూరి రవికుమార్, వీవీఐటీ విశ్వవిద్యాలయ ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ ఛాన్సలర్ ఆచార్య రాంబాబు కొడాలి, మల్లికార్జునరెడ్డి, కె.గిరిబాబు తదితరులు పాల్గొన్నారు. ఇదే వేదికపై పిల్లల కోసం సులభ శైలిలో రూపొందించిన మహాభారతం పుస్తకాన్ని మండలి బుద్ధప్రసాద్ ఆవిష్కరించారు.

శాస్త్రీయ నృత్యం..

జానపద వేషధారణ

చిన్నారి అల్లూరి..

బాల భీముడు..

నయనాభినయం



స్వాగత తోరణం.. జ్ఞాపకం పదిలం

అంబేడ్కర్‌గా..

అందెల రవళులు.. అందాల చిత్రాలు.. పోటీలన్నీ సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాలుగా జరిగాయి. ★ ముద్దులొలికే బాలలు చిట్టి చేతులతో కుంచె చేతపట్టి తమ ఊహలకు రంగులద్దుతుంటే చూపరులు సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యారు. ★ తెలుగు పద్య పఠనం పోటీలో బాలల రాగయుక్త పద్య ఆలాపన తెలుగు మాధుర్యాన్ని చవిచూపించింది. ★ శాస్త్రీయ నృత్యం పోటీలకు కూచిపూడి, భరతనాట్యం రెండు శైలుల్లోనూ పోటీలు జరిగాయి. ★ తెలుగులోనే మాట్లాడదాం, వక్తృత్వం పోటీలకొచ్చిన చిన్నారులు మాట్లాడిన తీరు సామాజిక అంశాలైన పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిరోధంపై వారి అవగాహనను తెలియజేసింది. జానపద నృత్యాలు, గీతాలు ఉర్రూతలూగించాయి. కథా విశ్లేషణ, కథ చెపుతా వింటారా, లఘు చిత్ర విశ్లేషణలు బాలల ఊహాశక్తికి, వాక్చమత్కారానికి అద్దం పట్టాయి. ★ ఏకపాత్రాభినయాలు, మూకాభినయాలు అలరించాయి. మద్యపాన, ధూమపాన, మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా సంప్రదాయ వేషధారణలు చిన్నారుల్లో మన సంస్కృతిపై ఉన్న మక్కువను ప్రకటించాయి. ప్రతి పోటీకి సగటున వంద మంది పోటీదారులు కనిపించారు.

మరిన్ని చిత్రాలకు క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

అన్నం తినిపిస్తున్న అమ్మ

చిత్రం.. పర్యావరణ చైతన్యం

ఇప్పుడు భయం లేదు : లిషిత తెనాలి

మొదట్లో నాకు వేదిక ఎక్కాలంటే చాలా భయంగా ఉండేది. గత బాలోత్సవ్‌కు వచ్చాను. చిత్రలేఖనంలో విజేతగా నిలిచి బహుమతి అందుకున్నాను. ఇప్పుడు భయం లేకుండా ప్రదర్శన ఇస్తున్నాను. నన్ను చూసి మా చెల్లి లితీష కూడా వివిధ పోటీల్లో పాల్గొంటోంది. నేను జానపదం, శాస్త్రీయ నృత్యం, చిత్రలేఖనం, చెల్లి నృత్యంలో పాల్గొంటోంది..

పిల్లల ప్రపంచంలా ఉంది : శ్రీనందిని, లిపిక, మదనపల్లి

తొలిసారి వీవీఐటీయూ బాలోత్సవ్‌కు వచ్చాం. ఇది పిల్లల ప్రపంచంలా ఉంది. పోటీల్లో పాల్గొని విజేతగా నిలిచేందుకు చాలా కసరత్తు చేశాం. ఇటీవల పంజాబ్‌లో జాతీయ స్థాయిలో నిర్వహించిన కూచిపూడి నృత్య పోటీల్లో ఇచ్చిన ప్రదర్శనకు మాకు ప్రథమ బహుమతి దక్కింది. అదే స్ఫూర్తితో ఇక్కడ ప్రదర్శన ఇస్తాం.

అర్ధ నారీశ్వర నృత్యం

11న పొన్నూరులో పాస్‌పోర్ట్ మొబైల్‌వ్యాన్ శిబిరం

ఈనాడు, అమరావతి: ఈ నెల 11న పొన్నూరులో పాస్‌పోర్ట్ మొబైల్‌వ్యాన్ క్యాంప్ నిర్వహించనున్నట్లు ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం (విజయవాడ) తెలిపింది. అపాయింట్‌మెంట్స్ కావాల్సిన వారు.. పాస్‌పోర్ట్ ఇండియా వెబ్‌సైట్ https:///www.passportindia.gov.inలో నమోదు చేసుకోవాలి. 11న నిడుబ్రోలు జడ్పీ హైస్కూల్ వద్దకు రావాలని అధికారులు తెలిపారు.

రైతు శ్రేయస్సుకు ఎన్జీ రంగా విశేష కృషి

ఘనంగా 125వ జయంత్యుత్సవాలు

ఎన్జీరంగా రాసిన ఆధునిక రాజ్యాంగ సంస్థలు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు, వేదికపై ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, గల్లా మాధవి, మంత్రి అచ్చెన్నాయుడు, రైతు కుంచాల రామకృష్ణ, ఆచార్య ఎన్జీరంగా ట్రస్టీ రామినేని కిషోర్‌బాబు, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, తెనాలి శ్రావణ్‌కుమార్

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: దేశంలో రైతుల శ్రేయస్సు కోసం ఆచార్య ఎన్.జి.రంగా విశేషంగా కృషి చేశారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. రైతు బాంధవుడు, ప్రముఖ పార్లమెంటేరియన్ ఎన్జీ రంగా 125వ జయంత్యుత్సవాలు గుంటూరు సమీపంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాంఫాం ఆడిటోరియంలో నిడుబ్రోలు ఆచార్య ఎన్.జి.రంగా ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రంగా జీవితంతో పాటు రైతుల శ్రేయస్సు గురించి విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. శ్రీకాకుళం జిల్లాతో రంగాకు అనుబంధం ఉందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో రంగా ఓటమిపాలైనపుడు ఆయన శిష్యుడు సర్దార్ గౌతులచ్చన్న శ్రీకాకుళం ఎంపీ పదవికి రాజీనామా చేసి రంగాను గెలిపించి పార్లమెంటుకు పంపారని గుర్తు చేశారు. రంగా కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటికీ 1996లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు.. రంగా మరణానంతరం వ్యవసాయ విశ్వవిద్యాలయానికి రంగా పేరు పెట్టడంతో పాటు రాష్ట్ర విభజన తర్వాత కూడా ఆయన సొంత జిల్లాలో వర్సిటీ ఏర్పాటు చేసి గౌరవించారన్నారు. రైతు బాగుండాలని సీఎం చంద్రబాబు పరితపిస్తున్నారని తెలిపారు.

హాజరైన శాస్త్రవేత్తలు, రైతులు

పరిశోధనలతో ఖ్యాతి గడించాలి..

నరసరావుపేట ఎంపీ, తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ రంగా పేరుతో ఏర్పాటు చేసిన వర్సిటీలో శాస్త్రవేత్తలు పరిశోధనలతో జాతీయ స్థాయిలో ఖ్యాతి గడించాలని సూచించారు. ఏఐ పూర్తిగా వ్యవసాయ పనులు చేయలేదని, విద్యార్థులు దానిని కొనసాగించేలా చేయాలన్నారు. దాచేపల్లి మండలం భట్రుపాలెం గ్రామానికి వెళ్లినపుడు ఓ మహిళ తానంటే ఇష్టమని చెప్పగా.. ఎందుకని ప్రశ్నిస్తే.. మీరు బూతులు మాట్లాడడం లేదు. అవినీతికి పాల్పడడం లేదు. పార్లమెంట్ చర్చల్లో పాల్గొంటున్నారని చెప్పడం చూస్తుంటే.. రంగా చూపిన బాటలో నడుస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్, జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, రంగా ట్రస్ట్ ఛైర్మన్ రామినేని కిశోర్‌బాబు, కోశాధికారి లింగం కృష్ణ శంకర్, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్, బూర్ల రామాంజనేయులు, గల్లా మాధవి, నసీర్ అహ్మద్, ఆంగ్రూ పరిశోధన, విస్తరణ విభాగాల సంచాలకుడు పి.వి.సత్యనారాయణ, జి.శివనారాయణ, పీజీ కోర్సుల విభాగం డీన్ రామచంద్రరావు, లాంఫాం ఏడీఆర్ దుర్గాప్రసాద్, రంగా అభిమానులు, రైతులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. రంగా ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను సీఎం చంద్రబాబు పరిశీలించారు. రంగా మనవడు రామినేని ఫణిరాజుతో పాటు కుటుంబ సభ్యులను చంద్రబాబు సన్మానించి అభినందించారు. వారితో ఫొటోలు దిగారు.

ఆంగ్రూ వీసీ, రిజిస్ట్రార్‌లకు దక్కని చోటు.. ఎన్జీ రంగా వర్సిటీలో వివాదాల నేపథ్యంలో ఉపకులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మీదేవి, రిజిస్ట్రార్ ఎం.వి.రమణలను ఆడిటోరియం నుంచి అధికారులు వెనక్కి పంపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రొటోకాల్ బాధ్యతలు చూసే ఓ అధికారి వారిద్దరినీ పిలిచి ఆడిటోరియం నుంచి వెళ్లాలని సూచించగా.. వారు వెళ్లిపోవడం చర్చనీయాంశమైంది.

జయహో... మహిళల వన్డే ప్రపంచ కప్‌లో సత్తా చాటిన తెలుగు తేజం.. మహిళా క్రికెటర్ శ్రీచరణికి శుక్రవారం గన్నవరం విమానాశ్రయంలో అభిమానులు, ప్రజాప్రతినిధులు అపూర్వ స్వాగతం పలికారు.

పిల్లలు కులాసా.. తల్లులకు భరోసా..

జీజీహెచ్‌లోని పీడియాట్రిక్ విభాగంలో సేవల విస్తరణ

ఈనాడు, అమరావతి

జీజీహెచ్‌లోని పీడియాట్రిక్ విభాగంలో ఇప్పటివరకు ఉన్న ఇబ్బందులను పరిష్కరించే దిశగా అధికారులు దృష్టి పెట్టారు. సోమవారం నుంచి సేవల విస్తరణకు నడుం బిగించడంతో చిన్నారులకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి ఆస్కారం ఏర్పడుతుంది.

గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల ఆరు జిల్లాలకు వైద్యప్రదాయిని. రోజుకు 5వేల మంది వరకు చికిత్స పొందే ఇక్కడ.. చిన్నారుల వైద్యసేవల పరంగా చాలా కాలంగా ఇబ్బందులు ఉన్నాయి. ప్రధానంగా ఉన్న సామర్థ్యానికి, పెరుగుతున్న అవసరానికి మధ్య పొంతన లేకపోవడంతో సమస్య ఏర్పడింది. ఇప్పటివరకు మూడు యూనిట్లు మాత్రమే ఈ సేవలు అందిస్తుండగా.. ఒక్కో యూనిట్‌లో 32 పడకలకే వెసులుబాటు ఉంది. ఈ లెక్కన మొత్తం 100 మంది లోపే పసిపిల్లలు సేవలు పొందే పరిస్థితి. నిత్యం 200 మందికి పైగా చిన్నారులు చికిత్స కోసం వస్తున్న క్రమంలో వారిని సర్దుబాటు చేయడం అధికారులకు రోజూ సవాలుగానే ఉండేది. కొన్ని సందర్భాల్లో అత్యవసర వైద్యానికి వచ్చే చిన్నారులకు పడకలను కేటాయించడంలో తలనొప్పి ఎదురయ్యేది. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ఇటీవల డీఎంఈ దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన ఆరు యూనిట్లకు పెంచేందుకు సమ్మతించడంతో ఊరట లభించినట్లయింది.

జీజీహెచ్‌లోని పీడియాట్రిక్ విభాగంలో చిన్నారులు

10వ తేదీ నుంచే అమలు

జీజీహెచ్ పీడియాట్రిక్ విభాగంలో ఈ సోమవారం నుంచే ఆరు యూనిట్లలో వైద్యసేవలు అందించనున్నారు. తద్వారా 200 మంది చిన్నారులకు మెరుగైన చికిత్స అందడానికి అవకాశం ఏర్పడినట్లయింది. అయితే పెంచిన మూడు యూనిట్లలో ప్రస్తుతం ఉన్న వైద్యులు, సిబ్బందినే వినియోగించడానికి వెసులుబాటు కల్పించారు. అదనంగా ఇచ్చే విషయంలో దశలవారీగా పెంచేందుకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. భవిష్యత్తులో ఫ్యాకల్టీ పెరగడానికి మార్గం సుగమమైందని కొందరు అధికారులు 'ఈనాడు'కు తెలిపారు.

పుసులూరులో సీబీఐ సోదాలు

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు మండలం పుసులూరు గ్రామంలో సీబీఐ అధికారులు శుక్రవారం తనిఖీలు చేశారు. ఈ గ్రామానికి చెందిన శివనాగేశ్వరరావు బీహెచ్‌ఈఎల్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్నారు. వివరాల్లోకెళితే.. తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు ఉత్పత్తి సంస్థ పరిధిలోని కొత్తగూడెం థర్మల్ పవర్ ప్రాజెక్టులో బీహెచ్‌ఈఎల్ ఆధ్వర్యంలో 800 మెగావాట్ల యూనిట్ ఏర్పాటు పనులు చేపట్టారు. ఇందులో భాగంగా సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ హోదాలో శివనాగేశ్వరరావు 2015 నుంచి 2022 వరకు పనిచేశారు. ఈ క్రమంలో 2021 నుంచి 2022 మధ్యకాలంలో బీహెచ్‌ఈఎల్ పరిధిలో ఉప గుత్తేదారులుగా పని చేసిన వారికి సొమ్ము చెల్లింపుల్లో ఆయన అక్రమాలకు పాల్పడినట్లు ఫిర్యాదులు వెళ్లాయి. బీహెచ్‌ఈఎల్ నిఘా విభాగం విచారణ చేపట్టి మూడు సంస్థలకు అక్రమ చెల్లింపులు చేయడం, జీఎస్‌టీలో అవకతవకలకు పాల్పడినట్లు గుర్తించింది. ఆయన బ్యాంకు ఖాతాలో పలు అనుమానాస్పద లావాదేవీలు జరిగినట్లు గుర్తించి కేసును సీబీఐకి ఇచ్చారు. దీనిపై హైదరాబాద్‌లోని సీబీఐ పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో ఆయనతో పాటు అక్రమంగా సొమ్ము పొందిన మూడు సంస్థలపై కేసు నమోదుచేసి సీబీఐలోని ఏసీబీ విభాగం దర్యాప్తు చేస్తోంది. ఈకేసులో ఏ-1గా ఉన్న శివనాగేశ్వరరావు స్వగ్రామంలోని ఆయన తండ్రి శంకర్‌రావు ఇంట్లో సీబీఐ అధికారులు తనిఖీలు నిర్వహించారు. వీటిలో విజయవాడ నగరంలోని ఎస్‌బీఐలో పనిచేసే ఇద్దరు డిప్యూటీ మేనేజర్ స్థాయి అధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలాంటి వస్తువులు స్వాధీనం చేసుకోలేదని సీబీఐ అధికారులు శంకరరావుకు ఒక పత్రం ఇచ్చి వెళ్లారు.

పెనుమాకలో బీసీ బాలుర వసతిగృహం

మంత్రి లోకేశ్ చొరవతో వేగంగా పనులు

వసతి గృహం నమూనా

తాడేపల్లి, న్యూస్‌టుడే: విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ చొరవతో తాడేపల్లి మండలం పెనుమాకలో రూ.3.50 కోట్ల నిధులతో బీసీ బాలుర వసతిగృహాన్ని నిర్మిస్తున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో విద్యకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇప్పటికే గణపతినగర్‌లో బాలికల వసతిగృహ నిర్మాణం చేపట్టారు. దీంతోపాటు పెనుమాకలో మూడంతస్తులుగా అన్ని సౌకర్యాలతో బాలుర వసతిగృహం పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గతంలో ఉన్న భవనం ఇరుకుగా మారి విద్యార్థులు అసౌకర్యానికి గురవుతున్న విషయం మంత్రి లోకేశ్ దృష్టికి వెళ్లగా.. స్పందించిన ఆయన నూతన భవన నిర్మాణాలకు చొరవ తీసుకున్నారు. ఇక్కడ దాదాపు 150 మంది విద్యార్థులు ఉన్నారు. బీసీ బాలురు గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల నుంచి వచ్చి పెనుమాక వసతిగృహంలో ఉంటూ విద్యను అభ్యసిస్తున్నారు. వీరి కోసం 'రాడీకో ఖైతాన్ లిమిటెడ్' సీఎస్ఆర్ నిధులతో ఈ భవన నిర్మాణం జరుగుతోంది. వచ్చే విద్యాసంవత్సరంలోగా దీన్ని అందుబాటులోకి తీసుకురావాలని సంకల్పించారు. 'ప్రైడ్ ఆఫ్ మంగళగిరి'లో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో ఈ హాస్టల్ కూడా ఉంది.

(c) eenadu

రేషన్ మాఫియా కార్యకలాపాల వెనుక వైకాపా నేతలు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: రేషన్ మాఫియా కార్యకలాపాల వెనుక వైకాపా నేతల హస్తం ఉందని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి విమర్శించారు. గుంటూరులోని నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. 'దుష్పరిపాలన అంతమైనా.. దుష్ట మూలాలు ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో కొనసాగుతూనే ఉన్నాయి. వాటిని కూకటి వేళ్లతో పెకిలించి ప్రజాధనాన్ని కాపాడతాం. పశ్చిమ నియోజకవర్గంలో జరుగుతున్న రేషన్ మాఫియా వెనుక వైకాపా నాయకుల ప్రమేయం ఉంది. పేదలకు చెందాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించి.. దాని ద్వారా వచ్చే అక్రమ సంపాదన ద్వారా రాజకీయ కార్పొరేషన్ ఎన్నికల్లో ఖర్చు పెట్టేందుకు వైకాపా నేతలు సిద్ధమైన ప్రణాళికలు రూపొందిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి పశ్చిమలో కొత్త రేషన్ డూకాణం ఒక్కటీ కేటాయించలేదు. ఇప్పటికే గత ప్రభుత్వంలో ఉన్నవారే డీలర్లుగా కొనసాగుతున్నారు. వైకాపా ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకులకు మాత్రమే, నాలుగు షాపులను అప్పగించి దోచుకుంది. ఎండీయూ వాహనాలు తీసుకొచ్చి రేషన్ బియ్యం అక్రమ రవాణాకు వాడుకుంది. జీవీఎల్ తాను రేషన్ మాఫియా గురించి చేసిన వ్యాఖ్యల్ని వైకాపా మీడియా వక్రీకరించి ప్రభుత్వంపై బురద జల్లేందుకు ప్రయత్నిస్తుంది. వైకాపా నేతల ఆగడాలను సాగనివ్వం. రేషన్ మాఫియాలో వైకాపా నేతలు ఎవరెవరున్నారో.. త్వరలో అన్నీ బయటపెడతాం. అక్రమాలకు పాల్పడిన వైకాపా నాయకుల్ని, వారికి సహకరిస్తున్న అధికారులపై చట్టపరంగా ఉక్కుపాదం మోపుతాం. దోచుకున్న ప్రజాధనాన్ని రికవరీ చేసి జైలుకు పంపుతాం. పేదలకు అందాల్సిన ప్రతి పైసా, ప్రతి బియ్యపు గింజ వారికి చేరేలా చర్యలు తీసుకుంటాం'...అని స్పష్టం చేశారు.

ఈకేవైసీలో ఐదో స్థానం

ఆధార్ సవరణలో చివరి నుంచి నాలుగు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే

ప్రభుత్వ పథకాలు పొందుతున్న లబ్ధిదారుల ఆధార్ ఈకేవైసీ చేయించడంలో జిల్లా ఐదో స్థానంలో నిలిచింది. విద్యార్థుల ఆధార్ నమోదులో మాత్రం చివరి నుంచి నాలుగో స్థానంలో ఉంది. దాంతో జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల శాఖ అధికారి సీహెచ్.కృష్ణ ఆధార్ నమోదు ప్రక్రియను వేగవంతం చేసి ప్రగతి సాధించేందుకు గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి జిల్లాలోని 102 సంక్షేమ వసతి గృహాలు, 73 ప్రభుత్వ పాఠశాలలను మ్యాపింగ్ చేశారు. దీనివల్ల విద్యార్థులు ఉండే సమయాల్లో వసతి గృహాలు, పాఠశాలలకు వెళ్లి ఈకేవైసీతో పాటు ఆధార్ సవరణ కార్యక్రమాన్ని చేస్తున్నారు. గురువారం రాత్రి జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల శాఖ అధికారి కృష్ణ గుంటూరు బ్రాడీపేటలోని రెండు బీసీ సంక్షేమ వసతి వసతి గృహాలను సందర్శించి ఆధార్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. సచివాలయాల సిబ్బంది పనితీరును పరిశీలించారు. నగరంలోని సంక్షేమ వసతి గృహాల్లో చేరిన ఇతర జిల్లాల విద్యార్థుల ఆధార్ సవరణ చేయడంతో వారికి ప్రయోజనం కలిగింది.

- జిల్లాలో ప్రభుత్వ పథకాలు పొందుతున్న లబ్ధిదారులు: 2,29,451 మంది
- ఈకేవైసీని చేయించుకుంది: 21,314 మంది
- చేయించుకోవాల్సింది: 2,08,137 మంది

బ్రాడీపేటలోని బీసీ సంక్షేమ హాస్టల్‌లో ఆధార్ నమోదు ప్రక్రియ పరిశీలిస్తున్న జిల్లా అధికారి కృష్ణ

గతంలో బాలాధార్ తీసినా..

✤ బాలల్లో 05-15 సంవత్సరాలు, 15-17 సంవత్సరాలకు సంబంధించి బాల, బాలికలకు గతంలో బాలాధార్ తీశారు. ఇప్పుడు వారి వయసు పెరిగినందున పదేళ్ల తర్వాత ఆధార్ సవరణ ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం చేపట్టింది. వయసుకు తగినట్లు బాలల చేతి వేళ్లల్లో మార్పు వస్తున్నందున విధిగా మ్యాండేటరీ బయోమెట్రిక్ అప్‌డేషన్‌ని చేస్తున్నారు. దీని కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం కిట్లు సరఫరా చేసింది. ఆధార్ సెంటర్లలో మార్పులు, చేర్పులు చేసేందుకు మూడు, నాలుగు రోజుల ముందు దరఖాస్తు చేసుకుంటే స్లాటు ఇస్తారు. ఇది దీర్ఘకాలిక ప్రక్రియ. ఆలస్యం అవుతుంది. అదే గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ఈకేవైసీతో పాటు ఆధార్ సవరణ కార్యక్రమం నిమిషాల వ్యవధిలోనే చేస్తున్నారు.

✤ జిల్లాలో 63,255 మంది బాలలు ఉన్నారు. వీరిలో 2,675 మంది ఆధార్ సవరణ చేయించుకున్నారు. మరో 1,407 మంది విద్యార్థుల ఆధార్ నమోదు ప్రక్రియలో ఉంది.

ప్రగతి సాధించేందుకు ప్రణాళిక: ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా సంక్షేమ పథకాల లబ్ధిదారులకు ఈకేవైసీ, 5 నుంచి 17 సంవత్సరాల్లోపు చదువుకుంటున్న బాల, బాలికలకు ఆధార్ సవరణ పూర్తి స్థాయిలో చేయడమే లక్ష్యంగా సచివాలయాల సిబ్బందికి విధులు కేటాయించామని జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల శాఖ అధికారి సీహెచ్.కృష్ణ 'న్యూస్‌టుడే'కు తెలిపారు. ఈకేవైసీలో ముందంజలో ఉన్నామని. . విద్యార్థుల మ్యాండేటరీ బయోమెట్రిక్ అప్‌డేషన్ ప్రక్రియలో వెనుకబాటులో ఉండడంతో ప్రగతి సాధించేందుకు ప్రణాళిక రూపొందించామని వివరించారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
మాల కుల వధూవరులకు సువర్ణావకాశం
నేడు, రేపు మాల కుల వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి మాల కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు, రేపు (8 & 9 నవంబరు 2025) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు మీ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారా యాప్ ద్వారా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయడంకోసం వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

'నగదు వసూళ్లతో' 'అక్షయపాత్ర'కు సంబంధం లేదు

తాడేపల్లి, మంగళగిరి: తమ సంస్థ పేరుతో కొంతమంది వివిధ వర్గాల నుంచి నగదు వసూళ్లు చేస్తున్నట్లు తెలిసిందని, అలాంటి వాటితో 'అక్షయపాత్ర'కు ఎలాంటి సంబంధం లేదని అక్షయపాత్ర ఫౌండేషన్ మంగళగిరి అధ్యక్షుడు వంశీధరదాస శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నూజివీడు ట్రిపుల్ ఐటీ కళాశాల సంబంధించిన పనుల కోసం కొంతమంది వ్యక్తులు తమ ఫౌండేషన్ ద్వారా కాంట్రాక్టులు, సబ్ కాంట్రాక్టులు పొందినట్లు అసత్య ప్రచారం చేయడమే కాకుండా, వివిధ పార్టీలు, వర్గాల నుంచి నగదు వసూలు చేస్తున్నట్లు తెలిసిందన్నారు. ఇది మోసపూరిత కార్యకలాపాలని ఫౌండేషన్ బాధ్యత వహించదని, దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

రూ.10 వేలు ఇప్పించలేదని పీక కోశారు

తల్లి కళ్లెదుటే కుమారుడి దారుణ హత్య

వీరయ్య (పాత చిత్రం)

దుగ్గిరాల, న్యూస్‌టుడే: రూ.10 వేలు అప్పు ఇప్పించలేదని ఓ వ్యక్తిని వెంటపడి పట్టుకొని తల్లి కళ్లెదుటే హతమార్చిన సంఘటన దుగ్గిరాలలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. దుగ్గిరాల రజక కాలనీకి చెందిన నేలపు వీరబాబు అలియాస్ వీరయ్య(37) తాపీమేస్త్రి. ఆయనకు తల్లి రమణ, భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీరయ్య మద్యానికి బానిసై అప్పులు ఇప్పిస్తుంటాడు. కొద్దికాలం క్రితం అనారోగ్యం బారిన పడడంతో ఇంటి వద్ద ఉంటున్నాడు. ఆయన బంధువైన ఎన్.నవీన్ గుంటూరు శ్యామలానగర్‌లో నివాసం ఉంటూ ప్రతి ఆదివారం దుగ్గిరాల వచ్చి చేపల వ్యాపారం నిర్వహిస్తుంటాడు. ఈ నేపథ్యంలో నవీన్ రూ.10 వేలు అప్పుగా ఇప్పించాలని వీరయ్యను అడిగాడు.. అతడు ఒప్పుకోలేదు. దీంతో నవీన్ సాయంత్రం వీరయ్యతో గొడవకు దిగాడు. ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం ఏడు గంటల సమయంలో తల్లి రమణకు ఆరోగ్యం సరిగా లేకపోవడంతో వీరయ్య ఆటోఎక్కి వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా దాన్ని గమనించిన నవీన్ ఇంటి వద్దకు చేరుకున్న నవీన్, ఆతని బంధువైన ఆర్లతి గోపాలకృష్ణ...వీరయ్యతో గొడవ పడ్డారు. ఈ క్రమంలో ఇద్దరూ కలిసి కత్తితో వీరయ్య మెడ, చాతీ, కడుపు తదితర ప్రాంతాల్లో బలంగా పొడిచారు. స్థానికులు వారించే లోపే వీరయ్య అక్కడే కుప్పకూలిపోయాడు. నిందితులు పారిపోయారు. పోలీసులు క్షతగాత్రుడిని తెనాలి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. కళ్లెదుటే విగతజీవుడిగా మారిన కుమారుడిని చూసి వీరయ్య తల్లి, కుటుంబ సభ్యులు రోదించిన తీరు చూపరులను కలచివేసింది. నిందితులు ప్రస్తుతం పరారీలో ఉన్నారని, మరువారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటరవి తెలిపారు. మంగళగిరి సీఐ వీరాస్వామి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

ఉద్యోగులూ.. మనసు పెట్టి పనిచేయండి

శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావును ప్రశ్నిస్తున్న మంత్రి మనోహర్

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: మహిళా మండలి భవనంలో వారి ఆకాంక్షలు నెరవేర్చేలా ఉపాధినిచ్చే శిక్షణ కార్యక్రమాలు ఎక్కడని మంత్రి నాదెండ్ల మనోహర్ మెప్మా ఉద్యోగులను ప్రశ్నించారు. ఆయన శుక్రవారం పట్టణంలో పలుచోట్ల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మహిళా మండలి భవనానికి రాగా ముగ్గురు ఉద్యోగులే ఉన్నారు. మిగిలిన వారు గంట ఆలస్యంగా రాగా.. కొత్త గ్రూపులు, రుణాలు, రుణాల రికవరీ గురించి ఆయన అడిగిన ప్రశ్నలకు వారు బదులివ్వలేదు. చేసే పనిని మనసు పెట్టి చేయాలని వారికి సూచించారు. ఇదే భవనంలోని గ్రంథాలయాన్ని ఉద్యోగులు వినియోగించుకునేలా ప్రణాళిక తయారు చేయాలని.. బాలికోన్నత పాఠశాల విద్యార్థులు ఆసక్తి చూపిన పుస్తకాలు గ్రంథాలయంలో ఉంచాలని పాలనాధికారిని ఆదేశించారు. పట్టణంలోని పైకస్ పార్కులో అసంపూర్తి అభివృద్ధి పనులు ప్రారంభించకపోవడంపై పురపాలక అధికారులను ప్రశ్నించారు. సంక్రాంతి లోగా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆదేశాలతో నిర్మించిన అక్రమ కట్టడాలను పరిశీలించారు. ఐతేపల్లి పట్టణంలో 47 బ్లాకుల్లో ఆక్రమ కట్టడాలను గుర్తించి వాటిని నివేదిక పంపించి నిజాలు ఉన్నాయని పేర్కొన్నారు.

శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై చర్యలు..

ఏడో వార్డులోని పలుచోట్ల, బాలికోన్నత పాఠశాల వద్ద చెత్త తొలగించకుండా నిర్లక్ష్యం వహించిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావును విధుల నుంచి తొలగించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి (రెవెన్యూ సెక్షన్, తిరుపతి)
Roc.No.REV-1-TTD-47022(15)/2021, Dt: 06.11.2025

తిరుమల తిరుపతి దేవస్థానములు సంబంధించిన వ్యవసాయ భూమి గుంటూరు జిల్లా, దుగ్గిరాల మండలము, చిలువూరు గ్రామము నందలి విస్తీర్ణము ఎక.2.37 1/4 సెంట్లు గల సర్వే నెంబర్ 63/1A కలిగిన భూమిని కౌలుకి మూడు (03) సంవత్సరములకు నవంబర్-2025 నుంచి అక్టోబర్-2028 వరకు ఇవ్వడానికి కార్యనిర్వహణాధికారి గారు నిర్ణయించారు. ఆసక్తియున్నవారి నుంచి సీల్డు టెండర్ ఆహ్వానించడమైనది. టెండర్ సహిత వేలం తేది: 21.11.2025 @ 11:30 గం॥లకు స్థలము గ్రామ పంచాయతీ కార్యాలయము చిలువూరు గ్రామము నందు టెండర్ ఆహ్వానించడమైనది. వివరముల కొరకు తిరుమల తిరుపతి దేవస్థానములు అధికారిక వెబ్‌సైట్: https:www.tirumala.org లేదా ఫోన్ నెం.0877-2264246 పై సంప్రదించగలరు.

కార్యనిర్వహణాధికారి

TTD-40021/10/2025-PRO SEC (Adv.No:279), Dt: 07-11-2025

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD

మిడ్ కార్పొరేట్ బ్రాంచి - గుంటూరు
డి.నెం.10-1-1, 2వ ఫ్లోర్, 1వ లైను, సాంబశివపేట, నాజ్ సెంటర్, గుంటూరు-522001. ఫోన్: 0863-2222612 / 2222613,
Email: MCB.GUNTUR@indianbank.co.in

APPENDIX-IV-A [See Provision to rule 8(6) and/or 9(1)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు/లేదా 9(1) తో చదువుకునే నిబంధన క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఋణగ్రహీత: 1) మెస్సర్స్ అజంతా స్పిన్‌టెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఋణగ్రహీత కమ్ తనఖాదారు), 2) శ్రీ ఇప్పల శ్రీకాంత్ రెడ్డి (మేనేజింగ్ డైరెక్టర్ కమ్ గ్యారంటార్), 3) శ్రీ ఇప్పల దన రెడ్డి (డైరెక్టర్ కమ్ తనఖాదారు కమ్ హామీదారు), 4) శ్రీ దేవగిరి నారపరెడ్డి (డైరెక్టర్ కమ్ తనఖాదారు కమ్ హామీదారు), 5) శ్రీ చిర్రా కృష్ణారెడ్డి (డైరెక్టర్ కమ్ తనఖాదారు కమ్ హామీదారు), 6) శ్రీ ఇప్పల శశికాంత్ రెడ్డి (హామీదారు), 7) శ్రీమతి ఇప్పల పిచ్చమ్మ (తనఖాదారు కమ్ హామీదారు), 8) శ్రీమతి చిర్రా శిరీష (తనఖాదారు కమ్ హామీదారు) ల చేత సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, MCB గుంటూరు బ్రాంచికి తనఖా/ఛార్జ్‌గా వుంచిన దిగువ పేర్కొన్న స్థిరాస్తులను, **06.11.2025 తేదీనాటికి చెల్లించవలసిన మొత్తం బకాయిసొమ్ము రూ.40,28,06,614/- (అక్షరాల నలభై కోట్ల ఇరవై ఎనిమిది లక్షల ఆరు వేల ఆరు వందల పద్నాలుగు రూపాయలు)** ను మరియు తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఛార్జీలు, ఖర్చులు మొ॥ వసూలు నిమిత్తం **ఇండియన్ బ్యాంక్** (సెక్యూర్డ్ క్రెడిటార్) MCB **గుంటూరు** బ్రాంచి యొక్క అధీకృత అధికారి దిగువ పేర్కొన్న ఆస్తిని నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్నారు మరియు సదరు ఆస్తిని **ది.29.11.2025 తేదీన** "ఎక్కడ ఉన్నది అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అది" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" పద్ధతిపై సెక్యూర్డ్ క్రెడిటార్‌చే విక్రయించబడునని ఋణగ్రహీత(లు), హామీదారు(లు), డైరెక్టర్(లు), తనఖాదారు(లు) **కు** మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. **ఇ-వేలం విధానం ద్వారా విక్రయించడానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి:**

ఆస్తి యొక్క పూర్తి వివరములు

నరసరావుపేట ఆర్.డి., నరసరావుపేట సబ్ జిల్లా, అంకిరెడ్డిపాలెం గ్రామపంచాయతీ & గ్రామము, డి.నెం.781 నందు య॥ 9.23 సెంట్లలో **చిర్రా శిరీష పేరునగల** య॥ 0.79½ సెంట్ల విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** సంకటి నరసమ్మకు చెందిన య॥ 1.46½ సెంట్లు స్థలము; **దక్షిణం:** వణుకూరి నాగ రత్నంకు చెందిన స్థలము; **పడమర:** విప్పల బ్రహ్మారెడ్డికి చెందిన స్థలము; **ఉత్తరం:** సర్కారు డొంక.

ఆస్తిపై ఎన్‌కంబరెన్స్	బ్యాంక్‌కు తెలిసినంత వరకు ఏవిలేవు
రిజర్వు ధర (రూ.)	**రూ.2,89,77,750/- (రెండు కోట్ల ఎనభై తొమ్మిది లక్షల డెబ్బై ఏడు వేల ఏడు వందల యాభై రూపాయలు)**
బయానా మొత్తం	**రూ.28,97,775/- (ఇరవై ఎనిమిది లక్షల తొంభై ఏడు వేల ఏడు వందల డెబ్బై ఐదు రూపాయలు)**
బిడ్ పెంపుదల మొత్తం	రూ.1,00,000/- (అక్షరాల ఒక లక్ష రూపాయలు)
ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం	**తేది: 29.11.2025, సమయం: ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు**
ఆస్తి ఐడి నెం.	**IDIB6091765801B**

బిడ్డర్లు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్** వెబ్‌సైట్ **(https://baanknet.com)** ను సదర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి **PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్** హెల్ప్‌డెస్క్ నెంబర్ 8291220220, **email ID: support.baanknet@psballiance.com** కు మరియు సర్వీస్ ప్రొవైడర్స్ హెల్ప్‌డెస్క్‌లో లభించే ఇతర హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ చేయండి **PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్‌తో** రిజిస్ట్రేషన్ స్థితి కోసం మరియు EMD స్థితి కోసం దయచేసి **support.baanknet@psballiance.com** ను సంప్రదించండి. ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతులకోసం దయచేసి **https://baanknet.com** ను సందర్శించండి. ఈ పోర్టల్‌కు సంబంధించిన స్పష్టీకరణల కోసం, దయచేసి హెల్ప్‌లైన్ నెంబర్ 8291220220ను సంప్రదించండి. **https://baanknet.com** వెబ్‌సైట్స్‌లో ఆస్తి కోసం పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు శోధించవలసినదిగా సలహా ఇవ్వడమైనది. **మరిన్ని వివరాలకు సంప్రదించదవలసిన వ్యక్తులు: 1) బి.సంతోష్ కుమార్ (బ్రాంచ్ మేనేజర్), మొబైల్: 9666433321.**

తేది: 07-11-2025, ప్రదేశం: గుంటూరు **సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్**

వాటర్‌షెడ్ మహోత్సవ్ ఏర్పాట్ల పరిశీలన

ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: గుంటూరు రూరల్ మండలం వెంగళాయపాలెంలో ఈ నెల 10, 11 తేదీల్లో జరుగనున్న వాటర్‌షెడ్ మహోత్సవ్ ఏర్పాట్లను కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా శుక్రవారం పరిశీలించారు. రెండు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో ఈనెల 10న గుంటూరులోని ఐటీసీ హోటల్‌లో కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ఈనెల 11న కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్స్ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన 130 మంది ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ మేరకు కలెక్టర్ తమీమ్ అన్సారియా ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జడ్పీ సీఈవో వి.జ్యోతి బసు, డ్వామా పీడీ వి.శంకర్, తహసీల్దార్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయ ముఠా అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ అరవింద్, సీఐ సత్యనారాయణ, ఎస్సై రాంబాబు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: గంజాయి విక్రయిస్తున్న ముఠాను నగరంపాలెం పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం నగరంపాలెం పోలీస్‌స్టేషన్‌లో నిందితుల వివరాలను డీఎస్పీ అరవింద్ వెల్లడించారు. జిల్లా పరిషత్ కార్యాలయం క్వార్టర్స్ వెనుక ఖాళీ స్థలంలో గంజాయి విక్రయిస్తున్నారనే సమాచారంతో గురువారం రాత్రి సీఐ సత్యనారాయణ, ఎస్సై రాంబాబు తమ సిబ్బందితో ఆకస్మిక దాడులు నిర్వహించారు. అక్కడ తొమ్మిది మంది గంజాయి తీసుకుంటూ పోలీసులను చూసి పారిపోతుండగా వెంటపడి ఏడుగురిని అరెస్టు చేశారు. వారిలో ఒకరు మైనర్. వారి వద్ద నుంచి 3 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు పట్టుకున్నవారిలో కొండా వెంకటప్పయ్యకాలనీకి చెందిన మందా ఆదాం, షేక్‌గౌస్ బాషా, వేముల నందు, ఏటీ అగ్రహారానికి చెందిన రెడ్డి జెమిని రామ్, శ్రీనివాసరావుపేటకు చెందిన షేక్ అబ్దుల్ రఫీ, చుట్టుగుంటకు చెందిన గుంపు ధరణికుమార్ ఉన్నారు. మందా దావీదు, నిమ్మకాయల ఏసుబాబు పరారీలో ఉన్నారు, వారి కోసం గాలిస్తున్నామని చెప్పారు. మందా దావీదుపై 24 కేసులు, షేక్ గౌస్‌బాషాపై 13 కేసులు ఉన్నాయని, వారిద్దరిని పీడీ చట్టం కింద అరెస్టు చేసి జైలుకు పంపించినా మార్పురాలేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ చెప్పారు. నిందితులను పట్టుకోవడంతో ప్రతిభ కనబర్చిన సీఐ, ఎస్సైలతో పాటు హెచ్‌సీ ప్రసాద్, దాసు, కానిస్టేబుళ్లు శ్రీనివాసరావు, ఉదయ్‌చాంద్, గంగరాజులను ఎస్పీ వకుల్ జిందాల్, డీఎస్పీ అరవింద్ అభినందించారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FOR SALE

నరసరావుపేట, Prime ఏరియా రన్నింగ్‌లో ఉన్న కిడ్స్ క్లాత్ & టాయ్స్ షాపు మెటీరియల్, గుడ్‌విల్‌తో సహా అమ్మకానికి కలదు. 91118 79555.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీనివాస గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 9553786677/9640496677.

REAL ESTATE

GENERAL

CRDA అప్రూవ్డ్‌తో గుంటూరు అమరావతి, విజయవాడ గేటెడ్ కమ్యూనిటి ఓపెన్ ప్లాట్స్, ఇండిపెండెంట్ హౌసెస్ బ్యాంక్‌లోన్ కలదు. ✆ 83176 90776.

ఇల్లు, ఇళ్ళ స్థలాలు, పొలాలు, రాజధానిలో ప్లాట్స్, అపార్ట్‌మెంట్స్‌లో ఫ్లాట్స్ అమ్మాలన్నా కొనాలన్నా సంప్రదించగలరు. పవన్ చంద్ కన్సల్టెన్సీ, గుంటూరు. 89780 56257.

FLAT FOR SALE

GENERAL

Lakshmi Apartments, 860 Sft, Ground Floor, Flat No.7, Commercial Purpose Flat for Sale. Opp- Nuha Hospital, Old Bank Road, Kothapet, Guntur, AP. Contact Ph: 7662898989.

LAND FOR SALE

GENERAL

మెగా అవకాడో ఫామ్‌ల్యాండ్ 11సెంట్లు 6లక్షలు. 5వ సం॥- 40 సం॥వరకు ఏటా 2-5 లక్షల ఆదాయం. 5ఎకరాల క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్ ✆ 9398621767.

PLOT FOR SALE

GENERAL

వినుకొండ 133 గజాలు ఇంటి స్థలం కేవలం 99,999/- మాత్రమే. (2.75 సెంట్లు) Spot Registration. Cont: 7989476799.

TO LET

గుంటూరు బ్రాడీపేట 6/14 మౌర్యఎమరాల్డ్ అపార్ట్‌మెంట్ 5th ఫ్లోర్ 2250Sft, తూర్పుఫేసింగ్ పర్నిచర్, కారుపార్కింగ్‌తో అద్దెకి ఇవ్వబడును. 63011 15308.

JOBS

WANTED Hindi Teacher for High School. C.R English Medium School, Guntur. Contact: 9948999838.

We are hiring! Looking for freshers and expr professionals to join think abroad. 70958 86886/ 89779 11172.

Wanted "Experienced Typists" For Advocate's Office at Guntur. with Legal Knowledge. ✆: 98663 04725 & 99493 98737.

off Asst. Male 35Y. MS Off/ Excel/ Bank/ Exp-7Year. Field Staff -2 Exp 10Yrs 9.30 AM-9PM. Sal:18K, Arundelpet, Guntur. 9948084005.

WANTED HDFC BANK కొరకు మంగళగిరి పరిసర ప్రాంతాల నందు పనిచేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. DRA సర్టిఫికేట్ కలిగినవారికి తొలి ప్రాధాన్యత. వెంటనే సంప్రదించండి. లలితా ఫైనాన్స్ లింక్స్ కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, విజయవాడ. ✆9381936093

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు SR Construction Site Incharges గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 35,000/- నుండి 45,000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: Civil Diploma మరియు Civil Engineering. వయస్సు: 30 సంవత్సరముల పైన ఉండవలెను. వివరముల కొరకు సంప్రదించగలరు. ఫోన్: 8978480429.

గుంటూరు చౌడవరంలో వెంచర్లకు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. 12H డ్యూటి 14 వేలు వయస్సు: 20-50Y. ✆ 85209 77729, 85209 77759.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు Computer Operator గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 12000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: Any Degree, 55 WPH Typing Speed, MS Office Skills, వయస్సు: 22 సంవత్సరముల పైన ఉండవలెను. వివరములకు సంప్ర॥ 8978480429.

ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ గుంటూరులో పనిచేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సొంత టూవీలర్ తప్పనిసరి. జీ:15 వేలు+పెట్రోలు అలవెన్సు. ✆ 86396 34367.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడులో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

నీటి నమూనాల పరీక్ష ఫలితాలు కొలిక్కి

ఈనాడు, అమరావతి: ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో విద్యార్థుల అస్వస్థతకు సంబంధించిన కారణాలను కనుగొనేందుకు ప్రత్యేక కమిటీ ముమ్మర విచారణ చేస్తోంది. గురువారం క్షేత్ర స్థాయికి వెళ్లి తనిఖీలు చేపట్టిన సదరు అధికారులు.. నీరు, ఆహార నమూనాలను సేకరించి పరీక్షలకు పంపడం తెలిసిందే. ఇందులో సోషల్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఎస్‌పీఎం) విభాగం ఉన్నత స్థాయి ఆదేశాల మేరకు గుంటూరు ప్రాంతీయ ప్రయోగశాల బృందం 12 నీటి నమూనాలు సేకరించి పరీక్షిస్తున్నారు. వీటిని కల్చర్ చేస్తుండడంతో ఈ వివరాలు పక్కాగా రావడానికి 48 గంటలు సమయం పడుతుందని సమాచారం. శుక్రవారం మరో 3 నమూనాలు సేకరించారు. గుంటూరు ఆర్‌డబ్ల్యూఎస్ విభాగం నుంచి నిపుణుల బృందం 10కి పైగా నమూనాలను సేకరించినట్లు విశ్వసనీయవర్గాలు స్పష్టం చేస్తున్నాయి. వీరు నిర్వహించిన రసాయనిక పరీక్షల్లో పీహెచ్ విలువ అసిటిక్ కండిషన్‌లో ఉందని.. మిగిలిన అన్ని అంశాలు సాధారణ స్థాయిలోనే ఉన్నట్లు గుర్తించారని తెలిసింది. బ్యాక్టీరియా ఆనవాళ్ల నిర్ధారణ కోసం ఇక్కడా బయలాజికల్ పరీక్షలు చేపట్టగా.. ఈ ఫలితాలు రావడానికి 48 గంటల సమయం పట్టనుంది. మెస్‌ల నుంచి ఆహార, నిత్యావసరాల నమూనాలనూ పరీక్షలకు పంపగా.. ఈ ఫలితాలు వెల్లడి కావాల్సి ఉంది. అస్వస్థతకు గురవడానికి కలుషిత ఆహారమే కారణమంటూ విద్యార్థులు ఆరోపిస్తున్న నేపథ్యంలో ఆ పరీక్ష ఫలితాల నివేదికలు కీలకం కానున్నాయి. వాటి ఆధారంగానే ప్రత్యేక విచారణ కమిటీ కలెక్టర్‌కు నివేదిక అందించాల్సి ఉంటుంది.

94 వాహనాలపై కేసుల నమోదు

ట్రావెల్స్ బస్సు డ్రైవర్‌కు అధికారులు శ్వాస పరీక్షలు

గుంటూరు నేరవార్తలు: రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్న దృష్ట్యా డీజీపీ హరీష్‌కుమార్‌గుప్తా ఆదేశాలతో ఎస్పీ వకుల్ జిందాల్ ఆధ్వర్యంలో జిల్లాలో పోలీసులు, రవాణా శాఖ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. జిల్లాలోని ఏడు ప్రాంతాల్లో గురువారం రాత్రి 6 నుంచి అర్ధరాత్రి 12 వరకు, శుక్రవారం వేకువజాము 4 నుంచి ఉదయం 6 గంటల వరకు వాహనాలు తనిఖీలు నిర్వహించారు. కాజా టోల్‌ప్లాజా, తాడికొండ అడ్డరోడ్డు, పేరేచర్ల జంక్షన్, నారాకోడూరు కూడలి, నందివెలుగు అడ్డరోడ్డు, గుంటూరు వాసవీక్లాత్ మార్కెట్ కూడలి, చుట్టుగుంట వద్ద తనిఖీలు చేశారు. ట్రావెల్స్ బస్సులు, లారీలు, ట్రాక్టర్లు ఇతర వాహనాల డ్రైవర్లకు శ్వాసపరీక్షలు, వాహనాల సామర్థ్యం, వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సు, మితిమీరిన వేగం, చరవాణిలో మాట్లాడుతూ, మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై 94 కేసులు నమోదు చేసి రూ.7,79,720 జరిమానా విధించారు. భద్రతా ప్రమాణాలు పాటించని రెండు ప్రైవేటు బస్సులు, డ్రైవింగ్ లైసెన్సు లేకుండా నడుపుతున్న అంబులెన్స్‌లను సీజ్ చేశారు.

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)



వచ్చిన బస్తాలు:	38,186
అమ్మకాలు:	45,026
నిల్వలు:	6,564

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ.ల్లో)

334	10,000-16,000
నంబర్ 5	10,000-14,300
273	10,500-14,200
341	10,000-16,800

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-15,700
బాడిగ	10,500-16,700
దేవనూరు డీలక్స్	10,000-15,700
ఆర్మూర్	10,000-13,500

ఏసీ కామన్ వెరైటీ

334	10,500-16,000
నంబర్ 5	10,000-14,500
341	10,000-17,000
4884	11,000-14,000
సూపర్ 10	11,000-13,800

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-15,500
బాడిగ	10,000-16,300
దేవనూరు డీలక్స్	10,500-15,500
తాలు	5,300-8,700

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

సంక్షోభంలో పెట్టుబడిదారీ వ్యవస్థ

నెహ్రూనగర్ (గుంటూరు), న్యూస్‌టుడే: ప్రపంచంలోని అనేక దేశాల్లో పెట్టుబడిదారీ వ్యవస్థ కూలిపోతోందని, అందుకే యువత, విద్యార్థులు సోషలిజం వైపు దృష్టి సారిస్తున్నారని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. సోవియట్ విప్లవ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో 'పెట్టుబడిదారీ విధానం-భవిష్యత్తు' అనే అంశంపై సభ నిర్వహించారు. జిల్లా కార్యదర్శి నేతాజీ అధ్యక్షత వహించారు. బీవీ రాఘవులు మాట్లాడుతూ.. ప్రపంచంలోని వివిధ దేశాల్లో సోషలిజాన్ని నాశనం చేయడానికి అమెరికా తరచూ కుట్రలు చేస్తోందన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేయలేకపోతోందన్నారు. వృద్ధిరేటు 4శాతం నుంచి ఒక శాతానికి పడిపోయిందని తెలిపారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వల్ల 300 ఉద్యోగాలు మాత్రమే వస్తాయని చెప్పారు. ఉచితంగా 800 ఎకరాల భూములు పొంది గూగుల్ తన వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడం తప్ప ప్రజలకు ఉద్యోగాలు కల్పించడం లేదన్నారు. అదే విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ వల్ల 30వేల మందికి ఉద్యోగాలు వచ్చాయని చెప్పారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వల్ల విద్యుత్తు వినియోగం, నీటి సరఫరా భారీగా కేటాయించాల్సి వస్తుందని, తద్వారా అక్కడి ప్రజలకు ఇబ్బందులు తప్పవన్నారు. ప్రజలకు డాలర్‌పై నమ్మకం పోయిందని, అందువల్లే ప్రజలు బంగారం కొంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు, నాయకులు పాశం రామారావు, ఈమని అప్పారావు, నళినీకాంత్, భావనారాయణ, అరుణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, వేదికపై లక్ష్మణరావు, బాబూరావు, నేతాజీ, రామారావు

91.9FM Vijayawada
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్‌ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 108, రిటైల్ ధర - 135, చికెన్ విత్‌స్కిన్ - 196, చికెన్ స్కిన్‌లెస్ - 223.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -106 రిటైల్ ధర 133 చికెన్ విత్ స్కిన్ - 193, చికెన్ స్కిన్‌లెస్ - 219. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 121, 129, 140 చికెన్ విత్ స్కిన్ - 228 చికెన్ స్కిన్‌లెస్ - 238.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 600 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.95/-.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

తెనాలి

•తెనాలి •పొన్నూరు

రోడ్ల నిర్మాణానికి రూ.36 కోట్ల నిధుల మంజూరు

మాట్లాడుతున్న మంత్రి మనోహర్

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: తెనాలి నియోజకవర్గం పరిధిలోని పంచాయతీరాజ్ విభాగానికి చెందిన బీటీ, డొంక రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఇటీవల ప్రతిపాదనలు పంపగా రూ.36 కోట్లు మంజూరయ్యాయని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఆయన శుక్రవారం తెనాలిలో వివరాలు వెల్లడించారు.

ఆదాయం ప్రాతిపదికన...

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని స్వయం సహాయ సంఘాల సభ్యులతో తడి, పొడి చెత్త సేకరణ పనులు నమూనాగా కొన్ని వార్డుల్లో చేయించనున్నట్లు మంత్రి మనోహర్ పేర్కొన్నారు. ఆయన శుక్రవారం తెనాలిలో మాట్లాడారు. ఈ పని పట్ల ఆసక్తి ఉన్న వారితో చేయించడంతో పాటు, వారికి కొంత ఆదాయం వచ్చేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వివరించారు. నిధులు పురపాలక సంఘం నుంచి అందించనున్నట్లు తెలిపారు. దీనిని విజయవంతం చేసుకుని 40 వార్డుల్లోనూ చేపట్టనున్నట్లు వివరించారు. ఉత్పత్తులు తయారు చేసి అమ్మకాల ద్వారా ఆదాయం గడిస్తున్న తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాకు చెందిన సంధ్యాను ఈ నెల 25న తెనాలికి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. తెనాలి ఎస్‌హెచ్‌జీ సభ్యులు ఉత్పత్తులు తయారు చేసి అమ్మకాలు జరిపి ఆదాయం గడించేందుకు ఆమె సలహాలు, సూచనలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.

నిత్యావసర సరకుల పంపిణీ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఆర్‌ఈఐ అండ్ ఫీడ్ మై పీపుల్ సంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో పేదలకు నిత్యావసర సరకులు అందించారు. గడ్డం సాధుథామస్, జూనియర్ తేజ థామస్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి మల్లవరపు విజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)

అత్యధికం: 1200
అత్యల్పం: 600
సగటు: 900

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట

క్షేత్రస్థాయిలో అందుబాటులోకి ర్యాపిడ్ కిట్లు

కొల్లిపర, న్యూస్‌టుడే: బియ్యం అక్రమ రవాణాకు తెరపడనుంది. రేషన్ బియ్యం గుర్తించేందుకు ర్యాపిడ్ కిట్లను క్షేత్రస్థాయిలో అధికారులకు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింది. కూటమి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు అక్రమార్కుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాయి. క్యూఆర్ కోడ్‌తో రైస్‌కార్డుల పంపిణీ, ఆధునిక ఈపాస్ యంత్రాలు, ఈ-పౌరసరఫరాల యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. లబ్ధిదారులకు ఇచ్చే రసీదులో రాయితీ వివరాలను పొందుపరుస్తోంది. ర్యాపిడ్ కిట్లతో అక్రమ బియ్యం గుట్టును రట్టు చేసేందుకు సంసిద్ధంగా ఉంది. నియోజకవర్గంలో లబ్ధిదారుల వివరాలు.

కిట్టును చూపుతున్న తహసీల్దార్ సిద్ధార్థ

మండలం	దుకాణాలు	లబ్ధిదారులు
తెనాలి	64	6326
తెనాలి రూరల్	46	59151
కొల్లిపర	46	18389

ప్రతి వంద గింజలకు...

రేషన్ బియ్యంలో ప్రతి వంద బియ్యపు గింజలకు (ఐరన్, బీ12, ఫోలిక్ యాసిడ్ పోషకాలు ఉన్న) ఒక బియ్యపు గింజను కలుపుతారు. సాధారణ బియ్యంలో ఈ ప్రత్యేకత ఉండదు. నల్లబజారులో పట్టుబడిన బియ్యం చిన్నపాటి ట్రేలోకి 50 గ్రాములు తీసుకుంటారు. కిట్టులోని రసాయన ద్రావణాలను (స్ప్రే) పిచికారీ చేస్తారు. తడిసిన బియ్యం ముదురు ఎరుపు రంగులోకి మారితే రేషన్ బియ్యంగా గుర్తిస్తారు.

క్యూఆర్ కోడ్, ఆన్‌లైన్ రసీదు..

నూతన రైస్‌కార్డుపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే లబ్ధిదారుల వివరాలు తేటతెల్లమవుతాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తున్న రాయితీ వివరాలు స్పష్టంగా కనిపిస్తాయి. రైస్ మిల్లర్లకు ప్రతి కిలో బియ్యానికి ప్రభుత్వం రూ.41.73 చెల్లిస్తోంది.

నిమిషాల్లో నిగ్గు తేల్చేస్తుంది

నల్లబజారులో పట్టుబడిన బియ్యం నమూనాలను గతంలో డీఎం కార్యాలయంలోని ప్రయోగశాలకు పంపాల్సి వచ్చేది. పరీక్షల అనంతరం నివేదికల జారీలో జాప్యం చోటుచేసుకునేది. ఈ క్రమంలో కొందరు అక్రమార్కులు తప్పించుకునేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ర్యాపిడ్ కిట్టు వినియోగంతో చౌక బియ్యంగా గుర్తిస్తే నిమిషాల్లో కేసు నమోదు చేస్తాం.

- సిద్ధార్థ, తహసీల్దార్ కొల్లిపర

క్యాన్సర్‌పై అవగాహన పెంచుకోండి

తెనాలి(కొత్తపేట): సకాలంలో క్యాన్సర్ చికిత్స చేయించకపోవడంతో మూడొంతుల మంది ప్రాణాలు కోల్పోతున్నట్లు డాక్టర్ వేముల ప్రియాంక పేర్కొన్నారు. ఆమె శుక్రవారం నందులపేట యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించిన క్యాన్సర్‌పై అవగాహన ప్రదర్శనలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోని సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

తెనాలి టౌన్: లైన్ల నిర్వహణ పనుల నిమిత్తం ఈ నెల 8న శనివారం తెనాలి పట్టణంలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ అశోక్‌కుమార్ శుక్రవారం తెలిపారు.

8, 9 తేదీల్లో చిన్నారులకు పోటీలు

తెనాలి టౌన్: వెస్ట్‌బెర్రీ పాఠశాల ఆధ్వర్యంలో ఈ నెల 8, 9 తేదీల్లో తెనాలి లిటిల్ ఐడల్స్-2025 పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రతినిధులు శుక్రవారం తెలిపారు. 3 నుంచి 7 సంవత్సరాల చిన్నారులు వివిధ పోటీల్లో పాల్గొనవచ్చని వివరించారు.

ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయాలి

చేబ్రోలు, న్యూస్‌టుడే: రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయాలని తహసీల్దార్ శ్రీనివాసశర్మ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రెవెన్యూ, వ్యవసాయశాఖ సిబ్బందికి ధాన్యం కొనుగోలుపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ తేమ శాతంపై రైతులకు గ్రామాల్లో ఇప్పటి నుంచే అవగాహన కల్పించాలని కోరారు. కొనుగోలుకు అవసరమైన గోతాలను ముందుగానే రైతు సేవా కేంద్రాలకు తెప్పించుకోవాలని, ధాన్యం తరలించే వాహనాలకు జీపీఎస్ పరికరం అమర్చాలని చెప్పారు. ఎంపీడీవో ఊహారాణి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? పొన్నూరు పట్టణ పరిధిలోని 1వ వార్డులో రహదారిపై ఏర్పడిన గొయ్యి ప్రమాదకరంగా మారింది. ఆ మార్గంలో రాకపోకలు సాగించాలంటే ఇబ్బందిగా ఉంది. - పి.నాగరాజు, 1వ వార్డు. ✔ గొయ్యికి మరమ్మతులు చేసే విధంగా చర్యలు తీసుకుంటాం. - షేక్ హసీనా, సహాయ ఇంజినీరు. సమస్య: పాత పొన్నూరులోని మురుగు నీటి కాలువలో వ్యర్థాలు పేరుకున్నాయి.- ఎస్. శ్రీనివాస్, పాత పొన్నూరు. డి.రామయ్య, 20వ వార్డు. ✔ వ్యర్థాలను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటాం. - శ్రీనివాసులు, ప్రజారోగ్యశాఖాధికారి. ? తెనాలి పట్టణ ఐతానగర్ 40వ వార్డులో నివాస గృహాల మధ్య నిర్మాణం లేని ఖాళీ స్థలం ఇటీవల కురిసిన వర్షాలకు చెరువుగా మారింది. పాములు, పురుగులు బయటకు వస్తున్నాయి. - స్థానికులు, ఐతానగర్. ✔సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - రామకృష్ణనాయుడు, మున్సిపల్ కమిషనర్

స్పందనకు వందనం

పట్టణ పరిధిలోని 20వ వార్డు శివారులో చెత్త పేరుకుందని అందిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించారు. కార్మికులతో చెత్తను తీయించారు. ◆ 5వ వార్డులో పాడైపోయిన వీధి దీపాన్ని బాగు చేశారు. ◆ తెనాలి రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ మార్గంలోని ప్రధాన కాలువలు పూడికతో నిండిపోయాయని అందిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించారు. పూడికలు తొలగింపజేశారు.

- న్యూస్‌టుడే, పొన్నూరు, తెనాలి టౌన్

నలుగురు ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని 36వ వార్డు సచివాలయంలోని ఉద్యోగులు నలుగురు బయోమెట్రిక్, ఈకేవైసీ, మన మిత్ర సర్వే కోసం గురువారం వార్డు ప్రజల వద్దకు వెళ్లారు. ఇదే సమయంలో కమిషనర్ రామఅప్పలనాయుడు ఆ సచివాలయం వద్దకు వెళ్లి తాళం వేసి ఉండడం చూసి ఉద్యోగులతో చరవాణిలో మాట్లాడారు. ఒక్కరు కూడా లేకుండా ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. శుక్రవారం వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

9న క్షత్రియ యాదవ రాజుల వనసమారాధన

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఈ నెల 9వ తేదీ ఆదివారం తెనాలి మార్కెట్ యార్డులో క్షత్రియ యాదవ రాజుల కార్తిక వనసమారాధన నిర్వహిస్తున్నట్లు కమిటీ ప్రతినిధులు శుక్రవారం తెలిపారు. బోడె రామచంద్ర యాదవ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని.. ఉదయం 11 గంటలకు తెనాలి వైకుంఠపురం దేవస్థానం నుంచి యార్డు వరకు భారీ ప్రదర్శన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

పొన్నూరు, న్యూస్‌టుడే: వచ్చే నెల 13న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రుక్మిణి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ పరిధి సాంబశివ నగర్‌లోని పొన్నూరు సివిల్ కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ సభ్యులు, బ్యాంకు అధికారులతో జాతీయ లోక్‌అదాలత్‌పై ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జడ్జి మాట్లాడుతూ.. లోక్‌అదాలత్ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, బ్యాంకు అధికారులు పాల్గొని ఎక్కువ కేసులు రాజీ మార్గం ద్వారా పరిష్కరించే ప్రక్రియలో భాగస్వాములు కావాలని సూచించారు. ఇరు వర్గాలు సులభతరంగా కేసులు రాజీ చేసుకోవచ్చని తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజీ సాహెబ్, న్యాయవాదులు, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.


ప్రసంగిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి రుక్మిణి

మహా ధర్నా విజయవంతం చేయండి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడి యత్నాన్ని ఖండిస్తూ ఈ నెల 20న దిల్లీలో నిర్వహించనున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని ఎంఆర్‌పీఎస్ నాయకుడు ఉసురుపాటి బ్రహ్మయ్య కోరారు. పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇప్పటి వరకు నిందితుడిపై ఎలాంటి చర్యలు లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర సహ సమన్వయకర్తగా ఉన్నం ధర్మారావును నియమిస్తున్నట్లు ప్రకటించారు. నాగరాజు, విజయ్‌కుమార్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉసురుపాటి బ్రహ్మయ్య, నాయకులు

ఆచార్య ఎన్జీ రంగా అడుగుజాడల్లో పయనిద్దాం

పొన్నూరు, న్యూస్‌టుడే: మాజీ పార్లమెంటు సభ్యులు, రైతు బాంధవుడు ఆచార్య ఎన్జీ రంగా అడుగుజాడల్లో పయనిద్దాం అని ఆచార్య ఎన్జీ రంగా ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు రామినేని కోటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం జయంతి సందర్భంగా పొన్నూరులోని ఆయన విగ్రహానికి, సమాధి వద్ద కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కోటేశ్వరరావు మాట్లాడుతూ.. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై రంగా అనేక పోరాటాలు చేశారని కొనియాడారు. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని నేటి యువత రైతులను ఆదుకునే ముందడుగు వేయాలని కోరారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్జీ రంగా సమాధి వద్ద నివాళులర్పిస్తున్న కుటుంబ సభ్యులు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: ఆచార్య దివంగత ఎన్జీ రంగా దేశానికి చేసిన సేవలు ఎనలేనివని రైతు సంఘాల నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం ఐతానగర్‌లో నిర్వహించిన ఆచార్య ఎన్జీ రంగా జయంతిలో పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. నాయకులు ఈదర పూర్ణచంద్, ములకా శివసాంబిరెడ్డి, కన్నెగంటి మురళి, మేకల చిట్టిబాబు పాల్గొన్నారు.

ఐతనగర్‌లో...

వాడవాడలా వందేమాతరం

కొల్లిపరలో..

మున్సిపల్ అధికారులు, ఉద్యోగులు

ఏఎన్‌యూ: గేయం ఆలపిస్తున్న రిజిస్ట్రార్ సింహాచలం

న్యూస్‌టుడే బృందం: కోట్లాది మంది భారతీయుల్లో స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని నింపిన గేయం వందేమాతరం అని వక్తలు పేర్కొన్నారు. వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం పొన్నూరు, తెనాలి నియోజకవర్గాల్లోని పాఠశాలలు, ప్రభుత్వ, ఇతర కార్యాలయాల్లో ఉదయం 10 గంటలకు గీతాలాపన చేశారు. గేయ రచయిత బంకించంద్ర ఛటర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతర గేయం దేశాన్ని ఏకతాటిపైకి నడిపించిందని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ సింహాచలం పేర్కొన్నారు. వందేమాతర గేయానికి 150 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఏఎన్‌యూలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆచార్య సింహాచలం విద్యార్థులతో కలిసి వందేమాతరం గేయం ఆలపించారు. ఆయన మాట్లాడుతూ వందేమాతరం, జనగనమన ఎప్పుడూ ఆలపించినా నూతన ఉత్తేజం కలుగుతోందన్నారు. రూసా సమన్వయకర్త ఆచార్య మురళీమోహన్, కర్నూల్ క్లస్టర్ విశ్వవిద్యాలయం డాక్టర్ బీఆర్ ప్రసాద్ రెడ్డి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ సురేష్‌కుమార్, ఆచార్య సీఎస్‌ఎన్ రాజు, డాక్టర్ రమీ బేగం, డాక్టర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

తెనాలి శ్రీవివేకానంద కేంద్రీయ విద్యాలయంలో...

తెనాలి వీఎస్‌ఆర్ అండ్ ఎన్‌వీఆర్ కళాశాలలో..

చేబ్రోలులో భాజపా మండల అధ్యక్షుడు శ్రీరామచంద్రమూర్తి తదితరులు

దారంతా గుంతలు.. నిత్యం ప్రమాదాలు

పట్టణ పరిధిలోని నిడుబ్రోలు పట్టణ ఆరోగ్య కేంద్రం వద్ద రహదారి గోతుల మయంగా మారింది. దీంతో ఆ మార్గంలో రాకపోకలు నిర్వహించే వాహనదారులు, పాదచారులు నానా అవస్థలు పడుతున్నారు. ఆ గోతుల్లో వాహనాలు పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతలకు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పొన్నూరు

అర్జీలు స్వీకరించిన మంత్రి

తెనాలిలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి నాదెండ్ల మనోహర్ శుక్రవారం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదుదారులతో మాట్లాడి సత్వరమే పరిష్కరిస్తానని హామీనిచ్చారు. - న్యూస్‌టుడే, తెనాలి టౌన్

క్రీడా విజేతలకు అభినందన

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి మండలం పెదరావూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వరుణ్‌నాయక్, చందు అంతర్ జిల్లాల స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో సత్తా చాటారు. వరుణ్‌నాయక్ జాతీయ స్థాయికి ఎంపికై ఈ నెలాఖరున కర్ణాటకలో జరిగే పోటీల్లో పాల్గొననున్నారు. అదే విధంగా రాష్ట్ర హ్యాండ్‌బాల్ పోటీలకు పదో తరగతి విద్యార్థిని స్వప్న, 8వ తరగతి విద్యార్థులు హర్షవర్దన్, అలేఖ్య ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో పాఠశాలలో శుక్రవారం క్రీడా విజేతలను, వ్యాయామ ఉపాధ్యాయులు వినయ్‌కుమార్, సామ్రాజ్యంను ప్రధానోపాధ్యాయిని సరళ, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

అంగలకుదురు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో..

❖ అంగలకుదురు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆంజనేయులు, విజయభవానిశంకర్, కరుణ, పోలేశ్వరి, ప్రశాంతి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సత్తాచాటి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో శుక్రవారం క్రీడా విజేతలను, వ్యాయామ ఉపాధ్యాయులు వేమూరి శరత్‌బాబు, పులివర్తి రవిరాజును ప్రధానోపాధ్యాయిని అనురాధ, ఉపాధ్యాయులు అభినందించారు.

పెదరావురులో..

సీఎం హెలిప్యాడ్‌కు స్థలం పరిశీలన

పెదకాకాని, న్యూస్‌టుడే: శంకర కంటి ఆసుపత్రిలో కొత్తగా నిర్మించిన అదనపు భవనాన్ని ఈ నెల 9న ప్రారంభించేందుకు సీఎం చంద్రబాబు రానున్న నేపథ్యంలో హెలిప్యాడ్ కోసం పెదకాకాని హైవే పక్కన(జీపీఆర్ డొంకలో) వెంచర్ స్థలాన్ని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్ పరిశీలించారు. హెలిప్యాడ్ పనులను యుద్ధప్రాతిపదికగా చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భద్రతకు సంబంధించిన ఏర్పాట్లతో పాటు సీఎం పాల్గొనే ప్రదేశాలను సైతం పరిశీలించారు. జేసీ శ్రీవాస్తవ, పెదకాకాని తహసీల్దార్ కృష్ణకాంత్, సీఐ నారాయణస్వామి పాల్గొన్నారు.

స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్ తదితరులు

సామాజిక భవన నిర్మాణానికి శంకుస్థాపన

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి మండలం గుడివాడ గ్రామంలోని ఎన్టీఆర్ వేదిక వద్ద రూ.20 లక్షలతో నిర్మించనున్న సామాజిక భవన నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు. తెనాలి తొలి సమితి అధ్యక్షుడు, గ్రామ మాజీ సర్పంచి దివంగత మేడూరు బసవపున్నయ్య, సత్యవతి దంపతుల స్మారకార్థం వారి కుమార్తె, ప్రవాస భారతీయురాలు డాక్టర్ యలవర్తి రంగనాయకి వితరణతో ఈ నిర్మాణం జరుగుతుందని సర్పంచి యడ్లపాటి రాకేష్ తెలిపారు. తొలి విడతగా దాత పంపిన రూ.7.5 లక్షల నగదును ఆమె సోదరుడు మేడూరు మోహన్‌రావు సర్పంచికి అందించారు. గతంలోనూ ఈ కుటుంబం గ్రామానికి పలు సేవలు అందించిందని గ్రామ పెద్దలు తెలిపారు. కార్యక్రమంలో కావూరు చంద్రమోహన్, కడియాల అరుణకుమారి, మాతంగి రత్నం, బొద్దులూరి శివరామకృష్ణయ్య, ఉమామహేశ్వరరావు, కడియాల శ్రీనివాసరావు, శ్రీపాది వెంకటేశ్వరరావు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

ఘనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆవిర్భావ దినోత్సవం

నారాకోడూరు (చేబ్రోలు), న్యూస్‌టుడే: విద్యార్థులు దేశభక్తి జాతీయ భావం పెంపొందించుకోవాలని ఎంఈవో చలపతిరావు అన్నారు. మండలంలోని నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ 75వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్కౌట్స్ ఆవిష్కరణకర్తల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాల భటులు వందన సమర్పణ నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు ఎంఈవో సుబ్బారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏడుకొండలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేడుకగా రాష్ట్రస్థాయి సైన్స్ డ్రామా పోటీలు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో శుక్రవారం రాష్ట్రస్థాయి సైన్స్ డ్రామా పోటీలు ఘనంగా నిర్వహించారు. పోటీలను రాష్ట్ర విద్యా శిక్షణ పరిశోధన మండలి (ఎస్‌సీఈఆర్‌టీ) సంచాలకులు కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ 'ఎస్‌సీఈఆర్‌టీ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లోని పాఠశాలల విద్యార్థులకు పోటీలు నిర్వహించాం. అందులో విజయం సాధించిన జట్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనను న్నాయి. నైపుణ్యాల పెంపు, కమ్యూనికేషన్, క్రిటికల్ థింకింగ్, సృజనాత్మకత, డిజిటల్ లిటరసీ తదితర అంశాల్లో విద్యార్థులు పట్టు సాధించేందుకు సైన్స్ డ్రామా వేదికగా నిలుస్తుంది' అని పేర్కొన్నారు. నోడల్ అధికారి డాక్టర్ నాగమణి మాట్లాడుతూ.. 'ఈ పోటీల్లో 26 జిల్లాల నుంచి 230 మంది విద్యార్థులు, 50 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కృష్ణా, బాపట్ల, నెల్లూరు, కాకినాడ, కడప జిల్లాలు తొలి ఐదు స్థానాలలో నిలిచాయి. మొదటి, రెండు స్థానాల్లో నిలిచిన జట్లను ఈ నెల 20, 21 తేదీల్లో బెంగళూరులో నిర్వహించే సౌత్ ఇండియన్ సైన్స్ డ్రామా పోటీలకు పంపిస్తాం. అందులో విజయం సాధించిన వారు డిసెంబరులో కోల్‌కతాలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారు' అని చెప్పారు. ఏఎన్‌యూ థియేటర్ ఆర్ట్స్ విభాగం అధ్యాపకులు భూషణ్ న్యాయనిర్ణేతగా వ్యవహరించారు.

మహిళా రైతు ఆత్మహత్యాయత్నం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి మండలం నందివెలుగుకు చెందిన 45 సంవత్సరాల ఎల్.పాప.. కఠెవరంలోని తమ ఎకరం పొలాన్ని అదే గ్రామానికి చెందిన సత్యనారాయణకు గతేడాది రిజిస్ట్రేషన్ తాకట్టు చేసి నగదు తీసుకున్నారు. కొద్ది నెలలకు కొంత మొత్తాన్ని చెల్లించి, శుక్రవారం మిగిలిన మొత్తం చెల్లిస్తాం పొలం తిరిగి తన పేరు మీద రాయాలని కోరగా సత్యనారాయణ నిరాకరించడంతో పాటు కుమారుడితో కలిసి గెంటేశారు. దీంతో మనస్తాపానికి గురైన ఆమె పురుగుల మందు తాగారు. గమనించిన స్థానిక రైతులు తెనాలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆమె ఆరోగ్య స్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని.. దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

వ్యభిచార గృహంపై దాడి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: చెంచుపేటలోని ఓ ఇంట్లో వ్యభిచారం జరుగుతుందన్న సమాచారంతో దాడులు నిర్వహించి ముగ్గురు మహిళలను అదుపులోకి తీసుకున్నామని, పారిపోయిన వ్యక్తి కోసం గాలింపు చేపడుతున్నట్లు త్రీ టౌన్ పోలీసులు శుక్రవారం తెలిపారు.

వెనిగండ్ల పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

వెనిగండ్ల(పెదకాకాని), న్యూస్‌టుడే: మండల పరిధి వెనిగండ్లలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న వెంకటేశ్వర్లును సస్పెండ్ చేసినట్లు ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. స్వర్ణ పంచాయతీ సర్వేలో ఇంటి పన్నులకు ఆధార్, ఫోన్ నంబర్లు లింక్ చేసే ప్రకియలో భాగంగా వందల సంఖ్యలోని ఇంటి పన్నులకు ఒకే ఫోన్ నంబరు నమోదు చేశారని.. దీన్ని గుర్తించిన ఉన్నతాధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు వేటు వేసినట్లు చెప్పారు.

ప్రథమ వర్ధంతి

ఆప్యాయత, అనురాగాలను
మాకు పంచి, మా శ్రేయస్సుకై
అహర్నిశలు శ్రమించిన మీరు
మానుండి భౌతికంగా దూరమైననూ,
సదా మా జ్ఞాపకాలలో ఉంటారు.
మీ పవిత్ర ఆత్మకు శాంతి
చేకూరాలని మరియు సదా
మీ ఆశీస్సులు ఎల్లప్పుడూ మాపై ఉండాలని
భగవంతుని ప్రార్థిస్తూ...

జననం: 12-07-1929 మరణం: 18-11-2024

శ్రీ జొన్నలగడ్డ నారాయణమూర్తి గారు
Rtd. PET - తెనాలి

కుమారులు - కోడళ్ళు:
హేమంత్‌కుమార్ - పద్మావతి
వాసుదేవరావు
వెంకట రామారావు - హరిశ్రావణి
మనుమలు, మనుమరాండ్రు మరియు
బంధుమిత్రులు

(c) eenadu

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

అవకతవకలపై చర్యలు తీసుకోవాలి

తుళ్లూరు, న్యూస్‌టుడే: తుళ్లూరు మండలం విద్యాశాఖ కార్యాలయంలో ఉపాధ్యాయుల సర్వీస్ రిజిస్టర్లు, బిల్లుల నిర్వహణలో గత మూడు సంవత్సరాల నుంచి జరుగుతున్న అవకతవకలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తుళ్లూరు మండల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్‌టీయూ) అధ్యక్షుడు పుల్లగూర చిట్టియ్య, సంఘం సభ్యులు శుక్రవారం మండల విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందించారు. ఉపాధ్యాయుల మెడికల్, హెచ్‌పీఎల్, ఫైల్టెర్, ఇతర సెలవులను గత మూడు ఏళ్ల విద్యాశాఖ సర్వీస్ రిజిస్టర్లో నమోదు చేయలేదని అందులో పేర్కొన్నారు. అవకతవకలపై జిల్లా విద్యాశాఖ విచారణ జరిపి నివేదిక బహిర్గతం చేయాలని కోరారు.

బాల్య వివాహాలు అనర్థదాయకం

పెదనందిపాడు: బాల్య వివాహాలను అరికట్టాలని ఐసీడీఎస్ పరిశీలకురాలు సరిత అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. నిర్ణీత వయసు వచ్చే వరకు వివాహాలు చేయకుండా తల్లిదండ్రులు చైతన్యం కావాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆమె బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, అంగన్‌వాడీ పర్యవేక్షకురాలు జరీనా పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

స్పందనకు వందనం

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ఆత్మకూరు గణపతి నగర్ ఏరియాలో మురుగునీరు స్తంభించిందని ప్రాంతవాసులు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా తెలిపారు. దీనిపై శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ కరుణ్ స్పందించి కాలువలో పూడిక తీయించి బ్లీచింగ్ చల్లించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

తాడికొండ, న్యూస్‌టుడే: పేద ప్రజల సమస్యలపై సత్వర పరిష్కారమే సీఎం చంద్రబాబు ధ్యేయమని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ తెలిపారు. గుంటూరు జేకేసీ రోడ్డులోని నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. తుళ్లూరు, తాడికొండ, మేడికొండూరు, ఫిరంగిపురం మండలాల ప్రజల నుంచి ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ నేరుగా అర్జీలు స్వీకరించారు. పోలీస్ స్టేషన్, రెవెన్యూ, పారిశుద్ధ్య సమస్యలపై అర్జీలు వచ్చాయి. వాటిని పరిశీలించి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించాలని దిశా సూచనలు చేశారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యలను నేరుగా తమకే ఫిర్యాదు చేయవచ్చని తెలియజేశారు. ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ డే గా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్

9న గౌడ సంఘీయుల వన సమారాధన

తాడేపల్లి: తాడేపల్లి మండలం ఇప్పటంలో ఈ నెల 9న గౌడ సంఘీయుల ఆత్మీయ వన సమారాధన నిర్వహించనున్నట్లు ఆ సంఘం కన్వీనర్ డాక్టర్ పలగాని శ్రీనివాసరావు తెలిపారు. ఆర్థికంగా, సామాజికంగా ముందుకు వెళ్లేందుకు అవసరమైన కార్యాచరణ రూపకల్పన చేయనున్నట్లు వెల్లడించారు. తాడేపల్లి ప్రెస్‌క్లబ్‌లో గౌడ సంఘం నాయకులు తాతా మాధవ్, తులసీదాస్, తాతా కోటయ్యతో కలిసి ఆయన శనివారం ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. మంగళగిరి నియోజకవర్గం నుంచి 5 వేల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నామని చెప్పారు. పలువురు ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

సీవీ రామన్ జయంతి

తాడేపల్లి, న్యూస్‌టుడే: శాస్త్రవేత్త సీవీ రామన్ జయంతిని వడ్డేశ్వరం వద్ద ఉన్న కేఎల్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవరణలో మొక్కలు నాటారు. ఆచార్య డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్, సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కత్తిలాంటి చిన్నోళ్లు..!

ఫెన్సింగ్ క్రీడలో జడ్పీ విద్యార్థుల ప్రతిభ

ఫిరంగిపురం గ్రామీణం, మేడికొండూరు, న్యూస్‌టుడే: సాధారణ ఆటలతో పోలిస్తే కత్తి యుద్ధం (ఫెన్సింగ్) క్రీడలో రాణించే విద్యార్థులు తక్కువగా కనిపిస్తుంటారు. అలాంటి వారిలో వేములూరిపాడు జడ్పీ పాఠశాల విద్యార్థులు ఉంటారు. పీడీ సుజాత ప్రోత్సాహంతో ఫెన్సింగ్ క్రీడలో నిత్యం సాధన చేస్తూ పతకాలు సాధిస్తున్నారు. గత నెలలో కాకినాడ వేదికగా జరిగిన రాష్ట్రస్థాయి అండర్-14, పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఈ ఏడాది ఆగస్టులో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్ - 17, గుంటూరులో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో పతకాలు కొల్లగొట్టారు.

పీడీ సుజాత పర్యవేక్షణలో సాధన

నిత్య సాధనతోనే సత్ఫలితాలు.. - సుజాత, పీడీ

పాఠశాల నుంచి ఆరుగురు ఫెన్సింగ్ పోటీల్లో పతకాలు సాధించారు. నిత్యం సాయంత్రం 4 నుంచి 6 వరకు శిక్షణ ఇస్తున్నాం. సొంత నగదు రూ.10 వేలు ఖర్చు చేసి 4 జతల ఫెన్సింగ్ దుస్తులు కొనిపెట్టాను. సరైన ప్రోత్సాహం అందిస్తే విద్యార్థులు మరింత రాణిస్తారు. శిక్షణకు హెచ్‌ఎం సాంబయ్య, తోటి ఉపాధ్యాయులు సహకారం అందిస్తున్నారు.

జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంటా.. - షేక్ సమీనా, తొమ్మిదో తరగతి

మాది ఫిరంగిపురం మండలం వేములూరిపాడు గ్రామం. అమ్మ, నాన్న నాగూల్, ముంతాజ్ బేగంలు కూలీ పని చేస్తుంటారు. అండర్ - 17 విభాగం జిల్లా స్థాయిలో కాంస్యం సాధించాను. రాష్ట్రస్థాయి పోటీల్లో జట్టుగా ద్వితీయ బహుమతి వచ్చింది. జాతీయ స్థాయిలో రాణించడమే లక్ష్యం.

సైన్యంలో చేరుతా.. - షేక్ అబ్దుల్ ఘని, తొమ్మిదో తరగతి

మాది వేములూరిపాడు. తల్లిదండ్రులు సల్మా, బాజీ. నాన్న ప్రయివేటు ఉద్యోగం చేస్తుంటారు. అండర్ - 17 విభాగంలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీల్లో పాల్గొన్నాను. జిల్లాస్థాయిలో కాంస్య పతకం సాధించారు. సైన్యంలో చేరి దేశానికి సేవ చేస్తా.

కోచ్ ప్రోత్సాహంతోనే - బిల్లా మనోహర్, ఎనిమిదో తరగతి

అమ్మానాన్న యోహాను, రాజకుమారి కూలీ పని చేస్తుంటారు. అండర్-14 విభాగంలో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహించాను. పీడీ ప్రోత్సాహంతో కాంస్య పతకం అందుకున్నా. పోలీస్ శాఖలో ఉద్యోగం సాధిస్తాను.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

తాడేపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు తాడేపల్లి మండలం వడ్డేశ్వరం గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు కొమ్మనం జోషప్ప తెలిపారు. అండర్-14 బాలబాలికల విభాగంలో పెదకాకాని మండలం వెనిగండ్ల జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో పోటీలతో పాటు రాష్ట్రస్థాయి విద్యార్థుల ఎంపిక జరిగింది. వడ్డేశ్వరం పాఠశాలకు చెందిన నవీన్, బాబునాయక్ లిఖిత చంద్ర, ఎస్‌కే రోషమా ఎంపికయ్యారు. నెల్లూరు జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవుతారు. పాఠశాలలో విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్, రెజలింగ్ మ్యాట్స్, స్కిప్పింగ్, ఖోఖో నిర్వహణకు అవసరమైన ఆట వస్తువుల కొనుగోలుకు మాజీ సర్పంచి చిన్నరంగా షరీఫ్ రూ.50 వేలు విరాళం అందించారు. వ్యాయామ ఉపాధ్యాయులు మెల్లెంపూడి రవి, సూతక్కి, రవి, సంతోష్‌కుమార్ సంయుక్తంగా పోటీలకు ఎంపికైన విద్యార్థులను, స్పోర్ట్స్ కిట్స్ కొనుగోలుకు విరాళమిచ్చిన మాజీ సర్పంచిని అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు

చిరువ్యాపారులకు చేయూత

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరిలోని చిరు వ్యాపారులకు మంత్రి నారా లోకేశ్ చేయూతనిచ్చారు. 27వ వార్డుకు చెందిన షేక్ బేగం, రెండో వార్డుకు చెందిన పారేపల్లి నాగమణికి తోపుడుబళ్లు, 18వ వార్డుకు చెందిన పొట్లూత్తుని పొట్లూత్తున్ని రాజ్యం, రెండో వార్డుకు చెందిన చెన్నం అపోరావు, 24వ వార్డుకు చెందిన దుర్గకు అల్పాహార బళ్లను అందించారు. 21వ వార్డుకు చెందిన బిట్రా సీతామహాలక్ష్మికి ఫ్రిజ్ బాక్స్ రిక్షా, కోటేశ్వరరావుకు మూడు చక్రాల సైకిల్ బహూకరించారు. తమ వ్యాపారాలకు చేదోడుగా నిలిచిన మంత్రికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. తెదేపా నాయకులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్ఠ

పెదనందిపాడు, న్యూస్‌టుడే: గోగులమూడిలో నూతనంగా నిర్మించిన క్షేత్రంలో శుక్రవారం మహాగణపతి, పంచశీర్ష నాగేంద్రస్వామి విగ్రహాల ప్రతిష్ఠ వైభవంగా జరిగింది. వేలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నిర్వాహకులు కుర్రా శివనాగ ప్రసాద్, వేణుగోపాలరావు, గౌరి శంకరరావు, నాగేశ్వరరావు దంపతులు పూజల్లో పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

కొనసాగుతున్న పోలీస్ పికెటింగ్

గారపాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: గారపాడు ఎస్సీ కాలనీలో నలుగురు పోలీసులతో నడుస్తున్న పోలీస్ పికెటింగ్ కొనసాగుతోంది. 2020లో పది మంది పోలీసులతో ఉన్న పహారాను 2023లో నలుగురికి కుదించారు. ఇటీవల వైకాపా వర్గీయులు సామాజిక మాధ్యమాల్లో సీఎం చంద్రబాబును కించపరుస్తూ పెట్టిన సందేశాలపై మళ్లీ పికెటింగ్‌ను బలోపేతం చేశారు. శుక్రవారం సీఐ రామానాయక్ గ్రామాన్ని సందర్శించి పరస్పర ఆరోపణలు, దాడులకు దూరంగా ఉండాలని సూచించారు.

మేడికొండూరు బస్టాండ్ సెంటర్లో పోలీసులు

దుగ్గిరాల: పెదపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు

వందేమాతరం..జయహో భారతం

పెదనందిపాడు, న్యూస్‌టుడే: భారత స్వాతంత్ర్యోద్యమంలో వందేమాతరం గేయం స్ఫూర్తి నింపే అస్త్రంలా పనిచేసిందని పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ వీరరాఘవయ్య అన్నారు. శుక్రవారం వందేమాతరం గేయం రచించి 150 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది జాతీయ జెండాలు చేతబూని గేయం ఆలపించారు. అశోక ఉన్నత పాఠశాలలో కార్యదర్శి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

మేడికొండూరు, ఫిరంగిపురం గ్రామీణం: మేడికొండూరు బస్టాండ్ వద్ద సీఐ నాగూర్ మీరాసాహెబ్, ఫిరంగిపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శివ సుబ్రహ్మణ్యం, పాలడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భాజపా నాయకుల ఆధ్వర్యంలో సంబరాలు 'వందేమాతరం' గేయాన్ని ఆలపించారు.

తుళ్లూరు, దుగ్గిరాల: తుళ్లూరు కేవీఆర్ జిల్లా పరిషత్ పాఠశాల్లో ప్రధానోపాధ్యాయులు గుత్తా శ్రీనివాసరావు, భాజపా నాయకుల ఆధ్వర్యంలో, దుగ్గిరాల మండలం పెదపాలెంలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో వందేమాతరం ఉత్సవాలు నిర్వహించారు.

ప్రజలకు విజ్ఞప్తి

మేము మెస్సర్స్ విశ్వ ఇన్‌ఫ్రా, సర్వే నం. 719(P), ఇప్పటం గ్రామము, మంగళగిరి - తాడేపల్లి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో, గుంటూరు జిల్లా నందు రెసిడెన్షియల్ అపార్ట్ మెంట్‌లను నిర్మించాలని ప్రతిపాదించినాము. అందు నమిత్తం స్టేట్ లెవెల్ ఎన్విరాన్ మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ అథారిటీ, ఆంధ్రప్రదేశ్ వారు పర్యావరణ అనుమతిని లెటరు నెం: SEIAA/ AP/ INFRA2/ GNT/ 09/ 2025. 1859/ 274, 09&275.05, తేది: 06-11-2025 ద్వారా ఇచ్చినారు. సదరు అనుమతి లెటర్ యొక్క కాపీలు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, విజయవాడ/స్టేట్ లెవెల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ అథారిటీ, ఆంధ్రప్రదేశ్ వద్ద లభించును.

ఇట్లు
మెస్సర్స్ విశ్వ ఇన్‌ఫ్రా,
మంగళగిరి – తాడేపల్లి మునిసిపల్ కార్పొరేషన్, గుంటూరు

స్వదేశీ ఉత్పత్తులనే వాడాలి

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: అందరూ స్వదేశీ ఉత్పత్తులనే వాడాలని భాజపా నాయకులు పిలుపునిచ్చారు. మంగళగిరిలోని ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యశాలలో వారు మాట్లాడారు. మంగళగిరి భాజపా అధ్యక్షుడు మునగాల నాగేశ్వరరావు, డాక్టర్ మునగపాటి వెంకటేశ్వరరావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తులిమిల్లి శ్రీనివాసరావు, భాను కిషోర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల హక్కులను పరిరక్షించాలి

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: ఏపీ-ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో విద్యార్థుల హక్కులను పరిరక్షించేందుకు ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని సీపీఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు కోరారు. మంగళగిరి సీపీఐ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్ఆర్ఎంలో నాణ్యతలేని ఆహారం అందించడం విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని, వసతి గృహంలో ఉన్న వారి ఆరోగ్య భద్రత యాజమాన్యం బాధ్యత అని తెలిపారు. సెలవులు ప్రకటించినంత మాత్రాన విద్యార్థుల ఆరోగ్యం తిరిగి రాదన్నారు. ఈ వ్యవహారంలో ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కోటా మాల్యాద్రి, సహాయ కార్యదర్శులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై తాఖీదులు

తాడికొండ: తాడికొండ గ్రామంలోని సర్వే నంబరు 369/2, 370లలో ఉన్న పంచాయతీ చెరువు భూమిలో ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు ఇరువర్గాలకు చెందిన వారు శాశ్వత నిర్మాణాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో శుక్రవారం పంచాయతీ అధికారులు ఆయా నిర్మాణాలకు నోటీసులు అంటించారని, ఈ వ్యవహారంపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని ఈవోపీఆర్డీ రమణ తెలిపారు.

తుపాను బాధితులందరినీ ఆదుకుంటాం

గొడవర్రు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా ఇబ్బంది పడిన ప్రతి ఒక్కరినీ ఆదుకోవాలనేదే ప్రభుత్వ ఆశయమని జిల్లా మత్స్యశాఖాధికారి కిరణ్‌కుమార్, ఎంపీపీ షేక్ జబీన్ చెప్పారు. తుపాను హెచ్చరికల వల్ల ఉపాధి కోల్పోయిన గొడవర్రులోని మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున శుక్రవారం సాయం అందించారు. సర్పంచి విశ్వనాథపల్లి ఉమాదేవి ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబానికి 50 కిలోలు బియ్యం, కిలో చొప్పున నూనె, బంగాళదుంపలు, పంచదార, ఉల్లిపాయలు, కందిపప్పు అందజేశారు. మొత్తం 199 కుటుంబాలకు వీటిని పంపిణీ చేసినట్లు కిరణ్‌కుమార్ తెలిపారు.

తాడికొండ, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో తాడికొండలో జీవనోపాధి కోల్పోయిన 71 కుటుంబాలకు 21వ రేషన్‌షాపు వద్ద శుక్రవారం ఎంపీడీవో సమతావాణి నిత్యావసర సరకులు అందించారు. తెదేపా గ్రామ అధ్యక్షుడు బాలయ్య, నాయకులు ఎడ్డూరి ప్రసన్న, ముక్కెర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు నిత్యావసర సరకులు పంపిణీ చేస్తున్న కిరణ్‌కుమార్, జబీన్, ఉమాదేవి, శ్రీఅనిత తదితరులు

నైపుణ్య పోటీల్లో ప్రతిభ

దుగ్గిరాల, న్యూస్‌టుడే: తెనాలిలో నిర్వహించిన జిల్లా స్థాయి నైపుణ్య ప్రదర్శన పోటీలో స్థానిక జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు బ్యూటీ అండ్ వెల్‌నెస్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించారు. బాలికలు మోపిదేవి సాయివర్షిణి, మాతంగి సంజన, గొర్రెపాటి విష్ణుప్రియ, షేక్ నిసార్, షేక్ షహేనాబేగంలను శిక్షకురాలిని ప్రధానోపాధ్యాయిని శోభాదేవి, టీచర్లు అభినందించారు.

దుగ్గిరాల: జిల్లా స్థాయిలో శుక్రవారం తెనాలిలో నిర్వహించిన నైపుణ్య పోటీలో రేవేంద్రపాడు విద్యార్థులు ప్రథమస్థానాన్ని పొందినట్లు హెచ్‌ఎం బీవీ కృష్ణారావు తెలిపారు. ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్‌వేర్ విభాగంలో జిల్లా ప్రథములుగా నిలిచారన్నారు. బాలబాలికల్ని, శిక్షకురాలిని హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

ఏఐతో విప్లవాత్మక మార్పులు

చౌడవరం(కాకుమాను): భవిష్యత్తులో ఫార్మా రంగంలో ఏఐతో విప్లవాత్మక మార్పులు వస్తాయని ఆర్‌వీఆర్ జేసీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కొల్లా శ్రీనివాస్ అన్నారు. ఆ కళాశాలలో శుక్రవారం జరిగిన ఏఐ 4.0 'టూల్స్ ఫర్ ఇన్నోవేటర్స్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్' అంశంపై ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేయాలన్నారు. కళాశాల యాజమాన్య కమిటీ ఉపాధ్యక్షుడు మురళీ మోహన్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుంటూరు జిల్లా, తాడేపల్లి, ఎబిసి టవర్స్ దగ్గర, డోర్ నెం.12-455/24/1/1 నందు కార్యాలయం కలిగియుండి (PAN: ADRFS3614C) కలిగియున్న మెస్సర్స్ – ఎస్వీకేఆర్ & హంస ప్రైమ్ వెంచర్స్ అను రిజిస్టర్డ్ పార్టనర్‌షిప్ సంస్థ తరుపున మేనేజింగ్ పార్టనర్ వై.రత్తయ్యగారి కుమారుడు వాసు బాబు (ఆధార్ నెం. 7810 6628 0944) గారి సంజాయిషీ పొంది యావన్మందికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా...

నా క్లయింటు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తులకు యజమాని అయిన ముసునూరు సాంబమూర్తి గారి కుమారుడు బాలకృష్ణ గారితో డెవలప్‌మెంట్ నిమిత్తం ఒప్పందం చేసుకొని డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ కమ్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ద.నెం. 7822/2025, తేది. 28-03-2025, యస్.ఆర్.ఒ., మంగళగిరి ద్వారా రిజిష్టరు చేయించియున్నారు. సదరు అయిటం నెం. 1, 2 ఆస్తులకు లింకు విక్రయ దస్తావేజులు (1) 10420/ 2016, (2) 742/2007, (3) 9570/2004, (4) 4805/1999, (5) 4447/1999, (6) 1778/1982, యస్.ఆర్.ఒ., మంగళగిరి అయివున్నవి. మొదటగా షెడ్యూలు దాఖలా అయిటం నెం.1లో కొంత భాగమైన గుండిమెడ గ్రామం సర్వే నెం. 231/1 తాలూకు య. 0.69 సెంట్లు భూమిని గుండిమెడ ముత్తయ్యా గారి కుమారుడు వెంకటప్పయ్యా గారు విక్రయ ద.నెం. 1778/1982, తేది. 28-04-1982, యస్.ఆర్.ఒ., మంగళగిరి ద్వారా విక్రయం పొందియున్నారు. సదరు గుండిమెడ వెంకటప్పయ్యా గారు ఇంటెస్టేటుగా మరణించినారు. వారి కుటుంబ సభ్యులు సదరు వెంకటప్పయ్యా గారి మరణ ధృవీకరణ పత్రం మరియు కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం తీసుకొని యుండలేదు. సదరు వెంకటప్పయ్యా గారి తల్లి గారైన కనకమ్మ తన కుమారుడైన వెంకటప్పయ్యా గారి కన్నా ముందే మరణించినారు. వారి మరణ ధృవీకరణ పత్రం తీసుకొని యుండలేదు. కావున తదుపరి విక్రయదారులకు యిచ్చి యుండలేదు. సదరు వెంకప్పయ్యా గారి కుటుంబ సభ్యులు రహేలమ్మ (భార్య), జార్జి (కుమారుడు), చిన్నప్ప (కుమారుడు), ఫ్రాంచెస్ (కుమారుడు) అయివున్నారు. ఆవిధముగా సదరు ఆస్తి పైవారి సంపూర్ణ, స్వాధీన హక్కు భుక్తములలో ఉన్నదని పైవిధముగా తెలిపినవారు తప్ప ఆస్తులకు వారసులు లేరు. తదుపరి పైవారు సదరు ఆస్తిలో కొంత భాగాన్ని విక్రయ దారులకు విక్రయించియున్నారు. అవిధంగా సదరు విక్రయదారుల నుండి ముసునూరు బాలకృష్ణ గారు కొనుగోలు చేసియున్నారు. అవిధముగా సదరు ఆస్తి యజమాని సదరు విషయములు వాస్తవములని, సదరు ఆస్తి నిర్వివాద ఆస్తి అని, షెడ్యూలు దాఖలా ఆస్తులు తన సంపూర్ణ, స్వాధీన హక్కు భుక్తములలో ఉన్నవని నా క్లయింటును నమ్మించియున్నారు. సదరు విషయమును నమ్మి ఆవిధంగా నా క్లయింటు సదరు ఆస్తులను అభివృద్ధిచేసి, ఫ్లాట్లుగా విభజించి, విక్రయం లేదా ఏదైనా నేషనలైజ్డ్ బ్యాంకు, ప్రైవేటు బ్యాంకు, ఇతర ఋణ సంస్థల నుండి గానీ, వ్యక్తుల నుండి గానీ ఋణమును పొందగోరుచున్నారు. సదరు ఆస్తుల యొక్క విక్రయం, తనఖాపైన ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్నసూ ఈ బహిరంగ ప్రకటన తేది నుంచి వారం రోజుల లోగా నాకు లిఖితపూర్వకంగా తెలియజేయవలెను. తదుపరి క్లయిములు నా క్లయింటును గానీ, సదరు ఋణదాతలైన నేషనలైజ్డ్ బ్యాంకు, ప్రైవేటు బ్యాంకు, ఇతర ఋణ సంస్థలను గానీ, వ్యక్తులను గానీ బైండు చేయజాలవు.

షెడ్యూలు: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రారు కార్యాలయ పరిధి, తాడేపల్లి మండలం, గుండిమెడ గ్రామ పంచాయతీ యేరియా, గుండిమెడ గ్రామంలో యున్నట్టిన్నీ. 1వ అయిటం: సర్వే నెం. 231/1 రు, ప్రస్తుత రెవిన్యూ రికార్డు దాఖలా సర్వే నెం. 231/1బి రులో య. 1–34 సెంట్లు భూమికి హద్దులు: తూర్పు: మెల్లంపూడి వెంకట సుబ్బయ్యా గారి భూమి, దక్షిణం: మన్నె మధుసూధనరావు గారి భూమి, పడమర: అనుమోలు శాంతకుమారి గారి భూమి, ఉత్తరం: మన్నే మురళీకృష్ణ గారి భూమి. 2వ అయిటం: సర్వే నెం. 228–ఎ రు దాఖలా య. 0–45 1/2 సెంట్లు భూమికి హద్దులు: తూర్పు: వల్లూరి రాధాకృష్ణమూర్తి గారి భూమి, దక్షిణం: పాటిబండ్ల సత్యనారాయణ గారి భూమి, పడమర: పాటిబండ్ల సత్యనారాయణ గారి భూమి, ఉత్తరం: బోడె కాలువ మరియు మన్నె మురళీకృష్ణ, స్మిత వగైరాల భూమి హద్దు.

మంగళగిరి
ది.08-11-2025

ఇట్లు: వాకా రామగోపాల్ గౌడ్, న్యాయవాది
డోర్ నెం. 1-443, కొత్తపేట,
మంగళగిరి – 522 503, సెల్ నెం: 98481 16475

ఉద్యోగ మేళాకు విశేష స్పందన

తాడికొండ, న్యూస్‌టుడే: జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లాం చలపతి కళాశాలలో శుక్రవారం మెగా ఉద్యోగ మేళా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సంజీవరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. మొత్తం 1293 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా.. 41 కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. వీటిలో ఎంపికైన 295 మందికి నియామక పత్రాలు అందజేసినట్లు ప్రిన్సిపల్ చంద్రశేఖర్ తెలిపారు. తొలుత కార్యక్రమాన్ని విద్యాసంస్థల ఛైర్మన్ వై.వి ఆంజనేయులు, కళాశాల ప్రతినిధులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు.

నియామక పత్రం అందిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్

పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రత్తిపాడు(కాకుమాను), న్యూస్‌టుడే: పత్తి కొనుగోలు కేంద్రాలు నిరంతరం పర్యవేక్షణలో ఉంటాయని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. కోయవారిపాలెం వద్ద శివసాయి మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. నియోజకవర్గంలో 4 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. గతంలో కంటే ప్రస్తుతం క్వింటాకు రూ. 520 చొప్పున ప్రభుత్వం ధర పెంచినట్లు చెప్పారు. ప్రస్తుతం క్వింటా ధర రూ. 8110 ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. పత్తి తేమ శాతం 8 నుంచి 12 మధ్యలో ఉండాలనే నిబంధనలు ఉన్నాయన్నారు. ప్రత్తిపాడు, కోయవారిపాలెంలో మరో మూడు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయా కేంద్రాల్లో ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే క్రయవిక్రయాలు జరుగుతాయన్నారు. ఏ జిల్లా రైతులు అక్కడే పత్తి అమ్ముకునే అవకాశం మాత్రమే ఉందని మార్కెట్ యార్డు కార్యదర్శి వంశీకృష్ణ చెప్పడంతో ఎమ్మెల్యే కొంత అసహనం వ్యక్తం చేశారు. రైతులు తమకు నచ్చిన ప్రాంతంలో పత్తి విక్రయించుచునే అవకాశం కల్పించాలని, దీనిపై ప్రభుత్వంతో చర్చిస్తామన్నారు. యార్డు ఛైర్మన్ బి.అమరేశ్వరి, వైస్ ఛైర్మన్ బాబు, తెదేపా మండల అధ్యక్షుడు శివరాంప్రసాద్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

మా సమస్యలు పరిష్కరించరూ..!

తుళ్లూరు: తుళ్లూరులోని ప్రాంతీయ సీఆర్డీఏ కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సీఆర్డీఏ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి పి.జయశ్రీ హాజరై రైతులు, రైతు కూలీలు, స్థానికుల సమస్యలు తెలుసుకొని ఫిర్యాదులు స్వీకరించారు. అమరావతిలో భూమి వ్యవహారాలకు సంబంధించి 13, సామాజిక సంక్షేమ విభాగం 3, ఎల్‌పీఎస్ మౌలిక సదుపాయాలు 1, కార్యాలయ నిర్వహణ 1 మొత్తం 19 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో సీఆర్డీఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు, ల్యాండ్, సర్వే, సామాజిక విభాగం అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ కట్టడాన్ని నిలిపివేయాలని ఫిర్యాదు

తుళ్లూరు: తుళ్లూరు గ్రామంలోని లైబ్రరీ సెంటర్‌లో సర్వే నంబరు 76/ఏ2లోని రామలింగయ్య సత్రం వద్ద మురుగు కాలువలపై గ్రామానికి చెందిన రావెల శ్రీనివాసరావు అనధికారికంగా నిర్మాణాలు చేస్తున్నారని.. అదే గ్రామానికి చెందిన కొమ్మినేని నరేంద్ర అనే వ్యక్తి తుళ్లూరు పంచాయతీ కార్యదర్శి ఆర్.రమణకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఇప్పటికే ఈ స్థలం యాజమాన్య హక్కుపై హైకోర్టులో కేసు నడుస్తోందని, ఆయా కట్టడాలను పరిశీలించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని కార్యదర్శి తెలిపారు. * రామలింగయ్య సత్రంపై పంచాయతీరాజ్, రెవెన్యూ అధికారులు వేసిన వ్యాజ్యాలను హైకోర్టు కొట్టివేసిందని, యాజమాన్య హక్కుల గురించి దిగువ కోర్టులో తేల్చుకోవాలని సూచించిందని షెడ్డు నిర్మిస్తున్న రావెల శ్రీనివాసరావు తెలిపారు. ప్రస్తుతం సత్రం తమ ఆధీనంలో ఉందని, గతంలో తుళ్లూరు పంచాయతీ వారు సత్రం స్థలంలో సైడు కాలువలు నిర్మించారు కానీ పరిహారం చెల్లించలేదని ఆయన చెప్పారు.

పేదలకు అండ.. సీఎం సహాయ నిధి

తాడికొండ: పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా ఉంటుందని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ తెలిపారు. గుంటూరులోని తాడికొండ నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో లబ్ధిదారులకు శుక్రవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. నియోజకవర్గంలో రూ.60,49,000లను లబ్ధిదారులకు పంపిణీ చేశామని తెలియజేశారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుగ్గిరాల: మండలంలో ఇద్దరికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన చెక్కుల్ని ఆ పార్టీ మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత ఆధ్వర్యంలో శుక్రవారం అందజేశారు. మంత్రి నారా లోకేశ్ ఆదేశాల మేరకు శృంగారపురంలో అనారోగ్యంతో బాధపడుతున్న దొడ్డపనేని మాధవీలతకు రూ.1.50 లక్షలు, పెనుమూలిలో భీమవరపు రామిరెడ్డికి రూ.1.45 లక్షలు విలువైన చెక్కుల్ని కుటుంబ సభ్యులకు అందించారు. రెండు గ్రామాల్లో తెదేపా నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

లారీ ఢీకొని ఆటో చోదకుడి మృతి

మేడికొండూరు, న్యూస్‌టుడే: లారీ ఢీ కొట్టడంతో ఆటో చోదకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పల్నాడు జిల్లా ముప్పాళ్ల మండలం బొల్లవరానికి చెందిన కాలే ప్రసాద్(26)కు గుంటూరు వెంకట్రావుపేటకు చెందిన స్వప్నతో ఐదేళ్ల కిందట వివాహమైంది. ప్రసాద్ వ్యవసాయానికి సంబంధించిన ఒక ప్రయివేటు కంపెనీ వాహన చోదకుడిగా పని చేస్తుంటారు. ఈ క్రమంలో సాతులూరు నుంచి కంపెనీ ఆటో తీసుకుని బొల్లారం బయలుదేరారు. జంగంగుంట్లపాలెం వద్ద తెలంగాణ రాష్ట్రం ఆదిలాబాద్ నుంచి గుంటూరు వైపు వెళ్తున్న పత్తి లారీ వేగంగా, అజాగ్రత్తగా వస్తూ ఆటోను ఢీ కొట్టింది. ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో ప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న ఎస్ఐ ఖాజీబాబు, సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి వెళ్లారు. మృతదేహం వాహనంలో ఇరుక్కుపోవడంతో అతికష్టం మీద బయటకు తీశారు. లారీని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గుంటూరు సర్వజనాసుపత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. మృతుడి భార్య స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

తుళ్లూరు, న్యూస్‌టుడే: మనస్తాపంతో గడ్డి నివారణ మందు తాగిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెదపరిమి గ్రామానికి చెందిన ఎం.సాయి కుమార్ (28) మనస్పర్థల కారణంగా భార్యతో కొంత కాలం క్రితం విడాకులు తీసుకున్నారు. దీంతో వివాహ సమయంలో భార్యకు ఇవ్వాల్సిన నగదును అప్పు చేసి చెల్లించారు. అంతకు పూర్వం తండ్రి రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో అప్పులు అయ్యాయి. ఆ తరువాత అనారోగ్యం బారిన పడ్డారు. ఈ నేపథ్యంలో తీవ్ర మనస్తాపానికి గురై గత నెల 19న ఇంట్లో గడ్డి నివారణ మందు తాగారు. గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడని, ఈ మేరకు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తుళ్లూరు సీఐ కె.శ్రీనివాసరావు తెలిపారు.

రాగి తీగల చోరీ

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని నిర్మాణ పనులు చేస్తున్న ఎల్ అండ్ టీ కంపెనీకి చెందిన రాగి తీగలను గురువారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. నేలపాడు గ్రామం సమీపంలో ఏపీ ఎన్‌జీవో భవన సముదాయాల వద్ద పనులు చేయాడానికి తీసుకు వచ్చిన సుమారురూ.40 వేలు విలువ చేసే రాగి తీగలను చోరీ చేశారని శుక్రవారం ఆ సంస్థ ప్రతినిధి ఎన్.మురళీధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్.ఐ కలగయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తుళ్లూరు సి.ఐ కె.శ్రీనివాసరావు తెలిపారు.

(c) eenadu

గుంటూరు తూర్పు

పంచారామాలకు ప్రత్యేక బస్సుల ఏర్పాటు

పట్నంబజారు, న్యూస్‌టుడే: కార్తికమాసం సందర్భంగా శని, ఆదివారాల్లో పంచారామాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి సామ్రాజ్యం తెలిపారు. శుక్రవారం ఆమె 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ పంచారామాలైన అమరావతి, సామర్లకోట, ద్రాక్షారామం, పాలకొల్లు, భీమవరానికి శని, ఆదివారాల్లో ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయనున్నారు. టికెట్ ధర రూ.1,180గా నిర్ణయించామన్నారు. ప్రయాణికులు టికెట్లు ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకోవాలని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
94406 38515, 80085 73097

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: పద్మావతినగర్ ప్రధాన రోడ్డు పైకి కాల్వలో పూడిక చేరడంతో మురుగునీరు నిలిచిపోయి దోమలవ్యాప్తి అధికంగా ఉంటోందని స్థానికులు మోహన్ 'మేమున్నాం.. మీకుతోడుగా'కు తెలిపారు. సమస్య శానిటరీ సూపర్‌వైజర్ ఆయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లడంతో సిబ్బందిని పంపి పూడిక తీయించారు. ★ విజయనగర్ మూడో లైన్‌లో చెత్తకుప్పలు అలాగే రోడ్డుపై వదిలేయడం వల్ల ఇబ్బంది పడుతున్నామని స్థానికులు షేక్ మీరా 'మేమున్నాం.. మీకుతోడుగా'కు తెలిపారు. సమస్యను ప్రజారోగ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో చెత్తకుప్పలు తీయించి తరలించారు.

స్పందనకు వందనం

పేదల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత

ఎన్జీఓస్ సర్కిల్, న్యూస్‌టుడే: పేదల ఆరోగ్యం ప్రభుత్వం బాధ్యతగా తీసుకుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పేర్కొన్నారు. క్యాంప్ కార్యాలయంలో ఆయన లబ్ధిదారులకు రూ.1.06 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల్ని పంపిణీ చేశారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ పేదల ఆరోగ్యమే పరమావధిగా పని చేస్తున్నామన్నారు. పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

అడుగడుగునా గుంత.. అడగలేక చింత..

న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ(గుంటూరు)

పట్టించుకోని ఇంజినీరింగ్ విభాగం

నాణ్యత.. నిర్వహణ గాలికొదిలేసి..

నగరంలో ఇటీవల కురిసిన వర్షాలతో ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రోడ్లు చాలా వరకు పాడయ్యాయి. గోతుల మధ్యలోనే వాహనదారులు ప్రయాణాలు చేస్తూ ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల అవస్థలను పరిష్కరించాల్సిన ఇంజినీరింగ్ అధికారులు పట్టించుకోవడం లేదు. కనీసం ఏకటు మౌలిక సదుపాయాల వారీగా ఇప్పటివరకు ప్రతిపాదనలు తీసుకోలేదు. వర్షాలు తగ్గాక నగరంలోని ప్రధాన రోడ్లపై పడిన గోతులను తాత్కాలిక మరమ్మతులు చేసి వదిలేశారు. అంతర్గత రోడ్లను అలాగే వదిలేయడంతో పెద్దఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయి. టెండర్లు పూర్తయి ప్రారంభించిన రోడ్ల నిర్మాణ పనులు మాత్రం కొనసాగిస్తున్నారు. జీఎంసీ పరిధిలో మొత్తం 57 డివిజన్లు ఉండగా రోడ్ల పొడవు సుమారు 1100 కి.మీ ఉంటుంది.

నెహ్రూనగర్ రిజర్వాయర్ ఎదుట ఇలా..

ఎక్కడంటే..

తూర్పు నియోజకవర్గంలో ఆర్టీసీకాలనీ, జయప్రకాష్‌నగర్, నెహ్రూనగర్ ప్రధాన రోడ్డు, బుచ్చయ్యతోట, ఇన్నర్‌రింగ్‌రోడ్డు నుంచి శివనాగరాజుకాలనీ రోడ్డు, ఇన్నర్ రింగురోడ్డులోని కాలనీలు, పశ్చిమంలో అమరావతిరోడ్డు ఇండస్ట్రియల్ ఎస్టేట్, హిమనీనగర్, శ్రీరాంనగర్, సీతయ్యడొంక, పలకలూరురోడ్డు తదితర ప్రాంతాల్లో రోడ్లపై గోతులు సమస్యాత్మకంగా ఉన్నాయి.

గతేడాది సుమారు రూ.4కోట్ల వ్యయం చేసి అంతర్గత రోడ్ల మరమ్మతులు చేపట్టారు. గోతుల్లో క్వారీ డస్ట్, చిప్స్ పోసి చేతులు దులుపేసుకున్నారు. వీటిపై వాహనాలు తిరుగుతున్న క్రమంలో మరమ్మతులు చేసిన చోటే మళ్లీ గోతులు ఏర్పడుతున్నాయి.

బీటీ, సీసీ రహదారుల్లో గోతులు పడినప్పుడు శాశ్వత ప్రాతిపదికన బీటీ లేయర్, సిమెంట్ కాంక్రీటును ప్రమాణాల మేరకు వేస్తే ఉపయోగం ఉంటుంది. రహదారుల నిర్మించే క్రమంలోనే రహదారి మధ్యభాగం(క్యాంబర్) 1-2 అంగుళాలు ఎత్తు ఉండేలా, నీరు కాల్వలోకి జారేందుకు వీలుగా నిర్మాణాలు చేపడితేనే వర్షం కురిసినా పాడవకుండా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. సైడు కాల్వల్లో నీరు నిలిచిపోకుండా వాటం సక్రమంగా ఉండేలా చూసి నీరు రోడ్లపైకి చేరకుండా చూస్తే ఫలితం ఉంటుంది. ఈ దిశగా ఇంజినీరింగ్ అధికారులు చర్యలు చేపట్టి రహదారి సమస్యలకు పరిష్కారం చూపాలని ప్రజలు కోరుకుంటున్నారు.

జయప్రకాష్‌నగర్ ప్రధాన రోడ్డులో గోతులు

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: కాకుమానువారితోట 11కేవీ ఫీడర్ పరిధిలో మరమ్మతుల నేపథ్యంలో శనివారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు బొంగరాలబీడు, వెంగయ్యనగర్, సంజీవయ్యనగర్, వసంతరాయపురం, వెంగళరావునగర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని డీఈ రమేష్, ఏఈ ఎం.రవికుమార్‌లు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు.

పట్నంబజారు: బొంగరాలబీడు, వసంతరాయపురం ప్రాంతాల్లో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పలు ప్రాంతాల్లో సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు విద్యుత్తు శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. బొంగరాలబీడు, వెంగయ్యనగర్, సంజీవయ్యనగర్, వసంతరాయపురం, వెంగళరావు నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

పట్నంబజారు: సుద్దపల్లిడొంక రోడ్డులో విద్యుత్తు లైన్ల మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పాత గుంటూరులోని ప్రగతినగర్, యానాదికాలనీ, గౌలుసుకొండలరావునగర్, అల్లినగర్, బాలాజీనగర్, యాదవబజారు, బాలాజీనగర్ ప్రాంతాల్లో సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఏఈ మస్తాన్ తెలిపారు.

టెట్‌పై సుప్రీంకోర్టులో ప్రభుత్వం రివ్యూ పిటిషన్ దాఖలు

నగరపాలకసంస్థ: టెట్‌పై ఉపాధ్యాయులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేసినట్లు మాజీ ఎమ్మెల్సీ ఆశోక్‌బాబు తెలిపారు. ఉపాధ్యాయులకు ఎలాంటి నష్టం జరగకుండా చూస్తుందన్నారు. శుక్రవారం నోబుల్ టీచర్స్ అసోసియేషన్(ఎన్టీఏ) జిల్లా నూతన కార్యవర్గం ఆశోక్‌బాబును తెదేపా కేంద్ర కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆశోక్‌బాబు మాట్లాడుతూ నూతన కమిటీని అభినందించి నోబుల్ టీచర్స్ అసోసియేషన్ మండల కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎన్టీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.హైమారావు, రాష్ట్ర కార్యదర్శి షేక్ అబ్దుల్ ఖలీల్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.సాయివిశ్వనాథ్, ఎన్.బాస్కరరావు, కోశాధికారి నాగేశ్వ, పల్నాడు జిల్లా అధ్యక్షుడు కూరపాటి రాజామస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఏ జిల్లా అధ్యక్షుడు సాయివిశ్వనాథ్‌ను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్సీ ఆశోక్‌బాబు

అవయవదానం పునర్జన్మతో సమానం

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: అవయవదానం ద్వారా పునర్జన్మ పొందినట్లేనని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ప్రజా ఆలోచన వేదిక ఆధ్వర్యంలో నేత్ర, అవయవ, దేహదానాలపై వివరణాత్మకంగా ప్రచురించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల కళ్లు, అవయవదానాలు చేయడం ద్వారా అనేక మంది అవసరార్థులకు పునర్జన్మ ప్రసాదించవచ్చన్నారు. రేట్ పేయర్స్ అసోసియేషన్ నాయకులు సదాశివరావు మాట్లాడుతూ అవయవదానం ద్వారా మరణానంతరం కూడా జీవించాలనుకునే వారు తమను 89852 29261, 93999 12663 సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో మేడూరి రాజేంద్రప్రసాద్, శివకృష్ణ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రచార పోస్టర్ ఆవిష్కరిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు

బైటెక్సెల్‌తో సెయింట్ మేరీస్ విద్యా సంస్థల ఒప్పందం

ఒప్పంద పత్రం చూపుతున్న బైటెక్సెల్, సెయింట్ మేరీస్ విద్యా సంస్థల ప్రతినిధులు

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: ఏఐ ఆధారితంగా అభ్యసన, సాంకేతిక నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చే ఎడ్‌టెక్ సంస్థ బైటెక్సెల్, సెయింట్ మేరీస్ విద్యా సంస్థలు శుక్రవారం ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ మేరకు ఎంవోయూ పత్రాలను మార్చుకున్నారు. విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ రెవరెండ్ కేవీకే రావు మాట్లాడుతూ ఒప్పందం ద్వారా నిరంతర శిక్షణ, జనరేటివ్ ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందించనున్నట్లు తెలిపారు. బైటెక్సెల్ సీఎస్‌వో శ్రీచరణ్, సీఈవో కరుణ్‌లు ఎంవోయూ ద్వారా అందించే సేవల గురించి వివరించారు.

సీఎం కార్యక్రమ బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : ఈ నెల 9న పెదకాకాని సమీపంలోని శంకర్ కంటి ఆసుపత్రి ప్రాంగణంలో జరగనున్న కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరుకానున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ముందస్తు భద్రతా ఏర్పాట్లను కలెక్టర్ తమీమ్ అన్సారీయా, ఎస్పీ వకుల్ జిందాల్, ఇతర అధికారులు పరిశీలించారు. సీఎం పర్యటనకు పటిష్ఠ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు.

అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారీయా, ఎస్పీ వకుల్ జిందాల్

ప్రమాదాలు పట్టవా!

రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత. రహదారుల భద్రతా నిబంధనలు పాటించాలని డ్రైవర్లకు పదేపదే సూచిస్తున్నారు. అయినప్పటికీ కొంతమంది ట్రాక్టర్ డ్రైవర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కాకానిరోడ్డు నుంచి సీతానగర్‌కు వెళ్లే మార్గంలో ట్రాక్టర్ డ్రైవర్ తన సీటుకు ఇరువైపులా ఇద్దరు మహిళా కార్మికులను కూర్చోపెట్టుకుని వెళ్తున్న దృశ్యమిది.

\- గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే

ఎస్పీకి 13 వినతులు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం పోలీసు సిబ్బందికి గ్రీవెన్స్‌డే నిర్వహించారు. ఎస్పీ వకుల్ జిందాల్ ఆ శాఖలోని సిబ్బంది వ్యక్తిగత, సర్వీసు, బదిలీలు, పరిపాలనా సమస్యలకు సంబంధించిన వినతులు స్వీకరించారు. 13 మంది సిబ్బంది అందించిన వినతులు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

జోరుగా టికెట్ల బుకింగ్

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: శబరిమలై యాత్రికుల కోసం దక్షిణ మధ్య రైల్వే ఏర్పాటు చేసిన ప్రత్యేక రైళ్ల బుకింగ్ శుక్రవారం మొదలైంది. నర్సాపూర్- కొల్లం, చర్లపల్లి- కొల్లం, మలిచిపట్నం- కొల్లం ప్రత్యేక రైళ్ల బుకింగ్ ఉదయం 8 గంటలకు ప్రారంభంకాగా మచిలీపట్నం- కొల్లం సాయంత్రం 6 గంటలకు మొదలైంది. టికెట్లు దక్కించుకునేందుకు యాత్రికులు భారీగా పోటీ పడ్డారు.

ప్రధాన డ్రెయిన్ల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: నగరంలో మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని, ప్రధాన డ్రెయిన్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని కమిషనర్ శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం ఆయన నల్లపాడులోని శ్రీనివాసకాలనీ డ్రెయినేజీ సమస్యపై ఫిర్యాదులు రావడంతో అక్కడ పర్యటించి స్థానికులతో మాట్లాడారు. పర్యటనలో కార్పొరేటర్ చల్లా రాజ్యలక్ష్మి, ఇన్‌ఛార్జి ఎసఈ సుందరరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ★ ఆర్టీవో కార్యాలయం వద్ద అన్నక్యాంటీన్‌ను కమిషనర్ పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన, శుభ్రమైన ఆహారం అందించడంలో రాజీ ఉండకూడదన్నారు.

విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే శాఖాపరమైన చర్యలు

నగరపాలకసంస్థ: వార్డు సచివాలయాల్లో నిర్దేశిత సమయంలో కార్యదర్శులు అందుబాటులో ఉండాలని, ప్రజలకు జవాబుదారీగా ఉంటూ విధులు నిర్వహించాలని నిర్లక్ష్యం వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని కమిషనర్ శ్రీనివాసులు హెచ్చరించారు. శుక్రవారం కమిషనర్ శ్రీనివాసరావుతోట 69, 70, 71 వార్డు సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఐపీడీ కాలనీ, సాంబయ్యకాలనీ, పట్నంబజారులో జరుగుతున్న పనులు పరిశీలించి అధికారులకు ఆదేశాలిచ్చారు. పర్యటనలో కార్పొరేటర్ నిమ్మల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఆగి.. చూసి వెళ్లండి

వాహనదారులను అప్రమత్తం చేసేలా గుంత చుట్టూ చెట్టుకొమ్మలు

గుంతలోకి చేరిన మురుగునీరు

సీతానగర్ 1వ వీధిలో తాగునీటి పైపులైను మరమ్మతులకు గుంత తవ్వి వదిలేశారు. నిత్యం రద్దీమార్గంలో గుంతచుట్టూ ఎటువంటి రక్షణ చర్యలు లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది. స్థానికులు చెట్టుకొమ్మలు అడ్డుగాపెట్టారు. మణిపురం వంతెన మీదుగా, ఆర్టీసీకాలనీ, ఇస్రాయిల్‌పేట, సీతానగర్ ప్రాంతాలకు నిత్యం వేల మంది ప్రయాణిస్తుంటారు. గుంత కారణంగా ట్రాఫిక్ జామ్ అవుతోంది. త్వరితగతిన మరమ్మతులు చేసి గుంత పూడ్చాలని కోరుతున్నారు.

\- గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే

మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కేసులు

పట్నంబజారు, న్యూస్‌టుడే: మూడు వంతెనల సెంటర్‌లో శుక్రవారం రాత్రి తూర్పు విభాగం ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. తనిఖీల్లో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న నలుగురిపై కేసులు నమోదు చేసి, వారి వాహనాల్ని స్వాధీనం చేసుకున్నట్లు ట్రాఫిక్ సీఐ అశోక్‌కుమార్ తెలిపారు. ఈ తరహా తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. తనిఖీల్లో ఎస్సై రవీంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

'తూర్పు' ట్రాఫిక్ పోలీసుల తనిఖీలు

పట్నంబజారు, న్యూస్‌టుడే: బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో శుక్రవారం తూర్పు విభాగం ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో రాంగ్ పార్కింగ్ చేసిన వాహనదారులపై 11 కేసులు, డ్రైవింగ్ లైసెన్సు లేని వారిపై 12 కేసులు, రాంగ్‌రూట్‌లో వాహనాలు నడుపుతున్న వారిపై 15 కేసులు నమోదు చేశారు. ద్విచక్ర వాహనం నడుపుతున్న మైనర్‌ను గుర్తించి అపరాధరుసుంగా రూ.5వేలు వసూలు చేశారు. తనిఖీల్లో ట్రాఫిక్ సీఐ అశోక్‌కుమార్, ఎస్సై రవీంద్ర, ఆర్ఎస్ఐ పెద్దిరాజు, సిబ్బంది పాల్గొన్నారు.



ఐకమత్యానికి శక్తిమంతమైన చిహ్నం

కలెక్టరేట్: వందేమాతరం కేవలం జాతీయ గేయమే కాదని.. మనందరిలో ఏకత్వాన్ని, ఐకమత్యాన్ని ప్రతిబింబించే ఒక శక్తిమంతమైన చిహ్నమని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ ప్రమోద్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వందేమాతరం 150 ఏళ్ల వేడుకల సందర్భంగా శుక్రవారం గుంటూరులోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో వందేమాతరం పూర్తి నిడివిని సామూహికంగా ఆలపించే కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో వందేమాతరం ఇచ్చిన ప్రేరణను ఆయన గుర్తు చేశారు. స్వాతంత్ర్యాన్ని సాధించడంలో గీతం కీలకమైన పాత్ర పోషించిందని అభిప్రాయపడ్డారు. ఇక నుంచి బ్యాంకులో జరిగే ప్రతి కార్యక్రమంలో వందేమాతరం పూర్తి నిడివిని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించాలని సూచించారు. కార్యక్రమంలో ఓఎస్‌డీలు డి.శంకర్‌రావు, ఎం.అరుణ్‌కుమార్, విజిలెన్స్ అధికారి హరీస్ బేతా, బ్యాంకు జనరల్ మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.

గేయాన్ని ఆలపిస్తున్న బ్యాంక్ ఛైర్మన్ ప్రమోద్‌కుమార్ తదితరులు

వందేమాతరం.. స్వాతంత్ర్య స్ఫూర్తిగేయం

కౌన్సిల్ హాల్‌లో వందేమాతరం గేయం పాడుతున్న ఏసీ ఓబులేసు, ఇతర అధికారులు

చలమయ్య కళాశాలలో ప్రిన్సిపల్ మహంకాళి శ్రీనివాసరావు, శ్రీధర్, చంద్రశేఖర్..

వందేమాతరం గేయం రాసి 150 ఏళ్లు నిండిన సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో దేశభక్తి ఉప్పొంగింది. గేయాన్ని రచించిన బంకిం చంద్ర చటర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వందేమాతరం గేయం భారతజాతి గొప్పదనాన్ని, దేశభక్తిని ప్రతిబింబిస్తుందన్నారు. అధికారులు సిబ్బంది కలిసి గీతాన్ని ఆలపించి పులకించిపోయారు.

\- న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ, నెహ్రూనగర్, పట్నంబజారు

వందేమాతరం ఆలపిస్తున్న ఏఎస్పీ హనుమంతు, డీఎస్పీలు, సిబ్బంది

ఆర్టీసీ బస్టాండులో జిల్లా ప్రజా రవాణా అధికారి సామ్రాజ్యం, ఆర్టీసీ ఉద్యోగులు..

ఐజీ కార్యాలయంలో ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, సిబ్బంది..

ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపొద్దు

పట్నంబజారు, న్యూస్‌టుడే: సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని జిల్లా ప్రజా రవాణా అధికారి సామ్రాజ్యం అన్నారు. ఆర్టీసీ బస్టాండులోని తిక్కన్న సమావేశ మందిరంలో శుక్రవారం ఉద్యోగులతో ఏర్పాటైన సమావేశంలో ఆమె మాట్లాడారు. డ్రైవర్లు బస్సులు నడిపే సమయాల్లో ఏకాగ్రత పాటించాలన్నారు. అన్ని జాగ్రత్తలు తీసుకొని రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలన్నారు.

ఎమ్మెల్యే ఇంట్లో చోరీపై కేసు నమోదు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే ఇంట్లో చోరీ ఘటనపై నగరంపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. కన్నావారితోటలో ఉంటున్న సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఇంట్లో కొద్ది రోజుల కిందట బంగారు వస్తువులు చోరీకి గురయ్యాయి. ఈ ఘటనపై నగరంపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిఘా నేత్రాలు పరిశీలించారు. ఇంట్లో పనిమనిషి చోరీకి పాల్పడినట్లు తేలడంతో ఆమె బంగారు వస్తువులు తిరిగి అప్పగించింది. చోరీకి గురైన వస్తువుల్లో మరికొన్ని బంగారు నగలు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొనడంతో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

మునుమాక- ముత్తనపల్లి రహదారి మూసివేత

నగరపాలకసంస్థ: నరసరావుపేట- మునుమాక స్టేషన్ల మధ్య ఉన్న రోడ్ అండర్ బ్రిడ్జి (ఆర్‌యూబీ) నెం.279(లెవల్‌క్రాసింగ్) పనుల నేపథ్యంలో మునుమాక- ముత్తనపల్లి మధ్య రహదారిని తాత్కాలికంగా 30 రోజుల పాటు మూసివేయనున్నట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10వ తేదీ నుంచి డిసెంబరు 9వ తేదీ వరకు ఈ రహదారి రాత్రి, పగలు మూసివేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ప్రత్యామ్నాయ మార్గంగా ఉన్న లెవల్ క్రాసింగ్ నెం.276 రైతునగర్ ద్వారా ప్రయాణించవచ్చన్నారు.

మానవీయ విలువలు పెంపొందించేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఏర్పాటు

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సేవా భావం, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి మానవీయ విలువలు పెంపొందించడానికి స్కౌట్స్ అండ్ గైడ్స్ ఏర్పాటు చేసినట్లు ఓపెన్ స్కూల్స్ సొసైటీ డైరెక్టర్ ఆర్.నరసింహారావు అన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఉర్దూ ఉన్నత పాఠశాలలో భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్‌వోసీ పి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా జూదం.. ఆందోళనలో జనం

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : నెహ్రూనగర్ పరిసర ప్రాంతాల్లో జూదరులు రెచ్చిపోతున్నారు. బుచ్చయ్యతోట నుంచి మూడు వంతెనలకు వెళ్లే మార్గంలో గోడ వెనక ఎకరాలకొద్దీ ఖాళీ స్థలంలో ఏపుగా పిచ్చిచెట్లు పెరిగాయి. ఆ రహదారి పొడవునా ఉన్న చెట్టుపొదలను అడ్డాగా చేసుకొని జూదం నిర్వహిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆటోడ్రైవర్లు, ఆకతాయిలు, తాగుబోతులు అక్కడకు చేరుకుంటున్నారు. గోడచాటుగా చెట్ల పొదల్లోకి వెళ్లడంతో ఎవరికీ కనిపించరు. దీన్ని ఆసరాగా చేసుకొని నగరంలోని అనేక ప్రాంతాల నుంచి ఇక్కడకు బృందాలుగా చేరి జూదం ఆడుతున్నారు. ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు చెట్టుపొదల్లో మకాం వేయడంతో సమీపంలోని నివాసాల వారు ఆందోళన చెందుతున్నారు. ఆ వీధిలోనే పాఠశాల ఉండడంతో నిత్యం వందల మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు రాకపోకలు సాగిస్తుంటారు. స్థానిక పోలీసులతో పాటు రైల్వే పోలీసులు నిఘాపెట్టి జూదరులపై చర్యలు తీసుకోవాలని, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని కోరుతున్నారు.

పొదల్లోకి వెళ్తున్న జూదరులు



(c) eenadu

గుంటూరు పశ్చిమ

క్యాన్సర్‌పై అవగాహన అవసరం

ర్యాలీలో డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి

నగరంపాలెం, న్యూస్‌టుడే: సమాజంలో ప్రతి ఒక్కరు క్యాన్సర్‌పై సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ కె.విజయలక్ష్మి అన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ర్యాలీ, సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో జీవన ప్రమాణాలు, జీవనశైలిలో కలిగిన మార్పుల వల్ల అధిక రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ కేసులు గణనీయంగా పెరుగుతున్నాయన్నారు. వీటి నుంచి రక్షణ పొందేందుకు ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవాలన్నారు. క్రమం తప్పకుండా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంఎల్‌హెచ్‌పీ (సీహెచ్‌వో), ఆరోగ్య కార్యకర్తలు, 18 ఏళ్లు పైబడిన వారందరికీ నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలు చేయిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎన్‌సీడీ ప్రాజెక్టు అధికారిణి డాక్టర్ రోహిణి రత్నశ్రీ, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఎ.శ్రావణ్‌బాబు, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ ప్రియాంక, ఎన్‌సీడీ కన్సల్టెంట్ గిరిధర్, డీపీవో సైమన్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80086 22566, 97042 53525, 80085 74897

? బ్రాడీపేట 4/11లో ఇళ్ల మధ్య ఉన్న ఖాళీ స్థలంలో పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. రాత్రి సమయాల్లో దోమల బెడద ఎక్కువైంది. గతంలో స్థల యజమానికి చెప్పగా పిచ్చిమొక్కలు పీకించారు. ప్రస్తుతం పట్టించుకోవడం లేదు. **- స్థానికులు** ✔ ఖాళీ స్థలాల్లో పెరిగిన పిచ్చిమొక్కలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం **- మల్లేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

స్పందనకు వందనం

వ్యర్థాల తొలగింపు: రైలుపేట ప్రధాన వీధుల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన సిబ్బందిని పంపి వీధుల్లో వ్యర్థాలను తొలగించారు. **-న్యూస్‌టుడే, నగరంపాలెం**

శిశు సంరక్షణ దినోత్సవ సభ

గోరంట్ల: గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో శుక్రవారం లిటరరీ కమిటీ ఆధ్వర్యంలో శిశు సంరక్షణ దినోత్సవ సభ జరిగింది. విద్యార్థినులు నాటక ప్రదర్శన రూపంలో శిశు సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రెవరెండ్ సిస్టర్ సంధ్య, వైస్ ప్రిన్సిపల్ ఆర్.షారోన్ రోజ్, కమిటీ కన్వీనర్ ఆర్.ఫణిరాజ్యలక్ష్మి, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఎగుడుదిగుడు.. చూడకుంటే ఎగిరిపడాల్సిందే..

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్స్ మూతలు

నగరంపాలెం, న్యూస్‌టుడే

మ్యాన్‌హోల్స్ మూతలంటేనే నగరవాసులు భయపడే పరిస్థితి నెలకొంది. భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థలో భాగంగా రోడ్లపై మ్యాన్‌హోల్స్ ఏర్పాటు చేశారు. వీటి మూతలు కొన్ని చోట్ల కుంగిపోయి, ఇంకొన్నిచోట్ల ఎత్తుగా, మరికొన్ని ప్రాంతాల్లో ధ్వంసమై ప్రమాదాలకు తావిచ్చేలా మారాయి. పాదచారులతో పాటు చిన్నపిల్లలు, వృద్ధులు, వాహనచోదకులు కూడా ఆ రహదారుల్లో ప్రయాణం సాగించాలంటే బెంబేలెత్తిపోతున్నారు. ప్రధాన రహదారులతో పాటు పలు కాలనీల్లో కూడా ఇదే పరిస్థితి దాపురించింది. ప్రమాదకరమైన మ్యాన్‌హోల్స్ మూతలకు మరమ్మతులు చేయించడంలో నగరపాలక సంస్థ అధికారులు చొరవ చూపకపోవడంతో నానా అగచాట్లు పడాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగరంపాలెం, జీజీహెచ్, అరండల్‌పేట, కన్నావారితోట, మస్తాన్‌దర్గా తదితర ప్రాంతాల్లో ఇవి ప్రమాదకరంగా మారాయి.

☛ నగరంపాలెంలోని శ్రీవీరాంజనేయస్వామి దేవాలయం సమీపంలో ఇటీవల మ్యాన్‌హోల్ నిర్మాణం చేపట్టారు. ప్రధాన రహదారికి అడుగున్నర ఎత్తులో మూత ఉండడంతో తరచూ వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మ్యాన్‌హోల్ మూత పూర్తిగా తెరిచి ఉంచడంతో అటుగా రాకపోకలు సాగించేవారు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

☛ నగరంపాలెం ఉర్దూ పాఠశాల సమీపంలో ఓ మ్యాన్‌హోల్ పూర్తిగా కిందకు కుంగిపోయింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వర్షపు, మురుగునీరు ఇళ్ల మధ్యకు చేరి దుర్గంధం వెదజల్లడంతో వారం రోజులు స్థానికులు అవస్థలు పడ్డారు.

నగరంపాలెం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం సమీపంలో మ్యాన్‌హోల్ ఇలా..

రహదారికిపై అడుగున్నర ఎత్తులో..

☛ జీజీహెచ్ కాన్పుల విభాగం సమీపంలోని మ్యాన్‌హోల్ మూత పైకి లేచి వర్షం వస్తే మురుగుతో పాటు వర్షపునీరు బయటకు వస్తోంది. వార్డులోని గర్భిణులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కోవాల్సి వస్తోందని సహాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వాటికి మరమ్మతులను నిర్వహించి సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ధర వరలు

కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో): టమాట 22, వంగ 64, బెండ 32, పచ్చిమిర్చి 25, కాకర 55, బీర 34, క్యాలిఫ్లవర్ 26, క్యాబేజి 28, క్యారెట్ 70, దొండ 44, బంగాళదుంప 29, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుళ్లు 54, దోస 24, సొర 36, పొట్ల 36, అరటికాయ 7, పెద్దచిక్కుళ్లు 82, చామదుంప 26, మునగ 10, బీట్‌రూట్ 43, కీరదోసకాయ 33, బీన్స్ 78, క్యాప్సికమ్ 68, కొత్తిమీర 30, ఆకుకూరలు 20, నిమ్మకాయలు 28, అల్లం 80, వెల్లుల్లి 110. **– న్యూస్‌టుడే, పట్టాభిపురం**

ఎన్నికల ధరావతు చెల్లించకపోవడంపై ఫిర్యాదు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులకు ఎన్నికల అనంతరం ధరావతు చెల్లించకపోవడంపై ఓ వ్యక్తి జిల్లాపరిషత్తు సీఈవో వి.జ్యోతిబసుకు ఫిర్యాదు చేశారు. 2021లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. నిబంధనల ప్రకారం మొత్తం పోలైన ఓట్లలో 1/8 వంతు ఓట్లు సాధిస్తే డిపాజిట్ సాధించినట్లు గుర్తించి అభ్యర్థులకు తిరిగి నగదు చెల్లిస్తారు. డిపాజిట్ కోల్పోయిన అభ్యర్థుల నగదును ప్రభుత్వానికి జమ చేస్తారు. పొన్నూరు మండలంలో డిపాజిట్ సాధించిన అభ్యర్థులకు ధరావతు చెల్లించలేదన్న ఫిర్యాదు మేరకు జడ్పీ సీఈవో జ్యోతిబసు శుక్రవారం జడ్పీ కార్యాలయంలో విచారణ చేశారు. ఎన్నికల సమయంలో పని చేసిన పొన్నూరు ఎంపీడీవో ఎ.దీప్తి, కార్యాలయ సిబ్బందిని విచారణ చేసి రికార్డులు పరిశీలించగా జనరల్ ఫండ్‌లో నగదు జమ చేసినట్లు గుర్తించారు. పూర్తిస్థాయి విచారణ చేసిన తర్వాత డిపాజిట్ సాధించిన అభ్యర్థులకు ధరావతు సొమ్ము చెల్లించనున్నారు.

వైద్య పరికరాలు ఇతర ఆసుపత్రులకు తరలించడం తగదు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: పులివెందుల వైద్య కళాశాలపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు విరమించుకోవాలని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వి.లక్ష్మణరెడ్డి అన్నారు. రామన్నపేటలోని కార్యాలయం నుంచి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పులివెందుల ప్రభుత్వ బోధనా సుపత్రిలోని అధునాతన వైద్య పరికరాలను డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఉత్తర్వుల మేరకు గుంటూరు, కర్నూలు, విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించడం దుర్మార్గమైన చర్యని అన్నారు. వెనుకబడిన కడప జిల్లా వాసులకు వైద్య విద్య, వైద్యం అందించడానికి ప్రభుత్వమే పులివెందుల వైద్య కళాశాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు.

స్ఫూర్తిదాయకం వందేమాతరం

గోరంట్ల, న్యూస్‌టుడే: ప్రతి తరానికి స్ఫూర్తిదాయకమైనది వందేమాతర గేయమని అంకిరెడ్డిపాలెం జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని సరోజిని అన్నారు. పాఠశాలలో విద్యార్థులతో వందేమాతర గేయాన్ని ఆలపించి. గేయం విశిష్టతను వివరించారు.

గేయం ఆలపిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

గేయం ఆలపిస్తున్న విద్యార్థినులు, పక్కన జడ్పీ ఛైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా, అధికారులు

పాటిబండ్ల సీతారామయ్య పాఠశాలలో..

చారిత్రక స్ఫూర్తి వందేమాతరం

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: వందేమాతరం ఒక చారిత్రక స్ఫూర్తి అని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. వందేమాతరం 150 వసంతాల ఉత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో శుక్రవారం సభ జరిగింది. కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ దేశభక్తిని, స్వాతంత్ర్య ఉద్యమాన్ని వందేమాతర గేయం జ్వలింపజేసిందన్నారు. అటువంటి మహత్తర గేయం పుట్టి 150 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం గొప్ప అనుభూతిని ఇస్తున్నదన్నారు. 1875లో బంకించంద్ర ఛటర్జీ రచించిన ఈ గేయం స్వాతంత్ర్య పోరాటంలో ప్రేరణ నింపిందన్నారు. వందేమాతర గేయం నేటికీ భారత ప్రజాస్వామ్య ఆత్మను, ఆత్మగౌరవాన్ని గుర్తు చేస్తూనే ఉందన్నారు. వందేమాతరం ఒక పాట కాదని, భరత జాతికి గౌరవ ప్రతీక అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఎన్.ఎస్.కె.ఖాజావలి, సీపీవో శేషశ్రీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

భరతమాత విగ్రహానికి పూలమాల వేస్తూ..

అరండల్‌పేట: వందేమాతరం గేయాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని భాజపా రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్‌నారాయణ అన్నారు. బృందావన్ గార్డెన్స్‌లోని పాటిబండ్ల సీతారామయ్య పాఠశాలలో విద్యార్థులతో వందేమాతర గేయాలాపన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, భాజపా సీనియర్ నాయకుడు కేవీ సుబ్బారావు, నాయకులు వై.వి.సుబ్బారావు, వెలగలేటి గంగాధర్, జిల్లా కన్వీనర్ మంత్రి సుగుణ, డాక్టర్ రాధామాధవి, నాగమల్లేశ్వరీ యాదవ్, వాణి వెంకట్, పాఠశాల అకడమిక్ డైరెక్టర్ లేళ్ల కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. ❖ శ్రీ మనామక్షేత్రం సమీపంలోని భరత మాత విగ్రహం వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో వందేమాతరం గేయాలాపన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ల హరి మాట్లాడారు.

జిల్లాపరిషత్తు: బ్రిటిష్ పాలనలో జాతీయ గీతం వందేమాతరం దేశ ప్రజలను ఒక్క తాటిపై తీసుకొచ్చిందని జడ్పీ సీఈవో వి.జ్యోతిబసు అన్నారు. వందేమాతరం 150 వసంతాల వేడుకలను జడ్పీ సమావేశ మందిరంలోనిర్వహించారు. ప్రభుత్వ మహిళా వృత్తివిద్య కళాశాల విద్యార్థినులు జాతీయ గీతాలాపన చేశారు. జిల్లాపరిషత్తు ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, ఏవో పి.శామ్యూల్‌పాల్, విభాగాల ఏవోలు పాల్గొన్నారు.

1998 డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలని వినతి

అరండల్‌పేట, న్యూస్‌టుడే: 1998 డీఎస్సీకి ఎంపికైన అభ్యర్థులందరికీ రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగాలు ఇవ్వాలని సీఎం చంద్రబాబుకు వినతిపత్రం అందజేసినట్లు అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ తెలిపారు. లాంఫాంకు శుక్రవారం వచ్చిన సీఎం చంద్రబాబును హెలిప్యాడ్ వద్ద ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు సారథ్యంలో అంగిరేకుల వరప్రసాద్‌యాదవ్ కలిసి 1998 డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య రాసిన లేఖను అందజేశామన్నారు. బీసీలకు సామాజిక రక్షణ చట్టాన్ని వెంటనే రూపొందించి అమల్లోకి తీసుకురావాలని కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 63 వేల బీసీ, ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరినట్లు తెలిపారు. 98 డీఎస్సీకి ఎంపికైన అభ్యర్థులకు త్వరలో న్యాయం చేస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు వరప్రసాద్‌యాదవ్ తెలిపారు.

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలని వినతి.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సీఎం చంద్రబాబుకు వినతిపత్రం అందజేసినట్లు ఓబీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.మోహన్ గోపీకృష్ణ, ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి డాక్టర్ ఈమనంద్ర శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. శుక్రవారం లాంఫాంలో పర్యటించిన సీఎం చంద్రబాబుకు పలు అంశాలపై వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు.

ఐక్యతను చాటి.. ప్రేరణ నింపిన గేయం..

వందేమాతర గేయాన్ని ఆలపిస్తున్న బ్యాంకు ఛైర్మన్ ప్రమోద్‌కుమార్

కలెక్టరేట్: వందేమాతరం కేవలం గేయం కాదని.. మనందరిలో ఏకత్వాన్ని, ఐకమత్యాన్ని ప్రతిబింబించే ఒక శక్తిమంతమైన చిహ్నమని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ ప్రమోద్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వందేమాతరం గేయం 150 ఏళ్ల వేడుకల సందర్భంగా శుక్రవారం గుంటూరులోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో వందేమాతరం పూర్తి నిడివిని సామూహికంగా ఆలపించే కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో వందేమాతరం ఇచ్చిన ప్రేరణను ఆయన గుర్తు చేశారు. ఇక నుంచి బ్యాంకులో జరిగే ప్రతి కార్యక్రమంలో వందేమాతరం పూర్తి నిడివిని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించాలని సూచించారు. ఓఎస్‌డీలు డి.శంకర్‌రావు, ఎం.అరుణ్‌కుమార్, విజిలెన్స్ అధికారి హరీస్ బేతా, బ్యాంకు జనరల్ మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు జన బాంధవుడు ఆచార్య రంగా

ఎన్జీ రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: రైతు జన బాంధవుడు ఎన్జీ రంగా అని విద్యావేత్త ఆర్.వి.శివరామయ్య అన్నారు. ఆచార్య ఎన్జీ రంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంగా 125వ జయంతి వేడుకలు, సాహిత్య పురస్కార ప్రదాన కార్యక్రమం శుక్రవారం జరిగింది. బృందావన్ గార్డెన్స్ శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలోని పద్మావతి కల్యాణ వేదికపై కార్యక్రమం జరిగింది. తొలుత రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభకు ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ జక్కంపూడి సీతారామారావు అధ్యక్షత వహించారు. డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు సభకు అతిథులను పరిచయం చేశారు. ఆంధ్ర సాహిత్యంలో ఆచార్య రంగా అనే అంశంపై డాక్టర్ బీరం సుందరరావు ప్రసంగించారు. అనంతరం రంగా సాహిత్య పురస్కార ప్రదానం జరిగింది. కరిగిపోని కలలు నవల రచయిత్రి సి.యమున ప్రథమ బహుమతి రూ.10 వేలు నగదు పురస్కారాన్ని, జీవితాన్ని ప్రేమించు నవలా రచయిత్రి పెబ్బులి హైమావతి ద్వితీయ బహుమతి రూ.5000 అందుకున్నారు. కార్యక్రమంలో భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ అధ్యక్షుడు బొల్లేపల్లి సత్యనారాయణ, దేవాలయ పాలకమండలి ఉపాధ్యక్షుడు లంక విజయబాబు, డాక్టర్ వెన్నిశెట్టి సింగారావు, డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, డాక్టర్ గంగిశెట్టి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ఆచార్య ఎన్జీ రంగా జీవితం నేటి తరాలకు ఆదర్శమని మాజీ ఎంపీ డాక్టర్ యలమంచిలి శివాజీ పేర్కొన్నారు. ఎన్జీ రంగా జయంతి వేడుకలు గార్డెన్స్ సెంటర్‌లో నిర్వహించారు. భాజపా రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరి జాయప్రకాష్, కిసాన్ ఫౌండేషన్ నాయకులు కల్లూరి మురళీధర్, సూరయ్య చౌదరి, జొన్నలగడ్డ రామారావు, అత్తోట సుబ్బారావు, కందిమళ్ల శివప్రసాద్, పాటిబండ్ల విష్ణువర్ధన్, షేక్ లాల్‌వజీర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎంపీ యలమంచిలి శివాజీ

రంగా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వీసీ శారద జయలక్ష్మీదేవి

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: రైతు బాంధవుడు, ప్రముఖ పార్లమెంటేరియన్ ఆచార్య ఎన్జీ రంగా జయంతిని పురస్కరించుకుని లాంలోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఉద్యోగులు శుక్రవారం నివాళులర్పించారు. వర్సిటీ ఉపకులపతి డాక్టర్ శారద జయలక్ష్మీదేవి, విభాగాల అధిపతులు రంగా విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో విభాగాల డీన్లు, శాస్త్రవేత్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఇంట్లో చోరీపై కేసు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే ఇంట్లో చోరీ ఘటనపై నగరంపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. కన్నావారితోటలో ఉంటున్న సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఇంట్లో కొద్ది రోజుల కిందట బంగారు వస్తువులు చోరీకి గురయ్యాయి. ఈ ఘటనపై నగరంపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిఘా నేత్రాలు పరిశీలించారు. ఇంట్లో పనిమనిషి చోరీకి పాల్పడినట్లు తేలడంతో ఆమె బంగారు వస్తువులు తిరిగి అప్పగించింది. చోరీకి గురైన వస్తువుల్లో మరికొన్ని బంగారు నగలు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొనడంతో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

కనకదాసు జయంతి వేడుకలు నేడు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: భారతీయ తత్వవేత్త, సంగీతకారుడు, కవి కనకదాసు జయంతి వేడుకలు శనివారం ఉదయం 10 గంటలకు గుంటూరు రాజాగారితోటలోని బీసీ స్టడీ సర్కిల్‌లో జరగనున్నాయని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి కె.మయూరి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, కుల సంఘం, బీసీ నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.



వేగంగా విస్తరిస్తున్న వైద్య రంగం

ఈఎల్ హెల్త్ కేర్ గ్రూప్స్ సీఈవో చలపతిని సత్కరిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ రమణ తదితరులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: వైద్య రంగం వేగంగా విస్తరిస్తోందని ఈఎల్ హెల్త్ కేర్ గ్రూప్స్ సీఈవో చలపతి అన్నారు. అమరావతి రోడ్డులోని హిందూ కాలేజీ ఆఫ్ మేనేజ్‌మెంట్ కళాశాలలో లఘు ఉద్యోగ భారతి సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన స్ఫూర్తి ది ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ కార్యశాల శుక్రవారంతో ముగిసింది. సభలో ఆయన 'ఆరోగ్య సంరక్షణ.. పరిశ్రమలో శాశ్వత ముద్రను నిర్మించడం' అనే అంశంపై మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.వి.రమణ అధ్యక్షత వహించారు. చలపతి మాట్లాడుతూ సరికొత్త ఆవిష్కరణలు, నాణ్యత, ప్రమాణాలు, విశ్వసనీయత కలిగిన బ్రాండ్లు నిర్మించడం అవసరమని కొత్తగా పరిశ్రమల రంగంలోకి వస్తున్నవారు తెలుసుకోవాలన్నారు. సభలో ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ విజయ్‌రెడ్డి తదితరులు ప్రసంగించారు. వీరభద్రరావు, బి.హేమంత్, ముల్పూరు రాజేంద్ర, రమ పలు అంశాలపై వివరణాత్మకంగా మాట్లాడారు. శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు ధ్రువపత్రాలను ఆంధ్రప్రదేశ్ లఘు ఉద్యోగ భారతి అధ్యక్షుడు తులసి యోగీష్ చంద్ర, కళాశాల కార్యదర్శి చెరువు రామకృష్ణమూర్తి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.వి.రమణ ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంబీఏ, ఎంసీఏ హెచ్‌వోడీలు డాక్టర్ చక్రవర్తి, రాజ్యలక్ష్మి, కన్వీనర్ డాక్టర్ కల్యాణి, కోకన్వీనర్ చల్లా వైష్ణవి, ఐక్యూఏసీ డైరెక్టర్ డాక్టర్ లలిత తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించండి

మాట్లాడుతున్న సమన్వయ అధికారి కోడూరి గోపీచంద్

గోరంట్ల, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంపై రైతులందరికీ అవగాహన కల్పించి ఎక్కువ మంది ప్రకృతి సాగు పద్ధతులు అవలంబించేలా చూడాలని ప్రకృతి వ్యవసాయం జిల్లా సమన్వయాధికారి కోడూరి గోపీచంద్ అన్నారు. ప్రకృతి వ్యవసాయంలోని మాస్టర్ ట్రైనర్లకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం కృషి భవన్‌లో శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా గోపీచంద్ మాట్లాడుతూ ఎఫ్‌ఎంటీలు.. వారి విధులు పూర్తి స్థాయిలో ఏవిధంగా నిర్వహించాలి, ఫీల్డ్ మోడల్స్ అయిన ఏ-గ్రేడ్, ఏటీఎం మోడల్స్ గురించి వివరించారు. డీపీఎం రాజకుమారి మాట్లాడుతూ ప్రకృతి సాగు చేస్తున్న పాత గ్రామాలతో పాటుగా 76 కొత్త గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం వృద్ధి చేయనుందన్నారు. కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడానికి రైతులను రైతు మాస్టర్ ట్రైనర్లు (ఎఫ్‌ఎంటీ)గా ఎంచుకొని, వారికి రెండు రోజులు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌ఎఫ్‌ఏలు, ఎఫ్‌ఎంటీలు పాల్గొన్నారు.

ఆదర్శ వైద్యుడు డాక్టర్ కోటేశ్వరరావు

సభలో మాట్లాడుతున్న డాక్టర్ సేవకుమార్

బ్రాడీపేట, న్యూస్‌టుడే: జీవితకాలమంతా వైద్యుడిగా అతి తక్కువ ఖర్చుకు వైద్య సేవలందించిన ఆదర్శ వైద్యుడు డాక్టర్ పులిపాటి కోటేశ్వరరావు అని సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ (ఎస్‌హెచ్‌వో) వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ టి.సేవకుమార్ అన్నారు. బ్రాడీపేటలోని ఎస్‌హెచ్‌వో సమావేశ మందిరంలో డాక్టర్ పులిపాటి కోటేశ్వరరావు సంతాప సభ శుక్రవారం జరిగింది. ముందుగా డాక్టర్ కోటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ సేవకుమార్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో మారుమూల గ్రామం మాధవరంలో పేద కుటుంబంలో జన్మించిన డాక్టర్ కోటేశ్వరరావు గుంటూరులో నర్సింగ్‌హోమ్ ప్రారంభించి 40 ఏళ్లు పేద, మధ్య తరగతి ప్రజలకు తక్కువ ఖర్చుకే వైద్య సేవలందిస్తూ ప్రజల హృదయాలు గెలుచుకున్నారని తెలిపారు. ఎస్‌హెచ్‌వో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ టెక్నాలజీ-పారామెడికల్ సంస్థలో మైక్రోబయాలజీ అధ్యాపకుడిగా 12 ఏళ్ల పాటు సేవలందించారన్నారు. తల్లిదండ్రుల పేరుతో ట్రస్టు ఏర్పాటు చేసి డొంకరోడ్డులో కల్యాణ మండపం, అమరావతి రోడ్డులో బాలుర వసతిగృహం, అరండల్‌పేటలో బాలిక వసతి గృహాలను నిర్మించాలని భావించి వెంటనే నిర్మాణాలను ప్రారంభించడం సమాజాభివృద్ధిపై ఆయనకున్న ప్రేమ తెలియజేస్తుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఆర్.నాగేశ్వరరావు, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వైద్య శిబిరాల ఛైర్మన్ ధనుంజయ్‌రెడ్డి, ఎస్‌హెచ్‌వో మేనేజర్ నిర్మలరాణి, ప్రముఖులు బీవీఎస్ఎస్ ప్రసాద్, వి.సదాశివరావు, సత్యనారాయణ, రమణబాబు, సత్యం, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధులపై వైద్య శిబిరం 9న

బ్రాడీపేట, న్యూస్‌టుడే: ఈనెల 9న ఎస్‌హెచ్‌వో, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మధుమేహం నిరోధక మాసాన్ని పురస్కరించుకుని కిడ్నీ వ్యాధులపై ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఎస్‌హెచ్‌వో వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ సేవకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్రాడీపేట 2/1లోని ఎస్‌హెచ్‌వో భవనంలో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు నిర్వహించే వైద్య శిబిరంలో డాక్టర్ బి.వరలక్ష్మీదేవి పాల్గొంటారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

(c) eenadu

నేడు 'ఈటీవీ' కార్తిక దీపోత్సవం

శివకేశవులు ఇద్దరికీ ఎంతో ప్రీతికరమైనది కార్తిక మాసం. దీంతో సమానమైన మాసం, గంగతో సమానమైన తీర్థం లేదని పురాణోక్తి. విశేష పుణ్య సంపదను ప్రసాదించే ఈ మాసంలో దీపారాధనకు ఉన్న ప్రాధాన్యం అసమానమైనది. 'ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ, ఈటీవీ లైఫ్' ఛానళ్ల ఆధ్వర్యంలో కార్తిక దీపోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే మహిళలకు పూజ సామగ్రి నిర్వాహకులే సమకూరుస్తారు. **ప్రవేశ పాసులు శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్యలో విజయవాడ పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డులోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల మైదానం వద్ద పంపిణీ చేస్తారు.** ఇవి పరిమిత సంఖ్యలో ఉంటాయి. చిన్న పిల్లలకు అనుమతి లేదు. నేల పై కూర్చోగలిగే వారు మాత్రమే హాజరు కావాలని నిర్వాహకులు కోరారు.

-విజయవాడ సిటీ,న్యూస్‌టుడే

పరిమిత సంఖ్యతో ప్రవేశ పాసుల పంపిణీ

సమయం:
ఈ రోజు (శనివారం) సాయంత్రం 5.30 గంటలకు

స్థలం: విజయవాడ మొగల్రాజపురం పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డులోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల మైదానం.

ఈ ఛానళ్లలో ప్రత్యక్ష ప్రసారం 8న సాయంత్రం ఆరు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు.

ఈటీవీ ఆంధ్ర ప్రదేశ్ | ఈటీవీ తెలంగాణ | ఈటీవీ Life

వందేమాతరం స్ఫూర్తి అందరిలో రావాలి

వందేమాతరం గీతం ఆలపిస్తున్న కలెక్టర్ బాలాజీ, అధికారులు

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే : వందేమాతర స్ఫూర్తితో అందరూ దేశ ప్రగతి, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. వందేమాతర గీతం రచించి శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లో కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది జాతీయజెండా చేతబూని వందేమాతర గీతం ఆలపించారు. జేసీ నవీన్, డీఆర్వో చంద్రశేఖరరావు పాల్గొన్నారు.

శ్రీచరణి.. జయధారిణి

మహిళల వన్డే ప్రపంచ కప్‌లో సత్తా చాటిన తెలుగు తేజం.. మహిళా క్రికెటర్ శ్రీచరణికి శుక్రవారం గన్నవరం విమానాశ్రయంలో అభిమానులు, ప్రజాప్రతినిధులు అపూర్వ స్వాగతం పలికారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని.. జయహో శ్రీచరణి అంటూ విద్యార్థినులు కేరింతలు కొట్టారు.

- ఈనాడు, అమరావతి

మాయా జూదం.. జోగి పాపం!

✦ ప్రధాన అనుచరుల కనుసన్నల్లో నిర్వహణ ✦ ఒకేచోట కాకుండా.. రోజుకోచోట కేంద్రాలు

ఈనాడు, అమరావతి

'నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడు జోగి రమేష్. .. ఎమ్మెల్యే, మంత్రిగా ఉన్న సమయంలో.. పెడనలో జూద శిబిరాలు పెద్దఎత్తున నడిచాయి. రోజుకోచోట శిబిరాలు ఏర్పాటు చేస్తూ.. అక్కడికి పక్కాప్రణాళికతో జూదరులను తీసుకొచ్చేవాళ్లు. జూదం అంటే పెడన అన్నట్లుగా మార్చేశారు. విజయవాడ, మచిలీపట్నంతోపాటు ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, హైదరాబాద్ నుంచి కూడా ఇక్కడికి నిత్యం జూదరులు తరలివచ్చేవాళ్లు.'

'జూద శిబిరాల్లో నిత్యం కనీసం రూ.50 లక్షల నుంచి రూ.కోటి వరకూ లావాదేవీలు జరిగేవి. ఈ శిబిరాల ద్వారా వచ్చే ఆదాయంలో.. జోగి రమేష్ ప్రతి నెలా రూ.5 లక్షల కమీషన్ తీసుకునేవారనే ఆరోపణలున్నాయి. పెడనకు చెందిన జోగి అనుచరుడైన ఓ వైకాపా నేత, ఆయన సోదరుడి కనుసన్నల్లో వీటిని నిర్వహించేవారు. ప్రధాన నాయకుడి అండతో. . పోలీసులు, ఇతర అధికారులు ఎవరూ ఇటువైపు కన్నెత్తి చూసేవాళ్లు కాదు. వారికీ మామూళ్లు ఠంచనుగా అందడంతో పూర్తి సహకారం అందించేవారు.'

పెడన నియోజకవర్గంలోని.. బంటుమిల్లి, కృత్తివెన్ను, గూడూరు మండలాల్లోని రహస్య స్థావరాల్లో జూద శిబిరాలను ఎక్కువగా నిర్వహించేవారు. ఒక్కో మండలంలో మళ్లీ అక్కడి స్థానిక వైకాపా నాయకుల కనుసన్నల్లో ఏర్పాట్లు చేసేవాళ్లు. వారంలో రెండేసి రోజులు ఒక్కో ప్రాంతంలో శిబిరాలు ఉండేవి. ఇక్కడ అత్యంత సురక్షితంగా జూదం ఆడుకోవచ్చనీ, ఎలాంటి పోలీసు దాడులు, ఇతర సమస్యలు ఉండవని.. జూదరులకు చెప్పి మరీ రప్పించేవాళ్లు. ఒకవేళ ఎప్పుడైనా పోలీసులు ఇటువైపు వస్తే.. వెంటనే సమాచారం ఇచ్చేందుకు.. శిబిరానికి చుట్టుపక్కల ఉండే దారులు అన్నింటిలోనూ కనీసం 2-3 కిమీ దూరంలో వేగులు ఉండేవాళ్లు.

24 గంటలూ నిరంతర శిబిరాలు..

పెడన మండలం నందిగామ శివార్లలో అత్యధికంగా జూద శిబిరాలు నడిపేవాళ్లు. ఉదయం నుంచి రాత్రి వరకు నిరంతరంగా ఈ శిబిరం కొనసాగేది. చుట్టుపక్కల మూడు జిల్లాల నుంచి జూదరులు ఇక్కడికి వచ్చి ఆడేవాళ్లు.

★ గూడూరు మండలం కోకనారాయణపాలెంలోనూ జోరుగా జూద శిబిరాలు నడిపారు. ఈ శిబిరాల్లో ఆడేవాళ్ల నుంచి ప్రత్యేక ఛార్జీలను సైతం వసూలు చేసేవాళ్లు. అదేమంటే.. పోలీసులు, నేతలకు భారీగా ఇవ్వాలని చెప్పేవారు. గూడూరు పరిధిలోని కంచాకోడూరు, కంకటావ, రాయవరం, నాగులేరు కాలువగట్ల వెంట ఉండే మామిడి తోటల్లో.. 24 గంటలూ నిరంతరం ఈ శిబిరాలు సాగేవి. ★ జూదమే కాదు.. ఖరీదైన మద్యం, భోజనాలు కూడా అందుబాటులో ఉంచేవాళ్లు. వచ్చేవాళ్లు పూర్తిగా ఇక్కడే రెండు మూడు రోజులు ఉండి ఆడుకుని వెళ్లేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలనూ కల్పించేవాళ్లు.

ముడితే కాణిస్తారు..చెడితే తిప్పిస్తారు..

☛ ఉమ్మడి జిల్లాలో అడ్డగోలుగా రిజిస్ట్రేషన్లు
☛ శ్రుతిమించుతున్న మధ్యవర్తుల దందా

ఈనాడు, అమరావతి

☛ గన్నవరం మండలం కేసరపల్లి పరిధిలోని 31 సర్వే నంబర్‌లో 121 గజాల పోరంబోకు స్థలం ఆక్రమణకు గురైంది. ఆక్రమణదారులు రిజిస్ట్రేషన్ కార్యాలయ సిబ్బంది ద్వారా ముడుపుల బేరం తెగ్గొట్టారు. పథకం ప్రకారం పక్కనే ఉన్న పట్టా భూమి సర్వే నంబర్ వేసి రిజిస్ట్రేషన్ చేశారు. లింకు డాక్యుమెంట్లు, ఈసీ, క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా అడ్డగోలుగా రిజిస్ట్రేషన్ చేశారు. నకిలీ ఇంటి పన్ను రసీదు ఆధారంగా రిజిస్ట్రేషన్ చేశారు.

☛ గుడివాడ డివిజన్‌లోని ఓ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో కొంతకాలం కిందట అమరావతిలో కొందరు రైతుల భూములను వేరే వారి పేరుతో అడ్డగోలుగా రిజిస్ట్రేషన్ చేశారు. సదరు రైతులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చి సబ్‌రిజిస్ట్రార్‌ను సస్పెండ్ చేశారు. అదే డివిజన్‌లో రైల్వే భూములను సైతం అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారు. ప్రస్తుతం ఈ డివిజన్‌లోని కీలక కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్ అక్రమ రిజిస్ట్రేషన్ చేయాలంటే తీవ్రతను బట్టి రూ.లక్ష వరకు తీసుకుంటున్నారు.

ఉమ్మడి జిల్లాలో అక్రమ రిజిస్ట్రేషన్ల దందా జరుగుతోంది. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం సిబ్బంది, మధ్యవర్తులు కుమ్మక్కయి నిబంధనలు తంగలో తొక్కుతున్నారు. వ్యవస్థలోని చిన్నచిన్న లోపాలను ఆసరాగా చేసుకుని భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతోనే రిజిస్ట్రేషన్ శాఖ లోపభూయిష్టంగా మారింది. దీంతో కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా దిద్దుబాటు చర్యలు తీసుకుంటోంది. ఏసీబీ తనిఖీలతో అక్రమార్కుల భరతం పట్టేందుకు రంగం సిద్ధం చేశారు. బుధవారం ఇబ్రహీంపట్నంలో తనిఖీలు చేయగా.. గురువారం కూడా కొనసాగించారు.

మధ్యవర్తులదే దందా..

ఉమ్మడి జిల్లా పరిధిలో దాదాపు అన్ని కార్యాలయాల్లోనూ మధ్యవర్తులు చేసిందే శాసనం. వారు చెబితేనే రిజిస్ట్రేషన్ అన్నట్లు ఉంది. సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం చుట్టూ తిష్ఠ వేసి అన్నీ తామై చక్కబెడుతున్నారు. కొన్నిచోట్ల వారే కార్యాలయ సిబ్బందిగా చలామణి అవుతున్నారంటే. . వారికి ఏ స్థాయిలో అధికారులు అండ ఉందో తెలుస్తోంది. వీరి ప్రమేయం లేకుండా కార్యాలయానికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించడం దాదాపు అసాధ్యమే. వెళ్లినా అడ్డగోలు నిబంధనలు చెప్పి పని చేయకుండా తిప్పలు పెట్టేస్తారు. భూమిలో ఉన్న భవనాలు, ఇతర నిర్మాణాలు ఉన్నా లేనట్టే. చలానా తీసి కథ నడిపించేస్తున్నారు. నెలకు సగటున ఇలాంటి రిజిస్ట్రేషన్లు వెయ్యికి పైగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఆదాయంలో గండి పడుతోంది. ఒక్కో అక్రమ రిజిస్ట్రేషన్‌కు రిస్కును బట్టి రూ.10వేల నుంచి రూ.50వేల వరకు తీసుకుంటున్నారు. అధికారులు సబ్ రిజిస్ట్రేషన్ సిబ్బంది ఎక్కడా కనిపించకుండా వీరే చక్కబెట్టేస్తారు.

ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

అర్జీ పరిశీలిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే : ప్రతి సమస్యనూ పరిష్కరిస్తాం...ప్రజలకు అండగా ఉంటామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. నగరంలోని తెదేపా నియోజకవర్గ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో పలువురి నుంచి ఆయన అర్జీలు స్వీకరించి వారితో మాట్లాడారు. ఇప్పటి వరకు నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వచ్చిన సమస్యలను 90 శాతం వరకు పరిష్కరించామన్నారు. అటు సంక్షేమం, ఇటు అభివృద్ధిని సమన్వయం చేసుకుంటూ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. తుపాను సమయంలో అసాధారణ పరిస్థితులను సాధారణ స్థితికి తీసుకొచ్చామన్నారు. అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందక పోయినా, అధికారులు సక్రమంగా స్పందించక పోయినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. మొత్తం 104 దరఖాస్తులు రాగా వాటిలో ఎక్కువగా నివాస స్థలాలు, ఇళ్లు, పింఛన్లకు సంబంధించినవే ఉన్నాయన్నారు. రుద్రవరంలోని జీప్లస్‌త్రి ఇళ్లకు సంబంధించిన సమస్యలను పలువురు మంత్రి దృష్టికి తీసుకురాగా అతి త్వరలోనే లబ్ధిదారులు గృహ ప్రవేశాలు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అప్సడా డైరెక్టర్ లంకె నారాయణప్రసాద్, ఏఎంసీ ఛైర్మన్ కుంచే దుర్గాప్రసాద్(నాని) తెదేపా రాష్ట్ర నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

ఇళయరాజా మ్యూజికల్ నైట్‌కు పటిష్ఠ భద్రత

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : స్థానిక ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ స్టేడియంలో 8న నిర్వహిస్తున్న ఇళయరాజా మ్యూజికల్ నైట్ కార్యక్రమం పురస్కరించుకొని శుక్రవారం నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించారు. స్టేడియం పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కట్టుదిట్టమైన భద్రత, పటిష్ఠ బందోబస్తు పరిశీలించి భద్రతాపరంగా లోపం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

నైపుణ్యాలకు నెలవు.. పరిశోధనల కొలువు...

KL (DEEMED TO BE UNIVERSITY) VIJAYAWADA | KLH (DEEMED TO BE UNIVERSITY) HYDERABAD ● Azeez Nagar ● Bowrampet

ఆధునిక సాంకేతిక విద్యా సౌరభం
కెఎల్ విశ్వవిద్యాలయం

ప్రపంచ సాంకేతిక సవాళ్లకు అనుగుణంగా... సమగ్ర నైపుణ్యాల అభివృద్ధి దిశగా కెఎల్ యూనివర్సిటీ విద్యా ప్రణాళిక

ఉన్నత విద్యా రంగంలో మేరు శిఖరం 46 వసంతాల కెఎల్ యూనివర్సిటీ

PROUDLY ANNOUNCING 8000+ PLACEMENT OFFERS IN 2025

75 LAKHS CTC HIGHEST PACKAGE OFFERED BY TOP MNC
8.1 LAKHS CTC MEDIAN PAY PACKAGE

5000+ STUDENTS PLACED IN 500+ COMPANIES DURING 2024-25

IMPECCABLE PLACEMENT TRACK RECORD SINCE 2005

Marquee Companies with Salaries around	60 Lakhs
Super Dream Companies with Salaries around	40 Lakhs
Dream Companies with Salaries around	10 Lakhs

ENGINEERING PROGRAMS
CSE | CS&IT | AI&DS | ME | CE | EEE | ECE | IOT | BT
M.TECH PROGRAMS: ALL ENGINEERING PROGRAMS
B.TECH - LATERAL ENTRY : ALL ENGINEERING PROGRAMS

MHS PROGRAMS:
BBA | BCA (HONS) | B.COM (HONS) | BBA-LL.B.(HONS) | BA WITH CIVIL SERVICES ORIENTATION | B.ARCH | B.SC ANIMATION & GAMING, FOOD TECHNOLOGY (HONS) | B.SC (HONS) AGRICULTURE | B.PHARMACY | PHARM-D | MCA | MBA

RECOGNISED AS CATEGORY 1 UNIVERSITY BY UGC STATUTORY BODY OF MHRD
nirf 26 AMONG ALL UNIVERSITIES

ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ రాకతో ప్రపంచ సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతోంది..

సాంకేతిక రంగంలో నూతన పరిజ్ఞానాల వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయంటూ ఒక వర్గం వాదిస్తుండగా... మరో వర్గం నష్టాలు కూడా ఉన్నాయని ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ పరిజ్ఞానంపై పూర్తిగా ఆధారపడవద్దని వాదిస్తోంది... మరోవైపు కమ్యూనికేషన్ రంగంలో కూడా శర వేగంగా మార్పులు చోటు చేసుకుంటున్నాయి.

అత్యాధునిక సాంకేతికతకు కమ్యూనికేషన్ రంగం కూడా తోడవటంతో సాఫ్ట్‌వేర్ రంగం మొత్తం ఆధునిక మెళకువలతో గుబాళిస్తోంది.

నేటి తరం విద్యార్థులు ఈ మార్పును సైతం ఉత్సాహంగా స్వాగతిస్తున్నారు. తమ సృజనాత్మకతకు నూతన పరిజ్ఞానం సరిగ్గా సరిపోతుందని భావిస్తున్నారు.

ఈ నేపథ్యంలో విద్యార్థులు సాంప్రదాయ విద్యా విధానానికి అనుబంధంగా అదనపు కోర్సులను సైతం తమ అస్త్రాలుగా ఎంచుకుని పోటీకి సిద్ధం కావాల్సి ఉంటుంది.

ఆధునిక సాంకేతిక, సృజనాత్మక పరిజ్ఞానానికి సరితూగే విద్యా ప్రణాళికను అందించటంలో కె ఎల్ యూనివర్సిటీ అగ్రపథాన ఉంటుంది. విద్యార్థులకు సమగ్ర నైపుణ్యంతో కూడిన సాంకేతిక విద్యను అందిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రముఖ సంస్థగా పేరుగాంచింది.

మెరిట్ విద్యార్థుల కోసం కె ఎల్ యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షల షెడ్యూల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కె ఎల్ యూనివర్సిటీ ఉప కులపతి డాక్టర్ పార్థసారథి వర్మ, అడ్మిషన్ డైరెక్టర్ డాక్టర్ జె. శ్రీనివాసరావు

ఆహ్లాదకరమైన వాతావరణం... స్ఫూర్తి దాయకమైన విద్యా ప్రణాళిక

●● విజయవాడ నగరానికి 21 కిలోమీటర్ల దూరంలో వడ్డేశ్వరంలో 1980వ సంవత్సరంలో ఇంజినీరింగ్ కళాశాలగా ప్రారంభమై నేడు విశ్వవిద్యాలయంగా, వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన, నైపుణ్యం కలిగిన విద్యను అందించే ఉన్నత విద్యాలయంగా భాసిల్లుతోంది.

●● 100 ఎకరాల ప్రాంగణంలో ఆహ్లాదకరమైన సువిశాల ప్రాంగణం, ఇక్కడ నెలవైన ప్రకృతి రమణీయత వర్ణనాతీతం. యూనివర్సిటీ ప్రాంగణం ఎంతటి ఉల్లాసభరితంగా ఉంటుందో... విద్యార్థుల క్యాంపస్ జీవనం అంతే ఆనందకరంగా ఉంటుంది.

●● విద్యతో సమానంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటల్లో విద్యార్థులు పాల్గొనే విధంగా విద్యా ప్రణాళిక ఉంటుంది.

Pre-Placement offer for 2026 batch
B. Lakshmi Sailaja
B.Tech-CSE
Secured Super Dream Offer in a reputed MNC with
CTC: 58 Lakhs
internship stipend of 1.25 Lakhs per month

నింగిలోకి 3 శాటిలైట్స్
కె ఎల్ యూనివర్సిటీ విద్యార్థుల ఆవిష్కరణ

DIRECTOR OF ADMISSIONS 949 036 1111
KL Engineering Entrance Exam -Phase1 November 14th to 18th
100 CRORES SCHOLARSHIP FOR MERIT STUDENTS
Apply Now www.kluniversity.in
ADVERTISEMENT

(c) eenadu

నేరాలను అరికట్టాల్సిన బాధ్యత అందరిది

ప్రసంగిస్తున్న జిల్లా జడ్జి గోపీ

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : సమాజంలో ప్రతి ఒక్కరూ రాజ్యాంగం కల్పించిన హక్కులు వినియోగించుకుంటూ...బాధ్యతలు తెలుసుకుని దానికనుగుణంగా మసలుకోవాలని జిల్లా జడ్జి జి.గోపీ అన్నారు. జాతీయ న్యాయ సేవా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని న్యాయ సేవా సదన్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. నేరాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజలకు అందుబాటులో న్యాయ సేవలు అందిస్తున్నందున వినియోగించుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణ ప్రత్యేక న్యాయమూర్తి బాబూ నాయక్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కేవీ ఆర్ కృష్ణయ్య, అదనపు సీనియర్ సివిల్ జడ్జి సీహెచ్ యుగంధర్, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు డి.పోతురాజు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు.

ముగ్గురి ప్రాణాలు కాపాడిన శిరస్త్రాణం

చల్లపల్లి జాతీయ రహదారిలో ప్రమాదం

చల్లపల్లి, న్యూస్‌టుడే: హెల్మెట్ (శిరస్త్రాణం) ధరిస్తే రహదారి ప్రమాదాల నుంచి రక్షణ లభిస్తుందని ఎన్నో అవగాహన సదస్సులు, ర్యాలీలు పెట్టి చెబుతున్నా ప్రజలు నిర్లక్ష్యం వహిస్తున్నారు. కానీ శుక్రవారం చల్లపల్లి-మచిలీపట్నం రహదారిలో జరిగిన ప్రమాదంలో ముగ్గురు యువకుల ప్రాణాలు దక్కాయంటే దానికి కారణం వారు హెల్మెట్ ధరించి ఉండటమేనని స్థానికులు పేర్కొంటున్నారు. చల్లపల్లి-మచిలీపట్నం జాతీయ రహదారిలో రద్దీ ఎక్కువగా ఉండటంతో క్రాస్ జంక్షన్ల వద్ద సబ్‌వేలు నిర్మించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. శుక్రవారం ఏలూరు నుంచి మోపిదేవి శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయానికి రెండు ద్విచక్ర వాహనాలపై వెళుతున్న ముగ్గురు యువకులు చల్లపల్లి-పెదకళ్లేపల్లి క్రాస్ జంక్షన్ చల్లపల్లి జాతీయ రహదారి వద్ద ఒక్కసారిగా అడ్డుగా వచ్చిన రిక్షాను ఢీకొనడంతో పైకి ఎగిరి చెల్లాచెదురుగా పడ్డారు. ఇక్కడ ముగ్గురు యువకులూ హెల్మెట్లు ధరించి ఉండటంతో తలకు ఎలాంటి గాయాలు కాలేదు. స్వల్ప గాయాలతో క్షేమంగా బయటపడ్డారు. ద్విచక్ర వాహనాలు మాత్రం దెబ్బతిన్నాయి. రిక్షా స్వల్పంగా దెబ్బతింది. కార్మికుడికి స్వల్ప గాయాలయ్యాయి.

చల్లపల్లి జాతీయ రహదారిలో ప్రమాదానికి గురైన యువకులు

ఆర్థిక ప్రయోజనాల కోసమే సాయం చేశా!

- ☛ కస్టడీలో వెల్లడించిన నిందితుడు రవి
- ☛ కుట్ర వివరాలు రాబడుతున్న పోలీసులు
- ☛ నకిలీ మద్యం కేసులో ఏడుగురిని విచారించిన సిట్

ఈనాడు - అమరావతి

ఆర్థిక ప్రయోజనాలను ఆశించే తాను నకిలీ మద్యం తయారీ వ్యవహారంలో జనార్దనరావు, జగన్మోహన్‌రావులకు సాయం చేసినట్లు నిందితుడు రవి విచారణలో వెల్లడించాడు. తనకు ఇద్దరితో పదేళ్ల నుంచి పరిచయం ఉందని, ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పుడు రుణం ఇప్పించి సాయం చేశారని చెప్పాడు. ఐదు రోజుల కస్టడీలో భాగంగా సిట్, ఎక్సైజ్ పోలీసులు నిందితుడిని విజయవాడలోని తూర్పు ఎక్సైజ్ స్టేషన్‌లో విచారించారు. ప్రదీప్ దాస్, శ్రీనివాస్‌రెడ్డి, కళ్యాణ్, రమేష్ బాబు, అల్లాభక్షులను కస్టడీకి తీసుకున్నారు. నెల్లూరులోని కేంద్ర కారాగారంలో ఉన్న రవిని అదుపులోకి తీసుకున్నారు. అక్కడే వైద్య పరీక్షలు నిర్వహించి శుక్రవారం విజయవాడ తీసుకొచ్చారు. మిగిలిన వారిని విజయవాడ జైలు నుంచి తీసుకుని ప్రభుత్వాసుపత్రిలో పరీక్షలు చేయించారు. అనంతరం వీరిని రవితో పాటు మిగిలిన నిందితులు బాదల్ దాస్, ... ఎక్సైజ్ స్టేషన్‌లో వేర్వేరుగా విచారించారు.

డిస్టిలరీ ఏర్పాటులో తోడ్పాటు కోసం ఆఫ్రికాకు..

జగ్గయ్యపేటలో తనకు గతంలో పేపర్ మిల్లు ఉందని, నష్టాల కారణంగా జీవనోపాధి కోసం హైదరాబాద్ వెళ్లినట్లు చెప్పాడు. 2023లో జనార్దనరావుతో కలిసి తాను గోవా వెళ్లినట్లు విచారణలో అంగీకరించాడు. ఇబ్రహీంపట్నం, ములకలచెరువులో నకిలీ మద్యం తయారీ యూనిట్ల ఏర్పాటులో కీలకంగా వ్యవహరించానని చెప్పాడు. జనార్దనరావుతోపాటు అంగోలా ఎందుకు వెళ్లావని పోలీసులు ప్రశ్నించగా.. డిస్టిలరీ ఏర్పాటు చేసేందుకు పరిశీలన కోసమే సెప్టెంబరు 25న వెళ్లినట్లు జవాబిచ్చాడు. ములకలచెరువు వ్యవహారం బయటకు రాగానే.. జనార్దనరావు సూచనల మేరకు తాను అతని కంటే ముందే ఇండియాకు వచ్చినట్లు ఇంటరాగేషన్‌లో వివరించాడు. సీసాలకు అంటించే లేబుళ్లను హైదరాబాద్‌లో డిజైన్ చేయించడంలో తిరుమలశెట్టి శ్రీనివాసరావు సాయం తీసుకున్నాడు. లావాదేవీల వివరాలను నిందితుడి ముందుంచి.. వివరాలను రాబట్టారు. లేబుళ్ల తయారీ చేసిన వారికి చెల్లించినట్లు చెప్పాడు.

వచ్చిన సొమ్ములో వాటాలు..

తాము ఇబ్రహీంపట్నం, ములకలచెరువులో నకిలీ మద్యం తయారీలో భాగంగా సీసాల్లోకి మద్యాన్ని నింపామని ఒడిశా కార్మికులు బాదల్ దాస్, ప్రదీప్ దాస్‌లు వెల్లడించారు. తమను జనార్దనరావు పనిలో పెట్టుకున్నాడని చెప్పారు. విద్యాధరపురంలోని శ్రీనివాస వైన్స్‌లో మేనేజ్‌మెంట్ బాధ్యతలను పర్యవేక్షించిన కల్యాణ్.. నకిలీ మద్యం సీసాలను విక్రయించాడు. నకిలీ మద్యం సీసాలను ఎవరు సరఫరా చేశారని పోలీసులు ప్రశ్నించగా.. ఏఎన్ఆర్ బార్ నుంచి జగన్మోహన్‌రావు.. ఆటోల్లో పంపేవాడని వివరించాడు. నకిలీ సరకు అమ్మగా.. వచ్చిన సొమ్ములో వాటా పంచుకునే వారమన్నారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
ఆర్య వైశ్య కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు ఆర్య వైశ్య కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, ఆర్య వైశ్య కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (8 & 9 నవంబరు 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

మాట్లాడుతున్న నారాయణరావు, పక్కన నాయకులు

'అరాచకాలతో బీసీలను అప్రతిష్ఠపాల్జేసిన జోగి'

మచిలీపట్నం (కోనేరు సెంటరు), న్యూస్‌టుడే : అరాచకాలు, దోపిడీల్లో నిండా మునిగిన మాజీ మంత్రి, వైకాపా నేత జోగి రమేష్ కులాన్ని అడ్డుపెట్టుకోవాలనుకోవడం సిగ్గుచేటని ఆర్టీసీ ఛైర్మన్, తెదేపా జిల్లా అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు విమర్శించారు. మచిలీపట్నంలోని ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో జోగి తీరుపై ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కల్తీ మద్యం కేసులో పోలీసుల విచారణలో జోగి పాత్ర ఆధారాలతో తేలడంతో అరెస్ట్ చేస్తే ఆయన బీసీ కులం కార్డు వాడుకోవడం హేయమన్నారు. అడుగడునా అవినీతి ముద్రలున్న జోగిని కులం కాపాడదన్నారు. కులానికి మంచి పేరు తీసుకువచ్చే వ్యక్తులను ఆదరిస్తారని, అప్రతిష్ఠ తెచ్చే జోగి లాంటి వారిని ఏ ఒక్కరూ పట్టించుకోరనే విషయం తెలుసుకుంటే మేలన్నారు. బీసీ సంక్షేమానికి తెదేపా నిబద్ధతను ఎవరూ శంకించలేరన్నారు. తప్పు చేసిన వ్యక్తికి ఏ కులాలు మద్దతు పలకవన్నారు. జోగి చేష్టలు చూసి గౌడ సామాజిక వర్గంతో పాటు ఇతర బీసీ కులాలు అసహ్యించుకుంటున్నాయన్నారు. ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలు చేయాలనుకుంటే అధికారం చేపట్టిన వెంటనే వైకాపా అరాచకాసురులందరిపై చర్యలుండేవన్నారు. మున్సిపల్ మాజీ ఫ్లోర్‌లీడర్ వంకా వెంకటేశ్వరరావు, నాయకులు బత్తిన దాస్, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

'అధైర్య పడొద్దు.. ప్రభుత్వం అండగా ఉంటుంది'

రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ, పక్కన జేసీ, వ్యవసాయాధికారులు

పునాదిపాడు (కంకిపాడు), న్యూస్‌టుడే: రైతులు అధైర్యపడొద్దని.. ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని కలెక్టర్ డీకే బాలాజీ చెప్పారు. శుక్రవారం కంకిపాడు మండలం పునాదిపాడు పరిధిలో మొంథా తుపాను, ఈదురుగాలులకు దెబ్బతిన్న వరి పొలాలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. రంగుమారిన, మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరిస్తామని చెప్పారు.

నష్టపోయిన ప్రతి రైతుకూ ప్రభుత్వ సాయం అందుతుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జేసీ నవీన్, జిల్లా వ్యవసాయాధికారిణి పద్మావతి, ఉద్యానశాఖాధికారిణి జ్యోతి, ఉయ్యూరు ఆర్డీవో హేలాషారోన్, పామర్రు డీడీఏ స్వర్ణలత, ఎంఏవో ఉషారాణి, తహసీల్దార్ భవనారాయణ, ఏఈవో భవాని, వీపీఏ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భవనాల్లో మౌలిక వసతులు కల్పించండి

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే : అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయడంతో పాటు ప్రభుత్వ భవనాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సీఎస్ఆర్ నిధులతో వివిధ ప్రభుత్వ శాఖల్లో చేపట్టిన పనుల పురోగతిపై ఏజెన్సీ వారీగా సమీక్షించి పలు సూచనలు చేశారు. జిల్లాలో మొత్తం రూ.33.55 కోట్ల అంచనా వ్యయంతో 99 పనులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకూ రూ.9.86 కోట్ల వ్యయంతో 60 పనులు పూర్తి చేశారని, మరో 24 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు.

☛ 'బుక్ ఏ కాల్ విత్ బీఎల్‌వో' కార్యక్రమానికి వచ్చిన ఓటర్ల అభ్యర్థనలు తక్షణం పరిష్కరించాలని కలెక్టర్ బాలాజీ ఆదేశించారు. జిల్లాలోని ఎన్నికల అధికారులతో ఆయన శుక్రవారం మాట్లాడారు.. ఓటర్ల సౌకర్యం కోసం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఏర్పాటు చేసిన 'బుక్ ఏ కాల్ విత్ బీఎల్‌వో' వేదిక ప్రాధాన్యతను గుర్తించాలన్నారు. దీని ద్వారా వచ్చే అభ్యర్థనలను 48 గంటల వ్యవధిలో పరిష్కరించాల్సి ఉందన్నారు. జిల్లాలో ఏడు శాసనసభ నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 99 అభ్యర్థనలు వచ్చాయని, ఒక అభ్యర్థన అందుబాటులో లేదని, 16 పరిష్కరించారని చెప్పారు. మిగిలిన 82 అభ్యర్థనలు ఇంకా అపరిష్కృతంగా ఉంచడం సరికాదన్నారు.

కృష్ణా విశ్వవిద్యాలయంలో..

వందేమాతరం గీతానికి ప్రత్యేక స్థానం

కలెక్టరేట్(మచిలీపట్నం) : కృష్ణా విశ్వవిద్యాలయంలో ఉపకులపతి ఆచార్య రాంజీ, ఇతర విభాగాధిపతులు, విద్యార్థులు సామూహికంగా వందేమాతరం గీతం ఆలపించారు. దేశంపై భక్తిభావాన్ని పెంపొందించిన గేయాల్లో వందేమాతర గీతానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు.

ఆర్టీసీకి ప్రయాణికులే మూలాధారం

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే : ఆర్టీసీ సంస్థకు ప్రయాణికులే మూలాధారమనే విషయాన్ని విస్మరించవద్దని జిల్లా ప్రజా రవాణా అధికారి కొడమంచిలి వెంకటేశ్వర్లు హితవు పలికారు. జిల్లా పరిధిలోని అన్ని డిపోల్లో బస్సు ప్రమాదాలు జరిపిన డ్రైవర్లు, ఫిర్యాదులు వచ్చిన డ్రైవర్లు, కండక్టర్లు, మద్యం తాగి విధులకు హాజరైన చోదకులకు శుక్రవారం మచిలీపట్నం డిపోలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రశాంతంగా, సేవాభావంతో ప్రయాణికులతో మెలగాలని సూచించారు. ఉయ్యూరు డిపో మేనేజర్ కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్ మాట్లాడుతూ సరైన వేగ నియంత్రణ, ట్రాఫిక్ నియమాలు పాటించడం, విధులకు ముందు తగినంత నిద్ర ఉండే విధంగా జాగ్రత్తలు వహించాలన్నారు. గుడివాడ డిపో అసిస్టెంట్ మేనేజర్ కె.కేశవరావు, డ్రైవింగ్ శిక్షకులు అబ్దుల్ బారీ, ఆర్.మార్కండేయులు పాల్గొన్నారు.

యువకుడిపై హత్యాయత్నం

గుడివాడ, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వ్యక్తులు ఓ యువకుడిని పదునైన ఆయుధంతో పొడిచిన సంఘటనపై గుడివాడ రూరల్ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం పట్టణ శివారు వలివర్తిపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని గణేష్ అపార్టుమెంటు సమీపంలోని షెడ్‌లో గుడివాడకు చెందిన దేవదత్త చౌదరి అనే పౌల్ట్రీ వ్యాపారి వద్ద పనిచేసే బిహార్‌కు చెందిన కునాల్, సునీల్ అనే యుకులు జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో 5వ తేదీ రాత్రి 11 గంటల ప్రాంతంలో కునాల్ సోదరుడు చందన్ కుమార్, అతని స్నేహితుడు అన్షు కుమార్‌లు బయటి నుంచి వచ్చి షెడ్డులో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సమయంలో కునాల్, సునీల్‌లు విధులలో ఉన్నారు. సుమారు 1 గంట సమయంలో గుర్తు తెలియని వ్యక్తి వచ్చి అన్షు కుమార్ పొట్టలో పదునైన ఆయుధంతో పొడిచి పరారయ్యాడు. తీవ్రంగా గాయాల పాలైన అన్షుకుమార్‌ను వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దేవదత్త చౌదరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్.ఐ నంబూరి చంటిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మచిలీపట్నం క్లూస్ టీం సభ్యులు ఆధారాలు సేకరించుకుని వెళ్లారు.

ఘటనా స్థలంలో క్లూస్ టీం బృందం ఆధారాలు సేకరిస్తున్న దృశ్యం

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -106 రిటైల్ ధర 133 చికెన్ విత్ స్కిన్ - 193, చికెన్ స్కిన్‌లెస్ - 219. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, 134, 145 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 600 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.95/-.

తపాలా కార్యాలయాల పనివేళల పెంపు

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే : ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు మచిలీపట్నం తపాలా విభాగంలోని 9 కార్యాలయాల్లో ఎంపీసీఎం కౌంటర్ పనివేళలను పెంచుతున్నట్లు బందరు డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ బి.శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని ప్రధాన, ఉప తపాలా కార్యాలయాల్లో రోజుకు 6 గంటలు పని చేస్తున్న కౌంటర్ సమయాన్ని 7 గంటలకు పెంచుతున్నట్లు చెప్పారు. మచిలీపట్నం, చింతగుంటపాలెం, చిలకలపూడి, పెడన, గుడ్లవల్లేరు, పామర్రు, చల్లపల్లి, అవనిగడ్డ, నాగాయలంకలోని ప్రధాన, ఉప తపాలా కార్యాలయాల్లో పనివేళల పెంపు జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

కవాతులో పాల్గొన్న కృష్ణా జట్టు

ఘనంగా రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: ఏపీ 11వ రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలు విశాఖ నగర పరిధి విశాలాక్షినగర్‌లోని భారతీయ విద్యా కేంద్రం(బీవీకే) పాఠశాల మైదానంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పోటీలను ఏయూ మాజీ వీసీ, బీవీకే ఛైర్మన్ ఆచార్య జి.నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. పురుషుల విభాగంలో జరిగిన ప్రారంభం మ్యాచ్‌లో విశాఖ జట్టు 66-20తో శ్రీకాకుళం జట్టుపై విజయం సాధించింది.

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our **GUDIVADA BRANCH**

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT S	50	6,000	3,00,000
FT V	40	1,00,000	40,00,000
FT Z	40	25,000	10,00,000
FT N	40	12,500	5,00,000
TT T	30	10,000	3,00,000

Please Contact Branch Manager **Mr. Y.V.D. PRASAD,** for further details.
Mobile Nos. 91549-87872, 89789-78444, Landline: 08674-243486.

బ్యాంక్ ఆఫ్ ఇండియా
Bank of India — Relationship beyond banking
విజయవాడ బ్రాంచి, చిరునామా: 27-21-39, మా నాన్న నిలయం, కాళేశ్వరరావు రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ-520002. ఫోన్: 0866-2573165

స్వాధీనతా ప్రకటన
రూల్-8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారము

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత: శ్రీ తోటకూర శ్రీనివాస రాజశేఖర్ & శ్రీమతి తోటకూర సుష్మిత,** డి.నెం.54-16-1/7C, వెటర్నరీ కాలనీ, రోడ్డు నెం.01, గుణదల ఏరియా, విజయవాడ-520008 వారిని **హౌసింగ్ లోన్** క్రింద బకాయిసొమ్ము రూ.**3,92,85,750.82 (అక్షరాల మూడు కోట్ల తొంభై రెండు లక్షల ఎనభై ఐదు వేల ఏడు వందల యాభై రూపాయలు మరియు ఎనభై రెండు పైసలు మాత్రమే) + 30-07-2025 తేదీనుండి జమకూడని వడ్డీ మరియు ఇతర ఛార్జీలు** నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.29.08.2025** న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములు వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని క్రింది సంతకందారు **03 నవంబర్ 2025న స్వాధీనం చేసుకున్నారని** ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఆస్తితో ఎటువంటి వ్యవహారములు జరుపరాదని, ఆస్తితో జరిపే ఏ వ్యవహారములైనా **చెల్లించవలసిన బకాయి రూ.3,92,85,750.82 + 30-07-2025 తేదీనుండి జమకూడని వడ్డీ + అనుషంగిక ఛార్జీలు** కోసం **బ్యాంక్ ఆఫ్ ఇండియా** హక్కుకు లోబడి ఆ విధంగా చేయవచ్చునని ముఖ్యంగా ఋణగ్రహీతను, మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది. సదరు చట్టం యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) నియమావళి ననుసరించి సెక్యూర్డ్ ఆస్తులను విడిపించు కొనుటకు తగిన సమయం లభిస్తుందని ఋణగ్రహీతకు విన్నవించటమైనది.

స్థిరాస్తి యొక్క వివరములు

విజయవాడ-520008, గుణదల ఏరియా, రోడ్డు నెం.01, వెటర్నరీ కాలనీ,డి.నెం.54-16-1/7C, మునిసిపల్ వార్డు నెం.33, ఆర్.యస్.నెం.396/3A నందు శ్రీ టి.శ్రీనివాస రాజశేఖర్ మరియు శ్రీమతి టి.సుష్మితలకు ఉమ్మడిగా సొంతమైన 450 చ॥గ॥ లేదా 376.256 చ॥మీ॥ విస్తీర్ణము గల రెసిడెన్షియల్ స్థలము మరియు అందులో నిర్మించిన ఆర్‌సిసి రూఫ్ జి+2 ఫ్లోర్ ట్రిప్లెక్స్ భవనమునకు సంబంధించిన యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** వెంకటేశ్వర ఐకాన్ అపార్ట్‌మెంట్స్ ప్లాట్ నెం.26; **దక్షిణం:** 60 అ॥ వెడల్పుగల మునిసిపల్ కార్పొరేషన్ రోడ్డు; **పడమర:** సబ్బినేని భవానీ యొక్క ఆస్తి; **ఉత్తరం:** పెద్ది వెంకట రత్నం యొక్క ఆస్తి ప్లాట్ నెం.53.

తేది: 03.11.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

పొట్టకూటికొచ్చి.. విద్యుదాఘాతంతో మృతి

చంద్రబాబు (పాత చిత్రం)

ఏర్పేడు, న్యూస్‌టుడే: పొట్టకూటికి వచ్చి పొలంలో పని చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై చంద్రబాబు(21) దుర్మరణం పాలయ్యాడు. ఈ దుర్ఘటన ఏర్పేడు మండలం చెల్లూరు పంట పొలాల్లో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. కృష్ణా జిల్లా కోడూరు మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన ఓలేటి ఇంద్రబాబు డిగ్రీ పూర్తిచేసి ఉద్యోగ అన్వేషణలో ఉన్నాడు. ఈ నేపథ్యంలో ఖాళీగా ఉండటం ఇష్టం లేక పలువురు స్థానికులతో పాటు ఏర్పేడు మండలం చెల్లూరు సమీపంలో వరినాట్లు వేసేందుకు ఇటీవల వచ్చాడు. ఈ క్రమంలో ఓ రైతు పొలంలో శుక్రవారం వరినాట్లు వేసేందుకు వరినారును మోసుకెళ్తున్న ఇంద్రబాబుకు పొలంలోని విద్యుత్తు తీగలు తగలడంతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. జీవనాధారం కోసం తమతో వలసొచ్చిన యువకుడు మృతి చెందడంతో తోటి కూలీలంతా విషాదంలో మునిగారు. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రంగయ్య ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు

ఈనాడు - అమరావతి: నకిలీ మద్యం కేసులో నిందితుడిగా ఉన్న తలారి రంగయ్య అలియాస్ రాజు (ఏ14) ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశాడు. శుక్రవారం విజయవాడలోని 8వ ఏడీజే కోర్టులో పిటిషన్ వేశాడు. దీనిపై విచారణ నిమిత్తం 12వ తేదీకి న్యాయాధికారి వాయిదా వేశారు. లేబుళ్లను డిజైన్ చేసి, ప్రింట్ చేయించాడని సిట్ అధికారులు రంగయ్యను నిందితుడిగా చేర్చారు. అప్పటి నుంచి పోలీసులకు దొరక్కుండా అజ్ఞాతంలో ఉన్న సంగతి తెలిసిందే.

కులదూషణ, దాడి కేసులో నిందితులకు జైలు

మచిలీపట్నం కార్పొరేషన్: కులదూషణ, దాడి కేసులో నిందితులకు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణ ప్రత్యేక న్యాయమూర్తి బి.బాబూ నాయక్ శుక్రవారం తీర్పు చెప్పారు. పామర్రు మండలం చాట్లవానిపురానికి చెందిన వినోదరావు పశువుల దాణా కోసం పామర్రు వచ్చి తిరిగి వెళ్తున్నప్పుడు చల్లపల్లి రోడ్డులో ద్విచక్ర వాహనం ఆపి టిఫిన్ దుకాణంలోకి వెళ్లారు. ఆ సమయంలో అదే ప్రాంతానికి చెందిన బి.మణికంఠ రామకృష్ణ, ఎం.పవన్ కల్యాణ్ బైక్‌పై వస్తూ వినోదరావు వాహనాన్ని ఢీకొన్నారు. దీనిపై ప్రశ్నించగా కులం పేరుతో దూషించడంతో పాటు దాడికి పాల్పడ్డారు. 2020 జనవరి 6న జరిగిన ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు పామర్రు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. విచారణ నిర్వహించగా నిందితులపై నేరం రుజువు కావడంతో దాడి కేసులో ఒక్కొక్కరికి మూడేళ్ల జైలు, రూ.5 వేలు, కులదూషణ కేసులో ఏడాది జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ లంకె వెంకటేశ్వరరావు వాదనలు వినిపించారు.

91.9 FM Vijayawada — Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజ్ స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008003297

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

2021 July Model, Mahindra Thar M.T- Maroon Colour, 60,000 Km, is for Sale ✆ 98482 42831.

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 81422 92071

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీనివాస గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 95537 86677/96404 96677

REAL ESTATE

FLAT FOR SALE

Two BHK for sale, West Facing 110 Sq.yds at Patamata, Vijayawada, Car Parking, genuine buyers only. Ph: 8179450006

BOOK YOUR COLOUR CLASSIFIED
₹1200/- (5 Lines)
PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

VJA కొత్త Govt. హాస్పిటల్ దగ్గర, NTR కాలనీలో న్యూ 4 BHK ప్రీమియం ఫ్లాట్ (3200 S.Ft) ఫ్లోర్‌కి 1 ఫ్లాట్ అమ్మబడును. ✆ 79957 29464.

LAND FOR SALE

మెగా అవకాడో ఫామ్‌ల్యాండ్ 11సెంట్లు 6లక్షలు. 5వ సం॥- 40 సం॥వరకు ఏటా 2-5 లక్షల ఆదాయం. 5ఎకరాల క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్ ✆ 93986 21767.

PLOT FOR SALE

2700 yds p/yd: 50,000 eluru main road before kamineni hospital & Guntur main rd highway 1200 sqyd p/yd: 40000/-. 98490 55557

వినుకొండ 133 గజాలు ఇంటి స్థలం కేవలం 99,999/- మాత్రమే. (2.75 సెంట్లు) Spot Registration. Cont: 79894 76799

హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీలో క్లబ్ హౌస్, CC రోడ్స్‌తో విల్లాస్ & విల్లా ప్లాట్స్ పెనమలూరు, గన్నవరం, గండిగుంట, మచిలీపట్నం, ఆగిరిపల్లి, పరిటాలలో ✆ 99633 28823

విజయవాడసిటీ రామవరప్పాడులో 350 ఎకరాల మెగాటౌన్‌షిప్ ఇంటర్‌నేషనల్ స్కూల్ స్టార్‌హోటల్ సౌకర్యాలతో CRDA ప్లాట్స్ అమ్మకంనకు కలవు. ✆ 77888 99999

VJA, పెనమలూరు CRDA LP No.104/25 ప్లాట్లు, హౌసెస్, విల్లాలు ★ బ్యాంక్ లోన్ ★ స్పాట్ రిజి. ✆ 95531 29369, 94404 83810.

మంగళగిరి దగ్గర నవులూరు నందు CRDA Layout (MIG Layout)లో 200 Sq. Yards అమ్మకంనకు కలదు. ✆ 99087 39516.

VJA హరివిల్లు క్వాలిటి డెవలప్‌మెంట్స్ గల అప్రూవ్డ్ ప్లాట్స్ మచిలీపట్నం, గన్నవరం, అంబాపురం, పరిటాలలో ప్లాట్స్ కంపెనీ సేల్ ✆ 95427 56666.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

PROPERTY FOR SALE

PRELEASED WAREHOUSE FOR SALE
Autonagar, Visakhapatnam
Land 2.63 Acres
A Grade
54,000 Sft
Attractive Price
92125 62223

TO LET

మచిలీపట్నం ముస్తాఖాన్‌పేటలో న్యూ ఇండిపెండెంట్ బిల్డింగ్ 2 BHK గ్రౌండ్ ఫ్లోర్ అద్దె/ లీజు కలదు. 9,500/- ✆ 94412 50042, 98491 67170.

COMMERCIAL

42000 Sq.Ft Godown available for Rent in Telaprolu, 10kms from Vijayawada Airport Rs: 12 Per Sq.Ft. ✆ 63013 39091.

JOBS

Wanted B.Com /M.Com / MBA Finance / CA IPCC Droupouts To be work as Field / Back end Executive in Vijayawada in a Reputed Audit Firm. Interested Persons. Cont: 70135 11502 or Mail To kowthahr@gmail.com

డెంటల్ డాక్టర్లు కావలెను. త్వరలో ప్రారంభం కాబోతున్న డెంటల్ క్లినిక్ గ్రూప్‌నకు MDS (Endodontist), BDS, ఫ్రెషర్స్ 20 Nos కావలెను. ✆ 83090 87864.

ప్రముఖ వెండి సంస్థలో అకౌంటెంట్ కావలెను. Tally, డేటా ఎంట్రీ నందు అనుభవం వుండవలెను వెండిసంస్థలో పనిచేసేవారికి ప్రాధాన్యత. ✆ 90304 84545, 91338 42592.

WANTED DISTRIBUTORS
Milk Bread, Cream Buns, Sweet Buns, Biscuits, Plain Puffs, Cup Cakes, Instant Foods etc. Attractive Margins upto 30%.
QUALIFICATION
Already having Line Distribution.
AREAS
West Godavari, Krishna & Guntur Districts.
MODEL DAIRY VIJAYAWADA.
95534 65896
95421 51122

విజన్ ఆటో మొబైల్స్ అపె ఆటో షోరూము NTR జిల్లా, విజయవాడ, నందిగామ, నూజివీడు నందు పనిచేయుటకు 3 వీలర్ మార్కెట్ నందు కనీసము 5సం॥ అనుభవము ఉన్న ★ 1.సేల్స్ మేనేజరు- 5 ★ 2.సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ - 18 ★ 3.సేల్స్ టీం లీడర్స్ -10 ★ 4.అకౌంటెంట్లు -5 టాలి అకౌంటింగ్ ప్యాకేజీలో అనుభవము, అకౌంటింగ్ రంగములో 4సం॥ల అనుభవము ఉన్న అకౌంటెంట్‌లు కావలెను.★ 5.కంప్యూటర్ ఆపరేటర్లు-5 (పైన తెలిపిన పోస్టులకు అభ్యర్థి అనుభవమును బట్టి జీతము నిర్ణయించబడును) సం/- మొబైల్/ వాట్సప్: నెం.77999 09050,77999 10114 ఇమెయిల్: visionauto.jobs@gmail.com

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మచిలీపట్నం

●మచిలీపట్నం ●పెడన

చరవాణి అధిక వినియోగం అనర్థం

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : చరవాణి అధిక వినియోగం ఎన్నో అనర్థాలకు దారి తీస్తుందని కేంద్రీయ విద్యాలయం హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయ సహాయ కమిషనర్ ఏపీ ఇజ్రాయేల్ అన్నారు. శుక్రవారం ఆయనతో పాటు పలువురు ప్రతినిధులతో కూడిన బృందం మచిలీపట్నంలోని కేంద్రీయ విద్యాలయాన్ని సందర్శించారు. ఆయా తరగతుల నిర్వహణ, వివిధ అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ధర వరలు

టమాట 29, వంగ 56, బెండ 40, పచ్చిమిర్చి 24, కాకర 42, క్యాబేజీ 28, క్యారెట్ 78, దొండ 43, బంగాళదుంప 30, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుడు 50, దోస 24, సొర 25/30, అరటికాయ 5/6, చిక్కుళ్లు 80, బీర 48, చామదుంప 30, మునగ 10/08, కంద 48, బీట్‌రూట్ 50, కీరదోస 40, బీన్స్ 80, క్యాప్సికం 70, అలసందలు 60, చిలకడదుంప 44, కొత్తిమీర 30/15, పుదీనా 20/5 శనివారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలే వర్తిస్తాయి. ఏవైనా ఫిర్యాదులు ఉంటే ఎస్టేట్ అధికారి బలిచక్రవర్తిని 91823 61295లో సంప్రదించవచ్చు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం(గొడుగుపేట)

సినిమాలు

రేవతి : జటాధర
సిరికృష్ణ : గర్ల్‌ఫ్రెండ్
సిరివెంకట్ : మాస్ జాతర

- న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందనకు వందనం

● మచిలీపట్నంలోని రేవతికూడలిలో ప్రధాన రహదారి మధ్యలో ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారిందని ఆ ప్రాంతవాసులు సమస్యను 'ఈనాడు' మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా అధికారులకు తెలిపారు. దీనిపై వారు స్పందించి గుంతను పూడ్పించారు. ● నగర పరిధి కొబ్బరితోట ప్రాంతంలోని కొన్ని విద్యుత్తు దీపాలు కొంతకాలంగా వెలగడం లేదని స్థానికులు సమస్యను 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే వారు స్పందించి సిబ్బందిని పంపి వాటికి మరమ్మతులు చేయించారు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

14న మండల పరిషత్తు సమావేశం

పెడన: ఈ నెల 14వ తేదీ ఉదయం 11 గం.లకు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో అరుణ కుమారి శుక్రవారం తెలిపారు. ఎంపీపీ రాజులపాటి వాణి అధ్యక్షతన జరగనున్న సమావేశంలో మండలంలో పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులపై చర్చ జరుగుతుందని చెప్పారు.

పదో తరగతి పరీక్ష కేంద్రాల పరిశీలన

కూచిపూడి: మొవ్వ మండలంలోని పెడసనగల్లు జడ్పీ ఉన్నత పాఠశాల, కూచిపూడిలోని శ్రీసిద్ధేంద్ర ఓరియెంటల్ జడ్పీ పాఠశాలలో పదో తరగతి పరీక్ష కేంద్రాలను ఉయ్యూరు డివిజినల్ ఉపవిద్యాశాఖ అధికారిణి ఐ. పద్మారాణి శుక్రవారం పరిశీలించారు.

అభివృద్ధి చేసేలా... ఆహ్లాదం పంచేలా..

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

నగరంలోని వివిధ ప్రాంతాల్లో ప్రధాన కూడళ్లు ఆహ్లాదంగా ఉండాలన్న లక్ష్యంతో తెదేపా హయాంలో అభివృద్ధి చేశారు. కొన్ని పనులు చివరి దశకు చేరిన సమయంలో వైకాపా ప్రభుత్వం వచ్చి గత అయిదేళ్లలో వాటిని పట్టించుకోలేదు. దీంతో కొన్ని అధ్వానంగా తయారైతే ఇంకొన్ని అలంకారంగా మారాయి. నగరం విస్తరిస్తున్న తరుణంలో కూడళ్లతో పాటు ముఖద్వారాలు, గ్రీనరీ ఏర్పాటు చేయాలని ప్రస్తుత కూటమి ప్రభుత్వం సంకల్పించగా అధికారులు ఆ దిశగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.

ఆయా ప్రాంతాల వివరాలు పరిశీలిస్తున్న సహాయ కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్

బోర్డులు పెడుతున్నారు

బందరు మూడు స్తంభాల కూడలిలోని వాటర్ ఫౌంటెన్‌ను విద్యుత్తు వెలుగులు ప్రసరించేలా అభివృద్ధి చేసి కొన్నాళ్లు వినియోగించారు. తర్వాత దానిపై పర్యవేక్షణ లేక అలంకారంగా మారి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకునేందుకు నిర్మించినట్లు తయారయ్యింది. దీంతో పలువురు అక్కడ వివిధ బోర్డులు పెడుతున్నారు. చిలకలపూడి కూడలి అలానే ఉంది. చుట్టూ ఏర్పాటు చేసిన ఇనుప గ్రిల్స్ విరిగి గోడలు బీటలిచ్చాయి. లక్ష్మీ టాకీసు కూడలి చుట్టూ ఉన్న గోడలు పగిలిపోతున్నాయి. బైపాస్ కూడలి అధ్వానంగా తయారయ్యింది. ఇలా వివిధ ప్రాంతాల్లో అనేక కూడళ్లు అస్తవ్యస్తంగా మారాయి. గతంలో చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేయడంతో పాటు మధ్యలో గ్రీనరీ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించేవారు.

బందరు ప్రత్యేకత తెలియజేసేలా..

పరాసుపేట కూడలిలో వాటర్ ఫౌంటెన్‌ను విద్యుత్తు వెలుగులతో అభివృద్ధి చేశారు. వైకాపా హయాంలో దీన్ని పట్టించుకోలేదు. మరలా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇటీవల మరో రూ.8 లక్షలు దానికి వెచ్చించి ఆధునీకరించారు. ఇలా మిగిలిన కూడళ్లను అభివృద్ధి చేయడంతో పాటు రోడ్ల వెంబడి గ్రీనరీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగానే కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశాలతో సహాయ కలెక్టర్ పర్వీన్‌జాహిద్, నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్ వీవీఎస్ బాపిరాజు, ఇతర ఉద్యోగులు ఆయా ప్రాంతాల్లోని కూడళ్లను పరిశీలించారు. పలు చోట్ల బందరు ప్రత్యేకత తెలియజేసే రోల్డ్‌గోల్డ్, కలంకారి తదితర థీమ్‌లతో ముఖద్వారాలు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టారు. బైపాస్ రోడ్డులో సగం మేర మొక్కలు నాటారు కానీ వాటి రక్షణకు కంచె ఏర్పాటు చేయలేదు. హౌసింగ్ బోర్డు సర్కిల్ నుంచి మాచవరం వరకు మొక్కలే లేవు.

సదస్సుకు హాజరైన వారు

రష్యా విప్లవానికి పునాది లెనిన్ రచనలు

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే : రష్యా విప్లవానికి లెనిన్ రచనలు పునాది వేశాయని కృష్ణా యూనివర్సిటీ ఆంగ్ల ఆచార్యుడు దిలీప్ అన్నారు. 108వ రష్యన్ విప్లవ దినోత్సవం సందర్భంగా శుక్రవారం బుట్టాయి పేట జ్యోతిబా పూలే విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. లెనిన్ రచనలు, జీవితం గురించి చెప్పుకోకుండా రష్యన్ విప్లవం గురించి చర్చించడం సాధ్యం కాదన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు, కిశోర్ కుమార్, బూర సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికతో దశల వారీగా పనులు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి కొల్లు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల

మచిలీపట్నం(కోనేరు సెంటరు), న్యూస్‌టుడే : మచిలీపట్నం నగరాభివృద్ధికి పక్కా ప్రణాళికతో దశల వారీగా చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. శుక్రవారం నగర పరిధిలోని 39వ డివిజన్‌లో రూ.24 లక్షల అంచనా వ్యయంతో వివిధ అభివృద్ధి పనులకు ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావుతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. డివిజన్‌లోని పల్లపు ప్రాంతాలు, రోడ్లు వర్షాల కారణంగా ముంపు బారిన పడకుండా పనులు చేపడుతున్నట్టు వెల్లడించారు. డివిజన్ పరిధిలోని వారికి వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా రూ. 5.63 కోట్ల లబ్ధి చేకూర్చినట్టు వివరించారు. నగరంలో అంతర్గత డ్రెయినేజీల అభివృద్ధికి రూ.73 కోట్లు వెచ్చించనున్నామన్నారు. అప్పడ, బ్రాహ్మణ కార్పొరేషన్ల డైరెక్టర్లు లంకే నారాయణ ప్రసాద్, ఫణి కుమార్, కార్పొరేటర్లు అన్నం ఆనంద్, సమతాకీర్తి, దేవరపల్లి అనిత, దింటకుర్తి సుధాకర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : ఐడీబీఐ బ్యాంకు సీఎస్సార్ నిధులతో మచిలీపట్నం సర్వజనాసుపత్రిలో ఏర్పాటు చేసి బ్యాటరీ బ్యాకప్ పోర్టబుల్ ఎక్సరే యంత్రాన్ని ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావుతో కలిసి కొల్లు రవీంద్ర ప్రారంభించారు. తెదేపా నియోజకవర్గ కార్యాలయంలో నగరంలోని ఉల్లింగిపాలెం ప్రాంతానికి చెందిన తెదేపా కార్యకర్త సైకం పూర్ణచంద్రరావు కుటుంబ సభ్యులకు పార్టీ నుంచి మంజూరైన రూ.5 లక్షల చెక్కును అందజేశారు.

ప్రతిభ చాటిన వాగ్దేవి

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : నగరంలోని రుస్తుంబాద బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థిని ఎస్.వాగ్దేవి ప్రతిభ చాటి మాక్ అసెంబ్లీకి ఎంపికయ్యింది. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు అన్ని నియోజకవర్గాల్లో నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహించారు. ఇందులో వాగ్దేవి ప్రథమ స్థానంలో నిలిచి త్వరలో నిర్వహించనున్న మాక్ అసెంబ్లీకి అర్హత సాధించిందని ఎంఈవో దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆయనతో పాటు పలువురు ఉపాధ్యాయులు విద్యార్థినికి అభినందనలు తెలిపారు.

స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉందాం

పార్టీ నేతలతో చర్చిస్తున్న ఎమ్మెల్యే కాగిత

పెడన, న్యూస్‌టుడే : పంచాయతీలు, మండల పరిషత్తులకు త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇప్పటి నుంచే సిద్ధం కావాలని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తెదేపా శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక తోటమూలలోని కార్యాలయంలో శుక్రవారం పార్టీ నాయకులతో సమావేశమై ఆయన పలు అంశాలపై చర్చించారు. ఇప్పటికే గ్రామ కమిటీల నియామకం పూర్తి కాని చోట్ల ఆ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, మొంథా తుపానుతో నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైకాపా శ్రేణుల దుష్ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలన్నారు. మల్లేశ్వరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఒడుగు తులసీరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.

విద్యార్థి దశ నుంచే నైపుణ్యాభివృద్ధి

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : విద్యార్థి దశ నుంచే నైపుణ్యతను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని డీఈవో పీవీజే శేఖర్‌సింగ్ అన్నారు. నగరంలోని తిరిదే కళ్యాణ మండపంలో విద్యార్థులకు నైపుణ్య అంశాలపై పోటీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఆయా పాఠశాలల్లో 9 నుంచి 12వ తరగతి వరకు వృత్తి విద్య కోర్సులను ప్రవేశపెట్టామన్నారు. దీనికి సంబంధించి సమగ్ర శిక్ష ద్వారా వృత్తి విద్య ఉపాధ్యాయులను నియమించామన్నారు. ఆయా కోర్సుల్లో తర్ఫీదు పొందుతున్న విద్యార్థుల్లో సామర్థ్యాలను పరిశీలించేందుకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహించామని చెప్పారు. డైట్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, సమగ్ర శిక్ష ఉద్యోగులు అబ్దుల్‌సుభాన్, సీతామహాలక్ష్మి, శ్యామ్‌సుందర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

సుల్తానగరం : మాట్లాడుతున్న నాని, వేదికపై నాయకులు

మచిలీపట్నం రూరల్, న్యూస్‌టుడే : రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుంచె నాని అన్నారు. శుక్రవారం సుల్తానగరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించిన అనంతరం ఏర్పాటైన సభలో మాట్లాడారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు వారి ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు, సీతారామపురం పీఏసీఎస్ అధ్యక్షుడు ఈడే రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ● కానూరు శ్రీవెంకటేశ్వర సొసైటీ ద్వారా ధాన్యం కొనుగోలు చేసేందుకు వన్నారు కానూరు, తాళ్లపాలెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలను తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు గోపు సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం యంత్రాలను పరిశీలించారు. సొసైటీ అధ్యక్షుడు గోపు ప్రతాప్ నరేష్ కుమార్, డైరెక్టర్ దివి మహేష్, చక్కా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వన్నారు కానూరు : యంత్రాలను పరిశీలిస్తున్న సత్యనారాయణ

మచిలీపట్నం రూరల్, న్యూస్‌టుడే : సీతారామపురంలో రూ.40 లక్షలతో నిర్మించిన గోదామును మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుంచె నాని శుక్రవారం ప్రారంభించారు. తెదేపా నాయకులు పాల్గొన్నారు.

పెడన : బాలలతో ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

గాంధీనగర్ పాఠశాలలో..

సాతులూరులో..

వందేమాతరం.. పాడుదాం అందరం

పెడన, న్యూస్‌టుడే : వందేమాతరం గీతం 150 వసంతాల వేడుకలను పెడనలో శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో వందేమాతర గీతాలాపన చేశారు. స్థానిక భట్ల మోహనరావు, హైమావతి జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి కార్యక్రమానికి పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ హాజరయ్యారు. ఎంఈవోలు సలోమి, హరినాథ్, హెచ్‌ఎం నాగేశ్వరరావు, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ మట్టా రాజా సారథ్యంలో గీతాలాపన జరిగింది.

పెడన మున్సిపల్ కార్యాలయంలో..

నాగన్న చెరువులో..

బంటుమిల్లి, న్యూస్‌టుడే : మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాల్లో వేడుకలు నిర్వహించారు. వందేమాతర గేయ రచయిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కృత్తివెన్ను, న్యూస్‌టుడే : మండలంలోని పాఠశాలల్లో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు వందేమాతరం ఆలపించారు. గ్రామస్థులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంగినపూడి: నగరేశ్వర స్వామి

ఎస్‌ఎన్.గొల్లపాలెంలో

నిర్వాహకులకు నగదు అందిస్తున్న దాత కుటుంబ సభ్యులు

ముక్కంటికి వైభవంగా పూజలు

మచిలీపట్నం రూరల్, న్యూస్‌టుడే : కార్తిక మాసం నేపథ్యంలో శుక్రవారం ముక్కంటిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఎస్‌ఎన్.గొల్లపాలెంలోని శ్రీఉమా సమేత సోమేశ్వర స్వామికి ఉదయాన్నే మహాన్యాస పూర్వక ఏక రుద్రాభిషేకాన్ని అర్చకులు నిర్వహించారు. మంగినపూడిలో నగరేశ్వర స్వామికి, పోతేపల్లిలో విజయ కనకదుర్గ మల్లేశ్వర స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

సాయి ఆలయంలో అన్నదానానికి వితరణ

పెడన, న్యూస్‌టుడే : గుడ్లవల్లేరు మండలం కొండిపాలెంలోని శిర్డీ సాయి మందిరంలో అన్నదానానికి పెడనకు చెందిన దాత పామర్తి శ్రీనివాసరావు, రమాదేవి దంపతులు కొంత నగదును విరాళంగా అందజేశారు. ప్రతి నెల మొదటి గురువారం జరిగే అన్నదానానికి ఈ మొత్తాన్ని వినియోగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కాపు వనసమారాధనకు ఏర్పాట్లు

ఐక్యత చాటుతున్న కాపు యువసేన ప్రతినిధులు

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే : మచిలీపట్నంలో ఈ నెల 9న నిర్వహించే కాపు వనసమారాధనకు 40 వేల మంది వస్తారనే అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నట్లు కాపు యువసేన ప్రతినిధులు కొట్టే వెంకట్రావు, శాయన శివయ్య, కూనపరెడ్డి ప్రసాద్ తెలిపారు. శుక్రవారం మంగినపూడి బీచ్ రోడ్డులో కొండపల్లి సోమయ్య ఎస్టేట్స్ గ్రౌండ్‌లో వారు విలేకరులతో మాట్లాడారు. ఇందులో నిరుద్యోగ కాపు యువతకు ఉపాధి కల్పించే కార్యక్రమాలు, నూతన వధూవరుల పరిచయ వేదిక నిర్వహిస్తామన్నారు.

కరపత్రాలు ప్రదర్శిస్తున్న వైద్య సిబ్బంది, గ్రామస్థులు

దోమలతో ప్రమాదం.. నివారణే మార్గం

పెడన, న్యూస్‌టుడే : దోమలతో ప్రమాదకర వ్యాధులు ప్రబలుతాయని పెడన పీహెచ్‌సీ వైద్యాధికారిణి మీనాదేవి అన్నారు. మండల పరిధి నందమూరులో దోమ కాటుతో ప్రబలే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. డెంగీ, మలేరియా తదితర వ్యాధులు సోకుతాయని చెప్పారు. వీటి నివారణకు దోమల నియంత్రణ ఒక్కటే మార్గమని, ప్రతి ఒక్కరూ తమ ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి పామర్తి మురళీ, సూపర్‌వైజర్ తారక రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ పి.రామకృష్ణ పాల్గొన్నారు.

పేదలకు ఉచిత న్యాయ సేవలు

గుడివాడ, న్యూస్‌టుడే: సమాజంలో ఇబ్బందులలో ఉన్న నిరుపేదలకు ఉచిత న్యాయ సేవలు అందించడమే మండల న్యాయసేవాధికార సంస్థ లక్ష్యమని 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. స్థానిక కోర్టు ఆవరణలో నేషనల్ లీగల్ సర్వీసెస్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులతో సంఘ నాయకులు

ఘనంగా హాకీ శతాబ్ది వేడుకలు

గూడూరు, న్యూస్‌టుడే : గూడూరు జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో హాకీ కృష్ణా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం భారత హాకీ శతాబ్ది వేడుకలను నిర్వహించారు. వీటిని ఎంపీపీ సంగా మధుసూదనరావు, సర్పంచి లింగం సులోచనారాణి, డీవైఈవో శేఖర్‌సింగ్ ప్రారంభించి మాట్లాడారు. హాకీ శతాబ్ది వేడుకలు భారత క్రీడా చరిత్రలో సువర్ణ అధ్యాయానికి నాంది అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన హాకీ పోటీల్లో వివిధ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. అనంతరం ప్రతిభ చాటిన వారికి బహుమతులు, ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. సంఘ జిల్లా అధ్యక్షుడు సన్నిధి నాగసాయి శ్రీనివాస్, జిల్లా క్రీడాభివృద్ధిశాఖాధికారి ఝాన్సీ, ఎంఈవో సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

వైద్య పరీక్షలతోనే క్యాన్సర్ అదుపు

బంటుమిల్లి : ప్రదర్శనలో వైద్యులు పవన్, సిబ్బంది

బంటుమిల్లి, న్యూస్‌టుడే : వైద్య పరీక్షలతోనే క్యాన్సర్‌ను అదుపు చేయగలమని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు పవన్ అన్నారు. జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పీహెచ్‌సీలో ఆరోగ్య సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. అనంతరం ప్రదర్శన నిర్వహించి క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. సిబ్బంది శ్రీనివాస్, భగవాన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

కృత్తివెన్ను, న్యూస్‌టుడే : నిడమర్రు పంచాయతీ పోడు గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ఎంఈవో- 2 ఎస్‌కేడీవీ ప్రసాదరావు చేతుల మీదుగా స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందజేశారు. మండలంలోని అన్ని జడ్పీ ఉన్నత పాఠశాలల్లోని 8వ తరగతి విద్యార్థులకు మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు వీటిని అందించినట్లు ఆయన చెప్పారు. ఈ స్టడీ మెటీరియల్ జాతీయ ఉపకార వేతనాల ఎంపిక పరీక్షకు ఉపయోగ పడుతుందన్నారు. హెచ్‌ఎం జె.వీరాంజనేయులు, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పుస్తకాలు అందుకున్న వారితో ప్రసాదరావు, ఉపాధ్యాయులు

అంతర్గత రహదారికి మరమ్మతులు

కృత్తివెన్ను, న్యూస్‌టుడే : మొంథా తుపాన్ తాకిడికి మండల పరిధి పడతడికలోని అంతర్గత రోడ్డు అధ్వానంగా తయారయ్యింది. ఈ నేపథ్యంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే నిధులతో కూటమి నాయకులు ఆ రహదారికి మరమ్మతులు చేయించారు. దీంతో పడతడిక గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. పాలపర్తి ప్రకాష్, బొర్రా మురళీకృష్ణ, గాంధీ, భరణి, రవి పాల్గొన్నారు.

పనులు పర్యవేక్షిస్తున్న కూటమి నేతలు

కాలువలో స్నానానికి వెళ్లిన యువకుడి గల్లంతు

చినయాదర(మచిలీపట్నం రూరల్): కాలువలో స్నానాలు చేసేందుకు వెళ్లిన అయ్యప్ప స్వాముల్లో ఒక యువకుడు కనిపించకుండా పోయిన ఘటన చినయాదరలో జరిగింది. సేకరించిన వివరాల మేరకు.. 15 మంది అయ్యప్ప స్వాములు పెదకళ్లేపల్లి నుంచి యాదర, వాడపాలెం వైపు వెళ్లే పెదకాలువలో శుక్రవారం స్నానాలకు దిగారు. స్వాములందరు ఇళ్లకు వచ్చాక పరిశీలిస్తే రాసంశెట్టి సుధాకర్ ఆచూకీ లభించలేదు. వెంటనే కాలువ వద్దకు వెళ్లి చూడగా అక్కడ సుధాకర్ ద్విచక్ర వాహనం ఉండటం, ఇంజిన్ ఆపకపోవడాన్ని గమనించారు. అతను కాలువలో కొట్టుకుపోయి ఉంటాడనే అనుమానంతో గ్రామస్థులు గాలించారు. రెస్క్యూ బృందం చినయాదరకు చేరుకుని గాలింపు చేపట్టింది.

వరి సాగుకు అనుమతులు ఇవ్వాలి

సభలో మాట్లాడుతున్న గౌరిశెట్టి నాగేశ్వరరావు

బంటుమిల్లి, న్యూస్‌టుడే : రెండో పంట దాళ్వాలో వరి సాగు చేయడానికి ప్రభుత్వం అనుమతులు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు కోరారు. శుక్రవారం స్థానిక గుండాబత్తుల ఆంజనేయులు స్మారక భవనంలో నిర్వహించిన రైతు సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నాలుగేళ్లుగా దాళ్వాలో వరి సాగు లేకపోవడంతో రైతులు మినుము సాగు చేయడంతో దిగుబడి రాక తీవ్రంగా నష్టపోతున్నారని, ఈసారి రెండో పంట వరికి సాగు నీరు అందించాలన్నారు. మలిశెట్టి శివరాం ప్రసాద్, లంకదాసుల అజయ్‌ఘోష్, సుజ్ఞానం జనార్దనరావు, వెంట్రపాటి సురేష్ పాల్గొన్నారు.

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

నవంబరు కోటాలోనూ కందిపప్పు రాలేదాయె!

మోపిదేవి, న్యూస్‌టుడే: బహిరంగ మార్కెట్‌లో కిలో కందిపప్పు రూ.130లకు పైగా ధర ఉంది. ప్రభుత్వం కిలో రూ.68.70లకు రాయితీపై ప్రతి కార్డుకు కిలో చొప్పున ఇస్తామని ప్రకటన చేసింది. అంటే దాదాపు రెండు రెట్లు అధిక ధర బహిరంగ మార్కెట్‌లో నడుస్తోంది. జిల్లాలో తెల్ల రంగు రేషన్‌కార్డుల సంఖ్య 51,7835. వీరికి పంపిణీ చేయడానికి 1105 మెట్రిక్ టన్నుల కందిపప్పు అవసరం.

★ నియోజకవర్గ కేంద్రమైన అవనిగడ్డ మండలంలో 11627, కోడూరు 14087, నాగాయలంక 15235, మోపిదేవి 11528, చల్లపల్లి 16,205, ఘంటసాల మండలంలో 13,119 రేషన్ కార్డు లబ్ధిదారులున్నారు. పర్వదినాల నేపథ్యంలో కందిపప్పు ఇవ్వాలని కోరుతున్నారు. నవంబరు నెల కోటా ఎటూ లేదు. డిసెంబరు కోటాకైనా రాయితీ కందిపప్పు ఇచ్చే ఆలోచన చేయాలని కోరుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

గుడివాడ: 89775 35999 పామర్రు : 80085 74684 అవనిగడ్డ: 80085 74679

? గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం దగ్గర కొత్త మున్సిపల్ ఆఫీసు రోడ్డుకు ఎదురుగా ఉన్న స్థలంలో వేసిన సిమెంట్ రోడ్డుపై కొంత మంది రాజకీయ నేతల అండదండలతో బడ్డీ కొట్లు పెట్టారు. పురపాలక అధికారులు ఈ బడ్డీ కొట్లను పట్టించుకోవడం లేదు. అధికారులకు సమాచారం ఇచ్చి తగు చర్యలు తీసుకునేలా చూడ గలరు. **-అజయ్ బాబు, గౌరీశంకరపురం.**

✔ పట్టణ ప్రణాళికా విభాగం సిబ్బందిని పంపి పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాము. **-పి.శ్రీనివాసరావు, సహాయ కమిషనర్ గుడివాడ.**

మొవ్వ డిప్యూటీ ఎంపీడీవోగా త్రినాథ్

మొవ్వ(కూచిపూడి), న్యూస్‌టుడే: మొవ్వ మండల డిప్యూటీ ఎంపీడీవో(ఈవోపీఆర్డీ)గా పి.త్రినాథ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన కోనసీమ నుంచి గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై మొవ్వకు విచ్చేశారు. ఇన్‌చార్జి ఈవోపీఆర్డీగా విధులు నిర్వహిస్తున్న ఈడే వీర హనుమాన్‌గౌడ్ నుంచి ఆయన బాధ్యతలు తీసుకున్నారు.

శిథిల భవనంలో బిక్కుబిక్కుమని..

వసతిగృహం పైకప్పు సిమెంటు పెచ్చులూడి ఇనుప చువ్వలు బయటకు కన్పిస్తున్న దృశ్యం

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే

ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న పులిగడ్డ గురుకులంలోని బాలుర వసతి గృహం శిథిలావస్థకు చేరింది. 1980లో ఈ భవనాన్ని నిర్మించారు. కొద్దిపాటి మరమ్మతులు ఆచార్యుల బృందమే చేయిస్తూ కాలం గడుపుతున్నారు. పైఅంతస్తు స్లాబు పెచ్చులూడి పడిపోతోంది. ఇనుప చువ్వలు బయటకు కన్పిస్తున్నాయి. 468 మంది విద్యార్థులు ఈ భవనంలో బిక్కుబిక్కుమంటూ ఉంటున్నారు. వాన కురిస్తే చిత్తడే చిత్తడి. గత నెలలో వచ్చిన తుపాన్ వానకు నీరు పైకప్పు నుంచి కురుస్తోందని ఆచార్యులు చెబుతున్నారు. అంతకుముందు కురిసిన వానకు పిట్టగోడ విరిగి కిందపడి పెద్ద ప్రమాదం తప్పింది. 2019లో తెదేపా ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన నూతన భవన సముదాయం ఇంకా పూర్తికాలేదు. నిధుల మంజూరుకోసం జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులకు పలుమార్లు వినతిపత్రాలను అందజేశామని ప్రధానాచార్యులు ఎస్టీపీ కుమార్ పేర్కొంటున్నారు.

అసంపూర్తిగా నూతన వసతి గృహ సముదాయ భవనం

★ గురుకులం ఆవరణలో అసంపూర్తిగా ఉన్న వసతి గృహ సముదాయానికి నిధులు కేటాయించి పూర్తి చేయించాలని ప్రధానాచార్యులు కనపర్తి జాన్ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

వందేమాతరం.. భారతీయుల హృదయ స్పందన

కోడూరులో జాతీయ పతాకం పట్టుకుని కూటమి నాయకులు

వందేమాతరం గేయాలాపనలో గుడివాడ రోటరీ నేతలు

గుడివాడ, న్యూస్‌టుడే: వందేమాతరం గేయం ప్రతీ భారతీయుని హృదయ స్పందన అని ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సీహెచ్. రవీంద్ర బాబు పేర్కొన్నారు. ఆ గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం విద్యార్థులు ఆలపించారు. గుడివాడ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ భవన్‌లో వేడుకలు నిర్వహించారు. 92 ఏళ్లున్న పర్వతనేని చంద్రశేఖరరావు వందేమాతరం గీతం ఆలపించారు.

వమిడిముక్కల, న్యూస్‌టుడే: స్థానిక మండల ప్రజాపరిషత్తు కార్యాలయంలో శుక్రవారం అధికారులు, సిబ్బంది వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఎంపీడీఓ సీతారామ రాజు, డిప్యూటీ ఎంపీడీఓ ధారావత్ తావీర్య, ఏఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డ: అవనిగడ్డ కోర్టు ప్రాంగణంలో వందేమాతరం గేయాన్ని జిల్లా జడ్జి పాండురంగారెడ్డి, తదితరులు ఆలపించారు. స్థానిక వంతెన కూడలిలో బంకించంద్ర చటర్జీ, ఎన్జీరంగా చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వందేమాతరం గేయాన్ని ఆలపించారు.

పెదపారుపూడి, న్యూస్‌టుడే: వందేమాతరం స్ఫూర్తితో దేశ ప్రగతికి పాటుపడాలని తహసీల్దారు శ్రీనునాయక్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు.

నాగాయలంక, న్యూస్‌టుడే: మండలంలోని పాఠశాలల విద్యార్థులు సామూహికంగా వందేమాతరం గేయాలాపన చేశారు.

కూచిపూడి, న్యూస్‌టుడే: మొవ్వ వి.ఎస్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ బి.శివనాగేశ్వరరావు అధ్యక్షతన వందేమాతరం వేడుకలు జరిపారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పెదపారుపూడి, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన పెదపారుపూడిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ వరకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులందరూ సహకరించాలన్నారు.

హమాలీ ఛార్జీల పంపిణీ

విన్నకోట(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని విన్నకోట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(సొసైటీ) వద్ద శుక్రవారం రైతులకు రూ.1 లక్ష నగదు అందజేశారు. సొసైటీ ద్వారా 2022-23 సార్వా సీజన్‌లో ధాన్యం అమ్మిన రైతులకు ప్రభుత్వం హమాలీ ఛార్జీలను విడుదల చేశారు. వినుగొన్నారు, పురిటిపాడు, కూరాడ గ్రామాలకు చెందిన చాలా మంది రైతులకు వీటిని ఇవ్వలేదు. కొత్తగా త్రిమెన్ కమిటీ రాగానే దీనిపై దృష్టి పెట్టి రైతులకు ఇవ్వాలని నిర్ణయించడంతో శుక్రవారం రైతులను పిలిపించి అందజేశారు. కార్యదర్శి నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

11 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: మండలంలో 11 చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తహసీల్దార్ ఎం.కుసుమకుమారి శుక్రవారం తెలిపారు. మండలంలోని రొయ్యూరు, బొడ్డపాడు, వల్లూరుపాలెం, తోట్లవల్లూరు, యాకమూరు, గరికపర్రు, పెనమకూరు, భద్రిరాజుపాలెం, చాగంటిపాడు, దేవరపల్లి, ఐలూరు గ్రామాల్లో రైతులకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు.

పంటనష్టం నమోదు చేయాలని రైతుల ఆందోళన

లక్ష్మీపురంలో రహదారిపై ఆందోళన చేస్తున్న చింతలమడ రైతులు

చల్లపల్లి, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావానికి వరిపంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, నష్టపోయిన వరిపొలాలను నమోదు చేయాలని చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీలోని చింతలమడ గ్రామ రైతులు శుక్రవారం లక్ష్మీపురం పంచాయతీ వద్ద మచిలీపట్నం-చల్లపల్లి రహదారిపై ట్రాక్టర్‌ను అడ్డుపెట్టి ఆందోళన చేపట్టారు. చింతలమడ పక్కనే ఉన్న ఘంటసాల మండలానికి సంబంధించిన దేవరకోట, దాలిపర్రు, ఘంటసాలకు సంబంధించిన పొలాల్లో నీటమునిగిపోయి నిలువున్న పొలాలకు పంటనష్టం నమోదు చేసినప్పుడు చింతలమడ గ్రామంలోని పొలాలకు ఎందుకు చేయరని వ్యవసాయశాఖ అధికారులను ప్రశ్నించారు.

★ ఆందోళన చేయడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చల్లపల్లి ఎస్.ఐ సంఘటనా ప్రదేశానికి చేరుకుని రహదారిపై అడ్డుగా పెట్టిన ట్రాక్టర్‌ను తీసివేయాలని రైతులకు చెప్పారు. ట్రాక్టర్‌ను తీయించే క్రమంలో ఎస్.ఐ.కు, రైతులకు మధ్య వాగ్వాదం జరిగింది. తర్వాత ట్రాక్టర్‌ను తొలగించడంతో లక్ష్మీపురం పంచాయతీ ఎదుట రైతులు ఆందోళన చేయడంతో చల్లపల్లి ఏవో కె.మురళీకృష్ణ వచ్చి రైతులతో మాట్లాడారు. జిల్లా కలెక్టర్, జేడీఏల ఉత్తర్వుల మేరకే పంటనష్టం అంచనాలు నమోదు చేస్తున్నామని చెప్పారు. పంటనష్టం నమోదు చేసిన జాబితాలను ఇచ్చి వెళ్లాలని ఏవోను రైతులు కదలనీయలేదు. లక్ష్మీపురం సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు, చల్లపల్లి సొసైటీ ఛైర్మన్ బొందలపాటి వీరబాబు, సీపీఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, జనసేన నేతలు సూదాని నందగోపాల్ రైతులు, అధికారులతో మాట్లాడి సర్దిచెప్పారు. అధికారులు ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారని ఏవో మురళీకృష్ణ, ఏపీపీఏల సర్పంచ్ తెలిపారు.

పేదలకు ఉచిత న్యాయ సేవలు

విజేతలకు బహుమతులు అందిస్తున్న 11వ అదనపు జిల్లా జడ్జి జి.సుబ్రహ్మణ్యం

గుడివాడ, న్యూస్‌టుడే: సమాజంలో ఇబ్బందులలో ఉన్న నిరుపేదలకు ఉచిత న్యాయ సేవలు అందించడమే మండల న్యాయసేవాధికార సంస్థ లక్ష్యమని 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. స్థానిక కోర్టు ఆవరణలో నేషనల్ లీగల్ సర్వీసెస్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆడపిల్లలను కాపాడండి అనే అంశంపై పాఠశాలల్లో ఇటీవల నిర్వహించిన చిత్రలేఖనం పోటీ విజేతలకు బహుమతులను అందజేశారు. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్.వాసుదేవ్, జూనియర్ సివిల్ జడ్జి గాయత్రి, ఏజీపీ ఎం.అరుంధతి, గుడివాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రాజీమార్గంలో సత్వర న్యాయమే లక్ష్యం

ప్రసంగిస్తున్న 6వ అదనపు జిల్లా జడ్జి పాండురంగారెడ్డి

అవనిగడ్డ, న్యూస్‌టుడే: రాజీమార్గంలో సత్వర న్యాయం అందించడం, కక్షిదారులకు ఆర్థికంగా మేలు చేయడం లక్ష్యంగా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఏర్పాటు చేసినట్లు ఆరవ అదనపు జిల్లా జడ్జి పాండురంగారెడ్డి చెప్పారు. ఈనెల 9వ తేదీ జాతీయ న్యాయసేవ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కోర్టు ప్రాంగణంలో నిర్వహించారు. ఈసందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడం, రాజీమార్గంలో కేసుల పరిష్కారంతోపాటు ఉచిత న్యాయసేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఇరువర్గాల అంగీకారంతో రాజీమార్గంలో పరిష్కరించే ఈ కేసులకు చట్టబద్ధత ఉందని చెప్పారు. సీనియర్ సివిల్ జడ్జి కె.అరుణ, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు సనకా రామారావు, పలువురు న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యం

జాబ్‌మేళాలో పాల్గొన్న నిరుద్యోగులు

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు ఉద్యోగం కల్పించడమే లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గుడివాడ కె.టి.ఆర్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన జాబ్‌మేళాకు స్పందన లభించిందని నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి డాక్టర్ పి.నరేష్ కుమార్ వెల్లడించారు. కళాశాల ఛైర్మన్ పర్వతనేని నిర్మల జాబ్‌మేళాను ప్రారంభించారు. ఈ మేళాలో 20 ప్రైవేటు సంస్థల ప్రతినిధులు పాల్గొని నిర్వహించిన ఇంటర్వ్యూలో సుమారు 700 మంది యువతీ యువకులు పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సుష్మ, ఎంప్లాయిమెంట్ అధికారి విక్టర్‌బాబు, మధు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరి, అరటి ధరలకు రెక్కలు

మోపిదేవి, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా కొబ్బరికాయలు, అరటిపండ్ల ధరలకు రెక్కలొచ్చాయి. పూజలు, శుభకార్యక్రమాల నేపథ్యంలో వీటి వినియోగం అధికం కావడంతో వాటి నాణ్యత, గిరాకీని బట్టి ధరలు నిర్ణయించి విక్రయిస్తున్నారు. డజను అరటి పండ్ల ధర రూ. 50 నుంచి రూ. 70 పలుకుతోంది. వరుస వరదలు, 10 రోజుల కిందట వచ్చిన మొంథా తుపానుకు తోటలన్నీ నేలకొరిగి పంట పనికిరాకుండా పోయింది. దీని ప్రభావం ఏడెనిమిది నెలల వరకు ఉండొచ్చని వ్యాపారులు పేర్కొంటున్నారు.

వైకల్యాన్ని దాయకూడదు

గుడివాడ, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు వారి పిల్లలలో ఏవైనా వైకల్యాలు ఉంటే వాటిని దాయకూడదని సమగ్ర శిక్ష కృష్ణా జిల్లా సహిత విద్యా సమన్వయకర్త కళ్లేపల్లి ఏడుకొండలు పేర్కొన్నారు. స్థానిక ఎస్‌పీఎస్ పురపాలక ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష కృష్ణా జిల్లా వారి ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు రజినీ, బాలాజీ, గోపాల్, డేవిడ్ రాజు, సురేష్, రుక్మిణి పాల్గొన్నారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత

బాధిత కుటుంబానికి బీమా చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే కుమార్‌రాజా

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని జుఝవరానికి చెందిన తెదేపా కార్యకర్త కురిచేటి రవి ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందారు. ఈ క్రమంలో శుక్రవారం పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా సదరు బాధిత గృహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మంజూరైన రూ.5లక్షల ప్రమాద బీమా చెక్కు అందించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్‌ఛైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు ఏఎంసీ ఛైర్మన్ జన్ను శోభన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

దొండపాడు రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు

గుంతలతో నిండిన దొండపాడు గ్రామ ప్రధాన రహదారి

గుడివాడ: గుడివాడ మండలం దొండపాడు రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం లభించనుంది. మండలంలోని అత్యంత ప్రధాన రహదారులలో ఒకటైన ఈ రోడ్డు చాలా కాలంగా భారీ గుంతలు పడి నాశనం అయ్యింది. వైకాపా ప్రభుత్వం రహదారి అభివృద్ధికి రూపాయి కూడా నిధులు కేటాయించలేదు. దీంతో ఏళ్ల తరబడి గ్రామంలో ప్రజలు ఈ రోడ్డులో ప్రయాణించడానికి నరక యాతన పడుతూనే ఉన్నారు. పలు మార్లు ప్రమాదాలకు గురయ్యారు. ఈ క్రమంలో గతంలో కూటమి ప్రభుత్వం కొంత మేర గుంతలు పూడ్చినా ప్రయోజనం లేదు. గ్రామస్థుల కష్టాలను గుర్తించిన ప్రభుత్వం రూ.2 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ రహదారి నిర్మాణానికి టెండర్లు కూడా పూర్తి అయ్యాయని, త్వరలో రహదారి నిర్మాణం జరుగుతుందని ఎంపీడీవో బి.వై.విష్ణు ప్రసాద్ తెలిపారు.

భక్తిశ్రద్ధలతో కావడి యాత్ర

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక లంకమ్మ అమ్మవారి దేవాలయం నుంచి మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం వరకు పాలు, పెరుగు, పానకం, పండ్లు, పూలు, తదితర కావిళ్లతో అయ్యప్పస్వామి దీక్షాధారులు శుక్రవారం పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. జనసేన నాయకుడు మండలి వెంకట్రామ్ యాత్రలో కొద్ది దూరం పాల్గొన్నారు. గురుస్వామి పుట్ట శ్రీనుని అభినందించారు. ఈ కార్యక్రమంలో 150 మంది స్వాములు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచి... విజేతలుగా నిలిచి..

గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే: డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ టెక్నాలజీ మ్యూజియం బెంగళూరు వారి సంయుక్త ఆధ్వర్యంలో దక్షిణ భారత సైన్స్ డ్రామా పోటీలలో భాగంగా గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ డ్రామా పోటీల్లో గుడివాడ పట్టణం సత్యనారాయణపురం నలంద ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన 'ఆనందలహరి' ప్రథమ స్థానంలో నిలిచింది. స్వచ్ఛభారత్ లక్ష్యంతో అందరూ పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంతో పాటు, దేశాభివృద్ధి జరుగుతుందనే అంశంపై సాగిన ఈ డ్రామాకు పీవీ సత్యనారాయణ రచన అందించగా, కోఆర్డినేటర్‌గా దస్తగిరి వ్యవహరించారు. అనంతరం రాష్ట్రస్థాయిలో పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు పి. లక్ష్మీ స్రవంతి, ఉపాధ్యాయులు అభినందించారు.

రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి

ఘంటసాల, న్యూస్‌టుడే: వ్యవసాయంలో రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని ఘంటసాల కృషివిజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డి.సుధారాణి తెలిపారు. శుక్రవారం శ్రీకాకుళంలో గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం (రావెప్)లో భాగంగా బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో 'మొక్కజొన్న సాగులో సమగ్ర పంటలు యాజమాన్యం' అంశంపై రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. సర్పంచి ముప్పనేని రవిప్రసాద్ పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు ఆచార్య ఎన్జీరంగా

ఘంటసాలలో ఆచార్య ఎన్జీ రంగా విగ్రహానికి నివాళులర్పిస్తున్న వెంకటరామకృష్ణ, అధికారులు

ఘంటసాల, న్యూస్‌టుడే: ఆచార్య ఎన్జీ రంగా రైతులకు చేసిన సేవలు చిరస్మరణీయమని జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకటరామకృష్ణ అన్నారు. శుక్రవారం ఘంటసాల పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో ఆచార్య ఎన్జీరంగా 125వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలదండలు వేసి నివాళుర్పించారు. ఈవోపీఆర్డీ కె.వెంకటేశ్వరరావు, ఈవో టి.జయలక్ష్మి, సచివాలయ సిబ్బంది, విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్ విద్యార్థులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరుని సేవలో అశ్వతీ తిరునాళ్

అశ్వతీ తిరునాళ్‌కు చిత్రపటం అందిస్తున్న ఆలయ ఈవో

మోపిదేవి: కేరళ శ్రీ అనంత పద్మనాభస్వామి దేవస్థాన ట్రస్టీ అశ్వతీ తిరునాళ్ గౌరీ లక్ష్మీబాయ్ శుక్రవారం మోపిదేవి శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించారు. ప్రిన్స్ ఆఫ్ ట్రావెన్‌కోర్ గౌరీలక్ష్మీబాయికి ఆలయ కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామవరప్రసాద్, ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. నిర్మాత, సినీనటుడు కొల్లా అశోక్‌కుమార్ స్వామికి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. తెదేపా పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, రావి రత్నగిరి తదితరులు పాల్గొన్నారు.

జానకి రామయ్య సేవలు ఆదర్శనీయం

ఘంటసాల, న్యూస్‌టుడే: కృష్ణామిల్క్ యూనియన్ మాజీ ఛైర్మన్ దివంగత మండవ జానకి రామయ్య పాడి రైతులకు చేసిన సేవలు ఆదర్శనీయమని జిల్లా మాజీ డైరెక్టర్ వేమూరి రత్నగిరిరావు అన్నారు. శుక్రవారం రాత్రి దేవరకోటలో పాల ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో జానకి రామయ్య చిత్రపటానికి నివాళుర్పించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

ఎంపికైన విద్యార్థులతో నాగాయలంక జడ్పీ పాఠశాల ఉపాధ్యాయులు

నాగాయలంక, న్యూస్‌టుడే: ఈనెల 20 నుంచి 24వ తేదీ వరకు పులివెందులలో నిర్వహించే కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీలకు నాగాయలంక, ఎదురుమొండి జడ్పీ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. నాగాయలంక జడ్పీ పాఠశాల విద్యార్థులు 18 మంది ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు అలపర్తి సత్యనారాయణ తెలిపారు.

● ఎదురుమొండి జడ్పీ పాఠశాల విద్యార్థులు అండర్ 14 సాఫ్ట్‌బాల్ బాలురు విభాగంలో నాయుడు లీలా మనోహర్, నాయుడు సోమేశ్వరరావు, బాలికల విభాగంలో తమ్ము జానకి, విశ్వనాథపల్లి అనూషలు ఎంపికయ్యారు. అండర్ 17 బేస్‌బాల్ బాలుర విభాగంలో కైతేపల్లి సిద్ధు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయిని బడే లలితకుమారి తెలిపారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ పోటీలకు ఎంపికైన గోగినేనిపాలెం విద్యార్థులతో హెచ్.ఎం.కృష్ణకుమారి, ఉపాధ్యాయులు **- ఘంటసాల, న్యూస్‌టుడే**

మొవ్వ మండలం భట్లపెనుమర్రు జడ్పీ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు కె.మ్యాగి, సీహెచ్.నితిన్ రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ పోటీలకు ఎంపికయ్యారు. వారిని ప్రధానోపాధ్యాయురాలు ఆర్.భార్గవి, ఎంపీడీవో సుహాసిని, ఎంపీపీ కె.ఇందిర, డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు, గ్రామ పెద్దలు అభినందించారు. **- భట్లపెనుమర్రు (కూచిపూడి), న్యూస్‌టుడే**

పోలీసులకు శారీరక సామర్థ్య పరీక్ష

పామర్రు, న్యూస్‌టుడే: పామర్రు ఆంగ్లమాధ్యమ పాఠశాలలో పామర్రు డివిజన్ పరిధిలోని పోలీసు సిబ్బందికి శుక్రవారం శారీరక సామర్థ్య పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ డీఎస్పీ ధీరజ్ వినీల్ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే : ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ సాయిప్రసన్న పేర్కొన్నారు. శుక్రవారం తోట్లవల్లూరు గ్రామంలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సిబ్బంది శ్రీనివాస్, పద్మావతి, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చేపల చెరువులకు వేలంపాట

పెదపారుపూడి, న్యూస్‌టుడే: మండలంలోని వెంట్రప్రగడ పంచాయతీ పరిధిలో ఉన్న 10 చేపల చెరువులకు కార్యాలయం వద్ద శుక్రవారం డిప్యూటీ ఎంపీడీవో వంగా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించినట్లు కార్యదర్శి సాగరరాణి తెలిపారు. నల్లగుంట, అక్కన్న, కృష్ణమ్మ, సొబ్బన (చిన్నది), సొబ్బన (పెద్దది) చెరువులకు భారీ ఆదాయం సమకూరిందని తెలిపారు. మిగిలిన 5 చెరువులకు అప్‌సెట్ ధర రాకపోవడంతో వాయిదా వేశామన్నారు. సర్పంచ్ అప్పికట్ల ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

'స్వర్ణ పంచాయతీ'లో పన్నులు చెల్లించాలి

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే : తోట్లవల్లూరు గ్రామంలోని ప్రజలంతా ఇంటి, నీటి పన్నులు ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్ణ పంచాయతీ వెబ్‌సైట్ ద్వారానే చెల్లించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తెలియజేశారు. స్థానిక గ్రామ పంచాయతీలో స్వర్ణ పంచాయతీ వెబ్‌సైట్ స్కానర్ ఏర్పాటు చేశామని, ఇంటి పన్ను చెల్లించే వారు దీనిని స్కాన్ చేసి బిల్లు చెల్లిస్తే పంచాయతీలో కంప్యూటర్ బిల్లు ఇస్తారని తెలిపారు.

ఆర్‌అండ్‌బీ రోడ్డుకి తాత్కాలిక మరమ్మతులు

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని జమీగొల్వేపల్లి- అడ్డాడ ఆర్‌అండ్‌బీ రోడ్డుకి తారు తొలగి రాళ్లులేచి పాడవ్వడంతో ప్రయాణాలకు ఇబ్బందికరంగా మారింది. ఈ క్రమంలో మరికొన్ని రోజుల్లో యంత్రాల ద్వారా వరి కోతలు చేయనుండటం, తద్వారా వచ్చే ధాన్యం ఇళ్లకు చేరవేసుకునేందుకు సౌకర్యం నిమిత్తం గ్రామ మాజీ సర్పంచి వల్లభనేని వెంకటరత్నం తన సొంత సొమ్ముతో రోడ్డుకి తాత్కాలిక మరమ్మతులు చేయించేందుకు ముందుకొచ్చారు. దీంతో శుక్రవారం పొక్లెయిన్‌తో రోడ్డు సరిచేయించారు. ఎంపీటీసీ సభ్యుడు ఎర్నేని అరవింద్‌బాబు, ఇతర పెద్దలు ఈ పనులను పర్యవేక్షించారు.

పదో తరగతి పరీక్ష కేంద్రాల పరిశీలన

కూచిపూడి శ్రీసిద్ధేంద్ర ఓరియెంటల్ జడ్పీ పాఠశాలలో డీవైఈవో పద్మారాణి తదితరులు

కూచిపూడి, న్యూస్‌టుడే: మొవ్వ మండలంలోని పెదసనగల్లు జడ్పీ ఉన్నత పాఠశాల, కూచిపూడిలోని శ్రీసిద్ధేంద్ర ఓరియెంటల్ జడ్పీ పాఠశాలలో పదో తరగతి పరీక్ష కేంద్రాలను ఉయ్యూరు డివిజినల్ ఉపవిద్యాశాఖ అధికారిణి ఐ.పద్మారాణి శుక్రవారం పరిశీలించారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో నూరు శాతం ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయా కేంద్రాలలో వసతులతోపాటు విద్యార్థుల సంఖ్యను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు అందించారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ విజయకుమారి, మండల విద్యాశాఖ అధికారిణి - 2 కె.శ్రీలక్ష్మి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుధారాణి, అమ్మిరెడ్డి అనుపల్లవి భువనేశ్వరి పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

పామర్రు: క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యుడు టి.రాజేష్ అన్నారు. శుక్రవారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని పామర్రులో నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మోపిదేవి: పెదకళ్లేపల్లిలో జాతీయ క్యాన్సర్ అవగాహన ప్రదర్శన సర్పంచ్ అరజా సంధ్యారాణి అధ్యక్షతన నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

తుపాను పంట నష్టంపై ఆరా

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: తుపాను కారణంగా మండలంలోని పునాదిపాడు పరిధిలో జరిగిన పంట నష్టాన్ని కలెక్టర్ బాలాజీ, సంయుక్త కలెక్టర్ నవీన్ శుక్రవారం పరిశీలించారు. రైతులతో మాట్లాడి పంట నష్టంపై ఆరా తీశారు.

విద్యార్థుల ర్యాలీ

డ్రగ్స్ నిర్మూలనకు బిళ్లపాడు గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న కేటీఆర్ మహిళ కళాశాల విద్యార్థులు, గుడివాడ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ పి.వెంకట రమణ **- గుడివాడ, న్యూస్‌టుడే**

కోడూరులో నూతన చెక్‌పోస్టు ఏర్పాటు

చెక్ పోస్టు ప్రారంభిస్తున్న కొల్లూరి వెంకటేశ్వరరావు, పక్కన వెంకట్రామ్, కనపర్తి

కోడూరు (అవనిగడ్డ), న్యూస్‌టుడే: కోడూరులో వ్యవసాయ మార్కెట్ కమిటీ వారి నూతన చెక్ పోస్టును శుక్రవారం జనసేన నాయకుడు మండలి వెంకట్రామ్, తెదేపా నియోజకవర్గ పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావులతో కలసి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల ఏఎంసీ ఛైర్మన్ తోట కనకదుర్గ, తెదేపా, జనసేన పార్టీ మండల అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, మర్రే గంగయ్య, జనసేన జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, స్వచ్ఛ ఏపీ మిషన్ డైరెక్టర్ బోలెం నాగమణి, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

ఆలకించి.. అక్కడికక్కడే పరిష్కరించి

పెనమలూరు, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పెనమలూరు నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలు సమస్యలను ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమానికి పలు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలపై అర్జీలు అందజేశారు. కానూరు కృష్ణనగర్‌కు చెందిన ఓ వృద్ధుడు విద్యుత్తు శాఖ అధికారులు ఇంటి మీటరు టైటిల్ మార్చడానికి రోజుల తరబడి తిప్పించుకొంటున్నారని ఫిర్యాదు చేయగా వారం లోగా సమస్యను పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కుందేరుకు చెందిన మసనం శివనాగలక్ష్మి అనే మహిళ బతుకుదెరువు భారంగా మారిందని తనకు సాయం చేయాలని కోరారు. రూ.15 వేలు విలువైన తోపుడు బండిని రెండ్రోజుల్లో అందజేస్తామని హామీ ఇచ్చారు. తెల్లకార్డు, ఇళ్ల స్థలాలు, ఇతర రెవెన్యూ సమస్యలను తెలపగా.. అంశాల వారీగా వారి అర్జీలను నమోదు చేయించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకొంటున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

పెనమలూరు, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన 11 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.4.45 లక్షల ఆర్థిక సాయం చెక్కులను ఎమ్మెల్యే బోడే ప్రసాద్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదిన్నర కూటమి పాలనలో రికార్డు స్థాయిలో 1034 మందికి రూ.9.54 కోట్ల సాయం అందించినట్లు ఆయన తెలిపారు. పేదల ఆరోగ్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు కోయ ఆనంద్, పీతా గోపీచంద్, కొమ్మినేని వెంకటేష్, దోనేపూడి రమాదేవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాయకులకు సత్కారం

యనమలకుదురు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో పదవులు పొందిన యనమలకుదురు సర్కిల్ పరిధిలోని నాయకులు, మహిళలకు తెదేపా నాయకుడు మొక్కపాటి శ్రీనివాస్ నేతృత్వంలో సన్మానించారు. శుక్రవారం యనమలకుదురు ఎన్టీఆర్ గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమంలో దుర్గగుడి పాలకవర్గ సభ్యులు వెలగపూడి శంకరబాబు, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామప్రసాద్, మార్కెట్ యార్డు డైరెక్టర్లు బిచ్చాలి, రజని, కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ డైరెక్టర్లు యువరాజు, కనకదుర్గలను సత్కరించారు. కార్యక్రమంలో దనేకుల షణ్ముఖరావు, కృష్ణారావు, వీరంకి కుటుంబరావు, బలగం కొండ తదితరులు పాల్గొన్నారు.

సత్కార కార్యక్రమంలో వెలగపూడి శంకరబాబు, శొంఠి శివరామప్రసాద్, మొక్కపాటి శ్రీనివాస్ తదితరులు

రష్యా విప్లవ దినోత్సవం

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: ఉంగుటూరు మండలంలోని తేలప్రోలు, లంకపల్లి, ముక్కపాడు గ్రామాల్లో రష్యా విప్లవ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. మండల కేంద్రంలోని కార్యాలయం వద్ద సీనియర్ నాయకులు భీమవరపు సుబ్బారెడ్డి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు అజ్మీర వెంకటేశ్వరరావు, పులి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

క్లస్టర్లు మాయం.. కష్టాలు దూరం!

పల్లె పాలన ప్రక్షాళనకు శ్రీకారం

కంకిపాడు, పెనమలూరు, ఉయ్యూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజలకు మరింత మెరుగైన సేవల అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన పంచాయతీ కొత్త పాలన విధానం ప్రభావం పెనమలూరు నియోజకవర్గంపై అధికంగా ఉంది. సంక్లిష్టంగా ఉన్న 'క్లస్టర్' వ్యవస్థ రద్దుతో ఉద్యోగులపై భారం తగ్గడంతో పాటు ప్రజల వద్దకే పాలన సుసాధ్యమవుతుందని ఆశిస్తున్నారు. ఆదాయం, జనాభా బట్టి ప్రస్తుతం ఐదు గ్రేడులుగా ఉన్న పంచాయతీలు ఇక మూడింటికే పరిమితమవుతాయి. కీలకమైన 'రూర్బన్' పంచాయతీలు చిన్నపాటి పురపాలికలుగా మారనున్నాయి. ఆదాయం, ఆవాసం, జీవన విధానం తదితర అంశాల్లో పట్టణాన్ని తలపించేలా ఉన్నా.. కంకిపాడు, ఈడుపుగల్లు, పెనమలూరు, గండిగుంట.. గ్రామాలుగానే చెలామణి అవుతున్నాయి. వీటిని 'రూర్బన్' పంచాయతీల జాబితాలో చేర్చడంతో స్వరూపం, పాలనా విధానంలో గణనీయమైన మార్పులకు అవకాశం కలుగుతుందని అధికారులు భావిస్తున్నారు.

'రూర్బన్' కానున్న కంకిపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం

★ పదివేలకు పైగా జనాభా, రూ.కోటికి మించిన ఆదాయం కలిగిన కంకిపాడు, ఈడుపుగల్లు, పెనమలూరు, గండిగుంట, కాటూరు 'రూర్బన్' పంచాయతీల కేటగిరీలో ఉంటాయి.

★ నాలుగు నుంచి 10 వేల జనాభా, రూ.50 లక్షల ఆదాయం కలిగిన పునాదిపాడు, ఉప్పలూరు, ఆకునూరు, కోలవెన్ను, గొడవర్రు, కుందేరు, నెప్పల్లి, గంగూరు, గోసాల, వణుకూరు, పెదఓగిరాల, చినఓగిరాల, ముదునూరు, పెదపులిపాక.. గ్రేడ్-1లో ఉంటాయి.

★ వెయ్యికి పైగా జనాభా, రూ.5లక్షలకు పైగా ఆదాయం కలిగిన ప్రొద్దుటూరు, దావులూరు, చోడవరం, కలవపాముల, తెన్నేరు,

విభజనతో స్వరూపం ఇలా..

మంతెన, వేల్పూరు, మద్దూరు, కాసరనేనివారిపాలెం, బొల్లపాడు, సాయిపురం, చలివేంద్రపాలెం, గొల్లగూడెం, జగన్నాథపురం గ్రేడ్-2గా పరిగణిస్తారు.

★ వెయ్యి లోపు జనాభా రూ.5 లక్షల లోపు ఆదాయం కలిగిన కందలంపాడు, జబర్లపూడి గ్రేడ్-3లో ఉంటాయి.

★ ప్రస్తుతం పెనమలూరు నియోజకవర్గంలో 37 గ్రామాలు, 15 శివార్లకు గాను 18 క్లస్టర్లున్నాయి. ఒక్కో దానిలో సగటున రెండు పంచాయతీలు, ఓ శివారు ఉంది. కొత్త విధానంలో ప్రతి గ్రామ పంచాయతీలో ఓ వీడీవో, తగిన సిబ్బంది పూర్తి సమయం కేటాయిస్తారు. దీంతో ఉద్యోగులపై ఒత్తిడి తగ్గడంతో పాటు అన్ని వేళలా సేవలు అందుబాటులో ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తోంది.

★ అతి చిన్న పంచాయతీ జబర్లపూడి(ఉయ్యూరు గ్రామీణం)లో జనాభా కేవలం 148. అయినప్పటికీ గ్రామాభివృద్ధి అధికారి (వీడీవో), సిబ్బంది నియమితులవుతారు. అలాగే 400 లోపు జనాభా కలిగిన కందలంపాడు(కంకిపాడు మండలం)లోనూ ఇదే తరహా పాలన ఉంటుంది.

ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

కంకిపాడు, న్యూస్‌టుడే: కానూరు వెలగపూడి దుర్గాంబ సిద్ధార్థ న్యాయ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కంకిపాడులో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు ముగిశాయి. దీనిలో భాగంగా శుక్రవారం కళాశాల ఆచార్యులు డాక్టర్ బి.శ్రీనివాసరావు, సీహెచ్ శ్రీనివాసరావు, జగదీశ్వరరావులతో కూడిన బృందం ఉచిత న్యాయ సలహా శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిర నిర్వహణకు సహకరించిన తుమ్మలపల్లి పరమేశ్వరరావు ట్రస్టు వ్యవస్థాపకుడు హరికృష్ణను సత్కరించారు. సభలో ఎన్ఎస్ఎస్ పీవో పాండు రంగ, నిర్వాహకుడు వై.రామకృష్ణ, సీహెచ్‌సీ ఛైర్‌పర్సన్ బోయిన రోహిణీకుమారి, పీఏసీఎస్ అధ్యక్షుడు సుంకర శివ, న్యాయవాది దివి రోహిణీకుమార్, వాలంటీర్లు పాల్గొన్నారు.

సామాజిక భవనాలను సద్వినియోగం చేసుకోండి

మారేడుమాక (కంకిపాడు), న్యూస్‌టుడే: పేదలకు బహుళ ప్రయోజనం చేకూర్చే సామాజిక భవనాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ సూచించారు. రూ.20లక్షలతో మారేడుమాక ఎస్సీ కాలనీలో నిర్మించిన సామాజిక భవనాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. తుపాన్లు, ఈదురుగాలులు వంటి ప్రకృతి వైపరీత్యాలు, శుభకార్యాలు, సమావేశాలు నిర్వహించుకునేలా అన్ని సదుపాయాలతో భవనాలు అందుబాటులోకి రావడం శుభపరిణామన్నారు. కార్యక్రమంలో తెదేపా, జనసేన నాయకులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు చేయూతనిస్తాం

రామవరప్పాడు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో చిరు వ్యాపారులకు చేయూతనిస్తామని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. విజయవాడ రూరల్ మండలం నిడమానూరులో గ్రామ పార్టీ అధ్యక్షుడు బండి వెంకట్రావు, అడుసుమిల్లి నవీన్ ఆర్థిక సహకారంతో ఇద్దరికి టిఫిన్ బండ్లు, నలుగురికి తోపుడుబండ్లు, వికలాంగులకు రెండు ట్రైసైకిళ్లను యార్లగడ్డ వెంకట్రావు చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన మసీదు ప్రారంభోత్సవంలో పాల్గొని కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వినాయకుడి ఆలయానికి వెళ్లారు. స్థానికుల అభ్యర్థన మేరకు ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని చెప్పారు. గన్నవరం ఏఎంసీ ఛైర్మన్ గూడవల్లి నర్సయ్య, నాయకులు నల్లూరి రవికాంత్, బొప్పన హరికృష్ణ, కానూరు యుగంధర్, గరికిపాటి రామ్మోహన్, పఠాన్, సాదిక్, తదితరులు పాల్గొన్నారు.

రిక్షాను అందజేస్తున్న విప్ వెంకట్రావు తదితరులు

సరస్వతీదేవి కళావేదిక ప్రారంభం

నున్న, న్యూస్‌టుడే: నున్న జడ్పీ హైస్కూల్‌లో పూర్వ విద్యార్థులు, దాతల సహకారంతో నిర్మించిన శ్రీసరస్వతీదేవి కళావేదికను ఉపాధ్యాయుల బృందం, పూర్వవిద్యార్థులు కలిసి శుక్రవారం ప్రారంభించారు. తొమ్మిది ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పాఠశాలలో కళావేదిక లేకపోవడంతో గుంటక విజయ భాస్కర్‌రెడ్డి ముందుకొచ్చి పెద్ద మొత్తంలో విరాళాన్ని ప్రకటించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూరపనేని రవిప్రసాద్, స్టాఫ్ కార్యదర్శి పట్నాల నాగేశ్వరరావు, ఉపాధ్యాయుడు గోవిందా, త్రిపుర సుందరి దేవి, అన్నపూర్ణ, పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు నరేష్ సత్యనారాయణరెడ్డి, డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ వ్యాధిపై అవగాహన అవసరం

కానూరు, న్యూస్‌టుడే: క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని క్యాన్సర్ వైద్య నిపుణుడు పి.అమర్నాథ్ అన్నారు. శుక్రవారం సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాన్సర్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆరోగ్యకర జీవన శైలి, సరైన ఆహార అలవాట్లు, వ్యాయామం ద్వారా క్యాన్సర్‌ను నియంత్రించవచ్చన్నారు. ఉపకులపతి పి.వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శివరాంప్రసాద్, సుష్మోదత్, జేబీరాణి తదితరులు పాల్గొన్నారు.

కంకిపాడు (గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని ఉప్పులూరు పీహెచ్‌సీ వద్ద శుక్రవారం క్యాన్సర్ అవగాహన దినోత్సవం నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారిణి అంజు మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తోందని, పద్దెనిమిదేళ్లు పైబడిన ప్రతి ఒక్కరికి ఇంటి వద్దే పరీక్షలు చేస్తున్నారన్నారు. ప్రదర్శన చేపట్టారు. అనంతరం డ్రైడే - డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారి సాయినవీన్, యూనిట్ అధికారి శ్రీనివాసరావు, ఎంపీహెచ్ఈవో శ్రీనివాస్, కృష్ణారావు, పీహెచ్ఎన్ రాజమణి, హెల్త్ సూపర్‌వైజర్ సుధాకర్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఉయ్యూరు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్యాన్సర్ అవగాహన దినోత్సవం నిర్వహించారు. వైద్యాధికారి గోపిచంద్ క్యాన్సర్ లక్షణాలు, నివారణ చర్యలను వివరించారు.

కంకిపాడు (గ్రామీణం): అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది

క్యాన్సర్ నిపుణుడు అమర్నాథ్‌కు జ్ఞాపిక అందిస్తున్న ఉపకులపతి వెంకటేశ్వరరావు తదితరులు

విద్యార్థుల ప్రతిభ

నున్న, న్యూస్‌టుడే: వారధి ఫౌండేషన్ వార్షిక డిబేట్ కాంపిటీషన్-2025 రాష్ట్ర స్థాయి ఫలితాల్లో నున్న జడ్పీ హైస్కూల్ విద్యార్థులు వరుసగా రెండో ఏడాది తృతీయ స్థానం సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూరపనేని రవిప్రసాద్ శుక్రవారం తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులు కె.సలోమి, బి.కీర్తి, ఎ.ఐశ్వర్యలను అభినందించామని తెలిపారు.

సలోమి, కీర్తి, ఐశ్వర్య

కంకిపాడు: ప్రదర్శనలో పాల్గొన్న మండల పరిషత్తు అధికారులు, ఉద్యోగులు

గేయాన్ని ఆలపిస్తున్న మంతెన మహిళామండలి ప్రతినిధులు

కడవకొల్లులో బంకించంద్ర ఛటర్జీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఏఎంసీ ఛైర్మన్ కొండా ప్రవీణ్, సర్పంచి సుధారాణి

ఘనంగా 'వందేమాతరం' వేడుకలు

కంకిపాడు, న్యూస్‌టుడే: వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మండలంలో శుక్రవారం వేడుకలు నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి రత్నాచార్యులు, తహసీల్దార్ భవనారాయణ, ఎంపీడీవో అనూష, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. గేయ రచయిత బంకించంద్ర ఛటర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పెనమలూరు, న్యూస్‌టుడే: పెనమలూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు వందేమాతరం గేయం, దేశభక్తి గీతాలను ఆలపించారు. స్వాతంత్ర్య యోధులకు నివాళులర్పించారు. అంతకు ముందు స్కౌట్, జాతీయ పతాకాలను ఎగురవేశారు. జిల్లా ఉప విద్యాశాఖాధికారిణి పద్మారాణి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాటం, దేశభక్తుల్లో వందేమాతర గీతం నింపిన స్ఫూర్తిని విశదీకరించారు. కార్యక్రమంలో విద్యాశాఖాధికారులు కనకమహాలక్ష్మి, సాంబశివరావు, ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి, స్కౌట్స్ అండ్ గైడ్ పీడీ సాంబశివరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉయ్యూరు, ఉయ్యూరుగ్రామీణం, న్యూస్‌టుడే: ఉయ్యూరులో జడ్పీ పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. అభివృద్ధి కమిటీ ఛైర్మన్ శివసాయిప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు టీవీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వందలాది మంది విద్యార్థులు జాతీయ జెండాలతో ప్రదర్శనలో పాల్గొన్నారు. ☛ కడవకొల్లు గ్రామ సచివాలయం వద్ద బంకించంద్ర ఛటర్జీ చిత్రపటానికి ఏఎంసీ ఛైర్మన్ కొండా ప్రవీణ్, సర్పంచి మంగినేని సుధారాణి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ పతకాలను ప్రదర్శించారు. ఉయ్యూరు వ్యవసాయ ఏఎంసీ కార్యాలయంలో వందేమాతరం వేడుకలు నిర్వహించారు.

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: వందేమాతరం గేయం రచించి 150 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో శుక్రవారం మండల వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. గేయ రచయిత బంకిం చంద్ర ఛటర్జీ చిత్రపటానికి నివాళులర్పించడంతో పాటు, విద్యార్థులు, ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, సిబ్బంది ఎక్కడికక్కడ మూకుమ్మడిగా వందేమాతరాన్ని ఆలపించారు. మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో జోగేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఉమామహేశ్వరపురంలో తెదేపా నాయకులు భీమవరపు పాండురంగారావు, ఆర్నేపల్లి వెంకటేశ్వరరావు, మడిచర్లలో పంచాయతీ కార్యదర్శి చాగంటిపాటి ఆంజనేయులు ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు.

గన్నవరం గ్రామీణం: గన్నవరం, ఉంగుటూరు మండలాల్లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కేసరపల్లి ఎన్టీఆర్ వెటర్నరీ కళాశాలలో వందేమాతరం 150 ఏళ్ల ఉత్సవం శుక్రవారం నిర్వహించారు. వందేమాతరం గేయం 150 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా గేయం ప్రాధాన్యాన్ని అతిథులు విద్యార్థులకు వివరించారు. 3ఆర్అండ్‌వీ ఎన్‌సీసీ ప్రాంగణంలో లెఫ్టినెంట్ కల్నల్ తీర్థప్రసాద్ క్యాడెట్లకు దేశభక్తిపై అవగాహన కల్పించారు.

రామవరప్పాడు, న్యూస్‌టుడే: విద్యార్థులు, యువత దేశభక్తిని పెంపొందించుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని ఎస్ఆర్‌కే ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కె.రమేష్ అన్నారు. విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడులోని ఎస్ఆర్‌కే ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం 500 మంది విద్యార్థులతో వందేమాతరం గేయాన్ని ఆలపించారు. అనంతరం జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ పీవో చిన్న, హెచ్‌వోడీలు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఆర్‌కే ఇంజినీరింగ్ కళాశాలలో..


హనుమాన్‌జంక్షన్: మండల పరిషత్తు కార్యాలయంలో విద్యార్థులతో కలిసి వందేమాతరం ఆలపిస్తున్న అధికారులు

వీరబ్రహ్మేంద్రస్వామి శాంతి కల్యాణం

నున్న: నున్న కుందావారికండ్రికలో శ్రీగోవిందమాంబ సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో స్వామివారి వార్షిక శాంతి కల్యాణం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కంచికచర్ల శ్రీలలితాంబిక అఖిల భారత విశ్వబ్రాహ్మణ వేద విద్యాపీఠం నిర్వాహకులు వెల్లంకి భవానీప్రసాద్ శిష్య బృందం ఆధ్వర్యంలో ఆలయంలో ఉదయం మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవమూర్తులకు వివిధ రకాల అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో సుతారి నిరంజన్, పావులూరి రాధాకృష్ణమూర్తి దంపతులు, కుందావారికండ్రిక గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవమూర్తికి అభిషేకాలు నిర్వహిస్తోన్న అర్చకులు, దాతలు తదితరులు

దత్తాత్రేయునికి తులసీ దళార్చన

గండిగుంట (ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే: బహుళ విదియ, అనఘా సమేత దత్త దిగంబర అవతార్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం గండిగుంట గణపతి సచ్చిదానంద జ్ఞానబోధ సభ దత్తాశ్రమంలో లక్ష తులసి దళాలతో పూజలు నిర్వహించారు. స్వామికి పంచామృత అభిషేకం, నవగ్రహ పూజలు చేశారు. చండీ హోమం నిర్వహించారు.

అమ్మవారికి గాజుల అలంకరణ

యనమలకుదురు, న్యూస్‌టుడే: యనమలకుదురు లాకుల సెంటర్లోని కనకదుర్గమ్మను శుక్రవారం గాజులతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు పెద్దఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో ప్రసాదరావు, ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్, సభ్యులు పాల్గొన్నారు.


అలంకరణలో కనకదుర్గమ్మ

విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం

కంకిపాడు, న్యూస్‌టుడే: కంకిపాడులో కొలువైన వాసవీకన్యకాపరమేశ్వరి మందిరంలో విజయగణపతి, కుమారస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శనివారం ఉదయం 10-32 గంటలకు విగ్రహాల ప్రతిష్ఠాపన ఉంటుందని కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొల్లిపర సీతారాంబాబు తెలిపారు.

హోమంలో పాల్గొన్న భక్తులు

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

కంకిపాడు: కంకిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ టోర్నీలకి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని డి.ఉమాదేవి తెలిపారు. ఈ మేరకు విద్యార్థులు, శిక్షకులను పాఠశాలలో శుక్రవారం అభినందించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గూడూరు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం జరిగిన పోటీల్లో చేబ్రోలు హారిక, సీతాల సాయివర్షితనాయుడు, దండుగుల జెస్సీ ఉమామహేశ్వరి, కామాధుల వెంకటరమణ, మట్టా మహిమ, యార్లగడ్డ భవిసారిక, చిటికినేని ఖుషిహనుమంత్, బొడ్డపాటి బాలభార్గవి.. ప్రతిభ చూపారని వ్యాయామ ఉపాధ్యాయుడు లకనం దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలోనూ పతకాలు సాధించేలా శిక్షణ ఇప్పించనున్నట్లు ఎస్ఎంసీ ఛైర్మన్ అజ్గర్‌షరీఫ్ చెప్పారు.

వాలీబాల్ జిల్లా జట్టుకు..

పెనమలూరు: వణుకూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థి పెద్దింటి వీర రాకేష్ కృష్ణా జిల్లా వాలీబాల్ జట్టుకు ఎంపికయ్యాడు. ఈ నెల 5న గుడివాడలో నిర్వహించిన అండర్-14 పోటీల్లో ప్రతిభ చాటి జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా రాకేష్‌ను.. ప్రధానోపాధ్యాయుడు పులిపాక రఘురాం, వ్యాయామోపాధ్యాయుడు వీరంకి రమేష్, ఉపాధ్యాయులు శుక్రవారం అభినందించారు.

వీరరాకేష్‌తో ప్రధానోపాధ్యాయుడు రఘురాం, వ్యాయామోపాధ్యాయుడు రమేష్

9న కార్తిక వన సమారాధన

కంకిపాడు: కంకిపాడు డాక్టర్ దీవి గోపాలాచార్యులు ఆసుపత్రి ప్రాంగణంలో ఈ నెల 9న కార్తిక వన సమారాధన ఏర్పాటు చేసినట్లు బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు తెలిపారు.

జాతీయస్థాయి చదరంగం పోటీలకు ...

కానూరు: ఆంధ్ర అసోసియేషన్ నిర్వహించిన చదరంగం పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు కె.హేశ్రిత, కె.ప్రియాంక వైశాలి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని స్కాట్‌స్ప్రైనల్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ చలసాని ప్రతిమ ఒక ప్రకటనలో తెలిపారు. అండర్-10 విభాగంలో కె.హేశ్రిత ద్వితీయ, అండర్-6 విభాగంలో ప్రియాంక వైశాలి తృతీయ స్థానాల్లో నిలిచారన్నారు. ఫిబ్రవరిలో అసోంలో జరిగే నేషనల్ స్కూల్ గేమ్స్‌లో వీరు రాష్ట్రం తరపున పాల్గొంటారన్నారు. విద్యార్థులను పాఠశాల ఛైర్మన్ వీరమాచనేని వంశీకృష్ణ, డైరెక్టర్ వీరమాచనేని శాంతి, సీఈవో కొడాలి జాహ్నవి తదితరులు అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ చలసాని ప్రతిమ

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

రామవరప్పాడు, గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుత్తు తీగల మరమ్మతుల నేపథ్యంలో శనివారం ఉదయం 8 నుంచి 9 గంటల మధ్య రామవరప్పాడు, ప్రసాదంపాడులోని అన్ని ప్రాంతాలు, ఉదయం 8 నుంచి 12 గంటల మధ్య రామవరప్పాడులోని హనుమాన్‌నగర్, పటేల్‌నగర్, సాయినగర్, మధ్య కట్ట, దుపాలా కట్ట, రాఘవేంద్ర కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ పరమేశ్వర్ తెలిపారు.

☛ ఉంగుటూరు, ఎలుకపాడు, ఆముదాలపల్లి, కొయ్యగూరపాడు, గారపాడు, పొణుకుమాడు, తుట్టగుంట, నాగవరప్పాడు, వెన్నూతల, వెల్దిపాడు, తరిగొప్పల, వేంపాడు గ్రామాల్లో శనివారం ఉదయం 8 నుంచి 11 గంటల మధ్య సరఫరా నిలిపివేయనున్నట్లు గుడివాడ ఈఈ జీబీ.శ్రీనివాసరావు చెప్పారు.

☛ కేసరపల్లి పంచాయతీ పరిధి, జక్కులనెక్కలం పేదల కాలనీ, అజ్జంపూడి, బుద్ధవరం, బూతిమిల్లిపాడు పరిసరాల్లో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ రాజు తెలిపారు.

కానూరు, పోరంకి, న్యూస్‌టుడే: మరమ్మతుల నిమిత్తం కానూరు పరిధిలోని హరిజనవాడ, తోటలు, చలసానినగర్, కామయ్యతోపు, మైత్రినగర్, ఎండోమెంట్స్‌కాలనీ, పంటకాలువరోడ్డు, అమరావతికాలనీ, మాణిక్యనగర్, మదీనామసీదు సెంటర్, భాగ్యనగర్, సెయింట్‌థెరీసారోడ్డు, రాజ్‌కమల్ బిల్డింగ్ ప్రాంతాల్లో శనివారం ఉదయం 9 నుంచి 1 గంట వరకు, పోరంకి పరిధిలోని బీజేఆర్‌నగర్, నిడమానూరురోడ్డు, మహాలక్ష్మీనగర్, వసంత్‌నగర్, విష్ణుపురంకాలనీ, సాయినగర్, బందరురోడ్డు, రంగాబొమ్మరోడ్డు, శ్రీనివాసనగర్, సాలిపేట, సీతాపురంకాలనీ, రామాపురంకాలనీ, డొంకరోడ్డు, సాయిరాంవీధి, ప్రభునగర్, శ్రీనగర్, క్యాపిటల్ ఆస్పత్రిరోడ్డు, పరిసర ప్రాంతాలలో శనివారం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు, తాడిగడప పరిధిలోని కార్మికనగర్, శ్రీనగర్‌కట్ట, బాలాజీనగర్, రామానగర్‌కట్ట, విద్యానగర్‌కాలనీ, పద్మజానగర్, యనమలకుదురులోని పలుప్రాంతాల్లో శనివారం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ హరిబాబు తెలిపారు.

పెనమలూరు, న్యూస్‌టుడే: పెనమలూరులో శనివారం ఉదయం 8.30 నుంచి 11.30 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ తణుకు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) O.S.No. 23/2018

వాది: చల్లా వీరవెంకటరమణ

ప్రతివాదులు:
1. కరణం సత్యన్నారాయణ (Died)
2. కరణం పాపారావు, S/o. సత్యన్నారాయణ (Late), D.No. 13-126, ప్రసాదంపాడు, Opp: Sai Arch, Opp: ప్రతిభ స్కూల్, మిల్క్ బజార్, రామవరప్పాడు, విజయవాడ.

వాది తరఫు ప్రకటన

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన సత్యనారాయణ గారు చనిపోయినందున 2వ ప్రతివాదియైన మిమ్మల్ని వారసులుగా చేర్పించియున్నారు. సదరు దావాలో మీకు సమన్లు అమలు జరగకపోవుట వలన శ్రీ కోర్టువారు పబ్లికేషన్ ద్వారా అమలు నిమిత్తం ఉత్తర్వులు వేసియున్నారు. మరియు IA 47/2018లో షెడ్యూల్ ఆస్తిని జప్తుచేసి ఉన్నందున తదుపరి మిమ్ములను అందులో కూడా పార్టీగా చేర్చినందున కోర్టువారు నోటీసులు ఉత్తర్వులు వేసినారు. అందువలన ది. 17-11-2025 తేదీ ఉదయం 10.30 ని॥లకు స్వయముగా గాని, అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరయి ఆక్షేపణలు తెలియచేసుకోవలెను. అట్లుకాని యెడల మీ పరోక్షంగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// By Order //

సం/- J.S.సుందరకుమార్
అడ్వకేట్, తణుకు, ప॥గో॥జిల్లా
సెల్: 98491 07371
తణుకు
06-11-2025

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

ఆరోగ్య పరిరక్షణపై దృష్టి అవసరం

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు ఆరోగ్య పరిరక్షణపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని కీళ్ల, ఎముకల వైద్య నిపుణుడు జాన్‌డేవిడ్ అన్నారు. స్థానిక శ్రీరామకృష్ణ రిక్రియేషన్ క్లబ్ ఆడిటోరియంలో శుక్రవారం హోప్ హాస్పిటల్స్ సౌజన్యంతో కేసీపీ చక్కెర కర్మాగారం ఆధ్వర్యంలో కేసీపీ కార్మికులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వందల మందికి కీళ్లు, ఎముకలు, చెవి, ముక్కు, గొంతు, ప్రసూతి, సాధారణ వైద్య నిపుణులు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

ఆక్రమణల తొలగింపు

ఈడుపుగల్లు (కంకిపాడు), న్యూస్‌టుడే: ఈడుపుగల్లు పరిధిలోని గోసాల కూడలిలో మద్దూరు రహదారి పక్కన ఆక్రమణల తొలగింపు పనులను శుక్రవారం చేపట్టారు. అధ్వానంగా తయారైన గోసాల-మద్దూరు రహదారి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 4కోట్లు కేటాయించింది. జాతీయ రహదారి అంచులు, మలుపుల్లోని ప్రభుత్వ స్థలాల్లో పదుల సంఖ్యలో దుకాణాలు, నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. క్రమంగా విస్తరించి రహదారిపైకి చొచ్చుకురావడంతో ఆర్టీసీ బస్సులు.. సహా ఇతర వాహనాల రాకపోకలకు అడ్డంకిగా మారాయి. ఎదురుగా వచ్చే వాహనాలు దగ్గరకు వచ్చేవరకు కనపడకపోవడం, జాతీయ రహదారి దాటే 'కటింగ్' ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటిని దృష్టిలో ఉంచుకుని పంచాయతీ, రెవెన్యూ, రోడ్లు-భవనాలు, పోలీస్ శాఖలు సంయుక్తంగా తొలగింపు ప్రక్రియ ప్రారంభించారు. వివాద, పక్షపాత రహితంగా ఆక్రమణలను తొలగించాలని కొందరు స్థానికులు సంబంధిత అధికారులను కోరారు.

ఈడుపుగల్లు-గోసాల కూడలిలో ఆక్రమణలు తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

టిడ్కో ఇళ్లు అప్పగించాలని వినతి

ఉయ్యూరు, న్యూస్‌టుడే: పట్టణంలో ఏళ్ల కిందట నిర్మించిన టిడ్కో గృహాల్ని వెంటనే అప్పగించాలని లబ్ధిదారులు శుక్రవారం పురపాలక సంఘం కమిషనర్ జె. రామారావు, ఛైర్మన్ వల్లభనేని సత్యనారాయణలకు వినతిపత్రాలు అందించారు. అద్దెలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నామని, మరోవైపు రుణాలు చెల్లించాలని బ్యాంకర్లు వేధిస్తున్నారని తెలిపారు. సీఐటీయూ కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో కార్యాలయం వద్ద కొద్దిసేపు నినాదాలు చేశారు.

కమిషనర్ రామారావుకు వినతిపత్రం ఇస్తున్న టిడ్కో లబ్ధిదారులు

జానకిరామయ్య మరణం తీరని లోటు

విజయ డెయిరీకి సుదీర్ఘకాలం సేవలందించిన మాజీ ఛైర్మన్ మండవ జానకిరామయ్య మరణం పాడి రైతులకు తీరని లోటని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరం శివారు రుషి వాటికలోని ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే శుక్రవారం పరామర్శించారు. తొలుత జానకిరామయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ నరసయ్య, కూటమి నాయకులు పాల్గొన్నారు. **-న్యూస్‌టుడే, గన్నవరం గ్రామీణం**



శ్రద్ధాంజలి

మంచికి, మానవత్వానికి, సహనానికి, స్నేహానికి మారుపేరైన మా **బుజ్జి మావయ్యకు** అశ్రునివాళి.. వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ.. సదా మీ జ్ఞాపకాలతో..

కీ॥శే॥ ముక్కామల సురేంద్రబాబు గారు
ప్రముఖ పారిశ్రామిక వేత్త, గన్నవరం
జననం: 25-04-1959
మరణం: 29-10-2025

యనమదల హరివిశ్వనాథ్ శ్రీలక్ష్మి, వీరవల్లి
యనమదల శ్రీనివాస్ సునీల, వీరవల్లి
బొమ్మసాని సీతాదేవి జగదీష్, గొల్లపూడి



అశ్రునివాళి

లోక కళ్యాణం కోసం నక్షత్రవనాన్ని స్థాపించి అక్కడ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించి మాకు మరుపురాని జ్ఞాపకాలను మిగిల్చిన కీ॥శే॥ ముక్కామల సురేంద్రబాబు గారి ఆకస్మిక మరణం మా అందరికీ తీరని లోటు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటూ.. వారి కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ అంజలి ఘటిస్తున్నాము.

కీ॥శే॥ ముక్కామల సురేంద్రబాబు గారు
ఛైర్మన్: శ్రీ విద్యా పాలిమర్స్, P.P పాలిమర్స్, జయశ్రీ పాలిమర్స్

తుమ్మల వెంకటేశ్వరరావు, శ్రీనగర్ కాలనీ, గన్నవరం	పోలవరపు శ్రీనివాసరావు, గోసాల	గూడూరు జగదీష్, గోసాల
కాసరనేని కమల్ కుమార్, పోరంకి	సంగెపు శ్రీనివాసరావు, సర్పంచ్, గోసాల	బిళ్ళ వెంకటేశ్వరరావు, ఈడుపుగల్లు
పోలవరపు రవి, గోసాల	వీరమాచినేని భువన్‌కృష్ణ, వైజాగ్	ఓబిళనేని రంగారావు, గన్నవరం

దేవులపల్లి సుబ్బారావు, విజయవాడ
దేవులపల్లి హర్షవర్ధన్, కెనడా(CANADA)

ఆదర్శమూర్తికి అశ్రునివాళి

శ్రీ ముక్కామల సురేంద్రబాబు గారు
ఛైర్మన్: శ్రీ విద్యా పాలిమర్స్, PP పాలిమర్స్, జయశ్రీ పాలిమర్స్
జననం: 25-04-1959 మరణం: 29-10-2025

క్రమశిక్షణ, కార్యదక్షత, సహృదయులు, అమితమైన ఆప్యాయతలు గల ఆదర్శమూర్తికి అంజలి ఘటిస్తూ... వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తున్నాము.

DIRECTORS & STAFF
Deepak NexGen Feeds Pvt. Ltd
KINGFISH INDIA'S #1 FLOATING FISH FEED BRAND
nexgen QUALITY MATTERS
iFEED

శ్రద్ధాంజలి

మేము మరచిపోలేని మంచి మిత్రుడు, ఆత్మీయుడు, అందరి మంచిని కోరే మహామనీషి, ప్రముఖ పారిశ్రామికవేత్త, కీ.శే. ముక్కామల సురేంద్రబాబు గారి మరణం మమ్ములను దిగ్భ్రాంతికి గురిచేసింది. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము. వారి కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

జననం 25-04-1959
మరణం 29-10-2025

కీ.శే. ముక్కామల సురేంద్రబాబు గారు
శ్రీ విద్యా పాలిమర్స్, పి.పి. పాలిమర్స్, జయశ్రీ పాలిమర్స్ అధినేత

డా॥ సి.హెచ్. సురేష్ (మణిపాల్ హాస్పిటల్స్)	డా॥ యలమంచిలి రాజారావు	కోమటి జయరామ్
పెరవలి చంద్రశేఖరరావు (చంద్రం)	వీరమాచనేని రంగప్రసాద్	బొప్పన భవకుమార్
పిడికిటి రామఫణీంద్రప్రసాద్ (ఫణి)	గుత్తికొండ శివనాగేశ్వరరావు	వేములపల్లి సత్యనారాయణ
పిడికిటి చినబాబు	పాలడుగు మాధవ కిషోర్‌బాబు	మండవ రామకోటేశ్వరరావు (రాంబాబు)
మండవ వెంకటేశ్వరరావు	నాదెళ్ళ వెంకటేశ్వరరావు (ఎన్.వి.ఆర్.)	కడియాల సత్యప్రసాద్
సూరపనేని పూర్ణప్రసాద్	యలమంచిలి లక్ష్మణరావు	దాసరి గోపీచంద్
కిలారు వెంకట శివాజి, అంబికా క్యాటరర్స్, 93934 56777	యలమంచిలి శరత్	అనుమోలు హరి

ఎ.వి.ఆర్.కె. ప్రసాద్ (చంటి)	పొట్లూరి వెంకటేశ్వరరావు (పి.వి., హైదరాబాద్)	బొప్పన రాంబాబు (ఆత్కూరు)	ఉప్పల ప్రదీప్, లక్కీ ఎక్స్‌ప్రెస్ కార్గో	లావు ప్రసాద్, గ్రావెల్ క్వారీ, రావిచెర్ల	కోనేరు వెంకటేశ్వరరావు (బంక్‌బాబు), మెస్సర్స్ కె.వి. కృష్ణారావు, బి.పి.సి.ఎల్. డీలర్
మోటూరి శ్రీనివాసరావు, హైదరాబాద్	చెరుకూరి విజయ్‌మోహన్, హైదరాబాద్	ఉప్పలపాటి నరేంద్రనాథ్	సూర్యదేవర రాఘవరావు	వల్లూరుపల్లి సత్యనారాయణ	లావు రమేష్ (పండు) రావిచెర్ల

adventure

(c) eenadu

ప్రతికూల ఆలోచనలను వదిలించుకోవాలంటే..! — స్టడీ స్కిల్స్

ప్రతి ఒక్కరికీ ప్రతికూల ఆలోచనలు ఎప్పుడో ఒకసారి వస్తూనే ఉంటాయి. కానీ కొంతమంది నిరంతరం ఆలోచిస్తూ కుంగుబాటు తరహా కొత్త సమస్యలను కొని తెచ్చుకుంటారు. నెగెటివ్ ఆలోచనలు ఉంటే చదువుపై ఆసక్తి తగ్గిపోతుంది. అందుకే అలాంటి ఆలోచన లను, కలిగే బాధను నమ్మకస్థులైన స్నేహితులు, కుటుంబీకులతో పంచుకుంటే మనసు కుదుటపడుతుంది. నవ్వడం, మెదడుకు పనిపెట్టే పజిల్స్ చేయడం లాంటివి సానుకూల ఆలోచనలకు దోహదపడతాయి. ఆ విధమైన ప్రతికూల ఆలోచనల నుంచి ఎలా గట్టెక్కాలో తెలుసుకోవాలంటే క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

కరెంట్ అఫైర్స్ — మాదిరి ప్రశ్నలు

✿ 2025, సెప్టెంబరు 11, 12 తేదీల్లో ఏ నగరంలో జరిగిన 4వ కోస్ట్‌గార్డ్ గ్లోబల్ సదస్సులో భారత్ పాల్గొంది? **జ:** రోమ్ (ఈ సదస్సులో పాల్గొన్న భారత్ 2027లో 5వ కోస్ట్ గార్డ్ గ్లోబల్ సమ్మిట్ (సీజీజీఎస్)ను చెన్నైలో నిర్వహించేందుకు బిడ్‌ను గెలుచుకుంది.)

✿ ఏ సందర్భాన్ని పురస్కరించుకుని భారత్‌లో ఏటా సెప్టెంబరు 11న దిగ్విజయ్ దివస్‌ను నిర్వహిస్తారు? **జ:** 1893, సెప్టెంబరు 11న చికాగోలో జరిగిన ప్రపంచ మతాల పార్లమెంటులో స్వామి వివేకానంద చేసిన ప్రసిద్ధ ప్రసంగం గుర్తుగా.

✿ అగ్రికల్చరల్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఏపీఈడీఏ) ఏ మూడు నగరాల్లో నూతన ప్రాంతీయ కార్యాలయాలను ఇటీవల ప్రారంభించింది? **జ:** పట్నా, డెహ్రాడూన్, రాయ్‌పుర్ (వీటితో కలిపి ఏపీఈడీఏ ప్రాంతీయ కార్యాలయాల సంఖ్య 19కు చేరింది.)

మరింత సమాచారం

సంఖ్యల సారాన్ని ప్రదర్శించే పటాలు!

దేశ జీడీపీలో వివిధ రంగాల వాటాలు, కంపెనీలో నెలవారీ ఉత్పత్తుల వివరాలు, తరగతిలో విద్యార్థుల హాజరుకు, మార్కులకు మధ్య పోలికలు తదితరాలను చూడగానే తెలుసుకోవడానికి కమ్మీరేఖా చిత్రాలు లేదా బార్ గ్రాఫ్‌లు ఉపయోగపడతాయి. దత్తాంశంలోని అంశాలను కమ్మీలు లేదా దీర్ఘచతురస్రాల రూపంలో ప్రదర్శిస్తూ గీసిన చిత్రాలను కమ్మీరేఖా చిత్రాలు అంటారు. అవి అడ్డంగా లేదా నిలువుగా ఉంటాయి. ఆ చిత్రం పొడవు లేదా ఎత్తు అది సూచించే విలువకు అనులోమానుపాతంలో ఉంటుంది. డేటాను వేగంగా చదవడం, పోల్చడం, విశ్లేషించడం మొదలైన సామర్థ్యాలను అభ్యర్థుల్లో అంచనా వేయడానికి ఈ అధ్యాయం నుంచి రీజనింగ్‌లో భాగంగా పోటీ పరీక్షల్లో ప్రశ్నలు అడుగుతుంటారు. వాటికి త్వరగా, కచ్చితత్వంతో సమాధానాలను గుర్తించాలంటే చిత్రాలను అంటే అక్షాలు, స్కేలు, శీర్షికలను చదవడం నేర్చుకోవాలి. శాతాలు, నిష్పత్తులు, సగటులను లెక్కించడం, గరిష్ఠ, కనిష్ఠ విలువల మధ్య తేడాలను కనుక్కోవడం ప్రాక్టీస్ చేయాలి.

కమ్మీరేఖా చిత్రాలు

(దత్తాంశ విశ్లేషణ)

సాధారణంగా కమ్మీరేఖా చిత్రాలు దీర్ఘచతురస్రాలను కలిగి ఉంటాయి. వీటినే 'హిస్టోగ్రామ్స్' అంటారు. కమ్మీరేఖా చిత్రాల్లో కమ్మీల వెడల్పు.. తరగతి అంతరాన్ని; ఎత్తు.. పౌనఃపున్యాన్ని సూచిస్తాయి. అంటే ఈ రేఖాచిత్రాల పరిమాణం అనేది తరగతి అంతరం, పౌనఃపున్యంపై ఆధారపడి ఉంటుంది.

మాదిరి ప్రశ్నలు

I. (1 - 2): ఒక కంపెనీ ఎనిమిదేళ్లలో ఉత్పత్తి చేసిన వస్తువుల సంఖ్యను వేలల్లో ఇవ్వడమైంది. సమాచారం ఆధారంగా ప్రశ్నలకు సమాధానాన్ని గుర్తించండి.



1. 2007తో పోలిస్తే 2008లో కంపెనీ ఉత్పత్తి ఎంత శాతం తగ్గింది?

1) 28% 2) 25% 3) 30% 4) 20%

వివరణ: 2007లో ఉత్పత్తి = 60

2008లో ఉత్పత్తి = 45

తగ్గుదల శాతం $= \frac{\text{తగ్గుదల}}{\text{నిజవిలువ}} \times 100$

$= \frac{60-45}{60} \times 100 = \frac{15}{60} \times 100 = 25\%$ **జ: 2**

2. 2006, 2007 సంవత్సరాల్లో జరిగిన సగటు ఉత్పత్తి కింది ఏ రెండు ఏళ్ల సగటు ఉత్పత్తికి సమానం?

1) 2010, 2011 2) 2009, 2010
3) 2008, 2010 4) 2005, 2011

వివరణ: 2006లో ఉత్పత్తి = 40

2007లో ఉత్పత్తి = 60



సగటు ఉత్పత్తి $= \frac{40+60}{2} = 50$ (వేలు)

ఆప్షన్స్ ఆధారంగా..

2010, 2011ల సగటు $= \frac{50+75}{2} = \frac{125}{2} = 62.5$

2009, 2010ల సగటు $= \frac{65+60}{2} = \frac{125}{2} = 62.5$

2008, 2010ల సగటు $= \frac{45+50}{2} = \frac{95}{2} = 47.5$

2005, 2011ల సగటు $= \frac{25+75}{2} = \frac{100}{2}$

$= 50$ (వేలు) **జ: 4**

II. (3 - 4): A, B, C, D, E అనే ఐదు పాఠశాలల్లో స్కాలర్‌షిప్ పరీక్షకు హాజరై, అర్హత సాధించిన విద్యార్థుల వివరాలు కింది కమ్మీరేఖా చిత్రంలో ఇచ్చారు. సమాచారం ఆధారంగా ప్రశ్నలకు సమాధానం గుర్తించండి.



3. అన్ని పాఠశాలల్లో పరీక్షకు హజరై, అర్హత సాధించిన విద్యార్థుల సగటులో తేడా ఎంత?

1) 950 2) 1020 3) 990 4) 980

వివరణ: హాజరైన విద్యార్థుల సగటు

$= \frac{3000+2250+3250+2500+3000}{5}$

$= \frac{14000}{5} = 2800$

జనరల్ స్టడీస్ రీజనింగ్

అర్హత సాధించిన వారి సగటు

$= \frac{1750+1250+2250+2000+2000}{5}$

$= \frac{9250}{5} = 1850$ తేడా $= 2800 - 1850 = 950$ **జ: 1**

4. పాఠశాల C, Dలలో స్కాలర్‌షిప్ పరీక్షకు అర్హత సాధించిన సగటు విద్యార్థులు, అదే పాఠశాలల్లో పరీక్షకు హజరైన మొత్తం సగటు విద్యార్థుల్లో ఎంత శాతం?

1) 59. 26% 2) 73.91% 3) 65.43% 4) ఏదీకాదు

వివరణ: C, D పాఠశాలల నుంచి అర్హత సాధించిన సగటు విద్యార్థులు $= \frac{2250+2000}{2} = \frac{4250}{2} = 2125$

C, D పాఠశాలల నుంచి హజరైన సగటు విద్యార్థులు

$= \frac{3250+2500}{2} = \frac{5750}{2} = 2875$

కావాల్సిన శాతం $= \frac{2125}{2875} \times 100 = \frac{85}{115} \times 100$

$= \frac{1700}{23}\% = 73.91\%$ **జ: 2**

III. (5 - 6): A, B, C, D, E, F అనే 6 పాఠశాలల్లో 6000 మంది విద్యార్థుల సంఖ్యను శాతాల్లో ఇచ్చారు. ఆ పాఠశాలల్లో ఉన్న బాలుర సంఖ్యను కమ్మీరేఖా చిత్రం తెలియజేస్తుంది.





5. పాఠశాల Cలో ఉన్న బాలురు, పాఠశాల Bలో ఉన్న బాలికలు, పాఠశాల Eలో ఉన్న విద్యార్థులకు మధ్య నిష్పత్తి ఎంత?

1) 45 : 7 : 97 2) 43 : 9 : 97
3) 45 : 7 : 87 4) 43 : 9 : 87

వివరణ: పాఠశాల Cలోఉన్న విద్యార్థులు

$= \frac{26}{100} \times 6000 = 1560$

పాఠశాల Cలో ఉన్న బాలురు = 900

పాఠశాల Bలో ఉన్న విద్యార్థులు $= \frac{9}{100} \times 6000 = 540$

Bలో ఉన్న బాలికలు = 540 – 400 = 140

పాఠశాల E లో ఉన్న విద్యార్థులు $= \frac{29}{100} \times 6000 = 1740$

కావాల్సిన నిష్పత్తి = 900 : 140 : 1740

= 90 : 14 : 174 = 45 : 7 : 87 **జ: 3**

6. కింది ఏ పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య పాఠశాల E లో ఉన్న బాలికల సంఖ్యకు సమానం?

1) A 2) B 3) C 4) D

వివరణ: Eలో ఉన్న విద్యార్థులు $= \frac{29}{100} \times 6000$

= 1740

Eలో ఉన్న బాలికలు

= 1740 – 1200 = 540

పాఠశాల Aలో ఉన్న విద్యార్థులు $= \frac{12}{100} \times 6000 = 720$

పాఠశాల B లో ఉన్న విద్యార్థులు $= \frac{9}{100} \times 6000 = 540$

పాఠశాల Bలో ఉన్న మొత్తం విద్యార్థుల సంఖ్య Eలో ఉన్న బాలికల సంఖ్యకు సమానం. **జ: 2**

రచయిత: గోలి ప్రశాంత్ రెడ్డి

దరఖాస్తు చేశారా?

☛ సీఈఈఆర్ఐలో ప్రాజెక్ట్ స్టాఫ్ ఖాళీలు
చివరి తేదీ: 09-11-2025.

☛ నార్త్ ఈస్టర్న్ రైల్వేలో స్పోర్ట్స్ కోటా పోస్టులు
చివరి తేదీ: 10-11-2025.

రాజస్థాన్‌లో రైకాలు.. మహారాష్ట్రలో ధంగర్‌లు!

శ్రీవరి

భారతీయ సంస్కృతి, సహజీవనం అంతా అనాదిగా వ్యవసాయంతోనే ముడిపడి సాగుతోంది. నేటికీ సేద్యం, దాని అనుబంధ రంగాలే జనాభాలో అధిక భాగానికి జీవనోపాధి కల్పిస్తున్నాయి. భిన్న వాతావరణ పరిస్థితులు, నేలలు ఉన్న దేశంలో వివిధ ఆహార, వాణిజ్య పంటలు సాగవుతున్నాయి. ప్రాంతాల వారీగా రకరకాల దేశవాళీ పశుజాతులు, పశుపోషణాధారిత సమాజాలు ఉన్నాయి. దేశంలో వ్యవసాయం తీరుతెన్నులు, రాష్ట్రాల వారీగా ప్రధాన పంటలు, పరిశోధనా కేంద్రాలు, భౌగోళిక గుర్తింపు పొందిన వ్యవసాయ ఉత్పత్తులు, పంట కాలాలకు ఉన్న ప్రాంతీయ పేర్లు తదితరాలు పోటీ పరీక్షార్థులకు తెలిసి ఉండాలి. పలు పంటలకు అనువైన ఉష్ణోగ్రతలు, వర్షపాతం, ముఖ్యమైన పంటల శాస్త్రీయ నామాలు, సాగులో ఆధునిక పరిణామాలపై అవగాహన కలిగి ఉండాలి.

వ్యవసాయం

భారత భూగోళ శాస్త్రం

1. కింది వాక్యాలను సరిచూడండి.

ఎ) వేరుశనగ శాస్త్రీయ నామం 'అరాఖిస్ హైపోజియా'

బి) వేరుశనగ పరిశోధనా కేంద్రం గుజరాత్‌లోని జునాగఢ్‌లో ఉంది.

సి) సోయాబీన్ ఉత్పత్తిలో మధ్యప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాలు తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి.

డి) జాతీయ సోయాబీన్ పరిశోధనా కేంద్రం మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఉంది.

వేరుశనగ పరిశోధనా కేంద్రం (గుజరాత్)

1) ఎ, బి సరైనవి; సి, డి సరికావు.
2) ఎ, బి, సి, డి సరైనవి.
3) ఎ, సి, డి సరైనవి; బి సరికాదు.
4) ఎ, డి సరైనవి; బి, సి సరికావు.

2. కింది వాటిని జతపరచండి.

గేదెల జాతి	రాష్ట్రాలు
ఎ) మెహసాన	1) హరియాణా
బి) నీలి	2) ఉత్తర్‌ప్రదేశ్
సి) బదావరి	3) పంజాబ్
డి) ముర్రా	4) గుజరాత్

1) ఎ-4, బి-3, సి-2, డి-1 2) ఎ-3, బి-4, సి-2, డి-1
3) ఎ-1, బి-2, సి-3, డి-4 4) ఎ-1, బి-4, సి-3, డి-2

3. గోధుమ పంటకు సంబంధించి కింది వాక్యాలను సరిచూడండి.

ఎ) గోధుమ శాస్త్రీయ నామం ట్రిటికం వల్గేర్.

బి) ఇది ప్రధానంగా సమశీతోష్ణ మండల పంట. రబీ కాలంలో పండిస్తారు.

సి) గోధుమ ఉత్పత్తిలో ఉత్తర్‌ప్రదేశ్ మొదటి, మధ్యప్రదేశ్ రెండో స్థానంలో ఉన్నాయి.

డి) ఈ పంటకు ప్రధానంగా 15° సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతలు, 50-75 సెంటీమీటర్ల వర్షపాతం కావాలి.

1) ఎ, బి, సి, డి
2) ఎ, బి, సి
3) ఎ, బి
4) ఎ మాత్రమే

4. కింది వాటిని జతపరచండి.

రాష్ట్రం	భౌగోళిక గుర్తింపు పొందిన ఉత్పత్తి
ఎ) అస్సాం	1) లాసల్‌గాన్ ఉల్లిగడ్డ
బి) కేరళ	2) అర్నిపట్టు
సి) తమిళనాడు	3) కైపాడ్ బియ్యం
డి) మహారాష్ట్ర	4) ముగా పట్టు

1) ఎ-4, బి-3, సి-2, డి-1 2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-3, బి-4, సి-1, డి-2 4) ఎ-4, బి-1, సి-3, డి-2

5. పత్తికి సంబంధించి కింది వాక్యాలను సరిచూడండి.

ఎ) ప్రపంచంలో చైనా తర్వాత అధికంగా పత్తి ఉత్పత్తి చేస్తున్న దేశం భారత్.

బి) ఈ పంటకు దక్కన్ పీఠభూమిలోని నల్లరేగడి నేలలు అత్యంత అనుకూలం.

సి) పత్తి పంటకు సరాసరిగా 15°-22° సెల్సియస్‌ల మధ్య ఉష్ణోగ్రత, కనీసం 50 సెం.మీ. సగటు వర్షపాతం ఉండాలి.

డి) పత్తి ఉత్పత్తిలో గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ముందంజలో ఉన్నాయి.

1) ఎ, బి సరైనవి: సి, డి సరికావు.
2) ఎ, బి, సి, డి సరైనవి.
3) ఎ, బి, సి సరైనవి; డి సరికాదు.
4) ఎ, బి, డి సరైనవి; సి సరికాదు.

6. కింది వాటిని జతపరచండి.

జాబితా–1	జాబితా–2
ఎ) సెల్వికల్చర్	1) శైవలాలు
బి) ఆల్గాకల్చర్	2) కలప
సి) పోమికల్చర్	3) సముద్ర జీవులు
డి) మారికల్చర్	4) ఫలాలు

1) ఎ-4, బి-3, సి-2, డి-1 2) ఎ-3, బి-4, సి-2, డి-1
3) ఎ-2, బి-1, సి-4, డి-3 4) ఎ-1, బి-2, సి-3, డి-4

7. కింది వాక్యాలను సరిచూడండి.

ఎ) ఖరీఫ్ పంటను ఒడిశాలో 'సర్రద్' అని పిలుస్తారు.

బి) రబీ పంటను బిహార్‌లో 'గర్మ', జైద్ పంటను 'బడ్వాయ్' అని పిలుస్తారు.

సి) కేరళలో 'విరిపుల' అని జైద్ పంటను పిలవగా, రబీ పంటను 'పుంజ'గా వ్యవహరిస్తారు.

డి) ఖరీఫ్ పంటను తమిళనాడులో 'సాంబ', కేరళలో 'ముండకన్' అని పిలుస్తారు.

1) ఎ, బి, సి, డి సరైనవి.
2) ఎ, బి సరైనవి; సి, డి సరికావు.
3) ఎ, బి, సి సరైనవి; డి సరికాదు.
4) ఎ, బి, డి సరైనవి; సి సరికాదు.

8. కింది వాటిని జతపరచండి.

పశుపోషణ ఆధారిత సమాజాలు	రాష్ట్రం
ఎ) రైకా	1) ఉత్తరాఖండ్
బి) మోన్‌పెస్	2) మహారాష్ట్ర
సి) ధంగర్	3) అరుణాచల్ ప్రదేశ్
డి) బోటియా	4) రాజస్థాన్

1) ఎ-3, బి-4, సి-2, డి-1 2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-4, బి-3, సి-2, డి-1 4) ఎ-4, బి-1, సి-3, డి-2

9. కింది వాటిలో జనుముకు సంబంధించిన వాక్యాలను సరిచూడండి.

ఎ) జనుము పంటకు ప్రధానంగా 110 నుంచి 240 సెం.మీ. మధ్య వర్షపాతం అవసరం.

బి) జనపనారను మన దేశంలో ప్రధానంగా ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రం పశ్చిమ బెంగాల్.

సి) భారత ప్రభుత్వం 2005లో జాతీయ జనపనార విధానాన్ని ప్రకటించింది.

డి) మన దేశంలో మొదటి జనపనార పరిశ్రమను 1855 లో పశ్చిమ బెంగాల్‌లోని రిష్రా వద్ద ప్రారంభించారు.

1) ఎ, బి, సి, డి సరికావు.
2) ఎ, బి, సి సరైనవి; డి సరికాదు.
3) ఎ, బి, సి, డి సరైనవి.
4) ఎ, బి, డి సరైనవి; సి సరికాదు.

10. కింది వాటిని జతపరచండి.

పరిశోధనా సంస్థ	ప్రాంతం
ఎ) ఇండియన్ వెటర్నరీ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్	1) అవికా నగర్
బి) సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రిసెర్చ్ ఆన్ బఫెలోస్	2) ఇజ్జత్‌నగర్ (బరేలీ)
సి) సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రిసెర్చ్ ఆన్ గోట్స్	3) హిస్సార్
డి) సెంట్రల్ షీప్ అండ్ ఊల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్	4) ముఖ్దుమ్ (మధుర)

1) ఎ-4, బి-3, సి-2, డి-1 2) ఎ-3, బి-4, సి-2, డి-1
3) ఎ-1, బి-2, సి-3, డి-4 4) ఎ-2, బి-3, సి-4, డి-1

11. కింది వాటిలో వరి పంటకు సంబంధించిన వాక్యాలను సరిచూడండి.

ఎ) శ్రీ వరి సాగును మొదటిసారిగా అభివృద్ధి పరిచింది హెన్రీడి లౌలానీ.

బి) శ్రీ వరి సాగును మొదటిసారిగా మడగాస్కర్‌లో పండించారు.

సి) బంగారు వరిపై మొదట అన్వేషణ చేసింది అమెరికాకు చెందిన రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్.

డి) ప్రస్తుతం వరి ఉత్పత్తిలో ప్రధానంగా ఉత్తర్‌ప్రదేశ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ ముందంజలో ఉన్నాయి.

1) ఎ, బి సరైనవి; సి, డి సరికావు.
2) ఎ, బి, సి, సరైనవి; డి సరికాదు.
3) ఎ, బి, సి, డి సరైనవి.
4) ఎ, బి, డి సరైనవి; సి సరికాదు.

12. కింది వాటిని జతపరచండి.

వ్యవసాయం విప్లవం	సంబంధించిన వ్యక్తులు
ఎ) పసుపు విప్లవం	1) దుర్గేష్ పాలి
బి) నీలి విప్లవం	2) ఇందిరా గాంధీ
సి) వెండి విప్లవం	3) అరుణ్ కృష్ణన్, హరిలాల్ చౌదరి
డి) గులాబీ విప్లవం	4) శ్యామ్ పిట్రోడా

1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-3, బి-4, సి-2, డి-1
3) ఎ-1, బి-4, సి-3, డి-2 4) ఎ-4, బి-3, సి-2, డి-1

13. కింది వాక్యాలను సరిచూడండి.

ఎ) కంగయం అనేది తమిళనాడులోని కోయంబత్తూర్‌కు చెందిన ఒక పశుజాతి.

బి) బాద్రి అనేది మధ్యప్రదేశ్‌లోని చంబల్ ప్రాంతానికి చెందిన పశుజాతి.

కంగయం

సి) మన దేశంలో భారీ పరిమాణంలో ఉండే గేదె జాతి జెఫ్రాబాది. ఇది గుజరాత్‌లోని కచ్ ప్రాంతానికి చెందింది.

డి) తెలంగాణలోని నాగర్‌కర్నూల్ ప్రాంతంలో 'పొడ తూర్పు' అనే పశుజాతి ఉంది. వీటినే 'తూర్పు ఎడ్లు' అని కూడా అంటారు.

1) ఎ, బి, సి సరైనవి; డి సరికాదు.
2) ఎ, బి, సి, డి సరికావు.
3) ఎ, బి సరైనవి; సి, డి సరికావు.
4) ఎ, బి, డి సరైనవి; సి సరికాదు.

14. కింది వాటిని జతపరచండి.

ప్రధాన పంటలు	శాస్త్రీయ నామం
ఎ) పత్తి	1) హెవియా బ్రెజిలియెన్సిస్
బి) జనపనార	2) సాకారం అఫిసినేరమ్
సి) చెరకు	3) గాస్పియం హెర్బేసియం
డి) రబ్బరు	4) కార్కోరస్ క్యాప్సులారిస్

1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-2, బి-3, సి-4, డి-1 4) ఎ-3, బి-4, సి-2, డి-1

15. పోడు వ్యవసాయానికి సంబంధించి కింది వాక్యాలను సరిచూడండి.

ఎ) పోడు వ్యవసాయాన్ని ఫిలిప్పీన్స్‌లో 'కెయిన్ జిన్', వెనుజువెలలో 'కానుకో' అని పిలుస్తారు.

పోడు వ్యవసాయం

బి) బ్రెజిల్‌లో 'చిన', శ్రీలంకలో 'రోక'అని పిలుస్తారు.

సి) ఇండోనేసియా, మలేషియాలో 'లడాంగ్' అని పిలుస్తారు.

డి) మధ్య ఆఫ్రికాలో 'యసోలా', మయన్మార్‌లో 'తాంగ్యా' అని పిలుస్తారు.

1) ఎ, బి, సి, డి సరైనవి.
2) ఎ, సి, డి సరైనవి; బి సరికాదు.
3) ఎ, బి, సి సరైనవి. డి సరికాదు.
4) ఎ, బి సరైనవి; సి, డి సరికావు.

16. కింది వాటిని జతపరచండి.

ఎ) జాతీయ పాల దినోత్సవం	1) డిసెంబరు 3
బి) కిసాన్ దివస్	2) మే 31
సి) ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం	3) నవంబరు 26
డి) వ్యవసాయ విద్యా దినోత్సవం	4) డిసెంబరు 23

1) ఎ-3, బి-4, సి-2, డి-1
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-1, బి-2, సి-3, డి-4
4) ఎ-1, బి-4, సి-3, డి-2

రచయిత: బండ్ల శ్రీధర్

సమాధానాలు

1-2; 2-1; 3-1; 4-1; 5-2; 6-3; 7-1; 8-3; 9-3; 10-4; 11-3; 12-4; 13-2; 14-4; 15-2; 16-1.

(c) eenadu

ఏపీఐఐసీ బోర్డుకు 15 మంది నామినీ డైరెక్టర్ల నియామకం

ఈనాడు, అమరావతి: ఏపీఐఐసీ బోర్డులో నామినీ డైరెక్టర్లుగా 15 మందికి అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. నియామక తేదీ నుంచి రెండేళ్ల పాటు వారు పదవిలో కొనసాగుతారని పేర్కొంది. ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని ఏపీఐఐసీ వీసీఎండీని ఆదేశించింది.

డైరెక్టర్ పేరు	నియోజకవర్గం
భాస్కరరెడ్డి	రాయచోటి
రామకృష్ణ	మడకశిర
లక్ష్మీప్రసాద్	అనంతపురం
చంద్రశేఖర్	భీమవరం
జగదీష్‌గుప్తా	కర్నూలు
పెద్దిరాజు	రంపచోడవరం
గోపాలరావు	పాలకొల్లు
ప్రేమ్‌కుమార్	కుప్పం
మాధవి	ఆత్మకూరు
చిరంజీవి	మంగళగిరి
రాజేష్	అవనిగడ్డ
నారాయణస్వామి మహేష్	మదనపల్లె
ప్రసాదరెడ్డి	బద్వేలు
సంతోష్‌కుమార్	పాణ్యం
సత్యనారాయణ	రాజమహేంద్రవరం గ్రామీణ

వైకాపా ఫేక్ ప్రచారాలను తిప్పికొట్టండి

• కళ్యాణదుర్గం కార్యకర్తల సమావేశంలో మంత్రి నారా లోకేశ్

కళ్యాణదుర్గంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి లోకేశ్. చిత్రంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, తెదేపా జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, గుంటూరు మేయర్ రవీంద్రబాబు, మంత్రి టీజీ భరత్ ★ హాజరైన తెదేపా శ్రేణులు

ఈనాడు, అనంతపురం: కూటమి ప్రభుత్వం 16 నెలల్లో చేసిన మంచిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు మంత్రి నారా లోకేశ్ సూచించారు. 'వైకాపా ఫేక్ ప్రచారాలను నమ్ముకుని రాజకీయం చేస్తోంది. చేసింది చెప్పుకోలేకపోవడమే తెదేపా బలహీనత. వైకాపా నాయకులు చేయనిదాన్ని కూడా బలంగా చెబుతున్నారు' అన్నారు. శుక్రవారం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గ కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "అనంతపురం జిల్లాకు ప్రతిష్ఠాత్మకమైన కియా మోటార్స్ తీసుకొచ్చినా ప్రజలకు చెప్పుకోలేకపోవడంతో 2019లో ఓడిపోయాం. అధికారంలో ఉన్నప్పుడు ఒత్తిడి ఉంటుంది. పార్టీ శాశ్వతం అన్న విషయాన్ని కార్యకర్తలు మరువద్దు'' అని లోకేశ్ సూచించారు. ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు అందించారు. కాశీబుగ్గ ఘటనపైనా వైకాపా శవరాజకీయాలు చేసిందని మండిపడ్డారు. క్రికెటర్ శ్రీచరణిని మూణ్నెల్ల క్రితం విశాఖలో కలిసి బాగా ఆడాలని ప్రోత్సహించానని, ప్రపంచకప్ గెలిచాక రివార్డు ఇవ్వాలని అనుకునేలోపే వైపాకా నాయకులు కులం ప్రస్తావన తెచ్చారని అన్నారు. భవిష్యత్తులోనూ కూటమి పార్టీలు మూడూ కలిసే ఉంటాయని స్పష్టం చేశారు.

మద్యం నిందితులకు 21 వరకు రిమాండ్ పొడిగింపు

• ఉత్తర్వులు ఇచ్చిన విజయవాడ ఏసీబీ కోర్టు

కోర్టు వద్ద చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, రాజ్ కెసిరెడ్డి

ఈనాడు, అమరావతి: మద్యం కేసులో నిందితులకు విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్ పొడిగించింది. శుక్రవారంతో రిమాండ్ గడువు ముగియనుండటంతో వారిని న్యాయాధికారి ఎదుట హాజరుపరిచారు. విచారించిన న్యాయస్థానం.. నిందితులకు ఈ నెల 21 వరకు రిమాండ్ పొడిగిస్తూ ఉత్తర్వులిచ్చింది. ఈ సందర్భంగా దర్యాప్తు అధికారి శ్రీహరి కేసు పురోగతి గురించి న్యాయాధికారి పలు ప్రశ్నలు అడిగారు. చెవిరెడ్డిలోని భూములను గుర్తించారా? వెంకటేశ్ నాయుడు సెల్‌ఫోన్‌లో డేటా ఏమైంది? దర్యాప్తులో పురోగతి ఏమైనా ఉందా? అని అడిగారు. కొన్నింటిని స్వాధీనం చేసుకుంటున్నామని దర్యాప్తు అధికారి బదులిచ్చారు. డేటా వివరాలు ఫోరెన్సిక్ ల్యాబ్ నుంచి రావాల్సి ఉందన్నారు. ఈ కేసులో అరెస్టైన 12 మంది నిందితుల్లో ఐదుగురికి న్యాయస్థానం బెయిల్ ఇచ్చింది. వారిలో గోవిందప్ప బాలాజీ కోర్టుకు రాలేదు. హాజరు నుంచి మినహాయింపు కోసం గైర్హాజరు పిటిషన్ దాఖలు చేశారు. విజయవాడ, గుంటూరు కారాగారాల్లో ఉన్న మిగిలిన నిందితులను బందోబస్తు మధ్య కోర్టుకు తీసుకొచ్చారు. రిమాండ్ విధించిన అనంతరం తిరిగి వీరిని కారాగారాలకు తరలించారు.

◆ తాను ఎస్పీవై డిస్టిలరీస్ నుంచి ఎప్పుడో బయటకు వచ్చేశానని, ఆ కంపెనీతో తనకు సంబంధం లేదని నిందితుడు సజ్జల శ్రీధర్‌రెడ్డి తెలిపారు. దీనిపై ప్రత్యేక పిటిషన్ దాఖలు చేసుకోవాలని సజ్జలకు న్యాయాధికారి సూచించారు.

◆ తనను చూసేందుకు వచ్చిన కుటుంబసభ్యులతో వైకాపా నేత, నిందితుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కోర్టు బయట మాట్లాడారు. భోజనం తర్వాత తిరిగి జైలుకు వెళ్లేటప్పుడు తల్లికి సాష్టాంగ నమస్కారం చేశారు.

◆ వెంకటేశ్ నాయుడు, బాలాజీకుమార్ యాదవ్, నవీన్ కృష్ణలు దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లపై ప్రాసిక్యూషన్ కౌంటరు దాఖలు చేసేందుకు వీలుగా ఈ నెల 11వ తేదీకి వాయిదా వేశారు. బెయిల్ షరతులను సడలించాలని నిందితుడు బాలాజీ గోవిందప్ప పిటిషన్ వేశారు. ఇది 21వ తేదీకి వాయిదా పడింది. సిట్ అధికారులు తన కుటుంబసభ్యులను బెదిరించారని పైలా దిలీప్ పిటిషన్, హైదరాబాద్‌లోని ఫామ్‌హౌస్‌లో స్వాధీనం చేసుకున్న రూ.11 కోట్లకు సంబంధించి సీసీ కెమెరా ఫుటేజీ ఇవ్వాలన్న రాజ్ కెసిరెడ్డి పిటిషన్లపై విచారణ ఈ నెల 21కి వాయిదా పడింది.

వివేకా హత్యోదంతంలో..
తప్పుడు కేసులు పెట్టిన వారిపై చర్యలు

ఈనాడు, కడప: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో న్యాయం కోసం పోరాడుతున్న ఆయన కుమార్తె సునీత, అల్లుడు నర్రెడ్డి రాజశేఖరరెడ్డితో పాటు అప్పటి సీబీఐ ఎస్పీ రాంసింగ్‌పై తప్పుడు కేసు నమోదుచేసిన ఇద్దరిపై పులివెందుల పోలీసులు శుక్రవారం రాత్రి కేసు నమోదుచేశారు. ప్రస్తుతం రాజుపాళెం ఏఎస్సైగా ఉన్న రామకృష్ణారెడ్డి, విశ్రాంత ఏఎస్పీ రాజేశ్వర్‌రెడ్డిలపై ఈ మేరకు కేసు నమోదైంది. వైకాపా హయాంలో సునీత తదితరులపై తప్పుడు కేసులు నమోదు చేయడంపై సుప్రీంకోర్టు తీవ్రంగా ఆక్షేపిస్తూ ఆ కేసులను క్వాష్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో అప్పట్లో తప్పుడు కేసులు పెట్టిన వారిపై విచారించాలని రాష్ట్ర ప్రభుత్వం పులివెందుల డీఎస్పీ మురళీనాయక్‌ను ఆదేశించింది. 8 నెలల పాటు దర్యాప్తు చేసి, మొత్తం 22 మంది సాక్షులు, అనుమానితులను, పోలీసు అధికారులను డీఎస్పీ బృందం విచారించింది. వైఎస్ కుటుంబానికి సన్నిహితంగా ఉండే ఏఎస్ఐ రామకృష్ణారెడ్డి ఆ సమయంలో వివేకా గెస్ట్‌హౌస్ వద్ద పోలీసు అధికారులను తన ఇంటికి పిలిపించుకుని తప్పుడు కేసులు నమోదు చేసేలా వ్యవహరించారు. అప్పటి ఏఎస్పీ రాజేశ్వర్‌రెడ్డిని (ప్రస్తుతం ఉద్యోగ విరమణ చేశారు) కూడా రంగంలోకి దింపారని పోలీసులు గుర్తించారు. ఈ విషయమై పులివెందుల కోర్టులో క్లోజర్ రిపోర్ట్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత వీరిద్దరిపై కేసు నమోదుచేశారు.

సోషలిజానికి పెరుగుతున్న ఆకర్షణ

సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు

మాట్లాడుతున్న రాఘవులు. వేదికపై డీవీ కృష్ణ, కల్యాణ్, బాబూరావు, కాశీనాథ్, శ్రీదేవి, శ్రీనివాస్, ఆంజనేయులు తదితరులు

కవాతు నిర్వహిస్తున్న కార్యకర్తలు

విజయవాడ (రామవరప్పాడు, పాత్రా కూడలి), న్యూస్‌టుడే: ప్రపంచవ్యాప్తంగా సోషలిజంపై ఆకర్షణ పెరుగుతోందని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు అన్నారు. ప్రపంచ సోషలిస్టు విప్లవ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడలో రెడ్‌షర్ట్ వాలంటీర్ల కవాతు నిర్వహించారు. అనంతరం ఎంబీ విజ్ఞాన కేంద్రంలో 'సోషలిజం ఔన్నత్యం- సామ్రాజ్యవాద ప్రమాదం' అంశంపై జరిగిన సభలో రాఘవులు మాట్లాడారు. సోవియట్ యూనియన్ పతనమైనా పెట్టుబడిదారీ విధానం బలహీనపడిందనే ప్రజలు భావించారని, ఇప్పుడు అదే ప్రపంచం సోషలిజం వైపు మళ్లుతోందని చెప్పారు. న్యూయార్క్‌లో సోషలిస్టు జోహ్రాన్ మమ్దానీ గెలవడం ఈ సందర్భంగా గుర్తు చేశారు. సోషలిజంలో ఇల్లు, తిండి, ఉపాధి, జీవనభృతి, సాంఘిక భద్రత అన్నీ హక్కుగా ఉంటాయని, స్త్రీలకు సమానత్వం, రక్షణ ఉంటుందన్నారు. మన దేశంలో మోదీ అధికారంలోకి వచ్చాక అదానీ, అంబానీ ఆస్తులు వందల రెట్లు పెరిగాయి, కార్మికుల వేతనాలు పెరగలేదన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సీహెచ్ బాబూరావు మాట్లాడుతూ శ్రమకు తగిన వేతనం, ఉపాధి, జీవన భద్రతలు సోషలిజం వల్లే సాధ్యమన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు దోనేపూడి కాశీనాథ్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి డీవీ కృష్ణ, నాయకులు కె.శ్రీదేవి, ఎన్‌సీహెచ్ శ్రీనివాసరావు, పీవీ ఆంజనేయులు, కె.కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులు పునరేకీకరణ కావాలి

సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ

ఈనాడు, అమరావతి: మహా విప్లవం స్ఫూర్తితో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కమ్యూనిస్టులంతా పునరేకీకరణ కావాలని, భారత్‌లో ఒక నూతన శక్తిని తీసుకురావాలని సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ ఆకాంక్షించారు. విజయవాడ దాసరిభవన్‌లో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. "1917లో అక్టోబరు మహా విప్లవం జరిగి నవంబరు 7న రష్యాలో మొదటిసారి శ్రామిక రాజ్యం ఏర్పాటైంది. అమెరికాలోని న్యూయార్క్ నగర మేయర్‌గా కమ్యూనిస్టు మూలాలున్న డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి జోహ్రాన్ మమ్దానీ విజయం సాధించారు. నేపాల్‌లో ఉమ్మడిగా తొమ్మిది కమ్యూనిస్టు పార్టీలు ఐక్యతతో ముందుకు రావడం శుభపరిణామం. కమ్యూనిస్టులు ఐక్యం కావాలని మన దేశంలోనూ కొన్ని కమ్యూనిస్టు పార్టీలు, వామపక్ష పార్టీలు కోరుకుంటున్నాయి. దేశంలో వందేళ్ల చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉంది. డిసెంబరు 26న ఖమ్మంలో వందల మందితో ర్యాలీ నిర్వహిస్తున్నాం. శత వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నాం. ఎర్రజెండా పార్టీలన్నీ ఒకే వేదికపైకి రావాలి. దేశంలో కమ్యూనిస్టు పార్టీ ప్రధానంగా లేకపోవడానికి, అధికారం రాకపోవడానికి పార్టీల చీలికే కారణం. మావోయిస్టులతో చర్చలు చేపట్టేందుకు కేంద్రం ముందుకు రావాలి'' అని రామకృష్ణ సూచించారు.

దిల్లీ చేరిన సైబర్ నేరాల బాధితులు

• అందులో తెలుగు రాష్ట్రాల వారు 23 మంది

ఈనాడు, దిల్లీ: మయన్మార్, థాయ్‌లాండ్, కాంబోడియాల్లో అంతర్జాతీయ సైబర్ నేరాల నెట్‌వర్క్ ఉచ్చులో చిక్కుకున్న 270 మంది భారతీయులను కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ప్రత్యేక విమానంలో మయన్మార్ నుంచి దిల్లీకి తీసుకొచ్చింది. ఇందులో తెలంగాణ వారు 12 మంది, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు 11 మంది ఉన్నారు. వీరిని గ్రేటర్ నోయిడాలో ఐటీబీపీ అధికారులు రెండు తెలుగు రాష్ట్రాల రెసిడెంట్ కమిషనర్లకు అప్పగించారు. అనంతరం 23 మంది యువకులను దిల్లీలోని ఏపీ, తెలంగాణ భవన్‌లకు తీసుకొచ్చారు. తర్వాత స్వరాష్ట్రాలకు వెళ్లేందుకు ఏర్పాటు చేశారు. బాధితుల్లో హైదరాబాద్, కరీంనగర్, వరంగల్, విశాఖపట్నం, గుంటూరు, విజయవాడ, కడపకు చెందినవారు ఉన్నారు. అధిక జీతంతో కూడిన ఉద్యోగాలు ఇస్తామని ఆశచూపి మయన్మార్‌కు పిలిపించుకున్న నెట్‌వర్క్.. తీరా అక్కడికెళ్లిన తర్వాత బందీలుగా ఉంచి చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ కార్యకలాపాల్లో పాల్గొనేలా వారిని బలవంతపెట్టినట్లు ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్ వెల్లడించారు. ఇలాంటి వారు ఇంకా చాలా మంది అక్కడున్నారని, వారిని కూడా రక్షించడానికి కేంద్ర విదేశాంగ శాఖ చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

ప్రత్యేక రైళ్లలో బెర్తులు బుక్ చేసుకోవాలి: ద.మ.రైల్వే

ఈనాడు, హైదరాబాద్: జోన్ పరిధి నుంచి రాకపోకలు సాగించే 31 ప్రత్యేక రైళ్లలో బెర్తులు ఖాళీగా ఉన్నాయని, రిజర్వేషన్ అవసరమైన ప్రయాణికులు ఆ రైళ్లలో టికెట్లు బుక్ చేసుకోవాలని ద.మ.రైల్వే సూచించింది. ప్రయాణ తేదీలు రైళ్లను బట్టి నవంబరు 8 నుంచి 13 వరకు ఉన్నాయి. చర్లపల్లి నుంచి విశాఖపట్నం, ధర్మవరం, నర్సాపుర్, తిరుచానూరు, కాకినాడ, దానాపుర్, సికింద్రాబాద్ నుంచి అనకాపల్లి, మహబూబ్‌నగర్ నుంచి రాజ్‌కోట్, లింగంపల్లి నుంచి కాకినాడ, కాచిగూడ నుంచి తిరుచానూరు, తిరుపతి నుంచి చర్లపల్లి, నర్సాపూర్ తదితర రూట్లలో ఈ రైళ్లు ఉన్నాయి. ఏసీతో పాటు స్లీపర్ బోగీల్లోనూ బెర్తులు ఖాళీగా ఉన్నాయని ద.మ.రైల్వే సీపీఆర్వో ఏ.శ్రీధర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

'వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వాములుకండి'

వందేమాతరం గీతాలాపన చేస్తున్న మంత్రి సత్యకుమార్‌యాదవ్, కలెక్టర్ లక్ష్మీశ, పొడపాటి తేజస్వి, గుమ్మడి గోపాలకృష్ణ తదితరులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: స్వాతంత్య్ర ఉద్యమంలో కోట్లాది భారతీయుల్లో వందేమాతరం గేయం స్ఫూర్తి నింపిందని, అదే స్ఫూర్తితో వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ పిలుపునిచ్చారు. కొత్తపేట కేబీఎన్ కళాశాలలో వందేమాతరం గేయం 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతికశాఖ, జిల్లా యంత్రాంగం, కేబీఎన్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ముందుగా భరతమాత చిత్రపటాన్ని పూలమాలతో అలంకరించారు. గేయ రచయిత బంకించంద్ర ఛటర్జీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. విద్యార్థులతో వందేమాతరం గేయాలాపన చేయించారు. ప్రధాన మంత్రి సందేశాన్ని వర్చువల్‌గా వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వందేమాతరం గేయ ఔన్నత్యాన్ని నేటి యువత తెలుసుకుని, దేశభక్తి, జాతీయ భావం పెంచుకోవాలన్నారు. విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనాచౌదరి మాట్లాడుతూ కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు కులమతాలకు అతీతంగా దేశ ప్రజల్లో వందేమాతరం గేయం స్ఫూర్తి నింపిందన్నారు. రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి ఛైర్‌పర్సన్ పొడపాటి తేజస్వి మాట్లాడుతూ.. మహోన్నత గేయ విశిష్టతను విస్తృతం చేసేందుకు కృషిచేస్తామన్నారు. ఏపీ నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్.మల్లికార్జునరావు, కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో కేబీఎన్ కళాశాల కార్యదర్శి టి.శ్రీనివాస్, ఏవో వి.నారాయణరావు, ప్రిన్సిపల్ కృష్ణవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తులకు ప్రసాదం.. కుంకుమ పంపిణీకి ఆమోదం

మాట్లాడుతున్న రాధాకృష్ణ, పక్కన ఈవో శీనానాయక్, పాలక మండలి సభ్యులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: భవానీ దీక్షల విరమణ ఏర్పాట్లపై ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని దుర్గగుడి పాలక మండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ అన్నారు. దుర్గగుడి సమావేశ మందిరంలో పాలక మండలి తొలి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 24 అంశాలను ప్రతిపాదించగా.. రెండింటిని సభ్యులు తిరస్కరించారు. మూడింటిని వాయిదా వేశారు. 19 అంశాలను ఆమోదించారు. ఛైర్మన్ రాధాకృష్ణ మాట్లాడుతూ.. భక్తుల సౌకర్యార్థం పోరంకి నుంచి దుర్గగుడికి దేవస్థానం బస్సులు నడపాలని తీర్మానించామన్నారు. దేవస్థానానికి బస్సులు సమకూర్చేందుకు దాతలు ఆసక్తి చూపుతున్నారన్నారు. అమ్మవారి దర్శనం చేసుకున్న ప్రతి భక్తుడికి ప్రసాదం, కుంకుమ పంపిణీ చేసేందుకు సభ్యులు ఆమోదం తెలిపారన్నారు. దుర్గమ్మ, మల్లేశ్వరస్వామి ఆలయాల గోపురాలను స్వర్ణమయం చేసేందుకు అవసరమైన బంగారాన్ని దాతల నుంచి సేకరిస్తామని చెప్పారు. ఈవో శీనానాయక్ మాట్లాడుతూ భవానీ దీక్షల విరమణకు అవసరమైన పక్కా ప్రణాళికను ముందుగానే సిద్ధం చేస్తున్నామన్నారు. దేవస్థానం పాలకమండలి సభ్యులు శ్రీనివాసరావు, ధర్మారావు, పద్మావతి ఠాకూర్, రమాదేవి, సరోజినీదేవి, సరిత, ప్రత్యేక ఆహ్వానితుడు వెలగపూడి శంకర్‌బాబు పాల్గొన్నారు.

తీర్మానాలివే.. సమావేశంలో ఆమోదించిన అంశాల్లో ప్రధానమైనవి ఇవే.. ✦ భవానీ దీక్షల విరమణకు తాత్కాలిక షామియానాల ఏర్పాట్లకు రూ.21 లక్షలు, వేకువజామున రోజూ 2వేల మంది భక్తులకు అల్పాహార పంపిణీ, భక్తులను చేరవేసేందుకు రూ.9.60 లక్షలతో ట్రాన్స్‌పోర్టు వాహనాలు నడపడం, గిరి ప్రదక్షిణ చేసే భక్తులకు 10 లక్షల వాటర్ బాటిళ్లు, 7 లక్షల వాటర్ ప్యాకెట్లు పంపిణీ, భక్తుల భద్రతకు రూ.5లక్షలతో సీసీ కెమెరాల ఏర్పాటు, ఘాట్ల వద్ద విద్యుద్దీకరణ ఏర్పాట్లకు సభ్యులు ఆమోదం తెలిపారు. రూ.7 లక్షలతో మైక్ ప్రచారం, అన్ని చోట్ల తాత్కాలిక షామియానాల ఏర్పాటుకు రూ.1.15 కోట్లు వెచ్చించేందుకు పాలకమండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తాత్కాలిక హోమ గుండాల ఏర్పాటుకు రూ.10 లక్షలకు ఆమోదం తెలిపారు.

నవ్యావిష్కరణలు ప్రోత్సహిస్తాం

పాయకాపురం, న్యూస్‌టుడే: జిల్లాలో నవ్యావిష్కరణలు, స్టార్టప్‌లు ప్రోత్సహించేందుకు రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్(విజయవాడ) ప్రముఖ విద్యాసంస్థలు, కళాశాలలతో పరస్పర అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంటున్నట్లు జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్.ఇలక్కియా తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఆర్‌టీఐహెచ్ విజయవాడ స్పోక్, వివిధ కళాశాలల మధ్య అవగాహన ఒప్పందాలు కుదిరాయి. ఆంధ్రా లయోలా, ధనేకుల, ఎస్ఆర్‌కే ఇంజినీరింగ్ కళాశాలలతో ఆర్‌టీఐహెచ్ తాజాగా ఎంవోయూలు కుదుర్చుకున్నట్లు ఆమె వివరించారు.

'విజయ డెయిరీ విజయపథం ఘనత మండవదే..'

జానకిరామయ్య చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న డెయిరీ ఛైర్మన్ ఆంజనేయులు, ఎండీ ఈశ్వరబాబు, సిబ్బంది

చిట్టినగర్, న్యూస్‌టుడే: కృష్ణా మిల్క్ యూనియన్ మాజీ ఛైర్మన్ మండవ జానకిరామయ్య మృతి ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమకు తీరని లోటని ఆ సంస్థ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. చిట్టినగర్ సమీపంలోని విజయ డెయిరీ ప్రాంగణంలో జానకిరామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి శుక్రవారం ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ఏపీలో పాడి పరిశ్రమ అభివృద్ధికి మండవ చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. సంక్షోభ సమయంలో ఆయన చూపిన నాయకత్వ స్ఫూర్తి ఆదర్శనీయమన్నారు. సుదీర్ఘ కాలం ఛైర్మన్‌గా డెయిరీని విజయపథంలో నడిపించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో విజయ డెయిరీ ఎండీ కొల్లి ఈశ్వరబాబు, అధికారులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కళారూపాలు

బాలలు బ్రహ్మలై.. సృజనశీలురై..

ఉత్సాహంగా బాలోత్సవ్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

కార్యక్రమాలు తిలకిస్తున్న విద్యార్థులు

గుంటూరు సాంస్కృతికం, పెదకాకాని, న్యూస్‌టుడే: అక్కడ బాలలు కళాస్రష్టలుగా అవతరించారు. సృజన రసధునులను రవళించారు. పసిబుగ్గల చిన్నారులు.. చిట్టి చిట్టి చేతులతో జీవం పోసిన వర్ణచిత్రాలు, గానం చేసిన గీతాలు, పలికిన పలుకులు, రవళించిన అందెల మోతలు.. అన్నీ రంగరించి ఒక అద్భుత కళాలోకం ఆవిష్కృతమైన ఉత్సవమది. ప్రపంచ బాలల పండగ పేరున వీవీఐటీయూ ఆధ్వర్యంలో బాలోత్సవం శుక్రవారం ప్రారంభమైంది. మొత్తం 23 అంశాల్లో పోటీలు జరిగాయి. తొలిరోజున 11 వేల మంది వచ్చారు. ప్రాంగణం ఎటు చూసినా కళాసరస్వతి సిరిమువ్వల చిరునవ్వులు వెల్లివిరుస్తున్నట్లు పలు రకాల పోటీలకు వేషధారణలతో వచ్చిన బాలలు కనువిందు చేశారు.

అమరావతికి అద్దం పడుతూ..

ప్రాంగణంలోకి అడుగుపెడుతూనే అమరావతి ప్రత్యేకతలు కళ్లెదుట నిలిచాయి. ధ్యాన బుద్ధ విగ్రహం పసుపు, ఎరుపు వన్నెల పుష్పాలంకరణ మధ్య.. కొండపల్లి ఎడ్లబండి సరసన చూడముచ్చటగా కనిపిస్తూ.. నవ్యాంధ్ర రాజధాని అమరావతి విశిష్టతలకు అద్దం పడుతోంది. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చిన్న కుటీరం సెల్ఫీ పాయింట్ ఎంతో ఆకర్షణీయంగా ఉంది.

నింగి కెగిరిన రంగుల బుడగలు..బాలోత్సవ్

చిత్రానికి రంగులద్దుతూ

పోటీలను ముఖ్యఅతిథిగా పాల్గొన్న అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ రంగుల బుడగలను ఎగురవేసి ప్రారంభించారు. పోటీకొచ్చిన బాలల కేరింతల నడుమ బాలోత్సవ్ విజయ సూచికగా నింగికెగిరాయి. కార్యక్రమంలో ఏపీ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య కె.మధుమూర్తి, ఏపీఎన్ఆర్‌టీ అధ్యక్షుడు డాక్టర్ వేమూరి రవికుమార్, వీవీఐటీ విశ్వవిద్యాలయ ఛాన్స్‌లర్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ ఛాన్స్‌లర్ ఆచార్య రాంబాబు కొడాలి, మల్లికార్జునరెడ్డి, కె.గిరిబాబు తదితరులు పాల్గొన్నారు. ఇదే వేదికపై పిల్లల కోసం సులభ శైలిలో రూపొందించిన మహాభారతం పుస్తకాన్ని బుద్ధప్రసాద్ ఆవిష్కరించారు.

మరిన్ని చిత్రాలకు క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

శబరిమలకు 60 ప్రత్యేక రైళ్లు

విజయవాడ (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం విజయవాడ మీదుగా 60 ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మచిలీపట్నం-కొల్లాం-మచిలీపట్నం(వయా గూడూరు, రేణిగుంట): రైలు నెంబరు 07101/07102 మచిలీపట్నం, కొల్లాం ప్రత్యేక రైలు ఈనెల 14, 21, 28, డిసెంబరు 26, జనవరి 2 తేదీల్లో శుక్రవారం సాయంత్రం 4.30 గంటలకు మచిలీపట్నంలో బయలుదేరి మరుసటి రోజు రాత్రి 10 గంటలకు కొల్లాం చేసుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ నెల 16, 23, 30, డిసెంబరు 28, జనవరి 4 తేదీల్లో ఆదివారం తెల్లవారుజామున 2.30కి కొల్లాంలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8 గంటలకు మచిలీపట్నం చేరుకుంటుంది. ఈ రైలు గుడివాడ, విజయవాడ స్టేషన్లలో ఆగుతుంది.

మచిలీపట్నం-కొల్లాం(వయా గుంటూరు, నంద్యాల, రేణిగుంట): రైలు నంబరు 07103/07104 మచిలీపట్నం, కొల్లాం ప్రత్యేక రైలు డిసెంబరు 5, 12, 19, జనవరి 9, 16 తేదీల్లో ప్రతి శుక్రవారం ఉదయం 11 గంటలకు మచిలీపట్నంలో బయలుదేరి మరుసటిరోజు రాత్రి 10గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఇదే రైలు డిసెంబరు 7, 14, 21, జనవరి 11, 18 తేదీల్లో ఆదివారం తెల్లవారుజామున 2.30కు కొల్లాంలో బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 12.30కి మచిలీపట్నం చేరుతుంది. ఈ రైలు పెడన, గుడ్లవల్లేరు, గుడివాడ, విజయవాడ స్టేషన్లలో ఆగుతుంది.

కొల్లాం- నర్సాపూర్-కొల్లాం(వయా గూడూరు, రేణిగుంట): రైలు నంబరు 07105/07106 కొల్లాం, నర్సాపూర్ ప్రత్యేక రైలు ఈ నెల 16, 23, 30, డిసెంబరు 7, 14, 21, 28, జనవరి 4, 11, 18 తేదీల్లో నర్సాపూర్‌లో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు బయలుదేరి మరుసటి రోజు రాత్రి 10 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ నెల 18, 25, డిసెంబరు 2, 9, 16, 23, 30, జనవరి 6, 13, 20 తేదీల్లో మంగళవారం తెల్లవారుజామున 2.30కి కొల్లాంలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7 గంటలకు నర్సాపూర్ చేరుతుంది. ఈ రైలు గుడివాడ, విజయవాడ స్టేషన్లలో ఆగుతుంది.

(c) eenadu

నేడు 'ఈటీవీ' కార్తిక దీపోత్సవం

పరిమిత సంఖ్యతో ప్రవేశ పాసుల పంపిణీ

శివకేశవులు ఇద్దరికీ ఎంతో ప్రీతికరమైనది కార్తిక మాసం. దీంతో సమానమైన మాసం, గంగతో సమానమైన తీర్థం లేదని పురాణోక్తి. విశేష పుణ్య సంపదను ప్రసాదించే ఈ మాసంలో దీపారాధనకు ఉన్న ప్రాధాన్యం అసమానమైనది. 'ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ, ఈటీవీ లైఫ్' ఛానళ్ల ఆధ్వర్యంలో కార్తిక దీపోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే మహిళలకు పూజ సామగ్రి నిర్వాహకులే సమకూరుస్తారు. **ప్రవేశ పాసులు శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్యలో విజయవాడ పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డులోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల మైదానం వద్ద పంపిణీ చేస్తారు.** ఇవి పరిమిత సంఖ్యలో ఉంటాయి. చిన్న పిల్లలకు అనుమతి లేదు. నేల పై కూర్చోగలిగే వారు మాత్రమే హాజరు కావాలని నిర్వాహకులు కోరారు.

–విజయవాడ సిటీ,న్యూస్‌టుడే

సమయం:
ఈ రోజు (శనివారం)
సాయంత్రం 5.30 గంటలకు

స్థలం: విజయవాడ మొగల్రాజపురం పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డులోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల మైదానం.

ఈ ఛానళ్లలో ప్రత్యక్ష ప్రసారం 8న సాయంత్రం ఆరు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ | ఈటీవీ తెలంగాణ | ఈటీవీ Life

జయహో...

మహిళల వన్డే ప్రపంచ కప్‌లో సత్తా చాటిన తెలుగు తేజం.. మహిళా క్రికెటర్ శ్రీచరణికి శుక్రవారం గన్నవరం విమానాశ్రయంలో అభిమానులు, ప్రజాప్రతినిధులు అపూర్వ స్వాగతం పలికారు.

మాయా జూదం.. జోగి పాపం!

✦ ప్రధాన అనుచరుల కనుసన్నల్లో నిర్వహణ ✦ ఒకేచోట కాకుండా.. రోజుకోచోట కేంద్రాలు

ఈనాడు, అమరావతి

'నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడు జోగి రమేష్.. ఎమ్మెల్యే, మంత్రిగా ఉన్న సమయంలో.. పెడనలో జూద శిబిరాలు పెద్దఎత్తున నడిచాయి. రోజుకోచోట శిబిరాలు ఏర్పాటు చేస్తూ.. అక్కడికి పక్కాప్రణాళికతో జూదరులను తీసుకొచ్చేవాళ్లు. జూదం అంటే పెడన అన్నట్లుగా మార్చేశారు. విజయవాడ, మచిలీపట్నంతోపాటు ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, హైదరాబాద్ నుంచి కూడా ఇక్కడికి నిత్యం జూదరులు తరలివచ్చేవాళ్లు.'

'జూద శిబిరాల్లో నిత్యం కనీసం రూ.50 లక్షల నుంచి రూ.కోటి వరకూ లావాదేవీలు జరిగేవి. ఈ శిబిరాల ద్వారా వచ్చే ఆదాయంలో.. జోగి రమేష్ ప్రతి నెలా రూ.5 లక్షల కమీషన్ తీసుకునేవారనే ఆరోపణలున్నాయి. పెడనకు చెందిన జోగి అనుచరుడైన ఓ వైకాపా నేత, ఆయన సోదరుడి కనుసన్నల్లో వీటిని నిర్వహించేవారు. ప్రధాన నాయకుడి అండతో.. పోలీసులు, ఇతర అధికారులు ఎవరూ ఇటువైపు కన్నెత్తి చూసేవాళ్లు కాదు. వారికీ మామూళ్లు ఠంచనుగా అందడంతో పూర్తి సహకారం అందించేవారు.'

పెడన నియోజకవర్గంలోని.. బంటుమిల్లి, కృత్తివెన్ను, గూడూరు మండలాల్లోని రహస్య స్థావరాల్లో జూద శిబిరాలను ఎక్కువగా నిర్వహించేవారు. ఒక్కో మండలంలో మళ్లీ అక్కడి స్థానిక వైకాపా నాయకుల కనుసన్నల్లో ఏర్పాట్లు చేసేవాళ్లు. వారంలో రెండేసి రోజులు ఒక్కో ప్రాంతంలో శిబిరాలు ఉండేవి. ఇక్కడ అత్యంత సురక్షితంగా జూదం ఆడుకోవచ్చనీ, ఎలాంటి పోలీసు దాడులు, ఇతర సమస్యలు ఉండవని.. జూదరులకు చెప్పి మరీ రప్పించేవాళ్లు. ఒకవేళ ఎప్పుడైనా పోలీసులు ఇటువైపు వస్తే.. వెంటనే సమాచారం ఇచ్చేందుకు.. శిబిరానికి చుట్టుపక్కల ఉండే దారులు అన్నింటిలోనూ కనీసం 2-3 కిమీ దూరంలో వేగులు ఉండేవాళ్లు.

24 గంటలూ నిరంతర శిబిరాలు..

పెడన మండలం నందిగామ శివార్లలో అత్యధికంగా జూద శిబిరాలు నడిపేవాళ్లు. ఉదయం నుంచి రాత్రి వరకు నిరంతరంగా ఈ శిబిరం కొనసాగేది. చుట్టుపక్కల మూడు జిల్లాల నుంచి జూదరులు ఇక్కడికి వచ్చి ఆడేవాళ్లు.

★ గూడూరు మండలం కోకనారాయణపాలెంలోనూ జోరుగా జూద శిబిరాలు నడిపారు. ఈ శిబిరాల్లో ఆడేవాళ్ల నుంచి ప్రత్యేక ఛార్జీలను సైతం వసూలు చేసేవాళ్లు. అదేమంటే.. పోలీసులు, నేతలకు భారీగా ఇవ్వాలని చెప్పేవారు. గూడూరు పరిధిలోని కంచాకోడూరు, కంకటావ, రాయవరం, నాగులేరు కాలువగట్ల వెంట ఉండే మామిడి తోటల్లో.. 24 గంటలూ నిరంతరం ఈ శిబిరాలు సాగేవి. ★ జూదమే కాదు.. ఖరీదైన మద్యం, భోజనాలు కూడా అందుబాటులో ఉంచేవాళ్లు. వచ్చేవాళ్లు పూర్తిగా ఇక్కడే రెండు మూడు రోజులు ఉండి ఆడుకుని వెళ్లేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలనూ కల్పించేవాళ్లు.

రిజిస్ట్రేషన్ల అవకతవకలపై ప్రాథమిక నివేదిక

ఈనాడు - అమరావతి: ఇబ్రహీంపట్నం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రెండు రోజులు సాగిన తనిఖీల్లో వెలుగుచూసిన అవకతవకలపై అవినీతి నిరోధక శాఖ ప్రాథమిక నివేదికను కేంద్ర కార్యాలయానికి పంపించింది. గత మూడు రోజుల్లో జరిగిన రిజిస్ట్రేషన్లపై దృష్టి సారించి, వాటిలో కొన్నింటిని సీజ్ చేసింది. వీటిని లోతుగా పరిశీలిస్తున్నారు. అవతల పార్టీలను పిలిపించి క్షుణ్నంగా విచారించనున్నారు. రిజిస్ట్రేషన్ కోసం సిబ్బంది డబ్బులు తీసుకున్నారా? అని ప్రశ్నించనున్నారు. ఉద్యోగుల బ్యాంకు ఖాతాలను పరిశీలించనున్నారు. ఇప్పటికే వారి యూపీఐ ఖాతాలు తనిఖీ చేశారు. కొన్ని డాక్యుమెంట్లను పరిశీలించగా స్టాంప్ డ్యూటీ తగ్గించి రిజిస్ట్రేషన్ చేసినట్లు తేలింది. ఎనీవేర్ రిజిస్ట్రేషన్లపైనా దృష్టి పెట్టారు. వీటిని ఎవరు చేశారు? ఇక్కడే ఎందుకు చేశారు? అనే కోణంలోనూ విచారిస్తున్నారు. అన్నీ కొలిక్కి వచ్చిన తర్వాత పూర్తి స్థాయి నివేదికను అనిశా డీజీకి త్వరలో పంపించే అవకాశం ఉంది.

నేడు, రేపు విద్యుత్తు బిల్లులు చెల్లించొచ్చు

సూర్యారావుపేట: రెండో శనివారం, ఆదివారం సెలవులైనా జిల్లాలోని అన్ని విద్యుత్తు బిల్లుల వసూలు కేంద్రాలు తెరిచి ఉంటాయని విద్యుత్తు సంస్థ ఎస్ఈ యు.హనుమయ్య తెలిపారు. విద్యుత్తు వినియోగదారులు ఈ అవకాశం వినియోగించుకుని ఈ రెండు రోజుల్లో తమ బిల్లులు చెల్లించాలని కోరారు.

WANTED
SALES EXECUTIVE
For Inner garments Vests, Briefs, Trunks etc.,
Experience - Minimum 3 years
(Nellore, Guntur, Vijayawada, Khammam, Warangal)
Gokul VESTS - BRIEFS
Right candidates contact & Apply with Photo to :
9789480185
9789480181
bluebullbbh@gmail.com

NEERU'S
Indian Ethnic
NEW COLLECTION
IN STORE NOW
Sreeleela
M.G. Road Vijayawada | Lakshmipuram Main Road, Guntur | 7702412221
BRIDAL WEAR | LEHENGAS | GOWNS | SILKS | SAREES | READY-TO-WEAR | UNSTITCHED SUITS | MIX N MATCH | FUSION WEAR | KIDS WEAR

నైపుణ్యాలకు నెలవు..
పరిశోధనల కొలువు...

KL (DEEMED TO BE UNIVERSITY) VIJAYAWADA
KLH (DEEMED TO BE UNIVERSITY) HYDERABAD
● Azeez Nagar ● Bowrampet

ఆధునిక సాంకేతిక విద్యా సౌరభం
కెఎల్ విశ్వవిద్యాలయం

ప్రపంచ సాంకేతిక సవాళ్లకు
అనుగుణంగా... సమగ్ర నైపుణ్యాల అభివృద్ధి దిశగా
కెఎల్ యూనివర్సిటీ విద్యా ప్రణాళిక

ఉన్నత విద్యా రంగంలో మేరు శిఖరం
46 వసంతాల కెఎల్ యూనివర్సిటీ

ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ రాకతో ప్రపంచ సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతోంది..

సాంకేతిక రంగంలో నూతన పరిజ్ఞానాల వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయంటూ ఒక వర్గం వాదిస్తుండగా... మరో వర్గం నష్టాలు కూడా ఉన్నాయని ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ పరిజ్ఞానంపై పూర్తిగా ఆధారపడవద్దని వాదిస్తోంది... మరోవైపు కమ్యూనికేషన్ రంగంలో కూడా శర వేగంగా మార్పులు చోటు చేసుకుంటున్నాయి.

అత్యాధునిక సాంకేతికతకు కమ్యూనికేషన్ రంగం కూడా తోడవటంతో సాఫ్ట్‌వేర్ రంగం మొత్తం ఆధునిక మేళవింపుతో గుభాళిస్తోంది.

నేటి తరం విద్యార్థులు ఈ మార్పును సైతం ఉత్సాహంగా స్వాగతిస్తున్నారు. తమ సృజనాత్మకతకు నూతన పరిజ్ఞానం సరిగ్గా సరిపోతుందని భావిస్తున్నారు.

ఈ నేపథ్యంలో విద్యార్థులు సాంప్రదాయ విద్యా విధానానికి అనుబంధంగా అదనపు కోర్సులను సైతం తమ అస్త్రాలుగా ఎంచుకుని పోటీకి సిద్ధం కావాల్సి ఉంటుంది.

ఆధునిక సాంకేతిక, సృజనాత్మక పరిజ్ఞానానికి సరితూగే విద్యా ప్రణాళికను అందించటంలో కె ఎల్ యూనివర్సిటీ అగ్రభాగాన ఉంటుంది. విద్యార్థులకు సమగ్ర నైపుణ్యంతో కూడిన సాంకేతిక విద్యను అందిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రముఖ సంస్థగా పేరుగాంచింది.

మెరిట్ విద్యార్థుల కోసం కె ఎల్ యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షల షెడ్యూల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కె ఎల్ యూనివర్సిటీ ఉప కులపతి డాక్టర్ పార్థసారధి వర్మ, అడ్మిషన్ డైరెక్టర్ డాక్టర్ జె. శ్రీనివాసరావు

ENGINEERING PROGRAMS
CSE | CS&IT | AI&DS | ME | CE | EEE | ECE | IOT | BT
M.TECH PROGRAMS: ALL ENGINEERING PROGRAMS
B.TECH - LATERAL ENTRY : ALL ENGINEERING PROGRAMS

MHS PROGRAMS:
BBA | BCA (HONS) | B.COM (HONS) | BBA-LL.B.(HONS) | BA WITH CIVIL SERVICES ORIENTATION | B.ARCH | B.SC ANIMATION & GAMING, FOOD TECHNOLOGY (HONS) | B.SC (HONS) AGRICULTURE | B.PHARMACY | PHARM-D | MCA | MBA

RECOGNISED AS CATEGORY 1 UNIVERSITY BY UGC, STATUTORY BODY OF MHRD
nirf 26 AMONG ALL UNIVERSITIES

ఆహ్లాదకరమైన వాతావరణం...
స్ఫూర్తి దాయకమైన విద్యా ప్రణాళిక

●● విజయవాడ నగరానికి 8 కిలోమీటర్ల దూరంలో వడ్డేశ్వరంలో 1980వ సంవత్సరంలో ఇంజినీరింగ్ కళాశాలగా ప్రారంభమై నేడు విశ్వవిద్యాలయంగా, వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన, నైపుణ్యం కలిగిన విద్యను అందించే ఉన్నత విద్యాలయంగా భాసిల్లుతోంది.
●● 100 ఎకరాల ప్రాంగణంలో ఆహ్లాదకరమైన సువిశాల ప్రాంగణం, ఇక్కడ నెలవైన ప్రకృతి రమణీయత వర్ణనాతీతం. యూనివర్సిటీ ప్రాంగణం ఎంతటి ఉల్లాసభరితంగా ఉంటుందో... విద్యార్థుల క్యాంపస్ జీవనం అంతే ఆనందకరంగా ఉంటుంది.
●● విద్యతో సమానంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటల్లో విద్యార్థులు పాల్గొనే విధంగా విద్యా ప్రణాళిక ఉంటుంది.

PROUDLY ANNOUNCING 8000+ PLACEMENT OFFERS IN 2025
75 LAKHS CTC HIGHEST PACKAGE OFFERED BY TOP MNC
8.1 LAKHS CTC MEDIAN PAY PACKAGE
5000+ STUDENTS PLACED IN 500+ COMPANIES DURING 2024-25
IMPECCABLE PLACEMENT TRACK RECORD SINCE 2005
Marquee Companies with Salaries around 60 Lakhs
Super Dream Companies with Salaries around 40 Lakhs
Dream Companies with Salaries around 10 Lakhs

నింగిలోకి 3 శాటిలైట్స్
కె ఎల్ యూనివర్సిటీ విద్యార్థుల ఆవిష్కరణ

Pre-Placement offer for 2026 batch
B. Lakshmi Sailaja
B.Tech-CSE
Secured Super Dream Offer in a reputed MNC with
CTC: 58 Lakhs
internship stipend of 1.25 Lakhs per month

DIRECTOR OF ADMISSIONS 949 036 1111
KL Engineering Entrance Exam -Phase1 November 14th to 18th
100 CRORES SCHOLARSHIP FOR MERIT STUDENTS
Apply Now www.kluniversity.in
ADVERTISEMENT

సెల్ఫీ తీసుస్తున్న నిధి అగర్వాల్, ఈషా రెబ్బా

అందాల తారల సందడి

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: నగరంలో అందాల తారలు నిధి అగర్వాల్, ఈషా రెబ్బాలు శుక్రవారం ఉదయం సందడి చేశారు. గవర్నర్‌పేటలో ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన వారిద్దరినీ చూసేందుకు అభిమానులు భారీగా తరలివచ్చారు. హీరోయిన్లతో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. నిధి అగర్వాల్, ఈషా రెబ్బాలు నృత్యాలతో అలరించారు. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్‌తో నటిస్తున్న ది రాజాసాబ్ చిత్రం జనవరి 9న ప్రేక్షకుల ముందుకు వస్తుందని నిధి అగర్వాల్ వెల్లడించారు. మరో మూడు చిత్రాలు నిర్మాణ దశలో ఉన్నాయని, అవి త్వరలో విడుదల అవుతాయని వివరించారు.

ముడితే కాణిస్తారు..చెడితే తిప్పిస్తారు..

☛ ఉమ్మడి జిల్లాలో అడ్డగోలుగా రిజిస్ట్రేషన్లు

☛ శ్రుతిమించుతున్న మధ్యవర్తుల దందా

ఈనాడు, అమరావతి

☛ **ఇబ్రహీంపట్నం** సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో బుధవారం రాత్రి వరకు ఏసీబీ తనిఖీలు జరిగాయి. అధికారుల తనిఖీల్లో రూ.74వేల వరకు లెక్కల్లో చూపని సొమ్ము ఉన్నట్లు గుర్తించారు. ముగ్గురు డేటా ఎంట్రీ ఆపరేటర్లు అనధికారికంగా ఉన్నట్లు గుర్తించారు. ఇదే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పని చేసిన ఓ అధికారి అగ్రిగోల్డ్ భూముల విషయంలో భారీగా అక్రమ రిజిస్ట్రేషన్‌లకు పాల్పడి ఏసీబీ తనిఖీల్లో పట్టుబడ్డారు.

☛ **నందిగామ డివిజన్** పరిధిలోని ఓ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రతి రిజిస్ట్రేషన్‌పైన 2శాతం కమీషన్ వసూలు చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు చేస్తే కమీషన్ రూ.లక్షల్లో వసూలు చేస్తున్నారు. కంప్యూటర్ ఆపరేటర్లు వసూలు చేస్తే సాయంత్రం అధికారులు, సిబ్బంది కలిసి వాటాలేసుకుంటున్నారు. 'ఓ ప్రజాప్రతినిధికి రూ.50లక్షలు లంచం ఇచ్చి పోస్టింగ్ తెచ్చుకున్నాను. వసూలు చేసుకోకపోతే ఆ డబ్బులు నాకెవరిస్తారు' అంటూ బాహాటంగానే చెబుతున్నారు.

ఉమ్మడి జిల్లాలో అక్రమ రిజిస్ట్రేషన్ల దందా జరుగుతోంది. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం సిబ్బంది, మధ్యవర్తులు కుమ్మక్కయి నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు. వ్యవస్థలోని చిన్నచిన్న లోపాలను ఆసరాగా చేసుకుని భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతోనే రిజిస్ట్రేషన్ శాఖ లోపభూయిష్టంగా మారింది. దీంతో కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా దిద్దుబాటు చర్యలు తీసుకుంటోంది. ఏసీబీ తనిఖీలతో అక్రమార్కుల భరతం పట్టేందుకు రంగం సిద్ధం చేశారు. బుధవారం ఇబ్రహీంపట్నంలో తనిఖీలు చేయగా.. గురువారం కూడా కొనసాగించారు.

మధ్యవర్తులదే దందా..

ఉమ్మడి జిల్లా పరిధిలో దాదాపు అన్ని కార్యాలయాల్లోనూ మధ్యవర్తులు చేసిందే శాసనం. వారు చెబితేనే రిజిస్ట్రేషన్ అన్నట్లు ఉంది. సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం చుట్టూ తిష్ఠ వేసి అన్నీ తామై చక్కబెడుతున్నారు. కొన్నిచోట్ల వారే కార్యాలయ సిబ్బందిగా చలామణి అవుతున్నారంటే.. వారికి ఏ స్థాయిలో అధికారులు అండ ఉందో తెలుస్తోంది. వీరి ప్రమేయం లేకుండా కార్యాలయానికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించడం దాదాపు అసాధ్యమే. వెళ్లినా అడ్డగోలు నిబంధనలు చెప్పి పని చేయకుండా తిప్పలు పెట్టేస్తారు. భూమిలో ఉన్న భవనాలు, ఇతర నిర్మాణాలు ఉన్నా లేనట్టే. చలానా తీసి కథ నడిపించేస్తున్నారు. నెలకు సగటున ఇలాంటి రిజిస్ట్రేషన్లు వెయ్యికి పైగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఆదాయంలో గండి పడుతోంది. ఒక్కో అక్రమ రిజిస్ట్రేషన్‌కు రిస్క్‌ను బట్టి రూ.10వేల నుంచి రూ.50వేల వరకు తీసుకుంటున్నారు. అధికారులు సబ్ రిజిస్ట్రేషన్ సిబ్బంది ఎక్కడా కనిపించకుండా వీరే చక్కబెట్టేస్తారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
ఆర్య వైశ్య కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు ఆర్య వైశ్య కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరంపరలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, ఆర్య వైశ్య కుల అవివాహిత వధూవరుల ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు, రేపు (8 & 9 నవంబరు 2025) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలిచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లకు వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ప్రైవేట్ ఆసుపత్రిలో వృద్ధురాలు మృతి

వైద్యుల నిర్లక్ష్యమని బంధువుల ఆందోళన.. ఉద్రిక్తత

గాయపడిన సుభాష్‌చంద్రబోస్

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: సూర్యారావుపేటలోని ఒక గుండె ఆసుపత్రిలో వైద్యం కోసం చేరిన వృద్ధురాలు మృతి చెందిన ఘటన ఉద్రిక్తతకు దారి తీసింది. వైద్యుల నిర్లక్ష్యం వల్లే ఆమె చనిపోయారంటూ బంధువులు ఆసుపత్రిలో ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో ఆసుపత్రి సిబ్బంది, మృతురాలి బంధువులు ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడ్డారు. ఇందుకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఏలూరు జిల్లా కలిదిండి మండలం గురవాయిపాలేనికి చెందిన గోదావరి వైదేహి(65)కి ఆరోగ్యం సరిగా లేకపోవడంతో సూర్యారావుపేటలోని గుండె ఆసుపత్రిలో చేర్చారు. డయాలసిస్ చేయాలని చెప్పి వైద్యులు రూ.2 లక్షలు కట్టించుకున్నారని బంధువులు చెబుతున్నారు. శనివారం సాయంత్రం 6 గంటల సమయంలో వైదేహి ఆకస్మికంగా మృతి చెందడంతో బంధువులు ఆందోళనకు దిగారు. మృతురాలు మంగళగిరి ఏపీఎస్పీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న సుభాష్‌చంద్రబోస్‌కు బంధువు కావటంతో ఆయన కూడా అక్కడకు వచ్చారు. వైద్యుల నిర్లక్ష్యంపై ప్రశ్నించడంతో ఆయనపై వైద్య సిబ్బంది దాడి చేయడంతో తలకు గాయమైంది. సూర్యారావుపేట సీఐ అహ్మద్ అలీ ఆసుపత్రికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. తరువాత ఇరువర్గాలు రాజీకి రావటంతో గొడవ సమసిపోయింది. మృతదేహాన్ని తీసుకుని బంధువులు వెళ్లిపోయారు.

ప్రమాదకర వంతెన.. అదుపు తప్పితే వేదన..

జి.కొండూరులో ప్రధాన రహదారిపై వంతెనకు ఇరువైపులా రక్షణ గ్రిల్స్ విరిగిపోయాయి. ఏడాదిగా ఇదే పరిస్థితి ఉంది. అనుకోని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వంతెనపై రక్షణ గోడలు నిర్మించాలని కోరుతున్నారు.

-ఈనాడు, అమరావతి

జ్యోతి వెలిగిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

విద్యారంగానికి కీలకంగా రాష్ట్రం

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : వివిధ జాతీయ, అంతర్జాతీయ విద్యా సంస్థలు తమ బ్రాంచులను రాష్ట్రంలో నెలకొల్పడం వల్ల దేశానికి విద్యారంగంలో తలమానికంగా నిలిచామని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఇంజినీరింగ్, వైద్య విద్య ప్రవేశ పరీక్షలకు శిక్షణ ఇచ్చే అలెన్ కెరీర్ ఇనిస్టిట్యూట్‌ను శుక్రవారం విజయవాడలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంజీరోడ్డులోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ప్రతిష్ఠాత్మకమైన సంస్థగా పేరుగాంచిన అలెన్ విద్యాసంస్థ బ్రాంచిని విజయవాడలో ప్రారంభించడం అభినందనీయమన్నారు. అలెన్ ఉపాధ్యక్షుడు, జోనల్ హెడ్ మహేశ్ యాదవ్ మాట్లాడుతూ 1988లో నెలకొల్పిన అలెన్ విద్యాసంస్థ దేశంలోని అన్ని ప్రాంతాల్లోనూ బ్రాంచులు ఏర్పాటు చేసిందని తెలిపారు. నాణ్యమైన విద్యను అందించడం వల్ల ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామని చెప్పారు. సంస్థ ఏపీ, తెలంగాణ సమన్వయకర్త సీతారాం నండూరి మాట్లాడుతూ జేఈఈ, నీట్ ఒలింపియాడ్ తరగతులు ఏప్రిల్ నుంచి ప్రారంభమవుతాయని, నవంబరు 22న అలెన్ షార్ప్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

అవగాహనతో క్యాన్సర్ నియంత్రణ

విజయవాడ (పాయకాపురం), న్యూస్‌టుడే: క్యాన్సర్ పట్ల అవగాహన కలిగి ఉండడంతోపాటు ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రమం తప్పక స్క్రీనింగ్ పరీక్షలు వ్యాధి నియంత్రణకు దోహదపడతాయని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ వీరపాండ్యన్ అన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఎన్టీఆర్ కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ...జీవనశైలిలో మార్పులతో వ్యాధులు నానాటికి పెరుగుతున్నాయని వివరించారు. అవగాహన లేమితో క్యాన్సర్ తీవ్రత పెరిగే వరకు గుర్తించకపోవడం వల్ల వ్యాధి నియంత్రణ చేయలేని పరిస్థితికి చేరుతోందని వివరించారు. క్యాన్సర్ బారిన పడిన వారికి రేడియో కీమో చికిత్సలు చేయాల్సి రావడంతో వ్యాధిగ్రస్థులతోపాటు వారి కుటుంబాలు ఒత్తిడిని ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ...క్యాన్సర్ వ్యాధి బారిన పడిన రోగులు సంఖ్య నానాటికి పెరుగుతన్న తరుణంలో ప్రజలలో అవగాహన కల్పించడమే ప్రధానమని తెలిపారు. గతంలో 50 నుంచి 60 సంవత్సరాలు పైబడిన వారిలో క్యాన్సర్ లక్షణాలు బయటపడేవని, ప్రస్తుతం పరిస్థితి మారిందన్నారు. విపరీతమైన శారీరక ఒత్తిడితోపాటు ఆహారపు అలవాట్లు క్యాన్సర్ వ్యాధికి కారణమవుతున్నాయని తెలిపారు. క్యాన్సర్ వ్యాధిని గుర్తించడంపై అవగాహన కల్పించే గోడపత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎన్‌సీడీ అధికారి కె.శ్యామల, డబ్ల్యూహెచ్‌వో కన్సల్టెంట్ జి.సురేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఎం.సుహాసిని, ఎన్‌సీడీ నోడల్ అధికారి మాధవి, డీపీఎంవో పి.నవీన్, వైద్యాధికారులు స్నేహస మీరా, హాఫీసా పాల్గొన్నారు.

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న వీరపాండ్యన్, జి.లక్ష్మీశ, ఎం.సుహాసిని తదితరులు

రంగయ్య ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు

ఈనాడు-అమరావతి: నకిలీ మద్యం కేసులో నిందితుడిగా ఉన్న తలారి రంగయ్య అలియాస్ రాజు (ఏ14) ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశాడు. శుక్రవారం విజయవాడలోని 8వ ఏడీజే కోర్టులో పిటిషన్ వేశాడు. దీనిపై విచారణ నిమిత్తం 12వ తేదీకి న్యాయాధికారి వాయిదా వేశారు. లేబుళ్లను డిజైన్ చేసి, ప్రింట్ చేయించాడని సిట్ అధికారులు రంగయ్యను నిందితుడిగా చేర్చారు. అప్పటి నుంచి పోలీసులకు దొరక్కుండా అజ్ఞాతంలో ఉన్న సంగతి తెలిసిందే.

ఏజెంటు కావలెను 40 YEARS
ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రములలో అత్యధికంగా 489 బ్రాంచీలతో దిగ్విజయంగా నడుస్తున్న మా సంస్థకు ఈ దిగువ కేంద్రములో బ్రాంచి నడుపుటకు ట్రాన్స్ పోర్ట్ రంగంలో అనుభవం కలిగి గోడౌన్ వసతి, ధరావత్తు, ష్యూరిటీ ఇవ్వగలిగిన వారి నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.
విస్సన్నపేట
KRANTI ROAD TRANSPORT (P) LTD., REGULAR PARCEL SERVICE
H.O. 5th Road, Autonagar, VIJAYAWADA-520007,
8179730999,7799139999
Email: krantiroadtransport@gmail.com

బలహీనవర్గాలకు చేయూతనివ్వండి

సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తదితరులు

పాయకాపురం, న్యూస్‌టుడే: ప్రాధాన్య రంగాలతోపాటు బలహీన వర్గాల ఆర్థిక సాధికారితకు బ్యాంకులు చేయూతనివ్వాలని, వివిధ పథకాలు, కార్యక్రమాల కింద సంస్థాగత రుణ పద్ధతుల్లో వేగం పెంచాలని కలెక్టర్ జి.లక్ష్మీశ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తలసరి ఆదాయంతోపాటు జిల్లా స్థూల దేశీయోత్పత్తిలో 18.5 శాతం వార్షిక అభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. జిల్లాలో స్మార్ట్ అగ్రికల్చర్‌తోపాటు పాడి, ఉద్యాన, ఎంఎస్‌ఎంఈ రంగాల అభివృద్ధిపై దృష్టి పెట్టామని తెలిపారు. తొలివిడతగా 289 వ్యవసాయ డ్రోన్లు అందించాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నామని, ఇందుకు సహకరించాలని కోరారు. జిల్లాలో రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్‌లకు, కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహిస్తున్నామన్నారు. విజయవాడ మధ్య నియోజకవర్గం ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ....పీఎం సూర్యఘర్ దరఖాస్తులపై దృష్టిసారించాలని కోరారు. అధికారులు, బ్యాంకర్లతో కలిసి మీడబ్బు-మీ హక్కు నినాదంతో ప్రత్యేక ప్రచార కార్యక్రమం గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీసీసీ-డీఎల్‌ఆర్ కన్వీనర్, యూబీఐ రీజనల్ హెడ్ ఎంవీ తిలక్, లీడ్ బ్యాంక్ మేనేజర్ కె.ప్రియాంక, ఆర్‌బీఐ అధికారి నవీన్, నాబార్డు డీడీఎం పృధ్వి, ఆర్ సేథి డైరెక్టర్ అమరేశ్వర్‌రెడ్డి, ఎస్‌బీఐ రీజనల్ హెడ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వందేమాతరం స్ఫూర్తి చాటుదాం : మాధవ్

భూమిపూజ చేస్తున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు

కరెన్సీనగర్ : విజయవాడ జయప్రకాష్ నగర్‌లో ఏబీవీపీ రాష్ట్ర కార్యాలయం, విద్యార్థి వికాస సమితి కార్యాలయం నిర్మాణ భూమిపూజ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. కేంద్ర మంత్రి భూపతి రాజు మాట్లాడుతూ రాహుల్‌గాంధీ చేసే పనులకు అర్థం లేదని, ఆయన చేష్టలు పిల్ల చేష్టలుగా కనబడుతున్నాయని చెప్పారు. 1875వ సంవత్సరంలో వందేమాతం గీతం బంకింగ్ చంద్ర ఛటర్జీ రచించారని, ప్రస్తుతం 150వ ఏడాదిలో ప్రవేశించామని పీవీఎన్ మాధవ్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో వందేమాతరం స్ఫూర్తి నింపాలన్నారు. భూమి పూజ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ అఖిల భారత ప్రచార ప్రముఖ్ సునీల్ అంబేకర్, ఏబీవీపీ అఖిల భారత సంఘటన్ ఆశిష్ చౌహాన్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థి సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -106 రిటైల్ ధర 133 చికెన్ విత్ స్కిన్ - 193, చికెన్ స్కిన్‌లెస్ - 219.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, 134, 145 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 600 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.95/-.

ఆర్థిక ప్రయోజనాల కోసమే సాయం చేశా!

☛ కస్టడీలో వెల్లడించిన నిందితుడు రవి

☛ కుట్ర వివరాలు రాబడుతున్న పోలీసులు

☛ నకిలీ మద్యం కేసులో ఏడుగురిని విచారించిన సిట్

ఈనాడు - అమరావతి

ఆర్థిక ప్రయోజనాలను ఆశించే తాను నకిలీ మద్యం తయారీ వ్యవహారంలో జనార్దనరావు, జగన్మోహన్‌రావులకు సాయం చేసినట్లు నిందితుడు రవి విచారణలో వెల్లడించాడు. తనకు ఇద్దరితో పదేళ్ల నుంచి పరిచయం ఉందనీ, ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పుడు రుణం ఇప్పించి సాయం చేశారని చెప్పాడు. ఐదు రోజుల కస్టడీలో భాగంగా సిట్, ఎక్సైజ్ పోలీసులు నిందితుడిని విజయవాడలోని తూర్పు ఎక్సైజ్ స్టేషన్‌లో విచారించారు.

రవితో పాటు మిగిలిన నిందితులు బాదల్ దాస్, ప్రదీప్ దాస్, శ్రీనివాస్‌రెడ్డి, కల్యాణ్, రమేష్ బాబు, అల్లాభక్ష్‌లను కస్టడీకి తీసుకున్నారు. నెల్లూరులోని కేంద్ర కారాగారంలో ఉన్న రవిని అదుపులోకి తీసుకుని.. అక్కడే వైద్య పరీక్షలు నిర్వహించి శుక్రవారం విజయవాడ తీసుకొచ్చారు. మిగిలిన వారిని విజయవాడ జైలు నుంచి తీసుకుని ప్రభుత్వాసుపత్రిలో పరీక్షలు చేయించారు. అనంతరం వీరిని ఎక్సైజ్ స్టేషన్‌లో వేర్వేరుగా విచారించారు.

డిస్టిలరీ ఏర్పాటులో తోడ్పాటు కోసం ఆఫ్రికాకు...

జగ్గయ్యపేటలో తనకు గతంలో పేపర్ మిల్లు ఉందనీ, నష్టాల కారణంగా జీవనోపాధి కోసం హైదరాబాద్ వెళ్లినట్లు చెప్పాడు. 2023లో జనార్దనరావుతో కలసి తాను గోవా వెళ్లానని విచారణలో అంగీకరించాడు. ఇబ్రహీంపట్నం, ములకలచెరువులో నకిలీ మద్యం తయారీ యూనిట్ల ఏర్పాట్లలో కీలకంగా వ్యవహరించానని చెప్పాడు. జనార్దనరావుతోపాటు అంగోలా ఎందుకు వెళ్లావని పోలీసులు ప్రశ్నించగా.. డిస్టిలరీ ఏర్పాటు చేసేందుకు పరిశీలన కోసమే సెప్టెంబరు 25న వెళ్లినట్లు జవాబిచ్చాడు. ములకలచెరువు వ్యవహారం బయటకు రాగానే. . జనార్దనరావు సూచనల మేరకు తాను అతని కంటే ముందే ఇండియాకు వచ్చినట్లు ఇంటరాగేషన్‌లో వివరించాడు. సీసాలకు అంటించే లేబుళ్లను హైదరాబాద్‌లో డిజైన్ చేయించడంలో తిరుమలశెట్టి శ్రీనివాసరావు సాయం తీసుకున్నామన్నాడు. లావాదేవీల వివరాలను నిందితుడి ముందుంచి.. వివరాలను రాబట్టారు. లేబుళ్ల తయారీ చేసిన వారికి చెల్లించినట్లు చెప్పాడు.

వచ్చిన సొమ్ములో వాటాలు..

తాము ఇబ్రహీంపట్నం, ములకలచెరువులో నకిలీ మద్యం తయారీలో భాగంగా సీసాల్లోకి మద్యాన్ని నింపామని ఒడిశా కార్మికులు బాదల్ దాస్, ప్రదీప్ దాస్‌లు వెల్లడించారు. తమను జనార్దనరావు రెండు చోట్ల ఉపయోగించుకున్నాడని చెప్పారు. విద్యాధరపురంలోని శ్రీనివాస వైన్స్‌లో మేనేజ్‌మెంట్ బాధ్యతలను పర్యవేక్షించిన కల్యాణ్.. నకిలీ మద్యం సీసాలను విక్రయించాడు. నకిలీ మద్యం సీసాలను ఎవరు సరఫరా చేశారని పోలీసులు ప్రశ్నించగా.. ఏఎన్‌ఆర్ బార్ నుంచి జగన్మోహన్‌రావు.. ఆటోల్లో పంపేవాడని వివరించాడు. నకిలీ సరకు అమ్మగా.. వచ్చిన సొమ్ములో వాటా పంచుకునే వారమన్నారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా
Bank of India Relationship beyond banking
విజయవాడ బ్రాంచి, చిరునామా: 27-21-39, మా నాన్న నిలయం, కాళేశ్వరరావు రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ-520002. ఫోన్: 0866-2573165

స్వాధీనతా ప్రకటన
రూల్-8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారము

[illegible]

తేదీ: 03.11.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఇళయరాజా మ్యూజికల్ నైట్‌కు పటిష్ఠ భద్రత

అధికారులకు సూచనలు చేస్తున్న సీపీ రాజశేఖరబాబు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : స్థానిక ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ స్టేడియంలో 8న నిర్వహిస్తున్న ఇళయరాజా మ్యూజికల్ నైట్ కార్యక్రమం పురస్కరించుకొని శుక్రవారం నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించారు. స్టేడియం పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కట్టుదిట్టమైన భద్రత, పటిష్ఠ బందోబస్తు పరిశీలించి భద్రతాపరంగా లోపం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ పరంగా సామాన్యులు ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో తూర్పు డీసీపీ కృష్ణకాంత్ పాటిల్, ట్రాఫిక్ డీసీపీ షిరీన్ బేగం, ఎస్వీడీ ప్రసాద్, ఏడీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

91.9FM Vijayawada 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008003297

EENADU Classifieds

AUTO
VEHICLES FOR SALE
2021 July Model, Mahindra Thar M.T- Maroon Colour, 60,000 Km, is for Sale ✆ 98482 42831.

BUSINESS SERVICES
బంగారం కొనబడును. బ్యాంకులలో ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 81422 92071

PEOPLE CARE
OLD AGE HOME
శ్రీనివాస గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు పర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 95537 86677/96404 96677

REAL ESTATE
FLAT FOR SALE
Two BHK for sale, West Facing 110 Sq.yds at Patamata, Vijayawada, Car Parking, genuine buyers only. Ph: 8179450006

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

VJA కొత్త Govt. హాస్పిటల్ దగ్గర, NTR కాలనీలో న్యూ 4 BHK ప్రీమియం ఫ్లాట్ (3200 S.Ft) ఫ్లోర్‌కి 1 ఫ్లాట్ అమ్మబడును. ✆ 79957 29464.

LAND FOR SALE
మెగా అవకాడో ఫామ్‌ల్యాండ్ 11సెంట్లు 6లక్షలు. 5వ సం॥- 40 సం॥వరకు ఏటా 2-5 లక్షల ఆదాయం. 5ఎకరాల క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్ ✆ 93986 21767.

PLOT FOR SALE
2700 yds p/yd: 50,000 eluru main road before kamineni hospital & Guntur main rd highway 1200 sqyd p/yd: 40000/-. 98490 55557

వినుకొండ 133 గజాలు ఇంటి స్థలం కేవలం 99,999/- మాత్రమే. (2.75 సెంట్లు) Spot Registration. Cont: 79894 76799

హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీలో క్లబ్ హౌస్, CC రోడ్స్‌తో విల్లాస్ & విల్లా ప్లాట్స్ పెనమలూరు, గన్నవరం, గండిగుంట, మచిలీపట్నం, ఆగిరిపల్లి, పరిటాలలో ✆ 99633 28823

విజయవాడసిటీ రామవరప్పాడులో 350 ఎకరాల మెగాటౌన్‌షిప్ ఇంటర్‌నేషనల్ స్కూల్ స్టార్‌హోటల్ సౌకర్యాలతో CRDA ప్లాట్స్ అమ్మకంనకు కలవు. ✆ 77888 99999

VJA, పెనమలూరు CRDA LP No.104/25 ప్లాట్లు, హౌసెస్, విల్లాలు ★ బ్యాంక్ లోన్ ★ స్పాట్ రిజి. ✆ 95531 29369, 94404 83810.

మంగళగిరి దగ్గర నవులూరు నందు CRDA Layout (MIG Layout)లో 200 Sq. Yards అమ్మకమునకు కలదు. ✆ 99087 39516.

VJA హరివిల్లు క్వాలిటి డెవలప్‌మెంట్స్ గల అప్రూవ్డ్ ప్లాట్స్ మచిలీపట్నం, గన్నవరం, అంబాపురం, పరిటాలలో ప్లాట్స్ కంపెనీ సేల్ ✆ 95427 56666.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

PROPERTY FOR SALE
PRELEASED WAREHOUSE FOR SALE Autonagar, Visakhapatnam Land 2.63 Acres A Grade 54,000 Sft Attractive Price 92125 62223

TO LET
మచిలీపట్నం ముస్తాకాన్‌పేటలో న్యూ ఇండిపెండెంట్ బిల్డింగ్ 2 BHK గ్రౌండ్ ఫ్లోర్ అద్దె/ లీజు కలదు. 9,500/- ✆ 94412 50042, 98491 67170.

COMMERCIAL
42000 Sq.Ft Godown available for Rent in Telaprolu, 10kms from Vijayawada Airport Rs: 12 Per Sq.Ft. ✆ 63013 39091.

JOBS
Wanted B.Com /M.Com / MBA Finance / CA IPCC Droupouts To be work as Field / Back end Executive in Vijayawada in a Reputed Audit Firm. Interested Persons. Cont: 70135 11502 or Mail To kowthahr@gmail.com

డెంటల్ డాక్టర్లు కావలెను. త్వరలో ప్రారంభం కాబోతున్న డెంటల్ క్లినిక్ గ్రూప్‌నకు MDS (Endodontist), BDS, ఫ్రెషర్స్ 20 Nos కావలెను. ✆ 83090 87864.

ప్రముఖ వెండి సంస్థలో అకౌంటెంట్ కావలెను. Tally, డేటా ఎంట్రీ నందు అనుభవం వుండవలెను వెండిసంస్థలో పనిచేసేవారికి ప్రాధాన్యత. ✆ 90304 84545, 91338 42592.

WANTED DISTRIBUTORS
Milk Bread, Cream Buns, Sweet Buns, Biscuits, Plain Puffs, Cup Cakes, Instant Foods etc. Attractive Margins upto 30%.
QUALIFICATION Already having Line Distribution.
AREAS West Godavari, Krishna & Guntur Districts.
MODEL DAIRY VIJAYAWADA. 95534 65896 95421 51122

విజన్ ఆటో మొబైల్స్ అపే ఆటో షోరూము NTR జిల్లా విజయవాడ, నందిగామ, నూజివీడు నందు పనిచేయుటకు 3 వీలర్ మార్కెట్ నందు కనీసము 5సం॥ అనుభవము ఉన్న ★ 1.సేల్స్ మేనేజరు- 5 ★ 2.సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ - 18 ★ 3.సేల్స్ టీం లీడర్స్ -10 ★ 4.అకౌంటెంట్లు -5 టాలీ అకౌంటింగ్ ప్యాకేజీలో అనుభవము, అకౌంటింగ్ రంగములో 4సం॥ల అనుభవము ఉన్న అకౌంటెంట్లు కావలెను.★ 5.కంప్యూటర్ ఆపరేటర్లు-5 (పైన తెలిపిన పోస్టులకు అభ్యర్థి అనుభవమును బట్టి జీతము నిర్ణయించబడును) సం/- మొబైల్/ వాట్సప్: నెం.77999 09050,77999 10114 ఇమెయిల్: visionauto.jobs@gmail.com

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
రెడ్డిగూడెం: 80085 74707 జి.కొండూరు: 9063144762

? జి.కొండూరు గ్రామ శివారులో వివేకానంద పాఠశాల సమీపంలో మురుగునీరు నిరంతరం ప్రధాన ఆర్‌అండ్‌బీ రహదారిపైకి చేరడంతో రాకపోకలకు అవస్థలు పడుతున్నాం. - లోకేష్ (గ్రామస్థుడు). ✔ సమస్య తెలిసింది. పారిశుద్ధ్య సిబ్బందితో మురుగునీరు రహదారిపైకి రాకుండా చర్యలు చేపడతాం. - బసవలింగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, జి.కొండూరు ★ పట్టణంలోని 2వ వార్డులో గల డ్రెయినేజీలో మట్టి పేరుకుపోయి మురుగు పారుదలకు ఆటంకంగా ఉందని స్థానికుడు వెంకటేశ్వరావు చేసిన ఫిర్యాదుపై శానిటరీ అధికారి సానుకూలంగా స్పందించారు. సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు. ★ పట్టణంలోని 4వ వార్డులో కాలువల్లో మురుగు పారక దోమల బెడద ఎక్కువైందని స్థానికుడు రహీం చేసిన ఫిర్యాదుపై పారిశుద్ధ్య అధికారులు స్పందించారు. సిబ్బందిని పంపి దోమల నివారణ మందు పిచికారీ చేయించారు. - న్యూస్‌టుడే, తిరువూరు టౌన్

ఖోఖోలో ప్రతిభ

విస్సన్నపేట, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నియోజకవర్గ స్థాయిలో జరిగిన అండర్17 ఖోఖో పోటీల్లో మండలంలోని నరసాపురం డా అంబేడ్కర్ గురుకుల పాఠశాల 9వ తరగతి విద్యార్థిని ఎస్ సుకన్య ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ శ్యామల తెలిపారు. శుక్రవారం విద్యార్థినిని అభినందించారు.

జూదశిబిరంపై దాడి

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: నాగులూరు గ్రామంలో మామిడి తోటలో జరుగుతున్న జూద శిబిరంపై శుక్రవారం రాత్రి దాడి చేసినట్లు పోలీస్ సిబ్బంది తెలిపారు. ఈ దాడిలో 10మందిని పట్టుకొని వారి వద్ద రూ.335,590లు, నాలుగు కార్లు, 3 బైక్‌లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ట్రైనీ ఎస్సై ఎం.శివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో జాగ్రత్తలు తప్పనిసరి

జి.కొండూరు: రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే క్రమంలో తగు జాగ్రత్తలు పాటించాలని మండల తహసీల్దార్ వాల్ల వెంకటేశ్వర్లు సూచించారు. స్థానిక సొసైటీ ఆవరణలో మండల ఏవో సూరిబాబుతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రంలో పని చేసే సిబ్బందికి శుక్రవారం శిక్షణ కల్పించారు. ప్రమాణాలు పాటిస్తూ రైతు నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు, సాంకేతిక సిబ్బంది, వీఆర్వోలు, వీఏఏలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్.జి.రంగా సేవలు మరువలేనివి

గొల్లపూడి: స్వాతంత్ర్య సమరయోధునిగా, జాతీయవాదిగా, రైతు నాయకుడిగా ఎన్.జి.రంగా విశిష్ట సేవలు అందించారని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఎన్.జి.రంగా జయంతిని పురస్కరించుకుని గొల్లపూడిలోని ఆయన విగ్రహం వద్ద శుక్రవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ఉద్యమాలు చేశారని, దేశ వ్యాప్తంగా రైతుల్లో చైతన్యం తెచ్చారని కొనియాడారు. ★ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, నాయకులు హాజరై ఎన్.జి.రంగా విగ్రహం వద్ద నివాళులు అర్పించారు.

క్యాన్సర్‌పై అవగాహన ప్రదర్శన

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది శుక్రవారం క్యాన్సర్‌పై అవగాహన పీహెచ్‌సీ నుంచి కూడలి వరకు ప్రదర్శన నిర్వహించారు. డాక్టర్ కీర్తి క్యాన్సర్ పరీక్షల గురించి వివరించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో శ్యాంసుందరరావు, సూపర్‌వైజర్ రాంకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

తిరువూరు

• తిరువూరు • మైలవరం

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

మైలవరం, న్యూస్‌టుడే: మండలంలోని చంద్రాల, గణపవరం విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలోని గ్రామాల్లో నెలవారీ మరమ్మతుల నేపథ్యంలో ఈ నెల 8న విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సీహెచ్ రామాంజనేయరావు తెలిపారు. ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలో గల గణపవరం, కీర్తిరాయిని గూడెం, చంద్రాల, టి.గన్నవరం, ఎదురుబీడెం, కనిమెర్ల, పోరాటనగర్ గ్రామాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా ఉండదని పేర్కొన్నారు.

గొల్లపూడి, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల మరమ్మతుల కారణంగా సూరాయిపాలెం సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం రెండు గంటల పాటు సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఈఈ పి.రవీంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్‌పోస్ఫేట్ ప్రాంతం, డింబరిడి పోలు ప్రాంతం, వస్త్రలతకాలనీ రోడ్డు, దత్త కల్యాణమండపం రోడ్డు, అయ్యప్పస్వామి గుడి ప్రాంతం, నవాబ చర్చి ప్రాంతం, గంగానమ్మ ఆలయం ప్రాంతాల్లో ఉదయం 7:30 నుంచి 9:30 వరకు సరఫరా ఉండదని పేర్కొన్నారు.

సరిహద్దుల్లో చిత్తులాట

వందలాది మంది పోగై జూద శిబిరాల నిర్వహణ

మైలవరం, న్యూస్‌టుడే

అది అటవీ ప్రాంతం.. ద్విచక్ర వాహనాలు మినహా రవాణా సౌకర్యం సరిగా లేని భూభాగం. పైగా మైలవరం, నూజివీడు నియోజకవర్గాల మధ్యనున్న ఏరియా. పోలీసులు కార్తిక పౌర్ణమి బందోబస్తులో ఉన్నారనుకున్నారేమో.. ఈ క్రమంలో ఓ ప్రాంతాన్ని ఎంచుకున్న జూద నిర్వాహకులు, చరవాణుల ద్వారా జూదగాళ్లకు సమాచారమిస్తున్నారు. గంట వ్యవధిలో వందలాది మంది పోగవుతూ పొద్దుపోయే వరకు చిత్తులాట సాగిస్తున్నారు. ఇదంతా పోలీసులకు తెలిసిపోయింది.. గుట్టుచప్పుడు కాకుండా మెరుపుదాడి చేశారు. కొందరు పరారయ్యారు. చివరికి 9 మందిని, 49 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని మైలవరం తరలించారు. ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల సరిహద్దున గల పోరాటనగర్ అటవీ ప్రాంతంలో గురువారం చోటుచేసుకున్న ఈ సంఘటన ఇది.

గురువారం పోరాటనగర్‌లో పోలీసులకు దొరికిన జూదరులు

ప్రజాప్రతినిధుల పేర్లు చెబుతూ..

కూటమి ప్రభుత్వంలో సద్దుమణిగిన జూదశిబిరాలు ఉనికి తిరిగి పురుడు పోసుకుంటోంది. జూద శిబిరాల నిర్వహణలో ఆరితేరిన వ్యక్తులు, సరిహద్దులను ఎంచుకుని చెలరేగిపోతున్నారు. సాగినంతసేపు దర్జాగా, ఎవరైనా దాడికి వస్తే.. మాకు వాళ్లు.. వీళ్లు తెలుసంటూ.. పక్క ప్రాంత ప్రజాప్రతినిధుల పేర్లతో బుకాయిస్తున్నారు. గురువారం మైలవరం మండలంలో ఇదే జరిగింది. మండలంలోని పోరాటనగర్, ఏలూరు జిల్లా నూజివీడు మండలంలోని సుంకొల్లు మధ్య ఉన్న ప్రాంతంలో శిబిరంపై మైలవరం పోలీసులు దాడి చేయగా, పెద్ద ఎత్తున వాహనాలు పట్టుబడ్డాయి. అయితే నిర్వాహకులు నూజివీడు మండలానికి చెందిన వ్యక్తులు కావడంతో, శిబిర ప్రాంతం మా పరిధిలోదే, మీరెవరంటూ పోలీసులను బుకాయించి, ఆ ప్రాంత ప్రజాప్రతినిధుల పేర్లను ఉటంకించారని వినికిడి. వారి బెదిరింపులకు వెరవక, దొరికినోళ్లను పట్టుకొని మైలవరంలో కేసు నమోదు చేశారు. అదే రోజు రెడ్డిగూడెం మండలం నాగులూరులో పోలీసులు నిర్వహించిన దాడిలో 'అంతకుమించి' చందంగా దాదాపు రూ.3 లక్షలకు పైగా నగదు స్వాధీనం చేసుకున్నారు.

ప్రవేశానికి రూ.500..

ప్రత్యేక జూద శిబిరాల్లో ప్రవేశానికి, ప్రవేశ రుసుం ఒక్కొక్కరికి రూ.500లుగా నిర్ణయిస్తున్నారు. నిత్యం 80 నుంచి 100 వరకు ఆటకు వెళ్తున్నారని సమాచారం. ఇదే తరహాలో సరిహద్దులను ఎంపిక చేసుకుని, అవసరాన్ని బట్టి ప్రాంతాలను మారుస్తున్నారు. ఉదయం నుంచి చిత్తులాట, మధ్యాహ్నం తర్వాత జూదం సాగుతూ.. వందల మంది బలవుతున్నారు.

అనుమతులు లేవు

జూద నిర్వాహకులకు పోలీసుల నుంచి ఎటువంటి అనుమతులు ఉండవు. అటువంటి ప్రచారాన్ని నమ్మి వెళ్తే చట్టపరంగా శిక్ష తప్పదు. జూదశిబిరాలపై పూర్తిస్థాయిలో నిఘా పెట్టాం. - కె.సుధాకర్, మైలవరం ఎస్సై

ఎస్సైల బాధ్యతల స్వీకరణ

గంపలగూడెం, న్యూస్‌టుడే: గంపలగూడెం ఠాణాకు నూతన ఎస్సైగా నియమితులైన గుడివాడ అనిల్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలోని సూర్యారావుపేట నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. పోలీస్‌స్టేషన్ సిబ్బంది అనిల్‌కు స్వాగతం పలికారు.

అనిల్

ఎ.కొండూరు: ఎ.కొండూరు పోలీస్‌స్టేషన్‌కు నూతన ఎస్సైగా నియమితులైన జి.మహాలక్ష్మి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నున్న క్రైం ఎస్సైగా పని చేస్తూ ఇక్కడకు బదిలీపై వచ్చారు. నున్న సిబ్బంది స్వాగతం పలికారు.

మహాలక్ష్మి

కిడ్నీ వ్యాధి బాధితులకు ఆరోగ్య పరీక్షలు

ఎ.కొండూరు పీహెచ్‌సీలో కిడ్నీ వ్యాధిపై పరీక్షలు చేస్తున్న డాక్టర్ సంత

ఎ.కొండూరు, న్యూస్‌టుడే: కలెక్టర్ జి.లక్ష్మీశ ఆదేశాలతో శుక్రవారం ఎ.కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మూత్రపిండాల వ్యాధి బాధితులకు ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించారు. విజయవాడకు చెందిన ఓ కార్పొరేట్ ఆస్పత్రి నెఫ్రాలజిస్ట్ డాక్టర్ సంత పాల్గొని మండల పరిధిలోని పలు తండాలకు చెందిన 50 మందికి కిడ్నీ వ్యాధికి సంబంధించిన ఆరోగ్య పరీక్షలు చేశారు. వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వీహెచ్‌సీలో నిర్ధారణ పరీక్షలకు సిఫార్సు చేశారు. ఎ.కొండూరు, తిరువూరు, రెడ్డిగూడెం మండలాల పరిధిలో కూడా వ్యాధి బాధితులు ఉన్నట్లు గుర్తించారు. శిబిరంలో పాల్గొన్న వారికి తెదేపా నాయకుడు జి.కృష్ణారెడ్డి భోజన సదుపాయం కల్పించారు.

ఇకపై ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్

గంపలగూడెం, తిరువూరు, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి లోకేశ్ ఆదేశాల మేరకు తిరువూరు నియోజకవర్గంలో ఇకపై ప్రతి శుక్రవారం క్రమం తప్పకుండా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తామని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం తిరువూరులో ఆయన ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అధికారులతో కలిసి ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజలతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు కూడా పాల్గొని పలు సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు, అధికారులకు 244 వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన అనేక రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని కూటమి ప్రభుత్వానికి అభ్యర్థనలు చేశారన్నారు. గృహ, రహదారుల నిర్మాణాలు, తాగునీరు, శ్మశానవాటికలు సదుపాయం కల్పించాలని ప్రజలు కోరారన్నారు. తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ఆయా శాఖలకు పంపించి సత్వరమే పరిష్కరించాలని అధికారులను కోరతానన్నారు. ఇకపై ఒక్కో శుక్రవారం ఒక్కో మండలంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తామని చెప్పారు. వచ్చే వారం గంపలగూడెంలో ఉంటుందన్నారు. పురపాలిక ఛైర్‌పర్సన్ కె.నిర్మల, కమిషనర్ కె.మనోజ, తహసీల్దార్లు రాజకుమారి, లక్ష్మీకల్యాణి, నాగమణి, ఎంపీడీవో రవిబాబు, చిన్నరాట్నాలు .

విద్యార్థిని సమస్యను ఆలకిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

త్వరితగతిన ప్రజల సమస్యలు పరిష్కరించాలి

మైలవరం, న్యూస్‌టుడే: 'సార్ మాకు ఇల్లు లేక అద్దె ఇంట్లో ఉంటున్నాం. స్థలమిస్తే ఇల్లు కట్టుకుంటాం..' కొందరు మహిళల వినతి. 'ఎప్పటి నుంచో నివాసం ఉంటున్నా, స్థలానికి పట్టా ఇవ్వడంలేదండి..' మరో బాధితుడి ఫిర్యాదు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ నిర్వహించిన ప్రజాదర్బార్ ఇలాంటి ఫిర్యాదులకు వేదికగా నిలిచింది. ఉదయం 10 గంటల తర్వాత ఆయనే స్వయంగా అర్జీల స్వీకరణ ప్రారంభించగా 190 దరఖాస్తులు వచ్చాయి. అందులో సుమారు 50 మంది వరకు ఇళ్ల స్థలాల కోసం విజ్ఞప్తి చేయగా, కొందరు పొలాలకు దారులు, పట్టాల కోసం వినతులు అందించారు. పింఛన్ల కోసం ఫిర్యాదు చేసిన వారి వివరాలపై ఆరా తీసి సాధ్యాసాధ్యాలను వెంటనే తెల్పాలని, త్వరితగతిన సమస్య తీర్చేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా నివేశన స్థలాల పంపిణీ త్వరలో ప్రారంభించే అవకాశం ఉందని, ఆ సమయంలో అర్హులందరికీ న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. నిధుల విడుదలతో ముడిపడిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ అబ్దుల్ దరియా, ఎంపీడీవో అనురాధ, సీఐ చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌లో 190 అర్జీలు

పింఛను రావడంలేదని చెప్పిన మహిళ వివరాలు అడుగుతున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

రాష్ట్ర స్థాయి ఆటల పోటీలకు ఎంపిక

గంపలగూడెం, తిరువూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి ఆటల పోటీలకు తిరువూరు బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు బాలికలు ఎంపికైనట్లు వ్యాయామోపాధ్యాయులు గుడివాడ సుకన్య, బొలగని జయలక్ష్మి శుక్రవారం తెలిపారు. కృష్ణా జిల్లా గూడూరు ఉన్నత పాఠశాలలో పోటీల్లో బేస్‌బాల్‌లో అండర్-14లో కె.నాగలక్ష్మి, జె.గౌతమి, అండర్-17లో ఎం.చరిష్మా, జి.గీతాభవిష్య, సాఫ్ట్‌బాల్‌లో అండర్-14లో కె.లాస్య, అండర్-17లో ఎం.మయూరి సత్తాచాటారు. జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. హెచ్ఎం ఎమ్.ఎస్.ఎన్.రాజు, ఉపాధ్యాయులు సదరు బాలికలను అభినందించారు.

బాలికలతో వ్యాయామోపాధ్యాయులు

'పెట్టుబడులు అడ్డుకునేందుకు జగన్ కుట్రలు'

గొల్లపూడి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పెట్టుబడులను అడ్డుకునేందుకు జగన్ విద్వేషపూరిత కుట్రలు చేస్తున్నారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆరోపించారు. గొల్లపూడిలోని కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ..రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవాలనే ఉద్దేశంతో కుట్ర రాజకీయాలను జగన్ నడిపిస్తున్నారని విమర్శించారు. దేశ, విదేశాల నుంచి పెట్టుబడిదారులు ఏపీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆసక్తి కనబరుస్తుంటే, జగన్ మాత్రం ద్వేషపూరిత వ్యాఖ్యలతో రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వైకాపా ఐదేళ్ల కాలంలో అవినీతి, మత్తుపదార్థాలు, నాసిరకం మద్యం విచ్చలవిడిగా తయారు చేసి రూ.వేల కోట్లు దోచుకున్నారని పేర్కొన్నారు.

తొలగిస్తే విద్యార్థులను కాపాడినట్లే

స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల దగ్గర ఎండిన చెట్టు కొమ్మలు ప్రమాదకరంగా మారాయి. ప్రహరీ పక్కన ఉన్న ఈ కొమ్మలు తారురోడ్డువైపు వాలి ఉన్నాయి. నిత్యం రద్దీగా ఉండే విజయవాడ వయా రెడ్డిగూడెం విస్సన్నపేట ఆర్‌అండ్‌బీ మార్గంలో పొరపాటున పడితే ప్రమాదాలు తప్పవని వాహన చోదకులు వాపోతున్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు తిరుగుతూ ఉంటారని త్వరితగతిన తొలగించాలని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, రెడ్డిగూడెం**

రెడ్డిగూడెం జిల్లా పరిషత్తు ప్రహరి పక్కన ప్రమాదకరంగా ఎండిన చెట్టు కొమ్మలు

గుంతలు.. తప్పని పాట్లు

మండలంలోని నరసాపురం నుంచి చిన్నంపేట వెళ్లే రహదారిపై గోతులు ఏర్పడి ఆ గుంతల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉందని వాహనదారులు, ప్రయాణికులు, బాటసారులు వాపోతున్నారు. రాత్రుళ్లు గుంతలు కనిపించకపోవడంతో పలు ప్రమాదాలకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికితోడు వాటి నుంచి దోమలు వృద్ధి చెంది అల్లాడిస్తున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రహదారి మరమ్మతులు చేపట్టి సమస్య తీర్చాలని విజ్ఞప్తి చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, విస్సన్నపేట**

గుంపులుగా తిరిగేస్తాం.. కరిచేస్తాం

ఇబ్రహీంపట్నం గ్రామీణ మండలంలోని పది గ్రామ పంచాయతీల్లో వీధి కుక్కల సంతతి రోజురోజుకు పెరుగుతోంది. చిన్నారులు, మహిళలు, వృద్ధులపై ఎగబడి కరుస్తున్నాయి. కుక్కకాట్లతో సగటున గ్రామానికి ఐదు మంది చొప్పున ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. కొటికలపూడిలో వీధి కుక్కల దాడితో మూడు లేగదూడలు మృతిచెందాయి. మూలపాడు పశువైద్యశాలలో ప్రత్యేక శిబిరం నిర్వహించి కుక్కకాట్లకు గురైన పశువులకు యాంటీ రేబీస్ టీకాలు వేశారంటే సమస్య తీవ్రత తెలుస్తోంది. వాటిని పట్టుకుని అటవీ ప్రాంతంలో వదిలిపెట్టేలా చర్యలు తీసుకుంటామని ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులు చెబుతున్నారు. **- న్యూస్‌టుడే, ఇబ్రహీంపట్నం గ్రామీణం**

కొటికలపూడిలో ఓ వీధిలో ఇలా

బాగుచేస్తే మీరు.. అవస్థలు తీరు..

ఆత్కూరు గ్రామ శివారు సావరాల చెరువుకు చేరుకునే డొంక రోడ్డు పిచ్చి మొక్కలు, ముళ్లపొదలతో దర్శనమిస్తోంది. ప్రధాన రహదారి నుంచి కిలోమీటర్ మేర ఉన్న డొంకరోడ్డుపై నిత్యం రైతులు, కూలీలు తమ పొలాలకు వ్యవసాయ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తుంటారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డంతా కంప చెట్లు, పిచ్చి మొక్కలు పెరిగి పోయి విష పురుగులు, పాములు సంచరిస్తున్నాయని రైతులు భయాందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు జంగిల్ క్లియరెన్స్ చేపట్టి గ్రావెల్‌తో అభివృద్ధి చేయాలని కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, జి.కొండూరు**

ధ్రువపత్రాల అందజేత

మైలవరం, న్యూస్‌టుడే: లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండ్రోజుల పాటు నిర్వహించిన భూసార పరీక్షలపై కార్యశాల శుక్రవారం ముగిసింది. పరీక్షలకు సంబంధించి ఏరీస్ ఆగ్రో సంస్థ ప్రతినిధులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. వాటి ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. ఆయా అంశాలపై విద్యార్థులకు పరీక్ష నిర్వహించి అనంతరం ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఇల్లా రవి, రసాయనశాస్త్ర, బోటనీ విభాగాధిపతులు ఫణికుమార్, రాముడు, అధ్యాపకులు ఏరీస్ సంస్థ ఆర్ఎం అశోక్, ఆర్అండ్‌డీ రాధిక తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో ప్రిన్సిపల్, అధ్యాపకులు, సంస్థ ప్రతినిధులు

నవధాన్యాలతో భూసారం పెరుగుదల

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: రంగాపురం రైతు సేవా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో రైతులకు నవధాన్యాల కిట్లను ఏవో డి.శ్రీనివాసరావు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వరికోతల తర్వాత నవధాన్యాలు చల్లడం వల్ల భూమిలో జీవం ఉంటుందన్నారు. ఎకరానికి 12 కేజీల నవధాన్యాలు రబీలో వేసుకొని 45 రోజులు తర్వాత పశువులకు మేతగా వాడుకోవచ్చని, అనంతరం భూమిలో దున్నేయవచ్చని సూచించారు. ఇలా చేయడం వల్ల భూసారం పెరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం సిబ్బంది భూపతి, మహేష్‌రెడ్డి, రాణి తదితరులు పాల్గొన్నారు.

నవధాన్యాల కిట్లతో రైతులు

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: వ్యక్తిగత మరుగుదొడ్లు లేనివారిని గుర్తించి.. నిర్మించుకునేలా చూడాలని ఎంపీడీవో టి.కె.వి.రమణ తెలిపారు. శుక్రవారం రెడ్డిగూడెం మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో చెత్త సేకరణకు పంచాయతీ సిబ్బంది వస్తున్నారా లేదా.. అని ఆరాతీశారు. వెలుగు ఏపీఎం బి.రామకృష్ణ మాట్లాడుతూ..సంఘాలు సమావేశాలు నిర్వహించి ఆర్థిక సంవత్సరంలో జరిగిన లావాదేవీలను సభ్యులకు తెలియజేయాలని, నూతన పాలకవర్గ సభ్యులను ఎన్నుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్త్రీనిధి ఏజీఎం నాగబాబు, మండల సమాఖ్య అధ్యక్షురాలు కె.శిరీష, కార్యదర్శి ఎన్.సీతామహాలక్ష్మి, కోశాధికారి ఎన్.సుజాత, ఎంఎస్ ఉపాధ్యక్షురాలు కె.లక్ష్మి, సీసీలు పాల్గొన్నారు.

వివాహిత బలవన్మరణం

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: వివాహిత బలవన్మరణానికి చరవాణియే కారణమా..? అవును అంటున్నాయి వెలుగులోకి వచ్చిన సంఘటనలు. ఇందుకు సంబంధించి సేకరించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇబ్రహీంపట్నానికి చెందిన ఎం.జ్యోతి(36)కి అదే గ్రామానికి చెందిన సాయికుమార్‌తో ఎనిమిదేళ్ల కిందట వివాహమైంది. ఇతను పురపాలిక పారిశుద్ధ్య వాహన డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు. చరవాణి విషయంలో కొంతకాలంగా భార్యాభర్తలకు చిన్నపాటి వివాదాలు జరుగుతున్నాయి. ఆ క్రమంలోనే శుక్రవారం ఇద్దరు పిల్లలను గుంటుపల్లిలోని బంధువుల ఇంట్లో జ్యోతి వెళ్లిపోయింది. అనంతరం రాయనపాడు ఖాళీ ప్లాట్లలో ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని బలవన్మరణానికి పాల్పడి అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకొన్న పోలీసులు కేసు నమోదు చేసి పరీక్షల నిమిత్తం మృతదేహాన్ని విజయవాడ ఆసుపత్రికి తరలించారు.

విద్యార్థులకు సౌకర్యాలు కల్పించండి

విస్సన్నపేట, న్యూస్‌టుడే: వచ్చే మార్చిలో జరుగనున్న పదో తరగతి పరీక్షల దృష్ట్యా విస్సన్నపేట మండలంలోని అన్ని పరీక్ష కేంద్రాలను జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ సంచాలకులు ఎస్ రాంబాబు, ఏఎస్‌వో శంకర్, మండల విద్యాశాఖాధికారి ఈ సుధాకర్ శుక్రవారం తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్‌లకు సూచించారు. కార్యక్రమంలో అధికారులతో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

భావనమ్మకు బోనాల సమర్పణ

కొండపల్లి, న్యూస్‌టుడే: కొండపల్లి రైల్వేస్టేషన్ సెంటర్ సమీపంలో ఉన్న భావనమ్మ అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా శాలివాహన బజార్‌కు చెందిన మహిళలు పసుపు, కుంకుమ, సారెను అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా అంకసేవను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బోనాలతో మహిళలు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

చింతలనర్వ(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని చింతలనర్వకు చెందిన మోదుగు శ్రీను ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అతని కుటుంబానికి శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు రూ.50వేలు ఆర్థికసాయం అందించారు. శుక్రవారం ఎమ్మెల్యే పంపించిన నగదును స్థానిక తెదేపా నాయకులు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎమ్మెల్యేకి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

నగదు అందిస్తున్న తెదేపా నాయకులు

స్వాతంత్ర్య స్ఫూర్తి 'వందేమాతరం'

న్యూస్‌టుడే, బృందం: వందేమాతరం గేయానికి 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా పరిశ్రమలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో శుక్రవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉద్యోగులు సామూహికంగా వందేమాతర గేయాన్ని ఆలపించారు. గంపలగూడెం మండలం తోటమూలలో గీతాంజలి విద్యార్థులు 150 మీటర్ల పొడవైన త్రివర్ణ పతాకంతో ప్రదర్శన చేశారు. ✦ మైలవరంలోని ర.భ. కార్యాలయంలో ఉద్యోగులు, ఎల్బీఆర్‌సీఈ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ ఆధ్వర్యంలో గీతాలాపన చేశారు. ✦ ఎన్టీటీపీఎస్‌లో ముఖ్య ఇంజినీర్ శివరామాంజనేయులు వందేమాతరం గీతం ఏర్పడడానికి కారణాలు, రచించిన విధానం, ఈ గీతాన్ని ఆలపించిన మహనీయుల గురించి వివరించారు.

గంపలగూడెం: తోటమూలలో

విస్సన్నపేట: గౌరంపాలెం చిన్నారుల ప్రదర్శన

కొండపల్లి బాలికల పాఠశాలలో ప్రతిజ్ఞ

మూలపాడు పాఠశాలలో భారతదేశం ఆకారం

తిరువూరు: గేయం ఆలపిస్తున్న ఆరోగ్యశాఖ సిబ్బంది

రీసర్వే పారదర్శకంగా నిర్వహించాలి

విస్సన్నపేట: భూముల రీసర్వేను పారదర్శకంగా నిర్వహించాలని ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల ఎ.డి మోహన్, డి.ఐ.ఓ.ఎస్ సారంగపాణి సర్వేయర్లకు, సిబ్బందికి సూచించారు. తాతకుంట్లలో జరుగుతున్న భూముల సర్వేను శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్యాలయంలో కంప్యూటర్‌లో నిక్షిప్తం చేసిన రికార్డులను తనిఖీ చేశారు.

వార్డు సచివాలయం సేవలపై శిక్షణ

తిరువూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృత్తి విద్యా కోర్సులు, సీఎస్ఈ అభ్యసిస్తున్న ఇంటర్ విద్యార్థులకు శుక్రవారం స్థానిక 8వ వార్డు సచివాలయంలో ఆన్‌జాబ్ కోసం ప్రత్యేక శిక్షణ తరగతి నిర్వహించారు. సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందించే సేవలపై అవగాహన కల్పించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

తిరువూరు టౌన్ న్యూస్‌టుడే: తిరువూరు మండల శాఖ యూటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై ఎన్నికల్లో పాల్గొన్నారు.

నిందితుల ఆస్తులు జప్తు చేయాలి

గంపలగూడెం, తిరువూరు: కల్తీ మద్యం కేసులో సూత్రధారి మాజీ మంత్రి జోగి రమేష్‌తో పాటు నిందితులుగా ఉన్న ఆయన బినామీలను జైలుకు పంపించడంతో పాటు వారి ఆస్తులను కూడా జప్తు చేయాలని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం తిరువూరులో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. కల్తీ మద్యం తయారీని ఎన్డీయే పాలనలో కూడా అమలు చేసి అబాసుపాలు చేయడానికి కుట్రపన్నారని ఆరోపించారు.

(c) eenadu

నందిగామ

• నందిగామ • జగ్గయ్యపేట

క్యాన్సర్‌పై మహిళలకు అవగాహన

మాట్లాడుతున్న సీహెచ్‌వో వర్షిణి, చిత్రంలో ఆరోగ్య కార్యకర్తలు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని మాగల్లు విలేజ్ క్లినిక్ భవనంలో శుక్రవారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం నిర్వహించారు. సీహెచ్‌వో వర్షిణి మహిళలకు నోటి, గర్భాశయముఖం ద్వారా వ్యాపించే క్యాన్సర్ గురించి అవగాహన కల్పించి జాగ్రత్తలు చెప్పారు. పొగాకు ఉత్పత్తులు వాడొద్దని చెప్పారు. ఆరోగ్య కార్యకర్త నరేంద్ర పాపాయి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

శివాలయానికి పాలకమండలి నియామకం

నందిగామ గ్రామీణం: మండలంలోని దాములూరు శివారు కూడలి పార్వతీ సమేత సంగమేశ్వరస్వామి దేవాలయానికి పాలక మండలిని నియమిస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీ సభ్యులుగా గింజుపల్లి శ్రీనివాసరావు, దీవి రోజారాణి, చింతపల్లి శివరామకృష్ణ, పి.సంధ్య, దేవభక్తుని కమల, నాగలవంచ లక్ష్మి, వి.నరసింహారావు, కె.రాజేశ్వరి, జి.మంగపతిని నియమించారు. త్వరలో కమిటీ సభ్యులు సమావేశమై ఛైర్మన్‌ను ఎన్నుకుంటారు.

పెసలు కొనాలని వినతి

కంచికచర్ల, న్యూస్‌టుడే : పెసలు పంట చేతికొచ్చి మూడు నెలలు దాటిందని, పంట కొనేలా చర్యలు తీసుకోవాలని రైతులు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యకు విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడానికి వచ్చిన ఆమెను కలిసి రైతులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. స్థానిక అధికారులతో మాట్లాడిన సౌమ్య అనంతరం మార్క్‌ఫెడ్ అధికారులకు సమస్య తీవ్రతను ఫోన్‌లో వివరించారు. వెంటనే పెసలు కొనాలని సూచించారు.

ప్రతిభ చాటిన విద్యార్థులకు సన్మానం

మాగల్లు (నందిగామ గ్రామీణం), న్యూస్‌టుడే : రాష్ట్రస్థాయి కళాఉత్సవ్ పోటీల్లో వాయిద్య పరికరాల విభాగంలో మండలంలోని మాగల్లు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు, అన్నదమ్ములు పాలపాటి ఉదయకిరణ్, బాలాజీ క్లారినెట్ వాయిద్యంలో రెండో స్థానంలో నిలిచారు. వీరికి పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడు ఎం.శ్రీనివాస్ రూ.2500 ప్రోత్సాహకం అందజేశారు. వైకాపా నాయకుడు కొమ్మినేని రవిశంకర్, ప్రధానోపాధ్యాయిని మాధవీలత సన్మానించారు.

రేపు తిరుపతమ్మ అమ్మవారికి ఫలాలతో అలంకరణ

పెనుగంచిప్రోలు: కార్తిక మాసం సందర్భంగా పెనుగంచిప్రోలులోని శ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారికి ఆదివారం ఫలాలతో అలంకరణ చేయనున్నట్లు ఆలయ ఈవో కిషోర్‌కుమార్ తెలిపారు. ఆసక్తి ఉన్న భక్తులు శనివారం మధ్యాహ్నం రెండు గంటలు కల్లా ఆలయంలో ఫలాలు సమర్పించాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

స్పందనకు వందనం

✦ పెద్దాపురం ఎస్సీకాలనీలో వీధి దీపాలు వెలగడం లేదని స్థానికుడు సురేష్ 'ఈనాడు- మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా పంచాయతీ కార్యదర్శి రవికుమార్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన సిబ్బందిని పంపి మరమ్మతులు చేయించారు. ✦ అల్లూరు గిలకల బావి సమీపంలో తాగునీరు రావడం లేదని స్థానికులు 'మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా పంచాయతీ కార్యదర్శి అజయ్ కుమార్‌కు తెలిపారు. ఆయన సిబ్బందిని పంపి పగిలిన పైపులైనుకు మరమ్మతులు చేయించారు. ✦ అల్లూరులో దోమలు ఎక్కువగా ఉన్నాయని స్థానికులు పంచాయతీ కార్యదర్శి అజయ్‌కుమార్‌కి ఫిర్యాదు చేశారు. ఆయన సిబ్బందిని పంపి గ్రామం అంతటా దోమల మందు పిచికారీ చేయించారు. **- న్యూస్‌టుడే, వీరులపాడు**

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

నందిగామ గ్రామీణం: మండలంలోని తొర్రగుడిపాడు 33/11 కేవీ విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలోని గ్రామాల్లో ఈనెల 8న ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని రూరల్ విద్యుత్తు ఏఈ పూర్ణచంద్రరావు శుక్రవారం తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు. మాగల్లు, పల్లగిరి, కమ్మవారిపాలెం, రాఘవాపురం, రుద్రవరం, గోళ్లమూడి, కొండూరు, జొన్నలగడ్డ, కొణతమాత్మకూరు తదితర గ్రామాలకు సరఫరా ఉండదని చెప్పారు.

అనాలోచితం.. నిరుపయోగం

■ ప్రధాన కూడళ్లకు దూరంగా మరుగుదొడ్ల నిర్మాణం ■ వినియోగంలో లేక నిధులు వృథా

నందిగామ, న్యూస్‌టుడే

గత వైకాపా ప్రభుత్వంలో నందిగామలో మున్సిపల్ నిధులతో నిర్మించిన ప్రజా మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉన్నాయి. స్థానిక రైతుబజారు, రామన్నపేట బస్టాండ్ వద్ద నమ్మా టైప్ మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. ఒక్కో యూనిట్‌కి రూ. 13 లక్షలు పురపాలక సంఘం ఖర్చు చేసింది. అయినా మూడేళ్లుగా ఇవి వినియోగంలోకి రాలేదు. ఇవి ప్రజల అవసరాలకు తగినట్లుగా లేకపోవటంతో ప్రయోజనం లేకుండా పోయింది. ☛ పురపాలక సంఘ పరిధిలో స్థానిక గాంధీ సెంటర్‌లో మాత్రమే సులభ్ కాంప్లెక్స్ ఉంది. ప్రైవేట్ నిర్వహణలో పదేళ్ల నుంచి ఇది వినియోగంలో ఉంది. పట్టణ జనాభా 50 వేలకు పైగా ఉంది. అదే విధంగా ప్రతిరోజు వందల గ్రామాల నుంచి పనులపై నందిగామకు వేలాది మంది వచ్చి పోతుంటారు. వీరు మల, మూత్ర విసర్జనకు ఇబ్బంది పడుతున్నారు. మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. గత ప్రభుత్వంలో అనాలోచితంగా అవసరం లేని చోట వీటిని నిర్మించారనే విమర్శలు వచ్చాయి. తొలుత స్థానిక తితిదే కల్యాణ మండపం గోడ పక్కన ఏర్పాటు చేయటంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో అక్కడ తొలగించి స్థానిక రైతుబజారు వద్ద ఏర్పాటు చేశారు. ☛ రామన్నపేట బస్టాండ్ వద్ద ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వెళ్లే రోడ్డులో చిన్న సందులో మరొకటి ఏర్పాటు చేశారు. ఇవి ప్రధాన కూడళ్లకు సమీపంలో లేక ఎవరికీ అందుబాటులో ఉండట్లేదు. దీంతో పాటు నిర్వహణ లోపంతో ప్రారంభించిన కొద్ది రోజులకే మూతపడ్డాయి. సరైన నీటి సౌకర్యం లేకపోవటం, ఇరుకుగా ఉండటం వల్ల అసౌకర్యంగా ఉన్నాయి. దీంతో వాటి వైపు జనం వెళ్లలేదు. వీటిని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేయాల్సి ఉంది. అదే విధంగా నిర్వహణ బాధ్యత ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తే శుభ్రంగా ఉంటాయని ప్రజలు తెలిపారు. ఈ మేరకు మున్సిపల్ పాలకులు, అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రామన్నపేట బస్టాప్ వద్ద వృథాగా..

మొబైల్ టాయిలెట్‌గా మార్పు

రామన్నపేట బస్టాండ్ వద్ద ఉన్న మరుగుదొడ్లు తొలగించాలని నిర్ణయించారు. దీన్ని మొబైల్ టాయిలెట్‌గా మార్పు చేస్తాం. అనంతరం ఎక్కడైనా శుభకార్యాలు, సమావేశాలు ఉంటే అక్కడి తీసుకెళ్లేలా చర్యలు తీసుకుంటాం. రైతుబజారు వద్ద మరుగుదొడ్లు అందుబాటులో ఉండేలా చూస్తాం.

-ఫణి శ్రీనివాసరావు, ఏఈ, నందిగామ

రైతులకు బాసటగా కూటమి ప్రభుత్వం

కంచికచర్ల: పత్తిలో తేమ శాతాన్ని పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య

కంచికచర్ల, నందిగామ, న్యూస్‌టుడే : అధిక వర్షాలు, మొంథా తుపానుతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, బాధిత రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య అన్నారు. కంచికచర్ల, నందిగామ వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో శుక్రవారం సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. వర్షాలతో పత్తి నాణ్యత దెబ్బతిందని, రైతుల వద్ద ఉన్న పత్తిని పూర్తిగా కొనాలని రైతులు ఆమెకు విజ్ఞప్తి చేశారు. దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం బాసటగా నిలుస్తుందని ఆమె హామీ ఇచ్చారు. కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ కోగంటి బాబు, వైస్ ఛైర్మన్ తోట రవి బాబు, మార్కెటింగ్ యార్డు అధికారులు, సీసీఐ ప్రతినిధులు, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పలు సమస్యలపై వినతులు స్వీకరించారు. ✦ నందిగామలో మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు రాజబాబు, సీసీఐ కొనుగోలుదారు బాలనరసింహ నాయక్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, సొసైటీ అధ్యక్షుడు వాసిరెడ్డి ప్రసాద్, తెదేపా మండల అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి, నాయకులు కొండూరు వెంకటరమణ పాల్గొన్నారు.

చేయి కలిపారు.. గండి పూడ్చారు

మండలంలోని పాతకంచల చెరువు కాలువగండిని శుక్రవారం రైతులు పూడ్చారు. నాలుగు మాసాల క్రితం నల్లవాగు వరదకు చెరువు కాలువకు గండిపడి 200 ఎకరాల వరిపంట మీదుగా నీరు ప్రవహిస్తున్నాయి. ఈ నీరు పాతకంచల-కొత్తకంచల ఆర్‌అండ్‌బీ రహదారి మీదుగా ప్రవహిస్తూ రాకపోకలకు అంతరాయంగా మారింది. పొలాలు ముంపునకు గురై పంటనష్టం ఏర్పడింది. దీంతో బాధిత రైతులు రూ.12 వేల విరాళాలు సేకరించి యంత్ర సాయంతో కాలువకు పడిన గండిని పూడ్చారు. జనసేన నాయకుడు చలమల పురుషోత్తం బాబు పర్యవేక్షించారు. - న్యూస్‌టుడే, నందిగామ గ్రామీణం

గండిని యంత్రంతో పూడ్చేస్తూ..

రామలింగేశ్వర స్వామి భూముల ఆక్రమణలపై సర్వే

నందిగామ, న్యూస్‌టుడే : స్థానిక రామలింగేశ్వర స్వామి ఆలయ భూముల్లో అక్రమ కట్టడాలు, ఆక్రమణలపై కోర్టు ఆదేశాల మేరకు అధికారులు ప్రత్యేకంగా సర్వే చేశారు. స్థానిక హైవే బైపాస్ రోడ్డులో చందాపురం రోడ్డు వద్ద ఆలయానికి సర్వే నంబరు 822 లో భూములు ఉన్నాయి. దీనిలో కొంతభూమిని ఆక్రమించి కొందరు అక్రమ నిర్మాణాలు చేశారని ఆలయ అధికారులు, ఛైర్మన్ హైకోర్టును ఆశ్రయించారు. నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని ఆదేశించినా ఖాతరు చేయలేదు. దీనిపై అధికారులు మళ్లీ కోర్టును ఆశ్రయించటంతో ప్రత్యేక కమిటీతో సర్వే చేయించాలని ఆదేశించింది. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ ఆదేశాలు జారీ చేశారు. స్థానిక ఆర్డీవో కె.బాలకృష్ణ ఆధ్వర్యంలో డివిజనల్ సర్వేయర్ బసవరావు, తహసీల్దారు నూతక్కి సురేష్‌బాబు, పట్టణ సర్వేయర్ విశ్వనాథం ఆలయ భూములపై పోలీస్ బందోబస్తుతో వెళ్లి సర్వే చేశారు. నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని అధికారులు వెల్లడించారు.

భూమి సర్వే చేస్తున్న డివిజనల్ సర్వేయర్ బసవరావు

వరద నీరు తొలగింపు

నందిగామ, న్యూస్‌టుడే: స్థానిక 18వ వార్డు పరిధిలోని ఉమా కాలనీ పక్కనున్న క్వారీ గుంతలో భారీగా వరద, మురుగు నీటిని తొలగించారు. నీరు నిల్వ ఉండటం వల్ల స్థానికులు దోమలు, దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించారు. శుక్రవారం నీటిని తొలగించగా ఛైర్‌పర్సన్, ఏఈ ఫణి శ్రీనివాసరావు పరిశీలించారు. వార్డు కౌన్సిలర్ బండారు గంగమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక పదో వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య పనులను ఛైర్‌పర్సన్ పరిశీలించారు.

పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ కృష్ణకుమారి

ఆలయ పాలకవర్గాలు సేవకులుగా పనిచేయాలి

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: దేవాలయాల పాలకవర్గాలు తమ పదవులను అధికారంగా కాక బాధ్యతాయుతమైన సేవకులుగా భావించాలని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య సూచించారు. చంద్రమౌళీశ్వరాలయం ఛైర్మన్‌గా నియమితులైన మహంకాళి జయప్రకాష్ సహ పాలకవర్గ సభ్యులుగా గుండామోహన్ బాబు, బసవోజు యశోద పారేపల్లి గురుప్రసాద్, మల్లెల కనకరాజు, అనపర్తి పద్మావతి, పునుగుపాటి తిరుపతమ్మ, మేడూరి పద్మావతి శుక్రవారం ప్రమాణ స్వీకారం చేయగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎక్స్‌అఫీషియో సభ్యులుగా ఆలయ అర్చకులు పల్లికూన కేశవప్రసాద్ ప్రమాణస్వీకారం చేశారు. మన్నెశ్రీనివాసరావు, ఆలయ స్థానాచార్యులు పిల్లలమర్రి నాగకృష్ణశర్మ పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే తాతయ్య తదితరులు

ప్రజా సమస్యల పరిష్కారానికి ఆదేశం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: చిల్లకల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జి.నితిన్ అధ్యక్షతన శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, కేడీసీసీబీ ఛైర్మన్ నెట్టెం రఘురాం పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వారి సమస్యలు తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు 95 అర్జీలు అందించారని.. అందులో రెవెన్యూ సమస్యలపై ఎక్కువగా వచ్చినట్లు ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

మా అవస్థలు తీర్చండి సారూ..

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: మండలంలోని ముళ్లపాడు గ్రామంలో డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. గ్రామంలో నాలుగు వేల మంది జనాభా ఉన్నారు. 2600 ఓట్లు ఉన్నాయి. చాలా వరకు సిమెంట్ రోడ్లు నిర్మించారు. కానీ వీటి పక్కన డ్రెయిన్‌లు నిర్మించకపోవడంతో మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. పంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కార్మికులను ఏర్పాటు చేసి కాల్వలను శుభ్రం చేయిస్తున్నారు. డ్రెయిన్‌ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.

శిథిలమైన పశు వైద్యశాల భవనం

మురుగుకాల్వ శుభ్రం చేస్తున్న కార్మికుడు

వీధి కుళాయిలే మంచినీటికి ఆధారం

గ్రామానికి కొల్లికూళ్ల గ్రామంలోని సీపీడబ్ల్యూ పథకం నుంచి తాగునీరు సరఫరా అవుతుంది. ఈ స్కీమ్ నుంచి పది గ్రామాలకు నీటిని అందిస్తున్నారు. ముళ్లపాడు గ్రామంలో కేవలం వీధి కుళాయిలు మాత్రమే ఉన్నాయి. దీనివల్ల వీధుల్లోకి వచ్చి తాగునీరు తీసుకెళ్లాల్సి వస్తుండడంతో గ్రామస్థులు ఇబ్బంది పడుతున్నారు. ఇంటింటికీ మంచినీటి కుళాయి కనెక్షన్ ఇవ్వాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. గ్రామానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొల్లికూళ్ల నుంచి తాగునీరు వస్తుండడం వల్ల ఇంటింటికీ కుళాయి ఇవ్వడం సాధ్యపడట్లేదు. సమీపంలో ఉన్న పెనుగంచిప్రోలులోని మునేరు వద్ద నుంచి గ్రామానికి ప్రత్యేకంగా రక్షిత మంచినీటి పథకం ఏర్పాటు చేస్తే పూర్తిస్థాయిలో సరఫరా అవుతుంది. దీనికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని గ్రామ సర్పంచి గూడపాటి లావణ్య కోరుతున్నారు.

వ్యయ, ప్రయాసలు తప్పడం లేదు..

గ్రామంలో పశువైద్యశాల భవనం పూర్తిగా శిథిలమైంది. పాత పంచాయతీ కార్యాలయ భవనంలో పశువులకు వైద్యం అందించాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతోపాటు గ్రామం నుంచి పొలాలకు వెళ్లే మూడు ప్రధాన డొంక రోడ్లు అధ్వానంగా ఉండడంతో రైతులు పొలాలకు వెళ్లాలంటే నరకయాతన పడుతున్నారు. పండిన పంట ఇంటికి చేర్చుకోవాలన్నా అనేక వ్యయ ప్రయాసలకు గురి కావాల్సి వస్తోందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉప్పొంగిన దేశభక్తి

ఘనంగా వందేమాతరం 150 వసంతాల వేడుక

పెనుగంచిప్రోలు : జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తున్న డాక్టర్ వాణి

పెనుగంచిప్రోలు : స్వామి పుల్లయ్య బాలికోన్నత పాఠశాలలో ..

నందిగామ వాసవీ మందిరం వద్ద..

న్యూస్‌టుడే, బృందం : వందేమాతరం దేశభక్తి గీతం రచించి 150 వసంతాలైన సందర్భంగా శుక్రవారం పలు పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు సామూహికంగా ఈ గీతాన్ని ఆలపించారు. చందాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 150 ఆకారంలో కూర్చున్నారు.

విజ్ఞాన్ స్కూల్లో భారతదేశం ఆకృతిలో బాలలు

ఎరకలపాడు : వేడుకలో సర్పంచి సాత్విక, ఉపాధ్యాయులు

చందాపురంలో 150 సంఖ్య ఆకారంలో కూర్చున్న జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు

రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయించండి

ప్రభుత్వ విప్ సౌమ్యతో మాట్లాడుతున్న ఆర్‌అండ్‌బీ చీఫ్ ఇంజినీర్ మాధవి సుకన్య

నందిగామ, న్యూస్‌టుడే : నందిగామ నియోజకవర్గంలో ఆర్‌అండ్‌బీ రహదారుల అభివృద్ధికి సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ఆ శాఖ చీఫ్ ఇంజినీర్ మాధవి సుకన్యను కోరారు. శుక్రవారం స్థానిక హైవే బైపాస్ రోడ్డులో అండర్ పాస్ వంతెన వద్ద సీఐని సౌమ్య కలిశారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారులు, అనుసంధాన రహదారులు గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నాయని చెప్పారు. ప్రజా రవాణా, రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకుని నివేదిక ఆధారంగా రోడ్ల నిర్మాణం, మరమ్మతులకు నిధులు కేటాయించాలని కోరారు. దీనిపై సీఐ సానుకూలంగా స్పందించారు. వెంటనే నివేదిక తయారు చేయిస్తామని చెప్పారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, పార్టీ నాయకులు వాసిరెడ్డి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి సైకిల్ అందజేత

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట మండలంలోని శివారు గ్రామమైన త్రిపురవరం నుంచి నిత్యం ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న బలుసుపాడు ఉన్నత పాఠశాలకు రాకపోకలు సాగిస్తున్న గిరిజన విద్యార్థిని ప్రియహాసినికి ఎంఈవో చొరవతో ఉపాధ్యాయులు సైకిల్ అందజేసి సమస్యను తీర్చారు. తన పర్యటనలో భాగంగా ఆ గ్రామానికి వెళ్తున్న ఎంఈవో ఎల్.చిట్టిబాబు గత వారం నడిచి వస్తున్న బాలికను చూసి విషయం అడిగి తెలుసుకున్నారు. వెంటనే తనకు కలిగిన ఆలోచనను ఉపాధ్యాయులు పి.వి.నాగేశ్వరావు, కె.కరుణాకర్, ఎం.శివరాం, సుదానంద్, విన్సెంట్, అశోక్‌కుమార్, బోడేపూడి శ్రీనివాసరావు, పాండులతో పంచుకోగా అంతా కలిసి వెంటనే సైకిల్ కొనుగోలు చేసి శుక్రవారం బాలికకు బహూకరించారు.

సైకిల్ అందుకున్న బాలికతో ఎంఈవో చిట్టిబాబు, ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి ఈత పోటీలకు ఎంపిక

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : నందిగామ కాకతీయ సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఈత పోటీలకు ఎంపికయ్యారు. గతనెల 31న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విజయవాడ ఈడ్పుగల్లులో ఉమ్మడి జిల్లా అండర్- 14, 17 బాల, బాలికల ఈత పోటీలు నిర్వహించారు. వీటిలో పాఠశాల విద్యార్థులు అండర్- 14 విభాగంలో వై.లిఖిత్ ఫ్రీ స్టైల్ 100, 200 మీటర్లు, కె.వినయ్ బ్యాక్‌స్ట్రోక్ 50 మీటర్లు, బటర్ ఫ్లై 50 మీటర్లు, పి.భార్గవ్‌సాయి 100 మీటర్ల బటర్ ఫ్లై, వి.నాగ రుద్రాన్ష్ 200 మీటర్ల బటర్ ఫ్లై విభాగాల్లో సత్తాచాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. శుక్రవారం వీరిని కాకతీయ విద్యాసంస్థల ఛైర్మన్ కాపా రవీంద్రనాథ్, కాపా భారతి, డైరెక్టర్లు కాపా కార్తికేయ, సుష్మా, ప్రిన్సిపల్ సత్యమూర్తి, మేనేజరు కోటేశ్వరరావు, కోచ్ ఆకుల గోపీచంద్, పీఈటీ శ్రీనివాస్ అభినందించారు.

విద్యార్థులతో డైరెక్టర్ కార్తికేయ, ప్రిన్సిపల్ సత్యమూర్తి

తిరుపతమ్మ సన్నిధిలో డీసీపీ లక్ష్మీనారాయణ

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలు గ్రామంలోని తిరుపతమ్మ అమ్మవారి డీసీపీ లక్ష్మీనారాయణ శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జనవరిలో జరగనున్న అమ్మవారి రంగుల మహోత్సవం గురించి ఆలయ అధికారులు ఆయనకు వివరించారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లపై ముందుగానే చర్చించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. అనంతరం ఆలయ అర్చకులు, పూజారులు డీసీపీకి వేద ఆశీర్వచనాలు, ప్రసాదాలు అందజేశారు. స్థానిక సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అర్జున్, ఆలయ ఈఈ రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అభిషేకాలు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని రావిరాల గ్రామంలో గురువారం రాత్రి గ్రామ ఆంజనేయస్వామి భక్త బృందం ఆధ్వర్యంలో ఆంజనేయస్వామికి అభిషేకాలు, ఆకు పూజా కార్యక్రమంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గోపాలకృష్ణ భజన బృందం భక్తి పాటలు ఆలపించారు. అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొన్న స్వాములకు బిక్ష (అల్పాహారం) ఏర్పాటు చేశారు.

ఎన్జీ రంగాకు నివాళి

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట మండలం గరికపాడులోని కేఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం ఆచార్య ఎన్జీ రంగా జయంతిని నిర్వహించారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ రవికిషోర్ ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు, ఉద్యోగులు, ప్రతినిధులు రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.

ఎన్జీ రంగా చిత్రపటం వద్ద ఉద్యోగులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

పాఠశాలకు 50 కుర్చీలు బహూకరణ

చందర్లపాడు, న్యూస్‌టుడే : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు 50 కుర్చీలను వితరణగా అందజేశారు. బూతుకూరి నాగిరెడ్డి 20, 1987- 88 పదో తరగతి పూర్వ విద్యార్థులు మిడమనేని నరసింహారావు, శాఖమూరి సురేష్, కామేశ్వరరావు, గోలి సుధారాణి, గడుపూడి గిరివరప్రసాద్, కొఠారు వెంకటేశ్వర్లు, పొన్నం రమేష్, యార్లగడ్డ పెద్ద ప్రసాద్ 30 కుర్చీలను ప్రధానోపాధ్యాయిని నూతలపాటి శ్రీలతకు శుక్రవారం అందజేశారు. దూబగుంట్ల కోటేశ్వరరావు, యార్లగడ్డ శివ నాగేశ్వరరావు, బాపయ్య, ఇందిర, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎగబడి.. ఏరుకెళ్లారు

మండలంలోని అంబారుపేట ఎస్సీ కాలనీ వద్ద జాతీయ రహదారిపై చేపల కోసం స్థానికులు ఎగబడ్డారు. శుక్రవారం విజయవాడ నుంచి ఓ ఆటోలో కొర్రమీను రకం చేపలను డబ్బాల్లో జగ్గయ్యపేట వైపు తీసుకు వెళుతుండగా టైరు పగిలి ఆటోలో చేపల డబ్బాలు జాతీయ రహదారిపై పడ్డాయి. కింద పడిన చేపలను సమీపంలోని స్థానికులు ఎగబడి పట్టుకున్నారు. **- న్యూస్‌టుడే, నందిగామ గ్రామీణం**

చేపలు ఏరుకుంటున్న స్థానికులు

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

చందర్లపాడు, న్యూస్‌టుడే : లక్ష్మీపురం గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. గుడిమెట్ల నుంచి విజయవాడ వెళుతున్న ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. ద్విచక్ర వాహనం నడుపుతున్న లక్ష్మీపురం గ్రామస్థుడు పులి పట్టాభి రామయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. నందిగామ ప్రభుత్వాసుపత్రిలో చేర్చారు. ఎస్సై ధర్మరాజు కేసు నమోదు చేశారు.

(c) eenadu

విజయవాడ పశ్చిమ

ఎలక్ట్రిక్ టూ-వీలర్ సర్వీసుపై ఉచిత శిక్షణ

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆటోమొబైల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో యువతులకు ఎలక్ట్రిక్ టూ-వీలర్ సర్వీస్ అండ్ మెయింటెనెన్స్‌పై ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎం.విజయ సారథి తెలిపారు. అభ్యర్థినుల వయసు 17 నిండి పదో తరగతి ఉత్తీర్ణులైన వారు అర్హులని చెప్పారు. శిక్షణ అనంతరం నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సర్టిఫికెట్, ఉద్యోగాల కల్పనలో సాయం అందిస్తారని తెలిపారు. వివరాలకు కళాశాల ఆటోమొబైల్ విభాగం, 98486-26424 సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

సాంకేతికతను అందిపుచ్చుకుంటే భవిష్యత్తు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ): విద్యార్థులు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటే భవిష్యత్తు ఉంటుందని మెట్రో రైలు కార్పొరేషన్ డిప్యూటీ చీఫ్ జనరల్ మేనేజర్ డి.గురునాథరెడ్డి అన్నారు. వీపీ సిద్ధార్థ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో 'ఇంటెలిజెంట్ ట్రాన్సిట్ సిస్టమ్స్, మెట్రో ఆటోమేషన్ అండ్ అనలిటిక్స్‌లో కంప్యూటర్ సైన్స్ పాత్ర' అనే అంశంపై సదస్సు శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ తమిళనాడు మెట్రోరైలు సాఫ్ట్‌వేర్ పరిధిని, ఆటోమేటెడ్ మెట్రో సిస్టమ్స్ అభివృద్ధిలో కంప్యూటర్ సైన్స్ పాత్రను వివరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందనకు వందనం

➠ చిట్టినగర్ శ్రీగౌతమ్ స్కూల్ వద్ద కాలువలో పూడిక పేరుకుపోయిందని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా'దృష్టికి తేగా.. అధికారులు స్పందించి.. కార్మికులతో పూడిక తీయించారు. ➠ విద్యాధరపురం చెరువు సెంటర్ జమ్మిచెట్టు వద్ద మురుగు కాలువలో పూడిక పేరుకుపోయిందని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. అధికారులు స్పందించి పూడిక తీయించారు. ? సొరంగమార్గం వద్ద నూకాంబిక ఆలయం పక్క వీధిలో చెత్త సేకరణకు సిబ్బంది రావడం లేదు. **-పాపారావు, స్థానికుడు.** ✔ సిబ్బందిని పంపి సమస్య పరిష్కరిస్తాం. **-నరసింహారావు, శానిటరీ అధికారి**
? వాగుసెంటర్ వద్రపేట ప్రాంతంలో కుక్కల బెడద అధికంగా ఉంది. **-నూకరాజు, స్థానికుడు.** ✔ బెడద తొలగిస్తాం. **-సోమశేఖర్, అసిస్టెంట్ వెటర్నరీ విభాగం అధికారి.** ? చిట్టినగర్ బంకా రామకృష్ణ వీధిలో రంగుమారిన తాగునీరు సరఫరా అవుతోంది. **-సుబ్బలక్ష్మి, స్థానికురాలు.** ✔ పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. **-రామకృష్ణ, మంచినీటి విభాగం ఏఈ**

-విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే

ఖాళీ ప్లాట్లు.. ప్రజారోగ్యానికి తూట్లు..!

విద్యాధరపురం, న్యూస్‌టుడే: గట్టు వెనుక ప్రాంతంలో ఖాళీ ప్లాట్లు ప్రజారోగ్యానికి పరీక్షగా మారాయి. మురుగు నీటి తటాకాలను తలపిస్తూ దోమల వృద్ధి కేంద్రాలుగా తయారయ్యాయి. ఫలితంగా పారిశుద్ధ్య పరిస్థితులు దిగజారడానికి దోహదపడుతున్నాయి. ఈ నేపథ్యంలో పాములు, విష కీటకాలతో స్థానికులకు కంటి మీద కునుకు కరవైంది.

కామకోటినగర్‌లో పెరిగిన పిచ్చి మొక్కలు

ఏళ్ల తరబడి..

ప్లాట్ల యజమానులు ఏళ్ల తరబడి వాటిని పట్టించుకోకపోవడం, కార్పొరేషన్ అధికారులు సైతం చూసీ చూడనట్లు వదిలివేయడంతో సమస్య తీవ్ర రూపం దాల్చింది. కామకోటినగర్, ఆర్టీసీ వర్కుషాపు రోడ్డు, సంజయగాంధీ కాలనీ, శృంగేరి శారదానగర్, క్వారీ సెంటరు ప్రాంతాల్లో ఖాళీ స్థలాల విషయంపై స్థానికుల నుంచి ఫిర్యాదులు వస్తున్నప్పటికీ నగర పాలక సంస్థ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గతేడాది బుడమేరు వరద వచ్చినప్పుడు పరిస్థితి మరింత ఘోరంగా మారింది. చిన్నపాటి వర్షం కురిస్తే చాలు నెలల తరబడి నీరు ఖాళీ ప్లాట్లలో తిష్ఠ వేస్తోంది.

నోటీసులిస్తున్నాం

గట్టు వెనక ప్రాంతంలో ఖాళీ ప్లాట్ల యజమానులను గుర్తించి నోటీసులు ఇస్తున్నాం. ఇప్పటికే అందుకున్న వారు పిచ్చిమొక్కలు తొలిగించారు. యజమానుల ఆచూకీ తెలియని చోట నగరపాలక సంస్థ తరఫున బోర్డులు ఏర్పాటు చేయడం ద్వారా అవగాహన కల్పించేందుకు ప్రయత్నిస్తున్నాం. అవసరమైతే నగరపాలక సంస్థ జరిమానాలు కూడా విధిస్తోంది. **-శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు**

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

భవానీపురం, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ మరమ్మతుల కారణంగా భవానీపురం సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం రెండు గంటల పాటు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ పి.రవీంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. దర్గా ప్రాంతం, మహాత్మాగాంధీ టోకు వ్యాపార కేంద్రం రోడ్డు తదితర ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి 10గంటల వరకు సరఫరా ఉండదని పేర్కొన్నారు.

చిట్టినగర్, న్యూస్‌టుడే: చిట్టినగర్ సెక్షన్ పాల ఫ్యాక్టరీ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని 33/11 కేవీ విద్యుత్తు తీగల మరమ్మతుల నిమిత్తం ఈ నెల 8న సరఫరా నిలిపివేయనున్నట్లు ఏపీసీపీడీసీఎల్ కార్యనిర్వాహక ఇంజినీర్ రవీంద్రబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సయ్యద్ అప్పలస్వామి కళాశాల వెనుక భాగం, ప్రియదర్శిని కాన్వెంట్ ప్రాంతం, సాయిబాబాగుడి కొండ ప్రాంతం, పాలఫ్యాక్టరీ ఫంక్షన్ హాల్ ఎదురు ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి 10 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళాలు

దాతలు లక్ష్మీనారాయణ, రత్నయ్య దంపతులకు అమ్మవారి చిత్రపటాలు అందజేస్తున్న సూపరింటెండెంట్ శ్రీనివాస్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి ఇద్దరు దాతలు శుక్రవారం రూ. 2,01,232 విరాళం అందజేశారు. విజయవాడకు చెందిన వి.లక్ష్మీనారాయణ దంపతులు రూ.1,00,116, భవానీపురానికి చెందిన దాత డి.రత్నయ్య రూ.1,01,116 వేర్వేరుగా అందజేశారు. దాతల కుటుంబాలకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. మండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం సూపరింటెండెంట్ శ్రీనివాస్ విరాళం రసీదుతో పాటు అమ్మవారి చిత్రపటం, శేష వస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

ప్రసాదాల పోటు రేకు తొలగింపుపై ఆందోళన

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పాతబస్తీ బ్రాహ్మణ వీధిలోని వసంత మల్లికార్జునస్వామి(బుద్ధు వారి గుడి) ఆలయ ప్రాంగణంలోని దుర్గగుడి ప్రసాదాల పోటుకు ఏర్పాటు చేసిన రేకు తొలగింపు వివాదానికి దారి తీసింది. ప్రసాదాల పోటు నుంచి వస్తున్న పొగతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని దుర్గగుడి అధికారులు గతంలో పలుమార్లు ఫిర్యాదు చేశారు. వారం రోజుల కిందట వసంత మల్లికార్జున స్వామి ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మన్ సుదర్శనరావు.. భక్తుల సహకారంతో ప్రాంగణంలో ఉన్న ప్రసాదాల పోటుకు రేకు ఏర్పాటు చేయించారు. దాన్ని ఎటువంటి సమాచారం లేకుండా శుక్రవారం తొలగించడంతో ఛైర్మన్ సుదర్శనరావుతో పాటు సభ్యులు, భక్తులు ఆందోళన చేశారు. దుర్గగుడి ఈఈ రాంబాబు.. సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కార్తిక మాసంలో ఆలయానికి వచ్చే భక్తులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటామని చెప్పడంతో వివాదం సద్దు మణిగింది.

రేకు తొలగించిన ప్రాంతం

మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి

విద్యాధరపురం, న్యూస్‌టుడే: మౌలిక వసతుల అభివృద్ధిపై అధికారులు దృష్టి పెట్టాలని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనాచౌదరి అన్నారు. తాడిగడపలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో కార్పొరేషన్ అధికారులు, సుజనా మిత్ర కోఆర్డినేటర్లు, కూటమి నాయకులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పశ్చిమ నియోజకవర్గ సమస్యల పరిష్కారంలో అధికారులు శ్రద్ధచూపాలన్నారు. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఈఈ శ్రీనివాస్, జోనల్ కమిషనర్ రమ్యకీర్తన, ఏఎంహెచ్‌వో అన్నపూర్ణ, తెదేపా అధికార ప్రతినిధి నాగుల్ మీరా పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పశ్చిమ ఎమ్మెల్యే సుజనాచౌదరి, పక్కన నాగుల్‌మీరా

సచివాలయ సిబ్బంది పనితీరుపై అసంతృప్తి

భవానీపురం, న్యూస్‌టుడే: భవానీపురం, ప్రియదర్శిని కాలనీలోని వార్డు సచివాలయాలను పశ్చిమ శాసనసభ్యుడు సుజనా చౌదరి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల హాజరు పుస్తకాలను ఆయన పరిశీలించారు. శాసనసభ్యుడు వచ్చిన సమయంలో విధుల్లో లేని సిబ్బందిని గుర్తించి ఆరా తీశారు. విధి నిర్వహణలో భాగంగా వారంతా బయటకు వెళ్లినట్లు తోటి సిబ్బంది తెలిపారు. దీంతో వారి పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే కలెక్టర్ లక్ష్మీశాతో ఫోన్‌లో మాట్లాడారు. సచివాలయ ఉద్యోగులు అందిస్తున్న సేవలు, నిర్వర్తిస్తున్న విధుల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే సమయపాలన కచ్చితంగా పాటించాలన్నారు. హాజరు పుస్తకాలు, దస్త్రాలను సక్రమంగా నిర్వహించాలన్నారు. అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

క్యాన్సర్ నివారణపై అవగాహన అవసరం

మానవహారంగా ఏర్పడి అవగాహన కల్పిస్తున్న అధికారులు, ఉద్యోగులు, విద్యార్థినులు

విజయవాడ పాతాసుపత్రి, న్యూస్‌టుడే: క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఎం. సుహాసిని అన్నారు. జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం విజయవాడ పాతాసుపత్రి రహదారి మార్గంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థినులతో కలిసి మానవహారంగా ఏర్పడి. . ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారులు మాధవి, నవీన్, ఇందుమతి, శరత్‌బాబు, భానునాయక్ తదితరులు పాల్గొన్నారు.

125 రకాల పరీక్షల నిర్వహణ

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: జాతీయ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాతబస్తీ కొత్తపేట షేక్ రాజా సాహెబ్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో మహిళలకు గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. డీసీహెచ్ఎస్ ఒ.మాధవి శిబిరాన్ని ప్రారంభించారు. 125 రకాల పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ సారమ్మ, హెచ్‌వీ లలితకుమారి, వైద్యులు పాల్గొన్నారు.

గోతులకు మరమ్మతులు

స్పందనకు వందనం

చిట్టినగర్, న్యూస్‌టుడే: పాల ఫ్యాక్టరీ సమీపంలోని సీవీఆర్, బుడమేరు వంతెనలపై పడిన గోతులు ప్రమాదకరంగా మారిన వైనంపై గత నెల 31న 'దారంతా గోతులు.. దాటాలంటే వెతలు' అనే శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. గోతులకు మరమ్మతులు చేయించారు. దీంతో వాహన చోదకులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

దోమల నివారణపై అవగాహన ర్యాలీ

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : దోమల వల్ల కలిగే వ్యాధులపై నగర ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు కోరారు. ఫ్రైడే- డ్రైడే సందర్భంగా నగరంలోని తూర్పు, మధ్య, పశ్చిమ నియోజకవర్గాల పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం ప్రజారోగ్య విభాగం అధికారులు, సిబ్బంది దోమల నివారణ చర్యలు తీసుకున్నారు. పలు ప్రాంతాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దోమల నివారణకు ప్రజలు అనుసరించాల్సిన విధానంపై కరపత్రాలు పంపిణీ చేశారు. దోమల నివారణ మందులు పిచికారీ చేశారు. లార్వాల్ ఆపరేషన్ నిర్వహించారు. పల్లపు ప్రాంతాల్లో వర్షపునీరు నిల్వ ఉండటంతో ఎంఎల్ ఆయిల్ చల్లారు. ఇళ్ల, ప్రాంగణాల్లోని పలు వస్తువులు, పూలకుండీలు, పాత్రల్లో నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. పలుచోట్ల లార్వాను గుర్తించి క్రిమి సంహారక మందులు చల్లారు.

ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది

రాష్ట్ర అభివృద్ధికి భాజపా కృషి

భవానీపురం, న్యూస్‌టుడే: ఏపీ అభివృద్ధికి భాజపా కృషి చేస్తోందని, రాష్ట్రంలో అమలవుతున్న పథకాల వెనుక ప్రధాని మోదీ ఆలోచనలు ఉన్నాయని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పేర్కొన్నారు. కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీలో శుక్రవారం చేరారు. చిప్పగిరి మండల వ్యవసాయ సలహా కమిటీ ఛైర్‌పర్సన్ గుమ్మనూరు కమలమ్మ నేతృత్వంలో జడ్పీటీసీ సభ్యుడు ఎ.శేఖర్ పాటు ఐదుగురు సర్పంచులు, ముగ్గురు ఉప సర్పంచులు, పలువురు నాయకులు భాజపాలో చేరారు. అలాగే విజయవాడకు చెందిన లాకా వెంగళరావు తిరిగి భాజపాలో చేరారు. ఈ సందర్భంగా మాధవ్ వారికి భాజపా కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రధాని మోదీ నేతృత్వంలో అందరూ కలిసి పనిచేయాలని సూచించారు.

కర్నూలుకు చెందిన నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న భాజపా అధ్యక్షుడు మాధవ్

సోషలిస్టు విప్లవం ద్వారా దోపిడీ లేని సమాజం

చిట్టినగర్, న్యూస్‌టుడే: సోషలిస్టు విప్లవం ద్వారా దోపిడీ లేని సమాజం ఏర్పడుతుందని సీపీఎం పశ్చిమ నగర కమిటీ కార్యదర్శి బోయి సత్యబాబు అన్నారు. 108వ అక్టోబర్ విప్లవ దినోత్సవం సందర్భంగా పశ్చిమ సీపీఎం కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రెడ్ మార్చ్.. కొత్తపేట పోలీస్‌స్టేషన్ ఎదురు వీధిలోని మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్ నుంచి ప్రారంభమై.. తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు సాగింది. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ. .1917లో సోవియట్ యూనియన్‌లో లెనిన్ నాయకత్వంలో రష్యన్ కమ్యూనిస్టు పార్టీ జార్ చక్రవర్తులను కూలదోసి, కార్మిక రాజ్యాన్ని ఏర్పాటు చేసిందన్నారు. పేద రైతులకు భూముల పంపిణీ, అందరికీ విద్య, వైద్యం, ఉపాధి, గృహ వసతి, ఉద్యోగ విరమణ సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రాజు, మస్తాన్, బాలదుర్గారావు, సుబ్బారెడ్డి, శ్రీలత, స్వప్న, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం శ్రేణుల రెడ్ మార్చ్

పైపులైన్లకు మరమ్మతులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: 50వ డివిజన్ గొల్లపాలెంగట్టు రోడ్డులోని ప్రధాన పైపులైన్ లీకై తాగునీరు కలుషితం అవుతోందని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రకు.. కార్పొరేటర్ సత్యబాబు పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చారు. స్పందించిన కమిషనర్ మరమ్మతులు చేయిస్తున్నారు. ఆయా పనులను పరిశీలించిన కార్పొరేటర్ సత్యబాబు మాట్లాడుతూ డివిజన్‌లో పలు చోట్ల తాగునీటి పైపుల లీకులతో మురుగు కలిసి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. అత్యవసర పరిస్థితిలో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. మహంతిపురం, గొల్లపాలెంగట్టు ప్రాంతాల్లో పాత పైపులైన్లు తొలగించి, కొత్తవి వేసేందుకు ఆమోదం తెలిపినా.. నిధుల కొరతతో పనులు చేపట్టడం లేదన్నారు.

పనులు పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ సత్యబాబు

వందేమాతరం.. అందాం అందరం

విజయవాడ వన్‌టౌన్, చిట్టినగర్, రైల్వేస్టేషన్, విజయవాడ బస్‌స్టేషన్, న్యూస్‌టుడే: నగరంలోని పాతాసుపత్రి ఆవరణలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఎం.సుహాసిని సారథ్యంలో బృందం వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ◆ కొత్తపేట షేక్.రాజా సాహెబ్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ మాధవి, సూపరింటెండెంట్ సారమ్మ, సిబ్బంది పాల్గొన్నారు. ◆ భాజపా నాయకుడు, మాజీ కార్పొరేటర్ ఉత్తమ్‌చంద్ బండారీ ఆధ్వర్యంలో పలువురు నాయకులు పాతబస్తీ కూడలిలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ◆ కేఎల్‌రావు పార్కులో వాకర్స్, షటిల్ బాడ్మింటన్, యోగా సాధకులు మూడు ప్రదేశాల్లో వందేమాతరం గేయాలాపన చేశారు. బి.శివకుమార్ పట్నాయక్, జగుపిళ్ల శ్రీనివాసరావు, గుగ్గిలం విజయ్‌కుమార్, అవ్వారు బుల్లబ్బాయి, బెల్లం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ◆ వందేమాతరం స్ఫూర్తితో నేటితరం దేశాభివృద్ధిలో పునరంకితం కావాలని డీఆర్ఎం మోహిత్ సొనాకియా అన్నారు. రైల్వే ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఏడీఆర్ఎంలు కొండా శ్రీనివాసరావు, ఎడ్విన్ అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు. ◆ పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లోని ఆర్టీసీ హౌస్‌లో సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. సంస్థ ఈడీలు రవివర్మ, చెంగల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యాధరపురం, న్యూస్‌టుడే: వందేమాతరం గేయం స్వాతంత్ర్యోద్యమానికి ప్రేరణగా నిలిచిందని తాజ్ మసీద్ కమిటీ సభ్యులు హయత్ షరీఫ్ అన్నారు. గుప్తా సెంటరులోని తాజ్ మసీద్‌లో నమాజ్ అనంతరం వందేమాతర గేయం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానికులతో కలిసి కమిటీ సభ్యులు జాతీయ పతాకాలతో గేయం శుక్రవారం ఆలపించారు. కార్యక్రమంలో స్థానికులు నజీర్, ఇర్ఫాన్, షంషుద్దీన్, హబీబ్, రఫీ పాల్గొన్నారు.

పాతాసుపత్రి ఆవరణలో వందేమాతరం గేయం ఆలపిస్తూ..

షేక్.రాజా సాహెబ్ ఆసుపత్రిలో..

మాట్లాడుతున్న డీఆర్ఎం మోహిత్ సొనాకియా

పాతబస్తీ కూడలిలో..

మొబైల్ కోర్టులో పలువురికి అపరాధ రుసుం

తప్పు చేసిన వారిని విచారిస్తున్న జడ్జి లెనిన్ బాబు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరంలో వివిధ ప్రజారోగ్య సమస్యలు సృష్టిస్తున్న వారికి మొబైల్ కోర్టులో అపరాధ రుసుం విధించారు. నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం ఆధ్వర్యంలో తూర్పు పరిధిలోని పటమట సర్కిల్- 3 కార్యాలయంలో శుక్రవారం మొబైల్ కోర్టు నిర్వహించారు ఈ సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాల్లో రహదారులపై చెత్త చెదారం వేసిన వారితో పాటు, రహదారులపై ఆవులు, ఇతర జంతువులు, పెంపుడు కుక్కలను వదలినవారు, కాలువల్లో వ్యర్థాలు వేసినవారు, డీఅండ్ఓ ట్రేడ్ లైసెన్సు పొందకుండా వ్యాపారం చేసేవారిని గుర్తించి మొత్తం 29 మందిపై కేసులు నమోదు చేశారు. కార్పొరేషన్ అధికారులు వారిని జడ్జి లెనిన్ బాబు ముందు హాజరు పరచగా, ఆయన రూ. 8,350 అపరాధ రుసుం విధించి వసూలు చేయించారు. కార్పొరేషన్ అధికారులు గోపాల్‌నాయక్, బాలాజీ శ్రీనివాసమూర్తి, తూర్పు పరిధిలోని శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

ఘనంగా క్రీస్తు జయంతి- 2025 జూబ్లీ వేడుకలు ప్రారంభం

పటమట, న్యూస్‌టుడే : దివంగత పోప్ ఫ్రాన్సిస్ 2025 సంవత్సరాన్ని జూబ్లీ ఏడాదిగా ప్రకటించిన నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్న యేసుక్రీస్తు జయంతి- 2025 జూబ్లీ వేడుకలను శనివారం ఉదయం 8.30 గంటలకు ఆంధ్ర లయోలా కళాశాల ఆడిటోరియంలో విశాఖపట్నం అగ్ర పీఠాధిపతి (ఆర్చి బిషప్) ఉడుముల బాలతో పాటు ఆరు జిల్లాల బిషప్‌లు ప్రారంభిస్తారని విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు తెలిపారు. శుక్రవారం పటమటలోని సెయింట్ పాల్స్ కథెడ్రల్ బిషప్ హౌస్‌లో పీఠాధిపతులు- 2025 జూబ్లీ వేడుకల గోడప్రతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నెల్లూరు కతోలిక పీఠం బిషప్ ఎం.డి. ప్రకాశం మాట్లాడుతూ ఏపీలోని శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు ఆరు కతోలిక పీఠాలకు చెందిన 1600 మంది ప్రతినిధులు ఈ వేడుకలకు హాజరవుతారని చెప్పారు. 2025 సంవత్సరాల క్రితం క్రీస్తు జననం ద్వారా ఈ ప్రపంచానికి వెలుగు వచ్చిందని తెలిపారు. గుంటూరు కతోలిక పీఠం బిషప్ చిన్నాబత్తిన భాగయ్య, బిషప్ ఎం.డి. ప్రకాశం, మోన్సిన్యోర్ ఫాదర్ తోట సునీల్ రాజు పాల్గొన్నారు.

సినిమాలు

✦ **ది గర్ల్ ఫ్రెండ్:** జీ-3(రాజ్-యువరాజ్), మీరాజ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటెల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు) ✦ **జటాధర:** అలంకార్, జీ-3(రాజ్-యువరాజ్), మీరాజ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), రాజకుమారి, సాయిరామ్, సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటెల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు) ✦ **ఆర్యన్:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటెల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు) ✦ **ప్రేమిస్తున్నా:** జయరామ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు) ✦ **మాస్ జాతర:** శైలజ, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), రాజకుమారి, సాయిరామ్, సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటెల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు) **- విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే**

రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఆటల పోటీలకు సర్వం సిద్ధం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : పటమటలోని కేబీసీ జడ్పీ హెచ్ స్కూల్‌లో 8 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే 69వ రాష్ట్ర స్థాయి అండర్- 17 బాలికల హ్యాండ్‌బాల్, అండర్- 17 బాల, బాలికల నెట్‌బాల్ పోటీల నిర్వహణకు సర్వం సిద్ధం చేశామని పోటీల కార్య నిర్వాహక కార్యదర్శి ఎల్.దుర్గారావు తెలిపారు. హ్యాండ్‌బాల్ పోటీలకు ఒక కోర్టు, నెట్‌బాల్ పోటీలకు రెండు కోర్టులు సిద్ధం చేసినట్లు చెప్పారు. పోటీల్లో రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాల నుంచి మొత్తం 600 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. క్రీడాకారులకు పాఠశాల ప్రాంగణంలో, సాంకేతికాధికారులకు, మహిళా కోచ్, మేనేజర్లకు స్థానిక సీహెచ్ఆర్‌కే ఇండోర్ స్టేడియంలో వసతి ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా జట్లకు ఎంపికైన క్రీడాకారులకు స్కూల్ ప్రధానోపాధ్యాయుడు వీవీఎన్ సత్యనారాయణ స్పోర్ట్స్ కిట్లు అందజేశారు.

సిద్ధమైన క్రీడా ప్రాంగణం

పెట్టుబడులు అడ్డుకునేందుకు జగన్ కుట్రలు

గొల్లపూడి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పెట్టుబడులను అడ్డుకునేందుకు జగన్ విద్వేషపూరిత కుట్రలు చేస్తున్నారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆరోపించారు. గొల్లపూడిలోని కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవాలనే ఉద్దేశంతో కుట్ర రాజకీయాలను జగన్ నడిపిస్తున్నారని విమర్శించారు. దేశ, విదేశాల నుంచి పెట్టుబడిదారులు ఏపీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆసక్తి కనబరుస్తుంటే, జగన్ మాత్రం ద్వేషపూరిత వ్యాఖ్యలతో రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వైకాపా ఐదేళ్ల కాలంలో అవినీతి, మత్తుపదార్థాలు, నాసిరకం మద్యం విచ్చలవిడిగా తయారు చేసి రూ.వేల కోట్లు దోచుకున్నారని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న దేవినేని ఉమా

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

వేలం ప్రకటన

మహారాజశ్రీ గౌరవ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు, విజయవాడ.

ఇ.పి.నెం.45/2020 ఇన్ O.S.నెం. 738/2018

బిట్వీన్:
ఆర్. సత్యన్నారాయణ (డైడ్) మరియు ఇతరులు. ... డి.హెచ్.ఆర్స్
మరియు
గానాల శ్రీనివాసరావు ... జె.డి.ఆర్.

పై నెంబరు ఇ.పి. నందలి 1వ డి.హెచ్. ఆర్. తనయెక్క డిక్రీ వారంట్ బాకీ వసూలు నిమిత్తం ఇందలి జె.డి.ఆర్.పై పై నెంబరు ఇ.పి.ని పై తెలిపిన కోర్టు యందు దాఖలు చేసియున్నారు. యిట్టి స్థితిలో సదరు 1వ డి.హెచ్.ఆర్. అయిన ఆర్. సత్యన్నారాయణ గారు చనిపోయినందున ఆయన వారసులైన ఆర్. నారాయణమూర్తి వగైరాలు ఇ.ఏ. నెం. 36/2022 అను లీగల్ రిప్రజంటేటివ్స్ పిటిషన్ (ఎల్. ఆర్. పిటిషన్) పై తెలిపిన కోర్టు యందు దాఖలు చేసియున్నారు. యిట్టి స్థితిలో సదరు కోర్టు వారు ది.13-10-2023వ తేదీన పై తెలిపిన ఎల్. ఆర్. పిటిషన్‌లో తెలిపిన వారసులందర్నీ చనిపోయిన 1వ డి.హెచ్.ఆర్. యొక్క వారసులుగా గుర్తిస్తూ, కోర్టు వారు ఉత్తర్వులను జారీచేసియున్నారు. తదనంతరం ఇందలి జె.డి.ఆర్. యొక్క సర్వ సంపూర్ణ హక్కుభుక్తములలో వున్న ఇ.పి. షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని కోర్టు వారు జప్తు చేసి, వేలము జరిపించి, తద్వారా డిక్రీ వారంటు అమౌంటును రాబట్టుటకు గాను ది. 24-11-2025వ తేదీనకు వాయిదా వేసియున్నారు. కావున వేలం పాటలో పాల్గొనదలచినవారు పై తెల్పిన కోర్టు యందు ఉదయం 10.30 గంటలకు హాజరు కాగలరు.

షెడ్యూలు: The total extent of subjective property is being an extent of 81.09 Sq. yards of site, in which the construction of RCC Building is consisting Ground, First Floor, Second Floors which is situated at Vidyadharapuram Village, Vijayawada, NTR District in R.S. No. 142/2, as per revised plan the present R.S. No. 145/2B. Door No.5-7/8-98/19, which is comes within the limits of Joint Sub-Registrar, Vijayawada is being **bounded by: East:** 12 Feet Municipal Road, **South:** The property of Jampala Lakshmi Narasimha, **West:** The property of Tammina Lakshmi Narasamma, **North:** The property of Prathipati Kutumba Rao. Within the above mentioned four boundaries the total extent is 81.09 Sq. yards of site and RCC building consisting of Ground, First Floor and second Floor with electrical fittings etc...
D.Hr. Value: Rs **15,00,000/-**, **Amin Value:** Rs **55,00,000/-**, **Auction Date: 24-11-2025.**

// By the Order of the Hon'ble Court //

Vijayawada,
Dt. 07-11-2025

P. Kanaka Simhachalam, K.Dilip, Advocates
Vijayawada. Cell No. 96521 47147

(c) eenadu

సెల్ఫీ తీస్తున్న నిధి అగర్వాల్, ఈషా రెబ్బా

అందాల తారల సందడి

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: నగరంలో అందాల తారలు నిధి అగర్వాల్, ఈషా రెబ్బాలు శుక్రవారం ఉదయం సందడి చేశారు. గవర్నర్‌పేటలో ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన వారిద్దరినీ చూసేందుకు అభిమానులు భారీగా తరలివచ్చారు. హీరోయిన్లతో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. నిధి అగర్వార్, ఈషా రెబ్బాలు నృత్యాలతో అలరించారు. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్‌తో నటిస్తున్న ది రాజాసాబ్ చిత్రం జనవరి 9న ప్రేక్షకుల ముందుకు వస్తుందని నిధి అగర్వాల్ వెల్లడించారు. మరో మూడు చిత్రాలు నిర్మాణ దశలో ఉన్నాయని, అవి త్వరలో విడుదల అవుతాయని వివరించారు.

ఉద్యోగోన్నతులు కల్పించండి

సీతారాంపురం: రాష్ట్ర వార్డు ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ(డబ్ల్యుఈడీఎస్)ల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడును నగరంలోని క్యాంపు కార్యాలయంలో కలిసి ఉద్యోగోన్నతులపై వినతి పత్రం అందజేశామని జేఏసీ ఛైర్మన్ బి.గంటయ్య తెలిపారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయం ప్రభుత్వం దృష్టిలో ఉందని, మంత్రివర్గంలో కూడా ప్రస్తావిస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. కన్వీనర్ జి.యశ్వంత్, కో-కన్వీనర్లు శ్రీకాంత్, రాజశేఖర్ తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

సీపీ కార్యాలయానికి వీల్‌ఛైర్ బహూకరణ

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కారవేదికకు వచ్చే వృద్ధులు, దివ్యాంగుల కోసం రెడ్‌క్రాస్ వీల్‌ఛైర్ బహూకరించింది. శుక్రవారం సీపీ కార్యాలయంలో రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ సమరం, వైస్ ఛైర్మన్ వెలగా జోషి, కార్యదర్శి చిట్టిబాబు వీల్‌ఛైర్‌ను సీపీ ఎస్.వి.రాజశేఖరబాబుకు అందించారు.

బలహీనవర్గాలకు చేయూతనివ్వండి

సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తదితరులు

పాయకాపురం, న్యూస్‌టుడే: ప్రాధాన్య రంగాలతోపాటు బలహీన వర్గాల ఆర్థిక సాధికారితకు బ్యాంకులు చేయూతనివ్వాలని, వివిధ పథకాలు, కార్యక్రమాల కింద సంస్థాగత రుణ పద్ధతుల్లో వేగం పెంచాలని కలెక్టర్ జి.లక్ష్మీశ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా సంప్రదింపులు కమిటీ, జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తలసరి ఆదాయంతోపాటు జిల్లా స్థూల దేశీయోత్పత్తిలో 18.5 శాతం వార్షిక అభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. జిల్లాలో స్మార్ట్ అగ్రికల్చర్‌తోపాటు పాడి, ఉద్యాన, ఎంఎస్ఎంఈ రంగాల అభివృద్ధిపై దృష్టి పెట్టామని తెలిపారు. తొలివిడతగా 289 వ్యవసాయ డ్రోన్లు అందించాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నామని, ఇందుకు సహకరించాలని కోరారు. జిల్లాలో రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్‌లకు, కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహిస్తున్నామన్నారు. విజయవాడ మధ్య నియోజకవర్గం ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.... పీఎం సూర్యఘర్ దరఖాస్తులపై దృష్టి సారించాలని కోరారు. అధికారులు, బ్యాంకర్లతో కలిసి మీడబ్బు-మీ హక్కు నినాదంతో ప్రత్యేక ప్రచార కార్యక్రమం గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీసీసీ-డీఎల్ఆర్ కన్వీనర్, యూబీఐ రీజనల్ హెడ్ ఎంవీ తిలక్, లీడ్ బ్యాంక్ మేనేజర్ కె.ప్రియాంక, ఆర్బీఐ అధికారి నవీన్, నాబార్డు డీడీఎం పృథ్వి, ఆర్ సేథి డైరక్టర్ అమరేశ్వర్‌రెడ్డి, ఎస్‌బీఐ రీజనల్ హెడ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వందేమాతరం స్ఫూర్తి చాటుదాం : మాధవ్

కరెన్సీనగర్ : విజయవాడ జయప్రకాష్ నగర్‌లో ఏబీవీపీ రాష్ట్ర కార్యాలయం, విద్యార్థి వికాస సమితి కార్యాలయం నిర్మాణ భూమిపూజ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. కేంద్ర మంత్రి భూపతి రాజు మాట్లాడుతూ రాహుల్‌గాంధీ చేసే పనులకు అర్థం లేదని, ఆయన చేష్టలు పిల్ల చేష్టలుగా కనబడుతున్నాయని చెప్పారు. 1875వ సంవత్సరంలో వందేమాతం గీతం బంకింగ్ చంద్ర ఛటర్జీ రచించారని, ప్రస్తుతం 150వ ఏడాదిలో ప్రవేశించామని పీవీఎన్ మాధవ్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో వందేమాతరం స్ఫూర్తి నింపాలన్నారు. భూమిపూజ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ అఖిల భారత ప్రచార ప్రముఖ్ సునీల్ అంబేకర్, ఏబీవీపీ అఖిల భారత సంఘటన్ ఆశిష్ చౌహాన్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థి సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -106 రిటైల్ ధర 133 చికెన్ విత్ స్కిన్ - 193, చికెన్ స్కిన్‌లెస్ - 219.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, 134, 145 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 600 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.95/-.

'ఎన్నికల మాదిరిగా మఠాధిపతి ఎంపిక'

గాంధీనగర్: పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం నూతన మఠాధిపతి ఎంపిక రాజకీయ ఎన్నికల మాదిరిగా జరిగిందని మఠం గురుపత్ని మారుతి మహాలక్ష్మి, వీబీఎస్ఎస్‌పీ వ్యవస్థాపకుడు శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో వారు విలేకరులతో మాట్లాడుతూ రాజకీయ బలప్రదర్శన వేదికగా ఎంపిక జరిగిందని మండిపడ్డారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా Bank of India Relationship beyond banking
విజయవాడ బ్రాంచి, చిరునామా: 27-21-39, మా నాన్న నిలయం, కాళేశ్వరరావు రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ-520002. ఫోన్: 0866-2573165

స్వాధీనతా ప్రకటన

రూల్-8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారము

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు [illegible]

ష్యూరిటీ యొక్క వివరములు

[illegible]

తేదీ: 03.11.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

ముడితే కాణిస్తారు..చెడితే తిప్పిస్తారు..

☛ ఉమ్మడి జిల్లాలో అడ్డగోలుగా రిజిస్ట్రేషన్లు
☛ శ్రుతిమించుతున్న మధ్యవర్తుల దందా

ఈనాడు, అమరావతి

☛ **ఇబ్రహీంపట్నం** సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో బుధవారం రాత్రి వరకు ఏసీబీ తనిఖీలు జరిగాయి. అధికారుల తనిఖీల్లో రూ.74వేల వరకు లెక్కల్లో చూపని సొమ్ము ఉన్నట్లు గుర్తించారు. ముగ్గురు డేటా ఎంట్రీ ఆపరేటర్లు అనధికారికంగా ఉన్నట్లు గుర్తించారు. ఇదే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పని చేసిన ఓ అధికారి అగ్రిగోల్డ్ భూముల విషయంలో భారీగా అక్రమ రిజిస్ట్రేషన్‌లకు పాల్పడి ఏసీబీ తనిఖీల్లో పట్టుబడ్డారు.

☛ **నందిగామ డివిజన్** పరిధిలోని ఓ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రతి రిజిస్ట్రేషన్‌పైన 2శాతం కమీషన్ వసూలు చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు చేస్తే కమీషన్ రూ.లక్షల్లో వసూలు చేస్తున్నారు. కంప్యూటర్ ఆపరేటర్లు వసూలు చేస్తే సాయంత్రం అధికారులు, సిబ్బంది కలిసి వాటాలేసుకుంటున్నారు. 'ఓ ప్రజాప్రతినిధికి రూ.50లక్షలు లంచం ఇచ్చి పోస్టింగ్ తెచ్చుకున్నాను. వసూలు చేసుకోకపోతే ఆ డబ్బులు నాకెవరిస్తారు' అంటూ బాహాటంగానే చెబుతున్నారు.

ఉమ్మడి జిల్లాలో అక్రమ రిజిస్ట్రేషన్ల దందా జరుగుతోంది. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం సిబ్బంది, మధ్యవర్తులు కుమ్మక్కయి నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు. వ్యవస్థలోని చిన్నచిన్న లోపాలను ఆసరాగా చేసుకుని భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతోనే రిజిస్ట్రేషన్ శాఖ లోపభూయిష్టంగా మారింది. దీంతో కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా దిద్దుబాటు చర్యలు తీసుకుంటోంది. ఏసీబీ తనిఖీలతో అక్రమార్కుల భరతం పట్టేందుకు రంగం సిద్ధం చేశారు. బుధవారం ఇబ్రహీంపట్నంలో తనిఖీలు చేయగా.. గురువారం కూడా కొనసాగించారు.

మధ్యవర్తులదే దందా..

ఉమ్మడి జిల్లా పరిధిలో దాదాపు అన్ని కార్యాలయాల్లోనూ మధ్యవర్తులు చేసిందే శాసనం. వారు చెబితేనే రిజిస్ట్రేషన్ అన్నట్లు ఉంది. సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం చుట్టూ తిష్ఠ వేసి అన్నీ తామై చక్కబెడుతున్నారు. కొన్నిచోట్ల వారే కార్యాలయ సిబ్బందిగా చలామణి అవుతున్నారంటే.. వారికి ఏ స్థాయిలో అధికారులు అండ ఉందో తెలుస్తోంది. వీరి ప్రమేయం లేకుండా కార్యాలయానికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించడం దాదాపు అసాధ్యమే. వెళ్లినా అడ్డగోలు నిబంధనలు చెప్పి పని చేయకుండా తిప్పలు పెట్టేస్తారు. భూమిలో ఉన్న భవనాలు, ఇతర నిర్మాణాలు ఉన్నా లేనట్టే. చలానా తీసి కథ నడిపించేస్తున్నారు. నెలకు సగటున ఇలాంటి రిజిస్ట్రేషన్లు వెయ్యికి పైగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఆదాయంలో గండి పడుతోంది. ఒక్కో అక్రమ రిజిస్ట్రేషన్‌కు రిస్క్‌ను బట్టి రూ.10వేల నుంచి రూ.50వేల వరకు తీసుకుంటున్నారు. అధికారులు సబ్ రిజిస్ట్రేషన్ సిబ్బంది ఎక్కడా కనిపించకుండా వీరే చక్కబెట్టేస్తారు.

జ్యోతి వెలిగిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

విద్యారంగానికి కీలకంగా రాష్ట్రం

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : వివిధ జాతీయ, అంతర్జాతీయ విద్యా సంస్థలు తమ బ్రాంచులను రాష్ట్రంలో నెలకొల్పడం వల్ల దేశానికి విద్యారంగంలో తలమానికంగా నిలిచామని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఇంజినీరింగ్, వైద్య విద్య ప్రవేశ పరీక్షలకు శిక్షణ ఇచ్చే అలెన్ కెరీర్ ఇనిస్టిట్యూట్‌ను శుక్రవారం విజయవాడలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంజీరోడ్డులోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ప్రతిష్ఠాత్మకమైన సంస్థగా పేరుగాంచిన అలెన్ విద్యాసంస్థ బ్రాంచిని విజయవాడలో ప్రారంభించడం అభినందనీయమన్నారు. అలెన్ ఉపాధ్యక్షుడు, జోనల్ హెడ్ మహేశ్ యాదవ్ మాట్లాడుతూ 1988లో నెలకొల్పిన అలెన్ విద్యాసంస్థ దేశంలోని అన్ని ప్రాంతాల్లోనూ బ్రాంచులు ఏర్పాటు చేసిందని తెలిపారు. నాణ్యమైన విద్యను అందించడం వల్ల ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామని చెప్పారు. సంస్థ ఏపీ, తెలంగాణ సమన్వయకర్త సీతారాం నండూరి మాట్లాడుతూ జేఈఈ, నీట్ ఒలింపియాడ్ తరగతులు ఏప్రిల్ నుంచి ప్రారంభమవుతాయని, నవంబరు 22న అలెన్ షార్ప్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

అవగాహనతో క్యాన్సర్ నియంత్రణ

విజయవాడ (పాయకాపురం), న్యూస్‌టుడే: క్యాన్సర్ పట్ల అవగాహన కలిగి ఉండడంతోపాటు ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రమం తప్పక స్క్రీనింగ్ పరీక్షలు వ్యాధి నియంత్రణకు దోహదపడతాయని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ వీరపాండ్యన్ అన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఎన్టీఆర్ కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ...జీవనశైలిలో మార్పులతో వ్యాధులు నానాటికి పెరుగుతున్నాయని వివరించారు. అవగాహన లేమితో క్యాన్సర్ తీవ్రత పెరిగే వరకు గుర్తించకపోవడం వల్ల వ్యాధి నియంత్రణ చేయలేని పరిస్థితికి చేరుతోందని వివరించారు. క్యాన్సర్ బారిన పడిన వారికి రేడియో కీమో చికిత్సలు చేయాల్సి రావడంతో వ్యాధిగ్రస్థులతోపాటు వారి కుటుంబాలు ఒత్తిడిని ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ...క్యాన్సర్ వ్యాధి బారిన పడిన రోగులు సంఖ్య నానాటికి పెరుగుతన్న తరుణంలో ప్రజలలో అవగాహన కల్పించడమే ప్రధానమని తెలిపారు. గతంలో 50 నుంచి 60 సంవత్సరాలు పైబడిన వారిలో క్యాన్సర్ లక్షణాలు బయటపడేవని, ప్రస్తుతం పరిస్థితి మారిందన్నారు. విపరీతమైన శారీరక ఒత్తిడితోపాటు ఆహారపు అలవాట్లు క్యాన్సర్ వ్యాధికి కారణమవుతున్నాయని తెలిపారు. క్యాన్సర్ వ్యాధిని గుర్తించడంపై అవగాహన కల్పించే గోడపత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎన్‌సీడీ అధికారి కె.శ్యామల, డబ్ల్యూహెచ్‌వో కన్సల్టెంట్ జి.సురేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఎం.సుహాసిని, ఎన్‌సీడీ నోడల్ అధికారి మాధవి, డీపీఎంవో పి.నవీన్, వైద్యాధికారులు స్నేహస మీరా, హాఫీసా పాల్గొన్నారు.

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న వీరపాండ్యన్, జి.లక్ష్మీశ, ఎం.సుహాసిని తదితరులు

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
ఆర్య వైశ్య కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు ఆర్య వైశ్య కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, ఆర్య వైశ్య కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (8 & 9 నవంబరు 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ప్రైవేట్ ఆసుపత్రిలో వృద్ధురాలు మృతి

వైద్యుల నిర్లక్ష్యమని బంధువుల ఆందోళన.. ఉద్రిక్తత

గాయపడిన సుభాష్‌చంద్రబోస్

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: సూర్యారావుపేటలోని ఒక గుండె ఆసుపత్రిలో వైద్యం కోసం చేరిన వృద్ధురాలు మృతి చెందిన ఘటన ఉద్రిక్తతకు దారి తీసింది. వైద్యుల నిర్లక్ష్యం వల్లే ఆమె చనిపోయారంటూ బంధువులు ఆసుపత్రిలో ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో ఆసుపత్రి సిబ్బంది, మృతురాలి బంధువులు ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడ్డారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఏలూరు జిల్లా కలిదిండి మండలం గురవాయిపాలేనికి చెందిన గోదావరి వైదేహి(65)కి ఆరోగ్యం సరిగా లేకపోవడంతో సూర్యారావుపేటలోని గుండె ఆసుపత్రిలో చేర్చారు. డయాలసిస్ చేయాలని చెప్పి వైద్యులు రూ.2 లక్షలు కట్టించుకున్నారని బంధువులు చెబుతున్నారు. శనివారం సాయంత్రం 6 గంటల సమయంలో వైదేహి ఆకస్మికంగా మృతి చెందడంతో బంధువులు ఆందోళనకు దిగారు. మృతురాలు మంగళగిరి ఏపీఎస్పీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న సుభాష్‌చంద్రబోస్‌కు బంధువు కావటంతో ఆయన కూడా అక్కడకు వచ్చారు. వైద్యుల నిర్లక్ష్యంపై ప్రశ్నించడంతో ఆయనపై వైద్య సిబ్బంది దాడి చేయడంతో తలకు గాయమైంది. సూర్యారావుపేట సీఐ అహ్మద్ అలీ ఆసుపత్రికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. తరువాత ఇరువర్గాలు రాజీకి రావటంతో గొడవ సమసిపోయింది. మృతదేహాన్ని తీసుకుని బంధువులు వెళ్లిపోయారు.

రంగయ్య ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు

ఈనాడు-అమరావతి: నకిలీ మద్యం కేసులో నిందితుడిగా ఉన్న తలారి రంగయ్య అలియాస్ రాజు (ఏ14) ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశాడు. శుక్రవారం విజయవాడలోని 8వ ఏడీజే కోర్టులో పిటిషన్ వేశాడు. దీనిపై విచారణ నిమిత్తం 12వ తేదీకి న్యాయాధికారి వాయిదా వేశారు. లేబుళ్లను డిజైన్ చేసి, ప్రింట్ చేయించాడని సిట్ అధికారులు రంగయ్యను నిందితుడిగా చేర్చారు. అప్పటి నుంచి పోలీసులకు దొరక్కుండా అజ్ఞాతంలో ఉన్న సంగతి తెలిసిందే.

ఏజెంటు కావలెను 40 YEARS
ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రములలో అత్యధికంగా 489 బ్రాంచీలతో దిగ్విజయంగా నడుస్తున్న మా సంస్థకు ఈ దిగువ కేంద్రములో బ్రాంచి నడుపుటకు ట్రాన్స్ పోర్ట్ రంగంలో అనుభవం కలిగి గోడౌన్ వసతి, ధరావత్తు, ష్యూరిటీ ఇవ్వగలిగిన వారి నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.
విస్సన్నపేట
KRANTI ROAD TRANSPORT (P) LTD., REGULAR PARCEL SERVICE
H.O. 5th Road, Autonagar, VIJAYAWADA-520007, ✆8179730999,7799139999
Email: krantiroadtransport@gmail.com

ఆర్థిక ప్రయోజనాల కోసమే సాయం చేశా!

☛ కస్టడీలో వెల్లడించిన నిందితుడు రవి
☛ కుట్ర వివరాలు రాబడుతున్న పోలీసులు
☛ నకిలీ మద్యం కేసులో ఏడుగురిని విచారించిన సిట్

ఈనాడు - అమరావతి

ఆర్థిక ప్రయోజనాలను ఆశించే తాను నకిలీ మద్యం తయారీ వ్యవహారంలో జనార్దనరావు, జగన్మోహన్‌రావులకు సాయం చేసినట్లు నిందితుడు రవి విచారణలో వెల్లడించాడు. తనకు ఇద్దరితో పదేళ్ల నుంచి పరిచయం ఉందనీ, ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పుడు రుణం ఇప్పించి సాయం చేశారని చెప్పాడు. ఐదు రోజుల కస్టడీలో భాగంగా సిట్, ఎక్సైజ్ పోలీసులు నిందితుడిని విజయవాడలోని తూర్పు ఎక్సైజ్ స్టేషన్‌లో విచారించారు. రవితో పాటు మిగిలిన నిందితులు బాదల్ దాస్, ప్రదీప్ దాస్, శ్రీనివాస్‌రెడ్డి, కల్యాణ్, రమేష్ బాబు, అల్లాభక్ష్‌లను కస్టడీకి తీసుకున్నారు. నెల్లూరులోని కేంద్ర కారాగారంలో ఉన్న రవిని అదుపులోకి తీసుకుని.. అక్కడే వైద్య పరీక్షలు నిర్వహించి శుక్రవారం విజయవాడ తీసుకొచ్చారు. మిగిలిన వారిని విజయవాడ జైలు నుంచి తీసుకుని ప్రభుత్వాసుపత్రిలో పరీక్షలు చేయించారు. అనంతరం వీరిని ఎక్సైజ్ స్టేషన్‌లో వేర్వేరుగా విచారించారు.

డిస్టిలరీ ఏర్పాటులో తోడ్పాటు కోసం ఆఫ్రికాకు...

జగ్గయ్యపేటలో తనకు గతంలో పేపర్ మిల్లు ఉందనీ, నష్టాల కారణంగా జీవనోపాధి కోసం హైదరాబాద్ వెళ్లినట్లు చెప్పాడు. 2023లో జనార్దనరావుతో కలసి తాను గోవా వెళ్లానని విచారణలో అంగీకరించాడు. ఇబ్రహీంపట్నం, ములకలచెరువులో నకిలీ మద్యం తయారీ యూనిట్ల ఏర్పాట్లలో కీలకంగా వ్యవహరించానని చెప్పాడు. జనార్దనరావుతోపాటు అంగోలా ఎందుకు వెళ్లావని పోలీసులు ప్రశ్నించగా.. డిస్టిలరీ ఏర్పాటు చేసేందుకు పరిశీలన కోసమే సెప్టెంబరు 25న వెళ్లినట్లు జవాబిచ్చాడు. ములకలచెరువు వ్యవహారం బయటకు రాగానే. . జనార్దనరావు సూచనల మేరకు తాను అతని కంటే ముందే ఇండియాకు వచ్చినట్లు ఇంటరాగేషన్‌లో వివరించాడు. సీసాలకు అంటించే లేబుళ్లను హైదరాబాద్‌లో డిజైన్ చేయించడంలో తిరుమలశెట్టి శ్రీనివాసరావు సాయం తీసుకున్నామన్నాడు. లావాదేవీల వివరాలను నిందితుడి ముందుంచి.. వివరాలను రాబట్టారు. లేబుళ్ల తయారీ చేసిన వారికి చెల్లించినట్లు చెప్పాడు.

వచ్చిన సొమ్ములో వాటాలు..

తాము ఇబ్రహీంపట్నం, ములకలచెరువులో నకిలీ మద్యం తయారీలో భాగంగా సీసాల్లోకి మద్యాన్ని నింపామని ఒడిశా కార్మికులు బాదల్ దాస్, ప్రదీప్ దాస్‌లు వెల్లడించారు. తమను జనార్దనరావు రెండు చోట్ల ఉపయోగించుకున్నాడని చెప్పారు. విద్యాధరపురంలోని శ్రీనివాస వైన్స్‌లో మేనేజ్‌మెంట్ బాధ్యతలను పర్యవేక్షించిన కల్యాణ్.. నకిలీ మద్యం సీసాలను విక్రయించాడు. నకిలీ మద్యం సీసాలను ఎవరు సరఫరా చేశారని పోలీసులు ప్రశ్నించగా.. ఏఎన్ఆర్ బార్ నుంచి జగన్మోహన్‌రావు.. ఆటోల్లో పంపేవాడని వివరించాడు. నకిలీ సరకు అమ్మగా.. వచ్చిన సొమ్ములో వాటా పంచుకునే వారమన్నారు.

ఇళయరాజా మ్యూజికల్ నైట్‌కు పటిష్ఠ భద్రత

అధికారులకు సూచనలు చేస్తున్న సీపీ రాజశేఖరబాబు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : స్థానిక ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ స్టేడియంలో 8న నిర్వహిస్తున్న ఇళయరాజా మ్యూజికల్ నైట్ కార్యక్రమం పురస్కరించుకొని శుక్రవారం నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించారు. స్టేడియం పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కట్టుదిట్టమైన భద్రత, పటిష్ఠ బందోబస్తు పరిశీలించి భద్రతాపరంగా లోపం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ పరంగా సామాన్యులు ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో తూర్పు డీసీపీ కృష్ణకాంత్ పాటిల్, ట్రాఫిక్ డీసీపీ షిరీన్ బేగం, ఎస్వీడీ ప్రసాద్, ఏడీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

91.9FM Vijayawada Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజీ స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

2021 July Model, Mahindra Thar M.T- Maroon Colour, 60,000 Km, is for Sale ✆ 98482 42831.

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 81422 92071

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీనివాస గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 95537 86677/96404 96677

REAL ESTATE

FLAT FOR SALE

Two BHK for sale, West Facing 110 Sq.yds at Patamata, Vijayawada, Car Parking, genuine buyers only. Ph: 8179450006

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

VJA కొత్త Govt. హాస్పిటల్ దగ్గర, NTR కాలనీలో న్యూ 4 BHK ప్రీమియం ఫ్లాట్ (3200 S.Ft) ఫ్లోర్‌కి 1 ఫ్లాట్ అమ్మబడును. ✆ 79957 29464.

LAND FOR SALE

మెగా అవకాడో ఫామ్‌ల్యాండ్ 11సెంట్లు 6లక్షలు. 5వ సం॥- 40 సం॥వరకు ఏటా 2-5 లక్షల ఆదాయం. 5ఎకరాల క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్ ✆ 93986 21767.

PLOT FOR SALE

2700 yds p/yd: 50,000 eluru main road before kamineni hospital & Guntur main rd highway 1200 sqyd p/yd: 40000/-. 98490 55557

వినుకొండ 133 గజాలు ఇంటి స్థలం కేవలం 99,999/- మాత్రమే. (2.75 సెంట్లు) Spot Registration. Cont: 79894 76799

హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీలో క్లబ్ హౌస్, CC రోడ్స్‌తో విల్లాస్ & విల్లా ప్లాట్స్ పెనమలూరు, గన్నవరం, గండిగుంట, మచిలీపట్నం, ఆగిరిపల్లి, పరిటాలలో ✆ 99633 28823

విజయవాడసిటీ రామవరప్పాడులో 350 ఎకరాల మెగాటౌన్‌షిప్ ఇంటర్‌నేషనల్ స్కూల్ స్టార్‌హోటల్ సౌకర్యాలతో CRDA ప్లాట్స్ అమ్మకంనకు కలవు. ✆ 77888 99999

VJA, పెనమలూరు CRDA LP No.104/25 ప్లాట్లు, హౌసెస్, విల్లాలు ★ బ్యాంక్ లోన్ ★ స్పాట్ రిజి. ✆ 95531 29369, 94404 83810.

మంగళగిరి దగ్గర నవులూరు నందు CRDA Layout (MIG Layout)లో 200 Sq. Yards అమ్మకంనకు కలదు. ✆ 99087 39516.

VJA హరివిల్లు క్వాలిటి డెవలప్‌మెంట్స్ గల అప్రూవ్డ్ ప్లాట్స్ మచిలీపట్నం, గన్నవరం, అంబాపురం, పరిటాలలో ప్లాట్స్ కంపెనీ సేల్ ✆ 95427 56666.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

PROPERTY FOR SALE

PRELEASED WAREHOUSE FOR SALE Autonagar, Visakhapatnam
Land 2.63 Acres A Grade 54,000 Sft Attractive Price **92125 62223**

TO LET

మచిలీపట్నం ముస్తాకాన్‌పేటలో న్యూ ఇండిపెండెంట్ బిల్డింగ్ 2 BHK గ్రౌండ్ ఫ్లోర్ అద్దె/ లీజు కలదు. 9,500/- ✆ 94412 50042, 98491 67170.

COMMERCIAL

42000 Sq.Ft Godown available for Rent in Telaprolu, 10kms from Vijayawada Airport Rs: 12 Per Sq.Ft. ✆ 63013 39091.

JOBS

Wanted B.Com /M.Com / MBA Finance / CA IPCC Droupouts To be work as Field / Back end Executive in Vijayawada in a Reputed Audit Firm. Interested Persons. Cont: 70135 11502 or Mail To kowthahr@gmail.com

డెంటల్ డాక్టర్లు కావలెను. త్వరలో ప్రారంభం కాబోతున్న డెంటల్ క్లినిక్ గ్రూప్‌నకు MDS (Endodontist), BDS, ఫ్రెషర్స్ 20 Nos కావలెను. ✆ 83090 87864.

ప్రముఖ వెండి సంస్థలో అకౌంటెంట్ కావలెను. Tally, డేటా ఎంట్రీ నందు అనుభవం వుండవలెను. వెండిసంస్థలో పనిచేసేవారికి ప్రాధాన్యత. ✆ 90304 84545, 91338 42592.

WANTED DISTRIBUTORS
Milk Bread, Cream Buns, Sweet Buns, Biscuits, Plain Puffs, Cup Cakes, Instant Foods etc.
Attractive Margins upto 30%.
QUALIFICATION Already having Line Distribution.
AREAS West Godavari, Krishna & Guntur Districts.
MODEL DAIRY VIJAYAWADA. 95534 65896 95421 51122

విజన్ ఆటో మొబైల్స్ అపె ఆటో షోరూము NTR జిల్లా విజయవాడ, నందిగామ, నూజివీడు నందు పనిచేయుటకు 3 వీలర్ మార్కెట్ నందు కనీసము 5సం॥ అనుభవము ఉన్న ★ 1.సేల్స్ మేనేజరు- 5 ★ 2. సేల్స్ ఎగ్జిక్యూటీవ్స్ - 18 ★ 3.సేల్స్ టీం లీడర్స్ -10 ★ 4. అకౌంటెంట్లు -5 టాలి అకౌంటింగ్ ప్యాకేజీలో అనుభవము, అకౌంటింగ్ రంగములో 4సం॥ల అనుభవము ఉన్న అకౌంటెంట్‌లు కావలెను.★ 5.కంప్యూటర్ ఆపరేటర్లు-5 (పైన తెలిపిన పోస్టులకు అభ్యర్థి అనుభవమును బట్టి జీతము నిర్ణయించబడును) సం/- మొబైల్/ వాట్సప్: నెం.77999 09050,77999 10114 ఇమెయిల్: visionauto.jobs@gmail.com

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

విజయవాడ మధ్య

ప్రత్యేక అలంకరణలో కాశీ విశ్వేశ్వరుడు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: కార్తికమాసం సందర్భంగా గవర్నర్‌పేటలోని శ్రీకాశీ విశ్వేశ్వర అన్నపూర్ణ దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ ఈవో వై. సీతారామయ్య నేతృత్వంలో కాశీ విశ్వేశ్వరునికి నిత్యపూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. రోజూ స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరిస్తున్నారు.

ఇళయరాజాకు సన్మానం

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: సినీ సంగీత దర్శకుడు ఇళయరాజాను నగరానికి చెందిన ప్రముఖ మానసిక వైద్యనిపుణులు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి, డాక్టర్ ఇండ్ల విశాల్‌రెడ్డి కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. విజయవాడ వచ్చిన ఇళయరాజాకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో రాధ, డాక్టర్ స్వప్న పాల్గొన్నారు.

యువత భవితకు భరోసా కల్పించడమే ధ్యేయం

అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు

మాచవరం, న్యూస్‌టుడే: యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ యువత భవిష్యత్తుకు భరోసా కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ జాబ్ మేళాలో ఉద్యోగాలకు ఎంపికైన 600 మందికి ఎమ్మెల్యే నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కె.భాగ్యలక్ష్మి, ఎన్టీఆర్ డీఈవో మధుభూషణ్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, విజయదీప్, కార్పొరేటర్ రాజేశ్వరి పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

న్యూస్‌టుడే బృందం: లైన్ల తనిఖీలు, మరమ్మతుల కారణంగా దుర్గాపురం ఉపకేంద్రం పరిధిలోని పలు ప్రాంతాలకు శనివారం విద్యుత్తు సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఈఈ పి.రవీంద్రబాబు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు దుర్గాపురం, బి.ఆర్.టి.ఎస్.రోడ్డు, పున్నయ్యకాలనీ, గులాబీతోట, భానునగర్, రాజీవ్‌గాంధీరోడ్డు, సంగీత కళాశాల రోడ్డు, సాంబమూర్తిరోడ్డు, బావాజీపేట, రామానగర్, నోరి ఆసుపత్రి పరిసరాలు, రామకోటి మైదానం తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా ఉండదని ఈఈ రవీంద్రబాబు తెలిపారు. ✤ ఉదయం 8:30 గంటల నుంచి 11:30 గంటల వరకు జర్నలిస్టులకాలనీ, రాజీవ్‌నగర్, ఎంఐజీ కాలనీ, ఎల్ఐజీ కాలనీ, ఈడబ్ల్యూఎస్ కాలనీ, విశాలాంధ్ర కాలనీ, డాక్టర్స్ కాలనీ, రాధానగర్, ప్రజాశక్తినగర్, బర్మాకాలనీ, పాయకాపురం, భగీరథ కాలనీ, ఏపీఎస్ రోడ్డు, ప్రకాష్‌నగర్, సుందరయ్య నగర్, ఎల్బీఎస్ నగర్, పటేల్‌నగర్, లక్ష్మీనగర్, ప్రశాంతినగర్, శాంతినగర్, దేవినేని గాంధీపురం, కండ్రిక ప్రాంతాల్లో కరెంటు ఉండదని ఈఈ తెలిపారు. ✤ అమరావతి కాలనీ, సుబ్బరాజు నగర్, న్యూరాజరాజేశ్వరిపేట ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఈఈ తెలిపారు. లోటస్ సెక్టార్ 1 నుంచి 5వరకు, లోటస్ మెయిన్ రోడ్డు, రామలింగేశ్వరపేట మెయిన్ రోడ్డు, జీరో లైన్ నుంచి 7వ లైను వరకు, శాంతినగర్ జీరో లైన్, 1, 2, లైన్లలో ఉదయం 8 నుంచి 10 గంటల వరకు కరెంటు ఉండదని ఈఈ తెలిపారు.

ఎలక్ట్రిక్ టూ-వీలర్ సర్వీసుపై ఉచిత శిక్షణ

కరెన్సీనగర్: నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆటోమొబైల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో యువతులకు ఎలక్ట్రిక్ టూ-వీలర్ సర్వీస్ అండ్ మెయింటెనెన్స్‌పై ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎం.విజయ సారథి తెలిపారు. అభ్యర్థినుల వయసు 17 నిండి పదో తరగతి ఉత్తీర్ణులైన వారు అర్హులని చెప్పారు. శిక్షణ అనంతరం నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సర్టిఫికేట్, ఉద్యోగాల కల్పనలో సాయం అందిస్తారని తెలిపారు. వివరాలకు 98486-26424 సంప్రదించాలన్నారు.

పోలీసు కమిషనర్ కార్యాలయంలో వందేమాతర గీతం ఆలపిస్తున్న సీపీ రాజశేఖరబాబు, సిబ్బంది

గవర్నర్‌పేట రహిమాన్‌పార్కు ఆవరణలో కార్పొరేటర్ బాలస్వామి తదితరులు

రాగూర్ గ్రంథాలయంలో రమాదేవి, పోటీ పరీక్షల అభ్యర్థులు

చిట్టూరి పాఠశాలలో..

అజిత్‌సింగ్‌నగర్ రైతుబజార్ వద్ద..

సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్‌లో సీఐ లక్ష్మీనారాయణ, సిబ్బంది

వందేమాతరం.. స్ఫూర్తిదాయకం

మూడో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ కిషోర్‌బాబు, సిబ్బంది

గవర్నర్‌పేట, గాంధీనగర్, అజిత్‌సింగ్‌నగర్, సీతారాంపురం, న్యూస్‌టుడే

వందేమాతర గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నగరంలో వాడవాడలా సంబరాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో సామూహికంగా గీతాలాపన చేశారు. జాతీయ పతాకంతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బంకించంద్ర ఛటర్జీ రాసిన గీతం మనకెంతో గర్వకారణమని పేర్కొన్నారు. ప్రతి భారతీయుడి మదిని పులకింపజేసే గీతం మన వందేమాతరం అని పేర్కొన్నారు.

మాచవరంలోని ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

కర్నాటి రామ్మోహనరావు తపాలా స్టాంపు, కవరు విడుదల

స్టాంపు ఆవిష్కరిస్తున్న ఎ.కె.బాషా, అజయ్‌కుమార్, రాజేంద్రప్రసాద్, గౌతంరెడ్డి, భానుప్రసాద్ తదితరులు

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: బెజవాడ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది కర్నాటి రామ్మోహనరావు ఎన్నో ఉద్యమాలు చేశారని, న్యాయాన్ని గెలిపించేందుకు ఆయన ఎవరికీ భయపడే వారు కాదని బీబీఏ అధ్యక్షుడు ఎ.కె.బాషా పేర్కొన్నారు. శుక్రవారం బీబీఏ హాల్లో కర్నాటి రామ్మోహనరావు వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాదులు పలువురు కర్నాటి సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా బార్ కౌన్సెల్ సభ్యుడు సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఆదర్శభావాలతో ఉండే కర్నాటి రామ్మోహనరావును న్యాయమూర్తులు కూడా ఎంతో గౌరవించేవారని కొనియాడారు.

అనుబంధాలను గుర్తుచేసుకుంటూ.. కర్నాటి రామ్మోహనరావు వర్ధంతి సందర్భంగా ఆయన పేరుతో రూపొందించిన తపాలా స్టాంపు, కవరును ఏకే బాషా, చలసాని అజయ్‌కుమార్, సుంకర రాజేంద్రప్రసాద్, గౌతంరెడ్డి తదితరులు ఆవిష్కరించారు. ఆయన శిష్యులు పలువురు ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వ్యాను ఢీకొని విరిగిన రైలు గేటు

మధురానగర్, న్యూస్‌టుడే: మధురానగర్ పప్పులమిల్లు వద్ద రైల్వే గేటును ఇనుప తుక్కు తీసుకువెళ్లే వ్యాను ఢీకొనడంతో విరిగిపోయింది. రైలు వస్తుందని గేటు వేస్తుండగా పట్టాలు దాటి వచ్చేసిన వ్యాను ఒక్కసారిగా రైలు గేటును ఢీకొట్టిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. వ్యాను దెబ్బకు గేటు విరిగి రైలు పట్టాలకు బయట వైపు పడిపోయింది. అప్రమత్తమైన రైల్వే సిబ్బంది వెంటనే గొలుసు, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించే గేటును అడ్డు పెట్టి రాకపోకలను నియంత్రించారు. అనంతరం రైల్వే సిబ్బంది విరిగిన గేటు తొలగించారు.

నిమ్మకాయల వ్యాపారి ఆత్మహత్య

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: గవర్నర్‌పేటలోని ఒక గదిలో అద్దెకు ఉంటూ నిమ్మకాయల వ్యాపారం చేసే పెరుమాళ్ల వెంకటేశ్వరరావు (63) నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు గవర్నర్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. వలివెల రామ్‌ప్రసాద్‌కు గవర్నర్‌పేట బైరెడ్డిరామన్న వీధిలో భవనం ఉంది. ఆ భవనంలో ఒక గదిలో పెరుమాళ్ల వెంకటేశ్వరరావు అద్దెకు ఉంటూ నిమ్మకాయల వ్యాపారం చేస్తుంటారు. శనివారం వేకువజామున అతని గదిలో నుంచి పొగలు వస్తుండడంతో పక్కింటి వారు గుర్తించి ఇంటి యజమాని రామ్‌ప్రసాద్‌కు తెలిపారు. వారు తలుపులు తీసి చూడగా మంటలో కాలిపోతున్న వెంకటేశ్వరరావును చూసి నీళ్లు పోసి ఆర్పారు. అప్పటికే అతను చనిపోయాడు. ఇతని వద్ద లభించిన ఫోన్ నంబర్ల ఆధారంగా పోలీసులు బంధువులకు సమాచారం అందించారు. 15 ఏళ్ల క్రితం ఇంటి నుంచి వచ్చేశాడని బంధువులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏటీఎం వద్ద మహిళకు టోకరా

మధురానగర్, న్యూస్‌టుడే: మధురానగర్ ఎస్‌బీఐ ఏటీఎం వద్ద నగదు విత్‌డ్రా చేసేందుకు వచ్చిన మహిళ ఏటీఎం కార్డు తీసుకుని నగదు విత్‌డ్రా చేసుకున్న యువకుడిపై గుణదల పోలీసులు కేసు నమోదు చేశారు. మధురానగర్‌కు చెందిన పి.వెంకటనాగలక్ష్మి గత నెల 31న డబ్బులు తీసుకునేందుకు ఎస్‌బీఐ ఏటీఎం వద్దకు వచ్చారు. అక్కడ ఒక యువకుడు వచ్చి నగదు తీసి పెడతానని చెప్పి డబ్బులు విత్‌డ్రా చేశాడు. తరువాత ఆ మహిళకు వేరే ఏటీఎం కార్డు ఇచ్చి అక్కడ నుంచి వెళ్లిపోయాడు. ఆ తరువాత మహిళ ఖాతా నుంచి రూ.35 వేలు విత్‌డ్రా చేసుకున్నాడు. జరిగిన మోసాన్ని గుర్తించిన నాగలక్ష్మి శుక్రవారం గుణదల పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేశారు. సీసీ ఫుటేజీ ద్వారా మహిళను మోసం చేసిన యువకుడిని పోలీసులు గుర్తించినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

విజయవాడ క్రీడలు: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని భారతీయ స్టేట్ బ్యాంక్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు భవానీప్రసాద్ సూచించారు. అజిత్‌సింగ్‌నగర్‌లోని ఎంబీపీ స్టేడియంలో హాకీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ కాలంలోనే హాకీ ద్వారా భారత్ ఒలింపిక్ పతకాలు సాధించిందన్నారు. జిల్లా హాకీ సంఘం అధ్యక్షుడు జె.సురేష్ మాట్లాడుతూ జిల్లాలోని పలువురు క్రీడాకారులు క్రీడా కోటా ద్వారా ఉద్యోగాలు సాధించారన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్లబ్స్ పోటీల్లో విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు. అనంతరం జాతీయ పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా హాకీ సంఘం ప్రధాన కార్యదర్శి కె.రాజశేఖర్, సంయుక్త కార్యదర్శి ఎం.సుకన్య తదితరులు పాల్గొన్నారు.

రోషాగ్ని చిత్రాన్ని ఆదరించండి

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఈనెల 9న రోషాగ్ని చలన చిత్రం విడుదలవుతోందని చిత్ర నిర్మాత, దర్శకుడు, హీరో, స్టంట్ మాస్టర్ రాజవీర తెలిపారు. శుక్రవారం గాంధీనగర్‌లోని ఫిలిం ఛాంబర్ హాలులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచీకరణ నేపథ్యంలో స్వార్థం, ఈర్ష, ద్వేషం, కోరిక వంటి ప్రతికూల భావాలు కనిపిస్తున్న ప్రస్తుత సమాజంలో వాటిని ఎదుర్కోలేని యువకులు, ఆడపడుచుల కోసం ఈ చిత్రాన్ని నిర్మించామని, దీన్ని ఆదరించాలని కోరారు. ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు గోళ్ల నారాయణరావు, చింతకాయల చిట్టిబాబు పాల్గొన్నారు.



శ్రద్ధాంజలి

మంచికి, మానవత్వానికి, సహనానికి, స్నేహానికి మారుపేరైన మా బుజ్జి మావయ్యకు అశ్రునివాళి.. వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ.. సదా మీ జ్ఞాపకాలతో..

కీ॥శే॥ ముక్కామల సురేంద్రబాబు గారు
ప్రముఖ పారిశ్రామిక వేత్త, గన్నవరం
జననం: 25-04-1959
మరణం: 29-10-2025

యనమదల హరివిశ్వనాథ్ శ్రీలక్ష్మి, వీరవల్లి
యనమదల శ్రీనివాస్ సునీల, వీరవల్లి
బొమ్మసాని సీతాదేవి జగదీష్, గొల్లపూడి

శ్రద్ధాంజలి

మేము మరచిపోలేని మంచి మిత్రుడు, ఆత్మీయుడు,
అందరి మంచిని కోరే మహామనీషి, ప్రముఖ పారిశ్రామికవేత్త,
కీ.శే. ముక్కామల సురేంద్రబాబు గారి
మరణం మమ్ములను దిగ్భ్రాంతికి గురిచేసింది.
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము. వారి కుటుంబసభ్యులకు మా ప్రగాఢ
సానుభూతిని తెలియజేస్తున్నాము.

జననం 25-04-1959
మరణం 29-10-2025

కీ.శే. ముక్కామల సురేంద్రబాబు గారు
శ్రీ విద్యా పాలిమర్స్, పి.పి. పాలిమర్స్, జయశ్రీ పాలిమర్స్ అధినేత

డా॥ సి.హెచ్. సురేష్ (మణిపాల్ హాస్పిటల్స్)
డా॥ యలమంచిలి రాజారావు
కోమటి జయరామ్
పెరవలి చంద్రశేఖరరావు (చంద్రం)
వీరమాచనేని రంగప్రసాద్
బొప్పన భవకుమార్
పిడికిటి రామఫణీంద్రప్రసాద్ (ఫణి)
గుత్తికొండ శివనాగేశ్వరరావు
వేములపల్లి సత్యనారాయణ
పిడికిటి చినబాబు
పాలడుగు మాధవ కిషోర్‌బాబు
మండవ రామకోటేశ్వరరావు (రాంబాబు)
మండవ వెంకటేశ్వరరావు
నాదెళ్ళ వెంకటేశ్వరరావు (ఎన్.వి.ఆర్.)
కడియాల సత్యప్రసాద్
సూరపనేని పూర్ణప్రసాద్
యలమంచిలి లక్ష్మణరావు
దాసరి గోపీచంద్
కిలారు వెంకట శివాజి అంబికా క్యాటరర్స్, 93934 56777
యలమంచిలి శరత్
అనుమోలు హరి
ఎ.వి.ఆర్.కె. ప్రసాద్ (చంటి)
పొట్లూరి వెంకటేశ్వరరావు (పి.వి., హైదరాబాద్)
బొప్పన రాంబాబు (ఆత్కూరు)
ఉప్పల ప్రదీప్ లక్కీ ఎక్స్‌ప్రెస్ కార్గో
లావు ప్రసాద్ గ్రావెల్ క్వారీ, రావిచెర్ల
కోనేరు వెంకటేశ్వరరావు (బంక్‌బాబు) మెస్సర్స్ కె.వి. కృష్ణారావు, బి.పి.సి.ఎల్. డీలర్
మోటూరి శ్రీనివాసరావు హైదరాబాద్
చెరుకూరి విజయ్‌మోహన్ హైదరాబాద్
ఉప్పలపాటి నరేంద్రనాథ్
సూర్యదేవర రాఘవరావు
వల్లూరుపల్లి సత్యనారాయణ
లావు రమేష్ (పండు) రావిచెర్ల

adventure

(c) eenadu

విజయవాడ తూర్పు

రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఆటల పోటీలకు సర్వం సిద్ధం

విజయవాడ క్రీడలు : పటమటలోని కేబీసీ జడ్పీహెచ్ స్కూల్‌లో 8 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే 69వ రాష్ట్ర స్థాయి అండర్- 17 బాలికల హ్యాండ్‌బాల్, అండర్- 17 బాల, బాలికల నెట్‌బాల్ పోటీల నిర్వహణకు సర్వం సిద్ధం చేశామని పోటీల కార్య నిర్వాహక కార్యదర్శి ఎల్.దుర్గారావు తెలిపారు. హ్యాండ్‌బాల్ పోటీలకు ఒక కోర్టు, నెట్‌బాల్ పోటీలకు రెండు కోర్టులు సిద్ధం చేసినట్లు చెప్పారు. రాష్ట్రం నుంచి మొత్తం 600 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు.

పెట్టుబడులు అడ్డుకునేందుకు జగన్ కుట్రలు

గొల్లపూడి : రాష్ట్రంలో పెట్టుబడులను అడ్డుకునేందుకు జగన్ విద్వేషపూరిత కుట్రలు చేస్తున్నారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆరోపించారు. గొల్లపూడిలోని కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవాలనే ఉద్దేశంతో కుట్ర రాజకీయాలను జగన్ నడిపిస్తున్నారని విమర్శించారు. జగన్ మాత్రం ద్వేషపూరిత వ్యాఖ్యలతో రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వైకాపా ఐదేళ్ల కాలంలో అవినీతి, మత్తుపదార్థాలు, నాసిరకం మద్యం విచ్చలవిడిగా తయారు చేసి రూ.వేల కోట్లు దోచుకున్నారని పేర్కొన్నారు.

సీపీఆర్‌తో ప్రాణాపాయం నుంచి రక్షించొచ్చు

మాట్లాడుతున్న డాక్టర్ సమరం

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : గుండెపోటు రాగానే శ్వాస ఆగిపోతుందని.. వెంటనే సీపీఆర్ చేసి ప్రాణాపాయం నుంచి కాపాడవచ్చుని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ డాక్టర్ జి.సమరం అన్నారు. ఇన్నర్ వీల్‌క్లబ్ ఆఫ్ విజయవాడ, జనశిక్షణ సంస్థాన్, నైపుణ్యాభివృద్ధి సంయుక్త ఆధ్వర్యంలో మొగల్రాజపురంలోని జనశిక్షణ సంస్థాన్ కార్యాలయంలో సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సమరం మాట్లాడుతూ సీపీఆర్ చేయడం వల్ల వంద మందిలో 80 మందిని ప్రాణాపాయం నుంచి రక్షించామని, ఈ విధానంపై అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో వాసవ్య మహిళ మండలి కార్యదర్శి జి.రష్మి, ఇన్నర్ వీల్‌క్లబ్ విజయవాడ అధ్యక్షురాలు గంగా, జానకి జనశిక్షణ సంస్థాన్ ఛైర్‌పర్సన్ ఎన్.విద్యా కన్నా పాల్గొన్నారు.

జాతీయ క్యాన్సర్ దినోత్సవం

ప్రదర్శనలో సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది తదితరులు

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ క్యాన్సర్ పట్ల అవగాహన కలిగి ఉండాలని సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.ఎ.ఏడుకొండలరావు అన్నారు. శుక్రవారం కళాశాల ఆవరణలో జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా అవగాహన ప్రదర్శన నిర్వహించారు. క్యాన్సర్ రాకుండా జాగ్రత్త చర్యలను కళాశాల విద్యార్థులకు వివరించారు. అందరూ కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు గోవింద్, ఆషా, పర్విన్, సత్యకిశోర్ పాల్గొన్నారు. ✦ కొత్త ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో క్యాన్సర్ అవగాహన ప్రదర్శన నిర్వహించారు. వందేమాతరం గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు ఏఆర్‌సీహెచ్ మోహన్, నాగేశ్వరరావు, నాగార్జున, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

మొబైల్ కోర్టులో పలువురికి అపరాధ రుసుం

తప్పు చేసిన వారిని విచారిస్తున్న జడ్జి లెనిన్ బాబు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో వివిధ ప్రజారోగ్య సమస్యలు సృష్టిస్తున్న వారికి మొబైల్ కోర్టులో అపరాధ రుసుం విధించారు. నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం ఆధ్వర్యంలో తూర్పు పరిధిలోని పటమట సర్కిల్- 3 కార్యాలయంలో శుక్రవారం మొబైల్ కోర్టు నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాల్లో రహదారులపై చెత్త చెదారం వేసిన వారితో పాటు, రహదారులపై ఆవులు, ఇతర జంతువులు, పెంపుడు కుక్కలను వదలినవారు, కాలువల్లో వ్యర్థాలు వేసినవారు, డీఅండ్‌ఓ ట్రేడ్ లైసెన్సు పొందకుండా వ్యాపారం చేసేవారిని గుర్తించి మొత్తం 29 మందిపై కేసులు నమోదు చేశారు. కార్పొరేషన్ అధికారులు వారిని జడ్జి లెనిన్ బాబు ముందు హాజరు పరచగా, ఆయన రూ.8,350 అపరాధ రుసుం విధించి వసూలు చేశారు. కార్పొరేషన్ అధికారులు గోపాల్ నాయక్, బాలాజీ శ్రీనివాసమూర్తి, తూర్పు పరిధిలోని శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

ఖాళీ స్థలం.. సమస్యలకు నిలయం

➤ శివారు కాలనీల్లో తీవ్రమైన దోమల బెడద

➤ ఇబ్బంది పడుతున్న ప్రజలు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే

కనకదుర్గ నగర్‌లో ఖాళీస్థలంలో ఏపుగా పెరిగిన జమ్ము పొదలు

తూర్పు నియోజకవర్గంలో మూడో డివిజన్ శివారు కాలనీల్లో ఖాళీ స్థలాలతో ప్రజలు బేజారెత్తుతున్నారు. వీటిలో పెరిగిన జమ్ముపొదలు, పిచ్చి మొక్కలతో విష పురుగుల ఆవాసాలు, పందుల సంచారం ఎక్కువైంది. దీంతో పాటుగా కురుస్తున్న వర్షాలతో నీరు రంగుమారి దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. ఖాళీ స్థలాలను మెరక చేయించాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదు. ◆ మూడో డివిజన్‌లో కరెన్సీనగర్, శ్రీరామచంద్రనర్, కనకదుర్గనగర్, కామినేనినగర్, శ్రీ గణేష్ నగర్, నాగార్జున నగర్, విజయలక్ష్మి కాలనీలున్నాయి. నగరానికి శివారు ప్రాంతాలు కావడంతో ఖాళీ స్థలాలు ఎక్కువే. కొన్ని కాలనీల్లో నిర్మాణాలు జరుగుతున్నాయి. ఒక్కో కాలనీలో 50కి పైబడి ఖాళీ స్థలాలు ఉండటంతో మెరక చేయించడం ఇబ్బందిగా మారింది. గతంలో లోతట్టుగా ఉన్న ఖాళీ స్థలాలను నగరపాలక సంస్థే మెరక చేయించి స్థల యజమానులకు అపరాధ రుసుము వేసేది. అలాగే 15 రోజుల్లో మెరక చేయించుకోవాలని బోర్డులు ఏర్పాటు చేసేవారు. ◆ ఖాళీ స్థలాల నుంచి వేకెంట్ ట్యాక్స్ రూపంలో నగరపాలక సంస్థకు రుసుములు వస్తుండగా మెరక విషయాన్ని అటకెక్కించారు. శివారు ప్రాంతం కావడంతో ఖాళీ స్థలాల్లో జంతువులు, పందులు, గేదెలు స్వైర విహారం చేస్తున్నాయి. రాత్రి సమయాల్లో దోమల ఉద్ధృతితో బయట ఉండలేని పరిస్థితి. ఒక వైపున వ్యాధులు ముసురుతుండగా, మలేరియా విభాగం తూతూమంత్రంగా దోమల మందులు చల్లించి మిన్నకుంటోంది. అధికారులు ఖాళీ స్థలాలను మెరక చేయిస్తే సమస్య పరిష్కారం అవుతుందని ఆయా కాలనీల కమిటీలు చెబుతున్నాయి.

దోమల నివారణపై అవగాహన ర్యాలీ

ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : దోమల వల్ల కలిగే వ్యాధులపై నగర ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు కోరారు. ఫ్రైడే- డ్రైడే సందర్భంగా నగరంలోని తూర్పు, మధ్య, పశ్చిమ నియోజకవర్గాల పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం ప్రజారోగ్య విభాగం అధికారులు, సిబ్బంది దోమల నివారణ చర్యలు తీసుకున్నారు. పలు ప్రాంతాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దోమల నివారణకు ప్రజలు అనుసరించాల్సిన విధానంపై కరపత్రాలు పంపిణీ చేశారు. దోమల నివారణ మందులు పిచికారీ చేశారు. లార్వా ఆపరేషన్ నిర్వహించారు. పల్లపు ప్రాంతాల్లో వర్షపునీరు నిల్వ ఉండటంతో ఎంఎల్ ఆయిల్ చల్లారు. ఇళ్ల ప్రాంగణాల్లోని పలు వస్తువులు, పూలకుండీలు, పాత్రల్లో నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. పలుచోట్ల లార్వాను గుర్తించి క్రిమి సంహారక మందులు చల్లారు.

అటెళ్తే ముక్కు మూసుకోవాల్సిందే

6వ డివిజన్ బ్రహ్మానందరెడ్డి నగర్ మూడో రోడ్డులో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్ నుంచి మురుగు బయటకు వస్తోంది. మ్యాన్‌హోల్ గోడలు పగిలి వ్యర్థాలు బయటకు వచ్చి.. దుర్వాసన వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుర్వాసనతో ఇళ్లలో ఉండలేక పోతున్నామని, రాకపోకలకు ఇబ్బందిగా ఉందని చెబుతున్నారు. అధికారులు దీనిపై దృష్టి పెట్టి ధ్వంసమైన మ్యాన్‌హోల్ తిరిగి నిర్మించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే కరెన్సీనగర్

రాళ్లు ఇలా... వాహనాలు వెళ్లేది ఎలా..?

మూడో డివిజన్ కరెన్సీనగర్ దొండపాటి నాంచారయ్య వీధిలో రాళ్లు డంపింగ్ చేయడంతో వాహన చోదకులకు ఇబ్బందిగా మారింది. ఇప్పటికే రోడ్డు మార్జిన్ ఆక్రమించగా, రోడ్డును రాళ్లతో నింపారు. వాహనాలు నిలపకూడదని ఇలా చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. పట్టణ ప్రణాళిక విభాగం ప్రత్యేక దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కరెన్సీనగర్

రోడ్డు మార్జిన్‌లో రాళ్లు, వ్యర్థాల నిల్వ

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

పటమట, కృష్ణలంక, న్యూస్‌టుడే : విద్యుత్తు తీగల మరమ్మతుల నేపథ్యంలో న్యూ. బ్రిడ్జి విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో శనివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల మధ్య ఎంజీ రోడ్డు, ఫకీరుగూడెం, ప్రగతినగర్, టిక్కిల్ రోడ్డు, శ్రీరామ్ నగర్, చంద్రమౌళిపురం, మొహిద్దీన్ ఎస్టేట్, బీఎస్ఎన్ఎల్ కార్యాలయం, పోస్టాఫీసు రోడ్డు, పటమటలంక, కన్నానగర్, నారా చంద్రబాబు నాయుడు కాలనీ, బెంజ్ సర్కిల్, రాఘవ నగర్, నేతాజీ రోడ్, మసీదువీధి, సత్యనారాయణ నగర్, సీతారామనగర్, పోలీస్ కాలనీ, బాలాజీ నగర్, బాపనయ్య నగర్, చలసాని నగర్, రాణిగారి తోట, పాత, కొత్త సాంపుల్ బిల్డింగ్స్ ఏరియా, సంగీత అపార్ట్‌మెంట్, బద్రీనాథ్ అపార్ట్‌మెంట్, తారక రామానగర్, భూపేష్ గుప్తా నగర్, రాణిగారితోట ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని విజయవాడ టౌన్ ఈఈ పి.రవీంద్రబాబు తెలిపారు.

ఆటోనగర్ : విద్యుత్తు తీగల మరమ్మతుల నేపథ్యంలో ఆటోనగర్ ఉప కేంద్రం పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట మధ్య న్యూ పోస్టల్ కాలనీ, ఫన్ టైమ్స్ క్లబ్ రోడ్డు, పంటకాలువ రోడ్డు తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని గుణదల ఈఈ పి.హరిబాబు తెలిపారు.

మొగల్రాజపురం (విజయవాడ సిటీ) : మొగల్రాజపురం సెక్షన్, మహాత్మాగాంధీ ఇండోర్ విద్యుత్తు ఉప కేంద్రం, 11 కేవీ నిమ్మతోట ఫీడర్ పరిధిలో విద్యుత్తు లైన్ల మరమ్మతులు నిర్వహిస్తున్నామని ఈఈ పి.రవీంద్రబాబు తెలిపారు. దీని వల్ల శనివారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు శివాలయం వీధి, రావిచెట్టు సెంటర్, దాసరి లింగయ్య వీధి, ఇజ్జాడ అప్పల నాయుడు వీధి, ఆర్ డివిజన్ కొండ ప్రాంతం, బ్రహ్మానంద రెడ్డి నగర్‌లోని కొంత ప్రాంతం, మెట్రో సెంటర్, రిలయన్స్ సెంటర్, రామకృష్ణాపురం వీధి, కృష్ణాపురం వీధి, కడియాల వారి వీధిలో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నామని పేర్కొన్నారు.

ప్రతిభా పోటీల్లో పాల్గొనండి

బెంజిసర్కిల్ (విజయవాడ సిటీ): చిన్నారుల్లో దాగిన సృజన, నైపుణ్యాలను వెలికితీసేందుకు పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డులోని నలంద విద్యానికేతన్‌లో 9న పోటీలు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ మాధవ పద్మజ తెలిపారు. రెండు నుంచి ఆరేళ్ల పిల్లలకు హెల్త్ బేబి షో, టాలెంట్ పరేడ్, కాస్ట్యూమ్స్ పార్టీ, ఒలింపియాడ్ టెస్ట్‌లను విభాగాల వారిగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రవేశ రుసుం లేదని, పోటీల్లో పాల్గొనేవారు 77997 87816 నంబరుకు ఫోన్ చేసి పేరు నమోదు చేసుకోవాలని కోరారు.

సోషలిస్టు విప్లవంతోనే దోపిడీ లేని సమాజం

చిట్టినగర్, న్యూస్టుడే: సోషలిస్టు విప్లవంతోనే దోపిడీ లేని సమాజం ఏర్పడుతుందని సీపీఎం పశ్చిమ నగర కమిటీ కార్యదర్శి బోయి సత్యబాబు అన్నారు. 108వ అక్టోబర్ విప్లవ దినోత్సవం సందర్భంగా పశ్చిమ సీపీఎం కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రెడ్ మార్చ్.. కొత్తపేట పోలీస్‌స్టేషన్ ఎదురు వీధిలోని మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్ నుంచి ప్రారంభమై.. తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు సాగింది. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రాజు, మస్తాన్, బాలదుర్గారావు, సుబ్బారెడ్డి, శ్రీలత, స్వప్న, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పారా క్రీడలకు అత్యంత ప్రాధాన్యం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : జాతీయ పారా స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ చాటి రాష్ట్రానికి పతకాలు సాధించాలని శాప్ వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.భరణి పేర్కొన్నారు. 15 నుంచి 18 వరకు హైదరాబాద్ గచ్చిబౌలిలో నిర్వహించే 25వ జాతీయ పారా స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో తలపడే 38 మంది సభ్యులు గల రాష్ట్ర బృందానికి శుక్రవారం శాప్ కార్యాలయంలో ఆమె క్రీడా దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పారా క్రీడలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని, ప్రభుత్వ అవకాశాలను పారా అథ్లెట్లు అందిపుచ్చుకోవాలని సూచించారు. జాతీయ పారా స్విమ్మింగ్ పోటీల్లో అత్యధిక పతకాలు సాధించి రాష్ట్ర కీర్తి ప్రతిష్ఠలను మరింతగా పెంచాలని కోరారు. రాష్ట్ర పారా స్పోర్ట్స్ సంఘ కార్యదర్శి వి.రామస్వామి, సభ్యులు కె.దయానంద్, దామోదర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగేంద్ర పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80085 74652

స్పందనకు వందనం

పూడిక తీస్తున్న సిబ్బంది

✦ మూడో డివిజన్ క్రీస్తురాజపురం విజయనగర్ కాలనీలో కొండ ప్రాంతంలో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ పొంగుతున్నాయని స్థానిక నివాసి సుబ్బారావు మేమున్నాం... మీకు తోడుగా ద్వారా ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన యంత్ర సాయంతో పూడిక తీయించారు. ✦ మూడో డివిజన్ గుణదల సాయి మెస్ ప్రాంతంలో దోమలు ఎక్కువగా ఉన్నాయని స్థానిక నివాసి శ్రీకాంత్ మేమున్నాం... మీకు తోడుగా ద్వారా మలేరియా అధికారి హెచ్.శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో దోమల మందులు, పొగ పెట్టించారు. ✦ 3వ డివిజన్ శ్రీరామచంద్రనగర్ 3-9/177, 180 విద్యుత్తు స్తంభాలకున్న వీధి దీపాలు వెలగడం లేదని స్థానిక నివాసి వి.కోటేశ్వరరావు ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాలు ఏర్పాటు చేయించారు. –న్యూస్‌టుడే, కరెన్సీనగర్

కార్యశాల ముగింపులో విద్యార్థులు

నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

కరెన్సీనగర్: మార్కెట్ డిమాండ్ దృష్ట్యా విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని రిసోర్సుపర్సన్ లక్ష్మీకుమారి అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో మూడు రోజులుగా కళాశాలలో నిర్వహించిన కార్యశాల శుక్రవారం ముగిసింది. బహుళ ఇంటర్వ్యూలు, మర్యాదలు, రెజ్యూమ్ రైటింగ్, జాబ్ పోర్టల్స్, లింక్‌డన్ వాడకం, బృంద గోష్ఠి అంశాల్లో శిక్షణ ఇచ్చారు. ఎంబీఏ విభాగం అధ్యాపకులు ఎం.మాధురి, సీహెచ్ వరలక్ష్మి, బి.ఆర్.కుమార్, భాస్కర్ పర్యవేక్షించారు.

ఘనంగా క్రీస్తు జయంతి- 2025 జూబ్లీ వేడుకలు ప్రారంభం



గోడప్రతులు ఆవిష్కరిస్తున్న బిషప్ రాజారావు, బిషప్‌లు చిన్నాబత్తిన భాగయ్య, ఎం.డి. ప్రకాశం తదితరులు

పటమట, న్యూస్‌టుడే : దివంగత పోప్ ఫ్రాన్సిస్ 2025 సంవత్సరాన్ని జూబ్లీ ఏడాదిగా ప్రకటించిన నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్న యేసుక్రీస్తు జయంతి- 2025 జూబ్లీ వేడుకలను శనివారం ఉదయం 8.30 గంటలకు ఆంధ్ర లయోలా కళాశాల ఆడిటోరియంలో విశాఖపట్నం అగ్ర పీఠాధిపతి (ఆర్చి బిషప్) ఉడుముల బాలతో పాటు ఆరు జిల్లాల బిషప్‌లు ప్రారంభిస్తారని విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు తెలిపారు. శుక్రవారం పటమటలోని సెయింట్ పాల్స్ కథెడ్రల్ బిషప్ హౌస్‌లో పీఠాధిపతులు- 2025 జూబ్లీ వేడుకల గోడప్రతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నెల్లూరు కతోలిక పీఠం బిషప్ ఎం.డి. ప్రకాశం మాట్లాడుతూ 2025 సంవత్సరాల క్రితం క్రీస్తు జననం ద్వారా ఈ ప్రపంచానికి వెలుగు వచ్చిందని తెలిపారు. గుంటూరు కతోలిక పీఠం బిషప్ చిన్నాబత్తిన భాగయ్య, బిషప్ ఎం.డి. ప్రకాశం, మోన్సిన్యోర్ ఫాదర్ తోట సునీల్ రాజు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ

తేజస్వినితో ప్రిన్సిపల్ సునీత

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : ఇటీవల గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కళాశాలలో భారత ఔషధ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో ఉపన్యాసం విభాగంలో సిద్ధార్థ ఫార్మసీ కళాశాలలో ఫార్మాడి విద్యార్థిని తేజస్విని ప్రథమ స్థానంలో నిలిచిందని ప్రిన్సిపల్ ఆచంటి సునీత తెలిపారు. విద్యార్థినిని శుక్రవారం కళాశాలలో ప్రిన్సిపల్ అభినందించారు.

ఆర్థిక ఇబ్బందులతో సిమెంట్ వ్యాపారి ఆత్మహత్య

పటమట, న్యూస్‌టుడే : వ్యాపారంలో నష్టం రావడంతో ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక సిమెంట్ వ్యాపారి ఆత్మహత్య చేసుకున్న ఘటన పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో రామవరప్పాడు వద్ద స్వర్ణగ్రాండ్ హోటల్‌లో చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డుకు చెందిన కుసుమంచి కమలాకర్ (47) సిమెంట్ వ్యాపారి. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొంతకాలంగా వ్యాపారంలో నష్టాలు రావడంతో పాటు అతని వద్ద నగదు తీసుకున్నవారు తిరిగి ఇవ్వకపోవడంతో అప్పులు పెరిగి తీవ్ర ఆర్థిక సమస్యలు ఎదుర్కొన్నాడు. శుక్రవారం ఉదయం రామవరప్పాడు రింగ్ సమీపంలోని స్వర్ణ గ్రాండ్ హోటల్‌లో గది తీసుకున్నాడు. సాయంత్రం 6 గంటలు దాటినా గది నుంచి బయటకు రాకపోవడంతో హోటల్ సిబ్బంది గది తలుపులు తెరిచి చూడగా మృతి చెంది ఉన్నాడు. ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడినట్లు సూసైడ్ లెటర్ రాశాడు. పురుగుల మందు తాగాడా లేదా.. లేక ఏమైనా మాత్రలు వేసుకున్నాడా అనేది తెలియరాలేదు. పటమట సీఐ సంఘటనా స్థలానికి చేరుకుని కమలాకర్ ఫోన్, సూసైడ్ లెటర్ స్వాధీనం చేసుకుని మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఎదురెదురుగా వస్తే.. ఇక్కట్లే

న్యూస్‌టుడే, కృష్ణలంక



వీయూపీ నుంచి సర్వీసు రోడ్డులోకి వస్తున్న వాహనాలు

కృష్ణలంక ప్రజలు రహదారి దాటే ఇబ్బందులను నివారించే లక్ష్యంతో నిర్మించిన వీయూపీ (వెహికల్ అండర్ పాస్) వద్ద ప్రతిరోజు తలెత్తుతున్న ట్రాఫిక్ ఇక్కట్లు రాకపోకల విషయంలో ప్రజలకు మరిన్ని ఇబ్బందులు కలిగిస్తున్నాయి. దీని ద్వారా వచ్చే వాహనాలు.. సర్వీసు రోడ్డు నుంచి వచ్చే వాహనాలు పరస్పర ఎదురవుతుండటంతో ట్రాఫిక్ రద్దీ తలెత్తుతోంది. సమీపంలోని రాఘవయ్య పార్క్ వంతెనకు సమాంతరంగా వీయూపీ ఉండటంతో ఎంజీ రోడ్డు మీదుగా కృష్ణలంక వచ్చేవారు వంతెన దాటి వీయూపీ ద్వారా సర్వీసు రోడ్డులోకి చేరుకుంటారు. అదే విధంగా సర్వీసు రోడ్డు నుంచి వీయూపీ లోపలికి ప్రవేశించి.. వంతెన మీదుగా ఎంజీ రోడ్డుకు చేరుకోవాల్సి ఉంటుంది. కాగా రద్దీ అధికంగా ఉన్న వేళల్లో రాకపోకలు దుర్లభంగా మారుతున్నాయి. ఏక కాలంలో వీయూపీలోకి ప్రవేశాల వల్ల తలెత్తుతున్న ఇబ్బందులే రద్దీకి కారణంగా తెలుస్తోంది. దీంతో కీలక వేళల్లో పర్యవేక్షణ నిమిత్తం ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేస్తే రద్దీ కొంతైనా తగ్గుతుందన్న అభిప్రాయం స్థానిక ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారికి అనుసంధానించి ఉన్న కృష్ణలంకలో వీఎంసీ 20, 21, 22 డివిజన్లు ఉండగా సుమారు 80 వేల మందికి పైగా రాకపోకల నిమిత్తం సర్వీసు రోడ్డును ఆశ్రయించాల్సి ఉంటుంది. మూడు డివిజన్ల ప్రజలు నగరంలోకి రావాలంటే వీయూపీ ద్వారా మాత్రమే అవకాశం ఉండటంతో ఇక్కడ రద్దీ అధికంగా ఉంటుంది. ఆక్రమణలను అరికట్టి నిరంతరం పర్యవేక్షించాల్సిన ఆవశ్యకత ట్రాఫిక్ పోలీసులపై ఉంది.

ఉప్పొంగిన దేశభక్తి

విద్యాలయాలు, కార్యాలయాల్లో వందేమాతరం గీతాలాపన



వందేమాతరం గీతాన్ని ఆలపిస్తున్న రిజిస్ట్రార్ రాధికారెడ్డి, ఉద్యోగులు

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం: దిల్లీ యూజీసీ ఉత్తర్వుల మేరకు వందేమాతరం గీతం 150 ఏళ్లు అయిన సందర్భంగా నగరంలోని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి నేతృత్వంలో ఉద్యోగులంతా కలసికట్టుగా గీతాన్ని ఆలపించారు. విశ్వ విద్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఉద్యోగులు వందేమాతరం గీతం ఆవిర్భావ విశేషాలను పంచుకున్నారు.

పటమట : 8వ ఆంధ్ర నావల్ ఎన్‌సీసీ యూనిట్ విజయవాడ ఆధ్వర్యంలో శుక్రవారం వందేమాతరం గేయం ఆలపించారు. అనంతరం జాతీయ జెండాలతో స్టెల్లా కళాశాల నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ చేశారు. సబ్ లెఫ్టినెంట్ స్వప్న, ఎన్‌సీసీ క్యాడెట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణలంక : 16వ డివిజన్ తెదేపా అధ్యక్షుడు వేముల దుర్గారావు డివిజన్‌లోని తాడికొండ సుబ్బారావు వీఎంసీ ప్రాథమిక పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో వందేమాతరం గేయాన్ని ఆలపించారు. జాతీయ జెండాతో ర్యాలీ చేసి విద్యార్థులకు మిఠాయిలు పంచారు. పాఠశాల హెచ్‌ఎం ధనలక్ష్మి, ఉపాధ్యాయులు, సచివాలయాల కార్యదర్శులు, అంబటి కాశి, దేవళ్ల శ్రీను పాల్గొన్నారు.

విజయవాడ సిటీ : నలంద డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వినూత్నంగా వందేమాతరం 150 సంవత్సరాలు అని రాశారు. ఆ అంకెలపై కూర్చున్నారు. భారీ జాతీయ పతకాన్ని ప్రదర్శించారు. కళాశాల ప్రిన్సిపల్ ఎం.అనూరాధ, ఏఎన్ఓ కె.సుధాకర్; ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త వి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ✦ లబ్బీపేటలోని సిద్ధార్థ మహిళా కళాశాలల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్‌సీసీ విద్యార్థులు, ప్రిన్సిపల్ వి.వి.సుబ్రహ్మణ్యకుమార్ పాల్గొన్నారు. ✦ ఎంజీరోడ్డులోని భారత్ వికాస్ పరిషత్ విజయవాడ తూర్పు, సెంట్రల్ బ్రాంచుల ఆధ్వర్యంలో ఎంజీరోడ్డులో వందేమాతరం ఆలపించారు. కార్యక్రమంలో బ్రాంచుల అధ్యక్షులు చందోలు ఆంజనేయులు, కిశోర్‌కుమార్ జైన్, జి.జగదీశ్, సౌత్ రీజియన్ సంయుక్త కార్యదర్శి చుండూరు మురళీధర్ పాల్గొన్నారు. ✦ మొగల్రాజపురంలోని బోయపాటి శివరామకృష్ణయ్య నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న మేయర్ రాయన భాగ్యలక్ష్మి



రాణిగారితోటలో విద్యార్థుల ర్యాలీ

విజయవాడ నగరపాలక సంస్థ : భారత స్వాతంత్ర్య ఉద్యమంలో దేశ ప్రజలందరినీ ఏకతాటిపైకి తేవడంలో, ప్రతి ఒక్కరిలోనూ దేశభక్తిని పెంపొందించడంలోనూ వందేమాతరం గేయం ప్రముఖపాత్ర పోషించిందని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. వందేమాతర గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం 'వందేమాతరం గీతం 150వ వార్షికోత్సవాన్ని నిర్వహించి నగర ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులతో కలిసి ఆమె సామూహిక గీతాలాపన చేశారు. అదనపు కమిషనర్ ఎ.రవీంద్రరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతరం గేయం ప్రజలపై ప్రభావం చూపిందని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు అప్పాజీరావు, రాజేష్, అధికారులు అర్జునరావు, పి.సత్యకుమారి, పి.వెంకటనారాయణ, చంద్రశేఖర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

సాంకేతికతను అందిపుచ్చుకుంటే భవిష్యత్తు



మాట్లాడుతున్న గురునాథరెడ్డి

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : విద్యార్థులు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటే భవిష్యత్తు ఉంటుందని మెట్రో రైలు కార్పొరేషన్ డిప్యూటీ చీఫ్ జనరల్ మేనేజర్ డి.గురునాథరెడ్డి అన్నారు. పీబీ సిద్ధార్థ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో 'ఇంటలిజెంట్ ట్రాన్సిట్ సిస్టమ్స్, మెట్రో ఆటోమేషన్ అండ్ అనలిటిక్స్‌లో కంప్యూటర్ సైన్స్ పాత్ర' అనే అంశంపై సదస్సు శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ తమిళనాడు మెట్రోరైలు సాఫ్ట్‌వేర్ పనితీరు, ఆటోమేటెడ్ మెట్రో సిస్టమ్స్ అభివృద్ధిలో కంప్యూటర్ సైన్స్ పాత్రపై వివరించారు. సెన్సార్లు, కంట్రోలర్లు వాస్తవ డేటా సేకరణ, పర్యవేక్షణ, నిర్వహణకు తోడ్పడతాయని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల డీన్ ఆచార్య రాజేశ్ సి.జంపాల, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి టీఎస్ రవికిరణ్, రహిమాన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గురునాథరెడ్డిని సత్కరించారు.

రాష్ట్ర అభివృద్ధికి భాజపా కృషి

భవానీపురం, న్యూస్‌టుడే: ఏపీ అభివృద్ధికి భాజపా కృషి చేస్తోందని, రాష్ట్రంలో అమలవుతున్న పథకాల వెనుక ప్రధాని మోదీ ఆలోచనలు ఉన్నాయని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పేర్కొన్నారు. కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీలో శుక్రవారం చేరారు. చిప్పగిరి మండల వ్యవసాయ సలహా కమిటీ ఛైర్‌పర్సన్ గుమ్మనూరు కమలమ్మ నేతృత్వంలో జడ్పీటీసీ సభ్యుడు ఎ.శేఖర్ పాటు ఐదుగురు సర్పంచులు, ముగ్గురు ఉప సర్పంచులు, పలువురు నాయకులు భాజపాలో చేరారు. విజయవాడకు చెందిన లాకా వెంగళరావు తిరిగి భాజపాలో చేరారు. ఈ సందర్భంగా మాధవ్ వారికి భాజపా కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రధాని మోదీ నేతృత్వంలో కలిసి పనిచేయాలని సూచించారు.

అర్ధ సెంచరీ చేసి అదరగొట్టాడు



బ్యాటింగ్ చేస్తున్న పూజిత్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : ఆతిథ్య వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ జట్టు సారథి పూజిత్ అర్ధ సెంచరీ (55 నాటౌట్)తో క్రీజ్‌లో నిలిచాడు. సిద్ధార్థ అకాడమీ స్వర్ణోత్సవాల్లో భాగంగా మొగల్రాజపురంలోని వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్‌లో జరుగుతున్న 'స్పోర్ట్స్-ఎ-థాన్'లో భాగంగా అంతర్ పాఠశాలల క్రికెట్ టోర్నీలో రెండో రోజైన శుక్రవారం పలు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. శుక్రవారం జరిగిన మ్యాచ్‌ల్లో సర్ సీఆర్ రెడ్డి పబ్లిక్ స్కూల్ (ఏలూరు) జట్టు 61 పరుగుల ఆధిక్యంతో నలంద విద్యానికేతన్ (గంగూరు) జట్టుపై విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో సర్ సీఆర్ రెడ్డి పబ్లిక్ స్కూల్ జట్టు సారథి సాహూల్ 39 పరుగులు సాధించి జట్టును విజయపథం దిశగా నడిపించాడు. మరో మ్యాచ్‌లో ఆతిథ్య వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ జట్టు 136 పరుగుల భారీ స్కోర్ ఆధిక్యంతో ఐమీ ఇంటర్నేషనల్ స్కూల్ (మంగళగిరి) జట్టుపై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన వీపీ సిద్ధార్థ జట్టు 166 పరుగులు చేయగా.. ఐమీ స్కూల్ జట్టు 30 పరుగులకు కుప్పకూలింది. వీపీఎస్ జట్టు సారథి పూజిత్ 55 పరుగులతో నాటౌట్‌గా నిలిచి జట్టును గెలిపించాడు. ✦ మరో మ్యాచ్‌లో డాక్టర్ కేఎల్పీ స్కూల్ జట్టు (గుంటూరు) ఏడు వికెట్ల తేడాతో కేసీపీ సిద్ధార్థ ఆదర్శ్ రెసిడెన్షియల్ జట్టుపై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన సిద్ధార్థ ఆదర్శ్ స్కూల్ జట్టు 50 పరుగులకే కుప్పకూలగా.. డాక్టర్ కేఎల్పీ స్కూల్ జట్టు మూడు వికెట్ల నష్టానికి లక్ష్యాన్ని ఛేదించింది. విజేతలుగా నిలిచిన జట్లు సెమీ ఫైనల్స్‌లో ప్రవేశించాయని, వీరి మధ్య శనివారం సెమీ ఫైనల్స్ మ్యాచ్‌లు నిర్వహిస్తామని స్కూల్ ప్రిన్సిపల్ మేడా సీతారామయ్య తెలిపారు.

(c) eenadu

విజయవాడ తూర్పు

క్రిస్మస్ కేకు మిక్సింగ్

లబ్బీపేట (విజయవాడ సిటీ): క్రిస్మస్, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని లబ్బీపేటలోని వైవీరావు హాస్పిటల్ రోడ్డులోని జీఆర్‌టీ హోటల్‌లో శుక్రవారం కేకు మిక్సింగ్ నిర్వహించారు. హోటల్ హెడ్ చెఫ్ శ్రీధర్, హోటల్ జనరల్ మేనేజర్ హరిప్రసాద్ పాల్గొన్నారు.

రైతుకు ఆదాయమే లక్ష్యం

ధ్రువపత్రం అందజేస్తున్న శంకర్ నాయక్ తదితరులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : భూమిని 365 రోజులు వివిధ పంటలతో కప్పి ఉంచడం, ఎకరాకు 5 రకాల పంటలు వేసి ఆదాయాన్ని పొందడం, నెలకు రూ.25 వేలకు తగ్గకుండా ఆదాయాన్ని సమకూర్చడం.. వంటి విషయాలను నేర్చుకున్నామని ప్రకృతి వ్యవసాయ కేంద్రంలో 5 రోజులుగా శిక్షణ పొందిన ట్రైనీ ఇంటర్నల్ కమ్యునిటీ రిసోర్సు పర్సన్లు పేర్కొన్నారు. విజయవాడ వేంకటేశ్వరనగర్‌లోని రైతు నిలయంలో ప్రకృతి వ్యవసాయంలో పాటించే పద్ధతులపై 5 రోజుల శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగిశాయి. శిక్షణలో 9 సార్వత్రిక సూత్రాలు ఉండేలా ప్రణాళికలు రూపొందించామని ఎన్టీఆర్ జిల్లా ప్రకృతి వ్యవసాయాధికారి వై.శంకర్ నాయక్ పేర్కొన్నారు. శిక్షణ పాల్గొన్న వారికి ధ్రువపత్రాలు అందజేశారు. ముగింపు కార్యక్రమంలో వాణిశ్రీ, భాను, చాందిని పాల్గొన్నారు.

మేరీ క్యూరీ సేవలు వెలకట్టలేనివి

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : నోబెల్ గ్రహీత మేరీ క్యూరీ మానవాళికి విజ్ఞానానికి చేసిన సేవలు వెలకట్టలేవని ఆంధ్రా లయోల కళాశాల భౌతిక శాస్త్ర విభాగాధిపతి తుమ్మల శ్రీకుమార్ అన్నారు. ఆంధ్రా లయోల ఇంజినీరింగ్ కళాశాల, ఐక్యూఏసీ సహకారంతో మేరీ క్యూరీ దినోత్సవాన్ని సందర్భంగా శుక్రవారం కళాశాలలో ప్రత్యేక సదస్సు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ క్యూరీ అంకిత భావం, శాస్త్రీయ స్ఫూర్తి నుంచి ప్రేరణ పొందాలని సూచించారు. కళాశాల పరీక్షల నియంత్రణాధికారి ఫాదర్ ఇమ్మాన్యుయేల్, వైస్ ప్రిన్సిపల్ వై.సుధాకర్ పర్యవేక్షించారు. శ్రీకుమార్‌ను సన్మానించారు.

శ్రీకుమార్‌ను సత్కరించిన ఫాదర్ ఇమ్మాన్యుయేల్, సుధాకర్

9న జిల్లా స్థాయి ఓపెన్ చెస్ టోర్నీ

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : భవానీపురం స్వాతి రోడ్డులోని ఆచార్య ఇనిస్టిట్యూట్‌లో 9న జిల్లా స్థాయి ఓపెన్ చెస్ టోర్నీ నిర్వహిస్తామని ది విజయవాడ చెస్ సంఘం అధ్యక్షుడు ఎండీ అక్బర్ పాషా, కార్యదర్శి మందుల రాజీవ్ తెలిపారు. టోర్నీలో ఓపెన్ కేటగిరితో పాటు చిన్నారులను ప్రోత్సహించేందుకు పలు వయసు విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. విజేతలకు నగదు ప్రోత్సాహకంతో పాటు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేస్తామని చెప్పారు. వివరాలకు ఫోన్ 92467 76655 నంబరులో సంప్రదించాలని సూచించారు.

ఎలక్ట్రిక్ టూ-వీలర్ సర్వీసుపై ఉచిత శిక్షణ

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆటోమొబైల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో యువతులకు ఎలక్ట్రిక్ టూ-వీలర్ సర్వీస్ అండ్ మెయింటెనెన్స్‌పై ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎం.విజయ సారథి తెలిపారు. అభ్యర్థినుల వయసు 17 నిండి పదో తరగతి ఉత్తీర్ణులైన వారు అర్హులని చెప్పారు. శిక్షణ అనంతరం నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సర్టిఫికేట్, ఉద్యోగాల కల్పనలో సాయం అందిస్తారని తెలిపారు. వివరాలకు కళాశాల ఆటోమొబైల్ విభాగం, 98486-26424 సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

ఎన్జీ రంగా విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న తరుణ్ కాకాని, సాంబశివ చౌదరి, ధనశేఖర్ తదితరులు

ఎన్జీ రంగా పోరాటాలు చిరస్మరణీయం

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : స్వాతంత్య్ర ఉద్యమం, రైతాంగ సమస్యలపై ఎన్జీ రంగా చేసిన పోరాటాలు చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధనకు యువత కృషి చేయాలని కాకాని ఆశయ సాధన సమితి అధ్యక్షుడు తరుణ్ కాకాని అన్నారు. ఆచార్య ఎన్జీ రంగా జయంతి కార్యక్రమాన్ని ట్రస్ట్ ఛైర్మన్ గోగినేని ధనశేఖర్ ఆధ్వర్యంలో మొగల్రాజపురంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహానికి తరుణ్, మాజీ ఎమ్మెల్యే సాంబశివ చౌదరి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఆటోనగర్ పెట్రోల్ బంకు యజమాని నారాయణ ప్రసాద్, రైతు నాయకులు చంద్రశేఖర్, గుణదల భాజపా మండల అధ్యక్షుడు పవన్ తదితరులు పాల్గొన్నారు.

✦ ఆచార్య ఎన్జీ రంగా పార్క్ వద్ద నిర్వహించిన జయంతి కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి పాల్గొని విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. రంగా కుటుంబ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి



మంచికి, మానవత్వానికి, సహనానికి, స్నేహానికి మారుపేరైన మా **బుజ్జి మావయ్యకు** అశ్రునివాళి.. వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ.. సదా మీ జ్ఞాపకాలతో..

కీ॥శే॥ ముక్కామల సురేంద్రబాబు గారు
ప్రముఖ పారిశ్రామిక వేత్త, గన్నవరం
జననం: 25-04-1959
మరణం: 29-10-2025

యనమదల హరివిశ్వనాథ్
శ్రీలక్ష్మి, వీరవల్లి

యనమదల శ్రీనివాస్
సునీల, వీరవల్లి

బొమ్మసాని సీతాదేవి
జగదీష్, గొల్లపూడి

ఆదర్శమూర్తికి అశ్రునివాళి



శ్రీ ముక్కామల సురేంద్రబాబు గారు
ఛైర్మన్: శ్రీ విద్యా పాలిమర్స్, PP పాలిమర్స్, జయశ్రీ పాలిమర్స్
జననం: 25-04-1959 మరణం: 29-10-2025

క్రమశిక్షణ, కార్యదక్షత, సహృదయులు, అమితమైన ఆప్యాయతలు గల ఆదర్శమూర్తికి అంజలి ఘటిస్తూ...
వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తున్నాము.

DIRECTORS & STAFF
Deepak NexGen Feeds Pvt. Ltd
KINGFISH INDIA'S #1 FLOATING FISH FEED BRAND
nexgen QUALITY MATTERS
iFEED

శ్రద్ధాంజలి

మేము మరచిపోలేని మంచి మిత్రుడు, ఆత్మీయుడు,
అందరి మంచిని కోరే మహామనీషి, ప్రముఖ పారిశ్రామికవేత్త,
కీ.శే. ముక్కామల సురేంద్రబాబు గారి
మరణం మమ్ములను దిగ్భ్రాంతికి గురిచేసింది.
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము. వారి కుటుంబసభ్యులకు మా ప్రగాఢ
సానుభూతిని తెలియజేస్తున్నాము.

జననం 25-04-1959
మరణం 29-10-2025

కీ.శే. ముక్కామల సురేంద్రబాబు గారు
శ్రీ విద్యా పాలిమర్స్, పి.పి. పాలిమర్స్, జయశ్రీ పాలిమర్స్ అధినేత

డా॥ సి.హెచ్. సురేష్ (మణిపాల్ హాస్పిటల్స్)
డా॥ యలమంచిలి రాజారావు
కోమటి జయరామ్
పెరవలి చంద్రశేఖరరావు (చంద్రం)
వీరమాచనేని రంగప్రసాద్
బొప్పన భవకుమార్
పిడికిటి రామఫణీంద్రప్రసాద్ (ఫణి)
గుత్తికొండ శివనాగేశ్వరరావు
వేములపల్లి సత్యనారాయణ
పిడికిటి చినబాబు
పాలడుగు మాధవ కిషోర్‌బాబు
మండవ రామకోటేశ్వరరావు (రాంబాబు)
మండవ వెంకటేశ్వరరావు
నాదెళ్ళ వెంకటేశ్వరరావు (ఎన్.వి.ఆర్.)
కడియాల సత్యప్రసాద్
సూరపనేని పూర్ణప్రసాద్
యలమంచిలి లక్ష్మణరావు
దాసరి గోపీచంద్
కిలారు వెంకట శివాజి అంబికా క్యాటరర్స్, 93934 56777
యలమంచిలి శరత్
అనుమోలు హరి
ఎ.వి.ఆర్.కె. ప్రసాద్ (చంటి)
పొట్లూరి వెంకటేశ్వరరావు (పి.వి., హైదరాబాద్)
బొప్పన రాంబాబు (ఆత్కూరు)
ఉప్పల ప్రదీప్ లక్కీ ఎక్స్‌ప్రెస్ కార్గో
లావు ప్రసాద్ గ్రావెల్ క్వారీ, రావిచెర్ల
కోనేరు వెంకటేశ్వరరావు (బంక్‌బాబు) మెస్సర్స్ కె.వి. కృష్ణారావు, బి.పి.సి.ఎల్. డీలర్
మోటూరి శ్రీనివాసరావు హైదరాబాద్
చెరుకూరి విజయ్‌మోహన్ హైదరాబాద్
ఉప్పలపాటి నరేంద్రనాథ్
సూర్యదేవర రాఘవరావు
వల్లూరుపల్లి సత్యనారాయణ
లావు రమేష్ (పండు) రావిచెర్ల

adventure

(c) eenadu

ప్రతికూల ఆలోచనలను వదిలించుకోవాలంటే..! స్టడీ స్కిల్స్

ప్రతి ఒక్కరికీ ప్రతికూల ఆలోచనలు ఎప్పుడో ఒకసారి వస్తూనే ఉంటాయి. కానీ కొంతమంది నిరంతరం ఆలోచిస్తూ కుంగుబాటు తరహా కొత్త సమస్యలను కొని తెచ్చుకుంటారు. నెగెటివ్ ఆలోచనలు ఉంటే చదువుపై ఆసక్తి తగ్గిపోతుంది. అందుకే అలాంటి ఆలోచన లను, కలిగే బాధను నమ్మకస్థులైన స్నేహితులు, కుటుంబీకులతో పంచుకుంటే మనసు కుదుటపడుతుంది. నవ్వడం, మెదడుకు పనిపెట్టే పజిల్స్ చేయడం లాంటివి సానుకూల ఆలోచనలకు దోహదపడతాయి. ఆ విధమైన ప్రతికూల ఆలోచనల నుంచి ఎలా గట్టెక్కాలో తెలుసుకోవాలంటే క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

కరెంట్ అఫైర్స్

మాదిరి ప్రశ్నలు

✿ 2025, సెప్టెంబరు 11, 12 తేదీల్లో ఏ నగరంలో జరిగిన 4వ కోస్ట్‌గార్డ్ గ్లోబల్ సదస్సులో భారత్ పాల్గొంది? **జ:** రోమ్ (ఈ సదస్సులో పాల్గొన్న భారత్ 2027లో 5వ కోస్ట్ గార్డ్ గ్లోబల్ సమ్మిట్ (సీజీజీఎస్)ను చెన్నైలో నిర్వహించేందుకు బిడ్‌ను గెలుచుకుంది.)

✿ ఏ సందర్భాన్ని పురస్కరించుకుని భారత్‌లో ఏటా సెప్టెంబరు 11న దిగ్విజయ్ దివస్‌ను నిర్వహిస్తారు? **జ:** 1893, సెప్టెంబరు 11న చికాగోలో జరిగిన ప్రపంచ మతాల పార్లమెంటులో స్వామి వివేకానంద చేసిన ప్రసిద్ధ ప్రసంగం గుర్తుగా.

✿ అగ్రికల్చరల్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఏపీఈడీఏ) ఏ మూడు నగరాల్లో నూతన ప్రాంతీయ కార్యాలయాలను ఇటీవల ప్రారంభించింది? **జ:** పట్నా, డెహ్రాదూన్, రాయ్‌పుర్ (వీటితో కలిపి ఏపీఈడీఏ ప్రాంతీయ కార్యాలయాల సంఖ్య 19కు చేరింది.)

మరింత సమాచారం

సంఖ్యల సారాన్ని ప్రదర్శించే పటాలు!

దేశ జీడీపీలో వివిధ రంగాల వాటాలు, కంపెనీలో నెలవారీ ఉత్పత్తుల వివరాలు, తరగతిలో విద్యార్థుల హాజరుకు, మార్కులకు మధ్య పోలికలు తదితరాలను చూడగానే తెలుసుకోవడానికి కమ్మీరేఖా చిత్రాలు లేదా బార్ గ్రాఫ్‌లు ఉపయోగపడతాయి. దత్తాంశంలోని అంశాలను కమ్మీలు లేదా దీర్ఘచతురస్రాల రూపంలో ప్రదర్శిస్తూ గీసిన చిత్రాలను కమ్మీరేఖా చిత్రాలు అంటారు. అవి అడ్డంగా లేదా నిలువుగా ఉంటాయి. ఆ చిత్రం పొడవు లేదా ఎత్తు అది సూచించే విలువకు అనులోమానుపాతంలో ఉంటుంది. డేటాను వేగంగా చదవడం, పోల్చడం, విశ్లేషించడం మొదలైన సామర్థ్యాలను అభ్యర్థుల్లో అంచనా వేయడానికి ఈ అధ్యాయం నుంచి రీజనింగ్‌లో భాగంగా పోటీ పరీక్షల్లో ప్రశ్నలు అడుగుతుంటారు. వాటికి త్వరగా, కచ్చితత్వంతో సమాధానాలను గుర్తించాలంటే చిత్రాలను అంటే అక్షాలు, స్కేలు, శీర్షికలను చదవడం నేర్చుకోవాలి. శాతాలు, నిష్పత్తులు, సగటులను లెక్కించడం, గరిష్ఠ, కనిష్ఠ విలువల మధ్య తేడాలను కనుక్కోవడం ప్రాక్టీస్ చేయాలి.

కమ్మీరేఖా చిత్రాలు

(దత్తాంశ విశ్లేషణ)

సాధారణంగా కమ్మీరేఖా చిత్రాలు దీర్ఘచతురస్రాలను కలిగి ఉంటాయి. వీటినే 'హిస్టోగ్రామ్స్' అంటారు. కమ్మీరేఖా చిత్రాల్లో కమ్మీల వెడల్పు.. తరగతి అంతరాన్ని; ఎత్తు.. పౌనఃపున్యాన్ని సూచిస్తాయి. అంటే ఈ రేఖాచిత్రాల పరిమాణం అనేది తరగతి అంతరం, పౌనఃపున్యంపై ఆధారపడి ఉంటుంది.

మాదిరి ప్రశ్నలు

I. (1 - 2): ఒక కంపెనీ ఎనిమిదేళ్లలో ఉత్పత్తి చేసిన వస్తువుల సంఖ్యను వేలల్లో ఇవ్వడమైంది. సమాచారం ఆధారంగా ప్రశ్నలకు సమాధానాన్ని గుర్తించండి.



1. 2007తో పోలిస్తే 2008లో కంపెనీ ఉత్పత్తి ఎంత శాతం తగ్గింది?

1) 28% 2) 25% 3) 30% 4) 20%

వివరణ: 2007లో ఉత్పత్తి = 60

2008లో ఉత్పత్తి = 45

తగ్గుదల శాతం $= \frac{\text{తగ్గుదల}}{\text{నిజవిలువ}} \times 100$

$= \frac{60-45}{60} \times 100 = \frac{15}{60} \times 100 = 25\%$ **జ: 2**

2. 2006, 2007 సంవత్సరాల్లో జరిగిన సగటు ఉత్పత్తి కింది ఏ రెండు ఏళ్ల సగటు ఉత్పత్తికి సమానం?

1) 2010, 2011 2) 2009, 2010

3) 2008, 2010 4) 2005, 2011

వివరణ: 2006లో ఉత్పత్తి = 40

2007లో ఉత్పత్తి = 60



సగటు ఉత్పత్తి $= \frac{40+60}{2} = 50$ (వేలు)

ఆప్షన్స్ ఆధారంగా..

2010, 2011ల సగటు $= \frac{50+75}{2} = \frac{125}{2} = 62.5$

2009, 2010ల సగటు $= \frac{65+60}{2} = \frac{125}{2} = 62.5$

2008, 2010ల సగటు $= \frac{45+50}{2} = \frac{95}{2} = 47.5$

2005, 2011ల సగటు $= \frac{25+75}{2} = \frac{100}{2}$

$= 50$ (వేలు) **జ: 4**

II. (3 - 4): A, B, C, D, E అనే ఐదు పాఠశాలల్లో స్కాలర్‌షిప్ పరీక్షకు హాజరై, అర్హత సాధించిన విద్యార్థుల వివరాలు కింది కమ్మీరేఖా చిత్రంలో ఇచ్చారు. సమాచారం ఆధారంగా ప్రశ్నలకు సమాధానం గుర్తించండి.



3. అన్ని పాఠశాలల్లో పరీక్షకు హాజరై, అర్హత సాధించిన విద్యార్థుల సగటులో తేడా ఎంత?

1) 950 2) 1020 3) 990 4) 980

వివరణ: హాజరైన విద్యార్థుల సగటు

$= \frac{3000+2250+3250+2500+3000}{5}$

$= \frac{14000}{5} = 2800$

అర్హత సాధించిన వారి సగటు

$= \frac{1750+1250+2250+2000+2000}{5}$

$= \frac{9250}{5} = 1850$ తేడా $= 2800 - 1850 = 950$ **జ: 1**

4. పాఠశాల C, Dలలో స్కాలర్‌షిప్ పరీక్షకు అర్హత సాధించిన సగటు విద్యార్థులు, అదే పాఠశాలల్లో పరీక్షకు హాజరైన మొత్తం సగటు విద్యార్థుల్లో ఎంత శాతం?

1) 59. 26% 2) 73.91% 3) 65.43% 4) ఏదీకాదు

వివరణ: C, D పాఠశాలల నుంచి అర్హత సాధించిన సగటు విద్యార్థులు $= \frac{2250+2000}{2} = \frac{4250}{2} = 2125$

C, D పాఠశాలల నుంచి హాజరైన సగటు విద్యార్థులు

$= \frac{3250+2500}{2} = \frac{5750}{2} = 2875$

కావాల్సిన శాతం $= \frac{2125}{2875} \times 100 = \frac{85}{115} \times 100$

$= \frac{1700}{23}\% = 73.91\%$ **జ: 2**

III. (5 - 6): A, B, C, D, E, F అనే 6 పాఠశాలల్లో 6000 మంది విద్యార్థుల సంఖ్యను శాతాల్లో ఇచ్చారు. ఆ పాఠశాలల్లో ఉన్న బాలుర సంఖ్యను కమ్మీరేఖా చిత్రం తెలియజేస్తుంది.





5. పాఠశాల Cలో ఉన్న బాలురు, పాఠశాల Bలో ఉన్న బాలికలు, పాఠశాల Eలో ఉన్న విద్యార్థులకు మధ్య నిష్పత్తి ఎంత?

1) 45 : 7 : 97 2) 43 : 9 : 97

3) 45 : 7 : 87 4) 43 : 9 : 87

వివరణ: పాఠశాల Cలో ఉన్న విద్యార్థులు

$= \frac{26}{100} \times 6000 = 1560$

పాఠశాల Cలో ఉన్న బాలురు = 900

పాఠశాల Bలో ఉన్న విద్యార్థులు $= \frac{9}{100} \times 6000 = 540$

Bలో ఉన్న బాలికలు = 540 − 400 = 140

పాఠశాల E లో ఉన్న విద్యార్థులు $= \frac{29}{100} \times 6000 = 1740$

కావాల్సిన నిష్పత్తి = 900 : 140 : 1740

= 90 : 14 : 174 = 45 : 7 : 87 **జ: 3**

6. కింది ఏ పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య పాఠశాల E లో ఉన్న బాలికల సంఖ్యకు సమానం?

1) A 2) B 3) C 4) D

వివరణ: Eలో ఉన్న విద్యార్థులు $= \frac{29}{100} \times 6000$

= 1740

Eలో ఉన్న బాలికలు

= 1740 − 1200 = 540

పాఠశాల Aలో ఉన్న విద్యార్థులు $= \frac{12}{100} \times 6000 = 720$

పాఠశాల B లో ఉన్న విద్యార్థులు $= \frac{9}{100} \times 6000 = 540$

పాఠశాల Bలో ఉన్న మొత్తం విద్యార్థుల సంఖ్య Eలో ఉన్న బాలికల సంఖ్యకు సమానం.

జ: 2

రచయిత: గోలి ప్రశాంత్ రెడ్డి

దరఖాస్తు చేశారా?

☛ సీఈఈఆర్ఐలో ప్రాజెక్ట్ స్టాఫ్ ఖాళీలు

చివరి తేదీ: 09-11-2025.

☛ నార్త్ ఈస్టర్న్ రైల్వేలో స్పోర్ట్స్ కోటా పోస్టులు

చివరి తేదీ: 10-11-2025.

వ్యవసాయం

రాజస్థాన్‌లో రైకాలు.. మహారాష్ట్రలో ధంగర్‌లు!

భారతీయ సంస్కృతి, సహజీవనం అంతా అనాదిగా వ్యవసాయంతోనే ముడిపడి సాగుతోంది. నేటికీ సేద్యం, దాని అనుబంధ రంగాలే జనాభాలో అధిక భాగానికి జీవనోపాధి కల్పిస్తున్నాయి. భిన్న వాతావరణ పరిస్థితులు, నేలలు ఉన్న దేశంలో వివిధ ఆహార, వాణిజ్య పంటలు సాగవుతున్నాయి. ప్రాంతాల వారీగా రకరకాల దేశవాళీ పశుజాతులు, పశుపోషణాధారిత సమాజాలు ఉన్నాయి. దేశంలో వ్యవసాయం తీరుతెన్నులు, రాష్ట్రాల వారీగా ప్రధాన పంటలు, పరిశోధనా కేంద్రాలు, భౌగోళిక గుర్తింపు పొందిన వ్యవసాయ ఉత్పత్తులు, పంట కాలాలకు ఉన్న ప్రాంతీయ పేర్లు తదితరాలు పోటీ పరీక్షార్థులకు తెలిసి ఉండాలి. పలు పంటలకు అనువైన ఉష్ణోగ్రతలు, వర్షపాతం, ముఖ్యమైన పంటల శాస్త్రీయ నామాలు, సాగులో ఆధునిక పరిణామాలపై అవగాహన కలిగి ఉండాలి.

శ్రీవరి

భారత భూగోళ శాస్త్రం

1. కింది వాక్యాలను సరిచూడండి.

ఎ) వేరుశనగ శాస్త్రీయ నామం 'అరాఖిస్ హైపోజియా'

బి) వేరుశనగ పరిశోధనా కేంద్రం గుజరాత్‌లోని జునాగఢ్‌లో ఉంది.

సి) సోయాబీన్ ఉత్పత్తిలో మధ్యప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాలు తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి.

డి) జాతీయ సోయాబీన్ పరిశోధనా కేంద్రం మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఉంది.

వేరుశనగ పరిశోధనా కేంద్రం (గుజరాత్)

1) ఎ, బి సరైనవి; సి, డి సరికావు.

2) ఎ, బి, సి, డి సరైనవి.

3) ఎ, సి, డి సరైనవి; బి సరికాదు.

4) ఎ, డి సరైనవి; బి, సి సరికావు.

2. కింది వాటిని జతపరచండి.

గేదెల జాతి	రాష్ట్రాలు
ఎ) మెహసాన	1) హరియాణా
బి) నీలి	2) ఉత్తర్‌ప్రదేశ్
సి) బదావరి	3) పంజాబ్
డి) ముర్రా	4) గుజరాత్

1) ఎ-4, బి-3, సి-2, డి-1 2) ఎ-3, బి-4, సి-2, డి-1

3) ఎ-1, బి-2, సి-3, డి-4 4) ఎ-1, బి-4, సి-3, డి-2

3. గోధుమ పంటకు సంబంధించి కింది వాక్యాలను సరిచూడండి.

ఎ) గోధుమ శాస్త్రీయ నామం ట్రిటికం వల్గేర్.

బి) ఇది ప్రధానంగా సమశీతోష్ణ మండల పంట. రబీ కాలంలో పండిస్తారు.

సి) గోధుమ ఉత్పత్తిలో ఉత్తర్‌ప్రదేశ్ మొదటి, మధ్యప్రదేశ్ రెండో స్థానంలో ఉన్నాయి.

డి) ఈ పంటకు ప్రధానంగా 15° సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతలు, 50-75 సెంటీమీటర్ల వర్షపాతం కావాలి.

1) ఎ, బి, సి, డి

2) ఎ, బి, సి

3) ఎ, బి

4) ఎ మాత్రమే



4. కింది వాటిని జతపరచండి.

రాష్ట్రం	భౌగోళిక గుర్తింపు పొందిన ఉత్పత్తి
ఎ) అస్సాం	1) లాసల్‌గావ్ ఉల్లిగడ్డ
బి) కేరళ	2) అర్నిపట్టు
సి) తమిళనాడు	3) కైపాడ్ బియ్యం
డి) మహారాష్ట్ర	4) ముగా పట్టు

1) ఎ-4, బి-3, సి-2, డి-1 2) ఎ-1, బి-2, సి-3, డి-4

3) ఎ-3, బి-4, సి-1, డి-2 4) ఎ-4, బి-1, సి-3, డి-2

5. పత్తికి సంబంధించి కింది వాక్యాలను సరిచూడండి.

ఎ) ప్రపంచంలో చైనా తర్వాత అధికంగా పత్తి ఉత్పత్తి చేస్తున్న దేశం భారత్.

బి) ఈ పంటకు దక్కన్ పీఠభూమిలోని నల్లరేగడి నేలలు అత్యంత అనుకూలం.

సి) పత్తి పంటకు సరాసరిగా 15°-22° సెల్సియస్‌ల మధ్య ఉష్ణోగ్రత, కనీసం 50 సెం.మీ. సగటు వర్షపాతం ఉండాలి.

డి) పత్తి ఉత్పత్తిలో గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ముందంజలో ఉన్నాయి.

1) ఎ, బి సరైనవి: సి, డి సరికావు.

2) ఎ, బి, సి, డి సరైనవి.

3) ఎ, బి, సి సరైనవి; డి సరికాదు.

4) ఎ, బి, డి సరైనవి; సి సరికాదు.

6. కింది వాటిని జతపరచండి.

జాబితా−1	జాబితా−2
ఎ) సెల్వికల్చర్	1) శైవలాలు
బి) ఆల్గాకల్చర్	2) కలప
సి) పోమికల్చర్	3) సముద్ర జీవులు
డి) మారికల్చర్	4) ఫలాలు

1) ఎ-4, బి-3, సి-2, డి-1 2) ఎ-3, బి-4, సి-2, డి-1

3) ఎ-2, బి-1, సి-4, డి-3 4) ఎ-1, బి-2, సి-3, డి-4

7. కింది వాక్యాలను సరిచూడండి.

ఎ) ఖరీఫ్ పంటను ఒడిశాలో 'సరద్' అని పిలుస్తారు.

బి) రబీ పంటను బిహార్‌లో 'గర్మ', జైద్ పంటను 'బడ్వాయ్' అని పిలుస్తారు.

సి) కేరళలో 'విరిపుల' అని జైద్ పంటను పిలవగా, రబీ పంటను 'పుంజ'గా వ్యవహరిస్తారు.

డి) ఖరీఫ్ పంటను తమిళనాడులో 'సాంబ', కేరళలో 'ముండకన్' అని పిలుస్తారు.

1) ఎ, బి, సి, డి సరైనవి.

2) ఎ, బి సరైనవి; సి, డి సరికావు.

3) ఎ, బి, సి సరైనవి; డి సరికాదు.

4) ఎ, బి, డి సరైనవి; సి సరికాదు.

8. కింది వాటిని జతపరచండి.

పశుపోషణ ఆధారిత సమాజాలు	రాష్ట్రం
ఎ) రైకా	1) ఉత్తరాఖండ్
బి) మోన్‌పెస్	2) మహారాష్ట్ర
సి) ధంగర్	3) అరుణాచల్ ప్రదేశ్
డి) బోటియా	4) రాజస్థాన్

1) ఎ-3, బి-4, సి-2, డి-1 2) ఎ-1, బి-2, సి-3, డి-4

3) ఎ-4, బి-3, సి-2, డి-1 4) ఎ-4, బి-1, సి-3, డి-2

9. కింది వాటిలో జనుముకు సంబంధించిన వాక్యాలను సరిచూడండి.

ఎ) జనుము పంటకు ప్రధానంగా 110 నుంచి 240 సెం.మీ. మధ్య వర్షపాతం అవసరం.

బి) జనపనారను మన దేశంలో ప్రధానంగా ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రం పశ్చిమ బెంగాల్.

సి) భారత ప్రభుత్వం 2005లో జాతీయ జనపనార విధానాన్ని ప్రకటించింది.

డి) మన దేశంలో మొదటి జనపనార పరిశ్రమను 1855 లో పశ్చిమ బెంగాల్‌లోని రిష్రా వద్ద ప్రారంభించారు.

1) ఎ, బి, సి, డి సరికావు.

2) ఎ, బి, సి సరైనవి; డి సరికాదు.

3) ఎ, బి, సి, డి సరైనవి.

4) ఎ, బి, డి సరైనవి; సి సరికాదు.

10. కింది వాటిని జతపరచండి.

పరిశోధనా సంస్థ	ప్రాంతం
ఎ) ఇండియన్ వెటర్నరీ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్	1) అవికా నగర్
బి) సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రిసెర్చ్ ఆన్ బఫెలోస్	2) ఇజ్జత్‌నగర్ (బరేలీ)
సి) సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రిసెర్చ్ ఆన్ గోట్స్	3) హిస్సార్
డి) సెంట్రల్ షీప్ అండ్ ఊల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్	4) ముఖ్దుమ్ (మధుర)

1) ఎ-4, బి-3, సి-2, డి-1 2) ఎ-3, బి-4, సి-2, డి-1

3) ఎ-1, బి-2, సి-3, డి-4 4) ఎ-2, బి-3, సి-4, డి-1

11. కింది వాటిలో వరి పంటకు సంబంధించిన వాక్యాలను సరిచూడండి.

ఎ) శ్రీ వరి సాగును మొదటిసారిగా అభివృద్ధి పరిచింది హెన్రీడి లౌలానీ.

బి) శ్రీ వరి సాగును మొదటిసారిగా మడగాస్కర్‌లో పండించారు.

సి) బంగారు వరిపై మొదట అన్వేషణ చేసింది అమెరికాకు చెందిన రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్.

డి) ప్రస్తుతం వరి ఉత్పత్తిలో ప్రధానంగా ఉత్తర్‌ప్రదేశ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ ముందంజలో ఉన్నాయి.

1) ఎ, బి సరైనవి; సి, డి సరికావు.

2) ఎ, బి, సి, సరైనవి; డి సరికాదు.

3) ఎ, బి, సి, డి సరైనవి.

4) ఎ, బి, డి సరైనవి; సి సరికాదు.

12. కింది వాటిని జతపరచండి.

వ్యవసాయం విప్లవం	సంబంధించిన వ్యక్తులు
ఎ) పసుపు విప్లవం	1) దుర్గేష్ పాలి
బి) నీలి విప్లవం	2) ఇందిరా గాంధీ
సి) వెండి విప్లవం	3) అరుణ్ కృష్ణన్, హరిలాల్ చౌదరి
డి) గులాబీ విప్లవం	4) శ్యామ్ పిట్రోడా

1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-3, బి-4, సి-2, డి-1

3) ఎ-1, బి-4, సి-3, డి-2 4) ఎ-4, బి-3, సి-2, డి-1

13. కింది వాక్యాలను సరిచూడండి.

ఎ) కంగయం అనేది తమిళనాడులోని కోయంబత్తూర్‌కు చెందిన ఒక పశుజాతి.

బి) బాద్రి అనేది మధ్యప్రదేశ్‌లోని చంబల్ ప్రాంతానికి చెందిన పశు జాతి.

కంగయం

సి) మన దేశంలో భారీ పరిమాణంలో ఉండే గేదె జాతి జెఫ్రాబాది. ఇది గుజరాత్‌లోని కచ్ ప్రాంతానికి చెందింది.

డి) తెలంగాణలోని నాగర్‌కర్నూల్ ప్రాంతంలో 'పొడ తూర్పు' అనే పశుజాతి ఉంది. వీటినే 'తూర్పు ఎడ్లు' అని కూడా అంటారు.

1) ఎ, బి, సి సరైనవి; డి సరికాదు.

2) ఎ, బి, సి, డి సరికావు.

3) ఎ, బి సరైనవి; సి, డి సరికావు.

4) ఎ, బి, డి సరైనవి; సి సరికాదు.

14. కింది వాటిని జతపరచండి.

ప్రధాన పంటలు	శాస్త్రీయ నామం
ఎ) పత్తి	1) హెవియా బ్రెజిలియెన్సిస్
బి) జనపనార	2) సాకారం అఫిసినేరమ్
సి) చెరకు	3) గాస్సియం హెర్బేసియం
డి) రబ్బరు	4) కార్కోరస్ క్యాప్సులారిస్

1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-4, బి-3, సి-2, డి-1

3) ఎ-2, బి-3, సి-4, డి-1 4) ఎ-3, బి-4, సి-2, డి-1

15. పోడు వ్యవసాయానికి సంబంధించి కింది వాక్యాలను సరిచూడండి.

ఎ) పోడు వ్యవసాయాన్ని ఫిలిప్పీన్స్‌లో 'కెయిన్ జిన్', వెనుజువెలలో 'కానుకో' అని పిలుస్తారు.

పోడు వ్యవసాయం

బి) బ్రెజిల్‌లో 'చిన', శ్రీలంకలో 'రోక'అని పిలుస్తారు.

సి) ఇండోనేసియా, మలేషియాలో 'లడాంగ్' అని పిలుస్తారు.

డి) మధ్య ఆఫ్రికాలో 'యసోలా', మయన్మార్‌లో 'తాంగ్యా' అని పిలుస్తారు.

1) ఎ, బి, సి, డి సరైనవి.

2) ఎ, సి, డి సరైనవి; బి సరికాదు.

3) ఎ, బి, సి సరైనవి. డి సరికాదు.

4) ఎ, బి సరైనవి; సి, డి సరికావు.

16. కింది వాటిని జతపరచండి.

ఎ) జాతీయ పాల దినోత్సవం	1) డిసెంబరు 3
బి) కిసాన్ దివస్	2) మే 31
సి) ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం	3) నవంబరు 26
డి) వ్యవసాయ విద్యా దినోత్సవం	4) డిసెంబరు 23

1) ఎ-3, బి-4, సి-2, డి-1

2) ఎ-4, బి-3, సి-2, డి-1

3) ఎ-1, బి-2, సి-3, డి-4

4) ఎ-1, బి-4, సి-3, డి-2

రచయిత: బండ్ల శ్రీధర్

సమాధానాలు

1-2; 2-1; 3-1; 4-1; 5-2; 6-3; 7-1; 8-3; 9-3; 10-4; 11-3; 12-4; 13-2; 14-4; 15-2; 16-1.

(c) eenadu

ఏపీఐఐసీ బోర్డుకు 15 మంది నామినీ డైరెక్టర్ల నియామకం

ఈనాడు, అమరావతి: ఏపీఐఐసీ బోర్డులో నామినీ డైరెక్టర్లుగా 15 మందికి అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. నియామక తేదీ నుంచి రెండేళ్ల పాటు వారు పదవిలో కొనసాగుతారని పేర్కొంది. ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని ఏపీఐఐసీ వీసీఎండీని ఆదేశించింది.

డైరెక్టర్ పేరు	నియోజకవర్గం
భాస్కరరెడ్డి	రాయచోటి
రామకృష్ణ	మడకశిర
లక్ష్మీప్రసాద్	అనంతపురం
చంద్రశేఖర్	భీమవరం
జగదీష్‌గుప్తా	కర్నూలు
పెద్దిరాజు	రంపచోడవరం
గోపాలరావు	పాలకొల్లు
ప్రేమ్‌కుమార్	కుప్పం
మాధవి	ఆత్మకూరు
చిరంజీవి	మంగళగిరి
రాజేష్	అవనిగడ్డ
నారాయణస్వామి మహేష్	మదనపల్లె
ప్రసాదరెడ్డి	బద్వేలు
సంతోష్‌కుమార్	పాణ్యం
సత్యనారాయణ	రాజమహేంద్రవరం గ్రామీణ

వైకాపా ఫేక్ ప్రచారాలను తిప్పికొట్టండి

● కళ్యాణదుర్గం కార్యకర్తల సమావేశంలో మంత్రి నారా లోకేశ్

కళ్యాణదుర్గంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి లోకేశ్. చిత్రంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, తెదేపా జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, గుంటూరు మేయర్ రవీంద్రబాబు, మంత్రి టీజీ భరత్ ★ హాజరైన తెదేపా శ్రేణులు

ఈనాడు, అనంతపురం: కూటమి ప్రభుత్వం 16 నెలల్లో చేసిన మంచిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు మంత్రి నారా లోకేశ్ సూచించారు. 'వైకాపా ఫేక్ ప్రచారాలను నమ్ముకుని రాజకీయం చేస్తోంది. చేసింది చెప్పుకోలేకపోవడమే తెదేపా బలహీనత. వైకాపా నాయకులు చేయనిదాన్ని కూడా బలంగా చెబుతున్నారు' అన్నారు. శుక్రవారం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గ కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "అనంతపురం జిల్లాకు ప్రతిష్ఠాత్మకమైన కియా మోటార్స్ తీసుకొచ్చినా ప్రజలకు చెప్పుకోలేకపోవడంతో 2019లో ఓడిపోయాం. అధికారంలో ఉన్నప్పుడు ఒత్తిడి ఉంటుంది. పార్టీ శాశ్వతం అన్న విషయాన్ని కార్యకర్తలు మరువద్దు' అని లోకేశ్ సూచించారు. ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు అందించారు. కాశీబుగ్గ ఘటనపైనా వైకాపా శవరాజకీయాలు చేసిందని మండిపడ్డారు. క్రికెటర్ శ్రీచరణిని మూణ్నెల్ల క్రితం విశాఖలో కలిసి బాగా ఆడాలని ప్రోత్సహించానని, ప్రపంచకప్ గెలిచాక రివార్డు ఇవ్వాలని అనుకునేలోపే వైకాపా నాయకులు కులం ప్రస్తావన తెచ్చారని అన్నారు. భవిష్యత్తులోనూ కూటమి పార్టీలు మూడూ కలిసే ఉంటాయని స్పష్టం చేశారు.

సోషలిజానికి పెరుగుతున్న ఆకర్షణ

సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు

మాట్లాడుతున్న రాఘవులు. వేదికపై డీవీ కృష్ణ, కల్యాణ్, బాబూరావు, కాశీనాథ్, శ్రీదేవి, శ్రీనివాస్, ఆంజనేయులు తదితరులు

కవాతు నిర్వహిస్తున్న కార్యకర్తలు

విజయవాడ (రామవరప్పాడు, పార్క్ కూడలి), న్యూస్‌టుడే: ప్రపంచవ్యాప్తంగా సోషలిజంపై ఆకర్షణ పెరుగుతుందని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు అన్నారు. ప్రపంచ సోషలిస్టు విప్లవ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడలో రెడ్‌షర్ట్ వాలంటీర్ల కవాతు నిర్వహించారు. అనంతరం ఎంబీ విజ్ఞాన కేంద్రంలో "సోషలిజం ఔన్నత్యం-సామ్రాజ్యవాద ప్రమాదం" అంశంపై జరిగిన సభలో రాఘవులు మాట్లాడారు. సోవియట్ యూనియన్ పతనమైన సమయంలో సోషలిజం విఫలమైందని ప్రజలు భావించారని, ఇప్పుడు అదే ప్రపంచం సోషలిజం వైపు మళ్లుతోందని చెప్పారు. న్యూయార్క్‌లో సోషలిస్ట్ జోహ్రాన్ మమ్దానీ గెలవడాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సోషలిజంలో ఇల్లు, తిండి, ఉపాధి, జీవనభృతి, సాంఘిక భద్రత అన్నీ హక్కుగా ఉంటాయని, స్త్రీలకు సమానత్వం, రక్షణ ఉంటుందన్నారు. మన దేశంలో మోదీ అధికారంలోకి వచ్చాక అదానీ, అంబానీ ఆస్తులు పదుల రెట్లు పెరిగాయని, కార్మికుల వేతనాలు పెరగలేదన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సీహెచ్ బాబూరావు మాట్లాడుతూ శ్రమకు తగిన వేతనం, ఉపాధి, జీవన భద్రతలు సోషలిజం వల్లే సాధ్యమన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు దోనేపూడి కాశీనాథ్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి డీవీ కృష్ణ, నాయకులు కె.శ్రీదేవి, ఎన్.సీహెచ్ శ్రీనివాసరావు, పీవీ ఆంజనేయులు, కె.కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం నిందితులకు 21 వరకు రిమాండ్ పొడిగింపు

● ఉత్తర్వులు ఇచ్చిన విజయవాడ ఏసీబీ కోర్టు

కోర్టు వద్ద చెవిరెడ్డి భాస్కరరెడ్డి, రాజ్ కెసిరెడ్డి

ఈనాడు, అమరావతి: మద్యం కేసులో నిందితులకు విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్ పొడిగించింది. శుక్రవారంతో రిమాండ్ గడువు ముగియనుండటంతో వారిని న్యాయాధికారి ఎదుట హాజరుపరిచారు. విచారించిన న్యాయస్థానం.. నిందితులకు ఈ నెల 21 వరకు రిమాండ్ పొడిగిస్తూ ఉత్తర్వులిచ్చింది. ఈ సందర్భంగా దర్యాప్తు అధికారి శ్రీహరిని కేసు పురోగతి గురించి న్యాయాధికారి పలు ప్రశ్నలు అడిగారు. చెవిరెడ్డిలోని భూములను గుర్తించారా? వెంకటేశ్ నాయుడు సెల్‌ఫోన్‌లో డేటా ఏమైంది? దర్యాప్తులో పురోగతి ఏమైనా ఉందా? అని అడిగారు. కస్టడీని స్వాధీనం చేసుకున్నామని దర్యాప్తు అధికారి బదులిచ్చారు. డేటా వివరాలు ఫోరెన్సిక్ ల్యాబ్ నుంచి రావాల్సి ఉందన్నారు. ఈ కేసులో అరెస్టైన 12 మంది నిందితుల్లో ఐదుగురికి న్యాయస్థానం బెయిల్ ఇచ్చింది. వారిలో గోవిందప్ప బాలాజీ కోర్టుకు రాలేదు. హాజరు నుంచి మినహాయింపు కోసం పిటిషన్ దాఖలు చేశారు. విజయవాడ, గుంటూరు కారాగారాల్లో ఉన్న మిగిలిన నిందితులను బందోబస్తు మధ్య కోర్టుకు తీసుకొచ్చారు. రిమాండ్ విధించిన అనంతరం తిరిగి వీరిని కారాగారాలకు తరలించారు.

◆ తాను ఎస్పీవై డిస్టిలరీస్ నుంచి ఎప్పుడో బయటకు వచ్చేశానని, ఆ కంపెనీతో తనకు సంబంధం లేదని నిందితుడు సజ్జల శ్రీధర్‌రెడ్డి తెలిపారు. దీనిపై ప్రత్యేక పిటిషన్ దాఖలు చేసుకోవాలని సజ్జలకు న్యాయాధికారి సూచించారు.

◆ తనను చూసేందుకు వచ్చిన కుటుంబసభ్యులతో వైకాపా నేత, నిందితుడు చెవిరెడ్డి భాస్కరరెడ్డి కోర్టు బయట మాట్లాడారు. భోజనం తర్వాత తిరిగి జైలుకు వెళ్లేటప్పుడు తల్లికి సాష్టాంగ నమస్కారం చేశారు.

◆ వెంకటేశ్ నాయుడు, బాలాజీకుమార్ యాదవ్, నవీన్ కృష్ణలు దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లపై ప్రాసిక్యూషన్ కౌంటర్లు దాఖలు చేసేందుకు వీలుగా ఈ నెల 11వ తేదీకి వాయిదా వేశారు. బెయిల్ షరతులను సడలించాలని నిందితుడు బాలాజీ గోవిందప్ప పిటిషన్ వేశారు. ఇది 21వ తేదీకి వాయిదా పడింది. సిట్ అధికారులు తన కుటుంబసభ్యులను బెదిరించారని పైలా దిలీప్ పిటిషన్, హైదరాబాద్‌లోని ఫామ్‌హౌస్‌లో స్వాధీనం చేసుకున్న రూ.11 కోట్లకు సంబంధించిన సీసీ కెమెరా ఫుటేజీ ఇవ్వాలన్న రాజ్ కెసిరెడ్డి పిటిషన్లపై విచారణ ఈ నెల 21కి వాయిదా పడింది.

వివేకా హత్యోదంతంలో.. తప్పుడు కేసులు పెట్టిన వారిపై చర్యలు

ఈనాడు, కడప: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో న్యాయం కోసం పోరాడుతున్న ఆయన కుమార్తె సునీత, అల్లుడు నర్రెడ్డి రాజశేఖరరెడ్డితో పాటు అప్పటి సీబీఐ ఎస్పీ రాంసింగ్‌పై తప్పుడు కేసు నమోదుచేసిన ఇద్దరిపై పులివెందుల పోలీసులు శుక్రవారం రాత్రి కేసు నమోదుచేశారు. ప్రస్తుతం రాజుపాళెం ఏఎస్సైగా ఉన్న రామకృష్ణారెడ్డి, విశ్రాంత ఏఎస్పీ రాజేశ్వర్‌రెడ్డిపై ఈ మేరకు కేసు నమోదైంది. వైకాపా హయాంలో సునీత తదితరులపై తప్పుడు కేసులు నమోదు చేయడంపై సుప్రీంకోర్టు ఇటీవల తీవ్రంగా ఆక్షేపిస్తూ ఆ కేసులను క్వాష్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో అప్పట్లో తప్పుడు కేసులు పెట్టిన వారిపై విచారించాలని రాష్ట్ర ప్రభుత్వం పులివెందుల డీఎస్పీ మురళీనాయక్‌ను ఆదేశించింది. 8 నెలల పాటు దర్యాప్తు చేసి, మొత్తం 22 మంది సాక్షులు, అనుమానితులు, పోలీసు అధికారులను డీఎస్పీ బృందం విచారించింది. వైఎస్ కుటుంబానికి సన్నిహితంగా ఉండే ఏఎస్ఐ రామకృష్ణారెడ్డి ఆ సమయంలో విధులకు గైర్హాజరై, పోలీసు అధికారులను తన ఇంటికి పిలిపించుకుని తప్పుడు కేసులు నమోదు చేసేలా వ్యవహరించారు. అప్పటి ఏఎస్పీ రాజేశ్వర్‌రెడ్డిని (ప్రస్తుతం ఉద్యోగ విరమణ చేశారు) కూడా రంగంలోకి దింపినట్లు పోలీసులు గుర్తించారు. ఈ విషయమై పులివెందుల కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత వీరిద్దరిపై కేసు నమోదుచేశారు.

దిల్లీ చేరిన సైబర్ నేరాల బాధితులు

● అందులో తెలుగు రాష్ట్రాల వారు 23 మంది

ఈనాడు, దిల్లీ: మయన్మార్, థాయిలాండ్, కాంబోడియాల్లో అంతర్జాతీయ సైబర్ నేరాల నెట్‌వర్క్ ఉచ్చులో చిక్కుకున్న 270 మంది బాధితులను కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ప్రత్యేక విమానంలో మయన్మార్ నుంచి దిల్లీకి తీసుకొచ్చింది. ఇందులో తెలంగాణ వారు 12 మంది, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు 11 మంది ఉన్నారు. వీరిని గ్రేటర్ నోయిడాలో ఐటీబీపీ అధికారులు రెండు తెలుగు రాష్ట్రాల రెసిడెంట్ కమిషనర్లకు అప్పగించారు. అనంతరం 23 మంది యువకులను దిల్లీలోని ఏపీ, తెలంగాణ భవన్లకు తీసుకొచ్చారు. తర్వాత స్వరాష్ట్రాలకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేశారు. బాధితుల్లో హైదరాబాద్, కరీంనగర్, వరంగల్, విశాఖపట్నం, గుంటూరు, విజయవాడ, కడప తదితర ప్రాంతాలకు చెందినవారు ఉన్నారు. అధిక జీతంతో కూడిన ఉద్యోగాల ఆశచూపి మయన్మార్‌కు పిలిపించుకున్న నెట్‌వర్క్.. వీరు అక్కడికెళ్లిన తర్వాత బందీలుగా ఉంచి చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ కార్యకలాపాల్లో పాల్గొనేలా వారిని బలవంతపెట్టినట్లు ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్ వెల్లడించారు. ఇలా చాలా మంది అక్కడున్నారని, వారిని కూడా రక్షించడానికి కేంద్ర విదేశాంగ శాఖ చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

ప్రత్యేక రైళ్లలో బెర్తులు బుక్ చేసుకోవాలి: ద.మ.రైల్వే

ఈనాడు, హైదరాబాద్: జోన్ పరిధి నుంచి రాకపోకలు సాగించే 31 ప్రత్యేక రైళ్లలో బెర్తులు ఖాళీగా ఉన్నాయని, ప్రయాణికులు ఆ రైళ్లలో టికెట్లు బుక్ చేసుకోవాలని ద.మ.రైల్వే సూచించింది. ప్రయాణ తేదీలు రైళ్లను బట్టి నవంబరు 8 నుంచి 13 వరకు ఉన్నాయి. చర్లపల్లి నుంచి విశాఖపట్నం, దర్భంగా, నర్సాపూర్, తిరుచానూరు, కాకినాడ, దానాపూర్, సికింద్రాబాద్ నుంచి అనకాపల్లి, మహబూబ్‌నగర్ నుంచి రాజ్‌కోట్, లింగంపల్లి నుంచి కాకినాడ, కాచిగూడ నుంచి తిరుచానూరు, తిరుపతి నుంచి చర్లపల్లి, నర్సాపూర్ తదితర రూట్లలో ఈ రైళ్లు ఉన్నాయి. ఏసీతో పాటు స్లీపర్ బోగీల్లోనూ బెర్తులు ఖాళీగా ఉన్నాయని ద.మ.రైల్వే సీపీఆర్వో ఏ.శ్రీధర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

కమ్యూనిస్టులు పునరేకీకరణ కావాలి

సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ

ఈనాడు, అమరావతి: మహా విప్లవం స్ఫూర్తితో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కమ్యూనిస్టులంతా పునరేకీకరణ కావాలని, భారత్‌లో ఒక నూతన శక్తిని తీసుకురావాలని సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ ఆకాంక్షించారు. విజయవాడ దాసరిభవన్‌లో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. "1917లో అక్టోబరు మహా విప్లవం జరిగి నవంబరు 7న రష్యాలో మొదటిసారి శ్రామిక రాజ్యం ఏర్పాటైంది. అమెరికాలోని న్యూయార్క్ నగర మేయర్‌గా కమ్యూనిస్టు మూలాలున్న డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి జోహ్రాన్ మమ్దానీ విజయం సాధించారు. నేపాల్‌లో తొమ్మిది కమ్యూనిస్టు పార్టీలు ఐక్యతతో ముందుకు రావడం శుభపరిణామం. కమ్యూనిస్టులు ఐక్యం కావాలని మన దేశంలోనూ కొన్ని పార్టీలు కోరుకుంటున్నాయి. దేశంలో వందేళ్ల చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉంది. డిసెంబరు 26న ఖమ్మంలో వందల మందితో ర్యాలీ నిర్వహిస్తున్నాం. శత వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నాం. ఎర్రజెండా పార్టీలన్నీ ఒకే వేదికపైకి రావాలి. దేశంలో కమ్యూనిస్టు పార్టీ ప్రధానంగా లేకపోవడానికి, అధికారం రాకపోవడానికి పార్టీల చీలికే కారణం. మావోయిస్టులతో చర్చలు చేపట్టేందుకు కేంద్రం ముందుకు రావాలి" అని రామకృష్ణ సూచించారు.

'వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వాములుకండి'

వందేమాతరం గీతాలాపన చేస్తున్న మంత్రి సత్యకుమార్‌యాదవ్, కలెక్టర్ లక్ష్మీశ, పొడపాటి తేజస్వి, గుమ్మడి గోపాలకృష్ణ తదితరులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్లాది భారతీయుల్లో వందేమాతరం గేయం స్ఫూర్తి నింపిందని, అదే స్ఫూర్తితో వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ పిలుపునిచ్చారు. కొత్తపేట కేబీఎన్ కళాశాలలో వందేమాతరం గేయం 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతికశాఖ, జిల్లా యంత్రాంగం, కేబీఎన్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ముందుగా భరతమాత చిత్రపటాన్ని పూలమాలతో అలంకరించారు. గేయ రచయిత బంకించంద్ర చటర్జీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. విద్యార్థులతో కలిసి వందేమాతరం గేయాలాపన చేయించారు. ప్రధాన మంత్రి సందేశాన్ని వర్చువల్‌గా వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వందేమాతరం గేయ ఔన్నత్యాన్ని నేటి యువత తెలుసుకుని, దేశభక్తి, జాతీయ భావం పెంచుకోవాలన్నారు. విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనాచౌదరి మాట్లాడుతూ కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు కులమతాలకు అతీతంగా దేశ ప్రజల్లో వందేమాతరం గేయం స్ఫూర్తి నింపిందన్నారు. రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి ఛైర్‌పర్సన్ పొడపాటి తేజస్వి మాట్లాడుతూ.. మహోన్నత గేయ విశిష్టతను విస్తృతం చేసేందుకు కృషిచేస్తున్నామన్నారు. ఏపీ నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్.మల్లికార్జునరావు, కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో కేబీఎన్ కళాశాల కార్యదర్శి టి.శ్రీనివాస్, ఏవో వి.నారాయణరావు, ప్రిన్సిపల్ కృష్ణవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

అలరించిన కళారూపాలు

బాలలు బ్రహ్మలై.. సృజనశీలురై..

ఉత్సాహంగా బాలోత్సవ్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

కార్యక్రమాలు తిలకిస్తున్న విద్యార్థులు

గుంటూరు సాంస్కృతికం, పెదకాకాని, న్యూస్‌టుడే: అక్కడ బాలలు కళాస్రష్టలుగా అవతరించారు. సృజన రసధునులను రవళించారు. పసిబుగ్గల చిన్నారులు.. చిట్టి చిట్టి చేతులతో జీవం పోసిన వర్ణచిత్రాలు, గానం చేసిన గీతాలు, పలికిన పలుకులు, రవళించిన అందెల మోతలు.. అన్నీ రంగరించి ఒక అద్భుత కళాలోకం ఆవిష్కృతమైన ఉత్సవమది. ప్రపంచ బాలల పండగ పేరున వీవీఐటీయూ ఆధ్వర్యంలో బాలోత్సవం శుక్రవారం ప్రారంభమైంది. మొత్తం 23 అంశాల్లో పోటీలు జరిగాయి. తొలిరోజున 11 వేల మంది వచ్చారు. ప్రాంగణం ఎటు చూసినా కళాసరస్వతి సిరిమువ్వల చిరునవ్వులు వెల్లివిరుస్తున్నట్లు పలు రకాల పోటీలకు వేషధారణలతో వచ్చిన బాలలు కనువిందు చేశారు.

అమరావతికి అద్దం పడుతూ..

ప్రాంగణంలోకి అడుగుపెడుతూనే అమరావతి ప్రత్యేకతలు కళ్లెదుట నిలిచాయి. ధ్యాన బుద్ధ విగ్రహం పసుపు, ఎరుపు వన్నెల పుష్పాలంకరణ మధ్య.. కొండపల్లి ఎడ్లబండి సరసన చూడముచ్చటగా కనిపిస్తూ.. నవ్యాంధ్ర రాజధాని అమరావతి విశిష్టతలకు అద్దం పడుతోంది. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చిన్న కుటీరం సెల్ఫీ పాయింట్ ఎంతో ఆకర్షణీయంగా ఉంది.

నింగి కెగిరిన రంగుల బుడగలు..బాలోత్సవ్ పోటీలను ముఖ్యఅతిథిగా పాల్గొన్న అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ రంగుల బుడగలను ఎగురవేసి ప్రారంభించారు. పోటీకొచ్చిన బాలల కేరింతల నడుమ బాలోత్సవ్ విజయ సూచికగా నింగికెగిరాయి. కార్యక్రమంలో ఏపీ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య కె.మధుమూర్తి, ఏపీఎన్ఆర్‌టీ అధ్యక్షుడు డాక్టర్ వేమూరి రవికుమార్, వీవీఐటీ విశ్వవిద్యాలయ ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ ఛాన్సలర్ ఆచార్య రాంబాబు కొడాలి, మల్లికార్జునరెడ్డి, కె.గిరిబాబు తదితరులు పాల్గొన్నారు. ఇదే వేదికపై పిల్లల కోసం సులభ శైలిలో రూపొందించిన మహాభారతం పుస్తకాన్ని బుద్ధప్రసాద్ ఆవిష్కరించారు.

చిత్రానికి రంగులద్దుతూ

మరిన్ని చిత్రాలకు క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

భక్తులకు ప్రసాదం.. కుంకుమ పంపిణీకి ఆమోదం

మాట్లాడుతున్న రాధాకృష్ణ, పక్కన ఈవో శీనానాయక్, పాలక మండలి సభ్యులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: భవానీ దీక్షల విరమణ ఏర్పాట్లపై ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని దుర్గగుడి పాలక మండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ అన్నారు. దుర్గగుడి సమావేశ మందిరంలో పాలక మండలి తొలి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 24 అంశాలను ప్రతిపాదించగా.. రెండింటిని సభ్యులు తిరస్కరించారు. మూడింటిని వాయిదా వేశారు. 19 అంశాలను ఆమోదించారు. ఛైర్మన్ రాధాకృష్ణ మాట్లాడుతూ.. భక్తుల సౌకర్యార్థం పోరంకి నుంచి దుర్గగుడికి దేవస్థానం బస్సులు నడపాలని తీర్మానించామన్నారు. దేవస్థానానికి బస్సులు సమకూర్చేందుకు దాతలు ఆసక్తి చూపుతున్నారన్నారు. అమ్మవారి దర్శనం చేసుకున్న ప్రతి భక్తుడికి ప్రసాదం, కుంకుమ పంపిణీ చేసేందుకు సభ్యులు ఆమోదం తెలిపారన్నారు. దుర్గమ్మ, మల్లేశ్వరస్వామి ఆలయాల గోపురాలను స్వర్ణమయం చేసేందుకు అవసరమైన బంగారాన్ని దాతల నుంచి సేకరిస్తామని చెప్పారు. ఈవో శీనానాయక్ మాట్లాడుతూ భవానీ దీక్షల విరమణకు అవసరమైన పక్కా ప్రణాళికను ముందుగానే సిద్ధం చేస్తున్నామన్నారు. దేవస్థానం పాలకమండలి సభ్యులు శ్రీనివాసరావు, ధర్మారావు, పద్మావతి ఠాకూర్, రమాదేవి, సరోజినీదేవి, సరిత, ప్రత్యేక ఆహ్వానితుడు వెలగపూడి శంకర్‌బాబు పాల్గొన్నారు.

తీర్మానాలివే.. సమావేశంలో ఆమోదించిన అంశాల్లో ప్రధానమైనవి ఇవే.. ✦ భవానీ దీక్షల విరమణకు తాత్కాలిక షామియానాల ఏర్పాట్లకు రూ.21 లక్షలు, వేకువజామున రోజూ 2వేల మంది భక్తులకు అల్పాహార పంపిణీ, భక్తులను చేరవేసేందుకు రూ.9.60 లక్షలతో ట్రాన్స్‌పోర్టు వాహనాలు నడపడం, గిరి ప్రదక్షిణ చేసే భక్తులకు 10 లక్షల వాటర్ బాటిళ్లు, 7 లక్షల వాటర్ ప్యాకెట్లు పంపిణీ, భక్తుల భద్రతకు రూ.5లక్షలతో సీసీ కెమెరాల ఏర్పాటు, ఘాట్ల వద్ద విద్యుద్దీకరణ ఏర్పాట్లకు సభ్యులు ఆమోదం తెలిపారు. రూ.7 లక్షలతో మైక్ ప్రచారం, అన్ని చోట్ల తాత్కాలిక షామియానాల ఏర్పాటుకు రూ.1.15 కోట్లు వెచ్చించేందుకు పాలకమండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తాత్కాలిక హోమ గుండాల ఏర్పాటుకు రూ.10 లక్షలకు ఆమోదం తెలిపారు.

నవ్యావిష్కరణలు ప్రోత్సహిస్తాం

పాయకాపురం, న్యూస్‌టుడే: జిల్లాలో నవ్యావిష్కరణలు, స్టార్టప్‌లు ప్రోత్సహించేందుకు రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్(విజయవాడ) ప్రముఖ విద్యాసంస్థలు, కళాశాలలతో పరస్పర అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంటున్నట్లు జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్.ఇలక్కియా తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఆర్‌టీఐహెచ్ విజయవాడ స్పోక్, వివిధ కళాశాలల మధ్య అవగాహన ఒప్పందాలు కుదిరాయి. ఆంధ్రా లయోలా, ధనేకుల, ఎస్ఆర్‌కే ఇంజినీరింగ్ కళాశాలలతో ఆర్‌టీఐహెచ్ తాజాగా ఎంవోయూలు కుదుర్చుకున్నట్లు ఆమె వివరించారు.

'విజయ డెయిరీ విజయపథం ఘనత మండవదే..'

జానకిరామయ్య చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న డెయిరీ ఛైర్మన్ ఆంజనేయులు, ఎండీ ఈశ్వరబాబు, సిబ్బంది

చిట్టినగర్, న్యూస్‌టుడే: కృష్ణా మిల్క్ యూనియన్ మాజీ ఛైర్మన్ మండవ జానకిరామయ్య మృతి ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమకు తీరని లోటని ఆ సంస్థ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. చిట్టినగర్ సమీపంలోని విజయ డెయిరీ ప్రాంగణంలో జానకిరామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి శుక్రవారం ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ఏపీలో పాడి పరిశ్రమ అభివృద్ధికి మండవ చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. సంక్షోభ సమయంలో ఆయన చూపిన నాయకత్వ స్ఫూర్తి ఆదర్శనీయమన్నారు. సుదీర్ఘ కాలం ఛైర్మన్‌గా డెయిరీని విజయపథంలో నడిపించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో విజయ డెయిరీ ఎండీ కొల్లి ఈశ్వరబాబు, అధికారులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

శబరిమలకు 60 ప్రత్యేక రైళ్లు

విజయవాడ (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం విజయవాడ మీదుగా 60 ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మచిలీపట్నం-కొల్లాం-మచిలీపట్నం(వయా గూడూరు, రేణిగుంట): రైలు నెంబరు 07101/07102 మచిలీపట్నం, కొల్లాం ప్రత్యేక రైలు ఈనెల 14, 21, 28, డిసెంబరు 26, జనవరి 2 తేదీల్లో శుక్రవారం సాయంత్రం 4.30 గంటలకు మచిలీపట్నంలో బయలుదేరి మరుసటి రోజు రాత్రి 10 గంటలకు కొల్లాం చేసుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ నెల 16, 23, 30, డిసెంబరు 28, జనవరి 4 తేదీల్లో ఆదివారం తెల్లవారుజామున 2.30కి కొల్లాంలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8 గంటలకు మచిలీపట్నం చేరుకుంటుంది. ఈ రైలు గుడివాడ, విజయవాడ స్టేషన్లలో ఆగుతుంది.

మచిలీపట్నం-కొల్లాం(వయా గుంటూరు, నంద్యాల, రేణిగుంట): రైలు నంబరు 07103/07104 మచిలీపట్నం, కొల్లాం ప్రత్యేక రైలు డిసెంబరు 5, 12, 19, జనవరి 9, 16 తేదీల్లో ప్రతి శుక్రవారం ఉదయం 11 గంటలకు మచిలీపట్నంలో బయలుదేరి మరుసటిరోజు రాత్రి 10గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఇదే రైలు డిసెంబరు 7, 14, 21, జనవరి 11, 18 తేదీల్లో ఆదివారం తెల్లవారుజామున 2.30కు కొల్లాంలో బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 12.30కి మచిలీపట్నం చేరుతుంది. ఈ రైలు పెడన, గుడ్లవల్లేరు, గుడివాడ, విజయవాడ స్టేషన్లలో ఆగుతుంది.

కొల్లాం- నర్సాపూర్-కొల్లాం(వయా గూడూరు, రేణిగుంట): రైలు నంబరు 07105/07106 కొల్లాం, నర్సాపూర్ ప్రత్యేక రైలు ఈ నెల 16, 23, 30, డిసెంబరు 7, 14, 21, 28, జనవరి 4, 11, 18 తేదీల్లో నర్సాపూర్‌లో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు బయలుదేరి మరుసటి రోజు రాత్రి 10 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ నెల 18, 25, డిసెంబరు 2, 9, 16, 23, 30, జనవరి 6, 13, 20 తేదీల్లో మంగళవారం తెల్లవారుజామున 2.30కి కొల్లాంలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7 గంటలకు నర్సాపూర్ చేరుతుంది. ఈ రైలు గుడివాడ, విజయవాడ స్టేషన్లలో ఆగుతుంది.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు, రేపు క్షత్రియ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

● తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' క్షత్రియ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. విశాఖ నగరం అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది. ● వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, నవంబరు 08న), రేపు (ఆదివారం, నవంబరు 09న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.
● మరిన్ని వివరాలకు 9154918858, 8008001616 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.
– న్యూస్‌టుడే, విశాఖపట్నం

ఏఎంఏఎల్ కళాశాలలో జాతీయ జెండాలతో విద్యార్థులు

వందేమాతరం.. మనందరి స్ఫూర్తిమంత్రం

వందేమాతర గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జిల్లావ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో వేడుకలు నిర్వహించారు. ఆలయాలు, విద్యాసంస్థలు, కార్యాలయాల్లో సామూహికంగా ఈ గీతం ఆలపించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీలు దేవప్రసాద్, మోహనరావు మాట్లాడుతూ బంకించంద్ర ఛటర్జీ రాసిన వందేమాతర గీతం స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతో మందిలో స్ఫూర్తిని నింపిందన్నారు. – అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

మట్టినే మెరిపించిన మాణిక్యాలు

జింక బొమ్మతో కార్తిక్

తరగతి గదుల్లో చదువుల ఒత్తిడితో సతమతమయ్యే చిన్నారులు తమలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీశారు. మట్టిముద్దలతో ఆకట్టుకునే బొమ్మలు చేసి ఔరా అనిపించారు. సందేశాత్మకంగా బొమ్మలు తీర్చిదిద్ది కొందరైతే, దేవతామూర్తుల ప్రతిమలు చేసి అబ్బురపరిచింది మరికొందరు. ఈ సందడికి నర్సీపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణం వేదికైంది. బాలల్లో ప్రతిభను వెలికితీసేందుకు పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో శుక్రవారం మట్టిబొమ్మల తయారీ పోటీ జరిగింది. రావికమతం మండలం కొత్తకోట విద్యార్థి కార్తిక్ జింక బొమ్మను తయారు చేయగా, జోగుంపేట హైస్కూలుకు చెందిన ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులు (దివ్యాంగులు) కట్టెల పొయ్యి, వినాయకుడు, శివలింగం చేశారు. నర్సీపట్నం ఎంజేపీ గురుకుల చిన్నారులు మంచుమనిషి, 'చెట్లను పెంచండి...జీవాలను రక్షించండి' నినాదంతో ఉద్యానాన్ని తీర్చిదిద్దారు. గొలుగొండ మండలం పాకలపాడు విద్యార్థులు అడవులు బాగుంటే జంతువులు జీవించేందుకు ఎంత అనువుగా ఉంటుందో వివరిస్తూ అడవి బొమ్మను తయారు చేశారు. మాంబెట్టిపాలెం విద్యార్థులు తల్లీపిల్ల బొమ్మ చేశారు. ఈ పోటీలకు నర్సీపట్నం సహా చుట్టుపక్కల మండలాల నుంచి 18 పాఠశాలలకు చెందిన 300 మంది విద్యార్థులు హాజరయ్యారు. పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డీజీ నాథ్, పలువురు ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.
– న్యూస్‌టుడే, నర్సీపట్నం అర్బన్

బొమ్మలు తయారు చేస్తున్న విద్యార్థులు

అతివేగం.. మితిమీరిన భారం

అధికలోడు లారీలపై ఝుళిపించని కొరడా

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

ఇటీవల తెలంగాణలోని చేవెళ్లలో కంకర లారీ ఆర్టీసీ బస్సును ఢీకొట్టడంతో మొత్తం 19 మంది మృతి చెందారు. కంకర లారీ.. మితిమీరిన వేగంతో రావడం, అదుపు చేసుకోకపోవడంతోనే ప్రమాదం జరిగిందని అధికారులు నిర్ధారించారు. జిల్లాలోనూ.. నిత్యం వందల సంఖ్యలో మెటల్ లారీలు తిరుగుతున్నాయి. పరిమితికి మించి లోడుతో.. అతి వేగంతో రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో రహదారులు ఛిద్రం అవడంతోపాటు ప్రమాదాలు సైతం సంభవిస్తున్నాయి.

★ జిల్లాలో ఇసుక, కంకర, మెటల్, ఇతర సరుకులతో అధిక లోడుతో ప్రయాణిస్తున్న 690 వాహనాలపై రవాణా శాఖ అధికారులు కేసులు పెట్టారు. రూ. 3.4 కోట్లు అపరాధ రుసుం విధించారు.

★ జిల్లాలో అధికంగా మెటల్ లారీలే ఉన్నాయి. ఇవే అధికంగా ప్రమాదాలకు కారణమవుతున్నాయి. అనకాపల్లి, ఎలమంచిలి, రావికమతం, రోలుగుంట మండలాల్లో అధికంగా రాతి క్వారీలున్నాయి. ఇక్కడ నుంచి రాంబిల్లిలోని ప్రత్యేక నావిక స్థావరానికి లారీలతో భారీ బండరాళ్లు తరలిస్తూ ఉంటాయి.

నిబంధనలు బేఖాతరు

రవాణాశాఖ నిబంధనల ప్రకారం 12 టైర్ల లారీ 20 టన్నులు, 10 టైర్ల లారీ 16టన్నుల సామర్థ్యం వరకు లోడ్ వేసుకోవచ్చు. కానీ.. డబ్బు ఆశతో వాహనదారులు పరిమితికి మించి లోడ్ వేస్తున్నారు. 20 టన్నులు వేయాల్సిన లారీల్లో 45 టన్నులకు పైగా నింపుతున్నారు.

★ వాస్తవానికి 20 టన్నుల సామర్థ్యం గల లారీ 30-40 కి.మీ వేగంతో మాత్రమే ప్రయాణించాలి. కానీ.. 40 టన్నులకు పైగా వేసుకుని. 50 కి.మీ. వేగం తగ్గకుండా నడుపుతున్నారు.

ప్రమాదకరంగా బండరాళ్ల రవాణా

కొన్ని సంఘటనలు..

★ రాంబిల్లి శివారు ప్రాంతానికి చెందిన ఈరుగుల కృష్ణ అచ్యుతాపురంవైపు వెళ్తుండగా.. జంగాలపాలెం వద్ద క్వారీ నుంచి బండరాళ్లతో వస్తున్న లారీ ఢీకొట్టడంతో కృష్ణ తీవ్ర గాయాలపాలై మృతిచెందారు. నర్సీపట్నంలోనూ ఇదే తరహా ప్రమాదం జరిగింది.

★ అనకాపల్లి విజయరామరాజు పేట వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద క్వారీ లారీ అతివేగంతో వచ్చి గడ్డర్‌ను ఢీకొట్టింది. వంతెన పై ఉన్న ట్రాక్ కొంత ధ్వంసం అయింది. గంటలతరబడి రైళ్లు ఆలస్యంగా నడిచాయి.

★ కొన్నాళ్ల క్రితం అనకాపల్లి మండలంలోని తుమ్మలపాలలో బండరాళ్లతో వస్తున్న క్వారీలారీ అతివేగంతో రోడ్డు మధ్యలోని డివైడర్ పైకి దూసుకెళ్లింది. ఆ సమయంలో వర్షం పడటంతో రోడ్డుపై ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

చర్యలు తీసుకుంటాం..

క్వారీ నిర్వాహకులు, డ్రైవర్లకు గతంలో సమావేశం నిర్వహించి నియమాలు చెప్పాం. దానికి అనుగుణంగా నడపాలంటూ సూచించాం. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న వాహనాలపై ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి కేసులు రాస్తున్నాం. అపరాధరుసుం విధిస్తున్నాం. అధిక వేగంతో నడిపేవారిపై కఠిన చర్యలు తప్పవు.
– మనోహర్, జిల్లా రవాణా శాఖ అధికారి, అనకాపల్లి

'సుఖీభవ'కు సాంకేతిక ఆసరా

నర్సీపట్నం, న్యూస్‌టుడే

రైతుల వివరాలు నమోదు చేస్తున్న ఉద్యోగి

కూటమి ప్రభుత్వం రైతులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోంది. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా సాయం అందిస్తుండటంతో ఇప్పటికే చాలా మందికి ప్రయోజనం చేకూరింది. సాంకేతిక సమస్యలతో నేటికీ పలువురు ఈ పథకానికి దూరంగా ఉన్నారు. రెవెన్యూ శాఖ వద్ద దరఖాస్తులు పెండింగ్‌లో ఉండిపోయాయి. ఈ పరిస్థితుల్లో ప్రత్యేక జీవో ద్వారా పథకానికి అర్హులయ్యేలా సులువైన పద్ధతిని ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. పైసా ఖర్చు లేకుండానే రైతుల సమస్యను పరిష్కరించేందుకు ఏర్పాట్లు చేసింది. వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు.

★ రైతులందరికీ అన్నదాత సుఖీభవ వర్తింపునకు ఆన్‌లైన్‌తో సాంకేతిక ఇబ్బందులు తప్పడం లేదు. ఒక్కొక్కటిగా అధిగమిస్తున్నా ఇంకా కొత్త సమస్యలతో అర్హులైన చాలా మంది సాయం పొందలేకపోతున్నారు. ఇప్పుడు ఒకేసారి సమస్యలన్నీ సులువుగా పరిష్కారమయ్యేలా సాంకేతికత అందుబాటులోకి వచ్చింది.

★ జిల్లాలో 2.65 లక్షల మంది రైతులు అన్నదాత సుఖీభవకు అర్హులుగా గతంలోనే గుర్తించారు. వీరిలో ఇప్పటికి 2.42 లక్షల మంది ప్రయోజనం పొందుతున్నారు. ఇంకా 23 వేల మంది సాంకేతిక చిక్కులతో దూరంగా ఉన్నారు. ప్రధానంగా మూడు రకాల సమస్యలు తలెత్తుతున్నాయి. ఆధార్ మ్యాపింగ్‌లో తప్పిదం, ఒక ఆధార్ నంబరే ఎక్కువ మందికి మ్యాపింగ్ కావడం, పట్టాదారు పాసు పుస్తకం నంబరు ఆధార్‌కు లింక్ కాకపోవడంతో ఆన్‌లైన్‌లో ఆమోదానికి నోచుకోవడం లేదు.

★ నర్సీపట్నం మండలంలో ఇప్పటికే వ్యవసాయాధికారి విజయలక్ష్మి రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రచారం చేపట్టారు. మండలంలో 8,147 మంది సుఖీభవకు అర్హులు ఉన్నారు. వీరిలో ఇంకా 222 మంది పథకం వర్తింపునకు నోచుకోలేదు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న వారంతా రైతు సేవా కేంద్రంల్లో తమ అన్నదాత సుఖీభవ స్టేటస్‌ను తీసుకొని దానిని మీ సేవ కేంద్రాల్లో అందజేసి సమస్యను పరిష్కరించుకోవచ్చని జిల్లా వ్యవసాయాధికారిణి ఎం.ఆశాదేవి తెలిపారు. ఇందుకు ఎటువంటి రుసుం చెల్లించాల్సిన పనిలేదన్నారు. వన్‌టైం సెటిల్‌మెంటు తరహాలో అన్ని సమస్యలు ఒకేసారి పరిష్కరించుకోవచ్చని చెప్పారు.

నేడు యథావిధిగా పాఠశాలలు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని యాజమాన్యాల్లో పనిచేస్తున్న ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు శనివారం యథావిధిగా పనిచేస్తాయని కలెక్టర్ విజయకృష్ణన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొంథా తుపాను కారణంగా ఇచ్చిన సెలవుకు ప్రత్యామ్నాయంగా రెండో శనివారం పాఠశాలలకు సెలవు రద్దు చేశామన్నారు. పాఠశాలలు యథావిధిగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి.అప్పారావు నాయుడు ఆదేశించారు. ఉపాధ్యాయులు తరగతులు నిర్వహించి పాఠాలు బోధించాలన్నారు.



మహిళా శాస్త్రవేత్తలూ.. మీ కోసమే!

ఈనాడు, విశాఖపట్నం

దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ఆవిష్కరణలు పెరగడానికి మహిళలు కృషి చేస్తున్నారు. తమకు ఎదురవుతున్న అడ్డంకులు అధిగమిస్తూ మార్పు తీసుకొస్తున్నారు. కానీ శాస్త్ర, సాంకేతికత రంగాల్లో వ్యవస్థాగత అడ్డంకులు, వ్యక్తిగత సమస్యలు తదితర కారణాలతో ఇప్పటికీ సవాళ్లు ఎదురవుతున్నాయి. వీటిని సమర్థమంతంగా ఎదుర్కొనేందుకు ఆత్మవిశ్వాసం, వ్యూహాత్మక నాయకత్వ నైపుణ్యాలు అవసరం. ఈ నేపథ్యంలో ఆయా రంగాల్లో మహిళలను ప్రోత్సహించేందుకు కేంద్ర శాస్త్ర, సాంకేతికత మంత్రిత్వ శాఖ (డీఎస్టీ) కృషి చేస్తోంది. అందులో భాగంగా విశాఖ శివారులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)లో డిసెంబరులో రెసిడెన్షియల్ కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం నిర్వహించనున్నారు.

ఐఐఎంలో అయిదు రోజుల శిక్షణ



ఎప్పుడు: డిసెంబరు 8 నుంచి 12 వరకు

ఎక్కడ: ఐఐఎం విశాఖపట్నం, గంభీరం

దరఖాస్తు ఎలా..?: training.dst.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

ఎవరు అర్హులు: పీహెచ్‌డీ లేదా ఎంటెక్ చదివి, పరిశోధన, అభివృద్ధి (ఆర్అండ్‌డీ)లో చురుగ్గా పాల్గొంటున్న మహిళా విద్యావేత్తలు, ప్రొఫెసర్లు అర్హులు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, స్వయం ప్రతిపత్తి, పరిశోధన, డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూషన్స్‌ల్లో పనిచేస్తున్న మహిళా శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఏం చెబుతారు?

➤ మహిళా శాస్త్రవేత్తలు, సాంకేతికత నిపుణులను కీలకమైన నాయకత్వ సామర్థ్యాలతో సన్నద్ధం చేయడం, స్వీయ అవగాహన, విశ్వాసం పెంపొందించడం ద్వారా వారికి సాధికారత కల్పించనున్నారు. వీటిపై బృంద చర్చలు నిర్వహిస్తారు.

➤ సవాళ్లతో కూడిన పరిస్థితులు, పరిపాలన బాధ్యతలు, వృత్తిపరమైన అడ్డంకులను అభివృద్ధికి అవకాశాలుగా ఎలా మార్చుకోవచ్చో నేర్పిస్తారు.

➤ లింగ భేదాలు, పక్షపాతాలను అధిగమించడానికి వ్యూహాలను అందించడం, పరిశోధనల్లో బృందాలను శక్తిమంతం చేసేలా నాయకత్వ లక్షణాలపై అవగాహన కల్పిస్తారు.

➤ శిక్షణ ఖర్చును డీఎస్టీ భరిస్తుంది. పాల్గొనేవారికి ఐఐఎం ప్రాంగణంలో భోజనం, వసతి సదుపాయం కల్పిస్తారు. ప్రయాణ ఖర్చులను మాత్రం అభ్యర్థులే భరించాలి.

కేంద్ర ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఉపకార వేతనాలు పొందడానికి 2025-26 విద్యా ఏడాదికి సంబంధించి అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారత అధికారిణి కె.శ్రీదేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో 9వ తరగతి, ఇంటర్ ప్రథమ ఏడాది సంవత్సరం చదువుతున్న బీసీ, ఈబీసీ, డీఎన్‌టీ (సంచార జాతులు) విద్యార్థులు నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్ (పీఎం యశస్వీ)లో ఈనెల 15 లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 2.5 లక్షల లోపు ఉండాలన్నారు. గత ఏడాది మార్కుల జాబితా, బ్యాంకు ఖాతా, ఆధార్‌కార్డు, కుల ధ్రువపత్రాలు పోర్టల్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలన్నారు. మరింత సమాచారం కోసం సహాయ సంక్షేమాధికారుల కార్యాలయాలను సంప్రదించాలన్నారు.

శిక్షకుడి నియామకానికి..

నర్సీపట్నం అర్బన్: నర్సీపట్నం స్కిల్‌హబ్‌లో వెబ్ టెక్నాలజీ, అప్లికేషన్ డెవలపర్ కోర్సులు బోధించడానికి ఆసక్తి ఉన్నవారు ఈనెల పదిన దరఖాస్తులతో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌ను సంప్రదించాలని స్కిల్‌హబ్ కన్వీనర్ కొర్రా శ్రీనివాస్ తెలిపారు. వెబ్‌టెక్నాలజీకి అరవైశాతం మార్కులతో కంప్యూటర్ డిగ్రీతోపాటు రెండేళ్ల అనుభవం, అప్లికేషన్ డెవలపర్ కోర్సుకు ఐదేళ్ల అనుభవం ఉండాలన్నారు. ఇతర వివరాలకు 90000 92227 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

నిర్మాణ సామగ్రి ధరలు తగ్గేలా చూస్తాం

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లి మండలం పెదబోదుగల్లం పునరావాస కాలనీలో ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు నిర్మాణ సామగ్రి ధరలు తగ్గేలా చూస్తామని కలెక్టర్ విజయకృష్ణన్ హామీ ఇచ్చారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం ఆమె డి.ఎల్.పురం, అమలాపురం, చందనాడ పంచాయతీల పరిధిలో నాయకులు, రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్లకు పరిహారం పొందిన వారంతా వాటిని ఖాళీ చేయాల్సి ఉంటుందని, ఇది త్వరితంగా పూర్తి చేసేలా చూడాలని కోరారు. పునరావాస కాలనీలో అన్ని సదుపాయాలు అందుబాటులోకి తెచ్చామని, ఇళ్ల నిర్మాణాలు మొదలు పెట్టాలన్నారు. నాయకులు మాట్లాడుతూ లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ సామగ్రి ఉచితంగా అందించేలా చూడాలని కోరగా, ఇది సాధ్యం కాదన్నారు. ఇందుకు ప్రతిగా నిర్మాణ సామగ్రి రవాణా ఖర్చు తామే భరించడంతోపాటు తక్కువ ధరకే మీకు లభించేలా చూస్తామని హామీ ఇచ్చారు. తాము వెళ్లడానికి సిద్ధమే అయినా, ఇప్పటికప్పుడు అంటే కష్టమని కొంత గడువు కావాలని నాయకులు కోరారు. మరోవైపు ఇళ్లకు సంబంధించి పూర్తిస్థాయి పరిహారాలు రాలేదని, పెళ్లయిన వారికి ప్యాకేజీ ఇప్పించాలని, భూములకు సంబంధించి పరిహారం ఇవ్వాల్సి ఉందని ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించాలని కోరారు. వీటిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో ఆర్డీఓ వి.వి.రమణ, ఏపీఐఐసీ డీజెడ్ఎం కిశోర్, నాయకులు గింజాల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడి అమ్మలుకు భక్తిశ్రద్ధలతో పూజలు

అమ్మవారిని దర్శించుకుంటున్న సభాపతి అయ్యన్న, మాజీ ఎంపీ చలపతిరావు, ఎమ్మెల్యే విజయకుమార్ తదితరులు

రాంబిల్లి, న్యూస్‌టుడే: కొత్తూరులో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ఇంటి ఇలవేల్పు గుమ్మడి అమ్మలుకు శుక్రవారం భక్తిశ్రద్ధలతో భక్తులు పూజలు చేశారు. ఉత్సవాల సందర్భంగా శుక్రవారం సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, కలెక్టర్ విజయకృష్ణన్, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు, మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర రహదారుల కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరావు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల విజేతలకు ఎమ్మెల్యే నగదు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉత్తరాంధ్ర రాజకీయ వ్యవహారాల ప్రతినిధి సుందరపు సతీష్‌కుమార్, సుందరపు సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి నైపుణ్య పోటీలకు విద్యార్థుల ఎంపిక

బహుమతి అందుకుంటున్న వేంపాడు విద్యార్థులు

నక్కపల్లి, పాయకరావుపేట, మునగపాక, న్యూస్‌టుడే: సబ్బవరంలో శుక్రవారం జిల్లా స్థాయిలో జరిగిన నైపుణ్య పోటీల్లో నక్కపల్లి మండలం వేంపాడు ఉన్నత పాఠశాలకు విద్యార్థుల బృందం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి తెలిపారు. వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ పొందుతున్న 68 పాఠశాలల విద్యార్థుల బృందాలు వివిధ ట్రేడుల్లో పోటీపడ్డాయి. వేంపాడు విద్యార్థులు సుష్మ, నాగ విజయ, రమ్య, భవిత, దుర్గాప్రసాద్, శివదత్త తయారు చేసిన రిటైల్ మార్కెటింగ్ విధానం నమూనాకు ప్రథమ స్థానం దక్కింది. ఎలక్ట్రానిక్స్ విభాగంలో ఈశ్వర్‌లోహిత్, ఫణికుమార్ తయారు చేసిన స్మార్ట్‌హోం మోడల్, ఆటోమోటివ్ విభాగంలో అభిషేక్, నాగకృష్ణ, చరణ్‌తేజ తయారు చేసిన కార్ పెడల్ మెకానిజానికి తృతీయస్థానం దక్కింది. ★ హెల్త్‌కేర్ విభాగంలో పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్.గణేష్, ఎస్.హేమంత్, జగన్నాథన్, కె.ప్రశాంత్, యు. తరుణ్‌కుమార్ ద్వితీయస్థానంలో నిలిచారు. ★ మునగపాక మండలం పాటిపల్లి ఆదర్శపాఠశాల విద్యార్థులు బి.బద్రీనాథ్, ఎల్.యశ్వంత్, శ్యామ్, యశ్వంత్ ప్రథమస్థానంలో నిలిచారని ప్రిన్సిపల్ పీపీఎస్ శ్రీలక్ష్మి తెలిపారు.

జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ

విజేతలతో ఎ.కోడూరు ఉపాధ్యాయులు

కె.కోటపాడు, న్యూస్‌టుడే: ఎ.కోడూరు ఉన్నత పాఠశాలకు చెందిన క్రీడాకారులు ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయి అండర్-17 విభాగంలో పలుచోట్ల జరిగిన ఎంపికల్లో ప్రతిభ చూపారు. రన్నింగ్ 800మీటర్ల విభాగంలో ప్రమోదిని ప్రథమస్థానంలో నిలిచింది. 1500, 3000 మీటర్ల విభాగంలో మధుశ్రీ ప్రథమస్థానం, ఉమ 1500 మీటర్లలో ద్వితీయస్థానంలో నిలిచారు. కబడ్డీలో జాన్ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. వీరంతా ఈనెల 22, 23 తేదీల్లో పల్నాడు జిల్లా వినుకొండలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు. వారిని ప్రధానోపాధ్యాయుడు ఆళ్ల శేఖర్, వ్యాయామోపాధ్యాయులు చిట్టిప్రసాదు అభినందించారు. ప్రధానోపాధ్యాయుడు ఎన్‌జేవీ ప్రసాద్, పీడీ ప్రభాకర్, విద్యా కమిటీ ఛైర్‌పర్సన్ నక్కా నాగమణి అభినందించారు.

కశింకోట విద్యార్థి ప్రతిభ



కశింకోట, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలలో కశింకోట డీపీఎన్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి షేక్ **అబ్దుల్ అజీజ్‌షా** ఖాదరీ రజత పతకం సాధించాడు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో ఈ పోటీలు జరిగాయి. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయిని పి.కమలను

సాఫ్ట్‌బాల్‌లో...

రావికమతం, న్యూస్‌టుడే: దొండపూడి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థిని **కొంకిపూడి కీర్తన** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో సత్తాచాటి రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీకి ఎంపికైంది. మాకవరపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో రాణించి రాష్ట్రస్థాయికి ఎంపికైందని దొండపూడి ఉన్నత పాఠశాల వ్యాయామోపాధ్యాయుడు సిహెచ్.ఆనంద్ తెలిపారు.

గణపతి సచ్చిదానంద స్వామికి ఘన స్వాగతం

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: సిరసపల్లి చింతామణి గణపతి దత్తక్షేత్రాన్ని శుక్రవారం మైసూర్ దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామి, దత్త విజయానంద స్వామి సందర్శించారు. వీరికి క్షేత్ర ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ ఆంజనేయరాజు, వేద పండితులు మిశ్రా, కిరణ్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం క్షేత్రంలోని చింతామణి గణపతి, కార్యసిద్ధి ఆంజనేయస్వామి, గిరీశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తిక ఉత్సవంలో పాల్గొని దీపాలు వెలిగించారు. జిల్లా, రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా భక్తులు తరలి వచ్చారు. శనివారం లక్ష నవగ్రహ యాగంలోని పాల్గొని భక్తులను ఉద్దేశించి స్వామి అనుగ్రహ భాషణ చేయనున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్షేత్ర సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు.

స్వామికి స్వాగతం పలుకుతున్న క్షేత్ర ట్రస్టీ ఆంజనేయరాజు, సభ్యులు, భక్తులు

పరీక్షా కేంద్రాల్లో సౌకర్యాల పరిశీలన

అచ్యుతాపురం, కశింకోట, న్యూస్‌టుడే: పది పరీక్షా కేంద్రాల్లో సౌకర్యాలపై తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పది పరీక్షల సహాయ కమిషనర్ ఎ.శ్రీధర్ రెడ్డి తెలిపారు. అచ్యుతాపురం, కశింకోట జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలను శుక్రవారం ఆయన సందర్శించారు. తరగతి గదులు, తాగునీరు, వెలుతురు, విద్యుత్తు, బెంచీలు, ఫ్యాన్లు ఎలా ఉన్నాయనేది పరిశీలించారు. పరీక్షలు ప్రారంభమయ్యేలోగా లోపాలను సరిచేస్తామన్నారు. ప్రధానోపాధ్యాయిని పద్మావతి, ఉపాధ్యాయులు, సీఆర్‌పీ శివాజీ, ఎల్వీరమణ, రవి పాల్గొన్నారు.

కశింకోట డీపీఎన్ జడ్పీ ఉన్నతపాఠశాల వద్ద శ్రీధర్‌రెడ్డి, ఎంఈఓలు, ఉపాధ్యాయులు

ఎన్టీపీసీ వ్యవస్థాపక దినోత్సవం

పరవాడ: సింహాద్రి జాతీయ థర్మల్ విద్యుత్తు కేంద్రంలో శుక్రవారం ఎన్టీపీసీ 51వ వ్యవస్థాపక దినోత్సవం నిర్వహించారు. సంస్థ ఈడీ సమీర్‌శర్మ ముఖ్య అతిథిగా విచ్చేసి పరిపాలనా భవనం వద్ద ఎన్టీపీసీ పతాకాన్ని ఆవిష్కరించారు. వివిధ పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు సుమారు 4850కి పైగా మొక్కలు నాటారు. మైదానంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

జోరుగా... హుషారుగా...

బృందగానమాలపిస్తున్న బాలికలు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో రెండో రోజూ రిమ్-జిమ్ వేడుకలు జోరుగా హుషారుగా సాగాయి. ఏకపాత్రాభినయం, బృందగానం, యోగాలో విద్యార్థులు పోటీ పడ్డారు. ఆటల పోటీల్లోనూ ప్రతిభ చూపారు. చక్కటి పాటలు అలరించారు. ఈ సందర్భంగా శ్రీప్రకాష్ విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సీహెచ్.విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా పాటవాలను వెలికి తీయాలనే లక్ష్యంతో పోటీలు ఏటా నిర్వహిస్తున్నామని చెప్పారు.

కార్యదర్శిపై దాడి యత్నం కేసులో ఇద్దరి అరెస్టు

నక్కపల్లి, న్యూస్‌టుడే: రాజయ్యపేట పంచాయతీ కార్యదర్శిపై దాడికి యత్నించిన కేసులో ఇదే గ్రామానికి చెందిన ఓ వైకాపా నాయకుడు సహా మరో యువకుడిని అరెస్టు చేసినట్లు సీఐ జె.మురళి తెలిపారు. మొంథా తుపాను సమయంలో గ్రామంలో పునరావాస శిబిరాన్ని ఏర్పాటు చేయగా, భోజన ఏర్పాట్లపై వైకాపా నాయకుడు పిక్కి తాతీలు, మరో యువకుడు పిక్కి కోటి (రామ్‌చరణ్) సహా మరికొందరు కార్యదర్శి సత్యం, మరో ఇద్దరు ఉద్యోగులను సచివాలయంలో నిర్బంధించి దాడికి యత్నించారు. దీనిపై కార్యదర్శి పోలీసులు ఫిర్యాదు చేశారు. శుక్రవారం రాత్రి ఈ ఇద్దరిని గ్రామానికి వెళ్లి అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. వైకాపా నాయకుడు వీసం రామకృష్ణను గృహనిర్బంధం చేశారు. ఇవి అక్రమ అరెస్టులని సీపీఎం నేత ఎం.అప్పలరాజు ఖండించారు.

గ్రామంలో మోహరించిన పోలీసులు

వెంటాడిన మృత్యువు

రహదారి ప్రమాదంలో ఇద్దరి దుర్మరణం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: దువ్వాడ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే ఒకరు, ఆసుపత్రిలో మరొకరు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా.. గాజువాక పైడిమాంబ కాలనీకి చెందిన పాల వ్యాపారి ఒళ్లూరు శ్రీనివాసరావు.. భార్య రమణమ్మ, కుమారుడు తారక్‌లతో కలిసి అగనంపూడిలో నివాసముంటున్నారు. రమణమ్మ (58) శుక్రవారం మార్కెట్ పని మీద కూర్మన్నపాలెం వచ్చి తిరిగి ఆటోలో ఇంటికి బయలుదేరారు. అగనంపూడి కూడలిలో ఆటో దిగి రహదారి దాటుతుండగా, మునగపాక మండలం చూచుకొండకు చెందిన సారిక నాగరాజు తన కుమారుడు జవహర్‌తో కలిసి బైకుపై అనకాపల్లి నుంచి గాజువాక వస్తూ రోడ్డు దాటుతున్న రమణమ్మను ఢీకొన్నారు. ఆమె ఘటనా స్థలంలోనే మృతి చెందగా తీవ్రంగా గాయపడిన నాగరాజు, జవహర్‌లను కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ నాగరాజు (48) ప్రాణాలు కోల్పోయారు. డిగ్రీ పూర్తి చేసిన దివ్యాంగుడు జవహర్ ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నారు. రమణమ్మ మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

న్యాయ సేవకుల నియామకం

నర్సీపట్నం, న్యూస్‌టుడే: నర్సీపట్నం కోర్టుల సముదాయంలో శుక్రవారం న్యాయ స్వచ్ఛంద సేవకుల (పారా లీగల్ వాలంటీర్లు) నియామకానికి ఇంటర్వ్యూలు జరిగాయి. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) పి.షియాజ్‌ఖాన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.ప్రభాకర్ అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు. 25 మంది దరఖాస్తు చేయగా.. ఆరుగురిని ఎంపిక చేశారు. వీరంతా ఎటువంటి జీతభత్యాలు ఆశించకుండా ప్రజలకు స్వచ్ఛందంగా న్యాయ సంబంధమైన సేవలు అందించనున్నారు.

ఇంటర్వ్యూ చేస్తున్న న్యాయమూర్తి షియాజ్‌ఖాన్

విద్యార్థులతో నిర్వాహకులు

ముగిసిన పుస్తకోత్సవం

అనకాపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి ఎన్టీఆర్ ఆటస్థలంలో నిర్వహిస్తున్న పుస్తక మహోత్సవం శుక్రవారం రాత్రితో ముగిసింది. వడ్డాది పాపయ్య సాహితీ వేదికపై పలు సాహితీ ఉపన్యాసాలతోపాటు విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా నిర్వహించిన ముగింపు సభకు విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షులు కె.లక్ష్మయ్య అధ్యక్షత వహిస్తూ మొత్తం లక్ష పుస్తకాలను ప్రదర్శనలో ఉంచామన్నారు. వచ్చే ఏడాది మరోసారి అనకాపల్లిలో ప్రదర్శన ఏర్పాటు చేస్తామని వివరించారు. నిర్వాహకులు ఉమామహేశ్వరరావు, త్రిమూర్తిరెడ్డి, ఉదయకిరణ్ మాట్లాడారు.

అతిథి అధ్యాపకుడి అరెస్టు

నర్సీపట్నం అర్బన్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థినిని ప్రేమ పేరుతో వేధించాడన్న ఆరోపణలపై అతిథి అధ్యాపకుడు కోన నారాయణరావును పోలీసులు అరెస్టు చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన విద్యార్థిని వాంగ్మూలం మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని నర్సీపట్నం కోర్టులో హాజరుపరిచినట్లు పట్టణ సీఐ గోవిందరావు చెప్పారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	108	105
లైవ్	135	125
డ్రెస్డ్	196	220
స్కిన్‌లెస్	223	230

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక ఋణం ఇప్పించబడును. ✆ 9908545224.

FINANCIAL SERVICES

స్థలాలు, ఇళ్ళు, ఫ్లాట్స్ డెవలప్‌మెంట్‌కు ఇవ్వాలన్నా, అమ్మాలన్నా, కన్‌స్ట్రక్షన్ చెయ్యాలన్నా లేదా వాటిపై లోన్ వెంటనే ఇవ్వబడును. నో బ్రోకర్స్ & నో సిబిల్. MSR GROUP. VIZAG ✆ 9121314141

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్, సిబిల్ అవసరం లేదు. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ, ✆ 93969 99669.

PROFESSIONAL SERVICES

VAASTU

INDS., RESI. & Sites Vaastu. Industries, Mills, Factories, Sites, Houses Facing Problems. 1. Business Running with Loss, 2. Fire Accidents, 3. Workers Problems, 4. Frequent Repairs can rectify with Vaastu corrections. Cont: Bhaskara Kumar, B.Sc., 9492249214, 73866 34522.

PEOPLE CARE

OLD AGE HOME

ఆధునిక వసతులతో AC మరియు నాన్ AC రూమ్స్ మరియు డాక్టర్ పర్యవేక్షణలో రిటైర్మెంట్ హోమ్, అక్కయ్యపాలెం, హైవే బస్టాప్ దగ్గర. 7794948777.

REAL ESTATE

FLAT FOR SALE

DWARAKANAGAR

2 BHK 1228 Sft. Premium Flats North Facing Ready to Occupy (No GST) Nr. BVK College, Dwarakanagar. ✆ 9542794669, 9492458777

KOMMADI

FLATS FOR SALE READY TO MOVE IN 2&3 BHK FLATS FOR SALE @ KOMMADI, MARIKAVALASA NO GST ✆ 9676854545

KURMANNAPALEM

3 BHK 1223 Sft S/W Facing with Cupboards Lift Car Parking 3 Yrs old Vadlapudi Nr. Sivalayam VEPZ Road. ✆ 9949701827.

MADHURAWADA

3 BHK - E/FACING 3 BHK, New, East Facing, 1640 Sft. FLAT FOR SALE (NO OPPOSITE ROW FLATS) 3rd Floor, West Winds (Gated Community), Madhurawada, Club House, Gym, Generator. 9441072750, 8886718428

MVP COLONY

FLATS FOR SALE READY TO OCCUPY MVP COLONY 3 BHK each Flr. single Flat 2300sft Luxury New Flats north facing like Individual House (Flats) with Premium Specifications @ sec-11, MVP Colony, VIZAG 9000922731 9866122731

RUSHIKONDA

2625 Sft, E/F, 3 BHK, Each Floor Single Flat, Opp. Radison Blue Hotel, Beach Road, Rushikonda. Cont: 8977810236.

GENERAL

2BHK 1125 Sft East & West Facing Flats for sale at Pineapalle Colony Arilova, with Car park. ✆ 9866909622, 7396663627.

Prime area Maddipalem, behind CMR, 2BHK 738 Sft, 47 Sq.yds, East facing, car parking100Sft, flat sale. 9849469641/ 9848133304

HOUSE FOR SALE

ATCHYUTAPURAM

North East Corner House for Sale (Cellar+ G+1) Very Good Rental Property. Immediate Sale. Good Location ✆ 9885824528.

DWARAKANAGAR

HOUSE FOR SALE Independent 3 Floor House for Sale at DWARAKANAGAR 1st Lane extension 80x48=426 Sqyds. North facing. Getting Rents> 1.5 Lakhs/M. Ph: 7981324370

GAJUWAKA

Gajuwaka Property for Sale: VUDA Colony, Vinayakanagar 442 Sq.Yards G+2 House (2.50 Cr.) Contact: 9392478947, 9100682263.

PENDURTHI

పెందుర్తి సామీపంలో 180 గజాల్లో N/F & 180 గజాల్లో E/F, G+1, 3BHK హౌస్ రెడీటు ఆక్యుపైకి కలదు. వెంటనే సంప్ర ✆ 9052397455.

LAND FOR SALE

ANANDAPURAM

ఆనందపురం హైవేకి 4KM దూరంలో Google Data Centre కి దగ్గరలో వందాక విలేజ్లో 17 ఎకరాలు అమ్మకానికి ఉంది. Cont.: 9392478947, 9100682263.

GAJUWAKA

Gajuwaka Pedagantyada Industrial Land 3600 Sq.Yds. for Sale with Power & 10 Feet wall. Contact: 9392478947, 9100682263.

SIMHACHALAM

Fast appreciating Sontyam Regd layout plot 267 sqyd West facing NE corner Ex - HPCL. ✆ 9985509640

GENERAL

విజయనగరం జిల్లా జామి మండలం జి.సింగవరం గ్రామంలో 1.39 ఎకరాలు సపోటా తోట, ఒక్క సెంటు: 3,00,000/- అమ్మకానికి కలదు. సంప్ర॥ 9063890162, 8106234196.

PLOT FOR SALE

ANANDAPURAM

అతివేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖలో ఉడా ప్లాట్స్ అన్ని డెవలప్‌మెంట్స్‌తో బ్యాంక్ లోన్ సదుపాయంతో తక్కువ దరకే అమ్మకం స్పాట్ రి. & భోగాపురం దగ్గర ప్లాంటేషన్‌తో కేవలం 6 లక్షలకే ప్లాట్ 9398216663.

BEACH ROAD

167, 183, 200 Sqyds, E/F in New Layout VUDA Approved the Golden Beach Phase-II, Very Near to Beach Road. ✆ 9949717045.

BHOGAPURAM

200 Sq.Yards N/E Corner Vuda Plot at Savaravalli 500 Mts From Highway Nr. Bhoghapuram Airport. ✆ 9704910838

Bhomata Talluri Township, Polipalli, Bhogapuram Highway Facing 200 S.Y. VUDA Plot # 146 E/F Ct : 9908483664, 9393101741.

VMRDA అప్రూవ్డ్ Plots భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ దగ్గర & VSP-VZM రోడ్ బి.నాడ జం॥ దగ్గర రెసిడెన్షియల్ ఏరియాలో స్పాట్ రిజిస్ట్రేషన్ / బ్యాంకులోన్ ఫెసిలిటితో సేల్ ✆ 7995105369.

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గర్లో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, బ్యాంకులోన్ సదుపాయంతో VUDA అప్రూవల్ ప్లాట్లు అమ్మకం. ✆ 8686997700.

భోగాపురం NH-16కి 400మీ॥లో భూమి & ఎర్రచందనం మొక్కలు రెండింటి మీద ఆదాయం సంపాదించుకొనే గొప్ప అవకాశం తక్కువ ధరలో. 8374373299.

Rs.15999/- చ॥గ॥ భోగాపురం ఎయిర్‌పోర్ట్, గమ్ సిటీ ఎదురుగా హైవే ఫేసింగ్ లేఔట్లో 208 చ॥గ॥లు N/W కార్నర్, అప్రూవ్ ప్లాట్ (సో మీడియేటర్స్). ఫోన్: 7893653636

విశాఖపట్నం భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కి దగ్గరలో VMRDA అప్రూవ్ గేటెడ్ కమ్యూనిటీ ఓపెన్ ప్లాట్స్ కలవు. సంప్రదించండి ✆ 7702923335.

KOTHAVALASA

NAD కి 22KM కొత్తవలస జంక్ 4KM & రాయపూర్ హైవేకి 1KM లో B.T. రోడ్డుని అనుకుని VMRDA లేఅవుట్‌లో గజం 10,999/- రే. 9885186146, 7093317983.

KAPULUPPADA

Kapuluppada Chepaluppada Nr. Blue Marino Villas 400 & 534 VUDA, Nidigattu Harbrcity Layout Nr. 500&580 Pvt. ✆ 8822909999.

SABBAVARAM

సబ్బవరం 'లా' యూనివర్సిటీ దగ్గర NADజంకు 23కి.మీ. పంచాయితీ అప్రూవ్డ్ ల్యాండ్ కన్వర్షన్ బిట్లు E&W/F స్పాట్ రి.జి॥ స్పెషల్ ఆఫర్‌తో 9550666109.

TAGARAPUVALASA

భీమిలి రోడ్డులో 50ఎ. VMRDA Duplex Villas/Plots(33x50) Year Ending offer:1రూ. Down Payment 9701519395.

GENERAL

584 Sq. Yds Site Main Road Facing (East Facing) Padmanabham mandalam Visakhapatnam. 9440210525, 8919005758.

306 yds East facing plot Lane 5 Viman nagar Visakhapatnam near national highway. Contact: 8800990254.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

KP Infra Comml. Complex 1065 Sft. E/F 2Flr. Shop.306, Opp. M.K. Gold Coast, Yendada Main Road. Sale Ct: 9393923672, 9394639097.

LEASE

GENERAL

2BHK 6 ఫ్లాట్స్ ఒకే బిల్డింగ్ లీజుకు ఇవ్వబడును. అచ్యుతాపురంలో కంపెనీ ఎంప్లాయిస్ మాత్రమే సంప్రదించండి. ✆ 8341884889, 8555949005.

TO LET

JAGADAMBA

4500sft for rent/lease for just 75k p.m, at jagadamba. Call: 8374816236

KURMANNAPALEM

3BHK Spacious flat, fully furnished Acs, Beds, Fridge, close to K'palem main road. ✆ 9866182944

RAMATALKIES

1425 SFt, Pent House 3B/R, 4th Floor Lift, Car Parking with Cup Boards. Srinagar, Nr. Ramatakies, VSP. Cont: 9710947109.

GENERAL

Ramnagar Near Care Hospital 1900 Sft 3B/R Furnished with Fall Ceiling 1st & 3rd FLR @36000/- ✆ 9246212671/ 9866735212.

COMMERCIAL

GAJUWAKA

To-Let East Facing 80'x30' Size Indl. Shed for Godown Purpose at Autonagar 'D' Expansion, Gajuwaka. Cont: 9346456369.

MADHURAWADA

2600Sft- 8Rooms 2Flr. (Lift) individual/ Total Office/ Clinic/ Beauty Spas/ Any Comml. Madhurawada ✆ 9393101741, 9393923672.

RLY. NEW COLONY

Commercial Space for Rent 2000 Sft. N/F 1st Flr. S.S.Towers Srikanya Rd, Sharing/ IT, Offices Ph: 9177747003, 9490184140.

GENERAL

42000 Sq.Ft Godown available for Rent in Telaprolu, 10kms from Vijayawada Airport Rs: 12 Per Sq.Ft. ✆ 63013 39091.

SECOND SALE

మిదున్ ఏజెన్సీ, కొనబడును: పాత A/Cలు, సెంట్రల్ A/Cలు, ఇన్వర్టర్, బ్యాటరీలు, ఫ్రిజ్, వాషింగ్‌మిషన్స్, ఫర్నిచర్, ఆన్‌లైన్ UPSలు కొనబడును. Cont:6309745364

JOBS

Kotak Life Insurance (Life Advisor) NAD Branch, VSP Hiring Rtd./ VRS/ Employees of PSU/ Govt/ Pvt. Sector & also Educated Housewives. Sal: 20 K - 70 K. ✆ 8790189686.

WANTED Male marketing vice Principals, Computer operators and female tele-callers qualification any Degree: Age limit: 25 to 45 years. Salary: 12000/- to 20000/-, working location: Master Minds College Vizag. Contact: 8008557071, 9248722267.

Wanted for Food Court Asst. Restaurant Manager Captains, Stewards Kitchen, Chefs VMR Central Aganampudi. 9045399799.

Need Teaching Staff for ITI Electrician / Fitter Trades Anakapalli / Atchutapuram Salary: 15K Contact: 7032015042.

Wanted Accountant Cum Computer Operator (Word, Excel, Internet, Speed Typing) to join immediately 8:30 AM to 6 PM 18K apx. WONWORLD SCHOOL, Behind Baba Bazar, Lawsonsbay, Pedawaltair. ✆ 8235123123.

Wanted Marketing managers -15 (Fixed salary+ incentive), Reception-4, Servent-3, Drivers-2. Ph: 9030769276, 9533232559

Earn Extra Income Part/Full Time Looking for young & Dynamic People. Contact ✆ 81062 82856.

గృహిణులకు మంచి అవకాశం
అధిక ఆదాయం సంపాదించుకునే మంచి అవకాశం, ఇంటి వద్దనుండే తప్పక అధికంగా విజయాన్ని సాధించవచ్చు. పెట్టుబడి లేకుండా 80,000 నుండి 1,60,000 అంతకు మించి. 18 నుండి 60 సం॥ల వయస్సు, విద్యా అర్హత అవసరం లేదు. ఇంటర్వ్యూలు: 8-11-2025, 9-11-2025 MEGHANATH DEPUTY GENERAL MANAGER SEETHAMMADHARA, VSP 9110762087 9652834999

WALK-IN-INTERVIEW
A Fast Growing ORG. Functioning 2 states. Opening New Branches at Vizag. Wanted the following candidates.
❖MANAGER/ MANAGER TRAINEES: M/F
Qlf: Retd; Would be Retired/ VRS State and Central any Department.
Monthly Package: 1 Lakh and above negotible.
❖RESIDENTIAL MANAGERS: M/F
Qlf: Part time Job Holders and work from home are eligible.
Age: 30 Years and above.
Monthly Package: 50,000/- and above negotible.
INTERVIEWS ON : 8th & 9th - Nov-25
Con: N. SRINIVASA RAO DOCTORS COLONY, VSP ✆ 9290441547 7995105369

ఆఫీస్ అసిస్టెంట్స్ (ఫీమేల్) డిగ్రీపాస్, 30సం॥లు దాటిన వారు హౌస్‌కీపింగ్ స్టాఫ్, జగదాంబ జం॥కి దగ్గరగా ఉన్నవారు మాత్రమే కావలెను. ✆ 9393938358.

లారీ మెకానిక్స్ *మెకానిక్ హెల్పర్స్ *లారీ ఎలక్ట్రీషియన్స్ *రిసెప్షనిస్ట్ *సూపర్‌వైజర్స్. 3-4సం॥ Exp టాటామోటర్స్ కమర్షియల్ వెహికల్ వర్క్‌షాప్ ఆనందపురం. 8977112399, 8121443704

రైల్వేన్యూకాలనీలో టూవీలర్ సర్వీస్ సెంటర్ నందు పనిచేయుటకు 3 నుండి 5 సం॥ అనుభవం గల టూ వీలర్ మెకానిక్స్ కావలెను. సెల్ ✆ 9393107888.

ఉచిత శిక్షణ, భోజనం& వసతి సౌకర్యం & ఉద్యోగావకాశాలు గాజువాకలో, అర్హత: ITI, డిప్లమో పాస్ (పురుషులు మాత్రమే) ✆ 9573366611, 9959617457.

స్కూల్, కాలేజెస్, వర్క్ ఫ్రం హోమ్ వర్క్ చేయుటకు 10th/ ఇంటర్/ డిగ్రీ విద్యార్హత కలిగిన స్త్రీ/పు అభ్యర్థులు కావలెను. వయస్సు 20-40 సం॥ SSR సర్వీసెస్, పెందుర్తి ✆ 9666340321.

ఫ్యాబ్రికేటర్-1 & డ్రాయింగ్ ఫిట్టర్-1, 4-6 సం అనుభవం కలిగినవారు కావలెను సంప్రదించండి ఫోన్: 9963198351, 9515917372

మహిళలకు సువర్ణావకాశం 35 సం॥లు పైబడిన గ్రాడ్యుయేట్స్ వైజాగ్‌లో ప్రముఖ గ్రూప్ ఆఫ్ కంపెనీలో మేనేజర్స్‌గా పనిచేయుటకు కావలెను. మహిళలకు ప్రత్యేకంగా మహిళా మేనేజర్‌చే ట్రైనింగ్ ఇవ్వబడును. రిటైర్డ్/ VRS, Govt. ఎంప్లాయిస్‌కు ఫుల్/పార్ట్‌టైమ్ అవకాశం కలదు. శాలరీ, ఇన్సెంటివ్స్ & ఫీల్డ్ అలవెన్స్‌లు తగిన కేడర్‌లో పొందగలరు. (కంపెనీ నార్మ్స్ ప్రకారం) ✆ 9393493936.

అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ, వైజాగ్‌లో పనిచేయుటకు ★ సేల్స్ మేనేజర్స్ కావలెను. నో టార్గెట్స్, జీతం: 18,000 to 25,000 + ఇన్సెంటివ్. Contact Cell: 70932 67891.

Ola EV Autos నందు డ్రైవర్లకు ఉద్యోగ అవకాశం (స్త్రీ/ పు) కావలెను. జీతం:21,000, వయస్సు: 20-50, సం॥ ✆ 6301138641, 8919037247

FACULTY/ TEACHERS

స్కూల్ స్థాపించాలని ఆశయం ఉన్న 25-45సం॥ మహిళలకు స్కూల్లో పర్కింగ్ పార్టనర్‌షిప్ ఇవ్వబడును నోఇన్వెస్ట్‌మెంట్, నోరిస్కు, నోటెన్షన్ గాజువాక 8096767935.

SECURITY GUARDS

వైజాగ్, విజయనగరంలో పనికొరకు ఆఫీస్‌స్టాఫ్, ఫైర్‌మేన్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, గార్డ్సు (M/F), జీతం: 20వేలు, 36 వేలు, రూమ్, భోజనం. ✆ 6300071128.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా: మాస్ జాతర, సత్యనారాయణ స్క్రీన్2: బేడ్‌లాండ్స్, పర్తిసాయి: కృష్ణలీల, షిర్డిసాయి: గర్ల్‌ఫ్రెండ్, రామచంద్ర: ప్రేమిస్తున్నా, సత్యనారాయణ స్క్రీన్1: జటాధర, వెంకటేశ్వర: ఆర్యన్, అచ్యుతాపురం: ఎస్‌టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-1 జటాధర, స్క్రీన్-2: గర్ల్‌ఫ్రెండ్

తప్పిన పెను ప్రమాదం

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: వేమగిరిలో విద్యుత్తు స్తంభం నేలకూలింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఈ ప్రాంతంలో నీరు నిలిచిపోయింది. దీంతో శుక్రవారం మధ్యాహ్నం స్తంభం కూలి పక్కనున్న చెట్లపై పడింది. ఈ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. వెంటనే స్థానికులు అధికారులకు సమాచారం ఇవ్వడంతో సరఫరా నిలిపివేశారు. విద్యుత్తు తీగలను మరో స్తంభానికి మార్పు చేసి సరఫరా పునరుద్ధరించారు.

అవీ ఇవీ

నష్టాలను గుర్తించడంలో విఫలం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: తుపానుతో దెబ్బతిన్న పంటలను గుర్తించడంలో అధికారులు విఫలమయ్యారని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు అన్నారు. నష్టాలను గుర్తించి నివేదిక పంపించాలని ప్రభుత్వం ఆదేశించినా అధికారులు పట్టించుకోలేదని మండిపడ్డారు. మడుతూరులో దెబ్బతిన్న బొప్పాయి, మిరప, అరటి తోటలను శుక్రవారం రైతు సంఘం నాయకులు పరిశీలించారు. నాయకులు వెంకటేశ్వరరావు, నడుపూరి సోములు, మోటూరు భద్రాద్రి పాల్గొన్నారు.

పలుకుబడి ఉన్నవారికేనా పశుదాణా?

మునగపాక, న్యూస్‌టుడే: రాయితీపై సరఫరా చేస్తున్న పశుదాణాను రాజకీయ పలుకుబడి ఉన్న వారి కుటుంబసభ్యులకే సరఫరా చేయడంపై రైతులు అధికారులను నిలదీశారు. మునగపాకకు 50 బస్తాల దాణాను కేటాయించారు. రూ.555 చెల్లిస్తే రూ. 1100 విలువైన ఫీడ్‌ను సరఫరా చేస్తామని కొంతమందికే సిబ్బంది తెలియజేయడాన్ని రైతు సంఘాల అధ్యక్షులు పెంటకోట ఆదిశివ, జగ్గ అప్పారావు విమర్శించారు.

వీధి దీపాల ఏర్పాటు

మునగపాక, న్యూస్‌టుడే: అన్ని ప్రాంతాల్లో వీధిదీపాలు ఏర్పాటు చేస్తానని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ పేర్కొన్నారు. మునగపాక ములబంద గోడీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన వీధిదీపాలను శుక్రవారం ప్రారంభించారు. తెదేపా మండల అధ్యక్షుడు పెంటకోట విజయ్, దాడి శివ, దొడ్డి సూరాజు, సూరిశెట్టి దుర్గానాయుడు, లక్ష్మణరావు, వినాయకుడు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: సచివాలయానికి వివిధ సేవల నిమిత్తం వచ్చే ప్రజలకు సిబ్బంది అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని ఎంపీడీఓ విమల కుమారి ఆదేశించారు. ధర్మవరం గ్రామాన్ని శుక్రవారం ఆమె సందర్శించారు. పంచాయతీ సిబ్బందితో సమావేశమయ్యారు. ఇళ్ల పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది ప్రతిరోజూ పారిశుద్ధ్య నిర్వహణ విధులు అప్పగించాలని తెలిపారు. సర్పంచి సుజాత షిణీ, డిప్యూటీ ఎంపీడీఓ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి మూర్తి పాల్గొన్నారు.

9న ఆత్మీయ సమావేశం

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి బ్రాహ్మణ సేవా సంఘం సర్వసభ్య సమావేశం, బ్రాహ్మణ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశం ఆదివారం ఏఎంఏఎల్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసినట్లు ఈ సంఘ అధ్యక్షుడు గంటి రవికుమార్ అన్నారు. అనకాపల్లి సంఘ భవనం వద్ద శుక్రవారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ప్రాంతానికి చెందిన బ్రాహ్మణులంతా వారి కుటుంబాలతో సహా హాజరు కావాలని కోరారు.

రేషన్ బియ్యం పట్టివేత

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: కోడూరు కూడలి వద్ద ఆటోలో తరలిస్తున్న 600 కేజీల రేషన్ బియ్యాన్ని గ్రామీణ పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం నిర్వహించిన తనిఖీలో ఇళ్ల నుంచి కోటా బియ్యాన్ని సేకరించి ఆటోలో తరలిస్తున్న యాదగిరి జేజిబాబుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు.

నిందితుల బైండోవర్

లక్ష్మీదేవిపేట(అనకాపల్లి), న్యూస్‌టుడే: బెల్టు దుకాణాల నిర్మూలనలో భాగంగా పాత కేసుల్లో పట్టుబడిన ఎనిమిది మంది నిందితులను శుక్రవారం తహసీల్దార్ ఆనందరావు ఎదుట ఎక్సైజ్ సీఐ వై.లక్ష్మణనాయుడు బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ బెల్టు దుకాణాలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. బైండోవర్ ఏడాది పాటు అమల్లో ఉంటుందన్నారు. సీఐ మాట్లాడుతూ బైండోవర్ అతిక్రమిస్తే జరిమానా విధిస్తామన్నారు. 14405 నంబరుకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

సాగు గట్టెక్కినట్లే..

తుపాను రూపంలో కలిసొచ్చిన వర్షాలు

ఈ ఏడాది ఖరీఫ్ సాగు 'పేట' పరిధిలో రైతులకు అనుకూలంగా మారింది. తాజాగా వచ్చిన మొంథా తుపాను వీరికి కలిసొచ్చింది. దీంతో ప్రస్తుతానికి పంటల సాగుకు ఎలాంటి ఢోకా లేనట్టే. – న్యూస్‌టుడే, నక్కపల్లి



నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో ఖరీఫ్‌లో వరి మాత్రమే సాగు చేస్తుంటారు. తాండవ, వరహా నదుల ద్వారా కోటవురట్ల, పాయకరావుపేట, ఎస్.రాయవరం మండలాల్లో చాలా మేర సాగు జరుగుతుంది. నక్కపల్లి మండలంలో మూడొంతుల వరకు వర్షాధారంపైనే పండిస్తుంటారు. ఈ ఏడాది ఖరీఫ్ నుంచి వర్షాలు నెమ్మదించినప్పటికీ అవసరమైన సమయాల్లో ఆదుకోవడంతో ఎలాగోలా నాట్లు పూర్తి చేశారు. ఊడ్పులు పూర్తయ్యే సమయానికి నాలుగు మండలాల్లోనూ సాధారణం మించి నాట్లు పడ్డాయి. మరోవైపు పంట చేతికి వచ్చేలోగా మధ్యలో ఓసారి నీటితడి అవసరమని భావించారు.

✦ మూడు రోజుల తుపానులో దాదాపు పది సెంటీమీటర్లకుపైగా వర్షపాతం నమోదు కాగా, చెరువుల్లో భారీగా నీరు చేరింది. నదుల్లోనూ వరద పోటెత్తింది. ఫలితంగా వీటి పరిధిలోని చెరువులన్నీ జలకళ సంతరించుకున్నాయి. ఇలా అన్ని మండలాల్లోనూ జలవనరులు నిండుగా ఉన్నాయి.

✦ ఈ సమయానికి మొంథా రూపంలో వరుణుడు కరుణించాడు. ప్రస్తుతం వరి పంట మొత్తం పిలక దశకు చేరడంతో గాలులు వీచినా ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపలేదు. పైగా కురిసిన వర్షానికి పంటలు ఆశించి ఉన్న చీడపీడ పురుగులు దాదాపుగా పోయాయి. వాస్తవంగా ఈ సమయంలో ఎక్కువ దోమ, ఆకుముడత ఉంటుంది. ఇలాంటివేమీ లేనట్లు అధికారులు గుర్తించారు. ఫలితంగా ఇటు తెగుళ్ల బెడద కనిపించడంలేదు. ప్రస్తుతం ఎక్కడ చూసినా పొలాలన్నీ పచ్చదనంతో కళకళలాడుతున్నాయి.

'పేట' సాగు వివరాలు (హెక్టార్లలో)

మండలం	సాధారణం	ప్రస్తుతం
నక్కపల్లి	1740	2038
ఎస్.రాయవరం	3461	3592
పాయకరావుపేట	2630	2729
కోటవురట్ల	1749	1758

మేలు జరిగినట్లే..

ఈ ఏడాది ఖరీఫ్ సాగు కొన్ని చోట్ల ఆలస్యమైంది. తుపాను వచ్చే సమయానికి వరి మొక్కగానే ఉంది. గాలులు వీచినా పంటకు ఎలాంటి నష్టం లేదు. పైగా ఈ వర్షాలతో చెరువులన్నీ నిండిపోయాయి. ఇకపై వర్షాల్లేకున్నా ఖరీఫ్‌కు ఎలాంటి ఇబ్బంది ఉండదు. పొలాల్లో ప్రస్తుతం ఎలాంటి తెగుళ్ల బెడదా లేదు. తద్వారా మేలు జరిగినట్లే.

– ఉమాప్రసాద్, ఏడీఏ

పేటలో చిత్రాలు గీస్తున్న విద్యార్థులు

బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

సృజనకు పదును.. చిత్రలేఖనంలో ప్రతిభ

పాయకరావుపేట, న్యూస్‌టుడే: సృజనకు పదును పెట్టి చిత్రలేఖనంలో విద్యార్థులు ప్రతిభ చూపారు. 'ఈనాడు-ఈటీవీ' ప్రతిభాపాటవ పోటీల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని సిద్ధార్థ ఇంగ్లిష్ మీడియం హైస్కూలులో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. దీనిలో ఉత్సాహంగా విద్యార్థులు పాల్గొన్నారు. చక్కటి బొమ్మలను గీచారు. వీరిలో ఎం.రమాదేవిరెడ్డి, కె.మంజుశ్రీ, ఎస్‌కేపీబీ నఫీషా సత్తా చాటి బహుమతులు అందుకున్నారు. ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ కె.వి.దుర్గాదాస్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కేవీస్వీ రంగారావు, వైస్ ప్రెసిడెంట్ ఎ.నారాయణమూర్తి, ప్రిన్సిపల్ ఆర్.ఎన్.దొర తదితరులు పాల్గొన్నారు.

విజేతలతో ఉపాధ్యాయులు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: చిత్రలేఖనంలో విద్యార్థులు ప్రతిభ చూపారు. అనకాపల్లి గాంధీనగరం జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ఆకట్టుకునే చిత్రాలను గీశారు. ఆరు నుంచి పదో తరగతి చదువుతున్న నీకు ఇష్టమైన పండుగ అంశంపై చిత్రలేఖనాలతో ప్రతిభ చాటారు. వీటిలో కె.చంటిబాబు, పి.వరుణ్ తేజ్‌కుమార్, జోషఫ్‌రాజ్ ప్రతిభ చూపారు. ఈ విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు నేతాజీ, రమణ, అనిరుద్ బహుమతులు అందజేశారు.

చిత్రలేఖనం పోటీలో గాంధీనగరం పాఠశాల విద్యార్థులు

వంటా వార్పుతో నిరసన

నక్కపల్లి, న్యూస్‌టుడే: బల్క్‌డ్రగ్‌ను వ్యతిరేకిస్తూ మండలంలో రాజయ్యపేట మత్స్యకారులు శుక్రవారం వంటావార్పుతో నిరసన తెలిపారు. వీరంతా శిబిరం వద్ద వంట చేశారు. ఈ ఆందోళనలో బి.బాబ్జీ, జి.స్వామి, తాతీలు, కాశీ తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు పరిశీలన

కోటవురట్ల, న్యూస్‌టుడే: పాములవాక-బాపిరాజు కొత్తపల్లి మార్గంలో కల్వర్టు తుపానుకు దెబ్బతింది. ఈ కారణంగా వాహనాల రాకపోకలకు ఆటంకం కలుగుతోందని తెదేపా నాయకులు భాస్కరరావు ఫిర్యాదు చేయంతో శుక్రవారం అధికారులు ఇక్కడికి వచ్చి పరిశీలించారు.

హాకీ క్రీడాకారుల సంబరాలు

నక్కపల్లి, న్యూస్‌టుడే: హాకీ క్రీడలో భారత్ అడుగు పెట్టి వందేళ్లు పూర్తయిన సందర్భంగా నక్కపల్లిలో శుక్రవారం సంబరాలు నిర్వహించారు. ఉన్నత పాఠశాలలోని హాకీ మైదానంలో క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో బీసీవీ హాకీ క్లబ్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు కేకును కోసి క్రీడాకారులకు పంచారు. అనంతరం క్రీడాకారులు, స్థానికులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. హెచ్ఎం విజయ, హాకీ క్లబ్ కార్యదర్శి కొల్నాటి తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: హాకీ క్రీడకు తమవంతు సహకారం అందిస్తానని మున్సిపల్ ఛైర్‌పర్సన్ రమాకుమారి పేర్కొన్నారు. దేశంలో హాకీ ఫెడరేషన్ ఏర్పడి వందేళ్లు పూర్తయిన సందర్భంగా ఎలమంచిలిలో ఏర్పాటు చేసిన హాకీ పోటీలను ఆమె ప్రారంభించారు. విజేతలకు జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాసరావు, కర్రి ర్యూన్ని బహుమతులు అందజేశారు. సీనియర్ క్రీడాకారులు బొద్దపు సత్యనారాయణ, శిరీషలను సత్కరించారు. నాయకులు పల్లా సత్యనారాయణ, గోపి, జిల్లా హాకీ అసోసియేషన్ కన్వీనర్ కొరాడ నరేష్ పాల్గొన్నారు.

విజేతలతో ఛైర్‌పర్సన్ రమాకుమారి

సగానికి తగ్గిన రిజిస్ట్రేషన్లు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం రెండు రోజులుగా బోసిపోయింది. మంచి ముహూర్తాలు ఉన్న రోజుల్లో ప్రాంగణం అంతా కిక్కిరిసి ఉండే కార్యాలయం నేడు ఖాళీ కుర్చీలతో దర్శనం ఇస్తోంది. రోజుకు 60 నుంచి 70 వరకూ రిజిస్ట్రేషన్లు జరిగే ఈ కార్యాలయంలో గురువారం 23, శుక్రవారం 25 రిజిస్ట్రేషన్లు మాత్రమే జరిగాయి. అవి కూడా చిన్న చిన్న వ్యవహారాలు, వివాహాల రిజిస్ట్రేషన్లు మాత్రమే జరిగినట్లు తెలిసింది. గత రెండు రోజులుగా రిజిస్ట్రేషన్ల కార్యాలయాలపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో కొందరు అధికారులు, సిబ్బంది సెలవులు పెట్టారు.

క్రయ, విక్రయదారులతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

హక్కుల సాధనకు ఐక్య పోరాటం

కొత్తూరు (అనకాపల్లి), అచ్యుతాపురం, న్యూస్‌టుడే: సీపీఎం నేత రమేష్ సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని సీపీఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. అనకాపల్లి సీపీఎం కార్యాలయంలో శుక్రవారం వర్ధంతి సందర్భంగా రమేష్ చిత్రపటానికి నివాళులర్పించారు. సంఘ ప్రతినిధులు గంటా శ్రీరామ్, ఆర్.శంకరరావు, వీవీ శ్రీనివాసరావు, కె.దనలక్ష్మి, అల్లు రాజు పాల్గొన్నారు. అచ్యుతాపురంలోని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రొంగలి రాము ఆధ్వర్యంలో రమేష్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు సోమునాయుడు, పైడిరాజు, రాములమ్మ, రాజు, తిరుపతిరావు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ప్రతినిధులు

వాడవాడలా వందేమాతరం గీతాలాపన

అనకాపల్లి/ పట్టణం, నెహ్రూచౌక్, కొత్తూరు, లక్ష్మీదేవిపేట, కశింకోట, న్యూస్‌టుడే: వందేమాతరం గీతం 150వ వార్షిక వేడుకలు శుక్రవారం వాడవాడలా జరిగాయి. అనకాపల్లిలోని తెదేపా జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు, మాజీ ఎమ్మెల్యే బుద్ద నాగజగదీశ్వరరావు జాతీయ జెండాకు వందనం చేశారు. అనకాపల్లి ఏఎంఏఎల్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ గెల్లా జయబాబు ఆధ్వర్యంలో ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గీతాలాపన చేశారు. మాజీ సైనికుల కార్యాలయంలో సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అల్లాల హనుమంతరావు ఆధ్వర్యంలో, దాడి వీరునాయుడు డిగ్రీ కళాశాలలో భాజపా జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ ఆధ్వర్యంలో, గాంధీనగరం విజ్ఞానభారతి పాఠశాల చిన్నారులు ఈ గీతాన్ని ఆలపించారు. కశింకోటలో భారత వికాస్ పరిషత్, నోబుల్ ఛారిటీస్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గీతాలాపన నిర్వహించారు.

ఎలమంచిలి గ్రామీణం, మునగపాక, న్యూస్‌టుడే: ఎలమంచిలి మున్సిపల్ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ రమాకుమారి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. మూలపేటలో జరిగిన వేడుకల్లో సర్పంచి బీశెట్టి గంగప్పలనాయుడు, పాఠశాల హెచ్ఎం నరసింహారావు, నాయకులు యల్లపు రాజేశ్వరరావు, బీశెట్టి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పాయకరావుపేట, కోటవురట్ల, న్యూస్‌టుడే: పేట బాలికోన్నత పాఠశాల సహా పలు పాఠశాలల్లో బ్రహ్మాండంగా ఆలపించారు. ప్రమీల లవాడ, కొడవటిపూడి ఉన్నత పాఠశాలల్లో వందేమాతరం వేడుకలు నిర్వహించారు.

అనకాపల్లి తెదేపా కార్యాలయంలో బత్తుల, బుద్ద తదితరులు

జాతీయ పతాకాలతో చిన్నారులు

పాయకరావుపేటలో..

రూ. 20 లక్షలతో రహదారి పనులు

అనకాపల్లి, న్యూస్‌టుడే: స్థానిక వేల్పులవీధిలో రూ.20 లక్షలతో సిమెంటు రహదారి నిర్మాణం చేపట్టారు. కూటమి నాయకులు శుక్రవారం ఈ పనులను పరిశీలించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులు జోరుగా చేస్తున్నామని 82, 83 వార్డు తెదేపా ఇన్‌ఛార్జులు పొలారపు త్రినాథ్, బొద్దపు ప్రసాద్ తెలిపారు. నాయకులు ఆనంద కుమార్, అఖి, వాసు, గణేష్ పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న కూటమి నాయకులు

అప్రమత్తతతోనే క్యాన్సర్ నివారణ

అనకాపల్లి పట్టణం, నెహ్రూచౌక్, కశింకోట, న్యూస్‌టుడే: అప్రమత్తతతోనే క్యాన్సర్‌ను నివారించవచ్చని డీఎంహెచ్‌ఓ డాక్టర్ హైమావతి తెలిపారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవంలో భాగంగా శుక్రవారం అనకాపల్లిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్క్రీనింగ్‌తో క్యాన్సర్‌ను గుర్తించి నివారించవచ్చన్నారు. 18 ఏళ్లు నిండిన వారికి ఇంటింటా సర్వే చేసి ఆరోగ్య పరీక్షలు చేస్తున్నామన్నారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణారావు, డీఎల్‌టీవో డాక్టర్ స్వప్న, డీఐఓ డాక్టర్ చంద్రశేఖర్, డీపీఎంఓ డాక్టర్ ప్రశాంతి, వినోద్, జిల్లా ఎన్‌సీడీ అధికారిణి డాక్టర్ ఎస్తేర్‌రాణి పాల్గొన్నారు. కశింకోటలో వైద్యాధికారి తిరుపతిరావు ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీని నిర్వహించారు.

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించడానికి ప్రతి ఇంటి వద్ద నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నామని పీహెచ్‌సీ వైద్యులు కూండ్రపు శ్రావ్య, లిఖిత కోరారు. అచ్యుతాపురంలో అవగాహన ర్యాలీ, మానవహారం కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించారు. క్యాన్సర్ అంటే భయపడవద్దని దీనిపై అందరూ చర్చించాలన్నారు. ఎంపీడీఓ చిన్నారావు, సీఐ గణేష్ పాల్గొన్నారు.

అనకాపల్లిలో వైద్య సిబ్బంది ర్యాలీ

వృథాగా తాగునీరు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: సత్యనారాయణపురం పంచాయతీ పరిధిలోని వుడా కాలనీలో తాగునీరు వృథా అవుతోంది. గంటల తరబడిపోతున్న ఈ తాగునీరు శుక్రవారం ఉదయం సుమారు కిలోమీటరు వరకూ ప్రవహించింది.

ఘనంగా అంబలం పూజలు



ఎం.జగన్నాథపురంలో పాల్గొన్న అయ్యప్పలు

అచ్యుతాపురం, మునగపాక, న్యూస్‌టుడే: మునగపాక సాంబమూర్తి దేవాలయం ప్రాంగణంలో శివ భక్తులు శుక్రవారం రాత్రి ఘనంగా అంబలం పూజ చేశారు. పరమేశ్వరుని విగ్రహంతోపాటు శివలింగానికి పూజలు చేశారు. ఎం.జగన్నాథపురంలో గురువారం రాత్రి అయ్యప్పస్వామి భారీ అంబలం పూజకు వివిధ గ్రామాల నుంచి స్వామి భక్తులు హాజరై భక్తిగీతాలను ఆలపించారు. ఈ గ్రామంలో నాగేంద్ర, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహాల ప్రతిష్ఠ శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరిగింది. దివానం నాయుడు, రమాదేవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇదే గ్రామంలో ప్రతిష్ఠించిన వినాయకుడు మూడు నెలలుగా పూజలందుకుని శనివారం నిమజ్జనానికి తరలివెళ్లనున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, బాణసంచా వెలుగులతో అనుపు మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం ప్రత్యేకత. ఈ వేడుకకు గ్రామం ముస్తాబైంది.

మునగపాకలో శివభక్తులు

పాఠశాల బస్సుల భద్రత కీలకం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: స్కూలు బస్సుల్లో భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించాలని అనకాపల్లి ఇన్‌ఛార్జి ఆర్టీఓ ఏవీ రమణ తెలిపారు. కార్యాలయంలో శుక్రవారం పాఠశాల, కళాశాల యాజమాన్య సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపద సమయంలో తెరవడానికి వీలుగా అత్యవసర ద్వారాలు ఉండాలన్నారు. గరిష్ఠంగా గంటకు 60 కిలోమీటర్ల వాహన వేగ నియంత్రణ ఉండాలన్నారు. అగ్నికీలలను గుర్తించి హెచ్చరించే పరికరం ఉండాలన్నారు. నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు.

నిర్వాహకులతో మాట్లాడుతున్న రవాణాశాఖాధికారులు

మత్స్యకారుల సమస్యలపై రాజీలేని పోరాటం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: మత్స్యకారుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్నామని జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోసా అప్పలరాజు పేర్కొన్నారు. సంఘ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు రోజుల పాటు పర్యటనలు చేపట్టి తెదేపా, భాజపా, వైకాపా, జనసేన నాయకులను కలిసి వినతిపత్రాలు అందజేశామని చెప్పారు. రసాయన పరిశ్రమల ఏర్పాటుతో పర్యావరణానికి, మత్స్యకారులకు తీవ్ర నష్టం వాటిల్లుతున్న విషయాన్ని వారి దృష్టికి తీసుకువెళ్లామన్నారు. సంఘ ప్రతినిధులు దోని గోపి, సూరాడ శ్రీను పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి

స్థానికులతో భాజపా నాయకులు నానాజీ

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మారేడిపూడిలో తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని భాజపా నాయకులు పీతా నానాజీ కోరారు. మారేడిపూడి పూసల కాలనీలో తాగునీటి సమస్యపై మహిళలతో మాట్లాడారు. నెలలు తరబడి మహిళలు తాగునీటితో ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722	పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726	

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ?: అనకాపల్లి అండర్‌బ్రిడ్జి వద్ద చెత్త వేస్తున్నారు. దుర్వాసన వస్తోంది. – భానుచందర్, అనకాపల్లి, ✓: వెంటనే చెత్తను తరలిస్తాం. – రవికుమార్, శానిటరీ సూపర్‌వైజర్

అనకాపల్లి, న్యూస్‌టుడే: ?: గవరపాలెం పీలాపోతునాయుడువీధిలో కాలువలు శుభ్రం చేయడం లేదు. – పీలా రాముడు, అనకాపల్లి, ✓: కాలువలు శుభ్రం చేయిస్తాం. – రవికుమార్, శానిటరీ సూపర్‌వైజర్

అనకాపల్లి, న్యూస్‌టుడే: ?: గవరపాలెం సతకంపట్టు వద్ద కుక్కల ఎక్కువగా ఉన్నాయి. చీకటిపడితే రహదారిపైకి రాలేకపోతున్నాం. – కొణతాల కళావతి, అనకాపల్లి, ✓: సంతతి పెరగకుండా కుక్కలకు కు.ని. శస్త్రచికిత్స చేయిస్తాం. ఆపరేషన్‌లు చేయిస్తాం. – రవికుమార్, శానిటరీ సూపర్‌వైజర్

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ?: ఇందిరమ్మ కాలనీలో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు. – ఈశ్వరరావు, అచ్యుతాపురం, ✓: వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాం. – శైలజారాణి, పంచాయతీ కార్యదర్శి

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పాయకరావుపేటలోని పెదిరెడ్డినగర్‌లో ఇళ్ల మధ్య మురుగు చేరింది. దుర్వాసన వస్తోంది. దోమలు పెరిగిపోయాయి. – పి.శ్రీను, స్థానికుడు, ✓: నీరు పోయేందుకు ఏర్పాట్లు చేస్తాం. పారిశుద్ధ్యం మెరుగుపరుస్తాం. – కె.డేవిడ్, ఈవో

పనులు వేగవంతం చేయండి

దేవరాపల్లి, న్యూస్‌టుడే: మన బడి-మన భవిష్యత్తు కార్యక్రమం ద్వారా జరుగుతున్న పనుల్ని మరింత వేగవంతం చేయాలని సమగ్రశిక్ష ఈఈ డి.వి.నరసింహారావు సిబ్బందికి సూచించారు. మండలంలో శుక్రవారం సుడిగాలి పర్యటన చేశారు. ఎ.కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ పనులు ప్రారంభించక పోవడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న సర్పంచి చింతల వెంకటరమణతో చర్చించారు. అనంతరం దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కస్తూర్బా పాఠశాలల్లో జరుగుతున్న భవనాల నిర్మాణ పనుల్ని పరిశీలించారు.

స్నానానికి దిగితే ఊబిలోకే..

పాయకరావుపేట, న్యూస్‌టుడే: కత్రాళ్ల కొండ... తుని, పాయకరావుపేట పట్టణాలకు చెందిన వారికి ఆధ్యాత్మిక కేంద్రం. ఈ కొండపై శివ, అయ్యప్ప, కనకదుర్గ.. ఇలా పలు దేవాలయాలు ఉన్నాయి. నిత్యం భక్తుల తాకిడి ఎక్కువే. కార్తిక మాసం వచ్చిందంటే చాలు తెల్లవారుజాము నుంచి పెద్దఎత్తున దర్శనాలకు వస్తుంటారు. వీరంతా పక్కనే ఉన్న తాండవ నదిలో పుణ్యస్నానాలు చేస్తుంటారు. వీరికోసం మెట్లతో స్నానఘట్టం సిద్ధం చేశారు. అయితే ఏమాత్రం ఆదమరిచినా కిందన ఉన్న ఊబిలో కూరుకుపోవాల్సిందే. ఇక్కడ నీటిలో బండరాళ్లు ఉండటంతో పాటు వరద నీటికి కొట్టుకువచ్చిన ఒండ్రు చేరి ఊబిగా మారుతోంది. 20 ఏళ్ల నుంచి ఇక్కడ ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 35కి పై మాటే. స్నానాలకు దిగి కొందరు, వినాయక నిమజ్జనాలు చేస్తూ మరికొందరు ఇక్కడ మృత్యువాత పడ్డారు. రెండు నెలల క్రితం ఓ వ్యక్తి మృత్యువాత పడ్డారు. తాజాగా ఒక యువకుడు స్నానానికి దిగి ఊబిలో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయాడు. ప్రస్తుతం ప్రతి సోమవారం భక్తులు ఎక్కువగా వస్తుంటారు. తెల్లవారుజామున స్నానాలకు నదిలో దిగుతుంటారు. ఎవరికీ ఏవిధమైన ప్రమాదం చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాల్సి ఉంది. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, నది లోపలికి దిగకుండా ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.

ప్రమాదకరంగా కత్రాళ్లకొండ స్నానఘట్టం

పోలీస్ సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

అనకాపల్లి పట్టణం: జిల్లాలో పోలీస్ సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఎస్పీ తుహిన్‌సిన్హా తెలిపారు. జిల్లా కార్యాలయంలో శుక్రవారం పోలీస్ సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ సిబ్బంది కోసం చేయాల్సిన ప్రతి చర్య తమ బాధ్యతే కాకుండా ప్రాధాన్యం అన్నారు. సిబ్బంది తమ సమస్యలను సంకోచం లేకుండా చెప్పాలన్నారు.

సమస్యలు వింటున్న ఎస్పీ తుహిన్‌సిన్హా

TOWN PLANNING DAY
SRI KANTHI CIVIL CONSULTANTS
Building Plans, Bank Estimates & Valuations, Surveying
Fosroc Water Proof Liquids are available
THATIKONDA SRINIVASA RAO
GVMC Licensed Surveyor
Cell: 9395367889, 7396067152
Email: kanthicivilconsultants@gmail.com
Office: Opp. Zonal Office, B.K. Naidu Building, Anakapalli

(c) eenadu

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

చిత్రాలు అపురూపం.. ప్రతిభకు పురస్కారం

నర్సీపట్నం, న్యూస్‌టుడే: సంక్రాంతి, రంజాన్ తదితర పండగల చిత్రాలు విద్యార్థుల చేతుల్లో అపురూపంగా రూపుదిద్దుకొని అందరి ప్రశంసలు అందుకున్నాయి. స్థానిక శ్రీ విద్యాంజలి హైస్కూల్‌లో 'ఈనాడు' ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటైన ప్రతిభా పాటవ పోటీల్లో 7 నుంచి 10 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. 'మీకు ఇష్టమైన పండగ' అంశంపై నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చాటారు. కరస్పాండెంట్ యక్కల శాంతి, ఛైర్మన్ అక్షజ్ కృష్ణ పర్యవేక్షణలో డ్రాయింగ్ టీచర్ కె.సుమంత్ న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచిన సీహెచ్ నిహిత, ఎస్.రిషి, ఎస్.కె.షాజిద్‌కు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.

చిత్రాలు గీస్తున్న విద్యార్థులు

బహుమతులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు కోన శ్రీనివాస్

చిత్రాలతో వెలుగులు నింపారు..

చోడవరం, న్యూస్‌టుడే: చీకటిని పారదోలి వెలుగుల్ని ప్రసాదించేలా నరకాసుర వధ వృత్తాంతాన్ని విద్యార్థులు ఎంతో ప్రతిభతో గీశారు. ఫకీరుసాహెబ్‌పేట జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. మీకు ఇష్టమైన పండగ అంశంపై నిర్వహించిన పోటీల్లో ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఇటీవల ముగిసిన దీపావళి తమకు ఇష్టమైందిగా వివరిస్తూ బొమ్మలు గీశారు. ఇందులో బి.జశ్వంత్ కుమార్, బి.జితేంద్ర, ఆర్.నరసింహ గెలుపొందారు. వీరికి ఫకీరుసాహెబ్ పేట జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జునరావు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఉపాధ్యాయులు సునీత, లక్ష్మి, పాల్గొన్నారు. హరిప్రసాద్ న్యాయనిర్ణేతగా వ్యవహరించారు.

పేట ఉన్నత పాఠశాలలో చిత్రాలు గీస్తున్న విద్యార్థులు

విజేతలకు బహుమతులను అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జునరావు

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

చోడవరం: చోడవరం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో ఉన్న అయిదు ఫీడర్స్ నుంచి శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏపీఈపీడీసీఎల్ చోడవరం కార్యాలయ ఏఈఈ శ్రీనివాసరాజు తెలిపారు. అంకుపాలెం, దామునాపల్లి, లక్ష్మీపురం, నర్సయ్యపేట, గవరవరం, లక్కవరం, పేట, శ్రీరామపట్నం, మైచర్లపాలెం, గాంధీగ్రామంకు సరఫరా ఉండదన్నారు.

కారులో నాగుపాము

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని జవ్వాది గెడ్డ వీధిలో షేక్ పజుల్లా కారు డిక్కీ తీయగానే నాగుపాము కనిపించింది. దీంతో ఆయన భయాందోళనకు గురయ్యారు. వెంటనే స్నేక్ క్యాచర్ వెంకటేశ్‌కు సమాచారం అందించారు. ఆయన చాకచక్యంగా పామును పట్టుకొని బయటకు తీశారు. పాము దేనినో మింగడంతో ఎటు కదలక ఇలా ఉండిపోయిందని, దాన్ని డబ్బాలో బంధించి దూరప్రాంతాలకు తీసుకెళ్లి విడిచిపెట్టినట్లు తెలిపారు.

కళాశాల వసతిగృహం ఏర్పాటు ఎప్పుడో?

తరగతి గదిలో విద్యార్థులు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్య కీలకమైంది. ఇంటర్ పూర్తయ్యాక ఉన్నత విద్య అభ్యసించడం ద్వారా భవిష్యత్తును తీర్చిదిద్దుకోవచ్చు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇంటర్ విద్య చేరువ చేయాలన్న లక్ష్యంతో పుష్కర కాలం కిందట అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వేములపూడిలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసింది. వ్యయప్రయాసలకోర్చి దూరప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బంది తప్పడంతో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన విద్యార్థులు ఇక్కడే చదువుకుంటున్నారు.

★ నర్సీపట్నం, గొలుగొండ, కోటవురట్ల మండలాలకు చెందిన 25 మంది బాలికలు, 42 మంది బాలురు ప్రస్తుతం ఈ కళాశాలలో ఉన్నారు. వేములపూడిలోని మూడు ఎస్సీ, బీసీ సంక్షేమ వసతిగృహాల్లో ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న వారు 100 మంది వరకు ఉన్నారు. వీరంతా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చి వసతి గృహాల్లో ఉంటూ ప్రధాన హైస్కూల్, బాలికల హైస్కూళ్లలో చదువుకుంటున్నారు.

★ పదో తరగతి పూర్తయ్యాక కళాశాల వసతిగృహం లేకపోవడంతో వీరంతా జూనియర్ కళాశాలలో చేరేందుకు ఆసక్తి చూపడం లేదు. ఇక్కడున్న ఎస్సీ, బీసీ సంక్షేమ వసతి గృహాల్లోనే తాత్కాలికంగా కళాశాల వసతిగృహాలు నిర్వహిస్తే పదో తరగతి పూర్తి చేసిన వారు ఇక్కడే ఇంటర్మీడియట్ విద్య పూర్తి చేసేందుకు అవకాశం ఉంటుంది.

★ అవసరమైన తరగతి గదులతో కళాశాలకు నూతన భవనం ఉంది. ఫర్నీచర్‌కు కొరత లేదు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ కోర్సులు ఇక్కడ ఉన్నాయి. ప్రయోగశాలలో పరికరాల కొరత ఉండటంతో విద్యార్థులను మోడల్ స్కూల్‌కు పంపుతున్నారు. కళాశాల వసతిగృహ అవసరాన్ని సభాపతి అయ్యన్నపాత్రుడి దృష్టికి తీసుకెళ్లినట్లు వేములపూడి ఎంపీటీసీ సభ్యుడు బోళెం రామప్రసాద్ చెప్పారు. మంజూరు చేయాలని కోరుతూ సంబంధిత ఉన్నతాధికారులకు సభాపతి లేఖ రాశారని పేర్కొన్నారు.

ఆక్రమణకు గురైన స్థలం

ప్రభుత్వ స్థలాన్ని పట్టించుకోండి

మాకవరపాలెం, న్యూస్‌టుడే: తామరం పంచాయతీలో ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురవుతున్నా సంబంధిత అధికారులు పట్టీపట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని సర్పంచి చెల్లారత్నం ఆరోపించారు. పశు వైద్యశాలకు చెందిన స్థలంలో గ్రామానికి చెందిన ఓ వ్యక్తి రేకుల షెడ్డు వేసి, పది సెంట్ల భూమిని మట్టితో కప్పారన్నారు. రూ.2 కోట్ల విలువ చేసే స్థలాన్ని కాపాడాలని కోరారు.

కోర్టు భవనాల నిర్మాణం పూర్తి చేస్తాం

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరం కోర్టుల సముదాయంలో అసంపూర్తిగా ఉన్న భవనాలను కొత్తగా అంచనాలు రూపొందించి వాటి పనుల పునఃప్రారంభించేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు అన్నారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే రాజుకు సన్మానం జరిగింది. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కామిరెడ్డి వెంకటరావు అధ్యక్షతన జరిగిన సన్మానసభలో ఎమ్మెల్యే ప్రసంగిస్తూ.. తానూ బార్ అసోసియేషన్ సభ్యుడినే కాబట్టి న్యాయవాదుల సమస్యలు పూర్తిగా తెలుసన్నారు. జిల్లా కోర్టుతోపాటు మిగిలిన మూడు కోర్టు భవనాల పనులు జరిగేలా చూస్తానని తెలిపారు. చోడవరం బార్ రాష్ట్రంలోనే ఓ గుర్తింపు ఉందని ఎమ్మెల్యే రాజు ప్రశంసించారు. అధ్యక్షుడు కామిరెడ్డి వెంకటరావు మాట్లాడుతూ త్వరలోనే భవనాల నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అభ్యర్థించారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పల్లెలపు సూర్యనారాయణ, మాజీ అధ్యక్షుడు పోతల ప్రకాష్, కాంట్రాక్టర్ డేవిడ్, న్యాయవాదులు పాత్రినాయుడు, అల్లు గిరిధర్, గూనూరు లక్ష్మీనారాయణ, భూమిరెడ్డి శ్రీను, జి.కృష్ణవేణి, జి.పి.సత్యనారాయణ, బర్ల గణేష్, గణేష్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజును సత్కరిస్తున్న బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, కార్యదర్శి వెంకటరావు, సూర్యనారాయణ

బి.ఎన్ రోడ్డు దుస్థితిపై నిలదీత

రావికమతం, న్యూస్‌టుడే: బీఎన్ రోడ్డుపై ప్రయాణమంటే ప్రత్యక్షనరకాన్ని చూడాల్సి వస్తోంది. భారీ గోతులతో అత్యంత దారుణంగా తయారైన రహదారిపై రాకపోకలు సాగించేందుకు నానా అవస్థలు పడుతున్నారు. గోతులను తప్పించబోయే క్రమంలో తరచూ ఎక్కడోచోట ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ దుస్థితిపై మండల సమావేశంలో సభ్యులు ధ్వజమెత్తారు. ఎంపీపీ పైల రాజు అధ్యక్షత శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో బీఎన్ రోడ్డు దుస్థితిపై మాట్లాడారు. ఆర్అండ్‌బీ రోడ్డులో దాసరయ్యపాలెం సమీపంలో వారం రోజులవ్యవధిలో అయిదు వాహనాలు కూరుకుపోవడాన్ని ప్రస్తావించారు. మితిమీరిన భారంతో వాహనాల రాకపోక కారణంగానే ఈ పరిస్థితి తలెత్తిందని స్థానిక నాయకులు మాట్లాడారు. ఇంత దారుణంగా ఉన్నా కనీసం మట్టివేయించి తాత్కాలిక చర్యలైనా ఎందుకు తీసుకోలేదని వి.మాడుగుల సెక్షన్ జేఈ సాయి శ్రీనివాస్‌ను ప్రశ్నించారు. గ్రామాల్లో వీధికుక్కల బెడద ఎక్కువైందని, జడ్డివలస రావికమతం బీసీ బాలికల వసతిగృహంలో పిచ్చికుక్క దాడిలో 27మంది గాయపడ్డారని గుర్తుచేశారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవాలని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు కోరారు.

★ టి.అర్జాపురంలో ప్రభుత్వభూమిలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఉప ఎంపీపీ భవానిప్రసాద్ అన్నారు. మర్రివలసలో సర్వే నెంబరు 14-బిలోని 1.90 ఎకరాలు ఊరి చెరువును మణిరాజు అనే వ్యక్తి ఆక్రమించి పట్టా చేయించుకున్నాడని, గ్రామంలో 22సాగునీటి చెరువులు ఆక్రమణలో ఉన్నా పట్టించుకోవట్లేదని సర్పంచి వాపోయారు. విద్యుత్తుశాఖ అధికారులు డబ్బులు ఇవ్వనిదే ఏపని చేయట్లేదని సర్పంచి గోవింద రమణ ఆరోపించారు. కొమిరి ప్రాథమిక పాఠశాల భవనాల్లో రెండింటిలో ఒకటి శిథిలావస్థకు చేరడంతో రామాలయంలో బోధన సాగుతున్నట్లు సర్పంచి గొర్లె రవిబాబు అన్నారు. మొంథా తుపాను సమయంలో మండల అధికారుల సేవలను ప్రశంసించారు. మండలంలోని అన్ని జడ్పీ హైస్కూళ్లలో కొరత లేకుండా లేకుండా ఉపాధ్యాయులను నియమించినందుకు సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీడీవో మహేష్, ఉప ఎంపీపీలు వెంకటరమణ, భవాని ప్రసాద్, తహసీల్దారు అంబేడ్కర్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పైల రాజు

మంచు కురిసే వేళలో...

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడ మండలంలోని పలు ప్రాంతాల్లో పొగమంచు కమ్ముకుంది. చలికాలం ప్రారంభంలోనే మంచు తీవ్రత పెరిగింది. ఉదయం ఎటువైపు చూసినా మంచు దుప్పటిలా అలముకుంది. ఉదయం ఏడున్నర వరకు పొగమంచు తీవ్రత కారణంగా ఎవరూ బయటకు రాలేదు. వాహనదారులు రోడుపై ప్రయాణించడానికి ఇబ్బంది పడ్డారు.

కుండీ ఇలా.. చెత్త వేసేదెలా?

శారదానగర్ బైపాస్‌రోడ్డులో చెత్తవేసే కుండీ

చెత్త కుండీల నిర్వహణను పారిశుద్ధ్య విభాగం అధికారులు గాలికొదిలేశారు. ఇళ్లనుంచి వెలువడే చెత్తను వీధుల్లో పారేయకుండా రెండేసి స్టీల్ కుండీలు ఉండే స్టాండ్లను పలుచోట్ల గతంలో ఏర్పాటు చేశారు. ఇవి సక్రమంగా వినియోగించేలా పర్యవేక్షణ చేయకపోవడంతో కొన్ని మాయమయ్యాయి. శారదానగర్, పాత మున్సిపల్ కార్యాలయం ఎదుట స్టాండ్లలో కుండీ ల్లేవు. ఈ విషయాన్ని పారిశుద్ధ్య విభాగం అధికారి చిట్టిబాబు దృష్టికి తీసుకువెళ్లగా పరిశీలించి వినియోగంలోకి తీసుకువస్తామన్నారు.

– న్యూస్‌టుడే, నర్సీపట్నం అర్బన్

తాగునీటి సరఫరా పునరుద్ధరణ

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరం పట్టణ ప్రజలకు శనివారం నుంచి తాగునీటి సరఫరాను పునరుద్ధరించనున్నట్లు గ్రామీణ తాగునీటి విభాగం చోడవరం డీఈఈ అల్లు సూర్యనారాయణ శుక్రవారం తెలిపారు. వారం రోజులుగా నీటి సరఫరా నిలిచిపోవడంతో పట్టణ ప్రజల ఇబ్బందులను గురు, శుక్రవారాలలో 'ఈనాడు'లో వార్తలు ప్రచురితంకాగా అధికారలు స్పందించి చర్యలు తీసుకున్నారు. ఇదిలా ఉండగా.. శుక్రవారం కూడా నీరందక ఇబ్బంది పడ్డామని కేశవస్వామి ఆలయకమిటీ మాజీ ఛైర్మన్ ఉప్పలబాబు వాపోయారు.

ఇరవై శాతానికి పెంచాలి

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: మద్యం అమ్మకాలకు తమకు చెల్లించే మార్జిన్ ఇరవైశాతానికి పెంచాలని ఎక్సైజ్‌శాఖ మంత్రికి శుక్రవారం వినతిపత్రాన్ని అందజేసినట్లు మద్యం వ్యాపారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రవివర్మ తెలిపారు. అనకాపల్లి మద్యం వ్యాపారుల సంఘం పాలకవర్గ సభ్యులు విజయవాడలో మంత్రిని కలిశారని విషయాన్ని తెలియజేసినట్లు పేర్కొన్నారు. నాయకులు కోయిలాడ కమల్, కొండబాబు, విజయ్ తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

తప్పిన పెను ప్రమాదం

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: వేమగిరిలో విద్యుత్తు స్తంభం నేలకూలింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఈ ప్రాంతంలో నీరు నిలిచిపోయింది. దీంతో శుక్రవారం మధ్యాహ్నం స్తంభం కూలి పక్కనున్న చెట్లపై పడింది. ఈ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. వెంటనే స్థానికులు అధికారులకు సమాచారం ఇవ్వడంతో సరఫరా నిలిపివేశారు. విద్యుత్తు తీగలను మరో స్తంభానికి మార్పు చేసి సరఫరా పునరుద్ధరించారు.

సీనియర్ నాయకుడి మృతి

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: చిన్నప్పన్నపాలెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు దొండా అచ్చియ్యదొర శుక్రవారం మృతిచెందారు. కొద్దిరోజుల కిందట తన ఇంటి వద్ద మెట్లపై నుంచి జారిపడిపోయారు. అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన సుదీర్ఘకాలం రాజకీయాల్లో కొనసాగారు. మూడు దఫాలు సర్పంచిగా, రెండు పర్యాయాలు పాలసంఘం, కస్పా కాలువ నీటి సంఘాల అధ్యక్షుడిగా, వడ్డాది పీఏసీఎస్ ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా పార్టీ పదవులు నిర్వహించారు.

కార్మికుల సంక్షేమానికి కృషి

నర్సీపట్నం: సీఐటీయూ విశాఖ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రమేష్ వర్ధంతి శుక్రవారం నర్సీపట్నంలో జరిగింది. అజశర్మ ఆధ్వర్యంలో నాయకులంతా రమేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్మికుల సంక్షేమానికి అవిరళ కృషి చేశారని కొనియాడారు. రాజు, నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

స్వదేశీ వస్తువులనే వాడదాం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: స్వదేశీ వస్తువులు వాడి దేశాన్ని మరింత శక్తిమంతం చేద్దామని భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు శీరంరెడ్డి సూర్యనారాయణ కోరారు. 21వ వార్డులో శుక్రవారం స్వదేశీ వస్తువుల వినియోగంపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డాక్టర్ కిల్లాడ సత్యనారాయణ, బోళెం అప్పనదొర, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

స్టిక్కర్లు చూపుతున్న సూర్యనారాయణ తదితరులు

అంతా ఒకటై.. గొంతులు ఏకమై

కె.కోటపాడు, న్యూస్‌టుడే: బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం మండలానికి చెందిన ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, వసతి గృహాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో వందేమాతరం గీతాలాపన జరిగింది.

రావికమతం, రోలుగుంట: రావికమతం జడ్పీ హైస్కూల్లో శుక్రవారం వందేమాతరం ఆలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. హెచ్.ఎం. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల ఆవరణలో వందేమాతరాన్ని ఆలపించారు. కుసర్లపూడి, కొమరవోలు తదితర పాఠశాలల్లో ప్రత్యేక గేయాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. భాజపా నాయకులు పచ్చిగోళ్ల ఈశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మాడుగుల గ్రామీణం, బుచ్చెయ్యపేట: మండలంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ సీవీఎస్ఎస్ శాస్త్రి ఆధ్వర్యంలో జరిగాయి. వడ్డాది జడ్పీ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఇతర పాఠశాలల్లో ఘనంగా వేడుకలు జరిగాయి. భాజపా నాయకులు దొండా నానాజీ, దూది రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎ.కోడూరు ఉన్నత పాఠశాలలో వందేమాతరం పాడుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

జిల్లా స్థాయి స్కిల్ కాంపిటేషన్‌లో ప్రతిభ

రావికమతం, న్యూస్‌టుడే: మండలంలోని చినపాచిల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థినులు పి.ఎం శ్రీ జిల్లా స్థాయి స్కిల్ కాంపిటేషన్ పోటీల్లో ప్రతిభ కనబర్చి హెల్త్‌కేర్, బ్యాంకింగ్ విభాగాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. సమగ్రశిక్షా ఆధ్వర్యంలో జిల్లాస్థాయి పి.ఎం.శ్రీ హైస్కూళ్ల స్థాయి స్కిల్‌కాంపిటేషన్ పోటీలు శుక్రవారం అనకాపల్లిలో జరిగాయి. ఈ పోటీల్లో జిల్లాలోని 40 పీఎంశ్రీ హైస్కూళ్ల నుంచి హైస్కూలు, మండలస్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు పాల్గొన్నారు. హెల్త్‌కేర్ విభాగంలో జి.జ్ఞాన ప్రసూన్, జి.దివ్య, ఎస్.రమ్య, ఎన్.వరలక్ష్మిలతో కూడిన విద్యార్థినుల బృందం ప్రథమ స్థానంలో నిలిచింది. బ్యాంకింగ్ సేవలు (బి.ఎఫ్.ఎస్.జెడ్) విభాగంలో ఎస్.శ్రావ్య, ఎస్.లావణ్య, ఎం.చైతన్య లక్ష్మి, ఎన్.గౌతిశ్రీ ద్వితీయ స్థానంలో నిలిచారు. విజేతలకు సర్వశిక్షా కోఆర్డినేటర్ ఆర్.జయప్రకాష్ జ్ఞాపికలు అందజేశారు. వొకేషనల్ ట్రైనీలు కె.దుర్గాభవాని, ఎం.భవాని వ్యవహరించారు. హెచ్.ఎం విజయశ్రీ, ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

ఆదమరిస్తే అంతే సంగతులు

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గవరవరం గ్రామానికి సమీపాన మలుపు వద్ద కల్వర్టు వద్ద నీరు ప్రవహించకపోవడంతో మురుగు నిలిచిపోయి పరిసరాలు అధ్వానంగా మారాయి. కల్వర్టు కింద ఉన్న పైపులు పూడికతో నిండిపోవడంతో అక్కడ గుంతలా మారి నీరు నిలిచిపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ప్రయాణికులకు హెచ్చరికగా ఇక్కడ కర్రపాతి ఎర్రటి వస్త్రాన్ని కట్టి వదిలేశారు.

చినపాచిలలో మెగా పశువైద్య శిబిరం

రావికమతం, న్యూస్‌టుడే: పశుసంవర్ధకశాఖ సహకారంతో చినపాచిల విశాఖడెయిరీ పాలసొసైటీ ఆవరణలో శుక్రవారం పశువైద్య శిబిరం జరిగింది. రావికమతం పశుసంవర్ధకశాఖ ఏడీ డాక్టర్ టి.పుష్ప ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో బాలతేజ, నూకేశ్వరరావు, పోతిరెడ్డి తదితరులు సేవలు అందించారు. 76 పశువులకు ఉచితంగా గర్భకోశ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. చోడవరం ల్యాబ్ టెక్నీషియన్ శ్రీదేవి, ఏడీ పుష్ప, మండల తెదేపా అధ్యక్షుడు కోమటి శంకరరావు, ఎంపీటీసీ సభ్యురాలు ముచ్చకర్ల భవాని, పీఏసీఎస్ అధ్యక్షుడు పరదేశినాయుడు, పాల సంఘం అధ్యక్షుడు రాజారావు, డాక్టర్ జి.శ్రీనివాస్, గొంతిన దేముడు పాల్గొన్నారు.

ముగిసిన జిల్లాస్థాయి భజనపోటీలు

రోలుగుంట, న్యూస్‌టుడే: కుసర్లపూడిలోని పాకలపాడు గురువుదేవుల ఆశ్రమంలో కొనసాగుతున్న జిల్లాస్థాయి హరిభజన పోటీలు ఘనంగా ముగిశాయి. మాజీ సర్పంచి తాతాజీ ఆధ్వర్యంలో 40ప్రాంతాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. వీరిలో గాజువాకకు చెందిన మురళీకృష్ణ గ్రూపు ప్రథమ బహుమతిని కైవశం చేసుకోగా, పెద్దబొడ్డేపల్లికి చెందిన కనకమహాలక్ష్మీబృందం, బదలారం బంగారుతల్లి బృందాలు తర్వాత స్థానంలో నిలిచాయి.


పోటీలో పాల్గొన్న కళాకారులు

పనులు వేగవంతం చేయండి

దేవరాపల్లి : మన బడి-మన భవిష్యత్తు కార్యక్రమం ద్వారా జరుగుతున్న పనుల్ని మరింత వేగవంతం చేయాలని సమగ్రశిక్షా ఈఈ డి.వి.నరసింహారావు సిబ్బందికి సూచించారు. మండలంలో శుక్రవారం సుడిగాలి పర్యటన చేశారు. ఎ.కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పనులు ప్రారంభించకపోవడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. సర్పంచి చింతల వెంకటరమణతో చర్చించారు. అనంతరం దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత, కస్తూర్బా పాఠశాలల్లో జరుగుతున్న భవనాల నిర్మాణ పనుల్ని పరిశీలించారు. శిథిలావస్థలో ఉన్న ముషిడిపల్లి పాఠశాల భవనాల మరమ్మతుకు ప్రతిపాదనలు పంపించాలని డీఈఈ కె.గణేష్‌ని ఆదేశించారు. మండల విద్యాశాఖాధికారి-2 ఉషారాణి, ఏఈఈ పి.సంతోష్ కుమార్ తదితరులున్నారు.

16వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
భారతీయ స్టేట్ బ్యాంక్
బజారు బ్రాంచ్, కృష్ణా బజార్, నర్సీపట్నం

ఖాతాదారులకు ఉత్తమ సేవలందిస్తూ... 15 సంవత్సరాలు పూర్తి చేసుకొని 16వ సంవత్సరంలోనికి అడుగిడుతున్న సందర్భంగా మేనేజర్ గారికి మరియు బ్యాంక్ సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
శ్రీ ప. బాలసుబ్రమణ్యం గారు
బ్రాంచ్ మేనేజర్
బజారు బ్రాంచ్, కృష్ణాబజార్, నర్సీపట్నం

శ్రీ శ్రీనివాసా రియల్ ఎస్టేట్స్
శారదానగర్, నర్సీపట్నం
Cell: 7066666677, 7066666688

పన్నీరు బాబ్జి
మేనేజింగ్ పార్టనర్


పన్నీరు నానాజీ
ఎగ్జిక్యూటివ్ పార్టనర్

గెమ్మిలి శ్రీప్రతాపరుద్ర
చిక్కుడుబట్టి, టీచర్

పోలరాతి పోలారావు
పాతసంచుల వ్యాపారం
నర్సీపట్నం

రాఘవ ఫర్నిచర్స్
ప్రొ॥ కోనాల వీరరాఘవరెడ్డి
నర్సీపట్నం, జి.మాడుగుల

శ్రీమహాలక్ష్మి జ్యూయలర్స్
మసీదు పక్కన, కృష్ణాబజార్
నర్సీపట్నం

ఆరాధ్యమూర్తికి అశ్రునివాళి

మరణం 26-10-2025
కీ॥శే॥ బుగత భూలేకమ్మ గారు
గవరవరం, చోడవరం మండలం
మా అందరికీ ప్రేమ, ఆప్యాయతలను పంచి మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మా ఇంటి దైవం అకాలమరణానికి చింతిస్తూ.. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ.. అశ్రునయనాలతో..
కుమార్తె: నక్కా చెల్లయ్యమ్మ W/o చిన్నంనాయుడు
మనవడు: నక్కా శ్రీనివాస్ శ్రీరంజిత
మనవరాళ్ళు: బుగత వెంకటలక్ష్మి - శంకర్‌రావు
పడాల ఆదిలక్ష్మి - సాంబమూర్తి
పెద్దకర్మ: తేది 08-11-2025 శనివారం మా స్వగృహమునందు జరుగును.

రోడ్డుపై తుప్పల తొలగింపు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: నర్సీపట్నం - తుని మార్గంలో రోడ్డుకు ఇరువైపులా తుప్పలు పెరిగి మలుపుల్లో రోడ్డు సరిగా కనిపించక వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. సమస్యను గుర్తించిన పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలతో నాతవరం పోలీసులు తుప్పల తొలగింపునకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. ములగపూడి నుంచి గన్నవరం మెట్ట వరకు బ్లేడ్ ట్రాక్టర్‌తో తొలగించనున్నట్లు ఎస్సై తారకేశ్వరరావు చెప్పారు.

మొల్లమాంబ విగ్రహావిష్కరణ

బుచ్చెయ్యపేట: పెదమదిన గ్రామం కుమ్మరవీధిలో శుక్రవారం కవయిత్రి మొల్లమాంబ విగ్రహాన్ని ఆవిష్కరించారు. శాలివాహన సంఘం ఆధ్వర్యంలో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. గ్రామనాయకులు కొల్లిమళ్ల అచ్చింనాయుడు, కేవీఆర్ నాయుడు, మాకవరపు లక్ష్మి, కరకపాటి రాము తదితరుల చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

గొలుగొండ, న్యూస్‌టుడే: కొండగోకిరి - గుజ్జుమానుపాకల మధ్య విద్యుత్తు స్తంభానికి తీగజాతి పాదులు అల్లుకున్నాయి. వీటిని తొలగించక పోవడంతో తరచూ విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతోంది. – **మల్లేష్, గుజ్జుమానుపాకల**, ✓: సమస్య మా దృష్టికి వచ్చింది. స్తంభాలకు అల్లుకున్న పాదులను తొలగిస్తాం. – **రాజుబాబు, లైన్ పర్యవేక్షకుడు**

కె.కోటపాడు, న్యూస్‌టుడే: మొంథా తుపానులో పొలాలకు చేరే రోడ్డుకు పడిన గండిని పూడ్చండి. – **కొమార అప్పారావు, చౌడువాడ**, ✓: ఎన్ఆర్‌జీఎస్ నిధులతో మరమ్మతులు చేయిస్తాం. – **సుమతి, ఏఈ, కె.కోటపాడు**

మాకవరపాలెం: స్థానిక ప్రాథమిక పాఠశాల వద్ద వృథాగా పోతున్న తాగునీటి సమస్యపై గురువారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు పంచాయతీ కార్యదర్శి బాలదొర స్పందించారు. పగిలిపోయిన పైపులను తొలగించి కొత్తవి ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించారు.

స్పందనకు వందనం

గొలుగొండ, న్యూస్‌టుడే: గొలుగొండ - కృష్ణదేవిపేట రహదారిలో గింజర్తి - కొత్తమల్లంపేట మధ్య మలుపుల్లో ఏపుగా పెరిగిన తుప్పలు ప్రమాదకరంగా మారాయని ఈ నెల 2న 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన ర.భ.శా. అధికారులు మలుపుల్లో తుప్పలు తొలగించారు.

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ స్క్రీన్-1 మాస్ జాతర
స్క్రీన్-2 గర్ల్‌ఫ్రెండ్

యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ

పరవాడ, న్యూస్‌టుడే: ఎన్టీపీసీ అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సిపెట్ జాయింట్ డైరెక్టర్ శేఖర్ అన్నారు. ఎన్టీపీసీ సీఎస్ఆర్ నిధులతో విజయవాడ సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ(సిపెట్)లో ఏర్పాటు చేసిన నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. బ్యాచ్‌లో 30 మందికి ఆరు నెలల పాటు శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. శిక్షణ కాలంలో ఉపకారవేతనంతో పాటు ఉచిత భోజనం, వసతి కల్పిస్తున్నారు. కార్యక్రమంలో సిపెట్ సిబ్బంది పాల్గొన్నారు.

పెందుర్తి

గానప్రియకు సత్కారం

పెందుర్తి, న్యూస్‌టుడే: సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా జీవీఎంసీ పాఠశాల స్థాయిలో ప్రసంగించి పెందుర్తికి చెందిన ఎం.గానప్రియను నగర మేయర్ పీలా శ్రీనివాసరావు శుక్రవారం సత్కరించారు. స్థానిక లిటిల్ ఫ్లవర్స్ పాఠశాల ప్రిన్సిపల్ కేసీహెచ్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మేయర్ గానప్రియకు శాలువా కప్పి అభినందించారు. పాఠశాల పూర్వ విద్యార్థిని ఇంతటి ఘనత సాధించడం ఆనందదాయకమని రాజు పేర్కొన్నారు.

గానప్రియను సత్కరిస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు, తదితరులు

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట వరకు

వేపగుంట, న్యూస్‌టుడే: ?: 95వ వార్డు వరలక్ష్మీనగర్ ప్రధాన రహదారిలో యూజీడీ సంపుల వద్ద గోతులు పడి ప్రమాదకరంగా మారాయి. - మూర్తి, వరలక్ష్మీనగర్. ✓: ప్రాజెక్టు గుత్తేదారుతో మాట్లాడి గోతులను పూడ్చిస్తాం. - శంకర్రావు, ఇన్‌ఛార్జి జేఈ.

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ మండలం పి.బోనంగి నుంచి మీలీఎస్ పురం వెళ్లే మార్గంలో గుంతలతో అవస్థలు పడుతున్నాం. - నాయుడు, స్థానికుడు. ✓: రహదారి గుంతలకు మరమ్మతులు చేయిస్తాం. - లలిత, ఏఈ, ఆర్‌అండ్‌బీ.

ఎట్టకేలకు చెత్తను తొలగించారు

స్పందనకు వందనం

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట గంగిరెడ్ల కాలనీ పాఠశాల ముందు చెత్త పేరుకుపోయిందని ఈనెల 7న 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి ఏఎంహెచ్‌వో అప్పలనాయుడు స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు శానిటరీ సెక్రటరీ భార్గవి పర్యవేక్షణలో సిబ్బంది వ్యర్థాలను తొలగించారు. కాలనీల్లో బహిరంగం ప్రదేశాల్లో చెత్తను వేస్తే చర్యలు తప్పవని భార్గవి హెచ్చరించారు.

'కంకర' దారులు.. అడుగేయలేక అవస్థలు..!

ఎన్ఏడీ లేఅవుట్‌లో కంకరతో నిండిన రోడ్డు

పెందుర్తి, న్యూస్‌టుడే: జోన్-8 పరిధిలోని పలు కాలనీల్లో చేపట్టిన అభివృద్ధి పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయి. రెండు నెలల క్రితం రూ.కోట్ల నిధులతో రహదారులు, పార్కులు, కాలువల నిర్మాణానికి ఆయా ప్రాంతాల్లో ప్రజా ప్రతినిధులు శంకుస్థాపనలు చేశారు. పనులు ప్రారంభించిన గుత్తేదారులు నత్తనడకన కొనసాగిస్తున్నారు. నెలైనా సగం కూడా పూర్తి చేయలేదు. దీంతో ప్రజలు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

97వ వార్డు సుజాతనగర్‌లో..

★ జీవీఎంసీ 95, 97 వార్డుల పరిధిలోని వివిధ కాలనీల్లో రహదారుల నిర్మాణం ప్రారంభమై నెలన్నర దాటినా పూర్తి కాలేదు. 95వ వార్డు ఎన్ఏడీ లేఅవుట్, ఎల్ఐసీనగర్, లక్ష్మీనరసయ్యమ్మ కాలనీలు, 97వ వార్డు సుజాతనగర్, చినముషిడివాడ పుడా కాలనీ, తదితర ప్రాంతాల్లో రహదారి పనులు ప్రాథమిక దశలోనే నిలిచిపోయాయి. కంకర వేసి వదిలేశారు. ఆయా ప్రాంతాల్లో రోడ్డుపై కంకర తేలి పాదచారులు నడవలేని దుస్థితి నెలకొంది. ద్విచక్ర వాహనాల టైర్లు జారిపోయి అదుపు తప్పుతున్నారు. ★ సప్తగిరినగర్ గౌరీ భవనం రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి నెల పూర్తయినా కనీసం ప్రాథమిక దశను కూడా దాటలేదు.

పనులు ఆగిపోయిన విషయాన్ని కాలనీల్లోని ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్తే వర్షాల కారణంగా నిలిచిపోయినట్లు చెబుతున్నారు. మొంథా తుపాను వెళ్లిపోయి వారం దాటినా ఇప్పటికీ అధికారులు, గుత్తేదారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా స్పందించి రహదార్ల పనులను సత్వరమే పూర్తి చేయాలని కోరుతున్నారు.

వేంకటాద్రి ఘాట్‌రోడ్డుకు రక్షణ గోడ నిర్మాణం

స్పందనకు వందనం

రక్షణ గోడను నిర్మిస్తున్న దృశ్యం

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి వేంకటాద్రి ఘాట్‌రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. భక్తుల రద్దీ నేపథ్యంలో రెండేళ్ల క్రితం దేవాదాయశాఖ ఆధ్వర్యంలో వేంకటాద్రికి రెండవ ఘాట్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. నిధుల కొరతతో పనులు నిలిచిపోయాయి. దీనికి తోడు రక్షణ గోడ లేకపోవడంతో కొండరాళ్లు జారిపోతుండడంతో రోడ్డుపై పగుళ్లు ఏర్పడ్డాయి. ఆయా సమస్యలపై గత ఏడాది ఆగస్టు 13న 'ఈనాడు'లో 'కానరాని రక్షణ గోడ.. పొంచి వున్న ప్రమాదం' శీర్షికన ప్రచురితమైన కథనానికి పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు స్పందించారు. రక్షణ గోడ నిర్మాణానికి అప్పట్లోనే రూ.50లక్షల జీవీఎంసీ నిధులు కేటాయించారు. ఎట్టకేలకు నిధులు మంజూరు కావడంతో పనులు ప్రారంభమయ్యాయి. త్వరలోనే పూర్తి చేసి ఘాట్‌రోడ్డును వినియోగంలోకి తీసుకొస్తామని 96వ వార్డు ఏఈ శివరామ్‌ప్రసాద్ తెలిపారు.

కానరాని రక్షణ గోడ.. పొంచివున్న ప్రమాదం

'ఈనాడు'లో ప్రచురితమైన కథనం

తవ్వేసి.. నిర్లక్ష్యంగా వదిలేసి..!

పెందుర్తి, న్యూస్‌టుడే: భూగర్భ మురుగు నీటి వ్యవస్థ పనులతో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. 96వ వార్డు పెందుర్తి దొగ్గవానిపాలెంలో ఇటీవల బీటీ, సీసీ రహదారులు నిర్మించారు. ఆయా రోడ్లను యూజీడీ సిబ్బంది తవ్వేసి ఇళ్లకు గొట్టాల కనెక్షన్లు ఇస్తున్నారు. తవ్విన గోతులను తిరిగి సక్రమంగా పూడ్చకుండా వదిలేయడంతో రోడ్లు దెబ్బతిని ప్రమాదకరంగా మారాయి. సంబంధిత అధికారులు ఆయా పనులను పర్యవేక్షించి సక్రమంగా జరిగేలా చూడాలని నివాసితులు కోరారు.

ఎక్కడి చెట్ల కొమ్మలు అక్కడే..!

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: మొంథా తుపాను సమయంలో నాయుడుతోట సమీపంలోని రవినగర్‌లో రహదారులకు అడ్డంగా పడిన చెట్లకొమ్మలను తొలగించిన సిబ్బంది వాటిని పక్కకు లాగేసి వదిలేశారు. అవికాస్త కుళ్లిపోయి తీవ్ర దుర్గంధం వ్యాపించడంతోపాటు దోమలకు నిలయాలుగా మారాయి. కొన్నిచోట్ల వాహనదారుల రాకపోకలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. ప్రజారోగ్యవిభాగ అధికారులు స్పందించి కొమ్మలను తొలగించి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

చేతిపంపులు కనిపించడం లేదు..!

చీమలాపల్లి(వేపగుంట), న్యూస్‌టుడే: జీవీఎంసీ ఏర్పాటు చేసిన చేతిపంపులను గుర్తుతెలియని వ్యక్తులు తొలగించి వాటిని ఆనుకుని ఉన్న స్థలాలను ఆక్రమించేస్తున్నారు. 95వ వార్డు చీమలాపల్లిలోని విద్యుత్తు స్తంభం పక్కనున్న ప్రభుత్వ స్థలంలో జీవీఎంసీ చేతి పంపును ఏర్పాటు చేసింది. అది కొంతకాలంగా పనిచేయడం లేదు. ఓ వ్యక్తి జేసీబీతో ఏకంగా దాన్ని తొలగించేసి ప్రహరీ నిర్మించేశాడని స్థానికులు జీవీఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. అదే విధంగా పురుషోత్తపురం, శ్రీనివాసనగర్, గొల్లనారాయణపురం, పోర్లుపాలెం ప్రాంతాల్లో కూడా పాడైన బోర్లను తొలగించేసి ఆయా స్థలాలను ఆక్రమిస్తున్నారు. ఫిర్యాదులు వస్తున్నా మంచినీటి విభాగ అధికారులు పట్టించుకోవడంలేదు. ఇప్పటికైనా స్పందించి మిగిలిన చేతిపంపులను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

చేతిపంపు తొలగించగా మిగిలిన భాగం ఇలా..

మాక్ అసెంబ్లీకి విద్యార్థిని ఎంపిక

పరవాడ, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈనెల 26న అమరావతిలో నిర్వహించనున్న మాక్ అసెంబ్లీకి పరవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీఈసీ చదువుతున్న పాడి హర్షిత ఎంపికైనట్లు అధ్యాపక సిబ్బంది తెలిపారు. పెందుర్తి నియోజకవర్గం తరపున పరవాడ కళాశాలకు చెందిన విద్యార్థిని ఈనెల 6న అనకాపల్లిలో నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన, క్విజ్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించడంతో అసెంబ్లీకి వెళ్లే అవకాశం లభించిందన్నారు. హర్షితను ప్రిన్సిపల్, డీఐఈవో వినోద్‌బాబు అభినందించారు.

హర్షితను అభినందిస్తున్న ప్రిన్సిపల్, జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి వినోద్‌బాబు

రోడ్డు ప్రమాదంలో పోర్టు ఉద్యోగి దుర్మరణం

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై షీలానగర్ రెండో వంతెన సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఆ వివరాలిలా.. విశాఖ పోర్టు ప్రాంతానికి చెందిన **తోటకూర శేషు** (33) గంగవరం పోర్టులో పని చేస్తున్నారు. ఎప్పటి మాదిరిగానే శుక్రవారం ఉదయం ఇంటి నుంచి ద్విచక్రవాహనంపై విధులకు వస్తుండగా కొత్తగా నిర్మించిన వంతెన వద్ద టిప్పర్ లారీ బలంగా ఢీకొనడంతో శేషు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈయనకు భార్య, కుమార్తె ఉన్నారు. గాజువాక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

నవ వధువు అదృశ్యం

పెందుర్తి, న్యూస్‌టుడే: నవ వధువు అదృశ్యమైనట్లు పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు అందింది. సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పెందుర్తి మండలం అక్కిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన అక్కిరెడ్డి గణేశ్‌కు ఈ ఏడాది సెప్టెంబర్ 28న అనకాపల్లి జిల్లాకు చెందిన యువతి(25)తో వివాహమైంది. ఇదిలా ఉండగా ఈనెల 6వ తేదీ సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె తిరిగి రాలేదు. తనతోపాటు ల్యాప్‌టాప్, చరవాణి, రూ.10వేల నగదు తీసుకెళ్లింది. బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో భర్త గణేశ్ పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ సతీశ్‌కుమార్ అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు బాధ్యతలను హెచ్‌సీ సుమిత్‌కు అప్పగించారు.

కీలక దస్త్రాలపై లోతుగా పరిశీలన

ఈనాడు, విశాఖపట్నం: మధురవాడ, సూపర్‌బజార్, పెదగంట్యాడ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రెండు రోజులపాటు సాగిన అవినీతి నిరోధక శాఖ(అనిశా) తనిఖీలు శుక్రవారం తెల్లవారుజామునతో ముగిశాయి. కీలకమైన రికార్డులు, పెండింగు దస్త్రాలు, కంప్యూటర్లలోని వివరాలను పరిశీలించారు. '22ఏ' భూముల రిజిస్ట్రేషన్లకు సంబంధించి లోతుగా తనిఖీలు నిర్వహించారు. వాటిపై జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి కొన్ని వివరాలు తెప్పించుకున్నట్లు తెలిసింది. ఇటీవల సాగిన రిజిస్ట్రేషన్లలో 1,500లకుపైగా డాక్యుమెంట్లను డౌన్‌లోడ్ చేశారు. వాటిల్లో కొన్నింటిని సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా వందేమాతరం 150ఏళ్ల వేడుక

పెందుర్తి, న్యూస్‌టుడే: వందేమాతరం గేయం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో పెందుర్తి మండలంలోని పలు విద్యా సంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులు, స్కిల్‌హబ్ మహిళలు వందేమాతర గేయం ఆలపించారు. జెడ్పీ మాజీ ఫ్లోర్‌లీడర్ రెడ్డి నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.★ పెందుర్తి యూనిక్ పాఠశాల ప్రిన్సిపల్ కోనేటి ఆదినారాయణ ఆధ్వర్యంలో 150మీటర్ల జాతీయ జెండాతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పెందుర్తి అప్పు అధ్యక్షుడు బీవీసరావు, తదితరులు పాల్గొన్నారు.

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: నరవ విశాఖ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన వేడుకలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ బి.జీవనరావు మాట్లాడుతూ కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు స్వాతంత్ర్య ఉద్యమానికి వందేమాతర గేయం ప్రేరణగా నిలిచిందన్నారు. జాతి సమైక్యత, స్వాతంత్ర్య సాధనకు ఈ గేయం ఎంతగానో ఉపకరించిందని డీన్ అకడమిక్స్ డి.శాంతారావు తెలిపారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు వందేమాతర గేయం ఆలపించారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: గొట్టివాడ ప్రాథమిక పాఠశాలలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు బొండా సత్యారావు ఆధ్వర్యంలో విజయోత్సవం నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు వందేమాతరం గేయం ఆలపించారు. ఎంఈవో ఎస్.లక్ష్మణరావు, పాఠశాల కమిటీ ఛైర్మన్ నూకరాజు, ప్రధానోపాధ్యాయుడు ఆనంద్, పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం అమృతపురం ప్రాథమిక పాఠశాలలో భాజపా సీనియర్ నాయకులు గొట్టివాడ సామ్రాట్ కుమార్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ రెడ్డి రామునాయుడు, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, భూపతి అప్పారావు, లావణ్య, ఈశ్వరరావు, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి కూడలిలో జాతీయ జెండాతో ర్యాలీ

పెందుర్తి పాలిటెక్నిక్ కళాశాలలో ..

జాతీయ గేయాలాపన చేస్తున్న అధ్యాపకులు

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న సామ్రాట్‌కుమార్

ప్రణాళికతో చదివితేనే పరీక్షల్లో విజయం

అప్పన్నపాలెం (వేపగుంట), న్యూస్‌టుడే: రానున్న పదోతరగతి పరీక్షల్లో మంచిమార్కులతో ఉత్తీర్ణులు కావాలంటే విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రణాళికతో చదవాలని డీఈవో ఎన్.ప్రేమకుమార్ సూచించారు. చదువులో వెనుకబడ్డ విద్యార్థుల ఇళ్లను సందర్శించే కార్యక్రమంలో భాగంగా డీఈవో శుక్రవారం అప్పన్నపాలెం జేఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీలో పలువురు విద్యార్థుల ఇళ్లకు వెళ్లారు. తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థుల విద్యా ప్రగతి గురించి తెలుసుకున్నారు. చదువుపై నిర్లక్ష్యం వహిస్తే కలిగే నష్టాలను వివరించారు. ప్రతి విద్యార్థి చదువుపై దృష్టి సారించేలా చేసి శతశాతం ఉత్తీర్ణత నమోదయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఎంఈవో-1 సువర్ణ, ఎంఈవో-2 మధుమూర్తి, ప్రధానోపాధ్యాయులు కమలకుమారి, చిన్నమ్మ, అప్పలనాయుడు, వెంకటేశ్వరరావు, సువర్చల, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు, తల్లిదండ్రులతో డీఈవో ప్రేమకుమార్, ఉపాధ్యాయులు

వృత్తివిద్యకు మెండుగా ఆదరణ

సబ్బవరం, న్యూస్‌టుడే: మారుతున్న సమాజంలో వృత్తివిద్యకు ఆదరణ పెరుగుతోందని ఒకేషనల్ ఎడ్యుకేషన్ ప్రాజెక్టు జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ ఆర్.జయప్రకాశ్ అన్నారు. శుక్రవారం సబ్బవరం మండలం ఇరువాడ జీఎస్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన జిల్లా స్థాయి స్కిల్ కాంపిటేషన్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలో 68 పాఠశాలల నుంచి 117 వృత్తి విద్యాకోర్సుల్లో శిక్షణ పొందిన బాలబాలికలు తమ ప్రతిభా పాటవాలను, 200కు పైగా నమూనాలను ప్రదర్శించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన 10 మంది విజేతలను నవంబరు 14న జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా జీసీడీవో ఏఎస్‌డీ జమీమ, సబ్బవరం మండల విద్యాశాఖాధికారి ఎం.జె రవీంద్రబాబు, జిల్లా ఒకేషనల్ కో-ఆర్డినేటర్లు ఎం.సుధాకర్, ఎస్.రమేష్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి విజేతలు వీరే:

అపెరల్ విభాగంలో ఏజేపీఏపీబీ తానాం పాఠశాల ★ అగ్రికల్చరల్ విభాగంలో జెడ్పీహెచ్ఎస్ లంకెలపాలెం, ★ బ్యూటీ అండ్ వెల్‌నెస్ విభాగంలో జెడ్పీహెచ్ఎస్ పరవాడ, ★ హెల్త్ కేర్ విభాగంలో జెడ్పీహెచ్ఎస్ చినపాచిలి, ★ ఎలక్ట్రానిక్స్ విభాగంలో జెడ్పీహెచ్ఎస్ వడ్డాది, ★ ఫుడ్ ప్రాసెసింగ్ విభాగంలో కేజీబీవీ గొలుగొండ, ★ ఆటోమోటివ్ విభాగంలో ఏపీఎంఎస్ పాటిపలి, ★ బీఎస్ఎఫ్ ఎస్సై విభాగంలో జెడ్పీహెచ్ఎస్ రాంబిల్లి, ★ పేటైల్ (పీఈటీఏఐఎల్): జెడ్పీహెచ్ఎస్ వేంపాడు, ★ ఐటీ అండ్ ఐటీస్, ఎంజేపీఏపీబిడబ్ల్యూ విభాగాల్లో తానాం పాఠశాల విజేతలుగా నిలిచాయి.

విజేతలకు జ్ఞాపికలు అందిస్తున్న ఒకేషనల్ ఎడ్యుకేషన్ జిల్లా-కోఆర్డినేటర్ ఆర్.జయప్రకాశ్

మేడమ్ క్యూరీ, సీవీ రామన్‌లకు నివాళి

పెందుర్తి, న్యూస్‌టుడే: ప్రఖ్యాత శాస్త్రవేత్తలు మేడమ్ క్యూరీ, సర్ సీవీ రామన్ జయంతి కార్యక్రమాలను శుక్రవారం పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శాస్త్రవేత్తల చిత్రపటాలకు విద్యార్థులు నివాళులర్పించారు. అనంతరం పలువురు విద్యార్థులు మేడమ్ క్యూరీ, సీవీ రామన్ చేసిన పరిశోధనలు, ఆవిష్కరణలపై ప్రసంగించారు.

శాస్త్రవేత్తల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న ప్రిన్సిపల్ చంద్రశేఖర్, విద్యార్థులు

దిల్లీ విమానాలు ఆలస్యం

ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే: దిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో అక్కడి నుంచి దేశ, విదేశాలకు రాకపోకలు సాగించాల్సిన పలు విమానాలు ఆలస్యంగా నడుస్తున్నట్లు విశాఖ విమానాశ్రయం డైరెక్టర్ పురుషోత్తం పేర్కొన్నారు. ఈ క్రమంలో విశాఖ విమానాశ్రయానికి శుక్రవారం రాత్రి 8.35 గంటలకు రావాల్సిన విమానం మూడు గంటలు, 9.35 గంటలకు చేరుకోవాల్సిన మరో విమానం గంట ఆలస్యమయ్యామని ఆయన తెలిపారు. ఈ మేరకు ఆయా విమానాల్లో వెళ్లాల్సిన ప్రయాణికులకు సంబంధిత ఎయిర్‌లైన్ సంస్థ ప్రతినిధులు ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

మనసు ఆశ్రమంలో జాతీయ దత్తత మాసోత్సవం

శ్రీనివాసనగర్ (వేపగుంట), న్యూస్‌టుడే: శ్రీనివాసనగర్‌లోని మనసు అనాథ బాలికల ఆశ్రమంలో శుక్రవారం జాతీయ దత్తత మాసోత్సవం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీడబ్ల్యూసీ ఛైర్‌పర్సన్ ఎంఆర్ఎల్ రాధ మాట్లాడుతూ జిల్లా బాలల సంరక్షణ విభాగ అధికారులు ఆశ్రమాలను సందర్శించి దత్తతకు అర్హులైన పిల్లలను గుర్తిస్తారన్నారు. అనంతరం ఇక్కడి ఆశ్రమంలోని పిల్లల వివరాలను సేకరించారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి కె.హరికృష్ణ, చైల్డ్ వెల్‌ఫేర్ కమిటీ సభ్యులు కె.వి.లక్ష్మీ, ఎం.రజని, ప్రొటెక్షన్ అధికారి దాసరి చంద్రశేఖర్ బాలికలతో మాట్లాడి వసతి, సంరక్షణ గురించి తెలుసుకున్నారు. ఇబ్బందులు ఉంటే తమకు తెలియజేయాలని నిర్వాహకులకు సూచించారు. హోం ఇన్‌ఛార్జి పార్వతి తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమంలో బాలికలతో మాట్లాడుతున్న అధికారులు

కలియుగ దైవానికి వేడుకగా తిరుమంజనం

శ్రీనివాసుడికి తిరుమంజనం నిర్వహిస్తున్న అర్చక స్వామి

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువుదీరిన కలియుగ దైవానికి శుక్రవారం విశేష స్నపన తిరుమంజనం వైభవోపేతంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు శ్రీనివాసుడి సన్నిధిలో ప్రాతఃకాల పూజలు జరిపారు. వేదమంత్రాల నడుమ పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో శ్రీవారికి తిరుమంజనం నిర్వహించారు. నూతన వస్త్రాలతో అలంకరించి ధూపదీప సేవలు చేశారు.

9న సూర్యానగర్‌లో శివపార్వతుల కల్యాణం

పెందుర్తి, న్యూస్‌టుడే: కార్తికమాసం పురస్కరించుకుని ఈ నెల 9న సూర్యానగర్‌లోని సంపత్ వినాయక ఆలయంలో శివపార్వతుల కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఆ మేరకు శుక్రవారం మేయర్ పీలా శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రచార గోడపత్రికలను ఆవిష్కరించారు. ఉదయం 9గంటల నుంచి కల్యాణోత్సవం జరుగుతుందని నిర్వాహకులు వేంపరాల వెంకటేశ్వర్లు, రామకృష్ణ, సంతోష్ తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి భారీ అన్నసమారాధన జరుగుతుందన్నారు.

అన్నప్రసాద పథకానికి విరాళాలు

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి విజయనగరం దరి ప్రదీప్‌నగర్‌కు చెందిన తాడి శ్రీధర్, చాందిని దంపతులు శుక్రవారం రూ.లక్ష విరాళంగా సమర్పించారు. విరాళాన్ని నగదు రూపంలో అన్నప్రసాద విభాగం పర్యవేక్షకుడు పాలూరి నరసింగరావుకు అందజేశారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి ఒంగోలుకు చెందిన చంద్రశేఖర్ రెడ్డి, సంధ్యారాణి దంపతులు రూ.1,00,009 విరాళంగా సమర్పించారు. విరాళాన్ని చెక్కు రూపంలో ప్రోటోకాల్ విభాగం సీనియర్ సహాయకుడు పి.సూర్యనారాయణకు అందజేశారు.

జగన్మాతకు విశేష పూజలు

ఎస్ఆర్‌పురం (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం ఎస్ఆర్ పురం గ్రామంలో కొలువైన కనకదుర్గ అమ్మవారికి శుక్రవారం విశేష కుంకుమార్చన జరిగింది. ఆలయ ధర్మకర్త కాయితి ఎర్రిబాబు ఆధ్వర్యంలో అర్చకులు జగన్మాతను పూలమాలలతో విశేషంగా అలంకరించారు. సహస్రనామాలతో కుంకుమార్చన జరిపారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ప్రత్యేక అలంకరణలో కనకదుర్గ అమ్మవారు

రామలింగేశ్వరుడి సన్నిధిలో ప్రవచనం

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: కార్తిక మాసం సందర్భంగా చినముషిడివాడ శ్రమశక్తినగర్ పోర్టు కాలనీలో కొలువైన పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఆధ్యాత్మిక ప్రవచనం ఏర్పాటు చేశారు. తితిదే ధర్మప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రవచనకర్త స్వాతి పాల్గొని కార్తికమాసం విశిష్టతను వివరించారు. అనంతరం కాలనీ మహిళలు ఆమెను శాలువాతో సత్కరించారు. శనివారం సాయంత్రం 6గంటల నుంచి ఈ కార్యక్రమం జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపింది.

ప్రవచనకర్త స్వాతిని సత్కరిస్తున్న మహిళలు

అయ్యప్ప ఆలయంలో అరవణ ప్రసాద విక్రయాలు

పెందుర్తి, న్యూస్‌టుడే: అయ్యప్ప భక్తులు ఎంతో పవిత్రంగా భావించే అరవణ ప్రసాద విక్రయాలను పెందుర్తి ఉత్తరాంధ్ర శబరిమల క్షేత్రంలో శుక్రవారం నుంచి ప్రారంభించారు. కార్యక్రమానికి మేయర్ పీలా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసాదాల విక్రయాన్ని ప్రారంభించారు. శబరిమల ఆలయం తరహాలోనే సీల్ చేసిన డబ్బాలతో ప్రసాదాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ట్రస్టు ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ వేగి పరమేశ్వరరావు, గురుస్వామి రాము, శరగడం బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

ప్రసాద విక్రయాలను ప్రారంభిస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు, ట్రస్టు ప్రతినిధులు

సైబర్ నేరం.. పది మందికి రిమాండ్

ఎండాడ, న్యూస్‌టుడే: అంతర్జాతీయ సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతాలు ఇచ్చి ప్రత్యక్ష, పరోక్షంగా సహకరిస్తున్న పది మంది వ్యక్తులను సైబర్ క్రైం పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఎండాడకు చెందిన జైబీ అహ్మద్‌కు వ్యాపార పెట్టుబడి పేరుతో ఇటీవల సైబర్ నేరస్థులు వల పన్ని సుమారు రూ.89 లక్షలు కాజేశారు. దీనిపై బాధితుడు 1930 నెంబరుకు కాల్ చేయడంతో పాటు ఎన్సీఆర్పీ పోర్టల్‌లో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆపై అతను అందించిన డేటా ఆధారంగా నగదు మొత్తం తూర్పు, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాలకు చెందిన కొందరు వ్యక్తుల నుంచి ఇతర రాష్ట్రాల్లో ఉన్న కొంత మంది కరెంట్ ఖాతాలకు చేరింది. ఆపై క్రిప్టో కరెన్సీలోకి మారి నేరగాళ్లకు చేరుతోంది. ఈ కేసులో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో దర్యాప్తు చేసిన పోలీసులు మొత్తం పది మందిని గుర్తించారు. వీరిలో ఏలూరు జిల్లా కొవ్వలి వాసి కోదండ రామాంజనేయులు, పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన తోటకూర రాజ్‌కుమార్, నరసాపురానికి చెందిన మహమ్మద్ గౌస్‌షరీఫ్, మొగల్తూరు మండలం రామన్నపాలెం వాసి మైలాబత్తుల పవన్, కాళ్ల మండలం పెదఅమీరానికి చెందిన పెనుమత్స ప్రసాదరాజు, విశాఖకు చెందిన నరేష్, తూర్పు గోదావరి జిల్లా వాసి కె.శివవర్మలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని సైబర్ క్రైం సీఐ తెలిపారు. ఈ కేసులో చొరవ చూపి పెద్ద సంఖ్యలో నేరస్థులను అరెస్టు చేసిన పోలీసులను సీపీ శంఖబ్రతబాగ్చీ అభినందించారు.

CHANGE OF NAME
I, VADISALA HARIKA (New Name) D/O. VADISALA SRINU, Previously called HARIKA RADI (Old Name), Residing of 16-44/1, Doggavanipalem Colony, Near Govinda Rajulu Swamy Temple, Pendurthi - 531173, Visakhapatnam District, now changed my name from HARIKA RADI, (Old Name) to VADISALA HARIKA (New Name) Henceforth, I will be called as VADISALA HARIKA (New Name) for all purposes

(c) eenadu

ఉద్యోగుల గౌరవ వందనం స్వీకరిస్తున్న భూపరిపాలన ముఖ్య కమిషనరు జి.జయలక్ష్మి. చిత్రంలో అనంతపురం జిల్లా కలెక్టర్ ఆనంద్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, సంయుక్త కలెక్టర్లు శివనారాయణ శర్మ, మౌర్య భరద్వాజ్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు తదితరులు

విధుల్లోనూ క్రీడాస్ఫూర్తి ముఖ్యం

రెవెన్యూ ఉద్యోగుల కవాతు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: నిత్యం పని ఒత్తిడితో సతమతమవుతున్న రెవెన్యూ ఉద్యోగులను కార్యోన్ముఖులుగా తయారు చేయడానికి రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలు నిర్వహించడం మని భూపరిపాలన ముఖ్య కమిషనరు జి.జయలక్ష్మి పేర్కొన్నారు. ఆటల్లోనే కాదు, పని విధానంలో కూడా సమన్వయం, సమయస్ఫూర్తి, అంకితభావం చాటాలని ఆమె పిలుపునిచ్చారు. శుక్రవారం ఆర్డీటీ మైదానంలో జరిగిన రాష్ట్రస్థాయి రెవెన్యూ ఉద్యోగుల క్రీడా పోటీలకు ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.

● రెవెన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. క్రీడలు నిర్వహించడం వల్ల ఉద్యోగుల మధ్య మంచి స్నేహ సంబంధాలు మెరుగవుతాయన్నారు. ఒత్తిడి తొలగి ఉద్యోగుల మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని పేర్కొన్నారు.

● కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి రెవెన్యూ ఉద్యోగులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. డిప్యూటీ కలెక్టర్ జి.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి క్రీడాపోటీలతో అనంతపురంలో ఒక పండగ వాతావరణం నెలకొందన్నారు. శ్రీ సత్యసాయి కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, సంయుక్త కలెక్టర్లు శివనారాయణశర్మ, మౌర్యభరద్వాజ్, సహాయ కలెక్టర్ సచిన్ రహర్, డీఆర్‌వోలు మాలోల, సూర్యనారాయణ, రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటరాజేష్, ఆర్డీఓ కేశవనాయుడు, జిల్లా రెవెన్యూ ఉద్యోగుల క్రీడల, సాంస్కృతిక సంఘం ప్రతినిధులు దివాకర్‌బాబు, శ్రీనివాస్, జీవన్, శ్రీరామమూర్తి, సంజీవరెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, డీఎస్‌డీఓ మంజుల పాల్గొన్నారు.

● రాష్ట్రస్థాయి రెవెన్యూ ఉద్యోగుల క్రీడోత్సవాల్లో నిర్వహించిన కవాతు ఎంతో ఆకట్టుకుంది. ఇందులో కాకినాడ జిల్లాకు మొదటి స్థానం, అనంతపురం జిల్లాకు రెండోస్థానం దక్కింది.

ప్రకాశం, బాపట్ల జట్ల మధ్య హోరాహోరీగా వాలీబాల్ పోటీ

పంట నూర్పిడి పనులకు అనుకూలం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: ఉమ్మడి అనంతపురం జిల్లాలో రానున్న ఐదు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశాలు తక్కువగా ఉన్నాయని, పంట నూర్పిడి పనులకు రైతులకు అనుకూలంగా ఉంటుందని రేకులకుంట వాతావరణ కేంద్రం శాస్త్రవేత్తలు విజయశంకర్‌బాబు, నారాయణస్వామి తెలిపారు. ఈ ఐదు రోజులు జిల్లాలో పగటి ఉష్ణోగ్రత 31.3 నుంచి 32.8 డిగ్రీలు, రాత్రి 22.9 నుంచి 23.4 డిగ్రీలుగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈశాన్య దిశగా గాలులు గంటకు 7 కి.మీ వేగంతో వీస్తాయని, ఉదయం పూట గాలిలో తేమ 74 శాతం, మధ్యాహ్నం 53 శాతంగా ఉంటుందని శాస్త్రవేత్తలు వెల్లడించారు.

తెదేపాను నడిపించేది కార్యకర్తలే

➡ అనంతకు ఎంత చేసినా తక్కువే.. ➡ మంత్రి నారా లోకేశ్

కళ్యాణదుర్గంలో కార్యకర్తలకు అభివాదం చేస్తున్న లోకేశ్

ఈనాడు, అనంతపురం,న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం: కార్యకర్తలు నడిపించే ఏకైక పార్టీ తెలుగుదేశం.. అని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. తనకు అక్కా తమ్ముళ్లు, అన్నా చెల్లెళ్లు లేరని.. ఎన్టీఆర్ కోటి మంది కుటుంబ సభ్యులను ఇచ్చారని తెలిపారు. పసుపు జెండా, రంగును చూస్తే తమకు ఎమోషన్ అని చెప్పుకొచ్చారు. గత వైకాపా పాలనలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కార్యకర్తలు ఎక్కడా తలగ్గలేదన్నారు. అందుకే సీఎం, తాను ఎక్కడికెళ్లినా ముందుగా కార్యకర్తలతో మాట్లాడుతున్నామని వివరించారు. శుక్రవారం రాత్రి కళ్యాణదుర్గం కార్యకర్తల సమావేశంలో లోకేశ్ మాట్లాడారు. "గడిచిన ఐదేళ్లలో ఎన్నో ఇబ్బందులు పడ్డాం. నాపై అక్రమ కేసులు పెట్టారు. పాదయాత్రలో ఇబ్బందులకు గురిచేశారు. నన్ను కార్యకర్తలే ముందుండి నడిపించారు. ఎక్కడికెళ్లినా స్వాగతం పలికారు. ఉమ్మడి అనంతపురం జిల్లా మా కుటుంబాన్ని గుండెల్లో పెట్టుకుంది. ఎన్టీఆర్, హరికృష్ణ, బాలకృష్ణను వరుసగా గెలిపించారు. జిల్లాకు ఎంత చేసినా తక్కువే. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా చంద్రబాబు అనుభవంతో సమర్థంగా ముందుకు నడిపిస్తున్నారు." అని మంత్రి తెలిపారు.

పొరుగు రాష్ట్రాలు అసూయపడేలా..

"ఎన్నాళ్లు పక్కన ఉన్న తమిళనాడు, కర్ణాటక, తెలంగాణను చూసి అసూయపడతాం. ఏపీని చూసి పొరుగు రాష్ట్రాలు అసూయపడే రోజులు తీసుకొస్తాం. కళ్యాణదుర్గం నియోజకవర్గం కోసం సురేంద్రబాబు సొంత నిధుల్ని ఖర్చు చేస్తున్నారు. ఉచిత డీఎస్సీ కోచింగ్ అందించడం వల్ల ఇక్కడ 76 మంది ఉపాధ్యాయులుగా నియమితులయ్యారు. అందుకే పనిచేసే వారిని నేనే ఎప్పుడూ ప్రోత్సహిస్తాను." అని పేర్కొన్నారు.

ప్రభుత్వ కొనసాగింపు అవసరం

"తెదేపా, జనసేన, భాజపా కలిసికట్టుగా రాష్ట్రాన్ని, దేశాన్ని ముందుకు తీసుకెళ్లాయి. 15 ఏళ్ల పాటు కలిసికట్టుగా కృషి చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలుపుదామని పవన్ చెబుతున్నారు. అందుకే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. గుజరాత్, ఒడిశా రాష్ట్రాల్లో ప్రభుత్వ కొనసాగింపు వల్లే అభివృద్ధి సాధ్యమైంది." అని వివరించారు.

అడుగడుగునా నీరాజనం

శనివారం కళ్యాణదుర్గంలో కనకదాసు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు మంత్రి లోకేశ్ ఒకరోజు ముందుగానే జిల్లాకు వచ్చారు. సాయంత్రం 4.30 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్నారు. ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. పుట్టపర్తి నుంచి రోడ్డుమార్గంలో అనంతపురం మీదుగా కళ్యాణదుర్గం చేరుకున్నారు. దారిపొడవునా కార్యకర్తలు, అభిమానులు పూలవర్షం కురిపించారు. కళ్యాణదుర్గంలో వాల్మీకి సెంటర్, బ్రహ్మయ్యగుడి సెంటర్లలో భారీ క్రేన్లతో గజమాలతో స్వాగతం పలికారు. లోకేశ్ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు కదిలారు.

ఓఎంసీ గనుల్లో కొనసాగుతున్న సర్వే

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: వివాదాస్పద ఓఎంసీ గనుల్లో సరిహద్దుల గుర్తింపునకు సర్వే కొనసాగుతోంది. శుక్రవారం విజయవాడ సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ జయరాజ్ ఆధ్వర్యంలో ఆ శాఖ అధికారులు, మైన్స్ అండ్ జియాలజీ, అటవీశాఖ అధికారులు లైడర్ డ్రోన్ సర్వే చేపట్టారు. బీఐఓపీ, వై.మహాబలేశ్వరప్ప ఐరన్ ఓర్ లీజు ప్రాంతాల్లో సర్వే పూర్తయిందని అధికారులు తెలిపారు. అనంతపురం జిల్లా సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ డీడీ హరికృష్ణ, ఏడీ రూప్లానాయక్, మైన్స్ అండ్ జియాలజీ, అటవీశాఖ అధికారులు, మండల సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

స్క్రీనింగ్‌తోనే క్యాన్సర్ నివారణ సాధ్యం

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: ప్రతి మహిళ తప్పకుండా స్క్రీనింగ్ పరీక్ష చేయించుకోవటం ద్వారానే క్యాన్సర్ నివారణ సాధ్యమవుతుందని డీఎంహెచ్‌వో డాక్టర్ ఈ.బి.దేవి తెలిపారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా శుక్రవారం అనంతపురంలోని మేమున్నాం మీకేం కాదని అనే నినాదంతో నిర్వహించిన ప్రదర్శనను ఆమె జెండా ఊపి ప్రారంభించారు. క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష ద్వారా వ్యాధి త్వరగతిన బయటపడుతుందని అప్పుడే బాధితులకు మెరుగైన వైద్యచికిత్సలు అందించి ప్రాణాలను కాపాడవచ్చునని వెల్లడించారు. ఇటీవల నోటి, గర్భాశయ, రొమ్ము క్యాన్సర్‌లు అధికమవుతుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. ప్రతి ఒక్కరు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలన్నారు.

దేవుడి భూములకే ఎసరు



దర్జాగా అక్రమార్కుల కబ్జా

గుత్తి, న్యూస్‌టుడే: దేవాదాయశాఖ అధికారులు పర్యవేక్షణ లోపంతో పలు గ్రామాల్లో రూ.కోట్లు విలువైన దేవుడి భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. కొందరు పథకం ప్రకారం దర్జాగా ఆలయాల ఆస్తులను కాజేస్తున్నారు. తరువాత తమ పేర్లతో యాజమాన్య హక్కులను పొందుతున్నారు. గుత్తి మండలంలోని కొత్తపేట, తురకపల్లి, రజాపురం గ్రామాల పరిధిలో ఈ పరిస్థితి నెలకొంది. భూములు పరాధీనం అవుతుండటంతో దేవుళ్లకు ధూప, దీప నైవేద్యం కరవు అవుతోంది. ఆస్తులు పరులపాలవుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదన్న విమర్శలు ఉన్నాయి.

అక్రమ పట్టాలు జారీ...

రెవెన్యూ అధికారులు కాసులకు కక్కుర్తిపడుతూ ఆక్రమణదారులకు పట్టాలు ఇస్తున్నారు. కొత్తపేట రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబరు 175లో బసవేశ్వరస్వామి ఆలయ భూమి 14.22 ఎకరాలు ఉంది. ఆలయం కొత్తపేటలో ఉండగా భూములు గుత్తి పట్టణ శివారులోని పాతహైవే పక్కనే ఉన్నాయి. రెవెన్యూ అధికారులు గుత్తి, వన్నేదొడ్డికి చెందిన ఇద్దరికి ఆలయ భూమిని ధారాదత్తం చేశారు. తరువాత పట్టాదారు పాసుపుస్తకాలను మంజూరు చేశారు. రూ.14 కోట్లు విలువైన భూమి స్వార్థపరుల పరం అయింది. ఇదిలా ఉండగా ఆలయం ఆనవాళ్లు కోల్పోగా బసవేశ్వరుడి పురాతన విగ్రహం మాత్రమే ఉంది. స్థానికులు శివాలయంలో ఉంచి పూజలు చేస్తున్నారు.

రద్దుకు మీనమేషాలు...

కొందరి పేర్లతో పట్టాలు, పాసుపుస్తకాలు ఇచ్చిన రెవెన్యూ అధికారులు.... వాటిని రద్దు చేసి దేవతామూర్తుల పేరిట పాసుపుస్తకాలు మంజూరుకు ముందుకు రావడం లేదు. రజాపురం ప్రజలు చందాలు వసూలు చేసుకుని పాసుపుస్తకాల రద్దుకు పోరాటం చేస్తున్నారు. ఆక్రమణదారులు హైకోర్టుకు వెళ్లగా.. ప్రజల పక్షమే తీర్పు చెప్పింది. రెండేళ్ల కిందటే భూముల స్వాధీనానికి ప్రజలు ముందుకు రాగా అప్పటి నియోజకవర్గం ప్రజాప్రతినిధి అడ్డుకున్నారు. ఆక్రమణదారులకే ఆయన మద్దతు ఇచ్చారు.

★ తురకపల్లిలో మైసూరు సంస్థానానికి చెందిన 7ఎకరాల భూమికి రెవెన్యూ అధికారులు ఓవ్యక్తి పేరుతో పట్టా ఇచ్చారు. సుమారు రూ.3 కోట్లు విలువైన భూమి అన్యాక్రాంతమైంది.

★ రజాపురంలోని విఘ్నేశ్వరస్వామి ఆలయానికి 17.22 ఎకరాల భూమి ఉండగా శ్రీపురంకు చెందిన ఏడుగురు ఆక్రమించారు. రెవెన్యూ అధికారులు పట్టాలతోపాటు పాసుపుస్తకాలు ఇచ్చారు.

స్వాధీనం చేసుకుంటాం..

-నాగేంద్రుడు, ఈవో, గ్రూప్‌టెంపుల్స్, గుత్తి

ఆలయ భూముల ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటున్నాం. పట్టాల రద్దుకు ఆర్డీవో కోర్టుల్లో కేసులు వేశాం. అవి విచారణలో ఉన్నాయి. భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటాం.

విశ్రాంత ఆచార్యుడు రామకృష్ణారెడ్డికి అరుదైన గౌరవం

ఎస్కేయూ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని భౌతికశాస్త్రానికి చెందిన విశ్రాంత ఆచార్యుడు రాజూరు రామకృష్ణారెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ అనే సంస్థ ఫెలోగా ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా 55 వేల మంది ఇందులో సభ్యులుగా ఉంటారు. అసాధారణ పరిశోధనలు చేసిన శాస్త్రవేత్తలకు ఇందులో చోటు దక్కుతుంది. రామకృష్ణారెడ్డి సైద్ధాంతిక, భౌతిక, పర్యావరణ శాస్త్రాల్లో పరిశోధన గావించారు. అతిసులభ సైద్ధాంతిక పద్ధతులు, రసాయనశాస్త్ర సంబంధిత క్వాంటం సిద్ధాంతపర రసాయన బంధనాలు, భౌతిక, రసాయనిక పదార్థాల ధర్మాలపై అధ్యయనం చేశారు. దుర్భిక్ష ప్రాంతమైన అనంతపురం పర్యావరణ క్షేత్రం అంశంగా కూడా పరిశోధనలు చేశారు. ఆయా రంగాల్లో 244 పరిశోధన ప్రతులు, గూగుల్ సైటేషన్స్ 6439, ఐ10 ఇండెక్స్ 125, హెచ్ ఇండెక్స్ 45 పొందారు. స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం రూపొందించిన ప్రపంచంలో ఉన్నత శాస్త్రవేత్తల పట్టికలో ఆయన పేరు ప్రస్తావించడం విశేషం. ఇస్రో, యూజీసీ, శాస్త్ర సాంకేతికశాఖ నుంచి ఆయన పరిశోధన ప్రాజెక్టులకు రూ.కోట్లు ఆర్థిక సహకారం అందించాయి. ఆయన పర్యవేక్షణలో 21 మంది డాక్టరేట్లు పొందడం విశేషం.

ఉద్యోగ విరమణ వయసులో పాట్లు

■ మారుమూల ప్రాంతాల్లో 1998 డీఎస్సీ ఉపాధ్యాయుల విధులు

ఈయన పేరు మస్తానప్ప. స్వస్థలం కొత్తచెరువు కాగా గోరంట్ల మండలంలో పనిచేసేవారు. తర్వాత డిప్యూటేషన్‌పై అదే మండలంలోని మరో పాఠశాలకు పంపించారు. ద్విచక్ర వాహనంపై విధులకు వెళుతుండగా పాలసముద్రం వద్ద కారు ఢీకొనడంతో కుడికాలు కోల్పోయారు. ఆయనను గుడిబండ మండలం మద్దనకుంట ఉన్నత పాఠశాలకు బదిలీ చేశారు. విధి లేక సెలవు పెట్టారు.

అనంతపురానికి చెందిన పద్మనాభయ్య అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈయనను బ్రహ్మసముద్రం మండలం వేపలపర్తికి బదిలీ చేశారు. ప్రయాణం చేయలేక ప్రస్తుతం సెలవుపై ఉన్నారు. బడికి వెళ్లిరావాలంటే 200 కిలోమీటర్లకు పైగా ప్రయాణించాల్సి వస్తోంది.

ఈనాడు, పుట్టపర్తి, న్యూస్‌టుడే, కొత్తచెరువు: పాతికేళ్ల నిరీక్షణ తర్వాత ఉద్యోగం వచ్చిందని అందరూ సంబరపడ్డారు. ఆరంభంలో సొంత, సమీప మండలాల్లో పోస్టింగ్ ఇవ్వడంతో సంతోషంగా విధులకు హాజరయ్యారు. ఇటీవల జరిగిన బదిలీల్లో సుదూర ప్రాంతాలకు పంపడంతో ఇబ్బందులు పడుతున్నారు. 1998లో డీఎస్సీకి ఎంపికై వివిధ కారణాలతో పోస్టింగ్‌లు ఇవ్వని అభ్యర్థులకు 2023లో ఎంటీఎస్(మినిమం టైం స్కేల్) కింద ఉద్యోగాలిచ్చారు. ఉమ్మడి అనంత జిల్లాలో 479 మంది వరకు ఎంపికయ్యారు. అప్పటికి వారి వయసు 50 నుంచి 60 ఏళ్లు. సమీప ప్రాంతాల్లో, అవకాశం లేకపోతే సమీప మండలాల్లో విధులు కేటాయించారు.

వయోభారంతో..

ఈ ఏడాది జూన్‌లో జరిగిన బదిలీల్లో అన్ని ఖాళీలు చూపించడంతో కర్ణాటక సరిహద్దున పనిచేస్తున్న ఎస్జీటీలు పట్టణాలకు సమీప ప్రాంతాలకు వచ్చేశారు. దీంతో సుదూర ప్రాంతాల్లో ఉండే బడులు మూతపడే పరిస్థితి ఏర్పడింది. జిల్లా విద్యాశాఖ అధికారులు 98 డీఎస్సీ ఉపాధ్యాయులను ఆ ప్రాంతాలకు కేటాయించారు.

■ బస్సులు, ఆటోలు దొరకని పరిస్థితుల్లో అటుగా వెళ్లే ద్విచక్ర వాహనదారులను బతిమాలి.. వెళుతున్నామని ఉపాధ్యాయులు వాపోతున్నారు.

■ శ్రీసత్యసాయి జిల్లాలో పుట్టపర్తి, కదిరి, ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాల నుంచి కర్ణాటక సరిహద్దు మండలాలు గుడిబండ, రొళ్ల, అగళి, అమరాపురంలోని పాఠశాలలకు తెల్లవారుజామున 4 గంటలకే లేచి వెళుతున్నారు.

■ అనంతపురం జిల్లాలోనూ బొమ్మనహాళ్, డి.హీరేహాళ్, గుమ్మఘట్ట, కుందుర్పి, రాయదుర్గం, బ్రహ్మసముద్రం, శెట్టూరు మండలాల్లోని పాఠశాలలకు వెళుతున్నారు. వీరిని హెచ్ఎం పోస్టుల్లో నియమించరాదు. అయినా విధులు కేటాయించారు. ఒకటి రెండేళ్లలో పదవీ విరమణ చేయాల్సిన వారు సగం మంది ఉన్నారు.

■ ప్రభుత్వం వీరికి నెలకు రూ.32 వేలు చొప్పున చెల్లిస్తోంది. సుదూర ప్రాంతాల్లో ప్రయాణం చేయాలంటే ఛార్జీల రూపంలో వేల రూపాయలు ఖర్చవుతోందని వాపోతున్నారు. కొందరు అక్కడే అద్దెకు ఇళ్లు తీసుకుని ఉంటున్నారు. పదవీ విరమణ వయసులో దగ్గరి ప్రాంతాల్లో పాఠశాలలు కేటాయించాలని వేడుకొంటున్నారు.

■ జీఓ నంబరు 47 ప్రకారం రెండేళ్ల లోపు ఉద్యోగ విరమణ చేయాల్సినవారిని బదిలీ చేయకూడదని ఉన్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.

నిబంధనల మేరకే చేశాం

- ప్రసాద్‌బాబు, కిష్టప్ప, అనంత, శ్రీసత్యసాయి జిల్లాల విద్యాధికారులు

ప్రభుత్వ నిబంధనల మేరకే బదిలీలు చేశాం. పోస్టులు బ్లాక్ చేసే అధికారం మాకు లేదు. రెగ్యులర్ ఉపాధ్యాయుల బదిలీ ప్రక్రియ పూర్తయ్యాక ఎంటీఎస్ వారికి చేశాం. అందువల్ల కొందరికి సుదూర ప్రాంతాలు వచ్చాయి. ప్రభుత్వం నుంచి ఆదేశాలొస్తే చర్యలు తీసుకుంటాం.



ప్రత్యేక అలంకరణలో సత్యసాయి మహాసమాధి

ప్రశాంతి నిలయంలో నేడు అఖండ భజన

పుట్టపర్తి, న్యూస్‌టుడే: పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో ఉన్న సాయికుల్వంత్ మందిరంలో శనివారం సాయంత్రం 6 గంటలకు అఖండ భజన ప్రారంభమవుతుంది. ఆదివారం ఉదయం 6 గంటలకు మహామంగళహారతితో ముగుస్తోంది. ఏటా సత్యసాయి జయంతి వేడుకలను పురస్కరించుకుని అఖండ భజన నిర్వహించడం ఆనవాయితీ. దేశ, విదేశాల్లోనూ భక్తులు అఖండభజన నిర్వహించనున్నారు. అందులో భాగంగానే సాయికుల్వంత్ మందిరాన్ని సుందరంగా ముస్తాబు చేశారు.

సారూ.. ఇది జాతీయ రహదారేనా!

మద్దలపల్లి సమీపాన దెబ్బతిన్న రోడ్డు

నార్పల, న్యూస్‌టుడే: నార్పల మండల పరిధి నాయనపల్లి, మద్దలపల్లి గ్రామాల శివార్లలో జాతీయ రహదారి ధ్వంసమవడంతో ప్రయాణికులు, వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మద్దలపల్లి గ్రామం దగ్గర కాశీనాయన ఆశ్రమం వద్ద రోడ్డుపై తారు లేచిపోవడంతో నెల క్రితం మరమ్మతులు చేశారు. తిరిగి అదే ప్రదేశంలో తారు దెబ్బతినడంపై చోదకులు మండిపడుతున్నారు. నాసిరకం పనులు చేస్తే ఇలాగే ఉంటాయన్నారు. ఈ మార్గంలో వాహనాలు 100 కిలోమీటర్ల వేగంతో వెళుతుంటాయని, ఎలాంటి ప్రమాదాలు జరగకముందే ఎన్‌హెచ్‌ఏ అధికారులు మరమ్మతులను నాణ్యతగా చేయించాలని చోదకులు, స్థానికులు, ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కట్టారు.. పక్కన పెట్టారు

➤ రూ.8కోట్లు వెచ్చింపు ➤ ఉర్దూ జూనియర్ కళాశాలపై అలక్ష్యం

ప్రారంభోత్సవానికి ఎదురుచూస్తున్న కళాశాల భవనం

గుంతకల్లు, న్యూస్‌టుడే: అనంతపురం జిల్లాలోని మైనార్టీ మహిళల ఉన్నత చదువు కోసం గుంతకల్లులో ఆరేళ్ల క్రితం అప్పటి తెదేపా ప్రభుత్వం రూ.8 కోట్లు వెచ్చించి జూనియర్ కళాశాలతో పాటు వసతి గృహం భవనాలను నిర్మించింది. జిల్లా మొత్తం మీద ఇదొక్కటే ఉర్దూ జూనియర్ కళాశాల కావడం గమనార్హం. అనంతరం అధికారంలో వచ్చిన వైకాపా ప్రభుత్వం కళాశాల ప్రారంభోత్సవానికి చర్యలు తీసుకోకపోవడంతో భవనాలు దెబ్బతింటున్నాయి. ఇదే అదనుగా కొందరు వాటిని అసాంఘిక కార్యకలాపాలకు వినియోగించుకుంటున్నారు.

విద్యార్థినులకు నిరాశ: జిల్లాలో దాదాపు 400 మంది ఉర్దూ యువతులు ఇంటర్ చదవాలని భాగ్యనగర్‌లో ఈ భవనాలు నిర్మించారు. గుంతకల్లులో రెండు, కదిరి, రాయదుర్గం తదితర పట్టణాల్లో ఉర్దూ ఉన్నత పాఠశాలలున్నాయి. ఒక్క గుంతకల్లులోనే 180 మంది ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. పదో తరగతి పూర్తయి, ఉర్దూ మాధ్యమంలో ఇంటర్ చదివే అవకాశం లేక యువతులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారు. ఈ కళాశాల అందుబాటులోకి వస్తే ఇంటర్ విద్యకు వెసులుబాటు కలుగుతుంది. కళాశాలను ప్రారంభించాలని కోరుతూ పట్టణంలోని అంజుమన్ కమిటీ సభ్యులతో పాటు అరబిక్ ఉన్నత పాఠశాల కమిటీ నాయకులు ఎమ్మెల్యే జయరాంను ఇటీవల కలిసి విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లా..

- జయరాం, ఎమ్మెల్యే, గుంతకల్లు

గుంతకల్లు పట్టణంలోని ఉర్దూ మహిళా జూనియర్ కళాశాలను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరాం. తరగతుల నిర్వహణకు అధ్యాపకులను నియమించాలని, అవసరమైన సామగ్రి, ఇతరత్రా సమకూర్చాలని విజ్ఞప్తి చేశాం. ఆరేళ్లు కావడంతో తరగతి గదుల మరమ్మతుకు రూ.50లక్షలు అవసరముంది. ఇందుకు ఆర్థిక శాఖ అనుమతి ఇవ్వాలి. సంబంధిత ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారు.

(c) eenadu

ఆధ్యాత్మిక సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో నేడు(శనివారం) ఉదయం ఆరు గంటలకు సాధారణ దర్శనం ఉంటుంది. 6.45 గంటల నుంచి 8.45 గంటల వరకు స్వర్ణకవచ, అభిషేక పూజలు చేస్తారు. తర్వాత 9 నుంచి మధ్యాహ్నం 2.30గంటల వరకు సాయంత్రం 5 నుంచి రాత్రి 9 గంటల వరకు భక్తులకు స్వామివారి దర్శనం ఉంటుంది. రద్దీని బట్టి దర్శన సమయాన్ని మరింత పొడిగిస్తారు.

ఆహార భద్రత శాఖ ఏఎఫ్‌సీగా దేవరాజ్

అరవిందనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: ఉమ్మడి అనంతపురం జిల్లా ఆహార భద్రత నాణ్యత ప్రమాణాల అమలు శాఖ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలరుగా దేవరాజ్ నియమితులయ్యారు. ఈయన ప్రస్తుతం గుంటూరు జిల్లా బాపట్లలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయనకు ముందు ఇక్కడ ఏ ఎఫ్‌సీ విధులు నిర్వర్తిస్తున్న కలూరి చక్రవర్తి గత జూన్‌లో విశాఖపట్నానికి బదిలీ అయ్యారు. అప్పటి నుంచి చిత్తూరు జిల్లా ఏఎఫ్‌సీ శ్రీనివాసులు జిల్లా ఇన్‌ఛార్జి ఏఎఫ్‌సీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ శాఖలో గెజిటెడ్ ఆహార భద్రత తనిఖీ అధికారులు పదుగురికి అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్లుగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర కంట్రోలరు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలరుగా దేవరాజ్ నియమితులయ్యారు. రెండు మూడ్రోజుల్లో ఆయన బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఈయన ఇంతకు ముందు గెజిటెడ్ ఆహార భద్రత తనిఖీ అధికారిగా అనంతపురం జిల్లాలో పనిచేశారు.

శ్మశాన వాటికకు దారివ్వాలని పాదయాత్ర

దేమకేతేపల్లి(చిలమత్తూరు), న్యూస్‌టుడే: దేమకేతేపల్లి పంచాయతీ కొర్లకుంట ఎస్సీకాలనీకి శ్మశాన వాటికకు దారి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వారం రోజులుగా పోరాటం చేస్తున్నారు. తమ ఆవేదనను ప్రభుత్వానికి తెలియజేసేందుకు శుక్రవారం కొర్లకుంట గ్రామం నుంచి సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్రను నిర్వహించారు. దారి సమస్య పరిష్కరించకపోతే పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని కాలనీవాసులు హెచ్చరించారు.

పుట్టపర్తికి పాదయాత్ర చేస్తున్న కొర్లకుంట గ్రామస్థులు

చాకీ కేంద్రాలకు మహర్దశ పట్టేనా?

ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయిస్తున్న రైతులు

మడకశిర గ్రామీణం, గుడిబండ, న్యూస్‌టుడే : ఒకప్పుడు రైతులకు ఎంతో సౌకర్యంగా ఉన్న రాష్ట్ర పట్టు పురుగుల చాకీ కేంద్రాలకు ఆలనాపాలనా కరవైంది. 13 ఏళ్లు కావస్తున్నా వాటిని పట్టించుకోకపోవడంతో భవనాలు శిథిలావస్థకు చేరాయి. ఫలితంగా మల్బరీ రైతులు చాకీ పురుగుల కోసం ప్రైవేట్ కేంద్రాలను ఆశ్రయిస్తూ రూ. వేలు ఖర్చు చేసుకుంటున్నారు.

● నియోజకవర్గంలో గుడిబండ మండలం జమ్మలబండ, మడకశిర మండలం అగ్రంపల్లి, తడకలపల్లి వద్ద చాకీ కేంద్రాలున్నాయి. ఆయా కేంద్రాల ద్వారా గతంలో పట్టుగుడ్లు, చాకీ పురుగులు తక్కువ ధరకు అందిస్తుండేవారు. దీంతో రైతులకు ఎంతో సౌకర్యంగా ఉండేది.

అగ్రంపల్లిలో చాకీ కేంద్రం దుస్థితి

అంతా కర్ణాటక కేంద్రాలపైనే చూపు

స్థానికంగా ప్రభుత్వ చాకీ కేంద్రాలు మూతపడటంతో రైతులు కర్ణాటక చాకీ కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. మడకశిర నియోజకవర్గంలోని రొళ్ల,అగళి,గుడిబండ, అమరాపురం, మడకశిర మండలాల్లో మల్బరీ సాగు అధికంగా ఉంది. దాదాపు 10వేల మంది రైతులు పట్టుగూళ్లను పండిస్తున్నారు. గతంలో గుడ్లు తెచ్చి చాకీ కట్టి పట్టుపురుగులు పెంచేవారు. ప్రస్తుతం రెండో దశ లేచిన వంద గుడ్ల చాకీ పురుగులను రూ.5వేల నుంచి 5,500లకు ప్రైవేట్ చాకీ కేంద్రాల ద్వారా కొనుగోలుచేస్తున్నారు. అదే ప్రభుత్వ పట్టుపురుగుల చాకీ కేంద్రాల్లో అయితే వంద గుడ్ల చాకీ పురుగులకు రూ. 3వేల లోపే ఉండేదని రైతులు అంటున్నారు. రైతుల డిమాండును గుర్తించిన ప్రైవేట్ చాకీ కేంద్రాల నిర్వాహకులు చాకీ పురుగుల ధరలను విపరీతంగా పెంచేశారు. పట్టు గూళ్ల ద్వారా వచ్చిన డబ్బులో సగం పురుగుల కొనుగోలుకే సరిపోతోందని రైతులు వాపోతున్నారు.

● త్వరలోనే జమ్మలబండ చాకీ కేంద్రం పునఃప్రారంభిస్తున్నాని సరికల్చర్ ఏడీ హనుమంతరాయ పేర్కొన్నారు. ప్రస్తుతం 4 ఎకరాల్లో మల్బరీతోట పెంచేందుకు సిద్ధం చేస్తున్నామన్నారు. అగ్రంపల్లి కేంద్రం ప్రారంభించే విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

పునఃప్రారంభిస్తేనే ప్రయోజనం

ప్రభుత్వ చాకీ కేంద్రాల ద్వారా తక్కువ ధరకే పట్టు గుడ్లు, చాకీ పురుగులు అందుబాటులో ఉండేవి. గతంలో ఈ కేంద్రాల ద్వారా వంద గుడ్ల చాకీ పురుగులకు రూ. 2500ల వరకు తీసుకునేవారు. ప్రస్తుతం బయట కొనాలంటే వందగుడ్ల చాకీ పురుగులకు రూ.6వేలు వెచ్చించాలి. పట్టు పురుగుల పెంపకం కూడా ఖర్చులతో కూడుకుంది. ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఉంది.

- వేమారెడ్డి, మల్బరీ రైతు, పాపసానిపల్లి

ముగిసిన అంతర్ కళాశాలల క్రీడాపోటీలు

ఖోఖోలో విజేతగా నిలిచి ట్రోఫీ అందుకుంటున్న ఎస్ఎస్‌జీఎస్ డిగ్రీ విద్యార్థులు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లులోని శంకరానంద గిరి స్వామి డిగ్రీ కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న ఎస్కేయూ అంతర్ కళాశాల గ్రూప్-సి క్రీడా పోటీలు శుక్రవారం సాయంత్రం ముగిశాయి. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్కేయూ క్రీడా బోర్డు కార్యదర్శి జెస్సీ విజేతలకు ట్రోఫీలు అందజేసి మాట్లాడారు. యువత చదువుతో పాటు ఆటలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పీడీ బాష, అధ్యాపకులు పాల్గొన్నారు.

విజేతలు వీరే.. ఖోఖోలో గుంతకల్లు ఎస్ఎస్‌జీఎస్ డిగ్రీ కళాశాల, ఫుట్‌బాల్, సెపక్‌తక్రాలో పుట్టపర్తి మంగళకర్, హ్యాండ్‌బాల్‌లో రాయదుర్గం, రగ్బీలో ఎస్కేయూ జట్టు.

రన్నర్స్.. ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఖోఖో), అనంతపురం ఆర్ట్స్ కళాశాల (ఫుట్‌బాల్, హ్యాండ్‌బాల్), ఎస్ఎస్‌బీఎన్ కళాశాల, అనంతపురం (రగ్బీ), గుంతకల్లు ఎస్‌కేపీ డిగ్రీ కళాశాల (సెపక్ తక్రా) జట్టు.

ఐఎంఏ నూతన కార్యవర్గం ఎన్నిక

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: అనంతపురం జిల్లా ఐఎంఏ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆ సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా డాక్టర్ నిరంజన్‌రెడ్డి, డాక్టర్ విజయ్‌కుమార్, కోశాధికారిగా డాక్టర్ అంజని కుమార్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, చంద్రమోహన్, సుప్రజారావు ఎంపికయ్యారు. డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ కొండయ్య ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. అధ్యక్ష పదవి మినహా అన్ని పదవులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్ష పదవికి నిరంజన్‌రెడ్డి, సీనియర్ డాక్టర్ విజయ్‌కుమార్ పోటీ పడ్డారు. చివరికి విజయ్‌కుమార్ పోటీ నుంచి వైదొలగడంతో నిరంజన్‌రెడ్డి ఎన్నికయ్యారు. శుక్రవారం

ఎంపికైన ఐఎంఏ జిల్లా కార్యవర్గం

ఐఎంఏ హాల్‌లో నూతన కార్యవర్గం సభ్యులు సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. సామాజిక దృక్పథంతో పనిచేస్తామని, గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

హాకీ సంఘం శత వసంతోత్సవం

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: ఇండియన్ హాకీ సంఘం ఆవిర్భవించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం జిల్లా హాకీ సంఘం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాలలో సీనియర్ క్రీడాకారులకు సత్కారం, జిల్లాలో హాకీ అభివృద్ధికి విశేష కృషి చేసిన వారిని అభినందించారు. హాకీలో జాతీయ స్థాయిలో ఆడి ఉమ్మడి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తెచ్చిన సీనియర్లు రామకృష్ణ, బాజాహుస్సేన్, చక్రధర్, జగన్, అసదుల్లా, దుర్గాప్రసాద్, మోహన్, కుమార్, శ్రీనివాసరెడ్డి, బాబా, సూర్యప్రకాశ్‌లను ఘనంగా సత్కరించారు. జిల్లా హాకీ సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్, సంయుక్త కార్యదర్శి అక్రం బాష, ఈసీ సభ్యులు వెంకటేష్, శివారెడ్డిలు వారిని సన్మానించారు. దేశ హాకీ క్రీడా చరిత్రలో వందేళ్లు పూర్తి చేసుకున్న సంఘంగా హాకీ ఇండియా ఎంతో మంది జీవితాల్లో వెలుగు నింపిందని తెలిపారు. ఇలాంటి సంఘానికి అనుబంధంగా పనిచేసి జిల్లాలో హాకీ అభివృద్ధి చేశామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో అనంతపురం ఆర్ట్స్ కళాశాల జట్టు విజేతగా, కళ్యాణదుర్గం జట్టు రెండోస్థానం సాధించింది. బాలికల విభాగంలో కళ్యాణదుర్గం జట్టు మొదటిస్థానంలో, గుడ్ చిల్డ్రన్ ఉన్నత పాఠశాల జట్టు రెండోస్థానం సాధించింది. అనంతరం విజేతలకు ట్రోఫీలు అందజేశారు.

హాకీ క్రీడాకారులకు సత్కారం

స్వచ్ఛతలో ఎక్కడా లోపం కనిపించకూడదు

మాట్లాడుతున్న స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్

పుట్టపర్తి, న్యూస్‌టుడే: సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో పుట్టపర్తి పట్టణం, పరిసరాల్లో స్వచ్ఛతలో ఎక్కడా లోపం కనిపించకూడదని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ తెలిపారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జయంతి ఉత్సవాల్లో చేపట్టే పారిశుద్ధ్య కార్యక్రమాలపై కలెక్టరు శ్యామ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు ఉత్సవాలకు ప్రణాళికబద్ధమైన ఏర్పాట్లలో పారిశుద్ధ్యం, మౌలిక వసతుల కల్పన చర్యలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. తర్వాత ఛైర్మన్ మాట్లాడుతూ బాబా జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. ఉత్సవాలకు ప్రముఖులతోపాటు దేశ, విదేశాల నుంచి భక్తులు వస్తారని, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వచ్ఛత ఏర్పాట్లు ఉండాలన్నారు. మున్సిపాలిటీకి అదనంగా పది వాహనాలను, 250 తాత్కాలిక టాయిలెట్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ రాష్ట్ర నోడల్ అధికారి టి.ప్రభాకర్, ఆర్డీఓ సువర్ణ, మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్, పబ్లిక్ హెల్త్ అధికారి నరసింహ, డీపీఓ సమత, వివిధశాఖల జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, సత్యసాయి ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

మాదిరి రైలు ప్రమాదం

తిమ్మనచెర్ల రైల్వేస్టేషన్‌లో మాక్‌డ్రిల్

బోగీ నుంచి ప్రయాణికులను కాపాడటంలో నిమగ్నమైన సిబ్బంది, పరిశీలిస్తున్న డీఆర్ఎం చంద్రశేఖర్‌గుప్తా

గుంతకల్లు, న్యూస్‌టుడే: రైలు ప్రమాదాలు జరిగినప్పుడు సిబ్బంది ఎలా స్పందించాలో అవగాహన కల్పించడానికి శుక్రవారం తిమ్మనచెర్ల రైల్వేస్టేషన్‌లో మాక్‌డ్రిల్ (మాదిరి రైలు ప్రమాదం) నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా మాట్లాడుతూ ప్రయాణికుల ప్రాణాలు కాపాడటం, క్షతగాత్రులకు చికిత్స అందించడం తదితరాలపై శిక్షణ ఇవ్వడమే ఈ ప్రదర్శన ఉద్దేశమన్నారు. ఘటనా స్థలికి బ్రేక్‌డౌన్ సిబ్బంది వేగంగా చేరుకోవాల్సి ఉంటుందన్నారు. సిబ్బంది నిజమైన ప్రమాదంలా భావించి విధులు నిర్వర్తించేలా చేశామన్నారు. రైల్వేలోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది మాక్‌డ్రిల్‌లో భాగమయ్యేలా చేయడంతో విజయవంతమైందన్నారు.

బోగి వద్దకు పరుగులు

ప్రమాదం జరిగిన వెంటనే అధికారులు రైల్వేస్టేషన్, డీఆర్ఎం కార్యాలయం, డీజిల్ షెడ్లలోని సైరన్‌లు మోగించారు. బ్రేక్‌డౌన్ సిబ్బంది హుటాహుటిన రైల్వే జంక్షన్ చేరుకుని ప్రత్యేక రైలులో తిమ్మనచెర్ల రైల్వే స్టేషన్ చేరుకున్నారు. అక్కడ ప్రమాదానికి గురైన బోగీ, అందులో ప్రయాణికులను కాపాడటానికి పరుగులు తీశారు. వారికి ఎత్తుకొని బయటకు తెచ్చి, ప్రథమ చికిత్స చేశారు. ఇతర రైళ్ల రాకపోకలకు ఇబ్బంది లేకుండా బోగీని క్రేన్లతో పక్కకు తొలగించడం ఆకట్టుకుంది. మాక్‌డ్రిల్‌ను ఏడీఆర్ఎం సుధాకర్, కోఆర్డినేషన్ శ్రీనివాస్, సీఎంఎస్ వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ డీఓఎం శ్రవణ్‌కుమార్, సీనియర్ డీసీఎం మనోజ్ తదితరులు పర్యవేక్షించారు.

రెవెన్యూ ఉద్యోగుల క్రికెట్ పోటీల్లో అనంతపురం జయభేరి

అనంతపురం, విశాఖ జట్ల సారథులతో జేసీ శివనారాయణ శర్మ

పౌరాణిక నాటక ప్రదర్శన

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి రెవెన్యూ ఉద్యోగుల క్రికెట్ పోటీల్లో అనంతపురం జట్టు విజయఢంకా మోగించింది. అనంతపురం క్రికెట్ మైదానంలో శుక్రవారం జరిగిన పోటీలో ఆతిథ్య జట్టు విశాఖ జట్టుపై ఐదు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన విశాఖ జట్టు 18.4 ఓవర్లలో సరిగ్గా 100 పరుగులకు ఆలౌటైంది. బ్యాటర్లు ఆకాశ్ (29), శ్రావణ్‌కుమార్ (20)లు ఓ మోస్తరుగా రాణించారు. అనంతరం బ్యాటింగ్ చేసిన అనంతపురం జట్టు సంయుక్త కలెక్టర్ శివనారాయణశర్మ (22), ఓబులేసు (32) బ్యాటింగ్ నైపుణ్యంతో 16.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఈ విజయంతో అనంతపురం జట్టు పాయింట్ల పట్టికలో ముందంజలో ఉంది. రాత్రి ఆర్డీటీ మైదానంలో జరిగిన పౌరాణిక నాటకాలు అబ్బుర పరిచాయి.

సర్వజన వైద్యశాలలకు వీల్‌ఛైర్ల వితరణ

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: వైకాపా పాలనలో పాలకులు ఆసుపత్రుల అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని అనంతపురం నియోజకవర్గం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. శుక్రవారం అనంతపురంలోని సర్వజన వైద్యశాలలో ఎమ్మెల్యే చేతుల మీదుగా హెచ్‌డీఎస్ సభ్యుడు, మీనాక్షి ఫౌండేషన్ ఛైర్మన్ రవికాంత్ రమణ 50 వీల్‌ఛైర్లను సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్యంకు అందజేశారు. మరోదాత ఆదిత్య మిల్క్ బ్యాంకు పది ఫీడింగ్ యంత్రాలను అందజేశారు. సీఎస్‌ఆర్ నిధులతో ఆసుపత్రిని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. పడకల సామర్థ్యాన్ని 1200కు పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం తెదేపా జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాలు చేయాలని తెలిపారు. భార్య పేరుతో స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేపడుతున్న రవికాంత్ రమణ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. డిప్యూటీ ఆర్ఎంవో డాక్టర్ హేమలత, హెచ్‌డీఎస్ సభ్యుడు గంగారాం, కార్పొరేషన్ డైరెక్టర్లు పి.ఎల్.ఎన్.మూర్తి, లక్ష్మీనరసింహులు, పరమేశ్వరి, శివ, కార్పొరేటర్‌లు బాలాంజినేయులు, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు సరిపూటి రమణ పాల్గొన్నారు.

సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యంకు వీల్‌ఛైర్‌లను అందజేసిన మీనాక్షి ఫౌండేషన్ ఛైర్మన్ రవికాంత్‌రమణ

విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం

బ్రేక్ ఫెయిల్‌తో రోడ్డు అంచున ఆగిన బస్సు

కనగానపల్లి, న్యూస్‌టుడే: బస్సుకు ఏర్పాటు చేసిన సెన్సార్ పని చేయక ఒక్కసారిగా బ్రేక్ ఫెయిల్ కావడంతో వాహనం అదుపు తప్పి రోడ్డు అంచుభాగంలో నిలిచిపోయింది. దీంతో విద్యార్థులకు పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటన శ్రీ సత్యసాయి జిల్లా కనగానపల్లి మండలంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. సీఎన్ కోటలో ఇమాక్యులేట్ ప్రైవేటు పాఠశాలకు చెందిన బస్సు విద్యార్థులను ఎక్కించుకుని తగరకుంట వైపు వెళుతున్న సమయంలో సెన్సార్ పని చేయకపోవడంతో ఉన్నఫళంగా బ్రేక్ ఫెయిల్ అయింది. వాహన చోదకుడు దిక్కుతోచని స్థితిలో రోడ్డుకు ఆనుకొని ఉన్న రాయిని ఢీ కొట్టించాడు.

ప్రమాద స్థలం నుంచి పిల్లలను తీసుకెళుతున్న తల్లిదండ్రులు

వాహనం అదుపుతప్పి రోడ్డు అంచున నిలిచిపోయింది. బస్సులో ఉన్న 60 మంది విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం చోటుచేసుకోకపోవడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే తల్లిదండ్రులు ప్రమాద స్థలానికి చేరుకొని సమీప గ్రామాలకు చెందిన కొంత మంది పిల్లలను ఇంటికి తీసుకెళ్లారు. మిగిలిన వారిని మరొక బస్సులో ఎక్కించి వారి గమ్యానికి చేర్చారు.

EENADU Classifieds

EDUCATION

DMLT 2 సం||ల కోర్సుకు అడ్మిషన్లు జరుగుచున్నవి. కొన్ని సీట్లు మాత్రమే కలవు. Q: ఇంటర్ (ఏ గ్రూపైన) SEEDS కాలేజ్, కమలానగర్, ATP. 9440255034

REAL ESTATE

హిందూపురంలో అద్భుతంగా డెవలప్ చేసిన KVR రియాల్టీ ప్రాజెక్ట్స్‌లో ప్లాట్లు & 37 లక్షలకే డబుల్‌బెడ్ రూమ్ హౌసెస్ కలవు. సంప్ర: 6281824204.

TO LET

COMMERCIAL

ATP టౌన్, గుత్తి రోడ్డు నందు ఉమా గోడౌన్ ఎదురుగా 25x100, 20x100 సైజు గల కోళ్ళఫారములు బాడుగకు ఇవ్వబడును. సంప్ర: 9440093337.

JOBS

Required Sales exicutives for Tanishq Jewellery Store, Inter Pass with Retail Experieance. Tanishq Jewellery, R.F. Road, ATP. 9441719143.

Urgent Civil Site Supervisors Required with or without Experience. Location Karnataka. Contact: 9347083151.

ATP టౌన్ శ్రీనగర్ కాలనీ, 80 Fts రోడ్, అయ్యప్ప స్వామి టెంపుల్ దగ్గర ఉన్న దరూర్ లైఫ్ స్టూడియో (జిమ్ సెంటర్/ స్విమ్మింగ్ అకాడమీ) నందు సూపర్‌వైజర్స్/ రిసెప్షనిస్ట్/ క్లీనర్స్/ సెక్యూరిటీ స్టాఫ్‌గా పనిచేయడానికి ఆసక్తి కల్గినవారు సంప్రదించండి. ✆ 9381625959, 7013173562.

అనంతపురం శ్రీ Sreekara Hospital, నవోదయకాలనీ నందు పనిచేయుటకు ANM, GNM, B.Sc., Nursing, ఆయాలు పనిచేయుటకు కావాలి. అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను. ✆ 9440923289.

FACULTY/ TEACHERS

Wanted Experienced Female Staff for Science and English Subject (3 to 5 Classes) to Work in Blossoms School, Aravinda Nagar, ATP. Mob: 9030777676.

HUMAN RESOURCES

Job: IT Recruiter (night shift) - 4 Openings - Interview timings: 10AM to 2:00 PM. Cab dropping facility for female employees. Ph: 9951993996. Location: Anantapur. Walk-in: Nov 9, 2025.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రైతు ప్రాణం తీసిన రుణం

రంగప్ప

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని చాపిరి గ్రామానికి చెందిన రంగప్ప (43) విషద్రావకం తాగి బలవన్మరణానికి పాల్పడ్డారు. పోలీసుల కథనం మేరకు.. గొర్రెల పోషణ, వ్యవసాయానికి దాదాపుగా రూ.15 లక్షలు అప్పు చేశారు. వాటిని ఎలా తీర్చాలోనని మనస్తాపం చెంది గురువారం అక్కమాంబ కొండ వద్ద చేరుకుని విషద్రావకం తాగాడు. దుర్వాసన రావడంతో అటుగా వెళ్తున్న వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఏఎస్ఐ రాజేంద్రప్రసాద్ సిబ్బందితో ఘటనా స్థలికి చేరుకున్నారు. శవాన్ని పంచనామా నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించి పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య రాధమ్మ, కుమారులు భరత్, అశోక్, గాయత్రి ఉన్నారు.

కుటుంబకలహాలతో బలవన్మరణం

కిరణ్

పెనుకొండ, న్యూస్‌టుడే : కుటుంబ కలహాలతో కారణంగా కిరణ్(28) అనే యువకుడు ఇంట్లో ఉరేసుకొని గురువారం రాత్రి 3.30 గంటల సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల మేరకు పెనుకొండలోని ఎగువగడ్డకు చెందిన కిరణ్ 2022లో కళ్యాణదుర్గం మండలంలోని కోడిపల్లికి చెందిన సంధ్యతో వివాహం జరిగింది. మొదట్లో నెలరోజుల పాటు బెంగళూరులో నివాసం ఉండేవారు. అనతంరం పెనుకొండలో నివాసం ఉండేవారు. వివాహం జరిగి 3 ఏళ్లు అవుతున్నా సంతానం లేకపోవడంతో మనస్పర్థలు పెరిగి, భార్యాభర్తలు విడాకుల వరకు వెళ్లారు. దీనికి సంబంధించి కోర్టులో కేసు నడుస్తోంది. ఈక్రమంలోనే కిరణ్(28) ఇంట్లో ఉరేసుకొని మృతిచెందాడు. మృతుడి తండ్రి నాగరాజు ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

యువకుడి విషాదాంతం

విజయ్‌రాజు

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: త్వరలో కుమారుడికి పెళ్లి చేయాలని తల్లిదండ్రులు ఆశపడ్డారు. అంతలోనే అతడిని ప్రమాదం రూపంలో మృత్యువు దూరం చేసింది. ఈ విషాద ఘటన డోన్ జాతీయ రహదారిలోని ఓ దాబా సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాలు.. గుత్తి మండలం బేతాపల్లి వాసులు రామంజినమ్మ, బోయగడ్డ చిట్టిబాబు దంపతుల కుమారుడు విజయ్‌రాజ్(25). ఆయన వ్యక్తిగత పనిపై శుక్రవారం గుత్తి నుంచి డోన్‌కు ద్విచక్ర వాహనంపై వెళ్లారు. పని ముగించుకొని తిరిగి వస్తుండగా దాబా సమీపంలోని సర్వీసు రోడ్డు వద్ద లారీ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు డోన్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు. గుత్తిలోని ఆర్టీసీ ప్రాంగణంలో ఓ దుకాణంలో విజయ్‌రాజ్ పనిచేస్తూ కుంటుబానికి ఆసరాగా ఉండేవాడు. కొడుకు మరణంతో ఆ తల్లిదండ్రులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

జనసేన కార్యకర్తపై వేటకొడవలితో దాడి

● తలకు 24 కుట్లు ● వైకాపా నాయకుడి దుశ్చర్య

చికిత్స పొందుతున్న హరీష్

శింగనమల (బుక్కరాయసముద్రం), న్యూస్‌టుడే: అనంతపురం జిల్లా శింగనమల మండలం పెద్దమట్లగొంది గ్రామంలో జనసేన కార్యకర్త హరీష్‌పై, అదే గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు సుధాకర్ తన కుటుంబ సభ్యులతో కలసి శుక్రవారం వేటకొడవలితో దాడిచేసి తీవ్రంగా గాయపరిచాడు. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. హరీష్ కొన్నేళ్లుగా జనసేనలో క్రియాశీలకంగా ఉంటున్నాడు. దీన్ని ఓర్వలేని సుధాకర్ అతడిపై కక్ష పెంచుకుని, పొలం వద్ద భూతగాదా సృష్టించాడు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో సుధాకర్ నుంచి వేధింపులు ఎక్కువ కావడంతో హరీష్ గ్రామం వదిలి అనంతపురం పట్టణంలో నివాసం ఉంటున్నాడు. అయినా సుధాకర్ కుటుంబం తరచు హరీష్ కుటుంబ సభ్యులతో గొడవపడుతూ ఉండేవారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం సుధాకర్, కుటుంబ సభ్యులు హరీష్ అక్క ధనలక్ష్మితో గొడవకు దిగారు. ధనలక్ష్మి తమ్ముడు హరీష్‌కు ఫోన్‌చేసి విషయం చెప్పడంతో అతడు గ్రామానికి వచ్చాడు. ఇదే అదనుగా సుధాకర్, అతడి భార్య, కుమారుడు అభిషేక్ కలిసి హరీష్‌పై వేటకొడవలి, కర్రలతో దాడి చేయడంతో తలకు బలమైన గాయమైంది. బాధితుడిని చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించగా, వైద్యులు గాయానికి 24 కుట్లు వేశారు. హరీష్‌ను జనసేన నాయకులు చంద్రశేఖర్, ప్రవీణ్ పరామర్శించి ధైర్యం చెప్పారు. దాడికి పాల్పడిన వైకాపా నాయకుడు సుధాకర్‌పై పోలీసులు కఠినచర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. శింగనమల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎంపీడీవోపై దౌర్జన్య ఘటనలో

వైకాపా నాయకుడికి రిమాండ్

మడకశిర: రొళ్ల మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో నాగేశ్వర శాస్త్రిపై దాడి చేసిన మాజీ ఎంపీపీ కవిత భర్త, వైకాపా నాయకుడు విజయరంగేగౌడ్‌పై కేసు నమోదైంది. శుక్రవారం ఉదయం స్థానిక కోర్టులో జడ్జి ముందు హాజరు పరచగా 14రోజులు రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు. దీంతో ప్రభుత్వ ఉద్యోగ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

డబ్బులు కట్టాలంటూ వేధిస్తున్నారు

యువకుడి సెల్ఫీ వీడియో వైరల్

బాధితుడు చంద్రశేఖర్‌రెడ్డి

ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే: ఆఫ్రికాలోని ఘనా దేశంలో ఉన్న జీఎంఆర్ ఇండస్ట్రీస్ యాజమాన్యం ముత్యాలరెడ్డి, ఆయన కుమారుడు కౌశిక్‌రెడ్డి తనను డబ్బు కట్టాలంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని శ్రీసత్యసాయి జిల్లా ఓబులదేవరచెరువు మండలం వనుకువారిపల్లికి చెందిన శివారెడ్డి కుమారుడు చంద్రశేఖర్‌రెడ్డి ఆరోపించారు. తనను సొంతూరుకు పంపకుండా వేధిస్తున్నారని అతడు సామాజిక మాధ్యమాల్లో ఓ వీడియో విడుదల చేశారు. వీడియోలో బాధితుడు తెలిపిన మేరకు వివరాలిలా.. గతేడాది పశ్చిమ ఆఫ్రికాలోని ఘనా దేశంలో ఉన్న జీఎంఆర్ ఇండస్ట్రీస్‌లో సేల్స్ మేనేజర్‌గా చేరాను. ఇక్కడి మార్కెట్‌లో దొంగలు దాడి చేసి నా వద్ద నుంచి డబ్బులు లాక్కెళ్లారు. యాజమాన్యం డబ్బు కట్టాలని చెప్పడంతో రూ.5 లక్షలు చెల్లించాను. ప్రస్తుతం అనారోగ్యంతో చాలా ఇబ్బంది పడుతున్నాను. నన్ను ఇండియాకు తిరిగి పంపాలని పరిశ్రమ యాజమాన్యాన్ని కోరుతున్నా పట్టించుకోవడం లేదు. ఇక నాకు ఆత్మహత్యే శరణ్యం' అని చంద్రశేఖర్‌రెడ్డి వాపోయారు.

భర్తతో గొడవ.. వివాహిత ఆత్మహత్య

కమలానగర్, న్యూస్‌టుడే : అనంతపురం నగరంలో ఓ ఇంటిలో స్వర్ణలత అనే వివాహిత ఆత్మహత్య చేసుకుంది. బుడ్డప్ప నగర్‌లో నివాసం ఉంటున్న స్వర్ణలత, రవి దంపతులు. వీరికి మూడేళ్ల క్రితం వివాహమైంది. ప్రస్తుతం వీరికి 16 నెలల పాప ఉంది. రవి ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. కొన్ని నెలలుగా వీరి మధ్య మనస్పర్థలు రావడంతో తరచూ గొడవ పడేవారు. శుక్రవారం స్వర్ణలతకు ఫోన్ కాల్ రావడంతో ఈ విషయంపై ఇద్దరి మధ్య మరోసారి గొడవ తలెత్తింది. మనస్తాపంతో స్వర్ణలత సాయంత్రం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

విద్యుదాఘాతంతో వృద్ధుడి మృతి

యల్లనూరు (పుట్లూరు), న్యూస్‌టుడే: యల్లనూరు మండలం బుక్కాపురంలో విద్యుదాఘాతంతో వృద్ధుడు మృతి చెందినట్లు ఎస్సై రామాంజనేయ రెడ్డి తెలిపారు. బుక్కాపురం గ్రామానికి చెందిన సుబ్బరాయుడు(63) తన ఇంటి ముందున్న చెట్టు కొమ్మలు నరుకుతుండగా, విద్యుత్తు తీగలకు తగిలి విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మరణించారు. మేడి చెట్టు ఏపుగా పెరగడంతో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతోందని ఆయన కొడవలితో కొమ్మలు నరికారు. మృతుడికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన భార్య రమణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు.

(c) eenadu

సమావేశంలో సభ్యుల భర్తలదే హవా

✧ నిధులివ్వలేదని ఎంపీటీసీల నిరసన

గుమ్మఘట్ట, న్యూస్‌టుడే: మండలంలో శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో సభ్యుల కంటే వారి భర్తలు, బంధువులదే హవా కొనసాగింది. 10 గంటలకు ప్రారంభం కావాల్సిన సమావేశం 12కు మొదలైంది. మండల పరిషత్ నిధులను కేటాయించలేదని, ఎంపీపీ భవానిపై ఎంపీటీసీలు అసహనం వ్యక్తం చేశారు. తమ గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదంటూ, హాజరు రిజస్టర్‌లో సంతకాలు చేయకుండా నిరసన తెలియజేశారు. సమావేశంలో సభ్యులతో పాటు నిబంధనలకు విరుద్ధంగా వారి కుటుంబసభ్యులు పాల్గొని సభలో గందరగోళం సృష్టించారు. ఎంపీడీఓ జయరాములు కలగచేసుకుని గ్రామాలకు మండల గ్రాంటును ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వటంతో సమావేశం ముందుకు సాగింది. ఎంఈఓ1 సోమనాథ, కలుగోడు ఎంపీటీసీ ఓబుళకాంతమ్మ, కేపీ దొడ్డి సర్పంచి రమేష్, ఎంపీపీ భవాని, పశువైద్యులు నవీన్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రణీత, వ్యవసాయ ఏఏఓ అంజి, ఏపీఓ సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు సాగునీరందించాలని సీపీఐ డిమాండ్

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: రోజురోజుకూ సంక్షోభంలో కూరుకుపోతున్న వ్యవసాయ రంగాన్ని గట్టెక్కించేందుకు జిల్లాకు సాగు నీరందించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జగదీశ్ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ.. ఉద్యాన పంటలకు మార్కెట్ సదుపాయాన్ని కల్పించి, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పాలని, వలసల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, కార్గవర్గ సభ్యులు నాగార్జున, గోపాల్, రాజేశ్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొట్రేశ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు హనుమంతరాయుడు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా గజగౌరీదేవి రథోత్సవం

ఉంతకల్లులో అమ్మవారి రథోత్సవంలో భక్తులు

బొమ్మనహాళ్, విడపనకల్లు, న్యూస్‌టుడే : బొమ్మనహాళ్, విడపనకల్లు మండలాల్లోని వివిధ గ్రామాల్లో శుక్రవారం గజగౌరీదేవి రథోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఉద్దేహాళ్, ఉంతకల్లు, నేమకల్లు, లింగదహాళ్, శ్రీధరఘట్ట, చంద్రగిరి తదితర గ్రామాల్లో రథోత్సవాలను నిర్వహించారు. అమ్మవారికి విశేష పూజలు చేశారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఎస్సై నబిరసూల్, పీఎస్సై నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

దుర్గాభవానికి ప్రత్యేక పూజలు

ఉరవకొండ: దుర్గాభవాని అమ్మవారి విగ్రహం

ఉరవకొండ: పట్టణంలోని దుర్గాభవాని అమ్మవారి ఆలయంలో కార్తిక మాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. వేకువ జామున నుంచే అమ్మవారి మూల విరాట్‌కు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

జాతీయస్థాయి విజ్ఞాన పోటీలో విద్యార్థిని ప్రతిభ

శాస్త్రవేత్తల నుంచి ప్రశంసా పత్రాలు అందుకొంటున్న విద్యార్థులు, తదితరులు

కణేకల్లు, న్యూస్‌టుడే : జాతీయస్థాయి విజ్ఞాన పోటీల్లో కణేకల్లు మండలం హనకహాళ్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని గీతారెడ్డి ప్రతిభ చాటింది. 'అంతరిక్ష శాస్త్రం ప్రపంచస్థాయి అధ్యయనం' అంశంపై శుక్రవారం దిల్లీలో జరిగిన పెయింటింగ్ పోటీల్లో సత్తా చాటింది. ప్రథమ స్థానంలో నిలిచి రష్యా శాస్త్రవేత్త చేతుల మీదుగా బహుమతి, ప్రశంసా పత్రం అందుకుంది. విద్యార్థినికి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అభినందనలు తెలిపారు. పాఠశాల హెచ్‌ఎం.వేణుగోపాల్, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలు చేపడతాం

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీ

రాయదుర్గం, న్యూస్‌టుడే: విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రామ్మోహన్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల సమస్యలపై ఐదు రోజుల పాటు చేపట్టిన 500ల కి.మీ జీపు యాత్ర ముగింపు సభ శుక్రవారం రాయదుర్గంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో పట్టణంలో ర్యాలీ చేపట్టారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ మాట్లాడుతూ.. సంక్షేమ వసతి గృహాలను అన్ని విధాలా అభివృద్ధి చేయాలని కోరారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు తరిమెల గిరి, జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు శివ, భీమేష్, అరుణ్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

EENADU
Classifieds

EDUCATION

DMLT 2 సం||ల కోర్సుకు అడ్మిషన్లు జరుగుచున్నవి. కొన్ని సీట్లు మాత్రమే కలవు. Q: ఇంటర్ (ఏ గ్రూపైన) SEEDS కాలేజ్, కమలానగర్, ATP. 9440255034

REAL ESTATE

హిందూపురంలో అద్భుతంగా డెవలప్ చేసిన KVR రియాల్టీ ప్రాజెక్ట్‌లో ప్లాట్లు & 37 లక్షలకే డబుల్‌బెడ్ రూమ్ హౌసెస్ కలవు. సంప్ర: 6281824204.

TO LET

COMMERCIAL

ATP టౌన్, గుత్తి రోడ్డు నందు ఉమా గోడౌన్ ఎదురుగా 25x100, 20x100 సైజు గల కోళ్ళఫారములు బాడుగకు ఇవ్వబడును. సంప్ర: 9440093337.

JOBS

Required Sales exicutives for Tanishq Jewellery Store, Inter Pass with Retail Experieance. Tanishq Jewellery, R.F. Road, ATP. 9441719143.

Urgent Civil Site Supervisors Required with or without Experience. Location Karnataka. Contact: 9347083151.

ATP టౌన్ శ్రీనగర్ కాలనీ, 80 Fts రోడ్, అయ్యప్ప స్వామి టెంపుల్ దగ్గర ఉన్న దరూర్ లైఫ్ స్టూడియో (జిమ్ సెంటర్/ స్విమ్మింగ్ అకాడమీ) నందు సూపర్‌వైజర్స్/ రిసెప్షనిస్ట్/ క్లీనర్స్/ సెక్యూరిటీ స్టాఫ్‌గా పనిచేయడానికి ఆసక్తి కల్గినవారు సంప్రదించండి. ✆ 9381625959, 7013173562.

అనంతపురం శ్రీ Sreekara Hospital, నవోదయకాలనీ నందు పనిచేయుటకు ANM, GNM, B.Sc., Nursing, ఆయాలు పనిచేయుటకు కావాలి. అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను. ✆ 9440923289.

FACULTY/ TEACHERS

Wanted Experienced Female Staff for Science and English Subject (3 to 5 Classes) to Work in Blossoms School, Aravinda Nagar, ATP. Mob: 9030777676.

HUMAN RESOURCES

Job: IT Recruiter (night shift) - 4 Openings - Interview timings: 10AM to 2:00 PM. Cab dropping facility for female employees. Ph: 9951993996. Location: Anantapur. Walk-in: Nov 9, 2025.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

జనసేన కార్యకర్తపై వేటకొడవలితో దాడి

● తలకు 24 కుట్లు ● వైకాపా నాయకుడి దుశ్చర్య

చికిత్స పొందుతున్న హరీష్

శింగనమల (బుక్కరాయసముద్రం), న్యూస్‌టుడే: అనంతపురం జిల్లా శింగనమల మండలం పెద్దమట్లగొంది గ్రామంలో జనసేన కార్యకర్త హరీష్‌పై, అదే గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు సుధాకర్ తన కుటుంబ సభ్యులతో కలసి శుక్రవారం వేటకొడవలితో దాడిచేసి తీవ్రంగా గాయపరిచాడు. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. హరీష్ కొన్నేళ్లుగా జనసేనలో క్రియాశీలకంగా ఉంటున్నాడు. దీన్ని ఓర్వలేని సుధాకర్ అతడిపై కక్ష పెంచుకుని, పొలం వద్ద భూతగాదా సృష్టించాడు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో సుధాకర్ నుంచి వేధింపులు ఎక్కువ కావడంతో హరీష్ గ్రామం వదిలి అనంతపురం పట్టణంలో నివాసం ఉంటున్నాడు. అయినా సుధాకర్ కుటుంబం తరచు హరీష్ కుటుంబ సభ్యులతో గొడవపడుతూ ఉండేవారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం సుధాకర్, కుటుంబ సభ్యులు హరీష్ అక్క ధనలక్ష్మితో గొడవకు దిగారు. ధనలక్ష్మి తమ్ముడు హరీష్‌కు ఫోన్‌చేసి విషయం చెప్పడంతో అతడు గ్రామానికి వచ్చాడు. ఇదే అదనుగా సుధాకర్, అతడి భార్య, కుమారుడు అభిషేక్ కలిసి హరీష్‌పై వేటకొడవలి, కర్రలతో దాడి చేయడంతో తలకు బలమైన గాయమైంది. బాధితుడిని చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించగా, వైద్యులు గాయానికి 24 కుట్లు వేశారు. హరీష్‌ను జనసేన నాయకులు చంద్రశేఖర్, ప్రవీణ్ పరామర్శించి ధైర్యం చెప్పారు. దాడికి పాల్పడిన వైకాపా నాయకుడు సుధాకర్‌పై పోలీసులు కఠినచర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. శింగనమల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రాయితీల సద్వినియోగంతో పట్టుపరిశ్రమను అభివృద్ధి చేద్దాం

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకొంటూ పట్టు పరిశ్రమను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు మనమందరం కృషి చేద్దామని ఆ శాఖ ఏడీ విజయ్‌కుమార్, ఉద్యాన శాఖ అధికారి కృష్ణతేజ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పట్టుపరిశ్రమ శాఖ కార్యాలయ ఆవరణలో యాంత్రీకరణ పరికరాల ప్రదర్శన చేపట్టారు. వాటి వినియోగాలను ప్రయోగాత్మకంగా వివరించారు. ఏవైనా సందేహాలు ఉంటే అధికారులతో నివృత్తి చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌వోలు కుసుమకుమారి, అరుణ, రేణుక, టెక్నికల్ అధికారులు బాలకృష్ణ, బసవరాజు, టెక్నికల్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

ఆహార భద్రత శాఖ ఏఎఫ్‌సీగా దేవరాజ్

అరవిందనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: ఉమ్మడి అనంతపురం జిల్లా ఆహార భద్రత నాణ్యత ప్రమాణాలు అమలు శాఖ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలరుగా దేవరాజ్ నియమితులయ్యారు. ఈయన ప్రస్తుతం గుంటూరు జిల్లా బాపట్లలో విధులు నిర్వర్తిస్తున్నారు. అంతకు ముందు ఇక్కడ ఏ ఎఫ్‌సీ విధులు నిర్వర్తిస్తున్న కల్యాణ చక్రవర్తి గత జూన్‌లో విశాఖపట్టణానికి బదిలీ అయ్యారు. అప్పటి నుంచి చిత్తూరు జిల్లా ఏఎఫ్‌సీ శ్రీనివాసులు జిల్లా ఇన్‌ఛార్జి ఏఎఫ్‌సీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ శాఖలో గెజిటెడ్ ఆహార భద్రత తనిఖీ అధికారులు ఐదుగురికి అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలరుగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర కంట్రోలరు ఉత్తర్వులు జారీ చేశారు.

ఎంపీడీవోపై దౌర్జన్య ఘటనలో వైకాపా నాయకుడికి రిమాండ్

మడకశిర: రొళ్ల మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో నాగేశ్వర శాస్త్రిపై దాడి చేసిన మాజీ ఎంపీపీ కవిత భర్త, వైకాపా నాయకుడు విజయరంగేగౌడ్‌పై కేసు నమోదైంది. శుక్రవారం ఉదయం స్థానిక కోర్టులో జడ్జి ముందు హాజరు పరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు. దీంతో ప్రభుత్వ ఉద్యోగ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

యువకుడి విషాదాంతం

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: త్వరలో కుమారుడికి పెళ్లి చేయాలని తల్లిదండ్రులు ఆశపడ్డారు. అంతలోనే అతడిని ప్రమాదం రూపంలో మృత్యువు దూరం చేసింది. ఈ విషాద ఘటన డోన్ జాతీయ రహదారిలోని ఓ దాబా సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాలు.. గుత్తి మండలం బేతాపల్లి వాసులు రామంజినమ్మ, బోయగడ్డ చిట్టిబాబు దంపతుల కుమారుడు విజయ్‌రాజ్(25). ఆయన వ్యక్తిగత పనిపై శుక్రవారం గుత్తి నుంచి డోన్‌కు ద్విచక్ర వాహనంపై వెళ్లారు. పని ముగించుకొని తిరిగి వస్తుండగా దాబా సమీపంలోని సర్వీసు రోడ్డు వద్ద లారీ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు డోన్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు.

రైతు ప్రాణం తీసిన రుణం

రంగప్ప

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని చాపిరి గ్రామానికి చెందిన రంగప్ప (43) విషద్రావకం తాగి బలవన్మరణానికి పాల్పడ్డారు. పోలీసుల కథనం మేరకు.. గొర్రెల పోషణ, వ్యవసాయానికి దాదాపుగా రూ.15 లక్షలు అప్పు చేశారు. వాటిని ఎలా తీర్చాలోనని మనస్తాపం చెంది గురువారం అక్కమాంబ కొండ వద్ద చేరుకుని విషద్రావకం తాగాడు. దుర్వాసన రావడంతో అటుగా వెళ్తున్న వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఏఎస్‌ఐ రాజేంద్రప్రసాద్ సిబ్బందితో ఘటనా స్థలికి చేరుకున్నారు. శవాన్ని పంచనామా నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించి పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య రాధమ్మ, కుమారులు భరత్, అశోక్, గాయత్రి ఉన్నారు.



(c) eenadu

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

మంత్రికి కుమ్మరుల కృతజ్ఞతలు

ఉరవకొండ, న్యూస్‌టుడే: పట్టణ శివారులోని కణేకల్లు రహదారిలో ఉన్న శాలివాహన కాలనీ అభివృద్ధికి మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరుడు పయ్యావుల శ్రీనివాసులు తోడ్పాటును అందిస్తున్నారు. ఇందులో భాగంగా కాలనీకి విద్యుత్తులైన్ వేయించి, వీధిదీపాలు అందుబాటులోకి తెచ్చారు. శుక్రవారం వారంతా కాలనీ ప్రధాన ద్వారం వద్ద తమ చేతి వృత్తితో చేసిన సామగ్రిని ప్రదర్శిస్తూ మంత్రి, ఆయన సోదరుడికి కృతజ్ఞతలు తెలిపారు.

దర్గాహొన్నూరుస్వామి ఉత్సవాలు ప్రారంభం

దర్గాహొన్నూరు(బొమ్మనహాళ్): మండలంలోని దర్గాహొన్నూరులో వెలిసిన దర్గాహొన్నూరు స్వామి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా స్వామికి గంధం పూజలు నిర్వహించారు.

తటాకానికి మంచి రోజులొచ్చేనా..!

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం చెరువు రెండు కొండల మధ్య కొలనుగాను, చెరువులో కొలువైన బాలాంజనేయస్వామి ఆలయం భక్తి పారవశ్యంతో ఆహ్వానం పలుకుతోంది. గత తెదేపా ప్రభుత్వం హయాంలో కోటవీధి నుంచి చెరువుకట్ట మీదుగా ఐదుకల్లు రోడ్డుకు కలుపుతూ సీసీరోడ్డు నిర్మించారు. చెరువులో నీళ్లు నిండితే పట్టణంలోని ఊటబావుల్లోకి నీళ్లు వస్తాయి. పచ్చని వాతావరణం నడుమ ఎంతో ఆహ్లాదాన్ని పంచే ఈ చెరువు ఇటీవల కాలంలో నిరాదరణకు గురవుతోంది.

బలహీనపడుతున్న కట్ట: ఊరు కొండను అనుకుని ఐదుకల్లు రోడ్డు వరకు ఉన్న చెరువు కట్టపై కంపచెట్లు పెరిగిపోవడం, పట్టణంలో కూల్చిన భవనాల వ్యర్థాలను తీసుకొచ్చి కట్ట మీద వేయడంతో చెరువులోకి వ్యర్థాలు చేరుతున్నాయి. చెరువు కట్ట పూడిక తీయక ఏళ్లు గడుస్తుండటంతో బాగా బలహీన పడుతోంది. చెరువులోనూ కంపచెట్లు విస్తారంగా పెరిగిపోయి, చెరువు కుంటగా దర్శనమిస్తోంది. ఆయకట్టు లేకపోవడంపై సంబంధిత శాఖ దృష్టి సారించడం లేదు. సుందరీకరణకు అడుగులు వేస్తే పర్యాటకం పెరుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

✦ నిరాదరణకు గురవుతున్న చెరువు

చెరువులో ఏపుగా పెరిగిన కంపచెట్లు

అభివృద్ధి చేస్తే.. ఆహ్లాదం

సంప్రదాయ నీటి వనరుల పునరుద్ధరణ పేరుతో చెరువుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుడుతున్న నేపథ్యంలో ఇలాంటి చెరువులకు ప్రాధాన్యమిస్తే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తమౌతోంది. వర్షం నీటి సంరక్షణతో పాటూ ప్రజలకు, బాలలకు ఆహ్లాదకరంగా ఉండేలా చెరువులు తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. చెరువు కట్టల పటిష్ఠం, నడక మార్గం, సిమెంట్ బెంచీలు, సోలార్ లైట్లు, ఉద్యానవనం, బహిరంగ వ్యాయామం వంటివి స్థానికంగా ఏర్పాటు చేసేలా ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మాక్ అసెంబ్లీకి పులకుర్తి ఉన్నత పాఠశాల విద్యార్థిని

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: అమరావతిలో ఈ నెల 26న జరిగే రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి డి.హీరేహాళ్ మండలం పులకుర్తి ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని బి.తనుశ్రీ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఆర్.శ్రీనివాసులు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా 8, 9, 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను రాష్ట్రస్థాయిలో మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి ఎంపిక చేశారన్నారు. ఎంఈవో-1, 2 వేణుగోపాల్, సనోవర్ భాష, ఉపాధ్యాయులు, గ్రామస్థులు విద్యార్థినిని అభినందించారు.

మ్యూట్‌కోర్టు పోటీల్లో విద్యార్థి ప్రతిభ

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రపంచ స్థాయిలో జరిగిన మ్యూట్ కోర్టు పోటీల్లో కళ్యాణదుర్గానికి చెందిన ఆశీష్ రెడ్డి ప్రతిభ చాటాడు. హైదరాబాద్‌లోని నల్సర్ యూనివర్శిటీలో 5వ సంవత్సరం న్యాయవాది కోర్సు చేస్తున్నాడు. క్వార్టర్ ఫైనల్లో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్‌పై, సెమీఫైనల్లో బెంగళూరు ఎన్ఎల్ఎస్ఐయూ కళాశాలను అధిగమించాడు. ఫైనల్లో లండన్ కింగ్స్ కళాశాలపై విజయం సాధించాడు.

తుంపర సేద్యంతో అధిక దిగుబడి

బెళుగుప్ప, న్యూస్‌టుడే : బిందు, తుంపర సేద్యంతో అధిక దిగుబడులు సాధించొచ్చని ఏపీ మైక్రోఇరిగేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ రఘునాథరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కోనంపల్లి, రామసాగరం, దుద్దేకుంట, జీడిపల్లి గ్రామాల్లో శుక్రవారం పర్యటించారు. పదెకరాల భూమి ఉన్న రైతులకు 90 శాతం, ఎస్సీ, ఎస్టీ రైతులకు 5 ఎకరాల వరకు భూమి ఉంటే వందశాతం రాయితీ వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏంఐఏ మల్లేష్, రైతులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

రాయదుర్గం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వ్యాఖ్యానించారు. పట్టణంలోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల్ని త్వరితగతిన పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. కుటుంబ ఆర్థిక ప్రమాణాలు, సౌకర్యాల పెంపునకు ప్రతి నియోజకవర్గంలో విజన్ యాక్షన్ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో 60 అర్జీలు రాగా వాటి పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తెదేపా నాయకులు కృష్ణమూర్తి, శివ పాల్గొన్నారు.

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

విద్యుత్ నియంత్రిక ధ్వంసం

బ్రహ్మసముద్రం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని బుడిమేపల్లి గ్రామంలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు విద్యుత్ నియంత్రిక ధ్వంసం చేశారు. రైతులు ధనుంజయ, రామాంజినేయులు, మారెన్నలకు చెందిన నియంత్రికలోని రాగి వైరును దొంగలించారని బాధితులు తెలిపారు. నష్టం వాటిల్లడంతో వారు వాపోయారు.

మంత్రి లోకేశ్‌కు ఘన స్వాగతం

రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ శుక్రవారం కళ్యాణదుర్గానికి విచ్చేశారు. ఆయనకు అడుగడుగునా ప్రజలు, మహిళలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

- న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం

కళ్యాణదుర్గంలో లోకేశ్‌కు హారతి ఇస్తున్న మహిళలు

పుట్టపర్తి విమానాశ్రయంలో లోకేష్‌కి స్వాగతం పలుకుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఘనంగా వందేమాతరం 150వ ఉత్సవం

రాయదుర్గం పట్టణం, రాయదుర్గం, కళ్యాణదుర్గం, బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: పట్టణాల్లోని కళాశాలలు, పాఠశాలల్లో శుక్రవారం వందేమాతరం 150వ వసంతోత్సవం పురస్కరించుకుని విద్యార్థులు వందేమాతరం గేయాన్ని ఆలపించారు. పలువురు గేయ గొప్పదనాన్ని కొనియాడారు. కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థులు దేశ భక్తిని కలిగి ఉండాలని ఉపాధ్యాయులు సూచించారు.

వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్న విద్యార్థులు

పొగాకుకు దూరంగా ఉంటేనే ఆరోగ్యం

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: పొగాకుకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారని ముద్దానాయనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి విజయేంద్ర అన్నారు. శుక్రవారం మండలంలోని గోళ్ల గ్రామంలో జాతీయ క్యాన్సర్ అవగాహన ర్యాలీని విద్యార్థులు, వైద్య ఆరోగ్య సిబ్బందితో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజ్మతుల్లా, సీహెచ్‌వో చెన్నమ్మ, ఆరోగ్య పర్యవేక్షకులు సురేష్‌బాబు, భాగ్యలక్ష్మీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రధాన దారుల్లో.. పారుతున్న మురుగు

మండలంలోని మల్లాపురం గ్రామంలో సరైన డ్రైనేజీలు లేకపోవడంతో మురుగు రోడ్లపై ప్రవహిస్తోంది. పాత గ్రామ పంచాయతీ భవనం, సచివాలయం రహదారి, కోట, రచ్చబండ ప్రాంతాల్లోని రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి రోడ్డుకిరువైపులా కాలువలు నిర్మించేలా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, రాయదుర్గం గ్రామీణం

(c) eenadu

గుంతకల్లు
•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

లక్ష్మీదేవమ్మను సన్మానిస్తున్న డాక్టర్ హరిప్రసాద్

డొక్కా సీతమ్మ భోజన పథకం భేష్

పామిడి, న్యూస్‌టుడే: మండలంలోని కాళాపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శుక్రవారం నియోజకవర్గ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు డాక్టర్ హరిప్రసాద్ పరిశీలించారు. 20 ఏళ్లుగా విద్యార్థులకు శుచి, రుచికరంగా భోజనం అందిస్తున్న వంట మనిషి లక్ష్మీదేవమ్మ సేవలను అభినందించారు. ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా కృషి చేస్తున్న ఆమెను సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని పద్మజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలు అవసరం

గుంతకల్లు, న్యూస్‌టుడే: మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మహిళలపై అధికంగా ఉందని భాజపా మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి అన్నారు. స్థానిక సరస్వతి విద్యామందిరంలో శుక్రవారం జరిగిన స్త్రీశక్తి మహా సమ్మేళనంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సంప్రదాయాలు కనుమరుగైతే సమాజంలో దుష్పరిణామాలు చోటుచేసుకుంటాయని అన్నారు. పండగల ప్రాధాన్యతను పిల్లలకు తెలియజేయాల్సిన బాధ్యత పెద్దలపై ఉందన్నారు. సేంద్రియ ఎరువులు వినియోగించాలని, గోవుల రక్షణకు కృషి చేయాలని కోరారు. అనంతరం వనితలు తులసి, ఉసిరి చెట్లకు పూజలు చేశారు. సమ్మేళనంలో పాఠశాల కార్యదర్శి అశ్వర్థమ్మ, తెలుగు ఉపాధ్యాయిని జ్యోతి, వీహెచ్‌పీ కార్యకర్తలు లక్ష్మీస్వరాజ్, పరిమళ, కవిత, మధుమతి, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: పట్టణంలోని మారెమ్మ ఆలయ ప్రాంతంలో దోమల బెడద ఎక్కువగా ఉంది.
-రాజు, స్థానికుడు

సమస్య: ఫక్కీరప్ప కాలనీలోని కాలువలో మురుగు పేరుకుపోయి భరించలేని దుర్వాసన వస్తోంది.
- శీనా, స్థానికుడు

సమాధానం: మారెమ్మ ఆలయ ప్రాంతంలో ఫాగింగ్ చేయిస్తాం. ఫక్కీరప్ప కాలనీలోని కాలువను పరిశీలించి శుభ్రం చేయిస్తాం. **-వేణుగోపాల్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్, గుంతకల్లు పురపాలక సంఘం**
–న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

సాగుకు డ్రోన్ సాయం

డ్రోన్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతను రంగరించడానికి అన్నదాతలు మొగ్గు చూపుతున్నారు. ఇప్పటికే నూర్పిడి, నాట్లు, కలుపు తొలగింపు పనులకు యంత్రాలు వినియోగిస్తున్నారు. వ్యవసాయ అధికారుల సూచనలతో డ్రోన్లను ఎరువులు, పురుగు మందు పిచికారీకి వాడేందుకు ముందుకొస్తున్నారు. సర్కారు వారికి డ్రోన్లను 80 శాతం రాయితీతో అందిస్తుండటంతో కొనుగోలుకు సై అంటున్నారు. ఈ నేపథ్యంలో తొలిసారిగా గుత్తి మండలం తురకపల్లికి

కంది పంటకు మందు పిచికారీ

వాడకంపై కర్షకుల మొగ్గు

చెందిన ఐదుగురు రైతులు బృందంగా ఏర్పడి డ్రోన్ తీసుకున్నారు. వారి స్ఫూర్తితో బసినేపల్లి, బేతాపల్లి కర్షకులూ బృందంగా ఏర్పడి వాటిని కొనుగోలు చేశారు.

పంపిణీకి అధికారులు సిద్ధం

గుంతకల్లు నియోజకవర్గంలోని గుత్తిలో 32వేలు, పామిడిలో 27 వేలు, గుంతకల్లు మండలంలో 40వేల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగవుతున్నాయి. దాదాపు 46 వేలమందికి పైగా రైతులు ఉన్నారు. వీరందరూ సంఘాలు ఏర్పడి ఆసక్తి చూపితే 80 శాతం రాయితీతో ప్రభుత్వం డ్రోన్లు ఇస్తుంది. ఆసక్తి కలిగిన యువ రైతులను ఎంపిక చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు.

ఇవిగో ఉపయోగాలు..

పంటలకు పురుగు మందు, ఎరువుల పిచికారీ పాత విధానంలో చేస్తే ఎకరాకు సగటున 200 లీటర్ల నీరు వాడాలి. అదే డ్రోన్‌తో పది లీటర్ల నీరు సరిపోతుంది. అంతేగాకుండా నానో యూరియాను వినియోగిస్తే మొక్కకు 90శాతం చేరుతుంది. అదే యూరియా చల్లితే 40 నుంచి 50 శాతమే మొక్కకందుతుంది. డ్రోన్లతో కూలీల సమస్యను అధిగమించడంతో పాటు తక్కువ సమయంలో ఎక్కువ పని పూర్తవుతుంది.

అన్నదాతలు ముందుకు రావాలి

డ్రోన్‌తో తక్కువ సమయంలో ఎక్కువ పని చేయొచ్చు. ఖర్చు కలిసొస్తుంది. కూలీల సమస్య ఉండదు. కర్షకులు సాంకేతిక వ్యవసాయం వైపు మొగ్గు చూపితే ఉత్తమ ఫలితాలు వస్తాయి. 80 శాతం రాయితీపై వీటిని అందజేస్తున్నాం.
-వెంకటరాముడు, వ్యవసాయ ఉపసంచాలకుడు, గుత్తి

క్యాన్సర్ మహమ్మారిని తరిమేద్దాం

బుక్కరాయసముద్రం: ర్యాలీలో పాల్గొన్న వైద్యసిబ్బంది, అధికారులు

బుక్కరాయసముద్రం, శింగనమల, న్యూస్‌టుడే: క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని నిర్మూలిద్దామని బుక్కరాయసముద్రం ప్రభుత్వ వైద్యాధికారులు స్వాతిలక్ష్మి, తెహరున్నీసా పిలుపునిచ్చారు. శుక్రవారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా బుక్కరాయసముద్రంలో వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ స్వాతిలక్ష్మి మాట్లాడుతూ ఇటీవల క్యాన్సర్ కేసులు పెరుగుతుండటం ఆందోళనకరమని, వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకుని మొదట్లోనే చికిత్స తీసుకుంటే ప్రమాదం తప్పుతుందన్నారు. శింగనమల, తరిమెల ప్రభుత్వ వైద్యశాలల పరిధిలో వైద్యాధికారులు శంకర్‌నాయక్, తేజస్విని ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీలు నిర్వహించారు. ఎంపీపీ సునీత, ఎంపీడీవో సాల్మన్‌రాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని యర్రగుంట్లలో క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణాధికారి నాగేశ్వరయ్య నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్లు, వాటి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. పొగాకు ఉత్పత్తులైన గుట్కా, పాన్, బీడీ, సిగరెట్లకు దూరంగా ఉండాలని కోరారు. ర్యాలీలో మిడ్‌లెవెల్ హెల్త్ ప్రొవైడర్ అరుణ, ఏఎన్ఎంలు శివమ్మ, ఆదిలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆచార్య రంగా ఆశయ సాధనే లక్ష్యం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: ఆచార్య ఎన్జీ రంగా ఆశయాల సాధనకు తామంతా కృషి చేస్తామని రెడ్డిపల్లి కేవీకే ప్రధాన శాస్త్రవేత్త మల్లీశ్వరి అన్నారు. శుక్రవారం ఎన్జీ రంగా జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. అన్నదాతల సంక్షేమం కోసం ఆయన జీవితాంతం కృషి చేశారని గుర్తు చేశారు. ఆయనను స్ఫూర్తిగా తీసకొని రైతులకు మెరుగైన సేవలందించడానికి కేవీకే శాస్త్రవేత్తలు ముందుంటారన్నారు. అనంతరం వందేమాతర గీతాన్ని దేశానికి అంకితమిచ్చి 150 ఏళ్లయిన సందర్భంగా రైతులు, వ్యవసాయ విద్యార్థులతో కలిసి ఆలపించారు.

గుంతకల్లు: డీఆర్ఎం కార్యాలయంలో వందేమాతరం గీతాన్ని ఆలపిస్తున్న అధికారులు

తాడిపత్రి పట్టణం: విద్యార్థులకు మిఠాయిలు పంచుతున్న భాజపా నాయకులు

అమరగీతం... వందేమాతరం

గుంతకల్లు, తాడిపత్రి, శింగనమల నియోజకవర్గాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలు, వివిధ పార్టీల కార్యాలయ ప్రాంగణాల్లో వందేమాతరం గీతం ఆవిర్భావానికి 150 ఏళ్లయిన సందర్భంగా ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాలు ఎగుర వేసి వందేమాతరం గేయాన్ని ఆలపించి దేశభక్తి చాటుకున్నారు. గీత రచయిత బంకించంద్ర ఛటర్జీని గుర్తు చేసుకొని నివాళులర్పించారు. **-న్యూస్‌టుడే బృందం**

యల్లనూరు: బంకింగ్‌చంద్ర చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

బుగ్గరామలింగేశ్వరుడికి పూజలు

పట్టణంలో ప్రసిద్ధి చెందిన బుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో కార్తిక మాసం పురస్కరించుకొని శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం లింగానికి రకరకాల అభిషేకాలు చేసి సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం మహిళా భక్తులు ఆలయ ఆవరణలో దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. **-న్యూస్‌టుడే, తాడిపత్రి పట్టణం**

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు పెద్దపప్పూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్-14 విభాగంలో ఇటీవల ముగిసిన జిల్లా స్థాయి పోటీల్లో సత్తాచాటిన తమ విద్యార్థులు **బాలాజీ, దీప్తి, ఉష** రాష్ట్ర స్థాయిలోనూ మెరుపులు మెరిపిస్తారని పీడీ శ్రీధర్ ధీమా వ్యక్తం చేశారు. –న్యూస్‌టుడే, తాడిపత్రి పట్టణం

ఉపాధ్యాయుల సమస్యలు తీర్చరా..

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని అయ్యవారిపల్లి, కదిరిపల్లి, నాగసముద్రం, మల్లేనిపల్లి వెంకటంపల్లి కసాపురం, దోసలుడికి గ్రామాల్లోని పాఠశాలల్లో ఎస్టీయూ సభ్యత్వ నమోదు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, డీఏ బకాయిలు చెల్లించాలని, పీఆర్సీ కమిటీ వేయాలని కోరారు. ఆయన వెంట ఎస్టీయూ నాయకులు హరిప్రసాద్‌రెడ్డి, చలపతి, భాస్కర్ తదితరులున్నారు.

యువజన సమాఖ్య నిరసన

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లు-కసాపురం రోడ్డుపై పడిన గుంతలను ఆర్‌అండ్‌బీ అధికారులు పూడ్చి వేయించాలని డీవైఎఫ్ఐ నాయకులు శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సమాఖ్య పట్టణ ప్రధాన కార్యదర్శి సురేంద్రబాబు మాట్లాడుతూ రైల్వే వంతెన నుంచి కసాపురం వరకు పెద్ద ఎద్ద గుంతల పడటంతో రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉందన్నారు.

9న కోటంకలో లక్ష దీపోత్సవం

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కోటంక గ్రామ సమీప కొండల మధ్య వెలసిన గుంటి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో 9న ఆదివారం లక్ష దీపోత్సవం కార్యక్రమం ఉంటుందని శుక్రవారం దేవస్థానం ఈవో ఈశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆరోజు సాయంత్రం 6గంటలపైన దీపోత్సవం మొదలవుతుందని, భక్తాదులకు సి.శ్రీవర్ధన్ దంపతులు అన్నదానం చేస్తారని వెల్లడించారు.

నిర్మాణంలోని భవనం జప్తు

యాడికి, న్యూస్‌టుడే: యాడికిలోని కోనరోడ్డులో నిర్మిస్తున్న ఓ భవనాన్ని పంచాయతీ అధికారులు శుక్రవారం జప్తు చేశారు. ఇళ్ల నిర్మాణాలంటూ కొమ్మా కార్తిక్‌రెడ్డి, కొమ్మా సాయికీర్తిరెడ్డి, కొమ్మా గుణదీప్‌రెడ్డి, కొమ్మా తేజ్‌దీప్‌రెడ్డి అనే వ్యక్తులు పంచాయతీ నుంచి అనుమతులు తీసుకున్నారు. ఇళ్ల బదులు వ్యాపార సముదాయ భవన నిర్మాణం చేపట్టారు. దీనిపై జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు అందడంతో అక్కడికి వెళ్లి తనిఖీ చేయగా నిజమని తేలింది. మరోవైపు హుడా అనుమతి లేకపోవడంతో డీపీఓ ఆదేశాలతో డిప్యూటీ ఎంపీడీవో బీవీ శశికళ, పంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకున్నారు.

అరటి ఉత్పత్తికి స్థల పరిశీలన

తాడిపత్రి పట్టణం, న్యూస్‌టుడే: తాడిపత్రి మండలంలోని తలారిచెరువు, భోగసముద్రం గ్రామాల్లో 50 ఎకరాల్లో అరటికి సంబంధించి టిష్యూ కల్చర్ మొక్కల ఉత్పత్తికి అవసరమైన స్థలాన్ని అధికారుల బృందం సభ్యులు పరిశీలించారు. జిల్లా ఉద్యాన శాఖాధికారి ఉమాదేవి ఆధ్వర్యంలో ఆయా గ్రామాల పరిధిలోని మూడు స్థలాలను చూశారు. రెండు రోజుల్లో ఇక్కడే ఉండి పూర్తిస్థాయి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందిస్తామని ఆమె తెలిపారు. బృందంలో బీటీఎస్ఎన్ఎల్ భారతీయ బీస్ సహకార సమితి లిమిటెడ్ ఎండీ చేతన్, గేబెల్ ఆగ్రి సిస్టం ప్రైవేట్ లిమిటెడ్ డిప్యూటీ మేనేజర్ వికాస్ శ్రీవాత్సవ్ తదితరులున్నారు.

భూసేకరణ గ్రామాల్లో పర్యటన

గుత్తి, న్యూస్‌టుడే: సోలార్ ప్రాజెక్ట్ కోసం భూసేకరణ చేపట్టిన బేతాపల్లి, కొడికొండ, బాటసర్లపల్లి, ధర్మాపురం గ్రామాల్లో శుక్రవారం రైతు, వ్యవసాయకార్మిక సంఘాల నాయకులు పర్యటించారు. తాము రైతులతో మాట్లాడగా కొంతమంది తమకు తెలియకుండా భూములిచ్చామని వాపోయినట్లు నాయకులు చెప్పారు. భూములివ్వాలని ప్రజాప్రతినిధులు, అధికారులు ఒత్తిడి తెస్తున్నట్లు చెప్పారన్నారు. ఆయా గ్రామాల్లో పర్యటించిన నాయకుల్లో సుబ్బారావు, కృష్ణమూర్తి, నిర్మల, నాగప్ప, రమేశ్, సుజాత తదితరులున్నారు.

పడవలేసుకొని రండి సారూ..!

ఈ చిత్రంలో కాలువలా కనిపిస్తున్న రోడ్డు కడవకల్లు గ్రామంలోనిది. కొద్దిపాటి వానకే నీరు చేరి కనీసం అడుగు పెట్టలేని దుస్థితి. రోజుల తరబడి నిల్వ ఉన్న నీటితో దుర్వాసనతో పాటు దోమలు ప్రబలి విష జ్వరాలు వ్యాపిస్తున్నాయని గ్రామస్థులు వాపోతున్నారు. వాహనాలు ఎలాగూ రాలేవని, అధికారులు పడవలేసుకుని వచ్చి పరిస్థితి చూడాలని కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, పుట్లూరు**

ట్రాన్స్‌ఫార్మర్‌కు.. కంచె కరవాయె

పామిడిలోని భోగేశ్వర స్వామి ఆలయ మార్గంలో ఏర్పాటు చేసిన విద్యుత్తు నియంత్రికకు కంచె వేయక పోవడంతో ప్రమాదకరంగా మారింది. ఆలయానికి నిత్యం పదుల సంఖ్యలో భక్తులు తమ పిల్లలతో వస్తుంటారు. చిన్నారులకు అందే ఎత్తులో ఉండటంతో తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి కంచె వేయడంతో పాటు రక్షణ గోడ నిర్మించాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, పామిడి**

బురద పక్కకెళ్లద్దురో..!

గుంతకల్లులోని సంజీవ్‌నగర్‌లో ప్రతిభా వికాస్ స్కూల్‌కు వెళ్లే వీధిలో దారి బురదమయంగా మారడంతో కాలనీ వాసులు అవస్థలు పడుతున్నారు. ఎగువన పైపులైన్ లీకేజీకి తోడు వర్షం నీరు వీధిలో నిలుస్తుండటంతో ఈ పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. చిన్నారులు పాఠశాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. సీసీ రోడ్డుతో పాటు మురుగు కాలువ నిర్మించాలని స్థానికులు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం**

ఆకట్టుకున్న చిన్నారుల సృజన

గుంతకల్లులో దోనిముక్కల రోడ్డు ప్రాంతంలోని ఎన్టీఆర్ పురపాలక ప్రాథమిక పాఠశాలలో చిన్నారులు పాఠ్యాంశాలపై రూపొందించిన బొమ్మలు ఆకట్టుకున్నాయి. ప్రధానోపాధ్యాయుడు ఖలీల్ టీఎల్ఎంపై 3, 4, 5 తరగతుల విద్యార్థులకు అవగాహన కల్పించి హోంవర్కు ఇచ్చారు. పిల్లలు తల్లిదండ్రుల సహకారంతో చార్టులతో బొమ్మలు గీసుకొని పాఠశాలలో ప్రదర్శించారు. 3వ తరగతి విద్యార్థిని తులసి రూపొందించిన వందేమాతరం గీతం, 5వ తరగతి విద్యార్థి భవ్య ఆకులతో తయారీ చేసిన పక్షుల బొమ్మల నమూనాలు ఆకట్టుకున్నాయి. **-న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం**

కోటి దీపోత్సవాన్ని విజయవంతం చేద్దాం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం నిర్వహించనున్న కోటి దీపోత్సవాన్ని విజయవంతం చేద్దామని ఈవో బాబు పిలుపునిచ్చారు. మండలంలోని పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. ఏటా ఆలయంలో కార్తిక మాసంలో కోటి దీపోత్సవాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేశామని వివరించారు. అగ్నిమాపక నిరోధక వ్యవస్థ కోసం నీరు, ఇసుక అందుబాటులో ఉంచామన్నారు. భక్తులకు తాగునీరు, వైద్య శిబిరం, వసతి, అల్పాహారం అందుబాటులో ఉంచామని వివరించారు. ఆలయంలో ప్లాస్టిక్ బ్యాగుల వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తున్నామని భక్తులు విధిగా జ్యూట్ బాగుల వినియోగించాలని కోరారు. ఆదివారం ఉదయం 10గంటలకు శ్రీవారి దామోదర కల్యాణం, 6 గంటలకు కోటి దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

రహదారులకు మరమ్మతులు షురూ

గుత్తి: గుత్తిలో ఆర్‌అండ్‌బీ ఇంజినీర్లు తారురోడ్లకు మరమ్మతులు చేపట్టారు. ప్రభుత్వం రూ.3కోట్ల నిధులు మంజూరు చేయగా, మూడు నెలల్లో మూడు సార్లు టెండర్లు పిలిచినా ఎవరూ ముందుకు రాలేదు. ప్రస్తుతం గోవిందరెడ్డి అనే గుత్తేదారు ముందుకొచ్చారు. ఆయన గురువారం నుంచే గుంతకల్లు, పత్తికొండ రోడ్ల మరమ్మతు పనులు జోరుగా చేయిస్తున్నారు. ఈ రోడ్లపై పడిన గుంతల గురించి ఈనాడు పలుమార్లు కథనాలు ప్రచురించిన విషయం తెలిసిందే.

పంచాయతీ కార్మికుల ధర్నా

తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని తాడిపత్రి మండలంలోని గన్నేవారిపల్లి కాలనీ పంచాయతీ కార్మికులు శుక్రవారం డిమాండు చేశారు. మండల పరిషత్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో వారు ధర్నా చేపట్టారు. ఈఓపీఆర్డీ, పీఎఫ్ వసతి కల్పించాలని కోరారు. తమ కోర్కెలను తీర్చాలంటూ మండల పరిషత్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం సమర్పించారు. ధర్నాలో సీఐటీయూ నాయకులు హనుమంతురెడ్డి, పంచాయతీ కార్మికుల సంఘం నాయకుడు రామకృష్ణ, సభ్యులు పాల్గొన్నారు.
-న్యూస్‌టుడే, తాడిపత్రి పట్టణం

అదనపు పంచాయతీల ఏర్పాటుకు కసరత్తు

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తి మండలంలో అదనంగా మరో రెండు పంచాయతీల ఏర్పాటుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. జక్కలచెరువు పంచాయతీలోని గొందిపల్లి, ఊబిచర్ల పంచాయతీలోని కె.ఊబిచర్ల గ్రామాలను పంచాయతీలుగా చేయనున్నారు. ఈ రెండు గ్రామాలు ఆయా పంచాయతీ కేంద్రాలకు దూరంగా ఉండటంతో ప్రజలు వివిధ పనులకు అక్కడికి వెళ్లేందుకు అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో రెండు పంచాయతీలను ఏర్పాటు చేయనున్నారు. గుత్తిలో ఇప్పటికే 24 పంచాయతీలుండగా, రెండు కొత్తవి ఏర్పాటు చేస్తే 26 పంచాయతీలవుతాయి.

మాజీ సర్పంచి మృతి

లక్ష్మీనారాయణ

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: గుత్తి మండలంలోని రజాపురం గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ(63) శుక్రవారం మృతి చెందారు. ఆయన కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన మృతి పట్ల తెదేపా స్థానికులు సంతానం తెలిపారు. పార్టీ కోసం ఎన్నో ఏళ్లు చిత్తశుద్ధితో పని చేశారని, గ్రామాభివృద్ధికి కృషి చేశారని గుర్తుచేశారు. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య

తాడిపత్రి పట్టణం, న్యూస్‌టుడే: తాడిపత్రి మండలంలోని యల్లనూరు రైల్వేగేట్ సమీపంలో గురువారం రాత్రి రైలు కిందపడి రంగనాయకులు(19) అనే యువకుడు శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. యల్లనూరు మండలంలోని చిలమకూరు గ్రామానికి చెందిన రంగనాయకులు రాయలసీమ ఎక్స్‌ప్రెస్ కిందపడి బలవన్మరణం పొందాడని, కారణాలు తెలియాల్సి ఉందని రైల్వే పోలీసులు వెల్లడించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఘర్షణ కేసులో నిందితుల అరెస్టు

గార్లదిన్నె, న్యూస్‌టుడే: మండలంలోని పెనకచెర్ల గ్రామానికి చెందిన ఏకాంబరప్ప, ఆయన కుమారుడు వంశీకృష్ణను శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 4న ఆస్తి విషయంగా తండ్రీకొడుకు కలిసి వారి బంధువు నాగవేణిపై బ్లేడుతో దాడిచేసి గాయపరిచిన విషయం తెలిసిందే. బాధితురాలిచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

వివాహిత అదృశ్యం

గార్లదిన్నె, న్యూస్‌టుడే: మండలంలోని ఓ గ్రామానికి చెందిన వివాహిత అదృశ్యంపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇంటి నుంచి వెళ్లిపోయిన ఆమె కోసం వెదికిన తల్లిదండ్రులకు ఆచూకీ లభించకపోవడంతో తమను ఆశ్రయించినట్లు పోలీసులు చెప్పారు.

ఘనంగా స్కౌట్స్, గైడ్స్ వ్యవస్థాపక దినోత్సవం

గార్లదిన్నె గ్రామీణం: గార్లదిన్నెలోని ఆదర్శ పాఠశాలలో స్కౌట్స్, గైడ్స్ 75వ వ్యవస్థాపక దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం వందేమాతరం గీతానికి 150 ఏళ్లయిన సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసి పాడారు. ఎంఈవో తారా చంద్రానాయక్, ప్రిన్సిపల్ సతీష్, స్కౌట్స్ మాస్టర్ నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

శింగనమలకు కొత్త విద్యుత్తు ఏఈ

శింగనమల (బుక్కరాయసముద్రం), న్యూస్‌టుడే: మండల విద్యుత్తు శాఖ ఏఈగా సుదర్శన్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పుట్లూరు మండల ఏఈగా పనిచేసిన ఆయన బదిలీలో భాగంగా ఇక్కడికి వచ్చారు. ఆయనకు సిబ్బంది స్వాగతం పలికారు. మండలంలో నెలకొన్న విద్యుత్తు సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

నేడు సరఫరాలో అంతరాయం: శింగనమలలో శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. విద్యుత్తు లైన్ల మరమ్మతుల నేపథ్యంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సరఫరా నిలిపివేస్తామని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE, ANANTHAPURAMU.
E.P.No. 242 /2017 in O.S.No:354/2016
Between: Thammineni Vasantha Naidu S/o T.Peddaiah, Business, D/No: 6-537-4A, Opp: Coco-Cola Godown, Ananthapur Town. ...Petitioner/ D.Hr.
V/S
Mallemputi Lakshminarayana Chowdary S/o Pedda Kondaiah, Business, D/No 6-4-993, Maruthi Nagar, Ananthapuramu Town.
...Respondent/ J.Dr
వేలం ప్రకటన
అర్జీదారుడు ఇ.పి. మొత్తమును రాబట్టుటకు J.Dr. కు సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖల ఆస్తిని పై తెలిపిన కోర్టులో వేలమునకు తెచ్చియున్నారు. వేలములో పాల్గొనదలచినవారు 26-11-2025వ తేదీ ఉదయం 10.30 గంllలకు పై కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలములో పాల్గొనవచ్చును.
SCHEDULE
Property Situated within R.D.of Anantapuramu S.R.D of Singanamala within Dugumarri Revenue Village field, Narpala Mandal, Ananthapuramu Dist. Babu: Govt.Dry, Sy.No: 142-1A1, Extent: A.C: 0.30 Cents Full.
E.P.Amount: Rs. 8,25,283/-
D.Hr Value Rs. 3,00,000/-
అమీన వాల్యు రూ. 6,00,000/-
Market Value Rs. 60,000/-
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
N.P.Sreenivasulu, Advocate, Ananthapuramu. Cell: 9440753607

నిలుపుతాం.. అడిగేదెవరు?

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: బుక్కరాయసముద్రం గ్రామ శివారులోని వేరుసెనగ నూనె పరిశ్రమ వద్ద రోడ్డును సగం వరకు ఆక్రమించుకొని లారీలను ఇష్టానుసారంగా నిలుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. అనంతపురం నుంచి బుక్కరాయసముద్రం వెళ్లే ప్రధాన మార్గంలోని వాల్మీకి ఆలయ శివారులో రెండు వేరుసెనగ నూనె తయారీ ఫ్యాక్టరీలు ఉన్నాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వేరుసెనగ కాయల లోడు లారీలు ఇక్కడికి వస్తుంటాయి. వాటిని ప్రధాన రహదారిపై ఇతర వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా రోజుల తరబడి పార్కింగ్ చేస్తున్నారు. ఈ మార్గం తాడిపత్రి, కడప, నంద్యాల, విజయవాడ తదితర ప్రాంతాలకు వెళ్లే వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. రాత్రి సమయాల్లో వేగంగా వచ్చే వాహనాలు వాటిని ఢీకొంటే ప్రాణాలు పోయే అవకాశం ఉంది. ఇకనైనా పోలీసులు చొరవ తీసుకుని లారీలను రహదారిపై నిలపకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

బుక్కరాయసముద్రం ప్రధాన దారిలో నిలిచిన లారీలు

నాణ్యతకు చెల్లు.. గుంతతో గుబులు

పామిడి, న్యూస్‌టుడే: పామిడి-కల్లూరు మీదుగా అనంతపురం వెళ్లే పెన్నా నది ప్రధాన రహదారిపై గుంత పడడంతో వాహనచోదకులు భయాందోళన చెందుతున్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో రూ.3కోట్లకు పైగా నిధులతో ఈ రహదారికి మరమ్మతులు చేపట్టారు. పనులు నాణ్యతగా లేకపోవడంతో రోడ్డు మధ్యలో పెద్ద గుంత పడి వాహనాల రాకపోకలకు అవస్థలు తప్పడం లేదు. నిత్యం పదుల సంఖ్యలో ఆటోలు, ద్విచక్ర వాహనాలు, బస్సులు సాగే ఈ మార్గంలో గుంత వద్దకు వచ్చేసరికి ఒకదాని వెనుక వెళ్లాల్సి వస్తోంది. దీనివల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. మరోవైపు రాత్రి వేళల్లో గుంత కనబడక ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనచోదకులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో స్థానికులు హెచ్చరికగా గుంతపై ఎర్ర వస్త్రంతో కూడిన కర్ర, రాళ్లను అడ్డుగా ఉంచారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుంతను పూడ్చి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కల్లూరు, పామిడి పట్టణవాసులు కోరుతున్నారు.

ప్రధాన రహదారిపై పడిన గుంత

టిడ్కో నిర్మాణ పనులు ప్రారంభం

గుంతకల్లు, న్యూస్‌టుడే: టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులు మళ్లీ మొదలయ్యాయి. దోనిముక్కల ఇందిరమ్మ కాలనీలను ఆనుకుని అప్పటి ప్రభుత్వం టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులను ఆరేళ్ల క్రితం చేపట్టింది. గత వైకాపా ప్రభుత్వం వాటికి నిధులు ఇవ్వకపోవడంతో గుత్తేదారులు రెండేళ్లుగా పనులు నిలిపివేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో పనులు ప్రారంభమయ్యాయి. టిడ్కో అధికారులు ఇళ్ల మధ్యలో సీసీ రోడ్లు, సైడు కాలువల పనులు వేగంగా చేయిస్తున్నారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, సిమెంటు, కంకర తదితరాల సేకరణలో గుత్తేదారులు నిమగ్నమయ్యారు.

నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్డు, సైడు కాలువలు

(c) eenadu

అనంతపురం

• అనంతపురం • రాప్తాడు

ఏపీఐఐసీ డైరెక్టర్‌గా లక్ష్మీప్రసాద్ నియామకం

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ (ఏపీఐఐసీ)కు డైరెక్టర్లను నియమించారు. మొత్తం 15 మంది డైరెక్టర్లు ఉండగా అందులో అనంతపురం జిల్లాకు చెందిన చల్లా లక్ష్మీప్రసాద్‌కు అవకాశం కల్పించారు. శుక్రవారం ప్రభుత్వ కార్యదర్శి యువరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీఐఐసీ డైరెక్టర్‌గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు లక్ష్మీప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు. శుక్రవారం జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి లోకేశ్‌కు లక్ష్మీప్రసాద్ మర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేశారు.

'డీలరుకు మళ్లీ తాకీదులిచ్చి వివరణ కోరండి'

అనంతపురం (వ్యవసాయం): అనంతపురం నగరం కళ్యాణదుర్గం రోడ్డులోని ఎస్‌ఆర్ ఫర్టిలైజర్ దుకాణదారుడు, వైకాపా నాయకుడు నాగభూషణరెడ్డి అక్రమంగా ఎరువులను తరలించారనే ఆరోపణల నేపథ్యంలో వ్యవసాయాధికారులు ఆ డీలరు నోటీసులిచ్చి ఎరువుల లైసెన్సును రద్దు చేశారు. డీలరు హైకోర్టును ఆశ్రయించడంతో ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం.. క్లాజుల వారీగా ఏపే సంఖ్యలో ఏముందో పూర్తి వివరాలతో డీలరుకు అందజేయాలని కోర్టు వ్యవసాయాధికారులకు సూచించింది. రైతు ఫిర్యాదుతోపాటు అవసరమైన అన్ని వివరాలతో కొత్తగా షోకాజ్ నోటీసు జారీ చేసి వ్యక్తిగతంగా డీలరుతో వివరణ తీసుకున్న తర్వాత తదుపరి చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశించింది.

మేమున్నాం.. మీకు తోడుగా

అశోక్‌నగర్ : 9440247485
తపోవనం: 8008573010
రుద్రంపేట: 8008550310

సమస్య: సాయినగర్‌లోని ఆరో క్రాస్‌లో కాలువలు అధ్వానంగా ఉన్నాయి. మురుగును శుభ్రం చేయండి. **- రాధిక, స్థానికురాలు.**
సమాధానం: సిబ్బందిని పంపి వెంటనే చర్యలు తీసుకుంటాం
సమస్య: కమలానగర్‌లోని తిరుమల సీడీ పాయింట్ సమీపంలో మురుగు పేరుకుపోయింది. **- ఆర్యన్, విద్యార్థి.**
సమాధానం: వెంటనే శుభ్రం చేయిస్తాం.
- పై సమస్యలకు నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి ఎంహెచ్‌ఓ నరసింహులు సమాధానాలిచ్చారు. – న్యూస్‌టుడే, కమలానగర్

సమస్య: విజయనగర్ కాలనీలో చెత్త సక్రమంగా ఊడ్చడం లేదు. చెత్త కుప్పలు వదిలేస్తున్నారు. **- మహేశ్**
సమాధానం: వెంటనే చెత్తను తరలించడంతో పాటు రోజు ఊడ్చే విధంగా చర్యలు చేపడతాం.
సమస్య: హమాలీ కాలనీలో డ్రైనేజీల్లో మురుగు నిల్వతో దుర్వాసన భరించలేకున్నాం. **-సావిత్రి**
సమాధానం: మురుగు కాలువలు శుభ్రం చేయిస్తాం.
(పై ప్రశ్నలకు నగరపాలక ఇన్‌ఛార్జి ప్రజారోగ్య అధికారి నరసింహ సమాధానాలు ఇచ్చారు.) – న్యూస్‌టుడే, అశోక్‌నగర్

పనిచేయని ప్రింటర్లు.. సచివాలయాల్లో తిప్పలు

అశోక్‌నగర్, న్యూస్‌టుడే: సచివాలయాల్లో ప్రింటర్లు పని చేయక ప్రజలు ముప్పు తిప్పలు పడుతున్నారు. ప్రజలకు చేరువలో సేవలు అందివ్వడానికి సచివాలయాలు ఉన్నా ధ్రువపత్రం ఇవ్వడానికి ప్రింటర్లు లేక ఆపసోపాలు ఎదురవుతున్నాయి. దీనికోసం దూరం వెళ్లాల్సి వస్తోంది. నెలల తరబడి ప్రింటర్లకు మరమ్మతులు చేయకుండా మూలన పడేయడంతో సమస్యలు వస్తున్నాయి. పొందిన సేవకు సంబంధించిన ధ్రువపత్రం పీడీఎఫ్ రూపంలో చరవాణికి పెడితే ఎక్కడ జిరాక్స్ ఉంటుందో అక్కడకు వెళ్లి పొందాల్సి వస్తోంది.

రూపాయి పేపర్ ఇవ్వలేరా?

సచివాలయాల్లో కొన్ని సేవలు ఉచితంగా ఇంకొన్ని కనీసం రూ.50 రుసుంతో ప్రారంభమై రూ.500 వరకు సేవను బట్టి రుసుమును వసూలు చేస్తున్నారు. కుల, ఆదాయం, జనన, మరణ, కుల, రేషన్‌కార్డు, పింఛన్, సదరం, వివాహ, ట్రేడ్ లైసెన్సు, ఇళ్ల నిర్మాణాలు సేవలకు కావాలంటే జిరాక్స్ కేంద్రాలకు పరుగులు పెట్టాల్సిందే. విసుగెత్తిన ప్రజలు సచివాలయం సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వందల్లో రుసుం తీసుకొని కనీసం రూపాయి విలువ చేసే పేపర్ ఇవ్వలేరా.. అంటూ ఉద్యోగులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

దూరాలతో వేసారి..

నగరంలోని గౌరవ గార్డెన్ చివర ట్యాంకులో 69వ సచివాలయం, ఇందిరానగర్ 70వ సచివాలయం ఉన్నాయి. సేవలు, ధ్రువపత్రాల కోసం సచివాలయాలకు వెళతారు. ప్రింట్ కావాలంటే 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న సైఫుల్లా వంతెన అక్కడ లేకుంటే గడియార స్తంభం వద్దకు వెళ్లి తీసుకోవాలంటే కనీసం మూడు కిలోమీటర్లు వెళ్లాలి.

ఆరునెలలుగా..

వినాయకనగర్ సచివాలయం పరిధిలో 8,700 మంది జనాభా ఉన్నారు. నగరంలోనే పెద్ద సచివాలయం ఇదే. వినాయకనగర్, భాగ్యనగర్, ఆరవేటి నగర్, బిందెల వారి కాలనీ, నారాయణరెడ్డి కాలనీలు ఉన్నాయి. పేదలు ఎక్కువగా ఉండటంతో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు లబ్ధి పొందుతారు. ఆరునెలలుగా ఇక్కడ ప్రింటర్ పని చేయలేదు. సేవలు పొందిన తర్వాత ధ్రువపత్రం ఇవ్వాల్సి ఉంటుంది. ప్రింటర్ పని చేయకపోవడంతో పీడీఎఫ్ ఫైల్ చరవాణికి పెడుతున్నారు. దీన్ని మరో ప్రాంతంలో ప్రింట్ తీసుకోవాల్సి వస్తోంది. మహిళలు, వృద్ధులు, ఆండ్రాయిడ్ ఫోన్ లేని పేదలు సేవలు పొందాలంటే గగనమవుతోంది.

నగర జనాభా: 3.46 లక్షలు	మొత్తం వార్డు సచివాలయాలు: 74	అందించే సేవలు: 340	ప్రింటర్లు, స్కానర్లు పని చేయని సచివాలయాలు: 25

లోకేశ్‌ను కలిసిన జేఎన్‌టీయూ వీసీ

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూలో నిర్మించిన నూతన భవనాల ప్రారంభోత్సవానికి హాజరు కావాలని వీసీ సుదర్శనరావు విద్యాశాఖ మంత్రి లోకేశ్‌ను కోరారు. జిల్లా పర్యటనకు వచ్చిన లోకేశ్‌ను జేఎన్‌టీయూ వీసీ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి.. కాళహస్తి ఇంజినీరింగ్ కళాశాలను జేఎన్‌టీయూకు అప్పగించినందుకు, వర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ, క్వాంటమ్ ప్రయోగశాల, లెక్చరర్స్ హాల్ తదితర భవనాలు కొత్తగా నిర్మించామన్నారు. వాటిని ప్రారంభించాలని కోరారు.

మంత్రి కాన్వాయ్ ఆగలేదని తెదేపా శ్రేణుల్లో నిరుత్సాహం

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే : రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి లోకేశ్ శుక్రవారం జిల్లా పర్యటనకు వచ్చారు. సాయంత్రం శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్నారు. అనంతపురం మీదుగా కళ్యాణదుర్గానికి రోడ్డు మార్గాన మంత్రి వెళ్తారని తెలియడంతో అనంతపురం అర్బన్ తెదేపా శ్రేణులు భారీ ఎత్తున మంత్రికి స్వాగతం ఏర్పాట్లు చేశారు. జాతీయ రహదారంతా ఫ్లెక్సీలు, జెండాలు కట్టారు. రుద్రంపేట కూడలిలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. రుద్రంపేట కూడలికి రాకుండా వంతెనపైనే దారి మళ్లించి డీ-మార్టు వద్ద సర్వీసు రోడ్డు నుంచి కళ్యాణదుర్గం మంత్రి వెళ్లిపోయారు. రూట్ మార్చడంతో తెదేపాశ్రేణులు పోలీసులపై తీవ్ర నిరుత్సాహపడ్డారు.

కాగడాతో మైదానం చుట్టూ పరిగెడుతున్న క్రీడాకారులు

వాలీబాల్ ఆడుతున్న కలెక్టరు ఆనంద్. చిత్రంలో భూ పరిపాలనా ముఖ్య కమిషనర్ జి.జయలక్ష్మి

శ్రీకాకుళం, కర్నూలు జట్ల మధ్య హోరాహోరీగా కబడ్డీ

ఉత్సాహంగా.. ఉత్కంఠగా

100 మీటర్ల పరుగు పందెంలో రెవెన్యూ మహిళా ఉద్యోగులు

రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడోత్సవాలు ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభం అయ్యాయి. పలు క్రీడాంశాల్లో జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. **- ఈనాడు, అనంతపురం**

కాయగూరల ధరలు

అరవిందనగర్: (అనంతపురం పాతూరు మార్కెట్లో ధరలు కిలో రూ.లలో) టమాటాలు 20, రెండో రకం15, ఉల్లిగడ్డలు 25, రెండోరకం 15, బంగాళాదుంపలు 40, మిరపకాయలు 25, బెండకాయలు 35, వంకాయలు 60, ముల్లంగి 40

ముప్పు తప్పించారు

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: ప్రధాన రోడ్డులో ప్రమాదం తీర్చారు. ఈనెల 4న 'పట్టు తప్పితే ప్రమాదమే' శీర్షికన ఈనాడులో చిత్రకథనం ప్రచురించిన విషయం విదితమే. వార్తకు స్పందించిన నగరపాలక కమిషనరు బాలస్వామి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. సిమెంటు పలకలు ఏర్పాటు చేయడంతో కమలానగర్ వాసులు, ఆ ప్రాంతంలో వెళ్లే వాహన చోదకులు హర్షం వ్యక్తం చేశారు.

● నగరంలోని శ్రీనగర్ కాలనీలో నివాసాల వద్ద ఉన్న పిచ్చిమొక్కలు తొలగించారు. ఈనాడులో ప్రచురించిన పిచ్చి మొక్కలు తొలగించరా చిత్ర కథనానికి అధికారులు స్పందించి వాటిని తొలగించారు.

ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యం

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. శుక్రవారం అనంతపురం తెదేపా అర్బన్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రజల తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యేకు అందజేశారు. పింఛన్ల తొలగింపు ఎక్కువగా వచ్చాయని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో 2 వేల పైచిలుకు తెదేపా సానుభూతిపరుల పింఛన్లు తొలగించారని ఎమ్మెల్యే ఆరోపించారు. గత ప్రభుత్వంలో పాలకులు తెదేపా అనుకూలంగా ఉన్నారని తెలిస్తే చాలు పింఛన్లు తొలగించడం, ప్రభుత్వ పథకాలు అందకుండా చేశారన్నారు. కక్ష సాధింపుతో తెదేపా నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టడం, దాడులు చేసి ఇబ్బందులు కలిగించారన్నారు. లింగాయత్ కార్పొరేషన్ ఛైర్మన్ స్వప్న, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌లో అర్జీలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్

నగరంలో నేడు

కమలానగర్: ● అనంత క్రీడా గ్రామంలో కొనసాగనున్న రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు.
● సాయిసంస్థ ఆధ్వర్యంలో శివ బాలయోగి మహరాజ్ ఆశ్రమంలో ఇద్దరు అంధులకు ఉచిత వివాహ మహోత్సవం
అనంత సాంస్కృతికం: కార్తిక మాస బహుళ చవితి పురస్కరించుకుని అన్ని ఆలయాల్లో శనివారం సాయంత్రం సంకష్ట హరచతుర్థి వేడుకలు జరుగుతాయి.

ఎన్‌సీసీ నమోదు కార్యక్రమం

ఎస్కేయూ, న్యూస్‌టుడే: ఆర్ట్స్ కళాశాలలో ఎన్‌సీసీలో చేరడానికి విద్యార్థుల పేర్లు నమోదు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన పెంచుకుందాం

ఆత్మకూరు: ప్రతి ఒక్కరూ క్యాన్సర్‌పై అవగాహన పెంచుకోవాలని మండల వైద్యాధికారి సబిహా సుల్తానా పేర్కొన్నారు. క్యాన్సర్ అవగాహన దినోత్సవంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో శుక్రవారం చైతన్య ప్రదర్శన నిర్వహించారు. క్యాన్సర్‌పై విజయం సాధించాలంటే కేవలం స్క్రీనింగ్‌తోనే సాధ్యమని వివరించారు. ఆరోగ్యంగా ఉండేందుకు జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని సూచించారు. ధూమపానం, మద్యపానం, తంబాకు లాంటి చెడు అలవాట్లకు వెళ్లకుండా ఆరోగ్యంగా ఉండాలని చెప్పారు.

రేపు సాహితీ పురస్కార ప్రధాన సభ

అనంత సాంస్కృతికం: సాహిత్య సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న 'విమలా శాంతి సాహిత్య సాంస్కృతిక సేవా సమితి' ఆధ్వర్యంలో ఏటా జరిగే సాహిత్య జీవిత సాఫల్య పురస్కార ప్రదాన సభ స్థానిక ఎస్ఎస్‌బీఎన్ కళాశాలలో ఈనెల 9న జరుగుతుందని సేవాసమితి ప్రకటించింది. గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గానికి చెందిన దళిత మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. కత్తి పద్మారావు ఈ ఏడాదికి ఎంపికైనట్లు పురస్కార ప్రదాత డా. శాంతినారాయణ తెలిపారు. ఆదివారం ఉదయం 10.30కు జరిగే ప్రధాన సభకు సుప్రసిద్ధ సాహిత్య విమర్శకులు ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి అధ్యక్షత వహిస్తారన్నారు.

ముఖ్య కార్యదర్శి జయలక్ష్మికి స్వాగతం

జిల్లా సచివాలయం: ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, భూ పరిపాలన ముఖ్య కమిషనర్(సీసీఎల్ఏ) జి.జయలక్ష్మికి అనంత, శ్రీసత్యసాయి కలెక్టర్లు ఆనంద్, శ్యాంప్రసాద్ స్వాగతం పలికారు. అనంత ఆర్డీటీ మైదానంలో మూడు రోజులపాటు జరిగే రాష్ట్ర స్థాయి క్రీడోత్సవాల ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

మామిడి చెట్టుకు రంగేసినట్టు..

పర్యావరణ మార్పుల దృష్ట్యా ఇటీవల వివిధ రకాల చెట్ల ఆకృతిలోను, రంగుల్లోను మార్పులు కనిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఇలాంటి దృశ్యాలు ఆసక్తిగా కనిపిస్తున్నాయి. విజయనగర్‌కాలనీలోకి ఓ ఇంటి ముందు ఉన్న మామిడి చెట్టు ఆకులకు ఎరుపు రంగు వేసినట్లు కనిస్తున్నాయి. కొన్ని ఆకులు పచ్చగాను, కొన్ని ఎరుపు రంగుల్లోను ఉన్నాయి. టక్కున చూస్తే మామిడి ఆకులకు రంగు వేశారా.. అనేటట్లు కనిపిస్తోంది. అటుగా వెళుతున్న కొంతమంది దీన్ని ఆసక్తిగా చూస్తున్నారు. **- న్యూస్‌టుడే, కమలానగర్**

ఆగాలి.. ఆచితూచి సాగాలి

నిత్యం రద్దీగా ఉండే గుత్తిరోడ్డులో వాహనాల రాకపోకలు ఇష్టారాజ్యంగా సాగుతున్నాయి. పాతూరు నుంచి తడకలేరు వంతెన వరకు కూడళ్లలో సిగ్నళ్లు లేక ఇష్టానుసారంగా వెళ్తున్నారు. కొన్నిచోట్ల చిమ్మచీకటి ఉంటోంది. ఆగి ప్రయాణం చేయాల్సిన చోట దూసుకెళ్తున్నారు. గుత్తి రోడ్డు నుంచి ఎన్టీఆర్ మార్గ్ కలిసే కూడలి నిత్యం అస్తవ్యస్తంగా ఉంటోంది. సమీపంలోనే పెట్రోలు బంకు, బ్యాంకులు, హోటళ్లు ఉండటం వల్ల వాహనాలను రోడ్లపైనే పార్కింగ్ చేస్తున్నారు. రద్దీ నియంత్రణకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. **– న్యూస్‌టుడే, ఆజాద్‌నగర్**

చెత్త తొలగించండయ్యా..

అనంతపురం గ్రామీణం ఎ.నారాయణపురం పంచాయతీ పరిధి బసవ తారకనగర్‌లోని పెట్రోల్ బంకు సీసీ రహదారి పక్కన చెత్తంతా గుట్టగా పడేశారు. ఎక్కడా చెత్తకుండీలు పెట్టలేదు. సమీపంలోని ఇళ్లు, హోటళ్ల యజమానులంతా కాగితాలు, ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థాలన్నీ అక్కడ పడేసి పోతున్నారు. వర్షం వస్తే వ్యర్థాలన్నీ కుళ్లి దుర్వాసన వస్తోందని, నెలల కొద్దీ చెత్త తొలగించలేదని వాహనదారులు, స్థానికులు వాపోతున్నారు. **- న్యూస్‌టుడే, రాంనగర్**

ఎప్పుడు కూలుతుందో?

మారుతీనగర్ మొదటి క్రాస్‌లో మిద్దె ఎత్తు పెరిగిన వేప చెట్టు ఆకులు రాలి పూర్తిగా ఎండిపోయింది. చెట్టు కొమ్మలు ఇళ్ల మీద, రహదారిపై కూలి పడే ప్రమాదం ఉంది. నగర కార్పొరేషన్ అధికారులు స్పందించి ఎండిన చెట్టు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, రుద్రంపేట**

కాలువలు నిర్మించి ఏం లాభం?

శివారు కాలనీల్లో ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన కాలువ ఉపయోగకరంగా లేదు. భాగ్యనగర్ శివారులో కాలువ నిర్మాణం చేపట్టారు. పక్కనే పలు ప్రాంతాలోంచి వచ్చిన మురుగంతా నిలబడుతోంది. కాలువలోకి వెళ్లే విధంగా అనుసంధానం సక్రమంగా చేయలేదు. కాలువ ఎత్తులో ఉంది. నేలతగ్గులో ఉంది. ఇది ప్రతిబంధకంగా మారింది. మురుగు నిల్వతో దుర్వాసన, దోమలు పెరిగి ఇబ్బందులు వస్తున్నాయి. **- న్యూస్‌టుడే, అశోక్‌నగర్**

నవదుర్గ టైర్ జోన్ సర్వీస్ షోరూమ్ ప్రారంభం

షోరూమ్ సిబ్బందితో మేనేజింగ్ అధికారులు

కమలానగర్, న్యూస్‌టుడే: అనంత నగరం గుత్తిరోడ్డు సమీపాన నవదుర్గ టైర్ జోన్ సర్వీస్ షోరూమ్‌ను మేనేజింగ్ అధికారులు శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఎంఆర్ఎఫ్ టైర్స్, సర్వీస్ ఫ్రాంఛైజ్ లాంటి అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచినట్లు వారు తెలిపారు. భారతదేశంలోనే అతిపెద్ద ఎంఆర్ఎఫ్ టైర్స్ మ్యాన్యుఫ్యాక్చరింగ్‌ను ఏర్పాటు చేశామన్నారు. టైర్స్‌తోపాటు సర్వీస్ సెంటర్‌ను అందుబాటులో ఉంచి, శిక్షణ కలిగిన వారే ఉద్యోగులుగా ఉన్నారన్నారు. జిల్లా ప్రజలకు నాణ్యమైన టైర్స్‌తోపాటు అలైవ్ వీల్స్ మంచి సర్వీసింగ్ ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. జిల్లా ప్రజలు ఈ అవశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

స్ఫూర్తిగీతం వందేమాతరం..

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: వందేమాతరం గీతం రూపుదిద్దుకొని 150 సంవత్సరాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా శుక్రవారం వివిధ విద్యాసంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ వందేమాతరం గీతం విద్యార్థులు ఆలపించారు. ఆర్ట్స్ కళాశాలలో వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలు నిర్వహించారు. టవర్‌క్లాక్ వద్ద మువ్వన్నెల జెండాలతో నినాదాలు చేశారు. హౌసింగ్ బోర్డు కాలనీలోని ఇన్ఫినిటీ పాఠశాలలో 150 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శించారు.

వందేమాతర గీతం పాడుతున్న భాజపా నాయకులు

అనంత నేరవార్తలు: జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో, కళ్యాణదుర్గంలో గౌరవ వందనం చేసి పోలీసులు వందేమాతరం గీతాలాపన చేశారు. స్వాతంత్య్ర సమరయోధులను స్మరించుకున్నారు.

తపోవనం: సప్తగిరి కూడలిలో భాజపా ఆధ్వర్యంలో జాతీయ గేయాన్ని ఆలపించారు. భాజపా అనుబంధ సంస్థల రాష్ట్ర కన్వీనరు కనుంపల్లి చిరంజీవిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు రాజేశ్, మీడియా అధికార ప్రతినిధి వెంకటేశ్వరరెడ్డి, భాజపా మైనార్టీ నాయకుడు జి.మహమ్మద్ రఫీ, భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆంజనేయులు, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

అనంతపురం (వైద్యం): మహనీయుల స్ఫూర్తితో ఉద్యోగులు పనిచేయాలని డీఎంహెచ్‌వో డాక్టర్ ఈ.బి.దేవి తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ఎదుట స్మారక కార్యక్రమం నిర్వహించారు.

ఎస్కేయూ: విద్యార్థులు సేవా దృక్పథం అలవరచుకోవాలని కేఎస్ఎన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మహమ్మద్ షఫీ పేర్కొన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో గురురాఘవేంద్ర అనాథ ఆశ్రమానికి సరకులు నగదు అందజేశారు.

150 అడుగుల జాతీయ జెండా ప్రదర్శిస్తున్న విద్యార్థులు

వైద్యశాలలో వీల్‌ఛైర్ చోరీ వెలుగులోకి

అనంతపురం(వైద్యం): సర్వజన వైద్యశాలకు మీనాక్షి ఫౌండేషన్ ఛైర్మన్ రవికాంత్ రమణ 50 వీల్‌ఛైర్లు వితరణగా అందజేశారు. ఈ క్రమంలో ఒక దాన్ని సైకియాట్రి విభాగంలో పనిచేసే ఓ ఎంఎన్‌వో దొంగలించాడు. దాన్ని విడదీసి పీడియాట్రిక్ విభాగంలో దాచిపెట్టాడు. వితరణగా ఇచ్చిన వాటిలో ఒకటి తక్కువగా ఉండటంతో అధికారులు విచారణ చేపట్టారు. ఎంఎన్‌వో నిర్వాకం వెలుగులోకి వచ్చింది. సదరు ఎంఎన్‌వోకు మెమో జారీ చేశారు. దొంగతనం చేసి అడ్డంగా దొరికిపోయినా వదిలేద్దాం అనే ధోరణిలో వ్యవహరించటంతో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

తండ్రి మందలింపు.. యువకుడి అదృశ్యం

అనంత నేరవార్తలు: అనంతపురం నగరంలోని రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అరవిందనగర్‌కు చెందిన యువకుడు ఉరుముల మిథున్ అదృశ్యమయ్యాడు. ఇతడు బీటెక్ పూర్తి చేసి ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఉద్యోగాన్వేషణ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నాడని తండ్రి తిమ్మయ్య మందలించాడు. గత నెల 20న అలిగి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. తిరిగి ఇంటికి చేరలేదు. పలుచోట్ల గాలించినా ఆచూకీ లభించలేదు. ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

'మోసం చేసి భూమి లాక్కున్నారు'

అనంతపురం (కమలానగర్): సొంత సోదరుడు, మరికొంత మందితో కలిసి తన భూమిని మోసం చేసి లాక్కున్నారని, న్యాయం చేయాలని గంటాపురం గ్రామానికి చెందిన మాతంగి వెంకటేష్ ఆరోపించారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ.. బత్తలపల్లి మండలం, గంటాపురం గ్రామం సర్వే నం: 266-4 లో తన ఇద్దరు కుమారులకు వాటాలు ఇవ్వగా తన పేరుపై 40 సెంట్ల భూమి వచ్చిందన్నారు. తన సోదరుడు వెంకటాద్రి 40 సెంట్ల భూమిలో 14 సెంట్లు ఇవ్వాలని కోరితే ఇవ్వగా... తనకు 26 సెంట్లు మిగిలిందన్నారు. సోదరుడు సొంత పొలం అమ్ముతున్నట్లు తెలిపాడని, దాంతోపాటు తన పొలం కూడా కలిపి చిట్రా శివయ్య, యోగానందచారి, షేక్షావలి, సూరి, రామాంజనేయులుకు అమ్మేశారన్నారు.

అర్హులందరికీ రుణాలు అందిస్తాం

ఆత్మకూరు: సొసైటీల ద్వారా అర్హులైన రైతులందరికీ వ్యవసాయ రుణాలు అందిస్తామని పి.యాలేరు సొసైటీ ఛైర్మన్ కృష్ణమోహన్ చౌదరి పేర్కొన్నారు. స్థానిక పి.యాలేరు సొసైటీలో శుక్రవారం రైతులకు వ్యవసాయ రుణాలను అందించారు. పార్టీలు చూడకుండా అర్హులకు మాత్రమే రుణాలు అందిస్తామని వివరించారు. 20 మంది రైతులకు రూ.35 లక్షల చెక్కులను అందించారు.

కోటి దీపోత్సవాన్ని విజయవంతం చేద్దాం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం నిర్వహించనున్న కోటి దీపోత్సవాన్ని విజయవంతం చేద్దామని ఈవో బాబు పిలుపునిచ్చారు. మండలంలోని పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం గ్రామస్థులతో సమావేశాన్ని నిర్వహించారు. ఏటా ఆలయంలో కార్తిక మాసంలో కోటి దీపోత్సవాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేశామని వివరించారు. అగ్నిమాపక నిరోధక వ్యవస్థ కోసం నీరు, ఇసుక అందుబాటులో ఉంచామన్నారు. భక్తులకు తాగునీరు, వైద్య శిబిరం, వసతి, అల్పాహారం అందుబాటులో ఉంచామని వివరించారు. ఆలయంలో ప్లాస్టిక్ బ్యాగుల వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తున్నామని భక్తులు విధిగా జ్యూట్ బ్యాగ్‌లు వినియోగించాలని కోరారు. ఆదివారం ఉదయం 10గంటలకు తులసీ దామోదర కల్యాణం, 6 గంటలకు కోటి దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

రాప్తాడు, న్యూస్‌టుడే: రాప్తాడు మండలం మాంటిస్సోరి ఎలైట్ విద్యార్థులు ఖోఖో, హ్యాండ్‌బాల్ పోటీల్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ సమీరా, ఎండి కృష్ణభరత్ తెలిపారు. 7వ తరగతి చదువుతున్న పూజ్య, జశ్వంత్ అండర్-14 కేటగిరి జిల్లా స్థాయిలో ఖోఖో పోటీల్లో, 10వ తరగతి చదువుతున్న వి.యల్ స్వాతి అండర్-17 కేటగిరిలో జిల్లాస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

పశు వైద్యశాలల్లో జేడీ ఆకస్మిక తనిఖీలు

తపోవనం: అనంతపురం గ్రామీణ మండలంలోని పలు పశు వైద్యశాలలను జిల్లా పశుసంవర్ధకశాఖ జేడీ డాక్టర్ ప్రేమ్‌చంద్ శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కాటిగాని కాలువ, కందుకూరు, చియ్యేడు వైద్యశాలల్లో రికార్డులు పరిశీలించి సలహాలు అందజేశారు. కందుకూరు పశువైద్యాధికారి ఉషను ప్రశ్నలు అడిగారు.

తెరపై ఈనాడు

కమలానగర్ : గంగ : **ఫోనిక్స్,** గౌరి : **మాస్ జాతర,** తరంగిణి : **జటాధర,** ఎస్వీ సినిమా : **ఆర్యన్,** నీలిమ : **ప్రీడియేటర్ బ్యాడ్‌ల్యాన్డ్స్,** త్రివేణి, శాంతి : **ది గర్ల్‌ఫ్రెండ్,** తేజశ్విని, సుధా : **ఫ్రీ వెడ్డింగ్ షో, డైస్ ఏరియా.**

ఆత్మకూరు పంచాయతీ కార్యాలయంలో పైకప్పు ఇనుప చువ్వలు

దెబ్బతిన్న భవనం

మరమ్మతులు చేయించలేరా?

ఆత్మకూరు, న్యూస్‌టుడే: పంచాయతీలకు ఆదాయం ఉన్నా వాటిని సద్వినియోగం చేసుకునేందుకు అనేక ఇబ్బందులు తప్పడం లేదు. నిత్యం అధికారులు కార్యాలయాలకు వెళుతున్నా అవి ఏ స్థితిలో ఉన్నాయన్న విషయాన్ని గమనించడం లేదు. ఆత్మకూరు పంచాయతీ కార్యాలయంలో పలుచోట్ల పైకప్పు దెబ్బతిని ఇనుప చువ్వలు కనిపిస్తున్నాయి. వాటిని అలానే వదిలేస్తే గాలితో చర్య జరిగి పూర్తిగా తుప్పు పట్టిపోతాయి. ఏళ్ల క్రితం నిర్మించిన ప్రభుత్వ భవనాలను మరమ్మతులు చేయాల్సి ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఎంపీడీవో కార్యాలయాన్ని రూ.10 లక్షలతో మరమ్మతులు చేయాలని 2 సంవత్సరాల నుంచి అనుకుంటున్నా నేటికీ పనులు చేపట్టలేదు.

(c) eenadu

తిరుచ్చిపై పాండురంగడి దర్శనం



కృష్ణుడి జన్మ నక్షత్రం రోహిణిని పురస్కరించుకుని తితిదే ఆధ్వర్యంలోని వాల్మీకిపురం పాండురంగ విఠలేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం విశేషాలంకరణలో రుక్మిణి, సత్యభామ సమేత పాండురంగ విఠలేశ్వరస్వామి తిరుచ్చి వాహనాన్ని అధిరోహించి వాల్మీకి క్షేత్రంలోని తిరుమాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. - న్యూస్‌టుడే, వాల్మీకిపురం

అష్టావధానం.. తెలుగుకే ప్రత్యేకం

పీలేరులోని శ్రీ భువన విద్యాలయంలో అష్టావధానాన్ని శుక్రవారం నిర్వహించారు. వి.కోటకు చెందిన మల్లెల నాగరాజు పృచ్ఛకులు అడిగిన ప్రశ్నలకు ఆసువుగా సమాధానాలిస్తూ తన పాండిత్యాన్ని ప్రదర్శించారు. పలువురు ప్రేక్షకులు సంధించిన ప్రశ్నలకూ సూటిగా జవాబిచ్చి మంత్రముగ్ధులను చేశారు. ఈ సందర్భంగా వక్తలు ఎస్వీ విశ్వవిద్యాలయం పూర్వ పాలకమండలి సభ్యుడు, కవి అబ్దుల్ ఖాదర్, సంధానకర్త వేంపల్లి అబ్దుల్‌ఖాదర్ మాట్లాడుతూ.. అష్టావధానం తెలుగుకు ప్రత్యేకం అన్నారు. ఇవే భాషను సజీవంగా ఉంచుతాయని చెప్పారు. న్యూస్‌టుడే, పీలేరు

వందేమాతరం.. స్ఫూర్తి తరంగం

కురబలకోట మండలం అంగళ్లులో జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థుల ప్రదర్శన

స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన గేయం 'వందేమాతరం'. ఈ గేయాన్ని రచించి శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తవ్వడాన్ని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా వేడుకలు నిర్వహించారు. భారీ ప్రదర్శనలు చేశారు. సామూహికంగా గీతాలాపన సాగించారు. విద్యార్థులు ప్రదర్శించిన 'వందేమాతరం' అక్షరమాల అందరినీ ఆకట్టుకుంది.
- న్యూస్‌టుడే, మదనపల్లె విద్య, బి.కొత్తకోట

బి.కొత్తకోటలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

వందేమాతరం 150 అక్షరాలు, సంఖ్య ఆకారంలో మదనపల్లె మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయం విద్యార్థులు

బి.కొత్త కోటలో విద్యార్థులు ఇలా..

కోడూరు పంచాయతీలో కేటుగాళ్లు

ఈనాడు, కడప

ఐదేళ్ల పదవీకాలం ముగుస్తుండటంతో పంచాయతీల్లో కొందరు ప్రజాప్రతినిధులు, అధికారులు బరితెగిస్తున్నారు. అందిన కాడికి నిధులు కాజేస్తున్నారు. ఈ తరహా వ్యవహారం రైల్వేకోడూరు గ్రామ పంచాయతీలో తాజాగా వెలుగు చూసింది. డివిజనల్ పంచాయతీ అధికారి మస్తాన్‌వలీ బృందం చేపట్టిన విచారణలో రూ.2.50 కోట్ల మేర అక్రమాలకు పాల్పడినట్లు తేల్చారు. నివేదికను కలెక్టర్ నిశాంత్‌కుమార్‌కు జిల్లా పంచాయతీ అధికారిణి రాధమ్మ సమర్పించారు.

రైల్వేకోడూరు పంచాయతీ కార్యాలయం

కన్నేసి.. ఆపై నిధులు మింగేసి

గ్రేడ్-1 పంచాయతీ అయిన రైల్వేకోడూరుకు భారీగా పన్ను వసూళ్లు, ఇతరత్రా ఆదాయం సమకూరుతుంది. ఇటీవలే 15వ ఆర్థిక సంఘం నిధులు కూడా విడుదలయ్యాయి. వీటిపై ఇద్దరు వార్డు సభ్యులు కన్నేశారు. కుర్చీ దిగేలోపు కాజేయాలని కుయుక్తులు పన్నారు. పంచాయతీ సర్పంచిని పక్కన పెట్టి పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ సాయంతో రూ.2 కోట్ల వరకు నిధులు కాజేశారు. నిబంధనలకు విరుద్ధంగా 15వ ఆర్థిక సంఘం నిధులను డీజిల్ ఖర్చులకు వినియోగించారు. పనులు చేయకుండానే, రికార్డులు లేకుండానే నిధులు ఖాతా నుంచి విడుదల చేశారు. పంచాయతీ కార్యదర్శి, అకౌంటెంట్‌గా పని చేసిన వ్యక్తి సహకారంతో ఈ అక్రమాలకు పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. ఇది వరకు కార్యదర్శిగా పని చేసిన రామసుబ్బారెడ్డి కూడా రూ.50 లక్షలు కాజేసినట్లు తేల్చారు.

చక్రం తిప్పిన ఇద్దరు వార్డు సభ్యులు

సానిపాయిలోనూ మెక్కారు

వీరబల్లి మండలం సానిపాయి గ్రామ పంచాయతీలో రూ.లక్షల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయి. రాజంపేట డీఎల్‌పీవో మస్తాన్‌వలీ, జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. దుర్వినియోగం చేసిన మొత్తం దాదాపు రూ.70 లక్షలు వరకు ఉంటుందని అంచనా. 14, 15వ ఆర్థిక సంఘం నిధులు, జనరల్ ఫండ్స్ నుంచి నిధులను ఇష్టారీతిన మెక్కినట్లు గుర్తించారు. ఇందుకు పంచాయతీ కార్యదర్శి పి.బాలస్వామి బాధ్యుడిగా గుర్తించారు. ప్రస్తుతం ఆయన వైఎస్సార్ కడప జిల్లా దువ్వూరు మండలంలో పని చేస్తున్నారు. ఇతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీపీవో రాధమ్మ కడప జిల్లా పంచాయతీ అధికారికి లేఖ రాశారు.

శ్రీచరణి.. పులకించె క్రీడావని

తల్లిదండ్రులు రేణుక, చంద్రశేఖర్‌రెడ్డిలతో శ్రీచరణి

ఊరేగింపులో పాల్గొన్న జన సందోహం

ఈనాడు, కడప- కడప క్రీడలు, న్యూస్‌టుడే: ప్రపంచ కప్ గెలుపు తర్వాత తొలిసారిగా కడప వచ్చిన అంతర్జాతీయ మహిళా క్రికెటర్, తెలుగు తేజం నల్లపురెడ్డి శ్రీచరణికి నగరంలో శుక్రవారం రాత్రి ఘన స్వాగతం లభించింది. వందలాది మంది క్రీడాభిమానుల మధ్య జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కనులపండవగా ఊరేగింపు సాగింది. యువత, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్య తరలివచ్చి ఘన నీరాజనాలు పలికారు. తొలుత కళాక్షేత్రం వద్ద అలంకరించిన గుర్రపు బండిలో తల్లిదండ్రులు రేణుక, చంద్రశేఖర్‌రెడ్డిలతో కలిసి శ్రీచరణిని కూర్చోబెట్టారు. ఏడురోడ్లు, ఎన్టీఆర్, కోటిరెడ్డి కూడళ్ల మీదుగా ఎర్రముక్కపల్లె నుంచి రాజీవ్ మార్గ్ వద్దకు ర్యాలీ సాగింది. రోడ్డు పొడవునా పెద్దఎత్తున బాణసంచా కాలుస్తూ... వాయిద్యాలు మోగిస్తూ సందడి చేశారు. అనంతరం వైఎస్సార్-ఏసీఏ స్టేడియానికి వాహనాల్లో చేరుకున్నారు. అక్కడ శ్రీచరణిని జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కడప, కమలాపురం ఎమ్మెల్యేలు మాధవిరెడ్డి, పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో కడప మేయర్ ముంతాజ్ బేగం, జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడు భరత్‌రెడ్డి, స్టేడియం కమిటీ ఛైర్మన్ శ్రావణ్‌రాజ్‌రెడ్డి, క్రికెట్ సంఘం కార్యదర్శి రెడ్డిప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు.

భయం కాదు.. నమ్మకం పెంపొందిద్దాం

రాయచోటి, న్యూస్‌టుడే: పోలీసులంటే భయం కాదు.. నమ్మకం కలిగేలా పని చేయాలని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి అన్నారు. జిల్లా నేర సమీక్ష సమావేశం రాయచోటిలోని పోలీసు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. విధుల నిర్వహణలో ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, అపరిష్కృత కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజల్లో విశ్వసనీయత పెంచేలా ప్రతి అధికారి పని చేయాలన్నారు. గ్రామాలు, పట్టణాల్లోని కాలనీలను తరచూ సందర్శించాలని, ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకోవాలని చెప్పారు. నేర నియంత్రణ, గంజాయి రవాణా అరికట్టడం, విద్యాలయాల్లో కఠినంగా చూపాలన్నారు. క్రికెట్ బెట్టింగ్, కోడి పందేలు, జూదం వంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉందని చెప్పారు. సామాజిక మాధ్యమాలపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. సమీక్షలో జిల్లా అదనపు ఎస్పీ(పరిపాలన) ఎం.వెంకటాద్రి, రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే, డీఎస్పీలు మహేంద్ర, కృష్ణమోహన్, జిల్లాలోని సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

అద్దెల అగచాట్లకు త్వరలో చెల్లు

అంగన్‌వాడీ భవనాల పూర్తికి చర్యలు

రూ. 22 కోట్లతో అధికారుల అంచనాలు

కంభంవారిపల్లి, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం విద్యా వ్యవస్థపై నిర్లక్ష్యం వహించింది. ఈ క్రమంలోనే అంగన్‌వాడీలనూ అంతగా పట్టించుకోలేదు. దీంతో అద్దె భవనాల్లో చిన్నారులు ఇబ్బందులు పడుతూ వచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విషయాన్ని గుర్తించి శ్రీకారం చుట్టింది. అమలు చేస్తోంది. ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలల అభివృద్ధితో పాటు, అంగన్‌వాడీ కేంద్రాల మెరుగుకు చర్యలు చేపట్టింది. అసంపూర్తిగా ఉన్న భవనాలను పూర్తి చేయాలనే లక్ష్యంతో అవసరమయ్యే నిధులను అంచనా నివేదిక సిద్ధం చేయించింది.

● మొత్తం 239 అసంపూర్తి భవనాలు: జిల్లాలో 239 అంగన్‌వాడీ భవనాలు అసంపూర్తిగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ మేరకు నివేదిక రూపొందించారు. వీటి పూర్తికి సుమారు రూ. 22 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. ఈ విషయమై ఐసీడీఎస్ పీడీ హైమావతి మాట్లాడుతూ.. అసంపూర్తిగా ఉన్న భవనాలను త్వరగా పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు. ప్రస్తుతం పిల్లలకు ఇబ్బంది లేకుండా ఉన్న భవనాల్లోనే తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కంభంవారిపల్లెలో అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ కేంద్ర భవనం

యోధులూ! ఆలస్యమెందుకు!!

యువ ఏఐ యూత్ గ్లోబల్ ఛాలెంజ్‌కు ఆహ్వానం

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: కృత్రిమ మేధ(ఏఐ) ఇప్పుడు అన్ని రంగాల్లో శరవేగంగా విస్తరిస్తోంది. ఈ నేపథ్యంలో అవకాశాలను అందిపుచ్చుకునేందుకు కేంద్ర ప్రభుత్వం విద్యార్థులను ఆ దిశగా ప్రోత్సహిస్తోంది. ఇందుకుగాను మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రాన్ అండ్ ఐటీ మై భారత్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రాన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంయుక్త భాగస్వామ్యంలో యువ ఏఐ యూత్ గ్లోబల్ ఛాలెంజ్ పేరుతో పోటీల నిర్వహణకు శ్రీకారం చుట్టింది. జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఏఐ ఆధారంగా ఎలా పరిష్కరించవచ్చో తెలిపితే బహుమతులు అందించనుంది.

● ఇవీ ప్రాధాన్య అంశాలు: కృత్రిమ మేధ, పరిజ్ఞానం, సృజనాత్మక ఆలోచనలు, బాధ్యతాయుత వినియోగ పద్ధతులకు ప్రాధాన్యం ఇస్తారు. సామాజిక, సాధికారత, వ్యవసాయ, పరిశ్రమలు, రవాణా రంగాలు, స్మార్ట్ ఎకో సిస్టమ్, గ్రీన్ ఎనర్జీ, సుస్థిర నగరాలు, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాల్లో విద్యార్థులు ప్రాజెక్టులు రూపొందించాల్సి ఉంటుంది.

● వీరు అర్హులు: పోటీల్లో పాల్గొనేందుకు 13- 21 ఏళ్ల లోపు వారు అర్హులు. 8వ తరగతి నుంచి పది, ఇంటర్, డిగ్రీ, బీటెక్ చదువుతున్న విద్యార్థులు విడిగా, ఇద్దరు బృందంగా దరఖాస్తు చేసుకోవచ్చు. విజేతల ప్రాజెక్టులను వచ్చే ఏడాది ఫిబ్రవరి 19, 20 తేదీల్లో దిల్లీ వేదికగా నిర్వహించే గ్లోబల్ ఏఐ సమ్మిట్‌లో ప్రదర్శిస్తారు.

యువ గ్లోబల్ యూత్ చాలెంజ్ చిత్రం

● రూ. లక్షల్లో బహుమతులు: ప్రథమ స్థానంలో నిలిచిన ప్రాజెక్టుకు రూ. 15 లక్షలు, ద్వితీయంలో నిలిస్తే రూ. 10 లక్షలు, ప్రత్యేక గుర్తింపు అవార్డుల కింద రూ. 5 లక్షలు అందిస్తారు. దిల్లీలో నిర్వహించే కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఉచిత ప్రయాణం, వసతి సౌకర్యాలు కల్పిస్తారు. మైనర్లతో పాటూ ఒక గార్డియన్‌కూ అవకాశం ఉంటుంది.

● దరఖాస్తు ఇలా చేయొచ్చు: ఈ నెల 30 లోపు https://impart.inindiaai.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఆన్‌లైన్‌లో ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు ఉంది. దరఖాస్తు పత్రంలో ప్రాజెక్ట్ వివరాలు తెలపాలి. అర్హతలకు సంబంధించిన సమాచారం కచ్చితంగా ఉంటేనే దరఖాస్తు స్వీకరిస్తారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరగాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. పీలేరు మండలం తలపుల పీహెచ్‌సీని ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ విభాగాలను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడారు. చిన్న పిల్లలకు వేసే వ్యాధి నిరోధక టీకాలపై ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు. తలపుల పీహెచ్‌సీ పరిధిలో 68 మంది పిల్లలు రక్తహీనతతో బాధపడుతున్నట్లు తెలుసుకుని వైద్యాధికారులను ప్రశ్నించారు. పీహెచ్‌సీల్లో ప్రసవాలు నమోదు కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గడువు ముగిసిన సూది మందులు, మాత్రలు ఆసుపత్రిలో ఉండకూడదని చెప్పారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. వైద్యాధికారి చంద్రశేఖర్‌నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

తలపుల పీహెచ్‌సీలో పరిశీలిస్తున్న కలెక్టర్ నిశాంత్ కుమార్

మదనపల్లె.. మోసపోతూనే ఉంది

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: పద్దెనిమిది సంవత్సరాలుగా మదనపల్లె పట్టణ ప్రజలు రక్షిత నీటి కోసం నిరీక్షిస్తూనే ఉన్నారు. పాలకులు మాత్రం వాయిదాల మీద వాయిదాలు వేసుకుంటూ దాట వేస్తూనే ఉన్నారు. ప్రతిసారి ఎన్నికల ప్రచారంలో అన్ని రాజకీయ పార్టీలు ఈ సమస్యను ప్రచార అస్త్రంగా వాడుకుంటున్నాయి. అధికారంలోకి వచ్చాక విస్మరిస్తున్నాయి.

జనం గొంతులకు అందని రక్షిత జలాలు

● చిల్లిగవ్వ ఇవ్వని వైకాపా ప్రభుత్వం: మదనపల్లె పట్టణ ప్రజలకు రక్షిత జలాలు అందించాలనే లక్ష్యంతో రెండు వేసవి జలాశయాలను(ఎస్ఎస్ ట్యాంకులు) నిర్మించడానికి 2007లో అప్పటి ప్రభుత్వం అనుమతిచ్చింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన తెదేపా ప్రభుత్వం నిర్మాణ పనులు వేగవంతం చేసింది. బెంగళూరు రోడ్డు చిప్పిలి వద్ద 140 ఎకరాలు, పుంగనూరు రోడ్డు గుంటివారిపల్లె వద్ద 170 ఎకరాల్లో జలాశయాల నిర్మాణం చేపట్టి హెచ్ఎన్ఎస్ఎస్ కాలువకు అనుసంధానం చేసింది. ఇంతలో ఎన్నికలు రావడం.. ఆ తర్వాత వైకాపా అధికారంలోకి వచ్చింది. ఆ ప్రభుత్వం నిర్మాణ పనులు పూర్తిగా విస్మరించింది. ప్రస్తుతం రెండు జలాశయాలకు మొరవ పనులతో పాటు, ఇన్‌టెక్ వెల్, చిప్పిలి వద్ద రక్షణ గోడ పూర్తి చేయాల్సి ఉంది. ● కోర్టులో కేసు ఉన్నందున పనులు ఆగాయి. ఈ విషయమై హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ విఠల్ ప్రసాద్ మాట్లాడుతూ.. కోర్టు కేసు రీత్యా చిప్పిలి వద్ద నిర్మించిన ఎస్ఎస్ ట్యాంకు రక్షణ గోడ నిర్మాణ పనులు మధ్యలో ఆగిపోయాయన్నారు. మిగిలిన పనులు హెచ్ఎన్ఎస్ఎస్ ప్యాకేజీలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

చిప్పిలి సమీపంలో నిర్మించిన వేసవి జలాశయం

పట్టణం: మదనపల్లె	ప్రాజెక్ట్ పేరు: చిప్పిలి, గుంటివారిపల్లె వేసవి జలాశయాలు	మంజూరైన సంవత్సరం: 2007	ఎంత వరకు పూర్తయింది: 85 శాతం
జనాభా: 2 లక్షలు		నిర్మాణ వ్యయం: రూ. 478 కోట్లు	ఎందుకు ఆగిపోయింది: వైకాపా ప్రభుత్వంలో నిధులివ్వకపోవడం
రోజుకు అవసరమైన నీరు: 18.12 ఎంఎల్‌డీ		నిర్మాణం ప్రారంభం: 2009	
ప్రస్తుతం అందిస్తున్నది: 15.02 ఎంఎల్‌డీ		పూర్తిచేయాల్సిన సమయం: 3 సంవత్సరాలు	పూర్తికి అవసరమైన నిధులు: రూ. 50 కోట్లు

2,890 ఆస్తులకు ఒకే ఫోన్ నంబరు

వాల్మీకిపురం పంచాయతీ కార్యదర్శి ఘనత

ఈనాడు, కడప: అన్నమయ్య జిల్లాలోని వాల్మీకిపురం గ్రామ పంచాయతీలో 4,390 ఆస్తులు(ప్రాపర్టీ) ఉండగా.. వీటిలో 2,859 వాటికి ఒకే చరవాణి నంబరు 'స్వర్ణ పంచాయతీ పోర్టల్'లో ఉండటాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. గ్రామ పంచాయతీ కార్యదర్శులు కొందరు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనడానికి ఇదో ఉదంతంగా పేర్కొంది. నిర్లక్ష్యం, అవినీతి అక్రమాలకు పాల్పడ్డారంటూ వాల్మీకిపురం పంచాయతీ కార్యదర్శి రవీంద్రనాథ్‌పై సస్పెన్షన్ వేటేసింది. అనుమతి లేకుండా కేంద్రాన్ని వదిలివెళ్లరాదని ఆదేశించింది. ఇదే స్థాయిలో గ్రేడ్-1(మేజర్) పంచాయతీలైన రాజంపేట మండలం కూచివారిపల్లె, నందలూరులోని నాగిరెడ్డిపల్లె, కలికిరి, నందలూరు పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

● పారదర్శకతకు నిలువునా పాతర: వైకాపా ప్రభుత్వ హయాంలో కొందరు కార్యదర్శులు పారదర్శకతకు పాతరేసి ఇష్టారాజ్యంగా నిధులు మింగారు. వసూలు చేసిన పన్నులను పంచాయతీ ఖాతాలో జమ చేయలేదు. ఇలాంటి పరిస్థితిలో ఆస్తి, నీటి పన్ను వసూళ్లు, ఇతర ఆర్థిక లావాదేవీలు పారదర్శకంగా నిర్వహించేలా 'స్వర్ణ పంచాయతీ పోర్టల్'ను ప్రభుత్వం తెచ్చింది. ఈ నెల ఒకటి నుంచి ఆచరణలో పెట్టింది.

వాల్మీకిపురం గ్రామ పంచాయతీ కార్యాలయం

● సమీక్షలో బండారం బట్టబయలు: చెల్లింపులన్నీ ఈ పోర్టల్ ద్వారానే చేయాల్సి ఉండటంతో ప్రతి రోజూ ఆదాయ వ్యయాల లెక్కలు తెలుతాయి. ప్రభుత్వానికి లెక్కలు అందుబాటులో ఉండటంతో అవినీతి అక్రమాలకు ఆస్కారం లేకుండా పోతుంది. ఇందులోనూ కొందరు కార్యదర్శులు అడ్డదారులు తొక్కారు. మ్యాపింగ్‌లో ఘోర తప్పిదాలకు పాల్పడ్డారు. పంచాయతీ పరిధిలోని ఆస్తులకు వాటి యజమాని ఫోన్ నంబర్ మ్యాపింగ్‌కు బదులుగా తమకు ఇష్టమొచ్చిన సంఖ్యను వందలాది వాటికి నమోదు చేశారు. ఇటీవల సమీక్షించిన రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ కమిషనర్ కృష్ణతేజ ఈ బండారాన్ని బయటపెట్టారు.

● 501 పంచాయతీల్లో తప్పులు: జిల్లాలోని 501 పంచాయతీల్లో సింహభాగం తప్పులు దొర్లినట్లు అధికారులు గుర్తించారు. ఇలా చేయడం ద్వారా యజమానులకు సమాచారం అందకపోవడం, సకాలంలో పన్నులు చెల్లించకపోవడం, ఇతరత్రా అక్రమాలకు ఆస్కారం ఏర్పడుతుంది. పోర్టల్ ద్వారా వ్యవహారాలు సాగే పక్షంలో దోపిడీకి ఆస్కారం ఉండదనే భావనతో ఈ తరహా తప్పులకు కార్యదర్శులు కొందరు తెర లేపినట్లు అధికారులు గుర్తించారు.

ప్రభుత్వ భూములను కట్టబెట్టేశారు

ఇష్టారీతిన వ్యవహరించిన రిజిస్ట్రార్

ఈనాడు, కడప, న్యూస్‌టుడే- రాజంపేట గ్రామీణ: రాజంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ వేదికగా ప్రభుత్వ భూములకు భారీగా రిజిస్ట్రేషన్లు చేసినట్లు అవినీతి నిరోధక శాఖ(అనిశా) విచారణలో వెలుగుచూసింది. రాజంపేటలోని కార్యాలయంలో అనిశా అధికారులు బుధవారం తనిఖీలు చేశారు. పలు రికార్డులు స్వాధీనం చేసుకుని కడపలోని కార్యాలయంలో పరిశీలించారు. పలు ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తుల పేర్లతో రిజిస్ట్రేషన్ చేసినట్లు ఆధారాలు సేకరించారు. వీటిలో రేణిగుంట- కడప గ్రీన్‌ఫీల్డ్ రహదారి వెంట అధిక సంఖ్యలో భూములున్నట్లు గుర్తించారు. ఈ విషయమై సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాసులును ప్రశ్నించినట్లు తెలిసింది. అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలంటూ రాజంపేట గత సబ్ కలెక్టర్ నదియాదేవి జారీ చేసిన ఉత్తర్వులు అమలు చేయకపోవడం పైనా ప్రశ్నించినట్లు సమాచారం. ● రాజంపేట రెవెన్యూ గ్రామం పరిధిలో సర్వే నంబరు 1584లో ఉన్న 4.90 ఎకరాల ప్రభుత్వ భూమికి రిజిస్ట్రేషన్ చేశారు. ఇందులో మండల స్థాయి ప్రజాప్రతినిధి హస్తం ఉన్నట్లు తేలింది. ● సర్వే నంబరు 1580 కింద 4.15 ఎకరాల ప్రభుత్వ భూమి సైతం ఓ వైకాపా నేత పేరిట రిజిస్ట్రేషన్ అయింది. ● మిట్టమీదపల్లె రెవెన్యూ గ్రామంలో సర్వే నంబరు 1077/4లో 4.97 ఎకరాలనూ అప్పనంగా ఇతరుల పేరిట రిజిస్ట్రేషన్ చేసేశారు. వీటన్నింటిపై సమగ్ర నివేదికను అనిశా అధికారులు రూపొందించారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : కడప : 99899 97626 మదనపల్లి : 80080 01768

(c) eenadu

జాతీయ స్ఫూర్తి నింపిన వందేమాతరం

రాయచోటి, న్యూస్‌టుడే: వందేమాతరం గీతం స్వాతంత్ర్య సమర యోధుల్లో, భారతీయుల్లో జాతీయ స్ఫూర్తిని రగిలించి శక్తివంతంగా తయారుచేసిన రణన్నినాదమని జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.వెంకటాద్రి తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సామూహిక గేయాలాపన కార్యక్రమం నిర్వహించారు. 1875 నవంబరు 7న వందమాతరం గేయాన్ని బంకిం చంద్ర ఛటర్జీ రచించారన్నారు. 150 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి ఒక్కరు దేశభక్తిని చాటేలా ఘనంగా వందేమాతరం గేయాన్ని ఆలపించాలన్నారు. మాతృ భూమిపై ప్రేమ, ఐక్యత, దేశభక్తికి ప్రతీక అన్నారు. 150 ఏళ్లుగా గేయం భారతీయుల హృదయాలలో ఉత్సాహం, భక్తిని నింపుతోందని ఆయన తెలిపారు. పోలీసు సిబ్బంది గేయం స్ఫూర్తితో దేశానికి, ప్రజలకు మరింత నిబద్ధతతో సేవలు అందించాలని ప్రతిజ్ఞ చేయాలన్నారు. అనంతరం వందేమాతరం గేయాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, డీపీవో సిబ్బంది, పోలీసులు, హోంగార్డులు పాల్గొన్నారు.

గౌరవ వందనం చేస్తున్న జిల్లా అదనపు ఎస్పీ ఎం.వెంకటాద్రి, రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే, పోలీసు అధికారులు

పురమిత్ర.. మెరుగైన సేవల్లో కీలక పాత్ర

పోరులు వినియోగించుకుంటే మేలు
ఉపయోగాలపై పట్టణ ప్రజలకు అవగాహన

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రజలకు పారదర్శక సేవలు అందించేందుకు నూతన సాంకేతికతను అందుబాటులోకి తెస్తోంది. ప్రజల సమస్యలను సులువుగా, వేగవంతంగా పరిష్కరించేందుకు పురమిత్ర యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రజారోగ్యం, నీటి సరఫరా, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, పారిశుద్ధ్యం, విద్యుత్ వంటి విభాగాలకు చెందిన సేవల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండానే ఈ యాప్ ద్వారా పరిష్కరించుకునే వెసులుబాటు కల్పించారు. ఈ యాప్‌పై ప్రజలను అప్రమత్తం చేయడానికి సిబ్బంది అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు.

గడప గడపకూ అవగాహన

జిల్లాలోని రాయచోటి, మదనపల్లె, రాజంపేట పట్టణాల్లో గడప గడపకూ వెళ్లి సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. వార్డు సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి ఈ యాప్‌పై అవగాహన కల్పించి చరవాణిల్లో డౌన్‌లోడ్ చేయిస్తున్నారు.

పురపాలిక	జనాభా	వార్డులు	నివాస గృహాలు
మదనపల్లె	2.20 లక్షలు	40	82,000
రాయచోటి	1.30 లక్షలు	34	34,000
రాజంపేట	80 వేలు	29	13,145

ఫోటో పంపితే పరిష్కారం

పురమిత్ర యాప్ ద్వారా ఏదైనా సమస్య ఉంటే ఫోటో తీసి పంపితే సంబంధిత అధికారులకు వెళ్తుంది. వెంటనే ఆ అధికారి, క్షేత్రస్థాయి సిబ్బంది ఆ ప్రాంతానికి వెళ్లి సమస్యను పరిష్కరిస్తారు. ఫోటో తీయలేని సందర్భంలో వాయిస్ మెసేజ్‌లు పెట్టవచ్చు. కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేయాల్సిన అవసరం ఉండదు.

ఏమేం సమస్యలు చెప్పవచ్చు

పట్టణాల్లో చెత్త తొలగించకపోయినా, మురుగు కాలువలు పూడికకు గురైనా, వీధి దీపాలు వెలగకున్నా, విద్యుత్తు తీగలు వేలాడుతున్నా, చెత్త సేకరించే సిబ్బంది రాకున్నా, పైప్‌లైన్ లీకేజీలు, తాగునీటి సరఫరా ఇలా ఏ విభాగంలో సమస్య ఉన్నా కార్యాలయం గడప తొక్కకుండా యాప్ ద్వారానే ఫిర్యాదు చేయవచ్చు.

రాజంపేట పురపాలక ప్రజలకు పుర యాప్ గురించి వివరిస్తున్న సిబ్బంది

నెల రోజుల్లో పూర్తిస్థాయి అవగాహన

రాజంపేటలో 13,145 ఇళ్లుండగా 2,300 ఇంటి యజమానులకు, అద్దెకు ఉన్న వారికి ఈ పుర మిత్ర యాప్ డౌన్‌లోడ్ చేయించారు. మరో నెల రోజుల్లో పూర్తిస్థాయిలో యాప్ డౌన్‌లోడ్ చేయించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు కమిషనర్ తెలిపారు. దీని ద్వారా ప్రజలకు సమయం వృథా కాదని, అధికారులు కూడా కచ్చితంగా ఫిర్యాదులపై స్పందించాల్సి ఉంటుంది. దీని వల్ల సకాలంలో పుర ప్రజలకు మెరుగైన సేవలందుతాయి. - శ్రీనివాసులు, కమిషనర్, రాజంపేట పురపాలక సంస్థ

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..
బ్రాహ్మణ అవివాహితులకు సువర్ణావకాశం
నేడు, రేపు బ్రాహ్మణ అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' బ్రాహ్మణ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, నవంబర్ 08న), రేపు (ఆదివారం, నవంబర్ 09న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 9154366099 & 9154772006 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

కార్తిక వన మహోత్సవానికి ఏర్పాట్లు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: పులపుత్తూరు గ్రామ పరిధిలో ఆదివారం నిర్వహించే కార్తిక వన మహోత్సవ ఏర్పాట్లను రాజంపేట జనసేన పార్టీ పార్లమెంట్ బాధ్యుడు యల్లటూరు శ్రీనివాసరాజు శుక్రవారం పరిశీలించారు. రెండు జిల్లాల నుంచి క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో జరిగే ఈ వేడుకకు సంస్కృతీ సంప్రదాయాలకు అనుగుణంగా ఈ ఉత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

పులపుత్తూరు వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న జనసేన పార్టీ నాయకులు, శ్రీనివాసరాజు, ఇతర నేతలు

వీరభద్రుడి సేవలో సబ్ కలెక్టర్లు

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటిలో వెలసిన శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయాన్ని రాజంపేట, మదనపల్లె సబ్ కలెక్టర్లు భావన, చల్లా కల్యాణిలు శుక్రవారం సందర్శించారు. ఆలయ అధికారులు, అర్చకులు వారికి సాదర స్వాగతం పలికారు. ఉప ఆలయాల్లో పూజలు చేశారు. ప్రధాన ఆలయంలోని వీరభద్రస్వామి, భద్రకాళీదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టతను అర్చకులు వారికి తెలియజేశారు. అనంతరం స్వామివారి ఆస్థాన మండపంలో ఆలయ అధికారి వెంకటరమణారెడ్డి, అర్చకులు వారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్లను సత్కరిస్తున్న ఆలయ అధికారులు, అర్చకులు

యూనియన్ బలోపేతంతోనే సమస్యల పరిష్కారం

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: యూనియన్ బలోపేతంతోనే సమస్యలను సాధించుకునేందుకు అవకాశం ఉంటుందని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ అన్నారు. శుక్రవారం స్థానిక సీఎస్ఐ ఫంక్షన్ హాల్‌లో సీఐటీయూ అనుబంధ ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ రెండో జిల్లా మహాసభలు మదనపల్లె ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించారు. సభ ప్రారంభానికి ముందు సీఐటీయూ జెండాను, పార్టీ స్తూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం మృతి చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల ఆత్మశాంతికి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయిదు నెలలుగా మధ్యాహ్న భోజనాలకు సంబంధించిన ప్రభుత్వ బకాయిలు విడుదల చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు ప్రాధాన్యత ఇస్తున్నారే తప్పా కార్మిక భద్రత, వేతనాల పెంపుపై పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కోశాధికారి లక్ష్మీదేవి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీలక్ష్మి, రాజేశ్వరి, మదనపల్లె ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు మధురవాణి, గంగాదేవి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సుబ్బరావమ్మ, వేదికపై నాయకులు

ఎంబీఏ విద్యార్థి దారుణ హత్య

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: దుండగుల చేతిలో విద్యార్థి దారుణ హత్యకు గురైన ఘటన బి.కొత్తకోట మండలం గుడిసెవారిపల్లె వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. అదే గ్రామానికి చెందిన వెంకటరమణారెడ్డి, శ్యామలమ్మ దంపతులకు బి.జయప్రకాశ్‌రెడ్డి(22), గిరివర్ధన్‌రెడ్డి కుమారులు ఉన్నారు. వెంకటరమణారెడ్డి కొంత కాలం కిందట అనారోగ్యంతో మృతి చెందారు. జయప్రకాశ్ మదనపల్లెలోని ఓ కళాశాలలో ఎంబీఏ చదువుతున్నారు. అయితే అతను మద్యానికి బానిసై నాలుగు నెలలుగా కళాశాలకు వెళ్లడం లేదు. అంతే గాక తల్లిని నిత్యం వేధింపులకు గురి చేస్తున్నారు. ఈ వేధింపులు తట్టుకోలేక ఆమె, గిరివర్ధన్‌రెడ్డితో మదనపల్లెలోని పుట్టింటికి వెళ్లింది. స్వగ్రామంలో ఒంటరిగా ఉంటున్న జయప్రకాశ్‌రెడ్డి తరచూ తల్లి వద్దకు వెళ్లి గొడవ పడుతుండగా బంధువులు సర్ది చెప్పి పంపేవారు. ఈ క్రమంలో అతని మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతుడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు చెప్పారు. హత్య చేసిన దుండగులను పట్టుకునేందుకు మూడు ప్రత్యేక బృందాలను మదనపల్లె డీఎస్పీ ఏర్పాటు చేశారని స్థానిక సీఐ గోపాల్ రెడ్డి తెలిపారు. క్లూస్‌టీంతో పాటు డాగ్‌స్క్వాడ్ హత్య జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి వేలిముద్రలతో పాటు ఆధారాలు సేకరించాయన్నారు.

జయప్రకాశ్‌రెడ్డి (పాత చిత్రం)

రాయితీపై రైతులకు అవగాహన

కలకడ (న్యూస్‌టుడే) : ప్రభుత్వం పాడి రైతులకు ఇచ్చే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్థ శాఖ అధికారి గుణశేఖర్ పిళ్లై అన్నారు. శుక్రవారం మండలంలోని సింగనొడ్డిపల్లెలో పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు నిర్వహించారు. పెయ్య దూడలు మాత్రమే జన్మించేలా సెక్స్ సార్టెడ్ సెమెన్‌ను రైతులకు రాయితీపై రూ.150 లకే అందజేస్తున్నామని చెప్పారు. అనంతరం పాడి రైతులకు ఖనిజ లవణాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాయచోటి పశువైద్య ఉప సంచాలకులు మాలకొండయ్య, పశు వైద్యాధికారులు క్రిష్ణయ్య, సుబ్బారావు, తేజకల్యాణ్, పాడి రైతులు పాల్గొన్నారు.

పశు పోషకులకు ఖనిజ లవణాలు అందజేస్తున్న పశుసంవర్థక శాఖ జిల్లా అధికారి గుణశేఖర్ పిళ్లై

సత్తా చాటారు.. ప్రదర్శనలో మెరిశారు

జిల్లా అధికారుల నుంచి ప్రశంసాపత్రాలను అందుకుంటున్న చిట్వేలి విద్యార్థులు

చిట్వేలి (పుల్లంపేట), న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి నైపుణ్య పోటీలకు చిట్వేలి ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రాజెక్టు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు దుర్గరాజు తెలిపారు. శుక్రవారం జిల్లాస్థాయిలో రాయచోటిలో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు చిట్వేలి రఫీ చేతన, నవిత రూపొందించిన 'డీహైడ్రేటెడ్ ఫ్రూట్ ఇండస్ట్రీ' ప్రాజెక్టు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు అధ్యాపకులు తెలిపారు. చిన్మయి, బృందా, దీక్ష విద్యార్థులు తయారు చేసిన కంప్యూటర్ నెట్వర్కింగ్ ప్రాజెక్టు జిల్లాస్థాయిలో తృతీయ స్థానంలో నిలిచిందన్నారు. రాష్ట్రస్థాయి పోటీలు ఈ నెల 14న విజయవాడలో జరగనున్నాయని తెలిపారు. రాష్ట్ర పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించింది.

చిన్నమండెం : రాయచోటి వైట్ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి నైపుణ్య పోటీల్లో చిన్నమండెం ఆదర్శ పాఠశాల విద్యార్థినులు తమ ప్రతిభను చాటి మొదటి, మూడో బహుమతులు అందుకొన్నట్లు ప్రిన్సిపల్ మలాంషా వలీ తెలిపారు. వృత్తి విద్యా ఉపాధ్యాయురాలు ఉమ ఆధ్వర్యంలో తొమ్మిదో తరగతి విద్యార్థినులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఇందులో ఎవాల్యుయేషన్ ఆఫ్ మనీ వ్యాసరచనలో సి.హర్షిత, టి.అవంతికలు మొదటి బహుమతిని సాధించగా మనీ ప్రింటింగ్ అండ్ ఏటీఎంలో బి.శశిరేఖ, కె.సుస్మితలు ప్రతిభ చాటి మూడో బహుమతిని అందుకొన్నట్లు వివరించారు. వీరు జిల్లాస్థాయిలో చూపిన ప్రతిభను పాఠశాల ఉపాధ్యాయులు మెచ్చుకొని అభినందించారు. సహచర విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

మొదటి, మూడో బహుమతులు అందుకొన్న విద్యార్థినులతో వృత్తి విద్యా ఉపాధ్యాయురాలు

రాయుడికి మ్యాజిక్ స్టార్ బోస్ పురస్కారం

యు.పి.రాయుడు

రాజంపేట, న్యూస్‌టుడే: మ్యాజిక్ స్టార్ బోస్ అవార్డుకు రాజంపేటకు చెందిన ఇంద్రజాలికుడు, జాదూగర్ అవార్డు గ్రహీత యు.పి.రాయుడు ఎంపికయ్యారు. ఇంద్రజాలికుల సంఘం ఆధ్వర్యంలో ఏటా నిర్వహించే ఇంద్రజాల మహోత్సవాన్ని ఈనెల 9న రాజంపేటలో మాయాలోకం-2025 పేరిట నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే ఈ ప్రదర్శనకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి ఎంతోమంది మ్యాజిక్ కళాకారులు రానున్నట్లు తెలిపారు. ఇంద్రజాల ప్రదర్శనతో పాటు ఉత్తమ ఇంద్రజాలికులకు అవార్డులను, ప్రశంసా పత్రాలను ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. సాయంత్రం 6.30 నుంచి 8.30 గంటల వరకు ప్రజలు మ్యాజిక్ అద్భుతాలను చూడవచ్చునని తెలిపారు. ఈ ప్రదర్శన సందర్భంగా మ్యాజిక్ స్టార్ బోస్ అవార్డును యు.పి.రాయుడు అందుకోవడంపై ఉమ్మడి కడప జిల్లా మ్యాజిక్ అసోసియేషన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థినులు ఎంపిక

పీలేరు, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లా వినుకొండలో ఈనెల 22, 23 తేదీల్లో జరగనున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు పీలేరు మండలం గూడరేవుపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఐదుగురు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు నాగరత్నమ్మ, వ్యాయామ ఉపాధ్యాయురాలు రాణి శుక్రవారం తెలిపారు. విద్యార్థులు గురువారం తిరుపతిలో జరిగిన పోటీలో ప్రతిభ కనబరిచినందున ఎంపికయ్యారన్నారు. మూడు కి.మీ పరుగు పందెంలో ఎం.ప్లజిత, హడిల్స్‌కు పి.లక్ష్మి, ట్రిపుల్ జంప్‌కు బి.బిందు, 400మీ పరుగు పందెంలో కె.పల్లవి, 100 మీ పరుగు పందెంలో ఎస్.సురేఖ ఎంపికయ్యారన్నారు. ఎంపికైన వారిని ఉపాధ్యాయులు అభినందించారు.

ఎంపికైన విద్యార్థులతో నాగరత్నమ్మ, రాణి

మంత్రులను కలిసిన జిల్లా సాధన సమితి

రాజంపేట, న్యూస్‌టుడే: రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని కోరుతూ ఏపీ జిల్లాల పునర్విభజన కమిటీ ఛైర్మన్ అనగాని సత్యప్రసాద్‌ని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సి.సుధాకర్, పార్టీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు టి.లక్ష్మి నారాయణ, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బాసినేని వెంకటేశ్వర్ల నాయుడుతో కలిసి విన్నవించారు. మంత్రులు, పి.నారాయణ, నిమ్మల రామానాయుడు, జనార్దన్‌రెడ్డిలను కలిసి వినతిపత్రాలను అందజేశారు. జిల్లా కావడానికి అన్ని అర్హతలు కలిగిన రాజంపేటకు గత వైకాపా ప్రభుత్వం అన్యాయం చేసిందని, మీరు న్యాయం చేయాలని కోరినట్లు జిల్లా కేంద్రం సాధన సమితి కన్వీనర్ లక్ష్మినారాయణ తెలిపారు.

మంత్రి సత్యప్రసాద్‌కి వినతిపత్రాన్ని అందజేస్తున్న తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సి.సుధాకర్, పార్టీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు టి.లక్ష్మినారాయణ

చేపల పెంపకంతో లాభాలు

వీరబల్లి, న్యూస్‌టుడే: రైతులకు, ఇతరులకు చేపల పరిశ్రమ లాభదాయకమని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు నాగేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని వంగిమళ్ల, సోమవరం గ్రామంలో చేపలు పెంచుతున్న రైతులతో మాట్లాడారు. చేపల సాగుకు ప్రస్తుత కాలంలో ఎక్కువ డిమాండ్ ఉందన్నారు. సెర్ప్ సంస్థతో రాష్ట్రస్థాయిలో ఉదయ్ ఆక్వా సంస్థ ఒప్పందం చేసుకోవడం వల్ల మార్కెటింగ్ సౌకర్యం కల్పించడం, దాణా అందజేయడంతో పాటు అధిక లాభాల మార్గాలను చూపించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డీపీఎం గాంగార్జున, ఏపీఎం ఖాదర్‌వలీ, సీసీలు గంగాధరం, నాగేంద్ర, సుధాకర్, ఉదయ్ ఆక్వా ప్రతినిధులు, సీఆర్పీలు, యాంకర్ పర్సన్ తదితరులు పాల్గొన్నారు.

వంగిమళ్లలో చేపల పెంపకాన్ని పరిశీలిస్తున్న పీడీ నాగేశ్వర్‌రావు, అధికారులు

కృత్రిమ మేధతో మెరుగైన ఉపాధి

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో జావా మీట్స్ ఏఐ, ట్రాన్స్‌ఫార్మింగ్ ది ఫ్యూచర్ ఆఫ్ ఎంటర్‌ప్రైజ్ అప్లికేషన్స్ అన్న అంశంపై ఎంసీఏ విద్యార్థులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బెంగళూరు విర్ట్యూసా కన్సల్టెన్సీ సర్వీసెస్‌కు చెందిన లీడ్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మనికాంతేశ్వరరావు హాజరై మాట్లాడారు. మాట్లాడుతూ ఏఐ, జావా టెక్నాలజీల సమ్మేళనం ద్వారా ఆధునిక ఎంటర్‌ప్రైజ్ అప్లికేషన్లు అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంసీఏ విద్యార్థులు, ఎంసీఏ విభాగాధిపతి డాక్టర్ మదనకుమార్‌రెడ్డి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో చికిత్స పొందుతూ ఇద్దరి మృతి

సుండుపల్లి, న్యూస్‌టుడే: : సుండుపల్లి-రాయవరం మార్గం ఈదులవంక సమీపంలో ప్రధాన రహదారిపై గురువారం సాయంత్రం జరిగిన రహదారి ప్రమాదంలో గాయపడిన ఎం.నారాయణ నాయక్ (62) రాయచోటిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. నారాయణ నాయక్ కుమారుడు రాజునాయక్ శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని హెడ్‌కానిస్టేబుల్ హరిప్రసాద్ తెలిపారు. రాయచోటిలో నివాసం ఉంటున్న నారాయణ నాయక్ సుండుపల్లిలోని కుమార్తె ఇంటికి వెళ్లారని, శుక్రవారం సాయంత్రం ప్రధాన రహదారి పక్కన నిలబడి ఉండగా వేగంగా వెళ్తున్న ట్రాక్టర్ తగిలి కింద పడగా పైనుంచి ట్రాక్టర్ వెళ్లడంతో గాయపడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రాయచోటి ఆసుపత్రిలో చికిత్స కోసం వెళ్లగా మృతి చెందినట్లు తెలిపారు.

మదనపల్లె నేరవార్తలు: ఆత్మహత్యకు యత్నించిన యువకుడు శుక్రవారం తిరుపతిలో మృతి చెందారు. మదనపల్లె పట్టణంలోని రామారావుకాలనీకి చెందిన శివ (24) మదనపల్లెలోని ఓ ఫైనాన్స్ సంస్థలో పనిచేస్తూ ఉండేవారు. ఉద్యోగం మానేసి చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్న యువకుడిని తల్లిదండ్రులు మందలించారు. దీంతో మనస్తాపానికి గురైన అతను ఈనెల 4న ఇంట్లో ఎవరూ లేని సమయంలో విషద్రావణం తాగారు. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే అతన్ని ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు చెప్పారు.

శివ (పాత చిత్రం)

వందేళ్ల సంబరం.. హాకీ క్రీడోత్సవం

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: జాతీయ క్రీడ హాకీలో అందరు పట్టు సాధించాలని డీఎస్‌డీఓ చంద్రశేఖర్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి నాగరాజు, శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.గురుప్రసాద్ అన్నారు. శుక్రవారం భారతదేశంలో హాకీ ప్రారంభించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా అన్నమయ్య జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి హాకీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు పలు మండలాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ క్రీడ హాకీ దక్షిణ భారతదేశంలో మన మదనపల్లెలోని జినరాజదాస హాకీ మైదానంలో ప్రారంభించడం గర్వకారణమన్నారు. హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ మదనపల్లెకు విచ్చేసి ఇక్కడే నెల రోజుల పాటు స్థానికంగా ఉన్నవారికి శిక్షణ ఇచ్చారన్నారు. అలాంటి మైదానంలో ఇప్పుడు విద్యార్థులు హాకీ ఆడుతున్నారని తెలిపారు. అనంతరం క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ పోటీల్లో సీనియర్ బాలుర హాకీ జట్టు విజేతగా మదనపల్లె జట్టు, రన్నర్స్‌గా రాయచోటి జట్టు నిలిచాయన్నారు. అలాగే జూనియర్ బాలికల విజేతగా రాయచోటి, మదనపల్లె ఆరోగ్యమాత రన్నర్స్‌గా నిలిచాయి. అలాగే జూనియర్ బాలుర క్రీడల్లో దీక్ష విన్నర్స్, ఆరోగ్య మాత రన్నర్స్‌గా నిలిచాయి. వీరికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రసాద్, కార్యదర్శి శివప్రసాద్, కోశాధికారి ప్రసాద్ రెడ్డి, నౌషాద్, జినరాజదాస హాకీక్లబ్ నాయకులు నరేష్, పవన్, సూరి, లయన్స్‌క్లబ్ నాయకులు గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

విజేతలతో డీఎస్‌డీఓ చంద్రశేఖర్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి నాగరాజు, నిర్వాహకులు

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం, రాజంపేట
టెండరు ప్రకటన

శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం, రాజంపేటకు ఒక సంవత్సర కాలంపాటు అనగా 2025-2026 సంవత్సరానికి పాలు, పెరుగు, తమలపాకులు, అరటిపళ్ళు మరియు లేత కొబ్బరికాయల సరఫరా నిమిత్తం సీలు వేసిన ఆఫ్‌లైన్ టెండరు ఆహ్వానించడమైనది. తదుపరి వివరాల కొరకు టెంపుల్ ఇన్‌స్పెక్టర్, శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం, రాజంపేట వారిని సంప్రదించండి. సంప్రదించవలసిన ఫోన్ నెం:9398503608.

TTD-40021/10/2025-PRO SEC (Adv.No:280), Dt: 07-11-2025 కార్యనిర్వహణాధికారి

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం, రాజంపేట
టెండరు ప్రకటన

శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం, రాజంపేటకు ఒక సంవత్సర కాలంపాటు అనగా 2025-2026 సంవత్సరానికి పూలమాలల సరఫరా నిమిత్తం సీలు వేసిన ఆఫ్‌లైన్ టెండరు ఆహ్వానించడమైనది. తదుపరి వివరాల కొరకు టెంపుల్ ఇన్‌స్పెక్టర్, శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం, రాజంపేట వారిని సంప్రదించండి. సంప్రదించవలసిన ఫోన్ నెం:9398503608.

TTD-40021/10/2025-PRO SEC (Adv.No:281), Dt: 07-11-2025 కార్యనిర్వహణాధికారి

EENADU Classifieds

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

తిరుపతి నుంచి 22 సంవత్సరాల అనుభవం కలిగిన BIO-Aqua Water Bottling Factory వారికి మార్కెట్ చేయుటకు తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాలకు డీలర్స్ కావలెను. సంప్రదించండి: 93918 21488, 91580 80444.

JOBS

తిరుపతి, సేవా సంస్థ నందు పనిచేయుటకు ఆర్గనైజర్లు, వంట మనుషులు, డ్రైవర్ డ్యూటీ చేయుటకు స్త్రీలు M/F కావలెను. Cont: 99492 96456.

ప్రొద్దుటూరు, అమ్మవారి శాల నందు పనిచేయుటకు ... 9030057777, 7842604346.

EDUCATION

కడప & ప్రొద్దుటూరులో గల కళాశాలలో మెడికల్, డిప్లొమా కోర్సులు DMLT, DOA, DOM, DECG, DRGA, DMST (ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్), DMIT-(CT/MRI టెక్నీషియన్), DMPHA (M) శానిటరీ ఇన్‌స్పెక్టర్ అడ్మిషన్లు జరుగుచున్నవి. అర్హత: ఇంటర్ (ఎనీ గ్రూప్). Cell: 7416623777, 7416523777. అర్హత గల వారికి స్కాలర్‌షిప్ కలదు. చివరి తేదీ 10-11-2025.

గమనిక
[illegible]

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ. 350/- మాత్రమే
Contact: KDP: 9989997626, 8008514248 PDTR: 8008597620

AUTO వాహనాల అమ్మకం
REAL ESTATE ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు...
JOBS ఉద్యోగాల భర్తీ...
TO LET ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు
PERSONAL CLASSIFIEDS మిత్రులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు
BUSINESS SERVICES బ్యూటీ పార్లర్స్, ఫొటోగ్రఫీ, బిజినెస్ వ్యవహారాలు...
5 లైన్ల బ్లాక్ & వైట్ ప్రకటన రూ.350/- B/W రూ.410/- Col మాత్రమే
*GST 5% అదనం
ఈనాడు క్లాసిఫైడ్స్
వివరాలకు సంప్రదించండి:
కడప: 9989997626 8008514248
ప్రొద్దుటూరు: 8008597620

మదనపల్లె

•మదనపల్లె • పీలేరు • తంబళ్లపల్లె

క్రమశిక్షణకు మారుపేరు స్కౌట్స్ అండ్ గైడ్స్

స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేరిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు చిన్నప్పటి నుంచే స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో రాణించాలని మదనపల్లె మండలం సీటీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు సామాజిక, సేవా గుణం పెరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఇందులో చేరాలని కోరారు. కార్యక్రమంలో గైడ్ కెప్టెన్ కె.శాంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

పిల్లలు బడికి.. పెద్దలు పనికి

విద్యార్థినితో ఎంఈవో వెంకటలక్ష్మి ఉపాధ్యాయులు

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: కుటుంబంలో పెద్దలు నిత్యం పనికి వెళ్లాలని, అలాగే నిత్యం పిల్లలు తప్పని సరిగా బడికి వెళ్లి చదువుకోవాలని ఎంఈవో వెంకటలక్ష్మి అన్నారు. శుక్రవారం ఎస్ఎస్ఏ సర్వేలో భాగంగా పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో నివాసముంటున్న మహేంద్రకుమార్, కవిత తల్లిదండ్రుల కుమార్తె ప్రియాంకను గుర్తించి నాలుగో తరగతిలో చేర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... 6 నుంచి 14 సంవత్సరాల లోపు పిల్లలను పనికి పంపించినా, పనిలో పెట్టుకున్నా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. హెచ్ఎం. నాగలక్ష్మి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులకు విత్తనాల పంపిణీ

రైతులకు విత్తనాలను అందజేస్తున్న జిల్లా సంచాలకులు శివనారాయణ

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: వర్షాధార ప్రాంతాల్లో నూనె గింజలను సాగు చేసేందుకు రైతులు కృషి చేయాలని వ్యవసాయశాఖ జిల్లా సంచాలకులు శివనారాయణ రైతులను విజ్ఞప్తి చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని పీటీఎం మండలంలో శుక్రవారం ఆయన పర్యటించారు. జాతీయ ఆహార నూనె గింజల పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ఈ పథకంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో సుమారు వెయ్యి ఎకరాల వరకు సహకార సంఘాల ద్వారా పంట పండించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంతేగాక సంఘంలో సభ్యత్వం ఉన్న రైతులకు ఉచితంగా వేరుశెనగ కాయలను అందజేస్తామని తెలిపారు. తొలుత పీటీఎంలోని రైతు సేవా కేంద్రం వద్ద యూరియాతో పాటు ఉలవలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సహాయ సంచాలకులు రమేష్ రాజు, జిల్లా ఏపీ వసంత్‌బాబు, ఏపీ ప్రేమలత పాల్గొన్నారు.

ఉద్యాన రైతులకు ఊతం

నూతనంగా క్లస్టర్ విధానం అమలు

కంబంవారిపల్లి (న్యూస్‌టుడే): ఉద్యాన పంట ఉత్పత్తులను విలువ జోడింపు ద్వారా అధిక ఆదాయం వచ్చేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్లస్టర్ అభివృద్ధి విధానాన్ని ప్రవేశ పెట్టాయి. ఈ ఏడాది నుంచే అమలు చేయడానికి ఉద్యానవన శాఖ అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారు. స్థానికంగా, ఆయా ప్రాంతాల్లో ఎక్కువగా పండించే ఉత్పత్తులను ఎంపిక చేసి, పారిశ్రామిక వేత్తలు, రైతు ఉత్పత్తిదారుల సమాఖ్య, కంపెనీలు, సహకార సంఘాలు, స్వచ్ఛంద సంస్థలతో ప్రాజెక్టులు నిర్వహిస్తారు. బొప్పాయికూడా ఎంపిక పూర్తి చేసి వారితో నేషనల్ హార్టీకల్చర్ బోర్డుకు దరఖాస్తు చేయించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

ప్రయోజనం ఇలా..

మామిడి, బొప్పాయి, మిర్చి, టమాట, దానిమ్మ వంటి ఉత్పత్తులను రైతులు మార్కెట్‌లో వచ్చిన ధరకు అమ్ముకోవల్సి వస్తుంది. అలా కాకుండా క్లస్టర్ నిర్వహణ సంస్థతో యూనిట్ ఏర్పాటు చేస్తే, రైతుల ఉత్పత్తులను వారే గిట్టుబాటు ధరకు కొనుగోలు చేస్తారు. వాటిని ప్రాసెస్ చేయడంతో విలువ జోడించి ఎగుమతులు చేస్తారు. క్లస్టర్ పరిధిలో సుమారు రెండు వేల ఎకరాలు, సుమారు వంద మంది రైతులు ఉంటారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి రాయితీలు అందుతాయి. క్లస్టర్ నిర్వహించే వారు చెప్పిన విధంగా యాజమాన్య పద్ధతులు అనుసరించాల్సి ఉంటుంది. ఉదాహరణకు అన్నమయ్య జిల్లాలో మామిడి సాగు ఎక్కువగా ఉంది, కాబట్టి, మామిడి ప్రాసెసింగ్ యూనిట్ పెట్టడానికి అవకాశం ఉంది.

జిల్లా వ్యాప్తంగా సాగులో ఉన్న పంటల వివరాలు

పంటల రకాలు	సాగు విస్తీర్ణం (హెక్టార్లలో)
మామిడి	41,564
నిమ్మ	1,668
జామ	100
బొప్పాయి	4,652
దానిమ్మ	307
అరటి	10,478
నేరేడు	546

పాలీహౌస్‌లో సాగవుతున్న కూరగాయల పంట

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

పంటలు పండించే రైతులు క్లస్టర్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలి. సుమారు రూ.వంద కోట్లు పెట్టుబడి వ్యయం పెట్టగల పారిశ్రామికవేత్తలను గుర్తించి, దరఖాస్తు చేయిస్తాం. ప్రాజెక్టు వ్యయంలో 40 శాతం వరకు రాయితీ వస్తుంది. సేంద్రియ పద్ధతిలో కూరగాయలు పండించే వారి తోనూ క్లస్టర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. **- సుభాషిణి జిల్లా ఉద్యాన వన శాఖాధికారిణి, అన్నమయ్య జిల్లా**

ఓటర్ల మ్యాపింగ్‌పై అవగాహన

బీఎల్‌వోలకు మ్యాపింగ్‌పై అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ కిషోర్‌కుమార్

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగంగా పూర్తిచేయాలని బీఎల్‌వోలను తహసీల్దార్ కిషోర్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో మ్యాపింగ్‌పై బీఎల్‌వోలకు అవగాహన కల్పించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా 2002-2025 మధ్యకాలంలోని ఓటర్ల జాబితాకు సంబంధించి మూడు రోజుల్లోగా మ్యాపింగ్ చేయాలన్నారు. కొత్త ఓటర్లను చేర్చడం, మృతిచెందిన వారిని జాబితా నుంచి తొలగించడం, ఓటర్ల వ్యక్తిగత వివరాల్లో అవసరమైన సవరణ చేపట్టాలన్నారు. 40 సంవత్సరాలు లోపల ఉన్న ప్రతి ఓటరుకు సంబంధించిన వివరాలను ఎన్నికల కమిషన్ సూచించిన యాప్‌లో నమోదుచేయాలన్నారు. తప్పులు లేకుండా సరిచేయాలన్నారు. కార్యక్రమంలో డీటీలు వెంకటస్వామి, పీరోజ్‌ఖాన్, ఆర్ఐ బాలసుబ్రహ్మణ్యం, మండల సర్వేయర్ సుబ్రహ్మణ్యం, వీఆర్వోలు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు అందించాలి

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలోని ఆయా డివిజన్లలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును అందించాలని ఎస్పీడీసీఎల్ ఆపరేషన్ చీఫ్ జనరల్ మేనేజర్ సురేంద్ర నాయుడు సిబ్బందిని ఆదేశించారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం డివిజన్ పరిధిలోని ఏడీఈ, ఏఈలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందన్నారు. ఇందుకు అవసరమైన సహకారాన్ని అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం నియంత్రికలు ఇచ్చిన వరకు కనెక్షన్లు వెంటనే ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. సూపరింటెండెంట్ ఇంజినీర్, ఈఈలు గంగాధర, విజయభాస్కర్, ఏడీఈలు రవినాయక్, గోవిందురెడ్డి, జ్ఞానేశ్వర్, ఏఏఓ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీడీసీఎల్ సీఈ సురేంద్ర నాయుడు, అధికారులు

పీలేరు, న్యూస్‌టుడే: వినియోగదారులకు ఇబ్బంది లేకుండా పాడైన విద్యుత్తు నియంత్రికలను తక్షణం మరమ్మతులు చేయించాలని ఎస్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీరు సురేంద్ర నాయుడు ఆదేశించారు. శుక్రవారం పీలేరు ఈఈ కార్యాలయంలో సీఈ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రతి ఉప కేంద్రంలో విద్యుత్తు ఫీడర్లను తరచూ తనిఖీ చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాలకు కూడా నిరంతరం సరఫరా ఉండేట్లు చూడాలని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన అనేక పథకాలు ఇంటింటి సౌర విద్యుత్తు, స్మార్ట్ మీటర్లు వినియోగదారులకు సౌకర్యంగా ఏర్పాటు చేయాలన్నారు. ఇళ్లపై సౌరఫలాలు ఏర్పాటు చేయడంతో అధికారులు వినియోగదారులకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో ఈఈలు వై. చంద్రశేఖరరెడ్డి, శ్రీనివాసులు, విజయభాస్కర, దామోదర్, రూరల్ ఏఈలు రామ్మూర్తి, ఇలాహీ, ఎస్.ఎం. రఫీ పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: మదనపల్లెను జిల్లా కేంద్రంగా చేయాలని ఆదివారం వైకాపా ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులను కేసులు పెట్టి వేధింపులకు గురిచేశారని ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు. శుక్రవారం జెండాబజారు బస్టాండులోని పార్టీ కార్యాలయంలో ఆయన పార్టీ శ్రేణులతో సమావేశం ఏర్పాటు చేశారు. వైకాపా పాలనలో ప్రత్యేక జిల్లా కోసం దాడులు చేయడం, కేసులు పెట్టడంతో పాటు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాశారని ధ్వజమెత్తారు. మదనపల్లెను జిల్లా కేంద్రంగా చేయాలనే అన్ని అర్హతలున్నా, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి స్వార్థ రాజకీయాల కోసం ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను తుంగలో తొక్కి అశాస్త్రీయ పద్ధతిలో జిల్లాలను ఏర్పాటు చేశారని ఆరోపించారు. అప్పటి ప్రతిపక్ష నేత, నేటి సీఎం చంద్రబాబు మదనపల్లెను జిల్లాగా చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాపై పూర్తి స్థాయి అవగాహన ఉన్న సీఎం చంద్రబాబు మదనపల్లె ప్రాంత ప్రజల ఆశను నెరవేర్చడానికి చర్యలు చేపట్టారని కొనియాడారు. త్వరలోనే మదనపల్లెను జిల్లాగా చేస్తారన్న నమ్మకం బలపడిందన్నారు. నియోజకవర్గం ప్రజల తరఫున సీఎంకి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మదనపల్లె కో ఆపరేటివ్ టౌన్‌బ్యాంకు చైర్మన్ విద్యాసాగర్, బాలస్వామి, నవీన్‌చౌదరి, కత్తి లక్ష్మన్న, శ్రీనివాసులు నాయుడు, షంషీర్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌యార్డు అభివృద్ధికి సమష్టి కృషి

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: మార్కెట్ యార్డు అభివృద్ధికి సమష్టిగా కృషిచేయాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా సూచించారు. నూతనంగా ఎన్నికైన పాలకమండలి చైర్మన్ జంగాల శివరామ్, వైస్‌చైర్మన్ ఆంజనేయులుతో పాటు డైరెక్టర్లు శుక్రవారం ఎమ్మెల్యేను ఆయన ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఆయన్ని శాలువ కప్పి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డు అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు సుబ్రమణ్యం రెడ్డి, రెడ్డెప్ప, మణి, మున్నానాయక్ పాల్గొన్నారు.

బాలబాలికల ఫుట్‌బాల్ జట్టు ఎంపిక

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: అండర్- 14 ఉమ్మడి చిత్తూరు జిల్లా బాలబాలికల జిల్లా జట్లను శుక్రవారం మదనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపిక చేశారు. ఈ పోటీలకు ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని అన్ని మండలాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. ఇందులో గెలుపొందిన క్రీడాకారులు ఈనెల 19 నుంచి 21 వరకు పుంగనూరు మండలం చండ్రమాకులపల్లె జడ్పీహెచ్ఎస్ ఆధ్వర్యంలో మదనపల్లెలోని గ్రీన్‌వ్యాలీ పాఠశాల మైదానంలో రాష్ట్ర స్థాయి పోటీలకు హాజరవుతారన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన జట్టును డీఎస్ఓ చంద్రశేఖర్‌తో పాటు ఎస్జీఎఫ్ కార్యదర్శులు డాక్టర్ బాబు, నాగరాజులు అభినందించారు. కార్యక్రమంలో సెలక్షన్ కమిటీ సభ్యులు శివశంకర్, దిలీప్‌కుమార్, మురళీధర్, ప్రసాద్, మహేంద్రనాయక్, కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అండర్-14 బాలబాలికల జట్లతో వ్యాయామ ఉపాధ్యాయులు

దాడిపై పోలీసులకు ఫిర్యాదు

ఎస్ఐకు వినతి పత్రం అందజేస్తున్న వాటర్‌మెన్ జగన్‌మోహన్, నాయకులు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: మున్సిపల్ వాటర్ లైన్‌మెన్‌పై కొందరు దాడి చేసి గాయపర్చిన సంఘటన మదనపల్లె పట్టణంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానిక అనపగుట్టకు చెందిన రమణారెడ్డి వాటర్ పైప్‌లైను పనిచేయక పోవడంతో ఆ ప్రాంత వాటర్‌మెన్ జగన్‌మోహన్‌కు మరమ్మతులు చేయాలని చెప్పారు. అయితే ఆ విషయం తనకు తెలీదని ఫిట్టర్‌కు సమాచారం ఇస్తే ఆయన వచ్చి మరమ్మతులు చేస్తారని బదులు చెప్పారు. దీంతో ఆగ్రహించిన రమణారెడ్డి, అతని కుటుంబ సభ్యులతో కలిసి వాటర్‌మెన్‌పై దాడి చేశారు. ఈ మేరకు బాధితుడితో పాటు మదనపల్లె మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు రెండోపట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విధి నిర్వహణలో ఉన్న వాటర్ లైన్‌మ్యాన్‌పై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని కోరారు. దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని మదనపల్లె రెండోపట్టణ ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఐదుగురికి తీవ్ర గాయాలు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : వేర్వేరు ప్రమాదాల్లో ఐదుగురు గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మదనపల్లె పట్టణంలోని ప్రశాంత్‌నగర్‌కు చెందిన సాబ్‌జాన్, భార్య అమ్మాజీతో పాటు శుక్రవారం అంగళ్లులోని ఓ ఇంజినీరింగ్ కళాశాలకు ద్విచక్రవాహనంపై బయలుదేరారు. నీరుగుట్టువారి పల్లెకు చెందిన హరీష్ అంగళ్లులోని ఇంజినీరింగ్ కళాశాలలో తన స్నేహితుడిని వదిలి తిరిగి వస్తుండగా విశ్వం కళాశాల సమీపంలో రెండు ద్విచ్రవాహనాలు ఢీకొని ప్రమాదం జరిగింది. ప్రమాదంలో గాయపడిన ముగ్గురిని మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

- వాల్మీకిపురం మండలం చింతపర్తికి చెందిన హరి హోంగార్డుగా పని చేస్తారు. విధులకు హాజరయ్యేందుకు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా మార్గం మధ్యలో కురబలకోట మండలం చేనేత నగర్ సమీపంలో కుక్క అడ్డురావడంతో అదుపుతప్పి కింద పడటంతో గాయాలయ్యాయి.
- కురబలకోట మండలం ముదివేడు పంచాయతీ తూపల్లెకు చెందిన శంకర్‌రెడ్డి గ్రామం సమీపంలో రహదారి పక్కన వాకింగ్ చేస్తుండగా గుర్తు తెలియని వాహనం వెనుకనుంచి వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన్ని చికిత్స నిమిత్తం మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

• పాడి ఆవు దాడి రైతు..

ములకలచెరువు, న్యూస్‌టుడే: పాడిఆవు దాడిలో రైతుకు గాయాలైన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. ములకలచెరువు మండలం దాసిరెడ్డిగారిపల్లికి చెందిన రమేష్(45) వ్యవసాయ బోరువద్ద ఉన్న ఆవులను ఇంటికి తోలుకొని వస్తుండగా ఆవుదాడి చేసి గాయపరిచింది. స్థానికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

పీలేరు: జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఆదర్శ పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ దినోత్సవం

పెద్దతిప్పసముద్రం: విద్యార్థులతో కలసి ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయులు

సుజలాం సుఫలాం

• వైభవంగా వందేమాతరం స్మారకోత్సవం

మదనపల్లె, పీలేరు, తంబళ్లపల్లె నియోజకవర్గాల్లో శుక్రవారం వందేమాతరం 150వ స్మారకోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో విద్యార్థులు, సిబ్బంది పాల్గొని వందేమాతరం గేయాన్ని ఆలపించి దేశ భక్తిని చాటుకున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో నాయకులు విద్యార్థులతో కలిసి ర్యాలీ చేశారు. రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్తదానం చేశారు. **- న్యూస్‌టుడే, బృందం**

మదనపల్లె: రక్తదానం చేస్తున్న యువతులు

పెద్దమండ్యం: 100 అడుగుల జాతీయ జెండాతో విద్యార్థుల మానవహారం

ప్రభుత్వాసుపత్రిలో మందుల కొరత

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: పేద రోగులపై ఆసుపత్రి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని బహుజన యువసేన అధ్యక్షుడు పునిత్ అన్నారు. శుక్రవారం ఆయన మదనపల్లె ప్రభుత్వాసుపత్రిలో మందులు ఇచ్చే విభాగంలో పలు రకాల మందులు కావాలని అడిగారు. అయితే సిబ్బంది మందులు లేవని జవాబు ఇచ్చారు. దీనిపై స్పందించిన ఆయన నిత్యం ఎంతో మంది ప్రజలు ఆసుపత్రికి జ్వరం, దగ్గు, జలుబుతో వస్తూ ఉంటారు. అయితే వాటికి మందులు అందుబాటులో లేవని బయట కొనుగోలు చేసుకోవాలని సిబ్బంది చెప్పడం దారుణమన్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్‌కు వినతి పత్రం అందజేశారు.

మొక్కుబడిగా అత్యవసర సమావేశం

సమస్యలను వివరిస్తున్న ఎంపీటీసీలు సభులు

ములకలచెరువు, న్యూస్‌టుడే: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో హరినారాయణ ప్రజాప్రతినిధులతో శుక్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. లేఅవుట్లు, వారపుసంత, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్, హౌసింగ్ శాఖల్లో జరిగిన పనులు, నిధుల వివరాలను సంబంధింత అధికారులు వివరించారు. ఇందులో నిధుల దుర్వినియోగం అంశంపై చర్చే జరగలేదు. కేవలం సెంట్రల్ స్కూల్, గూడుపల్లి సర్పంచులు తమ గ్రామాలకు నిధులు కేటాయించడం లేదని మండల పరిధిలో తమ గ్రామాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు మాట్లాడుతూ ఎంపీటీసీలకు నిధులు కేటాయించాలని, మండలంలో జరుగుతున్న పనులు, నిధుల సమాచారం ఇవ్వాలని ఎంపీడీవోను కోరారు. దీంతో నిధులు దుర్వినియోగం ఆరోపణలపై ఏర్పాటు చేసిన సమావేశం మొక్కుబడిగా సాగింది. ఈ నెల 4న వైకాపా నాయకులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పలు శాఖల్లో నిధులు దుర్వినియోగం అయ్యాయని ఎంపీడీవోను కలిసి వినతిపత్రం అందజేయడంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

మహిళలపై దౌర్జన్యాలు అరికట్టాలి

ములకలచెరువు, న్యూస్‌టుడే: మహిళలపై జరిగే దౌర్జన్యాలను అరికట్టాలని మహిళ సమైక్య జిల్లా నాయకురాలు సుమిత్ర డిమాండ్ చేశారు. శుక్రవారం ములకలచెరువు ఆర్టీసీ బస్టాండ్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఉపాధి కల్పించి పొరుగు రాష్ట్రాలకు వలసలు వెళ్లకుండా నివారించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అంజనప్ప, రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి లక్ష్మీదేవి, నిజాముద్దీన్, అమరావతి, శంకరమ్మ, తదిరతులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఎరువుల దుకాణాల పరిశీలన

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: రైతులు కొన్న ఎరువులకు యజమానులు తప్పకుండా రసీదులు ఇవ్వాలని పీలేరు ఏడీఏ రమణారావు అన్నారు. శుక్రవారం నిమ్మనపల్లెలో ఎరువుల దుకాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులు పురుగుమందులు విత్తనాలు నిర్ణీత ధరలకే విక్రయించాలన్నారు. అధిక ధరలకు అమ్ముతున్నట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తప్పవన్నారు. అనంతరం దుకాణాల్లోని దస్త్రాలు పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి మంజుల పాల్గొన్నారు.

కల్పించండి వసతులు... తీర్చండి అవస్థలు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని పోతబోలు పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో మౌలిక సమస్యలు వెంటాడుతున్నాయి. గ్రామాలను కలిపే లింకురోడ్లు, అంతర్గత రహదార్లు అధ్వానంగా ఉన్నాయి. కాలువలు లేక మురుగు రోడ్లపై ప్రవహిస్తోంది. గ్రామలో అభివృద్ధి పనులకు నోచుకోక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

- పంచాయతీ పరిధిలోని తురకపల్లె మీదుగా పోతబోలు పంచాయతీ కేంద్రానికి వెళ్లే మార్గంలో గుంతలు ఏర్పడ్డాయి. వర్షాలు కురిస్తే దారంతా బురదగా మారుతోంది. దీంతో రాకపోకలు సాగిస్తున్నప్పుడు ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఇదే మార్గంలో ప్రభుత్వం జగనన్న కాలనీ ఏర్పాటు చేసింది. క్రాస్‌రోడ్డు నుంచి కాలనీకు గుంతలుగా ఉన్న మట్టి రోడ్డుపై వెళ్తున్నప్పుడు దుమ్ము లేస్తుండటంతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు చెపుతున్నారు. ఓబులువారిపల్లె నుంచి నిమ్మనపల్లె మండలంలోని గారబురుజు గ్రామానికి వెళ్లే మార్గంలో రోడ్డుపై తారు లేచి కంకర తేలింది. ఇదే విధంగా గత వైకాపా ప్రభుత్వంలో ఎన్నికల ముందు రోడ్లు నిర్మించడానికి పోతబోలు క్రాస్ రోడ్డు నుంచి పార్వతీపురం, బాలప్పగారిఇళ్ల వరకు దాదాపు మూడు కి.మీ కంకరపరచి రోడ్డు నిర్మాణం ఆపేశారు. దీంతో ఈ మార్గంలో ప్రయాణిస్తున్నప్పుడు చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అలాగే ఆరోగ్యవరం నుంచి కొత్తగాండ్ల పల్లె, భూమకంవారిపల్లె గ్రామాలకు వెళ్లే మార్గం 3.50 కి.మీ వరకు ఇదే పరిస్థితి. వండాడివారిపల్లె గ్రామానికి వెళ్లే 2 కి.మీ వరకు రోడ్డు కంకరతో అధ్వానంగా ఉంది. కూటమి ప్రభుత్వంలోనైనా రోడ్డుపనులు పూర్తిచేయాలని పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.
- పంచాయతీలోని భూమకవారిపల్లె, దిగువగాండ్లపల్లె, కురవపల్లె, పెద్దచిన్నయగారిపల్లె, సిద్ధమ్మవారిపల్లెలతో పాటు తురకపల్లె గ్రామాల్లో కాలువలు లేక రోడ్లపై మురుగు పారుతోంది. బూచేపల్లె వద్ద తాగునీటి సంపు, పశువుల నీటితొట్టె చుట్టూ పాచిపట్టి అపారిశుద్ధ్యం నెలకొంది. దోమల నివారణకు ఫాగింగ్ యంత్రాన్ని వినియోగించడం లేదని పంచాయతీ ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో దోమలు పెరిగి రోగాల బారిన పడుతున్నామని గ్రామస్థులు వాపోతున్నారు. గ్రామాల్లో పలు చోట్ల పూర్తిస్థాయిలో వీధి దీపాలు లేకపోవడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు.


బూచేపల్లె: తాగునీటి సంపు వద్ద నిలిచిన మురుగు

కంకర పరిచి వదిలేసిన రహదారి

తాగునీటి సంపులు శుభ్రం చేయిస్తాం

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేయించి దోమల నివారణకు ఫాగింగ్‌కు చర్యలు తీసుకుంటాం. అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం. **- తాజ్‌మస్రూర్, ఎంపీడీవో, మదనపల్లె**

బాధ్యతలు స్వీకరించిన ఎస్సై

గుర్రంకొండ, న్యూస్‌టుడే: గుర్రంకొండ ఎస్సైగా **బాలకృష్ణ** బాధ్యతలు శుక్రవారం స్వీకరించారు. ఆయన రాయచోటి నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇదివరకు ఇక్కడ పని చేస్తున్న రఘురాం బదిలీపై నందలూరుకు వెళ్లారు.

బకాయిలు చెల్లించాలని వినతి

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న కార్మికులకు పెండింగ్ బకాయిలు వెంటనే మంజూరు చేయాలని ఏఐటీయూసీ పీలేరు డివిజన్ కార్యాదర్శి నరసింహులు శుక్రవారం కోరారు. ఈ మేరకు పీలేరులో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి, కార్మికులకు కనీస వేతనం రూ.18,000 చెల్లించాలన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80080 01768
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

రాయచోటి

• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

వందేమాతరం.. 150 ఏళ్ల సంబరం

వీరబల్లిలో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసులు

వందేమాతర గీతం 150 ఏళ్ల సంబరాలు అంబరాన్నంటాయి.. రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల పరిధిలో శుక్రవారం సామూహిక గీతాలాపనలతో మార్మోగింది. వందేమాతరం భారతీయుల జాతీయ గేయం. ఈ గేయాన్ని ప్రముఖ బెంగాలీ రచయిత బంకించంద్ర చటర్జీ 1875 నవంబరు 7న రచించారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఈ గీతం రణన్నినాదంగా మారి దేశభక్తిని, జాతీయ భావాన్ని పెంపొందించింది. లక్షలాది మందిని ఉద్యమం వైపు నడిపించింది. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించి బహుమతులను అందించారు. ఆయా కార్యక్రమాల చిత్రాలివి.

- న్యూస్‌టుడే, క్లస్టర్ బృందం

పుల్లంపేట : దళవాయపల్లెలో త్రివర్ణ పతాకాలతో విద్యార్థులు

రాజంపేట : మన్నూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

రాజంపేటలో వందేమాతర గీతాన్ని సామూహికంగా ఆలపిస్తున్న విద్యార్థినులు

రాయితీ విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలి

వీరబల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వం సరాఫరా చేస్తున్న రాయితీ ఉలవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెదేపా మండల అధ్యక్షులు ఎం.భానుగోపాల్‌రాజు అన్నారు. తాటిగుంటపల్లి పంచాయతీలోని రైతు భరోసా కేంద్రంలో రైతులకు రాయితీపై ఉలవ విత్తనాలను ఆయన పంపిణీ చేశారు. సకాలంలో విత్తనాలు అందజేసి సాగుకు ఇబ్బందులు లేకుండా చూస్తుందన్నారు. కార్యక్రమంలో ఏవో స్వాతి, సర్పంచి గోపీనాథ్‌రెడ్డి, తెదేపా నాయకులు భాస్కర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

రాజంపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని ఉర్దూ ఉన్నత పాఠశాల 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం పాఠశాల హెచ్‌ఎం రఘురామ్, విద్యా కమిటీ ఛైర్మన్ అబ్దుల్ వాహిద్‌లు విద్యా సామగ్రిని అందించారు. సీఈడీఎం-ఏపీ ప్రోగ్రాం ద్వారా అందిస్తున్న మెటీరియల్‌ను ఉపయోగించుకుని విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించాలని వారు కోరారు. కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకుడు అబూబకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి అందుకున్న విద్యార్థినులతో హెచ్‌ఎం రఘురామ్, ఛైర్మన్ వాహిద్

ఎక్కడి చెత్త అక్కడే గప్‌చుప్

- వేధిస్తున్న వాహనాలు, కార్మికుల కొరత
- నాలుగు రోజులకొకసారి పట్టణంలో సేకరణ

పట్టణంలో ట్రై సైకిల్ ద్వారా నివాసాల నుంచి చెత్త సేకరిస్తున్న కార్మికులు

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రమైన రాయచోటి పురపాలక సంస్థ పరిధిలో చెత్త నిర్వహణ అస్తవ్యస్తంగా సాగుతోంది. పేరుకే గ్రేడ్-1 పురపాలిక.. తీరు చేస్తే అధ్వానంగా ఉంది. కార్మికులు, చెత్త సేకరించే వాహనాల కొరత వేధిస్తోంది. వైకాపా హయాంలో క్లాప్ పేరిట పట్టణంలో చెత్త తరలింపునకు 24 నాలుగు చక్రాల వాహనాలను ఓ ప్రైవేటు ఏజెన్సీ నుంచి అద్దె ప్రాతిపదికన రాయచోటి పురపాలకకు తీసుకొచ్చారు. ప్రతి వాహనానికి నెలకు రూ.52 వేలు అద్దె చెల్లించేవారు. వాహనాల నిర్వహణ కూడా ఆ ఏజెన్సీనే చూసుకునేది. వైకాపా హయాం నుంచే సరిగ్గా అద్దెలు చెల్లించక పోవడంతో గతేడాది ఆయా వాహనాలను ఏజెన్సీ వారు స్వాధీనం చేసుకున్నారు. దీంతో పురపాలకలో చెత్త సేకరణకు వాహనాల కొరత ఏర్పడింది. ప్రస్తుతం పట్టణంలో రోజుకు 52 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తవుతోంది. వాహనాల కొరత కారణంగా 27 మెట్రిక్ టన్నుల చెత్త కూడా తరలించడం లేదు. వీధుల్లో చెత్త సేకరణ కూడా నాలుగు రోజులకొకసారి జరుగుతోంది. దీంతో ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోయి వీధులు అపరిశుభ్రంగా మారడంతో పాటు దుర్వాసన వెదజల్లుతోంది.

● పట్టణంలో ఇదీ పరిస్థితి : ● రాయచోటి పురపాలక పరిధిలోని 34 వార్డుల్లో చెత్త సేకరణకు ప్రస్తుతం మూడు చక్రాల సైకిళ్లు, ట్రాక్టర్లు, ఈ-ఆటోలు, రెండు పెద్ద వాహనాలతో కలిపి మొత్తం 19 వాహనాలు వినియోగిస్తున్నారు. ఇవి ఏ మాత్రం సరిపోవు. 224 మంది కార్మికులు పని చేస్తుండగా మరో 40 మంది అవసరముంది. ● పట్టణంలో చెత్త సేకరణకు ఒక్కో పారిశుద్ధ్య కార్మికుడికి 400 ఇళ్లను కేటాయించారు. వాహనాల కొరత కారణంగా చెత్త తరలింపు సమయానికి జరగడం లేదు. పురపాలిక మొత్తం ఇదే పరిస్థితి. ● కొత్తపల్లె, ఎన్జీవో కాలనీ, బోస్ నగర్, మాసాపేట, రవి హాల్ వెనుక వీధులు, కొత్తపేట, శివారు కాలనీల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఎక్కడ చూసినా చెత్త నిల్వలే కనిపిస్తున్నాయి. ● కార్మికుల కొరత కారణంగా నెలల తరబడి మురుగు కాలువలు కూడా శుభ్రం చేయడం లేదు. దీంతో పుర ప్రజలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారు కూడా అధ్వాన పారిశుద్ధ్య పరిస్థితులను చూసి ఆవేదన చెందుతున్నారు. అధికారులు స్పందించి సమయానికి చెత్త తరలింపు జరిగేలా చర్యలు తీసుకోవాలి.

పురపాలిక: రాయచోటి
వార్డులు: 34
నివాసాలు: 34 వేలు
జనాభా: 1.30 లక్షలు
రోజూ ఉత్పత్తయ్యే చెత్త: 52 మెట్రిక్ టన్నులు
ప్రస్తుతం సేకరిస్తున్న చెత్త: 27 ఎంటీలు
వినియోగిస్తున్న వాహనాలు: 19
పారిశుద్ధ్య కార్మికులు: 224 మంది
ఇంకా అవసరమైన వారు : 40 మంది

పారిశుద్ధ్యం మెరుగునకు చర్యలు

: పురపాలికలో పారిశుద్ధ్యం మెరుగుపరిచి, పట్టణం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. సమయానికి చెత్త సేకరణ జరిగేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. వాహనాలు, సిబ్బంది కొరత లేకుండా చూస్తాం. పుర ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతాం.

- రవి, కమిషనర్, రాయచోటి పురపాలక సంస్థ

పాల నురగలా.. జలపాతం గలగలా!

గాలివీడు మండల పరిధిలోని తూముకుంటలో ఇటీవల సౌర విద్యుత్తు ప్లాంటు నెలకొల్పారు. ప్రకాశ్‌నగర్ సమీపంలో గండాలకోన జలపాతం పర్యాటకులను ఆకట్టుకుంది. ఎగువ ఉన్న నేరేడు చెరువు అలుగు పారుతోంది. దీంతో వంకలో నీటి పరవళ్లు అధికమయ్యాయి. ఎత్తైన బండరాళ్లపై నీటి ప్రవాహం వర్షాకాలంలో ఏర్పడుతోంది. లోయ గుండా జల సవ్వడులతో పాపఘ్ని నదిలో కలుస్తోంది. **- న్యూస్‌టుడే, గాలివీడు**

9 నుంచి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

పూజలందుకుంటున్న స్వామి అమ్మవార్లు

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కస్తూరిరాజుగారిపల్లె పంచాయతీ దేవళంపల్లెలో వెలసిన శ్రీచెన్నకేశవ స్వామి ఆలయంలో ఈ నెల 9 నుంచి 13వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 13వ తేదీ శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి కల్యాణం అత్యంత వైభవంగా జరుగుతుందన్నారు. ఈ అయిదు రోజులు సాయంత్రం ఊంజల్‌సేవ జరుగుతుందన్నారు. భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

వైకాపా విమర్శలను తిప్పికొట్టాలి

మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు

రాజంపేట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్న వైకాపా విమర్శలను పార్టీ నాయకులు, కార్యకర్తలు తిప్పికొట్టాలని, వారికి దీటైన సమాధానం చెప్పాలని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాల్లో నెలకున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రానున్న పంచాయతీ ఎన్నికలను దృష్టిపెట్టుకుని ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో మండలాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ కమిటీల నాయకులు పాల్గొన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని పరిష్కారానికి ఆయా శాఖల అధికారులతో మాట్లాడారు.

మానవాళికి మొక్కలే జీవనాధారం

మొక్క నాటి నీరు పోస్తున్న ఎంఈవో, అటవీశాఖ సిబ్బంది

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: నేటి తరం మానవాళికి మొక్కలే జీవనాధారమని ఎంఈవో-2 వెంకట సుబ్బయ్య, అటవీశాఖ బీట్ అధికారులు రెడ్డెప్ప, రఘుపతిరాజు అన్నారు. కార్తిక వన మహోత్సవంలో భాగంగా సెక్షన్ అధికారి భరణీకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని ఎంప్లాయిస్ కాలనీ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. విద్యార్థులకు మొక్కల పెంపకం ఆవశ్యకత, ఉపయోగాలను వివరించారు. వందేమాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విద్యార్థులు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు హెచ్‌సీ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు శ్రీదేవి, షహనాజున్నిషా, ప్రశాంతి, సుహాసిని, అటవీశాఖ సిబ్బంది శ్రీనువాసులు, రమణ, రెడ్డెయ్య పాల్గొన్నారు.

చౌడేశ్వరి ఆలయానికి శంకుస్థాపన

సుండుపల్లి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ముడుంపాడు పంచాయతీ గోపాల కృష్ణాపురంలో చౌడేశ్వరీదేవి అమ్మవారి ఆలయ నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో తెదేపా మండల పార్టీ అధ్యక్షులు కల్లే రెడ్డెప్ప, శ్రీకాళహస్తి ఆలయ బోర్డు సభ్యులు సావిత్రి, చౌక దుకాణ డీలర్ అమృనాయక్, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆలయానికి శంకుస్థాపన చేస్తున్న తెదేపా నాయకులు కల్లే రెడ్డెప్ప, శ్రీకాళహస్తి బోర్డు సభ్యురాలు సావిత్రి

భక్తిశ్రద్ధలతో నాగుల ప్రతిష్ఠ

సుండుపల్లి, న్యూస్‌టుడే: పెదినేనికాలువ గ్రామం ఈడిగపల్లి సమీపంలోని ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో నాగపడగలను శుక్రవారం శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించారు. కొండ్రెడ్డిగారిపల్లికి చెందిన పి.రామమోహన్ కుటుంబం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అశ్వర్థ నారాయణ కల్యాణం నిర్వహించారు. పరిసర ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

సృజనకు పదును

చిత్రలేఖనం పోటీలకు హాజరైన విద్యార్థులు

విజేతలతో ప్రిన్సిపల్ శ్రీనివాసులు, అధ్యాపకులు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎస్వీ జూనియర్ కళాశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'ప్రకృతి అందాలు' అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించగా ఇంటర్మీడియెట్ మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి సంవత్సరం చదువుతున్న ఎం.వసుంధర, ద్వితీయ సంవత్సరానికి చెందిన గౌతమి, శరణ్య విజేతలుగా నిలిచారు. ప్రిన్సిపల్ ఎస్ఎన్ శ్రీనివాసులు వారికి బహుమతులు అందజేశారు. కళాశాల డైరెక్టర్ వసుంధర ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎస్టీయూ నూతన కార్యవర్గం ఎంపిక

నూతనంగా ఎంపికైన కార్యవర్గాన్ని సత్కరిస్తున్న ఎస్టీయూ నాయకులు

పుల్లంపేట, న్యూస్‌టుడే: పుల్లంపేట మండలం ఎస్టీయూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు నరేంద్రనాథ్ తెలిపారు. శుక్రవారం ఎస్‌బీవీడీ సభా జూనియర్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం ఎస్టీయూ మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికల పరిశీలకుడిగా మాజీ అధ్యక్షుడు రామకృష్ణ, రీజనల్ కన్వీనర్ నరసింహులు వ్యవహరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు సర్తాజ్ హుస్సేన్, సిద్ధయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆర్థిక కార్యదర్శిగా శివరాంప్రసాద్, ఉపాధ్యక్షుడిగా శ్రీకాంత్, నయీమ్, కార్యదర్శులుగా రవిచంద్ర, కృష్ణయ్య, మహిళా కార్యదర్శిగా హైమావతి, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు తెలిపారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

మహిళలకు యంత్రాలు పంపిణీ చేస్తున్న మేనేజరు రఘునాథకుమార్, పార్థసారథి

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి బ్యాంకులు ఎంతో సహకారం అందిస్తాయని ఎస్‌బీఐ రైల్వేకోడూరు మెయిన్ బ్రాంచ్ మేనేజరు రఘునాథకుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని గ్లోబల్ సర్వీసు ట్రస్టు అధ్యక్షుడు పార్థసారథి శుక్రవారం తన కార్యాలయంలో టైలరింగ్‌లో శిక్షణ పొందిన పది మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బ్యాంకు మేనేజర్ మహిళలకు రుణాలు పొందడం, వాటిని తిరిగి చెల్లించడం ద్వారా మరింత ఎక్కువ మొత్తాలను ఎలా పొందవచ్చో వివరించారు. తక్కువ ప్రీమియంతో జీవిత బీమా సదుపాయాలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బ్యాంకు అసిస్టెంటు మేనేజర్ కిషోర్‌కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

దేశ భక్తి పెంపొందించాలి

మాట్లాడుతున్న భాజపా నాయకుడు శివగంగిరెడ్డి

రాయచోటి, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దేశ భక్తిని పెంపొందించాలని భాజపా నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శివగంగిరెడ్డి తెలిపారు. ప్రతిభ కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తైందన్నారు. దేశభక్తిని, జాతీయ స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నాయన్నారు. దేశ ఔన్నత్యాన్ని వందేమాతరం గీతం చాటి చెప్పిందని భాజపా జిల్లా అధికార ప్రతినిధి పాలగిరి శ్రీనివాసరాజు తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి సామూహికంగా వందేమాతరం గీతాలాపన చేస్తూ భారత్ మాతాకీ జై అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో భాజపా అసెంబ్లీ కోకన్వీనర్ నిర్మల్‌కుమార్, నందగోపాల్, జయచంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

పెనగలూరు ఎస్సైగా రఘురామ్

రఘురామ్

పెనగలూరు: పెనగలూరు ఎస్సైగా శుక్రవారం రఘురామ్ బాధ్యతలు స్వీకరించారు. పెనగలూరులో పనిచేస్తున్న రవిప్రకాశ్‌రెడ్డి అనంతపురం వీఆర్‌కు వెళ్లారు. ఆయన గుర్రంకొండ నుంచి పెనగలూరుకి రావడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు రాకుండా శాంతి భద్రతలు కాపాడుతానని చెప్పారు.

ఎరువుల దుకాణాల పరిశీలన

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎరువుల దుకాణాలను శుక్రవారం రాజంపేట ఏడీఏ శివశంకర్, కోడూరు ఏవో సందీప్ పరిశీలించారు. ఎరువుల డీలర్ల రసీదు పుస్తకాలు, నిల్వల రిజిష్టర్లు పరిశీలించారు. యూరియా, డీఏపీలను రైతుల పట్టాదారు పాసు పుస్తకాలు, ఆధార్ పత్రాల ఆధారంగా ఆయా పంటలను బట్టీ సరఫరా చేయాలన్నారు. గోదాముల్లో నిల్వలను పరిశీలించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి కృషి

నందలూరు, న్యూస్‌టుడే: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీపీ మేడా విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ కమిటీ ఛైర్మన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. పీహెచ్‌సీ అభివృద్ధికి మండల గ్రాంటు నుంచి రూ.2 లక్షలు అందజేస్తామన్నారు. కమిటీ సభ్యులు వైద్యులు శరత్ కమల్, కార్తీక్, తహసీల్దారు అమరేశ్వరి, ఈవోపీఆర్డీ సునీల్, ప్రజా ప్రతినిధులు సూచనలు ఇచ్చారు.

కోక.. పంటను రక్షించుగాక

ఖరీఫ్ వేరుసెనగ పంటకు అడవి పందుల నుంచి రక్షణగా రైతులు చీరలతో కంచె ఏర్పాటు చేస్తున్నారు. ఇవి ఉన్న చోటికి అడవి పందులు రావని ధైర్యంగా చెబుతున్నారు. అధిక వ్యయ ప్రయాసల కోర్చి సాగు చేసిన పంట ప్రస్తుతం కాయ, నూర్పిడి దశలో ఉంది. ఈ తరుణంలో కొండప్రాంతాల సమీపంలో ఉన్న పంటపై పందుల తాకిడి అధికంగా ఉందని రైతులు వాపోతున్నారు. దేవగుడిపల్లె గ్రామం కొండమూల దగ్గర రైతులు దాదాపు ఒకే చోట 50 ఎకరాలపైనే పంట సాగు చేశారు. గ్రామానికి దగ్గరగానే కొండ ఉండడంతో రాత్రివేళ పందులు దాడి చేసి నాశనం చేస్తున్నాయని అంటున్నారు. కోకలు కట్టడం వల్ల పందులు రావడం లేదని చెప్పారు. పంట పొలాల వద్ద పందులు రాకుండా మంటలు వేయడం, డప్పులు కొట్టడం వంటివి చేస్తున్నామని కొండమూలకు చెందిన రైతు రామచంద్ర తెలిపారు. **- న్యూస్‌టుడే, చిన్నమండెం**

పనులు వంకర.. దారంతా కంకర

మండల పరిధిలోని గ్రామీణ రహదారిని కలుపుతూ ప్రధాన మంత్రి గ్రామ స్వరాజ్ సడక్ యోజన కింద గాలివీడు నుంచి దేవరపల్లె, కోటకాడపల్లె, గరుగుపల్లె, బత్తినవారిపల్లె వరకు 7.7 కిమీల తారురోడ్డు నిర్మాణ పనులు రూ.1.22 కోట్ల అంచనాతో ఈ ఏడాది ఫిబ్రవరి 1న ప్రారంభించారు. అరవీటి వాండ్లపల్లె ఎస్సీ కాలనీ నుంచి కోటకాడపల్లె వరకు మట్టి రోడ్డు వేశారు. దారంతా కంకర పరిచారు. తర్వాత పనులు ముందుకు సాగడం లేదు. అసంపూర్తి పనులతో రవాణా కష్టంగా ఉందని, ఆటోలు కూడా రావడం లేదని జనం అంటున్నారు. తారు పనులు వేగవంతం చేయాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గాలివీడు**

మద్యం మత్తు.. చోదకులకు జరిమానా

మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడిన వ్యక్తులు

రాయచోటి, న్యూస్‌టుడే: మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడిన ఆరుగురు వ్యక్తులకు రాయచోటి అడిషినల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ తేజశ్విని జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రధాన రహదారులపై డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా తనిఖీలు నిర్వహిస్తుండగా టి.శివరామయ్య, సి.రామాంజనేయులు, పఠాన్ అజాంఖాన్, డి.వెంకట రమణ మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుపడ్డారని ట్రాఫిక్ సీఐ కుళాయప్ప తెలిపారు. కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచగా న్యాయమూర్తి ఒక్కొక్కరికి రూ.10,100 చొప్పున జరిమానా విధించారని ఆయన తెలియజేశారు. మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

ఉద్వేగాలు సృష్టించే ప్రవర్తన సరికాదు

రాయచోటి, న్యూస్‌టుడే: సమాజంలో ఉద్వేగాలు సృష్టించే విధంగా రాజకీయాలు చేయడం సరికాదని వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని 29, 30, 31 వార్డులలో శుక్రవారం నిర్వహించిన రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చేసిన అభివృద్ధిపై ఎక్కడ సమావేశం పెట్టినా చర్చకు సిద్ధమేనన్నారు. ఉద్వేగాలను రెచ్చగొట్టే విధంగా మంత్రి మండిపల్లి మాట్లాడడం సరికాదన్నారు. మదనపల్లెను వేరు చేస్తే జిల్లాకు భవిష్యత్తు ఉండదని ఆయన తెలిపారు. అనంతరం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ ఛైర్మన్ ఎస్.ఫయాజ్‌బాషా, వైస్ ఛైర్మన్ ఫయాజుర్ రెహమాన్, పట్టణ అధ్యక్షుడు నవాజ్, వైఎస్‌ఆర్‌సీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిమి హరూన్‌బాషా, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహ్మద్‌ఖాన్, జిన్నా షరీఫ్ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు వినతి

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: రాయచోటి పురపాలికలో ప్రజలకు అవసరమైన కనీస మౌలిక వసతుల కల్పనకు అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్ధిగాళ్ల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ నాయకులు పట్టణంలోని పదవ వార్డులో పర్యటించారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కమిషనర్ రవికి వార్డులోని సమస్యలపై ఫిర్యాదు చేయగా... ఆయన పదవ వార్డులోని వీధులను పరిశీలించి, పారిశుద్ధ్యం మెరుగునకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ, మహిళా సమాఖ్య నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల అందజేత

విద్యార్థులతో మానవతా సంస్థ ప్రతినిధులు

సుండుపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో 'మానవతా విలువలు' అనే అంశంపై వ్యాసరచన పోటీలు శుక్రవారం నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను సంస్థ ప్రతినిధులు అందజేశారు. నిహారికకు, వెంకట రోహిత్, లాస్య విజేతలుగా నిలిచి నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. మానవతా సంస్థ అధ్యక్షుడు లక్ష్మయ్యనాయుడు, డైరెక్టర్ రవీంద్రనాథ్‌రెడ్డిలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు మహబూబ్‌బాషా, మానవతా ఉమ్మడి కడప జిల్లా ఆర్థిక కార్యదర్శి హరికుమార్, లిటిల్ ఫ్లవర్ పాఠశాల కరస్పాండెంట్ నాగేశ్వర తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

ఈనాడు
బాపట్ల
శనివారం నవంబరు 8, 2025

బాలలు బ్రహ్మలై.. సృజనశీలురై..

ఉత్సాహంగా వీవీఐటీయూ బాలోత్సవ్

గుంటూరు సాంస్కృతికం, పెదకాకాని, న్యూస్‌టుడే: అక్కడ బాలలు కళాస్రష్టలుగా అవతరించారు. సృజన రసధునులను రవళించారు. పసిబుగ్గల చిన్నారులు.. చిట్టి చిట్టి చేతులతో జీవం పోసిన వర్ణచిత్రాలు, గానం చేసిన గీతాలు, పలికిన పలుకులు, రవళించిన అందెల మోతలు.. అన్నీ రంగరించి ఒక అద్భుత కళాలోకం ఆవిష్కృతమైన ఉత్సవమది. ప్రపంచ బాలల పండగ పేరున వీవీఐటీయూ ఆధ్వర్యంలో బాలోత్సవం శుక్రవారం ప్రారంభమైంది. మొత్తం 23 అంశాల్లో పోటీలు జరిగాయి. 11 వేల మంది తొలి రోజున వచ్చారు. ప్రాంగణం ఎటు చూసినా కళాసరస్వతి సిరిమువ్వల చిరునవ్వులు వెల్లివిరుస్తున్నట్లు పలు రకాల పోటీలకు వేషధారణలతో వచ్చిన బాలలు కనువిందు చేశారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

అమరావతికి అద్దం పడుతూ.. ప్రాంగణంలోకి అడుగుపెడుతూనే అమరావతి ప్రత్యేకతలు కళ్లెదుట నిలిచాయి. ధ్యాన బుద్ధ విగ్రహం పసుపు, ఎరుపు వన్నెల పుష్పాలంకరణ మధ్య.. కొండపల్లి ఎడ్ల బండి సరసన చూడముచ్చటగా కనిపిస్తూ.. నవ్యాంధ్ర రాజధాని అమరావతి విశిష్టతలకు అద్దం పడుతోంది. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చిన్న కుటీరం సెల్ఫీ పాయింట్ ఎంతో ఆకర్షణీయంగా ఉంది.

నింగి కెగిరిన రంగుల బుడగలు: బాలోత్సవ్ పోటీలను ముఖ్య అతిథిగా పాల్గొన్న అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ రంగుల బుడగలను ఎగురవేసి ప్రారంభించారు. పోటీకొచ్చిన బాలల కేరింతల నడుమ బాలోత్సవ్ విజయ సూచికగా నింగికెగిరాయి. కార్యక్రమంలో ఏపీ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య కె.మధుమూర్తి, ఏపీఎన్ఆర్‌టీ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ వేమూరి రవికుమార్, వీవీఐటీ విశ్వవిద్యాలయ ఛాన్స్‌లర్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ ఛాన్స్‌లర్ ఆచార్య రాంబాబు కొడాలి, మల్లికార్జునరెడ్డి, కె.గిరిబాబు తదితరులు పాల్గొన్నారు. ఇదే వేదికపై పిల్లల కోసం సులభ శైలిలో రూపొందించిన మహాభారతం పుస్తకాన్ని మండలి బుద్ధప్రసాద్ ఆవిష్కరించారు.

కార్యక్రమానికి తరలివచ్చిన విద్యార్థులు, తల్లిదండ్రులు

ఇప్పుడు భయం లేదు : లిషిత తెనాలి

మొదట్లో నాకు వేదిక ఎక్కాలంటే చాలా భయంగా ఉండేది. గత బాలోత్సవ్‌కు వచ్చాను. చిత్రలేఖనంలో విజేతగా నిలిచి బహుమతి అందుకున్నాను. ఇప్పుడు భయం లేకుండా ప్రదర్శన ఇస్తున్నాను. నన్ను చూసి మా చెల్లి లితీష కూడా వివిధ పోటీల్లో పాల్గొంటుంది. నేను జానపదం, శాస్త్రీయ నృత్యం, చిత్రలేఖనం పోటీల్లో, చెల్లి శాస్త్రీయ నృత్యం పోటీల్లో పాల్గొనేందుకు వచ్చింది.

చిత్రం.. పర్యావరణ చైతన్యం

స్వాగత తోరణం.. జ్ఞాపకం పదిలం

590 అడుగులకు చేరిన సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: సాగర్ జలాశయ నీటి మట్టం శుక్రవారం రాత్రి 8 గంటలకు 590.00 అడుగుల గరిష్ఠ స్థాయికి చేరింది. ఇది 312.0450 టీఎంసీలకు సమానం. శ్రీశైలం నుంచి 83,793 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. ప్రధాన జలవిద్యుత్తు కేంద్రానికి 34,226, కుడి కాలువకు 10,000, ఎడమ కాలువకు 5367, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 1800 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

లెక్క తేలింది

తుపానుతో 38,886 ఎకరాల్లో పంట నష్టం

న్యూస్‌టుడే, బాపట్ల

మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీవర్షాలకు జిల్లాలో 38,886.47 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు లెక్కలు తేల్చారు. ఇందులో 33,717.5 ఎకరాల్లో వ్యవసాయ, 5,168.97 ఎకరాల్లో ఉద్యాన పంటలకు నష్టం జరిగినట్లు వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు తుది అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి నివేదికలు పంపించారు. ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారా వివరాలు సేకరించారు.

పంట నష్టంలో ప్రాథమిక, తుది అంచనాలకు మధ్య భారీవ్యత్యాసం ఉంది. గత నెల 30న ప్రభుత్వానికి పంపిన ప్రాథమిక అంచనాల్లో పంట నష్టాన్ని 85,635 ఎకరాలుగా చూపించారు. వర్షాలకు పంటలు దెబ్బతిని కళ్లెదుట కనిపిస్తున్నా వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది నమోదు చేయలేదని రైతులు విమర్శిస్తున్నారు. ఈ-క్రాప్‌లో నమోదు కాని పంటలు దెబ్బతిన్నా యాప్‌లో చూపించడానికి సాంకేతికంగా వీలు కాలేదు.

ప్రాథమిక అంచనాల్లో 68 వేల ఎకరాలకు పైగా వరికి నష్టం వాటిల్లినట్లు చూపించారు. తుది అంచనాకు వచ్చేసరికి 30 వేల ఎకరాలకు తగ్గిపోయింది. పంట నష్టాన్ని మాన్యువల్‌గా నమోదు చేయడానికి వీలుపడలేదు. అదే అవకాశం ఉండి ఉంటే పంట నష్టం విస్తీర్ణం పెరిగేదని వ్యవసాయశాఖ వర్గాలవారు అంటున్నారు.

భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలతో పాటు నల్లమడ, పర్చూరు, ఆలేరు, సాకి, నక్కల, మొండి తదితర వాగులు, కొమ్మమూరు కాలువకు పడిన గండ్లు, కోతకు గురైన రోడ్లు, వంతెనలు, చప్టాలను కేంద్ర బృందానికి చూపించి నివేదికలు అందజేయనున్నారు.

ముంపు బారినపడిన వరి పైరు

10న కేంద్ర బృందం పర్యటన

ఈ-క్రాప్‌లో నమోదు కాకపోయినా తుపాను కారణంగా పంట నష్టం జరిగితే బాధిత రైతులకు ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు డీఏవో సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు. జిల్లాలో జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్ర బృందం ఈ నెల 10న జిల్లాలో పర్యటించనుంది. ఈ క్రమంలో కేంద్ర బృందం రూట్ మ్యాప్‌ను ఖరారు చేసే పనిలో జిల్లా యంత్రాంగం ఉంది. తుపాను నష్టంపై ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నారు. ప్రాథమిక సమాచారం మేరకు చీరాల తీరంలో దెబ్బతిన్న బీచ్ రోడ్డు, ఇళ్లు, చినగంజాం మండలంలో దెబ్బతిన్న వరి చేల సందర్శనకు రూట్‌మ్యాప్ తయారు చేస్తున్నట్లు తెలిసింది.

ప్రతి నియోజకవర్గంలో అగ్నిమాపక కేంద్రం

చీరాల, న్యూస్‌టుడే: అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలు, ఆస్తులు కాపాడే అగ్నిమాపక సిబ్బంది సేవలు చిరస్మరణీయమని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పార్థసారథి అన్నారు. పట్టణంలో రూ.2 కోట్లతో నిర్మిస్తున్న అగ్నిమాపక కేంద్రం భవనానికి మంత్రి శుక్రవారం శంకుస్థాపన చేశారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించి, భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. మొంథా తుపాను సమయంలో అగ్నిమాపక సిబ్బంది రాత్రి, పగలు పనిచేశారని, గుండ్లకమ్మ వాగు ప్రవాహంలో చిక్కుకున్న వారిని కాపాడారన్నారు. కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ తుపాను సహాయ చర్యల్లో అగ్నిమాపక సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. ఎంపీ కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య మాట్లాడుతూ డబుల్ ఇంజిన్ సర్కారులో అభివృద్ధి వేగంగా జరుగుతోందన్నారు. అగ్నిమాపక శాఖ ప్రాంతీయాధికారి ఎం.ఎ.జిలాని, ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, మున్సిపల్ ఛైర్మన్ సాంబశివరావు, ఏఎంసీ ఛైర్మన్ జనార్దన్, స్థానిక అగ్నిమాపక అధికారి రామకృష్ణ, సజ్జా హేమలత, నేతలు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరించిన మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యే కొండయ్య, కలెక్టర్ వినోద్‌కుమార్, నేతలు

కొనుగోళ్లు జరగవు.. నిల్వలు తరగవు

న్యూస్‌టుడే, బాపట్ల

పొగాకు రైతు కష్టాలు తీరడం లేదు. పంటను అమ్ముకునే వీలులేక అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసినా పూర్తి న్యాయం జరగలేదు. కొనుగోలు ప్రక్రియకు ముందు రైతుల వద్దనున్న పొగాకు నిల్వల్ని అధికారులు సరిగా అంచనా వేయలేదు. తొలుత ప్రకటించిన లక్ష్యంలో 98 శాతం పంటను కొనుగోలు చేసినా ఇంకా మిగిలే ఉంది. అదనంగా సేకరించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినా ఇంకా అనుమతులు రాలేదు.

పొగాకు రైతులకు అవస్థలు

జిల్లా రైతుల నుంచి పొగాకు కొనుగోళ్లను జూన్ నాలుగో వారంలో మార్క్‌ఫెడ్ ప్రారంభించింది. మొత్తం 13,600 టన్నులు కొనుగోలు చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. అద్దంకి, పర్చూరు, చీరాల, బాపట్ల నియోజకవర్గాల్లో కేంద్రాలు ప్రారంభించి కొనుగోలు చేశారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ, ఏఎంసీ గోదాములు నిండిపోవడంతో జిల్లా రైతులు గుంటూరు జిల్లాలోని కొనుగోలు కేంద్రాలకు వెళ్లి విక్రయించాల్సి వచ్చింది. సెప్టెంబరు 30తో కొనుగోళ్ల గడువు ముగియగా.. తొలుత అక్టోబరు 15 వరకు, తర్వాత అక్టోబరు 25 వరకు అవకాశం కల్పించారు.

ఉప్పుటూరులో పొగాకు నిల్వలపై కప్పిన పట్టలు

ఇప్పటివరకు 13,450 టన్నులు..

నల్లబర్లీ పొగాకు విక్రయించడానికి 16,739 మంది రైతులు పేర్లు నమోదు చేసుకున్నారు. కొనుగోలు కేంద్రాలు మూసేసే నాటికి మార్క్‌ఫెడ్ 11,985 మంది నుంచి 13,450 టన్నులు కొనుగోలు చేసింది. ఇంకా 150 టన్నులు కొనుగోలు చేయాల్సి ఉంది. బర్లీ పొగాకు కొనుగోళ్లకు రూ.273 కోట్లు కేటాయించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. సాగుదారులకు ఇప్పటివరకు రూ.102 కోట్లు చెల్లించారు. ఇంకా రూ.35 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంది.

అదనపు కొనుగోలుకు ప్రతిపాదనలు

పర్చూరు, అద్దంకి నియోజకవర్గ రైతుల వద్ద ఇంకా 2,500 టన్నుల వరకు నల్లబర్లీ పొగాకు నిల్వలు ఉన్నట్లు తెలుస్తోంది. పెద్ద రైతులు గోదాముల్లో, చిన్న, సన్నకారు రైతులు ఇళ్ల వద్ద, పొలాల్లో నిల్వ ఉంచి వర్షానికి తడవకుండా పట్టలు కప్పారు. మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు కొంత తడిసి దెబ్బతింది. ఈ క్రమంలో అదనంగా 2000 టన్నుల కొనుగోలుకు అనుమతి ఇవ్వాలని కలెక్టర్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. అదనంగా కొనుగోలు చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, త్వరలో అనుమతులు వస్తాయని మార్క్‌ఫెడ్ డీఎం కరుణశ్రీ తెలిపారు.

ఆప్షన్-3 ఇళ్లపై నిఘా నేత్రం

క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ప్రభుత్వ ఆదేశం

బాపట్ల, న్యూస్‌టుడే

సొంతగా పక్కాగృహాలు నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేని వారికి గుత్తేదారులతో ఇళ్లు కట్టించేందుకు ఆప్షన్-3 కింద గత ప్రభుత్వం నిర్మాణాలు చేపట్టింది. ప్రభుత్వం ఇచ్చే సాయానికి తోడు కొంత నగదు గుత్తేదారుకు ఇచ్చేందుకు చాలామంది ముందుకొచ్చారు. అయితే ప్రభుత్వం ఇచ్చిన నిధులు. . లబ్ధిదారుల నుంచి వసూలు చేసిన నగదును సొంత అవసరాలకు వాడుకుని చాలామంది గుత్తేదారులు లక్ష్యం మేర ఇళ్లను నిర్మించలేదు. మరోవైపు చాలాచోట్ల నిర్మాణాల్లో నాణ్యత లేదు. వాటిపై ఇప్పుడు కూటమి ప్రభుత్వం నిఘా నేత్రం పెట్టింది.

❖ ఆప్షన్-3 ఇళ్ల నిర్మాణంలో అవకతవకలు జరిగాయని అందిన ఫిర్యాదుల మేరకు వాటిని నిశితంగా తనిఖీ చేసి నివేదిక ఇవ్వాలని గృహ నిర్మాణ సంస్థ అధికారుల్ని కూటమి ప్రభుత్వం ఆదేశించింది. అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి ప్రతి ఇంటిని పరిశీలిస్తున్నారు.

గృహాన్ని పరిశీలిస్తున్న గృహ నిర్మాణ సంస్థ అధికారులు

❖ వైకాపా మద్దతుదారులైన గుత్తేదారులు, స్థానిక ద్వితీయ శ్రేణి నాయకులకు ఆప్షన్-3 కింద ఇళ్ల నిర్మాణ బాధ్యతలు అప్పగించారు. వారు నిర్దేశిత గడువులోపు ఇళ్లు పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించలేదు. ఎన్నికల్లో ప్రభుత్వం మారగానే ఇళ్ల నిర్మాణ పనుల నుంచి వారు తప్పుకొన్నారు. వారికి ప్రభుత్వం నుంచి ఇచ్చిన నిధులు.. చేపట్టిన నిర్మాణాల లెక్క సక్రమంగా ఉందా లేదా అని ప్రస్తుతం పరిశీలన చేస్తున్నారు.

❖ బాపట్ల జిల్లా చుండూరు, చీరాల, జె.పంగులూరు, అద్దంకి, రేపల్లెలో ఆప్షన్ 3 కింద పక్కా ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. మూడు పట్టణాలు, రెండు మండలాల్లో కలిసి 1,152 పక్కా ఇళ్ల నిర్మాణ బాధ్యతలు తీసుకున్న గుత్తేదారులు 691 మాత్రమే పూర్తి చేశారు. బేస్‌మెంట్ దశలో 274 ఇళ్ల నిర్మాణాల్ని నిలిపివేశారు. 187 గృహాలను వివిధ దశల్లో ఆపేశారు.

ఈకేవైసీ ఉంటేనే గ్యాస్ రాయితీ

ఏటా బయోమెట్రిక్ తప్పనిసరి

బాపట్ల, పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే: వంట గ్యాస్ సిలిండర్లకు కేంద్ర ప్రభుత్వం అందించే రాయితీ పొందాలంటే ఇక నుంచి ఈకేవైసీ, బయోమెట్రిక్ తప్పనిసరి. ఇప్పటి వరకు ఒకసారి ఈకేవైసీ చేస్తే రాయితీ అందుతుంది. ఇకనుంచి ఏడాదికి ఒకసారి.. అదీ 8, 9వ సిలిండర్లు పొందే ముందే చేయించుకోకుంటే రాయితీ కోల్పోవాల్సి వస్తుంది. ప్రతి సంవత్సరం మార్చి 31వ తేదీ వరకు గడువు ఉంటుంది. ఐవోసీ, హెచ్‌పీ, భారత పెట్రోలియం కంపెనీల వినియోగదారులకు ఇది వర్తిస్తుంది.

❖ కేంద్ర ప్రభుత్వం ఏడాదికి గరిష్ఠంగా తొమ్మిది సిలిండర్లకు రాయితీ ఇస్తోంది. వినియోగదారుల బ్యాంకు ఖాతాలకు నేరుగా రాయితీ నగదు జమవుతుంది. సాధారణ కనెక్షన్లకు రాయితీ తక్కువగా ఉండగా.. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన కనెక్షన్లకు ఎక్కువగా ఉంటుంది. ❖ ఈకేవైసీ, బయోమెట్రిక్ ధ్రువీకరణను వినియోగదారులు ఉచితంగా పొందొచ్చు. సంబంధిత గ్యాస్ ఏజెన్సీ కార్యాలయానికి వెళ్లిగానీ, డెలివరీ బాయ్ వద్దనున్న యాప్ ద్వారాగానీ పూర్తి చేసుకోవచ్చు. ❖ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన ఉంటే నేరుగా యాప్‌లో ధ్రువీకరణ చేసుకోవచ్చు.

గీతం ఆలపిస్తున్న ఎస్పీ ఉమామహేశ్వర్, అధికారులు, విద్యార్థులు

జాతీయ స్ఫూర్తి నింపిన వందేమాతరం

బాపట్ల, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతరం జాతీయ స్ఫూర్తి జ్వలింపజేసి దేశ ప్రజలను ఏకం చేసిందని ఎస్పీ ఉమామహేశ్వర్ అన్నారు. వందేమాతర గేయం 150వ వార్షికోత్సవం పోలీసుశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గేయ రచయిత బంకించంద్ర ఛటర్జీ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళి అర్పించారు. పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులతో కలిసి వందేమాతరం ఆలపించారు. ఎస్పీ మాట్లాడుతూ గేయ స్ఫూర్తి యువత జీవిత విలువల్లో ప్రతిబింబించాలన్నారు. మనందరిది ఒకే జాతి, దేశమనే సంకల్పంతో నడిపించే గొప్ప శక్తి వందేమాతర గేయానికి ఉందన్నారు. 1875 నవంబరు 7న తొలిసారి దీనిని ఆలపించారన్నారు. ఏఆర్ డీఎస్పీ విజయసారథి, ఆర్ఐ మౌలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సనాతన ధర్మం అందించిన గొప్ప సంపద.. వేదాలు

బాపట్ల, న్యూస్‌టుడే: సనాతన ధర్మం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద.. వేదాలని కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ అన్నారు. పట్టణంలోని గంగా పర్వతవర్ధని సమేత రామలింగేశ్వరాలయం శత వార్షికోత్సవాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన మహా కుంభాభిషేకానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. తొలుత పాతబస్టాండ్ కూడలి వద్ద స్వామీజీకి ఉత్సవ నిర్వాహకులు, భక్తులు ఘనస్వాగతం పలికారు. ఎస్ఎన్‌పీ అగ్రహారంలోని ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కంచి కామకోటి పీఠాధిపతి మాట్లాడుతూ వేదనాదాలు ప్రతిధ్వనించే ఏ ప్రాంతమైన సుభిక్షంగా ఉంటుందన్నారు. మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నసంతర్పణ చేశారు. భావనారాయణ స్వామి ఆలయం, శంకర విద్యాలయాన్ని స్వామీజీ సందర్శించి పూజలు చేశారు. వేద విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాస రావు, ఆలయ అధ్యక్షుడు ఆదూరి హరినారాయణ, కార్యదర్శి కర్లపాలెం నాగేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ, ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

గండి పూడ్చివేతకు చర్యలు

అద్దంకి, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో పేరాయపాలెం దోర్నపువాగు వంతెన పక్కన 20 అడుగుల లోతున పడ్డ గండిని పూడ్చేందుకు గుత్తేదారు చర్యలు చేపట్టారు. 'ప్రహసనంగా అప్రోచ్ రోడ్ల మరమ్మతులు' శీర్షికన శుక్రవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు చర్యలు చేపట్టారు. మైనింగ్ రుసుం చెల్లింపు విషయాన్ని పక్కన పెడితే అందుబాటులోని కొండరాళ్లతో గోతులు నింపాలని, అనంతరం మట్టితో చదును చేసి తాత్కాలిక రహదారి నిర్మాణం యుద్ధప్రాతిపదికన చేపట్టాలని నిర్ణయించారు. తదనుగుణంగా శుక్రవారం ఉదయం కొండరాళ్లను దోర్నపువాగు సమీపంలో వేస్తున్నారు.

ఈనాడు కథనానికి స్పందన

శబరిమలకు 60 ప్రత్యేక రైళ్లు

విజయవాడ (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం విజయవాడ మీదుగా 60 ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

- రైలు నెంబరు 07101/07102 మచిలీపట్నం- కొల్లాం ప్రత్యేక రైలు ఈ నెల 14, 21, 28, డిసెంబరు 26, జనవరి 2 తేదీల్లో శుక్రవారం సాయంత్రం 4.30 గంటలకు మచిలీపట్నంలో బయలుదేరి మరుసటి రోజు రాత్రి 10 గంటలకు కొల్లాం చేసుకుంటుంది. తిరిగి ఈ నెల 16, 23, 30, డిసెంబరు 28, జనవరి 4 తేదీల్లో ఆదివారం తెల్లవారుజామున 2.30కి కొల్లాంలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8 గంటలకు మచిలీపట్నం చేరుకుంటుంది. ఈ రైలు తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, తదితర స్టేషన్లలో ఆగుతుంది.
- రైలు నంబరు 07105/07106 కొల్లాం- నర్సాపూర్ ప్రత్యేక రైలు ఈ నెల 16, 23, 30, డిసెంబరు 7, 14, 21, 28, జనవరి 4, 11, 18 తేదీల్లో నర్సాపూర్‌లో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు బయలుదేరి మరుసటి రోజు రాత్రి 10 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరిగి ఈ నెల 18, 25, డిసెంబరు 2, 9, 16, 23, 30, జనవరి 6, 13, 20 తేదీల్లో మంగళవారం తెల్లవారుజామున 2.30కి కొల్లాంలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7 గంటలకు నర్సాపూర్ చేరుతుంది. ఇది తెనాలి, బాపట్ల, చీరాల తదితర స్టేషన్లలో ఆగుతుంది.

సింగపూర్ పర్యటనకు ఉత్తమ ఉపాధ్యాయులు

అద్దంకి, న్యూస్‌టుడే: విద్యా విధానంలో నూతన సంస్కరణలు తీసుకొచ్చేందుకు ఈ నెల 27వ తేదీ నుంచి విద్యా శాఖ మంత్రి లోకేశ్ సింగపూర్‌లో పర్యటించనున్నారు. అక్కడి విద్యా విధానాన్ని పరిశీలించనున్నారు. ఆయనతో పాటు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు 72 మంది వెళ్లనున్నారు. అందులో జిల్లాకు సంబంధించి ముగ్గురు ఉన్నారు. అద్దంకి మండలం సత్రంబడి ఉపాధ్యాయిని మానికొండ ధనలక్ష్మి, తిమ్మాయపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు జాగర్లమూడి ప్రతాప్, సంతమాగులూరు మండలం మక్కెనవారిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల సైన్సు ఉపాధ్యాయిని కె.మోహనాంజలి ఉన్నారు. వీరికి సంబంధించిన వీసాలు సిద్ధం చేయాలని ఉన్నతాధికారులు కోరారని, ఆ మేరకు సిద్ధం చేసినట్లు చీరాల ఉప విద్యాధికారి డి.గంగాధర్ తెలిపారు.

మానికొండ ధనలక్ష్మి | జాగర్లమూడి ప్రతాప్ | కొల్లి మోహనాంజలి

పిల్లలు కులాసా.. తల్లులకు భరోసా..

జీజీహెచ్‌లోని పీడియాట్రిక్ విభాగంలో సేవల విస్తరణ

ఈనాడు, అమరావతి

జీజీహెచ్‌లోని పీడియాట్రిక్ విభాగంలో ఇప్పటివరకు ఉన్న ఇబ్బందులను పరిష్కరించే దిశగా అధికారులు దృష్టి పెట్టారు. సోమవారం నుంచి సేవల విస్తరణకు నడుం బిగించడంతో చిన్నారులకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి ఆస్కారం ఏర్పడుతుంది.

గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల ఆరు జిల్లాలకు వైద్యప్రదాయిని. రోజుకు 5వేల మంది వరకు చికిత్స పొందే ఇక్కడ.. చిన్నారుల వైద్యసేవల పరంగా చాలా కాలంగా ఇబ్బందులు ఉన్నాయి. ప్రధానంగా ఉన్న సామర్థ్యానికి, పెరుగుతున్న అవసరానికి మధ్య పొంతన లేకపోవడంతో సమస్య ఏర్పడింది. ఇప్పటివరకు మూడు యూనిట్లు మాత్రమే ఈ సేవలు అందిస్తుండగా.. ఒక్కో యూనిట్‌లో 32 పడకలకే వెసులుబాటు ఉంది. ఈ లెక్కన మొత్తం 100 మంది లోపే పసిపిల్లలు సేవలు పొందే పరిస్థితి. నిత్యం 200 మందికిపైగా చిన్నారులు చికిత్స కోసం వస్తున్న క్రమంలో వారిని సర్దుబాటు చేయడం అధికారులకు రోజూ సవాలుగానే ఉండేది. కొన్ని సందర్భాల్లో అత్యవసర వైద్యానికి వచ్చే చిన్నారులకు పడకలను కేటాయించడంలో తలనొప్పి ఎదురయ్యేది. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ఇటీవల డీఎంఈ దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన ఆరు యూనిట్లకు పెంచేందుకు సమ్మతించడంతో ఊరట లభించినట్లయింది.

చికిత్స పొందుతున్న చిన్నారులు

10వ తేదీ నుంచే అమలు

జీజీహెచ్ పీడియాట్రిక్ విభాగంలో ఈ సోమవారం నుంచే ఆరు యూనిట్లలో వైద్యసేవలు అందించనున్నారు. తద్వారా 200 మంది చిన్నారులకు మెరుగైన చికిత్స అందడానికి అవకాశం ఏర్పడినట్లయింది. అయితే పెంచిన మూడు యూనిట్లలో ప్రస్తుతం ఉన్న వైద్యులు, సిబ్బందినే వినియోగించడానికి వెసులుబాటు కల్పించారు. అదనంగా ఇచ్చే విషయంలో దశలవారీగా పెంచేందుకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. భవిష్యత్తులో ఫ్యాకల్టీ పెరగడానికి మార్గం సుగమమైందని కొందరు అధికారులు 'ఈనాడు'కు తెలిపారు.

(c) eenadu

అవగాహనతో క్యాన్సర్‌కు దూరంగా ఉండొచ్చు

కాపూరు (చెరుకుపల్లి గ్రామీణ): విద్యార్థి దశ నుంచే క్యాన్సర్‌పై అవగాహన ఉంటేనే, అప్పుడే దానికి దూరంగా ఉండగలమని జేసీ భావన అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం చెరుకుపల్లి మండలం, కాపూరు పంచాయతీ పరిధిలోని వినయాశ్రమం ప్రభుత్వ బాలిక గురుకుల పాఠశాలలో నిర్వహించిన క్యాన్సర్ అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. యుక్తవయసు నుంచే తరచూ పరీక్షలు చేయించుకోవాలని విద్యార్థులకు ఆమె సూచించారు. టీనేజ్ వివాహాలతో క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని డీఎంహెచ్‌వో విజయమ్మ అన్నారు. టీనేజ్ వివాహాల్లో జిల్లా రాష్ట్రంలోనే మూడోస్థానంలో ఉందన్నారు. చిన్నవయసులో పెళ్లితో అనర్థాలు ఉన్నాయని, 21 ఏళ్లు నిండిన తర్వాతే వివాహం మంచిదన్నారు. తహసీల్దార్ పద్మావతి, కాపూరు పీహెచ్‌సీ వైద్యులు సమ్మద్, సాలేహ జబీన్, తదితరులున్నారు.

మాట్లాడుతున్న జేసీ భావన

అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు

యద్దనపూడి: ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని మార్కెఫెడ్ డీఎం కరుణశ్రీ హెచ్చరించారు. శుక్రవారం యద్దనపూడి మండలంలో రైతు సేవా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా జరిగే ఎరువుల విక్రయాలు, నిల్వలను ఏవో కుమారితో కలిసి ఆమె పరిశీలించారు. ఆర్ఎస్‌కే సిబ్బంది, పీఏసీఎస్ సభ్యులు ఉన్నారు.

వృత్తివిద్య పోటీల్లో ప్రథమస్థానం

మేదరమెట్ల: బాపట్లలో శుక్రవారం నిర్వహించిన జిల్లాస్థాయి వృత్తివిద్య పోటీల్లో హెల్త్‌కేర్ విభాగంలో మేదరమెట్ల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రథమస్థానం లభించింది. ఉపాధ్యాయుని సర్టిఫికేట్ ఆధ్వర్యంలో రెండు నెలపాటు విద్యార్థులకు శిక్షణ అందించారు. విజేతలకు డీఈవో పురుషోత్తం, డీఎంహెచ్‌వో విజయమ్మ, డిప్యూటీ డీఈవో గంగాధర్ అవార్డు, ప్రశంసాపత్రం అందించారు. విజేతలను హెచ్‌ఎం అంజనీదేవి, సిబ్బంది అభినందించారు.

పది పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

గుళ్లపల్లి (చెరుకుపల్లి గ్రామీణ): పది పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణతే ప్రభుత్వ లక్ష్యమని, ఆ మేరకు ఉపాధ్యాయులు పది విద్యార్థులకు బోధన చేయాలని ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ కె.శివకుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని పది పరీక్ష కేంద్రాలు ఉన్న పాఠశాలలను తనిఖీ చేశారు. పది విద్యార్థులకు బోధించే సబ్జెక్టు ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించారు. విద్యార్థులను ఏ, బీ, సీ గ్రేడులుగా విభజించాలని సూచించారు. పది విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా 100 రోజుల ప్రణాళికను త్వరలో అందిస్తున్నామన్నారు. నవంబరు ఆఖరుకు సిలబస్ పూర్తిచేయాలని ఉంటుందన్నారు. గడిచిన పది సంవత్సరాల విద్యార్థులతో ఓపెన్ స్కూల్ పరీక్షలు రాసేలా చూడాలని సూచించారు. పది విద్యార్థులందరికీ అపార్ నమోదు ఉండేలా చూసుకోవాలన్నారు. ఎంఈవో లాజర్, హెచ్‌ఎంలు వసుజ్యోతి, కవిత, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి (వైద్యుల సెక్షన్, తిరుపతి)
Roc.No.REV-1-TTD-47022(32)/98/2020, Dt: 06.11.2025
[illegible]
https: www.tirumala.org ... 0877-2264246 పై సంప్రదించవలెను.
కార్యనిర్వహణాధికారి
TTD-40021/10/2025-PRO SEC (Adv.No:282), Dt: 07-11-2025

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD

మిడ్ కార్పొరేట్ బ్రాంచి - గుంటూరు
డి.నెం.10-1-1, 2వ ఫ్లోర్, 1వ లైను, సాంబశివపేట, నాజ్ సెంటర్, గుంటూరు-522001. ఫోన్: 0863-2222612 / 2222613, Email: MCB.GUNTUR@indianbank.co.in

APPENDIX-IV-A [See Provision to rule 8(6) and/or 9(1)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు/లేదా 9(1) తో చదువుకునే నిబంధన క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఋణగ్రహీత: 1) మెస్సర్స్ అజంతా స్పిన్‌టెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఋణగ్రహీత కమ్ తనఖాదారు), 2) శ్రీ ఇప్పల శ్రీకాంత్ రెడ్డి (మేనేజింగ్ డైరెక్టర్ కమ్ గ్యారంటార్), 3) శ్రీ ఇప్పల దన రెడ్డి (డైరెక్టర్ కమ్ తనఖాదారు కమ్ హామీదారు), 4) శ్రీ దేవగిరి నారపరెడ్డి (డైరెక్టర్ కమ్ తనఖాదారు కమ్ హామీదారు), 5) శ్రీ చిర్రా కృష్ణారెడ్డి (డైరెక్టర్ కమ్ తనఖాదారు కమ్ హామీదారు), 6) శ్రీ ఇప్పల శశికాంత్ రెడ్డి (హామీదారు), 7) శ్రీమతి ఇప్పల పిచ్చమ్మ (తనఖాదారు కమ్ హామీదారు), 8) శ్రీమతి చిర్రా శిరీష (తనఖాదారు కమ్ హామీదారు) ల చేత సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **ఇండియన్ బ్యాంక్,** MCB **గుంటూరు** బ్రాంచికి తనఖా/ఛార్జ్‌గా వుంచిన దిగువ పేర్కొన్న స్థిరాస్తులను, **06.11.2025 తేదీనాటికి చెల్లించవలసిన మొత్తం బకాయిసొమ్ము రూ.40,28,06,614/- (అక్షరాల నలభై కోట్ల ఇరవై ఎనిమిది లక్షల ఆరు వేల ఆరు వందల పద్నాలుగు రూపాయలు)** ను మరియు తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఛార్జీలు, ఖర్చులు మొ॥ వసూలు నిమిత్తం **ఇండియన్ బ్యాంక్** (సెక్యూర్డ్ క్రెడిటార్) MCB **గుంటూరు బ్రాంచి** యొక్క అధీకృత అధికారి దిగువ పేర్కొన్న ఆస్తిని నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్నారు మరియు సదరు ఆస్తిని **డి.29.11.2025 తేదీన** "ఎక్కడ ఉన్నది అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అది" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" పద్ధతిపై సెక్యూర్డ్ క్రెడిటార్‌చే విక్రయించబడునని ఋణగ్రహీత(లు), హామీదారు(లు), డైరెక్టర్(లు), తనఖాదారు(లు) **కు** మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. **ఇ-వేలం విధానం ద్వారా విక్రయించడానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి:**

ఆస్తి యొక్క పూర్తి వివరములు
నరసరావుపేట ఆర్.డి., నరసరావుపేట సబ్ జిల్లా, అంకిరెడ్డిపాలెం గ్రామపంచాయతీ & గ్రామము, డి.నెం.781 నందు య॥ 9.23 సెంట్లలో **చిర్రా శిరీష పేరునగల** య॥ 0.79¹/₂ సెంట్ల విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** సంకటి నరసమ్మకు చెందిన య॥ 1.46¹/₂ సెంట్లు స్థలము; **దక్షిణం:** వణుకూరి నాగ రత్నంకు చెందిన స్థలము; **పడమర:** విప్పల బ్రహ్మారెడ్డికి చెందిన స్థలము; **ఉత్తరం:** సర్కారు డొంక.

ఆస్తిపై ఎన్‌కంబరెన్స్	బ్యాంక్‌కు తెలిసినంత వరకు ఏవిలేవు
రిజర్వుధర (రూ.)	**రూ.2,89,77,750/-** (రెండు కోట్ల ఎనభై తొమ్మిది లక్షల డెబ్బై ఏడు వేల ఏడు వందల యాభై రూపాయలు)
బయానా మొత్తం	**రూ.28,97,775/-** (ఇరవై ఎనిమిది లక్షల తొంభై ఏడు వేల ఏడు వందల డెబ్బై ఐదు రూపాయలు)
బిడ్ పెంపుదల మొత్తం	రూ.1,00,000/- (అక్షరాల ఒక లక్ష రూపాయలు)
ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం	**తేది: 29.11.2025, సమయం: ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు**
ఆస్తి ఐడి నెం.	**IDIB6091765801B**

బిడ్డర్లు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్** వెబ్‌సైట్ (**https://baanknet.com**) ను సదర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి **PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్** హెల్ప్‌డెస్క్ నెంబర్ 8291220220, **email ID: support.baanknet@psballiance.com** కు మరియు సర్వీస్ ప్రొవైడర్స్ హెల్ప్‌డెస్క్‌లో లభించే ఇతర హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ చేయండి **PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్‌తో** రిజిస్ట్రేషన్ స్థితి కోసం మరియు EMD స్థితి కోసం దయచేసి **support.baanknet@psballiance.com** ను సంప్రదించండి. ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతులకోసం దయచేసి **https://baanknet.com** ను సందర్శించండి. ఈ పోర్టల్‌కు సంబంధించిన స్పష్టీకరణల కోసం, దయచేసి హెల్ప్‌లైన్ నెంబర్ 8291220220ను సంప్రదించండి. **https://baanknet.com** వెబ్‌సైట్స్‌లో ఆస్తి కోసం పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు శోధించవలసినదిగా సలహా ఇవ్వడమైనది. **మరిన్ని వివరాలకు సంప్రదించదవలసిన వ్యక్తులు: 1) బి.సంతోష్ కుమార్ (బ్రాంచ్ మేనేజర్), మొబైల్: 9666433321.**

తేది: 07-11-2025, ప్రదేశం: గుంటూరు **సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్**

క్షౌరశాలలకు విద్యుత్తు రాయితీ

200 యూనిట్ల వరకు వర్తింపు

అద్దంకి, న్యూస్‌టుడే: చేతివృత్తులతో జీవించే వారికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోంది. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా క్షౌరశాలల నిర్వాహకులకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు సదుపాయం కల్పించింది. గతంలో 150 యూనిట్ల వరకు రాయితీ ఉండగా దాన్ని కూటమి ప్రభుత్వం 200 యూనిట్లకు పెంచింది. అవగాహన లేని నిర్వాహకులు రాయితీ పొందలేకపోతున్నారు. క్షౌరశాలలు నిర్వహించే నాయీబ్రాహ్మణులకు మాత్రమే రాయితీ వర్తింపజేస్తున్నారు. పట్టణాల్లో ఏడాదికి రూ.75 వేలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.60 వేల వార్షికాదాయం కలిగినవారు అర్హులు. దీనికితోడు దుకాణానికి సంబంధించిన అద్దె ఖరారు ఒప్పంద పత్రం, సొంత దుకాణమైతే ఇంటి పన్నుతో కలిపి మీసేవలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా వచ్చిన దరఖాస్తుల్ని సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. అనంతరం అర్హులను ఎంపిక చేస్తారు. లబ్ధిదారుల సెల్ నంబరు నమోదు చేయడం ద్వారా రాయితీ వర్తిస్తుంది.

రాయితీ పొందుతున్న క్షౌరశాలను పరిశీలిస్తున్న అధికారులు

డివిజన్‌లో అర్హులు నలుగురే: అద్దంకి విద్యుత్తు డివిజన్ పరిధిలోని అద్దంకి, కొరిశపాడు, జె.పంగులూరు, బల్లికురవ, సంతమాగులూరు, మార్టూరు, యద్దనపూడి మండలాల్లో 29 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో నలుగురు మాత్రమే రాయితీకి అర్హులు. మిగిలిన వారంతా ఇతర సామాజికవర్గాల వారు ఉండటంతో రాయితీ వర్తించడం లేదు. ఈ విషయమై ఈఈ నల్లూరి మస్తాన్‌రావు మాట్లాడుతూ క్షౌరశాలల నిర్వాహకుల్లో అవగాహన కల్పించి, ఎక్కువ మంది రాయితీ పొందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
మాల కుల వధూవరులకు సువర్ణావకాశం
నేడు, రేపు మాల కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి మాల కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (8 & 9 నవంబరు 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలిచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఖో-ఖో బాలబాలికల జట్ల ఎంపిక

గుళ్లపల్లి (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: బాపట్ల డివిజన్ స్కూల్ గేమ్స్ ఖో-ఖో బాలబాలికల అండర్-14, అండర్-17 ఎంపికలు శుక్రవారం మండలంలోని గుళ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఎంపిక కమిటీ ప్రతినిధులు క్రీడాకారుల ప్రతిభ ఆధారంగా జట్లను ఎంపిక చేశారు.

బాలికల అండర్-14 జట్టు: వై.దివ్యశ్రీ, బి.మాణిక్యం, ఎం.తపస్విని (జడ్పీహెచ్‌ఎస్ చెరుకుపల్లి), డి.జాహ్నవి, ఎస్.నాగశ్రావ్య (జడ్పీహెచ్‌ఎస్ గణపవరం), బి.జ్యోత్స్న, వి.వైష్ణవి, కె.కావ్యశ్రీ (కేర్ పాఠశాల పి.వి.పాలెం), కె.ప్రవళిక (డీఏవీఎస్ పొన్నపల్లి), ఎస్‌కె.హసీనీ (బాలఏసు నగరం), పి.ప్రియ (జడ్పీహెచ్‌ఎస్ కంటెపూడి), ఓ.ఆరాధ్య, కె.యుక్తిత, వి.మానస (జడ్పీహెచ్‌ఎస్ పల్లెకోన), పి.హారిత (జడ్పీహెచ్‌ఎస్ రాజోలు), పిట్టు భాగ్యశ్రీ (జడ్పీహెచ్‌ఎస్ గుళ్లపల్లి).

బాలికల అండర్-17 జట్టు: వి.యామిని, ఆర్.వేదలాస్య (జడ్పీహెచ్‌ఎస్ గణపవరం), ఎస్.నాగలక్ష్మి (భార్గవి స్కూల్ కర్లపాలెం), బి.అంజలి, ఎస్‌కె.ఆస్మా, పి.తేజస్విని (కేర్ స్కూల్ పి.వి.పాలెం), వై.వర్షిణి, కె.వాసంతి, టి.ఉమామహేశ్వరి, పి.వర్ష (చెరుకుపల్లి జడ్పీహెచ్‌ఎస్), టి.వెంకటశ్రీ, ఎ.రాగవల్లి (బాలఏసు నగరం), ఏ.అమరేశ్వరి (జడ్పీహెచ్‌ఎస్ పల్లెకోన), ఎస్.పుష్పలత (జడ్పీహెచ్‌ఎస్ పెసర్లంక), బి.భార్గవి (జడ్పీహెచ్‌ఎస్ రాజోలు), ఎం.శిరిపూడమ్మ (జడ్పీహెచ్‌ఎస్ గుళ్లపల్లి).

బాలురు అండర్-14 జట్టు : ఎస్‌కె.ఖాజా ఖదీర్, ఎస్‌కె.సత్తార్, ఎస్‌కె.అయాన్, ఎస్‌కె.బాజిబాబు, కె.రాజేష్, ఎస్‌కె.మసాన్‌వలి (మౌంట్‌ఫోర్డ్ పాఠశాల రేపల్లె), ఎం.జస్వంత్ (జడ్పీహెచ్‌ఎస్ పేరాల), బి.లక్ష్మీనారాయణ, డీఏవీఎస్ కుమార్ (కేర్ పాఠశాల పి.వి.పాలెం), సీహెచ్.రిచర్డ్‌సన్ (జడ్పీహెచ్‌ఎస్ గణపవరం), సైఫ్‌ఖాన్, ఎస్‌కె.షమ్మల్ (జడ్పీహెచ్‌ఎస్ కర్లపాలెం), జి.నాగచైతన్య (జడ్పీహెచ్‌ఎస్ పెసర్లంక), బి.భార్గవ్ (జడ్పీహెచ్‌ఎస్ చెరుకుపల్లి), ఎస్‌కె.ఇర్ఫాన్ (భార్గవి పాఠశాల కర్లపాలెం).

బాలుర అండర్-17: సీహెచ్.ఏడుకొండలు, ఎ.యోగేంద్రకుమార్, పి.వెంకటమణి, ఎ.రామ్‌చరణ్, ఎస్.చైతన్య (కేర్ పాఠశాల పీవీపాలెం), పి.బాలమురళి, ఎం.హేమంత్, ఎస్.కార్తిక్ (డీఏవీఎస్ పొన్నపల్లి), ఎం.బ్రహ్మరెడ్డి, పీవీ కుమార్‌రెడ్డి (పొన్నపల్లి), ఎస్‌కె.ఎస్.వర్ధన్, ఓ.యశ్వంత్ (మౌంట్‌ఫోర్డ్ పాఠశాల రేపల్లె), కె.శరత్ (బాలఏసు పాఠశాల నగరం), పీఎల్‌ఎం.కృష్ణ (జడ్పీహెచ్‌ఎస్ చెరుకుపల్లి), ఎ.ఆనంద్ (జడ్పీహెచ్‌ఎస్ కర్లపాలెం) ఎంపికైనట్లు కమిటీ సభ్యులు తుమ్మ బుచ్చిరెడ్డి, హరిప్రసాద్, శ్రీనివాసరెడ్డి, గోపయ్య, సత్యనారాయణ, శ్రీలక్ష్మి, కోటేశ్వరమ్మ, పద్మ తెలిపారు. కార్యక్రమాలను హెచ్‌ఎం కవిత పర్యవేక్షించారు.

ఎంపికైన క్రీడాకారులతో హెచ్‌ఎం కవిత, పీడీలు, కమిటీ సభ్యులు

యుద్ధప్రాతిపదికన రోడ్డుకు మరమ్మతులు

దెబ్బతిన్న రహదారిని పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్ కుమార్, ఎంపీ కృష్ణప్రసాద్

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: మొంథా తుపానుకు దెబ్బతిన్న చీరాల-వాడరేవు, రామాపురం, కఠారిపాలెం ప్రాంతాల్లో దెబ్బతిన్న రహదారులను కలెక్టర్ వినోద్ కుమార్, ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డుకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలని కలెక్టర్ ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. బకింగ్హామ్ కెనాల్ తీరం వెంట ఉన్న రోడ్డుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిర్మించేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎంపీ ఇంజినీరింగ్ అధికారులకు చెప్పారు. రూ.8 కోట్లు వరకు అవుతాయన్నారు. ఆ మేరకు ప్రతిపాదనలు తయారు చేసి పంపాలని ఆదేశించారు. ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, డీఎస్పీ మహ్మద్ మొయిన్, డీఈ ఈఏ రాజాబాబు, డీఈ వివేక్, వేటపాలెం తహసీల్దార్ గీతారాణి, ఎంపీడీవో రాజేష్‌బాబు, ఏఈ రామచంద్రుడు పాల్గొన్నారు.

తుపాను నష్టాన్ని కేంద్ర బృందానికి చూపించాలి

బాపట్ల, న్యూస్‌టుడే: తుపాను వల్ల జిల్లాలో సంభవించిన నష్టాన్ని పక్కాగా కేంద్ర బృందానికి చూపించాలని కలెక్టర్ వినోద్ కుమార్ అన్నారు. కలెక్టరేట్లో అధికారులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 10న ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో కేంద్ర బృందం పర్యటించి తుపాను వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలిస్తుందన్నారు. వ్యవసాయ, జలవనరుల శాఖ, ఆర్అండ్‌బీ, విద్యుత్తు, పంచాయతీరాజ్, మత్స్య, చేనేత శాఖల పరిధిలో జరిగిన నష్టాన్ని సమగ్రంగా వివరిస్తూ ఛాయా చిత్రాల ప్రదర్శన ఏర్పాటు చేయాలన్నారు. అన్నిశాఖల అధికారులు సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని చెప్పారు. చీరాల, చినగంజాంలో కేంద్ర బృంద పర్యటన రూట్ మ్యాప్ తయారు చేస్తున్నట్లు తెలిపారు. జేసీ భావన, డీఆర్వో గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వృత్తివిద్య పోటీల్లో గుళ్లపల్లి బాలికల ప్రతిభ

గుళపల్లి (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: పీఎంశ్రీ పాఠశాలల్లో నూతనంగా ప్రవేశపెట్టిన వృత్తి విద్య కోర్సుల్లో చదివే విద్యార్థులకు శుక్రవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఆహార తయారీ, ప్రాసెస్ విధానాలు, శుభ్రత ప్రదర్శనలో చెరుకుపల్లి మండలం, గుళ్లపల్లి జడ్పీఉన్నత పాఠశాలకు చెందిన ఎస్‌కె.ఫాతిమా కౌసర్, జానీహీరా, ఎస్‌కె.ముస్కాన్, ఎస్‌కె.సోఫియా విద్యార్థుల బృందం ప్రథమ స్థానంలో నిలిచింది. విజేతలను జిల్లా విద్యాశాఖాధికారి పురుషోత్తం అభినందించి జ్ఞాపిక, ధ్రువపత్రాలు అందించారు. విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనున్నట్లు పాఠశాల హెచ్‌ఎం కె.కవిత తెలిపారు.

డీఈవో పురుషోత్తం, ఇతర అధికారుల నుంచి జ్ఞాపిక, ధ్రువపత్రం అందుకుంటున్న విజేతలు

ఆరోగ్య సంరక్షణపై శ్రద్ధ అవసరం

రైలుపేట(బాపట్ల), న్యూస్‌టుడే: మంచి ఆహార అలవాట్లు, శారీరక వ్యాయామం ద్వారా పోలీసు అధికారులు, సిబ్బంది ఆరోగ్య సంరక్షణపై దృష్టి సారించాలని ఎస్పీ ఉమామహేశ్వర్ అన్నారు. పట్టణంలోని రైలుపేట ప్రైవేటు కల్యాణ మండపంలో పోలీసు సిబ్బంది, కుటుంబసభ్యులకు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఇతర ప్రభుత్వ శాఖలతో పోలిస్తే పోలీసుశాఖ విధులు కఠినంగా ఉంటాయన్నారు. సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలుగుతారన్నారు. సిబ్బంది సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తానని పేర్కొన్నారు. క్రమ తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. డీఎస్పీలు రామాంజనేయులు, జగదీష్‌నాయక్, విజయసారథి, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ నారాయణ, ఆర్ఐ మౌలుద్దీన్, వైద్యులు కిరీటీ, మధుప్రియ, రోషన్ పాల్గొన్నారు.

రైతును మభ్యపెట్టి.. రూ. 4 లక్షల అపహరణ

ఇంకొలు: ఇద్దరు దుండగులు రైతును మభ్యపెట్టి రూ.4 లక్షలు అపహరించిన సంఘటన శుక్రవారం ఇంకొల్లులో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఇంకొల్లుకు చెందిన చిలంకూరి కాంతయ్య కృష్ణానగర్‌లోని ఎస్‌బీఐ బ్యాంకులో బాకీ చెల్లించేందుకు వెళ్లారు. తాను తీసుకు వెళ్లిన నగదు కంటే బాకీ ఎక్కువగా ఉన్నందున నగదుతో సైకిల్‌పై ఇంటికి వెళ్లే క్రమంలో గంగవరం రోడ్డులో మోటారు సైకిల్‌పై గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు కొన్ని వంద రూపాయల నోట్లు సైకిల్ పక్కన పడేశారు. కాంతయ్యను కేకవేసి మీ డబ్బు కింద పడిందని చెప్పడంతో సైకిల్ దిగుతున్న సమయంలో దుండగుల్లో ఒకడు బైక్‌పై నుంచి కిందకు దిగి కాంతయ్య చేతిలోని నగదు సంచి లాక్కుని, మోటారు సైకిల్‌పై గంగవరం వైపు పరారయ్యారు. బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ రమణయ్య ఆధ్వర్యంలో ఎస్సై సురేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిరక్షరాస్యత నిర్మూలించడమే లక్ష్యం

కారంచేడు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యతను నిర్మూలించడమే లక్ష్యంగా వయోజనులకు రాయడం, చదవడం నేర్పిస్తున్నట్లు వయోజన విద్య పర్యవేక్షకులు కె.మనోరంజన్ బాబు తెలిపారు. శుక్రవారం కారంచేడు మండల సమైక్య కార్యాలయంలో ఇటీవల పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించిన సుమారు 575 మందికి ధ్రువపత్రాలు అందజేయడంతో పాటు మండలంలోని వీవోఏ, వాలంటీర్ టీచర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. 2029 నాటికి నూరుశాతం అక్షరాస్యత సాధించాలనే లక్ష్యంతో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ అక్షర ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. 15 ఏళ్లు దాటి చదువురాని వయోజనులను గుర్తించి, వారి జీవితానికి ఉపయోగపడేలా చదువు చెప్పేందుకు వాలంటీరు ఉపాధ్యాయులను ఎంపిక చేస్తున్నట్లు చెప్పారు. ఏపీఎం టి.మోహనరావు పాల్గొన్నారు.

ఉత్తీర్ణత సాధించిన వారికి ధ్రువపత్రాలు అందజేస్తున్న వయోజన విద్య పర్యవేక్షకులు మనోరంజన్‌బాబు

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FOR SALE

నరసరావుపేట, Prime ఏరియా రన్నింగ్‌లో ఉన్న కిడ్స్ క్లాత్ & టాయ్స్ షాపు మెటీరియల్, గుడ్‌విల్‌తో సహా అమ్మకానికి కలదు. 91118 79555.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీనివాస గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 9553786677/9640496677.

REAL ESTATE

GENERAL

CRDA **అప్రూవ్డ్‌తో** గుంటూరు అమరావతి, విజయవాడ గేటెడ్ కమ్యూనిటి ఓపెన్ ప్లాట్స్, ఇండిపెండెంట్ హౌసెస్ బ్యాంక్‌లోన్ కలదు. ✆ 83176 90776.

ఇల్లు, ఇళ్ళ స్థలాలు, పొలాలు, రాజధానిలో ప్లాట్స్, అపార్ట్‌మెంట్స్‌లో ఫ్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా సంప్రదించగలరు. పవన్ చంద్ కన్సల్టెన్సీ, గుంటూరు. 89780 56257.

FLAT FOR SALE

GENERAL

Lakshmi Apartments, 860 Sft, Ground Floor, Flat No.7, Commercial Purpose Flat for Sale. Opp- Nuha Hospital, Old Bank Road, Kothapet, Guntur, AP. Contact Ph: 7662898989.

LAND FOR SALE

GENERAL

మెగా అవకాడో ఫామ్‌ల్యాండ్ 11సెంట్లు 6లక్షలు. 5వ సం॥- 40 సం॥వరకు ఏటా 2-5 లక్షల ఆదాయం. 5ఎకరాల క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్ ✆ 9398621767.

PLOT FOR SALE

GENERAL

వినుకొండ 133 గజాలు ఇంటి స్థలం కేవలం 99,999/- మాత్రమే. (2.75 సెంట్లు) Spot Registration. Cont: 7989476799.

TO LET

గుంటూరు బ్రాడీపేట 6/14 మౌర్యఎమరాల్డ్ అపార్ట్‌మెంట్ 5th ఫ్లోర్ 2250Sft, తూర్పుఫేసింగ్ ఫర్నిచర్, కారుపార్కింగ్‌తో అద్దెకి ఇవ్వబడును. 63011 15308.

JOBS

WANTED Hindi Teacher for High School. C.R English Medium School, Guntur. Contact: 9948999838.

We are hiring! Looking for freshers and expr professionals to join think abroad. 70958 86886/ 89779 11172.

Wanted "Experienced Typists" For Advocate's Office at Guntur. with Legal Knowledge. ✆: 98663 04725 & 99493 98737.

off Asst. Male 35Y. MS Off/ Excel/ Bank/ Exp-7Year. Field Staff -2 Exp 10Yrs 9.30 AM-9PM. Sal:18K, Arundelpet, Guntur. 9948084005.

WANTED HDFC BANK కొరకు మంగళగిరి పరిసర ప్రాంతాల నందు పనిచేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. DRA సర్టిఫికేట్ కలిగినవారికి తొలి ప్రాధాన్యత. వెంటనే సంప్రదించండి. లలితా ఫైనాన్స్ లింక్స్ కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, విజయవాడ. ✆9381936093

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు SR Construction Site Incharges గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 35,000/- నుండి 45,000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: Civil Diploma మరియు Civil Engineering. వయస్సు: 30 సంవత్సరముల పైన ఉండవలెను. వివరముల కొరకు సంప్రదించగలరు. ఫోన్: 8978480429.

గుంటూరు చౌడవరంలో వెంచర్లకు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. 12H డ్యూటి 14 వేలు వయస్సు: 20-50Y. ✆ 85209 77729, 85209 77759.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు Computer Operator గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 12000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: Any Degree, 55 WPH Typing Speed, MS Office Skills, వయస్సు: 22 సంవత్సరముల పైన ఉండవలెను. వివరములకు సంప్ర: 8978480429.

ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ గుంటూరులో పనిచేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సొంత టూవీలర్ తప్పనిసరి. జీ:15 వేలు+పెట్రోలు అలవెన్సెస్. ✆ 86396 34367.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు. ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

చేనేతల హామీలు అమలు చేయాలి

చీరాల, న్యూస్‌టుడే: ప్రభుత్వం చేనేతలకు ఇచ్చిన హామీలు తక్షణం అమలు చేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం చేనేత కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ బాపట్ల జిల్లాను తుపాను ప్రభావిత జిల్లాగా గుర్తించిన నేపథ్యంలో చేనేత కార్మికులకు రూ.5వేల ఆర్థికసాయం అందజేయాలన్నారు. ఉచిత విద్యుత్తు, జీఎస్టీ రద్దు, ఆప్కో బకాయిలు విడుదల చేయడంతో పాటు ఇతర సమస్యలు పరిష్కరించాలన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు హేమసుందరరావు, మురళీకృష్ణ, సూర్యనారాయణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

91.9FM Vijayawada ఈ FM 91.9 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్‌ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

విద్యార్థిపై వీధి కుక్క దాడి

అద్దంకి, న్యూస్‌టుడే: స్థానిక ఎన్టీఆర్ నగర్‌లో శుక్రవారం సాయంత్రం ఇంటి వద్ద ఆడుకుంటున్న బాలుడు మణిసాత్విక్‌పై కుక్కదాడి చేసి, గాయపరిచింది. చేతికి తీవ్ర గాయం కావడంతో వెంటనే అద్దంకి ఆసుపత్రికి తరలించారు. గాయం తీవ్రంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం ఒంగోలు తీసుకెళ్లినట్లు బంధువులు తెలిపారు. మణిసాత్విక్ ఓ ప్రైవేట్ పాఠశాలలో మూడో తరగతి చదువుతున్నాడు.

చిన్నారి చేతికి గాయాలు

నిధుల దుర్వినియోగం.. ఎనిమిది మంది అరెస్టు

జె.పంగులూరు: మండలంలోని నూజిళ్లపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో రూ.2 కోట్ల నిధుల దుర్వినియోగం కేసులో ఎనిమిది మందిని శుక్రవారం అరెస్టు చేసి, కోర్టులో హాజరుపరిచినట్లు పోలీసులు వెల్లడించారు. మరో నిందితుడు అరెస్టు కావాల్సి ఉందన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో మొత్తం తొమ్మిది మందిపై రేణింగవరం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. అద్దంకి గ్రామీణ సీఐ మల్లికార్జునరావు దర్యాప్తు చేశారు.

కృష్ణానదిలో దూకి యువతి ఆత్మహత్య

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: కుటుంబంలో కలతల నేపథ్యంలో శుక్రవారం యువతి కృష్ణానదిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. రేపల్లె 5వ వార్డుకు చెందిన గరికపాటి రమాదేవికి (27) 2015లో వివాహం జరిగింది. భర్త లక్ష్మణరావుతో వచ్చిన మనస్పర్థలతో వేరుగా ఉంటూ ఇళ్లలో పనులు చేసుకుంటూ జీవిస్తోంది. పనుల విషయంలో తల్లి మహాలక్ష్మి, రమాదేవి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో మనస్తాపం చెంది పెనుమూడి వారధిపై నుంచి కృష్ణానదిలోకి దూకింది. వారధిపై వెళ్తున్న వాహనదారులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానిక మత్స్యకారుల సహాయంతో వెతికించి రమాదేవిని ఒడ్డుకు తెచ్చారు. వెంటనే రేపల్లె ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. తల్లి మహాలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ మల్లికార్జునరావు తెలిపారు.

గర్భస్థ లింగ నిర్ధారణ నేరం

మాట్లాడుతున్న ఆర్డీవో గ్లోరియా

బాపట్ల,న్యూస్‌టుడే : గర్భస్థ లింగ నిర్ధారణ నేరమని ఆర్డీవో పి.గ్లోరియా అన్నారు. తన కార్యాలయంలో శుక్రవారం పి.సి.పి.ఎన్.డి.టి. బాపట్ల సబ్ డిస్ట్రిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోపరేటివ్ అథారిటీ, సబ్‌డిస్ట్రిక్ లెవెల్ అడ్వైయిజరీ కమిటీ సమావేశం జరిగింది. ఆమె మాట్లాడుతూ ఆడపిల్లల నిష్పత్తి పెంచాలన్నారు. స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు పాటించకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. కమిటీ సభ్యులు డీఎస్పీ జి.రామాంజనేయులు, డాక్టర్ బ్రహ్మం, గైనకాలజిస్ట్ డాక్టర్ శాంతి వైష్ణవి పీడియాట్రిషన్ డాక్టర్ సౌజన్య, డాక్టర్ సుష్మా, ఎన్జీవోలు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 108, రిటైల్ ధర - 135, చికెన్ విత్‌స్కిన్ - 196, చికెన్ స్కిన్‌లెస్ - 223.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -106 రిటైల్ ధర 133 చికెన్ విత్ స్కిన్ - 193, చికెన్ స్కిన్‌లెస్ - 219.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 121, 129, 140 చికెన్ విత్ స్కిన్ - 228 చికెన్ స్కిన్‌లెస్ - 238.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 600 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.95/-.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

వెల్లటూరులో నమూనా అసెంబ్లీ

సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు

వెల్లటూరు(భట్టిప్రోలు), న్యూస్‌టుడే: మండలంలోని వెల్లటూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు నమూనా అసెంబ్లీ సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై చర్చించారు. సభలో సభ్యులు ఎలా మాట్లాడతారో అదేతరహాలో చర్చ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు కె.అరుణకుమారి, ఉపాధ్యాయులు నక్కా వెంకటేశ్వర్లు, గుర్రం మురళీమోహన్, ఎస్టేట్ బాబు, శివరామకృష్ణ, విజయలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రోత్సాహకాన్ని వినియోగించుకోవాలి

మినరల్ మిక్చర్ ప్యాకెట్లు అందుకున్న పశుపోషకులతో డీసీ ఛైర్మన్ శివారెడ్డి

చుండూరు,న్యూస్‌టుడే: పశుపోషకులు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను వినియోగించుకోవాలని డీసీ ఛైర్మన్ టి.శివారెడ్డి తెలిపారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చుండూరు మండలం పెనుగురుపాడులో పశువైద్య శిబిరం నిర్వహించి మిక్చర్ అందజేశారు. 62 పశువులకు పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేశారు. పశు వైద్యాధికారిణి అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ? రేపల్లె 25వ వార్డు రామకోటిపేట నాలుగో లైన్ శివారులో వ్యర్థాలు పేరుకున్నాయి.
- కోటేశ్వరరావు, స్థానికుడు

✔ వెంటనే వ్యర్థాలను తొలగించేలా చర్యలు తీసుకుంటాం.
- రామచంద్రరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రేపల్లె

? నగరం మండలం పెదమట్లపూడి దళితవాడలో కుక్కల బెడద అధికంగా ఉంది. **-వెంకట్రావు, స్థానికుడు**

✔ కుక్కల సమస్య తొలగించేలా చర్యలు చేపడతాం.
- విజయశ్రీ, పంచాయతీ కార్యదర్శి, పెదమట్లపూడి

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి: ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు, న్యూస్‌టుడే: ప్రజాదర్బార్‌లో ఎక్కువ రెవెన్యూ సమస్యలు వస్తున్నాయని వాటిని పరిష్కరించడానికి సంబంధిత అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే ఆనందబాబు కోరారు. వేమూరులోని తెదేపా నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు అందించే వినతుల పరిష్కారం విషయంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ముందుగా వివిధ సమస్యలపై వచ్చిన వినతులు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. మొంథా తుపాను కారణంగా రైతులు చెబుతున్న లెక్కల ప్రకారం వేమూరు మండలంలో 250 ఎకరాలకు పైగా పంటనష్టం జరిగిందని, అయితే మండల వ్యవసాయాధికారి నష్టం జరగలేదని ఉన్నతాధికారులకు నివేదిక పంపడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, బాధిత రైతుల వివరాలు సేకరించాలని ఆదేశించారు. లేకుంటే విషయాన్ని రైతుల ద్వారా జిల్లా పాలనాధికారి దృష్టికి తీసుకువెళతామని హెచ్చరించారు. విజయబాబు, పూర్ణచంద్రరావు, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

నడింపల్లిలో త్వరలో ఆధార్ కేంద్రం ఏర్పాటు

నడింపల్లి (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: భారత సంచార్ నిగమ్ లిమిటెడ్ తరఫున త్వరలో నడింపల్లిలో శాశ్వత ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని బీఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ ఎస్.శ్రీధర్ తెలిపారు. శుక్రవారం తనిఖీల్లో భాగంగా నడింపల్లిలోని బీఎస్ఎన్ఎల్ టవర్‌ను ఆయన పరిశీలించారు. తుపాను సమయంలోనూ, ఆ తరువాత సిగ్నల్స్ బాగా పడిపోయి వినియోగదారులు ఇబ్బందిపడ్డారని సీటీ సంఘ అధ్యక్షుడు గొగినేని రామాంజనేయులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ప్రస్తుతం సిగ్నల్స్‌ను అప్‌గ్రేడ్ చేస్తున్నామని, ఎక్కడా అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామస్థుల వినతి మేరకు 5జీ సిగ్నల్స్‌ను అందిస్తామన్నారు. డీజీఎం వెంకటేశ్వరరావు, ఏజీఎం బి.భాస్కర్, రేపల్లె జేటీవో అప్పారావు తదితరులు ఉన్నారు.

ఆపదలో ఆపన్నహస్తం

పేదలకు వరంగా సీఎం సహాయ నిధి

న్యూస్‌టుడే, అమృతలూరు

రాష్ట్రంలోని ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం భరోసా కల్పిస్తోంది. అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రుల్లో సేవలు పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి(సీఎంఆర్ఎఫ్) వరంలా మారింది. కుటుంబం సాఫీగా సాగుతున్న వేళ ఊహించని విధంగా అనారోగ్యం ఎదురైతే పేదలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి సమయంలో సీఎంఆర్ఎఫ్ ఆపన్న హస్తం అందిస్తోంది. తద్వారా వారు స్వాంతన పొందుతున్నారు.

677 మందికి లబ్ధి: వేమూరు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం వచ్చాక 677 మంది బాధితులకు ఆర్థిక సాయం అందించింది. బాధితులు ప్రైవేటు వైద్యశాలలో చికిత్సలు చేయించుకున్న సందర్భంలో ఆయన ఖర్చులను ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందించింది. నియోజకవర్గంలోని అయిదు మండలాల్లోని బాధితులు రూ.5.17 కోట్ల నగదును సాయంగా పొందారు.

❖ ప్రభుత్వం అందిస్తున్న సాయం పొందడానికి అర్హులకు అవగాహన కల్పించే దిశగా కూటమి నాయకులు, కార్యకర్తల సహకారంతో ఆయా గ్రామాల్లో బ్యానర్లు ఏర్పాటు చేశారు. వీటి ద్వారా నియోజకవర్గ స్థాయిలో ఇప్పటి వరకు అందించిన సాయం, లబ్ధిదారుల సంఖ్య తదితర అంశాలు పొందుపరిచారు. ఆపద వేళ సాయం పొందడానికి గ్రామీణ పేదలకు ఇవి ప్రచార సాధనంగా ఉపయోగపడుతున్నాయి.

సీఎం సహాయ నిధి మంజూరు పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

మండలాల వారీగా వివరాలు ఇలా..

మండలం	సాయం(రూ.ల్లో)
అమృతలూరు	1,03,96,191
చుండూరు	1,09,52,005
వేమూరు	90,11,068
కొల్లూరు	97,10,856
భట్టిప్రోలు	1,17,28,019

కష్టంలో ఆదుకుంది

అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స చేయించుకున్నా. మా కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగాలేక సీఎం సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నా. వైద్యఖర్చుల నిమిత్తం రూ.1.30 లక్షలు మంజూరు చేశారు. ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు చేతుల మీదుగా ఈ మొత్తాన్ని అందుకున్నాను. ఆపద వేళ మాకు సకాలంలో సాయం అందడంతో ఊపిరి పీల్చుకున్నాం. -ఉప్పల సువర్ణకుమారి, గోవాడ

రూ.1.62 లక్షల సాయం

అనారోగ్యంతో బాధపడుతూ ప్రభుత్వ వైద్యశాలలో వైద్యం చేయించుకున్నాం. సీఎంఆర్ఎఫ్ ద్వారా మేము వైద్యఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుంచి రూ.1.62 లక్షలు సాయం అందుకున్నాం. -గొట్టిపాటి నాగరాజకుమారి, కూచిపూడి

రైతు జన బాంధవుడు రంగా


ఎన్జీ రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెలే వేగేశన నరేంద్రవర్మ

అప్పికట్ల (బాపట్ల), న్యూస్‌టుడే: ఆచార్య ఎన్జీ రంగా జీవితాంతం రైతుల అభ్యున్నతికి విశేష కృషి చేశారని ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ అన్నారు. అప్పికట్లలో ఎన్జీరంగా 125వ జయంతిని శుక్రవారం నిర్వహించారు. ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మతో కలిసి ఎంపీ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కృష్ణప్రసాద్ మాట్లాడుతూ అప్పికట్లతో రంగాకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. నవభారత రైతాంగ ఉద్యమాన్ని ఇక్కడి నుంచే ప్రారంభించారన్నారు. ఏఎంసీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి, నేతలు గాంధీ, విజయ్, అమర్‌నాధ్, రాంబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆచార్య ఎన్జీరంగా జయంతి

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని ఏజీ, ఎన్టీఆర్ ఏజీ ఇంజినీరింగ్, ఎన్టీఆర్ ఫుడ్‌సైన్స్ కళాశాలల్లో ఆచార్య ఎన్జీ రంగా 125వ జయంతిని శుక్రవారం నిర్వహించారు. రంగా చిత్రపటానికి ఏడీలు ప్రసూనరాణి, స్మిత్, బేగ్, ఆచార్యులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కళాశాలల్లో వందేమాతర గీతం 150 వార్షికోత్సవం సందర్భంగా సామూహికంగా ఆలపించారు.

గ్రామీణ రహదారులకు మహర్దశ

బాపట్ల, న్యూస్‌టుడే: గ్రామీణ రహదారులకు కూటమి ప్రభుత్వ పాలనలో మహర్దశ పడుతోందని ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని గుడిపూడి నుంచి కర్లపాలెం ఏట్రావారిపాలెం వరకు పంచాయతీరాజ్ రోడ్డు నిర్మాణానికి నాబార్డు నుంచి రూ.2.3 కోట్ల నిధులు మంజూరయ్యాయి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, భూమిపూజను ఎమ్మెల్యే నరేంద్రవర్మతో కలిసి ఎంపీ శుక్రవారం నిర్వహించారు. జనసేన సమన్వయకర్త శివనారాయణ, ఏఎంసీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి, తెదేపా మండల అధ్యక్షుడు శివ, సర్పంచి హనుమాంజయ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ దినోత్సవ పోటీల్లో కావూరు విద్యార్థుల ప్రతిభ

కావూరు (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: రాజ్యాంగం దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 6న బాపట్ల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన పోటీల్లో మండలంలోని కావూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. సీనియర్ బైపీసీ విద్యార్థిని పి.దివ్య వక్తృత్వం, క్విజ్‌లో ప్రథమ స్థానం, వ్యాసరచనలో జూనియర్ ఎంపీసీ విద్యార్థిని పి.ప్రసన్న ప్రథమ స్థానం, ఎమ్మెల్సీ ప్రథమ సంవత్సరం చదువుతున్న శశాంక్ ద్వితీయ స్థానంలో నిలిచారని ప్రిన్సిపల్ కోదండరాం తెలిపారు. శుక్రవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విజేతలను ఆయన అభినందించారు.

భూమి ఆరోగ్యంతో అధిక దిగుబడులు

మట్టి సేకరణపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

రేపల్లె అర్బన్: రేపల్లె 2వవార్డు అంబేడ్కర్ బాలికల గురుకుల, వడ్డివారిపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బాపట్ల సంచార భూసార పరీక్ష కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం భూసార పరీక్ష, ఫలితాల విశ్లేషణపై అవగాహన సదస్సు నిర్వహించారు. భూమి ఆరోగ్యంగా ఉంటేనే అన్నదాతలు అధిక దిగుబడులు సాధిస్తారని వక్తలు వివరించారు. భూసార పరీక్షకు పొలంలో మట్టి నమూనా సేకరించే పద్ధతి, ల్యాబ్‌లో పరీక్షలు చేసే విధానం, ఫలితాలను వివరించారు. వ్యవసాయశాఖ అధికారులు లోకేశ్వరి, మహేష్, సుమంత్, గిరికుమారి తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతో పంటలు పండించండి

నగరం: సేంద్రియ ఎరువులతో పండించిన పంటలను ప్రభుత్వం ఎక్కువ ధరకు కొనుగోలు చేస్తుందని ఏవో రమేష్ అన్నారు. బోరమాదిగపల్లిలో శుక్రవారం పొలంబడి నిర్వహించి రైతులతో మాట్లాడారు. సేంద్రియ ఎరువులతో పండించిన రైతులను ప్రభుత్వం గుర్తించి వారికి ధ్రువపత్రం అందిస్తుందన్నారు. అనంతరం రైతులకు కిట్‌లు అందించారు. ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

బోధన సామర్థ్యాలు పెంచేందుకే శిక్షణ

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల్లో బోధన సామర్థ్యాలు పెంచేందుకే ప్రభుత్వం శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తుందని మండల విద్యాశాఖాధికారులు పులి లాజర్, నవీన్‌కుమార్ చెప్పారు. చెరుకుపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో టీచ్ టూల్ వినియోగంపై వీటిని పర్యవేక్షిస్తున్న ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహించారు. రెండురోజుల పాటు జరిగే కార్యక్రమంలో మొదటిరోజు చెరుకుపల్లి, కొల్లూరు, వేమూరు, అమృతలూరు, చుండూరు మండలాలకు చెందిన 60 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మాస్టర్ ట్రైనర్లుగా ఎండీ అక్రమ్‌షోరి, శ్రీధర్, ఆనంద్, రాజారావు, సీహెచ్ శ్రీనివాసరావు వ్యవహరించారు. సహాయ కమిషనర్ (గవర్నమెంట్ ఎగ్జామ్స్) శివకుమార్ శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

మత్తు అనర్థాలపై అవగాహన

బాపట్ల, న్యూస్‌టుడే: మత్తు పదార్థాలకు అలవాటుపడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సీసీఎస్ డీఎస్పీ జగదీష్‌నాయక్ అన్నారు. పట్టణంలోని లిటిల్ ఏంజల్స్ పాఠశాలలో శుక్రవారం మత్తుపదార్థాలపై, రోడ్‌సేఫ్టీ, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అనంతరం కరపత్రాలు ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

పెదపులివర్రు(భట్టిప్రోలు): మండలంలోని పెదపులివర్రు విద్యుత్తు సబ్‌స్టేషన్లో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్తు సరఫరా నిలిపేస్తున్నట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పల్లెకోన, ఆళ్లమూడి, రాచూరు, పెదపులివర్రు గ్రామాల్లో సరఫరాలో అంతరాయం ఉంటుందని వివరించారు.

కొల్లూరు, అమృతలూరు: మండలంలో శనివారం ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు సరఫరా నిలిపేస్తున్నట్లు ఏఈ అర్జునరావు తెలిపారు. కొల్లూరు మండలంలో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు మండల విద్యుత్తు అధికారి కుర్రా సుధాకర్‌బాబు తెలిపారు. మండలంలోని పోతార్లంక ఎత్తిపోతల పథకంతో పాటు కొల్లూరు, గాజుల్లంక, పెసర్లంక, దోనేపూడి, కోటిపల్లి, చినపులివర్రు, రావికంపాడు, బొద్దులూరుపాడు, యాదవపాలెం, వేమూరు మండలంలోని అబ్బనగూడవల్లి, కుచ్చెళ్లపాడు, వెల్లబాడు గ్రామాల్లోని నివాసాలకు ఆరుగంటల పాటు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

చెరుకుపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యుత్తు మరమ్మతుల దృష్ట్యా మండలంలోని కావూరు, గూడవల్లి విద్యుత్తు ఉప కేంద్రాల పరిధిలో శనివారం సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ పోతురాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు అన్ని గ్రామాల్లోనూ సరఫరా ఉండదన్నారు.

'వందేమాతరం' సామూహిక గీతాలాపన

ఐసీడీఎస్ కార్యాలయం వద్ద గీతాలాపన చేస్తున్న సీడీపీవో లక్ష్మీదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు

వేమూరులో తెదేపా కార్యాలయం వద్ద వందేమాతర గీతం వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు, అమృతలూరు, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతరం గీతం కోట్లాది మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిందని ఎమ్మెల్యే ఆనందబాబు అన్నారు. వేమూరులో నిర్వహించిన వందేమాతరం గీతాలాపనలో ఆయన పాల్గొన్నారు. అమృతలూరు మండలంలోని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో శుక్రవారం వందేమాతరం సామూహిక గీతాలాపన నిర్వహించారు. ఎంపీడీవో మారుతీ శేషమాంబ, సీడీపీవో లక్ష్మీదేవి, అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షకులు నాంచారమ్మ, విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

చెత్తని పారబోయొద్దు.. సంపదని మరవొద్దు

నడింపల్లి (చెరుకుపల్లి గ్రామీణ): నడింపల్లి పంచాయతీ కార్యాలయానికి సమీపంలోని గోపాయగుంటలో నిత్యం మురుగు నిలిచి ఉంటోంది. గ్రామంలో సేకరించిన చెత్తను సమీపంలోని ఘనవ్యర్థ కేంద్రంలో వేయకుండా కేంద్రానికి, గోపాయగుంట మధ్యలో వేస్తున్నారు. అక్కడ చెత్త నిల్వలు పేరుకుపోయాయి. ఇటీవల వర్షాలకు గోపాయగుంట పూర్తిగా నిండి అందులోని మురుగు ఘనవ్యర్థ కేంద్రాన్ని చుట్టేసింది. వారం రోజులుగా ఇక్కడ నీరు నిలిచి చెత్తాచెదారం పేరుకుపోయింది. పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. సేకరించిన చెత్తను బయట పడేస్తున్నా పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

పర్యవేక్షణ శూన్యం.. నాణ్యత పూజ్యం

నగరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ నాయకులు అభివృద్ధిని పరుగు పెట్టిస్తుంటే స్థానిక నాయకులు గుదిబండగా మారారు. మండల కేంద్రం నగరం-చెరుకుపల్లి ఆర్అండ్‌బీ రహదారిలో శ్రీరాముని మందిరం నుంచి పాత సినిమాహాలు వరకు సుమారు రూ.7లక్షల వ్యయంతో ఇటీవల మురుగు కాలువ నిర్మించారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సుమారు రూ.10 కోట్లతో నగరం నుంచి గుళ్లపల్లి వరకు పక్కా రోడ్డు నిర్మించారు. కాలువకు ఇరువైపులా డ్రైయిన్లు నిర్మించే సమయంలో ప్రభుత్వం మారడంతో అభివృద్ధికి గండి పడింది. గత అయిదేళ్లలో నగరం మండలంలో సరైన అభివృద్ధి పనులు జరగలేదు. ఆగిన పనులను పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక అంతర్గత రహదారులతో పాటు డ్రైయిన్ల పనులు చేపట్టారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ఇప్పటికే పదికి పైగా సీసీ రహదారులు, ఐదారు మురుగు కాలువలు నిర్మించారు. చెరుకుపల్లి రహదారిలో నిర్మించిన మురుగు కాలువ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాలువపై ఏర్పాటు చేసిన మూతలు విరిగిపోతున్నాయని చెబుతున్నారు. ఈ విషయమై ఏఈ రామకృష్ణ మాట్లాడుతూ నాణ్యత లేని పనులను పరిశీలించి సరిచేయిస్తామన్నారు.

నగరం మురుగు కాలువపై నాణ్యత లేని మూతలు ఇలా..

తుపాను బాధితులకు చేయూత

నగదు అందిస్తున్న జేసీ భావన, చిత్రంలో శివప్రసాద్ తదితరులు

కావూరు (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో పునరావాస కేంద్రంలో తలదాచుకున్న బాధితులకు అధికారులు చేయూత అందించారు. శుక్రవారం మండలంలోని కావూరు పంచాయతీ పరిధి, వినాయాశ్రమం వద్ద సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన జేసీ భావన పంచాయతీ పరిధిలోని 38 మంది గిరిజనులకు తుపాను సాయం కింద తలో రూ.1000 చొప్పున అందించారు. తహసీల్దార్ పద్మావతి, నేతలు అనగాని శివప్రసాద్, మండవ తాతాజీ, తాతా ఏడుకొండలు తదితరులున్నారు.

శాంతిభద్రతల్లో అలసత్వం వద్దు

చెరుకుపల్లి గ్రామీణ: శాంతి భద్రతల పరిరక్షణలో అలసత్వం వద్దని రేపల్లె డీఎస్పీ శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం చెరుకుపల్లి పోలీస్‌స్టేషన్‌ను ఆయన సందర్శించారు. ఎస్సై అనిల్‌కుమార్ సిబ్బందితో కలిసి ఆయనకు పోలీస్ వందనం చేశారు. వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాల వివరాలు పరిశీలించారు. రేపల్లె గ్రామీణ సీఐ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఈదుపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం

నగరం, న్యూస్‌టుడే: సత్యసాయిబాబా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఈదుపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. విశ్రాంత పశువైద్యులు పున్నయ్య, ఇతర సిబ్బంది సుమారు 150 పశువులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. అనంతరం రైతులకు జామ మొక్కలు పంపిణీ చేశారు.

వినతి పత్రం అందజేత

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె ఆర్టీసీ డిపోలో నెలకొన్న సమస్యలపై స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం డిపో మేనేజరు ఏవీ రమణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమస్యలను మేనేజరు అడిగి తెలుసుకున్నారు. గౌరవాధ్యక్షుడు మణిలాల్, అధ్యక్ష కార్యదర్శులు సురేష్, సాగర్, సభ్యులు ప్రసాద్, రాజబాబు పాల్గొన్నారు.

బీర్సా ముండా యువతకు ఆదర్శనీయం

నగరం, న్యూస్‌టుడే: గిరిజన నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు బీర్సా ముండా జీవితం యువతకు ఆదర్శమని ఎంఈవో గంటా వీరాంజనేయరావు అన్నారు. జయంతి వారోత్సవాల్లో భాగంగా పెదపల్లి గొల్లపాలెం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం ఎంఈవో మాట్లాడుతూ చిన్న వయసులోనే వలసవాద దోపిడీని ప్రతిఘటించిన నాయకుడన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, కిషోర్, శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు

అయ్యప్ప పడిపూజ

చెరుకుపల్లి: చెరుకుపల్లి శ్రీవేణుగోపాలస్వామి దేవాలయంలో శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప అన్నదాన కమిటీ నిర్వహిస్తున్న సద్ది కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. నిర్వాహకులు అయ్యప్పస్వామికి పడిపూజ నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి దీక్షధారులు పూజల్లో పాల్గొని సద్ది స్వీకరించారు. కమిటీ సభ్యులు కందుల వెంకటేశ్వరరావు, రవీంద్ర, నాగుల పున్నారావు తదితరులు పర్యవేక్షించారు.

చట్టాలపై అవగాహన అవసరం

సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తులు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె న్యాయస్థానంలో శుక్రవారం జాతీయ న్యాయ సేవా దినోత్సవం పురస్కరించుకుని న్యాయ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి వెన్నెల, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవిసాయి శ్రీవాణి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి గీతాభార్గవి పలు న్యాయసేవా చట్టాల గురించి వివరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటగిరిధర్, కార్యదర్శి శ్రీనివాసరావు, పూర్ణచంద్రరావు, సాంబశివరావు తదితరులున్నారు.

పన్ను వసూళ్లు వేగవంతం చేయాలి

కర్లపాలెం: ఇంటి పన్ను నెలాఖరులోపు వంద శాతం వసూలు చేయాలని డీఎల్‌డీవో విజయలక్ష్మి తెలిపారు. మండల పరిషత్తు కార్యాలయంలో ఇంజినీరింగ్, డిజిటల్ అసిస్టెంట్‌లు, పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. ఆన్‌లైన్‌లో చెల్లింపులు జరిగేలా కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో జరుగుతున్న సర్వేలు సకాలంలో పూర్తి చేయాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో ఐనంపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎట్టకేలకు రహదారి పనులు ప్రారంభం

చుండూరు, న్యూస్‌టుడే: చుండూరు నుంచి పెదగాదెలవర్రు వెళ్లే రహదారి పనులను అధికారులు ఎట్టకేలకు ప్రారంభించారు. వాస్తవానికి ఈ మార్గం మూడు కిలోమీటర్లు ఉంది. దెబ్బతిని ఆరేళ్లు అయింది. ఈ విషయమై ఈనాడులో అనేకసార్లు కథనాలు వచ్చినా వైకాపా పాలనలో పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం రహదారి అభివృద్ధికి రూ.1.5 కోట్లు కేటాయించింది. 12 అడుగుల వెడల్పు, మూడు కిలోమీటర్ల దూరం రహదారి వేయనున్నారు.

ముందస్తు పరీక్షలతో ఆరోగ్య రక్షణ

అమృతలూరులో వైద్య సిబ్బంది ప్రదర్శన

అమృతలూరు, న్యూస్‌టుడే: ముందస్తు పరీక్షలతో క్యాన్సర్ నుంచి రక్షణ పొందవచ్చని అమృతలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి వెంకటలక్ష్మి అన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధుల్లో వైద్యసిబ్బంది ప్రదర్శన నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్యాన్సర్ పరీక్షలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు పరీక్షలు చేయించుకోవచ్చని తెలిపారు.

LOSS OF PASSPORT

I, GOLLAPUDI VAZRAMMA W/o SINGAPOGU RAMESH BABU, R/o. Modukuru Village, Tsundur Mandal, Bapatla District. A.P. I lost my Passport No.F9918600 while travelling from Moduruku to Tsundur to take Xerox Copies Premises on Date:- 05-11-2025. If anybody found please Cont:9959342466.

ఎన్‌సీసీ క్యాడెట్ల ఎంపిక

ఎంపికైన ఎన్‌సీసీ విద్యార్థులు

నగరం, న్యూస్‌టుడే: వెలగపూడి రామకృష్ణ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఎన్‌సీసీ క్యాడెట్స్ ఎంపికలో కళాశాల నుంచి 50 మంది విద్యార్థులు పాల్గొంటే 20 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ అనగాని హరికృష్ణ తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్‌సీసీలో చేరడం వల్ల చదువుతో పాటు నాయకత్వ లక్షణాలు, సేవాభావం అలవడతాయన్నారు. ఎన్‌సీసీ అధికారులు ఉదయ్‌కుమార్, మహేష్, స్థానిక అధికారి సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

యువకుడి అనుమానాస్పద మృతి

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె 26వ వార్డు శివారులో శుక్రవారం గుర్తుతెలియని యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. రేపల్లె 26వ వార్డు మాంట్‌ఫోర్ట్ పాఠశాలకు వెళ్లే మార్గంలో ఖాళీ స్థలాల్లో చెట్టుకు ఉరేసుకున్న యువకుడిని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు ఘటనా స్థలానికి చేరుకుని పరిసరాలు పరిశీలించారు. మృతునికి 30 నుంచి 35 ఏళ్లు ఉంటాయని, తెలుపు, నలుపు గళ్ల చొక్కా ధరించాడని అతని గురించి ఎలాంటి వివరాలు లేవని పోలీసులు తెలిపారు. వీఆర్వో పద్మావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

చికిత్స పొందుతూ విద్యుత్తు అధికారి..

బాపట్ల: పట్టణంలోని విద్యుత్తు శాఖ ఈఈ కార్యాలయం సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఏఏవో రామసురేష్(52) గుంటూరులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందారు. విద్యుత్తుశాఖ ఎస్ఈ ఆంజనేయులు, ఈఈ భాస్కరరావు, డీఈ శ్రీనివాస్, ఏఈ శ్రీనివాసరావు సంతాపం తెలిపారు.

క్రీడల్లో రాణించాలి

జమ్ములపాలెం (బాపట్ల టౌన్): విద్యార్థులు క్రీడల్లో రాణించాలని జిల్లా విద్యాశాఖాధికారి పురుషోత్తం అన్నారు. చెరువుజమ్ములపాలెం ఉన్నత పాఠశాలలో శుక్రవారం అండర్ 17 బాలబాలికల హాకీ పోటీల ఎంపిక సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎంపికైనవారు రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో జిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు. హాకీ ఏపీ కార్యదర్శి జి.హర్షవర్ధన్, హెచ్ఎం కృష్ణారావు పాల్గొన్నారు.

ప్రథమ వర్ధంతి

జననం: 12-07-1929
మరణం: 18-11-2024
శ్రీ జొన్నలగడ్డ నారాయణమూర్తి గారు
Rtd. PET - తెనాలి

ఆప్యాయత, అనురాగాలను మాకు పంచి, మా శ్రేయస్సుకై అహర్నిశలు శ్రమించిన మీరు మానుండి భౌతికంగా దూరమైనను, సదా మా జ్ఞాపకాలలో ఉంటారు. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మరియు సదా మీ ఆశీస్సులు ఎల్లప్పుడూ మాపై ఉండాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కుమారులు - కోడళ్ళు:
హేమంత్‌కుమార్ - పద్మావతి
వాసుదేవరావు
వెంకట రామారావు - హరిశ్రావణి
మనుమలు, మనుమరాండ్రు మరియు బంధుమిత్రులు

చీరాల

• చీరాల • అద్దంకి • పర్చూరు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల అర్బన్: 9849165189 అద్దంకి: 9440915704 పర్చూరు: 8008574106

? కొత్తపేట పంచాయతీ టైలర్స్ కాలనీలో డ్రైనేజీ లేక ఇబ్బంది పడుతున్నాం. ప్రస్తుతం ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుని మురుగునీటిని అందులోకి మళ్లిస్తున్నాం. - సుబ్బారావు, విశ్రాంత ఉద్యోగి, స్థానికుడు
✔ సమస్యను పరిశీలించి, నిధుల సౌలభ్యం బట్టి కాలువ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. - రాజేష్‌బాబు, ఎంపీడీవో, వేటపాలెం - న్యూస్‌టుడే, వేటపాలెం

? ఇంకొల్లు శివారు హనుమోజిపాలెంలో సీసీ రోడ్లకు ఇరువైపులా మురుగు కాలువలు లేక గృహాల్లో నీరు రోడ్లపై ప్రవహిస్తోంది. కాలువలు నిర్మించి సమస్య పరిష్కరించాలి. - ఎ.మురళి, హనుమోజిపాలెం
✔ పంచాయతీలో నిధుల కొరత ఉంది. నిధులు సమకూరిన వెంటనే కాలువలు ఏర్పాటు చేస్తాం. - రామసుబ్బారెడ్డి, కార్యదర్శి, ఇంకొల్లు - న్యూస్‌టుడే, ఇంకొల్లు

? కుర్రవానిపాలెంలో దేవుని నామాలు ప్రదేశంలో వర్షపు నీరు నిలిచింది. ఆ ప్రదేశాన్ని శుభ్రం చేయించగలరు. - స్థానికులు, కుర్రవానిపాలెం
✔ సమస్యను వెంటనే పరిష్కరిస్తాం. - అజయ్‌బాబు, పంచాయతీ కార్యదర్శి, కుర్రవానిపాలెం - న్యూస్‌టుడే, మేదరమెట్ల

స్పందనకు వందనం

పిచ్చిమొక్కల తొలగింపు

పర్చూరు, న్యూస్‌టుడే: మండలంలోని కొత్తపాలెం ప్రాథమిక పాఠశాల వద్ద మురుగునీరు సక్రమంగా పారుదల లేకపోవడంపై ఈనెల 6న 'మేమున్నాం... మీకుతోడుగా'లో ప్రచురితమైన వార్తకు పంచాయతీ అధికారులు స్పందించారు. ఆ ప్రాంతంలో పిచ్చిమొక్కలు తొలగించి, బ్లీచింగ్ చల్లించారు.

జంతు కళేబరాలు తొలగించారు

కారంచేడు, న్యూస్‌టుడే: స్వర్ణలోని కొమ్మమూరు కాలువలో చెత్తాచెదారం, జంతు కళేబరాలు పడేయడంతో ఆ ప్రాంతంలో దుర్వాసన వస్తోంది. దీనిపై శుక్రవారం 'మేమున్నాం..మీకు తోడుగా'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ అధికారులు ఆ ప్రాంతంలోని జంతు కళేబరాలను, చెత్తా చెదారం తొలగింపజేసి, బ్లీచింగ్ చల్లించారు.

ముఖ మండపం ప్రారంభం

మండపం వద్ద దాతలు

రామన్నపేట(వేటపాలెం), న్యూస్‌టుడే: శ్రీరామలింగేశ్వరస్వామి(చౌడేశ్వరి) ఆలయంలో రూ.1.60 లక్షలతో నూతనంగా నిర్మించిన ముఖ మండపాన్ని దాతలు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు పసుమర్తి వెంకట సుబ్బారావు, వీరి కుమారుడు మల్లికార్జునరావు దంపతులచే శుక్రవారం ప్రారంభించారు. ఈవో పొతిని శ్రీనివాసరావు, సభ్యులు, దేవాంగ సంక్షేమ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

నష్టపోయాం.. ఆదుకోండి

కడవకుదురులో వరి పైరు దుస్థితి

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాం మండలంలో 5500 ఎకరాల్లో వరి నాట్లు వేయగా దీనిలో 2250 ఎకరాల్లో మొంథా తుపాను కారణంగా నష్టం జరిగినట్లుల అధికారులు తేల్చారు. వారం రోజులకు పైగా వరద నీటిలో రెండు నెలల వరి పైరు మునిగి ఉంది. కడవకుదురులో పోలేరమ్మ గుడి వద్ద, శ్రీఆంజనేయస్వామి విగ్రహానికి ఉత్తరంగా, వాద పొలాల్లో సుమారు 600 ఎకరాల్లో రెండు నెలల పైరు ఎందుకు పనికి రాకుండా కుళ్లిపోయిందని రైతులు బొప్పన పూర్ణచంద్రరావు, తోటకూర చంద్ర తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు అన్ని ఖర్చులు కలిపి ఎకరానికి రూ.17 వేలు వ్యయం చేశామని తెలిపారు. పెట్టిన ఖర్చులు తుపాను దెబ్బతో నష్టపోయామని వాపోయారు. అప్పులు తెచ్చి సాగు చేశామని, కుళ్లిన పైర్లను దున్ని మళ్లీ నారు పోసి కొత్తగా సాగు చేయాలంటే తడిచి మోపెడవుతుందన్నారు. అయిన ప్రకృతి అనుకూలిస్తుందనే నమ్మకం లేదన్నారు. తమను ప్రభుత్వమే ఆదుకొని న్యాయం చేయాలని మండలంలోని రైతులు కోరుతున్నారు.

పైరు కోలుకుంటుందో లేదో?

ఎరువుల కోసం స్వర్ణ పీఏసీఎస్ గోదాం వద్ద రైతులు

పర్చూరు, కారంచేడు, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో వరద నీటిలో నిలిచి ఇప్పుడిప్పుడే కనిపిస్తున్న వరి పొలాలను ఎలాగైనా కాపాడుకోవాలని కర్షకులు పడుతున్న కష్టాలు అన్నీ ఇన్నీ కావు. గురువారం కారంచేడు మండలం స్వర్ణ గ్రామంలోని పీఏసీఎస్‌కు 900 బస్తాల యూరియా రాగా ముందస్తుగానే 300మంది రైతులకు ఎరువులను అందేలా రసీదులు అందజేశారు. శుక్రవారం ఎరువులు అందజేస్తున్నారని తెలియడంతో రైతులు అక్కడికి చేరుకోగా వారి నుంచి పాస్ పుస్తకాలు, రసీదులు తీసుకుని యూరియా అందజేశారు. ఇదిలా ఉంటే పర్చూరు మండలం రమణాయపాలెం పరిధిలోని దిగువన ఉన్న పొలాల్లో వరద నీరు తొలగడంతో పంటను కాపాడుకునేందుకు రైతులు యూరియా, డీఏపీని కలిపి చల్లుతూ చివరి అవకాశం అంటూ తెలుపుతున్నారు. కర్షకుల అవసరాన్ని ఆసరా చేసుకుని దుకాణదారులు రూ.280గా ఉన్న యూరియా బస్తాను రూ.380, రూ.400లకు, డీఏపీ బస్తా రూ.1350 ఉండగా రూ.1400 విక్రయిస్తున్నారని ఓ రైతు వాపోయారు. చివరిసారిగా పైరుకు బలాన్ని అందిస్తే... కోలుకుంటుందో? లేదో వేచిచూడాలని రైతులు తెలుపుతున్నారు.

చీరాలలో 10న పాస్‌పోర్టు సేవలు

చీరాల అర్బన్: ఈనెల 10న చీరాల మహిళా మండలి ఆవరణలో మొబైల్ వ్యాను ద్వారా పాస్‌పోర్టు సేవలు అందించనున్నట్లు విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి ఎస్.విజయలక్ష్మి తెలిపారు. అవసరమైన వారు ముందుగానే ఆన్‌లైన్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. గత నెల 28, 29 తేదీల్లో సేవలు అందించాల్సిన అధికారులు తుపాను కారణంగా ఒక్క రోజు పని చేయగలిగారన్నారు. వాయిదా పడిన రెండో రోజు సేవలను ప్రస్తుతం అందించనున్నట్లు చెప్పారు.

చక్రాయపాలెంలో పోలీస్ పల్లెనిద్ర

చక్రాయపాలెం(అద్దంకి): మండలంలోని చక్రాయపాలెంలో అద్దంకి సీఐ ఎ.సుబ్బరాజు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి పల్లెనిద్ర నిర్వహించారు. సచివాలయం వద్ద స్థానికులను సమావేశపరిచి మాట్లాడారు. శిక్షణ ఎస్సై వెంకటేశ్వరరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వార్షికోత్సవం

కారంచేడు, న్యూస్‌టుడే: గ్రామంలో వశిష్ఠ ఆశ్రమ ఆరో పునఃప్రతిష్ఠ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలోని శ్రీజ్ఞానసరస్వతీ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. పీఠాధిపతి ప్రణవానంద గిరి ఆధ్వర్యంలో భగద్గీత పారాయణలు చేశారు.

గుర్రపు డెక్క ఇలా... నీరు పారేదెలా?

కారంచేడు, న్యూస్‌టుడే: ఎగువ నుంచి వచ్చే నీటి ప్రవాహానికి గుర్రపుడెక్క దట్టంగా అలుముకోవడంతో దిగువకు నీరు పారని పరిస్థితి. చీరాల-స్వర్ణ గ్రామానికి వెళ్లే చీరాల శివారు ప్రాంతంలో రొంపేరు కుడి కాలువ లో లెవల్ వంతెన వద్ద ఇలా అడ్డుగా నిలిచింది. మళ్లీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో గుర్రపు డెక్కను తొలగించకపోతే నీటి ప్రవాహం పెరిగి, ఏ సమయంలో ఈ వంతెన మీదుగా ప్రవహిస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని ఈ ప్రాంతవాసులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు ఈ గుర్రపు డెక్కను తొలగించాలని కోరుతున్నారు.

ప్రైవేట్ బస్సుల తనిఖీ

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: ప్రైవేట్ బస్సుల వరుస ప్రమాదాలతో ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇటీవల వీటిని ఆర్టీవోలు తనిఖీలు నిర్వహించారు. తాజాగా పోలీసులు వీటిపై డేగకన్ను వేసి క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. శుక్రవారం రాత్రి గ్రామీణ సీఐ ఎం.శేషగిరిరావు ఆధ్వర్యంలో చీరాల-వేటపాలెం బైపాస్‌లో విస్తృతంగా తనిఖీలు చేశారు. వేటపాలెం ఎస్సై జనార్దన్, శిక్షణ ఎస్సైలు ఉన్నారు.

తైక్వాండోలో పతకాలు

పతకాలు సాధించిన క్రీడాకారిణులతో ఉపాధ్యాయులు

చీరాల, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయిలో జరిగిన తైక్వాండో పోటీల్లో చీరాల కస్తూర్బా గాంధీ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు పతకాలు సాధించారు. 8వ తరగతి చదువుతున్న షేక్ తాహిరా 52 కేజీల విభాగంలో బంగారు పతకం, ఎస్కే తస్లీమా 38 కేజీల విభాగంలో వెండి పతకం సాధించారని ప్రధానోపాధ్యాయుడు ఎ.వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం బడిలో జరిగిన కార్యక్రమంలో వారిని అభినందించారు.

రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావొద్దు: ఏలూరి

మార్టూరు, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రథమ ధ్యేయమని, కొమ్మమూరు కాలువపై ప్రతిపాదిత ఎత్తిపోతల పథకంపై రైతులు ఎలాంటి ఆందోళనకు, అపోహలకు గురికావద్దని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ఈ మేరకు ఇసుకదర్శిలోని ఆయన క్యాంపు కార్యాలయ వర్గాలు శుక్రవారం వెల్లడించాయి. పథకాన్ని ప్రభుత్వం నాలుగు నెలల క్రితమే పక్కన పెట్టిందన్నారు. వైకాపా చేస్తున్న ప్రచారం, అపోహలను నమ్మవద్దన్నారు. చివరి ఆయకట్టులో ఉన్న రైతులకు సహజంగా ఉండే ఆందోళనను ఆసరాగా చేసుకుని తెరవెనుక వైకాపా కుట్రతో ప్రజల్లో, రైతుల్లో ఆందోళన రేకెత్తించాలని చూస్తోందని అన్నారు. కర్షకుల్లో ఏమైనా అనుమానాలుంటే సంబంధిత శాఖ మంత్రులు, అధికారులతో నివృత్తి చేసే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

అర్జీ స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

చీరాల, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలు పరిష్కరించటానికి మొదటి ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య తెలిపారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే అర్జీలు స్వీకరించారు. మొత్తం 115 అర్జీలు వచ్చాయని నాయకులు తెలిపారు. ఎం.మహేంద్రనాథ్, ఎం.సాంబశివరావు, జనార్దన్ పాల్గొన్నారు. అనంతరం సీఎం సహాయనిధి కింద 80 మందికి రూ.48.12 లక్షల చెక్కులు అందజేశారు. ✦ ప్రభుత్వ వైద్యశాల వద్ద నిర్మిస్తున్న క్రిటికల్‌కేర్ యూనిట్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని చెప్పారు. నాణ్యత విషయంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు.

సందేహం వద్దు.. ఇది వరి పొలమే!

కారంచేడు, న్యూస్‌టుడే: తుపాను అనంతరం పది రోజుల తర్వాత ఇప్పుడిప్పుడే వరి పొలాల గట్లు కన్పిస్తుండగా కొంత మేర నీటి నుంచి బయట పడ్డ కొన్ని పొలాలు పచ్చగా నాచుతో మేటలు వేశాయి. కారంచేడు మండలంలోని స్వర్ణ- చీరాల మధ్య దండుబాట మార్గంలోని కొన్ని పొలాల్లో నాచు నిండిపోవడంతో వరి పైరు పూర్తిగా వంగి, కుళ్లిపోయి దుర్వాసన వెదజల్లుతోంది. వరద ప్రవాహంలో కొట్టుకు వచ్చిన వ్యర్థాలూ పేరుకుపోయాయి. మరికొన్ని పొలాల్లో అడుగు మేర ఉన్న వరి పైరుకు పూర్తిగా నాచు పట్టడంతో రైతులకు ఏం చేయాలో పాలుపోని పరిస్థితి.

9న మెగా నేత్ర వైద్యశిబిరం

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఈనెల 9న ఉచిత మెగా కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సంచాలకుడు చిన్ని శ్రీనివాసరావు తెలిపారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ పుట్టినరోజు సందర్భంగా శంకర్ కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా ఇది నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు శిబిరం కొనసాగుతుందని చెప్పారు. శింగరకొండ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఛైర్మన్ గుంజి శ్రీనివాసరావు, తెదేపా మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు మానం మురళీమోహన్‌దాస్, అరిగల నాగరాజు పాల్గొన్నారు.

వృత్తి విద్యలో విద్యార్థుల ప్రతిభ

డీఈవో పురుషోత్తం నుంచి బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

ఇంకొల్లు, న్యూస్‌టుడే: వృత్తి విద్య శిక్షణలో ఇంకొల్లు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. శుక్రవారం బాపట్లలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో ఆటోమొబైల్, వ్యవసాయానికి సంబంధించి ప్రదర్శించిన అంశాల్లో పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారు. విజేతలకు బాపట్ల డీఈవో పురుషోత్తం బహుమతులు అందజేశారు.

రోడ్డున చేరి... రోగాలకు నిలయమై..

దగ్గుబాడు(కారంచేడు), న్యూస్‌టుడే: మండలంలోని దగ్గుబాడు-స్వర్ణ మార్గంలో శ్రీరామమందిరం సమీపంలో సైడు కాలువల్లోని మురుగు నీరు రోడ్డుపైకి చేరి దుర్వాసన వెదజల్లుతోంది. పూడికతీత చేపట్టకపోవడం, కాలువలను సక్రమంగా అనుసంధానించకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తుతోందని స్థానికులు తెలుపుతున్నారు. సైడ్ కాలువల్లోని తూముల వద్ద చెత్తాచెదారం పేరుకుపోయి మురుగు వెనక్కుతన్నడంతో రోడ్డుపైకి చేరి, దోమల ఉద్ధృతి పెరుగుతోందని వాపోతున్నారు. మురుగు సక్రమంగా పారుదలయ్యేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

స్వాతంత్ర్య ఉద్యమస్ఫూర్తి వందేమాతరం

రామచంద్రానగర్ ప్రాథమిక పాఠశాలలో..

చీరాల, అద్దంకి, జె.పంగులూరు, సంతమాగులూరు, పర్చూరు, కారంచేడు, చినగంజాం, వేటపాలెం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య పోరాటంలో ప్రజల్ని ఏకంచేసిన గేయం వందేమాతరమని, ఆ స్ఫూర్తి నేటికి కొనసాగుతోందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కె.పార్థసారథి పేర్కొన్నారు. వందేమాతరం మొదటిసారి పాడి 150 ఏళ్లయిన సందర్భంగా శుక్రవారం చీరాలలో ఎన్ఆర్‌పీఎం, బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు ఆ గీతం పాడి మరోసారి ఆ స్ఫూర్తి నింపారు. కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించే అన్ని కార్యక్రమాల్లో వందేమాతరం ఆలపిస్తామని ప్రకటించారు.

అద్దంకి: బాలుర ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న ఉపాధ్యాయిని ధనలక్ష్మి

✦ భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో వాసవి కాన్వెంట్‌లో జరిగిన కార్యక్రమంలో పార్టీ నేతలు హేమంత్‌కుమార్, కె.వెంకటేశ్వరరావు, అరవపల్లి కుమార్, నాగేశ్వరరావు, భరణీరావు పాల్గొన్నారు.

✦ అద్దంకి బాలుర ఉన్నత పాఠశాల వద్ద జరిగిన కార్యక్రమంలో ఎంఈవో-2 కేవీ శ్రీనివాసరావు మాట్లాడారు. విద్యుత్తు కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఈఈ నల్లూరి మస్తాన్‌రావు, డీఈఈ దామోదరం, ఏఈ శివప్రసాద్ పాల్గొన్నారు. కొండమంజులూరు జడ్పీ పాఠశాల విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. హెచ్ఎం ఇమ్మడిశెట్టి అనిత మాట్లాడారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కె.స్వరూపరాణి, డిప్యూటీ ఎంపీడీవో కె.సుమంత్ పాల్గొన్నారు. సంతమాగులూరు శాఖ గ్రంథాలయంలో గ్రంథపాలకుడు విజయ్‌భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. పర్చూరు జడ్పీ, ఉప్పుటూరులోని పాఠశాలలో, కారంచేడు పోలీస్‌స్టేషన్‌లో గీతాన్ని ఆలపించారు. చినగంజాం మండలం కడవకుదురు జడ్పీ ఉన్నత పాఠశాల, పంచాయతీ కార్యాలయం, రామచంద్రానగర్ ప్రాథమిక పాఠశాలల్లో ఛటర్జీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఎంపీడీవో కె.ధనలక్ష్మి, హెచ్ఎం కుర్రా రామారావు పాల్గొన్నారు. వేటపాలెం మహాత్మా జ్యోతి బాపులె ఆశ్రమ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానాచార్యురాలు మహ్మద్ నహీదా పాల్గొన్నారు.

ముందస్తు పరీక్షలతోనే రక్ష

చీరాల: క్యాన్సర్ అవగాహన ర్యాలీ

చీరాల అర్బన్, అద్దంకి, జె.పంగులూరు, పర్చూరు, మార్టూరు, న్యూస్‌టుడే: ఆరోగ్యకర జీవనశైలితో పాటు ముందస్తు పరీక్షలతో క్యాన్సర్ ముప్పు నుంచి రక్షణ పొందవచ్చని చీరాల ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ పేట శ్రీకాంత్ పేర్కొన్నారు. ప్రాంతీయ ఆసుపత్రిలో శుక్రవారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించారు. వైద్యులు సుభాషిణి, హరిబాబు, సునీత, లక్ష్మి, రవిప్రకాష్, జాకబ్, శశికుమార్ పాల్గొన్నారు. అద్దంకిలో వైద్యాధికారులు, సిబ్బందితో ప్రదర్శన నిర్వహించారు. పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద మానవహారం చేపట్టారు. వైద్యాధికారులు గొట్టిపాటి జయసింహ జగదీష్, మెర్సీబ్లెస్సీ, ఎంపీహెచ్ఈవో అద్దంకి నాగేశ్వరరావు పాల్గొన్నారు. జె.పంగులూరు మండలం కొండమూరు ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు శివచెన్నయ్య, బాలరాజేశ్వరిలు ప్రజలకు అవగాహన కల్పించారు. పర్చూరు మండలం ఉప్పుటూరు పంచాయతీ కార్యాలయంలో, మార్టూరు సీహెచ్‌సీలో దినోత్సవం నిర్వహించారు. వైద్యులు గార్గేయ, దాసరి చంద్రశేఖర్, అశోక్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

గండ్లు పూడ్చరూ..

చినగంజాం, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా ఉప్పుగుండూరు రైల్వే అండర్ పాస్‌కు సమీపంలో పెదగంజాం వద్ద మట్టిగుంట వాగు ఉత్తరం వైపు కట్టకు నాలుగు చోట్ల గండ్లు పడ్డాయి. ఫలితంగా మట్టంతా వరి చేలలో మేట వేసింది. దీంతో వడ్డె సంఘం పరిధిలోని సుమారు 40 ఎకరాలకు ఇబ్బంది కలిగిందని రైతులు ఎం.అంకులు, ఎం.చెంచయ్య, ఎం.శ్రీనివాసరావు, ఎం.వెంకటేశ్వర్లు, జి.అంకమ్మ, వై.నాగార్జున, వి.వెంకటేశ్వర్లు, వి.వెంకట్రావు, ఎం.సుబ్బయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గండ్లు పూడ్చి, చేలల్లోని మేటను తొలగించే రైతులకు ప్రభుత్వం సాయం అందించాలని కోరుతున్నారు.

మరణంలోనూ వీడని స్నేహ బంధం

ముండ్లమూరు, న్యూస్‌టుడే: వారిద్దరూ మంచి స్నేహితులు. ఒకే కళాశాలలో చదువుతున్నారు. వారి స్నేహాన్ని చూసి విధికి కన్నుకుట్టిందేమో రోడ్డు ప్రమాదం రూపంలో ఇద్దరినీ కబళించింది. మండలంలోని వేంపాడు సమీపంలో అద్దంకి-దర్శి ప్రధాన రహదారిలో శుక్రవారం రాత్రి ఈ విషాదకర సంఘటన జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. వేంపాడుకు చెందిన చాట్ల వంశీ(18), బాపట్ల జిల్లా అద్దంకి పట్టణంలోని సంజీవనగర్‌కు చెందిన షేక్.సుభాని(17) మంచి స్నేహితులు. వీరు అద్దంకి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. సుభాని.. వంశీ ఇంటికి వచ్చాడు. వంశీ, చెట్లు కోసే యంత్రం మరమ్మతులు చేయించేందుకు తన స్నేహితుడితో కలిసి ద్విచక్ర వాహనంపై అద్దంకి వెళ్లి తిరిగి వేంపాడు వస్తున్నారు. ఈ క్రమంలో గ్రామానికి సమీపంలోకి వచ్చే సరికి గుర్తు తెలియని వాహనం వీరి వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో రోడ్డు పక్కనున్న కాలువలో పడి వంశీ అక్కడికక్కడే మృతి చెందాడు. సుభానీకి తీవ్ర గాయాలు కాగా 108 అంబులెన్సులో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా.. అక్కడ మృతి చెందాడు. చేతికి అందివచ్చిన యువకులు దుర్మరణం చెందడంపై ఆ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఎస్సై కమలాకర్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

డిగ్రీ కళాశాలలో ప్రకృతి సమారాధన

శింగరకొండ (అద్దంకి): శింగరకొండ కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కార్తికమాసం నేపథ్యంలో ప్రకృతి సమారాధనలో భాగంగా 15 రకాల ఔషధ మొక్కలపై కరపత్ర ప్రదర్శన నిర్వహించారు. హెర్బల్ మెడిసిన్ పేరుతో విద్యార్థుల సహకారంతో ఎకో క్లబ్, స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర విభాగాలను నిర్వహించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎం.వి.సత్యనారాయణ, అధ్యాపకులు రాజశేఖర్, మస్తాన్‌వలి, ప్రసాద్ పాల్గొన్నారు.

సోషలిజంతోనే మానవ వికాసం

చీరాల: సోషలిజం ద్వారానే మానవ వికాసం సాధ్యమని సీపీఎం జిల్లా కార్యదర్శి సీహెచ్ గంగయ్య పేర్కొన్నారు. సోషలిస్టు విప్లవ దినోత్సవం సందర్భంగా శుక్రవారం గడియారస్తంభం కూడలిలో పార్టీ జెండా ఎగురవేశారు. ఎన్.బాబూరావు, వసంతరావు, కొండయ్య, జయరాజు, నారపరెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గుణాత్మక విద్య అందించాలి

అద్దంకి, న్యూస్‌టుడే: విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలన్న ప్రభుత్వ ఉద్దేశాన్ని ఉపాధ్యాయులు నెరవేర్చాలని ఎంఈవో-2 కేవీ శ్రీనివాసరావు అన్నారు. బాలుర ఉన్నత పాఠశాలలో అద్దంకి, బల్లికురవ, సంతమాగులూరు మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ నిర్వహించారు. 'టీచ్ ప్రైమరీ, సెకండరీ' కార్యక్రమాలు చేశారు.

ఆర్థిక అంశాలపై అవగాహన

పమిడిపాడు (మేదరమెట్ల), న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే ఆర్థిక అంశాలపై అవగాహన కలిగిఉండాలని హెచ్ఎం బి.అంజయ్య అన్నారు. కొరిశపాడు మండలం పమిడిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఆర్థిక అంశాలపై శుక్రవారం మిరియాల తిరుపతి బాలాజీ బృందం అవగాహన కల్పించింది.

పారిశుద్ధ్య పనులకు తొలి ప్రాధాన్యం

జె.పంగులూరు: గ్రామాల్లో పారిశుద్ధ్య పనులకు తొలి ప్రాధాన్యం కింద మురుగు కాలువల పూడికతీత పనులు చేపట్టామని డిప్యూటీ ఎంపీడీవో కె.సుమంత్ అన్నారు. మండలంలోని రేణింగవరం, ముప్పవరం గ్రామాల్లో పనులు జరుగుతున్నాయని తెలిపారు. కార్యదర్శులు ఎల్.సునీత, జానీబేగం పాల్గొన్నారు.

అపీ ఇవీ

డ్రోన్ వినియోగంతో అధిక ప్రయోజనం

పమిడిపాడు (మేదరమెట): సాగులో డ్రోన్ వినియోగంతో రైతులకు ఎంతో ప్రయోజనం ఉంటుందని ఏడీఏ బి.ఎఫ్రాయం అన్నారు. కొరిశపాడు మండలం పమిడిపాడు, రావినూతలలో శుక్రవారం రైతు బృందాలకు రెండు డ్రోన్‌లను రాయితీపై అందించారు. ఏవో రామ్మోహన్‌రెడ్డి, పమిడిపాడు సొసైటీ అధ్యక్షుడు జె.జయకృష్ణ, సభ్యులు పిన్నక శ్రీధర్, హనుమంతరావు, ఆర్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

వేటపాలెం, న్యూస్‌టుడే: మండలంలోని చల్లారెడ్డిపాలెం 33/11కేవీ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో మరమ్మతులు కారణంగా శనివారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈఈ పెరుగు శ్రీనివాసరావు తెలిపారు. దీనివల్ల చల్లారెడ్డిపాలెం, అక్కాయిపాలెం, లక్ష్మీపురం, కొత్తపాలెం, పొట్టిసుబ్బయ్యపాలెం, కఠారిపాలెం గ్రామాల్లో సరఫరా ఉండదన్నారు.

మార్టూరు: మండలంలోని రాజుపాలెం విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్తు లైన్ల మరమ్మతులు, జాతీయ రహదారి విద్యుత్తు తీగల మరమ్మతులు కారణంగా ఉదయం 10 నుంచి సాయంత్రం 5గంటల వరకు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆ శాఖ డీఈఈ ఎం.సురేంద్రబాబు శుక్రవారం తెలిపారు. రాజుపాలెం, కె.రాజుపాలెం, డేగరమూడి పరిసర ప్రాంతాల్లోని గ్రానైట్ పరిశ్రమలు, విద్యుత్తు వినియోగదారులకు సరఫరా ఉండదని చెప్పారు.

అద్దంకి: అద్దంకిలో విద్యుత్తు టవర్ల నిర్మాణంలో భాగంగా శనివారం రెండు విభాగాల్లో సరఫరాకు అంతరాయం కలుగుతుందని డీఈఈ దామోదరం తెలిపారు. భవానీకూడలి నుంచి రాణి పెట్రోలు బంకు వరకు రోడ్డుకు తూర్పు వైపున ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా ఉండదన్నారు. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రవి బార్ రెస్టారెంట్ నుంచి భవానీ కూడలి వరకు రోడ్డుకు రెండు వైపులా విద్యుత్తు సరఫరా నిలిపి వేయనున్నట్లు చెప్పారు.

అతివేగంతో ప్రాణాలు కోల్పోవద్దు

పర్చూరు, కారంచేడు, న్యూస్‌టుడే: వాహన చోదకులు అతివేగంతో ప్రాణాలు కోల్పోవద్దని పర్చూరు, కారంచేడు ఎస్సైలు జీవీ చౌదరి, షేక్ ఖాదర్‌బాషాలు సూచించారు. శుక్రవారం పర్చూరులోని వైజంక్షన్, చీరాల-కారంచేడు మార్గంలో పోలీసులు వాహనదారులకు పలు సూచనలు చేశారు.

ఈపూరుపాలెం బాలికల ప్రతిభ

చీరాల గ్రామీణం: చీరాల మండలం ఈపూరుపాలెం జడ్పీ బాలికోన్నత పాఠశాల బాలికలు వారధి ఫౌండేషన్ ఆన్‌లైన్‌లో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో రాణించారు. జి.నాగశేషారత్నం, కల్పన, తేజశ్రీ రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. వీరికి రూ.36 వేల నగదు బహుమతి లభించినట్లు గైడ్ టీచర్ రత్నకుమారి తెలిపారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయిని శ్రీవల్లి అభినందించారు.

ఇంకొల్లులో నేడు ఉచిత వైద్యశిబిరం

ఇంకొలు: ఆస్టర్ రమేష్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం స్థానిక పర్చూరు రోడ్డులోని బ్యాంక్ ఆఫ్ ఇండియా దగ్గర ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. శిబిరాన్ని ఉదయం 10గంటలకు శాసనసభ్యుడు ఏలూరి సాంబశివరావు ప్రారంభిస్తారు.

బాలుడితో పనులు?

మార్టూరు, న్యూస్‌టుడే: మార్టూరు ప్రాంతంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో బాలుడితో పనులు చేయించుకున్నట్లు సోషల్‌మీడియాలో శుక్రవారం ఓ కథనం హల్‌చల్ చేయడం స్థానికుల్లో చర్చనీయాంశమైంది. దీనిపై కావాలని కొందరు ప్రచారం చేసినట్లు వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

చికిత్స పొందుతూ యువతి మృతి

మార్టూరు: గ్రామ సమీపంలోని ఓ కాలనీకి చెందిన 30 ఏళ్ల వివాహిత చికిత్స పొందుతూ మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఎలుకల మందు తిని అస్వస్థతకు గురి కావడంతో చికిత్స కోసం గుంటూరు జీజీహెచ్‌కు తరలించగా శుక్రవారం మధ్యాహ్నం మృతిచెందినట్లు వెల్లడించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని మార్టూరు పోలీసులు తెలిపారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
పేరాల బ్రాంచ్-10206, పేరాల, బాపట్ల జిల్లా-523157

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం నోటీసు.

https://www.baanknet.com

రిజర్వు ధర: రూ.17,90,000/- ధరావత్తు: రూ.1,79,000/-
బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-
ఇ-వేలం తేది సమయం: 16-12-2025 ఉ॥ 11.00 గం॥ నుండి మ॥ 4.00 గం॥ల వరకు (5 నిముషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో)

M/s PSB Alliance, https://www.baanknet.com
www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices
support.baank.net@psballiance.com
sbi.10206@sbi.co.in

తేది : 06.11.2025, ప్రదేశం : పేరాల

ఈనాడు
బాపట్ల
శనివారం నవంబరు 8, 2025

Congratulations
TO THE NEWLYWEDS!
May your hearts be forever united in love and happiness.

VEGESANA
RAKESH VARMA
RUPA NAGADEVIKA

Best Wishes from:
Directors and Shareholders

ROYALE MARINE
IMPEX PRIVATE LIMITED
QUALITY | SAFETY | COMPLIANCE

(c) eenadu

ప్రతికూల ఆలోచనలను వదిలించుకోవాలంటే..! — స్టడీ స్కిల్స్

ప్రతి ఒక్కరికీ ప్రతికూల ఆలోచనలు ఎప్పుడో ఒకసారి వస్తూనే ఉంటాయి. కానీ కొంతమంది నిరంతరం ఆలోచిస్తూ కుంగుబాటు తరహా కొత్త సమస్యలను కొని తెచ్చుకుంటారు. నెగెటివ్ ఆలోచనలు ఉంటే చదువుపై ఆసక్తి తగ్గిపోతుంది. అందుకే అలాంటి ఆలోచన లను, కలిగే బాధను నమ్మకస్థులైన స్నేహితులు, కుటుంబీకులతో పంచుకుంటే మనసు కుదుటపడుతుంది. నవ్వడం, మెదడుకు పనిపెట్టే పజిల్స్ చేయడం లాంటివి సానుకూల ఆలోచనలకు దోహదపడతాయి. ఆ విధమైన ప్రతికూల ఆలోచనల నుంచి ఎలా గట్టెక్కాలో తెలుసుకోవాలంటే **క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.**

కరెంట్ అఫైర్స్ — మాదిరి ప్రశ్నలు

✿ 2025, సెప్టెంబరు 11, 12 తేదీల్లో ఏ నగరంలో జరిగిన 4వ కోస్ట్‌గార్డ్ గ్లోబల్ సదస్సులో భారత్ పాల్గొంది? **జ:** రోమ్ (ఈ సదస్సులో పాల్గొన్న భారత్ 2027లో 5వ కోస్ట్ గార్డ్ గ్లోబల్ సమ్మిట్ (సీజీజీఎస్)ను చెన్నైలో నిర్వహించేందుకు బిడ్‌ను గెలుచుకుంది.)

✿ ఏ సందర్భాన్ని పురస్కరించుకుని భారత్‌లో ఏటా సెప్టెంబరు 11న దిగ్విజయ్ దివస్‌ను నిర్వహిస్తారు? **జ:** 1893, సెప్టెంబరు 11న చికాగోలో జరిగిన ప్రపంచ మతాల పార్లమెంటులో స్వామి వివేకానంద చేసిన ప్రసిద్ధ ప్రసంగం గుర్తుగా.

✿ అగ్రికల్చరల్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఏపీఈడీఏ) ఏ మూడు నగరాల్లో నూతన ప్రాంతీయ కార్యాలయాలను ఇటీవల ప్రారంభించింది? **జ:** పట్నా, డెహ్రాడూన్, రాయ్‌పుర్ (వీటితో కలిపి ఏపీఈడీఏ ప్రాంతీయ కార్యాలయాల సంఖ్య 19కు చేరింది.)

మరింత సమాచారం

సంఖ్యల సారాన్ని ప్రదర్శించే పటాలు!

దేశ జీడీపీలో వివిధ రంగాల వాటాలు, కంపెనీలో నెలవారీ ఉత్పత్తుల వివరాలు, తరగతిలో విద్యార్థుల హాజరుకు, మార్కులకు మధ్య పోలికలు తదితరాలను చూడగానే తెలుసుకోవడానికి కమ్మీరేఖా చిత్రాలు లేదా బార్ గ్రాఫ్‌లు ఉపయోగపడతాయి. దత్తాంశంలోని అంశాలను కమ్మీలు లేదా దీర్ఘచతురస్రాల రూపంలో ప్రదర్శిస్తూ గీసిన చిత్రాలను కమ్మీరేఖా చిత్రాలు అంటారు. అవి అడ్డంగా లేదా నిలువుగా ఉంటాయి. ఆ చిత్రం పొడవు లేదా ఎత్తు అది సూచించే విలువకు అనులోమానుపాతంలో ఉంటుంది. డేటాను వేగంగా చదవడం, పోల్చడం, విశ్లేషించడం మొదలైన సామర్థ్యాలను అభ్యర్థుల్లో అంచనా వేయడానికి ఈ అధ్యాయం నుంచి రీజనింగ్‌లో భాగంగా పోటీ పరీక్షల్లో ప్రశ్నలు అడుగుతుంటారు. వాటికి త్వరగా, కచ్చితత్వంతో సమాధానాలను గుర్తించాలంటే చిత్రాలను అంటే అక్షాలు, స్కేలు, శీర్షికలను చదవడం నేర్చుకోవాలి. శాతాలు, నిష్పత్తులు, సగటులను లెక్కించడం, గరిష్ఠ, కనిష్ఠ విలువల మధ్య తేడాలను కనుక్కోవడం ప్రాక్టీస్ చేయాలి.

కమ్మీరేఖా చిత్రాలు

(దత్తాంశ విశ్లేషణ)

సాధారణంగా కమ్మీరేఖా చిత్రాలు దీర్ఘచతురస్రాలను కలిగి ఉంటాయి. వీటినే 'హిస్టోగ్రామ్స్' అంటారు. కమ్మీరేఖా చిత్రాల్లో కమ్మీల వెడల్పు.. తరగతి అంతరాన్ని; ఎత్తు.. పౌనఃపున్యాన్ని సూచిస్తాయి. అంటే ఈ రేఖాచిత్రాల పరిమాణం అనేది తరగతి అంతరం, పౌనఃపున్యంపై ఆధారపడి ఉంటుంది.

జనరల్ స్టడీస్ — రీజనింగ్

మాదిరి ప్రశ్నలు

I. (1 - 2): ఒక కంపెనీ ఎనిమిదేళ్లలో ఉత్పత్తి చేసిన వస్తువుల సంఖ్యను వేలల్లో ఇవ్వడమైంది. సమాచారం ఆధారంగా ప్రశ్నలకు సమాధానాన్ని గుర్తించండి.



1. 2007తో పోలిస్తే 2008లో కంపెనీ ఉత్పత్తి ఎంత శాతం తగ్గింది?

1) 28% 2) 25% 3) 30% 4) 20%

వివరణ: 2007లో ఉత్పత్తి = 60

2008లో ఉత్పత్తి = 45

తగ్గుదల శాతం = $\frac{\text{తగ్గుదల}}{\text{నిజవిలువ}} \times 100$

$= \frac{60-45}{60} \times 100 = \frac{15}{60} \times 100 = 25\%$ **జ: 2**

2. 2006, 2007 సంవత్సరాల్లో జరిగిన సగటు ఉత్పత్తి కింది ఏ రెండు ఏళ్ల సగటు ఉత్పత్తికి సమానం?

1) 2010, 2011 2) 2009, 2010

3) 2008, 2010 4) 2005, 2011

వివరణ: 2006లో ఉత్పత్తి = 40

2007లో ఉత్పత్తి = 60

సగటు ఉత్పత్తి = $\frac{40+60}{2}$ = 50 (వేలు)

ఆప్షన్స్ ఆధారంగా..

2010, 2011ల సగటు = $\frac{50+75}{2} = \frac{125}{2} = 62.5$

2009, 2010ల సగటు = $\frac{65+60}{2} = \frac{125}{2} = 62.5$

2008, 2010ల సగటు = $\frac{45+50}{2} = \frac{95}{2} = 47.5$

2005, 2011ల సగటు = $\frac{25+75}{2} = \frac{100}{2}$ = 50 (వేలు) **జ: 4**

II. (3 - 4): A, B, C, D, E అనే ఐదు పాఠశాలల్లో స్కాలర్‌షిప్ పరీక్షకు హాజరై, అర్హత సాధించిన విద్యార్థుల వివరాలు కింది కమ్మీరేఖా చిత్రంలో ఇచ్చారు. సమాచారం ఆధారంగా ప్రశ్నలకు సమాధానం గుర్తించండి.



3. అన్ని పాఠశాలల్లో పరీక్షకు హాజరై, అర్హత సాధించిన విద్యార్థుల సగటులో తేడా ఎంత?

1) 950 2) 1020 3) 990 4) 980

వివరణ: హాజరైన విద్యార్థుల సగటు

$= \frac{3000+2250+3250+2500+3000}{5}$

$= \frac{14000}{5} = 2800$

అర్హత సాధించిన వారి సగటు

$= \frac{1750+1250+2250+2000+2000}{5}$

$= \frac{9250}{5}$ = 1850 తేడా = 2800 − 1850 = 950 **జ: 1**

4. పాఠశాల C, Dలలో స్కాలర్‌షిప్ పరీక్షకు అర్హత సాధించిన సగటు విద్యార్థులు, అదే పాఠశాలల్లో పరీక్షకు హాజరైన మొత్తం సగటు విద్యార్థుల్లో ఎంత శాతం?

1) 59. 26% 2) 73.91% 3) 65.43% 4) ఏదీకాదు

వివరణ: C, D పాఠశాలల నుంచి అర్హత సాధించిన సగటు విద్యార్థులు = $\frac{2250+2000}{2} = \frac{4250}{2} = 2125$

C, D పాఠశాలల నుంచి హాజరైన సగటు విద్యార్థులు

$= \frac{3250+2500}{2} = \frac{5750}{2} = 2875$

కావాల్సిన శాతం = $\frac{2125}{2875} \times 100 = \frac{85}{115} \times 100$

$= \frac{1700}{23}\% = 73.91\%$ **జ: 2**

III. (5 - 6): A, B, C, D, E, F అనే 6 పాఠశాలల్లో 6000 మంది విద్యార్థుల సంఖ్యను శాతాల్లో ఇచ్చారు. ఆ పాఠశాలల్లో ఉన్న బాలుర సంఖ్యను కమ్మీరేఖా చిత్రం తెలియజేస్తుంది.





5. పాఠశాల Cలో ఉన్న బాలురు, పాఠశాల Bలో ఉన్న బాలికలు, పాఠశాల Eలో ఉన్న విద్యార్థులకు మధ్య నిష్పత్తి ఎంత?

1) 45 : 7 : 97 2) 43 : 9 : 97

3) 45 : 7 : 87 4) 43 : 9 : 87

వివరణ: పాఠశాల Cలోఉన్న విద్యార్థులు

$= \frac{26}{100} \times 6000 = 1560$

పాఠశాల Cలో ఉన్న బాలురు = 900

పాఠశాల Bలో ఉన్న విద్యార్థులు = $\frac{9}{100} \times 6000 = 540$

Bలో ఉన్న బాలికలు = 540 − 400 = 140

పాఠశాల Eలో ఉన్న విద్యార్థులు = $\frac{29}{100} \times 6000 = 1740$

కావాల్సిన నిష్పత్తి = 900 : 140 : 1740

= 90 : 14 : 174 = 45 : 7 : 87 **జ: 3**

6. కింది ఏ పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య పాఠశాల Eలో ఉన్న బాలికల సంఖ్యకు సమానం?

1) A 2) B 3) C 4) D

వివరణ: Eలో ఉన్న విద్యార్థులు = $\frac{29}{100} \times 6000$

= 1740

Eలో ఉన్న బాలికలు

= 1740 − 1200 = 540

పాఠశాల Aలో ఉన్న విద్యార్థులు = $\frac{12}{100} \times 6000 = 720$

పాఠశాల Bలో ఉన్న విద్యార్థులు = $\frac{9}{100} \times 6000 = 540$

పాఠశాల Bలో ఉన్న మొత్తం విద్యార్థుల సంఖ్య Eలో ఉన్న బాలికల సంఖ్యకు సమానం. **జ: 2**

రచయిత: గోలి ప్రశాంత్ రెడ్డి

దరఖాస్తు చేశారా?

☛ సీఈఈఆర్ఐలో ప్రాజెక్ట్ స్టాఫ్ ఖాళీలు
చివరి తేదీ: 09-11-2025.

☛ నార్త్ ఈస్టర్న్ రైల్వేలో స్పోర్ట్స్ కోటా పోస్టులు
చివరి తేదీ: 10-11-2025.

రాజస్థాన్‌లో రైకాలు.. మహారాష్ట్రలో ధంగర్‌లు!

భారతీయ సంస్కృతి, సహజీవనం అంతా అనాదిగా వ్యవసాయంతోనే ముడిపడి సాగుతోంది. నేటికీ సేద్యం, దాని అనుబంధ రంగాలే జనాభాలో అధిక భాగానికి జీవనోపాధి కల్పిస్తున్నాయి. భిన్న వాతావరణ పరిస్థితులు, నేలలు ఉన్న దేశంలో వివిధ ఆహార, వాణిజ్య పంటలు సాగవుతున్నాయి. ప్రాంతాల వారీగా రకరకాల దేశవాళీ పశుజాతులు, పశుపోషణాధారిత సమాజాలు ఉన్నాయి. దేశంలో వ్యవసాయం తీరుతెన్నులు, రాష్ట్రాల వారీగా ప్రధాన పంటలు, పరిశోధనా కేంద్రాలు, భౌగోళిక గుర్తింపు పొందిన వ్యవసాయ ఉత్పత్తులు, పంట కాలాలకు ఉన్న ప్రాంతీయ పేర్లు తదితరాలు పోటీ పరీక్షార్థులకు తెలిసి ఉండాలి. పలు పంటలకు అనువైన ఉష్ణోగ్రతలు, వర్షపాతం, ముఖ్యమైన పంటల శాస్త్రీయ నామాలు, సాగులో ఆధునిక పరిణామాలపై అవగాహన కలిగి ఉండాలి.

శ్రీవరి

భారత భూగోళ శాస్త్రం — వ్యవసాయం

1. కింది వాక్యాలను సరిచూడండి.

ఎ) వేరుశనగ శాస్త్రీయ నామం 'అరాఖిస్ హైపోజియా'

బి) వేరుశనగ పరిశోధనా కేంద్రం గుజరాత్‌లోని జునాగఢ్‌లో ఉంది.

సి) సోయాబీన్ ఉత్పత్తిలో మధ్యప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాలు తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి.

డి) జాతీయ సోయాబీన్ పరిశోధనా కేంద్రం మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఉంది.

వేరుశనగ పరిశోధనా కేంద్రం (గుజరాత్)



1) ఎ, బి సరైనవి; సి, డి సరికావు.

2) ఎ, బి, సి, డి సరైనవి.

3) ఎ, సి, డి సరైనవి; బి సరికాదు.

4) ఎ, డి సరైనవి; బి, సి సరికావు.

2. కింది వాటిని జతపరచండి.

గేదెల జాతి	రాష్ట్రాలు
ఎ) మెహసాన	1) హరియాణా
బి) నీలి	2) ఉత్తర్‌ప్రదేశ్
సి) బదావరి	3) పంజాబ్
డి) ముర్రా	4) గుజరాత్

1) ఎ-4, బి-3, సి-2, డి-1 2) ఎ-3, బి-4, సి-2, డి-1

3) ఎ-1, బి-2, సి-3, డి-4 4) ఎ-1, బి-4, సి-3, డి-2

3. గోధుమ పంటకు సంబంధించి కింది వాక్యాలను సరిచూడండి.

ఎ) గోధుమ శాస్త్రీయ నామం ట్రిటికం వల్గేర్.

బి) ఇది ప్రధానంగా సమశీతోష్ణ మండల పంట. రబీ కాలంలో పండిస్తారు.

సి) గోధుమ ఉత్పత్తిలో ఉత్తర్‌ప్రదేశ్ మొదటి, మధ్యప్రదేశ్ రెండో స్థానంలో ఉన్నాయి.

డి) ఈ పంటకు ప్రధానంగా 15° సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతలు, 50-75 సెంటీమీటర్ల వర్షపాతం కావాలి.

1) ఎ, బి, సి, డి

2) ఎ, బి, సి

3) ఎ, బి

4) ఎ మాత్రమే

4. కింది వాటిని జతపరచండి.

రాష్ట్రం	భౌగోళిక గుర్తింపు పొందిన ఉత్పత్తి
ఎ) అస్సాం	1) లాసల్‌గావ్ ఉల్లిగడ్డ
బి) కేరళ	2) అర్నిపట్టు
సి) తమిళనాడు	3) కైపాడ్ బియ్యం
డి) మహారాష్ట్ర	4) ముగా పట్టు

1) ఎ-4, బి-3, సి-2, డి-1 2) ఎ-1, బి-2, సి-3, డి-4

3) ఎ-3, బి-4, సి-1, డి-2 4) ఎ-4, బి-1, సి-3, డి-2

5. పత్తికి సంబంధించి కింది వాక్యాలను సరిచూడండి.

ఎ) ప్రపంచంలో చైనా తర్వాత అధికంగా పత్తి ఉత్పత్తి చేస్తున్న దేశం భారత్.

బి) ఈ పంటకు దక్కన్ పీఠభూమిలోని నల్లరేగడి నేలలు అత్యంత అనుకూలం.

సి) పత్తి పంటకు సరాసరిగా 15°-22° సెల్సియస్‌ల మధ్య ఉష్ణోగ్రత, కనీసం 50 సెం.మీ. సగటు వర్షపాతం ఉండాలి.

డి) పత్తి ఉత్పత్తిలో గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ముందంజలో ఉన్నాయి.

1) ఎ, బి సరైనవి: సి, డి సరికావు.

2) ఎ, బి, సి, డి సరైనవి.

3) ఎ, బి, సి సరైనవి; డి సరికాదు.

4) ఎ, బి, డి సరైనవి; సి సరికాదు.

6. కింది వాటిని జతపరచండి.

జాబితా−1	జాబితా−2
ఎ) సెల్వికల్చర్	1) శైవలాలు
బి) ఆల్గాకల్చర్	2) కలప
సి) పోమికల్చర్	3) సముద్ర జీవులు
డి) మారికల్చర్	4) ఫలాలు

1) ఎ-4, బి-3, సి-2, డి-1 2) ఎ-3, బి-4, సి-2, డి-1

3) ఎ-2, బి-1, సి-4, డి-3 4) ఎ-1, బి-2, సి-3, డి-4

7. కింది వాక్యాలను సరిచూడండి.

ఎ) ఖరీఫ్ పంటను ఒడిశాలో 'సర్రద్' అని పిలుస్తారు.

బి) రబీ పంటను బిహార్‌లో 'గర్మ', జైద్ పంటను 'బద్వాయ్' అని పిలుస్తారు.

సి) కేరళలో 'విరిపుల' అని జైద్ పంటను పిలవగా, రబీ పంటను 'పుంజ'గా వ్యవహరిస్తారు.

డి) ఖరీఫ్ పంటను తమిళనాడులో 'సాంబ', కేరళలో 'ముండకన్' అని పిలుస్తారు.

1) ఎ, బి, సి, డి సరైనవి.

2) ఎ, బి సరైనవి; సి, డి సరికావు.

3) ఎ, బి, సి సరైనవి; డి సరికాదు.

4) ఎ, బి, డి సరైనవి; సి సరికాదు.

8. కింది వాటిని జతపరచండి.

పశుపోషణ ఆధారిత సమాజాలు	రాష్ట్రం
ఎ) రైకా	1) ఉత్తరాఖండ్
బి) మోన్‌పెస్	2) మహారాష్ట్ర
సి) ధంగర్	3) అరుణాచల్ ప్రదేశ్
డి) బోటియా	4) రాజస్థాన్

1) ఎ-3, బి-4, సి-2, డి-1 2) ఎ-1, బి-2, సి-3, డి-4

3) ఎ-4, బి-3, సి-2, డి-1 4) ఎ-4, బి-1, సి-3, డి-2

9. కింది వాటిలో జనుముకు సంబంధించిన వాక్యాలను సరిచూడండి.

ఎ) జనుము పంటకు ప్రధానంగా 110 నుంచి 240 సెం.మీ. మధ్య వర్షపాతం అవసరం.

బి) జనపనారను మన దేశంలో ప్రధానంగా ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రం పశ్చిమ బెంగాల్.

సి) భారత ప్రభుత్వం 2005లో జాతీయ జనపనార విధానాన్ని ప్రకటించింది.

డి) మన దేశంలో మొదటి జనపనార పరిశ్రమను 1855 లో పశ్చిమ బెంగాల్‌లోని రిష్రా వద్ద ప్రారంభించారు.

1) ఎ, బి, సి, డి సరికావు.

2) ఎ, బి, సి సరైనవి; డి సరికాదు.

3) ఎ, బి, సి, డి సరైనవి.

4) ఎ, బి, డి సరైనవి; సి సరికాదు.

10. కింది వాటిని జతపరచండి.

పరిశోధనా సంస్థ	ప్రాంతం
ఎ) ఇండియన్ వెటర్నరీ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్	1) అవికా నగర్
బి) సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రిసెర్చ్ ఆన్ బఫెలోస్	2) ఇజ్జత్‌నగర్ (బరేలీ)
సి) సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రిసెర్చ్ ఆన్ గోట్స్	3) హిస్సార్
డి) సెంట్రల్ షీప్ అండ్ ఊల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్	4) ముక్దుమ్ (మధుర)

1) ఎ-4, బి-3, సి-2, డి-1 2) ఎ-3, బి-4, సి-2, డి-1

3) ఎ-1, బి-2, సి-3, డి-4 4) ఎ-2, బి-3, సి-4, డి-1

11. కింది వాటిలో వరి పంటకు సంబంధించిన వాక్యాలను సరిచూడండి.

ఎ) శ్రీ వరి సాగును మొదటిసారిగా అభివృద్ధి పరిచింది హెన్రీడి లౌలానీ.

బి) శ్రీ వరి సాగును మొదటిసారిగా మడగాస్కర్‌లో పండించారు.

సి) బంగారు వరిపై మొదట అన్వేషణ చేసింది అమెరికాకు చెందిన రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్.

డి) ప్రస్తుతం వరి ఉత్పత్తిలో ప్రధానంగా ఉత్తర్‌ప్రదేశ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ ముందంజలో ఉన్నాయి.

1) ఎ, బి సరైనవి; సి, డి సరికావు.

2) ఎ, బి, సి, సరైనవి; డి సరికాదు.

3) ఎ, బి, సి, డి సరైనవి.

4) ఎ, బి, డి సరైనవి; సి సరికాదు.

12. కింది వాటిని జతపరచండి.

వ్యవసాయం విప్లవం	సంబంధించిన వ్యక్తులు
ఎ) పసుపు విప్లవం	1) దుర్గేష్ పాలి
బి) నీలి విప్లవం	2) ఇందిరా గాంధీ
సి) వెండి విప్లవం	3) అరుణ్ కృష్ణన్, హరిలాల్ చౌదరి
డి) గులాబీ విప్లవం	4) శ్యామ్ పిట్రోడా

1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-3, బి-4, సి-2, డి-1

3) ఎ-1, బి-4, సి-3, డి-2 4) ఎ-4, బి-3, సి-2, డి-1

13. కింది వాక్యాలను సరిచూడండి.

ఎ) కంగయం అనేది తమిళనాడులోని కోయంబత్తూర్‌కు చెందిన ఒక పశుజాతి.

బి) బాద్రి అనేది మధ్యప్రదేశ్‌లోని చంబల్ ప్రాంతానికి చెందిన పశుజాతి.

సి) మన దేశంలో భారీ పరిమాణంలో ఉండే గేదె జాతి జఫ్రాబాది. ఇది గుజరాత్‌లోని కచ్ ప్రాంతానికి చెందింది.

కంగయం

డి) తెలంగాణలోని నాగర్‌కర్నూల్ ప్రాంతంలో 'పొడ తూర్పు' అనే పశుజాతి ఉంది. వీటినే 'తూర్పు ఎడ్లు' అని కూడా అంటారు.

1) ఎ, బి, సి సరైనవి; డి సరికాదు.

2) ఎ, బి, సి, డి సరికావు.

3) ఎ, బి సరైనవి; సి, డి సరికావు.

4) ఎ, బి, డి సరైనవి; సి సరికాదు.

14. కింది వాటిని జతపరచండి.

ప్రధాన పంటలు	శాస్త్రీయ నామం
ఎ) పత్తి	1) హెవియా బ్రెజిలియెన్సిస్
బి) జనపనార	2) సాకారం అఫిసినేరమ్
సి) చెరకు	3) గాస్పియం హెర్బేసియం
డి) రబ్బరు	4) కార్కోరస్ క్యాప్సులారిస్

1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-4, బి-3, సి-2, డి-1

3) ఎ-2, బి-3, సి-4, డి-1 4) ఎ-3, బి-4, సి-2, డి-1

15. పోడు వ్యవసాయానికి సంబంధించి కింది వాక్యాలను సరిచూడండి.

ఎ) పోడు వ్యవసాయాన్ని ఫిలిప్పీన్స్‌లో 'కెయిన్ జిన్', వెనుజువెలలో 'కానుకో' అని పిలుస్తారు.

పోడు వ్యవసాయం

బి) బ్రెజిల్‌లో 'చిన', శ్రీలంకలో 'రోక'అని పిలుస్తారు.

సి) ఇండోనేసియా, మలేషియాలో 'లడాంగ్' అని పిలుస్తారు.

డి) మధ్య ఆఫ్రికాలో 'యసోలా', మయన్మార్‌లో 'తాంగ్యా' అని పిలుస్తారు.

1) ఎ, బి, సి, డి సరైనవి.

2) ఎ, సి, డి సరైనవి; బి సరికాదు.

3) ఎ, బి, సి సరైనవి. డి సరికాదు.

4) ఎ, బి సరైనవి; సి, డి సరికావు.

16. కింది వాటిని జతపరచండి.

ఎ) జాతీయ పాల దినోత్సవం	1) డిసెంబరు 3
బి) కిసాన్ దివస్	2) మే 31
సి) ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం	3) నవంబరు 26
డి) వ్యవసాయ విద్యా దినోత్సవం	4) డిసెంబరు 23

1) ఎ-3, బి-4, సి-2, డి-1

2) ఎ-4, బి-3, సి-2, డి-1

3) ఎ-1, బి-2, సి-3, డి-4

4) ఎ-1, బి-4, సి-3, డి-2

రచయిత: బండ్ల శ్రీధర్

సమాధానాలు

1-2; 2-1; 3-1; 4-1; 5-2; 6-3; 7-1; 8-3; 9-3; 10-4; 11-3; 12-4; 13-2; 14-4; 15-2; 16-1.

(c) eenadu



7 కంపెనీలు.. రూ. 2,203.50 కోట్ల పెట్టుబడులు

నేడు వర్చువల్‌గా సీఎంచే శంకుస్థాపన

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే

కుప్పం నియోజకవర్గంలో రూ.2,203.5 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు చేస్తున్న ఏడు పరిశ్రమలకు ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్ విధానంలో శనివారం శంకుస్థాపన చేయనున్నట్లు కడా పీడీ వికాస్ మర్మత్ తెలిపారు. పరిశ్రమల ద్వారా 22 వేల మందికి ప్రత్యక్షంగా.. పరోక్షంగా ఉపాధి లభించనున్నట్లు చెప్పారు. వర్చువల్ విధానంలో సీఎం శనివారం మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4.00 వరకు పాల్గొంటారని వివరించారు.

పరిశ్రమల వివరాలివీ.. (రూ.కోట్లలో)

అలిప్	26.7
మదర్ డెయిరీ	260
ఏస్ పరిశ్రమ	525
ఈ-రాయిస్	200
శ్రీజ	233
ఆదిత్యా బిర్లా	586
ఎస్‌వీఎఫ్ సోయా	372.8

నేడు, రేపు ఉపముఖ్యమంత్రి పర్యటన

తిరుపతి(బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ శనివారం ఉదయం 8.05 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా మామండూరు అటవీ క్షేత్రానికి వెళ్తారు. 10.30 వరకు అక్కడే అటవీశాఖ అధికారులతో సమీక్షించాక 11 గంటలకు మంగళంలోని ఎర్రచందనం నిల్వ కేంద్రాలను పరిశీలిస్తారు. అక్కడి నుంచి నేరుగా కలెక్టరేట్‌కు చేరుకుంటారు. మధ్యాహ్నం 12-1.00 వరకు కలెక్టర్, అటవీశాఖ ఉన్నతాధికారులతో ఎర్రచందనం నిల్వలు, నిరోధకంతోపాటు ఇతర అంశాలపై చర్చిస్తారు. తర్వాత తాజ్‌హోటల్‌కు వెళ్లి విశ్రాంతి తీసుకుంటారు. జనసేన ప్రజాప్రతినిధులు, కీలక నేతలతో జరిగే సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3.39 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకొని హైదరాబాద్‌కు వెళ్తారు. 9వ తేదీన రేణిగుంట విమానాశ్రయానికి ఉదయం 10.30 గంటలకు చేరుకుంటారు. హెలికాప్టర్‌లో పలమనేరు నియోజకవర్గంలోని పెంగరగుంటకు చేరుకుంటారు. ఇక్కడ కుంకీ ఏనుగుల సంరక్షణ కేంద్రాన్ని సందర్శిస్తారు. ఏనుగుల వల్ల పంటలు దెబ్బతిన్న రైతులను పరామర్శిస్తారు. ముసలమడుగు ఏనుగుల కేంద్రానికి చేరుకుంటారు. అధికారులతో సమావేశమవుతారు. మధ్యాహ్నం అనంతరం గన్నవరానికి బయలుదేరుతారు.

పాతపాళ్యం సమీపంలోని అరుంధతివాడ పొలాల్లో ఇసుకమేట

కుగ్రామాలు అతలాకుతలం

- రాయలచెరువు గండి నష్టం రూ.40 కోట్లకు పైమాటే
- రెండు వేల ఎకరాల్లో ఇసుక మేటలు

పాడిని నమ్ముకుంటే జీవితం.. పాడినే నమ్ముకుని జీవిస్తున్నాం. వరద నుంచి ప్రాణాలు కాపాడుకునేందుకు పక్కింటి మిద్దెపైకి చేరుకున్నాం. 15 ఆవులు వరదలో కొట్టుకుపోగా ఐదు కనిపించాయి. ఐదు పాలిచ్చే ఆవులు దూరం కావడంతో కుటుంబం వీధిన పడింది. **- కిరణ్ కుమార్, కళత్తూరు ఎస్సీకాలనీ**

పెళ్లికి పోగేసిన నగదు గల్లంతు.. బీడీ కార్మికులుగా జీవిస్తున్నాం. 40 బస్తాల బియ్యం, రూ.2.73 లక్షల బీడీలు, కుమారుడి పెళ్లికి దాచుకున్న రూ.3 లక్షలు, 30 మేకలు వరదలో కొట్టుకుపోయాయి. **- లోకయ్య, కళత్తూరు ఎస్సీ కాలనీ**

కేవీబీపురం, న్యూస్‌టుడే: రాయలచెరువు గండితో అపారనష్టం వాటిల్లింది. పాడి పరిశ్రమను కుదేలు చేసింది. కళత్తూరు, పాతపాళ్యం పంచాయతీల్లోని ఐదు కుగ్రామాలు వరద తాకిడికి గురయ్యాయి. పాడి ఆవులు, గేదెలు, మేకలు, కోళ్లు వరదల్లో కొట్టుకుపోవడంతో వాటిపై ఆధారపడి జీవించే కుటుంబాల రోదనలు మిన్నంటుతున్నాయి. వేల ఎకరాల్లో ఇసుక మేటలువేసి రైతులు పెద్దఎత్తున నష్టపోయారు. పూర్వవైభవం తీసుకురావాలంటే ఎకరాకు రూ.10-15 వేల వరకు ఖర్చవుతుందని బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు.

బాధితులకు నిత్యావసరాలు అందిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే ఆదిమూలం, నరసింహయాదవ్, శంకర్‌రెడ్డి

విధుల్లో 300 మంది కార్మికులు

బాధిత గ్రామాల్లో పారిశుద్ధ్యం పూర్తిగా క్షీణించడంతో యుద్ధప్రాతిపదికన సహాయ చర్యలను చేపట్టారు. ఏర్పేడు, శ్రీకాళహస్తి, తొట్టంబేడు, నారాయణవనం, పిచ్చాటూరు మండలాల నుంచి 300 మంది పారిశుద్ధ్య కార్మికులను రప్పించారు.

నష్టతీవ్రత ఇలా..

■ ఐదు గ్రామాల్లో ఇప్పటికి 800 ఆవులు, గేదెలు మృతి చెందినట్లు అంచనా వేశారు. ■ ఎంవీరాజులకండ్రిగ, ఎస్‌వీపురం, మహదేవపురం గ్రామాల సమీపంలో 50 విద్యుత్తు నియంత్రికలు కొట్టుకుపోయాయి. 350 స్తంభాలు నేలకొరిగాయి. సరఫరా పునరుద్ధరణకు ట్రాన్స్‌కో సిబ్బంది రాత్రిపగలు మరమ్మతులు చేపట్టారు. సుమారు రూ.4 కోట్ల వరకు నష్టం జరిగి ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ తెలిపారు.

భారీగా గృహోపకరణాలు..

వాషింగ్ మిషన్లు, ఫ్రిజ్‌లు, బీరువాలు, ఇతర పరికరాలు, ట్రాక్టర్లు, ఆటోలు, 200 వరకు ద్విచక్ర వాహనాలు కొట్టుకుపోయాయి. బియ్యం, పలు బస్తాలు తడిసిపోయాయి. పెళ్లిళ్ల, చదువుల కోసం దాచిన నగదు వరదపాలయింది.

ఇరిగేషన్ ఏఈపై వేటు

ఇరిగేషన్ ఏఈ బాబును కలెక్టర్ సస్పెండ్ చేశారు. చెరువుకు గండి పడిన నేపథ్యంలో ఆయన్ను విధుల నుంచి తప్పించారు.

నీళ్లిస్తేనే.. నిధుల ప్రవాహం

శాశ్వత కేటాయింపులతోనే మరిన్ని పరిశ్రమలు

ఈనాడు- చిత్తూరు: ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తోన్న కుప్పం నియోజకవర్గం పరిశ్రమల ఖిల్లాగా మారనుంది. ఇప్పటికే మదర్ డెయిరీ, శ్రీజ, యేస్ ఇంటర్నేషనల్, ఎస్‌వీఎఫ్ సోయా వంటి సంస్థలు పెట్టుబడులకు ముందుకొచ్చాయి. తద్వారా వేలాదిమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. ప్రధానంగా వ్యవసాయాధారిత కర్మాగారాల స్థాపనతో స్థానిక రైతులకూ మేలు జరగనుంది. రాష్ట్ర ప్రభుత్వం భూమి, విద్యుత్తు, రోడ్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ముందుకొచ్చినా నీటి సమస్య ఒక్కటే వేధిస్తోంది. నియోజకవర్గంలో భారీ, మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టులు లేనందున పరిశ్రమల అవసరాలు తీర్చేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

పాలనా అనుమతులు వచ్చినా..

గతంలో శాంతిపురం మండలం మాదనపల్లి, గుడుపల్లె మండలం యామగానిపల్లె వద్ద ప్రతిపాదించిన రెండు రిజర్వాయర్లు నిర్మిస్తే మరిన్ని పరిశ్రమలు వరుస కట్టడం ఖాయం. గత వైకాపా హయాంలో వీటికి పాలనా అనుమతులు ఇచ్చినా తట్ట మట్టి ఎత్తలేదు. కూటమి పాలనలో వీటి నిర్మాణానికి సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. మరోసారి ఈ అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లి నిధులు విడుదల చేయిస్తే త్వరగా రిజర్వాయర్లు అందుబాటులోకి వస్తాయి.

హంద్రీ- నీవాకు చివర్లో ఉండటంతో..

■ కుప్పం నియోజకవర్గానికి హంద్రీ- నీవా నీరు వస్తున్నా ఈ ప్రాంతం చివర్లో ఉంది. గతంలో ఉమ్మడి కర్నూలు, అనంతపురం జిల్లాలోని చెరువులు నిండిన తర్వాతే కుప్పం బ్రాంచ్ కాలువ (కేబీసీ)కు కృష్ణా జలాలు వచ్చాయి.

■ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలుత నియోజకవర్గానికి నీరు వచ్చేలా జలవనరుల శాఖ కసరత్తు చేసింది. కేబీసీ వెంట ఉన్న 110 చెరువులు నింపడానికి అధికారులు ప్రాధాన్యం ఇస్తున్నారు. అయితే ఇవి పరిశ్రమల అవసరాలు పెద్దగా తీర్చలేవు.

■ భవిష్యత్తులోనూ పెట్టుబడుల ప్రవాహం కొనసాగాలంటే కచ్చితమైన కేటాయింపులు అవసరం.

చిత్తూరు నగరంలోని గాంధీ విగ్రహ కూడలిలో శుక్రవారం పోలీసు అధికారులు, రాజకీయ నాయకులు, ప్రజలు, విద్యార్థులతో వందేమాతరం గీతం మార్మోగింది. చిత్తూరు ఏఎస్పీ రాజశేఖర్‌రాజు ఆధ్వర్యంలో పోలీసు అధికారులు గీతాలాపన చేపట్టారు. వందేమాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అందరూ ఏకస్వరంతో ఆలపించారు. జిల్లావ్యాప్తంగా విద్యాసంస్థల్లోనూ కార్యక్రమాన్ని నిర్వహించారు. **- న్యూస్‌టుడే, చిత్తూరు (నేరవార్తలు), విద్య**

మీదే ఈ డబ్బు.. త్వరపడండి

చిత్తూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: 'మీ డబ్బు-మీ హక్కు' నినాదంతో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన గోడపత్రికను కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ పదేళ్ల అంతకుమించి లావాదేవీలు జరగని బ్యాంకు ఖాతాల్లో సొమ్మును బ్యాంకులు తిరిగి ఇచ్చేస్తారన్నారు. 'మీ డబ్బు-మీ హక్కు' నినాదంతో భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా మూడు నెలల పాటు జరిగే ఈ కార్యక్రమం ద్వారా పౌరులు తమ పేరు మీద ఉన్న క్లెయిమ్ చేయని లేదా మరిచిపోయిన ఆర్థిక ఆస్తులను తిరిగి పొందే అవకాశం కల్పించిందన్నారు. జిల్లాలో వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో రూ.28 కోట్లు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. అర్హులు ఈకేవైసీ పూర్తిచేసి సొమ్ము తిరిగి పొందవచ్చన్నారు. లీడ్ బ్యాంకు మేనేజరు హరీష్ పాల్గొన్నారు.

వృత్తివిద్య.. జీవనోపాధికి దోహదకారి

విజేతలతో మేయరు అముద, ఏపీసీ వెంకటరమణ

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: వృత్తివిద్య జీవనోపాధికి దోహదపడుతుందని నగర మేయరు అముద తెలిపారు. జ్యోతిబా పులే భవన్‌లో తొమ్మిది నుంచి 12వ తరగతి చదివే విద్యార్థులకు వృత్తివిద్య నైపుణ్య పోటీలను శుక్రవారం డీఈవో వరలక్ష్మి ప్రారంభించారు. జిల్లాలో వృత్తివిద్యను 446 మంది విద్యార్థులు చదువుతున్నారని, వీరికి వ్యవసాయం, ఎలక్ట్రానిక్స్, ఐటీ, బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్, ఫుడ్ ప్రాసెసింగ్, బ్యూటీ అండ్ వెల్‌నెస్, ఆటోమోటివ్, అపెరల్ విభాగాల్లో పోటీలు నిర్వహించారని పేర్కొన్నారు. విజేతలుగా నిలిచిన వారు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. సమగ్రశిక్షా ఏపీసీ వెంకటరమణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

223 చెరువులకు గండ్లు

తక్షణమే మరమ్మతులు

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఇటీవల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిశాయి. ఈ వర్షాలతో చెరువులకు వరద నీటి ఉద్ధృతి అధికమైంది. ఇప్పటికే 1,500 చెరువులు పొంగిపొర్లుతుండగా.. కొన్నింటికి వరద చేరుతోంది. ఫలితంగా జిల్లాలో 223 చెరువులకు స్వల్పంగా గండ్లు పడ్డాయని జలవనరుల శాఖ ఎస్ఈ వెంకటేశ్వరరాజు తెలిపారు. విజయపురం మండలంలో రెండు, నగరిలో నాలుగు, నింద్ర ఆరు, కార్వేటినగరం 11, కృష్ణాపురం ప్రాజెక్టు పరిధిలో ఆరు, చిత్తూరు తొమ్మిది, గుడిపాల 12, పుంగనూరు, ఐరాల మండలాల్లో తొమ్మిది చొప్పున, గంగాధరనెల్లూరు మూడు, పెనుమూరు ఎనిమిది,. పాలసముద్రం ఆరు, ఎస్ఆర్‌పురం ఏడు, వెదురుకుప్పం 22, తవణంపల్లె, పూతలపట్టు మండలాల్లో ఏడు చొప్పున, బంగారుపాళ్యం నాలుగు, పులిచెర్ల, గంగవరం, యాదమరి మండలాల్లో 11 చొప్పున, తవణంపల్లె ఏడు, బైరెడ్డిపల్లె ఐదు, చౌడేపల్లె తొమ్మిది, గుడుపల్లె ఒకటి, పలమనేరు 14, పెద్దపంజాణి 19, సదుం, సోమల మండలాల్లో రెండు చొప్పున, రొంపిచెర్ల, వి.కోట మండలాల్లో మూడు చొప్పున గండ్లు పడ్డాయని ఆయన చెప్పారు. దెబ్బతిన్న చెరువులకు తక్షణమే మరమ్మతు పనులు చేపడుతూ ప్రమాదాలు నివారిస్తున్నామన్నారు.

జీవన ప్రమాణం.. పింఛనుకు ఆధారం

బయోమెట్రిక్ వేస్తున్న పింఛనుదారు

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈపీఎఫ్‌వో పింఛనర్లు క్రమం తప్పక పింఛను పొందేందుకు.. తాము జీవించి ఉన్నామని తెలుపుతూ ఏటా వార్షిక జీవన ధ్రువీకరణ పత్రం (లైఫ్ సర్టిఫికెట్) సమర్పించాలి. ఇందుకు నవంబరు ఒకటో తేదీ నుంచి 30 వరకు గడువు ఉంటుంది. గతంలో బ్యాంకులకు వెళ్లి అక్కడ అధికారుల వద్ద సంతకం తీసుకుని లైఫ్ సర్టిఫికెట్‌ను ఈపీఎఫ్‌వో కార్యాలయానికి పంపేవారు. జీవన ప్రమాణ్ పోర్టల్ ద్వారా బయోమెట్రిక్, ఫేస్ అథెంటికేషన్ ద్వారా డిజిటల్ జీవనపత్రం సమర్పించే అవకాశం కల్పించారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి కేంద్ర రంగాలతో పాటు త్రివిధ దళాల్లో పనిచేసి ఉద్యోగ విరమణ చెందినవారు, ఆర్టీసీతో వివిధ సెక్టార్లలో పనిచేసి ఉద్యోగ విరమణ చెందినవారు సమర్పించాల్సి ఉంటుంది.

స్మార్ట్‌ఫోన్ ఉంటే ఇంటి నుంచే.. ఆధార్‌కు అనుసంధానమైన చరవాణిలో 'జీవన్ ప్రమాణ్' యాప్ డౌన్‌లోడ్ చేసుకుని, ముఖ ఆధారిత విధానంతో జీవన ప్రమాణపత్రాన్ని సమర్పించే అవకాశాన్ని కేంద్రం కల్పించింది.

జిల్లాలో ఈపీఎఫ్‌వో పింఛనుదారులు : సుమారు 20 వేల మందికిపైగా

కౌశలం.. ఉపాధికి అభయం

ఉన్నచోటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

సర్వే నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బంది

చిత్తూరు (జిల్లా పంచాయతీ), తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: విద్యార్హత ఆధారంగా ఉన్నచోటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. కౌశలం పేరుతో నిరుద్యోగులకు అండగా నిలవనుంది. ఇప్పటికే సర్వే పూర్తిచేసి నిరుద్యోగుల వివరాలు నమోదు చేశారు. సచివాలయాల నుంచి వారికి త్వరలో పరీక్షలు నిర్వహించనున్నారు.

● ఈనెల 10న అన్ని వార్డు, గ్రామ సచివాలయాల్లో నమూనా స్కిల్ టెస్ట్ సచివాలయ ఉద్యోగులతో నిర్వహించి లోపాలను అధిగమించి అభ్యర్థులకు స్కిల్ టెస్ట్‌లు సమర్థంగా నిర్వహించేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి అందుకు అవసరమైన విధివిధానాలు, పరికరాలను సచివాలయాలకు చేరవేశారు.

సర్వే ఇలా..

■ గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ఇంటింటికీ వెళ్లారు. పద్దెనిమిదేళ్ల పైబడి పదో తరగతి, ఆపై చదువులు పూర్తిచేసిన నిరుద్యోగ యువత వివరాలు నమోదు చేశారు. విద్యార్హత, ఆసక్తి తదితర వివరాలు సేకరించారు.

■ విద్యార్హత ఆధారంగా ఏ రంగంలో ఆసక్తి ఉందో గుర్తించి అవసరమైన వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణకాలంలో వారికి కొంత మొత్తాన్ని ప్రోత్సాహకంగా ఇస్తారు.

■ పది, ఇంటర్, డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ, బి.టెక్, డిప్లొమా, ఐటీఐ చదివిన నిరుద్యోగులకు ప్రాథమికంగా స్కిల్‌టెస్ట్ నిర్వహిస్తారు. అందులో ప్రతిభ, ఆసక్తిని గుర్తించి తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అన్వేషిస్తారు. ప్రభుత్వం ద్వారా ఉచిత శిక్షణ ఇచ్చాక ఉద్యోగానికి తగిన అర్హతను నిర్ణయించి వర్క్‌ఫ్రం హోం ద్వారా స్థిర ఆదాయ పొందేలా చూస్తారు.

ఇలా కూడా నమోదవ్వొచ్చు..

సచివాలయ ఉద్యోగులతో సంబంధం లేకుండా నేరుగా నిరుద్యోగులే కౌశలంలో (http://gswsnbm.ap.gov.in/ BM/kavushalam) తమ వివరాలు నమోదు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది.

ఉమ్మడి జిల్లాలో నమోదు ఇలా..

జిల్లా	గుర్తింపు	నమోదు	పెండింగ్	శాతం
చిత్తూరు	1,12,572	65,467	47,105	58.15
తిరుపతి	1,39,668	1,18,000	21,668	85

టోకెన్లు పొందేందుకు వృద్ధుల ఇబ్బంది

- ☛ తితిదే ఆధ్వర్యంలో ఐ బ్యాంక్ స్థాపించండి
- ☛ డయల్ యువర్ ఈవోలో భక్తుల ఫిర్యాదు

తిరుమల, న్యూస్‌టుడే: వయోవృద్ధులు ఆధార్ అప్‌లోడ్ చేసేలోపు దర్శనం టోకెన్లు అయిపోతున్నాయని బెంగళూరుకు చెందిన హరిణి తితిదే ఈవో అనిల్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈవో స్పందిస్తూ భక్తులు రిజిస్ట్రేషన్ సమయంలోనే డేటా పొందుపరిచి టికెట్లు బుక్‌చేసే సమయంలో మళ్లీ ఆధార్ అప్‌లోడ్ కాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. శుక్రవారం స్థానిక అన్నమయ్య భవనంలో తితిదే డయల్ యువర్ కార్యక్రమం జరిగింది. 17 మంది భక్తులు వివిధ సమస్యలను ఫోన్ ద్వారా ఈవో దృష్టికి తీసుకొచ్చారు.

■ ఆన్‌లైన్‌లో శ్రీనివాస దివ్యానుగ్రహ హోమం బుక్ చేసుకునేందుకు తల్లిదండ్రులకు మాత్రమే అవకాశం ఉందని, పిల్లలకు రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు జారీచేయాలని, తిరుపతిలో ఎస్ఎస్‌డీ టోకెన్లు ఉదయం పూట ఇవ్వాలని తిరుపతికి చెందిన మునిలక్ష్మి కోరారు. ఈవో స్పందిస్తూ ఎస్ఎస్‌డీ టోకెన్ల జారీ సమయం మార్పుపై కమిటీ పరిశీలిస్తోందన్నారు.

మాట్లాడుతున్న ఈవో అనిల్‌కుమార్ సింఘాల్

హోమం టికెట్లు పూర్తి కుటుంబానికి కేటాయించే విషయం పరిశీలిస్తామన్నారు.

■ తితిదే ఆధ్వర్యంలో ఐ బ్యాంక్ స్థాపిస్తే శ్రీవారి భక్తులు పెద్దసంఖ్యలో నేత్రదానం చేస్తారని కావలికి చెందిన రవికుమార్ సూచించారు. ఈవో స్పందిస్తూ సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తామన్నారు.

■ 'ఇంజినీరింగ్ విభాగంలో ఖాళీలు త్వరలోనే భర్తీ చేస్తామని, ప్రత్యేక ప్రతిభావంతులకు ఆఫ్‌లైన్ కోటా పెంచుతామని, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ టోకెన్ల జారీపై తితిదే బోర్డు కమిటీని ఏర్పాటు చేసింద'ని భక్తుల మరిన్ని ప్రశ్నలకు ఈవో సమాధానమిచ్చారు. తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి, సీవీఎస్‌వో మురళీకృష్ణ, సీఈ సత్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

స్మార్ట్‌కార్డులు వాపస్ చేయండి

చిత్తూరు(మిట్టూరు) : స్మార్ట్ బియ్యం కార్డులను నెలాఖరులోగా లబ్ధిదారులకు అందజేయాలని, లేకుంటే జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయానికి వాపసు చేయాలని డీఎస్వో శంకరన్ తెలిపారు. ప్రభుత్వం జిల్లాకు 5.27 లక్షల స్మార్ట్ బియ్యం కార్డులు అందజేసిందన్నారు.

104FM Tirupati

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజి స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈఎఫ్‌ఎమ్ సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact

8008555167, 9154991499

అభిరుచికి తోడు.. సాంకేతికత జోడు

పలమనేరు వాసికి కర్ణాటక కౌశల్య పురస్కారం

అవార్డు గ్రహీత సాయిశ్రీకర్

పలమనేరు, న్యూస్‌టుడే: అభిరుచికి తోడు నూతన ఆలోచనలతో నేటి యువత దూసుకెళ్తోంది. ఈ కోవకు చెందిన వారే పలమనేరుకు చెందిన యువకుడు సాయిశ్రీకర్. పలు కంపెనీల్లో అవకాశాలు వచ్చినా.. ఉద్యోగం తన లక్ష్యం కాదని.. వ్యాపార సంస్థ స్థాపించి పలువురికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. 'స్మార్టెడ్ ఇన్నోవేషన్' సంస్థను స్థాపించి స్కిల్ డెవలప్‌మెంట్స్‌తోపాటు కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈయన కృషిని గుర్తించిన కర్ణాటక ప్రభుత్వం 'కౌశల్య కార్పొరేట్ ఎక్సలెన్సీ' పురస్కారాన్ని ప్రదానం చేసింది.

ఇదీ నేపథ్యం.. బీటెక్ చదివిన శ్రీకర్ వ్యాపార రంగంలోకి వెళ్లడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు. బెంగళూరులో 2023లో సొంతంగా స్టార్టప్ స్థాపించారు. ప్రస్తుతం కంపెనీలో 150 మంది ఉద్యోగం చేస్తున్నారు. వీరంతా విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలు పెంచడానికి సహకరిస్తారు. యూట్యూబ్‌లో ఉచితంగా తరగతులూ నిర్వహిస్తున్నారు. బంగ్లాదేశ్, దుబాయ్, సింగపూర్ విద్యార్థులు శిక్షణ తీసుకుంటున్నారు. **ఇవీ బోధనాంశాలు:** ఏఐ, వెబ్ డెవలప్‌మెంట్, మిషన్ లెర్నింగ్

చిత్తశుద్ధితో చేయాలి.. లక్ష్యాన్ని నిర్దేశించుకుని చిత్తశుద్ధితో పనిచేస్తే విజయం సొంతమవుతుందని నమ్ముతా. చదువుకునే రోజుల నుంచే వ్యాపారం చేయాలనే ఆసక్తి ఉండేది. ఆ దిశగా ప్రయత్నించి విజయం సాధించా. స్కిల్ డెవలప్‌మెంట్ కర్ణాటక మంత్రి చరణ్‌ప్రకాష్ రుద్రప్ప చేతులమీదుగా అవార్డు అందుకోవడం ఆనందంగా ఉంది. **- సాయిశ్రీకర్, బెంగళూరు**

ప్రత్యామ్నాయమే శరణ్యం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ (ఏపీసీడ్స్) ప్రత్యామ్నాయ రకాలపై దృష్టి సారించాల్సిన పరిస్థితి తప్పడం లేదు. దాదాపు పాతికేళ్లుగా కొన్ని సార్లు నష్టాలు మూటగట్టుకున్నా ఎలాగో నెట్టుకుంటూ వస్తోంది. అయితే ఈ ఏడాది పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఇక్కడి విత్తనాలు తీసుకునే రైతులు కరవయ్యారు.

నిల్వఉన్న కేఎన్ఎం 1638 ధాన్యం

వీడని నష్టాలు: రబీ సీజన్ ప్రారంభంలో ఏపీసీడ్స్ అటు రైతులు, ఇటు డీలర్లతో కిటకిటలాడేది. ఇప్పుడా పరిస్థితి లేకుండాపోయింది. ఏటా 40 వేల క్వింటాళ్ల ధాన్యం రకాలను అవలీలగా విక్రయిస్తూ వచ్చిన సంస్థ ప్రస్తుతం వందల క్వింటాళ్ల ధాన్యం అమ్ముకోలేక పోతోంది. గతేడాది 1010 రకాలు మిగిలి పోవడంతో సంస్థకు రూ.2 కోట్ల మేర నష్టం వాటిల్లింది. ప్రస్తుతం సీజన్ పూర్తి కావస్తున్నా కేఎన్ఎం 1638 ధాన్యం నిల్వలు అమ్ముకోలేని పరిస్థితి.

తెలంగాణతో పోటీకి విలవిల: తెలంగాణ వరి వంగడాలతో ఏపీసీడ్స్ చేష్టలుడిగి చూస్తోంది. డీలర్లకు అక్కడి కంపెనీలు ఎక్కువ కమిషన్ ఇవ్వడం, రైతుల విషయానికి వస్తే ధరల్లో కిలో ధాన్యం రూ.10 మేరకు వ్యత్యాసం ఉండటంతో రైతులందరూ ప్రైవేటు డీలర్ల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్ దృష్ట్యా ఏపీసీడ్స్ రైతులకు అవసరమైన జనుములు, పిల్లిపెసర వంటి విత్తనాలు అందుబాటులోకి తీసుకువచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. విజయవాడ నుంచి అనుమతులు రాగానే వీటిని కార్యాచరణలోకి తీసుకువస్తామని జిల్లా మేనేజరు జగదీష్ తెలిపారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

(c) eenadu

సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. గురువారం శ్రీవారిని 61,718 మంది దర్శించుకున్నారు. రూ.3.52 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

20 వేల టోకెన్ల జారీ: తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద శుక్రవారం 20 వేల సర్వ దర్శన టోకెన్లు జారీ చేశారు. వీరికి శనివారం వేకువజామున 3 గంటల నుంచి దర్శనం జరుగనుంది. శ్రీవారి మెట్టు మార్గం భక్తులకు 2 వేల టోకెన్లు జారీ చేశారు.

నేడు సంకటహర గణపతి వ్రతం

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి ఆలయంలో సంకటహర చతుర్థి సందర్భంగా శనివారం ఉదయం, సాయంత్రం ఆస్థాన మండపంలో సామూహిక సంకటహర గణపతి వ్రతాన్ని నిర్వహించనున్నట్లు ఈవో పెంచల కిషోర్ తెలిపారు. సాయంత్రం స్వామివారికి స్వర్ణ రథోత్సవం ఉంటుందన్నారు.

రేపు కత్తిసాము జిల్లా జట్టు ఎంపిక

తిరుపతి (క్రీడలు), న్యూస్‌టుడే: కత్తిసాము(ఫెన్సింగ్) జిల్లా జట్టు ఎంపిక పోటీలను ఆదివారం నిర్వహించనున్నట్లు ఉమ్మడి చిత్తూరు జిల్లా ఫెన్సింగ్ సంఘం నిర్వాహకురాలు పి.గీత, కార్యదర్శి దిలీప్ కుమార్ తెలిపారు. తిరుపతి తిలక్‌రోడ్డులోని శ్రీదేవి కాంప్లెక్స్‌లో ఉన్న ఫెన్సింగ్ శిక్షణ కేంద్రంలో ఆదివారం ఉదయం 9.30 గంటలకు ఎంపిక పోటీలు జరుగుతాయని వివరించారు. మరిన్ని వివరాలకు 95731 44231 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

డిసెంబరు 13న జాతీయ లోక్‌అదాలత్

చిత్తూరు (న్యాయవిభాగం), న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని అన్ని న్యాయస్థానాల్లో డిసెంబరు 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.ఎస్.భారతి పేర్కొన్నారు. ప్రమాద బీమా, బ్యాంకు, సివిల్, చెక్‌బౌన్స్, రెవెన్యూ తదితర కేసులను పరిష్కరించుకోవచ్చని చెప్పారు. అధిక సంఖ్యలో కేసుల పరిష్కారానికి న్యాయమూర్తులు, న్యాయవాదులు, కక్షిదారులు, అధికారులు సహకరించాలని ఆమె కోరారు.

ఆత్మ పీడీగా సుబ్రహ్మణ్యేశ్వరరావు

చిత్తూరు (వ్యవసాయం): జిల్లా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) పీడీగా ఎం.సుబ్రహ్మణ్యేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బాపట్ల జిల్లాలో డీడీగా పనిచేస్తున్న ఆయన జేడీగా ఉద్యోగోన్నతి పొంది ఇక్కడకు బదిలీపై వచ్చారు. వ్యవసాయ శాఖ అధికారులు నూతన పీడీకి పుష్పగుచ్ఛాలు అందజేశారు. జేడీగా ఉద్యోగోన్నతి పొందిన ఆయన్ను బాపట్ల జిల్లా వ్యవసాయ శాఖ ఇన్‌ఛార్జి అధికారిగా సైతం నియమిస్తూ వ్యవసాయ శాఖ ఉత్తర్వులిచ్చింది.

పోలీసులకు మొదలైన ఫైరింగ్ శిక్షణ

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: జిల్లాలోని సివిల్ పోలీసులకు శుక్రవారం చిత్తూరు ఏఆర్ డీఎస్పీ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో ఫైరింగ్ శిక్షణ ప్రారంభమైంది. ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో సివిల్ పోలీసులు నిరంతరం నిమగ్నమై ఉంటారని.. వారందరూ ఫైరింగ్‌లో మెలకువలు నేర్చుకోవాలన్నారు. అనంతరం కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆర్ఐ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

సంబరమైనా.. సంతోషమైనా..

ఆకాశమే హద్దుగా ఆనందోత్సవాలు

కార్యక్రమాల నిర్వహణలో ఐఐటీయన్ క్లబ్ జోష్

ఏర్పేడు, న్యూస్‌టుడే: కాలానుగుణంగా సాంకేతిక నైపుణ్యాలు వృద్ధి చేసుకుంటూనే సంస్కృతి, సంప్రదాయాలు మననం చేసుకునేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు తిరుపతి ఐఐటీ విద్యార్థులు. దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన విభిన్న సంప్రదాయాలను పరిచయం చేస్తూ అందరిదీ భారతీయ కుటుంబమని ఐక్యత చాటుతున్నారు. ఈ నేపథ్యంలో తరగతులు ముగిసిన తర్వాత, సెలవురోజుల్లో పాతతరాన్ని గుర్తుచేసుకోవడంతో పాటు యువతరం కెవ్వుమనేలా సంబరాలు జరుపుకొంటున్నారు.

సాంస్కృతిక సంబరాల నిర్వహణకు వీలుగా తిరుపతి ఐఐటీ కల్చరల్ పేరుతో ప్రత్యేక క్లబ్‌ను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే ఏటా క్లబ్ నిర్వహణ కమిటీని విద్యార్థులే ఎన్నుకుంటారు. ఐఐటీలోకి అడుగుపెట్టే నూతన విద్యార్థులకు స్వాగతం పలకడం మొదలు పట్టభద్రులకు వీడ్కోలు పలికే వరకు ఏడాది పొడవునా కార్యక్రమాలు, పర్వదినాలను వారి ఆధ్వర్యంలోనే చేపడుతున్నారు. దేశంలోని వివిధ ఐఐటీల మధ్య జరిగే సాంస్కృతిక పోటీల్లోనూ పాల్గొంటూ ఉత్తమ ప్రతిభను కనబరిచేలా నిత్యం శిక్షణ పొందుతున్నారు.

నూతన కమిటీ ఏర్పాటు

తిరు ఉత్సవ్-2026 నిర్వహణకు ఇప్పటికే ఐఐటీ విద్యార్థులు నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఆహారం, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రముఖులకు ఆహ్వానం, పలు రకాల ఈవెంట్ల నిర్వహణకు నూతన కమిటీ ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసింది. గతం కంటే భిన్నంగా తిరుత్సవ్ నిర్వహణకు శ్రీకారం చుట్టారు.

నిత్యం పండుగ వాతావరణమే..

బతుకమ్మ, దీపావళి, వినాయక చవితి, హోలీ, దసరా, క్రిస్మస్, ఓనం, ఉగాది వంటి పర్వదినాలతో పాటు గర్బ్, మెహందీ నైట్, మీట్ సర్‌గమ్, ఎథ్నిక్, ఫార్మల్ నైట్, రక్షాబంధన్ సంబరాలు జరుపుతున్నారు. నోరూరించే పలు రకాల వంటలను తయారు చేసేలా రసోయ్ కోర్ టీమ్ పోటీలు, స్నేహబంధం మరింత బలపరిచేలా టగ్ ఆఫ్ వార్, చిత్తు పేపర్లతో బొమ్మల తయారీ వంటి వివిధ రకాల సంబరాలతో నిత్యం సందడి చేస్తున్నారు.

దీపావళి ఉత్సవంలో విద్యార్థులు

అతిపెద్ద పండుగగా తిరుత్సవ్

ఐఐటీలో ఏటా అతిపెద్ద పండుగగా విద్యార్థులు తిరు ఉత్సవ్‌ను నిర్వహిస్తుంటారు. అన్ని విద్యాసంస్థల విద్యార్థులకు స్వాగతం పలకడంతో పాటు పలు రకాల సాంకేతిక పోటీలు నిర్వహిస్తారు. మ్యూజిక్, డ్యాన్స్, ఫ్యాషన్‌షో, డ్రోన్స్, రోబోల ప్రదర్శన, నూతన సాంకేతిక నైపుణ్యాలతో రూపొందించిన యంత్రాల ప్రదర్శనలు చేపడుతుంటారు. మూడురోజుల పాటు జరిగే ఈ కార్యక్రమానికి ప్రముఖ పారిశ్రామికవేత్తలు సైతం హాజరై ఐఐటీతో ఒప్పందాలు చేసుకోవడమే కాకుండా, విద్యార్థుల సంబరాల్లో భాగస్వాములవుతారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

ముదలియార్ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు ముదలియార్ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' ముదలియార్ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (08 నవంబరు 2025, శనివారం), రేపు (09 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91547 72006 91543 66099 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు

- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

పుత్తూరు కమిషనర్‌పై బదిలీ వేటు

పుత్తూరు, న్యూస్‌టుడే: పుత్తూరు మున్సిపల్ కమిషనర్ మంజునాథగౌడ్‌పై బదిలీ వేటు పడింది. ఆయన్ను కర్నూలు జిల్లా నందికొట్కూరు మున్సిపాలిటీ మేనేజరుగా బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కావలి మున్సిపాలిటీలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న నాగేశ్వరరావును కమిషనర్‌గా నియమించారు. ఆయన వచ్చే వారంలో బాధ్యతలు స్వీకరించనున్నారు.

హాకీ ఇండియా ఉత్సవంలో క్రీడాకారులు

చిత్తూరులో హాకీ శతాబ్ది ఉత్సవాలు

చిత్తూరు (క్రీడలు), న్యూస్‌టుడే: జాతీయ క్రీడగా హాకీ.. నూరేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా చిత్తూరులో హాకీ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాకీ సంఘం నాయకులు, క్రీడాకారులు శుక్రవారం నగర వీధుల్లో ప్రదర్శన చేపట్టారు. గాంధీ విగ్రహ కూడలి వద్ద జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ హాకీ క్రీడ ప్రపంచ స్థాయిలో భారతదేశానికి గుర్తింపు తెచ్చిందని వివరించారు. హాకీ సంఘం నాయకులు దయాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం దర్శన ప్యాకేజీ

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: కార్తిక మాసాన్ని పురస్కరించుకొని ఏపీ పర్యాటక శాఖ తిరుపతి, పరిసర ప్రాంతాల భక్తుల కోసం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించింది. తిరుపతి నుంచి మహానంది మీదుగా శ్రీశైలం వరకు ప్రత్యేక నాన్ ఏసీ మినీ బస్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చింది. తిరుపతి నుంచి శ్రీశైలం ప్యాకేజీలో భాగంగా పెద్దలకు రూ.4310 చెల్లిస్తే రవాణా సౌకర్యంతో పాటు భోజనం, వసతి సౌకర్యాలు కల్పిస్తారు. ఈ ప్యాకేజీలో నవంబర్ 9వ తేదీ, 16వ తేదీన తిరుపతి నుంచి శ్రీశైలానికి బస్సులు నడపుతున్నట్లు పర్యాటక శాఖ డీవీఎం శ్రీనివాసరావు తెలిపారు. మరిన్ని వివరాలకు 98480 07033, 98488 02099లను సంప్రదించాలని ఆయన సూచించారు.

విజయాల వర్ణిక.. నైపుణ్యాల చరిష్మా

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: తిరుపతి జిల్లా విద్యార్థినులు ప్రతిభతో మెరిశారు. న్యూదిల్లీలో జరుగుతున్న సైన్స్ ఎక్స్‌పోజర్ ఎడ్యుకేషనల్ టూర్‌లో పాల్గొంటున్నారు. రేపటితో ముగియనున్న మూడురోజుల సైన్సు, విజ్ఞాన సదస్సుల్లో వారు పాల్గొననున్నారు. వీరిద్దరూ రాష్ట్రం నుంచి ఎంపికైన 52 మంది విద్యార్థులతో కలిసి నాసా ఇంజినీర్లతో సమావేశం కానున్నారు. రష్యన్ సెంటర్ ఆఫ్ సైన్స్ కల్చరల్ నేషనల్ సైన్స్ మ్యూజియం, నెహ్రూ ప్లానిటోరియం సందర్శించనున్నారు. ఇందులో తితిదే ఎస్‌జీఎస్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని మేడా దత్తసాయి చరిష్మా, నాయుడుపేటలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని వనం వర్ణిక శ్రుతిశర్మ ఉన్నారు.

శ్రుతిశర్మ: ● ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రంపై విజయవాడలో నిర్వహించిన సదస్సులో ప్రతిభ చాటింది. నేషనల్ స్పేస్ డేలో జిల్లాలో మొదటి బహుమతి. ● కళా ఉత్సవ పోటీల్లో ప్రతిభ ● పెన్సిల్ ఆర్ట్‌లో జిల్లాస్థాయిలో విజేత ● స్టేట్ లెవెల్ స్కూల్ ఫెడరేషన్ గేమ్స్‌లో షటిల్ బ్యాడ్మింటన్‌లో రాష్ట్రస్థాయి బహుమతి ● శాస్త్రీయ నృత్యంలో రాణింపు.

దత్తసాయి చరిష్మా: జిల్లాస్థాయిలో ఈ ఏడాది అక్టోబర్ 17న జరిగిన సైన్స్ సెమినార్‌లో మొదటి స్థానం. ● 2025-26లో ఇస్రో నిర్వహించిన స్పేస్ వీక్ పోటీల్లో ప్రథమ బహుమతులు. ● 2024లో జిల్లాస్థాయిలో జరిగిన జాతీయస్థాయి పర్యాటక శాఖ ప్రతిభ పోటీల్లో మొదటి స్థానం. ● ఈ ఏడాది ఫిబ్రవరిలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేత. ● తెలుగుభాషా ఉద్యమ సమితి 2023లో నిర్వహించిన ఉగాది వేడుకల్లో బహుమతి.

నెయ్యి కల్తీకి రసాయనాలు సరఫరా చేసిన వ్యక్తి అరెస్టు

ఈనాడు- తిరుపతి: శ్రీవారి లడ్డూల తయారీలో కల్తీ నెయ్యికి అవసరమైన రసాయనాలు సరఫరా చేసిన దిల్లీకి చెందిన అజయ్‌కుమార్ సుగంధ్(ఏ6)ను శుక్రవారం రాత్రి సిట్ అధికారులు అరెస్టు చేశారు. ఈ వ్యవహారంలో భోలేబాబా డెయిరీకి నాలుగేళ్లపాటు రసాయనాలను దిల్లీ నుంచి ఉత్తరాఖండ్‌కు డ్రమ్ముల్లో పంపి రూ.కోట్లు ఆర్జించినట్లు విచారణలో తేలింది. దర్యాప్తులో తన పాత్ర తెలుతుందని భావించిన ఆయన చరవాణిని సైతం ధ్వంసం చేసినట్లు గుర్తించారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రజలకు మెరుగైన వైద్యసేవలకు ప్రణాళికలు అమలు చేస్తున్నామని కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ బృందం జిల్లా పర్యటన ముగింపు సందర్భంగా కలెక్టరేట్‌లో శుక్రవారం సమావేశమయ్యారు. కేంద్ర ఆరోగ్య-కుటుంబ శాఖ ప్రతినిధి జోయా అలీరిజ్వీ మాట్లాడుతూ.. కుప్పంలో టాటా నెర్వ్ సెంటర్ పైలెట్ ప్రాజెక్టు సత్ఫలితాల్ని అందిస్తున్నట్లు చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సేవలపై త్వరలో క్లస్టర్ స్థాయిలో వైద్యబృందానికి శిక్షణ ఇస్తామన్నారు. కమిటీ సభ్యులు అర్పిత, హరికృష్ణన్, పార్థవిథాంపీ, సీవీఎస్‌రాయుడు, రామచంద్రారావు తదితరులు పాల్గొన్నారు.

పాడిరైతులకు విరివిగా రుణాలు ఇవ్వాలి

పాడిరైతులకు విరివిగా రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ పశుసంవర్ధక శాఖ అధికారులు, వివిధ బ్యాంకుల మేనేజర్లతో నిర్వహించిన సమీక్షలో పేర్కొన్నారు.

శబరిమలకు 60 ప్రత్యేక రైళ్లు

విజయవాడ (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం విజయవాడ మీదుగా 60 ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. 07101/07102, 07103/07104, 07105/07106 రైళ్ల షెడ్యూల్ చేసినట్లు వెల్లడించింది.

కోర్టు ఆవరణలో న్యాయవాదిపై కారుతో దాడికి యత్నం

పుత్తూరు, న్యూస్‌టుడే: స్థానిక సబ్‌కోర్టు ఆవరణలో న్యాయవాదిపై కారుతో దాడికి యత్నించిన ఘటన శుక్రవారం సాయంత్రం జరిగింది. సీఐ శేఖర్‌రెడ్డి కథనం మేరకు.. రామచంద్రాపురం మండలం నడవలూరుకు చెందిన సాయిప్రసాద్, హేమలత దంపతులు కలహాల నేపథ్యంలో విడాకుల కేసు నాలుగేళ్లుగా కోర్టులో నడుస్తోంది. ఆర్నెల్ల క్రితం పరస్పర అంగీకారానికి వచ్చి విడిపోయేందుకు సిద్ధపడి శుక్రవారం కోర్టులో వాయిదాకు రాగా.. కేసు ముగిసిపోతుందని సాయిప్రసాద్ ఊహించాడు. కొంత ఆస్తికి సంబంధించి ఇరువురి నడుమ సఖ్యత లేదని హేమలత న్యాయవాది రాజశేఖర్ విన్నపం మేరకు న్యాయమూర్తి కేసు వాయిదా వేశారు. దీనిపై కోర్టు హాల్ బయట ఇరువురూ గొడవపడటంతో అక్కడివారు సర్దిచెప్పారు. ఆ తర్వాత న్యాయవాది రాజశేఖర్ నడచి వెళ్తుండగా సాయిప్రసాద్ వెనుక నుంచి కారుతో ఢీకొట్టేందుకు యత్నించగా.. అక్కడివారు కేకలు వేయడంతో తప్పించుకున్నా కాలికి చిన్న గాయమైంది. ● కోర్టు ఆవరణలో జరిగిన ఘటన దారుణమని దీన్ని ఖండిస్తున్నామని స్థానిక బార్ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు.

వంతెన తెగి.. ఆందోళన మిగిలి..

ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు చిత్తూరు నగరంలోని నీవా నది పరీవాహక ప్రాంతాలు అతలాకుతలమయ్యాయి. . నది సమీప కైలాసపురం వద్ద పైపులతో నిర్మించిన వంతెన కొట్టుకుపోయి పైపులు చెదిరిపోయాయి. దీంతో ఇక్కడి నుంచి తోటపాళ్యం వెళ్లే మార్గం చెదిరిపోవటంతో చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తుంది. దీంతో పాటు సంతపేటలో నీటి ఉద్ధృతికి కాలువలు పొంగిపొర్లి కాలువలు రూపురేఖలు మారిపోయాయి. ఫలితంగా స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. **- ఈనాడు, చిత్తూరు**

మామిడి రైతులకు.. రూ.8 ఇప్పించాలని మంత్రికి వినతి

చిత్తూరు (వ్యవసాయం), న్యూస్‌టుడే: తోతాపురి మామిడి తరలించిన రైతులకు గుజ్జు పరిశ్రమలు కిలోకు రూ.8లు ఇవ్వలేదని...ప్రభుత్వం ఒత్తిడి చేసి నగదు జమకు కృషి చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడికి విన్నవించారు. మామిడి సంక్షేమ సంఘం నాయకులు హరిబాబుచౌదరి, ఆనందనాయుడు తదితరులు శుక్రవారం అమరావతిలో మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. గుజ్జు పరిశ్రమలు రైతులకు నగదు చెల్లించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నాయని మంత్రికి దృష్టికి తెచ్చారు. నాయకులు కొండ్రాజుకాల్వ మోహన్‌నాయుడు, మాపాక్షి మోహన్, గోవిందస్వామినాయుడు పాల్గొన్నారు.

రక్తదాన ఆవశ్యకత ప్రతిఒక్కరూ గుర్తించాలి

రక్తదాన శిబిరంలో కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే థామస్, రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షుడు రమేష్‌బాబు

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: రక్తదానం మహాప్రాణదానమని ప్రతిఒక్కరూ గుర్తించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. శుక్రవారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం, వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సుందరరాజపురం విజయం విద్యాసంస్థల ఆవరణలో ఎమ్మెల్యే థామస్‌తో కలిసి వందేమాతరం గీతం ఆలపించి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షుడు రమేష్‌బాబు, భాజపా జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్‌నాయుడు, విజయం విద్యాసంస్థల అధినేతలు తేజోమూర్తి, శైలజ, కళాశాల ఏవో రాజగోపాల్‌నాయుడు, ప్రిన్సిపాల్‌లు గోపి, జయంత్, దేవేంద్రన్ పాల్గొన్నారు.

'మురళీధర్‌రెడ్డివి దిగజారుడు రాజకీయాలు'

వడమాలపేట, న్యూస్‌టుడే: వైకాపా జెండాతో గెలిచి తెదేపా కండువా కప్పుకొని జడ్పీటీసీ సభ్యుడు మురళీధర్‌రెడ్డి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు విమర్శించారు. వడమాలపేటలో వారు శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జడ్పీటీసీ పదవికి రాజీనామా చేసి తెదేపా గుర్తుతో పోటీచేసి గెలవాలని సవాల్ విసిరారు. సుబ్రహ్మణ్యంరెడ్డి, ధర్మయ్య యాదవ్, మునిబాబు, ఉమాపతి, పుష్పలత, మంజుల, కమల పాల్గొన్నారు.

బంగారు పతకాలు సాధించిన విద్యార్థులతో డీవైఈవో ఇందిర

జాతీయస్థాయి చిత్రలేఖనం పోటీల్లో పసిడి పతకాలు

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీల్లో చిత్తూరు విద్యార్థులు నాలుగు చొప్పున పసిడి పతకాలు, బాలకళా పురస్కారాలు సాధించారని చిత్తూరు డీవైఈవో ఇందిర తెలిపారు. కళాభారతి చైల్డ్ ఆర్ట్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో మహారాష్ట్రలో నిర్వహించిన ఈ పోటీల్లో చిత్తూరు విద్యార్థులు చక్కటి చిత్రాలు గీసి పతకాలు సాధించడం అభినందనీయమని చెప్పారు. స్థానిక డీవైఈవో కార్యాలయంలో ఆమె శుక్రవారం పతకాలు సాధించిన నజియ(ఆరో తరగతి), రాహుల్(ఏడో తరగతి), వరలక్ష్మి(తొమ్మిదో తరగతి, బీఎస్ కణ్ణన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల), వేదశ్రీ(ఎనిమిదో తరగతి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల)లను అభినందించారు. బాలభవన్ పర్యవేక్షకులు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

లారీ ఢీకొని యువకుడి మృతి

మరొకరికి తీవ్రగాయాలు



భరత్ (పాతచిత్రం)

గంగవరం, న్యూస్‌టుడే: దైవ దర్శనానికి వెళ్తూ రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన గంగవరం మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. సీఐ ప్రసాద్ కథనం మేరకు.. మండలంలోని నలసానపల్లెకు చెందిన భరత్(21), స్నేహితుడు కార్తిక్ ద్విచక్ర వాహనంపై పుంగనూరులోని ఓ ఆలయానికి బయలుదేరారు. పలమనేరు-మదనపల్లె జాతీయ రహదారిలోని అప్పినపల్లె క్రాస్ వద్ద మదనపల్లె నుంచి వస్తున్న లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ప్రమాదంలో భరత్ అక్కడికక్కడే మృతి చెందగా.. కార్తిక్ తీవ్రంగా గాయపడ్డారు. కార్తిక్‌ను చికిత్స నిమిత్తం తిరుపతి తరలించారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగిందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

నీవా నదిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

గంగాధర నెల్లూరు, న్యూస్‌టుడే: మండల పరిధి నీవానదిలో శుక్రవారం గారంపల్లె సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కనిపించింది. కొత్రకోన వీఆర్వో నరేష్ ఫిర్యాదు మేరకు ఏఎస్సై మురళీప్రసాద్ సిబ్బందితో శవాన్ని వెలికితీశారు. మృతుని వయసు 30- 40 ఏళ్లు ఉంటుందని, చనిపోయి వారంపైగా అయినట్లు భావిస్తున్నారు. పరిసర గ్రామాల్లో తప్పిపోయిన వ్యక్తి ఎవరైనా ఉంటే వారి కుటుంబీకులు జీడీనెల్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సీఐ శ్రీనివాసంతి సూచించారు. వారంలో ఇదే నదిలో శవంగా తేలడం ఇది రెండో కేసు కావడం గమనార్హం. మొదటి మృతదేహాన్ని గారంపల్లెకు చెందిన ట్రాక్టర్ చోదకుడు సాయికుమార్‌దిగా పోలీసులు తేల్చారు.

27 మండలాల్లో వర్షం

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: అల్పపీడన ప్రభావంతో గురువారం రాత్రి జిల్లాలోని 27 మండలాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. గుడిపాల మండలంలో 64.6 మి.మీటర్లు, చిత్తూరు గ్రామీణ మండలం 54.2, విజయపురం 46.8, గంగాధరనెల్లూరు 33.8, యాదమరి 30.2, పూతలపట్టు 27, రొంపిచెర్ల 24.2, కుప్పం 23.2, నగరి 23, బంగారుపాళ్యం 19.2, సోమల 18.4, పెనుమూరు 14.8, పాలసముద్రం 14.4, నింద్ర 14.2, శాంతిపురం 12.4, రామకుప్పం 12.2 మి.మీటర్లు కురవగా.. మిగిలిన మండలాల్లో తేలికపాటి నుంచి చిరుజల్లుల వర్షపాతం నమోదైంది.

వ్యసనాలకు లోనై.. చోరీలకు పాల్పడి

ద్విచక్ర వాహన దొంగల అరెస్టు

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: చిత్తూరులో ద్విచక్ర వాహనాలు చోరీ చేస్తున్న ఇద్దరు దొంగలను టూటౌన్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. టూటౌన్ స్టేషన్‌లో సీఐ నెట్టికంఠయ్య నిందితులను చూపి నేరాల వివరాలు వెల్లడించారు. నగరంలో ద్విచక్రవాహనాల చోరీలపై ఫిర్యాదులు అందుతుండటంతో వాహనాల తనిఖీ చేపట్టగా ఆ సమయంలో కట్టమంచి వద్ద ఇద్దరిని అడ్డుకుని విచారించగా పొంతన లేని సమాధానం ఇచ్చారన్నారు. మంగసముద్రంకు చెందిన మహేష్, తేనబండకు చెందిన వసీం.. వ్యసనాలకు లోనై నకిలీ బీగాలతో ద్విచక్ర వాహనాలు చోరీ చేస్తున్నట్లు అంగీకరించారని, వారినుంచి రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసులో చురుగ్గా పాల్గొన్న ఎస్సై రమేష్, సిబ్బందిని ఆయన అభినందించారు.

పైన గండం.. మీకో దండం

తిరుపతి ఏపీఎస్‌ఆర్టీసీ సెంట్రల్ బస్టాండ్‌కు నిత్యం దూరప్రాంతాల నుంచి శ్రీవారి భక్తులు.. వివిధ పనులపై ప్రయాణికులు.. విద్యార్థులు.. రోగులు వస్తుంటారు.. ప్రధాన ద్వారం వద్ద శ్రీహరి బస్టాండ్‌లో పెచ్చులూడి ప్రమాదకరంగా ఇనుప చువ్వలు బయటకు కన్పిస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు పెచ్చులు ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. ఇదే పరిస్థితి విచారణ విభాగంలో నెలకొంది. ఉద్యోగులు బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నా.. ప్రయాణికులకు నవ్వుతూ సమాచారం చెబుతున్నారు.

- ఈనాడు, తిరుపతి

EENADU Classifieds

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

తిరుపతి నందు 22 సంవత్సరాల అనుభవం కలిగిన BIO-Aqua Water Bottling Factory ... డీలర్స్ కావలెను. సంప్రః 93918 21488, 91580 80444.

LEASE/ RENT

GENERAL

G+1, 1600 Sft, Commercial Space, Highway Facing, Available For Rent/Lease, Suitable For Showrooms, at Ushodaya Colony, Near New Collectorate Office, Tiruchanur, Tirupati. Contact: 9246593399, 9490966593.

TO LET

HEALTH & CARE

PAEDIATRIC

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

LEASE

GENERAL

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే

80085 13290

రూ. 600 రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

చిత్తూరు

• చిత్తూరు • పూతలపట్టు • గంగాధరనెల్లూరు • నగరి

నేడు, రేపు విద్యుత్తు సరఫరా నిలిపివేత

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖ చిత్తూరు ఆపరేషన్ డివి జన్ పరిధి 220కేవీ ఉప-కేంద్రంలో మరమ్మతుల కారణంగా శని, ఆదివారాలు విద్యుత్తు సరఫరా నిలి పివేయనున్నామని ఈఈ మునిచంద్ర తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు చిత్తూరు నగర పరిధిలోని గిరింపేట సెక్షన్, మిట్టూరు సెక్షన్, సంతపేట సెక్షన్, ఐటీఐ పరిశ్రమ ప్రాంతాల్లో సరఫరా ఉండద న్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు యాదమరి మండలంలోని మోర్దానపల్లె, పెరియంబాడి, ముత్తరపల్లి పరిసర ప్రాంతాల్లో సర ఫరా నిలిపేయనున్నామని, వినియోగదారులు సహ కరించాలని ఆయన కోరారు.

గోపూజలో రష్యన్ దేశస్థులు

గంగాధరనెల్లూరు: అల్లియల్లమ్మ ఆలయ ఆవరణలో రష్యన్ దేశస్థుల బృందం శుక్రవారం జరిగిన గోపూజలో పాల్గొన్నారు. గోవు విశిష్టత, ఇక్కడ గోమాతకు ఇచ్చే ప్రాముఖ్యత, పూజా విధానం గురించి అర్చకులు ఆనంద్‌అయ్యంగార్ వివరంగా చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

న్యూస్‌టుడే, నగరి సమస్య: ఇందిరమ్మ కాలనీలో ఇటీవలి వర్షాలకు వీధిదీపాలు పూర్తిగా వెలగక రాత్రి వేళ పాముల బెడద అధికంగా ఉంది. **- బాబు, నగరి**

సమాధానం: పరిశీలించి వెంటనే దీపాలు వెలిగిస్తాం. అవసరమైన చోట కొత్తవి అమర్చుతాం.

- కె.వి.కృష్ణారెడ్డి, కమిషనర్

న్యూస్‌టుడే, బంగారుపాళ్యం: సమస్య: కాటప్పగారిపల్లెలోని నీటిట్యాంకు అమర్చిన పైపు పాడై తాగునీరు వృథా అవుతోంది. **-అనిల్‌కుమార్, గ్రామస్థుడు**

సమాధానం: పాడైన తాగునీటి పైపునకు మరమ్మతులు చేసి నీటి వృథా అరికడతాం. **- మహేష్, ఎంపీడీవో**

? ఐరాల పంచాయతీ వినాయకపురంలో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి వేళల్లో ఇబ్బందులు పడుతున్నాం. **- స్థానికుడు** ● రెండు రోజుల్లో దీపాలు ఏర్పాటు చేస్తాం. **- గిరిబాబు, కార్యదర్శి - న్యూస్‌టుడే, ఐరాల**

ప్రజా సమస్యల పరిష్కారమే అజెండా

నగరి.. ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే భానుప్రకాష్

నగరి, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. తెదేపా కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్‌లో ఆయన వినతులు స్వీకరించారు. నియోజకవర్గంలో ఇప్పటికే రూ.100 కోట్లకు పైగా పనులు జరిగాయన్నారు. తెదేపా పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్, కార్యదర్శి శ్రీనివాసన్, మండల అధ్యక్షుడు జవహర్‌రెడ్డి, కార్యదర్శి వేణు పాల్గొన్నారు. **పుత్తూరు:** ఎమ్మెల్యే భానుప్రకాష్.. గొల్లపల్లిలో మొదటి విడతగా 75 చేనేత కుటుంబాలకు నిత్యావసర సరకులు అందజేశారు. పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య, ఎంపీడీవో శ్రీదేవి, మండల తెదేపా అధ్యక్షుడు బాలాజీ, తడుకు సింగిల్‌విండో అధ్యక్షుడు కరుణ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు గజపతి, చిన్నబ్బ పాల్గొన్నారు.

ఇది నగరమే..!

● అభివృద్ధికి నోచుకోని వీధులు
● కరవైన మౌలిక సదుపాయాలు

సిద్దార్థ నగర్‌లో నివాసాల మధ్య మురుగునీటి నిల్వ

న్యూస్‌టుడే, చిత్తూరు నగరం: చిత్తూరు నగరంలోని పలు వీధుల్లో మౌలిక సదుపాయాల కొరత కారణంగా స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. పేరుకే నగరపాలక సంస్థగా ఉన్నా.. ఆయా వీధుల్లో కనీస వసతులు లేక స్థానికులు సతమతమవుతున్నారు.. ఫలితంగా శివారు ప్రాంతాలు సదుపాయాలు లేక గ్రామాలను తలపిస్తున్నాయి.

ప్రశాంత్‌నగర్ కాలనీ సమీప వైఎస్, ఇందిరమ్మ కాలనీలు సమస్యల సుడిలో చిక్కుకున్నాయి. పట్టణ ప్రాంత పేదలకు గతంలో ఇచ్చిన ఈ కాలనీ దశాబ్దం దాటినా అభివృద్ధికి నోచుకోలేదు. రహదారి వసతి లేక కంకర తేలిన మట్టిరోడ్లపైనే ప్రయాణం చేస్తున్నారు. వీధిదీపాల కోసం ఏర్పాటు చేసిన స్తంభాలు అలంకారప్రాయమే. అవి సక్రమంగా వెలగక ఇళ్ల చుట్టూ ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలతో రాత్రి వేళ పాములు, కీటకాల బెడదతో స్థానికులు సతమతమవుతున్నారు. కాలువలు నిర్మించక పోవడంతో నివాసాల ఎదుట చిన్నపాటి గుంతల్లో ఇళ్ల నుంచి విడిచిపెట్టే వ్యర్థ నీటిని నిల్వ చేసుకోవాల్సిన దుస్థితి. ఫలితంగా దోమల బెడద, దుర్వాసన భరించలేకపోతున్నట్లు స్థానికులు తెలిపారు. పారిశుద్ధ్యం లోపించి దోమకాటుతో పిల్లలు, వృద్ధులకు విష జ్వరాలు వస్తున్నాయని వాపోతున్నారు. శివారు ప్రాంతంలో ఉన్న ఈ కాలనీకి పారిశుద్ధ్య సిబ్బంది సక్రమంగా విధులకు రావట్లేదని, అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదని చెబుతున్నారు. మురుగుకాలువలు ఆగడాలు ఎక్కువయ్యాయి.. ఇటుగా రావాలంటేనే మహిళలు వెనుకంజ వేస్తున్నారన్నారు.

మట్టిరోడ్లే దిక్కు..

మురుకంబట్టులోని జీకే నగర్ ఇందిరమ్మ కాలనీలో కాలువలు, సీసీరోడ్లు ఇప్పటికీ నిర్మించలేదు. ఎగుడుదిగుడుగా ఉన్న మట్టిరోడ్లపైనే వాహనాల ప్రయాణం. వీధిదీపాలు ఉన్నా సక్రమంగా వెలగవు.

● డివిజన్లు: 14, 50, 16 ● జనాభా: దాదాపు 10వేలు
● ప్రధాన సమస్యలు: సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు

ఇళ్ల చుట్టూ పిచ్చిమొక్కలతో విషపురుగుల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు తెలిపారు. కాలువలు లేక ఇళ్లెదుటే చిన్నపాటి గుంతల్లో మురుగునీరు నిల్వ ఉంటోంది. కాలనీలో పారిశుద్ధ్యం లోపించి దోమలతో ఏటా వర్షాకాలంలో పిల్లలకు విష జ్వరాలు రావడం పరిపాటిగా మారిందని చెబుతున్నారు. ఇక్కడ వసతుల కల్పనలో అధికారులు విఫలమయ్యారని స్థానికులు పేర్కొన్నారు.

తగని దోమలు..

పీవీకేఎన్ డిగ్రీ కళాశాల సమీప సిద్దార్థ నగర్‌లో సదుపాయాలు కరవయ్యాయి. కాలువలు సక్రమంగా లేక మట్టి మురుగునీటి గుంతల్లో డ్రైనేజీ నీరు నిల్వ ఉంటోంది. దీంతో విపరీతమైన దోమల బెడదతో స్థానికులకు రాత్రి వేళ నిద్ర కరవైంది. మట్టి రహదారులే దిక్కయ్యాయి. నగరం నడిబొడ్డు ఉన్న కాలనీలో ఇలాంటి పరిస్థితి ఉండటం గమనార్హం.

పరిశీలించి వసతులు కల్పిస్తాం..

నగరంలోని శివారు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు లేని ప్రాంతాలు గుర్తించాం. కనీస వసతుల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం.

-వెంకట్రామిరెడ్డి, ఎంఈ, నగరపాలక సంస్థ

జెండా ఊపి ఆర్టీసీ బస్సు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జగన్మోహన్

సమస్యలు సత్వరం పరిష్కరించాలి

గుడిపాల, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలు పరిష్కరించడానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జగన్మోహన్ కోరారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్‌లో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. 42 వినతులు అందాయని ఎంపీడీవో శ్రీశైల తెలిపారు. అండర్-17 స్కూల్ గేమ్స్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో పతకం సాధించిన నరహరిపేట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని మహాలక్ష్మిని.. ఎమ్మెల్యే అభినందించి సత్కరించారు. ఆపై మండలంలోని ఆదవేరు, మండిక్కపల్లె గ్రామాల ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రారంభించారు. గట్రగుట్ట, వెంగమాంబాపురంలో పంచాయతీ భవనాలకు భూమి పూజ చేశారు. చిత్తూరు నగర మేయర్ అముద, మాజీ చైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజులు, సుబ్రహ్మణ్యం నాయుడు, దసరథన్, ప్రతాప్ నాయుడు, బాలాజీ, హేమాద్రి, హరిప్రసాద్, కూటమి నేతలు పాల్గొన్నారు.

విజేతలతో తమిళ జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం స్వప్న

ప్రతిభకు పట్టం

పుత్తూరు, న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా గేటుపుత్తూరు తమిళ, గేటుపుత్తూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 'మీకు ఇష్టమైన పండుగ' అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. 7,8,9,10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో కోకిల, కోమతి, ఖతీజా, తేజశ్రీ, చార్మి, తమిళరసి విజేతలుగా నిలిచారు. వీరికి హెచ్‌ఎంలు స్వరూప, ప్రభాకర్‌రాజు బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు గోపీకృష్ణ, రమేష్, రేవతి, ప్రభావతి, రవిచంద్రారెడ్డి, వెంకటేశ్వరరావు, వెంకటరమణకుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న గేటుపుత్తూరు జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ప్రభాకర్‌రాజు

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

లోకేష్

భరత్

నిండ్ర, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ హైస్కూల్ ప్లస్ పదో తరగతి విద్యార్థులు లోకేష్, భరత్ శుక్రవారం తిరుపతి తారకరామ స్టేడియంలో జరిగిన ఉమ్మడి చిత్తూరు జిల్లా స్థాయి క్రీడల్లో 1500 మీటర్లు, 100 మీటర్ల పరుగు పందెంలో ప్రత్యేక ప్రతిభ కనబరిచారు. హెచ్‌ఎం శ్రీనివాసులు, పీఈటీ జ్ఞానకుమార్ అభినందించారు.

అండర్-17 జూడోలో ప్రతిభ

విద్యార్థులతో హెచ్‌ఎం కరుణా నవనీతం

వడమాలపేట, న్యూస్‌టుడే: ఉమ్మడి చిత్తూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల అండర్-17 జూడో జట్టు ఎంపిక చేశారు. ఈ జట్టులో పీఎంశ్రీ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థినులు వెన్నెల(పదో తరగతి), గీతిక(9వ తరగతి) 40 కిలోల విభాగంలో, దీపు(పదో తరగతి) 63 కిలోల విభాగం, 70కిలోల విభాగంలో మొదటి స్థానంలో నిలిచారు. వీరిని హెచ్‌ఎం కరుణా నవనీతం, పీడీ చంద్రశేఖర్‌రాజు అభినందించారు.

విద్యార్థులు సేవాభావం అలవర్చుకోవాలి

పుత్తూరు: స్కౌట్స్ అండ్ గైడ్స్ ర్యాలీలో పాల్గొన్న సీఐ శేఖర్‌రెడ్డి

పుత్తూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు సేవాభావాన్ని అలవర్చుకోవాలని సీఐ శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. పుత్తూరులో స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫౌండేషన్ డే సందర్భంగా పట్టణ వీధుల్లో నిర్వహించిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. గైడ్ కెప్టెన్ రెడ్డిరాణి, జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ వెంకటేశ్వర్లు, స్కౌట్ మాస్టర్ అశోక్‌కుమార్, రేంజర్ లీడర్స్ శైలజ, యువశ్రీ, దివ్యశ్రీ, స్కౌట్స్ అండ్ గైడ్స్ పాల్గొన్నారు. **నిండ్ర:** స్థానిక జడ్పీ హైస్కూల్ ప్లస్‌లో స్కౌట్స్ అండ్ గైడ్స్‌ను ప్రారంభించామని, విద్యార్థులు చిన్ననాటి నుంచే సేవాభావం అలవరచుకోవాలని హెచ్‌ఎం శ్రీనివాసులు కోరారు. తిరుపతి జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఇక్కడ ఈ యూనిట్ ప్రారంభించామని, విద్యార్థుల్లో సేవాతత్పరత, నిజాయతీ అలవడతాయని చెప్పారు. స్కౌట్ మాస్టర్ అశోక్, హెడ్ సునీత పాల్గొన్నారు.

చేతన్‌కుమార్‌రెడ్డికి జ్ఞాపిక అందజేస్తున్న సూపరింటెండెంట్ వాసు

నిత్యాన్నదాన పథకానికి విరాళం

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీ వరసిద్ధి వినాయకస్వామి నిత్యాన్నదాన పథకానికి కడప జిల్లా జమ్మలమడుగుకు చెందిన చేతన్‌కుమార్‌రెడ్డి ఆన్‌లైన్ ద్వారా రూ.లక్ష మొత్తాన్ని విరాళంగా శుక్రవారం అందజేశారు. దాత, కుటుంబ సభ్యులకు స్వామివారి దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలను సూపరింటెండెంట్ వాసు, ఇన్‌స్పెక్టర్ బాలాజీనాయుడు అందజేశారు. పండితులు వేదాశీర్వచనం చేశారు.

అవగాహనతో క్యాన్సర్ నివారణ సాధ్యం

నగరి, న్యూస్‌టుడే: అవగాహనతో క్యాన్సర్‌ను ముందుగా గుర్తించి నివారించడం సాధ్యమని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆర్‌ఎంవో మంజుల పేర్కొన్నారు. మెప్మా కార్యాలయంలో నియోజకవర్గ కాపు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం నిర్వహించారు. 40మంది మహిళా పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. నిపుణులు మహేష్, కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి నియోజకవర్గ కాపు సంఘం అధ్యక్షుడు ఎం.వి.బాబు, పట్టణ తెదేపా అధ్యక్షుడు గుణశేఖర్, మెప్మా సీఎంపీవో ప్రసాద్, సంఘ సభ్యులు శేఖర్, వేలు, అయ్యప్పన్, మణి, డాక్టర్ భక్తవత్సలరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పురుషోత్తం, మహిళలు పాల్గొన్నారు. **బంగారుపాళ్యం..** ఏపీవీవీపీ ఆస్పత్రి వైద్యాధికారిణి శిరీష ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. **తవణంపల్లెలో** మండల వైద్యాధికారిణి ప్రియాంక, ఆరోగ్య కార్యకర్త సుబ్రహ్మణ్యంరెడ్డి, **నిండ్రలో** పీహెచ్‌సీ వైద్యాధికారులు ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారులు వినీషా, హెల్త్ ఎడ్యుకేటర్ గోపి పాల్గొన్నారు. **పెనుమూరులో సీహెచ్‌సీ వైద్యాధికారి** శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. **చిత్తూరు (వైద్యవిభాగం):** ప్రజలు క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలని సత్యనారాయణపురం అర్బన్ ఆరోగ్య కేంద్రం వైద్యులు దయాసాగర్ తెలిపారు. సత్యనారాయణపురంలోని యూపీహెచ్‌సీలో అవగాహన దినోత్సవం జరిగింది.

నగరి.. అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఆర్‌ఎంవో మంజుల, పక్కన కమిషనర్, వైద్యులు

ఐక్యత ఘనత వందేమాతరం గేయానిదే

పుత్తూరు, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలందరినీ ఏకం చేసిన ఘనత వందేమాతరం గేయానికి దక్కిందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చంద్రమౌళి పేర్కొన్నారు. కళాశాలలో శుక్రవారం వందేమాతరం గేయాన్ని అధ్యాపకులు, విద్యార్థులు సామూహికంగా ఆలపించారు. వైస్ ప్రిన్సిపల్ మన్యం నరసింహులు, ఎన్‌సీసీ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, అధ్యాపకులు హరిబాబు, వాణిశ్రీ, సుజన, నరసింహులు, శాంసన్‌రాజు, వాసవి పాల్గొన్నారు. **పూతలపట్టు** ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నాగరాజు, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, సిబ్బంది గేయాలాపన చేశారు. **యాదమరి:** డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి విజయలక్ష్మి విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండలంలోని పోలింగ్ కేంద్రాలు పరిశీలించారు. **బంగారుపాళ్యం:** డీవైఈవో ఇందిర.. ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించారు. **తవణంపల్లె:** పురవీధుల్లో గీతాన్ని ఆలపించారు. **చిత్తూరు(జిల్లా పంచాయతీ):** వందేమాతర గీతం భారతీయులకు గర్వకారణమని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్రకుమార్ పేర్కొన్నారు. తెదేపా కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. పార్టీ నాయకులు మోహన్‌రాజ్, మేషక్, ఉదయ్, సురేష్, పలువురు తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

యాదమరి: ర్యాలీలో డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, అధికారులు

డాక్యుమెంట్స్ దారపోయినది

నగరి మండలం, గుండ్రాజుకుప్పం గ్రామ వాస్తవ్యులు ఎం.ధర్మరాజ్ కుమారుడు ఎం.ముత్తు కరుప్పన్ అను నా పొలం మరియు బిల్డింగ్ డాక్యుమెంట్ దారపోయినది. సర్వే నెం: 88/9A, డాక్యుమెంట్స్ నెం: 1716/2017, 1711/2021 సంబంధించి తేది: 3/10/2025న పన్నూరు సబ్ స్టేషన్ నుండి గాండ్లకండ్రిగ చెక్‌పోస్ట్ మధ్యలో మోటార్ సైకిల్‌పై వెళ్ళుతుండగా దారపోయినవి. ఆచూకీ తెలిపినవారికి నగదు పారితోషికం ఇవ్వబడును.

✆: 8870360370

ఇక్కడో రోడ్డుంది.. తెలుసా..!

వెంగళరాజుకుప్పం పంచాయతీ వీర్లగుడి గుట్టపై, అటవీ ప్రాంతాలపై ఇటీవలి వర్షాలకు.. ఆ నీరు బయటకు వెళ్లేందుకు ఎలాంటి వీలులేక కోతకు గురై వీర్లగుడి గ్రామానికి చేరుకునే రహదారిపై నిలిచింది. ఎక్కడికక్కడ నీరు నిలవడంతో చిత్తూరు-బలిజకండ్రిగ ప్రధాన రోడ్డు నుంచి వీర్లగుడి గ్రామానికి రాకపోకలు స్తంభించాయి. పాఠశాల విద్యార్థులు ఇళ్లకు చేరుకోవడం కష్టతరమైంది. గ్రామస్థులు వారిని ఇతర మార్గాల నుంచి గమ్యస్థానానికి తరలిస్తున్నారు. గ్రామానికి చెందిన పలువురు రైతులు పురుషోత్తం, నరసమ్మల పొలాల్లో పూర్తిగా వర్షపు నీరు నిలిచి నష్టం వాటిల్లింది. **-న్యూస్‌టుడే, పాలసముద్రం**

చెరువు కట్టలకు మరమ్మతులు

నిండ్ర, న్యూస్‌టుడే: నిండ్ర పెద్ద చెరువు, మిట్టకండ్రిగ గ్రామానికి చెందిన సోమేశ్వరం చెరువు, అత్తూరు, ఎలకాటూరు(తిప్పాపురం), కావనూరు, పాదిరి గ్రామాలకు చెందిన చెరువు కట్టల్లో దెబ్బతిన్న ప్రదేశాలను గుర్తించి ఇసుక బ్యాగులు నింపి సరిచేశారు. ఇంకెక్కడైనా చెరువుల్లో కట్టలు ప్రమాదం జరిగేలా ఉంటే రైతులు తమ దృష్టికి తీసుకొస్తే క్షేత్రస్థాయిలో పరిశీలించి సరిచేస్తామని జలవనరుల శాఖ ఏఈ లోకేష్ తెలిపారు. నిండ్ర పెద్ద చెరువు తూము వద్ద జరిగిన మరమ్మతులను ఆయన పరిశీలించారు.

ప్రమాదాన్ని తప్పించిన అధికారులు

విజయపురం: కళియంబాకం పెద్ద చెరువు పూర్తిగా నిండటంతో నీటి మట్టం పెరిగి ప్రమాదానికి నిలయంగా మారింది. సహజ సిద్ధంగా వెళ్లాల్సిన నీళ్లు ఓ రైతు మొరవ కాలువలు పూడ్చివేయడంతో నిలిచాయి. జలవనరుల శాఖ ఏఈ ప్రతాప్, ఎస్సై మహేష్‌బాబు సహకారంతో శుక్రవారం పొక్లెయిన్‌తో పూడిక తొలగించి బయటకు వదిలి ప్రమాదాన్ని తప్పించారు.

వినతులు పరిశీలిస్తాం: ఆర్డీవో

నగరి, న్యూస్‌టుడే: పుత్తూరు-తిరుత్తణి మధ్య జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా ఇళ్లు, స్థలాలు కోల్పోనున్న వారితో శుక్రవారం ఆర్డీవో అనుపమ చర్చించారు. నెత్తంకండ్రిగ, ఓంశక్తి ఆలయం, దేశమ్మ ఆలయ మార్గం ఆర్చి ప్రాంతం సహా పలు అంశాలపై ఆమె వారితో చర్చించారు. ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలకు ఖర్చులు, ప్రైవేటు భూముల్లో ఆస్తులకు ఏవిధంగా నష్టపరిహారం చెల్లించాలనే అంశాలను సంబంధిత తహసీల్దార్లతో ఆమె విడివిడిగా సమీక్షించారు. స్థలాలు కోల్పోయేవారు తమ వినతులు ఆమెకు అందజేయగా పరిశీలిస్తామని వారికి హామీ ఇచ్చారు.

బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా గురప్ప.. పెనుమూరు: బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా మండలంలోని కావూరివారిపల్లె దళితవాడకు చెందిన విశ్రాంత న్యాయమూర్తి పి.గురప్పను నియమిస్తూ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి ఆదేశాల మేరకు.. రాష్ట్ర అధ్యక్షుడు బందెల గౌతంకుమార్ ప్రకటించారు. పార్టీ అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానని గురప్ప పేర్కొన్నారు.

అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు.. గంగాధరనెల్లూరు: ప్రజాసమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజాప్రతినిధులు అధికారులను నిలదీశారు. శుక్రవారం ఎంపీడీవో సమావేశ మందిరంలో ఎంపీపీ అనిత అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీ సభ్యురాలు భారతి, సర్పంచులు పార్థసారథిరెడ్డి, ఏకాంబరం రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంపై తహసీల్దారు శ్రీనివాసులను ప్రశ్నించారు. బొమ్మవారిపల్లె మార్గాన్ని బాగుచేయాలని సర్పంచి నీలావతి కోరారు. యూరియా కొరత తీర్చాలని, వెజ్జుపల్లె పాఠశాల భవనాన్ని బాగుచేయాలని సర్పంచి హరిప్రసాద్‌రెడ్డి కోరారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ .. బంగారుపాళ్యం: ఓటరు నమోదు పరిశీలనాధికారిణి విజయలక్ష్మి శుక్రవారం గుండ్లకట్టమంచి, తంబుగానిపల్లె, బొమ్మాయిపల్లె, బంగారుపాళ్యం, ఊటువంక గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ.. యాదమరి: నెయిల్ ఫెయిత్ ల్యాంబ్ సహకారంతో షేర్ జీసస్‌వర్డ్ ఫౌండర్ జోసెఫ్ శుక్రవారం డీకేచెరువు ఉన్నత పాఠశాలలో 9 మంది విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. హెచ్‌ఎం మజీద్‌సాహెబ్, ఉపాధ్యాయులు మహేష్, జగన్నాథరావు, గిరిబాబు, మణి, దేవానంద్, మురళి, చాముండేశ్వరి, మురాద్‌షా పాల్గొన్నారు.

పార్టీ శ్రేయస్సుకు ఎనలేని కృషి

కార్వేటినగరం, న్యూస్‌టుడే: సింగిల్ విండో అధ్యక్షుడిగా జనార్దన్‌రాజు శుక్రవారం ఎమ్మెల్యే థామస్ సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెదేపా ఆవిర్భావం నుంచి జనార్దన్‌రాజు పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని, తెదేపా మండల అధ్యక్షుడిగా, సర్పంచిగా, తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా, ఎంపీపీగా ఆయన పనిచేశారన్నారు. వైకాపా ఎన్ని ఇబ్బందులు సృష్టించినా తట్టుకుని పార్టీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేసిన ఆయన్ను.. మరిన్ని పదవులు వరించాలని కోరుకుంటున్నానన్నారు. జనార్దన్‌రాజు మాట్లాడుతూ మండలంలోని రైతులందరికీ చేయూతనందిస్తానన్నారు. కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు నాగేశ్వరరాజు, తెదేపా మండల అధ్యక్షులు చెంగల్రాయులుయాదవ్, రుద్రప్పనాయుడు, జయశంకర్‌నాయుడు, ఇందిరమ్మ, మురళీమోహన్, తెదేపా జిల్లా నాయకులు మురళీకృష్ణ, విజయ్‌కుమార్, రవియాదవ్, రవికుమార్, రాజా పాల్గొన్నారు. ● అన్నూరు వద్ద 200 ఎకరాల్లో టూల్స్ తయారీ పరిశ్రమ ఏర్పాటు చేయనున్నట్లు కార్వేటినగరంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే థామస్ పేర్కొన్నారు. తహసీల్దారు నాగరాజు, ఎంపీడీవో చంద్రమౌళి పాల్గొన్నారు. ● **గంగాధరనెల్లూరు:** అర్హులైన ప్రతి ఒక్కరికీ దశల వారీగా పక్కాఇళ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే థామస్ అన్నారు. బుక్కాపట్నం మాజీ సర్పంచి, దివంగత నేత కోదండరెడ్డి ఇంట్లో జరిగిన ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.

ఎమ్మెల్యే థామస్ సమక్షంలో బాధ్యతలు స్వీకరిస్తున్న జనార్దన్‌రాజు

(c) eenadu

పలమనేరు

•పలమనేరు • కుప్పం •పుంగనూరు

శంకుస్థాపన వీక్షణకు ఏర్పాట్లు

శాంతిపురం, న్యూస్‌టుడే: కుప్పం నియోజకవర్గంలో ఏడు పరిశ్రమల స్థాపనకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేయనున్నారు. కార్యక్రమాన్ని ప్రజలు వీక్షించే విధంగా ఎల్‌ఈడీ తెరలు ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీవో పి.ఆర్.కుమార్ తెలిపారు.

మన ఆరోగ్యం మన చేతుల్లో

గుండ్లసాగరం(గుడుపల్లె),న్యూస్‌టుడే: మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని ప్రతి ఒక్కరూ గుర్తించి స్వచ్ఛ గుడుపల్లె కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని ఎంపీడీవో రాధాక్రిష్ణ అన్నారు. శుక్రవారం రాత్రి గుండ్లసాగరంలో స్థానిక సర్పంచి నాగరాజు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.

ఆలయ జీర్ణోద్ధారణ పనులకు భూమిపూజ

భూమిపూజలో కంచర్ల శ్రీకాంత్, మునిరత్నం

గుడుపల్లె, న్యూస్‌టుడే: గుడివంకలో శ్రీపార్వతీ సమేత గంగాదేశ్వరస్వామి, శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయాల జీర్ణోద్ధారణ పనులకు శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. దేవాదాయ శాఖ నిధుల కింద సుబ్రహ్మణ్యస్వామి ఆలయ అభివృద్ధికి రూ.4.87 కోట్లు, గంగాదేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రూ.1.87 కోట్లు నిధులు మంజూరైన విషయం విదితమే. భూమిపూజలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం, ఉడా ఛైర్మన్ సురేష్‌బాబు, తితిదే పాలకవర్గ సభ్యుడు శాంతారాం, రెస్కో ఛైర్మన్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

రక్త నిధి కేంద్రం ప్రారంభం..

కుప్పం పట్టణం: కుప్పం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో శుక్రవారం రక్తనిధి కేంద్రాన్ని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం ప్రారంభించారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి

శాంతిపురం, న్యూస్‌టుడే: తెదేపా శ్రేణులు సమన్వయంతో సాగుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఎంకేపురం, దండికుప్పం, మఠం, సొన్నేగానిపల్లె పంచాయతీల్లో నిర్వహించిన సమావేశాల్లో వారు ప్రసంగించారు. పార్టీ పటిష్టతలో నాయకులు, కార్యకర్తల మధ్య పరస్పర సమన్వయం ముఖ్యమన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉదయ్‌కుమార్, మంజునాథ్ గౌడు, మాజీ అధ్యక్షులు జనార్దన్‌రెడ్డి, విశ్వనాథనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: పేదవారి సొంతింటి కలను నెరవేర్చడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. స్థానిక పురపాలిక కార్యాలయంలో శుక్రవారం సొంత స్థలాల్లో ఇళ్లు కట్టుకునేందుకు ఎంపికైన 509 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం, పీఎంకే ఉడా ఛైర్మన్ సురేష్‌బాబు, పుర ఛైర్మన్ సెల్వరాజ్, ఏఎంసీ ఛైర్మన్ బీఎం రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా చెరువులు.. 42 గండ్లు

✦ బాగుచేయని అధికారులు
✦ ఆందోళనలో ఆయకట్టు రైతులు

పలమనేరు, న్యూస్‌టుడే: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పెద్దఎత్తున చెరువులు దెబ్బతిన్నాయి. కట్టలు కోతకు గురి కావడంతో వర్షపు నీరు వృథాతో పాటు పంటలను ముంచెత్తింది. పలమనేరు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో కూడా చెరువులకు గండ్లు పడ్డాయి. కొన్ని చెరువులకు అప్పటికప్పుడు మరమ్మతులు చేసినా.. మరికొన్ని చెరువులను ఏమాత్రం పట్టించుకోలేదు.

మండలాల వారిగా..	
పలమనేరు 105	గంగవరం 176
బైరెడ్డిపల్లె 175	పెద్దపంజాణి 182
దెబ్బతిన్నవి	
పలమనేరు 5	గంగవరం 16
బైరెడ్డిపల్లె 5	పెద్దపంజాణి 16



అమ్మరాజుపల్లె చెరువు కట్టకు ఇసుక బస్తాలతో మరమ్మతులు

బలహీనపడ్డ కట్టలు

ఇటీవల కురిసిన వర్షాలకు ఎక్కువ సంఖ్యలో చెరువు కట్టలు బలహీనపడ్డాయి. దానికి తోడు నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కొన్నిచోట్ల గండ్లు పడ్డాయి. దీంతో చెరువులో నీరు వృథా అవుతోంది. నీరు రోడ్లపై చేరడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. దీంతో పలు గ్రామాలకు దారి లేకుండా పోయే పరిస్థితి ఏర్పడింది. ఇరిగేషన్ అధికారులు అప్రమత్తమై తాత్కాలిక పనులు చేపట్టినా.. శాశ్వత పరిష్కారం చూపాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపాం

దెబ్బతిన్న చెరువుల మరమ్మతుకు రూ.1.20 కోట్లతో అంచనాలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాం. ఇంకా కొన్ని చోట్ల మరమ్మతులు కొనసాగుతున్నాయి. త్వరితగతిన చెరువు కట్టల బాగు చేసేందుకు కృషి చేస్తాం.

- చొక్కానాయక్, డీఈ, ఇరిగేషన్‌శాఖ, పలమనేరు

మరమ్మతులు చేస్తున్నవి..

అమ్మరాజుపల్లె, చిన్నారికుంట, కంగానంబండ, నిడిగుంట, పెనుగొలకల, చిట్టంవారిపల్లె చెరువులు(పెద్దపంజాణి)

చెన్నారెడ్డిచెరువు, పెంటచెరువు, బొమ్మిదొడ్డి కన్నికలచెరువు, పెద్ద చెరువు(పలమనేరు)

జీఆర్‌కొత్తపల్లె, ఏదూరు, పత్తికొండ చెరువులు(గంగవరం)

బైరెడ్డిపల్లె పెద్దచెరువు, తొరిడి, కామినాయనిపల్లె, కడతట్లపల్లె చెరువులు(బైరెడ్డిపల్లె)

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

కార్తిక్

చౌడేపల్లె, న్యూస్‌టుడే: చౌడేపల్లె మండలం కాటిపేరి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి కార్తిక్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని ప్రధానోపాధ్యాయుడు అశ్వర్థనారాయణరావు శుక్రవారం తెలిపారు. శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి ట్రిపుల్ జంప్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు.

అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక.. సదుం, న్యూస్‌టుడే: సదుం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి మహేంద్రనాయుడు తిరుపతి తారకరామ స్టేడియంలో జరిగిన 17వ అథ్లెటిక్స్ 100 మీటర్ల పరుగు పందెం, షాట్‌పుట్‌లో ప్రథమ స్థానం, లాంగ్ జంప్‌లో ద్వితీయ స్థానం సాధించాడు. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు ప్రధానోపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం తెలిపారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

బహుమతులు అందుకుంటున్న విద్యార్థినులు

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: మైసూరులో జరిగిన జాతీయ కరాటే పోటీల్లో కుప్పానికి చెందిన కరాటే విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు మాస్టర్లు నంద, సింగారవేలు, ప్రతాప్ శుక్రవారం తెలిపారు. మొదటి బహుమతిని దీప్తి, జానుశ్రీ, ద్వితీయ బహుమతి మిత్రిక, తృతీయ బహుమతి క్లారిక, రోషన్‌కట్ట పరిణయ సాధించినట్లు తెలిపారు.

నిరుద్యోగ నిర్మూలనే సీఎం ధ్యేయం

ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులతో వీసీ ఆచార్య దొరస్వామి, రిజిస్ట్రార్ కిరణ్‌కుమార్

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: కుప్పంలో నిరుద్యోగ సమస్యను నిర్మూలించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. కుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయంలో శుక్రవారం 1ఎం1బీ గ్రీన్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహించారు. 180 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు చెప్పారు. ఎంపికైన వారిని వీసీ ఆచార్య దొరస్వామి, రిజిస్ట్రార్ కిరణ్‌కుమార్ అభినందించారు. ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం, పీకేఎం ఉడా ఛైర్మన్ సురేష్‌బాబు, తితిదే బోర్డు సభ్యుడు శాంతారాం పాల్గొన్నారు.

ఈనాడు స్పందన — స్పందనకు వందనం

చెత్త తొలగింపు

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: కుప్పం జమిందారు పార్కులో చెత్తకుప్పలు పేరుకుపోవడంతో 'ఈనాడు'లో గురువారం 'పార్కులో అపరిశుభ్రత ఎందుకో' శీర్షికన వార్త ప్రచురితమైంది. స్పందించి కమిషనర్ శ్రీనివాసరావు పారిశుద్ధ్య సిబ్బంది చేత చెత్త తొలగించారు.

సమస్య తీర్చారు

కుప్పం పట్టణం: కుప్పం పట్టణం ప్రధాన రహదారిలో దుకాణదారులు రోడ్డును ఆక్రమించడంతో రాకపోకలకు సమస్యగా మారిందని స్థానికులు 'ఈనాడు'కు తెలిపారు. 'మేమున్నాం.. మీకు తోడుగా..'లో వార్తా రావడంతో కమిషనర్ శ్రీనివాసరావు ఆక్రమణలను తొలగించారు.

వినాయకనగర్‌లో పారిశుద్ధ్య పనులు

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని వినాయకనగర్‌లో మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టారు. కాలువల్లో పేరుకుపోయిన మురుగును తొలగించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: కిట్టన్నమిషన్ వీధిలో రోడ్డు పక్కన పిచ్చి మొక్కలు పెరిగాయి. - **సుప్రియ**

సమాధానం: సిబ్బందిని పంపి కాలువలు శుభ్రం చేయిస్తాం. - **ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్**

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సమస్య: పుంగనూరు-మదనపల్లె మార్గంలోని బాలాజీ నగర్ సమీపంలోని ప్రధాన రహదారిపై వీధిలైట్లు వెలుగుతూనే ఉన్నాయి.

- **శ్రీనివాసులు, బాలాజీనగర్**

సమాధానం: పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం.

- **వరలక్ష్మి, కార్యదర్శి**

ఆలయ కమిటీ డైరెక్టర్‌కు సత్కారం

పలమనేరు: పట్టణంలోని శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ కమిటీ డైరెక్టర్‌గా నియమితులైన వీరప్పను ప్రజలు శుక్రవారం సత్కరించారు. గాంధీనగర్‌కు చెందిన వీరప్పను ఆలయ కమిటీ డైరెక్టర్‌గా ప్రభుత్వం నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

కూటమితోనే రైతుల అభ్యున్నతి

రామకుప్పం: కూటమితోనే రైతుల అభ్యున్నతి సాధ్యమని నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు చలపతి పేర్కొన్నారు. శుక్రవారం తెదేపా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

భక్తిశ్రద్ధలతో ఆలయ కుంభాభిషేకం

శాంతిపురం: బోయనపల్లెలో నిర్మించిన చౌడేశ్వరీదేవి ఆలయంలో మహా కుంభాభిషేక పూజలను శుక్రవారం నిర్వహించారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అమ్మవారిని దర్శించుకున్నారు.

సత్కారం పొందిన ఉపాధ్యాయులతో ప్రధానోపాధ్యాయుడు నందగోపాల్‌రెడ్డి

ఉపాధ్యాయులకు ఘన సత్కారం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మూలతిమ్మేపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయుడు నందగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ఎస్.కె.సుల్తాన్, మునీశ్వరి, పార్వతి, మనోహర్, శ్రీవాణి సేవలను అభినందించారు. పాఠశాల కమిటీ ఛైర్మన్ రవికుమార్, సీఆర్పీ వెంకటరమణ పాల్గొన్నారు.

చట్టాలతో సంపూర్ణ రక్షణ

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: బాలికలు, మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నాయని.. చట్టాలతో సంపూర్ణ రక్షణ సాధించవచ్చని జూనియర్ సివిల్ జడ్జి వరుణ్‌తేజ్ అన్నారు. స్థానిక కేజీబీవీ గురుకుల పాఠశాలలో శుక్రవారం న్యాయసేవా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కుప్పం పారా లీగల్ వాలంటీర్లు మహేష్, సెల్వం, కోర్టు సిబ్బంది రాజా, హరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న జడ్జి వరుణ్ తేజ్

పేదరికం లేని సమాజమే లక్ష్యం

రామకుప్పం, న్యూస్‌టుడే: పేదరికం లేని సమాజమే లక్ష్యంగా ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రభుత్వం పీ4 కార్యక్రమం చేపడుతోందని అప్కాస్ వీడీ వినాయకరెడ్డి, తెదేపా మండల అధ్యక్షుడు వెంకటరమణ, మాజీ అధ్యక్షుడు ఆనందరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో మెగా ఇంజినీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రతినిధులు పీ4పై అవగాహన కల్పించారు. సీఎస్ఆర్ కార్యక్రమం కో-ఆర్డినేటర్ జిలానీ, పీ4 కో-ఆర్డినేటర్ ధనుంజయ్‌రెడ్డి, సీఆర్పీలు పాల్గొన్నారు.

తగాదాలతో వెనుకబాటు

బిజ్జగానిపల్లె,(గుడుపల్లె),న్యూస్‌టుడే: తగాదాలు, కక్షలు ఉన్న పల్లెలు అభివృద్ధిలో వెనుకబాటు ఉంటుందని.. ప్రశాంతమైన పల్లెల్లో అభివృద్ధి సాగుతుందని ఎస్సై శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి బిజ్జగానిపల్లెలో పల్లెనిద్ర నిర్వహించారు.

రోడ్లపై నీళ్లు.. రాకపోకలకు కన్నీళ్లు

రాంపల్లె సమీపంలోని లక్ష్మీనగర్‌లో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లపై నీరు చేరడంతో కాలనీవాసులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. వర్షపు నీటిని మళ్లించి రహదారుల్లో నిల్వ ఉండకుండా చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు. పరిశీలించి చర్యలు చేపడుతామని కార్యదర్శి వరలక్ష్మి తెలిపారు.

- న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణ

శుద్ధజలం.. అందని వైనం

సోమలలోని శివాలయం ఎదురుగా ఉన్న శుద్ధజల కేంద్రంలో యంత్రాలు మరమ్మతుకు గురి కావడంతో నీరు అందడం లేదు. పది రోజులకు పైగా నీరు రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ అధికారులు చొరవ తీసుకొని శుద్ధజలం అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఈవోపీఆర్డీ లక్ష్మీదేవిని వివరణ కోరగా.. సమస్య పరిశీలించి పరిష్కరిస్తామన్నారు.

- న్యూస్‌టుడే, సోమల

కాలువెక్కడో చూడండి

పురపాలక పరిధిలోని చంగళాపురం రోడ్డులో మురుగు కాలువలు పిచ్చిమొక్కలతో నిండిపోయాయి. కాలువల్లో మురుగు సక్రమంగా పారకపోగా దోమలకు, విషపురుగులకు నిలయంగా తయారయ్యాయి. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలతో కాలువను శుభ్రం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, పుంగనూరు

చెత్తకుప్పలు తొలగేనా..?

పురపాలక పరిధిలోని గోకుల్‌వీధిలో చెత్తకుప్పలు పేరుకుపోయాయి. నివాసాల మధ్య చెత్త డంపింగ్ చేయడంతో వచ్చే దుర్వాసనతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ డంపర్ ఏర్పాటు చేయకుండా ఇంటింటా చెత్త సేకరణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పుంగనూరు

తొట్టె ఇలా.. పశువుల దాహార్తి తీరేదెలా..?

శాంతిపురం మండలం 64-పెద్దూరు పంచాయతీ సోలిశెట్టిపల్లెలో పశువుల తాగునీటి తొట్టె అలంకారప్రాయంగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామీణ ఉపాధి నిధులతో తొట్టెల నిర్మాణం చేపట్టారు. ఒక్కో తొట్టెకు రూ.32 వేల అంచనాలతో నిధులను ఖర్చు చేశారు. వాటిలో నీటి వసతి విస్మరించారు. ఉపాధిహామీ, పంచాయతీ సిబ్బంది మధ్య సమన్వయ లోపం కారణంగా చాలా చోట్ల తొట్టెలు వినియోగానికి నోచుకోలేని పరిస్థితి. అధికారులు వెంటనే స్పందించి నీటి వసతిని కల్పించాల్సిందిగా పాడి రైతులు

ప్రాథమిక దశలో గుర్తిస్తే క్యాన్సర్ నిర్మూలన

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తించి సరైన చికిత్స తీసుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తీర్థం, బైరెడ్డిపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారులు అరుణ్‌కుమార్, విజయ్‌చందర్ అన్నారు. తీర్థం గ్రామ వీధుల్లో వైద్యాధికారులు, సిబ్బంది, పాఠశాల విద్యార్థులు శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఈలు కాంతమ్మ, సావిత్రి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. **గంగవరం:** జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆధ్వర్యంలో విద్యార్థులు వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ లహరి, విద్యార్థులు పాల్గొన్నారు. **పలమనేరు:** కాకతోపు యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

వందేమాతర గీతాన్ని ఆలపిస్తున్న సీఐ సుబ్బరాయుడు

ఉద్యమ స్ఫూర్తి రగిలించింది

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య ఉద్యమంలో 'వందేమాతర గీతం' భారతీయ పౌరుల్లో ఉద్యమ స్ఫూర్తి రగిలించిందని సీఐ సుబ్బరాయుడు తెలిపారు. శుక్రవారం స్థానిక బసవరాజ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఎంఈవో నటరాజరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ లోక్‌అదాలత్ నిర్వహణపై సమీక్ష

పుంగనూరు: స్థానిక న్యాయస్థానం ఆవరణలో డిసెంబరు 13న జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి అరీఫా తెలిపారు. శుక్రవారం కోర్టు ఆవరణలో న్యాయవాదులు, వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.

విద్యార్థులకు పుస్తకాల వితరణ

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: శతవర్ష వేడుకల్లో భాగంగా కుప్పంలోని సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో గట్టప్పనాయనపల్లి, బిరదనపల్లి, కుప్పం మున్సిపాలిటీ పరిధి చిన్నకురబలపల్లె ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. సేవా సమితి సభ్యులు నాగేంద్రకుమార్, హనుమంతరావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం

సమస్యలు తెలుసుకుంటున్న చల్లా బాబు

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు పుంగనూరు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక తెదేపా కార్యాలయం వద్ద ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. పులిచెర్లకు చెందిన రెడ్డిశేఖర్‌నాయుడు తనకు ప్రమాదంలో కాలు పోయిందని మూడు చక్రాల బండి మంజూరు చేయించాలని కోరారు. సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అప్పుల బాధ తాళలేక ఆత్మహత్యాయత్నం

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటన పట్టణంలోని ఎన్ఎస్ పేటలో శుక్రవారం చోటు చేసుకుంది. పట్టణానికి చెందిన హరిప్రసాద్ పాడి ఆవుల క్రయవిక్రయాలు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. పశువులు విక్రయించిన వారి నుంచి సుమారు రూ.10 లక్షలు రావాల్సి ఉండగా.. ఏళ్లు గడుస్తున్నా ఇవ్వకపోవడంతో చేసిన అప్పులు తీర్చలేక పురుగుల మందు తాగారు. గుర్తించిన కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు.

నిప్పంటించుకున్న వివాహిత

బైరెడ్డిపల్లె: మండలంలోని పాతపేటకు చెందిన లక్ష్మి ఈ నెల 4న పెట్రోలు పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌వో నాగరాజు తెలిపారు. తీవ్రంగా గాయపడిన ఈమె బెంగళూరులో ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. కుటుంబ కలహాలతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు పేర్కొన్నారు.

ఆస్తి వివాదంపై కేసు

క్రైం కార్నర్

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండల కేంద్రానికి చెందిన విజయభాస్కర్‌రెడ్డి, తిరుమలనాయనికుప్పం గ్రామానికి చెందిన చక్రపాణిరెడ్డి కుటుంబీకుల మధ్య నెలకొన్న ఆస్తి వివాదంపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌వో నాగరాజు తెలిపారు. ఈ నెల 3న విజయభాస్కర్‌రెడ్డి తిరుమలనాయనికుప్పంలోని పొలాల వద్దకు వెళ్లగా చక్రపాణిరెడ్డి కుటుంబీకులు అతనిపై దౌర్జన్యం చేసి గాయపరిచినట్లు చెప్పారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

ఎస్పీకి మహిళల ఫిర్యాదు

పలమనేరు, న్యూస్‌టుడే: బైరెడ్డిపల్లెకు చెందిన విజయభాస్కర్ అతని కుమారులు తమపై దౌర్జన్యం చేశారని అదే మండలం టీఎన్‌కుప్పం గ్రామానికి చెందిన రాధమ్మ, సుభద్రమ్మ, కమలమ్మ, విశాలాక్షి ఎస్పీకి శుక్రవారం ఫిర్యాదు చేశారు. తమ సొంత మామిడితోటలో విజయభాస్కర్‌రెడ్డి అక్రమంగా ట్రాక్టర్‌తో దున్నిస్తుంటే అడ్డుకున్నందుకు తమపై అసభ్యంగా ప్రవర్తించాడని పేర్కొన్నారు.

సరిహద్దుకు అటువైపు.. కర్ణాటక పరిధి నీలగిరిహళ్లి వద్ద గుంతలమయమైన రోడ్డు ❖ ఆంధ్రా-కర్ణాటక సరిహద్దుకు ఇటువైపు.. జేబీ కొత్తూరు వద్ద బీటీ రహదారి

శాంతిపురం, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో కుప్పం నియోజకవర్గంపై కక్ష సాధింపులో భాగంగా.. రహదారుల దుస్థితిని పట్టించుకోలేదు. కూటమి పాలనలో సీఎం చంద్రబాబు చొరవతో రోడ్లకు పూర్వ వైభవాన్ని తీసుకొస్తున్నారు. కర్ణాటక, తమిళనాడుకు వెళ్లే అంతరాష్ట్ర రహదారులతో పాటు గ్రామీణ రోడ్ల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. సరిహద్దులకు అవతల వైపున రోడ్లు గుంతలమయం కావడంతో వాహనదారులకు కష్టాలు తప్పడం లేదు. ఇటువైపు రహదారులకు సొబగులు దిద్దడంతో జనం హాయిగా ప్రయాణాలు సాగిస్తున్నారు.

రూ.2.85 కోట్లతో..

ఆంధ్రా పరిధిలో శాంతిపురం-కేజీఎఫ్ అంతరాష్ట్ర రహదారిని రూ.2.85 కోట్లతో ఇటీవల అభివృద్ధి చేశారు. ఇదే మార్గంలో.. మండల పరిధి జేబీ కొత్తూరు వద్ద బీటీ రహదారి అభివృద్ధికి నోచుకోగా.. సమీప కర్ణాటక పరిధిలోని నీలగిరిహళ్లి వద్ద గుంతలమయమైన రోడ్డు కనీస మరమ్మతులకు నోచుకోలేదు.

పీఈఎస్‌లో దొరస్వామి జయంతి

కుప్పం, న్యూస్‌టుడే: పీఈఎస్ వ్యవస్థాపక ఛైర్మన్ దివంగత ఎం.ఆర్.దొరస్వామి జయంతిని శుక్రవారం నిర్వహించారు. పీఈఎస్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్‌కే సుబ్రహ్మణ్య, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హెచ్.ఆర్.క్రిష్ణారావు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని.. రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.

పాఠశాలకు బీరువాల వితరణ

సదుం, న్యూస్‌టుడే: సదుం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు జీవీఎస్‌కే ప్రసాద్, కల్యాణ్‌రెడ్డి, వెంకటరమణ, ఆరేది వెంకటరమణ, కొన్నా వెంకటరమణ, వాసుదేవరెడ్డి, జమీల్, మునిశేఖర్‌రెడ్డి రూ.30వేలు విలువ చేసే రెండు బీరువాలను వితరణగా అందజేశారు.

బీరువాలను అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

ఆగని ఏనుగుల దాడులు

కల్లూరు, న్యూస్‌టుడే: పులిచెర్ల మండలంలో పంటలపై ఏనుగుల దాడులు కొనసాగుతున్నాయి. గురువారం రాత్రి దేవళంపేట పంచాయతీలో రైతులు సాగు చేసిన వరి, మామిడి తోటలపై 16 ఏనుగులు బీభత్సం సృష్టించాయి. దేవళంపేట సుధాకర్, ప్రభాకర వరి, మిట్టమీదరాచపల్లె కృష్ణారెడ్డి, దామోదర, మునిరాజ, రెడ్డప్పరెడ్డి మామిడి చెట్లు, పెనుబాల ఎస్సీ కాలనీ శ్రీరాములు, సిద్ధయ్య, బసవయ్య, భాస్కర, రమేష్ వరి, కుమ్మరపల్లె వెంకటాచలం మామిడి, దిగువ మూర్తివారిపల్లె విజయ్‌కుమార్‌కు చెందిన మామిడి చెట్లను నాశనం చేశాయి.

(c) eenadu

ఈనాడు
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ

వందేమాతర దీప్తి.. రగిలింది స్ఫూర్తి

అమలాపురంలో జాతీయజెండాతో విద్యార్థుల ప్రదర్శన

బంకించంద్ర ఛటర్జీ వందేమాతరం గేయ రచన చేసి 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం కోనసీమ జిల్లా వ్యాప్తంగా ఘనంగా వేడుకలు జరిగాయి. జిల్లా కేంద్రమైన అమలాపురం పట్టణంలోని సర్ సీవీ రామన్ పాఠశాలలో వినూత్న కార్యక్రమం చేపట్టారు. భారీ జాతీయజెండాను ప్రదర్శించి మానవహారం చేపట్టారు. పాఠశాల డైరెక్టర్ రవణం వేణుగోపాలరావు ఆధ్వర్యంలో 180 అడుగుల పొడవు గల జాతీయ జెండాతో 1200 మంది విద్యార్థులు ఈ కార్యక్రమం నిర్వహించారు. అలానే ముమ్మిడివరంలోని ఉషాకిరణ్ ఐటీఐ కళాశాల విద్యార్థులు 150 ఆకృతిలో ప్రదర్శన నిర్వహించి స్ఫూర్తి రగిలించారు.

ముమ్మిడివరంలో 150 ఆకారంలో ఐటీఐ విద్యార్థులు ఇలా..

- న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం, ముమ్మిడివరం

మొంథా నష్టం @ రూ.546 కోట్లు

జిల్లాలో క్షేత్రస్థాయి పరిశీలనతో నివేదిక సిద్ధం

ఈనాడు, అమలాపురం: జిల్లాలో నాలుగు రోజుల పాటు కుదిపేసిన మొంథా తుపాను అపార నష్టాన్ని మిగిల్చింది. 80 కి.మీ మేర వీచిన గాలులు, భారీ వర్షాలకు వరి, ఉద్యాన పంటలు, రోడ్లు, జలవనరుల శాఖ ఆస్తులు ధ్వంసమయ్యాయి. తుపాను విడిచిన మరుసటి రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన సమయానికి ప్రాథమికంగా రూ.250 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. ఆ తరువాత సమగ్రంగా పరిశీలించి దాదాపు రూ.546.58 కోట్ల వరకు నష్టంగా తేల్చారు. శనివారం అమలాపురంలోని కలెక్టరేట్‌లో ఇన్‌ఛార్జి మంత్రి అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి కమిటీ(డీఆర్‌సీ) సమావేశం జరగనుంది. శాఖలవారీ నష్టంపై సమీక్షించనున్నారు. త్వరలోనే కేంద్ర బృందం రానుండడంతో సమగ్ర నివేదిక సిద్ధం చేస్తున్నారు.

ఉద్యానం

జిల్లాలో 1437 హెక్టార్లలో అరటి, బొప్పాయి, కూరగాయలు, తమలపాకు తోటలు.. 1291 కొబ్బరి చెట్లు దెబ్బతిన్నాయి. 6558 మంది రైతులు నష్టపోగా పెట్టుబడి రాయితీ కింద రూ.5.17 కోట్లు ఇవ్వాలని ప్రతిపాదించారు.

వరి పంట

22 మండలాల పరిధిలో 62,687 మంది రైతుల వరి పంట 30 వేల హెక్టార్లలో దెబ్బతింది. రూ.73.82 కోట్లు పెట్టుబడి రాయితీగా చెల్లించాలని తేల్చారు.

గూడాలలో నేలకొరిగిన వరిచేను

శాఖలవారీ నష్టాలిలా (రూ.కోట్లలో)

ఆర్అండ్‌బీ	188.62
పంచాయతీరాజ్	157.59
జలవనరులు (హెడ్‌వర్క్స్)	42.87
గ్రామీణ నీటిసరఫరా	39.15
విద్యుత్తు	16.13
పశుసంవర్ధక	13.27
పురపాలక	11.7
డ్రెయినేజీ విభాగం	2.83

(ఇవికాక సాంఘిక సంక్షేమశాఖకు రూ.2.36 కోట్లు, ఇళ్లకు 2.21 కోట్లు, మత్స్య శాఖ 1.09 కోట్లు, బీసీ సంక్షేమం 16 లక్షలు, వైద్య ఆరోగ్యశాఖకు 12లక్షల నష్టం వాటిల్లింది)

పునరావాసం.. తక్షణ సాయం..

తుపానుతో 481 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి 12,568 కుటుంబాలకు వసతి, భోజన సదుపాయం కల్పించారు. కుటుంబానికి రూ.3 వేలు, ఒకరికి రూ.1,000 చొప్పున రూ.3.073 కోట్లు చెల్లించారు.

నిత్యావసరాల పంపిణీ ..

బాధిత కుటుంబాలకు 25 కిలోల బియ్యం, మత్స్యకార, చేనేత కుటుంబాలకు 50 కిలోల చొప్పున బియ్యం, నిత్యావసరాలు అందించారు. పునరావాసం పొందిన కుటుంబాలు 21,065 ఉండగా 5,779 చేనేత, 32,658 మత్స్యకార కుటుంబాలకు సరకులు అందాయి.

ఇంటికి ఇంపు.. చిలుకల గుంపు

ధాన్యం గింజలు తింటున్న రామచిలుకలు

తెల్లారితే చాలు చిలకల గుంపు ఆ ఇంటిపై వాలిపోతాయి. కిలకిలా రావాలతో కుటుంబ సభ్యులను నిద్రలేపుతాయి. ఆహారం పెట్టేవరకు అల్లరి చేస్తాయి. వందలాదిగా ఒకచోట చేరిపోతాయి. దీంతో ఆ ఇల్లు రామచిలుకలకు చిరునామాగా మారిపోయింది. తాళ్లరేవు మండలం కోరింగ పంచాయతీ చినబొడ్డు వెంకటాయపాలెం జగనన్న కాలనీకి చెందిన ఆటోడ్రైవర్ వాడ్రేవు బాలకృష్ణ, శ్రీలక్ష్మి దంపతుల ఇంటి సమీపంలోని చెట్లపై రామచిలుకలు కనిపించేవి. వాటికి ఆకర్షితులై మచ్చిక చేసుకోవాలని ఇంటి పిట్టగోడ మీద ధాన్యం గింజలు, జామకాయలు, యాపిల్ పండ్లు పెట్టడం ప్రారంభించారు. మొదట్లో ఒకటి.. తర్వాత పది.. ప్రస్తుతం 200 నుంచి 300 వరకు వస్తున్నాయి. ఉదయాన్నే కుటుంబ సభ్యులు అందించే ఆహారం కోసం చేరడంతో ఆ ప్రాంతమంతా కళకళలాడుతుంటుంది. కడుపునిండా ఆరగించి ఎగిరిపోతాయి. వీటికోసం రోజుకు 6 కేజీల ధాన్యం, ఇతర పండ్లు ఆహారంగా పెడుతున్నట్లు ఇంటి యాజమాని వాడ్రేవు బాలకృష్ణ తెలిపారు. **- న్యూస్‌టుడే, తాళ్లరేవు**

రామచిలుకలకు ఆహారం పెడుతున్న బాలకృష్ణ కుటుంబ సభ్యులు

ముడుపులిస్తే చాలు మాయ చేసేస్తారు!

జిల్లాలో అక్రమ రిజిస్ట్రేషన్లకు తెరపడేనా..

– న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అనధికారిక వ్యక్తులు దందాకు తెరలేపుతున్నారు. వీరికి సిబ్బంది లోపాయికారీగా సహకరిస్తున్నారు. లొసుగులు ఉన్న రిజిస్ట్రేషన్లకు సంబంధించిన క్రయ, విక్రయదారులను కొందరు దస్తావేజు లేఖర్లు అధికారుల వద్దకు పంపుతున్నారు. ముడుపులు ఇస్తే నిషేధిత జాబితాల్లో ఉన్న భూములనైనా దర్జాగా రిజిస్ట్రేషన్ చేసేస్తున్నారు. గత నాలుగు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఆయా కార్యాలయాల్లో అనిశా అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహిస్తుండటంతో అధికారులు, ప్రైవేటు వ్యక్తుల్లో గుబులు పట్టుకుంది. దళారీ వ్యవస్థ నిర్మూలనకు చర్యలు తీసుకుంటామని జిల్లా రిజిస్ట్రార్ నాగలింగేశ్వరరావు తెలిపారు.

మచ్చుకు కొన్ని సంఘటనలు

● అయినవిల్లి మండల పరిధి మడుపెల్లలో 2.14 ఎకరాల దేవాలయ భూమిని 2023లో తాళ్లరేవు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో వేరే వ్యక్తిపై రిజిస్ట్రేషన్ చేశారు. 22ఏ నిషేధిత జాబితాలో ఉన్నా పట్టించుకోలేదని అర్చకులు కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశారు. ● ముమ్మిడివరానికి చెందిన వాణిజ్య స్థలాన్ని కొంతమంది అక్రమ మార్గంలో రాజమహేంద్రవరం రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేశారు. యజమాని అధికారులకు ఫిర్యాదు చేశారు. ● సెప్టెంబరు 1న రూ.17 వేలు లంచం తీసుకుంటుండగా ఆలమూరు సబ్‌రిజిస్ట్రార్‌ను అనిశా అధికారులు అరెస్టు చేశారు.

జిల్లాలో ఇలా
సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు: 15
ప్రైవేటు లేఖర్లు: 250 మంది
నిత్యం జరిగే రిజిస్ట్రేషన్లు: 250-300

ఉమాపార్వతీశ్వర.. రక్షమాం

కార్తికమాసం సందర్భంగా గంగలకుర్రు అగ్రహారంలోని ఉమాపార్వతీ సమేత వీరేశ్వరస్వామికి శుక్రవారం చేపట్టిన అలంకరణ ఇది. కోనసీమ కొబ్బరికి దర్పణం పట్టేలా స్వామి వారి చెంత కొబ్బరి పువ్వు సమర్పణ ఆకట్టుకుంది.

-న్యూస్‌టుడే, అంబాజీపేట

బాలల.. సృజన భళా

ప్రాజెక్టులను పరిశీలిస్తున్న డీఈవో సలీంబాషా

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: చిట్టి బుర్రలకు గట్టి ఆలోచనలు వచ్చాయి. వాటికి కార్యరూపం ఇచ్చారు. ప్రజలకు మేలైన, సులువైన సేవలందించే కొత్తకొత్త ప్రాజెక్టులు రూపొందించారు. అమలాపురం జడ్పీ బాలుర హైస్కూల్‌లో జిల్లాస్థాయిలో వృత్తివిద్య నైపుణ్య పోటీలు శుక్రవారం నిర్వహించారు. వీటిని డీఈవో షేక్ సలీంబాషా ప్రారంభించారు. వివిధ విభాగాల్లో పోటీలు ఏర్పాటు చేశారు. జిల్లావ్యాప్తంగా 350 మంది విద్యార్థులు, 76 మంది వృత్తివిద్యా శిక్షకులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా డిప్యూటీ కలెక్టర్, సమగ్ర శిక్షా అధికారిణి మమ్మి హాజరయ్యారు. విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఉప విద్యాశాఖాధికారి జి.సూర్యప్రకాశరావు, జీసీడీవో భీమారావు, రంగారావు, సుబ్రహ్మణ్యం, హెచ్‌ఎం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డెల్టా వ్యవస్థ జల్లెడ

ఏరియల్ సర్వేకు రూ.13.42 కోట్లు

– న్యూస్‌టుడే, పి.గన్నవరం

ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాలకు గుండెకాయ వంటి గోదావరి డెల్టా వ్యవస్థపై సమగ్ర సర్వే(లైడార్) చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఎయిర్‌క్రాఫ్ట్ ద్వారా ఏరియల్ సర్వేకు రూ.13.42 కోట్లు మంజూరు చేసింది. ఇప్పటికే ఏజెన్సీ ఖరారుకాగా జలవనరుల శాఖ ఉన్నతాధికారులు ధవళేశ్వరంలో సమావేశమై చర్చించారు.

ఏం చేస్తారంటే..

● డెల్టాలో అక్విడక్టులు, లాకులు, అవుట్‌ఫాల్, ఆఫ్‌టేక్ స్లూయిస్‌లు, అండర్ టన్నెళ్లు, వేలాది కిలోమీటర్ల మేర ఉన్న ప్రధాన పంట కాలువలు, మురుగు కాలువలు దుర్భర స్థితికి చేరాయి. ఈ కాలువల ద్వారా ఖరీఫ్, రబీలో సుమారు పది లక్షల ఎకరాల్లో పంటలకు సాగునీరు, 1.20 కోట్ల మంది జనాభాకు తాగునీరు అందుతుంది. ● ప్రస్తుతం కాలువలు, గట్లు, కట్టడాలు, ఆక్రమణలపై లైడార్ సర్వే చేస్తారు. సమగ్ర చిత్రాలు, డయాగ్రమ్స్‌తో వివరాలను నిక్షిప్తం చేస్తారు. ● జలవనరుల శాఖ (ధవళేశ్వరం సర్కిల్) ఎస్‌ఈ కె.గోపీనాథ్ మాట్లాడుతూ 'లైడార్ సర్వేతో డెల్టా వ్యవస్థకు మేలు చేకూరుతుంది. ఎయిర్‌క్రాఫ్ట్‌తో చేయాల్సి ఉన్నందున సంబంధిత ఏజెన్సీ ఇండియన్ ఎయిర్‌లైన్స్ అనుమతి తీసుకోవాల్సి ఉంది. 6 నుంచి 9 నెలల వ్యవధిలో సర్వే పూర్తికానుంద'ని తెలిపారు.

రాజోలు మండలం ములికిపల్లి వద్ద అధ్వానంగా పంట కాలువ

కాలువలు	ఉమ్మడి తూర్పు	ఉమ్మడి పశ్చిమ	మొత్తం (కి.మీ.లలో)
పంటకాలువలు	431	357	788
చిన్నవి..	2,024	1,766	4,578
మురుగు కాలువలు	379	382	761
మధ్యతరహా..	363	451	814
చిన్నతరహా..	1,184	1,466	2,650

నేడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అచ్చెన్న రాక

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శనివారం జిల్లా పర్యటనకు రానున్నారు. ఉదయం 7.30 గంటలకు విజయవాడ జలవనరుల శాఖ అతిథి గృహం నుంచి బయలుదేరి రోడ్డు మార్గంలో అమలాపురం కలెక్టరేట్‌కు చేరుకుని జిల్లా సమీక్షా సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం భోజన విరామం అనంతరం 2 గంటలకు బయలుదేరి 3 గంటలకు రాయవరం మండలం కూర్మాపురం గ్రామం చేరుకుంటారు. ఇక్కడ సహకార సంఘ భవనం ప్రారంభిస్తారు. అక్కడి నుంచి 4 గంటలకు తిరిగి పయనమై విజయవాడ చేరుకుంటారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

విదేశాల్లో ఉపాధికి సహాయ కేంద్రాల బాసట

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: విదేశాల్లో ఉద్యోగాల కోసం ప్రయత్నించేవారు సహాయక కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ మహేష్‌కుమార్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ప్రొటెక్షన్ ఆఫ్ ఇమిగ్రేషన్స్ అధికార ప్రతినిధి దేవరపల్లి ఆనంద్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన మాట్లాడుతూ కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి బాసటగా నిలుస్తున్నామన్నారు. దీని ద్వారా విదేశాల్లో ఉపాధి పొందాలనుకొనేవారికి సలహాలు, గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న వారిని సురక్షితంగా స్వదేశానికి తీసుకువస్తున్నామన్నారు. ఇమిగ్రేషన్ అధికారి మాట్లాడుతూ విదేశాల్లో సహాయం కావాలనుకునే వారు నేరుగా అక్కడ ఉన్న భారత రాయబార కార్యాలయంలో గాని, 18004250488 టోల్‌ఫ్రీ నంబరులో సంప్రదించాలన్నారు.

(c) eenadu

కాపు/తెలగ/నాయుడు కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు కాపు/తెలగ/ నాయుడు కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు 'పెళ్లిపందిరి', కాపు/తెలగ/ నాయుడు కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (08 నవంబర్ 2025, శనివారం), రేపు (09 నవంబర్ 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్స్ ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు 8008621414 & 9154918858 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.
● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

గుంతల్లో పడుతూ.. లేస్తూ..

అయినవిల్లి మండలంలోని ముక్తేశ్వరం నుంచి తొత్తరమూడి మీదుగా కె.జగన్నాథపురం వరకు 2.75 కిలోమీటర్ల మేర రహదారి అధ్వానంగా మారింది. ముమ్మిడివరం, పి.గన్నవరం నియోజకవర్గాలను కలిపే ఈ మార్గం రెండు దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోలేదు. అయినవిల్లిలోని ప్రసిద్ధ సిద్ధి వినాయకుడి ఆలయానికి రోజూ ఈ దారిలో వందల మంది వస్తారు. దీనిపై అమలాపురం ర.భ.శ.శాఖ జేఈ టి.రమేష్‌ను వివరణ కోరగా కె.జగన్నథపురం నుంచి తొత్తరమూడి వరకు రోడ్డు నిర్మించేందుకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. – న్యూస్‌టుడే, అయినవిల్లి

కె.జగన్నథపురం నుంచి తొత్తరమూడి రహదారి దుస్థితి

సైకిల్‌పై సవారీ..!

ఆడపిల్లలను రక్షించండి.. చదువు చెప్పండి, గ్లోబల్ వార్మింగ్ నివారించాలి.. అంటూ మహారాష్ట్ర పుణెకు చెందిన ఆనంద్, అజయ్ పుణె నుంచి పూరీ వరకు సైకిల్ యాత్రను చేపట్టారు. ఈ నెల 2న పుణెలో బయలుదేరిన వీరు శుక్రవారం నగరానికి చేరుకున్నారు. మొత్తం 9 రోజుల ప్రయాణంలో 1700 కి.మీ సైకిల్ తొక్కుతామని తెలిపారు. – న్యూస్‌టుడే, శ్యామలా సెంటర్

ఆనంద్, అజయ్

అంచున లారీ.. గుండెలు జారి

శంఖవరం మండలంలోని కత్తిపూడి జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున లారీ అదుపుతప్పి కల్వర్టుపైకి దూసుకెళ్లింది. బెంగళూరు నుంచి విశాఖపట్నానికి ప్లైవుడ్ లోడుతో వెళ్తున్న లారీ ఒక్కసారిగా అదుపు తప్పింది. ఈ ఘటనలో ఎటువంటి గాయాలు కాలేదు. అదే సమయంలో వెనక నుంచి వాహనాలు రాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. – న్యూస్‌టుడే, శంఖవరం

కత్తిపూడి హైవేపై కల్వర్టుపైకి దుసుకెళ్లిన లారీ

30 రోజులు @ రూ.1.73 కోట్లు

అన్నవరం, న్యూస్‌టుడే: గత 30 రోజులకు సంబంధించి అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.1.73 కోట్లు సమకూరింది. ఛైర్మన్ రోహిత్, ఈవో సుబ్బారావుల సమక్షంలో శుక్రవారం హుండీలను తెరిచి లెక్కించారు. రూ.1,62,76,244 నగదు, రూ.10,61,567 చిల్లర నాణేలు మొత్తం రూ.1,73,37,811 ఆదాయం వచ్చిందని ఆలయ అధికారులు తెలిపారు. కార్తికమాసం కావడంతో ఆదాయం అధికంగా వచ్చింది. రోజుకు హుండీల ద్వారా సరాసరి రూ.5,77,927 ఆదాయం సమకూరింది. 953 గ్రాముల బంగారం, 1,175 గ్రాముల వెండి, పలు విదేశీ డాలర్లు వచ్చాయి.

నేటినుంచి రద్దీకి అవకాశం..: నేటి నుంచి మూడ్రోజులు భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశముంది. రెండో శనివారం, ఆదివారం సెలవు రోజులు కావడం, కార్తిక సోమవారం సందర్భంగా అధికసంఖ్యలో వ్రతాలు జరిగే అవకాశం ఉంది. ఈ మూడ్రోజులు సుమారు 20 వేల వ్రతాలు జరుగుతాయని అంచనా వేస్తూ దీనికి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వసతి గదులకు డిమాండ్ ఏర్పడింది.

హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది

వెల్ల బీటీరోడ్డు నాణ్యత తనిఖీ

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: రామచంద్రపురం పట్టణంలోని పెద్ద వంతెన నుంచి ఉండూరు వరకు వెల్ల, కాపవరం మీదుగా నిర్మించిన ఏడు కిలోమీటర్ల పొడవైన బీటీరోడ్డు నాణ్యతను శుక్రవారం క్వాలిటీ కంట్రోల్ ఇంజినీరింగ్ విభాగం అధికారులు పరీక్షించారు. కొన్నిచోట్ల నమూనాలు సేకరించారు. ఈ రహదారిలో మొత్తం 12 చోట్ల పరీక్షించినట్లు రామచంద్రపురం ర.భ. శాఖ డీఈ సూర్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ ఈఈ నాయక్, డీఈఈ హరిప్రసాదరెడ్డి, ఏఈలు పాల్గొన్నారు.

నాణ్యతను పరీక్షిస్తున్న క్వాలిటీ కంట్రోల్ అధికారులు

ఆతిథ్యం.. ఆనంద పరవశం

● భక్తులకు గ్రామస్థుల సేవలు

న్యూస్‌టుడే, అంబాజీపేట

ఏకాదశ రుద్రులు కొలువైన పరమశివుడి ఆలయాలకు కార్తికమాసంలో పొరుగు రాష్ట్రాలు, జిల్లాల నుంచి భక్తులు తరలివస్తున్నారు. వీరిని ఆయా గ్రామాల్లో స్థానికులు, ఆలయ కమిటీ నిర్వాహకులు, మహిళలు సాదరంగా ఆహ్వానించి అతిథి మర్యాదలు చేస్తున్నారు. తమిళనాడు, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాలతోపాటు విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి తరలివస్తున్నారు. మహిళా భక్తులకు నుదుట బొట్టుపెట్టి స్థానిక మహిళలు ఆహ్వానించి రుద్రుల దర్శనానికి పంపుతున్నారు. వివిధ రకాలతో అల్పాహారం వడ్డిస్తున్నారు. పిండి పులిహోర, పులిహోర, అన్నవరం సత్యనారాయణస్వామి ప్రసాదం, బాదంపాలు, పాలు, కాఫీ, టీలు అందిస్తున్నారు. ఈ ఆతిథ్యం చూసి కోనసీమకు వచ్చిన ఇతర ప్రాంతాల భక్తులు ఆనందంతో పరవశిస్తున్నారు.

కె.పెదపూడి శివాలయం వద్ద భక్తులకు ప్రసాదం వితరణ

● అంబాజీపేట మండలంలో రెండు, కె.పెదపూడి, వ్యాఘ్రేశ్వరం, పుల్లేటికుర్రు, ఇరుసుమండ, ముక్కామల, వక్కలంక, మొసలపల్లి, అయినవిల్లి మండలం నేదునూరు, అమలాపురం మండలం పాలగుమ్మిలో ఒక్కొక్కటి చొప్పున మొత్తం 11 ఆలయాలు ఉన్నాయి. ఇవన్నీ అంబాజీపేట మండల కేంద్రానికి 2 నుంచి 6 కిలో మీటర్ల దూరంలోనే కొలువుదీరాయి.

కలిసికట్టుగా.. మెచ్చేట్టుగా

భక్తులకు అల్పాహారం, ఇతర వసతుల కల్పనకు ఆయాగ్రామాల ప్రజలు విరాళాలు సమీకరించుకుంటున్నారు. కొందరు దాతలు నేరుగా ఏర్పాటు చేస్తున్నారు. అల్పాహారం తయారీ నుంచి భక్తులకు పంపిణీ వరకు గ్రామానికి చెందిన యువత సేవలందిస్తోంది. కార్తిక పౌర్ణమి రోజు, సోమవారాల్లో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల నుంచి స్వామివార్ల దర్శనానికి 1000 నుంచి 1500 మంది భక్తులు తరలివస్తున్నారు. నేదునూరు, గంగలకుర్రు అగ్రహారం, కె.పెదపూడి, ముక్కామల, వక్కలంకలో గ్రామస్థులతో కలిసి యువకులు విరాళాలు సేకరించి నిధి ఏర్పాటు చేశారు. కమిటీలుగా ఏర్పడి భక్తులకు అల్పాహారం అందిస్తున్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్, అధికారులు

కొబ్బరి ఆధారిత పరిశ్రమల స్థాపనకు కృషి

అమలాపురం కలెక్టరేట్: జిల్లాలో కొబ్బరి ఆధారిత పరిశ్రమల స్థాపనకు కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ మహేష్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో క్వాయర్ బోర్డు అధికారులతో సమీక్ష నిర్వహించారు. జియో టెక్స్‌టైల్ మ్యాట్‌ల తయారీకి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. వీటిని రహదారుల నిర్మాణాలు, పంటకాలువల పటిష్ఠత కోసం విరివిగా వినియోగించడం జరుగుతుందన్నారు. దీర్ఘకాలిక మన్నిక గల యంత్ర పరికరాలు, ముడిసరకును సేకరిస్తూ వీటి తయారీకి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ నెల 13లోగా సమగ్ర నివేదిక అందించాలని సూచించారు. సంబంధిత గోడపత్రికలు ఆవిష్కరించారు. క్వాయర్ బోర్డు ప్రాంతీయ అధికారి సుబ్బులైకుమార్, ఎల్డీఎం వర్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సమర్థులైన పౌరులను అందించడమే లక్ష్యం: వీసీ

రాజానగరం, న్యూస్‌టుడే: సమర్థులైన పౌరులను సమాజానికి అందించడమే తమ లక్ష్యమని నన్నయ విశ్వవిద్యాలయ వీసీ ఎస్.ప్రసన్నశ్రీ పేర్కొన్నారు. నన్నయ వర్సిటీలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో నవంబర్ 3 నుంచి 7 వరకు క్యాంపస్ రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ముగింపు సమావేశాన్ని చేపట్టారు. మహీంద్రా ప్రైడ్ సీఎస్ఆర్‌లో భాగంగా నాందీ ఫౌండేషన్ వారితో చేపట్టిన ఉద్యోగ మేళాకు విశేష స్పందన లభించిందన్నారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని అన్ని కళాశాలల్లో నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఆంధ్రాలోని నాందీ ఫౌండేషన్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న తొలి విశ్వవిద్యాలయం తమదేనన్నారు. జీవన నైపుణ్యాలు, భావ వ్యక్తీకరణ, సాఫ్ట్ స్కిల్స్, ప్రజెంటేషన్, ఉద్యోగ, బృంద, ముఖాముఖి తదితర అంశాలపై విద్యార్థులు పట్టు సాధించారన్నారు. శిక్షణలో పాల్గొన్న 400 మంది విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. నాందీ ఫౌండేషన్ రీజనల్ మేనేజర్ శ్రీలక్ష్మి, ప్లేస్‌మెంట్ అధికారి బి.జగన్‌మోహన్‌రెడ్డి, ప్రిన్సిపల్ డి.జ్యోతిర్మయి, పి.విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ అనంతరం ధ్రువపత్రాలు అందుకున్న విద్యార్థులు

5 బృందాలతో బాలిక కేసు దర్యాప్తు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురంలో సంచలనం రేపిన బాలిక రంజిత అనుమానాస్పద మృతి కేసును అయిదు పోలీసు బృందాలతో దర్యాప్తు చేస్తున్నామని డా.బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా చెప్పారు. బాలిక మృతిచెందిన గదిని, పరిసరాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞాన సహకారంతో దర్యాప్తు ముమ్మరంగా జరుగుతోందని, అన్ని కోణాల్లో విచారణ చేపట్టామని పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని ఆధారాలు లభించాయని, పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడిస్తామన్నారు. బాలిక తల్లి సునీత ఫిర్యాదు మేరకు అనుమానాస్పద స్థితిలో మృతిగా కేసు నమోదుచేసి డీఎస్పీ రఘువీర్ దర్యాప్తు చేస్తున్నారని చెప్పారు. ఇంటి యజమాని కుటుంబ సభ్యుల నుంచి ఘటనకు సంబంధించిన వివరాలు సేకరించామని, దర్యాప్తు వివరాలను ఎస్పీ రాహుల్‌మీనాకు డీఎస్పీ వివరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రాహుల్‌మీనా, డీఎస్పీ రఘువీర్

కలెక్టరేట్‌లో గీతాలాపన చేస్తున్న అధికారులు, విద్యార్థులు

వందేమాతరం స్ఫూర్తిని చాటాలి

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: వందేమాతరం స్ఫూర్తిని భావితరాలకు అందించే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని డీఆర్వో కె.మాధవి తెలిపారు. వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మహాత్మా గాంధీ, బంకించంద్ర ఛటర్జీ, డా.బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి గీతాలాపన చేశారు. పలువురు అధికారులు పాల్గొన్నారు.

వాడపల్లిలో నేడు..

▲ కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం వేకువజామున 3 గంటలకు అర్చన, ఐశ్వర్యలక్ష్మీ హోమం, సేవాకాలం, బాలభోగం, నివేదన, 3.15 గంటలకు సుప్రభాత సేవ, తొలిహారతి, తీర్థప్రసాద వితరణ, 4 గంటలకు దర్శనాలు ప్రారంభం. ▲ మధ్యాహ్నం 12.30 గంటలకు అర్చన, మహర్నివేదన అనంతరం యథావిధిగా దర్శనాలు. ▲ సాయంత్రం 6 గంటలకు అర్చన, నివేదన, దర్శనాలు. ▲ రాత్రి 9 గంటలకు పవళింపు సేవ. – న్యూస్‌టుడే, ఆత్రేయపురం

లక్ష్యం ఘనం.. దిగుబడి అనుమానం

– న్యూస్‌టుడే, ముమ్మిడివరం

జిల్లాలో ప్రారంభమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలు

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు పౌరసరఫరాల సంస్థ అధికారులు ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం రామచంద్రపురం డివిజన్‌లో వరికోతలు ప్రారంభం కాగా ఇప్పటివరకు 1,200 ఎకరాల్లో పూర్తయ్యాయి. వాటిని నిబంధనల మేరకు కొనుగోలుకు షెడ్యూలు ఇస్తున్నారు.

కొర్రీలు పెట్టకుండా..

మొంథా తుపాను రైతులను నిండా ముంచేసింది. 73 వేల ఎకరాల్లో నష్టం వాటిల్లడంతో పాటు.. మిగిలిన వరి చేలల్లోనూ దిగుబడిపై ప్రభావం పడింది. గింజ పాలు పోసుకుని గట్టిపడే దశలో భారీ వర్షాలకు ముంపుబారిన పడి ఆశించిన స్థాయిలో దిగుబడి వచ్చే అవకాశం కనిపించడం లేదు. వరికోతలు పూర్తై చేతికొచ్చిన పంటను కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకోవడానికి కొర్రీలు పెట్టకుండా రైతులకు రవాణా, గోతాలు, ఇతర సౌకర్యాలను కల్పించి వేగవంతంగా ప్రక్రియను పూర్తి చేయాల్సిన ఆవశ్యకత సిబ్బందిపై ఉంది.

ఇబ్బందులు పునరావృతం కాకుండా..

గత రబీలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా పంటను విక్రయించిన రైతులకు చివరి దశలో డబ్బులు చెల్లింపుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. సుమారు 45 రోజులకు పైగా డబ్బులు రాక నానాపాట్లు పడ్డారు. ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోలు చేసిన రోజే సొమ్ములు జమ చేస్తామని పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించడం, ఆ దిశగా చర్యలు చేపడితే రైతులకు రబీ సాగులో ముందుకు వెళ్లడానికి అవకాశం కలుగుతుంది.

రైతు కల్లంలో ధాన్యం తూకం

రైతులకు షెడ్యూలు ఇచ్చాం

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని, రైతులకు షెడ్యూలు కూడా ఇవ్వడం జరుగుతుందని పౌరసరఫరాల సంస్థ డీఎం శ్రీనివాస్ తెలిపారు.

వివరాలు ఇలా..

వరి సాగు	1,61,139 ఎకరాలు
తుపాను కారణంగా నష్టం	73,822 ఎకరాలు (33 శాతానికి పైగా)
ధాన్యం ఉత్పత్తి అంచనా	4.35 లక్షల టన్నులు
ధాన్యం కొనుగోలు కేంద్రాలు	232
రైతుసేవా కేంద్రాలు	352
కొనుగోలు లక్ష్యం	3.50 లక్షల టన్నులు

అన్నవరంలో మెరుగ్గా నగదు రహిత లావాదేవీలు

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం సత్యదేవుని దర్శనానికి వచ్చే భక్తులకు నగదు రహిత లావాదేవీలు మరింత మెరుగుపర్చడానికి దేవాదాయశాఖ చర్యలు తీసుకుంది. ఆలయంలోని పలు ప్రాంతాల్లో కరూర్ వైశ్యబ్యాంకు ఆధ్వర్యంలో స్వయం సేవా కియోస్కులు అందుబాటులోకి వస్తున్నాయి. రాష్ట్రంలోని వివిధ ప్రధానాలయాల్లో సీఎస్ఆర్‌లో భాగంగా 100 కియోస్కులు ఏర్పాటు చేయడానికి బ్యాంకు ముందుకు రాగా ఇందులో అన్నవరం ఆలయానికి 8 కేటాయించారు. డిజిటల్ టెంపుల్స్ స్మార్ట్ ఎండోమెంట్స్‌కు అనుగుణంగా డిజిటల్ మౌలిక సదుపాయాలు బలోపేతం చేయడం, యాత్రికుల సౌలభ్యం, సేవా భావాన్ని మెరుగుపర్చడానికి చర్యలు తీసుకున్నారు. వేచి ఉండే ప్రదేశాలు, సమాచార కేంద్రాలు, చరవాణులను అనుమతించే ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేస్తారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	22,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	22,000-23,000
కొత్త (పచ్చి) కాయ	23,000-24,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారం రేటు	106-00
రిటైల్ లైవ్	133-00
డ్రెస్డ్	193-00
స్కిన్‌లెస్	219-00

పంట నష్టం అంచనాలతో సిద్ధం కావాలి

అమలాపురం కలెక్టరేట్: మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన పంటల వివరాలతో అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ మహేష్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా సమీక్షా సమావేశం ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యాన, వ్యవసాయ, మార్కెటింగ్, మత్స్యశాఖ అధికారులు సమగ్ర నివేదికతో హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో కె.మాధవి, జిల్లా వ్యవసాయాధికారి బోసుబాబు తదితరులు పాల్గొన్నారు.

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

సత్యదేవుని సేవకు మేము సైతం..

▲ అన్నవరం ఆలయానికి 5,250 మంది రిజిస్ట్రేషన్

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం సత్యదేవుని ఆలయంలో వివిధ సేవలందించేందుకు పెద్దసంఖ్యలో ముందుకొస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఇప్పటికే సుమారు 5,225 మంది ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఇలా రిజిస్ట్రేషన్ చేయించుకున్న బృందాల్లో ప్రస్తుత కార్తికమాసంలో రోజుకు సుమారు 200 మంది సేవలందిస్తున్నారు. ప్రధానాలయం, అన్నదానం, భక్తులకు మంచినీటి సరఫరా, క్యూలైన్లలో సేవలందించేందుకు అధికారులు వీరికి కేటాయిస్తున్నారు. 25, 50, 100 మందితో బృందాలు ఏర్పాటు చేసి రోజు వారి విధులు, రద్దీ, ఉత్సవాల సందర్భాల్లో అవసరమైన వాలంటీర్ల సంఖ్యను అధికారులు ముందుగా అంచనా వేసి బృందాలకు ముందుగానే సమాచారం అందిస్తారు.

భక్తులకు తాగునీటిని అందిస్తున్న సేవకులు

వెబ్‌సైట్‌లో నమోదు

భక్తులకు సేవలందించేందుకు సేవకులు దేవస్థానం వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.- http:///www.annavaramdevasthanam.com వెబ్‌సైట్‌లో seva registration పై క్లిక్ చేసి వివరాలు నమోదు చేయాలి. సేవ పేరు, ఎన్ని రోజులు, బృందాలుగా, వ్యక్తిగతంగా సేవ చేస్తారా, ఎందరు సభ్యులు, రద్దీ, అన్నదానం తదితర వాటిలో ఎక్కడ సేవ చేయాలనుకుంటున్నారు తెలపాలి. బృంద ప్రతినిధి చిత్రం, గుర్తింపుకార్డు, పేరు, పుట్టిన తేదీ, వయస్సు, ఫోన్ నంబరు, ఫిట్‌గా ఉన్నారా (మానసికంగా, శారీరకంగా సామర్థ్యంతో ఉన్నారా), చిరునామా తదితర పూర్తివివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. బృందాలుగా సేవ చేయాలనుకుంటే బృంద సభ్యుల పేర్లు, వివరాలు తెలపాలి. వివరాలు పరిశీలించిన తర్వాత దేవస్థానం గుర్తింపుకార్డు ఇస్తారు. నేరుగా ఆలయానికి వచ్చి కూడా వివరాలు నమోదు చేసుకోవచ్చు.

కాలువలో పడి మృతి

గండేపల్లి: కాలువలో పడి ఓ యువకుడు మృతిచెందాడు. ఎస్సై శివనాగబాబు తెలిపిన వివరాలివీ.. గండేపల్లి మండలం ఉప్పలపాడుకు చెందిన దుర్గాప్రసాద్(21) ఈనెల 5న రాత్రి పోలవరం కాలువ వద్దకు కాలకృత్యాలకు వెళ్లాడు. అనుకోకుండా కాలు జారి పడిపోయాడు. శుక్రవారం ఉదయం గుర్తించారు. మృతదేహన్ని జడ్.రాగంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదైంది. మృతుడు మెకానిక్‌గా పనిచేస్తున్నాడు.

భార్య గొంతు కోసిన భర్త

● ఆపై పీక కోసుకుని ఆత్మహత్య
● జీజీహెచ్‌లో చికిత్సపొందుతున్న బాధితురాలు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: భార్యపై అనుమానంతో పీక కోసిన భర్త, ఆపై తాను కోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్యకు తీవ్రగాయాలవ్వడంతో ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన కాకినాడ గ్రామీణం డ్రైవర్స్ కాలనీలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. కర్ణాటక రాష్ట్రం, చిందినూరుకి చెందిన చీపురమిల్లి రాజేష్(36)కు కాకినాడ గ్రామీణం డ్రైవర్స్ కాలనీకి చెందిన దేవితో 2011లో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. రాజేష్ కర్ణాటకలో సెలూన్ నడుపుతున్నారు. దీపావళికి భార్య పిల్లలతో కలిసి అత్తగారి ఇంటికి వచ్చాడు. అక్కడి నుంచి ఈనెల 4న ఉదయం కాజులూరు మండలం శీలలోని బంధువుల ఇంటికి వెళ్లాడు. అదేరోజు సాయంత్రం భార్య, సోదరి, ఇతరులతో కలిసి స్థానిక వివేకానంద పార్కుకు వెళ్లింది. అక్కడ ఆమెకు సొంత మేనమామ కుమారుడు కనిపించడంతో అతనితో మాట్లాడింది. అది చూసిన ఓ బంధువు, రాజేష్‌కి చెప్పాడు. రాజేష్‌కి గత కొంత కాలంగా భార్యపై అనుమానం ఉంది. ఈ క్రమంలో వేరే వ్యక్తితో భార్య మాట్లాడిందని తెలిసి శుక్రవారం సాయంత్రం డ్రైవర్స్ కాలనీలో భార్య వద్దకు వచ్చి గొడవ పడి, పదునైన ఆయుధంతో ఆమె పీక కోశాడు. అనంతరం తాళ్లరేవు మండలం, పటవల పొలాల్లోకి వెళ్లి గొంతు కోసుకుని మృతిచెందాడు. అతని మృతదేహన్ని జీజీహెచ్‌కు తరలించారు. దీనిపై ఇంద్రపాలెం పోలీసులు, కోరింగ పోలీసులు కేసు నమోదు చేశారు.

గాయాలతో దేవి

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

HEALTH & CARE

RHEUMATOLOGY

రుమటాలజిస్ట్ డా॥ ఎ.రామకృష్ణంనాయుడు MD, DM (Rheumatology, NIMS, HYD) 15-11-2025న (శనివారం) 11 Am to 5 PM వరకు రాజమండ్రిలో ప్రైమ్ పాత్ ల్యాబ్స్, సీసీసీ ఛానల్ ఎదురుగా, దానవాయిపేట వద్ద ఫోన్: 94929 41177 మరియు 16-11-2025న (ఆదివారం) కాకినాడలో సేఫ్ హాస్పిటల్ నందు 10 AM to 5 PM వరకు అందుబాటులో ఉంటారు. ఫోన్: 0884 2383366

TO LET

1 BHK, Bommuru, Nr. Rajahmundry Collector Office, 24 hours Water, Car parking, New Vastu, Safety Grills, Ready 3K PM, Employee Family. Contact Cell: 9440819527.

COMMERCIAL

బ్యాంక్స్, ఆఫీస్, డెంటల్ హాస్పిటళ్లకు అనుకూలంగా రాజమండ్రి, దానవాయి పేటలో 1st ఫ్లోర్, సెల్లార్ పార్కింగ్ (లిఫ్ట్ సౌకర్యం)తో అద్దెకు కలదు. వివరములకు: 9490 811 769.

శ్రీనివాస గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/పంట బేబి కేర్‌కు వర్కర్లు కావలెను. భో+ వ+ జీతం. ✆ 92814 52843, 92814 52827.

రామకృష్ణ గ్రూప్, Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు, ఇంటిపని, వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు కావలెను. భో+ వ+, జీతం: 16 - 18K. ✆ 9705297788, 9515108830.

మా ఆఫీసు నందు టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్, ఇన్‌చార్జిలు, క్యాషియర్స్, Male, Female కావలెను. Contact Cell: 96423 75791

JOBS

Wanted Female Telecallers Qualification Any Degree, Age Limit: 25 to 45 Years (Must be Married) Salary upto 12,000/-. working Location: Master Minds College, Rajahmundry, Contact: 9248733370.

Loral Pumps & Engineers Required Exp Candidates in our Fishery & Dairy Steel Equipments. Autocad-2 Nos. 3-5Yr Exp., Marketing Officers-2 Nos. 3-6Yr Exp., Dairy Equipment Marketing Officers-2 Nos., Purchase Officer-1 No., Office Assistant (F)-1 No. (Language- Hindi, English), Fitter-1 No. & Argon Welder - 1 No., Office Address: Pathanamavaram, Rajahmundry, ✆ 96662 23670.

RJYలో FMCG ఉత్పత్తుల డిస్ట్రిబ్యూషన్ కొరకు సేల్స్‌మెన్ & డెలివరీ బాయ్స్ కావలెను. సంప్ర: టైం: 9 am - 6 pm Contact: 95507 32122.

రాజమండ్రిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ వివిధ విభాగాల్లో వర్క్ చేయుటకు Degree/ MBA, M/F అభ్యర్థులు కావలెను. Salary Start From 2.5 Lakhs P.A. ✆ 94941 23636.

మీ ఆలోచనే మీ సంపాదన జత కలపండి అద్భుతాలు సృష్టించండి. మినిమం upto 50K Per Month. ఈ అవకాశం మహిళలకు మాత్రమే. Cont: పద్మ ✆ 79938 36655.

రాజమండ్రి మరియు కాకినాడ ఏథర్ ఎలక్ట్రిక్ టూ వీలర్ షోరూం నందు పనిచేయుటకు సర్వీస్ మెకానిక్స్ మరియు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Ph: 800 888 4256.

రాజమండ్రిలో ప్రముఖ జ్యూయలరీ షోరూమ్‌లో పనిచేయుటకు ★బిల్లింగ్ ఎగ్జిక్యూటివ్స్ (Male) ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (Male) కావలెను. Contact Cell: 80741 56415.

రాజమండ్రిలో ప్రముఖ 2-వీలర్ ఫైనాన్స్ నందు పనిచేయుటకు ★ కంప్యూటర్ ఆపరేటర్ (F) కావలెను. టైపింగ్, Excelలో అనుభవం ఉండాలి. జీతం: 12,000 to 18,000 వరకు. Contact: 85006 44978.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర ★ For the Information of Trade & Industry ★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-00 పైII అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

Prime Area Maddipalem, behind CMR, 2 BHK 738 Sft, 47 Sq.yds, East facing, car parking100Sft, flat sale. 98494 69641/ 98481 33304.

1485 Sq.Ft semi furnished flat for sale in Gandhi Nagar Kakinada. contact Cell: 73378 33123.

HOUSE FOR SALE

AMALAPURAM

HIG-16, 313.33 చ॥గ॥ల విస్తీర్ణం, గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ తూర్పు ఫేసింగ్ & ఏర్రవంతెన మెయిన్‌రోడ్ ఫేసింగ్ కలిగిన బిల్డింగ్ AP హౌసింగ్‌బోర్డు కాలనీ, అమలాపురం నందు అమ్మకమునకు కలదు. ✆ 99630 66783.

LAND FOR SALE

JAGGAMPETA

కాట్రావులపల్లె - తిమ్మాపురం 2.5 ఎకరాలు, లేఅవుట్/ హౌస్ సైట్‌కి అనుకూలం మరియు పెద్దాపురం-జగ్గంపేట మెయిన్ రోడ్డుపై 1 ఎకరా గోడౌన్/ కమర్షియల్ ఉపయోగాలకు సరైన భూమి, ఫోన్: 96204 74470.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఇత్తడి రుద్రాక్ష మండపం సమర్పణ

ర్యాలి (ఆత్రేయపురం), న్యూస్‌టుడే: ర్యాలి ఉమామండలేశ్వర స్వామి వారికి గ్రామానికి చెందిన ర్యాలి సుబ్బారావు జ్ఞాపకార్థం ఆయన భార్య లక్ష్మీమాణిక్యాంబ, కుటుంబ సభ్యులు సుమారు రూ.1.50 లక్షల విలువైన 65 కిలోల ఇత్తడి రుద్రాక్ష మండపాన్ని శుక్రవారం సమర్పించారు. మండపానికి అర్చకులు సంప్రోక్షణ పూజలు చేసి అలంకరించారు. దాత కుటుంబ సభ్యులకు స్వామివారి జ్ఞాపికను ఈవో బీవీ రమణమూర్తి అందజేసి అభినందించారు.

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

శ్రమదానంతో బ్యారేజీపై గుంతల పూడ్చివేత

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఎవరో వస్తారు.. ఏదో చేస్తారని ఎదురుచూడకుండా బొబ్బర్లంక యూత్ సభ్యులు విరాళాలు సేకరించి బొబ్బర్లంక, మద్దూరు ఆర్మ్‌లకు సంబంధించిన బ్యారేజ్ సిమెంట్ రోడ్డుపై గుంతలను శుక్రవారం పూడ్చివేశారు. ఆత్రేయపురం ఎస్సై ఎస్.రాము సహకారంతో సిమెంటు, మెటల్ మిశ్రమంతో గుంతలను పూడ్చారు. వాడపల్లి తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల అవస్థలు తప్పాయని యూత్ సభ్యులను పలువురు అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ. 10 - మ. 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174
పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట: 90323 93884

వీధి దీపాలకు మరమ్మతులు

ఆత్రేయపురం: వాడపల్లిలో వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు తెలిపిన సమస్యను గ్రామ కార్యదర్శి అశోక్‌కుమార్ వద్ద ప్రస్తావించగా స్పందించారు. విద్యుత్ మరమ్మతులు చేయించి దీపాలు వేయించారు.

పైపు లైను లీకేజీ నివారణ

మామిడికుదురు: స్థానిక రెండో వీధిలో తాగునీటి సరఫరా చేసే పైపులకు రంధ్రాలుపడి నీరు వృథా కావడంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు చెప్పిన సమస్యను కార్యదర్శి కృష్ణాజీ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించారు. లీకేజీ నివారణకు చర్యలు తీసుకోవడంతో సమస్య పరిష్కారమైంది.

విద్యుత్తు స్తంభాలను సరిచేశారు

ఈనాడు స్పందన

మలికిపురం: గుడిమెళ్లంక-మట్టపర్రు ర.భ. రోడ్డులో గుడిమెళ్లంక వద్ద కాలువ పక్కన విద్యుత్తు స్తంభం ఒరిగి ప్రమాదకరంగా ఉండటంపై 'ఒరిగిన స్తంభం.. స్థానికుల భయం' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి మలికిపురం ఏఈ బి.ప్రసాద్ స్పందించారు. సిబ్బందితో విద్యుత్తు స్తంభాన్ని సరిచేయించారు.

రాజోలు: రాజోలు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల సమీపంలో విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా ఉండటంపై 'వంగిన స్తంభం.. పొంచి ఉన్న ప్రమాదం' శీర్షికన ఈ నెల 1న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి విద్యుత్తు శాఖ అధికారులు స్పందించారు. సిబ్బందితో శుక్రవారం కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేశారు.

'ప్రజల ఇబ్బందులు పట్టించుకోకుండా వైకాపా రాజకీయాలు'

రావులపాలెం గ్రామీణం: తుపాను కారణంగా నష్టపోయి ఇబ్బందులు పడుతున్న ప్రజలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ అహర్నిశలు శ్రమిస్తుంటే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాత్రం ఆరోపణలు చేస్తూ రాజకీయాలు చేయడంలో నిమగ్నమయ్యారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు విమర్శించారు. రావులపాలెంలోని తెదేపా క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉదయం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

కొత్తపేట: వాడపాలెం-పలివెల రహదారి విస్తరణ పనుల్లో భాగంగా విద్యుత్తు స్తంభాల మార్పు పనులను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు.

బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

మలికిపురం: బాధితులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. మలికిపురంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో 112 చేనేత కుటుంబాలకు, 15 మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన బియ్యం, నిత్యావసర సరుకులను ఆయన పంపిణీ చేశారు.

అయినవిల్లి: తొత్తరమూడిలో తుపాను బాధితులకు ఉచిత నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పంపిణీ చేశారు.

కార్యకర్తలకు అండగా తెదేపా

రాజోలు, న్యూస్‌టుడే: కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని రాజోలు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య అన్నారు. తాటిపాకలో శుక్రవారం నిర్వహించిన 'కేడర్ విత్ లీడర్' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.

ముంపుతో ముప్పు.. ఏదీ కనువిప్పు!

దుస్థితిలో మధ్యతరహా డ్రెయిన్లు

న్యూస్‌టుడే, మామిడికుదురు

పంట చేలు, కొబ్బరి తోటల నుంచి మురుగు, వర్షం నీరు దిగువకు మధ్యతరహా డ్రెయిన్ల ద్వారా మధ్యతరహా కాలువల్లోకి చేరి అక్కడి నుంచి నేరుగా నదిలో కలుస్తుంది. ఇది సజావుగా సాగకపోతే పొలాలు ముంపునకు గురవుతాయి. ఏటా ముంపు సమస్యలు వెంటాడుతుంటాయి. రాజోలు నియోజకవర్గంలోని పలు మధ్యతరహా డ్రెయిన్లు దశాబ్దాల కాలంగా పూడికతీత పనులు చేపట్టకపోవడం, సముద్రం పోటు వల్ల వచ్చే నీటి తాకిడిని నియంత్రించకపోవడం, ఆక్రమణలను తొలగించకపోవడం వల్ల రైతులకు పాట్లు తప్పడం లేదు.

దశాబ్దాల కాలంగా.. చర్యలు కొరవడి

రాజోలు డ్రెయినేజీ శాఖ ఉప డివిజన్ పరిధిలో 99.257 కిలోమీటర్ల మేర 10 మధ్యతరహా డ్రెయిన్లు ఉన్నాయి. 43 చిన్నతరహా, 197 ఐదవ రెవెన్యూ డ్రెయిన్లు నుంచి వచ్చే మురుగు మధ్యతరహా డ్రెయిన్ల ద్వారా నదీ పాయల్లోకి చేరాల్సి ఉంది. పాశర్లపూడి బాడవ నుంచి ఉడుమూడి వరకు 13 కిలోమీటర్ల మేర మురుగును తీసుకెళ్లే వాడరేవు డ్రెయిన్‌కు పూడికతీత పనులు చేసి దాదాపు మూడు దశాబ్దాలవుతోంది. ఎక్కడికక్కడే మేటలు పెరిగిపోయి పాశర్లపూడిబాడవ, పాశర్లపూడిలంక శివారు ఉడుమూడి వద్ద ప్రవాహం మందగించడంతో అస్తవ్యస్తంగా మారింది. ఈ డ్రెయిన్‌ను ఆనుకుని ఆక్వా చెరువులు విస్తరించడంతో ఎటువంటి గట్లు లేకుండా ఛిద్రమైంది. దీనికి సంబంధించి ఉద్యానంలో ఉన్న స్లూయిస్ వ్యర్థాల కూడా దెబ్బతినడంతో పోటు నీరు నేరుగా రావడంతో ఉప్పునీరు పొంగిపొర్లుతోంది. రాజోలు మండలం పొన్నమండ, మలికిపల్లి నుంచి మామిడికుదురు మండలం గోగన్నమఠం వరకు 12 కిలోమీటర్ల మేర ఉన్న కడలి మీడియం డ్రెయిన్‌పై 310 ఎకరాలు, పి.గన్నవరం మండలం వాడ్రేవుపల్లి నుంచి పొట్టిలంక వరకు ఉన్న మీడియం డ్రెయిన్‌పై 306 ఎకరాలు, మానేపల్లి నుంచి ఉడుమూడి వరకు ఉన్న బల్లలంక డ్రెయిన్‌పై 525 ఎకరాల వరి ఆయకట్టు ఆధారపడి ఉంది. వీటిలోనూ పూడికతీత సమస్యలు, గట్లు బలహీనంగా మారడం, కర్రిపోట్ల అస్తవ్యస్తంగా విస్తరించడంతో ముంపునకు గురవుతోంది. పూర్తిస్థాయి ప్రణాళికతో ముంపు నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం ఎప్పుడు చూపుతారోనని రైతులు ఎదురుచూస్తున్నారు.

గట్లు కుంగి అస్తవ్యస్తంగా ఉన్న వాడ్రేవుపల్లి డ్రెయిన్

నిధులు రాగానే కార్యాచరణ..

మీడియం డ్రెయిన్లలో పూడికతీత పనులు, గట్లు పటిష్ఠానికి అవసరమైన ప్రతిపాదనలు చేసి ఆమోదానికి పంపించాం. వాటికి నిధులు రాగానే పనులు చేపట్టి ఇబ్బందులు లేకుండా చేస్తాం. ఆక్రమణలు గుర్తించిన చోట తొలగించేందుకు చర్యలు చేపడతాం. ప్రస్తుతం ఎక్కడా పొదలను ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నాం.

- ఆనంద్‌కిరణ్, ఏఈఈ, రాజోలు

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

నేడు

కొత్తపేట, న్యూస్‌టుడే: కొత్తపేట సబ్ స్టేషన్ పరిధిలో సమీపంలోని కొత్తపేట, బోడిపాలెం, కోర్యాడపాలెం, పీచర్ల పరిధిలో చెట్ల కొమ్మలు తొలగింపు, లైన్ల మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని ఈఈ కె.రాంబాబు తెలిపారు. కొత్తపేట, నారాయణలంక, బండారుపేట, వాడపాలెం, చిర్రమెరక, పెద్దమెరక, పనసలదిబ్బ, కమ్మిరెడ్డిపాలెం, మారుతీ సెంటర్, చిన్నగూళ్లపాలెం, పెద్దగూళ్లపాలెం, బోడిపాలెం, బోడపాటి సవరం, పలివెల వంతెన దిగువన, సమితి కార్యాలయం రోడ్డు, పోలీసు స్టేషను రోడ్డు, గణేష్ కాలనీ, భవానీ కాలనీ, కౌశిక రోడ్డు, సంతోష్ నగర్, కర్ల కళ్యాణ మండపం ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందన్నారు.

మామిడికుదురు: నగరం విద్యుత్తు ఉపకేంద్రంలో నిర్వహణ పనులను శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ కె.రాంబాబు తెలిపారు. దీని పరిధిలోని అన్ని గ్రామాల్లోనూ ఆ సమయంలో సరఫరా ఉండదన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

అంతర్వేది: అంతర్వేది 16 స్తంభాల కూడలిలో నూతనంగా నిర్మిస్తున్న వరసిద్ధి వినాయకస్వామి ఆలయానికి పశ్చిమ గోదావరి జిల్లా ఉండి గ్రామానికి చెందిన నల్లా విజయలక్ష్మి ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత నల్లా సత్యనారాయణప్రసాద్ రూ.90 వేలు విరాళాన్ని శుక్రవారం కమిటీకి అందజేశారు. సఖినేటిపల్లిలో ఇటీవల మొంథా తుపానుకు దెబ్బతిన్న విద్యుత్తు లైన్లను మరమ్మతులు చేస్తూ విద్యుదాఘాతంతో యడ్ల శంకర్ మృతిచెందడంతో, ఆయన కుటుంబానికి రూ.10 వేలు సాయం చేశారు. అదిక వర్గాలతో గొంది గ్రామంలో సిద్ధిపడిన గెడ్డం జాన్సన్ ఇల్లు దగ్ధంకాగా రూ.4 వేలు విలువ చేసే నిత్యావసర సరకులను ఆయన పంపిణీ చేశారు.

శాస్త్రోక్తంగా శిఖర కలశాల ప్రతిష్ఠ

మామిడికుదురు, న్యూస్‌టుడే: అప్పనపల్లి బాలబాలాజీస్వామి ఆలయంలో అర్చకులు, పండితులు వేదపారాయణం నడుమ ధ్వజస్తంభ శిఖర కలశాల ప్రతిష్ఠను శుక్రవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. తొలుత ప్రధాన మండపంలో మంత్రోచ్చారణాల కలశాలను సంప్రోక్షణ చేసి ఆలయం చుట్టూ మంగళవాయిద్యాలు, గోవిందనామ స్మరణల నడుమ వాటిని ధ్వజ స్తంభంపై అమర్చారు. అనంతరం ఆలయంలో స్వామి, అమ్మవార్లకు విశేష పూజలు చేశారు. వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చారు. అప్పనపల్లిలో సాయిదీవించిన స్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం తులా గోపాలకృష్ణ, నాగముత్యావతి దంపతులు అర్చనలు చేశారు. పలువురు కళాకారులు భజన కీర్తనలు ఆలపించారు.

శిఖర కలశాలను తీసుకువెళ్తున్న అర్చకులు

రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ

సూర్యఅక్షయ, నాగహాసిని, సౌమ్యశ్రీ

పి.గన్నవరం: 'వారధి ఇండియా ఫౌండేషన్' 'మానవ వనరుల అభివృద్ధి' అంశంపై నిర్వహించిన ప్రతిభా పోటీల్లో పి.గన్నవరం మండలం ముంగండ జడ్పీ ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థినులు కాసు సూర్యఅక్షయ, బొంతు నాగహాసిని, పులపర్తి సౌమ్యశ్రీ రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభకనబరిచి తృతీయస్థానంలో నిలిచారని ప్రధానోపాధ్యాయిని దామిశెట్టి గీతాకల్యాణి తెలిపారు. గత నెల 6 నుంచి 22 వరకు పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చాటారన్నారు. ఒక్కో విద్యార్థినికి రూ.7 వేల ప్రోత్సాహక నగదు బహుమతి అందిస్తున్నారు. విద్యార్థినులను ఎంఈవోలు కెన హేలిన్, వీరభద్రరావు, హెచ్ఎం గీతాకల్యాణి అభినందించారు.

శివాలయాల్లో లక్ష బిల్వార్చనలు

గుడిమెళ్లంక ఉమాలక్ష్మణేశ్వరస్వామి ఆలయంలో..

అంబాజీపేట, న్యూస్‌టుడే: కార్తికమాసం సందర్భంగా కె.పెదపూడి, ముక్కామల, గంగలకుర్రు అగ్రహారం గ్రామాల్లో శుక్రవారం స్వామివార్లకు లక్ష బిల్వార్చన నిర్వహించారు. ఏకాదశ రుద్రులు కొలువైన గ్రామాల్లో వేకువజాము నుంచే మహిళలు కార్తికదీపాలను వెలిగించారు.

మలికిపురం: గుడిమెళ్లంకలోని ఉమాలక్ష్మణేశ్వరస్వామి ఆలయంలో లక్ష బిల్వార్చన, కుంకుమార్చన, శాంతి కల్యాణం నిర్వహించారు.

కె.పెదపూడిలో మేనకేశ్వరస్వామి

మామిడికుదురు: పెదపట్నంలంకలోని ఉమాసత్యలింగేశ్వరస్వామివారి ఆలయంలో అమ్మవారికి లక్ష కుంకుమార్చన చేశారు.

9న శెట్టిబలిజ సంక్షేమ సంఘం కార్తిక వనసమారాధన

రాజోలు: రాజోలు తాలూకా శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 9న పొదలాడ జి.ఎస్. గార్డెన్స్‌లో జరిగే కార్తిక వనసమారాధనను విజయవంతం చేయాలని సంఘ నాయకులు కోరారు. పొదలాడలో శుక్రవారం ఆహ్వాన పత్రాలను సభ్యులకు అందజేశారు. తాటిపాకలో సంఘ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహాన్ని మంత్రి సుభాష్ ఆవిష్కరిస్తారని తెలిపారు. అధ్యక్షుడు కాండ్రేగుల సత్యనారాయణ, కార్యదర్శి కాండ్రేగుల రాము తదితరులు పాల్గొన్నారు.

బాక్సింగ్ పోటీలకు ఎంపిక

రాజోలు: బాక్సింగ్ క్రీడాకారుల ఎంపిక పోటీలను రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించగా 12 కళాశాలలకు చెందిన 55 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో త్వరలో హిందూపురంలో జరిగే పోటీల్లో పాల్గొంటారు. ప్రిన్సిపల్ పి.సాయిబాబు, విశ్వవిద్యాలయం పరిశీలకుడు ఎం.వి.వి.ఎస్.ఎన్.మూర్తి, ఎంపిక కమిటీ సభ్యులు నరసింహరాజు, యువరాజు, కడలి శ్రీకాంత్, కృష్ణమూర్తి, నల్లి రాజు, బోస్, మధుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపికలో పాల్గొన్న క్రీడాకారులు, అధికారులు

బాబోయ్ గుంత.. ఆదమరిస్తే చింతే!

కడలి గ్రామంలో ప్రధాన రహదారి పక్కన ఉన్న గుంత ప్రమాదకరంగా ఉంది. ఇటీవల తుపానుకు చెట్టు నేలకొరిగి పెద్ద గొయ్యి పడింది. వాహన చోదకులు ఏమరుపాటుగా ఉంటే గుంతలో పడే ప్రమాదంర పొంచి ఉంది. పంచాయితీ కార్యదర్శి విజయ్‌ను వివరణ కోరగా చెట్లను తొలగించి, గుంతలను పూడుస్తామన్నారు. - న్యూస్‌టుడే, రాజోలు

చెత్తకుప్పలతో అధ్వానం.. కాలువ కలుషితం

మొగలికుదురులో ప్రధాన పంట కాలువను ఆనుకుని రహదారి చెంత చెత్తకుప్పలు పేరుకుపోయి దుర్వాసన వస్తుండడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తూముల వద్ద అడ్డుపడటంతో నీటిపారుదల నిలిచి రైతులు సతమతమవుతున్నారు. ఈ విషయాన్ని గ్రామ కార్యదర్శి ఆర్.ఏసుబాబు దృష్టికి తీసుకువెళ్లగా చెత్తకుప్పలను తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచుతామన్నారు. - న్యూస్‌టుడే, మామిడికుదురు

పట్టుతప్పితే ప్రమాదమే..!

సఖినేటిపల్లి మండలంలోని పలు రహదారుల్లో ప్రయాణికులు వాహనాల్లో వేలాడుతూ రాకపోకలు సాగిస్తున్నారు. ఏమాత్రం పట్టుతప్పినా ప్రమాదానికి గురవుతారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతర్వేదికి వచ్చే భక్తులు, పర్యాటకులు ఆటోలు, ఇతర వాహనాల్లో వేలాడుతూనే ప్రయాణాలు సాగిస్తున్నారు. సురక్షిత ప్రయాణం చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, అంతర్వేది

రహదారులు ఛిద్రం.. ఎలా ప్రయాణం?

ఆత్రేయపురం, రావులపాలెం, ఆలమూరు మండలాల్లోని పలు రహదారులు ఛిద్రం కావడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జొన్నాడ నుంచి మండపేట వెళ్లే రోడ్డు గుంతలు పడటంతో ద్విచక్ర వాహన చోదకులు గగ్గోలు పెడుతున్నారు. రహదారులను బాగుచేయాలని ఊబలంకకు చెందిన శ్రీనివాస్ అధికారులను కోరుతున్నారు. ఆధునికీకరణకు చర్యలు తీసుకుంటామని ఆలమూరు ఎంపీడీవో రాజు తెలిపారు. - న్యూస్‌టుడే, రావులపాలెం గ్రామీణం

పనులు సాగక.. తాగునీరు అందక..

ఆత్రేయపురం శివారు నరసన్నపేటలో మినీ రక్షిత పథకం పనులు పూర్తికాకపోవడంతో తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. మోటారు అమర్చడంతోపాటు పైపులైన్ల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. ఈ విషయాన్ని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీధర్ వద్ద ప్రస్తావించగా గుత్తేదారులు సమ్మెలో ఉన్నందున పనులు నిలిచాయని, త్వరలో పూర్తి చేసి తాగునీరు అందించే ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. - న్యూస్‌టుడే, ఆత్రేయపురం

మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

పి.గన్నవరం: యువత ఉన్నతంగా చదువుకుని జీవిత లక్ష్యాలను అందుకోవాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్ సూచించారు. మాదకద్రవ్యాల వల్ల వచ్చే నష్టాలు, సైబర్ నేరాల్లో అప్రమత్తంపై శుక్రవారం పి.గన్నవరంలోని గ్రేస్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆడపిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తలు, చట్టాలు తదితర అంశాలపై వివరించారు. సి.ఐ. ఆర్.భీమరాజు, ఎస్సై బి.శివకృష్ణ, కళాశాల కరస్పాండెంట్ ఎన్.చరణ్ పాల్గొన్నారు.

చెట్టును ఢీకొట్టి యువకుడి దుర్మరణం

మరో ఇద్దరికి తీవ్రగాయాలు

మృతదేహం వద్ద విలపిస్తున్న బంధువు

పి.గన్నవరం: వైనతేయ ఎడమ ఏటిగట్టుపై పి.గన్నవరం శివారు పల్లేరువారిపేట సమీపంలో శుక్రవారం రాత్రి 10.30 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కపిలేశ్వరపుర మండలం పల్లపులంకకు చెందిన ఎం.వరప్రసాద్ (28) మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన బి.నాగేంద్ర, ఎం.విజయపోలును 108 వాహనంలో అమలాపురంలోని ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటనా ప్రదేశానికి చేరుకుని వివరాలు సేకరించారు. హెడ్‌కానిస్టేబుల్ కె.శ్రీనివాసరావు వెల్లడించిన వివరాల ప్రకారం పి.గన్నవరం మండలం ఆర్.ఏనుగుపల్లిలో వివాహం చూసుకుని ముగ్గురూ ద్విచక్ర వాహనంపై తిరిగి పల్లపులంకకు వెళ్తుండగా మార్గమధ్యలో పి.గన్నవరం శివారు పల్లేరువారిపేట సమీపంలో చెట్టును ఢీకొట్టారు. ద్విచక్ర వాహనం నడుపుతున్న వరప్రసాద్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఇతనికి భార్య, పాప, బాబు ఉన్నారు.

అనాథశవానికి అంత్యక్రియలు

అంబాజీపేట: వాకలగరువు పుష్కరఘాట్ రేవులో గుర్తుతెలియని యువకుడి మృతదేహాన్ని ఈ నెల 4న స్థానికులు గుర్తించారు. మూడు రోజులైనా తెలిసిన వారెవరూ రాకపోవడంతో అనాథ శవంగా భావించి అమలాపురంలోని పురపాలక కైలాస భూమిలో శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. పోలీసుల సహకారంతో అంబాజీపేటకు చెందిన నాగాబత్తుల సాహెబ్ మెమోరియల్ ట్రస్టు ఛైర్మన్ వెంకటసుబ్బారావు, ట్రస్టు సిబ్బంది అంత్యక్రియలు పూర్తిచేశారు.

చోరీకి యత్నించిన వ్యక్తికి దేహశుద్ధి

పేరవరం (ఆత్రేయపురం): పేరవరంలో దొంగతనాలతో ప్రజలు బెంబేలు పడుతున్న తరుణంలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి ఒక ఇంట్లోకి ప్రవేశించి చోరీకి యత్నించాడు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు నిందితుడిని పట్టుకుని దేహశుద్ధి చేసి కట్టేశారు. ఆ ఇంట్లో డ్వాక్రా సంఘానికి సంబంధించిన సుమారు రూ.4 లక్షలు ఉన్నట్లు సమాచారం. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్ రాము తెలిపారు.

మలికిపురం డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్యే దేవ, మాజీ ఎమ్మెల్యే వేమా తదితరులు

150 సంఖ్యలో ఒదిగిన పొదలాడ శాంతినికేతన్ విద్యార్థులు

కూనవరంలో జెండాతో ప్రదర్శన

వందేమాతరం.. మార్మోగిన గేయం

న్యూస్‌టుడే బృందం

వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాజోలు, పి.గన్నవరం, కొత్తపేట నియోజకవర్గాల్లోని పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ, మండల పరిషత్తు కార్యాలయాల్లో సామూహికంగా గీతాన్ని ఆలపించారు. విద్యార్థులతో కలిసి జాతీయ జెండాలు చేతపట్టి ప్రదర్శనలు నిర్వహించారు. మలికిపురం, కొత్తపేట, మామిడికుదురు, పి.గన్నవరం, అంబాజీపేట, అయినవిల్లి, సఖినేటిపల్లి, రాజోలు, ఆత్రేయపురం మండలాల్లో ప్రదర్శనలు నిర్వహించారు. పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మామిడికుదురులో అక్షరాల్లో ఒదిగిన దీప్తి పాఠశాల విద్యార్థులు

వాడపాలెంలో విద్యార్థులతో ఎమ్మెల్యే బండారు, నాయకులు

గ్రామం.. మురుగుమయం

కాలువ గట్లు ఎత్తు చేస్తేనే అడ్డుకట్ట

న్యూస్‌టుడే, మలికిపురం

కూనవరం మీడియం డ్రెయినుతో జి.పల్లిపాలెం గ్రామం ముంపునకు గురవుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలోని వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి గంటాలమ్మ ఆలయం వరకు, అగ్నికుల క్షత్రియ రామాలయం వద్ద కాలనీ, బీసీ కాలనీ, తాడి వారి గ్రూపు తదితర ప్రాంతాల్లో సుమారు 400 గృహాలను డ్రెయిన్ నీరు చుట్టుముడుతోంది. ఇళ్లలోంచి బయటికి వెళ్లాలంటే ముంపు నీటిలో దిగాల్సి రావడంతో రోజూ అవస్థలు పడుతున్నారు. రహదారులు నీట మునిగి వాహన చోదకులు ఇక్కట్ల పాలవుతున్నారు. కొబ్బరి చెట్లు కూడా దెబ్బతింటున్నాయని గగ్గోలు పెడుతున్నారు.

కూనవరం డ్రెయిను నుంచి ఇళ్ల చుట్టూ చేరుతున్న నీరు

పరిశీలించి పరిష్కారానికి కృషి

కూనవరం డ్రెయినుతో జి.పల్లిపాలెం గ్రామస్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని డ్రెయినేజీ డీఈఈ ఆర్.నాగార్జున చెప్పారు. తూర్పుపాలెం వంతెన నుంచి గంటాలమ్మ గుడి వరకు ర.భ.రహదారిని అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని ర.భ. శాఖ ఏఈ తెలిపారు.

వర్షం వచ్చిందంటే..

వర్షం వచ్చిందంటే కూనవరం డ్రెయిను, గూడపల్లి నెంబర్ 1 పంట కాలువల్లోంచి నీరు గట్లు దాటి ఊరిమీదకు వస్తోంది. కూనవరం మీడియం డ్రెయిన్.. శంకరగుప్తం మేజరు డ్రెయినులో కలుస్తుంది. శంకరగుప్తం మేజరు డ్రెయినులో నీరు కూడా కూనవరం డ్రెయిను ద్వారా గ్రామంలోకి చేరుతోందని స్థానికులు చెబుతున్నారు. గంటాలమ్మ గుడి కూడలి నుంచి జి.పల్లిపాలెంలో గూడపల్లి నెంబర్ 1 పంట కాలువ గట్టు వెంబడి తూర్పుపాలెం వంతెన వరకు విస్తరించిన ర.భ. రహదారిని ఎత్తు చేసి అభివృద్ధిచేస్తే ముంపును అరికట్టవచ్చని గ్రామస్థులు అంటున్నారు. రహదారి అభివృద్ధికి అడ్డు వచ్చే కొబ్బరి చెట్లను తొలగించి తమ వంతు సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నామని పలువురు రైతులు చెబుతున్నారు. కూనవరం డ్రెయిన్ గట్లను ఎత్తుచేసి అందులోని నీరు గ్రామంలోకి రాకుండా అదుపు చేయవచ్చంటున్నారు. గట్లను ఎత్తు చేయడానికి అవసరమైన మట్టి కూడా పక్కనే ఉన్న భూముల నుంచి లభ్యమవుతుందని గ్రామస్థులు సూచిస్తున్నారు.

రాష్ట్ర స్థాయికి వృత్తివిద్య నైపుణ్య ప్రదర్శన

ఏపీవో నుంచి జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందుకుంటున్న విద్యార్థి

మామిడికుదురు, న్యూస్‌టుడే: పీఎంశ్రీ ఉన్నత పాఠశాలల్లో వృత్తివిద్య కోర్సులకు సంబంధించి సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో శుక్రవారం నైపుణ్య పోటీలు జరిగాయి. మామిడికుదురు జడ్పీ ఉన్నత పాఠశాలలోని ఫుడ్ ప్రాసెసింగ్ విభాగం విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఏపీవో భీమారావు నుంచి జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందుకున్నారు. విద్యార్థులు రిటైల్ విభాగంలో ప్రతిభ చూపి తృతీయ స్థానం సాధించారని ప్రధానోపాధ్యాయుడు బి.చిరంజీవిరావు తెలిపారు. వృత్తివిద్య ఉపాధ్యాయులు మోనికాకృష్ణ, మధు, సత్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.



క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ

అంబాజీపేట: అంబాజీపేట పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ కె.ఎన్.శ్రీనివాస్, డాక్టర్ వి.గౌతమి ఆధ్వర్యంలో స్థానిక పీహెచ్‌సీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవ ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. ఇక్కడి పీహెచ్‌సీ నుంచి బయలుదేరి గ్రామంలో ప్రదర్శన సాగించారు. ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, పీహెచ్‌సీ సీహెచ్‌వో బి.అప్పారావు పాల్గొన్నారు.

సంపూర్ణ పారిశుద్ధ్యానికి సహకరించండి

మలికిపురం, న్యూస్‌టుడే: మలికిపురంలో పారిశుద్ధ్య చర్యలకు వ్యాపారులు, వినియోగదారులు సహకరించాలని పంచాయతీ కార్యదర్శి తాడి ఏసుబాబు విజ్ఞప్తి చేశారు. స్థానిక వాణిజ్య కూడలిలోని వ్యాపారులు తమ దుకాణాల వద్ద చెత్త బుట్టలు ఏర్పాటు చేసుకుని చెత్తను అందులో వేయాలని, వాటిని పంచాయతీ సిబ్బంది సేకరించి దూరంగా తరలిస్తారని తెలిపారు. రహదారులపై చెత్త వేసిన వ్యాపారులపై చర్యలు తీసుకోవడమే కాకుండా రూ.వెయ్యి జరిమానా విధిస్తామని హెచ్చరించారు. దుకాణాల వద్ద చెత్త ఉన్న ఫొటో తీసి పంపిస్తే వారికి రూ.250 బహుమతిగా ఇస్తామని చెప్పారు. దీనిపై మైక్‌లో ప్రచారం కల్పించారు. స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మిరియాల హనుమంతరావు స్పందిస్తూ, వ్యాపారులందరికీ పంచాయతీ నిర్ణయాన్ని తెలియజేశారు. అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

పౌర విధులపై అవగాహన

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఏర్పడి వందేళ్లు పూర్తయిన సందర్భంగా అమలాపురం పట్టణంలో విశ్వ హిందూ పరిషత్, భజరంగ్‌దళ్ కార్యకర్తలు ‘సమర్థ భారత నిర్మాణానికై రండి’ పేరుతో శుక్రవారం కరపత్రాలను పంపిణీ చేశారు. అమలాపురం పట్టణంలోని 25, 26వ వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి కుటుంబ విలువలు, ప్రకృతిని, పర్యావరణాన్ని, ఆరోగ్యం ఎలా కాపాడుకోవాలి, పౌర విధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శిరంగు నాయుడు, ఊటుకూరి సాంబయ్య, కోలా బాబ్జి, దొంగ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.లలో)

టమాటా: 30, వంగ(నలుపు/తెలుపు): 68, 48, బెండ: 46, పచ్చిమిర్చి: 30, కాకర: 40, బీర: 58, క్యాబేజీ: 35, క్యారెట్: 60, దొండ: 48, బంగాళాదుంప: 28, ఉల్లి: 28, గోరుచిక్కుడు: 45, దోస: 32, చిక్కుడు: 120, చామదుంప: 43, కంద: 55, బీట్‌రూట్: 56, కీరదోస: 39, అల్లం: 82, క్యాప్సికం: 100, చిలకడదుంప: 50, గుమ్మడి: 30, ముల్లంగి: 45, ఉసిరి: 80, నిమ్మ: 30, ఆనప: 40, పొట్ల: 25, అరటి(ఒకటి): 6.

– న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

అమలాపురం పట్టణం: 79939 35935, గ్రామీణం: 91000 20948

అల్లవరం: 91548 46718, ముమ్మిడివరం: 80085 74166

కాట్రేనికోన: 79950 67044 ఉప్పలగుప్తం: 91548 46716

స్పందనకు వందనం

సమస్య: కుర సాలవారివీధి రోడ్డుపై చెట్ల వ్యర్థాలను వదిలేయడంతో వాహనదారులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.
– ప్రభు, వ్యాపారి

సమస్య: చక్రధర్ రోడ్డు మురుగుకాలువపై పిచ్చిమొక్కలు పెరిగి దోమలు పెరిగిపోయాయి.
– రామయ్య, స్థానికుడు

సమస్య: భూపయ్యఅగ్రహారం మురుగుకాలువపై పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో మురుగు పారక ఇబ్బందులు పడుతున్నాం.
– అంజి, స్థానికుడు

పరిష్కారం: ఆయా వార్డుల సచివాలయ కార్యదర్శులకు పై సమస్యలను వివరించగా స్పందించారు. సిబ్బందితో వాటిని తొలగింపజేశారు.
– న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

ఆదాయం పెంపు.. అభివృద్ధికి పట్టం

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

అమలాపురం పురపాలిక అధికారులు ఆదాయం పెంపునకు మార్గాలు అన్వేషిస్తున్నారు. దీనికి అనుగుణంగా ఉన్న అవకాశాలపై దృష్టిసారిస్తున్నారు. దీనిలో భాగంగా పురపాలిక పరిధిలో వ్యాపార సముదాయాల ద్వారా వచ్చే ఆదాయంపై ప్రత్యేక దృష్టిపెట్టారు.

అమలాపురం పట్టణం

ట్రేడ్ లైసెన్స్ ఆధారంగా..

పురపాలిక పరిధిలో వ్యాపారం నిర్వహించాలనుకునే వారు ముందస్తుగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి. దీనికి అనుగుణంగా ఇప్పటివరకు షాపింగ్ మాల్స్‌కు ఆర్థిక సంవత్సరానికి రూ.6 వేలు, చిన్న దుకాణాలకు రూ.150 వరకు వసూలు చేస్తున్నారు.

కౌన్సిల్‌లో తీర్మానం

ఇటీవల నిర్వహించిన కౌన్సిల్ తీర్మానంలో ట్రేడ్ లైసెన్సుకు ప్రస్తుతం వసూలు చేస్తున్న రుసుమును 50 శాతం పెంచేలా తీర్మానం చేసి ఆర్‌జేడీ కార్యాలయానికి పంపారు. పురపాలిక పరిధిలో చిన్న దుకాణం నుంచి పెద్ద వ్యాపార సముదాయాల వరకు వేల సంఖ్యలో ఉన్నాయి. కేవలం 1,288 మంది మాత్రమే అనుమతులు తీసుకున్నారు. దీంతో ఏటా రూ.లక్షల్లో ఆదాయం కోల్పోతుంది. వీటన్నింటిపై అధికారులు దృష్టి కేంద్రీకరించారు.

ఇవీ వివరాలు (రూ.లక్షల్లో)		
సంవత్సరం	డిమాండ్	వసూలు
2024–25	10.90	7.43
2025–26	9.15	6.42

మొండి బకాయిలపై..

ప్రస్తుతం వసూలు చేస్తున్న ట్రేడ్ లైసెన్స్ రుసుము అతి తక్కువగానే ఉంది. దీన్నికూడా కొంతమంది సకాలంలో చెల్లించడం లేదు. మొండి బకాయిలు పేరుకుపోతున్నాయి. వీటిని పూర్తిస్థాయిలో వసూలు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

అనుమతులు రావాల్సి ఉంది

ట్రేడ్ లైసెన్స్ రుసుం పెంచేందుకు కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేసి ఆర్‌జేడీ కార్యాలయానికి పంపాం. అక్కడి నుంచి అనుమతులు వచ్చిన వెంటనే వాటికి అనుగుణంగా చర్యలు తీసుకుంటాం.
– నిర్మల్‌కుమార్, కమిషనర్, అమలాపురం

మహిళల నుంచి అర్జీ స్వీకరిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు

ప్రజల సమస్యలను పరిష్కరిస్తాం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ‘ప్రజా దర్బార్’ కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు తెలిపారు. అమలాపురం హౌసింగ్‌బోర్డు కాలనీలోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అమలాపురం పట్టణం, మండలం, ఉప్పలగుప్తం, అల్లవరం మండలాలకు చెందిన పలువురు పింఛన్లు, ఇళ్ల స్థలాలు, విద్యుత్తు సమస్యలు, రోడ్లు, మురుగు కాలువలు తదితర సమస్యలపై 154 అర్జీలు అందించారు. వీటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

విజేతలతో ప్రిన్సిపల్ సుధీర్‌బాబు, అధ్యాపకుడు

అమలాపురం విట్స్ కళాశాలలో చిత్రాలు గీస్తున్న విద్యార్థులు

సృజనతో మెరిసి.. ప్రతిభతో గెలిచి

‘ఈనాడు-ఈటీవీ’ ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురం విట్స్ జూనియర్ కళాశాలలో ‘ఈనాడు-ఈటీవీ’ ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ‘ప్రకృతి అందాలు’ అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి మూడు స్థానాల్లో ఎం.నవ్యశ్రీ, సీహెచ్ పావని, ఎం.స్పందన నిలిచారు. వీరికి ‘ఈనాడు’ సమకూర్చిన బహుమతులను, ప్రశంసాపత్రాలను కళాశాల ప్రిన్సిపల్ బి.సుధీర్‌బాబు, అధ్యాపకుడు కె.ధర్మేంద్ర అందజేశారు.

★ విద్యార్థుల్లో సృజన పెంపునకు ప్రతిభా పోటీలు దోహదపడతాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. అమలాపురంలోని వెల్లాలవారిఅగ్రహారం మహాత్మాగాంధీ మున్సిపల్ హైస్కూల్‌లో శుక్రవారం ‘ఈనాడు-ఈటీవీ’ ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. ‘మీకు ఇష్టమైన పండగ’ అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో 8, 9, 10వ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి మూడు స్థానాల్లో ఎం.మౌనిక, ఎస్.శ్రీవర్షిణి, ఎస్.ఈశ్వర్ నిలిచారు. విజేతలకు ‘ఈనాడు’ సమకూర్చిన బహుమతులను హెచ్‌ఎం గణ సత్యనారాయణ, ఉపాధ్యాయులు బీవీఎన్ వెంకటేశ్వరరావు, ప్రసాద్ వర్మ, చంద్రమోహన్, లక్ష్మీతులసి, శ్రీనివాసరావు అందజేశారు.

విజేతలతో హెచ్‌ఎం గణ సత్యనారాయణ, ఉపాధ్యాయులు

అమలాపురం మహాత్మాగాంధీ మున్సిపల్ హైస్కూల్‌లో చిత్రాలు గీస్తున్న విద్యార్థులు

వందేమాతరం.. 150 ఏళ్ల పండగ

అమలాపురం పట్టణం, ముమ్మిడివరం, కాట్రేనికోన, యానాం, న్యూస్‌టుడే: బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గేయం భారతదేశ చరిత్రలో జాతీయోద్యమ చైతన్య జీవనాడిగా నిలిచిందని ఆర్డీవో మాధవి తెలిపారు. వందేమాతరం గేయ రచన చేసి 150 సంవత్సరాలు నిండిన సందర్భంగా అమలాపురం పట్టణంలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో మాధవి, అధికారులు స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి గీతాలాపన చేశారు. ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాల మేరకు ఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ సుబ్బరాజు, ఎస్బీ సీఐ పుల్లారావు, ఆర్ఐ బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు. ● వెల్లాలవారిఅగ్రహారం మహాత్మాగాంధీ పాఠశాల హెచ్‌ఎం గణ సత్యనారాయణ ఆధ్వర్యంలో వందేమాతరం 150 ఆకృతిలో మానవహారం నిర్వహించారు. ● పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ వి.నిర్మల్‌కుమార్, ఛైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి, కౌన్సిలర్లు యేడిద శ్రీను తదితరులు గీతాలాపన చేశారు.

ముమ్మిడివరం జడ్పీ బాలికోన్నత పాఠశాల వద్ద

యానాం ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో..

అమలాపురం మహాత్మాగాంధీ పాఠశాలలో..

ఆర్డీవో మాధవితో కలిసి విద్యార్థినుల గీతాలాపన

ఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ ప్రసాద్, పోలీస్ అధికారులు..

అదుపుతప్పితే కాలువలోకే..

అమలాపురంలోని సూర్యనగర్ శివారు మురుగు కాలువపై పలకలు లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది. ఆ పక్కనే రోడ్డు నిర్మాణానికి ఇసుక, కంకరను వదిలేశారు. అటుగా వెళ్లే వాహనదారులు, ప్రయాణికులు అదుపుతప్పి పడిపోతున్నారు. రాత్రిపూట ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అధికారులు స్పందించి కాలువపై పలకలు వేయాలని అంతా కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

చట్టాలపై అవగాహనతో సత్వర న్యాయం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రజలు చట్టాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా సత్వర న్యాయం పొందొచ్చని ముమ్మిడివరం జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ రహంతుల్లా అన్నారు. జాతీయ న్యాయసేవాధికార దినోత్సవం సందర్భంగా స్థానిక కోర్టు ఆవరణలో శుక్రవారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సుకు ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రజలు తమకు జరిగిన అన్యాయాన్ని ఎలాంటి భయాందోళన లేకుండా కోర్టు దృష్టికి తీసుకువస్తే ఉచిత న్యాయ సహాయం అందిస్తామని చెప్పారు. అనంతరం కోర్టు ప్రాంగణం నుంచి బళ్లగేటు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం సెకండ్ క్లాస్ జడ్జి డి.రామ్‌దులార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్డి నాగేశ్వరరావు, న్యాయవాదులు టి.నాగరాజారావు, దాసరి సత్యనారాయణ, టి.శాంతిసుధ, కేఆర్‌కే రాజు, మట్టపర్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో జూనియర్ సివిల్ జడ్జి రహంతుల్లా, న్యాయవాదులు

విజేతలతో వేడుకల నిర్వాహకులు

ప్రత్యేక గుర్తింపు తెచ్చిన క్రీడ హాకీ

యానాం, న్యూస్‌టుడే: నిత్యం క్రీడాసాధన చేసేవారికి మంచి ఆరోగ్యం, నైపుణ్యం ఉంటాయని జిప్‌మెర్ ముఖ్య వైద్యాధికారి ఆనందరాజు అన్నారు. హాకీ ఆటను దేశంలో ప్రారంభించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా యానాం హాకీ క్లబ్ శతాబ్ది వేడుకను స్థానిక జీఎంసీ బాలయోగి స్టేడియంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలురు, బాలికల జట్లకు పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. సీగల్స్ ఇన్‌ఛార్జి మురళీధర్, చింతా వెంకన్న, అంజి తదితరులు పాల్గొన్నారు.

వ్యాను బోల్తా.. 14 మందికి గాయాలు

డ్రైవర్ నిద్రమత్తే ప్రమాదానికి కారణం

పెదతాడేపల్లి(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లి వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో కోనసీమ జిల్లాకు చెందిన 14 మందికి స్వల్ప గాయాలయ్యాయి. బాధితుల కథనం మేరకు.. కోనసీమ జిల్లా ముమ్మిడివరానికి చెందిన 14 మంది జీవనోపాధి నిమిత్తం ఏలూరు జిల్లా నారాయణపురం చేపల చెరువుల వద్దకు వేటకు వస్తుంటారు. ఈ క్రమంలో శుక్రవారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో కమ్మ కల్యాణ మండపం సమీపంలోకి వచ్చేసరికి డ్రైవర్ నిద్రలోకి జారడంతో వ్యాన్ అదుపు తప్పి పక్కనే ఉన్న రాయిని ఢీకొంది. ఈ ఘటనలో వ్యాను పక్కకు పడిపోగా అందులో ఉన్న వారందరూ బయటకు ఎగిరి పడటంతో గాయాలయ్యాయి. వీరిని తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించగా.. ప్రథమ చికిత్స అనంతరం స్వగ్రామానికి తరలివెళ్లారు. కొక్కిరిగడ్డ శ్రీహర్ష ఫిర్యాదు మేరకు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని తాడేపల్లిగూడెం గ్రామీణ ఎస్సై జేవీఎన్ ప్రసాద్ తెలిపారు.

బాధితునికి ఆర్థిక చేయూత

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: జగ్గన్నపేటకు చెందిన కొండా జగదీష్ అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న అమలాపురం మండలం బండారులంక దేవాంగ సంక్షేమ సంఘ అధ్యక్షుడు ఊటుకూరి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి చేతుల మీదుగా సభ్యులు రూ.28,232 నగదును శుక్రవారం అందజేశారు. పలువురు సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత దంత వైద్యశిబిరం

అల్లవరం, న్యూస్‌టుడే: కొమరగిరిపట్నం గ్రామంలో బీవీసీ ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహించారు. సుమారు 300 మందికి పలు రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం విద్యార్థులు గ్రామంలో పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త నాయుడు, వైద్యులు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాన్సర్ నివారణకు కృషి చేద్దాం

అమలాపురం పట్టణం, ఉప్పలగుప్తం, యానాం, న్యూస్‌టుడే: అమలాపురం ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ శంకరరావు ఆధ్వర్యంలో జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాధి నివారణకు కృషి చేయాలని అంతాకలిసి ప్రతిజ్ఞ చేసి, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎంవో అనూష, సుధీర్‌కుమార్, చంద్రశేఖర్, ఆవుపాటి వేణుగోపాల్, వలవల శివరావు, సిబ్బంది పాల్గొన్నారు. ● క్యాన్సర్‌పై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అమలాపురం మండలం బండారులంక సర్పంచి పెనుమాల సుజాత సూచించారు. గ్రామంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. వైద్యసిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు. ● వివిధ రకాల క్యాన్సర్లపై పరీక్షలు నిర్వహించి గుర్తిస్తే ప్రాథమిక దశలోనే నివారించడం సులువని యానాంలోని జిప్‌మెర్ ముఖ్య వైద్యాధికారి ఆనందరాజ్, గైనకాలజిస్ట్ నవేషాదుర్గ వివరించారు. జాతీయ క్యాన్సర్ దినోత్సవంగా సందర్భంగా వ్యాధి లక్షణాలు, కారణాలు, చికిత్స వంటి అంశాల్ని రోగులు, ప్రజలకు వివరించారు. వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రిలో ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది

బండారులంకలో ర్యాలీ..

యానాం అభివృద్ధికి నిధులివ్వండి: మల్లాడి

యానాం, న్యూస్‌టుడే: యానాంను పర్యాటకంగా తీర్చిదిద్దడానికి నిధులిచ్చి ప్రోత్సహించాలని కేంద్ర పర్యాటకశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు కోరారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మంత్రిని శుక్రవారం కలిశారు. రిలయన్స్ సంస్థ సీఎస్సార్ నిధులతో గిరియాంపేటలో నిర్మించిన ఒబిలిస్క్ టవర్‌ను పూర్తిస్థాయిలో ఆధునికీకరించి, కన్వెన్షన్ సెంటర్, మౌలిక వసతుల ఏర్పాటుకు రూ.20 కోట్లు, గోదావరి పుష్కరాలు రానున్న తరుణంలో రాజీవ్‌బీచ్ పరిసరాల్ని ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేయడానికి రూ.16.45 కోట్లు, గౌతమి గోదావరి తీరంలో వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటుకు రూ.10 కోట్లు, బొటానికల్ గార్డెన్, బుద్ధా పార్కు తదితర నిర్మాణాల అభివృద్ధికి రూ.3 కోట్లు ఇవ్వాలని కోరానన్నారు.

ఉద్యోగినుల పని వేళల పెంపు

యానాం, న్యూస్‌టుడే: పురుషులతో సమానంగా ఉద్యోగావకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో మహిళలు పరిశ్రమల్లో పనిచేసే సమయాన్ని రాత్రి 7 నుంచి 10 గంటలకు పెంచినట్లు కార్మికశాఖ కమిషనర్ ఆర్.స్మిత తెలిపారు. పుదుచ్చేరి పరిశ్రమల చట్టాన్ని సరళీకరించి ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.

గొల్లవిల్లి విద్యార్థినికి అభినందన

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: గొల్లవిల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థిని గాలిదేవర యశస్విని జాతీయస్థాయి వాలీబాల్ జట్టులో చోటు సంపాదించింది. ఇటీవల పలమనేరులో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్-19 పోటీల్లో ప్రతిభ కనబరిచింది. ఈ నెల 12 నుంచి 17 వరకు మధ్యప్రదేశ్‌లో జరిగే పోటీల్లో రాష్ట్ర జట్టు తరఫున ఆడనుంది. శుక్రవారం ఈమెను గ్రామస్థులు, పాఠశాల కమిటీ, హెచ్‌ఎం కనకదుర్గ, పీడీలు అభినందించారు.

ఆందోళన చేస్తున్న కాంగ్రెస్, సీఐటీయూ నాయకులు

పెంచిన విద్యుత్తు ఛార్జీలు తగ్గించాలి

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరి ప్రభుత్వం ఏకపక్షంగా పెంచిన విద్యుత్తు ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ యానాం కాంగ్రెస్ పార్టీ శుక్రవారం పరిపాలనాధికారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించింది. తక్షణమే రద్దు చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరదాని దినేష్, కాటంశెట్టి రామ్మూర్తి, వీసీకే పార్టీ ప్రతినిధి మెల్లం శ్రీను డిమాండ్ చేశారు. ★ యానాం కార్మికశాఖలో అసిస్టెంట్ లేబర్ ఇన్‌స్పెక్టర్ పోస్టు ఏడాదిగా భర్తీ చేయకపోవడాన్ని నిరసిస్తూ సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జి.దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో కార్మిక సంఘాల సభ్యులు ఆందోళన చేశారు. ★ యానాం ప్రజాపనులశాఖలో 20 ఏళ్లగా పనిచేస్తున్న 126 మంది ఎఫ్‌టీసీఎల్‌ఆర్(ఫుల్‌టైం క్యాజువల్ లేబర్) ఉద్యోగులు తమ సర్వీసును క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేశారు.

తాకితే ప్రాణాలు పోయినట్టే

– న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

జిల్లా కేంద్రమైన అమలాపురం పట్టణంలో విద్యుత్తు తీగలు, నియంత్రికలు చేతి కందే ఎత్తులో వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. వాటిపైన, పక్కన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సినిమా హీరోలు, క్రీడాకారులు, వ్యాపార ప్రకటనల వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. తీగలపై పిచ్చిమొక్కలు విపరీతంగా పెరుగుతున్నాయి. ప్రజలు నిత్యం సంచరించే వ్యాపార, వాణిజ్య సముదాయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, బ్యాంకులు, ఆసుపత్రులు, కల్యాణ మండపాలు, గృహాలు, బహుళ అంతస్తుల భవనాల వద్ద సైతం ఇదే పరిస్థితి నెలకొంది. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు వాటి సమీపం నుంచే ప్రయాణిస్తున్నారు. దీంతో భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు తగు రక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నారాయణపేట రోడ్డులో వేలాడుతున్న విద్యుత్తు తీగలు

సుమారు 40 కిలోమీటర్ల మేర..

పట్టణంలో సుమారు 40 కిలోమీటర్ల పరిధిలో విద్యుత్తు తీగల వ్యవస్థ ఉంది. వాటిలో దాదాపు సగంపైనే ఈదురుగాలులు, జోరు వర్షాలకు ఫ్లెక్సీలు, చెట్లకొమ్మలు, హోర్డింగులు పడి తెగిపోతున్నాయి. వానాకాలంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా పలు ప్రాంతాల్లో నియంత్రికల చుట్టూ రక్షణ వలయాలు లేకపోవడంతో ప్రమాదకరంగా మారాయి. వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా ప్రాణాలు పోయే పరిస్థితి నెలకొంది. మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్‌కుమార్ ఆదేశాల మేరకు ఫ్లెక్సీల తొలగింపుపై చర్యలు మొదలుపెట్టినట్లు పట్టణ ప్రణాళికాధికారిణి రాణీసంయుక్త తెలిపారు. ప్రత్యేక డ్రైవ్ పెట్టి అనుమతి లేనివాటిని సిబ్బందితో తొలగిస్తున్నామన్నారు.

అవగాహన కల్పిస్తాం

విద్యుత్తు తీగలను సరిచేసే ప్రక్రియ చేపడతున్నాం. పాడైన, ఒరిగిపోయిన స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తున్నాం. ప్రజలకు, ఫ్లెక్సీలు కట్టేవారికి అవగాహన కల్పిస్తున్నాం. నియంత్రికల వద్ద రక్షణ గోడలను నిర్మించేలా చర్యలు చేపడతాం.
– ఆనంద్‌రాజ్, విద్యుత్తుశాఖ ఏఈ

దర్యాప్తు వేగవంతం చేయాలి

ఉప్పలగుప్తం: ఉప్పలగుప్తం పంచాయతీలో జరిగిన అక్రమాలపై దర్యాప్తును వేగవంతం చేయాలని కోరుతూ గ్రామస్థులు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. గతంలో సర్పంచిపై చేసిన ఆరోపణలపై ఈ నెల 7న ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని అధికారులు నియమించారు. ఈ సందర్భంగా దర్యాప్తును త్వరితగతిన నిర్వహించాలని కోరుతూ గ్రామస్థులు ఎంపీడీవో కృష్ణకు వినతిపత్రం అందించారు.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

నా క్లయింటు బోయిన రాజేష్‌కుమార్, S/o. ధర్మారావు, డో.నెం. 35-18-8/2, కస్పా గొల్ల వీధి, మంగళవారపు పేట, రాజమండ్రి, తూ॥గో॥జిల్లాలో నివసిస్తున్న నా క్లయింటు అన్న గారైన (లేటు) బోయిన గంగాధర్ పేరున గల ఒరిజినల్ దస్తావేజులు 1) 1346/2018, Dt. 20-2-2018, SRO, అమలాపురం, 2) 5001/2019, Dt. 14-8-2019, SRO, అమలాపురం నెంబర్లు గల ఒరిజినల్ దస్తావేజులు ది. 04-11-2025వ తేదీన ఎ.వేమవరం నుండి అమలాపురం బస్టాండ్ వెళ్ళుచుండగా అమలాపురం మార్గం మధ్యలో పడిపోయినవి. ఎవరికైన దొరికిన ఎడల క్రింది ఫోన్ నెంబరుకు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాము. తెలియపర్చినవారికి తగిన పారితోషకం ఇవ్వబడును.

ఎస్.వి.రమణ, అడ్వకేట్
రాజమండ్రి, సెల్: 9515253431

(c) eenadu

మండపేట

•మండపేట • రామచంద్రపురం

సత్తెమ్మతల్లికి ప్రత్యేక పూజలు

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: కార్తిక శుక్రవారం సందర్భంగా ద్వారపూడి కొండపల్లివారివీధిలో కొలువైన సత్తెమ్మతల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వనసమారాధన ఏర్పాటుచేశారు. అమ్మవారికి అన్నప్రసాదాలు నివేదించి అనంతరం భక్తులకు అందించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని అన్నప్రసాదం స్వీకరించారు.

అమ్మవారికి నివేదించిన అన్నప్రసాదం

ఉపాధ్యాయుల ఐక్యతతోనే హక్కుల సాధన

కాజులూరు: ఉపాధ్యాయుల ఐక్యతతోనే హక్కులు సాధించుకోవచ్చని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సూరిబాబు అన్నారు. శుక్రవారం కాజులూరులో మండల కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. నూతన అధ్యక్షుడిగా వి.భానుప్రకాశ్, ప్రధాన కార్యదర్శిగా ఎన్.గణేష్, సహాధ్యక్షుడిగా కేవీవీ సత్యనారాయణ, మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఎన్.రాజేశ్వరి, మరికొందరు సభ్యులుగా ఎంపికయ్యారు.

పోక్సో చట్టంపై అవగాహన

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురంలోని డిగ్రీ వసతిగృహాల్లోని విద్యార్థులతో పాటు హైస్కూల్ విద్యార్థులకు పోక్సో చట్టంపై వసతిగృహంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. లోక్ అదాలత్ సభ్యులు దొమ్మలపాటి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వసతిగృహం అధికారులు పాల్గొన్నారు.

ప్రాంతీయ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: ప్రాంతీయ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలందిస్తూ రోగుల్లో నమ్మకం పెంచాలని ఆర్డీవో డి.అఖిల వైద్య సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఆసుపత్రిలోని పలు విభాగాల్లో ఆమె ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఆసుపత్రి సేవలు, సిబ్బంది హాజరు, మందుల నిల్వ, రోగుల సమస్యలు, పరిశుభ్రత అంశాలు పరిశీలించి లోపాలను గుర్తించి సరిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. క్యాజువాలిటీలో సేవలు పరిశీలించి రోగులతో మాట్లాడారు. సిబ్బంది ఎంతమంది ఉన్నారు, ఇంకా ఎన్ని ఖాళీలున్నాయని ఆరాతీశారు. ఆసుపత్రిలోని ఎముకలు, చర్మవ్యాధుల వైద్యుల కొరతతో చాలా కేసులను కాకినాడకు పంపుతున్నామని వైద్యులు చెప్పగా ఆయా పోస్టులను త్వరలో భర్తీచేయాలని డీసీహెచ్‌ఎస్‌ను ఆర్డీవో కోరారు. డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు ఆసుపత్రి వెనుక భాగంలోని ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో డీసీహెచ్‌ఎస్ కార్తిక్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీన్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ గొల్లపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రిలో వైద్య పరికరం పనితీరును పరిశీలిస్తున్న ఆర్డీవో అఖిల

దళారులదే మేత

పెరిగిన గ్రాసం ధరతో పాడి రైతులకు కష్టాలు

న్యూస్‌టుడే, ద్రాక్షారామ

వ్యవసాయంలో యాంత్రీకరణ నేపథ్యంలో సాగు ఖర్చుతగ్గి దిగుబడి పెరుగుతున్నా పాడి రైతులకు కష్టాలు తప్పడం లేదు. యంత్రాలతో వరికోతలు చేపట్టడం ఒక కారణమైతే, ఆక్వా సాగుతో వరిసాగు విస్తీర్ణం తగ్గిపోవడం మరో కారణంగా కనిపిస్తోంది. ఎకరా పొలంలోని ఎండుగడ్డిని రైతు నుంచి రూ.5 వేల నుంచి 6 వేల మధ్య కొనుగోలు చేయడం దీనికి నిదర్శనం. ఈ పరిస్థితుల్లో పశు పోషణే జీవనాధారంగా ఎంచుకున్నవారికి పెరిగిన ధరలు చుక్కలు చూపిస్తున్నాయి.

యంత్రంతో కోస్తున్న వరి పొలం

రామచంద్రపురం నియోజకవర్గంలో 54,600 ఎకరాల్లో వరిసాగు చేస్తున్నారు. ఆయా పొలాల్లో 70 శాతానికి పైగా ఈ ఏడాది వరికోత యంత్రాలతోనే మాసూళ్లు చేపట్టారు. ప్రధానంగా రామచంద్రపురం మండలం, కె.గంగవరం మండలాల్లో దాదాపు అన్ని గ్రామాల్లో యంత్రాలతోనే కోతలు చేస్తున్నారు. ఆయా చోట్ల ఎండుగడ్డికి డిమాండ్ బాగా పెరిగింది. అధిక ధరతో కొనుగోలు చేసిన గడ్డిని కూలీలతో ట్రాక్టరుపైకి చేర్చుకుని ఇళ్లు, మకాం వద్దకు చేర్చే సరికి ఎకరాకు రూ.7 వేల వరకు ఖర్చవుతోంది. ఇక గడ్డి వ్యాపారం చేసే దళారులు ఎండుగడ్డిని కొనుగోలుచేసి దూరాన్ని బట్టి డిమాండ్ పెంచుతూ రైతులకు రూ.10 వేల నుంచి 12 వేల మధ్యలో విక్రయిస్తున్నారు. ప్రస్తుతం పచ్చగడ్డి లభ్యత బాగా తగ్గిపోయింది. మామూలుగా ఒక పశువు రోజుకు 15 నుంచి 18 కిలోల ఎండుగడ్డి, పచ్చగడ్డి అయితే 20 కిలోల వరకు తింటుంది. పచ్చగడ్డి అందుబాటులో లేనివారు కేవలం ఎండుగడ్డి, దాణాతో పశువులను మేపుతున్నారు. ఇంతంత ధరలు పెట్టి గడ్డికొంటూ పశువులను మేపడం తమవల్ల కావట్లేదని పాడి రైతులు పేర్కొంటున్నారు.

వరిసాగు చేసినా కొనాల్సి వస్తోంది..

నేను నాలుగెకరాల్లో వరి సాగు చేస్తున్నాను. ప్రస్తుతం వర్షాలకు పొలం మొత్తం నేలకు వాలిపోయింది. ప్రస్తుతం కోత యంత్రంతో కోస్తే గడ్డి పనికిరాకుండా పోతుంది. దీనివల్ల పాడిరైతుగా గడ్డిని కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ ఎండుగడ్డిని ట్రాక్టర్‌తో తీసుకొచ్చి గడ్డివాముగా వేయాలంటే వేలల్లో ఖర్చవుతోంది. ఎకరా గడ్డికి రూ.6 వేల నుంచి 10 వేలు వరకు ఖర్చుచేసి పశువులను మేపడం కష్టంగా మారుతోంది.

- గెద్దాడ కృష్ణప్రసాద్, వేగాయమ్మపేట

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

మండపేట, న్యూస్‌టుడే: రాజీవ్ గృహకల్ప సముదాయ సమీపంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల నేపథ్యంలో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ కె.రత్నాలరావు, మండపేట డీఈఈ సీహెచ్ శ్రీధర్ తెలిపారు. బైపాస్‌రోడ్డు, ఏడిదరోడ్డు, రాజీవ్ గృహకల్ప సముదాయ కాలనీ, సంగంకాలనీ, విజయలక్ష్మీనగర్, మెహర్ ఆశ్రమం, సత్యశ్రీరోడ్డు, మెయిన్‌రోడ్డు, బస్‌స్టాండ్ రోడ్డు, తర్వాణిపేట, సెయింట్ ఆన్స్ పాఠశాల, వీరభద్రపురం, బ్యాంకు కాలనీల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని వివరించారు.

మండపేట గ్రామీణం: ఏడిద సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరాకు అంతరాయం కలుగుతుందని రామచంద్రాపురం ఈఈ కె.రత్నాలరావు తెలిపారు. సాధారణ మరమ్మతులు, చెట్టుకొమ్మల తొలగింపు చర్యల్లో భాగంగా ఏడిద గ్రామంతో పాటు ఏడిద సావరం, ఏడిద కొత్తూరు, ఏడిద సీతానగరం గ్రామాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని వివరించారు.

ఎమ్మెల్యేకు జేఏసీ సభ్యుల అభినందన

మండపేట, న్యూస్‌టుడే: మండపేట నియోజకవర్గాన్ని రాజమహేంద్రవరంలో విలీనం చేసేందుకు కృషిచేసిన ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావును జేఏసీ సభ్యులు అభినందించారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం శాసన సభలో మాట్లాడటంతో పాటు ముఖ్యమంత్రిని నేరుగా కలిసి విజ్ఞప్తిచేసి, మంత్రుల కమిటీ సభ్యులకు విలీనంతో కలిగే ఉపయోగాల గురించి అవగాహన కల్పించడంలో సఫలీకృతమయ్యారని జేఏసీ సభ్యులు వ్యాఖ్యానించారు. శుక్రవారం ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు రెడ్డి రాధాకృష్ణ, కామన ప్రభాకరరావు, దూలి జయరాజు, కె.కృష్ణవేణి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

ద్రాక్షారామ: హసనబాదలోని మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి ఆలయంలో ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠా కార్యక్రమం శుక్రవారం వైభవంగా జరిగింది. దాత సత్తి సుబ్బారెడ్డి, సీతారత్నం దంపతులతో పూజల అనంతరం ఉండి అక్కయ్య శర్మ ఆధ్వర్యంలో ఉదయం 10.28 గంటలకు ప్రతిష్ఠ నిర్వహించిన అనంతరం అన్నసమారాధన ఏర్పాటుచేశారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, చింతపల్లి వీరభద్రరావు, సర్పంచి నాగిరెడ్డి సతీష్‌రావు, చింతపల్లి నాగశివప్రసాద్ పాల్గొన్నారు.

తూర్పులో మండపేట విలీన ప్రక్రియ దాదాపు పూర్తి

● మండల సమావేశంలో ఎమ్మెల్యే

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండపేట నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేసే ప్రక్రియ దాదాపు పూర్తయిందని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. మండపేట నియోజకర్గాన్ని తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేసే ప్రక్రియ 90 శాతం వరకు పూర్తయిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదముద్ర వేయడమే మిగిలిందన్నారు. మొంథా తుపాన్‌ను అధికారులు సమర్థంగా ఎదుర్కొన్నారని వారి పనితీరును అభినందించారు. ఎమ్మెల్యే పలు శాఖల అధికారుల నుంచి అభివృద్ధి పనులపై ఆరాతీశారు. కేశవరం పీహెచ్‌సీ వైద్యాధికారి సీహెచ్.రమ్యశ్రీ, పశువైద్యాధికారి ఎం.సతీష్, గృహ నిర్మాణ సంస్థ ఏఈ చైతన్య, విద్యుత్ ఏఈ రవికుమార్, తహసీల్దార్ పి.తేజేశ్వరరావు, ఐసీడీఎస్ ఏడిద సూపర్‌వైజర్ శ్రీదేవి తమ శాఖల ప్రగతి, అభివృద్ధి పనుల వివరాలు వివరించారు. వ్యవసాయాధికారి బాలకృష్ణ మాట్లాడుతూ మండలానికి సంబంధించి 9,756 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు అంచనా వేశామని, మొత్తం 8,134 మంది రైతులు పంట నష్టపోయినట్లు గుర్తించామని చెప్పారు. హెక్టారుకు రూ.25 వేల పరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. తహసీల్దార్ పి.తేజేశ్వరరావు మాట్లాడుతూ పునరావాస కేంద్రాల్లో 309 మందికి ఆశ్రయం కల్పించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.సత్యనారాయణ మూర్తి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి రామకృష్ణ, వైస్ ఎంపీపీ జి.వెంకటరమణ, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సొసైటీ ఛైర్మన్‌లు, పంచాయితీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేగుళ్ల

వైకాపా ఎంపీటీసీ సభ్యుల గైర్హాజరు..

ఎంపీపీ వుండమట్ల వాసుపై వైస్‌ఎంపీపీ పసుమర్తి నాగబాబు, ఎంపీటీసీ సభ్యులు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిన నేపథ్యంలో సర్వసభ్య సమావేశానికి వైకాపాకు చెందిన 11 మంది ఎంపీటీసీ సభ్యులు గైర్హాజరయ్యారు. దీనిపై ఈనెల 19న ఓటింగ్ జరగనుంది. మొత్తం 20 మంది ఎంపీటీసీ సభ్యుల్లో ప్రస్తుతం వైకాపా నుంచి 11 మంది, తెదేపా నుంచి 9 మంది సభ్యులుగా ఉన్నారు.

నైపుణ్య చిత్రాలు.. పట్టారు బహుమతులు

మండపేట, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో శుక్రవారం సెయింట్ ఆన్స్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో నిర్వహించిన ప్రతిభాపాటవ పోటీల్లో 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మీకు ఇష్టమైన పండుగ అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో నైపుణ్యం చాటుతూ చిత్రాలు గీశారు. 9వ తరగతి విద్యార్థిని ఎ.మహిప్రియ ప్రథమ బహుమతి, 7వ తరగతి విద్యార్థిని వి.కావ్యశ్రీ ద్వితీయ బహుమతి, 8వ తరగతి విద్యార్థిని ఎస్.కె.వహీద తృతీయ బహుమతి సాధించారు. విజేతలకు 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ షీబా, ప్రిన్సిపల్ సిని జోష్, వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ మరియ అందించారు. న్యాయనిర్ణేతలుగా జి.అనిత పుష్పకుమారి, కె.ఆశాజ్యోతి, వి.రామలక్ష్మి వ్యవహరించారు.

చిత్రలేఖనం పోటీలో విద్యా వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థులు

చిత్రాలు గీస్తున్న సెయింట్ ఆన్స్ విద్యార్థులు

విద్యా వికాస్ జూనియర్ కళాశాలలో..

స్థానిక విద్యావికాస్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన పోటీల్లో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. ప్రకృతి అందాలు అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖన పోటీలో ఆకర్షణీయమైన చిత్రాలకు ప్రాణంపోశారు. ప్రథమ సంవత్సరం విద్యార్థిని ఎ.లాస్యశ్రీ ప్రథమ బహుమతి, కె.దీక్షిత ద్వితీయ బహుమతి, ఇంటరు ద్వితీయ సంవత్సరం చదువుతున్న తేజస్విని తృతీయ బహుమతికి ఎంపికయ్యారు. వీరికి 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను కరస్పాండెంట్ వర్రే సత్యనారాయణ అందించారు. ప్రిన్సిపల్ టి.దుర్గారావు పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో వి.వెన్నెల, ఎం.దుర్గాభవాని, కె.ద్వారకాదుర్గ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

ప్రతిభచాటిన వారికి బహుమతులు అందించిన కరస్పాండెంట్ సత్యనారాయణ

విజేతలకు బహుమతులు అందించిన సిస్టర్స్

'డీఏపీ, యూరియా విక్రయాలు నిలిపేస్తున్నాం'

పామర్రు: మండలంలోని అన్ని ఎరువుల దుకాణాల్లో శనివారం నుంచి డీఏపీ, యూరియా అమ్మకాలు నిలిపివేస్తున్నట్లు ఎరువుల దుకాణ యజమానుల సంఘం ప్రతినిధులు తెలిపారు. సంఘం అధ్యక్షుడు నేమాని సత్యనారాయణ (పిండికొట్టు సత్తిబాబు) అధ్యక్షతన శుక్రవారం కె.గంగవరంలో జరిగిన సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు. ఎరువులు కొనుగోలుచేసే సందర్భంలో ఆయా సంస్థల డీలర్లు వాటికి సంబంధించిన ఉప ఉత్పత్తులు అందిస్తున్నారని, ఇవి రైతులకు ఏమాత్రం ఉపయోగపడేవికాదన్నారు. ఆయా అంశాలను చర్చించిన తర్వాతే ఉత్పత్తులను ప్రైవేటు డీలర్ల దుకాణాల్లో విక్రయించరాదని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. సంఘం కన్వీనర్ పోతంశెట్టి వి.వి.సత్యనారాయణ (పెదబాబు), మానే రామారావు, సలాది భద్రరావు, ఎస్.సుబ్రహ్మణ్యేశ్వరరావు పాల్గొన్నారు.

చెట్టును ఢీకొని యువకుడి దుర్మరణం

పి.గన్నవరం, న్యూస్‌టుడే: వైనతేయ ఎడమ ఏటిగట్టుపై పి.గన్నవరం శివారు పల్లేరువారిపేట సమీపంలో శుక్రవారం రాత్రి 10.30 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కపిలేశ్వరపుర మండలం పల్లపులంకకు చెందిన ఎం.వరప్రసాద్ (28) మృతిచెందాడు. తీవ్రంగా గాయపడిన బి.నాగేంద్ర, ఎం.విజయపౌలును 108 వాహనంలో అమలాపురంలోని ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటనా ప్రదేశానికి చేరుకుని వివరాలు సేకరించారు.

కుంగిన కాలువ.. లేదా తీరిక..?

తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం నుంచి కోనసీమ జిల్లా మండపేట, నల్లూరు మీదుగా ప్రవహించే నల్లూరు కాలువ గట్టు ఇటీవలి వర్షాలకు మూడడుగుల దిగువకు కుంగిపోయింది. సహజ వాయువుల అన్వేషణలో భాగంగా ఓఎన్జీసీ ఏర్పాటుచేసిన సైట్‌కు వెళ్లేందుకు గ్రావెల్‌తో రోడ్డు ఏర్పాటుచేయగా ప్రస్తుతం రోడ్డు మధ్యలో సగం వరకు దిగబడిపోయి ప్రమాదకరంగా మారింది. తాజాగా ఖరీఫ్ పంట కోతలు ప్రారంభించిన నేపథ్యంలో పంటను గట్టు మీదుగా తరలించేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని డ్రెయిన్స్ డీఈ పోచారావురెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే పరిశీలిస్తామన్నారు. సంబంధిత వ్యక్తులతో గట్టును పటిష్ఠం చేసే చర్యలు చేపడతామని వివరించారు. – న్యూస్‌టుడే, మండపేట

నేతన్నకు అండగా ప్రభుత్వం

పామర్రు, న్యూస్‌టుడే: చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని మండల తెదేపా అధ్యక్షుడు మేడిశెట్టి రవికుమార్ అన్నారు. మండలంలోని శివలలో శుక్రవారం నేతన్నల కుటుంబాలకు మొంథా తుపాను సాయం అందించే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఎర్రపోతవరం నీటి సంఘం అధ్యక్షుడు నిడదవోలు సుబ్రహ్మణ్యేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఒక్కో కుటుంబానికి 50 కిలోల బియ్యం, కందిపప్పు, నూనె, పంచదార, కూరగాయలు, నిత్యావసరాలు అందించారు. శివల, అద్దంపల్లి, కోటిపల్లి, విలాసగంగవరం, వట్రపూడి గ్రామాల్లోని 725 కుటుంబాలకు సాయం అందించినట్లు వివరించారు. కార్యక్రమంలో అనుసూరి బుజ్జి, బలుసు శివప్రసాద్, చేనేత సంఘ ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.

శివలలో చేనేత కార్మికులకు సాయం అందిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

జిల్లాస్థాయి నైపుణ్య పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

తాము తయారుచేసిన దుస్తులు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

అంగర, న్యూస్‌టుడే: అమలాపురంలో జిల్లాస్థాయి పీఎంశ్రీ ఉన్నత పాఠశాలల నైపుణ్య పోటీల్లో కపిలేశ్వరపురం మండలం మాచర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభచాటారు. దుస్తుల ఎంబ్రాయిడరీ విభాగంలో తొమ్మిదో తరగతి విద్యార్థినులు గంగుమళ్ల దుర్గామహాలక్ష్మి, సుంకర ఉమాసత్యవేణి, సూర్యక్రాంతి, ధనలక్ష్మి, రాజేశ్వరి తయారుచేసి ప్రదర్శించిన దుస్తులను డీఈవో సలీంబాషా పరిశీలించి అభినందించారు. ఈ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థినులకు జీసీడీవో భీమారావు, ఏపీసీ మమ్మీ, వీసీ రమేష్ తదితరులు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందించారు. త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని వృత్తివిద్యా శిక్షకురాలు లలిత తెలిపారు.

గుండెలనిండుగా.. వందేమాతరం

మండపేట, మండపేట గ్రామీణం, అంగర, ద్రాక్షారామ, పామర్రు, న్యూస్‌టుడే: వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలైన సందర్భంగా మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లోని పలు కేంద్రాల్లో శుక్రవారం భక్తిశ్రద్ధలతో గేయాలాపన సాగింది. వివిధ పాఠశాలలు, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో వందేమాతరం అంటూ విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు శ్రావ్యంగా ఆలపించారు. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ఎంపీపీ కార్యాలయం, తెదేపా కార్యాలయంలో నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని చేతపట్టుకుని వందేమాతరం గేయం పాడారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, సొసైటీ అధ్యక్షుడు మల్లిపూడి గణేశ్వరరావు, కాశీ విశ్వనాథం, మందపల్లి దొరబాబు తదితరులు పాల్గొన్నారు. జడ్పీ బాలికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి భాజపా నియోజకవర్గం ఇన్‌ఛార్జి కోటిపల్లి సాయిరాం, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు కోన సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు నాళం ఫణిప్రకాశ్, గొడవర్తి రామచంద్రరావు, ప్రధానోపాధ్యాయుడు ముంగర వెంకట్రాజు పాల్గొన్నారు. ● కపిలేశ్వరపురం మండలంలోని పలు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో సామూహికంగా ఆలపించారు. తహసీల్దార్ జి.శ్రీనివాస్, ఎంపీడీవో భానోజీ, ఆర్‌ఎస్ఎస్ కార్యకర్తలు దానేటి శరత్, కంకటాల నాగబాబు, ఉండమట్ల వెంకటేశ్వరరావు, బ్రహ్మం పాల్గొన్నారు. ● రామచంద్రపురం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో అఖిల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు అలంకరించి సామూహికంగా గీతాలాపన చేశారు. భాజపా పట్టణ అధ్యక్షుడు దునే శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొట్టువాడ హరిబాబు, జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్ సలాది సతీష్‌నాయుడు పాఠశాలల్లో పాల్గొన్నారు. ● వందేమాతరం గేయ రచయిత వివరాలను పామర్రులో వివరించారు. ప్రధాని నరేంద్రమోదీ ప్రసంగాన్ని విద్యార్థులకు ప్రత్యక్ష ప్రసారంలా వినిపించారు. కె.గంగవరం ఉన్నత పాఠశాలలో 15 అడుగుల జాతీయజెండాకి ఉపాధ్యాయులు, విద్యార్థులు వందనం సమర్పించారు. ఎంఈవో చోడిశెట్టి ఆంజనేయులు, జిల్లా సైన్సు అధికారి జి.వి.ఎస్.సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయుడు యర్రా ఈశ్వరుడు తదితరులు మాట్లాడారు. ● ద్రాక్షారామ జడ్పీ ఉన్నత పాఠశాలలో భాజపా మండల అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

ద్రాక్షారామలో 150 అంకెల్లో ఒదిగిన విద్యార్థులు

క్యాన్సర్‌పై అవగాహన శిబిరం

మండపేట గ్రామీణం, అంగర: కేశవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద శుక్రవారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం నిర్వహించారు. స్థానికులకు క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. వైద్యాధికారి సీహెచ్.రమ్యశ్రీ మాట్లాడుతూ.. క్యాన్సర్‌పై విజయం స్క్రీనింగ్‌తోనే సాధ్యమన్నారు. ముందుగానే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చన్నారు. కార్యక్రమంలో సిబ్బంది ఎం.మాణిక్యం, ఆరోగ్య కార్యకర్తలు, ఆశలు పాల్గొన్నారు. పడమర ఖండ్రిక, కపిలేశ్వరపురం, తాతపూడి, అంగర గ్రామాల్లో ర్యాలీలు, అవగాహన సమావేశాలు నిర్వహించారు.

కేశవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

భక్తిశ్రద్ధలతో జ్వాలాతోరణం

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: కార్తికమాస కృత్తిక నక్షత్రం సందర్భంగా ద్రాక్షారామ భీమేశ్వరాలయ ప్రాంగణంలో జ్వాలాతోరణ కార్యక్రమం ఆకట్టుకుంది. ముందుగా స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం ఆలయంలో అఖండ దీపారాధన, ప్రదక్షిణలు చేసి ఆస్థాన పూజ జరిపించారు. వరిగడ్డితో ఏర్పాటుచేసిన జ్వాలాతోరణం చుట్టూ పల్లకీతో ప్రదక్షిణలు చేసిన తర్వాత వెలిగించారు. ఆలయ ఈవో ఏవీ దుర్గాభవాని పర్యవేక్షణలో ఏర్పాట్లుచేయగా మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం పూజల్లో పాల్గొన్నారు. పెద్దసంఖ్యలో విచ్చేసిన భక్తులు వరిగడ్డిని పవిత్రంగా భావించి ఇళ్లకు తీసుకెళ్లారు.

భీమేశ్వరాలయ ప్రాంగణంలో జ్వాలాతోరణం

రైతుల ఆర్థికాభివృద్ధికి సాయహస్తం

కూర్మాపురం సహకార సంఘం

రాయవరం, న్యూస్‌టుడే: నేలతల్లిని నమ్ముకొని.. పంటలు సాగుచేసే రైతన్నలకు ఆర్థిక భరోసా కల్పిస్తే సాగు మరింతగా ఫలితాలనిస్తుందనే దూరదృష్టితో 1920 సంవత్సరంలో రాయవరం సమితి పరిధిలోని కూర్మాపురంలో 'వట్టికూటి శేషమ్మ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం'ను వట్టికూటి కుటుంబీకులు ప్రారంభించారు. సంఘం స్థాపించిన సమయంలో తొమ్మిది మంది సభ్యులుగా ఉండగా ప్రస్తుతం 400 మందితో అభివృద్ధి పథంలో సంఘం సాగుతోంది.

ఇప్పటికీ పోటీలేని సహకారం

సహకార సంఘం ప్రారంభం నుంచి ఇప్పటివరకు వట్టికూటి కుటుంబ సభ్యులే అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. రాష్ట్రంలో ఎన్ని రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నా గ్రామంలో వీరి నీడలోనే సంఘం అభివృద్ధి చెందుతోంది. ప్రారంభించిన తొలినాళ్లలో వట్టికూటి వీరవెంకన్న చౌదరి 25 సంవత్సరాలు, ఆయన కుమారుడు బాపినీడు 40 సంవత్సరాలు, శేషమ్మ అయిదు సంవత్సరాలు, వీవీవీ చౌదరి (2015 వరకు) 30 సంవత్సరాలు, సూర్యకుమారి ప్రస్తుత అధ్యక్షురాలుగా కొనసాగుతున్నారు.

తొలి గోదాము.. రైతుల కన్వెన్షన్ కేంద్రం

సహకార సంఘాలకు భవనాలే లేని సమయంలో తొలిసారిగా ఇక్కడ గోదాము నిర్మించారు. సహకార సంఘం రైతుల అభ్యర్థన మేరకు 2018 జులై ఏడో తేదీన అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 'ఫార్మర్స్ కన్వెన్షన్'కు రూ.50 లక్షలు మంజూరుచేశారు. దీనికి మరో రూ.10 లక్షలు వెచ్చించి.. బహుళ ప్రయోజనాలు ఉండే రైతు సామాజిక భవనం, గోదాములు నిర్మించారు. ఈ భవనాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు శనివారం ప్రారంభించనున్నారు.

కూర్మాపురంలో ప్రారంభోత్సవానికి సిద్ధమైన సహకార సంఘం శతాబ్ది భవనం

దస్తావేజులు పోయినవి

Dr. B.R.అంబేడ్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రపురం మండలం, అన్నాయిపేట గ్రామ కాపురస్తులు కవల సూర్యనారాయణ గారి భార్య 1. శ్రీమతి నాగమణి మరియు ఆమె కుమార్తె 2. యాళ్ళ కనకమహాలక్ష్మి, W/o ఆనందరావుల పేరిట ది. 07-04-2022వ తేదీన జాయింట్‌గా పుట్టబడిన సెటిల్‌మెంట్ దస్తావేజు అనగా ద.నం. 1501/2022 Dt: 07-04-22, S.R.O. ద్రాక్షారామ ఎగ్జిక్యూటెడ్ బై కవల సూర్యనారాయణ, S/o వెర్రియ్య మరియు సదరు దస్తావేజుకు సంబంధించి లింక్ దస్తావేజు అనగా ది. 18-01-2012వ సం॥తేదీన కవల వెర్రియ్య గారి కుమార్డు సూర్యనారాయణ గారి పేర్న పుట్టబడిన ద.నం. 82/2012 Dt. 18-01-2012/SRO Draksharama గల క్రియ దస్తావేజులు ఒరిజినల్స్ ది. 05-11-2025 వ తేదీ ఉదయం సుమారు 10 గంటల సమయంలో నేను రామచంద్రపురం మండలం, అన్నాయిపేట గ్రామంలో గల మా అమ్మగారి ఇంటి నుండి బయలుదేరి రామచంద్రపురం రాజగోపాల్ సెంటర్ వద్ద ఆటో దిగి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద గల దస్తావేజు లేఖరి వద్దకు వెళ్ళుచుండగా సదరు ఒరిజినల్ దస్తావేజులు గల ప్లాస్టిక్ ఫోల్డర్‌ను పోగొట్టుకున్నాను. దర్మిలా ఎంత వెతికినా తిరిగి లభించలేదు. అందువలన ఈ పత్రికాముఖంగా అభ్యర్థించుచున్నాను. సదరు ఒరిజినల్ దస్తావేజులు ఎవరికి అయినా దొరికితే దయచేసి వాటిని నాకు అందజేయగలరు. అందులకు నేను మిక్కిలి ఋణపడి ఉంటాను. ఈ క్రింది అడ్రస్‌కు నాకు అందజేయండి. లేనియెడల క్రింది ఫోన్ నెంబర్‌కు సంప్రదించి సదరు దస్తావేజులు నాకు తెలియజేయగలరు.

యాళ్ళ కనక మహాలక్ష్మి, W/o ఆనందరావు
D.No.2-72, జీడిమెట్ల, హైదరాబాద్, సెల్: 93913 86226

(c) eenadu

భావి స్ఫూర్తి.. చైతన్య దీప్తి

ఆకట్టుకున్న ప్రదర్శన

వందేమాతరం గీతానికి శుక్రవారంతో 150ఏళ్లు పూర్తయిన సందర్భంగా తాళ్లపూడిలోని మాంటిస్సోరీ పాఠశాలలో 450 మంది విద్యార్థులు ఆంగ్ల అక్షరాల్లో ఒదిగి గీతాలను ఆలపించారు.

– న్యూస్‌టుడే, తాళ్లపూడి

రెండో శనివారం యథావిధిగా పాఠశాలలు

శ్యామలాసెంటర్: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు నేడు యథావిధిగా నిర్వహిస్తారని డీఎస్‌ఈవో వాసుదేవరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొంథా తుపాను నేపథ్యంలో అక్టోబరు 27 నుంచి 29 వరకు ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. ఆ మేర నవంబరు, డిసెంబరు, జనవరి, ఫిబ్రవరిలో వచ్చే రెండో శనివారాల్లో పాఠశాలలు పనిచేయాలని సూచించారు.

కొంచెం సమయం ఇవ్వండి.. ప్రేమగా పలకరించండి..!

ఒత్తిడి, మనస్తాపంతో ఆవిరవుతున్న నిండుప్రాణాలు

న్యూస్‌టుడే, కంబాలచెరువు (రాజమహేంద్రవరం)

కోటి ఆశలతో.. ఉజ్వల భవితకు విద్యాలయాల్లో అడుగిడిన కొందరి విద్యార్థుల ప్రయాణం నిరాశ, నిస్పృహలతో మధ్యలోనే ఆగిపోతోంది. కారణాలు ఏవైనా చిన్నవయసులోనే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఉన్నత చదువులతో మంచిస్థాయిలో ఉంటారనుకున్న తల్లిదండ్రులకు తీరని శోకం మిగుల్చుతున్నారు. ఒత్తిడి, మానసిక రుగ్మతలు, కుటుంబ సంబంధాలు సరిగా లేకపోవడం వంటి కారణాలతో వారి భవిత సమిధవుతోంది. తమ చిన్నారులకు కొంచెం సమయం కేటాయించి వారిని మందలించకుండా మాట్లాడితే 80 శాతం బలవన్మరణాలను నియంత్రించవచ్చని మానసిక వైద్యనిపుణులు సూచిస్తున్నారు.

● కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చెందుర్తికి చెందిన విద్యార్థి (16) రాజమహేంద్రవరంలో ఇంటర్ చదువుతున్నాడు. వసతి గృహంలో ఉండలేనని.. చెప్పినా తల్లిదండ్రులు నచ్చజెప్పి పంపేవారు. ఈ నెల 4న వసతి గృహంలో ఆత్మహత్య చేసుకున్నాడు.

● రామచంద్రపురానికి చెందిన బాలిక (10) 4న పాఠశాల నుంచి ఇంటికి వచ్చి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది.

● గోకవరానికి చెందిన ఇంటర్ విద్యార్థిని (17) గత నెలలో తనకు నచ్చినట్లు బతకలేకపోతున్నానంటూ గడ్డి మందు తాగి కళాశాలలో ఆత్మహత్య చేసుకుంది.

ఇలా చేస్తే..

✦ తల్లిదండ్రులు తమ చిన్నారులు నిత్యం ఏం చేస్తున్నారో గమనించాలి. నిరాశగా ఏ పనిపై ఆసక్తి లేకుండా ఉంటే.. వారిని గాడిలో పెట్టడానికి ప్రేమగా మాట్లాడి, కారణాలు తెలుసుకోవాలి.

✦ ఆకలి లేకపోవడం, ఉన్నట్లుండి చదువులో వెనకబడిపోవడం, ఏకాగ్రత చూపలేకపోవడం చేస్తుంటే కౌన్సెలింగ్ ఇవ్వాలి.

✦ ముఖ్యంగా వసతి గృహాల్లో వారు ఎందుకు ఉండలేకపోతున్నారో తెలుసుకోవాలి. కొన్ని కళాశాల వసతి గృహాల్లో బాగా చదివే వారిని, వెనుకబడుతున్న విద్యార్థులను ఎప్పటికప్పుడు సెక్షన్లు మార్చేస్తుంటారు. దీంతో వారు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతుంటారు. ఈ సమయంలో తల్లిదండ్రులే వారికి భరోసా ఇవ్వాలి.

ఇంటికొస్తారు... భరోసానిస్తారు

జాతీయ ఆరోగ్య మిషన్‌లో భాగంగా మానసిక ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో ఒక బృందం జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు, ఆరోగ్య కేంద్రాలు, గ్రామాలకు వెళ్లి విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యం పెంపొందించేందుకు కృషి చేస్తుంది. జనవరి నుంచి ఇప్పటి వరకు 70 అవగాహన సదస్సులు నిర్వహించారు. టోల్ ఫ్రీ నంబరు 14416కు ఫోన్ చేస్తే చాలు.. కౌన్సెలింగ్ చేస్తారు.

'విద్యార్థులతో తల్లిదండ్రులు స్నేహితుల్లా మెలగాలి. ప్రతిదానికీ వారిని మందలించడం తగదు, వారు చెప్పేది పూర్తిగా వినాలి.' అని **జీజీహెచ్ మానసిక వైద్య విభాగం హెచ్‌వోడీ** అన్నపూర్ణ అన్నారు.

చికిత్సకు ఆయువుపట్టు..!

నేడు ప్రపంచ రేడియాలజీ దినోత్సవం

న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం వైద్యం

చిటికెలో పరీక్ష.. క్షణాల్లో ఫలితం.. శరీరం లోపల ఏం జరుగుతుందో చూడగలిగే విధానమే రేడియాలజీ. ఎక్స్ కిరణాల సాయంతో ఎక్స్‌రే, సీటీ, ఎంఆర్ఐ, అల్ట్రాసౌండ్, ఇతర ఇమేజింగ్ పరీక్షలతో ఫలితం నిర్ధారిస్తారు. తద్వారా రోగికి వెనువెంటనే చికిత్స అందించి గట్టెక్కించవచ్చు. ఆధునిక వైద్యశాస్త్రంలో రేడియాలజీయే ఆయువుపట్టు. అంతటి ప్రాధాన్యమున్న ప్రపంచ రేడియాలజీ దినోత్సవం నేడు.

అత్యాధునికమే అంతా..

రోగి వద్దకే వెళ్లి స్కానింగ్, ఎక్స్‌రే తీసేలా మొబైల్ యూనిట్లు అందుబాటులోకి వచ్చాయి. ఎంఆర్ఐ, సీటీ స్కాన్‌లలోనూ ఆధునిక యంత్రాలు వచ్చాయి. కొన్ని చోట్ల ఏఐ ఆధారితంగా ఫలితాలు వేగంగా ఇస్తున్నారు.

జీజీహెచ్‌లో రోగికి సీటీ స్కానింగ్

జిల్లాలో ఇదీ పరిస్థితి..

31 పీహెచ్‌సీలు	31
యూపీహెచ్‌సీలు	15
సీహెచ్‌సీలు	05
ప్రాంతీయ ఆసుపత్రి	01
జీజీహెచ్	01

అవసరానికి మించి తీయించుకుంటే అనర్థమే

అనవసరంగా ఎక్స్‌రేలు, సీటీ స్కాన్‌లు తీయించుకోవడం వల్ల రేడియేషన్‌కు గురై దీర్ఘకాలిక వ్యాధులు ప్రబలే ప్రమాదముంది. రాజమహేంద్రవరం, కడియం, గోకవరం, గోపాలపురం, అనపర్తి, నిడదవోలు, కొవ్వూరు వంటి ఆసుపత్రుల్లో ఎక్స్‌రేలు విపరీతంగా పెరిగాయి.

● రాజమహేంద్రవరం జీజీహెచ్‌లో ఎక్స్‌రే, రోగి దగ్గరకు వెళ్లి తీసే మొబైల్ యూనిట్లతో మరో రెండు అత్యాధునిక యంత్రాలు అందుబాటులోకి వచ్చాయి. 'అత్యవసరమైతేనే సీటీ స్కాన్, ఎక్స్‌రేలు తీయించుకోవాలి. వీటి వల్ల రేడియోషన్‌తో క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది.' అని రేడియాలజీ ప్రొఫెసర్ **డాక్టర్ ప్రసాద్** అన్నారు.

అన్నవరంలో మెరుగ్గా నగదు రహిత లావాదేవీలు

అన్నవరం: అన్నవరం సత్యదేవుని దర్శనానికి వచ్చే భక్తులకు నగదు రహిత లావాదేవీలు మరింత మెరుగుపర్చడానికి దేవాదాయశాఖ చర్యలు తీసుకుంది. ఆలయంలోని పలు ప్రాంతాల్లో కరూర్ వైశ్యబ్యాంకు ఆధ్వర్యంలో స్వయం సేవా కియోస్క్‌లు అందుబాటులోకి వస్తున్నాయి. అన్నవరం ఆలయానికి 8 కేటాయించారు. డిజిటల్ మౌలిక సదుపాయాలు బలోపేతం చేయడం, యాత్రికుల సౌలభ్యం, సేవా భావాన్ని మెరుగుపర్చడానికి చర్యలు తీసుకున్నారు. వేచి ఉండే ప్రదేశాలు, సమాచార కేంద్రాలు, చరవాణులను అనుమతించే ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేస్తారు. దీనిద్వారా డిజిటల్ విరాళాలు, ఈ హుండీ ద్వారా కూడా ఆలయానికి భక్తులు విరాళాలు అందించొచ్చు. రసీదు కూడా తక్షణమే వస్తుంది.

10నుంచి సమ్మెటివ్ పరీక్షలు

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఈ నెల 10నుంచి సమ్మెటివ్-1 పరీక్షలు జరుగుతాయని డీఐ బి.దిలీప్‌కుమార్ పేర్కొన్నారు. ప్రశ్నపత్రాలు మండల కేంద్రాలకు చేరుకున్నాయన్నారు. వీటిని పరీక్షకు గంట ముందు ప్రధానోపాధ్యాయులకు అందిస్తామని తెలిపారు. స్కూలు కాంప్లెక్స్ ఛైర్మన్ ఎంఈఎం సుబ్రహ్మణ్యం, సీఆర్ఎంలు జయంతి శాస్త్రి, జె.శ్రీనివాసరావు, పబ్బినీడి ప్రసాద్, కుమారి, ఇందిర, నాగలక్ష్మి, కోటేశ్వరి పాల్గొన్నారు.

WALK - IN - INTERVIEW
IMMEDIATE RECRUITMENT

PRODUCTION WORKERS 10th/Inter/ ITI Pass or Fail	- 10
Asst. TECHNICIANS ITI / Diploma (2years Experience)	- 06
PRINT FINISHING HELPERS 10th/Inter/ ITI Pass or Fail	- 10
PRODUCTION SUPERVISORS Degree / ITI (2years Experience)	- 06
SUPERVISORS (Operations) Degree / MBA (2years Experience)	- 06
MARKETING EXECUTIVES Degree / MBA (2years Experience)	- 05
FEMALE RECEPTIONIST Inter / Degree (1year Experience)	- 04
TELECALLERS (Hindi & English) Inter / Degree (1year Experience)	- 04
GRAPHIC DESIGNERS (Seniors & Juniors) Photoshop Experience	- 10
OPERATION MANAGERS Degree / MBA (4years Experience)	- 05
PLANT/PRODUCTION MANAGERS Degree / MBA (4years Experience)	- 06

ఆసక్తి కలిగిన అర్హులైన యువతకు ఉద్యోగ అవకాశం
Interview on 9th November (Sunday)
9 am to 2 pm at Printonica
SRI SIVA RAMA DIGITAL PRESS
Printonica
BOpp. Vijaya Theatre Lane, 2nd Left Street, Beside Kolla Veeraswamy Kalyanamandapam T Nagar, Rajahmundry. Ph: (0883) 2471141 / 42
HP INTERNATIONAL PRINT AWARD WINNER
Whatsapp - 7416542525
email: printonicajobs@gmail.com

బౌద్ధ క్షేత్రానికి కొత్త కళ

నేడు కాపవరంలో బౌద్ధ వారసత్వ ఉత్సవం

కోరుకొండ, న్యూస్‌టుడే: కోరుకొండ మండలం కాపవరంలోని పాండవుల మెట్ట బౌద్ధ వారసత్వాన్ని ప్రతిబింబిస్తోంది. బౌద్ధ అవశేషాలతో కూడిన ఈ ప్రాంతం వేడుకకు సన్నద్ధమైంది. శనివారం ఇక్కడ భారతీయ బౌద్ధ వారసత్వ సాంస్కృతిక ఉత్సవం నిర్వహించనున్నారు. దీనికి మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల ప్రముఖులు రానున్నారు. క్రీస్తు పూర్వం 1వ శతాబ్దం, క్రీస్తు శకం 3వ శతాబ్దానికి థేరావాద బౌద్ధానికి చెందిన ప్రాంతంగా ఈ మెట్టను గుర్తించారు. రాతితో చెక్కిన గుహలు, ఆరామాలు, బౌద్ధ చైత్యం, భిక్షువులు నివసించిన గదుల అవశేషాలు, కల్లం, మెట్ల మార్గం, పెద్ద రాతి నిర్మాణాలు నేటికీ కనువిందు చేస్తున్నాయి. వారసత్వ వేడుకతో ఈ క్షేత్రానికి కొత్త కళ సంతరించుకోనుంది.

కాపవరం పాండవుల మెట్టపై బౌద్ధారామం

హాజరయ్యేవారు

వేడుకలకు మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్యేలు బత్తుల బలరామకృష్ణ, ఆదిరెడ్డి వాసు హాజరుకానున్నారు. బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు, బీఆర్ అంబేడ్కర్ మునిమనుమడు రాజరత్న అశోక్ అంబేడ్కర్ హాజరుకానున్నారు.

నిర్వహించే కార్యక్రమాలు

● ఉదయం 8 గంటలకు: 130 మీటర్ల పంచశీల పతాక ర్యాలీ, సమతా సైనిక దళ్ ఆధ్వర్యంలో కవాతు. ● 9 గంటలకు: పంచశీల పతాకావిష్కరణ. ● 10 గంటలకు: త్రిరత్న వందన, త్రిగుణవందన, ధమ్మ ప్రవచనం పుణ్యానుమోదన. ● 11 గంటలకు: బౌద్ధ దమ్మ మహాసభ. ● మధ్యాహ్నం 2 గంటలకు: జయ మంగళ గాథ.

డెల్టా వ్యవస్థ జల్లెడ

ఏరియల్ సర్వేకు రూ.13.42 కోట్లు

న్యూస్‌టుడే, పి.గన్నవరం

ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాలకు గుండెకాయ వంటి గోదావరి డెల్టా వ్యవస్థపై సమగ్ర సర్వే(లైడార్) చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఎయిర్‌క్రాఫ్ట్ ద్వారా ఏరియల్ సర్వేకు రూ. 13.42 కోట్లు మంజూరు చేసింది. ఇప్పటికే ఏజెన్సీ ఖరారుకాగా జలవనరుల శాఖ ఉన్నతాధికారులు ధవళేశ్వరంలో సమావేశమై చర్చించారు.

రాజోలు మండలం ములికిపల్లి వద్ద అధ్వానంగా పంటకాలువ

ఏం చేస్తారంటే..

● డెల్టాలో అక్విడక్టులు, లాకులు, అవుట్‌ఫాల్, ఆఫ్‌టేక్ స్లూయిస్‌లు, అండర్ టన్నెళ్లు, వేలాది కిలోమీటర్ల మేర ఉన్న ప్రధాన పంట కాలువలు, మురుగు కాలువలు దుర్భర స్థితికి చేరాయి. ఈ కాలువల ద్వారా ఖరీఫ్, రబీలో సుమారు పది లక్షల ఎకరాల్లో పంటలకు సాగునీరు, 1.20 కోట్లమంది జనాభాకు తాగునీరు అందుతుంది.

● ప్రస్తుతం కాలువలు, గట్లు, కట్టడాలు, ఆక్రమణలపై లైడార్ సర్వే చేస్తారు. సమగ్ర చిత్రాలు, డయాగ్రమ్స్‌తో వివరాలను నిక్షిప్తం చేస్తారు.

● జలవనరులశాఖ (ధవళేశ్వరం సర్కిల్) ఎస్ఈ కె.గోపీనాథ్ మాట్లాడుతూ 'లైడార్ సర్వేతో డెల్టా వ్యవస్థకు మేలు చేకూరుతుంది. ఎయిర్‌క్రాఫ్ట్‌తో చేయాల్సి ఉన్నందున సంబంధిత ఏజెన్సీ.. ఇండియన్ ఎయిర్‌లైన్స్ అనుమతి తీసుకోవాల్సి ఉంది. 6 నుంచి 9 నెలల వ్యవధిలో సర్వే పూర్తికానుంద'ని తెలిపారు.

కాలువలు	ఉమ్మడి తూర్పు	ఉమ్మడి పశ్చిమ	మొత్తం (కి.మీ.లలో)
పంటకాలువలు	431	357	788
చిన్నవి..	2,024	1,766	4,578
మురుగు కాలువలు	379	382	761
మధ్యతరహా..	363	451	814
చిన్నతరహా..	1,184	1,466	2,650

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

వందేమాతరం ఆలపిస్తున్న అధికారులు, విద్యార్థులు

భావితరాలకు స్ఫూర్తినివ్వాలి

కలెక్టరేట్: వందేమాతరం స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. గేయానికి 150 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో శుక్రవారం కలెక్టరేట్లో సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ వందేమాతరం కేవలం గేయం కాదని భారతీయుల గౌరవం, అభిమానం, దేశభక్తి, ఏకత్వానికి ప్రతీక అన్నారు. జేసీ మేఘస్వరూప్, డీఆర్వో సీతారామమూర్తి, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకృతి ఒడిలో.. సకుటుంబ సమేతంగా

నర్సరీల్లో వన భోజనాలు

కడియం, న్యూస్‌టుడే: కార్తికం అంటేనే ఆధ్యాత్మిక మాసం. ఎక్కడెక్కడో ఉన్న కుటుంబాలన్నీ కలిసి వన సమారాధనలు, విహార యాత్రలకు, పుణ్యక్షేత్ర దర్శనాలకు వెళ్తుంటారు. యాంత్రిక జీవనానికి విరామం ఇస్తూ చుట్టూ మొక్కల మధ్య ప్రకృతిని ఆస్వాదిస్తూ వన భోజనాలు చేసేందుకు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా కడియం నర్సరీలకు వస్తారు. ఇక్కడ వేడుకలు చేసుకునేందుకు ఏడాది పొడుగునా అవకాశం ఉన్నా ఈనెలలో విపరీతమైన డిమాండ్ ఉంటుంది.

కడియంలోని ఓ నర్సరీలో పూల తోటలు

ఉచితంగా వెళ్లొచ్చు..

కడియంలో దాదాపు 5వేల ఎకరాల విస్తీర్ణంలో సుమారు 2,200 నర్సరీలు కనువిందు చేస్తున్నాయి. ఇందులో కొన్ని మినహా మిగిలిన అన్నీ నర్సరీలకు వెళ్లే అవకాశం ఉంది. దీని కోసం ఎలాంటి ప్రత్యేక రుసుము ఉండదు. ఉచితంగానే వెళ్లి ఆటపాటలతో సందడి చేయొచ్చు. అందుకోసం నిర్వాహకుల దగ్గర ముందుగానే అనుమతి తీసుకోవాలి. ఈ నెలంతా అన్ని నర్సరీల్లో కలిపి దాదాపు 20వేలకు పైగా కుటుంబాలు పాల్గొంటాయి.

ఏర్పాట్లు చూసుకోవాలి..

కేవలం స్థలం మాత్రమే వారు చూపిస్తారు. భోజనాలు, తాగునీరు ఇతర సదుపాయాలు ఆయా కుటుంబాలే చూసుకోవాలి. అవసరమైన వారు టెంట్లు వేసుకోవచ్చు. ఆటలకు ప్రత్యేక పరికరాలు ఉండవు. మొక్కలను పాడుచేయకుండా బాధ్యతగా మెలగాలి. పర్యావరణ ప్రాధాన్యం అందరికీ తెలియాలనే ఉద్దేశంతోనే కొన్నేళ్ల క్రితం ఈ సంప్రదాయాన్ని ప్రారంభించారు. నేటికీ ఆ విధానాన్ని కొనసాగిస్తున్నారు.

ఎందుకు ప్రత్యేకం..

▲ ఉసిరి చెట్ల కింద భోజనాలు చేయాలని, ప్రకృతి ఒడిలో ఆడిపాడాలని చాలా మంది భావిస్తారు. కానీ ఆ సదుపాయాలు చాలాచోట్ల ఉండవు. ▲ మన్యంలోని మారేడుమిల్లి, రంపచోడవరం, గుడిసె వంటి ప్రాంతాలకు వెళ్లాలంటే ఖర్చుతో పాటు అధిక సమయం పడుతుంది. ▲ చుట్టూ కొన్ని వందల రకాల మొక్కలు ఉంటాయి. ▲ అతి పురాతనమైన వృక్షాలతో పాటు దేశ, విదేశాలకు చెందిన అరుదైన పూలు, ఔషధ మొక్కలను చూడొచ్చు. ▲ ఆసక్తి ఉన్నవారు వాటి గురించి తెలుసుకోవచ్చు. ▲ పచ్చదనంతో కూడిన పెద్ద లాన్‌లు ఉంటాయి. పెద్ద పెద్ద అరిటాకు విస్తర్లలో కుటుంబ సమేతంగా భోజనాలు చేయొచ్చు. ▲ అక్కడే పిల్లలు, పెద్దలు కలిసి ఆడిపాడొచ్చు. ▲ ఏ సమయంలో అయినా రవాణా సౌకర్యం ఉంటుంది.

కాపు/తెలగ/నాయుడు కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు కాపు/తెలగ/నాయుడు కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కాపు/తెలగ/నాయుడు కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (08 నవంబర్ 2025, శనివారం), రేపు (09 నవంబర్ 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు **8008621414 & 9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోండి : వీసీ

పతకాలు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపల్ రామచంద్రరావు, విద్యాశాఖ సీసీఈజేడీ కృష్ణ, అధ్యాపకులు (అంతర చిత్రం) మాట్లాడుతున్న వీసీ ప్రసన్నశ్రీ

దేవీచౌక్, న్యూస్‌టుడే: విద్యార్థులు సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ డాక్టర్ ఎస్.ప్రసన్నశ్రీ పిలుపునిచ్చారు. ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలన్నారు. శుక్రవారం రాజమహేంద్రవరంలోని వెంకటేశ్వర ఆనంకళాకేంద్రంలో ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎగ్జామినేషన్ కేంద్రం ఆధ్వర్యంలో స్నాతకోత్సవం జరిగింది. ఈ సందర్భంగా 2018-21, 2019-22 సంవత్సరాల్లో డిగ్రీలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నన్నయ వీసీ ప్రసన్నశ్రీ మాట్లాడుతూ నిజాయతీతో దేశానికి సేవ చేయాలని సూచించారు. కళాశాల విద్యాశాఖ సీసీఈ జేడీ డాక్టర్ చప్పిడి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు కలలు నెరవేర్చుకునే దిశగా ప్రయత్నం చేయాలని సూచించారు. ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ డే కొత్త సవాళ్లు, అవకాశాలకు నాంది పలుకుతుందన్నారు. 2349 మంది విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. 45 యూజీ ప్రోగ్రాంల్లోని విద్యార్థులకు బంగారు పతకాలు అందజేశారు. కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ కె.బాబు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ డీవీఎస్ శ్రీరామ్మూర్తి, హన్నా సొల్యూషన్స్‌కు చెందిన రాంప్రసాద్, కొవ్వూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె.సునీత, నిడదవోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రుద్ర, అధ్యాపకులు పాల్గొన్నారు.

లంచం తీసుకున్న లైన్‌మెన్‌కు ఏడాది జైలు, జరిమానా

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: వ్యవసాయ భూమిలో వేసిన బోర్‌వెల్‌కు విద్యుత్తు కనెక్షన్ ఇచ్చేందుకు లంచం తీసుకున్న కేసులో పశ్చిమగోదావరి జిల్లా భీమడోలు చెందిన లైన్‌మెన్‌కు ఒక ఏడాదిపాటు కఠిన కారాగార శిక్ష, రూ.రెండు వేల జరిమానా విధిస్తూ శుక్రవారం రాజమహేంద్రవరం ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. అవినీతి నిరోధక శాఖ అధికారులు తెలిపిన వివరాలు.. భీమడోలు మండలం పొలసానిపల్లి గ్రామానికి చెందిన కనుగంట మురళీకృష్ణ తన మామ తూమాటి అజయ్‌కుమార్‌కు చెందిన వ్యవసాయ భూమిలో బోర్‌వెల్‌కు విద్యుత్తు కనెక్షన్ కోసం 2010లో అక్కడి విద్యుత్తు కార్యాలయానికి వెళ్లారు. విద్యుత్తు కనెక్షన్ ఇచ్చేందుకు లైన్‌మెన్ డి.మాణిక్యాలరావు రూ.5 వేల లంచం డిమాండ్ చేశారు. దీంతో మురళీకృష్ణ ఏలూరు అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. అదే ఏడాది మార్చి 31న లైన్‌మెన్ రూ.5 వేల లంచం తీసుకుంటుండగా పట్టుకుని అరెస్టు చేశారు. కేసు విచారణ అనంతరం ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం లైన్‌మెన్‌కు పైవిధంగా శిక్ష విధిస్తూ తీర్పుఇచ్చినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

సైకిల్‌పై సవారీ..!

ఆడపిల్లలను రక్షించండి.. చదువు చెప్పండి, గ్లోబల్ వార్మింగ్ నినాదంతో మహారాష్ట్ర పుణెకు చెందిన ఆనంద్, అజయ్ పుణె నుంచి పూరి వరకు సైకిల్ యాత్రను చేపట్టారు. ఈ నెల 2న పుణెలో బయలుదేరిన వీరు శుక్రవారం నగరానికి చేరుకున్నారు. మొత్తం 9 రోజుల ప్రయాణంలో 1700 కి.మీ సైకిల్ తొక్కుతామని తెలిపారు. –న్యూస్‌టుడే, శ్యామలా సెంటర్

సమన్యాయం, సమాన హక్కులే లక్ష్యం

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ప్రతి పౌరుడికి సమన్యాయం, సమాన హక్కులు అందేలా చేయడమే జిల్లా న్యాయసేవాధికార సంస్థ(డీఎల్‌ఎస్‌ఏ) లక్ష్యమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా రాజమహేంద్రవరంలోని జిల్లా కోర్టు ఆవరణలో డీఎల్‌ఎస్‌ఏ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. దీనికి ప్రధాన న్యాయమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాల లబ్ధి అందేలా చూడటమే రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఉద్దేశమన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 867 లీగల్ ఎయిడ్, 3,513 అవగాహన కార్యక్రమాల ద్వారా 1.76 లక్షల మందికి సేవలందించామన్నారు. గతేడాది డిసెంబరు నుంచి లోక్‌అదాలత్ ద్వారా 20,344 కేసులు పరిష్కరించినట్లు చెప్పారు. ఏఎస్పీ ఏవీ సుబ్బరాజు, తొమ్మిదో అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.మాధురి, డీఎల్‌ఎస్‌ఏ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి, బార్ అసోసియేషన్ ప్రతినిధి పీవీఎస్‌కే శోభనాథశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికితీసేందుకు క్విజ్ పోటీలు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లోని ప్రతిభ, సృజనాత్మకత వెలికితీసేందుకు క్విజ్‌పోటీలు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. స్వామి వివేకానంద యువజన సమితి నిర్వహించే 'వివేకానంద క్విజ్-2026' పోటీలకు సంబంధించిన బ్రోచర్లను శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు జనవరి 12న నాలుగు దశల్లో పోటీలు జరుగుతాయన్నారు.

46 కేసుల్లో నిందితుడిపై పీడీ చట్టం

కోరుకొండ, న్యూస్‌టుడే: వివిధ కేసుల్లో ప్రమేయం ఉన్న నిందితుడిపై పీడీ చట్టం అమలు చేసినట్లు సీఐ వై.సత్యకిషోర్ తెలిపారు. కోరుకొండకు చెందిన ఎం.వెంకటేశ్ 46 కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు గుర్తించి, ప్రమాదకర నేరస్తుడిగా పరిగణించామన్నారు. ఎస్పీ డి.నరసింహకిశోర్ పర్యవేక్షణలో డీఎస్పీ వై.శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎస్.ఐ నాగార్జున నిందితుడిపై ప్రమాదకర కార్యకలాపాల నిరోధక చట్టం కింద ప్రతిపాదనలు చేయగా కలెక్టరు ఆదేశాల మేరకు పీడీ చట్టం అమలు చేశామన్నారు. ఎవరైనా దౌర్జన్యాలకు, చోరీలకు పాల్పడినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయన్నారు.

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
కార్యాలయ చిరునామా: డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, సెరుగంటివారి స్ట్రీట్, ఇన్నీసుపేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

స్వాధీనత ప్రకటన

మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్') (గౌరవనీయులైన ఎన్.సి.ఎల్.టి చెన్నై ... 2022లో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ... [illegible]

ఋణగ్రహీత మరియు గ్యారంటర్ల పేరు మరియు చిరునామా: [illegible]

డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం బకాయి: లోన్ అకౌంట్ నెం. NDVL1TF2103290001 రూ.1,87,84,827/- [illegible]

డిమాండ్ నోటీసు తేదీ: 22.05.2025 | స్వాధీనపర్చుకొనిన తేదీ: 04-11-2025

ఆస్తి వివరములు: [illegible]

ప్రదేశం: రాజమండ్రి, తేదీ: 04.11.2025 — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

భారతీయ స్టేట్ బ్యాంక్

SME బ్రాంచ్, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా

ముందస్తు అమ్మకం ప్రకటన

[illegible]

బ్యాంక్ వారికి తనఖా పెట్టబడిన చరాస్తి వివరములు [illegible]

బ్యాంక్ వారికి తనఖా పెట్టబడిన స్థిరాస్తి వివరములు [illegible]

... ఎలంకు హద్దులు. ... గల రోడ్డు - 43.09 అ॥; దక్షిణం: గుడిమెట్ల ... అ॥; పడమర: వుండవల్లి వెంకటరత్నమాలతి ... మ్మిరెడ్డి మార్తాండరావు గార్కి చెందిన భూమి ... మధ్యస్థ స్థలం 240 1/2 చ॥గ॥ లేదా 201.082 ... బడలైన వాటితో సహా..

2) రిజిస్టర్డ్ గిఫ్ట్ డాక్యుమెంట్ నెం.18423/2024 తేదీ: 3-10-2024 ప్రకారం ... భర్త: వెంకటేశ్వరరావు గార్కి చెందిన ... రిజిస్ట్రార్ కార్యాలయం, కొవ్వూరు మున్సిపల్ ... పట్టణం, 22వ వార్డు, డోర్ నెం. 4-2-35 ... మొత్తం విస్తీర్ణం ఎ.5.35 సెంట్లు, ఉత్తరం వైపు ... సర్వే నెం.352/2A1 లో ఎ. 1.00 సెంట్లు ... నందు నివాసయోగ్యమైన మధ్యస్థ స్థలము. ... లకు హద్దులు. ... స్థలం : 28.00 అ॥; దక్షిణం: వల్లూరి ... : 49.00 అ॥; పశ్చిమం: 33 అడుగుల ... ఉత్తరం: వల్లూరి వెంకటరత్నం గార్కి చెందిన ... హద్దుల మధ్యస్థ స్థలం 152 1/2 చ॥గ॥ లేదా ... హక్కులతో సహా..

3) రిజిస్టర్డ్ గిఫ్ట్ డాక్యుమెంట్ నెం. 18424/2024 తేదీ: 3-10-2024 ప్రకారం ... వెంకటేశ్వరరావు గార్కి చెందిన స్థిరాస్తి [illegible]

4) రిజిస్టర్డ్ గిఫ్ట్ డాక్యుమెంట్ నెం. 18425/2024 తేదీ: 3-10-2024 ప్రకారం [illegible]

తేది: 07-11-2025 | ప్రదేశం: రాజమహేంద్రవరం | (సం/-) అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

హోమియో విద్యార్థులపై ప్రొఫెసర్ దురుసు ప్రవర్తన

● వేధింపులు తాళలేక అపస్మారక స్థితిలోకి విద్యార్థిని

రాజమహేంద్రవరం వైద్యం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని డాక్టర్ అల్లు రామలింగయ్య ప్రభుత్వ హోమియోపతి కళాశాలలో ఓ మహిళా ప్రొఫెసర్ దురుసు ప్రవర్తనతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాను చెప్పిందే చేయాలంటూ లేకపోతే పరీక్షల్లో ఫెయిల్ చేస్తానంటూ బెదిరిస్తూ, దూషణలతో వేధిస్తున్నారని పలువురు విద్యార్థులు వాపోయారు. శుక్రవారం ఓ విద్యార్థిని తరగతికి ఆలస్యంగా రావడంతో కళాశాల మధ్యలో నిల్చోబెట్టి దుర్భాషలాడారు. దీంతో ఆ విద్యార్థిని మానసికంగా కుంగిపోయి రక్తపోటు, మధుమేహం హెచ్చుతగ్గులతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది. తోటి విద్యార్థులు ఆమెను నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతోంది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆసుపత్రి వద్దకు చేరుకుని ఆ ప్రొఫెసర్ తీరును దుయ్యబట్టారు. ఇదిలా ఉండగా ఆ ప్రొఫెసర్ ఆసుపత్రికి వచ్చి విద్యార్థినిని పరామర్శించారు.

ద్విచక్రవాహనాల చోరీ కేసుల్లో నిందితులకు జైలు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): గతేడాది నవంబరులో చోరీకి గురైన మూడు ద్విచక్రవాహనాల కేసుల్లో నిందితులకు జైలు శిక్ష విధిస్తూ రాజమహేంద్రవరంలోని నాలుగో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీనివాసరెడ్డి శుక్రవారం తీర్పు చెప్పారని మూడో పట్టణ సీఐ వర్రి అప్పారావు తెలిపారు. గతేడాది నగరంలో పలు ప్రాంతాల్లో మూడు ద్విచక్ర వాహనాలు చోరీకి గురయ్యాయి. దీనిపై బాధితులు మూడో పట్టణ పోలీస్‌స్టేషన్ పోలీసులను ఆశ్రయించగా వారు కేసులు నమోదు చేశారు. రెండు చోరీల్లో శానిటోరియం ప్రాంతానికి చెందిన పిల్లి దేవేంద్ర, ఆంధ్రా రమణ (సంజీవ్‌నగర్) మూడు కేసుల్లో నిందితులుగా ఉన్నారు. మరో చోరీలో వీరితోపాటు మండపేట మండలం అత్తమూరుకు చెందిన చప్పిడి సాయికుమార్ నిందితుడిగా ఉన్నాడు. దేవేంద్ర, రమణకు ఒక్కో కేసులో ఆరేసి నెలలు చొప్పున మొత్తం 18 నెలలు, సాయికుమార్‌కు ఆరు నెలలు సాధారణ జైలు విధిస్తూ శుక్రవారం తీర్పు చెప్పారని పోలీసులు తెలిపారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)		ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి		22,000
కురిడీ (వెయ్యింటికి):		
పాతకాయ:	గండేరా	29,000
	గటగట	27,000
కొత్తకాయ:	గండేరా	28,000
	గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):		
పాత (ముక్కుడు) కాయ		22,000-23,000
కొత్త (పచ్చి) కాయ		23,000-24,000
కొబ్బరినూనె మార్కెట్:		
15 కిలోలు		6,000
కిలో		400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	106-00
రిటైల్ లైవ్	133-00
డ్రెస్డ్	193-00
స్కిన్‌లెస్	219-00

92.7 FM Rajamahendravaram — ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు — శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నది విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

HEALTH & CARE

RHEUMATOLOGY — రుమటాలజిస్ట్
డా॥ ఎ.రామకృష్ణంనాయుడు, MD, DM (Rheumatology, NIMS, HYD)
15-11-2025న (శనివారం) 11 Am to 5 PM వరకు రాజమండ్రిలో ప్రైమ్ పాత్ ల్యాబ్స్, సిసిసి ఛానల్ ఎదురుగా, దానవాయిపేట వద్ద ఫోన్: 94929 41177
మరియు
16-11-2025న (ఆదివారం) కాకినాడలో సేఫ్ హాస్పిటల్ నందు 10 AM to 5 PM వరకు అందుబాటులో ఉంటారు.
ఫోన్: 0884 2383366

REAL ESTATE

FLAT FOR SALE — GENERAL

Prime Area Maddipalem, behind CMR, 2 BHK 738 Sft, 47 Sq.yds, East facing, car parking100Sft, flat sale. 98494 69641/ 98481 33304.

1485 Sq.Ft semi furnished flat for sale in Gandhi Nagar Kakinada. contact Cell: 73378 33123.

HOUSE FOR SALE — AMALAPURAM

HIG-16, 313.33 చ॥గ॥ల విస్తీర్ణం, గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ తూర్పు ఫేసింగ్ & ఏర్పాటైన మెయిన్‌రోడ్ ఫేసింగ్ కలిగిన బిల్డింగ్ AP హౌసింగ్‌బోర్డు కాలనీ, అమలాపురం నందు అమ్మకమునకు కలదు. ✆ 99630 66783.

LAND FOR SALE — JAGGAMPETA

కాట్రావులపల్లె - తిమ్మాపురం 2.5 ఎకరాలు, లేఅవుట్/ హౌస్ సైట్‌కి అనుకూలం మరియు పెద్దాపురం-జగ్గంపేట మెయిన్ రోడ్డుపై 1 ఎకరా గోడౌన్/ కమర్షియల్ ఉపయోగాలకు సరైన భూమి, ఫోన్: 96204 74470.

TO LET

1 BHK, Bommuru, Nr. Rajahmundry Collector Office, 24 hours Water, Car parking, New Vastu, Safety Grills, Ready 3K PM, Employee Family. Contact Cell: 9440819527.

COMMERCIAL

బ్యాంక్స్, ఆఫీస్, డెంటల్ హాస్పిటల్స్‌కు అనుకూలంగా రాజమండ్రి, దానవాయిపేటలో 1st ఫ్లోర్, సెల్లార్ పార్కింగ్ (లిఫ్ట్ సౌకర్యం)తో అద్దెకు కలదు. వివరములకు: 9490 811 769.

JOBS

Wanted Female Tele-callers Qualification Any Degree, Age Limit: 25 to 45 Years (Must be Married) Salary upto 12,000/-. working Location: Master Minds College, Rajahmundry, Contact: 9248733370.

Loral Pumps & Engineers Required Exp Candidates in our Fishery & Dairy Steel Equipments. Autocad-2 Nos. 3-5Yr Exp., Marketing Officers-2 Nos. 3-6Yr Exp., Dairy Equipment Marketing Officers-2 Nos., Purchase Officer-1 No., Office Assistant (F)-1 No. (Language- Hindi, English), Fitter-1 No. & Argon Welder - 1 No., Office Address: Pathanamavaram, Rajahmundry. ✆ 96662 23670.

RJYలో FMCG ఉత్పత్తుల డిస్ట్రిబ్యూషన్ కొరకు సేల్స్‌మెన్ & డెలివరీ బాయ్స్ కావలెను. సంప్ర: టైం: 9 am - 6 pm Contact: 95507 32122.

రాజమండ్రిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ వివిధ విభాగాల్లో వర్క్ చేయుటకు Degree/ MBA, M/F అభ్యర్థులు కావలెను. Salary Start From 2.5 Lakhs P.A. ✆ 94941 23636.

మీ ఆలోచనే మీ సంపాదన జత కలవండి అద్భుతాలు సృష్టించండి. మినిమం upto 50K Per Month. ఈ అవకాశం మహిళలకు మాత్రమే. Cont: పద్మ ✆ 79938 36655.

రాజమండ్రి మరియు కాకినాడ ఏథర్ ఎలక్ట్రిక్ టూ వీలర్ షోరూం నందు పనిచేయుటకు సర్వీస్ మెకానిక్స్ మరియు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Ph: 800 888 4256.

శ్రీనివాస గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంట బేబి కేర్‌కు వర్కర్లు కావలెను. భో+ వ+ జీతం. ✆ 92814 52843, 92814 52827.

రామకృష్ణ గ్రూప్, Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు, ఇంటిపని, వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు కావలెను. భో+ వ+, జీతం: 16 - 18K. ✆ 9705297788, 9515108830.

మా ఆఫీసు నందు టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్, ఇన్‌ఛార్జిలు, క్యాషియర్స్, Male, Female కావలెను. Contact Cell: 96423 75791

రాజమండ్రిలో ప్రముఖ జ్యూయలరీ షోరూమ్‌లో పనిచేయుటకు ★బిల్లింగ్ ఎగ్జిక్యూటివ్స్ (Male) ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (Male) కావలెను. Contact Cell: 80741 56415.

రాజమండ్రిలో ప్రముఖ 2-వీలర్ ఫైనాన్స్ నందు పనిచేయుటకు ★ కంప్యూటర్ ఆపరేటర్ (F) కావలెను. టైపింగ్, Excelలో అనుభవం ఉండాలి. జీతం: 12,000 to 18,000 వరకు. Contact: 85006 44978.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-00 పైII
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రాజమహేంద్రవరం

జాతీయస్థాయి స్కేటింగ్ పోటీలకు తానీషా

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: కాతేరు జడ్పీ స్కూలు ఏడో తరగతి విద్యార్థి మహ్మద్ ఇమామ్ తానీషా జాతీయస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయిని దేవా అనిత తెలిపారు. ఈ నెల 1న కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీల్లో 100, 500మీటర్ల స్కేటింగ్ బంగారు పతకం సాధించి డిసెంబరు 5నుంచి విశాఖలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ: ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. మున్సిపల్ ఫస్ట్ రిఫరల్ ఆసుపత్రిలో ఐడీబీఐ బ్యాంకు సీఎస్సార్ నిధులు సుమారు రూ 10 లక్షలతో సమకూర్చిన వైద్య పరికరాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పాలకుల హయాంలో ఆసుపత్రి నిర్లక్ష్యానికి గురైందన్నారు. ప్రస్తుతం కూటమి నేతృత్వంలో వైద్య రంగానికి ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. అనంతరం కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ర్యాలీ ప్రారంభిస్తున్న వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శివప్రసాద్

అవగాహనే కీలకం..

ముందస్తు పరీక్షలతో క్యాన్సర్ నివారణ సాధ్యమని రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేవీ శివప్రసాద్ అన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. దీనిని ప్రిన్సిపల్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. వ్యాధి నివారణ, వ్యాప్తి, చికిత్స, ప్రస్తుత పరిస్థితి, జాగ్రత్తలు వంటి అంశాలపై వగాహన కల్పించారు. కమ్యూనిటీ మెడిసిన్ హెచ్‌వోడీ శ్రీనివాసనాయక్, అంకాలజీ నోడల్ అధికారి డాక్టర్ ప్రశాంత్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వీవీ దుర్గాప్రసాద్, ఇతర వైద్యులు దీప్తి తదితరులు పాల్గొన్నారు. –న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం వైద్యం

సభ్యులతో ప్రమాణం చేయిస్తున్న డీఆర్వో సీతారామమూర్తి, చిత్రంలో రెడ్‌క్రాస్ సొసైటీ పరిశీలకుడు రామచంద్రరాజు

రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా నూతన కమిటీ నియామకం

కలెక్టరేట్,న్యూస్‌టుడే: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా నూతన మేనేజింగ్ కమిటీ ఏర్పాటైంది. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి టి.సీతారామమూర్తి అధ్యక్షతన జరిగిన రెడ్‌క్రాస్ సమావేశంలో కొత్త కమిటీ ఎన్నిక జరిగింది. నూతన మేనేజింగ్ కమిటీ ఛైర్మన్‌గా జి.తరుణ్, ఉప ఛైర్మన్‌గా కె.వి.రమణ, కోశాధికారిగా జి.ఎన్.వి.ఎ.బి.ఎస్.మహాలక్ష్మి, సభ్యులుగా ఎం.ఎ.బేగ్, లంకా సత్యనారాయణ, బి.రామకృష్ణ, బి.పద్మావతి, జె.సురేష్, జి.రాజేశ్వరి, నరేష్‌కుమార్‌రాజు, బల్లా శ్రీనివాసులు ఎన్నికయ్యారని రెడ్‌క్రాస్ సొసైటీ పరిశీలకుడు రామచంద్రరాజు తెలిపారు. మూడేళ్లపాటు బాధ్యతలు నిర్వర్తించే నూతన కమిటీ సభ్యులతో డీఆర్వో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సొసైటీ సేవాభావానికి ప్రతీక అని, సమాజంలో ప్రతిఒక్కరికీ సహాయం అందించాలనే ఆలోచనతో పనిచేస్తుందన్నారు. నూతన ఛైర్మన్ తరుణ్ మాట్లాడుతూ ఇది హోదాకాదు బాధ్యత అని అన్నారు.

కాలువల నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాలి

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ: నగరంలో కాలువ నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాలని కమిషనర్ రాహుల్ మీనా సూచించారు. 9వ డివిజన్ శ్రీనగర్‌లో కాలువల నిర్మాణాన్ని పరిశీలించారు. పనుల పురోగతి అడిగి తెలుసుకొన్నారు. నిర్ణీత వ్యవధిలో పనులు పూర్తి చేయాలన్నారు. ఇన్‌ఛార్జి ఎస్‌ఈ రీటా, డీఈ లోవరాజు, ఏఈ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తినిచ్చిన వందేమాతరం

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), ఏవీఏ రోడ్డు, శ్యామలాసెంటర్, టి.నగర్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ నరసింహకిషోర్ ఆధ్వర్యంలో బంకించంద్ర ఛటర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ● వందేమాతరం నిత్య స్ఫూర్తి గేయమని డీఎస్ఈవో వాసుదేవరావు అన్నారు. స్థానిక డీఈవో కార్యాలయంలో సిబ్బందితో కలిసి వందేమాతరం గీతం ఆలపించారు. ● సిటీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ గోపి మూర్తి పాల్గొని పాల్గొన్నారు. దేశ స్వాతంత్రోద్యమంలో వందేమాతరం స్ఫూర్తివంతమైన నినాదమని మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్యమైదానంలో సామూహిక వందేమాతరం గీతాన్ని ఆలపించారు. . ● 'వందేమాతరం' గీతాలాపన కార్యక్రమం కందుకూరి రాజ్యలక్ష్మీ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో వందేమాతరం గీతం ఆలపిస్తున్న పోలీసులు

కార్యక్రమంలో కమిషనర్ రాహుల్‌మీనా తదితరులు

ఎన్జీ రంగా సేవలు చిరస్మరణీయం

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఆదర్శప్రాయులు ఆచార్య ఎన్.జి.రంగా అని, స్వాత్రంత్య సమరయోధుడిగా, జాతీయవాదిగా, రైతు నాయకుడిగా, పార్లమెంటు సభ్యుడిగా ఆయన అందించిన సేవలు ఎనలేనివని స్థానిక ఎన్జీ రంగా వ్యవసాయ కళాశాల ఇన్‌ఛార్జి అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ఎల్.ఆర్.జె.ప్రవీణ కొనియాడారు. ఆచార్య ఎన్జీరంగా జయంతి సందర్భంగా వ్యవసాయ కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో జాతీయ సేవాపథకం అధికారి జి.రమేష్, ప్రొఫెసర్లు ఉషారాణి, విజయ్ కృష్ణకుమారి, అమ్మాజీ, శ్రీనివాసరావు, ఉజ్వల, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్జీరంగా చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బోధన సిబ్బంది, విద్యార్థులు

సోషలిజంతోనే సమానత్వం

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: సోషలిజంతోనే సమానత్వం సాధ్యమని, పెట్టుబడిదారీ విధానంలో ప్రజాసమస్యలు ఎప్పటికీ పరిష్కారం కావని సీపీఎం జిల్లా కార్యదర్శి అరుణ్ అన్నారు. సోషలిస్టు విప్లవ దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక సీపీఎం కార్యాలయం ఎదుట అరుణపతాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ ప్రభుత్వాలు పెట్టుబడిదారుల కోసమే పనిచేస్తున్నాయని, సోషలిస్టు ప్రభుత్వంలో ఇలాంటి పరిస్థితి ఉండదని అన్నారు. సీపీఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు జువ్వల రాంబాబు, బి.పవన్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఎస్.ఎస్.మూర్తి, టి.ఎస్.ప్రకాష్, రామకృష్ణ, రామచంద్రరావు, సావిత్రి, తాతారావు, మురళి తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న సీపీఎం నాయకులు

అలరించిన చిత్రాలు

జిల్లా కోర్టు ఆవరణలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి గంధం సునీత హాజరయ్యారు. దీనిలో భాగంగా 'జస్టిస్ ఫర్ ఆల్' థీమ్‌తో ఎస్.కె.వి.టి ప్రభుత్వ ఉన్నత పాఠశాల డ్రాయింగ్ మాస్టారు పుప్పాల బాపిరాజు గీసిన చిత్రాలు ఆకట్టుకున్నాయి

–న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు



జీఆర్పీ ఇన్‌స్పెక్టర్‌గా రమణ బాధ్యతల స్వీకరణ

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవం జీఆర్పీ ఇన్‌స్పెక్టర్‌గా వై.వి.రమణ నియమితులయ్యారు. ఏలూరులో వీఆర్‌లో ఉన్న ఈయనకు ఇక్కడ పోస్టింగ్ ఇవ్వడంతో శుక్రవారం స్థానిక జీఆర్పీ స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ పరిధిలోని రైల్వేస్టేషన్లలో, రైళ్లలో ప్రయాణికులకు భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

దిశానిర్దేశం చేస్తున్న కలెక్టర్ కీర్తి చేకూరి చిత్రంలో నగరపాలక సంస్థ కమిషనర్ తదితరులు

ప్రణాళికతో ప్రగతి పథం

జిల్లా సమగ్ర అభివృద్ధికి నియోజకవర్గాల వారీ సమగ్ర వ్యూహాత్మక ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లో విజన్ కార్యాచరణ ప్రణాళికలపై నిర్వహించిన సమావేశంలో అధికారులకు దిశానిర్దేశం చేశారు. 'ఒక కుటుంబం- ఒక పారిశ్రామికవేత్త' విధానం అమలు చేసేందుకు మహిళా సంఘాలు, యువజన సంఘాలతో చర్చలు నిర్వహించాలని సూచించారు. నగర కమిషనర్ రాహుల్‌మీనా మాట్లాడుతూ మౌలిక సదుపాయాలను 2029కు ముందే పూర్తిస్థాయిలో మెరుగుపరిచే దిశగా ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు * వరదలు, అధిక వర్షాలు కారణంగా ఇటీవల జిల్లాలో పలు గ్రామాలు ప్రభావితమయ్యాయని, భవిష్యత్తులో ముంపు పరిస్థితులు పునరావృతం కాకుండా నివారణ చర్యలపై సమగ్ర ప్రణాళిక అమలు చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఇరిగేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. –న్యూస్‌టుడే, కలెక్టరేట్

మహర్షి కనకదాస జయంతి వేడుకలు

వి.ఎల్.పురం: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాస్థాయిలో మహర్షి కనకదాస జయంతి వేడుక శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా బీసీ సంక్షేమ అధికారి బి.శశాంక తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ఇక్కడి సమావేశమందిరంలో కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. కలెక్టర్ చేతుల మీదుగా మహర్షి కనకదాస చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించనున్నట్లు తెలిపారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

నేడు

దేవీచౌక్: అత్యవసర మరమ్మతులకు శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. సమయం: ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ప్రాంతాలు: రాజేష్‌కాలనీ, గాంధీపార్కు, పెద్ద మసీదు ప్రాంతాలు. సమయం: ఉదయం 7 నుంచి 11 గంటల వరకు.. ప్రాంతాలు: టి.నగర్, ఇస్కాన్ గుడి ప్రాంతం, గోదావరిబండ్.

యువకుడి ఆత్మహత్య

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): ప్రేమించిన యువతి తనను వదిలేసి వెళ్లిపోవడంతో యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రాజమహేంద్రవరం మూడోపట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. కోటిలింగాలపేటకు చెందిన ముంగండ మనోజ్(25) ఓ ఆసుపత్రిలో టెక్నీషియన్‌గా పని చేస్తున్నారు. చిన్నప్పటి నుంచి మనోజ్‌కు ఓ యువతితో పరిచయం ఉంది. ఇటీవల ఆ యువతి కాకినాడకు వెళ్లిపోవడంతో మనస్తాపానికి గురయ్యాడు. శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

వందేమాతరం ఆలపిస్తున్న అధికారులు, విద్యార్థులు

భావితరాలకు స్ఫూర్తినివ్వాలి

కలెక్టరేట్: వందేమాతరం స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. గేయానికి 150 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లో సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ వందేమాతరం కేవలం గేయం కాదని భారతీయుల గౌరవం, అభిమానం, దేశభక్తి, ఏకత్వానికి ప్రతీక అన్నారు. జేసీ మేఘాస్వరూప్, డీఆర్వో సీతారామమూర్తి, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకృతి ఒడిలో.. సకుటుంబ సమేతంగా

నర్సరీల్లో వన భోజనాలు

కడియం, న్యూస్‌టుడే: కార్తికం అంటేనే ఆధ్యాత్మిక మాసం. ఎక్కడెక్కడో ఉన్న కుటుంబాలన్నీ కలిసి వన సమారాధనలు, విహార యాత్రలకు, పుణ్యక్షేత్ర దర్శనాలకు వెళ్తుంటారు. యాంత్రిక జీవనానికి విరామం ఇస్తూ చుట్టూ మొక్కల మధ్య ప్రకృతిని ఆస్వాదిస్తూ వన భోజనాలు చేసేందుకు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా కడియం నర్సరీలకు వస్తారు. ఇక్కడ వేడుకలు చేసుకునేందుకు ఏడాది పొడుగునా అవకాశం ఉన్నా ఈనెలలో విపరీతమైన డిమాండ్ ఉంటుంది.

కడియంలోని ఓ నర్సరీలో పూల తోటలు

ఉచితంగా వెళ్లొచ్చు..

కడియంలో దాదాపు 5వేల ఎకరాల విస్తీర్ణంలో సుమారు 2,200 నర్సరీలు కనువిందు చేస్తున్నాయి. ఇందులో కొన్ని మినహా మిగిలిన అన్నీ నర్సరీలకు వెళ్లే అవకాశం ఉంది. దీని కోసం ఎలాంటి ప్రత్యేక రుసుము ఉండదు. ఉచితంగానే వెళ్లి ఆటపాటలతో సందడి చేయొచ్చు. అందుకోసం నిర్వాహకుల దగ్గర ముందుగానే అనుమతి తీసుకోవాలి. ఈ నెలంతా అన్ని నర్సరీల్లో కలిపి దాదాపు 20వేలకు పైగా కుటుంబాలు పాల్గొంటాయి.

ఏర్పాట్లు చూసుకోవాలి..

కేవలం స్థలం మాత్రమే వారు చూపిస్తారు. భోజనాలు, తాగునీరు ఇతర సదుపాయాలు ఆయా కుటుంబాలే చూసుకోవాలి. అవసరమైన వారు టెంట్లు వేసుకోవచ్చు. ఆటలకు ప్రత్యేక పరికరాలు ఉండవు. మొక్కలను పాడుచేయకుండా బాధ్యతగా మెలగాలి. పర్యావరణ ప్రాధాన్యం అందరికీ తెలియాలనే ఉద్దేశంతోనే కొన్నేళ్ల క్రితం ఈ సంప్రదాయాన్ని ప్రారంభించారు. నేటికీ ఆ విధానాన్ని కొనసాగిస్తున్నారు.

ఎందుకు ప్రత్యేకం..

▲ ఉసిరి చెట్ల కింద భోజనాలు చేయాలని, ప్రకృతి ఒడిలో ఆడిపాడాలని చాలా మంది భావిస్తారు. కానీ ఆ సదుపాయాలు చాలాచోట్ల ఉండవు. ▲ మన్యంలోని మారేడుమిల్లి, రంపచోడవరం, గుడిసె వంటి ప్రాంతాలకు వెళ్లాలంటే ఖర్చుతో పాటు అధిక సమయం పడుతుంది. ▲ చుట్టూ కొన్ని వందల రకాల మొక్కలు ఉంటాయి. ▲ అతి పురాతనమైన వృక్షాలతో పాటు దేశ, విదేశాలకు చెందిన అరుదైన పూలు, ఔషధ మొక్కలను చూడొచ్చు. ▲ ఆసక్తి ఉన్నవారు వాటి గురించి తెలుసుకోవచ్చు. ▲ పచ్చదనంతో కూడిన పెద్ద లాన్‌లు ఉంటాయి. పెద్ద పెద్ద అరిటాకు విస్తర్లలో కుటుంబ సమేతంగా భోజనాలు చేయొచ్చు. ▲ అక్కడే పిల్లలు, పెద్దలు కలిసి ఆడిపాడొచ్చు. ▲ ఏ సమయంలో అయినా రవాణా సౌకర్యం ఉంటుంది.

కాపు/తెలగ/నాయుడు కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు కాపు/తెలగ/నాయుడు కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాల వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కాపు/ తెలగ/ నాయుడు కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబికులు నేడు (08 నవంబర్ 2025, శనివారం), రేపు (09 నవంబర్ 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవాలి.

● మరిన్ని వివరాలకు 8008621414 & 9154918858 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేసుకుంటున్న వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సప్ ద్వారా పంపవచ్చు.

సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోండి : వీసీ

దేవీచౌక్, న్యూస్‌టుడే: విద్యార్థులు సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్స్‌లర్ డాక్టర్ ఎస్.ప్రసన్నశ్రీ పిలుపునిచ్చారు. ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. శుక్రవారం రాజమహేంద్రవరంలోని వెంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎగ్జామినేషన్ కేంద్రం ఆధ్వర్యంలో స్నాతకోత్సవం జరిగింది. ఈ సందర్భంగా 2018-21, 2019-22 సంవత్సరాల్లో డిగ్రీలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నన్నయ వీసీ ప్రసన్నశ్రీ మాట్లాడుతూ నిజాయతీతో దేశానికి సేవ చేయాలని సూచించారు. కళాశాల విద్యాశాఖ సీసీఈ జేడీ కృష్ణ చిన్నికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు కలలు నెరవేర్చుకునే దిశగా ప్రయత్నం చేయాలని సూచించారు. ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ డే కొత్త సవాళ్లు, అవకాశాలకు నాంది పలుకుతుందన్నారు. 2349 మంది విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. 45 యూజీ ప్రోగ్రాంలలో విద్యార్థులకు బంగారు పతకాలు అందజేశారు. కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ కె.బాబు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ డీవీఎస్ శ్రీరామమూర్తి, హిస్పా సొల్యూషన్స్‌కు చెందిన రాంప్రసాద్, కొవ్వూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె.సునీత, నిడదవోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రుద్ర, అధ్యాపకులు పాల్గొన్నారు.

పతకాలు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపల్ రామచంద్రరావు, విద్యాశాఖ సీసీఈజేడీ కృష్ణ, అధ్యాపకులు (అంతర చిత్రం) మాట్లాడుతున్న వీసీ ప్రసన్నశ్రీ

సమన్యాయం, సమాన హక్కులే లక్ష్యం

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ప్రతి పౌరుడికి సమన్యాయం, సమాన హక్కులు అందేలా చేయడమే జిల్లా న్యాయసేవాధికార సంస్థ(డీఎల్‌ఎస్‌ఏ) లక్ష్యమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా రాజమహేంద్రవరంలోని జిల్లా కోర్టు ఆవరణలో డీఎల్‌ఎస్‌ఏ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాల లబ్ధి అందేలా చూడడమే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉద్దేశమన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 867 లీగల్ ఎయిడ్, 3,513 అవగాహన కార్యక్రమాల ద్వారా 1.76 లక్షల మందికి సేవలందించామన్నారు. గతేడాది డిసెంబరు నుంచి లోక్‌అదాలత్ ద్వారా 20,344 కేసులు పరిష్కరించినట్లు చెప్పారు. ఏపీపీ వీవీ సుబ్బారావు, తొమ్మిదో అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.మాధురి, డీఎల్‌ఎస్‌ఏ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి, బార్ అసోసియేషన్ ప్రతినిధి వేమిరెడ్డి కోటానారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

ముగిసిన రాష్ట్రస్థాయి సెపక్‌తక్రా పోటీలు

దేవరపల్లి, న్యూస్‌టుడే: దేవరపల్లి మండలం దుద్దుకూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న రాష్ట్ర స్థాయి సెపక్‌తక్రా అండర్-17 బాలబాలికల ఎంపిక పోటీలు శుక్రవారం ముగిశాయి. రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల నుంచి సుమారు 130 మంది క్రీడాకారులు, కోచ్, మేనేజర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు 70 మంది పాల్గొన్నారు. ప్రథమ స్థానంలో కృష్ణ, ద్వితీయస్థానంలో పశ్చిమగోదావరి, అనంతపురం, తృతీయస్థానంలో అనంతపురం, పశ్చిమగోదావరి జిల్లాలు నిలిచాయి. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన జీ.రమ్య, నెల్లూరికి చెందిన జాన్‌విక్టర్ ఎంపికయ్యారు. రాజస్థాన్ రాష్ట్రంలోని ఉదయ్‌పూర్‌లో డిసెంబరు 15-20 వరకు జరిగే జాతీయస్థాయి పోటీల్లో వీరు పాల్గొననున్నారు. విజయాలు సాధించిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.

దుద్దుకూరులో బహుమతులు అందుకుంటున్న విజేతలు

పంచాయతీలలో నిధుల దుర్వినియోగం

● 8 మందిపై క్రమశిక్షణ చర్యలు

కర్నూలు, విద్య: రాజమహేంద్రవరం గ్రామీణ మండల పరిధిలోని బొమ్మూరు, కాతేరు, హుకుంపేట, పిడింగొయ్యి గ్రామ పంచాయతీల్లో నిధుల దుర్వినియోగం, అక్రమ లేఅవుట్లు, అనధికార నిర్మాణాలకు సంబంధించి లోకాయుక్తలో ఫిర్యాదు అందినట్లు రిజిస్ట్రార్ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. దీనిపై ఉప లోకాయుక్త పి.రజని ఆధ్వర్యంలో విచారణ జరిగిందన్నారు. అక్రమాలకు పాల్పడిన 8 మంది అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు లోకాయుక్తకు నివేదిక సమర్పించాయన్నారు. మరో ఇద్దరిపై చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు.

ప్రతిభను వెలికితీసేందుకు క్విజ్ పోటీలు

డి.ఎల్.పురం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లోని ప్రతిభ, సృజనాత్మకతను వెలికితీసేందుకు క్విజ్‌పోటీలు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. స్వామి వివేకానంద యువజన సమితి నిర్వహించే 'వివేకానంద క్విజ్-2026' పోటీలకు సంబంధించిన బ్రోచర్‌ను శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు జనవరి 12న నాలుగు దశల్లో పోటీలు జరుగుతాయన్నారు.

46 కేసుల్లో నిందితుడిపై పీడీ చట్టం

కోరుకొండ, న్యూస్‌టుడే: వివిధ కేసుల్లో ప్రమేయం ఉన్న నిందితుడిపై పీడీ చట్టం అమలు చేసినట్లు సీఐ సత్యకిశోర్ తెలిపారు. కోరుకొండకు చెందిన ఎం.వెంకటేశ్ 46 కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు గుర్తించి, ప్రమాదకర నేరస్తుడిగా పరిగణించామన్నారు. ఎస్పీ డి.నరసింహకిశోర్ పర్యవేక్షణలో డీఎస్పీ వై.శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎస్.ఐ నాగార్జున నిందితుడిపై ప్రమాదకర కార్యకలాపాల నిరోధక చట్టం కింద ప్రతిపాదనలు చేయగా కలెక్టరు ఆదేశాల మేరకు పీడీ చట్టం అమలు చేశామన్నారు. ఎవరైనా దౌర్జన్యాలకు, చోరీలకు పాల్పడినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయన్నారు.

హోమియో విద్యార్థులపై ప్రొఫెసర్ దురుసు ప్రవర్తన

● వేధింపులు తాళలేక అపస్మారక స్థితిలోకి విద్యార్థిని

రాజమహేంద్రవరం వైద్యం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని డాక్టర్ అల్లు రామలింగయ్య ప్రభుత్వ హోమియోపతి కళాశాలలో ఓ మహిళా ప్రొఫెసర్ దురుసు ప్రవర్తనతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాను చెప్పిందే చేయాలంటూ లేకపోతే పరీక్షల్లో ఫెయిల్ చేస్తానంటూ బెదిరిస్తూ, దూషణలతో వేధిస్తున్నారని పలువురు విద్యార్థులు వాపోయారు. శుక్రవారం ఓ విద్యార్థిని తరగతికి ఆలస్యంగా రావడంతో కళాశాల మధ్యలో నిల్చోబెట్టి దుర్భాషలాడారు. దీంతో ఆ విద్యార్థిని మానసికంగా కుంగిపోయి రక్తపోటు, మధుమేహం హెచ్చుతగ్గులతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది. తోటి విద్యార్థులు ఆమెను నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతోంది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆసుపత్రి వద్దకు చేరుకుని ఆ ప్రొఫెసర్ తీరును దుయ్యబట్టారు. ఇదిలా ఉండగా ఆ ప్రొఫెసర్ ఆసుపత్రికి వచ్చి విద్యార్థినిని పరామర్శించారు.

మద్యం మత్తులో భార్యపై భర్త దాడి

గోపాలపురం, న్యూస్‌టుడే: అనుమానం పెనుభూతమై మద్యం మత్తులో భార్యపై కొడవలితో హత్యాయత్నం చేసిన ఘటన గోపాలపురం మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం మండలంలోని దొండపూడి గ్రామానికి చెందిన కాసాని రామకృష్ణ గత కొంతకాలంగా భార్యపై అనుమానం పెంచుకున్నాడు. నిత్యం మద్యం తాగి వచ్చి భార్యతో గొడవ పడుతున్నాడు. గురువారం అర్ధరాత్రి దాటిన అనంతరం ఇంటికి వచ్చిన రామకృష్ణ మద్యం మత్తులో భార్యతో గొడవ పడి ఇంట్లో ఉన్న కొడవలితో దాడి చేయగా అది ముఖభాగంలో బుగ్గపై తెగింది. ఆ సమయంలో ఆమె అరుపులు విన్న చుట్టుపక్కల వారు వచ్చి అతన్ని బంధించి ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామకృష్ణపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి.మనోహర్ తెలిపారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)		ధర (రూ.లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):		22,000
పాతకాయ:	గండేరా	29,000
	గటగట	27,000
కొత్తకాయ:	గండేరా	28,000
	గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):		
పాత (ముక్కుడు) కాయ		22,000-23,000
కొత్త (పచ్చి) కాయ		23,000-24,000
కొబ్బరినూనె మార్కెట్:		
15 కిలోలు		6,000
కిలో		400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ.లలో

ఫారంరేటు	106-00
రిటైల్ లైవ్	133-00
డ్రెస్డ్	193-00
స్కిన్‌లెస్	219-00

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
కార్యాలయ చిరునామా: డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి స్ట్రీట్, ఇన్నీసుపేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్') (గౌరవనీయులైన ఎన్.సి.ఎల్.టి చెన్నై ఆదేశాల మేరకు 09-11-2022 న సి.పి. నెం.69-76 ఆఫ్ 2022లో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేయబడినది. తదనంతరం డి.30-11-2022 నుండి మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ & కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కింద కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది) కంపెనీల చట్టం క్రింద నమోదు చేయబడిన కంపెనీ మరియు బ్యాంకింగ్ యేతర ఫైనాన్స్ వ్యాపారం చేయడానికి ఆర్.బి.ఐ.లో కూడా నమోదు చేయబడిన కంపెనీ, రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు **బ్రాంచ్ కార్యాలయం: నిడదవోలు, డి.నెం.3-10-4/3, 1వ అంతస్తు, పాటిమీద, రామ్‌నగర్, నిడదవోలు-534301, పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుతము తూర్పు గోదావరి జిల్లా** (ఇకపై కంపెనీ/లెండర్‌గా సూచిస్తారు).

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్.) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వాటి వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **04 నవంబర్ 2025 తేదీన స్వాధీనం చేసుకోవడమైనది.**

ఋణగ్రహీత మరియు గ్యారంటర్ల పేరు మరియు చిరునామా:

1. **వాకలపూడి వెంకటరత్నం, తండ్రి: మధుసూదనరావు, పౌల్ట్రీ & రైస్ & ప్రాన్స్ వ్యాపారం,** డి.నెం.1-111/2, వాకలపూడి వారి స్ట్రీట్, వేలివెన్ను, ఉండ్రాజవరం మండలం-534329, పశ్చిమ గోదావరి జిల్లా.
2. **కంఠమణి రామచంద్రరావు (మరణించినారు)**
3. **భోగిరెడ్డి రామకృష్ణ, తండ్రి: పెద సుబ్బారావు, గన్నీ బ్యాగ్స్ యజమాని,** డి.నెం.1-125, శ్రీశ్రీశ్రీ పుంతలో మునలమ్మ టెంపుల్ స్ట్రీట్, పందలపర్రు, నిడదవోలు మండలం-534302, పశ్చిమ గోదావరి జిల్లా.
4. **కంఠమణి సీతామహాలక్ష్మి, భర్త: లేటు కంఠమణి రామచంద్రరావు,** డి.నెం.8-108/1, చింతల తోట, వేలివెన్ను-534329, ఉండ్రాజవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.
5. **కంఠమణి వైదేహి, తండ్రి: లేటు కంఠమణి రామచంద్రరావు,** డి.నెం.8-108/1, చింతల తోట, వేలివెన్ను-534329, ఉండ్రాజవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.
6. **కంఠమణి దివ్య, తండ్రి: లేటు కంఠమణి రామచంద్రరావు,** డి.నెం.8-108/1, చింతల తోట, వేలివెన్ను-534329, ఉండ్రాజవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.

(లేటు కంఠమణి రామచంద్రరావు (మరణించినవారు 1వ హామీదారు మరియు తనఖాదారు), నంబర్ 4, 5 మరియు 6 లు లేటు కంఠమణి రామచంద్రరావు యొక్క చట్టపరమైన వారసులు.)

డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం బకాయి:

లోన్ అకౌంట్ నెం. **NDVL1TF2103290001** కు **రూ.1,87,84,827/-**
(అక్షరాల ఒక కోటి ఎనభై ఏడు లక్షల ఎనభై నాలుగు వేల ఎనిమిది వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే).

డిమాండ్ నోటీసు తేది: 22.05.2025	ఆస్తిని స్వాధీన పర్చుకోబడిన తేదీ: 04-11-2025

ఆస్తి వివరములు

దస్తావేజు నెం. 2314/2021 (MOD) నిడదవోలు యస్ఆర్ఓ వారి ప్రకారం కంఠమణి రామచంద్రరావు గారు తనఖా ఉంచిన ఆస్తి.

పశ్చిమ గోదావరి జిల్లా, నిడదవోలు సబ్ జిల్లా, ఉండ్రాజవరం మండలం, వేలివెన్ను గ్రామపంచాయతీ మరియు గ్రామ ఖాతాలు, జిరాయితీ పోడి భూమి, సమీప డోర్ నెం.2-211, ఆర్.యస్. నెం.187/3 నందు య॥ 1.04 సెంట్లులో య॥ 0.52 సెంట్లు, ఆర్.యస్. నెం.191/11 నందు య॥ 0.58 సెంట్లు, ఆర్.యస్. నెం. 191/12 నందు య॥ 0.68 సెంట్లు వెరశి మొత్తము య॥ 1.78 సెంట్లు స్థలమును డిటిసిపి ఏలూరు యల్‌పి నెం.21/2017E అప్రూవల్‌తో ఇంటి స్థలములుగా డెవలప్ చేసిన లేఅవుట్ నందు మొత్తం 1284.85 చ॥గ॥ లేదా 1074.287 చ॥మీ॥ విస్తీర్ణముగల **ప్లాట్ నెం. 12, 16, 17, 18, 21P, 22 & 23** కు సంబంధించిన యావదాస్తి.
ఐటమ్ నెం.1: 272 చ॥గ॥ లేదా 227.426 చ॥మీ॥ విస్తీర్ణముగల **ప్లాట్ నెం.12** ఖాళీస్థలము **కొలతలు మరియు హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 7 స్థలము - 58.4 అ॥; **దక్షిణం:** ప్లాట్ నెం. 11 స్థలము - 42.0 అ॥; **పడమర:** 33 అ॥ వెడల్పుగల రోడ్డు - 58.4 అ॥; **ఉత్తరం:** ఇతరుల స్థలము - 42.8 అ॥.
ఐటమ్ నెం.2: 156 చ॥గ॥ లేదా 130.435 చ॥మీ॥ విస్తీర్ణముగల **ప్లాట్ నెం.16** ఖాళీస్థలము **కొలతలు మరియు హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 15 స్థలము - 33.0 అ॥; **దక్షిణం:** 33 అ॥ వెడల్పుగల రోడ్డు - 42.8 అ॥; **పడమర:** 33 అ॥ వెడల్పుగల రోడ్డు - 58.4 అ॥; **ఉత్తరం:** ప్లాట్ నెం. 17 స్థలము - 42.8 అ॥.
ఐటమ్ నెం.3: 156 చ॥గ॥ లేదా 130.435 చ॥మీ॥ విస్తీర్ణముగల **ప్లాట్ నెం.17** ఖాళీస్థలము **కొలతలు మరియు హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 14 స్థలము - 33.0 అ॥; **దక్షిణం:** ప్లాట్ నెం. 16 స్థలము - 42.8 అ॥; **పడమర:** 33 అ॥ వెడల్పుగల రోడ్డు - 58.4 అ॥; **ఉత్తరం:** ప్లాట్ నెం. 18 స్థలము - 42.8 అ॥.
ఐటమ్ నెం.4: 247.31 చ॥గ॥ లేదా 206.782 చ॥మీ॥ విస్తీర్ణముగల **ప్లాట్ నెం.18** ఖాళీస్థలము **కొలతలు మరియు హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 13 స్థలము - 61.0 అ॥; **దక్షిణం:** ప్లాట్ నెం. 17 స్థలము - 35.4 అ॥; **పడమర:** 33 అ॥ వెడల్పుగల రోడ్డు - 63.0 అ॥; **ఉత్తరం:** ఇతరుల స్థలము - 35.4 అ॥.
ఐటమ్ నెం.5: 97.54 చ॥గ॥ లేదా 81.558 చ॥మీ॥ విస్తీర్ణముగల **ప్లాట్ నెం.21P** ఖాళీస్థలము. **కొలతలు మరియు హద్దులు: తూర్పు:** 33 అ॥ వెడల్పుగల రోడ్డు - 18.7 అ॥; **దక్షిణం:** ప్లాట్ నెం. 22 స్థలము - 46.0 అ॥; **పడమర:** ఇతరుల స్థలము - 18.7 అ॥; **ఉత్తరం:** ప్లాట్ నెం. 21P స్థలము - 47.7 అ॥.
ఐటమ్ నెం.6: 183 చ॥గ॥ లేదా 153.011 చ॥మీ॥ విస్తీర్ణముగల **ప్లాట్ నెం.22** ఖాళీస్థలము. **కొలతలు మరియు హద్దులు: తూర్పు:** 33 అ॥ వెడల్పుగల రోడ్డు - 37.0 అ॥; **దక్షిణం:** ప్లాట్ నెం. 23 స్థలము - 43.0 అ॥; **పడమర:** ఇతరుల స్థలము - 37.7 అ॥; **ఉత్తరం:** ప్లాట్ నెం. 21P స్థలము - 46.0 అ॥.
ఐటమ్ నెం.7: 173 చ॥గ॥ లేదా 144.64 చ॥మీ॥ విస్తీర్ణముగల **ప్లాట్ నెం.23** ఖాళీస్థలము. **కొలతలు మరియు హద్దులు: తూర్పు:** 33 అ॥ వెడల్పుగల రోడ్డు - 37.0 అ॥; **దక్షిణం:** ప్లాట్ నెం. 24 స్థలము - 41.0 అ॥; **పడమర:** ఇతరుల స్థలము - 37.1 అ॥; **ఉత్తరం:** ప్లాట్ నెం. 22 స్థలము - 43.6 అ॥.

సాధారణ ప్రజానీకమంతటికీ ఈ నోటీసు ద్వారా కూడా హెచ్చరిక చేయునది ఏమనగా ఇందులో పైన తెలిపిన స్థిరాస్తిపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్.) యొక్క అధీకృత అధికారి చట్టబద్ధమైన స్వాధీనతను కలిగియున్నారు మరియు ఈ నోటీసు అందిన తర్వాత ఋణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్.) యొక్క ముందస్తు లిఖిత పూర్వక సమ్మతి లేకుండా, ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగాను బదిలీ చేయరాదు, లావాదేవి జరపరాదు / అన్యాక్రాంతం చేయరాదు.

ప్రదేశం: రాజమండ్రి, తేది: 04.11.2025 — **సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

భారతీయ స్టేట్ బ్యాంక్

SME బ్రాంచ్, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిలా

ముందస్తు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) యాక్ట్ 2002 యొక్క రూల్ 8 (5) & (6) నిబంధన క్రింద)

ఋణగ్రహీతలు: 1. **M/s. విజయదుర్గా స్టీల్స్, D.No: 1-6-9,** గ్రౌండ్ ఫ్లోర్, మెరకవీధి రోడ్, వినాయకుని గుడిప్రక్కన, **కొవ్వూరు, తూర్పుగోదావరి జిల్లా-534350. 2. M/s. విజయదుర్గా స్టీల్స్,** ప్రొప్రయిటర్: **శ్రీమతి వల్లూరి వెంకటరత్నం, భర్త: శ్రీ వల్లూరి వెంకటేశ్వరరావు,** డోర్ నెం: 1-6-9, గ్రౌండ్‌ఫ్లోర్, మెరకవీధి రోడ్, వినాయకుని గుడి ప్రక్కన, కొవ్వూరు, తూర్పుగోదావరి జిల్లా - 534350. **మరియొక చిరునామా: శ్రీమతి వల్లూరి వెంకటరత్నం, భర్త: శ్రీ వల్లూరి వెంకటేశ్వరరావు,** డోర్ నెం: 10-3-30, నాదెళ్ళవారి వీధి, కొవ్వూరు, తూర్పుగోదావరి జిల్లా-534350. **హామీదారు: శ్రీమతి వల్లూరి వెంకటరత్నం, భర్త: శ్రీ వల్లూరి వెంకటేశ్వరరావు,** డోర్ నెం: 10-3-30, నాదెళ్ళ వారి వీధి, కొవ్వూరు, తూర్పుగోదావరి జిల్లా - 534350.

దిగువ సంతకందారుడు **భారతీయ స్టేట్ బ్యాంక్, SME బ్రాంచ్,** రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా అధీకృత అధికారిగా అయినందున సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఏక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్స్ 2002 యొక్క రూలు 3తో చదువుకొనవలసిన సెక్షన్ 13(2) క్రింద లభించిన అధికారాలతో నోటీసులో వివరించిన బకాయి మొత్తాలను ఋణగ్రహీత చెల్లించవలసిందిగా కోరుతూ తేది.01-08-2025న డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. ఋణగ్రహీత బ్యాంకుకు చెల్లించవల్సిన బకాయి ది.31-07-2025 నాటికి **EB-MSME-CC-USUAL క్రెడిట్ డిస్పెన్ అకౌంట్ నెం: 43472069873కి రూ.60,54,009/- (అక్షరాల అరవై లక్షల యాభై నాలుగువేల తొమ్మిది రూపాయలు మాత్రమే)** + తేది: 1-08-2025 నుండి భవిష్య వడ్డీ + కాస్ట్స్ + ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా తేదీ 1-08-2025న డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.(డిమాండ్ నోటీస్ జారీ చేసిన తరువాత ఋణగ్రహీత ఏమైనా మొత్తం చెల్లించినచో తగ్గించబడును).

ఋణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించనందున దిగువ సంతకందారుడు సదరు రూల్స్ యొక్క రూల్ 8(1)తో చదువుకొనవలసిన సెక్షన్ 13(4) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకుంటూ ఋణగ్రహీతలు తనఖా చేసిన ఆస్తిని స్వాధీనపర్చుకోవడం జరిగింది. రూలు 8(2) క్రింద కావాల్సిన విధంగా స్వాధీనత నోటీసును కూడా **తేదీ.08-10-2025న జారీ చేయబడినది మరియు ది.14-10-2025న ఈనాడు మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దినపత్రికలలో ప్రచురించడమైనది.**

ముఖ్యంగా ఋణగ్రహీతలకు ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, ఋణగ్రహీతలు బ్యాంకుకు బకాయిపడిన మొత్తాలను ఈ నోటీసు తేదీనుండి 30 రోజులలోగా చెల్లించనిచో దిగువ వివరించిన ఆస్తిని **టెండర్లు/ కొటేషన్లు ద్వారా బహిరంగ వేలంలో అమ్మబడునని** తెలియజేస్తూ నోటీసు జారీచేయడమైనది.

బ్యాంక్ వారికి తనఖా పెట్టబడిన చరాస్తి వివరములు

M/s విజయదుర్గా స్టీల్స్, D.No. 1-6-9, గ్రౌండ్ ఫ్లోర్, మెరక వీధి రోడ్, వినాయకుని గుడి ప్రక్కన, కొవ్వూరు, తూర్పుగోదావరి జిల్లా - 534 350. వారు బ్యాంకు వారి ఫైనాన్స్‌పై కొనుగోలు చేసిన అన్ని చరాస్తులు అనగా ప్రస్తుత నిల్వలు, బుక్ డెబిట్స్, రిసీవబుల్స్, కన్జ్యూమబుల్ స్టోర్స్, స్పేర్స్, ప్లాంట్, మెషినరీ మొదలైనవి స్టాక్స్‌తో సహా.

బ్యాంక్ వారికి తనఖా పెట్టబడిన స్థిరాస్తి వివరములు

1) రిజిస్టర్డ్ గిఫ్ట్ డాక్యుమెంట్ నెం.18422/2024 తేది: 3-10-2024 ప్రకారం శ్రీమతి వల్లూరి వెంకటరత్నం, భర్త: వెంకటేశ్వరరావు గార్కి చెందిన స్థిరాస్తి వివరములు:

తూర్పుగోదావరి జిల్లా, కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, కొవ్వూరు మున్సిపాల్టీ ఏరియా, కొవ్వూరు మండలం, కొవ్వూరు పట్టణం, 22వ వార్డు, డోర్ నెం: 4-2-35లో R.S. No. 352/2 నందు మొత్తం విస్తీర్ణం ఎ.5.35 సెంట్లు నందు ఉత్తరం వైపు ఎ. 1.00 సెంట్లు అందు సబ్ డివిజన్ సర్వే నెం. 352/2A1 లో ఎ.1.00 సెంట్లు నందు పడమరవైపు ఎ.0.70 సెంట్లు నందు 240 1/2 చ॥గ॥ లేదా 201.082 చ॥మీ॥ నివాసయోగ్యమైన మధ్యస్థ స్థలంకు హద్దులు.
హద్దులు: తూర్పు: 33 అడుగుల వెడల్పు గల రోడ్డు - 43.09 అ॥; **దక్షిణం:** గుడిమెట్ల సాయిసుధ గార్కి చెందిన స్థలం 49.06 అ॥; **పడమర:** వుండవల్లి వెంకటరత్నమాలతి గారి భూమి - 43.09 అ॥; **ఉత్తరం:** బొమ్మిరెడ్డి మార్తాండరావు గార్కి చెందిన భూమి - 49.06 అ॥; పైన తెలిపిన హద్దుల మధ్యస్థ స్థలం 240 1/2 చ॥గ॥ లేదా 201.082 చ॥మీ॥ అన్ని ఈజిమెంటరీ హక్కులు మొదలైన వాటితో సహా..

2) రిజిస్టర్డ్ గిఫ్ట్ డాక్యుమెంట్ నెం.18423/2024 తేది: 3-10-2024 ప్రకారం శ్రీమతి వల్లూరి వెంకటరత్నం, భర్త: వెంకటేశ్వరరావు గార్కి చెందిన స్థిరాస్తి వివరములు:

తూర్పుగోదావరి జిల్లా, కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, కొవ్వూరు మున్సిపల్ ఏరియా, కొవ్వూరు మండలం, కొవ్వూరు పట్టణం, 22వ వార్డు, డోర్ నెం. 4-2-35 నందు R.S. No.352/2 నందు మొత్తం విస్తీర్ణం ఎ.5.35 సెంట్లు, ఉత్తరం వైపు ఎ.1.00 సెంట్లు అందు సబ్‌డివిజన్ సర్వే నెం.352/2A1 లో ఎ. 1.00 సెంట్లు నందు తూర్పు వైపు ఎ.0.70 సెంట్లు నందు నివాసయోగ్యమైన మధ్యస్థ స్థలము. 152 1/2 చ॥గ॥ లేదా 127.505 చ॥మీ॥లకు హద్దులు.
హద్దులు: తూర్పు: ఇతరులకు చెందిన స్థలం : 28.00 అ॥; **దక్షిణం:** వల్లూరి వెంకటరత్నం గార్కి చెందిన స్థలం : 49.00 అ॥; **పశ్చిమం:** 33 అడుగుల వెడల్పుగల దారి : 28.00 అ॥; **ఉత్తరం:** వల్లూరి వెంకటరత్నం గార్కి చెందిన స్థలం : 49.00 అ॥; పైన తెలిపిన హద్దుల మధ్యస్థ స్థలం 152 1/2 చ॥గ॥ లేదా 127.505 చ॥మీ॥ అన్ని ఈజిమెంటరీ హక్కులతో సహా..

3) రిజిస్టర్డ్ గిఫ్ట్ డాక్యుమెంట్ నెం. 18424/2024 తేది: 3-10-2024 ప్రకారం శ్రీమతి వల్లూరి వెంకటరత్నం, భర్త: వెంకటేశ్వరరావు గార్కి చెందిన స్థిరాస్తి వివరములు:

తూర్పుగోదావరి జిల్లా, కొవ్వూరు సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్, కొవ్వూరు మున్సిపల్ ఏరియా, కొవ్వూరు మండలం, కొవ్వూరు పట్టణం, 22వ వార్డు, సమీప డోర్.నెం. 4-2-35, R.S.No.352/2 నందు మొత్తం విస్తీర్ణం ఎ.5.35 సెంట్లు నందు ఉత్తరం వైపు ఎ.1.00 సెంట్లు అందు సబ్‌డివిజన్ సర్వేనెం.352/2A1 లో ఎ.1.00 సెంట్లు నందు తూర్పువైపు ఎ.0.70 సెంట్లు నందు నివాసయోగ్యమైన మధ్యస్థ స్థలం 152 1/2 చ॥గ॥ లేదా 127.505 చ॥మీ॥లకు హద్దులు.
హద్దులు: తూర్పు: ఇతరులకు చెందిన స్థలం : 28.00 అ॥; **దక్షిణం:** దుర్గ గార్కి చెందిన స్థలం : 49.00 అ॥; **పశ్చిమం:** 33 అడుగుల వెడల్పుగల దారి : 28.00 అ॥; **ఉత్తరం:** వల్లూరి వెంకటరత్నం గార్కి చెందిన స్థలం : 49.00 అ॥; పైన తెలిపిన హద్దుల మధ్యస్థ స్థలం 152.1/2 చ॥గ॥ లేదా 127.505 చ॥మీ॥ అన్ని ఈజిమెంటరీ హక్కులతో సహా..

4) రిజిస్టర్డ్ గిఫ్ట్ డాక్యుమెంట్ నెం. 18425/2024 తేది: 3-10-2024 ప్రకారం శ్రీమతి వల్లూరి వెంకటరత్నం, భర్త: వెంకటేశ్వరరావు గార్కి చెందిన స్థిరాస్తి వివరములు:

తూర్పుగోదావరి జిల్లా, కొవ్వూరు సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్, కొవ్వూరు మున్సిపల్ ఏరియా, కొవ్వూరు మండలం, కొవ్వూరు పట్టణం, 22వ వార్డు, సమీప డోర్.నెం. 4-2-35, R.S.No.352/2 నందు మొత్తం విస్తీర్ణం ఎ.5.35 సెంట్లు నందు ఉత్తరం వైపు ఎ.1.00 సెంట్లు అందు సబ్‌డివిజన్ సర్వేనెం.352/2A1 లో ఎ.1.00 సెంట్లు నందు తూర్పువైపు ఎ.0.70 సెంట్లు నందు నివాసయోగ్యమైన మధ్యస్థ స్థలం 190 1/2 చ॥గ॥ లేదా 159.277 చ॥మీ॥ స్థలంనకు హద్దులు.
హద్దులు: తూర్పు: ఇతరులకు చెందిన స్థలం : 35.00 అ॥; **దక్షిణం:** వల్లూరి వెంకటరత్నం గార్కి చెందిన స్థలం : 49.00 అ॥; **పశ్చిమం:** 33 అడుగుల వెడల్పుగల దారి : 35.00 అ॥; **ఉత్తరం:** బొమ్మిరెడ్డి మార్తాండరావు గార్కి చెందిన స్థలం : 49.00 అ॥; పైన తెలిపిన హద్దుల మధ్యస్థ స్థలం 190 1/2 చ॥గ॥ లేదా 159.277 చ॥మీ॥ అన్ని ఈజిమెంటరీ హక్కులతో సహా..

పైన తెలిపిన హద్దులు ఆర్.సి.సి. ఫ్లాట్ మరియు కార్ పార్కింగ్‌తో సహా

తేది: 07-11-2025 — (సం/-) **అధీకృత అధికారి**
స్థలం: రాజమహేంద్రవరం — **భారతీయ స్టేట్ బ్యాంక్**

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

HEALTH & CARE

RHEUMATOLOGY

రుమటాలజిస్ట్
డా॥ ఎ.రామకృష్ణంనాయుడు MD, DM (Rheumatology, NIMS, HYD)
15-11-2025న (శనివారం) 11 Am to 5 PM వరకు రాజమండ్రిలో ప్రైమ్ పాత్ ల్యాబ్స్, సిసిసి ఛానల్ ఎదురుగా, దానవాయిపేట వద్ద ఫోన్: 94929 41177
మరియు
16-11-2025న (ఆదివారం) కాకినాడలో సేఫ్ హాస్పిటల్ నందు 10 AM to 5 PM వరకు అందుబాటులో ఉంటారు.
ఫోన్: 0884 2383366

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

Prime Area Maddipalem, behind CMR, 2 BHK 738 Sft, 47 Sq.yds, East facing, car parking100Sft, flat sale. 98494 69641/ 98481 33304.

1485 Sq.Ft semi furnished flat for sale in Gandhi Nagar Kakinada. contact Cell: 73378 33123.

HOUSE FOR SALE

AMALAPURAM

HIG-16, 313.33 చ॥గ॥ల విస్తీర్ణం, గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ తూర్పు ఫేసింగ్ & ఎర్రవంతెన మెయిన్‌రోడ్ ఫేసింగ్ కలిగిన బిల్డింగ్ AP హౌసింగ్‌బోర్డు కాలనీ, అమలాపురం నందు అమ్మకమునకు కలదు. ✆ 99630 66783.

LAND FOR SALE

JAGGAMPETA

కాట్రావులపల్లె - తిమ్మాపురం 2.5 ఎకరాలు, లేఅవుట్/ హౌస్ సైట్‌కి అనుకూలం మరియు పెద్దాపురం-జగ్గంపేట మెయిన్ రోడ్డుపై 1 ఎకరా గోడౌన్/ కమర్షియల్ ఉపయోగాలకు సరైన భూమి, ఫోన్: 96204 74470.

TO LET

1 BHK, Bommuru, Nr. Rajahmundry Collector Office, 24 hours Water, Car parking, New Vastu, Safety Grills, Ready 3K PM, Employee Family, Contact Cell: 9440819527.

COMMERCIAL

బ్యాంక్స్, ఆఫీస్, డెంటల్ హాస్పిటల్‌కు అనుకూలంగా రాజమండ్రి, దానవాయిపేటలో 1st ఫ్లోర్, సెల్లార్ పార్కింగ్ (లిఫ్ట్ సౌకర్యం)తో అద్దెకు కలదు. వివరములకు: 9490 811 769.

JOBS

Wanted Female Telecallers Qualification Any Degree, Age Limit: 25 to 45 Years (Must be Married) Salary upto 12,000/-. working Location: Master Minds College, Rajahmundry, Contact: 9248733370.

Loral Pumps & Engineers Required Exp Candidates in our Fishery & Dairy Steel Equipments. Autocad-2 Nos. 3-5Yr Exp., Marketing Officers-2 Nos. 3-6Yr Exp., Dairy Equipment Marketing Officers-2 Nos., Purchase Officer-1 No., Office Assistant (F)-1 No. (Language- Hindi, English), Fitter-1 No. & Argon Welder - 1 No., Office Address: Pathanamavaram, Rajahmundry, ✆ 96662 23670.

RJYలో FMCG ఉత్పత్తుల డిస్ట్రిబ్యూషన్ కొరకు సేల్స్‌మెన్ & డెలివరీ బాయ్స్ కావలెను. సంప్ర: టైం: 9 am - 6 pm Contact: 95507 32122.

రాజమండ్రిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ వివిధ విభాగాల్లో వర్క్ చేయుటకు Degree/ MBA, M/F అభ్యర్థులు కావలెను. Salary Start From 2.5 Lakhs P.A. ✆ 94941 23636.

మీ ఆలోచనే మీ సంపాదన జత కలపండి అద్భుతాలు సృష్టించండి. మినిమం upto 50K Per Month. ఈ అవకాశం మహిళలకు మాత్రమే. Cont: పద్మ ✆ 79938 36655.

రాజమండ్రి మరియు కాకినాడ ఏథర్ ఎలక్ట్రిక్ టూ వీలర్ షోరూం నందు పనిచేయుటకు సర్వీస్ మెకానిక్స్ మరియు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Ph: 800 888 4256.

శ్రీనివాస గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంట బేబి కేర్‌కు వర్కర్లు కావలెను. భో+ వ+ జీతం. ✆ 92814 52843, 92814 52827.

రామకృష్ణ గ్రూప్, Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు, ఇంటిపని, వంటపని, బేబికేర్ కొరకు స్త్రీ/పు కావలెను. భో+ వ+, జీతం: 16 - 18K. ✆ 9705297788, 9515108830.

మా ఆఫీసు నందు టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్, ఇన్‌ఛార్జిలు, క్యాషియర్స్, Male, Female కావలెను. Contact Cell: 96423 75791

రాజమండ్రిలో ప్రముఖ జ్యూయలరీ షోరూమ్‌లో పనిచేయుటకు ★బిల్లింగ్ ఎగ్జిక్యూటివ్స్ (Male) ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (Male) కావలెను. Contact Cell: 80741 56415.

రాజమండ్రిలో ప్రముఖ 2-వీలర్ ఫైనాన్స్ నందు పనిచేయుటకు ★ కంప్యూటర్ ఆపరేటర్ (F) కావలెను. టైపింగ్, Excelలో అనుభవం ఉండాలి. జీతం: 12,000 to 18,000 వరకు. Contact: 85006 44978.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-00 పైలు
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

షష్ఠి మహోత్సవాలకు రాట ముహూర్తం

రాజానగరం: రాజానగరంలో వెలసి ఉన్న వల్లీ, దేవసేన సహిత సంతాన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారు 99వ వార్షిక షష్ఠి మహోత్సవాల పనుల ప్రారంభ సూచనగా శుక్రవారం రాట ముహూర్తం చేశారు. ఆలయ ఉత్సవ కమిటీ మాట్లాడుతూ.. షష్ఠి ఉత్సవాలు ఈ నెల 26వ తేదీ నుంచి ఐదు రోజులు నిర్వహిస్తున్నామన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రోత్సాహం

పెదపూడి, న్యూస్‌టుడే : మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలను అందిస్తుందని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజరు గణపతి అన్నారు. శుక్రవారం పెదపూడి వెలుగు కార్యాలయంలో మహిళలకు ఉద్యమ్ రిజిస్ట్రేషన్ రెండోదశ నమోదుపై అవగాహన కల్పించారు.

మాట్లాడుతున్న జిల్లా పరిశ్రమల అధికారి గణపతి

వ్యర్థాలతో తాగునీరు కలుషితం

ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ సమీపంలోని తూర్పుడెల్టా కాలువ గట్టున దాదాపు 300 మీటర్ల మేర చెత్త, వ్యర్థాలను పంచాయతీ సిబ్బంది డంపింగ్ చేస్తున్నారు. నియంత్రించాల్సిన జలవనరులశాఖ అధికారులు పట్టనట్లే వ్యవహరిస్తున్నారు. కాటన్ బ్యారేజీ నుంచి 10 లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు డెల్టా కాలువల ద్వారా విడుదల చేస్తారు. డెల్టా కాలువల్లో వ్యర్థాలు కలసిపోవడంతో గోదావరి జలాలు కలుషితమవుతున్నాయి.

– న్యూస్‌టుడే, ధవళేశ్వరం

చిన్నారులకు భరోసా.. మిషన్ వాత్సల్య

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: అనాథలు, తల్లి లేదా తండ్రిని కోల్పోయిన 18ఏళ్లలోపు చిన్నారులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాత్సల్యం చూపిస్తున్నాయి. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ద్వారా అమలు చేస్తున్న మిషన్ వాత్సల్య పథకంలో ఆర్థిక భరోసా కల్పిస్తున్నారు. దీనిలో కేంద్రం 60శాతం, రాష్ట్రం 40శాతం నిధులు సమకూరుస్తున్నాయి. బాధిత పిల్లల ఆరోగ్య సురక్షిత బాల్యాన్ని ఆస్వాదించాలన్నదే ఈ పథకం ప్రధాన ఉద్దేశం. జిల్లాలోని 7ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో 1556 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. మిషన్ వాత్సల్య పథకం కింద ఇప్పటి వరకు 660మంది అర్హులను గుర్తించారు. ఇంటి వద్ద ఉండి చదువుకునే పిల్లలే అర్హులు కాగా ప్రభుత్వ వసతి గృహాలు సంరక్షణ సదనాల్లో ఉన్నవారికి ఈ పథకం వర్తించదు.

దరఖాస్తు ఎలా చేసుకోవాలంటే

● లబ్ధిదారు నివాసానికి సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రంలో కార్యకర్తకు దరఖాస్తు ఇవ్వాలి. ●పిల్లల జనన ధ్రువీకరణ పత్రం, తల్లి లేదా తండ్రి మరణిస్తే సంబంధిత మరణ ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలి. ● ఆధార్, రేషన్‌కార్డు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల అవసరం ఉంటుంది. బ్యాంకు ఖాతా, పిల్లల స్టడీ సర్టిఫికేట్, పాస్‌పోర్టు సైజు ఫొటోలు అందజేయాలి.

నెలకు రూ.4వేలు

అర్హులైన పిల్లలకు నెలకు రూ. 4వేలు చొప్పున ఏడాదికి రూ. 48వేలు సంరక్షకునితో కూడిన లబ్ధిదారుని ఖాతాలో జమచేస్తారు. తల్లితండ్రి సంరక్షకుని ఆదాయం పట్టణాల్లో ఏడాదికి రూ. 96వేలు గ్రామాల్లో రూ. 72వేలకు మించి ఉండకూడదు.

- టి. శ్రీదేవి మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ

వరిని పరిశీలిస్తు న్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి , వ్యవసాయాధికారులు

సేంద్రియ సేద్యం ఆరోగ్య భాగ్యం

బిక్కవోలు,న్యూస్‌టుడే: సేంద్రియ, ప్రకృతి సేద్యం చేయటం వల్ల సమాజానికి, ఆరోగ్యానికి మేలు జరుగుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పందలపాకలో ఓ రైతు మూడు ఎకరాల్లో చేస్తున్న సేంద్రియ సేద్యం ఆయన పరిశీలించారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి మాధవరావు పంటను పరిశీలించి పంట నాణ్యత పరిశీలించి దిగుబడి అంచనా వేయించారు. కొంకుదురు సొసైటీ అధ్యక్షుడు చింతా శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తల్లీ బిడ్డ అదృశ్యం

రాజానగరం, న్యూస్‌టుడే: రాజానగరం పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీకృష్ణపట్నానికి చెందిన 25 సంవత్సరాల నెరుగొందుల మంగాదేవి, తన నాలుగేళ్ల కుమారుడుతో ఈనెల ఆరో తేదీ నుంచి కనిపించడం లేదని భర్త వెంకటరమణ రాజానగరం పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. చుట్టుపక్కల, బంధువుల ఇళ్ల వద్ద వెతికినప్పటికీ ఆచూకీ లభించక పోవడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ ఎస్. ప్రసన్న వీరయ్య గౌడ్ తెలిపారు.

కాలువల నిర్మాణాలు పూర్తి చేయాలి

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ: నగరంలో కాలువ నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాలని కమిషనర్ రాహుల్ మీనా సూచించారు. 9వ డివిజన్ శ్రీనగర్‌లో కాలువల నిర్మాణాన్ని పరిశీలించారు. పనుల పురోగతి అడిగి తెలుసుకొన్నారు. నిర్ణీత వ్యవధిలో పనులు పూర్తి చేయాలన్నారు. ఇన్‌ఛార్జి ఎస్ఈ రీటా, డీఈ లోవరాజు, ఏఈ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

అన్ని కళాశాలల్లో నైపుణ్య శిక్షణ

రాజానగరం, న్యూస్‌టుడే: సమర్థులైన పౌరులను సమాజానికి అందించడమే తమ లక్ష్యమని నన్నయ విశ్వవిద్యాలయ వీసీ ఎస్. ప్రసన్నశ్రీ పేర్కొన్నారు. నన్నయ వర్సిటీలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో నవంబర్ 3 నుంచి 7 వరకు క్యాంపస్ రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ముగింపు సమావేశాన్ని చేపట్టారు. మహీంద్రా ప్రైడ్ సీఎస్ఆర్‌లో భాగంగా నాంది ఫౌండేషన్ వారితో చేపట్టిన ఉద్యోగ మేళాకు విశేష స్పందన లభించిందన్నారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని అన్ని కళాశాలల్లో నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఆంధ్రాలోని నాంది ఫౌండేషన్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న తొలి విశ్వవిద్యాలయం తమదేనన్నారు. జీవన నైపుణ్యాలు, భావ వ్యక్తీకరణ, సాఫ్ట్ స్కిల్స్. ప్రజెంటేషన్, ఉద్యోగ, బృంద, ముఖాముఖి తదితర అంశాలపై విద్యార్థులు పట్టు సాధించారన్నారు. శిక్షణలో పాల్గొన్న 400 మంది విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నాంది ఫౌండేషన్ రీజనల్ మేనేజర్ శ్రీలక్ష్మి, ప్లేస్‌మెంట్ అధికారి బి. జగన్‌మోహన్‌రెడ్డి, ప్రిన్సిపల్ డి. జ్యోతిర్మయి, పి. విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ నివారణకు అవగాహనే ఆయుధం

ధవళేశ్వరంలో ర్యాలీలో డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు, తదితరులు

ధవళేశ్వరం: క్యాన్సర్ వ్యాధి నివారణలో అవగాహనే ఆయుధమని డీఎంహెచ్‌వో వెంకటేశ్వరారవు పేర్కొన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా స్థాయి ర్యాలీని ధవళేశ్వరంలో ప్రారంభించారు

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజలు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా క్యాన్సర్ వ్యాధిని నివారించవచ్చని అనపర్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. తాడి రామగురెడ్డి అన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా శుక్రవారం అనపర్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమం నిర్వహించి వైద్యసిబ్బందితో ర్యాలీ చేశారు.

ర్యాలీ చేస్తున్న వైద్యులు, సిబ్బంది

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

బిక్కవోలు, న్యూస్‌టుడే: సొసైటీల ద్వారా ధాన్యం కొనుగోలు చేయడం వల్ల ఆర్థికంగా బలపడిన వాటిలో పందలపాక సొసైటీ ఒకటని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పందలపాక సొసైటీ వద్ద శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ధాన్యం మద్దతు ధర క్వింటాలుకు రూ. 69 ప్రభుత్వం పెంచిందని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు మాట్లాడారు. ఎంపీపీ తేతలి సుమ, సొసైటీ అధ్యక్షుడు పడాల సూర్యనారాయణ రెడ్డి, మండల అధికారులు పాల్గొన్నారు.

కెనాల్‌రోడ్డు పరిశీలన

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: పీపీపీ విధానంలో కెనాల్‌రోడ్డును అభివృద్ధి చేసేందుకు సంకల్పించామని, నిర్మాణంపూర్తయ్యే వరకు తాత్కాలికంగా మరమ్మతులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అనపర్తిలో ఇటీవల వర్షాల కారణంగా దెబ్బతిన్న కెనాల్‌రోడ్డును ఎమ్మెల్యే శుక్రవారం పరిశీలించారు. బిక్కవోలు నుంచి అనపర్తి వరకూ కెనాల్‌రోడ్డును అభివృద్ధి చేసేందుకు రూ. 7.20కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. నవంబరు నెలఖరులోపు పనులు మొదలుపెట్టి త్వరగానే పూర్తి చేస్తామన్నారు. ఆర్అండ్‌బీ డీఈ మను, ఏఈ రాంబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

150 ఏళ్ల జాగృతి గీతం.. వందేమాతరం

రాజానగరం జీజీయూలో, కానవరంలోని గాయత్రీ విద్యాసంస్థలో వందేమాతరానికి విద్యార్థుల అక్షరరూపం

బొమ్మూరు, హుకుంపేట, కడియం, రాజానగరం, బిక్కవోలు, రంగంపేట, అనపర్తి గ్రామీణం: వందేమాతరం గేయం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అనపర్తి, రాజానగరం, రాజమహేంద్రవరం నియోజకవర్గాల్లోని గ్రామాలలో, వివిధ పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు బంకించంద్ర ఛటర్జీ చిత్రపటానికి నివాళి అర్పించారు. అనంతరం వందేమాతరం గేయాన్ని ఆలపించారు. కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రసంశించారు.



పందలపాకల జడ్పీ ఉన్నత పాఠశాలలో గేయం ఆలపిస్తూ..

బొమ్మూరు జీపీఆర్ ఉన్నత పాఠశాలలో..

దుళ్లలో బంకించంద్ర చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న గ్రామస్థులు

చట్టాలపై అవగాహన ఉండాలి

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అనపర్తి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి మజ్జి వంశీకృష్ణ అన్నారు. అనపర్తిలోని శ్రీ చైతన్య స్కూల్‌లో శుక్రవారం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన న్యాయ అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బాలల సంరక్షణ చట్టాలు గురించి వివరించారు. గుడ్ టచ్- బ్యాడ్ టచ్ పై అవగాహన కలిగించారు. న్యాయవాదులు రమణమూర్తి, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

స్వరాజ్య స్థాపనకు పునరంకితం కావాలి

అనపర్తి గ్రామీణం: ప్రతిఒక్కరు దేశభక్తిని చాటుతూ స్వరాజ్యస్థాపనకు పునరంకితం కావాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అనపర్తి జడ్పీఉన్నత పాఠశాలలో వందేమాతరం గేయం 150ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శుక్రవారం ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. బంకించంద్రఛటర్జీ చిత్రపటానికి నివాళులు అర్పించారు.

విశ్వవిద్యాలయం ఖ్యాతి చెందాలి

బొమ్మూరు, న్యూస్‌టుడే: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి కొత్త వెలుగు తీసుకొచ్చే విధంగా కృషి చేస్తానని ఉపకులపతి డి. మునిరత్నం నాయుడు అన్నారు. శుక్రవారం విశ్వవిద్యాలయంలో తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ ప్రధాన కార్యదర్శి కాశీ, ఆర్యాపురం బ్యాంకు డైరెక్టర్ ఎం. శ్రీనివాస్ ఉపకులపతిని కలిసి శాలువాతో సత్కరించారు. గన్ని కృష్ణ మాట్లాడుతూ తెలుగు భాష ప్రావీణ్యం ఖ్యాతి చెందడానికి యూనివర్సిటీ ఉపయోగపడుతుందన్నారు. వీసీని కలిసిన వారిలో కాపు నాయకుడు జక్కంపూడి అర్జున్, వంటిపల్లి మురళీ తదితరులు ఉన్నారు.

ఉపకులపతి మునిరత్నంను సత్కరిస్తున్న కృష్ణ, తదితరులు

(c) eenadu

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు తాడిమళ్ల విద్యార్థులు

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు మండలం తాడిమళ్ల హైస్కూల్ విద్యార్థినులు కె.మానస, ఎన్.చాందినిశ్రీ, ఎస్‌కే సఫీయా, జె.సుధలు జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం సీహెచ్ పద్మ శుక్రవారం తెలిపారు. రాజమహేంద్రవరం ఎస్‌కేవీటీ కళాశాలలో జరిగిన అండర్-16 సబ్ జూనియర్ కబడ్డీ ఎంపిక పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈనెల 8 నుంచి 10 వరకు కడపలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ● ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పెదవేగిలో జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ అండర్-14 విభాగంలో నిడదవోలు మండలం తాడిమళ్ల హైస్కూల్ విద్యార్థులు జి.ప్రేమ్‌కుమార్, ఎన్.గ్రీష్మ, యు.శివ పరుగుపందెంలో, అండర్-17 డిస్కస్‌త్రో విభాగంలో పి.కార్తీక్‌లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని హెచ్ఎం సీహెచ్ పద్మ, వ్యాయామ ఉపాధ్యాయుడు బండి ప్రదీప్‌లు తెలిపారు. ఈనెల 8 నుంచి 9 వరకు శ్రీకాకుళం జిల్లా పలాస, అండర్-17 పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 22 నుంచి 24 వరకు గుంటూరు జిల్లా వినుకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.

తాడిమళ్ల హైస్కూల్ విద్యార్థులు

ఫుట్‌బాల్‌లో విరాట్‌నందన్ ఎంపిక

నిడదవోలు: నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం ఏకేఆర్‌జీ హైస్కూల్‌కు చెందిన గరగ విరాట్ నందన్ అనే విద్యార్థి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14 రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం తెలిపారు. దేవరపల్లిలో జరిగిన అండర్-14 ఫుట్‌బాల్ జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభచూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కాగా ఈనెల 19 నుంచి 21 వరకు చిత్తూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటాడని తెలిపారు.

విద్యార్థులకు పుస్తకాలు అందజేత

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని కాటకోటేశ్వరం హైస్కూల్ విద్యార్థులకు శుక్రవారం హ్యాండ్ వాష్‌పై అవగాహన కల్పించి అనంతరం పుస్తకాలు అందించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మీసాల శివరామ హరిప్రసాద్, కార్యదర్శి దారపురెడ్డి శ్రీరామప్రతాప్, కోనూరి అప్పారావు, గుంటిపల్లి సత్యసాయి, గుంటిపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్రస్థాయి సెపక్‌తక్రా పోటీలు

దేవరపల్లి, న్యూస్‌టుడే: దేవరపల్లి మండలం దుద్దుకూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న రాష్ట్రస్థాయి సెపక్‌తక్రా అండర్-17 బాలబాలికల ఎంపిక పోటీలు శుక్రవారం ముగిశాయి. రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాల నుంచి సుమారు 130 మంది క్రీడాకారులు, కోచ్, మేనేజర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు 70 మంది పాల్గొన్నారు. ప్రథమ స్థానంలో కృష్ణా, ద్వితీయ స్థానంలో పశ్చిమగోదావరి, అనంతపురం, తృతీయస్థానంలో అనంతపురం, పశ్చిమగోదావరి జిల్లాలు నిలిచాయి. వీరిలో అత్యంత ప్రతిభ కనబరిచిన కృష్ణా జిల్లాకు చెందిన కావ్య, లావణ్య, జోకిర్, కుసాల్, పశ్చిమగోదావరి నుంచి మధురశ్రీ, వై.యాంథోనీ, అనంతపురం జిల్లాకు చెందిన చైతన్య, కె.రాజు, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన జి.రమ్య, నెల్లూరికి చెందిన జాన్‌విక్టర్ ఎంపికయ్యారు. రాజస్థాన్ రాష్ట్రంలోని ఉదయ్‌పూర్‌లో డిసెంబరు 15-20 వరకు జరిగే జాతీయస్థాయి పోటీల్లో వీరు పాల్గొననున్నారు. విజయాలు సాధించిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. కురుకూరి దమయంతి, ముళ్లపూడి దొరాజీ, శాప్ డైరెక్టర్ పేరం రవీంద్రనాథ్, ప్రధానోపాధ్యాయులు వీర్రాజు, సొసైటీ చైర్మన్ కరుటూరి శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

దుద్దుకూరులో బహుమతులు అందుకుంటున్న విజేతలు

కాపు/తెలగ/నాయుడు కుల అవివాహితులకు సువర్ణావకాశం



నేడు, రేపు కాపు/తెలగ/నాయుడు కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కాపు/తెలగ/నాయుడు కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (08 నవంబర్ 2025, శనివారం), రేపు (09 నవంబర్ 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు 8008621414 & 9154918658 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

అన్నదాతా..వద్దొద్దు కలత

● పంట కొనేందుకు యంత్రాంగం ఏర్పాట్లు

గోపాలపురంలో బస్తాల్లో ధాన్యం నింపుతున్న రైతులు

గోపాలపురం, కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: మొంథా తుపాన్ కారణంగా వరి పంటల కోతలు ఆలస్యం అయ్యాయి. గత మూడు రోజుల నుంచి వాతావరణం అనుకూలించడంతో కొవ్వూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో ఖరీఫ్ పంటకు సంబంధించి కోతలు ప్రారంభమయ్యాయి. రైతులు పండించిన ధాన్యం ప్రభుత్వ కేంద్రాల్లో మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. పలు గ్రామాల్లో రైతులు పంట కోసే పనిలో ఉన్నారు. కోసిన దానిని సచివాలయ వ్యవసాయ సిబ్బంది ద్వారా కేంద్రాల్లో విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నారు.

మండలం	సాగు విస్తీర్ణం (హెక్టార్లలో)	దిగుబడి అంచనా (మెట్రిక్ టన్నుల్లో)	కేంద్రాలు
కొవ్వూరు	4801.24	34740	14
చాగల్లు	3369.19	23362	15
తాళ్లపూడి	4164.49	28974	11
గోపాలపురం	4593.69	22071	9
దేవరపల్లి	3715.60	28590	14
నల్లజర్ల	3939.50	12060	14
నిడదవోలు	7346.20	49700	19
పెరవలి	3413.70	24433	14
ఉండ్రాజవరం	4808.80	33274	13

డివిజన్‌లో 40152 హెక్టార్లలో వరి సాగు

కొవ్వూరు డివిజన్ పరిధిలో ఖరీఫ్ సాగు 40,152 హెక్టార్లలో సుమారు 2,57,207 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని వ్యవసాయశాఖాధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతు పండించిన ప్రతి గింజను కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రజాప్రతినిధులు చెబుతున్నారు. ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాల్‌కు ఎ.గ్రేడ్ అయితే రూ.2389, సాధారణ రకం రూ.2369 ఉన్నాయి. డివిజన్ పరిధిలో 80 మిల్లుల్లో ధాన్యం అమ్ముకునే విధంగా ఏర్పాట్లు చేశారు.

రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు

రైతులు ధాన్యం అమ్ముకునే విషయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఎక్కడైనా సమస్య వస్తే వెంటనే పరిష్కరించి ధాన్యం కొనుగోలు చేసే విధంగా ఏర్పాటు చేశాం. రైతులు సైతం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మకాలు జరపాలి. ఇప్పటికే డివిజన్ పరిధిలో అన్ని చోట్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి.

- శ్రీనివాసరావు, వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు, కొవ్వూరు

మద్యం మత్తులో భార్యపై భర్త దాడి

గోపాలపురం: అనుమానం పెనుభూతమై మద్యం మత్తులో భార్యపై కొడవలితో దాడి చేసి హత్యాయత్నం చేసిన ఘటన గోపాలపురం మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం మండలంలోని దొండపూడి గ్రామానికి చెందిన కాసాని రామకృష్ణ గత కొంతకాలంగా భార్యపై అనుమానం పెంచుకున్నాడు. దీంతో నిత్యం మద్యం తాగి వచ్చి భార్యతో గొడవ పడుతున్నాడు. దానిలో భాగంగా గురువారం అర్ధరాత్రి దాటిన అనంతరం ఇంటికి వచ్చిన మత్తులో భార్యతో గొడవ పడి ఇంట్లో ఉన్న కొడవలితో దాడి చేయగా ఆమె మెడ, చెవి భాగాల్లో బుగ్గపై తెగింది. ఆ సమయంలో ఆమె అరుపులు విన్న చుట్టుపక్కల వారు వచ్చి అతన్ని బంధించి ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామకృష్ణపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి.మనోహర్ తెలిపారు.

టిఫిన్ తినేందుకు వచ్చి

రహదారి ప్రమాదంలో యువకుడి మృతి

నిడదవోలు, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదంలో యువకుడు మృతి చెందగా, ఇద్దరు యువకులు గాయాలపాలైన ఘటన నిడదవోలు ఆర్వోబీ వద్ద సమిశ్రగూడెం పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. సమిశ్రగూడెం ఎస్సై బాలాజీ సుందరరావు వివరాల ప్రకారం.. చాగల్లు మండలం మార్కొండపాడుకు చెందిన నామన శేఖరసత్యనారాయణ (19) అనే యువకుడు, అదే మండలం మల్లవరానికి చెందిన స్నేహితులు అరిగళ్ల సాయిదుర్గ, నాగిరెడ్డి మంగేష్కర్‌లతో గురువారం రాత్రి వారి గ్రామాల నుంచి ద్విచక్ర వాహనంపై టిఫిన్ చేసేందుకు బయలుదేరారు. కొవ్వూరు మీదుగా విజ్జేశ్వరం శుక్రవారం ఉదయం 5 గంటలకు చేరుకున్నారు. అక్కడి నుంచి వారి ఇంటికి వెళ్లేందుకు గోపవరం, సమిశ్రగూడెం మీదుగా ద్విచక్ర వాహనంపై వస్తుండగా సమిశ్రగూడెం గడ్డర్ వంతెన దాటి నిడదవోలు ఆర్వోబీ ఎక్కుతుండగా వారి ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం అదుపు తప్పింది. ఆ సమయంలో పడమర వైపునకు ఉన్న డివైడర్‌ను కొట్టి అక్కడి నుంచి అదే దిశగా తూర్పు వైపు డివైడర్‌ను ఢీకొనడంతో వాహనం నడుపుతున్న శేఖర సత్యనారాయణకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. మిగిలిన ఇద్దరికి స్వల్ప గాయాలు కావడంతో 108 వాహనంలో నిడదవోలు సామాజికఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్య సేవల నిమిత్తం రాజమహేంద్రవరం తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చిట్టీల పేరుతో మోసం..

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: లైసెన్సు ఉందని చిట్టీలు కట్టించుకుని సొమ్ములు ఇవ్వకుండా నిర్వాహకుడు మోసం చేశారని పట్టణ పోలీసులకు ఫిర్యాదు అందింది. వివరాల ప్రకారం కొవ్వూరు పట్టణానికి చెందిన గూటాల లీలాదేవి, ఆమె భర్త వెంకట సత్యనారాయణ, ఆమె సోదరుడు యాగాటి బుజ్జి తమకు రిజిస్టర్ ఉందని బిడ్‌ఫండ్ కంపెనీ ఉందని పట్టణ ప్రాంతానికి చెందిన వేగి వారి చావిడి ప్రాంతానికి చెందిన దేశాబత్తుల వెంకటేశ్వరరావుకు చెప్పారు. దీంతో అతను 2023 జులైలో రూ.5 లక్షలు, అదే ఏడాది డిసెంబరులో భార్య పేరిట రూ.3 లక్షలు చిట్టీలు వేశారు. ఈ క్రమంలో ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆ చిట్టీలను పాడగా నిర్వాహకులు సొమ్ము ఇవ్వకుండా మోసం చేశారు. దీంతో వెంకటేశ్వరరావు పట్టణ స్టేషన్లో ఫిర్యాదు చేయగా హెడ్‌కానిస్టేబుల్ సాంబమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కార్మికులకు శిక్షణ

నిడదవోలు: నిడదవోలు పురపాలక సంఘం పరిధిలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర సహకారంతో వాష్, సాహస్ అనే స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు శిక్షణ తరగతులను నిర్వహించారు. దీనిలో భాగంగా శుక్రవారం క్షేత్రస్థాయి సామర్థ్యాలను పెంచడం, ఉద్యోగంలో భద్రత మెరుగుపరచడం అంశాలను వివరించారు.

7 క్వింటాళ్ల చౌకబియ్యం పట్టివేత

స్వాధీనం చేసుకున్న బస్తాలతో అధికారులు

నల్లజర్ల, న్యూస్‌టుడే: అక్రమంగా తరలిస్తున్న చౌకబియ్యాన్ని సివిల్ సప్లయ్, విజిలెన్స్ అధికారులు పీఎస్‌పల్లి బోల్‌పేరా వద్ద శుక్రవారం సాయంత్రం స్వాధీనం చేసుకున్నారు. ఏలూరు నుంచి కాకినాడ పోర్టుకు రెండు టాటాఏస్ వాహనాల్లో 7 క్వింటాళ్ల బియ్యాన్ని తరలిస్తున్నట్లు సమాచారం మేరకు పీఎస్‌పల్లి బోల్‌పేరా వద్ద సివిల్‌సప్లయ్, విజిలెన్స్ అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. చౌకబియ్యం బస్తాలు వాటి కంటెయినర్‌ను సంబంధిత వ్యక్తులు పైన కొయ్యలగూడెం దాటి వెళ్లినట్లు చెప్పారు. పట్టుబడ్డ బియ్యాన్ని గోపాలపురం స్టాక్ పాయింట్‌కు తరలించి, డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నట్లు సివిల్ సప్లయ్ డీటీ సత్యనారాయణరావు, విజిలెన్స్ సీ.ఐ.మధుబాబు తెలిపారు.

వ్యాన్ ఢీ.. ముగ్గురికి గాయాలు

పెరవలి: నల్లాకులవారి పాలెం వద్ద జాతీయ రహదారి దాటుతుండగా వ్యాన్ ఢీ కొట్టడంతో మోటారు బైక్‌పై వెళ్తున్న ముగ్గురికి గాయాలైనట్లు ఎస్సై ఎం.వెంకటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెంనకు చెందిన పాక శివరామకృష్ణ, తన భార్య విజయలక్ష్మి, మావయ్య కప్పల వెంకట్రావులు కలిసి బైక్‌పై పెరవలి మండలంలోని బంధువుల ఇంటికి వివాహ వేడుక నిమిత్తం వచ్చారు. తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. గాయాలైన క్షతగాత్రులు ముగ్గురిని చికిత్స నిమిత్తం తణుకు ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

నమోదిత కార్యాలయం: శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
కార్యాలయ చిరునామా: డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి స్ట్రీట్, ఇన్నీసుపేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్') (గౌరవనీయులైన ఎన్.సి.ఎల్.టి చెన్నై ఆదేశాల మేరకు 09-11-2022 న సి.పి. నెం.69-76 ఆఫ్ 2022లో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేయబడినది. తదనంతరం ది.30-11-2022 నుండి మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ & కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ క్రింద కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది) కంపెనీల చట్టం క్రింద నమోదు చేయబడిన కంపెనీ మరియు బ్యాంకింగ్ యేతర ఫైనాన్స్ వ్యాపారం చేయడానికి ఆర్.బి.ఐ.లో కూడా నమోదు చేయబడిన కంపెనీ, రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు బ్రాంచ్ కార్యాలయం: నిడదవోలు, డి.నెం.3-10-4/3, 1వ అంతస్తు, పాటిమీద, రామ్‌నగర్, నిడదవోలు-534301, పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుతము తూర్పు గోదావరి జిల్లా (ఇకపై కంపెనీ/లెండర్‌గా సూచిస్తారు).

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్.) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వాటి వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు 04 నవంబర్ 2025 తేదీన స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత మరియు గ్యారంటర్ల పేరు మరియు చిరునామా:

1. వాకలపూడి వెంకటరత్నం, తండ్రి: మధుసూదనరావు, పౌల్ట్రీ & రైస్ & ప్రాన్స్ వ్యాపారం, డి.నెం.1-111/2, వాకలపూడి వారి స్ట్రీట్, వేలివెన్ను, ఉండ్రాజవరం మండలం-534329, పశ్చిమ గోదావరి జిల్లా.
2. కంతమణి రామచంద్రరావు (మరణించినారు)
3. భోగిరెడ్డి రామకృష్ణ, తండ్రి: పెద సుబ్బారావు, గన్నీ బ్యాగ్స్ యజమాని, డి.నెం.1-125, శ్రీశ్రీశ్రీ పుంతలో ముసలమ్మ టెంపుల్ స్ట్రీట్, పండలపర్రు, నిడదవోలు మండలం-534302, పశ్చిమ గోదావరి జిల్లా.
4. కంతమణి సీతామహాలక్ష్మి, భర్త: లేటు కంతమణి రామచంద్రరావు, డి.నెం.8-108/1, చింతల తోట, వేలివెన్ను-534329, ఉండ్రాజవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.
5. కంతమణి వైదేహి, తండ్రి: లేటు కంతమణి రామచంద్రరావు, డి.నెం.8-108/1, చింతల తోట, వేలివెన్ను-534329, ఉండ్రాజవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.
6. కంతమణి దివ్య, తండ్రి: లేటు కంతమణి రామచంద్రరావు, డి.నెం.8-108/1, చింతల తోట, వేలివెన్ను-534329, ఉండ్రాజవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.

(లేటు కంతమణి రామచంద్రరావు (మరణించినవారు 1వ హామీదారు మరియు తనఖాదారు), నంబర్ 4, 5 మరియు 6 లు లేటు కంతమణి రామచంద్రరావు యొక్క చట్టపరమైన వారసులు.)

డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం బకాయి:

లోన్ అకౌంట్ నెం. NDVL1TF2103290001 కు రూ.1,87,84,827/-
(అక్షరాల ఒక కోటి ఎనభై ఏడు లక్షల ఎనభై నాలుగు వేల ఎనిమిది వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే).

డిమాండ్ నోటీసు తేది: 22.05.2025 | ఆస్తిని స్వాధీన పర్చుకోబడిన తేదీ: 04-11-2025

ఆస్తి వివరములు

దస్తావేజు నెం. 2314/2021 (MOD) నిడదవోలు యస్ఆర్ఓ వారి ప్రకారం కంతమణి రామచంద్రరావు గారు తనఖా ఉంచిన ఆస్తి.

పశ్చిమ గోదావరి జిల్లా, నిడదవోలు సబ్ జిల్లా, ఉండ్రాజవరం మండలం, వేలివెన్ను గ్రామపంచాయతీ మరియు గ్రామ ఖాతాలు, జిరాయితీ పొడి భూమి, సమీప డోర్ నెం.2-211, ఆర్.యస్. నెం.187/3 నందు య॥ 1.04 సెంట్లులో య॥ 0.52 సెంట్లు, ఆర్.యస్. నెం.191/11 నందు య॥ 0.58 సెంట్లు, ఆర్.యస్. నెం. 191/12 నందు య॥ 0.68 సెంట్లు వెరశి మొత్తము య॥ 1.78 సెంట్లు స్థలమును డిటిసిపి ఏలూరు యల్‌పి నెం.21/2017E అప్రూవల్‌తో ఇంటి స్థలములుగా డెవలప్ చేసిన లేఅవుట్ నందు మొత్తం 1284.85 చ॥గ॥ లేదా 1074.287 చ॥మీ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం. 12, 16, 17, 18, 21P, 22 & 23 కు సంబంధించిన యావదాస్తి.

ఐటమ్ నెం.1: 272 చ॥గ॥ లేదా 227.426 చ॥మీ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.12 ఖాళీస్థలము కొలతలు మరియు హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 7 స్థలము - 58.4 అ॥; దక్షిణం: ప్లాట్ నెం. 11 స్థలము - 42.0 అ॥; పడమర: 33 అ॥ వెడల్పుగల రోడ్డు - 58.4 అ॥; ఉత్తరం: ఇతరుల స్థలము - 42.8 అ॥.
ఐటమ్ నెం.2: 156 చ॥గ॥ లేదా 130.435 చ॥మీ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.16 ఖాళీస్థలము కొలతలు మరియు హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 15 స్థలము - 33.0 అ॥; దక్షిణం: 33 అ॥ వెడల్పుగల రోడ్డు - 42.8 అ॥; పడమర: 33 అ॥ వెడల్పుగల రోడ్డు - 58.4 అ॥; ఉత్తరం: ప్లాట్ నెం. 17 స్థలము - 42.8 అ॥.
ఐటమ్ నెం.3: 156 చ॥గ॥ లేదా 130.435 చ॥మీ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.17 ఖాళీస్థలము కొలతలు మరియు హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 14 స్థలము - 33.0 అ॥; దక్షిణం: ప్లాట్ నెం. 16 స్థలము - 42.8 అ॥; పడమర: 33 అ॥ వెడల్పుగల రోడ్డు - 58.4 అ॥; ఉత్తరం: ప్లాట్ నెం. 18 స్థలము - 42.8 అ॥.
ఐటమ్ నెం.4: 247.31 చ॥గ॥ లేదా 206.782 చ॥మీ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.18 ఖాళీస్థలము కొలతలు మరియు హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 13 స్థలము - 61.0 అ॥; దక్షిణం: ప్లాట్ నెం. 17 స్థలము - 35.4 అ॥; పడమర: 33 అ॥ వెడల్పుగల రోడ్డు - 63.0 అ॥; ఉత్తరం: ఇతరుల స్థలము - 35.4 అ॥.
ఐటమ్ నెం.5: 97.54 చ॥గ॥ లేదా 81.558 చ॥మీ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.21P ఖాళీస్థలము. కొలతలు మరియు హద్దులు: తూర్పు: 33 అ॥ వెడల్పుగల రోడ్డు - 18.7 అ॥; దక్షిణం: ప్లాట్ నెం. 22 స్థలము - 46.0 అ॥; పడమర: ఇతరుల స్థలము - 18.7 అ॥; ఉత్తరం: ప్లాట్ నెం. 21P స్థలము - 47.7 అ॥.
ఐటమ్ నెం.6: 183 చ॥గ॥ లేదా 153.011 చ॥మీ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.22 ఖాళీస్థలము. కొలతలు మరియు హద్దులు: తూర్పు: 33 అ॥ వెడల్పుగల రోడ్డు - 37.0 అ॥; దక్షిణం: ప్లాట్ నెం. 23 స్థలము - 43.0 అ॥; పడమర: ఇతరుల స్థలము - 37.7 అ॥; ఉత్తరం: ప్లాట్ నెం. 21P స్థలము - 46.0 అ॥.
ఐటమ్ నెం.7: 173 చ॥గ॥ లేదా 144.64 చ॥మీ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.23 ఖాళీస్థలము. కొలతలు మరియు హద్దులు: తూర్పు: 33 అ॥ వెడల్పుగల రోడ్డు - 37.0 అ॥; దక్షిణం: ప్లాట్ నెం. 24 స్థలము - 41.0 అ॥; పడమర: ఇతరుల స్థలము - 37.1 అ॥; ఉత్తరం: ప్లాట్ నెం. 22 స్థలము - 43.6 అ॥.

సాధారణ ప్రజానీకమంతటికి ఈ నోటీసు ద్వారా కూడా హెచ్చరిక చేయునది ఏమనగా ఇందులో పైన తెలిపిన స్థిరాస్తిపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్.) యొక్క అధీకృత అధికారి చట్టబద్ధమైన స్వాధీనతను కలిగియున్నారు మరియు ఈ నోటీసు అందిన తర్వాత ఋణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్.) యొక్క ముందస్తు లిఖిత పూర్వక సమ్మతి లేకుండా, ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగాను బదిలీ చేయరాదు, లావాదేవి జరపరాదు / అన్యాక్రాంతం చేయరాదు.

ప్రదేశం: రాజమండ్రి, తేది: 04.11.2025 — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

భారతీయ స్టేట్ బ్యాంక్

SME బ్రాంచ్, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా

ముందస్తు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) యాక్ట్ 2002 యొక్క రూల్ 8 (5) & (6) నిబంధన క్రింద)

ఋణగ్రహీతలు: 1. M/s. విజయదుర్గా స్టీల్స్, D.No: 1-6-9, గ్రౌండ్ ఫ్లోర్, మెరకవీధి రోడ్, వినాయకుని గుడిప్రక్కన, కొవ్వూరు, తూర్పుగోదావరి జిల్లా-534350. 2. M/s. విజయదుర్గా స్టీల్స్, ప్రొప్రయిటర్: శ్రీమతి వల్లూరి వెంకటరత్నం, భర్త: శ్రీ వల్లూరి వెంకటేశ్వరరావు, డోర్ నెం: 1-6-9, గ్రౌండ్‌ఫ్లోర్, మెరకవీధి రోడ్, వినాయకుని గుడి ప్రక్కన, కొవ్వూరు, తూర్పుగోదావరి జిల్లా - 534350. మరియొక చిరునామా: శ్రీమతి వల్లూరి వెంకటరత్నం, భర్త: శ్రీ వల్లూరి వెంకటేశ్వరరావు, డోర్ నెం: 10-3-30, నాదెళ్ళవారి వీధి, కొవ్వూరు, తూర్పుగోదావరి జిల్లా-534350. హామీదారు: శ్రీమతి వల్లూరి వెంకటరత్నం, భర్త: శ్రీ వల్లూరి వెంకటేశ్వరరావు, డోర్ నెం: 10-3-30, నాదెళ్ళ వారి వీధి, కొవ్వూరు, తూర్పుగోదావరి జిల్లా - 534350.

దిగువ సంతకందారుడు భారతీయ స్టేట్ బ్యాంక్, SME బ్రాంచ్, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా అధీకృత అధికారిగా అయినందున సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఏక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్స్ 2002 యొక్క రూలు 3తో చదువుకొనవలసిన సెక్షన్ 13(2) క్రింద లభించిన అధికారాలతో నోటీసులో వివరించిన బకాయి మొత్తాలను ఋణగ్రహీత చెల్లించవలసిందిగా కోరుతూ తేది.01-08-2025న డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. ఋణగ్రహీత బ్యాంకుకు చెల్లించవల్సిన బకాయి ది.31-07-2025 నాటికి EB-MSME-CC-USUAL క్రెడిట్ డిస్పెన్ అకౌంట్ నెం: 43472069873కి రూ.60,54,009/- (అక్షరాల అరవై లక్షల యాభై నాలుగువేల తొమ్మిది రూపాయలు మాత్రమే) + తేది: 1-08-2025 నుండి భవిష్య వడ్డీ + కాస్ట్స్ + ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా తేదీ 1-08-2025న డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.(డిమాండ్ నోటీస్ జారీ చేసిన తరువాత ఋణగ్రహీత ఏమైనా మొత్తం చెల్లించినచో తగ్గించబడును).

ఋణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించనందున దిగువ సంతకందారుడు సదరు రూల్స్ యొక్క రూల్ 8(1)తో చదువుకొనవలసిన సెక్షన్ 13(4) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకుంటూ ఋణగ్రహీతలు తనఖా చేసిన ఆస్తిని స్వాధీనపర్చుకోవడం జరిగింది. రూలు 8(2) క్రింద కావాల్సిన విధంగా స్వాధీనత నోటీసును కూడా తేది.08-10-2025న జారీ చేయబడినది మరియు ది.14-10-2025న ఈనాడు మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దినపత్రికలలో ప్రచురించడమైనది.

ముఖ్యంగా ఋణగ్రహీతలకు ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, ఋణగ్రహీతలు బ్యాంకుకు బకాయిపడిన మొత్తాలను ఈ నోటీసు తేదీనుండి 30 రోజులలోగా చెల్లించనిచో దిగువ వివరించిన ఆస్తిని టెండర్లు/కొటేషన్లు ద్వారా బహిరంగ వేలంలో అమ్మబడునని తెలియజేస్తూ నోటీసు జారీచేయడమైనది.

బ్యాంక్ వారికి తనఖా పెట్టబడిన చరాస్తి వివరములు

M/s విజయదుర్గా స్టీల్స్, D.No. 1-6-9, గ్రౌండ్ ఫ్లోర్, మెరక వీధి రోడ్, వినాయకుని గుడి ప్రక్కన, కొవ్వూరు, తూర్పుగోదావరి జిల్లా - 534 350. వారు బ్యాంకు వారి ఫైనాన్స్‌పై కొనుగోలు చేసిన అన్ని చరాస్తులు అనగా ప్రస్తుత నిల్వలు, బుక్ డెబిట్స్, రిసీవబుల్స్, కన్స్యూమబుల్ స్టోర్స్, స్పేర్స్, ప్లాంట్, మెషినరీ మొదలైనవి స్టాక్స్‌తో సహా.

బ్యాంక్ వారికి తనఖా పెట్టబడిన స్థిరాస్తి వివరములు

1) రిజిస్టర్డ్ గిఫ్ట్ డాక్యుమెంట్ నెం.18422/2024 తేది: 3-10-2024 ప్రకారం శ్రీమతి వల్లూరి వెంకటరత్నం, భర్త: వెంకటేశ్వరరావు గార్కి చెందిన స్థిరాస్తి వివరములు:

తూర్పుగోదావరి జిల్లా, కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, కొవ్వూరు మున్సిపాల్టీ ఏరియా, కొవ్వూరు మండలం, కొవ్వూరు పట్టణం, 22వ వార్డు, డోర్ నెం: 4-2-35లో R.S. No. 352/2 నందు మొత్తం విస్తీర్ణం ఎ.5.35 సెంట్లు నందు ఉత్తరం వైపు ఎ. 1.00 సెంట్లు అందు సబ్ డివిజన్ సర్వే నెం. 352/2A1 లో ఎ.1.00 సెంట్లు నందు పడమరవైపు ఎ.0.70 సెంట్లు నందు 240 1/2 చ॥గ॥ లేదా 201.082 చ॥మీ॥ నివాసయోగ్యమైన మధ్యస్థ స్థలంకు హద్దులు.
హద్దులు: తూర్పు: 33 అడుగుల వెడల్పు గల రోడ్డు - 43.09 అ॥; దక్షిణం: గుడిమెట్ల సాయిసుధ గార్కి చెందిన స్థలం 49.06 అ॥; పడమర: వుండవల్లి వెంకటరత్నమాలతి గారి భూమి - 43.09 అ॥; ఉత్తరం: బొమ్మిరెడ్డి మార్తాండరావు గార్కి చెందిన భూమి - 49.06 అ॥; పైన తెలిపిన హద్దుల మధ్యస్థ స్థలం 240 1/2 చ॥గ॥ లేదా 201.082 చ॥మీ॥ అన్ని ఈజిమెంటరీ హక్కులు మొదలైన వాటితో సహా..

2) రిజిస్టర్డ్ గిఫ్ట్ డాక్యుమెంట్ నెం.18423/2024 తేది: 3-10-2024 ప్రకారం శ్రీమతి వల్లూరి వెంకటరత్నం, భర్త: వెంకటేశ్వరరావు గార్కి చెందిన స్థిరాస్తి వివరములు:

తూర్పుగోదావరి జిల్లా, కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, కొవ్వూరు మున్సిపల్ ఏరియా, కొవ్వూరు మండలం, కొవ్వూరు పట్టణం, 22వ వార్డు, డోర్ నెం. 4-2-35 నందు R.S. No.352/2 నందు మొత్తం విస్తీర్ణం ఎ.5.35 సెంట్లు, ఉత్తరం వైపు ఎ.1.00 సెంట్లు అందు సబ్‌డివిజన్ సర్వే నెం.352/2A1 లో ఎ. 1.00 సెంట్లు నందు తూర్పు వైపు ఎ.0.70 సెంట్లు నందు నివాసయోగ్యమైన మధ్యస్థ స్థలము. 152 1/2 చ॥గ॥ లేదా 127.505 చ॥మీ॥లకు హద్దులు.
హద్దులు: తూర్పు: ఇతరులకు చెందిన స్థలం : 28.00 అ॥; దక్షిణం: వల్లూరి వెంకటరత్నం గార్కి చెందిన స్థలం : 49.00 అ॥; పశ్చిమం: 33 అడుగుల వెడల్పుగల దారి : 28.00 అ॥; ఉత్తరం: వల్లూరి వెంకటరత్నం గార్కి చెందిన స్థలం : 49.00 అ॥; పైన తెలిపిన హద్దుల మధ్యస్థ స్థలం 152 1/2 చ॥గ॥ లేదా 127.505 చ॥మీ॥ అన్ని ఈజిమెంటరీ హక్కులతో సహా..

3) రిజిస్టర్డ్ గిఫ్ట్ డాక్యుమెంట్ నెం. 18424/2024 తేది: 3-10-2024 ప్రకారం శ్రీమతి వల్లూరి వెంకటరత్నం, భర్త: వెంకటేశ్వరరావు గార్కి చెందిన స్థిరాస్తి వివరములు:

తూర్పుగోదావరి జిల్లా, కొవ్వూరు సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్, కొవ్వూరు మున్సిపల్ ఏరియా, కొవ్వూరు మండలం, కొవ్వూరు పట్టణం, 22వ వార్డు, సమీప డోర్.నెం. 4-2-35, R.S.No.352/2 నందు మొత్తం విస్తీర్ణం ఎ.5.35 సెంట్లు నందు ఉత్తరం వైపు ఎ.1.00 సెంట్లు అందు సబ్‌డివిజన్ సర్వేనెం.352/2A1 లో ఎ.1.00 సెంట్లు నందు తూర్పువైపు ఎ.0.70 సెంట్లు నందు నివాసయోగ్యమైన మధ్యస్థ స్థలం 152 1/2 చ॥గ॥ లేదా 127.505 చ॥మీ॥లకు హద్దులు.
హద్దులు: తూర్పు: ఇతరులకు చెందిన స్థలం : 28.00 అ॥; దక్షిణం: దుర్గ గార్కి చెందిన స్థలం : 49.00 అ॥; పశ్చిమం: 33 అడుగుల వెడల్పుగల దారి : 28.00 అ॥; ఉత్తరం: వల్లూరి వెంకటరత్నం గార్కి చెందిన స్థలం : 49.00 అ॥; పైన తెలిపిన హద్దుల మధ్యస్థ స్థలం 152.1/2 చ॥గ॥ లేదా 127.505 చ॥మీ॥ అన్ని ఈజిమెంటరీ హక్కులతో సహా..

4) రిజిస్టర్డ్ గిఫ్ట్ డాక్యుమెంట్ నెం. 18425/2024 తేది: 3-10-2024 ప్రకారం శ్రీమతి వల్లూరి వెంకటరత్నం, భర్త: వెంకటేశ్వరరావు గార్కి చెందిన స్థిరాస్తి వివరములు:

తూర్పుగోదావరి జిల్లా, కొవ్వూరు సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్, కొవ్వూరు మున్సిపల్ ఏరియా, కొవ్వూరు మండలం, కొవ్వూరు పట్టణం, 22వ వార్డు, సమీప డోర్.నెం. 4-2-35, R.S.No.352/2 నందు మొత్తం విస్తీర్ణం ఎ.5.35 సెంట్లు నందు ఉత్తరం వైపు ఎ.1.00 సెంట్లు అందు సబ్‌డివిజన్ సర్వేనెం.352/2A1 లో ఎ.1.00 సెంట్లు నందు తూర్పువైపు ఎ.0.70 సెంట్లు నందు నివాసయోగ్యమైన మధ్యస్థ స్థలం 190 1/2 చ॥గ॥ లేదా 159.277 చ॥మీ॥ స్థలంనకు హద్దులు.
హద్దులు: తూర్పు: ఇతరులకు చెందిన స్థలం : 35.00 అ॥; దక్షిణం: వల్లూరి వెంకటరత్నం గార్కి చెందిన స్థలం : 49.00 అ॥; పశ్చిమం: 33 అడుగుల వెడల్పుగల దారి : 35.00 అ॥; ఉత్తరం: బొమ్మిరెడ్డి మార్తాండరావు గార్కి చెందిన స్థలం : 49.00 అ॥; పైన తెలిపిన హద్దుల మధ్యస్థ స్థలం 190 1/2 చ॥గ॥ లేదా 159.277 చ॥మీ॥ అన్ని ఈజిమెంటరీ హక్కులతో సహా..

పైన తెలిపిన హద్దులు ఆర్.సి.సి. ఫ్లాట్ మరియు కార్ పార్కింగ్‌తో సహా

తేది: 07-11-2025 — (సం/-) అధీకృత అధికారి
స్థలం: రాజమహేంద్రవరం. — భారతీయ స్టేట్ బ్యాంక్

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాల్లో)	ధర (రూ.లలో)
కొత్తకొబ్బరి	22,000
పాతకాయ గండేరా	29,000
గటగట	27,000
గుడ్ గుండ్రు	28,000
	26,000
	22,000-23,000
	23,000-24,000
	6,000
	400

వెంకటేశ్వర చేపల ధర (కిలో రూ.లలో)

రొయ్యలు	106-00
బొచ్చ	133-00
కట్ల	193-00
	219-00

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU e Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

HEALTH & CARE
RHEUMATOLOGY
రుమటాలజిస్ట్
డా॥ ఎ.రామకృష్ణంనాయుడు
MD, DM (Rheumatology, NIMS, HYD)
15-11-2025న (శనివారం) 11 Am to 5 PM వరకు రాజమండ్రిలో ప్రైమ్ పాత్ ల్యాబ్స్, సిసిసి ఛానల్ ఎదురుగా, దానవాయిపేట వద్ద
ఫోన్: 94929 41177
మరియు
16-11-2025న (ఆదివారం) కాకినాడలో సేఫ్ హాస్పిటల్ నందు 10 AM to 5 PM వరకు అందుబాటులో ఉంటారు.
ఫోన్: 0884 2383366

REAL ESTATE
FLAT FOR SALE
GENERAL
Prime Area Maddipalem, behind CMR, 2 BHK 738 Sft, 47 Sq.yds, East facing, car parking100Sft, flat sale. 98494 69641/ 98481 33304.
1485 Sq.Ft semi furnished flat for sale in Gandhi Nagar Kakinada. contact Cell: 73378 33123.

HOUSE FOR SALE
AMALAPURAM
HIG-16, 313.33 చ॥గ॥ల విస్తీర్ణం, గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ తూర్పు ఫేసింగ్ & ఎర్రవంతెన మెయిన్‌రోడ్ ఫేసింగ్ కలిగిన బిల్డింగ్ AP హౌసింగ్‌బోర్డు కాలనీ, అమలాపురం నందు అమ్మకమునకు కలదు. ✆ 99630 66783.

LAND FOR SALE
JAGGAMPETA
కాట్రావులపల్లె - తిమ్మాపురం 2.5 ఎకరాలు, లేఅవుట్/ హౌస్ సైట్‌కి అనుకూలం మరియు పెద్దాపురం-జగ్గంపేట మెయిన్ రోడ్డుపై 1 ఎకరా గోడౌన్/ కమర్షియల్ ఉపయోగాలకు సరైన భూమి, ఫోన్: 96204 74470.

TO LET
1 BHK, Bommuru, Nr. Rajahmundry Collector Office, 24 hours Water, Car parking, New Vastu, Safety Grills, Ready 3K PM, Employee Family. Contact Cell: 9440819527.

COMMERCIAL
బ్యాంక్స్, ఆఫీస్, డెంటల్ హాస్పిటళ్లకు అనుకూలంగా రాజమండ్రి దానవాయిపేటలో 1st ఫ్లోర్, సెల్లార్ పార్కింగ్ (లిఫ్ట్ సౌకర్యం)తో అద్దెకు కలదు. వివరములకు: 9490 811 769.

JOBS
Wanted Female Tele-callers Qualification Any Degree, Age Limit: 25 to 45 Years (Must be Married) Salary upto 12,000/-. working Location: Master Minds College, Rajahmundry, Contact: 9248733370.

Loral Pumps & Engineers Required Exp Candidates in our Fishery & Dairy Steel Equipments. Autocad-2 Nos. 3-5Yr Exp., Marketing Officers-2 Nos. 3-6Yr Exp., Dairy Equipment Marketing Officers-2 Nos., Purchase Officer-1 No., Office Assistant (F)-1 No. (Language-Hindi, English), Fitter-1 No. & Argon Welder - 1 No., Office Address: Pathanamavaram, Rajahmundry, ✆ 96662 23670.

RJYలో FMCG ఉత్పత్తుల డిస్ట్రిబ్యూషన్ కొరకు సేల్స్‌మెన్ & డెలివరీ బాయ్స్ కావలెను. సంప్ర: టైం: 9 am - 6 pm Contact: 95507 32122.

రాజమండ్రిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ వివిధ విభాగాల్లో వర్క్ చేయుటకు Degree/ MBA, M/F అభ్యర్థులు కావలెను. Salary Start From 2.5 Lakhs P.A. ✆ 94941 23636.

మీ ఆలోచనే మీ సంపాదన జత కలపండి అద్భుతాలు సృష్టించండి. మినిమం upto 50K Per Month. ఈ అవకాశం మహిళలకు మాత్రమే. Cont: పద్మ ✆ 79938 36655.

రాజమండ్రి మరియు కాకినాడ ఏథర్ ఎలక్ట్రిక్ టూ వీలర్ షోరూం నందు పనిచేయుటకు సర్వీస్ మెకానిక్స్ మరియు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Ph: 800 888 4256.

శ్రీనివాస గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంట బేబి కేర్‌కు వర్కర్లు కావలెను. భో+ వ+ జీతం. ✆ 92814 52843, 92814 52827.

రామకృష్ణ గ్రూప్, Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు, ఇంటిపని, వంటపని, బేబికేర్ కొరకు స్త్రీ/పు కావలెను. భో+ వ+, జీతం: 16 - 18K. ✆ 9705297788, 9515108830.

మా ఆఫీసు నందు టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్, ఇన్‌ఛార్జిలు, క్యాషియర్స్, Male, Female కావలెను. Contact Cell: 96423 75791

రాజమండ్రిలో ప్రముఖ జ్యూయలరీ షోరూమ్‌లో పనిచేయుటకు ★బిల్లింగ్ ఎగ్జిక్యూటివ్స్ (Male) ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (Male) కావలెను. Contact Cell: 80741 56415.

రాజమండ్రిలో ప్రముఖ 2-వీలర్ ఫైనాన్స్ నందు పనిచేయుటకు ★ కంప్యూటర్ ఆపరేటర్ (F) కావలెను. టైపింగ్, Excelలో అనుభవం ఉండాలి. జీతం: 12,000 to 18,000 వరకు. Contact: 85006 44978.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-00 పైౖ
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కొవ్వూరు

• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

సత్వర పౌర సేవలకు కృషి

కొవ్వూరు పట్టణం: కొవ్వూరు తెదేపా కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు శుక్రవారం నిర్వహించారు. నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరవ్వగా పెద్దేవంలో భూగర్భ మురుగు వ్యవస్థను ఏర్పాటు చేయాలని, సంక్షేమ పథకాల వర్తింపు, రెవెన్యూ, ఇతర శాఖల పరంగా సేవలు వంటి అంశాలపై 12మంది అర్జీలు ఇచ్చారు. అనంతరం నియోజకవర్గ పరిధి లోని నాయకులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు.

కైవల్యరెడ్డికి అభినందనలు: దుర్గేష్

నిడదవోలు: అమెరికాలో ప్రతిష్టాత్మక హ్యోమగామి శిక్షణకు ఎంపికైన నిడదవోలుకు చెందిన కుంచాల కైవల్యరెడ్డిని మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం ఒక ప్రకటనలో అభినందించారు. అంతరిక్షంలోకి అడుగుపెట్టే తన కలను సాకారం చేసుకునే దిశగా కీలక మైలురాయిని దాటిందని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

జీవనశైలిలో మార్పులే క్యాన్సర్‌కి కారకం

నల్లజర్ల: సమాజంలో జీవనశైలిలో మార్పులు రావడంతో అసంక్రమిత, దీర్ఘకాలిక వ్యాధులు పెరుగుతున్నాయని నల్లజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సిరాజ్ ఉద్దీన్ తెలిపారు. శుక్రవారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. క్యాన్సర్ పట్ల ధైర్యంగా ఉండాలని ఎవరు అధైర్యపడకూడదన్నారు. శారమ్మ, హెప్సిబా, రాఘవ, సుబ్బారావు, మూర్తి షరీప తదితర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నల్లజర్లలో ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

వజ్రోత్సవ నిర్వహణ ఏర్పాట్లపై సమావేశం

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు పురపాలక సంఘ డైమండ్ జూబ్లీ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పురపాలక సంఘ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ తెలిపారు. దీనిలో భాగంగా కార్యాచరణ నిమిత్తం శుక్రవారం వేలివెన్నులో నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ శేషారావును ఆదినారాయణ, కమిషనర్ కృష్ణవేణి తదితరులు కలిశారు. డీఈ సత్యనారాయణ, ఏఈ హేమంత్ ఉన్నారు.

శేషారావును కలిసిన ఆదినారాయణ తదితరులు

క్షతగాత్రులకు డీఈవో పరామర్శ

తాళ్లపూడి: తాళ్లపూడి మండలం వేగేశ్వరపురంలో గురువారం సాయంత్రం ఇద్దరు యువకులు నిర్లక్ష్యంగా, వేగంగా ద్విచక్రవాహనాన్ని నడుపుతూ బస్సు కోసం వేచి ఉన్న విద్యార్థులను ఢీ కొట్టడంతో విద్యార్థులకు గాయాలైన ఘటన విదితమే. ఈ నేపథ్యంలో తాళ్లపూడిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో శుక్రవారం డీఈవో వాసుదేవరావు మాట్లాడారు. కొద్దిసేపు వారి బాగోగులు, జరిగిన ప్రమాదాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుర్గారావు విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు.

కోశాధికారి మృతికి ఐఎఫ్‌టీయూ సాయం

నిడదవోలు: గత ఎన్నికల సమయంలో అసంఘటితరంగ కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తామని చంద్రబాబు చెప్పి ఓట్లు వేసిన అనంతరం నమ్మబలికి మోసగించారని ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘ జిల్లా కమిటీ సభ్యుడు పామర్తి సత్యనారాయణ అన్నారు. ఆయన అధ్యక్షతన శుక్రవారం నిడదవోలులో ఐఎఫ్‌టీయూ అనుబంధ గౌతమి ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ యూనియన్ సమావేశాన్ని నిర్వహించారు. ఇటీవల మృతి చెందిన యూనియన్ కోశాధికారి కిల్లాని గోపాల్‌కు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి రాష్ట్ర యూనియన్ తరపున రూ.50వేలు అందించినట్లు కార్యదర్శి మల్లిడి రామిరెడ్డి తెలిపారు. నాయకులు షేక్ అహ్మద్‌ఆలీ, వెలిగట్ల శ్రీనివాస్, ఎస్‌కే వల్లీ, శివ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య స్ఫూర్తి వందేమాతరం

కొవ్వూరుపట్టణం, నల్లజర్ల, పెరవలి, ఉండ్రాజవరం, నిడదవోలు, తాళ్లపూడి, గోపాలపురం, న్యూస్‌టుడే: కోట్లాది మంది భారతీయుల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపిన వందేమాతర గేయాన్ని కొవ్వూరు, గోపాలపురం, నిడదవోలు నియోజకవర్గాల్లోని అన్ని మండలకేంద్రాలు, పాఠశాలల్లో విద్యార్థులు, అధికారులు ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు. వందేమాతర గేయాన్ని బంకించంద్ర ఛటర్జీ ఆలపించి 150 ఏళ్లయిన సందర్భంగా ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయంలో ఉద్యోగులతో కలసి ఆర్డీవో రాణి సుస్మిత ఆలపించారు. కొవ్వూరు పట్టణంలోని తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, ఛైర్‌పర్సన్ బావన రత్నకుమారి, ఏఎంసీ ఛైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ చౌదరి, ద్విసభ్య కమిటీ సభ్యుడు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ● నిడదవోలులో పురపాలక సంఘ ఛైర్మన్ ఆదినారాయణ, కమిషనర్ కృష్ణవేణి, తహసీల్దార్ నాగరాజు నాయక్, ఎంపీడీవో జగన్నాథరావు పాల్గొన్నారు. ● గోపాలపురం మండలంలోని రాజంపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులు వంద అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. ● భాజపా నేతృత్వంలో ఏర్పాటైన వందేమాతర కమిటీ కొవ్వూరులోని పీఎంఎంఎం ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు, ఛైర్‌పర్సన్ బావన రత్నకుమారి, భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర పాల్గొన్నారు.

ఉండ్రాజవరంలో జాతీయ గీతం ఆలపిస్తున్న తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈవో, మండల అధికారులు

కొవ్వూరులో విద్యార్థులతో కలసి వందేమాతర గేయం ఆలపిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి, ఛైర్‌పర్సన్, కూటమి నాయకులు

రాజంపాలెంలో జాతీయ జెండాతో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

వేలం ప్రకటన

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.No.49/2022 in O.S.No.275/2009

Between:
డి.హెచ్.ఆర్/వాది: ముత్యపు వీరాయమ్మ
Vs
జె.డి.ఆర్/ప్రతివాది: పట్టపు శ్రీహరి

పై నెంబరు ఇ.పి.లో డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జె.డి.ఆర్. తాలూకు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టువారి సమక్షంలో ది.24-11-2025న ఉదయం గం. 10-30 ని॥ల లగాయితు బహిరంగ వేలం జరుగును. కావలసిన వారు వచ్చి కోర్టు వారి షరతుల ప్రకారం పాడుకొనవచ్చును.

షెడ్యూలు:
లోగడ పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లా, అనంతపల్లి సబ్ రిజిస్ట్రార్లో చేరిన, దేవరపల్లి మండలం, యాదవోలు గ్రామం తాలూకు, ఆర్.యస్. నెం. 536 రు దాఖలా య. 5-70 ట్లు భూమిలో య. 0-190 ట్లులో య. 1-50 ట్లులో య. 0-70 ట్లు భూమికి హద్దులు:
తూర్పు: జె.డి.ఆర్. తాలూకు మిగిలిన భూమి.
దక్షిణం: తాడి అప్పలమ్మ గారి భూమి.
పడమర: పట్టపు రాంబాబు గారి భూమి.
ఉత్తరం: అంకెం అచ్యుత రామయ్య గారి భూమి.
డి.హెచ్.ఆర్. విలువ: రూ.2,25,000/–లు
అమీనా విలువ: రూ.12,00,000/–లు
వాయిదా తేది: 24-11-2025

స్థలం : కొవ్వూరు, దొండపాటి రంగారావు
తేది : 06-11-2025. డి.డి.వి.కృష్ణారావు
డి. హెచ్.ఆర్. తరపు న్యాయవాదులు.
కొవ్వూరు.

చంద్రబాబుకు ప్రజలు రుణపడి ఉంటారు

నల్లజర్ల, న్యూస్‌టుడే: మొంథా తుపాను ధాటికి ఎలాంటి ప్రాణనష్టం కలగకుండా పునరావాస కేంద్రాలకు ప్రజలను తరలించి ముందుచూపుతో వ్యవహరించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు రాష్ట్ర ప్రజలందరూ రుణపడి ఉంటారని హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మీరాసాహెబ్ పేర్కొన్నారు. ఆవపాడులో తెదేపా గ్రామశాఖ అధ్యక్షుడు అచ్యుత వెంకటేశ్వరరావు నివాసం వద్ద శుక్రవారం సాయంత్రం కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. మీరాసాహెబ్ మాట్లాడుతూ గత పాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని, ప్రజలంతా దోపిడీకి గురయ్యారన్నారు. జోగినీడి వెంకట్రావు, అచ్యుత మధుసూదనరావు (చిన్న), కోడే సుబ్బారావు, ఎర్రపెదకాపు, చామన వెంకట సుబ్బారావు, తూముల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దేశభక్తి, నాయకత్వ లక్షణాలు పెరగాలి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: యువతలో దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, సమాజ సేవ గుణాలను పెంపొందించడమే స్కౌట్స్, గైడ్స్ బృందాల సంకల్పమని పంగిడి పీఎంశ్రీ ఉన్నత పాఠశాల హెచ్ఎం మంగెన శ్రీరామారావు అన్నారు. స్కౌట్స్, గైడ్స్ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఆ పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించారు. వ్యవస్థాపకుడు రాబర్ట్ స్టీఫెన్‌సన్ బేడెన్ పావెల్ చిత్రపటానికి పూలమాల వేసి స్కౌట్స్, గైడ్స్ పతాకాన్ని ప్రధానోపాధ్యాయుడు ఆవిష్కరించారు.

ఏపీ వాలీబాల్ జట్టు మేనేజర్‌గా గంగాధరరావు

చాగల్లు: జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఏపీ బాలుర బృందానికి మేనేజర్‌గా ఊనగట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామోపాధ్యాయుడు గంగాధరరావు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమణరావు తెలిపారు. నవంబర్ 11వ తేదీ నుంచి 15వ తేదీ వరకూ ఉత్తరప్రదేశ్ లోని బరేలిలో పోటీలు నిర్వహిస్తారన్నారు.

వందమందికి ఉచిత వైద్యపరీక్షలు

నల్లజర్ల: లయన్స్‌క్లబ్ (దూబచర్ల), పార్డ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ (నల్లజర్ల) ఆధ్వర్యంలో ఘంటావారిగూడెం పాతపంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. తాడేపల్లిగూడెం మదర్‌వన్నిని ఆసుపత్రి వైద్య బృందం ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని సినీనటుడు మొల్లేటి బాలాజీ ప్రారంభించారు. వందమంది రోగులను వైద్యులు పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

ఆర్‌ఎస్‌కేల ద్వారా సకాలంలో డబ్బులు జమ

తాళ్లపూడి: సకాలంలో డబ్బులు జమ అయ్యేలా ప్రతి రైతు ఆర్‌ఎస్‌కేల ద్వారా ధాన్యం విక్రయించాలని రాగోలపల్లి సొసైటీ అధ్యక్షుడు అనపర్తి ప్రసాద్ తెలిపారు. మండలంలోని అన్నదేవరపేట, రాగోలపల్లి సొసైటీల పరిధిలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ప్రత్యేక పూజలు చేసి తేమశాతం, తూకం తదితర వాటిని పరిశీలించారు. కూటమి నాయకులు చేవ్వూరి బంగ్రరాజు, వెలుగుబండి బాలకృష్ణ, కూచిపూడి గణపతి, చేవ్వూరి రాము, సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదేవరపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

బైకులు ఢీ.. భక్తుడు మృతి

ప్రత్తిపాడు, ఉండ్రాజవరం: రహదారిపై మోటారు సైకిళ్లు ఢీకొన్న ఘటనలో వ్యక్తి మృతి చెందిన ఘటన ప్రత్తిపాడు మండలం ఉపప్రణాళిక మన్యంలోని బవురువాక పంచాయతీ తాడువాయి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై లక్ష్మీకాంతం వివరాల ప్రకారం.. ఉండ్రాజవరం మండలం తాడిపర్రుకు చెందిన గెల్లి సాయిరాం (25) మరో ఐదుగురు స్నేహితులతో కలిసి అయ్యప్ప దీక్షలో ఉన్నారు. వీరు శంఖవరం మండలం సిద్ధివారిపాలెం వద్ద ఉన్న ఆంధ్రా శబరిమల దర్శించి శుక్రవారం మోటారుసైకిళ్లపై తిరిగి వస్తున్నారు. తాడువాయి వద్ద ఎదురుగా మోటర్ సైకిల్‌పై నిర్లక్ష్యంగా వస్తున్న ఇద్దరు వ్యక్తులు సాయిరాం వాహనాన్ని ఢీకొనడంతో అతనితో పాటు వెనుక కూర్చున్న పవన్ సాయికి గాయాలయ్యాయి. వీరిని రౌతులపూడి సీహెచ్‌సీలో ప్రాథమిక చికిత్స అనంతరం రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడ నుంచి తణుకు ఆసుపత్రికి ఆ తర్వాత రాజానగరం జీఎస్ఎల్‌కు తరలించారు. ఈక్రమంలో సాయిరాం చికిత్సపొందుతూ మృతిచెందారు. మృతుడి సోదరుడు అయ్యప్ప ఫిర్యాదుపై శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. సాయిరాం మూడో పర్యాయం అయ్యప్పమాల ధరించి ఇలా దుర్మరణం చెందటంతో తండ్రి రామయ్య, తల్లి అమ్మాజీ బోరున విలపించారు.

సాయిరాం (పాత చిత్రం)

మహారాజశ్రీ కొవ్వూరు 9వ అడిషనల్ డిస్ట్రిక్ జడ్జి వారి కోర్టులో

E.P.No.48/2020 In A.C.230/2012.
M/s. Shriram Transport Finance Co - Ltd, Rajamahindravaram
Rep By G.P.A Holder ...DHR
V S
K Kutumba rao (Died)
Illa Manga Rao ...JDR's
2nd JDR :
Illa Manga Rao, S/o.Lakshmanarao, Age.35 years, D.N.o.4-41/2, **Chikkala**, Chagallu Mandal.

వేలం తేది : 25.11.2025

ఈ నెంబరు E.P. బాకి కీ గాను 2వ జె.డి.ఆర్. యొక్క E.P షెడ్యూలు ఆస్తి ది.**25.11.2025** ఉదయం 10.30 ని॥లకు లగాయితు పై కోర్టు వారి ఎదుట వేలం జరుగును. వేలం నందు పాట పాడుకొనదలచినవారు వేలపు షరతులు కోర్టు నజారత్ నందు గాని DHR తరపు ప్లీడరు గారి ఆఫీసు నందు తెలుసుకోవలెను.

షెడ్యూలు: East Godavari District, Previous W.G.Dist, Chagallu Mandal, Nidadavole Sub registrar, Chikkala Village, R.S.No. 120/10 House constructed in an extent of 242 S.Q yards Site with D.No.4-41/2, with all fixtures filling and electrical fittings and services easementary rights water passage rights with in the following **Bounded by : East** :2 Feet wide common passage and house of illa surya chandram, **South** : House of pilli Musalayya etc **West**:Puntha **North**:House of Jakku Satyanaryana
Within the above boundaries in an extent of 242 sq. yards and Constructed house
DHR Value : Rs.**2,00,000/-**
Amin value : Rs.**7,26,000/-**
2nd JDR Value : Nill
SRI M.S.S CHKRAPANI
Advocate
Kovvur-Cell:**9347626845**
Kovvur : 29.10.2025

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | SME తాడేపల్లిగూడెం బ్రాంచ్

గాంధి రెడ్డి కాంప్లెక్స్, భీమవరం రోడ్డు, తాడేపల్లిగూడెం, ప.గో.జిల్లా.-534102

ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం

ఈ దిగువ ఉదహరించిన ఖాతాదారుడు మా బ్యాంక్ నుండి వాహనము కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యంను పొంది వున్నారు. బ్యాంకునకు చెల్లించవలసిన వాయిదాలను సక్రముగా చెల్లించనందున బ్యాంకు వారు వాహనమును స్వాధీనము చేసుకొని **"యధాతధ స్థితిలో"** ఈ వేలం ద్వారా **తేది. 27.11.2025** న అమ్మటకు నిర్ణయించినారు. వాహనము లోను తాలూకా అసలు బకాయి సొమ్ము మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనుటకై ఈ క్రింది తెలిపిన వాహనమును ఇ-వేలమునకు బిడ్స్ ఆహ్వానించడమైనది.

ఖాతా నెం. & ఋణగ్రహీత పేరు	వాహనము & మోడల్	వాహనము నెం. & కలర్	రిజర్వు ధర & ధరావత్తు
ఖాతా నెం. 41251565797 బొల్లిపో తరుణ్ తేజ	Super Luxury Bus's EICHER 6016 NCWC Km-... Model : 2022	AP 39 UK 2001 Colour : White & Orange	రూ.10,00,000/- రూ.1,00,000/-
	Super Luxury Bus's EICHER 6016 CWC Km-...262977	AP 39 UK 1997 Colour : White & Orange	రూ.18,00,000/- రూ.1,80,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: ది.27-11-2025 ,ఉ॥ గం॥ 11.00 నుండి 02.00 గం॥ల వరకు (అపరిమిత పొడిగింపు)
వాహనము తనిఖీ కొరకు బ్యాంక్ పని దినములలో సంప్రదించగలరు.
బిడ్స్ సమర్పించు కొనుటకు ఆఖరు తేది మరియు సమయం ది.25-11-2025 న మ॥ 1.00 గం॥లలోపు.
ఆ తరువాత వచ్చిన బిడ్స్ అంగీకరించబడవు.
కనీస బిడ్ పెంపుదల మొత్తం : రూ.10.000/-
ఇయం.డి అమౌంట్ డిపాజిట్ చేయుటకు ఖాతా నెం.37608378311 (IFSC:SBIN0020342).
Branch Parking with INB, రాజమండ్రి
ధరావత్తు సొమ్మును RTGS / NEFT ద్వారా చెల్లించిన పాటదారులు సాంకేతిక సమస్యలు తలెత్తినచో బ్యాంకు వారు బాధ్యత వహించరు.

నియమ నిబంధనలు : (1) రిజర్వ్ ధర కన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడవు. (2) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకం ధరలో కనీసం 25% (10+15%) తక్షణమే చెల్లించవలెను. మిగిలిన సొమ్ము 15 రోజులలోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసులు లేకుండా అప్పటి వరకు చెల్లించిన సొమ్మును కోల్పోవుదురు. (3) వేలం వాయిదా వేయుటకు, రద్దుపరుచుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. (4) వాహనమును బ్యాంక్ పనిదినములలో తనిఖీ చేసుకోగలరు. వాహనము తనిఖీ కొరకు సంప్రదించవలసిన ఫోన్ రికవరీ ఏజెంట్ (సూర్యాన్ష్ అసోసియేట్స్), ఫోన్ : 80966 96191 (5) వాహనములు రిజిస్ట్రేషన్ (FRC) బాధ్యత విజయవంతమైన బిడ్డర్‌ది మాత్రమే మరియు రిజిస్ట్రేషన్ పేరు మారిన తరువాత మాత్రమే వాహనములు ఇవ్వబడును. (6) మరిన్ని వివరాలకొరకు అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME తాడేపల్లిగూడెం బ్రాంచ్, తాడేపల్లిగూడెం, మొబైల్ నెం.90000 94888, 76610 351533 వారిని సంప్రదించగలరు. (7) ఇ-వేలం కొరకు వెబ్ పోర్టల్ htpps://www. bankeauctions.com మరియు ఇ-వేలం కొరకు మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ శ్రీధరణీకృష్ణ, మొబైల్ నెం.99481 82222 నందు సంప్రదించగలరు.
గమనిక : 1) వాహన రిజిస్ట్రేషన్ పేరు మార్పు కొరకు విజయవంతమైన బిడ్డరు మొబైల్ నెం.80966 96191 సందు సంప్రదించగలరు. 2) గోడౌన్ అద్దెను విజయవంతమైన బిడ్డరు చెల్లించవలెను.

తేది: 07.11.2025
ప్రదేశం : తాడేపల్లిగూడెం
సం/- చీఫ్ మేనేజర్,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME తాడేపల్లిగూడెం బ్రాంచ్

ఈనాడు కర్ణాటక

ఆర్టీఓ కార్యాలయాలపై లోకాయుక్త దాడులు

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : రాజధాని నగరంలోని ఆర్టీఓ కార్యాలయాలపై లోకాయుక్త అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. కార్యాలయాల్లో ఉన్న దస్తాజులను స్వాధీనం చేసుకున్నారు. ఆర్టీఓ కార్యాలయాల్లో అవినీతి పెట్రేగినట్లు ఫిర్యాదులు రావడంతో ఈ దాడులు నిర్వహించారు. యశ్వంతపుర, ఇందిరానగర, రాజాజీనగర, యలహంక, కల్యాణనగర, కృష్ణరాజపురం ఆర్టీఓ కార్యాలయాల్లో లోకాయుక్త అధికారులు తనిఖీలు రాత్రి వరకు కొనసాగించారు.

ఉద్యమాలపై ఉక్కు పిడికిలి

రాజధాని సెంట్రల్ విభాగంలో ఎంతో కీలకమైంది స్వాతంత్ర్య ఉద్యానవనం. ఉద్యమాలు నిర్వహించడానికి, నిరసన వేదికల ఏర్పాటుకు ఆ ప్రాంతాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించింది. అక్కడికి అతి చేరువలోనే ముఖ్యమంత్రి నివాసం, విధానసౌధ, రాజ్‌భవన్‌లు ఉండటంతో ఉద్యమకారులు తరచుగా అటు దూసుకెళుతుంటారు. ఆ ప్రాంతాలకు అనుసంధానంగా ఉన్న శేషాద్రిరోడ్డుపై తరచుగా తలెత్తే ఆందోళనలను కట్టడిచేసి- ఉద్యమకారులు స్వాతంత్ర్య ఉద్యానవనానికే పరిమితం చేయడానికి ఉక్కు కడ్డీలతో.. ఇదిగో ఇలా భారీ అడ్డుగోడలు సిద్ధం చేశారు. శేషాద్రిరోడ్డును ఎలాంటి పరిస్థితిలోనైనా దిగ్బంధించడానికి ఈ ఉక్కు కుడ్యాలు ఉపకరిస్తాయని పోలీసులు భావిస్తున్నారు. **-న్యూస్‌టుడే, బెంగళూరు**

చెరకు రైతుకు తీపి కబురు!

- **ఉద్యమాలతో దిగొచ్చిన సర్కారు**
- **టన్నుకు రూ.3,300 మద్దతు ధర**

బెళగావి సమీపాన జాతీయ రహదారిని దిగ్బంధించిన చెరకు రైతులు

ఈనాడు, బెంగళూరు : బెళగావి, విజయపుర, బాగల్‌కోటె జిల్లాల్లో పది రోజులుగా కొనసాగిన చెరకు రైతుల ఆందోళన శుక్రవారం హింసాత్మకంగా మారింది. బెళగావిలోని బెంగళూరు- పుణె జాతీయ రహదారిపై ఆందోళన మాటున అల్లరిమూకలు బస్సు, లారీలపై రాళ్ల దాడి, ఆరుగురు పోలీసులు గాయాలపాలవటంతో సర్కారు అప్రమత్తమైంది. రైతులు, చక్కెర కర్మాగార యాజమాన్యంతో చర్చిస్తామని గురువారమే ప్రకటించిన సర్కారు.. శుక్రవారం దాదాపు ఏడు గంటల పాటు మారథాన్ చర్చలు కొనసాగించింది. ఈ సమావేశంలో కర్మాగార యజమానులు, రైతు సంఘాల నేతలు పాల్గొని తమ సమస్యలను ముఖ్యమంత్రి ముందు ఏకరవు పెట్టారు. ఇద్దరి సమస్యలూ హేతుబద్ధంగా ఉన్నా ఈ సమస్య పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్రంపై ఉండగా మేమేం చేయగలమని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తేల్చి చెప్పారు. చివరకు తమవంత బాధ్యతగా మధ్యేమార్గంగా మద్దతు ధరను ప్రకటించటంతో రైతులు పట్టు సడలించినట్లే కనిపించారు. మరోవైపు.. యాజమాన్యం ఈ ధర చెల్లించేందుకు నిరాకరించటం ప్రస్తావనార్హం.

యజమానుల నిరాశ..

మహారాష్ట్ర తరహాలో రాష్ట్రంలో చెరకు దిగుబడి ఆశాజనకంగా లేదు. రాష్ట్రంలో సగటున 9.7 శాతం రికవరీ కూడా లేదు. ఈ సమయంలో సర్కారు ప్రకటించిన రూ.3,300 చెల్లించటం కష్టసాధ్యమని చక్కెర కర్మాగార యజమానుల తరపున మాజీ మంత్రి మురుగేశ్ నిరాణి తేల్చి చెప్పారు. ఇదే సమయంలో మరికొందరు యజమానులు చెరకు ఉప ఉత్పత్తుల ధరలు పెరుగుతున్నా ఆ తాలూకూ లాభం మాకు దక్కలేదని వివరించారు. ఇథనాల్, చక్కెర ధరలు పెరుగుతున్నా వాటి ఎగుమతుల ప్రమాణం, మద్దతు ధర పెంచలేదని గుర్తుచేశారు. దేశమంతా చక్కెర కేవలం 10 లక్షల మెట్రిక్ టన్నుల ఎగుమతి మాత్రమే నిర్ణయించారని, మేము ఉత్పత్తి చేసే విద్యుత్తుపై యూనిట్‌కు 60 పైసల పన్ను విధిస్తున్నారని అభ్యంతరం తెలిపారు. ఇక రాష్ట్రం కూడా చక్కెర శాఖ నిర్వహణకు రూ.2 కోట్లను మాత్రమే విడుదల చేస్తోందని నిరాశ వ్యక్తం చేశారు. ఇన్ని సమస్యల నడుమ రైతులకు రూ.3,300లు చెల్లించటం సాధ్యపడదన్నారు. మీరే ఈ కర్మాగారాలను నిర్వహించాలని సర్కారుకు మనవి చేశారు.

రైతులేమన్నారంటే..

'మహారాష్ట్రలో టన్నుకు రూ.3,800లు చెల్లిస్తున్నారు. కేంద్రం రూ.3,550 ఇస్తున్నా ఇందులో వ్యయాన్ని మినహాయించలేదు. కర్మాగార యజమానులు తూకం విషయంలో రైతులను మోసగిస్తున్నారు. దిగుబడి 10.15 శాతం వచ్చినా ఎక్కువ మంది 9.7 శాతానికి మించి చూపరు. ఈ సమయంలో మా పంటకు తగ్గ ధర దొరకలేదు. రాష్ట్ర సర్కారు కనీసం రూ.3,400 ప్రకటించాలి' అని రైతులు పట్టుబట్టారు. రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా తూకం యంత్రాలను ఏర్పాటు చేయటం, కర్మాగార యజమానులపై పర్యవేక్షణ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి బెళగావి రైతు ప్రతినిధులు రాకపోయినా వారితో వర్చువల్ ద్వారా ముఖ్యమంత్రి మాట్లాడారు.

గుర్లాపూర్ సమీపంలో రహదారిని దిగ్బంధించిన అన్నదాతలు

బెంగళూరు : చెరకు రైతులకు మద్దతుగా రిపబ్లికన్ పార్టీ నేతల నిరసన ప్రదర్శన

సమ న్యాయమే లక్ష్యం

చెరకు రైతులు, చక్కెర పరిశ్రమ యజమానులతో చర్చిస్తున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆయన మంత్రివర్గ సహచరులు

ఈనాడు, బెంగళూరు : రైతులు, కర్మాగార యజమానులు మద్దతు ధర విషయంలో మాపై వేలెత్తి చూపితే ఎలాగని రైతులు, చక్కెర కర్మాగారాల యజమానుల సమావేశం ప్రారంభంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మండిపడ్డారు. శుక్రవారం ఉదయం విధానసౌధలో ఈ సమావేశ ప్రారంభంలో ఆయన కాస్త రుసరుసలాడినా.. రైతుల సమస్యలను ఆలకించాక నెమ్మదించారు. కేంద్రం ఈ ఏడాది మేలో ప్రకటించిన మద్దతు ధర ప్రకారం చెరకు టన్నుకు రూ.3,550 ప్రకటించినా ఇందులో కోత, తరలింపు వ్యయాన్ని మినహాయించలేదని మరోసారి ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఈ విషయంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ మద్దతు ధర(ఎఫ్ఆర్‌పీ)ని సవరించాల్సిందిగా ప్రధానికి రాసిన లేఖను ముఖ్యమంత్రి ఈ సమావేశంలో చూపించారు. కర్మాగార యాజమాన్యం, రైతులిద్దరికీ న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం రూ.3,300 టన్నుకు చెల్లిస్తుందని ప్రకటించారు. ఇందులో కర్మాగార యజమానులు రూ.3,250 చెల్లించగా, రాష్ట్ర సర్కారు రూ.50 రాయితీ రూపంలో చెల్లిస్తుందన్నారు. బెళగావి జిల్లా యంత్రాంగం 11.25 శాతం రికవరీ ఆధారంగా రూ.3,200 టన్నుకు చెల్లించాలని నిర్ణయించింది. ఇందులో కోత, తరలింపు వ్యయం మినహాయించారు. మరోవైపు ప్రభుత్వ రంగ కర్మాగారం ఈఐడీ ప్యారి షుగర్ రైతులకు రూ.3,211 చెల్లిస్తోంది. ఇంత మొత్తాన్ని మీరు చెల్లించకపోతే ఎలాగని కర్మాగార యాజమాన్యంపై ముఖ్యమంత్రి మండిపడ్డారు. చివరకు రాష్ట్ర సర్కారు, యజమానులు రూ.50ల చొప్పున చెల్లించి మొత్తం మద్దతు ధరను రూ.3,300లుగా నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. రాష్ట్రంలో ఉన్న 81 కర్మాగారాల్లో ఒకటి మాత్రమే సర్కారు నిర్వహిస్తోంది. 11 సహకార కర్మాగారాలుండగా ఈ ఏడాది ఆరు కోట్ల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి జిల్లాలో వేర్వేరు రకాల దిగుబడి ఉండగా సర్కారు అందించే అదనపు ధర రూ.100 అన్ని జిల్లాలకూ వర్తించేలా చేస్తామన్నారు. ఈ సమావేశంలో దాదాపు మంత్రివర్గమంతా పాల్గొనగా, బెళగావి మినహాయించి అన్ని జిల్లాల రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

రాళ్ల దాడితో కలకలం

రాళ్ల దాడికి గురైన ఓ వాహనం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : చెరకు రైతుల ఆందోళన బెళగావి, విజయపుర, బాగల్‌కోటె జిల్లాలను శుక్రవారం వణికించింది. బెళగావిలో కొన్నిచోట్ల పోలీసుల వాహనాలపైకి కొన్ని రాళ్లు వచ్చిన ఘట్టం ఉద్రిక్తతను పెంచినా.. అందరూ సంయమనం పాటించి సమస్య సద్దుమణిగేలా చేశారు. ఒక దశలో లారీలకు పని ఆందోళనకారులను చెదరగొట్టారు. ఈ ఘటనల్లో కొందరు పోలీసులు, రైతులు గాయపడ్డారు. సంఘవ్యతిరేక శక్తులే రాళ్లురువ్వినట్లు రైతు నేతలు తేల్చిచెప్పారు.

- విజయపుర జిల్లా ఇండి పట్టణంలో రైతులకు మద్దతుగా వ్యాపారులు బంద్ పాటించారు. భీమా శంకర్ చక్కెర కర్మాగారం మూసివేశారు. విజయపుర, బాగల్‌కోటె, బీదర్, హావేరి, ధార్వాడ, మైసూరు, మండ్య, చామరాజనగర, కనకపుర, బెంగళూరు తదితర ప్రాంతాల్లో రైతులకు మద్దతుగా వివిధ సంఘాలు ఉద్యమించాయి. పలు కన్నడ, దళిత సంఘాల కార్యకర్తలు ధర్నాలు చేపట్టారు. బెంగళూరు నగరంలోని రాజాజీనగరలో కన్నడ సంఘాల ధర్నా నిర్వహించారు. మండ్య, మద్దూరు, బిడది, చెన్నపట్టణలో ఇదే తరహా పోరాటాలు కొనసాగాయి.

బెళగావి సమీపంలో రాళ్లదాడి జరిగిన ప్రాంతంలో పరిస్థితి..

బిడ్డలకు విషమిచ్చి.. తండ్రి ఆత్మహత్య

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : కుటుంబ కలహాలతో హరోహళ్లి చిక్కసాదేనహళ్లి ప్రాంతానికి చెందిన అశ్వర్థ (38) అనే వ్యక్తి తన ఇద్దరు బిడ్డలకు విషమిచ్చి, తానూ గురువారం రాత్రి విషం తాగినట్లు పోలీసులు వెల్లడించారు. విష ప్రభావంతో ఆ చిన్నారులిద్దరూ అనారోగ్యానికి గురై స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారిలో ఒక పాప ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అశ్వర్థ నిత్యం భార్యతో గొడవపడేవాడని గుర్తించారు. ఈ క్రమంలోనే ఆమె ఇల్లొదిలి.. పుట్టింటికి వెళ్లింది. ఆమె వెళ్లిపోయిందన్న వేదనతో ఆయన బిడ్డలకు విషం ఇచ్చినట్లు గుర్తించారు. ఆ ప్రభావం ఎక్కువై అశ్వర్థ అక్కడికక్కడే మరణించాడు. హరోహళ్లి పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

రక్తం రుచిమరిగిన పులి

తల్లడిల్లిన రైతులోకం

బండిపుర అటవీ ప్రదేశం బంద్

మైసూరు, న్యూస్‌టుడే : మరోసారి పులి భయపెట్టింది. సరగూరు తాలూకా హళే హెగ్గుడిలు గ్రామ సమీప పొలంలో శుక్రవారం పని చేసుకుంటున్న చౌడనాయక (40) అనే రైతుపై పులి దాడి చేసి కడతేర్చింది. పొలంలో ఉన్న ఎద్దులు పరుగున ఇతరుల పొలాల్లోకి వెళ్లడంతో దాన్ని గుర్తించిన ఇతర రైతులు అక్కడకు రాగా.. పులి తిని వదిలిన చౌడ నాయక మృతదేహం కనిపించింది. కొద్ది నెలల కిందట ఏనుగు దాడిలో చౌడనాయక తీవ్రంగా గాయపడ్డారు. నడుం దెబ్బతినడంతో కొన్ని వారాలు పూర్తిగా పడకకే పరిమితమయ్యారు. మూడు నెలల నుంచి మళ్లీ పొలం పనులు మొదలుపెట్టారు. ఇంతలో పులి అతన్ని పొట్టనపెట్టుకుంది. చౌడనాయకకు భార్య రుక్మిణి, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యులను హెడియాల ఏసీఎఫ్ పరమేశ్, ఆర్‌పీపీ అమృత, అటవీశాఖ అధికారులు పరామర్శించి ధైర్యం చెప్పారు. ఇటీవలే బడగలపురకు చెందిన రైతు మహాదేవ (మాదేగౌడ) పులి దాడిలో తీవ్రంగా గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, బణ్ణగెరెకు చెందిన రాజశేఖర, కుర్ణేగాలకు చెందిన దొడ్డనింగయ్య అనే వ్యక్తులను పులి దాడి చేసి చంపిన విషయం తెలిసిందే.

సఫారీ బంద్

బెంగళూరు (యలహంక): బండిపుర- నాగరహొళె సఫారీని శనివారం నుంచి నెల రోజులపాటు బంద్ చేస్తున్నట్లు అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ బి.ఖండ్రె శుక్రవారం వెల్లడించారు. మానవులు, వన్యజీవుల సంఘర్షణ నేపథ్యంలో ట్రెక్కింగ్, సఫారీ నిలిపివేసి, మనుషులు, జంతువులపై దాడికి దిగుతున్న పులుల వేటకు అటవీ సిబ్బంది కార్యాచరణ పథకాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు. ఉన్నతాధికారుల లిఖిత పూర్వక నివేదిక ఆధారంగా పైనిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మైసూరు జిల్లాలో తాజాగా ఓ రైతును పులి కడతేర్చిన క్రమంలో ఈ సఫారీ నిలిపివేస్తున్నామని వివరించారు. మైసూరు, చామరాజనగర జిల్లాల పరిధిలో బండిపుర, నాగరహొళె అటవీ సరిహద్దులు విస్తరించాయని గుర్తుచేశారు.



నాగరహొళె అటవీ ప్రాంత బాటలు వెలవెల

కేంద్రంపై నిందలేల?

కుమార మండిపాటు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : చెరకు రైతుల సమస్యలను పరిష్కరించడం చేతకాక కేంద్రంపై ఆరోపణలు చేయడం కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి తగదని కేంద్ర మంత్రి కుమారస్వామి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన శుక్రవారం మైసూరులో విలేకర్లతో మాట్లాడారు. నిధుల కొరత పేరిట పాలన మసకబారుతోందని, సమస్యలు తలెత్తినప్పుడు కేంద్రాన్ని తిట్టిపోసి పబ్బం గడుపుకొంటున్నారని ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను నిందించారు. కేంద్రం ఇప్పటికే చెరకు ఎఫ్ఆర్‌పీ ధర నిర్ణయించిందని, రైతులు చక్కెర పరిశ్రమల యజమానులతో సమావేశమై చర్చించి ఉంటే పరిస్థితి తీవ్రమయ్యేది కాదన్నారు. చాకచక్యంగా వ్యవహరించి పరిస్థితిని చక్కదిద్దాల్సిందన్నారు.

కాంగ్రెస్ ఆందోళన: వందే మాతరం గీతాన్ని భాజపా ఎంపీ విశ్వేశ్వర హెగ్డే కాగేరి, విజయపుర ఎమ్మెల్యే బసనగౌడ యత్నాళ్ తప్పుబట్టారని ఆరోపిస్తూ.. బెంగళూరు స్వాతంత్ర్య ఉద్యానవనంలో శుక్రవారం ఆందోళనకు దిగిన కాంగ్రెస్ కార్యకర్తలు, నేతలు **(న్యూస్‌టుడే, బెంగళూరు)**

ఏమిటా చిదంబర రహస్యం!

- **నాలుగు రోజులుగా రాజకీయ వేడి**
- **రాష్ట్రంపై కాంగ్రెస్ దృష్టి**

ఈనాడు, బెంగళూరు : రాష్ట్ర అధికార కాంగ్రెస్ రాజకీయాలపై అధిష్ఠానం దృష్టి సారించింది. 'నవంబరు మార్పు' అంశంపై వస్తున్న వదంతుల నేపథ్యంలో పార్టీ నేతల కదలికలు, వారి రహస్య మంతనాలు, లోగుట్టు రాజకీయాలను సమీక్షించాలని అధిష్ఠానం సూచించటంతో ఏఐసీసీ సీనియర్ నాయకుడు పి.చిదంబరం బెంగళూరుకు చేరుకున్నారు. నాలుగు రోజుల కిందటే ఆయన రాష్ట్ర రాజధానిలో తిష్ఠ వేసి పలువురు నేతలతో చర్చలు, అభిప్రాయ సేకరణ చేపడుతున్నారు. శుక్రవారం పలువురు సీనియర్ నేతలతో వేర్వేరుగా సమావేశమై రాష్ట్ర రాజకీయాల తీరును అడిగి తెలుసుకున్నారు.

- పి.చిదంబరం సోనియాగాంధీ అత్యంత ఆప్త బృందంలో ఒకరు. ప్రస్తుత ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బృందంతో కలిసి పని చేసినా ఆయన అభిప్రాయానికి గాంధీ కుటుంబం ఇచ్చే ప్రాధాన్యమే వేరు. ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో సిద్ధరామయ్య, డీకే శివకుమార్ శిబిరంతో పాటు మల్లికార్జున ఖర్గే, దళిత, ఎస్టీ నేతల బృందాలు తమదైన వ్యూహాలతో రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేస్తున్నాయి. వీరందరికీ తటస్థంగా ఉండే నేతల నుంచి సమీక్ష చేపట్టటం సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ ఎప్పటి నుంచో అనుసరిస్తున్న విధానం. ఇందులో భాగంగానే చిదంబరాన్ని రాష్ట్రానికి పంపి తాజా రాజకీయాలను సమీక్షించాలని పురమాయించారు. ఆయన ఇచ్చే నివేదిక ఆధారంగానే నవంబరు చివరన నాయకత్వ మార్పు, మంత్రివర్గ విస్తరణ వంటి కీలక ప్రక్రియలపై ఓ ప్రకటన చేస్తారని భావిస్తున్నారు. చిదంబరం నగరంలో ఉన్నారన్న సమాచారంతో శుక్రవారం తుమకూరులో సీనియర్ నేత, మాజీ మంత్రి కె.రాజణ్ణ ఏర్పాటు చేసిన 'రాజకీయ విందు' వాయిదా పడింది. చెరకు రైతుల సమస్యలపై సుదీర్ఘ సమయం పాటు సమావేశాలు నిర్వహించిన ముఖ్యమంత్రి విధానసౌధలోనే ఉండటంతో ఈ విందు సమావేశానికి హాజరు కాలేకపోయారు. రాష్ట్ర నేతలెవ్వరూ దిల్లీలోని ఇందిరా భవన్‌కు రావొద్దని ఏఐసీసీ కార్యవర్గం నుంచి సూచన జారీ చేయటంతో బిహార్ ఎన్నికలు, ఫలితాల కోసం ఎదురు చూడక తప్పలేదు.

రన్యారావుపై అభియోగపత్రం

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : దుబాయ్, ఇతర దేశాల నుంచి అక్రమంగా బంగారాన్ని తీసుకువస్తూ దొరికిపోయిన నటి రన్యారావు, ఇతర నిందితులపై అభియోగపత్రాన్ని దాఖలు చేసేందుకు డీఆర్ఐ అధికారులు సన్నాహాలు చేపట్టారు. ఈ ఏడాది మార్చి 3న రాత్రి రూ.12.3 కోట్ల విలువైన బంగారాన్ని తీసుకువస్తూ దొరికిపోయారు. మరో నలుగురితో కలిసి గత రెండేళ్లలో ఆమె రూ.102 కోట్ల విలువైన అక్రమాలకు పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో గుర్తించారు. రన్యారావు బ్యాంకు ఖాతాల్లో ఉన్న నగదును, ఇంట్లో లభించిన కొంత బంగారాన్ని జప్తు చేశారు. విచారణ ఖైదీలుగా ఉన్న ఐదుగురు నిందితులు బెయిలు కోసం వేసుకున్న అర్జీలను న్యాయస్థానం తోసిపుచ్చుతూ వస్తున్న విషయం తెలిసిందే. కన్నడనాట రన్యారావు వ్యవహారం పెను సంచలనానికి కారణమైన విషయం తెలిసిందే. ఇపుడా అంశం ఓ కొలిక్కి వచ్చినట్లే.

వందేమాతరం.. మనదే సంబరం!

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : స్వాతంత్ర్య పోరాటయోధులకు స్ఫూర్తినిచ్చిన వందేమాతరం గీతానికి 150 సంబరాలను కన్నడనాట శుక్రవారం ఘనంగా ఆచరించారు. దిల్లీ నుంచి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగాన్ని భాజపా, మద్దతు పార్టీల నేతలు ఆలకించారు. మల్లేశ్వరంలోని భాజపా కార్యాలయానికి చేరుకున్న పార్టీ రాష్ట్రాధ్యక్షుడు బి.వై.విజయేంద్ర నేతృత్వంలో కీలక నేతలు ఆసాంతం ప్రధాని ప్రసంగాన్ని ఆలకించారు. తొలుత భారత మాత చిత్రపటం, విగ్రహాలకు పుష్పార్చన చేశారు. వందేమాతరం గీతాన్ని ఆలపించారు. మైసూరు బెమల్ సంస్థ అధికారులు, కార్మికులతో కలిసి కేంద్రమంత్రి కుమారస్వామి ఇదే తరహా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నరేంద్ర మోదీ ప్రసంగాన్ని ఆలకించడానికి అవసరమైన ఏర్పాట్లు చేశారు.

మైసూరు బెమల్ సంస్థ అధికారులతో కలిసి ప్రధానమంత్రి ప్రసంగాన్ని ఆలకిస్తున్న కుమారస్వామి

బెంగళూరు : వందేమాతర సంబరాల్లో పాల్గొన్న భాజపా రాష్ట్రాధ్యక్షుడు విజయేంద్ర తదితరులు

నిరాధార ఆరోపణలకు విడాకులు ఎలా?

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : కాన్పు కోసం భార్య పుట్టింటికి వెళ్లడం, అక్కడ ఆమె ఒక బిడ్డకు జన్మనిచ్చిన విషయం కూడా తనకు ఇటీవలి వరకు తెలియదని, అందుకే విడాకులు ఇవ్వాలని కోరుతూ వచ్చిన అర్జీని ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. అర్జీదారుడు రాజాజీనగర నివాసి. తన భార్య వేధిస్తోందని, చెప్పకుండా పుట్టింటికి వెళ్లి, బిడ్డకు జన్మనిచ్చిందని అర్జీలో ఆరోపించాడు. ఆధార రహిత ఆరోపణలు చేస్తే విడాకులు మంజూరు చేయడం సాధ్యం కాదని జస్టిస్ జయంత్ బెనర్జీ, జస్టిస్ ఉమేశ్ ఎం అడిగ అతని అర్జీని తోసిపుచ్చారు.

అయ్యో.. పాపం

ఆయన పేరు వెంకటేశ్‌గౌడ. వయస్సు.. 77 సంవత్సరాలు. కాస్త మతిమరుపు (అల్జీమర్స్). ఆ పరిస్థితిలోనే ఆయన ఈనెల 4న చిక్కమగళూరు జిల్లా కొప్ప తాలూకా గుబ్బుగడ్డె శివార్లలోని తన పొలానికి వెళ్లారు. అక్కడి నుంచి మరపుతో సమీపంలోని అడవిలోకి ప్రవేశించారు. పడమటి కనుమల కొండల్లో ఆయన దారితప్పారు. కర్ణాటక పోలీసుల శ్వానదళం (శునకాల బృందం) సాయంతో రంగంలోకి దిగిన అధికారులు పొటానికి ఐదు కిలోమీటర్ల దూరంలోని ఓ కీకారణ్యంలో ఆయనను శుక్రవారం గుర్తించి.. సపర్యలు చేస్తున్న దృశ్యం **(న్యూస్‌టుడే, చిక్కమగళూరు)**

13 నుంచి 'కృషి మేళా'

బెంగళూరు (యలహంక): బెంగళూరు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 13 నుంచి 16 వరకు జీకేవీకే ఆవరణలో 'సమృద్ధి కృషి- వికాసిత భారత్' అనే నినాదంతో కృషిమేళా- 2025 నిర్వహించనున్నట్లు ఉపకులపతి డాక్టర్ ఎస్.వి.సురేష్ వెల్లడించారు. ఆయన శుక్రవారం ఇక్కడ విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. చిరుధాన్యాలు, సేంద్రియ పంటలపై ప్రదర్శనలు ఉంటాయన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు ప్రతిని కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

రేడియో స్తంభం.. పర్యాటక దర్పం



రేడియో టవర్

బెంగళూరు (యలహంక) న్యూస్‌టుడే : ఉడుపి ప్రజలందరికీ ఉదయం నుంచి రాత్రి పొద్దు పోయే వరకు కన్నడ, ఆంగ్లంలో వార్తలు వినిపించే అరుదైన 'రేడియో టవర్' మూతపడినా.. పర్యాటకానికి తీపిగుర్తుగా నిలిచింది! స్వాతంత్ర్యానికి పూర్వం 1938లో ఉడుపి అజ్జరకాడిన భుజంగ ఉద్యానవనంలో మూడు అంతస్తుల రేడియో స్తంభ భవనాన్ని అప్పటి మద్రాసు రాష్ట్ర మంత్రి పి.సుబ్బరాయన్ ప్రారంభించారు. దిల్లీ, బెంగళూరు నుంచి ప్రసారమవుతున్న వార్తలు, కన్నడ పాటలు ఇక్కడి నుంచి ప్రజలకు వినిపించేందుకు ఈ స్తంభం ఉపకరించేది. వార్తలు, పాటల ఆధారంగా ఉడుపి ప్రజలు సమయాన్ని అంచనావేసేవారు. డాక్టర్ యు.నారాయణరావు తన తండ్రి భుజంగరావు పేరుతో ఈ కట్టడాన్ని నిర్మించారు. అప్పట్లో రేడియో కొనుగోలు చేయాలంటే ప్రభుత్వం నుంచి లైసెన్స్ పొందాలి. అందరూ రేడియో కొనుగోలు చేయడం సాధ్యం కాక ఉదయం, సాయంత్రం పూట పెద్దలు టవర్ వద్ద కూర్చొని కబుర్లు చెప్పుకొంటు వార్తలు వినేవారు. స్థానిక పురపాలక సంస్థ దీని నిర్వహణ బాధ్యతలు చూసేది. రేడియోతో పాటు ప్రమాదాలు, తుపాను సమాచారానికి అనువుగా సైరన్ మోగేది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలోనూ ఇక్కడ సైరన్ మోగించారు. 1990 వరకు రేడియో టవర్ పని చేసింది. టీవీలు రావడంతో టవర్ మూతపడింది. స్వాతంత్ర్య పోరాట సమయంలో మహాత్మాగాంధీ ఉడుపికి వచ్చి ఇక్కడే నిలబడి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారని స్థానికులు గతాన్ని గుర్తు చేసుకుంటుంటారు. ప్రస్తుతం ఈ రేడియో టవర్ పర్యాటక కేంద్రంగా మారడంతో నిత్యం వందలాది మంది సందర్శిస్తున్నారు.

9న నృపతుంగ వేడుకలు

రాయచూరు, న్యూస్‌టుడే: కన్నడ రాజ్యోత్సవాల సందర్భంగా వివిధ రంగాల్లో సాధకులకు ఈ నెల 9న కన్నడ భవన్‌లో నృపతుంగ పురస్కారాలను ప్రదానం చేస్తామని హోసమని ప్రకాశన సంస్థ అధ్యక్షుడు బషీర్ అహ్మద్ వెల్లడించారు. ఆయన శుక్రవారం పత్రికా భవన్‌లో విలేకర్ల గోష్ఠిలో మాట్లాడారు. అణ్ణప్ప మేటి గౌడ, మహబూబ్ పాషా, రఘునాథరెడ్డి (పత్రికా రంగం), విక్రమరాజా, వేణు, సోనమ్మ (కళా రంగం), ఎం.ఆర్.భేరి (సమాజ సేవ), హెచ్.పద్మా (సీఐటీయూ)ను ప్రశస్తులకు ఎంపిక చేశామని వివరించారు. కన్నడ అభిమానులు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో కార్యదర్శి శిఫా, ఉపాధ్యక్షురాలు పర్వీన్ బేగం, రఫిక్, శివమ్మ, మహేంద్రసింగ్ పాల్గొన్నారు.

వరి కోతలు షురూ.. ప్రవాహం తగ్గించరూ..

ముఖ్య ఇంజినీర్‌కు వినతిపత్రం అందిస్తున్న తుంగభద్ర రైతు సంఘం అధ్యక్షుడు దరూరు పురుషోత్తమ గౌడ తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: తుంగభద్ర జలాశయం ఆయకట్టు కింద వరి కోతలు ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ అనంతపురం, కర్నూలు జిల్లాలో మంచి వర్షాలు కురిశాయి.. కాలువలకు విడుదల చేస్తున్న నీటి పరిమాణాన్ని తగ్గించాలని తుంగభద్ర రైతు సంఘం అధ్యక్షుడు దరూరు పురుషోత్తమ గౌడ నేతృత్వంలో రైతులు నీటిపారుదల శాఖ ముఖ్య ఇంజినీర్‌కు వినతిపత్రం అందజేశారు. హెచ్చెల్సీ, ఎల్లెల్సీ, ఎల్.బి.ఎం.సి. కాలువల కింద సాగు చేసిన వరి కోతలు ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం, కర్నూలు జిల్లాల్లో మంచి వర్షాలు పడటంతో నీటి వాడకం తగ్గుముఖం పట్టింది. కాలువకు పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేస్తే వాగులు, పొలాల్లోకి వృథాగా వదులుతారని పేర్కొన్నారు. నీటి పరిమాణాన్ని తగ్గించి, తుంగభద్ర జలాశయంలో నిల్వ చేసుకుని రెండో పంట రబీకి విడుదల చేస్తే రైతులకు అనుకూలంగా ఉంటుందని కోరారు.

బళ్లారిలో డిజిటల్ అరెస్టు..
రూ.27లక్షలు మోసపోయిన వృద్ధుడు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి జిల్లాలో మరో డిజిటల్ అరెస్టు జరిగింది. ఓ వృద్ధుడిని బెదిరించి రూ.27 లక్షలు వంచకులు టోకరా వేశారు. బళ్లారి సైబర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అక్టోబరు 31న ఉదయం గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వాట్సాప్‌లో ఫిర్యాదుదారునికి ఫోన్ చేసి, తాము టెలికాం, పోలీస్, సీబీఐ అధికారులమని చెప్పారు. భయపడిన వృద్ధుడు వారు చెప్పినట్లు చేయడానికి అంగీకరించాడు. 'మీ ఆధార్ కార్డ్, మీ పేరుతో ఉన్న బ్యాంకు ఖాతా పుస్తకం ఇతర వివరాలు చెప్పండి. సుమారు రూ.2 కోట్ల వరకు మీరు మోసం చేసినట్లు ఫిర్యాదు అందింది. మహిళల అశ్లీల చిత్రాలు, సందేశాలు పంపారు. మీపై సీబీఐ కేసు నమోదు చేసింది. దర్యాప్తు పూర్తయ్యే వరకు మీ బ్యాంకు ఖాతాలోని 90 శాతం నగదును మాకు బదిలీ చేయాలి. లేకపోతే మిమ్మల్ని అరెస్టు చేస్తామంటూ' బెదిరించారు. దీంతో భయపడిన వృద్ధి మోసగాళ్లు పేర్కొన్న ఖాతాలోకి క్రమంగా రూ.27 లక్షలను జమ చేశాడు. గమనించిన అతని కుమారుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న సైబర్ పోలీసులు విచారణ ప్రారంభించారు. జులై 18న బళ్లారి నగరానికి చెందిన ఒక విశ్రాంత ఐటీ అధికారికి డిజిటల్ అరెస్టు పేరుతో రూ.1.37 కోట్లు మోసం చేశారు. జులై 5న జరిగిన మరో డిజిటల్ అరెస్టు కేసులో ఓ వ్యక్తిని రూ.88లక్షలు మోసం చేశారు. ఇలా తరచూ డిజిటల్ అరెస్టు పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారు. మోసం చేసిన వారు గుజరాత్ రాష్ట్రంలో ఉన్నట్లు గుర్తించి సైబర్ విభాగం, పోలీసులు అక్కడి పోలీసుల సహకారంతో విచారణ చేసినా అప్పటికే మోసగాళ్లు గ్రామం నుంచి వెళ్లిపోవడంతో బళ్లారి పోలీసులు వెనుదిరిగి వచ్చారు.

హులిగమ్మ ఆలయంలో మమతల ఊయల

హులిగమ్మ ఆలయంలో మమతల ఊయల ప్రారంభిస్తున్న ఆలయం ఈవో ప్రకాశ్‌రావ్

గంగావతి, న్యూస్‌టుడే: హులిగమ్మ ఆలయంలో మమతల ఊయలను కార్యనిర్వహణాధికారి ప్రకాశ్‌రావ్ గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అక్కడికి నవజాత శిశువులు, చిన్నపిల్లల కోసం దీన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎక్కడపడితే అక్కడ పారేయక ఈ మమతల ఊయలలో వేయాలన్నారు. ఈ చిన్నారులకు ఆశ్రయం కల్పించి దత్తత తీసుకునే వారికి చట్టప్రకారం అప్పగిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ శారదమ్మ, జిల్లా చిన్నపిల్లల సంరక్షణాధికారి ప్రశాంత్‌రెడ్డి, సామాజిక కార్యకర్త ప్రతిభా పాల్గొన్నారు.

చంద్రకాంత బిజ్జరగికి కనకశ్రీ పురస్కారం

చంద్రకాంత బిజ్జరగి

కారటగి, న్యూస్‌టుడే: కన్నడ, సాంస్కృతిక శాఖ ఏటా ఇచ్చే ప్రతిష్ఠాత్మక కనకశ్రీ పురస్కారానికి ఈసారి విజయపుర సీనియర్ సాహితీవేత్త, సంశోధకుడు చంద్రకాంత బిజ్జరగి ఎంపికయ్యారని రాష్ట్ర వెనుకబడిన వర్గాల సంక్షేమ, కన్నడ సాంస్కృతిక శాఖ మంత్రి శివరాజ్ తంగడగి తెలిపారు. ఓ వార్త పత్రిక సంపాదకుడిగా ఉన్న చంద్రకాంత హాలుమత సనాతన ధర్మ, కురుబర కులపుత్ర చంద్రగుప్త మౌర్య, దార్శనిక కవి కనకదాస వంటి అనేక పుస్తకాలు రచించారు. డాక్టర్ కె.మరుళ సిద్ధప్ప అధ్యక్షతన ఎంపిక సమితి చంద్రకాంత బిజ్జరగిని కనకశ్రీ పురస్కారానికి ఎంపిక చేసింది. బెంగళూరు రవీంద్ర కళా క్షేత్రంలో శనివారం జరగనున్న కనకదాస జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చంద్రకాంతకు పురస్కారాన్ని ప్రదానం చేస్తారని తెలిపారు.

ఐక్యతను చాటుతున్న బీడీసీసీఐ అధ్యక్షుడు అవ్వారు మంజనాథ్, ఉపాధ్యక్షుడు దొడ్డనగౌడ, పూర్వ అధ్యక్షుడు యశవంత్‌రాజ నాగిరెడ్డి, గౌరవ కార్యదర్శి సురేష్ బాబు తదితరులు

బాధ్యతలు స్వీకకరించిన మంజునాథ్

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి వాణిజ్య, పరిశ్రమ మండలి (బీడీసీసీఐ) నూతన అధ్యక్షుడు అవ్వారు మంజనాథ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పూర్వ అధ్యక్షుడు యశవంతరాజ్ నాగిరెడ్డి నూతన అధ్యక్షుడికి బాధ్యతలు అప్పగించారు. బీడీసీసీఐ రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు పొందింది. మండలి అభివృద్ధికి శ్రమిస్తానని ఆయన పేర్కొన్నారు. సభ్యుల సహకారంతో మండలి అభివృద్ధికి పాటుపడతానన్నారు. అనంతరం మాజీ మంత్రి బి.శ్రీరాములు, మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి, బీడీసీసీఐ మాజీ అధ్యక్షుడు చెన్నప్ప, డా.డి.ఎల్.రమేష్‌గోపాల్, సి.శ్రీనివాసరావ్, లిడ్కర్ మండలి రాష్ట్ర అధ్యక్షుడు ముండరగి నాగరాజ్, బుడా మాజీ అధ్యక్షుడు మారుతి ప్రసాద్, తదితరులు అభినందించారు. గౌరవ కార్యదర్శిగా కె.సి.సురేష్‌బాబు, ఉపాధ్యక్షులుగా ఎస్.దొడ్డనగౌడ, గిరిధర్ సొంత, పాలన్న, సంయుక్త కార్యదర్శిగా డా.మర్చేడు మల్లికార్జునగౌడ, రామచంద్ర, కోశాధికారి నాగళ్లి రమేష్‌లు కూడా బాధ్యతలు చేపట్టారు.

సీఎం సభకు చురుగ్గా ఏర్పాట్లు

చెరువులు నింపే పథకం ప్రారంభోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్, డీసీ కవితా మన్నికేరి

హొసపేటె, న్యూస్‌టుడే: కూడ్లిగి తాలూకాలో 74 చెరువులు నింపే పథకం ప్రారంభోత్సవానికి ఈనెల 9న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వస్తున్నారని కూడ్లిగి ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.టి.శ్రీనివాస్, డీసీ కవితా మన్నికేరి తెలిపారు. శుక్రవారం కూడ్లిగిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 2021లో ప్రభుత్వం ఈ పథకం కోసం రూ.740 కోట్లను విడుదల చేసిందన్నారు. కూడ్లిగి తాలూకా సరిహద్దులోని హడగలి తాలూకా రాజవాళ వద్ద పారే తుంగభద్ర నది నుంచి ఎత్తిపోతల ద్వారా చెరువులకు నీటిని నింపే ఈ పథకం రెండు దశల్లో పూర్తి చేశామన్నారు. విజయనగర జిల్లాలో తక్కువ వర్షం కురిసే తాలూకాగా కూడ్లిగి వాసికెక్కింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చెరువులను నింపే పథకానికి ఆమోదముద్ర వేసిందని వివరించారు. చెరువులు నింపితే తాలూకాలో భూగర్భ జలాలు పెరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఉదయం 11 గంటలకు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. జడ్పీ సీఈవో మహ్మదలి అక్రమ్ షా, అదనపు డీసీ బాలకృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

పాల సమాఖ్య సంచాలకుడిగా మంజునాథ్

దావణగెరె, న్యూస్‌టుడే : దావణగెరె, చిత్రదుర్గ పాల సమాఖ్యల నుంచి కర్ణాటక పాల సమాఖ్యకు సంచాలకుడి (డైరెక్టర్)గా డాక్టర్ ఎంఆర్ మంజునాథగౌడ ఎంపికయ్యారు. సహకార రంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న ఆయన మల్నాడు అభివృద్ధి మండలి అధ్యక్షునిగా, శివమొగ్గ డీసీసీ బ్యాంకు అధ్యక్షునిగా, అపెక్స్ బ్యాంకు డైరెక్టరుగా విస్తృత సేవలు అందించారు. దావణగెరె, చిత్రదుర్గ పాల సమాఖ్య ల్లోనూ కీలకంగా వ్యవహరించారు.

జమీర్‌పై చర్యలకు ఒత్తిడి

బెంగళూరు (జయనగర): చిక్కబళ్లాపుర, కోలారు జిల్లాల్లో రైతుల నుంచి మొక్కజొన్న కొనుగోలు చేసి, నగదు ఇవ్వని కొందరు వ్యాపారులకు అండగా ఉన్న గృహ నిర్మాణ శాఖ మంత్రి జమీర్ అహ్మద్‌ఖాన్‌పై చర్యలు తీసుకోవాలని జనతాదళ్ డిమాండ్ చేసింది. దళ్ న్యాయ విభాగం ప్రధాన కార్యదర్శి ఎస్‌పీ ప్రదీప్ కుమార్ థావర్‌చంద్ గహ్లోత్‌కు లేఖ రాసి ఫిర్యాదు చేశారు. తెలంగాణలో ఉంటున్న తమ బంధువు అక్బర్ మొక్కజొన్న కొనుగోలు చేసుకున్న అనంతరం నగదు ఇవ్వకుండా రైతులను వేధిస్తున్నారని లేఖలో వివరించారు.

గుంతలతో కారుకు కష్టాలు

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : ఉద్యాననగరిలోని రహదారులపై గుంతలు తన రూ.23 వేల నగదును మింగేశాయని ఒక టెకీ సామాజిక మాధ్యమం రెడ్డిట్‌లో వ్యంగ్యంగా పోస్టు పెట్టారు. కారును సర్వీసు చేయించి రహదారిపైకి తీసుకువచ్చిన వారంలోనే గుంతలతో అది మళ్లీ మరమ్మతుకు వచ్చిందని ఆక్రోశించాడు. కారు సస్పెన్షన్ పాడు కావడంతో దాన్ని మార్పించేందుకు రూ.23 ఖర్చు చేశానని, లోతైన గుంతలో పడడంతో ఎగ్జాస్ట్ పైపు పగిలిపోవడంతో మరో రూ.5 వేలు ఖర్చు చేయవలసి వచ్చిందన్నారు. ఎన్నిసార్లు మరమ్మతు చేసినా తాను ఉంటున్న వలయ వర్తుల రహదారిలో గుంతలతో పలు సమస్యలు ఎదుర్కొనవలసి వస్తోందని ఆక్రోశిస్తూ పోస్టు పెట్టారు.

కాంతార శైలిలో దాడి

చిక్కమగళూరు: కొప్ప తాలూకా చిక్కన గుండి గ్రామంలో సురేశ్, అతని సోదరుని మధ్య భూవివాదం తీవ్రమైంది. పొలం సర్వే చేసి నివేదిక ఇవ్వాలని రెవెన్యూ అధికారులకు జేఎంఎఫ్‌సీ న్యాయస్థానం ఆదేశించింది. సర్వే చేసేందుకు వచ్చిన అధికారులను భయపెట్టేలా దైవ నర్తకుని వేషధారణలో చేతిలో నిప్పు పట్టుకుని వచ్చిన సురేశ్ తన తమ్ముని భార్య రమ్యపై దాడి చేసి పరారయ్యాడు. రెవెన్యూ శాఖ అధికారుల ఫిర్యాదుతో పరారీలో ఉన్న నిందితుని కోసం కొప్ప గ్రామీణ ఠాణా పోలీసులు గాలింపు తీవ్రం చేశారు.

డీకే తీరు సరికాదు: అశోక్

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : నవంబరులో తాను ముఖ్యమంత్రిని అవుతానన్న ధీమాతో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఉన్నారని విపక్ష నేత ఆర్.అశోక్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌లోనూ అధికార మార్పిడికి సంబంధించి జోరుగా చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ విషయంపై తనపై శివకుమార్ చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పుబట్టారు. సొరంగ మార్గం పనులు ప్రారంభించేందుకు గుత్తేదారులు ముందుకు రాకపోవడంతో ఆయనకు అసహనం ఎక్కువయ్యిందని ఎద్దేవా చేశారు. ఒక వేళ టెండర్లు ఖరారైనా, సొరంగం తవ్వేందుకు కావలసిన యంత్రాలు రావడానికి మరో రెండేళ్ల సమయం పడుతుందని గుర్తు చేశారు. అప్పటి వరకు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందన్న నమ్మకం లేదన్నారు. మంత్రివర్గ విస్తరణ అనంతరం ముఖ్యమంత్రి పీఠాన్ని సిద్ధరామయ్య విడిచి పెడతారన్న నమ్మకం చాలా మందికి లేదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఐసీయూలో ఉందని మరో రెండు వారాల్లో పరిస్థితి ఏమిటో అందరికీ తెలిసిపోతుందని వ్యాఖ్యానించారు.

సుభద్ర సంరక్షణ ఎలా?

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : ఆడ ఏనుగు సుభద్ర సంరక్షణ, యాజమాన్య హక్కులకు సంబంధించిన ఆక్షేపణలు దాఖలు చేసేందుకు ఉడుపి మఠానికి ఉన్నత న్యాయస్థానం చివరి అవకాశాన్ని ఇచ్చింది. దావణగెరె జిల్లా హొన్నాళిలోని చెన్నబసప్ప స్వామి హిరేకల్మఠ సంస్థానం వద్ద ఉన్న సుభద్రను శ్రీకృష్ణ మఠానికి అప్పగించాలని అటవీశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఆదేశాలను సంస్థానం ప్రతినిధులు ప్రశ్నించారు. సెప్టెంబరు పదిన ఏనుగును అదుపులోనికి తీసుకుని దాన్ని శిబిరానికి తరలించారు. సుభద్రను 26 ఏళ్లుగా బాధ్యతలు చూస్తూ వచ్చామని సంస్థానం ప్రతినిధులు వాదించారు. దీనిపై ఆక్షేపణలు దాఖలు చేసేందుకు అవకాశం కల్పించిన జస్టిస్ సూరజ్ గోవిందరాజ్ తదుపరి విచారణను డిసెంబరు 2కు వాయిదా వేశారు.

భార్య పీక కోసిన భర్త

- ఆపై పీక కోసుకుని ఆత్మహత్య
- జీజీహెచ్‌లో చికిత్సపొందుతున్న భార్య

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: భార్యపై అనుమానంతో పీక కోసిన భర్త, ఆపై తాను పీక కోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్యకు తీవ్రగాయాలవ్వడంతో ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన కాకినాడ జిల్లా కాకినాడ గ్రామీణం డ్రైవర్స్ కాలనీలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కర్ణాటక రాష్ట్రం, సింధనూరుకి చెందిన చీపురమిల్లి రాజేష్(36), కాకినాడ గ్రామీణం డ్రైవర్స్ కాలనీకి చెందిన దేవితో 2011లో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. రాజేష్ కర్ణాటకలో క్షురక వృత్తి చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. దీపావళికి భార్య పిల్లలతో కలిసి అత్తగారి ఇంటికి వచ్చాడు. అక్కడి నుంచి ఈనెల 4న ఉదయం కాజులూరు మండలం శీలలోని బంధువుల ఇంటికి వెళ్లాడు. అదేరోజు సాయంత్రం భార్య, సోదరి, ఇతరులతో కలిసి స్థానిక వివేకానంద పార్కుకు వెళ్లింది. అక్కడ ఆమెకు సొంత మేనమామ కుమారుడు కనిపించడంతో అతనితో మాట్లాడింది. అది చూసిన ఓ బంధువు, రాజేష్‌కి చెప్పాడు. రాజేష్‌కి గత కొంత కాలంగా భార్యపై అనుమానం ఉంది. ఈ క్రమంలో వేరే వ్యక్తితో భార్య మాట్లాడిందని తెలిసి శుక్రవారం సాయంత్రం డ్రైవర్స్ కాలనీలో భార్య వద్దకు వచ్చి గొడవ పడి, పదునైన ఆయుధంతో ఆమె పీక కోశాడు. అనంతరం తాళ్లరేవు మండలం, పటవల పొలాల్లోకి వెళ్లి పీక కోసుకుని మృతి చెందాడు. అతని మృతదేహాన్ని జీజీహెచ్‌కు తరలించారు. దీనిపై ఇంద్రపాలెం పోలీసులు, కోరింగ పోలీసులు కేసు నమోదు చేశారు.

రైతులకు మేలు చేకూరాలి..

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : చెరకు సాగు రైతులకు మేలు జరగాలని మంత్రి, చక్కెర పరిశ్రమల యజమాని సతీశ్ జార్ఖిహొళి పేర్కొన్నారు. అదే సమయంలో పారిశ్రామికవేత్తలకు నష్టం రాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని సూచించారు. బెళగావి, బాగలకోటె, విజయపుర జిల్లాల్లో చక్కెర పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయని గుర్తు చేశారు. ఆందోళన తీవ్రం కాకుండా, సమస్యను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టిందన్నారు. భాజపా నాయకులు వీధి నాటకాలు వేయడంలో ఆరితేరారని ఎద్దేవా చేశారు. చక్కెర ధరను పెంచడం, తగ్గించడం కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయమని, దానికి అనుగుణంగానే ధరను నిర్ణయిస్తారని వివరించారు.

విశ్వవిఖ్యాత.. అంతర్జాతీయ విమానాశ్రయం

విమానాశ్రయ ముంగిట ప్రతిపాదిత మెట్రోస్టేషన్ విన్యాసం

విమానాశ్రయం వరకు.. మెట్రో మహా వంతెన!

బెంగళూరు (యశ్వంతపుర) న్యూస్‌టుడే : బెంగళూరు కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం ముంగిట నిర్మిస్తున్న మెట్రో ప్రయాణప్రాంగణం (ఏసీఎంఎస్) పనులు నిర్మాణ రంగానికే మకుటాయమానంగా మారనున్నాయి. ప్రాంగణ నమూనాను ఇప్పటికే కేంద్ర రైల్వే శాఖ ఆమోదించినట్లు బీఎంఆర్‌సీఎల్ అధికారులు తెలిపారు. అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్-2 వాకిట అంతర్జాతీయ స్థాయి నాణ్యతతో దీని నిర్మాణం చేపట్టారు. 2027లో ఇక్కడి రైలు సంచారం ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఉపరితల వంతెన నిర్మాణ పనులు 70 శాతం పూర్తి చేశారు. విమానాశ్రయం వద్ద రెండు టెర్మినల్లలో విమానాలు దిగే ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా 14 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో అన్ని వసతులతో నిర్మాణం చేపట్టారు. హెబ్బాళ- విమానాశ్రయం మధ్య 27 కిలోమీటర్ల పొడవైన ఉపరితల వంతెన అద్భుత విన్యాసమే. ఈ పరిధిలో మధ్యలో ఎనిమిది ప్రయాణ ప్రాంగణాలున్నాయి. పర్యావరణహిత వెదురుతో నిర్మించిన టెర్మినల్-2ను యునెస్కో గుర్తించగా.. దానికి మించిన సొబగులతో 'మెట్రో' పనులు చేపడుతున్నారు. సిల్క్‌బోర్డు కూడలి నుంచి బెళ్లందూరు, మారతహళ్లి, కృష్ణరాజపురం, నాగవార, హెబ్బాళ్, జక్కూరు, యలహంక, వెంకటాల, బాగలూరు క్రాస్ మీదగా విమానాశ్రయం వరకు బ్లూలైన్ మెట్రో మార్గాన్ని నిర్మిస్తున్నారు. విమానాశ్రయం ముంగిట మెట్రో దిగే ప్రయాణికులు మాల్, వివిధ కార్యాలయాలు, దుకాణాలు, హోటళ్ల సేవలు పొందవచ్చు. నగరంలోని అనేకానేక స్టేషన్లకు భిన్నంగా ఇక్కడ పనులు పూర్తి చేస్తున్నామని బీఎంఆర్‌సీఎల్ అధికారులు తెలిపారు.

నాగవార వద్ద సాగుతున్న పనులు

కుమార.. ఆలయాల విహారం

నంజుండేశ్వర ఆలయంలో కుమారకు తులాభారం

చాముండేశ్వరి ఆలయంలో కుమార దంపతుల పూజలు

బెంగళూరు (ఆడుగోడి), న్యూస్‌టుడే : మైసూరు, చామరాజనగర జిల్లాల్లో కేంద్ర మంత్రి కుమారస్వామి, ఆయన భార్య అనిత కుమారస్వామి శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. నంజనగూడు నంజుండేశ్వర ఆలయంలో బెల్లంతో తులాభారం వేయించుకుని మొక్కు తీర్చుకున్నారు. ఈసందర్భంగా మాజీ మంత్రి సా.రా.మహేష్ తదితరులు ఆయనకు సహకరించారు. ఉదయమే చాముండేశ్వరి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మైసూరు జిల్లా పంచాయతీ సమావేశ మందిరంలో దిశా సమితి సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ప్రగతిపై ఆరా తీశారు.

అదరహో.. అందాల ధామం

వర్షం కురుస్తున్న వేళ.. సెలయేళ్లు దాటి వెళ్లాలి



నడకదారిలో విశ్రాంతి తీసుకునేందుకు మండపం

ఆహ్వానం పలుకుతున్న కుమారపర్వతం దట్టమైన అడవులు, శిఖరాలను ముద్దాడే మేఘాలు, పాలధారల్ని మరిపించే జలపాతాలు, జలజల పారే సెలయేళ్లు, మాయా లోకాన్ని తలపించే లోయలు, వీక్షించే పర్యటకులకు, అధిరోహించే సాహసికులకు స్వర్గధామంలా మురిపిస్తోంది.. ఈ పర్వతం. అదే పశ్చిమ కనుమల్లో భాగమైన కుమార పర్వతం. చూడ్డానికి రెండు కళ్లు చాలవన్నట్లు మైమరిపిస్తుంది. సాహసికులను రా రమ్మని ఆహ్వానిస్తోంది.

చిక్కమగళూరు, న్యూస్‌టుడే: పశ్చిమ కనుమల్లో రెండో అతి పెద్ద శిఖరంగా, కర్ణాటకలో నాలుగో ఎత్తైన శిఖరంగా కుమార పర్వతానికి గుర్తింపు ఉంది. పుష్పగిరి వన్యప్రాణుల కేంద్రం, గడ్డి మైదానాలు, జలపాతాలు, శేష పర్వతం, పుష్పగిరి శిఖరం తదితర ప్రాంతాల్లో ప్రకృతితో మమేకమయ్యేందుకు పెద్ద సంఖ్యలో సందర్శకులు వస్తుంటారు. కుక్కె సుబ్రహ్మణ్య వైపు నుంచి వస్తే మొదట భీముని బండ, అటవీ శాఖ చెక్‌పోస్టు, రాతి మండపం, శేష పర్వతం, అనంతరం పుష్పగిరి శిఖరం వస్తాయి. కొడగు జిల్లా సోమవార పేట నుంచి వస్తే శాంత మల్లికార్జున దేవాలయం, బీదళ్లి చెక్‌పోస్టులను దాటుకుని శిఖరాన్ని అధిగమించవచ్చు.

★ సాహస పర్యాటకం ఉత్సాహంగా సాగించడానికి యువకులు మునిగాళ్లపై నిలుచుంటారు. సముద్ర మట్టానికి 1712 మీటర్ల (5600 అడుగుల) ఎత్తులో కుమారపర్వతంపై పుష్పగిరి శిఖరం చేరుకోవచ్చు. కుక్కె వైపు నుంచి శిఖరానికి చేరుకునేందుకు సుమారు 12 కి.మీ దూరం.. కొడగు జిల్లా సోమవారపేట నుంచి ఇది 35 కి.మీ. దూరంలో ఉంటుంది.

★ బీదళ్లి చెక్‌పోస్టు నుంచి పర్వత శిఖరానికి చేరుకునేందుకు ఏడు కి.మీ. ఏటవాలుగా నడవడం కష్టం కావడంతో తక్కువ మంది ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకుంటారు. పర్వతారోహకులు, ట్రెక్కింగ్ ప్రియులు రెండు రోజులు ఈ మార్గంలో ప్రయాణించేలా ప్రణాళిక రూపొందించుకోక తప్పదు. అదే సమయంలో.. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని కొండల్లో విశ్రమించేందుకు (క్యాంపింగ్)కు అవకాశం ఇవ్వకపోవడంతో ఒక రోజులోనే పర్యటన పూర్తి చేయవలసి ఉంటుంది.

★ పర్యటనకు వెళ్లాలంటే అటవీశాఖ నిర్వహించే 'అరణ్య విహార' పోర్టల్‌లో పేరు తప్పకుండా నమోదు చేసుకోవాలి.

★ ఒక రోజుకు గరిష్ఠంగా 300 మందికి మాత్రమే అనుమతి ఇస్తారు. బీడహళ్లి నుంచి కుక్కె వరకు ఉన్న మార్గంలో 18 కి.మీ. ట్రెక్కింగ్‌కు రోజుకు 30 మందిని మాత్రమే అనుమతిస్తున్నారు.

★ కుక్కె నుంచి పర్వత పాదాల వరకు వెళ్లేందుకు ఆటోలు, జీపులు పెద్ద సంఖ్యలో అందుబాటులో ఉంటాయి. సొంత వాహనం ఉంటే, దిగువ పార్కింగ్‌కు అవకాశం ఉంది.



కుమార పర్వతంపై నుంచి కనిపించే చిన్న లోయ



కుమారపర్వతం దిశగా పయనం.. తిరిగి కొండ దిగడానికి రూపొందించిన మార్గ పటం

వారి ఆస్తుల వివరాలు ఏవీ?

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : ప్రతి ఏటా ఆస్తుల వివరాలు దాఖలు చేయవలసిన చట్టసభ ప్రతినిధుల్లో పలువురు ఇప్పటికీ లోకాయుక్తకు వివరాలు అందించలేదు. వివరాలు ఇవ్వాల్సిన వారిలో ఐదుగురు మంత్రులు, 66 మంది ఎమ్మెల్యేలు, 28 మంది ఎమ్మెల్సీలు ఇందులో ఉన్నారు. మంత్రులు కేహెచ్ మునియప్ప, దినేశ్ గుండూరావు, జమీర్ అహ్మద్ ఖాన్, యూబీ వెంకటేశ్, రహీం ఖాన్ తమ ఆస్తుల వివరాలను దాఖలు చేయలేదు. ఎమ్మెల్యేలలో కేఎన్ రాజణ్ణ, లక్ష్మణ సవది, ఖనీజా ఫాతిమా, గాలి జనార్దనరెడ్డి, వినయ్ కులకర్ణి, బీకే సంగమేశ్వర్, నయనా మోటమ్మ, బి సురేశ్‌గౌడ, కె గోపాలయ్య, సీపీయోగ్వేర్, హెచ్‌డీ రేవణ్ణ, సి పుట్టరంగశెట్టి తదితరులు ఉన్నారు.

నాజూకు మీటర్లపై తీర్పు రిజర్వు

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : నాజూకు విద్యుత్తు మీటర్లు ఏర్పాటు చేసేందుకు పిలిచిన టెండర్లలో అక్రమాలు జరిగాయని వచ్చిన ఆరోపణలపై ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను ప్రశ్నిస్తూ ఇంధన శాఖ మంత్రి కేజే జార్జి వేసుకున్న అర్జీపై ఉన్నత న్యాయస్థానం విచారణను పూర్తి చేసింది. అక్రమాలు జరిగాయని వచ్చిన ఆరోపణలపై మంత్రితో పాటు బెస్కాం మేనేజింగ్ డైరెక్టర్ మహంతేశ్ బీళగిలను విచారించి నివేదిక ఇవ్వాలని లోకాయుక్త పోలీసులను ఇప్పటికే న్యాయస్థానం ఆదేశించింది. విచారణను నిలిపి వేసి, తమపై నమోదైన కేసును కొట్టి వేయాలని జార్జి వేసుకున్న అర్జీపై జస్టిస్ ఎంఐ అరుణ్ విచారణ పూర్తి చేసి, తీర్పు రిజర్వు చేశారు.

(c) eenadu

బళ్ళారి

• బళ్ళారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

రేపు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర జెస్కాం ఉప విభాగం-1 వ్యాప్తిలోకి వచ్చే 220/11కె.వి అల్లీపురం విద్యుత్తు సరఫరా కేంద్రంలో మరమ్మతులు జరుగుతుండటంతో ఈ నెల 9న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఎదురవుతుందని జెస్కాం అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. రైల్వే మొదటి గేటు, కొరిచె వీధి, ఉర్దూ శిక్షణ పాఠశాల, కడపగెరె, వడ్డె నాగప్ప కాలనీ, వినాయక నగర, ఐశ్వర్య కాలనీ, ఐటీఐ కళాశాల, రేడియోపార్క్, కౌల్‌బజార్ ప్రధాన రహదారి, తదితర చుట్టుపక్కల కాలనీల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని వివరించారు. వినియోగదారులు అంతరాయానికి సహకరించాలని అధికారులు కోరారు.

'అభివృద్ధి పనుల్లో జాప్యాన్ని సహించం'

అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న మంత్రి బోసురాజు, ఎమ్మెల్యే హంపయ్యనాయక్

మాన్వి, న్యూస్‌టుడే: అభివృద్ధి పనుల్లో జాప్యాన్ని, నిర్లక్ష్యాన్ని సహించేది లేదని రాష్ట్ర చిన్ననీటి శాస్త్ర, సాంకేతిక శాఖల మంత్రి ఎన్.ఎస్.బోసురాజు హెచ్చరించారు. తాలూకాలోని బాగలవాడ, కరేగుడ్డ, నడిగడ్డక్యాంపు, పార్వతమ్మ క్యాంపుల్లో ఆయన ఎమ్మెల్యే హంపయ్యనాయక్‌తో కలిసి వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజలు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కోట్లాది రూపాయలను వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని, పనులను సకాలంలో పూర్తి చేయాల్సిందేనని సూచించారు. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. పనుల్లో నాణ్యత తగ్గరాదని చెప్పారు. పార్వతమ్మ క్యాంపులో కార్మికులు తమకు నివాస స్థలాలను కేటాయించాలని వినతి పత్రం అందించారు. బాగలవాడలో సముదాయ భవనం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రహదారి, కరేగుడ్డలో హైమాస్ట్ దీపాలను ప్రారంభించారు. పార్వతమ్మక్యాంపు, నడిగడ్డ క్యాంపుల్లో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గఫూర్, పికార్డు బ్యాంకు అధ్యక్షుడు రాజాశ్యాం సుందర్‌నాయక్, కాంగ్రెస్ ప్రముఖులు శరణయ్యనాయక్, దేవేంద్రప్ప, క్యాంపు ప్రముఖులు మూలరాజు, మురళి, రాంబాబు, వెంకటరావు, శ్రీనివాస్, హరి, వీరరాజు, విజయకుమార్, సంగారావు పాల్గొన్నారు.

ఆరుగురు బాల కార్మికులకు విముక్తి

అధికారులతో సమావేశమైన తహసీల్దార్

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి జిల్లాలో వివిధ ప్రాంతాల్లో అధికారులు దాడి చేసి ఆరుగురు బాల కార్మికులను బాలల సంరక్షణ కేంద్రానికి తరలించారు. జిల్లా పాలనాధికారి కె.నాగేంద్ర ప్రసాద్ ఆదేశాల మేరకు వివిధశాఖాధికారులు తిరుమలేష్, శివశంకర్, మౌనేష్, బసవరాజ్, అవినాశ్, బసవరాజు, మల్లనగౌడ, చంద్రకళ, కిరణ్‌కుమార్, లక్ష్మీదేవి దాడులు చేశారు. సిరుగుప్ప, కంప్లి పట్టణంలోని వివిధ గ్యారేజీలు, మెకానిక్ దుకాణాలు, కట్టడ కార్మికులు పనిచేసే ప్రదేశాలు, బేకరీలపై దాడి చేసి పరిశీలించారు. వాటిలో బాలకార్మికులతో పనులు చేయిస్తున్నట్లు గుర్తించి ఆరుగురు బాలలను రక్షించి, బాలల సంరక్షణ కేంద్రానికి తరలించారు. పనిలో పెట్టుకున్న వారికి నోటీసులు జారీ చేసి బాలన్యాయ స్థానంలో హాజరు కావాలని ఆదేశాలు జారీ చేశారు.

విరిసిన ఐకమత్యం.. 'దారి'కొచ్చిన మాగాణి మార్గం

జేసీబీతో మార్గాన్ని బాగు చేసుకుంటున్న రైతులు

కంప్లి, న్యూస్‌టుడే: 'ఎవరో వస్తారు.. ఏదో చేస్తారని' ఎదురు చూడకుండా కంప్లి తాలూకా దేవసముద్ర అన్నదాతలు మాగాణి మార్గాన్ని బాగు చేసుకున్నారు. ఈ యేడు అధిక వర్షాలతో దేవసముద్ర - చిక్క జాయిగనూరు మాగాణి మార్గంలో పెద్ద గుంతలు ఏర్పడి పూర్తిగా దెబ్బతింది. ప్రస్తుతం వరి పంట చేతికి రావడంతో వడ్లను ఇళ్లకు తీసుకురావాలి. మార్గం పూర్తిగా దెబ్బతినడంతో ట్రాక్టర్లు, ఎడ్ల బళ్లు తదితర వాహనాల్లో ధాన్యం ఇళ్లకు చేరవేయడం కష్టమని గ్రహించిన రైతులు సొంత ఖర్చుతో మార్గం బాగు చేసుకున్నారు. దాదాపు 3 కిలోమీటర్ల ఈ మార్గానికి రూ.2 లక్షల వరకు ఖర్చయిందని రైతులు తెలిపారు.

మంత్రాలయానికి పాదయాత్ర

ఆలయంలో భజన చేస్తున్న పాద యాత్రికులు

కంప్లి, న్యూస్‌టుడే: మంత్రాలయం రాఘవేంద్ర స్వామి సన్నిధికి గంగావతి నుంచి భక్తులు పాదయాత్రగా బయలుదేరారు. కంప్లి తుంగభద్ర నదీ తీరంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం పాదయాత్రికులు భజన, తదితర పూజలు నిర్వహించారు. 25 సంవత్సరాలుగా కార్తిక మాసంలో మంత్రాలయానికి నడుచుకుంటూ వెళ్తున్నామని పాదయాత్రికులు తెలిపారు.

ఘనంగా సంస్థాపనా దినోత్సవం

జాతా నిర్వహిస్తున్న స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు

సిరివార(మాన్వి): భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పిల్లల(బుల్ బుల్) దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా, తాలూకా సంస్థలు, శాంతినికేతన్ పాఠశాలల సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని అట్టహాసంగా ఆచరించారు. విద్యార్థులు పట్టణంలో జాతా నిర్వహించి విరాళాలు సేకరించారు. సమకూరిన విరాళాలను మాడగిరిలోని వాత్సల్య అనాథ ఆశ్రమానికి అందించారు. కార్యక్రమంలో శాంతినికేతన్ సంస్థ ప్రిన్సిపల్ అనురాధ, ఫ్లాక్ నాయకురాలు ఉమాదేవి, బాబు, మహేశ్ అరికేరి పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

07-11-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1625.85	1632.00
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	5717	10,601
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	8,584	10,241
నీటి నిల్వ (టి.ఎం.సి)	79.300	101.773

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

త్రిషిక.. అథ్లెటిక్స్‌లో కేక

సత్తా చాటిన గనినాడు క్రీడాకారిణి

విజేతగా నిలిచిన త్రిషికకు బహుమతి అందజేస్తున్న అధికారులు

బళ్లారి, న్యూస్‌టుడే: కృషి, పట్టుదల, నిరంతరం ప్రణాళికాబద్ధంగా శ్రమిస్తే ఏదైనా సాధించవచ్చని గనినాడు క్రీడాకారిణి పి.త్రిషిక నిరూపించింది. రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలైన హామ్మర్ త్రోలో సత్తా చాటి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. బళ్లారి నగరానికి చెందిన త్రిషిక మధ్యతరగతి కుటుంబంలో జన్మించింది. బి.బెళగల్లు గ్రామంలోని శ్రీనంది పదవీ పూర్వ కళాశాలలో ద్వితీయ పీయూసీ చదువుతోంది. ప్రాథమిక దశ నుంచి క్రీడలపై ఆసక్తి పెంచుకుని దూసుకెళ్తోంది. క్రీడలతో పాటు చదువులోనూ ప్రతిభను కనబరుస్తోంది. ఇటీవల బళ్లారి నగరంలో జిల్లా పదవీ పూర్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో షాట్‌పుట్, డిస్కస్ త్రో, హామ్మర్ త్రోలో ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా ఛాంపియన్‌గా నిలిచింది. మైసూరులో రెండు రోజులుగా రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలు జరుగుతున్నాయి. ఈ పోటీల్లో త్రిషిక హామ్మర్ త్రోలో 45.69 మీటర్ల దూరం విసిరి ద్వితీయ స్థానంలో నిలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా పలువురు త్రిషికను అభినందించారు.

ఒలింపిక్స్ పోటీలే లక్ష్యం

చిన్నప్పటి నుంచి క్రీడలు అంటే నాకు చాలా ఇష్టం..అయినా చదువుపై ఏనాడు నిర్లక్ష్యం చేయలేదు. క్రీడల్లో పాల్గొంటే చదువుకోవడానికి మరింత ఉత్సాహం వస్తుంది. రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో హామ్మర్ త్రోలో 45.69 మీటర్లు గుండును విసిరి జాతీయ స్థాయికి ఎంపిక కావడం సంతోషంగా ఉంది. భవిష్యత్తులో ఒలింపిక్స్‌లో సత్తా చాటాలని ఉంది. కళాశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో జాతీయ స్థాయికి ఎంపికయ్యాను.

\- పి.త్రిషిక, విద్యార్థిని

హామ్మర్ త్రో చేస్తున్న త్రిషిక

వసతినిలయాల్లో హక్కుల సంఘం తనిఖీ

బాలికలతో చర్చిస్తున్న మానవహక్కుల సంఘం న్యాయాంగ సభ్యుడు సురేశ్ వంటిగోడి

గంగావతి,న్యూస్‌టుడే: వసతినిలయాల్లో విద్యార్థులకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సౌకర్యాలు కల్పించాలని మానవహక్కుల కమిషన్ న్యాయాంగ సభ్యుడు సురేశ్ వంటిగోడి సూచించారు. ఆయన కొప్పళలో శుక్రవారం బాలికలు, బీసీ సంక్షేమ వసతి నిలయాలను పరిశీలించారు. స్వచ్ఛత, తాగునీరు, పౌష్టికాహారం పంపిణీ చేయాలన్నారు. ఉదయం స్నానానికి వేడినీరు ఇవ్వాలన్నారు. సెక్యూరిటీ గార్డులను నియమించాలన్నారు. విద్యార్థినులు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదులు ఉండాలన్నారు. విద్యార్థుల సంఖ్య అధికంగా ఉంటే మరో వసతినిలయం ప్రారంభించాలన్నారు. గతంలో ఇక్కడ సుమోటో కేసు దాఖలైనందున పరిశీలనకు వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో పాలనాధికారి సురేశ్ ఇట్నాళ, జిల్లా న్యాయమూర్తి సి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఐబీలో ఎమ్మెల్యే కార్యాలయం

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు పాత ఐబీ (ప్రభుత్వ అతిథి గృహం)లో శాసనసభ్యుడు బాదర్లి హంపనగౌడ తన నూతన కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఏడాదిగా కార్యాలయం కోసం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల మధ్య జరుగుతున్న రాజకీయ రగడకు తెరపడింది. కిందటేడాది ఓవైపు ఎమ్మెల్యే బాదర్లి, మరోవైపు విధాన పరిషత్ సభ్యుడు బసనగౌడ బాదర్లి తమ కార్యాలయం కోసం కచేరిని ఎంపిక చేసుకున్నారు. నువ్వా-నేనా అంటూ ఇద్దరూ పోటీపడి తలో తాళం వేశారు. దీంతో రగడ చోటు చేసుకుని అది ఎవరికీ దక్కలేదు. పాత ఐబీలో ఎమ్మెల్యే బాదర్లి తన కార్యాలయాన్ని అన్ని హంగులతో సిద్ధం చేసుకుని శుక్రవారం పూజా కార్యక్రమంతో ప్రారంభించారు. తహసీల్దారు అరుణ్, ఈవో చంద్రశేఖర్, పలు శాఖల అధికారులు, పార్టీ సీనియర్ నాయకులు ఎం.కాళింగప్ప, బాబుగౌడ, రాజుగౌడ, ఖాజీ మాలిక్, అనిల్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ బసనగౌడ బాదర్లి కూడా తన ప్రత్యేక కార్యాలయాన్ని వ్యవసాయ శాఖ వద్ద సిద్ధం చేయిస్తున్నారు.

నూతన కార్యాలయంలో ఎమ్మెల్యే బాదర్లి పూజలు

వందేమాతరం గీతం ఆత్మవిశ్వాసానికి ప్రతీక

సిరుగుప్ప: భాజపా కార్యాలయంలో వందేమాతరం గీతాలపన చేస్తున్న దృశ్యం

సిరుగుప్ప, న్యూస్‌టుడే: వందేమాతర గీతం భారతదేశ ప్రజల దేశభక్తికి, ఆత్మవిశ్వాసానికి ప్రతీక అని భాజపా యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎం.ఎస్.సిద్ధప్ప పేర్కొన్నారు. వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ, యువ మోర్చా ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో శుక్రవారం నాయకులు, కార్యకర్తలు భువనేశ్వరి మాతకు పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో బంకించంద్ర చటర్జీ రాసిన ఈ గేయంతో పోరాట యోధులు, ప్రజల్లో స్వరాజ్యం, స్వదేశీ, సమైక్యత చాటుతూ ఆత్మవిశ్వాసం నింపిందన్నారు. నగరసభ సభ్యులు మురళీమోహన రెడ్డి, మహదేవ, నటరాజ్, మైకేలి వీరేశ్ పాల్గొన్నారు.

గంగావతి: స్వాతంత్ర్య సంగ్రామం సమయంలో వందేమాతర గీతం దేశవాసులను ఏకం చేసిందని కొప్పళ పాలనాధికారి సురేశ్ ఇట్నాళ పేర్కొన్నారు. ఈ గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన బృందగాన కార్యక్రమంలో ఆయన శుక్రవారం పాల్గొని మాట్లాడారు. బంకించంద్ర చటర్జీ. 1875 నవంబరు 7 అక్షయ నవమి నాడు దీన్ని రచించారన్నారు. ఆంగ్లేయుల పాలనపై దేశప్రజల్లో ఆగ్రహం పెల్లుబుకుతున్న సమయంలో ఈ గీతం భారతీయుల ఆత్మాభిమానానికి ప్రతీకగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో వర్ణిత్ నేగి, కన్నడ, సాంస్కృతికశాఖ అధికారి కర్ణకుమార్ పాల్గొన్నారు.

కొప్పళలో వందేమాతర గీతం ఆలపిస్తున్న విద్యార్థులు

బృందగానంలో పాల్గొన్న అధికారులు

ధర పెరిగినా.. తగ్గని ఆదరణ

హొసపేటె, న్యూస్‌టుడే: పసిడి ధర పెరిగినా ఆదరణ మాత్రం తగ్గలేదని జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి పేర్కొన్నారు. స్థానికంగా ఓ జ్యువెలర్స్ సంస్థ వారు ఇక్కడ శుక్రవారం ఏర్పాటు చేసిన నగల ప్రదర్శన, విక్రయ మేళాను ఆమె ప్రారంభించి మాట్లాడారు. పంచ గ్యారంటీల్లో ఒకటైన గృహలక్ష్మీ మొత్తం ద్వారా చాలా మంది మహిళలు బంగారం కొనుగోలు చేయడం నిదర్శనమన్నారు. సుమారు 155 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ సంస్థ నమ్మకానికి మారుపేరని కొనియాడారు. నాలుగు రోజులు జరిగే మేళాను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. తహసీల్దార్ శ్రుతి మళ్లప్పగౌడ, సంస్థ ప్రతినిధులు శ్రీహరి, తేజస్ కల్రా తదితరులు పాల్గొన్నారు.

నగల ప్రదర్శన విక్రయ మేళాను ప్రారంభిస్తున్న జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి

ఎస్సీ, ఎస్టీ రైతులకు కూరగాయ విత్తనాల పంపిణీ

బళ్లారి, న్యూస్‌టుడే: ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో కె.కె.ఆర్.డి.బి. పథకం కింద బళ్లారి, కురుగోడు, కంప్లి తాలూకాల వ్యాప్తిలోకి వచ్చే దళిత, గిరిజన వర్గాల రైతులకు కూరగాయలు, ఆకుకూరల విత్తనాల పంపిణీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంబంధిత అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. 600 మంది దళిత రైతులు, 2,400 మంది గిరిజన రైతులు పొలం పహణి, బ్యాంకు ఖాతా, కులధ్రువీకరణ, ఆధార్‌కార్డు వివరాలతో కూడిన దరఖాస్తులను ఈ నెల 25 లోపు పంపాలని కోరారు. మరిన్ని వివరాలకు అధికారులను సంప్రదించాలన్నారు.

మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఉపన్యాసకుల నిరసన

డీసీ కార్యాలయ ఆవరణలో నిరసన తెలియజేస్తున్న సంఘం అధ్యక్షుడు, సభ్యులు

బళ్లారి, న్యూస్‌టుడే: పదవీ పూర్వ కళాశాలల ఉపన్యాసకులు, ప్రధాన ఆచార్యులకు వేర్వేరు పనులు అప్పగించడం వల్ల విద్యార్థులు చదువులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. విద్యార్థులకు నాణ్యమైన బోధన చేయడానికి తమకు అవకాశం కల్పించాలని ఉపన్యాసకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పదవీ పూర్వ విద్యా శాఖ, ప్రధాన ఆచార్యుల సంఘం, కళాశాలల ఉపన్యాసకుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో డీసీ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాశాఖ నియామక చట్టాల్లో మార్పులు చేయాలన్నారు. 2024-25 ఏడాదిలో ద్వితీయ పీయూసీ మూల్యాంకనం చేసిన ఉపన్యాసకులకు రూ.13.5 కోట్ల బకాయిలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ, గుర్తింపు పొందిన కళాశాలల్లో ఖాళీగా ఉన్న ఉపన్యాసకుల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సంఘం అధ్యక్షుడు డా.సణ్ణ శివరామ్, కార్యాధ్యక్షులు శ్రీశైల, నాగేశ్వరరావ్, డా.గోవిందరాజ్, సుంకప్ప, సభ్యులు డా.రాజణ్ణ, పంచాక్షరప్ప, లోకేష్, కల్లప్ప, శ్యామణ్ణ, ఆంజనేయులు, లింగరాజ్ , తదితరులు పాల్గొన్నారు.

'మాకు మాధ్యమిక పాఠశాల బాధ్యతేలా?'

హొసపేటె: పీయూ కళాశాలల ఉపన్యాసకులకు అదనంగా మాధ్యమిక పాఠశాల బాధ్యతలు అప్పగిస్తామని నిర్ణయాలు తీసుకోవటాన్ని తప్పుబడుతూ శుక్రవారం పీయూ కళాశాలల ఉపన్యాసకులు పట్టణంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో చాలా చోట్ల మాధ్యమిక పాఠశాల, పీయూసీతో కూడిన జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఉదయం నుంచి సాయంత్రందాకా పీయూ ఉపన్యాసకులు బోధనల్లో తీరికలేకుండా ఉన్నారు. అలాంటప్పుడు వారికి అదనంగా మాధ్యమిక పాఠశాల బాధ్యతలను అప్పగిస్తామని చెప్పడం ఎంత సమంజసమని ప్రశ్నించారు. వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు.

హొసపేటె: తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న ఉపన్యాసకులు

వుశు పోటీల్లో హొసపేటె క్రీడాకారుల సత్తా

వుశు(మార్షల్ ఆర్ట్)లో విజేత క్రీడాకారులతో నిర్వాహకులు, శిక్షకుడు తిప్పేస్వామి

హొసపేటె, న్యూస్‌టుడే: కర్ణాటక ఒలింపిక్స్ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 2 నుంచి 9 వరకూ బెంగళూరు కంఠీరవ క్రీడామైదానంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి క్రీడాపోటీల్లో హొసపేటె క్రీడాకారులు సత్తా చాటారు. వుశు (మార్షల్ ఆర్ట్స్) క్రీడల్లో పాల్గొన్న ముగ్గురు పతకాలను సొంతం చేసుకోగా, మరో క్రీడాకారుడు ప్రశంసలను అందుకున్నారు. క్రీడాకారిణి అంకిత బంగారు, అజయ్ వెండి, సందేశ్ కాంస్య పతకం సొంతం చేసుకోగా, రంజిత్ ఉత్తమ ప్రదర్శనలకు ప్రశంసలు అందుకున్నాడు. శిక్షకుడు తిప్పేస్వామి క్రీడాకారులను అభినందించారు.

9న కమ్మ సంఘం కార్తిక వన సమారాధన

సిరుగుప్ప, న్యూస్‌టుడే: ఈనెల 9న కమ్మవారి సంఘం కల్యాణ మండపంలో కార్తిక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సంఘం అధ్యక్షుడు జాలాది రాధాకృష్ణ, కార్యదర్శి పోతుగుంట సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కల్యాణ మండపం ఆవరణలో ఉదయం తులసీ దామోదర పూజ, లలితా సహస్రనామ పఠనం, విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల పంపిణీ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సిరుగుప్ప, తెక్కెలకోట పట్టణాలతో పాటు తెలుగు క్యాంపుల్లో కుల బాంధవులు పాల్గొనాలని వారు కోరారు.

కనకదాస జయంతి శుభాకాంక్షలు
బళ్లారి జిల్లా సమస్త కురుబ కులస్థులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు కనకదాస జయంతి శుభాకాంక్షలు.
K.మోహన్ (అల్లిపుర)
బళ్లారి జిల్లా కురుబ సంఘ ప్రధాన కార్యదర్శి, బళ్లారి
తేజ
అరుణ్‌కుమార్

హార్దిక శుభాకాంక్షలు
బళ్లారి జిల్లా వాణిజ్య మత్తు కైగారికా సంస్థ (రి)
BALLARI DISTRICT CHAMBER OF COMMERCE & INDUSTRY (R)
మా శ్రేయోభిలాషి, నిత్య కృషీవలుడు అయిన శ్రీ అవ్వారు మంజునాథ్ గారు బళ్లారి డిస్ట్రిక్ట్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రీ అధ్యక్షులుగా ఎన్నికైన శుభసందర్భముగా వారికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు. మున్ముందు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ..
కార్యనిర్వాహక సభ్యులు మరియు సమస్త సభ్యులు
బళ్ళారి కైమగ్గ నేకారర సహకార ఉత్పత్తి మత్తు మారాట సంఘ (ని) Y.No. 729
అనంతపుర రస్తె, బళ్ళారి - 583 101. (కర్నాటక)

హార్దిక శుభాకాంక్షలు
మా బళ్లారి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీ అవ్వారు మంజునాథ్ గారు బళ్లారి డిస్ట్రిక్ట్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రీ అధ్యక్షులుగా ఎన్నికైన శుభసందర్భముగా వారికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు. మున్ముందు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ..
కార్యనిర్వాహక సభ్యులు మరియు సమస్త సభ్యులు
బళ్లారి జిల్లా పద్మశాలి సంఘం (రి) బళ్లారి
KSRTC కొత్త బస్టాండ్ ఎదురుగా, ట్యాంక్‌బండ్ రోడ్, బళ్లారి

కలసి ఉందాం కలసి నడుద్దాం కలలు నిజం చేసుకుందాం
కమ్మవారి కార్తీకమాస వనభోజన ఆహ్వానం
కార్యక్రమాలు
ఉదయం 09-00 గం.లకు పూజా కార్యక్రమం.
ఉదయం 09-30 గం. నుండి 10-30 గం. వరకు లలితా సహస్రనామ పఠనం
ఉదయం 11-00 గం. నుండి విద్యార్థి ప్రతిభ (స్కాలర్‌షిప్) వితరణ కార్యక్రమం
భోజనం: ఉదయం 11-30 గం.ల నుండి
అధ్యక్షులు: 8748889990 మేనేజర్: 8431532749
ఇట్లు తమ ఆగమనాభిలాషులు
అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు
సిరుగుప్ప తాలూకా కమ్మవారి సంఘం, సిరుగుప్ప
కమ్మవారి సంఘం వాట్సాప్ నెం: 9141023459

(c) eenadu

సుభద్ర సంరక్షణ ఎలా?

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : ఆడ ఏనుగు సుభద్ర సంరక్షణ, యాజమాన్య హక్కులకు సంబంధించిన ఆక్షేపణలు దాఖలు చేసేందుకు ఉడుపి మఠానికి ఉన్నత న్యాయస్థానం చివరి అవకాశాన్ని ఇచ్చింది. దావణగెరె జిల్లా హొన్నాళిలోని చెన్నబసప్ప స్వామి హిరేకల్మఠ సంస్థాన మఠం వద్ద ఉన్న సుభద్రను శ్రీకృష్ణ మఠానికి అప్పగించాలని అటవీశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఆదేశాలను సంస్థానం ప్రతినిధులు ప్రశ్నించారు. సెప్టెంబరు పదిన ఏనుగును ఉడుపిలోకి తీసుకుని దాన్ని శిబిరానికి తరలించారు. సుభద్రను 26 ఏళ్లుగా బాధ్యతలు చూస్తు పర్యవేక్షిని సంస్థాన ప్రతినిధులు వాదించారు. దీనిపై ఆక్షేపణలు దాఖలు చేసేందుకు అవకాశం కల్పించిన జస్టిస్ సూరజ్ గోవిందరాజ్ తదుపరి విచారణను డిసెంబరు 2కు వాయిదా వేశారు.

రైతులకు మేలు చేకూరాలి..

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : చెరకు సాగు రైతులకు మేలు జరగాలని మంత్రి, చక్కెర పరిశ్రమల యజమాని సతీశ్ జార్కిహొళి పేర్కొన్నారు. అదే సమయంలో ప్రోత్సాహకాలిచ్చేవారికి నష్టం రాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని సూచించారు. బెళగావి, బాగలకోటె, విజయపుర జిల్లాల్లో చక్కెర పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయని గుర్తు చేశారు. ఆందోళన తీవ్రం కాకుండా, సమస్యను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టిందన్నారు. భాజపా నాయకులు వీధి నాటకాలు వేయడంలో ఆరితేరారని ఎద్దేవా చేశారు. చక్కెర ధరను పెంచడం, తగ్గించడం కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయమని, దానికి అనుగుణంగానే ధరను నిర్ణయిస్తారని వివరించారు.

పాల సమాఖ్య సంచాలకుడిగా మంజునాథ్

దావణగెరె, న్యూస్‌టుడే : దావణగెరె, చిత్రదుర్గ పాల సమాఖ్యల నుంచి కర్ణాటక పాల సమాఖ్యకు సంచాలకుడి (డైరెక్టర్)గా డాక్టర్ ఎంఆర్ మంజునాథగౌడ ఎంపికయ్యారు. సహకార రంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న ఆయన మల్నాడు అభివృద్ధి మండలి అధ్యక్షునిగా, శివమొగ్గ డీసీసీ బ్యాంకు అధ్యక్షునిగా, అపెక్స్ బ్యాంకు డైరెక్టరుగా విస్తృత సేవలు అందించారు. దావణగెరె, చిత్రదుర్గ పాల సమాఖ్యల్లోనూ కీలకంగా వ్యవహరించారు.

జమీర్‌పై చర్యలకు ఒత్తిడి

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : చిక్కబళ్లాపుర, కోలారు జిల్లాల్లో రైతుల నుంచి మొక్కజొన్న కొనుగోలు చేసి, నగదు ఇవ్వని కొందరు వ్యాపారులకు అండగా ఉన్న గృహ నిర్మాణ శాఖ మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్‌పై చర్యలు తీసుకోవాలని జనతాదళ్ డిమాండ్ చేసింది. దళ్ న్యాయ విభాగం ప్రధాన కార్యదర్శి ఎస్పీ ప్రదీప్ కుమార్ థావర్‌చంద్ గహ్లోత్‌కు లేఖ రాసి ఫిర్యాదు చేశారు. తెలంగాణలో ఉంటున్న తమ బంధువు అక్బర్ మొక్కజొన్న కొనుగోలు చేసుకున్న అనంతరం నగదు ఇవ్వకుండా రైతులను వేధిస్తున్నారని లేఖలో వివరించారు.

గుంతలతో కారుకు కష్టాలు

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : ఉద్యాననగరిలోని రహదారులపై గుంతలు తన రూ.23 వేల నగదును మింగేశాయని ఒక టెకీ సామాజిక మాధ్యమం రెడ్డిట్‌లో వ్యంగ్యంగా పోస్టు పెట్టారు. కారును సర్వీసు చేయించి రహదారిపైకి తీసుకువచ్చిన వారంలోనే గుంతలతో అది మళ్లీ మరమ్మతుకు వచ్చిందని ఆక్రోశించాడు. కారు సస్పెన్షన్ పాడు కావడంతో దాన్ని మార్పించేందుకు రూ.23 ఖర్చు చేశానని, లోతైన గుంతలో పడడంతో ఎక్సాస్ట్ పైపు పగిలిపోవడంతో మరో రూ.5 వేలు ఖర్చు చేయవలసి వచ్చిందన్నారు. ఎన్నిసార్లు మరమ్మతు చేసినా తాను ఉంటున్న వలయ వర్తుల రహదారిలో గుంతలతో పలు సమస్యలు ఎదుర్కొనవలసి వస్తోందని ఆక్రోశిస్తూ పోస్టు పెట్టారు.

కాంతార శైలిలో దాడి

చిక్కమగళూరు: కొప్ప తాలూకా చిక్కనగుండి గ్రామంలో సురేశ్, అతని సోదరుని మధ్య భూవివాదం తీవ్రమైంది. పొలం సర్వే చేసి నివేదిక ఇవ్వాలని రెవెన్యూ అధికారులకు జేఎంఎఫ్‌సీ న్యాయస్థానం ఆదేశించింది. సర్వే చేసేందుకు వచ్చిన అధికారులను భయపెట్టేలా దైవ నర్తకుని వేషధారణలో చేతిలో నిప్పు పట్టుకుని వచ్చిన సురేశ్ తన తమ్ముని భార్య రమ్యపై దాడి చేసి పరారయ్యాడు. రెవెన్యూ శాఖ అధికారుల ఫిర్యాదుతో పరారీలో ఉన్న నిందితుని కోసం కొప్ప గ్రామీణ ఠాణా పోలీసులు గాలింపు తీవ్రం చేశారు.

డీకే తీరు సరికాదు: అశోక్

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : నవంబరులో తాను ముఖ్యమంత్రిని అవుతానన్న ధీమాతో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఉన్నారని విపక్ష నేత ఆర్.అశోక్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌లోనూ అధికార మార్పిడికి సంబంధించి జోరుగా చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ విషయంపై తనపై శివకుమార్ చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పుబట్టారు. సొరంగ మార్గం పనులు ప్రారంభించేందుకు గుత్తేదారులు ముందుకు రాకపోవడంతో ఆయనకు అసహనం ఎక్కువయ్యిందని ఎద్దేవా చేశారు. ఒక వేళ టెండర్లు ఖరారైనా, సొరంగం తవ్వేందుకు కావలసిన యంత్రాలు రావడానికి మరో రెండేళ్ల సమయం పడుతుందని గుర్తు చేశారు. అప్పటి వరకు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందన్న నమ్మకం లేదన్నారు. మంత్రివర్గ విస్తరణ అనంతరం ముఖ్యమంత్రి పీఠాన్ని సిద్ధరామయ్య విడిచి పెడతారన్న నమ్మకం చాలా మందికి లేదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఐసీయూలో ఉందని మరో రెండు వారాల్లో పరిస్థితి ఏమిటో అందరికీ తెలిసిపోతుందని వ్యాఖ్యానించారు.

అదరహో.. అందాల ధామం

వర్షం కురుస్తున్న వేళ.. సెలయేళ్లు దాటే వెళ్లాలి

నడకదారిలో విశ్రాంతి తీసుకునేందుకు మండపం

ఆహ్వానం పలుకుతున్న కుమారపర్వతం దట్టమైన అడవులు, శిఖరాలను ముద్దాడే మేఘాలు, పాలధారల్ని మరిపించే జలపాతాలు, జలజల పారే సెలయేళ్లు, మాయా లోకాన్ని తలపించే లోయలు, వీక్షించే పర్యాటకులకు, అధిరోహించే సాహసికులకు స్వర్గధామంలా మురిపిస్తోంది. ఈ పర్వతం. అదే పశ్చిమ కనుమల్లో భాగమైన కుమార పర్వతం. చూడటానికి రెండు కళ్లు చాలవన్నట్లు మైమరపిస్తుంది. సాహసికులను రా రమ్మని ఆహ్వానిస్తోంది.

చిక్కమగళూరు, న్యూస్‌టుడే: పశ్చిమ కనుమల్లో రెండో అతి పెద్ద శిఖరంగా, కర్ణాటకలో నాలుగో ఎత్తైన శిఖరంగా కుమార పర్వతానికి గుర్తింపు ఉంది. పుష్పగిరి వన్యప్రాణుల కేంద్రం, గడ్డి మైదానాలు, జలపాతాలు, శేష పర్వతం, పుష్పగిరి శిఖరం తదితర ప్రాంతాల్లో ప్రకృతితో మమేకమయ్యేందుకు పెద్ద సంఖ్యలో సందర్శకులు వస్తుంటారు. కుక్కె సుబ్రహ్మణ్య వైపు నుంచి వస్తే మొదట భీముని బండ, అటవీ శాఖ చెక్‌పోస్టు, రాతి మండపం, శేష పర్వతం, అనంతరం పుష్పగిరి శిఖరం వస్తాయి. కొడగు జిల్లా సోమవార పేట నుంచి వస్తే శాంత మల్లికార్జున దేవాలయం, బీదళ్లి చెక్‌పోస్టులను దాటుకుని శిఖరాన్ని అధిరోహిస్తారు.

★ సాహస పర్యాటకం ఉత్సాహంగా సాగించడానికి యువకులు మునిగాళ్లపై నిలుచుంటారు. సముద్ర మట్టానికి 1712 మీటర్ల (5600 అడుగుల) ఎత్తులో కుమారపర్వతంపై పుష్పగిరి శిఖరం చేరుకోవచ్చు. కుక్కె వైపు నుంచి శిఖరానికి చేరుకునేందుకు సుమారు 12 కి.మీ. దూరం. కొడగు జిల్లా సోమవారపేట నుంచి ఇది 35 కి.మీ. దూరంలో ఉంటుంది.

★ బీదళ్లి చెక్‌పోస్టు నుంచి పర్వత శిఖరానికి చేరుకునేందుకు ఏడు కి.మీ. ఏటవాలుగా నడవడం కష్టం కావడంతో తక్కువ మంది ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకుంటారు. పర్వతారోహకులు, ట్రెక్కింగ్ ప్రియులు రెండు రోజులు ఈ మార్గంలో ప్రయాణించేలా ప్రణాళిక రూపొందించుకోక తప్పదు. అదే సమయంలో.. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని కొండల్లో విశ్రమించేందు (క్యాంపింగ్)కు అవకాశం ఇవ్వకపోవడంతో ఒక రోజులోనే పర్యటనను పూర్తి చేయవలసి వస్తుంది.

కుమార పర్వతంపై నుంచి కనిపించే చిన్నలోయ

★ పర్యటనకు వెళ్లాలంటే అటవీశాఖ నిర్వహణలోని 'అరణ్య విహార పోర్టల్'లో పేరు తప్పకుండా నమోదు చేసుకోవాలి.

★ ఒక రోజుకు గరిష్ఠంగా 300 మందికి మాత్రమే అనుమతి ఇస్తారు. బీడహళ్లి నుంచి కుక్కె వరకు ఉన్న మార్గంలో 18 కి.మీ. ట్రెక్కింగ్‌కు రోజుకు 30 మందిని మాత్రమే అనుమతిస్తున్నారు.

★ కుక్కె నుంచి పర్వత పాదాల వరకు వెళ్లేందుకు ఆటోలు, జీపులు పెద్ద సంఖ్యలో అందుబాటులో ఉంటాయి. సొంత వాహనం ఉంటే, దిగువ పార్కింగ్‌కు అవకాశం ఉంది.



కుమారపర్వతం దిశగా పయనం.. తిరిగి కొండ దిగడానికి రూపొందించిన మార్గ పటం

వారి ఆస్తుల వివరాలు ఏవీ?

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : ప్రతి ఏటా ఆస్తుల వివరాలు దాఖలు చేయవలసిన చట్టసభ ప్రతినిధుల్లో పలువురు ఇప్పటికీ లోకాయుక్తకు వివరాలు అందించలేదు. వివరాలు ఇవ్వాల్సిన వారిలో ఐదుగురు మంత్రులు, 66 మంది ఎమ్మెల్యేలు, 28 మంది ఎమ్మెల్సీలు ఇందులో ఉన్నారు. మంత్రులు కేహెచ్ మునియప్ప, దినేశ్ గుండూరావు, జమీర్ అహ్మద్ ఖాన్, యూబీ వెంకటేశ్, రహీం ఖాన్ తమ ఆస్తుల వివరాలను దాఖలు చేయలేదు. ఎమ్మెల్యేలలో కేఎన్ రాజణ్ణ, లక్ష్మణ సవది, ఖనీజా ఫాతిమా, గాలి జనార్దనరెడ్డి, వినయ్ కులకర్ణి, బీకే సంగమేశ్వర్, నయనా మోటమ్మ, బి సురేశ్‌గౌడ, కె గోపాలయ్య, సీపీయోగేశ్వర్, హెచ్‌డీ రేవణ్ణ, సి పుట్టరంగశెట్టి తదితరులు ఉన్నారు.

నాజూకు మీటర్లపై తీర్పు రిజర్వు

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : నాజూకు విద్యుత్తు మీటర్లు ఏర్పాటు చేసేందుకు పిలిచిన టెండర్లలో అక్రమాలు జరిగాయని వచ్చిన ఆరోపణలపై ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను ప్రశ్నిస్తూ ఇంధన శాఖ మంత్రి కేజే జార్జి వేసుకున్న అర్జీపై ఉన్నత న్యాయస్థానం విచారణను పూర్తి చేసింది. అక్రమాలు జరిగాయని వచ్చిన ఆరోపణలపై మంత్రితో పాటు బెస్కాం మేనేజింగ్ డైరెక్టర్ మహంతేశ్ బీళగిలను విచారించి నివేదిక ఇవ్వాలని లోకాయుక్త పోలీసులను ఇప్పటికే న్యాయస్థానం ఆదేశించింది. విచారణను నిలిపి వేసి, తమపై నమోదైన కేసును కొట్టి వేయాలని జార్జి వేసుకున్న అర్జీపై జస్టిస్ ఎంఐ అరుణ్ విచారణ పూర్తి చేసి, తీర్పు రిజర్వు చేశారు.

విశ్వవిఖ్యాత.. అంతర్జాతీయ విమానాశ్రయం

విమానాశ్రయ ముంగిట ప్రతిపాదిత మెట్రోస్టేషన్ విన్యాసం

విమానాశ్రయం వరకు.. మెట్రో మహా వంతెన!

బెంగళూరు (యశ్వంతపుర) న్యూస్‌టుడే : బెంగళూరు కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం ముంగిట నిర్మిస్తున్న మెట్రో ప్రయాణప్రాంగణం (ఏసీఎంఎస్) పనులు నిర్మాణ రంగానికే మకుటాయమానంగా మారనున్నాయి. ప్రాంగణ నమూనాను ఇప్పటికే కేంద్ర రైల్వే శాఖ ఆమోదించినట్లు బీఎంఆర్‌సీఎల్ అధికారులు తెలిపారు. అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్-2 వాకిట అంతర్జాతీయ స్థాయి నాణ్యతతో దీని నిర్మాణం చేపట్టారు. 2027లో ఇక్కడి రైలు సంచారం ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఉపరితల వంతెన నిర్మాణ పనులు 70 శాతం పూర్తి చేశారు. విమానాశ్రయం వద్ద రెండు టెర్మినల్లలో విమానాలు దిగే ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా 14 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో అన్ని వసతులతో నిర్మాణం చేపట్టారు. హెబ్బాళ- విమానాశ్రయం మధ్య 27 కిలోమీటర్ల పొడవైన ఉపరితల వంతెన అద్భుత విన్యాసమే. ఈ పరిధిలో మధ్యలో ఎనిమిది ప్రయాణ ప్రాంగణాలున్నాయి. పర్యావరణహిత వెదురుతో నిర్మించిన టెర్మినల్-2ను యునెస్కో గుర్తించగా.. దానికి మించిన సొబగులతో 'మెట్రో' పనులు చేపడుతున్నారు. సిల్క్‌బోర్డు కూడలి నుంచి బెళ్లందూరు, మారతహళ్లి, కృష్ణరాజపురం, నాగవార, హెబ్బాళ్, జక్కూరు, యలహంక, వెంకటాల, బాగలూరు క్రాస్ మీదగా విమానాశ్రయం వరకు బ్లూలైన్ మెట్రో మార్గాన్ని నిర్మిస్తున్నారు. విమానాశ్రయం ముంగిట మెట్రో దిగే ప్రయాణికులు మాల్, వివిధ కార్యాలయాలు, దుకాణాలు, హోటళ్ల సేవలు పొందవచ్చు. నగరంలోని అనేకానేక స్టేషన్లకు భిన్నంగా ఇక్కడ పనులు పూర్తి చేస్తున్నామని బీఎంఆర్‌సీఎల్ అధికారులు తెలిపారు.

నాగవార వద్ద సాగుతున్న పనులు

కుమార.. ఆలయాల విహారం

బెంగళూరు (ఆడుగోడి), న్యూస్‌టుడే : మైసూరు, చామరాజనగర జిల్లాల్లో కేంద్ర మంత్రి కుమారస్వామి, ఆయన భార్య అనిత కుమారస్వామి శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. నంజనగూడు నంజుండేశ్వర ఆలయంలో బెల్లంతో తులాభారం వేయించుకుని మొక్కు తీర్చుకున్నారు. ఈసందర్భంగా మాజీ మంత్రి సా.రా.మహేష్ తదితరులు ఆయనకు సహకరించారు. ఉదయమే చాముండేశ్వరి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మైసూరు జిల్లా పంచాయతీ సమావేశ మందిరంలో దిశా సమితి సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ప్రగతిపై ఆరా తీశారు.

నంజుండేశ్వర ఆలయంలో కుమారకు తులాభారం

చాముండేశ్వరి ఆలయంలో కుమార దంపతుల పూజలు

సీఎం సహాయ నిధికి విరాళం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : కర్ణాటక రాష్ట్ర మార్కెటింగ్ కమ్యూనికేషన్ అడ్వర్టైజింగ్ లిమిటెడ్ (కేఎస్ఎంసీఏ)కు వచ్చిన లాభాల్లో రూ.30.71 కోట్లను ముఖ్యమంత్రి సహాయనిధికి అందించారు. బెంగళూరులోని విధానసౌధలో మంత్రి ఎంబీ పాటిల్, సంస్థ అధ్యక్షుడు సతీశ కృష్ణ సైల్ తదితరులు శుక్రవారం ఉదయమే ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కలిసి ఆ మొత్తం చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ఎండీ మహ్మద్ అతీకుల్లా షరీఫ్, మేనేజర్ పీఎస్ నందీశ్ తదితరులు ముఖ్యమంత్రితో చర్చించి, సంస్థ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు వివరించారు.

సీఎంకు చెక్కు అందజేస్తున్న మంత్రి ఎంబీ పాటిల్, సంస్థ అధ్యక్షుడు సతీశ్‌కృష్ణ సైల్ తదితరులు

బళ్లారిలో డిజిటల్ అరెస్టు

● రూ.27లక్షలు మోసపోయిన వృద్ధుడు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి జిల్లాలో మరో డిజిటల్ అరెస్టు జరిగింది. ఓ వృద్ధుడిని బెదిరించి రూ.27 లక్షల వంచకులు టోకరా వేశారు. బళ్లారి సైబర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అక్టోబరు 31న ఉదయం గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వాట్సాప్‌లో ఫిర్యాదుదారునికి ఫోన్ చేసి, తాము టెలికాం, పోలీస్, సీబీఐ అధికారులమని చెప్పారు. భయపడిన వృద్ధుడు వారి చెప్పినట్లు చేయడానికి అంగీకరించాడు. 'మీ ఆధార్‌కార్డు, మీ పేరుతో ఉన్న బ్యాంకు ఖాతా పుస్తకం ఇతర వివరాలు చెప్పండి సుమారు రూ.2 కోట్ల వరకు మీరు మోసం చేసినట్లు ఫిర్యాదు అందింది. మహిళల అశ్లీల చిత్రాలు, సందేశాలు పంపారు. మీపై సీబీఐ కేసు నమోదు చేసింది. దర్యాప్తు పూర్తయ్యే వరకు మీ బ్యాంకు ఖాతాలోని 90 శాతం నగదును మాకు బదిలీ చేయాలి. లేకపోతే మిమ్మల్ని అరెస్టు చేస్తామంటూ' బెదిరించారు. దీంతో భయపడిన వ్యక్తి మోసగాళ్లు పేర్కొన్న ఖాతాలోకి క్రమంగా రూ.27 లక్షలను జమ చేశాడు. గమనించిన అతని కుమారుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న సైబర్ పోలీసులు విచారణ ప్రారంభించారు. జులై 18న బళ్లారి నగరానికి చెందిన ఒక విశ్రాంత ఐటీ అధికారి డిజిటల్ అరెస్టు పేరుతో రూ.1.37 కోట్లు మోసం చేశారు. జులై 5న జరిగిన మరో డిజిటల్ అరెస్టు కేసులో ఓ వ్యక్తిని రూ.88లక్షలు మోసం చేశారు. ఇలా తరచూ డిజిటల్ అరెస్టు పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారు. మోసం చేసిన వారు గుజరాత్ రాష్ట్రంలో ఉన్నట్లు గుర్తించి సైబర్ విభాగం, పోలీసులు అక్కడి పోలీసుల సహకారంతో విచారణ చేసినా అప్పటికే మోసగాళ్లు గ్రామం నుంచి వెళ్లిపోవడంతో బళ్లారి పోలీసులు వెనుదిరిగి వచ్చారు.

పన్నుల బాదుడుకు నిరసన

బెంగళూరు (న్యూతిప్పసంద్ర), న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రజలపై అతిఎక్కువగా పన్నులు విధించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా శుక్రవారం బెంగళూరులోని స్వాతంత్ర్య ఉద్యానవనంలో జనతాదళ్ కార్యకర్తలు ధర్నాకు దిగారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఖండిస్తూ ఓ దిష్టి బొమ్మకు నిప్పంటించారు. పార్టీ నగరాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ రమేష్ గౌడ మాట్లాడుతూ ప్రజలపై అదనంగా పన్నులు పెంచారని, వాటిని చెల్లించలేని పరిస్థితులు అందరికీ ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ-ఖాతా పేరుతో గ్రామ స్థాయి నుంచి నగరాల వరకు పన్నులు, రుసుంలను పెంచారని ఆరోపించారు. పెంచిన పన్నులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

స్వాతంత్ర్య ఉద్యానవనంలో దిష్టిబొమ్మకు నిప్పంటించిన జేడీఎస్ కార్యకర్తలు

రేడియో స్తంభం.. పర్యాటక దర్పం

బెంగళూరు (యలహంక) న్యూస్‌టుడే : ఉడుపి ప్రజలందరికీ ఉదయం నుంచి రాత్రి పొద్దు పోయే వరకు కన్నడ, ఆంగ్లంలో వార్తలు వినిపించే అరుదైన 'రేడియో టవర్' మూతపడినా.. పర్యాటకానికి తీపిగుర్తుగా నిలిచింది! స్వాతంత్ర్యానికి పూర్వం 1938లో ఉడుపి అజ్జరకాడిన భుజంగ ఉద్యానవనంలో మూడు అంతస్తుల రేడియో స్తంభ భవనాన్ని అప్పటి మద్రాసు రాష్ట్ర మంత్రి పి.సుబ్బరాయన్ ప్రారంభించారు. దిల్లీ, బెంగళూరు నుంచి ప్రసారమవుతున్న వార్తలు, కన్నడ పాటలు ఇక్కడి నుంచి ప్రజలకు వినిపించేందుకు ఈ స్తంభం ఉపకరించేది. వార్తలు, పాటల ఆధారంగా ఉడుపి ప్రజలు సమయాన్ని అంచనావేసేవారు. డాక్టర్ యు.నారాయణరావు తన తండ్రి భుజంగరావు పేరుతో ఈ కట్టడాన్ని నిర్మించారు. అప్పట్లో రేడియో కొనుగోలు చేయాలంటే ప్రభుత్వం నుంచి లైసెన్స్ పొందాలి. అందరూ రేడియో కొనుగోలు చేయడం సాధ్యం కాక ఉదయం, సాయంత్రం పూట పెద్దలు టవర్ వద్ద కూర్చొని కబుర్లు చెప్పుకొంటూ వార్తలు వినేవారు. స్థానిక పురపాలక సంస్థ దీని నిర్వహణ బాధ్యతలు చూసేది. రేడియోతో పాటు ప్రమాదాలు, తుపాను సమాచారానికి అనువుగా సైరన్ మోగేది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలోనూ ఇక్కడ సైరన్ మోగించారు. 1990 వరకు రేడియో టవర్ పని చేసింది. టీవీలు రావడంతో టవర్ మూతపడింది. స్వాతంత్ర్య పోరాట సమయంలో మహాత్మాగాంధీ ఉడుపికి వచ్చి ఇక్కడే నిలబడి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారని స్థానికులు గతాన్ని గుర్తు చేసుకుంటుంటారు. ప్రస్తుతం ఈ రేడియో టవర్ పర్యాటక కేంద్రంగా మారడంతో నిత్యం వందలాది మంది సందర్శిస్తున్నారు.

రేడియో టవర్

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	100
క్యారెట్-	105
బీరకాయలు-	60
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	50
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	185
కాకర కాయలు-	50
టమాటా(నాటు)-	25
టమాటా(సాధారణ)-	20
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	25
ఉల్లి(మేలురకం)-	25
ఉల్లి(సాధారణ)-	20
వెల్లుల్లి-	160
సాంబారు ఉల్లి-	185
బీట్‌రూట్-	55
వంకాయలు-	70
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	170

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	385
సిమ్లా ఆపిల్-	135
గ్రీన్ ఆపిల్-	295
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	35
ఆరంజి-	65
బత్తాయి-	55

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

సీఎం సభకు చురుగ్గా ఏర్పాట్లు

హొసపేటె, న్యూస్‌టుడే: కూడ్లిగి తాలూకాలో 74 చెరువులు నింపే పథకం ప్రారంభోత్సవానికి ఈనెల 9న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వస్తున్నారని కూడ్లిగి ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.టి.శ్రీనివాస్, డీసీ కవితా మన్నికేరి తెలిపారు. శుక్రవారం కూడ్లిగిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 2021లో ప్రభుత్వం ఈ పథకం కోసం రూ.740 కోట్లను విడుదల చేసిందన్నారు. కూడ్లిగి తాలూకా సరిహద్దులోని హడగలి తాలూకా రాజవాళ వద్ద పారే తుంగభద్ర నది నుంచి ఎత్తిపోతల ద్వారా చెరువులకు నీటిని నింపే ఈ పథకం రెండు దశల్లో పూర్తి చేశామన్నారు. విజయనగర జిల్లాలో తక్కువ వర్షం కురిసే తాలూకాగా కూడ్లిగి వాసికెక్కింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చెరువులను నింపే పథకానికి ఆమోదముద్ర వేసిందని వివరించారు. చెరువులు నింపితే తాలూకాలో భూగర్భ జలాలు పెరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఉదయం 11 గంటలకు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. జడ్పీ సీఈవో మహ్మదలి అక్రమ్ షా, అదనపు డీసీ బాలకృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

చెరువులు నింపే పథకం ప్రారంభోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్, డీసీ కవితా మన్నికేరి

చంద్రకాంత బిజ్జరగికి కనకశ్రీ పురస్కారం

కారటగి, న్యూస్‌టుడే: కన్నడ, సాంస్కృతిక శాఖ ఏటా ఇచ్చే ప్రతిష్ఠాత్మక కనకశ్రీ పురస్కారానికి ఈసారి విజయపుర సీనియర్ సాహితీవేత్త, సంశోధకుడు చంద్రకాంత బిజ్జరగి ఎంపికయ్యారని రాష్ట్ర వెనుకబడిన వర్గాల సంక్షేమ, కన్నడ సాంస్కృతిక శాఖ మంత్రి శివరాజ్ తంగడగి తెలిపారు. దర్పణ వార పత్రిక సంపాదకుడిగా ఉన్న చంద్రకాంత హాలుమత సనాతన ధర్మ, కురుబర కులపుత్ర చంద్రగుప్త మౌర్య, దార్శనిక కవి కనకదాస వంటి అనేక పుస్తకాలు రచించారు. డాక్టర్ కె.మరుళ సిద్ధప్ప అధ్యక్షతన ఎంపిక సమితి చంద్రకాంత బిజ్జరగిని కనకశ్రీ పురస్కారానికి ఎంపిక చేసింది. బెంగళూరు రవీంద్ర కళా క్షేత్రంలో శనివారం జరగనున్న కనకదాస జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చంద్రకాంతకు పురస్కారాన్ని ప్రదానం చేస్తారని తెలిపారు.

హులిగిలో మమతల ఊయల

గంగావతి, న్యూస్‌టుడే: హులిగమ్మ ఆలయంలో మమతల ఊయలను కార్యనిర్వహణాధికారి ప్రకాశ్‌రావ్ గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అక్కరలేని నవజాత శిశువులు, చిన్నపిల్లల కోసం దీన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎక్కడపడితే అక్కడ పారేయక ఈ మమతల ఊయలలో వేయాలన్నారు. ఈ చిన్నారులకు ఆశ్రయం కల్పించి దత్తత తీసుకునే వారికి చట్టప్రకారం అప్పగిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ శారదమ్మ, జిల్లా చిన్నపిల్లల సంరక్షణాధికారి ప్రశాంత్‌రెడ్డి, సామాజిక కార్యకర్త ప్రతిభా పాల్గొన్నారు.

హులిగమ్మ ఆలయంలో మమతల ఊయల ప్రారంభిస్తున్న ఆలయం ఈవో ప్రకాశ్‌రావ్

(c) eenadu

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

ఐదున్నర దశాబ్దాల రిపోర్టర్స్ గిల్డ్

లాంఛనాన్ని పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : బెంగళూరు రిపోర్టర్స్ గిల్డ్ 55వ ఏడాదిలోకి అడుగు పెట్టింది. ఈ సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన లాంఛనాన్ని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి మాధ్యమ ప్రతినిధి కేవీ ప్రభాకర్, గిల్డ్ ప్రతినిధులు హెచ్‌వీ కిరణ్, విఠలమూర్తి, లక్ష్మీనారాయణ శ్రీధర్, చంద్రశేఖర్, శివణ్ణ తదితరులు లాంఛనాన్ని సిద్ధరామయ్య నివాస కార్యాలయానికి తీసుకెళ్లారు. గిల్డ్ ప్రతినిధులను సీఎం అభినందించారు.

రేపు మేలుకోటెకు ఉప రాష్ట్రపతి

ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

మండ్య, న్యూస్‌టుడే : ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ మేలుకోటె చెలువరాయస్వామి ఆలయానికి ఆదివారం రానున్నారు. జిల్లాధికారి డాక్టర్ కుమార్, ఆలయం కార్య నిర్వాహక అధికారిణి శీలా, పారుపత్తేగార్ స్థానాచార్యుడు శ్రీనివాస నరసింహన్ గురూజీ, పాండపుర తహసీల్దారు డాక్టర్ శ్రీనివాస్ ఏర్పాట్లను పరిశీలించారు. ఉప రాష్ట్రపతి వచ్చి.. వెళ్లేంత వరకు ఆలయాల్లో భక్తుల దర్శనాలను తాత్కాలికంగా నిలిపి వేస్తామని శీలా తెలిపారు.

హోసూరు ఖబుర్లు

భారీ వర్షాలపై అప్రమత్తం

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రత్యేక అధికారి, కలెక్టర్

హోసూరు, న్యూస్‌టుడే : కృష్ణగిరి జిల్లా హోసూరు, డెంకణీకోట, శూలగిరి, తళి, ఊత్తంగరై, పోచంపల్లి, కృష్ణగిరి తదితర తాలూకాల్లో రానున్న రోజుల్లో వర్షాలు భారీగా కురిసే అవకాశం ఉన్నందున రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ప్రత్యేక అధికారి శిల్పాప్రభాకర్ సతీశ్ తెలిపారు. ముందస్తు చర్యలపై శుక్రవారం కృష్ణగిరి కలెక్టరేట్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. కలెక్టర్ దినేశ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రత్యేక అధికారి మాట్లాడుతూ వాగులు, వంకలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, అధిక వర్షాల కారణంగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాలుగా గుర్తించిన కల్యాణ మంటపాలు, సామూహిక భవనాల్లో వసతులు కల్పించాలని ఆమె కోరారు. అత్యవసరమైతే ఆహారం, తాగునీరు అందించడానికి అధికార యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలన్నారు. విద్యుత్తు, పోలీస్, అగ్నిమాపకదళ సిబ్బంది సర్వం సిద్ధం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హోసూరు సబ్‌కలెక్టర్ ఆకృతి సేథి, హోసూరు కార్పొరేషన్ కమిషనర్ మహమ్మద్ షబ్బీర్ ఆలం, జిల్లా ప్రాజక్ట్ అధికారి కవిత, ట్రైనీ సబ్ కలెక్టర్ కృతి, కలెక్టర్ కార్యదర్శి గోపు తదితర అధికారులు పాల్గొన్నారు.

విజ్ఞానజ్యోతుల సమాహారం.. జ్ఞానసిరి

విశ్వవిద్యాలయం నూతన క్యాంపస్‌ను ప్రారంభిస్తున్న గవర్నర్, మంత్రులు

తుమకూరు, న్యూస్‌టుడే : తుమకూరు విశ్వవిద్యాలయం నూతన క్యాంపస్ జ్ఞానసిరి.. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సమాజానికి వెలుగులు నింపే విజ్ఞానజ్యోతుల సమాహారమని గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ అభిప్రాయపడ్డారు. శుక్రవారం తుమకూరు శివారులోని బిదరకట్టె గ్రామం వద్ద నూతనంగా నిర్మించిన తుమకూరు విశ్వవిద్యాలయం నూతన జ్ఞానసిరి క్యాంపస్, వివిధ భవనాలను గవర్నర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నూతన ఒరవడికి, విశ్వవిద్యాలయం అభివృద్ధికి మైలురాయిగా నిలవాలని గవర్నర్ పిలుపునిచ్చారు. పరిశోధనలు, సృజనశీలత పెంపొందాలన్నారు. పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వడంతో పాటు ప్రతిభావంత విద్యార్థులకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. మన దేశం వేలాది సంవత్సరాలుగా జ్ఞాన జ్యోతిని వెలుగిస్తోందని, వేద, ఉపనిషత్తు, ఆయుర్వేద, యోగ, వాస్తు, తత్వశాస్త్రం, న్యాయశాస్త్రం వంటి అమూల్యమైన పరంపరలన్నారు. కొత్త విద్యా విధానం పలు పరిశోధనలను పరిచయం చేస్తుందన్నారు. డిజిటల్ రంగంలో 2047 నాటికి అభివృద్ధి చెందే దిశగా ఎదగాలన్నారు. జిల్లా మంత్రి జి.పరమేశ్వర్, ఉన్నత విద్యాశాఖ మంత్రి ఎం.సి.సుధాకర్,

హాజరైన అధికారులు, ప్రతినిధులు

క్యాన్సర్ ఆసుపత్రి నమూనా పరిశీలిస్తున్న మంత్రులు

న్యూఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి టి.బి.జయచంద్ర, ఎమ్మెల్యేలు సురేష్‌గౌడ, జ్యోతిగణేశ్, కులపతి వెంకటేశ్వరులు, రిజిస్ట్రార్ నాహిదా జమ్‌జమ్, సిండికేట్ సభ్యులు, జిల్లా యంత్రాంగం, ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం తల్లిబిడ్డల క్యాన్సర్ ఆసుపత్రిని మంత్రులు జి.పరమేశ్వర్, సుధాకర్, మాజీ మంత్రి రాజణ్ణ, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు, వైద్యాధికారులు ప్రారంభించారు. ఆఖరు నిమిషంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య జిల్లా పర్యటన రద్దు రావడంతో.. గవర్నర్, మంత్రులు పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.

'నైతిక విలువలు క్షీణిస్తున్నాయి'

జ్యోతి వెలిగిస్తున్న రమేశ్ కుమార్, సుధాకర్ తదితరులు

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : రాజకీయాల్లో నైతిక విలువలు క్షీణిస్తున్నాయని మాజీ స్పీకర్ కేఆర్ రమేశ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. బలవంతులు, శ్రీమంతుల కనుసన్నల్లోనే రాజకీయాలు కొనసాగుతున్నాయని చెప్పారు. కన్నడ భవన్‌లో వి.కృష్ణారావు అభిమానుల సంఘం ఏర్పాటు చేసిన శతాబ్ది ఉత్సవాలను మంత్రి డాక్టర్ ఎంసీ సుధాకర్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఏడో దశాబ్దంలో కాంగ్రెస్ టిక్కెట్ దొరికితే, ఇందిర చిత్రం పట్టుకుని ప్రచారం చేస్తే సరిపోయేదని గుర్తు చేశారు. గౌరీబిదనూరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా, మూడుసార్లు ఎంపీగా ఎన్నికైన వి.కృష్ణారావు అందరితో సరళంగా వ్యవహరించేవారని గుర్తు చేశారు. చిక్కబళ్లాపుర లేదా గౌరీబిదనూరులో ఆయన విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు పార్టీ పెద్దలు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి శివశంకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నాగరాజ్, నాయకులు నంది అంజనప్ప, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యావంతులుగా తీర్చిదిద్దాలి

విద్యార్థులతో మేయర్ సత్య, శ్రీధర్ తదితరులు

హోసూరు, న్యూస్‌టుడే : విద్యార్థులను వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తూ ఉత్తమ విద్యావంతులుగా తీర్చిదిద్దాలని కార్పొరేషన్ మేయర్ ఎస్.ఎ.సత్య ఉపాధ్యాయులకు సూచించారు. హోసూరు కార్పొరేషన్ పరిధి కామరాజ కాలనీలోని తెలుగు, కన్నడ పాఠశాలలో ఏడో తరగతి విద్యార్థులకు కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం, కార్యకలాపాలు, నిర్వహణపై అవగాహన కల్పించడానికి ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. విద్యా కమిటీ ఛైర్మన్ హెచ్.శ్రీధర్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో మేయర్, ఉప మేయర్ సి.ఆనందయ్య, కమిషనర్ షబీర్ అహమ్మద్ ఆలం, ఆరోగ్య విభాగం ఛైర్మన్ ఎన్.ఎస్.మాదేశ్వరన్, ఆరోగ్య విభాగం అధికారి డాక్టర్ అజీత పాల్గొన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తును ఎలా మెరుగు పరచుకోవాలనే అంశాలపై చిట్కాలు వివరించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించడం, వాటిని పరిష్కరించే విధానాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామచంద్రప్ప, ఇన్‌ఛార్జి ఉపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మార్గదర్శి పుస్తకాలను అందజేశారు.

బ్రాహ్మణ సంక్షేమానికి ప్రోత్సాహం

సాధకులను సత్కరించిన మంత్రి దినేశ్‌గుండూరావు, ప్రముఖులు

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : బ్రాహ్మణ సముదాయాల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం సహకరిస్తుందని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దినేశ్‌గుండూరావు తెలిపారు. శుక్రవారం బబ్బూరు సేవా సమితి సభాప్రాంగణంలో కర్ణాటక బ్రాహ్మణ అభివృద్ధి మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తత్వజ్ఞానుల దినోత్సవం, ఆచార్యుల జయంత్యుత్సవాలను మంత్రి ప్రారంభించారు. బ్రాహ్మణ సముదాయం అభివృద్ధికి ప్రభుత్వం తరపున అందించే పథకాల పత్రాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సముదాయానికి చెందిన సాధకులు బి.వి.ఆచార్య, ఎన్.అనంతరామన్, శ్రీనాథ్, ఆర్.వి.జాగీర్‌దార్, కెప్టెన్ గోపీనాథ్, బి.కె.అనంతరావ్, రఘోత్తమ్ కొప్పర్, గంగమ్మ కేశవమూర్తి, త్రివేణిబాయి, ఎన్.అశ్రిత్, జి.ఎన్.నరసింహమూర్తినారాయణ్, రాఘవ విష్ణుబాళేరి, బి.ఎస్.జయప్రకాష్ నారాయణ్‌లను సత్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే దేశ్‌పాండే, బ్రాహ్మణ అభివృద్ధి మండలి అధ్యక్షుడు అసగూడు జయసింహ, మాజీ అధ్యక్షుడు అశోక్ హరనహళ్లి తదితరులు పాల్గొన్నారు.

సర్వజ్ఞనగర సమస్యలు పరిష్కరిస్తాం

పనులను పరిశీలిస్తున్న కమిషనర్ సునీల్‌కుమార్, తదితరులు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు ప్రజలు కూడా సహకరించాలని బెంగళూరు ఉత్తర నగరపాలికె కమిషనర్ సునీల్‌కుమార్ విజ్ఞప్తిచేశారు. శుక్రవారం ఇక్కడ ఆయన సర్వజ్ఞనగరలో అధికారులతో కలిసి పర్యటించారు. సమస్యలను గుర్తించి స్థానిక ప్రజలతో చర్చించారు. అసంపూర్ణంగా ఉన్న పనులను పరిశీలించారు. కాలువ నిర్మాణ పనులతో పాటు భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తామన్నారు. లోతట్టు ప్రదేశాలు తరుచూ ముంపునకు గురవుతున్న విషయం తెలిసిందే. ముంపు రహితంగా మార్చేందుకు కాలువ నిర్మాణ పనులను చేపట్టారు. పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. చెల్లఘట్ట రాజకాలువను పరిశీలించారు. కాలువలో పూడిక తొలగించకపోతే పలు ప్రదేశాలు ముంపునకు గురవుతున్నట్లు గుర్తించారు. ముంపు నుంచి పలు ప్రాంతాలకు విముక్తి కలిగిస్తామని కమిషనర్ ప్రకటించారు.

ఆధునిక పైథియన్ క్రీడోత్సవం ప్రారంభం

వేడుకల్లో రాష్ట్రాల నృత్య కళాకారులు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : రెండో జాతీయ సాంస్కృతిక పైథియన్ క్రీడా పోటీలు-2025 శుక్రవారం బెంగళూరు నగర విశ్వవిద్యాలయం ఆవరణలో ప్రారంభమయ్యాయి. పోటీలను సంస్థాపకుడు బిజేంద్ర గోయల్ ప్రారంభించి మాట్లాడారు. భారత సాంస్కృతిక ఇతిహాసంలో పైథియన్ పోటీలకు ప్రత్యేకత ఉందన్నారు. మూడు రోజుల పాటు జరిగే పోటీల్లో పది రాష్ట్రాల నుంచి రెండు వేల మంది పాల్గొంటున్నారు. సంగీతం, నృత్యం, డ్రాయింగ్, పెయింటింగ్, ముగ్గులు, మెహందీ, మల్లకంబ, సీలంబం, కళరియపట్టు తదితర సాంప్రదాయక పోటీలు ఉంటాయి.

అలరించిన రంజనీకీర్తి కథాకృతి

బెంగళూరు (సాంస్కృతికం) న్యూస్‌టుడే : నగరంలోగల చౌడయ్య మెమోరియల్ హాల్లో జరుగుతున్న కె.కె.మూర్తి స్మారక సంగీతోత్సవంలో భాగంగా గురువారం సాయంత్రం విద్వాన్ ఆనూరు అనంతకృష్ణ శర్మ నిర్వహించిన తాళవాద్య కచేరి ఆహూతుల హృదయాలను ఆకట్టుకుంది. 25 మంది వాద్యకళాకారులు (వేణువు, వీణ, వయోలిన్, మృదంగం, తబలా, ఘటం, కంజీర) కచేరీ వాద్య ధ్వనులు ఆడిటోరియంలో ప్రతిధ్వనించాయి. ఈ సందర్భంగా నిర్వహించిన విదుషి రంజనీ కీర్తి కథాకృతి కచేరి అలరించింది.

బ్యాంకు సేవలను వినియోగించుకోండి

బ్యాంకును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కెలమంగలం (డెంకణీకోట) న్యూస్‌టుడే : కెలమంగల ప్రజలు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని తళి ఎమ్మెల్యే రామచంద్రన్ సూచించారు. శుక్రవారం కెలమంగలం పట్టణంలో ఇండియన్ బ్యాంకు నూతన శాఖను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ధర్మపురి ఇండియన్ బ్యాంకు మేనేజర్ గోవిందరాజు, పట్టణ పంచాయతీ అధ్యక్షుడు దేవరాజు, ఈడీ మంజునాథ్, బ్యాంకు మేనేజర్ సుమంత్‌కుమార్, బాలమురగన్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి మృతదేహానికి పోస్టుమార్టం

కెలమంగలం (డెంకణీకోట) న్యూస్‌టుడే : కెలమంగలం శివారు చిన్నట్టి గ్రామంలో తల్లి చేతిలో హత్యకు గురైన ఐదేళ్ల ధ్రువన్ మృత దేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిర్వహించారు. ఈ కేసును కెలమంగలం పోలీసులు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తండ్రి, బంధువుల కోరిక మేరకు తహసీల్దార్ గంగై ఆధ్వర్యంలో కృష్ణగిరి వైద్య కళాశాల ప్రిన్సిపల్, ప్రధాన వైద్యుడు దండపాణి బృందం.. పాతిపెట్టిన మృత దేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం చేశారు. యూనియన్ ఆరోగ్యాధికారి రాజశేఖర్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ శంకర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ దానేశ్వరన్ ఉన్నారు.

కలబురగి జిల్లాలో ప్రమాదం?

కలబురగి : బీదర్- కలబురగి జిల్లాల సరిహద్దులోని అవరాద గ్రామ సమీపంలో శుక్రవారం రాత్రి మూడు వాహనాలు ఒకదానికొకటి ఢీకొనడంతో నలుగురు దుర్మరణం చెందారని సమాచారం అందింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. డీజిల్ ట్యాంకర్- బైక్- కారు ఢీకొనడంతో పెను విషాదం చోటుచేసుకుంది. కలబురగి శివార్లలోని కమలాపుర సమీప సిరిడిగా గ్రామానికి చెందిన నాగేంద్రప్ప (35), శివకుమార్ (27) అనే యువకులు ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తూ మృత్యువు పాలయ్యారు. బీదర్‌కు చెందిన నాగేంద్ర చిమ్మజి (42), చంద్రకళ (75) అనే వారు కారులో ప్రయాణిస్తూ మరణించారని తెలిసింది. ఈ ఘటనతో బీదర్- శ్రీరంగపట్టణ ప్రధాన రహదారిపై ట్రాఫిక్ తీవ్ర ఆటంకం ఏర్పడింది.

'వాసవీ పెనుగొండ'పై ఆర్య వైశ్యుల హర్షం

సేతురామ్

పావగడ, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ పశ్చిమగోదావరి జిల్లాలోని పెనుగొండ పట్టణం పేరును వాసవీ పెనుగొండగా మార్చినందుకు పావగడలోని ఆర్య వైశ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన కర్ణాటక ఆర్యవైశ్య మహాసభ సభ్యుడు ఇ.సేతురామ్ మాట్లాడుతూ పెనుగొండలో ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో నివసిస్తున్నారని, మా ఆరాధ్యదైవం కన్యకాపరమేశ్వరి అమ్మవారి పుట్టినిల్లు కావడంతో అక్కడి కూటమి ప్రభుత్వం పేరు మార్చడం అభినందనీయమన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, నేతలు పవన్ కళ్యాణ్, నారా లోకేష్, సవితమ్మ, ఏపీ ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ దుండి రాకేశ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

పథ సంచలన్‌కు అనుమతి ఇవ్వండి

కలబురగి : సంఘ పరివార్ ఏర్పడి వందేళ్లయిన సందర్భంగా చిత్తాపురలో ఈ నెల 13 లేదా 16న పథక సంచలన్‌ను నిర్వహించుకునేందుకు అనుమతి ఇవ్వాలని ఆర్‌ఎస్‌ఎస్ నేతలు కోరారు. దీనికి సంబంధించి సంఘ్ నేతలు అడ్వకేట్ జనరల్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.

రేపు సంజయ్‌నగర్‌లో కూచిపూడి నృత్య ప్రదర్శన

కళాకారిణి ఆరతి నాయర్

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : ప్రముఖ కూచిపూడి పరంపర ఫౌండేషన్ నాట్య శిక్షణ సంస్థ డైరెక్టర్ కూచిపూడి నాట్య విదుషి దీపా నారాయణన్ శశీంద్రన్ శిష్యురాలు ఆరతి నాయర్ కూచిపూడి నాట్య కళాంజలి పేరుతో సుందర నాట్యప్రదర్శన ఆదివారం సాయంత్రం జరుగనున్నది. అనేక సంవత్సరాలుగా దీపానారాయణన్ వద్ద నాట్యం అభ్యసిస్తూ వివిధ వేదికలపై ఆరతి అనేక నాట్య ప్రదర్శనలిచ్చి ప్రశంసలు అందుకుంది. ఆదివారం జరుగబోయే ప్రదర్శన సంజయ్ నగర్‌లోని రమణమహర్షి హెరిటేజ్ ఆడిటోరియం నృత్యాభిమానులను అలరించనుంది.

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

బెంగళూరు (యలహంక) న్యూస్‌టుడే : చిక్కజాల సంచార పోలీసుఠాణా పరిధిలో రహదారిపై సంచరిస్తున్న రోడ్డు రోలర్‌ను కారు ఢీకొనటంతో ప్రయాణిస్తున్న వెంకటరావు (73) మృతి చెందారు. డ్రైవర్, మరో ఇద్దరు ప్రయాణికులు గాయపడి.. స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అందరూ బనశంకరి నివాసులుగా గుర్తించారు. నలుగురు అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్తున్న సమయంలో ప్రమాదం జరిగింది.

● వేగంగా సంచరిస్తున్న కారు, ద్విచక్రవాహనాన్ని ఢీకొనటంతో ప్రైవేట్ ఉద్యోగి సతీశ్ (22) మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి హెబ్బాళ్ సంచార పోలీసుఠాణా పరిధిలో జరిగింది. రాత్రి 8గంటలకు హెబ్బాళ్ ఉపరితలవంతెనపై ఆ సంఘటన జరిగినట్లు పోలీసులు తెలిపారు.

స్నేహితుల మధ్య గొడవ.. ఒకరి హత్య

బెంగళూరు (యలహంక) న్యూస్‌టుడే : చిన్న కారణంతో స్నేహితులు మధ్య జరిగిన గొడవ హత్యకు దారితీసిన సంఘటన గురువారం రాత్రి బనశంకరి పోలీసుఠాణాపరిధిలో జరిగింది. కె.ఆర్.రోడ్డులో ఇద్దరు స్నేహితులు బీరుబాటిళ్లతో సురేష్ (45)ను పొడిచి హత్య చేసి పరారైనట్లు పోలీసులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన అతడిని ఆసుపత్రికి తరలించగా అర్ధరాత్రి మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులు కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

భార్య హత్య కేసులో భర్త అరెస్టు

బెంగళూరు (బాణసవాడి) న్యూస్‌టుడే : భార్య శీలాన్ని అవమానించి హత్య చేసి పరారైన నిందితుడు రవిచంద్రన అమృతహళ్లి పోలీసులు అరెస్టుచేశారు. పావగడ నివాసి అంజలి (20)ని హత్య చేసి పరారైన విషయం తెల్సిందే. మృతురాలు కూరగాయలు వ్యాపారం చేస్తుండగా నిందితుడు ట్రావెల్స్ కార్యాలయంలో డ్రైవర్‌గా పని చేస్తున్నారు. ఇతరులతో అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు.

రూ.12 లక్షల సొత్తు స్వాధీనం

బెంగళూరు (ఆడుగోడి) న్యూస్‌టుడే : ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న హిమాచల్‌ప్రదేశ్ నివాసి అమర్‌జిత్ శర్మను విల్సన్‌గార్డెన్ పోలీసులు అరెస్టు చేశారు. అతడి నుంచి రూ.12 లక్షల విలువైన 120 గ్రాముల బంగారు నగలు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో నిందితుడు దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.

విశ్రాంత ఉపాధ్యాయుడి ఇంట్లో చోరీ

పావగడ, న్యూస్‌టుడే : పట్టణంలోని టీచర్స్ కాలనీలో నివసిస్తున్న విశ్రాంత ఉపాధ్యాయుడు, కపాస అధ్యక్షుడు అంతరగంగ శంకరప్పపై శుక్రవారం రాత్రి దుండుగులు దాడి చేసి ఇంట్లోకి చొరబడి 20 గ్రాముల బంగారు ఎత్తుకెళ్లారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి దుండుగుల దాడిలో గాయపడిన శంకరప్పను ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

In The Court of The Junior Civil Judge, Kota. A.P.
O.S.No. 24 / 2024
Peduru Poornima ...Plaintiff
Vs
Peduru Vamsi Krishna Reddy ...Defendant

Notice to Defendant

Peduru Vamsi Krishna Reddy, S/o. Venkata Krishna Reddy, Residing at 28/3, 118D, 3rd Floor, 9th Main, Gokula 1st Phase, 1st Stage Mathikere, Bangalore - 560054.

పై నెంబరు కేసులో వాది మీ మీద పై వారి కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తేది: 24-11-2025న వాయిదా వేసియున్నారు. ఆరోజు ఉదయం 10-30 గంటలకు మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసింది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

బోమిడి సంజీవయ్య, B.A., B.L., అడ్వకేటు, గూడూరు. ఏ.పి.
Cell 94403 77805

IIన మాలూరు అసెంబ్లీ ఓట్ల లెక్కింపు

ముళబాగిలు, న్యూస్‌టుడే : ఈనెల 11న నిర్వహించే మాలూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓట్ల లెక్కింపు పరిశీలకుడిగా ఉత్తరప్రదేశ్ ఐఏఎస్ అధికారి ప్రభునారాయణ్ సింగ్‌ను ఎన్నికల సంఘం నియమించింది. కోలారు డిప్యూటీ డివిజనల్ అధికారి డాక్టర్ మైత్రిని రీకౌంట్ ఎన్నికల అధికారిగా నియమించారు. అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా శ్రీనివాసపుర, ముళబాగిలు, మాలూరు బంగారుపేట తహసీల్దార్లను నియమించారు. కోలార శివార్లలోని తమకా హార్టికల్చర్ కళాశాలలో ఈ కౌంటింగ్ జరుగనుంది

రీగల్ కేంద్రం ప్రారంభం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలకు ఆధునిక ఫర్నిచర్ సరఫరా చేసే ఇంటర్నేషనల్ వర్క్‌ప్లేస్ గ్రూపు నగరంలోని ఎంఎస్ఆర్ సౌత్ టవర్‌లో రీగల్ కేంద్రాన్ని ప్రారంభించింది. నగరంలో రీగల్ బ్రాండ్‌లను అభివృద్ధి చేసేందుకు తాము ఎం.ఎస్.రామయ్య డెవలపర్ అండ్ బిల్డర్ సంస్థతో ఒప్పందం చేసుకున్నట్లు ఆసంస్థ సీఈవో మార్క్ డిక్సన్ తెలిపారు. కట్టడాల్లో ఆధునిక ఫర్నిచర్ అమర్చేందుకు సిద్ధమన్నారు. బెంగళూరు నగరంలో వృత్తి నిపుణులు సంఖ్య ఎక్కువని, అందువల్ల అనేక మందికి ఉపాధి దొరుకుతుందని ఒక ప్రకటనలో తెలిపారు.

నేటి నుంచి నెట్‌కల్లప్ప ఈత పోటీలు

బెంగళూరు (క్రీడలు) న్యూస్‌టుడే : నగరంలోని పద్మనాభనగర కేపే నెట్‌కల్లప్ప ఈత కేంద్రంలో శనివారం నుంచి ప్రారంభం కానున్న ఈత పోటీల్లో అంతర్జాతీయ క్రీడాకారులు పాల్గొంటున్నారు. శుక్రవారం నిర్వాహకులు తెలిపిన వివరాల మేరకు భారతదేశంలో పేరుగాంచిన ఈత క్రీడాకారులు బరిలో పాల్గొంటారు. ఈ పోటీల్లో నగర వాసులు ఒలింపిక్ క్రీడాకారులు శ్రీహరినటరాజ్, దీనిధిదేసింగ్, రుజులా, మణికంఠ వంటి స్విమ్మర్లతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి 300కు పైగా క్రీడాకారులు పాల్గొంటున్నారు. పురుష, మహిళల విభాగంలో చక్కని ప్రతిభను కనబరచిన క్రీడాకారులకు బంగారు, వెండి, కాంస్య పతకాలతో పాటు నగదు పురస్కారాలు, వ్యక్తిగత పురస్కారాలు అందించనున్నారు. పోటీలను సాయంత్రం ద్రోణాచార్య ప్రశస్తి విజేత అంతర్జాతీయ ఈత క్రీడాకారుడు ప్రదీప్‌కుమార్ ప్రారంభించనున్నారు. రెండురోజుల పాటు ఈ పోటీలు జరగనున్నాయి.

వాతావరణంపై అవగాహన అవసరం

విద్యార్థులతో మహేశ్వర్‌రావు, తదితరులు

బెంగళూరు (యలహంక) న్యూస్‌టుడే : బాల్యం నుంచి వాతావరణంపై అవగాహన ఉండాలని గ్రేటర్ బెంగళూరు ప్రాధికార చీఫ్ కమిషనర్ మహేశ్వర్‌రావు తెలిపారు. శుక్రవారం ఇక్కడ పురభవన్‌లో గ్రేటర్ బెంగళూరు ప్రాధికార నేతృత్వంలో ఏర్పాటు చేసిన బెంగళూరు బాలలు వాతావరణం టాస్క్‌ఫోర్స్-2025 సమావేశాన్ని ఆయన ప్రారంభించారు. నగర వాతావరణం పలు మార్పులకు గురవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పచ్చదనం తక్కువ కావడమే ప్రధాన కారణమన్నారు. కాంక్రీట్ ప్రదేశాలు విస్తరించడం, వాయుమాలిన్యం, పచ్చదనం నాశనం, నీటి మాలిన్యం తదితర వాటి వల్ల మార్పులు వస్తున్నట్లు తెలిపారు. వీటిని నియంత్రించేందుకు ప్రాధికార అనేక కార్యక్రమాలను చేపడుతోందన్నారు. వాతావరణంపై నేటితరానికి అవగాహన ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

నవ్యాలోచనలపై అంతర్జాతీయ సదస్సు

పుస్తకావిష్కరణలో భీమరాయమైత్రి, రాఘవేంద్ర తదితరులు

బెంగళూరు (కెంగేరి) న్యూస్‌టుడే : నగరంలోని సీఎంఆర్ విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర, వాణిజ్య విభాగాల ఆధ్వర్యంలో శుక్రవారం ఓఎంబీఆర్ లేఅవుట్‌లోని విశ్వవిద్యాలయం శాటిలైట్ క్యాంపస్‌లో 'ఆర్థిక సాంకేతిక నవ్యాలోచన సవాళ్లు' అనే అంశంపై ఏర్పాటు చేసిన అంతర్జాతీయ సదస్సును ఐఐఎం నాగ్‌పూర్ డైరెక్టర్ డాక్టర్ భీమరాయమైత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్మరణ సంచిక, అర్థశాస్త్ర, సాంకేతికలో ప్రగతి గురించి రెండు పుస్తకాలను అవిష్కరించారు. సీఎంఆర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ హెచ్.బి.రాఘవేంద్ర అధ్యక్షతన జరిగిన సదస్సులో బిర్లా గ్లోబల్ విశ్వవిద్యాలయం మాజీ కులపతి సుధాకరపాండా, ఆర్‌బీఐ పరిశోధన విభాగం డైరెక్టర్ వినీత్‌కుమార్, ప్రముఖులు జోగేంద్రసింగ్, రిజిస్ట్రార్ జి.ఎన్.మోహన్‌బాబు, అర్థశాస్త్ర వాణిజ్య విభాగం డైరెక్టర్ బీబీ తివారి, ప్రవీణ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు దేశ విదేశాల నుంచి 460 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

బహిరంగ నోటీసు

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా: నా క్లయింట్ శ్రీ గూడూరు వెంకటేశ్వర్లు (తండ్రి: పోలయ్య), దక్షిణపు వీధి, వెంకటగిరి టౌన్, తిరుపతి జిల్లా పక్షాన ఈ పబ్లిక్ నోటీసు జారీ చేస్తున్నాను. విక్రేతలు శ్రీ మల్లవరపు అజేంద్రబాబు (ఫ్లాట్ 301, వెంగమాంబ అపార్ట్మెంట్స్, నందిగామ) మరియు శ్రీ మహమ్మద్ అబ్దుల్ వాహిద్ (డోర్ 21, రామచంద్రా లేఅవుట్, బెంగళూరు) 01-10-2014న నా క్లయింట్‌కు రూ.21,30,000/- ధరకు 92.57 అంకణాల (740.61 చ.గ.) ఖాళీ ప్లాటు (వెంకటగిరి మున్సిపాలిటీ, సర్వే నెం.267, పాళెంకోట రోడ్డు సమీపం, హద్దులు: తూ-పాళెంకోట రోడ్డు, ప-బలిజపాళెం రోడ్డు, ఉ-బలిజపాళెం రోడ్డు, ద-కాలనీ) విక్రయ అగ్రిమెంటు రాసి, అడ్వాన్సుగా రూ.12 లక్షలు తీసుకొని, మున్సిపల్ ప్లాన్ అప్రూవల్ మరియు ల్యాండ్ కన్వర్షన్ వచ్చిన వెంటనే మిగిలిన రూ.9,30,000/- తీసుకొని రిజిస్టర్ చేస్తామని ఒప్పుకున్నారు. అప్రూవల్స్ అన్నీ సమకూరినా 11 సంవత్సరాలుగా కాలయాపన చేస్తూ రిజిస్ట్రేషన్ చేయించడం లేదు, పదేపదే సంప్రదించినా స్పందన లేదు. మీలో రెండవ వారు అయినా మహమ్మద్ అబ్దుల్ వాహిద్ అనువారు ఉద్దేశపూర్వకంగా మా క్లైంట్‌కు రిజిస్టర్ చేయకూడదని నెపంతో ఉన్నారు గనుక ఈ నోటీసు జారీ చేస్తున్నాము. ఈ నోటీసు జారీ చేసిన రోజు నుంచి 15 రోజుల లోపు మిగిలిన మొత్తం తీసుకొని నా క్లయింట్ పేరున రిజిస్టర్ చేసి స్వాధీనం చేయాలి, లేనిచో స్పెసిఫిక్ పెర్ఫార్మెన్స్ సివిల్ సూట్, మరియు IPC 420 క్రిమినల్ కేసుతో పాటూ 11 ఏళ్ల వడ్డీ-నష్ట పరిహారం-కోర్టు ఖర్చులు వసూలు చేస్తాం. నా క్లయింట్ ఇప్పటికీ పూర్తి మొత్తం చెల్లించి రిజిస్టర్ చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ షెడ్యూల్ ఆస్తి పై ఎవరూ క్రయ విక్రయాలు జరపరాదు, జరిపితే చట్టపరమైన చర్యలకు బాధ్యులు.

PETLURU RAMAPRASAD, B.A., B.L., **ADVOCATE**
Venkatagiri Town, Tirupati Dist PH: 9441108296

బళ్లారి

• బళ్లారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

దివ్యాంగులకు దరఖాస్తుల గడువు పెంపు

రాయచూరు, న్యూస్‌టుడే: దివ్యాంగులు 2025-26 ఏడాదికి సంబంధించిన వివిధ పథకాలకు దరఖాస్తు చేసుకునే గడువు నవంబరు 15 వరకు పొడిగించినట్లు జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైద్య పరిహార, ప్రతిభావంత విద్యార్థులకు ప్రోత్సాహధనం, నిరుద్యోగ భృతి, మరణ పరిహార నిధి పథకాలకు సాయం చేస్తారు. అందులకు టాకింగ్ ల్యాప్‌టాప్, బ్రైల్ కిట్, బ్యాటరీ ఆధార చక్రాలు, ద్విచక్ర వాహనాలు, వినికిడి లోపం ఉన్న వాళ్ల స్వయం ఉపాధి పొందేందుకు కుట్టుమెషీన్లు పంపిణీ చేస్తారు. ఆసక్తి గల వారు సేవా సింధు, కర్ణాటక ఒన్ బెంగళూరు ఒన్ వెబ్‌సైట్లలో దేని నుంచయినా పంపుకోవచ్చని చెప్పారు.

9న నృపతుంగ పురస్కారాలు

రాయచూరు, న్యూస్‌టుడే: కన్నడ రాజ్యోత్సవాల సందర్భంగా వివిధ రంగాల్లో సాధకులకు ఈ నెల 9న కన్నడ భవన్‌లో నృపతుంగ పురస్కారాలను ప్రదానం చేస్తామని హోసమని ప్రకాశన సంస్థ అధ్యక్షుడు జబీర్ అహ్మద్ వెల్లడించారు. ఆయన శుక్రవారం పత్రికా భవన్‌లో విలేకర్ల గోష్ఠిలో మాట్లాడారు. అణ్ణప్ప మేటి గౌడ, మహబూబ్ పాషా, రఘునాథరెడ్డి (పత్రికా రంగం), విక్రమరాజా, వేణు, సోనమ్మ (కళా రంగం), ఎం.ఆర్.భేరి (సమాజ సేవ), హెచ్.పద్మ (సీబీయూన)ను ప్రశస్తులకు ఎంపిక చేశామని వివరించారు. కన్నడ అభిమానులు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో కార్యదర్శి శివ, ఉపాధ్యక్షురాలు పర్వీన్ బేగం, రఫిక్, శివమ్మ, మహేంద్రసింగ్ పాల్గొన్నారు.

పాలక మండళ్లలో అధికారుల పాలన

రాయచూరు కార్పొరేషన్

రాయచూరు, న్యూస్‌టుడే: పట్టణ పాలక మండళ్ల (కౌన్సిల్) పదవీ కాలం ముగిసిన స్థానిక సంస్థల పాలనపై ప్రభుత్వం దృష్టి సారించింది. రాష్ట్ర వ్యాప్తంగా 42 నగరసభలు(సిటీ మున్సిపాలిటీ), 53 పురసభలు(టౌన్

నగరాభివృద్ధి శాఖ ఆదేశాలు జారీ

మున్సిపాలిటీ), 23 పట్టణ పంచాయతీలకు అధికారులను నియమిస్తూ నగరాభివృద్ధి శాఖ అధీన కార్యదర్శి టి.మంజునాథ్ ఆదేశాలు వెలువరించారు. రాయచూరు జిల్లాలోని సింధనూరుకు పాలనాధికారి నితీష్, దేవదుర్గ పురసభకు రాయచూరు ఉప విభాగం అధికారి(సహాయక కమిషనర్) గజానన బాళె, ముదగల్, లింగసూగూరు పురసభలకు లింగసూగూరు ఉప విభాగం అధికారికి బాధ్యతలు అప్పగించారు. సింధనూరు నగరసభ కౌన్సిల్ పదవీ కాలం అక్టోబరు 24వ తేదీకి, దేవదుర్గ పాలకుల గడువు అక్టోబరు 18వ తేదీకి, ముదగల్‌లో పాలన అక్టోబరు 24కు, లింగసూగూరు కౌన్సిల్ గడువు అక్టోబరు 30వ తేదీకి ముగిసింది. పాలనాపరమైన పనులు సాఫీగా జరిగేందుకు అధికారుల నియామకం జరిగింది.

ఎన్నికలకు ఐదు నెలలు అవసరం

వార్డుల రిజర్వేషన్లు కేటాయించిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలి. ఇందుకు ఐదు నెలల సమయం అవసరమని ప్రభుత్వం భావిస్తోంది. 150 రోజుల కాలం ఉన్నత న్యాయస్థానాన్ని జిల్లా కోరింది. కోర్టు సూచన వెల్లడైన తర్వాత ఎన్నికల ప్రక్రియ జరుగుతుంది. రాయచూరు నగర పాలక సంస్థ పదవీ కాలం నవంబరు 2వ తేదీ ముగిసింది. రెండో విడతలో 30 నెలల వ్యవధి పూర్తికానందున కౌన్సిల్ రద్దు చేయరాదని కార్పొరేటర్లు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. 2027 ఫిబ్రవరి వరకు కొనసాగేలా తాత్కాలిక స్టే లభించిందని కార్పొరేటర్ జయణ్ణ తెలిపారు. తొలి కౌన్సిల్ సమావేశం జరిగినప్పటి నుంచి పరిగణనలోకి తీసుకుంటామని ఎన్నికల కమిషన్ వెల్లడించింది. ఈ నియమం ప్రకారం ఒక వేళ స్టే తొలగిస్తే వచ్చే ఏడాది రాయచూరు కార్పొరేషన్‌కు ఎన్నికలు జరుగుతాయి.

నిండిన జలాశయాలు

రాయచూరు, న్యూస్‌టుడే: కృష్ణానది ముఖ్య జలాశయాలైన ఆలమట్టి, నారాయణపురాల్లో గరిష్ఠ నీటి మట్టం నమోదైంది. శుక్రవారం ఉదయం ఆలమట్టిలో 123.081 టీఎంసీలు, నారాయణపురలో 33.315 టీఎంసీలతో తొణికిసలాడుతున్నాయి. ఆలమట్టి ఇన్ ఫ్లో 10,780, ఔట్ ఫ్లో 9 వేల క్యూసెక్కులు నమోదైంది. నారాయణపుర ఇన్ ఫ్లో 11 వేలు, ఔట్ ఫ్లో 3 వేల క్యూసెక్కులు ప్రవహిస్తున్నాయి. ఈ జలాశయం నుంచి వివిధ కాల్వలకు 7,400 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువన కురుస్తున్న వానలతో ప్రవాహం పెరగడంతో జలాశయాలు నిండుకుండలను తలపిస్తున్నాయి.

ఐబీలో ఎమ్మెల్యే కార్యాలయం

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు పాత ఐబీ (ప్రభుత్వ అతిథి గృహం)లో శాసనసభ్యుడు బాదర్లి హంపనగౌడ తన నూతన కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఏడాదిగా కార్యాలయం కోసం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల మధ్య జరుగుతున్న రాజకీయ రగడకు తెరపడింది. కిందటేడాది ఓవైపు ఎమ్మెల్యే బాదర్లి, మరోవైపు విధాన పరిషత్ సభ్యుడు బసనగౌడ బాదర్లి తమ కార్యాలయం కోసం కాడా కచేరిని ఎంపిక చేసుకున్నారు. నువ్వా-నేనా అంటూ ఇద్దరూ పోటీపడి తలో తాళం వేశారు. దీంతో రగడ చోటు చేసుకుని అది ఎవరికీ దక్కలేదు. పాత ఐబీలో ఎమ్మెల్యే బాదర్లి తన కార్యాలయాన్ని అన్ని హంగులతో సిద్ధం చేసుకుని శుక్రవారం పూజా కార్యక్రమంతో ప్రారంభించారు. తహసీల్దారు అరుణ్, ఈవో చంద్రశేఖర్, పలు శాఖల అధికారులు, పార్టీ సీనియర్ నాయకులు ఎం.కాళింగప్ప, బాబుగౌడ, రాజుగౌడ, ఖాజీ మాలిక్, అనిల్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ బసనగౌడ బాదర్లి కూడా తన ప్రత్యేక కార్యాలయాన్ని వ్యవసాయ శాఖ వద్ద సిద్ధం చేయిస్తున్నారు.

ఆర్టీఓ కార్యాలయాలపై లోకాయుక్త దాడులు

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : రాజధాని నగరంలోని ఆర్టీఓ కార్యాలయాలపై లోకాయుక్త అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. కార్యాలయాల్లో ఉన్న దస్తాజులను స్వాధీనం చేసుకున్నారు. ఆర్టీఓ కార్యాలయాల్లో అవినీతి పేట్రేగినట్లు ఫిర్యాదులు రావడంతో ఈ దాడులు నిర్వహించారు. యశ్వంతపుర, ఇందిరానగర, రాజాజీనగర, యలహంక, కల్యాణనగర, కృష్ణరాజపురం ఆర్టీఓ కార్యాలయాల్లో లోకాయుక్త అధికారులు తనిఖీలు రాత్రి వరకు కొనసాగించారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

07-11-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1625.85	1632.00
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	5,717	10,601
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	8,584	10,241
నీటి నిల్వ (టి.ఎం.సి)	79.300	101.773

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

రన్యారావుపై అభియోగపత్రం

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : దుబాయ్, ఇతర దేశాల నుంచి అక్రమంగా బంగారాన్ని తీసుకువస్తూ దొరికిపోయిన నటి రన్యారావు, ఇతర నిందితులపై అభియోగపత్రాన్ని దాఖలు చేసేందుకు డీఆర్ఐ అధికారులు సన్నాహాలు చేపట్టారు. ఈ ఏడాది మార్చి 3న రాత్రి రూ.12.3 కోట్ల విలువైన బంగారాన్ని తీసుకువస్తూ పట్టుబడిన ప్రయం తెలిసిందే. మరో నలుగురితో కలిసి గత రెండేళ్లలో ఆమె రూ.102 కోట్ల విలువైన అక్రమాలకు పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో గుర్తించారు. రన్యారావు బ్యాంకు ఖాతాల్లో ఉన్న నగదును, ఇంట్లో లభించిన కొంత బంగారాన్ని జప్తు చేశారు. విచారణ ఖైదీలుగా ఉన్న ఐదుగురు నిందితులు బెయిలు కోసం వేసుకున్న అర్జీలను న్యాయస్థానం తోసిపుచ్చుతూ వస్తున్న విషయం తెలిసిందే.

విజయవంతంగా విజ్ఞాన ప్రదర్శన

రాయచూరు, న్యూస్‌టుడే: నగరంలోని ఎల్‌వీడీ కళాశాలలో రెండు రోజులు నిర్వహించిన విజ్ఞాన, సమాజ విజ్ఞాన వస్తు ప్రదర్శన శుక్రవారం ముగిసింది. జిల్లాలోని పలు పీయూసీ కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. లండన్ వంతెన, కర్ణాటక విధానసౌధ, లోక్‌సభ, రాకెట్ ప్రయోగం, స్మార్ట్ డస్ట్ బిన్స్ వాడకం, ఇండియా గేట్, హంపీ రాతి రథం, అయోధ్యలోని రామమందిరం నమూనాలతో పాటు మొత్తం 100కు పైగా ప్రదర్శనలో ఉంచారు. వివిధ విద్యాలయాల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, విద్యార్థులు ప్రజలు వీక్షించారు. తొలిసారి కార్యక్రమానికి ఉత్తమ స్పందన లభించినట్లు తారానాథ్ విద్యాసంస్థ ఛైర్మన్ సుఖాని హర్షం వ్యక్తం చేశారు.

పాల్గొన్న పీయూసీ కళాశాలల విద్యార్థులు

కుమార.. ఆలయాల యాత్ర

బెంగళూరు (ఆడుగోడి), న్యూస్‌టుడే : మైసూరు, చామరాజనగర జిల్లాల్లో కేంద్ర మంత్రి కుమారస్వామి, ఆయన భార్య అనిత కుమారస్వామి శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. నంజనగూడు నంజుండేశ్వర ఆలయంలో బెల్లంతో తులాభారం వేయించుకుని మొక్కు తీర్చుకున్నారు. ఈసందర్భంగా మాజీ మంత్రి సా.రా.మహేష్ తదితరులు ఆయనకు సహకరించారు. ఉదయమే చాముండేశ్వరి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మైసూరు జిల్లా పంచాయతీ సమావేశ మందిరంలో దిశా సమితి సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ప్రగతిపై ఆరా తీశారు.

ఉద్యమాలపై ఉక్కు పిడికిలి

రాజధాని సెంట్రల్ విభాగంలో ఎంతో కీలకమైంది స్వాతంత్ర్య ఉద్యానవనం. ఉద్యమాలు నిర్వహించడానికి, నిరసన వేదికల ఏర్పాటుకు ఆ ప్రాంతాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించింది. అక్కడికి అతి చేరువలోనే ముఖ్యమంత్రి నివాసం, విధానసౌధ, రాజ్‌భవన్‌లు ఉండటంతో ఉద్యమకారులు తరచుగా అటు దూసుకెళుతుంటారు. ఆ ప్రాంతాలకు అనుసంధానంగా ఉన్న శేషాద్రిరోడ్డుపై తరచుగా తలెత్తే ఆందోళనలను కట్టడిచేసి- ఉద్యమకారులు స్వాతంత్ర్య ఉద్యానవనానికే పరిమితం చేయడానికి ఉక్కు కడ్డీలతో.. ఇదిగో ఇలా భారీ అడ్డుగోడలు సిద్ధం చేశారు. శేషాద్రిరోడ్డును ఎలాంటి పరిస్థితిలోనైనా దిగ్బంధించడానికి ఈ ఉక్కు కుడ్యాలు ఉపకరిస్తాయని పోలీసులు భావిస్తున్నారు. **-న్యూస్‌టుడే, బెంగళూరు**

పులుల భయంతో సఫారీ బంద్

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : బండిపుర- నాగరహొళె సఫారీని శనివారం నుంచి నెల రోజులపాటు బంద్ చేస్తున్నట్లు అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ బి.ఖండ్రె శుక్రవారం వెల్లడించారు. మానవులు, వన్యజీవుల సంఘర్షణ నేపథ్యంలో ట్రెక్కింగ్, సఫారీ నిలిపివేసి, మనుషులు, జంతువులపై దాడికి దిగుతున్న పులుల వేటకు అటవీ సిబ్బంది కార్యాచరణ పథకాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు. ఉన్నతాధికారుల లిఖిత పూర్వక నివేదిక ఆధారంగా పైనిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మైసూరు జిల్లాలో తాజాగా ఓ రైతును పులి కడతేర్చిన క్రమంలో ఈ సఫారీ నిలిపివేస్తున్నామన్నారు. మైసూరు, చామరాజనగర జిల్లాల పరిధిలో బండిపుర, నాగరహొళె అటవీ సరిహద్దులు విస్తరించాయని గుర్తుచేశారు.

బండిపుర అటవీ ప్రాంతం బంద్

పురుషోత్తముడికి పుష్పాభిషేకం

రాయచూరు, న్యూస్‌టుడే: శ్రీవారి కల్యాణోత్సవంలో భాగంగా దేవదేవుడి దంపతులకు పుష్పయాగం నేత్రానందంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి తెప్పించిన 36 రకాల పూలతో అర్చకులు శ్రీనివాసుడు, భూదేవి, శ్రీదేవికి పుష్పార్చన చేశారు. నవోదయ నగర్ వెంకన్న ఆలయ ఆవరణలో శుక్రవారం మధ్యాహ్నం 3.30 గంటలకు మొదలైన పుష్పాభిషేకం సాయంత్రం 6.30 గంటల వరకు కనుల పండువగా జరిగింది. అనంతరం కుంభ సమర్పణ, బ్రహ్మఘోష, ఆశీర్వచనం కార్యక్రమాలు ఆచరించారు. నవోదయ కళాశాలల ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ సుంకి స్వాతిరెడ్డి, డైరెక్టర్ డాక్టర్ సుంకి అమృత్‌రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ తాడిపత్రి శ్రీనివాస్, ఫిజియోథెరపీ ప్రిన్సిపల్ డాక్టర్ కౌశిక్ రెడ్డి, మేనేజర్ మోహన్ రెడ్డి వీక్షించారు. చివరి రోజు కావడంతో భక్తులు అధికంగా తరలి వచ్చారు. గర్భగుడిలోని విగ్రహానికి ఉదయం అభిషేకం చేశారు. ఉత్సవమూర్తికి స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లిన మూడు రోజులు కార్యక్రమాలు వైభవంగా ముగిశాయి.

పుష్పార్చన చేస్తున్న అర్చకులు

కేంద్రంపై నిందలేల?

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : చెరకు రైతుల సమస్యలను పరిష్కరించడం చేతకాక కేంద్రంపై ఆరోపణలు చేయడం కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి తగదని కేంద్ర మంత్రి కుమారస్వామి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన శుక్రవారం మైసూరులో విలేకర్లతో మాట్లాడారు. నిధుల కొరత పేరిట పాలన మసకబారుతోందని, సమస్యలు తలెత్తినప్పుడు కేంద్రాన్ని తిట్టిపోసి పబ్బం గడుపుకొంటున్నారని ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను నిందించారు.

భక్తులకు మౌలిక వసతులు కల్పించండి

రాయచూరు, న్యూస్‌టుడే: రాయచూరు తాలూకా దేవసూగూరు సూగూరేశ్వర జాతరకు వచ్చే భక్తులకు అవసరమైన మౌలిక వసతులను సమకూర్చాలని గ్రామీణ నియోజకవర్గం శాసన సభ్యుడు బసనగౌడ దద్దల్ సూచించారు. ఆయన శుక్రవారం సూగూరేశ్వర స్వామిని దర్శించుకున్నారు. జాతర నిర్వహణపై చర్చించేందుకు అధికారులు, గ్రామ ప్రముఖులు, పంచాయతీ ప్రతినిధులతో సమావేశయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రథోత్సవానికి కర్ణాటక భక్తులే కాక పొరుగు రాష్ట్రాల నుంచి అసంఖ్యాకంగా విచ్చేస్తున్నందున కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ సందర్భంగా దద్దల్ దేవసూగూరు రెండో క్రాస్ నుంచి దేవాలయం వరకు నిర్మించిన రహదారిని, విద్యుత్తు దీపాలను ప్రారంభించారు. ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్మించిన నాలుగు అదనపు గదులను అంకితం చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న బసనగౌడ

పొగాకు రహిత సమాజంగా మారుద్దాం

రాయచూరు, న్యూస్‌టుడే: పొగాకు సేవన వల్ల కల్గే దుష్పరిమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా పాలనాధికారి నితీష్ అధికారులకు సూచించారు. జిల్లా పాలనాధికారి కార్యాలయ సభాభవన్‌లో ఏర్పాటైన పొగాకు నియంత్రణ సమన్వయ సమితి సమావేశానికి నితీష్ అధ్యక్షత వహించి మాట్లాడారు. జాతీయ అభియాన్ ఆరోగ్య 3.0 మార్గ దర్శకాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని కోరారు. జిల్లాలో కనీసం 30 గ్రామాలను పొగాకు ముక్త ప్రాంతాలుగా మార్చాలన్న లక్ష్యంతో కృషి చేయాలని నిర్దేశించారు. పౌర సంబంధాల శాఖ, జిల్లా ఆరోగ్య కార్యాలయం, విద్యాశాఖ సహకారంతో క్షేత్ర స్థాయిలో ప్రచారం నిర్వహించాలని సూచనలు చేశారు. నివేదికలను ఎప్పటికప్పుడు రాష్ట్ర ఎంఐఎస్ పోర్టల్‌కు పంపాలన్నారు. ఈ సందర్భంగా అభియాన్ గోడపత్రాన్ని ఆవిష్కరించారు. డీహెచ్‌ఓ డాక్టర్ సురేంద్రబాబు, ఆర్‌సీహెచ్ అధికారిణి డాక్టర్ నందితా, సర్వేక్షణాధికారి డాక్టర్ గణేశ్, ఆరోగ్య శిక్షణాధికారి ఈశ్వర్ దానప్ప, ఉప అధికారి బసయ్య, పౌర సంబంధాల సహాయక అధికారి గవిసిద్ధప్ప హోసమని హాజరయ్యారు.

గోడ పత్రికను విడుదల చేస్తున్న అధికారులు

ఘనంగా సంస్థాపనా దినోత్సవం

సిరివార,(మాన్వి): భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పిల్లల(బుల్ బుల్)దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా, తాలూకా సంస్థలు, శాంతినికేతన్ పాఠశాలల సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని అట్టహాసంగా ఆచరించారు. విద్యార్థులు పట్టణంలో జాతా నిర్వహించి విరాళాలు సేకరించారు. సమకూరిన విరాళాలను మాడగిరిలోని వాత్సల్య అనాథ ఆశ్రమానికి అందించారు. ఈ సందర్భంగా శాంతినికేతన్ సంస్థ ప్రిన్సిపల్ అనురాధ, ఫ్లాక్‌నాయకురాలు ఉమాదేవి, బాబు, మహేశ్ అరికేరి, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతా నిర్వహిస్తున్న స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు

నేటి నుంచి రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ టోర్నీ

రాయచూరు, న్యూస్‌టుడే: జిల్లా బ్యాడ్మింటన్ సమాఖ్య, విక్టరీ బ్యాడ్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 8 నుంచి 13 వరకు నగరంలోని మహాత్మాగాంధీ మైదానంలో రాష్ట్ర స్థాయి టోర్నీ నిర్వహిస్తామని జిల్లా బ్యాడ్మింటన్ సమాఖ్య అధ్యక్షుడు బెల్లం కిరణ్ వెల్లడించారు. ఆయన శుక్రవారం పత్రికా భవన్‌లో విక్టరీ అకాడమీ కోచ్ కొంగర అరవింద్‌తో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అండర్-11, 13 ఏళ్ల బాలురు, బాలికలకు వేరు వేరుగా సింగిల్స్ డబుల్స్ పోటీలు ఉంటాయని వివరించారు. వివిధ జిల్లాల నుంచి 500 మందికి పైగా క్రీడాకారులు హాజరవుతారని అంచనా వేశామన్నారు. ఉచిత వసతి, భోజన ఏర్పాట్లు చేశామని, విజేతలకు నగదు బహుమతిని అందజేస్తామని వివరించారు. నిర్వహణకు రూ.8 లక్షల నుంచి రూ.10 లక్షలు కాగలవని తెలిపారు. ప్రతిభావంతులకు గుర్తింపు, ప్రోత్సాహం ఇవ్వడానికే టోర్నీ నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో చేతన్ దోఖా, తాయనగౌడ, సోమార్జున, రమేశ్ పాల్గొన్నారు.

పాత్రికేయులకు వివరిస్తున్న బెల్లం కిరణ్

అభివృద్ధి పనుల్లో జాప్యాన్ని సహించం

మాన్వి, న్యూస్‌టుడే: అభివృద్ధి పనుల్లో జాప్యాన్ని, నిర్లక్ష్యాన్ని సహించేది లేదని రాష్ట్ర చిన్ననీటి శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి ఎన్.ఎస్.బోసురాజు హెచ్చరించారు. తాలూకాలోని బాగలవాడ, కరేగుడ్డ, నడిగడ్డ క్యాంపు, పార్వతమ్మ క్యాంపుల్లో ఆయన ఎమ్మెల్యే హంపయ్యనాయక్‌తో కలిసి వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోట్లాది రూపాయలను వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని పనులను సకాలంలో పూర్తి చేయాల్సిందేనని సూచించారు. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. పనుల్లో నాణ్యత తగ్గరాదని చెప్పారు. పార్వతమ్మ క్యాంపులో కార్మికులు తమకు నివాస స్థలాలను కేటాయించాలని వినతిపత్రం అందించారు. బాగలవాడలో సముదాయ భవనం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రహదారి, కరేగుడ్డలో హైమాస్ట్ దీపాలను ప్రారంభించారు. పార్వతమ్మక్యాంపు, నడిగడ్డ క్యాంపుల్లో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గఫూర్, పికార్డు బ్యాంకు అధ్యక్షుడు రాజాశ్యాం సుందర్‌నాయక్, కాంగ్రెస్ ప్రముఖులు శరణయ్యనాయక్, దేవేంద్రప్ప, క్యాంపు ప్రముఖులు మూలరాజు, మురళి, రాంబాబు, వెంకటరావు, శ్రీనివాస్, హరి, వీరరాజు, విజయకుమార్, సంగారావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న మంత్రి బోసురాజు, ఎమ్మెల్యే హంపయ్యనాయక్



(c) eenadu

ఈనాడు
ఒడిశా
శనివారం నవంబరు 8, 2025

వందేమాతరం...సమగ్రత, అఖండతల మూల మంత్రం

ప్రసంగిస్తున్న సీఎం మోహన్, ఆసీనులై ఉన్న మనోజ్, అనూగార్గ్ తదితరులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: వందేమాతర గీతం జాతిని జాగృతం చేస్తున్న సాధనమని, దేశ సమగ్రత, అఖండతలకు మూలమంత్రమని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి చెప్పారు. వందేమాతరం తారక మంత్రానికి 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం హస్తినలో ప్రధాని నరేంద్రమోదీ దీనిపై విపులంగా వివరించారు. ప్రధాని కార్యక్రమం దేశవ్యాప్తంగా ప్రత్యక్ష ప్రసారం కాగా, భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో సీఎం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మనోజ్ అహుజా, అభివృద్ధి కమిషనర్ అనూగార్గ్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అందరూ వందేమాతర గీతం ఆలపించారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలు, పోలీసు కార్యాలయాలు, విద్యాలయాల్లో నిర్వహించారు.

ప్రత్యేక కవాతు..

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: 'వందే మాతరం' గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గంజాం జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం ముమ్మరంగా కార్యక్రమాలు చేపట్టారు. గంజాం పోలీసు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఛత్రపురంలోని రిజర్వు పోలీసు మైదానంలో వేడుకలు నిర్వహించారు. గంజాం ఎస్పీ శుభేందు కుమార్ పాత్ర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రత్యేక కవాతు, పోలీసు బ్యాండు మేళం ప్రదర్శన నిర్వహించారు. వివిధ పోలీసు స్టేషన్ల పరిధుల్లో నిర్వహించిన వేడుకల్లో పోలీసులు, పాఠశాలల విద్యార్థులు పాల్గొని సామూహికంగా 'వందే మాతరం' గేయాన్ని ఆలపించారు.

గానాలాపన చేస్తున్న ఉన్నతాధికారులు

సామూహిక గీతాలాపనల్లో పాల్గొన్న గంజాం ఎస్పీ శుభేందు పాత్ర్. ఇతర అధికారులు, సిబ్బంది

బలిజత్ర... నేత్రపర్వం

చారిత్రక నగరం కటక్‌లో బలిజత్రా సందర్శకులను అలరిస్తోంది. విద్యుత్తు కాంతులతో మహానది పరివాహక ప్రాంతం ధగధగలాడుతోంది. ఒకవైపు ప్రదర్శనల స్టాళ్లు, మరోవైపు సాంస్కృతిక కార్యక్రమాలు రంజింపజేస్తున్నాయి. గృహోపకరణాల సామగ్రి, ఫాస్ట్‌ఫుడ్ విక్రయాలు ఊపందుకున్నాయి. ఈ నెల 5 నుంచి ప్రారంభమైన బలి జత్ర 12 వరకు కొనసాగనున్న సంగతి తెలిసిందే.

–న్యూస్‌టుడే, భువనేశ్వర్

విద్యుత్తు కాంతుల ధగధగతో బలిజత్ర ఆవరణ

11న ఎస్పీ వ్యక్తిగతంగా హాజరు కావాలి

హైకోర్టు ఆదేశం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పితబాస పండా హత్య కేసులో ఇటీవల మీడియా ముందు వివరాలు తెలిపిన బ్రహ్మపుర ఎస్పీ డాక్టర్ శ్రవణ వివేక్.ఎం ఈ నెల 11న 10.30 గంటలకు హైకోర్టులో వ్యక్తిగతంగా హాజరవ్వాలని న్యాయస్థానం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. తాను ప్రసార సాధనాల ముందు వెల్లడించిన వివరాలు ఎస్పీ శుక్రవారం లిఖిత పూర్వకంగా సమర్పించారు. పరిశీలించిన న్యాయస్థానం సంతృప్తి చెందలేదు. పూర్తి సత్యపాఠంగా (ప్రమాణ పత్రం) ఈ నెల 10న సమర్పించి 11న స్వయంగా హాజరవ్వాలని ఆదేశించింది. తదుపరి విచారణలో ఎస్పీ పేర్కొన్న అంశాలు కోర్టు ధిక్కరణకు వస్తాయా? అన్నదానిపై విచారణ జరగనుంది. పితబాస హత్య కేసులో మీడియాకు వివరాలు తెలియజేసిన ఎస్పీ బ్రహ్మపుర అసెంబ్లీ స్థానం ఎన్నిక అంశం హైకోర్టు పరిశీలనలో ఉందని, తీర్పు ప్రస్తుత ఎమ్మెల్యే కె.అనిల్‌కుమార్‌కు ప్రతికూలంగా వస్తే, బ్రహ్మపుర స్థానానికి ఉప ఎన్నిక జరుగుతుందని, ఇది తమకు కలిసొస్తుందని హత్యకు ప్రేరేపించిన బిక్రం పండా, పింటుదాస్‌లు కుట్రపన్ని షార్ప్ షూటర్లకు సొమ్ము చెల్లించేలా డీల్ కుదుర్చుకున్నట్లు ఎస్పీ పేర్కొన్న సంగతి తెలిసిందే.

9వ తేదీ సాయంత్రానికి నువాపడ వీడాలి


ఆర్.ఎస్.గోపాలన్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఈ నెల 11న నువాపడ ఉప ఎన్నిక సంబంధించి పోలింగ్ జరగనుండగా, 9వ తేదీ సాయంత్రం 4 గంటలకల్లా ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారంతా నువాపడ వీడాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (ఎస్ఈసీ) ఆర్.ఎస్.గోపాలన్ చెప్పారు. శుక్రవారం సాయంత్రం భువనేశ్వర్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 9వ తేదీ సాయంత్రానికి నువాపడ వీడకుండా ఆరోగ్యం బాగోలేదని చెప్పి మకాం వేస్తే వారికి వైద్య పరీక్షలు జరిపించి వాస్తవాలు నిగ్గు తేలుస్తామన్నారు. సామాజిక మాధ్యమాలు, ప్రసార మాధ్యమాల్లో ఎన్నికల బరిలో ఉన్నవారికి అనుకూల, ప్రతికూల వ్యాఖ్యలు చేయరాదని చెప్పారు. పోల్ సర్వే పేరిట ఎలాంటి వివరాలు వెల్లడించరాదన్నారు. ఉప ఎన్నిక నేపథ్యంలో ఇంతవరకు రూ. 1.22 కోట్ల నగదు, రూ.1.32 కోట్ల విలువ చేసే మద్యం, ఇతర సామగ్రి స్వాధీనమైందని తెలిపారు. నువాపడ ఉప ఎన్నిక నిష్పక్షపాతంగా చేపట్టడానికి గట్టి చర్యలు తీసుకున్నామన్నారు.

బస్సు బోల్తా: మహిళ మృతి

ఘటనా స్థలంలో బస్సు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం-కొంధమాల్ జిల్లాల సరిహద్దుల్లో కళింగ ఘాటీ రోడ్డులో అందేరికోటి మందిరం సమీపాన మలుపు వద్ద శుక్రవారం వేకువన ఓ ప్రైవేటు బస్సు అదుపు తప్పి రహదారి పక్కన బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో ఓ మహిళా ప్రయాణికురాలు మృతిచెందగా, మరో పది మందికిపైగా గాయపడ్డారు. వీరిలో బస్సు చోదకుడు, సహాయకుడు కూడా ఉన్నారు. సమాచారం అందుకున్న భంజనగర్ (గంజాం జిల్లా), జి.ఉదయగిరి (కొంధమాల్ జిల్లా)ల అగ్నిమాపక కేంద్రాల సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. బస్సు కిటికీల అద్దాలు కట్టర్లతో కత్తిరించి లోపలున్న ప్రయాణికుల్ని కాపాడారు. వారిని భంజనగర్, జి.ఉదయగిరి ఆసుపత్రులకు అగ్నిమాపక వాహనాల్లో తరలించి చికిత్సలు అందిస్తున్నారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. 'వేకువన సుమారు 4.15 గంటల సమయంలో బస్సు బ్రేకులు ఫెయిలవడంతో ఈ ప్రమాదం జరిగిందని ప్రమాదంలో గాయపడిన భంజనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బస్సు చోదకుడు విలేకరులకు తెలిపాడు. ప్రమాద స్థలానికి సుమారు రెండు కి.మీ. దూరంలోనే బ్రేకులు ఫెయిలైనట్లు గుర్తించి, సహాయకుడికి చెప్పానని, ఆయన వెళ్లి జాగ్రత్తగా ఉండాలని ప్రయాణికులకు హెచ్చరించాడన్నారు. మలుపు వద్ద బస్సు అదుపుతప్పి రహదారి పక్కన మైదానంలోకి బోల్తా పడిందని తెలిపాడు. బస్సు బరగఢ్ నుంచి బ్రహ్మపుర వస్తోందని చోదకుడు చెప్పాడు.

నాసిరకం నిర్మాణాలతోనే రహదారి ప్రమాదాలు

84 ఐఆర్‌సీ సదస్సులో కేంద్రమంత్రి గడ్కరీ

వేదికపై సీఎం మోహన్, కేంద్రమంత్రి గడ్కరీ, రాష్ట్రమంత్రి హరిచందన్

సదస్సులో పాల్గొన్న అధికారులు, ఇంజినీర్లు, ఐఆర్‌సీ ప్రతినిధులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రోడ్ల నిర్మాణాలకు నిధుల కొరత లేదని, తమ శాఖ వద్ద రూ.15 లక్షల కోట్లున్నాయని, పనుల్లో నాణ్యత లేకపోవడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ చెప్పారు. శుక్రవారం భువనేశ్వర్ జనతా మైదానం వేదికగా 84 ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ (ఐఆర్‌సీ) నాలుగు రోజుల సదస్సు ప్రారంభమైంది. ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝితో కలిసి సదస్సు ప్రారంభించిన గడ్కరీ ప్రమాదకర రోడ్లు ప్రజల ప్రాణాలు బలి తీసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో రోడ్డు ప్రమాదాల్లో రోజుకు 420 మంది మృతి చెందుతున్నారని, ఏడాదిలో ఈ సంఖ్య 1.80 లక్షలుగా నమోదవుతున్నట్లు చెప్పారు. మృతుల్లో 18-36 ఏళ్ల లోపు వారు ఎక్కువగా ఉంటున్నారన్నారు. ప్రమాదాలకు కారణం రహదారులు అధ్వానంగా ఉండటమేనన్నారు. నాణ్యత లోపిస్తోందని, సకాలంలో పనులు పూర్తి కావడం లేదని, అనుభవం లేని సంస్థలకు నిర్మాణ బాధ్యతలప్పగించడం మరో కారణమని చెప్పారు. ఇంజినీర్లు బాధ్యతగా విధులు నిర్వహించాలని, నిర్మాణాల కోసం నివేదికల రూపకల్పనలో శ్రద్ధ చూపాలన్నారు.

ఇకపై హైడ్రోజన్ చాలిత వాహనాలు

వాహనాల వల్ల వాయుకాలుష్యం పెరుగుతోందని, 40 శాతం ఇది ప్రధాన కారణమన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా హైడ్రోజన్ చాలిత వాహనాలు రోడ్లపై రాకపోకలు చేస్తాయన్నారు. అన్నదాతలు ఆహారంతోపాటు గడ్డి నుంచి ఇథనాల్ అందిస్తారని, గడ్డి, వెదురు నుంచి ఇథనాల్ వాహనాల ఇంధనం కానుందన్నారు. ప్రయోగాత్మకంగా ఒడిశాతో పాటు మరికొన్ని రాష్ట్రాల్లో ఇవి రాకపోకలు చేస్తాయన్నారు. ముఖ్యమంత్రి మోహన్ మాట్లాడుతూ 2014 నుంచి ఇంతవరకు రాష్ట్రానికి రూ.10 వేల కోట్లు కేంద్రం కేటాయించినట్లు చెప్పారు. సదస్సులో రాష్ట్ర ప్రజాపనుల శాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్, కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల అధికారులతోపాటు 3,500 మంది ఐఆర్‌సీ ప్రతినిధులు, ఇంజినీర్లు పాల్గొంటున్నారు.

విలువైన సూచనలు ఆశిస్తున్నాం

సాయంత్రం కేంద్రమంత్రి గడ్కరీ విలేకర్లతో ఈ నెల 10 వరకు భువనేశ్వర్‌లో సదస్సు జరుగనుండగా, నిపుణుల నుంచి కీలక సూచనలు ఆశిస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదాలు అరికట్టేలా ఇంజినీర్లు నిర్మాణాత్మక ప్రతిపాదనలు చేస్తే అమలుపరుస్తామన్నారు. యువతీ యువకులు వాహనాలు నడిపే సమయంలో శిరస్త్రాణాలు, సీటు బెల్టులు ధరించాలని, నిర్లక్ష్యం చేయరాదని చెప్పారు.

స్కేటింగ్ నేర్చుకోండి... ఈ రోడ్డుపై నడవండి

బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) పరిధిలోని పలు వార్డుల్లో ఇప్పటికీ మట్టి రోడ్లే కనిపిస్తున్నాయి. కనీస సౌకర్యాలు సమకూర్చడంలో ప్రజాప్రతినిధులు విఫలమవుతున్నారని నగరవాసులు ఆరోపిస్తున్నారు. ప్రధాన ప్రాంతాల్లో తప్పితే పలు వార్డుల వీధుల్లో కొత్తగా రహదారులు నిర్మించకపోవడంపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. ఐదో వార్డులోని అన్సా రోడ్డు నుంచి పలు వీధుల మీదుగా ధనమెరా వీధికి వెళ్లే రోడ్డు బురదతో నడవడానికి వీలులేని విధంగా ఉన్నాయి. ఈ ప్రాంతంలో 700 ఇళ్లు, 2,100 మంది జనాభా ఉన్నారు. వర్షం కురిస్తే నీరంతా నిండిపోయి రోడ్డుబురదగా మారి రహదారి కనిపించక, ఎక్కడ జారిపడతామోనన్న భయంతో రాకపోకలు చేయాల్సి వస్తోంది.

–న్యూస్‌టుడే, బ్రహ్మపుర నగరం

కుగ్రామం.. సమస్యలతో సంగ్రామం

గ్రామంలో అపరిశుభ్రత వాతావరణం

– న్యూస్‌టుడే, సిమిలిగుడ

జిల్లాలో నేటికీ అనేక గ్రామాలు అభివృద్ధికి దూరంగా సతమతమవుతున్నాయి. కొరాపుట్ సమితి డుమురిపోద్ర పంచాయతీ పరిధిలోని పార్జాచెల్లర్ గ్రామంలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. గ్రామస్థులు చాలా కాలంగా నిర్లక్ష్యానికి గురవుతున్నారు. గ్రామస్థులు అధ్వాన రహదారిపై రాకపోకలు సాగిస్తున్నారు. గ్రామమంతా అపరిశుభ్రత వాతావరణం నెలకొంది. మరోపక్క సగం కంటే ఎక్కువ మంది లబ్ధిదారులకు పక్కా ఇళ్లు మంజూరు కాలేదు. పూరిళ్లు, పెంకుటిళ్లల్లో దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారు. పక్కా గృహాలు మంజూరు కోసం కార్యాలయాలు చుట్టూ పరుగులు తీసినా ఫలితం లేదని గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఇదీ పరిస్థితి..

ఇక్కడ 90 కుటుంబాలు నివసిస్తున్నాయి. గ్రామంలోని 80 శాతం మంది లబ్ధిదారులకు ప్రభుత్వ ఇల్లు లభించలేదు. ఫలితంగా, ప్రజలు మట్టితో నిర్మించిన పూరిళ్లలో నివసిస్తున్నారు. ఈ గ్రామానికి చెందిన మోతి ముదులి, లాసు నాయక్ ఇంటి గోడ ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కూలిపోయింది. వితంతువు మోతి తన పిల్లలతో శిథిలమైన ఇంట్లోనే ఉంటున్నారు. ప్రభుత్వ పథకం కింద ఇల్లు మంజూరు చేయాలని పదే పదే అభ్యర్థించిన అధికారులు దీనిపై దృష్టి పెట్టలేదని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. గృహనిర్మాణం ఇతర ప్రభుత్వ పథకాలలో చేరడానికి లబ్ధిదారులను లంచం అడుగుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. లంచం చెల్లించలేని గ్రామస్థులు ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉన్నారని వారు తెలిపారు. గత సంవత్సరం గ్రామంలో చెరువు తవ్వడానికి రూ.1.5 లక్షలు మంజూరు చేశారు. గ్రామ కమిటీ పని ప్రారంభించడానికి రాళ్లు, ఇసుక మొదలైన వాటిని నిల్వ చేశారు. స్థానిక సీఐఓ ఈ పనికి లంచం డిమాండ్ చేయడంతో పనిని సగంలోనే వదిలేసినట్లు గ్రామ కమిటీ ఆరోపించింది.

అభివృద్ధి జరిగేలా చూస్తా..

ఇది దమన్‌జోడి నాల్కోకు సమీపంలో ఉన్నా కనీసం కర్మాగారం ద్వారా అభివృద్ధి జరగడం లేదు. దీనిపై సమితి అధ్యక్షురాలు నమిత మజ్జిని ప్రశ్నించగా సమితి అధికారులను గ్రామానికి పంపిస్తానని, సమస్యలపై నివేదిక అడుగుతానని, అభివృద్ధి పనులు జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

భాజపాది నమ్మకద్రోహం

నవీన్ పట్నాయక్

ప్రచారం బస్సులో బిజద అధినేత

రోడ్‌షోలో వాహనాలు, స్థానికులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: డబుల్ ఇంజిన్ పాలనలో రాష్ట్ర ప్రగతి, ప్రజల సంక్షేమం తథ్యమని చెప్పి అధికారానికొచ్చిన భాజపా నమ్మకద్రోహం చేసిందని, చెప్పినవేవీ అమలు చేయలేదని బిజద సారథి, మాజీ ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ విమర్శించారు. శుక్రవారం నువాపడ అసెంబ్లీ స్థానం ఉప ఎన్నిక ప్రచారానికి వచ్చిన నవీన్ నువాపడలోని ఖరియార్ ప్రాంతంలో రోడ్ షోలో పాల్గొన్నారు. బస్సు నుంచే ఎన్నికల ప్రచారం చేసిన ఆయాచోట్ల మాట్లాడుతూ భాజపా పాలనలో రంగులు మారాయని, జనం కోసం చేసిందేమీ లేదన్నారు. ఉచిత కరెంటు, రూ.3,500లు వృద్ధాప్య, వితంతు పింఛను, యువతకు ఉపాధి కల్పన జరిగిందా? అంటూ ప్రశ్నించారు. తమ పాలనలో బీఎస్‌కేవై రోగుల పాలిట 'సంజీవని'గా నిలిచిందని, ఇప్పుడు ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం వంచనకు చిరునామాగా మారిందన్నారు. అన్నింటా విఫలమైన భాజపాకు ఈ ఉప ఎన్నికలో ఓటర్లు బుద్ధి చెప్పాలన్నారు. నవీన్ నువాపడ పట్టణంలోనూ రోడ్ షో నిర్వహిస్తూ ప్రచారం చేశారు. బిజద అభ్యర్థిని స్నేహాంగిని చురియాను గెలిపించాలని వినతి చేశారు. నవీన్ రోడ్ షోలో బిజద నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రహస్య కెమెరాతో శ్రీక్షేత్రానికి

గోపాలపూర్, న్యూస్‌టుడే: పూరీ శ్రీక్షేత్రానికి అహ్మదాబాద్‌కి చెందిన భరత్ పండియా అనే వ్యక్తి రహస్య కెమెరా అమర్చిన కళ్లజోడు ధరించి శుక్రవారం ప్రవేశించాడు. గర్భగుడిలో జగ్మోహన, నాట్యమండపం తదితరాలు సందర్శిస్తున్న ఆయనను ఆలయ పోలీసు (జేటీపీ) అనుమానించి సింహద్వార ఠాణాకు తీసుకొచ్చారు. క్షుణ్ణంగా పరిశీలించడంతో ఆయన ధరించిన కళ్లజోడులో కెమెరా ఉన్నట్లు గుర్తించారు. పూరీ ఎస్పీ ప్రతీక్‌సింగ్ స్వయంగా సింహద్వార ఠాణాకు వచ్చి కస్టడీలో ఉన్న భరత్‌ను ప్రశ్నించారు. అనంతరం ఎస్పీ విలేకర్లతో మాట్లాడుతూ భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తామన్నారు.

సేవాయత్ వేషంలో గర్భగుడిలోకి..

పూరీ శ్రీక్షేత్రంలో భక్తుడొకరు సేవాయత్ వేషంలో శుక్రవారం గర్భగుడిలోపలికి ప్రవేశించి జగన్నాథునికి చేరువగా వెళ్లాడు. ఆయనను గమనించిన సేవాయత్ ఆలయ పోలీసులకు తెలియపరచడంతో వారు పట్టుకొని ప్రశ్నించారు. సేవాయత్ వేషంలో వచ్చిన వ్యక్తి జాజ్‌పూర్‌కి చెందిన శంకర్‌మిశ్రగా తెలిసింది.

పోటెత్తిన వరద.. కప్పేసిన బురద

బురదలో పాతుకుపోయిన వరి చేను

చెరువుకు పడిన గండి

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: అమృత సరోవర్ చెరువు గట్టుకు గండిపడి వ్యవసాయ భూమికి వరద నీరు పోటెత్తింది. దీంతో సుమారు 7 ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లింది. ఈ ఘటన గజపతి జిల్లాలోని గుమ్మ సమితిలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. సమితిలోని ఉకుర పంచాయతీ పరిధిలోని లతురుగూడ గ్రామంలో ఉన్న అమృత్ సరోవర్ చెరువు ఆనకట్టకు గండి పడింది. వరద నీరు ఒక్కసారిగా లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వరి పంటను ముంచెత్తింది. రైతులు ఖిలో గోమాంగ్, అలియాకిల గోమాంగ్, జోసియారైత్, బినియరైత్ మాట్లాడుతూ ఏడాది కాలం తుపానులకు కాపాడుకుంటూ వచ్చిన చేతికి వచ్చే సమయంలో నీరు చేరి పంట మొత్తం పోయిందని ఇది ముమ్మాటికి చెరువు పనులు నాణ్యతతో చేపట్టకపోవడమే అని వాపోతున్నారు. చెరువుగట్టుకు రాయి ప్యాకింగ్ చేయక మట్టి ఉంచడం ద్వారా గత కొద్ది రోజులు కురిసిన వర్షాలకు వరద నీరు చేరి చివరకు మా కడుపు కొట్టిందని వాపోతున్నారు. వ్యవసాయ, రెవెన్యూ అధికారులు అక్కడికి చేరుకొని నష్టాన్ని పరిశీలించారు.

నష్టపరిహారం అందించేందుకు కృషి

సమితి వ్యవసాయ అధికారి **నారాయణ చంద్** చెరువుకు గండి పడి సుమారు 7 ఎకరాల వరి చేనుకు నష్టం వాటిల్లిందని, పంట పూర్తిగా పండిపోయి ఉందని చాలా బాధాకరమని అన్నారు. వ్యవసాయ భూమిలోకి ఇసుక మట్టితో పాటు నీరు చేయడంతో పూర్తిగా భూమిలోకి పాతుకుపోయాయని, పంట నష్టం వాటిల్లడంతో అధికారుల వద్ద ప్రస్తావించి నష్టపరిహారం అందజేస్తామని తెలిపారు.

రాగి ఉత్పత్తులకు ఆదరణ అదరహో!

మేళాలో రాగి ఉత్పత్తులతో మహిళలు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: సుభద్ర శక్తిమేళాలో ఎస్‌హెచ్‌జీ మహిళలు ఏర్పాటు చేసిన రాగి ఉత్పత్తులకు మంచి ఆదరణ లభిస్తోంది. స్టాళ్లలో ప్రదర్శిస్తున్న రాగి లడ్డు, రాగి బిస్కెట్లు, కేకు వంటి వాటిని కొనుగోలు చేసేందుకు వినియోగదారులు ఆసక్తి చూపుతున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి సంప్రదాయ పద్ధతిలో ప్రాసెసింగ్ చేసిన రాగి పిండిని సేకరించి, తయారు చేస్తున్న వీటిలో పీచు, ప్రోటీన్, ఐరన్, కాల్షియం అధికంగా ఉంటుందని వైద్యవర్గాలు పేర్కొంటున్నాయి. రాగుల వల్ల మధుమేహం నియంత్రణలో ఉండటంతోపాటు జీర్ణవ్యవస్థ మెరుగు, రోగనిరోధకశక్తి పెంచడానికి దోహదపడుతుందని వెల్లడించాయి. రాయగడ, కటక్, సుందర్‌గఢ్, కొంధమాల్ జిల్లాలకు చెందిన మహిళలు వీటిని మేళాలో ప్రదర్శనకు ఉంచినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. వీటిలో కటక్ జిల్లా దులానాపూర్ ఎస్‌హెచ్‌జీ మహిళలు ఏర్పాటు చేసిన 137వ స్టాల్‌లో విక్రయాలు బాగున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఒక్క రోజు సాయంత్రంలో రూ.50 వేలకు పైగా రాగి ఉత్పత్తులను విక్రయించడం గమనార్హం. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన ఈ మేళాలో ఇప్పటివరకు రూ.2.20 కోట్లకు పైగా విక్రయాలు జరిగినట్లు నిర్వాహకులు వెల్లడించారు.

రాగులతో తయారు చేసిన బిస్కెట్లు, కేకులతో డబ్బాలు

ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక కంచె

జోన్ పరిధిలో 3,133 కి.మీ. మేర నిర్మిస్తున్న తూర్పుకోస్తా

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: తూర్పుకోస్తా జోన్ పరిధిలో ప్రమాదాల నియంత్రణకు రైలు పట్టాలను ఆనుకొని ప్రత్యేక కంచె నిర్మిస్తున్నారు. జోన్ పరిధిలో 3,133 కి.మీ. మేర దీనిని అమలు చేయనున్నారు. ఇందు కోసం రూ.1,061 కోట్ల అంచనా వ్యయాన్ని నిర్ణయించినట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. రైల్వేవర్గాల సమాచారం మేరకు మూడు డివిజన్ల(ఖుర్దా, సంబల్‌పూర్, వాల్తేరు)లో అధికంగా 1,278 కి.మీ. మేర సంబల్‌పూర్ పరిధిలో కంచె నిర్మించనున్నారు. కంచెల ఏర్పాటుతో పట్టాల సమీపంలో అనధికార ప్రవేశాల నియంత్రణ, పశువులు, వన్యప్రాణుల కదలిక అరికట్టడంతో పాటు భద్రతాపరమైన ప్రయాణానికి వీలు పడనుంది. ఖుర్దా డివిజన్ పరిధి భద్రక్-పలాస, ఖుర్దారోడ్- పూరీ, నెర్గుండి-కెర్జంగ్, జఖపుర-జరోలి సెక్షన్ల మధ్య కంచెలను నిర్మించనున్నారు. సంబల్‌పూర్ డివిజన్‌లో ఝార్సుగుడ రోడ్- సంబల్‌పూర్ సిటీ-కెరెజాంగ్, బొలంగీర్-తెరువలి, పొన్సన-బొలంగీర్, లఖోలి-టిట్లాగఢ్ సెక్షన్ల మధ్య వీటిని ఏర్పాటు చేస్తున్నారు. వాల్తేరు డివిజన్‌లో పలాస-విశాఖపట్నం, దువ్వాడతో పాటు విజయనగరం-సింగ్‌పూర్ రోడ్ సెక్షన్లు ప్రత్యేక కంచెలకు నోచుకోనున్నాయి.

డివిజన్ల వారీగా వివరాలిలా..

డివిజన్	కంచె (కి.మీ.లో)
సంబల్‌పూర్	1,278
ఖుర్దా	1,255
వాల్తేరు	600

రైలు పట్టాలకు సమీపంలో నిర్మించిన కంచె

(c) eenadu

బ్రహ్మపురలో ప్రతిధ్వనించిన 'వందేమాతరం'

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్లాది మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన గేయం 'వందే మాతరం' అని బ్రహ్మపుర ఎంపీ ప్రదీప్ కుమార్ పాణిగ్రాహి అన్నారు. 'వందే మాతరం' గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా భాజపా గంజాం జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం స్థానిక రామలింగేశ్వర పార్కు రోడ్డులో 150వ స్వాతంత్ర్యాల సందర్భంగా భారీ ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ వేడుకలకు హాజరైన ఎంపీ పాణిగ్రాహి మాట్లాడుతూ గేయ రచయిత బంకించంద్ర ఛటర్జీని స్మరించారు. కార్యక్రమంలో భాజపా గంజాం జిల్లా అధ్యక్షుడు సరోజ్ కుమార్ సాబత్, ఆ పార్టీ నాయకులు కన్హుచరణ పతి, తారిణి గోప్, బాలకృష్ణ సామంత్రాయ్ తదితరులు పాల్గొన్నారు. వారంతా వేదికపై బంకించంద్ర ఛటర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పెద్ద తెరపై ప్రధాని మోదీ ప్రసంగ కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం వివిధ సంస్థల ఆధ్వర్యంలో దేశభక్తి గీతాలు, నృత్యాలతో సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటయ్యాయి. వేడుకలకు పెద్ద సంఖ్యలో భాజపా నాయకులు, కార్యకర్తలు, నగరవాసులు సామూహిక గీతాలాపనతో బ్రహ్మపుర 'వందేమాతరం'తో ప్రతిధ్వనించింది.

దేశభక్తి గీతానికి కళాకారుల నృత్యాభినయం

అలరించిన నృత్యాలు

గోపాల్‌పూర్, న్యూస్‌టుడే: భాషలు వేరైనా అంతా భారతీయులమేనని, మన సాంస్కృతిక బంధం గొప్పదని ఉన్నత విద్య, యువజన సర్వీసులు, సాంస్కృతిక శాఖ మంత్రి సూర్యవంశీ సూరజ్ చెప్పారు. కార్తికపౌర్ణమి ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి గోపాల్‌పూర్ చరిత్రను అద్భుతంగా సంచిక ఆవిష్కరించి మాట్లాడారు. ఈ బీచ్ పట్టణం విశిష్టత గురించి విపులంగా వివరించారు. గంజాం జిల్లా పాలనాధికారి వి.కీర్తివాసన్, బ్రహ్మపుర నగర కమిషనర్ ప్రదీప్ అరవింద్ రాతోర్కర్, సబ్‌కలెక్టర్ అనిల్ నాన్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం కళాకారుల గానం, నృత్యాలు సందర్శకులను అలరించాయి. కొరాపుట్ బాలిక బృందం ఒడిస్సీ నృత్యం, ఒడిశా జానపద నాట్యాలు, ఒడియా సినీ గాయకుడు కులదీప్ పట్నాయక్ మ్యూజికల్ నైట్ ఆకట్టుకున్నాయి.

సంచిక ఆవిష్కరిస్తున్న మంత్రి సూర్యవంశీ, పాలనాధికారి, కమిషనర్ తదితరులు

ప్రతిష్ఠాత్మక కథక్ నాట్యం

కళింగ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో వందేళ్ల భారత హాకీ ఉత్సవాలు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: భారత వందేళ్ల హాకీ ఉత్సవాల నేపథ్యంలో రాష్ట్ర క్రీడా శాఖ ఆధ్వర్యంలో భువనేశ్వర్‌లోని కళింగ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో శుక్రవారం వేడుకలు జరిగాయి. తొలుత రాష్ట్ర హాకీ క్రీడాకారిణులు నిర్వహించిన ర్యాలీని క్రీడాశాఖ కార్యదర్శి సచిన్ యాదవ్ జెండా ఊపారు. తరువాత మైదానంలో క్రీడాకారిణులతో కరచాలనం చేసిన కార్యదర్శి వారితో మాట్లాడుతూ భారత హాకీలో రాష్ట్ర హాకీ క్రీడాకారుల సుస్థిర స్థానం సంపాదించుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఏటా దేశ, విదేశాల్లో జరుగుతున్న జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో రాష్ట్ర క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని చాటుతూ రాష్ట్రానికి గుర్తింపును మరింత తేవాలన్నారు. అనంతరం మైదానంలో హాకీ జట్ల మధ్య స్నేహపూర్వక మ్యాచ్‌లు నిర్వహించారు. కార్యక్రమంలో ఆ శాఖ అదనపు కార్యదర్శి బిజయకుమార్ స్వయిన్, రాష్ట్ర హాకీ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న రాష్ట్ర హాకీ క్రీడాకారిణులు

హాకీ క్రీడాకారిణులతో కరచాలనం చేస్తున్న క్రీడాశాఖ కార్యదర్శి సచిన్ యాదవ్

జయపురం: భారతమాత వేషధారణలో విద్యార్థినులు, పుర ఉపాధ్యక్షురాలు

రాయగడ పట్టణం: వందేమాతరం గీతాన్ని ఆలపిస్తున్న అశుతోష్ తదితరులు

ఖరగ్‌పూర్‌లో వందేమాతర గీతం ఆలాపన

కొరాపుట్: వందేమాతరం గానాలాపన చేసిన అధికారులు

రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు

జయపురం, న్యూస్‌టుడే: జాతీయ గీతానికి 150 సంవత్సరాలు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం భారీ ర్యాలీలు జరిగాయి. ర్యాలీలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. పలు చోట్ల బాలికలు భారతమాత వేషధారణలో అలరించారు. - న్యూస్‌టుడే బృందం

పర్లాఖెముండి: వందేమాతరం పాడుతున్న అదనపు కలెక్టర్ ఫాల్గుణ మాఝి, సబ్ కలెక్టర్ అనూప్ పండా, ఇతర అధికారులు

శబరి శ్రీ క్షేత్రంలో తెలుగు సినిమా చిత్రీకరణ

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో స్థానిక శబరి శ్రీక్షేత్రం పరిధిలో తెలుగు చిత్రం కామ్రేడ్ కళ్యాణ్ చిత్రీకరణ జరిగింది. జగన్నాథుని వద్ద ప్రత్యేక పూజలు చేసి మొదటి షాట్ మందిర ప్రాంగణంలో చేశారు. సర్ విష్ణు, మహిమ నంబియార్ ప్రధాన పాత్రధారులుగా సినిమా తెరకెక్కనున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది. కోన వెంకట్ నిర్మాతగా అందిస్తున్న ఈ చిత్రానికి జానకిరామ్ దర్శకుడు. జిల్లాలో 13 రోజుల పాటు చిత్ర యూనిట్ ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన పుంజిసిల్, కేచల, దేవ్‌మాలి, డుడుమా ప్రాంతాల్లో పలు సన్నివేశాలు చిత్రీకరించనున్నట్లు సమాచారం.

మందిర ప్రాంగణంలో మహిమ నంబియార్

ప్రపంచ జు-జిత్సు పోటీల్లో మెరిసిన అనుపమ

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: థాయిలాండ్‌లో ఈ నెల ఒకటో తేదీ నుంచి శుక్రవారం వరకు జరిగిన ప్రపంచ జు-జిత్సు పోటీల్లో రాష్ట్ర క్రీడాకారిణి అనుపమ స్వయిన్ రజత పతకంతో మెరిసింది. గురువారం 52 కిలోల బరువు కేటగిరీలో కాంటాక్ట్ ఫైటింగ్ అంశంలో ఆమె ఉక్రెయిన్ క్రీడాకారిణితో తలపడి ఓటమి పాలై ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకం గెలుచుకుంది. ఉత్కళ కరాటే స్కూల్ వ్యవస్థాపకుడు, కోచ్ హరిప్రసాద్ పట్నాయక్ ఆ వివరాలను శుక్రవారం 'న్యూస్‌టుడే'కు తెలుపుతూ.. ప్రపంచ పోటీల్లో ఘనత సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

రజత పతకంతో అనుపమ స్వయిన్

జాతీయ విజ్ఞాన మేళాకు జిల్లా నుంచి రెండు ప్రాజెక్టులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: జాతీయస్థాయి విజ్ఞాన మేళాకు నవరంగపూర్ జిల్లా నుంచి రెండు ప్రాజెక్టులు ఎంపికయ్యాయి. ఈనెల 18-23 వరకు మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరగనున్న మేళాలో ఈ ప్రాజెక్టులను ప్రదర్శించనున్నారు. స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థి బసంత్ చండాల్, జోరిగావ్ సమితి ఛొటాగూడ ఉన్నత పాఠశాల విద్యార్థిని తులసి హరిజన్ ప్రాజెక్టులు ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఛత్రపతి సాహు తెలిపారు.

ప్రాజెక్టుతో బసంత్

అవిశ్వాస తీర్మానంపై హైకోర్టు ఉత్తర్వులు

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: రాయగడ పురపాలక వైస్‌ఛైర్మన్ సుబ్రపండా అవిశ్వాస తీర్మానంపై జరిగిన ఓటింగ్‌కి సంబంధించి శుక్రవారం సాయంత్రం హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. నవంబరు 10న తుది విచారణ జరుగుతుందని, అంతవరకు పోలింగ్‌కు సంబంధించి ఫలితాలు ప్రకటించొద్దని హైకోర్టు ఆదేశించింది. అక్టోబరు 20న అవిశ్వాస తీర్మానం జరిగింది. అంతకు ముందు ఉపాధ్యక్షురాలు సుబ్రపండా హైకోర్టులో రిట్‌పిటిషన్ వేసి ఎన్నిక రద్దు చేయాలని కోరారు. ఎన్నిక యథావిధిగా జరగాలని, ఓట్లు లెక్కింపు, ఫలితాలపై హైకోర్టు స్టే విధించింది.

రైలులో ప్రసవం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పూరీ - జయానగర్ వారాంతపు రైలులో రిజర్వేషన్ కంపార్ట్‌మెంట్‌లో ప్రయాణిస్తున్న ఒక గర్భిణి ప్రసవ వేదనతో బాధపడటం తోటి ప్రయాణికులు గుర్తించారు. విషయాన్ని రైల్వే సిబ్బందికి తెలిపారు. మహిళా ప్రయాణికుల సహాయంతో ఆమె ప్రసవించింది. రైలు హిజలీ రైల్వేస్టేషన్ చేరేసరికి సమాచారం అందుకున్న వైద్య సిబ్బంది అంబులెన్స్ సిద్ధంగా ఉంచారు. తల్లీబిడ్డను సురక్షితంగా రైల్వే ప్రధానాసుపత్రికి తరలించారు.

అభివృద్ధి పథకాల పురోగతిపై ఎంపీ సమీక్ష

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాయగడ సమితి పరిధిలో అమలవుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల పనుల పురోగతిని కొరాపుట్ ఎంపీ సప్తగిరి ఉలక సమీక్షించారు. సమితి సద్భావన హాలులో శుక్రవారం జరిగిన సమితి వార్షిక ప్రణాళిక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్య, వైద్యం, వ్యవసాయం, తాగునీరు, నీటి పారుదల, పశుసంవర్ధక, స్త్రీ శిశు సంక్షేమ తదితర అంశాలకు సంబంధించి అమలు చేస్తున్న పథకాల పనితీరుపై ఎంపీ ఉలక ఆరా తీశారు. ఎమ్మెల్యే అప్పలస్వామి కడ్రక, సమితి అధ్యక్షురాలు టుని హుయక తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీ సప్తగిరి, వేదికపై అప్పలస్వామి, టుని తదితరులు

ఇంటర్ స్కూల్ క్రికెట్ పోటీలకు ఎంపిక

జయపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ ఇంటర్ స్కూల్ క్రికెట్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక జయపురంలో జరిగింది. దసరాపొడియా మైదానంలో జరిగిన ప్రక్రియలో జిల్లాస్థాయిలో 70 మంది పోటీ పడగా 16 మందిని ఈ టోర్నమెంట్‌కు ఎంపిక చేస్తామని సబ్‌డివిజనల్ క్రికెట్ సంఘం ఎడిటర్ రవినాయక్ తెలిపారు.

ఈనెల 11-16 తేదీ వరకు ట్రైనింగ్ మ్యాచ్ జరుగుతుందని, అందులో ఎంపికైన క్రీడాకారులను జట్టుగా సిద్ధం చేసి ఈనెల 20న కటక్‌లో జరగనున్న టోర్నమెంట్‌కు పంపిస్తామని తెలిపారు.

స్నేహాంగినిని గెలిపించండి

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: నువాపడ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రాహి తమ పార్టీ అభ్యర్థిని స్నేహాంగిని ఛురియాను భారీ మెజార్టీతో గెలిపించాలంటూ ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. బిజద ప్రభుత్వం పేద ప్రజలకు అందించిన పథకాలను వివరిస్తూ ఓటు వేయాలని కోరుతున్నారు.

ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రాహి

ఆలయం పునఃప్రారంభం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పట్టణంలోని 16వ వార్డు మేదరవీధి ప్రాంతంలో వెలసిన శ్రీశ్రీశ్రీ మహిషాసుర మర్దిని అమ్మవారి ఆలయ పునఃప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకొని అమ్మవారికి పూజలు చేశారు.

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

దొంద్రలో విజ్ఞాన మేళా

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా ఉమ్మర్‌కోట్ సమితి దొంద్ర ఉత్కళ భారతి విద్యానికేతన్‌లో శుక్రవారం విజ్ఞానమేళా జరిగింది. ప్రధానోపాధ్యాయురాలు సౌమ్య శుభదర్శిని ఆధ్వర్యంలో నిర్వహించిన మేళాలో 28 ప్రాజెక్టులను ప్రదర్శించారు. వాటిలో నాలుగు జిల్లాస్థాయికి ఎంపిక చేశారు. అదనపు తహసీల్దార్ ప్రతాప్‌పూజారి పాల్గొన్నారు.

మేళాలో ప్రదర్శనలు పరిశీలిస్తున్న అతిథులు, ఉపాధ్యాయులు

సైబర్ సురక్షపై అవగాహన

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా కుంద్రా సమితి సాగరగూడ ఉపాధ్యాయుల కమిటీ భవనంలో శుక్రవారం సైబర్ సురక్షపై అవగాహన శిబిరం జరిగింది. ఎస్పీ రోహిత్ వర్మ ఆదేశాల మేరకు ఠాణాధికారి అశ్వినికుమార్ పట్నాయక్, తరుణి సేన్ బిసోయి, సురేంద్ర పొర్జా, డా.గణేష్ ప్రసాద్ దాస్ కార్యక్రమం నిర్వహించారు.

శిబిరంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు తరుణిసేన్

మందుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

రాయగడ, గుణుపురం: గుణుపురం పట్టణ ప్రాంతంలో మందుల దుకాణాలు, పేథాలజీ కేంద్రాలపై సబ్ కలెక్టర్ దిలీప్ అభిషేక్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గురువారం పోలీసులు, సబ్ డివిజన్ ఆసుపత్రి సిబ్బందితో పలు దుకాణాలు, పేథాలజీ కేంద్రాలు పరిశీలించారు. కొన్నిచోట్ల సరైన పత్రాలు, అనుమతులు లేనట్లు గమనించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

మావోయిస్టులు లొంగిపోవాలని పోస్టర్లు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో మావోయిస్టులు లొంగిపోవాలంటూ విజ్ఞప్తి చేస్తున్నారు. గజపతి-గంజాం-కొంధమాల్ జిల్లాల సరిహద్దు ప్రాంతాలైన మోహన, అడవా ఠాణా పరిధిలోని గరడమా, డెప్పగూడ, మొబిలి చాక్, గంభారి, రాజాకామా, కాటమా, పణిగోండ గ్రామాలతో పాటు పలు ప్రాంతాల్లో పోస్టర్లు వెలిశాయి. మావోయిస్టులు స్వచ్ఛందంగా లొంగిపోతే ప్రభుత్వం పోస్టర్లలో పేర్కొన్న అన్నిరకాల సదుపాయాలు అందజేస్తామని పోస్టర్లలో పేర్కొన్నారు.

చోడి సాగును ప్రోత్సహించాలి

మహిళా రైతుకు జ్ఞాపిక అందజేస్తున్న అతిథులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాగులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, అందుకే చోడి సాగును మరింత ప్రోత్సహించాలని జిల్లా పరిషత్ అధ్యక్షురాలు సరస్వతి మాఝి అన్నారు. బిజూ పట్నాయక్ ఆడిటోరియంలో శుక్రవారం జరిగిన జిల్లాస్థాయి రాగుల దినోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. వేదికపై అతిథులతో కలిసి ఆమె రాగులతో తయారు చేసిన కేకును కోశారు. అదనపు కలెక్టర్ నవీన్‌చంద్రనాయక్ పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమావేశం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పట్టణంలోని రాధాకాంత మఠంలో శుక్రవారం నిఖిల ఉత్తర ఈపీఎఫ్ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షుడు ప్రశాంత్ శత్పథి పాల్గొని ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేసి విశ్రాంతి తీసుకుంటున్న వారికి ఈపీఎఫ్ పింఛను అందడంలేదని, అధికారుల వద్ద ప్రస్తావించినప్పటికీ ఎలాంటి ఉపయోగం లేదని, ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టిసారించి రూ.7,500 పింఛనుతో పాటు ఉచిత వైద్య సౌకర్యాలు అందించాలని కోరారు.

బ్యానర్ వద్ద సంఘం సభ్యులు

కొత్త ఆవిష్కరణలతోనే అభివృద్ధి

జాతీయ సెమినార్ సంచిక ఆవిష్కరణలో అతిథులు

రాయగడ, గుణుపురం, న్యూస్‌టుడే: నేటి యువ శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు మేధస్సుకు పదును పెట్టి నూతన ఆవిష్కరణలు రూపొందించాలని గురుగాం ఎన్ఐటీ సంచాలకుడు విద్యాధర్ సుబుద్ధి అన్నారు. గురువారం గుణుపురం జీఐఈఎస్టీ వర్సిటీలో భువనేశ్వర్‌కు చెందిన ఐఈఈఈ సహకారంతో విద్యుత్తు ఉత్పత్తి, సిగ్నల్ ప్రాసెసింగ్, సైబర్ భద్రత అంశాలపై నిర్వహించిన 3వ జాతీయ స్థాయి సదస్సులో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. చిన్మయ్ కుమార్ పాణిగ్రహి, బిభు దత్త పాల్గొన్నారు.

సర్క్యూట్ కోర్టు ప్రారంభం

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా కొట్పాడ్ కోర్టు పరిసర ప్రాంతాల్లో హైకోర్టు ఆదేశాల మేరకు సర్క్యూట్ కోర్టును శుక్రవారం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయమూర్తి ప్రదీప్‌కుమార్ మహంత్ హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ త్రిజీవ్‌కుమార్‌నంద్, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మణిప్రసాద్ పట్నాయక్, ఎడిటర్ ముక్తేశ్వర్ నాయక్, న్యాయవాదులు పంకజ్‌కుమార్ పాత్ర్, సుధీర్ చంద్ర మహంతి, ఘనశ్యామ్ బిసోయి పాల్గొన్నారు.

కోర్టులో న్యాయమూర్తులు, న్యాయవాదులు

రైతులను ప్రోత్సహించాలి

మేళాను ప్రారంభిస్తున్న దృశ్యం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: రైతులను ప్రోత్సహించి వారి అభివృద్ధికి సహకరించాలని జిల్లా పరిషత్ అధ్యక్షురాలు సస్మిత మెలకా అన్నారు. జిల్లా పశు వైద్య, మత్స్యశాఖలు సంయుక్తంగా బందుగాంలో శుక్రవారం సమితిస్థాయి రైతు చైతన్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జడ్పీ అధ్యక్షురాలు సస్మిత పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. సమితి అధ్యక్షురాలు లక్ష్మీమాణిక్య, ముక్తి కాంత్‌సెరి, త్రివేణి, మినోతీ జగదేవ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సమితిస్థాయి సురభి కార్యక్రమం

సిమిలిగుడ, కొరాపుట్, న్యూస్‌టుడే: నందపూర్ సమితి విద్య విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం సమితి స్థాయి సురభి కార్యక్రమాన్ని నిర్వహించారు. సమితి అభివృద్ధి అధికారి దుర్గాప్రసాద్ దొర ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. * జిల్లా కేంద్రంలో స్థానిక కొరాపుట్ సాంస్కృతిక అసోసియేషన్ వేదికపై గురువారం రాత్రి జిల్లా స్థాయి సురభి ఉత్సవాలు ముగిసాయి.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

రాష్ట్ర కాంగ్రెస్ ఆదివాసీ సలహాదారుగా పరమా

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా ఉమ్మర్‌కోట్‌కు చెందిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే పరమాపూజారిని రాష్ట్ర కాంగ్రెస్ ఆదివాసీ సలహాదారుగా ఎంపిక చేశారు.

పరమాపూజారి

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

మత్స్య, పశుసంపద మేళా

కార్యక్రమంలో గోపూజ చేస్తున్న అధికారులు

జయపురం, న్యూస్‌టుడే: మత్స్య, పశుసంవర్ధక శాఖ జయపురంలో మత్స్య, పశుసంపద మేళా శుక్రవారం ప్రారంభించారు. సబ్ కలెక్టర్ సస్యరెడ్డి, సమితి అధ్యక్షురాలు తిలోత్తమ ముదులి, పురాధ్యక్షుడు నరేంద్ర మహంతి, జిల్లా మత్స్య శాఖాధికారి సాగర్‌కుమార్ రామ్, తహసీల్దార్ సబ్యశాచి జెన్నా పాల్గొన్నారు.

నిరుద్యోగులకు శిక్షణ

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: చిన్న, సూక్ష్మ మధ్యతరహా పరిశ్రమలు స్థాపిస్తేనే నిరుద్యోగిత జిల్లాలో తగ్గుముఖం పడుతుందని అదనపు కలెక్టర్ ఫాల్గుణ మాఝి అన్నారు. శుక్రవారం జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సమావేశంలో ఏర్పాటుచేసిన వర్క్‌షాప్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. జాతీయ ఉత్పాదక మండలి డిప్యూటీ డైరెక్టర్ శ్యాంప్రసాద్, సునారం సింగ్ తదితరులు పాల్గొన్నారు. దీనిద్వారా నిరుద్యోగులకు వివిధ ప్రయోజనాలపై శిక్షణ ఇచ్చి, బ్యాంకు ద్వారా రుణాలు అందజేసి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ముఖ్య లక్ష్యమని తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పరిశ్రమల అధికారి సునారం సింగ్, పక్కన అదనపు కలెక్టర్ ఫాల్గుణ మాఝి

విద్యుదాఘాతంతో ఇద్దరి దుర్మరణం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా లక్ష్మీపూర్ సమితి కేందుపై గ్రామం సమీపంలో శుక్రవారం సాయంత్రం విద్యుదాఘాతంతో ఇద్దరు యువకులు మృతి చెందారు. గ్రామస్థులు అందించిన వివరాల ప్రకారం.. పిపిలి పొద్ర గ్రామానికి చెందిన గహేల మండింగి(18), కేందుపైకు చెందిన రామో మండింగి(21) తమ పశువులను వెతుక్కుంటూ అటవీ ప్రాంతానికి వెళ్లారు. అక్కడ జంతువుల వేటకోసం కొంత మంది అమర్చిన విద్యుత్తు తీగలను చూడకుండా తాకడంతో అక్కడికక్కడే మృతిచెందారు. కట్టెల కోసం వెళ్లిన కొంతమంది మహిళలు చూసి గ్రామస్థులు, పోలీసులకు సమాచారం అందించారు.

ఉత్తరాఖండ్‌లో ఒడిశా యువతి హత్య

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: ఒడిశాకు చెందిన యువతి ఉత్తరాఖండ్‌లో హత్యకు గురైన ఘటనలో ఓ యువకుడిని అరెస్టు చేసిన ఘటన చోటుచేసుకుంది. మృతురాలి సోదరుడు అమృత కుమారు తెలిపిన వివరాల ప్రకారం.. రాయగడ జిల్లా చందిలి పోలీసుస్టేషన్ జేకేపూర్‌కి చెందిన రవి శర్మ కుమార్తె సృష్టిశర్మ(23) డిగ్రీ పూర్తి చేసిన సృష్టి శర్మ ఉత్తరాఖండ్‌లో ఓ ప్రైవేటు కంపెనీలో ఇంటర్న్‌షిప్ శిక్షణ పొందుతోంది. అక్కడ ఓ ఇంట్లో ఆరు నెలలుగా అద్దెకు ఉంటోంది. రెండు రోజుల కిందట మంగళవారం జేకేపూర్ తన ఇంటికి వస్తున్నట్లు తెలిపింది కానీ రాలేదు. తనకి ఫోన్‌చేస్తే స్విచ్‌ఆఫ్ రావడంతో అద్దె ఇంటి యజమానికి ఫోన్ చేశారు. వారు తాము ఆసుపత్రిలో ఉన్నామని తమకేం తెలియదని చెప్పారు. యజమాని కుమారుడైన అమృత్ సింగ్‌కి ఫోన్ చేస్తే ఆయన చెప్పిన సమాధానంపై అనుమానం రావడంతో అమిత కుమార్ స్నేహితులతో కలిసి ఉత్తరాఖండ్ వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీ టీవీ ఫుటేజీ చూసి అమృత్‌సింగ్‌ను అదుపులోకి తీసుకోని విచారించగా తానే సృష్టిని హత్య చేసినట్లు మృత దేహాన్ని తాళ్లతో కట్టేసి సమీపంలో గల బడి నదిలో పారేసినట్లు అంగీకరించాడు. పోలీసులు నదిలో మృతదేహాన్ని గురువారం సాయంత్రం వెలికి తీశారు. అమృత సింగ్‌ను అరెస్టు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సృష్టి శర్మ (పాతచిత్రం)

ఉరేసుకుని యువతి ఆత్మహత్య

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా కాశీపూర్ సమితి తోయపుట్ రోడ్డు వంతెన దిగువ ఒడ్డున చెట్టుకు సుశీల మాఝి(19) శుక్రవారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. టికిరి ఐఐసీ బిశ్వనందిని బాగ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సమితి పరిధి కొటింగ గ్రామానికి చెందిన టుకు మాఝి కుమార్తె సుశీల ఉరేసుకున్నట్లు తెలిసిందని, దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న బస్సు: ఒకరి మృతి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: కొంధమాల్ జిల్లా దారింగిబాడి సమితిలో బ్రాహ్మణిగావ్ ఠాణా పరిధిలోని పొడాశంఖొ కూడలి సమీపాన శుక్రవారం ఉదయం ఓ ద్విచక్ర వాహనాన్ని బస్సు ఢీకొంది. ఈ దుర్ఘటనలో ద్విచక్ర వాహనం నడుపుతున్న కినారాణి గ్రామానికి చెందిన ప్రకాష్ బతాయిక్ (45) అనే వ్యక్తి ఘటనా స్థలంలోనే మృతిచెందాడు. వెనుక కూర్చున్న అదే గ్రామానికి చెందిన ప్లస్‌టు విద్యార్థిని పూజారాణి పాత్ర్ తీవ్రంగా గాయపడింది. క్షతగాత్రురాలికి బ్రాహ్మణిగావ్ ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక చికిత్స అనంతరం ఎమ్కేసీజీ ఆసుపత్రికి తరలించారు. ఘటన అనంతరం స్థానికులు పొడాశంఖొ కూడలి వద్ద మృతదేహంతో రాస్తారోకో చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని వారికి నచ్చజెప్పిన అనంతరం పరిస్థితి శాంతించింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

రూ.15 లక్షల విలువచేసే బంగారు ఆభరణాలతో ముగ్గురి అరెస్టు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ప్రయాణికురాలి వద్ద బ్యాగును తస్కరించుకుపోయిన కేసులో ముగ్గురిని అరెస్టు చేసినట్లు జీఆర్పీ ఎస్పీ దేవశ్రీ సన్యాల్ గురువారం తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. హావ్‌డాకు చెందిన దులుంగ్‌దాస్ కుటుంబ సభ్యులతో భువనేశ్వర్‌కు కామాఖ్య - పూరీ రైల్లో ప్రయాణిస్తోంది. ఆమె బ్యాగులో బంగారు నగలు, ఒక చరవాణి ఉన్నాయి. ఖరగ్‌పూర్ వద్ద రైలు నెమ్మదిగా వెళ్తున్న సమయంలో నిందితులు బ్యాగులు లాక్కొని రైలు నుంచి దూకి పారిపోయారు. ఆమె ఖరగ్‌పూర్ జీఆర్పీలో ఫిర్యాదు చేసింది. దర్యాప్తు ప్రారంభించి ముగ్గురిని అరెస్ట్ చేశారు.

పొగాకు ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్న అధికారులు

పలు దుకాణాలపై దాడి

మల్కాన్‌గిరి, న్యూస్‌టుడే: మల్కాన్‌గిరి పట్టణంలో పలు దుకాణాలపై దాడి చేసి గుట్కా, బీడీ, సిగరెట్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని జరిమానా విధించారు. 15 దుకాణాల నుంచి పొగాకు సామగ్రి స్వాధీనం చేసుకుని రూ.13,800 జరిమానా విధించారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ప్రబీణ్‌కుమార్ జెనా, ఇన్‌స్పెక్టర్ రమేష్ సాహుకార్ పాల్గొన్నారు.

కారులో 150 కిలోల గంజాయి స్వాధీనం: ఒకరి అరెస్టు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపుర సదర్ ఠాణా పరిధిలోని గుంఠొబొంధొ కెనాలు రోడ్డులో శుక్రవారం ఉదయం ఓ కారులో అక్రమంగా రవాణా చేస్తున్న 150 కిలోల గంజాయిని ఆబ్కారీ నిఘా విభాగం (బ్రహ్మపుర) అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గజపతి జిల్లాకు చెందిన ఒకర్ని అరెస్టు చేసి న్యాయస్థానానికి తరలించినట్లు ఆ శాఖ ఉప సూపరింటెండెంటు శ్రుతికాంత్ రౌత్ మధ్యాహ్నం విలేకరులకు చెప్పారు. కారు చోదకుడు, మరో ఇద్దరు తప్పించుకున్నారని, వారి కోసం గాలిస్తున్నామన్నారు. నిందితులు గంజాయిని గజపతి జిల్లా నుంచి కారులో బ్రహ్మపురకు తీసుకువచ్చి, ఇక్కడి నుంచి రైల్లో రాష్ట్రేతర ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని రౌత్ పేర్కొన్నారు.

స్వాధీనం చేసుకున్న గంజాయి బస్తాలు, కారు, అరెస్టయిన నిందితుడు (కూర్చుని ముసుగులో). చిత్రంలో ఆబ్కారీ నిఘా విభాగం అధికారులు

తాబేళ్లు స్వాధీనం

మల్కాన్‌గిరి, న్యూస్‌టుడే: మల్కాన్‌గిరి జిల్లా మోటు అటవీ విభాగం, రెవెన్యూ అధికారి కలిసి తాబేళ్ల అక్రమ రవాణాదారులపై దాడి చేసి తాబేళ్లు స్వాధీనం చేసుకోవడంతో పాటు ఇద్దరిని అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. గురువారం సాయంత్రం తాబేళ్ల అక్రమ రవాణా అవుతున్నట్లు సమాచారం తెలుసుకొని మోటు ప్రాంతం కమారగుడ గ్రామం దగ్గర అటవీ, రెవెన్యూ విభాగాలు కలిసి దాడి ఓ ద్విచక్ర వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా ఓ బస్తాలో 51 తాబేళ్లు గుర్తించారు. నిందితులు కలిమెల సమితి ఎం.పి.వి. 47 [illegible]

అటవీ విభాగం అదుపులో తాబేళ్లతో పాటు నిందితులు

మోడు.. కీడు

కురుపాం నుంచి గుమ్మలక్ష్మీపురం మీదుగా కేదారిపురం ప్రధాన రహదారికి ఇరువైపుల కొన్ని ప్రాంతాల్లో ఎండిన చెట్లు కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. దీంతో ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. చిన్న చిన్న గాలులకే అవి ఊగుతుండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని వాపోతున్నారు. అధికారులు స్పందించి ఎండిన చెట్లను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు చెప్పారు. - న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

చెరువు దుర్గంధం పట్టదా..?

రావాడ కూడలి సమీపంలోని లంకెల చెరువులో కొన్నేళ్లుగా పూడిక, చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. దీనికితోడు పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో చెరువు ఉనికి కోల్పోతోందని స్థానికులు వాపోతున్నారు. నీరున్నా వినియోగించలేని పరిస్థితి నెలకొందని ఆయకట్టు రైతులు చెబుతున్నారు. దీనికి తోడు ఆక్రమణలతో విస్తీర్ణం తగ్గిపోతోంది. చెరువు అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తహసీల్దారు కె.జయ పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంతో మనుషులు, భూమాత ఆరోగ్యంగా ఉండొచ్చని ప్రకృతి వ్యవసాయ ఏఎంఎంటీ నరసింహ అన్నారు. శుక్రవారం ఖాజూరులో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. రబీలో ప్రధాన పంటలు అపరాలు, నువ్వులు, మొక్కజొన్న, గోరుచిక్కుడు, మినుములు, గోంగూర పంటలను ఆర్‌డీఎస్‌లో రైతులతో వేయిస్తున్నట్లు తెలిపారు. వీటి ద్వారా అధిక లాభాలు పొందొచ్చన్నారు. డీఎంఎంటీ తులసయ్య, ఐసీఆర్పీ స్వాతి, సంతోష్ పాల్గొన్నారు.

ఖాజూరులో విత్తన బంతులు ప్రదర్శిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

సేవలతోనే గుర్తింపు

కంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు చేసిన సేవలే వారికి గుర్తింపునిస్తాయని జలంత్రకోట, ముండ్ల జడ్పీ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉమా మహేశ్వర్, భాస్కర్ పాడి పేర్కొన్నారు. జలంత్రకోట పాఠశాలలో సేవలందించిన ఉపాధ్యాయులు భాస్కర మిశ్రా, తారకేష్ చౌదరి, కొండల రవిచంద్ర మదన్, ముండ్ల పాఠశాలలో పనిచేసిన ఆయుదురు గురువులు వేరు వేరు ప్రాంతాలకు బదిలీపై వెళ్లారు. ఈ మేరకు ఆయా పాఠశాలల్లో బదిలీ ఉపాధ్యాయులను శుక్రవారం సత్కరించారు.

జలంత్రకోట జడ్పీ ఉన్నత పాఠశాలలో బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం చేస్తున్న ప్రధానోపాధ్యాయిని ఉమ

ముండ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో...

పశువులకు ప్రొటీన్..!

రాయితీపై పోషకాల దాణా అందించనున్న ప్రభుత్వం

-న్యూస్‌టుడే, పొందూరు

మొంథా తుపాను పాడి రైతుల నడ్డి విరిచింది. ఎక్కడికక్కడ పొలాలు నీట మునగడంతో పశుగ్రాసం కొరత ఏర్పడింది. కూటమి ప్రభుత్వం 50 శాతం రాయితీపై ప్రొటీన్‌తో కూడిన దాణాను పంపిణీ చేయనుంది. ఏప్రిల్‌లో 430 టన్నులు పశు దాణా జిల్లాకు అందించగా, రెండో విడతగా ఈ ఏడాది మే, జూన్‌లో 816 మెట్రిక్ టన్నుల దాణా అందించారు. తాజాగా మూడో విడత కింద జిల్లాకు 430 మెట్రిక్ టన్నులు దాణాను కేటాయించింది. జిల్లాలో 30 మండలాల్లో ఒక్కో మండలానికి 285 బస్తాలు చొప్పున కేటాయించారు.

పాడి రైతులకు ప్రయోజనం

తుపాను ప్రభావంతో పశువుల మేతకు సమస్య వచ్చింది. ఈ నేపథ్యంలో పశుసంవర్ధకశాఖ ద్వారా దాణా సరఫరా చేయాలని నిర్ణయించింది. పోషకాలున్న దాణా 50 కిలోల బస్తా రూ.1,110 ఉండగా 50 శాతం రాయితీపై రూ.555కే సరఫరా చేస్తుంది. ఒక్కో యజమానికి 150 కిలోల చొప్పున మూడు నెలలకు సరిపడా సుకును విడతల వారీగా అందిస్తోంది.

❖ పోషకాలు కలిగిన దాణా కావడంతో పాల దిగుబడి పెరగడంతోపాటు అందులో వెన్న శాతం పెరిగి పాడి రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుంది.

❖ 'త్వరలో దాణా ఆయా మండలాల్లో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. రాయితీపై అందిస్తున్న పశు దాణాను పాడి రైతులు వినియోగించుకోవాలి. పశువైద్య సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు.' అని జిల్లా పశసంవర్ధక శాఖ జేడీ రాజగోపాలరావు తెలిపారు.

★ జిల్లాలో ఆవులు: **456291** ★ జిల్లాలో గేదెలు: **40477**

సుడిదోమపై అప్రమత్తత అవసరం

కంచిలి, న్యూస్‌టుడే: సుడిదోమపై రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి సురేష్ అన్నారు. భోగాబని, పుడాభద్ర గ్రామాల్లో వరి పొలాలను శుక్రవారం పరిశీలించారు. ఈ మేరకు రైతులకు పలు సూచనలు చేశారు. నత్రజని ఎరువుల తక్కువ మోతాదులో ఉపయోగించడం మంచిదని, ప్రతి రెండు మీటర్లకు కాలిబాటలు ఉంటే గాలి వెలుతురు అందుతుందని పేర్కొన్నారు.

చిన్నారి చికిత్సకు చేయూత

కొఠారి గ్రామానికి చెందిన చిన్నారి దియా చాలా నెలలుగా అనారోగ్యంతో బాధపడుతోంది. నిరుపేద కుటుంబం కావడంతో చిన్నారి చికిత్స కోసం చేయూతనిచ్చేందుకు పలువురు ముందుకొస్తున్నారు. శుక్రవారం సన్యాసిపుట్టుగకు చెందిన సావాడ గణష్ రెడ్డి స్నేహితులు రూ.55,555 నగదు బాధిత కుటుంబానికి అందించారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలి

కంచిలి గ్రామీణం: పోలేరు, డీజీపురం, బైరిపురం, కేబీగొాం, ముండ్ల గ్రామాల్లో వైకాపా నేతలు కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ మేరకు శుక్రవారం ఎంపీపీ దేవదాస్‌రెడ్డి, జడ్పీటీసీ ప్రతినిధి ఇప్పిలి కృష్ణారావు ఆధ్వర్యంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ కార్యక్రమం చేపట్టారు.

కమ్మేస్తోంది క్యాన్సర్

అప్రమత్తత

పట్టణానికి చెందిన పదేళ్ల బాలికకు తరచూ ఆరోగ్యపరమైన సమస్యలు ఎదురవుతున్నాయి. విశాఖలో చూపిస్తే క్యాన్సర్‌గా గుర్తించారు. తొలి దశలోనే ఉన్నట్లుగా నిర్ధారించి వైద్యం అందజేశారు. బాలిక ఏడాదిన్నరలోనే కోలుకుంది.

నమూనాలు సేకరిస్తున్న సిబ్బంది

అశ్రద్ధ

పార్వతీపురానికి చెందిన 40 ఏళ్ల మహిళకు రొమ్ములో గడ్డలా కనిపించింది. మందులు వాడారు. తగ్గిపోతుందిలే అని అశ్రద్ధ చేశారు. తర్వాత రూ.లక్షలు ఖర్చు చేసినా ఫలితం లేకపోయింది.

జిల్లాలో ఏటా పదుల సంఖ్యలో క్యాన్సర్ బారిన పడుతున్నారు. త్వరగా గుర్తించగలిగినవారు కోలుకుంటున్నారు. ఆలస్యమైతే మరణించడం తప్పనిసరి అవుతోంది. విస్తరిస్తున్న క్యాన్సర్, ఈ మహమ్మారి బారిన పడితే ఏం చేయాలనేదానిపై 'న్యూస్‌టుడే' కథనమిది. - న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

జీవన శైలిలో మార్పులు, ఆహారంలో పోషకాల లేమి, వాతావరణ కాలుష్యం వంటి కారణాలతో పలువురు క్యాన్సర్ బారిన పడుతున్నారు. మగవారు నోటి, మహిళలు గర్భాశయ, రొమ్ము క్యాన్సర్లకు గురవుతున్నారు. గతేడాది నుంచి ప్రభుత్వం చేపడుతున్న ఎస్‌సీడీ 3 సర్వేతో పలు కేసులు బయటపడుతున్నాయి.

నిర్ధారణే మందు..

వ్యాధి నిర్ధారణ ముందుగా జరిగితే రోగి త్వరగా కోలుకునేందుకు అవకాశం ఉంది. బాధితులు, అనుమానితుల మరింత వడపోత కోసం ఎస్‌సీడీ 4 సర్వేకు శ్రీకారం చుట్టారు. అంతా ముందుకొచ్చి పరీక్షలు చేయించుకోవడం ముఖ్యం. ఎన్టీఆర్ వైద్య సేవల కింద చికిత్స పొందే అవకాశం ఉంది. డిశ్చార్జి అయ్యేవరకు భోజనం, మందులు తదితర వాటికి ప్రభుత్వమే సాయం అందిస్తోంది. ఎస్‌సీడీ 3.0 సర్వేలో గుర్తించిన కేసులపై దృష్టిపెట్టాం.. నిర్ధారణ అయిన కేసులకు చికిత్స అందించే చర్యలు తీసుకుంటున్నామని డీఎంహెచ్‌వో భాస్కరరావు, ఎస్‌సీడీ ప్రోగ్రాం అధికారి జగన్మోహనరావు చెప్పారు.

కొనసాగుతున్న సర్వే

ఎన్‌సీడీ సర్వే 3.0లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ, ఎన్‌సీడీ విభాగం ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి వైద్య సిబ్బంది నమూనాలు సేకరిస్తున్నారు. జిల్లాలో 7.69 లక్షల మందికిగాను ఇప్పటి వరకు 5.60 లక్షల మందికి స్క్రీనింగ్ చేశారు.

● వీరిలో రెండు వేల మందికి పైగా నోటి క్యాన్సర్ అనుమానిత లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు. 136 మందికి వ్యాధి నిర్ధారణ అయ్యింది.

● 907 మందిలో రొమ్ము క్యాన్సర్ అనుమానిత లక్షణాలు గుర్తించారు, 105 మందికి నిర్ధారణ అయింది.

● గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ 1,148 మందిలో అనుమానిత లక్షణాలు ఉండగా.. 105 మందికి వ్యాధి ఉన్నట్లు తేలింది.

స్టార్ ఆఫ్ ఆంధ్ర

ఎచ్చెర్లకు చెందిన **ముంత గాయత్రి** ఏడు సార్లు జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చూపింది. గతేడాది సబ్‌జూనియర్స్ జాతీయ స్థాయి పోటీలకు కెప్టెన్‌గా వ్యవహరించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన గాయత్రి రజతపతకం సాధించడంతో పాటు 'స్టార్ ఆఫ్ ఇండియా', 'స్టార్ ఆఫ్ ఆంధ్ర' పురస్కారాలు సొంతం చేసుకుంది. క్రీడాకోటాలో ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఉచితంగా ఇంజినీరింగ్ సీటు సాధించింది. ఎచ్చెర్ల పోలీసు క్వార్టర్స్‌లో శిక్షకుడు ఎస్సై తారకేశ్వరరావు, మధుసూదనరావు శిక్షణలో మెలకువలు నేర్చుకున్నట్లు తెలిపింది. అంతర్జాతీయ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో భారతదేశం తరపున ఆడటమే లక్ష్యమని గాయత్రి తెలిపింది.

ప్రభుత్వ కొలువు సాధించాలని

రెండుసార్లు జాతీయస్థాయి సబ్ జూనియర్స్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొని రజత, కాంస్య పతకాలు సొంతం చేసుకుంది శ్రీకాకుళం మండలం సానివాడ గ్రామానికి చెందిన **బెండు జ్యోత్స్న** సబ్‌జూనియర్, జూనియర్, సీనియర్, స్కూల్‌గేమ్స్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని రెండు స్వర్ణాలు, రెండు రజతాలు, నాలుగు కాంస్య పతకాలు ఖాతాల్లో వేసుకుంది. క్రీడాకోటాలో ప్రభుత్వ కొలువు సాధించడమే ధ్యేయమని తెలిపింది.

ఈ రాకెట్‌లు పతకాలు కొల్లగొడతాయ్

-న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు రాకెట్ ఝుళిపిస్తున్నారు. సబ్ జూనియర్, జూనియర్ రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో జిల్లా విద్యార్థులు ప్రతిభ చూపుతూ పతకాల పంట పండిస్తున్నారు. వీరి ప్రతిభకు మెచ్చి తమిళనాడుకు చెందిన ఎస్ఆర్ఎం వర్సిటీ క్రీడాకోటాలో ఇంజినీరింగ్ సీట్లను ఉచితంగా అందజేసింది. ఇటీవల రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటారు.

12 సార్లు విజేత

అవాంతరాలు ఎదురైనా.. లక్ష్య ఛేదనలో వెనకడుగు వేయలేదు ఎచ్చెర్లకు చెందిన **సింగూరు నందిని.** నాన్న ఇటీవల మరణించగా తల్లి లక్ష్మి ఇంటి వద్ద ఇస్త్రీ చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. నాలుగేళ్లుగా ఎచ్చెర్లలోని వైఎల్ఆర్ బాల్‌బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ పొంది జాతీయస్థాయిలో పోటీల్లో నాలుగు రజత, డబుల్స్‌లో కాంస్య పతకాలు కొల్లగొట్టింది. 12 సార్లు రాష్ట్రస్థాయిలో విజయం సాధించి ఎస్ఆర్ఎం వర్సిటీలో క్రీడాకోటాలో ఉచితంగా ఇంజినీరింగ్ సీటు సాధించింది.

తొలి మ్యాచ్‌లోనే పతకం

ఆరుసార్లు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న శ్రీకాకుళం మండలం సానివాడకు చెందిన **చల్ల శ్రావణి** రెండు స్వర్ణాలు, రెండు రజతాలు, రెండు కాంస్య పతకాలు సాధించింది. రాష్ట్రస్థాయి పోటీల్లో రజతంతో పాటు స్టార్ ఆఫ్ ఆంధ్ర అవార్డు, తమిళనాడు రాష్ట్రం దిండిగల్‌లోని సబ్‌జూనియర్ జాతీయ స్థాయి పోటీల్లో కాంస్యం సాధించింది.

'బాల్‌బ్యాడ్మింటన్ క్రీడల్లో గత నాలుగేళ్లుగా వరుస విజయాలు సాధిస్తున్నారు. ఈ ఏడాది ఏడుగురు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లాలో ప్రతి మండలంలో బాల్‌బ్యాడ్మింటన్ క్లబ్స్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నాం' అని శ్రీకాకుళం జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పీవీజీ కృష్ణంరాజు తెలిపారు.

వెళ్లక తప్పదు.. ఆగితే ఒప్పదు

ఘాట్‌లో అదుపుతప్పుతున్న వాహనాలు

ఉమ్మడి జిల్లాలోని ఘాట్ రోడ్లు భయాందోళనకు గురిచేస్తున్నాయి. మలుపులు, లోయలతో మృత్యు కేంద్రాలుగా మారుతున్నాయి. రెయిలింగులు లేకపోవడం, రక్షణ గోడల నిర్మాణ పనులు ముందుకు సాగకపోవడం తదితర కారణాలతో ఏ మాత్రం అదుపుతప్పినా వాహనాలు బోల్తా పడుతున్న ఘటనలు వెలుగు చూస్తున్నాయి. తాజాగా పాచిపెంట మండలంలోని కంకణాపల్లి వద్ద ఆర్టీసీ బస్సు కాలిపోయింది. ఏళ్లనాటి సర్వీసు కావడం, మైకెక్కే సామర్థ్యం లేకపోవడంతో ఇంజిన్‌లో పొగలు రేగాయి. దీంతో మంటలు వ్యాపించి, దగ్ధమైంది. - న్యూస్‌టుడే, పాచిపెంట, సీతంపేట, గంట్యాడ

కంకణాపల్లి సమీపంలోని ఘాట్‌లో ప్రమాదకరంగా ఉన్న ఓ మలుపు ఇది. ఇక్కడ వారానికో ప్రమాదం జరుగుతోంది

అమ్మో ఆ రోడ్డా..

పాచిపెంట మండలంలోని పి.కోనవలస చెక్‌పోస్టు కూడలి నుంచి ఒడిశా సరిహద్దు వరకు ఏడు కిలోమీటర్ల మేర ఉన్న గిరిశిఖర దారులు అడుగడుగునా మృత్యువును తలపిస్తున్నాయి. కంకణాపల్లి, రొడ్డవలస ప్రాంతాల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికే ఏడు చోట్ల బ్లాక్‌స్పాట్లను గుర్తించారు. అయినా చర్యల్లేవు. లోడ్లతో వెళ్లేవారు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గత పది నెలల్లో 19 ప్రమాదాలు జరగ్గా.. 8 మంది మరణించారు. మరో 17 మంది క్షతగాత్రులుగా మారారు. చోదకులకు అవగాహన కల్పిస్తున్నట్లు ఎస్సై వెంకట సురేష్ తెలిపారు.

18 కిలోమీటర్లు.. 36 మలుపులు

గంట్యాడ మండలం ఎగువకొండపర్తి గిరిశిఖర గ్రామం. సముద్ర మట్టానికి 3360 అడుగుల ఎత్తులో ఉంది. ఇక్కడ ఇటీవల నిర్మించిన వైకుంఠగిరి అనంత వేంకటేశ్వరస్వామి ఆలయానికి నిత్యం వందల సంఖ్యలో భక్తులు వెళుతుంటారు. 18 కి.మీల మేర కొండల మీదుగా రోడ్డు ఉంటుంది. అడుగడుగునా మృత్యువు కాసుక్కూర్చుంది. 36 మలుపుల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ఏడాది ఏడుగురు వరకు చనిపోయారు.

వెళితే అంతే..

సీతంపేట మన్యంలోని వంబరిల్లి, ఆడలి, రాజన్నగూడ, జగతిపల్లి, చింతాడ, పూతికవలస తదితర ప్రాంతాల్లోని ఘాట్ మార్గాల్లో నిత్యం ప్రమాదాలు సంభవిస్తున్నాయి. కేవలం ఈ ఆరు ప్రాంతాల్లోనే పదుల సంఖ్యలో ప్రమాదాలు నమోదయ్యాయి. రెండేళ్లలోనే 15 మంది వరకు చనిపోయారు. 48 మంది వరకు గాయపడ్డారు. ఇందులో యువత, చిన్నారులే ఎక్కువ.

గ్రామానికి విద్యుత్తు సేవలు అందించండి

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గ్రామానికి విద్యుత్తు సేవలు అందించాలంటూ శుక్రవారం ఆర్.ఉదయగిరి సమితి పురుణాపాణి పంచాయతీ తారాబంగో గ్రామస్థులు చేరుకున్నారు. ఈ మేరకు వినతిపత్రాన్ని కలెక్టర్ మధుమితకు అందజేశారు. తమ గ్రామంలో విద్యుత్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. అధికారులు స్పందించి సమస్య తీర్చాలని కోరారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపినట్లు గ్రామస్థులు వివరించారు.

కలెక్టర్ కార్యాలయం ఎదుట వినతిపత్రంతో తారాబంగో గ్రామస్థులు

THE CITIZEN CO-OPERATIVE SOCIETY LTD.,

(Multi State Co-operative Society) (Regd. No: MSCS/CR/225/2005)
Head Office: CITIZEN HOUSE: H.No. 11-14-336 & 337, Sirinagar Colony, L.B.Nagar, Hyderabad - 500074
Ph: 040-42617061/23460120, e-mail: citizen.society@gmail.com

CCS Estd. 1997 — 2025 International Year of Cooperatives

NOTICE FOR ELECTION GENERAL BODY MEETING.

NOTICE is hereby given to all share holder members of the Citizen Co-operative Society Ltd., Hyderabad, that an Election General Body Meeting of The Citizen Co-operative Society Ltd., Regd. No. MSCS/CR/225/2005, Hyderabad will be held on Sunday the 30th November 2025 at 8.00 A.M. at Vasavi Aadyatmika Kendramu, Gourisetty Galaiah Rajamani Hall, Road No. 6, Vasavi Colony, Hyderabad 500 035, for the purpose of conducting elections under the provisions of section 45 of the Multi State Co-operative Societies(Amendment) Act.2023 and the Rules framed thereunder and as per the Bye- laws of the society for 11 (Eleven) Directors, out of which one member shall be Scheduled Cast or Scheduled Tribe and two shall be women in the board of the Society for the term 2025-2030. Further, the Co-operative Election Authority, Ministry of Co-operation, in terms of the provisions of Rule 19F (a) of the Multistate Co-operative Societies (Amendment) Rules 2023, has appointed the District Collector/District Magistrate Rangareddy District 501510, Telangana State as Returning Officer to conduct the elections of the society for the term 2025-2030. The elections will be conducted by the Returning Officer as per the schedule of election program issued by the Returning Officer.

Further, it may please be noted that the General Meeting will continue until the completion of election process and declaration of results, as notified by the Returning Officer.

Hyderabad
Date: 07-11-2025.

(BY ORDER OF THE BOARD)
Sd/- (M. NARENDRA KUMAR),
MANAGING DIRECTOR.

చైతన్యంతో సైబర్ మోసాలకు చెక్

చైతన్య రథానికి జెండా ఊపుతున్న పాలనాధికారి, ఎస్పీ తదితరులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: ప్రజా చైతన్యంతోనే సైబర్ మోసాలకు చెక్ పెట్టొచ్చని అతిథులు అన్నారు. బ్రహ్మపుర పోలీసు జిల్లా ఆధ్వర్యంలో 'సైబర్ నేరాలపై చైతన్య అభియాన్' పది రోజుల కార్యక్రమాలకు శుక్రవారం శుభారంభం జరిగింది. మధ్యాహ్నం నగర శివారున ప్రభుత్వ ఐటీఐ ఆవరణలోని సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ ఎం. అధ్యక్షత వహించారు. గంజాం పాలనాధికారి వి.కీర్తివాసన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అతిథులుగా బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) కమిషనర్ ప్రథమేష్ అరవింద్ రాజేషిర్కె, బ్రహ్మపుర సబ్‌కలెక్టరు అవినాష్ కుమార్, యూనియన్ బ్యాంకు ఉప ప్రాంతీయ మేనేజరు మేఘరాయి మరదా, ఐటీఐ ప్రధానాచార్యుడు రంజన్ కుమార్ పరిడాలు అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వారు చైతన్య రథానికి జెండా ఊపారు. అంతకుముందు సమావేశ మందిరంలో వారంతా 'వందే మాతరం' గేయం సామూహిక ఆలాపనల్లో పాల్గొన్నారు.

బస్సు దగ్ధం ఘటనపై దర్యాప్తు

కాలిన బస్సును పరిశీలిస్తున్న అధికారుల బృందం

పాచిపెంట, న్యూస్‌టుడే: పాచిపెంట మండలం ఆంధ్ర-ఒడిశా ఘాట్ రోడ్డులో గురువారం దగ్ధమైన ఒడిశా ఆర్టీసీ బస్సు ఘటనపై ఆ రాష్ట్ర అధికారులు శుక్రవారం దర్యాప్తు చేపట్టారు. ఒడిశా ఆర్టీసీ డిప్యూటీ కమిషనర్ ప్రమోద్ కుమార్ పాఢి, కొరాపుట్ ఎంవీఐ చంద్ర బిశ్వాస్ కాలిన బస్సు భాగాలను పరిశీలించారు. టెక్నికల్ ఇంజినీర్ సబీర్ రాజ్, కొరాపుట్ డీఎం సబీర్ రాజ్, సాలూరు ఎంవీఐ ప్రసాదరావు, పాచిపెంట ఎస్సై వెంకట సురేశ్ పాల్గొన్నారు.

రాష్ట్ర పోటీలకు ఎంపిక

జ్ఞాపిక, ధ్రువపత్రాలతో ఎంఎస్‌పల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థులు

కంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన జిల్లా స్థాయి నైపుణ్య పోటీల్లో ఎంఎస్‌పల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఐటీ ట్రేడ్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ శివప్రసాద్ తెలిపారు. ఎంపికైన ఆరాధ్య పాణిగ్రహి, రీతికా బాడిత్యా, యాస్మిన్ చౌదరి, మద్ది పుష్పలతలకు ఏపీసీ ఫణిభూషణ్‌రావు, జిల్లా సైన్స్ అధికారి ఉమ జ్ఞాపికలు, ధ్రువపత్రాలు అందించారు. వారు రూపొందించిన మూకేర్ ప్రాజెక్టులో సాంకేతికత, సృజనాత్మకతకు అభినందించారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వండి

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టే బాధ్యత పంచాయతీ కార్యదర్శులతోపాటు సచివాలయ సిబ్బందిపై ఉందని పలాస ఎంపీడీవో వసంతకుమార్ అన్నారు. పలాస మండల పరిషత్తు కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారు లతో కలిసి పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ సహాయకులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీవో వైకుంఠరావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ సూర్యనారాయణ పాల్గొన్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
లీగల్ ప్రకటనలు
జయంతి, వర్ధంతి
అంత్యక్రియలు
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80085 97609

కిలకిలారావాలు.. వినిపిస్తాం రండి..!

పెయింటెడ్ స్టార్క్ పక్షులు

పెలికాన్ విహంగాలు

'సిక్కోలు వాసులారా.. మేమండీ పెలికాన్, పెయింటెడ్ స్టార్క్ పక్షులం. మమ్మల్ని చూడాలన్నా.. మా కిలకిలారావాలు వినాలన్నా.. ఆలస్యం చేయకుండా వచ్చేయండి' అంటూ విహంగాలు ఆహ్వానం పలుకుతున్నాయి. గత నెలలోనే ఇవి టెక్కలి మండలంలోని తేలినీలాపురానికి వచ్చాయి. ఏప్రిల్ వరకు ఇక్కడే ఉంటాయి. ఈ సమయంలో గుడ్లు పెట్టి.. ఆ తర్వాత తిరిగి వెళ్లిపోతాయి. వీటితో ఈ ప్రాంత ప్రజలది విడదీయరాని అనుబంధం. వీటికి సంరక్షణకు స్థానికులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటారు. ఎన్నో ఏళ్ల నుంచి ఈ విదేశీ పక్షులు తేలినీలాపురానికి వస్తున్నాయి. పర్యాటకుల్ని ఆకట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వమూ చర్యలు తీసుకుంటోంది. సామాజిక అటవీశాఖ ఆధ్వర్యంలో వాచ్ టవర్ నిర్మాణంతో పాటు ప్రదర్శనశాల ఏర్పాటు చేశారు. ఏటా నవంబరు, డిసెంబరు నెలల్లో సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. - న్యూస్‌టుడే, టెక్కలి

THE CITIZEN CO-OPERATIVE SOCIETY LTD

(Multi State Co-operative Society) (Regd. No. MSCS/CR/225/2005)
Head Office: H.No. 11-14-336 & 337, Siri Nagar Colony, Siris Road, L.B.Nagar, Hyderabad-500074.
Ph: 040-42617061, E-mail: citizen.society@gmail.com

CCS Estd. 1997 — 2025 International Year of Cooperatives

ELECTION NOTICE

All the members of the Citizen Co-operative Society Ltd., Hyderabad are hereby informed that, the General Body Meeting is convened on Sunday the 30th November, 2025 at 8.00 AM at Vasavi Adyathmika Kendram, Gowrisetty Galaiah Rajamani Hall, Road No. 6, Vasavi Colony, Hyderabad-500 035, Telangana to elect (11) Directors of the Board, out of which one member shall be from Scheduled Cast or Scheduled Tribe Category and two members shall be from Women Category in the board of the Society as per the provisions of the Bye-laws of the Society and Multi State Co-operative Societies (Amendment) Act, 2023 & Rule 19 of the Multi State Co-operative Societies Rules, 2002.

ELECTION NOTICE

DATE	TIME	PROGRAMME	PLACE
11.11.2025 To 15.11.2025	11.00 AM To 3.00 PM	Issue and Filing of Nominations Form	Head Office H.No. 11-14-336 & 337, Siri Nagar Colony, L.B.Nagar, HYDERABAD. 500 074, Telangana State
17.11.2025	5.00 PM	Publication of List of Nominations Received	Head Office H.No. 11-14-336 & 337, Siri Nagar Colony, L.B.Nagar, HYDERABAD. 500074, Telangana State
18.11.2025	11.00 AM onwards	Scrutiny of Received Nomination Forms	Head Office H.No. 11-14-336 & 337, Siri Nagar Colony, L.B.Nagar, HYDERABAD. 500 074, Telangana State
18.11.2025	5.00 PM	Publication of List of Valid Nominations	Head Office H.No. 11-14-336 & 337, Siri Nagar Colony, L.B.Nagar, HYDERABAD. 500 074, Telangana State
19.11.2025	11.00 AM to 3.00 PM	Withdrawal of Nominations	Head Office H.No. 11-14-336 & 337, Siri Nagar Colony, L.B.Nagar, HYDERABAD. 500 074, Telangana State
19.11.2025	5.00 PM	Publication of Final list of Contesting Candidates	Head Office H.No. 11-14-336 & 337, Siri Nagar Colony, L.B.Nagar, HYDERABAD. 500 074, Telangana State
30.11.2025	8.00 AM to 4.00 PM	POLLING	At respective (43) Polling Venues
04.12.2025	08.00 AM onwards	Counting of Votes	Head Office H.No. 11-14-336 & 337 Siri Nagar Colony, L.B.Nagar, HYDERABAD. 500 074, Telangana State

For further details Contact the Returning Officer Mobile No. 91210 13092 & 9100115722.

Sd/-
PRESENT SRI C. NARAYANA REDDY, IAS
Collector and District Magistrate, Ranga Reddy,
Returning Officer

Place Hyderabad,
Date: 07.11.2025

(c) eenadu

వందేమాతర గేయాన్ని బంకించంద్ర ఛటర్జీ రాసి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కాంచీపురం జిల్లా కుంద్రత్తూర్ తాలూకా షేక్కిలార్ బాలుర మహోన్నత పాఠశాలలో శుక్రవారం వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్న విద్యార్థులు. కార్యక్రమంలో కలెక్టరు కలైసెల్వి, సీఈవో నళిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. – శ్రీపెరంబుదూర్, న్యూస్‌టుడే

రామనాథపురంలోని పాంబన్ కొత్త వంతెన శుక్రవారం తొలిసారిగా తెరుచుకుంది. కోస్ట్‌గార్డ్, చేపల పడవల కోసం నిట్టనిలువుగా పైకి లేచింది. దీంతోపాటు పాత వంతెననూ అధికారులు తెరిచారు. ఈ దృశ్యాన్ని స్థానికులు, పర్యాటకులు ఆసక్తిగా తిలకించారు. -ప్యారిస్, న్యూస్‌టుడే

పురాతన చెకుముకి రాతి ప్రమిద లభ్యం

వేళచ్చేరి, న్యూస్‌టుడే: విళుపురం సమీపం తలవనూర్‌లో తెన్‌పెన్నై నదీ పరీవాహక ప్రాంతంలో పురావస్తు శాస్త్రవేత్త ఇమ్మానుయేల్ బృందం క్షేత్రస్థాయి అధ్యయనం చేపట్టింది. ఈ సందర్భంగా నది ఇసుక కొట్టుకుపోయిన ప్రాంతంలో పాతిపెట్టిన టెర్రకోట చెకుముకి రాయితో తయారు చేసిన పురాతన ప్రమిదలను కనుగొన్నారు. దీని గురించి ఇమ్మానుయేల్ మాట్లాడుతూ.. నాలుగు వత్తులు వెలిగించేలా అందంగా కళాత్మకంగా ఎరుపు రంగులో ఉన్న చెకుముకి రాయి ప్రమిదలు లభించాయని తెలిపారు. తమిళనాడులో ధర్మపురి సమీప పయ్యంపల్లి, మోతూర్, అప్పుకల్లు వంటి ప్రాంతాల్లో చేతితో తయారు చేసిన వీటిని గుర్తించామని వివరించారు. అంతేకాకుండా కీళడి, ఆదిచ్చనల్లూర్, అరికమేడు, వెంబకోట ప్రాంతాల్లో చేపడుతున్న తవ్వకాల్లో ఇలాంటి దీపాలు కనిపించాయని చెప్పారు. ప్రస్తుతం తలవనూర్‌లో లభించిన ప్రమిదలు, అరికమేడు ప్రాంతంలో లభించిన ప్రమిదలు ఒకేలా ఉన్నాయని పేర్కొన్నారు.

ముంపు ముప్పును ఎదుర్కొందాం

- చెన్నైలో నష్ట నివారణ తగ్గించేలా, ప్రజల్ని రక్షించేలా ఏర్పాట్లు

ఈనాడు–చెన్నై

గతేడాది వరదల్ని దృష్టిలో పెట్టుకుని స్థానికుల ఫిర్యాదులు, అందిన సహాయక చర్యలు, అధికారుల పరిశీలనల ఆధారంగా నగరవ్యాప్తంగా 87 ముంపు ప్రాంతాల్ని చెన్నై మహానగరపాలక సంస్థ(జీసీసీ) అధికారులు గుర్తించారు. ఇందులో 26 ప్రాంతాల్లో తీవ్ర ప్రభావం ఉన్నట్లు భావిస్తుండగా, మధ్యమస్థాయిలో 27, స్వల్పస్థాయిలో 34 ప్రాంతాల్లో ముప్పుంది. ఇది వరకు ఆయా చోట్ల వర్షాలు, వరదలతో ప్రజలు ఎదుర్కొన్న కష్టాలు, ప్రభుత్వం నష్టపోయిన తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకంగా విపత్తు నిర్వహణ దృక్పథ ప్రణాళికలు సిద్ధం చేశారు.

తీవ్ర ముంపు ప్రాంతాలు ఇలా..

2021	561
2023	35
2024	87

అడ్డంకుల్ని తొలగించేలా..

వరద ముప్పు ప్రాంతాల్లో విడతలవారీగా శాశ్వత పరిష్కారంచూపేలా జీసీసీ అడుగులు వేస్తోంది. ప్రథమంగా అక్కడి జలవనరుల్ని గుర్తించడంతో పాటు వాటిని పూర్వస్థితికి తెచ్చి నిల్వ సామర్థ్యాన్ని పెంచేలా చూస్తున్నారు. వరద కాలువల్ని పూడికలు తీయడంతో పాటు వరదప్రవాహం సాఫీగా జరిగేలా చూస్తున్నట్లు అధికారులు వివరించారు. ఎప్పుడు వచ్చినా వెంటనే నీటిని ఎత్తిపోసేలా పంపింగ్ స్టేషన్ల వ్యవస్థను తీసుకొస్తున్నారు. ఇవి అత్యవసర సేవలందించే వ్యవస్థలతో కలిసి పనిచేస్తాయి.

సాంకేతిక సెన్సార్ల వినియోగం

- ఏయే ప్రాంతాల్లో వరదలు ఏ స్థాయిలో ఉన్నాయని కొలిచేందుకు జీసీసీ జీఎస్ఐతో కూడిన మ్యాపింగ్ విధానాన్ని తెచ్చింది. మరోవైపు సెన్సార్ల ద్వారా ఆయా ప్రాంతాల్లో ముప్పు తీవ్రతను గుర్తించేందుకు, ఎప్పటికప్పుడు అధికారులకు సమాచారం వచ్చేలా చేస్తున్నారు.
- ఈ మొత్తం డాటా ముందు జీసీసీలోని ఎమర్జెన్సీ ఆపరేషన్ కేంద్రానికి వెళ్లి అక్కడి నుంచి ప్రజలకు, అధికారులకు అత్యవసర సందేశంగా వెళ్లేలా చూస్తున్నారు. తద్వారా ఆయా ప్రాంతాల్లో సిద్ధం చేసుకున్న ప్రత్యేక సహాయక రక్షణదళాల్ని రంగంలోకి వదలనున్నారు.
- ముంపు ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకునేలా పునరావాస కేంద్రాల్ని సిద్ధం చేస్తున్నారు. 'టీఎన్ అలర్ట్' ద్వారానూ ప్రజల్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసేలా సాంకేతికతను వృద్ధి చేసినట్లు జీసీసీ యంత్రాంగం చెబుతోంది.
- ప్రస్తుతం 87 ముంపు ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. స్వీయరక్షణ ఎలా చేసుకోవాలనేది ఇందులో భాగంగా ఉంది.
- కాలనీల వారీగా స్థానికులే నివాసుల్ని కాపాడేందుకు వీలుగా సిబ్బందిని నియమిస్తున్నారు. జీసీసీ అధికారులు, సహాయక సిబ్బంది, స్థానిక సహాయకులు కలిసి వర్షాల సమయంలో ముప్పును ఎదుర్కొనేలా ప్రణాళికల్ని సిద్ధం చేశారు.
- ఆయా ప్రాంతాల్లోని రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్లతో జీసీసీ అధికారులు ఇదివరకే ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేశారు. వారి తరపునా సహాయకుల్ని, నిపుణుల్ని అందించేందుకు అసోసియేషన్లు సిద్ధమయ్యాయి. తాజాగా వరదలొస్తే దీటుగా ఎదుర్కొంటామని అధికారులు వివరిస్తున్నారు.

వీడని భయాలు

2023, 2024 వరదలు వేలచ్చేరి, పరిసర ప్రాంతాలకు పీడకలగా మారాయి. భుజం ఎత్తునీళ్లు వచ్చేశాయి. కార్లు, ఇతర వాహనాలు, గ్రౌండ్‌ఫ్లోర్‌లోని ఇళ్లు మునిగిపోయాయి. సబ్‌వేలు పూర్తిగా నీటిలో ఉన్నాయి. కాలువల వ్యవస్థ పెద్ద ఎత్తున దెబ్బతినడం వారికి శాపంగా మారింది. ఇప్పటికీ ఈ ప్రాంత ప్రజలు. . భారీ వర్షసూచన ఎప్పుడొచ్చిన తమ వాహనాల్ని తెచ్చి పైవంతెనలపై పెడుతుంటారు. ఇళ్లు ఖాళీ చేసి ఇతర ప్రాంతాలకు వెళ్తుంటారు. వర్షం వస్తే వారిలో దడ మొదలవుతోంది.

వేలచ్చేరి ప్రాంతంలో 2023లో వరద పరిస్థితి

అత్యంత అపరిశుభ్ర నగరం.. మదురై

- మూడో స్థానంలో చెన్నై
- స్వచ్ఛ సర్వేక్షణ్ జాబితాలో వెల్లడి

ప్యారిస్, న్యూస్‌టుడే: ఆలయాల నగరంగా పేరొందిన మదురైలో వ్యర్థాల నిర్వహణ సక్రమంగా లేదు. దేశంలో అత్యంత అపరిశుభ్రమైన నగరాల జాబితాలో మదురై మొదటి స్థానంలో ఉండగా చెన్నై మూడో స్థానంలో నిలిచింది. స్వచ్ఛ సర్వేక్షణ్-2025 జాబితా కేంద్రం విడుదల చేసింది. 10 లక్షలకుపైగా జనాభా ఉన్న నగరాల విభాగంలో మదురైకు 4,832 పాయింట్లు, చెన్నైకు 6,822 పాయింట్లు వచ్చాయి. మదురైలో వ్యర్థాలను విభజించి, పునర్వినియోగానికి ప్రయత్నాలు చేపడుతున్నా ఆచరణలో అంతరాయం ఉన్నట్లు నివేదిక తెలిపింది. స్వచ్ఛ భారత్ తీసుకొచ్చి పదేళ్లు పూర్తి చేసుకున్నా తమిళనాడులోని ముఖ్య నగరాలు కనీస శుభ్రత, వ్యర్థాల నిర్వహణలో ఇంకా వెనుకబడినట్లు పేర్కొంది.

అంబులెన్స్ డ్రైవర్లను దర్యాప్తు చేసిన సీబీఐ

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కరూర్ తొక్కిసలాట వ్యవహారంపై సీబీఐ అధికారులు అంబులెన్స్ డ్రైవర్లను దర్యాప్తు చేశారు. 11 మంది డ్రైవర్లు గురువారం సాయంత్రం సీబీఐ అధికారులు బసచేస్తున్న పర్యాటక భవనానికి చేరుకున్నారు. గంటకు పైగా వారి నుంచి పలు వివరాలు సేకరించారు.

మరిన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్మార్ట్ తరగతులు

వడపళని, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు రాబోయే విద్యా సంవత్సరంలో ఆధునిక సాంకేతిక హంగులు దిద్దుకోనున్నాయి. 2026-27 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 6 వేల కంటే ఎక్కువ పాఠశాలల్లో స్మార్ట్ తరగతి గదులు, హైటెక్ ల్యాబ్‌లు ఏర్పాటు చేసేందుకు విద్యాశాఖ సిద్ధమైంది.

- రాష్ట్రంలో ఇప్పటికే 37,626 ప్రభుత్వ పాఠశాలల్లో 30,774 స్మార్ట్ తరగతి గదులు, హైటెక్ ల్యాబ్‌లు ఉన్నాయి.

ఏమేం ఉంటాయి..

- ఇంటరాక్టివ్ డిస్‌ప్లే బోర్డులు
- విండోస్ 11 డెస్క్‌టాప్ కంప్యూటర్
- ఎక్స్‌టర్నల్ స్పీకర్లు, మైక్‌లు
- యూపీఎస్
- ల్యాన్ వెబ్
- ఐపీ కెమెరాలు

రూ.127.57 కోట్లతో..

- స్మార్ట్ తరగతి గదులు, ప్రయోగశాలల ఏర్పాటుకు తమిళనాడు టెక్స్ట్‌బుక్ అండ్ ఎడ్యుకేషనల్ సర్వీస్ కార్పొరేషన్ (టీఎన్‌టీఈఎస్సీ) టెండర్లు కూడా ఆహ్వానించింది. కొత్తగా రానున్న ప్రయోగశాలలతో డిజిటల్ విధానంలో అభ్యాసం, మూల్యాంకనాలు సజావుగా సాగుతాయని పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి బి.చంద్రమోహన్ అన్నారు.
- హైటెక్ ల్యాబ్‌లు ప్రారంభమైన తర్వాత, రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టరేట్, సమగ్రశిక్షాలోని ప్రస్తుత కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానిస్తారని అధికారులన్నారు. ల్యాబ్‌లను ఏకీకృతం చేయడానికి అదనపు మౌలిక సదుపాయాలు, ఆపరేషన్, నిర్వహణ కోసం సిబ్బంది, బోధకులను నియమించనున్నారు. కంప్యూటర్ల సరఫరా, అమర్చడం, నిర్వహణ తదితర పనులను గుత్తేదారు ఐదేళ్ల వరకు చూసుకోవాల్సి ఉంటుంది.

పాఠశాలలు: 5,322	స్మార్ట్ తరగతులు: 6,672	వ్యయం: రూ.127.57 కోట్లు
బడులు: 2,232	ప్రయోగశాలలు: 2,236	వ్యయం: రూ.159.06 కోట్లు

అసైన్‌మెంట్‌లు..

విద్యాశాఖ ఇటీవల నెలవారీగా 'ఫ్యూచర్ రెడీ' పేరిట అసైన్‌మెంట్‌లను(ఒక్కొక్కటి 10 నుంచి 12 ప్రశ్నల సెట్లతో) ప్రారంభించింది. ఆన్‌లైన్ ద్వారా విడుదల చేస్తున్నారు. ఈ పరీక్షలకోసం విద్యార్థులకు హైటెక్ ల్యాబ్‌లు ఉపయోగకరంగా ఉండనున్నాయి. ప్రతి అసైన్‌మెంట్ ప్రింటౌట్లను తీసుకోవడానికి బాగా సమయం పడుతుందని కోవలం ప్రభుత్వ మహోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.నక్కీరన్ అన్నారు.

బిల్లుల ఆమోదంలో గవర్నర్ జాప్యం లేదు: రాజ్‌భవన్

చెన్నై, న్యూస్‌టుడే: శాసనసభలో నెరవేర్చి పంపిన బిల్లులను ఆమోదించడంలో గవర్నర్ జాప్యం చేస్తున్నట్లు ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు నిరాధారమని రాజ్‌భవన్ ఖండించింది. వెనక్కు పంపి మళ్లీ శాసనసభ నెరవేర్చిన బిల్లులను ఆమోదించారని పేర్కొంది. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో.. ఈ ఏడాది అక్టోబరు 31వరకు 211 బిల్లులు పొందగా వాటిలో 81 శాతాన్ని గవర్నర్ ఆమోదించారని, 13శాతం బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు పంపారని తెలిపింది. 10 బిల్లులను హోల్డ్ చేశారని, వాటిపై రాష్ట్ర ప్రభుత్వానికి వెల్లడించారని పేర్కొంది. ఆ బిల్లులను మళ్లీ శాసనసభ నెరవేర్చి పంపగా యూజీసీ నిబంధనలకు విరుద్ధం, శాసనసభ అధికార పరిధికి అతీతంకావడంతో రాష్ట్రపతి పరిశీలనకు పంపినట్లు వెల్లడించింది. గవర్నర్ వైఖరి రాష్ట్ర ప్రజల సంక్షేమానికి వ్యతిరేకమని చేస్తున్న ఆరోపణలనూ ఖండించింది. చట్ట పరిపాలనను సుస్థిరం చేయడానికి, రాష్ట్ర ప్రజల సంక్షేమ పరిరక్షణకు గవర్నర్ ప్రతి బిల్లును పరిశీలించారని, రాజ్యాంగ నిబంధనలు మేరకు వ్యవహరిస్తున్నారని పేర్కొంది.

రోడ్డు భద్రతపై 'మైమ్'రపించే అవగాహన

- చెన్నైలో 10ఏళ్లుగా నిస్వార్థంగా సేవ చేస్తున్న బధిరుడు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: చెన్నై నగరంలో వాహన చోదకులకు వీరమణి అనే పేరు కచ్చితంగా తెలిసే ఉంటుంది. బధిరుడైన వీరమణిశేఖర్ ప్రమాదరహిత ప్రయాణంపై ప్రతిరోజూ చెన్నైలోని ఏదో ఒక సిగ్నల్ వద్ద ప్లకార్డులు పట్టుకొని తనకు తెలిసిన 'మైమ్ (మూకాభినయం)' కళతో అవగాహన కల్పిస్తుంటారు. గత 10ఏళ్లుగా 500కుపైగా అవగాహన కార్యక్రమాలలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఒకే సమయంలో 100 సిగ్నళ్ల వద్ద వేలాది మంది వాలంటీర్లతో రోడ్డు భద్రతపై వాహన చోదకులకు అవగాహన కల్పించినందుకుగాను 'ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్'లో స్థానం పొందారు. ఇందుకుగాను ముఖ్యమంత్రి స్టాలిన్ నుంచి ప్రశంసలు అందుకున్నారు. దీని గురించి వీరమణి సైగల ద్వారా వివరిస్తూ..

మైమ్ కళతో రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

వీరమణిశేఖర్

స్నేహితుడి మరణం కలచివేసింది

నాతో కలిసి చదివిన ఓ స్నేహితుడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం నన్నెంతగానో బాధకు గురిచేసింది. అలానే ఓరోజు నా పిల్లలతో కలిసి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ప్రమాదం జరిగింది. అప్పుడే వాహన చోదకులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి కొందరి ప్రాణాలైనా కాపాడాలని నిశ్చయించుకున్నాను. హెల్మెట్ ధరించాలని, సీటు బెల్టు పెట్టుకోవాలని, మద్యం తాగి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ప్లకార్డులతో అవగాహన కల్పిస్తున్నాను. పుట్టుకతోనే బధిరుడినైన నేను చెన్నైలోని ప్రత్యేక పాఠశాలలో చదివాను. బీకాం పూర్తి చేసి ఓ బహుళజాతి (ఎంఎన్‌సీ) బ్యాంకులో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాను. ఆదివారాలు, సెలవు దినాలలో చెన్నైలోని ఏదో ఒక సిగ్నల్ వద్ద అవగాహన కల్పిస్తాను. నేటి కాలంలో కళాశాల విద్యార్థులు, ఉద్యోగాలకు వెళ్లేవారు అధికంగా ప్రమాదాల బారినపడి మరణిస్తున్నారు. వారు ఇంటికి, దేశానికి ఎంతో అవసరం. అందుకే రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు 10ఏళ్లుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాను. హెల్మెట్ ధరించినవారిని చూసి తలవంచి నమస్కారం చెస్తాను.

8 నుంచి పెంపుడు జంతువులకు రేబిస్ టీకా శిబిరాలు

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై మహానగర పాలకసంస్థ(జీసీసీ) పరిధిలోని పెంపుడు జంతువులకు యాంటీ రేబిస్ టీకా, మైక్రోచిప్ అమర్చే ప్రత్యేక శిబిరాలను ఈనెల ఆదివారాల్లో నిర్వహించనున్నారు. నగరంలోని 6 పెంపుడు జంతువుల చికిత్సా కేంద్రాల్లో 8వ తేదీ నుంచి ఉచితంగా చేపట్టనున్నారు. ఆ తర్వాత ఆదివారాల్లో (9, 16, 23వ తేదీలు) దక్షిణ చెన్నైలోని షోళింగర్ శునక సంతానోత్పత్తి నియంత్రణ కేంద్రంలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యేక శిబిరాలు జరుగనున్నాయి.

'సర్'పై డీఎంకే దాఖలు చేసిన పిటిషన్ విచారణ 17న

ప్యారిస్, న్యూస్‌టుడే: తమిళనాడులో ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(సర్) అమలుకు వ్యతిరేకత తెలిపి డీఎంకే దాఖలు చేసిన పిటిషన్‌ను ఈనెల 17న విచారించనున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. 'సర్' అమలుకు ఇది సరైన సమయం కాదని, ఎన్నికల సంఘానికి అమలుచేసే అధికారం లేదని, తమిళనాడుకు చెందిన లక్షల మంది ఓటర్లు ప్రభావితమవుతారని తెలిపి డీఎంకే పార్టీ సంస్థాగత కార్యదర్శి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అత్యవసర పిటిషన్‌గా భావించి శుక్రవారం విచారించాలని డీఎంకే తరపున సుప్రీంకోర్టులో అభ్యర్థించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం 17న కేసును విచారణకు తీసుకుంటామని తెలిపారు.

అవయవదాతల పేర్లు చిరస్థాయిగా..

అవయవాలు దానం చేసే వారిని స్మరించేలా వారి పేర్లతో కూడిన శిలాఫలకాల గోడ చెన్నై రాజీవ్ గాంధీ ప్రభుత్వాసుపత్రిలో నిర్మితమైంది. మంత్రులు శేఖర్‌బాబు, మా.సుబ్రమణియన్ శుక్రవారం ఆవిష్కరించారు. రూ.89 లక్షలతో కొనుగోలు చేసిన 3 అంబులెన్స్‌లను ప్రారంభించారు. చెన్నై మేయర్ ప్రియ, ఉప మేయర్ మహేష్‌కుమార్, ఆరోగ్యశాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సెంథిల్‌కుమార్, మద్రాసు వైద్య కళాశాల డీన్ శాంతారామన్ తదితరులు పాల్గొన్నారు. –రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే

దోమల బెడద భరించలేకున్నాం..

పుదుచ్చేరిలో దోమల బెడద అధికమైంది. వర్షాకాలం ప్రారంభమవడంతో దోమలు భారీగా వృద్ధి చెందుతున్నాయి. ప్రజలు వ్యాధుల బారినపడే ప్రమాదం ఉందని వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని అన్నాడీఎంకే హక్కుల పునరుద్ధరణ కమిటీ శుక్రవారం డిమాండ్ చేసింది. దోమతెరలు ఒంటికి చుట్టుకుని వినూత్నంగా నిరసన చేపట్టింది. –ట్రిప్లికేన్, న్యూస్‌టుడే

ఆకట్టుకున్న సంగీత కచేరీ

అంతర్జాతీయ తీర ప్రాంత శుభ్రతా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం చెన్నై మ్యూజిక్ అకాడమీలో నావికాదళ విభాగ ఆధ్వర్యంలో సంగీత కచేరీ ఏర్పాటైంది. బ్యాండ్ బృందం దేశభక్తిగీతాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. –వడపళని, న్యూస్‌టుడే

నాట్టాకుడికి తిరిగొస్తున్న గ్రామస్థులు

- మౌలిక వసతులు కల్పించడంతో ఒక్కొక్కరిగా రాక

ప్యారిస్, న్యూస్‌టుడే: వరుస హత్యల కలకలం, కనీస వసతులు లేకపోవడం తదితర సమస్యలతో గ్రామస్థులు ఊరు ఖాళీ చేసి వెళ్లిన నేపథ్యంలో ప్రస్తుతం ఒక్కొక్కరిగా తిరిగి వస్తున్నారు. శివగంగై జిల్లా మాత్తూర్ పంచాయతీలోని నాట్టాకుడి గ్రామంలో వెంటవెంటనే జరిగిన హత్యలతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. దీనికితోడు గ్రామంలో మౌలిక వసతులు కూడా లేకపోవడంతో ఊరు విడిచి వెళ్లిపోగా ఒక్క వ్యక్తి మాత్రమే మిగిలాడు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టరు పోర్కొడి, అధికారులు గ్రామానికి వెళ్లి పరిశీలించారు. ప్రజలు మళ్లీ అక్కడ జీవించేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. ఫలితంగా ప్రస్తుతం మూడు కుటుంబాలు గ్రామానికి తిరిగొచ్చాయి.

వ్యవసాయానికి అనుగుణంగా చెట్లను తొలగించిన దృశ్యం

పొంగల్ కలిసి జరుపుకొంటాం

గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. తమ ఊరిలో 15ఏళ్లుగా వ్యవసాయం లేదని, అదేవిధంగా కొన్ని ఘటనలు జరగడంతో గ్రామం విడిచి వెళ్లిపోయినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం చెట్లను తొలగించి వ్యవసాయం చేసేందుకు వీలుగా చర్యలు చేపట్టిందని వివరించారు. మళ్లీ వ్యవసాయం చేసేందుకు తాము సిద్ధమైనట్లు చెప్పారు. ఊరి నుంచి వెళ్లిపోయిన వారిని తిరిగి రావాలని కోరుతున్నామని, గ్రామంలో అంతర్గత రోడ్లు, తాగునీరు, విద్యుత్తు మొదలైన సౌకర్యాలు కల్పించారని, అవాంఛనీయ ఘటనలు జరగకుండా అక్కడక్కడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో మూడు నెలల క్రితం ఉన్న గ్రామం పరిస్థితి ప్రస్తుతం మారిందన్నారు. గ్రామాన్ని వదిలివెళ్లిన వారంతా తిరిగి వస్తారని, వచ్చే పొంగల్ పండుగను అందరం కలిసి జరుపుకుంటామని చెబుతున్నారు.

ఆలయం వద్ద మాట్లాడుకుంటున్న గ్రామ పెద్దలు

తిరువణ్ణామలైలో డిసెంబరు 3న కార్తిక మహా దీపోత్సవం

వేడుకలు ప్రారంభం: నవంబరు 21 ముగింపు: డిసెంబరు 7

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలైలోని అరుణాచలేశ్వరస్వామి ఆలయంలో కార్తిక దీపోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. ఉత్సవ ఆహ్వాన పత్రికకు శుక్రవారం ఆలయంలోని సంబంధ వినాయక సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ సంయుక్త కమిషనర్ భరణిధరన్, సహాయ సంయుక్త కమిషనర్ రామసుబ్రమణ్యం విడుదల చేశారు.

- **21** దుర్గమ్మ ఉత్సవం.
- **22** సింహవాహనంపై పిడారి అమ్మ ఊరేగింపు.
- **23** వెండి మూషిక వాహనంపై వినాయకుడి దర్శనం.
- **24** ఉదయం ధ్వజారోహణం.
- **25** బంగారు సూర్యప్రభపై ఉదయం చంద్రశేఖరస్వామి ఊరేగింపు. రాత్రి వెండి ఇంద్ర విమానాల్లో పంచమూర్తుల కటాక్షం.
- **26** ఉదయం భూతవాహనంలో చంద్రశేఖరస్వామి ఊరేగింపు. రాత్రి సింహ వాహనం, వెండి హంస వాహనాల్లో పంచమూర్తుల దర్శనం.
- **27** ఉదయం సర్ప వాహనంలో చంద్రశేఖరస్వామి దర్శనం. రాత్రి వెండి కామధేను, కర్పగ వృక్ష వాహనాల్లో పంచమూర్తుల ఊరేగింపు.
- **28** ఉదయం అద్దాల వృషభ వాహనంలో చంద్రశేఖరస్వామి, రాత్రి వెండి మెగా వృషభ వాహనంలో పంచమూర్తులు ఊరేగుతారు.
- **29** ఉదయం వెండి గజ వాహనంలో చంద్రశేఖరస్వామి, అనంతరం 63 నాయన్మార్ల ఊరేగింపు. రాత్రి వెండి రథం, వెండి విమానాల్లో పంచమూర్తుల కటాక్షం.
- **30** ఉదయం పంచమూర్తుల రథోత్సవం
- **డిసెంబరు 1** అశ్వవాహనంలో చంద్రశేఖరస్వామి అభయం. సాయంత్రం పిచ్చాండవర్ ఉత్సవం, రాత్రి అశ్వవాహనంలో పంచమూర్తుల దర్శనం.
- **2** పురుషముని వాహనంపై చంద్రశేఖరస్వామి, రాత్రి కైలాస, కామధేను వాహనాల్లో పంచమూర్తులను ఊరేగిస్తారు.
- **4** రాత్రి అయ్యాన్‌గుంటలో చంద్రశేఖరస్వామి తెప్పోత్సవం.
- **5** రాత్రి అయ్యాన్‌గుంటలో పరాశక్తి అమ్మవారి తెప్పోత్సవం.
- **6** అయ్యాన్ గుంటలో సుబ్రమణ్యస్వామి తెప్పోత్సవం.
- **7** రాత్రి 9 గంటలకు చండికేశ్వరస్వామి వెండి వృషభ వాహనంలో ఊరేగుతారు.

1,667 అడుగుల కొండపై..

వేడుకల్లో ప్రధాన ఘట్టమైన మహా దీపోత్సవం డిసెంబరు 3న జరగనుంది. సాయంత్రం 4 గంటలకు ఆలయంలో భరణి దీపం వెలిగిస్తారు. సాయంత్రం 6 గంటలకు 1,667 అడుగుల ఎత్తైన కొండపై మహాదీపం వెలిగిస్తారు. రాత్రి పంచమూర్తులను బంగారు వృషభ వాహనంలో ఊరేగిస్తారు.

ఆహ్వాన పత్రిక విడుదల చేస్తున్న ఆలయ అధికారి భరణిధరన్ తదితరులు

(c) eenadu

జీసీసీ నిర్మాణాలు ప్రారంభం

స్టడీ జోన్ ప్రారంభిస్తున్న మంత్రి సుబ్రమణియన్

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై మహానగర పాలకసంస్థ క్యాపిటల్ ఫండ్ కింద 169వ డివిజన్‌లో చేపట్టి పూర్తయిన నిర్మాణాలను మంత్రి మా.సుబ్రమణియన్ గురువారం సాయంత్రం ప్రారంభించారు. అడయారు జోన్ 169వ డివిజన్‌లోని జ్యోతియమ్మాళ్ నగర్‌లో రూ.4.65 లక్షల వ్యయంతో నిర్మించిన థోటీఖానాను ఆయన ప్రారంభించారు. సమీపాన కొనసాగుతున్న కల్లక్కర్ శతాబ్ది గ్రంథాలయం భవనంలోని పాఠకులను పలకరించి అక్కడి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. వేళచ్చేరి మెయిన్ రోడ్డులోని హమిల్టన్ పార్కులో రూ.2.82లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన స్టడీ జోన్‌ను ప్రారంభించి అక్కడి పుస్తకాలను పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మహేశ్‌కుమార్, జీసీసీ అధికారులు పాల్గొన్నారు.

కమల్‌హాసన్‌కు సీఎం జన్మదిన శుభాకాంక్షలు

చెన్నై, న్యూస్‌టుడే: మక్కళ్ నీది మయ్యం అధ్యక్షుడు, సినీనటుడు, రాజ్యసభ సభ్యుడైన కమల్‌హాసన్ జన్మదినం సందర్భంగా ఆయనకు ముఖ్యమంత్రి స్టాలిన్ శుభాకాంక్షలు తెలిపారు. స్టాలిన్ తన 'ఎక్స్' పేజీలో.. బహుముఖ ప్రజ్ఞతో తమిళ సినీ ప్రపంచాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్లే తీరని కళాతృష్ణ కలిగిన వ్యక్తి కమల్‌హాసన్ అన్నారు. విస్తృతం కలిగిన మన దేశాన్ని నాశనకర్తలను నిరంకుశత్వం నుంచి కాపాడేందుకు తగిన దేశభక్తి కలిగిన వ్యక్తి అని కొనియాడారు. పార్లమెంట్‌లో నినదించే ఆయన రాజకీయ సేవ, తెరను ఏలే కళాసేవ మరింత మెరుగుపడాలంటూ శుభాకాంక్షలు తెలిపారు.

విమానాశ్రయంలో అందుబాటులో క్యాబ్ సౌకర్యం

టెర్మినల్-1 వద్ద త్వరలో పికప్ పాయింట్ ప్రారంభం

- న్యూస్‌టుడే, వడపళని

విమాన ప్రయాణికులు క్యాబ్ పికప్ పాయింట్ వరకు నడిచే శ్రమ త్వరలో తప్పనుంది. ఇప్పటి వరకు టెర్మినళ్లకు దూరంగా ఉన్న మల్టీ లెవల్ పార్కింగ్ స్థలం వరకు ప్రయాణికులు నడిచి వెళ్తున్నారు. ప్రయాణికుల నుంచి అందుతున్న ఫిర్యాదులపై అధికారులు స్పందించారు. టెర్మినల్-1కి దగ్గరగా ఉన్న రెండో పికప్ పాయింట్ ఈ నెలాఖరులో అందుబాటులోకి రానుంది. సందర్శకుల విశ్రాంతి తీసుకోవడానికి వీలుగా, సామగ్రి డ్రాప్ చేసుకునే సౌకర్యం, వాహనాల యాక్సెస్ పాయింట్‌తో పాటు ఇతర వసతులున్న టెర్మినల్-1 వద్ద నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. ప్రయాణికులకు రెండో పికప్ పాయింట్

టెర్మినల్-1లో ప్రయాణికులు

ఈ నెలాఖరులో ప్రారంభించే అవకాశాలున్నాయని విమానాశ్రయ అధికారులు పేర్కొన్నారు. దేశీయ, అంతర్జాతీయ టెర్మినల్ నుంచి వచ్చే ప్రయాణికులను తీసుకెళ్లడానికి వాహనాల కోసం మూడు 'బే'లలో కొత్తగా రోడ్డు వేశారు. ఫ్లోరింగ్, లైటింగ్ ఏర్పాటు పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం విమానాల రాకపోకల వివరాలు తెలిపేందుకు ప్యానెళ్లను ఏర్పాటు చేసే పనులు జరుగుతున్నాయి. ఈ పనులు వారంలో పూర్తవుతాయని అధికారులు చెబుతున్నారు. ప్రారంభోత్సవంలో కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పాల్గొనే అవకాశం ఉందని పేర్కొన్నారు.

లగేజీతో అవస్థలు

గతేడాది జులైలో ఏరోహబ్ భవనంలోని మల్టీ లెవల్ కార్ పార్కింగ్ (ఎంఎల్‌సీపీ) స్థలానికి వచ్చే ప్రయాణికులకు క్యాబ్ పికప్ పాయింట్‌ను మార్చారు. టెర్మినల్-1కు వచ్చే ప్రయాణికులు తమ లగేజీతో చాలా దూరం నడవాల్సి రావడం, ఐరుకుగా ఉండే లిఫ్టులలో పైఅంతస్తుకు వెళ్లే వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ క్రమంలో ప్రయాణికుల కోసం బగ్గీలను ప్రవేశపెట్టినప్పటికీ చాలా మందికి అవస్థ మాత్రం తప్పలేదు. బగ్గీల కోసం ప్రయాణికులు చాలాసేపు వేచి ఉండాల్సి వస్తోంది. అన్ని వాహనాలను రెండో పికప్ పాయింట్ వద్ద ప్రయాణికులను తీసుకురావడానికి అనుమతించాలని, ఆ ప్రదేశం వ్యక్తిగత వాహనాలకు మాత్రమే పరిమితం కాకూడదని పలువురు ప్రయాణికులు సూచించారు. టెర్మినల్‌కు దగ్గరగా ఉన్నందున టేకీ వచ్చే వారికోసం ఎంఎల్‌సీపీ పికప్ పాయింట్‌ను ఉంచుకోవచ్చు. అంతర్జాతీయ, టీ-1 దేశీయ టెర్మినల్ కోసం రెండో పికప్ పాయింట్‌ను మార్చాలని కోరారు. రద్దీ తగ్గి, ఆ ప్రాంతంలో ట్రాఫిక్ కూడా తగ్గిస్తుందని, వాహనాలను రెండు మార్గాల్లో మళ్లించే వీలుంటుందని తరచూ విమానంలో కొందరు ప్రయాణికులు తెలుపుతున్నారు.

మిల్ స్కేల్ ఎగుమతుల్లో రికార్డు

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై ఓడరేవు మిల్ స్కేల్ ఎగుమతుల్లో సరికొత్త రికార్డు సృష్టించింది. జవహర్ డాక్ 4 నుంచి వారిసా నిల్ ఓడ ద్వారా అక్టోబరు 30న 33,240 టన్నుల మిల్ స్కేల్‌ను తరలించి ఆల్ టైమ్ రికార్డు సాధించిందని చెన్నై పోర్ట్ ట్రస్ట్ అథారిటీ శుక్రవారం ఎక్స్‌లో పోస్ట్ చేసింది. గతంలో తరలించిన 24,200 టన్నుల కన్నా ఇది ఎక్కువ. సరకు తరలించేందుకు కృషి చేసిన 'అట్లాంటిక్ గ్లోబల్ షిప్పింగ్ ప్రైవేట్ లిమిటెడ్, బీఎల్ ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్, గిన్ఫెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలకు కృతజ్ఞతలు తెలిపింది.

ఉప ముఖ్యమంత్రి సభకు స్థల పరిశీలన

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పూందమల్లి సమీపం తిరువేర్కాడు మున్సిపాలిటీ పరిధిలోని సుందరచోళపురంలో ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి పేదలకు ఉచిత

స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి నాజర్

సాయం అందించే పలు సంక్షేమ పథకాలకు శంకుస్థాపన చేయనున్నారు. ఇందుకోసం వేదిక ఏర్పాటుకు స్థలం ఎంపిక శుక్రవారం పూర్తయింది. స్థలాన్ని రాష్ట్ర మంత్రి నాజర్ పరిశీలించారు. వెంట ఆవడి మేయర్ ఉదయకుమార్, కమిషనర్ శరణ్య, తిరువేర్కాడు మున్సిపల్ ఛైర్మన్ మూర్తి, కమిషనర్ రామన్, తహసీల్దార్ కన్నన్ ఉన్నారు.

జాతీయస్థాయి క్యారమ్స్ పోటీల్లో విళుపురం విద్యార్థి సత్తా

వేళచ్చేరి, న్యూస్‌టుడే: మధ్యప్రదేశ్ రాష్ట్రం గ్వాలియర్‌లో 50వ జాతీయ జూనియర్ క్యారమ్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఈనెల 1 నుంచి 4వ తేదీ వరకు జరిగాయి. ఇందులో 22 రాష్ట్రాలకు చెందిన 450 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విళుపురం జిల్లా క్యారమ్స్ సంఘానికి చెందిన విళుపురం ఇరుదయ ఆంగ్లో ఇండియన్ మహోన్నత పాఠశాలలో 12వ తరగతి చదువుతున్న పవన్ కుమార్ పోటీపడి బంగారు పతకాన్ని సాధించారు. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం విళుపురం చేరుకున్న బాలుడికి జిల్లా క్యారమ్స్ సంఘం తరఫున రైల్వే స్టేషన్‌లో ఘనస్వాగతం లభించింది. సంఘ కార్యదర్శి ఇళంజెళియన్ నేతృత్వంలో నిర్వాహకులు, శిక్షకులు గోపీకృష్ణన్ తదితరులు అభినందించారు.

ట్రోఫీలతో పవన్ కుమార్

రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు జిల్లా ఆనైకట్టు పరిసరాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న 8 కి.మీ మేర రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రజాపనులశాఖ మంత్రి ఈవీ వేలు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 70 పైవంతెనలను నిర్మించినట్లు ప్రచారం చేసుకుందని, కానీ పనులు చేపట్టలేదని ఆరోపించారు. డీఎంకే ప్రభుత్వంలో 36 పైవంతెనలను నిర్మించామన్నారు. 34 వంతెనలు నిర్మాణంలో ఉన్నాయన్నారు. ఈ ఏడాది చివరిలోగా అవి కూడా పూర్తవుతాయని తెలిపారు. జిల్లాలోని విమానాశ్రయం నుంచి ఆనైకట్టు తాలూకాలోని అసనంపట్టు వరకు రోడ్లను విస్తరిస్తున్నట్లు పేర్కొన్నారు. వేలూరు నుంచి తిరుపత్తూరు వరకు ఉన్న రోడ్డును ప్రధాన రహదారిగా మార్చి రూ.50కోట్ల వ్యయంతో నాలుగు వరుసలుగా విస్తరించడానికి నిర్ణయించినట్లు తెలిపారు.

తమిళాభివృద్ధి సంస్థ పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి సామినాథన్ తదితరులు

వేళచ్చేరి, న్యూస్‌టుడే: చెన్నైలో ప్రపంచ తమిళాభివృద్ధి సంస్థ తరఫున తయారు చేసిన పలతొకుత్తనాత్మక 'పళంతమిళ్ ఇలక్కియంగళిల్-కల్వి సిందనైగళ్' అనే పుస్తకావిష్కరణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ప్రపంచ తమిళాభివృద్ధి సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర తమిళాభివృద్ధిశాఖ మంత్రి సామినాథన్ పుస్తకాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో శాఖ కార్యదర్శి(బాధ్యతలు) అముదవల్లి, ప్రపంచ తమిళాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బాలకృష్ణన్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఐఐటీఎం ఆధ్వర్యంలో డిసెంబరు 2న 'కాశీ తమిళ సంగమం' ప్రారంభం

వడపళని, న్యూస్‌టుడే: కేంద్ర విద్యామంత్రిత్వ శాఖతో కలిసి 'ఐఐటీ మద్రాస్' కాశీ తమిళ సంగమం(కేటీఎస్ 4.0) నిర్వహిస్తోంది. తమిళనాడు, కాశీల మధ్య అనాదిగా ఉన్న సంబంధ బాంధవ్యాలను గుర్తు చేసుకోనుంది. డిసెంబరు 2న ప్రారంభకానున్న కార్యక్రమం రామేశ్వరంలో ముగుస్తుందని ఐఐటీ శుక్రవారం ప్రకటనలో పేర్కొంది. ముగింపు కార్యక్రమంలో ఉత్తర భారతదేశం నుంచి వచ్చిన విద్యార్థులు తమిళం నేర్చుకోవడానికి వీలుగా 'తమిళ్ కార్పోమ్' ప్రత్యేకత ఆకర్షణగా ఉండనుంది. పాల్గొనదలచిన వారు https:///kashitamil.iitm.ac.in వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవచ్చు. 'కార్పోం తమిళ్' కార్యక్రమంలో ద్వారా తమిళభాషపై దేశ వ్యాప్తంగా అవగాహన కలుగుతుందని ఐఐటీ డైరెక్టర్, ఆచార్యులు వి.కామకోటి తెలిపారు.

ఆ రాష్ట్రాల పరిస్థితి తమిళనాడుకు రాకూడదు: స్టాలిన్

వధూవరులతో ముఖ్యమంత్రి తదితరులు

చెన్నై, న్యూస్‌టుడే: కర్ణాటక, హరియాణా వంటి రాష్ట్రాల్లో ఓట్ల చౌర్యం జరిగిన నేపథ్యంలో అలాంటి పరిస్థితి తమిళనాడుకు రాకూడదని ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. రెడ్‌హిల్స్ పట్టణ పంచాయతీ మాజీ వైస్ ఛైర్మన్ బాబు కుమారుడు దిలీపన్ బాబు-గౌతమి ప్రభ వివాహ కార్యక్రమం అన్నా అరివాలయంలో శుక్రవారం జరిగింది. స్టాలిన్ అధ్యక్షత వహించి వివాహాన్ని జరిపించారు. ఆయన మాట్లాడుతూ.. ఎమర్జెన్సీ కాలంలో డీఎంకే నాయకుల నుంచి కార్యకర్తల వరకు బాధలు, కష్టాలు అనుభవించారని, పార్టీకి చెందిన 500 మందికిపైగా జైలుపాలయ్యారని తెలిపారు. వారిలో వరుడి తాత ఏళుమలై కూడా ఒకరని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ కారణంగా కఠినమైన ఆంక్షలు అమల్లో ఉండేవని, వాటన్నింటినీ డీఎంకేకు చెందినవారు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. అలాంటి పార్టీని ఎవరెవరో వచ్చి నాశనం చేయొచ్చని కలలు కంటున్నారని, అవి కచ్చితంగా ఫలించవని తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(సర్)ను తమిళనాడులో ప్రారంభించారని, ఇందుకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలోని తీర్మానం మేరకు సుప్రీంకోర్టును ఆశ్రయించామని తెలిపారు. పార్టీ బూత్‌స్థాయి అధికారులు, ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి నాజర్, ఎమ్మెల్యేలు, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

23 అడుగులకు చేరిన చెంబరంబాక్కం చెరువు నీటిమట్టం

అడయార్ నది తీరప్రాంత ప్రజలకు వరద హెచ్చరిక

శ్రీపెరుంబుదూర్, న్యూస్‌టుడే: చెన్నై నగర తాగునీటి అవసరాలు తీరుస్తున్న జలవనరుల్లో ఒకటైన శ్రీపెరుంబుదూర్ సమీపంలోని చెంబరంబాక్కం చెరువు పూర్తి సామర్థ్యం 24 అడుగులు. 3.65 టీఎంసీల నీటిని నిల్వజేయవచ్చు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువుకు నీటిరాక అధికమైంది. దీంతో అదనపు జలాలను గత నెల 21వ తేదీ నుంచి దిగువకు అడయార్ నదిలోకి విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో చెరువు పరీవాహక ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చెరువుకు ప్రవాహం పెరిగింది. దీంతో ఇన్‌ఫ్లోకు అనుగుణంగా శుక్రవారం ఉదయం వరకు విడుదల చేస్తున్న 100 క్యూబిక్ అడుగులను పెంచి 3000 క్యూబిక్ అడుగులు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం చెరువులో నీటిమట్టం 23 అడుగులకు పెరిగింది. ప్రవాహం మరింత పెరిగితే విడుదల చేసే నీటి సామర్థ్యం పెంచే అవకాశం ఉన్నందున అడయార్ నది తీరప్రాంత ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు.

కంచిలో బల్లుల తాపడాలు మార్చలేదు

కాంచీపురం, న్యూస్‌టుడే: కంచి వరదరాజ పెరుమాళ్ ఆలయంలో ప్రస్తుతం ఉన్న పురాతన బంగారు, వెండి బల్లుల తాపడాలు మార్చలేదని ఆలయ ఈఓ, సహాయ కమిషనర్ రాజ్యలక్ష్మి తెలిపారు. మూడు రోజులుగా వరదరాజ పెరుమాళ్ ఆలయంలో భక్తులు దర్శిస్తున్న బంగారు తాపడంతో ఉన్న పురాతన ప్రతిమలు అదృశ్యమయ్యాయని శ్రీరంగంకు చెందిన రంగరాజ నరసింహన్ పోలీసులకు ఫిర్యాదు చేయడం, ఆలయంలో తనిఖీలు నిర్వహించడం కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో దేవాదాయ శాఖ తరఫున రాజ్యలక్ష్మి ప్రకటన విడుదల చేశారు. పోలీసులకు బంగారు, వెండి బల్లులు ఉండే స్థలాన్ని చూపించినట్లు పేర్కొన్నారు. బంగారు బల్లి అని పలువురు అంటున్నా అది వాస్తవానికి పూత అని ఇత్తడితో తయారు చేసిందన్నారు. ఆలయంలో రెండు సెట్ల బంగారు బల్లులు, సూర్యుడు, చంద్రుడు ప్రతిమలు ఉన్నాయని తెలిపారు. ఒకటి నగల పెట్టెలో ఉందని, మరొకటి 1970లో కంచి కామకోటి పీఠం 68వ పీఠాధిపతి జయేంద్ర సరస్వతి స్వామి తయారు చేయించి ఇచ్చిన వెండి, బంగారు బల్లుల ప్రతిమలను భక్తులు దర్శించుకొంటున్నారన్నారు. ప్రతిమలను చేతులతో తాకుతున్నందున రాపిడికి బంగారు తాపడం పోవడంతో వాటి స్థానంలో 2012లో ఉభయదారుడు తయారు చేయించి ఇచ్చిన బంగారు, వెండి బల్లులను భక్తుల దర్శనానికి ఉపయోగించాలనుకుంటున్నామన్నారు. అందుకు దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వులు అవసరమన్నారు. ఆలయానికి సొంతమైన 3 సెట్ల బంగారు, వెండి బల్లులు, సూర్యుడు, చంద్రుడు ప్రతిమలు ఆలయంలోనే ఉన్నాయని అదృశ్యం కాలేదన్నారు. రంగరాజ నరసింహన్ తన ఉనికి చాటుకోవడానికి అవాస్తవ ఫిర్యాదు చేశాడని పేర్కొన్నారు.

ప్రస్తుతం ఆలయంలోని బంగారు, వెండి బల్లుల తాపడాలు

ఆలయంలో అన్నదానసత్రం ప్రారంభం

శ్రీపెరుంబుదూర్, న్యూస్‌టుడే: కాంచీపురం జిల్లా కుండ్రత్తూర్‌లోని కామాక్షి సమేత నాగేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో కొత్తగా రూ.68 లక్షల వ్యయంతో నిర్మించిన అన్నదానసత్రం, రూ.16.65 లక్షల వ్యయంతో నిర్మించిన ఆలయ ఈవో కార్యాలయ భవనం ప్రారంభోత్సవం శుక్రవారం జరిగింది. జిల్లా కలెక్టర్ కలైసెల్వి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మంత్రులు టీఎం అన్బరసన్, శేఖర్‌బాబు అన్నదానసత్రం, ఈవో కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కె.సెల్వ పెరుంతగై, దేవాదాయశాఖ జోన్ కమిషనర్ కుమరదురై, అసిస్టెంట్ కమిషనర్లు జయ, చిత్రాదేవి తదితరులు పాల్గొన్నారు.

కొత్త జాతీయ విద్యా విధానం రాష్ట్రానికి సరిపడదు

మంత్రి అన్బిల్ మహేశ్

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: కొత్త జాతీయ విద్యా విధానం తమిళనాడుకు సరిపడదని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ మంత్రి అన్బిల్ మహేశ్ పొయ్యామొళి పేర్కొన్నారు. చెన్నై తిరువాన్మియూరులోని కల్యాణ మండపంలో విద్యాశాఖకు సంబంధించిన సదస్సు శుక్రవారం జరిగింది. తమిళనాడుతో పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన 700 మందికి పైగా ఉపాధ్యాయులు, విద్యావేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దేశంలోని 22 అధికారిక భాషల్లో ఏదైనా ఎంచుకోవచ్చని, సూచించిన భాషనే మాట్లాడాలనే అధికారం ఎవరికీలేదని కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి పేర్కొన్నారు. కొత్త జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి కేంద్రంలోని భాజపా సర్కారు గందరగోళం సృష్టిస్తోందని విమర్శించారు.

హాకీ ఆటగాళ్లకు బహుమతులు ప్రదానం

ఫొటో ఎగ్జిబిషన్ తిలకిస్తున్న ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: దిల్లీలో హాకీ ఇండియా శతాబ్ది ఉత్సవాల సందర్భంగా జరిగిన ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో పాల్గొన్న దేశంలోని ప్రముఖ హాకీ ఆటగాళ్లకు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ బహుమతులు అందజేశారు. శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ఆయన తిలకించారు. తమిళనాడు క్రీడాభివృద్ధి కమిషన్, హాకీ ఇండియా సంయుక్తంగా నిర్వహించిన 14వ పురుషుల హాకీ జూనియర్ ప్రపంచకప్ ట్రోఫీని ముఖ్యమంత్రి స్టాలిన్ గురువారం చెన్నైలోని ప్రధాన సచివాలయంలో ఆవిష్కరించారు. శుక్రవారం ట్రోఫీని హాకీ ఇండియా శతాబ్ది ఉత్సవాల్లో ప్రదర్శించారు.

మహారాజరాజశ్రీ గౌ॥ వెంకటగిరి: జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

O.S.No:79/2023

1. కుంచా సుబ్బరత్నమ్మ, 2.భువనగిరి హేమ అలియాస్ హేమావతి ..వాదులు

Vs

1.ఎస్.మాధవి (D10) D/o లేట్ వి.నారాయణ
2.ఎస్.వెంకటేష్ (D11)
S/o లేట్ వి.నారాయణ ..ప్రతివాదులు

10 మరియు 11 ప్రతివాదులు నివాసం H.No:27/211, కుమరన్ ITI దగ్గర, 2వ వీధి, కాలాడిపేట, చెన్నై 600019 తమిళనాడు.

10 మరియు 11వ ప్రతివాదులుకు దావా సమన్లు

పై దావా షెడ్యూలు ఆస్తిని వాదులుకు మరియు మీకు మరియు మిగతా ప్రతివాదుల మధ్య భాగ పంపకములు చేయమని కోరుతూ వాదులుపై దావాను దాఖలు చేసియున్నందున పై తెలియజేసిన కోర్టులో మీరందరూ **తే: 12-11-2025న ఉదయం 10-30 గం॥లకు** హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 12-11-2025

దామా గురుప్రసాద్, B.Sc, BL
అడ్వకేట్, వెంకటగిరి.

'నాయగన్' రీరిలీజ్‌కు నిషేధం విధించడానికి హైకోర్టు నిరాకరణ

ప్యారిస్, న్యూస్‌టుడే: నటుడు కమల్‌హాసన్ నటించిన 'నాయగన్' సినిమా రీ రిలీజ్‌కు నిషేధం విధించడానికి మద్రాసు హైకోర్టు నిరాకరించింది. కమల్‌హాసన్ పుట్టినరోజు సందర్భంగా మణిరత్నం దర్శకత్వంలో వెలువడిన 'నాయగన్'ను గురువారం రీరిలీజ్ చేశారు. ఎస్ఆర్ ఫిలిమ్ ఫ్యాక్టరీ యజమాని ఎస్ఆర్ రాజన్.. రీరిలీజ్‌కు నిషేధం విధించాలని మద్రాసు హైకోర్టులో కేసు వేశారు. నాయగన్ విడుదలపై తాము హక్కు పొందినా వీఎస్ ఇంటర్నేషనల్ ఫిలిమ్స్ అక్రమంగా తమిళనాడు, కేరళ, కర్ణాటకలో రీరిలీజ్ చేసిందన్నారు. ఈ పిటిషన్ జస్టిస్ సెంథిల్‌కుమార్ ముందు శుక్రవారం విచారణకు వచ్చింది. ఒప్పందం ప్రాతిపదికన మాత్రమే రీ రిలీజ్ చేశారని, నిషేధం విధించడం కుదరదని న్యాయమూర్తి తెలిపారు.

కార్తిక దీపోత్సవాల ఏర్పాట్లు పరిశీలన

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఇన్‌ఛార్జి డీజీపీ వెంకట్‌రామన్

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై అరుణాచలేశ్వర స్వామి ఆలయంలో కార్తిక మహా దీపోత్సవాలు ఈ నెల 21వ తేదీ ప్రారంభమవుతాయి. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ఇతర ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పనులను రాష్ట్ర ఇన్‌ఛార్జి డీజీపీ వెంకట్‌రామన్ శుక్రవారం పరిశీలించారు. వెంట ఆలయ సంయుక్త కమిషనర్ భరణిధరన్, జిల్లా ఎస్పీ సుధాకర్ తదితరులు ఉన్నారు.

డీజీపీ నియామక వ్యవహారం

రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు

ప్యారిస్, న్యూస్‌టుడే: డీజీపీ నియామకం వ్యవహారంలో సుప్రీంకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించినట్లు దాఖలైన పిటిషన్‌పై జవాబివ్వాలని తమిళనాడు ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. కొత్త డీజీపీ నియామకానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో హెన్రి దిబెన్ సుప్రీంకోర్టులో కేసు వేశారు. విచారించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ ధర్మాసనం డీజీపీని త్వరగా నియమించాలని ఉత్తర్వులు ఇచ్చారు. డీజీపీ పేరు ఖరారు చేసి యూపీఎస్సీ తమిళనాడు ప్రభుత్వానికి ఇచ్చినా కొత్త డీజీపీని నియమించలేదని, ఇది సుప్రీంకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించడమని, ప్రభుత్వంపై కోర్టు ధిక్కరణ చర్యలు చేపట్టాలని కిశోర్ కృష్ణస్వామి పిటిషన్ దాఖలు చేశారు. మూడు వారాల్లో తమిళనాడు ప్రభుత్వం జవాబివ్వాలని శుక్రవారం ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.

కొడిముడియారు జలాశయం నీటి విడుదల

విల్లివాక్కం, న్యూస్‌టుడే: తిరునెల్వేలి జిల్లా నాంగునేరి సర్కిల్ కొడుముడియారు జలాశయం నుంచి ఈ నెల 10వ తేదీ నుంచి 2026 మార్చి 31వ తేదీ వరకు 142 రోజులపాటు నీటి నిల్వ మేరకు సెకనుకు 100 ఘనపుటడుగులకు తగ్గకుండా సాగుకు నీటిని విడుదల చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తద్వారా 5,780 ఎకరాలకు లబ్ధి చేకూరనుంది. అదే విధంగా రెండో సీజన్ సాగుకు ఈరోడ్ జిల్లా భవాని జలాశయం నుంచి కాళింగరాయన్ కాలువ కిందున్న పంట పొలాలకు ఈ నెల 10 నుంచి 2026 మార్చి 9వ తేదీ వరకు 120 రోజులపాటు విడుదల చేస్తారు. ఈ మేరకు జలవనరుల శాఖ కార్యదర్శి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

అన్నాడీఎంకే నుంచి సెంగోట్టయన్ మద్దతుదారుల తొలగింపు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే నుంచి సెంగోట్టయన్ మద్దతుదారులు కొందరిని ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి తొలగించారు. మాజీ ఎంపీ సత్యభామ, యూనియన్ కార్యదర్శి సుబ్రమణ్యం, కురింజినాథన్(గోపి వెస్ట్ యూనియన్), ఈరోడ్ సబర్బన్ వెస్ట్ జిల్లా పార్టీ నిర్వాహకుడు సుందరవేల్, యూనియన్ మాజీ అధ్యక్షుడు మౌతీశ్వరన్, పి.యూ.ముత్తుసామి, అత్తాని పేరూర్ లీగ్ కార్యదర్శి ఎస్.ఎస్ రమేశ్‌తో సహా 12మందిని ప్రాథమిక సభ్యత్వం సహా అన్ని పదవుల నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే 50 మందికి పైగా సెంగోట్టయన్ మద్దతుదారులను పార్టీ నుంచి తొలగించడం గమనార్హం.

సామాజిక శాస్త్రం పరీక్ష తేదీ మార్చాలి

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో సామాజిక శాస్త్రం(సోషియల్ సైన్స్) పరీక్ష తేదీ మార్చాలని ఉపాధ్యాయుల సంఘ ప్రతినిధులు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు. ప్రతి పరీక్షకు మధ్యలో 4 రోజుల పాటు విరామం ఉండటంతో విద్యార్థులు బాగా చదివి అధిక మార్కులు పొందే అవకాశం ఉందని తెలిపారు. మార్చి 30న గణితం, ఏప్రిల్ 2న సామాజికశాస్త్రం పరీక్షలు ఉన్నాయన్నారు. మార్చి 31 మహావీర్ జయంతి, ఏప్రిల్ ఒకటిన పంగుణి ఉత్రం పర్వదినాలు ఉన్నందున సామాజికశాస్త్రం పరీక్ష తేదీ మార్చేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.

బాధిత కుటుంబాలను చెన్నైకి రప్పించడం విజయ్ తప్పు: వైగో

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కరూర్ తొక్కిసలాట ఘటనలో మృతిచెందిన వారి కుటుంబ సభ్యులను చెన్నైకి ఆహ్వానించి టీవీకే అధ్యక్షుడు విజయ్ పెద్ద తప్పు చేశారని ఎండీఎంకే ప్రధాన కార్యదర్శి వైగో ఆరోపించారు. ఎగ్మూరులోని ఎండీఎంకే ప్రధాన కార్యాలయం తాయగంలో పార్టీ సమావేశం శుక్రవారం జరిగింది. ప్రిసీడియం ఛైర్మన్ అర్జున్ సంపత్ నేతృత్వంలో జరిగిన సమావేశంలో వైగో పాల్గొని ప్రసంగించారు. కరూర్ ఘటన బాధితుల కుటుంబాలను విజయ్ చెన్నైకి రప్పించి పెద్ద తప్పు చేశారని తెలిపారు. సమావేశంలో పార్టీ కోశాధికారి సెంథిలదిబన్, ప్రిన్సిపల్ కార్యదర్శి దురై వైగో, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి సెంజి ఏకే మణి, ఆడుదురై మురుగన్, రాజేంద్రన్, డాక్టర్ రొహైయా, జిల్లా కార్యదర్శులు, నిర్వాహక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జయలలిత ఉంటే విజయ్‌కు జైలే: వీరలక్ష్మి

చెన్నై, న్యూస్‌టుడే: కరూర్ దుర్ఘటన జయలలిత హయాంలో జరిగి ఉంటే విజయ్‌ను కటకటాల్లోకి నెట్టేవారని తమిళర్ మున్నేట్ర పడై అధ్యక్షురాలు వీరలక్ష్మి తెలిపారు. విజయ్‌ను దుర్ఘటన ప్రాంతం సరిహద్దును కూడా దాటనిచ్చేవారు కాదన్నారు. చెన్నైలో ఆమె మాట్లాడుతూ.. విజయ్ నిర్వహించింది బహిరంగసభ కాదని, షూటింగ్ స్పాట్‌లాగా ఉందని అనుమానం వ్యక్తం చేశారు. డీఎంకే సంయమనం పాటిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రౌడీయిజంతో వ్యవహరిస్తే నీలాంకరైలోని విజయ్ రహస్య జీవితం బట్టబయలయ్యేదని తెలిపారు.

విలేకరులతో మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు సౌందరరాజన్ ❖ జెండా ఆవిష్కరణలో నేతలు, కార్యనిర్వాహకులు తదితరులు

'సర్'కు వ్యతిరేకంగా తీర్మానం

కోవైలో సీఐటీయూ రాష్ట్ర సదస్సు ప్రారంభం

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(సర్)కు వ్యతిరేకంగా తీర్మానం ఆమోదించినట్లు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.సౌందరరాజన్ తెలిపారు. కోయంబత్తూరులో శుక్రవారం సీఐటీయూ 16వ రాష్ట్ర సదస్సు ప్రారంభమైంది. 9 వరకు కొనసాగే సదస్సును రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్.ఎస్.సుబ్రమణియన్ జెండా ఎగురవేసి ప్రారంభించారు. అమర వీరులకు నివాళులర్పించారు. అఖిల భారత ఉపాధ్యక్షుడు సి.పద్మనాభన్ స్వాగత ప్రసంగం చేశారు. అఖిల భారత ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ ప్రారంభోపన్యాసం చేశారు. అనంతరం విలేకరులతో సౌందరరాజన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరుగుతున్న కార్మిక పోరాటాలను సమావేశంలో వివరంగా చర్చిస్తామన్నారు. కార్మిక సమస్యలు, నిరుద్యోగం తదితర అంశాలపైనా మాట్లాడుతారన్నారు.

బరువు తెలుసుకుని ఏం చేస్తారు?

నటి గౌరీ కిషన్ మండిపాటు

చెన్నై, న్యూస్‌టుడే: బరువెంత అని ప్రశ్నించిన జర్నలిస్టుపై నటి గౌరీ కిషన్ మండిపడ్డారు. అబిన్ హరిహరన్ దర్శకత్వంలో ఆదిత్య మాధవన్, '96' చిత్ర నటి గౌరీ కిషన్ జంటగా నటించిన 'అదర్స్' ముందస్తు విడుదల కార్యక్రమం సాలిగ్రామంలో జరిగింది. ఓ జర్నలిస్టు 'మీ బరువెంత ఉంటుంది?' అని ప్రశ్నించడంపై గౌరీకిషన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. సదరు జర్నలిస్టు తన ప్రశ్నను సమర్థించుకునేలా గతంలో కొందరు స్టార్ హీరోయిన్లు కూడా ఇలాంటి ప్రశ్నలకు సమాధానం చెప్పారన్నారు. అసహనం చెందిన ఆమె 'నా బరువు తెలుసుకుని ఏం చేస్తారు? నా బరువుతో మీకేంటి ఇబ్బంది, నా బరువు వల్ల సినిమాకు ఏమైనా నష్టం ఉందా?' అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. తన ప్రతిభ గురించి మాట్లాడాలని, ఇప్పటివరకు తాను చేసిన పాత్రలు గురించి, ఆ సినిమాలు గురించి అడగాలని సూచించారు. తన పాత్ర గురించి ఒక్క ప్రశ్న కూడా అడగలేదని, అందరూ తన బరువు గురించి తెలుసుకోవాలని అనుకుంటున్నారన్నారు. ఇది తెలివితక్కువ ప్రశ్న అని, నిజమైన జర్నలిజం కాదని, ఇలాంటి ప్రశ్నలతో జర్నలిజం వృత్తిని అవమానపరచవద్దని పేర్కొన్నారు. ప్రెస్‌మీట్‌లో తాను మాత్రమే మహిళను కావడంతో ఇలాంటి ప్రశ్నలు అడుగుతారా అంటూ మండిపడ్డారు.

ఈపీఎస్.. దొడ్డదారి ముఖ్యమంత్రి

సెంగోట్టయన్

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఎడప్పాడి పళనిసామి దొడ్డదారిన ముఖ్యమంత్రి అయ్యారని అన్నాడీఎంకే బహిష్కృత నేత కేఏ సెంగోట్టయన్ ఎద్దేవా చేశారు. అన్నాడీఎంకే నుంచి తన మద్దతుదారులను తొలగించిన నేపథ్యంలో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. 2009లో దివంగత ముఖ్యమంత్రి జయలలిత ఎడప్పాడి పళనిసామిని పార్టీ నుంచి పక్కన పెట్టారని సెంగోట్టయన్ తెలిపారు. అన్నాడీఎంకే నుంచి విడిపోయిన వారిని కలిపితే అధికారంలోకి రావచ్చని, పార్టీ మంచి కోసమే తాను మాట్లాడినట్లు తెలిపారు. తనలాంటి వారు ప్రతిపాదించకపోతే ఎడప్పాడి ముఖ్యమంత్రి అయ్యేవారు కాదన్నారు. ఈపీఎస్‌ను సీఎంను చేసిన శశికళపై అనవసర ఆరోపణలు చేస్తున్నారన్నారు. నాలుగున్నరేళ్ల ప్రభుత్వం కొనసాగడానికి సహకరించిన భాజపాకు ఎడప్పాడి ద్రోహం చేశాడని వ్యాఖ్యానించారు.

(c) eenadu

త్వరలో వడచెన్నై-2 చిత్రీకరణ ప్రారంభం

కార్యక్రమంలో సత్యరాజ్, ఐషరి కె.గణేశ్, అమీర్, వెట్రిమారన్

చెన్నై, న్యూస్‌టుడే: అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'వడచెన్నై-2' సినిమా చిత్రీకరణ త్వరలో ప్రారంభం కానుందని నిర్మాత డాక్టర్ ఐషరి కె. గణేశ్ తెలిపారు. దర్శకుడు భారతిరాజా తమిళ చిత్రసీమకు అందించిన సేవలను కొనియాడేలా వేల్స్ విశ్వవిద్యాలయం విజువల్ కమ్యూనికేషన్ విభాగం, దర్శకుడు వెట్రిమారన్‌కు చెందిన 'పన్నాట్టు తిరై - పన్నాట్టు ఆయ్వగం' సంయుక్తంగా వేడుకల నిర్వహణకు ఏర్పాటు చేసింది. శుక్రవారం ప్రారంభమైన ఈ వేడుకల్లో చెన్నై మహానగర పాలకసంస్థ మాజీ మేయర్ సైదై దురైసామి, నటుడు సత్యరాజ్, దర్శకులు అమీర్, వెట్రిమారన్, నటి రేఖ, వేల్స్ విశ్వవిద్యాలయం వ్యవస్థాపక కులపతి, సినీ నిర్మాత డాక్టర్ ఐషరి కె.గణేశ్ తదితరులు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ఐషరి కె.గణేశ్ విలేకరులతో మాట్లాడుతూ... 11వ తేదీ వరకు 5 రోజులపాటు జరుగనున్న ఈ వేడుకల్లో సినీరంగానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొననున్నారని తెలిపారు. గతంలో దర్శకుడు బాలు మహేంద్రన్‌కు ఇలాంటి వేడుకను నిర్వహించినట్లు గుర్తు చేశారు. 'వడచెన్నై-2' చిత్రీకరణ త్వరలో ప్రారంభం కానుందని, ఇందులో ధనుష్ కథానాయకుడిగా నటిస్తున్నారని తెలిపారు. అందులో సత్యరాజ్‌కు మంచి క్యారెక్టరు ఇవ్వాలని దర్శకుడు వెట్రిమారన్‌ను కోరానని, ఆయన ఆమోదిస్తారని భావిస్తున్నట్లు తెలిపారు.

అడవిలో ఎన్నో శ్రమలకోర్చి చిత్రీకరించాం

ప్రభు సాలమన్

చెన్నై: ప్రభు సాలమన్ దర్శకత్వంలో మతి కథానాయకుడిగా పరిచయమవుతున్న చిత్రం 'కుంకీ-2'. చెన్నై నగరంలో జరిగిన విలేకరుల సమావేశంలో మతి మాట్లాడుతూ.. సినీ రంగానికి తనను లింగుసామి, బోస్ తీసుకొచ్చారని తెలిపారు. 'బైసన్' తరహాలో ఈ చిత్రం కూడా హిట్టవుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. దర్శకుడు ప్రభు సాలమన్ మాట్లాడుతూ... చిత్రీకరణ కోసం అడవిలో జీపు ద్వారా 4, 5 గంటలు ప్రయాణించామని తెలిపారు. అక్కడ విద్యుత్తు ఉండేది కాదని, మొబైల్‌కు నెట్‌వర్క్ దొరికేది కాదని పేర్కొన్నారు. పాతకాలపు బ్రిటిషు అతిథి గృహంలో ఉంటూ చలిలో చిత్రబృందం ఇబ్బందులకు ఓర్చి చిత్రీకరణలో పాల్గొందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హీరోయిన్ సహా కొందరు చర్మ వ్యాధులకూ గురయ్యారని తెలిపారు. కార్యక్రమంలో నటి శ్రద్ధా రావు, దర్శకులు నిథిలన్, మడోన్ అశ్విన్, బృందా సారథి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో చిత్రబృందం

నేటి తరానికి తగ్గట్లు ఆటోగ్రాఫ్ లో మార్పులు: దర్శకుడు చేరన్

చిత్రబృందం

చెన్నై: నేటి తరం అభిమానుల అభిరుచికి తగ్గట్లు 'ఆటోగ్రాఫ్' చిత్రంలో మార్పులు చేసినట్లు దర్శకుడు చేరన్ తెలిపారు. చేరన్ నిర్మించి, దర్శకత్వం వహించి, కథానాయకుడిగా నటించిన చిత్రం 'ఆటోగ్రాఫ్'. 2004లో విడుదలై సూపర్ హిట్టయిన ఈ చిత్రం డిజిటల్ రూపంలో ఈ నెల 14న రీరిలీజ్ కానుంది. ఈ సందర్భంగా చిత్రంలో చేపట్టిన మార్పుల గురించి మీడియా, అభిమానులతో పంచుకునేలా 'ఆటోగ్రాఫ్ రీయూనియన్' పేరిట చెన్నై నగరంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో చేరన్, నటి స్నేహ, చేరన్ సహాయకులు రామకృష్ణన్, జగదీశన్, పాండిరాజ్, ఉమాపతి, జగన్, గేయరచయిత స్నేగన్, సంగీత దర్శకులు భరద్వాజ్, మురళి, కళాదర్శకులు వైరబాలన్, కె.జె.మణిరాజ్, నటుడు గణేశ్ బాబు, దర్శకుడు అమీర్, నటుడు ఆరి తదితరులు పాల్గొన్నారు. చిత్రం నటీనటులు, సాంకేతిక కళాకారులకు చేరన్ బహుమతులు ప్రదానం చేసి సత్కరించారు. తర్వాత ఆయన మాట్లాడుతూ... రీరిలీజ్ సందర్భంగా చిత్రం నిడివి 15 నిమిషాలు తగ్గించినట్లు పేర్కొన్నారు. నేటి పరిస్థితులకు తగ్గట్లు కలర్ కరెక్షన్ చేసినట్లు తెలిపారు. పాత సంగీతం అలాగే ఉన్నా ఆధునిక సాంకేతికతను జోడించామని పేర్కొన్నారు. ఈ చిత్రం సినీ అభిమానులకు సరికొత్త అనుభూతిని ఇవ్వాలనే ఉద్దేశంతో రూ.50లక్షలు వెచ్చించి చిత్రాన్ని తీర్చిదిద్దామని పేర్కొన్నారు.

గాయంతో ఆస్పత్రిలో చేరిన నటుడు అరుళ్‌నిధి

చెన్నై, న్యూస్‌టుడే: సినీనటుడు, ముఖ్యమంత్రి స్టాలిన్ సోదరుడు ఎం.కె.తమిళరసు కుమారుడు అరుళ్‌నిధి కాలికి గాయంతో ఆస్పత్రిలో చేరారు. సినిమా చిత్రీకరణ సమయంలో ఆయన కాలికి గాయం కావడంతో చెన్నై శివారు పోరూర్‌లోని ఓ ప్రముఖ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. ఆయన్ను ముఖ్యమంత్రి స్టాలిన్ పరామర్శించారు. చికిత్స గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వెంట ఎంపీ ఎ.రాజా తదితరులు ఉన్నారు.

వందేమాతరం 150 వసంతాల వేడుకలు

వడపళని: చెన్నై సెంట్రల్ స్టేషనులో గేయాన్ని ఆలపిస్తున్న సిబ్బంది ● రెడ్‌హిల్స్: పాండిచ్చేరి వర్సిటీలో ఉపకులపతి ప్రకాష్‌బాబు, ఉద్యోగులు

వడపళని, న్యూస్‌టుడే: వందేమాతరం గేయాన్ని బంకించంద్ర ఛటర్జీ రాసి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దక్షిణ రైల్వే ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బంది 'వందేమాతరం' సంతకాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏజీఎం విపిన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ కె.హరికృష్ణన్ తదితరులు హాజరయ్యారు. దక్షిణ రైల్వేలోని ఆరు డివిజన్లలో కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా డాక్టర్ ఎంజీఆర్ సెంట్రల్ స్టేషన్‌లో డైరెక్టర్ జె.మంజునాథన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు. అన్ని వర్క్‌షాపులు, ఈఎంయూ కార్ షెడ్లు, లోకోషెడ్లలో జరిగిన కార్యక్రమంలో 19వేల మంది అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

● **రెడ్‌హిల్స్:** పుదుచ్చేరి విశ్వవిద్యాలయంలో వందేమాతరం స్మారకోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉప కులపతి ప్రకాష్‌బాబు అధ్యక్షత మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతరం కోట్లాది మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిందన్నారు. ● **వేళచ్చేరి:** విళుపురం ఉత్తర జిల్లా భాజపా తరపున సెంజి కోట ప్రాంతంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల భాజపా నేషనల్ కో-ఇన్‌ఛార్జి డాక్టర్ పొంగులేటి సుధాకరరెడ్డి హాజరయ్యారు. విద్యార్థులు, ప్రజలు, పార్టీ నిర్వాహకులతో వందేమాతరం గేయాన్ని ఆలపింపజేశారు. ముందుగా విళుపురం ఉత్తర జిల్లా భాజపా తరపున కోట ప్రాంతంలో ఉన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వైభవంగా శ్రీ సుదర్శన నృసింహ ఇష్టి

క్రతువు నిర్వహిస్తున్న చినజీయర్ స్వామి

టీనగర్, న్యూస్‌టుడే: సమత్వం, శాంతి, సౌఖ్యాల అభివృద్ధికి శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి మంగళాశాసనాలతో చేపట్టిన సాప్తాహ్నిక పంచకుండాత్మక సమతా ఇష్టి మహా యజ్ఞం కార్యక్రమాలు గురువారం చెన్నై పెరంబూరు ఎస్పీఆర్ సిటీలో అంకురార్పణతో ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ నెల 13వ తేదీ వరకు జరుగనున్న కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం శ్రీ సుదర్శన నృసింహ ఇష్టి చినజీయర్ స్వామి పర్యవేక్షణలో వైభవంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొందరు 300 కలశాలతో పాల్గొని స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఈరోజు శుక్రవారం కావడంతో లక్ష్మీ పూజ కూడా జరిపారు. జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్టు అధ్యక్షుడు రవీంద్రకుమార్ రెడ్డితో పాటు కార్యవర్గ సభ్యులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

నేటి కార్యక్రమం

శనివారం సత్సంతాన ప్రాప్తినందించే శ్రీ వైనతేయ ఇష్టి జరుగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. చినజీయర్ స్వామి ప్రత్యక్షంగా పాల్గొని కార్యక్రమాలు జరిపించనున్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

ముదలియార్ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు ముదలియార్ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' ముదలియార్ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (08 నవంబరు 2025, శనివారం), రేపు (09 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

దళిత కాలనీ మీదుగా రథోత్సవం నిర్వహించాలి

హైకోర్టు ఆదేశం

టీనగర్: కాంచీపురం జిల్లాలోని పుత్తగరం గ్రామంలోని ముత్తుకొళక్కి అమ్మన్ దేవస్థానం రథోత్సవాన్ని షెడ్యూల్డ్ కులాల ప్రజలు నివసించే కాలనీ మీదుగా నిర్వహించాలని మద్రాస్ హైకోర్టు ఉత్తర్వు జారీ చేసింది. పుత్తగరం గ్రామానికి చెందిన సెల్వరాజ్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌లో.. ముత్తుకొళక్కి అమ్మన్ ఆలయంలోకి దళితులను అనుమతించడం లేదని, ప్రభుత్వం తరపున శాంతిచర్చలు జరిగినా, ఇతర కులాలకు చెందిన కొందరు లోనికి వెళ్లనివ్వకుండా వెలుపల నుంచే దర్శనం చేసుకోవడానికి అనుమతిస్తున్నారని పేర్కొన్నారు. దీనిపై దేవాదాయ శాఖ తరపున అందించిన సమాధానంలో ఈ వ్యవహారంలో ఎలాంటి వివక్ష చూపడం లేదని, రోడ్డు సౌకర్యం లేని కారణంగా రథోత్సవాన్ని వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. రథయాత్ర మార్గానికి సంబంధించిన నివేదిక సమర్పించింది. న్యాయమూర్తి జస్టిస్ పి.బి.బాలాజీ తుది ఉత్తర్వులు జారీ చేశారు. ఆలయంలోకి ఎస్సీ కాలనీకి చెందిన వారు వెళ్లడానికి ఎలాంటి అడ్డంకి లేదని స్పష్టం చేశారు. కాలనీ మీదుగా రథోత్సవం నిర్వహించాలని ఆదేశించారు. అంటరానితనం నిర్మూలన ఫ్రంట్ తరపున న్యాయవాది ఆర్.తిరుమూర్తి వాదనలు వినిపిస్తూ ఎస్సీ, ఎస్టీ చట్టం ప్రకారం కలెక్టరే అధిపతిగా బాధ్యత వహించాలని, పౌరుల హక్కులు కాపాడాలన్నారు.

అంబులెన్స్‌పై దాడి కేసులో ఎనిమిది మందికి ముందస్తు బెయిల్

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కరూర్ తొక్కిసలాట సమయంలో బాధితులను తీసుకెళ్తున్న అంబులెన్స్‌పై దాడిచేసిన ఎనిమిది మందిపై కేసు నమోదైంది. వారికి మదురై సెషన్స్ కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఎనిమిది మంది సేలం టౌన్ పోలీసుస్టేషన్‌లో రెండువారాల పాటు సంతకం చేయాలని షరతు విధించింది. మరికొందరు నిందితులకు బెయిల్ లభించినందున, రెండువారాల పాటు పోలీసుస్టేషన్‌లో హాజరై సంతకం చేయాల్సి ఉంటుందని కోర్టు పేర్కొంది.

విద్యతో పేదరిక నిర్మూలన

వీఐటీ కులపతి విశ్వనాథన్

విశ్వనాథన్‌కు ధ్రువీకరణపత్రం అందజేస్తున్న దృశ్యం

వేలూరు, న్యూస్‌టుడే: పేదరిక నిర్మూలనకు అందరు పిల్లలకు ఉన్నత విద్య అందుబాటులో ఉండేలా చూసుకోవాలని వీఐటీ కులపతి విశ్వనాథన్ తెలిపారు. వేలూరులోని వీఐటీ విశ్వవిద్యాలయంలో పారిశ్రామిక ఇంజనీరింగ్ ఆపరేషన్స్ నిర్వహణపై మూడురోజుల అంతర్జాతీయ సెమినార్ శుక్రవారం ప్రారంభమైంది. విశ్వనాథన్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న దేశమైన భారత్ 5 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా మారడానికి పారిశ్రామిక ఇంజినీరింగ్, ఆపరేషన్స్ నిర్వహణ సహకారం చాలా అవసరమన్నారు. వీఐటీ ఉప కులపతి శంకర్ విశ్వనాథన్, పలు దేశాల్లోని వర్సిటీల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

ముగిసిన 'ఐజీడీసీ' కార్యక్రమాలు

ఏఆర్ రెహమాన్‌కు స్వాగతం పలుకుతున్న ఎ.మనీష్ అగర్వాల్

వడపళని, న్యూస్‌టుడే: ఇండియా గేమ్ డెవలపర్ కాన్ఫరెన్స్(ఐజీడీసీ) 17వ ఎడిషన్ నగరంలోని ట్రేడ్ సెంటర్‌లో శుక్రవారం ముగిసింది. రెండోరోజు కార్యక్రమాన్ని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ ప్రారంభించారు. మరో ఆరునెలల్లో 'సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఇన్ చెన్నై'తో పాటు కోయంబత్తూరు, మదురై, తిరుచ్చి, సేలం, తిరునెల్వేలిలో కూడా ప్రాంతీయ హబ్‌లు ఏర్పాటు కానున్నాయన్నారు. మొదటిరోజు ఐటీ మంత్రి డాక్టర్ పి.త్యాగరాజన్ పాల్గొని 'క్రియేటివ్ టెక్ ఎకానమీ'లో దేశం సాధిస్తున్న పురోగతిని వివరించారు. ప్రముఖ సినీ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ 'లే మస్క్ బూత్'లో ప్రత్యేకంగా కనిపించారు. రెహమాన్‌ను జీడీఏఐ బోర్డు సభ్యుడు ఎ.మనీష్ అగర్వాల్ పుష్పగుచ్ఛంతో ఆహ్వానించారు.

హత్య కేసులో ముగ్గురి అరెస్టు

అరెస్టయిన నిందితులు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా కడంబత్తూరు సమీపం వెంగత్తూరుకు చెందిన నవీన్(24) బుధవారం రాత్రి హత్యకు గురయ్యాడు. మనవాళనగర్ పోలీసులు దర్యాప్తు చేపట్టి ప్రవీణ్, కుళ్లప్రవీణ్, విఘ్నేస్, ఆకాష్ అనే వ్యక్తులను చెన్నై సెంట్రల్ రైల్వేస్టేషన్ వద్ద శుక్రవారం ఉదయం అరెస్టు చేశారు. హత్యకు కారణాలు తెలియలేదు. దర్యాప్తు కొనసాగుతోంది.

మరో కేసులో ఒకరు...

ప్యారిస్: చెన్నై పుళియంతోప్పు ప్రాంతానికి చెందిన అస్మత్ బాషా(38) ఈనెల 1వ తేదీ రాత్రి తాంబరం నుంచి చెన్నై బీచ్‌కి వెళ్తున్న రైల్లో మద్యం మత్తులో ప్రయాణించినట్లు తెలుస్తోంది. అదే రైల్లో సురేష్, శ్రీనివాసన్ అనే వ్యక్తులు కూడా ఉన్నారు. అప్పుడు అస్మత్ బాషా వద్ద మద్యం సీసాలను గమనించిన సురేష్, శ్రీనివాసన్ అతన్ని మంచి చేసుకున్నారు. ముగ్గురు చెన్నై బీచ్-పార్క్ రైల్వే స్టేషన్ మధ్య ఉన్న పట్టాల వద్ద మద్యం తాగారు. మద్యం మత్తులో వారి మధ్య గొడవ జరిగింది. సురేష్, శ్రీనివాసన్ కలిసి అస్మత్ బాషాపై దాడిచేశారు. అనంతరం గొంతునులిమి హత్య చేశారు. మృతుడి సెల్‌ఫోన్ తీసుకొని దానిని రైల్వే స్టేషన్‌లోనే వదిలేసి పారిపోయారు. ఘటనపై ఎగ్మూర్ రైల్వే పోలీసులు దర్యాప్తు చేపట్టి సురేష్‌ని గురువారం అరెస్టు చేశారు. శ్రీనివాసన్ కోసం గాలిస్తున్నారు.

చోరీకి పాల్పడిన ఇద్దరు...

విల్లివాక్కం: ఈరోడ్ జిల్లా భవాని పట్టణం సమీపం సెంగాడుకు చెందిన వివేకానందన్(42) భవాని-ఈరోడ్ రోడ్డులో బియ్యం దుకాణం, ఫైనాన్స్ సంస్థ నిర్వహిస్తున్నారు. బుధవారం రాత్రి వివేకానందన్ దుకాణానికి తాళం వేసి ఇంటికి వెళ్లారు. గురువారం ఉదయం వచ్చి చూడగా తాళం పగులగొట్టి ఉంది. బీరువాలో ఉన్న రూ.55 వేల నగదు కనిపించలేదు. ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితులు కోనైవాయ్‌కాల్ మోహన్ గార్డెన్‌కు చెందిన మణిగండన్(42), ఈరోడ్ వళైయక్కార రోడ్డుకు చెందిన అరణ్‌కుమార్(33)ని అరెస్ట్ చేశారు.

రైల్లో నగలు చోరీకి గురయ్యాయని నాటకమాడిన దంపతులు...

మహాలింగం, రుక్మిణి

వేళచ్చేరి: చెన్నై సైదాపేటకు చెందిన మహాలింగం(51) విశ్రాంత ప్రైవేట్ ఉద్యోగి. ఇతనికి భార్య రుక్మిణి(43), ఓ కుమార్తె, ఓ కుమారుడు ఉన్నారు. వీరి కుటుంబం కొద్ది రోజుల క్రితం తిరువారూర్‌లో బంధువుల వివాహానికి వెళ్లింది. అక్కడి నుంచి బుధవారం రాత్రి రైలులో చెన్నై బయలుదేరారు. గురువారం వేకువజామున 3.20 గంటల సమయంలో రైలు విళుపురం జంక్షన్ చేరుకుంది. అప్పుడు మహాలింగం దంపతులు తమ 296 గ్రాముల బంగారు నగలు చోరీకి గురయ్యాయని పెద్దగా అరుస్తూ ఏడ్చారు. తరువాత విళుపురం రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు అనుమానంతో వారిని విచారించారు. వారి బ్యాగుల్లో తనిఖీ చేసి దుస్తుల మధ్య దాచి ఉంచిన 140 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.30.87లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. తరువాత చేపట్టిన దర్యాప్తులో.. దంపతులు గత నెల 21వ తేదీ చెన్నైలోని ప్రముఖ నగల దుకాణంలో 200 గ్రాముల బంగారు ఆభరణాలు కొనుగోలు చేసి వాటికి బీమా చేశారు. ఆ నగలను తిరువారూర్‌లో విక్రయించి రైల్లో నగలు చోరీకి గురైనట్లు నటించి బీమా డబ్బులు పొందడానికి ప్రయత్నించినట్లు తెలిసింది. ఇలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలో కొన్ని నెలల క్రితం నగలు చోరీకి గురైనట్లు నటించి బీమా డబ్బులు పొందినట్లు తేలడంతో మహాలింగం, అతని భార్యను అరెస్టు చేశారు.

లారీని ఢీకొన్న బస్సు.. ఇద్దరి దుర్మరణం

ఘటనాస్థలి

ప్యారిస్, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందారు. పోలీసుల వివరాల మేరకు.. మదురై నుంచి గురువారం మధ్యాహ్నం ప్రభుత్వ ఏసీ బస్సు తిరుచ్చెందూర్‌కి బయలుదేరింది. మదురైకి చెందిన నల్లుసామి(45) నడిపాడు. మొత్తం 25 మంది ప్రయాణికులు ఉన్నారు. సాయంత్రం మదురై-తూత్తుకుడి హైవే వద్ద ఎట్టయపురం వద్ద వెళ్తుండగా రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని అకస్మాత్తుగా ఢీకొట్టింది. డ్రైవరు నల్లుసామి, మహేష్ (31) ఘటనాస్థలిలోనే మృతిచెందారు. మహేష్ భార్య వినిత, రేణుకాదేవి, కార్తిక్ తదితర ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు.

లారీ కిందపడి బాలిక...

ప్యారిస్: చెన్నై తండయార్‌పేటకి చెందిన వెంకటేశ్ కుమార్తె కావ్య(8) శుక్రవారం పాఠశాలకు ఆలస్యంగా రావడంతో ఉపాధ్యాయులు తిరిగి ఇంటికి పంపేసినట్లు తెలుస్తోంది. బంధువు ఒకరు ద్విచక్ర వాహనంపై ముందు గ్యాస్ సిలిండర్, వెనుక బాలికను కూర్చోబెట్టుకొని బయల్దేరాడు. మార్గమధ్యలో సిలిండర్ అదుపు తప్పి ఓ వైపునకు పడింది. బాలిక మరో వైపు పడిపోయింది. ఆ సమయంలో వెనుక వచ్చిన కార్పొరేషన్ చెత్త లారీ బాలికను తొక్కడంతో అక్కడికక్కడే మృతిచెందింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

శునకాల దాడిలో వందల సంఖ్యలో నాటు కోళ్లు...

రెడ్‌హిల్స్: కుంభకోణం తాలూకా పళవత్తాన్‌కట్టళై సమీపం వివేకానందర్ నగర్‌కు చెందిన కార్తిక్ రైతు. ఈయన తన ఇంటి పెరట్లో నాటు కోళ్ల ఫాం నిర్వహిస్తున్నారు. గురువారం రాత్రి శునకాల గుంపు ఫాంలో చొరబడి దాడి చేయడంతో వందల సంఖ్యలో నాటు కోళ్లు మృతిచెందాయి. మృతి చెందిన కోళ్లను కుంభకోణం బీడీవో కార్యాలయ ప్రవేశద్వారం వద్ద ఉంచిన కార్తిక్ ఆందోళనకు దిగాడు. తీవ్రంగా నష్టపోయిన తనకు పరిహారం అందజేయాలని డిమాండు చేశారు. శునకాల నియంత్రణకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టాలని కోరారు.

మహిళ దారుణహత్య


మహేశ్వరి (పాతచిత్రం)

ప్యారిస్, న్యూస్‌టుడే: శివగంగై జిల్లా కారైకుడికి చెందిన పాండికుమార్ భార్య మహేశ్వరి(38) సింగపూర్‌లో పనిచేస్తున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు. భూమి కొనుగోలు చేయడానికి ఎక్కువ ఆసక్తి చూపే మహేశ్వరి.. పలు ప్రాంతాలకు వెళ్లి స్థలాలను చూసేది. ఇదిలా ఉండగా గురువారం కారులో మరికొందరితో కలిసి కారైక్కుడిలో స్థలాన్ని కొనుగోలు చేసేందుకు వెళ్లినట్లు తెలుస్తోంది. అక్కడ స్థలానికి సంబంధించిన పట్టా మొదలైన వివరాలు అడగడంతో వారి మధ్య వాగ్వాదం జరిగింది. స్థలానికి సంబంధించిన వ్యక్తులు మహేశ్వరి తలను కారు తలుపులకి బలంగా కొట్టి, గొంతు నులిమి దారుణంగా హత్య చేశారు. అనంతరం ఆమె మెడలోని 20 సవర్ల బంగారు నగలు లాక్కొని, మృతదేహాన్ని కారులోపల ఉంచి పారిపోయారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

యువతిపై మోజుతో కన్నబిడ్డను చంపిన తల్లి

భారతి, సుమిత్ర

విల్లివాక్కం: కృష్ణగిరి జిల్లా కెళమంగళం సమీప గ్రామానికి చెందిన 38ఏళ్ల సురేష్ కూలీ. ఇతనికి భార్య భారతి(26), ఇద్దరు కుమార్తెలున్నారు. ఈ క్రమంలో భారతి 5 నెలల క్రితం మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈ నెల 4వ తేదీ బిడ్డకు పాలిచ్చింది. కాసేపటికే శిశువు స్పృహకోల్పోవడంతో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. అక్కడ పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు తెలిపారు. భార్యను అనుమానించిన సురేష్.. ఆమె లేని సమయంలో ఇంట్లో తనిఖీ చేయగా కొత్తగా ఓ సెల్‌ఫోన్ కనిపించింది. అందులో.. అతని భార్య, అదే ప్రాంతానికి చెందిన 20ఏళ్ల యువతి సుమిత్ర సన్నిహితంగా ఉన్న ఫొటోలు, వీడియోలు కనిపించాయి. అదేవిధంగా ఆమె వాట్సప్‌కు మృతి చెందిన బిడ్డ ఫొటో కూడా పంపినట్లు ఉంది. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసుల దర్యాప్తులో.. సుమిత్రపై మోజుతో భారతి బిడ్డను చంపినట్లు తేలింది. మగబిడ్డ పుట్టడంతో తనని మరచిపోతావని యువతి అనడంతో భారతి బిడ్డకు పాలిస్తున్న సమయంలో ముక్కు పట్టుకొని ఊపిరాడకుండా చేసి చంపినట్లు తెలిసింది. దీంతో పోలీసులు భారతి, సుమిత్రను అరెస్ట్ చేశారు.

పోలీసు కానిస్టేబుల్ ఆత్మహత్య


వేల్‌మురుగన్ (పాతచిత్రం)

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు సమీపం వసంతపురం పొన్నినగర్ కస్పా ప్రాంతానికి చెందిన వేల్‌మురుగన్(35) పోలీసు కానిస్టేబుల్. ఆయన భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు. 2020లో జరిగిన రోడ్డు ప్రమాదంలో వేల్‌మురుగన్ కుడికాలు కోల్పోయాడు. మూడుచక్రాల వాహనంపై రాకపోకలు సాగించేందుకు ఇబ్బంది పడుతున్నారు. కాలు నొప్పి భరించలేక రాత్రుళ్లు నిద్రపట్టక మానసికంగా కుంగిపోయారు. జీవితంపై విరక్తి చెందిన వేల్‌మురుగన్ గురువారం రాత్రి సీసాలో పెట్రోలు తీసుకుని మూడు చక్రాల వాహనంపై వసంతపురం శ్మశాన వాటికకు వెళ్లారు. శరీరంపై పెట్రోలు పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. శుక్రవారం ఉదయం అటు వెళ్లిన గొర్రెల కాపరుల గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వేలూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ఆహార తయారీ కేంద్రంలో అగ్నిప్రమాదం

ఎగసిపడుతున్న మంటలు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పూందమల్లి సమీపం వయలానల్లూరులో ప్రైవేటు ఆహార తయారీ కేంద్రం ఉంది. ఇక్కడ తయారయ్యే ఆహార పదార్థాలను శ్రీపెరుంబుదూరు తదితర ప్రాంతాల్లోని పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు తరలిస్తుంటారు. ఈ నేపథ్యంలో శుక్రవారం వేకువజామున కేంద్రం నుంచి మంటలు చెలరేగాయి. గాలి బలంగా వీచడంతో మంటలు ఎగిసిపడ్డాయి. వంట మాస్టర్లు బయటకు పరుగులు తీయడంతో ప్రాణాపాయం తప్పింది. అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకొని సుమారు 3 గంటలపాటు శ్రమించి మంటలను అదుపు చేశారు. రూ.లక్షల ఆస్తి నష్టపోయినట్లు కేంద్రం మేనేజర్ పూందమల్లి పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేశారు. వంట గ్యాస్ లీకవడంతో ప్రమాదం సంభవించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది.

క్రైం కార్నర్

దంపతుల మధ్య గొడవ

భార్యను కారులో బలవంతంగా తీసుకెళ్లిన భర్త

ట్రిప్లికేన్ : కోయంబత్తూరు జిల్లా ఒండిపుదూరు సమీపం ఇరుగూరులో ఓ మహిళను బలవంతంగా కారులో తీసుకెళ్తుండటాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు ఘటనా స్థలానికి చేరుకుని ఆ ప్రాంతంలోని సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించారు. కారులో వచ్చిన ముగ్గురు వ్యక్తులు రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న మహిళపై దాడిచేసి కారులోకి ఈడ్చుకెళ్తున్న దృశ్యాలు కనిపించాయి. కారు ఏజీ పుదూర్ దాటి ఇరుగూరు వైపు వెళ్లినట్లు గుర్తించి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల దర్యాప్తులో ఇద్దరూ భార్యభర్తలుగా తెలిసింది. ఇద్దరూ బేకరీలో టీ తాగేందుకు వెళ్లారని, తిరిగొచ్చే సమయంలో గొడవ జరిగినట్లు సమాచారం. కారులో ఎక్కి కొంతదూరం వెళ్లాక భార్య దిగేయడంతో ఇద్దరూ కొట్టుకున్నట్లు, కంగారుపడిన భర్త, మరో ఇద్దరితో కలిసి ఆమెను బలవంతంగా వాహనంలోకి ఎక్కించి తీసుకెళ్లినట్లు తెలిసింది.

ఎడప్పాడి పళనిసామి ఖండన

ఘటనను ప్రతిపక్ష నేత ఎడప్పాడి పళనిసామి 'ఎక్స్'లో ఖండించారు. డీఎంకే అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు భద్రత కరవైందని ఆరోపించారు. డీఎంకే పాలనలో నిందితులకు చట్టం, పోలీసులపై భయం పోయిందని ఎద్దేవా చేశారు. కిడ్నాప్‌నకు గురైన యువతిని వెంటనే కనిపెట్టాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జంట హత్యల కేసు నిందితుడిపై

పోలీసుల కాల్పులు

సేలం, న్యూస్‌టుడే: సేలం జిల్లా సంగగిరి సమీపంలో ఇద్దరు వృద్ధ మహిళలను హత్య చేసి బంగారు నగలను దోచుకున్న నిందితుడిపై పోలీసులు కాల్పులు జరిపి పట్టుకున్నారు. ఇటీవల జిల్లాలోని తూదనూర్ ప్రాంతానికి చెందిన పాపాయి(70), పెరియమ్మాళ్(50) అదృశ్యమై స్థానికంగా ఉన్న ఓ రాళ్ల క్వారీలో చనిపోయి కనిపించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశారు. సంగగిరి సమీపం ఒరుక్కామలై ప్రాంతానికి చెందిన అయ్యనార్ వారిని హత్య చేసినట్లు గుర్తించి శుక్రవారం అరెస్టు చేశారు. ఈ క్రమంలో తప్పించుకుని పారిపోతున్న అయ్యనార్‌ను వెంబడించిన పోలీసులు పట్టుకునేందుకు యత్నించగా నిందితుడు కత్తితో దాడికి తెగబడ్డాడు. దీంతో సబ్ ఇన్‌స్పెక్టర్ కణ్ణన్ కుడి చేతికి గాయమైంది. వెంటనే పోలీసులు అయ్యనార్‌పై కాల్పులు జరపడంతో కుడి కాలికి గాయమై కిందపడ్డాడు. నిందితుడు, ఎస్సైని సంగగిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

ఈనాడు
ఏలూరు
శనివారం నవంబరు 8, 2025 5

మండువా లోగిలిలో సెట్టు..

సినిమా సూపర్ హిట్టు

➤ ఓ సినిమా చిత్రీకరణకు పదిహేను గదులున్న పూర్వపు లోగిలి కావాలని ఒక తెలుగు సినిమా ప్రొడక్షన్ మేనేజర్ ఆరా తీశాడు. ఇది విన్న స్థానికుడొకరు అయ్య బాబోయ్ ఎక్కడి వరకో ఎందుకండే నాతో రండి. ఆయ్.. మాఊరి పెద్దాయన ఇల్లు ఒకటుంది. వచ్చి చూసుకోండి. నచ్చితే తీసుకోండంటూ తీసుకెళ్లారు. కట్ చేస్తే ఆ సినిమానే శతజయంతి వేడుకలు జరుపుకొన్న కుటుంబ కథాచిత్రం 'శతమానం భవతి'. ఆ సినిమాలో హీరో శర్వానంద్ కుటుంబం ఉన్న లోగిలి పెనుగొండ మండలం ఇలపర్రులోనిదే.

పాలకొల్లు, న్యూస్‌టుడే: కేరళ సొగసులకు ఏమాత్రం తీసిపోని లొకేషన్ల పుట్టినిల్లు ఉమ్మడి పశ్చిమ. ఇక్కడ సినిమాల చిత్రీకరణకు అనువైన ప్రాంతాలైతే ఊరూరా కోకొల్లలు. కథకు సంబంధించిన వివిధ సన్నివేశాలు తీయడానికి.. ఆకర్షణీయంగా పాటలు తెరకెక్కించడానికి కనువిందు చేసే స్థలాలకు కరవే లేదు. నిర్మాతలకు తక్కువ ఖర్చుతో అవసరమైతే ఉచితంగా ఆతిథ్యమిచ్చే దొడ్డ మనసులకు కొదవే లేదు. అలనాడు ఏఎన్నార్ 'మూగమనసులు' నుంచి నేడు నవీన్ పోలిశెట్టి హీరోగా 'అనగనగా ఒక రాజు' చిత్రం వరకు ఉమ్మడి జిల్లాలో ఎన్నో చిత్రీకరణలు జరిగాయి. తాజాగా పాలకొల్లులో జాతీయ స్థాయి ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ ప్రారంభించడంతో ఎందరో నటీనటులకు జిల్లా చక్కని వేదిక కాబోతుంది.

చిత్రీకరణకు అనువుగా ఉమ్మడి జిల్లా

ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ రాకతో మరిన్ని అవకాశాలు

సమీపంలోనే అన్నీ.. ఉమ్మడి జిల్లాలో ఒక లొకేషన్ నుంచి మరో లొకేషన్‌కు చిత్ర యూనిట్ వెళ్లాలన్నా.. అన్నీ సమీపంలోనే ఉండటం కలిసొచ్చే అంశం. ఉదాహరణకు కొంత పార్టు గోదావరి తీరంలో.. మరికొంత సముద్ర తీరంలో తీయాల్సి వస్తే యలమంచిలి, నరసాపురం ప్రాంతంలో గోదావరి తీరం, మధ్యలంకలున్నాయి. అక్కడి నుంచి 20 కిలోమీటర్లు వెళ్తే పేరుపాలెం బీచ్ అందుబాటులో ఉంది. పుణ్యక్షేత్రాలు కావాలంటే ద్వారకాతిరుమల నుంచి పంచారామాల వరకు అనేకం ఉన్నాయి. అఖండ గోదావరి మధ్యలో ఉండే పట్టిసీమ క్షేత్రంలో వందలాది సినిమాలు రూపుదిద్దుకున్నాయి. కళాశాలలు, జన రద్దీ లేని రైల్వేస్టేషన్లు మరెన్నో..

తాజా షూటింగ్‌లు ఇవీ

జగపతిబాబు ప్రధాన పాత్రలో నటించిన 'గోదారి గట్టు మీద' సినిమా ఇరగవరం మండలం రేలంగిలో ఇటీవల చిత్రీకరించారు. నవీన్ పోలిశెట్టి, మీనాక్షిచౌదరి హీరో హీరోయిన్లుగా తెరకెక్కిన 'అనగనగా ఒక రాజు' ఈ ఏడాది మార్చిలో పాలకొల్లులో తెరకెక్కించారు. సునీల్ ప్రధాన పాత్రలో వస్తున్న 'కొక్కొరొక్కో' నరసాపురం-సఖినేటిపల్లి మధ్యలో ఉన్న గోదావరిపై పంటులో పలు సన్నివేశాలు చిత్రీకరించగా.. యలమంచిలి మండలం బూరుగుపల్లిలో మరో షెడ్యూల్ త్వరలో తీయనున్నారు. క్యారెక్టర్ ఆర్టిస్టు ప్రవీణ్ హీరోగా ఇటీవల విడుదలైన 'బకాసుర రెస్టారెంట్' పేరుపాలెం బీచ్‌లో 2025 మార్చి, ఏప్రిల్‌లో చిత్రీకరించారు. గతంలో నాని హీరోగా వచ్చిన 'టక్ జగదీష్', వెంకటేష్, నాగచైతన్య కలయికలో 'వెంకీ మామ' సినిమాల్లోని పలు సన్నివేశాలు పాలకొల్లు మండలం వెంకటాపురం లోని పెంకుడుశాలలో తీశారు.

ఇదేనా.. పచ్చని కాపురమంటే

అయిదేళ్ల వైకాపా ఏలుబడిలో పేదల కాలనీల్లో కనీస సౌకర్యాలు కల్పించలేదు అనడానికి కైకలూరులోని ఈ చిత్రమే నిదర్శనం. రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో చిన్నపాటి వర్షానికే ఎక్కడికక్కడ నీరు నిలిచిపోయి పచ్చగా నాచుపట్టి దుర్గంధం వ్యాపిస్తోంది. - **ఈనాడు, కైకలూరు**

నూజివీడు, న్యూస్‌టుడే: ప్రపంచమంతా కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఏఐ) దిశగా పరుగెడుతోంది. ఈ నేపథ్యంలో యువతను ప్రోత్సహించేందుకు కేంద్రం యువ ఏఐ గ్లోబల్ యూత్ ఛాలెంజ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

మేధో వికాసం.. ఏఐ ఆహ్వానం

ఈ నెల 30 వరకు దరఖాస్తుకు గడువు

ఇవి రూపొందించాలి.. టెక్నాలజీ, ఓపెన్ ఇన్నోవేషన్, పర్యావరణ పరిరక్షణ, ప్రజలు, సామాజిక సాధికారత, ప్రాథమిక రంగాలు (వ్యవసాయం, పరిశ్రమలు, రవాణా), గ్రీన్ ఎనర్జీ, స్మార్ట్ ఎకో సిస్టమ్స్, సుస్థిర నగరాలు వంటి అంశాలపై ప్రాజెక్టులు రూపొందించాల్సి ఉంటుంది.

అర్హులెవరంటే.. 13 నుంచి 21 ఏళ్ల లోపు 8వ తరగతి నుంచి పది, ఇంటర్, డిగ్రీ, బీటెక్ విద్యార్థులు, యువతీ యువకులు.

ఎంపిక ఇలా.. ప్రాథమిక ఎంపిక, ప్రాజెక్టు మెరుగుదల, ఇంటర్వ్యూ ద్వారా విజేతలను ఎంపిక చేస్తారు. 2026 ఫిబ్రవరిలో జరిగే గ్లోబల్ ఏఐ సమ్మిట్‌లో ప్రదర్శించేందుకు అవకాశం కల్పిస్తారు.

నగదు బహుమతులు
ప్రథమంలో నిలిచిన 3 బృందాలకు రూ.15 లక్షలు, ద్వితీయ స్థానంలో 3 బృందాలకు రూ.10 లక్షలు, ప్రత్యేక బహుమతి కింద 2 బృందాలకు రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.85 లక్షలు అందజేస్తారు.

దరఖాస్తు విధానం..
యువ ఏఐ గ్లోబల్ యూత్ ఛాలెంజ్‌పై ఆసక్తి ఉన్న విద్యార్థులు, యువతీ యువకులు ఈ నెల 30వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో https://impact.indiaai.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు

అందిస్తే.. అందజేస్తారు!

- ప్రజల నుంచి పాత దుస్తులు, వస్తువుల సేకరణ
- పేదలకు అందజేస్తున్న స్వచ్ఛంద సంస్థ

'ప్రార్థించే పెదవుల కన్నా.. సాయం చేసే చేతులు మిన్న' స్ఫూర్తితో ఏలూరు నగరంలోని వాల్ ఆఫ్ కైండ్‌నెస్ స్వచ్ఛంద సంస్థ ముందుకు సాగుతోంది. ఏలూరు ఆర్ఎంఎస్ కాలనీకి చెందిన బీఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగి పునుగుపాటి వెంకటరమణ విదేశాల్లో వాల్ ఆఫ్ కైండ్‌నెస్ సంస్థ చేస్తున్న సేవలను ఓ ఆంగ్ల పత్రికలో చదివి స్ఫూర్తి పొందారు. ఆ తరహాలో మనమూ ఎందుకు చేయకూడదన్న ప్రశ్న ఆయనలో ఉద్భవించగా.. తమ సహచర విశ్రాంత ఉద్యోగులతో ఆలోచన పంచుకున్నారు. వారితో కలిసి 2021లో వాల్ ఆఫ్ కైండ్‌నెస్ సంస్థను నెలకొల్పి.. నగరంలో కార్యాలయమూ ప్రారంభించారు. అప్పట్నుంచి ప్రతి ఆదివారం దాతలు నుంచి నివాసాల్లోని పాత వస్తువులు, దుస్తులు, పెన్నులు, పుస్తకాలు సేకరిస్తున్నారు.

వేలాది మంది ముందుకొచ్చి.. నాలుగేళ్లలో 6 వేల మందికి పైగా స్వచ్ఛందంగా ముందుకొచ్చి పాత వస్తువులు అందజేశారు. వాటిని స్థానికంగానే కొందరు పేదలు తీసుకెళ్తుండగా.. మిగతా వాటిని సంస్థ సభ్యులు మన్యం ప్రాంతాల్లోని గిరిజనులకు పంపిణీ చేస్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో రంపచోడవరం ప్రాంతంలోని సుమారు 2 వేల మంది గిరిజనులకు వివిధ రకాల పాత వస్తువులు, దుస్తులు అందజేశారు. - **న్యూస్‌టుడే, ఏలూరు నగరం**

విద్యార్థులు వితరణ చేసిన పుస్తకాలు

ఆయుధాభరణాలు!

పూర్వం రాజుల కాలం నాటి ఆయుధాలను పోలి ఉన్న వీటిని పూర్తిగా వెండితో రూపొందించారు. దాదాపు 15 కిలోల బరువున్న ఈ కత్తి, డాలును పోడూరు మండలంలోని ఓ ఆలయంలో స్వామి అలంకరణ నిమిత్తం దాదాపు 20 ఏళ్ల కిందట తయారు చేయించారు. పాలకొల్లుకు చెందిన స్వర్ణకారులు వీటికి మెరుగుపెట్టిన సమయంలో 'న్యూస్‌టుడే' క్లిక్‌మనిపించింది. - **న్యూస్‌టుడే, పాలకొల్లు**

శబరిమలకు ప్రత్యేక రైళ్లు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: శబరిమలకు ప్రత్యేక రైళ్లు నడపనున్నారు. నరసాపురం-కొల్లాం (07105) రైలు ఈ నెల 16, 23, 30; డిసెంబరు 7, 14, 21; జనవరి 4, 11, 18 తేదీల్లో, కొల్లాం-నరసాపురం (07106) రైలు ఈ నెల 18, 25; డిసెంబరు 2, 9, 16, 23, 30; జనవరి 6, 13, 20 తేదీల్లో తిరగనుందని అధికారులు తెలిపారు.

10న ఏలూరుకు కేంద్ర బృందం

మొంథా పంట నష్టం పరిశీలనకు రాక

ఈనాడు-ఏలూరు: మొంథా తుపాను ప్రభావంతో జిల్లాలో వేలాది ఎకరాల్లో పంట నష్టపోయింది. అది క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ఈ నెల 10న కేంద్ర బృందం రానుంది. తొలుత ఏలూరులో జిల్లా యంత్రాంగంతో సమావేశమవుతుంది. అనంతరం దెబ్బతిన్న పంటలకు సంబంధించి జిల్లా వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ తిలకించి క్షేత్ర పరిశీలనకు వెళ్లనుంది. తుపాను ప్రభావిత ప్రాంతాల వివరాలను బృందం కోరడంతో యంత్రాంగం రూట్‌మ్యాప్ సిద్ధం చేస్తోంది.

ఇప్పటికే ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ శాఖ గత నెల 30, 31న క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టం అంచనాలు రూపొందించిన సంగతి తెలిసిందే. రైతు సేవా కేంద్రాల సిబ్బందితో పాటు వ్యవసాయ శాఖ యంత్రాంగం నేరుగా పొలాలకు వెళ్లి అక్కడ నష్టం ఏ మేరకు జరిగిందో స్వయంగా పరిశీలించి నివేదికను ప్రభుత్వానికి పంపింది. ముదినేపల్లి, దెందులూరు, పెదపాడు, మండవల్లి, ఉంగుటూరు, పోలవరం మండలాల్లో వందలాది హెక్టార్లలో వరి పంట నష్టం ఎక్కువగా ఉండటంతో బృందాన్ని అటు తీసుకెళ్లాలని యోచిస్తున్నారు. అదే రోజు మధ్యాహ్నం నుంచి పశ్చిమ గోదావరి జిల్లాలో పరిశీలనకు బృందం వెళ్లే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ వర్గాల సమాచారం.

పంటలు దెబ్బతిన్న మండలాలు	25
రైతులు	11,613
వరి (హెక్టార్లు)	4807.37
మినుము	859.21
పత్తి	33.11
పెసలు	2.23
వేరుసెనగ	1.62

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించం: కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కలెక్టర్ వెట్రిసెల్వి హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పర్యాటక ప్రదేశాల్లో మరుగుదొడ్ల నిర్మాణ పనులపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో శుక్రవారం దూరదృశ్య సమావేశం నిర్వహించి మాట్లాడారు. సంక్షేమ వసతి గృహాలకు మరుగుదొడ్లు మంజూరు చేసి మూణ్నెల్లు దాటినా.. నేటికీ నిర్మించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కామవరపుకోట, జీలుగుమిల్లి, కైకలూరు, ముదినేపల్లి, పోలవరం, కలిదిండి మండలాల ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారుల పనితీరుపై అసంతృప్తి చెందారు. పనుల్లో పురోగతి కనిపించకపోతే సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. సంక్షేమ వసతి గృహాలకు అవసరమైన మౌలిక సదుపాయాలకు ప్రతిపాదనలు సమర్పించాలని ఆమె ఆదేశించారు.

గురువోత్తములకు గౌరవం!

సింగపూర్ సందర్శనకు అవకాశం

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: గురువోత్తములకు అరుదైన గౌరవం లభించింది. ఎన్నడూ లేని విధంగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ప్రభుత్వ ఖర్చులతో సింగపూర్ పంపాలని కూటమి సర్కారు నిర్ణయించింది. ఈ జాబితాలో జిల్లా నుంచి ముగ్గురు స్థానం దక్కించుకున్నారు. వీరంతా ఈ ఏడాది ఉపాధ్యాయ దినోత్సవం రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేశ్ నుంచి పురస్కారాలు అందుకున్నారు. వీరు ఈ నెల 27న సింగపూర్ వెళ్లనున్నారు. డిసెంబరు 2 వరకు ఆ దేశంలో పర్యటిస్తారు.

అధునాతన విద్యా విధానాలపై..
సింగపూర్‌లో అమలు చేస్తున్న అధునాతన విద్యా విధానాలపై ఉత్తమ గురువులు అధ్యయనం చేస్తారు. ఆ దేశంలోని ప్రముఖ పాఠశాలలను సందర్శిస్తారు. అక్కడి బోధనా పద్ధతులు, తరగతి గదుల్లోని వాతావరణం తదితరాలపై అధ్యయనం చేస్తారు. పర్యటన అనంతరం రాష్ట్రంలో విద్యా ప్రమాణాల మెరుగుకు ఏమి చేయాలో నివేదిక రూపంలో అందించాల్సి ఉంటుంది.



అదృష్టంగా భావిస్తున్నా..
గతంలో ఏ దేశమూ వెళ్లలేదు. సింగపూర్ వెళ్లడం అదృష్టంగా భావిస్తున్నా. ఈ ఏడాది రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక ప్రక్రియను ఎన్‌సీఈఆర్‌టీ, ఆర్ఐఈ ద్వారా నిర్వహించడం ఈ అవకాశానికి ప్రధాన కారణం. సింగపూర్‌లో అమలు చేస్తున్న విద్యా విధానాలపై అధ్యయనం చేసే అవకాశం నాకు రావడం మహదావకాశం. - **జి.గంగాధరరావు, జడ్పీహెచ్ఎస్, బుట్టాయగూడెం**

ఊహించలేదు.. నాకీ అవకాశం లభిస్తుందని ఊహించలేదు. సింగపూర్ దేశ పర్యటనకు ఎంపికవడం ఆనందంగా ఉంది. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో అమలు చేస్తా. - **షేక్ ఉస్మాన్ పాషా, జడ్పీహెచ్ఎస్, ధర్మాజీగూడెం**

మెరుగైన బోధనకు దోహదం.. సింగపూర్‌లో అమలు చేస్తున్న ఆధునిక విద్యా విధానాలను అధ్యయనం చేయడంతో మరింత మెరుగైన బోధనకు దోహదపడుతుంది. ఆ దేశ పర్యటనకు అవసరమైన పాస్‌పోర్టు, వీసాల ఏర్పాటు విషయంలో ప్రభుత్వ యంత్రాంగం మాకు ఎంతో తోడ్పాటు అందించింది. - **తేరా ప్రసాద్, ఎంపీపీ పాఠశాల, మానూరు**

వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవాల సందర్భంగా చింతలపూడి బాలికల ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే రోషన్‌కుమార్ విద్యార్థులతో కలిసి గీతాలాపన చేశారు. నూజివీడులోని త్రివిధ పాఠశాల విద్యార్థులు వందేమాతరం అనే అక్షరమాలలో కూర్చుని ఆకట్టుకున్నారు.

లోభూయిష్టం!

500కు పైగా ఆస్తులకు ఒకే ఫోన్ నంబరు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు చెల్లించే ఇంటి, కుళాయి పన్నులతో పాటు సాధారణ, ఆర్థిక సంఘం నిధులకు లెక్కాపక్కా ఉండేది కాదు. దుర్వినియోగమైన తెలిసేది కాదు. చాలా చోట్ల పన్నులు చెల్లించినా పంచాయతీ ఖాతాల్లో జమయ్యేవి కావు. కూటమి ప్రభుత్వం వచ్చాక.. అక్రమాల అడ్డుకట్టకు నడుంకట్టింది. సేవలన్నీ పారదర్శకంగా ఉండేలా స్వర్ణ పంచాయతీ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది.

మ్యాపింగ్‌లో నిర్లక్ష్యం.. కొందరు కార్యదర్శులు స్వర్ణ పంచాయతీ అమల్లో ఉదాసీనత ప్రదర్శించారు. ఆది నుంచీ లోపభూయిష్టంగానే నిర్వహణ చేపట్టారు. పోర్టల్‌లో యజమానుల ఫోన్ నంబర్లను మ్యాపింగ్ చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారు. కొన్ని పంచాయతీల్లో 300-500 ఆస్తులకు ఒకే నంబరుతో మ్యాపింగ్ చేసేశారు.

క్షుణ్నంగా పరిశీలన.. జిల్లా వ్యాప్తంగా 547 పంచాయతీల్లో 3,89,157 గృహ సముదాయాలున్నాయి. స్వర్ణ పంచాయతీ పోర్టల్‌లో ఇళ్లు, భవనాలు, దుకాణాలు తదితరాల వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలి. అసెస్‌మెంట్ నంబర్ల వారీగా యజమానుల ఫోన్ నంబర్లు తీసుకొని మ్యాపింగ్ చేయాల్సి ఉంది. కానీ, జిల్లాలోని అయిదు పంచాయతీల్లో ఒకట్రెండు నంబర్లు తీసుకొని వాటినే 500లకు పైగా ఆస్తులను మ్యాపింగ్ చేశారు.

5 పంచాయతీల్లో.. కుక్కునూరు మండలం అమరవరం పంచాయతీలో 553 ఆస్తులకు ఒకే ఫోన్ నంబరును మ్యాపింగ్ చేసిన కార్యదర్శిని సస్పెండ్ చేశారు. పెదవేగి మండలం కూచింపూడి, చింతలపూడి మండలం ప్రగడవరం, ముసునూరు, టి.నరసాపురంలోనూ 500కు పైగా ఆస్తులకు ఒకే నంబరుపై మ్యాపింగ్ చేయడంతో వారందరికీ సంజాయిషీ తాకీదులు ఇచ్చారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి: డీఈవో

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని డీఈవో వెంకటలక్ష్మమ్మ ఆకాంక్షించారు. నగరంలో ఉమ్మడి జిల్లాస్థాయి నైపుణ్య పోటీలు నిర్వహించారు. డీఈవో మాట్లాడుతూ.. విద్యార్థులు సైన్స్‌లో మరింత ప్రావీణ్యం సంపాదించాలన్నారు. అనంతరం పది రకాల వృత్తివిద్య ట్రేడుల్లో పోటీలు నిర్వహించి.. ఒక్కో ట్రేడులో ఒక్కో జడ్పీ ఉన్నత పాఠశాలను ఎంపిక చేశారు. ఆయా పాఠశాలల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆమె పేర్కొన్నారు.

ట్రేడ్	గ్రామం
రిటైల్	ఎర్రగుంటపల్లి
బీఎఫ్ఎస్ఐ	పెదపాడు
ఫుడ్ ప్రాసెసింగ్	బొర్రంపాలెం
బ్యూటీ వెల్‌నెస్	నూజివీడు
హెల్త్ కేర్	అడవికొలను
అప్పారెల్	పెదనిండ్రకొలను
ఐటీ/ఐటీఈఎస్	నూజివీడు
ఆటోమోటివ్	బొమ్మిడి
అగ్రికల్చర్	కొవ్వలి
ఎలక్ట్రానిక్స్	మండవల్లి

దివ్యాంగులకు భరోసా

- ఉచితంగా మూడు చక్రాల మోటార్ వాహనాలు
- ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

ఏలూరు అర్బన్, భీమవరం టూటౌన్, పాలకోడేరు, న్యూస్‌టుడే: పదో తరగతి ఉత్తీర్ణులై స్వయం ఉపాధి లేదా ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం భరోసాగా నిలుస్తోంది. రెండు కాళ్లు సహకరించక వారు పడుతున్న బాధను తొలగించి నూతనోత్సాహం నింపేందుకు అర్హులైన దివ్యాంగులకు మూడు చక్రాల మోటారు సైకిళ్లను ఉచితంగా అందజేయనుంది. డిగ్రీ, పీజీ చదువుతున్న దివ్యాంగులు కూడా వీటిని పొందొచ్చు. ఈ నెల 25లోగా www.apdascac.ap.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

అర్హతలు.. ● ఒకటి లేదా రెండు కాళ్లు ప్రభావితమై 70 శాతం వైకల్యం ఉన్నవారు. ● రెండు చేతులు సక్రమంగా ఉండాలి. ● 18 ఏళ్ల నిండి 45 ఏళ్ల లోపు వయసు ఉండాలి. ● తెల్ల రేషన్‌కార్డు తప్పనిసరి. ● ఆధార్, రేషన్‌కార్డు, పదో తరగతి మార్కుల జాబితా, వైకల్యానికి సంబంధించిన సదరం ధ్రువపత్రం, కుల, ఆదాయ ధ్రువపత్రం లేదా పింఛను పుస్తకం, డ్రైవింగ్ లైసెన్సు జిరాక్స్, స్వయం ఉపాధి లేదా ప్రైవేటు ఉద్యోగానికి సంబంధించిన అనుభవ ధ్రువపత్రం, అంగవైకల్యం చూపే విధంగా ఫొటో జత చేయాలి.

సద్వినియోగం చేసుకోవాలి.. అర్హులైన విభిన్న ప్రతిభావంతులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. నియోజకవర్గాల వారీగా ఎంపిక ప్రక్రియ జరుగుతుంది. -**బి.రామ్‌కుమార్, ఏడీ, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ**

75 శాతం పైబడి అంగ వైకల్యం కలిగిన దివ్యాంగులు **33,850**

డిగ్రీ, పీజీ చదువుతున్న దివ్యాంగులు **2500** (సుమారు)

పునఃప్రారంభం..

ఐన పరీక్షలు

'ఈనాడు' కథనానికి స్పందన



జీజీహెచ్‌లో ఏ స్కాన్ యంత్రంతో పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఈనాడు-ఏలూరు: ఏలూరు ప్రభుత్వ బోధనాసుపత్రిలో రెండు మాసాలుగా నిలిచిపోయిన కంటి పరీక్షలు తిరిగి ప్రారంభమయ్యాయి. అక్టోబరు 15న 'ఈనాడు'లో 'రోగుల కష్టం కనిపించదా' శీర్షికన ప్రచురితమైన కథనానికి ఆసుపత్రి ఉన్నతాధికారులు, కలెక్టర్ స్పందించారు. రూ.3.20 లక్షలతో ఏ స్కాన్ యంత్రం కొనుగోలు చేయడంతో శుక్రవారం నుంచి శుక్లాల పరీక్షలు, శస్త్ర చికిత్సలు ప్రారంభమయ్యాయి.

శుక్లాల సమస్యతో బాధపడుతూ వచ్చే వారికి దాన్ని నిర్ధారణ చేయాలంటే 'ఏ స్కాన్' యంత్రం అవసరం. అది రెండు మాసాల నుంచి పనిచేయడం లేదు. కొత్త యంత్రం వస్తుందని, అప్పటి వరకు వేచి ఉండాలని ఎప్పటికప్పుడు రోగులకు నచ్చజెప్పి పంపటమే తప్ప కొనేవారు కాదు. ఆసుపత్రి స్థాయిలో నిర్ణయం తీసుకుని హెచ్‌డీఎస్ లేదా, ఎన్టీఆర్ వైద్యసేవ నిధులతో కొనుగోలు చేసుకునే అవకాశం ఉన్నా పట్టించుకోలేదు. ఈ సమస్యపై 'ఈనాడు'లో కథనం ప్రచురితం కాగానే ఆగమేఘాలపై డీఎంఈ అనుమతి తీసుకుని కొత్త యంత్రం కొనుగోలు చేశారు. అన్ని పరీక్షలు, శస్త్రచికిత్సల నిర్వహణకు వైద్యులు, పరికరాలు అందుబాటులో ఉన్నాయని కంటి విభాగాధిపతి ఆచార్య కిరణ్మయి తెలిపారు.

శింగాపురంలో ట్యాంకరు వద్ద నీళ్లు పట్టుకుంటున్న మహిళలు, శుద్ధి చేయకుండా ఇలా..

తేవాలి జలం.. తాగాలి జనం

ఏలూరు గ్రామీణ మండలం మాదేపల్లి పంచాయతీ పరిధిలోని గొరకలపేటలో తాగునీటి బోరు మరమ్మతులకు గురైంది. దీంతో వారం రోజులుగా ట్యాంకరు నీటితో దాహం తీర్చుకుంటున్నారు. ఇక కైకలూరు మండలం శింగాపురంలో రహదారి విస్తరణలో భాగంగా పైపులైన్లు పాడయ్యాయి. ఇక్కడి ప్రజలకు భుజబలపట్నం నుంచి మంచినీటి చెరువులోని శుద్ధిచేయని నీటిని ట్యాంకర్లతో సరఫరా చేస్తున్నారు. అవి తాగేందుకు కాకుండా ఇతర అవసరాలకు వాడుతున్నారు. తాగేందుకు కొనుక్కోవాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. - **ఈనాడు, ఏలూరు**



గొరకలపేటలో ఏ ఇంటి ముందు చూసినా ఖాళీ పాత్రలే

(c) eenadu

గవర కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు గవర కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, **గవర కుల** అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (08 నవంబరు 2025, శనివారం), రేపు (09 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **80086 21414 & 91549 18858** ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మన రోడ్లపైనా తిరుగుతున్నాయ్.. మృత్యు శకటాలు

భారీ వాహనాలతో ప్రమాద ఘంటికలు

ముదినేపల్లి, మండవల్లి, చాట్రాయి, న్యూస్‌టుడే

వాహన చోదకుల నిర్లక్ష్యం కారణంగా తరచూ రహదారులు రక్తసిక్తమవుతున్నాయి. నిబంధనలు ఉల్లంఘిస్తూ పగలూ రాత్రీ తేడా లేకుండా దూసుకుపోతున్నా నియంత్రించేవారే లేరు. ప్రమాదం జరిగిన రెండుమూడు రోజులు అధికారులు హడావుడి చేస్తున్నారు కానీ నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కొవ్వాడలంకలో టిప్పరు, బస్సు ప్రమాదం

బస్సులు అదేబాట.. ప్రైవేటు బస్సులే కాదు.. ఆర్టీసీలో అద్దె బస్సులను నడిపేది ప్రైవేటు డ్రైవర్లే. వారి మితిమీరిన వేగంవల్ల కూడా ప్రమాదాలు సంభవిస్తున్నాయి. సామర్థ్యం లేని, కాలం చెల్లిన బస్సులు సైతం ప్రమాదాలకు కారణమవుతున్నాయి.

అధికలోడుతో ముప్పు.. అధికలోడు, వేగంతో బ్రేకులు సక్రమంగా పనిచేయక పోవడం, మలుపుల వద్ద బోల్తా పడటం వంటి ఘటనలు సంభవిస్తున్నాయి. పరిమితికి మించిన బరువుతో భారీ వాహనాలు రోడ్లను నాశనం చేస్తున్నాయని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అసెంబ్లీలో ప్రస్తావించడం గమనార్హం.

మచ్చుకు కొన్ని

- గతేడాది ముదినేపల్లి శివారులో టిప్పరు లారీ ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడగా డ్రైవరు క్యాబిన్‌లో ఇరుక్కుపోవడంతో పగులగొట్టి బయకు తీశారు.
- ముదినేపల్లి మండలం వడాలిలో, మండవల్లి మండలం దెయ్యంపాడులో టిప్పరు లారీలు అతివేగంతో అదుపు తప్పి ఉన్న దుకాణాల్లోకి, పశువుల కొట్టంలోకి దూసుకువెళ్లడంతో అవి పూర్తిగా ధ్వంసమయ్యాయి. అదృష్ట వశాత్తు ప్రాణనష్టం జరగలేదు.
- గత సంవత్సరం కొవ్వాడ లంక వద్ద ఆరీసీ బస్సును ఎదురుగా ఢీకొనడంతో డ్రైవర్‌తో పాటు ప్రయాణికులకు గాయాలయ్యాయి.
- ఎంవీఐ సురేశ్‌ను వివరణ కోరగా తరచూ తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా పయనిస్తున్న టిప్పర్లపై అపరాధ రుసుమును విధిస్తున్నామన్నారు. ప్రమాదాలు జరగకుండా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

నిబంధనలు ఇలా..

వాహనరకం	బరువు పరిమితి (టన్నుల్లో)	వాస్తవ తరలింపు
10 టైర్ల లారీ	20	30–35
12 ,, ,,	28	40–45

మామిడి ఎగుమతులకు తోటల ఎంపిక

రైతులకు సూచనలిస్తున్న శాస్త్రవేత్తలు, అధికారులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: రానున్న మామిడి సీజన్‌లో మామిడి ఎగుమతులకు సంబంధించి మంచి ప్రమాణాలతో సాగు చేసే తోటలను ఎంపిక చేయాలని జిల్లా ఉద్యానాధికారి కె.సజానాయక్ తెలిపారు. శుక్రవారం నూజివీడు మండలంలోని తుక్కులూరులో ప్రధాన శాస్త్రవేత్త కె.రాధారాణి, ఉద్యానాధికారి ఆర్.హేమ, రైతు సేవా కేంద్రం సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి రైతులను ఎగుమతిదారులతో అనుసంధానిస్తామని పేర్కొన్నారు. కాయ నాణ్యత, సేంద్రియ పద్ధతిలో సాగు చేసిన వారికి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. పురుగు మందుల వినియోగం పూర్తిగా తగ్గించాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. తెగుళ్ల వ్యాప్తి చెందితే వెంటనే ఉద్యానాధికారుల సలహాలను పొంది పంట దిగుబడిలో నాణ్యత వచ్చేలా చూడాలని సూచించారు. శాస్త్రవేత్త కె.రాధారాణి మాట్లాడుతూ తోటల్లో కలుపు లేకుండా చేయాలన్నారు. పూత రావడానికి పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు ఒక లీటరు నీటిలో, బోరాన్, జింక్ 2 గ్రాములు ఒక లీటరు నీటికి, వేప నూనె 1500 పీపీఎం 3 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. ఉద్యానాధికారి ఆర్.హేమ మాట్లాడుతూ రైతులు మామిడికాయలకు కవర్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

బడి బస్సుల్లో లోపాలు సవరించుకోండి: డీటీసీ

మాట్లాడుతున్న షేక్ కరీం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: విద్యా సంస్థల బస్సుల్లో భద్రతా లోపాలు తక్షణమే సవరించాలని, లేని పక్షంలో వాహనాలు స్వాధీనం చేసుకొని యజమానులపై కేసులు నమోదు చేస్తామని రవాణా శాఖ ఉప కమిషనర్ షేక్ కరీం హెచ్చరించారు. స్థానిక డీటీసీ కార్యాలయ ఆవరణలో విద్యాసంస్థల బస్సు డ్రైవర్లు, ప్రతినిధులతో శుక్రవారం సమావేశమై మాట్లాడారు. రాష్ట్ర కమిషనర్ ఆదేశానుసారం అన్ని బడి బస్సుల్లోని భద్రతా లోపాలను ఈ నెల 10లోపు సవరించుకోవాలని సూచించారు. ఆ తర్వాతే విద్యార్థులను తరలించాలని ఆదేశించారు. ఈ నెల 11 నుంచి వాహన తనిఖీ అధికారులు ప్రతి పాఠశాల, కళాశాల బస్సులను క్షుణ్నంగా తనిఖీలు చేస్తారని, లోపాలుంటే కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు.

శుభాలిచ్చు సోమేశ్వరుడు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పంచారామక్షేత్రాల్లో ఒకటైన గునుపూడి సోమేశ్వరజనార్దనస్వామి ఆలయాన్ని సోమారామం అని పిలుస్తారు. సోమేశ్వరస్వామి దర్శనానికి కార్తిక మాసంతో పాటు మహా శివరాత్రి, ప్రతి సోమవారం, దేవీ నవరాత్రులు వంటి పర్వదినాల్లో భక్తులు పోటెత్తుతారు. మహా శివరాత్రి రథోత్సవం, తెప్పోత్సవానికి అధిక సంఖ్యలో తరలిరావడం విశేషం. క్షేత్రపాలకుడు జనార్దనస్వామి కావడంతో ఈ ఆలయంలో వివాహం చేసుకుంటే వైవాహిక జీవితం ఎంతో శుభమయంగా సాగుతుందని భక్తులకు నమ్మకం. ఆలయప్రాంగణంలో ఆంజనేయస్వామి, కుమారస్వామి, నవగ్రహ మండపాలతోపాటు గాలి గోపురం ఇరువైపులా సూర్యనారాయణ స్వామి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఉపాలయాలు ఉన్నాయి. ఆలయం ఎదుట తూర్పువైపున చంద్ర పుష్కరిణి ఉంది. దీనిని సోమగుండం అని పిలుస్తారు.

సోమేశ్వర జనార్దనస్వామి ఆలయ ప్రాంగణం

నాగాభరణం, స్వర్ణ శిరస్సుతో స్వామివారు

ఇదీ చరిత్ర.. భీమవరంలో అతి ప్రాచీన దేవాలయాల్లో గునుపూడి సోమేశ్వర జనార్దనస్వామి ఆలయం ఒకటి. తూర్పు చాళుక్య రాజులలో ప్రసిద్ధుడైన చాళుక్యభీముడు ఏడో శతాబ్దంలో ఈ దేవాలయానికి గోపురం, ప్రాకారం నిర్మించినట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి.

కార్తికం.. దర్శనీయం

ప్రత్యేకతలు.. ఆలయంలో లింగ భాగాన్ని చంద్రుడే స్వయంగా ప్రతిష్ఠ చేయడంతో ఆ లింగం అమావాస్య నాడు గోధుమ, నలుపు వర్ణంలో, పౌర్ణమి రోజు శ్వేతవర్ణంలో కనిపిస్తుందని చెబుతారు. ఈశ్వరలింగం పైభాగాన అన్నపూర్ణమ్మ విగ్రహం ఉండటం మరో ప్రత్యేకత. ఈ విధమైన నిర్మాణం దేశంలో మరెక్కడా కనిపించదు. ఈశ్వరుడు గంగను శిరస్సుపై ధరించడానికి ప్రతీకగా ఈ ఆలయం నిర్మితమైందని ప్రజల నమ్మకం.

దర్శన సమయాలు.. ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 8.30 గంటల వరకు.

ఇలా చేరుకోవచ్చు.. భీమవరం నుంచి నరసాపురం వయా మత్స్యపురి మార్గంలో గునుపూడి చేరుకోవచ్చు. భీమవరం జంక్షన్ రైల్వే స్టేషన్ నుంచి 1.5 కిలోమీటర్లు, కొత్త బస్టాండ్ నుంచి 1.5 కిలో మీటర్ల దూరంలో ఈ ఆలయం ఉంది.

ఉప్పుటేరు తీరంలో ప్రతిభా కెరటాలు

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

కలిదిండి, న్యూస్‌టుడే: ఉప్పుటేరు తీరాన ఉన్న ఆ బాలికలు వాలీబాల్‌లో సత్తా చాటుతున్నారు. ఇటీవల జరిగిన స్కూల్ గేమ్స్‌లో భాస్కరరావుపేట జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి నలుగురు విద్యార్థినులు రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఓ వైపు చదువులో రాణిస్తూనే.. ఇంకో వైపు క్రీడల్లోనూ ప్రతిభ కనబర్చుతున్నారు. వారి ప్రస్థానం వారి మాటల్లోనే..

సాధన చేస్తున్న బాలికలు

వాలీబాల్ అంటే ఇష్టం

అమ్మాయిలకు వాలీబాల్ ఎందుకన్నారు. ఇష్టమైన ఆట ఆడితేనే ప్రతిభ చూపగలమని నమ్మాను. వాలీబాల్‌లో జాతీయ స్థాయికి చేరుకోవాలన్నదే నా లక్ష్యం. అండర్-14లో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు.

- తాడి బిందు మాధవి, తొమ్మిదో తరగతి

క్రీడలంటే ఆసక్తి..

క్రీడలంటే చిన్నప్పటి నుంచి ఆసక్తి ఎక్కువ. అన్ని ఆటల్లోనూ తల దూర్చకుండా వాలీబాల్‌పైనే దృష్టి పెట్టాను. పీడీ చెప్పిన మెలకువలతో అండర్ - 17లో రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం ఎంతో ప్రోత్సాహకంగా ఉంది.

- తాడి రమ్యశ్రీ, పదో తరగతి

నమ్మకం కుదిరింది

బడి మైదానంలో ఆడాలంటే బెరుకు ఉండదు. పోటీలకు వెళ్లడానికి భయం వేసింది. వాలీబాల్ అండర్ - 17లో రాష్ట్ర స్థాయికి చేరుకోవడంతో నాపై నమ్మకం కుదిరింది.

- చవాకుల సుధా ధనలక్ష్మి

ప్రభుత్వ ఉద్యోగం కోసం..

క్రీడా కోటాలో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్న పట్టుదలగా ఆడుతున్నా. తొలి ప్రయత్నంలోనే వాలీబాల్ అండర్-14లో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాను. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై ఆడి.. సర్కారు కొలువు సాధిస్తా.

- చాలంటి సుకన్య, ఎనిమిదో తరగతి

నీట్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలోని అంబేడ్కర్ గురుకుల విద్యాలయాల్లో ఇంటర్ పూర్తి చేసి నీట్‌కు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఉచిత శిక్షణనివ్వనున్నట్లు గురుకులాల జిల్లా సమన్వయాధికారిణి ఉమాకుమారి తెలిపారు. మరిన్ని వివరాలకు అభ్యర్థులు 75692 26400 నంబరును సంప్రదించాలని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రైవేట్ ఆసుపత్రిలో వృద్ధురాలు మృతి

వైద్యుల నిర్లక్ష్యమంటూ బంధువుల ఆందోళన.. ఉద్రిక్తత

విజయవాడ, న్యూస్‌టుడే: విజయవాడ సూర్యారావుపేటలోని ఒక గుండె ఆసుపత్రిలో వైద్యం కోసం చేరిన వృద్ధురాలు మృతి చెందిన ఘటన ఉద్రిక్తతకు దారి తీసింది. వైద్యుల నిర్లక్ష్యం వల్లే ఆమె చనిపోయారంటూ బంధువులు ఆసుపత్రిలో ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో ఆసుపత్రి సిబ్బంది, మృతురాలి బంధువులు ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడ్డారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. కలిదిండి మండలం గురవాయిపాలేనికి చెందిన గోదావరి వైదేహి(65)కి ఆరోగ్యం సరిగా లేకపోవడంతో సూర్యారావుపేటలోని గుండె ఆసుపత్రిలో చేర్చారు. డయాలసిస్ చేయాలని చెప్పి వైద్యులు రూ.2 లక్షలు కట్టించుకున్నారని బంధువులు చెబుతున్నారు. శనివారం సాయంత్రం 6 గంటల సమయంలో వైదేహి ఆకస్మికంగా మృతి చెందడంతో బంధువులు ఆందోళనకు దిగారు. మృతురాలు మంగళగిరి ఏపీఎస్పీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న సుభాష్‌చంద్రబోస్‌కు బంధువు కావటంతో ఆయన కూడా అక్కడకు వచ్చారు. వైద్యుల నిర్లక్ష్యంపై ప్రశ్నించడంతో ఆయనపై వైద్య సిబ్బంది దాడి చేయడంతో తలకు గాయమైంది. సూర్యారావుపేట సీఐ అహ్మద్ అలీ ఆసుపత్రికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. తరువాత ఇరువర్గాలు రాజీకి రావటంతో గొడవ సమసిపోయింది. మృతదేహాన్ని తీసుకుని బంధువులు వెళ్లిపోయారు.

చైతన్యం నింపిన వందేమాతరం: జేసీ

మాట్లాడుతున్న అభిషేక్ గౌడ

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: వందేమాతర గీతం ప్రజల్లో దేశభక్తిని మేల్కొలిపి చైతన్యం తెచ్చిందని జేసీ అభిషేక్ గౌడ అన్నారు. వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో.. కలెక్టరేట్‌లో శుక్రవారం అధికారులు, సిబ్బంది గీతాలాపన చేశారు. జేసీ మాట్లాడుతూ.. వందేమాతరం స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తికి మూలమన్నారు. డీఎస్‌వో విలియమ్స్, ప్రత్యేక ఉప కలెక్టర్ దేవకీదేవి, కలెక్టరేట్ పరిపాలనాధికారి నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యకాసం జిల్లా కార్యవర్గం ఎన్నిక

ముత్యాలమ్మ

రామకృష్ణ

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: వ్యవసాయ కార్మికుల సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక అన్నే భవనంలోని జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంఘ జిల్లా కార్యదర్శి రామకృష్ణ వివరాలు వెల్లడించారు. జిల్లా అధ్యక్షురాలిగా తామా ముత్యాలమ్మ, కార్యదర్శిగా పి.రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా ఎ.రవి, ఎం.జీవరత్నం, వై.నాగేంద్రరావు, సహాయ కార్యదర్శులుగా ఎస్.మహంకాళిరావు, జి.సత్యనారాయణ, యు.వెంకటేష్, కె.నాగదుర్గ, టి.సత్యనారాయణ ఎన్నికైనట్లు చెప్పారు. సీనియర్ నాయకుడు ఎస్.కోటేశ్వరరావును జిల్లా కమిటీ శాశ్వత ఆహ్వానితుడిగా నియమించినట్లు పేర్కొన్నారు.

నేడు పీపీఏ సీఈవో ప్రాజెక్టు సందర్శన

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు అథారిటీ ముఖ్యకార్యనిర్వహణాధికారి అతుల్‌జైన్ పనుల పరిశీలన కోసం శనివారం వస్తున్నట్లు జలవనరులశాఖాధికారులు తెలిపారు. ఉదయం ప్రాజెక్టుకు చేరుకుని డయాఫ్రంవాల్ ప్రాంతంలో పనులతో పాటు గ్యాప్-1లో జరుగుతున్న ఈసీఆర్ఎఫ్ డ్యాం పనులు పరిశీలిస్తారన్నారు. దీంతో పాటు గ్యాప్-2లో డయాఫ్రంవాల్ కటింగ్‌తో పాటు త్వరలో 430వ మీటర్ నుంచి ప్రారంభించనున్న ఈసీఆర్ఎఫ్ డ్యాం కోసం చేపట్టిన పనులను సీఈవో పరిశీలిస్తారన్నారు. సంబంధిత విభాగాల సిబ్బంది, ఏజెన్సీల ప్రతినిధులతో సమీక్షించి వెళ్తారని వెల్లడించారు. ఆయన వెంట పీపీఏ సభ్యకార్యదర్శి రఘురామ్, సీఈ రమేష్‌కుమార్ వస్తున్నారన్నారు.

ఆటో డ్రైవర్ దారుణ హత్య

పాత గొడవలే కారణం

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలో ఆటో డ్రైవర్ దారుణ హత్యకు గురయ్యారు. పాత గొడవల నేపథ్యంలో.. అతడి మిత్రుడే కిరాతకంగా కత్తితో పొడిచి హతమార్చాడు. పోలీసుల కథనం మేరకు.. ఏలూరు మండలం గణేశ్ కాలనీకి చెందిన నమ్మి హరికృష్ణ(32) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అదే ప్రాంతంలో టీ దుకాణం నడుపుతున్న దీపక్‌తో స్నేహంగా ఉండేవారు. కొన్నాళ్ల కిందట వీరి మధ్య మనస్పర్థలొచ్చాయి. ఈ క్రమంలో గురువారం నగదు విషయమై గొడవ పడ్డారు. శుక్రవారం రాత్రి హరికృష్ణ ఇంటికెళ్లిన దీపక్ మళ్లీ గొడవ పడ్డాడు. ఈ క్రమంలో తన వెంట తెచ్చుకున్న కత్తితో పొడిచి పరారయ్యాడు. బాధితుడిని కుటుంబ సభ్యులు సర్వజన ఆసుపత్రికి తరలించారు. అతడిని వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సీఐ సత్యనారాయణ, ఎస్సై నాగబాబు తమ సిబ్బందితో ఆసుపత్రికెళ్లి వివరాలు తెలుసుకున్నారు. పాత గొడవలే హత్యకు కారణమని.. ఈ ఘటనపై లోతుగా విచారిస్తున్నామని సీఐ తెలిపారు.

పుడమి ఒడిలో.. ప్రకృతి ఒరవడి!

చైతన్యం తెచ్చేందుకు మహిళా ఐసీఆర్పీల పొలం బాట

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే

ప్రజల అభిరుచులు మారుతున్నాయి. ముఖ్యంగా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో కనిపిస్తోంది. ఈ క్రమంలో సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్‌లో ఆదరణ పెరుగుతోంది. అన్నదాతలు కూడా రసాయన అవశేషాలు ఉండని సేంద్రియ సాగు దిశగా అడుగులు వేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగం లేని ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాయి. ఎన్ఎంఎన్ఎఫ్, రైతు సాధికార సంస్థ ద్వారా జిల్లాలో నూతనంగా 142 మంది ఐసీఆర్పీలను ఎంపిక చేసి వారికి ప్రకృతి వ్యవసాయంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. ఈ నెల 3 నుంచి ఐదు రోజుల పాటు క్షేత్రస్థాయిలో శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందిన ఐసీఆర్పీలు ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించి ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తుల సాధనకు, ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు కృషి చేస్తామని చెబుతున్నారు.

కషాయాల తయారీలో సిబ్బంది

రైతుల్లో మార్పు తెచ్చేలా.. ప్రకృతి వ్యవసాయం వల్ల తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చు. నేను కూడా ఇదే తరహాలో వ్యవసాయం చేస్తూ ఐసీఆర్పీగా ఎంపికయ్యా. ఎటువంటి రసాయన ఎరువులు వాడకుండా ప్రకృతి వ్యవసాయం చేసేలా రైతుల్లో మార్పు తీసుకొస్తాను. - వంగపండు శిరీక్ష, సత్యవోలు, పెదపాడు మండలం

భూమిని సంరక్షించేందుకు కృషి.. రసాయన ఎరువుల వాడకం వల్ల సూక్ష్మ జీవులు చనిపోయి భూమి సారాన్ని కోల్పోతుంది. ఇలాంటి భూమిపై పంటలు వేస్తే దిగుబడి పూర్తిగా తగ్గిపోతుంది. రసాయన ఎరువులతో పండించిన ఆహార ఉత్పత్తులను తినడం వల్ల మన ఆరోగ్యం పాడైపోతుంది. భూమిని సంరక్షించేందుకు నా వంతు కృషి చేస్తా. - ములగాల వెంకటలక్ష్మి, రామానుజాపురం, కొయ్యలగూడెం మండలం

నేను సైతం.. ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు పండించడంతో పాటు మంచి దిగుబడులు సాధించేలా రైతుల్లో చైతన్యం తీసుకొస్తా. వారితో పాటు నేను కూడా ప్రకృతి వ్యవసాయం చేస్తూ పలువురికి ఆదర్శంగా ఉంటా. - అందుగుల శ్రీపద్మ, వెంకటకృష్ణాపురం, ద్వారకాతిరుమల మండలం

కషాయాల వినియోగంతో.. పంటలను ఆశించే చీడపీడల నివారణకు పురుగుమందులు వాడకుండా కషాయాలు వాడితే సరిపోతుంది. పూర్వకాలంలో ఉన్న వ్యవసాయ విధానాలను తిరిగి తీసుకురావడానికి కృషి చేస్తా. - కొప్పుల వెంకటలక్ష్మి, వెంకటకృష్ణాపురం, ద్వారకాతిరుమల మండలం

దోచేస్తూ.. జల్సా చేస్తూ!

- చోరీ కేసులో మైనర్ల అరెస్టు
- సొమ్ము, ద్విచక్ర వాహనాలు స్వాధీనం

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: వారంతా మైనర్లు.. వ్యసనాలకు అలవాటు పడి జులాయిలుగా మారారు. పద్దెనిమిదేళ్లు నిండకుండానే నేరాలకు అలవాటు పడ్డారు. గత నెల 28న లింగపాలెం మండలం కల్లచెరువులోని ఓ మద్యం దుకాణంలో పని చేస్తున్న గుమస్తా విక్రయాల ద్వారా వచ్చిన సొమ్ము రూ.40 వేలు తీసుకొని ద్విచక్ర వాహనంపై ఏలూరు వస్తున్నారు. మార్గం మధ్యలోని దెందులూరు మండలం గంగన్నగూడెం వద్ద ఆయనపై కొందరు కర్రలతో దాడి చేసి సొమ్ము దోచుకున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు దెందులూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఏలూరు నగర శివారు జంగారెడ్డిగూడెం రోడ్డులోని వంతెన కింద పెదవేగి సీఐ రాజశేఖర్ అయిదుగురు నిందితులను అరెస్టు చేశారు. ఏలూరు మండలం వెంకటాపురానికి చెందిన బంగారు సుబ్రహ్మణ్యం మినహా మిగతా నలుగురూ మైనర్లే. వీరంతా ఏలూరు నగరానికి చెందినవారే. గతంలోనూ ఓ మద్యం దుకాణంలో చోరీకి పాల్పడ్డారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, డీఎస్పీ శ్రావణ్ కుమార్‌తో కలిసి ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ శుక్రవారం వివరాలు వెల్లడించారు. ఈ కేసులో రూ.10 వేల సొత్తు రికవరీ చేశామని.. వీరు చోరీ చేసిన రూ.7.10 లక్షల విలువైన 9 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గతంలోనూ దెందులూరు, పెదవేగి, ద్వారకాతిరుమల, ఏలూరులో 12 ద్విచక్ర వాహనాలను దొంగిలించిన కేసులున్నాయని ఎస్పీ పేర్కొన్నారు.

రహదారులకు తక్షణ మరమ్మతులు: ఘంటా

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా జిల్లాలోని గ్రామీణ రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయని, వాటికి తక్షణం మరమ్మతులు చేయాలని జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ఆదేశించారు. స్థానిక జిల్లా పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం అధికారులతో సమీక్షించి మాట్లాడారు. ప్రతి మండల స్థాయిలో రోడ్ల నష్టం వివరాలు సేకరించాలన్నారు. అత్యవసర మార్గాలకు తొలి ప్రాధాన్యమివ్వాలన్నారు. ఆసుపత్రులు, పాఠశాలలు, మార్కెట్ ప్రాంతాలకెళ్లే ప్రధాన రహదారులను తొలుత పునరుద్ధరించాలన్నారు. తాత్కాలికంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో గుంతలు పూడ్చాలని, డ్రెయిన్లు శుభ్రం చేయాలని, రహదారులపై నీరు నిలిచిపోకుండా చూడాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు పెద్దపీట వేస్తూ. . నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని ఆమె దిశానిర్దేశం చేశారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -106 రిటైల్ ధర 133 చికెన్ విత్ స్కిన్ - 193, చికెన్ స్కిన్‌లెస్ - 219. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, 134, 145 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

వారూ వీరు ఏకమయ్యారు.. పోలీసులు సహకరించారు..

జోరుగా జూదం, కోడి పందేలు

నూజివీడు రూరల్, చాట్రాయి, న్యూస్‌టుడే: నూజివీడు మండలంలోని సుంకొల్లు కోతాట, కోడి పందేలకు అడ్డాగా మారింది. ఈ ప్రాంతంలో అటవీ భూములు అధికంగా ఉండటంతో గ్రామ స్థాయి అధికార పార్టీ నాయకుడు వైకాపాకు చెందిన కొందరితో కుమ్మక్కై జూదాలకు తెర లేపారు. దీనికి మంత్రితో దిగిన ఫొటోలను, ఆయన పేరును వినియోగించుకుంటూ పోలీసులను మచ్చిక చేసుకున్నారు. ఇటీవల మంత్రికి ఈ విషయం తెలియడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు. దీంతో స్థానిక పోలీసులు సదరు నాయకుడిని పక్క మండల పరిధిలో ఆడుకోమని సూచించినట్లు సమాచారం. దీంతో ఆయన సుంకొల్లు సరిహద్దులో ఉన్న మైలవరం నియోజకవర్గాన్ని ఎంపిక చేసుకుని జూదాన్ని కొనసాగిస్తున్నారు.

గుట్టు రట్టు.. పోలీసులు కార్తిక పౌర్ణమి వేడుకల్లో ఉన్నారని భావించిన నిర్వాహకులు గుట్టుగా జూదం నిర్వహిస్తుండగా గురువారం మైలవరం పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. ద్విచక్ర వాహనాలను, భారీ ఎత్తున నగదు స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఆ నాయకుడు మంత్రి పేరు చెప్పి తప్పించుకునేందుకు యత్నించినా.. అక్కడి పోలీసులు వెంటనే కేసు కట్టేశారు. ఆ వ్యక్తి కోడి పందేలు నిర్వహిస్తుండగా వీడియోలు తీసిన కొందరు నూజివీడు పోలీసులకు వాటిని చేరవేశారు. అక్కడకు వెళ్లిన ఇక్కడి పోలీసులు ఖాళీ స్థలాన్ని ఫొటో తీసి ఉన్నతాధికారులను బురిడీ కొట్టించారు. నూజివీడు నియోజకవర్గంలోని ఆగిరిపల్లి, ముసునూరు, చాట్రాయి, నూజివీడు రూరల్, పట్టణ పరిధిలో జూదం, కోడి పందేలు యథేచ్ఛగా నిర్వహిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

హోమ్‌లోన్ సెంటర్-64187, మొదటి అంతస్తు, రవి కాంప్లెక్స్ బిల్డింగ్, డి.నెం.17-5-5, ఎ.ఎస్.ఆర్. స్టేడియం రోడ్డు, ఏలూరు, ఏలూరు జిల్లా-534005.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 రూల్ 8(1) & 8(2) క్రింద)

ఇందుమూలముగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్‌లోన్ సెంటర్, ఏలూరు, ఏలూరు జిల్లా యొక్క అధీకృత [illegible]

ప్రదేశం : ఏలూరు
తేది : 04.11.2025

సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

REAL ESTATE

PLOT FOR SALE

2700 yds p/yd: 50,000 eluru main road before kamineni hospital & Guntur main rd highway 1200 sqyd p/yd: 40000/-. 9849055557

ఏలూరు హైవేకు ఆనుకొని, రామచంద్ర కాలేజ్ ఎదురు వెంచర్‌లో మా స్వంత & కార్నర్ ప్లాట్స్ 180 చ॥గజాలు అమ్మబడును. ✆ 98858 97799.

భీమవరం పెదఅమిరంలో అభ్యాస్ స్కూల్ ఎదురుగా రోడ్డుకి ఆనుకుని రెండవ బిట్టు 66 సెం॥ కమర్షియల్ బిట్టు అమ్మకమునకు కలదు. సం॥ప్ర: 90305 26489.

JOBS

శ్రీనివాస గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంట బేబి కేర్‌కు వర్కర్లు కావలెను. బో+వ+జీతం ✆ 92814 52843, 92814 52827

రామకృష్ణ గ్రూప్ Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/పేషెంట్ల సేవకు, ఇంటిపని, వంటపని, బేబికేర్ కొరకు స్త్రీ/పు కావలెను. బో+వ+ జీతం: 16- 18K ✆ 9705297788, 9515108830.

"యువతి" లేడీస్ వస్త్ర సంస్థ నందు పనిచేయుటకు స్టాఫ్ మరియు కంప్యూటర్ ఆపరేటర్లు కావలెను. సంప్ర॥ ✆ 92466 77388, 79977 94005.

WANTED DISTRIBUTORS

Milk Bread, Cream Buns, Sweet Buns, Biscuits, Plain Puffs, Cup Cakes, Instant Foods etc. Attractive Margins upto 30%.

QUALIFICATION Already having Line Distribution.

AREAS West Godavari, Krishna & Guntur Districts.

MODEL DAIRY VIJAYAWADA. 95534 65896 95421 51122

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

* For the Information of Trade & Industry
* గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.00 పై॥ తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS

ఏలూరు

•ఏలూరు •దెండులూరు •ఉంగుటూరు

విద్యార్థులకు సూచనలిస్తున్న ఆశా

ప్రణాళికాబద్ధంగా చదివితే సత్ఫలితాలు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: పది తరగతి విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి, వార్షిక పరీక్షల్లో సత్ఫలితాలు సాధించాలని ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనరు ఆశా సూచించారు. నగరంలోని పలు ఉన్నత పాఠశాలలను శుక్రవారం ఆమె సందర్శించారు. పదో తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతుల నిర్వహణ తీరును పరిశీలించారు. ఎన్‌ఎంఎంఎస్ ప్రవేశ పరీక్ష రాయనున్న విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను కూడా తనిఖీ చేశారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి

మాట్లాడుతున్న రత్నప్రసాద్

పెదవేగి(దెండులూరు), న్యూస్‌టుడే: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ కోరారు. పెదవేగి మండలం విజయరాయి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బాల్య వివాహాలతో కలిగే అనర్థాలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. బాలబాలికలకు చిన్నతనంలోనే పెళ్లిళ్ల వల్ల పరిపక్వత లేని కారణంగా కుటుంబ, ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదముందన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణ:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ? కొత్తపేట, తంగెళ్లమూడి ప్రాంతాల్లో పందుల సంచారం ఎక్కువగా ఉంటోంది. ఒక్కోసారి ఇళ్లలోకి వచ్చేస్తున్నాయి. **- సుబ్బారావు, స్థానికుడు**

✔ పందుల పెంపకందారులకు ఇప్పటికే ఒక దఫా నోటీసులిచ్చాం. మళ్లీ ఇస్తాం. స్పందించకపోతే వాటిని పట్టించి నగరానికి దూరంగా తరలిస్తాం. **- శివారెడ్డి, ఉప కమిషనర్**

దెందులూరు, న్యూస్‌టుడే: ? దెందులూరులోని జాతీయ రహదారి పక్కన సర్వీసు రోడ్డు నుంచి సచివాలయం వరకు వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రివేళ రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నాం. **- కిరణ్‌కుమార్, వాహనదారుడు**

✔ వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. అవసరమైతే కొత్తవి ఏర్పాటు చేస్తాం. **- స్టానిష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి**

పూర్తి చేస్తారా.. అసంపూర్తిగా వదిలేస్తారా!

● సాగని సచివాలయాల భవన నిర్మాణాలు ● ఇబ్బందులు పడుతున్న ప్రజలు, సిబ్బంది

పెదపాడు మండలం కలపర్రులో గ్రామ సచివాలయ భవనం అయిదేళ్లుగా అసంపూర్తిగా నిలిచిన దృశ్యమిది. మూడేళ్ల కిందట శ్లాబు వేసి వదిలేశారు. ఫలితంగా పంచాయతీ కార్యాలయంలో.. అరకొర వసతుల నడుమ గ్రామ సచివాలయ సిబ్బంది విధులు నిర్వర్తించాల్సి వస్తోంది.

పెదపాడు, న్యూస్‌టుడే: సచివాలయ వ్యవస్థ ద్వారా పాలనను పల్లెలకు తీసుకొచ్చాం. ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్నాం అని గత ప్రభుత్వ పెద్దలు గొప్పలు చెప్పారు. వారి మాటలకు క్షేత్రస్థాయి పరిస్థితికి పొంతన మాత్రం కుదరడం లేదు. అయిదేళ్ల పాలనలో వైకాపా సర్కారు భవనాలు మాత్రం పూర్తి చేయలేకపోయింది. జనాభా ప్రాతిపదికన గ్రామ సచివాలయాల భవనాలను 2020లో మంజూరు చేసింది. కొన్నిచోట్ల భవన నిర్మాణాలు పూర్తి కాగా, మరికొన్నిచోట్ల వివిధ దశల్లో నిలిచిపోయాయి. గుత్తేదారులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో.. అర్ధాంతరంగా నిలిపివేశారు.

76కు 36 మాత్రమే..

దెందులూరు నియోజకవర్గంలో పెదపాడు, పెదవేగి, దెందులూరు, ఏలూరు గ్రామీణ మండలాలున్నాయి. వీటి పరిధిలో 86 పంచాయతీలున్నాయి. 76 గ్రామ సచివాలయాలకు గత సర్కారు శ్రీకారం చుట్టింది. అందులో 36 భవనాలు మాత్రమే పూర్తయ్యాయి. మిగతా 40 నిర్మాణాలు వివిధ దశల్లో నిలిచిపోయి వెక్కిరిస్తున్నాయి. ఫలితంగా ఆయా సచివాలయ సిబ్బంది అద్దె, శిథిల భవనాలు, పంచాయతీ కార్యాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్నారు. అక్కడ తగిన వసతులు లేకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 'పెదపాడు మండలంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన గ్రామ సచివాలయాల జాబితాను ప్రభుత్వానికి పంపాం. నిధులు మంజూరు కాగానే భవన నిర్మాణాల పూర్తికి చర్యలు తీసుకుంటాం' అని పంచాయతీరాజ్ ఏఈ మురళీకృష్ణ తెలిపారు.

ఏలూరులో రెండు గ్రామ సచివాలయాల నిర్మాణానికి గత ప్రభుత్వం నిర్ణయించారు. అయిదేళ్ల కిందట భూమి పూజ చేయగా.. ఒక దానికి పిల్లర్లు పోసి, రెండడుగుల మేర గోడలు నిర్మించారు. మరో భవన నిర్మాణానికి శ్లాబు పోసి వదిలేశారు. గుత్తేదారుల నిర్లక్ష్యం, అధికారుల ఉదాసీనత కారణంగా రెండు భవన నిర్మాణాలు నిలిచిపోయాయి.

ఉంగుటూరు: ఆరోగ్య సిబ్బంది మానవహారం

క్యాన్సర్‌పై అవగాహన అవసరం

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: క్యాన్సర్ మహమ్మారిపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని డీఎంహెచ్‌వో అమృతం అన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా.. నగరంలో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యాన శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. స్క్రీనింగ్ పరీక్షల ద్వారా క్యాన్సర్‌ను సులభంగా గుర్తించవచ్చన్నారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి శోభ, వైద్య కళాశాల ప్రధానాచార్యురాలు సావిత్రి, ఉప ప్రధానాచార్యుడు భాస్కర్, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు

ఉంగుటూరు: చేబ్రోలులో పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రావణ్‌రెడ్డి నేతృత్వంలో అవగాహన ప్రదర్శన, మానవహారం నిర్వహించారు. 'క్యాన్సర్‌పై విజయం- స్క్రీనింగ్‌తోనే సాధ్యం' అంటూ నినాదాలు చేశారు. వైద్యాధికారి-2 భూషణ్‌రావు, సర్పంచి రాంధే లక్ష్మీసునీత, ఆరోగ్య పర్యవేక్షకుడు వీవీ నాగలక్ష్మి, ఏఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

భీమడోలు: గుండుగొలను, పూళ్ల గ్రామాల్లో పీహెచ్‌సీ వైద్యాధికారిణి శరణ్య క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో వైద్య సిబ్బంది ప్రదర్శనలు చేపట్టారు.

పిచ్చిమొక్కల తొలగింపు

ఈనాడు కథనానికి స్పందన

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: అడవికొలను కాలనీకెళ్లే రోడ్డు పక్కన ప్రమాదకరంగా మారిన విద్యుత్తు నియంత్రిక, మీటరును ఆ శాఖాధికారులు సరి చేయించారు. 'చేతికందే ఎత్తు.. ప్రమాదం నిలువెత్తు' శీర్షికన శుక్రవారం 'ఈనాడు'తో ప్రచురితమైన చిత్ర కథనానికి విద్యుత్తు ఏఈ ప్రసాద్‌రాజు స్పందించి, సమస్య పరిష్కరించారు.

శనివారపుపేట.. సమస్యల మేట!

నిలిచిన మురుగు

తంగెళ్లమూడి (ఏలూరు గ్రామీణ), న్యూస్‌టుడే: శనివారపుపేటలో రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ముస్లిం శ్మశానవాటిక నుంచి తివాచీ సెంటరు వరకు ప్రధాన రహదారి పక్కన డ్రెయిన్ నిర్మించేందుకు తవ్వి వదిలేశారు. దీంతో దుకాణదారులు, నివాసితులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొద్దిపాటి వర్షానికే డ్రెయిన్ పొంగి పొర్లడంతో రహదారంతా జలమయమవుతోంది. దుర్వాసనతో అసౌకర్యానికి గురవుతున్నామని, దోమలతో విష జ్వరాల బారిన పడుతున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కోటికి పైగా.. శనివారపుపేట నుంచి ఏలూరు నగర పాలక సంస్థకు ఏటా రూ.కోటికి పైగా ఆదాయం వస్తున్నా సదుపాయాలు కల్పించడంలో దృష్టి సారించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్నారు. దీనిపై ఏలూరు నగరపాలక సంస్థ డీఈఈ రజాక్ మాట్లాడుతూ నిధులు రాగానే డ్రెయిన్, నిర్మాణాలు చేపడతామన్నారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట

అర్జీలు స్వీకరిస్తున్న వీరాంజనేయులు

భీమడోలు, న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెదేపా జిల్లా అధ్యక్షుడు, ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం స్థానిక తెదేపా కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. భీమడోలు రైల్వేస్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలుపుదల చేయాలని పలువురు రాతపూర్వకంగా విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యలకు సంబంధించి అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. వీలైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. నాయకులు కరణం పెద్దిరాజు, శేషపు శేషగిరి, పుల్లయ్యానాయకుడు తదితరులు పాల్గొన్నారు.

రబీ సాగుకు అనుమతులు ఇప్పించండి

ఎమ్మెల్యేకు సమస్యలు విన్నవిస్తున్న రైతులు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: కొల్లేరు జిరాయితీ భూముల్లో వరి పంట సాగు చేయొద్దంటూ అటవీ శాఖాధికారులు ఆంక్షలు విధిస్తున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక విడిది కార్యాలయంలో ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజును నిడమర్రు మండలం పెదనిండ్రకొలను, దేవర గోపవరానికి చెందిన పలువురు రైతులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను ఏకరవు పెట్టారు. జిరాయితీ భూముల్లో ఏడాదిలో ఒక పంట(రబీ) మాత్రమే సాగు చేసేందుకు వీలుంటుందన్నారు. ప్రస్తుతం ఆ పంట సైతం వేయొద్దంటే ఎలా బతకాలని ప్రశ్నించారు. దెందులూరు, కైకలూరు నియోజకవర్గాల్లో సాగుకు అడ్డు చెప్పని అధికారులు తమ ప్రాంతంలో మాత్రమే ఎందుకు ఆంక్షలు విధిస్తున్నారని అర్థం కాలేదని వాపోయారు. ఎప్పటిలాగే సాగుకు అనుమతులు ఇప్పించాలని వారు కోరారు. అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని ధర్మరాజు హామీ ఇచ్చారు.

అన్నదాతలకు ఇబ్బందులు రానీయొద్దు

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రభాకర్

దెందులూరు, న్యూస్‌టుడే: ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో అన్నదాతలకు ఇబ్బందులు రానీయొద్దని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు. సీతంపేట విశాల సహకార పరపతి సంఘం, కొత్తగూడెం రైతు సేవా కేంద్రం, పెదవేగి మండలం ముండూరు సొసైటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గంలో 51 కేంద్రాల ద్వారా 1,37,452 టన్నుల ధాన్యం సేకరించనున్నట్లు చెప్పారు. కర్షకులకు మెరుగైన సేవలందిస్తూ కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతిగా నిలుస్తోందన్నారు. గత వైకాపా ప్రభుత్వం రైతులకు ఎగ్గొట్టిన ధాన్యం బకాయిలను సైతం కూటమి ప్రభుత్వమే చెల్లించిందని గుర్తుచేశారు. ధాన్యం కొన్న గంటల వ్యవధిలోనే అన్నదాతల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. డీఏవో హబీబ్ బాషా, తహసీల్దార్ బి.సుమతి, సొసైటీ ఛైర్మన్లు హేమ శ్రీనివాస్, శివమణి తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికలు సిద్ధం చేయండి..

దెందులూరు: అమరావతిలో పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజను ఎమ్మెల్యే ప్రభాకర్ శుక్రవారం కలిశారు. నియోజకవర్గంలో భారీ నీటి పారుదల ప్రాజెక్టు పనులను సత్వరమే ప్రారంభించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు.

లైన్‌మ్యాన్‌కు ఏడాది జైలు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: వ్యవసాయ భూమిలో వేసిన బోర్‌వెల్‌కు విద్యుత్తు కనెక్షన్ ఇచ్చేందుకు లంచం తీసుకున్న కేసులో భీమడోలు చెందిన లైన్‌మ్యాన్‌కు ఒక ఏడాదిపాటు కఠిన కారాగార శిక్ష, రూ.రెండు వేల జరిమానా విధిస్తూ శుక్రవారం రాజమహేంద్రవరం ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. అవినీతి నిరోధక శాఖ అధికారులు తెలిపిన వివరాలు.. భీమడోలు మండలం పొలసానిపల్లి గ్రామానికి చెందిన కనుగంట మురళీకృష్ణ తన మామ తూమాటి అజయ్ కుమార్‌కు చెందిన వ్యవసాయ భూమిలో బోర్‌వెల్‌కు విద్యుత్తు కనెక్షన్ కోసం 2010లో అక్కడి విద్యుత్తు కార్యాలయానికి వెళ్లారు. విద్యుత్తు కనెక్షన్ ఇచ్చేందుకు లైన్‌మ్యాన్ డి.మాణిక్యాలరావు రూ.5 వేల లంచం డిమాండ్ చేశారు. దీంతో మురళీకృష్ణ ఏలూరు అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. అదే ఏడాది మార్చి 31న లైన్‌మ్యాన్ రూ.5 వేల లంచం తీసుకుంటుండగా పట్టుకుని అరెస్టు చేశారు. కేసు విచారణ అనంతరం ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం లైన్‌మ్యాన్‌కు పైవిధంగా శిక్ష విధిస్తూ తీర్పుఇచ్చినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

చదువుతో పాటు క్రీడలూ ముఖ్యం

దెందులూరు, న్యూస్‌టుడే: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలూ ముఖ్యమేనని ప్రధానాచార్యుడు నతానియేలు అన్నారు. గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ కళాశాలలో నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న వాలీబాల్ కార్యశాలను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కన్వీనర్‌గా ఉప ప్రధానాచార్యుడు పోలిరెడ్డి, శిక్షకుడు కె.వి.రమణ విషయజ్ఞానిగా వ్యవహరించారు.

పొక్లెయిన్ అద్దాల ధ్వంసం

దెందులూరు, న్యూస్‌టుడే: జగన్నాథపురానికి చెందిన బలుసు కిశోర్ ముత్తనవీడులో పొలం కౌలుకు తీసుకొని పంట సాగు చేస్తున్నారు. ఈ నెల 6న పొలం గట్టునున్న తాటి చెట్లను పొక్లెయిన్‌తో తొలగించి ట్రాక్టరులో ఇంటికి తరలించారు. రాత్రి పొలంలోనే ఉంచిన పొక్లెయిన్ అద్దాలను గోరింక సురేశ్, శ్రీనివాసరావు, దేవరపల్లి అజయ్ పగులగొట్టారు. కిశోర్ ఫిర్యాదు మేరకు పెదవేగి పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు.

శిథిలమై.. ప్రమాదభరితమై!

గణపవరం మండలం సరిపల్లెలో గ్రామ సమాఖ్య భవనం శిథిలమై ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. గత తెదేపా ప్రభుత్వ హయాంలో భవనానికి భూమిపూజ చేసి.. శ్లాబు దశ వరకు పనులు చేశారు. ఆ తర్వాత ప్రభుత్వం మారిపోవడంతో.. వైకాపా సర్కారు పూర్తిగా విస్మరించింది. ప్రస్తుతం భవనం చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగిపోయి అధ్వానంగా దర్శనమిస్తోంది. **- న్యూస్‌టుడే, గణపవరం**

నిరీక్షించి.. నీరసించి

ఏలూరు గ్రామీణ మండలం చాటపర్రు గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం లబ్ధిదారులతో గృహ నిర్మాణ శాఖాధికారులు సమావేశం ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభించాల్సి ఉండగా.. 12 గంటల వరకూ ఎవరూ రాలేదు. దీంతో లబ్ధిదారులు నిరీక్షించి, నీరసించి ఇళ్లకు వెనుతిరిగారు. **- న్యూస్‌టుడే, ఏలూరు గ్రామీణ**

కాలువల్లేక.. మురుగు పారక

నిడమర్రు మండలం పత్తేపురంలో శ్రీకృష్ణాలయం వద్ద ప్రధాన రహదారిపై వర్షపు నీరు నిలిచిపోతోంది. ఇక్కడ సీసీ రోడ్డు నిర్మించి, డ్రెయిన్ల ఏర్పాటును విస్మరించారు. ఫలితంగా చిన్నపాటి వాన నీరు నిలిచిపోయి రోజుల తరబడి పేరుకుపోతోంది. దుర్వాసన రావడంతో పాటు దోమల బెడద అధికంగా ఉంటోందని స్థానికులు వాపోతున్నారు. **- న్యూస్‌టుడే, నిడమర్రు**

పడుతూ లేస్తూ.. పయనిస్తూ..

పెదవేగిలోని పేదల కాలనీకెళ్లే మట్టి రోడ్డు ఛిద్రంగా మారింది. చిన్నపాటి వర్షానికే బురదమయంగా తయారవడంతో.. కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా పాఠశాల, కళాశాలల విద్యార్థులు, వృద్ధులు బురదలో రాకపోకలు సాగిస్తూ అదుపు తప్పి పడిపోతున్నారు. ఈ బురద దారిలో ప్రయాణించలేక ద్విచక్ర వాహనదారులు సైతం నరకం చూస్తున్నారు. **- న్యూస్‌టుడే, పెదవేగి**

దారి కాసి.. వాహనాలు ఆపేసి

నిడమర్రు మండలంలో ఆవులు రహదారులపైనే బైఠాయిస్తున్నాయి. రాత్రింబవళ్లు తేడా లేకుండా గుంపులుగా రోడ్లపై సంచరిస్తున్నాయి. పెదనిండ్రకొలను, నిడమర్రు, మందలపర్రు, బువ్వనపల్లి గ్రామాల్లో సమస్య ఎక్కువగా ఉంటోంది. దీనిపై బువ్వనపల్లి వాసులు ఇటీవల పోలీస్‌స్టేషన్‌లోనూ ఫిర్యాదు చేశారు. **- న్యూస్‌టుడే, నిడమర్రు**

జనరేటర్‌ను ఢీకొని ఆటో దగ్ధం

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: విజయవాడ నుంచి ఏలూరు రిలయన్స్ డిజిటల్ షాపునకు ఓ ఆటోలో ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకొచ్చారు. ఆటోను సెల్లార్‌లోకి తీసుకెళ్తుండగా.. ప్రమాదవశాత్తు జనరేటర్‌ను ఢీకొంది. ఈ ఘటనలో ఆటోకు పూర్తిగా మంటలంటుకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకునే సరికి పూర్తిగా దగ్ధమైంది. మంటలు చుట్టుపక్కల ప్రాంతాలకు విస్తరించకుండా సిబ్బంది అదుపు చేశారు.

పీఎఫ్ రుణాల మంజూరుకు వినతి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: నగరపాలక పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులకు పీఎఫ్ రుణాలు మంజూరు చేయాలని నోబుల్ టీచర్ల సంఘం(ఎన్టీఏ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రాంబాబు కోరారు. స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయంలో కమిషనరు భాను ప్రతాప్‌ను శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. పీఎఫ్ రుణాలందక ఉపాధ్యాయులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. త్వరితం రుణాలు మంజూరు చేసి సాంత్వన చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు.

ఏలూరు సినిమాలు

అంబిక డీలక్స్	ది గర్ల్‌ఫ్రెండ్
అంబిక మినీ	ప్రిడేటర్ బ్యాడ్‌ల్యాండ్స్
సాయిబాలాజీ	తెలుసు కదా
బాలాజీ	కృష్ణలీల
సత్యనారాయణ స్క్రీన్ 1	ధామా
సత్యనారాయణ స్క్రీన్ 2	డ్యూడ్
సత్యనారాయణ స్క్రీన్ 3	మాస్ జాతర
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	జటాధర
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	కర్మణ్యే వాధికారస్తే
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	మాస్ జాతర
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	ప్రిడేటర్ బ్యాడ్‌ల్యాండ్స్
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	జటాధర
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 4	ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో

వందేమాతరం.. పాడుదాం అందరం!

వాడవాడలా 150 ఏళ్ల వేడుక

ఏలూరు: ఛటర్జీ చిత్రపటానికి పద్మశ్రీ నివాళి

వందేమాతరం గీతాన్ని బంకించంద్ర ఛటర్జీ రచించి 150 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో.. శుక్రవారం వాడవాడలా వేడుకలు నిర్వహించారు. ఏలూరు పోలీసు మైదానంలో భరతమాత చిత్రపటానికి ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ పుష్పాంజలి ఘటించారు. అనంతరం పోలీసు అధికారులు, విద్యార్థులు గీతాలాపన చేశారు. జడ్పీ కార్యాలయ సమావేశంలో ఛటర్జీ చిత్రపటానికి ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ పూలమాల వేసి నివాళులర్పించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో విద్యార్థులతో కలిసి కమిషనర్ భానుప్రతాప్, కో-ఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు గీతాలాపన చేశారు. ఏలూరు, భీమడోలు, ఉంగుటూరు, దెందులూరు, నిడమర్రు, పెదపాడు, పెదవేగి, గణపవరం మండలాల్లోని పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు. పలుచోట్ల విద్యార్థులు అక్షరమాలలో కూర్చొని నినాదాలు చేశారు. **- న్యూస్‌టుడే బృందం**

ఏలూరు: గీతాలాపన చేస్తున్న ఎస్పీ, పోలీసులు

ఉంగుటూరు: అక్షరమాలలో విద్యార్థులు

బాల.. క్రీడల్లో భళా!

రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు

నారాయణపురం (ఉంగుటూరు), న్యూస్‌టుడే: వారంతా గ్రామీణ నేపథ్యమున్న విద్యార్థులు. అందుబాటులోని అరకొర వనరులు సద్వినియోగం చేసుకుంటూ పట్టుదలతో సాధన చేస్తున్నారు. ఓవైపు చదువులో రాణిస్తూనే.. మరో వైపు క్రీడల్లో సత్తా చాటుతున్నారు. ఇటీవల పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించి వివిధ జిల్లా స్థాయి పోటీల్లో సత్తా చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. నారాయణపురం, రాచూరు జడ్పీ ఉన్నత పాఠశాలల క్రీడాకారులపై కథనం.

ఐపీఎస్ అధికారవుతా

నా పేరు పాలడుగుల లోహిత కుమారి. నారాయణపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నా. మా నాన్న సుబ్రహ్మణ్యం రైతు. అమ్మ నాగిణి గృహిణి. భీమవరంలో నిర్వహించిన జిల్లా స్థాయి హాకీ పోటీల్లో రాణించా. న్యాయ నిర్ణేతలు మెచ్చుకొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. భవిష్యత్తులో ఐపీఎస్ అధికారి కావాలన్నదే నా లక్ష్యం.

ప్రభుత్వ కొలువే లక్ష్యం

నా పేరు తానేటి శివ దుర్గ. నారాయణపురం ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నా. నాకు క్రీడలంటే ఆసక్తి. చదువులోనూ రాణిస్తూనే హాకీలో సత్తా చాటుతున్నా. ఇటీవల ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రదర్శనతో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాను. హాకీలో జాతీయ స్థాయిలో రాణించాలన్నది ధ్యేయం. క్రీడా కోటాలో ప్రభుత్వ కొలువు సాధిస్తా.

ప్రో కబడ్డీ ఆడతా

నా పేరు ఆరిపాక రోహిత్ నాగసాయి శివ కుమార్. నారాయణపురం ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నా. నా తండ్రి ఆటో డ్రైవర్. తల్లి లక్ష్మి గృహిణి. మా నాన్న రోజంతా ఎంతో కష్టపడి నన్ను చదివిస్తున్నారు. జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో సత్తా చాటి రాష్ట్ర స్థాయికి పోటీలకు అర్హత సాధించా. ప్రో కబడ్డీ పోటీల్లో ఆడాలన్నది నా ఆశయం. తదనుగుణంగా ముందుకు సాగుతున్నా.

తండ్రి కష్టంతో..

నా పేరు కడగల మోహిత్. రాచూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నా. నా తండ్రి వెంకటేశ్వరరావు దర్జీగా పని చేస్తూ కష్టపడి చదివిస్తున్నారు. ఆయన కష్టం వమ్ము చేయకూడదన్న ఉద్దేశంతో.. ఇటు చదువు, అటు క్రీడల్లో ప్రతిభ చూపుతున్నా. బేస్‌బాల్ క్రీడలో రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించా. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుని అమ్మానాన్నలను బాగా చూసుకుంటా.

దుకాణదారులకు సూచనలిస్తున్న శ్రావణ్‌కుమార్

బిల్లుల్లేని ఫోన్లు కొనొద్దు: డీఎస్పీ

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: సరైన పత్రాలు, బిల్లుల్లేని ఫోన్లు కొనవద్దని డీఎస్పీ శ్రావణ్‌కుమార్ సూచించారు. స్థానిక డీఎస్పీ కార్యాలయ ఆవరణలో సెల్‌ఫోన్ విక్రయ, కొనుగోలు దుకాణదారులతో శుక్రవారం ఆయన సమావేశమై మాట్లాడారు. ఎవరైనా అనుమానాస్పదంగా సంచరించినా, ఫోన్లు అమ్మేందుకు ప్రయత్నించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. విక్రయదారుల నుంచి తప్పనిసరిగా ఆధార్ నకలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. రెండో పట్టణ సీఐ అశోక్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు: ఏఎస్పీ

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఏఎస్పీ నక్కా సూర్యచంద్రరావు తెలిపారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఇంటిగ్రేటెడ్ రోడ్డు యాక్సిడెంట్ డేటా బేస్‌పై పోలీసులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల కారణాలను శాస్త్రీయంగా, వేగంగా సేకరించాలన్నారు. ప్రమాద ప్రాంతాలు, కారణాలు తెలుసుకుని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా చూడాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

పోగొట్టుకున్న బ్యాగు అప్పగింత

ఏలూరు నేరవార్తలు: ముంబయికి చెందిన కరీమ్ హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ కంపెనీలో పని చేస్తున్నారు. ఆర్థిక లావాదేవీల నిమిత్తం ఈ నెల 6న ఏలూరు నగరానికొచ్చారు. కొత్త బస్టాండ్ నుంచి పాత బస్టాండ్‌కు ఆటోలో వెళ్లారు. బ్యాగు మరిచిపోయి దిగేశారు. తర్వాత ఎంత గాలించినా, ఆటో ఆచూకీ దొరక్కపోవడంతో రెండో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఐ అశోక్‌కుమార్ స్పందించి ఆధునిక సాంకేతికతతో వట్లూరుకు చెందిన చాంద్ బాషా వద్ద బ్యాగు ఉన్నట్లు కనిపెట్టారు. శుక్రవారం బాధితుడికి అప్పగించారు. ఆటోలో ఎవరైనా వస్తువులు మరిచిపోతే పోలీసుస్టేషన్‌లో అప్పగించాలని డ్రైవర్‌ను హెచ్చరించి వదిలేశారు.

బహిరంగ పత్రికా ప్రకటన నోటీసు

ఏలూరు జిల్లా, ఏలూరు మండలం, ఏలూరు నగరం, పవర్‌పేటలోని కెనరా బ్యాంక్ బ్రాంచి వారు తెలియచేయు బహిరంగ ప్రకటన ఏమనగా.

ఏలూరు జిల్లా, ఏలూరు నగరం, శాంతినగర్, 13వ రోడ్డు, మురళీహోమ్స్‌ని అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెం.402దు కాపురస్తులు నెక్కలపు శేషగిరిరావు గారి కుమారుడు శ్రీ నెక్కలపు వెంకటేష్ కుమార్ తిలక్ అనువారు ఏలూరు పవర్‌పేట, కెనరాబ్యాంక్ బ్రాంచి నందు చేపల చెరువు నిమిత్తం ఋణసదుపాయం కోరియున్నారనిన్ని.

సదరు శ్రీ నెక్కలపు వెంకటేష్ కుమార్ తిలక్ గారు యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని కడియాల వెంకట్ కుమార్ తిలక్ గారి తాతగారు అయిన కడియాల వెంకట సుబ్బారావు గారు వ్రాయించి యిచ్చిన ది.23-06-1983 వ తేదీన రిజిష్టర్డు విల్ నెం.27/1983దు ద్వారా తన తల్లి గారు అయిన నెక్కలపు రాధాకుమారి గారి తదనంతరము సంక్రమించబడినదనిన్ని, సదరు ఆస్తిని కడియాల వెంకట సుబ్బారావు గారికి ది.17-02-1974వ తేదీ గల ద.నెం.759/74 ద్వారా బచ్చు సూరన్న గారి వద్ద నుండి కొనుగోలు చేసిన రిజిష్టర్డు క్రయదస్తావేజు ద్వారానూ మరియు కడియాల జవహర్‌లాల్ నెహ్రూ గారి దగ్గర కొనుగోలు చేసిన ది.13-08-1982, ద.నెం.6442/82దు దాఖలా క్రయదస్తావేజు ద్వారానూ సంక్రమింపబడినదనిన్ని మరియు సదరు నెక్కలపు వెంకటేష్ కుమార్ తిలక్ గారు ది.23-02-2013 వ తేదీన చాటపర్రు గ్రామంలో వెళ్ళుచుండగా, సదరు ఒరిజినల్ దస్తావేజులు కల్గిన బ్యాగు పోయినదనిన్ని మరియు సదరు ఒరిజినల్ దస్తావేజుల విషయమై నెక్కలపు వెంకటేష్ కుమార్ తిలక్ గారు పేపరు ప్రకటన ద్వారా ది.28-02-2013వ తేదీ గల పేపరు ప్రకటన ద్వారానూ మరియు ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ వారికి ఫిర్యాదు చేసిననూ సదరు ఒరిజినల్ దస్తావేజులు దొరికి యుండలేదనిన్ని, సదరు ఆస్తిని ఎవరికి ఎటువంటి క్రయము, లీజు, తగిరా ద్వారా ఎవరికి ఎట్టి అన్యాక్రాంతం చేసియుండలేదనిన్ని మరియు సదరు ఆస్తిపై క్లెయిమ్‌లు, కోర్టు దావాలు, లిటిగేషన్‌లు ఏమియూ పెండింగులో లేవనిన్ని, కావున ఒరిజినల్ దస్తావేజులకు సంబంధించి, సంబంధిత రిజిస్ట్రారు వారి కార్యాలయము ద్వారా పొందబడిన నకళ్ళ ద్వారా ఋణము మంజూరు చేయవలెనని కోరియున్నారు.

కావున ఈ ప్రకటన తేదీ నుండి వారం రోజులలోగా ఎవరికైననూ పై తెలిపిన విషయములలో గాని, సదరు ఆస్తికి సంబంధించి గాని ఎటువంటి క్లెయిమ్‌లు, తనఖాలు, లీజులు, కోర్టు కేసులు / వ్యాజ్యములు ఉన్న యెడల ఈ క్రింది తెలిపిన బ్యాంక్ అడ్రసు వారికి తగిన వ్రాతపూర్వకమైన ఆధారములతో తెలియపర్చవలయును. లేనిచో సదరు ఆస్తి విషయములో గాని పై తెలిపిన ఒరిజినల్ దస్తావేజుల విషయములో గాని ఎవరికి ఎటువంటి ఆక్షేపణలు, క్లెయిములు లేవని మరియు సదరు ఆస్తి నిష్పేచీ గల ఆస్తిగా బ్యాంకు వారు భావించి ఋణమును మంజూరు చేయగలరనిన్ని మరియు వారం రోజుల తరువాత వచ్చే ఫిర్యాదులు బ్యాంకు వారు పరిగణనలోనికి తీసుకొనజాలరని యిందుమూలముగా తెలియపర్చడమైనది.

షెడ్యూలు ఆస్తి వివరము

ప్రస్తుతము ఏలూరు జిల్లా, ఏలూరు మునిసిపల్ కార్పొరేషన్, తంగెళ్ళమూడి పంచాయితీ, తంగెళ్ళమూడి గ్రామం, డోరు నెం.16బి-16-4దు, ఆర్. ఎస్. నెం.70దు దాఖలా చ.గ.750.0 ల స్థలము అందు గల కట్టడముతో సహా హద్దులు: తూర్పు : ఏలూరు-చింతలపూడి రోడ్డు, దక్షిణం: నెక్కలపు మధుసూదనరావు గారి ఆస్తి, పడమర : బెల్లంకొండ సరసయ్య గారి ఆస్తి, ఉత్తరం: గుత్తా సత్యన్నారాయణ గారి ఆస్తి.

ఏలూరు (టి.వి. విశ్వనాథం)
తేది : 08-11-2025 అడ్వకేట్, ఏలూరు

(c) eenadu

పోలవరం

•పోలవరం • చింతలపూడి

పట్టిసీమకు భక్తుల తాకిడి

పోలవరం, న్యూస్‌టుడే: కార్తిక బహుళ విదియ సందర్భంగా శుక్రవారం మండలంలోని పట్టిసీమ ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. వచ్చిన భక్తులకు దేవాలయ అధికారులు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.

అలంకారంలో స్వామివారు

భోగలింగేశ్వరుడికి గవ్వలతో..

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: అంకాలగూడెం ఉమామహేశ్వర భోగలింగేశ్వరస్వామిని గవ్వలతో అలంకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

టి.నరసాపురం, న్యూస్‌టుడే: టి.నరసాపురంలోని అన్నపూర్ణ విశాలాక్షి సమేత కాశీవిశ్వేశ్వర ఆలయంలో స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళం

వాడపల్లి (ఆత్రేయపురం), న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామి నిత్యాన్నదాన ట్రస్టుకు జంగారెడ్డిగూడెం [illegible] వెంకటప్రభాకర్ [illegible], సీతామహాలక్ష్మి దంపతులు రూ.75,001 విరాళాన్ని శుక్రవారం అందజేశారు. వీరికి స్వామివారి చిత్రపటం అందజేసి వేద స్వస్తి [illegible] ఈవో ఎన్వీఎస్ చక్రధరరావు అభినందించారు.

దాతకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న ఈవో

శ్రీవారి సేవలో సినీ నటుడు బాలాజీ

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయాన్ని సినీ నటుడు బాలాజీ తన కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం దర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పండితులు ఆయనకు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన అభిమానులతో ఫొటోలు దిగుతూ సందడి చేశారు.

'పనిగట్టుకొని అసత్య ప్రచారాలు'

కుక్కునూరు,న్యూస్‌టుడే: తెదేపా మండల అధ్యక్షుడు [illegible] ఒక వర్గం కక్షగట్టి అసత్య ప్రచారాలకు పాల్పడుతోందని తెదేపా నాయకులు పేర్కొన్నారు. కుక్కునూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. ఆ ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

క్యాన్సర్ నివారణపై ప్రదర్శన

చింతలపూడి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరికీ క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి గీత తెలిపారు. జాతీయ క్యాన్సర్ నివారణ అవగాహన దినోత్సవం సందర్భంగా ఆరోగ్య కేంద్రం వద్ద శుక్రవారం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు గీత మాట్లాడారు.

పాఠశాలలో తేగల పంట!

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: కొయ్యలగూడెం మండల పరిషత్తు పాఠశాల ఆవరణలో విద్యార్థులు పాతరేసిన తేగలను శుక్రవారం తవ్వి తీశారు. పాఠశాల ఆవరణ మట్టూ, సమీపంలోని తాటి చెట్ల నుంచి రాలిపడిన తాటికాయలను విద్యార్థులు సేకరించి టెంకలను ఒకచోట పాతారు. అవి తయారవడంతో తవ్వితీశారు. వాటి ఉపయోగాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.

శుద్ధి లేదు.. స్వచ్ఛ నీరు రాదు!

మూలకు చేరిన నీటి నాణ్యత కిట్లు

వేలేరుపాడు, న్యూస్‌టుడే: వేలేరుపాడు మండలంలో తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా తయారైంది. గోదావరి, పెదవాగు పరీవాహకంలోని వివిధ గ్రామాలకు ట్యాంకుల ద్వారా నీరు సరఫరా చేస్తుండగా, మరికొన్ని చోట్ల పైపుల ద్వారా (డైరెక్ట్ పంపింగ్) నీటిని అందిస్తున్నారు. అయితే 15 రోజులకోసారి ట్యాంకులు శుభ్రం చేయాల్సి ఉండగా, సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండటంతో ప్రజలు కలుషిత నీటిని తాగి వ్యాధుల బారిన పడుతున్నారు.

బండ్లబోరు: క్లోరినేషన్ చేయని ట్యాంకు

పరీక్షలకు మంగళం.. ప్రజలకు శుద్ధజలం అందించాలనే లక్ష్యంతో గ్రామ సచివాలయాల్లోని ఇంజినీరింగ్ సహాయకులు, వైద్య సిబ్బందికి నీటి నాణ్యత పరీక్షించేందుకు ఫీల్డ్ టెస్టింగ్ కిట్(ఎఫ్‌టీకే) అందించారు. ట్యాంకులు, కుళాయిల ద్వారా వచ్చే నీటిలో క్లోరినేషన్ శాతం, క్షారగుణం, సాంద్రత, సంపూర్ణ కఠినత్వం, ఆమ్లత్వ సూచిక, క్లోరైడ్, నైట్రేట్, ఫ్లోరైడ్, ఇనుము, క్లోరిన్ ఎంత మోతాదులో ఉన్నాయో తెలుసుకునేందుకు ప్రతి పంచాయతీకి ఈ కిట్లు అందించారు. వాటి గురించి పట్టించుకునే వారు కరవయ్యారు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరకపోగా, ప్రజలు కలుషిత నీటిని తాగాల్సిన దుస్థితి నెలకొంది.

కొని తెచ్చుకుంటున్నారు

ప్రధానంగా వర్షాకాలంలో సమస్య మరింత తీవ్రంగా ఉంటుంది. ఈ క్రమంలో గోదావరి ఒడ్డునున్న రేపాకగొమ్ము, తాట్కూరుగొమ్ము, తిరుమలాపురం, చిగురుమామిడి, నార్లవరం, కట్కూరు, బోళ్లపల్లి, కొయిదా తదితర గ్రామాల ప్రజలు కి.మీ. దూరంలోని వేలేరుపాడు, భూదేవిపేట వెళ్లి క్యాన్లలో శుద్ధిజలాన్ని తీసుకెళ్తున్నారు. ఇందుకు ఒక్కో కుటుంబం నెలకు రూ.300 చొప్పున ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది.

వెంటనే చర్యలు చేపడతాం

'గ్రామాల్లో తాగునీటిని ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించాలని సచివాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశాం. క్షేత్రస్థాయిలో పరిశీలించి తాగునీటి ట్యాంకులు శుభ్రం చేయించడంతోపాటు పైపులు లీకవకుండా చర్యలు చేపడతాం.' అని ఎంపీడీవో ఎం.శ్రీహరి తెలిపారు.

కట్కూరులో వృథాగా ఇలా..

బురద పేరుకుపోయి..

మండలంలోని తొమ్మిది పంచాయతీల పరిధిలో 59 గ్రామాలకు 28 ట్యాంకులు, 6 నేరుగా పంపింగ్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. మిగిలిన 25 గ్రామాల్లో చేతిపంపుల ద్వారా నీరు సరఫరా అవుతోంది. అయితే నెలకు రెండు సార్లు ట్యాంకులను శుభ్రం చేయించడంతోపాటు క్లోరినేషన్ చేసి నీటిని సరఫరా చేయించాల్సి ఉండగా, ఎక్కడా అమలుకు నోచుకోవడం లేదు. దీంతో ట్యాంకుల్లో పురుగులు, బురద పేరుకుపోయి నీరు కలుషితమవుతోంది. పైపుల ద్వారా నీరు సరఫరా అయ్యే పలు గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ పైపులు పగిలి నీరు వృథాగా పోవడంతో గుంతల్లో నీరు నిల్వ చేరి మళ్లీ పైపుల్లోకి వెళ్తున్నాయి.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ? చింతలపూడి మండలం రామచంద్రాపురం ప్రధాన రహదారి మలుపులో [illegible] ఉన్న డ్రెయిన్‌పై మూతలు లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది. - కాశీవిశ్వనాథ్, [illegible]
✔ సమస్య పరిష్కరిస్తాం. - కామేశ్వరి, ఎంపీడీవో

పోలవరం, న్యూస్‌టుడే: ? పోలవరంలోని ఆంజనేయస్వామి ఆలయం వెనుక భాగంలో కాలువ నుంచి మురుగు నీరు వస్తోంది. - వెంకటేశ్వరరావు, పోలవరం
✔ సిబ్బందిని పంపి వెంటనే చర్యలు తీసుకుంటాం. - కొండలరావు, కార్యదర్శి, పోలవరం

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: ? బుట్టాయగూడెం శివాలయం నుంచి దొరమామిడి వెళ్లే మార్గంలో రెండు చోట్ల మలుపుల్లో తూము కల్వర్టుల వద్ద రహదారి ఇరుకుగా ఉండి వాహనాల రాకపోకలకు ప్రమాదకరంగా ఉంది. - వాహన చోదకులు
✔ తూము కల్వర్టుల విస్తరణకు ప్రతిపాదనలు పంపాం. మంజూరు కాగానే సమస్య పరిష్కరిస్తాం. - హరికృష్ణ, ఆర్అండ్‌బీ డీఈ

దేశాన్ని ఒకటి చేసిన వందేమాతరం

చింతలపూడి, న్యూస్‌టుడే: దేశ ప్రజలను ఒక్కటిగా చేసిన మంత్రం 'వందేమాతరం' అని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. వందేమాతరం గేయం ఆవిర్భవించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పోలవరం, చింతలపూడి నియోజకవర్గాల్లో శుక్రవారం పలుచోట్ల సామూహిక గీతాలాపనలు, ప్రదర్శనలు నిర్వహించారు. చింతలపూడి బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. విద్యార్థులతో కలిసి జాతీయ జెండాలను చేతబూని పాఠశాల నుంచి గురుభట్లగూడెం కూడలి వరకు ప్రదర్శనగా వెళ్లారు. అనంతరం పాఠశాలలో జెండా వందనం చేశారు. ఏఎంసీ ఛైర్మన్ చీదరాల దుర్గా పార్వతి, ప్రధానోపాధ్యాయులు మాటూరి చక్రధరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), టి.నరసాపురం, కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ములగలంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు వందేమాతర గీతాన్ని సామూహికంగా ఆలపించారు. లక్ష్మీపురంలో ఎంఈవో శ్రీనివాసరావు పాల్గొన్నారు. టి.నరసాపురం మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు సామూహికంగా గీతాన్ని ఆలపించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంఈవోలు టి.రామమూర్తి, కల్యాణి పాల్గొన్నారు. టి.నరసాపురం మండలం సరిపల్లి ఎంవీఆర్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వెయ్యి మంది విద్యార్థులు ఏకకంఠంతో ఆలపించడం అలరించింది. తపన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఏసుబాబు, భాజపా నాయకులు తదితరులు పాల్గొన్నారు. గవరవరం పీఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలలో భారత్‌స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు స్కౌట్ దినోత్సవం నిర్వహించారు.

జంగారెడ్డిగూడెంలో..

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : జంగారెడ్డిగూడెంలోని ఓ పాఠశాల విద్యార్థులు సుమారు 250 మంది వందేమాతరం 150 ఆకారంలో ఒదిగిపోయి తమ దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం జడ్పీ ఉన్నత పాఠశాల ప్లస్‌లో స్కౌట్స్, గైడ్స్ వ్యవస్థాపక దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు సుబ్బలక్ష్మి స్కౌట్స్, గైడ్స్ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు.

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం: ఏఎస్పీ

చింతలపూడి, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం సబ్‌డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తామని ఏఎస్పీ ఆర్.సుస్మిత అన్నారు. చింతలపూడి సీఐ కార్యాలయాన్ని ఏఎస్పీ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని కేసుల వివరాలు, దస్త్రాలను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ అన్ని పోలీస్‌స్టేషన్‌ల పరిధిలోని ప్రధాన కూడళ్లు, పెట్రోల్ బంకులు, వాణిజ్య సముదాయాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలిసింగ్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. అనంతరం చింతలపూడి పోలీస్‌స్టేషన్‌కు వచ్చి దస్త్రాలను తనిఖీ చేశారు. లింగపాలెం మండలం ధర్మాజీగూడెం స్టేషన్‌లో కూడా ఆమె తనిఖీ చేశారు.

మాట్లాడుతున్న సుస్మిత

క్రీడా ప్రతిభను పెంపొందించుకోవాలి: పీవో

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: విద్యార్థులు విద్యతోపాటు క్రీడా ప్రతిభను పెంపొందించుకోవాలని ఐటీడీఏ పీవో రాములు నాయక్ సూచించారు. జాతీయ గౌరవ్ దివాస్ ఉత్సవాల్లో భాగంగా గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు ఐటీడీఏ స్థాయిలో క్రీడా పోటీలను శుక్రవారం నిర్వహించారు. రాజానగరంలో బాలికలు, నూతిరామన్నపాలెంలో బాలురకు పోటీలు జరిగాయి. పీవో పోటీలను ప్రారంభించి కార్యక్రమంలో ప్రసంగించారు. కేఆర్‌పురం ఉప విద్యాశాఖాధికారి రవి ప్రసన్నకుమార్, అకడమిక్ మోనిటరింగ్ అధికారి శిరమయ్య, ఏటీడబ్ల్యూవో జనార్దన్, పలువురు అధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతిరామన్నపాలెంలో క్రీడలను ప్రారంభిస్తున్న రాములు నాయక్

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో జంగారెడ్డిగూడెం మండలం పంగిడిగూడెం ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ప్రధానోపాధ్యాయులు సీహెచ్.సుధాకర్‌రెడ్డి తెలిపారు. జిల్లాస్థాయి సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ పోటీల్లో 14, 17 విభాగాల్లో ఎ.హారిక, బి.స్వాతి, ఎం.ప్రసన్న, డి.భార్గవిలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు.

శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకోవాలి

టి.నరసాపురం, న్యూస్‌టుడే: విద్యార్థులు చిన్నతనం నుంచి శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకోవాలని జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు పి.శ్రీనివాస్ తెలిపారు. ప్రసిద్ధ శాస్త్రవేత్తలు మేడం క్యూరీ, సీవీ రామన్ జయంతిని టి.నరసాపురం విజన్ పాఠశాల వద్ద శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

అటవీ వనాల్లో సస్యరక్షణ చర్యలు

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: అటవీ వనాలు మెరుగ్గా పెరిగేందుకు తగిన సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని అటవీశాఖ సబ్ డీఎఫ్‌వో వెంకటసుబ్బయ్య ఆదేశించారు. కామయ్యపాలెం, జీలుగుమిల్లి అటవీ బీట్‌లలో శుక్రవారం ఆయన పర్యటించి, రెండేళ్ల కిందట నాటిన మారుజాతి మొక్కల ఎదుగుదలను పరిశీలించారు.

గ్రీవెన్స్‌లో 98 దరఖాస్తులు

పోలవరం, న్యూస్‌టుడే: తెదేపా జాతీయ కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు నియోజకవర్గ కేంద్రం పోలవరంలో శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో పలు సమస్యలపై 98 దరఖాస్తులు అందినట్లు ట్రైకార్ సంస్థ ఛైర్మన్ బొరగం శ్రీనివాసరావు తెలిపారు. వీటిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితోపాటు ఐటీశాఖ మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ పొట్ట రామారావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కార్యాలయాల చెంత.. శుభ్రత లేక చింత

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని ప్రతి సమావేశంలో అధికారులు చెబుతుంటారు. మరోవైపు స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర పేరుతో ఏకంగా ర్యాలీలు చేపట్టి ప్రజల్లో పారిశుద్ధ్యంపై అవగాహన కల్పిస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా.. ఎవరైతే జాగ్రత్తలు చెబుతున్నారో.. ఆ అధికారులు పనిచేసే కార్యాలయాల వద్దే అధ్వాన పరిస్థితులు కనిపిస్తున్నాయి. వేలేరుపాడు మండలంలో ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయం, పశువైద్యశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తదితర ప్రాంగణాలు చిల్లచెట్లు, పిచ్చిమొక్కలు, చెత్తతో నిండి ఉన్నాయి. వ్యర్థాలు కుళ్లి తీవ్ర దుర్వాసన వస్తుండటంతో కార్యాలయాలకు వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

గొయ్యి పూడ్చారు..!

ఈనాడు కథనానికి స్పందన

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం మసీదు రోడ్డులో మంచినీటి పైపులైను లీకేజీ కావడంతో తవ్విన గొయ్యి సమస్య పరిష్కారమైంది. 'గొయ్యి.. ప్రమాదమోయి..!' శీర్షికన శుక్రవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. పంచాయతీ కార్యదర్శి వై.కొండలరావు ఆధ్వర్యంలో పైపులైను మరమ్మతులు చేసి గొయ్యి పూడ్చారు.

రోడ్డెక్కిన నిర్మాణాలు!

జాతీయ రహదారిపైనా ఆక్రమణలు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : తల్లాడ - దేవరపల్లి జాతీయ రహదారిపై ఇష్టానుసారంగా ఇళ్లు, దుకాణాలు, షెడ్లు కడుతున్నా అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదు. దీంతో రహదారి అంచుల్లోనే కాకుండా రోడ్డుపైనా జోరందుకున్నాయి. దీని వల్ల భవిష్యత్తులో ప్రమాదాలు జరిగే అవకాశం నెలకొంది. గతంలో వంతెనపైనుంచి జల్లేరు వాగులో బస్సు పడి ప్రమాదం జరిగింది. ఈ ప్రదేశానికి అతి సమీపంలో మాతన్నగూడెం వద్ద తాజాగా ఒక నిర్మాణం జరిగింది. దుకాణం కోసం షట్టర్లతో ఈ కట్టడం కట్టారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా జల్లేరు ఒడ్డున ఒక గట్టులా కట్టారు. ఈ ప్రాంతంలో రోడ్డు ఆక్రమించి దుకాణాలు, పశువుల షెడ్లు వేశారు. జల్లేరు కాలనీలో అయితే కొన్ని దుకాణాలు, ఇళ్ల ముందు వేసిన కాంక్రీట్ ఏకంగా రోడ్డు అంచులతో కలిసిపోవడం గమనార్హం.

పలు గ్రామాల్లో.. వేగవరం, జల్లేరు, తాడువాయి, లక్ష్మీపురం, సీతంపేటతో సహా పలు గ్రామాల్లో జాతీయ రహదారి ఆక్రమణలతో ఇరుకుగా మారింది. రోడ్డు వెంబడి కట్టే కట్టడాల్లో హోటళ్లు, కిళ్లీ దుకాణాలు పెడుతున్నారు. వీటి కోసం లారీలు, వాహనదారులు రోడ్డుపైనే తమ వాహనాలను నిలుపుతున్నారు. దీని వల్ల ప్రమాదాలకు ఎక్కువ ఆస్కారం కలుగుతోంది. ఈ ఆక్రమణలు తొలగించి రహదారి ప్రమాదాలకు అవకాశం లేకుండా చూడాలని కోరుతున్నారు.

తల్లాడ-దేవరపల్లి రోడ్డు అంచుల్లో మాతన్నగూడెం వద్ద ఇటీవల కట్టిన ఓ నిర్మాణం

చర్యలు తీసుకుంటాం..

రోడ్డుపై నిర్మాణాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం. కట్టిన వాటిని తొలగిస్తామని ఎన్‌హెచ్ డీఈ శ్రీనివాస్ పేర్కొన్నారు.

పబ్లిక్ ప్రకటన

తేదీ: 08-11-2025

యిందుమూలముగా ప్రజలకు, భక్తులకు తెలియచేయునది ఏమనగా. ఏలూరు జిల్లా, చింతలపూడి మండలం, సమ్మెటవారి గూడెం, పాతఊరు గ్రామంలో వేంచేసియున్న "శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానము"ను మరియు వాటి స్థిరచరాస్తులను హిందూ దేవదాయ ధర్మదాయ శాఖ పరిధిలోనికి చేర్చి ఆంధ్రప్రదేశ్ ఛారిటబుల్ మరియు హిందూ రిలీజియస్ ఇనిస్టిట్యూషన్స్ మరియు ఎండోమెంట్స్ చట్టం 1987 (చట్టం నెం. 30/1987) నందలి సెక్షన్ 6 ప్రకారం పబ్లికేషన్ మరియు సెక్షన్ 43 ప్రకారం రిజిస్ట్రేషన్ చేయుటకు గాను ఆలయ కమిటీ మరియు అర్చకులు కోరిన మేరకు నిర్ణయించుట జరిగినది. కావున యిందువిషయమై ఎవ్వరికైనా ఏమైనా అభ్యంతరములు ఆక్షేపణలు ఉన్నయెడల ఈ ప్రకటన ఇచ్చిన తేదీ నుండి పది (10) రోజులలోపుగా లిఖితపూర్వకముగా శ్రీయుత జిల్లా ఎండోమెంట్సు ఆఫీసరు, దేవదాయ ధర్మదాయ శాఖ, ఏలూరు వారికి అందజేయగలరు.

సం/- డివిజనల్ ఇన్‌స్పెక్టర్
దేవదాయ ధర్మదాయ శాఖ, ఏలూరు డివిజన్, ఏలూరు

పబ్లిక్ ప్రకటన

తేదీ: 08-11-2025

యిందుమూలముగా ప్రజలకు, భక్తులకు తెలియచేయునది ఏమనగా. ఏలూరు జిల్లా, చింతలపూడి మండలం, సమ్మెటవారి గూడెం, కొత్తఊరు గ్రామంలో వేంచేసియున్న "శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవస్థానము"ను మరియు వాటి స్థిరచరాస్తులను హిందూ దేవదాయ ధర్మదాయ శాఖ పరిధిలోనికి చేర్చి ఆంధ్రప్రదేశ్ ఛారిటబుల్ మరియు హిందూ రిలీజియస్ ఇనిస్టిట్యూషన్స్ మరియు ఎండోమెంట్స్ చట్టం 1987 (చట్టం నెం. 30/1987) నందలి సెక్షన్ 6 ప్రకారం పబ్లికేషన్ మరియు సెక్షన్ 43 ప్రకారం రిజిస్ట్రేషన్ చేయుటకు గాను ఆలయ కమిటీ మరియు అర్చకులు కోరిన మేరకు నిర్ణయించుట జరిగినది. కావున యిందువిషయమై ఎవ్వరికైనా ఏమైనా అభ్యంతరములు ఆక్షేపణలు ఉన్నయెడల ఈ ప్రకటన ఇచ్చిన తేదీ నుండి పది (10) రోజులలోపుగా లిఖితపూర్వకముగా శ్రీయుత జిల్లా ఎండోమెంట్సు ఆఫీసరు, దేవదాయ ధర్మదాయ శాఖ, ఏలూరు వారికి అందజేయగలరు.

సం/- డివిజనల్ ఇన్‌స్పెక్టర్
దేవదాయ ధర్మదాయ శాఖ, ఏలూరు డివిజన్, ఏలూరు

సత్యనారాయణకు సత్కారం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : చింతలపూడి ఏఎంసీ వైస్ ఛైర్మన్‌గా నియమితులైన మారిశెట్టి సత్యనారాయణను గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సత్కరించారు. గ్రంథాలయం మాజీ ఛైర్మన్ కాసాని ప్రసాద్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

'ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం'

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : అమర వీరుల పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యుడు కేవీ రమణ తెలిపారు. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని బోసుబొమ్మ కూడలిలో సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

మద్యం సీసాల స్వాధీనం

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో నాటుసారా స్థావరాలపై దాడులు చేసినట్లు సీఐ అశోక్ శుక్రవారం తెలిపారు. లింగపాలెం మండలం తోచిలకరాయుడుపాలెంలో మద్యం విక్రయిస్తున్న వెంకటేశ్వరరావు అనే వ్యక్తిని అరెస్టు చేసి 9 సీసాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. మోహన్ అనే వ్యక్తిపై పరారీ కేసు నమోదు చేసి 20 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేసి రెండు లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. పాత ముద్దాయి రాములమ్మను లింగపాలెం తహసీల్దార్ ఎదుట హాజరుపరిచినట్లు ఆయన పేర్కొన్నారు.

మట్టిలో మాణిక్యాలు..!

జిమ్నాస్టిక్స్ సాధనలో విద్యార్థులు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: వనరులు, పరికరాలు లేకున్నా అందుబాటులో ఉన్న సామగ్రితోనే జిమ్నాస్టిక్స్‌లో సాధన చేస్తున్నారు జంగారెడ్డిగూడెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు. పాఠశాల పీడీ, కోచ్ జయరాజు వీరికి జిమ్నాస్టిక్స్ నేర్పిస్తున్నారు. ఆరు, ఏడు తరగతులు చదివే విద్యార్థులు ఇక్కడ సాధనతో వివిధ రకాల విన్యాసాలు చేస్తున్నారు.

ఎటువంటి ఆధారం లేకుండా కుర్చీ సాయంతో శీర్షాసనం వేస్తున్నారు. డబుల్ షోల్డర్ బ్యాలన్స్, మయూర బ్యాలెన్స్, గాలిలో ఎగిరే సోమర్‌సెట్ బ్యాలెన్స్ వంటి వాటిని ఈ విద్యార్థులు చక్కగా సాధన చేస్తూ.. అబ్బుర పరుస్తున్నారు.



పరికరాలు ఉంటే.. జిమ్నాస్టిక్స్‌కు ఫార్వర్డ్ బార్, హారిజెంటల్ బార్, జిమ్నాస్టిక్స్ ఫ్లోర్ మ్యాట్స్ వంటివి అవసరం. ఇక్కడ ఇవేమీ లేకున్నా పీడీ జయరాజు కొన్ని పరికరాలను సమకూర్చారు. పిల్లలకు దెబ్బలు తగలకుండా కొన్ని పరుపులు వేశారు. లారీ టైర్‌ను సాధన కోసం ఉపయోగిస్తున్నారు. పిల్లల దుస్తులు పాడవకుండా, దెబ్బలు తగలకుండా తగిన జాగ్రత్తలతో సాధన చేయిస్తున్నామని పీడీ జయరాజు పేర్కొన్నారు.

గొలుసు దొంగపై పీడీ కేసు

కల్లూరు, న్యూస్‌టుడే: మహిళల మెడల్లో ఆభరణాలను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న చింతలపూడి మండలం నామవరానికి చెందిన మూడ్ గణేశ్‌పై పీడీ చట్టం కింద కేసు నమోదు చేసి చంచల్‌గూడ జైలుకు తరలిస్తున్నట్లు సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తులింగయ్య తెలిపారు. నిందితుడిపై ఏపీలో 13 కేసులు, కల్లూరు ఠాణాలో 5 చైన్‌స్నాచింగ్ కేసులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఒంటరి మహిళలను, వృద్ధులను లక్ష్యంగా ఎంచుకుని అతను చోరీలకు తెగబడుతున్నాడని ఆయన వివరించారు.

41.5 కాంటూరులో కలపాలని వినతి

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: గోదావరి వరద ముంపుకు గురయ్యే తమ గ్రామాన్ని 41.5 కాంటూరులో కలపాలని సుద్దగుంప గ్రామస్థులు ధవళేశ్వరం ఆర్ అండ్ ఆర్ కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.

రోడ్డుకో దండం.. అడుగేస్తే గండం..

కామవరపుకోట, న్యూస్‌టుడే: అడుగడుగునా అగాధాలతో ప్రమాద ఘంటికలు మోగిస్తున్న కామవరపుకోట - చింతలపూడి రోడ్డు పేరు చెబితేనే ప్రయాణికులు వణికిపోతున్నారు. ఒక గొయ్యి తప్పించేలోపే మరో గొయ్యి.. ఇలా దారి పొడవునా ఉన్న గుంతలను తప్పించేందుకు వాహనాల చోదకులు ప్రయాసపడాల్సి వస్తోంది. కార్తికం వచ్చిందంటే ఈ మార్గంలోని గుంటుపల్లి ఆరామాల సందర్శనకు తండోపతండాలుగా వచ్చే భక్తులు సంఖ్య కూడా గోతుల కారణంగా తగ్గిందంటున్నారు. గుంతల దారిలో గుంటుపల్లి వెళ్లాలంటే ప్రాణాలపై ఆశలు వదులుకోవాల్సిందేనని ఆరామాలకు వస్తున్న సందర్శకులు వాపోతున్నారు. జీలకర్రగూడెం వరకు రోడ్డు వేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని త్వరలో పనులు మొదలవుతాయని ర.భ.శాఖ ఏఈ సుందరరావు తెలిపారు.

బాబూరావుకు నివాళి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: సీపీఎం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పూర్వ కార్యదర్శి చింతకాయల బాబూరావు సంతాప సభను బుట్టాయగూడెంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తెల్లం రామకృష్ణ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి ఎ.రవి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎ.అశోక్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎం.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లు నిర్మించకుంటే స్థలాలు వెనక్కి తీసుకుంటాం

టి.నరసాపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో లబ్ధిదారులు ఇళ్లు నిర్మించకుంటే ఆ స్థలాలు వెనక్కి తీసుకుని వేరే అర్హులకు కేటాయిస్తామని తహసీల్దార్ సత్యసాయిబాబా అన్నారు. బొర్రంపాలెంలో ఇళ్లు నిర్మించని లేఅవుట్లను శుక్రవారం హౌసింగ్ సిబ్బందితో కలిసి గుర్తించారు.

గోదావరిలో అయ్యప్ప మాలధారి గల్లంతు

కుక్కునూరు,న్యూస్‌టుడే: గోదావరిలో స్నానానికి దిగిన అయ్యప్ప మాలధారి గల్లంతయ్యారు. ఈ ఘటన శుక్రవారం మధ్యాహ్నం కుక్కునూరు మండలం దాచారం రేవులో చోటుచేసుకుంది. బెస్తగూడెం గ్రామానికి చెందిన కుమ్మరపల్లి నాగార్జున అయ్యప్ప మాల ధరించారు. మధ్యాహ్నం స్నానం చేసేందుకు సహచరులతో కలిసి గోదావరికి వెళ్లారు. నాగార్జున ప్రమాదవశాత్తు నదిలో లోతుకు కొట్టుకుపోయారు. ఆయనను రక్షించేందుకు సహచరులు ప్రయత్నించగా అంతలోనే మునిగి గల్లంతయ్యారు. అధికారులు ఈతగాళ్లను రప్పించి గాలింపు చర్యలు చేపట్టారు. సాయంత్రం వరకు గాలించినా ఫలితం లేకపోయిందని తహసీల్దారు రమేశ్‌బాబు తెలిపారు.

శ్రద్ధాంజలి

ఆప్యాయతానురాగాలతో మమ్మల్ని పెంచి, కుటుంబ ఉన్నతికై అహర్నిశలు కృషి చేసిన
కీ॥శే॥ ముళ్ళపూడి బలరామమూర్తి గారి
మరణం మాకు తీరని లోటు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ..



కీ॥శే॥ ముళ్ళపూడి బలరామమూర్తి గారు
జి. పంగిడిగూడెం, జంగారెడ్డిగూడెం మండలం

భార్య: ముళ్ళపూడి అమ్మాజి
కుమార్తెలు: జుజ్జవరపు వెంకటరమణ, జుజ్జవరపు అమరావతి, పొన్నగంటి వెంకటలక్ష్మి, చాపర్ల గంగాభవాని, కంఠమనేని నాగశ్రీ
అల్లుళ్ళు: జుజ్జవరపు గంగాధరరావు (లేటు), జుజ్జవరపు హరిబాబు, పొన్నగంటి పార్థసారథి (లేటు), చాపర్ల కోదండరాముడు, కంఠమనేని నాగబాజీరంగారావు
మనుమలు, మనుమరాండ్రు: బాలమణికృష్ణ, సత్యప్రియ, వశిష్ట, గౌతమ్, శ్వేత, మహి, మధుశ్రీ, కార్తీక్, జయశ్రీ మునిమనుమరాండ్రు: ఆధ్యాశ్రీ, ధ్రితి
పెదకార్యం: ది. 9-11-2025 ఆదివారం పంగిడిగూడెం గ్రామంలో వారి స్వగృహము నందు జరుపబడును.

(c) eenadu

నూజివీడు
• నూజివీడు • కైకలూరు

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల మరమ్మతుల కారణంగా అమ్మవారితోట, బాపునగర్, ఆర్ఆర్ పేట, ఎంప్లాయీస్ కాలనీ, కోనేరుపేట, కొప్పుల వెలమపేటలో శనివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ ఎ.సత్యనారాయణ తెలిపారు. టౌన్ వన్ ఫీడర్ కండక్టర్ మార్పు కారణంగా ఉదయం 8 గంటల నుంచి 12.30 గంటల వరకు హనుమాన్ జంక్షన్ రోడ్డు, పోతురెడ్డిపల్లి సెంటర్, చిన్న గాంధీ బొమ్మ ప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు.

ముసునూరు, న్యూస్‌టుడే: కాట్రేనిపాడు, వెంకటాపురం, చిల్లబోయినపల్లి, గోపవరం విద్యుత్తు ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాలకు శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరాకు అంతరాయం కలుగుతుంది. విద్యుత్తు ఉప కేంద్రం మరమ్మతులు కారణంగా విద్యుత్తు సరఫరా ఉండదని ఏఈ గౌరి నాయుడు శుక్రవారం తెలిపారు.

బడుగు బలహీన వర్గాలకు ఉచిత న్యాయం

న్యాయమూర్తి నాగశైలజ

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: సమాజంలో బడుగు బలహీన వర్గాలకు ఉచిత న్యాయం అందాలన్న లక్ష్యంతో నవంబరు 9న న్యాయ సేవా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు 15వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎ.నాగశైలజ తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ లీగల్ సర్వీసెస్ యాక్టును 1987లో రూపొందించినట్లు చెప్పారు. దీని ప్రకారం బడుగు, బలహీన వర్గాల వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 13న లోక్ అదాలత్‌ను పురస్కరించుకుని బార్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మన్నెం రమేశ్, కార్యదర్శి హరిబాబు, సభ్యులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు	:80085 74698	ఆగిరిపల్లి:	9121229090
ముసునూరు	:93983 81268	చాట్రాయి:	8008574700
కైకలూరు	:73060 88555	మండవల్లి:	8106099008
కలిదిండి	:90594 84862	ముదినేపల్లి:	8008574693

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు బైపాస్ రోడ్డులో కొన్ని రోజులుగా చెత్త సేకరణ చేయడం లేదని స్థానికుడు రామాంజనేయులు 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ ఈవో వై.ప్రసాద్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన చెత్త, వ్యర్థాలను తొలగించేలా చర్యలు తీసుకున్నారు. ● కైకలూరు కెనాల్ రోడ్డులో పంటకాలువ చెంతన చెత్త వ్యర్థాలు వేస్తున్నారని గ్రామస్థుడు నివాస్ 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను డీసీ ఛైర్మన్ కొత్తూరి వాసురాజు దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన వెంటనే వ్యర్థాలను తొలగించి, యంత్రంతో కాలువ గట్టు మరమ్మతు చేయించారు. చెత్త, వ్యర్థాలు ఇక్కడ డంప్ చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ● కైకలూరు 6వ వార్డులో పంచాయతీ వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదని స్థానికుడు విశ్వనాథం 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్య పంచాయతీ ఈవో వై.ప్రసాద్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన కొత్త దీపాలు ఏర్పాటు చేశారు. స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు షురూ

క్లస్టర్లుగా ఆర్ఎస్‌కేలు | నేటి నుంచి ప్రారంభం

నూజివీడు, న్యూస్‌టుడే

ఖరీఫ్ వరి పంట రైతుల చేతికి అందనున్న నేపథ్యంలో అధికారులు ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేస్తున్నారు. రైతు సేవా కేంద్రాలను క్లస్టర్ విధానంలో విభజించారు. వాటికి అనుగుణంగా మిల్లులను కేటాయించారు. అవసరమైన సిబ్బందిని నియమించారు. నవంబరు రెండో వారంలో పంట కేంద్రాలకు వస్తుందని భావిస్తున్నారు.

మండలం	ఆర్ఎస్‌కేలు	క్లస్టర్ కొనుగోలు కేంద్రాలు	పంట విస్తీర్ణం ఎకరాల్లో	దిగుబడి అంచనా	కేంద్రాలకు వచ్చేది (టన్నుల్లో)
నూజివీడు	27	10	3,250	9,750	5,850
ఆగిరిపల్లి	19	09	4,891	14,673	8,803
ముసునూరు	16	11	6,116	18,348	11,008
చాట్రాయి	16	11	12,252	36,756	22,053

17 శాతం తేమకు అనుమతి.. రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లకు అధికారులు నిబంధనలు సూచించారు. తేమ 17 శాతం వరకు.. సేంద్రియ, అసేంద్రియ పదార్థాలు ఒక శాతం.. రాళ్లు, తాలు గింజలు, ఇతరత్రా 5 శాతం వరకు అనుమతిస్తారు. ఈ ఏడాది వరి మద్దతు ధర ఇప్పటికే ప్రకటించారు. క్వింటా ఏ గ్రేడు రకానికి రూ. 2,389, సాధారణ రకానికి రూ. 2,369 చెల్లిస్తారు. కేంద్రాల ద్వారా రైతులకు సంచులు అందజేస్తారు. నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు, చాట్రాయి మండలాల్లో ఈ ఏడాది వరి అంచనా ప్రకారం 79,527 టన్నులు ఉత్పత్తి అవుతుందని, తిండి అవసరాలు పోనూ గరిష్ఠంగా 47,714 టన్నులు కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని ఏడీఏ సుబ్బారావు తెలిపారు. 24 నుంచి 48 గంటల లోపు సొమ్మును రైతుల బ్యాంక్ ఖాతాలకు జమ చేస్తారు. ఈనెల 8 నుంచి కొనుగోళ్లు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

ఇబ్బందులు లేకుండా చర్యలు..

ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఏర్పాట్లు కొలిక్కి వచ్చాయి. క్షేత్రస్థాయి అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశాం. అన్ని మిల్లులు, ఆర్ఎస్‌కేల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నాం.

- బి.వినూత్న, సబ్ కలెక్టర్, నూజివీడు

చట్టాలపై అవగాహన అవసరం

మండవల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులకు చట్టాలపై కనీస అవగాహన తప్పనిసరిగా ఉండాలని కైకలూరు సివిల్ కోర్టు సీనియర్ న్యాయమూర్తి వీవీఎన్‌వీ లక్ష్మి అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని లోకుమూడి వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ర్యాగింగ్ చట్ట వ్యతిరేకమని, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని గంజాయి ఇతర మత్తు పదార్థాలు వినియోగించే, సరఫరా చేసే వ్యక్తులతో పరిచయాలు ఉన్నా నేరంగానే పరిగణిస్తారన్నారు. బాలికా సంరక్షణ చట్టాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. న్యాయవాదులు పి.పవన్‌కాంత్, దేవరపల్లి శివప్రసాద్, ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్జి వీవీఎన్‌వీ లక్ష్మి

మాక్ అంసెబ్లీకి రమణక్కపేట విద్యార్థినులు

అనిత, దివ్య శ్రీ

ముసునూరు, న్యూస్‌టుడే: అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఈ నెల 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేయనున్న మాక్ అసెంబ్లీకి నూజివీడు నియోజకవర్గం ముసునూరు మండలం రమణక్కపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఉప్పే అనిత, దివ్యశ్రీ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పసుమర్తి రామకృష్ణారావు శుక్రవారం తెలిపారు. జిల్లా, మండల, నియోజకవర్గ స్థాయిలో బాల బాలికలకు భారత రాజ్యాంగంపై వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో ఈ విద్యార్థినులు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారన్నారు. తమ పాఠశాల విద్యార్థినులు ఎంపిక కావడం పట్ల ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థినులను విద్యా కమిటీ ఛైర్మన్ రాజా, ఉపాధ్యాయులు అభినందించారు.

పక్కా గృహాలు నిర్మించకపోతే రద్దు

చాట్రాయి, న్యూస్‌టుడే: మంజూరు చేసిన పక్కా గృహాల నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలని, లేకుంటే రద్దు చేస్తారని తెదేపా జిల్లా నాయకుడు మరీది వెంకటేశ్వరరావు తెలిపారు. పోలవరం గ్రామంలో శుక్రవారం గ్రామసభను నిర్వహించారు. ఇళ్లు మంజూరైన లబ్ధిదారుల జాబితాను తెలిపారు. గ్రామసభ నిర్వహణపై ప్రజలకు ఎలాంటి సమాచారం లేకుండా ఏకపక్షంగా నిర్వహిస్తున్నారని కొందరు వ్యక్తులు సభలో ఆరోపించారు. ఈ విషయమై ఉప తహసీల్దారు ఈశ్వరరావు మాట్లాడుతూ ఇకపై ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా చూస్తామని, గ్రామ సభ నిర్వహిస్తే విధిగా చాటింపు వేస్తామని తెలిపారు. త్రిసభ్య కమిటీ ఛైర్మన్ యర్రా ప్రసాద్, జయరాజు, రెవెన్యూ కార్యదర్శి తేజ శేషకుమారి పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు నేతృత్వంలో అభివృద్ధి పరుగులు: మంత్రి

ముసునూరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి వేగం పుంజుకుందని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. శుక్రవారం సాయంత్రం ముసునూరు మండలం కొర్లగుంట, వేల్పుచర్ల గ్రామాల్లో రూ.70 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, సింహాద్రిపురంలో రూ.2.30 లక్షలతో మినీ గోకులం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ఏడాదిన్నర పాలనలోనే ఎన్నో విజయాలను సాధించామని, రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల మన్ననలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రహదారులు విధ్వంసంలో ప్రజలు చాలా ఇబ్బంది పడిన పరిస్థితి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు పల్లెల్లో వెలుగులు నింపడానికి మెరుగైన రహదారి సౌకర్యం కల్పించారని తెలిపారు.

కొర్లగుంటలో మాట్లాడుతున్న పార్థసారథి

పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలన్నదే లక్ష్యం.. నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి లక్ష్యమని, అందుకు అనుగుణంగా తక్షణమే నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. శుక్రవారం తోటపల్లి గ్రామానికి చెందిన పి.ఆదినారాయణ కుటుంబానికి సీఎం సహాయ నిధి నుంచి రూ.70వేల ఎల్ఓసీని అందించి తన ఉదారత చాటుకున్నారు.

ముందుగా గుర్తిస్తే ముప్పు తప్పుతుంది

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: సమాజంలో ప్రతి ఒక్కరు క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని వైద్యురాలు ఎస్.సాయిపద్మ తెలిపారు. శుక్రవారం నూజివీడులో జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. ఆస్పత్రి వద్ద ప్రదర్శన నిర్వహించారు.

ముదినేపల్లి, న్యూస్‌టుడే: క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తించి చికిత్స చేయించుకోవడం ద్వారా ముప్పు తప్పుతుందని గురజ పీహెచ్‌సీ డిప్యూటీ హెచ్‌ఈవో కె.జోనాథన్ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం నిర్వహించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎన్‌సీడీ సర్వేలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రిన్సిపల్ ఓఎస్ఎన్ మూర్తి, అధ్యాపకులు పర్వీన్, జి.వేణు తదితరులు పాల్గొన్నారు.

నూజివీడు: ప్లకార్డులు ప్రదర్శిస్తున్న వైద్యులు, సిబ్బంది

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ముందస్తు పరీక్షలతో క్యాన్సర్ నుంచి రక్షణ పొందవచ్చని ప్రభుత్వ వైద్యాధికారులు డా.జె.జగన్మోహనరావు, డా.మంజుల దేవి తెలిపారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆగిరిపల్లి, సగ్గూరు, ఈదర పీహెచ్‌సీ ఆధ్వర్యంలో అవగాహన ప్రదర్శన నిర్వహించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఇంటి వద్దే క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు. నిర్లక్ష్యం చేయకుండా క్యాన్సర్ వ్యాధి పట్ల అపోహలు వీడి అవగాహన పెంచుకోవాలని సూచించారు.

స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తి వందేమాతరం

కైకలూరు, న్యూస్‌టుడే: వందేమాతరం నినాదమే ప్రజల్లో దేశభక్తిని పెంపొందించి స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిందని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. వందేమాతర గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ జయమంగళ, కూటమి నాయకులు శుక్రవారం స్థానిక ఓరియంటల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా గీత రచయిత బంకించంద్ర ఛటర్జీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పీజేఎస్ మల్యాద్రి, ఎండీ జానీ, ప్రధానోపాధ్యాయురాలు విష్ణుమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ

కలిదిండి, న్యూస్‌టుడే: వందేమాతరం గీతం భారతీయుల్లో ఉత్తేజాన్ని నింపి.. ఆంగ్లేయుల గుండెల్లో భయం పుట్టించి స్వాతంత్ర్యానికి పునాదులు వేసిందని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ పేర్కొన్నారు. జాతీయ గీతం రచించి 150 ఏళ్లైనందున శుక్రవారం ఆరుతెగలపాడు జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులతో కలిసి వందేమాతరం ఆలపించారు.

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: దేశభక్తి జాతీయ భావాన్ని పెంపొందించి లక్షలాది భారతీయులను స్వాతంత్ర్య ఉద్యమం వైపు నడిపించిందంటే వందేమాతరం గీతం కీలక పాత్ర పోషించిందని లీలానగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎంవీ విధాహిపీరావు తెలిపారు. శుక్రవారం పాఠశాలలో వందేమాతరం గీతం 150 సంవత్సరాల వేడుకను పురస్కరించుకుని గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఆరుతెగలపాడు : విద్యార్థులతో కలిసి వందేమాతరం ఆలపిస్తున్న ఎమ్మెల్యే, కూటమి నేతలు

మాట్లాడుతున్న వినూత్న, వేదికపై డీఎస్పీ, సీడీపీవో తదితరులు

బాల్య వివాహాలతో అనర్థాలు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: బాల్య వివాహాలతో కలిగే అనర్థాలపై గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న స్పష్టం చేశారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆరు మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్, డీఎల్పీవో, ఏపీఎంలు, ఏపీడీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో బాల్య వివాహాల నిరోధక కమిటీలు ఏర్పాటు అయ్యాయని, వీటి ద్వారా అవగాహన పెంపొందించాలన్నారు. టీనేజ్ ప్రెగ్నెన్సీపై మెడికల్ అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. డీఎస్పీ పి.శరద్, సీడీపీవో సూర్యచక్రవేణి, డీఎస్పీ కేవీపీ ఎస్.ప్రసాద్, సీడీపీవో పి.విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

కాలువలు ఆక్రమిస్తే చర్యలు

ఆటపాక(కైకలూరు), న్యూస్‌టుడే: పంట, మురుగు కాలువలు ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని డీసీ ఛైర్మన్ కొత్తూరి వాసురాజు అన్నారు. ఈమేరకు టీసీ ఛైర్మన్లు, కూటమి నాయకులతో కలిసి శుక్రవారం మండలంలోని ఆటపాకలో జరుగుతున్న పంట కాలువల మరమ్మతు పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ సహకారంతో మండలంలోని కైకలూరు కెనాల్‌తో పాటు పుల్లవా, వార్లకోడు, దమ్మిడి, అన్నవా, చిన్న కొమ్మిలేరు తదితర కాలువలను ప్రక్షాళన చేసి ప్రజలు, రైతులకు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తాగు, సాగునీరు అందించే పంట కాలువల్లో చెత్త వ్యర్థాలు వేసినా, గృహాల్లో వినియోగించిన నీరు, ఆక్వా వ్యర్థ నీటిని కాలువల్లోకి వదిలినా కేసులు నమోదు చేస్తామన్నారు. టీసీ ఛైర్మన్ కన్నా ముసలయ్య, కూటమి నేత కొండరాజు తదితరులు పాల్గొన్నారు.

సుబ్బరాజు మృతికి నివాళి

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి మండలం సూరవరం గ్రామానికి చెందిన తెదేపా మండల రైతు విభాగం మాజీ అధ్యక్షుడు కోసూరు సుబ్బరాజు(56) శుక్రవారం మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. నీటి సంఘం అధ్యక్షుడిగా, గ్రామ పార్టీ అధ్యక్షుడిగా సేవలు అందించారు. తెలుగుదేశం నాయకులు ఆయన మృతదేహంపై పార్టీ జెండా కప్పి నివాళి అర్పించారు. జిల్లా తెలుగు రైతు మాజీ అధ్యక్షుడు చిట్నేని శివరామకృష్ణ, మండల తెదేపా అధ్యక్షుడు నక్కనబోయిన వేణు, కార్యదర్శి కొల్లిపర సాంబశివరావు, కొండా మంగయ్య, కొండిశెట్టి శ్రీనివాసరావు మసిముక్కు గంగరాజు తదితరులు సుబ్బరాజు కుటుంబాన్ని పరామర్శించారు.

సంపద కేంద్రం.. స్వచ్ఛతకు దూరం

చాట్రాయి, న్యూస్‌టుడే: ఇటీవల కురిసిన వర్షాలకు చనుబండ సంపద కేంద్రం చుట్టూ నీరు చేరింది. చెరువులో నిర్మించడంతో వర్షాకాలం మొత్తం ఇలానే నీరు నిలుస్తుంది. ఇక్కడకు చెత్త తీసుకురావాలన్నా నీటి వల్ల సాధ్యం కాక రహదారుల పక్కనే పడేస్తున్నారు. గతంలో డీపీవో వచ్చిన సమయంలో సంపద కేంద్రం పని చేసేలా చూడాలని ఆదేశించినా తీసుకున్న చర్యలు శూన్యం. పంచాయతీలో చెత్త సేకరణకు ట్రాక్టర్ ఉన్నా, పారిశుద్ధ్య సిబ్బంది తాము సమకూర్చుకున్న ఆటోలోనే చెత్త తరలిస్తున్నారు. సంపద సృష్టిపై పర్యవేక్షణ కరవైన నేపథ్యంలో ఇలా కేంద్రం వరద నీటిలో మునిగిపోయింది. మండలంలో ఎక్కడా లేని రీతిలో చెత్త సేకరిస్తున్నా 'సంపద'ను సృష్టించడంలో అధికార యంత్రాంగం వైఫల్యం ఇక్కడ స్పష్టంగా కన్పిస్తోంది.

వణికిస్తున్న వంతెన..

ముదినేపల్లి, న్యూస్‌టుడే: నిత్యం వేలాదిమంది ప్రజలు, వందలాది వాహనాలు తిరిగే సింగరాయపాలెంలోని అన్నవరం డ్రెయిన్‌పై ఉన్న వంతెన వణికిస్తోంది. దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ వంతెనపై వాహనాల రద్దీ సంఖ్య రోజురోజుకు గణనీయంగా పెరుగుతోంది. సింగరాయపాలెం నుంచి చెన్నూరు, వడ్లమన్నాడు, మచిలీపట్నం వెళ్లడానికి ఈ వంతెన కీలకం. దీని పిల్లర్లు బీటలిచ్చాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళన చెందుతున్నారు. దీనిపై ఆర్‌అండ్‌బీ ఏఈ సత్య అరవింద్‌ను సంప్రదించగా.. పరిస్థితి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామన్నారు. నూతన వంతెన నిర్మాణానికి రూ.7 కోట్లతో ప్రతిపాదనలు పంపించామని వివరించారు.

చెమటోడ్చినా దక్కని ఫలితం

ముసునూరు, న్యూస్‌టుడే: ఎన్నో ఆశలతో పంటలు సాగుచేసిన రైతులకు నిరాశే మిగిలింది. జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు వరి, మినుము, బొప్పాయి, పత్తి రైతులను నిలువునా ముంచాయి. ముసునూరు మండలం చెక్కపల్లికి చెందిన రైతు పొనగంటి శేషగిరిరావు తనకున్న నాలుగెకరాల్లో బొప్పాయి సాగు చేశారు. దుక్కులు చేయడానికి, మొలకలకు, కూలీలకు, పురుగుల మందులు, ఎరువుల కోసం ఎకరాకు రూ.లక్ష నుంచి రూ.లక్షన్నర వరకు ఖర్చు చేశామన్నారు. కానీ పంట కోతకు వచ్చే సమయానికి అకాల వర్షాల కారణంగా తెగుళ్లు సోకడం, దిగుబడులు పడిపోవడంతో పాటు ధరలు తగ్గిపోయాయి. ఫలితంగా పెట్టుబడులు కూడా దక్కే పరిస్థితి లేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. గతేడాది టన్ను ధర రూ.12 వేలు కాగా ఈ ఏడాది రూ.4 వేల నుంచి రూ.5 వేలు పలుకుతోందని చెప్పారు. దీంతో చేసేదేమీ లేక సాగు చేసిన పంటను ట్రాక్టర్‌తో దున్నేశారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

డాక్యుమెంట్స్ పోయినవి

శ్రీమతి దార్ల లక్ష్మి W/o రాఘవులు, H.No: 5-6, కె.లక్ష్మీపురం, కలగర, విసన్నపేట మండలం అను నాకు గల మా గ్రామములోని ఆస్తికకు సంబంధించిన డాక్యుమెంట్ నెం: 1519/2012 ను విసన్నపేట నుండి నూజివీడు వెళ్ళుచుండగా పోయినవి. కావునా దొరికిన వారు పై అడ్రస్‌లో గాని ఈ క్రింది ఫోన్ నెంబరుకుగాని తెలియపరచగలరని మనవి చేస్తూ...

సెల్: 93987 52476

దస్తావేజులు పోయినవి

నక్కా చెన్నారావు S/o నక్కా కృష్ణయ్య D.No: 1-11A. లోపూడి, ముసునూరు మండలం అను నాకు సంబంధించిన మా గ్రామములో గల వ్యవసాయ భూమికి సంబంధించిన డాక్యుమెంట్ నెం: 3012/1988 లు మా ఇంటి నుండి చెక్కపల్లి గ్రామము వెళ్ళుచుండగా మారమధ్యలో పోయినవి. దొరికిన వారు ఈ క్రింది సెల్ నెంబరుకుగాని, పై అడ్రస్‌లో గాని తెలియపరచగలరని మనవి చేస్తూ...

సెల్: 94402 57828

దస్తావేజులు పోయినవి

నక్కా రామారావు S/o కృష్ణయ్య D.No: 1-11A. లోపూడి, ముసునూరు మండలం అను నాకు గల మా గ్రామములోని వ్యవసాయ భూమికి సంబంధించిన డాక్యుమెంట్ నెం: 1946/1982 ను జిరాక్స్ నిమిత్తము మా గ్రామము నుండి చెక్కపల్లి వెళ్ళుచుండగా మార్గమధ్యలో పోయినవి. కావునా దొరికిన వారు ఈ క్రింది సెల్ నెంబరుకుగాని, పై అడ్రస్‌లో గాని తెలియపరచగలరని మనవి చేస్తూ...

సెల్: 94402 57828

తెదేపా నాయకుల కృషితో శ్మశానం రూపు మార్పు

చాట్రాయి, న్యూస్‌టుడే: ఊరందరికీ అవసరమైన శ్మశానికి ఎకరాపైగా స్థలమున్నా చెట్లు, తుప్పలతో నిండిపోయింది. ఎవరైనా మృతి చెందితే వారి బంధువులు అక్కడ పడే ఇబ్బందులు చెప్పనలవి కాకుండా ఉన్నాయి. కర్మలకు షెడ్డు ఉన్నా వినియోగానికి తుప్పలు అవరోధమయ్యాయి. ప్రజల అవసరాలను గమనించిన తెదేపా నాయకులు పరిష్కారానికి ముందుకు వచ్చారు. సొంత నిధులతో యంత్రాన్ని సమకూర్చి శుక్రవారం పనులు చేపట్టారు. ఊట్ల ధనలక్ష్మి, గొడ్డటి సులోచనరావు, తడికమళ్ల రామారావు, తాళ్లూరి నర్సింహారావు, దొబ్బిగడ్ల లక్ష్మణరావు, గుంజి రామకృష్ణ తదితరులు పనులు పర్యవేక్షించారు.

రహదారి నిర్మించాలని పాదయాత్ర

ప్రదర్శన చేస్తున్న సీపీఐ నాయకులు

ముసునూరు, న్యూస్‌టుడే: నూజివీడు - ముసునూరు- ఏలూరు రహదారి నిర్మాణం వెంటనే చేపట్టాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, రాష్ట్ర సమితి కౌన్సిల్ సభ్యుడు చలసాని వెంకట రామారావు, నియోజకవర్గ కార్యదర్శి నిమ్మగడ్డ నరసింహ డిమాండ్ చేశారు. శుక్రవారం పోతురెడ్డిపల్లి నుంచి సింహాద్రిపురం, ముసునూరు, గోపవరం మీదుగా ఏలూరు వెళ్లే రహదారిని నిర్మించాలని గోపవరం వరకు పాదయాత్ర చేశారు. అయిదేళ్ల క్రితం రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసినప్పటికీ పనులు ప్రారంభించకుండా గత పాలకులు, ఆర్ అండ్ బీ అధికారులు లక్షల రూపాయల విలువైన రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లు నరికేసి అమ్ముకుని సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. కూటమి పాలనలో గుంతలు లేని రోడ్లు నిర్మిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చలేదని విమర్శించారు. చెంగల వెంకటేశ్వరరావు, కొక్కిరిపాటి ఆనంద్, చలసాని నరేంద్ర, లక్ష్మణరావు పాల్గొన్నారు.

వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ విస్తృత పర్యటన.. నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పట్టణంలోని పలు వార్డుల్లో నూజివీడు మున్సిపల్ కమిషనర్ పీరయ్య శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. సచివాలయ శానిటేషన్ ఉద్యోగులకు, పారిశుద్ధ్య సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. క్లీన్ నూజివీడుగా తీర్చి దిద్దేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ వైస్‌ఛైర్మన్ సత్యనారాయణ, సీపీఎం నాయకుడు రాజు పాల్గొన్నారు.

'థాంక్యూ సీఎం సార్' అంటూ ప్రదర్శన.. నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు నియోజకవర్గాన్ని ఎన్టీఆర్ జిల్లాలో కలిపేందుకు మంత్రి వర్గం నిర్ణయం తీసుకోవడంపై నూజివీడు నియోజకవర్గం వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. శుక్రవారం నూజివీడులో పలు విద్యా సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు కలిసి స్థానిక చిన్న గాంధీ బొమ్మ సెంటరులో మానవహారంగా ఏర్పడి 'థాంక్యూ సీఎం సార్' అంటూ ఫ్లెక్సీ పట్టుకుని నినదించారు. ముఖ్యమంత్రికి, కూటమి నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆయా పాఠశాలలు, కళాశాలల కరస్పాండెంట్లు, ప్రధానోపాధ్యాయులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

అవి ఇవి అన్నీ

జూదాలతో యువత భవిత చిత్తు.. ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ప్రశాంత పల్లె వాతావరణాన్ని పాడుచేస్తూ జూద గృహాలను నడపడం ద్వారా ఈ ప్రాంత యువత భవిష్యత్తు నాశనం అవుతుందని జూద గృహాల వ్యతిరేక కమిటీ నాయకుడు మణిమాల అంకబాబు అన్నారు. ఆగిరిపల్లి మండలం పోతవరప్పాడు గ్రామ పరిధిలోని మ్యాంగో బే రిక్రియేషన్ క్లబ్ ఎదుట మూడు రోజుల పాటు యువకులు, మహిళలు క్లబ్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. శుక్రవారం ఆగిరిపల్లి ఎస్సై కె.శుభశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు.

9న గౌడ సంఘ కార్తికవన సమారాధన.. ముదినేపల్లి, న్యూస్‌టుడే: నియోజకవర్గ గౌడ సంక్షేమ సంఘం 21వ వార్షికోత్సవ కార్తిక వన సమారాధన ఈ నెల 9న వడాలి జగన్నాథ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్నట్లు సమారాధన కమిటీ ఛైర్మన్ బొర్రా శేషు తెలిపారు. సంఘీయులందరూ హాజరుకావాలని కోరారు.

కనుల పండువగా సుబ్రహ్మణ్యేశ్వర ఆలయ పునఃప్రతిష్ఠ.. కైకలూరు, న్యూస్‌టుడే: వరహాపట్నంలో కొలువుదీరిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ పునఃప్రతిష్ఠ వేడుక శుక్రవారం కనుల పండువగా సాగింది. ఈ సందర్భంగా వేద పండితులు బృందావనం లక్ష్మీనరసింహాచార్యులు వారి శిష్య బృందం ఆధ్వర్యంలో విష్వక్సేన పూజ, పుణ్యాహవచన, యంత్ర ప్రతిష్ఠ, పూర్ణాహుతి వంటి పూజా కార్యక్రమాలు, యజ్ఞాది హోమాలు వైభవోపేతంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టరు పీజేఎస్ మల్యాద్రి, ఎంపీపీ అడవి కృష్ణ పలువురు కూటమి నేతలు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక.. ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: కృష్ణాజిల్లా గుడివాడలో ఈ నెల 5న నిర్వహించిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆటల పోటీల్లో ఆగిరిపల్లి మండలం తోటపల్లి హీల్ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ వై.లతాచౌదరి తెలిపారు. అండర్-19 విభాగం అథ్లెటిక్స్‌లో కె.లక్ష్మీధర్, బి.పవన్, వి.కిశోర్ ఎంపిక కాగా, 800 మీటర్ల, 3వేల మీటర్ల పరుగు పందెం, వాలీబాల్ పోటీల్లో అండర్-17 విభాగంలో వి.అలేఖ్య ఎంపికైనట్లు తెలిపారు. వీరు త్వరలో నిర్వహించే రాష్ట్ర స్థాయిలో పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైనవారిని హీల్ వ్యవస్థాపక అధ్యక్షుడు డా.కోనేరు సత్యప్రసాద్, సీఈవో కె.అజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ ఎం.హరీశ్, పీఈటీలు నాగరాజు, శ్రీనివాసరెడ్డి, జెట్లీ తదితరులు అభినందించారు.

సృజనాత్మకతతో ఉద్యోగాలొస్తాయి!.. కలిదిండి, న్యూస్‌టుడే: చదువుకు సృజనాత్మకత తోడైతే ఉద్యోగ అవకాశాలొస్తాయని.. ఆ దిశగా బాల్యం నుంచి కృషి చేయాలని హెచ్.ఎం. జీవీ రమణ విద్యార్థులకు సూచించారు. తాడినాడ జడ్పీ ఉన్నత పాఠశాలలో క్రాఫ్ట్ ఉపాధ్యాయుడు గౌరిపర్తి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు పనికిరాని వస్తువులతో ఉపయోగకరమైన ప్రాజెక్టులు తయారు చేసి.. వాటిని శుక్రవారం బడిలో ప్రదర్శించారు. పాఠశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ తాడినాడ బాబు, సర్పంచి తాడి శ్రీనివాసరావు, విద్యా కమిటీ ఛైర్మన్ కాపవరపు సింహాద్రి అప్పారావు పాల్గొన్నారు.

ఉచితంగా కృత్రిమ కాళ్ల పంపిణీకి శ్రీకారం.. నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: రోటరీ క్లబ్ ఆఫ్ మ్యాంగో టౌన్ నూజివీడు ఆధ్వర్యంలో ఉచితంగా కృత్రిమ కాళ్లను అమర్చే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు సజ్జా శశికాంత్ తెలిపారు. అర్హత కల్గిన వారు ఈ నెల 30వ తేదీలోగా రోటరీ క్లబ్ ప్రతినిధులైన ఎస్.శశికాంత్ 9448383669, మండా శ్రీనివాసరావు 9246699568, మల్లిశెట్టి శ్రీనివాస్ 9393766555, వెంకటరత్నం 9440654166 సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని కోరారు.



(c) eenadu

ఉప్పొంగిన దేశభక్తి

వందేమాతరం 150 వసంతాల వేడుకలు కాకినాడలోని చారిత్రక ప్రాంతం గాంధీపార్కు వద్ద శుక్రవారం సాయంత్రం ఘనంగా జరిగాయి. నగరప్రజలంతా పాల్గొని సామూహికంగా గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. స్వాతంత్ర్యానికి పూర్వం కాంగ్రెస్ మహాసభల్లో జరిగిన ఘటనలు వివరిస్తూ చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు ఆకట్టుకున్నాయి. ప్రజాప్రతినిధులు, భాజపా నాయకులు, వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు

- న్యూస్‌టుడే, గాంధీనగర్

రాకాసి నత్త..

సాధారణంగా నత్తలు రెండు లేదా మూడు సెంటీమీటర్ల పొడవు ఉంటాయి. కాకినాడ నగరం కలెక్టర్ కార్యాలయంలోని ఓ చెట్టుకు పట్టుకొని ఉన్న ఈ నత్త మాత్రం దాదాపు 6 సెం.మీ. ఉంది. ఇది ఏకంగా 20 సెంటీమీటర్ల పొడవు, 10 సెంటీమీటర్ల వ్యాసం వరకు పెరుగుతుంది. అందుకే దీనిని జెయింట్ లేదా రాకాసి నత్తగా పిలుస్తారు. ఇవి మొక్కలు, పండ్లు, కూరగాయలను విపరీతంగా తింటూ రైతుల పాలిట శాపంగా మారుతున్నాయి. ప్రస్తుతం వీటి సంతానాన్ని విపరీతంగా పెంచుకొంటూ పొలాలపై దాడి చేసి పంటలను నాశనం చేస్తున్నాయని రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ కళాశాల జంతుశాస్త్ర అధ్యాపకులు కె.బాబు తెలిపారు.

- ఈనాడు, కాకినాడ

లెక్కలు తేలవు.. చిక్కులు వీడవు

ఒక్క ఏడాదిలోనే రూ.366 కోట్లు పెరిగిన డీసీసీబీ నిరర్థక ఆస్తులు

ఈనాడు, కాకినాడ

గ్రామీణ రైతులకు ఆర్థిక ఆసరా కల్పించే ఉద్దేశంతో నెలకొల్పిన సహకార బ్యాంకులు చిక్కుల్లో పడ్డాయి. నేతల పెత్తనం.. అధికారుల అలసత్వంతో నష్టాల్లో మునిగిపోయాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో బినామీల పేరిట రూ. కోట్లలో రుణాలు తీసుకున్న వారు చెల్లించకుండా ముఖం చాటేస్తున్నారు. మరోవైపు బ్యాంకులపై ఒత్తిడి తెచ్చి ప్రభుత్వ పథకాలకు రుణాలను మళ్లించడంతో రికవరీలు పడిపోయాయి. ఒక్క ఏడాదిలోనే రూ. 366 కోట్ల మేర నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏ) పెరిగిపోయాయి. సొసైటీల నుంచి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు వరకు లెక్కలు తేలడం లేదు. చిక్కులు వీడడం లేదు.

మొత్తం పీఏసీఎస్‌లు 298

డీసీసీబీ బ్రాంచీలు 53

ఆ రూ.21 కోట్లు ఎక్కడున్నాయి...

డీసీసీబీ బ్రాంచిలు ద్వారా పీఏసీఎస్‌లు రైతులకు పంట రుణాలు, ఎస్‌టీ అదర్స్, దీర్ఘకాలిక రుణాలను ఇస్తుంటాయి. వాటిని రికవరీ చేసి డీసీసీబీకి తిరిగి చెల్లిస్తుంటాయి. 2023లో డీసీసీబీ నుంచి పీఏసీఎస్‌లకు రూ. 3,087 కోట్లు రుణాలు మంజూరు చేశారు. వీటిని ఎవరెవరికి, ఎంత ఇచ్చారో.. ఆడిట్ అధికారులు పరిశీలిస్తే డీసీసీబీ, పీఏసీఎస్ లెక్కల మధ్య సుమారు రూ. 21 కోట్లు వ్యత్యాసాన్ని కనుగొన్నారు.

డీసీసీబీ కార్యాలయం..

బ్యాంకు కంటే తక్కువగా రుణాలు చూపిన సంఘాలు: 182

ఎక్కువ బకాయిలు చూపినవి: 116

నిరర్థక ఆస్తి.. రోజుకు రూ.కోటి

బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను రెండు సీజన్లకు మించి చెల్లించకపోతే వాటిని నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏ) జాబితాలో చేర్చేస్తారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పరిధిలో 2023-24లో సగటున రోజుకు రూ.కోటి మేర రుణాలు నిరర్థక ఆస్తిగా మారిపోవడం బ్యాంకు వర్గాలను ఆందోళనకు గురిచేస్తోంది.

2022-23 నాటికి ఎన్‌పీఏ: రూ.161.83 కోట్లు

2023-24 నాటికి రూ.497 కోట్లు

పథకాల రుణాలపై చేతులెత్తేశారు..

గత ప్రభుత్వం కస్టమ్ హైరింగ్ సెంటర్లు (సీహెచ్‌సీ) పేరుతో వ్యవసాయ యాంత్రీకరణకు వైకాపా నేతలు సిఫార్సు చేసిన వారికి రూ. 15 లక్షల నుంచి రూ. 40 లక్షల వరకు రుణాలు ఇచ్చారు. 2023-24 నాటికి మొత్తం రూ. 41 కోట్లు రుణాలు ఇస్తే అందులో రూ. 15 కోట్లు మాత్రమే రాబట్టగలిగారు. వీటి కోసం వెళితే ఆయా యూనిట్లలో చాలా వరకు చేతులు మారిపోవడంతో వసూలు చేయలేకపోతున్నారు.

తనివి తీరా.. జలధార

ప్రత్తిపాడు మండలం రాచపల్లి అడ్డరోడ్డు నుంచి 20 కి.మీ దూరంలో జలపాతమే ఈ 'ధార' పల్లి. పెద్దిపాలెం శివారు కిత్తమూరిపేట చంద్రబాబు సాగర్ ప్రాజెక్టు పక్కనుంచి మన్యంలోని ఎరకంపాలెం సమీప కొండల పైకి వెళ్తే ఇది కనిపిస్తుంది. ఏడాది పొడవునా జల హోరు వినిపించే ఇక్కడ తడిసి పులకించేందుకు పెద్ద సంఖ్యలో సందర్శకులు తరలివస్తుంటారు.

- న్యూస్‌టుడే, ప్రత్తిపాడు

వంతెనను వదిలేశారు..

కాకినాడలోని జగన్నాథపురం కొత్త ఎన్టీఆర్ వారధి నుంచి వార్ఫ్ రహదారికి వెళ్లే వంతెన పరిస్థితి ఇది.. అటు అమలాపురం, ఇటు రామచంద్రాపురం నుంచి వచ్చే వాహనాలన్నీ ఈ మార్గంలోనే రాకపోకలు సాగిస్తాయి. దీనికి ఇరువైపులా రక్షణ గోడలు శిథిలావస్థకు చేరుకొన్నాయి. కొన్ని చోట్ల ధ్వంసమయ్యాయి. వాహనదారులు భయం.. భయంగా నడపాల్సిన పరిస్థితి. మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

- ఈనాడు, కాకినాడ

ఎన్నాళ్లీ రహ దారుణం..

టెండర్ల దశ దాటినా కదలని పనులు

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

జిల్లాలోని ఆర్‌అండ్‌బీ రహదారుల విషయంలో గత వైకాపా ప్రభుత్వ పాపాలు ఇంకా వెంటాడుతున్నాయి. గత అయిదేళ్లలో మరమ్మతులు, విస్తరణ, అభివృద్ధి పనులు చేపట్టక.. ఎక్కడికక్కడ గుంతలు తేలి.. ప్రాణాంతకంగా మారాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక యుద్ధప్రాతిపదిక గుంతలు పూడ్చడానికి చర్యలు చేపట్టింది. తర్వాత కాకినాడ, పెద్దాపురం ఆర్‌అండ్‌బీ డివిజన్లలో 230.71 కి.మీ మేర 31 రహదారుల అభివృద్ధికి రూ. 98.25 కోట్లు మంజూరు చేసింది. వీటిలో ప్లాను, నాబార్డు ద్వారా పరిపాలనా ఆమోదం పొందిన 21 రహదారులకు టెండర్లు పూర్తి చేశారు. నాబార్డులో కొన్నింటికి వర్క్ ఆర్డర్లు ఇచ్చారు. నాలుగు నెలలుగా ఒక్క పనీ గుత్తేదారులు చేపట్టలేదు. మొంథా తుపాను ప్రభావంతో రహదారులు మరింత దెబ్బతిన్నాయి. దీంతో రాకపోకలకు అవస్థలు తప్పడం లేదు.

కాకినాడ జిల్లాలో ఇదీ పరిస్థితి:

గ్రాంటు	పనులు	రోడ్ల విస్తీర్ణం (కి.మీ)	మంజూరైన నిధులు(రూ.కోట్లలో)
ప్లాను	15	114.83	49.80
నాబార్డు	6	40	13.20
అదనపు ప్లాన్	10	75.88	35.25

అభివృద్ధికి నోచుకోని సామర్లకోట-పిఠాపురం- ఉప్పాడ రహదారి

బిల్లులు పెండింగ్‌తో...

జిల్లాలో గతంలో వివిధ గ్రాంట్ల కింద చేపట్టిన రహదారి అభివృద్ధి పనులకు సుమారు రూ. 50కోట్ల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. జగన్ ప్రభుత్వం నుంచీ వీటిని చెల్లించలేదు. కూటమి ప్రభుత్వ హామీతో గుత్తేదారులు పనులకు టెండర్లు వేసినా, పాత బకాయిలు ఇస్తేగానీ ముందుకు వెళ్లే పరిస్థితి లేదని వారు భీష్మిస్తున్నారు. కాకినాడ-సామర్లకోట మధ్య 4.5 కి.మీ. మేర రహదారి అభివృద్ధి పనులు గతంలో గుత్తేదారు నిలిపివేశారు. రూ. 1.70 కోట్లు బిల్లు చెల్లించడంతో రెండురోజులుగా మళ్లీ పనులు మొదలుపెట్టారు. దీనిపై ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ జి.కంఠ మాట్లాడుతూ పనులు చేపట్టాలని గుత్తేదార్లను నిరంతరం సంప్రదిస్తున్నామన్నారు. వర్షాలు తగ్గిన నేపథ్యంలో త్వరలో పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని, అదనపు ప్లాను గ్రాంటుకు టెండర్లు ఆహ్వానించామని పేర్కొన్నారు.

సంద్రంలో ఎడారి ఓడ

ఎడారి ప్రాంతంలో ఉండే ఒంటెకు ఎదురుగా సముద్రమే ఉంటే.. దాని ఆనందానికి అంతే లేదని చెప్పాలి. కాకినాడలోని ఎన్టీఆర్ బీచ్‌కు వచ్చే సందర్శకులను ఎక్కించుకుని తిప్పడానికి తీసుకొచ్చిన ఓ ఒంటె శుక్రవారం ఇలా సముద్రంలో జలకాలాడింది. దానికి సంబంధించిన బాలుడు తీసుకెళ్లేందుకు ప్రయత్నించినా అది కదల్లేదు. తర్వాత ఎప్పటికో బయటకొచ్చింది.

- ఈనాడు, కాకినాడ

అన్నవరంలో మెరుగ్గా నగదు రహిత లావాదేవీలు

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం సత్యదేవుని దర్శనానికి వచ్చే భక్తులకు నగదు రహిత లావాదేవీలు మరింత మెరుగుపర్చడానికి దేవాదాయశాఖ చర్యలు తీసుకుంది. ఆలయంలోని పలు ప్రాంతాల్లో కరూర్ వైశ్యబ్యాంకు ఆధ్వర్యంలో స్వయం సేవా కియోస్కులు అందుబాటులోకి వస్తున్నాయి. రాష్ట్రంలోని వివిధ ప్రధానాలయాల్లో సీఎస్‌ఆర్‌లో భాగంగా 100 కియోస్కులు ఏర్పాటు చేయడానికి బ్యాంకు ముందుకు రాగా ఇందులో అన్నవరం ఆలయానికి 8 కేటాయించారు. డిజిటల్ టెంపుల్స్ స్మార్ట్ ఎండోమెంట్స్‌కు అనుగుణంగా డిజిటల్ మౌలిక సదుపాయాలు బలోపేతం చేయడం, యాత్రికుల సౌలభ్యం, సేవా భావాన్ని మెరుగుపర్చడానికి చర్యలు తీసుకున్నారు. వేచి ఉండే ప్రదేశాలు, సమాచార కేంద్రాలు, చరవాణులను అనుమతించే ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేస్తారు. దీనిద్వారా డిజిటల్ విరాళాలు, ఈ హుండీ ద్వారా కూడా ఆలయానికి భక్తులు విరాళాలు అందించొచ్చు. రసీదు కూడా తక్షణమే వస్తుంది. ఇదిలా ఉండగా ఆన్‌లైన్ వెబ్‌సైట్, కియోస్కులు, వాట్సాప్ గవర్నన్స్ యాప్ (మన మిత్ర) ద్వారా టికెట్లు కొనుగోలు చేసే భక్తులకు సౌకర్యాలు కల్పించడానికి ప్రత్యేక క్యూలైన్లు కూడా ఏర్పాటు చేయడానికి చర్యలు చేపడుతున్నారు. ఆయా అంశాలపై దేవాదాయశాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ ఆదేశాలిచ్చారు.

డ్వాక్రా పొదుపు సొమ్ములో 50 శాతం ఫిక్స్‌డ్ డిపాజిట్

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని 20 మండలాల పరిధిలో ఉన్న 3,990 డ్వాక్రా సంఘాల పొదుపు సొమ్ములో 50 శాతం ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని అధికారులు నిర్ణయించారు. సంఘాల వారీగా వీటిని ఎఫ్‌డీఆర్ చేసి సభ్యులకు అప్పగించాలని శుక్రవారం డీఆర్‌డీఏ-సెర్ప్ పీడీ జి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన బ్యాంకు కంట్రోలర్స్, మేనేజరు, సెర్ప్ ఉద్యోగులు, సిబ్బంది సమావేశంలో తీర్మానించారు. 2025-26 సంవత్సరానికి రూ. 1,450 కోట్ల రుణాల కల్పనకు ఇప్పటికి 50 శాతం లక్ష్యం సాధించినట్లు బ్యాంకర్లు చెప్పారు. మిగతా 50 శాతం డిసెంబరు నెలఖారులోగా పూర్తి చేయాలని నిర్ణయించారు. కొన్ని బ్యాంకుల పరిధిలో కరస్పాండెంట్లు తీరు వివాదాస్పందగా ఉందని, కూరాడలో అక్రమాలే ఇందుకు నిదర్శనమన్నారు. ఈ నేపథ్యంలో ఎప్పటికప్పుడు రుణాల రికవరీ సొమ్ముల వివరాలు సభ్యుల బ్యాంకు బుక్‌లో నమోదు చేయాలని తీర్మానించారు. ప్రతీనెలా బ్యాంకు పరిధిలోడీఆర్‌డీఏ-సెర్ప్ సిబ్బందితో సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఎల్‌డీఎం సీహెచ్‌ఎస్‌వీ ప్రసాద్, డీపీఎం బొంతు వెంకటేశ్వరరావు, ఏపీఎంలు పాల్గొన్నారు.

(c) eenadu

కాపు/తెలగ/నాయుడు కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు కాపు/తెలగ/నాయుడు కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలగంటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కాపు/తెలగ/నాయుడు కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (08 నవంబర్ 2025, శనివారం), రేపు (09 నవంబర్ 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు **8008621414** & **9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసు కోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరులు బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

అంచున లారీ.. గుండెలు జారి

శంఖవరం మండలం లోని కత్తిపూడి జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున లారీ అదుపుతప్పి కల్వర్టుపైకి దూసుకెళ్లింది. జంగారెడ్డిగూడెం నుంచి విశాఖపట్నానికి పైపుల లోడుతో వెళ్తున్న లారీ ఒక్కసారిగా అదుపు తప్పింది. ఈ ఘటనలో ఎటువంటి గాయాలు కాలేదు. అదే సమయంలో వెనక నుంచి వాహనాలు రాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. - న్యూస్టుడే, శంఖవరం

ట్రాఫిక్లో చిక్కుకుని.. కదలని వాహనశ్రేణి

తుని గ్రామీణ మండలంలోని ఎర్ర కోనేరు గండి వద్ద శుక్రవారం మధ్యాహ్నం లారీని వెనుక నుంచి రాజమహేంద్రవరం నుంచి విశాఖపట్నం వైపు వెళ్తున్న బస్సు ఢీకొంది. ఆ సమయంలో బస్సులో 26 మంది ప్రయాణికులు ఉండగా ఎవరికీ ఏమీ కాలేదు. గంటపాటు ట్రాఫిక్ కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచింది. గ్రామీణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్ను నియంత్రించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు గ్రామీణ ఎస్సై కృష్ణమాచారి తెలిపారు. - న్యూస్టుడే, తుని గ్రామీణం

30 రోజులు @రూ.1.73 కోట్లు

హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది

అన్నవరం, న్యూస్టుడే: గత 30 రోజులకు అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.1.73 కోట్లు సమకూరింది. ఛైర్మన్ రోహిత్, ఈవో సుబ్బారావుల సమక్షంలో శుక్రవారం హుండీలను తెరచి లెక్కించారు. రూ.1,62,76,244 నగదు, రూ.10,61,567 చిల్లర నాణేలు మొత్తం రూ.1,73,37,811 ఆదాయం వచ్చిందని ఆలయ అధికారులు తెలిపారు. కార్తిక మాసం కావడంతో ఆదాయం అధికంగా వచ్చింది. రోజుకు హుండీల ద్వారా సరాసరి రూ.5,77,927 ఆదాయం సమకూరింది. 953 గ్రాముల బంగారం, 1,175 గ్రాముల వెండి, పలు విదేశీ డాలర్లు ఉన్నాయి. ● నేటి నుంచి రెండో శనివారం, ఆదివారం సెలవు రోజులు కావడం, కార్తిక సోమవారం సందర్భంగా అధికసంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉంది.

సత్యదేవుని సేవకు మేము సైతం..

▲ అన్నవరం ఆలయానికి 5,250 మంది రిజిస్ట్రేషన్

అన్నవరం, న్యూస్టుడే: అన్నవరం సత్యదేవుని ఆలయంలో వివిధ సేవలందించేందుకు పెద్దసంఖ్యలో ముందుకొస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఇప్పటికే సుమారు 5,225 మంది ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఇలా రిజిస్ట్రేషన్ చేయించుకున్న సేవా బృందాల్లో ప్రస్తుత కార్తీకమాసంలో రోజుకు సుమారు 200 మంది సేవలందిస్తున్నారు. ప్రధానాలయం, అన్నదానం, భక్తులకు మంచినీటి సరఫరా, క్యూలైన్లలో సేవలందించేందుకు అధికారులు వీరికి కేటాయిస్తున్నారు. 25, 50, 100 మందితో బృందాలు ఏర్పాటు చేసి రోజు వారి విధులు, రద్దీ, ఉత్సవాల సందర్భాల్లో అవసరమైన వాలంటీర్ల సంఖ్యను అధికారులు ముందుగా అంచనా వేసి బృందాలకు ముందు గానే సమాచారం అందిస్తారు.

భక్తులకు తాగునీటిని అందిస్తున్న సేవకులు

వెబ్సైట్లో నమోదు

భక్తులకు సేవలందించేందుకు సేవకులు దేవస్థానం వెబ్సైట్లో వివరాలు నమోదు చేసుకోవచ్చు. - http:///www.annavaramdevasthanam.com వెబ్సైట్లో seva registration పై క్లిక్ చేసి వివరాలు నమోదు చేయాలి. సేవ పేరు, ఎన్ని రోజులు, బృందాలుగా, వ్యక్తిగతంగా సేవ చేస్తారా, ఎందరు సభ్యులు, రద్దీ, అన్నదానం తదితర వాటిలో ఎక్కడ సేవ చేయాలనుకుంటున్నారు తెలపాలి. బృంద ప్రతినిధి చిత్రం, గుర్తింపుకార్డు, పేరు, పుట్టిన తేదీ, వయస్సు, ఫోన్ నంబరు, ఫిట్గా ఉన్నారా (మానసికంగా, శారీరకంగా సామర్థ్యంతో ఉన్నారా), చిరునామా తదితర పూర్తి వరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. బృందాలుగా సేవ చేయాలనుకుంటే బృంద సభ్యుల పేర్లు, వివరాలు తెలపాలి. వివరాలు పరిశీలించిన తర్వాత దేవస్థానం గుర్తింపుకార్డు ఇస్తారు. నేరుగా ఆలయానికి వచ్చి కూడా వివరాలు నమోదు చేసుకోవచ్చు.

బాలల హక్కులు సంరక్షిద్దాం

వాహనాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ షాన్మోహన్

పిఠాపురం, న్యూస్టుడే: బాలల హక్కులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని కలెక్టర్ షాన్మోహన్ అన్నారు. శుక్రవారం పిఠాపురంలో బాలల హక్కుల వారోత్సవాలు-2025 కార్యక్రమంలో భాగంగా బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. స్త్రీ శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇక్కడ ఒక రోజు క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమం ప్రతిరోజూ జరుగుతుందన్నారు. విద్యార్థులను ప్రభుత్వ కార్యాలయాలకు తీసుకువెళ్లి పరిపాలన, కెరీర్ గైడెన్స్, ఉద్యోగులు చేసే పనులు, అక్కడ జరిగే కార్యకలాపాలపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఆర్డీవో మల్లిబాబు, మాజీ ఎమ్మెల్యే వర్మ, డీఆర్డీఏ, జనసేన నేతలు తుమ్మల బాబు, మర్రెడ్డి శ్రీనివాస్, ఎంఈవో శ్యాంబాబు, పాఠా ఏపీడీ వసంతమాధవి పాల్గొన్నారు.

స్వాతంత్ర్య కాంక్ష రగిలించిన గీతం వందేమాతరం: భారతీయుల్లో స్వాతంత్ర్య కాంక్షను రగిలించి, ఎందరో మహనీయులకు స్ఫూర్తినిచ్చింది వందేమాతరం గీతమని కలెక్టర్ షాన్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం పిఠాపురం ఆర్ఆర్బీహెచ్ఆర్ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన వందేమాతరం 150 ఏళ్ల వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. బంకించంద్ర ఛటర్జీ గురించి విద్యార్థులకు వివరించారు. నాయకులు కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీలంక బాధితులకు ఆర్థిక సాయం

కాకినాడ నగరం: సముద్రంలో సిగ్నల్ వ్యవస్థ పనిచేయక శ్రీలంక నేవీ అధికారులకు చిక్కి జైలు పాలైన మత్స్యకార బాధిత కుటుంబాలకు శుక్రవారం స్థానికంగా జరిగిన కార్యక్రమంలో ఆర్థిక సాయాన్ని అందించారు. పంతాడి బ్రహ్మానందం, చింతా నాగేశ్వరరావు, కర్రి సూరిబాబు, కొప్పాడి శ్రీనులకు అప్పాడ సంస్థ తరఫున రూ.10 వేలు చొప్పున ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్యే కొండబాబు అందించారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ చొరవతో బాధిత కుటుంబాలను సకాలంలో స్వగ్రామాలను రప్పించామన్నారు. మత్స్యశాఖ జేడీ వి.కృష్ణారావు, అభివృద్ధి అధికారి జి.గోపి, మత్స్యకార సహకార సంఘాల ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బలసాడి రంగారావు, ఆగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పంతాడి రాజు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సాయాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే కొండబాబు

9న జిల్లా ఫెన్సింగ్ జట్టు ఎంపిక

మసీదుసెంటర్(కాకినాడ), న్యూస్టుడే: జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కన్యకాపు నగర్లోని ప్రభుత్వ అధికారుల కమ్యూనిటీ హాల్లో ఈనెల 9న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఫెన్సింగ్ జట్టు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు సంఘ కార్యదర్శి సింహాద్రి పవన్ వికాస్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ 14 ఏళ్ల వయసు నిండిన క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనడానికి అర్హులన్నారు. అదేవిధంగా 18 ఏళ్ల నిండిన వారు గతంలో ఆడిన ఫెన్సింగ్ ధ్రువపత్రంతో హాజరకావాలన్నారు. ఫెన్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి గుర్తింపు కార్డు, వయసు ధ్రువీకరణ పత్రం, వ్యక్తిగత ఫెన్సింగ్ క్రీడా పరికరాలు తెచ్చుకోవాన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారు ఈనెల 11న రాజమహేంద్రవరం జీఎస్ఎల్ మెడికల్ కళాశాలలో జరిగే 12వ ఏపీ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ సీనియర్ మెన్, ఉమెన్ ఫెన్సింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొంటారన్నారు. మరిన్ని వివరాలకు 9505846755 నంబరును సంప్రదించాలన్నారు.

తుపానుకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు అంచనాలు

కాకినాడ కలెక్టరేట్: జిల్లాలో తుపాను ప్రభావంతో దెబ్బతిన్న రహదారుల మరమ్మతులకు అంచనాలు తయారు చేయాలని ఆర్అండ్బీ కాకినాడ సర్కిల్ పర్యవేక్షక ఇంజినీరు జి.కంఠు ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఆర్అండ్బీ కార్యాలయంలో ఆయన ఇంజినీర్లతో సమీక్షించారు. యు.కొత్తపల్లి, గండేపల్లి, పెద్దాపురం మండలాల పరిధిలో 8 రహదారులు 13.4 కి.మీ మేర దెబ్బతిన్నాయని, వీటిని బాగు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. తుపాను ప్రభావంతో రూ.8.46 కోట్ల మేర ఆర్అండ్బీ రహదారులకు నష్టం వాటిల్లిందని, నివేదిక పూర్తిస్థాయిలో పంపించాలని సూచించారు. అనంతరం ఆయన జిల్లాలో రహదారుల అభివృద్ధికి మంజూరైన నిధులు, టెండర్లు, అగ్రిమెంట్లపై సమీక్షించారు. ఉప పర్యవేక్షక ఇంజినీరు వెంకటేశ్వరరావు, డీఈ నరసయ్య పాల్గొన్నారు.

గంజాయి తరలింపు.. ముగ్గురి అరెస్టు

మూడు చరవాణులు, కారు, నగదు స్వాధీనం

గండేపల్లి: కారులో గంజాయిని తరలిస్తున్న ముగ్గుర్ని అరెస్టు చేసినట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఆ మేరకు.. గండేపల్లి నుంచి ఎన్టీ.రాజపురం వెళ్లే రహదారి వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా కారులో గంజాయిని గుర్తించారు. విజయనగరం జిల్లాకు చెందిన నరసింహ సింగ్(29), తేజ(26), మహీందర్ సింగ్(25)లను పట్టుకున్నారు. 11 ప్యాకెట్లలో 21.7 కిలోల గంజాయిని, కారు, మూడు చరవాణులు, రూ.2వేలు స్వాధీనం చేసుకున్నారు. విలువ రూ.3.73.లక్షలు ఉంటుందన్నారు. ఆ ముగ్గురిపై కేసులు ఉన్నట్లు విచారణలో తేలిందన్నారు. జగ్గంపేట, కిర్లంపూడి, గండేపల్లి, సామర్లకోట, పెద్దాపురం మండలాలకు చెందిన 13 మంది వీరికి సహకరిస్తున్నట్లు గుర్తించామన్నారు. పెద్దాపురం కోర్టులో హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు సీఐ తెలిపారు. ఎస్సై శివనాగబాబు పాల్గొన్నారు.

'పిఠాపురం శాశ్వత ఎమ్మెల్యేగా పవన్ కల్యాణ్': ఎంపీ

కార్యకర్తల అభిప్రాయం తెలుసుకుంటున్న ఎంపీ ఉదయ్శ్రీనివాస్

పిఠాపురం: జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్కల్యాణ్ పిఠాపురానికి శాశ్వత ఎమ్మెల్యేగా ఉండాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పిఠాపురం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో జనసేన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. ముఖ్యతిథులుగా పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి, ఇన్ఛార్జి మర్రెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే వర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామాల వారీగా కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకున్నారు.

వందేమాతరం.. ఐక్యతకు నిదర్శనం

వేడుకలు ప్రారంభిస్తున్న భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి రాధామోహన్దాస్ అగర్వాల్, రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎంపీ సానా సతీష్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే నల్లమిల్లి

గాంధీనగర్, న్యూస్టుడే: అన్నివర్గాల ఐక్యతను చాటేలా వందేమాతర గీతం 150 ఏళ్ల వేడుకలను కాకినాడలో నిర్వహించడం సంతోషకరమని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. నగరంలోని గాంధీనగర్ పార్కు సమీపంలో శుక్రవారం రాత్రి సామూహిక వందేమాతరం ఆలాపన కార్యక్రమం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాధామోహన్దాస్ అగర్వాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు సానా సతీష్బాబు మాట్లాడుతూ మన భవిష్యత్తు తరాలకు ఇది స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని చెప్పారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ దేశ విభజనకు బీజం వేసిన చోటే దేశభక్తిని చాటేలా ఇటువంటి కార్యక్రమాలు ప్రజల్లో ఉత్సాహాన్ని పెంచుతాయన్నారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ వేడుకలు కాకినాడ ప్రాంత ప్రాముఖ్యాన్ని తెలియజేశాయని చెప్పారు. పెద్దసంఖ్యలో ప్రజలు హాజరై వందేమాతరాన్ని ఆలపించారు. భాజపా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు భాషా, పార్టీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

భార్య గొంతు కోసిన భర్త

● ఆపై పీక కోసుకొని ఆత్మహత్య
● జీజీహెచ్లో చికిత్సపొందుతున్న బాధితురాలు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్టుడే: భార్యపై అనుమానంతో పీక కోసిన భర్త, ఆపై తాను కోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్యకు తీవ్రగాయాలవ్వడంతో ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన కాకినాడ గ్రామీణం డ్రైవర్స్ కాలనీలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. కర్ణాటక రాష్ట్రం, చిందినూరుకి చెందిన పిపర్తి రాజేష్(36)కు కాకినాడ గ్రామీణం డ్రైవర్స్ కాలనీకి చెందిన దేవితో 2011లో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. రాజేష్ కర్ణాటకలో సెలూన్ నడుపుతున్నారు. దీపావళికి పిల్లలతో కలిసి అత్తగారి ఇంటికి వచ్చాడు. అక్కడి నుంచి ఈనెల 4న ఉదయం కాజులూరు మండలం శీల లోని బంధువుల ఇంటికి వెళ్లాడు. అదే రోజు సాయంత్రం భార్య, సోదరి, ఇతరులతో కలిసి స్థానిక వివేకానంద పార్కుకు వెళ్లింది. అక్కడ ఆమెకు సొంత మేనమామ కుమారుడు కనిపించడంతో అతనితో మాట్లాడింది. అది చూసిన ఓ బంధువు, రాజేష్కి చెప్పాడు. రాజేష్కి గత కొంత కాలంగా భార్యపై అనుమానం ఉంది. ఈ క్రమంలో వేరే వ్యక్తితో భార్య మాట్లాడిందని తెలిసి శుక్రవారం సాయంత్రం డ్రైవర్స్ కాలనీలో భార్య వద్దకు వచ్చి గొడవ పడి, పదునైన ఆయుధంతో ఆమె పీక కోశాడు. అనంతరం తాళ్లరేవు మండలం, పటవల పొలాల్లోకి వెళ్లి గొంతు కోసుకొని మృతిచెందాడు. అతని మృతదేహాన్ని జీజీహెచ్కు తరలించారు. దీనిపై ఇంద్రపాలెం పోలీసులు, కోరింగ పోలీసులు కేసు నమోదు చేశారు.

గాయాలతో దేవి

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	22,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	22,000-23,000
కొత్త (పచ్చి) కాయ	23,000-24,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	106-00
రిటైల్ లైవ్	133-00
డ్రెస్డ్	193-00
స్కిన్లెస్	219-00

ప్రభుత్వ ఆసుపత్రిలో 'వాట్సాప్ వైద్యం'

వైద్యురాల్లేకపోవడంతోనే గుండెపోటుతో వ్యక్తి మృతి చెందాడని బంధువుల ఆరోపణ

మలిరెడ్డి భూచక్రం (పాత చిత్రం)

సామర్లకోట, న్యూస్టుడే: ఆసుపత్రిలో డ్యూటీ డాక్టర్ అందుబాటులో లేకుండా వాట్సాప్ ద్వారా సూచనలిచ్చి రోగికి వైద్యం చేయడంతో పరిస్థితి విషమించి వ్యక్తి మృతి చెందిన ఘటనపై మృతుడి బంధువులు ఆందోళన చేశారు. బాధితుల వివరాల ప్రకారం.. సామర్లకోటకు చెందిన మలిరెడ్డి భూచక్రం(60)కు గుండెపోటు రాగా కుటుంబ సభ్యులు శుక్రవారం స్థానిక సీహెచ్సీకి తీసుకువచ్చారు. ఆ సమయంలో అక్కడున్న హౌస్సర్జన్లు రోగి పరిస్థితిని వాట్సాప్ ద్వారా డ్యూటీ డాక్టర్కు వివరించి.. ఆమె సలహాతో చికిత్స అందిస్తుండగా.. పరిస్థితి విషమించి భూచక్రం మృతిచెందాడు. సుమారు 50 నిమిషాలు ఆసుపత్రిలో వైద్యులకోసం ఎదురుచూసినా రాలేదని, మృతిచెందాక వైద్యురాలు వచ్చారని బాధితులు ఆరోపించారు. ఇక్కడ విధుల్లో ఉండాల్సిన వైద్యులు వారి సొంత ఆసుపత్రుల్లో ఓపీ చూసుకుంటున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. చర్యలు తీసుకోవాలని ఫోన్లో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. దీని గురించి డ్యూటీ డాక్టర్ వరలక్ష్మిని అడగ్గా లేబర్ వార్డులో గర్భిణికి చికిత్స చేస్తుండడంతో తాను అక్కడికి రాలేకపోయానని, భూచక్రం కడుపునొప్పి అని రాగా హౌస్సర్జన్లు వైద్యసేవలు అందించారని, అంతలో పరిస్థితి విషమించి అతను మృతిచెందాడన్నారు. అందుబాటులో లేవనే వారి ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

కెనరా బ్యాంక్ Canara Bank ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ
స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
సెక్షన్ 13(4) ... సెక్యూరిటైజేషన్ అండ్ రికన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ...
స్థిరాస్తి వివరములు ...
తేది: 06.11.2025, ప్రదేశం: కాకినాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

యూకో బ్యాంక్ కాకినాడ శాఖ
ఇ-వేలం అమ్మకం ప్రకటన (SARFAESI చట్టం 2002 క్రింద)
రిజర్వు ధర: రూ.21,06,000/- ధరావతు: రూ.2,10,600/-
తేది: 3.11.2025, ప్రదేశం: కాకినాడ — సం/- అధీకృత అధికారి, యూకో బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank కాకినాడ మెయిన్-II బ్రాంచ్ (13250)
డి.నెం.27-4-10 & 11, టెంపుల్ వీధి, కాకినాడ, కాకినాడ జిల్లా-533001. ☎ 9440905120
స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన
ఇ-వేలం తేది & సమయము: 26.11.2025, ఉ. 11.00 గం. నుండి 11.30 గం.ల వరకు
రిజర్వు ధర: రూ. 9,50,000/- — ధరావతు మొత్తం: రూ. 95,000/-
తేది: 05.11.2025, ప్రదేశం: కాకినాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

HEALTH & CARE

RHEUMATOLOGY
రుమటాలజిస్ట్
డా॥ ఎ.రామకృష్ణంనాయుడు MD, DM (Rheumatology, NIMS, HYD)
15-11-2025న (శనివారం) 11 Am to 5 PM వరకు రాజమండ్రిలో ప్రైమ్ పాత్ ల్యాబ్స్, సీసీసీ ఛానల్ ఎదురుగా, దానవాయిపేట వద్ద
ఫోన్: 94929 41177
మరియు
16-11-2025న (ఆదివారం) కాకినాడలో సేఫ్ హాస్పిటల్ నందు 10 AM to 5 PM వరకు అందుబాటులో ఉంటారు.
ఫోన్: 0884 2383366

REAL ESTATE

FLAT FOR SALE — GENERAL

Prime Area Maddipalem, behind CMR, 2 BHK 738 Sft, 47 Sq.yds, East facing, car parking100Sft, flat sale. 98494 69641/ 98481 33304.

1485 Sq.Ft semi furnished flat for sale in Gandhi Nagar Kakinada. contact Cell: 73378 33123.

HOUSE FOR SALE — AMALAPURAM

HIG-16, 313.33 చ॥గ॥ల విస్తీర్ణం, గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ తూర్పు ఫేసింగ్ & ఏర్పవంతెన మెయిన్రోడ్ ఫేసింగ్ కలిగిన బిల్డింగ్ AP హౌసింగ్బోర్డు కాలనీ, అమలాపురం నందు అమ్మకమునకు కలదు. ✆ 99630 66783.

LAND FOR SALE — JAGGAMPETA

కాట్రావులపల్లె - తిమ్మాపురం 2.5 ఎకరాలు, లేఅవుట్/ హౌస్ సైట్కి అనుకూలం మరియు పెద్దాపురం-జగ్గంపేట మెయిన్ రోడ్డుపై 1 ఎకరా గోడౌన్/ కమర్షియల్ ఉపయోగాలకు సరైన భూమి, ఫోన్: 96204 74470.

TO LET

1 BHK, Bommuru, Nr. Rajahmundry Collector Office, 24 hours Water, Car parking, New Vastu, Safety Grills, Ready 3K PM, Employee Family. Contact Cell: 9440819527.

COMMERCIAL

బ్యాంక్స్, ఆఫీస్, డెంటల్ హాస్పిటళ్లకు అనుకూలంగా రాజమండ్రి, దానవాయిపేటలో 1st ఫ్లోర్, సెల్లార్ పార్కింగ్ (లిఫ్ట్ సౌకర్యం)తో అద్దెకు కలదు. వివరములకు: 9490 811 769.

JOBS

Wanted Female Telecallers Qualification Any Degree, Age Limit: 25 to 45 Years (Must be Married) Salary upto 12,000/-. working Location: Master Minds College, Rajahmundry, Contact: 9248733370.

Loral Pumps & Engineers Required Exp Candidates in our Fishery & Dairy Steel Equipments. Autocad-2 Nos. 3-5Yr Exp., Marketing Officers-2 Nos. 3-6Yr Exp., Dairy Equipment Marketing Officers-2 Nos., Purchase Officer-1 No., Office Assistant (F)-1 No. (Language- Hindi, English), Fitter-1 No. & Argon Welder - 1 No., Office Address: Pathanamavaram, Rajahmundry, ✆ 96662 23670.

RJYలో FMCG ఉత్పత్తుల డిస్ట్రిబ్యూషన్ కొరకు సేల్స్మెన్ & డెలివరీ బాయ్స్ కావలెను. సంప్ర: టైం: 9 am - 6 pm Contact: 95507 32122.

రాజమండ్రిలో ప్రముఖ కన్స్ట్రక్షన్ కంపెనీ వివిధ విభాగాల్లో వర్క్ చేయుటకు Degree/ MBA, M/F అభ్యర్థులు కావలెను. Salary Start From 2.5 Lakhs P.A. ✆ 94941 23636.

మీ ఆలోచనే మీ సంపాదన జత కలపండి అద్భుతాలు సృష్టించండి. మినిమం upto 50K Per Month. ఈ అవకాశం మహిళలకు మాత్రమే. Cont: పద్మ ✆ 79938 36655.

రాజమండ్రి మరియు కాకినాడ ఏథర్ ఎలక్ట్రిక్ టూ వీలర్ షోరూం నందు పనిచేయుటకు సర్వీస్ మెకానిక్స్ మరియు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Ph: 800 888 4256.

శ్రీనివాస గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంట బేబి కేర్కు వర్కర్లు కావలెను. భో+ వ+ జీతం. ✆ 92814 52843, 92814 52827.

రామకృష్ణ గ్రూప్, Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు, ఇంటిపని, వంటపని, బేబికేర్ కొరకు స్త్రీ/పు కావలెను. భో+ వ+, జీతం: 16 - 18K. ✆ 9705297788, 9515108830.

మా ఆఫీసు నందు టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్, ఇన్చార్జిలు, క్యాషియర్స్, Male, Female కావలెను. Contact Cell: 96423 75791

రాజమండ్రిలో ప్రముఖ జ్యూయలరీ షోరూమ్లో పనిచేయుటకు ★బిల్లింగ్ ఎగ్జిక్యూటివ్స్ (Male) ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (Male) కావలెను. Contact Cell: 80741 56415.

రాజమండ్రిలో ప్రముఖ 2-వీలర్ ఫైనాన్స్ నందు పనిచేయుటకు ★ కంప్యూటర్ ఆపరేటర్ (F) కావలెను. టైపింగ్, Excelలో అనుభవం ఉండాలి. జీతం: 12,000 to 18,000 వరకు. Contact: 85006 44978.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-00 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కాకినాడ

పోటీపడుతున్న క్రీడాకారులు

క్రీడలకు అధిక ప్రాధాన్యం

మసీదు సెంటర్ (కాకినాడ): అంతర్ జిల్లాల ఎస్జీఎఫ్ జూడో ఛాంపియన్‌షిప్ అండర్-17 విభాగంలో బాలబాలికలకు పోటీలు కాకినాడ డీఎస్ఏ మైదానంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖర్, ఉప విద్యాశాధికారి సత్యనారాయణ హాజరై పోటీలను ప్రారంభించారు. సుమారు 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారన్నారు.

నగరంలో సినిమాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆనంద్ సినిమాస్ 4(స్క్రీన్- కృష్ణలీల, ఆర్యన్, ప్రిడియేటర్, ఫినిక్స్, బాహుబలి ది ఎపిక్, దేవీ మల్టీప్లెక్స్ 4(స్క్రీన్- ఫినిక్స్, మాస్ జాతర, ది గర్ల్ ఫ్రెండ్, కాంతారా 1, లక్ష్మీ- ది గ్రేటెస్ట్ ప్రీ వెడ్డింగ్ షో, సత్యగౌరి - ప్రిడియేటర్, తిరుమల - ఆర్యన్, సీఅండ్‌సీ 1- జటాధర, సీఅండ్‌సీ 2- కె.ర్యాంప్, శ్రీప్రియ - మాస్ జాతర, పద్మప్రియ- ది గర్ల్ ఫ్రెండ్, బాహుబలి దిఎపిక్ (మ), సూర్య1(వాకలపూడి) - మాస్ జాతర, సూర్య2 - జటాధర.

ఈనాడు కథనాలకు స్పందన

గుంతను పూడ్చారు

మసీదు సెంటర్, న్యూస్‌టుడే: కాకినాడ ప్రధానరోడ్డు మధ్యలో గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే రహదారి కావడంతో ట్రాఫిక్‌కు నిత్యం అంతరాయం ఏర్పడేది. సమస్యపై 'గుంత.. చింత' శీర్షికన ఇటీవల ఈనాడులో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. సిబ్బందిని పంపి గుంతను పూడ్చించారు.

వెలిగిన వీధి దీపం

మసీదు సెంటర్ (కాకినాడ): కాకినాడ, శాంతినగర్‌లోని ఓ వీధిలో రహదారి పక్కన వీధిదీపం వెలగక ఇబ్బందులు ఎదురయ్యేవి. సమస్యపై 'అలముకున్న అంధకారం' శీర్షికన ఈనాడులో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించి సమస్య పరిష్కరించారు.

ప్రమాదం నోరు తెరుచుకుంది

న్యూస్‌టుడే, భానుగుడి సెంటర్(కాకినాడ)

మహాలక్ష్మీనగర్‌లో స్లాబురాళ్లు శిథిలమై ప్రమాదకరంగా ఇలా..

ఆకర్షణీయ నగరంగా పేరొందిన కాకినాడలో పలు ప్రధాన రహదారులు, కాలనీ వీధుల్లో మ్యాన్‌హోల్స్‌పై ఏర్పాటుచేసిన ఇనుపచట్రాలు, కాలువలపై ఏర్పాటుచేసిన స్లాబు రాళ్లు శిథిలమై ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. రోజులు, నెలలు గడుస్తున్నా వీటికి మరమ్మతులు చేపట్టకపోవడం, శిథిలమైన స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ఏదో ఒక ప్రాంతంలో వాహన చోదకులు ప్రమాదాల బారిన పడి ఆసుపత్రి పాలవుతున్నారు.

పరిశీలన

టిడ్కో గృహ సముదాయాల వద్ద ఇనుపచట్రం లేని మ్యాన్‌హోల్..

చోరీ చేస్తున్నారు..

కొన్ని కాలనీ వీధుల్లో కాస్తంత శిథిలమైన ఇనుపచట్రాలను కొందరు ఆకతాయిలు రాత్రి సమయంలో తొలగించి ఎత్తుకెళుతున్నారు. గతంలో రేచర్లపేట, శాంతినగర్ ప్రాంతాల్లో ఇలాగే చోరీకి గురయ్యాయి. ఇక పర్లోపేట ప్రాంతంలో టిడ్కో గృహాల వద్ద 20కు పైగా మ్యాన్‌హోల్స్ ఉన్నాయి. అందులో చాలావాటికి పైకప్పులు లేవు. ఇవన్నీ చోరీకి గురయ్యాయని స్థానికులు పేర్కొన్నారు. ఇప్పటికైనా నగరపాలక అధికారులు స్పందించి రక్షణ చర్యలు తీసుకోవాలని నగర వాసులు కోరుతున్నారు.

ఈ ప్రాంతాల్లో..

● కాకినాడ జగన్నాథపురం నుంచి అన్నమ్మఘాటీ వెళ్లే రహదారిలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యాలయం వద్ద మూడు రోడ్ల కూడలిలో మ్యాన్‌హోల్‌పై ఏర్పాటుచేసిన ఇనుపచట్రం దెబ్బతింది. రెండు నెలలు గడుస్తున్నా ఇంతవరకు మరమ్మతులు చేపట్టలేదు. ● జగన్నాథపురం శివారు మహాలక్ష్మీనగర్ ప్రధాన రహదారిలో ఆలయం వద్ద మలుపులో కాలువపై ఏర్పాటుచేసిన స్లాబు రాళ్లు దెబ్బతిన్నాయి. నాలుగు నెలలు గడుస్తున్నా మరమ్మతులు చేపట్టలేదు. ● వెంకట్‌నగర్, సిద్ధార్థనగర్, జయేంద్రనగర్ తదితర ప్రాంతాల్లో కూడా ఇనుపచట్రాల సమస్య నెలకొంది. కిందకు దిగబడటం, కొన్ని ఊగిసలాడటం వంటి దృశ్యాలు కనిపిస్తున్నాయి.

అయ్యప్ప ఆలయ పునఃప్రతిష్ఠాపన

గాంధీనగర్, న్యూస్‌టుడే: భానుగుడి రిజర్వు పోలీస్ లైన్‌లో అయ్యప్ప స్వామి ఆలయ పునఃప్రతిష్ఠ కార్యక్రమాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. గతంలో ఉన్న ఆలయాన్ని పూర్తిగా పడగొట్టి శబరిమలలో అయ్యప్పస్వామి ఆలయం మాదిరి నిర్మాణం చేపట్టడంతోపాటు, స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఆలయ ప్రాంగణంలోనే వారాహి, కామాక్షి అమ్మవారితోపాటు, దత్తాత్రేయుడు, శిర్డీ సాయినాథుడు, స్ఫటిక శివలింగాలను ప్రతిష్ఠించారు. కేరళలోని అయ్యప్ప స్వామి ఆలయ ప్రధానార్చకులైన రాజీవన్ తంత్రి, బ్రహ్మదత్తం తంత్రిల ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలను పండితులు నిర్వహించారు. ఆలయ పాలక మండలి సభ్యులతోపాటు, వేలు గురుస్వామి, నాట్యాచార కృష్ణకుమార్, ఆలయ పునఃప్రతిష్ఠ కమిటీ ఛైర్మన్ పిల్లి కృష్ణ కల్యాణ్, సభ్యుల పర్యవేక్షణలో కార్యక్రమాలను నిర్వహించారు.

పూజలు నిర్వహిస్తున్న పండితులు

ఘనంగా హాకీ శత వసంతాల వేడుకలు

ధ్యాన్‌చంద్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ముఖ్యఅతిథులు

మసీదు సెంటర్ (కాకినాడ): హాకీ శత వసంతాల వేడుకల్లో భాగంగా హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో కాకినాడ డీఎస్ఏ హాకీ ఆస్ట్రో టర్ఫ్‌లో మెన్ హాకీ, ఉమెన్ హాకీ మ్యాచ్‌లను నిర్వహించామని హాకీ సంఘ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వి.రవిరాజు శుక్రవారం తెలిపారు. డీఎస్‌డీవో సతీష్‌కుమార్, సానా సతీష్‌బాబు ఫౌండేషన్ ఛైర్మన్ తలాటం హరీష్ హాజరై మైదానంలో ఉన్న ధ్యాన్‌చంద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం పోటీలను ప్రారంభించారు.

క్రీడా సామగ్రి అందజేత

మసీదు సెంటర్: కాకినాడ డీఎస్ఏలో కోకనాడా కోస్టల్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో హాకీ ఇండియా శతాబ్ది వేడుకలు నిర్వహించారు. దీనిలో భాగంగా జిల్లా విద్యా అధికారి రమేష్ హాజరై 100 హాకీ స్టిక్స్, 100 బంతులను పీడీలు, పీఈటీలకు, ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న హాకీ ఆటగాళ్లకు పంపిణీ చేశారు. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ బాషా, ఆంధ్రప్రదేశ్ హాకీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ రవిరాజు, ఎస్జీఎఫ్ కార్యదర్శి సుధారాణి, కోకనాడా కోస్టల్ స్పోర్ట్స్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

అవయవదానంతో ప్రాణాలు కాపాడొచ్చు

మసీదు సెంటర్, సాంబమూర్తినగర్: కాకినాడ జీజీహెచ్ ఎస్పీఎం గ్యాలరీలో జీవన్ దాన్ ఏపీ-సీటీసీ ఆధ్వర్యంలో రంగరాయ మెడికల్ కళాశాల విద్యార్థుల కోసం అవయవ దానంపై అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఆర్ఎంసీ ప్రిన్సిపల్ డా.ఎ.విష్ణువర్ధన్ అధ్యక్షత వహించగా, జీవన్ దాన్ ఏపీ సీటీసీ డైరెక్టర్ డా.కె.రాంబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అవయవ దానం ప్రాముఖ్యతపై వివరించారు. ట్రస్ట్ ఆసుపత్రి డైరెక్టర్ డా.రామకృష్ణ, మెడికవర్ ఆసుపత్రి నుంచి డా.శుభాకర్, ఆర్ఎంసీ వైస్‌ప్రిన్సిపల్ డా.శశి, డిప్యూటీ కలెక్టర్ శ్రీధర్ పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

మసీదు సెంటర్ (కాకినాడ): కాకినాడ పీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ న్యాయసేవ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంఎల్ఎస్‌సీ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ప్యానల్ న్యాయవాది జి.సునీల్‌కాంత్ మాట్లాడుతూ విద్యార్థులంతా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. లీగ్ సర్వీసెస్ అథారిటీ గురించి, వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయవాదులు ఏసుబాబు, ఎస్వీ నారాయణ, కళాశాల ప్రిన్సిపల్ జ్యోతుల రాంబాబు, ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యకర్తల సంక్షేమమే ధ్యేయం: ఎమ్మెల్యే

బీమా చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కొండబాబు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కార్యకర్తల సంక్షేమానికి తెదేపా ప్రాధాన్యత ఇస్తోందని నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. తెదేపా సభ్యత్వాలు కలిగి, మృతి చెందిన ఇద్దరు కార్యకర్తల కుటుంబ సభ్యులు దోనే గంగరాజు, కంచర్ల లక్ష్మిలకు రూ.5 లక్షల చొప్పున బీమా సొమ్మును జగన్నాథపురంలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే అందజేశారు. నగర తెదేపా అధ్యక్షుడు మల్లిపూడి వీరు, నాయకులు గదుల సాయిబాబు, తుమ్మల రమేష్, వమ్మి బాలాజీ, చింతలపూడి రవి, ఎస్కే రహీం తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డులకు చేయూత

చెక్కు అందజేస్తున్న ఎస్పీ బిందుమాధవ్

మసీదు సెంటర్ (కాకినాడ): ప్రమాదవశాత్తు, అనారోగ్య కారణాలతో మృతిచెందిన హోంగార్డు కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు కాకినాడ పోలీసు యూనిట్ హోంగార్డులు ముందుకు రావడం అభినందనీయమని జిల్లా ఎస్పీ బిందుమాధవ్ అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డులు పి.జాన్, సీహెచ్ భవానీలకు చేయూతగా సిబ్బంది పోగేసిన సొమ్ము రూ.4,54,000, రూ.2,00,930లను చెక్కుల రూపంలో ఆయన శుక్రవారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ హోంగార్డుల సంక్షేమానికి కృషిచేస్తామన్నారు. హోంగార్డ్సు డీఎస్పీ రాజమహేంద్రవరం పి.కిరణ్‌కుమార్, హోంగార్డ్సు ఆర్ఐ నరసింహమూర్తి పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలి

మసీదు సెంటర్ (కాకినాడ): కాకినాడ జీజీహెచ్‌లో శానిటేషన్ విభాగంలో పనిచేసే కార్మికుల వేతనాలు పెంచాలని చేపట్టిన ఆందోళన శుక్రవారం కూడా కొనసాగింది. సీఐటీయూ నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, కోకన్వీనర్లు వీరబాబు, వెంకటరమణ మాట్లాడుతూ కార్మికుల జీతాల పెంపుదల విషయంలో కాంట్రాక్టర్ ముందుకు వచ్చి సమస్య పరిష్కారం చేయాలన్నారు. జీజీహెచ్ అధికారులు కూడా ఈ విషయంలో స్పందించాలని కోరారు. రోగులకు ఇబ్బంది కలగకూడదని పోరాటం శాంతియుతంగా చేస్తున్నామన్నారు. యూనియన్ నాయకులు వాసు, ఏసు, మంగతాయారు, జనార్దన్, శ్రీను, రాము తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజు పోయినది

మహ్మద్ గౌస్, S/o (లేటు) మహ్మద్ తాజుద్దీన్, D.No.14-6-1, రామయ్య వీధి, రామకృష్ణారావుపేట, కాకినాడ సిటీ, కాకినాడ జిల్లా అను నేను ది.30-10-2025న ఇంటి దగ్గర నుండి కొత్తపేట మార్కెట్ సెంటర్‌లో గల జెరాక్స్ షాపునకు నాకు గల ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజు నెం.3872/1998 జెరాక్స్ తీయుటకు వెళుతుండగా పడిపోయినది. ఎంత వెదికినను దొరకలేదు. కావున పై నెంబరు గల దస్తావేజు ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నెంబర్‌కు తెలియజేయగలరు.

మహ్మద్ గౌస్
Cell: 99490 62580

ఘనంగా వందేమాతరం వేడుకలు

మసీద్‌సెంటర్: వివిధ వేషధారణలో పీఆర్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

సాంబమూర్తినగర్: జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న ఆర్ఎంసీ ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ తదితరులు

కాకినాడ నగరం: సాధన ఉన్నతపాఠశాలలో..

న్యూస్‌టుడే, బృందం: స్వాతంత్ర్యోద్యమంలో కీలక పాత్ర పోషించిన వందేమాతరం గీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వాడవాడలా వేడుకలు వైభవంగా నిర్వహించారు. బంకించంద్ర ఛటర్జీకి నివాళులర్పిస్తూ ఆయన, పోరాట వీరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు వివిధ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎస్పీ బిదుమాధవ్, నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, హౌసింగ్ పీడీ, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ ఎన్వీవీ సత్యనారాయణ, నారా లోకేశ్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బు, డీఈవో పిల్లి రమేష్, జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు కె.పద్మనాభం, డీఎంహెచ్‌వో డా.నరసింహానాయక్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్యకుమారి, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్తు స్తంభం

వెంకట్‌నగర్‌లోని ఓ వీధిలో విద్యుత్తు స్తంభానికి, తీగలకు పిచ్చి పాదులు అల్లుకున్నాయి. దీంతో సరఫరాకు అంతరాయం ఏర్పడవచ్చని, వర్షాలకు తీగలు తెగిపడవచ్చని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. విద్యుత్తు ప్రమాదాలు జరగకముందే ఆ శాఖ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మసీదుసెంటర్

ఎవరిష్టం వారిది.. వెళ్లే దారేది?

కాకినాడ ఆర్టీసీ బస్టాండును ఆనుకుని ఉన్న రైతుబజార్‌లో ట్రాఫిక్‌కు నిత్యం అంతరాయం కలుగుతోంది. ఉన్న కాస్తంత దారిలో ఇరువైపులా అడ్డదిడ్డంగా వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, భానుగుడిసెంటర్

అలముకున్న చీకట్లు

కాకినాడ, శ్రీనగర్ ప్రధాన రహదారి పక్కన ఉన్న ఓ వీధిదీపం వెలగడం లేదు. ఆ రహదారిపై రాకపోకలు సాగించేందుకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

పొగతో ఉక్కిరిబిక్కిరి

కాకినాడ మూడో డివిజన్ పరిధిలో సురేష్‌నగర్ 5వ వీధి ఉద్యానం రహదారిలో విద్యుత్తు సంభం వద్ద చెత్తకు నిప్పంటించడంతో దట్టమైన పొగ అలముకుంది. దీంతో అటుగా రాకపోకలు సాగించేవారు, స్థానికులు పొగతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. విద్యుత్తు స్తంభం వద్ద మంట పెట్టడంతో వైర్లు అంటుకునే ప్రమాదముందని, అధికారులు స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

మహారాజశ్రీ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు : కాకినాడ
EP No. : 61 / 2025
OS No. : 51 / 2021
Between :
చౌడారపు కాశి విశ్వనాథ్, వగైరాలు ....డిక్రీ హోల్డర్స్
మరియు
విన్నకోట శివానంద్ ... జడ్జిమెంట్ డెట్టార్
JDR : విన్నకోట శివానంద్,
తండ్రి: సత్యన్నారాయణ మూర్తి, డోర్ నెం.10-598/1, ఈశ్వర్‌నగర్, సీతమ్మ వారి సందు, మోహన్ కాన్వెంట్ వెనుక ప్రక్కన, రమణయ్యపేట, కాకినాడ

పై ఎగ్జిక్యూషన్ పిటీషన్ ఈ.పి.నెం.61/2025 లో మీరు జడ్జిమెంట్ డెట్టార్ అయ్యివున్నారు. పైన తెలిపిన పిటీషన్‌లో శ్రీ కోర్టువారి ద్వారా మీకు ఎన్నోసార్లు నోటీసులు పంపినను తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పై పిటీషన్ ది.02-12-2025 సం. తేదీన వాయిదా అయ్యివున్నది. కావున పై తేదీన పైన తెలిపిన కోర్టులో ఉదయం గం.10-30 ని.లకు హాజరై మీ అక్షేపణలు తెలియపరుచుకోవలెను. లేనియెడల పై పిటీషన్ మీ పరోక్షమున తీర్మానము చేయబడునని యిందుమూలముగా తెలియపరచటమైనది.

కాకర వెంకటేశ్వర రావు, అడ్వకేట్,
12-1-40, జవహర్ వీధి, కాకినాడ
సెల్: 98483 14081

ఆకట్టుకుంటున్న బిజినెస్ ఎక్స్‌పో

గాంధీనగర్: కాకినాడ ఎస్ఆర్ఎంటీ ఫంక్షన్ హాల్లో శుక్రవారం నుంచి మూడు రోజులపాటు జరిగే జేకాం బిజినెస్ ఎక్స్‌పోలో ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాల రిటైల్ సంస్థ సత్యా ఏజెన్సీస్ ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేసింది. ఈ స్టాళ్లలో ఎల్ఈడీ టీవీలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషిన్లు, ఏసీలు, మొబైల్స్, స్మార్ట్‌గాడ్జెట్లు వంటి విస్తృత ఉత్పత్తులు ప్రత్యేక డిస్కౌంట్లు, ఆకర్షణీయమైన బహుమతులతో అందుబాటులో ఉంచినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. అత్యుత్తమ ఉత్పత్తులను తక్కువ ధరల్లో అందించడమే ఉద్దేశమని పేర్కొన్నారు.

ఎక్స్‌పోలో సత్యా ఏజెన్సీస్ స్టాల్

స్క్వాష్ పోటీలు ప్రారంభం

మసీదు సెంటర్ (కాకినాడ): కాకినాడ డీఎస్ఏ మైదానంలో 69వ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల ఎస్జీఎఫ్ స్క్వాష్ ఛాంపియన్‌షిప్ అండర్-14, 17, 19 విభాగాల్లో బాలబాలికలకు పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ హాజరై జ్యోతిప్రజ్వలన చేశారు. ఆమె మాట్లాడుతూ స్క్వాష్ కేవలం క్రీడ మాత్రమే కాదని, శరీరం మనసును సమానంగా శక్తివంతం చేసే ఆరోగ్యకరమైన కసరత్తు అన్నారు. కొత్త స్నేహాలు, క్రమశిక్షణ, క్రీడా స్ఫూర్తి స్క్వాష్ అందించే ప్రధాన విలువలని వివరించారు. ఈ పోటీల్లో సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు. శనివారం కూడా ఈ పోటీలు కొనసాగుతాయన్నారు. హాకీ కోచ్ రవిరాజు, కాకినాడ డివిజన్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ లంకా జార్జితో పాటు వివిధ జిల్లాల పీడీలు, స్క్వాష్ కోచ్‌లు పాల్గొన్నారు.

'అక్టోబరు విప్లవ స్ఫూర్తిని కొనసాగిద్దాం'

గాంధీనగర్, న్యూస్‌టుడే: ప్రపంచ గతిని మార్చిన అక్టోబరు విప్లవ స్ఫూర్తిని కొనసాగిస్తూ, కార్మిక, కర్షక ఐక్యతతో పార్టీని బలోపేతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు అన్నారు. అక్టోబరు విప్లవ దినోత్సవం, సీపీఎం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం కచేరిపేటలోని సుందరయ్యభవన్‌లో ఆ పార్టీ నాయకులు పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. నాయకులు కరణం, దువ్వా శేషబాబ్జి, రమణి, కె.సత్తిరాజు, పద్మ పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై అలసత్వం వద్దు

కాకినాడ నగరం: నగరంలో పారిశుద్ధ్య పనులపై అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ కేటీ సుధాకర్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలో పలు వార్డులను సందర్శించి పారిశుద్ధ్య పనులపై ఆరా తీశారు.

సత్యదేవునికి రూ.10 లక్షల విరాళం

అన్నవరం: కాకినాడ వాసి ఎం.సుబ్బారావు, కనకదుర్గ శుక్రవారం అన్నవరం స్వామి సేవార్థం శివసదన్‌లో గది నిర్మాణం నిమిత్తం రూ.10 లక్షలు విరాళంగా ఈవో సుబ్బారావుకు సమర్పించారు. అధికారులు దాతకు స్వామి దర్శన ఏర్పాట్లు చేశారు.

నేడు ఆర్ఎంసీ స్వాగత వేడుకలు

సాంబమూర్తినగర్: రంగరాయ వైద్య కళాశాల 68వ ఫ్రెషర్స్ డే వేడుకలు కళాశాల ఆడిటోరియంలో శనివారం జరగనున్నట్లు కళాశాల వర్గాలు తెలిపాయి. విజయవాడ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా.జి.రఘునందన్, ప్రత్యేక అతిథులుగా పూర్వ డీఎంఈ డా.డీఎస్‌వీఎల్ నరసింహం, కళాశాల ప్రిన్సిపల్ డా.ఎ.విష్ణువర్ధన్, జీజీహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డా.పి.శ్రీనివాసన్ హాజరుకానున్నారు.

అవీ ఇవీ అన్నీ

10న ఉద్యోగ మేళా

కాకినాడ కలెక్టరేట్: కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయంలో ఈనెల 10న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు వికాస పీడీ కె.లచ్చారావు శుక్రవారం తెలిపారు. హెచ్‌సీఎల్(స్మార్ట్ బ్రెయిన్స్) కంపెనీలో నెట్‌వర్క్ ఇంజినీరు, డెస్క్‌టాప్ ఇంజినీరు, ఎల్1 సపోర్టు, డేటా సెంటర్ ఆపరేటర్ ఉద్యోగాలకు ముఖాముఖీ నిర్వహించనున్నామన్నారు. 2019-2025 మధ్యకాలంలో బీటెక్, బీసీఏ, ఎంసీఏ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులని తెలిపారు.

40 మంది ఎంపిక

గాంధీనగర్: కాకినాడ ప్రభుత్వ ఐటీఐలో శుక్రవారం అంతర్జాతీయ ఆటోమొబైల్ తయారీ సంస్థ ఇసుజు మోటార్స్ వారు నెల్లూరు శ్రీసిటీలోని కంపెనీలో పనిచేసేందుకు ఉద్యోగ మేళా నిర్వహించారు. ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు హాజరయ్యారు. 40 మంది అభ్యర్థులు కంపెనీలో ట్రైనీ ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఐటీఐ ప్రిన్సిపల్ ఎం.వేణుగోపాలవర్మ తెలిపారు.

నగీనా మసీదు అధ్యక్షుడిగా ఇక్బాల్‌అలీ

సాంబమూర్తినగర్: కాకినాడ కొత్తపేట నగీనా అధ్యక్షులుగా ఆడిటర్ ఇక్బాల్‌అలీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇంతవరకు అధ్యక్షునిగా పనిచేసిన షేక్ కాలేషా హఠాన్మరణం చెందడంతో ఆ బాధ్యతలను అప్పగించారు. ముస్లిం అడ్వకేట్స్ అసోసియేషన్, పలు ప్రజా సంఘాల నేతలు, ముస్లిం మత పెద్దలు ఇక్బాల్‌ను అభినందించారు.

ఉప్పు భూములను పేదలకు పంపిణీ చేయాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఉప్పు కమిషనరేట్ పరిధిలోని జిల్లాలో గల ఉప్పు భూముల్లో సంపన్న వర్గాలకు చెందిన కొందరు రొయ్యల సాగు చేస్తున్నారని, ఈ భూములను మత్స్యకార, బీసీ, ఎస్సీ, ఎస్టీ పేదలకు పంపిణీ చేయాలని ఆర్‌సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రంబాల సతీష్ డిమాండ్ చేశారు. శుక్రవారం కాకినాడ సాల్ట్ కమిషనరేట్ కార్యాలయం వద్ద వామపక్ష, విప్లవ పార్టీలు, బీసీ, దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌సీపీఐ ఉమ్మడి జిల్లా కార్యదర్శి శివకోటి రాజు మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలకు అవసరమైన భూములు ఏపీఐఐసీ ఆధ్వర్యంలో ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో సాల్ట్ భూములను కొనుగోలు చేసి సంపన్న వర్గాలకు దత్తత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. అనంతరం కార్యాలయంలో అసిస్టెంట్ సూపరిండెంటెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఎన్.శివ, కె.కృష్ణమోహన్, వి.మంగ, వరలక్ష్మి, జీవన పాల్గొన్నారు.

వామపక్ష, బీసీ, దళిత సంఘాల నాయకుల నిరసన

స్క్రీనింగ్‌తో క్యాన్సర్‌పై విజయం

అవగాహన ర్యాలీలో వైద్యాధికారులు

మసీదు సెంటర్, సాంబమూర్తినగర్(కాకినాడ): స్క్రీనింగ్‌తో క్యాన్సర్‌పై విజయం సాధ్యమని కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.నరసింహానాయక్ అన్నారు. శుక్రవారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని డీఎంహెచ్‌వో ఆధ్వర్యంలో డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి తెలుగుతల్లి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. డా.అరుణ, డా.చలమయ్య, సుబ్బరాజు, డా.ప్రభాకర్, డా.కృష్ణవాసన్, ఆశాలు, ఎన్సీడీ సిబ్బంది పాల్గొన్నారు. ●జంక్ ఫుడ్ వాడకం తగ్గించాలని రంగరాయ వైద్య కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్లు డా.శ్రీదేవి, డా.తిరుమలరావు అన్నారు. విభాగాధిపతి డా.పి.సుజాత ఆధ్వర్యంలో రంగరాయ వైద్య కళాశాలకు చెందిన యూజీ, పీజీ వైద్య విద్యార్థులు రేచర్లపేటలో ర్యాలీ నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డా.శిరీష, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా.రుక్మిణి, డా.సౌమ్య, డా.హరీష్, డా.శ్రావణి, డా.సుజాత, డా.సునీల్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

శరీరానికి సరిపడా అయోడిన్ అవసరం

మసీదు సెంటర్ (కాకినాడ): శరీరానికి సరిపడా అయోడిన్ అందకపోవడంతో థైరాయిడ్ గ్రంథి పనితీరు దెబ్బతిని గాయిటర్, థైరాయిడ్ గ్రంథి వాపు తదితర సమస్యలు వస్తాయని కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి అన్నారు. జాతీయ అయోడిన్ రుగ్మతల వారోత్సవాలల్లో భాగంగా డీఎంహెచ్‌వో ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీని నిర్వహించారు.

వన్ హెల్త్‌పై అవగాహన

మసీదు సెంటర్ (కాకినాడ): ప్రజల ఆరోగ్యం మానవులతో పాటు వివిధ జంతువులు, పర్యావరణంతో ముడిపడి ఉంటుందని డీఎంహెచ్‌వో అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వన్ హెల్త్‌పై నగరంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పెంపుడు జంతువులకు ఎప్పటికప్పుడు టీకాలు వేయించాలన్నారు.

తుని
• తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

రాష్ట్రస్థాయి సైన్స్ పోటీలకు కేజీబీవీ విద్యార్థినులు

శంఖవరం: కాకినాడలో మహాత్మాగాంధీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన జిల్లా స్థాయి నైపుణ్య పోటీల్లో కేజీబీవీ విద్యార్థినులు ప్రతిభ చాటారు. వొకేషనల్ ట్రేడ్ విభాగంలో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచారు. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో వీరు పాల్గొంటారని ప్రిన్సిపల్ బాలామణికుమారి తెలిపారు. విద్యార్థులు, శిక్షణిచ్చిన దేవిభవాని, ప్రశాంతి, జీసీడీవో ఉమామహేశ్వరి, ఆర్జేడీ నాగమణి, ఉపాధ్యాయులు అభినందించారు.

నైపుణ్య శిక్షణ పోటీలకు హంసవరం విద్యార్థులు

ప్రతిభావంతులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ శివలక్ష్మి

తుని గ్రామీణం: హంసవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు కాకినాడలో నిర్వహించిన జిల్లాస్థాయి నైపుణ్య శిక్షణ పోటీల్లో రెండు వృత్తివిద్యాకోర్సుల్లో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ శివలక్ష్మి తెలిపారు. ఫుడ్‌ప్రాసెసింగ్ వొకేషనల్ కోర్సులో 9 మంది బృందం డ్రాగన్‌ఫ్రూట్ జెల్లీకేకను రూపొందించారు. పైథాన్ ద్వారా రూపొందించి, హెచ్‌టీఎంఎల్, సీఎస్ఎస్ ఉపయోగించి విద్యావెబ్‌సైట్‌ను రూపొందించారు.

జగపతినగరం పాఠశాలలో క్రీడాపోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

అట్టహాసంగా క్రీడలు ప్రారంభం

కిర్లంపూడి, న్యూస్‌టుడే: జగపతినగరం గ్రామంలోని ఎస్ఎల్‌వీ ఉన్నత పాఠశాలలో నవంబరు 14 క్రీడా నోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పాఠశాల ఆవరణలో క్రీడాపోటీలను ప్రారంభించారు. ఎస్ఐ సతీష్, మాజీ సర్పంచి నాగబాబు క్రీడాజ్యోతిని వెలిగించారు. ఎస్ఎల్‌వీ సంస్థల ఛైర్మన్ తిలిసెట్టి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో క్రీడా విశిష్టతను వివరించారు. జూనియర్, సీనియర్ విభాగాల్లో పోటీలను నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ కొల్లా సత్య సరస్వతి తెలిపారు. డైరెక్టర్ కొల్లా సూరిబాబు, బాబ్జీ నాయకుడు సత్తిరాజు, ప్రధానాచార్యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జనసైనికులకు వెన్నుదన్నుగా ఉంటాం

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో జనసేన సైన్యం ఉన్నా సమన్వయం కొరవడటంతో క్షేత్రస్థాయిలో ఇబ్బందులు పడుతున్నారని పలువురు నాయకులు వాపోయారు. గెడ్డమీద ఫంక్షన్ హాల్లో శుక్రవారం జనసేన నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశం పార్టీ సమన్వయకర్త చోడిశెట్టి గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కో-ఆర్డినేటర్ గణేష్ మాట్లాడుతూ.. పార్టీ అధినేత పవన్ ఆదేశాల మేరకు జనసైనికులు, వీరమహిళలు ముందడుగు వేయాలని, కార్యకర్తలకు నష్టం, కష్టం కలిగితే పార్టీ వెన్నుదన్నుగా ఉంటుందని తెలిపారు. నాయకులు వంగలపూడి నాగేంద్ర, పి.శ్రీనివాస్, ఎస్.వీర్రాజు, శివ, సురేష్, శేషు, వి.రాము, శ్రావణి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చోడిశెట్టి గణేష్

నృత్యం భళా..

తుని పట్టణం, న్యూస్‌టుడే: రోటరీ యువజనోత్సవాల్లో భాగంగా నిర్వహించిన నృత్య పోటీల్లో అనేక పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు ప్రతిభ చూపారు. సంప్రదాయ కూచిపూడి, భరతనాట్యంతోపాటు, హుషారెత్తించే వివిధ సినిమా పాటలకు స్టెప్పులు వేసి అదరగొట్టారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పి.నాగిరెడ్డి, ప్రసన్నకుమార్, న్యూజనరేషన్ మంత్ ఛైర్మన్ దండెం మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా పోటీలు

తుని పట్టణం, న్యూస్‌టుడే: రిమ్‌జిమ్ పోటీలు శ్రీప్రకాష్ విద్యాసంస్థల్లో రెండోరోజు శుక్రవారం ఉత్సాహంగా సాగాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు యోగా, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చూపారు. విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీసేందుకు ఏటా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సీహెచ్ విజయ్‌ప్రకాష్ తెలిపారు. సీనియర్ ప్రిన్సిపల్ ఎంవీవీఎస్ మూర్తి, ప్రోగ్రామ్ కన్వీనర్ నీఖాదేవి, అకడమిక్ ఇన్‌ఛార్జులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దారిమళ్లుతున్న వాహనాలతో బేజారు

గడ్డర్లున్నా వెనక్కితగ్గని వైనం

భారీ వాహనాలు వెళ్లకుండా అడ్డుగా వేసిన గడ్డర్లు

న్యూస్‌టుడే- కిర్లంపూడి, జగ్గంపేట గ్రామీణం: హైవేపై వెళ్లాల్సిన వాహనాలు టోల్‌ప్లాజాకు అర కి.మీ. సమీపానికి వచ్చేసరికి దారి మళ్లుతున్నాయి. ఇటు టోల్‌ప్లాజా రుసుము ఎగవేత ఒక కారణమైతే. . వారు తరలిస్తున్న అనధికారిక వస్తువులు పోలీసుల కంటపడకుండా పక్కదారి పట్టిస్తున్నారు. కిర్లంపూడి మండలం కృష్ణవరం టోల్‌ప్లాజాకు సమీపంలో ఇటు సోమవరం గ్రామం, అటు బూరుగుపూడి, రామవరం గ్రామాల వెంబడి వాహనాలను దారి మళ్లిస్తున్నారు. వీటి నిరోధానికి పోలీసులు, టోల్‌ప్లాజా నిర్వాహకులు, ర.భ.శాఖల అధికారులు రోడ్డుకు అడ్డుగా ఇనుప గడ్డర్లను ఏర్పాటు చేశారు. దీంతో వాహనదారులు వాటిని ధ్వంసం చేసి మరీ ముందుకు సాగుతున్నారు. ఈ విధంగా రోజూ ఆయా మార్గాల వెంబడి సుమారు 500 వరకు వాహనాలు దారి మళ్లుతున్నట్లు తెలుస్తోంది. వీటిల్లో గంజాయి, గోవుల తరలింపు, అనుమతుల్లేని వస్తువులను యథేచ్ఛగా తరలింపునకు ఈ మార్గాన్ని ఎంచుకుంటున్నారు. దీంతో పుష్కర, పోలవరం కాలువగట్లతోపాటు కిర్లంపూడి మండలంలో కృష్ణవరం, సోమవరం, జగ్గంపేట మండల పరిధిలోని రామవరం, మర్రిపాక, ఇర్రిపాక గ్రామాల పరిధిలో రోడ్లు ధ్వంసమవుతున్నాయని గ్రామస్థుల ఆందోళన. కృష్ణవరం గ్రామస్థులైతే రోడ్డుకు అడ్డుగా మేకులు కొట్టడం, రామవరం గ్రామస్థులు బండరాళ్లు అడ్డు పెట్టడం తీవ్రతను తెలుపుతుంది.

భారీ వాహనాలపై కఠిన చర్యలు

హైవేపై ప్రయాణించే భారీ వాహనాలు దారిమళ్లుతున్న విషయం వాస్తవమే. వాటిని నిరోధించేందుకు గ్రామాల కూడలి వద్ద పోలీసు పికెట్ ఏర్పాటు చేయడంతో నిరంతరం నిఘా ఉంచుతున్నాం. దీంతోపాటు రోడ్లకు అడ్డుగా గడ్డర్లను సైతం ఏర్పాటు చేశాం. రాత్రి సమయంలో వీటిని వాహనదారులు ధ్వంసం చేస్తున్నారు. ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

- వైఆర్‌కే శ్రీనివాస్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్, జగ్గంపేట

ఉపాధిమేళాలో 64 మందికి ఉద్యోగావకాశాలు

జగ్గంపేట, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతీ, యువకులు జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సూచించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. 10 కంపెనీలలో 650 ఉద్యోగాలకు నిర్వహించిన ఇంటర్వ్యూలకు 247 మంది హాజరయ్యారు. వీరిలో 64 మంది ఎంపికయ్యారు. వీరికి నియామక పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు.

సినీ కళాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహం: యనమల

తుని గ్రామీణం: ఔత్సాహిక సినీ కళాకారులను కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. తేటగుంటలో శుక్రవారం 'రోలుగుంట సూరి' చిత్రబృందం మర్యాదపూర్వకంగా యనమలను కలిశారు. చిత్రం మంచి విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

సిమెంట్ ప్లాట్‌ఫామ్ నిర్మాణానికి చర్యలు

తుని: మార్కెట్‌యార్డు - ఏరియా ఆసుపత్రి మధ్యన రహదారి పక్కనే సీసీ ప్లాట్‌ఫామ్ నిర్మాణానికి పురపాలక ఛైర్‌పర్సన్ నార్ల భువన సుందరి శుక్రవారం శంకుస్థాపన చేశారు. కౌన్సిలర్ భారతి, డీఈ సతీష్, పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుకు రాయితీలు

తుని గ్రామీణం, కోటనందూరు, శంఖవరం, న్యూస్‌టుడే: చిరుధాన్యాలు సాగుచేసే రైతులకు రాయితీలు మంజూరు చేస్తున్నట్లు డీడీఏ బుల్లిబాబు తెలిపారు. పి.కొత్తాంలో శుక్రవారం జాతీయ ఆహార భద్రత మిషన్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలు చేసే రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. చిరుధాన్యాలు సాగు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఆత్మ కమిటీ ఛైర్మన్, సభ్యులతో ఎమ్మెల్యేలు నెహ్రూ, సత్యప్రభ, తదితరులు

అన్నదాతలకు అందుబాటులో ఆత్మ కమిటీ

జగ్గంపేట: జగ్గంపేట, ప్రత్తిపాడు నియోజకవర్గాలకు సంబంధించి ఆత్మ కమిటీ ఆధ్వర్యంలో ఛైర్మన్, సభ్యులు రైతులకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్యప్రభ సూచించారు. శుక్రవారం కాపు కళ్యాణ మండపంలో ఆత్మ కమిటీ ఛైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేలు ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. 'ఆత్మ' ఛైర్మన్ పైడిపాల సూరిబాబు, 24 మంది కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారాలు చేయించారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్, జనసే ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్, నాయకులు అడపా భరత్, అప్పలరాజు, లచ్చయ్యదొర, కొండబాబు, జీను మణిబాబు, పాల్గొన్నారు.

ఘనంగా కార్తిక వనసమారాధనలు

తుని పట్టణం, తుని గ్రామీణం, కిర్లంపూడి : పెంటకోట రోడ్డులో ఉన్న గెడ్డమూరి వారితోటలో ఆర్యవైశ్యుల కార్తిక వనసమారాధన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. వైశ్య ఫెడరేషన్ అధ్యక్షుడు కోన శ్రీనివాసరావు హాజరై ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నార్ల రత్నాజీ, కార్యవర్గ సభ్యుడిగా కడిమిశెట్టి సూర్యప్రకాష్‌ను నియమించినట్లు ప్రకటించారు. ● జగన్నాథగిర సమీపంలో మామిడితోటలో తుని, పాయకరావుపేట వెల్డింగ్ దుకాణదారుల అసోసియేషన్ ఆధ్వర్యంలో వనసమారాధన నిర్వహించారు. సంఘ గౌరవ అధ్యక్షుడు వెంకటరమణరాజు, అధ్యక్షుడు ప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు.● జగపతినగరం అభయదుర్గాదేవి అమ్మవారి ఆలయ ఆవరణలో వనసమారాధనను నిర్వహించారు.

ఆధ్యాత్మిక వెలుగులు

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి విశాఖపట్నం కంచరపాలెంకు చెందిన గురునందరావు రూ.1,01,116, జగ్గంపేటకు చెందిన కె.శ్రీనివాసరావు రూ.లక్ష విరాళాన్ని శుక్రవారం ఈవో సుబ్బారావుకు అందజేశారు. ● కాకినాడకు చెందిన ములకల సుబ్బారావు, కనకదుర్గ శుక్రవారం శివసదన్‌లో గది నిర్మాణం నిమిత్తం రూ.10 లక్షలు విరాళంగా ఈవో సుబ్బారావుకు సమర్పించారు.

తుని గ్రామీణం: ఎర్రకోనేరులో కొలువుదీరిన విజయదుర్గ అమ్మవారి వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు పప్పు రాంబాబు ఆధ్వర్యంలో అమ్మవారి ఆలయంలో శాంతి, చండీహోమం నిర్వహించారు.

కిర్లంపూడి: సింహాద్రిపురం గ్రామంలో అయ్యప్పస్వాములు లక్షబిల్వార్చన, పడిపూజా కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కందా నానాజీ గురుస్వామి ఆధ్వర్యంలో వడిశలేరుకు చెందిన రాంబాబు గురుస్వామి, పిఠాపురానికి చెందిన విజయగురుస్వామి పూజాకార్యక్రమం నిర్వహించారు.

జగ్గంపేట గ్రామీణం: కాండ్రేగులలో సోమాలమ్మ ఆలయం వద్ద అన్నదానం నిర్వహించారు. గ్రామదేవత వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం జరిగింది.

సింహాద్రిపురం: గురుస్వామిని సన్మానిస్తున్న అయ్యప్పస్వాములు

ఉత్సాహంగా.. వందేమాతరం వేడుక

అన్నవరం: 150 వలయాకారంలో విద్యార్థులు

న్యూస్‌టుడే బృందం: వందేమాతరం 150 ఏళ్ల సంబరం తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట నియోజకవర్గాల్లో ఘనంగా జరిగింది. స్వతంత్ర పోరాటానికి వందేమాతర గేయం స్ఫూర్తినిచ్చిందని అధికారులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. సర్కిల్ పరిధిలోని ఎస్సైలు, సీఐలు వందేమాతరం ఆలపించారు. భారతమాతకు వందేమాతరం నీరాజనంగా నిలుస్తుందని ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, సత్యప్రభ పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, గురుకులాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఐక్యంగా గీతాలాపన చేశారు. విద్యార్థులు 150 వలయాకారంలో ప్రదర్శన ఆకట్టుకుంది. విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

తుని గ్రామీణంలో..

విద్యార్థులకు పౌర సేవలపై అవగాహన

ప్రత్తిపాడు, తుని గ్రామీణం, కోటనందూరు, జగ్గంపేట, న్యూస్‌టుడే: బాలల హక్కుల వారోత్సవాలను జగ్గంపేటలో సీడీపీవో పూర్ణిమ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. తపాలాశాఖ, పోలీస్‌స్టేషన్, తదితర కార్యాలయాలకు విద్యార్థులను తీసుకెళ్లి ఆయా శాఖల పనితీరును వివరిస్తారు.

జగ్గంపేటలో ర్యాలీ

● ప్రభుత్వం-సుపరిపాలనపై విద్యార్థులకు అవగాహన పెంచే కార్యక్రమాల్లో భాగంగా జిల్లా స్త్రీ శిశు సంక్షేమాధికారిణి సీహెచ్.లక్ష్మి, సీడీపీవో పద్మావతి నేతృత్వంలో విద్యార్థులు ప్రత్తిపాడు తహసీల్దార్, మండల పరిషత్, ఫైర్ స్టేషన్, సచివాలయాలు సందర్శించారు. మండల పరిషత్‌లో విద్యార్థుల క్షేత్ర పర్యటనలో ఎమ్మెల్యే సత్యప్రభ పాల్గొన్నారు. ● బాలల హక్కులను కాపాడేందుకు ప్రతి అధికారి కృషిచేయాలని కోటనందూరు ఎస్సై రామకృష్ణ సూచించారు. విద్యార్థులకు పోలీసుల విధులను వివరించారు. సీడీపీవో శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు ఫైర్ ఆఫీస్ సందర్శనలో విద్యార్థులు

తాడువాయి వద్ద బైకులు ఢీ.. మాలధారుడి మృతి



ప్రత్తిపాడు, ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: బవురువాక పంచాయతీ తాడువాయి రహదారిపై గ్రామ సమీపంలో మోటారు సైకిళ్లు ఢీకొన్న ఘటనలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి జీఎస్ఎల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. ఎస్సై లక్ష్మీకాంతం తెలిపిన వివరాలివీ.. ఉండ్రాజవరం మండలం తాడిపర్రుకు చెందిన **గెల్లి సాయిరాం**(25) మరో ఐదుగురు స్నేహితులతో కలిసి అయ్యప్ప దీక్షలో ఉన్నారు. వీరు శంఖవరం మండలం సిద్ధివారిపాలెం వద్ద ఉన్న ఆంధ్రా శబరిమల దర్శించి గురువారం మోటారుసైకిళ్లపై తిరిగి వస్తున్నారు. తాడువాయి వద్ద ఎదురుగా మోటార్ సైకిల్‌పై నిర్లక్ష్యంగా వస్తున్న ఇద్దరు వ్యక్తులు సాయిరాం వాహనాన్ని ఢీ కొనడంతో అతనితో పాటు వెనుక కూర్చున్న పవన్ సాయికి గాయాలయ్యాయి. సాయిరాం చికిత్స పొందుతూ మృతిచెందారు. తండ్రి రామయ్య, తల్లి అమ్మాజీ, అన్నయ్య అయ్యప్ప భోరున విలపించారు.

పారిశుద్ధ్యాన్ని పట్టించుకోండి..!

మండల కేంద్రమైన తొండంగి పలు వీధుల్లో చెత్త కుప్పలు పేరుకుపోతున్నాయి. వారానికి ఒక్క రోజు కూడా చెత్త తరలించేందుకు పంచాయతీ ట్రాక్టర్ వీధుల్లో తిరగడం లేదని గ్రామస్థుల ఆరోపణ. మురుగు కాలువలు పూడికతో నిండుకుంటున్నా తీసిన దాఖలాలు లేవు. ఇటీవల మొంథా తుపానుతో పరిసరాలు అధ్వానంగా మారినా పారిశుద్ధ్య పనులు ఎక్కడా జరగలేదు. శుక్రవారం పారిశుద్ధ్య కార్మికులు పంచాయతీ ట్రాక్టర్‌పై కుర్చీలు, ఇతర సామగ్రిని ప్రధాన రహదారిపై తరలిస్తూ కనిపించడం గమనార్హం- న్యూస్‌టుడే, తొండంగి

రోడ్ల ధ్వంసం పట్టదా..!

జగ్గంపేట గ్రామీణం మండలంలోని రాజపూడిలో గాంధీబొమ్మ సెంటర్‌లో సీసీ రోడ్డు ధ్వంసమైంది. రూ. లక్షలు వెచ్చించి గ్రామాల్లో నిర్మిస్తున్న సీసీ రోడ్లపై కనీస పర్యవేక్షణ లేకపోవడంతో తక్కువరోజులకే పగుళ్లు ఏర్పడి పాడవుతున్నాయి. రోడ్డు నిర్మాణం చేపట్టిన గుత్తేదారుడు నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి వస్తోందని స్థానికులు వాపోతున్నారు.

– న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం

ప్రమాదవశాత్తు కాలువలో పడి యువకుడి మృతి

గండేపల్లి: చేతికి అందొచ్చిన కుమారుడు అనుకోకుండా మృతిచెందడంతో ఆ తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. రోజూ తనతో తిరిగే తమ్ముడు ఇక రాడని తెలిసి ఆ అన్న కన్నీటి పర్యంతమయ్యాడు. ఎస్సై శివనాగబాబు తెలిపిన వివరాలివీ.. గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన యడాల దుర్గాప్రసాద్(21) ఈనెల 5న రాత్రి గ్రామ శివారులోని పోలవరం కాలువ వద్దకు కాలకృత్యాలకు వెళ్లాడు. అనుకోకుండా కాలుజారి పడిపోయాడు. ఎవరు చూడకపోవడంతో మునిగిపోయాడు. శుక్రవారం ఉదయం అటుగా వెళ్లిన కొందరు మృతదేహాన్ని చూసి, కుటుంబసభ్యులు, పోలీసులకు తెలిపారు. మృతదేహం దుర్గాప్రసాద్‌గా నిర్ధారించారు. మృతుడి అన్న శివకుమార్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. దుర్గాప్రసాద్ 5 నుంచి కనిపించకపోవడంతో 6న దుర్గాప్రసాద్ అమ్మమ్మ జగ్గంపూడి పద్మావతి ఫిర్యాదుతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. మృతుడు రంగంపేట ఏడీబీ రోడ్డులో మెకానిక్‌గా పనిచేస్తున్నారు. మృతదేహాన్ని జడ్.రాగంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

స్టేషన్ ఇక్కడొద్దని వినతి

రౌతులపూడి, న్యూస్‌టుడే: రౌతులపూడి మార్కెట్ సమీపంలో ఉన్న ఖాళీ స్థలంలో పోలీస్‌స్టేషన్ నిర్మాణం వద్దని సుర్ల శ్రీనివాస్, చిన్నబాబు, సత్తిబాబు, భద్రాచలం తదితరులు పోలీసులను కోరారు. ఖాళీ స్థలంలో గ్రంథాలయం, పార్కు వంటివి ఏర్పాటుచేయాలని కోరారు.

చిత్రలేఖనం.. సృజనకు దర్పణం

'ఈనాడు, ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

బొమ్మలు వేస్తున్న విద్యార్థినులు, బహుమతులు, ప్రశంసా పత్రాలు అందుకున్న విజేతలు

తుని, న్యూస్‌టుడే: తుని పట్టణంలోని జడ్పీ బాలికోన్నత పాఠశాల, భాష్యం స్కూల్‌లో శుక్రవారం 'ఈనాడు, ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండుగ' అనే అంశంపై చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థినులు పాల్గొని చిత్రాలను గీశారు. ఉపాధ్యాయులే న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ✦ జడ్పీ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు టి.మహేశ్వరి, కె.కుందన, ఎ.దేవీశ్రీలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి హెచ్ఎం జి.జయంతి, ఉపాధ్యాయులు గిరి, డీవీఎల్ఎన్ ప్రసాద్, పీడీలు కె.లక్ష్మీ, ఆర్.భవానీలు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ✦ భాష్యం స్కూల్‌లో కె.బిందుశ్రీ, పి.లిఖితదేవి, కె.హేమితశ్రీలు మొదటి మూడు స్థానాలు కైవశం చేసుకున్నారు. విజేతలకు ప్రిన్సిపల్ ఆర్ఎస్ఎస్ రంగబాబు, ఛాంప్స్ ప్రిన్సిపల్ ఎం.శ్రీలక్ష్మీ ఉపాధ్యాయులు ఎన్.ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ ఎం.అశోక్‌లు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

భాష్యం స్కూల్లో విద్యార్థులు, విజేతలతో ఉపాధ్యాయులు

బోధనా పద్ధతుల నాణ్యతపై శిక్షణ

కిర్లంపూడి, రౌతులపూడి, న్యూస్‌టుడే: బోధనా పద్ధతుల నాణ్యత, తరగతి సంస్కృతి, బోధన నిర్వహణ, సామాజిక భావోద్వేగ నైపుణ్యాలు ఆధారంగా టీచ్‌టూల్ పేరుతో రెండు రోజులపాటు మాస్టర్ ట్రైనర్లు, పరిశీలకులకు శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం కిర్లంపూడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రౌతులపూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఎంఈవోలు జి.జోసప్, ఎమ్.చిన్నారావు, సతీష్‌బాబు, కొండబాబు తెలిపారు. రిసోర్సు పర్సన్లుగా యన్.కన్నబాబు, అల్లు నాగేశ్వరరావు వ్యవహరించారు. హెచ్ఎంలు, సహాయ కో-ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - పంచాయతీరాజ్ శాఖ

సంక్షిప్త టెండర్ నోటీసు నెం. 25/2025 **తేది: 07-11-2025**

ఎంజీఎన్ఆర్ఇజిఎస్ (MGNREGS) కార్యక్రమం క్రింద రౌతులపూడి మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో చేపట్టవలసిన పనుల కొరకు పదార్థాలు / నైపుణ్యం కలిగిన మరియు అర్థ నైపుణ్యం కలిగిన కార్మికులు /యంత్రాలు సరఫరా చేయుటకు మూసివేసిన టెండర్లు ఆహ్వానించబడుతున్నాయి.
టెండర్ షెడ్యూల్స్ జారీ తేదీలు: 10-11-2025 నుంచి 17-11-2025 వరకు సాయంత్రం 5.00 గంటల వరకు, ఎం.పి.డి.ఒ కార్యాలయం, రౌతులపూడి మండలంలో
టెండర్ షెడ్యూల్స్ స్వీకరణకు చివరి తేది: 18-11-2025 మధ్యాహ్నం 2.00 గంటల వరకు
బిడ్ సమర్పణకు చివరి తేది : 18-11-2025 సాయంత్రం 5.00 గంటలకు
టెండర్లు తెరుచు తేది : 19-11-2025 ఉదయం 11.00 గంటలకు
టెండర్ షెడ్యూల్స్ ధర : రూ. 2,000/-

టెండర్ ఆమోదించే అధికారి ఏదైనా టెండర్ లేదా అన్ని టెండర్లను అంగీకరించే లేదా తిరస్కరించే హక్కును కలిగి ఉంటారు. అలాగే కాంట్రాక్ట్ ఇవ్వకముందే ఎప్పుడైనా టెండర్ ప్రక్రియను రద్దు చేసే అధికారం ఆయనకు ఉంది. ఈ చర్యవల్ల ప్రభావిత బిడ్డర్ లేదా బిడ్డర్లపై ఎటువంటి బాధ్యత లేదా వారికి ఆ నిర్ణయానికి గల కారణాలు తెలియజేయాల్సిన బాధ్యత టెండర్ ఆమోదించే అధికారికి ఉండదు.
సం/- **మండల పరిషత్ అభివృద్ధి అధికారి,** మండల ప్రజా పరిషత్, రౌతులపూడి(మం)

కాలనీల్లో తాగునీటికి కటకట

లబ్ధిదారులకు మౌలికవసతులు మృగ్యం

న్యూస్‌టుడే, తొండంగి:

ఇళ్లిచ్చారు.. తాగునీరు రాకుండా చేశారంటూ బెండపూడి జగనన్న కాలనీవాసులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గత వైకాపా ప్రభుత్వంలో జగనన్న కాలనీ పేరుతో ఇళ్ల స్థలాలు ఇచ్చి అన్ని మౌలిక సదుపాయాలు సమకూరుస్తామంటూ గొప్పలు చెప్పారు. క్షేత్రస్థాయిలో భిన్న పరిస్థితి. ఇళ్ల స్థలాలు ఇచ్చి పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించకుండా చేతులు దులుపుకొన్నారు. బెండపూడి గ్రామానికి కి.మీ. దూరంలో ఉన్న పొలాల్లో స్థలాలు ఇచ్చారు. ఇళ్లులేని పేదలు 50 మంది వరకు ఇళ్లు నిర్మించుకున్నారు. అక్కడ మంచినీటి ట్యాంకు నిర్మించినా, కొళాయిలు వేసినా నీరు రాక కాలనీవాసులకు అవస్థలు తప్పడం లేదు. తాగునీరు వచ్చేలా చూడాలని పంచాయతీ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.

నీటి కోసం ఆటోలో వెళ్తున్న స్థానికులు

ఇళ్లు ఖాళీచేసి వెళ్లిపోవాల్సిందే..

బెండపూడి జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు లేవు. రహదారులు పూర్తిస్థాయిలో లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు. తాగునీరు రాక గ్రామంలోకి ఆటోలో వెళ్లి డ్రమ్ములతో తెచ్చుకుంటున్నామని, కొందరు నీరు తెచ్చుకునే వీలు లేక నాలుగైదు కుటుంబాలు ఇళ్లు ఖాళీ చేసి వెళ్లిపోవడం గమనార్హం. గత ప్రభుత్వంలో అధికారులు ఎవరూ పట్టించుకోలేదని కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుని కాలనీవాసులకు తాగునీరు వచ్చేలా చూడాలని వారు కోరుతున్నారు.

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

అవగాహన కల్పిస్తున్న మేనేజర్ గణపతి

ఉద్యమ్ ప్రయోజనాలపై అవగాహన

పెదపూడి, న్యూస్‌టుడే : మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలను అందిస్తుందని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ గణపతి అన్నారు. శుక్రవారం పెదపూడి వెలుగు కార్యాలయంలో మహిళలకు ఉద్యమ్ రిజిస్ట్రేషన్ రెండోదశ నమోదుపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ చిరువ్యాపారులకు ప్రభుత్వ గుర్తింపు ధ్రువపత్రం, బ్యాంకు రుణం, వడ్డీపై రాయితీ తదితర ప్రయోజనాలు పొందవచ్చన్నారు.

సాల్ట్ భూములు పేదలకు పంచాలి

కరప: ఖాళీగా ఉన్న సాల్ట్ భూములను సాగు చేసుకునేందుకు పేదలకు పంచాలని ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వల్లూరి రాజబాబు డిమాండ్ చేశారు. కరప మండలం పెనుగుదురులో శుక్రవారం ఆయన పలువురితో కలిసి సాల్ట్ భూముల వద్ద నిరసన తెలిపారు.

కుట్టు మిషన్ల పంపిణీ

సామర్లకోట గ్రామీణం: కాపవరంలో మహిళలకు శుక్రవారం కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. గుడ్‌విల్ మినిస్ట్రీస్, వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామంలో మహిళలకు కుట్టు శిక్షణ కార్యక్రమం నిర్వహించి మిషన్లు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి మాధవరావు, యోహాను, రాజు, వెంకటేశులు, సుబ్రహ్మణ్యం, రాంబాబు పాల్గొన్నారు.

సర్వే పరిశీలన

పెద్దాపురం: పట్టణ పరిధిలోని వివిధ పరిశ్రమల్లో ఆస్తి పన్ను విధించడానికి నిర్వహిస్తున్న సర్వే తీరును శుక్రవారం పురపాలిక కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి పరిశీలించారు.

వందేమాతరం.. పలికింది ప్రతిగళం

కాకినాడ గ్రామీణ ఎంపీడీవో కార్యాలయంలో విద్యార్థులతో ఎమ్మెల్యే నానాజీ

సర్పవరం, కరప: స్వాతంత్ర్యోద్యమంలో ప్రేరణాత్మక గీతంగా నిలిచిన బంకించంద్ర ఛటర్జీ రచన వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఆ వేడుకను ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు శుక్రవారం అంతటా ఆనందంగా నిర్వహించారు. ✦ సామర్లకోట: పట్టణంలోని పురపాలిక కార్యాలయంలో కమిషన్ శ్రీవిద్య, రైల్వేస్టేషన్‌లో మేనేజర్ రమేష్ ఆధ్వర్యంలో, బచ్చు ఫౌండేషన్ పురపాలిక ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం సాయి రామకృష్ణ, ఎంఈవోలు శివరామకృష్ణయ్య, పుల్లయ్య పాల్గొన్నారు. ✦ పిఠాపురం: వందేమాతరం స్ఫూర్తి గీతమని కలెక్టర్ షాన్‌మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం పిఠాపురం ఆర్ ఆర్‌బీహెచ్‌ఆర్ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన వందేమాతరం 150 ఏళ్ల వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ✦ పెద్దాపురం: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకట సూర్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు. ✦ పెదపూడి: ఎంపీడీవో కార్యాలయంలో గీతాలాపన చేశారు.

హార్వెస్టు పాఠశాలలో 150 ఆకృతిలో విద్యార్థులు

బెటాలియన్‌లో ఛటర్జీకి నివాళి అర్పిస్తున్న కమాండెంట్ నాగేంద్రరావు, అధికారులు

కరపలో పాల్గొన్న ఎంపీడీవో శ్రీనివాస్ తదితరులు

సీపీఎం ఆవిర్భావ దినోత్సవం

పెద్దాపురం: స్థానిక వరహాలయ్యపేటలోని యాసలపు సూర్యారావు స్మారక భవనంలో శుక్రవారం సీపీఎం ఆవిర్భావ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ ప్రసంగించారు. నాయకులు సూరిబాబు, క్రాంతికుమార్, సత్తిబాబు, పెంటయ్య, రాంబాబు, మరిడయ్య, శ్రీనివాస్, పద్మ, లక్ష్మి, గంగ, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్

ఆలయంలో నిత్యాన్నదానానికి విరాళం

పిఠాపురం: పిఠాపురం పాదగయ క్షేత్రంలో నిర్వహిస్తున్న అన్నదానానికి దాతల సహకారం మరువలేనిదని ఈవో జగన్మోహన్‌శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆలయానికి వచ్చిన గొల్లప్రోలుకు చెందిన దంగేటి రవికుమార్, సాయిరత్నం దంపతులు కుక్కుటేశ్వరస్వామి దేవస్థానంలోని నిత్యాన్నదాన ట్రస్టుకు రూ. 1,00,116 విరాళం ఈవోకు అందజేశారు. దంగేటి అప్పన్న, అచ్యుత పేరున ఏటా కార్తిక పౌర్ణమి రోజున అన్నదానం నిర్వహించాలని కోరారు. దాతలను ఈవో సత్కరించారు.

దాతలకు చిత్రపటం అందిస్తున్న ఈవో

మహారాజశ్రీ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు : కాకినాడ

EP No. : 61 / 2025
OS No. : 51 / 2021

Between :
చౌడారపు కాశి విశ్వనాథ్, వగైరాలు ....డిక్రీ హోల్డర్స్
మరియు
విన్నకోట శివానంద్ ... జడ్జిమెంట్ డెట్టార్
JDR : విన్నకోట శివానంద్,
తండ్రి: సత్యన్నారాయణ మూర్తి, డోర్ నెం.10-598/1, ఈశ్వర్‌నగర్, సీతమ్మ వారి సందు, మోహన్ కాన్వెంట్ వెనుక ప్రక్కన, రమణయ్యపేట, కాకినాడ

పై ఎగ్జిక్యూషన్ పిటీషన్ ఈ.పి.నెం. 61/2025 లో మీరు జడ్జిమెంట్ డెట్టార్ అయ్యివున్నారు. పైన తెలిపిన పిటీషన్‌లో శ్రీ కోర్టువారి ద్వారా మీకు ఎన్నోసార్లు నోటీసులు పంపినను తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పై పిటీషన్ ది.02-12-2025 సం. తేదీన వాయిదా అయ్యివున్నది. కావున పై తేదీన పైన తెలిపిన కోర్టులో ఉదయం గం.10-30 ని.లకు హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేనియెడల పై పిటీషన్ మీ పరోక్షమున తీర్మానము చేయబడుననియు ఇందుమూలముగా తెలియపరచటమైనది.

కాకర వెంకటేశ్వర రావు, అడ్వకేట్,
12-1-40, జవహర్ వీధి, కాకినాడ
సెల్ : 98483 14081

ఆభరణాల తనిఖీ

సర్పవరం: సర్పవరంలోని భావనారాయణస్వామి ఆలయంలో ఆభరణాలను దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ పల్లం రాజు ఆధ్వర్యంలో శుక్రవారం తనిఖీ చేశారు. ఈవో శ్రీనివాసు, గతంలో పనిచేసిన ఈవోలు వీర్రాజుచౌదరి, విజయలక్ష్మి, భీమశంకరరావు, లక్ష్మీనారాయణ, సూర్యనారాయణ, అర్చకులు పాల్గొన్నారు.

'పేర్ల మార్పు తగదు'

రమణయ్యపేట: కూటమి సర్కారు గత ప్రభుత్వ పథకాల పేర్లు మార్చడం తగదని మాజీ మంత్రి కన్నబాబు పేర్కొన్నారు. కాకినాడలో ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

మురుగు కాలువలు లేక యాతన

సర్పవరం: కాకినాడగ్రామీణం రమణయ్యపేట పంచాయతీ రాయుడుపాలెంలో కాలువలు లేక మురుగు రహదారులపై ప్రవహిస్తోందని, రాకపోకలకు గ్రామస్థులు ఇబ్బందిపడుతున్నారని స్థానికులు సతీష్ తెలిపారు. ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి పాండురంగారావుకు చెప్పగా సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

రహదారిపై గుంతలతో ఇబ్బందులు

సర్పవరం: కాకినాడ గ్రామీణం గంగనాపల్లి-కొవ్వాడ రహదారి గుంతలు పడి అధ్వానంగా ఉండడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు వెంకటరమణ 'ఈనాడు-మేమున్నాం మీకు తోడుగా' దృష్టికి తీసుకువచ్చారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు.

బాలల హక్కులు సంరక్షిద్దాం

పిఠాపురం, న్యూస్‌టుడే: బాలల హక్కులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని కలెక్టర్ షాన్‌మోహన్ అన్నారు. శుక్రవారం పిఠాపురంలో బాలల హక్కుల వారోత్సవాలు-2025 కార్యక్రమంలో భాగంగా బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. స్త్రీ శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇకపై ఒక రోజు క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమం ప్రతిచోటా జరుగుతుందన్నారు. విద్యార్థులను ప్రభుత్వ కార్యాలయాలకు తీసుకువెళ్లి పరిపాలన, కెరీర్ గైడెన్స్, ఉద్యోగులు చేసే పనులు, అక్కడ జరిగే కార్యకలాపాలపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఆర్డీవో మల్లిబాబు, మాజీ ఎమ్మెల్యేలు వర్మ, దొరబాబు, జనసేన నేతలు తుమ్మల బాబు, మర్రెడ్డి శ్రీనివాస్, ఎంఈవో శ్యాంబాబు, పాడా ఏపీడీ వసంతమాధవి పాల్గొన్నారు.

వారోత్సవాల వాహనాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

(c) eenadu

కాపు/తెలగ/నాయుడు కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు కాపు/తెలగ/నాయుడు కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కాపు/తెలగ/ నాయుడు కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (08 నవంబర్ 2025, శనివారం), రేపు (09 నవంబర్ 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు **8008621414** & **9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

జీవనశైలి మార్పుతో క్యాన్సర్‌కు దూరం

కరప, న్యూస్‌టుడే: మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, మానసిక ఒత్తిడితో పలువురు క్యాన్సర్ బారినపడుతున్నారని, మార్పుతో క్యాన్సర్‌కు దూరంగా ఉండొచ్చని డీఎంహెచ్‌వో నరసింహానాయక్ సూచించారు. నడకుదురులో శుక్రవారం ఆయన వైద్య సిబ్బందితో కలిసి క్యాన్సర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అధికారులు డా.సుబ్బరాజు, డా.ప్రభాకర్, డా.అరుణ, డా.ఎంజెలిన్ తదితరులు పాల్గొన్నారు. ● **పిఠాపురం:** డాక్టర్ బత్తుల జయరాం ఆధ్వర్యంలో శుక్రవారం పిఠాపురం ఐంద్రాణానగర్ యూపీహెచ్‌సీ పరిధిలో క్యాన్సర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ● **గొల్లప్రోలు:** గొల్లప్రోలు యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలోనూ క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు.

నడకుదురు ర్యాలీలో డీఎంహెచ్‌వో తదితరులు

సాధన సఫలం ప్రతిభకు పతకం

ఉన్నత లక్ష్యమే విజయ మార్గమని.. పట్టుదలకు కృషి తోడైతే ఆటేదైనా.. పతకం ఖాయమని నిరూపిస్తున్నారీ క్రీడాకారులు. ప్రభుత్వం ప్రోత్సహిస్తే మరిన్ని పతకాలు సాధిస్తామని, పిఠాపురానికి మరింత మంచి పేరు తెస్తామంటున్నారు. బాడీ బిల్డింగ్ పోటీల్లో **కేతినీడి సురేష్‌బాబు,** బాస్కెట్‌బాల్‌లో **పాల కారుణ్యఏంజెల్** రాణిస్తున్న తీరు స్ఫూర్తిగా నిలుస్తోంది. – న్యూస్‌టుడే, పిఠాపురం

పిఠాపురానికి గుర్తింపు తెస్తా..

పిఠాపురం బొజ్జావారితోటకు చెందిన **కేతినీడి సురేష్‌బాబు** డిగ్రీ చదువుకున్నారు. న్యూట్రిషన్, బాడీ బిల్డింగ్ కోర్సులు పూర్తిచేసి స్థానికంగా వ్యాయామశాల నడుపుతున్నారు. గతంలో రాష్ట్ర స్థాయిలో ప్రతిభచాటి పతకాలు సాధించాడు. 2023 డిసెంబరులో 'ఐ కంప్లీట్ నేచురల్ సంస్థ' ఆధ్వర్యంలో గోవాలో జరిగిన బాడీ బిల్డింగ్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం కైవసం చేసుకున్నారు. హైదరాబాద్‌లో 2024 డిసెంబరులో నిర్వహించిన పోటీల్లోనూ ప్రథమ స్థానంలో నిలిచారు. 2025 అక్టోబరులో ముంబయి వేదికగా జరిగిన వరల్డ్ నేచురల్ బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ కాంపిటేషన్ ఓపెన్ ఫిజిక్ కేటగిరిలో మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం కైవసం చేసుకున్నారు. తన గురించి చెబుతూ.. నేను రోజుకు రెండు గంటలపాటు వర్కవుట్ చేస్తుంటా. శారీరక దారుఢ్యంపై అవగాహనకు న్యూట్రిషన్ కోర్సు కూడా చేశా. తీసుకునే ఆహారం, నిత్య సాధనకు నెలకు రూ.వేలల్లోనే ఖర్చవుతోంది. అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించి పిఠాపురానికి గుర్తింపు తీసుకురావాలనేది లక్ష్యమని తెలిపాడు.



క్రీడా కోటాలో కొలువు సాధిస్తా..

పిఠాపురానికి చెందిన **పాల కారుణ్యఏంజెల్** బాస్కెట్‌బాల్ పోటీల్లో రాణిస్తోంది. స్థానిక బీఎంఆర్ బాలికోన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. ఇక్కడ వేసవి శిబిరంలో శిక్షణ తీసుకుంది. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చాటింది. చిత్తూరులో జరిగిన సబ్‌జూనియర్స్ రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ రాణించి రాష్ట్ర జట్టులో చోటు దక్కించుకుంది. గత సెప్టెంబరులో ఉత్తరాఖండ్‌లో జరిగిన జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో ఆడింది. మదనపల్లెలో జరిగిన అండర్-14 బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో కూడా రాష్ట్ర జట్టు తరఫున తలపడింది. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం కోచ్ మాణిక్యాలరావు మెలకువలు నేర్పుతున్నారు. జాతీయస్థాయిలో పతకాలు సాధిస్తా. క్రీడా కోటాలో ప్రభుత్వ ఉద్యోగంలో స్థిరపడాలనేది కోరిక అంటోంది కారుణ్య.

యానిమేటర్‌ను నియమించాలి

సర్పవరం: తిమ్మాపురంలోని డ్వాక్రా వీవోఏ(యానిమేటర్) పోస్టు ఆరు నెలలుగా ఖాళీగా ఉందని, వెంటనే భర్తీ చేయాలని ఓబీ పెద్దిరెడ్డి రామలక్ష్మి ఆధ్వర్యంలో 24 గ్రామ సంఘాల ప్రతినిధులు శుక్రవారం డిమాండ్ చేశారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

పెద్దాపురం: పట్టణంలోని ఉపకేంద్రంలో మరమ్మతుల నేపథ్యంలో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ ప్రభాకర్ తెలిపారు. టీడ్కోకాలనీ, రాజమహేంద్రవరం రోడ్డు, ఆదిత్య కళాశాల, పాండవులమెట్ట, కట్టమూరు, జె.తిమ్మాపురం, రాజీవ్‌కాలనీ, నవోదయస్కూల్, ఎన్టీఆర్ అపార్ట్‌మెంట్ ప్రాంతాల్లో విద్యుత్తు ఉండదన్నారు.

● **కాజులూరు, న్యూస్‌టుడే:** కుయ్యేరు నుంచి కాజులూరు వరకు కొత్త లైన్ ఏర్పాటుచేయనున్న నేపథ్యంలో శనివారం ఉదయం 8 గంటల నుం,చి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎన్.ఉదయ్‌భాస్కర్ తెలిపారు. ఆర్యవటం సబ్‌స్టేషన్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాజులూరు సబ్‌స్టేషన్ 11 కేవీ ఫీడర్ పరిధిలోని కాజులూరు, అయితపూడి, టీఆర్‌పాలెం గ్రామాలకు సరఫరా నిలిపివేస్తామని వివరించారు.

రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు

సర్పవరం: సామర్లకోట మండలం హుస్సేన్‌పురంతోపాటు ప్రత్తిపాడు మండలం వంతాడ గ్రామానికి కొత్త రహదారుల నిర్మాణానికి నిర్మాణానికి కృషి చేస్తున్నామని ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పీఎం గ్రామీణ్ సడక్ యోజనలో నిధుల మంజూరు కోరుతూ ప్రతిపాదనలు తయారు చేశామన్నారు. గతంలో ఆ రెండు గ్రామాల ప్రజలు వినతి పత్రాలందించారన్నారు.

బీఎల్‌వోలకు ఐడీ కార్డులు

సామర్లకోట, న్యూస్‌టుడే: సామర్లకోట పట్టణంలో బీఎల్‌వోలకు ఐడీకార్డుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం పురపాలిక కార్యాలయంలో నిర్వహించారు. కమిషనర్ శ్రీవిద్య మాట్లాడుతూ అధికారులు ఈసీ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు.

జలంలో నిలిచి.. జనం మేలు తలచి..

పదేళ్లనాడు వంతెన నిర్మాణం చేపట్టారు. పనులు పూర్తిచేసి రహదారికి అనుసంధానించడం మానేశారు. అధికారులకు మొరపెట్టుకున్నా.. ఫలితం లేకుండాపోయింది. ఇక ఉపేక్షించేది లేదు. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి వెళ్లేవరకు దీక్ష విరమించం.. అంటూ మూడు గ్రామాల ప్రజలు రోడ్డెక్కారు. పిఠాపురం మండల పరిధిలో సుద్దగెడ్డ కాలువపై వంతెన పూర్తికాక యాతన పడుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. పి.దొంతమూరులో స్థానికులతో పాటు వెల్దుర్తి, గొల్లప్రోలు మండలంలోని చినజగ్గంపేట వాసులు శుక్రవారం నిరసన దీక్షకు దిగారు. వంతెన వద్ద కాలువలోకి దిగి నిరసన తెలిపారు. – న్యూస్‌టుడే, పిఠాపురం

అభ్యంతరాలు తెలియజేయండి

పెద్దాపురం: స్థానిక వరహాలయ్యపేట ఆర్ఎస్ నంబరు 884/13లో అనధికార లేఅవుట్‌ను డీటీసీపీ నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించామని పెద్దాపురం పురపాలిక కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన పత్రాలను కార్యాలయం నోటీసు బోర్డులో ఉంచామని, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే 15 రోజుల్లో తెలియజేయాలన్నారు.

రెజ్లింగ్ పోటీల్లో ప్రతిభ

సుదీప్త

హారిక శ్రీ

సామర్లకోట గ్రామీణం, న్యూస్‌టుడే: వేట్లపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఈ నెల 4 నుంచి 6వ తేదీ వరకు కృష్ణా జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో ప్రతిభ చాటారు. పాఠశాలకు చెందిన దాసరి సుదీప్త అండర్-14, దాసరి హారికశ్రీ అండర్-17 విభాగంలో బంగారు పతకాలు సాధించి జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారని పీడీ బంగార్రాజు తెలిపారు. వీరు డిసెంబరు 8 నుంచి ఉత్తరప్రదేశ్‌లో జరిగే నేషనల్ రెజ్లింగ్ పోటీల్లో రాష్ట్రం నుంచి పాల్గొంటారన్నారు. విద్యార్థులను హెచ్ఎం అనూరాధ తదితరులు అభినందించారు.

వనితలకు ఉపాధి మార్గం

సర్పవరం: ఓఎన్‌జీసీ ఈస్టర్న్ ఆఫ్‌షోర్ ఎస్సెట్ కాకినాడ, ఆల్ ఇండియా ఉమెన్స్ కాన్ఫరెన్స్ కాకినాడ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ మహిళలకు ఉపాధికోసం ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌పై 20 రోజులు శిక్షణ ఇచ్చారు. ఆ కార్యక్రమం ముగింపును శుక్రవారం వాకలపూడిలోని కార్యాలయంలో నిర్వహించారు. శిక్షణ పూర్తిచేసుకున్న వారందరికీ ధ్రువపత్రాలు అందించారు.

సత్రం దుకాణాలు పునర్నిర్మిస్తాం..

సామర్లకోట, న్యూస్‌టుడే: సామర్లకోట స్టేషన్ సెంటర్‌లోని కొప్పుల బసవిరెడ్డి సత్రంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్ శుక్రవారం ఎమ్మెల్యే చినరాజప్పతో కలిసి పరిశీలించారు. వారు మాట్లాడుతూ శిథిలావస్థకు చేరిన సత్రం దుకాణాలను తొలగిస్తామన్నారు. గోకవరం నుంచి నాలుగు వరుసల రహదారికి ప్రతిపాదనల నేపథ్యంలో రోడ్డుపైకున్న నిర్మాణాలు తీసేసి.. దుకాణాలను యు ఆకారంలో సత్రం లోపలికి ఉండేలా కడతామన్నారు. వెంట డీఈ ఉదయ్‌భాస్కర్ కుమార్, స్థపతి శ్రీనివాసాచార్యులు, ఏఈ శశికుమార్, తెదేపా నాయకులు కుమారస్వామి, శ్రీకాంత్, జగదీష్‌మోహన్, శ్రీనివాసు ఉన్నారు.

బాధితులకు భరోసా

పిఠాపురం: మెరుగైన వైద్యానికి రూ.లక్షలు ఖర్చుచేసి ఆర్థికంగా ఇబ్బందిపడుతున్న బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని మాజీ ఎమ్మెల్యే వర్మ అన్నారు. శుక్రవారం పిఠాపురం తెదేపా కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను 10 మందికి రూ.3.18 లక్షల విలువైనవి అందించారు.

అమ్మవారికి అలంకరణ

పెద్దాపురం: మరిడమ్మకు శుక్రవారం స్వర్ణ, రజత పుష్పాలతో అర్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ విజయలక్ష్మి, వేదపండితులు నాగదేవర వేంకటశాస్త్రి, ఇంద్రగంటి ప్రసాద శర్మ, ఆసాదులు నాని, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పవన్‌కల్యాణే మన ఎమ్మెల్యే

పిఠాపురం: జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పిఠాపురానికి శాశ్వత ఎమ్మెల్యేగా ఉండాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పిఠాపురంలో జనసైనికుల సమావేశం జరిగింది. పార్టీ నేతలు రామస్వామి, మర్రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వర్మ హాజరయ్యారు. గ్రామాలవారీగా కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకున్నారు.

విద్యార్థులకు మట్టి పరీక్ష

పెద్దాపురం: పెద్దాపురం పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయలో శుక్రవారం సామర్లకోటలోని భూసార పరీక్ష కేంద్రం ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు మట్టి నమూనాల సేకరణపై అవగాహన కల్పించారు. ఏడీ మాధవి, పెద్దాపురం ఏడీఏ దైవకుమార్, ఏవో పవిత్ర, సంజయ్‌కుమార్, లక్ష్మి, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ జగన్మోహన్‌రావు, ఆత్మ ఏటీఎం విష్ణు పాల్గొన్నారు.

సర్పవరం స్టేషన్‌లో విద్యార్థులకు వివరిస్తున్న సీఐ పెద్దిరాజు

అధికారుల విధులిలా ఉంటాయ్..

సర్పవరం: అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం విద్యాశాఖ, బాలల పరిరక్షణ విభాగం, ఐసీడీఎస్ సీడీపీవో లక్ష్మి ఆధ్వర్యంలో సిఐ పెద్దిరాజు తమ విధుల గురించి విద్యార్థులకు వివరించారు. రమణయ్యపేటలో ఎమ్మెల్యే నానాజీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ✦ **సామర్లకోట:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందిస్తున్న పరిపాలన, పథకాలు, అధికారుల విధులపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో ఉష సూచించారు. శుక్రవారం సామర్లకోటలో అధికారులతో ఒకరోజు విద్యార్థులు కార్యక్రమం నిర్వహించారు. అధికారులు హిమమహేశ్వరి, కృష్ణభగవాన్, శివరామకృష్ణయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. ✦ **పిఠాపురం:** పిఠాపురంలో సీడీపీవో దుర్గాదేవి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సెలర్ దుర్గారాణి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై జాన్ బాషా, ఎంపీడీవో స్వప్న, ఏవో గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. ✦ **పెదపూడి :** ఎంపీడీవో నరేంద్రరెడ్డి పెదపూడి ఎంపీడీవో ఇతర శాఖల అధికారులతో కలిసి కార్యాలయంలో విద్యార్థులకు సూచనలిచ్చారు.

ఐక్యతతోనే హక్కులు సాధించుకోవచ్చు

కాజులూరు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల ఐక్యతతోనే హక్కులు సాధించుకోవచ్చని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సూరిబాబు అన్నారు. శుక్రవారం కాజులూరులో మండల యూటీఎఫ్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. నూతన అధ్యక్షుడిగా వి.భానుప్రకాశ్, ప్రధాన కార్యదర్శిగా ఎన్.గణేష్, సహాధ్యక్షుడిగా కేవీవీ సత్యనారాయణ, మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఎన్.రాజేశ్వరి, మరికొందరు సభ్యులుగా ఎంపికయ్యారు.

పోక్సో కేసులో యువకుడి అరెస్ట్

కొత్తపల్లి: ప్రేమ పేరుతో మోసం చేసి బాలిక గర్భం దాల్చేందుకు కారణమైన వ్యక్తిని శుక్రవారం కొత్తపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. మండలానికి చెందిన అతను తమ బిడ్డతో పెళ్లికి నిరాకరించాడని తల్లిదండ్రులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశామని ఎస్సై వెంకటేష్ తెలిపారు.

నిద్రిస్తున్న వ్యక్తిపై కత్తితో దాడి

కొత్తపల్లి: మండలంలోని కోనపాపపేట గ్రామంలో గురువారం అర్ధరాత్రి సమయంలో సోది జాన్ అనే వ్యక్తి ఎన్ఎస్ఆర్ హేచరీ సమీపంలో నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి కత్తితో దాడి చేశాడు. అపస్మారక స్థితికి చేరిన జాన్‌ను స్థానికులు తొలుత పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి, అక్కడ్నుంచి కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేశామని ఎస్సై వెంకటేష్ తెలిపారు.

కారు డోరు తగిలి ఒకరి మృతి

సర్పవరం: రహదారి పక్కన నిలిపిన కారు డోరును ఒక్కసారిగా తీయడంతో అది తగిలి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. ఏఎస్సై నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. తూరంగి పగడాలపేట అల్లూరి సీతారామ రాజునగర్‌కు చెందిన తన్నీరు రవికుమార్(44) ఫొటో ఫ్రేమ్ వర్క్ చేస్తుంటాడు. శుక్రవారం కాకినాడ నాగమల్లితోట కూడలి నుంచి వినాయక్ కేఫ్‌వైపు వెళుతుండగా ఘటన జరిగి తలకు తీవ్ర గాయమైంది. కాకినాడ జీజీహెచ్‌కు తరలించగా మార్గం మధ్యలోనే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో 'వాట్సాప్ వైద్యం'

వైద్యురాల్లేక గుండెపోటుతో వ్యక్తి మృతి చెందాడని ఆందోళన

మలిరెడ్డి భూచక్రం (పాత చిత్రం)

సామర్లకోట: సామర్లకోటకు చెందిన మలిరెడ్డి భూచక్రం(60)కు గుండెపోటు రాగా కుటుంబ సభ్యులు శుక్రవారం స్థానిక సీహెచ్‌సీకి తీసుకువచ్చారు. ఆ సమయంలో అక్కడున్న హౌస్‌సర్జన్‌లు రోగి పరిస్థితిని వాట్సాప్ ద్వారా డ్యూటీ డాక్టర్‌కు వివరించి.. ఆమె సలహాతో చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించి భూచక్రం మృతిచెందాడు. ఆసుపత్రిలో వైద్యురాలికోసం ఎదురుచూసినా రాలేదని, మృతి చెందాక వచ్చారని బాధితులు ఆందోళన చేశారు. విధుల్లో సరిగా ఉండడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చర్యలు తీసుకోవాలని ఫోన్‌లో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. దీని గురించి డ్యూటీ డాక్టర్ వరలక్ష్మిని అడగ్గా లేబర్ వార్డులో గర్భిణికి చికిత్స చేస్తుండడంతో తాను అక్కడికి రాలేకపోయనని, భూచక్రం కడుపునొప్పి అని రాగా హౌస్‌సర్జన్‌లు వైద్యసేవలు అందించారని, అంతలో పరిస్థితి విషమించి అతను మృతిచెందాడన్నారు. అందుబాటులో లేననే వారి ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు.

బాలుడిని రక్షించిన యువకులు

తాళ్లరేవు: గాడిమొగలో శ్మశానవాటికకు వెళ్లేందుకు గోదావరి నదీపాయపై అటవీ శాఖ ఆధ్వర్యంలో గతంలో నిర్మించిన చెక్కల వంతెన శిథిలమైంది. శుక్రవారం గాడిమొగకు చెందిన బాలుడు పాలెపు వెంకట్ బొమ్మల తయారీకి మట్టి తెచ్చుకునేందుకు స్నేహితులతో కలిసి దీనిపై వెళ్తుండగా కాలుజారి అదుపుతప్పి గోదావరిలో పడిపోయాడు. స్నేహితులంతా కేకలు వేయడంతో సమీపంలోని యువకులు వచ్చి రక్షించారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	22,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	22,000-23,000
కొత్త (పచ్చి) కాయ	23,000-24,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	106-00
రిటైల్ లైవ్	133-00
డ్రెస్డ్	193-00
స్కిన్‌లెస్	219-00

ఉపాధ్యాయులకు శిక్షణ

సామర్లకోట: సాల్ట్ కార్యక్రమంలో ఎంపిక చేసిన ఉపాధ్యాయులకు రెండు రోజులపాటు 'టీచ్ టూల్' శిక్షణ ఇస్తున్నామని ఎంఈవో శివరామకృష్ణయ్య తెలిపారు.

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ
డి.నెం.2-26-1, వార్డు నెం.5, 50 బిల్డింగ్స్ సెంటర్, శ్రీనగర్, కాకినాడ-533003.

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

[illegible]

తేదీ: 06.11.2025, ప్రదేశం: కాకినాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

యూకో బ్యాంక్
కాకినాడ శాఖ, 13-4-12, రామయ్య వీధి, సూర్యారావు పేట, కాకినాడ-533001.

ఇ-వేలం అమ్మకం ప్రకటన (SARFAESI చట్టం 2002 క్రింద)

[illegible]

రిజర్వు ధర: రూ.21,06,000/- ధరావత్తు: రూ.2,10,600/-

తేదీ: 3.11.2025, ప్రదేశం: కాకినాడ — సం/- అధీకృత అధికారి, యూకో బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
కాకినాడ మెయిన్-II బ్రాంచ్ (13250)
డి.నెం.27-4-10 & 11, టెంపుల్ వీధి, కాకినాడ, కాకినాడ జిల్లా-533001. ☏ 9440905120

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

[illegible]

ఇ-వేలం తేది & సమయం: 26.11.2025, ఉ. 11.00 గం. నుండి 11.30 గం.ల వరకు

రిజర్వు ధర రూ. 9,50,000/- ధరావత్తు సొమ్ము రూ. 95,000/-

[illegible]

తేదీ: 05.11.2025, ప్రదేశం: కాకినాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

HEALTH & CARE

RHEUMATOLOGY

రుమటాలజిస్ట్
డా॥ ఎ.రామకృష్ణంనాయుడు
MD, DM (Rheumatology, NIMS, HYD)
15-11-2025న (శనివారం) 11 Am to 5 PM వరకు రాజమండ్రిలో ప్రైమ్ పాత్ ల్యాబ్స్, సిసిసి ఛానల్ ఎదురుగా, దానవాయిపేట వద్ద
ఫోన్: 94929 41177
మరియు
16-11-2025న (ఆదివారం) కాకినాడలో సేఫ్ హాస్పిటల్ నందు 10 AM to 5 PM వరకు అందుబాటులో ఉంటారు.
ఫోన్: 0884 2383366

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

Prime Area Maddipalem, behind CMR, 2 BHK 738 Sft, 47 Sq.yds, East facing, car parking100Sft, flat sale. 98494 69641/ 98481 33304.

1485 Sq.Ft semi furnished flat for sale in Gandhi Nagar Kakinada. contact Cell: 73378 33123.

HOUSE FOR SALE

AMALAPURAM

HIG-16, 313.33 చ||గ||ల విస్తీర్ణం, గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ తూర్పు ఫేసింగ్ & ఎర్రవంతెన మెయిన్‌రోడ్ ఫేసింగ్ కలిగిన బిల్డింగ్ AP హౌసింగ్‌బోర్డు కాలనీ, అమలాపురం నందు అమ్మకమునకు కలదు. ✆ 99630 66783.

LAND FOR SALE

JAGGAMPETA

కాట్రావులపల్లె - తిమ్మాపురం 2.5 ఎకరాలు, లేఅవుట్/ హౌస్ సైట్‌కి అనుకూలం మరియు పెద్దాపురం-జగ్గంపేట మెయిన్ రోడ్డుపై 1 ఎకరా గోడౌన్/ కమర్షియల్ ఉపయోగాలకు సరైన భూమి, ఫోన్: 96204 74470.

TO LET

1 BHK, Bommuru, Nr. Rajahmundry Collector Office, 24 hours Water, Car parking, New Vastu, Safety Grills, Ready 3K PM, Employee Family. Contact Cell: 9440819527.

COMMERCIAL

బ్యాంక్స్, ఆఫీస్, డెంటల్ హాస్పిటళ్లకు అనుకూలంగా రాజమండ్రి, దానవాయిపేటలో 1st ఫ్లోర్, సెల్లార్ పార్కింగ్ (లిఫ్ట్ సౌకర్యం)తో అద్దెకు కలదు. వివరములకు: 9490 811 769.

JOBS

Wanted Female Tele-callers Qualification Any Degree, Age Limit: 25 to 45 Years (Must be Married) Salary upto 12,000/-. working Location: Master Minds College, Rajahmundry, Contact: 9248733370.

Loral Pumps & Engineers Required Exp Candidates in our Fishery & Dairy Steel Equipments. Autocad-2 Nos. 3-5Yr Exp., Marketing Officers-2 Nos. 3-6Yr Exp., Dairy Equipment Marketing Officers-2 Nos., Purchase Officer-1 No., Office Assistant (F)-1 No. (Language- Hindi, English), Fitter-1 No. & Argon Welder - 1 No., Office Address: Pathanamavaram, Rajahmundry. ✆ 96662 23670.

RJYలో FMCG ఉత్పత్తుల డిస్ట్రిబ్యూషన్ కొరకు సేల్స్‌మెన్ & డెలివరీ బాయ్స్ కావలెను. సంప్ర: టైం: 9 am - 6 pm Contact: 95507 32122.

రాజమండ్రిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ వివిధ విభాగాల్లో వర్క్ చేయుటకు Degree/ MBA, M/F అభ్యర్థులు కావలెను. Salary Start From 2.5 Lakhs P.A. ✆ 94941 23636.

మీ ఆలోచనే మీ సంపాదన జత కలపండి అద్భుతాలు సృష్టించండి. మినిమం upto 50K Per Month. ఈ అవకాశం మహిళలకు మాత్రమే. Cont: పద్మ ✆ 79938 36655.

రాజమండ్రి మరియు కాకినాడ ఏథర్ ఎలక్ట్రిక్ టూ వీలర్ షోరూం నందు పనిచేయుటకు సర్వీస్ మెకానిక్స్ మరియు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Ph: 800 888 4256.

శ్రీనివాస గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంట బేబీ కేర్‌కు వర్కర్లు కావలెను. భో+ వ+ జీతం. ✆ 92814 52843, 92814 52827.

రామకృష్ణ గ్రూప్, Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు, ఇంటిపని, వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు కావలెను. భో+ వ+, జీతం: 16 - 18K. ✆ 9705297788, 9515108830.

మా ఆఫీసు నందు టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్, ఇన్‌ఛార్జిలు, క్యాషియర్స్, Male, Female కావలెను. Contact Cell: 96423 75791

రాజమండ్రిలో ప్రముఖ జ్యూయలరీ షోరూమ్‌లో పనిచేయుటకు ★బిల్లింగ్ ఎగ్జిక్యూటివ్స్ (Male) ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (Male) కావలెను. Contact Cell: 80741 56415.

రాజమండ్రిలో ప్రముఖ 2-వీలర్ ఫైనాన్స్ నందు పనిచేయుటకు ★ కంప్యూటర్ ఆపరేటర్ (F) కావలెను. టైపింగ్, Excelలో అనుభవం ఉండాలి. జీతం: 12,000 to 18,000 వరకు. Contact: 85006 44978.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-00 పైII
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు
కర్నూలు
శనివారం నవంబరు 8, 2025 5

60 ఏళ్ల నవాజ్.. అథ్లెటిక్స్‌లో నవాబు

ఆదోని పట్టణానికి చెందిన ఖాజా బందేనవాజ్ అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో మూడో స్థానంలో నిలిచారు. ఆరు పదుల వయసులోనూ యువకుడిలా దూసుకెళ్తున్నారు. చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ మైదానంలో ఈనెల 4 నుంచి 9వ తేదీ వరకు 23వ ఆసియా మాస్టర్స్ అథ్లెటిక్స్ మీట్ నిర్వహిస్తున్నారు. ఆదోని మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ తరఫున పాల్గొని ప్రతిభ చాటారు. అండర్-60లో వంద మీటర్ల హార్డిల్స్‌లో మూడో స్థానంలో నిలిచి రజత పతకం సాధించారు. 62 మంది పోటీ పడగా మొదటి రౌండ్లో ప్రథమ, రెండో రౌండ్‌లో మూడో స్థానంలో నిలిచారు. ఓ వైపు వెల్డింగ్ దుకాణం నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. నిత్యం ఉదయం ఆర్ట్స్ కళాశాల మైదానంలో గంటన్నర పాటు సాధన చేస్తుంటారు. గత 15 ఏళ్లుగా వెటరన్స్ క్రీడల్లో పాల్గొంటున్నారు. ఇప్పటి వరకు 15 జిల్లా, రాష్ట్ర స్థాయి, పది జాతీయ స్థాయిలో పోటీపడ్డారు. 30 స్వర్ణాలు, 20 రజతం, 20 కాంస్య పతకాలు అందుకున్నారు. అంతర్జాతీయ స్థాయిలో మొదటి స్థానం సాధించడమే తన లక్ష్యమని బందేనవాజ్ అంటున్నారు. – న్యూస్‌టుడే, ఆదోని పాత పట్టణం

హాకీకి వందనం

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : జాతీయ క్రీడైన హాకీలో జిల్లా క్రీడాకారులు రాణించి దేశానికి ప్రాతినిధ్యం వహించాలని మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ ఆకాంక్షించారు. హాకీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా శుక్రవారం నగరంలోని డీఎస్‌ఏ స్టేడియంలో ధ్యాన్‌చంద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన హాకీ పోటీలను ప్రారంభించారు. హాకీ సంఘం కార్యదర్శి దాసరి సుధీర్, హాకీ అసోసియేషన్ సభ్యులు ప్రవీణ్, అరుణ్, రవికుమార్, వీరేష్, మనోహర్, మహేష్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

ఆలోచనకు రూ.50 వేలు

ఓ ఆలోచన.. జీవితాన్నే మార్చేస్తుంది. అదే ప్రయోగమైతే ప్రపంచాన్నే శాసిస్తుంది. విద్యార్థుల్లో దాగున్న వినూత్న ఆలోచనలను వెలికితీయడం.. వారిని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. సృజనకు ప్రాణం పోసి.. పరిశోధనలకు ఊతమిచ్చేందుకు స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. భావి శాస్త్రవేత్తలకు ఇదో చక్కటి అవకాశంగా నిలుస్తుంది.

లక్ష్యం : సృజనాత్మకత.. నైపుణ్యాలతో కూడిన ఆవిష్కరణలను విద్యార్థులు రూపొందించడం.. పాఠశాల స్థాయిలో తమ ఆలోచనలను సమర్పించి వాటిని అభివృద్ధి చేసేందుకు అవకాశం కల్పిస్తారు.

నిర్వహణ : స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్ అనే కార్యక్రమాన్ని అటల్ ఇన్నోవేషన్ మిషన్ (ఏఐఎం), విద్యా మంత్రిత్వ శాఖ, యునిసెఫ్, నీతి ఆయోగ్ సంయుక్తంగా నిర్వహించనున్నాయి.

అర్హులు : ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులు స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్‌లో పాల్గొనే అవకాశం కల్పించారు. ప్రతి పాఠశాల నుంచి సామాన్య శాస్త్ర ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు బృందంగా ఏర్పడి ప్రాజెక్టును రూపొందించాల్సి ఉంటుంది.

నగదు బహుమతి : దేశవ్యాప్తంగా 27 ప్రాజెక్టులను అతి పెద్ద ఇన్నోవేషన్ ప్రదర్శన కోసం ఎంపిక చేస్తారు. ఎంపికైన వాటికి సంబంధించి రూ.50 వేల చొప్పున నగదు బహుమతిగా అందించనున్నారు.

8వ తేదీ వరకు గడువు : 'స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్ ఓఆర్‌జీ' వెబ్‌సైట్ ద్వారా విద్యార్థులు తమ ఆలోచనలను నమోదు చేయాలి. వారికి ఉపాధ్యాయుల తోడ్పాటు ఉంటుంది. ఇద్దరు, ముగ్గురు విద్యార్థులు కలిసి బృందంగా ఏర్పడి సమకాలీన సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపేలా ప్రాజెక్టులను తీర్చిదిద్దాల్సి ఉంటుంది. దరఖాస్తుకు ఈనెల 8వ తేదీ వరకు గడువు విధించారు. ఎంపికైనవారి వివరాలను వచ్చే ఏడాది జనవరిలో ప్రకటిస్తారు. – న్యూస్‌టుడే, డోన్ పట్టణం

గుంతల దారి.. గుండెలు జారి

• కర్నూలు-ఎమ్మిగనూరు రహదారిపై అడుగడుగునా గోతులు

కె.నాగలాపురం-గోకులపాడు సమీపంలో పదుల సంఖ్యలో ప్యాచ్ పనులు

ఇటీవల ప్యాలకుర్తి వద్ద జరిగిన ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు

జిల్లాలో ఐదు నియోజకవర్గాలు.. మంత్రాలయ రాఘవుడి దర్శనం.. కర్ణాటకలోని బళ్లారి, సింధనూరు ప్రాంతాలకు వెళ్లే మార్గం.. 70 కి.మీ. వందల గుంతలు దాటి ప్రయాణం చేయాల్సిందే. వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థులు, భక్తులు, రైతులు, రోగులు.. ఇలా ఎంతో మందికి నరకప్రాయంగా మారింది. గుంతలు దాటలేక వాహనాలు అదుపు తప్పుతున్నాయి. ఈ ఒక్కదారిపైనే ఏటా 50 మంది వరకు మృత్యువాతకు చేరుతున్నట్లు లెక్కలే చెబుతున్నాయి. – న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు, ఎమ్మిగనూరు గ్రామీణ, కోడుమూరు, గోనెగండ్ల



గోనెగండ్లలో ఎస్సీ కాలనీలో గుంతల వద్ద వాహనదారుల అవస్థలు

70 కి.మీ.. రెండున్నర గంటలు

- కర్నూలు నుంచి ఎమ్మిగనూరు వరకు 70 కి.మీ. ఉంటుంది. బస్సులో గంటన్నరలో చేరుకోవాల్సి ఉండగా మరో గంట సమయం పడుతోంది. అడుగుకో గుంత ఉండటమే ఇందుకు కారణమని ఆర్టీసీ డ్రైవర్లు చెబుతున్నారు.
- కర్నూలు- కోడుమూరు మధ్య నరకాన్ని తలపిస్తోంది. ఏటా 30 మందికిపైగా ప్రాణాలు కోల్పోతున్నారు. ప్యాలకుర్తి-శ్రీతూరు మధ్య 5 కి.మీ. పరిధిలో 150 వరకు గుంతలున్నాయంటే సమస్య తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. కె.నాగలాపురం నుంచి గోకులపాడు, సల్కాపురం వరకు 200కుపైగా ప్యాచ్‌లు ఉండటం గమనార్హం.
- గోనెగండ్ల-కోడుమూరు మధ్య భారీ గుంతలు పడటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. గోనెగండ్ల నుంచి ఎమ్మిగనూరు వరకు మూడు అడుగుల మేర ఉన్న గుంతలు 132 వరకు ఉన్నాయి.

పన్నెండేళ్లుగా ప్యాచ్‌వర్కులే

- కర్నూలు నుంచి కోడుమూరు మీదుగా ఆదోని, మంత్రాలయం, ఎమ్మిగనూరు, దేవనకొండ, పత్తికొండ, కర్ణాటక వైపు భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. హైదరాబాద్, గుంటూరు, విజయవాడ.. కోడుమూరు మీదుగా వివిధ వాహనాలు వెళ్తుంటాయి.
- పన్నెండేళ్ల కిందట రెండు వరుసలుగా తీర్చిదిద్దారు.. తర్వాత మరమ్మతులు మరిచారు. అధికారులు 'ప్యాచ్' వర్కులతో సరిపెడుతున్నారు. వర్షాలు వస్తే సమస్య మొదటికొస్తోంది.

దస్త్రం దాటని విస్తరణ

- కీలకమైన ఈ రహదారి.. 2009 సంవత్సరానికి ముందు ఇంటర్మీడియట్ రహదారి (5.5 మీటర్లు)గా ఉండేది. పెద్దసంఖ్యలో ప్రమాదాలు జరిగి జనం ప్రాణాలు పోతుండటంతో దానిని డబుల్‌లేన్ విత్ పేవ్డ్ సోల్డర్ (10 మీటర్లు)గా విస్తరణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. కార్యరూపం దాల్చలేదు.
- వాహనాల రద్దీ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో జాతీయ రహదారిగా గుర్తించి నాలుగు వరుసలుగా అభివృద్ధి చేయాలంటూ ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డిలు ఇటీవల ఉన్నతాధికారులతోపాటు కేంద్రానికి ప్రతిపాదనలు పంపారు.

ఆస్తులతో సెల్‌గాటం

• అసెస్‌మెంట్లకు తప్పుడు చరవాణి నంబర్ల నమోదు
• పంచాయతీ కార్యదర్శుల నిర్వాకం

జిల్లా	పంచాయతీలు	అసెస్‌మెంట్ల సంఖ్య
కర్నూలు	484	3,41,000
నంద్యాల	489	4,50,000

ఈనాడు, కర్నూలు : ప్రజలందరికీ ఉపయుక్తంగా ఉండేలా.. వారి స్మార్ట్‌ఫోన్ల నుంచే ఆస్తిపన్ను చెల్లించేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిని పకడ్బందీగా అమలుచేయాల్సిన పంచాయతీ కార్యదర్శులు ఇష్టానుసారంగా వ్యవహరించారు. ఒకరి ఆస్తులకు మరొకరి ఫోన్ నంబర్లు జోడించారు. ఉమ్మడి జిల్లాలో 50 వేలకు పైగా ఆస్తులకు తప్పుడు చరవాణి నంబర్లు మ్యాపింగ్ చేశారు. 'పలువురు కార్యదర్శులు తప్పుడు సెల్ నంబర్లు నమోదు చేసిన విషయం వాస్తవమేనని డీపీవో భాస్కర్ తెలిపారు.

పారదర్శకంగా జరిగితే..

- ఆస్తులకు సంబంధించి యజమానుల సెల్ నంబరు, ఆధార్ నంబరు జోడిస్తే.. వారు చెల్లించాల్సిన పన్నుల సమాచారం సెల్‌కు ముందస్తుగా అందుతుంది.
- ఎంత మొత్తాన్ని ఎప్పటిలోగా చెల్లించాలన్న వివరాలు అందులో ఉంటాయి.
- పన్ను మొత్తాన్ని అందులో నుంచే చెల్లించేందుకు వీలుగా లింక్ ఉంటుంది. దానిని తాకితే నేరుగా 'అధికారిక పేమెంట్ గేట్‌వే' కనిపిస్తుంది. అక్కడినుంచి క్షణాల్లో చెల్లించొచ్చు.
- పాత విధానంలో మాదిరిగా పంచాయతీ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు.
- పన్ను చెల్లించిన తర్వాత మరో సంక్షిప్త సందేశం వస్తుంది.
- దీంతోపాటు ఆయా ఆస్తిపాస్తులకు సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరిగినా సెల్‌ఫోన్‌కు సందేశం వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఫలితంగా ఆయా ఆస్తులకు పూర్తిస్థాయిలో రక్షణ లభిస్తుంది.

50 వేలకుపైగా తప్పిదాలు

- పంచాయతీ కార్యదర్శులు ఆస్తి యజమానితో మాట్లాడి వారి ఫోన్ నంబరు, ఆధార్ నంబరు తీసుకోవాలి.
- ఈ ప్రక్రియను కొందరు కార్యదర్శులు ఇష్టారాజ్యంగా చేశారు. ప్రతి ఆస్తికి సంబంధించిన అసెస్‌మెంటుకు తమ ఇష్టమొచ్చిన నంబరుతో మ్యాపింగ్ చేశారు. ఫలితంగా 50 వేలకుపైగా తప్పిదాలు జరిగాయి.
- ఒకే సెల్ నంబరుకు పదులు, వందల సంఖ్యలోని ఆస్తులను జోడించారు. దీంతో ఆ ఇంటి/ఆస్తి యజమానులకు వెళ్లాల్సిన సంక్షిప్త సందేశాలు వేరేవారికి వెళుతోంది.

స్వర్ణ పంచాయతీలో నమోదు

- అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సేవలను ప్రజలకు అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంతో 'స్వర్ణ పంచాయతీ'ని తీసుకొచ్చారు.
- ప్రజల ఆస్తులకు వారి ఫోన్, ఆధార్ నంబర్లను ప్రభుత్వం జోడిస్తోంది.
- ఆస్తి పన్నులకు సంబంధించిన అసెస్‌మెంటు పత్రాలను పంచాయతీ సిబ్బంది ఇప్పటివరకు ఇంటింటికీ తిరిగి అందిస్తున్నారు.
- పన్నులు పక్కదారి పట్టకుండా ప్రతి ఆస్తికి సంబంధించి దాని యజమాని ఫోన్ నంబరు జోడించాల్సి ఉంది.

వందేమాతరం భారత ఆత్మకు ప్రతిబింబం

వందేమాతరం గేయం ఆలపిస్తున్న కలెక్టర్ సిరి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : వందేమాతర గేయం భారత ఆత్మను ప్రతిబింబించే నినాదమని, జాతిని మేల్కొలిపిన శక్తి అని కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి పేర్కొన్నారు. వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కొండారెడ్డి బురుజు వద్ద శుక్రవారం సభ నిర్వహించారు. ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులతో కలిసి కలెక్టర్ వందేమాతరం ఆలపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమకారులకు మనోధైర్యాన్నిచ్చి.. సామాన్యులను సమరయోధులుగా మార్చిన స్ఫూర్తిమంత్రం అన్నారు. ప్రతిఒక్కరు జాతీయ భావాన్ని పెంపొందించుకొని దేశాభివృద్ధికి పాటుపడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, సెట్కూరు సీఈవో డా.వేణుగోపాల్, జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్‌పాల్, స్పెషల్ కలెక్టర్ అనురాధ, ఆర్ఐవో లాలప్ప, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

కోటలో కోవెల

గ్రామ రక్షణకు రాజులు గ్రామాల్లో కోట(బురుజు)లు నిర్మించారు. రాజుల కాలం పోయింది.. పర్యవేక్షణ లేక కోటలు శిథిలావస్థకు చేరాయి.. మరికొన్ని చోట్ల నేలమట్టం అయ్యాయి. ఉయ్యాలవాడ మండలం కొండుపల్లె గ్రామస్థులు వినూత్నంగా ఆలోచించారు. గ్రామానికి చెందిన రైతులు గండా హనుమంతురెడ్డి, గండా వెంకటసుబ్బారెడ్డిలు బురుజుపై వీరాంజనేయస్వామి ఆలయాన్ని నిర్మించారు. కోటను సుందరంగా తీర్చిదిద్దారు.. ప్రతి మంగళ, శనివారాల్లో భక్తులు భారీగా తరలొస్తుంటారు. ఆలయం నిర్వహణకూ హనుమంతురెడ్డి రెండెకరాల మాన్యాన్ని అందజేశారు. ఆ పొలానికి వచ్చే మాన్యంతో కోవెల నిర్వహణ చేపడుతున్నారు. – న్యూస్‌టుడే ఉయ్యాలవాడ

బాలిక.. కావాలి కాళిక

ఆదోని విద్య, కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ఇంటి నుంచి వెళ్లిన ఆడబిడ్డ క్షేమంగా ఇంటికి వచ్చేవరకు తల్లిదండ్రులకు కంగారే.. మారిన కాలం.. పెరుగుతున్న నేరాలు.. బాలికలు, మహిళలపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇలాంటి తరుణంలో ఆత్మరక్షణ విద్య అమ్మాయిలకు అత్యవసరంగా మారింది. ఈ విషయాన్ని గుర్తించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'రాణి లక్ష్మీబాయి ఆత్మరక్షణ శిక్షణ' కార్యక్రమం అమలుకు శ్రీకారం చుట్టింది. బాలికలకు ఆత్మరక్షణ.. ఆరోగ్యం కోసం కరాటే శిక్షణ ఇచ్చేందుకు 2025-26 విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించేందుకు కసరత్తు ప్రారంభించింది.

రాణి లక్ష్మీబాయి ఆత్మరక్షణ శిక్షణ

ఎంపికైన పాఠశాలలు: 322 (కేజీబీవీలు 25, ఆదర్శ పాఠశాలలు 16, రెసిడెన్షియల్ గురుకులాలు 23, మిగిలినవి జడ్పీ ఉన్నత పాఠశాలలు)

ప్రయోజనం పొందే విద్యార్థినులు : 70 వేల మంది

శిక్షణ

ప్రారంభం : 15వ తేదీ నుంచి..

ఎవరిస్తారు : జిల్లా అధికారులు శిక్షకులను ఎంపిక చేస్తున్నారు

లక్ష్యం: బాలికలు ఆపదలో, అత్యవసర సమయంలో భయపడకుండా ధైర్యంగా ప్రతిస్పందించడం, దాడులను దీటుగా ఎదుర్కోవడం, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసంతో చదువులో రాణించడం.

లక్ష గాజుల అర్చన

ఎమ్మిగనూరులోని వీవర్స్ కాలనీ మైదానంలో శుక్రవారం రాత్రి అమ్మవారికి లక్ష గాజుల అర్చన, కోటి కుంకుమార్చన నిర్వహించారు. – న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు గ్రామీణం

ప్రజా పంపిణీ గొంతు నొక్కారు

• ఈ-పోస్‌లో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేయని అధికారులు
• పాత పద్ధతిలోనే రేషన్ పంపిణీ

ఏ సరకు తీసుకొన్నారు.. దాని పరిమాణం ఎంత.. అనే వివరాలు కార్డుదారులకు తెలిసేలా ప్రభుత్వం రేషన్ దుకాణాలకు అధునాతన పరికాలు సమకూర్చింది. రూ.5.40 కోట్లు వెచ్చించి 2,437 ఆధునిక ఈ.పోస్ (ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్) యంత్రాలు పంపిణీ చేసింది. స్మార్ట్ కార్డులకు సంబంధించిన వివరాలను సాఫ్ట్‌వేర్‌తో అనుసంధానం చేసి నూతన యంత్రాలను అప్‌డేట్ చేయలేదు. పాత పద్ధతిలో ఈ.పోస్ యంత్రాల్లో డీలర్లు కార్డు నంబర్లు నమోదు చేసి సరకులు ఇస్తున్నారు. – న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

అంశం	కర్నూలు	నంద్యాల
చౌక దుకాణాలు	1,233	1,204
రేషన్‌కార్డులు	6,73526	5,35,185

ఈ.పోస్ యంత్రానికి కుడిపక్కన ఉన్న ఈ రంధ్రం ద్వారా వాయిస్ వస్తుంది

ఈ రంధ్రాన్ని ఛార్జింగ్ ప్లగ్‌తో వాయిస్ రాకుండా మూసేసిన వైనం

రసీదులిస్తే ఒట్టు

- సరకులు తీసుకున్న కార్డుదారులకు రసీదులు ఇవ్వడం లేదు. వాస్తవంగా ప్రతి కార్డుదారుడు ఎంత రేషన్ తీసుకున్నారో ఆ సరకుల వివరాలతో కూడిన రసీదును డీలర్లు ఇవ్వాల్సి ఉంది. పేపర్ రోల్స్‌ను సక్రమంగా ఇవ్వకపోవడంతో కార్డుదారులకు రసీదులు ఇవ్వలేకపోతున్నామని డీలర్లు చెబుతున్నారు.
- గతంలో ఈ.పోస్ యంత్రాలతోపాటు ఐరిస్ కిట్లు అందించారు. నూటికి 80 శాతం వరకు పౌరసరఫరాశాఖ అధికారుల కార్యాలయాల్లో ఓ మూలన ఉన్నాయి.

వేలిముద్రలు పడకుంటే అంతే..

- ఉమ్మడి జిల్లాలో 20 వేల మందికి పైగా కార్డుదారుల వేలిముద్రలు పడటం లేదు. పలువురు తమ పిల్లల వేలిముద్రలు వేయించి తీసుకుంటున్నారు. వేలిముద్రలు పడనివారికి గతంలో సచివాలయ వీఆర్వోల అంగీకారంతో సరకులు ఇచ్చేవారు. ప్రస్తుతం ఆ విధానం అమలవడం లేదు.
- వేలిముద్రలు పడకుంటే ఈ.పోస్ యంత్రంలోని కెమెరా ద్వారా కార్డుదారుల కనుపాప ఆధారంగా రేషన్ పంపిణీకి అవకాశం కల్పించారు. ప్రస్తుతం ఈ.పోస్ నంబరును ఐరిస్ కిట్‌కు అనుసంధానం చేయకపోవడంతో కొత్త యంత్రాల్లో కెమెరాలున్నప్పటికీ నిరుపయోగంగా మారాయి.

ఒక యంత్రం ఖరీదు రూ.20 వేలు

- పాత వాటి స్థానంలో విజన్‌టెక్ 2.0 కొత్త వర్షన్‌తో అందించారు. ఈ.పోస్ యంత్రాలపై స్మార్ట్ కార్డులను స్వైప్ చేస్తే కార్డుదారుడి వివరాలు వస్తాయి. ఒక్కో యంత్రం ఖరీదు రూ.20 వేలకు పైగా ఉంది.
- సిమ్, వైఫై, హాట్‌స్పాట్, బ్లూటూత్, టచ్ స్క్రీన్ వంటి ఆధునిక సదుపాయాలతో పనిచేస్తుంది. వేలిముద్రలు పడకున్నా యంత్రంలోని కెమెరా ద్వారా ఐరిస్ స్కాన్ చేయొచ్చు.

12న ఆర్‌యూ స్నాతకోత్సవం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : రాయలసీమ విశ్వవిద్యాలయంలో 12వ తేదీన స్నాతకోత్సవం నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వీసీ వెంకటబసవరావు చెప్పారు. ఈ ఏడాది ప్రారంభించిన డిగ్రీ కోర్సుల్లో 50 శాతం సీట్లు భర్తీ అయ్యాయన్నారు. కాన్వకేషన్ కోసం 18,396 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు వెల్లడించారు. పీహెచ్‌డీకి 283, పీజీకి 889, డిగ్రీ, ప్రొఫెషనల్ కోర్సులకు 17,224 మంది దరఖాస్తు చేసుకున్నట్లు వివరించారు.

జిల్లాకు గవర్నర్ రాక

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ఈనెల 12న జిల్లాకు రానున్నారు. రాయలసీమ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి ఆయన హాజరవుతారు. దీంతోపాటు కర్నూలులోని మాంటిస్సోరి విద్యా సంస్థల స్వర్ణోత్సవాలకు సైతం ఆయన హాజరుకానున్నట్లు సమాచారం. ఈ మేరకు పోలీసు యంత్రాంగం భద్రతా ఏర్పాట్లు, జిల్లా అధికారులు ప్రొటోకాల్ ఏర్పాట్లు చేపట్టారు. పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు.

అతిథి దేవోభవ

• పర్యాటకులకు ఇళ్లు అద్దెకు ఇవ్వొచ్చు
• పలుచోట్ల హోం స్టేల ఏర్పాటు

ఉమ్మడి జిల్లాలో హోం టూరిజం ప్రాజెక్టును అమలుచేసేందుకు అడుగులు పడుతున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులు రెండు మూడు రోజులపాటు ఆధ్యాత్మిక, చారిత్రక, ప్రకృతి రమణీయ ప్రాంతాలను చుట్టివచ్చేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. పర్యాటకులకు సరైన బస ఏర్పాటు చేయడంతో పాటు రుచికరమైన ఇంటి భోజనం కల్పించేందుకు వీలుగా 'హోంస్టే'లు అందుబాటులోకి రానున్నాయి. – న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం



అహోబిలంలో జలపాతాల అందాలను చరవాణిలో చిత్రీకరిస్తున్న పర్యాటకులు

ఎక్కడెక్కడ ఏర్పాటు చేస్తారంటే

- బెలుం, వాల్మీకి గుహలు, యాగంటి, మద్దిలేటి స్వామి క్షేత్రాలకు సమీపంలోని బనగానపల్లి, డోన్ ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నారు.
- అహోబిలం, సంగమేశ్వరం క్షేత్రాల్లో గిరిజన ప్రజల ఆచార వ్యవహారాలు, జీవన విధానాలు, ఆహార పద్ధతులు పర్యాటకులకు తెలిపేలా చర్యలు తీసుకోనున్నారు.
- మంత్రాలయం, శ్రీశైలం నుంచి మహానంది, అహోబిలం వరకు వీటిని పెద్దఎత్తున ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

అర్హులు ఎవరంటే..

- వివాదం లేని ఆరు గదుల ఇల్లు వరకు ఉండాలి. ఇంటి యజమానులపై పోలీసు కేసులు ఉండకూడదు. వివాదరహితులై ఉండాలి.
- దరఖాస్తు చేసుకునే సమయంలోనే సంబంధిత వ్యక్తి వివరాలను పోలీసు శాఖ పరిశీలన చేసి అనుమతినిస్తుంది.
- మహిళా సంఘాలకు తొలి ప్రాధాన్యమిస్తారు.

ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

- ఇళ్లలో కొంతభాగాన్ని అతిథుల కోసం కేటాయిస్తారు. ఒక గది నుంచి ఆరు గదుల వరకు హోంస్టేలు ఉండనున్నాయి.
- ఎన్ఆర్ఐలు తమ ఇళ్లను ఆధునికీకరించి హోంస్టేలు, బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్టులుగా మార్చుకొనే అవకాశం కల్పిస్తారు.
- హోంస్టేల ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

రాయితీలూ ఇస్తారు

- హోంస్టేలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రకాల రాయితీలు ఇస్తాయి.
- ఏడేళ్లపాటు రాష్ట్ర జీఎస్టీ పునఃచెల్లింపులు. విద్యుత్తు, నీరు, ఆస్తి పన్నులన్నింటినీ గృహ విభాగంలో చెల్లించొచ్చు.
- స్వదేశ దర్శన్ ద్వారా వీటి ఏర్పాటుకు రూ.5 లక్షలు, పునరుద్ధరణకు రూ.3 లక్షలను కేంద్రం చెల్లిస్తుంది.
- హోంస్టే ఏర్పాటు చేసుకునే మహిళా సంఘాల సభ్యులకు పర్యాటకశాఖ, మెప్మా సంయుక్త సహకారం అందిస్తాయి.
- స్థానిక ప్రత్యేక వంటకాలు, ప్రత్యేక వంట గదులతోపాటు ఇంటికి వచ్చినవారిని సొంత అతిథిలా.. బంధువులా చూసుకునేలా అవసరమైన శిక్షణ ఇస్తారు.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

బ్రాహ్మణ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు బ్రాహ్మణ అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి బ్రాహ్మణ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్‌లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, నవంబరు 8న), రేపు(ఆదివారం, నవంబరు 9న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099 & 91547 72006**

పరికరాలు పాడై.. పిచ్చిమొక్కలు పెరిగి

నంద్యాల పట్టణంలోని వైఎస్‌నగర్‌లో కాలనీవాసుల కోసం రూ.లక్షలు వెచ్చించి ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశారు. తరువాత పురపాలక అధికారులు పట్టించుకోకపోవడంతో నిరుపయోగంగా మారింది. ప్రస్తుతం కొన్ని పరికరాలు తుప్పు పట్టి, పాడైపోయాయి. మరికొన్ని మాయమైపోయాయి. చుట్టూ పిచ్చిమొక్కలు, కంప చెట్లు పెరిగి పరిసరాలు అధ్వానంగా మారాయి. దీంతో ప్రజలు అటువైపు వెళ్లడం మానేశారు. అధికారులు స్పందించి ఓపెన్ జిమ్‌ను అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

కుర్చీలు లేక.. నిలబడి పడిగాపులు

స్త్రీ శక్తి పథకంతో బస్టాండులో మహిళల రద్దీ పెరిగింది. నంద్యాల ఆర్టీసీ పాత బస్టాండులో అధికారులు ప్రయాణికుల రద్దీకి సరిపడా కుర్చీలు ఏర్పాటు చేయలేదు. దీంతో బస్సుల కోసం చాలాసేపు నిలబడి ఉండాల్సి వస్తోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్వరగా కొత్త కుర్చీలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

నిధులు వనగూరక

మండల పరిధిలోని గాజులదిన్నె జలాశయం నిత్యం నీటితో కళకళలాడుతూ ఉంటుంది. దీనికింద వేలాది ఎకరాలు సాగవుతూ ఉంటాయి. పచ్చని చెట్లు.. పక్షుల కిలకిలరావాలు.. అందరినీ ఆకట్టుకుంటోంది. జలాశయం వద్ద మూడెకరాల్లో ఉద్యానవనం అభివృద్ధి చేయాలని గత పాలకులు నిర్ణయించారు. ఏపీ టూరిజం సహకారంతో విడిది కేంద్రం ఏర్పాటు చేస్తామని హడావుడి చేశారు. నిధులు కేటాయించకపోవడంతో ప్రతిపాదనలు మూలనపడ్డాయి. అభివృద్ధి చేస్తే ఆదాయం సమకూరే అవకాశముంది. కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, గోనెగండ్ల

ఉరుకుంద హుండీ ఆదాయం లెక్కింపు

కౌతాళం, న్యూస్‌టుడే: ఉరుకుంద నరసింహ ఈరన్న స్వామి ఆలయంలో శుక్రవారం హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. నగదు రూ. 1,37,79,215, బంగారం-6.750 కిలోలు, వెండి-18.990 కిలోల వస్తువులు సమర్పించినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ వాణి తెలిపారు. ఈ హుండీ లెక్కింపు రెండు నెలలకు సంబంధించినదని తెలిపారు. హుండీ పర్యవేక్షకులుగా రాంప్రసాద్, ఆలయ పర్యవేక్షకుడు వెంకటేశ్వర్లు, మల్లికార్జున, భ్రమరాంబ సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

ఆ ప్రచారం అవాస్తవం: ముజాహిద్దీన్

కర్నూలు, న్యూస్‌టుడే: తన గురించి సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారం అవాస్తవమని శిరివెళ్ల మండలం యర్రగుంట్ల గ్రామానికి చెందిన ముజాహిద్దీన్ సెల్ఫీ వీడియోలో శుక్రవారం పేర్కొన్నారు. గత కొన్ని నెలలుగా ఆళ్లగడ్డకు చెందిన కొందరితో చికెన్ వ్యాపారం చేస్తున్నానని, వాళ్లతో తన వ్యాపారానికి సంబంధించిన నగదు లావాదేవీలు నడుస్తున్నాయన్నారు. వ్యాపార లావాదేవీలకు సంబంధించిన బాండ్లు (ప్రామిసరీ నోట్లు) వారి వద్దే ఉండడంతో తనకు అన్యాయం జరుగుతోందని భావించి.. తానే శిరివెళ్ల పోలీసుల దగ్గరకు వెళ్లానన్నారు. చికెన్ వ్యాపారులకు, తనకు మనస్పర్థలు వచ్చాయని.. ఈ నేపథ్యంలో ఇరువురి మధ్య రాజీ జరిగిందన్నారు. తనను ఎవరూ అపహరించలేదని, ఇందులో తెదేపా నాయకుల హస్తం ఎంతమాత్రం లేదన్నారు. తానే డబ్బులు బాకీ ఉన్న వాళ్ల వద్దకు వెళ్లానన్నారు. ఈ విషయంపై ఎవరూ రాజకీయం చేయవద్దని అందులో కోరారు.

అన్నదాతలకు చేయూతనివ్వండి

☛ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

☛ జడ్పీ సమావేశంలో పలువురు సభ్యుల వినతి

మాట్లాడుతున్న కలెక్టర్ డా.సిరి, పక్కన జడ్పీ ఛైర్మన్ పాపిరెడ్డి, నంద్యాల కలెక్టర్ రాజకుమారి, జడ్పీ సీఈవో నాసరరెడ్డి

కర్నూలు నగరం (జడ్పీ), న్యూస్‌టుడే : భారీ వర్షాలతోపాటు మొంథా తుపానుతో నష్టపోయిన అన్నదాతలను ఆదుకోవాలని పలువురు సభ్యులు కోరారు. జడ్పీ ఛైర్మన్ పాపిరెడ్డి అధ్యక్షతన జడ్పీ సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, కర్నూలు, నంద్యాల కలెక్టర్లు డా.సిరి, రాజకుమారి, కర్నూలు జేసీ నూరుల్ ఖమర్, జడ్పీ సీఈవో జి.నాసరరెడ్డి, ఉప సీఈవో సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. జడ్పీటీసీ సభ్యులు మురళీధరరెడ్డి, సుధాకరరెడ్డి, రంగనాథగౌడ్ మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని.. ఉల్లి రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని చెప్పారు. కలెక్టర్ సిరి మాట్లాడుతూ మార్కెఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన ఉల్లికి సంబంధించి రైతుల ఖాతాల్లో రూ.10 కోట్లు జమయిందని.. మరో రూ.8 కోట్లు త్వరలో మంజూరవుతాయన్నారు. సీసీఐ ద్వారా పత్తి కొనుగోలుకు సంబంధించి తేమ శాతం 13-14 వరకు ఉన్నప్పటికీ కొనుగోలు చేయాలని మిల్లు యాజమానులను ఆదేశించామన్నారు. నంద్యాల కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో 11,448 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయని, దీనిపై ప్రభుత్వానికి నివేదికలు పంపామని చెప్పారు.

- అధిక వర్షాల కారణంగా పాణ్యం నియోజకవర్గంలోని 4 మండలాల్లో పంటలు దెబ్బతిన్నాయని, కౌలు రైతులకు కూడా పంట నష్టపరిహారం ఇవ్వాలని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి కోరారు.
- ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయ పొలాలకు రహదారులు నిర్మించాలని జడ్పీటీసీ సభ్యులు శివశంకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి కోరారు.
- పుణ్యక్షేత్రమైన బ్రహ్మగుండంలో ప్రైవేటు వ్యక్తులు దుకాణాలు నిర్మించి సొమ్ము చేసుకుంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదని జడ్పీటీసీ సభ్యుడు సుంకన్న సభ దృష్టికి తీసుకొచ్చారు.

సమావేశం సరే.. తీర్మానాలేవీ

- జలవనరుల శాఖ అధికారుల పనితీరుపై జడ్పీ ఛైర్మన్ పాపిరెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. పలువురు విధుల్లో అలసత్వం వహిస్తున్నారని అన్నారు.
- అనంతరం సమావేశంలో ప్రవేశపెట్టిన వివిధ అంశాలకు ఆమోదం తెలిపారు.
- 128 రోజుల తర్వాత జరిగిన జడ్పీ సమావేశంలో ఒక్క తీర్మానం చేయకపోవడం గమనార్హం.
- సమావేశానికి పాణ్యం ఎమ్మెల్యే మినహా ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరుకాకపోవడం గమనార్హం.

జిల్లా అభివృద్ధికి సహకరించాలి

మాట్లాడుతున్న కలెక్టర్ డా.సిరి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : కార్పొరేట్ సంస్థలు జిల్లా అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ డా.ఎ.సిరి కోరారు. కర్నూలు కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్సు హాల్‌లో శుక్రవారం జిల్లాస్థాయి సీఎస్ఆర్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పశ్చిమ ప్రాంతం అభివృద్ధికి జిల్లాలోని కార్పొరేట్ సంస్థలు తమ లాభాల నుంచి 2 శాతం నిధులు కేటాయించాలని కోరారు. ఈ నిధులను ఒక పద్ధతి ప్రకారం ఖర్చుచేసేందుకు యాక్షన్ ప్లాన్‌ను సమర్పించాలని జిల్లా పరిశ్రమలశాఖ జీఎంను ఆదేశించారు. సమావేశంలో సీపీవో భారతి, గ్రీన్‌కో సంస్థ ప్రతినిధి బాషా, శరత్‌చంద్రారెడ్డి, టీజీవీ ఇండస్ట్రీస్ ప్రతినిధులు రాఘవేంద్రరెడ్డి, రాజేష్‌కుమార్, హరికిషోర్, జయరాజ్ ఇస్పాత్ సంస్థ ప్రతినిధి అరవింద్, మారుతి ఇస్పాత్ అండ్ పైప్స్ సంస్థ నుంచి శ్రీనివాస్, అదానీ విల్మార్ సంస్థ ప్రతినిధి రామ్మూర్తి, ఆర్సెలార్ మిత్తల్, ఏఎం గ్రీన్ ఎనర్జీ నుంచి లక్ష్మీకాంత్, పరిశ్రమలశాఖ జీఎం అశోక్‌కుమార్, డీడీ జవహర్‌బాబు, ఏడీ డేనియల్, ఏపీఐఐసీ జెడ్ఎం మధుసూదన్‌రెడ్డి, నాబార్డు డీడీఎం సుబ్బారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

7,488 మంది చోదకులపై కేసులు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో భాగంలో గత పది నెలల్లో మద్యం మత్తులో వాహనాలు నడిపిన 7,488 మంది చోదకులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ విక్రాంత్‌పాటిల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇకపై తాగి వాహనాలు నడిపే వారికి నెలరోజుల పాటు జైలుశిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తల్లికి తోడ్పాటు.. బిడ్డకు రక్షణ

☛ పేదలకు అండగా 'పీఎంఎంవీవై'

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: ఆర్థికంగా వెనకబడిన వర్గాలకు చెందిన మహిళలకు ప్రసూతి ప్రయోజనాలు, ఖర్చులు, పోషణకు ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన(పీఎంఎంవీవై) పథకం అండగా నిలుస్తోంది. అర్హులు పేరు నమోదు చేసుకుంటే ఆర్థిక తోడ్పాటు లభిస్తుంది. వారికి మొదటి కాన్పులో రూ.5 వేలు, రెండో కాన్పులో ఆడబిడ్డ పుడితే రూ.6 వేలు అందజేస్తారు. ఆర్థిక చేయూతతోపాటు పోషకాహారం, వివిధ ప్రభుత్వ లబ్ధి అందనుంది. తద్వారా శిశు మరణాల రేటు తగ్గించడానికి సహాయ పడుతుంది.

- కనీస వయసు 19 సంవత్సరాలున్న మహిళలు అర్హులు.
- ప్రభుత్వ, ప్రభుత్వరంగ సంస్థల్లో పనిచేసేవారికి ఈ ప్రయోజనం వర్తించదు.

నంద్యాల ప్రాజెక్టు పరిధిలో..

అంగన్‌వాడీ కేంద్రాలు	295
గర్భిణులు	2,188
బాలింతలు	2,068
6 నెలల నుంచి మూడేళ్లలోపు చిన్నారులు	11,735
3-6 ఏళ్లలోపు పిల్లలు	11,255

అంగన్‌వాడీ కేంద్రాలదే బాధ్యత

గతంలో పీఎంఎంవీవై పథకం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అమలయ్యేది. ఇటీవల ఆ బాధ్యతను మహిళా, స్త్రీ శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాలకు అప్పగించారు. ప్రతి కేంద్రంలో గర్భిణుల పేర్లు నమోదు చేస్తారు. కార్యకర్త లాగిన్ నుంచి పర్యవేక్షకురాలికి పంపిస్తారు. అక్కడ అవసరమైన మార్పులు చేసి ప్రాజెక్టు అధికారికి చేరవేస్తారు. జిల్లా అధికారులకు సమాచారం వెళ్లిన తర్వాత పరిశీలించి పథకం లబ్ధి మంజూరు, తదుపరి చర్యలు తీసుకుంటారు.

ఆర్థిక సాయం ఇలా..

మీ కోసం

గతంలో రూ.5 వేలను మూడు విడతలుగా పంపిణీ చేసేవారు. ఇకపై రెండు విడతలుగా ఇస్తారు. గర్భం దాల్చిన వెంటనే పేరు నమోదు చేసుకుంటే రూ.3 వేలు, ప్రసవం అనంతరం 3 టీకాలు వేసుకున్నాక రూ.2 వేలు ఇస్తారు. రెండో కాన్పులో ఆడబిడ్డ జన్మిస్తే రూ.6 వేలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తారు. ఇప్పటి వరకు నంద్యాల ప్రాజెక్టు పరిధిలో 870 మంది వరకు లబ్ధి పొందారని, అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సీడీపీవో చంద్రకళ తెలిపారు.

కర్నూలు ఎంపీపీపై అవిశ్వాస తీర్మానానికి రంగం సిద్ధం

ఆర్డీవో సందీప్‌కుమార్‌కు అవిశ్వాస తీర్మానపత్రం అందజేస్తున్న ఎంపీటీసీ సభ్యులు, ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే : కర్నూలు రూరల్ మండల ఎంపీపీ డి.వెంకటేశ్వరమ్మపై అవిశ్వాస తీర్మానం పెట్టడానికి రంగం సిద్ధమైంది. పలువురు ఎంపీటీసీ సభ్యులు ఆమె పనితీరుపై తీవ్ర అసంతృప్తిగా ఉన్నారు. వైకాపాకు చెందిన ఎంపీటీసీ సభ్యుల మాటను కూడా లెక్కచేయకపోవడంపై సొంత పార్టీ నేతలే ఆమెపై గుర్రుగా ఉన్నారు. గతంలో నచ్చజెప్పినా వినకపోవడంతో ఆమెను పదవి నుంచి తప్పించేందుకు పావులు కదుపుతున్నారు. మండల అభివృద్ధి విషయంలో ఎంపీపీ తీరును వ్యతిరేకిస్తూ శుక్రవారం కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో 13మంది ఎంపీటీసీ సభ్యులు ఆర్డీవో కె.సందీప్‌కుమార్‌కు అవిశ్వాస తీర్మానపత్రం అందజేశారు. మండల తెదేపా అధ్యక్షుడు బుర్ర వెంకటేష్‌నాయుడు, ఎంపీటీసీ సభ్యులు కె.మద్దిలేటి(బి.తాండ్రపాడు-1), లక్ష్మీదేవి(బస్వాపురం), రామనాథ్‌రెడ్డి(దిన్నెదేవరపాడు-2), లక్ష్మీదేవి(పసుపల), మహబూబుబాషా(ఇ.తాండ్రపాడు-1), లక్ష్మీదేవి(ఇ.తాండ్రపాడు-2), జూటూరు శైలజ(గార్గేయపురం), కె.కృష్ణవేణమ్మ(గొందిపర్ల), కె.సుజాత(రేమట), పవన్(పడిదెంపాడు), మంజుల(నిడ్జూరు) తదితరులు ఉన్నారు. రామనాథ్‌రెడ్డి, లక్ష్మీదేవి(పసుపల) ఇటీవలే వైకాపా నుంచి తెదేపాలో చేరారు. కృష్ణవేణమ్మ శుక్రవారమే తెదేపాలో చేరారు. శైలజ ఎన్నికలకు ముందు నుంచే తెదేపాలో కొనసాగుతున్నారు. మండల పరిధిలో 24మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా ఇద్దరు మృతి చెందారు. మరో ఇద్దరు రాజీనామా చేశారు. గతంలో పంచలింగాల ఎంపీటీసీ సభ్యుడైన బస్తిపాటి నాగరాజు ఎంపీగా గెలవడంతో ఎంపీటీసీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ప్రస్తుతం ఉన్న 19 మంది సభ్యుల్లో 13 మంది తెదేపాకు అనుకూలంగా ఉన్నారు. అవిశ్వాస తీర్మానంలో విజయం సాధించడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

బయో వ్యర్థాల నిర్వహణలో నిబంధనలు పాటించాలి

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణలో ఆసుపత్రుల యాజమాన్యాలు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఆదేశించారు. కర్నూలు కలెక్టరేట్‌లో కాలుష్య నియంత్ర మండలి ఆధ్వర్యంలో శుక్రవారం ఆమె అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు, ల్యాబ్‌లు, క్లినిక్‌లు బయో వ్యర్థాలను కాలుష్య నియంత్రణ మండలి సూచనల మేరకు శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలన్నారు. ఆసుపత్రుల్లో కాలం చెల్లిన ఔషధాలను సక్రమంగా ధ్వంసం చేయాలని, వాటిని సాధారణ చెత్తతో కలిపి పడేయడం హానికరమన్నారు. ప్రతి ఆసుపత్రి, క్లినికల్ ల్యాబ్‌లో ఉత్పత్తయ్యే బయో మెడికల్ వ్యర్థాల వివరాలను ప్రతిరోజూ బయో మెడికల్ వేస్టేజీ మేనేజ్‌మెంట్ యాప్‌లో నమోదు చేయడం తప్పనిసరి అన్నారు. అనంతరం చెత్తను వేరుచేసే విధానాలపై అవగాహన కల్పించే గోడపత్రాలను ఆవిష్కరించారు. కాలుష్య నియంత్రణ మండలి ఈఈ కిషోర్, డీఎంహెచ్‌వో డాక్టర భాస్కర్, ప్రజారోగ్య విభాగం ఈఈ చంద్రమోహన్‌రెడ్డి, డీసీహెచ్ఎస్ డాక్టర్ జఫ్రుల్లా, సర్వజన ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆలూరు తెదేపాలో ముసలం

☛ భాజపాలో చేరిన గుమ్మనూరు వర్గీయులు

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవన్ సమక్షంలో పార్టీలో చేరిన ఆలూరు నాయకులు

ఈనాడు, కర్నూలు, ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: అసలే వర్గపోరు.. ఎవరికి వారు పెట్టిన సొంతకుంపటే కొంప ముంచిందన్న వాదన బలంగా వినిపిస్తూనే ఉంది. ఆలూరు నియోజకవర్గంలో పలు మార్పులతో కార్యకర్తలు, నాయకులు అయోమయానికి గురవుతున్నారు. తాజాగా నియోజకవర్గంలో కీలకంగా ఉన్న గుమ్మనూరు వర్గీయులు భాజపా బాట పట్టడం చర్చనీయాంశంగా మారింది. నియోజకవర్గ ఇన్‌ఛార్జి వీరభద్రగౌడ్‌ను తప్పించి, వైకుంఠం జ్యోతికి ఇటీవలే పార్టీ పగ్గాలు అప్పగించారు. ఈ నేపథ్యంలో ఆలూరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌గా గతంలో పనిచేసిన గుమ్మనూరు నారాయణ పార్టీని వీడేందుకు సిద్ధం కావడం తెదేపా వర్గాలను అయోమయానికి గురిచేస్తోంది. గుంతకల్లు ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుమ్మనూరు జయరాంకు గుమ్మనూరు నారాయణ వరసకు సోదరుడవుతారు. ఇద్దరూ సొంత అన్నాదమ్ముల్లానే ఆలూరు నియోజకవర్గంలో రాజకీయాలపై పట్టు సాధించారు. నాటి మంత్రి గుమ్మనూరుకు నారాయణ అన్నీ తానై నడిపించేవారు. దీంతో పాటు వాల్మీకి సామాజికవర్గంలో గట్టిపట్టున్న నేతగా గుర్తింపు పొందారు. గుమ్మనూరు తెదేపాలో చేరిన సమయంలోనే నారాయణ కూడా అదే బాటలో నడిచారు. గుమ్మనూరు గుంతకల్లు ఎమ్మెల్యేగా గెలవడంతో ఆలూరు నియోజకవర్గంలోని నారాయణ, ఆయన అనుచరులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు నియోజకవర్గంలో అన్నీ తామై వ్యవహరించి, చక్రం తిప్పిన వారు ప్రస్తుతం ఆలూరు రాజకీయాల్లో జోక్యం చేసుకోలేని పరిస్థితి నెలకొంది. కొంతకాలం కిందట వరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఉన్న వీరభద్రగౌడ్‌తో నారాయణ ఒకింత స్నేహంగా మెలిగినా.. ఆయన మాట పెద్దగా చెల్లుబాటయ్యేదికాదు. గుమ్మనూరు అండదండలతో తానూ తెదేపా నేతనేనని, తన మాట కూడా అధికారులు వినాలన్న ధోరణిలో గుమ్మనూరు నారాయణ ఆలూరు నియోజకవర్గంలోని యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చేవారు. అధికారులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. తెదేపా అధికారికంగా ప్రకటించిన నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాట వినాలో? గుమ్మనూరు నారాయణ మాట వినాలో తెలియక గందరగోళానికి గురయ్యారు. దీంతో పాటు తెదేపా ఎమ్మెల్యే హోదాలో గుమ్మనూరు జయరాం కూడా ఆలూరు నియోజకవర్గ వ్యవహారాల్లో జోక్యం చేసుకున్నారు. ఆయా పరిణామాలు పలుశాఖల ఉన్నతాధికారులకు తలనొప్పులు తెచ్చిపెట్టాయి. తాము ఎవరి మాట వినాలన్న అంశంపై స్పష్టత ఇవ్వాలని తెదేపా పెద్దలను కోరగా... నియోజకవర్గ ఇన్‌ఛార్జికే ప్రాధాన్యం ఇవ్వాలని సూచించినట్లు సమాచారం. దీంతో గుమ్మనూరు నారాయణ హవాకు ఆలూరు నియోజకవర్గంలో అడ్డుకట్టపడినట్లైంది. లోలోపల అసంతృప్తి ఉన్నా బయటపడకుండా నారాయణ వర్గీయులు సరిపెట్టుకున్నారు. ఇటీవలే వైకుంఠం జ్యోతి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు స్వీకరించారు. ఆమె భర్త వైకుంఠం శివప్రసాద్‌తో గుమ్మనూరు నారాయణకు పొసగడంలేదు. ఫలితంగా నియోజకవర్గంలో గుమ్మనూరు నారాయణ రాజకీయంగా ఎలాంటి పనులు చేసుకోలేని పరిస్థితి తలెత్తింది. దీంతో నారాయణ భాజపాలోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారని ప్రచారం జోరుగా సాగుతోంది. అందులో భాగంగా తొలుత ఆయన భార్యను భాజపాలోకి పంపారు. త్వరలో ఆయన కూడా పార్టీని అధికారికంగా వీడనున్నట్లు తెలుస్తోంది.

రౌడీషీట్ తెరవడంతో మనస్తాపం

గుమ్మనూరు నారాయణ ఇటీవల జరిగిన చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్య కేసులో 43రోజులు జైలులో ఉండాల్సి వచ్చింది. దీంతో పాటు నెలన్నర కిందట పోలీసులు ఆయనపై రౌడీషీట్ కూడా తెరిచారు. దీంతో ఆయన తీవ్ర మనస్తాపానికి గురైనట్లు సమాచారం. వాస్తవానికి నారాయణ గతంలో జనసేనలో చేరాలని భావించారు. విషయం తెలిసిన తెదేపా పెద్దలు నారాయణను అమరావతికి పిలిపించి మాట్లాడారు. దీంతో ఆయన పార్టీ మారాలన్న యోచనను విరమించుకున్నారు. ఇటీవల పార్టీ సభ్యతాలు చేయించినా ఆయా కార్డులను కూడా పంచకుండా అడ్డుకున్నట్లు సమాచారం. దీంతో పాటు గుమ్మనూరు నారాయణ స్వగ్రామంలో సైతం ఆయన మాటకు ప్రాధాన్యం దక్కని పరిస్థితి తలెత్తింది. ఆయా పరిణామాలే పార్టీ వీడేందుకు కారణమని తెలుస్తోంది. ఆలూరు, చిప్పగిరి మండలాలకు చెందిన కొందరు గ్రామ సర్పంచుల భర్తలు సైతం వారితో పాటు శుక్రవారం పార్టీలో చేరారు.

విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

పార్నపల్లె(బండిఆత్మకూరు), న్యూస్‌టుడే: విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జిల్లా సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ప్రేమంతకుమార్ పేర్కొన్నారు. బండిఆత్మకూరు మండలంలోని పార్నపల్లె గ్రామ శివారులో ఉన్న ప్రభాత్ కళాశాలలో శుక్రవారం సమగ్ర శిక్ష జిల్లా స్థాయి నైపుణ్య పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి ప్రతిభావంతులైన విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. 65 పాఠశాలల నుంచి 10 వేర్వేరు ట్రేడర్లలో 300 వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించినట్లు చెప్పారు. జిల్లా స్థాయిలో 10 ట్రేడ్ల నుంచి ఒక్కోదాని నుంచి ఉత్తమ ప్రాజెక్టుని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసినట్లు వివరించారు. జీసీడీవో నాగ సువర్చల, జిల్లా సైన్స్ అధికారి సుందర్‌రావు, నంద్యాల ప్రభుత్వ పాలిటెక్నిక్ ఈసీఈ విభాగం అధ్యాపకులు విజయకుమార్, ఒకేషనల్ కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్దికెర కేజీబీవీలో రగడ

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : జిల్లా పరిధిలోని మద్దికెర కేజీబీవీలో ఉపాధ్యాయుల మధ్య విభేదాలు విద్యార్థినుల చదువుపై ప్రభావం చూపుతున్నాయి. విద్యార్థినులు రాసిన లేఖ చర్చనీయాంశంగా మారింది. ప్రిన్సిపల్‌కు వ్యతిరేకంగా ఉపాధ్యాయినులు లేఖ రాయించినట్లు అందులో పేర్కొన్నారు. ఉపాధ్యాయినులు రెండు గ్రూపులుగా విడిపోయినట్లు తెలుస్తోంది. ఒకవర్గానికి చెందిన ఉపాధ్యాయినులు ప్రిన్సిపల్‌పై ఆరోపణలు చేస్తున్నట్లు విద్యార్థినుల తల్లిదండ్రులు ఈనెల 6న డీఈవో శామ్యూల్‌పాల్‌ను కలిసి విన్నవించారు. దీంతో కేజీబీవీలో జరిగిన ఘటనపై ఆయన విచారణకు ఆదేశించారు. డీఈవో మాట్లాడుతూ అధికారులను విచారణకు ఆదేశించామన్నారు. నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు.

రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి నిరంతర కృషి

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : పొట్టిశ్రీరాములు స్ఫూర్తితో రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ పేర్కొన్నారు. నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో వారం రోజుల పాటు నిర్వహించిన కర్నూలు ఉత్సవ్ కార్యక్రమాలు శుక్రవారం రాత్రి ముగిశాయి. ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన టీజీ మాట్లాడుతూ.. కళాకారులకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కళాక్షేత్రం ద్వారా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం విశిష్ట సేవలందించిన కళాకారులు, సాహితీవేత్తలతో పాటు నృత్య ప్రదర్శనలు నిర్వహించిన చిన్నారులు, నృత్య గురువులను టీజీ సత్కరించారు. రవీంద్ర విద్యా సంస్థల అధినేత పుల్లయ్య, పారిశ్రామికవేత్త బీవీ రెడ్డి, కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య, సభ్యులు గాండ్ల లక్ష్మణ్, యాగంటీశ్వరప్ప, రాజారత్నం, బాల వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, సంగా ఆంజనేయులు, రమణ, బాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సత్కారం అందుకున్న కవులు, కళాకారులతో మాజీ ఎంపీ టీజీ వెంకటేష్, కళాక్షేత్రం సభ్యులు

భార్యను హతమార్చిన భర్తకు జీవితఖైదు

శ్రీనివాసులు

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : భార్యను చంపిన కేసులో నిందితుడైన కల్లూరు శివప్పనగర్‌కు చెందిన శ్రీనివాసులుకు యావజ్జీవ కారాగార శిక్ష, రూ.10 వేల జరిమానా విధిస్తూ మొదటి అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి కమలాదేవి తీర్పు ఇచ్చారు. టీస్టాల్ నిర్వాహకుడైన జాల శ్రీనివాసులు సమీప కల్లూరు అయ్యప్పస్వామినగర్‌కు లక్ష్మీదేవిని 2007లో ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి కుమారుడు, కుమార్తె సంతానం. శ్రీనివాసులు భార్యపై అనుమానం పెంచుకుని మానసికంగా, శారీరకంగా హింసించేవాడు. 2018 నవంబరు 18న భార్యను గొంతు నులిమి హత్యచేసి ఇంటికి తాళం వేసి వెళ్లిపోయాడు. హతురాలి తల్లి వెంకటలక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కర్నూలు నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు అధికారి డి.మహేశ్వరరెడ్డి దర్యాప్తు చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. నిందితుడిపై నేరం రుజువుకావడంతో న్యాయమూర్తి జైలుశిక్ష, జరిమానా విధించారు. ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ సరళాదేవి వాదించారు.

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

ఎమ్మిగనూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన కృపాసాగర(38) ఓ ప్రైవేటు ల్యాబ్‌లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యులు, పోలీసుల వివరాల మేరకు.. కృపాసాగర్ పట్టణంలోని ఓ ప్రైవేటు ల్యాబ్‌లో టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలోని ఓ వివాహితతో పరిచయం ఏర్పడింది. అది కాస్త వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ విషయం తెలుసుకున్న వివాహిత భర్త ఆమె నుంచి దూరమయ్యాడు. ఇదిలా ఉండగా మూడు నెలల క్రితం కృపాసాగర్ మరో యువతిని వివాహం చేసుకున్నాడు. దీంతో మోసపోయానని భావించిన ఆమె న్యాయం చేయాలంటూ పట్టణ పోలీసులను ఆశ్రయించారు. ఈ క్రమంలోనే అతడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పట్టణ పోలీసులు విచారణ చేపట్టారు. దీనిపై కేసు నమోదు కాలేదు.

EENADU Classifieds

EDUCATION

కడప & ప్రొద్దుటూరులో గల కళాశాలలో మెడికల్, డిప్లొమా కోర్సులు DMLT, DOA, DOM, DECG, DRGA, DMST (ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్), DMIT-(CT/MRT టెక్నీషియన్), DMPHA (M) శానిటరి ఇన్‌స్పెక్టర్ అడ్మిషన్లు జరుగుచున్నవి. అర్హత: ఇంటర్ (ఏదీ గ్రూప్). Cell : 74166 23777, 74165 23777. అర్హత గల వారికి స్కాలర్‌షిప్ కలదు. చివరి తేదీ: 10-11-2025.

నంద్యాల జిల్లా బనగానపల్లె నెహ్రూ హైస్కూల్ నందు ప్రైమరి, మిడిల్, హైస్కూల్ సెక్షన్లకు బోధించుటకు అన్ని సబ్జెక్టులకు రెసిడెన్షియల్ మరియు డే స్కాలర్ స్టాఫ్, రికార్డ్ అసిస్టెంట్, క్లర్కులు, పిఈటిలు, హాస్టల్ వార్డెన్లు, కేర్ టేకర్లు, ఆయాలు, సెక్యూరిటీ, అటెండర్లు కావలెను. ✆ 63020 26495/ 95501 31444, 94410 56875.

కర్నూలు 1 టౌన్ నందు గల మెడికల్ ఏజెన్సీలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత. ✆ 80965 52024.

TO LET

3BHK House for Rent Near NCC Canteen Dinnedevarapadu Road Rent: 12500/month. Ph: 8105084843 Kurnool -2

SECURITY GUARDS

నంద్యాల పట్టణంలో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్ మరియు సెక్యూరిటీ గార్డులు కావలెను. Ph: 80088 00542 / 99590 78268.

JOBS

Wanted ICCU Nurses, Receptionist Lady Cathlab / Echo Technician, Pharmacist Sri Vijaya Durga Cardiac Centre, Gayathri Estates, Kurnool. Cell: 95029 23838, 86986 05193.

హోటల్ నందు పనిచేయుటకు నాన్ వెజ్ వంట మాస్టర్, సప్లయర్ & క్లీనింగ్ పనివారు కావలెను. మాస్టర్ జీతం: 22 వేలు - 27 వేల వరకు అనుభవాన్ని బట్టి. సెల్: 84980 66082.

పిండి వంటలలో అనుభవము కలిగిన మహిళలకు మా యొక్క స్వీట్ షాప్ నందు పనిచేయుటకు అవకాశం కలదు. ✆ 85550 07342, 97006 87058.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆదోని నియోజకవర్గంలో శనివారం లైన్ల నిర్వహణలో భాగంగా విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆ శాఖ ఏడీఈ పురుషోత్తం, డీ3 ఏఈ హులిగప్ప శుక్రవారం తెలిపారు. నియంత్రికలు, లైన్ల మరమ్మతుల్లో భాగంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అంతరాయం ఉంటుందన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

హాలహర్వి, న్యూస్‌టుడే: మండల పరిధిలో నాలుగు విద్యుత్తు ఉప కేంద్రాల పరిధిలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆ శాఖ ఏఈ జంబన్న తెలిపారు. విద్యుత్తు ఉప కేంద్రాల్లో మరమ్మతుల కారణంగా ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని, దీనికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

క్రీడలతో మానసికోల్లాసం

హొళగుంద, న్యూస్‌టుడే: ఆటలతోనే శారీరక, మానసికోల్లాసం కలుగుతాయని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ, కురవ సంఘం నాయకులు శేషప్ప, ఎస్కేగిరి, గాదిలింగ అన్నారు. కనకదాసు జయంతి సందర్భంగా క్రీడా, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో గాదిలింగప్ప, మలికార్జున స్వామి, మరిమల్ల తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆదోని: 77996 66004
ఆలూరు: 80085 62277
పత్తికొండ: 80085 73822

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణంలోని మేదరవీధిలోని తాయమ్మవ్వ ఆలయం ప్రాంతంలో కుక్కల బెడద అధికంగా ఉంది. మీద పడి దాడులు చేస్తున్నాయి. బయటకు వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. – శివ, ఆదోని

✔: త్వరలో కుక్కల పట్టివేత పనులు చేపట్టి, సమస్య పరిష్కరిస్తాం.
– కృష్ణ, కమిషనర్, ఆదోని పురపాలక సంఘం

చిప్పగిరి, న్యూస్‌టుడే: ?: రామదుర్గం బీసీ కాలనీలో నీటి ట్యాంకు వద్ద పందులు సంచరిస్తున్నాయి. నీరు కలుషితం కాకుండా కంచె ఏర్పాటు చేయాలి.
– శేఖర్, రామదుర్గం

✔: ట్యాంకు వద్దకు పందులు రాకుండా కంచె ఏర్పాటు చేస్తాం. – రోహిణి, సర్పంచి రామదుర్గం

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ?: ఆలూరులోని ఎల్లార్తి రహదారిలోని ఏపీ ఆదర్శ పాఠశాల వద్ద కాల్వ నిండిపోయిన మురుగు రహదారిపైకి చేరుతోంది.
– లింగమూర్తి, కాలనీ వాసి, ఆలూరు

✔: మురుగు రోడ్డుపైకి చేరకుండా చర్యలు తీసుకుంటాం. – జిలానీ, పంచాయతీ కార్యదర్శి, ఆలూరు

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణంలోని కాంత్రినగర్ వంకగడ్డపై రెండు చోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. దీని వల్ల ప్రమాదాల బారిన పడుతున్నాం. – నాగార్జున, ఆదోని

✔: పురపాలక విద్యుత్తు విభాగం సిబ్బందికి సూచించి, సమస్య పరిష్కరిస్తాం.
– కృష్ణ, కమిషనర్, ఆదోని పురపాలక సంఘం

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ?: గ్రామంలోని పశువైద్య కేంద్రం వద్ద తాగునీటి పైపు లీకేజీ అవుతోంది. ఫలితంగా నీరు కలుషితమవడమేకాక రహదారిపై నిలుస్తోంది. – గ్రామస్థులు, దేవనబండ గ్రామం

✔: వాల్వ్ వద్ద పైపు కనెక్షన్ ఊడిపోయి నీరంతా బయటకు వస్తోంది. పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం.
– పవన్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి

ట్యాంకర్ బోల్తా

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆలూరు పట్టణ సమీపంలోని హనుమాన్ విగ్రహం సమీపంలో ఇథనాల్‌తో వెళ్తున్న ట్యాంకర్ శుక్రవారం తెల్లవారుజామున బోల్తాపడింది. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. మహారాష్ట్రలోని సోలాపూర్ నుంచి ఇథనాల్ ట్యాంకర్ బయల్దేరి గుంతకల్లు ఐవోసీఎల్‌కు తీసుకెళ్తుండగా.. ఆలూరు సమీపంలోని టోల్‌ప్లాజా కోసం ఏర్పాటు చేసిన సీసీ రహదారి దగ్గర ట్యాంకర్ బోల్తాపడింది. ఆ ప్రాంతంలో ఓ వైపు సీసీ రహదారి వేసి, మరో వైపు వేయలేదు. డ్రైవర్ ఇది గమనించకపోవడంతో వాహనం బోల్తాకొట్టింది. ఇథనాల్‌కు పేలుడు ప్రభావం ఉంటుందని, ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే అగ్నిమాపక శాఖ, పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. అటువైపు వాహనాలు వెళ్లకుండా సీఐ రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది చర్యలు చేపట్టారు. తరువాత క్రేన్ల సాయంతో వాహనాన్ని తరలించారు. వాహనం నడుపుతున్న డ్రైవర్‌కు ఎలాంటి ప్రమాదం జరగలేదు.

ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: 44వ జాతీయ రహదారిలోని వెల్దుర్తి కూడలిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కర్నూలుకు చెందిన ముగ్గురు గాయపడ్డారు. అలంపూరు నుంచి బెంగళూరుకు మిరపకాయల లోడుతో వెళ్తున్న బొలెరో వాహనం వెల్దుర్తి కూడలిలోని స్పీడ్ బ్రేకర్ల వద్ద అకస్మాత్తుగా బ్రేకులు వేయటంతో.. వెనక వస్తున్న కారు ఢీకొట్టింది. కారులో ప్రయాణిస్తున్న హరి, కార్తీక్‌తో పాటు మరొకరు గాయపడ్డారు. ఇదే మార్గంలో వెళ్తున్న ప్యాపిలి హైవే అంబులెన్సు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించారు.

ప్రమాదంలో దెబ్బతిన్న కారు

అడుగడుగునా గుంతలు.. వెంటాడుతున్న గండాలు

☛ అధ్వానంగా రహదారులు
☛ బెంబేలెత్తుతున్న వాహనదారులు

పరిశీలన

ఆస్పరి, న్యూస్‌టుడే: ఆ దారుల్లో ప్రయాణమంటే హడలిపోవాల్సిందే.. అడుగడుగునా గుంతలు ప్రమాదకరంగా మారాయి.. వాహనదారులు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ఏదో ఒక మూలన ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. రహదారులపై పెద్ద పెద్ద గోతులు పడ్డాయి. ఇటీవల కురిసిన వర్షాలకు మరింత అధ్వానంగా మారాయి. పలు దారులను 'న్యూస్‌టుడే' పరిశీలించింది.

• ఆదోనికి చెందిన ఓ వ్యక్తి దసరాకు తాడిపత్రికి వెళ్లి, రాత్రి తిరిగి వస్తుండగా నగరూరు-విరుపాపురం రహదరి మధ్యలో రహదారిపై పెద్ద గుంతలో పడి మృతిచెందారు.

• అనంతపురానికి చెందిన మరో వ్యక్తి పని నిమిత్తం ఆదోనికి ద్విచక్ర వాహనంలో వెళ్తూ.. రహదారి మధ్యలో ఏర్పడిన గుంతలో వాహనం అదుపు తప్పి పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందారు.

ప్రాణాలు పోతున్నాయ్

ఆస్పరి నుంచి ఆదోనికి వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. ఆస్పరి నుంచి ఆదోనికి 21 కి.మీ. దూరం ఉంది. బిణిగేర గ్రామంలో, నగరూరు వద్ద, నగరూరు-విరుపాపురం మధ్య ఏర్పడిన పెద్ద పెద్ద గుంతల వల్ల వాహనదారులు మృత్యుఒడికి చేరుతున్నారు. రహదారిలో గుంతలకు పూడ్చాలని కోరుతున్నారు.

వెళ్లాలంటే.. వెనకడుగే

పత్తికొండ-ఆదోని ప్రధాన మార్గంలోని చిన్నహుల్తి గ్రామంలోని రహదారి ఇది. గుంతల దారిలో భారీ వాహనాలు, ఆర్టీసీ బస్సులు, ఇతర ప్రైవేటు వాహనాలు వెళ్లే సమయంలో అవస్థలు తప్పడం లేదు. వాహనాలు సైతం మరమ్మతులకు గురవుతున్నాయి. – న్యూస్‌టుడే పత్తికొండ గ్రామీణం

గట్టు జారితే.. కాల్వలోకే

హాలహర్వి మండలం చింతకుంట గ్రామ శివారులో దిగువ కాల్వ ప్రవహిస్తుంది. ఇటీవల కురిసిన వర్షాలకు కాల్వ గట్టుపై నడిచేందుకు కూడా వీల్లేకుండా పోయింది. కాల్వ గట్టుపై ఎలాంటి వాహనాలు వెళ్లినా గుంతలు పడకుండా దారి వేయాలి. ఇటీవల జరిగిన ప్యాకెజీ పనులు పూర్తిస్థాయిలో జరగకపోవడంతో ఇలా మారిందని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై టీబీ డ్యాం బోర్డు అధికారులు దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, హాలహర్వి

దిగుబడి పతనం... ధర ఆశాజనకం

టమాటా ధరలు ఆశాజనకంగా ఉన్నా... వాటి దిగుబడులు పూర్తిగా పతనమవుతున్నాయి. భారీ వర్షాలతో టమాటా పంట దెబ్బతింది. పూత రాలి, కొత్తగా కాపు రాక రైతులు పంటను వదిలేసే దుస్థితి నెలకొంది. పత్తికొండ నియోజకవర్గంలోని మద్దికెర, తుగ్గలి, పత్తికొండ మండలాల్లో అధికంగా టమాటా సాగుచేస్తున్నారు. పంట కాలం కనీసం జనవరి వరకు ఉంటుంది. మరికొన్ని గ్రామాల్లో మార్చి వరకు కొనసాగుతుంది. భూమిలో తేమ శాతం పెరగడంతో మొక్కలు నిలువునా కుళ్లిపోతున్నాయి. కాయలను పొలాల్లోనే వదిలేసే పరిస్థితి దాపురించిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, మద్దికెర

ఆ దారిలో వెళ్లాలంటే.. హడల్

హాలహర్వి మండలం కొక్కరచేడు నుంచి ఎంకే పల్లి, ఏరూరు, గుంతకల్ వెళ్లాలంటే ప్రయాణికులు హడలి పోతున్నారు. కొక్కరచేడు నుంచి మూడు కి.మీ. దాటిన తర్వాత రహదారి మధ్యలో గుంత పడింది. ఇది గుర్తించిన కొందరు రైతులు అక్కడ హెచ్చరికగా ముళ్లకంప, రాళ్లు ఏర్పాటు చేశారు. నిత్యం రాకపోకలు సాగించే స్థానికులు సైతం ఆ గుంత ఉన్న చోట ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో వెళ్లాలంటే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ రహదారులను అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామీణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, హాలహర్వి

ప్రాణాలతో చెలగాటం

కొందరు చేసే ప్రయోగాలు ఇతరులకు ప్రాణసంకటంగా మారాయి. ఆదోని పట్టణంలో ఓ ద్విచక్ర వాహనంలో ఇంధనం అయిపోయింది. దీంతో మరో ద్విచక్ర వాహనదారుడు కాలితో తోస్తూ వెళ్లారు. ఏమాత్రం అదుపు తప్పినా.. వారికే కాదు పక్కన వెళ్లే వాహనదారులకు సైతం ప్రమాదం తప్పేలా లేదు. రద్దీ దారిలో ఇలాంటి పనుల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని పట్టణవాసులు ఆందోళన చెందుతున్నారు. – న్యూస్‌టుడే, ఆదోని పాతపట్టణం

వందేమాతరం.. నినదించిన భావితరం

మద్దికెర విద్యాసాయి పాఠశాలలో..

ఆదోని పురపాలక కార్యాలయంలో..

వందేమాతరం గీతం ఆలపించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆదోని, ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల్లోని పలు పాఠశాలలు, కార్యాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వందేమాతరం ఆలపించారు. స్వాతంత్ర్య సంగ్రామంలో వేలాది మందిలో చైతన్యం నింపి, ముందుకు నడిపించిందన్నారు. వందేమాతరం భావితరాలు కచ్చితంగా ఆలపించేలా ఆయా పాఠశాలలు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు.
– న్యూస్‌టుడే, బృందం

ఆదోని భాష్యం–2 ఉన్నత పాఠశాలలో వందేమాతరం ఆలపిస్తున్న విద్యార్థులు

ప్రజా సమస్యలపై మహాధర్నా 10న

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 10న ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టబోయే మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, నాయకులు తిప్పన్న, వీరేశ్, అజీమ్‌ఖాన్ అన్నారు. ఆదోని పట్టణంలోని షేర్‌ఖాన్ కొట్టాల ప్రాంతంలో నాయకులు శుక్రవారం పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

సహాయ కమిషనర్‌గా పదోన్నతి

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పురపాలక సంఘం రెవెన్యూ అధికారి నసీర్ హుసేన్, సహాయ కమిషనర్‌గా పదోన్నతి పొందారు. గతేడాది సెప్టెంబరులో గుంతకల్లు పురపాలక సంఘం నుంచి ఇక్కడికి ఆర్వోగా బదిలీపై వచ్చారు. పదోన్నతి కల్పించి, ఆదోని సహాయ కమిషనర్‌గా బాధ్యతలు అప్పగిస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సహాయ కమిషనర్ అనుపమ ప్రసూతి సెలవుపై వెళ్లడంతో ఆ స్థానం ఖాళీగా ఉంది.

పత్తి రైతుల సమ్మేళనానికి తరలిరావాలి

దేవనకొండ, న్యూస్‌టుడే : ఆదోనిలో ఈ నెల 18, 19 తేదీల్లో రాష్ట్రస్థాయి పత్తి రైతుల సమ్మేళనం నిర్వహిస్తున్నారని కార్యక్రమానికి మండలం నుంచి భారీగా పత్తి రైతులు హాజరు కావాలని ఏపీ రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు నాగేంద్రయ్య, మండల అధ్యక్షుడు కండప్ప పిలుపునిచ్చారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ఆందోళన చేపట్టారు. అనంతరం రాష్ట్రస్థాయి సమ్మేళన కార్యక్రమం కరపత్రాలను విడుదల చేశారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

సదస్సులో మాట్లాడుతున్న ఆదోని డీఎస్పీ మల్లెపోగు హేమలత

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆటోడ్రైవర్లు తప్పనిసరిగా రహదారి నిబంధనలు పాటించాలని, అలాకాదని అతిక్రమిస్తే కేసులు నమోదు చేసి, ఆటోలు సీజ్ చేస్తామని ఆదోని డీఎస్పీ మల్లెపోగు హేమలత అన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని సమావేశ మందిరంలో శుక్రవారం ఆటోడ్రైవర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు రహదారి ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. సామర్థ్యం మించి ప్రయాణికులు, విద్యార్థులను ఎక్కించుకున్నా.. అలాంటి వాహనాలను గుర్తించి రూ.10వేల వరకు జరిమానా విధిస్తామన్నారు. మద్యం తాగి వాహనం నడిపితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో వెంకటరమణ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ మురళీమోహన్, పట్టణ సీఐలు రామలింగమయ్య, గౌస్, రాజశేఖర్‌రెడ్డి, శ్రీరామ్, ఆదోని మోటర్ వెహికల్ సహాయ అధికారి ఆదేష్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

వలస వెళ్లకుండా వసతిగృహాలు

హొళగుంద, న్యూస్‌టుడే: విద్యార్థులు తమ తల్లిదండ్రులతో పాటు వలస వెళ్లి, చదువులకు దూరం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం సీజనల్ వసతి గృహాలు ఏర్పాటు చేసిందని మండల విద్యాధికారులు సుధాకర్, జబీర్ సాబ్, ఎస్సై దిలీప్ కుమార్ అన్నారు. హొళగుందలో జిల్లా సమగ్ర శిక్ష సౌజన్యంతో అంబేడ్కర్, వరలక్ష్మి స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో రెండు సీజనల్ గృహాలను ప్రారంభించారు. కార్యక్రమంలో సీఆర్పీలు లక్ష్మప్ప, తుకారం, రేణుకా, ఉషోదయ గ్రామీణాభివృద్ధి సంస్థ వ్యవస్థాపకులు నాగరాజు, ఉపాధ్యాయులు, కేర్ టేకర్లు పాల్గొన్నారు.

హొళగుంద: సీజనల్ వసతిగృహ ప్రారంభంలో పాల్గొన్న మండల విద్యాధికారులు, ఎస్సై

తుగ్గలి, న్యూస్‌టుడే: గ్రామాలను వదిలి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన కుటుంబాల నుంచి బడికి వెళ్లే పిల్లల కోసం మండలంలో 17 సీజనల్ వసతి గృహాలు మంజూరైనట్లు ఎంఈవో రామవెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, తెదేపా నాయకులు , పాఠశాల ఉపాధ్యాయులు జి ఎర్రగుడి, జొన్నగిరి, పగిడిరాయి, చెన్నంపల్లి, శభాష్‌పురం, రాంపల్లి, పెండేకల్లు గ్రామాలలో శుక్రవారం వాటిని ప్రారంభించారన్నారు. వలస వెళ్లిన కుటుంబాల పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఎస్టీయూ నూతన కార్యవర్గం

ఆదోని విద్య, న్యూస్‌టుడే: ఆదోని పట్టణ ఎస్టీయూ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్టీయూ పట్టణ నూతన అధ్యక్షునిగా ఎన్. భీమరాజు, ప్రధాన కార్యదర్శిగా రామానాయక్, ఆర్థిక కార్యదర్శిగా డి.మహబూబ్‌సుభాన్, జిల్లా కౌన్సిలర్లుగా సి.నాగరాజు, రమేష్‌నాయుడు, వీరభద్రయాదవ్, రాజశేఖర్, కల్యాణి, జానకిరామరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు నిరంజన్

ఆదోనిలో కమిటీ సభ్యులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కుమార్, ఉరుకుందప్ప, ప్రసాద్, మారయ్య, అశ్విన్, జయరాం, శేఖర్, దామోదర్‌గౌడు పాల్గొన్నారు.

తుగ్గలి మండలంలో..

తుగ్గలి, న్యూస్‌టుడే: ఎస్టీయూ మండల నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు జిల్లా కౌన్సిల్ సభ్యులు లాలు స్వామి, దస్తగిరి, నాగేశ్వరరావు, సుధాకర్ తెలిపారు. ఎస్టీయూ మండల అధ్యక్షుడిగా సంజీవ, ఉపాధ్యక్షుడిగా మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా సూరన్న, కార్యదర్శులుగా రాజశేఖర్, సుధాకర్‌ను ఎన్నుకొన్నారు. మహిళా అధ్యక్షురాలిగా సరోజ, కార్యదర్శిగా సరస్వతి, సహాయ కార్యదర్శిగా రాధను ఎంపికయ్యారు.

సత్కారం అందుకున్న ఉపాధ్యాయులు

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

ఆలూరు, న్యూస్‌టుడే: ఆలూరు మండలం తుంబళబీడు ప్రాథమిక పాఠశాలలో గ్రామస్థులు ఉపాధ్యాయులను శుక్రవారం సన్మానించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ఈరన్న, బంటనహాలు నాగరాజు, సూర్యనారాయణ, రమణారెడి, యూసుఫ్, విజయ్‌కుమార్, కొత్తగా వచ్చిన మంజునాథ్, మునెప్ప, శాంతికుమారి, సంజమ్మకు శాలువా, పూలమాలలతో సత్కరించారు.

బస్సొచ్చింది.. ఆనందం పంచింది

హాలహర్వి, న్యూస్‌టుడే: హాలహర్వి మండలం కామినహాల్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఆదోని డిపో మేనేజర్ రఫీక్, ట్రాఫిక్ కంట్రోలర్ మల్లికార్జునను శుక్రవారం సన్మానించారు. కొన్ని దశాబ్దాలుగా గ్రామానికి బస్సు లేకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. గ్రామస్థుల విన్నపం బస్సు సౌకర్యం కల్పించడంతో విద్యార్థులకు, వివిధ గ్రామాల ప్రజలకు ఉపయోగకరంగా మారిందన్నారు.

ఆదోని డిపో మేనేజర్‌ను సన్మానిస్తున్న గ్రామస్థులు

వేగవంతంగా పన్నుల వసూలు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీ పరిధిలో పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలని, స్వర్ణ గ్రామ పంచాయతీ పోర్టల్ ద్వారా చెల్లింపులు జరిగేలా చూడాలని డివిజనల్ అభివృద్ధి అధికారి బాలకృష్ణారెడ్డి అన్నారు. పెద్దహరివాణం గ్రామంలోని పంచాయతీ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. కార్యాలయంలో రికార్డులు పరిశీలించి పన్నుల వసూళ్లపై ఆరా తీశారు.

ఆదోని: పెద్దహరివాణం పంచాయతీ కార్యాలయంలో దస్త్రాలు పరిశీలిస్తున్న బాలకృష్ణారెడ్డి

పెరవలి (మద్దికెర), న్యూస్‌టుడే: పాఠశాలల్లో విద్యార్థులకు వండే మధ్యాహ్న భోజనంలో పోషకాలుండేలా చూడాలని పత్తికొండ డీఎల్‌పీవో రామచంద్రారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు. పెరవలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం భోజనాన్ని పరిశీలించారు. తర్వాత పారిశుద్ధ్యంపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి సీఐగా యుగంధర్

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వెల్దుర్తి సీఐగా యుగంధర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న మధుసూదన్‌రావ్ కర్నూలు ఎస్బీ సీఐగా బదిలీ అయ్యారు. వెల్దుర్తిలో పనిచేసి బదిలీపై కర్నూలుకు వెళ్లిన మధుసూదన్‌రావ్, ఎస్సై అశోక్‌ను పోలీసు సిబ్బంది శుక్రవారం సన్మానించారు.

పల్లె కబుర్లు

కోగిలతోట (హొళగుంద), న్యూస్‌టుడే: కోగిలతోట గ్రామంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా నీటి సంపు నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కర్నూలులో కలెక్టర్ సిరిని శుక్రవారం జడ్పీ వైస్ ఛైర్‌పర్సన్ కురువ బుజ్జమ్మ కలిసి వినతి పత్రం అందించారు.

దిబ్బనకల్లు(ఆదోని ఎస్కేడీ కాలనీ), న్యూస్‌టుడే: దిబ్బనకల్లులో తాగునీటి సమస్య పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి కె.లింగన్న, నాయకులు రామాంజనేయులు, అనీఫ్, బాషా, హుసేని డిమాండు చేశారు. గ్రామంలో శుక్రవారం పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

పెద్దహ్యాట (హొళగుంద), న్యూస్‌టుడే: పెద్దహ్యాట గ్రామంలో గౌరమ్మ పండగ సందర్భంగా బాణాలు కాలుస్తున్న చిన్నారులకు గాయాలయ్యాయి. ఆస్పరి మండలం యాటకల్లు గ్రామానికి చెందిన గోవర్ధన్, సిసీంద్రీ తమ తల్లి వెంట పెద్దహ్యాట గ్రామానికి వెళ్లారు. ఇంటి ముందు శుక్రవారం టపాసులు కాలుస్తుండగా.. అవి చేతులకు తగలడంతో గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

మట్కా జీవితం.. మానని గాయం

☛ అప్పుల ఊబిలో నిరుపేదలు
☛ పల్లెలను పాకిన మహమ్మారి

వెల్దుర్తి, న్యూస్‌టుడే: మట్కా మహమ్మారి మద్యాన్ని మించిన వ్యసనంగా మారుతోంది. దీనికి బానిసలుగా మారుతున్న నిరుపేదలు వారి కష్టార్జితాన్ని మట్కాకు వెచ్చిస్తున్నారు. వెల్దుర్తిలో కొద్దికాలంగా గుట్టుగా సాగుతున్న మట్కా, ప్రస్తుతం బహిరంగంగానే నిర్వహిస్తున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల నుంచి సైతం మండల కేంద్రానికి వచ్చి మట్కా ఆడుతున్నారు. మొదట కొద్ది మొత్తంతో ప్రారంభించిన, వాటికి బానిసైన వారు అప్పులు చేసి మరి మట్కాకు డబ్బు చెల్లిస్తున్నారు.

అంతా బహిరంగమే..

వెల్దుర్తి మండల కేంద్రంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో సైతం మట్కా ఏజెంట్లు ఏర్పడి వీటి నిర్వహణ సాగిస్తున్నారు. వెల్దుర్తి పాతబస్టాండు సమీపంలోని సంత మార్కెట్, యూనియన్ బ్యాంకు సమీపంలో, పట్టణంలోని వీధుల్లో ఆట నిర్వహిస్తున్నట్లు సమాచారం. రామళ్లకోట గ్రామంలోని బస్టాండు ప్రాంతంలో చీటీలు రాస్తుంటారని స్థానికులు చెబుతున్నారు. ఆట ఆడేవారు ఈ ప్రదేశాలకు చేరుకుంటారు. వీరిని పసిగట్టే నిర్వాహకులు వారి వద్దకు వెళ్లి నగదుతో పాటు, ఆటకు సంబంధించిన చీటీలను సేకరిస్తుంటారు. మల్లెపల్లి, బొమ్మిరెడ్డిపల్లి, రత్నపల్లి, యాదరాళ్ల, అల్లుగుండు ప్రాంతాల నుంచి మట్కా స్థావరాలకు చేరుకుని ఆట ఆడుతున్నారు.

చరవాణుల్లోనే ఆడేస్తారు

చరవాణి వినియోగం తెలిసిన కొందరు మట్కా ఆటను అందులోనే ఆడేస్తున్నారు. సామాజిక మాధ్యమాలు వినియోగించుకొని మూడు ఆటలకు సంబంధించిన వివరాలు నమోదు చేసి నిర్వాహకులకు పంపుతారు. వ్యక్తిగతంగా వాట్సాప్ నెంబర్లకు వివరాలు పంపి ఆటో భాగస్వాములవుతుంటారు. వెల్దుర్తిలో ప్రధానంగా ముగ్గురు వ్యక్తులు ఆటను కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. మండలంలో పేట్రేగిపోతున్న మట్కా మహమ్మారిని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రూ.వందల్లో మొదలై రూ.లక్షలు

మట్కాలో 5, 6, 7 రోజుల ఆటలు ఉండటంతో వ్యసనపరులు అప్పులు చేసి మట్కా ఆడుతున్నారు. దినసరి కూలీలు సైతం వారికి వచ్చిన కూలీలో ఎక్కువ భాగం మట్కాకు వెచ్చిస్తున్నారు. ఒక్క రూపాయికి రూ.80 అందిస్తామని నిర్వాహకులు ఆశ చూపుతున్నారు. దీంతో ఒక్కొక్కరు రోజూ రూ.500 నుంచి రూ.వెయ్యి వరకు ఆడుతున్నారు. ఈ మేరకు వెల్దుర్తిలో నిత్యం రూ.2లక్షల మేర ఆట సాగుతోంది. దీంతో చాలా మంది అప్పుల ఊబిలో కూరుకపోయి ప్రైవేటు బ్యాంకుల్లో ఇళ్లు సైతం తాకట్టు పెడుతున్నారు. వెల్దుర్తి, రామళ్లకోట గ్రామాల్లో సుమారు 150 మందికి పైగా ఇళ్లను ప్రైవేటు బ్యాంకులలో తాకట్టు పెట్టారు.

వ్యాస్కులార్ క్లినిక్
డా. అనూప్ టి
MBBS, MS, MCH వ్యాస్కులార్ సర్జరీ
HOD - వ్యాస్కులార్ సర్జరీ
తేది: Sunday, 9th November 2025
సమయం: 10.00 am to 2.00 pm
చిరునామా: స్టార్ నర్సింగ్ హోమ్
దుర్గ రైస్ మిల్ ఎదురుగా ఎమ్మిగనూరు రోడ్, ఆదోని.
Ph: 9885227899
వాస్కులర్ క్లినిక్‌కి ఎవరు హాజరు కావాలి?
మీరు ఈ క్రింది వాటిలో దేనితోనైనా బాధపడుతుంటే:
■ కాలు నొప్పి, పట్టేయటం లేదా బలహీనత కలిగినవారు
■ కాళ్ళలో వాపు లేదా రంగు మారడం
■ అనారోగ్య సిరలు లేదా స్పైడర్ ఎరలు (వెరికోజ్ వీన్స్ లేదా స్పైడర్ వీన్స్)
■ కాళ్ళు లేదా చేతులు తిమ్మిరి లేదా జలదరింపు
■ కాళ్లపై గాయాలు లేదా పుండ్లు నయం కానప్పుడు
■ పెరిఫెరల్ ఆర్టరి డిసీజ్ (PAD)
■ డీప్ వెయిన్ థ్రాంబోసిస్ (DVT)
■ అనూరిజమ్స్
■ కరోటిడ్ ఆర్టరీ డిసీజ్
■ వెరికోజ్ వీన్స్
మరిన్ని వివరాల కోసం, సంప్రదించండి :
+91 9550664066 / 9398704181
ప్లాట్ నం: 3 & 4, సాదరమంగల ఇండస్ట్రియల్ ఏరియా, ఆఫ్ వైట్‌ఫీల్డ్ మెయిన్ రోడ్, ITPL ఎదురుగా, వైట్‌ఫీల్డ్, బెంగళూరు, కర్ణాటక 560066
Aster WHITEFIELD HOSPITAL
We'll Treat You Well

(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: విద్యుత్తు ఉప కేంద్రాల్లో మరమ్మతులు చేసేందుకు శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్తు ఏఈ ప్రసన్నాంజనేయ తెలిపారు. పట్టణంలో జీఎం పెట్రోల్ బంకు, ఎస్‌ఎంటీకాలనీ, రాఘవేంద్ర, గుడేకల్లు రహదారి, వీవర్స్‌కాలనీ, లక్ష్మపేట, మునెప్పనగర్ తదితర కాలనీలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు.

సి.బెళగల్, న్యూస్‌టుడే: గూడూరు సబ్‌డివిజన్లల్లో విద్యుత్తు ఉపకేంద్రాల నుంచి విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ సుకుమార్ తెలిపారు. కోడుమూరు, సి.బెళగల్, గూడూరు విద్యుత్తు ఉపకేంద్రాల్లో మెయిటైన్స్ ఉంటున్నందున ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

రైల్వే గేటు వద్ద మరమ్మతు పనులు

కౌతాళం, న్యూస్‌టుడే: కౌతాళం, ఆదోని మండలాల సరిహద్దులో ఉన్న కుప్పగల్ రైల్వే గేటు వద్ద మరమ్మతు పనులు జరుగుతున్నాయి. కౌతాళం మండల ప్రజలు పంట దిగుబడులను ఆ మార్గంలో ఆదోనికి తరలిస్తుంటారు. మదిరేహాల్, జిహోసల్లి, కడితోట మీదుగా ప్రత్యామ్నాయ మార్గంలో రాకపోకలు సాగించాలని సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దారు రజనీకాంత్‌రెడ్డి తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు గ్రామీణం 80085 73794
కోసిగి 9550434095

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ?: మునిమంద, కోట వీధి, పాఠశాలల వైపు చెత్త వాహనాలు రావడం లేదు. - **శ్రీనివాసులు, కోడుమూరు**

✔: వాహనాలను పంపి చెత్త సేకరణకు చర్యలు తీసుకుంటాం. - **వెంకటేశ్వర్లు, పారిశుద్ధ్య అధికారి**

నందవరం, న్యూస్‌టుడే: ?: చిన్నకొత్తిలి గ్రామంలో మురుగు కాల్వలు శుభ్రం చేయడం లేదు. - **సురేశ్,**

✔: సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం. - **ఎంపీడీవో పుల్లయ్య, నందవరం**

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: మండల పరిధిలోని హులికన్వి గ్రామంలో మురుగు ముందుకు పారడం లేదు. రాత్రిళ్లు దోమల బెడద అధికమైంది. చర్యలు చేపట్టాలి. - **తిక్కయ్య, గ్రామస్థుడు**

?: మండల పరిధిలోని కల్లుకుంట బస్టాండు వద్ద ప్రధాన అంతర్గత రహదారికి మట్టి గరసు వేయాలి. - **రవికుమార్‌గౌడు, కల్లుకుంట గ్రామం**

?: మండల పరిధిలోని చిన్నకడబూరులో అంకాళమ్మ ఆలయం ఎదుట ఉన్న పైపులైన్ లీకేజీ కారణంగా తాగు నీటి వృథాగా పారుతోంది. - **చంద్ర, గ్రామస్థుడు**

✔: సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తాం. - **ప్రభావతిదేవి, ఎంపీడీవో, పెద్దకడబూరు**

సీఎం సహాయ నిధి పేదలకు వరం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: అనారోగ్యంతో ఆర్థికంగా చితికిపోయిన వారికి మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వం చేయూత అందిస్తుందని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన 8.94లక్షల చెక్కులను శుక్రవారం 14 మందికి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఇప్పటివరకు సీఎంఆర్ఎఫ్ కింద 146 మందికి రూ.1.20కోట్లు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మన్ మల్లయ్య,

బాధితులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీవీ

మాజీ ఎంపీపీ శంకరయ్య, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెదేపాలో పలువురి చేరిక

తెదేపాలో చేరుతున్న ఎంపీటీసీ సభ్యురాలు

గూడూరు, న్యూస్‌టుడే: కర్నూలు మండలంలోని గొందిపర్ల ఎంపీటీసీ సభ్యురాలు కృష్ణవేణమ్మ భర్త గోపాల్, డీలర్ రాజారెడ్డి, కేడీసీసీబీ ఛైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆధ్వర్యంలో శుక్రవారం తెదేపాలోకి చేరారు. తెదేపాతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతోందని గ్రహించి పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారిని సన్మానించి గ్రామాభివృద్ధికి చేయూతనివ్వాలన్నారు. తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం

గూడూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రథమ కర్తవ్యమని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పేర్కొన్నారు. పుసుపల గ్రామంలోని స్వగృహంలో పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. నాలుగు మండలాల్లోని ప్రజలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రతి శుక్రవారం ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు.

కేజీబీవీలో విజయపథం

✳ వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: అమ్మాయిల విద్యాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కస్తూర్బాగాంధీ విద్యాలయాలు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా వ్యవస్థపై దృష్టి సారించింది. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో విద్య విధానంలో మార్పులు చేపట్టింది. నూతన విద్యా విధానం అమలు చేస్తోంది. గతంలో పరీక్షలకు ముందు ప్రత్యేక తరగతులు నిర్వహించేవారు. ప్రస్తుతం విజయపథం పేరుతో ఈ ఏడాది జులై 15 నుంచే తరగతులు ప్రారంభించింది.

చదువుకుంటున్న విద్యార్థినులు

ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని..

కోడుమూరు నియోజకవర్గంలో నాలుగు కస్తూర్బా పాఠశాలలు ఉన్నాయి. వీటిలో దాదాపు 1100 మంది పైగా విద్యార్థులు ఉన్నారు. వారిని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం 'విజయపథం' కార్యక్రమం నిర్వహిస్తోంది.

ప్రత్యేక తరగతులు

రోజు ఉదయం డైలీ టెస్ట్‌తో పాటు తరగతులు ముగిశాక ఒక్కో సబ్జెక్టుపై రాత్రి పది గంటల వరకు స్టడీ అవర్స్ నిర్వహిస్తారు. తొమ్మిదో తరగతి విద్యార్థులకు పదిలో ఉత్తీర్ణత శాతం పెంచడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా వారికి వారంలో ఒకరోజు పదో తరగతి పాఠ్యాంశాలను బోధిస్తున్నారు. వాటిపై పరీక్ష పెడతారు. దాంతో వచ్చే ఏడాది పదో తరగతిలో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించే అవకాశం ఉందని ఉపాధ్యాయ బృందం అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

భయం, ఒత్తిడి తగ్గింది

-ఎం.యశోద, పదో తరగతి

ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు ఎప్పటికప్పుడు చదువుకుంటున్నాం. వారంతంలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. దాంతో పరీక్షలపై భయం పోయింది. ఒత్తిడి తగ్గింది. అధిక మార్కుల సాధనకు ఉపయోగకరంగా ఉంది.

ప్రతిరోజు పరీక్షలు పెడుతున్నాం

- డి.జరీనా, ప్రిన్సిపల్

2024-25 సంవత్సరంలో 83 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ సారి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి. అందుకు విజయపథం కార్యక్రమాన్ని విజయవంతగా నిర్వహిస్తున్నాం. ప్రత్యేక తరగతులతో విద్యార్థుల్లో ఒత్తిడి, భయం తగ్గుతుంది. ప్రతిరోజు పరీక్షలు నిర్వహిస్తున్నాం. మంచి ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నాం.

యాగశాలలో హోమం

మారందొడ్డి (సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని మారందొడ్డిలో సీతారామాలయంలో శుక్రవారం పురోహితుడు ఆంజనేయశర్మ ఆధ్వర్యంలో యాగశాలలో నవగ్రహ, వాస్తు కలశాలు శాంతిహోమం, మూలమంత్ర హోమ పూజలు చేశారు. నూతన విగ్రహాలు నవగ్రహాలు, సత్యమ్మ విగ్రహాలను ధాన్యంలో ముంచి గ్రామపురవీధుల్లో ఊరేగించారు. సుబ్రమణ్యం సత్యమ్మ నవగ్రహాల విగ్రహాలకు శనివారం ప్రతిష్ఠోత్సవం నిర్వహిస్తున్నట్లు సర్పంచి శాంతమ్మ తెలిపారు.

అభయ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో కొండపై వెలసిన అభయ ఆంజనేయ స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామి 24వ వార్షికోత్సవం సందర్భంగా గణపతి పూజ, కలశాస్థాపన, నవగ్రహపూజ, రుద్రాభిషేకం పూజలు చేసి అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

ఎల్లమ్మ దేవతకు కుంకుమార్చన

ఈర్లదిన్నె (సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని ఈర్లదిన్నె గ్రామంలో వెలసిన ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి మహిళలు కుంకుమార్చన చేసి మొక్కులు తీర్చుకున్నారు.

గ్రామ పరిశుభ్రత అందరి బాధ్యత

కోసిగి, న్యూస్‌టుడే: గ్రామ పరిశుభ్రత అందరి బాధ్యత అని డిప్యూటీ డీఎంహెచ్‌వో రఘునాథరెడ్డి పేర్కొన్నారు. కోసిగి మండలం జుమ్మలదిన్నె గ్రామాన్ని శుక్రవారం కోసిగి తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో ఈశ్వరయ్యస్వామితో కలిసి రఘునాథరెడ్డి పరిశీలించారు. గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించారు. అనుమానం ఉన్న ఆరుగురి రక్త నమూనాలను ల్యాబ్ పంపించినట్లు మండల వైద్యాధికారులు రాజ్ కిరీటి, ఇబ్రహీం తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, పంచాయతీ కార్యదర్శి, ఎంఎల్‌హెచ్ పీలు తదితరులు పాల్గొన్నారు.

సంచార వాహనం.. మరమ్మతులు శూన్యం

పట్టణ సమీపంలో ముగతి భూసార పరీక్ష కేంద్రం ఉంది. మట్టి పరీక్షల కోసం వాహనం కేటాయించారు. జిల్లాలోని మట్టి పరీక్షలను వాహనంలో సంచరిస్తూ.. గ్రామాల్లో రైతుల నుంచి మట్టి నమూనాలు సేకరించి పరీక్షించి ఫలితాలను అందించాల్సి ఉంది. వాహనం, మట్టి పరీక్ష పరికరాలు కోసం ప్రభుత్వం రూ.లక్షలు వెచ్చించింది. కానీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా వృథాగా మారింది. వాహనం మూలకు చేరింది. ఆ సంచార వాహనాన్ని వినియోగంలోకి తేవాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు వ్యవసాయం

అంచున వెళ్లారో అంతే సంగతి

నగరపంచాయతీలో ఎమ్మిగనూరుకు వెళ్లే ప్రధాన రహదారి అంచు ప్రమాదకరంగా ఉంది. ఆ దారిలో నిత్యం వందల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. పక్కనే మురుగు కాల్వ ఉంది. వర్షం వస్తే వ్యర్థాలు పేరుకుపోతుంది. ఆ ప్రదేశంలో చోదకులు ఏ మాత్రం అదుపు తప్పిన ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అధికారులు మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఉంది.

– న్యూస్‌టుడే, గూడూరు గ్రామీణం

నీటి కోసం.. తప్పని తిప్పలు

కోసిగి మండలం చింతకుంట గ్రామంలోని పాఠశాల ఆవరణంలో తాగునీటి ట్యాంకు నిరుపయోగంగా మారింది. నీరు సరఫరా కాక దాదాపు నెల రోజులు అవుతుంది. పాఠశాలలో దాదాపు 380 మంది విద్యార్థులు ఉన్నారు. వారు ఇంటి దగ్గర నుంచి నీటిని తెచ్చుకుంటున్నారు. ట్యాంకు మరమ్మతుల కోసం సర్పంచి, పంచాయతీ కార్యదర్శికి విన్నవించిన పట్టించుకోవడం లేదని ఉపాధ్యాయులు వాపోతున్నారు. విద్యార్థులకు, భోజన నిర్వాహకులు నీటి కోసం తిప్పలు పడుతున్నారు. అధికారులు ట్యాంకునకు మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, కోసిగి

కష్టాల సేద్యంలో కర్షకులు

గూడూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రం వద్ద అధికారులు, రైతుల మధ్య శుక్రవారం వాగ్వాదం చోటు చేసుకుంది. పత్తి కొనుగోళ్లకు కేంద్రాన్ని ప్రారంభించారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యాహ్నం కొనుగోళ్లు నిలిపేశారు. 12 శాతం కంటే తేమ ఎక్కువ ఉందని అధికారులు చెప్పారు. మిషన్ పలు రకాల తేమ శాతాన్ని చూపిస్తోందని రైతులు ప్రశ్నించారు. అధికారులు పత్తి కొనుగోళ్లకు చర్యలు తీసుకోవాలని అన్నదాతలు కోరారు.

వందేమాతరం.. సంఘటిత మంత్రం

గేయం ఆలపిస్తున్న సీఐ శ్రీనివాసులు, నాయకులు

ఎమ్మిగనూరు, గూడూరు గ్రామీణం, సి.బెళగల్, నందవరం, న్యూస్‌టుడే: స్వాతంత్ర ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తిని నింపిన వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దాంతో ఎమ్మిగనూరు, కోడుమూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లో పాఠశాలలు ఇతర ప్రాంతాల్లో వేడుకలు నిర్వహించారు. అధికారులు, నేతలు పాల్గొని వందేమాతరం గేయాన్ని ఆలపించారు.

ర్యాలీగా వెళుతున్న ఎన్‌సీసీ విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఏఐతో ట్రాఫిక్ కష్టాలు దూరం

మంత్రాలయం, న్యూస్‌టుడే: మంత్రాలయంలో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపనున్నారు. దాదాపు రూ.30 లక్షల వ్యయంతో అధునాతన ఏఐ టెక్నాలజీతో ట్రాఫిక్ సిగ్నల్స్, నిఘా నేత్రాలు ఏర్పాటు చేయడానికి బెంగళూరుకు చెందిన సీటా సొల్యూషన్స్ సంస్థ ముందుకొచ్చింది. ట్రాఫిక్ సమస్యపై 'ఈనాడు'లో నవంబరు 2న 'సిగ్నల్స్ ఏర్పాటుతోనే ట్రాఫిక్ సమస్య పరిష్కారం' అనే కథనానికి పీఠాధిపతి స్పందించారు. ఆయన సూచనల మేరకు బెంగళూరుకు చెందిన సీటా సొల్యూషన్స్ సంస్థ ప్రతినిధి భాస్కర్ శుక్రవారం మంత్రాలయానికి వచ్చారు. స్థానిక సీఐ రామానుజులు, ఎస్సై శివాంజల్‌తో కలిసి సిగ్నల్స్ ఏర్పాటు చేయాల్సిన కూడలిని పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని పీఠాధిపతి సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కూడలిని పరిశీలిస్తున్న సంస్థ ప్రతినిధి, సీఐ, ఎస్సై

శివారు కాలనీల్లో సమస్యల తిష్ఠ

☛ జనానికి తప్పని అవస్థలు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని శివారు కాలనీలు సమస్యలకు నిలయంగా మారాయి. పురపాలక సంఘంలో మురికివాడ ప్రాంతాల్లో సమస్యల జటిలమయ్యాయి. కనీస మౌలిక వసతులు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. చేనేతపురిలో నెలకొన్న సమస్యలపై ప్రజాప్రతినిధులు హామీలు ఇస్తున్నారు. కానీ నేరవేర్చలేదు. గత వైకాపా హయాంలో కాలనీలు అభివృద్ధికి నోచుకోలేదు. కాలనీవాసులు సమస్యలతో సతమతమవుతున్నారు.

మహబూబ్‌నగర్ కాలనీలో మురుగు కాల్వ దుస్థితి

ఎక్కడెక్కడంటే..

పట్టణంలో గూడూరు బైపాస్ రోడ్డుతో పాటు పలు కాలనీలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి.

◆ చంద్రయ్య కొట్టాలో వంకకు సమీపంలో దాదాపు 30 ఇళ్లు ఉన్నాయి. మురుగు కాల్వలు లేవు.

◆ మహబూబ్‌నగర్ నగర్ కాలనీలో మూడు డ్రైనేజీలు శిథిలమైయ్యాయి. వీధి దీపాలు సరిగా లేవు. తాగునీటి సరఫరాలో జాప్యం సాగుతోంది.

◆ సాయిగణేశ్ కాలనీలో తాగునీటి పైపులైన్ లేవు. నీటిని కొనుగోలు చేసుకుంటున్నారు. కాల్వలు, డ్రైనేజీలు లేక వర్షం వస్తే ఇబ్బందుల పడుతున్నారు.

◆ కబరస్తాన్ కొట్టాలో రెండు వీధుల్లో రహదారులపై కంకర తెలి అధ్వానంగా మారాయి. నూతన రహదారులకు వినతులు సమర్పించిన స్పందన లేదని కాలనీ ప్రజలు వాపోతున్నారు.

◆ రామలక్ష్మమ్మ కాలనీలో కాల్వలు శుభ్రం చేయడం లేదు. ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. ప్రధానంగా ఆరు కాలనీలో దాదాపు 64 విద్యుత్తు స్తంభాలు వేసిన వాటికి కొత్త వీధి దీపాలు అమర్చలేదు. ఫలితంగా శివారులో చీకట్లు కమ్ముకుంటున్నాయి.

ప్రధాన కాలనీలు: గూడూరు బైపాస్ రోడ్డు, మహబూబ్‌నగర్ కాలనీ, సాయిగణేష్‌కాలనీ, రామలక్ష్మమ్మ, కబరస్తాన్ కొట్టాల, చంద్రయ్య కొట్టాల
జనాభా: 20వేలు, ఇళ్లు: 4200
మున్సిపాలిటీకి పన్నులు చెల్లింపు: దాదాపు రూ.70 లక్షలు

కాల్వలు, వీధి దీపాలకు నిధులు మంజూరు చేశాం. - గంగిరెడ్డి, పురపాలక కమిషనర్

నూతన కాలనీలకు కాల్వలు, పైపులైన్ పనులకు నిధులు మంజూరు చేశారు. వీధి దీపాలకు రూ.5లక్షలతో టెండర్లు పిలిచాం. వాటిని అమర్చుతాం. కాలనీలో 15 ఆర్థిక సంఘం, సాధారణ నిధుల కింద అభివృద్ధి పనులకు ఆమోదించారు. పనులు వేగవంతం చేస్తాం.

నైపుణ్య పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా స్థాయి నైపుణ్య పోటీల్లో కోడుమూరు జీవీఆర్ బాలుర పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. వృత్తి విద్య కోర్సులో భాగంగా కర్నూల్‌లోని నన్నూర్ సమీపంలో అమిలియో బీఎస్సీ నర్సింగ్ కళాశాలలో శుక్రవారం జిల్లా స్థాయి నైపుణ్య పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కోడుమూరు జీవీఆర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎస్.మహమ్మద్ ముస్తఫా, జీ.మోహన్, రాజు పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచారు. విజేతలకు డీఈవో శామ్యూల్‌పాల్ బహుమతి అందజేశారు. ఇలాంటి విజయాలు మరెన్నో సాధించి పాఠశాలకు పేరు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు రామచంద్రుడు ఆకాక్షించారు. కార్యక్రమంలో వృత్తి విద్య శిక్షకుడు భీమశేఖర్, ఉపాధ్యాయుడు ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

బహుమతి అందజేస్తున్న డీఈవో శామ్యూల్‌పాల్

శ్రీమఠానికి రూ.3.25 లక్షల విరాళం

మంత్రాలయం, న్యూస్‌టుడే: శ్రీమఠానికి ఇద్దరు భక్తులు రూ.3.25 లక్షలు విరాళంగా అందజేస్తున్నట్లు మేనేజర్ ఎస్‌కే శ్రీనివాసరావు తెలిపారు. బెంగళూరుకు చెందిన సుష్మ శ్రీమఠంలో దైనందిన సేవకు రూ.1.25 లక్షలు, హైదరాబాద్‌లోని దన్వాడకు చెందిన రాఘవేంద్ర సందీప్ సంపూర్ణ సేవకు రూ.1.25 లక్షలు, బృందావన వస్త్ర సంపూర్ణ సేవకు రూ.75 వేలు అందజేశారు. కుటుంబ సభ్యులతో మంత్రాలయానికి శుక్రవారం చేరుకున్న దాతలు గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. వారిని పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు ఆశీర్వదించారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

బాధితురాలికి పత్రం అందజేస్తున్న పీఠాధిపతి

మంత్రాలయం, న్యూస్‌టుడే: విద్యార్థులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తనను ఎంతో కలచి వేసిందని శ్రీమఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు విచారం వ్యక్తం చేశారు. శ్రీమఠంలో శుక్రవారం పీఠాధిపతి రూ.5లక్షల చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాలను బాధిత కుటుంబాలకు అందజేశారు. కుటుంబంలో ఒకరికి శ్రీమఠంలో ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు. కర్ణాటక రాష్ట్రంలోని నరహరి తీర్థుల ఆరాధన ఉత్సవాలకు వెళ్తూ వేద విద్యాపీఠానికి చెందిన నలుగురు విద్యార్థులు, డ్రైవర్ మృతి చెందిన విషయం తెలిసిందే.

రసాయనాల వినియోగం తగ్గించాలి

కోసిగి, న్యూస్‌టుడే: పురుగు నివారణకు రసాయనిక మందులపై ఆధారపడొద్దని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త రాఘవేంద్రచౌదరి సూచించారు. మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో శుక్రవారం ఏవో వరప్రసాద్, జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వేరుసెనగ, ఉల్లి పంటలను పరిశీలించారు.

కబడ్డీ విజేతకు బహుమతి ప్రదానం

కౌతాళం: మండలంలోని కుంటనహాల్ గ్రామంలో గౌరి పండగ సందర్భంగా కబడ్డీ పోటీలు నిర్వహించగా.. మఖాన్ జట్టు విజేతగా నిలిచి రూ.10వేలు, ట్రోఫీ, మోడల్స్ దక్కించుకుంది.

ఆటో డ్రైవర్లకు అవగాహన

సి.బెళగల్, న్యూస్‌టుడే: వాహనాల్లో పరిమితి మించి ప్రయాణికులను తీసుకెళ్లొద్దని ఎస్సై వేణుగోపాల్ రాజ్ పేర్కొన్నారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో శుక్రవారం ఏఎస్సై తిమ్మప్ప అధ్యక్షతన డ్రైవర్లకు అవగాహన కల్పించారు. వాహనాల్లో ప్రయాణికులను పరిమితి మేరకే ఎక్కించుకోవాలన్నారు.

సి.బెళగల్: విద్యార్థులు పాఠశాలకు వెళ్లేటప్పుడు వాహనాల్లో పరిమితి మేరకు ప్రయాణించాలని ఎస్సై వేణుగోపాల్ రాజ్ పేర్కొన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే బంగారు భవిష్యత్తు

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థుల బంగారు భవిష్యత్తు బడిలోనే అని కోనేరు ప్రాజెక్టు కో ఆర్డినేటర్ మౌనిక పేర్కొన్నారు. 14 ఏళ్లలోపు బాల, బాలికలతో పనిచేయించుకుంటే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. పులకుర్తి, పోలకల్లు, గూడూరు మండలంలో శుక్రవారం కోనేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చైల్డ్ లేబర్ చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులను పొలం పనులకు తీసుకెళుతున్న తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి తిరిగి పాఠశాలకు పంపించారు. కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ మునిస్వామి, బాషా, చిన్నరామాంజినేయులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

గోనెగండ్ల: గోనెగండ్లలో తెదేపా నాయకుడు న్యాయవాది పోలుకల్లు వెంకటేశ్వర్లు వివాహ వేడుకకు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. మండలంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలు హాజరైయ్యారు.

నందవరం: రెయిన్‌బో ప్రైవేటు పాఠశాల మీదుగా హై పవర్ మెయిన్ విద్యుత్తు తీగలు వెళ్లాయి. రేకులుకు షాక్ తగిలే అవకాశం ఉందని ఆర్‌యూఎస్ఎఫ్, ఆర్‌పీఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు రఘునాథ్, షాహిద్ ఆఫ్రిది ఆరోపించారు.

సి.బెళగల్: స్థానిక ఉద్యాన వనంలో సీపీఎం పార్టీ ప్రాంతీయ నాయకుడు మోహన్ ఆధ్వర్యంలో ఇబ్రహీం సంస్మరణ సభ నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కేవీ.నారాయణ, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి, అంజిబాబు హాజరై ఇబ్రహీం చిత్రపటానికి వేసి నివాళి అర్పించారు.

కౌతాళం: సీపీఎం పార్టీ జీపు జాతాలో భాగంగా రెండోరోజు సుళేకేరి, మదిరె, పొదలకుంట, హాల్వి, గోతులదొడ్డిలో నాయకులు నిర్వహించారు.

కౌతాళం: భక్త కనకదాసు జయంతి వేడుకలను విజయవంతం చేయాలని మండల కురువ సంఘం అధ్యక్షుడు, జిల్లా కార్యదర్శి కురువ వీరేష్ కోరారు. కల్యాణదుర్గంలో ఈనెల 8వ తేదీన నూతన కనకదాసు విగ్రహావిష్కరణ ఉంటుందన్నారు.

ఎమ్మిగనూరు నేరవార్తలు: అక్రమ మద్యం కేసులో పట్టుబడిన వాహనాలకు ఏఈఎస్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పట్టణ ఎక్సైజ్ పోలీసు స్టేషన్ ఆవరణలో వేలంపాట నిర్వహించారు.

కోడుమూరు గ్రామీణం,: వర్కూరులో వాట్సప్ గవర్నెన్స్‌పై ఎంపీడీవో రాముడు, సచివాలయ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు.

మాధవరం(మంత్రాలయం): మట్కా రాస్తూ, కర్ణాటక మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు.

మంత్రాలయం: మండలంలోని రచ్చుమర్రిలో ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో శుక్రవారం ప్రిన్సిపల్ అశోక్ నాయక్, ఎంఈవో మోహినుద్దీన్, సరస్వతిదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విగ్రహాన్ని పదో తరగతి విద్యార్థి అంజలి తల్లిదండ్రులు అందజేశారు.

ఎమ్మిగనూరు: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఉద్యోగమేళాకులో దాదాపు 90 మందిని ఎంపిక చేశారని ప్రిన్సిపల్ ప్రసాద తెలిపారు.

(c) eenadu

కర్నూలు

• కర్నూలు • పాణ్యం

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



విద్యార్థికి జ్ఞాపిక అందజేస్తున్న డీఈవో శామ్యూల్‌పాల్

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించినప్పుడే సమాజంలో గుర్తింపు లభిస్తుందని డీఈవో శామ్యూల్‌పాల్ పేర్కొన్నారు. నన్నూరులోని అమీలియా బీఎస్సీ నర్సింగ్ కళాశాలలో శుక్రవారం వృత్తిపరమైన నైపుణ్య పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి డీఈవో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లాస్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు డీఈవో తెలిపారు. జీసీడీవో స్నేహలత పాల్గొన్నారు.

ఉద్యోగాలకు 96 మంది ఎంపిక

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లా ఉపాధికల్పన కార్యాలయంలో గురు, శుక్రవారాల్లో ఉద్యోగ మేళా నిర్వహించారు. రిలయన్స్ కన్జ్యూమర్ ప్రొడక్ట్ సంస్థ వారు మ్యానుఫ్యాక్చరింగ్ ఆపరేటర్ ఉద్యోగాలకు నిర్వహించిన ముఖాముఖికి 269 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో 96 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని జిల్లా ఉపాధి కల్పనాధికారిణి పి.దీప్తి శుక్రవారం తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణం : 85010 05408, ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే :

?: అబ్బాస్‌నగర్‌లోని ఖాళీ స్థలాల్లో చెత్త, వ్యర్థాలు పడేస్తున్నారు. దీంతో కుక్కలు, కోతుల బెడదతో ఇబ్బందులు పడుతున్నాం. - **నరసింహమూర్తి**

?: శరీన్‌నగర్‌లో సీసీ రోడ్లు గుంతలమయంగా మారాయి. కాలువలు అధ్వానంగా మారడంతో మురుగు రహదారిపై పారుతోంది. వైఎస్సార్ విగ్రహం సమీపంలో విద్యుత్తు స్తంభం వాలిపోయి ప్రమాదకరంగా మారింది. - **సుధాకర్, స్థానికుడు**

?: గణేశ్‌నగర్ వీధుల్లో మురుగు కాలువలు పూడిపోయాయి. శుభ్రం చేయాలి. - **సునీల్**

?: బళ్లారిచౌరస్తా సమీపంలో రహదారి గుంతలమయంగా మారింది. మరమ్మతులు చేయాలి. - **విజయ్**

✔: పారిశుద్ధ్య పనులు చేపడతాం. రోడకు మరమ్మతులు చేయిస్తాం. కాలువలు శుభ్రం చేయిస్తాం. స్తంభాలను సరిచేయిస్తాం. - **నగరపాలక అధికారులు**

వాట్సప్ గవర్నెన్స్ సేవలపై ఇంటింటి ప్రచారం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలో వందశాతం కుటుంబాలు వాట్సప్ గవర్నెన్స్ సేవలను వినియోగించుకునేలా ప్రతి శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించనున్నట్లు కలెక్టర్ డా.ఎ.సిరి తెలిపారు. సచివాలయ ఉద్యోగులు తమ పరిధిలో ఇంటింటికీ తిరిగి అన్ని కుటుంబాలకు వాట్సప్ గవర్నెన్స్ సేవలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలన్నారు. జడ్పీ సీఈవో, డీఎల్‌డీవోలు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేయాలని చెప్పారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సులభంగా ఆన్‌లైన్ ద్వారా సేవలు అందించాలన్నది ప్రభుత్వ ఉద్దేశమని, దీన్ని విజయవంతం చేసేందుకు అధికారులు బాధ్యతగా పనిచేయాలని సూచించారు.

మూడు మండలాల్లో తేలికపాటి వర్షం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలో గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు మూడు మండలాల్లో తేలికపాటి వర్షం కురిసింది. తుగ్గలిలో 12.8, నందవరం 2.4, మద్దికెర మండలంలో 1.2 మి.మీ వర్షం కురిసింది. మూడు మండలాల్లో మొత్తం 16.4 మి.మీ వర్షపాతం నమోదైంది.

ఎండుమిర్చి గరిష్ఠ ధర రూ.10,333

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం క్వింటా ఎండుమిర్చి గరిష్ఠ ధర రూ.10,333 పలికింది. ఉల్లి గరిష్ఠ ధర రూ.1,013 పలికింది. వేరుసెనగకాయలు రూ.7,209, ఆముదాలు రూ.5,842, మొక్కజొన్నలు రూ.1,809, కందులు రూ.6,586, కందుల వడకలు రూ.1,456, కొర్రలను రూ.2,001తో వ్యాపారులు కొనుగోలు చేశారు.

అభివృద్ధిలో శివారు.. అడుగైనా పెట్టలేరు

• పలు కాలనీల్లో బురదమయమైన మట్టిదారులు
• సీసీరోడ్లు, కాలువలు నిర్మించాలని ప్రజల విన్నపం

పరిశీలన

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : నగరపాలక సంస్థ పరిధిలోని శివారు కాలనీల అభివృద్ధిని అధికారులు విస్మరించారు. దశాబ్దాలుగా రహదారులు, మురుగు కాలువలు సైతం నిర్మించకపోవడంతో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. నంద్యాల చెక్‌పోస్టు ప్రాంతంలో పదుల సంఖ్యలో కాలనీల్లో నేటికీ మట్టి రోడ్లే దిక్కయ్యాయి. వర్షాలకు దారులన్నీ బురదమయం కావడంతో రాకపోకలు సాగించేందుకు జనం అవస్థలు పడుతున్నారు.

ఇది నంద్యాల చెక్‌పోస్టు సమీపంలోని భద్రీనాథ్ నగర్‌కు వెళ్లే ప్రధాన రహదారి. ఆరు నెలల కిందట నగరపాలక సంస్థ అధికారులు ఈ రోడ్డు పక్కన మురుగు కాలువల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఇప్పటి వరకు పనులు పూర్తికాలేదు.

ఎటుచూసినా అధ్వానమే..

- పెద్దపాడు సమీపంలోని బృందావన్ కాలనీ, రాజీవ్‌గృహకల్ప, శ్రీనివాసనగర్, శాంతినగర్, బుడగజంగాల కాలనీ, అయ్యప్పనగర్, శివప్పకాలనీ, ఫరూక్‌నగర్‌లో మట్టి రోడ్లే దర్శనమిస్తున్నాయి. డ్రైనేజీ కాలువల కూడా నిర్మించలేదు.
- 20వ వార్డులోని బద్రీనాథ్‌నగర్, ధనలక్ష్మీనగర్, వాసవీనగర్‌లో మే 24న రూ.73.21 లక్షలతో సీసీ కాలువల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఆరు నెలల పాటు పనులు చేయకపోవడంతో రోడ్లపై నీరు నిలిచి జనం నరకం అనుభవిస్తున్నారు. ఇటీవలే పనులు మొదలుపెట్టారు.
- 19వ వార్డులో నాజర్‌కాలనీ, భ్రమరాంబ మల్లికార్జున నగర్, సాయివైభవ్ నగర్ ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక మురుగునీరు నిల్వ ఉంటోంది.
- కల్లూరు చెన్నమ్మ కూడలిలోని పంచరత్నకాలనీ, రివర్‌వ్యూ కాలనీ రహదారులు బురదమయం అయ్యాయి.

చింతలముని నగర్ నుంచి కల్లూరు వక్కెరవాగు సమీపంలోని నుంచి శివప్పనగర్, అయ్యప్పస్వామి నగర్, ఈశ్వరప్పనగర్ కాలనీలకు వెళ్లే దారి ఇది. వర్షం కురిసిన ప్రతిసారి వాహనాలు ముందుకెళ్లలేని దుస్థితి తలెత్తుతోంది.

మారుతీ మెగాసిటీలో ఓ వీధికి వెళ్లే దారి పరిస్థితి ఇది. ఈ కాలనీలో సీసీరోడ్లు, కాలువలు లేవు. వర్షాల కారణంగా అధ్వానంగా మారిన కాలనీలోని దారుల్లో అడుగు పెట్టలేని పరిస్థితి నెలకొంది. వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.

నగర శివారులోని జి.పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల సమీపం నుంచి దిన్నెదేవరపాడు పరిధిలోని టిజీవీ కాలనీ, రూపాల సంగమేశ్వరం జగన్నాథగట్టు, ట్రిపుల్ఐటీ డీఎం కళాశాల, ఏపీ గురుకుల పాఠశాల, కళాశాలలకు, జిల్లా రవాణాశాఖ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారి గుంతలయంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే ఈ దారి మొత్తం భారీ గోతులు ఏర్పడ్డాయి. దీంతో ఆయా కాలనీల ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

నియంత్రికల పనితీరు మెరుగుపర్చాలి

సిబ్బందికి సూచనలిస్తున్న విద్యుత్తుశాఖ ఎస్ఈ ప్రదీప్‌కుమార్

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన విద్యుత్తు నియంత్రికల పనితీరును మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలని విద్యుత్తుశాఖ కర్నూలు జిల్లా ఎస్ఈ ఆర్.ప్రదీప్‌కుమార్ అధికారులను ఆదేశించారు. నగరంలోని విద్యుత్తు భవన్‌లో శుక్రవారం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రక్షణ పరికరాల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలన్నారు. హెచ్‌టీ, సీటీ సర్వీసులను క్రమం తప్పకుండా పరీక్షించి వాటి పనితీరును మెరుగుపర్చాలని సూచించారు. విద్యుత్తు వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించేందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఈఈ లత పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించండి

జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : క్యాన్సర్ వ్యాధిపై క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంపొందించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా నగరంలోని డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. శరీరంలో ఎక్కడైనా గడ్డలున్నా, పుట్టుమచ్చల్లో మార్పులు, మానని పుండ్లు, గొంతులో గరగర, నిత్యం పొడి దగ్గు, మలమూత్ర విసర్జనలో మార్పు, ఆహారం మింగడంలో ఇబ్బంది, ఆకలి మందగించడం, నీరసం, వాంతులు ఇతర లక్షణాలు కనిపిస్తే వైద్యుల్ని సంప్రదించాలని సూచించారు. 18 సంవత్సరాలు పైబడిన ప్రతిఒక్కరు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ మహేశ్వరప్రసాద్, సంచార చికిత్స నోడల్ ఆఫీసర్ డాక్టర్ రఘు, మలేరియా అధికారి నూకరాజు, కార్యాలయ ఏవో అరుణ, డెమో ప్రకాష్, కన్సల్టెంట్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా పోటీలతో మెదడుకు పదును

బహుమతులు అందుకున్న విద్యార్థులతో అధ్యాపకులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ప్రతిభా పోటీలు విద్యార్థుల మెదడుకు పదును పెడతాయని ప్రిన్సిపల్ జలీల్‌సాహెబ్ పేర్కొన్నారు. నగరంలోని విజన్ జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో శుక్రవారం చిత్రలేఖనం పోటీలు జరిగాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రకృతి అందాలపై చిత్రాలు గీశారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన సుప్రియ, దిలీప్‌కుమార్, మెహరున్నీసాకు ప్రిన్సిపల్, అధ్యాపకులు బహుమతులు అందజేశారు.

చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థులు

వేంకటేశ్వర ఆలయ నిర్మాణానికి భూమిపూజ

భూమిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : మండలంలోని శకునాలలో వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి భూమిపూజ చేశారు. ఆలయ అభివృద్ధికి అన్నివిధాలా సహకారం అందిస్తానని చెప్పారు. అనంతరం తెదేపా కార్యకర్త బోయ హనుమన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నేపథ్యంలో ఆయన కుటుంబానికి మంజూరైన రూ.5 లక్షల బీమా చెక్కును వారికి అందజేశారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా తెదేపా అధ్యక్షుడు, తితిదే పాలక మండలి సభ్యుడు మల్లెల రాజశేఖర్, తెదేపా నాయకులు నాగిరెడ్డి, మండల కన్వీనర్ గోవిందరెడ్డి, నాయకులు మురళీధర్‌రెడ్డి, హరినాథ్, ఓర్వకల్లు సహకార సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి చెప్పారు. మాధవనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆమె ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా పాణ్యం నియోజక వర్గంలోని పలువురు ప్రజలు తమ సమస్యలపై వినతిపత్రాలు అందించారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

పందిపాడు (కల్లూరు గ్రామీణ), న్యూస్‌టుడే : కల్లూరు కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి తెలిపారు. కల్లూరు పట్టణ పందిపాడులో రూ.69 లక్షలతో చేపట్టనున్న మురుగు కాలువల నిర్మాణానికి శుక్రవారం ఆమె శంకుస్థాపన చేశారు. నగరపాలక అధికారులు, తెదేపా నాయకులు శేఖర్‌రెడ్డి, దేవేంద్రరెడ్డి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సత్యసాయి శతజయంతి వేడుకలకు ఆహ్వానం

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : సత్యసాయిబాబా శత జయంతి వేడుకలకు హాజరుకావాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజుకు సేవాదళ్ కన్వీనర్ అశోక్‌కుమార్ శుక్రవారం ఆహ్వాన పత్రిక అందజేశారు. నగరంలోని మందిరంలో ఈనెల 17 నుంచి 23వ తేదీ వరకు బాబా జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 23న జయంత్యుత్సవం ఉంటుందన్నారు. ఎంపీని కలిసిన వారిలో సేవాదళ్ సభ్యులు సాయిబాబా, సంధ్య, సరోజ తదితరులు ఉన్నారు. అనంతరం వారు కలెక్టర్ డా.సిరి, ఎస్పీ విక్రాంత్‌పాటిల్‌లకు కూడా ఆహ్వానపత్రికలు అందజేసి వేడుకలకు ఆహ్వానించారు.

ప్రాథమిక దశలో గుర్తిస్తే నయం చేయొచ్చు

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే నయం చేయవచ్చని వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మ పేర్కొన్నారు. కర్నూలు సర్వజన వైద్యశాల, స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా శుక్రవారం వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, వైద్యుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 35 ఏళ్లు దాటిన వారంతా ఏడాదికి ఒక్కసారి క్యాన్సర్ పరీక్షలు చేయించుకుంటే ముప్పు నుంచి తప్పించుకోవచ్చని సూచించారు. సర్వజన ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు విస్తృత ప్రచారం చేయాలన్నారు. స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ ప్రకాశ్, సీఎస్ఆర్ఎంవో డాక్టర్ హేమనళిని, ఆర్ఎంవో డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ ఉమామహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్వరలో కర్నూలులో హైకోర్టు బెంచి

ఐక్యత చాటుతున్న న్యాయవాదులు

కర్నూలు గాయత్రి ఎస్టేట్, న్యూస్‌టుడే : కర్నూలులో త్వరలోనే హైకోర్టు బెంచి ఏర్పాటు చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని హైకోర్టు ప్రభుత్వ న్యాయవాది యలమంచిలి బాలాజీ తెలిపారు. ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుని ఎన్నికల్లో పోటీ చేయనున్న ఆయన శుక్రవారం కర్నూలులో న్యాయవాదులను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులపై దాడులను అరికట్టేందుకు ప్రధాని మోదీ నాయకత్వంలో రూపొందిన అడ్వొకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్ త్వరలోనే ఆమోదం పొందే అవకాశం ఉందన్నారు. తనకు మద్దతు తెలిపిన జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరినాథ్‌చౌదరి, కార్యదర్శి వెంకటేష్, సీనియర్ న్యాయవాదులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

సంక్షిప్త సమాచారం

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : సచివాలయ ఉద్యోగులు పారదర్శకంగా సేవలందించాలని నగరపాలక మేనేజర్ చిన్నరాముడు సూచించారు. నగరంలోని 9, 10, 11వ వార్డు సచివాలయాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.

కర్నూలు నగరపాలక సంస్థ : వందేమాతరం గేయం విన్నప్పుడు ప్రతి భారతీయుడిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవీ కృష్ణ పేర్కొన్నారు. వందేమాతరం గేయాన్ని ఆలపించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం నగరపాలక కార్యాలయంలో ఉద్యోగులు వేడుకల్లో పాల్గొన్నారు.

పర్ల (కల్లూరు గ్రామీణ), న్యూస్‌టుడే : కల్లూరు మండలం పర్ల గ్రామంలో శుక్రవారం సంచార చికిత్స కార్యక్రమాన్ని నోడల్ అధికారి డా.రఘు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తు వైద్య పరీక్షలతోనే ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఫ్లోరోసిస్ కన్సల్టెంట్స్ సుధాకర్, పర్యవేక్షకురాలు వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న స్కిన్ పరీక్షలు, లేజర్ ట్రీట్మెంట్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గిడ్డమ్మ, శ్రావణి శుక్రవారం డిమాండ్ చేశారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ : అక్టోబరు విప్లవం ప్రపంచ గతినే మార్చిందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు రామన్న, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంజిబాబు, పాతనగరం కార్యదర్శి రాజశేఖర్ పేర్కొన్నారు. అక్టోబరు విప్లవానికి 108 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నగరంలో శుక్రవారం వారు మాట్లాడారు.

చదరంగ శూరులు.. బరిలో విజేతలు

• రాష్ట్రస్థాయిలో రాణిస్తున్న చిన్నారులు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : క్రమశిక్షణ.. పట్టుదల.. ఏకాగ్రతను అలవర్చడంతో పాటు.. రెప్పపాటులో నిర్ణయం తీసుకునే చురుకుదనాన్ని పెంపొందించే చదరంగం క్రీడలో నగరానికి చెందిన చిన్నారులు దేవీప్రియ, లలిత్‌కుమార్ ప్రతిభ చూపుతున్నారు. చిరు ప్రాయంలోనే ఆటపై పట్టు సాధించి ఎత్తుకు పైఎత్తు వేస్తూ ప్రత్యర్థులను చిత్తు చేస్తూ.. విజయ పథంలో దూసుకెళ్తున్నారు. జిల్లా, రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ పోటీల్లో రాణించి ఆదర్శంగా నిలుస్తున్నారు.

చిచ్చరపిడుగు దేవీప్రియ

నగరంలోని రాజేశ్వరినగర్‌కు చెందిన దేవీప్రియ ఐదో తరగతి చదువుతోంది. రెండేళ్ల నుంచి చదరంగం క్రీడలో ఆన్‌లైన్‌లో శిక్షణ తీసుకుంటోంది. ● 2023 సెప్టెంబరులో గుంతకల్లులో జరిగిన ఏపీ అండర్-15 చెస్ రేటింగ్ పోటీల్లో ఫిమేల్-7 విభాగంలో మొదటి స్థానంలో నిలిచింది. ● 2024 ఏప్రిల్‌లో విజయవాడలో జరిగిన ఓపెన్ చెస్ రేటింగ్ టోర్నమెంట్‌లో ఫిమేల్-9 విభాగంలో ఐదో స్థానం సాధించింది. ● 2025 జనవరిలో జాతీయస్థాయి స్కూల్‌గేమ్స్‌లో చెస్ ఛాంపియన్‌షిప్‌లో ఫిమేల్-9 విభాగంలో 25వ స్థానంలో నిలిచింది. ● 2025 మే 31 నుంచి జూన్ 1వ తేదీ వరకు బెంగళూరులో జరిగిన ర్యాపిడ్ చెస్ రేటింగ్ పోటీల్లో ఫిమేల్-9 విభాగంలో ప్రతిభ చూపి మొదటి స్థానంలో నిలిచింది. ● 2025 జూన్ 22న మైసూర్‌లో నిర్వహించిన ఆల్ ఇండియా ర్యాపిడ్ చెస్ రేటింగ్ టోర్నమెంట్‌లో ఫిమేల్-9 విభాగంలో మూడోస్థానం సాధించి 1443 రేటింగ్ సాధించింది.

తిరుగులేని లలిత్‌కుమార్

నగరంలోని నంద్యాల రోడ్డులో ఉన్న మదర్‌ల్యాండ్ కాలనీకి చెందిన లలిత్‌కుమార్ ఏడో తరగతి చదువుతున్నాడు. రెండేళ్లుగా మాస్టర్ బద్రి వద్ద చెస్ నేర్చుకుంటూ పోటీల్లో రాణిస్తున్నాడు. ● 2024 సెప్టెంబరు 16న ఎ.క్యాంపు మాంటిస్సోరి ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన జిల్లాస్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో అండర్-13 బాలుర విభాగంలో మొదటి స్థానం సాధించాడు. ● 2025 ఫిబ్రవరి 25న నగరంలో జరిగిన రాష్ట్రస్థాయి ఓపెన్ చెస్ పోటీల్లో అండర్-13 విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచాడు. ● 2025 మే 11న ఎడిఫై పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి ఓపెన్ చెస్ పోటీల్లో అండర్-13 బాలుర విభాగంలో మొదటి స్థానంతో సత్తాచాటాడు. ● 2025 అక్టోబరు 16న కేవీ సుబ్బారెడ్డి కళాశాలలో జరిగిన రాష్ట్రస్థాయి చెస్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌లో 1540 రేటింగ్ సాధించాడు.

వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్న ఎస్పీ విక్రాంత్‌పాటిల్, ఏఎస్పీలు

విద్యుత్తు భవన్ వద్ద మాట్లాడుతున్న ఎస్ఈ ఆర్.ప్రదీప్‌కుమార్

వందేమాతరం.. స్ఫూర్తిమంత్రం

దేశ ప్రజల్ని సమరయోధులుగా మార్చి స్వాతంత్ర్య ఉద్యమంలో ముందుకు నడిపిన స్ఫూర్తిమంత్రం వందే మాతరం గేయమని వక్తలు పేర్కొన్నారు. జాతీయ గేయం వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం నగరంలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ విక్రాంత్‌పాటిల్ పోలీసు అధికారులు, సిబ్బంది, వైద్య కళాశాల న్యూఆడిటోరియంలో ప్రిన్సిపల్ చిట్టినరసమ్మ, విద్యార్థులు, విద్యుత్తు భవన్‌లో ఎస్ఈ ఆర్.ప్రదీప్‌కుమార్, సిబ్బంది వందేమాతరం గేయాన్ని ఆలపించారు.

–న్యూస్‌టుడే, కర్నూలు నేరవార్తలు, వెంకటరమణ కాలనీ, ఓర్వకల్లు

ఓర్వకల్లు ఉన్నత పాఠశాలలో వందేమాతరం ఆలపిస్తున్న విద్యార్థులు

డిసెంబరు 9 నుంచి బాలోత్సవాలు

కర్నూలు వెంకటరమణ కాలనీ : డిసెంబరు 9, 10 తేదీల్లో ఇండస్ పాఠశాలలో నిర్వహించనున్న బాలోత్సవాలు నిర్వహించనున్నట్లు బాలోత్సవం కమిటీ అధ్యక్షుడు జె.రఘుబాబు, ధనుంజయ, ప్రైవేటు పాఠశాలల సంఘం అధ్యక్షుడు వాసుదేవయ్య తెలిపారు. ఇందుకు సన్నాహకంగా వివిధ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం తదితర పోటీలను నిర్వహించి విజేతలకు శుక్రవారం బహుమతులను ప్రదానం చేసినట్లు వెల్లడించారు.

హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్టు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలులోని వీకర్‌సెక్షన్‌కాలనీకి చెందిన నూరుల్లాను కర్నూలు నాలుగో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. అదే కాలనీకి చెందిన ఫయాజ్‌బాషా, నూరుల్లాకు మధ్య డబ్బు విషయంలో గొడవలు తలెత్తాయి. ఈనెల 5వ తేదీ రాత్రి 10 గంటల సమయంలో ఫయాజ్‌బాషా తన మిత్రుడు చిన్న హుసేన్‌తో కలిసి ఇంటికి వెళ్తుండగా నూరుల్లా సర్జికల్ బ్లేడ్‌తో దాడి చేశాడు. ఫయాజ్‌బాషా గొంతుకు గాయమై 13 కుట్లు పడ్డాయి. అడ్డుకునేందుకు యత్నించిన చిన్నహుసేన్‌కు కూడా గాయం కావడంతో ఐదు కుట్లుపడ్డాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు నూరుల్లాపై కేసు నమోదు చేసిన పోలీసులు శుక్రవారం సాయంత్రం నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు.

విస్తరణకు మార్గం

• ఎట్టకేలకు వైద్య కళాశాల వద్ద దుకాణాల తొలగింపు

వైద్య కళాశాల సమీపంలో కూల్చివేస్తున్న దుకాణాలు

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరంలోని బుధవార పేట పరిధిలో వైద్య కళాశాల వద్ద ప్రధాన రహదారి విస్తరణకు మార్గం సుగమమైంది. ఇక్కడ రహదారి ఇరుకుగా ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికే కొందరు మృత్యువాత పడ్డారు. అడ్డుగా ఉన్న దుకాణాలు తొలగించి ఈ రోడ్డును విస్తరించాలని నగరపాలక అధికారులు ప్రయత్నించినా.. తాము జీవనోపాధి కోల్పోతామంటూ దుకాణదారులు అభ్యంతరం చెప్పారు. తాజాగా దుకాణాలు తొలగించాలని కోర్టు తీర్పు రావడంతో అధికారులు ఖాళీ చేస్తున్నారు. ఒకట్రెండు రెండు రోజుల్లో దుకాణాలను పూర్తిగా తొలగించేందుకు చర్యలు చేపట్టారు.

● వైద్య కళాశాల సమీపంలో రహదారి విస్తరణకు అడ్డుగా ఉన్న ఏడు దుకాణాలను ప్రస్తుతం తొలగిస్తున్నారు. వీటి నిర్మాణానికైన ఖర్చులకు గాను దుకాణదారులకు రూ.27.11 లక్షలు చెక్కును కమిషనర్ విశ్వనాథ్ శుక్రవారం బాధితులకు అందజేశారు.

● దుకాణాలు ఉన్న స్థలానికి ఏదైనా పట్టా, పొజిషన్, డాక్యుమెంట్లు ఉన్నట్లయితే పరిశీలించి వారికి టీడీఆర్ బాండ్లు ఇవ్వాలని అధికారులు ఆలోచిస్తున్నారు. తమకు నగరపాలక పరిధిలో దుకాణాలు కేటాయించి ఉపాధి కల్పించాలన్న దుకాణదారుల విన్నపాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి.. అక్కడి నుంచి వచ్చే ఆదేశాల మేరకు నగరపాలక వాణిజ్య సముదాయాల్లో దుకాణాలు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు.

(c) eenadu

మహానందీశునికి పల్లకి ఉత్సవం

మహానంది పుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో ఆలయ సంప్రదాయం ప్రకారం శుక్రవారం రాత్రి గంగా కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వర స్వామివార్లకు పండితులు, అర్చకులు పల్లకి పూజలు చేశారు. ఆలయ అంతర ప్రాకారోత్సవంలో శివపంచాక్షరీ మంత్రాన్ని పఠిస్తూ ఉత్సవాన్ని చేపట్టారు.- న్యూస్‌టుడే, మహానంది

భాగ్యనరకం

దొర్నిపాడు మండల పరిధిలోని భాగ్యనగర్-చింతకుంట్ల మధ్య రహదారి అధ్వానంగా మారడంతో మరమ్మతులు చేస్తున్నారు. ఇందుకు రూ.2 కోట్ల వరకు మంజూరయ్యాయి. కంకర పరిచి చదును చేశారు. వాహనాలు వెళ్లే సమయంలో పెద్దఎత్తున దుమ్ము, ధూళి రేగుతుండటంతో వెనుక వచ్చే వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కొందరు ప్రమాదాలబారిన పడుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, భాగ్యనగర్ (దొర్నిపాడు)

కోటలో కోవెల



గ్రామ రక్షణకు రాజులు గ్రామాల్లో కోట(బురుజు)లు నిర్మించారు. రాజుల కాలం పోయింది.. పర్యవేక్షణ లేక కోటలు శిథిలావస్థకు చేరాయి.. మరికొన్ని చోట్ల నేలమట్టం అయ్యాయి. ఉయ్యాలవాడ మండలం కొండుపల్లె గ్రామస్థులు వినూత్నంగా ఆలోచించారు. గ్రామానికి చెందిన రైతులు గండా హనుమంతురెడ్డి, గండా వెంకటసుబ్బారెడ్డిలు బురుజుపై వీరాంజనేయస్వామి ఆలయాన్ని నిర్మించారు. కోటను సుందరంగా తీర్చిదిద్దారు.. ప్రతి మంగళ, శనివారాల్లో భక్తులు భారీగా తరలొస్తుంటారు. ఆలయం నిర్వహణకూ హనుమంతురెడ్డి రెండెకరాల మాన్యాన్ని అందజేశారు. ఆ పొలానికి వచ్చే మాన్యంతో కోవెల నిర్వహణ చేపడుతున్నారు. - న్యూస్‌టుడే ఉయ్యాలవాడ

60 ఏళ్ల నవాజ్.. అథ్లెటిక్స్‌లో నవాబు

ఆదోని పట్టణానికి చెందిన ఖాజా బందేనవాజ్ అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో మూడో స్థానంలో నిలిచారు. ఆరు పదుల వయసులోనూ యువకుడిలా దూసుకెళ్తున్నారు. చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ మైదానంలో ఈనెల 4 నుంచి 9వ తేదీ వరకు 23వ ఆసియా మాస్టర్స్ అథ్లెటిక్స్ మీట్ నిర్వహిస్తున్నారు. ఆదోని మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ తరఫున పాల్గొని ప్రతిభ చాటారు. అండర్-60లో వంద మీటర్ల హార్డిల్స్‌లో మూడో స్థానంలో నిలిచి రజత పతకం సాధించారు. 62 మంది పోటీ పడగా మొదటి రౌండ్లో ప్రథమ, రెండో రౌండ్‌లో మూడో స్థానంలో నిలిచారు. ఓ వైపు వెల్డింగ్ దుకాణం నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. నిత్యం ఉదయం ఆర్ట్స్ కళాశాల మైదానంలో గంటన్నర పాటు సాధన చేస్తుంటారు. గత 15 ఏళ్లుగా వెటరన్స్ క్రీడల్లో పాల్గొంటున్నారు. ఇప్పటి వరకు 15 జిల్లా, రాష్ట్ర, స్థాయి, పది జాతీయ స్థాయిలో పోటీపడ్డారు. 30 స్వర్ణాలు, 20 రజతం, 20 కాంస్య పతకాలు అందుకున్నారు. అంతర్జాతీయ స్థాయిలో మొదటి స్థానం సాధించడమే తన లక్ష్యమని బందేనవాజ్ అంటున్నారు. - న్యూస్‌టుడే, ఆదోని పాత పట్టణం

ఆలోచనకు రూ.50 వేలు

ఓ ఆలోచన.. జీవితాన్నే మార్చేస్తుంది. అదే ప్రయోగమైతే ప్రపంచాన్నే శాసిస్తుంది. విద్యార్థుల్లో దాగున్న వినూత్న ఆలోచనలను వెలికితీయడం.. వారిని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. సృజనకు ప్రాణం పోసి.. పరిశోధనలకు ఊతమిచ్చేందుకు స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. భావి శాస్త్రవేత్తలకు ఇదో చక్కటి అవకాశంగా నిలుస్తుంది.

లక్ష్యం : సృజనాత్మకత.. నైపుణ్యాలతో కూడిన ఆవిష్కరణలను విద్యార్థులు రూపొందించడం.. పాఠశాల స్థాయిలో తమ ఆలోచనలను సమర్పించి వాటిని అభివృద్ధి చేసేందుకు అవకాశం కల్పిస్తారు.

నిర్వహణ : స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్ అనే కార్యక్రమాన్ని అటల్ ఇన్నోవేషన్ మిషన్ (ఏఐఎం), విద్యా మంత్రిత్వ శాఖ, యునిసెఫ్, నీతి ఆయోగ్ సంయుక్తంగా నిర్వహించనున్నాయి.

అర్హులు : ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులు స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్‌లో పాల్గొనే అవకాశం కల్పించారు. ప్రతి పాఠశాల నుంచి సామాన్య శాస్త్ర ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు బృందంగా ఏర్పడి ప్రాజెక్టును రూపొందించాల్సి ఉంటుంది.

నగదు బహుమతి : దేశవ్యాప్తంగా 27 ప్రాజెక్టులను అతి పెద్ద ఇన్నోవేషన్ ప్రదర్శన కోసం ఎంపిక చేస్తారు. ఎంపికైన వాటికి సంబంధించి రూ.50 వేల చొప్పున నగదు బహుమతిగా అందించనున్నారు.

8వ తేదీ వరకు గడువు : 'స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్ ఓఆర్‌జీ' వెబ్‌సైట్ ద్వారా విద్యార్థులు తమ ఆలోచనలను నమోదు చేయాలి. వారికి ఉపాధ్యాయుల తోడ్పాటు ఉంటుంది. ఇద్దరు, ముగ్గురు విద్యార్థులు కలిసి బృందంగా ఏర్పడి సమకాలీన సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపేలా ప్రాజెక్టులను తీర్చిదిద్దాల్సి ఉంటుంది. దరఖాస్తుకు ఈనెల 8వ తేదీ వరకు గడువు విధించారు. ఎంపికైనవారి వివరాలను వచ్చే ఏడాది జనవరిలో ప్రకటిస్తారు. - న్యూస్‌టుడే, డోన్ పట్టణం

మక్క చిక్కిన రైతు

- కానరాని కొనుగోళ్లు
- రోడ్లపై జాగరణ

మొక్కజొన్న రైతులు రోడ్డున పడ్డారు.. దిగుబడులు చేతికొచ్చిన సమయంలో అకాల వర్షాలు అన్నదాతలను నట్టేట ముంచేశాయి. తడిసిన గింజలు రంగు మారాయి. దాచుకునేందుకు అవసరమైన గోదాములు లేకపోవడంతో రహదారులపైనే ఆరబోశారు. జిల్లాల్లో రోడ్లన్నీ కల్లాలు అయ్యాయి. ఏ రోడ్డు చూసినా మొక్కజొన్న రాసులే కనిపిస్తున్నాయి.. కొనుగోళ్ల కోసం దీనంగా ఎదురుచూస్తున్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేస్తామని అధికారులు ప్రకటించినా ఇప్పటివరకు పట్టించుకున్న దాఖలాలు లేవు. దీన్ని ఆసరాగా చేసుకొని దళారులు గద్దల్లా వాలిపోతున్నారు.

- న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం, పాణ్యం

మొలకలతో నిండిన కంకులు

" వరుస వర్షాలు, ఈదురు గాలులకు పంట కింద పడటంతో కంకులు పొలంలోనే మొలకెత్తుతున్నాయి. నాలుగు ఎకరాలు సాగు చేశా. ఏటా వంద క్వింటాళ్లకు పైగా దిగుబడి వచ్చేది. ఈ ఏడాది కోత కోస్తే 30 క్వింటాళ్లు వచ్చింది. పొలంలో కింద పడి మొలకెత్తిన కంకులు 30 క్వింటాళ్లపైగా ఉంటాయి. వ్యాపారులు రూ.1800లకు అడుగుతున్నారు. ఏం చేయాలో దిక్కుతోచడం లేదని" కరివేనకు చెందిన మహేబ్‌బాబు ఆవేదన వ్యక్తం చేశారు.

యాప్‌సోపాలు

జిల్లాలోని రైతు సేవా కేంద్రాల వద్దే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు గత నెలలో ప్రకటించారు. రైతులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఎక్కడా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. దీనికి సంబంధించిన 'యాప్' ఇప్పటివరకు అందుబాటులో లేదు.

రైతు గుండెల్లో ధరదడ

- జిల్లాలో నందికొట్కూరు, ఆత్మకూరు, ఆళ్లగడ్డ ప్రాంతాల్లో రైతులు పెద్దఎత్తున మొక్కజొన్న సాగు చేశారు. ప్రభుత్వం క్వింటాకు మద్దతు ధర రూ.2,475 ప్రకటించింది. ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు.
- ప్రస్తుతం బహిరంగ విపణిలో క్వింటా రూ.1,500 నుంచి రూ.1,800 మాత్రమే ఉంది. ఈ ధరకు అమ్ముకుంటే తమకు నష్టమే మిగులుతుందని రైతులు వాపోతున్నారు.

- మొక్కజొన్న పంట సమయం నాలుగు నుంచి నాలుగున్నర నెలలు. నందికొట్కూరు, ఆత్మకూరు ప్రాంతాల్లో 180 రోజులైనా ఇప్పటివరకు కోయలేదు. వర్షాలు విస్తారంగా కురుస్తుండడంతోపాటు గిట్టుబాటు ధర లేకపోవడం.. కోసిన పంటను దాచుకునేందుకు అవసరమైన సౌకర్యాలు లేకపోవడంతో అలానే ఉంచారు.
- ఆత్మకూరు మండలంలోని దుద్యాల తదితర గ్రామాల్లో పంటను అలాగే వదిలేశారు. దీంతో తెగుళ్లు సోకాయి. కంకులు రాలుతున్నాయి. నాని మొలకలు వచ్చాయి.

మొక్కజొన్న సాగు: **1.99 లక్షల ఎకరాలు**

వచ్చిన దిగుబడులు : **4.90 లక్షల మెట్రిక్ టన్నులు**

తుపానుతో దెబ్బతింది : **17 వేల ఎకరాలు**

అధికారులు ప్రకటించిన పంట నష్టం: **4,290 హెక్టార్లు**

సిద్ధం కాని గోదాములు

- జిల్లాలో సుమారు 4.90 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న దిగుబడులొచ్చాయి. వీటిని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమై మద్దతు ధర ప్రకటించింది. ఇందుకు కనీసం 25 వేల టన్నుల ధాన్యాన్ని నిల్వ చేసుకునేలా గోదాములు అవసరమవుతాయని అధికారులు అంచనా వేశారు.
- కొనుగోలు చేసిన మొక్కజొన్నను నిల్వ చేసేందుకు అవసరమైన గోదాములను ఇప్పటివరకు గుర్తించలేదు. ఆ ప్రభావం కొనుగోలు కేంద్రాలపై పడింది. ప్రైవేటు గోదాములను అద్దెకు తీసుకునే వీలున్నా ఆ దిశగా ప్రయత్నాలు జరగలేదు.

నందికొట్కూరు: నియోజకవర్గంలో 30,788 హెక్టార్ల విస్తీర్ణంలో పంటను సాగు చేశారు. పంట చేతికొచ్చింది.. కొనుగోళ్ల కేంద్రాలు లేకపోవడంతో 340సీ జాతీయ రహదారి పొడవునా ఆరబోశారు.

ఆస్తులతో సెల్‌గాటం

- అసెస్‌మెంట్లకు తప్పుడు చరవాణి నంబర్ల నమోదు
- పంచాయతీ కార్యదర్శుల నిర్వాకం

ఈనాడు, కర్నూలు : ప్రజలందరికీ ఉపయుక్తంగా ఉండేలా.. వారి స్మార్ట్‌ఫోన్ల నుంచే ఆస్తిపన్ను చెల్లించేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిని పకడ్బందీగా అమలుచేయాల్సిన పంచాయతీ కార్యదర్శులు ఇష్టానుసారంగా వ్యవహరించారు. ఒకరి ఆస్తులకు మరొకరి ఫోన్ నంబర్లు జోడించారు. ఉమ్మడి జిల్లాలో 50 వేలకు పైగా ఆస్తులకు తప్పుడు చరవాణి నంబర్లు మ్యాపింగ్ చేశారు. పలువురు కార్యదర్శులు తప్పుడు సెల్ నంబర్లు నమోదు చేసిన విషయం వాస్తవమేనని డీపీవో భాస్కర్ తెలిపారు.

జిల్లా	పంచాయతీలు	అసెస్‌మెంట్ల సంఖ్య
కర్నూలు	484	3,41,000
నంద్యాల	489	4,50,000

పారదర్శకంగా జరిగితే..

- ఆస్తులకు సంబంధించి యజమానుల సెల్ నంబరు, ఆధార్ నంబరు జోడిస్తే.. వారు చెల్లించాల్సిన పన్నుల సమాచారం సెల్‌కు ముందస్తుగా అందుతుంది.
- ఎంత మొత్తాన్ని ఎప్పటిలోగా చెల్లించాలన్న వివరాలు అందులో ఉంటాయి.
- పన్ను మొత్తాన్ని అందులో నుంచే చెల్లించేందుకు వీలుగా లింక్ ఉంటుంది. దానిని తాకితే నేరుగా 'అధికారిక పేమెంట్ గేట్‌వే' కనిపిస్తుంది. అక్కడినుంచి క్షణాల్లో చెల్లించొచ్చు.
- పాత విధానంలో మాదిరిగా పంచాయతీ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు.
- పన్ను చెల్లించిన తర్వాత మరో సంక్షిప్త సందేశం వస్తుంది.
- దీంతోపాటు ఆయా ఆస్తిపాస్తులకు సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరిగినా సెల్‌ఫోన్‌కు సందేశం వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఫలితంగా ఆయా ఆస్తులకు పూర్తిస్థాయిలో రక్షణ లభిస్తుంది.

50 వేలకుపైగా తప్పిదాలు

- పంచాయతీ కార్యదర్శులు ఆస్తి యజమానితో మాట్లాడి వారి ఫోన్ నంబరు, ఆధార్ నంబరు తీసుకోవాలి.
- ఈ ప్రక్రియను కొందరు కార్యదర్శులు ఇష్టారాజ్యంగా చేశారు. ప్రతి ఆస్తికి సంబంధించిన అసెస్‌మెంటుకు తమ ఇష్టమొచ్చిన నంబరుతో మ్యాపింగ్ చేశారు. ఫలితంగా 50 వేలకుపైగా తప్పిదాలు జరిగాయి.
- ఒకే సెల్ నంబరుకు పదులు, వందల సంఖ్యలోని ఆస్తులను జోడించారు. దీంతో ఆ ఇంటి/ఆస్తి యజమానులకు వెళ్లాల్సిన సంక్షిప్త సందేశాలు వేరేవారికి వెళుతోంది.

స్వర్ణ పంచాయతీలో నమోదు

- అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సేవలను ప్రజలకు అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంతో 'స్వర్ణ పంచాయతీ'ని తీసుకొచ్చారు.
- ప్రజల ఆస్తులకు వారి ఫోన్, ఆధార్ నంబర్లను ప్రభుత్వం జోడిస్తోంది.
- ఆస్తి పన్నులకు సంబంధించిన అసెస్‌మెంటు పత్రాలను పంచాయతీ సిబ్బంది ఇప్పటివరకు ఇంటింటికీ తిరిగి అందిస్తున్నారు.
- పన్నులు పక్కదారి పట్టకుండా ప్రతి ఆస్తికి సంబంధించి దాని యజమాని ఫోన్ నంబరు జోడించాల్సి ఉంది.

వందేమాతరం.. జాతి జాగృతం

వందేమాతరం గేయం ద్వారా కవి బంకించంద్ర ఛటర్జీ ప్రజల్లో పోరాట స్ఫూర్తి నింపారు. ఆ గేయాన్ని రచించి 150 ఏళ్లు పూర్తైన సందర్భంగా బేతంచెర్ల పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన జాతీయ జెండా ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. పిల్లలు వందేమాతరం గీతం ఆలపించి దేశ స్ఫూర్తిని చాటుకున్నారు. - న్యూస్‌టుడే, బేతంచెర్ల

సమస్యల పరిష్కారానికి కృషి

వినతులు పరిశీలిస్తున్న మంత్రి ఫరూక్

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, తెదేపా తరఫున నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజా పంపిణీ గొంతు నొక్కారు

- ఈ-పోస్‌లో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేయని అధికారులు
- పాత పద్ధతిలోనే రేషన్ పంపిణీ

ఏ సరకు తీసుకొన్నారు.. దాని పరిమాణం ఎంత.. అనే వివరాలు కార్డుదారులకు తెలిసేలా ప్రభుత్వం రేషన్ దుకాణాలకు అధునాతన పరికాలు సమకూర్చింది. రూ.5.40 కోట్లు వెచ్చించి 2,437 ఆధునిక ఈ.పోస్ (ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్) యంత్రాలు పంపిణీ చేసింది. స్మార్ట్ కార్డులకు సంబంధించిన వివరాలను సాఫ్ట్‌వేర్‌తో అనుసంధానం చేసి నూతన యంత్రాలను అప్‌డేట్ చేయలేదు. పాత పద్ధతిలో ఈ.పోస్ యంత్రాల్లో డీలర్లు కార్డు నంబర్లు నమోదు చేసి సరకులు ఇస్తున్నారు.

- న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

అంశం	కర్నూలు	నంద్యాల
చౌక దుకాణాలు	1,233	1,204
రేషన్‌కార్డులు	6,73526	5,35,185

ఈ.పోస్ యంత్రానికి కుడిపక్కన ఉన్న ఈ రంధ్రం ద్వారా వాయిస్ వస్తుంది

ఈ రంధ్రాన్ని ఛార్జింగ్ ప్లగ్‌తో వాయిస్ రాకుండా మూసేసిన వైనం

రసీదులిస్తే ఒట్టు

- సరకులు తీసుకున్న కార్డుదారులకు రసీదులు ఇవ్వడం లేదు. వాస్తవంగా ప్రతి కార్డుదారుడు ఎంత రేషన్ తీసుకున్నారో ఆ సరకుల వివరాలతో కూడిన రసీదును డీలర్లు ఇవ్వాల్సి ఉంది. పేపర్ రోల్స్‌ను సక్రమంగా ఇవ్వకపోవడంతో కార్డుదారులకు రసీదులు ఇవ్వలేకపోతున్నామని డీలర్లు చెబుతున్నారు.
- గతంలో ఈ.పోస్ యంత్రాలతోపాటు ఐరిస్ కిట్లు అందించారు. నూటికి 80 శాతం వరకు పౌరసరఫరాశాఖ అధికారుల కార్యాలయాల్లో ఓ మూలన ఉన్నాయి.

వేలిముద్రలు పడకుంటే అంతే..

- ఉమ్మడి జిల్లాలో 20 వేల మందికిపైగా కార్డుదారుల వేలిముద్రలు పడటం లేదు. పలువురు తమ పిల్లల వేలిముద్రలు వేయించి తీసుకుంటున్నారు. వేలిముద్రలు పడనివారికి గతంలో సచివాలయ వీఆర్వోల అంగీకారంతో సరకులు ఇచ్చేవారు. ప్రస్తుతం ఆ విధానం అమలవడం లేదు.
- వేలిముద్రలు పడకుంటే ఈ.పోస్ యంత్రంలోని కెమెరా ద్వారా కార్డుదారుల కనుపాప ఆధారంగా రేషన్ పంపిణీకి అవకాశం కల్పించారు. ప్రస్తుతం ఈ.పోస్ నంబరును ఐరిస్ కిట్‌కు అనుసంధానం చేయకపోవడంతో కొత్త యంత్రాల్లో కెమెరాలున్నప్పటికీ నిరుపయోగంగా మారాయి.

ఒక యంత్రం ఖరీదు రూ.20 వేలు

- పాత వాటి స్థానంలో విజన్‌టెక్ 2.0 కొత్త వర్షన్‌తో అందించారు. ఈ.పోస్ యంత్రాలపై స్మార్ట్ కార్డులను స్వైప్ చేస్తే కార్డుదారుడి వివరాలు వస్తాయి. సర్వర్ సమస్యలుండవు. ఒక్కో యంత్రం ఖరీదు రూ.20 వేలకు పైగా ఉంది.
- సిమ్, వైఫై, హాట్‌స్పాట్, బ్లూటూత్, టచ్ స్క్రీన్ వంటి ఆధునిక సదుపాయాలతో పనిచేస్తుంది. వేలిముద్రలు పడకున్నా యంత్రంలోని కెమెరా ద్వారా ఐరిస్ స్కాన్ చేయొచ్చు.

శబరిమలకు ప్రత్యేక రైళ్లు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: శబరిమలకు వెళ్లేందుకు భక్తుల కోసం రైల్వే శాఖ నవంబరు, డిసెంబరు నెలల్లో ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు నంద్యాల రైల్వే సభ్యులు జుబేర్ బాషా తెలిపారు. డిసెంబరు 5, 12, 19, జనవరి 9, 16వ తేదీల్లో మచిలీపట్నం నుంచి కొల్లంకు వెళ్లే రైలు నెం.07103 ప్రతి శుక్రవారం రాత్రి 8.40 నంద్యాలకు వస్తుందని తెలిపారు. డిసెంబరు 7, 14, 21, జనవరి 11, 18 తేదీల్లో కొల్లం నుంచి మచిలీపట్నానికి వెళ్లే రైలు నెం.07104 కొల్లంలో ఉదయం 2.30 గంటలకు బయలు దేరి మరుసటి రోజు ఉదయం 3.20 గంటలకు నంద్యాలకు చేరుకుంటుందన్నారు.

డిజిటల్ విధానంలో లైఫ్ సర్టిఫికెట్లు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని ఫించనుదారులు ఏటా నవంబరులో ఇచ్చే లైఫ్ సర్టిఫికెట్లు డిజిటల్ విధానంలో తమ శాఖల ద్వారా అందజేయవచ్చని నంద్యాల ప్రాంతీయ మేనేజర్ సూర్యప్రకాశ్ తెలిపారు. అన్ని ఎస్‌బీఐ శాఖల్లో జీవన్ ప్రమాణ్ లైఫ్ సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ చేసుకునే సదుపాయం కల్పించామన్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
ఈనాడు క్లాసిఫైడ్స్
లీగల్ ప్రకటనలు
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
పుట్టినరోజు శుభాకాంక్షలు
అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
జీఎస్‌టీ 5% అదనం
ప్రకటనల కొరకు 99899 97628

అతిథి దేవోభవ

- పర్యాటకులకు ఇళ్లు అద్దెకు ఇవ్వొచ్చు
- పలుచోట్ల హోం స్టేల ఏర్పాటు

ఉమ్మడి జిల్లాలో హోం టూరిజం ప్రాజెక్టును అమలుచేసేందుకు అడుగులు పడుతున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులు రెండు మూడు రోజులపాటు ఆధ్యాత్మిక, చారిత్రక, ప్రకృతి రమణీయ ప్రాంతాలను చుట్టివచ్చేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. పర్యాటకులకు సరైన బస ఏర్పాటు చేయడంతోపాటు రుచికరమైన ఇంటి భోజనం కల్పించేందుకు వీలుగా 'హోంస్టే'లు అందుబాటులోకి రానున్నాయి.

- న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

అహోబిలంలో జలపాతాల అందాలను చరవాణిలో చిత్రీకరిస్తున్న పర్యాటకులు

అర్హులు ఎవరంటే..

- వివాదం లేని ఆరు గదుల ఇల్లు వరకు ఉండాలి. ఇంటి యజమానులపై పోలీసు కేసులు ఉండకూడదు. వివాదరహితులై ఉండాలి.
- దరఖాస్తు చేసుకునే సమయంలోనే సంబంధిత వ్యక్తి వివరాలను పోలీసు శాఖ పరిశీలన చేసి అనుమతినిస్తుంది.
- మహిళా సంఘాలకు తొలి ప్రాధాన్యమిస్తారు.

ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

- ఇళ్లలో కొంతభాగాన్ని అతిథుల కోసం కేటాయిస్తారు. ఒక గది నుంచి ఆరు గదుల వరకు హోంస్టేలు ఉండనున్నాయి.
- ఎన్ఆర్ఐలు తమ ఇళ్లను ఆధునికీకరించి హోంస్టేలు, బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్టులుగా మార్చుకొనే అవకాశం కల్పిస్తారు.
- హోంస్టేల ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

ఎక్కడెక్కడ ఏర్పాటు చేస్తారంటే

- బెలుం, వాల్మీకి గుహలు, యాగంటి, మద్దిలేటి స్వామి క్షేత్రాలకు సమీపంలోని బనగానపల్లి, డోన్ ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నారు.
- అహోబిలం, సంగమేశ్వరం క్షేత్రాల్లో గిరిజన ప్రజల ఆచార వ్యవహారాలు, జీవన విధానాలు, ఆహార పద్ధతులు పర్యాటకులకు తెలిపేలా చర్యలు తీసుకోనున్నారు.
- మంత్రాలయం, శ్రీశైలం నుంచి మహానంది, అహోబిలం వరకు వీటిని పెద్దఎత్తున ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

రాయితీలూ ఇస్తారు

- హోంస్టేలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రకాల రాయితీలు ఇస్తాయి.
- ఏడేళ్లపాటు రాష్ట్ర జీఎస్టీ పునఃచెల్లింపులు. విద్యుత్తు, నీరు, ఆస్తి పన్నులన్నింటినీ గృహ విభాగంలో చెల్లించొచ్చు.
- స్వదేశ దర్శన్ ద్వారా వీటి ఏర్పాటుకు రూ.5 లక్షలు, పునరుద్ధరణకు రూ.3 లక్షలను కేంద్రం చెల్లిస్తుంది.
- హోంస్టే ఏర్పాటు చేసుకునే మహిళా సంఘాల సభ్యులకు పర్యాటకశాఖ, మెప్మా సంయుక్త సహకారం అందిస్తాయి.
- స్థానిక ప్రత్యేక వంటకాలు, ప్రత్యేక వంట గదులతోపాటు ఇంటికి వచ్చినవారిని సొంత అతిథిలా.. బంధువులా చూసుకునేలా అవసరమైన శిక్షణ ఇస్తారు.

వైకుంఠ సమారాధన
మా అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న కీ॥శే॥ కె.నడిపి సుబ్రమణ్యం గారి మరణం మాకు తీరని లోటు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..
భార్య: కాకుమాని సరోజమ్మ
కీ॥శే॥ కాకుమాని నడిపి సుబ్బణ్ణం గారు
మరణం: 24-10-2025
శుక్రవారం సాయంత్రం 6 గం॥ 04 ని॥
8-1-71, టి.బి. రోడ్, ఆళ్లగడ్డ (గ్రామం), నంద్యాల (జిల్లా).
గమనిక: 9-11-2025 ఆదివారం మధ్యాహ్నం 12:00 గంటలకు నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ గ్రామంలో మా స్వగృహం నందు వైకుంఠ సమారాధన కార్యక్రమం నిర్వహించబడును.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

బ్రాహ్మణ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు బ్రాహ్మణ అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' బ్రాహ్మణ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్‌లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, నవంబరు 8న), రేపు(ఆదివారం, నవంబరు 9న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099 & 91547 72006

పరికరాలు పాడై.. పిచ్చిమొక్కలు పెరిగి

నంద్యాల పట్టణంలోని వైఎస్‌నగర్‌లో కాలనీవాసుల కోసం రూ.లక్షలు వెచ్చించి ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశారు. తరువాత పురపాలక అధికారులు పట్టించుకోకపోవడంతో నిరుపయోగంగా మారింది. ప్రస్తుతం కొన్ని పరికరాలు తుప్పు పట్టి, పాడైపోయాయి. మరికొన్ని మాయమైపోయాయి. చుట్టూ పిచ్చిమొక్కలు, కంప చెట్లు పెరిగి పరిసరాలు అధ్వానంగా మారాయి. దీంతో ప్రజలు అటువైపు వెళ్లడం మానేశారు. అధికారులు స్పందించి ఓపెన్ జిమ్‌ను అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

కుర్చీలు లేక.. నిలబడి పడిగాపులు

స్త్రీ శక్తి పథకంతో బస్టాండులో మహిళల రద్దీ పెరిగింది. నంద్యాల ఆర్టీసీ పాత బస్టాండులో అధికారులు ప్రయాణికుల రద్దీకి సరిపడా కుర్చీలు ఏర్పాటు చేయలేదు. దీంతో బస్సుల కోసం చాలాసేపు నిలబడి ఉండాల్సి వస్తోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్వరగా కొత్త కుర్చీలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

నిధులు వనగూరక

మండల పరిధిలోని గాజులదిన్నె జలాశయం నిత్యం నీటితో కళకళలాడుతూ ఉంటుంది. దీనికింద వేలాది ఎకరాలు సాగవుతూ ఉంటాయి. పచ్చని చెట్లు.. పక్షుల కిలకిలరావాలు.. అందరినీ ఆకట్టుకుంటోంది. జలాశయం వద్ద మూడెకరాల్లో ఉద్యానవనం అభివృద్ధి చేయాలని గత పాలకులు నిర్ణయించారు. ఏపీ టూరిజం సహకారంతో విడిది కేంద్రం ఏర్పాటు చేస్తామని హడావుడి చేశారు. నిధులు కేటాయించకపోవడంతో ప్రతిపాదనలు మూలనపడ్డాయి. అభివృద్ధి చేస్తే ఆదాయం సమకూరే అవకాశముంది. కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, గోనెగండ్ల

క్యాన్సర్ అంటే భయం వద్దు

నంద్యాల పాతపట్టణం: క్యాన్సర్ అంటే భయపడాల్సిన పనిలేదని, ముందుగా గుర్తిస్తే నయం అవుతుందని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.సుదర్శన్‌బాబు అన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా శుక్రవారం డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి అవగాహన ర్యాలీ చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువ సంఖ్యలో కొత్త కేసులు నమోదవుతున్నాయని, వాటిలో చాలావరకు ఆలస్యంగా గుర్తించడంతో రేడియో, కీమో చికిత్సల అవసరం పెరిగి ఉంటున్నాయన్నారు. కొన్ని నయం చేయలేని స్థితిలో ఉండడంతో మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. వైద్యాధికారులు డా.అంకిరెడ్డి, డా.లక్ష్మీ సన్న, డా.భావనరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఈనెల 8, 9వ తేదీల్లో యూరాలజీ వైద్యుల రాష్ట్రస్థాయి సదస్సు

నంద్యాల పాతపట్టణం: కర్నూలు, నంద్యాల యూరాలజీ వైద్యుల సంఘం సంయుక్త నిర్వహణలో ఈనెల 8, 9వ తేదీల్లో రాష్ట్రస్థాయి వైద్య విజ్ఞాన సదస్సును సౌజన్య కన్వెన్షన్ కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డా.రవికృష్ణ, యూరాలజీ వైద్యుడు డా.భార్గవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఐఎంఏ కార్యాలయంలో శుక్రవారం పుస్తకాలను ఆవిష్కరించారు. నిర్వాహక కమిటీ ఛైర్మన్ డా.సీతారామయ్య, తెలుగు రాష్ట్రాల యూరాలజీ వైద్యుల సంఘం అధ్యక్షుడు డా.జగదీశ్వర్, కార్యదర్శి డా.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగే సదస్సులో దేశంలోని 25మంది యూరాలజీ నిపుణులు ప్రసంగిస్తారన్నారు. డా.దాసరి రమేష్, డా.శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

అన్నదాతలకు చేయూతనివ్వండి

☛ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

☛ జడ్పీ సమావేశంలో పలువురు సభ్యుల వినతి

మాట్లాడుతున్న కలెక్టర్ డా.సిరి. పక్కన జడ్పీ ఛైర్మన్ పాపిరెడ్డి, నంద్యాల కలెక్టర్ రాజకుమారి, జడ్పీ సీఈవో నాసర్‌రెడ్డి

కర్నూలు నగరం (జడ్పీ), న్యూస్‌టుడే: భారీ వర్షాలతో పాటు మొంథా తుపానుతో నష్టపోయిన అన్నదాతలను అన్నివిధాలా ఆదుకోవాలని పలువురు సభ్యులు కోరారు. ఛైర్మన్ పాపిరెడ్డి అధ్యక్షతన జడ్పీ సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, కర్నూలు, నంద్యాల కలెక్టర్లు డా.సిరి, రాజకుమారి, కర్నూలు జేసీ నూరుల్ ఖమర్, జడ్పీ సీఈవో జి.నాసర్‌రెడ్డి, ఉప సీఈవో సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. జడ్పీటీసీ సభ్యులు మురళీధరరెడ్డి, సుధాకరరెడ్డి, రంగనాథగౌడ్ మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని.. ఉల్లి రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని చెప్పారు. కలెక్టర్ సిరి మాట్లాడుతూ మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన ఉల్లికి సంబంధించి రైతుల ఖాతాల్లో రూ.10 కోట్లు జమయిందని.. మరో రూ.8 కోట్లు త్వరలో మంజూరవుతాయన్నారు. సీసీఐ ద్వారా పత్తి కొనుగోలుకు సంబంధించి తేమ శాతం 13-14 వరకు ఉన్నప్పటికీ కొనుగోలు చేయాలని మిల్లు యాజమానులను ఆదేశించామన్నారు. నంద్యాల కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో 11,448 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయని, దీనిపై ప్రభుత్వానికి నివేదికలు పంపామని చెప్పారు.

■ అధిక వర్షాల కారణంగా పాణ్యం నియోజకవర్గంలోని 4 మండలాల్లో పంటలు దెబ్బతిన్నాయని, కౌలు రైతులకు కూడా పంట నష్టపరిహారం ఇవ్వాలని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి కోరారు.

■ ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయ పొలాలకు రహదారుల నిర్మాణాన్ని చేపట్టాలని జడ్పీటీసీ సభ్యులు శివశంకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి కోరారు.

■ పుష్కరక్షేత్రమైన ప్రభుత్వ స్థలంలో ప్రైవేటు వ్యక్తులు దుకాణాల నిర్మాణం చేసి సొమ్ము చేసుకుంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదని జడ్పీటీసీ సభ్యుడు సుంకన్న సభ దృష్టికి తీసుకొచ్చారు.

సమావేశం సరే.. తీర్మానాలేవీ

■ జలవనరుల శాఖ అధికారుల పనితీరుపై జడ్పీ ఛైర్మన్ పాపిరెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. పలువురు విధుల్లో అలసత్వం వహిస్తున్నారని అన్నారు.

■ అనంతరం సమావేశంలో ప్రతిపాదించిన వివిధ అంశాలకు ఆమోదం తెలిపారు.

■ 128 రోజుల తర్వాత జరిగిన జడ్పీ సమావేశంలో ఒక్క తీర్మానం చేయకపోవడం గమనార్హం.

■ సమావేశానికి పాణ్యం ఎమ్మెల్యే మినహా ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరుకాకపోవడం గమనార్హం.

రైల్వే భద్రతకు ప్రత్యేక చర్యలు

రైల్వే స్టేషన్‌లోని పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న రైల్వే ఐజీ ఆలోమ్ సింగ్ ఠాకూర్

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: రైల్వే స్టేషన్ అభివృద్ధిలో భాగంగా రైల్వే ఆస్తులను కాపాడుతూ రైల్వే భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని రైల్వే ఐజీ ఆలోమ్ సింగ్ ఠాకూర్ అన్నారు. నంద్యాల రైల్వే స్టేషన్ ఆవరణలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, నంద్యాల పోలీస్‌స్టేషన్‌లో కొత్తగా నిర్మించిన ఆర్పీఎఫ్ సిబ్బంది, విశ్రాంతి గదులను శుక్రవారం ప్రారంభించారు. ప్రయాణికుల భద్రతలో భాగంగా రైల్వే బోగీలో ప్రయాణికుల దృష్టిలో ఉండేలా బోగీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైల్వే ఎస్పీ శైలేష్‌కుమార్, సీఐ రవీంద్రనాథ్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆ ప్రచారం అవాస్తవం: ముజాహిద్దీన్

కర్నూలు, న్యూస్‌టుడే: తన గురించి సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారం అవాస్తవమని శిరివెళ్ల మండలం యర్రగుంట్ల గ్రామానికి చెందిన ముజాహిద్దీన్ సెల్ఫీ వీడియోలో శుక్రవారం పేర్కొన్నారు. గత కొన్ని నెలలుగా ఆళ్లగడ్డకు చెందిన కొందరితో చికెన్ వ్యాపారం చేస్తున్నానని, వాళ్లతో తన వ్యాపారానికి సంబంధించిన నగదు లావాదేవీలు జరుగుతున్నాయన్నారు. వ్యాపార లావాదేవీల్లో భాగంగా కొన్ని బాండ్లు (ప్రామిసరీ నోట్లు) వాళ్ల వద్ద ఉండడంతో తనకు అన్యాయం జరుగుతోందని తెలిపారు. తానే శిరివెళ్ల పోలీసుల దగ్గరకు వెళ్లానన్నారు. చికెన్ వ్యాపారులకు, తనకు మనస్పర్థలు వచ్చాయని.. ఈ నేపథ్యంలో ఇరువురి మధ్య రాజీ జరిగిందన్నారు. తనను ఎవరూ అపహరించలేదని, ఇందులో తెదేపా నాయకుల హస్తం ఎంతమాత్రం లేదన్నారు. తానే డబ్బులు బాకీ ఉన్న వాళ్ల వద్దకు వెళ్లానన్నారు. ఈ విషయంపై ఎవరూ రాజకీయం చేయవద్దని అందులో కోరారు.

తల్లికి తోడ్పాటు.. బిడ్డకు రక్షణ

☛ పేదలకు అండగా 'పీఎంఎంవీవై'

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: ఆర్థికంగా వెనకబడిన వర్గాలకు చెందిన మహిళలకు ప్రసూతి ప్రయోజనాలు, ఖర్చులు, పోషణకు ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన(పీఎంఎంవీవై) పథకం అండగా నిలుస్తోంది. అర్హులు పేరు నమోదు చేసుకుంటే ఆర్థిక తోడ్పాటు లభిస్తుంది. వారికి మొదటి కాన్పులో రూ.5 వేలు, రెండో కాన్పులో ఆడబిడ్డ పుడితే రూ.6 వేలు అందజేస్తారు. ఆర్థిక చేయూతతో పాటు పోషకాహారం, వివిధ ప్రయోజనాల లబ్ధి అందనుంది. తద్వారా శిశు మరణాల రేటు తగ్గించడానికి సహాయం పడుతుంది.

■ కనీస వయసు 19 సంవత్సరాలున్న మహిళలు అర్హులు.

■ ప్రభుత్వ, ప్రభుత్వరంగ సంస్థల్లో పనిచేసేవారికి ఈ ప్రయోజనం వర్తించదు.

నంద్యాల ప్రాజెక్టు పరిధిలో..

- అంగన్‌వాడీ కేంద్రాలు: 295
- గర్భిణులు: 2,188
- బాలింతలు: 2,068
- 6 నెలల నుంచి మూడేళ్ల లోపు చిన్నారులు: 11,735
- 3-6 ఏళ్లలోపు పిల్లలు: 11,255

అంగన్‌వాడీ కేంద్రాలదే బాధ్యత

గతంలో పీఎంఎంవీవై పథకం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అమలయ్యేది. ఇటీవల ఆ బాధ్యతను మహిళా, శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాలకు అప్పగించారు. ప్రతి కేంద్రంలో గర్భిణుల పేర్లు నమోదు చేస్తారు. కార్యకర్త లాగిన్ నుంచి ప్రాజెక్టు అధికారికి పంపిస్తారు. అక్కడ అవసరమైన మార్పులు చేసి ప్రాజెక్టు అధికారి చేరవేస్తారు. జిల్లా అధికారులు సమాచారం వెళ్లిన తర్వాత పరిశీలించి పథకం లబ్ధి మంజూరు, తదుపరి చర్యలు తీసుకుంటారు.

ఆర్థిక సాయం ఇలా..

మీ కోసం

గతంలో రూ.5 వేలను మూడు విడతలుగా పంపిణీ చేసేవారు. ఇప్పుడు రెండు విడతలుగా ఇస్తారు. గర్భం దాల్చిన వెంటనే పేరు నమోదు చేసుకుంటే రూ.3 వేలు, ప్రసవం అనంతరం 3 టీకాలు వేసుకున్నాక రూ.2 వేలు ఇస్తారు. రెండో కాన్పులో ఆడబిడ్డ జన్మిస్తే రూ.6 వేలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తారు. ఇప్పటి వరకు నంద్యాల ప్రాజెక్టు పరిధిలో 870 మంది వరకు లబ్ధి పొందారని, అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సీడీపీవో చంద్రకళ తెలిపారు.

వందేమాతరం ఐక్యత, జాతీయతను ప్రతిబింబిస్తుంది

గేయాన్ని ఆలపిస్తున్న ఎస్పీ సునీల్ షొరాణ్

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: వందేమాతరం గేయం దేశభక్తి, ఐక్యత, జాతీయతను ప్రతిబింబిస్తుందని ఎస్పీ సునీల్ షొరాణ్ అన్నారు. వందేమాతరం 150వ వసంతం పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం వందేమాతరం ఆలాపన కార్యక్రమం నిర్వహించారు. దేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటంలో చూపించిన స్ఫూర్తిని, త్యాగాన్ని ఈ గేయం గుర్తు చేస్తుందన్నారు. పోలీసు సిబ్బంది, నలంద పాఠశాల విద్యార్థులు కలిసి ఆలపించారు. ఏఎస్పీ ఎం.జావళి, అడ్మిన్ ఏఎస్పీ యుగంధర్ బాబు, ఎస్బీ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐలు పాల్గొన్నారు.

నిందితుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచండి

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గ్రేవ్ క్రైమ్ కేసుల్లో నిందితుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఎస్పీ సునీల్ షొరాణ్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం జిల్లావ్యాప్తంగా ఉన్న క్రైమ్ కేసుల దర్యాప్తు అధికారులతో సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న హత్య కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, నేర పరిశోధనలో ఆధునిక టెక్నాలజీ, శాస్త్రీయ పద్ధతులు ఉపయోగించాలన్నారు. ఏఎస్పీ ఎం.జావళి, ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హాకీ శతాబ్ది ఉత్సవాలు

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: నంద్యాలలో హాకీ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు హాకీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చాణిక్యరాజ్ అన్నారు. భారత హాకీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఎస్పీజీ మైదానంలో శుక్రవారం హాకీ పోటీలు నిర్వహించారు. సభా ప్రారంభంలో నిర్వాహకులు, అతిథులు విద్యార్థులు సామూహికంగా వందేమాతర గేయం ఆలపించారు. నంద్యాల డయాసిస్ బిషప్ రెవరెండ్ సంతోష్ ప్రసన్నకుమార్, శ్రీశైలం టైగర్ ప్రాజెక్ట్ ఫీల్డ్ డైరెక్టర్ విజయ్‌కుమార్, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డా.రవికృష్ణ పోటీలను ప్రారంభించారు. మాజీ హాకీ క్రీడాకారులు విల్సన్, సాగర్, దివాకర్, వాసుకుట్టి, బాబురావు, ముత్యం రాజు, స్టీఫెన్, శ్రావణ్‌లను అతిథులు సన్మానించారు. హాకీ, వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు నాగరాజు, కోశాధికారి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

హాకీలో గెలుపొందిన జట్టుతో ముఖ్య అతిథులు

ఆలూరు తెదేపాలో ముసలం

☛ భాజపాలో చేరిన గుమ్మనూరు వర్గీయులు

ఈనాడు, కర్నూలు, ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: అసలే వర్గపోరు.. ఎవరికి వారు పెట్టిన సొంతకుంపటే కొంప ముంచిందన్న వాదన బలంగా వినిపిస్తూనే ఉంది. ఆలూరు నియోజకవర్గంలో పలు మార్పులతో కార్యకర్తలు, నాయకులు అయోమయానికి గురవుతున్నారు. తాజాగా నియోజకవర్గంలో కీలకంగా ఉన్న గుమ్మనూరు వర్గీయులు భాజపా బాట పట్టడం చర్చనీయాంశంగా మారింది. నియోజకవర్గ ఇన్‌ఛార్జి వీరభద్రగౌడ్‌ను తప్పించి, వైకుంఠం జ్యోతికి ఇటీవలే పార్టీ పగ్గాలు అప్పగించారు. ఈ నేపథ్యంలో ఆలూరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌గా గతంలో పనిచేసిన గుమ్మనూరు నారాయణ పార్టీని వీడేందుకు సిద్ధం కావడం తెదేపా వర్గాలను అయోమయానికి గురిచేస్తోంది. గుంతకల్లు ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుమ్మనూరు జయరాంకు గుమ్మనూరు నారాయణ వరసకు సోదరుడవుతారు. ఇద్దరూ సొంత అన్నాదమ్ముల్లానే ఆలూరు నియోజకవర్గంలో రాజకీయాలపై పట్టు సాధించారు. నాటి మంత్రి గుమ్మనూరుకు నారాయణ అన్నీ తానై నడిపించేవారు. దీంతో పాటు వాల్మీకి సామాజికవర్గంలో గట్టిపట్టున్న నేతగా గుర్తింపు పొందారు. గుమ్మనూరు తెదేపాలో చేరిన సమయంలోనే నారాయణ కూడా అదే బాటలో నడిచారు. గుమ్మనూరు గుంతకల్లు ఎమ్మెల్యేగా గెలవడంతో ఆలూరు నియోజకవర్గంలోని నారాయణ, ఆయన అనుచరులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు నియోజకవర్గంలో అన్నీ తామై వ్యవహరించి, చక్రం తిప్పిన వారు ప్రస్తుతం ఆలూరు రాజకీయాల్లో జోక్యం చేసుకోలేని పరిస్థితి నెలకొంది. కొంతకాలం కిందట వరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఉన్న వీరభద్రగౌడ్‌తో నారాయణ ఒకింత స్నేహంగా మెలిగినా.. ఆయన మాట పెద్దగా చెల్లుబాటయ్యేదికాదు. గుమ్మనూరు అండదండలతో తానూ తెదేపా నేతనేనని, తన మాట కూడా అధికారులు వినాలన్న ధోరణిలో గుమ్మనూరు నారాయణ ఆలూరు నియోజకవర్గంలోని యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చేవారు. అధికారులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. తెదేపా అధికారికంగా ప్రకటించిన నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాట వినాలో? గుమ్మనూరు నారాయణ మాట వినాలో తెలియక గందరగోళానికి గురయ్యారు. దీంతో పాటు తెదేపా ఎమ్మెల్యే హోదాలో గుమ్మనూరు జయరాం కూడా ఆలూరు నియోజకవర్గ వ్యవహారాల్లో జోక్యం చేసుకున్నారు. ఆయా పరిణామాలు పలుశాఖల ఉన్నతాధికారులకు తలనొప్పులు తెచ్చిపెట్టాయి. తాము ఎవరి మాట వినాలన్న అంశంపై స్పష్టత ఇవ్వాలని తెదేపా పెద్దలను కోరగా... నియోజకవర్గ ఇన్‌ఛార్జికే ప్రాధాన్యం ఇవ్వాలని సూచించినట్లు సమాచారం. దీంతో గుమ్మనూరు నారాయణ హవాకు ఆలూరు నియోజకవర్గంలో అడ్డుకట్టపడినట్లైంది. లోలోపల అసంతృప్తి ఉన్నా బయటపడకుండా నారాయణ వర్గీయులు సరిపెట్టుకున్నారు. ఇటీవలే వైకుంఠం జ్యోతి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు స్వీకరించారు. ఆమె భర్త వైకుంఠం శివప్రసాద్‌తో గుమ్మనూరు నారాయణకు పొసగడంలేదు. ఫలితంగా నియోజకవర్గంలో గుమ్మనూరు నారాయణ రాజకీయంగా ఎలాంటి పనులు చేసుకోలేని పరిస్థితి తలెత్తింది. దీంతో నారాయణ భాజపాలోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారని ప్రచారం జోరుగా సాగుతోంది. అందులో భాగంగా తొలుత ఆయన భార్యను భాజపాలోకి పంపారు. త్వరలో ఆయన కూడా పార్టీని అధికారికంగా వీడనున్నట్లు తెలుస్తోంది.

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవన్ సమక్షంలో పార్టీలో చేరిన ఆలూరు నాయకులు

రౌడీషీట్ తెరవడంతో మనస్తాపం

గుమ్మనూరు నారాయణ ఇటీవల జరిగిన చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్య కేసులో 43రోజులు జైలులో ఉండాల్సి వచ్చింది. దీంతో పాటు నెలన్నర కిందట పోలీసులు ఆయనపై రౌడీషీట్ కూడా తెరిచారు. దీంతో ఆయన తీవ్ర మనస్తాపానికి గురైనట్లు సమాచారం. వాస్తవానికి నారాయణ గతంలో జనసేనలో చేరాలని భావించారు. విషయం తెలిసిన తెదేపా పెద్దలు నారాయణను అమరావతికి పిలిపించి మాట్లాడారు. దీంతో ఆయన పార్టీ మారాలన్న యోచనను విరమించుకున్నారు. ఇటీవల పార్టీ సభ్యత్వాలు చేయించినా ఆయా కార్డులను కూడా పంచకుండా అడ్డుకున్నట్లు సమాచారం. దీంతో పాటు గుమ్మనూరు నారాయణ స్వగ్రామంలో సైతం ఆయన మాటకు ప్రాధాన్యం దక్కని పరిస్థితి తలెత్తింది. ఆయా పరిణామాలే పార్టీ వీడేందుకు కారణమని తెలుస్తోంది. ఆలూరు, చిప్పగిరి మండలాలకు చెందిన కొందరు గ్రామ సర్పంచుల భర్తలు సైతం వారితో పాటు శుక్రవారం పార్టీలో చేరారు.

విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

పార్నపల్లె(బండిఆత్మకూరు), న్యూస్‌టుడే: విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జిల్లా సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ప్రేమంతకుమార్ పేర్కొన్నారు. బండిఆత్మకూరు మండలంలోని పార్నపల్లె గ్రామ శివారులో ఉన్న ప్రభాత్ కళాశాలలో శుక్రవారం సమగ్ర శిక్ష జిల్లా స్థాయి నైపుణ్య పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి ప్రతిభావంతులైన విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. 65 పాఠశాలల నుంచి 10 వేర్వేరు ట్రేడర్లలో 300 వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించినట్లు చెప్పారు. జిల్లా స్థాయిలో 10 ట్రేడ్ల నుంచి ఒక్కోదాని నుంచి ఉత్తమ ప్రాజెక్టుని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసినట్లు వివరించారు. జీసీడీవో నాగ సువర్చల, జిల్లా సైన్స్ అధికారి సుందర్‌రావు, నంద్యాల ప్రభుత్వ పాలిటెక్నిక్ ఈసీఈ విభాగం అధ్యాపకులు విజయకుమార్, ఒకేషనల్ కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి

ANDHRA PRADESH — LiFE Lifestyle for Environment

ప్రాంతీయ కార్యాలయం, కర్నూలు, పర్యావరణ్ భవన్, లేబర్ కాలనీ, వి.ఆర్.కాలనీ, కర్నూలు- 518003, ఫోన్ : 08518-235800, ఈమెయిల్ : roknl-ee1@appcb.gov.in

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

భారత ప్రభుత్వము, పర్యావరణము, వాతావరణ మార్పు మరియు అడవుల మంత్రిత్వ శాఖ, ప్రకటన నెం.ఎస్.ఓ.1533, తేది: 14.09.2006 మరియు తదుపరి సర్క్యులర్స్‌కు అనుగుణంగా, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారు మెస్సర్స్ జి.ఎం.ఆర్. స్టోన్ క్రషర్స్ వారి పేరున – ఆంధ్రప్రదేశ్, నంద్యాల జిల్లా, బనగానపల్లె మండలం, భానుముక్కల గ్రామం, ఆర్.ఎఫ్ డోన్ రేంజ్, దక్షిణం బ్లాక్, గులమలియాబాద్, కంపార్ట్‌మెంట్ 313 నందు 2.597హెక్టార్ల విస్తీర్ణంలో 48000 m3/annum ల ఉత్పత్తి సామర్థ్యం గల రోడ్డుమెటల్ మైనింగ్ విస్తరణ చేయుటకు ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన జారీ చేయబడినది. సదరు ప్రతిపాదిత ప్రాజెక్ట్‌కు సంబంధించిన వివరములు క్రింద తెలుపబడినవి.

1. కంపెనీ పేరు, టెలిఫోన్ నెం. మరియు చిరునామా	మెస్సర్స్ జి.ఎం.ఆర్.స్టోన్ క్రషర్స్(2.597 హెక్టార్ల రోడ్డు మెటల్ మైను),కంపార్ట్‌మెంట్ నెం.313, గులమలియాబాద్ సౌత్ బ్లాక్,ఆర్ఎఫ్ డోన్ రేంజ్, భానుముక్కల గ్రామం బనగానపల్లె మండలం, నంద్యాల జిల్లా – 518124, సెల్: 8759696969
2. ప్రతిపాదిత ప్రాజెక్టు ప్రదేశం & భూమి విస్తీర్ణం	కంపార్ట్‌మెంట్ నెం.313, గులమలియాబాద్ సౌత్ బ్లాక్,ఆర్ఎఫ్ డోన్ రేంజ్, భానుముక్కల గ్రామం, బనగానపల్లె మండలం, నంద్యాల జిల్లా, ఆంధ్రప్రదేశ్ విస్తీర్ణం 2.597 హెక్టార్లు
3. సంప్రదించవలసిన అధికారి పేరు, చిరునామా మరియు ఫోన్ నెంబరు	శ్రీ జి.మద్దిలేటి రెడ్డి, ప్రొప్రయిటర్, మెస్సర్స్ జిఎంఆర్ స్టోన్ క్రషర్స్ (2.597 హెక్టార్ల రోడ్డు మెటల్ మైన్) కంపార్ట్‌మెంట్ నెం.313, గులమలియాబాద్ సౌత్ బ్లాక్,ఆర్ఎఫ్ డోన్ రేంజ్, భానుముక్కల గ్రామం, బనగానపల్లె మండలం, నంద్యాల జిల్లా, ఆంధ్రప్రదేశ్ ఫోన్ :87596 96969 ఈమెయిల్: gmrstonecrusher9009@gmail.com
4. ప్రతిపాదిత ప్రాజెక్టుకు కేటాయించిన పెట్టుబడి	రూ.30.0 లక్షలు విస్తరణ కొరకు
5. ప్రతిపాదిత కార్యకలాపాల సామర్థ్యం	2.597 హెక్టార్ల విస్తీర్ణంలో ఏడాదికి 9120 నుండి 48000 క్యూబిక్ మీటర్ల ఉత్పత్తి సామర్థ్యం గల రోడ్డుమెటల్ మైనింగ్ కొరకు
6. ప్రజాభిప్రాయ సేకరణ తేది, సమయం మరియు ప్రదేశం	తేది : 10.12.2025 (బుధవారం), సమయం: ఉ.11.00గం॥లకు ప్రదేశం : మైను లీజు ఏరియా దగ్గర, అనగా కంపార్ట్‌మెంట్ నెం.313, గులమలియాబాద్ సౌత్ బ్లాక్, ఆర్.ఎఫ్ డోన్ రేంజ్, భానుముక్కల గ్రామం, బనగానపల్లె మండలం, నంద్యాల జిల్లా, (మునుపటి కర్నూలు జిల్లా)

7. ప్రతిపాదిత ప్రాజెక్ట్‌కు సంబంధించిన వివరములు సదరు ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ సమ్మరీ (తెలుగు & ఇంగ్లీష్) & డ్రాఫ్ట్ క్లస్టర్ EIA/EMP రిపోర్టు ప్రజల సౌకర్యార్థం ఈ క్రింద కార్యాలయములలో లభ్యపరచబడినది.
ఎ) జిల్లా రెవిన్యూ అధికారి మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయము, నంద్యాల జిల్లా
బి) జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్, ఏపిపిసిబి, జోనల్ కార్యాలయం, కర్నూలు
సి) ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్, ఏపిపిసిబి, ప్రాంతీయ కార్యాలయం, కర్నూలు
డి) జనరల్ మేనేజర్ వారి కార్యాలయము, జిల్లా పరిశ్రమల కేంద్రం, కర్నూలు, నంద్యాల జిల్లా
ఇ) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, జిల్లా పరిషత్, కర్నూలు
ఎఫ్) ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, గ్రామ పంచాయతీ కార్యాలయం, గులమలియాబాద్ గ్రామం, సౌత్ బ్లాక్, ఆర్.ఎఫ్ డోన్ రేంజ్, భానుముక్కుల గ్రామం, బనగానపల్లె మండలం, నంద్యాల జిల్లా
జి) తహశీల్దారు వారి కార్యాలయము, బనగానపల్లె మండలం, నంద్యాల జిల్లా
హెచ్) పర్యావరణ, అటవీ & వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, ప్రాంతీయ కార్యాలయం, (ఐఆర్ఓ) గ్రీన్‌హౌస్ కాంప్లెక్స్, గోపాల్‌రెడ్డి రోడ్డు, విజయవాడ – 520010

ఈ ప్రాజెక్టు వలన ప్రభావితం అయ్యే ప్రజల నుండి వ్యాఖ్యలు, అభ్యంతరములు ఏవైనా వున్నట్లయితే వాటిని లిఖిత పూర్వకంగా ఈ ప్రకటన వెలుపడిన తేది నుండి 30 రోజులలోపు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ అధికారి, కర్నూలు వారికి తెలుపవచ్చును. అట్టివారు పైన పేర్కొనబడిన తేదీన ప్రజాభిప్రాయ సేకరణ సదస్సులో కూడా పాల్గొని తమ అభిప్రాయములు స్వయముగా తెలుపవచ్చును.

సం/–
ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము,కర్నూలు

ప్రదేశం : కర్నూలు,
తేది : 07.11.2025

కోలుకుంటున్న శిశువు

నందికొట్కూరు, న్యూస్‌టుడే: నందికొట్కూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో వదిలేసిన ఆడ శిశువు కోలుకుంటున్నట్లు ఐసీడీఎస్ సీడీపీఓ మంగవల్లి తెలిపారు. మండల పరిధిలోని కొణిదేల గ్రామానికి చెందిన దంపతులు పదేళ్ల క్రితం నందికొట్కూరు పట్టణానికి వచ్చి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మద్యానికి బానిసైన కుటుంబ సభ్యులు ఆర్థిక స్థోమత సరిగా లేక జీవనం దుర్భరంగా మారింది. చిన్న కుమార్తె కూడా మద్యానికి బానిసై గతంలో రెండుసార్లు గర్భం దాల్చి ఇద్దరు శిశువులకు జన్మనిచ్చింది. వారిని ఇతరులకు విక్రయించగా భారీగా డబ్బులు రావడంతో అదే వ్యాపారంగా ఎంచుకున్నట్లు తెలుస్తోంది. తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించడంతో మూడోసారి గర్భం దాల్చి ఆడ శిశువుకు జన్మనిచ్చింది. శిశువును గురువారం సామాజిక ఆరోగ్యం కేంద్రానికి తీసుకెళ్లడంతో విషయం వెలుగులోకి వచ్చింది. శిశువును పోలీసులు ఐసీడీఎస్ వారికి అప్పగించగా.. వారు నంద్యాల సంరక్షణ కేంద్రానికి తరలించి చేతులు దులిపేసుకున్నారు. ఇద్దరు శిశువులను ఎవరికి, ఎక్కడ విక్రయించారన్న విషయాలను వెలుగులోకి తీసుకురావాల్సినా.. ఈ దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం లేదు.

కారు ఢీకొని పూజారి మృతి

గిరీష్ కుమార్ (పాతచిత్రం)

బేతంచెర్ల, న్యూస్‌టుడే: కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన పట్టణ సమీపంలో కొలుములపల్లె వెళ్లే క్రాస్ రోడ్డులో 340బీ జాతీయ రహదారిపై శుక్రవారం జరిగింది. బేతంచెర్లకు చెందిన జంగం శివుడు కుమారుడు జంగం గిరీష్ కుమార్(37) గోరుమానుకొండ మెట్ట వద్ద కనుమ ఆంజనేయస్వామి ఆలయంలో పూజారి. కొలుములపల్లె గ్రామానికి వెళ్లి తిరిగి ద్విచక్ర వాహనంపై బేతంచెర్లకు వస్తుండగా.. 340బీ జాతీయ రోడ్డు దాటుతుండగా కర్నూలు వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. గిరీష్ కుమార్ తల, కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. బేతంచెర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్సల అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఏఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. మృతుడికి భార్య రాణి, పిల్లలు వంశీ, స్వాతి ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు..

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తిని లారీ ఢీ కొట్టిన ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన డోన్ జాతీయ రహదారిలోని భారత్ దాబా సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. గుత్తి మండలం బేతపల్లి గ్రామానికి చెందిన విజయరాజు(25) పని నిమిత్తం డోన్‌కు వచ్చి తిరిగి వెళుతుండగా లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో విజయరాజుకు తీవ్ర గాయాలు కాగా స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

హత్యాయత్నం కేసులో నిందితులకు జైలు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: సంజామల మండలం రెడ్డిపల్లె-పేరుసోముల మధ్య 2016లో జరిగిన హత్యాయత్నం ఘటనకు సంబంధించిన నిందితులకు ఆళ్లగడ్డ సీనియర్ సివిల్ కోర్టు రెండేళ్ల జైలుశిక్ష, రూ.5 వేల చొప్పున జరిమానా విధించింది. ఏపీపీ శివప్రసాదరావు తెలిపిన వివరాల మేరకు.. రెడ్డిపల్లెకు చెందిన నెమలి లక్ష్మీనారాయణరెడ్డి, నెమలి లక్ష్మీరెడ్డిలపై అదే గ్రామానికి చెందిన సూర్యనారాయణ, హనుమంతరెడ్డి, కరిం బాషా, ఓబయ్య, వెంకటరెడ్డి, ఇమాములు, ఫకుర్ బాషా కత్తులతో దాడి చేశారు. అప్పటి కోవెలకుంట్ల సీఐ కేశవరెడ్డి కేసు నమోదు చేశారు. నేర నిరూపణ కావడంతో సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఎస్.శైలజ నిందితులకు శిక్ష ఖరారు చేస్తూ తీర్పునిచ్చారు. కేసు విచారణ దశలోనే ఇద్దరు నిందితులు మరణించినట్లు ఏపీపీ తెలిపారు.

మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి..

ఆళ్లగడ్డ, ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ గ్రామీణ ప్రాంతాల్లో మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి ఆళ్లగడ్డ న్యాయస్థానం 10 రోజుల జైలుశిక్షతో పాటు, జరిమానా విధించినట్లు సీఐ మురళీధర్‌రెడ్డి అన్నారు. కొన్ని రోజులు క్రితం వాహనాల తనిఖీల్లో పట్టణానికి చెందిన షేక్ మహమ్మద్, దస్తగిరి, హుసేన్ బాషా మద్యం తాగి తమకు పట్టుబడ్డారన్నారు. వీరిని న్యాయస్థానంలో హాజరు పరచగా జైలుశిక్ష, జరిమానా విధిస్తూ తీర్పు చెప్పినట్లు సీఐ తెలిపారు.

EENADU Classifieds

EDUCATION

కడప & ప్రొద్దుటూరులో గల కళాశాలలో మెడికల్, డిప్లొమా కోర్సులు DMLT, DOA, DOM, DECG, DRGA, DMST (ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్), DMIT-(CT/MRT టెక్నీషియన్), DMPHA (M) శానిటరి ఇన్‌స్పెక్టర్ అడ్మిషన్లు జరుగుచున్నవి. అర్హత: ఇంటర్ (ఎనీ గ్రూప్). Cell : 74166 23777, 74165 23777. అర్హత గల వారికి స్కాలర్‌షిప్ కలదు. చివరి తేదీ: 10-11-2025.

నంద్యాల జిల్లా బనగానపల్లె నెహ్రూ హైస్కూల్ నందు ప్రైమరి, మిడిల్, హైస్కూల్ సెక్షన్లకు బోధించుటకు అన్ని సబ్జెక్టులకు రెసిడెన్షియల్ మరియు డే స్కాలర్ స్టాఫ్, రికార్డ్ అసిస్టెంట్, క్లర్కులు, పిఈటిలు, హాస్టల్ వార్డెన్లు, కేర్ టేకర్లు, ఆయాలు, సెక్యూరిటీ, అటెండర్లు కావలెను. ✆ 63020 26495/ 95501 31444, 94410 56875.

కర్నూలు 1 టౌన్ నందు గల మెడికల్ ఏజెన్సీలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత. ✆ 80965 52024.

TO LET

3BHK House for Rent Near NCC Canteen Dinnedevarapadu Road Rent: 12500/month. Ph: 8105084843 Kurnool -2

SECURITY GUARDS

నంద్యాల పట్టణంలో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్ మరియు సెక్యూరిటీ గార్డులు కావలెను. Ph: 80088 00542 / 99590 78268.

JOBS

Wanted ICCU Nurses, Receptionist Lady Cathlab / Echo Technician, Pharmacist Sri Vijaya Durga Cardiac Centre, Gayathri Estates, Kurnool. Cell: 95029 23838, 86986 05193.

హోటల్ నందు పనిచేయుటకు నాన్ వెజ్ వంట మాస్టర్, సప్లయర్ & క్లీనింగ్ పనివారు కావలెను. మాస్టర్ జీతం: 22 వేలు - 27 వేల వరకు అనుభవాన్ని బట్టి. సెల్: 84980 66082.

పిండి వంటలలో అనుభవము కలిగిన మహిళలకు మా యొక్క స్వీట్ షాప్ నందు పనిచేయుటకు అవకాశం కలదు. ✆ 85550 07342, 97006 87058.

THE EENADU WAY CLASSIFIEDS — అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.

కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.

ప్రకటనలపై 5% GST వర్తించును.

వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నంద్యాల

•నంద్యాల •నందికొట్కూరు •శ్రీశైలం •పాణ్యం

ఎన్‌ఎండీ ఫరూక్‌ను ఆహ్వానిస్తున్న సీవీ కృష్ణారెడ్డి

రాయలసీమ స్నాతకోత్సవానికి ఆహ్వానం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: రాయలసీమ విశ్వవిద్యాలయం 4వ స్నాతకోత్సవానికి హాజరు కావాలని మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్‌ను విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ సీవీ కృష్ణారెడ్డి ఆహ్వానించారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కలిసి ఆయనకు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. నేషనల్ విద్యాసంస్థ అధినేత డా. ఎస్.ఇంతియాజ్ అహ్మద్, ప్రిన్సిపల్ వేణుగోపాల్, విశ్వవిద్యాలయం ప్రతినిధులు శరత్, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం జలాశయం నీటిమట్టం 884 అడుగులు

సున్నిపెంట సర్కిల్: శ్రీశైలం జలాశయం నీటిమట్టం శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయానికి 884 అడుగులు, నీటినిల్వ 210.0320 టీఎంసీలుగా నమోదైంది. జూరాల, సుంకేసుల నుంచి 37,020 క్యూసెక్కుల నీరు శ్రీశైలానికి వస్తోంది. కుడి, ఎడమగట్టు జలవిద్యుత్తు కేంద్రాల్లో విద్యుదుత్పత్తి చేస్తూ 62,315 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

మిడుతూరు, న్యూస్‌టుడే : ?: మండలంలోని చౌట్కూరు గ్రామంలో మినీ ట్యాంకు పరిసరాలు మురుగుతో అధ్వానంగా మారాయి. - గౌడ్, చౌట్కూరు.

✔: ట్యాంకు పరిసరాలను శుభ్రం చేయిస్తాం. బ్లీచింగ్ చల్లి దుర్గంధం రాకుండా చర్యలు తీసుకుంటాం. - వినయ్, గ్రామ కార్యదర్శి

?: మిడుతూరు బీసీ కాలనీలోని చివరి వీధిలో సీసీ రోడ్లపై మురుగు నిలుస్తోంది. పాఠశాలలకు వెళ్లే బాలబాలికలు ఇబ్బంది పడుతున్నారు. - శ్రీను, బీసీ కాలనీ.

✔: బీసీ కాలనీలో సీసీ రోడ్లపై నిలిచిన మురుగు తొలగిస్తాం. - కల్యాణ్ సింగ్, తాత్కాలిక కార్యదర్శి

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: గౌడు కేంద్రంలో ప్రైవేటు ఆసుపత్రి పక్కన ఖాళీ స్థలంలో వర్షపు నీరు నిలిచి రంగుమారింది. మురుగు నుంచి దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. - రాఘవేంద్ర, వ్యాపారి.

✔: వర్షపు నీటిని తొలగించి బ్లీచింగు పౌడరు చల్లుతాం. - జీవన్, శానిటరీ ఇన్‌స్పెక్టరు.

?: ప్రభుత్వ పాఠశాల ఎదురుగా ఉన్న రహదారి పక్కన పైపులైను మరమ్మతుల కోసం గుంత తవ్వి నెల రోజులైనా పూడ్చలేదు. వాహనదారులు గుంతలో పడే అవకాశం ఉంది. - శ్రీను, స్థానికుడు.

✔: గుంతను పూడ్చివేయిస్తాం. - షాహీర్‌బాషా, పురపాలక ఏఈ.

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని జెండమాన్‌వీధిలో తాగునీరు సరిగా రావడం లేదు. - సుదర్శన్‌రెడ్డి, స్థానికుడు

✔: రోజు నీరు వచ్చేలా చర్యలు చేపడతాం. - నాగభూషణంరెడ్డి, పురపాలక డీఈ

?: నంద్యాల పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీ వెనుక వీధిలో వీధికుక్కల బెడద అధికమైంది. బయటికెళ్లాలంటే భయంగా ఉంది. - గోపాల్, స్థానికుడు

?: వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ వెనుక వీధి నడిగడ్డలో కుక్కలు చిన్న పిల్లలను గాయపరుస్తున్నాయి. - షబానా, స్థానికురాలు.

✔: త్వరలోనే కుక్కలను పట్టించి సమస్య పరిష్కరిస్తాం. - లక్ష్మీనారాయణశర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

కూలిన మట్టిమిద్దె.. తప్పిన ప్రమాదం

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: మండలంలోని పెద్దదేవళాపురం గ్రామంలో ఓ మట్టిమిద్దె కూలింది. గ్రామానికి చెందిన వరలక్ష్మి అనే మహిళకు చెందిన మట్టిమిద్దె ఇటీవల తుపాను కారణంగా కురిసిన వర్షాలకు పూర్తిగా తడిసి, దంతెల్లో నీరు దిగి గురువారం రాత్రి కూలినట్లు బాధితురాలు తెలిపారు. కూలే సమయంలో తన కుమారుడు వంశీధర్‌రెడ్డితో ఇంట్లోనే నిద్రిస్తున్నామని, శబ్దం రావడంతో పరుగులు పెట్టి ప్రాణాలు కాపాడుకున్నామని వివరించారు.

పాఠశాలలో వాగ్వాదం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థి మాలధారణతో కళాశాలకు వెళ్లడంతో అధ్యాపకుడు కింద కూర్చోమని చెప్పటంతో వాగ్వాదం జరిగింది. కళాశాలలో యూనిఫాంతో రాని విద్యార్థులు తరగతి గదిలో కింద కూర్చోవాలని చెప్పారు. తాను మాల వేసుకున్నానని చెప్పినా.. వినకుండా కింద కూర్చోమని చెప్పారని విద్యార్థి తెలిపారు. ఆయన బయటకు వచ్చి మిగితా స్వాములకు చెప్పడంతో వారు కళాశాలకు రావడంతో స్వల్ప వాగ్వాదం జరిగింది. తాను తరగతిలో కూర్చోమని చెప్పినట్లు ఉపాధ్యాయుడు తెలిపారు. ప్రిన్సిపల్ సుంకన్నకు ఫిర్యాదు చేయగా.. మరోసారి పునరావృతం కాకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు.

విక్రయించలేక.. దాచుకోలేక

◆ మొక్కజొన్న రైతులకు తప్పని ఇక్కట్లు

పరిశీలన

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల, నందికొట్కూరు, పాణ్యం, శ్రీశైలం నియోజకవర్గాల్లో ఈ ఖరీఫ్‌లో మొక్కజొన్న పంటను విస్తారంగా సాగు చేశారు. దిగుబడులు వచ్చిన తర్వాత పంటకు గిట్టుబాటు ధర లేకుండా పోయింది. క్వింటాలు రూ.1500 నుంచి రూ.1800 ధర పలుకుతుంది. ఇంతవరకు ఎక్కడా కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదు. ఎప్పుడు ఏర్పాటు చేస్తారా? అని రైతులు ఎదురుచూస్తున్నారు. రైతు సేవా కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. మరోవైపు గోదాముల్లో నిల్వ చేసుకునే అవకాశం లేకపోవడంతో రైతులు రోడ్ల మీదనే 'రాశులు' పోశారు. కొంత మంది కల్లాల్లో దాచుకోగా.. మరి కొందరు రోడ్ల మీద ఆరబెట్టారు. కొందరు తమ వద్దనే ఉంచుకున్నారు. మరికొంతమంది అసలు పంటనే కోయలేదు. వీటిని కూడా వర్షం నిండా ముంచెత్తింది.

సాగైన మొక్కజొన్న: 64 వేల ఎకరాలు
వచ్చిన దిగుబడులు: 1.24 లక్షల మెట్రిక్ టన్నులు
నీట మునిగిన పంట: 4,500 హెక్టార్లు
తడిసిన పంట: 23 వేల టన్నులు

కేసీ కాల్వ వెంట ఆరబెట్టుకున్న మొక్కజొన్నలు

ఇంత కష్టం ఎప్పుడూ పడలేదు: కృష్ణ, నందికొట్కూరు



నందికొట్కూరు, న్యూస్‌టుడే: ఐదేళ్లుగా వ్యవసాయం చేస్తున్నాను. ఈ ఏడాది పడినంత కష్టం ఎప్పుడూ పడలేదు. పంట విత్తినప్పటి నుంచి నూర్పిడి వరకు వర్షం విడవకుండా పడింది. 15 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేసుకున్నాను. పంట చేతికి వచ్చే సమయంలో ధరాఘాతంతో అల్లాడుతున్నాం. గోదాములో దాచుకునేందుకు క్వింటాకు రూ.60 ఖర్చు వస్తుంది.

ఆరబెట్టుకొని అమ్ముకోవడం సవాల్: జమీలాబీ, కొణిదేల

పంట దిగుబడులను ఆరబెట్టుకొని అమ్ముకోవడం సవాల్‌గా మారింది. నాలుగు ఎకరాల్లో సాగు చేసుకున్నాను. నూర్పిడి నుంచి వారం రోజులు వర్షం పడుతుండటంతో నరకం అనుభవించాం. వర్షం తగ్గుముఖం పట్టిందని ఆరబెట్టుకుంటే చినుకులు రాలుతుండేవి. వారం రోజులకు కూలీలు ఖర్చు రూ.18వేలు అయ్యాయి.

20 రోజులుగా ఆరబోస్తున్నాం: దరగయ్య, రైతు, కరివేన

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఎనిమిది ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశాను. ఎకరాకు రూ.30 వేలు ఖర్చైంది. వర్షాలు పంటను ముంచేశాయి. 20 రోజుల క్రితం పంటను కోసి కల్లెంలో ఆరబోశాను. అప్పటి నుంచి వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. ఆత్మకూరు సమీపంలోని ఓ మల్బరీ షెడ్డుకు తరలించడానికి రూ.12 వేలు ఖర్చైంది. రెండు రోజులుగా వర్షం లేకపోవడంతో కరివేన వద్దకు తరలించడానికి మళ్లీ రూ.12 వేలు అయ్యింది.

రూ.1500కే విక్రయించాను : మస్తాన్, గడివేముల

గడివేముల, న్యూస్‌టుడే: 12 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశాను. ఎకరాకు రూ.30 వేలు పెట్టుబడి పెట్టగా.. 15 క్వింటాళ్లు మాత్రమే వచ్చింది. కోసిన వెంటనే వారం రోజుల పాటు వర్షం కురిసింది. మద్దతు ధర రూ.2475 ఉన్నా.. రూ.1500 రూపాయలకే విక్రయించాల్సి వచ్చింది.

పంట నేలవాలింది : నూర్‌బాషా, సోమాపురం

3.5 ఎకరాల్లో సాగు చేశాను. వర్షాలతో పంటను కోయలేదు. పంట వర్షాలకు పడిపోయింది. కంకులు రాలిపోయి, మొలకలు వస్తున్నాయి. దెబ్బతిన్న పంటలకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలి.

పాఠశాలలో అడుసు తొక్కాల్సిందే

నందికొట్కూరు పట్టణం బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు అడుసు తొక్కాల్సి వస్తుంది. పాఠశాలకు రావాలన్నా, ఇళ్లకు వెళ్లాలన్నా బురద నీటిలో నడవాల్సిందే. పాఠశాలలో 900మంది విద్యార్థులు ఉన్నారు. మూడు రోజుల క్రితం కురిసిన వర్షాలతో మైదానం బురదమయమైంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నందికొట్కూరు

స్తంభం ఒరిగి.. ప్రమాదకరంగా మారి

కర్నూలు-గుంటూరు ప్రధాన రహదారిలో రఘునాథ్ కేంద్రంలో ఉన్న బటర్ ఫ్లై వీధి స్తంభం ప్రమాదకరంగా మారింది. గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఒకవైపునకు ఒరిగిపోయింది. పురపాలక సంఘంలో ప్రధాన రహదారి కావటంతో వేల సంఖ్యలో భారీ, చిన్న వాహనాల్లో ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. స్తంభం కూలిపోతే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అధికారులు స్తంభాన్ని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఆత్మకూరు పట్టణం

దారిలో దుర్గంధం.. ప్రయాణం ఇబ్బందికరం

ఆత్మకూరు నుంచి వడ్లరామాపురం గ్రామానికి వెళ్లే రస్తాలో మున్సిపాలిటీ పరిధిలో సేకరించిన చెత్తను కుప్పలుగా వేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు చెత్త కుళ్లి దుర్గంధం వెదజల్లుతోంది. మున్సిపల్ సిబ్బంది బ్లీచింగ్ పౌడర్ చల్లినా దుర్వాసన వస్తుండడంతో వివిధ వాహనాల్లో అటువైపు వెళ్లే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలి. – న్యూస్‌టుడే, ఆత్మకూరు

భవనాశి ఉద్ధృతి.. రహదారి దెబ్బతిని

మొంథా తుపాను ప్రభావంతో శివభాష్యంసాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువకు నీరు వదలడంతో భవనాశి వాగు ఉద్ధృతంగా ప్రవహించింది. వడ్లరామాపురం గ్రామం నుంచి కొట్టాల చెరువు గూడెం, రైతుల పంట పొలాలకు వెళ్లే రస్తాలో వరద ఉద్ధృతికి రహదారి దెబ్బతింది. ఈ దారిలో మల్లెలమ్మ చెరువు కింద దాదాపు 500 హెక్టార్ల ఆయకట్టు ఉంది. రైతులు ఇబ్బంది పడుతున్నారు. - న్యూస్‌టుడే, ఆత్మకూరు

కాలినడకన శ్రీశైలానికి పాదయాత్ర

గడివేముల, న్యూస్‌టుడే : గని గ్రామస్థులు కాలినడకన శ్రీశైలం చేరుకున్నారు. ఆ గ్రామస్థులు కార్తిక మాసంలో 39ఏళ్లుగా పాదయాత్రతో శ్రీశైలం చేరుకుని స్వామివారిని దర్శించుకుంటున్నారు. పాదయాత్ర కమిటీ వారు భక్తులకు అన్నప్రసాదాలు ఏర్పాటు చేశారు. నాగలూటి, భీముని కొలను మీదుగా శుక్రవారం శ్రీశైలం చేరుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

భీముని కొలనులో గని గ్రామస్థులు

సంక్షిప్త సమాచారం

మహానంది: మండలంలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పలు విద్యుత్ ఉపకేంద్రాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఉంటాయని ఏఈఈ ప్రభాకరరెడ్డి తెలిపారు. రైతులకు శనివారం రాత్రి 12 నుంచి ఆదివారం ఉదయం 9 గంటల వరకు త్రీఫేస్ పవర్‌ను సరఫరా చేస్తామన్నారు.

నంద్యాల రైతునగరం: పట్టణంలోని డీ2 విద్యుత్తు సెక్షన్ పరిధిలో శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రామయ్య ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అంతరాయం ఉంటుందన్నారు.

నంద్యాల పట్టణం: రైతుల శ్రేయస్సు కోసం ఆచార్య ఎన్జీ రంగా కృషి చేశారని విశ్రాంత శాస్త్రవేత్త డా.రవీంద్రనాథ్ పేర్కొన్నారు. రైతు సమాఖ్య అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎన్జీ రంగా జయంతిని నిర్వహించారు.

సీతారామాపురం(మహానంది): మహానంది మండల సీతారామాపురం గ్రామంలో మండల విద్యుత్‌శాఖ ఏఈఈ ప్రభాకరరెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ఆర్డీఎస్ఎస్ త్రీఫేస్ విద్యుత్తు పనులకు భూమిపూజ నిర్వహించారు.

గడివేముల: గడివేముల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహించారు. టీచ్‌టూల్స్ పై శిక్షణ ఇచ్చినట్లు మండల విద్యాధికారులు సుబ్బరామిరెడ్డి, రాజేంద్రప్రసాద్ తెలిపారు.

పగిడ్యాల: లక్ష్మాపురం డా.బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు పోక్సో చట్టంపై ముచ్చుమర్రి ఎస్సై నరేంద్ర అవగాహన కల్పించారు.

ఆత్మకూరు: మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యం, పంట నష్టపరిహారంపై ఈనెల 10న రైతు సంఘాల ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, మండల కార్యదర్శి వీరన్న డిమాండ్ చేశారు.

ఆత్మకూరు పట్టణం: అక్టోబరు విప్లవ రోజును పురస్కరించుకుని సీపీఎం కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు.

సున్నిపెంట సర్కిల్: శ్రీశైలం దేవస్థానంలో పనిచేస్తున్న కార్మికులకు దేవస్థానం తరపున ఉచిత బస్సు సౌకర్యానికి చర్యలు తీసుకోవాలని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డిని కోరినట్లు టీయూసీఐ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆశీర్వాదము ప్రకటనలో తెలిపారు. వెలుగోడు మండలం, వేల్పనూరు గ్రామంలోని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి స్వగృహంలో ఆయన్ను కలిసి పలు సమస్యలను వివరించారు.

నంద్యాల రైతునగరం: సీఐటీయూ పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో పట్టణ మహాసభను నిర్వహించారు. నూతన కమిటీ అధ్యక్షులుగా మహమ్మద్ గౌస్, కార్యదర్శిగా వెంకటలింగం, కోశాధికారిగా సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా లక్ష్మణ్, సునీత, ఈశ్వరమ్మ, బాలదుర్గన్న, సహాయ కార్యదర్శులుగా పుల్లా నరసింహులు, గోపాల్, పద్మ, ఆంజనేయులను ఎన్నుకున్నారు. ప్రజా, కార్మిక సమస్యపై పోరాడుతామని నూతనంగా ఎన్నికైన నాయకులు అన్నారు.

మహానందిలో ప్రత్యేక పూజలు

మహానంది, న్యూస్‌టుడే: సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం మహానందిలో పలువురు గంగా కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వర స్వామివార్లను పూజించుకున్నారు. రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ తోళ్ల మంజునాథ్, జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా సమన్వయకర్త చింత సురేష్‌బాబుతోపాటు పలువురు శుక్రవారం వచ్చారు. పూజల అనంతరం అలంకార మండపంలో ప్రోటోకాల్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్య సత్కరించగా.. దేవస్థానం పండితులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.

ఆశీర్వాదం పొందిన మంజునాథ్ తదితరులు

● మహానందికి వచ్చిన దక్షిణ మధ్యరైల్వే ఐజీ ఎం.ఎస్.ఆరోమాసింగ్ ఠాకూర్‌కు ప్రోటోకాల్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్య స్వాగతం పలికారు. ఆమె అభిషేకాలు, కుంకుమార్చనల పూజలు చేశారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచాలి

నంద్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంతో కలిగే ప్రయోజనాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని డీపీఎం శ్రీనివాసులు, అడిషనల్ డీపీఎం అబ్దుల్ సలాం అన్నారు. నంద్యాలలో వారం రోజుల పాటు నిర్వహించిన శిక్షణ శుక్రవారం ముగిసినట్లు తెలిపారు. ఆళ్లగడ్డ, ఆత్మకూరు, నంద్యాల డివిజన్లకు చెందిన 74 మంది టీ ఐసీఆర్‌పీలకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.

కార్మిక, కర్షక హక్కుల సాధనకు ఉద్యమించాలి

మాట్లాడుతున్న రమేష్ కుమార్

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: రష్యా విప్లవ స్ఫూర్తితో కార్మిక, కర్షక హక్కుల కోసం ఉద్యమించాలని పార్టీ శ్రేణులకు సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌కుమార్ పిలుపునిచ్చారు. పట్టణంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..సోషలిజం రాజ్యస్థాపనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. పోరాడి సాధించుకున్న పని గంటల తగ్గింపును మోదీ ప్రభుత్వం పెంచి కార్మికులకు అన్యాయం చేస్తోందన్నారు. నాయకులు నాగరాజు, రామచంద్రుడు, ఏసురత్నం, నరసింహనాయక్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

శక్తి యాప్‌తో మహిళలకు రక్ష

ఈర్నపాడు(బండిఆత్మకూరు), న్యూస్‌టుడే: శక్తి యాప్‌తోనే మహిళలకు రక్ష అని శక్తి టీం బృందం సభ్యులు స్నేహలత, ప్రసాద్, రఫి, వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని ఈర్నపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ క్రైం, బాల్య వివాహాలు, ర్యాగింగ్ తదితర వాటి గురించి విద్యార్థినులకు వివరించారు. శక్తి యాప్‌ను తమ ఇళ్లల్లో ఉన్న చరవాణుల్లో డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు. ప్రధానోపాధ్యాయురాలు మాధురి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు

మహానంది, న్యూస్‌టుడే: వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తప్పవని డీఆర్వో హైమావతి స్పష్టం చేశారు. మహానంది గ్రామంలో గురువారం ప్రజా అవగాహనతోపాటు వన్యప్రాణుల సంరక్షణకు సంబంధించి డప్పుతో చాటింపు వేయించారు. ఆమె మాట్లాడుతూ..1972 చట్టం ప్రకారం కఠిన చర్యల్లో భాగంగా ఏడేళ్ల కఠిన కారాగార జైలు శిక్ష ఉంటుందన్నారు. అటవీ జంతువుల సంహారం, మాంసం తరలింపు వంటివి చేసే సమాచారం తెలియజేస్తే నగదు పారితోషికం అందజేస్తామన్నారు.

11, 14 తేదీల్లో పరీక్షలు నిర్వహించొద్దు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యాశాఖ నవంబరు 10 నుంచి నిర్వహించనున్న ఎస్ఏ1 పరీక్షలను 11, 14 తేదీల్లో కాకుండా ఇతర తేదీల్లో నిర్వహించాలని ఆల్ ముస్లిం మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్(ఆల్‌మేవా) రాష్ట్ర అధ్యక్షుడు ఇమ్రాన్ పాషా, గౌరవాధ్యక్షుడు అబులైస్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఆల్మేవా కార్యాలయంలో శుక్రవారం ఆల్మేవా నాయకులు సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ..నవంబరు 11వ తేదీ మౌలానా అబుల్ కలాం జయంతి, జాతీయ విద్యా దినోత్సవమని, 14న చిల్డ్రన్స్ డే సందర్భంగా పిల్లలకు పరీక్షలు నిర్వహించకూడదన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సలీం, రాష్ట్ర బాధ్యులు సైపుల్లా, అమీరుద్దీన్, షఫీవుల్లా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇమ్రాన్ పాషా

చిత్రాలు గీసి.. ప్రతిభ చాటి

నందికొట్కూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు చిత్రాలు వేసి.. ప్రతిభ చాటారని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సావిత్రి పేర్కొన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా బాలికల ఉన్నత పాఠశాలలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో అఫ్రీన్, పావని, హర్షవర్ధిని ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయులితోపాటు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

చిత్రలేఖనం పోటీలో బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు

గెలిచిన వారికి బహుమతులు అందజేసిన ఉపాధ్యాయులు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: పోటీ పరీక్షల్లో పాల్గొంటే విద్యార్థుల ప్రతిభ వెలికి వస్తుందని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళి కృష్ణ స్పష్టం చేశారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో 'చిత్ర లేఖన పోటీలు' నిర్వహించారు. ఉత్తమ చిత్రాలు గీసి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన శిరీష, షాహీద్, సాయి మంజునాథ్‌లకు ప్రధానోపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు శివప్రసాదు, నందీశ్వరుడు, చంద్రశేఖర్ నాయుడు, కిరణ్‌బాబు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చిత్రాలు గీస్తున్న విద్యార్థులు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయ బృందం

గడివేముల పోలీస్‌స్టేషన్ తనిఖీ

గడివేముల, న్యూస్‌టుడే: గడివేముల పోలీస్‌స్టేషన్‌ను డీఎస్పీ మందా జావళి ఆల్ఫోన్స్ శుక్రవారం తనిఖీ చేశారు. స్టేషన్‌లో రికార్డులు పరిశీలించారు. మండలంలో శాంతి భద్రతల పరిస్థితిపై ఆరా తీశారు. అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎస్సై నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న డీఎస్పీ మందా జావళి ఆల్ఫోన్స్

చదరంగంలో చెడుగుడే

◆ జాతీయస్థాయిలో రాణిస్తున్న విద్యార్థి

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణానికి చెందిన విద్యార్థి చదువుతోపాటు చదరంగంలో రాణిస్తూ.. అందరి మన్ననలు పొందుతున్నాడు. బాలాజీ కాంప్లెక్స్‌కు చెందిన నాగరాజు, నాగమణి దంపతుల కుమారుడు లక్ష్మీ సందీప్. ఇంటర్ చదువుతున్నాడు. చిన్నప్పటి నుంచి చదువుతోపాటు చదరంగంపై ఆసక్తి చూపేవాడు. తల్లిదండ్రులు గుర్తించి, ప్రోత్సహించడంతో ఆయా స్థాయిల్లో రాణిస్తూ.. పతకాలు కొల్లగొడుతున్నాడు.

తల్లిని చూసి ఆన్‌లైన్‌లో సాధన

తల్లి చదరంగం ఆడుతుంటే చూసిన కుమారుడు ఆన్‌లైన్‌లో సాధన చేసేవాడు. గమనించిన తల్లి ఎలా ఆడాలో నేర్పించారు. పాఠశాలలో, బయట ప్రత్యేకంగా శిక్షణ ఇప్పించారు. చదువులో ప్రథమస్థానాల్లో నిలుస్తూ.. చదరంగంలోనూ సత్తా చాటుతున్నాడు.

లక్ష్మీ సందీప్

సాధించిన విజయాలు.. అందుకున్న పతకాలు

- 2018 జూన్‌లో జరిగిన ఓపెన్ చదరంగం పోటీల్లో ప్రథమ స్థానం.
- 2018లో జులైలో కర్నూలులో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో ద్వితీయ స్థానం. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక.
- 2018 ఆగస్టులో కర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అండర్-17 విభాగంలో ప్రతిభ కనబరిచి అందుకున్న బహుమతి.
- ఈ ఏడాది ఆగస్టు 5న నంద్యాలలో జిల్లాస్థాయి చదరంగం పోటీల్లో ప్రథమ స్థానం.
- ఆగస్టు 8, 9వ తేదీల్లో రాష్ట్రస్థాయి రేటింగ్ పోటీల్లో ప్రశంసాపత్రం.
- సెప్టెంబరు 14, 15 నంద్యాలలో జరిగిన రేటింగ్ పోటీల్లో ప్రశంసాపత్రం.
- ఈనెలలో కర్నూలులో జరిగిన అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసాపత్రం.
- నంద్యాలలో ఆదివారం నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో 9వ స్థానంలో నిలిచి నగదు బహుమతి.

దేశభక్తిని జాగృతం చేయడానికి వందేమాతరం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: వందేమాతరం గేయం 150ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శారదా విద్యాపీఠంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాన ఆచార్యులు వెంకటకృష్ణయ్య మాట్లాడుతూ..దేశభక్తిని జాగృతం చేయడానికి వందేమాతర కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు.

సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

నందికొట్కూరు: ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పట్టణంలోని అంబేడ్కర్, పొట్టిశ్రీరాములు, పటేల్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి తెలిపారు. అనంతరం విద్యార్థులు త్రివర్ణ పతాకంతో ర్యాలీ నిర్వహించారు.

పాణ్యం గ్రామీణం: పాణ్యంలో విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు ఎంఈవో కోటయ్య తెలిపారు.

మహానంది: మండల కేంద్రం ఎం.తిమ్మాపురంతోపాటు బుక్కాపురం, మహానంది తదితర గ్రామాల్లో వందేమాతరం ఆలపించి, ర్యాలీ చేపట్టారు. బుక్కాపురంలో కార్యదర్శి నాగేంద్రనాయక్ ప్రతిజ్ఞ చేయించారు.

ఆత్మకూరు: పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు దేశభక్తిపై అవగాహన కల్పించారు. భాజపా జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబాన, ప్రధానోపాధ్యాయులు ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

మహానంది: తిమ్మాపురంలో ర్యాలీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

మనోధైర్యంతో క్యాన్సర్‌ను జయించవచ్చు

వెలుగోడు, న్యూస్‌టుడే: ప్రపంచాన్ని పీడిస్తున్న క్యాన్సర్ వ్యాధికి మనోధైర్యమే ప్రధాన మందు అని కమ్యూనిటీ హెల్త్ అధికారిణి సౌందర్య అన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకొని వెలుగోడు-2 సచివాలయ పరిధిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన రహదారి వెంట అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఏఎన్ఎం స్వాతి, సిబ్బంది చంద్రకళ, షాకిర, నజురున్, హుసేనమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. నోటి, రొమ్ము, గర్భసంచి క్యాన్సర్ లక్షణాలను వివరించారు. బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పవన్‌కుమార్, ఫార్మసిస్టు వీరాంజనేయులు, ల్యాబ్ టెక్నీషియన్ సోమేశ్వరి, సీహెచ్‌ఓ దీపిక బేబిజ్యోతి పాల్గొన్నారు.

మహానంది: మహానందిలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో మహబూబ్‌దౌల, వీఆర్వో కేవీ చలపతిరావు, గ్రామపంచాయితీ కార్యదర్శి భాస్కర్ పాల్గొన్నారు.

గడివేముల: గడివేములలోని శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో శుక్రవారం క్యాన్సర్ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు చిత్రాలు వేసి ప్రదర్శన నిర్వహించారు.

వెలుగోడులో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

(c) eenadu

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

కార్యకర్తలకు తెదేపా అండ

బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న బీసీ ఇందిరారెడ్డి

బనగానపల్లి: తెదేపా కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి ఇందిరారెడ్డి అన్నారు. బనగానపల్లికు చెందిన కె.ప్రతాప్ తెదేపా ప్రాథమిక సభ్యత్వం తీసుకున్నారు. ఇటీవల ఆయన మరణించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం బీసీ ఇందిరారెడ్డి పార్టీ కార్యకర్తల నిధి నుంచి బీమా మొత్తం రూ.5 లక్షల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆమె మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తలందరికి న్యాయం చేస్తామన్నారు. ప్రతాప్ కుటుంబానికి భవిష్యత్తులో అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

ప్యాపిలి: గోపాలనగరం, చిగురుమాను, బుజ్జిబాయి గ్రామాలకు శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ వినయ్‌కుమార్ తెలిపారు. రైతులకు ఇచ్చే విద్యుత్తు తెల్లవారుజామున 5 నుంచి ఉదయం 10 గంటల వరకు, మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 5 వరకు అందిస్తామని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

రుద్రవరం, న్యూస్‌టుడే: ?: మండల కేంద్రంలోని బలిజ కాలనీకి రెండు రోజుల నుంచి రాత్రి సమయాల్లో విద్యుత్తు సరఫరా నిలిచిపోతోంది. **- నరసింహ, కాలనీవాసి**

✔: విద్యుత్తు సరఫరా నిలిచిపోకుండా తగిన చర్యలు తీసుకుంటాం. **- రాజశేఖర్, విద్యుత్తుశాఖ ఏఈ**

అవుకు: ?: మండలంలోని చెర్లోపల్లెలోని ప్రధాన వీధి మురుగు కూపంలా మారింది. **- పుల్లయ్య, స్థానికుడు**

✔: సమస్య మా దృష్టికి రాలేదు. పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- సుధాకర్, పంచాయతీ కార్యదర్శి**

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: శిరివెళ్ల విద్యుత్తు కార్యాలయ సమీపంలోని అనధికారిక వేగ నియంత్రికలను తొలగించాలి. **- ఉశేనయ్య**

✔: అనధికారిక వేగనియంత్రికల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. **- అశ్విన్‌కుమార్, ఈవో, శిరివెళ్ల**

కోవెలకుంట్ల గ్రామీణం, న్యూస్‌టుడే: ?: బిజనవేముల గ్రామం కొత్తపేట దారి చివరి రెండు వీధుల్లో కాలువలు దాటేందుకు కల్వర్టు లేక ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. **- మద్దిలేటి, స్థానికుడు**

✔: పరిశీలించి చర్యలు చేపడతాం. **- సలీం బాషా, పంచాయతీ కార్యదర్శి**

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ?: పట్టణంలో పలు సచివాలయాల్లో సిబ్బంది సమయపాలన పాటించడం లేదు. **- శ్రీనివాసులు, బేతంచెర్ల**

✔: సచివాలయ సిబ్బందికి సమావేశం నిర్వహించి సమయానికి విధులకు వచ్చే విధంగా అవగాహన కల్పిస్తాం. **- హరిప్రసాద్, కమిషనర్**

?: బేతంచెర్ల పట్టణంలో కోటేశ్వర, తహసీల్దార్ కార్యాలయాలకు వెళ్లే దారిలో పందుల సంచారం అధికంగా ఉంది. వాహనదారులు రాకపోకలకు ఇబ్బందిపడుతున్నారు. **- చాంద్‌బాషా, బేతంచెర్ల**

✔: పందుల యజమానులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. **- హరిప్రసాద్, కమిషనర్**

ప్రయాణికుల భద్రతకు భంగం కలగనీయొద్దు

ఆర్పీఎఫ్ అధికారులు, సిబ్బందితో మాట్లాడుతున్న ఆర్పీఎఫ్ ఐజీ ఆరోమా సింగ్ ఠాకూర్

డోన్‌పట్టణం: రైల్వే స్టేషన్‌లో గానీ, రైళ్లలో ప్రయాణించే ప్రయాణికుల భద్రతకు ఎలాంటి భంగం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని దక్షిణ మధ్య రైల్వే ఆర్పీఎఫ్ ఐజీ ఆరోమా సింగ్ ఠాకూర్ ఆర్పీఎఫ్ అధికారులు, సిబ్బందికి సూచించారు. డోన్ రైల్వేస్టేషన్‌ను ఆమె శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమెకు ఉద్యోగులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం స్థానిక స్టేషన్ మేనేజర్ కార్యాలయంలోని వీవీపీ గదిలో ఏర్పాటు చేసిన సురక్ష సమ్మేళన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రైళ్లలో మాదకద్రవ్యాల రవాణాపై నిఘా పెంచాలని సూచించారు. రైల్వే ఆర్పీఎఫ్ బ్యారక్ ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఆర్పీఎఫ్ గుంతకల్లు డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ ఆకాష్‌కుమార్ జైస్వాల్, డోన్ ఆర్పీఎఫ్ సీఐ నాగభూషణ, ఆర్పీఎఫ్, జీఆర్పీ ఎస్సైలు లోకేష్, బిందుమాధవి, సిబ్బంది పాల్గొన్నారు.

మక్క.. గిట్టుబాటు కాక

◆ తుపానుతో తీవ్రంగా నష్టపోయిన రైతన్నలు

మట్టి కొట్టుకుపోయిన కంకులను ఆరేస్తున్న రైతు ఓబుల్‌రెడ్డి

మొంథా తుపాను మొక్కజొన్న రైతులకు తీరని నష్టం మిగిల్చింది. చేతికొచ్చిన పంట వానకు తడిసి మొలకలు వచ్చి అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు. వందల ఎకరాల్లో పంట దెబ్బతింది. పరిస్థితిపై 'న్యూస్‌టుడే' క్షేత్ర స్థాయిలో పరిశీలించగా రైతుల కన్నీటి గాథలే వినిపించాయి. పంట బాగా పండితే పిల్లల పెళ్లిళ్లు చేయాలని భావించిన తల్లిదండ్రుల ఆశలు అడియాశలయ్యాయి. పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని వాపోతున్నారు. - న్యూస్‌టుడే బృందం

కొడుకు పెళ్లి చేయాలనుకున్నా – శివరామలింగేశ్వర్‌రెడ్డి, ఓబులంపల్లె

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: నేను 11 ఎకరాల్లో మొక్కజొన్న వేశా. వానలకు పంట పూర్తిగా దెబ్బతింది. 330 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా.. 200 క్వింటాళ్లు మాత్రమే వచ్చింది. వాటిని క్వింటా రూ.1700 ప్రకారం విక్రయించా. సుమారు రూ.లక్ష వరకు నష్టపోవాల్సి వచ్చింది. వచ్చే ఏడాది మేలో కుమారుడి వివాహం చేయాల్సి ఉంది. పంటతో కాస్తయినా ఆదాయం వచ్చి ఉంటే పెళ్లి ఖర్చులకు ఉపయోగపడేది. కాని నష్టం రావడంతో దిక్కుతోచడం లేదు.

అప్పులే మిగిలాయి - వి.రంగయ్య, అవుకు

కోవెలకుంట్ల గ్రామీణం: నాకున్న 3 ఎకరాల సొంత భూమిలో మొక్కజొన్న సాగు చేశా. ఎకరానికి దాదాపు రూ.50 వేల వరకు పెట్టుబడి పెట్టా. అధిక వర్షాలకు తెగుళ్లు సోకి దిగుబడి తగ్గింది. ఎకరానికి 25 క్వింటాళ్ల దిగుబడే వచ్చింది. పంటను కర్నూలు మార్కెట్‌కు తీసుకెళితే క్వింటా రూ.1750 చొప్పున కొన్నారు. ఇంకా లారీ బాడుగ రూ.10 వేలు, హమాలీ కూలీలు రూ.3 వేలు అదనంగా చెల్లించా.

రూ.3 లక్షల నష్టమొచ్చింది – బాలరాజు, కోటకొండ

రుద్రవరం, న్యూస్‌టుడే: నేను 28 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశా. అందులో 12 ఎకరాల్లో పంట కోసి ధాన్యం ఆరబోయగా వర్షాలు కురవడంతో మొలకలు వచ్చాయి. కౌలు ఎకరాకు రూ.30 వేలు చొప్పున చెల్లించి, మరో రూ.30 వేలు చొప్పున పెట్టుబడి పెట్టా. దిగుబడి చూస్తే తీరా ఎకరాకు 18 క్వింటాళ్లు మాత్రమే వచ్చింది. 16 ఎకరాల్లో పంట నేలవాలి మొలకలొచ్చాయి. రూ.3 లక్షల వరకు నష్టమొచ్చింది.

గిట్టుబాటు ధర ప్రకటిస్తే మేలు – ఎర్రగుడి బాల వెంకటరెడ్డి, హుసేనాపురం



బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: దాదాపు 9 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశా. దిగుబడి ఎకరానికి దాదాపు 25 క్వింటాళ్ల వరకు వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం మార్కెట్లో రూ.1700-1850 వరకు పలుకుతోంది. ఎకరానికి రూ.30-40 వేలు ఖర్చు చేశా. గతేడాది క్వింటా రూ.2200 పలికింది. ఈ ఏడాది నష్టం తప్పడం లేదు. తడిసిన ధాన్యాన్ని చాలా తక్కువ ధరకు అడుగుతున్నారు. ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలి.

ప్రభుత్వమే కొనుగోలు చేయాలి – రాఘవరెడ్డి, జంబులదిన్నె

దొర్నిపాడు, న్యూస్‌టుడే: నాలుగు ఎకరాల్లో పంట వేశాను. తుపాను ప్రభావంతో పంట తడిసింది. ఎకరాకు 30 క్వింటాళ్లకు పైగా దిగుబడి రావాల్సి ఉండగా అధిక వర్షాల కారణంగా 20 క్వింటాళ్ల లోపే వస్తోంది. ఎకరాకు దాదాపు రూ.30 వేల వరకు పెట్టుబడి పెట్టా. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.

పాడి పశువుల పెంపకానికి విరివిగా రుణాలు

మాట్లాడుతున్న పశుసంవర్ధక శాఖ ఏడీ నాగరాజు

డోన్: పొదుపు సంఘాల్లోని మహిళలకు పాడిపశువుల పెంపకం, గొర్రెలు, మేకల యూనిట్లు, పొట్టేళ్ల పెంపకం యూనిట్లకు సుమారు రూ.10 కోట్ల వరకు రుణాలు ఇస్తారని పశువైద్య శాఖ ఏడీఏ నాగరాజు అన్నారు. ఎర్రగుంట్లలోని రైతు సేవా కేంద్రంలో శుక్రవారం పొదుపు మహిళలతో సమావేశం నిర్వహించారు. రాయితీ రుణాలను సద్వినియోగం చేసుకుని వాటి పెంపకం చేపట్టాలన్నారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా శ్రీనిధి మేనేజర్ చంద్రిక, పశువైద్యురాలు గౌసియాబేగం, సర్పంచి గిడ్డయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

బీరవోలు(బనగానపల్లి గ్రామీణం): క్రీడలతో మానసిక ఉల్లాసమే కాకుండా శారీరకంగా ధృడంగా ఉంటారని జేకేఆర్ సంస్థ అధ్యక్షుడు బ్రహ్మానందచారి పేర్కొన్నారు. మండల పరిధిలోని బీరవోలు ఎస్టీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో ఆయన ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటలపోటీలు, క్రీడలతో కలిగే లాభాలపై అవగాహన కల్పించారు.

రోడ్డంతా మడుగు.. ప్రయాణం బెరుకు

మండలంలోని కొండంపల్లె గ్రామంలో ప్రధాన రహదారి చిత్తడిగా మారింది. మురుగు కాల్వలు లేకపోవడంతో వాన నీరు రహదారిపై నిల్వ ఉంటోంది. ఎగువన ఉన్న ట్యాంకు వృథా నీరు సైతం రోడ్డుపై పారుతుండటంతో సమస్య నెలకొంది. అహోబిలానికి నిత్యం వందలాది వాహనాలు ఈ మార్గంలోనే తిరుగుతుంటాయి. మడుగు కారణంగా ద్విచక్ర వాహనదారులు జారి కింద పడిన ఘటనలు ఉన్నాయి. అధికారులు కాల్వలు ఏర్పాటు చేసి సమస్య తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బాచేపల్లె(ఆళ్లగడ్డ గ్రామీణం)

గుర్రపుడెక్క నింపేసింది

అవుకు జలాశయం నుంచి అదనపు నీళ్లు వెళ్లేందుకు వీలుగా ఏర్పాటు చేసిన మురుగు వాగు నిచ్చెనమెట్ల సమీపంలో ప్రమాదకరంగా మారింది. వాగులో గుర్రపు డెక్క పెరిగి పొలాలకు వెళ్లే వారు సమస్యలు ఎదుర్కొంటున్నారు. పశువులు, మేకలు నీటి కోసం దిగినప్పుడు వాటి మధ్య ఇరుక్కుపోయే ప్రమాదముంది. వాగు తీరం వెంట పెరిగిన ముళ్ల పొదలు అడవి పందులకు స్థావరాలుగా మారాయని గ్రామస్థులు చెబుతున్నారు. వాగు పూడికకు గురైందని వాపోతున్నారు. – న్యూస్‌టుడే, అవుకు

గోతుల దారి.. ఇబ్బందులే మరి

పట్టణం నుంచి ప్రవేశ, నిష్క్రమణ మార్గం(సర్వీస్ రోడ్డు) గోతులమయంగా ఉంది. శోభానాగిరెడ్డి ఘాట్ వద్ద 100 మీటర్ల రోడ్డు చిన్నపాటి వర్షానికి సైతం చిత్తడిగా మారుతోంది. బురద కారణంగా పలు వాహనాలు ఇర్కుకుని పోవడం, వాహనదారులు కింద పడటం సర్వసాధారణంగా మారింది. సర్వీస్ రోడ్డుకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

మరమ్మతులు.. ఎన్నాళ్లు?

మండలంలోని బనగానపల్లి- బేతంచెర్ల రహదారి గుంతలమయంగా ఉండటంతో సంబంధిత అధికారులు మరమ్మతుల కోసం గులకరాళ్లు వేశారు. అయితే తారు వేయకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అక్కడక్కడా గుంతలు కూడా ఏర్పడ్డాయి. ఈ దారిలో పెద్దసంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బనగానపల్లి గ్రామీణం

క్యాన్సర్‌పై అవగాహన ముఖ్యం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: క్యాన్సర్‌పై అవగాహన ఎంతో ముఖ్యమని పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా.నరసింహ అన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుని పట్టణంలోని సీహెచ్‌సీ నుంచి నాలుగు రహదారుల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు.

చాగలమర్రి: పట్టణంలోని 12వ వార్డులో ఆరోగ్య సూపర్‌వైజర్ రామలింగారెడ్డి ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధి లక్షణాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. స్థానిక వార్డులో తిరిగి ప్రజలకు వ్యాధి లక్షణాలపై అవగాహన కల్పించారు.

ఆళ్లగడ్డ గ్రామీణం: క్యాన్సర్‌పై ప్రజలు అవగాహన పెంచుకోవాలని అహోబిలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లిఖిత్‌రెడ్డి పేర్కొన్నారు. బాచేపల్లె, ఆర్.కృష్ణాపురం, జి.జంబులదిన్నె, ఓబులంపల్లె, మిట్టపల్లె గ్రామాల్లో వైద్య సిబ్బంది క్యాన్సర్ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటరమణ, సీహెచ్‌వో సుగుణ, స్టాఫ్ నర్సు ధనలక్ష్మి, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ: ఆదర్శ పాఠశాలలో వందేమాతరం గేయం గొప్పతనంపై ఎంపీడీవో ఉమామహేశ్వరరావు విద్యార్థులకు వివరించారు.

ఉయ్యాలవాడ: స్థానిక పీహెచ్‌సీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిపించారు. రక్తపూతలను సేకరించి వ్యాధి నిర్ధారణ పరిక్షలు జరిపారు.

ప్యాపిలి: మండలంలోని మెట్టుపల్లె గ్రామంలో వాట్సాప్ గవర్నెన్స్‌పై డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్ ప్రజలకు అవగాహన కల్పించారు. వాట్సాప్ గవర్నెన్స్ మన మిత్ర సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

కైప(బనగానపల్లి గ్రామీణం): బనగానపల్లి మండలం కైప గ్రామంలో పంచాయతీ అధికారి ఉమారాణి ఆధ్వర్యంలో శుక్రవారం వాట్సప్ గవర్నన్స్‌పై ఉన్నత పాఠశాలతో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సంక్షిప్త సమాచారం

బనగానపల్లి: వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ ఈ నెల 9న నంద్యాల కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టే మౌన దీక్షను విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు తిరుమలయ్య, వెంకటసుబ్బయ్య, భాస్కర్ కోరారు.

సంజామల: సంజామల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సాలేహబేగం ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వైద్యులు శివశంకరుడు అవగాహన కల్పించారు

చాగలమర్రి: మండలంలో ఏపీయూఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు సుధాకర్‌రావు, జిల్లా ఆర్థిక కార్యదర్శి శ్రీపతి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.

డోన్: మరణించిన మున్సిపల్‌కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు శివరాం, నక్కిశ్రీకాంత్ కోరారు. శుక్రవారం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులతో కలసి కమిషనర్ ప్రసాద్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు.

యర్రగుంట్ల (శిరివెళ్ల): గ్రామంలో ఇంటి, కుళాయి ఇతర పన్నులను సంబంధిత యజమానులు అన్‌లైన్ ద్వారానే చెల్లింపులు జరపాలని ఇన్‌ఛార్జి ఈవో అశ్విన్‌కుమార్ కోరారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.

వందేమాతర గేయ వేడుకల్లో విద్యార్థులు, పట్టణ ప్రముఖులు

సంజామల: గేయాలాపన చేస్తున్న ఎంపీడీవో సాల్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు

వందేమాతరం.. అన్ని తరాలకు స్ఫూర్తి మంత్రం

వందేమాతర గేయాన్ని రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ గేయాలాపన చేశారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లోనూ గేయాలాపన చేసి ర్యాలీలు నిర్వహించారు. మహాత్ముల చిత్రపటాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు నివాళి అర్పించారు. స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలోనూ కార్యక్రమాలు చేపట్టారు – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ, చాగలమర్రి, సంజామల, డోన్ పట్టణం, ప్యాపిలి, బేతంచెర్ల

డోన్: బాలికల ఉన్నత పాఠశాలలో వందేమాతరం ఆకారంలో కూర్చున్న విద్యార్థినులు

నేత్రపర్వంగా చౌడేశ్వరీదేవి పల్లకి ఉత్సవం

ఉత్సవానికి సిద్ధంగా పూజారులు, ఆలయ సిబ్బంది

నందవరం(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని నందవరం గ్రామంలోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం చౌడేశ్వరి దేవి అమ్మవారి పల్లకి ఉత్సవం నేత్రపర్వంగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రాకారోత్సవం చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

అమృతవల్లి అమ్మవారికి ఊయలసేవ

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో శుక్రవారం అమృతవల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని పంచామృతాలతో అభిషేకించి ధూపదీపాలతో మహామంగళహారతి అందించారు. సాయంత్రం విశేషంగా అలంకరించి ఊయలలో కొలువుంచి ఊయల సేవ జరిపారు. అర్చకులు వేదప్రబంధ పారాయణాలు పఠించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. ఆలయ ప్రధానార్చకుడు కిడాంబి వేణుగోపాలన్, మణియార్ సౌమ్యనారాయణన్ ఆధ్వర్యంలో పూజలు జరిపారు.

ఉచిత న్యాయ సేవలపై అవగాహన

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ న్యాయమూర్తి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డలోని ఉప కారాగారంలో శుక్రవారం న్యాయసేవా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ న్యాయమూర్తి టి.భాస్కర్ మాట్లాడుతూ.. న్యాయసేవల చట్టం అందరికీ సమాన న్యాయం అందించడం కోసం చేసిందన్నారు. రిమాండ్ ఖైదీలు ఉచిత న్యాయ సహాయం పొందవచ్చన్నారు. చట్టాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అర్హులైన వారికి న్యాయస్థానాల ద్వారా ఉచిత న్యాయసేవలు అందుతాయన్నారు. చట్టాలపై అవగాహన కల్పించేందుకు తాము పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్యానెల్ న్యాయవాదులు ఎస్.షాహీనా బేగం, ఎన్.సరిత, పి.సుబ్బయ్య, ఎస్సై రామిరెడ్డి, ఉప కారాగార ఇన్‌ఛార్జి బాబు పాల్గొన్నారు.

ఉన్నత చదువులతోనే ఉజ్వల భవిష్యత్తు

కోటకందుకూరు(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ఉన్నత చదువులతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని తెదేపా యువనేత భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని

విద్యార్థినులతో భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి

కోటకందుకూరు మెట్ట వద్ద ఉన్న భూమా శోభా నాగిరెడ్డి మెమోరియల్ వెటర్నరీ, అగ్రికల్చర్ డిప్లొమా కళాశాలలో విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే భూమా శోభానాగిరెడ్డి, భూమా నాగిరెడ్డిల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అలరించాయి.

పింఛనర్లకు ఉత్తమ సేవలే లక్ష్యం

బేతంచెర్ల, న్యూస్‌టుడే: సీనియర్ సిటిజన్లు, పింఛనుదారులకు ఉత్తమ సేవలు అందించడమే ఎస్బీఐ ప్రధాన లక్ష్యమని ఎస్బీఐ మేనేజర్ మాచర్ల రవితేజ పేర్కొన్నారు. శుక్రవారం బేతంచెర్ల స్టేట్ బ్యాంకులో పెన్షనర్ల సేవలను గుర్తించి వారికి లైఫ్ సర్టిఫికేట్లను అందించి సత్కరించారు. ఆయన మాట్లాడుతూ నంబరు నెలలో ప్రతి పింఛనుదారునికి లైఫ్ సర్టిఫికెట్ అందిస్తున్నట్లు తెలిపారు. అవకాశాన్ని మిగిలిన పెన్షనర్లు, ఏ బ్యాంకు వారైనా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విన్నూత బోధకుడికి సన్మానం

సన్మానం అందుకుంటున్న వెంకటచంద్ర

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: వినూత్న, సులభ, సరళ బోధనలతో మంత్రి నారా లోకేశ్ ప్రశంసలు అందుకున్న వెంకట చంద్రను ఆళ్లగడ్డలో శుక్రవారం సన్మానించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో ఎంపీడీవో నూర్జహాన్, ఎంఈవో శోభావివేకవతి, ఇతర పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆయన్ను సన్మానించారు. వెంకట చంద్రను ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకుని బోధనను విద్యార్థులకు ఆసక్తిగా మార్చాలన్నారు.

పల్లెల్లో అంధకారం

◆ రూ.లక్షలు వెచ్చిస్తున్నా నెరవేరని లక్ష్యం

ఏ మండలంలో ఎంతంటే?

డోన్ మండలంలో మొత్తం 31 గ్రామ పంచాయతీలు ఉండగా, 20 సచివాలయాలు ఉన్నాయి. వీటి పరిధిలో వీధి దీపాల కోసం ఏడాదికి సుమారు రూ.20 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారు. ఇందులో సాధారణ, ఆర్థిక సంఘం నిధుల్లో 10 శాతం ఖర్చు చేస్తున్నారు. ఏటా రూ.కోటి పైగా మండలానికి నిధులు వస్తున్నా.. గ్రామాల్లో 10 శాతంపైగా వీధి దీపాలు సక్రమంగా వెలగటం లేదు. కొత్తపల్లె, దొరపల్లె, ఎర్రగుంట్ల, ఉడుముడులపాడు, పెద్దమల్క్యాపురం, ఓబులాపురం తదితర గ్రామాలతో సమస్య ఎక్కువగా ఉంది.

● ప్యాపిలి మండలంలో మొత్తం 31 గ్రామ పంచాయతీలు ఉండగా, 23 గ్రామ సచివాలయాలు ఉన్నాయి. వీటి పరిధిలో వీధి దీపాలకు ఏటా రూ.20 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారు. కానీ పట్టణంలోనే పలు వీధుల్లో వీధిదీపాలు వెలగటం లేదని పలువురు వాపోతున్నారు. మండల కేంద్రంలోనే పరిస్థితి ఇలా ఉందంటే ఇక గ్రామాల్లో ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

● బేతంచెర్ల మండలంలో 19 గ్రామ పంచాయతీలు ఉండగా, 21 గ్రామ సచివాలయాలు ఉన్నాయి. వీటి పరిధిలో విద్యుత్తు దీపాలకు ఏటా రూ.15 లక్షలకు పైగా నిధులు ఖర్చు చేస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

డోన్, న్యూస్‌టుడే: పల్లెల్లో చీకట్లు తొలగించి విద్యుత్తు వెలుగులు నింపేందుకు ప్రభుత్వం ఏటా రూ.లక్షల్లో ఖర్చు చేస్తోంది. అయినా పలు చోట్ల రాత్రిళ్లు అంధకారమే నెలకొంటోంది. వర్షాకాలంలో అయితే అవస్థలు రెట్టింపవుతున్నాయి. వీధి దీపాలకు అధికారులు బారెడు ఖర్చు పెడుతున్నా లక్ష్యం నెరవేరటం లేదు.

యు.కొత్తపల్లెలో ప్రధాన రహదారి పక్కనే వెలగని విద్యుత్తుదీపం

విష పురుగుల భయం

ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు వీధి దీపాలు వెలగని ప్రాంతాల్లో విష ప్రాణులు సంచరిస్తున్నాయని మహిళలు వాపోతున్నారు. యు.కొత్తపల్లెలో ప్రధాన రహదారి పక్కనే వీధి దీపం వెలగటం లేదు. గాలివానలకు కొన్నిచోట్ల రోజుల తరబడి దీపాలు వెలగక చీకట్లలో మగ్గుతున్నామని జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మరమ్మతులు చేయించేలా చూస్తాం – వెంకటేశ్వరరెడ్డి, ఎంపీడీఓ, డోన్

గ్రామాల్లో విద్యుత్తు దీపాలు వెలగని చోట మరమ్మతులు చేయించి వెలిగేలా చూస్తాం. ఎక్కడైనా తీగలు తెగిపోవటం, ఇతర ఇబ్బందికర పరిస్థితులు ఉంటే వాటిని సరిచేయిస్తాం. కొత్తగా వీధి దీపాలు వేయించేందుకు కొంత నిధుల సమస్య ఉంది. నిధులు వస్తే కొత్త వాటిని ఏర్పాటు చేసేలా చూస్తాం.

అప్పు తీర్చమని అడిగినందుకు దాడి

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: అప్పు తీర్చమని అడిగినందులకు దంపతులపై దాడి చేసిన ఘటన మండలంలోని కోటపాడు గ్రామంలో జరిగినట్లు సీఐ రమేష్‌బాబు శుక్రవారం చెప్పారు. గ్రామానికి చెందిన మర్రిబోయిన వెంకట్రాముడు, అదే గ్రామానికి చెందిన చంద్రబాబుకు కొంతడబ్బు అప్పుగా ఇచ్చారన్నారు. వెంకట్రాముడు, ఆయన భార్య భూలక్ష్మి వెళ్లి చంద్రబాబును అప్పు చెల్లించాలని అడిగారు. దీంతో చంద్రబాబు, ఆయన తండ్రి ఎర్రన్న ఇద్దరు కలిసి వెంకట్రాముడు దంపతులపై దాడి చేశారన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

దంపతులకు గాయాలు

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: డోన్ జాతీయ రహదారిలోని ఓబులాపురం మిట్ట వద్ద శుక్రవారం ద్విచక్రవాహనం అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలో దంపతులకు గాయాలయ్యాయి. కర్నూలు సమీపంలోని బి.తాండ్రపాడు గ్రామానికి చెందిన సులేమాన్, రెహానా దంపతులు ద్విచక్ర వాహనంపై ప్యాపిలికి వెళుతుండగా అదుపు తప్పి కింద పడ్డారు. ఈ ప్రమాదంలో భర్తకు స్వల్ప గాయలు కాగా, భార్య రెహానాకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు

విద్యార్థిని అదృశ్యంపై కేసు నమోదు

కేపీ తండా(చాగలమర్రి), న్యూస్‌టుడే: పట్టణంలోని కస్తూర్బా గురుకుల బాలికల పాఠశాల విద్యార్థిని అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేష్ తెలిపారు. అక్కడే ఉన్న వసతిగృహం నుంచి శుక్రవారం ఉదయం 6 గంటలకు ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయిందన్నారు. విద్యార్థిని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

రేషన్ కార్డుదారులకు ఈ-కేవైసీ తప్పనిసరి

శిరివెళ్ల, న్యూస్‌టుడే: గ్రామాల్లో రేషన్ కార్డుల్లోని సభ్యులందరూ ఈ-కేవైసీ చేయించుకోవాలని తహసీల్దార్ విజయశ్రీ పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆమె శుక్రవారం మాట్లాడుతూ.. మండల పరిధిలోని చాలా గ్రామాల్లో రేషన్ కార్డుదారులు ఈ-కేవైసీ చేయించుకోలేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాంటి వారు తమ పరిధిలోని రేషన్ డీలర్ వద్ద ఈ-కేవైసీ చేయించుకోవాలని సూచించారు.

(c) eenadu

వందేమాతరం.. మనదే భారతం

ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

భారీ జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తున్న విద్యార్థులు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: వందే మాతరం గీతం భారతీయులను ఏకతాటిపై నడిపిందని, 150 వసంతాల సందర్భంగా ఆ స్ఫూర్తిని కొనసాగిద్దామని కలెక్టర్ కృతికా శుక్లా అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా వందే మాతరం 150 సంవత్సరాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే అరవిందబాబు, డీఆర్వో మురళి, ఆర్డీవో మధులత, భాజపా అధ్యక్షుడు ఏలూరి శశికుమార్, పార్టీ నేతలు, కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తా, వివిధ కళాశాలల విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. భారీ జాతీయ పతాకాన్ని ప్రధాన వీధుల్లో ప్రదర్శించారు. ర్యాలీ మార్కెట్ యార్డు వరకు కొనసాగింది.

బాలలు బ్రహ్మలై.. సృజనశీలురై..

ఉత్సాహంగా వీవీఐటీయూ బాలోత్సవ్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

స్వాగత తోరణం.. జ్ఞాపకం పదిలం

గుంటూరు సాంస్కృతికం, పెదకాకాని, న్యూస్‌టుడే: అక్కడ బాలలు కళాస్రష్టలుగా అవతరించారు. సృజన రసధునులను రవళించారు. పసిబుగ్గల చిన్నారులు.. చిట్టి చిట్టి చేతులతో జీవం పోసిన వర్ణచిత్రాలు, గానం చేసిన గీతాలు, పలికిన పలుకులు, రవళించిన అందెల మోతలు.. అన్నీ రంగరించి ఒక అద్భుత కళాలోకం ఆవిష్కృతమైన ఉత్సవమది. ప్రపంచ బాలల పండగ పేరున వీవీఐటీయూ ఆధ్వర్యంలో బాలోత్సవం శుక్రవారం ప్రారంభమైంది. మొత్తం 23 అంశాల్లో పోటీలు జరిగాయి. తొలి రోజు 11 వేల మంది హాజరయ్యారు.

చిత్రం..పర్యావరణ చైతన్యం

బాలోత్సవ్ పోటీలను ముఖ్య అతిథిగా పాల్గొన్న అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ రంగుల బుడగలు ఎగురవేసి ప్రారంభించారు. ఏపీ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య కె.మధుమూర్తి, ఏపీఎన్ఆర్‌టీ సొసైటీ అధ్యక్షుడు వేమూరి రవికుమార్, వీవీఐటీ విశ్వవిద్యాలయ ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ ఛాన్సలర్ ఆచార్య రాంబాబు కొడాలి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమానికి తరలివచ్చిన విద్యార్థులు, తల్లిదండ్రులు

చంద్రవంక.. కనిపించదిక!

ఆక్రమణలతో ఆనవాళ్లు కోల్పోతున్న వాగు

ఈనాడు డిజిటల్, నరసరావుపేట, న్యూస్‌టుడే, మాచర్ల (కారంపూడి)

చంద్రవంక వాగుకు ఇటుక బట్టీల గ్రహణం పట్టుకుంది. వాగు పరీవాహక ప్రాంతాలను చదును చేసి తమకు అనుకూలంగా మలచుకుని స్థానికులు కొందరు ఇటుకల్ని తయారుచేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఏళ్లుగా ఈ తంతు జరుగుతోంది. వాగు ఆక్రమణలకు గురై, భారీ వర్షాలు కురిసిన ప్రతిసారి మాచర్ల పట్టణంలోని పలు కాలనీలు నీట మునుగుతున్నాయి.

కలెక్టరు ఆదేశించినా.. చంద్రవంక కృష్ణా నదికి ఉపనది. మాచర్ల పట్టణం మీదుగా వెళుతుంది. ఎగువన చిన్నపాటి వాగుల నుంచి నీరు చంద్రవంకలో చేరి, ఎత్తిపోతల జలపాతంగా మారి దిగువ కృష్ణా నదిలో కలుస్తుంది. ఒకప్పుడు నదిగా ఉన్న చంద్రవంక కాలక్రమేణా వాగుగా మారింది. దానికి ఇరువైపులా ఆక్రమణలకు గురైంది. గతేడాది సెప్టెంబరులో చంద్రవంక వాగుకు భారీ వరద రాగా సమీప నెహ్రూనగర్, యాదవుల బజార్, ఆజాద్‌నగర్, వినాయకుడి గుట్ట, జమ్మలమడక, లింగాపురం కాలనీల్లోకి నీరు చేరింది. అప్పటి కలెక్టర్ అరుణ్‌బాబు పరిశీలించి ఇటుక బట్టీలన్నీ వాగు స్థలంలో ఉన్నాయని, తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఏడాది గడిచి కొత్త కలెక్టర్‌తో పాటు మళ్లీ వరదొచ్చింది. అయినా ఇటుక బట్టీలు అలానే ఉన్నాయి.

చంద్రవంక వాగు పక్కన ఇటుక బట్టీలు

10	వాగులో ఉన్న బట్టీలు
15	కాలుష్యం బారినపడే కాలనీలు
06	నీట మునిగే కాలనీలు
95 వేలు	పట్టణ జనాభా

కాలుష్యంతో ముప్పు.. వాగుకు రెండువైపులా ఇళ్ల మధ్యే బట్టీలు ఉండటంతో సమీప ప్రజలు కాలుష్యంతో ఇబ్బంది పడుతున్నారు. ఇటుకల్ని కాల్చడానికి పొగపెడతారు. సుమారు 15 కాలనీలకు ముప్పు పొంచి ఉంది. బూడిద గాలికి ఎగిరి ఇళ్లలోకి చేరుతోంది. కళ్లల్లోకి మసి పడుతుండటంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు.

ఏకంగా రోడ్డేసి.. రవాణా

ఇటుకల రవాణాకు ఏకంగా వాగులోంచి దారి ఏర్పాటు చేసుకున్నారు. వేసవిలో నీరు ఉండకపోవడంతో అవతలి వైపునకు రోడ్డు నిర్మించుకుని లారీలు, ట్రాక్టర్లలో ఇటుకల్ని రవాణా చేస్తున్నారు. 'ఆక్రమణల తొలగింపునకు తహసీల్దార్ సమక్షంలో సర్వే చేసి, చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ వేణుబాబు తెలిపారు.

రెవెన్యూ కార్యాలయాలకు మరమ్మతులు!

నివేదిక పంపాలని తహసీల్దార్లకు ఆదేశం

ఈనాడు డిజిటల్, నరసరావుపేట: రెవెన్యూ కార్యాలయాలకు మరమ్మతులు చేయడానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. అందుకు నివేదికలు ఇవ్వాలని తహసీల్దార్లకు ఆదేశాలొచ్చాయి. కొత్త భవనం అవసరమా, మేజర్ మరమ్మతులు చేయాలా, నిర్మాణపరంగా మార్పులేమైనా కావాలా, చిన్నపాటి మరమ్మతులున్నాయా? అనే విషయాలను తహసీల్దార్లు తెలియజేస్తే వాటికనుగుణంగా నిధులు మంజూరు చేయనున్నారు. ప్రస్తుతం భవనం ఏ స్థితిలో ఉంది? ఎంతమందికి సరిపడా గదులున్నాయి? భద్రతా చర్యలున్నాయా? అనే అంశాలు కూడా జత చేయాల్సి ఉంటుంది. ఒకవేళ అద్దె భవనంలో నడుస్తుంటే కొత్తది నిర్మించేందుకు స్థలం చూశారా?, మరమ్మతులకు ఎంత ఖర్చవుతుంది? వంటి అంచనాలు కూడా పంపించాలని.. రెండ్రోజుల్లోనే నివేదిక ఇవ్వాలని డీఆర్వో మురళి సూచించారు.

ఉత్సాహంగా.. ఉల్లాసంగా..

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: కోటప్పకొండలోని నగరవనంలో శుక్రవారం కార్తిక వనభోజన కార్యక్రమం ఉత్సాహంగా, ఉల్లాసంగా సాగింది. జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం తరలివచ్చింది. కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ కృష్ణారావు, జేసీ సూరజ్, రెవెన్యూ అధికారులు హాజరయ్యారు. కలెక్టర్ మొక్క నాటి నీరు పోశారు. అనంతరం చదరంగం, క్యారమ్స్ తదితర ఆటలాడారు. ప్రకృతి మధ్య గడపడం నూతన ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని కలిగించిందని కలెక్టర్ తెలిపారు. డీఎఫ్‌వో కృష్ణప్రియ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

శబరిమలకు 60 ప్రత్యేక రైళ్లు

విజయవాడ: శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం విజయవాడ మీదుగా 60 ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రైలు నంబరు 07103/07104 మచిలీపట్నం-కొల్లాం ప్రత్యేక రైలు డిసెంబరు 5, 12, 19, జనవరి 9, 16 తేదీల్లో ప్రతి శుక్రవారం ఉదయం 11 గంటలకు మచిలీపట్నంలో బయలుదేరి మరుసటిరోజు రాత్రి 10 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరిగి డిసెంబరు 7, 14, 21, జనవరి 11, 18 తేదీల్లో ఆదివారం తెల్లవారుజామున 2.30 గంటలకు కొల్లాంలో బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 12.30కి మచిలీపట్నం చేరుతుంది. ఈ రైలు గుడివాడ, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, దొనకొండ, మర్కాపురం, గిద్దలూరు, బనగానపల్లి, పొద్దుటూరు, కడప, రాజంపేట, కోడూరు, రేణిగుంట తదితర స్టేషన్లలో ఆగుతుంది.

కొలిక్కిరాని లస్కర్ల నియామకం

సమగ్ర ప్రతిపాదనలకు ఆదేశాలు

వినుకొండ, న్యూస్‌టుడే: ఎన్నెస్పీ కుడికాలువ ఓఅండ్ఎం విభాగంలో పొరుగుసేవల కింద లస్కర్ల నియామకం ఇంకా ఒక కొలిక్కిరాలేదు. కాలువలకు సాగునీరు విడుదల చేసి మూడు నెలలు గడిచినా వీరి నియామకం పూర్తి కాలేదు. గతంలో పంపిన ప్రతిపాదనలపై మరింత సమగ్ర సమాచారం కోరుతూ కాడా కమిషనర్ (నీటిపారుదల, జలవనరుల నిర్వహణ ప్రాజెక్టుల పర్యవేక్షణ అధికారి) ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నెస్పీ లింగంగుంట్ల సర్కిల్ పరిధిలో సెప్టెంబరు నుంచి ఏప్రిల్ వరకు ఎనిమిది నెలలు పనిచేసేందుకు పొరుగు సేవల ద్వారా 382 మంది లస్కర్ల నియామకానికి అనుమతి కోరుతూ చీఫ్ ఇంజినీర్ (ప్రాజెక్ట్సు) గుంటూరు క్యాంప్ కార్యాలయం నుంచి కాడా కమిషనర్‌కు గతంలో ప్రతిపాదనలు పంపించారు. వీటిని పరిశీలించిన అధికారులు మరిన్ని వివరాలు పొందుపరచాలని ఇటీవల ప్రత్యుత్తరం పంపారు. డివిజన్ పేరు, అవసరమైన లస్కర్ల సంఖ్య, ఇప్పుడు ఎంత మంది ఉన్నారు.. ఇంకా ఎందరు అవసరం.. తదితర వివరాలు తెలియజేయాలన్నారు. 2022-23లో 108 మంది లస్కర్ల నియామకానికి ప్రతిపాదనలు పంపిస్తే.. 81కి ఆమోదించారని ఇప్పుడు దానికి మించి అదనంగా కోరడానికి కారణాలు తెలియజేయాలన్నారు.

దీనిపై షిఫ్ట్ డివిజన్ ఈఈ శ్రీనివాసులు మాట్లాడుతూ కాడా కమిషనర్ సూచించిన మేరకు వివరాలు పంపించాలని లింగంగుంట్ల సర్కిల్ ఎస్ఈ ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ మేరకు అన్ని డివిజన్ల ఈఈలకు సమాచారం చేరిందని, తాము నిర్దేశిత ప్రొఫార్మాలో పూర్తి వివరాలు పంపించామని తెలిపారు.

ఆప్షన్-3 ఇళ్లపై నిఘా నేత్రం

తనిఖీ చేయాలని ప్రభుత్వ ఆదేశం

సత్తెనపల్లి, వినుకొండ, న్యూస్‌టుడే

సొంతగా పక్కాగృహాలు నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేని వారికి గుత్తేదారులతో ఇళ్లు కట్టించేందుకు ఆప్షన్-3 కింద గత ప్రభుత్వం నిర్మాణాలు చేపట్టింది. ప్రభుత్వం ఇచ్చే సాయానికి తోడు కొంత నగదు గుత్తేదారుకు ఇచ్చేందుకు చాలామంది ముందుకొచ్చారు. అయితే ప్రభుత్వం ఇచ్చిన నిధులు.. లబ్ధిదారుల నుంచి వసూలు చేసిన నగదును సొంత అవసరాలకు వాడుకుని చాలామంది గుత్తేదారులు లక్ష్యం మేర ఇళ్లను నిర్మించలేదు. మరోవైపు చాలాచోట్ల నిర్మాణాల్లో నాణ్యత లేదు. వాటిపై ఇప్పుడు కూటమి ప్రభుత్వం నిఘా నేత్రం పెట్టింది.

❖ ఆప్షన్-3 ఇళ్ల నిర్మాణంలో అవకతవకలు జరిగాయని అందిన ఫిర్యాదుల మేరకు వాటిని నిశితంగా తనిఖీ చేసి నివేదిక ఇవ్వాలని గృహ నిర్మాణ సంస్థ అధికారుల్ని కూటమి ప్రభుత్వం ఆదేశించింది. అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి ప్రతి ఇంటిని పరిశీలిస్తున్నారు.

పక్కాఇంటిని పరిశీలిస్తున్న గృహ నిర్మాణ సంస్థ అధికారులు

❖ యడ్లపాడు, నూజండ్ల, అచ్చంపేట, క్రోసూరు మండలాలు, చిలకలూరిపేట, నరసరావుపేట, వినుకొండ, దాచేపల్లి, గురజాల, పిడుగురాళ్ల, మాచర్ల, సత్తెనపల్లి పట్టణాల్లో ఆప్షన్-3 కింద ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు.

❖ ఎనిమిది పట్టణాలు, నాలుగు మండలాల్లో కలిపి 12,034 పక్కాఇళ్ల నిర్మాణ బాధ్యతలు తీసుకున్న గుత్తేదారులు 5,345 ఇళ్లు మాత్రమే పూర్తి చేశారు. బేస్‌మెంట్ దశలో 3,612 ఇళ్లను వదిలేశారు. మిగిలిన వాటిని వివిధ దశల్లో ఆపేశారు. 183 ఇళ్ల పనులు ప్రారంభించలేదు.

❖ వైకాపా మద్దతుదారులైన గుత్తేదారులు, స్థానిక ద్వితీయ శ్రేణి నాయకులకు ఆప్షన్-3 కింద ఇళ్ల నిర్మాణ బాధ్యతలు అప్పగించారు. వారు నిర్దేశిత గడువులోపు ఇళ్లు పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించలేదు. ఎన్నికల్లో ప్రభుత్వం మారగానే ఇళ్ల నిర్మాణ పనుల నుంచి వారు తప్పుకొన్నారు. వారికి ప్రభుత్వం నుంచి ఇచ్చిన నిధులు.. చేపట్టిన నిర్మాణాల లెక్క సక్రమంగా ఉందా లేదా అని ప్రస్తుతం పరిశీలన చేస్తున్నారు.

శ్రీనివాసుడికి పుష్పయాగం

వినుకొండ, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీనివాసనగర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం పుష్పయాగం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వేదికపై అలివేలుమంగ, పద్మావతి సమేత శ్రీనివాసుడు కొలువుదీరగా వివిధ ప్రాంతాల నుంచి తెచ్చిన 11 రకాల పూలను బుట్టలతో తెచ్చి పోశారు. శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు, జీడీసీసీబీ పర్సన్ ఇన్‌ఛార్జి మక్కెన మల్లికార్జునరావు పూజల్లో పాల్గొన్నారు. మహిళలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు బంగారయ్య, ఇతర సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఈకేవైసీ ఉంటేనే గ్యాస్ రాయితీ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

వంట గ్యాస్ సిలిండర్లకు కేంద్ర ప్రభుత్వం అందించే రాయితీ పొందాలంటే ఇక నుంచి ఈకేవైసీ, బయోమెట్రిక్ తప్పనిసరి. ఇప్పటివరకు ఒకసారి ఈకేవైసీ చేస్తే రాయితీ అందుతుంది. ఇకనుంచి ఏడాదికి ఒకసారి.. అదీ 8, 9వ సిలిండర్లు పొందే ముందే చేయించుకోకుంటే రాయితీ కోల్పోవాల్సి వస్తుంది. ప్రతి సంవత్సరం మార్చి 31వ తేదీ వరకు గడువు ఉంటుంది. ఐవోసీ, హెచ్‌పీ, భారత పెట్రోలియం కంపెనీల వినియోగదారులకు ఇది వర్తిస్తుంది.

- కేంద్ర ప్రభుత్వం ఏడాదికి గరిష్ఠంగా తొమ్మిది సిలిండర్లకు రాయితీ ఇస్తోంది. వినియోగదారుల బ్యాంకు ఖాతాలకు నేరుగా రాయితీ నగదు జమవుతుంది. సాధారణ కనెక్షన్లకు రాయితీ తక్కువగా ఉండగా.. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన కనెక్షన్లకు ఎక్కువగా ఉంటుంది.
- ఈకేవైసీ, బయోమెట్రిక్ ధ్రువీకరణను వినియోగదారులు ఉచితంగా పొందొచ్చు. సంబంధిత గ్యాస్ ఏజెన్సీ కార్యాలయానికి వెళ్లిగానీ, డెలివరీ బాయ్ వద్దనున్న యాప్ ద్వారాగానీ పూర్తి చేసుకోవచ్చు.
- సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన ఉంటే నేరుగా యాప్‌లో ధ్రువీకరణ చేసుకోవచ్చు.

సత్రశాలలో విద్యుదుత్పత్తి పునరుద్ధరణ

రెంటచింతల, న్యూస్‌టుడే: సత్రశాల టెయిల్‌పాండ్‌లో శుక్రవారం విద్యుదుత్పత్తిని పునరుద్ధరించారు. వారం కిందట ఓ యూనిట్‌కు సంబంధించి గేటు మరమ్మతులకు గురికావడంతో విద్యుదుత్పత్తి నిలిపివేసిన విషయం తెలిసిందే. ప్రాజెక్టు వద్ద 60 అడుగుల లోతులో గేటు ఉంది. నెల్లూరు నుంచి ఆరుగురు గజ ఈతగాళ్లను రప్పించారు. ఆక్సిజన్ సహాయంతో నిపుణుల బృందం నీటి అడుగు భాగానికి చేరి మరమ్మతులు పూర్తి చేశారు. శుక్రవారం మధ్యాహ్నం నుంచి 25 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తిని ప్రారంభించినట్లు జెన్‌కో ఎస్ఈ వెంకటరమణ తెలిపారు. జెన్‌కోకు సుమారు రూ.1.40 కోట్ల నష్టం వాటిల్లినట్లు అధికారులు భావిస్తున్నారు. జలాశయంలో 2007 నుంచి విద్యుదుత్పత్తి జరుగుతోంది.

గేటును పరిశీలిస్తున్న అధికారులు

(c) eenadu

సత్తెనపల్లి: ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో..

సత్తెనపల్లి శ్రీవెన్నెల ప్రగతి డిగ్రీ కళాశాలలో గీతాలాపన

మాచవరంలో ప్రతిజ్ఞ

వేల గొంతుకలు ఒక్కటై.. వందేమాతరం నినాదమై..

ఉద్యమ గేయంగా ప్రారంభమై ప్రతి భారతీయుడి హృదయంలో వందేమాతరం గీతం చిరస్థాయిగా నిలిచిపోయింది. వందేమాతరం గీతానికి 150 ఏళ్ల పూర్తయిన సందర్భంగా శుక్రవారం జిల్లా వ్యాప్తంగా వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రైవేటు సంస్థల్లో ప్రత్యేకంగా గీతాన్ని ఆలపించారు. ఇది ప్రతి భారతీయుడు గర్వపడే క్షణాలు అని పలువురు పేర్కొన్నారు. పలుచోట్ల జాతీయ జెండాలతో ర్యాలీలు నిర్వహించారు. - న్యూస్‌టుడే, బృందం

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలిస్తున్న డీఈవో చంద్రకళ

బోధన మెరుగ్గా చేయాలి

యడ్లపాడు, న్యూస్‌టుడే: విద్యా ప్రమాణాలు పెంపునకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.చంద్రకళ అన్నారు. యడ్లపాడు మండలంలోని కారుచోల జడ్పీ ఉన్నత పాఠశాలను డీఈవో శుక్రవారం సందర్శించారు. పాఠశాల శుభ్రత, మౌలిక వసతులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు తదితర అంశాలపై సమీక్షించారు. 1, 2 తరగతుల విద్యార్థులతో మాట్లాడి వారి శబ్ద, గణిత నైపుణ్యాలను పరిశీలించారు. చిన్నారుల అభివృద్ధికి అవసరమైన మార్గదర్శకాలను పాఠశాల సిబ్బందికి తెలియజేశారు. పదో తరగతి విద్యార్థులతో సంభాషించి వారి అభ్యసన స్థాయిని అంచనా వేశారు. బోధనలో మెరుగుదల కోసం ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
మాల కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు మాల కుల వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి మాల కుల అవివాహిత వధూవరులకు ఉచిత రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు, రేపు (8 & 9 నవంబరు 2025) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

పాఠశాలను మూయించిన ఎంఈవో

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: విద్య, వసతి కల్పిస్తామని చెప్పడంతో నమ్మి గుర్తింపు లేని పాఠశాలలో పిల్లల్ని చేర్పిస్తే ముందు రోజుల్లో ఇబ్బందులు ఎదురవుతాయని ఎంఈవో జవ్వాజి అన్నారు. బ్రాహ్మణపల్లి పంచాయతీ పరిధిలోని డిగ్రీ కళాశాల సమీపంలో అనధికార పాఠశాల నడుపుతున్నారని సమాచారంతో శుక్రవారం తనిఖీ చేశారు. అనుమతి లేకుండా సొంత భవనం నిర్మించి ఆటోలో పిల్లల్ని తరలించి తరగతులు నిర్వహించడాన్ని గుర్తించారు. విధుల్లో ఉన్న ఉపాధ్యాయులను ప్రశ్నించగా యజమానులు ఆస్ట్రేలియాలో ఉంటారని, పాఠశాల, వసతి గృహం నిర్వహిస్తున్నారని, త్వరలోనే అనుమతికి దరఖాస్తు చేయనున్నట్లు వివరించారు. అనుమతి వచ్చే వరకు పాఠశాల నిర్వహించరాదని నోటీసు ఇచ్చి మూయించారు. అక్కడున్న పిల్లలను ఆటోలో ఇళ్లకు పంపారు. తరగతులు నిర్వహిస్తే కేసు పెడతామని హెచ్చరించారు.

తల్లి మందలించిందని కుడికాలువలోకి దూకిన విద్యార్థి

మాచర్ల (కారంపూడి): బడికి వెళ్లకుండా నెట్ సెంటర్లో వీడియో గేమ్‌లు ఆడుతున్న విద్యార్థిని తల్లి మందలించడంతో మనస్తాపానికి గురై కుడి కాలువలోకి దూకిన ఘటన శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. బొల్లాపల్లి మండలం రెడ్డిపాలెం గ్రామానికి చెందిన నర సయ్య, బుజ్జిలకు ఇద్దరు ఆడపిల్లలు, మగ బిడ్డ సంతానం. అందులో కుమారుడు బాలు కారంపూడి ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. అయితే పాఠశాలకు వెళ్లకుండా నెట్ సెంటర్లో వీడియో గేమ్‌లు ఆడుతున్న అలవాటు చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు బాలుని మందలించారు. శుక్రవారం ఉదయం ఇంటి నుంచి బయలుదేరి వచ్చిన విద్యార్థి బడికి వెళ్లకుండా నెట్ సెంటర్‌కు వెళ్లాడు. తల్లి బుజ్జి అక్కడికి వెళ్లి గట్టిగా మందలించింది. దీంతో మనస్తాపానికి గురైన విద్యార్థి వినుకొండ రోడ్డులోని వంతెన వద్ద కుడి కాలువలోకి దూకి గల్లంతు అయ్యాడు.

వీరుల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం

రెంటచింతల, న్యూస్‌టుడే: కారంపూడిలో పల్నాటి వీరుల ఉత్సవాలు జిల్లా పండుగగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి తెలిపారు. శుక్రవారం సత్రశాలలో వీరుల ఉత్సవాల గోడపత్రాలను ఆవిష్కరించారు. ఉత్సవాల నిర్వహణకు రూ.25 లక్షలు కేటాయించాలని కలెక్టర్‌ను కోరినట్లు వివరించారు. ఎక్కడా ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ్, సీఐ శ్రీనివాసరావు, తెదేపా నేతలు అంజయ్య, పుల్లయ్య పాల్గొన్నారు.

'క్రీడా రంగాన్ని నాశనం చేసిన వైకాపా'

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: ఐదేళ్ల హయాంలో ఒక్క పీఈటీ పోస్టు కూడా భర్తీ చేయలేదని, ఆంధ్రా పేరుతో క్రీడా రంగాన్ని వ్యాపారంగా మార్చి వైకాపా ప్రభుత్వం వేల కోట్లు దోచుకుని నాశనం చేసిందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు విమర్శించారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో 854 పీఈటీ పోస్టుల నియామకం చేసిందన్నారు. లయోలా పాఠశాల్లో శుక్రవారం నిర్వహించిన ఎస్‌జీఎఫ్ అండర్-14, 17 బాలబాలికల ఖోఖో పోటీలు ప్రారంభించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టు ఎంపికలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గత ఐదేళ్ల వైకాపా

విద్యార్థులతో ఖోఖో ఆడుతున్న జీవీ ఆంజనేయులు

పేర్కొన్నారు. కొత్తగా ఎంపికైన పీఈటీలను అభినందించారు. గతంలో క్రీడాకారులకు స్పోర్ట్స్ కోటాలో 2 శాతం రిజర్వేషన్లు ఉండగా దానిని తాము 3 శాతానికి పెంచామని, క్రీడా రంగానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. క్రీడలు ఆడే వారికి ఓటమిని అంగీకరించే సహనం, గెలుపులో వినయం, స్నేహభావం, నాయకత్వ లక్షణాలు, శారీరక, మానసిక దృఢత్వం మెరుగయ్యే లక్షణాలు సహజ సిద్ధంగా వస్తాయన్నారు. జాతీయస్థాయి క్రీడాకారులుగా ఎదిగి భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు పొందాలని విద్యార్థులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, కౌన్సిలర్ షకీలా, జనసేన నేత నిశ్శంకరావు శ్రీనివాసరావు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు బోంకూరి రోశయ్య, పీవీ సురేష్, హెచ్ఎం ఫాదర్ అవినాశ్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్ Indian Bank ALLAHABAD
మిడ్ కార్పొరేట్ బ్రాంచి - గుంటూరు
డి.నెం.10-1-1, 2వ ఫ్లోర్, 1వ లేన్, సాంబశివపేట, నాజ్ సెంటర్, గుంటూరు-522001. ఫోన్: 0863-2222612 / 2222613,
Email: MCB.GUNTUR@indianbank.co.in

APPENDIX-IV-A [See Provision to rule 8(6) and/or 9(1)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 2002 ... సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు/లేదా 9(1) తో చదువుకొనగల నిబంధనల క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన ... 06.11.2025 ... రూ.40,28,06,614/- ... 29.11.2025 ...

ఆస్తి యొక్క పూర్తి వివరములు

నరసరావుపేట ఆర్.డి., నరసరావుపేట సబ్ జిల్లా, అంకిరెడ్డిపాలెం (గ్రామపంచాయతీ & గ్రామము), డి.నెం.781 నందు ఉన్న 9.23 సెంట్లలో ... 0.79½ సెంట్ల విస్తీర్ణమును ... 1.46½ సెంట్లు ...

ఆస్తిపై ఎన్‌కంబరెన్సెస్	బ్యాంకుకు తెలిసినంత వరకు ఏదీ లేదు
రిజర్వుధర (రూ.)	రూ.2,89,77,750/- (రెండు కోట్ల ఎనభై తొమ్మిది లక్షల డెబ్బై ఏడు వేల ఏడు వందల యాభై రూపాయలు)
ధరావతు మొత్తం	రూ.28,97,775/- (ఇరవై ఎనిమిది లక్షల తొంభై ఏడు వేల ఏడు వందల డెబ్బై ఐదు రూపాయలు)
బిడ్ పెంపుదల మొత్తం	రూ.1,00,000/- (అక్షరాల ఒక లక్ష రూపాయలు)
ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం	తేదీ: 29.11.2025, సమయం: ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి ఐడి నెం.	IDIB6091765801B

బిడ్డర్లు ఆక్షన్ బిడ్‌లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (https://baanknet.com) ను సందర్శించాలని సూచించడమైనది. ... email ID: support.baanknet@psballiance.com కు మరియు సర్వీస్ ప్రొవైడర్స్ హెల్ప్‌డెస్క్‌లో లభించే ఇతర హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ చేయండి PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్‌తో రిజిస్ట్రేషన్ స్థితి కోసం మరియు EMD స్థితి కోసం దయచేసి support.baanknet@psballiance.com ను సంప్రదించండి. ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతులకోసం దయచేసి https://baanknet.com ను సందర్శించండి. ఈ పోర్టల్‌కు సంబంధించిన స్పష్టీకరణల కోసం, దయచేసి హెల్ప్‌లైన్ నెంబర్ 8291220220ను సంప్రదించండి. https://baanknet.com వెబ్‌సైట్స్‌లో ఆస్తి కోసం పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు శోధించవలసినదిగా సలహా ఇవ్వడమైనది. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన వ్యక్తులు: 1) బి.సంతోష్ కుమార్ (బ్రాంచ్ మేనేజర్), మొబైల్: 9666433321.

తేది: 07-11-2025, ప్రదేశం: గుంటూరు సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

దళారులను ఆశ్రయించి మోసపోవద్దు

సూచనలు చేస్తున్న జేసీ సూరజ్ గనోరే

సత్తెనపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: సీసీఐ కేంద్రాల ద్వారా పత్తి కొనుగోళ్లు జరుగుతాయని, దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దని జేసీ సూరజ్ గనోరే అన్నారు. సత్తెనపల్లి యార్డు ఆవరణలో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలుపై అవగాహన సదస్సు శుక్రవారం జరిగింది. సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఏవోలు, ఏఈవోలు, వ్యవసాయ సిబ్బంది హాజరయ్యారు. పత్తి క్వింటా కనీస మద్దతు ధర రూ. 8,110 వంతున కేంద్రంలో కొనుగోలు చేస్తారన్నారు. రైతులు తమ పంట వివరాలను ఈ-క్రాప్‌లో నమోదు చేసుకునేలా సిబ్బంది చొరవ చూపాలన్నారు. డీఏవో జగ్గారావు, సీసీఐ ప్రతినిధి ఉపేంద్రకుమార్, జన్నింగ్ మిల్లు యజమాని శివశంకర్, యార్డు ఛైర్మన్ కోమటినేని శోభారాణి, యార్డు కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

గంజాయి కేసులో యువకుడికి జైలు శిక్ష

బెల్లంకొండ, న్యూస్‌టుడే: గంజాయి విక్రయ కేసులో నిందితుడికి జైలు శిక్ష విధిస్తూ గుంటూరులోని మొదటి అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి సత్యవతి తీర్పు ఇచ్చారు. ఎస్సై ప్రవీణ్ వివరాల మేరకు.. 2019లో చంద్రాజుపాలెం గ్రామంలో గంజాయి అమ్ముతూ ఏలూరుకు చెందిన వలమాల గోవిందు పోలీసులకు పట్టుబడ్డాడు. అప్పటి ఎస్సై రాజశేఖర్ కేసు నమోదు చేసి, నిందితుడిని కోర్టులో హాజరు పరచగా రిమాండుకు తరలించారు. అనంతరం పోలీసులు సమగ్ర వివరాలు కోర్టుకు సమర్పించారు. నిందితుడిపై నేరం రుజువు కావడంతో మూడేళ్ల జైలు శిక్ష, రూ. 10,000 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు.

ట్రాక్టర్ తిరగబడి రైతు మృతి

ఏడుకొండలు (పాత చిత్రం)

రొంపిచర్ల, న్యూస్‌టుడే: పొలం పనులు ముగించుకొని ఇంటికి బయలుదేరిన పుట్ట ఏడుకొండలు (54) మృతి చెందాడు. శుక్రవారం సాయంత్రం మండలంలోని అచ్చయ్యపాలెం గ్రామానికి చెందిన ఏడుకొండలు ట్రాక్టర్‌తో పొలంలో దుక్కి దున్ని ఇంటికి బయలుదేరాడు. మార్గమధ్యలో ట్రాక్టర్ అదుపుతప్పి తిరగబడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతదేహాన్ని చూసి బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

లారీ ఢీకొని చోదకుడి దుర్మరణం

మేడికొండూరు: లారీ ఢీ కొట్టడంతో ఆటో చోదకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పల్నాడు జల్లా ముప్పాళ్ల మండలం బొల్లవరానికి చెందిన కాలే ప్రసాద్(26)కు గుంటూరు వెంకట్రావుపేటకు చెందిన స్వప్నతో ఐదేళ్ల కిందట వివాహమైంది. ప్రసాద్ వ్యవసాయానికి సంబంధించిన ఒక ప్రయివేటు కంపెనీ వాహన చోదకుడిగా పని చేస్తుంటారు. ఈ క్రమంలో సాతులూరు నుంచి కంపెనీ ఆటో తీసుకుని బొల్లారం బయలుదేరారు. జంగంగుంట్లపాలెం వద్ద తెలంగాణ రాష్ట్రం ఆదిలాబాద్ నుంచి గుంటూరు వైపు వెళ్తున్న పత్తి లారీ వేగంగా, అజాగ్రత్తగా వస్తూ ఆటోను ఢీ కొట్టింది. ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో ప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న ఎస్సై ఖాజీబాబు, సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి వెళ్లారు. మృతదేహం వాహనంలో ఇరుక్కుపోవడంతో అతికష్టం మీద బయటకు తీశారు. లారీని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గుంటూరు సర్వజనాసుపత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. మృతుడి భార్య స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో ।కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 108, రిటైల్ ధర - 135, చికెన్ విత్‌స్కిన్ - 196, చికెన్ స్కిన్‌లెస్ - 223.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -106 రిటైల్ ధర 133 చికెన్ విత్ స్కిన్ - 193, చికెన్ స్కిన్‌లెస్ - 219.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 121, 129, 140 చికెన్ విత్ స్కిన్ - 228 చికెన్ స్కిన్‌లెస్ - 238.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 600 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.95/-.

బాలికతో అసభ్యకర ప్రవర్తన
పోక్సో కేసు నమోదు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: సహజీవనం చేస్తున్న మహిళ కుమార్తెను చెరబట్టాలని ఓ వ్యక్తి ప్రయత్నించాడు. బాలిక ప్రతిఘటించడంతో విషయం బయటపడింది. పట్టణంలోని ఓ ప్రాంతానికి చెందిన మహిళ ఆశా కార్యకర్తగా పనిచేస్తున్నారు. భర్త వదిలిపెట్టడంతో కుమార్తె, కుమారుడితో కలిసి నివాసముంటున్నారు. ఆమెకు చాన్నాళ్ల కిందట బియ్యం వ్యాపారం చేసే తులసీకృష్ణ అలియాస్ తులసితో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఆమె కుమార్తెపైనా కన్నేసిన అతడు మూడేళ్లుగా అసభ్యకరంగా తాకడం వంటివి చేస్తున్నాడు. ఈ విషయం తల్లికి చెప్పినా పట్టించుకోలేదు. ఇటీవల అతడి వేధింపులు ఎక్కువ కావడంతో బాలిక తన అమ్మమ్మకు విషయం చెప్పింది. ఆమె బాలికను తన ఇంటికి తీసుకెళ్లి, వార్డు మహిళా పోలీసుకు సమాచారం అందించారు. మహిళా పోలీసు, ఐసీడీఎస్ ఉద్యోగులు విచారించారు. బాలిక వాంగ్మూలంతోపాటు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీలా ఫిర్యాదు మేరకు తులసీకృష్ణపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. అతడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలుస్తోంది. బాలికను మంగళగిరిలోని వన్‌స్టాప్ సెంటర్‌కు తరలించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FOR SALE

నరసరావుపేట, Prime ఏరియా రన్నింగ్‌లో ఉన్న కిడ్స్ క్లాత్ & టాయ్స్ షాపు మెటీరియల్, గుడ్‌విల్‌తో సహా అమ్మకానికి కలదు. 91118 79555.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీనివాస గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 9553786677/9640496677.

REAL ESTATE

GENERAL

CRDA అప్రూవ్డ్‌తో గుంటూరు అమరావతి, విజయవాడ గేటెడ్ కమ్యూనిటీ ఓపెన్ ప్లాట్స్, ఇండిపెండెంట్ హౌసెస్ బ్యాంక్‌లోన్ కలదు. ✆ 83176 90776.

ఇల్లు, ఇళ్ళ స్థలాలు, పొలాలు, రాజధానిలో ప్లాట్స్, అపార్ట్‌మెంట్స్‌లో ఫ్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా సంప్రదించగలరు. పవన్ చంద్ కన్సల్టెన్సీ, గుంటూరు. 89780 56257.

FLAT FOR SALE

GENERAL

Lakshmi Apartments, 860 Sft, Ground Floor, Flat No.7, Commercial Purpose Flat for Sale. Opp- Nuha Hospital, Old Bank Road, Kothapet, Guntur, AP. Contact Ph: 7662898989.

LAND FOR SALE

GENERAL

మెగా అవకాడో ఫామ్‌ల్యాండ్ 11సెంట్లు 6లక్షలు. 5వ సం॥- 40 సం॥వరకు ఏటా 2-5 లక్షల ఆదాయం. 5ఎకరాల క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్ ✆ 9398621767.

PLOT FOR SALE

GENERAL

వినుకొండ 133 గజాలు ఇంటి స్థలం కేవలం 99,999/- మాత్రమే. (2.75 సెంట్లు) Spot Registration. Cont: 7989476799.

TO LET

గుంటూరు బ్రాడీపేట 6/14 మౌర్యఎమరాల్డ్ అపార్ట్‌మెంట్ 5th ఫ్లోర్ 2250Sft, తూర్పుఫేసింగ్ ఫర్నిచర్, కారుపార్కింగ్‌తో అద్దెకి ఇవ్వబడును. 63011 15308.

JOBS

WANTED Hindi Teacher for High School. C.R English Medium School, Guntur. Contact: 9948999838.

We are hiring! Looking for freshers and expr professionals to join think abroad. 70958 86886/ 89779 11172.

Wanted "Experienced Typists" For Advocate's Office at Guntur. with Legal Knowledge. ✆: 98663 04725 & 99493 98737.

off Asst. Male 35Y. MS Off/ Excel/ Bank/ Exp-7Year. Field Staff -2 Exp 10Yrs 9.30 AM-9PM. Sal:18K, Arundelpet, Guntur. 9948084005.

WANTED HDFC BANK కొరకు మంగళగిరి పరిసర ప్రాంతాల నందు పనిచేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. DRA సర్టిఫికేట్ కలిగినవారికి తొలి ప్రాధాన్యత. వెంటనే సంప్రదించండి. లలితా ఫైనాన్స్ లింక్స్ కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, విజయవాడ. ✆9381936093

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు SR Construction Site Incharges గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 35,000/- నుండి 45,000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: Civil Diploma మరియు Civil Engineering. వయస్సు: 30 సంవత్సరముల పైన ఉండవలెను. వివరముల కొరకు సంప్రదించగలరు. ఫోన్: 8978480429.

గుంటూరు చౌడవరంలో వెంచర్లకు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. 12H డ్యూటి 14 వేలు వయస్సు: 20-50Y. ✆ 85209 77729, 85209 77759.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు Computer Operator గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 12000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: Any Degree, 55 WPH Typing Speed, MS Office Skills, వయస్సు: 22 సంవత్సరముల పైన ఉండవలెను. వివరములకు సంప్ర: 8978480429.

ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ గుంటూరులో పనిచేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సొంత టూవీలర్ తప్పనిసరి. జీ:15 వేలు+పెట్రోలు అలవెన్సెస్. ✆ 86396 34367.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

టీవీ చూడ్డానికెళితే మహిళపై నిందలు

● మనస్తాపంతో ఆత్మహత్య ● మృతదేహంతో బంధువుల రాస్తారోకో

మృతదేహంతో ఆందోళన చేస్తున్న బాధితులు, బంధువులు

గురజాల, రెంటచింతల, న్యూస్‌టుడే: టీవీ చూడ్డానికెళితే బంగారం దొంగతనం అంటగట్టి.. సూటిపోటి మాటలతో వేధించడంతోనే తన తల్లి పురుగు మందు తాగి చనిపోయిందని కొత్తపల్లి హనీ, ఆమె బంధువులు ఆరోపిస్తూ గురజాలలో శుక్రవారం సాయంత్రం రాస్తారోకో నిర్వహించారు. న్యాయం చేయాలంటూ మృతదేహంతో నిరసన వ్యక్తం చేశారు. వివరాలిలా.. రెంటచింతల అంబేడ్కర్ కాలనీలో కొత్తపల్లి వాణి ఇద్దరు కూతుళ్లు, కుమారుడితో కలిసి నివాసం ఉంటోంది. 15 ఏళ్ల కిందట ఆమె భర్త నాగేశ్వరరావు చనిపోయాడు. అప్పుడప్పుడు ఆమె వీధిలోని బంధువుల ఇంటికి వెళ్లి టీవీ చూస్తుండేది. నాలుగు రోజుల కిందట బంధువుల ఇంట్లో బంగారం మాయమైంది. టీవీ చూసేందుకు వచ్చిన వాణినే బంగారం చోరీ చేసిందని బంధువులు నిలదీశారు. గొడవకు దిగి ఆమెపై దాడి చేశారు. దీంతో మనస్తాపానికి గురైన ఆమె గురువారం ఉదయం గడ్డి మందు తాగి అపస్మారక స్థితిలోకి చేరుకోగా.. కుటుంబ సభ్యులు పిడుగురాళ్ల ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందింది. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడికి చేరుకున్న బాధితులు, బంధువులు, గ్రామస్థులు మృతదేహంతో రోడ్డుపై ఆందోళనకు దిగారు. తన తల్లి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని వాణి కుమార్తె హనీ డిమాండు చేశారు. అనంతరం పోలీసులు బాధితులతో మాట్లాడి, విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని చెప్పడంతో శాంతించారు.

షాపింగ్‌మాల్‌లో అగ్ని ప్రమాదం

షాపింగ్‌మాల్‌ను చుట్టుముట్టిన పొగ

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), న్యూస్‌టుడే: పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని స్వాతి షాపింగ్‌మాల్‌లో శుక్రవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. నాలుగో అంతస్తుకు విద్యుత్తు సరఫరా కోసం స్విచ్ వేయగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. భయంతో సిబ్బంది బయటకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక, పోలీసు సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకున్నారు. షాపింగ్ మాల్‌లోకి వెళ్లే దారిలేక భవనం పక్కన డాబాపై నుంచి సీఐ ప్రభాకర్, అగ్నిమాపక సిబ్బంది మూడో ఫ్లోర్‌కు నిచ్చెన వేసుకుని గోడకు రెండు రంధ్రాలు వేశారు. షాపింగ్‌మాల్ ప్రధాన ద్వారం అద్దాలు, భవనం ముందు భాగం పగలగొట్టారు. అగ్నిమాపక సిబ్బంది రక్షణ చర్యలు చేపట్టి లోపలికి వెళ్లి గంటలపాటు మంటలు ఆర్పేందుకు శ్రమించింది. అప్పటికే మాల్‌లోని రెండు అంతస్తులో మంటలు చెలరేగి మూడు, నాలుగు అంతస్తుల్లో పొగ అలుముకుంది. ప్రమాదంలో వస్త్రసామగ్రి కాలినట్లు అధికారులు తెలిపారు.

91.9FM Vijayawada ఈ FM 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
ప్రభుత్వ సంస్థ - ప్రాయోజిత బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం : నరసరావుపేట, పల్నాడు జిల్లా. ఫోన్: 8639750188.

బంగారు నగల వేలము నోటీసు

ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు యొక్క దిగువ తెలిపిన శాఖల ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపినను దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించియుండలేదు. ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున సదరు బంగారునగలను ది.24-11-2025, సోమవారం మధ్యాహ్నం గం॥ 3-00 లకు ఈ దిగువ తెలిపిన ఆయా శాఖల ఆవరణములో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమ కట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు ది.24-11-2025 మధ్యాహ్నం 2-00 గం॥లలోపు రూ.5,000/- ధరావత్తుగా చెల్లించవలయును. వేలము యొక్క ఇతర నియమనిబంధనలను సంబంధిత శాఖాధికారి నుండి పొందగలరు. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము తదితర ఖర్చులు వారి ఖాతాలకు వ్రాయబడును. వేలము వేసినా బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించినయెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

క్రమ సంఖ్య	అకౌంట్ నెంబరు	ఋణగ్రహీత పేరు మరియు చిరునామా	మొత్తం తూకం గ్రాముల్లో
కొమెరపూడి బ్రాంచి (7009): ఫోన్: 9390478309			
1	700930049149968	పొనుగుపాటి షేక్ మహబూబ్ సుబాని, తండ్రి: సైద కొమెరపూడి పోస్ట్, సత్తెనపల్లి మండలం, పల్నాడు జిల్లా-522438	15.9
ఒప్పిచెర్ల బ్రాంచి(7019) : ఫోన్: 9100910472			
1	701930033295664	కిలారు రంగారావు, తండ్రి: సత్యనారాయణ, ఒప్పిచెర్ల పోస్ట్, కారెంపూడి మడలం, పల్నాడు జిల్లా-522614	24.6
మాచెర్ల బ్రాంచి(7046) : ఫోన్: 9390478346			
1	704630049320084	పూజల అశ్విని, భర్త: ముక్కంటి, తాళ్ళపూడి పోస్ట్, మాచెర్ల మండలం, పల్నాడు జిల్లా-522426	24.9
2	704630049324457	పూజల అశ్విని, భర్త: ముక్కంటి, తాళ్ళపూడి పోస్ట్, మాచెర్ల మండలం, పల్నాడు జిల్లా-522426	32.1
3	704630049329049	పూజల అశ్విని, భర్త: ముక్కంటి, తాళ్ళపూడి పోస్ట్, మాచెర్ల మండలం, పల్నాడు జిల్లా-522426	21.6
చర్లగూడిపాడు బ్రాంచి(7085) : ఫోన్: 9100910485			
1	708530100104604	బొడ్డు రమేష్, తండ్రి: సరవయ్య, చర్లగుడిపాడు పోస్ట్, గురజాల మండలం, పల్నాడు జిల్లా-522415	33.9
2	708530100104862	బొడ్డు రమేష్, తండ్రి: సరవయ్య, చర్లగుడిపాడు పోస్ట్, గురజాల మండలం, పల్నాడు జిల్లా-522415	21.2
3	708530100106958	బొడ్డు రమేష్, తండ్రి: సరవయ్య, చర్లగుడిపాడు పోస్ట్, గురజాల మండలం, పల్నాడు జిల్లా-522415	37.6
4	708530100101494	బొడ్డు సుజాత, తండ్రి: రమేష్, చర్లగుడిపాడు పోస్ట్, గురజాల మండలం, పల్నాడు జిల్లా-522415	45.8
5	708530100106523	బొడ్డు సుజాత, తండ్రి: రమేష్, చర్లగుడిపాడు పోస్ట్, గురజాల మండలం, పల్నాడు జిల్లా-522415	97.7
6	708530100106967	బొడ్డు సుజాత, తండ్రి: రమేష్, చర్లగుడిపాడు పోస్ట్, గురజాల మండలం, పల్నాడు జిల్లా-522415	46
ఐనవోలు బ్రాంచి(7722) : ఫోన్: 9121107059			
1	772230100127182	దగ్గుబాటి సుజాత, తండ్రి: సాంబశివరావు, కొత్తచెరుకుపాలెం - 522659	64.8
సత్తెనపల్లి బ్రాంచి(7048) : ఫోన్: 9390478348			
1	704830049296785	బొక్క మహాలక్ష్మి, తండ్రి: అబ్రహం, నందిగామ పోస్ట్, సత్తెనపల్లి మండలం, పల్నాడు జిల్లా -522403	40.8

(1) పైన తెలిపిన ఋణగ్రహీతలకు గతంలో జారీ చేసిన నోటీసుకు (అవి ఏ కారణము చేతనైనను తిరిగి వచ్చినను) దీనినే ఆఖరి నోటీసుగా భావించవలసినది. (2) విజయవంతమైన పాటదారుడు వేలం తేది సాయంత్రం 4:00 గం॥లోగా ధరావత్తు మినహా మిగిలిన పాట మొత్తమును చెల్లించి, మొత్తంపై 3% జి.యస్.టి అదనంగా చెల్లించి నగలను స్వంత బాధ్యత వహించి పొందవలెను. (3) నగల నాణ్యతను పాటకు ముందుగానే పాటదారుడు సరిచూసుకొనవలెను. అందుకు బ్యాంక్ బాధ్యతవహించజాలదు. (4) వేలం పాటలో పాల్గొనే వారు తప్పనిసరిగా వారి కె.వై.సి ఒరిజినల్ చూపించుటతో పాటు జిరాక్స్ కాపీ, సరైన ఫోటో మరియు చిరునామా ఋజువులను ప్రాథమికంగా దాఖలుచేయుట తప్పనిసరి. గమనిక: పైన ప్రచురించిన ప్రకటనలో పత్రికవారి అచ్చుతప్పులకు బ్యాంక్‌వారు బాధ్యులు కాదు.

తేది : 07-11-2025 ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్,
ప్రదేశం : నరసరావుపేట ప్రాంతీయ కార్యాలయం, నరసరావుపేట, పల్నాడు జిల్లా.

(c) eenadu

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

తెదేపా మండల అధ్యక్షులు వీరే

వినుకొండ, న్యూస్‌టుడే: వినుకొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు తెదేపా అధ్యక్షుల పేర్లను ఖరారు చేశారు. ఆపార్టీ శాసనసభ్యులు, ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు. ప్రతి మండలానికి ఇద్దరు ముగ్గురు పేర్లను పంపించామని, ఐవీఆర్ఎస్ ద్వారా పార్టీశ్రేణుల అభిప్రాయం తీసుకున్న తర్వాత మండలపార్టీ అధ్యక్షులను అధిష్ఠానం ఖరారు చేసినట్లు తెలిపారు. మేరాజోత్ హనుమా నాయక్(బొల్లాపల్లి), రాపర్ల మురళి(ఈపూరు), గుంటూరు సాంబయ్య(శావల్యాపురం),కర్నాటి వెంకటరెడ్డి(వినుకొండ రూరల్), గంగినేని రాధాకృష్ణ(నూజండ్ల) బొంకూరి రోశయ్య(వినుకొండ పట్టణం) ఎన్నికైనట్లు పేర్కొన్నారు. వారిని అభినందించారు.

బాల్య వివాహాలు అడ్డుకోవాలి

గణపవరం(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే: బాల్య వివాహాలు జరగకుండా తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలని న్యాయనిపుణులు ప్రశాంతి కోరారు. నాదెండ్ల మండలం గణవరం గ్రామ సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పిల్లలను పనుల్లో పెట్టకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిల్లలను చదివించలేని, పెంచలేని తల్లిదండ్రులు ప్రభుత్వానికి అప్పగించవచ్చన్నారు. దత్తత పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ ఈవో మారుతీబాబు, ఐసీడీసీ సూపర్‌వైజర్ పార్వతి తదితరులు పాల్గొన్నారు. ★ రొంపిచర్ల: వడ్లమూడివారి పాలెంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామస్థులకు అవగాహన కల్పించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156

యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? చిలకలూరిపేట పట్టణం గడియారస్తంభం ఎదురు రహదారిలో ట్రాఫిక్ ఎక్కువగా ఉండటంతో ద్విచక్రవాహనాలు రాకుండా ఉండేందుకు రోడ్డు మీద అడ్డుగా ఇనుప గొట్టాలను అమర్చారు. ప్రస్తుతం వాటిని అడుగు భాగాన కొంతమేర ఉంచి తొలగించారు. అటుగా రాకపోకలు సాగించేవారికి కాళ్లకు పొడుచుకుంటున్నాయి. వాహనదారులకు కూడా ఇబ్బందిగా మారింది. **- నారాయణ**

✔ పరిశీలించి ఇనుప గొట్టాలను తొలగించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేస్తాం. **- అన్సర్ పురపాలకసంఘ ఏఈ.**

– న్యూస్‌టుడే, కళామందిర్(చిలకలూరిపేట పట్టణం)

చెత్త తొలగించారు

స్పందనకు వందనం

నరసరావుపేటసెంట్రల్, న్యూస్‌టుడే: మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న న్యూ ఆంధ్ర పబ్లిక్ స్కూల్ వద్ద చెత్త తొలగించటం లేదని ఈనాడులో ప్రచురితమైంది. పారిశుద్ధ్య అధికారులు స్పందించి ఆ ప్రాంతంలో చెత్త తొలగించి దుర్వాసన రాకుండా బ్లీచింగ్ చల్లారు.

వండలేక కొంటున్నారు.. కల్తీదే తింటున్నారు..!

నిల్వ, కుళ్లిన మాంసం, హానికర రంగులు, నూనెలతో వంటలు

★ తనిఖీలు పట్టని అధికారులు, ప్రజలు అనారోగ్యం పాలు

నరసరావుపేటసెంట్రల్, చిలకలూరిపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఉరుకుల, పరుగుల జీవితంలో ప్రజలు ఆరోగ్యంపై దృష్టిసారించడంలేదు. ఆహారాన్ని ఇంట్లో తయారు చేసుకొనే తీరికలేక బయట నుంచి తెచ్చుకొని తింటున్నారు. దీన్ని ఆసరా చేసుకుని వ్యాపారులు ఆహార పదార్థాల తయారీలో ఆరోగ్యానికి హాని కలిగించే రంగులు, టేస్టింగ్ సాల్ట్, కల్తీ నూనెలు విపరీతంగా వినియోగిస్తున్నారు. నరసరావుపేట, చిలకలూరిపేట నియోజకవర్గాల పరిధిలో ఆహారపదార్థాలు విక్రయించే హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, దాబాలు, బేకరీలు కొన్ని నిల్వ ఉంచిన, కాలం చెల్లిన ఆహార పదార్థాలను అమ్ముతున్నారు. తనిఖీలు నిర్వహించాల్సిన అధికారులు పట్టించుకోవడంలేదు. ఫలితంగా ప్రజలు కల్తీ ఆహారం తిని అనారోగ్యం పాలవుతున్నారు.

నిల్వ ఉంచి విక్రయాలు

వందమంది జనాభా ఉన్న ప్రతిచోటా ఒక బిర్యాని పాయింట్ వెలిశాయి. వీటిల్లో అధిక శాతం నిల్వ ఉన్న మాంసం విక్రయిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆహార భద్రత అధికారులు గతంలో చేసిన తనిఖీల్లోనూ నిల్వ ఉంచిన, కుళ్లిన మాంసం బయట పడింది. నిల్వ ఉంచిన మాంసంతో బిర్యాని, ఫ్రైడ్‌రైస్ చేసి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. భోజనప్రియులను ఆకట్టుకునేందుకు నరసరావుపేటలో బిర్యాని ఆరుబయటే వండి ఆకర్షిస్తున్నారు. నిల్వ ఉంచిన మాంసాన్ని ఉడికించి విక్రయిస్తున్నారని, తిని అనారోగ్యం పాలయ్యామని బాధితులు కొందరు వాపోతున్నారు. వ్యాపారమే లక్ష్యంగా సాగుతున్న దందాలో ప్రజల ఆరోగ్యాన్ని హరిస్తున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నా ఆహార భద్రత అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. సిబ్బంది కొరత సాకుతో తనిఖీలు చేయడం లేదు. ఇది హోటళ్లు, ఇతర ఆహార పదార్థాలు విక్రయించే నిర్వాహకులు, కల్తీ నూనె తయారు చేసేవారి వ్యాపారం మూడుపువ్వులు, ఆరుకాయలుగా వర్ధిల్లుతోంది.

తనిఖీ చేసి చర్యలు తీసుకుంటాం

పట్టణంలో ఆహార పదార్థాలు విక్రయించే దుకాణాల్లో నాలుగు నెలల క్రితం తనిఖీలు చేసి నాలుగు కేసులు నమోదు చేశాం. సిబ్బంది కొరతతో తరువాత తనిఖీలు నిర్వహించలేదు. దుమ్ము, ధూళి పడేలా ఆరుబయట ఆహారం సిద్ధం చేయడం, కల్తీనూనెలు వినియోగించడం, కుళ్లిన, పాడైన మాంసాన్ని వంటల్లో వాడటం చేయకూడదు. తనిఖీలు చేపడుతాం. ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా ఆహారపదార్థాలు విక్రయించేవారిపై చర్యలు తీసుకుంటాం. అనుమానం ఉన్న దుకాణాలు, కల్తీ నూనె తయారు చేస్తున్న వారి వివరాలు ఇస్తే తక్షణ చర్యలు తీసుకుంటాం.

-లక్ష్మీనారాయణ, ఆహార భద్రత అధికారి

గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

నూజండ్ల, న్యూస్‌టుడే: గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయించాలని ఎంపీడీవో ఉమాదేవి అన్నారు. శుక్రవారం అప్పాపురంలోని గృహ నిర్మాణ కాలనీని ఆమె పరిశీలించారు. స్థలాలు కేటాయించిన వారికి మరోసారి గృహనిర్మాణానికి అవకాశం ఉండదని లబ్ధిదారులకు వివరించాలన్నారు. నాలుగేళ్లుగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయలేదన్నారు. నిర్మాణ పనులు చేపట్టనివారి ఇళ్లు రద్దు చేయించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఏఈ, ఏపీవో, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపీడీవోకు సత్కారం

పసుమర్రు (చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని పంచాయతీ ఈవోగా దశాబ్దకాలం పనిచేసి పదోన్నతిపై కారంపూడి మండల డిప్యూటీ ఎంపీడీవోగా వెళ్తున్న కె.శ్రీనివాస రెడ్డిని శుక్రవారం పంచాయతీ కార్యాలయం వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు ఘనంగా సత్కరించారు. ఆయన చేసిన సేవలను కొనియడారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ పూర్ణచంద్రరావు, కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, తెదేపా నాయకులు దొడ్డా చైతన్య, బంగారుబాబు, శ్రీనివాసరావు, జనసేన నాయకులు ఖాదర్‌బాషా పాల్గొన్నారు.

ఎంపీహెచ్‌ఈవో సంఘం కార్యవర్గం ఎన్నిక

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా మల్టీపర్పస్ హెల్త్ ఎక్స్‌టెన్షన్ అధికారుల సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. డీఎంహెచ్‌వో కార్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడిగా కొంపల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా కుంచాల శ్రీనివాసరావు, కోశాధికారిగా ఎస్ సురేష్‌కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శిగా తాళ్లూరి రవి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఇద్దరిని, సంయుక్త కార్యదర్శులుగా ఇద్దరిని, సహ అధ్యక్షుడిగా శిఖా శాంసన్‌లు ఎన్నుకున్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళాలు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: పులుపులవారివీధిలోని వీరాంజనేయ సహిత యోగానంద లక్ష్మీ నరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణానికి భక్తులు విరాళాలు అందజేస్తున్నారు. మానూరు శ్రీనివాసహనుమంతరావు కుమార్తె వాసంతి రూ.300001లు విరాళాన్ని శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆనిధులు ఆలయంలో నిర్మాణం చేపట్టే శిలామండపం పైభాగపు నిర్మాణానికి వినియోగించాలని దాత కోరారు. కొంపల్లి హరిప్రసాద్ భార్య హేమలక్ష్మి రూ.25,116, గుంటూరు అప్పారావు భార్య రాజ్యలక్ష్మి రూ.25,116లు విరాళంగా అందజేశారు. కమిటీ సభ్యులు వనమా సాంబశివరావు, వనమా కృష్ణ, కొఠారి శివప్రసాదరావు, గజవల్లి మురళి, మున్సుబారి సత్యనారాయణ, రాచూరి వెంకటేశ్వరరావులు ఉన్నారు.

శ్మశాన వాటికల పరిశీలన

నరసరావుపేటసెంట్రల్: పట్టణంలోని రావిపాడు రోడ్డు, గుంటూరు రోడ్డులోని స్వర్గపురి-1, 2లతో పాటు క్రిస్టియన్ సమాధుల తోటలను ఎమ్మెల్యే అరవిందబాబు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ పనిచేస్తున్న కార్మికులు అడిగి వివరాలు తెలుసుకున్నారు. సమాధులతోటలో తాగునీరు కొరతగా ఉందని, వర్షపు నీరు సమాధుల్లోకి చేరినట్లు గుర్తించి, మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వెంటనే నీరు బయటకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూటమి నాయకులు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

ప్రజా దర్బార్‌కు 60 అర్జీలు

వినుకొండ, న్యూస్‌టుడే: ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు తన కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. 60 అర్జీలు అందాయని, వాటిని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని ఆంజనేయులు కోరారు.

నరసరావుపేట అర్బన్: ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే అరవిందబాబు తెలిపారు. ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 52 అర్జీలు సమర్పించారు.

వందేమాతరం.. అందామందరం

వేల్పూరు జడ్పీపాఠశాల్లో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

గౌరవ వందనం చేస్తున్న అదనపు ఎస్పీ జేవీ సంతోష్

న్యూస్‌టుడే, బృందం: స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని వందేమాతరం గీతం గుర్తుచేసింది. జిల్లాలోని పాఠశాలలు, కార్యాలయాలలో విద్యార్థులు, అధికారులు గీతాన్ని ఆలపించారు. జాతీయ పతాకానికి వందనం సమర్పించారు. దేశభక్తిని చాటేలా వందేమాతరం నినాదాలు చేశారు. విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. గేయ నేపథ్యాన్ని విద్యార్థులకు వివరించి స్ఫూర్తి నింపారు. వందేమాతరం గేయం రచించి 150 ఏళ్లు గడిచిన సందర్భంగా ఎస్పీ కృష్ణారావు ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన కార్యాలయం, అన్ని పోలీసు స్టేషన్లలో శుక్రవారం దేశభక్తి గీతాన్ని పోలీసు సిబ్బంది ఉత్సాహంగా ఆలపించారు. * నాదెండ్ల జడ్పీ ఉన్నత పాఠశాల, చిలకలూరిపేట మండలంలోని కట్టుబడివారిపాలెం ప్రాథమిక పాఠశాల, యడ్లపాడులోని సెయింట్ ఆన్స్ ఆర్ట్స్ అండ్ సైన్సు మహిళా కళాశాల, నూజండ్ల కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయం, వేల్పూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, రొంపిచర్ల మండలం విప్పర్లరెడ్డిపాలెం పీఎంశ్రీ ఏపీ మోడల్ స్కూల్, ఆర్‌వీఎస్‌సీవీఎస్ ఉన్నత పాఠశాల, పోలిరెడ్డి పాలెం పురపాలకసంఘ ప్రాథమిక పాఠశాల, పలు ఇతర పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు. బంకించంద్ర చటర్జీ 1875 నవంబరు 7న రాసిన గేయం తరతరాలకు స్ఫూర్తి ఇస్తోందన్నారు. చిలకలూరిపేట పట్టణంలో మున్సిపల్ ఛైర్మన్ ఎస్‌కే రఫాని ఆధ్వర్యంలో వందేమాతరం గేయ గొప్పతనం వివరిస్తూ పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ★ వినుకొండలో ఆర్టీసీ సిబ్బంది, అధికారులు వందేమాతరం ప్రతిజ్ఞ నిర్వహించారు. గ్యారేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిపో మేనేజర్ జె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

డివిజన్‌స్థాయి ఖోఖో జట్ల ఎంపిక

అండర్ 14, 17 బాలుర జట్టుకు ఎంపికైన ఆటగాళ్లు

వినుకొండ రూరల్, నరసరావుపేట: డివిజన్‌లోని అన్ని మండలాల నుంచి వచ్చిన క్రీడాకారుల్లో ప్రతిభ కనబరచిన వారిని డివిజన్ స్థాయి ఖోఖో జట్టుకి ఎంపిక చేసినట్లు ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) జిల్లా కార్యదర్శి సురేష్ తెలిపారు. ఖోఖో అండర్ 14, 17 బాల, బాలికల జట్ల ఎంపికలు శుక్రవారం లయోలా పాఠశాల్లో నిర్వహించారు. వ్యాయామ ఉపాధ్యాయులుగా ఎంపికైన 16 మందిని సత్కరించారు. గంగినేని రాగవరావు, పీడీలు రాజేష్, చిరంజీవిరావు, రాజు, కొండలు, వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు. ★ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధ్వర్యంలో అండర్-17 ఉమ్మడి గుంటూరు జిల్లా బాల బాలికల యోగా జట్ల ఎంపిక పోటీలను శుక్రవారం శంకరభారతిపురం హైస్కూల్ నందు నిర్వహించారు. పోటీలలో ప్రతిభ చూపిన వారిని జిల్లా జట్లకు ఎంపిక చేశామని జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి పద్మావతి తెలిపారు.

బాధితులు ఉంటే ఫిర్యాదు చేయండి

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట): ఉద్యోగాల పేరుతో డబ్బులు ఇచ్చి మోసపోయిన బాధితులు ఉంటే నరసరావుపేట డివిజన్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని డీఎస్పీ హనుమంతరావు శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. చిలకలూరిపేట పట్టణానికి చెందిన షేక్ మహబూబ్ సుభాని, తన్నీరు వెంకటేశ్వరరావు కుటుంబసభ్యులకు ఉద్యోగాలు ఇప్పిస్తానని చిలకలూరిపేటకు చెందిన బత్తుల గణేష్, కుమారస్వామి, దొడ్డా రామకృష్ణ, శ్రీకాంత్‌రెడ్డిలు రూ.లక్షలో నగదు వసూలు చేశారన్నారు. ఉద్యోగాలు ఇప్పించకుండా మోసం చేశారని బాధితుల ఫిర్యాదు మేరకు చిలకలూరిపేట గ్రామీణ పోలీసుస్టేషన్‌లో వీరిపై కేసులు నమోదు చేశారని, 2021 నుంచి మోసపోయిన బాధితులు ముందుకొస్తే న్యాయం చేస్తామన్నారు.

జగన్ పాలనలో అంతులేని అవినీతి

చిలకలూరిపేట పట్టణం: ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రంలో అంతులేని అవినీతి జరిగిందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్న కూటమి ప్రభుత్వానికి మంచి పేరు రాకూడదని జగన్ విషప్రచారం చేస్తున్నారు. పార్టీ కార్యక్రమాల్లో గొప్పలు చెప్పుకోవడం తప్ప, అసెంబ్లీకి వచ్చి నోరు తెరిచే ధైర్యం జగన్‌కు లేదని ప్రజలు అర్థం చేసుకున్నారన్నారు.

నెలల తరబడి ఇంతే..!

చిలకలూరిపేట పట్టణంలో మూడు సినిమా హాళ్లకు సమీపంలోని ఖాళీ స్థలంలో నెలల తరబడి వర్షం నీరు, మురుగు నిలిచి పాచిపట్టాయి. పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి ఆ ప్రాంతం దుర్వాసన వెదజల్లుతోంది. ఈ ఖాళీ స్థలం పక్కన బహుళ అంతస్తులు, సాయిబాబా ఆలయం, ఇళ్లు ఉన్నాయి. మురుగు పేరుకుపోవడంతో దోమల వ్యాప్తి అధికంగా ఉందని ఆ ప్రాంత వాసులు వాపోతున్నారు. సమస్యను పారిశుద్ధ్య అధికారి రమణారావు దృష్టికి తీసుకెళ్లగా పిచ్చి చెట్లు తొలగించి, మురుగు నీరు లేకుండా చూస్తామని చెప్పారు. **- న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం**

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకర ఆహారం

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయం ద్వారా భూసారం పరిరక్షించబడుతుందని, పర్యావరణం కలుషితం కాకుండా మానవులకు ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందని జిల్లా ప్రాజెక్టు మేనేజరు కె.అమలకుమారి అన్నారు. ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం కింద ఎంపికైన గ్రామాల్లోని పీఏసీ ఆర్పీలకు రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటైన శిక్షణ కార్యక్రమంలో శుక్రవారం ఆమె మాట్లాడారు. గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో ఘన, ద్రవ, కషాయాలు సామూహికంగా తయారు చేయాలన్నారు. గ్రామాల్లో ఉద్యాన, సెర్ప్, అంగన్‌వాడీలు కలిసి ప్రకృతి వ్యవసాయ ర్యాలీలు నిర్వహించాలన్నారు. దేశవ్యాప్తంగా 26 జిల్లాల్లో జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ విజయ్‌కుమార్ జూమ్ ద్వారా పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా ఎన్ఎఫ్ఏ మల్లేశ్వరి, అదనపు డీపీఎం ప్రేమ్‌రాజ్, జిల్లా ఎన్ఎఫ్ఏలు, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

పాఠశాలకు బీరువా వితరణ

శావల్యాపురం, న్యూస్‌టుడే: విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు గాండ్లనాగేంద్రుడు ప్రభుత్వ పాఠశాల్లోని విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని రోటరీ క్లబ్‌ఆఫ్ గ్రేటర్ వినుకొండ బోర్డు ఆఫ్ డైరెక్టరు బి.వి.నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం శావల్యాపురం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలకు మూల సుబ్బయ్య, చెంచమ్మ జ్ఞాపకార్థం నాగేంద్రుడు బీరువాను విరాళంగా అందచేశారు. ఆయనను పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు.

క్రైమ్ కార్నర్

బంగారు గొలుసు అపహరణ

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: చిలకలూరిపేటలో ఇంట్లో ఎవరులేని సమయంలో బంగారు గొలుసు దొంగతనం జరిగింది. రజకకాలనీ మెయిన్‌బజారులో నివాసముంటున్న బి.ప్రభాకర్ ఇంటికి తాళాలు వేసుకుని ఈనెల 4న ఊరికి వెళ్లారు. తిరిగి వచ్చి చూసుకునేసరికి గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగలగొట్టి, ఇంట్లో ఉన్న మూడున్నర సవర్ల బంగారు గొలుసును అపహరించుకుపోయారు. ఎస్సై రహమతుల్లా శుక్రవారం దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

యడ్లపాడు, న్యూస్‌టుడే: చిలకలూరిపేట మద్దినగర్‌కు చెందిన కాలేషా జాతీయ రహదారిలో ద్విచక్ర వాహనంపై వెళుతూ శుక్రవారం ప్రమాదానికి గురయ్యాడు. తిమ్మాపురం బైపాస్ వంతెనపై ఎదురుగా వస్తున్న లారీ ఢీకొని గాయపడ్డాడు. క్షతగాత్రుడిని 108లో చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఏడుగురు జూదరుల అరెస్టు

బొప్పూడి(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని బొప్పూడి గ్రామ పరిధిలో జాతీయ రహదారి పక్కన ప్యాకాట ఆడుతున్న ఏడుగురిని పట్టుకున్నట్లు గ్రామీణ ఎస్సై అనిల్‌కుమార్ తెలిపారు. వారి నుంచి రూ.17,550 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

విశ్వకర్మ లబ్ధిదారులకు అవగాహన

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం లబ్ధిదారులకు శుక్రవారం మార్కెటింగ్ అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ అతిథిగృహంలో ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ ఫెసిలిటేషన్ కేంద్రం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పరిశ్రమల శాఖ సహాయ సంచాలకులు నవీన్‌కుమార్, ఎల్డీఎం రాంప్రసాద్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజీరావులు ఉత్పత్తుల మార్కెటింగ్, బ్రాండింగ్, లోగో నమోదు, ప్యాకేజింగ్, సమయపాలన తదితర అంశాలను వివరించారు. పీఎం విశ్వకర్మ నేతలు బొప్పూడి సాయి, శ్రీకృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

కొండవీడులో విద్యార్థుల సందడి

యడ్లపాడు, న్యూస్‌టుడే: కార్తిక వన సమారాధనలో భాగంగా రాజుపాలెం మండలం గణపవరంలోని పీఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు చారిత్రక కొండవీడును శుక్రవారం సందర్శించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రత్యేక బస్సులో కొండవీడు వెళ్లారు. ఘాట్‌రోడ్డు, పురాతన దేవాలయాలు, బురుజులు, చెరువులు తిలకించారు. పిల్లలు పార్కులో కేరింతలు కొడుతూ ఉల్లాసంగా ఆడుకున్నారు. ఆహ్లాద వాతావరణంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు సందడిగా గడిపారు.

రక్షణ చట్టం కోసం పాదయాత్ర

యాత్రగా వస్తున్న వారికి స్వాగతం పలుకుతున్న న్యాయవాదులు

వినుకొండ, న్యూస్‌టుడే: న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తేవాలని కోరుతూ నంద్యాల జిల్లా డోన్‌కు చెందిన న్యాయవాదులు లక్ష్మిశెట్టి కృష్ణప్రసాద్, కె.ఈశ్వరయ్యలు పాదయాత్ర చేపట్టారు. ఈనెల 1న బయలు దేరి శుక్రవారం వినుకొండకు చేరుకున్నారు. వారికి స్థానిక న్యాయవాదులు స్వాగతం పలికారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్‌లోనే న్యాయశాస్త్రాన్ని పాఠ్యాంశంగా చేర్చాలని, రూ.5లక్షల వరకు వైద్యసాయం అందించాలన్న డిమాండ్లతో పాటు పది అంశాలను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఈనెల 15న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తామన్నారు.

క్యాన్సర్ గుర్తిస్తే చికిత్స సులువు

ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే అరవిందబాబు, అధికారులు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: దేశంలో ప్రమాదకరంగా మారిన వ్యాధుల్లో క్యాన్సర్ ఉందని, అయితే ముందుగా గుర్తిస్తే చికిత్స సులువని ఎమ్మెల్యే అరవిందబాబు పేర్కొన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో శుక్రవారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అవగాహన ర్యాలీ చేపట్టారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలల్లో క్యాన్సర్‌కు సంబంధించిన స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆహారపు అలవాట్లు కారణంగా క్యాన్సర్ లక్షణాలు కన్పిస్తున్నాయని పేర్కొన్నారు. వైద్యుల సలహాలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ పద్మావతి, నోడల్ అధికారి డాక్టర్ హనుమకుమార్, డాక్టర్ రాంబాబు, ఆశాలు ఉద్యోగులు ఉన్నారు.

సుబ్బారావుకు సన్మానం

వినుకొండ, న్యూస్‌టుడే: ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ తెదేపా అధ్యక్షుడు లగడపాటి సుబ్బారావు పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అక్కడ ఓ ఫంక్షన్‌హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆపార్టీ ఎన్ఆర్ఐ విభాగం సభ్యులు ఆయన చేత కేకు కోయించి శాలువా కప్పి సన్మానించారు. ఈసందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

కేకు కోస్తున్న సుబ్బారావు, ఎన్ఆర్ఐలు

కార్డులున్న వారికి పని కల్పించాలి

శావల్యాపురం: గ్రామీణ ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందడంతోపాటు, కూలీల వలసల నివారణకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని తెదేపా రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి బత్తుల వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం మండలంలోని బొందిలిపాలెం, మతుకుమల్లి పంచాయతీల్లో ఉపాధి హామీ గ్రామ సభ నిర్వహించారు. క్షేత్ర సహాయకులు జాబ్‌కార్డు కలిగిన వారందరికీ పని కల్పించాలన్నారు.

శునకాలు తగ్గవు.. కరవడం ఆపవు..!

రూ.లక్షలు కరుగుతున్నా నెరవేరని లక్ష్యం

కళామందిర్ సెంటర్ (చిలకలూరిపేట పట్టణం), న్యూస్‌టుడే:

చిలకలూరిపేట పురపాలకసంఘ పరిధిలో ప్రజలు కుక్కల స్వైరవిహారంతో హడలిపోతున్నారు. ఏ వార్డులో చూసినా కుక్కకాటు బాధితులు ఉంటున్నారు. కుక్కల వల్ల ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులపై ఆయా వార్డు కౌన్సిలర్లు మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశాల్లో ఏకరవు పెడుతున్నా సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదు. పట్టణంలో శునకాలను ఒంగోలు తీసుకెళ్లి సంతానం కలగకుండా జంతు జనన నియంత్రణ (ఏబీసీ) శస్త్రచికిత్సలు, యాంటీ ర్యాబిస్ వ్యాక్సిన్ చేయించి మళ్లీ ఆయా ప్రాంతాలలో వదిలి పెడుతున్నారు. దీనికోసం ఒక్కో కుక్కపై రూ.1500 వరకు ఖర్చు పెడుతున్నారు. ఇంత చేసినా కుక్కల పెరుగుదల ఆగడం లేదు. పదుల సంఖ్యలో గుంపులుగా తిరుగుతూ వార్డు ప్రజలు, వాహనదారులపై దాడి చేస్తున్నాయి. ద్విచక్రవాహనాలకు అడ్డుగా వెళ్తున్నాయి. దీంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వీధి కుక్కల భయంతో పిల్లలను బయటకు పంపించాలంటే తల్లిదండ్రులు భయపడుతున్నారు. ఈ విషయమై పారిశుద్ధ్య అధికారి రమణారావును సంప్రదించగా కుక్కల సంఖ్య పెరగకుండా నిబంధనల ప్రకారం శస్త్రచికిత్సలు చేయిస్తున్నామన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తామని చెప్పారు.

చిలకలూరిపేటలో వార్డులు	: 31
వీధికుక్కలు	: 965
సంతాన నిరోధక శస్త్రచికిత్స చేయించినవి	: 584
అయిన వ్యయం	: రూ.8,76,000
ఒక్కో కుక్కపై ఖర్చు	: రూ.1500

కమ్మ సంఘం వారి ఆత్మీయ ఆహ్వానము

కమ్మజన కార్తీక వనసమారాధన

ది.09-11-2025 ఆదివారం ఉ॥ 10 గంటలకు

వేదిక : కమ్మ బాలుర హాస్టల్

రావిపాడు రోడ్, నరసరావుపేట

అత్యంత వైభవంగా నిర్వహించే

కమ్మజన కార్తీక వనసమారాధనకు

నరసరావుపేట మరియు పరిసర ప్రాంత

కమ్మజనులందరూ సకుటుంబ సమేతంగా

విచ్చేసి జయప్రదం చేయప్రార్థన.

ముఖ్య అతిధులు

శ్రీ జి.వి. ఆంజనేయులు గారు

చీఫ్ విప్, వినుకొండ శాసన సభ్యులు

శ్రీ యరపతినేని శ్రీనివాసరావు గారు

గురజాల శాసన సభ్యులు

శ్రీ కొమ్మాలపాటి శ్రీధర్ గారు

అధ్యక్షులు : పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ

శ్రీ భాష్యం ప్రవీణ్ గారు

పెదకూరపాడు శాసన సభ్యులు

శ్రీ గోనుగుంట్ల కోటేశ్వరరావు గారు

ఛైర్మన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంధాలయ పరిషత్

శ్రీమతి బాల లత మల్లవరపు గారు

Director : CSB IAS Academy

నరసరావుపేట పట్టణంలోని ప్రధాన

సెంటర్ల నుండి ఉచిత బస్ సౌకర్యం కలదు.

సాంస్కృతిక, వినోద కార్యక్రమములు కలవు.

పార్కింగ్ గమనిక : టూ వీలర్, ఫోర్ వీలర్ వాహనాలు జ్యోతినికేతన్ సెంటర్ నుండి వెంగమాంబ వెంచర్ 100 అడుగుల రోడ్డులో నుండి కమ్మహాస్టల్ వెనుకవైపు నుండి రావలెను.

ఆహ్వాన కమిటీ

కమ్మసంఘం, నరసరావుపేట

(c) eenadu

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

విద్యార్థులకు ప్రతిభ పోటీలు

వ్యాసరచన పోటీలకు హాజరైన విద్యార్థులు

దాచేపల్లి, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని ఇంటర్ విద్య కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో వివిధ పోటీలు నిర్వహించారు. దాచేపల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వక్తృత్వ, వ్యాసరచన పోటీలు జరిగాయి. ప్రిన్సిపల్ వేణు, అధ్యాపకుడు కృష్ణారావు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. పోటీల్లో 9 జూనియర్ కళాశాలల నుంచి 47 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

పిల్లలను పనికి పంపితే నేరం

మాట్లాడుతున్న న్యాయమూర్తి ప్రవళిక

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: బడిఈడు పిల్లలను బడికి పంపకుండా పనికి పంపితే తల్లిదండ్రులపై, పనిలో పెట్టుకున్న వారిపై కేసు నమోదు చేస్తారని పిడుగురాళ్ల జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి టి.ప్రవళిక చెప్పారు. శుక్రవారం బ్రాహ్మణపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మైనర్ బాలికలకు వివాహాలు చేయటం చట్టరీత్యా నేరమన్నారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కుమారస్వామి, కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? పట్టణంలోని చెక్క వంతెన సమీపంలోని పశు వైద్యశాల వద్ద నాలుగు రోడ్ల కూడలిలో చెత్త, వ్యర్థాలు వేస్తున్నారు. **- స్థానికులు, 13వ వార్డు.** ✔ చెత్త, వ్యర్థాలు రోడ్లపై లేకుండా శుభ్రత చర్యలు తీసుకుంటాం. ? ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచి వద్ద నాలుగు రోడ్ల కూడలిలో చెత్త, వ్యర్థాలు రోడ్డుపై వేస్తున్నారు. **- స్థానికులు, ఏడోవార్డు.** ✔ డస్ట్‌బిన్‌లను కీలక ప్రాంతాల్లో ఏర్పాటు చేశాం. రోడ్లపై వ్యర్థాలు వేసేవారికి జరిమానా విధిస్తాం. **- విజయసారథి, శానిటరీ ఇన్‌స్పెక్టర్. - న్యూస్‌టుడే, సత్తెనపల్లి**

? నరకుళ్లపాడు గ్రామ శివారులో చెత్త వేస్తున్నారు. దుర్వాసనతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. **- స్థానికులు**
✔ చెత్త తొలగించి, పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. **- శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి. - న్యూస్‌టుడే, అమరావతి**

పెరటి పంట.. ఆరోగ్య వంట

మాడుగుల (గురజాల గ్రామీణ), న్యూస్‌టుడే

ఆకుకూరలతో విద్యార్థులు

పాఠశాల విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెస్తున్నారు. పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యతోపాటు విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రకృతితో మమేకం చేస్తున్నారు. అందులో భాగంగా గురజాల మండలం మాడుగులలోని బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యార్థులు సేంద్రియ పద్ధతుల్లో కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు సాగు చేస్తున్నారు. ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయుల సహకారంతో పాఠశాల ఆవరణను పచ్చదనంతో నింపారు. ఇక్కడ ఆరు నుంచి పదో తరగతి వరకు 430 మంది విద్యార్థులు చదువుతున్నారు. మధ్యాహ్న భోజనానికి కావాల్సిన బెండ, దొండ, చిక్కుడు, బీర, టమాట, పచ్చిమిర్చితోపాటు ఆకుకూరలు పండిస్తున్నారు. వాటితో వండిన కూరలు రుచికరంగా ఉన్నాయని చిన్నారులు చెబుతున్నారు. విద్యార్థుల పుట్టినరోజు మొక్క నాటించి, సంరక్షించే బాధ్యతను అప్పగిస్తున్నారు.

శారీరక వ్యాయామం: జయదేవ్, ఆరోతరగతి

విరామ సమయంలో మొక్కలకు నీరు పెట్టడం. కలుపు తీయడం వంటి పనులు చేస్తున్నాం. ఇదో చక్కటి వ్యాయామం. పాఠశాల ఆవరణ మొత్తం మొక్కలతో నిండింది. పచ్చదనం.. ఆహ్లాదకర వాతావరణం నెలకొంది.

ప్రకృతి వ్యవసాయం మేలు: సాత్విక్, ఆరోతరగతి

పాఠశాల గార్డెన్‌లో ప్రకృతి సాగు విధానంలో ఆకుకూరలు, కూరగాయలు పండిస్తున్నాం. ఎలాంటి రసాయనాలు వినియోగించడం లేదు. దీంతో ఖర్చు తక్కువ. వాటిని ఆహారంగా తీసుకోవడంతో ఆరోగ్యంగా ఉండగలం. పాఠశాలలో చేసే వంటలు రుచికరంగా ఉంటున్నాయి.

భక్తితో దీక్ష.. సేవతో రక్ష

జంగమహేశ్వరపురంలో అన్నదాన కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు

గురజాల, న్యూస్‌టుడే: పల్నాడు ప్రాంతంలో ఏటా అయ్యప్ప మాలధారుల సంఖ్య పెరుగుతోంది. చాలామంది శివ మాల, కనకదుర్గ, వేంకటేశ్వర, ఆంజనేయస్వామి మాలలు వేస్తున్నారు. భక్తితో దీక్ష చేస్తున్నారు. అయితే మాలధారులకు ఇంటి వద్ద భోజన ఏర్పాట్లు కష్టంగా మారుతున్న తరుణంలో అయ్యప్ప సేవాసమితులు, ఆలయ కమిటీలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో సద్ది అందిస్తున్నారు. దాతల చేయూతతో కొన్నేళ్లుగా అన్నదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఒక్కోచోట రోజుకు రూ.5 వేల నుంచి రూ.15 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. 41 రోజులపాటు రుచిగా, శుచిగా పలురకాల వంటలు వడ్డిస్తున్నారు.

★ గురజాలలోని అయ్యప్ప ఆలయ ప్రాంగణంలో నిత్యం 600 మందికి అన్నదానం చేస్తున్నారు. జంగమహేశ్వరపురం యాదాద్రి ఆలయంలో 400, దాచేపల్లిలోని రంగనాయకస్వామి గుడిలో 600, పిడుగురాళ్ల అయ్యప్ప స్వామి ఆలయం, బ్రహ్మంగారి గుడిలో సుమారు 800 మందికి సద్ది అందిస్తున్నారు. రెంటచింతల మండలం రెంటాల, సత్రశాలలో 600 మంది, రెంటచింతలలో మరో 1200 మంది వరకు స్వాములు పాల్గొంటున్నారు. కారంపూడి చెన్నకేశవస్వామి ఆలయంలో 500, దుర్గి వేణుగోపాల స్వామి ఆలయంలో 400, ముటుకూరులో 200, మాచర్ల రామప్ప గుడి, అయ్యప్ప గుడి, మాతా అన్నపూర్ణేశ్వరి ఆలయం, కనకదుర్గమ్మ ఆలయాల్లో వెయ్యి మందికిపైగా దీక్షాపరులకు అన్నదానం కొనసాగుతోంది.

మిరప పంట పరిశీలన

మాచవరం, న్యూస్‌టుడే: పిడుగురాళ్ల ఉద్యానాధికారి అంజలిబాయి మండలంలో పర్యటించారు. అధిక వర్షాలతో 'మిరపలో పండాకు తెగులు' సోకిందని శుక్రవారం 'ఈనాడు'లో వచ్చిన కథనానికి స్పందించి, గంగిరెడ్డిపాలెం, మాచవరం గ్రామాల్లోని పంటను పరిశీలించారు. ఆమె రైతులకు పలు సూచనలు చేశారు. పండాకు, ఆకుమచ్చ తెగులు నివారణకు 19.19.19, కాపర్ ఆక్సీక్లోరైడ్ మందు పిచికారీ చేయలన్నారు.

మురుగు కాలువల్లో పూడిక తీత

మాచవరం: మల్లవోలు ఎస్సీ కాలనీలో శుభ్రత చర్యలు చేపట్టారు. మురుగు కాలువలు నిండి నీరు సిమెంట్ రోడ్డుపైకి వస్తున్న వైనంపై శుక్రవారం 'ఈనాడు'లో 'అడుగేయాలంటే భయం' శీర్షికన ప్రచురితమైన చిత్ర వార్తకు స్పందించి తగు చర్యలు తీసుకున్నారు. చెత్తాచెదారం, పూడిక తొలగించి, బ్లీచింగ్, సున్నం చల్లారు. రూ.9.54 లక్షలతో కాలువల నిర్మాణం చేపడతామని పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ హామీ ఇచ్చారు.

సీహెచ్‌సీ వద్ద వ్యర్థాల తొలగింపు

పెదకూరపాడు: పెదకూరపాడు నుంచి పాటిబండ్ల వెళ్లే మార్గంలోని సామాజిక ఆరోగ్యకేంద్రం ఆవరణలో ప్లాస్టిక్ వ్యర్థాలు, పశువుల వ్యర్థాల దిబ్బల ఏర్పాటుతో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. దీనిపై 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికన ఇచ్చిన వార్తపై పంచాయతీ అధికారులు స్పందించారు. శుక్రవారం సిబ్బందితో వ్యర్థాలను తొలగింపజేశారు.

విద్యుత్తు సెక్షన్ల విభజనపై నివేదిక!

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: 'పిడుగురాళ్లలో విద్యుత్తు కష్టాలు' శీర్షికన 'ఈనాడు'లో ఈనెల 5న కథనం ప్రచురితమైంది. పట్టణంలో సర్వీసులు ఎక్కువగా ఉండి, సెక్షన్ల విభజన చేయకపోవడంతో సిబ్బందిపై పనిభారం పెరిగింది. సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. దీనికి స్పందించిన సీఎండీ పుల్లారెడ్డి ఆరా తీశారు. సెక్షన్ల విభజనపై నివేదిక కోరారు.

సత్రశాల అభివృద్ధికి ప్రతిపాదనలు

హోమ పూజల్లో ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి తదితరులు

రెంటచింతల, న్యూస్‌టుడే: ప్రాచీన పుణ్యక్షేత్రం సత్రశాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి స్పష్టం చేశారు. కార్తిక పూజల్లో పాల్గొన్న ఆయన దేవాదాయశాఖ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సత్రశాల, ఎత్తిపోతల రంగనాయక, దత్తాత్రేయ, మాచర్ల చెన్నకేశవ, నాగార్జునసాగర్ బౌద్ధ ఆరామం, కారంపూడి వీర్ల దేవాలయం, అడిగొప్పల అమ్మవారి ఆలయాల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. నివేదిక సీఎం చంద్రబాబు, మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి అందించి, నిధులు మంజూరు కాగానే పనులు చేపడతామన్నారు.

ఆధునిక పరిజ్ఞానంతో స్టేషన్ నిర్మిస్తాం

మాచర్ల (కారంపూడి): ఆధునిక హంగులు, పరిజ్ఞానంతో నూతన పోలీసు స్టేషన్‌ను నిర్మిస్తామని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శుక్రవారం మాచర్ల పట్టణ పోలీసు స్టేషన్‌ను సందర్శించి, అక్కడి వసతులపై సీఐ వెంకటరమణ నుంచి వివరాలు తెలుసుకున్నారు. గోడలు బీటలు వారి, శ్లాబు పెచ్చులూడి, రికార్డులు భద్ర పరుచుకునేందుకు అనువుగా లేకపోవడాన్ని గమనించారు. నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తామన్నారు.

కమ్మ జన సేవా సంఘం మండల అధ్యక్షుడిగా చప్పిడి

కారంపూడి, న్యూస్‌టుడే: కాకతీయ కమ్మ జన సేవా సంఘం మండల అధ్యక్షుడిగా పేటసన్నెగండ్లకు చెందిన చప్పిడి రామును శుక్రవారం ఎన్నుకున్నారు. స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. ఉపాధ్యక్షుడిగా వెంకటప్పయ్య, కార్యదర్శిగా మల్లయ్య, కోశాధికారిగా అప్పారావు, కార్యనిర్వహణాధికారిగా రోశయ్య, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

విజేతలకు బహుమతులు అందజేస్తున్న సీఐ నాగమల్లేశ్వరరావు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తును యువత సాకారం చేసుకోవచ్చని పట్టణ సీఐ నాగమల్లేశ్వరరావు తెలిపారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడ మంత్రిత్వశాఖ, మైభారత్ కేంద్ర గుంటూరు, పేస్ సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీవెన్నెల ప్రగతి కళాశాలలో ఏర్పాటు చేసిన క్లస్టర్ స్థాయి క్రీడా పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఇష్టమైన క్రీడల్లో పాల్గొనాలన్నారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్ పోటీలు నిర్వహించి విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఎస్సై శ్రీనివాసరావు, ఎంఈవో కార్యాలయ ఏవో శ్రీనివాసరావు, కళాశాల డైరెక్టర్ శివప్రసాద్‌రెడ్డి, శ్రీనివాసాచారి, సేవాసంస్థ బాధ్యుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలుపుదల

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ఏఈ సుచరిత తెలిపారు. గోళ్లపాడు, కుందురువారిపాలెం, తురకపాలెం, లంకెలకూరపాడు, చాగంటివారిపాలెం, ముప్పాళ్ల, మాదల, ఇరుకుపాలెం, రామకృష్ణాపురం, బొల్లవరం, దమ్మాలపాడు, రుద్రవరం, పలుదేవర్లపాడు, నార్నెపాడు గ్రామాల్లో సరఫరా ఉండదన్నారు.

సత్తెనపల్లి: స్థానిక పారిశ్రామికవాడ ప్రాంతంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఏఈ కిరణ్‌కుమార్ తెలిపారు.

రెంటచింతల: మండలంలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు సరఫరాలో కోత విధిస్తున్నట్లు ఏఈ తెలిపారు.

సత్ప్రవర్తనే భవిష్యత్తుకు గీటురాయి

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: సత్ప్రవర్తనే విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు గీటురాయి అని పట్టణ సీఐ నాగమల్లేశ్వరరావు అన్నారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని బాప్టిస్టు పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, రోడ్డు భద్రతా నిబంధనలు, ఆడపిల్లలపై వేధింపుల తదితర అంశాలపై అవగాహన కల్పించారు. చదువుతోపాటు సామాజిక అంశాలపై విద్యార్థులు అవగాహనతో మెలగాలన్నారు.

10న ఉద్యోగ మేళా

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: పూడోట ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 10న స్వామి పూడోట గ్రాండ్‌లో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు న్యాయవాది రాజు తెలిపారు. పదో తరగతి, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఇంజినీరింగ్, ఫార్మసీ విద్యార్హతలు కలిగిన నిరుద్యోగులు, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేర్ల రిజిస్ట్రేషన్ తోపాటు మరిన్ని వివరాలకు చరవాణి నంబర్లు 93815 92833, 94922 99599లో సంప్రదించాలని కోరారు.

చైతన్యం రగిలించి.. దేశభక్తి నింపి

స్వాతంత్ర్య సాధనలో వందేమాతరం గీతం ప్రజల్లో దేశభక్తిని నింపిందని పలువురు తెలిపారు. ఇప్పటికీ గీతం అదే స్ఫూర్తిని అందిస్తోందన్నారు. ఈ గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఊరూరా వేడుకలు నిర్వహించారు. వందేమాతరం నినాదాలతో ర్యాలీలు నిర్వహించారు. విద్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ప్రత్యేకంగా ఆలపించారు. **- న్యూస్‌టుడే, బృందం**



సత్తెనపల్లి: వందేమాతరం అక్షరాలతో నారాయణ పాఠశాల విద్యార్థులు

పెదకూరపాడులో మానవహారం

సత్తెనపల్లిలో జాతీయ జెండాతో ర్యాలీ

కారంపూడి సెయింట్‌జాన్స్ పాఠశాలలో..

దాచేపల్లి: ఆంధ్ర సిమెంట్స్ పరిశ్రమలో గీతాలాపన

నేడు ప్రజాదర్బార్

అమరావతి, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో శనివారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నారు. అమరావతిలోని మ్యూజియం ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ కార్యాలయ ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెదేపా నాయకులు తెలిపారు.

బోధనలో నైపుణ్యం అవసరం

పెదకూరపాడు: ఉపాధ్యాయుల బోధన పద్ధతిని మదింపు చేసేందుకు టీచ్ టూల్‌ను ప్రభుత్వం అభివృద్ధి చేసి, అమలు చేస్తోందని ఎంఈవో సత్యనారాయణ అన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు ప్రారంభించారు.

క్రోసూరు(అచ్చంపేట): స్థానిక జడ్పీ పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. క్రోసూరు, అచ్చంపేట మండలాలకు చెందిన 30 మంది హాజరయ్యారు.

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులుగా మారి, పిల్లలకు సులువుగా అర్థమయ్యేలా బోధన చేయాలని సమగ్ర శిక్షా ఏఎంవో పూర్ణ తెలిపారు. పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం పట్టణం, మండల పరిధిలోని ఉపాధ్యాయులకు టీచింగ్ టూల్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పోటీ ప్రపంచానికి తగ్గట్టుగా ఉపాధ్యాయులు నైపుణ్యాల్ని పెంపొందించుకోవాలన్నారు. ఎంఈవోలు శ్రీనివాసరావు, రాఘవేంద్రరావు పాల్గొన్నారు.

9న ఆలయ కమిటీ చైర్మన్ ప్రమాణం

బెల్లంకొండ, న్యూస్‌టుడే: కోళ్లూరు ప్రసన్నాంజనేయస్వామి ఆలయ నూతన కమిటీ ఛైర్మన్ ప్రమాణ స్వీకారం ఈనెల 9న నిర్వహిస్తున్నట్లు తెదేపా మండల అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి తెలిపారు. అదే రోజు నందిరాజుపాలెం సొసైటీ ఛైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం ఉంటుందన్నారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ హాజరవుతారన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

బెల్లంకొండ, న్యూస్‌టుడే: మనం నివశించే పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంటేనే, ఆరోగ్యంగా ఉంటామని ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లక్ష్మీసులోచన అన్నారు. శుక్రవారం న్యూ చిట్యాల గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం నిర్వహించారు. బహిరంగ మల, మూత్ర విసర్జన చేయవద్దని, మరుగుదొడ్లు ఉపయోగించాలని గ్రామస్థులకు సూచించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ పిచ్చి మొక్కలను తొలగించారు.

రూ.70 లక్షలతో రహదారుల నిర్మాణం

రెంటచింతల, న్యూస్‌టుడే: మేజరు పంచాయతీ రెంటచింతలలో సుమారు రూ.70 లక్షలతో సిమెంటు రహదారులు నిర్మిస్తున్నట్లు ఏఈ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఉపాధి పథకం నిధులతో ఆంథోనికాలనీ, వెంకటేశ్వర మాన్యం, అంబేడ్కర్‌కాలనీ, సర్వాసుకుంట, ఆనందపేట, ఆరోగ్యపురం కాలనీల్లో రహదారుల నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేశారు. నాయకులు సుమంత్‌రెడ్డి, రాజ్‌కుమార్, జోజిరెడ్డి, రామకృష్ణ, యోగి, ఇన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదరణ ఓర్వలేక జగన్ విష ప్రచారం

మహిళ నుంచి వినతి పత్రం స్వీకరిస్తున్న కన్నా లక్ష్మీనారాయణ

రాజుపాలెం, న్యూస్‌టుడే: దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎన్నికల హామీలన్నీ నెరవేర్చడంతో కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి జగన్ ఓర్వలేక విష ప్రచారం చేస్తున్నాడని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆరోపించారు. రాజుపాలెంలో నూతనంగా నిర్మించిన ఉపఖజానా కార్యాలయం, సచివాలయ భవనాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబంలో చదువుకొంటున్న పిల్లలందరికీ తల్లికి వందనం ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అనంతరం నిర్వహించిన ప్రజావేదికలో మండల వాసుల నుంచి పలు సమస్యలపై అర్జీలు స్వీకరించి, అన్నింటినీ పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజేశ్వరి, తెదేపా మండల అధ్యక్షుడు నరసింహారావు పాల్గొన్నారు.

ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై అవగాహన

అచ్చంపేట, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో ఘన, ద్రవ వ్యర్థాల సక్రమ నిర్వహణతో ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుందని తెదేపా మండల అధ్యక్షుడు ఆశీర్వాదం, ఎంపీపీ స్వర్ణమ్మబాయి తెలిపారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఐటీసీ, అసిస్ట్ సంస్థల ఆధ్వర్యంలో వివిధ శాఖల ఉద్యోగులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తడి చెత్తను ఎరువుగాను, పొడి చెత్తను రీసైకిల్ ద్వారా వాటి ఉత్పత్తిని తగ్గించే విధానం గురించి అసిస్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ట్రైనర్ బొల్లయ్య వివరించారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ఉద్యోగుల ఆర్థికపరమైన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ అకౌంట్స్ మోహనరావు అన్నారు. స్థానిక ఉపఖజానా కార్యాలయాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏపీఎన్జీవో అసోసియేషన్ తాలూకా అధ్యక్షుడు మణిరావు, కార్యదర్శి అంబేడ్కర్ తదితరులు ఆయనను కలిసి ఉద్యోగుల సమస్యలు విన్నవించారు.

రైతుల అభ్యున్నతే లక్ష్యం

దాచేపల్లి, న్యూస్‌టుడే: రైతుల అభ్యున్నతి, మార్కెట్ యార్డులో సదుపాయాలు, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యమని నడికుడి, గురజాల మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ బెల్లంకొండ భారతి అన్నారు. శుక్రవారం నడికుడి మార్కెట్ యార్డులోని సమావేశ మందిరంలో డైరెక్టర్లు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత నూతన నియమితులైన ఛైర్‌పర్సన్‌ను పలువురు సత్కరించారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే మార్కెట్ యార్డు లక్ష్యం కావాలన్నారు. యార్డు పరిధిలో రోడ్లు, షెడ్లు, నిల్వ గదులు, తాగునీటి వసతులపై చర్చించారు. కార్యదర్శి శ్రీనివాసరావు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

యార్డు ఛైర్‌పర్సన్ భారతిని సత్కరిస్తున్న డైరెక్టర్లు

జీవన ఎరువులతో మేలు

ఎరువు తయారీపై అవగాహన కల్పిస్తున్న విద్యార్థినులు

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: జీవన ఎరువులు పంటలకు ఎంతో మేలు చేస్తాయని బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినులు రైతులకు అవగాహన కల్పించారు. చాగంటివారిపాలెంలో శుక్రవారం గ్రామీణ కృషి అవగాహన పథకంలో భాగంగా జీవన ఎరువుల గురించి వివరించారు. భూసారం పెరిగి అధిక దిగుబడి సాధించవచ్చన్నారు.

ఆరు సెల్‌ఫోన్లు రికవరీ

దాచేపల్లి: దాచేపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోరీకి గురైన ఆరు సెల్‌ఫోన్లను పోలీసులు ఆధునిక టెక్నాలజీ సహాయంతో రికవరీ చేశారు. వాటిని బాధితులకు శుక్రవారం సీఐ భాస్కర్, ఎస్సై పాపారావు అందజేశారు.

స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయాలి

పిడుగురాళ్ల: గృహాలు తప్ప, మిగిలిన కేటగిరిలో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయాలని విద్యుత్తుశాఖ ఎస్ఈ విజయ్‌కుమార్ చెప్పారు. శుక్రవారం పట్టణంలోని విద్యుత్తు కార్యాలయంలో సబ్ డివిజన్ పరిధిలోని ఏఈలతో సమావేశం నిర్వహించారు. బకాయిలు కూడా వసూలు చేయాలని చెప్పారు. ఈఈ సింగయ్య, ఇన్‌ఛార్జి డీఈఈ లక్ష్మానాయక్, సైదారావు తదితరులు పాల్గొన్నారు.

జూద స్థావరాలపై దాడి

అమరావతి: స్థానిక విజయవాడ రహదారిలో శుక్రవారం సాయంత్రం పది మంది జూదరులను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.2500 స్వాధీనం చేసుకున్నట్లు సీఐ అచ్చయ్య తెలిపారు.

నకరికల్లు (రాజుపాలెం): చీమలమర్రి-చాగల్లు మధ్యలో కోడిపందేల స్థావరంపై పోలీసులు శుక్రవారం దాడి చేశారు. పన్నెండు మందిని పట్టుకున్నారు. రూ.20,450 నగదు, 10 కత్తులు, మూడు కోళ్లు, 32 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

దాచేపల్లి: పెదగార్లపాడు గ్రామంలో జూద స్థావరంపై పోలీసులు దాడులు చేశారు. పొలాల్లో జూదం ఆడుతున్న 14 మందిని పట్టుకున్నారు. రూ.21,050 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పాపారావు తెలిపారు.

పత్తి కొనేదెప్పుడో?

అచ్చంపేటలో పత్తి కొనుగోలు చేస్తున్న ప్రైవేటు వ్యాపారులు

అచ్చంపేట, క్రోసూరు, న్యూస్‌టుడే

మండలం	పత్తి సాగు (హెక్టార్లలో)
క్రోసూరు	6,000
అమరావతి	6,400
అచ్చంపేట	4,500
బెల్లంకొండ	1450

ఈ ఏడాది నియోజకవర్గంలో పత్తి అధిక విస్తీర్ణంలో సాగు చేశారు. పంట చేతికి వచ్చే సమయానికి తుపాను రావడంతో దిగుబడి తగ్గింది. ప్రస్తుతం మొదటి కోతలు పూర్తయ్యాయి. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తిని నిల్వ చేసుకోలేక ప్రైవేటు వ్యాపారులకు క్వింటా రూ.4000 నుంచి రూ.4,500కు విక్రయిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. దీనిపై క్రోసూరు మార్కెట్ యార్డు ఇన్‌ఛార్జి కార్యదర్శి ఈశ్వరరావు మాట్లాడుతూ త్వరలో పత్తి కొనుగోళ్లు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.

నష్టాలు తప్పేలా లేవు

ఈ ఏడాది పత్తి రైతులకు నష్టాలు తప్పేలా లేవు. ఎకరానికి పెట్టుబడి రూ.60 వేలు (కౌలు కలుపుకొని) అవుతోంది. వర్షాలకు తెగుళ్లు వ్యాపించాయి. తుపాను దెబ్బతీసింది. మొదటి తీతలో ఎకరానికి మూడు క్వింటాళ్ల చొప్పున వచ్చింది. పత్తి తీతకు ఎకరానికి రూ.2,500 కూలీ ఖర్చు అవుతోంది. వెంటనే సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు ప్రారంభించి, రైతుల్ని ఆదుకోవాలి. **- శివరామయ్య, వేల్పూరు**

ప్రాథమిక దశలో క్యాన్సర్ గుర్తిస్తే చికిత్స సులువు

చంద్రాజుపాలెంలో అవగాహన ర్యాలీ

దాచేపల్లి, న్యూస్‌టుడే: క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందించడానికి దాచేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారి షేక్ షాహిన్ సుల్తానా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు ర్యాలీ చేశారు. క్యాన్సర్‌ను మొదటి దశలో గుర్తిస్తే చికిత్స సులువుగా ఉంటుందన్నారు. 18 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరూ ఏడాదికొకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు.

బెల్లంకొండ: క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తిస్తే చికిత్సకు ఇబ్బంది ఉండదని చంద్రాజుపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి దీపిక అన్నారు. క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

రెంటచింతల: రెంటచింతలలో క్యాన్సర్‌పై అవగాహన ప్రదర్శన నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యులు ప్రదీప్ కుమార్‌రెడ్డి, కోటేశ్వరరావు, ప్రసన్న, శర్మ, మౌనిక, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి.. ఆపన్నులకు పెన్నిధి

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్నులకు పెన్నిధిగా నిలుస్తుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని రఘురామ్‌నగర్‌లోని ప్రజావేదికలో శుక్రవారం 23 మంది లబ్ధిదారులకు రూ.16.97 లక్షల నగదుకు సంబంధించిన చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు.

వెల్దుర్తి: ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయనిధి సంజీవనిలా పనిచేస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శుక్రవారం వెల్దుర్తిలోని తెదేపా క్యాంపు కార్యాలయంలో 42 మంది లబ్ధిదారులకు రూ.29.72 లక్షల చెక్కులను అందజేశారు. అలాగే రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురు తెదేపా కార్యకర్తల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున బీమా పరిహారం పంపిణీ చేశారు.

(c) eenadu

సుఖదాం.. వరదాం.. మాతరం

వందేమాతరం రాసి 150 ఏళ్ల పూర్తయిన సందర్భంగా పార్వతీపురంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో పాఠశాలల విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్లు, స్కౌట్స్ అండ్ గైడ్స్, అధికారులు గీతాన్ని ఆలపిస్తూ సందడి చేశారు. కలెక్టర్ ప్రభాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కలెక్టరేట్ ప్రాంగణం

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

శిష్టకరణం(పట్నాయక్) అవివాహితులకు సువర్ణావకాశం
నేడు, రేపు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక ఈనాడు పెళ్లిపందిరి. శిష్టకరణం(పట్నాయక్) అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం ఈనాడు వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (08 నవంబరు 2025 శనివారం), రేపు (09 నవంబరు 2025 ఆదివారం) ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ వివరాలకు 91549 18858, 80080 01686ను సంప్రదించవచ్చు. ఫోన్/యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలనుకున్నవారు వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

ప్రత్యేక ఆకర్షణగా పర్వతారోహణ

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాలో జలపాతాల ఆధారంగా పర్వతారోహణ(ట్రెక్కింగ్)ను ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దాలని భావిస్తున్నారు. దీనికోసం విశాఖ కేంద్రంగా పనిచేస్తున్న ఓ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక గిరిజన యువతకు శిక్షణ ఇచ్చి, వారిని గైడ్స్‌గా మార్చనున్నట్లు కలెక్టర్ ప్రభాకరరెడ్డి తెలిపారు. ఈమేరకు ఆసక్తిగల యువకులు, అటవీశాఖ అధికారులతో శుక్రవారం తన కార్యాలయంలో సమావేశమయ్యారు. ట్రెక్కింగ్‌కు అవకాశం ఉన్న శిఖరాలను గుర్తించాలని సూచించారు. ప్రముఖమైన 30 జలపాతాల వద్దగల కొండలను పర్వతారోహణకు అనువుగా మార్చాలన్నారు. ఈ సమావేశంలో జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, డీఆర్డీఏ పీడీ సుధారాణి, డీఎఫ్‌వో ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

భక్తుల భద్రతకు ఏర్పాట్లు..

బెలగాం, న్యూస్‌టుడే: ఆలయాలకు వెళ్లే భక్తులకు ప్రశాంత వాతావరణంలో దర్శనభాగ్యం కల్పించాలని, భద్రతకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ప్రభాకరరెడ్డి ఆదేశించారు. శుక్రవారం దేవాదాయశాఖ అధికారులతో సమీక్షించారు. 100 మందికి పైగా వస్తే వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలని, విడతలవారీగా పంపించాలన్నారు.

పక్కా నంబర్లతో పక్కా రిజిస్ట్రేషన్లు

★ అక్రమార్కుల చేతిలో నిషిద్ధ స్థలాలు

పార్వతీపురం జిల్లా కేంద్రంలో భూ ఆక్రమణలు జోరందుకున్నాయి. ప్రభుత్వ భూములను కబ్జా చేసి.. పక్క సర్వే నంబర్లు వేసి, రిజిస్ట్రేషన్లు చేసేస్తున్నారు. ఇలాంటి వ్యవహారాల్లో రూ.లక్షలు చేతులు మారుతున్నాయి. నేతల భాగస్వామ్యం ఉండడంతో.. అధికారులు సైతం అటు వైపు కన్నెత్తి చూడడం లేదు.

– న్యూస్‌టుడే, పార్వతీపురం, బెలగాం

పార్వతీపురంలో విలువైన వరహాల గెడ్డ గట్టు ప్రాంతమిది. మరో సర్వే నంబరు వేసి రిజిస్ట్రేషను చేయించారు

రూ.6 కోట్లకు గేలం..

పట్టణానికి ఆనుకుని వరహాలగెడ్డ పారుతోంది. ఈ కాలువ గట్టు షాపింగ్ మాల్స్ ప్రాంతానికి సమీపంలో ఉంది. దీంతో అక్రమార్కుల కళ్లు పడ్డాయి. గతంలో ఈ స్థలం తనదంటూ ఓ వ్యాపారి నిర్మాణం ప్రారంభించారు. అప్పట్లో స్థానికులు అడ్డుకున్నారు. పలు ఫిర్యాదుల నేపథ్యంలో రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డు పెట్టారు. తర్వాత ఈ స్థలం వైపు ఎవరూ కన్నెత్తి చూడలేదు. తాజాగా రిజిస్ట్రేషను కూడా పూర్తయినట్లు సమాచారం. గెడ్డ సర్వే నంబరు 410 కాగా.. వేరే నంబరు వేసి ప్రక్రియను పూర్తి చేశారు. సుమారు రూ.6 కోట్ల విలువైన 1,200 గజాలను పక్కనున్న జిరాయితీలో కలిపేశారు. దీనిపై పార్వతీపురం సబ్‌రిజిస్ట్రారు రవిచంద్రకుమార్‌ను ‘న్యూస్‌టుడే’ వివరణ కోరగా 2005కు పూర్వం నుంచి క్రయవిక్రయాలకు సంబంధించిన డాక్యుమెంట్లను సమర్పించారని, వాటిలో పొందుపరిచిన సర్వే నంబరు తమ నిషిద్ధ జాబితాలో లేకపోవడంతో రిజిస్ట్రేషన్ జరిగిందన్నారు.

ఇళ్ల స్థలాలుగా చూపించి..

పట్టణంలో చెరువులను ఆక్రమించుకుని. . ఇళ్ల స్థలాలుగా రిజిస్ట్రేషన్లు చేయించుకొని అనుభవిస్తున్నారు. బాలగుడబ పంచాయతీ పరిధిలోని సర్వే నంబరు 15లో ఉన్న లంకెల చెరువును పూర్తిగా కప్పేశారు. ఇక్కడ క్రయవిక్రయాలు జరుగుతున్నాయి. ఇళ్ల నిర్మాణాలు జోరందుకున్నాయి. చెరువు సర్వే నంబరు కాకుండా పక్క నంబర్లు వేసి రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు.

ప్రణాళికాబద్ధంగా సాగితేనే రాణింపు

సీతానగరం, న్యూస్‌టుడే: ప్రణాళికాబద్ధంగా సాగినప్పుడే.. జీవితంలోనైనా, చదరంగంలోనైనా రాణించగలమని కలెక్టర్ ప్రభాకరరెడ్డి అన్నారు. సీతానగరం మండలం జోగింపేటలోని గురుకుల ప్రతిభా పాఠశాల ఆవరణలో శుక్రవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి చదరంగం పోటీలను ప్రారంభించి, మాట్లాడారు. క్రీడల్లో గెలుపోటములతో సంబంధం లేకుండా నిరంతర సాధన అవసరమన్నారు. ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, సమగ్ర శిక్షా సౌజన్యంతో అండర్-14, 17, 19 విభాగాల్లో బాలబాలికలకు వేర్వేరుగా మూడు రోజుల పాటు పోటీలు నిర్వహిస్తున్న జిల్లా కార్యదర్శి మురళి తెలిపారు. 13 జిల్లాల నుంచి 500 మంది క్రీడాకారులు హాజరయ్యారు. డీఈవో రాజ్‌కుమార్, స్వచ్ఛాంధ్ర బోర్డు డైరెక్టరు బి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్

పనుల్లో వేగం.. త్వరలోనే గృహయోగం

టిడ్కో ఇళ్ల అందజేతకు చర్యలు

– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం, బొబ్బిలి

టిడ్కో సముదాయాల్లోని నిర్మాణాలు, మౌలిక సదుపాయాల కల్పనలో కదలిక రానుంది. ఈమేరకు ప్రభుత్వం ఆమోదం తెలపడంతో పనులు చకాచకా సాగనున్నాయి. ఇప్పటికే పూర్తయిన ఇళ్లను వచ్చే నెల తొలి విడతలో కొందరికి అందజేయనున్నారు. మార్చి నాటికి మరికొన్ని పూర్తి చేయనున్నారు. గతంలో తెదేపా హయాంలో లబ్ధిదారులను గుర్తించారు. వైకాపా వచ్చాక తాత్సారం చేసింది. కూటమి ప్రభుత్వం రాకతో వీటికి మోక్షం కలగడంతో లబ్ధిదారుల నిరీక్షణకు తెరపడనుంది.

బొబ్బిలిలోని టిడ్కో ఇళ్ల వద్ద రోడ్డు, కాలువ కోసం తవ్వకాలు

సదుపాయాలకు పెద్దపీట..

ఇళ్ల నిర్మాణాలు 80 శాతం మేర పూర్తయినా రహదారులు, తాగునీరు, విద్యుత్తు, డ్రైన్ల వంటి మౌలిక సదుపాయాలు లేకపోవడంతో లబ్ధిదారులు అక్కడకు వెళ్లలేకపోతున్నారు. గత ప్రభుత్వం నిర్వాకంతో ఈ పరిస్థితి ఏర్పడింది. ఆయా పనులన్నింటినీ వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే రూ.85 కోట్లు కేటాయించారు. తాజాగా రూ.90 కోట్లకు పెంచారు. ఈ నిధులతో పూర్తిస్థాయిలో పనులు చేయనున్నట్లు టిడ్కో ఇన్‌ఛార్జి ఈఈ ఎస్.శశిధర్ తెలిపారు. గుత్తేదారులకు రూ.5 కోట్ల వరకు బిల్లులు రావాలన్నారు. సోనియానగర్ వద్ద నీళ్ల ట్యాంకు, చంపావతి నది వద్ద 250 కిలోవాట్ల విద్యుత్తు ఉపకేంద్రం నిర్మించాల్సి ఉందన్నారు.

కేటాయించిన నిధులు(రూ.కోట్లలో)

పట్టణం	మంజూరు	ఖర్చు
విజయనగరం	40.19	25.15
బొబ్బిలి	8.25	0.40
సాలూరు	8.66	4.39
నెల్లిమర్ల	6.63	1.35
పార్వతీపురం	19.02	3.63
రాజాం	7.58	0

పట్టణాల్లో ఇలా..

★ నెల్లిమర్ల, రాజాంలో సాంకేతిక కారణాలతో పూర్తి కాలేదు. త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. ★ బొబ్బిలిలో ఇంకా కొన్ని నిర్మాణాలు జరగాలి. ఇళ్లను మార్చి లోపు అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ★ విజయనగరంలో తాళాలు అందజేసినా సదుపాయాల్లేక రావడం లేదు. పార్వతీపురంలోనూ ఇదే పరిస్థితి.

ఉమ్మడి జిల్లాలో పరిస్థితి..

మంజూరైన ఇళ్లు: 12,962 గ్రౌండింగ్ అయినవి: 10,848 పనుల ప్రారంభం: 8,384 ఇప్పటివరకు పూర్తి: 6,848
వైకాపా హయాంలో రద్దు: 2,464 లబ్ధిదారులకు ఇచ్చినవి: 4,832 గృహ ప్రవేశాలు: 258

ఇసుకాసుర

పాలకొండ మండలం మంగళాపురం వద్ద తవ్వి, ట్రాక్టర్లతో తరలిస్తున్న అక్రమార్కులు

పాలకొండ మండలం మీదుగా నాగావళి నది వెళ్తోంది. దీంతో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. పెద్దఎత్తున తవ్వకాలు చేపడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. మంగళాపురం పరిధిలో కొన్ని నెలలుగా ఈ తంతు సాగుతోంది. రోజూ 150 ట్రాక్టర్ల మేర తరలుతోంది. పాలకొండ, రాజాం, చీపురుపల్లి, శ్రీకాకుళం ప్రాంతాల్లో అమ్మకాలు చేపడుతున్నారు. నిత్యం భారీ వాహనాల రాకపోకలతో మంగళాపురం రహదారి అధ్వానంగా దర్శనమిస్తోంది. తవ్వకాలతో ఇక్కడి వంతెనకు ముప్పు పొంచి ఉందని గతంలో హెచ్చరిక బోర్డులు సైతం పెట్టారు. కానీ అక్రమార్కులు పట్టించుకోవడం లేదు. పరిశీలించి, చర్యలు తీసుకుంటామని తహసీల్దారు రాధాకృష్ణ ‘న్యూస్‌టుడే’కు తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ

చట్టాన్ని మరిచారు.. చుట్టంగా మారారు

కబ్జాదారులకు అధికారులే అండ ● గ్రేహౌండ్స్ భూముల ఆక్రమణకు యత్నం

– ఈనాడు, విజయనగరం

కంచె చేను మేసిన చందంగా మారింది ఉమ్మడి జిల్లాలోని పలువురు అధికారుల తీరు. కబ్జాదారులకు అండగా నిలుస్తూ, భూ ఆక్రమణలకు సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే పలువురిపై ఫిర్యాదులు సైతం వచ్చాయి. అయినా తీరు మారడం లేదు. తాజాగా కొత్తవలస మండలం రెల్లిలో పోలీసు శాఖలోని గ్రేహౌండ్స్ విభాగానికి ప్రభుత్వం కేటాయించిన భూములపై పలువురు కన్నేశారు. రూ.వందల కోట్ల విలువైన వాటిని కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారు. వీరి వెనుక రెవెన్యూ అధికారులు ఉన్నట్లు సమాచారం.

కేటాయింపు ఇలా..

రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ఏపీకి కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం(సీటీయూ) మంజూరైంది. తొలుత రెల్లి రెవెన్యూలో పనులు చేపట్టాలని భావించారు. 516.58 ఎకరాల భూములను సేకరించారు. ఇందులో 179.13 ఎకరాలు ఏళ్ల నుంచి సమీప గ్రామాల్లోని పలువురి ఆక్రమణలో ఉన్నాయి. వీరికి మరో చోట కేటాయించాలని, ప్రత్యామ్నాయం చూపకపోతే ఎకరాకు రూ.27 లక్షల చొప్పున పరిహారం చెల్లింపునకు రూ.139.47 కోట్లు వ్యయం అవుతుందని భావించారు. ఈక్రమంలోనే రూ.10 కోట్లతో చుట్టూ ప్రహరీ నిర్మించారు. వైకాపా వచ్చాక కుంటినవలసకు మార్చింది. దీంతో రెల్లి భూములను గ్రేహౌండ్స్ శిక్షణ కేంద్రానికి బదిలీ చేశారు. గత నెల 21న ఉత్తర్వులు సైతం జారీ అయ్యాయి. పరిహారం కింద రూ.139.47 కోట్లు ఇస్తామని అందులో పేర్కొన్నారు.

రెల్లిలో గ్రేహౌండ్స్ శిక్షణ కేంద్రానికి కేటాయించిన భూములు

అసలు ఉన్నాయా?

ఇప్పటికే కొందరు అక్రమార్కుల కళ్లు రెల్లి భూములపై పడ్డాయి. ఇందులోనే సర్వే నం. 298 సృష్టించారు. అందులో 104.64 ఎకరాల జిరాయితీ భూములున్నాయని పేర్కొంటూ రెవెన్యూ అధికారులకు దరఖాస్తు అందించారు. దీంతో రెవెన్యూ మాన్యువల్‌లో లేని సర్వే నం. 298లో భూములు సేకరించాల్సి ఉంటుందని వారు ప్రభుత్వానికి నివేదించినట్లు సమాచారం. సర్వే నం.289-1లో 21.60 ఎకరాలు, సర్వే నం. 289-2లో 74.53 ఎకరాలున్నట్లు 8ఎ రిజిస్టర్‌లో నమోదు చేయడాన్ని అప్పటి జిల్లా కలెక్టర్ తప్పుబట్టారు. బాధ్యులను గుర్తించి నోటీసులు జారీ చేశారు. నకిలీ రికార్డుల సృష్టికి ప్రయత్నించిన ఇద్దరు అధికారులపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు సిఫార్సు చేశారు. ఈ లేఖతో అసలు విషయం బయటపడింది.

మా దృష్టికి రాలేదు..

నిర్లక్ష్యంగా, బాధ్యతారాహిత్యంగా విధులు నిర్వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని గత ఆగస్టు 23న అప్పటి కలెక్టర్ రాసిన లేఖ విషయాన్ని ఓ అధికారి వద్ద ‘ఈనాడు’ ప్రస్తావించగా గ్రేహౌండ్స్ భూముల్లో కొత్త సర్వే నంబరుతో భూముల విలీనాంశం తమ దృష్టికి రాలేదన్నారు. గతంలో విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూములే ఇప్పుడు గ్రేహౌండ్స్‌కు మార్చేలా ప్రతిపాదించామన్నారు.



10న ఎన్‌హెచ్‌ఆర్‌సీ ప్రతినిధుల రాక

పార్వతీపురం, న్యూస్‌టుడే: జాతీయ మానవ హక్కుల కమిషన్(ఎన్‌హెచ్‌ఆర్‌సీ) ప్రతినిధులు ఈనెల 10 నుంచి జిల్లాలో పర్యటించనున్నారు. గిరిజన సంక్షేమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల మరణాలపై అందిన ఫిర్యాదు మేరకు స్థానిక పరిస్థితులను పరిశీలించనున్నారు. వాస్తవానికి గతనెల 27వ తేదీనే బృందం రావాల్సి ఉంది. మొంథా తుపాను కారణంగా వాయిదా పడింది. ఈమేరకు సోమవారం నుంచి మూడు రోజుల పాటు ఇక్కడే ఉండనున్నారు. బాధిత కుటుంబ సభ్యులను కలవడం, వైద్య సేవలు, ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాల్లో సౌకర్యాలు.. తదితర అంశాలను తెలుసుకోనున్నారు.

(c) eenadu

పేదరికాన్ని బౌల్డ్ చేశాడు.. ప్రతిభతో సిక్స్ కొట్టాడు!

- క్రికెట్‌లో సత్తా చాటిన జగదీష్
- జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

బౌలింగ్ సాధనలో జగదీష్

న్యూస్‌టుడే-రాజాం: క్రికెట్ అంటే ఆ అబ్బాయికి మక్కువ. పాఠశాల స్థాయి నుంచే సాధన మొదలు పెట్టాడు. రాష్ట్ర జట్టుకు ఎంపికై జాతీయ పోటీల్లో తలపడాలని కలలు కన్నాడు. ప్రతిభకు పదును పెట్టి ఆల్ రౌండర్‌గా ఎదిగాడు. మూడు సార్లు విఫలమైనా నాలుగోసారి సఫలమయ్యాడు. రాజాం పురపాలికలోని డోలపేటకు చెందిన టొంపల జగదీష్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్)లో సత్తా చాటాడు. శ్రీకాకుళంలో ఈనెల 5 వరకు జరిగిన పోటీల్లో 13 ఉమ్మడి జిల్లాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. వీరిలో 16 మందిని రాష్ట్ర జట్టుకు ఎంపిక చేశారు. ఇందులో జగదీష్ ఆల్ రౌండర్ ప్రతిభతో స్థానం దక్కించుకున్నాడు.

తండ్రి ఆటో డ్రైవర్..

తండ్రి వెంకటరమణ ఆటో డ్రైవర్ కాగా, తల్లి సీత గృహిణి. పదోతరగతి వరకు డోలపేట జడ్పీ పాఠశాలలో చదివాడు. స్థానిక ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ రెండో ఏడాది చదువుతున్నాడు. ఓ వైపు చదువు.. మరో వైపు క్రికెట్‌లో రాణిస్తున్నాడు. రాష్ట్ర జట్టులో చోటు కోసం తొమ్మిదో తరగతి నుంచి సాధన చేస్తున్నాడు. వర్షం కారణంగా జిల్లా పోటీలు ఎనిమిదేసి ఓవర్లకు కుదించారు. బౌలింగ్, బ్యాటింగ్‌కు తక్కువ అవకాశం వచ్చినా 8 వికెట్లు పడగొట్టడంతో పాటు 85 పరుగులు చేసి ప్రతిభ కనబరిచి సెలక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. హరియాణా రాష్ట్రంలో డిసెంబరు 3 నుంచి జాతీయ పోటీలు జరగనున్నాయి. ఈ సందర్భంగా జగదీష్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ చిన్నతనం నుంచి క్రికెట్ అంటే ప్రాణం. తల్లిదండ్రులు, శిక్షకుల ప్రోత్సాహంతో రాణిస్తున్నాను. జాతీయ స్థాయిలోనూ విజయం సాధిస్తానని చెబుతున్నాడు.

ఐక్యతకు ప్రతీక వందేమాతరం

డెంకాడ, న్యూస్‌టుడే: ఐక్యతకు, దేశభక్తికి వందేమాతరం ప్రతీక అని కమాండెంట్ వై.రవిశంకర్ రెడ్డి అన్నారు. గీతం 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చింతలవలస అయిదో పోలీస్ బెటాలియన్‌లో శుక్రవారం సామూహిక గీతాలాపన నిర్వహించారు. అదనపు కమాండెంట్ సి.రాజారెడ్డి, అధికారులు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పాకల్లో పాఠాలు.. షెడ్డుల్లో తలరాతలు

పరదాలే గోడలు.. రేకులే స్లాబులు.. మట్టి నేలపైనే సీట్లు.. షెడ్లే తరగతి గదులు.. ఇదీ పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలంలోని గిరిజన గ్రామాలైన బొడ్డపాడు, వై.గొట్టూరుల్లోని పాఠశాలల దుస్థితికి ఈ చిత్రాలే నిదర్శనం. బొడ్డపాడు జీపీఎస్ పాఠశాలలో 16 మంది విద్యార్థులు చదువుతున్నారు. భవనం లేదు. గ్రామస్థులు నిర్మించిన పాకలో కొనసాగిస్తున్నారు. వై.గొట్టూరు గ్రామంలోని మండల పరిషత్తు పాఠశాలలో 32 మంది చదువుతున్నారు. వైకాపా హయాంలో నాడు-నేడులో భాగంగా పనులు ప్రారంభించి, గోడలు వరకు నిర్మించి వదిలేశారు. చేసేదిలేక గ్రామస్థుల సహకారంతో రేకుల షెడ్డు ఏర్పాటు చేసుకున్నారు. రిట్లపాడు, రావివలస, మెట్టవలస, తాండివలస, మూటకూడు, గలపాడు, తుమరావల్లిలోనూ ఇదే పరిస్థితి. ఎంఈవో సతీష్ కుమార్ మాట్లాడుతూ వై.గొట్టూరులో స్లాబ్‌కు నిధులు విడుదల కావాల్సి ఉందని, మిగతా చోట్ల కొత్త భవనాల కోసం ప్రతిపాదనలు పంపించామన్నారు. - న్యూస్‌టుడే, పాచిపెంట

బొడ్డపాడులో పాకలో పాఠశాల

వై.గొట్టూరులో రేకుల షెడ్డులో..

వరి అమ్మకానికి వర్రీ

- ధాన్యం నిల్వ చేయలేక రైతుల అవస్థలు
- గోదావరి జిల్లాలకు తరలింపు

ప్రతికూల వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటూ రైతులు ఆరుగాలం కష్టించి పండించిన వరిని అమ్ముకొనేందుకు అవస్థలు పడుతున్నారు. పంట చేతికి వచ్చినా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో నిల్వకు వీలులేక.. కొందరు తక్కువ ధరకే అమ్మేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి వేగంగా కేంద్రాలు తెరవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, బలిజిపేట, పార్వతీపురం

జిల్లాలో..
ఖరీఫ్ వరి పంట విస్తీర్ణం: 1,78,000 ఎకరాలు
ధాన్యం కొనుగోలు లక్ష్యం: 2,52,000 మెట్రిక్ టన్నులు
సిద్ధం అవుతున్న కొనుగోలు కేంద్రాలు: 190

బస్తాకు రూ.246 నష్టంతో..

ఖరీఫ్ సీజనులో రైతులు పండించిన వరి ఎద పంట కోతలు చాలా గ్రామాల్లో ఇప్పటికే పూర్తి చేశారు. ఈ ధాన్యాన్ని దాచుకునేందుకు ఎలాంటి ఆవకాశం లేకపోవడం, ఎప్పటికప్పుడు ప్రకృతి వైపరీత్యాల వల్ల తుపాను ప్రకటనలతో ఆందోళనకు గురవుతున్న అన్నదాతలు ఇతర ప్రాంతాల వ్యాపారులకు విక్రయిస్తున్నారు. ఈ ఏడాది ప్రభుత్వం క్వింటాకు మద్దతు ధర రూ.2,369గా ప్రకటించింది. కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తే.. రైతులు 42 కిలోల ధాన్యాన్ని రూ.946కు విక్రయించాల్సి ఉంది. కానీ రైతుల ఇబ్బందే అదునుగా చూసుకుని ఉభయ గోదావరి జిల్లాల వ్యాపారులు 42 కిలోల బస్తాను కేవలం రూ.700కు కొనుగోలు చేస్తున్నారు. ఈ ప్రకారం 42 కిలోల బస్తాకు రూ.246 నష్టాన్ని చూడాల్సిన దుస్థితి. ఒక్క బలిజిపేట మండలం నుంచి సుమారు 15 లారీల వరకు ధాన్యం ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిపోయింది.

బలిజిపేట: బస్తాలు తరలించేందుకు రోడ్డుపై ఉంచిన రైతులు

ఒక్క బలిజిపేట మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో 19,000 ఎకరాల్లో రైతులు ఖరీఫ్ వరి పండించారు. వంతరాం, చిలకలపల్లి, బలిజిపేట, అంపావల్లి, బర్లి, పలగర గ్రామాల పరిధిలో కోతలు పూర్తయ్యాయి. సుమారు 700 ఎకరాల ధాన్యాన్ని ఇప్పటికే తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా వ్యాపారులకు విక్రయించేశారు.

ఈనెల 15వ తేదీ లోపు..

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నాణ్యత, తూకానికి సంబంధించిన అన్ని పరికరాలు సిద్ధం చేస్తున్నాం. సిబ్బందికి శిక్షణ పూర్తయింది. రైతులు ధాన్యం నాణ్యతపై అవగాహన కల్పించాం. సోమవారం నాటికి ఎప్పుడు కేంద్రాలు ప్రారంభిస్తారనే దానిపై స్పష్టత వస్తుంది. ఏదేమైనా ఈనెల 15 లోపు కేంద్రాలు ప్రారంభిస్తాం.
- శ్రీనివాస్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్

బిందెలతో నీరు తీసుకువెళ్తున్న భక్తులు

సంతోషిమాత మహా కుంభాభిషేకం

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస మండలం తుమ్మికాపల్లి ఓంకార ఆశ్రమం ప్రాంగణంలోని సంతోషిమాత ఆలయంలో 30వ మహా కుంభాభిషేకాన్ని శుక్రవారం తెల్లవారుజామున నిర్వహించారు. ఇందుకోసం భక్తులు 4 గంటల నుంచే బిందెలతో నీటితో బారులుతీరారు. ఆలయ ధర్మకర్త పూడి సన్యాసమ్మ ఆధ్వర్యంలో అర్చకుడు కావలి రాజకుమార్‌శర్మ క్రతువు చేపట్టారు. వెయ్యి మంది భక్తులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, దర్శనం కల్పించారు.

సందేహం వస్తే ప్రశ్నించండి

వాహన చోదకులు క్రమశిక్షణతో ఉండాలి

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సుల్లో, ప్రైవేటు వాహనాల్లో ఎక్కే ప్రయాణికుడి లగేజీపై అనుమానం వస్తే ప్రశ్నించాలని, మాదకద్రవ్యాలు ఉన్నట్లు సందేహం వచ్చినా 1972 నంబరులో సమాచారం ఇవ్వాలని ఎస్పీ మాధవరెడ్డి, కలెక్టర్ ప్రభాకర రెడ్డి సూచించారు. శుక్రవారం ఆర్టీసీ డిపోలో రవాణాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదక ద్రవ్యాల నియంత్రణ సదస్సులో మాట్లాడారు. బస్సులు రాష్ట్రాలు దాటుతుంటాయని, అందులో ప్రయాణించే వారిని గమనించే బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. బిహార్, ఒడిశా లేక ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులుగా గుర్తిస్తే వారి సామగ్రిపై కన్ను వేయాలన్నారు. చోదకులు తలుచుకుంటే గంజాయి రవాణాను కొంతవరకు అరికట్టగలమన్నారు. కచ్చితంగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. ఈ ఏడాది ఇప్పటివరకు జరిగిన రహదారి ప్రమాదాల్లో 80 మంది చనిపోగా 150 మంది వరకు గాయపడ్డారని చెప్పారు. ఏఎస్పీ మనీషా వంగలరెడ్డి, సంయుక్త కలెక్టర్ వైశాలి, జిల్లా రవాణా శాఖ అధికారి దుర్గాప్రసాద్‌రెడ్డి, ఆటోశాఖ అధికారి మణికంఠేశ్వర్, డీటీవో వెంకటేశ్వరరావు, డీఎం లక్ష్మణరావు, ఆబ్కారీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న ఎస్పీ మాధవరెడ్డి, చిత్రంలో కలెక్టర్, ఏఎస్పీ తదితరులు

బస్సు దగ్ధం ఘటనపై విచారణ

పాచిపెంట, న్యూస్‌టుడే: పాచిపెంట మండలం ఆంధ్ర-ఒడిశా మార్గ్ రోడ్డులో గురువారం దగ్ధమైన ఒడిశా ఆర్టీసీ బస్సు ఘటనపై ఆ రాష్ట్ర అధికారులు శుక్రవారం దర్యాప్తు చేపట్టారు. ఒడిశా ఆర్టీసీ డిప్యూటీ కమిషనర్ ప్రమోద్ కుమార్ పాడి, కోరాపుట్ ఎంవీఐ చంద్ర బిశ్వాస్ కాలిన బస్సు భాగాలను పరిశీలించారు. టెక్నికల్ ఇంజినీర్ సబీర్ రాజ్, కోరాపుట్ డీఎం సబీర్ రాజ్, సాలూరు ఎంవీఐ ప్రసాదరావు, పాచిపెంట ఎస్సై వెంకట సురేష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ వసూళ్లపై దర్యాప్తు

గజపతినగరం, న్యూస్‌టుడే: మహా పోషణ్ ముగింపు కార్యక్రమం పేరిట 213 కేంద్రాల కార్యకర్తల నుంచి రూ.1,06,500 వసూలు చేశారు. దీనిపై ఈనాడులో వార్త ప్రచురించగా ఖర్చు రూ.33,015 అయిందని, మిగిలిన మొత్తం రూ.73,485 నగదును కార్యకర్తలకు ఫోన్‌పే ద్వారా చెల్లించామని ప్రాజెక్టు ప్రతినిధులు వివరణ ఇచ్చారు. ఈ వ్యవహారంపై వార్త ప్రచురితమవడంతో శుక్రవారం పీడీ విమలారాణి దర్యాప్తు చేశారు. విచారణలో పూర్తి సమాచారం ఆధారంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. దర్యాప్తు అనంతరం ప్రాజెక్టు పనితీరుపై పీడీ విమలారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలా మంది కార్యకర్తలు కేంద్రాలకు సకాలంలో వెల్లడం లేదని, పర్యవేక్షకులు సక్రమంగా విధులు నిర్వర్తించడం లేదని ఇలాగైతే చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు. కార్యక్రమంలో సీడీపీవో రాజేశ్వరి, పర్యవేక్షకులు పాల్గొన్నారు.

దర్యాప్తు చేస్తున్న పీడీ

ఈనాడు కథనానికి స్పందన

నైపుణ్యాలతో ఉద్యోగ అవకాశాలు

విజయనగరం విద్యావిభాగం: ఉద్యోగ అవకాశాలు పెరగాలంటే నైపుణ్యాలు అవసరమని జేఎన్‌టీయూ గురజాడ విద్యాలయం ఉప కులపతి డా.వి.వి.సుబ్బారావు అన్నారు. శుక్రవారం విద్యాలయంలో సీఎస్‌ఈ ఇండియా, ఎన్‌ఐఈఎల్‌ఐటీ సహకారంతో రెండు వారాలుగా జరుగుతున్న ప్రభుత్వ అధికారుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో మాట్లాడారు. శిక్షణ పూర్తిచేసిన 74 మంది అధికారులకు ధ్రువపత్రాలను ప్రదానం చేశారు. రిజిస్ట్రార్ జి.జయసుమ, ప్రధానాచార్యుడు ఆర్.రాజేశ్వరరావు, శిక్షణ కార్యక్రమం కన్వీనర్ టి.ఎస్.ఎన్.మూర్తి, సమన్వయకర్త డబ్ల్యూ.అనిల్, సంస్థల ప్రతినిధులు ఇశాంత్‌కుమార్, ప్రశాంత్, రామ్మోహనరావు పాల్గొన్నారు.

రాష్ట్ర పోటీలకు ఎంపిక నేడు

పార్వతీపురం: జనజాగృతి గౌరవ్ దివస్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 9న విశాఖలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరఫున వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీల్లో పాల్గొనేందుకు విద్యార్థుల ఎంపిక శనివారం నిర్వహిస్తున్నట్లు గిరిజన సంక్షేమ ఇన్‌ఛార్జి డీడీ ఆర్.కృష్ణవేణి చెప్పారు.

ఉద్యమ స్ఫూర్తిని అక్షరమాలలో చూపారు...

అభినందించిన మంత్రి నారా లోకేశ్

సీతంపేట, న్యూస్‌టుడే: వందేమాతరం గేయానికి 150 ఏళ్లు అయిన సందర్భంగా సీతంపేటలోని గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు వినూత్నంగా కూర్చుని చేపట్టిన ప్రదర్శన ఆకట్టుకుంది. పాఠశాల ప్రిన్సిపల్ జి.నీలంనాయుడు, ఉపాధ్యాయ సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పాఠశాలలో చేసిన కార్యక్రమ వీడియోను ఇక్కడి ఉపాధ్యాయుడు ఫేస్‌బుక్‌లో పెట్టారు. ఆ వీడియోను చూసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఫేస్‌బుక్, ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారని ఉపాధ్యాయులు చెప్పారు.

12 మెగా అప్రెంటీస్ మేళా

రాజాం, న్యూస్‌టుడే: రాజాం పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐలో ఈనెల 12న మెగా అప్రెంటీస్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ బి.భాస్కరరావు శుక్రవారం తెలిపారు. ఈఐడీ పారీస్ ప్రైవేట్ లిమిటెడ్ 200 అప్రెంటీస్ ఖాళీలు భర్తీ చేస్తుందని, apprenticeshipindia.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఐటీఐ ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్ మెకానిక్, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్, వెల్డర్ ట్రేడ్లుల్లో ఉత్తీర్ణులైనవారు అర్హులని, 12న ఉదయం 9 గంటలకు రెజ్యూమ్, ధ్రువపత్రాలు, ఆధార్, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో హాజరుకావాలన్నారు. 12 నెలలు రేగిడి మండలం సంకిలిలోని కర్మాగారంలో అప్రెంటీస్ చేయాల్సి ఉంటుందని, పరిశ్రమ యాజమాన్యం నెలకు రూ.11,500, కేంద్రప్రభుత్వం రూ.1,500 కలిపి రూ.13 వేలు ఇస్తారన్నారు.

11న వైటీసీలో ముఖాముఖి

సీతంపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎస్టీ, ఎస్సీ విద్యార్థినులకు విశాఖపట్టణంలో జర్మనీ భాషలో ఉచితంగా శిక్షణ ఇచ్చి నర్సు ఉద్యోగం కల్పించేందుకు గాను సీతంపేట వైటీసీలో ఈ నెల 11వ తేదీన ముఖాముఖి(ఇంటర్వ్యూ) నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సాయికృష్ణ చైతన్య, వైటీసీ మేనేజర్ వెంకటరమణ తెలిపారు. జీఎన్‌ఎం, బీఎస్సీ నర్సింగ్ చేసిన వారు అర్హులన్నారు. పూర్తి వివరాలకు 70320 60773 నంబరును సంప్రదించాలన్నారు.

ముగ్గురు కార్యదర్శుల సస్పెన్షన్

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: రామభద్రపురం మండలం ముచ్చర్లవలస, కొండకెంగువ, ఇట్లా మామిడిపల్లి పంచాయతీల్లో డయేరియా కేసుల నేపథ్యంలో ముగ్గురు కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. డిప్యూటీ ఎంపీడీవోపై చర్యలకు కమిషనర్‌కు రాసినట్లు డీపీవో మల్లిఖార్జునరావు తెలిపారు.

క్యాన్సర్ బాధితుల్లో మహిళలే అధికం

విజయనగరం వైద్య విభాగం: క్యాన్సర్ మహమ్మారి బాధితుల్లో మహిళలే అధికమని డీఎంహెచ్‌వో ఎస్.జీవనరాణి అన్నారు. ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా శుక్రవారం డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి సర్వజన ఆసుపత్రి వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నోటి, గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ బాధితులు పెరుగుతున్నారని చెప్పారు. వైద్యాధికారి కె.రాణి పాల్గొన్నారు.

ర్యాలీగా వెళ్తున్న డీఎంహెచ్‌వో ఎస్.జీవనరాణి తదితరులు

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలి మృతి

కొమరాడ, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదంలో వృద్ధురాలు మృతిచెందిన ఘటన కొమరాడ మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. రాజ్యలక్ష్మీపురం గ్రామానికి చెందిన కాద అనసూయ(75) బంధువుతో కలిసి ద్విచక్ర వాహనంపై మందులు కొనుగోలు చేయడానికి శుక్రవారం పార్వతీపురం వెళ్లారు. తిరుగు ప్రయాణంలో కొమరాడ సమీప ఆర్టీవో కార్యాలయం వద్ద వేగ నియంత్రిక సూచికలు గమనించక పోవడంతో బండి అదుపుతప్పింది. వెనుక కూర్చున్న ఆమె రోడ్డుపై పడడంతో తలకు తీవ్రగాయమైంది. పార్వతీపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించారు. ఆమెకు వివాహితులైన ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఎస్సై నీలకంఠం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అడవిపంది దాడిలో యువకుడికి గాయాలు

మెంటాడ, న్యూస్‌టుడే: యువకుడిపై అడవిపంది దాడిచేసిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. కుటుంబీకులు తెలిపిన వివరాలు ప్రకారం.. లోతుగెడ్డ పంచాయతీ మధుర కొండ ఇప్పలవలసకు చెందిన కోటపర్తి పల్లన్నదొర గురువారం కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లారు. సమీపంలో నక్కి ఉన్న అడవిపంది దాడి చేయడంతో అతను గాయాలపాలయ్యారు. 108 వాహనంలో గజపతినగరంలోని సామాజిక ఆసుపత్రికి తరలించారు.

వ్యక్తిపై హత్యాయత్నం

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: నగరంలోని మూడులాంతర్లు సమీపంలో ఓ వ్యక్తిపై గుర్తుతెలియని వ్యక్తులు హత్యాయత్నానికి పాల్పడిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఈ ఘటనపై రెండో పట్టణ పోలీసుల వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన ఓ వ్యక్తి(30) తన పదేళ్ల కుమారుడిని వెంటబెట్టుకుని 4 గంటల సమయంలో మూడులాంతర్లు వద్ద నడుచుకుని వెళ్తుండగా, గుర్తుతెలియని నలుగురు వ్యక్తులు అతన్ని అడ్డుకుని రూ.20 వేల వ్యాపార లావాదేవీల విషయమై వాగ్వాదానికి దిగారు. రక్తం వచ్చేలా దాడిచేశారు. పక్కనే ఉన్న కుమారుడు చరవాణి నుంచి కుటుంబ సభ్యులకు విషయం తెలిపాడు. వెంటనే వారు రావడంతో దుండగులు పరారయ్యారు. వెంటనే బాధితుడిని మహారాజ ఆసుపత్రికి తరలించారు. అనంతరం రెండో పట్టణ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దాడికి పాల్పడిన వ్యక్తులు స్థానిక రాజకీయ నాయకుడి అనుచరులని ఆయన ఆరోపించారు. ఈ ఘటనపై ఫిర్యాదు వచ్చిందని, పరిశీలించి చర్యలు తీసుకుంటామని రెండో పట్టణ పోలీసులు పేర్కొన్నారు.

గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్టు

గండేపల్లి, న్యూస్‌టుడే: కారులో 21.7 కిలోల గంజాయిని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు జగ్గంపేట సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలివీ.. కాకినాడ జిల్లా గండేపల్లి మండల కేంద్రం నుంచి ఎన్టీ.రాజపురం వెళ్లే రహదారి వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా కారులో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని గుర్తించాం. ఈ సరకును తరలిస్తున్న విజయనగరం జిల్లాకు చెందిన తాకు నరసింహ సింగ్(29), పున్నాన తేజ(26), మహీందర్ సింగ్(25) అనే ముగ్గురు యువకులను పట్టుకున్నాం. వారి నుంచి 11 ప్యాకెట్లలో ఉన్న 21.7 కిలోల గంజాయిని, కారును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మూడు చరవాణులు, రూ.రెండు వేల నగదు, స్వాధీనం చేసుకున్నట్లు, మొత్తం సొత్తు విలువ రూ.3.73 లక్షలుగా పేర్కొన్నారు. నరసింహసింగ్‌పై నాలుగు, పున్నాన తేజపై ఎనిమిది, మహీందర్‌సింగ్‌పై మూడు చోరీ కేసులు ఉన్నట్లు విచారణలో తేలిసిందన్నారు. ఈ ముగ్గురిని పెద్దాపురం కోర్టులో హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు సీఐ తెలిపారు. ఎస్సై శివనాగబాబు, సిబ్బంది ఉన్నారు.

నిందితులను చూపుతున్న సీఐ, ఎస్సైలు

పింఛన్ల సొమ్ము స్వాహా

మెంటాడ: జయతిలో 15 మంది లబ్ధిదారులతో వేలిముద్రలు వేయించుకుని నగదు ఇవ్వలేదని ఇన్‌ఛార్జి ఎంపీడీవో విమలకుమారికి శుక్రవారం ఫిర్యాదు అందజేశారు. సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ ఈనెల 1న పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారుల వేలిముద్రలు వేయించుకున్నాడు. డబ్బులు అడగ్గా కార్యాలయంలో ఉన్నాయని, తీసుకొచ్చి ఇస్తానని చెప్పి వెళ్లిపోయాడు. లబ్ధిదారులు కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. దీనిపై మాజీ ఎంపీటీసీ సభ్యులు ఎం.రామచంద్రుడు, సతివాడ నారంనాయుడు శుక్రవారం ఇన్‌ఛార్జి ఎంపీడీవోకి ఫిర్యాదు చేశారు.

చికెన్ ధరలు

రకం	బ్రాగ్‌లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	125	220	230

మీ విద్యుత్తు బిల్లు లెక్క సరిపోయిందా..!

న్యూస్‌టుడే- రాజాం : విజయనగరానికి చెందిన ఓ వ్యక్తి అక్టోబరు నెలలో ఇంటికి 135 యూనిట్ల విద్యుత్తును వినియోగించారు. దానికి ఛార్జీల కింద రూ.బిల్లులో రూ.477 వచ్చింది. రాజాం పట్టణానికి చెందిన వ్యక్తి తన దుకాణానికి 141 యూనిట్లు వినియోగించాడు. బిల్లులో రూ.1,048.15 వచ్చింది. ఈ రెండింటిలో ఒకటి గృహ, మరొకటి వాణిజ్య వినియోగ కనెక్షన్లు. వినియోగించిన యూనిట్ల ఆధారంగా విద్యుత్తు ఛార్జీలు లెక్కిస్తారు. ప్రజలకూ వీటిపై అవగాహన ఉండాలి. బిల్లులు ఎలా లెక్కిస్తారనేది తెలుసుకుంటే ఎక్కడ తేడా జరిగినా ప్రశ్నించేందుకు అవకాశం ఉంటుంది. ప్రభుత్వం తాజాగా ట్రూప్ అప్ ఛార్జీలు విధించకపోగా.. ట్రూడౌన్ పేరుతో ఛార్జీలు తగ్గించింది. బిల్లులో తేడా ఉంటే ఈపీడీసీఎల్ దృష్టికి తీసుకురావచ్చని ఎస్ఈ లక్ష్మణరావు చెప్పారు.

మీటరు రీడింగ్ నమోదు

వినియోగ యూనిట్లే ఆధారం

- గృహ విద్యుత్తు వినియోగదారుల నుంచి తొలి 30 యూనిట్లకు రూ.1.90పైసలు.. 31 నుంచి 75 వరకు యూనిట్‌కు రూ.3 అలా వినియోగం పెరిగేకొద్దీ ధర మారుతూ ఉండటంతో అక్టోబరులో 135 యూనిట్లు వినియోగించిన వ్యక్తికి రూ.477 బిల్లు వచ్చింది.
- అదే వీధిలో మరో వ్యక్తి 75 యూనిట్లు వినియోగించగా రూ.192గా లెక్కించారు.

వాణిజ్య విద్యుత్తు

యూనిట్లు	ఒక్కో యూనిట్‌కు (రూ.లలో)
0- 50	5.40
51- 100	7.65
101- 300	9.05
301- 500	9.60
500 పైన	10.15

గృహఛార్జీలు ఇలా..

యూనిట్లు	ధర (రూ.లలో)
0- 30	1.90
31- 75	3.00
76- 125	4.50
126- 225	6.00
226- 400	8.75
400పైన	9.75

ఉమ్మడి జిల్లాలో వివరాలు ఇలా...

జిల్లా	కనెక్షన్లు (లక్షల్లో)	ఆదాయం (రూ.కోట్లలో)
విజయనగరం	7.16	48.23
పార్వతీపురం మన్యం	2.60	8.58

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీకు మీరే బాస్! ఎలాంటి ఇన్వెస్ట్‌మెంట్ లేకుండా ఖాళీ సమయంలో వెల్‌నెస్ ఇండస్ట్రీలో బిజినెస్ చేస్తూ మంచి ఆదాయం అవకాశం మేము ఇస్తాము 9014039992

REAL ESTATE

FLAT FOR SALE

Prime area Maddipalem, behind CMR, 2BHK 738 Sft, 47 Sq.yds, East facing, car parking100Sft, flat sale. 9849469641/ 9848133304

LAND FOR SALE

విజయనగరం జిల్లా జామి మండలం జి.సింగవరం గ్రామంలో 1.39 ఎకరాలు సపోటా తోట, ఒక్క సెంటు: 3,00,000/- అమ్మకానికి కలదు. సంప్ర॥ 9063890162, 8106234196.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

PLOT FOR SALE

విజయనగరం దగ్గర్లో చెల్లూరు జంక్షన్‌కు ప్రక్కన VMRDA గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్‌లో Open ప్లాట్లు అమ్మబడును. RTC కాంప్లెక్స్ నుండి 6KM మాత్రమే. NH-26 కు ప్రక్కన. సంప్ర॥ 8522811566.

280Sq.y. Plot No. 186 S.V.N.Nagar Layout Nr. Sarswati Temple, Vijianagaram W/F Plot Sale Ct : 9908483664, 9393101741.

పంచాయితీ అప్రూవల్ 30x50 సైజ్ బిట్స్ చ॥గ॥ 5500 పార్వతీపురం మం॥ నర్సిపురం గ్రామ పంచాయితీ కారాడవలసలో సైట్స్ సేల్ ✆ 8331852489.

VMRDA & RERA అప్రూవల్‌తో భోగాపురం ఎయిర్‌పోర్ట్ & IT పార్క్ దగ్గర్లో అన్నివసతులు పూర్తి చేసుకుని బ్యాంక్‌లోన్‌తో కొత్త వెంచర్లో ప్లాట్లు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. 9640429549.

విశాఖపట్నం భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌కి దగ్గరలో VMRDA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీ ఓపెన్ ప్లాట్స్ కలవు. ✆ 7207883335

TO LET

COMMERCIAL

To-Let East Facing 80'x30' Size Indl. Shed for Godown Purpose at Autonagar 'D' Expansion, Gajuwaka. Cont: 9346456369.

JOBS

ఉచిత శిక్షణ, భోజనం& వసతి సౌకర్యం & ఉద్యోగావకాశాలు గాజువాకలో, అర్హత: ITI, డిప్లమో పాస్ (పురుషులు మాత్రమే) ✆ 9573366611, 9959617457.

Tea Juices Soda చేయుటకు Boys కావలెను. వసతి, భోజనము, మంచి జీతము కలదు. ద్వారకానగర్. Ct: 8500711637.

కావలెను

ఆఫీసు అకౌంటెంట్ (మహిళ): B.Com పాస్ అయ్యి అనుభవం గల రాజాం పరిసర ప్రాంత స్థానిక మహిళ కావలెను. జీతం: 15000 నుండి 20,000 వరకు సంప్రదించండి: K.R.K. BUILDERS & DEVELOPERS శ్రీవారి టౌన్‌షిప్ సారధి రోడ్, రాజాం సెల్: 9666151133, 9440706846

SECURITY GUARDS

విజయనగరంలో ప్రముఖ షాపింగ్‌మాల్ కొరకు సెక్యూరిటీ గార్డ్స్ (పురుషులు/స్త్రీలు) కావలెను. వయస్సు: 45 సం॥లోపు. అర్హత: 10 క్లాస్, డ్యూటీ 12గం॥ 30/31 రో॥ జీతం: 16,500/- 9666191108, 9398638065.

వైజాగ్ సిటీ, పైడిభీమవరం, తగరపువలస పనికొరకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ & గార్డ్సు రూమ్, భోజనం. జీతం: 20వేలు, 36 వేలు, ✆ 9014709272.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

మూలకు చేరాయ్

పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన పరికరాలు మూలకు చేరుతుండడంతో ఇబ్బందులు తప్పడంలేదు. ఇప్పటికే 20 వరకు డంపర్‌బిన్లు పాడయ్యాయి. వీటితోపాటు పుష్‌కాట్లు సైతం పోయాయి. దీంతో పారిశుద్ధ్య కార్మికులు వ్యర్థాలను సేకరించి కూడళ్ల వద్దకు చేర్చేందుకు ఇబ్బందులు పడుతున్నారు. కొత్తవి కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ రత్నరాజ్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ

రాళ్లు తేలి.. గోతులు ఏర్పడి

కొత్తూరు-పాలకొండ మధ్య ఉన్న ప్రధాన పీహెచ్ రహదారి పలుచోట్ల దారుణంగా తయారైంది. తాజాగా కురిసిన వర్షాలకు గతంలో ఏర్పడిన గుంతలు మరింత పెద్దవై.. ప్రమాదకరంగా మారాయి. పలుచోట్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని జేఈ కిరణ్‌కుమార్ అన్నారు. – న్యూస్‌టుడే, సీతంపేట

శిథిలావస్థలో ఎన్నాళ్లు?

గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యావసర సరకుల పంపిణీ డిపోలు చాలా గ్రామాల్లో శిథిలావస్థకు చేరాయి. కురుపాం మండలంలోని గుమ్మ, పి.లేవిడి, మొండెంఖల్లు, నాగరలో ఇదే పరిస్థితి. వర్షాల సమయంలో సరకులు తడిసిపోతున్నాయని, మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించామని, నిధులు మంజూరైతే పనులు చేస్తామని జీసీసీ డీఎం జె.రామారావు తెలిపారు. – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

మైదానం కాదు.. కోనేరే!

పాలకొండలో శతాబ్దాల క్రితం రాజుల కాలంలో ప్రజల అవసరాల కోసం తవ్వించిన రాయుడు కోనేరు పూర్తిగా కలుషితం అయ్యింది. గత పదేళ్లుగా కనీస నిర్వహణ పనులు చేపట్టక పోవడంతో పూర్తిగా గడ్డి, పనికిరాని మొక్కలు, నాచుతో నిండిపోయింది. దీంతో ప్రజల అవసరాలకు ఉపయోగపడడం లేదు. దీన్ని అభివృద్ధి చేస్తే ఆహ్లాదకరంగా మారి, ప్రజలకు ఉపయోగపడుతుందని పలువురు అంటున్నారు. పట్టణంలో చెరువుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని నగర పంచాయతీ కమిషనర్ రత్నరాజ్ పేర్కొన్నారు. –న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

దారి చూపని సూచికలు

పార్వతీపురం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే రహదారులు, కూడళ్లలో ఏర్పాటు చేసిన సూచికలు తుప్పు పట్టాయి. కొన్నిచోట్ల పూర్తిగా సూచికలు లేక దూర ప్రాంతాలకు చెందిన ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. పార్వతీపురం తాళ్లబురిడి మార్గంలో దిబ్బగుడ్డివలస వద్ద సూచిక పాడైపోయింది. గ్రామం పేరు, మలుపు తెలిపే గుర్తులు ఏవీ లేవు. ఎల్ఆర్‌పేట, బందలుప్పి కూడళ్లలో రెండు రోడ్లు ఎటు వెళ్తాయో చెప్పే సూచికలు లేవు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, చర్యలు తీసుకుంటామని ర.భ ఏఈ విజయకుమార్ అన్నారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

పోలీసు సంక్షేమ దినోత్సవం
విజేతలకు బహుమతులు

ప్రతిభ చూపిన విద్యార్థులతో ఎస్పీ మాధవరెడ్డి తదితరులు

పార్వతీపురం, పట్టణం, జియ్యమ్మవలస, గుమ్మలక్ష్మీపురం: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లాలో విద్యార్థులకు పోలీసులు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. విజేతలకు శుక్రవారం పోలీసు కార్యాలయంలో ఎస్పీ మాధవరెడ్డి బహుమతులను అందజేశారు. వ్యాసరచన పోటీల్లో మధుమిత్ర చౌదరి(చినమేరంగి), మండంగి జీవ(గుమ్మలక్ష్మీపురం), రాగోలు సంజన(బత్తిలి), వక్తృత్వ పోటీల్లో వెలగాడ పావని(వీరఘట్టం), ఎ.శివశంకర్, సాయిదీపిక(జియ్యమ్మవలస) బహుమతులు పొందారు. మొదటి బహుమతి కింద రూ.5 వేలు, రెండో బహుమతిగా రూ.3 వేలు, తృతీయ బహుమతిగా రూ.2 వేలు ఎస్పీ అందజేశారు.

నాయకులే కంకర కింకరులు

మట్టి, కంకర తవ్వుకున్నోళ్లకు తవ్వుకున్నంత.. అనుమతులు ఉండవు. ప్రభుత్వానికి సీనరేజ్ కట్టరు.. కురుపాం మేజర్ పంచాయతీలో జరుగుతున్న తంతు ఇదీ. ట్రాక్టర్లకు ట్రాక్టర్లు తోడేస్తున్నా.. యంత్రాంగం కళ్లు మూసుకుంది. ఫలితంగా చెరువులు, మదుముల భాగం అనే తేడా లేకుండా తవ్వేస్తున్నారు. పెద్ద గోతులు ఏర్పడి, ప్రమాదకరంగా మారుతున్నాయి. పశువులు, పిల్లలు పడి మృతిచెందుతున్నారు. మరోపక్క ఆయకట్టు పొలాలకు నీరు వెళ్లడం లేదు. – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

అంతా వారి మాయే

గతంలో కురుపాం వైకాపా పార్టీకి చెందిన కొందరు నాయకులు, గుత్తేదారులు కలిసి సోమసాగరం, ఎర్రచెరువు, లంకెల చెరువు, మంతినివలస సమీపంలోని గెడ్డల్లో మట్టిని విచ్చలవిడిగా తవ్వేసి రియల్ ఎస్టేట్ వ్యాపారుల లేఅవుట్లను చదును చేయడానికి తరలించారు. అధికారుల అనుమతులు లేకుండా ఈ తంతంతా జరిగింది. అదే మాదిరిగా ఇప్పుడు

ట్రాక్టర్‌కు మట్టి తోడుతున్న దృశ్యం

ప్రభుత్వ ఆదాయానికి గండి

కొంతమంది అధికార పార్టీకి చెందిన నాయకులు, గుత్తేదారులు కలిసి శివ్వన్నపేట సోమసాగరం, మంతినివలస సమీపంలో అక్రమంగా తవ్వేస్తున్నారు. కురుపాం గురుకుల బాలికల పాఠశాల ప్రాంగణం అభివృద్ధి పనులకు ట్రాక్టర్లతో ఈ మట్టిని తరలిస్తున్నట్లు సమాచారం.

సోమసాగరంలో తవ్వకాలతో ఏర్పడిన గోతులు

ఎవరికీ అనుమతివ్వలేదు

అభివృద్ధి పనులకు మట్టిని తవ్వాలన్నా అనుమతి తప్పనిసరి. ఇప్పటివరకు ఎవరూ దరఖాస్తు చేసుకోలేదు. ఎవరికీ అనుమతి ఇవ్వలేదు. ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

– రవికుమార్, డీఈఈ, నీటిపారుదల శాఖ, రెవెన్యూ అధికారులు

గుత్తేదారుల అవతారంలో..

పాఠశాల విద్యార్థినులు పచ్చకామెర్లకు గురికావడం, కొందరి మరణాలతో అధికారులు పరిసరాల అభివృద్ధికి ఆదేశించారు. ఈ మేరకు గురుకులం ముందు భాగం అభివృద్ధికి ఉపాధి హామీ నిధులు మంజూరు చేశారు. ఇదే అదునుగా కొందరు నాయకులు గుత్తేదారుల అవతారం ఎత్తి సోమసాగరం చెరువు తవ్వేస్తున్నారు. బిల్లులు చేసుకోవడానికే పనులు చేయిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

గిరిజనుల నుంచి వినతులు స్వీకరిస్తున్న పీవో

సీతంపేట, న్యూస్‌టుడే: గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ అన్నారు. సీతంపేట ఐటీడీఏ కార్యాలయంలో శుక్రవారం పీజీఆర్ఎస్ నిర్వహించారు. ఆరు వినతులు అందాయి. వితంతు పింఛను ఇప్పించాలని, ఉపాధి కల్పించాలని పలువురు కోరారు. డీడీ ఎ.అన్నాదొర, డిప్యూటీ డీఈవో జి.రామ్మోహనరావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో కె.విజయపార్వతి, జీసీసీ మేనేజర్ దాసరి కృష్ణ, ఏవో వై.వాహిని, ఏఈ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయండి

పార్వతీపురం, కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: పార్వతీపురం ఐటీడీఏ గిరిమిత్ర సమావేశ మందిరంలో శుక్రవారం పీజీఆర్ఎస్ నిర్వహించారు. ఐటీడీఏ పీవో యశ్వంత్‌కుమార్‌రెడ్డి పాల్గొని.. గిరిజనుల నుంచి 12 వినతులు స్వీకరించారు. కురుపాం, జియ్యమ్మవలస, కొమరాడ మండలాల్లో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని దుక్క సీతారాం, లోవరాజు కోరారు. పార్వతీపురం మండలం గోచెక్క పంచాయతీ లిడికివలసలో గిరిజనుల భూములను కొందరు ఆక్రమించి.. ఇబ్బందులు సృష్టిస్తున్నారని లిడికివలసకు చెందిన చిన్నపుదొర ఫిర్యాదు చేశారు. తన భూమి పలసాయం తనకు అందకుండా కొందరు అడ్డుకుంటున్నారని కొమరాడ మండలం కొత్తవలసకు చెందిన హిమరిక శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. నీలకంఠాపురం పంచాయతీ కుంబమానుగూడలో విద్యుత్తు నియంత్రిక, స్తంభాలను ఏర్పాటు చేయాలని, జియ్యమ్మవలస మండలం నిడగల్లు, చినతోలుమండగూడ గ్రామాల్లో పాఠశాల భవనాలు పూర్తి చేయాలని పలువురు కోరారు. ఏపీవో మురళీధర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అధికారుల చొరవతో చికిత్స

పార్వతీపురం: పాచిపెంట మండలం శతాబికి చెందిన 13 నెలల బాలుడికి కళ్లు కనిపించడం లేదు. నెలల బాలుడి పేరు కార్డులో లేకపోవడంతో ఆరోగ్యశ్రీలో శస్త్రచికిత్స నిర్వహించడం సాధ్యం కాదని తండ్రి హరోష్‌కు వైద్యులు స్పష్టం చేశారు. రూ.1.80 లక్షలు ఖర్చవుతుందని పేర్కొన్నారు. కుమారుడి పరిస్థితిపై హరోష్ మీకోసంలో ఐటీడీఏ పీవో యశ్వంత్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో పద్మావతిని ఆదేశించారు. విశాఖ ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ఈనెల 14న శస్త్రచికిత్స చేసేందుకు ఏర్పాట్లు చేశారు.

నెడితేనే.. బస్సు నడిచేది!

పార్వతీపురం ఆర్టీసీ బస్టాండులో పాలకొండ వైపు వెళ్లాల్సిన అద్దె బస్సు పాయింటులో పెట్టేందుకు శుక్రవారం అవస్థలు పడ్డారు. ప్రయాణికులు ఎక్కిన తర్వాత బండి మొరాయించింది. దీంతో యువకులు, సిబ్బంది కలిసి బస్సును నెట్టారు. బస్సు ఫిట్‌నెస్ పరిశీలించి, డిపోకి పంపించాలని ఆదేశాలు ఇచ్చినట్లు డీఎం లక్ష్మణరావు చెప్పారు. – న్యూస్‌టుడే, కలెక్టరేట్ ప్రాంగణం

సారూ.. నీరివ్వరూ

తాగునీటి సమస్య పరిష్కరించాలని అధికారులకు చెబుతున్నా.. చర్యలు లేవంటూ పెదబొండపల్లి గ్రామ మహిళలు శుక్రవారం ఖాళీ బిందెలతో నిరసన తెలియజేశారు. సీపీఎం నాయకుల ఆధ్వర్యంలో నినాదాలు చేశారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రెడ్డి వేణు, వెన్నెల వేణు, మన్మథరావు, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, బలిజిపేట, గ్రామీణం

చెట్టంత నిర్లక్ష్యం



సాలూరు మండలం చినబోరబందలో జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా గతంలో నాడెప్పులు నిర్మించారు. ఇందులో ఎరువు తయారీ ద్వారా రైతులు ఆదాయం సమకూర్చుకోవాలనే లక్ష్యంతో వీటిని ఏర్పాటు చేశారు. అయితే ప్రస్తుతం వాటిల్లో మొక్కలు కాదు.. ఏకంగా చెట్టే పెరిగిపోయింది. దీనిపై ఏపీవో రామకృష్ణ మాట్లాడుతూ.. అయిదేళ్ల క్రితం నిర్మించి, అవగాహన కల్పించామన్నారు. కొందరు రైతులు వృథాగా వదిలేయడంతో ఇలా పాడైనట్లు తెలిపారు. - న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

సేవలు వినియోగించుకోవాలి

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రజలు ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సాప్ సేవలను వినియోగించుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ సుధారాణి కోరారు. శుక్రవారం నర్సిపురం, కారాడవలస గ్రామాల్లో పర్యటించి, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీడీవో సత్యం, సిబ్బంది పాల్గొన్నారు.

10న ఆందోళన

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: మృతిచెందిన గిరిజన విద్యార్థులకు పరిహారం అందించాలన్న డిమాండుతో ఈనెల 10న గిరిజన సంక్షేమశాఖ మంత్రి సంధ్యారాణి ఇంటిని ముట్టడి చేయనున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అనిల్, గిరిజన సంఘం జిల్లా కోశాధికారి రమణ తెలిపారు. శుక్రవారం గుమ్మలక్ష్మీపురంలో మాట్లాడారు. ఈనెల 9లోగా పరిహారం ప్రకటించాలని డిమాండు చేశారు. సన్యాసిరావు, గంగారావు ఉన్నారు.

జనసేనలోకి 50 కుటుంబాలు

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: ఒబ్బంగి పంచాయతీకి చెందిన 50 కుటుంబాలు శుక్రవారం వైకాపాను వీడి.. జనసేన పార్టీలోకి చేరినట్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కడ్రక మల్లేష్ తెలిపారు. మండలాధ్యక్షుడు ఎన్.వంశీ ఆధ్వర్యంలో వీరంతా జనసేన తీర్థం పుచ్చుకున్నారు.

150 మందికి వైద్య సేవలు

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: పాలకొండకు చెందిన శ్రీ విజయ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో గుమ్మలక్ష్మీపురం మండలంలోని లక్కగూడలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 150 మందిని తనిఖీ చేసి, మందులు అందజేశారు.

ఏడేళ్లుగా ఆశా కార్యకర్త లేరు

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: తోటపల్లి గ్రామంలోని ఉప వైద్య కేంద్రంలో ఏడేళ్లుగా ఆశా కార్యకర్త లేక గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ప్రసూతి, చిన్నపిల్లలు, వృద్ధులకు వైద్య సేవలు అందడంలేదని వాపోతున్నారు. ఎమ్మెల్యే తోయక జగదీశ్వరికి విన్నవించినా స్పందన లేదని అంటున్నారు.

కళాశాల నిర్మాణం పూర్తికి వినతి

పార్వతీపురం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం గిరిజన సమస్యలంటే చిన్నచూపు చూస్తోందని మాజీ ఉపముఖ్య మంత్రి పి.పుష్పశ్రీవాణి ఆరోపించారు. శుక్రవారం కలెక్టరు ప్రభాకరరెడ్డిని కలిసి సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడారు. కురుపాంలో ఇంజినీరింగు కళాశాల పనులు పూర్తి చేసి, గిరిజనులకు ఉన్నత విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. కురుపాం సామాజిక ఆసుపత్రి భవనం అందుబాటులోకి తేవాలని కోరారు. గిరిజన విద్యార్థుల మరణాలను ఎందుకు తక్కువగా చూస్తున్నారని ప్రశ్నించారు. అధికారులైనా న్యాయం చేస్తారనే ఆశతో కలెక్టరుకు వినతిపత్రం సమర్పించామని పేర్కొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న పుష్పశ్రీవాణి తదితరులు

కొండపైకి వెళ్లి.. కష్టాలు తెలుసుకుని

కొమరాడ, న్యూస్‌టుడే: పాలెం పంచాయతీ కొండశిఖర గ్రామం కుస్తూరులో నిమ్మక రవి అనే వ్యక్తికి మలేరియా నిర్ధారణ అయ్యింది. దీంతో శుక్రవారం ఎంపీడీవో రమేష్, మాదలింగి పీహెచ్‌సీ వైద్యాధికారిణి తనూజ బృందం గ్రామానికి చేరుకున్నారు. 3.5 కి.మీ కాలిబాటన నడిచారు. గ్రామస్థులతో మాట్లాడి, ఇబ్బందులు తెలుసుకున్నారు. పారిశుద్ధ్య పనులు పక్కాగా చేయాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. ఇంటింటికీ వెళ్లి రక్తనమూనాలను సేకరించారు. పంచాయతీ విస్తరణ అధికారి రాధాకృష్ణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వందేమాతరం.. ఐక్యతచాటే మంత్రం

పెదమేరంగిలో చిన్నారుల వందనం

బంకిం చంద్ర ఛటర్జీ రాసిన వందే మాతర గీతం దేశభక్తిని ప్రతిబింబించే గొప్ప గేయమని ఎస్పీ మాధవరెడ్డి అన్నారు. వందేమాతర గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో గీతాలాపన ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశభక్తి, జాతీయస్ఫూర్తిని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడారు. ఇదే సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. దేశభక్తిని చాటేలా ప్రదర్శన నిర్వహించారు. – న్యూస్‌టుడే పార్వతీపురం, పాలకొండ, సాలూరు, కురుపాం బృందాలు

సాలూరు ప్రధాన రహదారిలో విద్యార్థుల ర్యాలీ

సీతంపేట బాలుర గురుకులంలో భారత దేశ పటం, 150 అక్షరమాల ఆకారంలో..

పార్వతీపురం సీఐ కార్యాలయం వద్ద గీతాలాపన

150 అంకెల రూపంలో కొత్తవలస ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రదర్శన

గుమ్మలక్ష్మీపురంలో ప్రజా దర్బార్

వినతులు స్వీకరిస్తున్న జగదీశ్వరి

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. శుక్రవారం గుమ్మలక్ష్మీపురంలో వినతులు స్వీకరించారు. ఒట్టిగెడ్డ ఆధునికీకరణ పనులు పూర్తి చేయాలని ముంజేటి ప్రసాద్ కోరారు. కురుపాం మండలం రజ్జిలిలో సామాజిక భవనం నిర్మించాలని వినతి అందించారు. నాయకులు సుదర్శనరావు, రాంబాబు తదితరులు ఉన్నారు.

'ఫోన్ చేసి బెదిరిస్తున్నారు'

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: పార్వతీపురం మండలం జమదాల పంచాయతీలో సమస్యలు తెలుసుకునేందుకు వెళ్తే ఓ రాజకీయ నాయకుడు ఫోన్ చేసి బెదిరిస్తున్నాడని, అనుచితంగా మాట్లాడుతున్నాడని సీపీఎం సీనియర్ నాయకుడు ఎం.కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం వద్ద విలేకర్లతో మాట్లాడారు. సీపీఎం జిల్లా కార్యదర్శి గంగునాయుడు, బి.దాసు తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా స్వాధీనం

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: మూలిగూడ కూడలి వద్ద శుక్రవారం వాహనాలను తనిఖీ చేస్తుండగా 40 లీటర్ల నాటుసారా పట్టుబడినట్లు ఎక్సైజ్ సీఐ పి.శ్రీనివాసరావు తెలిపారు. వ్యక్తిని అరెస్టు చేసి, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ❖ సీతంపేట: తాడిపాయి సమీపంలోని కొండ ప్రాంతంలో 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని, బెల్లంఊట ధ్వంసం చేసినట్లు దోనుబాయి ఎస్సై మస్తాన్, ఏఎస్సై త్రినాథరావు తెలిపారు.

అధికారి పేరుతో సైబర్ మోసాలు

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: సైబర్ నేరాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. తాజాగా జిల్లా ఉన్నతాధికారుల పేరుతో మోసాలకు పాల్పడడం.. అధికారులనే ఆశ్చర్యపర్చింది. కలెక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి పేరు, ఫొటోతో నకిలీ ఖాతా సృష్టించి డబ్బుల వసూళ్లకు పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది. రూ.50 వేలు అవసరం ఉంది, పంపించమని ఖాదీగామ్ రాష్ట్ర సంయుక్త సంచాలకుడు రవికుమార్‌కి ఆ ఖాతా నుంచి వాట్సాప్ సందేశాన్ని పంపించారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ కార్యాలయం పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ కె.మురళీధరరావు తెలిపారు. దీనిపై దర్యాప్తు వేగవంతం చేసినట్లు చెప్పారు. సాంకేతికత ఆధారంగా ఐరోపాకు చెందిన వ్యక్తి ఇదంతా చేసినట్లు అనుమానిస్తున్నారు.

శంబర ఆలయ ధర్మకర్తలు వీరే

మక్కువ, న్యూస్‌టుడే: శంబర పోలమాంబ అమ్మవారి ఆలయ ధర్మకర్తల పేర్లను మంత్రి జి.సంధ్యారాణి ప్రకటించారు. ధార్మిక పరిషత్ విడుదల చేసిన నియామక పత్రాలను ధర్మకర్తలకు అందించారు. అందులో నైదాన చినతిరుపతి, తీళ్ల సింహాచలం, అక్యాన సింహాచలం, గొట్టాపు భవాని, ఎ.వెంకటేష్, వి.నారాయణమ్మ, ఎస్.సత్యవతమ్మ, జి.లలితకుమారి, సీహెచ్.ద్రాక్షరాణి, వి.రాము ఉన్నారు. త్వరలో ఛైర్మన్‌ని ఎన్నుకుంటారని ఈవో బి.శ్రీనివాస్ తెలిపారు.

టెట్ నుంచి మినహాయించాలి

వీరఘట్టం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు అన్నారు. వండువ తలవరం, పనస నందివాడ, ఎంవీపురం, కుమ్మరిగుంట, నీలానగరం, తెట్టంగి తదితర పాఠశాలలను ఆ సంఘం బాధ్యులు శుక్రవారం సందర్శించారు. ఉపాధ్యాయులను తరగతి బోధనకు పరిమితి చేయాలని కోరారు. గోవిందరావు, బోనంగి దుర్గాప్రసాదరావు, కొండపల్లి గౌరునాయుడు తదితరులు పాల్గొన్నారు.

270 మందికి దుప్పట్ల పంపిణీ

సీతంపేట, న్యూస్‌టుడే: ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త మాస్టర్ పార్వతీకుమార్ 81వ జయంతి సందర్భంగా సీతంపేట మండలం పులిపుట్టి శ్రీరామగిరి క్షేత్రం వద్ద వాల్మీకి వనవాసి శ్రేయో సంస్థ అధ్యక్షుడు ఎస్.పి.పెంటయ్య ఆధ్వర్యంలో 270 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సంస్థ కార్యదర్శి రామారావు, నవీన్, భాస్కరరావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆశ్రమం పరిశీలన

లైసెన్సును చూస్తున్న పీవో మంగమ్మ

సాలూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని నవజీవన్ ఆశ్రమాన్ని శుక్రవారం ఐసీడీఎస్ పీవో మంగమ్మ, అధికారులు పరిశీలించారు. ఆశ్రమ చిన్నారులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. పలు విషయాలను నిర్వాహకురాలు చిన్నమ్మలను అడిగి తెలుసుకున్నారు. అన్నీ బాగానే ఉన్నాయని పిల్లలు చెప్పడంతో ఆమె సంతృప్తి చెందారు. ఆశ్రమ దస్త్రాలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆశ్రమాన్ని సందర్శించినట్లు ఆమె తెలిపారు.

ప్రాథమిక హక్కులపై అవగాహన అవసరం

పార్వతీపురం పట్టణం, బెలగాం, న్యూస్‌టుడే: ప్రాథమిక హక్కులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.దామోదరరావు అన్నారు. ఈనెల 9న న్యాయసేవా దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రాథమిక హక్కులపై వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ శైలజ, వైస్ ప్రిన్సిపల్ రాజు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బాలికకు బహుమతి అందజేస్తున్న న్యాయమూర్తి దామోదర్

ముందస్తు పరీక్షలతోనే క్యాన్సర్ దూరం

వైద్య ఆరోగ్యశాఖాధికారుల ర్యాలీ

పార్వతీపురం, పట్టణం, న్యూస్‌టుడే: ముందస్తు పరీక్షలతో క్యాన్సర్‌ను గుర్తించి, చికిత్స పొందితే కోలుకోవచ్చని డీఎంహెచ్‌వో భాస్కరరావు అన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినం సందర్భంగా ర్యాలీ చేపట్టారు. క్యాన్సర్ స్క్రీనింగు పక్కాగా నిర్వహించి ప్రాథమిక లక్షణాలు గుర్తించాలని సిబ్బందికి సూచించారు. ❖ సీతంపేట: సీతంపేటలోని ఎన్టీఆర్ సాహస ఉద్యాన పార్కు నుంచి ప్రాంతీయాసుపత్రి వరకు ర్యాలీ నిర్వహించారు. ఆసుపత్రి వద్ద మానవహారం చేపట్టారు. ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్‌వో కె.విజయపార్వతి, దోనుబాయి వైద్యాధికారి భానుప్రతాప్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంలో రైతుల భాగస్వామ్యం

బలిజిపేట, న్యూస్‌టుడే: తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించే ప్రకృతి వ్యవసాయంలో రైతులను భాగస్వాములను చేయాలని విశ్రాంత ఐఏఎస్ అధికారి, రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(గుంటూరు) టి.బాబూరావు నాయుడు తెలిపారు. బలిజిపేటలోని ఫంక్షన్ హాలులో సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. అనంతరం వెంగాపురంలో క్షేత్ర సందర్శన చేసిన ఆయన రైతులకు విత్తన ఎంపికపై అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రబంధకుడు శ్రావణ్‌కుమార్, నార్త్ కోస్టల్ వ్యవసాయ అధికారిణి హేమలత, ఎన్ఎఫ్ఏలు, మాస్టర్ ట్రైనీలు, ట్రైనీలు పాల్గొన్నారు.

సూచనలిస్తున్న బాబూరావు

విద్యార్థులకు హాకీ పోటీలు

పోటాపోటీగా తలపడుతున్న విద్యార్థులు

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేటలోని ఎన్టీఆర్ గ్రీన్ ఫీల్డ్ మైదానంలో హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు హాకీ పోటీలు నిర్వహించారు. సీతంపేట, భామిని తదితర మండలాలకు చెందిన ఆరు విద్యా సంస్థల నుంచి సుమారు 60 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. బాలురు, బాలికలు వేర్వేరుగా పోటాపోటీగా ఆడారు. ప్రతిభ చూపిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు తీసుకువెళ్తామని క్రీడా అధికారి, హాకీ అసోసియేషన్ ప్రతినిధి ఎన్.జాకోబ్ దయానందం 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

ఘనంగా అక్షర బ్రహ్మ దీక్ష

పూజల్లో పాల్గొన్న డీఎస్పీ, బత్తిలి ఎస్సై

భామిని, న్యూస్‌టుడే: తువ్వకొండలోని నూకాలమ్మ గూడ అక్షర బ్రహ్మ సంఘం కో-ఆర్డినేటర్ సవర కరువయ్య ఆధ్వర్యంలో శుక్రవారం అక్షర బ్రహ్మ దీక్ష సమర్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో ప్రజలు వచ్చి పూజలు చేశారు. సవర భాష లిపి సృష్టికర్త సవర మంగైదొర చిత్రపటానికి గిరిజనులు అక్షర బ్రహ్మ నామం లక్షసార్లు రాసి పత్రాలను సమర్పించి, నృత్యాలను ప్రదర్శించారు. డీఎస్పీ రాంబాబు, బత్తిలి ఎస్సై అప్పారావు, సిబ్బంది ప్రత్యేక పూజలు నిర్వహించారు.

(c) eenadu

జ్యోతిని వెలిగించి దీపోత్సవాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, పక్కన మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, తదితరులు

దీపోత్సవంలో పాల్గొన్న మహిళలు

కార్తిక దీపం.. ప్రకాశవంతం!

◗ వైభవంగా ఈటీవీ లైఫ్, ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ కార్తిక దీపోత్సవం

పారాయణం చేస్తున్న వేద పండితులు



దీపాలతో కాంతులీనుతున్న మినీ స్టేడియం ప్రాంగణం

రామకృష్ణమూర్తి ప్రవచనం

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

ఒంగోలు నగరం కార్తిక దీపాల వెలుగులో దేదీప్యమానంగా మెరిసింది. నింగి నుంచి నక్షత్రాలు దిగివచ్చినట్లుగా.. వాటి కాంతులతో భూమి వెలుగుల పందిరిగా మారి కార్తిక సందడిని రెట్టింపు చేసింది. నగరంలోని మినీస్టేడియంలో శుక్రవారం రాత్రి ఈటీవీ లైఫ్, ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ ఆధ్వర్యంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఆతిథ్యంలో డీజేఆర్ ట్రస్టు సహకారంతో కోటి దీపోత్సవం నేత్రపర్వంగా సాగింది. పెద్దసంఖ్యలో మహిళలు పవిత్ర కార్తిక మాసానికి సంబంధించిన శ్లోకాలు స్మరిస్తూ దీపార్చనలో పాల్గొనడంతో కళకళలాడింది.

◗ కోటి దీపోత్సవం ప్రాంగణమంతా ఐశ్వర్య ప్రదాయిని, సకలజన ఆర్తినాశిని శ్రీమహాలక్ష్మి నిలయంగా మారింది. పెద్దసంఖ్యలో మహిళలు, యువతులు, బాలల సంప్రదాయ వస్త్రధారణతో తరలివచ్చారు. తొలుత వైదిక నిర్వాహణకర్త బ్రహ్మశ్రీ పులుపుల వెంకట ఫణికుమారశర్మ బృందం గణపతి పూజ, జ్యోతి ప్రకాశనం, కలువ పూలతో లక్ష్మీ పూజ, దీపలక్ష్మి పూజాసంకల్పం, వేదస్వస్తి కార్యక్రమాలు నిర్వహించారు. శాస్త్రబద్ధంగా దీపారాధన చేయించి దీప కాంతుల్లో లక్ష్మీ పూజ, ఆంజనేయ అష్టోత్తరం జరిపారు. జి.వి. రామకృష్ణమూర్తి ప్రవచనాలు భక్తులను పరవశింపజేశాయి. మహిళలంతా ఏక కాలంలో దీప ప్రకాశనం చేయడంతో కోటి కాంతులతో విరాజిల్లింది. పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ సతీమణి నాగసత్యలత, వారి కుమార్తె, డీజేఆర్ ట్రస్టు నిర్వాహకురాలు అనీషాలక్ష్మి పాల్గొన్నారు.

దేదీప్యమానంగా..: కోటి దీపోత్సవంలో భాగంగా జరిగిన జ్యోతిప్రజ్వలన కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఒంగోలు, ఎస్‌ఎన్‌పాడు, కనిగిరి ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, బీఎన్ విజయకుమార్, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, తెదేపా దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ దంపతులు, ఆర్డీవో లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

జ్ఞాపికల ప్రదానం

కోటి దీపోత్సవ కార్యక్రమానికి సహకరించిన పలు వ్యాపార, వాణిజ్య సంస్థల ప్రతినిధులకు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఈనాడు ప్రకాశం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస చక్రవర్తి జ్ఞాపికలు అందజేశారు. శ్రీభ్రమర టౌన్‌షిప్స్ డైరెక్టర్ సాయిశంకర్, శ్రీసరస్వతి విద్యాసంస్థల అధినేత ఎ.రమణారెడ్డి, క్విస్ విద్యాసంస్థల ప్రిన్సిపల్ హనుమంతరావు, అర్జున్ ఇన్‌ఫ్రా ఎండీ బొమ్మిశెట్టి శంకర్, లక్కీ షాపింగ్ మాల్ ప్రతినిధి విశాల్, సంగం డెయిరీ డిప్యూటీ మేనేజర్ డి.శ్రీనివాస్, గుప్తాస్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ ప్రతినిధి ఐవీ వీరబాబు, లాస్యగ్రాండ్ రెస్టారెంట్ యజమాని అబ్బూరి నవీన్‌కుమార్, శ్రీప్రతిభ విద్యాసంస్థల ఛైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, ఏఎస్ బ్రాండ్ ప్రతినిధి చుండూరి సుధీర్, రైజ్ కృష్ణసాయి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, డీజేఆర్ ట్రస్టు, వీవీఐటీ విశ్వవిద్యాలయం, ఫర్టికేర్ సంతాన సాఫల్య కేంద్రం ప్రతినిధులు జ్ఞాపికలు అందుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఈటీవీ డిప్యూటీ న్యూస్ కోఆర్డినేటర్ జి.అమరేశ్వరరావు పర్యవేక్షించారు.

జ్ఞాపికలు అందుకున్న స్పాన్సర్లతో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, జేసీ రోణంకి గోపాలకృష్ణ దంపతులు, తదితరులు

గీతా సందేశం

ప్రవచనకర్త జీవీ రామకృష్ణమూర్తి గీతా సందేశం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. భగవద్గీతను నేటితరం ఎలా అన్వయించుకోవాలనేది చక్కగా వివరించారు. మానవ చైతన్యం, కర్మలపై ప్రకృతి త్రిగుణముల ప్రభావాన్ని శ్రీకృష్ణుడు వివరించిన తీరును తెలియజేశారు. భగవంతుడు, ఆత్మ వారిరువురి మధ్య గల సంబంధాన్ని మనసుకు హత్తుకునేలా వివరించారు.

ఇదో శుభపరిణామం

ఈటీవీ కార్యక్రమాలు సమాజంలో సంస్కృతి, సంప్రదాయాలను ప్రబోధించేవిగా ఉంటాయని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. ఇదో శుభపరిణామమని కొనియాడారు. తన నియోజకవర్గ కేంద్రమైన ఒంగోలు నగరంలో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించడం ఎందో ఆనందంగా ఉందన్నారు.

నడికుడి-శ్రీకాళహస్తి రైలు మార్గం.. రయ్ రయ్!

◗ జిల్లా పరిధిలో పూర్తయిన భూసేకరణ
◗ నష్టపరిహారం విడుదల చేసిన సర్కారు

పశ్చిమ ప్రకాశం ప్రాంతాన్ని పల్నాడు, నెల్లూరు జిల్లాలతో అనుసంధానం చేసే కీలకమైన నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్‌కు మార్గం సుగమమైంది. కీలకమైన భూసేకరణ ప్రక్రియ పూర్తికావడంతో జిల్లా పరిధిలో మూడొంతులకు గానూ రెండొంతుల నిర్మాణం పూర్తికాగా, మిగిలిన పనులు ఊపందుకున్నాయి. వచ్చే ఏడాదికి జిల్లాలో రైలు మార్గం నిర్మాణం పూర్తవుతుందని భావిస్తున్నారు.
–ఈనాడు, ఒంగోలు

కనిగిరి ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న రైలు మార్గం

రైల్వేలైను వివరాలు (కిలోమీటర్లలో)

జిల్లా పరిధిలో రైల్వేలైన్ పొడవు : 105
పూర్తయినవి: దేకనకొండ-మల్లవరం : 33.31
పూర్తికానున్నవి : మల్లవరం-కనిగిరి : 35.93
చేపట్టినవి : కనిగిరి-పామూరు : 35.76

◗ నడికుడి-శ్రీకాళహస్తి రైలు మార్గం జిల్లాలో కురిచేడు, దర్శి, ముండ్లమూరు, పొదిలి, మర్రిపూడి, కొనకనమిట్ల, కనిగిరి, పామూరు మండలాల మీదుగా నిర్మిస్తున్నారు. రవాణా సదుపాయం అంతంత మాత్రంగా ఉన్న పశ్చిమ ప్రకాశం ప్రాంతం ప్రజలు ఒంగోలు, విజయవాడకో వెళ్లి రైలు ఎక్కకుండా నేరుగా ఇక్కడ నుంచే బయలుదేరవచ్చు. ఉపాధి నిమిత్తం దేశంలో ఎక్కడెక్కడికో వలస పోయినవారు అక్కడ నుంచి నేరుగా ఇక్కడ దిగేందుకు అవకాశం ఉంటుంది. గుంటూరు, విజయవాడ, నెల్లూరు ప్రాంతాలకు నేరుగా రైళ్ల రాకపోకలతో సరకులను అక్కడికి తీసుకెళ్లి విక్రయించడం ద్వారా పలువురికి ఉపాధి అవకాశాలు మెరుగు కానున్నాయి.

భూ సేకరణ వివరాలు (ఎకరాల్లో)

పట్టా	960.43
ప్రభుత్వ	438.06
అసైన్డ్	555.24

మొత్తం 1,953.73 ఎకరాలు కాగా, పొదిలి సమీపంలో 0.58 ఎకరాల భూమి మిగిలింది. ఇప్పుడు ఆ భూమికి పరిహారం జమకావడంతో స్వాధీనం చేసుకోనున్నారు.

ఖనిజ రవాణాకు మార్గం

రైలు మార్గం నిర్మాణం పూర్తయితే పల్నాడు ప్రాంతం నుంచి సిమెంటును దేశంలోని ఇతర ప్రాంతాలకు తరలించేందుకు అవకాశం ఉంటుంది. జిల్లాలోని వ్యవసాయ ఉత్పత్తులు, గ్రానైట్ వంటివి చెన్నై, ఇతర పోర్టులకు నేరుగా తరలించవచ్చు. ఇక్కడ నుంచి కంకర, రాళ్లు వంటివి ఇతర ప్రాంతాలకు తరలించేందుకు అవకాశం ఉంటుంది.

ఆనందంగా ఉంది

ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి న్యాయపరమైన ఇబ్బందుల్లేకుండా భూమిని సేకరించాం. వెనుకబడిన ప్రాంతంలో ఒక గొప్ప ప్రాజెక్టులో పాలుపంచుకోవడం ఆనందంగా ఉంది. భూసేకరణ ప్రక్రియ పూర్తయినందున పనులు చురుగ్గా సాగనున్నాయి. భవనాలు, బోర్లు, ఇతరేతర నిర్మాణాలకు పరిహారం నిమిత్తం ప్రభుత్వం రూ.6.5 కోట్లు మంజూరు చేయడంతో అన్ని ఇబ్బందులు అధిగమించినట్లే.
– గోపాలకృష్ణ, సంయుక్త కలెక్టర్

సమస్యా... ఎస్పీకి చెప్పండి

ఈనాడు ఆధ్వర్యంలో నేడు 'డయల్ యువర్ ఎస్పీ'

• తేదీ: 08.11.2025
• సమయం: ఉదయం 11.30 నుంచి 12.30 గంటల వరకు
• సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 91211 02105, 91211 02266

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ నెల 8న 'ఈనాడు' ఆధ్వర్యంలో 'డయల్ యువర్ ఎస్పీ' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు పాల్గొంటారు. అక్రమాలు, అసాంఘిక కార్యకలాపాలు, రౌడీల ఆగడాలు, గంజాయి మాదక ద్రవ్యాలు, భూముల దురాక్రమణలు, మహిళలు, చిన్నారులపై వేధింపులు, క్షేత్రస్థాయిలో పోలీసు అధికారులు, సిబ్బంది అలసత్వం, కేసుల నమోదులో జాప్యం, ఈవ్‌టీజింగ్, అవినీతి తదితర అంశాలతో పాటు... పోలీసు పరంగా పరిష్కారానికి అవకాశం ఉన్న అంశాలను నేరుగా ఎస్పీ దృష్టికి తీసుకురావచ్చు. పత్రికాముఖంగా పరిష్కారం పొందే వీలుంది. మరెందుకాలస్యం.... సద్వినియోగం చేసుకోండి.

పాఠశాలలకు రెండో శనివారం సెలవులు రద్దు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: గత నెలలో మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు పాఠశాలలకు నాలుగు రోజుల పాటు సెలవులు ఇచ్చినందున వచ్చే ఏడాది మార్చి వరకు రెండో శనివారం కూడా పాఠశాలలు పనిచేస్తాయని డీఈవో ఎ.కిరణ్‌కుమార్ ఆదేశించారు. ఈ నెలలో రెండో శనివారం సెలవు రద్దు చేసి డిసెంబరు 13, వచ్చే ఏడాది జనవరి 25, ఫిబ్రవరి 14, మార్చి 14వ తేదీల్లో పాఠశాలలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయాన్ని అన్ని పాఠశాలల యాజమాన్యాలు గుర్తించి అమలు చేయాలని ఆయన ఆదేశించారు.

వచ్చే ఏడాది వెలిగొండ పూర్తి

జలవనరులశాఖ మంత్రి రామానాయుడు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును వచ్చే ఏడాది పూర్తి చేస్తామని రాష్ట్ర జల వనరుల మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. మొంథా తుపానుతో దెబ్బతిన్న వెలిగొండ ఫీడర్ కాలువను ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా నిపుణులతో కలిసి జంట సొరంగాలు, ఫీడర్ కాలువను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ నల్లమలలో కురిసిన వర్షానికి వరద నీరు పోటెత్తి ఫీడర్ కాలువకు గండి పడిందన్నారు. ఈ నీటి తొలగింపు పనులు వేగవంతం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సొరంగాలు, హెడ్ రెగ్యులేటర్ పనులు పూర్తి చేయకుండానే గత ముఖ్యమంత్రి జగన్ జాతికి అంకితం చేసి ప్రజలను వంచించారన్నారు. ప్రస్తుతం ఫీడర్ కాలువ లైనింగ్, రిటైనింగ్ వాల్ నిర్మాణానికి రూ.456 కోట్లు మంజూరు చేసి టెండర్ కూడా పూర్తి చేశామని, త్వరలో పనులు ప్రారంభమవుతాయన్నారు.

అధికారులతో సమీక్ష: మంత్రి రామానాయుడు పెద్దదోర్నాల మండలం కొత్తూరు సమీపంలోని వెలిగొండ సొరంగం క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. సొరంగాల్లో చేరిన వరద నీటిని మూడు, నాలుగు రోజుల్లో బయటకు పంపి రెండో సొరంగంలో లైనింగ్ పనులు చేపట్టాలని ఈఈ కృష్ణారెడ్డికి సూచించారు. సొరంగంలోని టీబీఎం బయటకు తెచ్చేందుకు జూన్‌లో నిపుణుల కమిటీ నియమిస్తే ఇప్పటికీ దానికి సంబంధించిన వివరాలు అందించకపోవడమేమిటని కమిటీ సభ్యులపై అసహనం వ్యక్తం చేశారు. కమిటీ నివేదిక ఇచ్చేలోపు దానికి బయటకు తెచ్చేందుకు అవసరమైన మెటీరియల్‌ను సిద్ధం చేసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఫీడరు కాలువలో రెగ్యులేటరుకు ఏర్పాటు చేయాల్సిన తలుపులు, వంతెనల నిర్మాణ పనులు పూర్తిచేయాలని గుత్తేదారులకు సూచించారు. పది రోజుల్లో కాలువ లైనింగ్, గోడల నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. తీగలేరు హెడ్ రెగ్యులేటరు తలుపుల తయారీలో ఎందుకు జాప్యం జరుగుతోందని ఇంజినీరింగ్ అధికారులను ప్రశ్నించారు. కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, యర్రగొండపాలెం తెదేపా బాధ్యుడు ఎరిక్షన్‌బాబు, ఇరిగేషన్‌శాఖ సలహాదారుడు వెంకటేశ్వరరావు, సీఈ శ్యాంప్రసాద్, సీడీ సీఈ విజయభాస్కర్, ఎస్‌ఈ అబూతాలీం, ఈఈ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫీడర్ కాలువను పరిశీలిస్తున్న జలవనరులశాఖ మంత్రి రామానాయుడు, నాయకులు, అధికారులు

రహదారికి రూ.కోట్లు... రెండు నెలలకే తూట్లు

న్యూస్‌టుడే, యర్రగొండపాలెం పట్టణం

◗ అధ్వానంగా యర్రగొండపాలెం-పుల్లల చెరువు రహదారి

గతంలో యర్రగొండపాలెం- పుల్లల చెరువు రహదారి, భవనాలశాఖ రహదారి గోతులమయంగా ఉండటంతో వాహనచోదకులు, ప్రయాణికులు రాకపోకలకు ఇబ్బందులు పడేవారు. సమస్యను గుర్తించిన ప్రభుత్వం రహదారి నిర్మాణానికి రూ.2.7 కోట్ల నిధులు మంజూరు చేయడంతో వారంతా ఆనందం వ్యక్తం చేశారు. రహదారి నిర్మాణపనులు పూర్తయిన రెండు నెలలకే భారీ వర్షాలకు మరమ్మతులకు గురై వీరి సంతోషం ఆవిరైంది. దీంతో గుత్తేదారు యర్రగొండపాలెం నుంచి పాలుట్ల వెళ్లే రహదారి ఆదుర్లపల్లి కిలోమీటర్ల మేర మట్టి మరమ్మతు పనులు చేపట్టడం గమనార్హం.

భారీ వర్షాలకు కోతకు గురైన రహదారి

పర్యవేక్షణ, నిర్వహణ లోపం

అధికారుల పర్యవేక్షణ, గుత్తేదారు నిర్వహణ లోపంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న గ్రామంలోని చెరువు సమీపంలో రహదారి పక్కకు కుంగిపోయింది. అక్కడే మట్టిపైన వర్షపు నీటికి అంచులు కోతకు గురయ్యాయి. దీంతో అక్కడ రోడ్డు నిలిచే పరిస్థితి కనిపించడం లేదు. పలుచోట్ల శిథిల స్థితికి చేరింది. రహదారి నిర్మాణంలో నాణ్యతాలోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కొత్తగా నిర్మించిన ఈ రహదారి భారీ వర్షాలకు దెబ్బతిని పది రోజుల దాటినా అధికారులు పట్టించుకోవడంలేదని వాహనచోదకులు, ప్రయాణికులు వాపోతున్నారు. ఈ విషయమై రహదారులు, భవనాలశాఖ జేఈ ఎస్‌కే షబ్బీర్ మాట్లాడుతూ రూ.2.7 కోట్లతో రోడ్డు నిర్మాణపనులు పూర్తిచేశామని తెలిపారు. గుత్తేదారుకు బిల్లులు చెల్లించలేదని, రహదారి దెబ్బతిన్నచోట్ల మరమ్మతులు చేయిస్తామని వివరించారు.

మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, అధికారులు, నాయకులు

ఒంగోలులోని పాత బైపాస్ రోడ్డులో మొక్కలు నాటుతున్న విద్యార్థులు

ఒంగోలు సుందరీకరణకు శ్రీకారం!

◗ నగరంలో భారీగా మొక్కలు నాటే కార్యక్రమం
◗ భాగస్వాములైన ఇంజినీరింగ్, డిగ్రీ విద్యార్థులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఒంగోలు నగరంలో శుక్రవారం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన మెగా ప్లాంటేషన్ కార్యక్రమం విద్యార్థుల్లో స్ఫూర్తి నింపింది. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఆదేశాల మేరకు నగరంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 10 ఇంజినీరింగ్, డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటారు. ఇందు కోసం నగర కమిషనర్ కె.వెంకటేశ్వరరావు నేతృత్వంలో పక్కా ప్రణాళిక రూపొందించారు. స్థానిక అంజయ్య రోడ్డులో జరిగిన ప్రారంభ కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఒంగోలు, ఎస్‌ఎన్‌పాడు, గిద్దలూరు, కనిగిరి ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, బీఎన్ విజయకుమార్, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, తెదేపా దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, మేయర్ సుజాత, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, పీడీసీసీబీ ఛైర్మన్ డాక్టర్ సీతా రామయ్య, డీజేఆర్ ట్రస్టు ప్రతినిధి దామచర్ల అనీషాలక్ష్మి తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. ప్రతి మొక్కకూ నగరపాలక సంస్థ జియోట్యాగ్ చేశారు. సుమారు 5 వేల మంది విద్యార్థులు ఒక రోజు ఒక గంట వ్యవధిలో వారికి కేటాయించిన స్థలంలో మొక్కలు నాటారు.

తొలిసారిగా...: ఒంగోలు నగరంలో భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం ఇదే మొదటిసారి. స్థానికంగా ఉన్న విద్యార్థులను భాగస్వాములను చేయడం ద్వారా వారిలో సామాజిక బాధ్యత పెంపొందించినట్లు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టిన స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర స్ఫూర్తితో సుందరీకరణ పనులు చేపట్టినట్లు వివరించారు. ఇందుకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఒంగోలు ఏఎంసీ ఛైర్మన్ ఆర్.వెంకట్రావు, కార్పొరేటర్లు, నాయకులు, కార్య కర్తలు, అధికారులు పాల్గొన్నారు.

11న జిల్లాకు కేంద్ర బృందం రాక

మొంథా తుపాను ప్రభావిత మండలాల్లో పర్యటన

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: గత నెలలో సంభవించిన 'మొంథా' తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో అత్యధిక విస్తీర్ణంలో పంటలు దెబ్బతిన్నాయి. వ్యవసాయ పంటలు 10,274 హెక్టార్లు, ఉద్యాన పంటలు మరో 870 హెక్టార్ల విస్తీర్ణంలో నష్టపోయినట్లు వ్యవసాయశాఖ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. నదులు, వాగులు, వంకలు, కాలువలు ఉద్ధృతంగా ప్రవహించడంతో ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన రహదారులు దెబ్బతిన్నాయి. క్షేత్రస్థాయిలో నష్ట అంచనాలను పరిశీలించేందుకు జిల్లాలో ఈ నెల 11వ తేదీన కేంద్ర బృందం పర్యటించ నుంది. ఈ మేరకు జేసీ రోణంకి గోపాలకృష్ణకు సమాచారం అందించారు. కొత్తపట్నం, చీమకుర్తి, కొనకనమిట్ల, పెద్దారవీడు, మార్కాపురం మండలాల్లోని దెబ్బతిన్న పంటలను పరిశీలించేవిధంగా జిల్లా అధికారులు రూట్ మ్యాప్ ఖరారు చేసే పనిలో నిమగ్నమయ్యారు.

పొగాకు కిలో గరిష్ఠ ధర రూ.367

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని రెండు రీజియన్ల పరిధిలోని పొగాకు వేలం కేంద్రాల్లో శుక్రవారం 2,881 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. ఎస్‌బీఎస్ రీజియన్ పరిధిలోని కేంద్రాలకు 7,009 బేళ్లు రాగా 1,536, ఎస్‌ఎల్‌ఎస్ రీజియన్ పరిధిలోని కేంద్రాలకు 4,234 బేళ్లు రాగా 1,345 బేళ్లు తిరస్కరించారు. ఒంగోలు వేలం కేంద్రంలో పొగాకు కిలో గరిష్ఠ ధర రూ.367 చొప్పున పలికింది.

కెనరా బ్యాంక్ Canara Bank
కెనరా బ్యాంక్ రీజనల్ ఆఫీసు, ఒంగోలు

జ్యువెల్ అప్రైజర్స్ కావలెను

మా దిగువ తెలిపిన బ్రాంచ్‌ల నందు పనిచేయుటకు అనుభవం మరియు అర్హత కలిగిన జ్యువెల్ అప్రైజర్స్ కావలెను. వివరములకు సంబంధిత బ్రాంచ్‌ను సంప్రదించండి:

(1). నరసింగోలు బ్రాంచ్ : ఫోన్ : 82474 42550
(2). త్రోవగుంట రోడ్డు బ్రాంచ్ (కొత్త బ్రాంచ్) : ఫోన్ : 63605 34703
(3). త్రిపురాంతకం బ్రాంచ్ (కొత్త బ్రాంచ్) : ఫోన్ : 83408 05277
(4). సమతా నగర్ బ్రాంచ్ (కొత్త బ్రాంచ్) : ఫోన్ : 92959 59515
(5). యర్రగొండపాలెం బ్రాంచ్ (కొత్త బ్రాంచ్) : ఫోన్ : 95053 13433

ధరఖాస్తుల స్వీకరణకు చివరి తేది. 12.11.2025

ధరఖాస్తు చేయుటకు కనీస అర్హతలు:
(1). వయస్సు 30 సం॥ నుండి 65 సం॥ లోపు ఉండాలి.
(2). ఈ రంగంలో 5 సం॥ల కనీస అనుభవం (ఋజువు తప్పనిసరి).
(3). కనీసం 10వ తరగతి ఉత్తీర్ణులయ్యి ఉండవలెను.
(4). గుర్తింపు పత్రాలు (కెవైసి) మరియు పోలీసు వెరిఫికేషన్ సర్టిఫికెట్
(5). ఇద్దరు వ్యక్తుల రిఫరెన్స్ మరియు వారి గుర్తింపు పత్రాలు.

కెనరా బ్యాంక్, రీజనల్ ఆఫీసు వారిచే నిర్వహించబడే నైపుణ్య పరీక్షలో అభ్యర్థులు ఉత్తీర్ణులు కావాలి.

సంప్రదించండి: కెనరా బ్యాంక్, నెం.37-1-407/12, శ్రీ వాసు ప్లాజా, 1వ అంతస్తు, 2వ లేన్, భాగ్యనగర్, ఒంగోలు-524004. ఫోన్ : 70135 36589 & 83329 58699

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

క్షత్రియ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు క్షత్రియ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' క్షత్రియ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతోపాటు సంబంధిత కుటుంబీకులు నేడు (08 నవంబర్ 2025, శనివారం), రేపు (09 నవంబర్ 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
9154772006,
9154366099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

✪ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు సంబంధించిన వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన నంబర్లకు వాట్సాప్‌లో పంపవచ్చు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

యంత్రాంగం నిర్లక్ష్యానికి ఇదో హెచ్చరిక

జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరంలోని సంతపేటలోని పశువుల వైద్యశాల రోడ్డులోనిదీ దృశ్యం. తాగునీటి పైపులైను మరమ్మతులకు భారీ గుంతను తవ్వి లీకేజీని సరి చేశారు. అనంతరం గుంతను పూడ్చి ఎలాంటి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయకపోవడంతో శుక్రవారం ఒక ట్రాక్టర్, రెండు కార్లు గుంతలో కూరుకుపోయాయి. దీంతో చాలాసేపు సంతపేట ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎట్టకేలకు యంత్రాల సాయంతో వాహనాలను బయటకు తీసి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.
–న్యూస్‌టుడే, అంజయ్యరోడ్డు (ఒంగోలు)

(c) eenadu

వృథా మలుపు.. సాగు నిలుపు

పూడిక తొలగక నేలపాలవుతున్న కంభం చెరువు నీరు

న్యూస్‌టుడే, కంభం:

ఆసియాలోనే రెండో అతిపెద్దదైన కంభం చెరువు మొంథా తుపాను పుణ్యమా అని వారం రోజులకుపైగా అలుగు పారుతోంది. ఇటీవల కురిసిన వర్షాలతో గుండ్లకమ్మ, జంపలేరు వాగులు ఉద్ధృతంగా ప్రవహించడంతో తటాకానికి పుష్కలంగా జలం చేరింది. దీని నీటి నిల్వ సామర్థ్యం 3.5 టీఎంసీలు కాగా, ఏళ్లుగా మరమ్మతులు లేక తూముల వద్ద 14 అడుగుల మేర పూడిక నిండి (అర టీఎంసీ మేర) నీరు వృథాగా పోతోంది.

అలుగు పారుతున్న కంభం చెరువు

క్రీ.శ. 1,525 నుంచే వినియోగం

ఈ చెరువును శ్రీకృష్ణదేవరాయల సతీమణి, గజపతుల కుమార్తె అయిన వరదేవి క్రీ.శ.1522లో నిర్మాణ పనులు ప్రారంభించి క్రీ.శ.1524లో పూర్తి చేశారు. క్రీ.శ.1525 నుంచి వినియోగంలోకి వచ్చినట్లు ఆధారాలు ఉన్నాయి.

ఆయకట్టు దాదాపు 10 వేలకుపైగా ఎకరాలు

ఈ చెరువు కింద ఆయకట్టు అధికారికంగా 7,000 ఎకరాలు కాగా, అనధికారికంగా మరో 3,500 ఎకరాలు ఉంటుంది. దీంతో జలం ఉంటే కంభం, బేస్తవారపేట, తర్లుపాడు, మార్కాపురం తదితర మండలాల్లోని సుమారు 35 గ్రామాల్లో జలం అందుబాటులో ఉంటుంది. దీని పొడవు 7 కిలోమీటర్లు, వెడల్పు 3.5 కిలోమీటర్లు. చెరువులో నీరు 23.95 చదరపు కిలో మీటర్లలో విస్తరించింది. పూడిక తొలగించక పోవడంతో చెరువు అలుగు ద్వారా సుమారు 3 టీఎంసీల నీరు వృథాగా నేలపాలైనట్లుగా అధికారులు చెబుతున్నారు. ఓవైపు పూడిక లేక, మరోవైపు నిల్వచేసుకుని సద్వినియోగం చేసుకునే పరిస్థితి లేకపోవడంతో సాగుకు మలుపుకునే పరిస్థితి లేకుండా పోతోందని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ఉన్న మూడు తూములు లీకేజీల ద్వారా నిత్యం 25 క్యూసెక్కుల మేర జలం కిందికి పోతోంది.

ప్రతిపాదనలు పంపించాం: చెరువును బాగు చేసి నీటిని సాగుకు మళ్లించేందుకు ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపించాం. నిధులు రాగానే చర్యలు చేపడతాం.
– వేమిరెడ్డి, డీఈ, నీటిపారుదల శాఖ

జిల్లా సమగ్రాభివృద్ధికి సమన్వయ కృషి

డీఆర్సీలో ఇన్‌ఛార్జ్ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

మాట్లాడుతున్న మంత్రి ఆనం, పక్కన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా, కలెక్టర్ రాజాబాబు, ఎంపీ మాగుంట, జేసీ గోపాలకృష్ణ

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచించారు. స్థానిక ప్రకాశం భవన్‌లో శుక్రవారం జిల్లా సమీక్షా కమిటీ (డీఆర్సీ) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైద్యశాఖలో సేవల తీరు పరిశీలించి సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో ప్రజలు తాగునీటి ఇబ్బందులు లేకుండా జేజేఎం కింద రూ.2,140 కోట్లు నిధులు మంజూరైనట్లు తెలిపారు. సమావేశంలో కలెక్టర్ పి.రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జేసీ గోపాలకృష్ణ, 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్, ఏపీ మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నూకసాని బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలు ఏమన్నారంటే..

- ఒంగోలు నగర వాసులకు సురక్షిత తాగునీరు అందించేలా అమృత్ పథకం 2.0 కింద చేపట్టిన పనులు సత్వరమే పూర్తి చేయాలి. – దామచర్ల జనార్దన్, ఎమ్మెల్యే, ఒంగోలు
- 2014లో తాగునీటి అవసరాల నిమిత్తం ట్యాంకర్ల ద్వారా రవాణా చేయడం జరిగింది, వాటికి సంబంధించిన బిల్లులు చెల్లించాలి. – ముత్తుముల అశోక్‌రెడ్డి, ఎమ్మెల్యే, గిద్దలూరు
- తుపాను దృష్ట్యా పంట పొలాలకు వెళ్లే రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయి. వాటిని పునరుద్ధరించాలి. – కందుల నారాయణరెడ్డి, ఎమ్మెల్యే, మార్కాపురం
- వర్షాలకు తడిసి దెబ్బతిన్న నల్లబర్లీ పొగాకు రైతులను ఆదుకోవాలి. – బీఎన్.విజయకుమార్, ఎమ్మెల్యే, సంతనూతలపాడు
- రక్షిత తాగునీటి పథకాలతోపాటు, జాతీయ రహదారి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి. – ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఎమ్మెల్యే, కనిగిరి
- పొలాలకు వెళ్లే రోడ్లను పునరుద్ధరించాలి. – టి.చంద్రశేఖర్, ఎమ్మెల్యే, యర్రగొండపాలెం

మొక్కజొన్న తోటలో యువకుడి శవం

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: చిలకచర్లలోని మొక్కజొన్న తోటలో శుక్రవారం ఓ యువకుడి మృతదేహం వెలుగు చూసింది. మృతుడిని నందిగూడేనికి చెందిన అర్తి నాగన్న(16)గా గుర్తించారు. ఎస్సై మహేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మొక్కజొన్న తోటలో ఓ శవాన్ని పూడ్చారన్న సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. శవాన్ని వెలికి తీయగా.. అర్తి నాగన్నగా మృతుని తల్లిదండ్రులు గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SME బ్రాంచ్ - 04246, ఒంగోలు, ప్రకాశం జిల్లా

సంక్షిప్త డిమాండ్ నోటీసు
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

I) ఋణగ్రహీత పేరు మరియు చిరునామా : మెస్సర్స్ సాయి కిరణ్ హైబ్రీడ్ సీడ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ అలవల శేఖర్ రెడ్డి, ప్లాటు నెం.183&187, APIIC-IALA, గ్రోత్ సెంటర్, గుండ్లపల్లి గ్రామం, మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా-523211. వేరొక చిరునామా: మెస్సర్స్ సాయి కిరణ్ హైబ్రీడ్ సీడ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ అలవల శేఖర్ రెడ్డి, డి.నెం.58/6/15, నెహ్రూ నగర్, సంతపేట, ఒంగోలు-523001. ప్రొప్రయిటర్ మరియు హామీదారు: శ్రీ అలవల శేఖర్ రెడ్డి, తండ్రి: అంజిరెడ్డి, డి.నెం.58-7-26, ఫ్లాట్ నెం.406, మహాలక్ష్మి డైమండ్ టవర్స్, సంతపేట, ఒంగోలు-523001. హామీదారు: శ్రీమతి దేవరపల్లి భారతి, భర్త: శ్రీ అలవల శేఖర్ రెడ్డి, డి.నెం.58-7-26, ఫ్లాట్ నెం.406, మహాలక్ష్మి డైమండ్ టవర్స్, సంతపేట, ఒంగోలు-523001.
II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: CC Loan A/c No:36526093390, GEC.1-40745314149
III) చెల్లించవలసిన బాకీ మొత్తము : తేది.22-10-2025 నాటికి రూ.3,50,13,895/- (అక్షరాల మూడు కోట్ల యాభై లక్షల పదమూడు వేల ఎనిమిది వందల తొంభై అయిదు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు మొదలైనవి. (మీరు తదుపరి ఏమైన చెల్లింపులు చేసినచో తీసివేయబడును.
IV) డిమాండ్ నోటీసు తేది : 22-10-2025, ఎన్‌పిఏ తేది: 29-01-2025
V) ఆస్తి వివరములు: పార్ట్-1: హైపోథికేషన్‌లో ఉన్న స్టాక్స్, రావలసినవి మరియు అన్నీ ఇతర ప్రస్తుత ఆస్తులు, కంపెనీ యొక్క ప్రస్తుత మరియు భవిష్యత్తు స్థిర ఆస్తులు, భూమి & భవనం లేదా ఏదైనా ఇతర ఋణం తీసుకునే సంస్థ దాని వ్యాపారాన్ని కొనసాగిస్తుంది.
పార్ట్-2: ఆస్తి-1: ప్రకాశం జిల్లా, అద్దంకి సబ్-రిజిస్ట్రారు ఆఫీస్, మద్దిపాడు మండలం, గుండ్లపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయితీ, సర్వే నెం.235, 238, ప్లాటు నెం.183లోని 2215.59 చ॥గ॥లు లేదా 1852.50 చ॥మీ॥లు విస్తీర్ణం గల స్థలం మరియు రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.3288/2008, తేది.27.09.2008 ప్రకారం మెస్సర్స్ సాయి కిరణ్ హైబ్రీడ్ సీడ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ అలవల శేఖర్ రెడ్డి, తండ్రి: అంజిరెడ్డి గారికి చెందినది. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.182, దక్షిణం: ప్లాటు నెం.168, పడమర: ప్లాటు నెం.184, ఉత్తరం: 20 మీ॥ల వెడల్పు రోడ్డు.
ఆస్తి-2: ప్రకాశం జిల్లా, అద్దంకి సబ్-రిజిస్ట్రారు ఆఫీస్, మద్దిపాడు మండలం, గుండ్లపల్లి గ్రామం, APIIC-IALA, గ్రోత్ సెంటర్ పంచాయితీ, సర్వే నెం.235, ప్లాటు నెం.187లోని 2547.48 చ॥గ॥లు లేదా 2130 చ॥మీ॥లు విస్తీర్ణం గల స్థలం మరియు రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.2247/2007, తేది.26.07.2007 ప్రకారం మెస్సర్స్ సాయి కిరణ్ హైబ్రీడ్ సీడ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ అలవల శేఖర్ రెడ్డి, తండ్రి: అంజిరెడ్డి గారికి చెందినది. హద్దులు: ఉత్తరం : ప్రస్తుతం వున్న 20 మీ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాటు నెం.164, తూర్పు : ప్లాటు నెం.186, పడమర : ప్లాటు నెం.188.
ఆస్తి-3: ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్-రిజిస్ట్రారు ఆఫీస్, ఒంగోలు టౌన్, సంతపేట (సిఆర్ దాస్ రోడ్డు), ఒంగోలు మున్సిపాలిటీ, వార్డు నెం.6, బ్లాక్ నెం.16, టి.ఎస్.నెం.674లోని 1293.3 చ॥గ॥లులో 40.41 చ॥గ॥ల అవిభాజ్య మరియు అనిర్దేశపు వాటాతో డోర్ నెం.58-7-26, అసెస్‌మెంట్ నెం.26639తో మహాలక్ష్మి డైమండ్ టవర్స్, 3వ అంతస్తులో 1107 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో గల ఫ్లాట్ నెం.6 యావత్తు ఆస్తి మరియు రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.2742/2004, తేది.05.06.2004 ప్రకారం శ్రీ అలవల శేఖర్ రెడ్డి, తండ్రి: అంజిరెడ్డి గారికి చెందినది. హద్దులు: తూర్పు: బొూరి శ్రీరాములు & ఇతరులకు చెందినది, దక్షిణం: మున్సిపాలిటీ రోడ్డు, పడమర: మహాలక్ష్మి గోల్డెన్ టవర్స్, ఉత్తరం: అయ్యనేడి పిచ్చయ్య ఆంజనేయ ప్రసాద్ మరియు ఇతరుల ఆస్తి. ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై.
ఆస్తి-4: ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్-రిజిస్ట్రారు ఆఫీస్, ప్రస్తుతం ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, అన్నవరప్పాడు గ్రామం, సమీప డోర్ నెం.56-1-10, సర్వే నెం.106/4లోని 311.1/9 చ॥గ॥లు యావత్తు ఆస్తి మరియు రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.11630/2010, తేది.26.07.2010 ప్రకారం శ్రీమతి దేవరపల్లి భారతీ దేవి, భర్త: అలవల శేఖర్ రెడ్డి గారికి చెందినది. హద్దులు: తూర్పు: షేక్ అన్వర్ బాషా ఇతరులకు అమ్మినది-70 అ॥లు, దక్షిణం: తపరరెడ్డి శాంతకుమారి గారి ఆస్తి-40 అ॥లు, పడమర: కన్నెగంటి ప్రభాకరరావు గారికి అమ్మిన బాపనపల్లి సుగుణకుమారి గారి ఆస్తి-70 అ॥లు, ఉత్తరం: 40అ॥ల వెడల్పు రోడ్డు-40 అ॥లు.
ఆస్తి-5: ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్-రిజిస్ట్రారు ఆఫీస్, పిడతల గుడిపాడు పంచాయితీ & గ్రామం, సర్వే నెం.306/8ఎ1, 306/9ఎ, 335/2 & 335/3ఎలోని గుంటూరు, టౌన్ & కంట్రీ డైరెక్టర్‌గారిచే ప్రతిపాదించబడిన ప్రతిపాదిత లేఅవుట్ ప్లాన్ నెం.17/2017జి, ప్లాటు నెం.40లోని 160.05 చ॥గ॥లు యావత్తు ఆస్తి మరియు రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.529/2018, తేది.05.03.2018 ప్రకారం శ్రీమతి అలవల భారతీ దేవి, భర్త: అలవల శేఖర్ రెడ్డి గారికి చెందినది. హద్దులు: తూర్పు: 33 అ॥ల వెడల్పు రోడ్డు-33.6 అ॥లు, దక్షిణం: ప్లాటు నెం.39-43 అ॥లు, పడమర: ప్లాటు నెం.31-33.6 అ॥లు, ఉత్తరం: ప్లాటు నెం.41-43 అ॥లు.

పైన చెప్పబడిన ఋణగ్రహీత'లు/హామీదారు'లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME బ్రాంచ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా., వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమ నిబంధనల ననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసు తిరిగి వచ్చినందున / ఋణగ్రహీత సంతకములు సరిగా లేనందున పత్రికా ముఖముగా మీకు మరల ఈ నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీత పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 22-10-2025 అధీకృత అధికారి
ప్రదేశం : ఒంగోలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

దేశానికి గర్వకారణం వందేమాతరం

ప్రకాశం భవన్, చర్చి కూడలిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద విద్యార్థుల మానవహారం

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: వందేమాతరం గీతం దేశంతోపాటు భారతీయులందరికీ గర్వకారణమని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో స్థానిక ప్రకాశం భవన్ సమీపంలోని చర్చి కూడలిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద శుక్రవారం పెద్ద సంఖ్యలో ప్రజలు మానవహారంగా ఏర్పడి గీతాన్ని ఆలపించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ భారతీయులందరూ ఒకటేనని ఐక్యతను చాటుతూ స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని రగిలించిన గీతం మరోసారి నేటి తరానికి కూడా తెలియజేసేలా కేంద్రం దేశ వ్యాప్తంగా గీతాలాపనకు పిలుపునిచ్చిందన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, తరాలు మారినా వన్నె తరగని గీతం వందేమాతరమన్నారు. కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ, గీతం స్వాతంత్రోద్యమ సమయంలో ప్రజల్లో ఎంతో శక్తిని నింపిందన్నారు. కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, జేసీ రోణంకి గోపాలకృష్ణ, రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, పీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ కామేపల్లి సీతారామయ్య, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, నగర మేయర్ గంగాడ సుజాత తదితరులు పాల్గొన్నారు.

పోలీసు కార్యాలయంలో ఘనంగా...

ఒంగోలు, న్యూస్‌టుడే: జిల్లా పోలీసు కార్యాలయంలో వందేమాతర గీతం 150ఏళ్ల వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు వందేమాతర గీతం విశిష్టతను తెలియజేశారు. అనంతరం జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ కె.శ్రీనివాసరావు, ఒంగోలు వన్‌టౌన్, టూటౌన్, తాలూకా, గ్రామీణ సీఐలు వై.నాగరాజు, మేడా శ్రీనివాసరావు, టి.విజయ్ కృష్ణ, ఆర్ఐలు సీతారామిరెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వందేమాతరం గీతాలాపనలో మంత్రి ఆనం, కలెక్టర్ రాజాబాబు, ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల తదితరులు

వందేమాతరం గీతం ఆలపిస్తున్న ఎస్పీ హర్షవర్ధన్ రాజు, విద్యార్థులు, పోలీసులు

రైతుల కోసమే ఫసల్ బీమా పథకం

మాట్లాడుతున్న 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం ఉచిత పంటల బీమా పేరుతో ప్రీమియం చెల్లించకపోవడంతో రైతులు నష్టపోయారని 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ అన్నారు. శుక్రవారం స్థానిక రంగా భవన్‌లో ఆచార్య ఎన్జీరంగా 125వ జయంతి సభ నిర్వహించారు. ఆళ్ల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న దినకర్ మాట్లాడుతూ కరువు, తుపానుతో పంటలు కోల్పోయిన రైతుల కోసం ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం ప్రవేశపెట్టారన్నారు. మాజీ ఎమ్మెల్యే దివి శివరాం, జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షుడు చుండూరి రంగారావు, చుంచు శేషయ్య, నామినేని మోహన్‌రావు, మండవ శ్రీనివాసరావులు ఎన్జీ రంగా జీవిత విశేషాలను వివరించారు. ముందుగా ఒంగోలు మార్కెట్‌యార్డులోని ఎన్జీ రంగా విగ్రహానికి మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, బాలవీరాంజనేయస్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, బీఎన్ విజయకుమార్ తదితరులు పూలమాలలు వేశారు.

విద్యార్థినుల నడక కష్టాలిక దూరం

సైకిళ్లు అందించిన ప్రకాశం ఫోరం

తర్లుపాడు, న్యూస్‌టుడే: ఆ బాలికల నడక కష్టాలు ఎట్టకేలకు దూరమయ్యాయి. తుమ్మలచెరువు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువుతున్న 48 మంది విద్యార్థినులకు ప్రకాశం గ్లోబల్ ఎన్నారై ఫోరం శుక్రవారం సైకిళ్లను పంపిణీ చేసింది. కేతగుడిపి, సూరేపల్లి, బుడ్డపల్లి, జగన్నాథపురం తదితర గ్రామాలకు చెందిన చిన్నారులు ఏడుగురు నడకతో తుమ్మల చెరువు పాఠశాలకు వస్తున్నారు. వారి దయనీయ స్థితిపై 'ఇంకెంత దూరం.. నడిచేనే చదువు' శీర్షిక సెప్టెంబర్ 25న 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనికి పీజీఎన్ఎఫ్ స్పందించి వారి కష్టాలు తీర్చేందుకు ముందుకొచ్చింది. ఈ మేరకు శుక్రవారం విద్యార్థినులకు సైకిళ్లు అందించినట్లు సంస్థ డైరెక్టర్ సీపీ ప్రసాద్ తెలిపారు. ఇతర దేశాల్లో ఉంటున్న జిల్లా యువకులతో కలిసి ఈ ఫోరం స్థాపించి సేవాకార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. మరో డైరెక్టర్ డాక్టర్ కె.సుధాకర్ మాట్లాడుతూ తమ సంస్థ వెయ్యి సైకిళ్లను ఇప్పటికే అందించినట్లు చెప్పారు. పీజీఎన్ఎఫ్ మహిళా డైరెక్టర్ అరుణ, డిప్యూటీ డీఈవో శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, పెద్దారవీడు ఎంఈవో సుబ్రహ్మణ్యం, తర్లుపాడు హెచ్‌ఎం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పంపిణీ చేసిన సైకిళ్లు

ఈనాడు కథనానికి స్పందన

నెక్ సూచించిన కోడిగుడ్డు ధర

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 108, రిటైల్ లైవ్ - 135, చికెన్ విత్ స్కిన్ - 196, చికెన్ స్కిన్‌లెస్- 223

ఒంగోలు ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ప్రతిభ

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: ఎన్‌ఎక్స్‌పీ సెమీ కండక్టర్స్ నిర్వహించిన ఏఐఎం-2025 జాతీయ గ్రాండ్ ఫినాలేలో ఒంగోలు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ప్రతిభ చాటారు. న్యూ దిల్లీలో జరిగిన పోటీల్లో కళాశాల నాలుగో సంవత్సరం విద్యార్థులు మూడో స్థానంలో నిలిచారు. విద్యార్థులు బి.సాయిరాం భక్తసింగ్, బి.బెంజమిన్ ఫ్రాంక్లిన్, టి.వెంకట మణిగ్నాన, ఎం.రేణుకల కళాశాల పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ చాటారు. వీరిని కళాశాల డైరెక్టర్ గుప్తా, ఏవో ఎన్.చంద్రశేఖర్, డీన్ రూపస్‌కుమార్, ఏపీవో ఎస్.కె.మీరావలి, ఎస్‌డబ్ల్యూవో డీన్ దిలీప్‌కుమార్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు. పోటీల్లో రాష్ట్రం నుంచి ఎంపికైన జట్టు ఇదేనని వారు తెలిపారు.

మూడో బహుమతిని సాధించిన విద్యార్థులు

కనిగిరి వసతి గృహ సంక్షేమాధికారిణిపై వేటు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: విధుల పట్ల నిర్లక్ష్యం, అలసత్వం వహించిన కనిగిరి సాంఘిక సంక్షేమశాఖ కళాశాల బాలికల వసతి గృహం సంక్షేమాధికారి కె.చంద్రకుమారిని సస్పెన్షన్ చేశారు. ఈ మేరకు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి ఎన్.లక్ష్మానాయక్ తెలిపారు. విద్యార్థినులతో దురుసుగా మాట్లాడుతున్నారు. పిల్లల ఆరోగ్యం, భోజనం, విద్య పట్ల జాగ్రత్తలు తీసుకోవడం లేదు. వీటికి సంబంధించి విద్యార్థినులు స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఆ తరువాత తమ పద్ధతి మార్చుకోవాలని ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. ఆ తర్వాత కూడా ఆమె వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదు. దీనిపై సాంఘిక సంక్షేమాధికారి శివనాయక్ విచారణ జరిపి నివేదికను ఎన్.లక్ష్మానాయక్ ద్వారా కలెక్టర్‌కు అందజేశారు. ఆ నివేదిక ఆధారంగా వసతి గృహం సంక్షేమాధికారిణి కె.చంద్రకుమారిని సస్పెన్షన్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

మరణంలోనూ వీడని స్నేహ బంధం

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరు విద్యార్థుల దుర్మరణం

మృతిచెందిన సుభాని, వంశీ

ముండ్లమూరు, న్యూస్‌టుడే: వారిద్దరూ మంచి స్నేహితులు. ఒకే కళాశాలలో చదువుతున్నారు. వారి స్నేహాన్ని చూసి విధికి కన్నుకుట్టిందేమో రోడ్డు ప్రమాదం రూపంలో ఇద్దర్ని కబళించింది. మండలంలోని వేంపాడు సమీపంలో అద్దంకి-దర్శి ప్రధాన రహదారిలో శుక్రవారం రాత్రి ఈ విషాదకర సంఘటన జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. వేంపాడుకు చెందిన చాట్ల వంశీ(18), బాపట్ల జిల్లా అద్దంకి పట్టణంలోని సంజీవనగర్‌కు చెందిన షేక్.సుభాని(17) మంచి స్నేహితులు. వీరు అద్దంకి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. సుభాని.. వంశీ ఇంటికి వచ్చాడు. వంశీ, చెట్లు కోసే యంత్రం మరమ్మతులు చేయించేందుకు తన స్నేహితుడితో కలిసి ద్విచక్ర వాహనంపై అద్దంకి వెళ్లి తిరిగి వేంపాడు వస్తున్నారు. ఈ క్రమంలో గ్రామానికి సమీపంలోకి వచ్చే సరికి గుర్తు తెలియని వాహనం వీరి వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో రోడ్డు పక్కనున్న కాలువలో పడి వంశీ అక్కడికక్కడే మృతి చెందాడు. సుభానీకి తీవ్ర గాయాలు కాగా 108 అంబులెన్సులో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా.. అక్కడ మృతి చెందాడు. చేతికి అందివచ్చిన యువకులు దుర్మరణం చెందడంపై ఆ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఎస్సై కమలాకర్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆర్టీసీ బస్సును ఢీకొన్న వ్యాన్: తొమ్మిది మందికి గాయాలు

పామూరు, న్యూస్‌టుడే: ఆర్టీ బస్సును గూడ్సు వ్యాన్ ఢీకొన్న సంఘటనలో తొమ్మిది మంది గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని భూమిరెడ్డిపల్లి-రావిగుంటపల్లి టోల్‌ప్లాజా మధ్య శుక్రవారం సాయంత్రం ఈ ప్రమాదం చోటు చేసుకుంది. పామూరు నుంచి కనిగిరి వెళుతున్న ఆర్టీసీ పల్లెవెలుగు బస్సును, ఎదురుగా వస్తున్న గూడ్సు వ్యాన్ ఢీకొట్టింది. ఈ ఘటనలో వ్యాన్ డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కున్నాడు. అతడికి బలమైన గాయాలయ్యాయి. బస్సు డ్రైవర్‌తో పాటు ఎనిమిది మంది ప్రయాణికులు కూడా గాయపడ్డారు. క్షతగాత్రులను కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

వ్యాన్ ఢీకొనడంతో దెబ్బతిన్న బస్సు ముందుభాగం

ఆటో ఢీకొని ఇద్దరికి...

మార్కాపురం అర్బన్: ఆటో ఢీకొని ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన మార్కాపురం మండలం జమ్మనపల్లి వద్ద శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. మార్కాపురం నుంచి సుంకేసుల వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని గొట్టిపడియ నుంచి వస్తున్న ఆటో వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గుడ్డెపోగు భాగ్యరాజు (7) కాలు విరగ్గా, తేజ అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం మార్కాపురం సర్వజన వైద్యశాలకు తరలించారు. ఘటనా స్థలాన్ని ఎస్ఐ అంకమ్మరావు పరిశీలించారు.

బాలుడిపై నక్క దాడి

త్రిపురాంతకం: బాలుడిపై ఓ నక్క దాడి చేయడంతో గ్రామస్థులు దాన్ని కొట్టి చంపారు. ఈ సంఘటన అన్నసముద్రం మెట్ట వద్ద శుక్రవారం సాయంత్రం జరిగింది. స్థానికుల కథనం మేరకు..బిహార్‌కు చెందిన బీర్ సుమన్ దంపతులు త్రిపురాంతకంలో కూలి పనులతో ఉపాధి పొందు తున్నారు. శుక్రవారం సాయంత్రం వారు కుమారుడు కుమార్‌తో కలిసి బస్సు కోసం అన్నసముద్రం మెట్ట వద్దకు వచ్చారు. అక్కడ పొదల్లో కాపు కాచిన నక్క ఒక్కసారిగా బాలుడిపై దాడి చేయడంతో కాలుకు గాయమైంది. దీంతో స్థానికులు నక్కపై దాడి చేయడంతో మృతిచెందింది. గాయపడ్డ బాలుడిని త్రిపురాంతకం వైద్యశాలకు తరలించారు.

యూకో బ్యాంక్
ఒంగోలు బ్రాంచ్, డి నెం.7-330(12A), గ్రౌండ్ ఫ్లోర్, ఆంజనేయ స్వామి బొమ్మ ఎదురుగా, మంగమూరు జంక్షన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523002.

స్థిరాస్తి కొరకు ఇ-వేలం అమ్మకం యొక్క బహిరంగ ప్రకటన

స్థిరాస్తుల అమ్మకం కొరకు సెక్యూరిటైజేషన్ & రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యొక్క చట్టం 2002 లోని రూల్ 9(1) క్రింద 15 రోజుల ప్రకటన

బ్యాంక్ యొక్క అధీకృత అధికారి SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ఒక డిమాండ్ నోటీసును జారీచేశారు. మరియు ఆ తరువాత SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(4) క్రింద యూకో బ్యాంక్ సరు తనఖా పెట్టబడిన ఆస్తులను SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ స్వాధీనపరుచుకున్నారు మరియు యూకో బ్యాంకు వారు "ఎక్కడ ఉన్నది అక్కడ" మరియు "ఏది ఎక్కడ ఉంటే అలానే ప్రాతిపదికన" ఆస్తులను ఇ-వేలం విక్రయించాలని అధీకృత అధికారి హోదాలో దిగువ సంతకందారు నిర్ణయించినారు.

ఋణగ్రహీతలు/హామీదారుల పేర్లు	స్థిరాస్తి వివరములు	బకాయి మొత్తం	ఇ-వేలం వివరములు
1) శ్రీమతి చల్లా రమాదేవి, తండ్రి. కృష్ణం రాజు, 1-633T, బలరాం కాలనీ, ఒంగోలు, ప్రకాశం (జిల్లా) 2) శ్రీ చల్లా కృష్ణం రాజు, తండ్రి : సుబ్బారావు, 1-633T, బలరాం కాలనీ, ప్రకాశం జిల్లా, ఒంగోలు ప్రకాశం (జిల్లా)	రిజిష్టర్డ్ అమ్మకం దస్తావేజు నెం.2553/2018 తేది.31.03.2018 ప్రకారం షెడ్యూల్ ఆస్తి : ప్రకాశం జిల్లా, ఒంగోలు ఎస్ఆర్ఓ, ఒంగోలు టౌన్, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్, వార్డు నెం.1, బ్లాక్-14, టి.ఎస్.నెం.,704, డి నెం.2-1-238 నందు 1750 చగలు విస్తీర్ణంలోని 1-633T, బలరాం కాలనీ, అవిభాజ్యమైన వాటాతో ఉన్న 35 చ॥గ॥లు విస్తీర్ణంతో గల ఆస్తి శ్రీమతి చల్లా రమాదేవి గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : 40 అల వెడల్పు రోడ్డు – ఇటు వైపున 75', దక్షిణం : ఇతరుల ఆస్తి – ఇటు వైపున 210', పడమర : ఇతరుల ఆస్తి – ఇటు వైపున 75', ఉత్తరం : 20 అల వెడల్పు రోడ్డు ఇటు వైపున 210'.	డిమాండ్ నోటీసు తేది.31.12.2021 నోటీసు ప్రకారం బకాయి : రూ.26,39,565.02 పై ప్లస్ వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥వి. స్వాధీనత నోటీసు తేది.06.05.2022 ప్రస్తుత బకాయి : రూ.27,64,908.52 పై ప్లస్ తేది.31.05.2020 నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి	రిజర్వు ధర రూ.27,83,000/- ధరావత్తు రూ.2,78,300/- బిడ్ పెంపుదల మొత్తం రూ.25,000/-

పైన చెప్పబడిన హద్దుల యందు విస్తీర్ణం 1080 చదలలోని ఫ్లాట్ నందు కె.ఆర్.ఆర్ హైట్స్ అపార్ట్‌మెంట్ అను పేరుతో ఉన్న అపార్ట్‌మెంట్ (ప్లింత్ ఏరియా 980 చ॥అ॥లు + కామన్ ఏరియా 50 చ॥అ॥లు + కార్ పార్కింగ్ ఏరియా 50 చ॥అ॥లు). హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, దక్షిణం : కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ టు స్కై

ఇ-వేలం తేది మరియు సమయం : 28.11.2025 ఉ॥ 11:00 గం॥ల నుండి సా॥ 05:00 గం॥ల వరకు

బిడ్లు సమర్పించడానికి చివరి తేది: BAANKNET మార్గదర్శకాల ప్రకారం

ఆస్తి తనిఖీ కొరకు తేది & సమయం : 20.11.2025 నుండి 27.11.2025 వరకు ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 05:00 గం॥ల వరకు (అన్ని పనిదినములలో)

ప్రతి 10 నిముషముల అపరిమిత పొడిగింపుతో విక్రయం ముగిసేవరకు

తదుపరి వివరముల కొరకు సంప్రదించుటకు : 08592-282827

విక్రయ నియమ నిబంధనల కొరకు దయచేసి బ్యాంక్ వెబ్‌సైట్ http://BAANKNET.com/education-psb/home లేదా https://BAANKNET.com లను దర్శించగలరు. మరియు ఆసక్తి గల బిడ్డర్లు ఒంగోలు బ్రాంచ్, డి నెం.7-330(12A), గ్రౌండ్ ఫ్లోర్, ఆంజనేయ స్వామి బొమ్మ ఎదురుగా, మంగమూరు జంక్షన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523002. ఆఫీస్ పనివేళలలో ముందస్తు అనుమతితో సంప్రదించగలరు. ఫోన్ నెం.: 08592-282827 సంప్రదించగలరు.

తేది : 07.11.2025, ప్రదేశం : ఒంగోలు సం/- అధీకృత అధికారి, యూకో బ్యాంక్

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

BUSINESS OFFER

26000 Sft Huge Shed/ Like New / 2.5 Acres land with 500 KV power for sale in APIIC Growth Center. ✆ 9533365677

REAL ESTATE

HOUSE FOR SALE

ఒంగోలు అమరావతి నగర్ దగ్గర నార్త్ ఫేసింగ్ G+1 (1140 Sft + 1140 Sft) 18 గదుల కొత్త బిల్డింగ్ అమ్మబడును. రేట్: 90L, Negotiable. ✆ 7075855770

LAND FOR SALE

మెగా అవకాడో ఫామ్‌ల్యాండ్ 11సెంట్లు 6లక్షలు. 5వ సం॥- 40 సం॥వరకు ఏటా 2-5 లక్షల ఆదాయం. 5ఎకరాల క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్ ✆ 9398621767.

PLOT FOR SALE

వినుకొండ 133 గజాలు ఇంటి స్థలం కేవలం 99,999/- మాత్రమే. (2.75 సెంట్లు) Spot Registration. Cont: 7989476799

LEASE/ RENT

1 ఎకరం ఓపెన్ ల్యాండ్ - అద్దెకు /లీజుకు కలదు. ఏడుగుండ్లపాడు NH-5 రోడ్డుని ఆనుకొని హైవే సిటీ - వెంచర్ ప్రక్కన గల ఖాళీస్థలం హోటల్స్, గోడౌన్స్, షోరూమ్స్‌కు అనుకూలమైనది. ఒంగోలు. 5KM. ✆ 98491 15524, 77299 39130.

JOBS

Wanted B.Com/M.Com/ MBA Finance/CA IPCC Dropouts To Be Work as Field Executive in Ongole in a Reputed Auditfirm. Interested Persons (Male Only). Cont ✆ 70135 11502 or mail to kowthahr@gmail.com

స్విమ్మింగ్ కోచ్/ట్రైనర్ M/F AMB స్పోర్ట్స్ ARENA ఒంగోలు నందు పనిచేయుటకు కావలెను. అర్హత అనుభవం కల వారికి ఆకర్షణీయమైన జీతం కలదు. 85000 79696, 85000 79393

HDFC లైఫ్ ఇన్సూరెన్సు ఏజెంట్‌గా చేరండి ఆకర్షణీయమైన కమీషన్, జీతం. ప్రతినెల ఫారిన్ టూర్ లేదా క్యాష్ బహుమతులు పొందండి వివరములకు. ✆ 93813 41066.

టాటావారి జ్యువెలరీషోరూమ్ క్యారెట్‌లైన్ నందు పనిచేయుటకు సేల్స్ పర్సన్స్ కావలెను.Q: ఇంటర్/ డిగ్రీ. అర్హులైన వారు తమ బయోడేటాతో క్యారెట్‌లైన్ షోరూమ్, కర్నూల్‌రోడ్, శుభమస్తు షాపింగ్‌మాల్ ప్రక్కన. ఒంగోలు. ✆ 8340821777

ITC కంపెనీ ఒంగోలులో పని చేయుటకు సేల్స్‌మెన్స్ & సూపర్ వైజర్స్ కావలెను. అ:10th పైన. Age: 20/30. జీతం+ఇన్సెంటివ్ ఇంటర్వ్యూ6,7,8✆92478 70111

విజన్ ఆటో మొబైల్స్ ఆపె ఆటోషోరూము ప్రకాశం జిల్లా ఒంగోలు, దర్శి, చీరాల, మార్కాపురం, కందుకూరు నందు పనిచేయుటకు 3వీలర్ మార్కెట్ నందు కనీసము 5 సం॥ల అనుభవము ఉన్న ★ 1. సేల్స్ మేనేజరు -1 (దర్శి) ★ 2.సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ -10 ★ 3.సేల్స్ టీం లీడర్స్ -5 ★ 4. అకౌంటెంట్లు -5 (ఒంగోలు) టాలి అకౌంటింగ్ రంగములో 4 సం॥ల అనుభవము ఉన్న అకౌంటెంట్‌లు కావలెను. ★ 5. కంప్యూటర్ ఆపరేటర్లు -5 (ఒంగోలు) (పైన తెలిపిన పోస్టులకు అభ్యర్థి అనుభవమును బట్టి జీతము నిర్ణయించబడును) మొబైల్ /వాట్సాప్ నెం.7799910114/ 9398201729. Email: visionautojobs@gmail.com

FACULTY/ TEACHERS

HMR స్కూల్ నందు 3,4,5 క్లాస్ ఇంగ్లీషు, సైన్స్ బోధించుటకు టీచర్స్ కావలెను. హాస్టల్ వసతి కలదు. గంగవరం, S.N.పాడు మం. ✆ 9000845433.

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...
B/W 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే
వివరాలకు..
97011 12824
ఒంగోలు
80087 09902
మార్కాపురం
80081 11050
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 500
Colour : రూ. 700
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మార్కాపురం

•మార్కాపురం •గిద్దలూరు •యర్రగొండపాలెం

ఆర్టీసీ బస్టాండ్‌లో మరిన్ని సౌకర్యాలు

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన దార్శనిని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ఆర్టీసీ ప్రయాణికులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇప్పటి వరకు సరైన వసతి సౌకర్యాలు లేని ఆర్టీసీ బస్టాండ్‌లో ఇకపై ఆ పరిస్థితి ఉండదన్నారు. దీన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఇబ్రహీం, మల్లికార్జున్, ఎస్‌కె.మౌలాలి పాల్గొన్నారు.

దార్శనిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి, తదితరులు

అనుమతి లేని ఎరువుల తరలింపు

మార్కాపురం అర్బన్, న్యూస్‌టుడే: తెలంగాణ నుంచి అనుమతి లేకుండా వచ్చిన ఎరువులను గురువారం అర్ధరాత్రి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. లారీలో ఉన్న 500 బస్తాల ఎరువులు స్వాధీనం చేసుకుని నిందితులు ముగ్గురిని పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనుమతి లేకుండా ఎరువులు విక్రయిస్తున్నారని మండల వ్యవసాయ అధికారి బుజ్జి బాయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సైదుబాబు తెలిపారు. ఎరువులను బాపట్లలోని ల్యాబ్‌కు పంపినట్లు చెప్పారు.

ఎరువులను పరిశీలిస్తున్న అధికారులు, పోలీసులు

డిసెంబరు 13న జాతీయ లోక్ అదాలత్

గిద్దలూరు పట్టణం: న్యాయ స్థానం ఆవరణలో డిసెంబరు 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని, దీన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సీనియర్ న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. ఆయన శుక్రవారం ఉదయం గిద్దలూరు సబ్ జైలును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో పాల్గొని మాట్లాడారు. చిన్న చిన్న తగాదాలకు కోర్టులను ఆశ్రయించి విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. రాజీ మార్గమే రాజమార్గమని తెలియజేశారు. అనంతరం ఖైదీలకు అందుతున్న సదుపాయాలను పరిశీలించారు. కార్యక్రమంలో సబ్ జైలు పర్యవేక్షకుడు య.లింగారెడ్డి, న్యాయవాది సీహెచ్ పోలయ్య, పారా లీగల్ వాలంటీర్ ఉప్పలి మధుసూదనరావు, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న జిల్లా సీనియర్ న్యాయమూర్తి ఇబ్రహీం షరీఫ్

ఖైదీలకు సత్ప్రవర్తన అలవరచుకోవాలి

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఖైదీలు సత్ప్రవర్తన అలవరచుకోవాలని జిల్లా న్యాయ సేవాధికారసంస్థ కార్యదర్శి ఎస్‌కె ఇబ్రహీం షరీఫ్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని సబ్‌జైలును సందర్శించి ఖైదీలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదిని పెట్టుకోలేని ఖైదీలకు న్యాయ సేవాధికారసంస్థ ద్వారా ఉచితంగా న్యాయసేవలను అందిస్తామన్నారు. అదే విధంగా డిసెంబర్ 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో ఆస్తి రకాల క్రిమినల్, సివిల్ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శనలో పాల్గొన్న వైద్యులు, సిబ్బంది

క్యాన్సర్‌పై అవగాహన తప్పనిసరి

పొదిలి, న్యూస్‌టుడే: ప్రజలు క్యాన్సర్ పట్ల అవగాహన పెంచుకోవాలని పొదిలి అర్బన్ ప్రైమరీ హెల్త్‌సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శరత్‌చంద్ర చెప్పారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా శుక్రవారం పొదిలిలో వైద్యారోగ్య సిబ్బందితో ర్యాలీ, ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వ్యాధి లక్షణాలు, కారకాలు, ప్రాథమిక దశలో గుర్తించే విధానంపై అవగాహన కల్పించారు. ప్రాథమిక దశలో గుర్తిస్తే మందుల ద్వారా నయం చేసుకోవచ్చన్నారు. మహిళలు సందేహాలను నివృత్తి చేసుకునేందుకు ఏఎన్ఎంలను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వాన పడితే నరకయాతన

❖ చప్టాలు నీట మునిగి ఇక్కట్లు

న్యూస్‌టుడే, బేస్తవారపేట:

వర్షమొస్తే అక్కడి గ్రామాలకు సంబంధాలు తెగిపోతున్నాయి. వాగులు నేల చప్టాలను ముంచెత్తుతుండటంతో రాకపోకలు నిలిచిపోయి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. లోతట్టు వంతెనలపై వరద ప్రవహించడంతో ఆయా గ్రామాల వాసులు అత్యవసర పనుల కోసం కూడా బయటి ప్రాంతాలకు రాలేని దుస్థితి ఎదురవుతోంది. విద్యార్థులు, ఉద్యోగులు సైతం రోజుల తరబడి గ్రామాలకే పరిమితమవుతున్నారు.

బేస్తవారపేట-చిన్నకంభం మార్గంలో..

పూసలపాడులో చప్టా పైనుంచి గుంగ్మను వాగు పరవళ్లు

పశ్చిమ ప్రాంతంలోని పూసలపాడు నుంచి ఆర్.కొత్తపల్లి వెళ్లే దారిలో దశాబ్దాల క్రితం నిర్మించిన కల్వర్టు పూర్తిగా దెబ్బతింది. సిమెంట్ పెచ్చులు లేచిపోయాయి. వర్షాలు పడితే గుంగ్మను వాగు ఉప్పొంగి చప్టా పైనుంచి ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. వంతెన నిర్మాణమన్నది ప్రతిపాదనలకే పరిమితమవుతోంది. బేస్తవారపేట-చిన్నకంభం మధ్య వెళ్లే మార్గంలో ఉప్పువాగు పై నేలచప్టా ఉంది. వాగు పొంగితే చప్టా నీట మునిగి రోజుల తరబడి రాకపోకలు స్తంభించిపోతున్నాయి.

కీలక మార్గంలోనూ..

బేస్తవారపేట పంచాయతీ పాపాయిపల్లె సమీపంలోని ఒంగోలు-నంద్యాల రహదారిలో పీకేరి వాగు పై కూడా నేల చప్టే ఉంది. ఈ మార్గం జిల్లా కేంద్రమైన ఒంగోలుకు వెళ్లేందుకు కీలకమైంది. గతంలో వాగులో ఉద్ధృతంగా ప్రవహించిన వేళ ఓ ట్రాక్టర్ కొట్టుకుపోయి ఒకరు చనిపోయారు. గత నెలలో మొంథా తుపాను వేళ వాగు పొంగడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు రాకపోకలు నిలిచిపోయాయి. వంగపాడు సమీపంలోని గుండ్లకమ్మ వాగుపై బసినేపల్లి వద్ద కల్వర్టు స్థానంలో వంతెన నిర్మించాల్సి ఉంది. అర్ధవీడు మండలంలోని అయ్యవారిపల్లెలో జంపలేరు కల్వర్టు, బొట్లపల్లి, అచ్చంపేటలోని చప్టాలు నీట మునిగి తరచూ రాకపోకలు నిలిచిపోతున్నాయి.

వినతులు స్వీకరిస్తున్న మంత్రి రామానాయుడు

మంత్రి రామానాయుడుకు వినతుల వెల్లువ

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కాలువ, సొరంగాల పరిశీలనకు వచ్చిన రాష్ట్ర జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడుకు ప్రజలు వినతి పత్రాలు అందించారు. నిర్వాసిత గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపికలో పక్షపాతం ప్రదర్శిస్తున్నారని పలువురు విన్నవించారు. పెద్దబొమ్మలాపురం గండి చెరువు కట్ట, కాలువల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని ఆ గ్రామానికి చెందిన నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఎగువ చెర్లోపల్లి ఎత్తిపోతల పథకం ద్వారా వెలిగొండ జలాలు అందించాలని, త్రిపురాంతకం మండలంలో సాగర్ కెనాల్‌కు పడిన గండ్లు పూడ్చి బలోపేతం చేయాలని, పెద్దదోర్నాలలో ఆర్టీసీ బస్టాండు నిర్మించాలని కోరారు.

నూతన డిప్యూటీ ఎంపీడీవోగా స్వర్ణలత

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మండల డిప్యూటీ ఎంపీడీవోగా జి.స్వర్ణలత శుక్రవారం మార్కాపురం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. గుంటూరు జిల్లా పిరంగిపురం మండలం రేపూడి గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన ఆమె ఉద్యోగోన్నతిపై మార్కాపురం వచ్చారు. ఆమెకు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

కష్టించిన వారికి గుర్తింపు

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: జీవితం ఉద్యోగోన్నతులు సాధించిన వారికి స్థానిక ఎన్జీవో కార్యాలయంలో బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. మార్కాపురం పట్టణ ఎన్జీవో అధ్యక్షుడిగా ఎన్నికైన బొరుగుల శ్రీనివాసులును, పెద్దారవీడు డిప్యూటీ ఎంపీడీవోగా ఉద్యోగోన్నతి పొందిన వద్దమాను శ్రీనివాసులను దుశ్శాలువాతో సన్మానించారు. కష్టించి పనిచేసిన వారికి సమాజంలో గుర్తింపు ఉంటుందన్నారు. వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పంతిక పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవిచంద్రకుమార్, సాధన విద్యాసంస్థల డైరెక్టర్ రమేష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్జీవో కార్యాలయంలో సన్మానం చేస్తున్న బ్రాహ్మణ సంఘ సభ్యులు

ప్రయాణికుల తాకిడి.. సౌకర్యాలు కొరవడి

❖ వై.పాలెం ఆర్టీసీ బస్టాండ్‌లో పరిస్థితి

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: యర్రగొండపాలెం ఆర్టీసీ బస్టాండ్ సమస్యల నిలయంగా మారింది. శ్రీశైలం, మంగగిరి, విజయవాడ, గుంటూరు, మాచర్ల, మార్కాపురం, వినుకొండ తదితర ప్రాంతాలకు ఇక్కడి నుంచే బస్సులు ఉండటంతో వందల మంది వస్తుంటారు. గత వైకాపా ప్రభుత్వంలో ఇక్కడ తాత్కాలికంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రయాణికులు ఆకలిదప్పులు తీర్చుకోవడానికి వాటర్ ప్లాంట్లు, క్యాంటీన్ సదుపాయాలు కూడా ఇక్కడ లేవు. ఏ బస్సు ఎక్కడికి వెళ్తుందో తెలుసుకోవడానికి బోర్డులను, ప్లాట్ ఫారాలను సిబ్బంది ఏర్పాటు చేయలేదు. నిత్యం బస్సులు, కేబుల్ తిరగడంతో బస్సుకోసం వేచి చూసే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్‌లో గుంతల కారణంగా వర్షం నీరు నిలిచి దోమలకు నిలయంగా మారింది. లైట్ల సౌకర్యం లేక రాత్రి వేళల్లో వచ్చే కొన్ని హైదరాబాద్ బస్సులు బస్టాండ్ బయట నుంచే వెళ్తుండటంతో ప్రయాణికులు బయటే పడిగాపులు కాస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు సౌకర్యాలు కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఈ విషయంపై మార్కాపురం డిపో మేనేజర్ నరసింహులును సంప్రదించగా బస్టాండ్‌లో ప్రయాణికుల కోసం మంచి నీరు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్నారు.

గజ్జలకొండ పాఠశాలలో పావెల్ చిత్రపటానికి పుష్పాంజలి

విద్యార్థుల్లో సేవాభావం పెంపొందించాలి

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని గజ్జలకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్కౌట్స్ అండ్ గైడ్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రపంచ స్కౌట్ ఉద్యమ వ్యవస్థాపకుడు లార్డ్ బి. పావెల్ చిత్రపటాన్ని పూలమాలలతో అలంకరించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం శ్యామ్ శుభాకర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవాభావం, శారీరక, మానసిక నైతిక వికాసం పెంపొందించాలన్నారు. మాస్టర్ వి. కొండయ్య, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

అద్దంలా మంచినీటి ట్యాంకు

సోమవారపేట పశు వైద్యశాల సమీపంలోని మంచినీటి ట్యాంక్ వద్ద పరిసరాలు పరిశుభ్రంగా మారాయి. ట్యాంకు నిర్వహణ అధ్వానంగా ఉండటం.. నీరంతా కలుషితం కావడంపై స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ఈ సమస్యపై శుక్రవారం 'ఈనాడు'లో 'పర్యవేక్షణ లోపంతో తాగునీరు కలుషితం' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన పంచాయతీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి పంచాయతీ సిబ్బందితో ట్యాంక్ పరిసరాలు శుభ్రం చేయించి బ్లీచింగ్ చల్లించారు. నీరు కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత గ్రామస్థులదేనని వారికి అవగాహన కల్పించారు. – న్యూస్‌టుడే, బేస్తవారపేట

తుపాను గాయం మానేనా !

తుపాను ప్రభావంతో జిల్లాలో రైతులు కుదేలయ్యారు. గత వారం క్రితం వర్షాలు కురిసినప్పుడు సజ్జ కంకులపై టార్పాలిన్ పట్టలు కప్పారు. రెండు రోజులుగా ఎండలు కాస్తుండటంతో వాటిని ఆరబెడుతున్నారు. అయితే అప్పటికే కొంత రంగు మారడంతో ఆవేదన చెందుతున్నారు. మాదాలవారిపాలెం, పొదిలి, అక్కచెరువు, రామాపురంలో కంకులను యంత్రాలతో నూర్పిడి చేస్తున్నారు. – న్యూస్‌టుడే,పొదిలి

రహదారికి అడ్డంగా స్తంభాలు

పట్టణంలోని ఆర్డీఎస్ఎస్ పనులు ఇష్టారీతిన సాగుతున్నాయి. ఈ చిత్రంలో కనిపిస్తున్న స్తంభాలు.. అంబేడ్కర్‌నగర్‌కు వెళ్లే ముఖద్వారం వద్దవి. అక్కడ ద్వారం నుంచి నగర్‌కు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా రెండు భారీ స్తంభాలు పాతడంతో దారి మూసుకుపోయింది. మిల్లంపల్లె ఎస్ఎస్‌కు వెళ్లే విద్యుత్తు లైన్ స్తంభాలను సైతం రోడ్డువైపు ముందుకు తీసుకొచ్చారు. స్థానిక విద్యుత్తు అధికారులు ఎల్‌సీలు తీసుకోవడానికే పరిమితమవుతున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. – న్యూస్‌టుడే,యర్రగొండపాలెం

గుంతల దారికి మరమ్మతులు ఎప్పుడో..!

యర్రబాలెం బస్టాండ్ దాటిన తర్వాత కంభం - గిద్దలూరు ప్రధాన రోడ్డు నుంచి నర్సిరెడ్డిపల్లికి వెళ్లే రహదారి అధ్వానంగా ఉంది. రాళ్లు తేలి, గుంతలమయంగా మారింది. నర్సిరెడ్డిపల్లి నుంచి కంభం వైపు వెళ్లేందుకు ఇది దగ్గరి దారి. బాగు చేయించాలని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతుల విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తానని పంచాయతీరాజ్ జేఈ డేవిడ్ తెలిపారు. – న్యూస్‌టుడే, కంభం

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
గిదలూరు పట్టణం : 8008574135
యర్రగొండపాలెం : 8008552658

కొనకనమిట్ల, న్యూస్‌టుడే:

?:మండలంలోని వద్దిమడుగు పంచాయతీలో వీధి దీపాలు మరమ్మతులకు గురయ్యాయి. దీంతో రాత్రి పూట వెలగడం లేదు. ప్రధానంగా వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహిళలు బయటకు రావాలంటేనే ఆందోళన చెందుతున్నారు. సమస్యను సత్వరం పరిష్కరించాలి.

- వెంకటేశ్వర్లు, వద్దిమడుగు

✓: ఈ సమస్య మా దృష్టికి రాలేదు. వారం రోజుల్లో సిబ్బందిని పంపి వీధి దీపాలకు మరమ్మతులకు చేయిస్తాం.

–శ్రీదేవి, ఈవోఆరీ

ఎంపీపీ తీరుపై అసహనం

తర్లుపాడు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ సిబ్బందికి కొత్త కష్టాలొచ్చాయి. ఈ ప్రాజెక్టుకు పీవోగా మండల పరిషత్తు అభివృద్ధి అధికారే వ్యవహరిస్తారు. అయితే ఎంపీడీవో కార్యాలయంలో వారికి సంబంధించిన దస్త్రాలు, ఫర్నిచర్ ఉండటానికి వీల్లేదంటూ ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మీ బయట పడేశారని బాధితులు శుక్రవారం వాపోయారు. కార్యాలయంలో ఉపాధి సిబ్బందికి చిన్న గది కేటాయించారు. అందులో ఏపీవోతోపాటు ముగ్గురు కంప్యూటర్ నిర్వాహకుల పలు దస్త్రాలున్నాయి. అయితే తమకు సమాచారం ఇవ్వకుండా వాటిని తరలించేశారని క్షేత్ర, సాంకేతిక సహాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఎంపీడీవో అన్నమ్మను వివరణ కోరగా, సోమవారం సర్వసభ్య సమావేశం ఉండటంతో ఎంపీపీ ఈ నిర్ణయం తీసుకుని ఉంటారని చెప్పారు.

సామగ్రిని బయటకు తరలిస్తున్న ఎంపీపీ సహాయక సిబ్బంది

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

వి.మహేష్

ఎం.అజయ్

మార్కాపురం పట్టణం: పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఒంగోలులో జరిగిన అండర్-14 అథ్లెటిక్స్ పోటీల్లో పాఠశాలకు చెందిన వి.మహేష్, ఎం.అజయ్ 100, 200, 400, 600 మీటర్ల పరుగు పందెంలో సత్తా చాటినట్లు తెలిపారు. వీరు త్వరలో శ్రీకాకుళంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని వివరించారు. ఈ సందర్భంగా వీరిని పీడీలు శ్యామలాదేవి, దామోదర్‌రెడ్డి, కె.ఓబులేసు ప్రత్యేకంగా అభినందించారు.

రేంజర్ ప్రసన్నజ్యోతి నుంచి చెక్కులు అందుకున్న రైతులు

బాధిత రైతులకు పరిహారం పంపిణీ

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: గంజివారిపల్లె రేంజ్ పరిధిలో పాలుట్ల వద్ద గత జులైలో పెద్దపులి దాడిలో రెండు ఆవులు చనిపోయాయి. ఈ మేరకు శుక్రవారం గంజివారిపల్లె రేంజర్ ప్రసన్నజ్యోతి ఆవుల యజమానులైన కేతావత్ ననేనాయక్, కుడుముల అంకన్నకు నష్ట పరిహారం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అడవిలో వన్యప్రాణులకు ఎలాంటి హాని జరగకుండా రైతులు తమవంతు సాయం అందించాలని కోరారు. వన్యప్రాణుల వల్ల ఎలాంటి నష్టం జరిగినా అటవీ శాఖ ద్వారా ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో పాలుట్ల సెక్షన్ అధికారి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ఆభరణాల మాయంపై కేసు

దర్శి, న్యూస్‌టుడే: పట్టణంలోని అద్దంకి రోడ్డులో ఉన్న కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారికి అలంకరించిన బంగారు ఆభరణాల చోరీ జరిగింది. ఈ సంఘటన గత నెల 22న చోటు చేసుకోగా ఆలయ ధర్మకర్త మంగాదేవి ఫిర్యాదుపై పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. ఎస్సై మురళి తెలిపిన వివరాల మేరకు. . దీపావళి సందర్భంగా అమ్మవారికి బంగారు ఆభరణాలను అలంకరించారు. పండగ అనంతరం వాటిని తీసి ఆలయంలోని బీరువాలో భద్రపరిచారు. తాళాలను బీరువా వెనుక దాచారు. ఈ నెల 6న బీరువా తెరిచి చూడగా రూ.2.4 లక్షల విలువైన 30 గ్రాముల ఆభరణాలు కనిపించలేదు. గత నెల 22 నుంచి ఈ నెల 6వ తేదీల మధ్య చోరీ జరిగి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. తెలిసిన వ్యక్తే ఇందుకు పాల్పడి ఉంటాడనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పల్లెపల్లెన..పల్లవించె..

రాచర్ల, న్యూస్‌టుడే : వందేమాతరం వేడుకలు వాడవాడలా ఉత్సాహంగా నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి బస్టాండ్ వరకూ అధికారులు, విద్యార్థులు ప్రదర్శన నిర్వహించి వందేమాతరం ఆలపించారు. ఎంపీడీవో వెంకట్రామిరెడ్డి, రూరల్ సీఐ రామకోటయ్య, ప్రిన్సిపల్ మురళి, ఎస్సై కోటేశ్వరరావు, ఎంఈవో మొయినుద్దీన్, డిప్యూటీ తహసీల్దార్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు పట్టణం: గిద్దలూరు జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో విద్యార్థులు గీతాన్ని ఆలపించారు. ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి, భాజపా నాయకుడు పిడతల రమేష్‌రెడ్డి, బాల ఈశ్వరయ్య, ప్రధానోపాధ్యాయుడు నాగభూషణ్‌రెడ్డి పాల్గొన్నారు.

మార్కాపురం పట్టణం: గాంధీ పార్కులో విద్యార్థులు, మాజీ సైనికులు గీతాన్ని ఆలపించి తమ దేశభక్తిని చాటుకున్నారు. బీసీ సంఘం నాయకులు పీఎల్‌పీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. జార్జి ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలల్లోనూ వేడుకలు నిర్వహించారు.

బేస్తవారపేట: స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ జితేంద్రకుమార్, ఎంపీడీవో రంగనాయకులు అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కంభం, న్యూస్‌టుడే : స్థానిక వాసవీ కళాశాలలో ఎన్‌సీసీ క్యాడెట్లు వందేమాతర గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వీరభద్రాచారి, తహసీల్దార్ కిరణ్, సీఐ మల్లికార్జున, ఎస్సై నరసింహారావు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో విజయలక్ష్మి, పలు శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పొదిలి: జాతీయజెండాలతో విద్యార్థులు, నాయకులు

పొదిలి : పెద్దబస్టాండ్ కూడలిలో జాతీయ జెండాలతో విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధికార ప్రతినిధి బి.విజయలక్ష్మి తెదేపా రాష్ట్ర కార్యదర్శి జి.భాస్కర్ తెదేపా నాయకులు శ్రీదేవి, భాజపా నాయకులు ఖాదర్‌బాషా, రఫి, బిట్స్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాచర్ల : వందేమాతర గీతం ఆలపిస్తున్న విద్యార్థులు

మార్కాపురం పట్టణంలోని గాంధీ పార్కులో ...

కంభంలో ఎన్‌సీసీ క్యాడెట్లు, అధికారుల ఆధ్వర్యంలో..

అధ్వానంగా రైతు సేవా కేంద్రం

కంభం, న్యూస్‌టుడే : స్థానిక సచివాలయం-3, రైతు సేవా కేంద్రం ఆవరణలో పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. సచివాలయాన్ని నాసిరకంగా నిర్మించడంతో బండలు పగిలిపోయాయి. ఇదే పరిస్థితి కొనసాగితే భవనం దెబ్బతినే అవకాశం ఉంది. అధికారులు స్పందించి పెరిగిపోతున్న పిచ్చిమొక్కలు తొలగించి శుభ్రం చేయాలని ప్రజలు కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శి, సర్పంచితో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని డిప్యూటీ ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు.

ఆర్ఎస్‌కే, సచివాలయ ప్రాంగణంలో పెరిగిన పిచ్చిమొక్కలు

(c) eenadu

కనిగిరి

• కనిగిరి • దర్శి • కొండపి

ఇష్టమైన పండగకు స్పష్టమైన రూపం

విజేతలతో మాచవరం జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు

కనిగిరి, న్యూస్‌టుడే: మున్సిపాలిటీలోని మాచవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై జరిగిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ కనబర్చిన జె.సంపూర్ణ, బి.గాయత్రి, ఎస్.ప్రణీత ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు షేక్ సంధాని బాషా, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

వందే మాతరం..!

పామూరు పోలీసుస్టేషన్ వద్ద వందేమాతరం గీతాన్ని ఆలపిస్తున్న పోలీసులు, విద్యార్థులు

కనిగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్, ఆర్టీసీ డిపో, ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆర్డీవో జి.కేశవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ గీతం మన దేశ స్వాతంత్ర్య సమరానికి స్ఫూర్తినిచ్చిందని గుర్తు చేశారు. డీఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్ మాట్లాడుతూ.. ప్రతి భారతీయుడి గుండెల్లో వందేమాతరం స్ఫూర్తి చిరస్థాయిగా నిలవాలన్నారు. ఈ గీతాన్ని 1875, నవంబరు 7న బంకించంద్ర ఛటర్జీ రచించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఆర్టీసీ డీఎం సయానాబేగం, సీఐ షేక్ ఖాజావలి, ఎస్సై టి.శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

▶ సి.ఎస్.పురం: స్థానిక ప్రభుత్వ కార్యాలయాల వద్ద, కేజీబీవీలో తహసీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్, ఎంపీడీవో వి.ప్రతాప్‌రెడ్డి, ఎంఈవో జె.ప్రసాదరావు, నాయకులు, విద్యార్థులు వందేమాతరం గీతం ఆలపించారు. ఉప ఎంపీడీవో ఎంవీ రమణయ్య, మండల తెదేపా, భాజపా అధ్యక్షులు బి.రమేష్, ఐవీ సత్యం తదితరులు పాల్గొన్నారు.

▶ పామూరు: స్థానిక పోలీస్ స్టేషన్‌లో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది కలిసి వందే మాతరం గీతాన్ని ఆలపించారు. సీఐ శ్రీనివాసరావు, ఎస్సై కిషోర్‌బాబు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కనిగిరిలో మాట్లాడుతున్న ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి

▶ కురిచేడు: కురిచేడులోని తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ ఆవరణలో విద్యార్థులతో కలిసి, అధికారులు వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఎస్సై శివ, తహసీల్దార్ రజనీకుమారి, ఎంపీడీవో సత్యప్రసాదు పాల్గొన్నారు.

▶ మర్రిపూడి: ఎంపీడీవో కార్యాలయంలో బంకిన్ చంద్ర ఛటర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి గీతాన్ని ఆలపించారు. ఎంపీడీవో జగదీష్, ఎంపీపీ వెంకటరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో నాగూర్‌వలీ, ఎంఈవో రంగయ్య, ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ▶ తాళ్లూరు: మండల పరిషత్తు కార్యాలయం వద్ద ఎంపీడీవో పి.అజిత వందేమాతరం విశిష్టతను వివరించారు. పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై ఎస్.మల్లికార్జునరావు విద్యార్థులతో కలిసి గీతాన్ని ఆలపించారు. జడ్పీటీసీ సబ్బయ్య వెంకటరెడ్డి, ఎంఈవో సుబ్బయ్య, తెదేపా నాయకులు వెంకటేశ్వర్లురెడ్డి, వేణు, వెంకట్రావు, శ్రీను పాల్గొన్నారు. ▶ పీసీపల్లి: స్థానిక పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులు, పోలీసులు వందేమాతరం గీతాన్ని ఆలపించారు. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని సమాజంలో ప్రతి ఒక్కరూ కొనసాగించాలని ఎస్సై కోటయ్య కోరారు. ▶ జరుగుమల్లి: వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద ఏవో కామేశ్వర్‌నాథ్ విద్యార్థులతో కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించారు.

సామాజిక సేవపై ప్రతిజ్ఞ

స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

టంగుటూరు, న్యూస్‌టుడే: విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంతో దోహద పడుతుందని ఎంఈవో-2 తన్నీరు బాలాజీ పేర్కొన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలంలోని మర్లపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. విద్యార్థులతో జెండా ఎగురవేయించి ప్రతిజ్ఞ చేయించారు. స్కౌట్స్ సేవా కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించారు. ఎంఈవో-2 మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 130 స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనివల్ల విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ అలవడుతుందన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చలపతిరావు, స్కౌట్స్ మాస్టర్ జె.అంజయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, లక్ష్మీసునంద, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

1,917 పొగాకు బేళ్ల కొనుగోలు

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: కొండపి వేలం కేంద్రంలో శుక్రవారం 860 పొగాకు బేళ్లను కొనుగోలు చేసినట్లు నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. బోర్డు పరిధిలోని జువ్విగుంట, అయ్యవారిపాలెం, పీరాపురం, జాళ్లపాలెం, తంగెళ్ల గ్రామాలకు చెందిన రైతులు 1,236 బేళ్లను అమ్మకానికి తీసుకురాగా, అందులో 376 బేళ్లను వివిధ కారణాలతో తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.366, కనిష్ఠ ధర రూ.60 పలికిందన్నారు.

▶ టంగుటూరు: టంగుటూరు పొగాకు వేలం కేంద్రంలో శుక్రవారం కిలో గరిష్ఠ ధర రూ.366 పలికింది. ఆలకూరపాడు, అనంతవరం, రావివారిపాలెం, పాలేటిపాడు గ్రామాలకు చెందిన రైతులు 1,324 బేళ్లను తీసుకురాగా.. 1,057 బేళ్లను కొనుగోలు చేశారు. 267 బేళ్లు వివిధ కారణాలతో తిరస్కరించారు. కనిష్ఠ ధర రూ.60, సరాసరి ధర రూ.226 పలికినట్లు వేలం కేంద్ర నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు.

రియల్ దందా.. అక్రమాల పంథా!

న్యూస్‌టుడే, దర్శి

దర్శి పట్టణ పరిధిలో అనుమతులు లేని వెంచర్ వద్ద విద్యుత్తు లైన్, పరివర్తకం ఏర్పాటు

నియోజకవర్గ కేంద్రమైన దర్శిలో రియల్ దందా అడ్డూ అదుపు లేకుండా సాగుతోంది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ వెంచర్లు పదుల సంఖ్యలో వెలుస్తున్నాయి. వైకాపా ప్రభుత్వంలో అక్రమ వ్యాపారం విచ్చలవిడిగా సాగింది. కూటమి ప్రభుత్వం వచ్చిన అనంతరం వెంచర్ల హడావుడి తగ్గినా పాతవాటిపై ఎలాంటి చర్యలు లేవు. ఫలితంగా సొంత ఇంటి కోసం అనుమతులు లేని వెంచర్లలో స్థలాలు కొనుగోలు చేసిన ప్రజలకు అదనపు ఖర్చు తప్పడం లేదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక ఎకరంలో లేఅవుట్ వేయాలంటే 12 శాతం స్థలం ఇతర అవసరాల నిమిత్తం వదిలేయాలి. మున్సిపాలిటీ పరిధిలో కనీసం 30 అడుగుల రోడ్లు, ప్రజల సౌకర్యార్థం పార్క్ వంటి సౌకర్యాలు కల్పించాలి. ఈ నిబంధనలు పాటించాలంటే ప్రభుత్వానికి నిర్దేశించిన రుసుం చెల్లించడంతో పాటు ఇతర నిబంధనలు అమలు చేయాలి. ఇవన్నీ చేయాలంటే కనీసం 5 ఎకరాలకు తక్కువగా ఉన్న స్థలంలో వెంచర్ ఏర్పాటు చేయాలి. దర్శిలో మాత్రం ఒక ఎకరం, రెండు ఎకరాల్లో కూడా నిబంధనలు పాటించకుండా వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఫలితంగా కొనుగోలు చేసిన స్థలాల్లో ప్రజలు గృహాలు నిర్మించుకునే సమయంలో అనుమతుల కోసం 14 శాతం అదనంగా సొమ్ములు చెల్లించాల్సి వస్తుంది.

అక్రమమని తెలిసినా పట్టించుకోరు..

ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా వెంచర్లు ఏర్పాటు చేసే వ్యక్తులు, తాగునీరు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయకూడదు. దర్శి పట్టణ పరిధిలో మాత్రం అలా కాకుండా అధికారులు ఉదారంగా విద్యుత్తు లైన్లు, పరివర్తకాలు, తాగునీటి లైన్లు, కుళాయిలు ఏర్పాటు చేస్తున్నారు. పేద ప్రజలకు విద్యుత్తు, తాగునీటి లైన్లు, కుళాయిలు ఏర్పాటు చేయాలంటే ముందుకు రాని అధికారులు వెంచర్ల విషయంలో హడావుడిగా ఏర్పాటు చేస్తున్నారు. అక్రమ వెంచర్లలో కొనుగోలు చేసిన స్థలాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ చేయకూడదు. నిబంధనలు పాటించని వెంచర్ల సమాచారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి తెలపాలి. ఈ విషయంలో కూడా అధికారులు చోద్యం చూస్తున్నారు. అపార్ట్‌మెంట్ నిర్మాణ విషయంలో కూడా నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు. దర్శిలో మూడు అంతస్తుల వరకే అనుమతులు ఇవ్వటానికి అవకాశం ఉంది. అంతకన్నా ఎక్కువగా నిర్మించాలంటే ప్రత్యేక అనుమతులు తీసుకోవాలి. అయినా ఎవరూ అమలు చేయడం లేదు. అగ్నిమాపక పరిస్థితులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారు. అధికారులు పట్టించుకోవడం లేదు. దీనిపై మున్సిపల్ అధికారులను వివరణ కోరగా.. ఇటీవల కాలంలో అనుమతులు లేకుండా అక్రమ వెంచర్లు ఏర్పాటు జరగడం లేదని, ఒక వేళ ఇప్పటికైనా ఏర్పాటు చేసినట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నేడు విద్యుత్తుకు అంతరాయం

దర్శి, న్యూస్‌టుడే: దర్శి-పొదిలి రోడ్డులోని సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ సచ్చన్‌కుమార్ తెలిపారు.

▶ తాళ్లూరు: తాళ్లూరు, శివరాంపురం, మాధవరం, తూర్పుగంగవరం, దారంవారిపాలెం, దోసకాయలపాడు, లక్కవరం, నాగంబొట్లపాలెం, తురకపాలెంలలోని విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈ రామకృష్ణారెడ్డి తెలిపారు. ▶ పామూరు: స్థానిక మమ్మీడాడీ సెంటర్ నుంచి కందుకూరు రోడ్డు, భగత్‌సింగ్ వీధి, సీతారాంతోట, పాలకేంద్రం ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ షేక్ జిలానీ బాషా తెలిపారు. వగ్గంపల్లి సబ్‌స్టేషన్‌లోని గ్రామాలకు ఉదయం 7 నుంచి 10 గంటల వరకు కరెంటు ఉండదన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

ముండ్లమూరు: మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని దర్శి సీఐ వై.రామారావు హెచ్చరించారు. ముండ్లమూరులో వాహనాలు తనిఖీ చేశారు. చోదకులు రాత్రివేళల్లో వేగంగా ప్రయాణించి ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. నిద్ర వస్తుంటే వాహనాలు నిలుపుదల చేసి కొంత సేపు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

కనిగిరి: రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు మండలంలోని బడుగులేరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎ.కోమలి, ఎం.రాజు, బి.శ్యామ్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు యస్దానిబాషా, వ్యాయామ ఉపాధ్యాయుడు జ్యోతిబాబు శుక్రవారం తెలిపారు. ▶ దర్శి: పోతవరం జడ్పీ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థి గుంటక సాయితేజరెడ్డి అథ్లెటిక్స్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని హెచ్ఎం చంద్రమోహన్ తెలిపారు. ▶ టంగుటూరు: టంగుటూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన అన్నపురెడ్డి శ్రీవందన అండర్-14 రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైందని ప్రధానోపాధ్యాయులు తులసిప్రభ తెలిపారు.

విద్యార్థులకు రక్షిత నీరు అందించాలి

కనిగిరి: పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని విద్యార్థులకు శుద్ధజలాన్ని అందించాలని డీడీవో కె.శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్, ఐసీడీఎస్, విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. మొంథా తుపాను వల్ల కురిసిన వర్షాలకు తాగునీటి వనరులు కలుషితమైందన్నారు. విద్యార్థులు తాగే నీటి నమూనాలను పట్టణంలోని పరీక్షా కేంద్రానికి తీసుకురావాలని కోరారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ వి.విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన అవసరం

ర్యాలీ నిర్వహిస్తున్న పొన్నలూరు పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది

తాళ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం పురస్కరించుకొని ప్రదర్శనలు నిర్వహించారు. తాళ్లూరులోని పీహెచ్‌సీ వద్ద వైద్యుడు ప్రవీణ్ మాట్లాడుతూ.. సంపూర్ణ ఆహారం తీసుకోవాలని, ధూమపానం చేయవద్దని సూచించారు. వైద్యుడు రాజేష్‌యాదవ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ▶ పొన్నలూరు: క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యుడు కృష్ణ చైతన్య తెలిపారు. వైద్యులు రవికిరణ్, శ్రీకాంత్, మల్లికార్జున, సిబ్బంది పాల్గొన్నారు. ▶ ముండ్లమూరు: మారెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ సునీత మాట్లాడుతూ.. దురలవాట్లకు దూరంగా ఉండాలని చెప్పారు. వైద్యుడు ప్రవీణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు. ▶ కురిచేడు: 18 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని సీహెచ్‌వో దీనాబాయి తెలిపారు. దేకనకొండ గ్రామంలో క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని నిర్వహించారు. సర్పంచి కళావతి, గ్రామస్థులు పాల్గొన్నారు.

భూ సమస్య పరిష్కారం

సింగరాయకొండ గ్రామీణం: మండలంలోని మూలగుంటపాడు పరిధిలోని 108/3 సర్వే నంబరు పరిధిలో సుమారు 294 ఎకరాల భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించాలని గ్రామస్థులు జిల్లా కలెక్టరు కార్యాలయంలో మీకోసం కార్యక్రమంలో వినతులు అందజేశారు. స్పందించిన జేసీ గోపాలకృష్ణ నాలుగు రోజుల క్రితం రిజిస్ట్రేషన్, క్రయవిక్రయాలు నిర్వహించేందుకు తగు చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. దీంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై తహసీల్దార్ రాజేష్‌ను వివరణ కోరగా.. గ్రామంలో కొంత భూమి గ్రామ కంఠం కింద నమోదై ఉందని, ఆ భూమిని జాబితా నుంచి తొలగించి రిజిస్ట్రేషన్లు త్వరలో అమలయ్యేలా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు.

సచివాలయం.. ఎప్పుడు ప్రారంభోత్సవం?

జరుగుమల్లి మండలం చిర్రికూరపాడులోని గ్రామ సచివాలయ భవన నిర్మాణం పూర్తయి నెలలు గడిచినప్పటికీ.. సేవలు ఇంకా ప్రజలకు అందుబాటులోకి రాలేదు. భవనం నిరుపయోగంగా ఉండడంతో ఆవరణలో పిచ్చిమొక్కలు, చిల్లచెట్లు దట్టంగా పెరిగాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై ఎంపీడీవో రమణమూర్తిని వివరణ కోరగా.. త్వరలోనే సచివాలయ భవనం ప్రారంభిస్తామని తెలిపారు. -న్యూస్‌టుడే, జరుగుమల్లి

పట్ట కింద దస్త్రాలు!

తాళ్లూరులో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహించిన పనులకు సంబంధించిన దస్త్రాలను భద్రపరిచేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇక్కడ వెలుగు, ఉపాధి కార్యాలయాల నిర్వహణకు పక్కాగా దశాబ్దం క్రితం భవనాన్ని నిర్మించారు. 2008 నుంచి ఉపాధి హామీకి సంబంధించిన వివిధ రకాల దస్త్రాలు, సామాజిక తనిఖీల నివేదికలను భద్రపర్చేందుకు చోటు లేకపోవడంతో వాటిని కార్యాలయం కిందిభాగంలో ఉంచారు. వర్షం వల్ల తడిసే ప్రమాదం ఉన్నందు వల్ల వాటిపై పట్టలు కప్పారు. ఈ విషయమై ఏపీవో వెంకటేశ్వర్లును సంప్రదించగా.. గతంలో నుంచే దస్త్రాలు అక్కడనే ఉన్నాయని, భద్రపర్చేందుకు చర్యలు చేపడతామన్నారు. -న్యూస్‌టుడే, తాళ్లూరు

రోడ్డెక్కిన చిల్లచెట్లు!

ముండ్లమూరు మండలంలోని సుంకరవారిపాలెం-మారెళ్ల గ్రామాల మధ్య చిల్లచెట్లు దట్టంగా మొలిచి ప్రధాన రోడ్డును కమ్మేస్తున్నాయి. రాకపోకల సమయంలో చోదకులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రెండు వాహనాలు ఎదురెదురుగా వస్తే చిల్లకంప గీసుకుపోయి గాయాలు అవుతున్నాయని చోదకులు వాపోతున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర్లును వివరణగా కోరగా.. ప్రతిపాదనలు పంపించామని, అనుమతులు రాగానే చెట్లను తొలగిస్తామని తెలిపారు. -న్యూస్‌టుడే, ముండ్లమూరు

ఎన్జీ రంగా సేవలు చిరస్మరణీయం

ఎన్జీ రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న శాస్త్రవేత్తలు, సిబ్బంది

దర్శి, న్యూస్‌టుడే: దర్శి వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో ఆచార్య ఎన్జీ రంగా జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ.. రైతుల కోసం, అన్నదాతల అభ్యున్నతి కోసం రంగా చేసిన సేవలు మరువలేనివన్నారు. సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వరప్రసాద్, రీసెర్చ్ అసోసియేట్ సుమన్, లయోలా కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

కనిగిరి : 8008574114, (10 AM TO 1 PM)
దర్శి: 9848 671678, కొండపి: 96424 56296

?: మర్రిపూడి మండలం గుండ్లసముద్రం బీసీ కాలనీలో బోరు మరమ్మతులకు గురికావడంతో నీటికి ఇబ్బందిగా ఉంది. -బ్రహ్మం, స్థానికుడు
✓: బోరు మెకానిక్‌ను పంపించి వెంటనే మరమ్మతులు చేయిస్తాం. -దుర్గాప్రసాద్, పంచాయతీ కార్యదర్శి

?: మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం ప్రాంగణంలో పార్కు లేకపోవడంతో ఆలయానికి వచ్చే భక్తులకు కాలక్షేపం కావడం లేదు. దూరప్రాంతాల నుంచి పిల్లలు, పెద్దలు కలిసి వస్తుంటారు. ఇక్కడే ఆదివారం అంతా ఉండి రాత్రికి చాలా మంది భక్తులు నిద్ర చేస్తుంటారు. ఆలయానికి దగ్గరలో పార్కు ఉంటే అక్కడ కొంత సమయం సేద తీరేందుకు అవకాశం ఉంటుంది. -ఎం.నారాయణ, భక్తుడు
✓: ఆలయ ప్రాంగణంలో ప్రాంగణంలో పార్కు ఏర్పాటు చేసే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతాం. వారి అనుమతుల మేరకు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం. -ఎస్.నరసింహబాబు, ఈవో

?: హనుమంతునిపాడు మండలంలోని కొండారెడ్డిపల్లి-హెచ్ఎంపాడు రహదారి అంచుల్లో చిల్లచెట్లు పెరిగాయి. ఎదురెదురు వాహనాలు కనిపించకపోగా మలుపుల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. - కె.ఎర్రయ్య, స్థానికుడు
✓: అంచనాలు వేసి ఉపాధి నిధులతో చిల్లచెట్లు తొలగించే ఏర్పాట్లు చేస్తాం. -ఎం.రంగసుబ్బారాయుడు, ఎంపీడీవో

?: దొనకొండలోని ఎన్టీఆర్ కాలనీ నిర్మించి పది సంవత్సరాలు అవుతున్నా ఇంతవరకు సాగర్‌నీటి పైపులైను, కొళాయిలు ఏర్పాటు చేయలేదు. చేతిపంపుల నుంచి వచ్చే ఫ్లోరైడ్ నీటి వల్ల అనారోగ్యానికి గురవుతున్నాం. - శ్రీనివాసులు, కాలనీవాసి
✓: పైపులైను, కొళాయిల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాం. నిధులు వచ్చిన వెంటనే పనులు చేయిస్తాం. - కిరణ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

న్యూస్‌టుడే, మర్రిపూడి, సి.ఎస్.పురం, హనుమంతునిపాడు, దొనకొండ

ప్రైవేటు బస్సుల తనిఖీ

పొన్నలూరు, న్యూస్‌టుడే: ప్రజలు, విద్యార్థులను తీసుకువెళ్లే వాహనాలకు ఫిట్‌నెస్ పత్రాలు తప్పనిసరిగా ఉండాలని ఎస్సై అనుక్ తెలిపారు. శుక్రవారం పొన్నలూరు పోలీస్ స్టేషన్ సమీపంలో ప్రైవేట్ బస్సులు, కాలేజీ బస్సులను తనిఖీ చేశారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

టంగుటూరు: ప్రమాదానికి గురైన కారుని తీసుకెళ్తుండగా వెనుక నుంచి ద్విచక్ర వాహన చోదకుడు ఢీకొట్టాడు. ఈ ఘటనలో ద్విచక్ర వాహన చోదకుడికి తీవ్ర గాయాలయ్యాయి. వల్లూరు సమీపంలోని 16వ జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రం ఈ సంఘటన చోటుచేసుకుంది. క్షతగాత్రుడిని 108 అంబులెన్సు ద్వారా ఒంగోలు రిమ్స్‌కి తరలించారు. ▶ కురిచేడు: ద్విచక్రవాహనం టైరు పంక్చర్ కావడంతో ఒకరు తీవ్ర గాయాలపాలైన సంఘటన మండలంలోని బోధనంపాడులో చోటుచేసుకుంది. పడమర గంగవరం గ్రామానికి చెందిన వరికూటి సురేష్ తాళ్లూరు మండలం తూర్పు గంగవరం పీహెచ్‌సీలో పనిచేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి విధులకు వెళ్లడానికి ఇంటి నుంచి బయలుదేరాడు. బోధనంపాడు వెళ్లగానే ద్విచక్రవాహన టైరు పంక్చర్‌పడి వాహనం ఒక్కసారిగా అదుపుతప్పి రహదారి పక్కనే ఆగి ఉన్న ట్రాక్టర్ ట్రక్కును ఢీకొన్నాడు. తీవ్రంగా గాయపడిన అతడిని 108 సిబ్బంది దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ఆలయంలో ఆభరణాల మాయంపై కేసు

దర్శి: పట్టణంలోని అద్దంకి రోడ్డులో ఉన్న కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారికి అలంకరించిన బంగారు ఆభరణాల చోరీ జరిగింది. ఈ సంఘటన గత నెల 22న చోటు చేసుకోగా ఆలయ ధర్మకర్త మంగాదేవి ఫిర్యాదుపై పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. ఎస్సై మురళి తెలిపిన వివరాల మేరకు.. దీపావళి సందర్భంగా అమ్మవారికి బంగారు ఆభరణాలను అలంకరించారు. పండగ అనంతరం వాటిని తీసి ఆలయంలోని బీరువాలో భద్రపరిచారు. తాళాలను బీరువా వెనుక దాచారు. ఈ నెల 6న బీరువా తెరిచి చూడగా రూ.2.4 లక్షల విలువైన 30 గ్రాముల ఆభరణాలు కనిపించలేదు. గత నెల 22 నుంచి ఈ నెల 6వ తేదీల మధ్య చోరీ జరిగి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. తెలిసిన వ్యక్తే ఇందుకు పాల్పడి ఉంటాడనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నిషేధిత జాబితా నుంచి తొలగించాలని వినతి

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఇనాం భూముల రిజిస్ట్రేషన్లను పునరుద్ధరించాలని సింగరాయకొండ గ్రామస్థులు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కోరారు. ఒంగోలులో శుక్రవారం జరిగిన డీఆర్సీ సమావేశానికి హాజరైన మంత్రులు ఆనం, డోలా బాలవీరాంజనేయస్వామి, కలెక్టర్ రాజాబాబులకు స్థానిక తెదేపా నేతలు భూ సమస్యలపై వినతిపత్రం అందించారు. సింగరాయకొండలో వందల ఏళ్ల నుంచి స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకున్నామని, అవి నేడు శిథిలావస్థకు చేరడంతో నూతన భవనాలు నిర్మిస్తుంటే అధికారులు ఆలయ భూముల పేరిట అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూములను నిషేధిత జాబితాలో చేర్చడంతో 12 ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. కూనపరెడ్డి సుబ్బారావు, శ్రీను, రంగనాయకులు, విజయ్‌కుమార్, యస్థానీ, బాబు, సత్యనారాయణ పాల్గొన్నారు.

టంగుటూరు.. సమస్యలు తీరేదెన్నడు?

న్యూస్‌టుడే, టంగుటూరు

మండల కేంద్రమైన టంగుటూరు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. గ్రామంలో ఏళ్లతరబడి డ్రైనేజీ, తాగునీరు, ట్రాఫిక్ సమస్యలు వెంటాడుతున్నాయి. కొండపి నియోజకవర్గానికి ఆయువుపట్టులాంటి ఈ గ్రామాభివృద్ధిపై నిర్లక్ష్యపు నీలి నీడలు వెంటాడుతున్నాయి. తద్వారా ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు.

రైల్వేగేటు వద్ద వాహనాల రద్దీ

చెల్లెమ్మతోటలోని కాలువలో నిలిచిన మురుగునీరు

అస్తవ్యస్తంగా కాలువల వ్యవస్థ..

టంగుటూరులో నేటికీ సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదు. ఏళ్లనాడు నిర్మించిన చిన్నపాటి కాలువలే దిక్కయ్యాయి. గ్రామ జనాభా పెరుగుదలతో ప్రస్తుతం మురుగు సమస్య అధికమైంది. ఇళ్లల్లోని వాడకపు నీరు కాలువలు లేక సరిగా పారే పరిస్థితి లేదు. వర్షాకాలమైతే చాలు మురుగు పొంగి రోడ్లపైకి వచ్చి చేరుతోంది. ప్రధానంగా చెల్లెమ్మతోట, విద్యాలయం వీధి, బ్రాహ్మణ బజార్, అంబేడ్కర్ నగర్, వాణీనగర్, శ్రీనివాసకాలనీ, అరుంధతీనగర్ వంటి కాలనీల్లో ఈ పరిస్థితి నెలకొంది. గత తెదేపా ప్రభుత్వ హయాంలో రూ.4 కోట్లతో డ్రైనేజీలు నిర్మించేందుకు స్థానిక నేతలు పూనుకోగా.. వైకాపా ప్రభుత్వం రావడంతో పనులు సాగలేదు.

పారిశుద్ధ్య నిర్వహణ అంతంత మాత్రం..

గ్రామంలో పారిశుద్ధ్య సమస్య తీరడం లేదు. గా 10 వేలకుపైగా జనాభా నివసించే గ్రామంలో 70 మంది వరకు పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తున్నారు. అయినప్పటికీ ఎక్కడి చెత్త అక్కడే ఉంటుంది. వైకాపా ప్రభుత్వం పంచాయతీకి వచ్చిన నిధులను వెనక్కి లాక్కోవడంతో సిబ్బందిని పెంచేందుకు అవకాశం లేకుండా పోయింది. గ్రామంలో వచ్చిన పన్నులతో ప్రస్తుతం ఉన్నవారికే జీతాలివ్వలేని పరిస్థితి.

ఏళ్ల కాలం నుంచి వీడని ట్రాఫిక్ ఇక్కట్లు..

టంగుటూరు ప్రధాన రోడ్డు నుంచి గ్రామానికి వెళ్లాలంటే రైల్వేగేటు అడ్డొస్తుంది. గేటు పడితే అరగంట ఆగాల్సి వస్తోంది. ఈ క్రమంలో ఆలకూరపాడు, అనంతవరం, వెలగపూడి, తాళ్లపాలెం, పసుపుకుదురు గ్రామాల ప్రజలు రాకపోకల సమయంలో అవస్థలు పడుతున్నారు. శాశ్వతంగా అండర్‌పాస్, లేదా పైవంతెన నిర్మిస్తే తప్ప సమస్య పరిష్కారం కాదు. దీనికి తోడు బొమ్మల కూడలిలో బస్సులు, ఆటోలు, భారీ వాహనాల రాకతో నిత్యం ట్రాఫిక్ కష్టాలు మొదలవుతున్నాయి.

విద్యుత్తు చౌర్యానికి పాల్పడితే కేసులు తప్పవు

వివరాలు వెల్లడిస్తున్న విజిలెన్స్ ఈఈ హైమావతి, పాల్గొన్న అధికారులు

తాళ్లూరు, న్యూస్‌టుడే: విద్యుత్తు చౌర్యానికి తావులేకుండా ఉండేందుకు తరచూ తనిఖీలు చేస్తున్నామని విజిలెన్సు విభాగం ఈఈ పి.హైమావతి, డిప్యూటీ ఈఈ పి.రవికుమార్‌లు తెలియజేశారు. దర్శి ఈఈ పి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం వంద మందిపైగా అధికారులు, సిబ్బంది కలిసి తనిఖీలు చేపట్టారు. నేరుగా చౌర్యం చేసినా, మీటర్లు సక్రమంగా లేకున్నా కేసులు నమోదు చేయాలన్నారు. ఒకే వ్యక్తి రెండు పర్యాయాలు చౌర్యానికి పాల్పడితే మూడోసారి అరెస్టు చేస్తారన్నారు. అదనపు లోడును క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం యాభై శాతం రాయితీ అందజేస్తున్నందువల్ల అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా 3,505 సర్వీసులను తనిఖీ చేయగా 39 కేసులు నమోదు చేసి అపరాధ రుసుం రూ.2,41,000ల మేరకు విధించినట్లు ఏఈ రామకృష్ణారెడ్డి తెలిపారు. పొదిలి డిప్యూటీ ఈఈ హరిబాబు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత తప్పనిసరి

చిర్రికూరపాడులో తడి, పొడి చెత్తపై గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, అధికారులు

జరుగుమల్లి: గ్రామాల్లో నివసించే ప్రజలు క్యూఆర్ కోడ్ ద్వారా డిజిటల్ పేమెంట్ విధానంలో ఇంటి పన్నులు చెల్లించేలా సచివాలయ సిబ్బంది కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వర్లు ఆదేశించారు. మండలంలోని చిర్రికూరపాడులో శుక్రవారం ఆయన పర్యటించారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో మహిళలతో తడి, పొడి చెత్త వేరు చేసే విధానంపై అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని చెత్తను వేరు చేసి క్లాప్‌మిత్రాలకు అందించాలని కోరారు.

(c) eenadu

ఒంగోలు

• ఒంగోలు • సంతనూతలపాడు

ఉత్తమ ఎత్తిపోతల పథకం 'కనపర్తి'

అవార్డు అందుకుంటున్న పథకం అధ్యక్షుడు ఈదర వెంకట కృష్ణారావు

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: ఉమ్మడి ప్రకాశం జిల్లా ఉత్తమ ఎత్తిపోతల పథకంగా రెండోసారి 'కనపర్తి ఎత్తిపోతల పథకం' ఎంపికైంది. శుక్రవారం ఒంగోలులో ఆచార్య రంగా కిసాన్ సంస్థ ఆచార్య ఆధ్వర్యంలో ఎన్జీ రంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 20 సూత్రాల పథకం ఛైర్మన్ లంక దినకర్ మాజీ ఎమ్మెల్యే దివి శివరాం, శేషయ్యలు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సభలో సంస్థ ప్రతినిధులు, ముఖ్య అతిథుల చేతుల మీదగా జిల్లా ఉత్తమ ఎత్తిపోతల పథకం పురస్కారాన్ని పథకం అధ్యక్షులు ఈదర వెంకట కృష్ణారావుకు అందజేసి శాలువాతో సత్కరించారు. తొలుత ఆచార్య ఎన్జీరంగా చిత్రపటానికి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎత్తిపోతల పథకం కార్యదర్శి నడిపినేని శేషగిరిరావు, కోశాధికారి గొల్లకారం వెంకట్రావు సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కవాతులో పాల్గొన్న ప్రకాశం జట్టు

ఘనంగా రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: ఏపీ 11వ రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలు విశాఖ నగర పరిధి విశాలాక్షి నగర్‌లోని భారతీయ విద్యా కేంద్రం (బీవీకే) పాఠశాల మైదానంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పోటీలను ఏయూ మాజీ వీసీ, బీవీకే ఛైర్మన్ ఆచార్య జి.నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు గెలుపొందితే ఉద్యోగాలు, ఉన్నత చదువులకు అవకాశం కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారుల నుంచి క్రీడా వందనం స్వీకరించారు.

క్యాన్సర్‌పై అవగాహన

నాగులుప్పలపాడు: జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా నాగులుప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఓనారియల్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశంలో రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్ గర్భసంచి క్యాన్సర్ ఎక్కువగా ఉందన్నారు. క్యాన్సర్ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వైద్య సేవలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

శ్రీవారికి ప్రత్యేక పూజలు

ఒంగోలు సాంస్కృతికం: శ్రీగిరి వేంకటేశ్వర స్వామి వారికి ఆలూరు వంశీకృష్ణ, వెంకట సత్య లక్ష్మీ దంపతులు శుక్రవారం మేల్ చాట్ వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేదపండితులు వంశీకృష్ణ దంపతులకు వేద ఆశీర్వచనం చేయడంతో పాటు శ్రీవారి ప్రసాదాలను అందజేశారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి మండలం బండ్లమూడి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు భాస్కర శాస్త్రి, వ్యాయామ ఉపాధ్యాయులు మాలకొండయ్య తెలిపారు. 14 సంవత్సరాల లోపు విభాగంలో ఎ.పూజిత, ఎ.మౌనిక, సీహెచ్.వెంకటప్రియ జిల్లా జట్టుకి ఎంపికై త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు వారు తెలిపారు.

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ సూర్యప్రకాష్‌కు సన్మానం

సంతనూతలపాడు: వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్‌గా ఎంపికైన పారిశ్రామిక వేత్త శిద్దా సూర్యప్రకాష్‌ను జిల్లా వాసవీక్లబ్ సహాయ కార్యదర్శి వీవీకే ప్రసాదరావు, మండల మాజీ క్లబ్ అధ్యక్షులు జీవీఎల్ ప్రసాదరావు సన్మానించారు. శుక్రవారం సికింద్రాబాద్‌లో సూర్యప్రకాష్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.

పారిశ్రామికవాడ.. అసౌకర్యాల జాడ

న్యూస్‌టుడే, మద్దిపాడు

పారిశ్రామిక వాడల్లో ప్రధానంగా ఉండాల్సింది.. రోడ్లు, తాగునీరు, విద్యుత్తు వంటి మౌలిక సదుపాయాలు. వీటి విషయంలో ఎప్పటికీ పూర్తి దృష్టి సారించకపోతే అటు కార్మికులకు, ఇటు వివిధ పనుల నిమిత్తం వచ్చే వారికి కష్టాలు తప్పవు. ప్రస్తుతం సంతనూతలపాడు నియోజకవర్గంలోని పారిశ్రామిక వాడ ఇదే నిరూపిస్తోంది.

కనీస వసతులు లేక తప్పని ఇక్కట్లు

పారిశ్రామిక వాడ ప్రధాన రహదారిలో గుంతలో నిలిచిన వర్షపు నీరు

రాకపోకలకు తీవ్ర అంతరాయం

నియోజకవర్గం పరిధి మద్దిపాడు మండలంలోని పారిశ్రామిక వాడలో దాదాపు 300 పరిశ్రమలు ఉండగా కరోనా కారణంగా సంక్షోభంలో ఇరుక్కుపోయింది. ప్రస్తుతం 130 పరిశ్రమలు నడుస్తున్నాయి. వీటికి వెళ్లే ప్రధాన రహదారి ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోక కొద్దిపాటి వర్షానికే రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తోంది. నిత్యం వేల మంది కార్మికులు, వందలాది వాహనాలు రాకపోకలు సాగించే మార్గం కావడంతో గుంతలతో అవస్థలు తప్పడంలేదు.

ఇరువైపులా కాలువలు పూడిపోయాయి

ప్రధాన రహదారి దాటుకుని వెళితే లోపల అంతర్గత రహదారులు గోతుల మయమై ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. పలు ప్రాంతాల్లో సైడ్ కాలువలు పూడిపోయి వర్షపు నీరు రహదారులపై గోతుల్లో నిండి రోడ్ మీద పారుతోంది.

● రెండు నెలల క్రితం పైగా పారిశ్రామిక వాడకు వెళ్లే మరో మార్గంలో మంచి నీటి పైపులు మరమ్మతుల కోసం పది అడుగుల పొడవుతో భారీగా లోతుగా తవ్వి వదిలేశారు. విద్యుత్ వీధి దీపాలు కూడా లేని ఆ మార్గం ప్రమాదకరంగా మారినా పట్టించుకునే వారు లేకపోయారు.

● అత్యంత ప్రాధాన్యం సంతరించుకున్న పారిశ్రామికవాడలో మౌలిక సదుపాయాలు ఇంత అధ్వానంగా ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమైన విషయం అని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుంతలను పూడ్చి మౌలిక సౌకర్యాలు కల్పించాలని కార్మికులు, ప్రజలు కోరుతున్నారు. జాతీయ రహదారి అధికారులతో చర్చించి ప్రధాన రహదారిలో నీరు నిల్వకుండా చేయాలన్నారు.

మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య

సామాజిక న్యాయంపై ధర్నా విజయవంతానికి పిలుపు

ఒంగోలు గ్రామీణం: దేశ సంపదలోనే కాకుండా చట్టసభలు, అన్ని రంగాల్లో అందరికీ వాటా కావాలంటూ ఈ నెల 18న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే ధర్నా, సదస్సులను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవన్‌లో శుక్రవారం సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా జన గణనతోపాటు, కుల గణన జరగాలన్నారు. అన్ని రంగాల్లో జనాభా ఆధారంగా తగిన ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. సమావేశంలో పార్టీ నాయకులు కేవీ.కృష్ణగౌడ్, జంగాల అజయ్‌కుమార్, ఎం.ఎల్.నారాయణ, ఆర్.వెంకటరావు, నల్లూరి మురళి, సయ్యద్ యాసిన్, వై.రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

తవ్వారు.. పనులు మరిచారు

కొత్తపట్నంలో శ్రీ రాజగోపాల స్వామి వారి ఆలయం ఎదుట ప్రధాన రోడ్డుపై వర్షపు నీరు నిలుస్తోందని పరిష్కారం కోసం రోడ్డు పక్కన గుంత తవ్వి పనులు మరిచారు. దీంతో అటుగా రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

◗ వరద నీరు రోడ్డులో నిలిచిపోవడంతో తొలగించేందుకు పంచాయతీ వారు పైపు లైన్ ద్వారా నీరును పంపించే విధంగా తవ్వారు. అంత వరకు బాగానే ఉన్నా..రోడ్డు పక్కన మూడు అడుగులు మేర తవ్వేసి పూర్తి పనులు మరిచారు. దీంతో చిన్నారులు అక్కడ ఆడుకుంటూ అందులో పడే వీలుందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు రాత్రి వేళల్లో గుర్తించలేక దాన్లో పడిపోయే వీలుందని కొందరు తెలిపారు. వాహనాల రాకపోకలు పూర్తిగా ఆగిపోయాయి. 20 రోజులు నుంచి ఇదే పరిస్థితి ఉందని, అధికారులు స్పందించి వెంటనే పనులు చేయాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, కొత్తపట్నం

ఘనంగా హాకీ ఇండియా శతాబ్ది ఉత్సవాలు

విజేతగా నిలిచిన మైనంపాడు బాలికల జట్టు

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: నగరంలోని పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో హాకీ ఇండియా శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉత్సవాల్లో భాగంగా జిల్లా స్థాయిలో బాలబాలికల విభాగంలో హాకీ పోటీలను నిర్వహించారు. ముందుగా పోటీలను డీఈవో కిరణ్‌కుమార్ ప్రారంభించారు. బాలుర విభాగంలో మైనంపాడు, క్విజ్ కళాశాల జట్టు తొలి రెండు స్థానాల్లోను, బాలికల విభాగంలో మైనంపాడు, మద్దిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల జట్లు తొలి రెండు స్థానాల్లో గెలుపొందాయి. అనంతరం గెలుపొందిన వారికి డీఈవో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.చంద్రశేఖర్, పి.రవి, పీవీఆర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధిక, పీడీలు వనజ, సురేష్, కె.వెంకటేశ్వర్లు, దాసరి శ్రీనివాసరావు, కల్యాణి, రమణయ్య, అసోసియేషన్ జాయింట్ కార్యదర్శి తిరుమలశెట్టి రవికుమార్, ఆకుల బ్రహ్మయ్య, పలువురు పాల్గొన్నారు.

గెలుపొందిన బాలుర జట్టు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

మద్దిపాడు, న్యూస్‌టుడే

?: గుండ్లాపల్లి గ్రామ పంచాయతీలోని ఎస్సీ కాలనీలో సైడ్ కాలువ పక్కన మంచి నీటి పైప్ లైన్ లీక్ అయ్యి నీరు వృథాగా పోతోంది. తాగు నీరు నేలపాలు కాకుండా అధికారులు వెంటనే చర్యలు తీసుకోగలరు.
– అనపర్తి చిన్న అంకమ్మరావు, గుండ్లాపల్లి

✓: గ్రామీణ నీటి సరఫరా అధికారులతో చర్చించి పైప్ లైన్‌కు మరమ్మతులు చేయిస్తాం. నీరు వృథా కాకుండా చర్యలు తీసుకుంటాం
– సురేష్, గ్రామ కార్యదర్శి, గుండ్లాపల్లి గ్రామ పంచాయతీ

?: మద్దిపాడు గ్రామ పంచాయతీ బీసీ కాలనీలో రహదారిలో నీరు నిలిచి ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. రహదారిపై ఉన్న నీటిని తొలగించేందుకు వెంటనే చర్యలు తీసుకోగలరు. – అన్నపురెడ్డి మల్లేశ్వరి, మద్దిపాడు

✓: పంచాయతీ సిబ్బందిని పంపించి పూర్తిగా పరిశీలింపజేయిస్తాం. రోడ్డు మీద ఉన్న నీటిని తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం.
– నూరుల్లా, గ్రామ కార్యదర్శి, మద్దిపాడు

ఒంగోలు అంజయ్యరోడ్డు, న్యూస్‌టుడే:

?: నగరంలోని పులివెంకటరెడ్డి కాలనీ రైల్వేస్టేషన్ రోడ్డుపై వర్షపు నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోంది. రోడ్డు పై నీరు నిలిచి పోకుండా చర్యలు తీసుకోవాలి. – శ్రీను, ఒంగోలు

✓: రోడ్డుపై నిలిచిన నీరు తరలిపోయేలా చర్యలు తీసుకుంటాం. కాలువలు బాగుచేయిస్తాం.
– యన్ పిచ్చయ్య, శానిటరీ సూపర్‌వైజర్.

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే:

?: ఒంగోలు మండలం సర్వేరెడ్డిపాలెం గ్రామంలో 20 సంవత్సరాలుగా వాటర్‌ట్యాంక్ నిరుపయోగంగా ఉంది. జేజేఎం కింద పనులు మంజూరైనా పట్టించుకోలేదు. ఈ విషయంలో అధికారులు స్పందించాలి.– పి.సుబ్బారావు, ఒంగోలు

✓: సమస్యపై పూర్తి పరిశీలన చేయిస్తాం. పనుల పూర్తికి చర్యలు తీసుకుంటాం.
– రాజశేఖర్, ఎంపీడీవో

విద్యుత్తు దీపానికి మరమ్మతులు

స్పందనకు వందనం

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి ప్రధాన రహదారి ఇసుక వాగు శివాలయం ప్రాంతంలోని వీధి దీపానికి శుక్రవారం మరమ్మతులు నిర్వహించారు. ఇక్కడ దీపం వెలగని విషయాన్ని 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా 'ఈనాడు' మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లింది. స్పందించిన ఆయన శుక్రవారం మరమ్మతులు చేయించారు.

ఒంగోలు గ్రామీణం: ఒంగోలు మండల కార్యాలయంలో గీతాలాపనలో పాల్గొన్న ఎంపీడీవో రాజశేఖర్ తదితరులు

ఎస్.ఎన్.పాడు: జాతీయ జెండా వద్ద.. ఎంపీడీవో సురేష్ బాబు, ఏపీవో బాబూరావు, సిబ్బంది

వందేమాతరం ఆలపించారు.. దేశభక్తిని చాటారు

మద్దిపాడు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో శుక్రవారం వందేమాతరం 150 వసంతాల వేడుక ఘనంగా జరిగింది. మద్దిపాడు మండల పరిధిలో గ్రామాల్లో ప్రతి పల్లెలో వందేమాతర సామూహిక గీతాలాపన ఘనంగా నిర్వహించారు. స్వాతంత్రోద్యమంలో భారతీయ వీరులను చైతన్య పరచాలని ఛటర్జీ దృఢచిత్తంతో 1875లో రాసిన వందేమాతర గీతం వెలువడి 150 సంవత్సరాలు అయిన సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వందేమాతర గీతం మార్మోగింది. ఈ గీతాన్ని ఆలపించి ప్రజలు, విద్యార్థులు తమ దేశభక్తిని చాటుకున్నారు.

◗ మద్దిపాడు మండల కేంద్రంలో గీత విశిష్టతను ప్రిన్సిపల్ చంద్రశేఖర్, హెచ్.ఎం.మాల్యాద్రి, గుండ్లాపల్లి కారుమూడివారి పాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం మండవ ప్రభాకర్ గీత ప్రాధాన్యం వివరించారు. పెదకొత్తపల్లి గ్రామ పరిధిలోని నర్సాయ పాలెం ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయుడు ఎస్ వెంకటేశ్వరావు విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

మద్దిపాడు: గుండ్లాపల్లిలో విద్యార్థులు, సిబ్బంది...

ఒంగోలులో మానవహారం

చెల్లని చెక్కు కేసుల్లో ఇద్దరికి జైలుశిక్ష

ఒంగోలు న్యాయ విభాగం, న్యూస్‌టుడే: చెల్లని చెక్కులు ఇచ్చిన కేసుల్లో ఇద్దరికి జైలు శిక్ష పడింది. వివరాలిలా..తీసుకున్న బాకీ చెల్లించే నిమిత్తం ఇచ్చిన చెక్కు చెల్లని కేసులో నిందితురాలు ఎ.వెంకటరమణమ్మకు ఒంగోలు మొబైల్ కోర్టు న్యాయమూర్తి వి.వెంకటేశ్వరరావు జైలుశిక్ష విధించారు. వివరాలిలా ఉన్నాయి. నిందితురాలు తన అవసరాల నిమిత్తం ఒంగోలుకు చెందిన ఎస్కే. కౌసర్ పర్వీన్ దగ్గర రూ.3లక్షలు అప్పు తీసుకున్నారు. అప్పు తిరిగి చెల్లించే నిమిత్తం రూ.3.5 లక్షలకు చెక్కు ఇచ్చారు. ఈ చెక్కు చెల్లక పోవటంతో ఆమెకు లాయరు నోటీసు ద్వారా విషయాన్ని తెలియజేసినా స్పందన రాకపోవటంతో పర్వీన్ కోర్టులో ఫిర్యాదు చేశారు. విచారించిన జడ్జి నిందితురాలిపై నేరం రుజువైనందున ఏడాది జైలుశిక్ష విధించారు. రూ.5,25,000 జరిమానా వేశారు. దీన్లోని రూ.5,15,000లు పరిహారంగా అందించాలని తీర్పు చెప్పారు.

◗ మరో కేసులో ఇదే న్యాయస్థానం ఒంగోలుకు చెందిన నిందితుడు వి.ఎజ్రిల్‌కు రెండేళ్లు జైలుశిక్ష విధించింది. ఈయన తన అవసరాల నిమిత్తం ఒంగోలుకే చెందిన ఐ.సూర్య ప్రకాష్ వద్ద రూ.2లక్షలు అప్పు తీసుకున్నారు. బాకీ చెల్లించే నిమిత్తం రూ. లక్షకు చెక్కు ఇచ్చారు. చెక్కు చెల్లక పోవటంతో ఆయన కోర్టులో ఫిర్యాదు చేశారు. విచారించిన జడ్జి నిందితునిపై నేరం రుజువైనందున జైలుశిక్షతోపాటు రూ.1,90,000లు జరిమానా వేశారు. దీన్లో రూ.1,62,000లు పరిహారంగా అందించాలని తీర్పు చెప్పారు.

ముగ్గురిపై దాడి

కావలి, న్యూస్‌టుడే: ప్రేమ వివాహం చేసుకున్న యువకుడితోపాటు అతని బంధువులు ఇద్దరిపై శుక్రవారం రాత్రి దాడి జరిగింది. వివరాల మేరకు సింగరాయకొండ మండలం కనమలకు చెందిన తన్నీరు కోటేశ్ అనే యువకుడికి అదే గ్రామంలోని యువతితో రెండు నెలల క్రితం ప్రేమ వివాహం జరిగింది. అనంతరం ఆ జంట హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. సదరు యువకుడు పని నిమిత్తం కావలి మండలం రుద్రకోట వద్దకు చేరుకున్నారు. సమాచారం తెలుసుకున్న బంధువులు సత్యనారాయణ, జగదీష్‌లు కలిసేందుకు వచ్చారు. అదే సందర్భంలో యువతి కుటుంబానికి తెలియడంతో వారు కూడా ఇక్కడకు చేరుకుని ఆ ముగ్గురిపైనా దాడి చేశారు. ఈ ఘటనలో కోటేశ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను కావలి ప్రాంతీయాసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు. పోలీసులు విచారణ జరుపుతున్నారు. దాడుల్లో యువతి తండ్రి మారుతి, సోదరుడు ముఖేశ్‌తోపాటు మరో అయిదుగురు ఉన్నట్లు సమాచారం.

లారీకి అడ్డంగా బస్సు.. నిలిచిన ట్రాఫిక్

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: సంతనూతలపాడు సమీపంలో దెబ్బతిన్న వంతెన వద్ద లారీకి అడ్డంగా ఆర్టీసీ బస్సు రావడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. దెబ్బతిన్న వంతెన వద్ద ఒక వైపు మాత్రమే వాహనాల రాకపోకలు జరుగుతున్నాయి. శుక్రవారం రాత్రి ఎదురెదురుగా పెద్ద వాహనాలు రావడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచాయి. ఒక వైపు సంతనూతలపాడు నుంచి మరో వైపు ఎండ్లూరు డొంక వరకు వాహనాలు ఆగాయి. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

వినియోగదారులకు సత్వర సేవలు అందించాలి

మాట్లాడుతున్న విద్యుత్తు శాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారులకు సత్వర సేవలు అందించాలని విద్యుత్తుశాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు సూచించారు. స్థానిక రామనగర్‌లోని జిల్లా విద్యుత్తు భవన్‌లో శుక్రవారం రాత్రి ఒంగోలు డివిజన్ పరిధిలోని డీఈ, ఏఈ, ఇతర ఉద్యోగుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాణ్యమైన సేవలు అందించడం ద్వారా అంతరాయాలు తగ్గించాలని ఆదేశించారు. ఐవీఆర్ఎస్ సర్వేలో ప్రజల సంతృప్తి శాతాన్ని పెంచాలన్నారు. విద్యుత్తు బిల్లుల బకాయిలను వంద శాతం వసూలు చేయాలని సూచించారు. ఎక్కడైనా మరమ్మతులు వస్తే తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు. సమావేశంలో ఒంగోలు ఈఈ మాకినేని హరిబాబు, డీఈలు పాండు రంగారావు, శ్రీకాంత్, రామ్మోహన్ పాల్గొన్నారు.

దోపిడీ వ్యవస్థకు ఏకైక ప్రత్యామ్నాయం సామ్యవాదం

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు

పేర్నమిట్ట (సంతనూతలపాడు), న్యూస్‌టుడే: ఆర్థిక దోపిడీ, సామాజిక అణిచివేత పోవాలంటే సోషలిజమే ఏకైక మార్గమని సీపీఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు అన్నారు. శుక్రవారం పేర్నమిట్టలోని పీర్లమాన్యం, ఎండ్లూరు, సంతనూతలపాడులో సోషలిస్టు విప్లవం వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సంస్కరణ చట్టాన్ని అమలు చేస్తూ 8 గంటల పనిదినాన్ని, మహిళలకు అన్ని రకాల హక్కులను కల్పిస్తూ చట్టాలను చేశారన్నారు. పెట్టుబడిదారీ విధానంతో నేటికీ సంక్షోభాలు పెరుగుతున్నాయన్నారు. అందరికీ ఉపాధి, విద్య, వైద్యం అందించలేని దయనీయ పరిస్థితి ఉందన్నారు. పెట్టుబడిదారి విధానానికి ప్రత్యామ్నాయం సోషలిజమే మార్గమని తెలిపారు. ముందుగా జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు బంకా సుబ్బారావు, నాయకులు షేక్ కాలేషా, కె.రామకృష్ణారెడ్డి, ఎస్.కె.నాగూర్‌బీ, ఎస్.కె.మస్తాన్ బిలు పాల్గొన్నారు. ● పావని వెంకటసుబ్బయ్య 40వ వర్ధంతి సందర్భంగా పేర్నమిట్టలోని కళా ప్రాంగణం, శాంతినగర్‌లో జెండాలను ఎగురవేశారు.

జెండావిష్కరణలో పాల్గొన్న సీపీఎం నాయకులు

సహజ సంపద దోచిపెడుతున్నారు: సీపీఎం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: పెరుగుతున్న నిరుద్యోగానికి వ్యతిరేకంగా ప్రజలను కూడగట్టి విప్లవ సాధనకు కృషి చేయాలని సీపీఎం నాయకులు జి.రమేష్ పిలుపునిచ్చారు. అక్టోబర్ విప్లవ దినోత్సవాన్ని పురస్కరించుకుని సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక 60 అడుగుల రోడ్డు సెంటర్‌లో శుక్రవారం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం పెట్టుబడిదారీ విధానంలో కార్పొరేట్ కంపెనీలకు భారత పాలకవర్గాలు సహజ వనరులను దోచిపెడుతున్నాయన్నారు. దేశంలో అసమానతల కారణంగా పేదరికం నిరుద్యోగం పెరిగిపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వీరాస్వామి, మాలకొండయ్య, ఆదిలక్ష్మి, భక్త సింగ్ రాజు, ఎం.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: చీమకుర్తి మండలం బండ్లమూడి గ్రామంలో దాడికి పాల్పడిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నిందితులపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఒంగోలులోని జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న బండ్లమూడి గ్రామస్థులను శుక్రవారం పరామర్శించారు. సంఘటన జరిగిన నేపథ్యాన్ని, అలాగే బాధితుల ఆరోగ్య పరిస్థితి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సదరు కేసుకు సంబంధించి నిందితులను శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు టి.ఆనంద్, రాజు, జలదంకి నరసింహారావు, ప్రభుదాసు, దేవరపల్లి భిక్షాలు, ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు చెల్లింపులు చేయలేం

◗ పరిశ్రమల యజమానులు

విజయవాడలో జరిగిన సమావేశంలో పాల్గొన్న అధికారులు, గ్రానైట్ పరిశ్రమల యజమానులు

చీమకుర్తి, న్యూస్‌టుడే: గ్రానైట్ పరిశ్రమల సమస్యల పరిష్కారం దిశగా ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో తమ ఇబ్బందులను ఆయా సంఘాల ప్రతినిధులు మరో మారు అధికారుల ముందు పునరుద్ఘాటించారు. ఉమ్మడి ప్రకాశం, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలో ఉన్న గ్రానైట్ సమస్యల పరిష్కారం కోసమని గనులశాఖ అధికారులు, గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానుల సంఘాలు, ఏఎంఆర్ సంస్థ ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈకమిటీ మొదటి సమావేశం శుక్రవారం విజయవాడలో జరిగింది. భూగర్భ గనుల శాఖ నుంచి సంయుక్త సంచాలకులు డి.శ్రీనివాసరావు, ఉప సంచాలకులు జి.శ్రీనివాసరావులు సమావేశం నిర్వహించారు. ట్రాన్సిట్ ఫామ్ విధానాన్ని రద్దుచేయాలని, ముడిరాళ్లకు మీటరుకు 350 అడుగులుగా ఇస్తున్న అనుమతులను450 అడుగులకు పెంచాలన్నారు. ఎండీఎల్ కోసం ప్రస్తుతం ఎంత మొత్తం చెల్లిస్తున్నామో అంతే కడతాం తప్పిస్తే ప్రైవేటు సంస్థకు అదనంగా చెల్లింపులు చేయలేమని యజమానుల సంఘాల ప్రతినిధులు అధికారులకు తెలియజేశారు. ఈసీ పరిమాణం పరిశీలించేందుకు తాము పరిశీలనకు వస్తామని అధికారులు తెలిపారు. ప్రకాశం, పల్నాడు, బాపట్ల యూనియన్ల ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు.

గ్రానైట్ సమస్యలపై అధ్యయనం..

◗ ప్రత్యేక కమిటీ ఏర్పాటు

◗ వారంలో నివేదిక అందజేయాలని నిర్ణయం

న్యూస్‌టుడే, చీమకుర్తి

చీమకుర్తి ప్రాంతంలోని గ్రానైట్ పరిశ్రమలు

ఉమ్మడి ప్రకాశం, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో విస్తరించి గ్రానైట్ సమస్యలపై అధ్యయనం కోసం మూడు రంగాలకు చెందిన ప్రతినిధులతో కలిపి కమిటీ ఏర్పాటు చేస్తూ గనులశాఖ సంచాలకులు (డీఎంజీ)డబ్ల్యూబీ చంద్రశేఖర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. పరిశ్రమల సమస్యలపై భూగర్భ గనుల శాఖ మంత్రి తదితరులతో జరిగిన చర్చలు, ఆయా ప్రాంతాలకు చెందిన చిన్న తరహా గ్రానైట్ పరిశ్రమల యజమానుల సంఘాల వారు అందజేసిన వినతుల నేపథ్యంలో ఈకమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

సభ్యులుగా అధికారులు, సంఘాల ప్రతినిధులు

గనుల శాఖ అధికారులు, చిన్నతరహా గ్రానైట్ పరిశ్రమల యజమానుల సంఘాల ప్రతినిధులు, ఏఎంఆర్‌సంస్థ ప్రతినిధులను ఈకమిటీలో సభ్యులుగా నియమించారు. గనుల శాఖ సంయుక్త సంచాలకులు డి.శ్రీనివాసరావు ఈకమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. డిప్యూటీ డైరెక్టర్ జి.శ్రీనివాస చౌదరి, ప్రకాశం జిల్లా గనులశాఖాధికారి టి.రాజశేఖర్, బాపట్ల, పల్నాడు డీఎంజీవోలు బి.రామచంద్ర, వి.నాగినిలు గనుల శాఖ నుంచి ఈకమిటీలో సభ్యులుగా ఉన్నారు.

◗ ఇక చిన్నతరహా గ్రానైట్ పరిశ్రమల యజమానుల నుంచి కాట్రగడ్డ రమణయ్య, యర్రగుంట్ల శ్రీనివాసరావు (చీమకుర్తి) పి.సురేష్, పి.సుబ్బరామయ్య (మార్టూరు), వి.రాధాకృష్ణ, వై.జీవన్ రెడ్డి(పల్నాడు), వి.ఆంజనేయులు, చైతన్య కృష్ణ(చిలకలూరిపేట)ఏపీఐసీ సెజ్ యూనిట్ నుంచి ఎస్.నాగ మహేశ్వరరావు, ఏఎంఆర్ సంస్థ నుంచి డి.విశ్వనాథ రాజు, బి.నాగేశ్వరరావులు సభ్యులుగా ఉన్నారు.

◗ ఆయా జిల్లాలోని గ్రానైట్ పరిశ్రమల నిర్వహణకు సంబంధించి గతంలో ఉన్న పరిస్థితులు, ప్రస్తుత పరిస్థితులు, శ్లాబ్ విధానం, సీనరేజి విషయం తదితర అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేసి వారం రోజుల్లో నివేదిక అందజేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

(c) eenadu

రేపు 'ఈటీవీ' కార్తిక దీపోత్సవం

పరిమిత సంఖ్యలో నేడు ఎంట్రీ పాసుల పంపిణీ

కార్తిక మాసం శివకేశవులిద్దరికీ ప్రీతికరమైంది. ఈ మాసంలో దీపారాధనకు విశేష ప్రాధాన్యత ఉంది. ఇంతటి పవిత్రమైన నెలలో దీపారాధన చేస్తే తెలియక చేసిన పాపాలు కూడా నశిస్తాయని శాస్త్రవచనం. అపార పుణ్య సముపార్జనకు ఇదో మార్గమని భక్తుల విశ్వాసం. సముద్రతీరానికి సమీపంలో గల ముత్తుకూరులోని సైన్స్ మత్స్య కళాశాల ప్రాంగణంలో ఈ నెల 9వ తేదీ ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ, ఈటీవీ లైఫ్ ఆధ్యాత్మిక ఛానళ్ల ఆధ్వర్యంలో కార్తిక దీపోత్సవం జరగనుంది. మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆతిథ్యంలో జరుగుతున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి సంబంధించిన ఎంట్రీ పాసులు నేటి (శనివారం) మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య సైన్స్ మత్స్య కళాశాల వద్ద పంపిణీ చేస్తారు. మహిళలకు మాత్రమే దీపారాధనకు అవకాశం ఉంది. ప్రవేశం, పూజా సామగ్రి ఉచితం.

సమయం: రేపు (ఆదివారం) సాయంత్రం 5 గంటలకు
స్థలం: సైన్స్ మత్స్యకళాశాల, ముత్తుకూరు.

ఈటీవీ ఆంధ్ర ప్రదేశ్ | ఈటీవీ తెలంగాణ | ఈటీవీ Life

ఈ ఛానళ్లలో ప్రత్యక్ష ప్రసారం రేపు సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు.

కలెక్టరేట్‌లో లిఫ్ట్ ప్రారంభం

నెల్లూరు(కలెక్టరేట్) : కలెక్టరేట్‌కు వచ్చే వృద్ధులు, దివ్యాంగులు, ప్రజల సౌకర్యార్థం లిఫ్ట్‌ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. శుక్రవారం ఆయన నూతన లిఫ్ట్‌ను ప్రారంభించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్న సుప్రీంకోర్టు ఉత్తర్వులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టామన్నారు.

సమీక్షిస్తారా.. సరిపెడతారా!

నేడు జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం

ఈనాడు, నెల్లూరు: జిల్లాలో ఎరువుల కొరత రైతులను వేధిస్తోంది. కొందరు వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నా.. సంబంధిత అధికారులు అటు వైపు కన్నెత్తి చూడటం లేదు. ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులు జలకళను సంతరించుకోగా- వాటి కట్టల పటిష్ఠతపై మాత్రం సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సర్వేపల్లి జలాశయం ప్రమాదకరంగా మారింది. పేదలకు ఇళ్లు కట్టిస్తామని కొందరు గుత్తేదారులు, అధికారులు దోచుకున్నా పట్టించుకునేవారే కరవయ్యారు. పారిశుద్ధ్యం లోపించి.. దోమలు విజృంభిస్తున్నా.. గత పాలకులు పంచాయతీ నిధులను కొల్లగొట్టినా ప్రజాప్రతినిధులకు చీమ కుట్టినట్లయినా అనిపించడం లేదు. వర్షాలకు రోడ్లు గుంతలుగా మారాయి. ఇంకా జిల్లా ప్రజలను వేధిస్తున్న సమస్యల పరిష్కారానికి వేదిక వంటి జిల్లా సమీక్ష సమావేశం.. గత రెండుసార్లు మొక్కుబడిగా సాగింది. ఇన్‌ఛార్జి మంత్రితో పాటు జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలెక్టర్, ఇతర అధికారులు, నాయకులు పాల్గొనే ఈ కార్యక్రమం నామమాత్రంగా జరగడంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో శనివారం జడ్పీ సమావేశ మందిరంలో జరిగే డీఆర్సీ సమావేశమైనా సక్రమంగా జరిగేనా అన్న మాట సర్వత్రా వినిపిస్తోంది.

తొలిసారి	రెండోసారి
గత ఏడాది నవంబరు 3వతేదీ	జులై 23వ తేదీ
సమీక్షించాల్సిన శాఖలు: 17	18
జరిగిన సమయం: 2 గంటలు	2.30 గంటలు
సమీక్షించిన శాఖలు: 5	2 (వ్యవసాయం, సాగునీటి రంగం)
డీఆర్సీ నిర్వహణ	

అధికారుల తీరుపైనా.. విమర్శలు

అజెండా కాపీలు అరకొరగా ముద్రించడం.. శాఖలపై సమీక్ష జరిగేటప్పుడు స్క్రీన్‌పై వివరాలు చూపిస్తున్నా.. వాటికి అడ్డుగా పలువురు నిల్చొని ఉండటం గందరగోళానికి దారితీస్తోంది. స్థానిక ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాల్లోని సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకువెళుతున్నప్పుడు వెనుకవైపు కూర్చున్న అధికారుల్లో కొందరు గుసగుసలాడుతుండటం.. సమావేశానికి హాజరైన కొందరు అధికారులు అవసరమైన సమాచారం తీసుకురాకపోవడం తదితరాలు ప్రతిసారి జరిగేవే. ఈసారైనా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి పెట్టి.. ప్రజలకు మేలు జరిగే అంశాలపై దృష్టిసారించాల్సిన అవసరం ఉంది.

దృష్టిసారించాల్సినవి ఎన్నో!

- సోమశిల జలాశయం అప్రాన్ పనులను స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిశీలించారు. అవసరమైన నిధులు మంజూరు చేస్తామని చెప్పినా.. ఇప్పటికీ పూర్తి కాలేదు. భారీగా నీరు వదిలితే పరిస్థితి ఏమిటన్న ఆందోళన వ్యక్తమవుతోంది.
- నెల్లూరు నగరంలో విలీనమైన గ్రామాలకు తాగునీటి సౌకర్యంతో పాటు కావలి, బుచ్చిరెడ్డిపాలెం, అల్లూరు మున్సిపాలిటీల్లో తాగునీటి సరఫరా కోసం రూ. 676 కోట్లు మంజూరైనట్లు చెబుతున్నా.. పనులు వేగంగా జరగడం లేదు.
- జల్‌జీవన్ మిషన్ పనులు ఎప్పుడో ఆగిపోయాయి. పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్లు పనిచేయక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. నాడు-నేడు కింద గత ప్రభుత్వం ప్రారంభించి.. అసంపూర్తిగా వదిలేసిన అదనపు తరగతి గదులను కొలిక్కి తేవాల్సిన అవసరం ఉంది.
- నెల్లూరు నగరంలో రూ. 83.70 కోట్లతో చేపట్టిన సర్వేపల్లి కాలువ రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు మధ్యలోనే ఆగిపోయాయి.

పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

హాకీ.. మాకులేరు సాటి

నెల్లూరు (క్రీడా విభాగం), న్యూస్‌టుడే: భారత హాకీ శత జయంతి ఉత్సవాలను శుక్రవారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. జిల్లా హాకీ సంఘం ఆధ్వర్యంలో తొలుత సీనియర్ క్రీడాకారులు మాగుంట సుబ్బరామిరెడ్డి విగ్రహం వద్ద నుంచి ఏసీ క్రీడా మైదానం వరకు ర్యాలీ చేశారు. అనంతరం హాకీ పోటీలు నిర్వహించి.. విజేతలకు బహుమతులు అందజేశారు. వరంగల్ ఆర్‌పీసీ నుంచి వచ్చిన పూర్వ హాకీ క్రీడాకారుడు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బాబు ఆగస్టిన్, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎం.పాండురంగారావు, జిల్లా ఒలింపిక్ సంఘం కార్యదర్శులు మహేశ్వర రెడ్డి, గురుప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం నాయకులు, సీనియర్ క్రీడాకారుడు పి.థామస్ పీటర్‌లు హాకీ క్రీడ ఔన్నత్యాన్ని వివరించారు. పోటీల్లో మొదటి స్థానంలో నిలిచిన పురుషుల స్టేడియం జట్టుకు, రన్నరప్ శ్రీకొలను జట్టుకు అతిథులు, సీనియర్ మహిళా క్రీడాకారిణి కోటేశ్వరమ్మ, శేషయ్య, కమల తదితరులు బహుమతులు అందజేశారు. జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు వాసు, కోచ్ చందు, సీనియర్ క్రీడాకారులు డానియేల్ దివాకర్, సురేష్, నాగేంద్ర, పద్మజ, సుమతి, జిల్లా హాకీ సంఘం కార్యదర్శి పి. జగన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతకు నీళ్లు.. కూలిన గూళ్లు

కావలిలోని ముసునూరు లేఅవుట్‌లో మరోసారి ఘటన

ఈనాడు, నెల్లూరు: వైకాపా ప్రభుత్వ హయాంలో ఇళ్లు కాదు.. ఊళ్లే కడుతున్నామని తెగ ప్రగల్భాలు అప్పటి ప్రజాప్రతినిధులు, నాయకులు.. పేదల ఇళ్ల నిర్మాణం పేరుతో వారి ప్రాణాలతో చెలగాటం ఆడారు. పునాదుల నుంచి పైకప్పు వరకు అన్ని దశల్లో నాణ్యతను తీసికట్టుగా మార్చారు. అందుకు నిదర్శనం.. కావలి పట్టణ పరిధిలోని ముసునూరు మెగా లేఅవుట్‌లోని పరిస్థితి. ఇక్కడ ఆప్షన్-3 కింద వైకాపా అనుయాయులనే గుత్తేదారుగా ఎంపిక చేశారు. ఇసుక ఎక్కువ వాడి, సిమెంట్ తగ్గించి ఇళ్లు కట్టినా గత ప్రభుత్వంలో పట్టించుకున్నవారు లేరు. ఇటుకల తయారీకి వాడే సిమెంట్‌లోనూ బూడిద కలిపారనే విమర్శలు ఉన్నాయి. ఆ చర్యల ఫలితంగా ప్రారంభానికంటే ముందే ఇళ్లు పడిపోతున్నాయి. ఇటీవల మొంథా తుపాను ప్రభావంతో ఈ లేఅవుట్‌లో రెండు పడిపోగా.. పలు ఇళ్లకు పగుళ్లు వచ్చాయి. ఇదే లేఅవుట్‌లో 2023 నవంబరులో కురిసిన వర్షాలకు ఆరు గృహాలు దెబ్బతిన్నాయి. రెండు, మూడు ఇళ్ల పిల్లర్లు వంగిపోయాయి. చువ్వలు బయటకు వచ్చాయి. తిరిగి అదే పరిస్థితి నెలకొనడం.. సిమెంట్ రాళ్ల మధ్య వేసిన సిమెంట్, ఇసుక మిశ్రమం పిండిలా రాలిపోతుండటం అధికారులు, పాలకుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనంగా కనిపిస్తోంది. దీనిపై గృహ నిర్మాణ శాఖ ఏఈ నరేంద్ర వివరణ కోరగా.. గుత్తేదారు ఆ ఇంటిని సరిగా కట్టకపోతే తామే పడేయించామని, సక్రమంగా కట్టిస్తామని చెప్పడం గమనార్హం.

కూలగా.. కుప్పపోసిన సిమెంటు ఇటుకలు

అడగరులే.. ఆక్రమిద్దాం!

నిద్ర నటిస్తున్న యంత్రాంగం

ప్రభుత్వ భూమిని చదును చేసిన ఆక్రమణదారులు

మర్రిపాడు, న్యూస్‌టుడే: మర్రిపాడు మండలంలో భూ ఆక్రమణదారులు పేట్రేగిపోతున్నారు. అధికారుల హెచ్చరిక బోర్డులను సైతం బేఖాతరు చేస్తూ యథేచ్ఛగా ప్రభుత్వ భూముల కబ్జాకు పాల్పడుతున్నారు. 'రెవెన్యూ' నిష్క్రియాపరత్వం.. రాజకీయ ఒత్తిళ్లు ఇందుకు ఆజ్యం పోస్తుండగా- ఇదే పరిస్థితి కొనసాగితే ప్రజా అవసరాలకు అంగుళం కూడా మిగలదన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

పలు గ్రామాల్లో..

- కదిరినేనిపల్లిలో 100 ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురయ్యాయి. చదును చేయడం.. ఏదో ఒక పంట వేసి అధీనంలో ఉంచుకోవడం ఇక్కడ పరిపాటిగా మారగా.. ఫిర్యాదు అందితే తప్ప పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.
- పొంగూరులో ఓ నాయకుడు ఇటీవల 40 ఎకరాల వరకు చదును చేసి.. జామాయిల్ మొక్కలు నాటారు. విషయం తెలిసినా.. మనకెందుకులే అన్నట్లు అధికారులు మిన్నకుండిపోతున్న పరిస్థితి.
- సన్నువారిపల్లిలో 100 కుటుంబాలు ఉండగా.. 50 కుటుంబాలు 700 ఎకరాలను చదును చేసి జామాయిల్, పొగాకు పంటలు సాగు చేశారు. సింగనపల్లి, కంపసముద్రం, ఇర్లపాడు రెవెన్యూలో 1500 ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమణదారులపరమయ్యాయి.

అల్లంపాడు రెవెన్యూలోని మర్రిపాడులో సుమారు 20 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు యత్నించగా.. సెప్టెంబరు 23న 'ప్రభుత్వ భూములపై కన్ను' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన ఆర్డీవో పావని, ఇన్‌ఛార్జి తహసీల్దారు అనిల్ కుమార్ ఆక్రమిత భూములను పరిశీలించారు. ప్రభుత్వ భూములుగా పరిగణించి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. కానీ, ఆక్రమణదారులు హెచ్చరిక బోర్డును సైతం బేఖాతరు చేస్తూ రాత్రికి రాత్రే యంత్రాలతో చదును చేసి పంట వేసేందుకు సిద్ధమయ్యారు.

ఎవరినీ ఉపేక్షించం

ప్రభుత్వ భూమిలోకి ఎవరినీ అనుమతించేది లేదు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటాం. ఇటీవల పలువురిపై కేసులు నమోదు చేశాం. - అనిల్‌కుమార్, ఇన్‌ఛార్జి తహసీల్దారు, మర్రిపాడు

ఒకే ఫోన్ నంబరు వందల అసెస్‌మెంట్లు!

కార్యదర్శి సస్పెన్షన్.. మరో నలుగురికి షోకాజ్ నోటీసులు

స్వర్ణ పోర్టల్‌లో వివరాలు సరిచూస్తున్న సిబ్బంది

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: పంచాయతీల్లో కొందరు కార్యదర్శుల నిర్లక్ష్యం బహిర్గతమైంది. రాష్ట్ర అధికారులే ఆ విషయాన్ని గుర్తించి ఆరా తీయడంతో కంగుతినడం అందరి వంతైంది. ఆ నిర్లక్ష్యం తారస్థాయికి చేరినా గ్రామ, మండల, జిల్లాస్థాయి అధికారులు గుర్తించకపోవడం చర్చనీయాంశమైంది. ఈ క్రమంలో జిల్లాకు చెందిన ఓ కార్యదర్శిపై సస్పెన్షన్ వేటు పడగా.. నలుగురికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

అంతటా అదేతీరు

పన్ను వసూళ్లకు ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టిన ప్రభుత్వం.. స్వర్ణ పంచాయతీల పేరిట పోర్టల్‌ను రూపొందించి.. అసెస్‌మెంట్‌దారుల వివరాలు డిజిటలైజ్ చేయాలని ఆదేశించింది. ఇంత వరకు బాగానే ఉన్నా.. క్షేత్రస్థాయిలో కొందరు కార్యదర్శులు వందల అసెస్‌మెంట్లకు ఒకే ఫోన్ నంబరు నమోదు చేశారు. ఉన్నతాధికారులు రెండు రోజుల కిందట జరిగిన జూమ్ కాన్ఫరెన్స్‌లో ఈ విషయాన్ని వెల్లడించారు. దాంతో అశ్రద్ధ వహించిన ఉదయగిరి, పెదపవని, అనుమసముద్రంపేట, పొదలకూరు, తాటిపర్తి గ్రామాల కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. పొదలకూరు పంచాయతీలో 90 శాతం ఇదే పరిస్థితి ఉండటాన్ని తీవ్రంగా పరిగణించిన అధికారులు.. ఆ కార్యదర్శిని సస్పెండ్ చేశారు.

పంచాయతీ	మొత్తం అసెస్‌మెంట్లు	ఒకే నంబరుతో నమోదు
ఉదయగిరి	3148	2764
పెదపవని	981	737
ఏఎస్‌పేట	1443	817
తాటిపర్తి	1464	608

- ఈ విషయమై డీపీవో శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో ఒకే చరవాణి నంబరుతో అనేక మంది అసెస్‌మెంట్లను నమోదు చేశారని.. వారిపై చర్యలకు సిద్ధంగా ఉన్నామన్నారు.

జన హృదయ గీతమై...

చేజర్లలో త్రివర్ణ పతాకాలతో ర్యాలీ

స్వాతంత్ర్య ఉద్యమంలో అనిర్వచనీయ స్ఫూర్తిని రగిలించిన వందేమాతరం గీతాన్ని బంకించంద్ర ఛటర్జీ రచించి 150 ఏళ్లు అయిన సందర్భంగా శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు, ఉద్యోగులు, అధికారులు, అనధికారులు జాతీయ జెండాలు చేతబట్టి.. వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఆ స్ఫూర్తిని.. దీప్తిని కొనసాగిస్తామని ప్రతినబూనారు. కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఇతర అధికారులు పాల్గొన్నారు. - నెల్లూరు(కలెక్టరేట్)

వందేమాతరం ఆలపిస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our NELLORE BRANCH

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
FT WA	40	2,50,000	1,00,00,000
FT D	40	50,000	20,00,000
FT N	40	12,500	5,00,000
LT X	50	20,000	10,00,000

Please Contact Branch Manager Mr.K.NAGESH BABU, for further details.
Mobile No. 8008143425, Landline: 0861-2328451.

ఉన్నవి దాచి.. కొత్తవాటికి పోటీ!

పనులు చేయాల్సిన ఆత్మకూరు రోడ్డు

ఈనాడు, నెల్లూరు: అధికారమే అండగా కొందరు కాంట్రాక్టర్లు రెచ్చిపోయారు. అర్హత లేకపోయినా టెండర్లు దక్కించుకునేందుకు అడ్డదారులు తొక్కారు. చివరకు దీనిపై ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫిర్యాదులు అందడంతో విచారణ మొదలైంది. సదరు గుత్తేదారుతో పాటు.. సహకరించిన అధికారుల్లో ఆందోళన మొదలైంది.

సీఎంవోకు ఫిర్యాదు

ఆత్మకూరు పట్టణంలోని ముంబయి హైవే నుంచి వెళ్లే రోడ్డు నిర్మాణం కోసం నాబార్డు నిధులు మంజూరయ్యాయి. రూ. 6.30 కోట్లతో అభివృద్ధి చేయనున్న ఈ పనులకు ఓ గుత్తేదారు ఇతరులెవరూ పోటీకి రాకుండా దక్కించుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. చివరకు అనుకున్నట్లు ఆయనే దక్కించుకున్నా.. నిబంధనల మేరకు టెండరు దాఖలు చేశారా? అంటే అదీ లేదు. దాంతో ఇతర ప్రాంతాల్లో చేస్తున్న ఆన్‌హ్యాండ్ వర్కులను చూపించలేదని కొందరు సీఎంవోకు ఫిర్యాదు చేశారు. తెలంగాణతో పాటు కర్నూలు, నెల్లూరు జిల్లాలో బిడ్ కెపాసిటీకి మించి ఇప్పటికే పనులు చేస్తుండగా.. తాము నష్టపోతున్నామని ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది.

- దీనిపై పంచాయతీరాజ్ ఎస్ఈ కోటేశ్వరరావు మాట్లాడుతూ.. ఆన్‌హ్యాండ్ వర్కులను దాచిపెట్టి టెండరు వేయడం నిబంధనలకు విరుద్ధమేనన్నారు. సదరు గుత్తేదారుపై వచ్చిన అభియోగాల ఆధారంగా.. సంబంధిత శాఖ అధికారులకు వివరాలు తెలపాలని లేఖ రాసినట్లు వెల్లడించారు. వారి నుంచి వచ్చిన సమాచారం ఆధారంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

క్షత్రియ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు క్షత్రియ కుల అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', క్షత్రియ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహాలకు ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (నవంబర్ 8, శనివారం) రేపు (నవంబర్ 9, ఆదివారం) ఉ. 9 గం. నుండి సా. 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91547 72006 91543 66099 ఫోన్ నెంబర్లు సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫోటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు లేదా క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

నూతన ఆవిష్కరణలతో గుర్తింపు

విద్యార్థుల్లో పోటీతత్వం ఉండాలని, నూతన ఆవిష్కరణలు చేపట్టాలని జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.బాలాజీరావు తెలిపారు. నగరంలోని సంతపేటలోని సెయింట్ జాన్స్ ఇంగ్లిష్ మీడియం స్కూల్లో వృత్తివిద్యా కోర్సుల విద్యార్థులకు శుక్రవారం జిల్లా స్థాయి ప్రదర్శనలు, పోటీలు నిర్వహించారు. డీఈవో ప్రదర్శనను ప్రారంభించారు. విద్యార్థులు చేపట్టిన పలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రదర్శనలు ఏర్పాటు చేసిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

కార్యక్రమంలో సమగ్రశిక్షా అభియాన్ ప్రాజెక్టు ఏపీసీ వెంకటసుబ్బయ్య, ఏఎంవో సుధీర్‌బాబు తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య)

లక్ష దీపోత్సవంలో భక్తులు.. కార్యక్రమంలో పాల్గొన్న కాశీ క్షేత్ర తపోవన పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతి స్వామి, ఎంపీ వేమిరెడ్డి దంపతులు, మంత్రి ఆనం, ఎమ్మెల్యే సోమిరెడ్డి, నుడా ఛైర్మన్ శ్రీనివాసులురెడ్డి తదితరులు

దీప శోభితం

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: నగరంలోని వీఆర్‌సీ మైదానంలో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లక్ష దీపోత్సవ కార్యక్రమం రెండో రోజైన శుక్రవారం వేడుకగా జరిగింది. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి దంపతులతో కలిసి ఉదయం జరిగిన పూజల్లో పాల్గొన్నారు. కాశీక్షేత్ర తపోవన పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతి స్వామీజీ కార్తిక మాసం విశిష్టతను వివరించారు. మంత్రి ఆనం, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నుడా ఛైర్మన్ శ్రీనివాసులురెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. రాత్రి జరిగిన కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు, శ్రీశైలం బోర్డు సభ్యులు వేమిరెడ్డి కోటారెడ్డి పాల్గొన్నారు.

SUITINGS SHIRTINGS READYMADES 81 years

వివాహాది శుభకార్యములకు సరికొత్త విస్తృతశ్రేణి వస్త్రాలకు

విచ్చేయండి.. మీ అభిమాన...

ఆథరైజ్డ్ డీలర్ Raymond

మాడరన్ స్టోర్స్

ట్రంకురోడ్డు, నెల్లూరు. ☎ 0861 - 2326462

ఆదివారం షాపు తెరువబడును

రూ.2 లక్షల విలువైన రేషన్ బియ్యం పట్టివేత

బియ్యాన్ని పట్టుకున్న అధికారులు

పొదలకూరు, న్యూస్‌టుడే: వెంకటగిరి నుంచి నెల్లూరుకు రేషన్ బియ్యాన్ని వాహనంలో అక్రమంగా తరలిస్తుండగా శుక్రవారం రాత్రి మరుపూరు గ్రామం వద్ద విజిలెన్స్ సీఐ సుభాని, పొదలకూరు పౌరసరఫరాల డీటీ రవి తనిఖీలు నిర్వహించి పట్టుకున్నారు. విజిలెన్స్ సీఐ సుభాని మాట్లాడుతూ 111 బస్తాల్లో సుమారు 4170 కిలోల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.2 లక్షలకు పైగా ఉంటుందన్నారు. బియ్యాన్ని తరలిస్తున్న సతీష్, వాహన డ్రైవర్ సాల్మన్‌పై 6ఏ కేసు నమోదు చేశామన్నారు.

నిద్దరోతున్న నిఘా.. దొంగల పాగా

ప్రయాణికుల ప్రాంగణాల్లో చోరీలు

నెల్లూరు బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ

స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఆర్టీసీలో ఉచిత రవాణా వసతి కల్పించడంతో బస్టాండ్లన్నీ వారితో రద్దీగా మారాయి. ఇదే సమయంలో చోరీలు పెరిగాయి. దొంగలను పసిగట్టేందుకు బస్టాండ్లలో నిఘా వ్యవస్థ లేదు. కొన్నిచోట్ల సీసీ కెమెరాలు లేవు. ఉన్నవి అలంకార ప్రాయంగా ఉన్నాయి. ఆర్టీసీ, పోలీసు అధికారులు స్పందించి పటిష్ఠ నిఘా ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(ఆర్టీసీ), ఉదయగిరి, ఆత్మకూరు, కావలి, కందుకూరు పట్టణం, రాపూరు

మార్పుతో సమస్య

కావలి ఆర్టీసీ బస్టాండ్‌లో దుకాణదారులు, ఐరసం నుంచి రూ.10వేల వంతున రూ.1.60 లక్షలు వసూలు చేసి 12 ప్లాట్‌ఫాంల్లో 12 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కావలి, ఒంగోలు ప్లాట్‌ఫామ్ మధ్య ఎక్కువగా చోరీలు జరుగుతున్నాయి. అల్లూరు, పెదపవని ప్లాట్‌ఫాంల్లోని రెండింటిని తొలగించి కావలి, ఒంగోలు ప్లాట్‌ఫామ్‌ల వద్ద ఏర్పాటు చేశారు. అల్లూరు, పెదపవని ప్లాట్‌ఫామ్‌లో నిఘా లోపించింది.

నెల్లూరు బస్టాండ్‌లో పని చేయని సీసీ కెమెరాలు

ఒక్కటీ లేదు

ఉదయగిరి ఆర్టీసీ డిపో, బస్టాండులో సీసీ కెమెరాలు అందుబాటులో లేవు. ఏదైనా చోరీ జరిగినా గుర్తించేందుకు అవకాశం లేదు. ఇక్కడి నుంచి నిత్యం 50కి పైగా బస్సులు వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటాయి.

ఉన్నవి రెండూ పనిచేయవు

కందుకూరు ఆర్టీసీ డిపో నుంచి నిత్యం 64వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో గతంలో ఏర్పాటుచేసిన రెండు సీసీ కెమెరాలు ప్రస్తుతం వినియోగంలో లేవు. ఇటీవల బస్సెక్కుతుండగా ఓ విద్యార్థిని డిపోనకు రాగా.. చేతిలో ఉన్న బ్యాగును ఓ వ్యక్తి లాక్కుని పరారయ్యాడు. స్థానికులు కేకలు వేయడంతో వదిలి పారిపోయాడు. నిందితుడిని గుర్తించడం పోలీసులకు కష్టమైంది.

మరో నాలుగు అవసరం

ఆత్మకూరు పట్టణంలో పురపాలక బస్టాండ్ నుంచే ఆర్టీసీ బస్సుల రాకపోకలు ఉంటాయి. ఇక్కడ 16 కెమెరాలు ఉన్నాయి. మరో నాలుగు అవసరం ఉంది. సులభ్ కాంప్లెక్స్ ప్రాంతంలో రెండు, అన్నక్యాంటీన్ ప్రాంతంలో రెండు ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

రక్షణపై దృష్టి పెడుతున్నాం

ప్రయాణికుల రక్షణ దృష్ట్యా నెల్లూరు రీజియన్ పరిధిలోని అన్ని డిపోల్లో సీసీ కెమెరాలు ఉన్నాయి. బస్టాండ్లలో ఆర్టీసీ సెక్యూరిటీ సిబ్బందితో పాటు పోలీసులను ఏర్పాటు చేసి రక్షణ కల్పిస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణాశాఖ అధికారి షేక్ షమీమ్ తెలిపారు.

కోతుల కారణంగా మరమ్మతులు

రాపూరు ఆర్టీసీ బస్టాండ్‌లో గతంలో ఎక్కువగా చోరీలు జరిగేవి. దాంతో 8 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిల్లో కోతుల కారణంగా నాలుగు మరమ్మతులకు గురయ్యాయి.

Happyyou Clinic

Dr. Subram Sannapareddy
MBBS, MD Psychiatrist

భయాందోళన, దిగులు, ఒ.సి.డి., విపరీతమైన ఆలోచనలు, నిద్ర సమస్యలు, సెక్స్ సమస్యలు, విపరీతమైన భయం, మద్యపాన, పొగత్రాగు వ్యసనాలకు చికిత్స, వివిధ ప్రవర్తన, చిన్న పిల్లలు మరియు వృద్ధులలో మానసిక సమస్యలకు చికిత్సతో పాటు కౌన్సెలింగ్ ఇవ్వబడును.

16-6-14, 2వ వీధి, వేదంవారి అగ్రహారం, విజయమహల్ గేట్, నెల్లూరు.

81429 99996, 70939 34225

జాతీయ రహదారిపై ప్రమాదం

నలుగురు ఉపాధ్యాయులకు గాయాలు

కొడవలూరు, న్యూస్‌టుడే: నార్తురాజుపాళెం టపాతోపు వద్ద వ్యాను, కారు శుక్రవారం ఢీకొన్న ఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసుల కథనం మేరకు... కొడవలూరు మండలం నార్తురాజుపాళెం జాతీయ రహదారిపై టపాతోపు వద్ద ప్రభుత్వ ఉపాధ్యాయులు సకాలంలో పాఠశాలకు హాజరు కావాలని ప్రత్యేక వాహనంలో ఏడు మంది ఉపాధ్యాయులు నెల్లూరు నుంచి విడవలూరు మండలానికి వెళుతున్నారు. జాతీయ రహదారిపై టపాతోపు క్రాస్ దాటుతుండగా కావలి నుంచి నెల్లూరు వైపు వెళుతున్న కారు ఢీకొంది. వ్యాన్‌లో ప్రయాణిస్తున్న విడవలూరు మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయిని శ్రీలక్ష్మి తలకు తీవ్రగాయమైంది. వెంకటేశ్వర్లు, భారతి, రవికుమార్‌కు గాయాలవగా.. మిగిలిన ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను 108 ద్వారా నెల్లూరు నగరంలోని వైద్యశాలకు తరలించారు. తలకు తీవ్రగాయమైన ఉపాధ్యాయిని శ్రీలక్ష్మి నెల్లూరులోని ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతోంది. ఉపాధ్యాయుడు శ్రీనివాసులు ఇచ్చిన ఫిర్యాదుతో ఎస్సై కోటిరెడ్డి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ. 11,546
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 92,368
వెండి గ్రాము :	రూ. 158.90

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	124
లేయర్	120
బ్రాయిలర్స్	224
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	250
లేయర్ మాంసం	204

భార్య హత్య కేసులో జీవిత ఖైదు

నెల్లూరు(లీగల్), న్యూస్‌టుడే: కుమార్తె ప్రేమ వివాహం విషయమై భార్యను హత్య చేసిన కేసులో రాపూరు శ్రీనివాసులు అనే వ్యక్తికి జీవిత ఖైదుతో పాటు రూ.వేయి జరిమానా విధిస్తూ నెల్లూరు 8వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎం.ఎ.సోమశేఖర్ శుక్రవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. మనుబోలు మండలం కేఆర్‌పురం గ్రామానికి చెందిన నిందితుడు ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈయన కుమార్తె సాయి అనే యువకుడిని ప్రేమించి.. ఇంటి నుంచి వెళ్లిపోయింది. కుమార్తె ప్రేమ వ్యవహారం భార్యకు తెలిసినా తనకు చెప్పలేదని, వారు వెళ్లిపోయేందుకు సహకరించిందని శ్రీనివాసులు పగ పెంచుకున్నాడు. ఆ క్రమంలో భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతుండేవి. 2018 జులై 1న కుమార్తెకు ఫోన్ చేసి ఇంటికి రమ్మని పిలవగా.. ఆమె వారిని నెల్లూరు అయ్యప్పస్వామి గుడి వద్దకు రమ్మని చెప్పింది. రాత్రి 9.45 గంటల ప్రాంతంలో కుమార్తెను కలిసి ఇంటికి రావాలని కోరగా నిరాకరించింది. అనంతరం ఆటోలో స్వగ్రామానికి తిరుగుపయనమయ్యారు. కొండూరు సత్రం వద్ద జాతీయ రహదారిపై ఆటోను ఆపి.. కుమార్తె విషయమై దంపతులు ఇద్దరూ ఘర్షణ పడ్డారు. ఆగ్రహంతో శ్రీనివాసులు ఆటో జాకీ రాడ్‌తో భార్య రమణమ్మ తలపై విచక్షణా రహితంగా దాడి చేసి హత్య చేశాడు. మరుసటి రోజు వడ్లపూడి వీఆర్వో దగ్గరకు వెళ్లి.. హత్య విషయం తెలిపి లొంగిపోయాడు. వీఆర్వో గుణశేఖర్ ఫిర్యాదు మేరకు మనుబోలు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువైంది. ప్రాసిక్యూషన్ తరఫున అడిషనల్ పీపీ రఫీ మాలిక్ కేసు వాదించారు.

కార్తీక మాస స్పెషల్ ఆఫర్..

న్యూ హ్యాండ్లూమ్ & హ్యాండిక్రాఫ్ట్ ఎక్స్‌పో-2025

సరికొత్త డిజైన్లకై నేడే విచ్చేయండి.. ఇండియన్ క్రాఫ్ట్

ప్రారంభం : ది. 03-11-2025న

సమయం: ఉదయం 10.30 నుండి రాత్రి 9.30 వరకు

EXHIBITION - CUM - SALE

Exhibition-Cum-Sale of Over 10,000 Varieties of Handlooms & Handicrafts from All over the Country

Org. By: Sangeeta Handlooms & Hathkargha Welfare Society, Lucknow

BOOKS at 99/- 150/- 199/- 250/- 299/-

VENUE: కస్తూరిదేవి గార్డెన్ ఎదురుగా, Near KVR పెట్రోల్ బంక్, నెల్లూరు (A.P.) - 524003.

ప్రత్యామ్నాయం.. నిర్లక్ష్యం

బస్సుల్లో కనిపించని ఎఫ్‌డీఎస్‌ఎస్, ఎఫ్‌ఏఎస్‌ఎస్‌లు

అగ్నిప్రమాదాల నివారణకు వినియోగించే డీసీపీ సిలిండర్‌ను తనిఖీ చేస్తున్న అధికారులు

న్యూస్‌టుడే, కావలి, నెల్లూరు(రవాణా)

బస్సుల్లో అగ్నిప్రమాదాల నివారణకు అధునాతన విధానాలు వస్తున్నా.. అమలు జరగడం లేదు. ఖర్చుతో కూడుకున్నది కావడంతో ఇతర రాష్ట్రాల్లో వాహనాలు కొనుగోలు చేసి ఇక్కడ తిప్పుతున్నారు. ప్రమాదాల నివారణకు ఎఫ్‌డీఎస్‌ఎస్, ఎఫ్‌ఏఎస్‌ఎస్ విధానాలు అమలులో ఉన్నాయి. వాటి గురించి బస్సుల నిర్వాహకులు తెలియదంటున్నారు. ఉన్న ప్రైవేట్ బస్సుల్లో కనీసం అయిదుశాతం వాటికి ఏర్పాటు చేయలేదు. కొందరికి తెలిసినా, అమర్చుకోవాలంటే రూ.3లక్షలు ఖర్చవుతుందని వెనకడుగు వేస్తున్నారు.

ఇతర రాష్ట్రాల అనుమతులతోనే సమస్య

ప్రైవేట్ బస్సుల్లో ఎక్కువ శాతం ఇతర రాష్ట్రాల్లో అనుమతులు పొందినవే ఉన్నాయి. ఎఫ్‌ఏఎస్‌ఎస్, ఎఫ్‌డీఎస్‌ఎస్ విధానం లేకనే పర్మిట్లు ఇస్తున్నారు. రాష్ట్రంలో వాటిని ఏర్పాటు చేసుకుంటేనే అనుమతులు మంజూరు చేస్తున్నారు.

నివారణ చర్యలు తప్పనిసరి

మదాని, ఆర్టీవో, నెల్లూరు, మురళీధర్, రవాణాశాఖ అధికారి, కావలి

అగ్ని ప్రమాదాల నివారణకు బస్సుల యజమానులు ఎఫ్‌డీఎస్‌ఎస్, ఎఫ్‌ఏఎస్‌ఎస్ తప్పక అమర్చుకోవాలి. ఈ విషయం అందరికీ సూచించాం. నిర్ణీత గడువులో అమర్చుకుంటామని హామీ ఇచ్చారు. అలా చేయకుంటే చర్యలు తీసుకుంటాం.

2023 తప్పనిసరి చేసినా..

ఏదైనా అగ్నిప్రమాదం చోటుచేసుకుంటే ఎఫ్‌ఏఎస్‌ఎస్(ఫైర్ అలారమింగ్ సెక్యూరిటీ సిస్టం)విధానం ద్వారా వెంటనే మంటలు అదుపులోకి వస్తాయి. ఇందుకోసం బస్సులో ప్రయాణికులు ఉండే కంపార్ట్‌మెంట్‌లో కనీసం రెండు సెంటీమీటర్ల వ్యాసంతో మూడు సన్నని పైపుల అమరిక ఉంటుంది. వాటి నుంచి మొత్తం బస్సు కంపార్ట్‌మెంట్లలో కనీసం 13 చోట్ల మూతల వంటి ఏర్పాట్లు చేసి ఉండాలి. ప్రమాదం జరిగినప్పుడు వెంటనే రెండు సిలిండర్లలో ఒకటి నీరు, మరోదానిలో డీసీపీ (డ్రై కెమికల్ పౌడర్) పైపులైన్లలోకి వచ్చి మంటలు అదుపులోకి తీసుకొస్తాయి. ఈ విధానం 2023 అక్టోబర్ నుంచి తప్పనిసరి చేశారు.

2019 నుంచి అమలులో..

ఎఫ్‌డీఎస్‌ఎస్ (ఫైర్ డిటెక్షన్ సప్రేషన్ సిస్టం)లో వాహనాల ఇంజిన్‌కు మంటలు అంటుకుంటే వెంటనే అలారం ధ్వని అప్రమత్తం చేస్తుంది. వెంటనే వాహనాల్లో ఉండే ప్రయాణికులంతా వెలుపలకు వచ్చే అవకాశాలు ఉంటుంది. ఇంజిన్ బస్సు కింది వైపు ఉన్నా, అలారం ప్రయాణికులు ఉండే చోట ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఈ విధానాన్ని 2019 ఏప్రిల్ 1 నుంచే వాహనాలకు తప్పనిసరి చేసింది. అంతకుముందు వాహనాలకు కూడా ఈ విధానాన్ని అమర్చుకోవాలని సూచించింది. అయినా పట్టించుకోవడం లేదు.

EENADU eClassifieds

REAL ESTATE

సాక్షి Opp. అల్లీపురం రోడ్డు, ధనలక్ష్మీపురంలో 100 అం||ల కమర్షియల్ ప్లాట్లు, శ్రీహరినగర్, SP ఆఫీస్ దగ్గర కమర్షియల్ బిల్డింగ్స్ అమ్మ|| 7702023359

FLAT FOR SALE

సరస్వతీ నగర్, సాయిదీప్ హైల్యాండ్స్ అపార్ట్‌మెంట్‌లో వెస్ట్ ఫేసింగ్ 3BHK ఫ్లాట్ సెమీ ఫర్నిషెడ్ (4 a/c & 3 గీజర్స్)తో ఫ్లాట్ అమ్మబడును. ✆ 99081 77557

బెంగళూరు KR మార్కెట్ దగ్గర్లో సీగేహళ్ళి గెలాక్సీవన్ గేటెడ్ అపార్ట్‌మెంట్లో 1230 Sft వెస్ట్‌ఫేస్, ఉడ్‌వర్క్, పార్కింగ్. 2BHK అమ్మబడును. 7981958346

HOUSE FOR SALE

87 Ankanas, Duplex House For Sale at LIC Colony, Opposite AMIS School, B.V. Nagar, Nellore, Contact: 9985777633.

LAND FOR SALE

మెగా అవకాడో ఫామ్‌ల్యాండ్ 11సెంట్లు 6లక్షలు. 5వ సం॥- 40 సం||వరకు ఏటా 2-5 లక్షల ఆదాయం. 5ఎకరాల క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్ ✆ 9398621767.

LAND FOR SALE
కోవూరు మండలం చెర్లోపాళెం గ్రామములో (6.62) 6 ఎకరాల 62 సెంట్ల మాగాణి భూమి అమ్మకమునకు కలదు.
సంప్రదించండి.
94419 10462
91777 51401

PLOT FOR SALE

వినుకొండ 133 గజాలు ఇంటి స్థలం కేవలం 99,999/- మాత్రమే. (2.75 సెంట్లు) Spot Registration. Contact Number : 7989476799

నెల్లూరు స్టోన్‌హౌస్ పేట, పప్పులవీధి, వాటర్‌ట్యాంక్‌కి ఎదురుగా, శివాజి నగర్‌కి వెళ్ళురోడ్డులో 15 అం||ల దక్షిణముఖం ఖాళీస్థలం అమ్మబడును. Contact ✆ 94404 02307.

LEASE

Acres 4.157Cents, Highway Facing Land Suitable For International Schools, Colleges and Ware Houses For Lease at Manubolu, Nellore to Chennai Highway, Nellore. Contact Numbers: 9246593399, 9985777633

TO LET

నెల్లూరు మైపాడు రోడ్డు హైవే సర్వీస్ రోడ్డుకు దగ్గరలో 33&40 అం||లు ప్లాట్లలో గోడౌన్ కట్టి అద్దెకు ఇవ్వబడును, ప్లాట్లు అమ్మబడును. అం||:2,25,000. ✆7675815600

నెల్లూరు కస్తూరిబా కాలేజ్ పక్కన శాంతినగర్‌లో గ్రౌండ్ ఫ్లోర్ నందు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అన్ని వసతులతో అద్దెకు కలదు. సంప్ర||: 94914 59161

COMMERCIAL

5000Sq.ft Office Space with lift for rent, Padmavathi Green City NH-16, Opp. Balajinagar, (Vishnu Maruti Car) ✆ 9849048366

Rooms Available for Rent at Mogarala Complex near Sunday Market. Contact Number ✆ 9989047323,9849871543

నెల్లూరు పొగతోటలో విశాలమైన గ్రౌండ్‌ఫ్లోర్ షాపు అద్దెకు కలదు. మెడికల్స్, ఫ్యాన్సీ, ల్యాబ్, ఎక్స్‌రేలకు అనుకూలం. ✆ 83411 44605, 99592 58261.

JOBS

శ్రీ దుర్గ హోటల్ నందు పనిచేయుటకు సప్లయర్, స్టాల్ ప్యాకింగ్, ఫైర్ మెన్ కావలెను. సంప్రదించండి. Contact ✆ 89857 17076, 97013 35689

ప్రముఖ కంపెనీకి అడ్మినిస్ట్రేషన్ వర్క్ (ఎక్స్పీరియన్స్ Male) అభ్యర్థులు కావలెను. Exp:5 Years, Qly: డిగ్రీ / పీజీ. Contact ✆ 89857 17076

FACULTY/ TEACHERS

Wanted Teachers Nursery, 1-5 English, VI to X Biology, SS Sadhana School, Nellore. Contact Number 8143000001

ACCOUNTING

ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు అకౌంటెంట్ కావలెను. Tally 3 Years అనుభవం కలిగి ఉండవలెను. ✆ 8985717076, 7981540612

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే వివరాలకు..

నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 600 Colour : రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank

APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 28.11.2025న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వ్ ధర మరియు ఆమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేది & సమయం: 28.11.2025, మ|| 12.00 గం.ల నుండి సా|| 5.00 గం.ల వరకు

(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) : (1) M/s. శ్రీ శ్రీనివాస స్పిన్‌టెక్స్ (ఇండియా) లిమిటెడ్, డోర్ నెం. 104, కె.ఎస్. రోడ్డు, పెదతాడేపల్లి గ్రామం, [illegible]

తేది: 05.11.2025, స్థలం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

హత్యాయత్నం కేసులో నిందితుడికి పదేళ్ల జైలు

నెల్లూరు(లీగల్): మహిళపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడినట్లు నమోదైన కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడు వీరరాఘవయ్యకు పదేళ్ల జైలుశిక్షతో పాటు రూ.2వేల జరిమానా విధిస్తూ నెల్లూరు 8వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎంఏ సోమశేఖర్ శుక్రవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం తిక్కవరం గ్రామం ఎగువ హరిజనవాడకు చెందిన ఫిర్యాది రాయవరపు వెంకటలక్ష్మి కుటుంబం టిఫిన్ అంగడి నిర్వహిస్తూ జీవిస్తుండేది. అదే గ్రామానికి చెందిన సమీప బంధువైన రాయవరపు వీరరాఘవయ్య.. ఆమె కుటుంబంతో తరచూ గొడవలు పెట్టుకునేవాడు. 2017 సెప్టెంబర్ 30 రాత్రి వెంకటలక్ష్మి ఇంటికి వెళ్లి గొడవపడి ఊరినుంచి వెళ్లిపోవాలని బెదిరించాడు. మరుసటి రోజు తెల్లవారుజామున వీరరాఘవయ్య వెంకటలక్ష్మి ఇంట్లోకి ప్రవేశించి ఆమె తలపై పెద్ద సిమెంట్ బండతో దాడి చేసి పరారయ్యాడు. ఆమెను కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు.. చిల్లకూరు పోలీసులు వీరరాఘవయ్యపై కేసు నమోదుచేసి దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీటు దాఖలా చేశారు. విచారణలో నేరం రుజువైంది. ప్రాసిక్యూషన్ తరఫున అడిషనల్ పీపీ రఫీ మాలిక్ కేసు వాదించారు.

సరదాగా వెళ్లి.. మృత్యు ఒడికి చేరి

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

కలిగిరి, న్యూస్‌టుడే: స్నేహితుడి కోరిక మేరకు సరదాగా బీచ్‌కు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో బైకు అదుపుతప్పి బోల్తా కొట్టడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడగా.. ఓ యువకుడు మృతిచెందారు. ఈ ఘటన శుక్రవారం సాయంత్రం పెద్దపాడు సమీపంలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల వివరాల మేరకు కొప్పోలువారిపాలేనికి చెందిన **కొప్పోలు మనోజ్ కుమార్** (25), మురారి పెంచలప్రసాద్ స్నేహితులు. ప్రసాద్ బంధువైన దుత్తలూరు మండలం నాయుడుపల్లికి చెందిన నక్కా కిరణ్ శుక్రవారం ఉదయాన్నే బెంగళూరు నుంచి వచ్చారు. అతని కోరిక మేరకు ముగ్గురూ బైక్‌పై తుమ్మలపెంట తీరానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో పెద్దపాడు దగ్గర మలుపులో అదుపుతప్పి రోడ్డు పక్కనున్న సూచిక బోర్డును ఢీకొట్టింది. మనోజ్ అక్కడికక్కడే మృతిచెందారు.

తీవ్రంగా గాయాలైన పెంచలప్రసాద్‌ను వింజమూరు సీహెచ్‌సీకి.. పరిస్థితి విషమంగా ఉండడంతో కిరణ్‌ను నెల్లూరుకు తరలించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరుకు తరలించారు.

ఆ ఇంట మరో విషాదం.. నలుగురు అన్నదమ్ములున్న ఆ ఇంటిలో మరో విషాదం జరిగింది. అయిదేళ్ల క్రితం మనోజ్ అన్న మాల్యాద్రి బెంగళూరులో ఉంటుండగా.. పక్కింటిలో సిలిండర్ పేలడంతో.., అనారోగ్యంతో పదేళ్ల క్రితం తండ్రి పుల్లయ్య మృతిచెందారు. తాజాగా మనోజ్‌ను సైతం కోల్పోవడంతో కుటుంబం కన్నీరుమున్నీరు అవుతోంది. తన తమ్ముడు కష్టపడి ఐటీఐ పూర్తి చేశాడని ఖాళీగా ఉండకుండా కూలీ పనులకు వెళ్తుండే వాడని మృతుని సోదరుడు మహేష్ కంటతడి పెడుతుండటం అందరినీ బాధించింది.

(c) eenadu

కావలి

•కావలి •ఉదయగిరి •కందుకూరు

సీజేఐపై దాడియత్నాన్ని సుమోటోగా స్వీకరించాలి

మాట్లాడుతున్న మంద కృష్ణమాదిగ తదితరులు

కావలి : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడిని సుమోటోగా స్వీకరించి విచారణ చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన కావలిలో విలేకరులతో మాట్లాడారు. ఈ విషయమై ఈ నెల 17న దిల్లీలో దళితుల ఆత్మగౌరవ నిరసన పేరుతో ఆందోళన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 30 కోట్ల మంది దళితులు ఈ ఘటనపై ఆవేదనతో ఉన్నారన్నారు. నిందితుడ్ని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కోరారు.

అన్నీ బస్సులు ఉలవపాడులోకి వచ్చేలా చర్యలు

ఉలవపాడు, న్యూస్‌టుడే: అన్ని రకాల ఆర్టీసీ బస్సులు ఉలవపాడు గ్రామంలోకి వచ్చే విధంగా చర్యలు తీసుకున్నామని ఆర్టీసీ డీపీటీవో షమీమ్, కావలి డీఎం ఆదినారాయణ తెలిపారు. శుక్రవారం ఉలవపాడులో స్థానికులతో చర్చించారు. నెల్లూరు నుంచి విజయవాడ వెళ్లే ఎక్స్‌ప్రెస్, సూపర్ లగ్జరీ బస్సులు ఉలవపాడులో ఆగే విధంగా ఆదేశాలిచ్చామన్నారు. కార్యక్రమంలో సీఐ కల్పన, ఎస్సై రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)

కావలి : 80080 51666, 91548 46698

కందుకూరు:70939 81624, ఉదయగిరి : 80085 73944

సమస్య: మండలంలోని తెట్టు దర్గా ఎదురు సర్వీసు రహదారిలో వ్యర్థాలు పోస్తుండడంతో అపరిశుభ్రంగా మారింది. **- ఎస్‌కె. రాంచరణ్**

సమాధానం: పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించి బ్లీచింగ్ చల్లిస్తాను. **- మార్టిన్, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, గుడ్లూరు**

? బోగోలు, కప్పరాళ్లతిప్ప కూడలిలో ఆర్టీసీ బస్సు వేళలు తెలిపే పట్టిక ఏర్పాటు చేయాలి. **- నరేంద్ర, బోగోలు**

✓ ఈ సమస్య పరిష్కరించేందుకు కావలి ఆర్టీసీ వారి దృష్టికి తీసుకువెళ్తా. **- సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో - న్యూస్‌టుడే, బిట్రగుంట**

? పట్టణంలోని కోవూరురోడ్డు దివ్యాంగుల పాఠశాల పక్కన పది రోజులు నుంచి వీధి దీపాలు వెలగడం లేదు. **- గౌతమి, కోవూరురోడ్డు**

✓ సిబ్బందిని పంపి మరమ్మతులు చేయిస్తాం. **- కె.అనూష, మున్సిపల్‌కమిషనర్, న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం**

అంకమ్మ ఆలయ అభివృద్ధికి కృషి

యూనిట్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: అంకమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, భక్తులు కోరుకుంటున్నట్లే ఆలయాన్ని తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే ఇంటూరినాగేశ్వరరావు అన్నారు. ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన దుకాణ సముదాయంలో పలు దుకాణాలను శుక్రవారం ప్రారంభించారు. పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామన్నారు. ఇటీవల మున్సిపల్ అధికారులు తాళం వేసిన బీఎస్ఎన్ఎల్ కార్యాలయ భవనాల్లో దుకాణాలు అద్దెకు తీసుకున్న వారు ఆయన్ను కలిశారు. దుకాణ సముదాయ నిర్వాహకుడికి రూ.లక్షలు చెల్లించామని, ప్రస్తుతం దుకాణాలకు తాళం వేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, న్యాయం చేయాలని కోరారు. పట్టణానికి చెందిన వైకాపా నాయకుడు గొర్రెపాటి శ్రీనివాసరావు తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో తెదేపాలో చేరారు. **కందుకూరు గ్రామీణం:** నియోజకవర్గ అభివృద్ధికి విజన్‌తో ముందుకు వెళుతున్నామని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాన్ని ప్రారంభించారు.

అడిగే వారే లేరులే.. ఆదాయం మాదేలే!

మాచవరంలో పంచాయతీ నిధులతో నిర్మించిన వాటర్‌ప్లాంట్

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో పలు రకాలుగా ప్రభుత్వ నిధులను వినియోగించి ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో 46 శుద్ధిజలకేంద్రాలను ఏర్పాటు చేశారు. వాటి నిర్వహణను పంచాయతీలకు అప్పగించారు. సుమారు రూ. ఐదు లక్షల వరకు చొప్పున వెచ్చించి ప్రారంభించినా పంచాయతీలకు ఎక్కడా ఒక్క రూపాయి ఆదాయం రావడం లేదు. ప్రతి గ్రామంలోనూ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోనే వీటి నిర్వహణ కొనసాగుతుండడం కారణం.

కేంద్రాలు ఇలా...

గుడ్లూరు మండలంలో 10, కందుకూరులో 12, లింగసముద్రంలో 7, ఉలవపాడులో 5, వలేటివారిపాలెం 12 కేంద్రాలు ఉన్నాయి. ఎంపీ లాడ్స్, పంచాయతీ నిధులతో ఏర్పాటు చేశారు. వీటికి అధిక సంఖ్యలో పంచాయతీ బోరు నీటినే ఉపయోగిస్తున్నారు. ఒక్క మాచవరంలోనే చూస్తే.. అక్కడ కేంద్రం నుంచి రోజుకు 300లకు పైగా 20 లీటర్ల క్యాన్లు వెళుతున్నాయి. ఒక్కో క్యాను నీటిని రూ.5 చొప్పున విక్రయిస్తున్నారు. ఈ లెక్కన నెలకు రూ. 45000 వస్తోంది. ఆటోల ద్వారా ఇళ్లకు చేరుస్తుంటే క్యానుకు రూ.పది చొప్పున వసూలు చేస్తున్నారు. ఇది అదనం. నెలకు కరెంట్ బిల్లు రూ.పది నుంచి 12వేలు వస్తోంది. చిన్నచిన్న మరమ్మతులు పోనూ మిగిలిన ఆదాయం మొత్తం ప్రైవేటువ్యక్తుల చేతుల్లోకి పోతోంది. అన్నిచోట్ల ఇదే పరిస్థితి.

బాధ్యతలు మాత్రమే..

కేంద్రాల నిర్వహణ బాధ్యతను పంచాయతీ తీర్మానం చేసి ఒక వ్యక్తికి అప్పగించాలి. నిర్వహణ రాబడి, ఖర్చుల వివరాలు నమోదు చేసి నగదును పంచాయతీకి అప్పగించాలి. ఇలా చేసినందుకు ఆ వ్యక్తికి కొంతమేర చెల్లించాలి. కాగా ఎక్కడా ఇలా జరగడం లేదు.

నాయకులు చెప్పారనే..

గ్రామాల్లో నాయకులు చెప్పారనే పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదు. ఎక్కడైనా కేంద్రాల్లో ఫిల్టర్లు, మోటర్లు మరమ్మతులకు గురయితే పంచాయతీ ద్వారా చేపడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. గత ప్రభుత్వంలో కందుకూరు మండలంలో ఒక పంచాయతీలో వైకాపా నాయకుడు నిర్వహించే కేంద్రానికి రూ. 1.50 లక్షల విద్యుత్తు బకాయి ఉంటే నేటికీ చెల్లించలేదు. మీటరును గ్రామానికి చెందిన ఒక ఎస్సీ యువకుడిపై తీసుకోవటంతో అధికారులు ఏమి చేయాలేక తలపట్టుకుంటున్నారు.

నిర్వహణ పంచాయతీలదే

కేంద్రాలను పంచాయతీల ద్వారానే నిర్వహించాలి. స్థానికులకు ఇచ్చినా వాటి నిర్వహణకు సంబంధించి రికార్డుల పరిశీలన పర్యవేక్షణ బాధ్యత పంచాయతీ సిబ్బంది చూడాలి. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు కేవలం నిర్మాణాలు, మరమ్మతులకు చెందిన పనులను పర్యవేక్షిస్తారు.

– నవకిషోర్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ

ఐవీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తటవర్తి

కావలి, న్యూస్‌టుడే: అంతర్జాతీయ వైశ్య సమైఖ్య (ఐవీఎఫ్) రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులుగా కావలికి చెందిన తటవర్తి వాసు నియమితులయ్యారు. ఈయన ప్రస్తుతం రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పలువురు ఆయనను ఘనంగా సత్కరించారు.

అంగన్‌వాడీ కేంద్రానికి యువత వితరణ

సీతారామపురం : మండలంలోని సోంపల్లి అంగన్‌వాడీ కేంద్రానికి గ్రామానికి చెందిన యువత కుర్చీలు, టేబుళ్లను అందజేశారు. శుక్రవారం తెదేపా నాయకుల సమక్షంలో పంపిణీ చేశారు. అనంతరం వందేమాతరం గీతాన్ని ఆలపించారు. నాయకులు జామాల, ఇస్రాయిల్, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు పాను, దాతలు పాల్గొన్నారు. **కందుకూరు పట్టణం :** మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాద్రిపాలెం హరిజనపాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు కల్లూరి ప్రశాంతినగర్‌కు చెందిన ఆర్టీసీ ఉద్యోగిగోళ్లమాధవరావు రూ.35వేలు నగదు చెక్కును అందజేశారు. పాఠశాలకు రంగులు, ఇనుప గ్రిల్స్ ఏర్పాటుకు వినియోగించనున్నట్లు పాఠశాల హెచ్‌ఎం జె.మృదుల తెలిపారు.

9న కాలువలకు నీరు విడుదల

లింగసముద్రం, న్యూస్‌టుడే: రాళ్లపాడు జలాశయం కుడి, ఎడమ కాలువల పరిధిలోని ఆయకట్టుకు ఈనెల 9న సాగు నీరు విడుదల చేయనున్నట్లు ఈఈ మునిరత్నం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలి

ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న అధ్యాపకులు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు సమాజంలో ఉన్నతస్థానంలో ఉన్న వారిని ఆదర్శంగా తీసుకుని, ప్రణాళికాబద్ధంగా చదవాలని సెట్‌నెల్ సీఈవో నాగేశ్వరరావు అన్నారు. పట్టణంలోని టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం శిక్షణ, ఉపాధి, పదోన్నది సొసైటీ(సెట్‌నెల్) ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా యూత్‌ఫెస్టివల్‌లో జిల్లాస్థాయిలో బహుమతులు సాధించిన వారికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రవికుమార్, సెట్‌నెల్ మేనేజర్ బి.శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ గయాజ్‌అహ్మద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

స్క్రీనింగ్ పరీక్షలతో క్యాన్సర్‌పై విజయం

కలిగిరి, సీతారామపురం : ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలతో క్యాన్సర్‌ను గుర్తించి నయం చేయవచ్చని పీహెచ్‌సీ వైద్యాధికారిణి బి.గీతారెడ్డి అన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలిగిరిలో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం 18 ఏళ్లు నిండిన మహిళలకి ఉచితంగా స్క్రీనింగ్ జరుపుతోందన్నారు. ❖ సీతారామపురం కేజీబీవీలో విద్యార్థినులకుఅవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు అంశాలను చర్చించారు. వైద్య, ఆరోగ్యశాఖ, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

అక్షర జ్ఞానం కల్పించడమే ధ్యేయం

దగదర్తి, న్యూస్‌టుడే: నిరక్షరాస్యులకు అక్షర జ్ఞానం కల్పించడమే విశ్వ ప్రగామి సంస్థ ధ్యేయమని ఆ ప్రాజెక్టు జిల్లా కోఆర్డినేటర్ మధు అన్నారు. శుక్రవారం మండలంలోని లయన్స్‌నగర్‌లో వయోజన విద్యా కేంద్రాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. 20 ఏళ్లుగా సంస్థ తరపున సేవలు అందిస్తున్నామన్నారు. అనంతరం వాలంటీర్లకు విద్యా సామగ్రి, సోలార్ లైట్ అందజేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

సత్ప్రవర్తనతో ఉన్నత జీవితం

మాట్లాడుతున్న న్యాయమూర్తి గీతావాణి

కావలి, న్యూస్‌టుడే: ఖైదీలు సత్ప్రవర్తన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి గీతావాణి అన్నారు. శుక్రవారం ఆమె కావలిలోని సబ్‌జైలును సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతూ సమాజంలో గౌరవం పొందేలా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. వ్యసనాలకు, జూదాలకు దూరంగా ఉండాలన్నారు. ఖైదీలకు అందుతున్న ఆహారం గురించి ఆమె అడిగి తెలుసుకున్నారు. లీగల్ ఎయిడ్ సభ్యులు సాయిప్రసాద్, జైల్ సూపరింటెండెంట్ చిన్నసుబ్బయ్య, లోక్ అదాలత్ సభ్యుడు మాలకొండారెడ్డి పాల్గొన్నారు.

నైపుణ్య పోటీల్లో ప్రతిభ

ఉదయగిరి, న్యూస్‌టుడే: ఒకేషనల్ కోర్సుకు సంబంధించి జిల్లా స్థాయిలో శుక్రవారం నెల్లూరులో నిర్వహించిన నైపుణ్య పోటీల్లో ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటి బహుమతులు సాధించారు. 9వ తరగతి విద్యార్థినులు షేక్ సలేహా, సయ్యద్ ఆయేషా, కె.నాగలక్ష్మి, షేక్ సునీద్‌లు జిల్లా స్థాయిలో మొదటి బహుమతి సాధించారు. పదోతరగతి విద్యార్థినులు మానస, అలీషా, అంజలిలు అపేరియల్ ట్రేడ్ నైపుణ్యంలో జిల్లా స్థాయిలో రెండో బహుమతి సాధించారు. **దుత్తలూరు :** ఐటీ ట్రేడ్ స్కిల్ పోటీల్లో తమ విద్యార్థులు షేక్ అబ్దుల్ అజీజ్, షేక్ నజీర్, షేక్ ఉస్మాన్‌గనిలు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు దుత్తలూరు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సైమన్‌రావు తెలిపారు.

క్రీడల్లో రాణించాలి

కావలి, న్యూస్‌టుడే: కళాశాల విద్యార్థులు క్రీడల్లో రాణించాలని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఉపకులపతి అల్లం శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం కావలి పీజీ కేంద్రంలో అంతర కళాశాలల మహిళ క్రీడా పోటీలను ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ నిత్యం కొంత సమయం ఆటలకు కేటాయించాలన్నారు. తొలిరోజున 16 కళాశాలల నుంచి 300 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. వాలీబాల్, బాల్‌బ్యాడ్మింటన్, ఖోఖో, హ్యాండ్‌బాల్, చెస్ పోటీలు నిర్వహించారు. రిజిస్ట్రార్ సునీత, ప్రిన్సిపల్ చిలుమూరు శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

దారిలో దుర్గంధం..రాకపోకలకు సంకటం

విం‌జమూరు-నేరేడుపల్లి మార్గం గంగమిట్ట వద్ద వ్యర్థాలతో అధ్వానంగా దర్శనమిస్తోంది. పలువురు ఇళ్లలోని చెత్త, పశువుల పేడ అక్కడ పోయడంతో దుర్గంధం వెదజల్లుతోంది. ఇటుగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, సచివాలయం, సీహెచ్‌సీలకు అధిక సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శి రామారావు మాట్లాడుతూ చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, వింజమూరు**

తాగునీరు వృథా

పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహ కూడలి నుంచి గుండంకట్ట వీధికి వెళ్లే ప్రారంభంలో ఉన్న వాల్వ్ గుండా రామతీర్థం జలాశయం నీరు వృథాగా పోతోంది. వాల్వ్‌కు లీకు ఉండటంతో నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజుల తరబడి ఇదే విధంగా ఉన్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. **- న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం**

సంపద స్పష్టించని కేంద్రం

పోలినేని చెరువు పంచాయతీలో రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం పిచ్చి మొక్కలతో దర్శనమిస్తోంది. అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో నిరుపయోగంగా మారింది. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి రవితో న్యూస్‌టుడే మాట్లాడగా త్వరలో వినియోగంలోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. **- న్యూస్‌టుడే, వలేటివారిపాలెం**

ఆకాశ దీపం.. జ్ఞాన ప్రకాశం

స్థానిక దుర్గాభవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి ఆకాశదీపాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో తిలకించారు. రామలింగేశ్వరునికి జరిగిన ప్రదోషకాల రుద్రాభిషేకంలో భక్తులు పాల్గొన్నారు. దుర్గాభవానికి సామూహిక కుంకుమార్చన చేశారు. **- న్యూస్‌టుడే, దగదర్తి**

విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

జలదంకి, న్యూస్‌టుడే: సోమవరప్పాడులో చేవూరు జనార్దన్‌రెడ్డి, సులోచనమ్మ దంపతులు నూతనంగా నిర్మించిన సోమనాథ స్వామి, సాయిబాబా ఆలయాల్లో స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. **దుత్తలూరు:** దుత్తలూరు రైతు సేవా కేంద్రంలో రైతులకు ఎమ్మెల్యే యూరియా, ఎరువులను ఆయన పంపిణీ చేశారు.

పొలంలో ఉరేసుకుని ఆత్మహత్య

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొలంలో ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శుక్రవారం వెలుగుచూసింది. గ్రామీణ ఎస్సై బాలమహేంద్రనాయక్ వివరాల మేరకు పట్టణ పరిధిలోని ముక్కోడిపాలేనికి చెందిన మంచికల మాధవ(35) రెండు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయారు. అప్పటి నుంచి ఆయన ఆచూకీ కోసం కుటుంబసభ్యులు, బంధువులు గాలిస్తున్నారు. ఆ క్రమంలో శుక్రవారం సాయంత్రం గొర్రెల కాపరులు ముక్కోడిపాలెం సమీపంలోని పొలంలో చెట్టుకు ఉరేసుకుని వేళాడుతున్న మృతదేహాన్ని గుర్తించారు. స్థానిక వీఆర్వోకు సమాచారం ఇవ్వటంతో ఆయన పోలీసులకు తెలియచేశారు. సంఘటనా స్థలానికి వెళ్లిన పోలీసులు విచారించి వివరాలు సేకరించారు. మృతుడు రెండురోజుల క్రితమే మరణించినట్లు అనుమానిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని మృతుడి తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్సై వివరించారు.

మాలకొండ సమీపంలో అదుపు తప్పిన కారు

వలేటివారిపాలెం : నిద్రమత్తులో కారు నడపడంతో అదుపు తప్పిన ఘటన శుక్రవారం ఉదయం మాలకొండ సమీపంలో జరిగింది. చోదకుడికి ఎలాంటి గాయాలు కాలేదని ఎస్సై మరిదినాయుడు తెలిపారు.

ప్రేమ వివాహం విషయమై దాడి

కావలి, న్యూస్‌టుడే : ప్రేమ వివాహం చేసుకున్న యువకుడితో పాటు అతని బంధువులు ఇద్దరిపై శుక్రవారం రాత్రి దాడి జరిగింది. వివరాల మేరకు ప్రకాశంజిల్లా సింగరాయకొండ మండలం కనమలకు చెందిన తన్నీరు కోటేశ్ అనే యువకుడికి అదే గ్రామంలోని యువతితో రెండు నెలల క్రితం ప్రేమ వివాహం జరిగింది. అనంతరం ఆ జంట హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. కాగా సదరు యువకుడు పని నిమిత్తం కావలి మండలం రుద్రకోట వద్దకు చేరుకున్నారు. సమాచారం తెలుసుకున్న బంధువులు సత్యనారాయణ, జగదీష్‌లు కలిసేందుకు వచ్చారు. అదే సందర్భంలో యువతి కుటుంబానికి తెలియడంతో వారు కూడా ఇక్కడకు చేరుకుని ఆ ముగ్గురిపైనా దాడి చేశారు. ఈ ఘటనలో కోటేశ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను కావలి ప్రాంతీయాసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు. పోలీసులు విచారణ జరుపుతున్నారు. దాడుల్లో యువతి తండ్రి మారుతి, సోదరుడు ముఖేశ్‌తో పాటు మరో అయిదుగురు ఉన్నట్లు సమాచారం.

వింజమూరులో తాళం వేసిన ఇంట్లో చోరీ

వింజమూరు, న్యూస్‌టుడే : వింజమూరులోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో మంతు వెంకటేశ్వర్లు ఇంట్లో దొంగతనం జరిగింది. ఐదు రోజుల క్రితం పెళ్లికి వైజాగ్ వెళ్లగా ఇంటి ప్రధాన ద్వారం పగులకొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువాలోని 750 గ్రాముల వెండి వస్తువులు, రూ. 10 వేలు నగదు, రెండు సెల్ ఫోన్లు దొంగలు అపహరించుకెళ్లారని వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం ఉదయం ఇంటికి రాగా తలుపులు పగులకొట్టి ఉండడంతో పోలీసులకు సమాచారం ఇచ్చామన్నారు.

కావలిలో ఉద్యోగుల నిరసన

కావలి, న్యూస్‌టుడే : వాణిజ్యపన్నులశాఖ చిత్తూరు డివిజన్‌లో ఇద్దరు దళిత ఉద్యోగుల్ని కులం పేరుతో దూషణ సహా చేయి చేసుకున్న సంయుక్త కమిషనర్ రవీంద్రనాథ్‌రెడ్డిని సస్పెండ్ చేయాలంటూ కావలి కార్యాలయం వద్ద ఉద్యోగులు శుక్రవారం నిరసన చేపట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సదరు అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కంపెనీలు ఏర్పాటయితే నెలవారీ జీతం ఇస్తారా: చెన్నాయపాలెం రైతులు

చెన్నాయపాలెం రైతులతో మాట్లాడుతున్న జేసీ మొగిలి వెంకటేశ్వర్లు

కావలి, న్యూస్‌టుడే: మా నుంచి బలవంతంగా సేకరించే భూముల్లో కంపెనీలు ఏర్పాటైతే వాటి లాభాల నుంచి వాటాగా నెలవారీ కుటుంబ పోషణకు జీతంలా ఇస్తారా అని చెన్నాయపాలెం రైతులు జేసీ మొగిలి వెంకటేశ్వర్లును ప్రశ్నించారు. లాభాలు వచ్చేలా ఒప్పందం చట్టంలో లేదంటూ జేసీ తెలిపారు. శుక్రవారం కావలి ఆర్డీవో కార్యాలయంలో చెన్నాయపాలెం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తమ భూములు కోల్పేతే ఇచ్చే పరిహారంతోనే సరిపెట్టుకోవాలన్నారు. అంతకు మించి మాకు ఎలాంటి న్యాయం జరగడం లేదన్నారు. గ్రామంలో రైతులుగాను, అటు సముద్రంలో మత్స్యకారులగానూ ఉపాధి పొందుతున్నారన్నారు. కంపెనీలు ఏర్పాటయితే తమకు ఉపాధి ఉండదన్నారు. దానికి జేసీ స్పందిస్తూ.. కంపెనీల్లో ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. సమావేశంలో ఆర్డీవో ఎం.సన్నీ వంశీకృష్ణ, ఏపీ మారిటైంబోర్డు ప్రత్యేక ఉపకలెక్టర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మాక్ అసెంబ్లీకి గురుకుల పాఠశాల విద్యార్థిని ఎంపిక

బిట్రగుంట : భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా అమరావతిలో ఈ నెల 26న జరిగే మాక్ అసెంబ్లీలో పాల్గొనే అవకాశం బోగోలు మండలం కప్పరాళ్లతిప్ప వద్ద ఉన్న గురుకుల పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని **ఎన్.మనస్వినికి** దక్కింది. ఈ విషయం శుక్రవారం పాఠశాల ప్రిన్సిపల్ నరసమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మనస్వినిని అభినందించారు.

వల్లభ్‌భాయ్‌సేవలు మరువలేనివి

కావలి, న్యూస్‌టుడే: దివంగత మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్ సేవల్ని మరువలేనివని కావలి ఆర్డీవో ఎం.సన్నీవంశీకృష్ణ అన్నారు. శుక్రవారం వల్లభ్‌భాయ్ 150వ జయంతి వేడుకల్ని కావలికి చెందిన స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. సెట్‌నెల్ సీఈవో నాగేశ్వరరావు, యువజన అధికారి మహేంద్ర, ఎంపీడీవో శ్రీదేవి, భాజపా నాయకులు పాల్గొన్నారు.

వందేమాతరం.. ఆలపిద్దాం అందరం

బిట్రగుంట: వందేమాతర గీతం ఆలపిస్తున్న విద్యార్థులు, పోలీసు అధికారులు.. కావలిలో.. కందుకూరు పట్టణంలో డీఎస్పీ, సీఐ, ఎస్ఐ, విద్యార్థులు

వందేమాతరం గీతం స్ఫూర్తితో దేశభక్తి పెంపొందాలని కందుకూరులో డీఎస్పీ సీహెచ్.వి.బాలసుబ్రహ్మణ్యం అన్నారు. సిబ్బంది, విద్యార్థులతో కలిసి గీతాన్ని ఆలపించారు. దూబగుంట సమీపంలో రవాణాశాఖ కార్యాలయంలో ఆర్టీవో నాగలక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. వందేమాతర గీతానికి 150ఏళ్లు నిండిన సందర్భంగా బిట్రగుంట పోలీసులు శుక్రవారం విద్యార్థులతో కలిసి వందేమాతర గీతాలాపన చేశారు. సీఐ పాపారావు, ఎస్సై నక్కా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. కావలి గ్రామీణ పోలీసుస్టేషన్‌లో సీఐ గుడి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కలిగిరి, దుత్తలూరు మండలాల్లోని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బంది, విద్యార్థులంతా గీతాలాపన చేశారు. వింజమూరు ప్రధాన రహదారిలో పంచాయతీ సిబ్బంది మానవహారం, ర్యాలీ నిర్వహించారు. గుడ్లూరులో సీఐ మంగారావు, ఎస్సై వెంకటరావు, సీతారామపురంలో ఉదయగిరి సీఐ వెంకట్రావు, వరికుంటపాడులో ఎస్సై రఘునాథ్, ఉదయగిరిలో ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు సిబ్బంది, అధికారులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ చేశారు. అప్పసముద్రం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడు జ్యోతి శ్రీనివాసులు బుర్రకథ రూపంలో వందేమాతరం గీతం ఆవిర్భావం, ప్రాముఖ్యాన్ని వివరించారు. **- కావలి, కందుకూరు, ఉదయగిరి, న్యూస్‌టుడే బృందం**

దుత్తలూరులో జాతీయ పతాకాలతో విద్యార్థుల ర్యాలీ.. అప్పసముద్రం ఉన్నత పాఠశాలలో బుర్రకథ రూపంలో అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయుడు శ్రీనివాసులు.. 150 సంఖ్యలో అభ్యుదయ విద్యార్థులు

మరమ్మతులు తాత్కాలికం.. అవస్థలు శాశ్వతం

కావలి నుంచి తుమ్మలపెంట వైపునకు వెళ్లే దారిలో కొద్దిరోజుల క్రితం తాత్కాలికంగా తవ్విన కచ్చా కాలువ ఇది. భారీ వర్షం సందర్భంలో వరద ప్రవాహం పాపిరెడ్డి చెరువుకు వెళ్లేందుకు ఇలా తవ్వారు. ఈ చెరువుకింద 200ఎకరాల ఆయకట్టు ఉంది. కాగా నీరు చేరకపోగా కావలి-తుమ్మలపెంట రోడ్డు ధ్వంసం అవుతోంది. ఏటా తాత్కాలికంగా ఇలాంటి కచ్చా కాలువలు తవ్వే బదులుగా శాశ్వత చర్యల్లో భాగంగా సీసీ డ్రెయిన్ నిర్మించాలని రైతులు కోరుతున్నారు.

కావలి, న్యూస్‌టుడే: డివిజన్‌లో చెరువులు ప్రమాదం అంచున చేరాయి. కట్టలకు గండిపడటమే గాక ఇతర అనర్థాలు ఏటా వెంటాడుతున్నాయి. అధికారులు వర్షాలు వచ్చే ముందు, ఆ తరువాత తాత్కాలిక చర్యలతో సరిపెడుతున్నారు. భారీగానే నిధులు ఖర్చు చేస్తున్నా.. శాశ్వత చర్యల ఊసే కనిపించడం లేదు.

గత వైకాపా పాలనలో చెరువులు, కాలువల మరమ్మతులను పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వంలో వివిధ పనులు చేపడుతున్నా, పూర్తి స్థాయి ప్రయోజనాలు కనబడడం లేదనే విమర్శలు వస్తున్నాయి. కావలి డివిజన్‌లో 281 చెరువులుండగా, ఇటీవల మొంథా తుపాన్‌లో కురిసిన భారీ వర్షాలకు 200కుపైగా చెరువుల్లో గరిష్ఠంగా నీరు చేరింది. అందులో 30 నుంచి 40వరకు మరలా భారీ వర్షాలొస్తే, ఇబ్బందులు తప్పేలా లేవు. ఈక్రమంలో యుద్ధపాతిపదికన చెరువుల బాగుకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

పరిస్థితి ఇలా..

కావలి మండలం చలంచర్ల చెరువు తూము చాలా వరకు పాడయింది. భారీ వర్షాలు వచ్చినప్పుడల్లా ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. 250 ఎకరాల వరకు ఆయకట్టు ఉంది. తూము బాగుకోసం ఆయకట్టు రైతులు కోరుతున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదు. ❖ చలంచర్ల కంద్రిగ చెరువుకట్ట మొత్తం బలహీనంగా మారింది. రెయిన్‌గల్లీలు భారీగానే ఏర్పడ్డాయి. కావలి పట్టణంలోని పెద్ద చెరువు ముందస్తుగానే అలుగులు ధ్వంసం చేసి అదనపు జలాలన్నీ వెలుపలకు తరలించేస్తున్నారు. ఇలా ఏటా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తూము చాలా వరకు ధ్వంసమై ఉండటంతో రింగ్‌బండ్‌తో తాత్కాలికంగా నెట్టుకొస్తున్నారు. గతంలోనే దీన్ని బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ చేస్తామని చెప్పినా.. ఆ దిశగా చర్యలు తీసుకోలేదు.

నిధుల మంజూరయితే పనులు చేస్తాం

పలు చెరువులకు మరమ్మతులకు గురయిన మాటే వాస్తవమే. శాశ్వత చర్యలకు నిధులు మంజూరు కావాలి. గతంలోనే ఉన్నతాధికారులకు నివేదికలు పంపాం. నిధులు మంజూరయితే పనులు చేపట్టేందుకు సిద్ధం.

– జంపాని కిరణ్, సహాయక ఇంజినీర్, కావలి

రీసర్వే సమస్యలపై దృష్టిపెట్టాలి

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గత ప్రభుత్వంలో రీసర్వే చేయటంతో వచ్చిన సమస్యలను పరిష్కరించటంపై దృష్టిపెట్టాలని ప్రజాప్రతినిధులు అధికారులను అభ్యర్థించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం మండల సర్వసభ్యసమావేశాన్ని ఎంపీపీ ఇంటూరి సుశీల అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా పలుకూరు ఎంపీటీసీ సభ్యుడు పున్నయ్య మాట్లాడుతూ గ్రామంలో రెండు సర్వే నంబర్లలో ఉన్న భూమిని దేవాదాయశాఖకు చెందినట్లుగా నమోదు చేశారన్నారు. పట్టాభూములను ప్రభుత్వభూములుగా నమోదు చేయటంతో అనేక అర్జీలు ఇచ్చినా నేటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. మాచవరం, కొండికందుకూరు గ్రామాల్లోని చెరువుకట్టలపై చిల్లచెట్లు పెరిగి కట్టపైకి రైతులు వచ్చే పరిస్థితి లేదని వీటిని తొలగించాలని కోరారు. విక్కిరాలపేటలో తాగునీటి శుద్ధికేంద్రం ఏర్పాటు చేసి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను కోరారు. ఏవో అబ్దుల్‌రహీం మాట్లాడుతూ రైతులకు 25శాతం రాయితీపై సెనగవిత్తనాలు ఇస్తున్నామని, తుపానుకు మాచవరంలో వరి పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించేలా ప్రతిపాదనలు పంపామన్నారు.

(c) eenadu

కోవూరు

• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

నిధుల దుర్వినియోగంపై ఎనమదల సర్పంచి సస్పెన్షన్

చేజర్ల, న్యూస్‌టుడే: చేజర్ల మండల పరిధిలోని ఎనమదలలో పాలక వర్గ తీర్మానాలు లేకుండా నిధుల వినియోగం, శుద్ధ జల పథకం నుంచి వసూలైన నగదు పంచాయతీ ఖాతాకు జమ చేయని కారణంగా గ్రామ సర్పంచి సుందరయ్యను మూడు నెలలు పదవి నుంచి తొలగిస్తూ డీపీవో శ్రీధర్‌రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. నిధుల దుర్వినియోగంపై పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేయడంతో డీఎల్‌పీవో, ఎంపీడీవో నివేదికల ఆధారంగా సర్పంచిపై చర్యలు తీసుకుంటున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. గతంలో రెండు సార్లు చెక్ పవర్ రద్దు చేసిన అధికారులు తదుపరి విచారణానంతరం పదవి నుంచి తొలగిస్తూ ఆదేశాలిచ్చారు.

వీఎస్‌యూ ఆచార్యులకు ప్రత్యేక బాధ్యతలు

వెంకటాచలం, న్యూస్‌టుడే: వీఎస్‌యూ ఆచార్యులు అల్లం ఉదయ్ శంకర్, నీలమణికంఠలకు ప్రత్యేక అదనపు బాధ్యతలు అప్పగించారు. ఉదయ్‌శంకర్‌ను ఎండోవ్‌మెంట్ స్కీమ్ అసోసియేట్ డైరెక్టర్‌గా, నీలమణికంఠను వీఎస్‌యూ ఎస్టేట్ ఆఫీసర్‌గా నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను వీసీ అల్లం శ్రీనివాసరావు వీరికి అందజేశారు. తోటి ఆచార్యులు అభినందనలు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య: మర్రిపాడులోని చికెన్ దుకాణాల వద్ద రోడ్డుపై నీరు నిలిచి రాకపోకలు సాగించాలంటే ఇబ్బందులు తలెత్తుతున్నాయి. – సురేశ్

సమాధానం : సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళతాం. – నాగేశ్వర ప్రసాద్, ఎంపీడీవో

? చేజర్ల-కాలయపాలెం మార్గంలో సోమశిల దక్షిణ కాలువపై రహదారి అధ్వానంగా ఉంది. రాకపోకలకు అవస్థలు పడుతున్నాం.– గ్రామస్థులు

✓ పరిశీలించి కాలువ గట్టుపై ఉండే జీప్ ట్రాక్‌కు మరమ్మతులు చేయిస్తాం. – చాంద్‌బాషా డీఈఈ, సోమశిల విభాగం

? మర్రిపాడు మండలం చుంచులూరు పంచాయతీ రాజుపాలెం ప్రధాన వీధిలో మురుగు నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం.– కొండయ్య, స్థానికుడు

✓ పరిశీలించి పారిశుద్ధ్య పనులు చేపడతాం. – నరసింహనాయుడు, పంచాయతీ కార్యదర్శి

? సంగం మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు సమీపంలో రహదారి దెబ్బతింది. రాకపోకలకు అసౌకర్యంగా ఉంది. మరమ్మతులు చేయించండి. – అభిషేక్, సంగం

✓ వెంటనే పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. – అన్వేష్‌రెడ్డి, ర.భ శాఖ ఏఈ

? అనంతసాగరం మండలం గోగులపల్లిలో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. రాత్రి వేళల్లో సంచరించాలంటే విష సర్పాలతో గ్రామస్థులు భయభ్రాంతులకు గురవుతున్నారు. – వెంకటయ్య, గ్రామస్థుడు

✓ పరిశీలించి వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. – తిరుపతయ్య, పంచాయతీ కార్యదర్శి

? పొదలకూరు పట్టణ పరిధిలోని నెల్లూరు మార్గంలోని విద్యుత్తు స్తంభాలకు పిచ్చిచెట్లు అల్లుకొని సరఫరాకు అంతరాయం కలుగుతోంది. రాత్రివేళల్లో ఇబ్బందులు పడుతున్నాం. – రత్నయ్య, స్థానికుడు

✓ సమస్య పరిశీలించి చర్యలు తీసుకొంటాం. – శ్రీనివాసులు, డిస్కం ఏఈ

? తోటపల్లిగూడూరు మండలం కోడూరు పంచాయతీ కార్యాలయం వద్ద తాగు నీటి బోరు నిరుపయోగంగా మారింది. సత్వరం మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలి. – సుబ్రహ్మణ్యం, స్థానికుడు

✓ బోరు మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. – పెంచలయ్య, పంచాయతీ కార్యదర్శి

? తోటపల్లిగూడూరు మండల పరిధిలోని పేడూరు వద్ద రోడ్డుపై వ్యర్థాలు పడేస్తున్నారు. కొన్ని రోజులుగా చెత్త నిల్వ చేరి దుర్వాసన వస్తోంది. – ప్రసాద్, స్థానికుడు

✓ పరిశీలించి చెత్త ఎప్పటికప్పుడు తొలగించేలా అధికారులకు సూచిస్తాం. – లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో

? పొదలకూరు రూరల్ పరిధిలోని నరసింహ కండ్రిగ ప్రధాన రహదారిలో రోడ్డు ధ్వంసమైంది. రాకపోకల సమయంలో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. – గౌస్‌బాషా, స్థానికుడు

✓ సమస్య పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. – శ్రీనివాసులు, ర.భ ఏఈ

వారంలో ఒక రోజు ప్రజాదర్బార్

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

కోవూరు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడులో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజల వద్ద వినతి పత్రాలు స్వీకరించారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో వారానికి ఒక రోజు.. ఒక మండలంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తామని, సమస్యలు అక్కడే పరిష్కరించేందుకు మండల కేంద్రాల్లో కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని వివరించారు. అధికారులు స్పందించి స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. తెదేపా నాయకులు జెట్టి రాజగోపాల్ రెడ్డి, ఎంపీపీ తుమ్మల పార్వతి, సుధాకర్‌రెడ్డి, వేగూరు సర్పంచి అమరావతి తదితరులు పాల్గొన్నారు.

కోడూరు పంచాయతీలో విచారణ

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కోడూరు పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై స్థానిక గ్రామ సచివాలయంలో శుక్రవారం డీఎల్‌పీవో రమణయ్య విచారణ చేపట్టారు. అదే గ్రామానికి చెందిన ధర్మదేవ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు దారుల నుంచి ఆధారాలు స్వీకరించారు. అనంతరం డీఎల్‌పీవో మాట్లాడుతూ విచారణలో సేకరించిన వివరాలతో నివేదిక తయారు చేస్తామని తెలిపారు. పూర్తిస్థాయి విచారణ తరువాత ఆరోపణలు రుజువైతే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

విచారిస్తున్న డీఎల్‌పీవో రమణయ్య

నగదు జమకు ఈకేవైసీ తప్పనిసరి

న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్, ముత్తుకూరు

గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించి .. గ్రామాల్లోనే పని కల్పించాలనే సదాశయంలో కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తోంది. క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ కొరవడి పలు అక్రమాలు జరుగుతున్నాయి. కొందరు సిబ్బంది ఇష్టానుసారంగా దొంగ మస్టర్లు వేసి చేతివాటం ప్రదర్శిస్తున్నారు. వీటికి అడ్డుకట్ట వేసి అవకతవకలను నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంకల్పించాయి. జాబ్ కార్డు పొందిన శ్రామికులకు ముఖ ఆధారిత(ఈకేవైసీ) చేయాలని ఆదేశించారు. కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలో మొత్తం లక్షలాది మంది వేతనదారులు ఉన్నారు. అధిక సంఖ్యలో కాలేదు. ● కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలో ఈ ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి స్పందన అంతంతమాత్రంగానే ఉంది. ఉపాధి హామీ పథకం జాబ్ కార్డుదారులకు విన్నవిస్తున్నా ముందుకు రావడం లేదు. సిబ్బంది ఇంటికి వెళ్లి మరీ ఈకేవైసీ చేస్తున్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో మొత్తం 1,60,151 మందికి గాను.. 1,10,198 మాత్రమే ఈకేవైసీ చేయించుకున్నారు.

సర్వేపల్లి నియోజకవర్గం పరిధిలో వివరాలు

మండలం	కూలీలు	పూర్తయినవారు	కానివారు
పొదలకూరు	21834	14175	7659
మనుబోలు	11098	6704	4394
వెంకటాచలం	14398	9447	4951
ముత్తుకూరు	9949	6003	3946
టీపీ గూడూరు	12051	7803	4248

చింతలాత్మకూరులో ఈకేవైసీ చేయిస్తున్న సిబ్బంది

● ఏపీడీ గాయత్రీ దేవి మాట్లాడుతూ.. ఉపాధి పనులు చేసిన వారికి సకాలంలో నగదు ఖాతాల్లో జమ కావాలంటే తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. కొందరు అందుబాటులో లేకపోవడంతో నమోదు చేయడం సిబ్బందికి కష్టంగా మారిందన్నారు. త్వరలో వంద శాతం పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

వందేమాతర గీతం.. అజరామరం

వీఎస్‌యూలో గీతం ఆలపిస్తున్న వీసీ, ఆచార్యులు

వెంకటాచలం, విడవలూరు, ఆత్మకూరు, మర్రిపాడు, చేజర్ల, పొదలకూరు, ఏఎస్ పేట, సంగం, మనుబోలు, రాపూరు, సైదాపురం న్యూస్‌టుడే: వందేమాతర గీతం స్వాతంత్య్ర సమరయోధుల్లో దేశభక్తిని జ్వలింపజేసిన ఒక అజరామర గీతమని, భరతమాత కీర్తి ప్రతిష్ఠలను యావత్ ప్రపంచానికి చాటి చెప్పిందని వీఎస్‌యూ వీసీ అల్లం శ్రీనివాసరావు తెలిపారు. వందేమాతర గీతానికి 150 ఏళ్లు నిండిన సందర్భంగా శుక్రవారం వీఎస్‌యూలో వేడుకలు నిర్వహించారు. ఆచార్యులు, విద్యార్థులు, సిబ్బంది సామూహికంగా ఆలపించారు. ● ప్రాచీన తెలుగు అధ్యయన కేంద్రంలో సంచాలకులు ఆచార్య మాడభూషి సంపత్ కుమార్, దివ్యాంగుల ప్రాంతీయ సంయుక్త కేంద్రంలో డైరెక్టర్ మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ● సమైక్యతకు, దిక్సూచి వందేమాతర గీతం స్ఫూర్తి అని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.సుజాత అన్నారు. విడవలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ● ఆత్మకూరు, మర్రిపాడు, చేజర్ల, పొదలకూరు, ఏఎస్‌పేట, సంగం, మనుబోలు, రాపూరు, సైదాపురం మండలాల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

మర్రిపాడులో..

ఏఎస్‌పేటలో..

ఆత్మకూరు ఎంవీఐ కార్యాలయంలో..

విడవలూరులో డిగ్రీ కళాశాలలో..

సంగం తహసీల్దారు కార్యాలయంలో..

సీఎస్సార్ నిధులతో అభివృద్ధి పనులు

వెంకటాచలం, న్యూస్‌టుడే: సర్వేపల్లి నియోజకవర్గంలో సీఎస్సార్ నిధులతో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. అదానీ కృష్ణపట్నం పోర్టు సీఈవో జగదీష్ పటేల్‌తో కలిసి కృష్ణపట్నంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, కుట్టు శిక్షణ, తాగునీటి పథకం, చెత్త తరలింపు వాహనాలను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ముత్తుకూరు, కృష్ణపట్నం పోర్టు దత్తత తీసుకొని తొలి విడతలో రూ.5 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం హర్షణీయమన్నారు. ఎస్‌ఈఐఎల్ సంస్థ కూడా సీఎస్సార్ నిధులతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వివరించారు. బీపీసీఎల్ సహకారంతో ముత్తుకూరులో రూ.7.50 కోట్లతో కేరళ మోడల్ పాఠశాల నిర్మించనున్నట్లు చెప్పారు. పరిశ్రమలు సీఎస్సార్ నిధులు 70 శాతం ఈ ప్రాంతంలోనే ఖర్చుచేయాలని కోరారు. పోర్టు అధికారులు రాజేశ్ రంజన్, రామ్, వేణుగోపాల్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న సోమిరెడ్డి

యార్డుల్లో ఖనిజ నిల్వలపై ఆరా

సైదాపురం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కమ్మవారిపల్లి సమీపంలో ఉన్న యార్డుల్లో తెల్లరాయి ఖనిజ నిల్వలపై మైనింగ్ అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఇక్కడి యార్డులో అక్రమంగా తెల్లరాయి ఖనిజాన్ని నిల్వచేయడంతో గతంలో మైనింగ్ అధికారులు యార్డులోని తెల్లరాయి ఖనిజాన్ని సీజ్ చేశారు. ఆ ఖనిజం సరిగా ఉందా..? లేదా..? అనే దానిపై పరిశీలిస్తున్నట్లు మైనింగ్ అధికారులు తెలిపారు. వారి వెంట స్థానిక రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

పరిశీలిస్తున్న మైనింగ్ అధికారులు

రోగాలకు ఆవాసం

కోవూరు పట్టణంలోని ఇనమడుగు రైల్వే గేట్ వద్ద చెత్త పేరుకుపోవడంతో పందుల సంచారం అధికంగా ఉంది. దీంతో వ్యాధులు ప్రబలే ప్రమాదముందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ, మండల అధికారులకు గ్రీవెన్స్‌లో విన్నవిస్తున్నా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. – న్యూస్‌టుడే, కోవూరు

రోడ్డు ధ్వంసం.. రాకపోకలకు సంకటం

పొదలకూరు-నెల్లూరు ప్రధాన రహదారిలోని రమణారెడ్డి కాలనీ సమీపంలో రోడ్డుపై ఏర్పడిన గుంతలు ప్రమాదకరంగా ఉన్నాయి. నిత్యం పొదలకూరు నుంచి నెల్లూరుకు భారీ వాహనాలు రాకపోకలతో రోడ్డు ధ్వంసమై అధ్వానంగా మారింది. వాహనాలు ఒకదానికొకటి అధిగమించే క్రమంలో వేగాన్ని నియంత్రించుకోలేక అదుపు తప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి గుంతలను పూడ్చాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

పక్కనే ఉన్నా కనిపించదా..!

పంచాయతీ కార్యాలయం పక్కనే ఖాళీ ప్రదేశం చిట్టడవిని తలపిస్తోంది. నెల్లూరు నగరానికి కూతవేటు దూరంలో ఉన్న కోవూరులో ఖాళీ స్థలాలు సరిగా లేకుంటే వీఎల్ పన్ను విధించాలి. కానీ ఎక్కడా అలా చేయడం లేదు. సమీప గృహాల వారు పంచాయతీ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, కోవూరు

అర్హులకు గృహమేదీ..!

కోవూరు మండలం ఇనమడుగులో గిరిజనులకు గృహాలు లేక రోడ్డు పక్కనే పూరిల్లు వేసుకొని జీవిస్తున్నారు. గత వైకాపా పాలనలో ప్రజాప్రతినిధులు వారి కార్యకర్తలకు లబ్ధిదారులుగా ఎంపిక చేశారే.. అర్హులను విస్మరించడంతో ఈ దుస్థితి నెలకొంది. ఇటీవల కురిసిన వర్షాలకు పూరిల్లు ధ్వంసమై పోవడంతో వారంతా వేరేచోట తలదాచుకుంటున్నారు. కూటమి పాలనలోనైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి అనర్హులను తొలగించి, అర్హులకందేలా చూడాలని పలువురు విన్నవిస్తున్నారు.– న్యూస్‌టుడే, కోవూరు

ప్రహరీ నిర్మించరూ..!

వెంకటాచలం మండలం నిడిగుంటపాళెం పంచాయతీ దర్బలమిట్టలో ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలు ఒకే ప్రాంగణంలో నిర్వహిస్తున్నారు. పాఠశాల భవనాలకు ప్రహరీ లేకపోవడంతో చుట్టూ ముళ్లచెట్లు పెరిగాయి. విషపురుగుల భయంతో ఆందోళన చెందుతున్నారు. పగలే దోమలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి ప్రహరీ నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, వెంకటాచలం

మహమ్మారికి అడ్డుకట్ట వేద్దాం

సంగం, ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: చెడు అలవాట్లకు దూరం... క్యాన్సర్ మహమ్మారికి అడ్డుకట్ట వేద్దాం అంటూ సంగంలో శుక్రవారం వైద్యాధికారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. వైద్యసిబ్బంది పాల్గొన్నారు. ● క్యాన్సర్ మహమ్మారిని ప్రాథమిక దశలో గుర్తించినపుడే సమూలంగా నివారించే అవకాశం ఉంటుందని వైద్యాధికారి కిషోర్ కుమార్ అన్నారు. ఇందుకూరుపేటలోని ఆదెమ్మ సత్రం జడ్పీ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

తోటపల్లిగూడూరు : అనారోగ్య కారణాలతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి చెందారు. ఇస్కపాలెంనకు చెందిన రామయ్య(70) అనారోగ్య కారణాలతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించారు. నెల్లూరులోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వీరేంద్రబాబు తెలిపారు.

గుర్తుతెలియని వృద్ధుడి ..

వెంకటాచలం, న్యూస్‌టుడే: మండలంలోని కసుమూరు రోడ్డు సమీపంలోని చర్చి వద్ద గుర్తుతెలియని వృద్ధుడి(60) మృతదేహం ఉండడాన్ని శుక్రవారం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. బయట ప్రాంతాల నుంచి తీసుకొచ్చి ఇక్కడ ఉంచారని భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

ఆత్మకూరు : ముంబయి జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నరసాపురం-వాసిలి మధ్య ఆత్మకూరు నుంచి సంగం వైపు ఆటో వెళుతోంది. అదే మార్గంలో వెనుక వస్తున్న మరో ఆటో వేగంగా ఢీకొంది. అందులో ఉన్న నలుగురు గాయపడ్డారు. సంఘటన స్థలాన్ని సీఐ, ఎస్ఐలు పరిశీలించారు. గాయపడిన వారిని 108 వాహనంలో జిల్లా వైద్యశాలకు తరలించారు. కేసునమోదు చేసినట్లు ఎస్సై జిలానితెలిపారు

డ్రైవర్లు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

ఆరోగ్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

కోవూరు, న్యూస్‌టుడే: డ్రైవర్లు, క్లీనర్లు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, అప్పుడే వారి కుటుంబాలు బాగుంటాయని బీపీసీఎల్ సీనియర్ సేల్స్ మేనేజర్ సంతోష్‌కుమార్ పేర్కొన్నారు. ఇనమడుగు కూడలిలో నెల్లూరు లారీ ఓనర్స్ అసోసియేషన్ భవనంలో ఉచిత వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. మెడికవర్, ఎల్వీ ప్రసాద్ కంటి వైద్యశాల వారు వైద్య, కంటి పరీక్షలు చేసి పలు సూచనలు చేశారు.

ఎన్టీఆర్ కుటుంబమంటే గౌరవం

విడవలూరు, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ కుటుంబంతో పాటు నారా భువనేశ్వరి అన్నా ఎంతో గౌరవముందని వైకాపా మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. విడవలూరు మండలం పార్లపల్లిలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సర్వేపల్లి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిపై ఆయన పలు విమర్శలు చేశారు.

ఉచిత న్యాయ సేవలు ఉపయోగించుకోండి

అవగాహన కల్పిస్తున్న సీనియర్ సివిల్ న్యాయమూర్తి కె.వాణి

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: పేద, బలహీన వర్గాల మహిళలు ఉచిత న్యాయ సేవలు పొందవచ్చని న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి కె.వాణి అన్నారు. మండలంలోని కోడూరు పంచాయతీ మహాలక్ష్మీపురం వద్దనున్న శరత్ ఇండస్ట్రీస్‌లో లీగల్ సర్వీసెస్ డే సందర్భంగా శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన మహిళలకు ఉచితన్యాయ సహాయం పొందే అవకాశముందన్నారు. పనిచేసే చోట ఇబ్బందులు ఎదురైతే సమాచారం ఇవ్వాలని సూచించారు. సఖి ఏవో షహనాజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

కోవూరు, మనుబోలు, విడవలూరు, అనంతసాగరం, న్యూస్‌టుడే: పాటూరు, ఇనమడుగు విద్యుత్తు ఉపకేంద్రంలో మరమ్మతుల దృష్ట్యా కోవూరు పట్టణం, గుమ్మళ్లదిబ్బ, పాటూరు, చిన్న పడుగుపాడు, గంగవరం ఇనమడుగు, జమ్మిపాలెం, లేగుంటపాడు, చెర్లోపాలెం, సీతారామపురం గ్రామాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు సరఫరా నిలిపేస్తున్నామని కోవూరు సబ్ డివిజన్ డీఈఈ మధుసూదన్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ● మనబోలు మండలంలోని అన్ని గ్రామాల్లో నాలుగు గంటల పాటు విద్యుత్తు సరఫరా నిలిపేస్తున్నట్లు ఏఈ అనిల్‌కుమార్ శుక్రవారం తెలిపారు. మనుబోలు, వెంకన్నపాలెం, కట్టువపల్లి, చెర్లోపల్లి, వీరంపల్లి, ముద్దమూడి గ్రామాల్లోని విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా ఉండదని పేర్కొన్నారు.● విడవలూరు మండలం ఊటుకూరు విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 వరకు సరఫరా నిలివేస్తున్నట్లు డిస్కం అధికారులు ఒక ప్రకటనలో వెల్లడించారు.● అనంతసాగరం మండలం సోమశిల చిలకలమర్రి, అనంతసాగరం, రేవూరు విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలో ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ సురేష్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

చదువుతో పాటు క్రీడలు ముఖ్యం

పొదలకూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కూడా చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యమివ్వాలని.. త్వరలో క్రీడాపోటీలు నిర్వహించాలని అపుస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం పొదలకూరులో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే: మండల పరిషత్తు సర్వసభ్య సమావేశానికి కోరం లేకపోవడంతో వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ పద్మజారెడ్డి శుక్రవారం తెలిపారు. సర్పంచులు, మండలపరిషత్ కోఆప్షన్ సభ్యులు మాత్రమే హాజరయ్యారన్నారు. ఎంపీడీవో ప్రసన్నకుమారి సెలవులో ఉండటం, డిప్యూటీ ఎంపీడీవో ఉన్నా పది మంది ఎంపీటీసీ సభ్యులకు ఒక్క ఎంపీపీ మాత్రమే వచ్చారు. మండల పరిషత్తు సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

మనుబోలు, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన మిథున ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయిని మంజువాణి తెలిపారు. శుక్రవారం నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి క్రీడామైదానంలో ఎస్‌జీఎఫ్ అండర్-14 విభాగంలో జరిగిన కబడ్డీ పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంకయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిని అమూల్యకుమారి, ఉపాధ్యాయులు అభినందించారు.

వృత్తి నైపుణ్య పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ

మనుబోలు, న్యూస్‌టుడే: వొకేషనల్ కోర్సుల్లో భాగంగా జిల్లా స్థాయిలో జరిగిన వృత్తి నైపుణ్య పోటీల్లో మనుబోలు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభను చాటారు. జిల్లా స్థాయిలో జరిగిన బ్యూటీ వెల్‌నెస్ పోటీల్లో పాఠశాలకు చెందిన లాస్య హర్షిత, ఫౌజియా పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచారు. వీరికి ఎస్ఎస్ఏ ఏపీసీ వెంకటసుబ్బయ్య, జీసీడీ మమత, ఏఎంఓ సుధీర్‌బాబు బహుమతులు అందజేశారు.

గేదెలు తరలిస్తున్న లారీ పట్టివేత

కోవూరు, న్యూస్‌టుడే: లారీలో గేదెలు అక్రమంగా తరలిస్తుండగా కోవూరు పోలీసులు దాడి చేసి పట్టుకున్న ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కోవూరులో కొందరు దళారులు 31 గేదెలను లారీలో కోవూరు నుంచి చెన్నై, పొలాచ్చి ప్రాంతాలకు తరలిస్తున్నారన్న సమాచారంతో సీఐ సుధాకర్‌రెడ్డి సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని లారీని స్వాధీనం చేసుకున్నారు. రవాణా చేస్తున్న తమిళనాడుకు చెందిన మధుమాధవన్, పశువుల దళారులు పోలయ్య, చిన్న, వెంకటయ్యలపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

మనుబోలు, న్యూస్‌టుడే: అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పొరుగు సేవల ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొటేళ్ల మస్తానయ్య పేర్కొన్నారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వేణు, ప్రధాన కార్యదర్శి సురేష్‌బాబు సూచనలతో శుక్రవారం నెల్లూరులో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. మడమనూరు పశు వైద్యశాలలో అటెండర్‌గా పనిచేస్తున్న మస్తానయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పలువురు ఆయన్ను అభినందించారు.

పొలాలకెళ్లాలంటే నరక యాతన

న్యూస్‌టుడే, కలువాయి

మండల కేంద్రమైన కలువాయి మాగాణి పొలాల్లోకి వెళ్లేందుకు సరైన దారులు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. చెరువు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కావడంతో నీరు పుష్కలంగా ఉంది. అయిదు వేల ఎకరాలకు పైగా సాగవుతోంది. ప్రతి ఏటా రైతులు రెండు పంటలు సాగు చేస్తున్నారు. పొలాల చివరి వరకు కనీసం ఎరువుల బస్తాలు తీసుకెళ్లడానికి సరైన దారి లేక అవస్థలు పడుతున్నారు. రెండో పంట వేసేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపడం లేదు. వర్షాకాలం కావడంతో దారుల్లేక పొలాల మీద వెళ్లాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. పంట కోతకు వచ్చినా ముందు పొలాల వారు కోసిన తరువాతే కింద వైపు తీయాల్సి వస్తోంది. గత వైకాపా పాలనలో పలుమార్లు ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోలేదని సాగుదారులు వాపోతున్నారు.

● రైతు పెంచలయ్య మాట్లాడుతూ... వరి సాగు చేయాలంటే సరైన దారి లేక గట్ల మీద వెళ్లక తప్పడం లేదన్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా స్పందించి మాగాణిలోకి రోడ్డు ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు.

కలువాయి చెరువు సమీపంలో పొలాలు

కోవూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 310/2025
చప్పిడి సహర్ష్‌రెడ్డి
being Minor rep by his Natural Guardian / Mother
చప్పిడి సుధారాణి - వాది
Vs
Nil - ప్రతివాది
జనరల్ నోటీసు
ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా పై నంబరు దావాలో వాది తన పుట్టిన తేది 06-10-2016 అని డిక్లేర్ చేయమని దావా దాఖలు చేసియున్నందున, దీనిపై ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నచో తేది 11-11-2025దిన పై కోర్టుకు ఉదయం 10-30 నిIIలకు స్వయంగా కానీ, వకీలు ద్వారా కానీ హాజరై వారి ఆక్షేపణలు తెలుపుకునేది. లేనియెడల ఎవ్వరికి ఎటువంటి అభ్యంతరాలు లేవని శ్రీ కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చెదరు.
ఇట్లు : పి.సునీల్‌కుమార్ B.L., I.R.P.M.
వాది వకీలు

(c) eenadu

నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

నెల్లూరు (విద్యు), న్యూస్‌టుడే: నగరంలోని పలు సబ్‌స్టేషన్లలో మరమ్మతులు, విద్యుత్తు తీగలకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మల తొలగింపులో భాగంగా శనివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఈఈ ఎం.శ్రీధర్ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు ఉండదన్నారు. రామ్మూర్తినగర్ సబ్‌స్టేషన్ పరిధిలో జగదీష్‌నగర్, రాంజీనగర్, చిల్డ్రన్స్ పార్క్, మెయిన్‌రోడ్డు, ఆంధ్రా బ్యాంకు వీధి, పుట్టవీధి, లక్కీ బోర్డు సెంటర్, అజంతా వీధి, బాలాజీనగర్‌లో, శెట్టిగుంట రోడ్డు సబ్‌స్టేషన్ ప్రాంతంలో జాకీర్ హుస్సేన్ నగర్, మూడో మైలు, రాజీవ్ గాంధీకాలనీ, కిసాన్‌నగర్, వెంగళరెడ్డినగర్, వేణుగోపాల్‌రెడ్డి నగర్‌లో విద్యుత్తు ఉండదన్నారు. హరనాథపురం సబ్‌స్టేషన్ పరిధిలో యూకోనగర్, సాక్షి లేఅవుట్, హరనాథపురం పరిసరాల్లో.. వెంకటేశ్వరపురం సబ్‌స్టేషన్ ప్రాంతంలో గాంధీ గిరిజన కాలనీ, జనార్దన్‌రెడ్డి కాలనీ, రేబాల వీధి సబ్‌స్టేషన్ పరిధిలో రేబాలవారి వీధి, రాంనగర్, ఏసీ నగర్, ఉస్మాన్ సాహెబ్ పేట, పప్పులవీధిలో విద్యుత్తుకు అంతరాయం ఉంటుందని వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.

స్థలంలోకి అక్రమంగా ప్రవేశం.. కేసుల నమోదు

ఈనాడు, అమరావతి: గుంటూరు నగరం గోరంట్లలో ఏపీ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తులకు చెందిన స్థలంలోకి కొందరు అక్రమంగా ప్రవేశించి ప్రహరీ కూల్చివేయడంపై నల్లపాడు పోలీసుస్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం.. ఏపీ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎం.సత్యనారాయణమూర్తి 2014లో గోరంట్లలో 400 చదరపు గజాల స్థలాన్ని రెండు డాక్యుమెంట్ల ద్వారా కొనుగోలు చేశారు. అప్పటి నుంచి ఆయన ఆధీనంలోనే స్థలం ఉండగా చుట్టూ ప్రహరీ నిర్మించారు. ఈ నెల 5న నెల్లూరుకు చెందిన శిరీష, అల్లాడి శేషయ్య, మరికొందరు వచ్చి గోడ కూల్చేసి అక్రమంగా స్థలంలోకి ప్రవేశించారు. రూ.5లక్షల వరకు ఆస్తికి నష్టం కలగజేశారు. దీనిపై చర్యలు తీసుకోవాలని విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సత్యనారాయణమూర్తి నల్లపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. గోరంట్లలోనే జస్టిస్ సత్యనారాయణమూర్తి స్థలం పక్కనే ఏపీ విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.సునీల్‌చౌదరి కూతురు 155 చదరపు గజాల స్థలాన్ని 2016లో కొనుగోలు చేశారు. దాని చుట్టూ గోడ నిర్మించారు. వారి స్థలంలోకి కూడా అక్రమంగా ప్రవేశించి గోడ కూల్చేశారు. ఈ ఘటనపై కూడా కేసు నమోదు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: మన్సూర్‌నగర్‌లో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. వీధుల్లో గుంపులుగా తిరుగుతూ దాడులు చేస్తున్నాయి. చిన్నారులు, వృద్ధులు కుక్కకాటుకు గురవుతున్నారు. – అస్మా

సమాధానం: కుక్కలను పట్టించేందుకు చర్యలు చేపడతాం. – డాక్టర్ మదన్‌మోహన్, నగరపాలక సంస్థ వెటర్నరీ అధికారి

? ఏసీనగర్‌లో కాలువలు శుభ్రం చేయడం లేదు. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. వ్యాధులు ప్రబలుతున్నాయి. – సుందరి

✓ సిబ్బందిని పంపి కాలువలను శుభ్రం చేయిస్తాం. – డాక్టర్ కనకాద్రి, నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి

–న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

కూల్చివేత.. కలత

●పట్టణ ప్రణాళిక అధికారుల అత్యుత్సాహం
● ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పట్టించుకోని యంత్రాంగం

ఈనాడు, నెల్లూరు

నెల్లూరు నగరంలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారంటూ.. పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు శుక్రవారం ఓ భవనాన్ని కూల్చివేయడం వివాదాస్పదంగా మారింది. భవన నిర్మాణదారుడు మూడు నెలల క్రితమే ఎల్‌ఆర్‌ఎస్ పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. పట్టించుకోకుండా భవనానికి యంత్రంతో రంధ్రాలు వేయడం, పిల్లర్లు పగలగొట్టడంపై అభ్యంతరం వ్యక్తమవుతోంది. అధికారులు ఉన్నపళంగా వచ్చి పగలగొట్టడంపై బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి ఫోన్ చేసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. వెంటనే సంఘటన స్థలానికి వచ్చిన ఎమ్మెల్యే అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్, బీపీఎస్‌లు ఇచ్చి ప్రజలకు వెసులుబాటు కల్పిస్తుంటే.. కూల్చివేతలకు పాల్పడటం సరికాదన్నారు. స్థానిక ప్రజాప్రతినిధి కనీసం తమ దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత లేదా అని అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కార్పొరేషన్ సమావేశం నిర్వహించారు.

వివాదాస్పదంగా మారిన భవన నిర్మాణం ఇదే

పొంతనలేని సమాధానాలు

నగర పరిధిలో ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు పట్టణ ప్రణాళిక అధికారులు పొంతనలేని సమాధానాలు చెప్పడంపై రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్‌ఆర్‌ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నా.. భవనం కూల్చివేయడం దారుణమన్నారు. నగరంలో ప్రజాప్రతినిధుల ఇళ్లకు అనుమతులు లేవని, ముందు వారి భవనాలు కూల్చి సాధారణ ప్రజల జోలికి వెళ్లాలని హితవు పలికారు. రాష్ట్రంలో ఎక్కడా లేని పరిస్థితి నెల్లూరులోనే ఎందుకన్నారు. ● దీనిపై సిటీ ప్లానర్ హిమబిందు మాట్లాడుతూ.. ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసిన మాట వాస్తవమేనని, ఆ తర్వాత నిర్మించిన నిర్మాణాలనే తొలగించామని తెలిపారు.

ఆక్రమణలు తొలగిస్తాం

నక్కలోళ్ల సెంటరులో కొలతలు తీసుకున్న అధికారులు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ పరిధిలో ప్రభుత్వ స్థలాలు, కాలువలు, రోడ్లను ఆక్రమించి ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా తొలగిస్తామని కమిషనర్ వైవో నందన్ తెలిపారు. శుక్రవారం భగత్‌సింగ్‌కాలనీ ప్రాంతంలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మించిన భవనాల తొలగింపు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. సుబేదారుపేట ప్రాంతంలో నక్కలోళ్ల సెంటరు కూడలిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం రోడ్డు ఆక్రమణ దుకాణాలను మార్జిన్ లోపల ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకున్నారు. **19 సమస్యలు పరిష్కారం.. నెల్లూరు(టౌన్):** నిర్దేశిత ప్లాను ప్రకారం భవన నిర్మాణాలు జరిగేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ సూచించారు. శుక్రవారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఓపెన్ ఫోరంలో 19 సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. సమావేశంలో సిటీ ప్లానర్ హిమబిందు, డిప్యూటీ సిటీప్లానర్ రమణారావు, ఏసీపీలు, టీపీబీవోలు, వార్డు సచివాలయ ప్లానింగ్, రెగ్యులైజేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్యంపై దృష్టి పెట్టండి

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలకు వస్తున్న చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఐసీడీఎస్ సీడీపీవోలు, సూపర్ వైజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తొలుత ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో చేపడుతున్న పలు కార్యక్రమాలను పీడీ హేనాసుజన్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

బాలుడి అదృశ్యం

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: నగరంలోని శెట్టిగుంట రోడ్డు వెంగమాంబ వీధిలో ఉంటున్న లోహిత్ కుమార్ స్థానిక పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. భోజనం కోసం ఇంటికి వెళ్లి తిరిగి పాఠశాలకు వెళ్లలేదు. శుక్రవారం కుటుంబసభ్యులు నవాబుపేట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

పన్ను వసూళ్లకు స్పెషల్ డ్రైవ్

నెల్లూరు(నగరపాలకసంస్థ): నగరపాలకసంస్థ పరిధిలోని భవన యజమానులు పన్నులను చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని అదనపు కమిషనర్ వాసుబాబు తెలిపారు. శుక్రవారం నగరంలోని జేమ్స్‌గార్డెన్, బృందావనం ప్రాంతాల్లో రెవెన్యూ మొండి బకాయిల వసూళ్లకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.

చంద్రన్న విద్యుత్తు వెలుగులు 10న ప్రారంభం

నెల్లూరు(గ్రామీణం, న్యూస్‌టుడే: చంద్రన్న విద్యుత్తు వెలుగులు పేరుతో ఈనెల 10న కార్యక్రమం ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించి నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు కరెంటు కష్టాలు లేకుండా చేసేందుకు 3ఫేజ్, 24గంటల కరెంటు కోసం రూ. 9,139కోట్ల వ్యయంతో రాష్ట్రమంతటా కూడా కరెంటు పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నెల్లూరు రూరల్‌లో పనులు పూర్తి చేశామన్నారు. రూరల్ నియోజకవర్గంలో రూ. 50 కోట్ల వ్యయంతో 18గ్రామాలు, 3 డివిజన్‌లలో సుమారు 80వేల మంది ప్రజలకు కరెంటు కష్టాలు తీర్చే పనులు పూర్తయ్యాయన్నారు.

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

స్వర్ణ లింగేశ్వరుడికి మహాకుంభాభిషేకం

నెల్లూరు(జడ్పీ): స్వర్ణ లింగేశ్వరస్వామికి శుక్రవారం కుంభాభిషేకం నిర్వహించారు. నెల్లూరు చెరువు ఒడ్డున దాదాపుగా వెయ్యి సంవత్సరాల క్రితం స్వామివారిని ఏర్పాటు చేశారు. స్వర్ణ భారత్ ట్రస్టీ దీపా వెంకట్ ఆధ్వర్యంలో శివలింగం రూపంలో ఆలయాన్ని నిర్మించారు. శుక్రవారం ఆలయం వద్ద సింహపురి కార్తిక దీపోత్సవ సమితి ఆధ్వర్యంలో మహా కుంభాభిషేకం చేశారు. తుని తపోవనం పీఠాధిపతులు సచ్చిదానంద సరస్వతి స్వామి చేతులమీదుగా అభిషేకాలు, విశేషపూజలు చేశారు.

పూజలు నిర్వహిస్తున్న సచ్చిదానంద సరస్వతిస్వామి

జడ్పీ ఇన్‌ఛార్జి సీఈవో బాధ్యతల స్వీకరణ

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: జడ్పీ ఇన్‌ఛార్జి సీఈవోగా డీపీవో శ్రీధర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పలువురు అధికారులతో ఆయన వివిధ అంశాలపై చర్చించారు.

శ్రీవారి లడ్డూ నెయ్యి కల్తీకి రసాయనాలు సరఫరా చేసిన వ్యక్తి అరెస్టు

ఈనాడు- తిరుపతి: శ్రీవారి లడ్డూల తయారీలో కల్తీ నెయ్యికి అవసరమైన రసాయనాలు సరఫరా చేసిన దిల్లీకి చెందిన అజయ్ కుమార్ సుగంధ్ (ఏ6)ను శుక్రవారం రాత్రి సిట్ అధికారులు అరెస్టు చేశారు. నెల్లూరులోని ఏసీబీ కోర్టులో నిందితుడిని హాజరుపరచగా ఈనెల 21 వరకు రిమాండ్ విధించారు.

KOTAK MAHINDRA LIFE INSURANCE
ఉద్యోగ అవకాశాలు
Part-time & Full-time ఉద్యోగాలు
Graduation / PG Students
- ప్రాధాన్యత Sr. Citizens &
Housewives - encourage
Location : MAGUNTA LAYOUT, NELLORE
(On-roll 2 ఉద్యోగాలు &
Off-roll ఉద్యోగాలు Openings 14 -
Job-roll Managers, Partners)
Contact : Chief Manager
91608 98784
Note : ఇన్సూరెన్స్ ఏజెంట్లు అనుభవం ఉన్న వాళ్లకి అధిక ప్రాధాన్యత.

క్యాన్సర్‌పై అప్రమత్తత అవసరం

క్యాన్సర్‌పై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో సుజాత అన్నారు. క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా శుక్రవారం ర్యాలీ జరిగింది. ప్రభుత్వ మెడికల్ కళాశాల నుంచి కరెంటు ఆఫీసు వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముందు జాగ్రత్తలతో క్యాన్సర్‌ను అధిగమించవచ్చన్నారు.
– న్యూస్‌టుడే, నెల్లూరు (మార్కెట్ సెంటర్)

ఖాళీ స్థలం.. దోమలకు ఆవాసం

నెల్లూరు నగరంలోని వైఎస్సార్‌నగర్‌లో ఖాళీ స్థలాలు చేపల చెరువులను తలపిస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు భారీగా నీరు చేరింది. మురుగునీరు కూడా స్థలాల్లో చేరుతుండటంతో స్థానికులు దుర్వాసన భరించలేక అల్లాడిపోతున్నారు. దోమలు వ్యాప్తి చెంది వ్యాధులు ప్రబలుతున్నాయి. –న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

ప్రమాదకరంగా వాల్వుగుంత

నగరంలోని ఇరుగాళమ్మ సంఘంలో తాగునీటి పైపులైను వాల్వు గుంత ప్రమాదకరంగా మారింది. గుంతపై ఉన్న సిమెంటు దిమ్మెలు శిథిలావస్థకు చేరాయి. రోడ్డు మధ్యలో ఉండటంతో రాత్రి వేళ కన్పించక ద్విచక్రవాహన చోదకులు, వృద్ధులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, నెల్లూరు(పొదలకూరు రోడ్డు)

కూలేందుకు సిద్ధంగా..

నెల్లూరు నగరం నిప్పో సెంటర్ నుంచి పొదలకూరు రోడ్డుకు వెళ్లే మార్గంలో చెట్టు పూర్తిగా ఎండిపోయి కూలే స్థితిలో ఉంది. ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, పాదచారులు భయంభయంగా రాకపోకలు సాగిస్తున్నారు. అధికారులు చెట్టును తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)



శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి మరియు ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవ ఆహ్వాన పత్రిక
8వ వీధి, జ్యోతినగర్, నెల్లూరు-4.

స్వస్తిశ్రీ
చాంద్రమానేన ప్రభవాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర కార్తికమాస బహుళ తదియ సరియగు తేది 08-11-2025 శనివారము మృగశిర నక్షత్రయుక్త ధనుర్లగ్నం శుభముహూర్తమున ఉదయం గం॥ 9-05 ని॥ల నుండి గం॥ 11-13 ని॥ల వరకు
(పుష్కర కాలం గం॥ 10-35 ని॥ల నుండి గం॥ 10-38 ని॥లలోగా) శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి మరియు ధ్వజస్తంభ ప్రతిష్ఠ జరుగును. కావున యావన్మంది పై కార్యక్రమములో పాల్గొని తిలకించి, తీర్థప్రసాదములు స్వీకరించి శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి వార్ల అనుగ్రహానికి పాత్రులు కాగోరుచున్నాము.
ఎల్.పి.కృష్ణారెడ్డి చైర్మన్
జి.శివరామ్ జనరల్ సెక్రటరి
మరియు భక్త బృందం కమిటి సభ్యులు

ఆధునిక విధానాలకు అనుగుణంగా నర్సింగ్ సేవలు

నెల్లూరు(మార్కెట్ సెంటర్): ఆధునిక విధానాలకు అనుగుణంగా నర్సింగ్ సేవలు మరింత ఉత్తమంగా అందించాల్సిన అవసరం ఉందని ఏపీఎన్ఎంసీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సుశీల అన్నారు. నెల్లూరు నారాయణ మెడికల్ కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న జాతీయ స్థాయి నర్సింగ్ సదస్సు శుక్రవారం రెండోరోజు కొనసాగింది. ఆమె మాట్లాడుతూ నర్సుల్లో నైపుణ్యం పెంపొందించేందుకు ఇలాంటి సదస్సులు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. ముగింపు కార్యక్రమంలో డీఎంహెచ్‌వో సుజాత పాల్గొని సదస్సులో ప్రతిభ కనబరిచిన వారికి జ్ఞాపికలు అందించి సత్కరించారు. నారాయణ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ వనజకుమారి, ప్రొఫెసర్లు ఉషాకిరణ్, షణ్ముగం, ప్రతిమ, లలిత, తేజోవతి, అరుణ, డాక్టర్లు అశోక్, జాస్మిజాన్సన్ పాల్గొన్నారు.

సదస్సుకు హాజరైన నర్సింగ్ ప్రతినిధులు

ఎక్స్‌పోలో కొనుగోలుదారుల సందడి

చల్లాని జ్యువెలరీ ఎక్స్‌పో ప్రారంభం

నెల్లూరు(టౌన్): నగరంలోని డీఆర్ ఉత్తమ హోటల్‌లో శుక్రవారం చల్లాని జ్యువెలరీ ఎక్స్‌పోను ప్రారంభించారు. ఈనెల 8,9 తేదీల్లో ఉదయం పది నుంచి రాత్రి 8.30 గంటల వరకు అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎస్‌యూవీ వెన్యూ కారు ఆవిష్కరణ

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: హ్యుందాయ్ మోటార్ ఇండియా కాంపాక్ట్ ఎస్‌యూవీ వెన్యూకి సంబంధించిన కొత్త వెర్షన్‌ను శుక్రవారం నెల్లూరు కాకుటూరు కున్ హ్యుందాయ్ షోరూంలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ వై.రాము మాట్లాడుతూ కారు అత్యాధునిక సౌకర్యాలు కలిగి ఉందన్నారు. ధర రూ. 7.89 లక్షల నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్లు, సురేంద్ర, శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కారును ఆవిష్కరిస్తున్న ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్

పనుల్లో వేగం పెంచాలి

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులు వేగవంతం చేయాలని, ఆ శాఖ ఈఎన్‌సీ బాలానాయక్ ఆదేశించారు. శుక్రవారం నెల్లూరుకు వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఈ కోటేశ్వరరావుతో కలసి సమీక్షించారు. జిల్లా పంచాయతీ రాజ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మండలాల వారీగా జరుగుతున్న పనులపై సమీక్షించారు. సమావేశంలో ఈఈ స్థాయి అధికారులు సత్యనారాయణరెడ్డి, రమణయ్య, సుమన తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది సంక్షేమమే ధ్యేయం

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: సిబ్బంది సంక్షేమమే ధ్యేయమని ఎస్పీ అజిత వేజెండ్ల అన్నారు. శుక్రవారం ఎస్పీ తన చాంబర్‌లో పోలీస్ గ్రీవెన్స్ డే నిర్వహించారు. ప్రతి శుక్రవారం జరిగే పోలీసు వెల్ఫేర్ డేలో సిబ్బంది పాల్గొని తమ సమస్యలను తెలపాలని కోరారు. సిబ్బంది సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పోలీసు కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

Supported by
Government of Andhra Pradesh
Department of Agriculture
నేచర్ ఈవెంట్స్ ఎక్స్‌పో ✆ 8885335706 9380343045
నెల్లూరు ఆర్గానిక్ మేళా
సేంద్రియ ఖాదీ ఉత్పత్తుల ప్రదర్శన మరియు అమ్మకం
తేది : 08 నుండి 12 నవంబర్ 2025 వరకు
సమయం : ఉ॥ 10-00 గం॥ల నుండి రా॥ 9-00 గం॥ల వరకు
స్థలం : మహేశ్వరి పరమేశ్వరి కళ్యాణ మండపం, మినీ బైపాస్ రోడ్, నెల్లూరు.
సేంద్రియ ఉత్పత్తులు, దేశీ విత్తనాలు, సిరిధాన్యాలు, గోఆధారిత ఉత్పత్తులు, ఖాదీ ఉత్పత్తుల ప్రదర్శన మరియు అమ్మకం

29వ వర్ధంతి

మీరు మా నుండి దూరమై 29 సంవత్సరములు గడిచినా మీ మధురస్మృతులు మా మదిలో ఎల్లప్పుడూ పదిలంగా నిలిచే ఉంటాయి. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ..
కీ॥శే॥ కంచర్ల వెంకట క్రిష్ణయ్య చౌదరి గారు
మరణం: 8-11-1996
హోటల్ మోతి మహాల్
భార్య కంచర్ల క్రిష్ణవేణమ్మ
కుమారుడు: కంచర్ల నవీన్ చౌదరి - కోడలు: మమత
మనుమలు: సాయి శంతన్ చౌదరి
సాయి ఉజ్వల్ చౌదరి - సాయి షణ్మిక
మునిమనుమడు: సాయి సూర్యాన్ష్ చౌదరి
A.V.K.ఎస్టేట్స్, పొదలకూరు రోడ్డు, నెల్లూరు
హోటల్ మోతిమహాల్, 1st ఫ్లోర్, హాస్పిటల్ రోడ్డు, గూడూరు,
వేదాయపాళెం, నెల్లూరు. Cell: 79957 26668

తెరపై ఈనాడు

ఎం.1 సినిమాస్.: స్క్రీన్. 1 జటాధర (తెలుగు), మాస్ జాతర (తెలుగు) స్క్రీన్. 2.ది గర్ల్ ఫ్రెండ్ (తెలుగు) స్క్రీన్..3. ప్రెడేటర్ 3డి (తెలుగు), మాస్ జాతర (తెలుగు) **స్పైస్.సినిమాస్:** స్క్రీన్ 1. ఫీనిక్స్ (తెలుగు), జటాధర (తెలుగు), హక్ (హిందీ) స్క్రీన్ 2. ఆర్యన్ (తెలుగు), ప్రి వెడ్డింగ్ షో, (తెలుగు), హక్ (హిందీ) స్క్రీన్ 3.ప్రేమిస్తున్నా(తెలుగు), కృష్ణ లీల (తెలుగు), మాస్ జాతర (తెలుగు) స్క్రీన్.4..ప్రెడేటర్ 3డి (తెలుగు, ఇంగ్లిష్) స్క్రీన్.5 ది గర్ల్ ఫ్రెండ్ (తెలుగు), మాస్ జాతర (తెలుగు) **రెయిన్ సినిమా:** స్క్రీన్.. 1. ప్రెడేటర్ 3డి (తెలుగు), మాస్ జాతర (తెలుగు) స్క్రీన్..2. ది గర్ల్ ఫ్రెండ్ (తెలుగు), ఆర్యన్ (తెలుగు) స్క్రీన్..3.. జటాధర (తెలుగు), మాస్ జాతర (తెలుగు) స్క్రీన్..4. .ప్రి వెడ్డింగ్ షో(తెలుగు), కృష్ణ లీల (తెలుగు)

స్వాతంత్ర్య స్ఫూర్తికి చిహ్నం వందేమాతరం

జడ్పీలో జరిగిన వేడుకల్లో ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, సీఈవో, అధికారులు.. వందేమాతరం గీతాన్ని ఆలపిస్తున్న ఎస్పీ, అధికారులు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: వందేమాతరం జాతీయ గీతం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలలో శుక్రవారం వేడుకలు జరిగాయి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డీఎంహెచ్‌వో వి.సుజాత, నెల్లూరు రెవెన్యూ కార్యాలయంలో ఆర్డీవో అనూష, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లూరు(నవాబుపేట): భారత స్వాతంత్ర్య పోరాటంలో అందరినీ ఏకం చేసిన గీతం వందేమాతరమని ఎంపీవేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. **నెల్లూరు(వేదాయపాలెం):** జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో వందేమాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించారు. జనసేన నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, గునుకుల కిషోర్, చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి, రవికుమార్, హరి రెడ్డి, మార్కెట్ సురేష్, గుర్రం కిషోర్ తదితరులు పాల్గొన్నారు. **నెల్లూరు(జడ్పీ):** జడ్పీలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. **నెల్లూరు (నేర విభాగం):** జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అజిత వేజెండ్ల ఆధ్వర్యంలో వందేమాతరం ఆలపించారు. తొలుత భారతమాత చిత్రపటానికి పుష్పాంజలి అనంతరం అన్ని విభాగాల పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు బృందంగా ఏర్పడి సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు.

జనరల్ నోటీసు

ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని, **శ్రీమతి గాదిరాజు సుబ్రహ్మణ్యం** గారి భార్య **గాదిరాజు సరోజ** గారు, రిజిష్టరు విక్రయపత్రము నెం. 2584/1972 తేది 01-11-1972 ద్వారా **సషావరాజు నారాయణయ్య** గారి కుమారుడు **అయ్యప్పగారి** వద్ద కొనుగోలు చేసుకొని పూర్తి హక్కులతో అనుభవించుకొనుచుండినారని, సదరు **సరోజ** మరియు **సరోజ గారి భర్త గారైన సుబ్రహ్మణ్యం** గారి తదనంతరము, సదరు ఆస్తి సరోజ గారి కుమారుడైన **గాదిరాజు శ్రీనాధుడు** మరియు **సరోజ** గారి కుమార్తె అయిన **రేబాల అన్నపూర్ణ** గార్లకు పూర్తి హక్కులతో సంక్రమించినదని, సదరు అన్నపూర్ణ గారు తనకు గల సగభాగము ఆస్తిని సదరు **గాదిరాజు శ్రీనాధుడు** గారికి రిజిష్టరు సెటిల్‌మెంటు పత్రము నెంబరు 6071/2023 తేది 26-04-2023 ద్వారా సంక్రమింపచేసినదని తదుపరి సదరు **గాదిరాజు శ్రీనాధుడు** గారు పూర్తి హక్కులతో ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని అనుభవించుకొనుచున్నారని చెప్పుచూ, ఈ క్రింది తెలుపబడిన నా కక్షిదారునికి అమ్మచూపినారు. ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి మీద, సదరు **గాదిరాజు శ్రీనాధుడు** గారికి గల హక్కు అనుభవము గురించి, ఎవరికైనా ఎలాంటి అభ్యంతరములు ఉన్న ఎడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపల నా కక్షిదారునికి వ్రాతమూలకముగా తెలియపరచవలసినది. లేనిచో ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా కక్షిదారుడు కొనుగోలు చేయగలరు.

ఆస్తి షెడ్యూలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషను డిస్ట్రిక్ట్, నెల్లూరు సబ్ రిజిస్ట్రేషను, నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ లిమిట్స్, నెల్లూరు బిట్-1, సి.ఏ.ఎస్.నెం. 245, బృందావనము, డో.నెం. 15/262, ఎస్.ఎస్. హోటల్ ఎదురుగా, 34 అంకణములా 52 చదరపు అడుగుల స్థలమునకు హద్దులు. **తూర్పు, దక్షిణము :** నంబూరు మోహన్‌రావు గారి ఇల్లు, **పడమర :** కనుమూరు నారసింహారెడ్డి గారి ఇల్లు, **ఉత్తరం :** రోడ్డు.

నా కక్షిదారుని అడ్రస్సు :
డాక్టరు కొండపి దీపక్,
S/o డాక్టరు కొండపి నాగార్జున,
కేరాఫ్ త్రివేణి హాస్పిటల్, బృందావనం, నెల్లూరు.
సెల్: 89774 77589, 90321 34560

ఇట్లు :
కొండూరు శేషారెడ్డి, బి.కామ్., బి.ఎల్.,
అడ్వకేట్, బాలాజీనగర్, నెల్లూరు.
సెల్: 94402 77290

ఉత్తరక్రియలు



ఆదరణ, అనురాగాలతో అందరిని అలరించిన మమతానురాగాల అమృతమూర్తి, మా ఇంటి దైవం
శ్రీ సోలియం శ్రీనివాసులు గారు
తేది: 30-10-2025 గురువారం మమ్ములను వీడి దైవసన్నిధికి చేరారు. వారి ఆత్మకు శాంతి కలిగించాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము.
కర్మక్రతువులు
తేది : 8-11-2025 శనివారం సా 6.30 గం॥ నడుపు
తేది: 9-11-2025 ఆదివారం పెద్దకర్మ
ఉ॥ 9 గం॥లకు నెల్లూరు, మూలాపేట, అలంకార్ సెంటర్‌కు దగ్గరలోని వివేకానంద హాస్పిటల్ ఎదురుగా ఉన్న మా స్వగృహమున జరుగును. కావున తెలియజేయడమైనది.
కీ॥శే॥ సోలియం శ్రీనివాసులు గారు
రిటైర్డ్ టీచర్,
మున్సిపల్ స్కూల్ (రామయ్యబడి)
మూలాపేట : నెల్లూరు.
జననం : 21-12-1941 ● మరణం : 30-10-2025
సోలియం దయాకర్ (కుమారుడు)
& కుటుంబసభ్యులు

సుజాతమ్మ కాలనీలో.. సమస్యల జాతర

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నగరంలోని పలు ప్రాంతాల్లో సమస్యల పరిష్కారంలో అధికారులు చూపిస్తున్న నిర్లక్ష్యంతో ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు. కొన్ని కాలనీల్లో పారిశుద్ధ్యం లోపించింది. అధ్వానంగా మారిన రహదారులతో ఇబ్బందులు పడుతున్నారు. సుజాతమ్మ కాలనీలో పలు సమస్యలు తిష్ఠ వేశాయి. ప్రధాన రోడ్డు రాళ్లు తేలడంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు అవస్థలు పడుతున్నారు. కాలువ పూడికతో నిండిపోవడంతో మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. తాగునీటి పైపులైను వాల్వు గుంత ప్రమాదకరంగా మారింది. గుంతపై ఉన్న సిమెంటు దిమ్మెలు పగిలిపోయాయి. రాత్రిపూట ద్విచక్రవాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. తాగునీటి పైపులైనుకు రంధ్రం పడటంతో నీరంతా వృథాగా పోతోంది. అధికారులు, పాలకులు స్పందించి తమ ప్రాంత సమస్యలు పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు

గుర్తుతెలియని మహిళ మృతి

నెల్లూరు (నేర విభాగం): శెట్టిగుంట రోడ్డు సెంటరు వద్ద గురువారం సాయంత్రం సుమారు 50 నుంచి 55 సంవత్సరాల వయసు కలిగిన గుర్తుతెలియని మహిళ మూర్ఛ వ్యాధితో పడిపోయారు. స్థానికులు జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతురాలు పసుపు, గులాబి, ఆకుపచ్చ రంగు డిజైన్ కలిగిన చీర, లైట్ గ్రీన్ రవిక ధరించి ఉన్నారు. కేసు నమోదు చేసినట్లు నవాబుపేట సీఐ వేణుగోపాల్ తెలిపారు.

రెవెన్యూ ఉద్యోగుల గౌరవ వందనం స్వీకరిస్తున్న భూపరిపాలన ముఖ్య కమిషనరు జి.జయలక్ష్మి. చిత్రంలో అనంతపురం జిల్లా కలెక్టరు ఆనంద్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, సంయుక్త కలెక్టర్లు శివనారాయణ శర్మ, మౌర్య భరద్వాజ, రెవెన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు తదితరులు

విధుల్లోనూ క్రీడాస్ఫూర్తి ముఖ్యం

● భూపరిపాలన ముఖ్య కమిషనరు జయలక్ష్మి

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: నిత్యం పని ఒత్తిడితో సతమతమవుతున్న రెవెన్యూ ఉద్యోగులను కార్యోన్ముఖులుగా తయారు చేయడానికి రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలు నిర్వహించామని భూపరిపాలన ముఖ్య కమిషనరు జి. జయలక్ష్మి పేర్కొన్నారు. ఆటల్లోనే కాదు, పని విధానంలో కూడా సమన్వయం, సమయస్ఫూర్తి, అంకితభావం చాటాలని ఆమె పిలుపునిచ్చారు. శుక్రవారం ఆర్డీటీ మైదానంలో జరిగిన రాష్ట్రస్థాయి రెవెన్యూ ఉద్యోగుల క్రీడా పోటీలకు ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.

● రెవెన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. క్రీడలు నిర్వహించడం వల్ల ఉద్యోగుల మధ్య మంచి స్నేహ సంబంధాలు మెరుగవుతాయన్నారు. ఒత్తిడి తొలగి ఉద్యోగుల మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని పేర్కొన్నారు.

ప్రకాశం, బాపట్ల జట్ల మధ్య హోరాహోరీగా వాలీబాల్ పోటీ

● కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి రెవెన్యూ ఉద్యోగులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. డిప్యూటీ కలెక్టర్ జి.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి క్రీడాపోటీలతో అనంతపురంలో ఒక పండగ వాతావరణం నెలకొందన్నారు. శ్రీ సత్యసాయి కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, సంయుక్త కలెక్టర్లు శివనారాయణశర్మ, మౌర్య భరద్వాజ, సహాయ కలెక్టర్ సచిన్ రహర్, డీఆర్‌ఓలు మాలోల, సూర్యనారాయణ, రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటరాజేష్, ఆర్డీఓ కేశవనాయుడు, జిల్లా రెవెన్యూ ఉద్యోగుల క్రీడల, సాంస్కృతిక సంఘం ప్రతినిధులు దివాకర్‌బాబు, శ్రీనివాస్, జీవన్, శ్రీరామమూర్తి, సంజీవరెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, డీఎస్‌డీఓ మంజుల పాల్గొన్నారు.

● రాష్ట్రస్థాయి రెవెన్యూ ఉద్యోగుల క్రీడోత్సవాల్లో నిర్వహించిన కవాతు ఎంతో ఆకట్టుకుంది. ఇందులో కాకినాడ జిల్లాకు మొదటి స్థానం, అనంతపురం జిల్లాకు రెండోస్థానం దక్కింది.

ప్రశాంతి నిలయంలో నేడు అఖండ భజన

పుట్టపర్తి, న్యూస్‌టుడే: పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో ఉన్న సాయికుల్వంత్ మందిరంలో శనివారం సాయంత్రం 6 గంటలకు అఖండ భజన ప్రారంభమవుతుంది. ఆదివారం ఉదయం 6 గంటలకు మహామంగళహారతితో ముగుస్తోంది. ఏటా సత్యసాయి జయంతి వేడుకలను పురస్కరించుకుని అఖండ భజన నిర్వహించడం ఆనవాయితీ. దేశ, విదేశాల్లోనూ భక్తులు అఖండభజన నిర్వహించనున్నారు. అందులో భాగంగానే సాయికుల్వంత్ మందిరాన్ని సుందరంగా ముస్తాబు చేశారు.

ప్రత్యేక అలంకరణలో సత్యసాయి మహాసమాధి

తెదేపాను నడిపించేది కార్యకర్తలే

■ అనంతకు ఎంత చేసినా తక్కువే..
■ కళ్యాణదుర్గంలో మంత్రి లోకేశ్

కళ్యాణదుర్గంలో కార్యకర్తలకు అభివాదం చేస్తున్న నారా లోకేశ్

ఈనాడు, అనంతపురం,న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం: కార్యకర్తలు నడిపించే ఏకైక పార్టీ తెలుగుదేశం.. అని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. తనకు అక్కా తమ్ముళ్లు, అన్నా చెల్లెళ్లు లేరని.. ఎన్టీఆర్ కోటి మంది కుటుంబ సభ్యులను ఇచ్చారని తెలిపారు. పసుపు జెండా, రంగును చూస్తే తమకు ఎమోషన్ అని చెప్పుకొచ్చారు. గత వైకాపా పాలనలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కార్యకర్తలు ఎక్కడా తలొగ్గలేదన్నారు. అందుకే సీఎం, తాను ఎక్కడికెళ్లినా ముందుగా కార్యకర్తలతో మాట్లాడుతున్నామని వివరించారు. శుక్రవారం రాత్రి కళ్యాణదుర్గం కార్యకర్తల సమావేశంలో లోకేశ్ మాట్లాడారు. "గడిచిన ఐదేళ్లలో ఎన్నో ఇబ్బందులు పడ్డాం. నాపై అక్రమ కేసులు పెట్టారు. పాదయాత్రలో ఇబ్బందులకు గురిచేశారు. నన్ను కార్యకర్తలే ముందుండి నడిపించారు. ఎక్కడికెళ్లినా స్వాగతం పలికారు. ఉమ్మడి అనంతపురం జిల్లా మా కుటుంబాన్ని గుండెల్లో పెట్టుకుంది. ఎన్టీఆర్, హరికృష్ణ, బాలకృష్ణను వరుసగా గెలిపించారు. జిల్లాకు ఎంత చేసిన తక్కువే. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా చంద్రబాబు అనుభవంతో సమర్థంగా ముందుకు నడిపిస్తున్నారు." అని మంత్రి తెలిపారు.

పొరుగు రాష్ట్రాలు అసూయపడేలా..

"ఎన్నాళ్లు పక్కన ఉన్న తమిళనాడు, కర్ణాటక, తెలంగాణను చూసి అసూయపడతాం. ఏపీని చూసి పొరుగు రాష్ట్రాలు అసూయపడే రోజులు తీసుకొస్తాం. కళ్యాణదుర్గం నియోజకవర్గం కోసం సురేంద్రబాబు సొంత నిధుల్ని ఖర్చు చేస్తున్నారు. ఉచిత డీఎస్సీ కోచింగ్ అందించడం ద్వారా 76 మంది ఉపాధ్యాయులుగా నియమితులయ్యారు. అందుకే పనిచేసే వారిని నేనెప్పుడూ ప్రోత్సహిస్తాను." అని పేర్కొన్నారు.

ప్రభుత్వ కొనసాగింపు అవసరం

"తెదేపా, జనసేన, భాజపా కలిసికట్టుగా రాష్ట్రాన్ని, దేశాన్ని ముందుకు తీసుకెళ్తాయి. 15 ఏళ్ల పాటు కలిసికట్టుగా కృషి చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలుపుదామని పవనన్న చెబుతున్నారు. అందుకే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. గుజరాత్, ఒడిశా రాష్ట్రాల్లో ప్రభుత్వ కొనసాగింపు వల్లే అభివృద్ధి సాధ్యమైంది." అని వివరించారు.

అడుగడుగునా నీరాజనం

శనివారం కళ్యాణదుర్గంలో కనకదాసు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు మంత్రి లోకేశ్ ఒకరోజు ముందుగానే జిల్లాకు వచ్చారు. సాయంత్రం 4.30 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్నారు. ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. పుట్టపర్తి నుంచి రోడ్డుమార్గంలో అనంతపురం మీదుగా కళ్యాణదుర్గం చేరుకున్నారు. దారిపొడవునా కార్యకర్తలు, అభిమానులు పూలవర్షం కురిపించారు. కళ్యాణదుర్గంలోని వాల్మీకి సెంటర్, బ్రహ్మయ్యగుడి సెంటర్‌లో భారీ క్రేన్‌లతో గజమాలతో స్వాగతం పలికారు. లోకేశ్ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు కదిలారు.

ఉద్యోగ విరమణ వయసులో పాట్లు

■ మారుమూల ప్రాంతాల్లో 1998 డీఎస్సీ ఉపాధ్యాయుల విధులు

ఈయన పేరు మస్తానప్ప. స్వస్థలం కొత్తచెరువు కాగా గోరంట్ల మండలంలో పనిచేసేవారు. తర్వాత డిప్యూటేషన్‌పై అదే మండలంలోని మరో పాఠశాలకు పంపించారు. ద్విచక్ర వాహనంపై విధులకు వెళుతుండగా పాలసముద్రం వద్ద కారు ఢీకొనడంతో కుడికాలు కోల్పోయారు. ఆయనను గుడిబండ మండలం మద్దనకుంట ఉన్నత పాఠశాలకు బదిలీ చేశారు. విధి లేక సెలవు పెట్టారు.

అనంతపురానికి చెందిన పద్మనాభయ్య అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈయనను బ్రహ్మసముద్రం మండలం వేపలపర్తికి బదిలీ చేశారు. ప్రయాణం చేయలేక ప్రస్తుతం సెలవుపై ఉన్నారు. బడికి వెళ్లిరావాలంటే 200 కిలోమీటర్లకు పైగా ప్రయాణించాల్సి వస్తోంది.

ఈనాడు, పుట్టపర్తి, న్యూస్‌టుడే, కొత్తచెరువు: పాతికేళ్ల నిరీక్షణ తర్వాత ఉద్యోగం వచ్చిందని అందరూ సంబరపడ్డారు. ఆరంభంలో సొంత, సమీప మండలాల్లో పోస్టింగ్ ఇవ్వడంతో సంతోషంగా విధులకు హాజరయ్యారు. ఇటీవల జరిగిన బదిలీల్లో సుదూర ప్రాంతాలకు పంపడంతో ఇబ్బందులు పడుతున్నారు. 1998లో డీఎస్సీకి ఎంపికై వివిధ కారణాలతో పోస్టింగ్‌లు ఇవ్వని అభ్యర్థులకు 2023లో ఎంటీఎస్(మినిమం టైం స్కేల్) కింద ఉద్యోగాలిచ్చారు. ఉమ్మడి అనంత జిల్లాలో 479 మంది వరకు ఎంపికయ్యారు. అప్పటికి వారి వయసు 50 నుంచి 60 ఏళ్లు. సమీప ప్రాంతాల్లో, అవకాశం లేకపోతే సమీప మండలాల్లో విధులు కేటాయించారు.

■ జీఓ నంబరు 47 ప్రకారం రెండేళ్ల లోపు ఉద్యోగ విరమణ చేయాల్సినవారిని బదిలీ చేయకూడదని ఉన్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.

వయోభారంతో..

ఈ ఏడాది జూన్‌లో జరిగిన బదిలీల్లో అన్ని ఖాళీలు చూపించడంతో కర్ణాటక సరిహద్దున పనిచేస్తున్న ఎస్జీటీలు పట్టణాలకు సమీప ప్రాంతాలకు వచ్చేశారు. దీంతో సుదూర ప్రాంతాల్లో ఉండే బడులు మూతపడే పరిస్థితి ఏర్పడింది. జిల్లా విద్యాశాఖ అధికారులు 98 డీఎస్సీ ఉపాధ్యాయులను ఆ ప్రాంతాలకు కేటాయించారు.

■ బస్సులు, ఆటోలు దొరకని పరిస్థితుల్లో అటుగా వెళ్లే ద్విచక్ర వాహనదారులను బతిమాలి.. వెళుతున్నామని ఉపాధ్యాయులు వాపోతున్నారు.

■ శ్రీసత్యసాయి జిల్లాలో పుట్టపర్తి, కదిరి, ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాల నుంచి కర్ణాటక సరిహద్దు మండలాలు గుడిబండ, రొళ్ల, అగళి, అమరాపురంలోని పాఠశాలలకు తెల్లవారుజామున 4 గంటలకే లేచి వెళుతున్నారు.

■ అనంతపురం జిల్లాలోనూ బొమ్మనహాళ్, డి.హీరేహాళ్, గుమ్మఘట్ట, కుందుర్పి, రాయదుర్గం, బ్రహ్మసముద్రం, శెట్టూరు మండలాల్లోని పాఠశాలలకు వెళుతున్నారు. వీరిని హెచ్‌ఎం పోస్టుల్లో నియమించరాదు. అయినా విధులు కేటాయించారు. ఒకటి రెండేళ్లలో పదవీ విరమణ చేయాల్సిన వారు సగం మంది ఉన్నారు.

■ ప్రభుత్వం వీరికి నెలకు రూ.32 వేలు చొప్పున చెల్లిస్తోంది. సుదూర ప్రాంతాల్లో ప్రయాణం చేయాలంటే ఛార్జీల రూపంలో వేల రూపాయలు ఖర్చవుతోందని వాపోతున్నారు. కొందరు అక్కడే అద్దెకు ఇళ్లు తీసుకుని ఉంటున్నారు. పదవీ విరమణ వయసులో దగ్గరి ప్రాంతాల్లో పాఠశాలలు కేటాయించాలని వేడుకొంటున్నారు.

నిబంధనల మేరకే చేశాం

- ప్రసాద్‌బాబు, కిష్టప్ప, అనంత, శ్రీసత్యసాయి జిల్లాల విద్యాధికారులు

ప్రభుత్వ నిబంధనల మేరకే బదిలీలు చేశాం. పోస్టులు బ్లాక్ చేసే అధికారం మాకు లేదు. రెగ్యులర్ ఉపాధ్యాయుల బదిలీ ప్రక్రియ పూర్తయ్యాక ఎంటీఎస్ వారికి చేశాం. అందువల్ల కొందరికి సుదూర ప్రాంతాలు వచ్చాయి. ప్రభుత్వం నుంచి ఆదేశాలొస్తే చర్యలు తీసుకుంటాం.

వృత్తి, విద్య నైపుణ్యాలతో

భవితకు భద్రత

కొత్తచెరువు, న్యూస్‌టుడే: విద్యార్థి స్థాయి నుంచి వృత్తి, విద్యతో ఉపాధి నైపుణ్యాలను పెంపొందించుకుంటే భవిష్యత్తులో ఉపాధికి భద్రత ఉంటుందని డీఈవో కిష్టప్ప, సమగ్రశిక్షా ఏపీసీ దేవరాజ్ పేర్కొన్నారు. కొత్తచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి నైపుణ్య పోటీలకు 110 పాఠశాలల నుంచి 240 ప్రాజెక్టులతో 600 మంది విద్యార్థులు, శిక్షకులు హాజరయ్యారు. ఎలక్ట్రానిక్స్, వ్యవసాయం, కంప్యూటర్ అప్లికేషన్స్, ఆటోమేటిక్, బ్యాంకింగ్, ఆహార శుద్ధి, ఐటీ, బ్యూటీషియన్, ఆరోగ్య సంరక్షణ వంటి పది విభాగాల్లో నమూనాలను ప్రదర్శించారు. అందులో ప్రథమ స్థానం దక్కించుకున్న పది ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు అలెస్కో ఆనంద్‌బాబు, జిల్లా సైన్సు అధికారి తనూజ్ కుమార్ తెలిపారు. అందులో కొన్ని ప్రాజెక్టులను పరిశీలిస్తే..

■ విభాగం ■ ప్రాజెక్టు ■ పాఠశాల ■ విద్యార్థులు ■ ఉపయోగం

■ ఎలక్ట్రానిక్స్
■ ఆటోమేటిక్ వీధి దీపం
■ కదిరి మున్సిపల్ ఉన్నత పాఠశాల
■ హరిణి, సాయికీర్తన, హర్షిత, శాంతి, గైడ్ టీచర్ వినోద్‌కుమార్
■ సూర్యరశ్మి సెన్సార్ మీదపడినపుడు దీపాలు ఆరిపోవడం, సూర్యరశ్మి లేనప్పుడు ఆటోమేటిక్‌గా వెలగడంతో విద్యుత్తు ఆదా అవుతుంది.

● జిల్లాస్థాయి పోటీలకు 240, రాష్ట్రస్థాయికి 10 ప్రాజెక్టుల ఎంపిక

■ ఆటోమోటివ్
■ స్మార్ట్ ఈవి కారు
■ దేవిరెడ్డిపల్లి, నల్లచెరువు
■ తేజస్విని, చిట్టి, శైలు, తులసి, మహిత్, రుషి, దీక్ష, గైడ్ టీచర్ సల్మా
■ ఇంధన వ్యయం, శబ్ద, పర్యావరణ కాలుష్యం తగ్గుతుంది.

■ రిటైల్
■ కియోస్క్ యంత్రం
■ బూదిలి, గోరంట్ల
■ చైత్ర, కుందన, జయలక్ష్మి, హర్షిక, గైడ్ ప్రమీల
■ టచ్ స్క్రీన్ పరికరం. దుకాణం, హోటల్, బ్యాంకు ఇతర సంస్థల వినియోగదారుల్లో సంతృప్తి స్థాయిని తెలుసుకోవడం.

■ వ్యవసాయం
■ హైడ్రోఫోనిక్
■ రొద్దం
■ హర్షిని, అనుష్క, ఆదర్శ్, అజయ్‌కుమార్, షోయబ్, అజయ్, గైడ్ టీచర్ నీలిమ
■ నేల, మట్టితో అవసరం లేకుండా తక్కువ స్థలం, తక్కువ సమయంలో అధిక దిగుబడి.

ఏఎస్పీ బాధ్యతల స్వీకరణ

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లా ఏఎస్పీగా అంకిత సూరణ మహావీర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. 2021 బ్యాచ్‌కు చెందిన ఆమె మొదట విశాఖ గ్రేహౌండ్స్‌లో పని చేశారు. తర్వాత మన్యం జిల్లా పార్వతీపురం డీఎస్పీగా పని చేసి పదోన్నతిపై జిల్లాకు ఏఎస్పీగా బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె ఎస్పీ సతీష్‌కుమార్‌ను కలిసి పూలమొక్క అందజేశారు. ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఏవో సుజాత, మల్లికార్జున, సి.సి చిరంజీవి, ఎస్బీ సీఐ వెంకటేశ్వర్లు, ఆర్.ఐలు వలి, మహేష్, రవికుమార్, సీఐలు, ఆర్ఎస్సైలు, డీపీవో సిబ్బంది ఏఎస్పీకి అభినందనలు తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలు, మహిళలు, చిన్నారుల రక్షణకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఏఎస్పీ చెప్పారు.

అంకిత సూరణ మహావీర్

క్యాన్సర్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: ముందస్తు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష చేయించుకోవడం ద్వారా క్యాన్సర్ భూతాన్ని నియంత్రించవచ్చని డీఎంహెచ్‌వో ఫైరోజా బేగం పేర్కొన్నారు. జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించడానికి జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పుట్టపర్తిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ఆహారం, పర్యావరణం, జీవనశైలిలో మార్పుల వల్ల నానాటికీ క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం 18 సంవత్సరాలు నిండిన పౌరులకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు అందిస్తోందని, దీన్ని ఉపయోగించుకుని గ్రామ, వార్డు స్థాయిలలో ఆరోగ్య సిబ్బందికి సహకరించాలన్నారు.

నిలువ నీడ ఏదీ?

ప్రసిద్ధ పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లే దారిలో ఏర్పాటు చేసిన బస్‌షెల్టర్ తీవ్ర అసౌకర్యంగా తయారైంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు, స్థానికులకు ఏమాత్రం ఉపయోగపడటం లేదు. ఇక్కడ రాత్రిళ్లు చీకటి సమస్య లేకుండా సోలార్ దీపాన్ని అమర్చారు. చుట్టూ పిచ్చిమొక్కలతో నిండి, విషపురుగులకు ఆవాసంగా మారింది. ఈ విషయాన్ని జాతీయ రహదారుల ఏఈ సుజిత దృష్టికి తీసుకెళ్లగా సమస్యను పరిష్కరిస్తామన్నారు **- న్యూస్‌టుడే, కదిరి**

ఓఎంసీ గనుల్లో కొనసాగుతున్న సర్వే

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: వివాదాస్పద ఓఎంసీ గనుల్లో సరిహద్దుల గుర్తింపునకు సర్వే కొనసాగుతోంది. శుక్రవారం విజయవాడ సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ జయరాజ్ ఆధ్వర్యంలో ఆ శాఖ అధికారులు, మైన్స్ అండ్ జియాలజీ, అటవీశాఖ అధికారులు లైడర్ డ్రోన్ సర్వే చేపట్టారు. బీఐఓపీ, వై.మహాబలేశ్వరప్ప ఐరన్ ఓర్ లీజు ప్రాంతాల్లో సర్వే పూర్తయిందని అధికారులు తెలిపారు.

కోటి మొక్కలు నాటుదాం

పుట్టపర్తి , న్యూస్‌టుడే: ప్రతిజ్ఞ కృరూ తల్లి కోసం ఒక మొక్క అనే నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకొని మొక్కలు నాటి సంరక్షించాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా సామాజిక వన విభాగం శాఖ ఆధ్వర్యంలో పుట్టపర్తి మండలం అమగోండపాళ్యంలోని నగరవనంలో కార్తిక వన సమారాధన ఘనంగా నిర్వహించారు. అధికారులు, ప్రజలతో కలిసి కలెక్టరు ఉసిరి, తులసి, జమ్మి మొక్కలు నాటారు. డీఎఫ్‌ఓ చక్రపాణి మాట్లాడుతూ విద్యార్థులు ప్రకృతిని ప్రేమించడం, మొక్కలు నాటి సంరక్షించడం అలవర్చుకోవాలన్నారు. సామాజిక వన విభాగం డీఎఫ్‌ఓ శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో జూన్ నుంచి కోటి మొక్కల పెంపకమే లక్ష్యంగా చేపట్టామని, ఇప్పటి వరకు 61 లక్షలకు పైగా మొక్కలు నాటినట్లు తెలిపారు. పాఠశాలల్లో నిర్వహించిన క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలకు కలెక్టర్ బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం కలెక్టర్ హాకీ, క్రికెట్ ఆడి ఉత్సాహం నింపారు. తర్వాత వన భోజనాలు చేశారు.

విశ్రాంత ఆచార్యుడు రామకృష్ణారెడ్డికి అరుదైన గౌరవం

ఎస్కేయూ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని భౌతికశాస్త్రానికి చెందిన విశ్రాంత ఆచార్యుడు రాజూరు రామకృష్ణారెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ అనే సంస్థ ఫెలోగా ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా 55 వేల మంది ఇందులో సభ్యులుగా ఉంటారు. అసాధారణ పరిశోధనలు చేసిన శాస్త్రవేత్తలకు ఇందులో చోటు దక్కుతుంది. రామకృష్ణారెడ్డి సైద్ధాంతిక, భౌతిక, పర్యావరణ శాస్త్రాల్లో పరిశోధన గావించారు. అతిసులభ సైద్ధాంతిక పద్ధతులు, రసాయన శాస్త్ర సంబంధిత క్వాంటం సిద్ధాంతపర రసాయన బంధనాలు, భౌతిక, రసాయనిక పదార్థాల ధర్మాలపై అధ్యయనం చేశారు. దుర్భిక్ష ప్రాంతమైన అనంతపురం పర్యావరణ క్షేత్రం అంశంగా కూడా పరిశోధనలు చేశారు. ఆయా రంగాల్లో 244 పరిశోధన ప్రతులు, గూగుల్ సైటేషన్స్ 6439, ఐ10 ఇండెక్స్ 125, హెచ్ ఇండెక్స్ 45 పొందారు. స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం రూపొందించిన ప్రపంచంలో ఉన్నత శాస్త్రవేత్తల పట్టికలో ఆయన పేరు ప్రస్తావించడం విశేషం. ఇస్రో, యూజీసీ, శాస్త్ర సాంకేతికశాఖ నుంచి ఆయన పరిశోధన ప్రాజెక్టులకు రూ.కోట్లు ఆర్థిక సహకారం అందించాయి. ఆయన పర్యవేక్షణలో 21 మంది డాక్టరేట్లు పొందడం విశేషం.

పంట నూర్పిడి పనులకు అనుకూలం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: ఉమ్మడి అనంతపురం జిల్లాలో రానున్న అయిదు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశాలు తక్కువగా ఉన్నాయని, పంట నూర్పిడి పనులకు రైతులకు అనుకూలంగా ఉంటుందని రేకులకుంట వాతావరణ కేంద్రం శాస్త్రవేత్తలు విజయ్‌శంకర్‌బాబు, నారాయణస్వామి తెలిపారు. ఈ అయిదు రోజులూ జిల్లాలో పగటి ఉష్ణోగ్రత 31.3 నుంచి 32.8 డిగ్రీలు, రాత్రి 22.9 నుంచి 23.4 డిగ్రీలుగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈశాన్య దిశగా గాలులు గంటకు 7 కి.మీ వేగంతో వీస్తాయని, ఉదయం పూట గాలిలో తేమ 74 శాతం, మధ్యాహ్నం 53 శాతంగా ఉంటుందని శాస్త్రవేత్తలు వెల్లడించారు.

(c) eenadu

ఆధ్యాత్మిక సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నేడు(శనివారం) ఉదయం ఆరు గంటలకు సాధారణ దర్శనం ఉంటుంది. 6.45 గంటల నుంచి 8.45 గంటల వరకు స్వర్ణకవచ, అభిషేక పూజలు చేస్తారు. తర్వాత 9 నుంచి మధ్యాహ్నం 2.30గంటల వరకు సాయంత్రం 5 నుంచి రాత్రి 9 గంటల వరకు భక్తులకు స్వామివారి దర్శనం ఉంటుంది. రద్దీని బట్టి దర్శన సమయాన్ని మరింత పొడిగిస్తారు.

ఆహార భద్రత శాఖ ఏఎఫ్‌సీగా దేవరాజ్

అరవిందనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: ఉమ్మడి అనంతపురం జిల్లా ఆహార భద్రత నాణ్యత ప్రమాణాలు అమలు శాఖ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలరుగా దేవరాజ్ నియమితులయ్యారు. ఈయన ప్రస్తుతం గుంటూరు జిల్లా బాపట్లలో విధులు నిర్వర్తిస్తున్నారు. అంతకు ముందు ఇక్కడ ఏ ఎఫ్‌సీ విధులు నిర్వర్తిస్తున్న కల్యాణ చక్రవర్తి గత జూన్‌లో విశాఖపట్టణానికి బదిలీ అయ్యారు. అప్పటి నుంచి చిత్తూరు జిల్లా ఏఎఫ్‌సీ శ్రీనివాసులు జిల్లా ఇన్‌ఛార్జి ఏఎఫ్‌సీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ శాఖలో గెజిటెడ్ ఆహార భద్రత తనిఖీ అధికారులు ఐదుగురికి అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలరుగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర కంట్రోలరు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలరుగా దేవరాజ్ నియమితులయ్యారు. రెండు మూడ్రోజుల్లో ఆయన బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఈయన ఇంతకు ముందు గెజిటెడ్ ఆహార భద్రత తనిఖీ అధికారిగా అనంతపురం జిల్లాలో పనిచేశారు.

శ్మశాన వాటికకు దారివ్వాలని పాదయాత్ర

దేమకేతేపల్లి(చిలమత్తూరు), న్యూస్‌టుడే: దేమకేతేపల్లి పంచాయతీ కొర్లకుంట ఎస్సీకాలనీకి శ్మశాన వాటికకు దారి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వారం రోజులుగా పోరాటం చేస్తున్నారు. తమ ఆవేదనను ప్రభుత్వానికి తెలియజేసేందుకు శుక్రవారం కొర్లకుంట గ్రామం నుంచి సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్రను నిర్వహించారు. దారి సమస్య పరిష్కరించకపోతే పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని కాలనీవాసులు హెచ్చరించారు.

పుట్టపర్తికి పాదయాత్ర చేస్తున్న కొర్లకుంట గ్రామస్థులు

చాకీ కేంద్రాలకు మహర్దశ పట్టేనా?

ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయిస్తున్న రైతులు

మడకశిర గ్రామీణం, గుడిబండ, న్యూస్‌టుడే : ఒకప్పుడు రైతులకు ఎంతో సౌకర్యంగా ఉన్న రాష్ట్ర పట్టు పురుగుల చాకీ కేంద్రాలకు ఆలనాపాలనా కరవైంది. 13 ఏళ్లు కావస్తున్నా వాటిని పట్టించుకోకపోవడంతో భవనాలు శిథిలావస్థకు చేరాయి. ఫలితంగా మల్బరీ రైతులు చాకీ పురుగుల కోసం ప్రైవేట్ కేంద్రాలను ఆశ్రయిస్తూ రూ.వేలు ఖర్చు చేసుకుంటున్నారు.

● నియోజకవర్గంలో గుడిబండ మండలం జమ్మలబండ, మడకశిర మండలం అగ్రంపల్లి, తడకలపల్లి వద్ద చాకీ కేంద్రాలున్నాయి. ఆయా కేంద్రాల ద్వారా గతంలో పట్టుగుడ్లు, చాకీ పురుగులు తక్కువ ధరకు అందిస్తుండేవారు. దీంతో రైతులకు ఎంతో సౌకర్యంగా ఉండేది.

అగ్రంపల్లిలో చాకీ కేంద్రం దుస్థితి

అంతా కర్ణాటక కేంద్రాలపైనే చూపు

స్థానికంగా ప్రభుత్వ చాకీ కేంద్రాలు మూతపడటంతో రైతులు కర్ణాటక చాకీ కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. మడకశిర నియోజకవర్గంలోని రొళ్ల,అగళి,గుడిబండ, అమరాపురం, మడకశిర మండలాల్లో మల్బరీ సాగు అధికంగా ఉంది. దాదాపు 10వేల మంది రైతులు పట్టుగూళ్లను పండిస్తున్నారు. గతంలో గుడ్లు తెచ్చి చాకీ కట్టి పట్టుపురుగులు పెంచేవారు. ప్రస్తుతం రెండో దశ లేచిన వంద గుడ్ల చాకీ పురుగులను రూ.5వేల నుంచి 5,500లకు ప్రైవేట్ చాకీ కేంద్రాల ద్వారా కొనుగోలుచేస్తున్నారు. అదే ప్రభుత్వ పట్టుపురుగుల చాకీ కేంద్రాల్లో అయితే వంద గుడ్ల చాకీ పురుగులకు రూ. 3వేల లోపే ఉండేదని రైతులు అంటున్నారు. రైతుల డిమాండును గుర్తించిన ప్రైవేట్ చాకీ కేంద్రాల నిర్వాహకులు చాకీ పురుగుల ధరలను విపరీతంగా పెంచేశారు. పట్టు గూళ్ల ద్వారా వచ్చిన డబ్బులో సగం పురుగుల కొనుగోలుకే సరిపోతోందని రైతులు వాపోతున్నారు.

● త్వరలోనే జమ్మలబండ చాకీ కేంద్రం పునఃప్రారంభిస్తున్నామని సరికల్చర్ ఏడీ హనుమంతరాయ పేర్కొన్నారు. ప్రస్తుతం 4 ఎకరాల్లో మల్బరీతోట పెంచేందుకు సిద్ధం చేస్తున్నామన్నారు. అగ్రంపల్లి కేంద్రం ప్రారంభించే విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

పునఃప్రారంభిస్తేనే ప్రయోజనం

ప్రభుత్వ చాకీ కేంద్రాల ద్వారా తక్కువ ధరకే పట్టు గుడ్లు, చాకీ పురుగులు అందుబాటులో ఉండేవి. గతంలో ఈ కేంద్రాల ద్వారా వంద గుడ్ల చాకీ పురుగులకు రూ. 2500ల వరకు తీసుకునేవారు. ప్రస్తుతం బయట కొనాలంటే వందగుడ్ల చాకీ పురుగులకు రూ.6వేలు వెచ్చించాలి. పట్టు పురుగుల పెంపకం కూడా ఖర్చులతో కూడుకుంది. ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఉంది.

- వేమారెడ్డి, మల్బరీ రైతు, పాపసానిపల్లి

ముగిసిన అంతర్ కళాశాలల క్రీడాపోటీలు

ఖోఖోలో విజేతగా నిలిచి ట్రోఫీ అందుకుంటున్న ఎస్ఎస్‌జీఎస్ డిగ్రీ విద్యార్థులు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లులోని శంకరానంద గిరి స్వామి డిగ్రీ కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న ఎస్కేయూ అంతర్ కళాశాలల గ్రూప్-సి క్రీడా పోటీలు శుక్రవారం సాయంత్రం ముగిశాయి. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్కేయూ క్రీడా బోర్డు కార్యదర్శి జెస్సీ విజేతలకు ట్రోఫీలు అందజేసి మాట్లాడారు. యువత చదువుతో పాటు ఆటలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పీడీ బాష, అధ్యాపకులు పాల్గొన్నారు.

విజేతలు వీరే..: ఖోఖోలో గుంతకల్లు ఎస్ఎస్‌జీఎస్ డిగ్రీ కళాశాల, ఫుట్‌బాల్, సెపక్‌తక్రాలో పుట్టపర్తి మంగళకర్, హ్యాండ్‌బాల్‌లో రాయదుర్గం, రగ్బీలో ఎస్కేయూ జట్లు.

రన్నర్స్..: ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఖోఖో), అనంతపురం ఆర్ట్స్ కళాశాల (ఫుట్‌బాల్, హ్యాండ్‌బాల్), ఎస్ఎస్‌బీఎన్ కళాశాల, అనంతపురం (రగ్బీ), గుంతకల్లు ఎస్‌కేపీ డిగ్రీ కళాశాల (సెపక్‌తక్రా) జట్లు.

ఐఎంఏ నూతన కార్యవర్గం ఎన్నిక

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: అనంతపురం జిల్లా ఐఎంఏ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆ సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా డాక్టర్ నిరంజన్‌రెడ్డి, డాక్టర్ విజయ్‌కుమార్, కోశాధికారిగా డాక్టర్ అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, చంద్రమోహన్, సుప్రజావొదెరి ఎంపికయ్యారు. డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ కొండయ్య ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. అధ్యక్ష పదవి మినహా అన్ని పదవులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్ష పదవికి నిరంజన్‌రెడ్డి, సీనియర్ డాక్టర్ విజయ్‌కుమార్ పోటీ పడ్డారు. చివరికి విజయ్‌కుమార్ పోటీ నుంచి వైదొలగడంతో నిరంజన్‌రెడ్డి ఎన్నికయ్యారు. శుక్రవారం ఐఎంఎ హాల్‌లో నూతన కార్యవర్గం సభ్యులు సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. సామాజిక దృక్పథంతో పనిచేస్తామని, గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ఎంపికైన ఐఎంఏ జిల్లా కార్యవర్గం

హాకీ సంఘం శత వసంతోత్సవం

హాకీ క్రీడాకారులకు సత్కారం

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: ఇండియన్ హాకీ సంఘం ఆవిర్భవించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం జిల్లా హాకీ సంఘం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాలలో సీనియర్ క్రీడాకారులకు సత్కారం, జిల్లాలో హాకీ అభివృద్ధికి విశేష కృషి చేసిన వారిని అభినందించారు. హాకీలో జాతీయ స్థాయిలో ఆడి ఉమ్మడి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తెచ్చిన సీనియర్లు రామకృష్ణ, బాజాహుస్సేన్, చక్రధర్, జగన్, అసదుల్లా, దుర్గాప్రసాద్, మోహన్, కుమార్, శ్రీనివాసరెడ్డి, బాబా, సూర్యప్రకాశ్‌లను ఘనంగా సత్కరించారు. జిల్లా హాకీ సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్, సంయుక్త కార్యదర్శి అక్రం బాష, ఈసీ సభ్యులు వెంకటేష్, శివారెడ్డిలు వారిని సన్మానించారు. దేశ హాకీ క్రీడా చరిత్రలో వందేళ్లు పూర్తి చేసుకున్న సంఘంగా హాకీ ఇండియా ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపిందని తెలిపారు. ఇలాంటి సంఘానికి అనుబంధంగా పనిచేసి జిల్లాలో హాకీ అభివృద్ధి చేశామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో అనంతపురం ఆర్ట్స్ కళాశాల జట్టు విజేతగా, కళ్యాణదుర్గం జట్టు రెండోస్థానం సాధించింది. బాలికల విభాగంలో కళ్యాణదుర్గం జట్టు మొదటిస్థానంలో, గుడ్ చిల్డ్రన్ ఉన్నత పాఠశాల జట్టు రెండోస్థానం సాధించింది. అనంతరం విజేతలకు ట్రోఫీలు అందజేశారు.

స్వచ్ఛతలో ఎక్కడా లోపం కనిపించకూడదు

మాట్లాడుతున్న స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్

పుట్టపర్తి, న్యూస్‌టుడే: సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో పుట్టపర్తి పట్టణం, పరిసరాల్లో స్వచ్ఛతలో ఎక్కడా లోపం కనిపించకూడదని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ తెలిపారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జయంతి ఉత్సవాల్లో చేపట్టే పారిశుద్ధ్య కార్యక్రమాలపై కలెక్టరు శ్యామ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు ఉత్సవాలకు ప్రణాళికబద్ధమైన ఏర్పాట్లలో పారిశుద్ధ్యం, మౌలిక వసతుల కల్పన చర్యలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. తర్వాత ఛైర్మన్ మాట్లాడుతూ బాబా జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. ఉత్సవాలకు ప్రముఖులతోపాటు దేశ, విదేశాల నుంచి భక్తులు వస్తారని, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వచ్ఛత ఏర్పాట్లు ఉండాలన్నారు. మున్సిపాలిటీకి అదనంగా పది వాహనాలను, 250 తాత్కాలిక టాయిలెట్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ రాష్ట్ర నోడల్ అధికారి టి.ప్రభాకర్, ఆర్డీఓ సువర్ణ, మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్, పబ్లిక్ హెల్త్ అధికారి నరసింహ, డీపీఓ సమత, వివిధశాఖల జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, సత్యసాయి ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

మాదిరి రైలు ప్రమాదం

తిమ్మనచెర్ల రైల్వేస్టేషన్‌లో మాక్‌డ్రిల్

బోగీ నుంచి ప్రయాణికులను కాపాడటంలో నిమగ్నమైన సిబ్బంది, పరిశీలిస్తున్న డీఆర్ఎం చంద్రశేఖర్‌గుప్తా

గుంతకల్లు, న్యూస్‌టుడే: రైలు ప్రమాదాలు జరిగినప్పుడు సిబ్బంది ఎలా స్పందించాలో అవగాహన కల్పించడానికి శుక్రవారం తిమ్మనచెర్ల రైల్వేస్టేషన్‌లో మాక్‌డ్రిల్ (మాదిరి రైలు ప్రమాదం) నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా మాట్లాడుతూ ప్రయాణికుల ప్రాణాలు కాపాడటం, క్షతగాత్రులకు చికిత్స అందించడం తదితరాలపై శిక్షణ ఇవ్వడమే ఈ ప్రదర్శన ఉద్దేశమన్నారు. ఘటనా స్థలికి బ్రేక్‌డౌన్ సిబ్బంది వేగంగా చేరుకోవాల్సి ఉంటుందన్నారు. సిబ్బంది నిజమైన ప్రమాదంలా భావించి విధులు నిర్వర్తించేలా చేశామన్నారు. రైల్వేలోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది మాక్‌డ్రిల్‌లో భాగమయ్యేలా చేయడంతో విజయవంతమైందన్నారు.

బోగి వద్దకు పరుగులు

ప్రమాదం జరిగిన వెంటనే అధికారులు రైల్వేస్టేషన్, డీఆర్ఎం కార్యాలయం, డీజిల్ షెడ్లలోని సైరన్లు మోగించారు. బ్రేక్‌డౌన్ సిబ్బంది హుటాహుటిన రైల్వే జంక్షన్ చేరుకుని ప్రత్యేక రైలులో తిమ్మనచెర్ల రైల్వే స్టేషన్ చేరుకున్నారు. అక్కడ ప్రమాదానికి గురైన బోగీ, అందులో ప్రయాణికులను కాపాడటానికి పరుగులు తీశారు. వారికి ఎత్తుకొని బయటకు తెచ్చి, ప్రథమ చికిత్స చేశారు. ఇతర రైళ్ల రాకపోకలకు ఇబ్బంది లేకుండా బోగీని క్రేన్లతో పక్కకు తొలగించడం ఆకట్టుకుంది. మాక్‌డ్రిల్‌ను ఏడీఆర్ఎం సుధాకర్, కోఆర్డినేషన్ శ్రీనివాస్, సీఎంఎస్ వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ డీఓఎం శ్రవణ్‌కుమార్, సీనియర్ డీసీఎం మనోజ్ తదితరులు పర్యవేక్షించారు.

రెవెన్యూ ఉద్యోగుల క్రికెట్ పోటీల్లో అనంతపురం జయభేరి

అనంతపురం, విశాఖ జట్ల సారథులతో జేసీ శివనారాయణ శర్మ

పౌరాణిక నాటక ప్రదర్శన

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి రెవెన్యూ ఉద్యోగుల క్రికెట్ పోటీల్లో అనంతపురం జట్టు విజయఢంకా మోగించింది. అనంతపురం క్రికెట్ మైదానంలో శుక్రవారం జరిగిన పోటీలో ఆతిథ్య జట్టు విశాఖ జట్టుపై ఐదు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన విశాఖ జట్టు 18.4 ఓవర్లలో సరిగ్గా 100 పరుగులకు ఆలౌటైంది. బ్యాటర్లు ఆకాశ్ (29), శ్రావణ్‌కుమార్ (20)లు ఓ మోస్తరుగా రాణించారు. అనంతరం బ్యాటింగ్ చేసిన అనంతపురం జట్టు సంయుక్త కలెక్టర్ శివనారాయణశర్మ (22), ఓబులేసు (32) బ్యాటింగ్ నైపుణ్యంతో 16.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఈ విజయంతో అనంతపురం జట్టు పాయింట్ల పట్టికలో ముందంజలో ఉంది. రాత్రి ఆర్డీటీ మైదానంలో జరిగిన పౌరాణిక నాటకాలు అబ్బుర పరిచాయి.

సర్వజన వైద్యశాలలకు వీల్‌ఛైర్ల వితరణ

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: వైకాపా పాలనలో పాలకులు ఆసుపత్రుల అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని అనంతపురం నియోజకవర్గం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. శుక్రవారం అనంతపురంలోని సర్వజన వైద్యశాలలో ఎమ్మెల్యే చేతుల మీదుగా హెచ్‌డీఎస్ సభ్యుడు, మీనాక్షి ఫౌండేషన్ ఛైర్మన్ రవికాంత్ రమణ 50 వీల్‌ఛైర్లను సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్యంకు అందజేశారు. మరోదాత ఆదిత్య మిల్క్ బ్యాంకు పది ఫీడింగ్ యంత్రాలను అందజేశారు. సీఎస్ఆర్ నిధులతో ఆసుపత్రిని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. పడకల సామర్థ్యాన్ని 1200కు పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం తెదేపా జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాలు చేయాలని తెలిపారు. భార్య పేరుతో స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేపడుతున్న రవికాంత్ రమణ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. డిప్యూటీ ఆర్ఎంవో డాక్టర్ హేమలత, హెచ్‌డీఎస్ సభ్యుడు గంగారాం, కార్పొరేషన్ డైరెక్టర్లు పి.ఎల్.ఎన్.మూర్తి, లక్ష్మీనరసింహులు, పరమేశ్వరి, శివ, కార్పొరేటర్లు బాలాంజినేయులు, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు సరిపూటి రమణ పాల్గొన్నారు.

సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యంకు వీల్‌ఛైర్లను అందజేసిన మీనాక్షి ఫౌండేషన్ ఛైర్మన్ రవికాంత్‌రమణ

విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం

బ్రేక్ ఫెయిల్‌తో రోడ్డు అంచున ఆగిన బస్సు

కనగానపల్లి, న్యూస్‌టుడే: బస్సుకు ఏర్పాటు చేసిన సెన్సార్ పని చేయక ఒక్కసారిగా బ్రేక్ ఫెయిల్ కావడంతో వాహనం అదుపు తప్పి రోడ్డు అంచుభాగంలో నిలిచిపోయింది. దీంతో విద్యార్థులకు పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటన శ్రీ సత్యసాయి జిల్లా కనగానపల్లి మండలంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. సీఎస్ కోటలో ఇమాక్యులేట్ ప్రైవేటు పాఠశాలకు చెందిన బస్సు విద్యార్థులను ఎక్కించుకుని తగరకుంట వైపు వెళుతున్న సమయంలో సెన్సార్ పని చేయకపోవడంతో ఉన్నఫళంగా బ్రేక్ ఫెయిల్ అయింది. వాహన చోదకుడు దిక్కుతోచని స్థితిలో రోడ్డుకు ఆనుకొని ఉన్న రాయిని ఢీ కొట్టించాడు. వాహనం అదుపుతప్పి రోడ్డు అంచున నిలిచిపోయింది. బస్సులో ఉన్న 60 మంది విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం చోటుచేసుకోకపోవడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే తల్లిదండ్రులు ప్రమాద స్థలానికి చేరుకొని సమీప గ్రామాలకు చెందిన కొంత మంది పిల్లలను ఇంటికి తీసుకెళ్లారు. మిగిలిన వారిని మరొక బస్సులో ఎక్కించి వారి గమ్యానికి చేర్చారు.

ప్రమాద స్థలం నుంచి పిల్లలను తీసుకెళుతున్న తల్లిదండ్రులు

EENADU Classifieds

EDUCATION

DMLT 2 సం||ల కోర్సుకు అడ్మిషన్లు జరుగుచున్నవి. కొన్ని సీట్లు మాత్రమే కలవు. Q: ఇంటర్ (ఏ గ్రూపైన) SEEDS కాలేజ్, కమలానగర్, ATP. 9440255034

REAL ESTATE

హిందూపురంలో అద్భుతంగా డెవలప్ చేసిన KVR రియాల్టీ ప్రాజెక్ట్స్‌లో ప్లాట్లు & 37 లక్షలకే డబుల్‌బెడ్ రూమ్ హౌసెస్ కలవు. సంప్ర: 6281824204.

TO LET

COMMERCIAL

ATP టౌన్, గుత్తి రోడ్డు నందు ఉమా గోడౌన్ ఎదురుగా 25x100, 20x100 సైజు గల కోళ్ళఫారములు బాడుగకు ఇవ్వబడును. సంప్ర: 9440093337.

JOBS

Required Sales exicutives for Tanishq Jewellery Store, Inter Pass with Retail Experieance. Tanishq Jewellery, R.F. Road, ATP. 9441719143.

Urgent Civil Site Supervisors Required with or without Experience. Location Karnataka. Contact: 9347083151.

ATP టౌన్ శ్రీనగర్ కాలనీ, 80 Fts రోడ్, అయ్యప్ప స్వామి టెంపుల్ దగ్గర ఉన్న దరూర్ లైఫ్ స్టూడియో (జిమ్ సెంటర్/ స్విమ్మింగ్ అకాడమీ) నందు సూపర్‌వైజర్స్/ రిసెప్షనిస్ట్/ క్లీనర్స్/ సెక్యూరిటీ స్టాఫ్‌గా పనిచేయడానికి ఆసక్తి కల్గినవారు సంప్రదించండి. ✆ 9381625959, 7013173562.

అనంతపురం శ్రీ Sreekara Hospital, నవోదయకాలనీ నందు పనిచేయుటకు ANM, GNM, B.Sc., Nursing, ఆయాలు పనిచేయుటకు కావాలి. అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను. ✆ 9440923289.

FACULTY/ TEACHERS

Wanted Experienced Female Staff for Science and English Subject (3 to 5 Classes) to Work in Blossoms School, Aravinda Nagar, ATP. Mob: 9030777676.

HUMAN RESOURCES

Job: IT Recruiter (night shift) - 4 Openings - Interview timings: 10AM to 2:00 PM. Cab dropping facility for female employees. Ph: 9951993996. Location: Anantapur. Walk-in: Nov 9, 2025.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రైతు ప్రాణం తీసిన రుణం

రంగప్ప

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని చాపిరి గ్రామానికి చెందిన రంగప్ప (43) విషద్రావకం తాగి బలవన్మరణానికి పాల్పడ్డారు. పోలీసుల కథనం మేరకు.. గొర్రెల పోషణ, వ్యవసాయానికి దాదాపుగా రూ.15 లక్షలు అప్పు చేశారు. వాటిని ఎలా తీర్చాలోనని మనస్తాపం చెంది గురువారం అక్కమాంబ కొండ వద్ద చేరుకుని విషద్రావకం తాగాడు. దుర్వాసన రావడంతో అటుగా వెళ్తున్న వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఏఎస్ఐ రాజేంద్రప్రసాద్ సిబ్బందితో ఘటనా స్థలికి చేరుకున్నారు. శవాన్ని పంచనామా నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించి పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య రాధమ్మ, కుమారులు భరత్, అశోక్, గాయత్రి ఉన్నారు.

కుటుంబకలహాలతో బలవన్మరణం

కిరణ్

పెనుకొండ, న్యూస్‌టుడే : కుటుంబ కలహాలతో కారణంగా కిరణ్(28) అనే యువకుడు ఇంట్లో ఉరేసుకొని గురువారం రాత్రి 3.30 గంటల సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల మేరకు పెనుకొండలోని ఎగువగడ్డకు చెందిన కిరణ్ 2022లో కళ్యాణదుర్గం మండలంలోని కోడిపల్లికి చెందిన సంధ్యతో వివాహం జరిగింది. మొదట్లో నెలరోజుల పాటు బెంగళూరులో నివాసం ఉండేవారు. అనంతరం పెనుకొండలో నివాసం ఉండేవారు. వివాహం జరిగి 3 ఏళ్లు అవుతున్నా సంతానం లేకపోవడంతో మనస్పర్థలు పెరిగి, భార్యాభర్తలు విడాకుల వరకు వెళ్లారు. దీనికి సంబంధించి కోర్టులో కేసు నడుస్తోంది. ఈక్రమంలోనే కిరణ్(28) ఇంట్లో ఉరేసుకొని మృతిచెందాడు. మృతుడి తండ్రి నాగరాజు ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

యువకుడి విషాదాంతం

విజయ్‌రాజు

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: త్వరలో కుమారుడికి పెళ్లి చేయాలని తల్లిదండ్రులు ఆశపడ్డారు. అంతలోనే అతడిని ప్రమాదం రూపంలో మృత్యువు దూరం చేసింది. ఈ విషాద ఘటన డోన్ జాతీయ రహదారిలోని ఓ దాబా సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాలు.. గుత్తి మండలం బేతాపల్లి వాసులు రామంజినమ్మ, బోయగడ్డ చిట్టిబాబు దంపతుల కుమారుడు విజయ్‌రాజ్(25). ఆయన వ్యక్తిగత పనిపై శుక్రవారం గుత్తి నుంచి డోన్‌కు ద్విచక్ర వాహనంపై వెళ్లారు. పని ముగించుకొని తిరిగి వస్తుండగా దాబా సమీపంలోని సర్వీసు రోడ్డు వద్ద లారీ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు డోన్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు. గుత్తిలోని ఆర్టీసీ ప్రాంగణంలో ఓ దుకాణంలో విజయ్‌రాజ్ పనిచేస్తూ కుంటుబానికి ఆసరాగా ఉండేవాడు. కొడుకు మరణంతో ఆ తల్లిదండ్రులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

జనసేన కార్యకర్తపై వేటకొడవలితో దాడి

● తలకు 24 కుట్లు ● వైకాపా నాయకుడి దుశ్చర్య

చికిత్స పొందుతున్న హరీష్

శింగనమల (బుక్కరాయసముద్రం), న్యూస్‌టుడే: అనంతపురం జిల్లా శింగనమల మండలం పెద్దమట్లగొంది గ్రామంలో జనసేన కార్యకర్త హరీష్‌పై, అదే గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు సుధాకర్ తన కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం వేటకొడవలితో దాడిచేసి తీవ్రంగా గాయపరిచాడు. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. హరీష్ కొన్నేళ్లుగా జనసేనలో క్రియాశీలకంగా ఉంటున్నాడు. దీన్ని ఓర్వలేని సుధాకర్ అతడిపై కక్ష పెంచుకుని, పొలం వద్ద భూతగాదా సృష్టించాడు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో సుధాకర్ నుంచి వేధింపులు ఎక్కువ కావడంతో హరీష్ గ్రామం వదిలి అనంతపురం పట్టణంలో నివాసం ఉంటున్నాడు. అయినా సుధాకర్ కుటుంబం తరచు హరీష్ కుటుంబ సభ్యులతో గొడవపడుతూ ఉండేవారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం సుధాకర్, కుటుంబ సభ్యులు హరీష్ అక్క ధనలక్ష్మితో గొడవకు దిగారు. ధనలక్ష్మి తమ్ముడు హరీష్‌కు ఫోన్‌చేసి విషయం చెప్పడంతో అతడు గ్రామానికి వచ్చాడు. ఇదే అదనుగా సుధాకర్, అతడి భార్య, కుమారుడు అభిషేక్ కలిసి హరీష్‌పై వేటకొడవలి, కర్రలతో దాడి చేయడంతో తలకు బలమైన గాయమైంది. బాధితుడిని చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించగా, వైద్యులు గాయానికి 24 కుట్లు వేశారు. హరీష్‌ను జనసేన నాయకులు చంద్రశేఖర్, ప్రవీణ్ పరామర్శించి ధైర్యం చెప్పారు. దాడికి పాల్పడిన వైకాపా నాయకుడు సుధాకర్‌పై పోలీసులు కఠినచర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. శింగనమల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎంపీడీవోపై దౌర్జన్య ఘటనలో
వైకాపా నాయకుడికి రిమాండ్

మడకశిర: రొళ్ల మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో నాగేశ్వర శాస్త్రిపై దాడి చేసిన మాజీ ఎంపీపీ కవిత భర్త, వైకాపా నాయకుడు విజయరంగేగౌడ్‌పై కేసు నమోదైంది. శుక్రవారం ఉదయం స్థానిక కోర్టులో జడ్జి ముందు హాజరు పరచగా 14రోజులు రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు. దీంతో ప్రభుత్వ ఉద్యోగ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

డబ్బులు కట్టాలంటూ వేధిస్తున్నారు

యువకుడి సెల్ఫీ వీడియో వైరల్

బాధితుడు చంద్రశేఖర్‌రెడ్డి

ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే: ఆఫ్రికాలోని ఘనా దేశంలో ఉన్న జీఎంఆర్ ఇండస్ట్రీస్ యాజమాన్యం ముత్యాలరెడ్డి, ఆయన కుమారుడు కౌశిక్‌రెడ్డి తనను డబ్బు కట్టాలంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని శ్రీసత్యసాయి జిల్లా ఓబులదేవరచెరువు మండలం వనుకువారిపల్లికి చెందిన శివారెడ్డి కుమారుడు చంద్రశేఖర్‌రెడ్డి ఆరోపించారు. తనను సొంతూరుకు పంపకుండా వేధిస్తున్నారని అతడు సామాజిక మాధ్యమాల్లో ఓ వీడియో విడుదల చేశారు. వీడియోలో బాధితుడు తెలిపిన మేరకు వివరాలిలా.. గతేడాది పశ్చిమ ఆఫ్రికాలోని ఘనా దేశంలో ఉన్న జీఎంఆర్ ఇండస్ట్రీస్‌లో సేల్స్ మేనేజర్‌గా చేరాను. ఇక్కడి మార్కెట్‌లో దొంగలు దాడి చేసి నా వద్ద నుంచి డబ్బులు లాక్కెళ్లారు. యాజమాన్యం డబ్బు కట్టాలని చెప్పడంతో రూ.5 లక్షలు చెల్లించాను. ప్రస్తుతం అనారోగ్యంతో చాలా ఇబ్బంది పడుతున్నాను. నన్ను ఇండియాకు తిరిగి పంపాలని పరిశ్రమ యాజమాన్యాన్ని కోరుతున్నా పట్టించుకోవడం లేదు. ఇక నాకు ఆత్మహత్యే శరణ్యం' అని చంద్రశేఖర్‌రెడ్డి వాపోయారు.

భర్తతో గొడవ.. వివాహిత ఆత్మహత్య

కమలానగర్, న్యూస్‌టుడే : అనంతపురం నగరంలో ఓ ఇంటిలో స్వర్ణలత అనే వివాహిత ఆత్మహత్య చేసుకుంది. బుడ్డప్ప నగర్‌లో నివాసం ఉంటున్న స్వర్ణలత, రవి దంపతులు. వీరికి మూడేళ్ల క్రితం వివాహమైంది. ప్రస్తుతం వీరికి 16 నెలల పాప ఉంది. రవి ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. కొన్ని నెలలుగా వీరి మధ్య మనస్పర్థలు రావడంతో తరచూ గొడవ పడేవారు. శుక్రవారం స్వర్ణలతకు ఫోన్ కాల్ రావడంతో ఈ విషయంపై ఇద్దరి మధ్య మరోసారి గొడవ తలెత్తింది. మనస్తాపంతో స్వర్ణలత సాయంత్రం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

విద్యుదాఘాతంతో వృద్ధుడి మృతి

యల్లనూరు (పుట్లూరు), న్యూస్‌టుడే: యల్లనూరు మండలం బుక్కాపురంలో విద్యుదాఘాతంతో వృద్ధుడు మృతి చెందినట్లు ఎస్సై రామాంజనేయరెడ్డి తెలిపారు. బుక్కాపురం గ్రామానికి చెందిన సుబ్బరాయుడు(63) తన ఇంటి ముందున్న చెట్టు కొమ్మలు నరుకుతుండగా, విద్యుత్తు తీగలకు తగిలి విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మరణించారు. మేడి చెట్టు ఏపుగా పెరగడంతో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతోందని ఆయన కొడవలితో కొమ్మలు నరికారు. మృతుడికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన భార్య రమణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు.

(c) eenadu

హిందూపురం

• హిందూపురం • పెనుకొండ • మడకశిర

'ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు హేయం'

ర్యాలీ నిర్వహిస్తున్న సచివాలయ ఉద్యోగులు

రొళ్ల, న్యూస్‌టుడే : సమాజంలో ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని సచివాలయ ఉద్యోగులు డిమాండ్ చేశారు. రొళ్ల మండలంలోని గురువారం ఎంపీడీవో నాగేశ్వరశర్మపై వైకాపా నాయకుడు విజయరంగేగౌడ్ దాడి చేసినందుకు నిరసనగా శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు ర్యాలీ నిర్వహించి బస్టాండు సమీపంలో నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులపై దాడి ఘటనను ఖండిస్తున్నామన్నారు.

బాల్యవివాహాలపై అవగాహన అవసరం

చిలమత్తూరు, న్యూస్‌టుడే : బాల్యవివాహాలపై పూర్తి అవగాహన అవసరమని ఎంపీవో-1 హనుమంతరెడ్డి చిన్నారులకు సూచించారు. శుక్రవారం స్త్రీ శక్తి (చైతన్య మహిళా మండలి) కార్యాలయంలో వాసవ్య మహిళా మండలి సభ్యుల ఆధ్వర్యంలో చేంజ్ లీడర్‌షిప్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ లావణ్య, వాసవ్య మహిళా మండలి పీడీ సునీత పాల్గొన్నారు.

చిన్నారులతో ఎంపీవో హనుమంతరెడ్డి, డాక్టర్ లావణ్య

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: బీజేపల్లి ఎస్సీకాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. - **బసవరాజు, బీజేపల్లి**
సమాధానం: రెండు రోజుల్లో ఏర్పాటు చేస్తాం. -**రంగస్వామి, సర్పంచి, తాళికెర**
సమస్య: పూజారిపల్లి నీటి ట్యాంకులో పాచి పేరుకుపోయింది. -**రామాంజనేయులు, స్థానికుడు**
సమాధానం: పిల్లిపాన తరగాలని సమస్యను పరిష్కరిస్తాం. -**హరీష్, పంచాయతీకార్యదర్శి, కొండ్లు**
సమస్య : కగ్గల్లు గ్రామంలో కాలువలను శుభ్రం చేయడం లేదు. -**వెంకటనారాయణ**
సమాధానం: రెండురోజుల్లో మురుగు తొలగించేలా చర్యలు తీసుకుంటాం.
సమస్య: మణేసముద్రంలో దోమల బెడద తీవ్రంగా ఉంది. -**రమేశ్‌కుమార్**
సమాధానం: దోమల నివారణకు ఫాగింగ్ చేసి సమస్యను పరిష్కరిస్తాం. -**శివకుమార్**
-న్యూస్‌టుడే, గుడిబండ
సమస్య: మైదుగోళంలో రోడ్డుపైనే మురుగు నీరు ప్రవహిస్తోంది. - **హరీష్**
సమాధానం: వెంటనే సమస్యను పరిష్కరిస్తాం. - **రామచంద్రారెడ్డి, సర్పంచి**
సమస్య: తిరుమలదేవరపల్లిలో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. - **సుశీలమ్మ**
సమాధానం: మూడు రోజుల్లో నూతనంగా వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తాం. -**నేత్రావతి, సర్పంచి, శిరివరం**
-న్యూస్‌టుడే, హిందూపురం గ్రామీణం

సమస్యలకు పరిష్కారం

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని వివిధ కాలనీల్లో నెలకొన్న సమస్యలను 'ఈనాడు'లో మేమున్నాం.. మీకు తోడుగా దృష్టికి తీసుకురావడంతో సంబంధిత అధికారి స్పందించారు. పట్టణంలోని పెనుకొండ రోడ్డు నుంచి హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌కు వెళ్లే రహదారిలో చెత్తాచెదారం, వ్యర్థ పదార్థాలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ పారిశుద్ధ్య కార్మికులను పంపి చెత్తాచెదారం తొలగించి, దుర్వాసన రాకుండా బ్లీచింగ్ పౌడి చల్లించారు.

చిట్టి బుర్రలు.. అదిరే ఆవిష్కరణలు

◆ **విభాగం:** బ్యాంకింగ్
◆ **ప్రాజెక్టు:** మినీ బ్యాంకింగ్ నమూనా
◆ **పాఠశాల:** బూదిలి, గోరంట్ల
◆ **విద్యార్థులు:** శ్రీవిద్య, సింధు, గణశ్రీ, నవ్యశ్రీ, గైడ్ యమునాబాయి
◆ **ఉపయోగం:** డిజిటల్ లావాదేవీలను సులభతరం చేయడం, ప్రజలకు బ్యాంకు సేవల ప్రాముఖ్యంపై అవగాహన కల్పించడం.

◆ **విభాగం:** ఐటీ
◆ **ప్రాజెక్టు:** చాట్‌బాట్
◆ **పాఠశాల:** దేవిరెడ్డిపల్లి, నల్లచెరువు
◆ **విద్యార్థులు:** భరత్, కిరణ్‌కుమార్‌రెడ్డి, లిఖిత్, సుహాస్‌రెడ్డి, ఆశీర్వాద్, గైడ్ జ్యోతి
◆ **ఉపయోగం:** కృత్రిమ మేధస్సుపై ఆసక్తిని పెంపొందిస్తుంది. యూజర్ ఫ్రెండ్లీ ఇంటర్‌ఫేస్ కలిగి ఉంది.

కొత్తచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం జిల్లాస్థాయి వైజ్ఞానిక పోటీలు నిర్వహించారు. అందులో ఆయా పాఠశాలల విద్యార్థులు పాల్గొని చక్కటి ప్రతిభ వైజ్ఞానికతతో నమూనాలు ప్రదర్శించారు. అందులో రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రాజెక్టుల గురించి కథనం. - **న్యూస్‌టుడే, కొత్తచెరువు, గోరంట్ల**

◆ **విభాగం:** బ్యూటీషియన్
◆ **ప్రాజెక్టు:** బ్రైడల్ ప్రాజెక్టు
◆ **పాఠశాల:** బాలికల ఉన్నత పాఠశాల, కదిరి
◆ **విద్యార్థులు:** అలిషాన్, జీషాన్, సి.రోషిని, కావ్య, ఎస్. రోషిని, సమీర, సన
◆ **ఉపయోగం:** సృజనాత్మకత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, ఉద్యోగ అవకాశాలు, వ్యక్తిగత అభివృద్ధి.

◆ **విభాగం:** ఆహార శుద్ధి
◆ **ప్రాజెక్టు:** జామ్, కెచప్ తయారీ
◆ **పాఠశాల:** కేజీబీవీ, ఓడీసీ
◆ **విద్యార్థులు:** నందిని, హారిక, శరణ్య, హారిక
◆ **ఉపయోగం:** జామ్, కెచప్‌లలో విటమిన్స్, కార్బొహైడ్రేట్లతో ఆరోగ్యం.

◆ **విభాగం:** ఆరోగ్య సంరక్షణ
◆ **ప్రాజెక్టు:** డయాలసిస్ యంత్రం
◆ **పాఠశాల:** ఎంజేపీ ఏపీబీసీ, ననసకోట, రామగిరి
◆ **విద్యార్థులు:** జ్యోతి, అమృత, విద్యశ్రీ, దీక్ష, గైడ్ కేశవ రూప
◆ **ఉపయోగం:** సులభమైన మార్గంలో రోగికి డయాలసిస్ చేయడం.

మాక్ అసెంబ్లీకి హరేసముద్రం విద్యార్థిని ఎంపిక

సి.ఆర్.శిరీష

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే : రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నవంబరు 26న అమరావతిలో నిర్వహించే నమూనా(మాక్) అసెంబ్లీకి నియోజకవర్గం తరఫున హరేసముద్రం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న సి. ఆర్. శిరీష ఎంపికైంది. భారత రాజ్యాంగం ఏర్పడి 75 ఏళ్లు కావస్తున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో రాజ్యాంగ దినోత్సవంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతి నియోజకవర్గం నుంచి ఒక విద్యార్థిని మాక్ అసెంబ్లీకి ఎంపిక చేశారు. ఇందులో భాగంగా మడకశిర నియోజకవర్గం తరఫున హరేసముద్రం విద్యార్థిని శిరీష ఎంపికైంది. ఈనెల 26న ఎమ్మెల్యే ఎంఎస్‌రాజుకు ఈ అసెంబ్లీలో అవకాశం పెట్టనుంది. మడకశిర నియోజకవర్గ సమస్యలపై తన బాణిని వినిపించనుంది. విద్యార్థినిని ప్రధానోపాధ్యాయుడు రామదాసు, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

ఏడాదికోసారి ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి

సోమందేపల్లి, న్యూస్‌టుడే : ఆహారపు అలవాట్లు, జీవనశైలి కారణంగా చాపకింద నీరులా రోజురోజుకీ క్యాన్సర్ ప్రబలుతోందని, ప్రతి ఒక్కరూ అవగాహనతో ధైర్యంగా ముందుకు సాగాలని పీహెచ్‌సీ వైద్యాధికారి ఓంకార్ తెలిపారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కోసం గ్రామ వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడంతో పాటు క్రమం తప్పకుండా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ద్వారానే క్యాన్సర్‌ను జయించవచ్చన్నారు. పర్యవేక్షకులు రవీంద్ర, రత్నమ్మ, సిబ్బంది ప్రభాకర్‌రాజు, మాలతిదేవి, సాకీబాయి, శిరీషా, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రదర్శనగా వైద్యాధికారి ఓంకార్, ఆరోగ్య పర్యవేక్షకులు, సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలో శ్రీకంఠపురంలో 11కేవీ విద్యుత్తు లైను మరమ్మతుల కారణంగా 8వతేదీ (శనివారం) స్థానిక లక్ష్మీపురం, డీజర్ కాలనీ, డీబీ కాలనీ, మోడల్‌కాలనీ, నానెప్పనగర్, కొటిపి రోడ్డు, పులమితి రోడ్డు ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉన్నట్లు ఏఈ లక్ష్మీకాంతరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ప్రజాసమస్యలు పరిష్కరించడమే లక్ష్యం

మడకశిర, న్యూస్‌టుడే : నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే లక్ష్యమని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు వారి సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యేకు అందజేశారు. పలు సమస్యలను సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే చరవాణి ద్వారా మాట్లాడి పరిష్కరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని, జాప్యం చేస్తే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామి, తెదేపా మండల కన్వీనర్ నాగరాజు, పీఏసీఎస్ ఛైర్మన్ నరేష్‌కన్నా, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజలతో అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

డీపీఆర్‌సీ ఇన్‌ఛార్జి కార్యదర్శిగా రామాంజనేయులు

సోమందేపల్లి, న్యూస్‌టుడే : మాగేచెరువు కార్యదర్శితో పాటు సోమందేపల్లి మేజర్ గ్రామ పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శిగా పని చేస్తున్న రామాంజనేయులును అధికారులు పుట్టపర్తి జిల్లా పంచాయతీ రిసోర్స్ సెంటర్‌కు(డీపీఆర్‌సీ) కేటాయించారు. వైకాపా ప్రభుత్వ హయాంలో చాలకూరు కార్యదర్శిగా(గ్రేడ్-3)పని చేసిన ఆయన్ను గతంలో ఆపార్టీ నాయకులు, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనూ తెదేపా నాయకులు ఇన్‌ఛార్జిగా కార్యదర్శిగా కొనసాగించారు. ప్రజాసమస్యలపై అతని వ్యవహార శైలి తీరుతో కొన్ని మార్లు వివాదాలు తలెత్తాయి. తాజాగా శుక్రవారం డీపీఆర్‌సీకి కేటాయించారు. దీనిపై డీపీవో సమత మాట్లాడుతూ పుట్టపర్తిలో ఉన్న డీపీఆర్‌సీకి సోమందేపల్లి ఇన్‌ఛార్జి కార్యదర్శిని కేటాయించారన్నారు.

చిత్రాలు.. ఎన్నెన్నో వర్ణాలు

విద్యారణ్య ఆంగ్లమాధ్యమ ఉన్నత పాఠశాలలో విజేతలతో ప్రిన్సిపల్, ఉప ప్రిన్సిపల్

విజేతలతో ప్రధానోపాధ్యాయిని శకుంతల, ఉపాధ్యాయిని యామినిరాణి

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురంలోని విద్యారణ్య ఆంగ్ల మాధ్యమఉన్నత పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో 'నీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పోటీల్లో 10వ తరగతి చదువుతున్న ఆర్. నందీశ్ ప్రథమ, 8వ తరగతి చదువుతున్న డి. ఆర్ కిషోర్ ద్వితీయ, తేజ తృతీయ స్థానంలో నిలిచారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్ సి. ఆనంద్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ కిష్టప్ప, ప్రబంధకారిణి సభ్యులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివరాంరెడ్డి, అంజనమూర్తి, శివకుమార్, సిద్దిక్, శైలజ, ఆశాబీ పాల్గొన్నారు.

మడకశిర, న్యూస్‌టుడే : జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'నీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై చిత్రలేఖన పోటీలు జరిగాయి. పోటీల్లో 10వ తరగతి విద్యార్థులు ఐశ్వర్య ప్రథమ, యామిని ద్వితీయ, శ్యామ్‌రీన్ తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు ప్రధానోపాధ్యాయిని శకుంతల, చిత్రలేఖన ఉపాధ్యాయిని యామినిరాణిలు బహుమతులు అందజేశారు.

మద్యం దుకాణాలకు పునఃప్రకటన

మడకశిర: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మడకశిర నియోజకవర్గంలోని 4 మద్యం దుకాణాలకు పునఃప్రకటన(రీ నోటిఫికేషన్) ఇస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ మురళీకిశోర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మడకశిర గ్రామీణ పరిధిలోని 80, 81, అమరాపురం 84, గుడిబండ 87 దుకాణాల నంబర్లకు ఈ నెల 10వ తేదీలోపు దరఖాస్తు చేసుకుంటే 12న లాటరీ ద్వారా ఎంపిక జరుగుతుందన్నారు. వివరాలకు స్థానిక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని వారు కోరారు.

వ్యవసాయ బోర్ల తీగల చోరీ

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: ఉప్పార్లపల్లి గ్రామంలో ఐదు వ్యవసాయ బోర్లతో పాటు గ్రామ తాగునీటి బోరుకు సంబంధించిన తీగలను గురువారం రాత్రి దొంగలించారు. దాదాపు 100 మీటర్ల తీగలు చోరీకి గురైనట్లు బాధిత రైతులు లక్ష్మీనరసప్ప, గోవిందప్ప, రామచంద్రప్ప, కేటీహనుమంతప్ప, కె. లక్ష్మీనరసప్పలు వాపోయారు.

రోడ్డుప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

గోరంట్ల, న్యూస్‌టుడే : హిందూపురం రహదారిలోని జగనన్న కాలనీకి సమీపంలో శుక్రవారం ఉదయం బాటసారిని ద్విచక్రవాహనదారుడు వెనుకనుంచి ఢీ కొన్నాడు. ఈఘటనలో ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో బెంగళూరు తరలించారు. బూగానపల్లికి చెందిన రాంచరణ్ నడుచుకుంటూ స్వగ్రామానికి బయలుదేరాడు. గోరంట్లకు చెందిన చంద్రాయుడు ద్విచక్రవాహనంలో వెనుక నుంచి బలంగా ఢీ కొట్టాడు. ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను హిందూపురానికి తరలించారు. రామచరణ్ పరిస్థితి విషమంగా ఉండటంతో బెంగళూరుకు తీసుకెళ్లారని బంధువులు తెలిపారు.

పాల లారీ, ద్విచక్రవాహనం ఢీ

మొరంపల్లి(చిలమత్తూరు) : మొరంపల్లి గ్రామసమీపంలో పాల లారీ, ద్విచక్రవాహనం ఢీకొన్నాయి. వడ్డిచెన్నంపల్లికి చెందిన గణేశ్, ఎస్. ముద్దిరెడ్డిపల్లికి చెందిన బావయ్య ద్విచక్రవాహనంలో కొడికొండ నుంచి కొడికొండ చెక్‌పోస్టు వైపునకు సొంత పనులు నిమిత్తం బయలుదేరారు. మొరంపల్లి గ్రామసమీపంలో ఉన్న పాలు కేంద్రానికి సంబంధించిన లారీ కొడికొండ చెక్‌పోస్టు నుంచి మొరంపల్లికి వస్తూ ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. ఈ ఘటనలో బావయ్య చేయి పూర్తిగా నుజ్జునుజ్జు అయింది. గణేష్‌కు కూడా తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రులను కర్ణాటక రాష్ట్రం బాగేపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

అయ్యప్ప భక్తులకు ముస్లింల అన్నదాన సేవ

సోమందేపల్లి, న్యూస్‌టుడే: స్థానిక మారుతీ నగర్‌లోని అయ్యప్ప స్వామి భక్తులకు శుక్రవారం ముస్లిం సోదరులు అన్నదానం చేశారు. హిందూ-ముస్లింల సోదరభావానికి ప్రతీకగా 200 మందికి అన్నదానం చేయడంతో పలువురు ప్రత్యేకగా అభినందించారు.

చౌడేశ్వరిదేవికి ప్రత్యేక పూజలు

చిలమత్తూరు, న్యూస్‌టుడే: చిలమత్తూరు గ్రామదేవత చౌడేశ్వరి అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవ, పంచామృతాభిషేకాలు, సహస్రనామార్చన, కుంకుమార్చన, మహామంగళహారతి కార్యక్రమాలను చేపట్టారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

చౌడేశ్వరి అమ్మవారు

యువతరం.. వందేమాతరం

వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తైన సందర్భాన్ని పురస్కరించుకొని హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో శుక్రవారం జాతీయ పతాకావిష్కరణ, వందేమాతరం గీతాలాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో పలు పాఠశాలల విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు విశేషం పాల్గొన్నారు. -**న్యూస్‌టుడే బృందం**

గోరంట్లలో.. వందేమాతరం గీతాలాపన చేస్తున్న అధికారులు, ప్రజలు

హిందూపురంలో.. వందేమాతరం జాతీయ గీతాలాపనలో పాల్గొన్న స్కౌట్, ఎన్‌సీసీ క్యాడెట్లు

పెనుకొండలో..

భజన మందిరం నిర్మాణానికి రూ.10 లక్షలు

రొద్దం: బూచెర్ల గ్రామంలో భక్త బృందానికి భజన మందిరం నిర్మాణం కోసం ఇటీవల రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు విన్నవించారు. ఆమె స్పందించి తితిదే ప్రతినిధులతో చర్చించి రూ.10 లక్షలు మంజూరు చేయించారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక పాఠశాలకు ఎదుట ఉన్న ప్రభుత్వ స్థలాన్ని తితిదే సిబ్బంది మోహన్, తెదేపా నాయకులు, గ్రామస్థులు కలిసి పరిశీలించారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నారాయణ, పంచాయతీ కన్వీనర్ నాగరాజు, గ్రామస్థాయి లింగారెడ్డి, శంకరప్ప, నాయకులు కదిరన్న చంద్రమౌళి పాల్గొన్నారు.

వీధుల్లో అంధకారం

పెనుకొండ, న్యూస్‌టుడే : స్థానిక నగర పంచాయతీ పరిధిలోని 19వ వార్డు కోనాపురంలోని ఎస్సీ కాలనీలో నాలుగు నెలలుగా ఐదు వీధిదీపాలు పని చేయడం లేదు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంధకారంలో అడుగుబయట పెట్టాలంటే భయాందోళనకు గురవుతునారు. ఈవిషయాన్ని కమిషనర్ సతీశ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే మరమ్మతులు చేయిస్తామన్నారు.

సీసీ రోడ్డు నిర్మించండి

అగళి, న్యూస్‌టుడే : మండలం కేంద్రం అగళి మధూడికి వెళ్లే ప్రధాన రహదారి నుంచి ఇందిరమ్మ కాలనీకి వెళ్లే దారి అధ్వానంగా మారింది. అసలే మట్టి రోడ్డు కావడంతో కొంచెం వర్షం కురిసినా బురదమయంగా మారి ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. సీసీ రోడ్డు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై పంచాయత్‌రాజ్ ఏఈ రామాంజినేయులును వివరణ కోరగా పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక పంపి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

చేతికందే ఎత్తులో విద్యుత్తు నియంత్రిక

మండలంలోని గుణేమొరుబాగల్, ఇటికేపల్లి రోడ్డు పక్కనే విద్యుత్తు నియంత్రిక ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చేతికందేలా ఫ్యూజులు, నియంత్రిక ఉండడంతో ఆ దారిలో వెళ్లాలంటే జంకుతున్నారు. ఈ విషయమై విద్యుత్తు ఏఈ విశ్వనాథన్ మాట్లాడుతూ విద్యుత్తు ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.
-**న్యూస్‌టుడే, గుండిబండ**

తాగునీరు సరఫరా చేయరూ!

మండలంలోని దిన్నేహట్టిలో నీటి ట్యాంకులో నీరు నింపి ప్రజలకు సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు. నీరు నింపకపోవడంతో మూడు నెలలుగా ట్యాంకు నిరుపయోగంగా మారింది. దీనిపై ఎస్ఆర్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ సత్యప్రకాశ్ మాట్లాడుతూ వీలైనంత త్వరగా నీరు నింపి ప్రజలకు సరఫరా చేస్తామన్నారు.
-**న్యూస్‌టుడే, గుడిబండ**

రైతులకు ఎరువుల పంపిణీ

గుడిబండ, న్యూస్‌టుడే: రైతులు గుడిబండ సింగిల్ విండోలో ఉన్న ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప, తెదేపా కన్వీనర్ లక్ష్మీనరసప్పలు కోరారు. శుక్రవారం స్థానిక సింగిల్ విండోలో ఎరువుల పంపిణీని ప్రారంభించారు. రైతులకు కావాల్సిన యూరియా, డీఏపీ, కాంప్లెక్స్, వాటర్ సాలిబుల్ ఎరువులు, టార్పాలిన్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు. డైరెక్టర్లు ప్రకాశ్, సన్నలింగప్ప, సీఈఓ రాజప్ప, తెదేపా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

● తాళికెర, గుడిబండ మీసేవ కేంద్రాల్లో యూరియా నిల్వ ఉంచినట్లు వ్యవసాయాధికారి వీరనరేశ్ తెలిపారు. పాసుపుస్తకాలు చూపించి యూరియా తీసుకువెళ్లాలని కోరారు.

ఘనంగా ముత్యాలమ్మ ఆలయ వార్షికోత్సవం

రొద్దం, న్యూస్‌టుడే : రొద్దంలో వెలసిన ముత్యాలమ్మ ఆలయ 11వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం భక్తిశ్రద్ధలతో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. మొదట ఉదయం ఆయా దేవతా మూర్తులకు ప్రత్యేక అలంకరణలు చేసిన అర్చనలు, అభిషేకం, తదితర శాంతి పూజలు జరిగాయి.. అనంతరం స్థానిక కొత్త ఎస్సీ కాలనీ నుంచి పలువురు మహిళలు జ్యోతులతో ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకుని ప్రదక్షణలు చేసి మొక్కులు చెల్లించారు. పూజల్లో హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి పాల్గొన్నారు. జిల్లా అధికార ప్రతినిధి నరసింహులు, మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, తెదేపా సీనియర్ నాయకుడు చిన్నప్పయ్య, నాయకులు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామసింహాల స్వైరవిహారం

మడకశిర, న్యూస్‌టుడే : ఒకటి కాదు రెండు కాదు పదుల సంఖ్యలో శునకాలు మడకశిర పట్టణంలో రోడ్ల మీద స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో స్థానికులు రోడ్లపై వెళ్లేందుకు భయాందోళన చెందుతున్నారు. వాటిని నియంత్రించాల్సిన అధికారులు ఏమీ పట్టించుకోక పోవడంతో రోజు రోజుకీ అధిక సంఖ్యలో ప్రజలు కుక్క కాటుకు గురవుతున్నారు.

అమరాపురం వెళ్లే మార్గంలో కుక్కల గుంపు

ఏ వీధికెళ్లినా భయపడాల్సిందేనా?

ఏ వీధిలో చూసినా పదుల సంఖ్యలో శునకాలు రోడ్ల వెంబడి తిరగుతున్నాయి. ద్విచక్ర వాహనదారులు రాకపోకలు సాగించడానికి వీలు లేకుండా అందర్నీ భయపెడుతున్నాయి. గత నెలలో ముగ్గురు పిల్లలపై దాడి చేసి గాయపరిచాయి. అప్పటి నుంచి వాటిని అదిలించాలన్నా భయపడే పరిస్థితి ఏర్పడింది. వృద్ధులు, పిల్లలు అయితే వీటి దెబ్బకు భయటికి రాలేకపోతున్నారు.

● ప్రధానంగా అమరాపురం వెళ్లే ప్రధాన రహదారిలో చికెన్ దుకాణాల వ్యాపారులు వ్యర్థాలు అక్కడే పడేస్తుండటంతో కుక్కలు అధికమైయ్యాయి. మరో వైపు రోడ్లపై ప్రయాణించే ద్విచక్రవాహనాలను అడ్డుకుని ప్రమాదాలకు కారణమవుతున్నాయి.

గుప్త నిధుల కోసం తవ్వకాలు

రొద్దం, న్యూస్‌టుడే : మండలంలోని రెడ్డిపల్లి గ్రామ సమీపంలోని చెరువు కట్ట కింద వెలసిన పురాతన ఎల్లమ్మ ఆలయంలో గురువారం రాత్రి గుర్తుతెలియని దుండగులు గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టారు. శుక్రవారం ఆలయంలో గుప్త నిధుల కోసం దుండగులు తవ్విన గుంతలు స్థానికులు గుర్తించి, రొద్దం పోలీసులకు సమాచారం అందించినట్లు గ్రామస్థులు తెలిపారు.

వైద్యకళాశాలల ప్రైవేటీకరణ ఆపాలి

గోరంట్ల, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం చేపట్టిన వైద్యకళాశాలల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేస్తున్నట్లు వైకాపా జిల్లా అధ్యక్షురాలు ఉష పేర్కొన్నారు. మండలంలోని గోరంట్ల, మొట్రుపల్లి గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన కోటిసంతకాల సేకరణ కార్యక్రమంలో ఆమె పాల్గొని సంతకాలు చేయించారు.

సంపద సృష్టి ఒట్టిదే!

మండలంలోని ఆలదపల్లిలో చెత్త నుంచి ఎరువుల తయారీ కోసం సంపద తయారీ కేంద్రాన్ని నిర్మించారు. గత నాలుగేళ్లుగా చెత్తను కేంద్రానికి తరలించకపోవడంతో వృథాగా ఉంది. తడి, పొడి చెత్త వేయడానికి నిర్మించిన తొట్టెలు బీటలు వారుతున్నాయి. ఈవిషయమై ఎంపీడీవో రామారావును వివరణ కోరగా స్థానిక పంచాయతీ అధికారులతో మాట్లాడి కేంద్రాన్ని నడిపేలా చర్యలు తీసుకుంటామన్నారు. -**న్యూస్‌టుడే, అమరాపురం**

(c) eenadu

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

'ఎంపీడీవోపై దాడి దుర్మార్గం'

కదిరి, న్యూస్‌టుడే: రొళ్ల ఎంపీడీవోపై దాడి చేయటం దుర్మార్గమని ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివరామ్, జిల్లా అధ్యక్షుడు శివకుమార్ శర్మ ఒక ప్రకటనలో ఖండించారు. దాడికి పాల్పడిన వారిపై పోలీసులు, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

కదిరి గ్రామీణం: రొళ్ల ఎంపీడీవో నాగేశ్వరశాస్త్రిపై ఎంపీపీ భర్త విజయేంద్రగౌడ్ గురువారం భౌతికంగా దాడి చేయడాన్ని రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘం తీవ్రంగా ఖండిస్తోందని రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు రామ్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. భవిష్యత్తులో ఉద్యోగులపై దాడి చేయకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అధ్యక్షుడు విశ్వనాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, జిల్లా సంఘం నేతలు కోరారు.

భక్తిశ్రద్ధలతో హోమాలు

హోమంలో పాల్గొన్న అర్చకులు, అయ్యప్ప మాలధారులు

గాండ్లపెంట, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చిన్నమిట్ట వద్ద నూతనంగా నిర్మించిన అయ్యప్ప ఆలయంలో ఐదు రోజులపాటు నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అయ్యప్ప పంచలోహ విగ్రహాన్ని ప్రదర్శన నిర్వహించి హోమాలు జరిపారు. అయ్యప్ప మాలధారులు, అర్చకులు, మహిళలు పాల్గొని పూజలు చేశారు. శనివారం ఉదయం ధ్వజస్తంభం ప్రతిష్ఠ నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం అయ్యప్ప పంచలోహ ప్రతిష్ఠ ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

9న ఉచిత వైద్య శిబిరం

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని చెరువుకట్ట దర్గా ఆవరణలో ఈనెల 9న సాంస్కృతిక మండలి, ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నామని సాంస్కృతిక మండలి అధ్యక్ష, కార్యదర్శులు ప్రసన్నకుమార్, సోలిగాళ్ల వెంకటేశులు తెలిపారు. ప్రచార కరపత్రాలను శుక్రవారం విడుదల చేశారు.

నేత్రాలు దానం

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన జయప్ప(61) శుక్రవారం మృతి చెందాడు. విశ్వదీపా సేవా సంఘం ప్రతినిధులు అవగాహన కల్పించడంతో జయప్ప నేత్రాలను దానం చేసేందుకు భార్య పక్కీరమ్మ, కుమారుడు అనిల్ కుమార్ అంగీకరించారు. టెక్నీషియన్ రాఘవేంద్ర నేత్రాలను సేకరించారు. సంఘం అధ్యక్షుడు సురేష్, చంద్రశేఖర్‌రెడ్డి, రఘు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బలో శనివారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆశాఖ ఏఈ శివతేజ తెలిపారు. 33 కేవీ విద్యుత్తు లైన్ మరమ్మతుల నేపథ్యంలో సరఫరా నిలిపివేస్తున్నామని పేర్కొన్నారు.

ఉపాధ్యాయుడి ఔదార్యం

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: కటారుపల్లికి చెందిన శ్రీనివాసులు ఎన్పీకుంట మండలంలోని తాటిమానుగుంత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన ఉపాధ్యాయ వృత్తి చేపట్టి 15 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎంఈవో గోపాల్‌నాయక్ చేతుల మీదుగా విద్యార్థులకు విద్యాసామగ్రి అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ ఛైర్మన్ సుధాకర్, వైస్ ఛైర్మన్ చలపతి, ఉపాధ్యాయులు అక్రంబాషా, గంగాధర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

8, 9 తేదీల్లో తాగునీటి సరఫరా బంద్

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని తాగునీటి ఫిల్టర్‌రేషన్ కేంద్రం తిక్కస్వామి గుడి దగ్గర ఉన్న విద్యుత్తు నియంత్రిక కాలిపోయింది. దీని మరమ్మతులు చేయించేందుకు కొంత సమయం పడుతున్నందున పట్టణానికి ఈ నెల 8, 9వ తేదీల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఇన్‌ఛార్జి కమిషనర్ సాయిక్రిష్ణ శుక్రవారం తెలిపారు. పట్టణ ప్రజలు గమనించాలని కోరారు.

ఆత్మరక్షణకు ఆయుధం కరాటే

కదిరి, న్యూస్‌టుడే: బాలికలు తమను తాము రక్షించుకునేందుకు ఆయుధంగా కరాటే ఉపయోగపడుతుందని హెచ్‌ఎం వెంకటాచలం తెలిపారు. కదిరిలోని బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం కరాటే శిక్షణ ను ఆయన ప్రారంభించారు. కరాటే మాస్టర్ షేక్షావలి, పీడీ శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించండి

తాడిమర్రి, న్యూస్‌టుడే: చుక్కల, ఫ్రీహోల్డ్ భూముల సమస్యలను పరిష్కరించి రైతులకు ఉపశమనం కల్పించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మధు తెలిపారు. శుక్రవారం రెవెన్యూ శాఖాధికారులకు వినతిపత్రం అందజేశారు.

చిట్టి బుర్రలు.. అదిరే ఆవిష్కరణలు

■ బ్యాంకింగ్
■ మినీ బ్యాంకింగ్ నమూనా
■ బూదిలి, గోరంట్ల
■ శ్రీవిద్య, సింధు, గణశ్రీ, నవ్యశ్రీ, గైడ్ యమునబాయి
■ డిజిటల్ లావాదేవీలను సులభతరం చేయడం, ప్రజలకు బ్యాంకు సేవల ప్రాధాన్యంపై అవగాహన కల్పించడం.

■ ఐటీ
■ చాట్‌బాట్
■ దేవిరెడ్డిపల్లి, నల్లచెరువు
■ భరత్, శరత్ కుమార్‌రెడ్డి, లిఖిత్, సుహాస్ రెడ్డి, ఆర్‌గౌడ్, గైడ్ జ్యోతి
■ కృత్రిమ మేధస్సుపై అవగాహన పెంపొందిస్తుంది. యూజర్ ఫ్రెండ్లీ ఇంటర్‌ఫేస్ కలిగి ఉంది.

■ ఆహార శుద్ధి
■ జామ్, కెచప్ తయారీ
■ కేజీబీవీ, ఓడీసీ
■ నందిని, హారిక, శరణ్య, హారిక
■ జామ్, కెచప్‌లలో విటమిన్స్, కార్బొహైడ్రేట్లతో ఆరోగ్యం.

■ బ్యూటీషియన్, ■ బ్రైడల్ ప్రాజెక్టు, ■ బాలికల ఉన్నత పాఠశాల, కదిరి, ■ అలీషాన్, జీషాన్, సి. రోషిని, కావ్య, ఎస్. రోషిని, సమీర, సన, ■ సృజనాత్మకత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, ఉద్యోగ అవకాశాలు, వ్యక్తిగత అభివృద్ధి.

కొత్తచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం జిల్లాస్థాయి నైపుణ్య పోటీలు నిర్వహించారు. ఇందులో ఆయా పాఠశాలల విద్యార్థులు పాల్గొని చక్కటి ప్రతిభా నైపుణ్యాలతో నమూనాలు ప్రదర్శించారు. ఇందులో రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రాజెక్టుల గురించి కథనం. - న్యూస్‌టుడే, కొత్తచెరువు

■ విభాగం ■ విద్యార్థులు ■ ప్రాజెక్టు ■ ఉపయోగం ■ పాఠశాల

■ ఆరోగ్య సంరక్షణ, ■ డయాలసిస్ యంత్రం, ■ ఎంజేపీ ఏపీ బీసీ, నసనకోట, రామగిరి, ■ జ్యోతి, అమృత, విద్యశ్రీ, దీక్ష, గైడ్ కేశాని రూప ■ సులభమైన మార్గంలో రోగికి డయాలసిస్ చేయడం.

సమస్యలు పరిష్కరించాలని వినతి

రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టరుకు వినతి పత్రం ఇస్తున్న డ్వామా ఐకాస నాయకులు

బుక్కపట్నం, న్యూస్‌టుడే: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డ్వామా, ఎంజీఎన్ఈజీఎస్ జేఏసీ నాయకులు రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టరు పత్తి చలపతికి శుక్రవారం వినతి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంకేతిక సహాయకులకు నాలుగు నెలలుగా జీతభత్యాలు సరిగా అందటం లేదన్నారు. వెల్ఫేర్ సమస్యలు, 23శాతం పీఆర్సీ, జీతభత్యాల్లో వ్యత్యాసాలు, గ్రాట్యుటీ అమలు, పొరుగుసేవల సిబ్బంది ఎఫ్‌టీఈలుగా మార్చటం, పదోన్నతులు, ఆరోగ్యకార్డులు వంటి కోర్కెలను తీర్చేలా చూడాలన్నారు. కార్యక్రమంలో డ్వామా జేఏసీ అధ్యక్షుడు మనోహర్, కార్యదర్శి వరప్రసాద్ పాల్గొన్నారు.

తాగునీటి ట్యాంకుల ఏర్పాటు

నల్లమాడ, న్యూస్‌టుడే: మండలంలోని ఎద్దులవాండ్లపల్లి బీసీ కాలనీలో ట్యాంకుకు రంధ్రాలు పడి నీరు లీకేజీ అయ్యేది. సమస్యను సర్పంచి రమావత్ భారతి దృష్టికి తీసుకెళ్లగా 2000 లీటర్ల సామర్థ్యం కలిగిన సింథటిక్ ట్యాంకులను ఏర్పాటు చేశారు. దీంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

కార్యాలయాల చుట్టూ ప్రజలను తిప్పుకోవద్దు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ అర్జీదారులను తిప్పుకోవద్దు, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం పల్లె క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే, మాజీ మంత్రి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్‌తో కలిసి ప్రజలతో ఫిర్యాదులు స్వీకరించారు. వెంటనే పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, గృహాలు, పింఛన్లు, విద్యుత్తు తదితర వాటిపై ఫిర్యాదులు వచ్చాయి. అందులో అధికంగా రెవెన్యూ అర్జీలు 50 వచ్చాయి.

ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, పల్లె రఘునాథరెడ్డి

మహిళలకు చెక్కులు అందజేస్తున్న విశాలఫెర్రర్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

కొక్కంటిక్రాస్, తనకల్లు, న్యూస్‌టుడే: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆర్సెటీ సంస్థ డైరెక్టర్ విశాల ఫెర్రర్ అన్నారు. శుక్రవారం కొక్కంటిక్రాస్‌లో ఉషోదయ మహిళా కోఆపరేటివ్ బ్యాంకు ఏర్పాటులో పాల్గొని మహిళలకు చెక్కులు అందజేశారు. మండలంలోని 26 గ్రామాల్లో 74 సంఘాల నుంచి 633 మంది మహిళా సభ్యులు పాల్గొన్నారు. విశాలఫెర్రర్ మాట్లాడుతూ 260 మంది మహిళలు బ్యాంకు ఏర్పాటు చేసుకొని ఆర్థికాభివృద్ధి కోసం రూ.55 లక్షల రుణాలు తీసుకున్నట్లు తెలిపారు. ఈమొత్తాన్ని కుటుంబ ఆర్థికాభివృద్ధికి ఉపయోగించుకొని అన్నిరంగాల్లో ఉన్నతంగా రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఏటీఎల్ సుకన్య, డీఓడీలు పాల్గొన్నారు.

మంత్రి లోకేశ్‌కు ఘన స్వాగతం

లోకేశ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

ధర్మవరంలో లోకేశ్‌తో మాట్లాడుతున్న తెదేపా నాయకుడు సందా రాఘవ

పుట్టపర్తి, న్యూస్‌టుడే: పుట్టపర్తిలోని సత్యసాయి విమానాశ్రయంలో శుక్రవారం మంత్రి లోకేశ్‌కు ఘన స్వాగతం లభించింది. లోకేశ్‌కు మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీలు బీకే పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు కందికుంట ప్రసాద్, పల్లె సింధూరరెడ్డి, ఎంఎస్‌రాజు, బండారు శ్రావణి, అమిలినేని సురేంద్రబాబు, దగ్గుపాటి ప్రసాద్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎస్పీ సతీష్‌కుమార్, జేసీ మౌర్యభరద్వాజ్, అదనపు ఎస్పీ అంకిత సురాణ, ఆర్డీవో సువర్ణ, మాజీ ఎమ్మెల్యేలు హనుమంతరాయచౌదరి, ఈరన్న, ఉమ్మడి జిల్లా పార్టీ అధ్యక్షులు అంజినప్ప, వెంకటశివుడుయాదవ్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు సమన్వయకర్త బీవీవెంకట్రాముడు తదితరులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన కళ్యాణదుర్గం బయల్దేరి వెళ్లారు.

పోలీసులు, తెలుగు తమ్ముళ్ల మధ్య వాగ్వాదం

విమానాశ్రయం వద్దకు తెదేపా నాయకులు, మీడియా వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో తెదేపా శ్రేణులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. మాంసం, ఆహార సంస్థ రాష్ట్ర ఛైర్మన్ ప్రకాష్‌నాయుడు పోలీసుల తీరుపై మండిపడ్డారు.

ధర్మవరం: పుట్టపర్తి నుంచి కళ్యాణదుర్గం వెళుతున్న మంత్రి లోకేశ్‌కు ధర్మవరంలో తెదేపా నాయకులు గజమాలలతో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా మంత్రికి రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కాటమయ్య, నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జ్ మహేష్ చౌదరి, తెదేపా పట్టణాధ్యక్షుడు సుధాకర్, నాయకులు పరికుమార్, సందా రాఘవ తదితరులు చేనేత, రైతు సమస్యలపై వినతిపత్రాలు అందించారు. చేనేత మగ్గం జ్ఞాపికను మంత్రికి బహూకరించారు. చేనేత కార్మికులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, మగ్గం ఉన్న వారికి రూ.25వేలు ఆర్థిక సాయం పథకాలను అమలు చేయాలని ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, చేనేత నాయకులు మంత్రికి వినతిపత్రం అందజేశారు.

ధర్మవరం పట్టణం: కొత్తపేట రైల్వే పాఠశాలలో..

నవతరం.. వందేమాతరం

వందేమాతరం గీతం ఉద్భవించి 150 ఏళ్లు గడుస్తున్న సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. వందేమాతరం గీతాన్ని నాయకులు, విద్యార్థులు, అధికారులు ఆలపించి దాని ప్రాశస్త్యాన్ని చాటి చెప్పారు. విద్యార్థులు మిఠాయిలు పంచిపెట్టారు. - న్యూస్‌టుడే బృందం

పుట్టపర్తి పట్టణం: వందేమాతరం గీతాన్ని ఆలపిస్తున్న ఎస్పీ, ఏఎస్పీ

తనకల్లు: కొక్కంటి క్రాస్‌లో..

విద్యుత్తు సిబ్బంది నిర్లక్ష్యం.. మొక్కజొన్న రైతుకు నష్టం

కొత్తచెరువు, న్యూస్‌టుడే: మండలంలోని కొడపగానిపల్లి దగ్గర విద్యుత్తు సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా మొక్కజొన్న పంట దెబ్బతిన్నట్లు రైతు సూర్యనారాయణ వాపోయారు. ధర్మవరం రోడ్డు పక్కన రెండెకరాల పొలం కౌలుకు తీసుకుని రెండు నెలల కిందట మొక్కజొన్న పంట సాగు చేశానన్నారు. రోడ్డు వెంబడి ఉన్న చెట్ల కొమ్మలకు తీగలు తగులుతున్నాయని గతంలో సిబ్బందికి చెప్పినా పట్టించుకోలేదన్నారు. శుక్రవారం తాను పొలం నుంచి వెళ్లిన తర్వాత సిబ్బంది కనీస సమాచారం ఇవ్వకుండా కొమ్మలు నరికారని ఆరోపించారు. కొమ్మలు పొలంలో పడటంతో అర ఎకరా పంట పూర్తిగా దెబ్బతిందని వాపోయారు. టీ విషయాన్ని ఏఈ వెంకటేష్ నాయక్ దృష్టికి తీసుకెళ్లగా జరిగిన నష్టం పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు విద్యార్థులు

బుక్కపట్నం: విద్యార్థులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు, పీడీలు

బుక్కపట్నం, న్యూస్‌టుడే: అనంతపురంలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో బుక్కపట్నం బాలుర ఉన్నత పాఠశాల క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. అండర్-17 విభాగంలో తొమ్మిది తరగతి చదువుతున్న యశ్వంత్ కుమార్, బలరామ్, అండర్-14 విభాగంలో అయాన్ ఎంపికయ్యారు. వీరిని ప్రధానోపాధ్యాయుడు జగదీష్, పీడీ రామకృష్ణ, పాఠశాల సిబ్బంది అభినందించారు.

చెన్నేకొత్తపల్లి: చెన్నేకొత్తపల్లి జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న విద్యార్థిని హర్షిణి ఖోఖోలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు ఓబులమ్మ, పీఈటీ నిర్మల తెలిపారు. ఇటీవల అనంతపురంలో అండర్-14 బాలికల విభాగంలో జరిగిన ఖోఖో జిల్లాస్థాయి పోటీల్లో విద్యార్థిని పాల్గొంది. ఉత్తమ ప్రతిభ చూపడంతో రాష్ట్రస్థాయికి ఎంపికైంది. శుక్రవారం విద్యార్థినిని పాఠశాలలో అభినందించారు.

చెన్నేకొత్తపల్లి: ఉపాధ్యాయినులతో విద్యార్థిని

వసతిగృహంలోకి ప్రవేశించిన వ్యక్తిపై కేసు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరిలోని ఓ బాలికల వసతిగృహంలోకి రాత్రివేళ గోడ దూకి ప్రవేశించిన వ్యక్తిపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. కుమ్మరోళ్లపల్లికి చెందిన మహేశ్ వసతిగృహంలోకి ప్రవేశించినట్లు గుర్తించిన సెక్యూరిటీగార్డు, విద్యార్థినులు గట్టిగా నిలదీయడంతో పారిపోయాడు. సెక్యూరిటీగార్డు ఫిర్యాదు మేరకు మహేశ్‌పై కేసు నమోదు చేసినట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

యాతంబావి గంగమ్మ ఆలయంలో చోరీ

నల్లచెరువు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని దేవురెడ్డిపల్లి గ్రామ సమీపంలో ఉన్న యాతంబావి గంగమ్మ ఆలయంలో పట్టపగలే చోరీ జరిగింది. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో దుండగులు గేటు తాళాలు పగులగొట్టి హుండీని ధ్వంసం చేసి రూ.15000 నగదు ఎత్తుకెళ్లారని ఆలయ పూజారి పేర్కొన్నారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. పూజారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై రమణ తెలిపారు.

చెత్త కుప్పలు తొలగించరూ..

ధర్మవరం పట్టణంలోని శాంతినగర్ ప్రధానకూడలిలో ఉన్న విద్యుత్తు నియంత్రిక వద్ద చెత్త పేరుకుంది. వారం రోజుల నుంచి తొలగించలేదు. దుర్వాసన భరించలేక పోతున్నాం. దోమలు ప్రబలుతున్నాయి. పురపాలక శాఖాధికారులు స్పందించి చెత్తను వెంటనే తీసుకెళ్లాలని కాలనీవాసులు కోరుతున్నారు. దీనిపై పట్టణ శానిటేషన్ అధికారి శ్యామ్‌సన్‌తో మాట్లాడగా కార్మికులతో మాట్లాడి వెంటనే తొలగించేస్తామన్నారు.
- న్యూస్‌టుడే, ధర్మవరం పట్టణం

ముళ్లపొదల్లో బోర్డు

కదిరి సమీపంలో చెన్నైకి వెళ్లే మార్గంలో తిరుపతి, మదనపల్లి, బెంగళూరు, హిందూపురం ప్రాంతాలను సూచిస్తూ బోర్డులు ఏర్పాటు చేశారు. అల్లుగుండు, మొటుకుపల్లి మధ్యలో రోడ్డుకు అటు.. ఇటు రెండు బోర్డులు ఉన్నాయి. వాటికి ముళ్లకంపలు, తీగలు అల్లుకుపోవటంతో కనిపించడం లేదు. విషయాన్ని జాతీయ రహదారుల ఏఈ సుజిత దృష్టికి తీసుకెళ్లగా పరిధి మదనపల్లి డివిజన్‌కు వస్తుందన్నారు. అక్కడి అధికారులకు తెలియపరచి బోర్డులు కనిపించేలా కృషి చేస్తానన్నారు. - న్యూస్‌టుడే, కదిరి

ఘనంగా హాకీ శతాబ్ది వేడుకలు

ధర్మవరం పట్టణం: పట్టణంలోని ఉన్నత పాఠశాల బాలుర క్రీడా మైదానంలో హాకీ శతాబ్ది వేడుకలను పురస్కరించుకుని పోటీలు నిర్వహించారు. ఇందులో నాలుగు జట్లు పోటీపడగా, బాలికల జట్టు విజేతగా నిలిచింది. విజేతలకు హాకీ ఇండియా అసోసియేషన్ సభ్యులు బహుమతులు అందజేశారు. అనంతరం పట్టణంలోని సీనియర్ హాకీ క్రీడాకారులను ఘనంగా సన్మానించారు. క్రీడాకారులకు శిర్డీ సాయిబాబా సేవా సమితి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సూర్యప్రకాష్, అరవింద్‌గౌడ్, సాయ్ కోచ్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ క్రీడాకారులను సన్మానిస్తున్న జిల్లా హాకీ సంఘం సభ్యులు

కంకర తేలి.. అధ్వానంగా రోడ్డు

లక్కసముద్రం పంచాయతీ రెడ్డెమోలపల్లి రహదారి అధ్వానంగా మారింది. పలుచోట్ల కంకర తేలి, గుంతలు పడటంతో వాహన చోదకులకు ఇబ్బందిగా మారింది. వీటికి తోడు రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు, గడ్డి విపరీతంగా పెరిగింది. ఈ విషయంపై ఇంజినీరింగ్ అసిస్టెంట్ రాజశేఖర్‌ను వివరణ కోరగా రోడ్డు మరమ్మతుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. నిధులు రాగానే పనులు చేపడతామని తెలిపారు.
- న్యూస్‌టుడే, తలుపుల

తరగతి గది శిథిలం

కదిరి మండలం యాకాలచెరువపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు ఆనుకుని ఉన్న గది శిథిలావస్థకు చేరుకుంది. నిర్మాణం పూర్తి కాకపోవడంతో ఆకతాయిలు గోడలు ధ్వంసం చేశారు. పైకప్పు కిందకు వాలింది. విద్యార్థులు మరుగుదొడ్లకు ఈ గది పక్క నుంచే వెళ్లాలి. ఎప్పుడు కూలుతుందోనని భయాందోళన చెందుతున్నారు. విద్యార్థులు అటుగా వెళ్లకుండా చూస్తామని ఎంఈవో చెన్నకృష్ణ తెలిపారు. - న్యూస్‌టుడే, కదిరి గ్రామీణం

వంకర దారులు.. కనిపించని సూచికలు

✦ తరచూ ప్రమాదాలతో ఆందోళన

కదిరి పట్టణం, తనకల్లు, న్యూస్‌టుడే: కదిరి ప్రాంతంలో నిత్యం రద్దీగా ఉండే ఆర్అండ్‌బీ రహదారుల్లో మలుపులు ప్రమాదకరంగా మారాయి. ప్రధానంగా కదిరి నుంచి పుట్టపర్తి వెళ్లే రహదారి, ఓబుళదేవరచెరువు మండలం మహమ్మదాబాద్‌క్రాస్ నుంచి తనకల్లు మండలం కొక్కంటిక్రాస్ వరకు ఉండే రాష్ట్ర రహదారులు వంకరలు తిరిగి ఉన్నాయి. ఈ దారుల్లో వేగాన్ని నియంత్రించుకోలేక ప్రమాదాలు చోటుచేసుకోవడం ప్రయాణికులను భయాందోళనకు గురిచేస్తోంది.

ఎక్కడెక్కడంటే..

✤ తమిళనాడు నుంచి కియా అనుబంధ సంస్థలకు ముడిసరకు రవాణా చేసే వాహనాలతో కొక్కంటిక్రాస్ నుంచి మహమ్మదాబాద్ క్రాస్ వరకు ఉన్న ఆర్అండ్‌బీ రోడ్డు భారీ కంటైనర్లు, లారీలతో రద్దీగా ఉంటుంది. అమడగూరు మండల వాసులు ఆటోల్లో సొంత గ్రామాలకు వెళ్తుంటారు. లారీలు, కంటైనర్లు వేగంగా వస్తుండటంతో మలుపుల వద్ద సూచికలు లేనందున ఆటోలు, ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న వారు ప్రమాదాలకు గురవుతున్నారు.

✤ కదిరి నుంచి పుట్టపర్తికి వెళ్లే 42 కిలోమీటర్ల మార్గంలో వందకుపైగా మలుపులు ఉన్నాయి. ఒక్కచోట కూడా సూచికబోర్డులు లేవు. ఈ మార్గంలో అరగంటకు ఒక బస్సు వెళ్తుంది. వీటితోపాటు వందల సంఖ్యలో ఆటోలు, ద్విచక్రవాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ క్రమంలో అతివేగం, అజాగ్రత్త కారణంగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

✤ చెన్నరాయస్వామి గుడి ప్రాజెక్టు వద్ద ఆగి ఉన్న బొలెరోపై కంటైనర్ పడి ముగ్గురు గాయపడ్డారు.

✤ ఇదే ప్రాంతంలో దిగుతొట్లిపల్లి వద్ద లారీ రోడ్డు పక్కకు దూసుకుపోయింది.

✤ కదిరి-పుట్టపర్తి మార్గంలో మలుపుల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

✤ నల్లమాడ మండలం గోపేపల్లి వద్ద మలుపులో ద్విచక్రవాహనం అదుపుతప్పి ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందారు. యాకాలచెరువుపల్లి, కొండమనాయునిపాళ్లెం, వరిగిరెడ్డిపల్లి వద్ద ఉన్న మలుపుల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

పుట్టపర్తి రోడ్డులో గోపేపల్లి వద్ద ప్రమాదకర మలుపు

ప్రతిపాదనలు ఆమోదం పొందగానే చర్యలు

మహమ్మదాబాద్ క్రాస్ నుంచి కొక్కంటిక్రాస్ వరకు 35 కిలోమీటర్ల మేర ఉన్న రాష్ట్ర రహదారి అక్కడక్కడ దెబ్బతింది. తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి మలుపులు తొలగించేలా ప్రతిపాదనలు పంపాం. ఆమోదం పొందగానే పనులు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం. - కంబగిరి, డీఈ, ఆర్అండ్‌బీ

రహదారిపై గుంతలు పూడ్చివేత

నల్లమాడ, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలకు కొందరు యువకులు మరమ్మతులు చేశారు. స్థానిక వరలక్ష్మి హోటల్ ఎదురుగా కదిరి నుంచి పుట్టపర్తి వెళ్లే ప్రధాన రహదారిపై గుంతల్లో మట్టివేసి పూడ్చారు. సత్యసాయి శతజయంతి వేడుకల నేపథ్యంలో వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా గుంతలు పూడ్చినట్లు జవాన్ శ్రీనివాసులు, బత్యాల రమేష్ తెలిపారు.

'మోసం చేసి భూమి లాక్కున్నారు'

అనంతపురం (కమలానగర్): సొంత సోదరుడు, మరికొంత మందితో కలిసి తన భూమిని మోసం చేసి లాక్కున్నారని, న్యాయం చేయాలని గంటాపురం గ్రామానికి చెందిన మాతంగి వెంకటేష్ ఆరోపించారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ.. బత్తలపల్లి మండలం, గంటాపురం గ్రామం సర్వే నం: 266-4 లో తన ఇద్దరు కుమారులకు వాటాలు ఇవ్వగా తన పేరుపై 40 సెంట్ల భూమి వచ్చిందన్నారు. తన సోదరుడు వెంకటాద్రి 40 సెంట్ల భూమిలో 14 సెంట్లు ఇవ్వాలని కోరితే ఇవ్వగా... తనకు 26 సెంట్లు మిగిలిందన్నారు. సోదరుడు సొంత పొలం అమ్ముతున్నట్లు తెలిపాడని, దాంతోపాటు తన పొలం కూడా కలిపి చిత్రా శివయ్య, యోగానందచారి, షేక్షావలి, సూరి, రామాంజనేయులకు అమ్మేశారన్నారు. జిల్లా రెవెన్యూ అధికారులు తనకు న్యాయం చేయాలని కోరారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

శిష్టకరణం(పట్నాయక్) అవివాహితులకు సువర్ణావకాశం
నేడు, రేపు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, శిష్టకరణం (పట్నాయక్) అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (08 నవంబరు 2025 శనివారం), రేపు (09 నవంబరు 2025 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ వివరాలకు 91549 18858, 80080 01686ను సంప్రదించవచ్చు. ఫోన్/యాప్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలియజేసిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

అందరి నోటా అమర గీతం



వందేమాతర గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జిల్లావ్యాప్తంగా శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో గీతాలాపనలు, మానవహారాలు, ప్రదర్శనలు చేపట్టారు. పలాస మండలం రామకృష్ణాపురంలోని శ్రీ సత్యసాయి విద్యావిహార్‌లో వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్న విద్యార్థులను చిత్రంలో చూడొచ్చు. – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

ఉందిగా అండ.. తవ్వేయ్ కొండ..!

● పలాసలో యథేచ్ఛగా ప్రకృతి వనరుల దోపిడీ

పలాస మండలం లొద్దభద్ర వద్ద కొండపై తవ్వకాలు

న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

వైకాపా హయాంలో పలాస నియోజకవర్గంలోని చాలా కొండలు కరిగిపోయాయి. మరికొన్ని రూపురేఖల్లేకుండా మారాయి. కూటమి అధికారంలోకి వచ్చినా పరిస్థితి మారలేదు. స్థానిక అధికారుల అండదండలతో అక్రమార్కులు చెలరేగిపోతున్నారు. ఉన్నతాధికారులు దృష్టి సారించి ప్రకృతి వనరుల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

● ఇంత జరుగుతున్నా రెవెన్యూ, మైనింగ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకవేళ పట్టుబడినా తూతూమంత్రంగా జరిమానాలు విధించి.. కేసులు పెట్టకుండా వదిలేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.

● ఈ విషయమై తహసీల్దార్ కల్యాణ చక్రవర్తి, భూగర్భ గనులశాఖ ఏడీ విజయలక్ష్మి మాట్లాడుతూ అక్రమ తవ్వకాలు, గ్రావెల్ తరలింపుపై దృష్టి పెడతామని, కేసుల నమోదుతో పాటు వాహనాలు సీజ్ చేస్తామని స్పష్టం చేశారు.

● పలాస మండలంలోని లొద్దభద్ర, రాజగోపాలపురం, కేదారిపురం, ఈదురాపల్లి-గంగువాడ, మందస మండలం పిడి మందస, రట్టి, బహాడపల్లి, లోహరిబంద, భోగాపురం, వజ్రపుకొత్తూరు మండలంలోని పెద్ద బొడ్డపాడు గ్రామాల పరిధిలోని కొండలపై రాత్రి, పగలు తేడా లేకుండా తవ్వకాలు జరుగుతున్నాయి.

● ఆ గ్రావెల్‌ను లారీలు, ట్రాక్టర్లతో తరలిస్తున్నారు. పలాస-కాశీబుగ్గ పట్టణ పరిధిలోని ప్రైవేటు వెంచర్లకు ఎక్కువగా పంపి సొమ్ము చేసుకుంటున్నారు.

ఉద్యోగ మేళాలో 273 మంది ఎంపిక

జలుమూరు, న్యూస్‌టుడే: జలుమూరు మండలం చల్లవానిపేట వంశధార డిగ్రీ కళాశాలలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఉద్యోగమేళా నిర్వహించారు. మొత్తం 375 మంది హాజరుకాగా 273 మంది వివిధ సంస్థల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వారికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి నియామక పత్రాలు అందజేశారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఉరిటి సాయికుమార్, కళాశాల కరస్పాండెంట్ ఎస్.మధుబాబు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ఆలోచించండి.. ఓ అమ్మానాన్న..!

పిల్లల జీవితాలను ఫోన్‌లకు బలికానివ్వొద్దు

న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

అన్నం తినకుండా మారం చేస్తున్నారని..
అల్లరి చేయడం ఆపుతారని..
బయటికి వెళ్లకుండా ఇంట్లోనే ఉంటారని..
మీ పిల్లల చేతికి చరవాణులిస్తున్నారా..?
ఎట్టి పరిస్థితిల్లోనూ అలా చేయొద్దు..
కాసేపే కదా ఏం కాదులే అనుకోవద్దు..
వారి భవితను అంధకారం కానీయొద్దు..
అమ్మానాన్న.. ఓసారి ఆలోచించండి..

జిల్లాలో చాలా మంది పిల్లలు స్మార్ట్ ఫోన్లకు బానిసలుగా మారిపోతున్నారు. రోజులో ఎక్కువ సమయంలో వాటితోనే గడుపుతున్నారు. వీడియో గేమ్స్ ఆడుతూ.. రీల్స్ చూస్తూ విలువైన కాలాన్ని దుర్వినియోగం చేసుకుంటున్నారు. ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటున్నారు. వారి విషయంలో తల్లిదండ్రులే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

అతిగా ఫోన్ వాడితే..

● పిల్లల్లో మానసిక, శారీరక ఎదుగుదలపై ప్రభావం చూపుతుంది.

● రాత్రిళ్లు స్క్రీన్‌ను చూడటం, వీడియో గేమ్స్ ఆడటంతో నేత్ర సంబంధిత సమస్యలు తలెత్తుతున్నాయి.

● రేడియేషన్ కారణంగా కంటి నరాలు, రెటీనా దెబ్బతింటాయి.

● కంటి నుంచి నీళ్లు కారడంతో పాటు పొడిబారి చూపు మందగిస్తుంది.

జిల్లా అంధత్వ నివారణ సంస్థ తెలిపిన వివరాలిలా..

ఇటీవల నేత్ర పరీక్షలు చేసిన బడులు	విద్యార్థులు	దృష్టిలోపం ఉన్నవారు	కళ్లద్దాలు అవసరమైనవారు
797	1,03,130	5337 మంది	5,297

ఇలా చేద్దామా..

ఫోన్లకు అలవాటు పడి పిల్లలు ఆడుకునేందుకు మైదానాలకు వెళ్లడమే మానేశారు. ఆ దిశగా వారిని ప్రోత్సహించండి ఖాళీ సమయాల్లో పుస్తక పఠనం, చిత్రలేఖనం వంటి ఇతర నైపుణ్యాలపై పట్టు సాధించేలా చేయండి. చదువుకునేందుకు పిల్లలకు ఫోన్ ఇవ్వాల్సి వస్తే ప్రతి పది నిమిషాలకోసారి కాసేపు కళ్లు మూసి ఉంచమని సూచించండి. దృష్టి లోపాలను ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేయొచ్చు' అని శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజనాసుపత్రి నేత్ర వైద్య విభాగాధిపతి డాక్టర్ కె.పద్మావతి తెలిపారు.

దాచుకోలేరని.. దోచుకొంటున్నారు..!

ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించిన వ్యాపారులు | తక్కువ ధరకే విక్రయిస్తున్న రైతులు

న్యూస్‌టుడే, నరసన్నపేట

జిల్లాలోని పలు మండలాల్లో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. యుద్ధప్రాతిపదికన నూర్పులు జరుగుతున్నాయి. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఈ నెల 15 నుంచి తెరిచేందుకు రంగం సిద్ధం చేస్తోంది. ఈలోగా కొన్ని గ్రామాల్లో చేతికందొచ్చిన ధాన్యాన్ని దాచుకునే దారి లేక రైతులు వ్యాపారులకు అమ్మేస్తున్నారు. ఇదే సమయమని వారు తక్కువ ధరకు కొనుగోలు చేసి అన్నదాత కష్టాన్ని దోచుకుంటున్నారు.

కల్లం వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని లారీలో లోడ్ చేస్తున్న దళారులు

● సారవకోట, నరసన్నపేట, జలుమూరు, హిరమండలం, సరుబుజ్జిలి, ఎల్ఎన్‌పేట, కొత్తూరు, బూర్జ తదితర మండలాల్లో వరి కోతలు జరుగుతున్నాయి.

● నూర్పులు పూర్తయి కల్లాల్లోని చేరిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు అన్నదాతలు ఆదిలోనే అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడం వ్యాపారులకు కలిసొచ్చినట్లయింది.

● 80 కిలోల కామన్ రకం ధాన్యం మద్దతు ధర రూ.1,895గా ఉంటే.. వ్యాపారులు రూ.1,300కే కొనుగోలు చేస్తున్నారు. ఆరబెట్టిన ధాన్యానికి మరో రూ.100 వరకు చెల్లిస్తున్నారు.

● మరోవైపు వాతావరణం అనుకూలించకపోవడంతో రైతులు పంటను నిల్వ చేసేందుకు ఆసక్తి చూపకుండా.. విక్రయించేందుకే మొగ్గు చూపుతున్నారు.

కొన్ని రోజులు ఆగండి..

జిల్లాలో కొనుగోలు కేంద్రాలను వారంలో ప్రారంభిస్తాం. సిబ్బందికి శిక్షణ ఇస్తున్నాం. రైతులు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన అవసరం లేదు. కొన్ని రోజులు ఆగితే ఎలాంటి ఇబ్బందుల్లేకుండా పంట కొనుగోలు చేస్తాం. – టి.వేణుగోపాల్, డీఎం, పౌరసరఫరాలశాఖ

జిల్లాలో వివరాలిలా...

ధాన్యం కొనుగోలు కేంద్రాలు	దిగుబడి అంచనా	కొనుగోలు లక్ష్యం	వరి సాగు విస్తీర్ణం	రైతు సేవాకేంద్రాలు	కొనుగోలు ఏజెన్సీలు	రైసు మిల్లులు	మద్దతు ధర(క్వింటాకు)
406	7.8 లక్షల మెట్రిక్ టన్నులు	6.5 లక్షల మెట్రిక్ టన్నులు	3.9 లక్షల ఎకరాలు	614	17	267	కామన్ రకం: రూ.2,369; గ్రేడ్-ఎ: రూ.2,389

సహోదరులు సహృదయంతో..!

ఊరి బడిలో చదువుకునే పిల్లలకు మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన కూరగాయలు, ఆకుకూరలు అందించాలనుకున్నారు లావేరు మండలం కొత్తకుంకాం గ్రామానికి చెందిన ఈ ముగ్గురు అన్నదమ్ములు. గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల పక్కన వారి కున్న 58 సెంట్ల భూమిని కూరగాయల సాగు నిమిత్తం ఉపాధ్యాయులకు అప్పగించారు మచ్చ రామారావు, గోవిందరావు, శంకర్. దీంతో పాటు సమీపంలోని మరికొన్ని పాఠశాలలకు వీరు ఉచితంగా గోంగూర, తోటకూరలు సరఫరా చేస్తున్నారు. వారిని ఎంఈవో-2 మజ్జి మురళీకృష్ణ శుక్రవారం పాఠశాలలో సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు తమ్మినేని నీలంనాయుడు, క్లస్టర్ హెచ్‌ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, లావేరు

పీఎం యశస్వి ఉపకారవేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి యశస్వి పథకం ద్వారా ఉపకారవేతనాలు అందుకోవడానికి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి ఇ.అనురాధ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో గుర్తింపు పొందిన పాఠశాలలు, కళాశాలల్లో 9, 10, ఇంటర్ చదువుతున్న బీసీ, ఈబీసీ విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఈ నెల 15 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

కట్టలు తెంచుకుంటున్న కుట్రలు

సెటిల్‌మెంట్‌కు రూ.లక్షలు..

న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తావిభాగం



● కాశీబుగ్గకు చెందిన జీడిపప్పు వ్యాపారి రాజును ఆమదాలవలసకు చెందిన ఓ వ్యక్తి ఈ నెల 6న కిరాయి గూండాలతో కిడ్నాప్ చేయించారు. రూ.1.10 కోట్ల ఆర్థిక లావాదేవీల్లో తేడాలు రావడమే ఘటనకు కారణమని పోలీసులు భావిస్తున్నారు.

● కొన్ని నెలల కిందట కాశీబుగ్గకు చెందిన గణేష్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్ అధినేత గోపీని ఓ ఆర్మీ ఉద్యోగి కిడ్నాప్ చేయించారు. నెలరోజుల పాటు ఆచూకీ తెలియలేదు. అడిగినంత డబ్బులు ఇచ్చిన తర్వాత దుండగుల చెరవీడి ఇంటికి చేరారు. ఈ కేసులో ఇప్పటికీ నిందితులు దొరకలేదు.

● గతేడాది పలాసలోనే జీడి వ్యాపారి కిల్లంశెట్టి రాజేంద్ర కుమారుడిని అగంతకులు ఎత్తుకెళ్లి డబ్బులు డిమాండు చేశారు. నిందితులు, రాజేంద్రకు ఆర్థిక లావాదేవీల్లో విభేదాలు రావడంతో ఘటన జరిగినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.

పలాస-కాశీబుగ్గ పట్టణం నేరాలకు నిలయమవుతోంది. భూదందాలు, సెటిల్‌మెంట్లతో ఇప్పటికీ ఈ ప్రాంతం అపకీర్తిని మూటగట్టుకుంది. పెద్ద ఎత్తున ఆర్థిక లావాదేవీలు జరిగే ప్రాంతం కావడంతో ఇటీవల కిడ్నాప్‌ల సంస్కృతి కూడా పెరిగింది. ప్రతి రోజూ ఇక్కడ జీడి పిక్కలు, ఉత్పత్తుల కొనుగోళ్లు, అమ్మకాలు వంటి లావాదేవీలన్నీ రూ.కోట్లలోనే సాగుతుంటాయి. వ్యక్తుల మధ్య నమ్మకమే పెట్టుబడిగా వ్యాపారం చేస్తుంటారు. చాలావరకు లావాదేవీల్లో మధ్యవర్తులదే కీలక పాత్ర. వచ్చే లాభాల్లో వాటాలు పంచుకుంటారు. ఆ పంపకాల్లో వస్తున్న వ్యత్యాసాలు నేరాలకు ప్రేరేపిస్తున్నాయి.

అడ్డదారిలో డబ్బులు వసూలు చేసుకునేందుకు కొందరు కిరాయి వ్యక్తులను తీసుకొస్తున్నారు. గతంలో బిహార్, కలకత్తా, కటక్ ప్రాంతాల నుంచి అగంతకులు వచ్చి నేరాలకు పాల్పడేవారు. ఇప్పుడు స్థానికంగానే ఇలాంటి వ్యవహారాలు చక్కదిద్దే ముఠాలు పట్టుకొచ్చాయి. సెటిల్‌మెంటు చేస్తే వచ్చే ఆదాయం రూ.లక్షల్లో ఉండడంతో యువకులే ముఠాలుగా ఏర్పడుతున్నారు.

జిల్లాలో అపహరణ కేసులిలా..

ఏడాది	సంఖ్య
2023	6
2024	7
2025 (అక్టోబరు)	3

చట్టపరిధిలో సమస్యలు పరిష్కరించుకోవాలి..

ఆర్థిక లావాదేవీలు సివిల్ తగాదాల కిందకు వస్తాయి. ఎవరైనా ఇద్దరి మధ్య డబ్బుల విషయంలో తేడాలొస్తే మూడో వ్యక్తిని ఆశ్రయిస్తున్నారు. అలా చేయకుండా న్యాయస్థానాల్లో సామరస్యంగా పరిష్కరించుకోవాలి. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా శిక్ష తప్పదు. ఇలాంటి నేరాల్లో భాగస్వాములైన వారందరినీ నిందితులుగానే పరిగణిస్తాం. – కె.వి.రమణ, అదనపు ఎస్పీ, శ్రీకాకుళం

బాలియాత్రకు పటిష్ఠ బందోబస్తు

జలుమూరు, న్యూస్‌టుడే: శ్రీముఖలింగంలో ఈ నెల 9న జరిగే బాలియాత్రకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ కె.వి. మహేశ్వరరెడ్డి తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సిబ్బందికి సూచించారు. యాత్ర ఏర్పాట్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. వంశధార నదిలో రేవులు సౌకర్యవంతంగా లేక, నదిలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో తెప్పలు విడిచిపెట్టేందుకు అనుమతులివ్వలేమని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కమిటీ సభ్యులకు తెలిపారు. బారికేడ్లు, క్యూలైన్ల నిర్వహణ సక్రమంగా ఉండాలని కమిటీ సభ్యులకు ఆదేశించారు. భక్తులు వచ్చి, వెళ్లే మార్గాలు వేర్వేరుగా ఉండేలా సిద్ధం చేయాలన్నారు. టెక్కలి డీఎస్పీ డి.లక్ష్మణరావు, సీఐ శ్రీనివాసరావు, ఎస్సై అశోక్‌బాబు, తహసీల్దారు జె.రామారావు, ఎంపీడీవో చిన్నమ్మడు తదితరులు పాల్గొన్నారు.

అమృతమూర్తికి అశ్రునివాళి

జననం : 07-11-1982
మరణం : 29-10-2025

రూపంలో నిండుదనం,
మాటల్లో చురుకుదనం,
పనిలో నేర్పరితనం,
నిరాడంబర జీవితం,
సంతృప్తికర జీవనం
రాజీపడని వ్యక్తిత్వం మీ సొంతం. కల్మషంలేని మీ ప్రేమను మాకు పంచి, మీ మృదు మధుర గానంతో సంగీత ప్రియులను అలరించి అందరి హృదయాల్లో సుస్థిర స్థానం పొందిన మీరు అకస్మాత్తుగా దైవసన్నిధికి చేరినందుకు మిక్కిలి చింతిస్తూ... మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని సదా భగవంతుని ప్రార్థిస్తూ... బాధాతప్త హృదయాలతో శ్రద్ధాంజలి ఘటిస్తూ...

కీ॥శే॥ దుర్గా దిలీప్‌కుమార్ గారు
Software Engineer, TCS, Hyd
ప్రముఖ సినీ గాయకులు
R/o 7 రోడ్ల జంక్షన్, పాలకొండ రోడ్, శ్రీకాకుళం

భార్య: దుర్గా సింధూరి

అక్క - బావ: మద్దిల కల్పన - మద్దిల మురళి
మేనల్లుడు : మద్దిల అఖిల్, మేనకోడలు: మద్దిల దేవిజ్ఞ
బావమరిది : సుంకర అఖిలాష్ - అమని
అన్నయ్యలు: మైగాపు జయంత్‌కుమార్ - మృదుల
మైగాపు విద్యాసాగర్ - తేసూజ
అమ్మ: దుర్గా జమునాదేవి
అత్త : సుంకర చంద్రకళ
పెద్ద కుమారుడు: దుర్గా అద్విక్
చిన్నకుమారుడు: దుర్గా ఇవాన్

పెద్దకర్మ: తేది: 08-11-2025 శనివారం విశాఖపట్నం, MVV సిటీ 1st Block, 9th Floorలోగల Flat No. 1093 మా స్వగృహమునందు జరుగును.

ఆఫ్‌షోర్ పనుల వేగం పెంచాలి

అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

కలెక్టరేట్ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఆఫ్‌షోర్ రిజర్వాయర్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం ప్రాజెక్టు పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాజెక్టు పూర్తి చేసి మెళియాపుట్టి, పలాస, వజ్రపుకొత్తూరు, నందిగాం తదితర మండలాల్లో వేల ఎకరాలకు సాగునీరందించడమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలన్నారు. భూసేకరణ, ఇతర పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులు రూ.16.20 కోట్లు విడుదల చేయడానికి ప్రతిపాదనలు పంపాలని భూసేకరణ విభాగాధికారులను ఆదేశించారు. పునరావాసం, పునర్నిర్మాణం ప్యాకేజీలు అందించడానికి అదనంగా రూ.24.50 కోట్లు అవసరమని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్.వెంకటేష్, ఇన్‌ఛార్జి డీఆర్వో లక్ష్మణమూర్తి, టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, ఎస్‌డీసీ జయదేవి తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

న్యూస్‌టుడే, పాత్రికేయులు, పాత బస్టాండ్

ఉత్తరం రాయండి.. రూ.25 వేలు గెలుచుకోండి!

ఢాయీ అఖర్ పేరిట తపాలా శాఖ పోటీలు

ఉత్తరం కనుమరుగవుతున్న నేపథ్యంలో 'ఢాయీ అఖర్' పేరిట నాలుగేళ్లుగా తపాలా శాఖ జాతీయ స్థాయిలో పోటీలు నిర్వహిస్తోంది. రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిస్తే రూ.25 వేలు అందజేస్తుంది. ఈ ఏడాది 'నీ రోల్ మోడల్‌కు ఉత్తరం రాస్తే' (లెటర్ టు మై రోల్ మోడల్) అనే థీమ్ ప్రకటించింది.

మూడేళ్ల కిందట విజేత నగర వాసే

సుమారు మూడేళ్ల కిందట శ్రీకాకుళం నగరం వాంబే కాలనీకి చెందిన టి.తేజ పదో తరగతి చదువుతుండగా పోటీలో పాల్గొని రాసిన ఉత్తరం రాష్ట్ర స్థాయి అర్హత సాధించింది. అన్ని జిల్లాల నుంచి వచ్చిన తొలి మూడు ఉత్తరాలను రాష్ట్ర స్థాయి కమిటీ పరిశీలించి తేజకు ప్రథమ బహుమతి ప్రకటించింది. రూ.25 వేలు బ్యాంకు ఖాతాకు జమ చేసింది.



విద్యార్థులు అందిపుచ్చుకోవాలి..

ఉత్తరం బాగా రాస్తే రూ.25 వేలు సొంతం చేసుకోవచ్చు. ఈ అవకాశాన్ని విద్యార్థులు అందిపుచ్చుకోవాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహించాలి. ఉత్తరాలు రాసే అలవాటును ముందుకు తీసుకెళ్లడం అందరి బాధ్యత.
– వి.హరిబాబు, సూపరింటెండెంట్, తపాలా శాఖ, శ్రీకాకుళం

2 కేటగిరీల్లో..

★ రోల్ మోడల్ అనుకుంటున్న వ్యక్తులకు హిందీ, ఆంగ్లం, తెలుగులో ఉత్తరం రాయొచ్చు.
★ ఎన్వలప్ కేటగిరీలో ఏ4 పేపర్‌పై వెయ్యి పదాలు, ఇన్‌లాండ్ లెటర్ కేటగిరీలో 500 పదాలు మించకుండా రాయాలి.
★ ఏ వయసు వారైనా పోటీలో పాల్గొనొచ్చు. సొంతంగా రాయాలి.
★ తపాలా శాఖ 18 ఏళ్ల లోపు, 18 ఏళ్లకు పైగా విభాగాల్లో విజేతలకు బహుమతులు అందజేస్తుంది.
★ ఉత్తరంతో పాటు 2025 జనవరి నాటికి ఎంత వయసు అన్న డిక్లరేషన్ జత చేయాలి.
★ ఉత్తరాలను సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, శ్రీకాకుళం డివిజన్, శ్రీకాకుళం- 532001 చిరునామాకు పంపాలి.
★ ఎన్వలప్/ఇన్‌లాండ్ లెటర్‌పై 'ఎంట్రీ ఫర్ ఢాయీ అఖర్- 2025-26' అని రాయాలి.
★ ఉత్తరాలు పంపడానికి చివరి తేదీ: వచ్చే నెల 8

బాలికల క్రికెట్ పోటీల విజేత అనంతపురం

ట్రోఫీ అందుకుంటున్న అనంతపురం జట్టు

పాతపట్నం, న్యూస్‌టుడే: జిల్లాలో నిర్వహిస్తున్న పాఠశాల క్రీడల పోటీల్లో భాగంగా రాష్ట్ర స్థాయి అండర్‌-19 బాలికల క్రికెట్‌లో అనంతపురం జట్టు విజేతగా నిలిచింది. శ్రీకాకుళం నగరంలోని కోడి రామ్మూర్తి క్రీడా మైదానంలో శుక్రవారం జరిగిన తుది పోరులో తూర్పుగోదావరి జట్టుతో హోరాహోరీగా తలపడి 11 పరుగుల ఆధిక్యంతో ప్రథమ స్థానం దక్కించుకుంది. తొలుత బ్యాటింగ్ చేపట్టిన అనంతపురం బాలికలు నిర్ణీత 10 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 69 పరుగులు చేశారు. అనంతరం 70 పరుగుల లక్ష్యంతో తూర్పుగోదావరి జట్టు బరిలో దిగి 58 పరుగులు చేసి ద్వితీయ స్థానంలో నిలిచింది. అనంతపురం జట్టు కెప్టెన్ అన్న రెడ్డి బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో మంచి ఆట తీరుతో జట్టు విజయానికి దోహదపడింది. ఉదయం జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో శ్రీకాకుళం జట్టుపై విజయనగరం, విశాఖపట్నం జట్టుపై పశ్చిమగోదావరి జట్టు విజయం సాధించి సెమీస్‌కు చేరుకున్నాయి. విజయనగరం జట్టుపై విజయంతో అనంతపురం ఫైనల్స్‌కు చేరుకోగా పశ్చిమగోదావరి జట్టుపై విజయనగరం గెలిచి తృతీయ స్థానంలో నిలిచింది. టోర్నమెంట్ మ్యాచ్‌లో ఎం.ఆనంద్‌కిరణ్, ఎ.డిల్లేశ్వరరావు, బి.లోకేశ్వరరావు, బి.సర్వేశ్వరరావు, రాజ్‌కుమార్, రాజబాబు అంపైర్లుగా వ్యవహరించారు. రాష్ట్ర పరిశీలకుడిగా రాజేష్ వ్యవహరించారు. విజేతలకు జ్ఞాపికల ప్రదాన కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సహాధ్యక్షుడు సుందరరావు, జిల్లా పీఈటీ, పీడీ అసోసియేషన్ కార్యదర్శి ఎంవీ రమణ, జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి బీవీ రమణ పాల్గొన్నారు.

ఎచ్చెర్లలో ఐక్యతా ర్యాలీ

దేశాన్ని ఒక్కటిగా చేసిన మహనీయుడు సర్దార్ వల్లభ్ భాయ్‌పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని ఎచ్చెర్లలో శుక్రవారం ఘనంగా ఐక్యతా ర్యాలీ జరిగింది. స్థానిక ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, మేరా యువభారత్ డిప్యూటీ డైరెక్టర్ ఉజ్వల్, కూటమి నేతలు, అంబేడ్కర్ విశ్వవిద్యాలయం, వెంకటేశ్వర, శివానీ ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు చిలకపాలెం నుంచి ఎచ్చెర్ల మీదుగా కేశవరెడ్డి స్కూల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేశవరెడ్డి స్కూల్ ఆవరణలో సభ నిర్వహించి విద్యార్థులతో దేశభక్తి, దేశం కోసం ఐక్యంగా ముందడుగు సాగాలని ప్రతిజ్ఞ చేయించారు. ఎమ్మెల్యే, వర్సిటీ వీసీ ఆచార్య కె.ఆర్.రజని, అధ్యాపకులు ప్రసంగించారు. తెదేపా జిల్లా పూర్వ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, భాజపా జిల్లా అధ్యక్షుడు తేజేశ్వరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

रीजनल ఆఫీస్, ఇ.నెం.8, సింహద్వారం ఆర్చ్ దగ్గర, వెంకటాపురం, శ్రీకాకుళం జిల్లా. ఫోన్ : 08942 - 270919.

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం స్థిరాస్తుల 30 రోజుల అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకమునకు ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లు తెలియజేయునది ఏమనగా ఈ క్రింద తెలియజేయబడిన స్థిరాస్తులు బ్యాంకునకు తనఖా ఉంచి పొందిన ఋణము తిరిగి చెల్లించుటలో విఫలమైనందున **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారు స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తులను **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** అధీకృత అధికారి వారు బకాయి సొమ్మును ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లు నుండి తిరిగి రాబట్టుకునేందుకు సదరు ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" అనే పద్ధతిపై దిగువ తెలిపిన బకాయి సొమ్ములను మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలను రాబట్టుకొనుటకు ఋణదాత అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారు **తేది.11.12.2025**న సదరు ఆస్తులను **ఇ-వేలం** ద్వారా అమ్మకం చేయుదురని తెలియజేస్తూ ఈ నోటీసు జారీ చేయబడినది.

1 అరసవల్లి బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా ఫోన్ : 93218 22685

ఋణగ్రహీతలు: **1. శ్రీ చవిటిపల్లి సాయి మోహన్ (మరణించినారు)**, తండ్రి : ప్రసాదరావు, డోర్ నెం.7-6-1-28, రెడ్డిక వీధి, దుర్గాదేవి గుడి, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532001. **2. శ్రీ చవిటిపల్లి అప్పలరాజు**, తండ్రి : ప్రసాదరావు, డోర్ నెం.7-6-1-28, రెడ్డిక వీధి, దుర్గాదేవి గుడి, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532001. **మరణించిన శ్రీ చవిటిపల్లి సాయి మోహన్ ఎస్టేట్ ప్రాతినిధ్యం వహిస్తున్నది: 1(ఎ).శ్రీమతి చవిటిపల్లి భవాని**, భర్త : శ్రీ చవిటిపల్లి సాయి మోహన్ (లేటు), డోర్ నెం.7-6-1-28, రెడ్డిక వీధి, దుర్గాదేవి గుడి, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532001. **1(బి). కుమారి చవిటిపల్లి కుసుమ (మైనర్ అయినందున ప్రాతినిధ్యం వహిస్తున్న సహజ సంరక్షకురాలు అయిన తల్లి శ్రీమతి చవిటిపల్లి భవాని)**, తండ్రి : శ్రీ చవిటిపల్లి సాయి మోహన్ (లేటు) డోర్ నెం.7-6-1-28, రెడ్డిక వీధి, దుర్గాదేవి గుడి, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532001. **1(సి).మాస్టర్ చవిటిపల్లి తుశాంత్ (మైనర్ అయినందున ప్రాతినిధ్యం వహిస్తున్న సహజ సంరక్షకురాలు అయిన తల్లి శ్రీమతి చవిటిపల్లి భవాని)**, తండ్రి: శ్రీ చవిటిపల్లి సాయి మోహన్ (లేటు) డోర్ నెం.7-6-1-28, రెడ్డిక వీధి, దుర్గాదేవి గుడి, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532001.

బకాయి మొత్తం : **తేది.29.12.2024** నాటికి **రూ.10,03,092.27 పై** (అక్షరాల పది లక్షల మూడు వేల తొంభై రెండు రూపాయల ఇరవై ఏడు పైసలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి.

స్థిరాస్తి వివరములు: శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం, మున్సిపల్ కార్పొరేషన్, శ్రీకాకుళం టౌన్, చౌక్ రోడ్డు, ఏనుగుల మహల్ వీధి మున్సిపల్ సిమెంట్ రోడ్డు యొక్క ఉత్తరం వైపు, శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ అధికార పరిధి, టౌన్ సర్వే నెం.337, రెవెన్యూ సర్వే నెం.182/120 లోని 116.17 చ॥గ॥లు విస్తీర్ణం గల యావత్తు ఆస్తి. **ఆస్తికి హద్దులు: తూర్పు** : సిహెచ్. సాయి మోహన్, సిహెచ్. అప్పలరాజు మరియు చవిటిపల్లి ఆదినారాయణ గార్ల ఉమ్మడి గోడ, **దక్షిణం** : ఉమ్మడి దారి, **పడమర** : మున్సిపల్ సిమెంట్ రోడ్డు, **ఉత్తరం** : చినుపల్లి రమణమ్మ మరియు రేగు అప్పన్న గార్లకు చెందిన ఎసిసి ఇల్లు.

రిజర్వు ధర : రూ.53.00 లక్షలు | ధరావత్తు : రిజర్వు ధరలో 10% | బిడ్ పెంపుదల మొత్తం:రూ.60,000/-

2 ఋణగ్రహీతలు: **1(ఎ). శ్రీ పరిటి వెంకట సూర్య నరసింహ మూర్తి**, తండ్రి : వెంకట రమణ మూర్తి (లేటు), 15-8-10, కోవెల వీధి, అరసవల్లి, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532401 **(దరఖాస్తుదారు)**. **1(బి). శ్రీమతి పరిటి జానకి**, భర్త : వెంకట సూర్య నరసింహ మూర్తి, డోర్ నెం. 15-8-10, కోవెల వీధి, అరసవల్లి, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532401 **(సహ-దరఖాస్తుదారు)**. **1(సి). శ్రీ కొల్లూరు సంతోష్ కుమార్**, తండ్రి: సుబ్రహ్మణ్యం, డోర్ నెం.9-5-84, గుడి వీధి, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532001 **(సహ-దరఖాస్తుదారు)**.

బకాయి మొత్తం : **తేది.26.05.2025** నాటికి **రూ.25,52,738.16 పై** (అక్షరాల ఇరవై ఐదు లక్షల యాభై రెండు వేల ఏడు వందల ముప్పై ఎనిమిది రూపాయల పదహారు పైసలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి.

స్థిరాస్తి వివరములు: కొల్లేటరల్ సెక్యూరిటీ : శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం ఎస్ఆర్ఓ పరిధిలో, శ్రీకాకుళం మున్సిపాలిటీ, శ్రీకాకుళం టౌన్, పాత శ్రీకాకుళం వార్డు, అరసవల్లి గ్రామం, కామన్ రాస్తా యొక్క పడమర వరుస, సూర్యనారాయణ స్వామి గుడి వీధికి దక్షిణం వరుస వద్ద సమీప డోర్ నెం.15-6-4, సర్వే నెం.525 పార్ట్ వద్ద 121.125 చ॥గ॥లు లేదా 101.26 చ॥మీ॥లు విస్తీర్ణం గల భూమి మరియు భవనం. **హద్దులు: తూర్పు** : కామన్ రాస్తా, **దక్షిణం** : సురవాజుల్ల సుబ్బారావు గారి ఖాళీ స్థలం, **పడమర** : బంకుపల్లి శ్రీనివాసరావు గారి ఇల్లు, **ఉత్తరం**: పరిటి వెంకట సూర్య నరసింహమూర్తి గారి ఖాళీ స్థలం.

రిజర్వు ధర : రూ.52.30 లక్షలు | ధరావత్తు : రిజర్వు ధరలో 10% | బిడ్ పెంపుదల మొత్తం:రూ.60,000/-

బ్యాంకు వారికి తెలిసిన తాకట్టు ఋణ భారములు : లేవు

ఇ-వేలం తేది మరియు సమయం : 11-12-2025, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ వరకు
(వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును)

ఆస్తుల విక్రయమునకు సంబంధించిన పూర్తి వివరములు మరియు నిబంధనల కొరకు, దయచేసి https://baanknet.com మరియు వెబ్‌సైట్ www.unionbankofindia.co.in నందు చూడగలరు.

తేది : 05.11.2025
స్థలం : శ్రీకాకుళం
సం/- అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీస్, శ్రీకాకుళం

న్యూస్‌టుడే, పలాస క్రీడలు, వజ్రపుకొత్తూరు గ్రామీణం

వజ్రపుకొత్తూరు మండలం గోవిందపురం జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో శని, ఆదివారాల్లో పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్జీఎఫ్) ఆధ్వర్యంలో అండర్-14 విభాగంలో బాలబాలికల రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు జరగనున్నాయి. మీట్ ఆర్గనైజేషన్ కార్యదర్శి తవిటయ్య, పలువురు వ్యాయామోపాధ్యాయులు శుక్రవారం మైదానాన్ని పరిశీలించారు. రాష్ట్ర పరిశీలకులు లీలాకృష్ణ పర్యవేక్షణలో పోటీలు జరుగుతాయని ప్రధానోపాధ్యాయుడు హరిబాబు తెలిపారు.

కాశీబుగ్గలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో హర్డిల్స్ దాటుతున్న బాలురు

ఈ అంశాల్లోనే..

★ 100, 200, 400, 600 మీటర్ల పరుగు, 80 మీటర్ల హర్డిల్స్, లాంగ్ జంప్, హైజంప్, షాట్‌పుట్, డిస్కస్ త్రో, 4×100 రిలే అంశాల్లో పోటీలు జరుగుతాయి.
★ 13 జిల్లాల నుంచి 572 మంది క్రీడాకారులు, 52 మంది మేనేజర్లు, శిక్షకులు హాజరవుతారు. సాంకేతిక అధికారులుగా 65 మంది వ్యవహరిస్తారు.

★ గతేడాది రాజమహేంద్రవరంలో అండర్- 16 బాలురు, అండర్-18 బాలికల ఛాంపియన్‌షిప్, ఓవరాల్ రన్నరప్ ఛాంపియన్‌షిప్ జిల్లా ఖాతాలోకే వచ్చాయి.

నేటి నుంచి ఆటల సందడి

గోవిందపురం వేదికగా రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలు

జిల్లా క్రీడాకారుల సత్తా

★ గత నెల పశ్చిమగోదావరి జిల్లాలో నిర్వహించిన ఎస్జీఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లాకు చెందిన బాలురు, బాలికలు, వ్యక్తిగత, ఆల్‌రౌండ్ ఛాంపియన్‌షిప్‌ సాధించారు.
★ సెప్టెంబరులో గుంటూరులో జరిగిన పోటీల్లో అండర్- 14 బాల, బాలికలు, అండర్-20 బాలికల ఛాంపియన్‌షిప్‌ను సొంతం చేసుకున్నారు.
★ 2000, 2003, 2004, 2006, 2009, 2011, 2012లో నిర్వహించిన పోటీల్లోనూ జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు.

ఏర్పాట్లు పూర్తి

క్రీడాకారులు, శిక్షకులు, మేనేజర్లకు స్థానికంగా 3 పాఠశాలలు, ఓ కల్యాణ మండపంలో వసతి కల్పిస్తున్నాం. పోటీలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. ఆటలకు అనువుగా మైదానాన్ని తీర్చిదిద్దాం. – కె.హరిబాబు, రాష్ట్ర సాంకేతిక కమిటీ ఛైర్మన్, ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్స్ సంఘం

వందేమాతరం భావితరాలకు అందిద్దాం

వందేమాతరం గేయాన్ని భావితరాలకు తెలియజేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆకాంక్షించారు. స్వాతంత్య్ర ఉద్యమంలో భారతీయుల్లో స్ఫూర్తి నింపిన గేయానికి 150 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఇన్‌ఛార్జి డీఆర్వో లక్ష్మణమూర్తి, ఎన్జీవీ పద్మావతి, బీసీ సంక్షేమాధికారిణి అనూరాధ, విశ్రాంత డీఆర్వో ఎం.వెంకటేశ్వరరావు, కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి జీవీ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలు ప్రారంభం

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: ఏపీ 11వ రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలు విశాఖ నగర పరిధి విశాలాక్షినగర్‌లోని భారతీయ విద్యా కేంద్రం (బీవీకే) పాఠశాల మైదానంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పోటీలను బీవీకే చైర్మన్ ఆచార్య జి.నాగేశ్వరరావు ప్రారంభించారు. పురుషుల విభాగంలో జరిగిన ప్రారంభ మ్యాచ్‌లో విశాఖ జట్టు 66-20తో శ్రీకాకుళం జట్టుపై విజయం సాధించింది.

తలపడుతున్న విశాఖ - శ్రీకాకుళం క్రీడాకారులు

ముందస్తు పరీక్షలతో క్యాన్సర్‌పై విజయం

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌వో అనిత, అధికారులు

పాతపట్నం, న్యూస్‌టుడే: గుండె జబ్బుల తర్వాత ప్రపంచంలో రెండో స్థానంలో క్యాన్సర్ ఉందని డీఎంహెచ్‌వో అనిత తెలిపారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో శుక్రవారం క్యాన్సర్ నివారణపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఇంట్లో 18 ఏళ్లు నిండిన వారికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. వ్యాధికి సంబంధించి రూపొందించిన గోడ ప్రతులను జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తంగి శివప్రసాదరావుతో కలిసి ఆవిష్కరించారు. తొలుత ర్యాలీ నిర్వహించారు. ముందస్తు పరీక్షలతో క్యాన్సర్‌పై విజయం సాధ్యమని నిపుణులు అన్నారు. ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డా. శిరరంజని, జిల్లా లైన్ డిపార్ట్‌మెంట్ సభ్యులు, వైద్యాధికారులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీకాకుళం నగరంలో కోడి రామ్మూర్తి క్రీడా మైదానం పనులు వచ్చే ఏడాది మార్చి 31 నాటికి పూర్తి చేయాలన్నారు. డే అండ్ నైట్ కూడలి నుంచి కొత్త రోడ్డు వరకు, రామలక్ష్మణ కూడలి నుంచి పెద్దపాడు రహదారి విస్తరణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. నగరంలో 50 వార్డుల పరిధిలో ప్రతిపాదనలు త్వరగా చేయాలన్నారు. రెవెన్యూ, ఎక్సైజ్ శాఖల పనులు, సాగునీటి కాలువల మరమ్మతులు తదితర అంశాలపై ఎమ్మెల్యే శంకర్ అధికారులకు సూచనలు చేశారు. సర్వజనాసుపత్రి, వైద్యారోగ్య శాఖకు సంబంధించిన సమస్యలు పరిష్కారం, పనులకు సంబంధించి అభివృద్ధి ప్రతిపాదనలు, పనులపై మాట్లాడారు. 2 నెలల తర్వాత మరోసారి సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇన్‌ఛార్జి డీఆర్వో లక్ష్మణమూర్తి, ఆర్డీవో సాయి ప్రత్యూష, అధికారులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా రోడ్డు వేస్తారా..?

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: ఎలాంటి అనుమతులు లేకుండా ఉప్పు భూముల్లో రైల్వే లైన్ కోసం రోడ్డు వేయడం సరికాదని, నష్టపరిహారం చెల్లించి పనులు చేయాలని ఎన్.ఎస్. కంపెనీ యాజమాన్యం, ఉప్పురైతులు డిమాండ్ చేశారు. శుక్రవారం యామలపేటలోని ఉప్పుమడుల్లో పోర్టు యాజమాన్యం చేపడుతున్న రోడ్డు పనులను వారు అడ్డుకుని ఆందోళన వ్యక్తం చేశారు. నౌపడ సాల్ట్ పేరుతో 1956లో ప్రైవేటు కంపెనీ ఏర్పాటు చేసి గత 65 ఏళ్లుగా 375 ఎకరాల్లో ఉప్పు సాగు చేస్తున్నామని, మరో రెండేళ్లు లీజు గడువు ఉన్నా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పోర్టు యాజమాన్యం రైల్వేలైన్ కోసం రోడ్డు పనులు చేపట్టడం సరికాదన్నారు. దీనిపై హైకోర్టులో కేసు ఉన్నా సంబంధిత యాజమాన్యం పనులు చేపడుతోందని మండిపడ్డారు. పరిహారం చెల్లించి పనులు చేయాలని ఆందోళన చేశారు.

9న వెలమ సామాజికవర్గ కార్తిక సమారాధన

గార(అంపోలు), న్యూస్‌టుడే: ఈ నెల 9న గార మండలం అంపోలు వద్ద జిల్లా కారాగారం రోడ్డులో జిల్లా వెలమ సామాజికవర్గ కార్తిక వనభోజనాలు నిర్వహించనున్నట్లు ఆ సామాజికవర్గ నేతలు అంబటి రంగారావు, దుంగ సుధాకరరావు, బింగి చిట్టిబాబు, చీడి రాంబాబు తదితరులు తెలిపారు. కార్యక్రమం నిర్వహించే ప్రదేశంలో శుక్రవారం వారు సమావేశమై ఏర్పాట్లపై చర్చించారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	145	245	265

బెట్టింగ్ వ్యసనం.. దొంగగా మారిన మాజీ సైనికుడు

వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ నరసింహమూర్తి

విశాఖ (గురుద్వారా), న్యూస్‌టుడే: ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌కు పాల్పడి దానికోసం చేసిన అప్పులు తీర్చలేక ఓ మాజీ సైనికుడు దొంగగా మారిన ఉదంతమిది. ఈ కేసుకు సంబంధించి శుక్రవారం ద్వారకా పోలీసు స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి వివరాలు వెల్లడించారు. మెళియాపుట్టి మండలం గొప్పిలికి చెందిన కిరణ్ జ్ఞానాపురం ప్రాంతంలో నివాసముంటున్నాడు. అతను ఆర్మీలో సైనికుడిగా పని చేశాడు. ఆన్‌లైన్‌లో బెట్టింగ్ ఆడుతూ రూ. కోటి వరకు పోగొట్టుకున్నాడు. ఇళ్లు, ఆస్తులు అమ్మేసినా అప్పులు తీరలేదు. మరో మార్గం లేక ఉద్యోగానికి రాజీనామా చేసి దొంగగా మారాడు. జులై 17న సీతమ్మధార ఏఎస్సార్‌నగర్ ప్రాంతానికి చెందిన గుంటూరు విక్రమాదిత్యవర్మ ఇంటి తాళం పగలగొట్టి బీరువాలోని డైమండ్, బంగారు ఆభరణాలు దొంగలించాడు. 20న బాధితుడు ద్వారకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై రాజు సిబ్బందితో సమీపంలోని సీసీ కెమెరాల్లో నిక్షిప్తమైన దృశ్యాలను పరిశీలించి కిరణ్‌ను చాకచక్యంగా పట్టుకున్నారు. దొంగలించిన 130 గ్రాముల ఆభరణాలను (విలువ రూ. 2,12,500) స్వాధీనం చేసుకున్నారు. కిరణ్ ముందుగా గొలుసు దొంగతనాలకు పాల్పడటం అలవాటు చేసుకుని ప్రస్తుతం ఇళ్లల్లో దొంగతనాలు చేస్తున్నాడు. గతంలో మూడు దొంగతనం కేసుల్లో శిక్ష అనుభవించి వచ్చాడని తెలిపారు.

నాగావళిలో విద్యార్థి గల్లంతు

శ్రీకాకుళం నేరవార్తావిభాగం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని గుజరాతీపేటకు చెందిన ఓ బాలుడు శుక్రవారం రాత్రి పాత వంతెన వద్ద నాగావళి నదిలో దూకాడు. ఐటీఐ చదువుతున్న విద్యార్థి ఇంటికి ఆలస్యంగా రావడంతో తండ్రి మందలించారు. వెంటనే బయటకు వెళ్లిపోయాడు. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టినా ఆచూకీ లభ్యం కాలేదు. ఒకటో, రెండో పట్టణ ఎస్సైలు హరికృష్ణ, రామారావు వివరాలు సేకరిస్తున్నారు.

రైల్వే గేటును ఢీకొన్న వ్యాన్

పలాస, న్యూస్‌టుడే: మందస రైలు నిలయం సమీపంలోని బాలిగాం రైల్వే గేటును లగేజ్ వ్యాన్ ఢీకొంది. వైకాపా నేతకు చెందిన వాహనం శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ఢీకొనడంతో గేటు విరిగిపోయింది. దీంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. కేసు లేకుండా మాఫీ చేసేందుకు ప్రయత్నాలు చేయడంతో విషయం బయటకు రాకుండా దాచే ప్రయత్నం చేశారు. స్థానికులు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడంతో సాయంత్రం కేసు నమోదు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. పూర్తి వివరాలు తెలియపరచలేదు. దీనిపై రైల్వే అధికారులను సంప్రదించేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

రేషన్ సరకులు అక్రమంగా విక్రయిస్తే చర్యలు

జి.సిగడాం, న్యూస్‌టుడే: రేషన్ సరకులు అక్రమంగా విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని డీఎస్‌వో జి.సూర్యప్రకాశరావు అన్నారు. జి.సిగడాం మండల కేంద్రంలో రేషన్ సరకుల నిల్వ కేంద్రాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. ఇటీవల దాడుల్లో స్వాధీనం చేసుకున్న 180 టన్నుల బియ్యాన్ని జేసీ ఆదేశాలతో త్వరలో మండలాల వారీగా వేలం వేస్తామని తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రీజనల్ ఆఫీస్, ఇ.నెం.8, సింహద్వారం ఆర్చ్ దగ్గర, వెంకటాపురం, శ్రీకాకుళం జిల్లా. ఫోన్ : 08942 - 270919.

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం స్థిరాస్తుల 15 రోజుల అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకమునకు ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లు తెలియజేయునది ఏమనగా ఈ క్రింద తెలియజేయబడిన స్థిరాస్తులు బ్యాంకునకు తనఖా ఉంచి పొందిన ఋణము తిరిగి చెల్లించుటలో విఫలమైనందున **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారు స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తులను **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** అధీకృత అధికారి వారు బకాయి సొమ్మును ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లు నుండి తిరిగి రాబట్టుకునేందుకు సదరు ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" అనే పద్ధతిపై దిగువ తెలిపిన బకాయి సొమ్ములను మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలను రాబట్టుకొనుటకు ఋణదాత అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారు **తేది.28.11.2025**న సదరు ఆస్తులను **ఇ-వేలం** ద్వారా అమ్మకం చేయుదురని తెలియజేస్తూ ఈ నోటీసు జారీ చేయబడినది.

1 రాజాపురం బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా ఫోన్ : 08947-236137

ఋణగ్రహీతలు: 1. **శ్రీ ఆసి ఉమాపతి రెడ్డి (లేటు)**, తండ్రి : ఆసి అనంత్, ఇ.నెం.1/301, బి.సి. కాలనీ, ఆర్. బెలగాం, కవిటి మండలం, శ్రీకాకుళం జిల్లా - 532290. **2. శ్రీమతి ఆసి లక్ష్మి**, భర్త : ఆసి ఉమాపతి రెడ్డి (లేటు), డి.నెం.1-301, ఆర్. బెలగాం, బి.సి. కాలనీ, కవిటి మండలం, శ్రీకాకుళం జిల్లా - 532290. **3. కుమారి ఆసి రీతా**, తండ్రి : ఆసి ఉమాపతి రెడ్డి (లేటు), ఇ.నెం.1/301, బి.సి. కాలనీ, ఆర్. బెలగాం, కవిటి మండలం, శ్రీకాకుళం జిల్లా - 532290 **(మరణించినవారి చట్టరీత్యా వారసురాలు)**. **4. కుమారి ఆసి అస్విని**, తండ్రి : ఆసి ఉమాపతి రెడ్డి (లేటు), ఇ.నెం.1/301, బి.సి. కాలనీ, ఆర్. బెలగాం, కవిటి మండలం, శ్రీకాకుళం జిల్లా - 532290 **(మరణించినవారి చట్టరీత్యా వారసురాలు)**. **5. కుమారి ఆసి లత (మైనర్)**, తండ్రి : ఆసి ఉమాపతి రెడ్డి (లేటు), **ప్రాతినిధ్యం వహిస్తున్న సహజ సంరక్షకురాలు శ్రీమతి ఆసి లక్ష్మి**, ఇ.నెం.1/301, బి.సి. కాలనీ, ఆర్. బెలగాం, కవిటి మండలం, శ్రీకాకుళం జిల్లా - 532290 **(మరణించినవారి చట్టరీత్యా వారసురాలు)**. **6. మాస్టర్ ఆసి దుశ్యంత్(మైనర్)**, తండ్రి : ఆసి ఉమాపతి రెడ్డి (లేటు), **ప్రాతినిధ్యం వహిస్తున్న సహజ సంరక్షకురాలు శ్రీమతి ఆసి లక్ష్మి**, ఇ.నెం.1/301, బి.సి. కాలనీ, ఆర్. బెలగాం, కవిటి మండలం, శ్రీకాకుళం జిల్లా - 532290 **(మరణించినవారి చట్టరీత్యా వారసుడు)**.

బకాయి మొత్తం : **తేది.23.11.2023** నాటికి **రూ.9,26,697.59 పై** (అక్షరాల తొమ్మిది లక్షల ఇరవై ఆరు వేల ఆరు వందల తొంభై ఏడు రూపాయల యాభై తొమ్మిది పైసలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి.

స్థిరాస్తి వివరములు: కొల్లేటరల్ సెక్యూరిటీ : శ్రీకాకుళం జిల్లా, కవిటి మండలం, బి.సి. కాలనీ, ఆర్. బెలగాం గ్రామం, డోర్ నెం.1-301, సర్వే నెం. 444/24 లోని 123.00 చ॥గ॥లు విస్తీర్ణం గల భూమి మరియు భవనం యావత్తు ఆస్తి (లేటు) శ్రీ ఆసి ఉమాపతిరెడ్డి గారి పేరున కలదు. హద్దులు: **తూర్పు**: దూపాన కుండమ్మ గారి టిన్ రూఫ్‌డ్ ఇల్లు, **దక్షిణం** : రోడ్డు, **పడమర** : రోడ్డు, **ఉత్తరం** : జీరు మోహనరావు గారి ఇల్లు.

రిజర్వు ధర : రూ.20.35 లక్షలు | ధరావత్తు : రిజర్వు ధరలో 10% | బిడ్ పెంపుదల మొత్తం:రూ.21,000/-

2 హరిపురం బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా ఫోన్ : 9137129621

ఋణగ్రహీతలు: **1. ఎజ్జి నారాయణరావు**, తండ్రి : ఎజ్జి పాపయ్య (లేటు), డోర్ నెం.1-91, ఎస్ సి కాలనీ, టెక్కలిపట్నం గ్రామం, పలాస మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532220. **2. ఎజ్జి శేషాదేవి**, భర్త: ఎజ్జి నారాయణ రావు, డోర్ నెం.1-91, ఎస్ సి కాలనీ, టెక్కలిపట్నం గ్రామం, పలాస మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532220.

బకాయి మొత్తం : **తేది.29.12.2023** నాటికి **రూ.12,73,861.43 పై** (అక్షరాల పన్నెండు లక్షల డెబ్బై మూడు వేల ఎనిమిది వందల అరవై ఒక్క రూపాయల నలభై మూడు పైసలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి.

స్థిరాస్తి వివరములు: శ్రీకాకుళం జిల్లా, పలాస మండలం, టెక్కలిపట్నం గ్రామం & పంచాయితీ, ఎస్ సి వీధి, ఎమ్‌పిపి స్కూల్ & చాపర రోడ్డు దగ్గర, అసెస్మెంట్ నెం.131, సర్వే నెం.65/2 లోని 202.22 చ॥గ॥ల విస్తీర్ణంలో గల భూమి మరియు భవనం (నివాస) యావత్తు ఆస్తి ఎజ్జి శేషా దేవి గారికి చెందినది. హద్దులు : **తూర్పు** : బుసకల మల్లేసు గారి ఇల్లు, **పడమర** : బుసకల అప్పారావు గారి ఇల్లు, **ఉత్తరం** : రోడ్డు, **దక్షిణం** : రోడ్డు.

రిజర్వు ధర : రూ.8.20 లక్షలు | ధరావత్తు : రిజర్వు ధరలో 10% | బిడ్ పెంపుదల మొత్తం:రూ.9,000/-

3 ఋణగ్రహీతలు: **1. శ్రీ ఇప్పిలి రమేష్**, తండ్రి : లేటు కృష్ణారావు, ఇ.నెం.1-300, ఎస్ సి వీధి, మాలపేట, తర్ల గూడూరు గ్రామం, గరుడభద్ర పోస్ట్, వజ్రపుకొత్తూరు మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532222. **2. శ్రీమతి ఇప్పిలి రాణి**, భర్త : ఇప్పిలి రమేష్, ఇ.నెం.1-300, ఎస్ సి వీధి, మాలపేట, తర్ల గూడూరు గ్రామం, గరుడభద్ర పోస్ట్, వజ్రపుకొత్తూరు మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532222.

బకాయి మొత్తం : **తేది.29.12.2023** నాటికి **రూ.10,10,128.47 పై** (అక్షరాల పది లక్షల పదివేల నూట ఇరవై ఎనిమిది రూపాయల నలభై ఏడు పైసలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి.

స్థిరాస్తి వివరములు: శ్రీకాకుళం జిల్లా, వజ్రపు కొత్తూరు మండలం, గరుడభద్ర పంచాయితీ మరియు పోస్ట్, తర్ల గూడూరు గ్రామం వద్ద సర్వే నెం.31/9బి లోని 73.33 చ॥గ॥ల విస్తీర్ణంలో గల భూమి మరియు భవనం (నివాస) యావత్తు ఆస్తి శ్రీ ఇప్పిలి రమేష్ గారికి చెందినది. హద్దులు: **తూర్పు** : గరియా ఎర్రయ్య గారి ఆర్‌సిసి ఇల్లు, **పడమర** : చుక్కా పున్నయ్య గారి ఆర్‌సిసి ఇల్లు, **ఉత్తరం** : వీధి రోడ్డు, **దక్షిణం** : రోడ్డు.

రిజర్వు ధర : రూ.7.80 లక్షలు | ధరావత్తు : రిజర్వు ధరలో 10% | బిడ్ పెంపుదల మొత్తం:రూ.8,000/-

4 బలగ బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా ఫోన్ : 08942-225855

ఋణగ్రహీతలు: 1. **మెస్సర్స్ శ్రీ సత్య సాయి ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్ : శ్రీ సింహాద్రి లక్ష్మణ దాస్**, తండ్రి : అప్పారావు, క్రింది అంతస్తు, టిఎస్ నెం.231, కృష్ణ కుమారి నిలయం, ఆడంగి వారి వీధి, కాస్మోపాలిటన్ క్లబ్ దగ్గర, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532001. **2. శ్రీ సింహాద్రి లక్ష్మణ దాస్**, తండ్రి : అప్పారావు, ఇ.నెం.7-3-11/5, శ్రీనివాస నిలయం, సాయిబుల తోట, శ్రీకాకుళం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532001.

బకాయి మొత్తం : **తేది.20.03.2025** నాటికి **రూ.1,46,53,309.39/-** (అక్షరాల ఒక కోటి నలభై ఆరు లక్షల యాభై మూడు వేల మూడు వందల తొమ్మిది రూపాయల ముప్పై తొమ్మిది పైసలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి.

స్థిరాస్తి వివరములు: శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం ఎస్ఆర్ఓ, శ్రీకాకుళం టౌన్ & మున్సిపల్ కార్పొరేషన్, పాత శ్రీకాకుళం వార్డు, ఎపిహెచ్‌పి కాలనీ, జడ్‌పి ఆఫీస్ దగ్గర, సమీప డోర్ నెం.14-46-25, ఎలక్ట్రిసిటీ సర్వీస్ నెం.18827, అసెస్మెంట్ నెం.1085013557, ఎస్.నెం.773/1ఎ పార్ట్, ఎమ్ఐజిహెచ్ నెం.377 వద్ద గల నివాస భూమి మరియు జిఎఫ్‌తో కూడిన భవనం. విస్తీర్ణం : **తూర్పు నుండి పడమర** : 69.1 అ॥లు లేదా 21.17 మీ॥లు, **ఉత్తరం నుండి దక్షిణం** : 40 అ॥లు లేదా 12.13 మీ॥లు., **మొత్తం : 307.12 చ॥గ॥లు లేదా 256.79 చ॥మీ॥లు., ఆర్‌సిసి ఇంటి 511.08 చ॥అ॥లతో** సహా., హద్దులు: **తూర్పు**: ప్రైవేట్ స్థలం, **పడమర** : 30 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం** : ఎమ్ఐజి ఇంటి నెం.376, **దక్షిణం** : ఎమ్ఐజి ఇంటి నెం.378.

గమనిక : ఈ ఆస్తిపై, హౌసింగ్ లోన్ మరియు మోర్టగేజ్ ప్లస్ లోన్ సౌకర్యాలు శ్రీ సింహాద్రి లక్ష్మణదాస్, తండ్రి : అప్పారావుకు మంజూరు చేయబడ్డాయి, అదే సెక్యూరిటీని ఈ సౌకర్యానికి కూడా పొడిగించారు.

రిజర్వు ధర : రూ.55.00 లక్షలు | ధరావత్తు : రిజర్వు ధరలో 10% | బిడ్ పెంపుదల మొత్తం:రూ.55,000/-

బ్యాంకు వారికి తెలిసిన తాకట్టు ఋణ భారములు : లేవు

ఇ-వేలం తేది మరియు సమయం : 28-11-2025, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ వరకు
(వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును)

ఆస్తుల విక్రయమునకు సంబంధించిన పూర్తి వివరములు మరియు నిబంధనల కొరకు, దయచేసి https://baanknet.com మరియు వెబ్‌సైట్ www.unionbankofindia.co.in నందు చూడగలరు.

తేది : 05.11.2025
స్థలం : శ్రీకాకుళం
సం/- అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీస్, శ్రీకాకుళం

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

EENADU eClassifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER
మీకు మీరే బాస్! ఎలాంటి ఇన్వెస్ట్‌మెంట్ లేకుండా ఖాళీ సమయంలో వెల్‌నెస్ ఇండస్ట్రీలో బిజినెస్ చేస్తూ మంచి ఆదాయం అవకాశం మేము ఇస్తాము 9014039992

REAL ESTATE

FLAT FOR SALE
Prime area Maddipalem, behind CMR, 2BHK 738 Sft, 47 Sq.yds, East facing, car parking100Sft, flat sale. 9849469641/ 9848133304

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

PLOT FOR SALE
RESIDENTIAL PLOTS FOR SALE
శ్రీకాకుళం కింతలిమిల్లు వద్ద శ్రీలక్ష్మీనగర్ లేఅవుట్ నందు ఈ దిగువ ఖాళీ స్థలములు ఇల్లు కట్టుకొనుటకు అనువైనవి అమ్మకంనకు కలదు.
ప్లాట్ విస్తీర్ణంలు: 195 చ॥గ॥, 354.66, 347చ॥గ॥, 240, 254 చ॥గ॥, 238, 404 చ॥గ॥, 251.44 & 383 చ॥గ॥, 234.66 చ॥గ॥ కావలసినవారు ఈ క్రింది నెంబరులో సంప్ర:
Ph:6302219484

VMRDA & RERA అప్రూవల్‌తో భోగాపురం ఎయిర్‌పోర్ట్ & IT పార్క్ దగ్గర్లో అన్నివసతులు పూర్తి చేసుకుని బ్యాంక్‌లోన్‌తో కొత్త వెంచర్లో ప్లాట్లు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. 9640429549.

JOBS
Wanted Business Associate leaders TATA AIA Life Insurance company Age 25Y above Qly:10th to Degree, Con:9441813850.

బెల్జియన్ వాఫెల్ ఫుడ్ ఫ్రాంచైజీకి శ్రీకాకుళంలో పనిచేయుటకు సిబ్బంది కావలెను. మినిమమ్ ఇంగ్లీష్ నాలెడ్జ్ కలిగి ఉండవలెను ✆:8978561621.

ఉచిత శిక్షణ, భోజనం& వసతి సౌకర్యం & ఉద్యోగావకాశాలు గాజువాకలో, అర్హత: ITI, డిప్లొమా పాస్ (పురుషులు మాత్రమే) ✆ 9573366611, 9959617457.

Tea Juices Soda చేయుటకు Boys కావలెను. వసతి, భోజనము, మంచి జీతము కలదు. ద్వారకానగర్. Ct: 8500711637.

ప్రముఖ School/ కాలేజ్‌కు అర్హత కలిగిన అభ్యర్థులు తక్షణం అవసరం: వార్డెన్లు/PETs - M/F. M.Sc (గణితం, Physics, Chemistry, Biology)- Women- Hostel Tutors జీతం:12-15k. Computer Operators- Maths, Telugu, English typing, Photoshop, Mails ఆసక్తిగలవారు సంప్ర. ✆ 9515600257, 9440822639, 9989964503, 6301951603

SECURITY GUARDS
వైజాగ్ సిటీ, పైడిభీమవరం, తగరపువలస పనికొరకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ & గార్డ్సు రూమ్, భోజనం. జీతం: 20వేలు, 36 వేలు. ✆ 9014709272.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

వేల గొంతుల సుస్వరం.. వందేమాతరం

ఇచ్ఛాపురం: భారీ జాతీయ పతాకంతో జ్ఞానభారతి విద్యార్థులు

వందలు, వేల మంది సంయుక్తంగా, లయబద్ధంగా ఆలపించిన దేశభక్తి గేయం.. వందేమాతరం.. సుజలాం.. సుఫలాం అంటూ విద్యార్థులు, ఉపాధ్యాయులు, దేశభక్తిని చాటుకునే ప్రతి ఒక్కరూ పాడారు. 150 ఏళ్ల వందేమాతరం గీతం వేడుకలను పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో శుక్రవారం ఘనంగా జరిపారు. విచ్చల కొత్తూరు ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ ఐ.వెంకటరావును గ్రామస్థులు సత్కరించారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం/గ్రామీణం, పలాస/గ్రామీణం, సోంపేట, కవిటి, కంచిలి/గ్రామీణం, మందస, వజ్రపుకొత్తూరు గ్రామీణం

కొఠగాం పాఠశాలలో చిన్నారుల విన్యాసం

పలాసలో గేయం ఆలపిస్తున్న జేడీ వ్యాపారులు, విద్యార్థులు

స్నేహపూరిత పోటీతత్వంతో ఉన్నత భవిత

విజేతకు బహుమతి అందజేస్తున్న జిల్లా జడ్జి కె.కిశోర్‌బాబు

సోంపేట, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో స్నేహపూరిత పోటీతత్వం ఉండాలని, అది ఉన్నత భవితకు పునాది అవుతుందని జిల్లా జడ్జి కె.కిశోర్‌బాబు అన్నారు. శుక్రవారం సోంపేట బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రాథమిక హక్కులు, బాధ్యతలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు దేనికీ భయపడొద్దని, తప్పు, ఒప్పుల గురించి నిర్భయంగా మాట్లాడాలన్నారు. మండల న్యాయసేవాధికారసంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలైన బాలికలకు బహుమతులు అందజేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.ఎస్.శైలేంద్ర, న్యాయవాదులు ఎం.సరేశ్వరరావు, జి.పున్నయ్య, ప్రధానోపాధ్యాయులు ఎస్.పుష్పాంజలి, ఉపాధ్యాయులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

సంతోషిమాత అంకురార్పణ పూజ

కంచిలి మండలం అర్జునాపురంలో సంతోషిమాత అంకురార్పణ కార్యక్రమాన్ని గ్రామ మహిళలు శుక్రవారం వేడుకగా నిర్వహించారు. అమ్మవారిని తమ ఇంటిలో ప్రతిష్ఠించి 16 వారాలు పూజలు చేస్తారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

మోక్షానికి లేదా దారి..

– న్యూస్‌టుడే, హరిపురం (మందస), కంచిలి గ్రామీణం

ఏజెన్సీ ప్రాంతాల్లో.. ఇటీవల మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు ఏజెన్సీ ప్రాంతాల్లోని రహదారులు దారుణంగా తయారయ్యాయి. వరదలు రహదారులపై నుంచి పొంగడంతో చాలా చోట్ల పాడయ్యాయి. తారురోడ్డు ఊడి రాళ్లు తేలాయి. కాలినడకకూ కష్టంగా మారాయి. పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల పరిధిలోని రహదారులు చాలాచోట్ల దెబ్బతిన్నాయి.

● మందస మండలంలో జాతీయ రహదారి నుంచి ఎంఎం రోడ్డుకు వెళ్లే మార్గంలో బంగారువలస నుంచి గంగువాడ వరకు తారు పొర ఊడి రాళ్లు తేలాయి. బుడంబో నుంచి బెల్లుభద్ర కాడలి వరకు రోడ్డు గోతులమయమైంది. కిల్లోయి నుంచి దబార్సింగి వెళ్లే మార్గంలో కల్వర్టు కుంగింది. బొంయాలి-లొడగల మధ్య వంతెన శిథిలావస్థకు చేరింది. భోగాపురం నుంచి బొరంబా రహదారి బెర్మలు కోతకు గురై ప్రమాదకరంగా మారింది.

తారుఊడి రాళ్లు తేలిన కొండలోగాం-గద్దూరాం రహదారి

కోతకు గురైంది. కంచిలి మండలంలో జలంత్రకోట నుంచి సువాగాం, కరిబరి నౌగాం నుంచి భువనపురం, సోంపేట మండలంలో పాలవలస నుంచి పొత్రఖండ వెళ్లే ఏజెన్సీ దారులు అడుగుకో గొయ్యితో అధ్వానంగా ఉన్నాయి. 'పాడైన రహదారులపై ప్రతిపాదనలు తయారుచేసి ప్రభుత్వానికి నివేదించాం. నిధులు రాగానే మరమ్మతులు చేపడతామని సీతంపేట ఐటీడీఏ డీఈఈ కృష్ణకుమార్ తెలిపారు.

● పలాస మండలం ఎంఎం రహదారి నుంచి లొత్తూరు మీదుగా చినపలియా, పెద్దపలియా రహదారి చాలా చోట్ల

11 పంచాయతీల పరిధిలో 30 గ్రామాలు

కంచిలి మండలం అంపురం, మాటీ ముకుందపురం రహదారి గుంతలమయమై అధ్వానంగా మారింది. ఈ రోడ్డు విస్తరణకు ఫిబ్రవరి 23న కేంద్ర ప్రభుత్వ సీఆర్ఎఫ్ (సెంట్రల్ రోడ్డు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్) నిధులు రూ. 23 కోట్లు విడుదల చేయగా రాష్ట్ర ప్రభుత్వం టీఓఆర్ అందించకపోవడంతో నేటికీ కార్యరూపం దాల్చలేదు. ● మండలంలోని 11 పంచాయతీల పరిధిలో సుమారు 30 గ్రామాలతోపాటు ఒడిశాలో పలు గ్రామాల ప్రజలు నిత్యం ఈ మార్గంలోనే రాకపోకలు సాగిస్తుంటారు. కర్తలి నుంచి అంపురం వరకు గుంతలు ఏర్పడటంతో అధికారులు వాటిని తాత్కాలికంగా పూడ్చారు. అంపురం, మాటీ ముకుందపురం రహదారి విస్తరణకు సంబంధించి టెండరు ప్రక్రియ పూర్తయ్యాక విస్తరణ పనులు మొదలు పెడతామని ఆర్అండ్‌బీ ఏఈఈ విక్రమ్ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పలాస: 80085 74279 ఇచ్ఛాపురం: 90631 44707

సమస్య: సైత్యాన్ చెరువు గట్టుకు వెళ్లే మార్గంలో నిర్మించిన సిమెంటు రోడ్డు అంచులు తెగిపోయి ప్రమాదకరంగా మారింది. - పి.నారాయణమూర్తి, ఇచ్ఛాపురం

సమాధానం: రోడ్డు మరమ్మతు పనుల్లో ఈ సమస్యను పరిష్కరిస్తాం. - ఎన్.రమేష్, కమిషనర్, ఇచ్ఛాపురం –న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

సమస్య: కొత్తపూర్ ప్రధాన వీధిలోని కాలువల్లో పూడిక పేరుకుపోయి మురుగు నీరు నిల్వ ఉంటోంది. - స్థానికులు

సమాధానం: పరిశీలించి, సమస్యను పరిష్కరిస్తాం. - సుధాకర్, పంచాయతీ కార్యదర్శి, తర్లాకోట - న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

సమస్య: ఇచ్ఛాపురం పట్టణంలోని పలు బావుల్లో క్లోరినేషన్ చేయడంలేదు. - రామస్వామి బెహరా, ఇచ్ఛాపురం

సమాధానం: ప్రజారోగ్యం దృష్ట్యా క్లోరినేషన్ చేపట్టేలా చర్యలు తీసుకుంటాం. - పి.ఈశ్వరచంద్రకుమార్, ఎంఎస్ఐ, ఇచ్ఛాపురం - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

భవనం శిథిలం.. అప్పై ప్రమాదకరం

ఇచ్ఛాపురం తహసీల్దారు కార్యాలయ భవనం (పాత పెంకుటిల్లు) బ్రిటిష్ కాలం నాటిది. దానికి మరమ్మతులు చేస్తూ వినియోగిస్తున్నారు. భవనం వెనుక భాగంలో పైకప్పు, గోడల నుంచి మర్రి, రావి తదితర వృక్ష జాతి మొక్కలు పెరుగుతున్నాయి. వర్షం పడితే గోడల నుంచి లోపలకు నీరు వస్తోంది. దీనిపై తహసీల్దారు వెంకటరావును స్పందింపగా, గతంలో ఒకసారి తొలగించామని, ఉన్నతాధికారులకు నివేదించి, చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఇలా వదిలేస్తే ఎలా..?

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో నీటి సరఫరాకు సంబంధించిన పైపు లైన్లు పాడవుతుండటంతో గోతులు తవ్వి మరమ్మతులు చేస్తున్నారు. కేటీ రహదారి గుండా తవ్వుతున్న గోతుల పనులు పూర్తయ్యాక నామమాత్రంగా పూడ్చి వదిలేస్తుండటంతో ఇబ్బందులు పడాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పుర డీఈ కనకరాజు మాట్లాడుతూ ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, కాశీబుగ్గ

రోజూ ఇదే తీరు..

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో ఆశభద్రలో ఓవర్‌హెడ్ ట్యాంకు నుంచి వేలాది లీటర్ల తాగునీరు వృథాగా పోతోంది. ట్యాంకు నిండే క్రమంలో సిబ్బంది పర్యవేక్షణ లేకపోవడంతో ట్యాంకు నిండిపోయి నీరంతా పోతోందని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి వృథా నీటికి అడ్డుకట్టవేయాలని కోరుతున్నారు. సమస్య తమ దృష్టికి వచ్చిందని, వృథా నీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని ఏఈ కిరణ్‌కుమార్ తెలిపారు. - న్యూస్‌టుడే, పలాస

పూడిక తొలగించరూ...

మందస మండలంలోని బావి వద్ద కాలువలో మురుగుతోపాటు వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి. చాలా రోజులుగా ఇదే పరిస్థితి నెలకొంది. బావి పక్కన కాలువలో మురుగుతో ఇబ్బందులు తప్పడంలేదని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో వై.ప్రభాకరరావును వివరణ కోరగా ఇప్పటికే పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించామని పూడిక తొలగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

కల్వర్టు పలకల ఏర్పాటు

ఇచ్ఛాపురం పుర పరిధి కృష్ణానగర్ వద్ద ప్రధాన కాలువపై పలకలు సక్రమంగా లేకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ సమస్యను స్థానికులు 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా పురపాలకులకు నివేదించారు. దీనిపై కమిషనర్ రమేష్ స్పందించారు. పుర సిబ్బంది మరో పలకను అమర్చి, మిగిలినవి సరిచేశారు. త్వరలో మిగిలిన పనులు పూర్తిస్థాయిలో చర్యలు చేపడతామని కమిషనర్ తెలిపారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

స్పందనకు వందనం

కాలువల శుభ్రం

ఇచ్ఛాపురం దినవారీ బజారులో కాలువలు చెత్తతో నిండిపోవడంతో నీరు నిలిచిపోతోంది. ఈ మేరకు 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా పురపాలకులకు నివేదించగా, కమిషనర్ నల్లి రమేష్ స్పందించి, చెత్తతోపాటు కాలువలు శుభ్రం చేయించారు. ఇలా వారానికి ఒకసారైనా చేపట్టాలని చిరువ్యాపారులు, వినియోగదారులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

అవినీతి ఆరోపణపై విచారణ

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం (పురుషోత్తపురం) చెక్‌పోస్టు వద్ద అటవీశాఖ విభాగంలో సేవలందించి, ఉద్యోగ విరమణ చేసిన అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ పి.శ్రీనివాసరావుపై విచారణకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జీవో ఆర్టీ 131ను శుక్రవారం విడుదల చేసింది. దీని ప్రకారం 2013 జూన్ 17న అవినీతి నిరోధక శాఖాధికారులు అప్పటి చెక్‌పోస్టుపై ఆకస్మిక దాడి చేశారు. నాడు విధుల్లో ఉన్న సహాయ బీట్ ఆఫీసర్ పి.శ్రీనివాసరావుపై అవినీతి ఆరోపణలు చేస్తూ, చర్యలు తీసుకోవాలని ఏసీబీ డైరెక్టర్ జనరల్ 2014లో ప్రభుత్వానికి నివేదిక పంపించారు. నాటి నుంచి వివిధ దశల్లో విచారణలు జరిగాయి. ఫిర్యాదు, విచారణ, నిర్ధారణ ఇప్పటికే స్తంభించి ఉండటంతో ఆ ఆరోపణలపై విచారణ చేయాలని శ్రీకాకుళం అటవీశాఖ డివిజనల్ అధికారి ఎస్.వెంకటేశ్‌ను నియమించింది. మూడు నెలల్లో ప్రక్రియ పూర్తి చేసి, నివేదికను అందివ్వాలని జీవోలో పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు.

ప్రతిభకు అభినందన

హరిపురం పాఠశాలలో ఎంపికైన విద్యార్థులు

ఇచ్ఛాపురం, మందస, కంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఇచ్ఛాపురం, హరిపురం, ఎంఎస్‌పల్లి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందించారు. ఇచ్ఛాపురం కాదంబ్లక్ష్మీకాంతమ్మ పుర బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో క్రీడాకారులను అభినందించారు. 7, 9 తరగతులు చదువుతున్న జి.యామినిశ్రీ, జి.చందన గోవిందపురం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగే అథ్లెటిక్స్ పోటీల్లో పోటీపడనున్నారు. ● జిల్లాస్థాయి ఖోఖో క్రీడల్లో విజేతగా నిలిచిన కొయ్య మౌనికను ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు) ఆవరణలో ప్రిన్సిపల్ సన్యశ్రీ మహంతి అభినందించి సత్కరించారు. ● మందస మండలం హరిపురం ఉన్నతపాఠశాల(ఏపీఎస్2)కు చెందిన ఏడుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు గోవిందరావు తెలిపారు. కబడ్డీలో అండర్-17, సబ్ జూనియర్స్ విభాగంలో కె.రాజేష్, అండర్-19లో ఎస్.శామ్యూల్, అండర్-14 బాలికల విభాగంలో డి.శరణి ఎంపికయ్యారు. నెట్‌బాల్‌లో అండర్-14 విభాగంలో ఎస్.సంతోష్, సీపాన్ భవ్యశ్రీ, ఎస్.మల్లిక, అండర్-19 విభాగంలో బి.బాస్కర్ ఎంపికయ్యారు. ● జిల్లా స్థాయి వైజ్ఞానిక పోటీల్లో ఎంఎస్‌పల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఆరాధ్య పాణిగ్రాహి, రితిక బాదిత్య, యశస్విని చౌదరి, మద్ది పుష్పలత ఐటీ ట్రెండ్ విభాగంలో సత్తా చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ శివప్రసాద్ తెలిపారు.

ధ్రువపత్రాలతో ఎంఎస్‌పల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థులు

ఇచ్ఛాపురం: విజేతలను అభినందిస్తున్న హెచ్ఎం, స్కూల్ కమిటీ ప్రతినిధులు

మరమ్మతులపై దృష్టిపెడదాం

అడవికొత్తూరుకు వెళ్లే రహదారిని పరిశీలిస్తున్న టీడీపీ ఛైర్మన్ బాబూరావు

పలాస: పలాస-కాశీబుగ్గలో పాడైన రహదారుల మరమ్మతులపై దృష్టిపెడతామని టీడీపీ ఛైర్మన్ వజ్జ బాబూరావు అన్నారు. పురపాలికలో అడవికొత్తూరు రహదారి ఇటీవల తుపానుకు గండి పడటంతో శుక్రవారం గ్రామస్థులతో కలిసి పరిశీలించారు. ఎమ్మెల్యే శిరీషతోపాటు కౌన్సిల్ దృష్టిలో పెట్టి రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు.

విద్యుత్తు నియంత్రిక ధ్వంసం, రాగి చోరీ

మందస: కొత్తకమలాపురం పొలాల్లోని విద్యుత్తు నియంత్రికను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి అందులోని రాగి తీగ చోరీ చేశారు. ఉదయం విద్యుత్తు సరఫరా ద్వారా రైతులు బి.గిరియ్య, కృష్ణమోహన్, చముక్క బాలకృష్ణ, సీపాన చిరంజీవులు పేరిట ఈ నియంత్రికను అమర్చారు. శుక్రవారం ఉదయం పొలాలకు వెళ్లిన రైతులు నియంత్రిక కిందపడి ఉండటాన్ని చూసి పోలీసులు, విద్యుత్తుశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు.

టెట్ నుంచి మినహాయించాలి

వజ్రపుకొత్తూరు: సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయించాలని స్కూల్స్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందనరావు కోరారు. శుక్రవారం అనంతగిరి, హుకుంపేట, కాశీనగర్, మంచినీళ్లపేట పాఠశాలలను సందర్శించారు.

నిత్యావసర సరకుల పంపిణీ

సోంపేట: రామయ్యపట్నంలో మత్స్యకార కుటుంబాలకు మత్స్యకార ఐక్యవేదిక ప్రతినిధులు రాజారావు, గోపాల్ శుక్రవారం నిత్యావసర సరకులు అందజేశారు. ఒక్కో కుటుంబాలకు 50 కిలోల బియ్యం, కిలో చొప్పున కందిపప్పు, పంచదార, నూనె, బంగాళాదుంపలు, ఉల్లిపాయలు పంపిణీ చేశారు.

ఘనంగా కాళీమాత విగ్రహ ప్రతిష్ఠ

కవిటిలో అగ్నికుల క్షత్రియ సేవా సంఘం నిర్మించిన కాళీమాత ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ, సింహద్వార ప్రారంభ కార్యక్రమం పొల్లాయి లక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, కూటమి నాయకులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

ఆకట్టుకున్న దీపాలంకరణ

కార్తిక మాసం సందర్భంగా వజ్రపుకొత్తూరు మండలంలో పలు శివాలయాల్లో ప్రత్యేక దీపాలంకరణ పూజలు చేపట్టారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని దీపాలు వెలిగించారు.

–న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

పాఠశాల అభివృద్ధికి గ్రామస్థుల చేయూత

దాతల సహకారంతోనే పాఠశాలల అభివృద్ధి సాధ్యమని ప్రధానోపాధ్యాయిని ధనలక్ష్మి అన్నారు. టి.బరంపురం మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి గ్రామస్థులంతా ఏకమై విరాళాలు సేకరించి రూ.30 వేలు ప్రధానోపాధ్యాయినికి శుక్రవారం అందించారు. ఎస్ఎంసీ ఛైర్మన్ రాజ్యలక్ష్మి, త్రినాథ్, మమత, ధనంజయరెడ్డి, నారాయణరావు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

చిన్నారి చికిత్సకు ఆర్థిక సాయం.. ఇచ్ఛాపురం గ్రామీణం: కొఠారికి చెందిన చిన్నారి దియా అనారోగ్యంతో బాధపడుతోంది. విషయం తెలుసుకుని సన్యాసిపుట్టుగకు చెందిన సావాడ గణేష్ రెడ్డి స్నేహితులు రూ.55,555 శుక్రవారం అందించారు.

సెన్సర్ రద్దు

కాశీబుగ్గ: గతంలో కాశీబుగ్గ సీఐగా పనిచేసిన జి.శ్రీనివాసరావుపై అప్పటి అధికారులు విధించిన సెన్సర్‌ను రద్దు చేస్తూ శుక్రవారం ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి కుమార్ విశ్వజిత్ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. 2023 జూన్ 17న నిర్వహించిన జిల్లా స్థాయి నేర సమీక్షా సమావేశంలో ఓ కేసుకు సంబంధించిన సీడీ ఫైల్ శ్రీనివాసరావు తీసుకురాలేదని కారణం చూపి అప్పటి అధికారులు సెన్సర్ విధించారు. దానిపై శ్రీనివాసరావు డీజీపీకి అప్పీలు చేయగా తిరస్కరించారు. దీంతో ప్రభుత్వం వద్ద రివిజన్ పిటిషన్ (పునః పరిశీలన పత్రం) దాఖలు చేశారు. దీన్ని ప్రభుత్వం పరిశీలించి సెన్సర్‌ను పూర్తిగా రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీనివాసరావు ప్రస్తుతం విశాఖపట్నంలో ట్రాఫిక్ విభాగంలో పనిచేస్తున్నారు.

మొంథా పోయినా.. చింత పోవట్లే..

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

మొంథా తుపాను తీరం దాటిపోయినా కవిటి మండలంలో దాని ప్రభావం ఇంకా ఉంది. అధిక వర్షాలతో నీరు నిల్వ ఉండటంతో పుక్కళ్లపాలెం, కొత్తపాలెం, చిన్న కర్రివానిపాలెం, పెద్ద కర్రివానిపాలెం, ఇద్దివానిపాలెం తదితర మత్స్యకార గ్రామాల్లో దోమలు వ్యాప్తి చెంది డెంగీ, మలేరియా జ్వరాలతో ఇబ్బంది పడుతున్నారు. ఆహారం, తాగునీటి కలుషితంతో పాటు వాతావరణంలో మార్పులతో వైరల్ ఇన్‌ఫెక్షన్లు పెరుగుతున్నాయి. జలుబు, దగ్గు, గొంతు నొప్పి, అలసట, తక్కువస్థాయి జ్వరాలు పిల్లలు, వృద్ధుల్లో ఎక్కువ కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

● ఇంటి పరిసరాలు, డబ్బాల్లో నీరు నిల్వ ఉంచకూడదు. ● దోమల నివారణకు దోమతెరలు, లిక్విడ్ ఉపయోగించాలి. ● బయట ఆహారం తినడం తగ్గించి, ఇంట్లో వండిన వేడి ఆహారమే తినాలి. ● విటమిన్ సీ, ప్రొటీన్ అధికంగా ఉన్న ఆహారం తీసుకోవాలి. నిమ్మరసం, పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి. ● జ్వరం వచ్చిన వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. డెంగీ, మలేరియా అనుమానం ఉంటే రక్తపరీక్షలు చేయించుకోవాలి.

పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహిస్తున్న సిబ్బంది

జ్వరం కేసులు వస్తున్నాయి

ఇటీవల కురిసిన వర్షాలకు వివిధ గ్రామాల్లో ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. ఆసుపత్రికి వచ్చిన వారిలో ఎక్కువగా జ్వర పీడితులే ఉన్నారు. వారికి పరీక్షలు చేసి మందులు అందిస్తున్నాం. ఎక్కువగా మత్స్యకార గ్రామాల నుంచే జ్వరంతో వస్తున్నారు. వారికి పరీక్షలు చేసి మందులు అందిస్తున్నాం.

– డాక్టర్ పైడి రామ్‌జీ, సీహెచ్‌సీ, కవిటి

సి.వి.రామన్ భారతీయ విజ్ఞానానికి ప్రతీక

పలాస పట్టణం, న్యూస్‌టుడే: నోబెల్ బహుమతి గ్రహీత సర్ సి.వి.రామన్ భారతీయ విజ్ఞానానికి ప్రతీక అని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ శ్రీనివాస పట్నాయక్ అన్నారు. రామన్ జయంతి సందర్భంగా కళాశాలలో శుక్రవారం రామన్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ ప్రపంచ విజ్ఞానశాస్త్ర రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందన్నారు. అధ్యాపకులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలి...

కంచిలి గ్రామీణం: పోలేరు, డీజీపురం, బైరిపురం, కేబీనౌగాం, ముండ్ల గ్రామాల్లో వైకాపా నేతలు కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ మేరకు శుక్రవారం ఎంపీపీ దేవదాస్‌రెడ్డి, జడ్పీటీసీ ప్రతినిధి కృష్ణారావు ఆధ్వర్యంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ కార్యక్రమం చేపట్టారు. మృత్యుంజయ, ధర్మారావు, తిరుపతి పాల్గొన్నారు.

గంటి ఆశయాల సాధనతోనే సమసమాజం

సోంపేట, న్యూస్‌టుడే: కమ్యూనిస్టు నాయకుడు గంటి రాజేశ్వరరావు ఆశయ సాధనతోనే సమసమాజం సాధ్యపడుతుందని వక్తలు అన్నారు. శుక్రవారం బారువలో సీపీఎం కార్యదర్శి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన గంటి వర్ధంతి కార్యక్రమంలో సీనియర్ నాయకులు డి.కృష్ణారావు, సింహాచలం, యామయ్య, చిరంజీవి, జానకిరామయ్య, తారకేశవరావు మాట్లాడుతూ తొలితరం కమ్యూనిస్టు నాయకుడిగా, కార్మిక, రైతాంగ ఉద్యమాల వ్యవస్థాపకుడిగా రాజేశ్వరరావు చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. గంటి, పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహాలకు నివాళులర్పించారు.

లక్ష్మణరావు సేవలు స్ఫూర్తిదాయకం

సోంపేట, న్యూస్‌టుడే: న్యాయవాదిగా, ప్రజా పోరాటాల్లో భాగమైన చౌదరి లక్ష్మణరావు స్ఫూర్తిదాయకమైన సేవలందించారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బీన ఢిల్లీరావు అన్నారు. ఇటీవల గుండెపోటుతో మరణించిన లక్ష్మణరావుకు శుక్రవారం పలాసపురంలో జరిగిన కార్యక్రమంలో జన్నెల ప్రసాదరావు, అరుణ్‌కుమార్, హరిశ్చంద్ర జయకృష్ణ నివాళులర్పించారు.

సేవలతోనే గుర్తింపు

కంచిలి/గ్రామీణం, మందస: ఉపాధ్యాయులు చేసిన సేవలే వారికి గుర్తింపునిస్తాయని జలంత్రకోట, ముండ్ల జడ్పీ ఉన్నత, మందస మండలం కొత్తపల్లి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉమా మహాపాత్ర్, భాస్కర్ పాఢి, వేణుగోపాలరావు అన్నారు. ఆయా పాఠశాలలో సేవలందించి బదిలీపై వేరే ప్రాంతాలకు వెళ్లిన ఉపాధ్యాయులను శుక్రవారం సత్కరించారు. న్యాయవాది పున్నయ్య పాల్గొన్నారు.

సుడిదోమపై అప్రమత్తత అవసరం

కంచిలి, కవిటి గ్రామీణం: సుడిదోమపై రైతులు అప్రమత్తంగా ఉండాలని కంచిలి ఏవో సురేష్ అన్నారు. భోగాబని, పుడాభద్ర గ్రామాల్లో వరి పొలాలను శుక్రవారం పరిశీలించారు. ● ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యంగా ఉండొచ్చని ప్రకృతి వ్యవసాయ ఏఎంఎంటీ నరసింహ అన్నారు. ఖాజూరులో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు.

కిడ్నాప్ కేసు దర్యాప్తు

కాశీబుగ్గ: పలాసకు చెందిన వ్యాపారి వీఎల్ఎన్ రాజు కిడ్నాప్ కేసు ముమ్మర దర్యాప్తు జరుగుతుందని కాశీబుగ్గ సీఐ సూర్యనారాయణ పేర్కొన్నారు. వ్యాపారి రాజును ఆమదాలవలసకు చెందిన కొంతమంది గురువారం పలాసలో కిడ్నాప్ చేసిన విషయం విదితమే. తనను ఎనిమిది మంది కిడ్నాప్ చేసి, దాడి చేశారని రాజు ఫిర్యాదు చేశారు. దీనిపై ఇప్పటి వరకు ఐదుగురిపై కేసు నమోదు చేశామని, మిగిలిన వారి గురించి వివరాలు సేకరిస్తున్నామన్నారు. అందుకు బృందాలను నియమించామని సీఐ తెలిపారు.

మైనింగ్ అధికారుల పరిశీలన.. పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: పలాస మండలం కంబిరిగాంలోని ఓ ప్రైవేట్ స్థలంలో అక్రమంగా వేస్తున్న గ్రావెల్‌ను మైనింగ్, రెవెన్యూ అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఎంత గ్రావెల్ వేస్తున్నారో కొలతలు తీసుకున్నారు. అక్రమంగా వేసిన గ్రావెల్‌కు సంబంధించి సదరు యజమానికి జరిమానా విధించనున్నట్లు అధికారులు తెలిపారు.

రేషన్ డీలర్ మార్పుపై నిరసన

సోంపేట, న్యూస్‌టుడే: స్థానికులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మామిడిపల్లి బీసీ కాలనీ పరిధిలోని రేషన్ డీలర్‌ను మార్చడంపై స్థానికులు నిరసన వ్యక్తం చేశారు. గ్రామానికి సంబంధించిన రేషన్ సరకులు పంపిణీ చేసేందుకు స్థానికులకే అవకాశం కల్పించాలని డిమాండు చేశారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేస్తామని పేర్కొన్నారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వండి

పలాస గ్రామీణం: అన్ని గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యమివాల్సిన బాధ్యత కార్యదర్శులతోపాటు సచివాలయ సిబ్బందిపై ఉందని ఎంపీడీవో వసంతకుమార్ అన్నారు. పలాస మండల పరిషత్తు కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ సహాయకులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీవో వైకుంఠరావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ సూర్యనారాయణ, ఏఈ ధనంజయ పాల్గొన్నారు.

గుర్తించిన పనులు పూర్తి చేయాలి.. కవిటి గ్రామీణం: ఉపాధి హామీ పథకం ద్వారా గుర్తించిన ప్రతి పనిని పూర్తి చేయాలని మాజీ ఎంపీపీ కిరణ్‌కుమారి అన్నారు. శుక్రవారం డి.గొనపపుట్టుగలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేతనదారులందరికీ 100 రోజుల పని కల్పించాలని, గతేడాది పెండింగ్ పనులను పూర్తి చేయాలని కోరారు. ఈ ఏడాది గుర్తించిన పనులను పంచాయతీ తీర్మానంతో ఆమోదించారు.

అమరవీరులకు వందనం



అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో బొడ్డపాడులో శుక్రవారం అమరుల సంతాప సభ నిర్వహించారు. అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం మాట్లాడిన నాయకులు అమరుల పోరాటాలు, త్యాగాలను గుర్తుచేసుకుని వారి సేవలను కీర్తించారు. అక్టోబరు 31న ప్రారంభమైన ఈ వారోత్సవాలను నవంబరు 9 వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, ప్రజా సంఘాల నాయకులు మాధవరావు, రాజశేఖర్, వీరాస్వామి, వినోద్, బాలకృష్ణ, ఈశ్వరమ్మ, కృష్ణవేణి, పాపయ్య పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

(c) eenadu

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

ప్రారంభానికి ఎదురుచూపులు

ఎల్ఎన్‌పేటలోని మెగా రక్షిత నీటి పథకం నుంచి తాగునీటిని పరిసర గ్రామాలకు అందించేలా కరకవలస వద్ద సంపు నిర్మించారు. పనులు చివరి దశకు చేరుకున్నా విద్యుత్తు సౌకర్యం కల్పించకపోవడంతో అది ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో సమీప గ్రామాల ప్రజలు తాగునీటికి ఇక్కట్లు పడుతున్నారు. ఈ విషయంపై గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం జేఈ బి.రాజేశ్వరి వద్ద ప్రస్తావించగా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

నందిగాం, న్యూస్‌టుడే: మదనాపురం విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ ఈఈ నరసింహకుమార్ తెలిపారు. ఉప కేంద్రం పరిధిలో మరమ్మతులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9441426248 8374620852

? శ్రీకాకుళం-2 డిపోకు చెందిన ఆర్టీసీ ఆర్డినరీ బస్సుల్లో డిజిటల్ చెల్లింపులు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నెల 5న నరసన్నపేట నుంచి టెక్కలి వస్తున్న సమయంలో చిల్లర సమస్య ఎదురైంది. **- ఆర్.జగన్నాథరావు, టెక్కలి**

★ తక్షణమే సంబంధిత డిపో మేనేజరు దృష్టికి సమస్య తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం. **- ఎన్.ఈశ్వరరావు, ఆర్టీసీ డిపోమేనేజరు, టెక్కలి** – న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

? నందిగాం మండలం నౌగాం ఎస్సీ వీధిలో కాలువలు లేక వర్షపు నీరంతా వీధిలో నిల్వ ఉండి దుర్వాసన వ్యాపిస్తోంది. కాలువలు నిర్మించాలి. **- పురుషోత్తం, స్థానికుడు**

★ సర్పంచి దృష్టికి సమస్యను తీసుకువెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. **- జ్యోత్స్న, పంచాయతీ కార్యదర్శి, నౌగాం** – న్యూస్‌టుడే, నందిగాం

చిత్రం గీసి.. ఆకట్టుకుని

విద్యార్థి దశ నుంచే నైపుణ్యాలు పెంపొందించుకోవాలని ప్రహరాజపాలెం డా.బి.ఆర్. అంబేడ్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పద్మావతి అన్నారు. శుక్రవారం స్థానిక పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు జరిగాయి. 'మీకు ఇష్టమైన పండుగలు' అన్న అంశంపై నిర్వహించిన పోటీల్లో జి.నికిత(10వ తరగతి), ఎం. ప్రియాంక(8వ తరగతి), కె.గాయత్రి(10వ తరగతి) వరుస మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ భార్గవి హుమతులు, జ్ఞాపికలు అందజేశారు. – న్యూస్‌టుడే, పాతపట్నం

సాధారణ ప్రసవాలతో మేలు

గర్భిణులకు కిట్‌లు అందిస్తున్న జిల్లా అదనపు వైద్యాధికారి శ్రీకాంత్

నరసన్నపేట గ్రామీణం: సాధారణ ప్రసవాలకు మొగ్గు చూపాలని, సిజేరియన్ వైపు చూడొద్దని జిల్లా అదనపు వైద్యాధికారి తాడేల శ్రీకాంత్ అన్నారు. సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో ఉర్లాంలో శుక్రవారం నిర్వహించిన సామూహిక సీమంతాల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సమితి ప్రతినిధులు అందించిన కిట్లను గర్భిణులకు పంపిణీ చేశారు.

సెలవు కావాలన్నా చేయి తడపాల్సిందే..

★ సంతబొమ్మాళి ఎంపీడీవో కార్యాలయంలో కిందిస్థాయి అధికారుల చేతివాటం

★ బయటకు చెప్పుకోలేకపోతున్న గ్రామ సచివాలయ సిబ్బంది

– న్యూస్‌టుడే, సంతబొమ్మాళి

అవినీతి రహిత పాలన అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. కానీ కొందరు అధికారులు, ఉద్యోగుల చేతివాటంతో ప్రభుత్వంపై మచ్చ ఏర్పడుతోంది. సంతబొమ్మాళి మండల ప్రధాన కార్యాలయాలకు వచ్చే పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ప్రజల వద్దే కొందరు వసూళ్లకు పాల్పడటంతో వారంతా ముక్కున వేలు వేసుకోవాల్సి దుస్థితి నెలకొంది. ఏ చిన్న పని చేయాల్సి ఉన్నా కిందస్థాయి అధికారుల చేతులు తడపాల్సి వస్తోందని జోరుగా ఆరోపణలు వస్తున్నాయి.

సంతబొమ్మాళి ఎంపీడీవో కార్యాలయం

★ ఓ గ్రామ సచివాలయ ఉద్యోగి తన ఇంట్లో శుభకార్యం ఉండటంతో మూడు రోజులు సెలవు కావాలని కోరుతూ ఎంపీడీవో ముందు అర్జీ పెట్టుకున్నారు. సెలవును ఆయన మంజూరు చేశారు. అయితే అదే కార్యాలయంలో పనిచేస్తున్న కింద స్థాయి అధికారి ఆ ఉద్యోగి వద్ద రూ.5 వేలు వరకు డబ్బులు వసూలు చేశారు. ఎందుకు అని ప్రశ్నిస్తే కార్యాలయ ఖర్చులకు అని చెప్పడం కొసమెరుపు.

▸ మండలంలో పలు గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగస్థులు సెలవులు కోసం వివిధ అర్జీలు పెట్టుకుంటున్న సమయంలోనూ వివిధ సాకులు చూపి వారి వద్ద రూ.2 వేలు నుంచి 5 వేలు వరకు నగదు వసూళ్లు చేస్తున్నారు. గతంలో ఎప్పుడూ, ఎక్కడా లేని సంస్కృతిని తీసుకొచ్చి ముక్కుపిండి మరీ వసూలు చేయడంతో పలువురు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

▸ ఈ విషయంపై ఎవరైనా గట్టిగా ప్రశ్నిస్తే జిల్లాకు చెందిన ఓ కీలక ప్రజాప్రతినిధి తనకు అత్యంత సన్నిహితుడని చెప్పుకొస్తున్నారు. వివిధ పంచాయతీల్లో పనిచేస్తున్న ఉద్యోగస్థుల వద్దనే ఎంపీడీవో కార్యాలయంలో పనిచేస్తున్న కిందస్థాయి అధికారులు చేతివాటం ప్రదర్శించడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

▸ ★ మండలంలో మరో గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి ఇటీవల ఎస్ఆర్ అప్‌గ్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. దీని కోసం మండల కిందస్థాయి అధికారులు రూ.10 వేలు వరకు డిమాండ్ చేయడంతో ఆ కార్యదర్శి అంత చెల్లించడానికి వెనకడుగు వేశారు.

విచారించి చర్యలు..

మండల కార్యాలయాల్లో కిందిస్థాయి అధికారులు ప్రజలు, గ్రామ సచివాలయ సిబ్బంది నుంచి వసూళ్లకు పాల్పడినట్లు ఇప్పటి వరకు నా దృష్టికి రాలేదు. దీనిపై విచారించి చర్యలు తీసుకుంటాం.

– జయంత్‌ప్రసాద్ ఎంపీడీవో, సంతబొమ్మాళి

వేడుకగా సత్యసాయి పల్లకీ సేవ

సత్యసాయి జయంత్యుత్సవాల్లో భాగంగా ఉర్లాం పురవీధుల్లో బాబా చిత్రపటానికి శుక్రవారం పల్లకీ సేవ చేపట్టారు. భక్తి గీతాలు ఆలపిస్తూ సందడి చేశారు. ఉర్లాం, బడ్డవానిపేట, నడగాం, ముద్దాడపేట గ్రామాలకు చెందిన పలువురు భక్తులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

రాకపోకలకు దినదిన గండమే

హిరమండలంలోని బ్యారేజీ సెంటర్ నుంచి గొట్టాబ్యారేజీ వరకు ఉన్న బీటీ రహదారి ప్రమాదకరంగా మారింది. ఒకే రహదారి కావడం, పనికిరాని మొక్కలు ఏపుగా పెరగడంతో మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించలేని స్థితిలో పలువురు స్థానికులు పేర్కొంటున్నారు. ఇరువైపులా బెర్మల్లు లేకపోవడంతో వాహనాలు అదుపు తప్పి బోల్తా పడుతున్నాయని వాపోతున్నారు. ఈ విషయాన్ని ఆర్అండ్‌బీ డీఈ ఏఈ గోపాలరావు వద్ద ప్రస్తావించగా రోడ్డుకు ఇరువైపులా పొదల తొలగింపు పనులు చేపడుతున్నాం. 10 మీ. మేర విస్తరణ పనులకు రూ.6.80 కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు. – న్యూస్‌టుడే, హిరమండలం

తాగునీరు పట్టుకునేదెలా?

నందిగాం మండలం రజనికోటపాడు పంచాయతీ రథజానకోటపాడు ప్రాథమిక పాఠశాల వద్ద వీధిలో తాగునీటి కుళాయి ఏర్పాటు చేశారు. దాని చుట్టూ చెత్త, ముళ్లపొదలు పేరుకుపోవడంతో అక్కడ నుంచి తాగునీరు తెచ్చుకునేందుకు వీలు పడడం లేదని, ముళ్ల పొదలు తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. పరిశీలించి తాగునీటి పైపు వద్ద ఉన్న పొదలను తొలగిస్తామని పంచాయతీ కార్యదర్శి తలగాన హేమసుందరరావు పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, నందిగాం

ప్రమాదం పట్టదా..!

నరసన్నపేట మండలం బసివలస గ్రామ శివారులో రహదారి పక్కనే ఉన్న విద్యుత్తు నియంత్రికపై పనికిరాని మొక్కలు అల్లుకొని ప్రమాదకరంగా ఉంది. విద్యుత్తు సిబ్బంది వాటిని తొలగించి ప్రమాదాలు నివారించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయాన్ని ఉర్లాం విద్యుత్తు ఉపకేంద్రం ఏఈ బాలకృష్ణ వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు చేపడతామని తెలిపారు. - న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

దయనీయం.. ఈ మార్గం

సారవకోట మండలంలోని కిన్నెరవాడ నుంచి కోదడ్డపనస కూడలి వరకు వంశధార ఎడమ కాలువపై ఉన్న 2 కి.మీ గ్రావెల్ రోడ్డు నామరూపాలు కోల్పోయింది. ఇసుక ట్రాక్టర్లు ఈ దారిలో నిత్యం రాకపోకలు చేస్తుండటంతో అడుగడుగునా గుంతలు ఏర్పడి బురదమయంగా మారింది. ప్రమాదాలు జరగకముందే చర్యలు తీసుకోవాలని స్థానికులు పేర్కొంటున్నారు. పరిశీలించి ప్రతిపాదనలు చేస్తానని పీఆర్ ఏఈ భార్గవి తెలిపారు.– న్యూస్‌టుడే, సారవకోట

మూలకు చేరింది..పట్టించుకోండి

కొత్తూరు మండలంలోని నివగాం ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన శుద్ధ జలయంత్రం మూలకు చేరింది. దీని నిర్వహణను పట్టించుకోకపోవడంతో విద్యార్థులు ఇంటి నుంచి తాగునీటి సీసాలను తెచ్చుకుంటున్నారు. మరికొందరు బయట బోరు నీటినే తాగుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని ఎంఈవో గోవిందరావు, శ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా పథకాన్ని మెరుగుపరిచి విద్యార్థుల ఇబ్బందులను తీరుస్తామన్నారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

పాతపట్నం, పోలాకి, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలు పరిశీలించి, తక్షణమే పరిష్కరించేందుకే ప్రజాదర్బార్‌ను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయ ఆవరణలో నియోజకవర్గ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కత్తిరివానిపేట జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రజల నుంచి వినతి పత్రాలను తీసుకున్నారు. అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు.

పాతపట్నం: వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు

పోలాకి: మహిళ నుంచి వినతి పత్రాన్ని స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

వేతనాలు చెల్లించాలని ఆందోళన

టెక్కలి పట్టణం: స్థానిక జిల్లా ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న కొంతమంది భద్రతా సిబ్బంది తమకు వేతనాలు చెల్లించాలంటూ నిరసన తెలిపారు. మూడు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, కుటుంబ పోషణ కష్టమవుతోందని ఆసుపత్రి ఆవరణలో ఆందోళన వ్యక్తం చేశారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

ఎల్ఎన్‌పేట: లక్ష్మీనర్సుపేట గ్రామానికి చెందిన **మురపాక ముఖలింగం** రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. శనివారం నుంచి 10వ తేదీ వరకు అన్నమయ్య జిల్లాలో జరగనున్న పోటీల్లో పాల్గొనున్నట్లు పీఈటీ రామరాజు తెలిపారు.

దుకాణదారులు సహకరించండి

హిరమండలం: కాలువల్లో పూడిక తొలగించేందుకు ఇబ్బందులు ఉన్నచోట దుకాణాల యజమానులు స్వచ్ఛందంగా సహకరించాలని డీఎల్పీవో ఐవీ రమణ అన్నారు. హిరమండలం మేజరు పంచాయతీలో పారిశుద్ధ్య పనులు ఆయన పరిశీలించారు. పంచాయతీ ఈవో ఎం.భాస్కరరావు పాల్గొన్నారు.

సేవలే గుర్తింపునిస్తాయి

నందిగాం: విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయని ఎంపీడీవో కుమార్‌పట్నాయక్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవోగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన రాజారావు, 22 మంది పంచాయతీ కార్యదర్శులకు సన్మానం చేశారు. పలువురు పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మ పేరుతో ఒక మొక్క

ఎం.అవలంగి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల పుట్టిన రోజు సందర్భంగా అమ్మ పేరుతో మొక్కలు నాటుతున్నారు. శుక్రవారం విద్యార్థి లావేటి ఉమేష్‌తో మొక్క నాటించారు.

– న్యూస్‌టుడే, హిరమండలం

వైభవంగా ధ్వజస్తంభం ప్రతిష్ఠ: హిరమండలం: హిరమండలంలో జగన్నాథస్వామి ఆలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ఠోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ ధర్మకర్త కుటుంబ సభ్యులు, దాతలు ఈ కార్యక్రమం నిర్వహించారు.

వందేమాతరం.. పాడదాం అందరం

సారవకోట: 'వందేమాతరం' అక్షర రూపంలో నవతేజ పాఠశాల విద్యార్థుల ప్రదర్శన

వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా టెక్కలి, పాతపట్నం, నరసన్నపేట నియోజకవర్గాల వ్యాప్తంగా శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల భారతీయులకు ఈ గేయం స్ఫూర్తి నింపిందని పలువురు వక్తలు అన్నారు. పాఠశాల, కళాశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు వందేమాతర గేయాన్ని ఆలపించి నాటి ఉద్యమకారులకు నివాళులర్పించారు.

– న్యూస్‌టుడే, బృందం

టెక్కలి: బూరగాం ఉన్నత పాఠశాలలో..

లింగాలవలసలో దాహం కేకలు

కుళాయి వద్ద నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

జలుమూరు, న్యూస్‌టుడే: జలుమూరు మండలంలోని లింగాలవలస గ్రామస్థులు తాగునీటి కోసం అల్లాడిపోతున్నారు. శ్రీముఖలింగం తాగునీటి ప్రాజెక్టు ద్వారా అందాల్సిన తాగునీరు నాలుగు రోజులుగా నిలిచిపోవడంతో అధికారులు స్పందించి తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం కుళాయిల వద్ద నిరసన వ్యక్తం చేశారు. దీనిపై గ్రామీణ తాగునీటి విభాగం డీఈ జె.సుదర్శనరావు మాట్లాడుతూ సమస్య పరిష్కరించేలా చర్యలు చేపడతామన్నారు.

స్థల వివాదంపై ఆర్డీవో పరిశీలన

కొత్తూరు, న్యూస్‌టుడే: మండలంలోని నివగాం గ్రామంలో రహదారి ఆనుకుని డి.పట్టా భూముల్లో కొందరు ఇళ్ల నిర్మాణం చేశారని, దీనిపై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన బి.కమలహాసన్, బి.రాకేష్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి నివగాం గ్రామాన్ని సందర్శించారు. భవనం, ఇతర ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. మెట్టూరులోని స్థల వివాదాలపై వచ్చిన ఫిర్యాదులపై కలెక్టర్‌కు నివేదిస్తామని పేర్కొన్నారు.

విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు: పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం మేజరు పంచాయతీ పరిధి కె.గోపాలపురం గ్రామ రహదారిలో ఎట్టకేలకు విద్యుత్తు స్తంభాలను ఏర్పాటు చేశారు. స్థానికులు సమస్యను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దృష్టికి తీసుకెళ్లడంతో విద్యుత్తు శాఖ, పంచాయతీ అధికారులతో మాట్లాడి స్తంభాలను ఏర్పాటు చేయించారు.

భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయండి

జలుమూరు, న్యూస్‌టుడే: శ్రీముఖలింగంలో ఈ నెల 9న జరిగే బాలియాత్ర కార్యక్రమంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని శ్రీకాకుళం ఆర్డీవో కె.సాయిప్రత్యూష అన్నారు. శ్రీముఖలింగేశ్వరస్వామి ఆలయం వద్ద బాలియాత్ర కమిటీ సభ్యులతో శుక్రవారం సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. తహసీల్దారు జె.రామారావు, ఎంపీడీవో చిన్నమ్మడు, పాల్గొన్నారు.

ఆక్రమణ ప్రాంతం గుర్తింపు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న ప్రాంతంలో రోటరీనగర్‌ను కలుపుతూ ఉన్న రహదారి అన్యాక్రాంతమైనట్లు అధికారులు గుర్తించారు. శుక్రవారం ఆ ప్రాంతాన్ని డిప్యూటీ ఎంపీడీవో సింహాద్రి, పంచాయతీ కార్యదర్శి వెంకటశ్రీనివాసరావు పరిశీలించారు. స.హ.కమిషనరుకు ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించి విచారణ చేశారు.

ఆలయ నిర్మాణానికి విరాళం.. సారవకోట: కోదడ్డపనస సమీప కొండపై నిర్మాణదశలో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి పొందూరుకు చెందిన జేవీఆర్ గ్రూప్ అధినేత జామి వెంకటరమణ రూ.10 వేలు విరాళంగా అందజేశారు. ఆ మొత్తాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు ఇచ్చారు.

పోటీతత్వం అలవరుచుకోవాలి

కోటబొమ్మాళిలో..

కోటబొమ్మాళి, నరసన్నపేట, టెక్కలి, న్యూస్‌టుడే: విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవడం ద్వారా ఉత్తమ ఫలితాలు లభిస్తాయని కోటబొమ్మాళి జూనియర్ సివిల్‌జడ్జి ఎం.రోషిణి, నరసన్నపేట జూనియర్ సివిల్ జడ్జి ఎస్.వాణి అన్నారు. జాతీయ న్యాయసేవాదినోత్సవం సందర్భంగా ఆయాచోట్ల విద్యార్థులకు శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. టెక్కలిలో సీనియర్ సివిల్ జడ్జి బి.నిర్మల గిరిజన సంక్షేమ బాలుర కళాశాల వసతిగృహంలో న్యాయ సేవల లభ్యత, ప్రాథమిక హక్కులు, విధులపై అవగాహన సదస్సు నిర్వహించారు.

నరసన్నపేట: బహుమతులందుకున్న విజేతలతో జడ్జి వాణి

టెక్కలి: మాట్లాడుతున్న సీనియర్ సివిల్‌జడ్జి నిర్మల

మద్యం కేసులో 6 నెలల జైలు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: మద్యం అక్రమంగా విక్రయిస్తూ పట్టుబడిన బూరగాంకు చెందిన గేదెల శేఖర్‌కు ఆరు నెలల జైలుశిక్ష, రూ.2 లక్షల అపరాధరుసుం విధిస్తూ టెక్కలి జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ యు.మాధురి శుక్రవారం తీర్పు వెలువరించారు. సీఐ విజయ్ కుమార్ ఓ ప్రకటనలో ఈ వివరాలు పేర్కొన్నారు. రెండేళ్ల కిందట జరిగిన ఘటనపై ఏఎస్సై రమణ కేసు నమోదుచేశారు. నేరం రుజువుకావడంతో నిందితుడికి శిక్ష విధించారు.

ఆటో ఢీకొని ఒకరికి గాయాలు

సారవకోట, న్యూస్‌టుడే: ఆటో ఢీకొన్న ఘటనలో మండలంలోని కుమ్మరిగుంటకు చెందిన సారవకోట రమణ గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. సారవకోట నుంచి స్వగ్రామానికి రమణ ద్విచక్రవాహనంపై వెళ్తుండగా వెనక నుంచి ఆటో ఈయన్ను ఢీకొనడంతో గాయపడ్డారు. స్థానికులు రమణను నరసన్నపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

పోలాకి మండలంలో..

పోలాకి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని జడూరు కూడలి వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీ కొన్న ఘటనలో కోటబొమ్మాళి మండలం తాడిపత్రికి చెందిన ఆర్.శ్రీరాములు తీవ్రంగా గాయపడినట్లు ఎస్సై రంజిత్ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం నరసన్నపేట వస్తున్న ఆయనను వెనకున్న నుంచి వస్తున్న మరో వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. బాధితుడిని స్థానికులు నరసన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ

అవగాహనా ర్యాలీలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

నరసన్నపేట, నరసన్నపేట గ్రామీణం, న్యూస్‌టుడే: క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన అవసరమని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి.లత సూచించారు. అంతర్జాతీయ క్యాన్సర్ అవగాహనా దినోత్సవం సందర్భంగా కళాశాలలో సదస్సు, అనంతరం ర్యాలీ నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ శాంతిహేమ్, అధ్యాపకులు పాల్గొన్నారు. ఉర్లాంలో పీహెచ్‌సీ సిబ్బంది ర్యాలీ తీశారు.

పట్టాలు రద్దు చేయండి

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: మండలంలోని డొంకలబడవంజ గ్రామంలో సాగరం చెరువులో పట్టాలను రద్దు చేయాలని రైతులు రెవెన్యూ అధికారులను కోరారు. ఇటీవల ఆ గ్రామస్థులు అంతా చెరువులో పట్టాలు రద్దు చేయాలని ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రెవెన్యూ పరిశీలకులు శ్రీనివాసరావు, వీఆర్వో దాలయ్య శుక్రవారం చెరువును పరిశీలించారు. ఉన్నత అధికారులకు నివేదిస్తామని వారు తెలియజేశారు.

రూ.2.23 కోట్లతో ఉపాధి పనులు

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: లక్ష్మీనర్సుపేట గ్రామంలో 2026-27 సంవత్సరానికిగాను రూ.2.23 కోట్లతో ఉపాధి పనులు చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు ఏపీవో శ్రీదేవి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈసీ సింహాద్రి, పంచాయతీ కార్యదర్శి జయమోహన్, టీఏ లక్ష్మణరావు, ఎఫ్ఏ సంజీవ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

టెక్కలి పట్టణం: హైదరాబాద్‌కు చెందిన వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత నెల 16న నిర్వహించిన రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలో సీతాపురం జడ్పీ ఉన్నతపాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. ఆన్‌లైన్‌లో జరిగిన పోటీల్లో సకలాభక్తుల భరత్, సుంకర ఉదయశ్రీ, కోరాడ శ్రీజ బృందం ప్రతిభ కనబరచడంతో ఉపాధ్యాయులు అభినందించారు.

మండల కేంద్రం.. సమస్యల తోరణం

– న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

ఎల్ఎన్‌పేట మండల కేంద్రంగా ఏర్పడి పాతికేళ్లు గడిచినా అభివృద్ధి జాడ లేదు. సరైన మురుగు నీటి వ్యవస్థ లేక రోడ్లపైనే వరద, వాడుక నీరంతా ప్రవహిస్తూ ఉంటుంది. కనీసం స్థానికులకు పూర్తిస్థాయిలో తాగునీరు అందడం లేదంటే పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చు.

★ మండలంలో పెద్ద పంచాయతీ లక్ష్మీనర్సుపేట. అధిక జనాభా ఉన్నప్పటికీ ఎలాంటి సౌకర్యాలు లేవు. గ్రామానికి చెత్తశుద్ధి కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేసినా పనులు పూర్తి కాలేదు. దీంతో పంచాయతీ పరిధిలో సేకరించిన చెత్తను సమీపంలో ఉన్న వంశధార నదిలో, రహదారుల సమీపంలో శాఖ పడేస్తున్నారు.

మండల ప్రధాన రహదారి శివారుల్లో పేరుకుపోయిన చెత్త

ఎల్ఎన్‌పేటలో కాలువలు లేక వర్షం వస్తే దుస్థితి ఇది..

★ ఎల్ఎన్‌పేట కూడలి నుంచి గ్రామానికి మూడు కి.మీ ఉంటుంది. గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి, పశువైద్యశాల, జడ్పీఉన్నత, కేజీబీవీ పాఠశాలలు, పీఏసీఎస్ ఇలా పలు ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నా బస్సు సౌకర్యం లేదు. గతంలో రెండు సర్వీసులు నడిచేవి.

● మెగా రక్షిత మంచినీటి పథకం ఉన్నప్పటికీ అన్ని వీధులకు, మిగిలిన గ్రామాలకు తాగునీరు అందడం లేదు. రక్షిత పథకానికి ఉన్న మెట్లు శిథిలమై ఏళ్లు కావస్తున్నా ఇప్పటి వరకు కొత్తవి నిర్మించ లేదు.

● మండల కేంద్రంలో రహదారికి ఇరువైపులా కాలువలు కాలువలు లేవు. ఒక వైపు ఉన్నా పూడికపోయింది. మరో వైపు నిర్మాణమే కాలేదు. దీంతో మురుగంతా రోడ్డుపైనే ప్రవహిస్తుంది. బసవరాజపేట, పెద్దకోట గ్రామాలకు మట్టి రహదారే ఉంది. ఇంటింటా కుళాయి పేరుతో సీసీ రహదారులను తవ్వేయడంతో ఆ గ్రామాల్లో నడిచేందుకూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోటరీనగర్‌లోనూ ఇదే పరిస్థితి.

పంచాయతీ: లక్ష్మీనర్సుపేట
అనుసంధాన గ్రామాలు: ఎల్ఎన్‌పేట, పెద్దకోట, బసవరాజుపేట, రోటరీనగర్
జనాభా: 6,510, **కుటుంబాలు:** 1,272

చర్యలు తీసుకుంటాం..

లక్ష్మీనర్సుపేట గ్రామ పంచాయతీలో సమస్యలు గుర్తించాం. జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. కొన్ని రహదారులు, ఇతర పనులు చేసేందుకు ప్రతిపాదనలు పంపించాం. చర్యలు తీసుకుంటాం. – శ్రీనివాసరావు, ఎంపీడీవో, ఎల్ఎన్‌పేట

ఘనంగా ముగిసిన ఉత్సవాలు

కొత్తూరు వేంకటేశ్వర కల్యాణ మండప ప్రాంగణంలో నిర్వహిస్తున్న పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి ఉత్సవాలు శుక్రవారం ముగిశాయి. విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి, స్వామి విగ్రహాన్ని సమీప చెరువులో నిమజ్జనం చేశారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

(c) eenadu

సచివాలయ సిబ్బందికి సూచనలు చేస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

మనమిత్రపై ప్రజలకు తెలియజేయాలి

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన మన మిత్ర (వాట్సాప్ గవర్నెన్స్) పై ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని సచివాలయ సిబ్బందిని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. శ్రీకాకుళం నగరంలోని అరసవల్లి వార్డు సచివాలయాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. దస్త్రాలు పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. స్థానికులతో మాట్లాడారు. మన మిత్ర ద్వారా భూములకు సంబంధించి వన్ బి, విద్యుత్తు బిల్లు వస్తోందా..? అని కిమ్స్ అప్పారావు వాట్సాప్‌లో పరిశీలించారు. ఆయన వెంట నగరపాలక సంస్థ కమిషనర్ ప్రసాదరావు ఉన్నారు.

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

ఎంపీపీగా విజయకుమారి బాధ్యతల స్వీకరణ

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఎచ్చెర్ల మండల పరిషత్తు అధ్యక్షురాలిగా ఉప ఎంపీపీ-2 జరుగుబిల్లి విజయకుమారి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విజయకుమారి మాట్లాడుతూ తనకు ఇచ్చిన అవకాశాన్ని ... కొని రాజకీయాలకు అతీతంగా మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు తనవంతు కృషిచేస్తానన్నారు. ఎంపీడీవో సీపాన హరిహరరావు, తెదేపా మండల అధ్యక్షుడు బెండి మల్లేసు, వైకాపా మండల అధ్యక్షుడు బోర సాయిరాం, ఏఎంసీ మాజీ అధ్యక్షుడు జీరు రామారావు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలు గీశారు... అబ్బురపరిచారు

శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థినులకు ప్రకృతి అందాలు అనే అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఎ.కల్పన (ద్వితీయ ఇంటర్), పి.వర్షిత (ప్రథమ), జి.లీలావతి (ద్వితీయ ఇంటర్) వరుస స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ కృష్ణవేణి, అధ్యాపకుడు అన్నపూర్ణారావు తదితరులు బహుమతులు అందజేశారు. - న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

తరగతులు ఎన్నైనా.. మాస్టారు ఒకరే!

ఆమదాలవలస నియోజకవర్గంలో తీరిది..

– న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

ఆమదాలవలస, సరుబుజ్జిలి, పొందూరు, బూర్జ మండలాల్లో మొత్తం 275 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 143 చోట్ల ఏకోపాధ్యాయుడితో కొనసాగడం విశేషం. కొన్నిచోట్ల రెండు, మూడు తరగతులకు, మరి కొన్నింట్లో ఒకటి నుంచి 5 తరగతులతో ఒక ఉపాధ్యాయుడే బోధన సాగించాల్సిన దుస్థితి నెలకొంది. ఫలితంగా విద్యార్థులకు గుణాత్మక విద్య అందించలేకపోతున్నారు. అటు తరగతుల బోధన, ఇటు పాఠశాల నిర్వహణతో విద్యార్థులకు ఆశించిన స్థాయిలో న్యాయం జరగడం లేదు. బోధన, బోధనేతర పనులతో ఉన్న గురువులకు ఇబ్బందులు తప్పలేదు.

ఆమదాలవలస నియోజకవర్గంలో 143 చోట్ల ఏకోపాధ్యాయ పాఠశాలలు కొనసాగుతున్నాయి.. ఆయా బడుల్లో ఎన్ని తరగతులున్నా, చదువైనా, పర్యవేక్షణ అయినా, దస్త్రాలైనా అన్నీ ఒక్కరే చూసుకోవాలి.. దీంతో ఆయా ప్రాంతాల్లో విద్య పడకేసింది. ఇటీవల డీఎస్సీతో నియామకాలు చేపట్టినా ఇక్కడ మాత్రం కొరత తీరలేదు.

కొత్తకోట ఏకోపాధ్యాయ పాఠశాలలో పాఠాలు బోధిస్తున్న సీఆర్పీ

ఎంటీఎస్ ఉపాధ్యాయులతో భర్తీ చేయాలి...

ఏకోపాధ్యాయ పాఠశాలల్లో మినిమమ్ టైం స్కేల్ ఉపాధ్యాయులతో పోస్టులు భర్తీ చేయాలని ఉపాధ్యాయ సంఘాలు పేర్కొంటున్నాయి. పూర్తి స్థాయిలో విద్యను అందించగలిగితేనే బడుల్లో చేరికలు పెరుగుతాయని, తరగతుల వారీగా ఉపాధ్యాయులు ఉంటే విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించగలుగుతారని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పాశాల మురళీధరరావు పేర్కొన్నారు.

నియోజకవర్గంలో వివరాలు...

మండలం	మొత్తం (పాఠశాలలు)	ఏకోపాధ్యాయ
సరుబుజ్జిలి	43	36
ఆమదాలవలస	99	49
పొందూరు	70	32
బూర్జ	63	26

అవసరమైన చోట సీఆర్పీల ద్వారా...

ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సెలవు పెడితే సీఆర్పీల ద్వారా బోధన సాగేలా చర్యలు తీసుకుంటున్నాం. సమస్యను ఉన్నతాధికారులకు ఇటీవల తెలియజేశాం. – డి.బాలరాజు, కె.అప్పలరాముడు, వాగ్దేవి, శ్యామసుందరరావు, సరుబుజ్జిలి,ఆమదాలవలస, పొందూరు, బూర్జ మండలాల ఎంఈవోలు

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

? సమస్య: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. - లక్ష్మణరావు, స్థానికుడు.

★ సమాధానం: ఇటీవల ఎమ్మెల్యే దృష్టికి సమస్య తీసుకెళ్లాం. త్వరలోనే సమస్య పరిష్కారమవుతుంది. - బి.శ్యాంసుందర్, కళాశాల ప్రిన్సిపల్, ఆమదాలవలస.

? పలుమార్లు వెళ్లే ప్రధాన రహదారిపైకి మొక్కలు, పొదలు వచ్చేస్తున్నాయి. - హరనాథ్, స్థానికుడు.

★ మొక్కలు తొలగించే ఏర్పాటు చేస్తాం. - జానకి, మున్సిపల్ ఏఈ, ఆమదాలవలస

? శ్రీకాకుళం రోడ్ రైల్వేస్టేషన్‌లోని మూడు, నాలుగో నంబర్ ప్లాట్‌ఫాంపై మరుగుదొడ్లు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు - శ్రీను, ప్రయాణికుడు.

★ ప్రస్తుతం అభివృద్ధి పనులు జరుగుతున్నాయి, త్వరలోనే అందుబాటులోకి వస్తాయి. -ఉమామహేశ్వరరావు, రైల్వేస్టేషన్ సూపరింటెండెంట్

న్యూస్‌టుడే,ఆమదాలవలస పట్టణం

ఆదిత్యుని సేవలో విశాఖ ఉత్తర ఎమ్మెల్యే

అరసవల్లి సూర్యనారాయణస్వామిని శుక్రవారం విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు, సిబ్బంది స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం అనివెట్టి మండపంలో అర్చకులు వేదాశీర్వచనం పలికారు. ఈవో కేఎన్ వీడీవీ ప్రసాద్ ఆదిత్యుని చిత్రపటాన్ని బహూకరించారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

గార, న్యూస్‌టుడే: గార మండలంలో పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ పైడి యోగేశ్వరరావు శుక్రవారం తెలిపారు. గార వద్ద కళింగపట్నం ఎత్తిపోతల పథకానికి విద్యుత్తు సరఫరా క్రమబద్ధీకరణ నేపథ్యంలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తామని.. గార, బందరువానిపేట, కళింగపట్నం, వమరవల్లి, శిలగాం, కె.మత్స్యలేశం తదితర ప్రాంతాలకు విద్యుత్తు సరఫరా ఉండదని పేర్కొన్నారు.

విద్యార్థులూ జాగ్రత్త సుమా..!

పొందూరు మండలం పుల్లాజీపేట ప్రాథమిక పాఠశాలలో తరగతి గది పైకప్పు శ్లాబ్ పెచ్చులూడి ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. విద్యార్థులు మీద పడి ఏ ప్రమాదం జరుగుతుందోనని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి భవనానికి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. ఈ విషయంపై మండల విద్యాశాఖాధికారి రాజారావుతో ప్రస్తావించగా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.

– న్యూస్‌టుడే, పొందూరు

రహదారిపైనే మురుగు..

కొచ్చెర్ల గ్రామం ప్రధాన రహదారిపైనే మురుగునీరు ప్రవహిస్తోంది. కొమరవానిపేట, కొత్తముక్కాం వెళ్లే కూడలి వద్ద రహదారి గుంతలమయం కావడంతో గోతుల్లో మురుగునీరు నిల్వ ఉండిపోతోంది. రోడ్డుకు ఇరువైపులా కాలువలు నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయంపై ఆర్అండ్‌బీ ఏఈ ఆంజనేయరాజు వద్ద ప్రస్తావించగా రహదారికి అంచనాలు వేసి ప్రతిపాదనలు పంపామన్నారు.

– న్యూస్‌టుడే, రణస్థలం

శిథిలం.. భయం.. భయం..

లావేరు మండల కేంద్రంలో విద్యాశాఖ కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో సిబ్బంది భయంతో విధులు నిర్వహిస్తున్నారు. లోపల భాగం శ్లాబ్ పెచ్చులూడిపోవడంతో చిన్నపాటి వర్షం కురిసినా కారిపోతుందని వాపోతున్నారు. కార్యాలయ ముందు భాగంలో గడ్డి పెరుగుతోంది. దీంతో పాటు కార్యాలయానికి మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడంతో మరింత ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. ఈ విషయం ఎంఈవో-2 ఎం.మురళీకృష్ణ వద్ద ప్రస్తావించగా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. – న్యూస్‌టుడే, లావేరు

అందినంత ఎత్తులో ప్రమాదం..!

జి.సిగడాం మండలం ఎస్.పి.ఆర్.పురం రహదారి పక్కన ఫ్యూజ్‌బాక్సు ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. అందినంత ఎత్తులో ఫ్యూజ్‌బాక్సు ఉండటంతో పాటు పనికిరాని మొక్కలు అల్లుకోవడంతో ఎప్పుడే ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పశువులు మేతకు అక్కడే తిరుగుతుంటాయని చెబుతున్నారు. ఈ విషయమై విద్యుత్తుశాఖ ఏఈ దుర్గాప్రసాద్ వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, జి.సిగడాం

విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీయాలి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల సిల్వర్ జూబ్లీ ఆడిటోరియంలో ఒకేషనల్ కోర్సులకు సంబంధించి జిల్లా స్థాయి స్కిల్ పోటీలు శుక్రవారం నిర్వహించారు. 142 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతి అంశానికి సంబంధించి ప్రథమ స్థానంలో నిలిచిన ఓ ప్రాజెక్టును రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నారు

ఘనంగా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు జన్మదిన వేడుకలు

ఎచ్చెర్లలో కేకు కోస్తున్న కూటమి నేతలు

జి.సిగడాం, రణస్థలం, ఎచ్చెర్ల, లావేరు, న్యూస్‌టుడే: విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు జన్మదిన వేడుకలు ఎచ్చెర్ల నియోజకవర్గ వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా జరిగాయి. రణస్థలం, ఎచ్చెర్ల, లావేరు, జి.సిగడాం మండలాల్లో కూటమి నాయకులు కేకులు కోసి మిఠాయిలు పంచిపెట్టారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ చేస్తున్న కృషిని కొనియాడారు. రణస్థలం తెదేపా కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు లంక శ్యామ్, కార్యదర్శి కనకారావు, సర్పంచుల సంఘ జిల్లా అధ్యక్షుడు భానోజీనాయుడు, మాజీ ఎంపీపీ ఆనందరావు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఎచ్చెర్లలో డీసీఎంఎస్ అధ్యక్షుడు చౌదరి అవినాష్, పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బెండు మల్లేసు, వావిలిపల్లి రామకృష్ణ కేసు కోశారు, జి.సిగడాంలో పార్టీ మండల అధ్యక్షులు కుమరాపు రవికుమార్, భాజపా మండల అధ్యక్షుడు పైల విష్ణుమూర్తి, మాజీ ఎంపీపీ, రైల్వేబోర్డు సభ్యులు బాలబొమ్మ వెంకటేష్, జనసేన జిల్లా కార్యవర్గ నాయకులు భూపతి అర్జునరావు ఆధ్వర్యంలో కేకు కోశారు.

చట్టాలపై కనీస అవగాహన ఉండాలి

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి బి.రమ్య

ఆమదాలవలస పట్టణం, పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: చట్టాలపై విద్యార్థులకు కనీస అవగాహన ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి బి.రమ్య అన్నారు. న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా శుక్రవారం మున్సిపల్ ప్రభుత్వ పాఠశాల లక్ష్మీనగర్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పొందూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సివిల్ జడ్జి బి.జ్యోత్స్న పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరు చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

నష్టాల లెక్కింపులో నిర్లక్ష్యం చేస్తున్నారు..

అధికారుల తీరుపై ఎమ్మెల్యే కూన ఆగ్రహం

అధికారులను ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే కూన రవికుమార్

పొందూరు, పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మొంథా తుపాను పంట నష్టాలు లెక్కించడంలో వ్యవసాయశాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఎమ్మెల్యే కూన రవికుమార్ మండిపడ్డారు. పొందూరు మండల కార్యాలయంలో ఎంపీపీ కిల్లి ఉషారాణి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. నష్టపోయిన రైతుల వివరాలు సమగ్రంగా సేకరించకుండా గ్రామాల్లో వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు తూతూమంత్రంగా నమోదు చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి రైతు వద్దకు వెళ్లి నివేదికలు పక్కాగా అందించాలని సూచించారు. గతం కన్నా ఈసారి ఎరువులు అధికంగా తెచ్చినా రైతులకు సరిపోకపోవడంపై ఆయన ఆరా తీశారు. ఇళ్ల నిర్మాణాల కోసం ఇసుక వాడాలి తప్ప నిల్వ చేస్తే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. కొంచాడలో అంగన్‌వాడీ భవనం రాత్రివేళల్లో కూల్చివేయడంపై ఐసీడీఎస్ సీడీపీవో అనురాధపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా పోలీస్ సిబ్బంది ఏం చేస్తున్నారని నిలదీశారు. పలు శాఖలపై సమీక్షించారు. ఎంపీడీవో వాసుదేవరావు, ఈవోపీఆర్డీ సింహాచలం, సర్పంచి రేగిడి లక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

న్యాయం సాయం అందుకోవడంలో జాప్యం

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: ప్రజలకు చట్టాలపై అవగాహన లేకపోవడంతో న్యాయ సహాయం అందుకోవడంలో జాప్యం జరుగుతోందని ఒకటో అదనపు జిల్లా జడ్జి పి.భాస్కరరావు అన్నారు. ఈ నెల 9న జాతీయ న్యాయసేవల దినోత్సవం సందర్భంగా శుక్రవారం శ్రీకాకుళం న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బడుగు, బలహీనవర్గాలు, మహిళలు, దివ్యాంగులు, ప్రకృతి విపత్తుల బాధితులకు తక్షణ సమ న్యాయం అందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు.

మాట్లాడుతున్న ఒకటో అదనపు జిల్లా జడ్జి భాస్కరరావు

జిల్లా పోలీసు కార్యాలయంలో గౌరవ వందనం స్వీకరిస్తున్న అదనపు ఎస్పీ రమణ

దేశభక్తికి చిహ్నం వందేమాతరం

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, బలగ(శ్రీకాకుళం), ఎచ్చెర్ల, లావేరు, న్యూస్‌టుడే: వందేమాతరం గేయం దేశభక్తికి చిహ్నమని.. ప్రతిఒక్కరూ ఆలపించాలని అదనపు ఎస్పీ కేవీ రమణ కోరారు. వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం సైనిక వందనం నిర్వహించారు. ఎచ్చెర్లలోని బి.ఆర్.అంబేడ్కర్‌విశ్వవిద్యాలయంలో వందేమాతరం గేయం 150 వసంతాల వేడుకలు జరిగాయి. వీసీ కె.ఆర్.రజని, రిజిస్ట్రార్ బిడ్డికి అడ్డయ్య తదితరులు గేయాన్ని ఆలపించారు. లావేరు జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఈఆర్ పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీ

బూర్జ: పాలవలసలో శుక్రవారం 104 సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య సేవలను డిప్యూటీ డీఎంహెచ్‌వో క్యాథరిన్ తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించారు.

హెర్బల్ గార్డెన్ పెంపకానికి స్థల పరిశీలన

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: బి.ఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో హెర్బల్ గార్డెన్ (ఔషధ మొక్కలు) పెంపకానికి ఆంధ్రప్రదేశ్ ఔషధ, సుగంధ మొక్కల బోర్డు అధికారులు శుక్రవారం స్థల పరిశీలన చేశారు. వర్సిటీ విద్యార్థులు, అధ్యాపకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఏపీ ఔషధ, సుగంధ మొక్కల బోర్డు సీఈవో ఎ.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఔషధ మొక్కలు పెంపకంతో భావితరాలకు కాలుష్యరహిత సమాజాన్ని అందించవచ్చన్నారు.

3,330 మందికి నిత్యావసర సరకుల పంపిణీ

లావేరు, న్యూస్‌టుడే: అప్పాపురం, లావేరు, పాతకుంకాం గ్రామాల్లోని 247 మంది చేనేత కార్మికులకు శుక్రవారం ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు ఆధ్వర్యంలో సరకులు పంపిణీ చేశారు మొంథా తుపానుతో జిల్లాలో పనుల్లేక ఇళ్లకు పరిమితమైన 3,330 మంది చేనేత కార్మికులకు నిత్యావసరాలు పంపిణీ చేస్తున్నట్లు డీఎస్‌వో సూర్యప్రకాశరావు అన్నారు.

మాజీ సర్పంచి మృతి

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: బొంతలకోడూరు మాజీ సర్పంచి మాడుగుల చిట్టిమహాలక్ష్మి (83) శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందాడు. ఈమె 2008-13 వరకు సర్పంచిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఈమెకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

ఉన్నత శిఖరాలకు అవరోధించాలి

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అనకాపల్లి, తొగరాం వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్స్ చారుమతి, ఎస్.నీలవేణి అన్నారు. ఆమదాలవలస మండలం తొగరాం వ్యవసాయ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయ 125 జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అగ్రిసెట్‌లో బీఎస్సీలో సీటు సాధించిన జీవన్‌కుమార్, ఎస్.లోకేశ్‌ను అభినందించి బహుమతులు అందించారు. విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎరక్కపోయి.. ఇరుక్కుపోయింది...

లావేరు మండలం తామాడ, నేతేరు గ్రామాల మధ్యలో పెద్దగెడ్డలో చేపల పట్టేందుకు స్థానికులు గురువారం రాత్రి కాజ్‌వే వద్ద వలలు వేశారు. రాత్రి సమయంలో వలలో పడిన చేపలు తినేందుకు వచ్చిన భారీ కొండచిలువ అందులో ఇరుక్కుపోయింది. బయటకొచ్చేందుకు ప్రయత్నించి వలలోనే మృతి చెందింది. శుక్రవారం తెల్లవారుజామున చూడగా కొండచిలువ కనిపించింది. దీని పొడవు సుమారు 15 అడుగుల వరకు ఉన్నట్లు తెలిపారు.

– న్యూస్‌టుడే, లావేరు

వారణాసి ఐఐటీ నుంచి పీహెచ్‌డీ



పొందూరు, న్యూస్‌టుడే: పొందూరు మండలం ధర్మపురం గ్రామానికి చెందిన మొదలవలస ఉదయ్‌భాస్కర్ వారణాసి ఐఐటీ (భారతీయ విశ్వవిద్యాలయం)లో పీహెచ్‌డీ డిగ్రీ పొందారు. గత అక్టోబరు 16న జరిగిన స్నాతకోత్సవంలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగంలో పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. భవిష్యత్తు హైబ్రిడ్ ఎనర్జీ సిస్టమ్స్ కోసం ఎలక్ట్రో-కాటలిసిన్ మెటీరియల్స్ అభివృద్ధి, సిస్టమ్ లెవెల్ ఇంటిగ్రేషన్‌లో పరిశోధనకు పట్టా పొందారు. ప్రస్తుతం ఉదయ్‌భాస్కర్ శాస్త్రవేత్తగా పనిచేస్తున్నారు.

సోషలిజమే అన్నింటికీ పరిష్కారం

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: సోషలిజంతోనే సమాజంలోని అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాస్ అన్నారు. ఎచ్చెర్ల మండల కేంద్రంలో శుక్రవారం రష్యన్ విప్లవ దినోత్సవం సందర్భంగా 'సోషలిజం ఔన్నత్యం-సామ్రాజ్యవాదుల దోపిడీ' అనే అంశంపై బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషలిస్టు వ్యవస్థలో విద్య, వైద్యం, ఉపాధి హక్కుగా ఉంటూ అందరకీ అన్ని అవకాశాలు ఉండే సమాజమన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.తేజేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌లో వినతుల స్వీకరణ

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే గొండు శంకర్

కలెక్టరేట్(శ్రీకాకుళం), గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం నగరంలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. శ్రీకాకుళం అర్బన్, గ్రామీణ, గార మండలాల నుంచి వచ్చిన పలువురు ఆయనకు వినతులు అందజేశారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు. ● శ్రీకాకుళం నగరంలోని ఎర్రన్నాయుడు స్టడీ సర్కిల్‌లో శుక్రవారం గ్రూప్-డి శిక్షణ బ్యాచ్ వీడ్కోలు నిర్వహించారు. ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ఎర్రన్న విద్యా సంకల్పం పథకం పరిధి విస్తరణకు కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు ప్రణాళిక రూపొందిస్తున్నారన్నారు.● శ్రీకాకుళం మండలం బగ్గువానిపేటలో శుక్రవారం రూ.12 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకాకుళం ఎమ్మెల్యే శంకర్ శంకుస్థాపన చేశారు.

ఆ కాలనీలో సమస్యలే అన్నీ

కనీస సదుపాయాలకు దూరంగా ఎస్‌బీఐ స్టాఫ్ కాలనీ

శ్రీకాకుళం నగరంలోని ఎస్‌బీఐ స్టాఫ్ కాలనీలో మౌలిక సదుపాయాలు లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. నగరపాలక సంస్థ అధికారులు పట్టించుకోకపోవడంతో ఏళ్ల తరబడి సమస్యలతో సహవాసం చేస్తున్నామని వాపోతున్నారు.
– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

కాలనీలో అధ్వానంగా మారిన మట్టి రహదారి

నీటికోసం పాట్లు..

❖ ఈ ప్రాంతానికి ఆదివారంపేట ప్రధాన మంచినీటి కేంద్రానికి సంబంధించిన రిజర్వాయరు అందుబాటులో ఉన్నా నేటికీ ఇంటింటా వ్యక్తిగత కుళాయిలు ఏర్పాటు చేయలేదు.

❖ పలు వీధులు సీసీ రహదారులు, కాలువలకు నోచుకోలేదు. వర్షాకాలంలో నీరంతా రహదారులపై నిల్వ ఉండిపోతోంది. మట్టి దారులతో ఏర్పడిన బురదతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు.

❖ కాలువలు లేకపోవడంతో వాడుక, మురుగునీరు బయటకెళ్లే మార్గం లేక ఇళ్ల మధ్య గల ఖాళీ స్థలాలు, రహదారుల పక్కన నిల్వ ఉండి పోతోంది.

❖ పారిశుద్ధ్య పనులు సైతం అంతంతమాత్రంగా ఉన్నాయి. స్థానికులు చెత్తను వీధుల్లో ఎక్కడికక్కడే పడేస్తున్నారు. వీధులన్నీ అపరిశుభ్రంగా తయారై దోమలతో ఇబ్బంది పడుతున్నారు.

❖ వీధి దీపాల నిర్వహణ అంతంతమాత్రంగా ఉంది. పలుచోట్ల దీపాలు పనిచేయడం లేదు. కొన్నిచోట్ల పగటిపూట వెలుగుతూ విద్యుత్తు వృథా అవుతోంది.

❖ ఇళ్ల మధ్య గల ఖాళీ స్థలాల్లో పనికిరానిమొక్కలు, పొదలు, స్థానికులు వేసే వ్యర్థాలతో నిండిపోతున్నాయి. దోమల నివారణకు ఫాగింగ్ చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు.

❖ పందులు, కుక్కల స్వైర విహారంతో స్థానికులు బెంబేలెత్తిపోతున్నా వాటి నివారణ దిశగా చర్యలు తీసుకునేవారు లేకపోయారు.

పరిష్కారానికి కృషి..

కాలనీలో ప్రాధాన్యతాక్రమంలో సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. పారిశుద్ధ్యం మెరుగుపరిచేలా దృష్టిసారిస్తాం. నిధుల లభ్యత ఆధారంగా అవసరమైన చోట్ల సీసీ రహదారులు, కాలువలు నిర్మిస్తాం. – పి.వి.వి.డి.ప్రసాదరావు, నగరపాలక సంస్థ కమిషనర్, శ్రీకాకుళం

(c) eenadu

ఈనాడు తిరుపతి

శనివారం నవంబరు 8, 2025



7 పరిశ్రమలు.. రూ. 2,203.50 కోట్ల పెట్టుబడులు

నేడు వర్చువల్ విధానంలో శంకుస్థాపన

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే

కుప్పం నియోజకవర్గంలో రూ.2,203.5 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు చేస్తున్న ఏడు పరిశ్రమలకు ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్ విధానంలో శనివారం శంకుస్థాపన చేయనున్నట్లు కడా పీడీ వికాస్ మర్మత్ తెలిపారు. పరిశ్రమల ద్వారా 22 వేల మందికి ప్రత్యక్షంగా.. పరోక్షంగా ఉపాధి లభించనున్నట్లు చెప్పారు. వర్చువల్ విధానంలో సీఎం శనివారం మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4.00 వరకు పాల్గొంటారని వివరించారు.

పరిశ్రమల వివరాలివీ.. (రూ.కోట్లలో)

అలిప్	26.7
మదర్ డెయిరీ	260
ఏస్ పరిశ్రమ	525
ఈ-రాయిస్	200
శ్రీజ	233
ఆదిత్యా బిర్లా	586
ఎస్‌వీఎఫ్ సోయా	372.8

నేడు, రేపు ఉప ముఖ్యమంత్రి పర్యటన

తిరుపతి(బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ శనివారం ఉదయం 8.05 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా మామండూరు అటవీ క్షేత్రానికి వెళ్తారు. 10.30 వరకు అక్కడే అటవీశాఖ అధికారులతో సమీక్షించాక 11 గంటలకు మంగళంలోని ఎర్రచందనం నిల్వ కేంద్రాలను పరిశీలిస్తారు. అక్కడి నుంచి నేరుగా కలెక్టరేట్‌కు చేరుకుంటారు. మధ్యాహ్నం 12-1.00 వరకు కలెక్టర్, అటవీశాఖ ఉన్నతాధికారులతో ఎర్రచందనం నిల్వలు, నిరోధకంతోపాటు ఇతర అంశాలపై చర్చిస్తారు. తర్వాత తాజ్‌హోటల్‌కు వెళ్లి విశ్రాంతి తీసుకుంటారు. జనసేన ప్రజాప్రతినిధులు, కీలక నేతలతో జరిగే సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3.39 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకొని హైదరాబాద్‌కు వెళ్తారు. 9వ తేదీన రేణిగుంట విమానాశ్రయానికి ఉదయం 10.30 గంటలకు చేరుకుంటారు. హెలికాప్టర్‌లో పలమనేరు నియోజకవర్గంలోని పెంగరగుంటకు చేరుకుంటారు. ఇక్కడ కుంకీ ఏనుగుల సంరక్షణ కేంద్రాన్ని సందర్శిస్తారు. ఏనుగుల వల్ల పంటలు దెబ్బతిన్న రైతులను పరామర్శిస్తారు. ముసలమడుగు ఏనుగుల కేంద్రానికి చేరుకుంటారు. అధికారులతో సమావేశమవుతారు. మధ్యాహ్నం అనంతరం గన్నవరానికి బయలుదేరుతారు.

పాతపాళ్లెం సమీపంలోని పాలాల్లో ఇసుక మేటలు

కుగ్రామాలు అతలాకుతలం

- రాయలచెరువు గండి నష్టం రూ.40 కోట్లకు పైమాటే
- రెండే వేల ఎకరాల్లో ఇసుక మేటలు

కేవీబీపురం, న్యూస్‌టుడే: రాయలచెరువు గండితో అపారనష్టం వాటిల్లింది. పాడి పరిశ్రమను కుదేలు చేసింది. కళత్తూరు, పాతపాళ్లెం పంచాయతీల్లోని ఐదు కుగ్రామాలు వరద తాకిడికి గురయ్యాయి. పాడి ఆవులు, గేదెలు, మేకలు, కోళ్లు వరదలో కొట్టుకుపోవడంతో వాటిపై ఆధారపడి జీవించే కుటుంబాల రోదనలు మిన్నంటుతున్నాయి. వేల ఎకరాల్లో ఇసుక మేటలువేసి రైతులు పెద్దఎత్తున నష్టపోయారు. పూర్వవైభవం తీసుకురావాలంటే ఎకరాకు రూ.10-15 వేల వరకు ఖర్చవుతుందని బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు.

పాడిని నమ్ముకునే జీవితం.. పాడినే నమ్ముకుని జీవిస్తున్నాం. వరద నుంచి ప్రాణాలు కాపాడుకునేందుకు పక్కింటి మిద్దెపైకి చేరుకున్నాం. 15 ఆవులు వరదలో కొట్టుకుపోగా ఐదు కనిపించాయి. ఐదు పాలిచ్చే ఆవులు దూరం కావడంతో కుటుంబం వీధిన పడింది. **- కిరణ్‌కుమార్, కళత్తూరు ఎస్సీకాలనీ**



పెళ్లికి పోగేసిన నగదు గల్లంతు.. బీడీ కార్మికులుగా జీవిస్తున్నాం. 40 బస్తాల బియ్యం, పెద్దఎత్తున బీడీలు, కుమారుడి పెళ్లికి దాచుకున్న రూ.3 లక్షలు, 30 మేకలు వరదలో కొట్టుకుపోయాయి. **- లోకయ్య, కళత్తూరు ఎస్సీ కాలనీ**

బాధితులకు నిత్యావసరాలు అందిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే ఆదిమూలం, నరసింహయాదవ్, శంకర్‌రెడ్డి

విధుల్లో 300 మంది కార్మికులు

బాధిత గ్రామాల్లో పారిశుద్ధ్యం పూర్తిగా క్షీణించడంతో యుద్ధప్రాతిపదికన సహాయ చర్యలను చేపట్టారు. ఏర్పేడు, శ్రీకాళహస్తి, తొట్టంబేడు, నారాయణవనం, పిచ్చాటూరు మండలాల నుంచి 300 మంది పారిశుద్ధ్య కార్మికులను రప్పించారు.

నష్టతీవ్రత ఇలా..

■ ఐదు గ్రామాల్లో ఇప్పటికి 800 ఆవులు, గేదెలు మృతి చెందినట్లు అంచనాకు వచ్చారు. ■ ఎంఎపరాజులకండ్రిగ, ఎస్‌ఎల్‌పురం, మహదేవపురం గ్రామాల సమీపంలో 50 విద్యుత్తు నియంత్రికలు కొట్టుకుపోయాయి. 350 స్తంభాలు నేలకొరిగాయి. సరఫరా పునరుద్ధరణకు ట్రాన్స్‌కో సిబ్బంది రాత్రీపగలు మరమ్మతులు చేపట్టారు. సుమారు రూ.4 కోట్ల వరకు నష్టం జరిగి ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ తెలిపారు.

భారీగా ఉపకరణాలు..

వాషింగ్ మిషన్లు, ఫ్రిజ్‌లు, బీరువాలు, ఇతర పరికరాలు, ట్రాక్టర్‌లు, ఆటోలు, 200 వరకు ద్విచక్ర వాహనాలు కొట్టుకుపోయాయి. బియ్యం, వరి బస్తాలు తడిసిపోయాయి. పెళ్లిళ్లు, చదువుల కోసం దాచిన నగదు వరద పాలయింది.

ఇరిగేషన్ ఏఈపై వేటు

ఇరిగేషన్ ఏఈ బాబును కలెక్టర్ సస్పెండ్ చేశారు. చెరువుకు గండి పడిన నేపథ్యంలో ఆయన్ను విధుల నుంచి తప్పించారు.

తీరంలో.. తైలాన్వేషణ

15 ఏళ్ల తర్వాత చమురు నిక్షేపాల కోసం సర్వే

పరిశీలన: తీరం నుంచి 30-50 కి.మీ. దూరంలో

ఎక్కడెక్కడ: చిట్టమూరు, వాకాడు, కోట మండలాలు

వాకాడు ప్రాంతంలో బోర్ ద్వారా పరిశీలిస్తున్న ఓఎన్‌జీసీ ప్రతినిధులు

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సముద్ర తీర గ్రామాల్లో చమురు నిక్షేపాల అన్వేషణ కొనసాగుతోంది. ఓఎన్‌జీసీ సంస్థ ఈ అన్వేషణ సాగిస్తోంది. తీర మండలాలైన చిట్టమూరు, వాకాడు, కోట మండలాల్లో డ్రిల్లింగ్ జరుగుతోంది. ఇప్పటికే శ్రీకాళహస్తి, నాయుడుపేట ప్రాంతాల్లో పూర్తిచేయగా, చిల్లకూరు, సూళ్లూరుపేట, తడ ప్రాంతాల్లో డిసెంబరులోగా పూర్తి చేయనున్నారు. 15 ఏళ్ల తర్వాత మళ్లీ ఈ ప్రాంతాల్లో రెండోసారి అన్వేషణ ప్రారంభించారు. పేలుడు పదార్థాల ధాటికి కి.మీ. వరకు భూ ప్రకంపనలు వస్తుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

ఎలా తెలుస్తుందంటే..?

శాటిలైట్ పటాల సాయంతో ఈ అన్వేషణ సాగిస్తున్నారు. భూమిలోకి 60-70 అడుగుల వరకు బోరు వేసి పేలుడు పదార్థాలు పెడతారు. తద్వారా కి.మీ. పరిధిలోని నిక్షేపాలపై సమాచారం తెలుస్తుంది. పైభాగంలో నాలుగుచోట్ల జీపీఎస్ పరికరాలు ఉంటాయి.

కలెక్టర్ అనుమతితోనే: జిల్లాలో ఆయిల్ నిక్షేపాల సర్వేను కలెక్టర్ అనుమతితో చేస్తున్నాం. ప్రజలు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం. **- సుధీర్, శ్రీనివాసరావు, సంస్థ పీఆర్‌వోలు**

అటు ఖననం.. ఇటు తవ్వకం

శ్మశానాన్నీ వదలని ఇసుకాసురులు

తవ్వకాల్లో బయటపడిన పుర్రెలు, ఎముకలు, ఖననం చేసిన మృతదేహం

సువర్ణముఖి నదిలో ఇసుక తవ్వకాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ప్రస్తుతం నదిలో నీటి నిల్వలు ఉండటంతో భక్త కన్నప్ప వంతెనను ఆనుకుని ఉన్న శ్మశానంలో ఇసుకను యథేచ్ఛగా తవ్వేస్తున్నారు. మృతదేహాలను చాలావరకు అక్కడే ఖననం చేస్తుంటారు. వాటిని అలా పూడ్చేసి వెళ్లగానే ఇసుకాసురులు ఇలా తవ్వేస్తుండటంతో ఎముకలు, పుర్రెలు బయటపడుతున్నాయి. మృతదేహాలకు రెండో రోజున చేయాల్సిన కార్యక్రమాలకు వచ్చేవారు ఇక్కడి తవ్వకాలు చూసి తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. మృతదేహాలు బయటపడటం, వాటిని కుక్కలు లాక్కెళ్తుండటం వంటి ఘటనలతో పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. వీటిని నియంత్రించే దిశగా అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది. **- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

ఆర్జిత టికెట్ల రంగు మార్పు

స్పందనకు వందనం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆర్జిత సేవలతోపాటు దర్శనాల టికెట్లు తెలుపు రంగులో ఉండటంపై భక్తులు ఇబ్బందులు పడుతూ వచ్చారు. ఈ విషయమై గతనెల 10న 'భక్తులు తెల్లబోతున్నారు' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన ఆలయ ఈవో బాపిరెడ్డి భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా వివిధ రంగుల్లో టికెట్లు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా అంతరాలయం, శీఘ్ర దర్శనం, ప్రత్యేక దర్శనాలకు, అలాగే రూ.500, రూ.750, రూ.1500, రూ.2500, రూ.5 వేలు రాహు, కేతు పూజల టికెట్లు వివిధ రంగుల్లోకి తీసుకువచ్చారు.

వన్‌గ్రామ్ గోల్డ్‌తో బురిడీ

రూ.72 లక్షల రుణాలు పొందిన వైనం

చిన్నగొట్టిగల్లు, న్యూస్‌టుడే : చిన్నగొట్టిగల్లులోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో వన్‌గ్రామ్ గోల్డ్ నగలు పెట్టి రుణాలు పొందడంలో జరిగిన అవకతవకలు వెలుగులోకి వచ్చాయి. దీనిపై సింగిల్‌విండో అధ్యక్షుడు ముత్తం ప్రభాకర్ గురువారం చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ సీఈవోకు ఫిర్యాదు చేశారు. ఈనెల 4వ తేదీన డీసీసీబీ మేనేజర్ బంగారు నగలు పరిశీలించగా అందులో వన్‌గ్రామ్ గోల్డ్ నగలున్న 29 బ్యాగులు గుర్తించారు. వీటిద్వారా సుమారు రూ.72 లక్షల రుణాలు పొందారు. కె.రెడ్డమ్మ, సి.రుతున్ పేర్లతో 18.01.2025, 21.01.2025, 11.02.2025న వాటిని కుదువ పెట్టినట్లు వెల్లడైంది. 2020-25 ఆగస్టు వరకు జరిగిన లావాదేవీలపై సమగ్ర విచారణ చేయనున్నారు.

చేనేతలకు తుపాను సాయం

☛ 2413 మందికి లబ్ధి ☛ ఏం ఇస్తున్నారు: బియ్యం 50 కిలోలు, కిలో చొప్పున నూనె, కంది పప్పు, ఉల్లిగడ్డలు, చక్కెర, బంగాళాదుంపలు

చేనేతలకు నిత్యావసరాలు అందిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణ

వెంకటగిరి, న్యూస్‌టుడే: మొంథా తుపానుకి మగ్గం గుంతల్లోకి నీరు చేరడంతో చేనేతలు పనులు లేకుండా పస్తులు ఉండాల్సి వచ్చింది. వీరికి కూటమి ప్రభుత్వం అండగా నిలిచి తుపాను సాయం అందించేందుకు చర్యలు చేపట్టింది. ఈ మేరకు శుక్రవారం నుంచి జిల్లాలోని లబ్ధిదారులకు నిత్యావసరాలు పంపిణీ చేస్తున్నట్లు చేనేతశాఖ ఏడీ రామేష్ తెలిపారు.

కూటమి ప్రభుత్వం అండ.. గతంలో వైకాపా ప్రభుత్వం చేనేతలకు ఏటా రూ.24 వేలు ఇచ్చింది. తుపాను వంటి విపత్తులు ఏర్పడినప్పుడు ఎలాంటి నిత్యావసరాలు ఇచ్చిన దాఖలాల్లేవు. కూటమి ప్రభుత్వం చేనేతలకు ఏటా రూ.25 వేలు ఇస్తామని చెప్పడమే కాకుండా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తామని ప్రకటించింది. ప్రస్తుతం తుపాను బాధితులకు నిత్యావసరాలు అందిస్తోంది.

జీవన ప్రమాణం.. పింఛనుకు ఆధారం

బయోమెట్రిక్ వేస్తున్న పింఛనుదారు

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈపీఎఫ్‌వో పింఛనర్లు క్రమం తప్పక పింఛను పొందేందుకు.. తాము జీవించి ఉన్నామని తెలుపుతూ ఏటా వార్షిక జీవన ధ్రువీకరణ పత్రం (లైఫ్ సర్టిఫికెట్) సమర్పించాలి. ఇందుకు నవంబరు ఒకటో తేదీ నుంచి 30 వరకు గడువు ఉంటుంది. గతంలో బ్యాంకులకు వెళ్లి అక్కడ అధికారుల వద్ద సంతకం తీసుకుని లైఫ్ సర్టిఫికెట్‌ను ఈపీఎఫ్‌వో కార్యాలయానికి పంపేవారు. జీవన ప్రమాణ్ పోర్టల్ ద్వారా బయోమెట్రిక్, ఫేస్ అథెంటికేషన్ ద్వారా డిజిటల్ జీవనపత్రం సమర్పించే అవకాశం కల్పించారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి కేంద్ర రంగాలతో పాటు త్రివిధ దళాల్లో పనిచేసి ఉద్యోగ విరమణ చెందినవారు, ఆర్టీసీతో వివిధ సెక్టార్లలో పనిచేసి ఉద్యోగ విరమణ చెందినవారు సమర్పించాల్సి ఉంటుంది.

స్మార్ట్‌ఫోన్ ఉంటే ఇంటి నుంచే.. ఆధార్‌కు అనుసంధానమైన చరవాణిలో 'జీవన్ ప్రమాణ్' యాప్ డౌన్‌లోడ్ చేసుకుని, ముఖ ఆధారిత విధానంతో జీవన ప్రమాణపత్రాన్ని సమర్పించే అవకాశాన్ని కేంద్రం కల్పించింది.

జిల్లాలో ఈపీఎఫ్‌వో పింఛనుదారులు : 20 వేల మందికిపైగా

కౌశలం.. ఉపాధికి అభయం

ఉన్నచోటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

సర్వే నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బంది

చిత్తూరు (జిల్లా పంచాయతీ), తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: విద్యార్హత ఆధారంగా ఉన్నచోటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. కౌశలం పేరుతో నిరుద్యోగులకు అండగా నిలవనుంది. ఇప్పటికే సర్వే పూర్తి చేసి నిరుద్యోగుల వివరాలు నమోదు చేశారు. సచివాలయాల నుంచి వారికి త్వరలో పరీక్షలు నిర్వహించనున్నారు.

● ఈనెల 10న అన్ని వార్డు, గ్రామ సచివాలయాల్లో నమూనా స్కిల్ టెస్ట్ సచివాలయ ఉద్యోగులతో నిర్వహించి లోపాలను అధిగమించి అభ్యర్థులకు స్కిల్ టెస్ట్‌లు సమర్థంగా నిర్వహించేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి అందుకు అవసరమైన విధివిధానాలు, పరికరాలను సచివాలయాలకు చేరవేశారు.

సర్వే ఇలా..

■ గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ఇంటింటికీ వెళ్లారు. పద్దెనిమిదేళ్ల పైబడి పదో తరగతి, ఆపై చదువులు పూర్తిచేసిన నిరుద్యోగ యువత వివరాలు నమోదు చేశారు. విద్యార్హత, ఆసక్తి తదితర వివరాలు సేకరించారు.

■ విద్యార్హత ఆధారంగా ఏ రంగంలో ఆసక్తి ఉందో గుర్తించి అవసరమైన వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణకాలంలో వారికి కొంత మొత్తాన్ని ప్రోత్సాహకంగా ఇస్తారు.

■ పది, ఇంటర్, డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ, బి.టెక్, డిప్లొమా, ఐటీఐ చదివిన నిరుద్యోగులకు ప్రాథమికంగా స్కిల్‌టెస్ట్ నిర్వహిస్తారు. అందులో ప్రతిభ, ఆసక్తిని గుర్తించి తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అన్వేషిస్తారు. ప్రభుత్వం ద్వారా ఉచిత శిక్షణ ఇచ్చాక ఉద్యోగానికి తగిన అర్హతను నిర్ణయించి వర్క్‌ఫ్రం హోం ద్వారా స్థిర ఆదాయ పొందేలా చూస్తారు.

ఇలా కూడా నమోదవ్వొచ్చు..

సచివాలయ ఉద్యోగులతో సంబంధం లేకుండా నేరుగా నిరుద్యోగులే కౌశలంలో (http://gswsnbm.ap.gov.in/ BM/kavushalam) తమ వివరాలు నమోదు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది.

ఉమ్మడి జిల్లాలో నమోదు ఇలా..

జిల్లా	గుర్తింపు	నమోదు	పెండింగ్	శాతం
చిత్తూరు	1,12,572	65,467	47,105	58.15
తిరుపతి	1,39,668	1,18,000	21,668	85

టోకెన్లు పొందేందుకు వృద్ధుల ఇబ్బంది

☛ తితిదే ఆధ్వర్యంలో ఐ బ్యాంక్ స్థాపించండి

☛ డయల్ యువర్ ఈవోలో భక్తుల ఫిర్యాదు

మాట్లాడుతున్న ఈవో అనిల్‌కుమార్ సింఘాల్

తిరుమల, న్యూస్‌టుడే: వయోవృద్ధులు ఆధార్ అప్‌లోడ్ చేసేలోపు దర్శనం టోకెన్లు అయిపోతున్నాయని బెంగళూరుకు చెందిన హరిణి తితిదే ఈవో అనిల్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈవో స్పందిస్తూ భక్తులు రిజిస్ట్రేషన్ సమయంలోనే డేటా పొందుపరిచి టికెట్లు బుక్ చేసే సమయంలో మళ్లీ ఆధార్ అప్‌లోడ్ కాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. శుక్రవారం స్థానిక అన్నమయ్య భవనంలో తితిదే డయల్ యువర్ కార్యక్రమం జరిగింది. 17 మంది భక్తులు వివిధ సమస్యలను ఫోన్ ద్వారా ఈవో దృష్టికి తీసుకొచ్చారు.

■ ఆన్‌లైన్‌లో శ్రీనివాస దివ్యానుగ్రహ హోమం బుక్ చేసుకునేందుకు తల్లిదండ్రులకు మాత్రమే అవకాశం ఉందని, పిల్లలకు రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు జారీచేయాలని, తిరుపతిలో ఎస్ఎస్‌డీ టోకెన్లు ఉదయం పూట ఇవ్వాలని తిరుపతికి చెందిన మునిలక్ష్మి కోరారు. ఈవో స్పందిస్తూ ఎస్ఎస్‌డీ టోకెన్ల జారీ సమయం మార్పుపై కమిటీ పరిశీలిస్తోందన్నారు. హోమం టికెట్లు పూర్తి కుటుంబానికి కేటాయించే విషయం పరిశీలిస్తామన్నారు.

■ తితిదే ఆధ్వర్యంలో ఐ బ్యాంక్ స్థాపిస్తే శ్రీవారి భక్తులు పెద్దసంఖ్యలో నేత్రదానం చేస్తారని కావలికి చెందిన రవికుమార్ సూచించారు. ఈవో స్పందిస్తూ సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తామన్నారు.

■ 'ఇంజినీరింగ్ విభాగంలో ఖాళీలు త్వరలోనే భర్తీ చేస్తామని, ప్రత్యేక ప్రతిభావంతులకు ఆఫ్‌లైన్ కోటా పెంచుతామని, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ టోకెన్ల జారీపై తితిదే బోర్డు కమిటీని ఏర్పాటు చేసింద'ని భక్తుల మరిన్ని ప్రశ్నలకు ఈవో సమాధానమిచ్చారు. తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి, సీవీఎస్‌వో మురళీకృష్ణ, సీఈ సత్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

వందే.. మాతరం

తిరుపతి ఎంజీఎం నగరపాలక ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం వందేమాతరం గీతం మార్మోగింది. విద్యాశాఖ అధికారి కేవీఎన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. **- న్యూస్‌టుడే, తిరుపతి విద్య**

104FM Tirupati ఈ FM 104 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజి స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈఎఫ్ఎమ్ సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008555167, 9154991499

ఎస్వీయూలో చిరుత సంచారం

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీ యూనివర్సిటీ ఆవరణలో శుక్రవారం సాయంత్రం అకస్మాత్తుగా చిరుత కనిపించడంతో వర్సిటీ ఆవరణలోని విద్యార్థులు, సిబ్బంది భయభ్రాంతులకు గురయ్యారు. ఐ బ్లాక్ సమీపంలో నూతన భవనాన్ని నిర్మిస్తున్నారు. ఇక్కడ చిరుత రాకను గుర్తించిన ఓ శునకం గట్టిగా మొరగడంతో దాన్ని చిరుత తరుముకుంటూ పొదల్లోకి వెళ్లింది. దీంతో విద్యార్థులు, సిబ్బంది బయట తిరగరాదంటూ వర్సిటీ భద్రతా సిబ్బంది హెచ్చరికలు చేసింది.

ప్రత్యామ్నాయమే శరణ్యం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ (ఏపీసీడ్స్) ప్రత్యామ్నాయ రకాలపై దృష్టి సారించాల్సిన పరిస్థితి తప్పడం లేదు. దాదాపు పాతికేళ్లుగా కొన్ని సార్లు నష్టాలు మూటగట్టుకున్నా ఎలాగో నెట్టుకుంటూ వస్తోంది. అయితే ఈ ఏడాది పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఇక్కడి విత్తనాలు తీసుకునే రైతులు కరవయ్యారు.

నిల్వఉన్న కేఎన్ఎం 1638 ధాన్యం

వీడని నష్టాలు: రబీ సీజన్ ప్రారంభంలో ఏపీసీడ్స్ అటు రైతులు, ఇటు డీలర్లతో కిటకిటలాడేది. ఇప్పుడా పరిస్థితి లేకుండాపోయింది. ఏటా 40 వేల క్వింటాళ్ల ధాన్యం రకాలను అవలీలగా విక్రయిస్తూ వచ్చిన సంస్థ ప్రస్తుతం వందల క్వింటాళ్ల ధాన్యం అమ్ముకోలేక పోతోంది. గతేడాది 1010 రకాలు మిగిలి పోవడంతో సంస్థకు రూ.2 కోట్ల మేర నష్టం వాటిల్లింది. ప్రస్తుతం సీజన్ పూర్తి కావస్తున్నా కేఎన్ఎం 1638 ధాన్యం నిల్వలు అమ్ముకోలేని పరిస్థితి.

తెలంగాణతో పోటీకి విలవిల: తెలంగాణ వరి వంగడాలతో ఏపీసీడ్స్ చేష్టలుడిగి చూస్తోంది. డీలర్లకు అక్కడి కంపెనీలు ఎక్కువ కమిషన్ ఇవ్వడం, రైతుల విషయానికి వస్తే ధరల్లో కిలో ధాన్యం రూ.10 మేరకు వ్యత్యాసం ఉండటంతో రైతులందరూ ప్రైవేటు డీలర్ల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్ దృష్ట్యా ఏపీసీడ్స్ రైతులకు అవసరమైన జనుములు, పిల్లిపెసర వంటి విత్తనాలు అందుబాటులోకి తీసుకువచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. విజయవాడ నుంచి అనుమతులు రాగానే వీటిని కార్యాచరణలోకి తీసుకువస్తామని జిల్లా మేనేజరు జగదీష్ తెలిపారు.

(c) eenadu

సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల, తిరుపతి (టీటీడీ), న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. గురువారం శ్రీవారిని 61,718 మంది దర్శించుకున్నారు. రూ.3.52 కోట్ల హుండీ కానుకలు లభించాయి. 20 వేల టోకెన్ల జారీ: తిరుమలలోని శ్రీని వాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద శుక్రవారం 20 వేల సర్వదర్శన టోకెన్లు జారీ చేశారు. వీటికి శనివారం వేకు వజామున 3 గంటల నుంచి దర్శనం జరుగుతుంది. శ్రీవారి మెట్టు మార్గం భక్తులకు 2 వేల టోకెన్లు జారీ చేశారు.

నేడు సంకటహర గణపతి వ్రతం

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీ వర సిద్ధి వినాయకస్వామి వారి ఆలయంలో సంకటహర చతుర్థి సందర్భంగా శని వారం ఉదయం, సాయంత్రం ఆస్థాన మండపంలో సామూహిక సంకటహర గణపతి వ్రతాన్ని నిర్వహించనున్నట్లు ఈవో పెంచల కిషోర్ శుక్రవారం తెలిపారు. సాయంత్రం స్వామివారికి స్వర్ణ రథోత్సవం ఉంటుందన్నారు.

రేపు కత్తిసాము జిల్లా జట్టు ఎంపిక

తిరుపతి (క్రీడలు), న్యూస్‌టుడే: కత్తిసాము(ఫెన్సింగ్) జిల్లా జట్టు ఎంపిక పోటీలను ఆదివారం నిర్వహించనున్నట్లు ఉమ్మడి చిత్తూరు జిల్లా ఫెన్సింగ్ సంఘం నిర్వాహకులు సి.గీత, కార్యదర్శి దిలీప్ కుమార్ తెలిపారు. తిరుపతి తిలక్‌రోడ్డులోని శ్రీదేవి కాంప్లెక్స్‌లో ఉన్న ఫెన్సింగ్ శిక్షణ కేంద్రంలో ఆదివారం ఉదయం 9.30 గంటలకు ఎంపిక పోటీలు జరుగుతాయని వివరించారు. మరిన్ని వివరాలకు 95731 44231 నంబరును సంప్రదించాలన్నారు.

డిసెంబరు 13న జాతీయ లోక్‌అదాలత్

చిత్తూరు (న్యాయవిభాగం), న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని అన్ని న్యాయస్థానాల్లో డిసెంబరు 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నామని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.ఎన్.భారతి పేర్కొన్నారు. ప్రమాద బీమా, బ్యాంకు, సివిల్, చెక్‌బౌన్స్, రెవెన్యూ తదితర కేసులను పరిష్కరించుకోవచ్చని చెప్పారు.

శ్రీశైలం దర్శన ప్యాకేజీ

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: కార్తిక మాసాన్ని పురస్కరించుకొని ఏపీ పర్యాటక శాఖ తిరుపతి, పరిసర ప్రాంతాల భక్తుల కోసం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించింది. తిరుపతి నుంచి మహానంది మీదుగా శ్రీశైలం వరకు ప్రత్యేక నాన్ ఏసీ మినీ బస్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చింది. తిరుపతి నుంచి శ్రీశైలం ప్యాకేజీలో భాగంగా పెద్దలకు రూ.4310 చెల్లిస్తే రవాణా సౌకర్యంతో పాటు భోజనం, వసతి సౌకర్యాలు కల్పిస్తారు. ఈ ప్యాకేజీలో నవంబర్ 9వ తేదీ, 16వ తేదీన తిరుపతి నుంచి శ్రీశైలానికి బస్సులు నడపుతున్నట్లు పర్యాటక శాఖ డీవీఎం శ్రీనివాసరావు తెలిపారు. మరిన్ని వివరాలకు 98480 07033, 98488 02099 లను సంప్రదించాలని ఆయన సూచించారు.

సంబరమైనా.. సంతోషమైనా..

ఆకాశమే హద్దుగా ఆనందోత్సవాలు | **కార్యక్రమాల నిర్వహణలో ఐఐటీయన్ క్లబ్ జోష్**

ఏర్పేడు, న్యూస్‌టుడే: కాలానుగుణంగా సాంకేతిక నైపుణ్యాల వృద్ధి చేసుకుంటూనే సంస్కృతి, సంప్రదాయాలు మనసుకు హత్తుకునేలా చేసేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు తిరుపతి ఐఐటీ విద్యార్థులు. దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన విభిన్న సంప్రదాయాలను పరిచయం చేస్తూ అందరినీ భారతీయ కుటుంబమని ఐక్యత చాటుతున్నారు. ఈ నేపథ్యంలో తరగతులు ముగిసిన తర్వాత, సెలవురోజుల్లో పాఠశాలన్ని గుర్తుచేసుకోవడంతో పాటు యువతరం కెవ్వుమనేలా సంబరాలు జరుపుకొంటున్నారు.

సాంస్కృతిక సంబరాల నిర్వహణకు వీలుగా తిరుపతి ఐఐటీ కల్చరల్ పేరుతో ప్రత్యేక క్లబ్‌ను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే ఏటా క్లబ్ నిర్వహణ కమిటీని విద్యార్థులే ఎన్నుకుంటారు. ఐఐటీలోకి అడుగుపెట్టే నూతన విద్యార్థులకు స్వాగతం పలకడం మొదలు పట్టభద్రులకు వీడ్కోలు పలికే వరకు ఏడాది పొడవునా కార్యక్రమాలు, పర్వదినాలను వారి ఆధ్వర్యంలోనే చేపడుతున్నారు. దేశంలోని వివిధ ఐఐటీల మధ్య జరిగే సాంస్కృతిక పోటీల్లోనూ పాల్గొంటూ ఉత్తమ ప్రతిభను కనబరిచేలా నిత్యం శిక్షణ పొందుతున్నారు.

నూతన కమిటీ ఏర్పాటు

తిరు ఉత్సవ్-2026 నిర్వహణకు ఇప్పటికే ఐఐటీ విద్యార్థులు నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఆహారం, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రముఖులకు ఆహ్వానం, పలు రకాల ఈవెంట్‌ల నిర్వహణకు నూతన కమిటీ ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసింది. గతం కంటే విన్నూతంగా తిరుత్సవ్ నిర్వహణకు శ్రీకారం చుట్టింది.

నిత్యం పండుగ వాతావరణమే..

బతుకమ్మ, దీపావళి, వినాయక చవితి, హోలీ, దసరా, క్రిస్మస్, ఓనం, ఉగాది వంటి పర్వదినాలతో పాటు గర్బా, మెహందీ నైట్, మీట్ సరిగమ్, ఎత్నిక్ పార్టీ నైట్, రక్షాబంధన్ సంబరాలు జరుపుతున్నారు. నోరూరించే పలు రకాల వంటలను తయారు చేసేలా ఈ పోటీ, కుకింగ్ క్లబ్ పోటీలు, స్నేహబంధం మరింత బలపడేలా టగ్ ఆఫ్ వార్, చిత్తు పేపర్‌తో బొమ్మల తయారీ వంటి వివిధ రకాల సంబరాలతో నిత్యం సందడి చేస్తున్నారు.

దీపావళి ఉత్సవంలో విద్యార్థులు

అతిపెద్ద పండుగగా తిరుత్సవ్

ఐఐటీలో ఏటా అతిపెద్ద పండుగగా విద్యార్థులు తిరు ఉత్సవ్ నిర్వహిస్తుంటారు. అన్ని విద్యాసంస్థల విద్యార్థులకు స్వాగతం పలకడంతో పాటు పలు రకాల సాంకేతిక పోటీలు నిర్వహిస్తారు. మ్యూజిక్, డ్యాన్స్, ఫ్యాషన్‌షో, డ్రోన్, రోబోల ప్రదర్శన, నూతన సాంకేతిక నైపుణ్యాలతో రూపొందించిన యంత్రాల ప్రదర్శనలు చేపడుతుంటారు. మూడురోజుల పాటు జరిగే ఈ కార్యక్రమానికి ప్రముఖ పారిశ్రామికవేత్తలు సైతం హాజరై ఐఐటీలో ఒప్పందాలు చేసుకోవడమే కాకుండా, విద్యార్థుల సంబరాల్లో భాగస్వాములవుతారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

ఆర్య వైశ్య కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు ఆర్య వైశ్య కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాల ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' ఆర్య వైశ్య కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. తిరుపతి, దేవేంద్ర థియేటర్ రోడ్డు, రైల్వే కాలనీలోని ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (08 నవంబరు 2025, శనివారం), రేపు (09 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు: 91547 72006, 91543 66099 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు

• ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

పుత్తూరు కమిషనర్‌పై బదిలీ వేటు

పుత్తూరు, న్యూస్‌టుడే: పుత్తూరు మున్సిపల్ కమిషనర్ మంజునాథగౌడ్‌పై బదిలీ వేటు పడింది. ఆయనను కర్నూలు జిల్లా నందికొట్కూరు మున్సిపాలిటీ మేనేజరుగా బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కావలి మున్సిపాలిటీలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న నాగేశ్వరరావును కమిషనర్‌గా నియమించారు. ఆయన వచ్చే వారంలో బాధ్యతలు స్వీకరించనున్నారు.

నాయుడుపేట జీఎంఆర్ నగర్ వద్ద వెళ్తున్న బెంగళూరు వాసులు

లోకకల్యాణం కోసం శబరిమలకు పాదయాత్ర

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: లోకకల్యాణం, శాంతి, సుభిక్షంతో పంటలు బాగాపండి దేశ ప్రజలు సంతోషంగా జీవనం సాగించాలని బెంగళూరు వాసులు కాశీ నుంచి శబరిమలైకు పాదయాత్ర చేస్తున్నారు. 13 మంది వ్యాపారులు, విశ్రాంత వైద్యులు కలిసి ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాశీ నుంచి 29 రోజుల కిందట పాదయాత్రగా నడిచి ఛత్తీస్‌గఢ్, తెలంగాణ మీదుగా నాయుడుపేటకు శుక్రవారం చేరుకున్నారు. శనివారం శ్రీకాళహస్తికి చేరుకుని శివయ్యను దర్శనం చేసుకుంటామని అన్నారు.

జిల్లాకు బ్రీత్ అనలైజర్లు

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడిపితే శ్వాస విశ్లేషక పరికరాల(బ్రీత్ అనలైజర్లు) ద్వారా గుర్తించి కేసులు నమోదు చేస్తామని ఎస్పీ సుబ్బరాయుడు హెచ్చరించారు. శుక్రవారం సబ్ డివిజన్ పోలీసులు, ట్రాఫిక్ సిబ్బందికి బ్రీత్ అనలైజర్లను అందజేశారు. విధిగా తనిఖీలు నిర్వహించి నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. అదనపు ఎస్పీ రవి మనోహరాచారి, డీఎస్పీ భక్తవత్సలం, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

బ్రీత్ అనలైజర్ కిట్ అందజేస్తున్న ఎస్పీ సుబ్బరాయుడు

ర్యాలీ ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో బాలకృష్ణ నాయక్ తదితరులు

పరీక్షలు చేయించుకోండి.. క్యాన్సర్‌ను గుర్తించండి

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: 40 ఏళ్లు దాటిన ప్రతి మహిళ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకుని ముందస్తుగా వ్యాధిని గుర్తించాలని డీఎంహెచ్‌వో బాలకృష్ణ నాయక్ పిలుపునిచ్చారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా డీఎంహెచ్‌వో కార్యాలయం వద్ద అవగాహన ర్యాలీని ప్రారంభించారు. డీఐవో శాంతకుమారి, డీఎల్‌వోటీ శైలజ, డీఎస్‌వో మురళీకృష్ణ, పీవో రెడ్డిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

RASMECC & SARC బ్రాంచ్ - 05257, రేణిగుంట రోడ్డు, తిరుపతి, తిరుపతి జిల్లా

స్వాధీనత ప్రకటన (లాంఛనాత్మక)

(Under Rule 8(1) (స్థిరాస్తి కొరకు)

ఖాతా నెం.: 37083612334

ఇందుమూలముగా, భారతీయ స్టేట్ బ్యాంక్, RASMECC & SARC బ్రాంచ్, తిరుపతి వారి యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 ప్రకారం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుకొనవలసిన సెక్షన్ 13(12) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొంటూ నోటీసులో తెలిపిన ఋణం మొత్తం తేది.09-07-2025 నాటికి రూ.11,35,055/- (అక్షరాల పదకొండు లక్షల ముప్పై ఐదు వేల యాభై ఐదు రూపాయలు మాత్రమే) మరియు వగైరాలను తిరిగి చెల్లించవలసినదిగా

ఋణగ్రహీత: శ్రీ పిడతల విజయరాకేష్ రెడ్డి, తండ్రి: రాజమోహన్ రెడ్డి,
చిరునామా-1: డి.నెం.53-1-7ఎ, క్లఫ్‌పేట 1వ లైన్, ఎస్కోల్ చర్చ్ వెనుక, ఒంగోలు-523001
చిరునామా-2: శ్రీ పిడతల విజయరాకేష్ రెడ్డి,
అబూహలీఫా, బ్లాక్-1, ముదార్ బిన్ నెజార్ వీధి, భవనం నెం.61, 3వ అంతస్తు, ఫ్లాట్ నెం.10, కువైట్
చిరునామా-3: శ్రీ పిడతల విజయరాకేష్ రెడ్డి, తండ్రి: రాజమోహన్ రెడ్డి,
డి.నెం.1-67, రాయచోటి రోడ్డు, టి సుండుపల్లి-516130, అన్నమయ్య జిల్లా.

వారిని కోరుతూ తేది.09.07.2025 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది. సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపులో సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా సదరు నోటీసు ద్వారా కోరియున్నారు. ఋణగ్రహీత బకాయి సొమ్మును చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్ యొక్క రూల్ "8"తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద తనకు లభించిన అధికారాలను వినియోగించుకొంటూ దిగువ వివరించిన ఆస్తిని తేది.03.11.2025 న దిగువ సంతకందారు స్వాధీనత తీసుకొన్నారని ఋణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది. ముఖ్యంగా ఋణగ్రహీత / హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా, సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనను ఋణం మొత్తం రూ.11,35,055/- మరియు తేది.09.07.2025 నుండి తదుపరి వడ్డీ మరియు ఖర్చులు మొ॥నవి కలిపి భారతీయ స్టేట్ బ్యాంక్, RASMECC & SARC బ్రాంచ్, తిరుపతి వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.
ఋణగ్రహీత/హామీదారు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

స్థిరాస్తి వివరములు

తేది.17.08.2017 నాటి డాక్యుమెంట్ నెం.3614/2017 ప్రకారం శ్రీ పి.విజయరాకేష్ రెడ్డి, తండ్రి: రాజమోహన్ రెడ్డి గారి పేరున గల ఆస్తి:
చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, తిరుపతి, రేణిగుంట సబ్-జిల్లా, రేణిగుంట మండలం, నెం.4, కొత్తపాలెం గ్రామ ఖాతాల సర్వే నెం.121/2B, 121/3, 121/4A, 121/4B, 121/4C, 121/5B1, 122/3, 122/4, 122/5A, 122/5B, 122/6A, 122/6B, 122/6C2, 122/9B, 122/11A, 122/11Bల విస్తీర్ణం 5.78 సెంట్లు నుండి TUDA తిరుపతి L.P.No.22/G1/2015, తేది. 28-05-2015 తేదీన "శ్రీవారి మెడోస్" లేఅవుట్ పేరుతో ప్లాట్ నెం.30లో ఆమోదించబడింది.
హద్దులు: తూర్పు: 40 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.29లో స్థలం, పడమర: ఇతరుల భూమి, ఉత్తరం: 40 అడుగుల వెడల్పు రోడ్డు.
కొలతల మధ్యలో:
తూర్పు నుండి పడమర ఉత్తరం వైపు 73.10 అడుగులు లేదా 22.51 మీటర్లు
తూర్పు నుండి పడమర దక్షిణం వైపు 73 అడుగులు లేదా 22.265 మీటర్లు
ఉత్తరం నుండి దక్షిణం తూర్పు వైపు 66.6 అడుగులు లేదా 20.282 మీటర్లు
ఉత్తరం నుండి దక్షిణం పడమర వైపు 66.66 అడుగులు లేదా 20.282 మీటర్లు.
మొత్తం 4882.09 చదరపు అడుగులు లేదా 542.45 చదరపు గజాలు లేదా 135.61 అంకణాలు.

తేది: 03.11.2025, ప్రదేశం : తిరుపతి సం/-అధీకృత అధికారి, RASMECC&SARC

విజయాల వర్ణిక.. నైపుణ్యాల చరిష్మా

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: జిల్లా విద్యార్థినులు ప్రతిభతో మెరిశారు. న్యూఢిల్లీలో జరుగుతున్న సైన్స్ ఎక్స్‌పోజర్ ఎడ్యుకేషనల్ టూర్‌లో పాల్గొంటున్నారు. రేపటితో ముగియనున్న మూడురోజుల పర్యటనలో విజ్ఞాన సదస్సుల్లో వారు పాల్గొననున్నారు. వీరిద్దరూ రాష్ట్రం నుంచి ఎంపికైన 52 మంది విద్యార్థులతో కలిసి నాసా ఇండియా బృందంతో సమావేశం కానున్నారు. రష్యన్ సెంటర్ ఆఫ్ సైన్స్ కల్చర్, నేషనల్ సైన్స్ మ్యూజియం, నెహ్రూ ప్లానిటోరియం సందర్శించనున్నారు. ఇందులో తిరిగే ఎస్ఈఐసీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని మేధ దత్తసాయి చరిష్మా, నాయుడుపేటలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని వనం వర్ణిక ప్రతిభ కనబరిచారు.

శ్రుతిశర్మ: • ప్రాథమిక అక్షరాస్యత సంఖ్యాశాస్త్రంపై విజయవాడలో నిర్వహించిన సదస్సులో ప్రతిభ చాటింది. నేషనల్ స్పేస్ డే జిల్లాలో మొదటి బహుమతి. • కళా ఉత్సవ పోటీల్లో ప్రతిభ • పెన్సిల్ ఆర్ట్ జిల్లాస్థాయిలో విజేత • స్టేట్ లెవల్ స్కూల్ ఫెడరేషన్ గేమ్స్‌లో షటిల్ బ్యాడ్మింటన్‌లో రాష్ట్రస్థాయి బహుమతి • శాస్త్రీయ నృత్యంలో రాణింపు.

దత్తసాయి చరిష్మా: జిల్లాస్థాయిలో ఈ ఏడాది అక్టోబర్ 17న జరిగిన సైన్స్ సెమినార్‌లో మొదటి స్థానం. • 2025-26లో ఇస్రో నిర్వహించిన స్పేస్ వీక్ పోటీల్లో ప్రథమ బహుమతి. • 2024లో జిల్లాస్థాయిలో జరిగిన జాతీయస్థాయి పర్యావరణ ప్రతిభ పోటీల్లో మొదటి స్థానం. • ఈ ఏడాది ఫిబ్రవరిలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేత. • తెలుగుభాషా ఉద్యమ సమితి 2023లో నిర్వహించిన ఉగాది వేడుకల్లో బహుమతి.

తక్కువ ధరకే వాహనాలిస్తామని టోకరా

• రూ.40 లక్షల వసూలు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: తక్కువ ధరకే వస్తువులు, ఎలక్ట్రానిక్స్ యంత్రాలు, వాహనాలు ఇస్తామని ప్రజలను నమ్మించి రూ.40 లక్షలు పైగా వసూలు చేసి.. మోసం చేసిన ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. బాధితుల ఫిర్యాదుతో నగదు వసూలు చేసిన బాలాయపల్లికి చెందిన గురుప్రసాద్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. వివరాల మేరకు... ఈయన మొదట్లో ఓ స్వచ్ఛంద సంస్థ పేరుతో పేదలకు సాయం చేస్తున్నట్లు ప్రచారం చేసుకున్నారు. పలువురికి సాయం చేస్తున్నట్లు ప్రజలను నమ్మించారు. తర్వాత కార్లు, మోటారు సైకిళ్లు, ట్రాక్టర్లను వాయిదాల పద్ధతిలో తక్కువ ధరకే ఇస్తామని నగదు వసూలు చేశారు. వాహనాలు కాలయాపన చేయడంతో మోసపోయామని గ్రహించిన నాయుడుపేట, బాలాయపల్లి, డక్కిలి, నెల్లూరు, తిరుపతి ప్రాంతాల బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతన్ని అదుపులోకి విచారిస్తున్నట్లు సీఐ బాబి తెలిపారు.

శబరిమలకు 60 ప్రత్యేక రైళ్లు

విజయవాడ (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం విజయవాడ మీదుగా 60 ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. 07101/07102, 07103/07104, 07105/07106 రైళ్లు షెడ్యూల్ చేసినట్లు వెల్లడించారు.

గోడప్రతుల ఆవిష్కరణ

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: మదనపల్లె సమీపంలోని (మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీలో డిసెంబర్ 5, 6న దేశవ్యాప్తంగా పాలిటెక్నిక్ లెక్చరర్ల కోసం ఆటోకం బెస్ట్ ఎడ్యుకేషన్‌పై రెండురోజుల కార్యశాల నిర్వహించనున్నారు. తిరుపతిలోని కార్యాలయంలో శుక్రవారం కార్యక్రమ గోడప్రతులను రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ తిరుపతి రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఎ.నిర్మల్ కుమార్ ప్రియా, అసిస్టెంట్ డైరెక్టర్ కె.ప్రకాష్ కుమార్ ఆవిష్కరించారు. మిట్స్ ప్రతినిధులు జి.శ్రీనివాసులు, కేపండీ రియాజ్ అలీ పాల్గొన్నారు.

కార్యక్రమంలో నిర్మల్‌కుమార్ ప్రియా, ప్రకాష్ కుమార్, మిట్స్ ప్రతినిధులు శ్రీనివాసులు, రియాజ్ అలీ

నెయ్యి కల్తీకి రసాయనాలు సరఫరా చేసిన వ్యక్తి అరెస్టు

అజయ్ కుమార్ సుగంధ్

ఈనాడు- తిరుపతి: న్యూస్‌టుడే, తిరుపతి (నేర విభాగం): శ్రీవారి లడ్డూల తయారీలో కల్తీ నెయ్యికి రసాయనాలు సరఫరా చేసిన దిల్లీకి చెందిన అజయ్‌కుమార్ సుగంధ్(56)ను శుక్రవారం రాత్రి సిట్ అధికారులు అరెస్టు చేశారు. ఈ వ్యవహారంలో భోలేబాబా డెయిరీకి నాలుగేళ్లపాటు రసాయనాలను దిల్లీ నుంచి ఉత్తరాఖండ్‌కు డ్రమ్ముల్లో పంపి రూ.కోట్లు ఆర్జించినట్లు విచారణలో తేలింది. దర్యాప్తులో తన పాత్ర తేలుతుందని భావించిన ఆయన చరవాణిని ధ్వంసం చేసినట్లు గుర్తించారు.

Union Bank of India యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రీజనల్ కార్యాలయం, SVU క్యాంపస్, తిరుపతి. ఫోన్ : 93218 23026

ఇ-వేలం అమ్మకం ప్రకటన (చర / స్థిరాస్తుల అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 ప్రకారము హామీగా పెట్టిన స్థిర ఆస్తుల విక్రయానికి 15 రోజుల నోటీసు
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6) తో చదివే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిర ఆస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకపు నోటీసు.
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారి స్వాధీనంలోకి తీసుకోబడినదైన సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు పెట్టిన/ఛార్జి చేయబడిన ఈ కింద పేర్కొన్న స్థిర ఆస్తిని, సంబంధిత రుణగ్రహీతల నుంచి బ్యాంక్/సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయిపడిన మొత్తాన్ని ఈ దిగువ తెలిపిన విధంగా భవిష్యత్తు వడ్డీ మరియు లీగల్ ఇతర ఖర్చులతో కలిసి తిరిగి రాబట్టుటకు "ఎక్కడ ఎలా ఉన్నది అలాగే", "అక్కడ ఏమి ఉన్నది అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా " అను ప్రాతిపదికపై తేదీ:11-12-2025, మధ్యాహ్నం 12.00 గం.ల నుంచి 5:00 గం.ల వరకు బహిరంగ ఇ-వేలం ద్వారా సెక్యూరిటీ క్రెడిటార్ విక్రయించెదరని ప్రత్యేకించి ఈ కింద పేర్కొన్న రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

ఖాదీ కాలనీ బ్రాంచ్ (25711), తిరుపతి, కెన్స్ గ్రాండ్ రెసిడెన్సీ, రామచంద్రానగర్, తిరుపతి-517507. ఫోన్ నెం. : 8356825711

1) ఋణగ్రహీత, సహ-దరఖాస్తుదారుల పేర్లు మరియు చిరునామా : 1(ఎ) శ్రీమతి గాజుల యశశ్విని, భర్త : ఆర్.బాలాజీ, ఇంటి నెం.6-8-1152, శ్రీ రామచంద్ర మిషన్ ఎదురుగా, కపిలతీర్థం దగ్గర, కె.టి.రోడ్, తిరుపతి, తిరుపతి జిల్లా-517501 1(బి) శ్రీ రావూరి బాలాజీ, తండ్రి : ఆర్.వెంకట స్వామి, ఇంటి నెం.6-8-1152, శ్రీ రామచంద్ర మిషన్ ఎదురుగా, కపిలతీర్థం దగ్గర, కె.టి.రోడ్, తిరుపతి, తిరుపతి జిల్లా-517501
బకాయి మొత్తం : 30.09.2025 నాటికి రూ.40,67,953.30 పై మరియు తదుపరి వడ్డీ& ఖర్చులు)
స్థిరాస్తి వివరములు : తిరుపతి జిల్లా, తిరుపతి సబ్-జిల్లా, తిరుపతి అర్బన్ మండలం, ఉపాధ్యాయ నగర్ దగ్గర, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర నగర్ లే అవుట్, నెం.9 అక్కారంపల్లి గ్రామ ఖాతాలు, క్రొత్త టి.యస్.నెం.11/2బి/2ఎ7, ప్లాటు నెం.82, డి.నెం.22-8-100/501గా గల 3180 చ.అ.లు విస్తీర్ణం రెసిడెన్షియల్ భూమి నందు అపార్ట్‌మెంట్ మరియు 1310 చ.అ.ల ఫ్లాటు సూపర్ బిల్టప్ ఏరియా కలిగి, 35.33 చ.గ.లు అవిభాజ్యపు వాటాతో గల వజ్ర కవచ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్ నందు 5వ అంతస్తులోని ఫ్లాటు నెం.501 యావదాస్తి గాజుల యశశ్విని గారికి చెందినది.
అపార్ట్‌మెంట్ హద్దులు : తూర్పు : సర్వే నెం.11/2బి2 లోని ఇతరులకు చెందిన భూమి, పడమర : 40 అడుగులు వెడల్పు రోడ్డు, ఉత్తరం : బయ్యాల భాస్కర్ గారికి చెందిన ప్లాటు నెం.81, దక్షిణం : బి.మనోరమ గారికి చెందిన ప్లాటు నెం.83.
ఫ్లాట్ హద్దులు : తూర్పు : కారిడార్ మరియు ఫ్లాటు నెం.502, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై.
రిజర్వు ధర : రూ.31,25,000.00 ధరావత్తు : రిజర్వు ధరలో 10% బిడ్ పెంపుదల మొత్తం : రూ.31,250.00

టి.కె.స్ట్రీట్ బ్రాంచ్ (26781), హెచ్.నెం.8-3-310, కొత్తవీధి, టి.కె.స్ట్రీట్, తిరుపతి, తిరుపతి జిల్లా, ఎ.పి-517501, సెల్ : 8356826781

2) ఋణగ్రహీత, సహ-దరఖాస్తుదారుల పేర్లు మరియు చిరునామా : 1(ఎ) శ్రీ కోట లక్ష్మి, భర్త: కోట చెంగలరాయులు, 1(బి) శ్రీ కోట భాగ్యలక్ష్మి, భర్త : కోట సుబ్రహ్మణ్యం, 1(సి) శ్రీ కోట చెంగలరాయులు, తండ్రి: కె.సుబ్రమణ్యం, అందరి నివాసం : డి.నెం.16-1-73, కర్ణాల వీధి, తిరుపతి-517501.
2. లేటు కోట చెంగలరాయులు మరణించినారు కావున వారి చట్టరీత్యా వారసులుగా ప్రాతినిధ్యం వహిస్తున్నవారు
2.ఎ.) శ్రీమతి కోట లక్ష్మి (భార్య), 2.బి.) శ్రీ కోట విష్ణువర్ధన్ (కుమారుడు), 2.సి.) శ్రీ కోట లోకేష్ (కుమారుడు) మరియు ఇతరులు
బకాయి మొత్తం : 30.09.2025 నాటికి రూ.26,27,530.32 పై మరియు తదుపరి వడ్డీ& ఖర్చులు)
స్థిరాస్తి వివరములు : తిరుపతి జిల్లా, తిరుపతి సబ్-జిల్లా, తిరుపతి టౌన్ మరియు అర్బన్ మండలం, వార్డు నెం.16, కస్తూరిబాయి సందు, టి.ఎస్.నెం.4446, డి.నెం.16-33-ఎన్1-43 (పాత డి.నెం.16-5-401/సి1) లోని 1440.125 చ.అ.లు చ॥అ॥లు విస్తీర్ణంలో గల నివసిత భూమి మరియు భవనము (క్రింది +మొదటి అంతస్తు) కె.లక్ష్మి గారికి చెందినది.
హద్దులు: తూర్పు: భూమి మరియు సాదుము వాండ్ల స్థలము, పడమర: ఆర్.మునెమ్మ గారి ఇల్లు, ఉత్తరం: మురుగుడు సందు, దక్షిణం: కస్తూరిబాయి సందు.
రిజర్వు ధర : రూ.1,14,33,000.00 ధరావత్తు : రిజర్వు ధరలో 10% బిడ్ పెంపుదల మొత్తం : రూ.1,14,330.00

బ్యాంకు వారికి తెలిసిన తాకట్టు ఋణభారములు: లేవు

ఇ-వేలం తేది మరియు సమయం : 11-12-2025, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ వరకు
(వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును)

వేలం విక్రయం వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు రిజిస్ట్రేషన్ & లాగిన్, బిడ్డింగ్ రూల్స్ కొరకు దయచేసి వెబ్‌సైట్: https://baanknet.com మరియు https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx ను సందర్శించగలరు.

తేది: 07.11.2025, ప్రదేశం: తిరుపతి సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పొట్టకూటికొచ్చి.. విద్యుదాఘాతంలో మృతి

చంద్రబాబు (పాత చిత్రం)

ఏర్పేడు, న్యూస్‌టుడే: పొట్టకూటికి వచ్చి పొలంలో పని చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై చంద్రబాబు(21) దుర్మరణం పాలయ్యాడు. ఈ దుర్ఘటన ఏర్పేడు మండలం చెల్లూరు పంట పొలాల్లో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. కృష్ణా జిల్లా కోడూరు మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన ఓలేటి ఇంద్రబాబు డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగ అన్వేషణలో ఉన్నాడు. ఈ నేపథ్యంలో కాళీగా ఉండటం ఇష్టం లేక పలువురు స్థానికులతో పాటు ఏర్పేడు మండలం చెల్లూరు సమీపంలో వరినాట్లు వేసేందుకు ఇటీవల వచ్చాడు. ఈ క్రమంలో ఓ రైతు పొలంలో శుక్రవారం వరినాట్లు వేసేందుకు వరినారును మోసుకెళ్తున్న ఇంద్రబాబుకు పొలంలోని విద్యుత్తు తీగలు తగలడంతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. జీవనాధారం కోసం తమతో వలసొచ్చిన యువకుడు మృతి చెందడంతో తోటి కూలీలంతా విషాదంలో మునిగారు. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హత్యాయత్నం కేసులో పదేళ్ల జైలు

చిల్లకూరు, న్యూస్‌టుడే: ఆస్తి వివాదం కారణంగా ఓ మహిళపై హత్యాయత్నం చేసిన కేసులో నిందితుడికి పదేళ్ల జైలు శిక్ష, రూ.2 వేలు జరిమానా విధిస్తూ నెల్లూరు 8వ అదనపు జడ్జి ఎంఏ సోమశేఖర్ శుక్రవారం తీర్పు వెలువరించినట్లు పోలీసులు తెలిపారు. చిల్లకూరు మండలంలోని తిక్కవరం గ్రామానికి చెందిన రాయపాటి వీరరాఘవయ్య కుటుంబ ఆస్తి వివాదాల కారణంగా 2017లో నేరానికి పాల్పడటంతో స్థానిక పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. న్యాయమూర్తి విచారణలో నిందితుడిపై నేరం రుజువు కావడంతో శిక్షను విధిస్తూ తీర్పునిచ్చారు.

పైన గండం.. మీకో దండం

తిరుపతి ఏపీఎస్‌ఆర్టీసీ సెంట్రల్ బస్టాండ్‌కు నిత్యం దూరప్రాంతాల నుంచి శ్రీవారి భక్తులు.. వివిధ పనులపై ప్రయాణికులు.. విద్యార్థులు.. రోగులు వస్తుంటారు.. శ్రీహరి బస్టాండ్ పెచ్చులూడి ప్రమాదకరంగా ఇనుప చువ్వలు కన్పిస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు పెచ్చులు ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. విచారణ విభాగంలో ఉద్యోగులు బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నా.. ప్రయాణికులకు నవ్వుతూ సమాచారం చెబుతున్నారు. - ఈనాడు, తిరుపతి

EENADU Classifieds

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

తిరుపతి నందు 22 సంవత్సరాల అనుభవం కలిగిన BIO-Aqua Water Bottling Factory వారికి మార్కెట్ చేయుటకు తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాలకు డీలర్స్ కావలెను. సంప్ర: 93918 21488, 91580 80444.

HEALTH & CARE

PAEDIATRIC

శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పుట్టిన బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

తిరుపతి- చంద్రగిరి టౌన్‌లో మెయిన్‌రోడ్డుకు ఆనుకొని హౌస్ - విల్లా - హోమ్‌స్టే & అపార్ట్‌మెంట్ కట్టుకునే TUDA అప్రూవల్ కొత్త వెంచర్‌లో కమర్షియల్ - రెసిడెన్షియల్ - ఇన్వెస్ట్‌మెంట్ కొరకు 100% వాస్తు Plots అమ్మబడును. సంప్ర 9505502346.

LEASE

GENERAL

గ్రానైట్ ఫ్యాక్టరీ లీజుకు - చిత్తూరుకు సమీపంలో వేలూరులో 4 బ్లేడ్లు గల గ్రానైట్ ఫ్యాక్టరీ & చిత్తూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో గల 2 బ్లేడ్లు గల ఫ్యాక్టరీ లీజుకు ఇవ్వబడును. సంప్ర: 88808 77111, 99451 00777.

LEASE/ RENT

GENERAL

G+1, 1600 Sft, Commercial Space, Highway Facing, Available For Rent/Lease, Suitable For Showrooms, at Ushodaya Colony, Near New Collectorate Office, Tirucharur, Tirupati. Contact: 9246593399, 9490966593.

TO LET

చిత్తూరు టాణాకు సమీపంలో తిరుత్తణి మెయిన్ రోడ్డులో 4 షాపులు 18.5x27.5 (2షాపులు), 20x35 (1షాపు)& 13.5x14.5 (1షాపు) బాడుగకు ఇవ్వబడును. సంప్ర: 99451 00777, 88808 71111.

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు... 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తిరుపతి

•తిరుపతి •చంద్రగిరి

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాని

ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించండి

చంద్రగిరి, న్యూస్‌టుడే: మండలంలోని ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశించారు. శుక్రవారం రెవెన్యూ కార్యాలయంలో మండలశాఖ అధికారులతో ఆయన సమీక్షించారు. అనంతరం అసంపూర్తిగా ఉన్న తహసీల్దారు నూతన కార్యాలయ భవనాన్ని పరిశీలించారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని శుక్రవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ, ఐఆర్ఎస్ అధికారి రాహుల్‌నవీన్, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, సినీ నటి దివి దర్శించుకున్నారు. వీరికి తితిదే అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు.

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ కుటుంబం

శ్రీకృష్ణుడి విహారం

శ్రీనివాసమంగాపురంలోని శ్రీకల్యాణ వేంటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీకృష్ణుడి జన్మనక్షత్రం పురస్కరించుకుని శుక్రవారం రాత్రి రుక్మిణి, సత్యభామ సమేతంగా శ్రీకృష్ణుడు బంగారు తిరుచ్చిపై తిరువీధుల్లో విహరించారు. -న్యూస్‌టుడే, చంద్రగిరి

షరామామూలే

బహిరంగ ప్రదేశాల్లోనే భవన నిర్మాణ వ్యర్థాల డంపింగ్

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: నగరంలో ఉత్పత్తి అయ్యే భవన నిర్మాణ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో డంపింగ్ చేయడాన్ని నియంత్రించడంలో నగరపాలక యంత్రాంగం పూర్తిగా విఫలమైంది. నగరంలో ఉత్పత్తయ్యే 25 టన్నుల భవన నిర్మాణ వ్యర్థాల్లో ఒక టన్నును కూడా అధికారులు బహిరంగ ప్రదేశాలు, ప్రభుత్వ భూముల్లో వేయడాన్ని అడ్డుకోలేకపోతున్నారు.

కీలుబొమ్మలుగా మారడంతో..

నగరపాలక సంస్థకు చెందిన శానిటేషన్ విభాగం, పట్టణ ప్రణాళిక విభాగం భవన నిర్మాణ వ్యర్థాల తరలింపు మాఫియా చేతుల్లో కీలుబొమ్మలుగా మారడంతో కళ్ల ముందే టన్నుల కొద్దీ భవన నిర్మాణ వ్యర్థాలు జాతీయ రహదారులు, నగరంలోని ప్రధాన రహదారులు, బైపాస్ రోడ్లు, ఇతర ప్రభుత్వ స్థలాల్లో డంప్ అవుతున్నాయి. తిరుపతి నగర పర్యటనకు వచ్చే పలువురు ప్రముఖులు రోడ్డుకి ఇరువైపులా ఉన్న భవన నిర్మాణ వ్యర్థాలను చూసి వెంటనే తొలగించాలని ఆదేశించడం, నగరపాలక సంస్థ అధికారులు ప్రత్యేక నిధులు కేటాయించి వాటిని తరలించడం, కొద్దిరోజులకే తిరిగి వ్యర్థాలు నిల్వ చేరడం పరిపాటే. ప్రాథమిక దశలోనే నిర్మాణ వ్యర్థాల అనధికారిక తరలింపును అడ్డుకోగలిగితే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

జూపార్క్ మార్గంలో భవన నిర్మాణ వ్యర్థాలను దింపుతున్న ట్రాక్టర్

వృథాగా ప్లాంట్

నగరపాలక సంస్థకు చెందిన తూకివాకం వద్ద భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణ కేంద్రంలో భవన నిర్మాణ వ్యర్థాల ప్లాంట్ నిరుపయోగంగా మారింది. నగరవ్యాప్తంగా సుమారు 90 మందికి పైగా పట్టణ ప్రణాళిక విభాగపు కార్యదర్శులు, ప్రణాళిక విభాగపు అధికారులు ఉన్నప్పటికీ కనీసం ప్రశ్నించక పోవడంతో ప్రైవేట్ ట్రాక్టర్ యజమానులు నిర్భయంగా భవన నిర్మాణ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో డంప్ చేస్తున్నారు. నగర శుభ్రతకు భంగం కలిగించడంతో పాటు కొన్ని సందర్భాల్లో ప్రమాదాలకు ఈ భవన నిర్మాణ వ్యర్థాల దిబ్బలు కారణమవుతున్నాయి. నగరవాసులు నగరంలో ఉత్పత్తి అయ్యే భవన నిర్మాణ వ్యర్థాలను తూకివాకం తరలించగలిగితే సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ఆ దిశగా నగరపాలిక పట్టణ విభాగపు అధికారులు పనిచేయాల్సి ఉంది.

తిరుచ్చిపై శ్రీపద్మావతీదేవి

శ్రీపద్మావతీ అమ్మవారు శుక్రవారం రాత్రి తిరుచ్చిపై మాడవీధుల్లో ఊరేగారు. -న్యూస్‌టుడే, తిరుచానూరు

మందులు సక్రమంగా పంపకపోతే చర్యలు

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: జిల్లాలోని ఆరోగ్య కేంద్రాలకు విధిగా మందులు పంపకపోతే చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌వో బాలకృష్ణ నాయక్ హెచ్చరించారు. శుక్రవారం జిల్లా ఫార్మసీ కేంద్రంలో తనిఖీలు చేపట్టారు. పీహెచ్‌సీల్లో మందుల కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు.

ప్రసూతిలో అక్రమాలపై విచారణ జరపండి

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి సూపరింటెండెంట్ అక్రమాలపై విచారణ జరపాలని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఆస్పత్రిలో వంటలు చేయడాన్ని అరికట్టాలని చెప్పారు. కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు రాంభూపాల్ రెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు సమస్య పరిష్కరిస్తాం: ఎమ్మెల్యే

రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి(మంగళం, బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: శివజ్యోతినగర్- జీవకోన రోడ్డు సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హామీ ఇచ్చారు. శుక్రవారంరోడ్డును కార్పొరేషన్ సిబ్బంది మూసేందుకు ప్రయత్నించడంతో స్థానికులు అడ్డుకున్నారు. స్థానికులు, అధికారుల మధ్య వివాదం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అక్కడికి చేరుకున్నారు. కోర్టు ఆదేశాలకు అనుగుణంగా తాము రోడ్డు మూసేందుకు చర్యలు చేపట్టినట్లు వర్క్ ఇన్‌స్పెక్టర్ కరుణ ఎమ్మెల్యేకు వివరించారు. కమిషనర్ మౌర్య విదేశీ పర్యటనలో ఉన్నారని, ఆమె రాగానే సాధ్యాసాధ్యాలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే స్థానికులకు తెలిపారు. **తిరుపతి(బైరాగిపట్టెడ):** తన కార్యాలయంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అందజేశారు.

ఒకే వ్యక్తి రెండుచోట్ల విధులు

తిరుపతి(ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీ యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న ఓ తాత్కాలిక అధ్యాపకుడు స్థానిక ఇందిరా నగర్‌లోని సచివాలయంలోనూ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నట్లు ఓ వ్యక్తి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. శుక్రవారం కోర్టు నుంచి సమన్లు రావడంతో ఆర్ట్స్ కళాశాల విభాగానికి విచ్చేసి ఉన్నతాధికారుల నుంచి వివరాలు సేకరించినట్లు సమాచారం.

ఆగిన బండి.. తోయాలండి

తిరుమలలోని రాంభగీచా సమీపంలో తితిదేకు చెందిన ఓ జీపు స్టార్ట్ అవ్వలేదు. అక్కడ ఉన్న తితిదే సిబ్బంది, భక్తులు కలిసి ఆ జీపును ముందుకు తోయడంతో కొంత దూరం వెళ్లిన తరువాత స్టార్ట్ అయ్యింది. తితిదే విజిలెన్స్ విభాగానికి చెందిన ఈ జీపు పాతది కావడంతో మరమ్మతులు తలెత్తుతున్నాయి. సంబంధిత అధికారులు పాత వాహనాలకు మరమ్మతులు సకాలంలో చేయిస్తే ఇటువంటి సమస్యలు తలెత్తవని నిపుణులు చెబుతున్నారు. -న్యూస్‌టుడే, తిరుమల

రంగు వెలిసిన తిరునామాలు

రామచంద్రాపురం మండలం రాయలచెరువు వద్ద ఉన్న ఆంజనేయస్వామి కొండకు ఏర్పాటు చేసిన తిరునామాలు రంగు వెలిశాయి. ఇటువైపుగా వెళ్లే సందర్శకులు, శ్రీవారి భక్తులు, స్థానికుల్లో ఆధ్యాత్మిక భావం పెంపొందించడానికి ఏర్పాటు చేసిన తిరునామాలకు నూతన రంగులు వేసి కిలోమీటర్ల మేర భక్తులకు కన్పించేలా ఏర్పాటు చేయాల్సి ఉంది. -ఈనాడు, తిరుపతి

వైద్యానికొస్తే ముక్కు మూసుకోవాల్సిందే

తిరుపతి ప్రభుత్వ పాత ప్రసూతి ఆసుపత్రి వద్ద మురుగు పారుతోంది. గర్భిణులు, వివిధ సమస్యలతో వచ్చిన మహిళలు, చిన్నారులతో వచ్చిన రోగుల బంధువులు దుర్వాసనకు అవస్థలు పడుతున్నారు. పాచిపట్టి రోగకారక దోమల ఉత్పత్తి కేంద్రంగా మారింది. నిత్యం అధికారులు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్నా పట్టించుకోవడం లేదు. సంబంధిత అధికారులు పర్యవేక్షించి శాశ్వత పరిష్కారం చేయాలంటూ రోగుల బంధువులు కోరుతున్నారు. -ఈనాడు, తిరుపతి

పర్యావరణ ప్రేమికుడి ప్రపంచ యాత్ర

చెట్లు ఉంటేనే పర్యావరణ మనుగడ సాధ్యమవుతుందని తమిళనాడుకి చెందిన యువకుడు ముత్తు సెల్వం తెలిపారు. కొవిడ్ పరిస్థితులు పునరావృతం కాకూడదని, ఆక్సిజన్ ఆవశ్యకతను వివరిస్తూ 'ర్యాలీ ఫర్ ఆక్సిజన్' పేరుతో సైకిల్‌పై ప్రపంచ యాత్ర సాగిస్తున్నట్లు ఆయన తెలిపారు. శుక్రవారం యర్రావారిపాలెం, చిన్నగొట్టిగల్లు మండలాల రెవెన్యూ కార్యాలయాల్లో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. -న్యూస్‌టుడే, యర్రావారిపాలెం

నిండితే గుండె గుభేల్

• రాయలచెరువును పట్టించుకునేదెవరు?

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: మండలంలోని రాయలచెరువును పట్టించుకునేదెవరని? రాయలచెరువు దిగువ, ముంపు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో 2021 నవంబర్ నెలలో కురిసిన భారీ, అతి భారీ వర్షాలతో రాయలచెరువుకు వరద పోటెత్తడంతో పూర్తిస్థాయిలో నీరు నిండింది. ఆ పరిస్థితుల్లో రాయలచెరువు కట్టకు ప్రమాదం ఏర్పడుతుందని ప్రజలు, అధికారులు భయభ్రాంతులకు గురయ్యారు. కట్టకు చిన్నపాటి లీకేజ్ ఏర్పడడంతో కట్ట దిగువ ప్రాంత ప్రజలు గ్రామాలను విడిచిపెట్టి వెళ్లారు.

• అప్పటి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి లీకేజీని అధికారులతో కలిసి ఆప్కాన్ సంస్థ ఆధ్వర్యంలో తాత్కాలిక మరమ్మతులు చేశారు. అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు, అప్పటి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గౌతమ్‌రెడ్డి రాయలచెరువు కట్టపై పరిస్థితులను వేర్వేరుగా సమీక్షించారు. రాయలచెరువును ప్రాజెక్ట్ చేస్తామని, ముంపు గ్రామాల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తామని చెప్పారు. నాలుగేళ్లు గడుస్తున్నా మొరవ పనులను చేయకపోవడం గమనార్హం.

పూర్తి స్థాయిలో పనులు చేస్తేనే

ఇటీవల వచ్చిన మొంథా తుపానుతో రాయలచెరువుకు మరోసారి వరద క్రమంగా పెరుగుతుండడంతో ప్రస్తుత ఎమ్మెల్యే పులివర్తి నాని రెండుసార్లు చెరువు కట్టను పరిశీలించి అధికార యంత్రాంగానికి పలు సూచనలు చేశారు. పూర్తిస్థాయిలో మొరవ పనులు చేపట్టకపోవడంతో రైతులు, దిగువ, ఎగువ ప్రాంతాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సత్యవేడు నియోజకవర్గం కేవీబీపురం మండలంలోని పెద్ద రాయలచెరువుకు పడిన గండి ఘటనతోనైనా ఇక్కడి అధికార యంత్రాంగం మేలుకోవాలని పలువురు కోరుతున్నారు.

వందేమాతరం.. 150 వసంతాల సంబరం

బంకించంద్ర ఛటర్జీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డీఈవో కుమార్, ఉపాధ్యాయులు

యర్రావారిపాలెం: 150 ఆకృతిలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు

చంద్రగిరి గ్రామీణ: బస్టాండ్ వద్ద గేయాలపన

స్వాతంత్ర్యోద్యమకారుల దేశభక్తి భావ నినాదం 'వందే మాతరం' అని వక్తలు పేర్కొన్నారు. ఈ గేయం వెలువడి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, యూనివర్సిటీల్లో ఆలాపన చేశారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసినట్లు డీఈవో కేవీఎన్ కుమార్ తెలిపారు. పలుచోట్ల జాతీయ జెండాలతో ర్యాలీలు నిర్వహించారు. -న్యూస్‌టుడే బృందం

ఎస్వీయూలో గేయాన్ని ఆలపిస్తున్న వీసీ నరసింగరావు, ఆచార్యులు, సిబ్బంది

మహిళా వర్సిటీ: గేయాలాపనలో వీసీ ఉమ, బోధన, బోధనేతర సిబ్బంది

• **సమస్యల పరిష్కారానికి కృషి..** తిరుపతి (నగరం): నియోజకవర్గంలోని సమస్యలపై అర్జీదారులు ఇచ్చిన వినతులను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తిరుపతి మాజీ ఎమ్మెల్యే ఎం.సుగుణమ్మ అన్నారు. శుక్రవారం నగరంలోని తన నివాసంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి ఆమె వినతులను స్వీకరించారు.

• **నైపుణ్యాభివృద్ధి పోటీలు..** తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: బైరాగిపట్టెడలోని ప్రైవేటు కల్యాణ మండపంలో శుక్రవారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జిల్లాస్థాయి నైపుణ్యాభివృద్ధి పోటీలు నిర్వహించారు.

• **మేఘాలయ బృందం పర్యటన..** రామచంద్రాపురం: యాగప్పరెడ్డికండ్రిగలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో సాగు చేస్తున్న రైతు వ్యవసాయ క్షేత్రాలను శుక్రవారం మేఘాలయ బృందం సందర్శించింది.

గాంధీ శిల్పబజార్ ప్రదర్శన

తిరుపతి(బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: తిరుపతి-తిరుచానూరు మార్గంలోని శిల్పారామంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి గాంధీ శిల్ప బజార్ ప్రదర్శనశాలలోని ఉత్పత్తులకు ప్రజల నుంచి భారీ మద్దతు లభిస్తోందని, ఇక రెండు రోజులు మాత్రమే ఈ ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు దశరథాచార్య శుక్రవారం తెలిపారు.

స్టాళ్లను సందర్శిస్తున్న ప్రజలు

ప్రపంచ దేశాలతో సమానంగా భారత్ పోటీ

తిరుపతి(ఎస్వీయూ): ప్రపంచ దేశాలతో సమానంగా భారత్ పోటీపడుతోందని, 2047 నాటికి భారతదేశం అనుకున్న లక్ష్యాలను చేరుకుంటుందని నీతి అయోగ్ సభ్యుడు వి.కె.సరస్వత్ పేర్కొన్నారు. ఎస్వీయూలో శుక్రవారం ఎస్వీయూ, ఐఎస్‌టీఎఫ్ ఆధ్వర్యంలో 'శాస్త్ర సాంకేతిక అభివృద్ధికి వికసిత్ భారత్ ఒక ఇంజన్' అనే అంశంపై జరిగింది. ఐఎస్‌టీఎఫ్ కార్యదర్శి నారాయణరావు, ఎస్వీయూ వీసీ నరసింగరావు, మహిళా వర్సిటీ వీసీ ఉమ తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న నీతి అయోగ్ సభ్యుడు సరస్వత్

చట్టాలపై అవగాహనతో మహిళలకు రక్షణ

పాకాల, న్యూస్‌టుడే: చట్టాలపై అవగాహనతో గృహహింస, బాల్యవివాహాలు, అక్రమ రవాణా నుంచి మహిళలు రక్షణ పొందవచ్చని పాకాల జూనియర్ సివిల్‌జడ్జి పి.పూర్ణిమాదేవి పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడుతూ సంస్థలు కార్మిక చట్టాలను అనుసరించాలన్నారు. ఎంపీడీవో వాసుదేవరావు, ఎస్సై హరీష్, న్యాయవాదులు గురుస్వామినాయుడు, చంద్రమోహన్, సలీం, ప్రవీణ్‌ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలను వివరిస్తున్న న్యాయమూర్తి పూర్ణిమాదేవి

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: ఎస్వీ మెడికల్ కళాశాల, వెటర్నరీ ఆసుపత్రి, డాక్టర్స్ క్వార్టర్స్, బర్డ్ ఆసుపత్రి, పద్మావతీ మెడికల్ కళాశాల, స్విమ్స్, ఎంసీఆర్ కాలనీ, అంబేడ్కర్‌కాలనీ, గాలివీధి, మంచాలవీధి, అనంతవీధి, త్యాగరాజనగర్, సింగాలగుంట, వరదరాజనగర్, హౌసింగ్ బోర్డు కాలనీ, ఎన్జీవో కాలనీ, రామచంద్రనగర్, సప్తగిరి నగర్, కేటీ రోడ్డు, ఇస్కాన్ రోడ్డు, అన్నారావు సర్కిల్, దామినేడు ఇందిరమ్మ గృహాలు, గరుడాద్రినగర్, లెనిన్‌నగర్, ప్రగతినగర్, తెలుగునగర్, వీవీనగర్, ఎస్వీనగర్, కొర్లగుంట, అశోక్‌నగర్, అబ్బన్నకాలనీ, శివజ్యోతినగర్, భూపాల్‌నగర్, విజయపురం, క్రాంతినగర్ తదితర ప్రాంతాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ గంగాధర్‌రెడ్డి తెలిపారు. **చంద్రగిరి, న్యూస్‌టుడే:** చంద్రగిరి, తిరుపతి గ్రామీణ మండలాల పరిధిలో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఈఈ చిన్నరెడ్డెప్ప పేర్కొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

చంద్రగిరి, న్యూస్‌టుడే: ఏపీ ఎన్జీవో చంద్రగిరి తాలూకా అధ్యక్షుడిగా ఎంపీహెచ్‌వో సి.ఈశ్వరయ్య, యూనిట్ కార్యదర్శిగా ఏఎస్‌వో స్వర్ణలత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్‌జీవో కార్యాలయంలో శుక్రవారం చంద్రగిరి తాలూకా యూనిట్ ఎన్నికలు నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన వారితో ప్రమాణం చేయించారు.

న్యాయవాదిపై కారుతో దాడికి యత్నం

పుత్తూరు, న్యూస్‌టుడే: స్థానిక సబ్‌కోర్టు ఆవరణలో న్యాయవాదిపై కారుతో దాడికి యత్నించిన ఘటన శుక్రవారం సాయంత్రం జరిగింది. రామచంద్రాపురం మండలం నడవలూరుకు చెందిన సాయిప్రసాద్, హేమలత దంపతులు కలహాల నేపథ్యంలో విడాకుల కేసు శుక్రవారం కోర్టులో వాయిదాకు వచ్చింది. ఆస్తికి సంబంధించి ఇరువురి నడుమ సఖ్యత లేదని హేమలత న్యాయవాది రాజశేఖర్ విన్నపం మేరకు న్యాయమూర్తి కేసు వాయిదా వేశారు. దీనిపై కోర్టు హాల్ బయట ఇరువురూ గొడవపడటంతో అక్కడివారు సర్దిచెప్పారు. న్యాయవాది రాజశేఖర్ నడచి వెళ్తుండగా సాయిప్రసాద్ కారుతో ఢీకొట్టేందుకు యత్నించగా.. తప్పించుకున్నా కాలికి చిన్న గాయమైంది.

అర్ధరాత్రి ఆకతాయిల విధ్వంసం

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: తిరుపతి కనకభూషణ్ లేఅవుట్‌లో గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఆరుగురు యువకులు విధ్వంసం సృష్టించారు. అలిపిరి పీఎస్ ఎస్ఐ అజిత వివరాల మేరకు.. స్థానిక చెన్నారెడ్డి కాలనీ, అంబేడ్కర్ కాలనీకి చెందిన కొందరు యువకులు గురువారం రాత్రి మద్యం తాగారు. ఆ సమయంలో వారికి.. సింగాలగుంట యువకులకు ఉన్న విభేదాల గురించి గుర్తు చేసుకున్నారు. బీరు సీసాలు, రాళ్లు చేతబట్టుకొని వీధుల్లో పార్కింగ్ చేసిన కార్ల అద్దాలను ధ్వంసం చేశారు. వారి అరుపులు, కేకలు విన్న కనకభూషణ్ లేఅవుట్‌లోని సబ్ స్టేషన్ సిబ్బంది రేవంత్‌కుమార్ బయటకు వచ్చారు. అతనిపై రాళ్లు రువ్వడంతో గది కిటికీలు ధ్వంసం అయ్యాయి. పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారు అంబేడ్కర్ కాలనీకి చెందిన మైనర్లుగా గుర్తించారు. మిగిలిన వారి కోసం దర్యాప్తు చేస్తున్నారు.

పాత గొడవలు.. రోడ్డుపై దాడులు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: ఇద్దరు యువకుల మధ్య ఉన్న పాత గొడవలు మళ్లీ రోడ్డెక్కాయి. తిరుపతి తూర్పు ఎస్ఐ ఈశ్వరయ్య వివరాల మేరకు.. 'స్థానిక పెద్దకాపు లేఅవుట్‌కు చెందిన ఓం ప్రకాష్ చెన్నైలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. తిరుపతి కొర్లగుంటకు చెందిన రెహమాన్‌కు.. ఓం ప్రకాష్‌కు పాత గొడవలున్నాయి. కొంతకాలంగా ఓం ప్రకాష్ చెన్నైలో ఉంటూ ఇటీవల తిరుపతికి వచ్చారు. ఇది గమనించిన రెహమాన్ అతన్ని ఫాలో అయ్యారు. శుక్రవారం స్థానిక పెద్దకాపు వీధిలో వెంకటేష్‌తో కలిసి ఓం ప్రకాష్ వెళ్తుండగా.. రెహమాన్ తన స్నేహితులు తోపు శీను, మీరావల్లి, రోషన్, శంకర్ తదితరులతో కలిసి అక్కడికి చేరుకుని దాడికి పాల్పడ్డారు. అడ్డుపడిన వెంకటేష్‌ను కత్తి పిడితో తోపుశీను దాడి చేశారు. తర్వాత ద్విచ్రక వాహనాల్లో వారిని ఎక్కించుకుని గురవారెడ్డి సమాధుల వద్దకు వెళ్లి అక్కడ దాడి చేశారు. ఫిర్యాదు మేరకు అపహరణ, హత్యాయత్నం, దాడి కేసులు నమోదు చేసిన'ట్లు ఎస్ఐ తెలిపారు.

బస్సును ఢీకొన్న ద్విచక్ర వాహనం

చంద్రగిరి, న్యూస్‌టుడే: మిట్టపాలెం వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ టూరిస్టు బస్సును ద్విచక్రవాహనం ఢీకొంది. ద్విచక్రవాహన చోదకుడు పనపాకం పంచాయతీ అరిగిలవారిపల్లికి చెందిన సురేష్ తలకు బలమైన గాయమైంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాఫిక్ అంతరాయం కేసుల్లో జరిమానా

తిరుపతి(లీగల్): తిరుమలలో ట్రాఫిక్ అంతరాయం కేసుల్లో తిరుమల క్యాంపు కోర్టులో పలువురు నిందితులకి రూ.31వేలు జరిమానా విధిస్తూ తిరుపతి రెండో అదనపు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి కోటేశ్వరరావు శుక్రవారం తీర్పు వెలువరించారు.

IN THE COURT OF THE Vth ADDITIONAL JUNIOR CIVIL JUDGE TIRUPATI.

O.S.No.325/2025

P.Manohar Achari .. Plaintiff

Vs

S.Mohana ..Defendant

SUIT SUMMONS TO THE DEFENDANT

S.Mohana,
S/o S.Pandurangaiah Chetty.
D.No.4-4-820B, Nehru Nagar, Tirupati.

Plaintiff filed suit against you for recovery of amount on the basis of Debt letter and case is posted to 27-11-2025 for your appearance. You shall appear on that day at 10.30 AM by person or through advocate, if you failed to do so the case will be decided in your absence.

KARRA RAMESH
Advocate, Tirupati.

(c) eenadu

శ్రీకాళహస్తి

• శ్రీకాళహస్తి • సత్యవేడు

ఆలయంలో శ్రీపద్మావతి మహిళా కళాశాల విద్యార్థినులు

శ్రీపరశురామేశ్వరస్వామి సేవలో విద్యార్థినులు

ఏర్పేడు: గుడిమల్లంలో వెలసిన శ్రీపరశురామేశ్వరస్వామి ఆలయాన్ని తిరుపతి శ్రీ పద్మావతి మహిళా కళాశాల విద్యార్థినులు పెద్దఎత్తున దర్శించుకున్నారు. ప్రిన్సిపల్ డా. భువనేశ్వరిదేవి ఆధ్వర్యంలో శుక్రవారం ఆచార్యులు సుమారు 500మంది విద్యార్థినులు ఆలయానికి చేరుకున్నారు. శ్రీఆనందవల్లీదేవి సమేత శ్రీపరశురామేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి బేబీరాణి, జూనియర్ సివిల్ జడ్జి కృష్ణప్రియ

చట్టాలపై అవగాహన అవసరం

శ్రీకాళహస్తి: సమాజంలోని ప్రతి పౌరునికి చట్టాలపై అవగాహన అవసరమని సీనియర్ సివిల్ జడ్జి బేబీరాణి అన్నారు. న్యాయస్థాన ఆవరణలో శుక్రవారం జాతీయ న్యాయసేవా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంవత్సర కాలంలో 20 మందికి ఉచిత న్యాయం, 95 న్యాయవిజ్ఞాన సదస్సులు, ప్రతి నెలా సబ్‌జైలు సందర్శనతో పాటు 395 లోక్ అదాలత్ కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. జూనియర్ సివిల్ జడ్జి కృష్ణప్రియ, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఘనంగా వ్యవస్థాపక దినోత్సవాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయిని శ్రీదేవి, గైడ్ కెప్టెన్లు పద్మావతి, మధుమతి, సరిత, స్కౌట్స్ మాస్టర్లు వెంకటాద్రి, మహేంద్ర, జయసింహ, విద్యాసాగర్, చంద్ర, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

సంపద సృష్టిపై అవగాహన పెరగాలి

శ్రీకాళహస్తి: ఘన వ్యర్థాల సంపదను సృష్టించుకోవడంపై మహిళలకు అవగాహన పెరగాలని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ రిసోర్స్ పర్సన్ డాక్టర్ శ్రీనివాస్, సభ్యురాలు జయమాధురి సంయుక్తంగా అన్నారు. పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలోని సమావేశపు హాలులో శుక్రవారం మెప్మా పరిధిలోని ఆర్పీలకు సామర్థ్య పెంపుపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. మెప్మా సిటీ మేనేజరు భాస్కర్, అధికారులు పాల్గొన్నారు.

విజేతలతో ఆర్పీబీఎస్ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య

సృజనాత్మకం.. బహుమతులు సొంతం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పండుగల ప్రాభవాన్ని సృజనాత్మక చిత్రాలతో చిత్రీకరించి మన్ననలు అందుకున్నారు పట్టణంలోని ఆర్పీబీఎస్ జడ్పీ ఉన్నత పాఠశాల, పట్టణంలోని పానగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు. 'ఈనాడు-ఈటీవీ' నేతృత్వంలో 'మీకు ఇష్టమైన పండుగ' అంశంలో పాఠశాలల ఆవరణలో శుక్రవారం చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఆర్పీబీఎస్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు హేమాంజలి, హాసిని, సాయిచరణ్, పానగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు హసిని, ప్రియదర్శిని, సారికలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య, ప్రధానోపాధ్యాయులు బాలగురుమూర్తి బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లత, సుజాత, వెంకటేశ్వర్లు, హసీనాలు పాల్గొన్నారు.

పానగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలగురుమూర్తి, విద్యార్థులు

నాలుగు గంటల్లో బీభత్సం

- కాలనీలు అతలాకుతలం
- బురదలో బతుకులు
- కొనసాగుతున్న సహాయ చర్యలు

ఎంపేరాజులకండ్రిగలో కోతకు గురైన పొలం

కొట్టుకుపోయిన ద్విచక్ర వాహనం

కేవీబీపురం, న్యూస్‌టుడే: మండలంలోని రాయలచెరువుకు గండిపడిన నాలుగు గంటల వ్యవధిలోనే వరదనీరు సృష్టించిన బీభత్సంతో కొండంత ఆస్తి నష్టం వాటిల్లింది. గండి పడిన 45 నిమిషాల నుంచి ఒకటిన్నర గంటలోనే చెరువులోని నీరంతా దిగువ ప్రాంతానికి ఒక్కసారిగా వెళ్లడంతో తీవ్రనష్టం వాటిల్లింది. పాతపాళెం ఎస్సీకాలనీ, అరుంధతివాడలోకి నీరు చేరడంతో ప్రజలు పరుగులు తీయగా, మరి కొందరు మేడలపైకి చేరుకుని ప్రాణాలను కాపాడుకున్నారు. కళత్తూరు పంచాయతీలోని ఎస్సీకాలనీ మాత్రం నాలుగు గంటల వరకు వరద ఉద్ధృతి కాలనీని ఒకుదుపు కుదిపేసింది. పశువులకు రక్షణ కల్పించేలోపే పాడి ఆవులు, గేదెలు మృత్యువాత పడ్డాయి.

తడిసి ముద్దయిన రికార్డులు

కళత్తూరు సచివాలయంలోని రికార్డులన్నీ తడిసిముద్దయ్యాయి. ప్రభుత్వ కార్యాలయంలో అత్యంత విలువైన రికార్డులన్నీ ఎందుకూ పనికిరాకుండా పోయాయిని మండల అధికారులు తెలిపారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల బదిలీ ధ్రువీకరణ పత్రాలన్నీ ధ్వంసమయ్యాయి.

వరదనీటిలో ఎరువులు

సచివాలయంలోని రైతుసేవా కేంద్రంలోని 600 ఎరువుల బస్తాలు కరిగిపోయాయి. 300 ఎకరాల్లో వరి, 200 ఎకరాల్లో వేరుసెనగ పంట ఇసుక మేటతో నష్టపోయినట్లు ఏవో మురళీకృష్ణ తెలిపారు.

ఆర్థికంగా చితికిపోయా..



పొలం కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నా. ఇంట్లోని 20 బస్తాల ధాన్యం, రెండు బస్తాల బియ్యంతో పాటు ఆవు, దూడ కొట్టుకు పోయాయి. దిక్కుతోచని పరిస్థితి. ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి. - ఉదయ్‌కుమార్

కోతకు గురైన అరుంధతివాడకు వెళ్లే మార్గం

కొట్టుకుపోయిన దారులు

పాతపాళ్లెం అరుంధతి వాడకు వెళ్లే మార్గంతో పాటు రాయపేడు నుంచి పాతపాళ్లెం వెళ్లే మార్గం పూర్తిగా కొట్టుకుపోయింది. దీంతో గ్రామాలకు చేరుకునేందుకు వాగుల్లోనే ప్రయాణించాల్సి వస్తోంది. వృద్ధులు, వికలాంగులు, విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు.

కొనసాగుతున్న సహాయ చర్యలు

బాధిత గ్రామాల్లో విద్యుత్ శాఖ అధికారులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. వైద్యాధికారి రాంనాయక్ అంటువ్యాధులు సోకకుండా సిబ్బంది ద్వారా తగు చర్యలు తీసుకుంటున్నారు. పారిశుద్ధ్య కార్మికులు తీవ్రంగా శ్రమించి పరిస్థితులను చక్కదిద్దుతున్నారు.

కళత్తూరు రైతుసేవా కేంద్రంలో తడిసిన ఎరువుల బస్తాలు

కళత్తూరు అంకమ్మ దేవాలయంలో బురదను శుభ్రం చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

ఘనంగా వందే మాతరం

గీతాన్ని ఆలపిస్తున్న దృశ్యం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: వందేమాతరం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పట్టణంలోని ఆర్పీబీఎస్ జడ్పీ ఉన్నత పాఠశాల, బాలికోన్నత పాఠశాల, శ్రీసరస్వతి శిశుమందిర్ తదితర విద్యాలయాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య, కె.సుచరిత, భాజపా జిల్లా ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యంరెడ్డి పాల్గొన్నారు.

రేణిగుంట, న్యూస్‌టుడే: వందేమాతరం 150వ వార్షికోత్సవం సందర్భంగా రేణిగుంటలో శుక్రవారం పలుచోట్ల వేడుకలను నిర్వహించారు. విమానాశ్రయం ఎదుట జాతీయ జెండా వద్ద ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గేయాన్ని ఆలపించారు. విమానాశ్రయ డైరెక్టర్ భూమినాథన్, అధికారులు, ఎయిర్‌లైన్స్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: వందేమాతరం స్వాతంత్రోద్యమ సమరానికి నాంది పలికిందని ఎంఈవో మునిసుబ్రహ్మణ్యం, ఎస్సై హరిప్రసాద్ అన్నారు. వందేమాతర గీతం 150ఏళ్లు పూర్తయిన సందర్భంగా స్థానిక రహదారి కూడలి వద్ద అధికారులు, జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సామూహిక గీతాలాపన చేశారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ప్రధానోపాధ్యాయులు రమణయ్య, శిక్షణ ఎస్సై సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఎన్‌కండ్రిగలో..

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

సత్యవేడు, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని ఆరూరు గ్రామంలో మురుగు కాలువల్లో వ్యర్థాలు నిండి అధ్వానంగా మారింది. ఈ మురుగుతో ఇబ్బందులు పడుతున్నాం. **- ఎలుమలై**

సమాధానం: మురుగు కాలువల్లో వ్యర్థాలను తొలగించడానికి చర్యలు తీసుకుంటాం. **- అలిమేలు, సర్పంచి**

కుళాయిలకు మరమ్మతు

నాగలాపురం : నాగలాపురం వీకేఎం వీధిలో తాగు నీటి కుళాయిలకు సర్పంచి చిన్నదురైసుధ శుక్రవారం మరమ్మతులు చేయించారు. కుళాయిలకు బిరడాలు లేక పోవడంతో నీటి వృథాపై ఈనెల 2వ తేదీన 'మేమున్నాం.. మీకు తోడుగా..' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఆమె స్పందించి సిబ్బందితో మరమ్మతులు చేపట్టారు.

స్పందనకు వందనం

బాగుపడిన దారి

ఏర్పేడు: శ్రీకాళహస్తి-పంగూరు ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతల రహదారిని అధికారులు బాగు చేశారు. బావులు తలపించే గుంతలు ఏర్పడటంతో వాహన చోదకులు పడుతున్న అవస్థలను తెలియజేస్తూ శుక్రవారం ఈనాడులో 'గుంత ప్రమాదాల చింత' శీర్షికతో చిత్రంతో కథనం ప్రచురితమైంది. దీనిపై రోడ్డు, భవనాలశాఖ ఈఈ రాజనాయక్ స్పందించారు. డీఈ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జేసీబీతో రహదారిపై గుంతలు చదునుచేసి గ్రావెల్ పరిచారు.

ఊటనీరుతో అగచాట్లు

మండలంలోని కన్నావరం గ్రామ హరిజనవాడ పలు వీధుల్లో ఊటనీరు ప్రవహించడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పర్యావరణానికి విరుద్ధంగా గత వైకాపా ప్రభుత్వంలో విచ్చల విడిగా గ్రావెల్ తవ్వకాలు జరిపారు. తవ్విన గోతులు బావులను తలపిస్తున్నాయి. ఈ గోతుల్లో వర్షపు నీరు చేరడంతో వీధుల్లో ఊట నీరు ప్రవహించి అధ్వానంగా మారాయి. **- న్యూస్‌టుడే, సత్యవేడు**

ఆదమరిస్తే అంతే

సురుటుపల్లి పల్లికొండేశ్వరాలయ ఆవరణలోని కల్యాణ మండపం క్రమంగా దెబ్బతింటోంది. మండపం నిర్వహణ పనులను విస్మరించడంతో పలు చోట్ల బీటలు వారుతోంది. భవనం ముందుభాగంలో సిమెంటు పెచ్చులు ఊడిపడుతున్నాయి. దీంతో భక్తులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ విషయమై ఆలయ ఛైర్మన్ పద్మనాభరాజును వివరణ కోరగా త్వరితగతిన కల్యాణ మండపానికి మరమ్మతులు చేపట్టి రంగులు వేయిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, నాగలాపురం**

ఇంటింటికీ శుద్ధ జలాలు అందిస్తాం

తొట్టంబేడు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో సురక్షిత జలాలను ఇంటింటికి అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తల్లి బృందమ్మ పేర్కొన్నారు. మండలంలోని రౌతు సూరమాలలో రూ.11 లక్షలతో ఏర్పాటు చేసిన శుద్ధ నీటి ప్లాంట్‌ను ఆమె శుక్రవారం ప్రారంభించారు. మండలంలోని పలు గ్రామాల్లోని ఐదుగురి బాధితులకు ఇంటింటికి వెళ్లి రూ.2.96 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను స్వయంగా బృందమ్మ పంపిణీ చేశారు. తెదేపా మండలాధ్యక్షుడు మునిరాజానాయుడు, నేతలు రామానాయుడు, రమేష్, ప్రతాప్‌రెడ్డి, శంకర్‌నాయుడు, సుమతి పాల్గొన్నారు.

బాధితులకు చెక్కును పంపిణీ చేస్తున్న బృందమ్మ, నేతలు

కలెక్టర్‌కు ముక్కంటి ప్రసాదాలు.. శ్రీకాళహస్తి: కలెక్టర్ వెంకటేశ్వర్‌ను ముక్కంటి ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఆయన్ను కలిసి శ్రీజ్ఞానప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వరుని జ్ఞాపికతో పాటు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

భారతీయుల్లో దేశభక్తి నింపింది

మాట్లాడుతున్న ఛైర్మన్ డా.అశోకరాజు

నారాయణవనం: పుత్తూరు సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవాలను, భారత విజ్ఞాన పితామహుడు, నోబెల్ బహుమతి గ్రహీత సి.వి.రామన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కళాశాల ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో బంకించంద్రచటోపాధ్యాయ, సీవీ రామన్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ఛైర్మన్ డా. అశోకరాజు మాట్లాడుతూ వందేమాతరం గీతం భారతీయులలో దేశభక్తిని, ఐక్యతను నింపిందన్నారు. ప్రిన్సిపల్స్ డా.మధు, డా.జనార్ధన్‌రాజు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు వందేమాతరం గీతాన్ని ఆలపించారు.

ఇన్‌ఛార్జి ఎంపీపీగా బాధ్యతల స్వీకరణ

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: మండల పరిషత్ అధ్యక్షురాలిగా వైస్ ఎంపీపీ బొప్పన పద్మావతి ఇన్‌ఛార్జి బాధ్యతలను స్వీకరించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఈ మేరకు లాంఛనంగా బాధ్యతలు చేపట్టారు. ఎంపీపీ పద్మప్రియ రాజీనామాతో వైస్ ఎంపీపీకి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టరు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా స్థానిక వైకాపా నాయకులు మల్లికార్జున్‌రెడ్డి, బందిల సురేష్, శివయాదవ్, పీవీ రమేష్‌లు ఆమెను అభినందించారు.

వీఆర్‌కు ఎస్సై బదిలీ

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: స్థానిక ఎస్సై కేబీ మల్లికార్జున్ వీఆర్‌కు బదిలీ అయ్యారు. అంతపురానికి చెందిన ఓ యువతి అదృశ్యంపై బాధిత తల్లిదండ్రులు ఎస్సైను ఆశ్రయించగా, వారిపై అనుచితంగా మాట్లాడటమే కాకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ బాధితులు జిల్లా ఎస్పీని ఆశ్రయించారు. దీనిపై ఎస్పీ విచారించి, ఎస్సైపై క్రమశిక్షణ చర్యల్లో భాగంగా వీఆర్‌కు బదిలీ చేశారు.

అభయక్షేత్రంలో అన్నదానం

రేణిగుంట : స్థానిక అభయక్షేత్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చంద్రగిరి మండలం మిట్టపాళ్యం పంచాయతీ సర్పంచి ప్రవీణ్‌కుమార్ రెడ్డి కుమార్తె మోక్షితరెడ్డి జన్మదినం కావడంతో అన్నదానం ఏర్పాటు చేశారు.

క్యాన్సర్‌పై అవగాహన అవసరం

తొట్టంబేడు, న్యూస్‌టుడే: ప్రజల్లో క్యాన్సర్‌పై ఎప్పటి కప్పుడు అవగాహన కల్పించుకొని అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందని శ్రీకాళహస్తి ప్రాంతీయ ఆసుపత్రి పర్యవేక్షకురాలు డా. మణి అన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆస్పత్రి ఆవరణలో వైద్యులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. **రేణిగుంటలో..** సీహెచ్‌వో అన్నపూర్ణ, హెల్త్ సూపర్‌వైజర్లు నాగరాజు, కామరాజు, శివశంకర్, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

నాగలాపురం, న్యూస్‌టుడే: నాగలాపురం, పిచ్చాటూరు మండలాల్లో విద్యుత్తు సరఫరాకు శనివారం అంతరాయం ఉంటుందని ఏడీఏ రమేష్‌చంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్తు ఉపకేంద్రాల నిర్వహణ పనుల కారణంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు కోత ఉంటుందన్నారు. **రేణిగుంట:** మండలంలో గాజులమండ్యం, ఎల్లమండ్యం సబ్‌స్టేషన్ల పరిధిలో శని వారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీఎస్పీడీసీఎల్ ఏడీఈ రమేష్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండో శనివారం సందర్భంగా విద్యుత్ లైన్లు మరమ్మతు, చెట్టు కొమ్మల నరికివేత లాంటి పనులు చేస్తున్నట్లు తెలిపారు.

బాధితులకు నిత్యావసర సరకుల పంపిణీ

సత్యవేడు: కాలమనాయుడుపేట, పాలగుంట, మదనంబేడు, సత్యవేడు కేంద్రంలోని సుమారు 25మంది చేనేత కార్మికులకు ఒక్కొక్కరికి 50 కేజీల నిత్యావసర సరకులను శుక్రవారం రెవెన్యూ బృందం అందజేశారు. డీటీ వెంకటేశ్వర్లు, వీఆర్‌వో విక్రాంత్, కార్మికులు పాల్గొన్నారు.

రైతులకు తప్పని యూరియా కష్టాలు

వరదయ్యపాళెం: మండలంలో యూరియా కోసం రైతులకు అవస్థలు తప్పడం లేదు. శుక్రవారం మండలంలో పలువురు రైతులు యూరియా కోసం మండల కేంద్రానికి చేరుకోవడంతో వ్యవసాయాధికారి కార్యాలయం రైతులతో కిక్కిరిసింది. తోపులాటలు చోటు చేసుకోకుండా పోలీసులు అదుపు చేయాల్సి వచ్చింది. వందలాది మంది రైతులు చేరుకోవడంతో రైతులు గంటల తరబడి నిరీక్షించాల్సివచ్చింది. సాంకేతిక కారణాలతో జాప్యం చోటు చేసుకుంది. మండలంలోని అన్ని సచివాలయాలకు ఒకేసారి సరఫరా చేయక పోవడంతో రద్దీనెలకొంది. ఆధార్, ఈకేవైసీ, ఓటీపీ వంటి ప్రక్రియలతో జాప్యం చోటు చేసుకుంటుంది.

బకాయిలు చెల్లించండి

సత్యవేడు: పెండింగ్‌లోని నాలుగు నెలలు బకాయిలను చెల్లించాలని పారిశుద్ధ్య కార్మికులు శుక్రవారం స్థానిక సీహెచ్‌సీ ఎదుట నిరసనకు దిగారు. జీతాలు లేక తమ జీవన పరిస్థితి దారుణంగా ఉందని, పారిశుద్ధ్య పనులు చేయడానికి కనీసం ఎలాంటి రసాయనాలు ఇవ్వడం లేదన్నారు. మెడికల్ ఆఫీసర్ డా.సుహైల్ సర్ది చెప్పడంతో నిరసనను విరమింపచేశారు. జీతాలు కేటాయించకపోతే నిరవధిక సమ్మె నిర్వహిస్తామని సీపీఎం నాయకుడు రమేష్ హెచ్చరించారు. పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల కృషి అభినందనీయం

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: విద్యార్థుల సంఖ్యను పెంచడం, తమ సొంత నిధులతో పాఠశాల ప్రగతికి కృషి చేసిన ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని ఎంఈవో సరస్వతి అన్నారు. మండలంలోని నాగనందాపురం ప్రాథమిక పాఠశాలలో ఎనిమిది సంవత్సరాలు పని చేసి బదిలీపై వెళ్లిన గురుప్రసాద్, రామకృష్ణలను గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు మనోజ్, ఉపాధ్యాయులు ఆనంద్, జనార్ధన్‌నాయుడు, గ్రామస్థులు, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్థులు

జల వనరుల.. అప్రమత్తం

ప్రమాదాల నియంత్రణకు చర్యలు

శ్రీకాళహస్తి మండలం ఎర్రగుడిపాడు చెరువుకట్టకు తోలుతున్న మట్టి

శ్రీకాళహస్తి: కేవీబీపురం మండలం ఓళ్లూరు రాయలచెరువుకు గండి పడటం.. గంటల వ్యవధిలోనే చెరువులోని నీళ్లు సమీప ప్రాంతాలను అతలాకుతలం చేసిన ఘటనతో జలవనరుల శాఖ అప్రమత్తమైంది. ఇటీవల కురిసిన వర్షాలకు ఇప్పటికే చెరువులు పూర్తిగా నిండాయి. మళ్లీ వర్షాలు పడితే పరిస్థితి చేయిదాటి పోకుండా ఉండాలన్న లక్ష్యంతో చెరువులు, తూములు, వరవ కాల్వల వద్ద ప్రమాద నియంత్రణ చర్యలు చేపట్టేందుకు సన్నాహాలు సిద్ధం చేస్తోంది.

సాగునీటి సంఘాలు కీలకం

ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులకు వీలైనంత మేర నీటి నిల్వలు చేరాయి. మళ్లీ వర్షాలు కురిస్తే ప్రమాదం ఉన్న వాటిని ఆయా చెరువుల సాగునీటి సంఘాల సభ్యుల ద్వారా ఇప్పటికే గుర్తించారు. ఆయా అధికారుల సహకారంతో అక్కడ చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై జలవనరుల శాఖ దృష్టి సారించింది. నీటి నిల్వలు గ్రామాలు, కాలనీలపైకి వచ్చే అవకాశం లేకుండా చేయాలన్న సంకల్పంతో పనులు చేపడుతున్నారు. ఇప్పటికే డివిజన్ పరిధిలోని శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, బీఎన్‌కండ్రిగ, వరదయ్యపాళెం, కేవీబీపురం, సత్యవేడు ప్రాంతాల్లో పలు ప్రాంతాలను గుర్తించడంతో పాటు అక్కడ చెరువు కట్టలను బలోపేతం చేయడం, వరవ కాల్వల్లో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చేసే పనిలో జలవనరుల శాఖ అధికారులు, సాగునీటి సంఘాల సభ్యులు తలమునకలయ్యారు.

జాగ్రత్తలు తీసుకుంటాం

వర్షాల సీజన్ దృష్ట్యా చెరువులకు గండ్లు పడకుండా జాగ్రత్తలు చేపట్టడంతో పాటు తద్వారా సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపడుతున్నాం. కాలనీలను ఆనుకుని ఉన్న చెరువులు, ఒరవ కాల్వలకు తాత్కాలికంగా పనులు చేపట్టి ప్రమాదాలకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. జిల్లా కలెక్టర్‌తో పాటు ఉన్నతాధికారుల ఆదేశాలతోఅధికారులను, సాగునీటి సంఘ సభ్యులను అప్రమత్తం చేశాం.

- శివారెడ్డి, ఈఈ, జలవనరుల శాఖ

సంక్షేమపాలనకు చిరునామా కూటమి ప్రభుత్వం

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: సంక్షేమ, అభివృద్ధి పథకాలే కూటమి ప్రభుత్వాశయమని నియోజకవర్గ తెదేపా ప్రోగ్రాం కోఆర్డినేటరు కూరపాటి శంకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తలారివెట్టులో శుక్రవారం కూరపాటి శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో రూ.20లక్షల నిధులతో డ్రైనేజీ కాలువ, హైస్కూల్‌నకు మరుగుదొడ్లు, పంచాయతీ బోరు, మోటారు వంటి వివిధ ప్రగతి పనులకు భూమిపూజ చేశారు. అనంతరం చేనేత కార్మికులు, తుపాన్ బాధితులకు నిత్యావసర సరకులను పంపిణీ చేశారు. రాష్ట్ర యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ జ్యోతి, తెదేపా మండల అధ్యక్షుడు సుధాకర్‌నాయుడు, సింగిల్‌విండో ఛైర్మన్ భాస్కరయ్య పాల్గొన్నారు.

తుపాన్ బాధితులకు సరకులు అందిస్తున్న కూరపాటి శంకర్‌రెడ్డి

విద్యుత్తు నియంత్రిక చోరీ

ఏర్పేడు, న్యూస్‌టుడే: వ్యవసాయ పొలాల్లోని విద్యుత్తు నియంత్రికను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుని వెళ్లిన ఘటన ఏర్పేడు మండలంలోని పల్లంపేటలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామానికి సమీపంలోని పొలాల్లో విద్యుత్తు నియంత్రిక చోరీ కావడంతో స్థానికులు శుక్రవారం అధికారులకు ఫిర్యాదు చేశారు. వరుసగా నియంత్రికల చోరీ జరుగు తుండటంతో తీరని నష్టం వాటిల్లుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మృతుడి గుర్తింపు

రేణిగుంట, న్యూస్‌టుడే: రేణిగుంట పంచాయతీలో దారుణ హత్యకు గురైన వ్యక్తిని పోలీసులు గుర్తించారు. పోలీసుల కథనం మేరకు... మృతుడు మనోజ్(45) పెయింటింగ్ పనులు చేస్తూ జీవనం సాగించేవాడు. గాజులమండ్యం పోలీసు స్టేషన్ పరిధిలోని సీబీఐడీ కాలనీ వద్ద గతంలో కాపురం ఉండేవాడు. ప్రస్తుతం ఆటో నగర్‌లో కాపురం ఉంటున్నాడు. మృతుడు మనోజ్ అవివాహితుడని, గతంలో పలు పోలీసు స్టేషన్‌ల్లో ఇతనిపై చోరీ కేసులు ఉన్నట్లు తెలిపారు. హంతకుల కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. ఎస్సై సుధాకర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

గూడూరు

•గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరు విద్యుత్తు డివిజన్ పరిధిలోని పలు సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని డీఈ ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని చెప్పారు. **సూళ్లూరుపేట, న్యూస్‌టుడే:** సూళ్లూరుపేట పరిధిలో పట్టణంలో ఉన్న పలు విద్యుత్ ఉపకేంద్రాలైన మన్నమత్తూరు, చెంగాళమ్మ సబ్‌స్టేషన్లు, గ్రామీణంలో అటకానితిప్ప, మంగానెల్లూరు, దేవారికండ్రిగ ఉపకేంద్రాల పరిధిలో శనివారం మరమ్మతుల కారణంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈలు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

బ్యారేజీ నిర్వహణకు నిధుల విడుదల

వాకాడు, న్యూస్‌టుడే: వాకాడులోని స్వర్ణముఖి బ్యారేజీ నిర్వహణ పనులకు రూ.10 లక్షలు నిధులను విడుదల చేస్తూ జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఉత్తర్వులు ఇచ్చారని జలవనరుల శాఖ గూడూరు ఈఈ బాబు శుక్రవారం తెలిపారు. గత నెల్లో బ్యారేజీని పరిశీలించిన కలెక్టర్ స్పందిస్తూ వెంటనే నిర్వహణ పనులను చేపట్టాలని నిధులను విడుదల చేసినట్టు ఆయన చెప్పారు. వీటితో బ్యారేజీ గేట్లు రోప్‌లు, గ్రీజు పనులు, విద్యుత్తు దీపాలు, ఇతరత్రా నిర్వహణ పనుల కొరకు వినియోగిస్తామన్నారు.

గూడూరులో నిమ్మ ధరలు

మొదటి రకం: కేజీ రూ. 21 నుంచి రూ. 30 వరకు
రెండో రకం: కిలో రూ. 10 నుంచి రూ. 20 వరకు

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న పాఠశాల ప్రతినిధులు, చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

చిత్రాలు గీసి.. బహుమతులు పొంది

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరు పట్టణం రాజావీధిలోని శ్రీ సాయి విద్యానికేతన్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలను శుక్రవారం జరిగాయి. ఈ పోటీల్లో 'మీకు ఇష్టమైన పండుగ' అనే అంశంపై చిత్రలేఖనం పోటీలను 7,8,9,10వ తరగతి విద్యార్థులకు నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థుల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను వి.సాయిదివ్య, ఆర్.హర్షిణి, వి.దీక్షితశ్రీయ గెలుపొందారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ దయాకర్, ఉపాధ్యాయులు హరికృష్ణ, జమీర్, బాలకృష్ణ, సాహితి, మోహినీసా, దీప్తి, శోభ, రవితేజ, వెంకటేశ్వర్లు, సునీల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు సహకారం అందిస్తున్నారని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ తెలిపారు. గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన 38 మంది బాధితులకు రూ.21.79 లక్షలు విలువ చేసే చెక్కులను శుక్రవారం అందజేశారు. అనంతరం గ్రీవెన్స్ డే నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

ఆందోళన కలిగిస్తున్న చెరువు కట్టలు

- కొరవడిన పర్యవేక్షణ
- నీటి ప్రవాహంతో ఆందోళన

నాయుడుపేట, గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: నదులు, ప్రధాన కాలువలు నుంచి వరద నీరు సూళ్లూరుపేట నియోజకవర్గంలో చెరువులకు భారీ నీరు చేరడం.. కట్టలు బలహీనంగా ఉండడంతో ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. కండలేరు జలాశయానికి ఎగువ ప్రాంతం నుంచి సామర్థ్యానికి మించి నీరు చేరడంతో ఆగస్టు నుంచి తెలుగు గంగ బ్రాంచి కాలువల పరిధిలోని చెరువులన్నీ నిండాయి. అల్పపీడనాలు, తుపాను ప్రభావంతో స్వర్ణముఖి, కాళంగి నదులు, తెలుగుగంగ బ్రాంచి కాలువల్లో భారీ వరద రావడంతో రెండో విడతగా చెరువులకు నీరు చేరి జలవనరులు నిండు కుండలను తలపిస్తున్నాయి. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు మూడో విడతగా నీరు చేరుతోంది.

నాయుడుపేట మండలంలో తుమ్మూరు, మేనకూరు, ఓజిలి మండలంలో గ్రద్దగుంట, చెరువు కట్టలకు మట్టి తవ్వకాలు కోసం తీసిన గాడులను పూడ్చకుండా వదిలేశారు. పెళ్లకూరు మండలంలో చెంబేడు, పెళ్లకూరు గ్రామాలు దగ్గర కట్టలు మరింత దెబ్బతినడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

ఓజిలి మండలం గ్రద్దగుంట చెరువు కట్ట బలహీనంగా ఉన్న దృశ్యం

గ్రావెల్, మట్టి తవ్వకాలు భారీగా చేపట్టడం ఇందుకోసం చెరువు కట్టలను ధ్వంసం చేసి గాడులు తీశారు. ఇవన్నీ పలుచోట్ల ప్రస్తుతం ప్రమాదకరంగా ఉన్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు కట్టలు భారీగా దెబ్బతిని మరింత బలహీనంగా మారాయి. ఆరు మండలాల్లో ఎఫ్‌డీఆర్ ద్వారా మంజూరైన పనులను కొందరు నాయకులు దక్కించుకుని నాణ్యత లేకుండా చేసి చేతులు దులుపుకున్నారు. ప్రస్తుతం చెరువుల్లో నీటి మట్టం క్రమంగా పెరుగుతుండడం. కట్టలు బలహీనంగా ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు

నియోజకవర్గంలో జలవనరులు

మొత్తం చెరువులు: 142
పూర్తిగా నిండినవి: 123
ప్రధాన జలవనరులు: స్వర్ణముఖి, కాళంగి, తెలుగుగంగ

కట్టలు బలహీనంగా...

వైకాపా ఐదేళ్ల పాలనలో చెరువులు, కాలువ గట్లు, అలుగులు మరమ్మతులను నిర్లక్ష్యం చేసింది. చివరకు వరదలకు దెబ్బతిన్న కట్టలను కూడా సరి చేయలేదు. చెరువులో ఉన్న

గూడూరు నియోజకవర్గంలో చెరువులు మొన్నటి మొంథా తుపాను తాకిడికి 95 శాతం నిండాయి. నియోజకవర్గంలోని గూడూరు గ్రామీణం, చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లో మొత్తం 280 జలవనరుల శాఖ చెరువులు ఉండగా 67033 ఎకరాలు అధికారిక ఆయకట్టు ఉంది. ఈ చెరువుల్లో ప్రస్తుతం 5542 ఎంసీఎఫ్‌టీ (5.5 టీఎంసీ)నీటి సామర్థ్యం నిల్వ నీరు ఉంది. నియోజకవర్గంలో 20 చెరువుల కట్టలు బలహీనంగా ఉన్నట్లు జలవనరుల శాఖ అధికారులు గుర్తించారు. పనులు చేసేందుకు రూ.6 కోట్లు మేర అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని, అత్యవసర ప్రమాద పరిస్థితుల కొరకు ఇసుక బస్తాలు, జేసీబీలు సిద్ధంగా ఉంచామని అధికారులు చెప్పారు.

పరిశీలన అవసరం

నాయుడుపేట, సూళ్లూరుపేట కేంద్రాలుగా జలవనరులు శాఖ డీఈలు ఉన్నారు. ప్రతి మండలానికి ఒక ఏఈ ఉన్నారు. వీరు నదులు, కాలువలు, చెరువులు నీటి సామర్థ్యం ఎంత.. ఎన్ని క్యూసెక్కులు నీరు చేరుతుంది వంటి వాటిని పర్యవేక్షించాలి. అలాగే వరద నీరు ఇతర ప్రాంతాలకు మళ్లించడం సాగునీటి నిర్వహణ సంఘాలతో సమావేశాలు నిర్వహించి రైతులను అప్రమత్తం చేయడం, ఉన్న నీరు వృథా కాకుండా జాగ్రత వహించాలి. బలహీనంగా ఉన్న కట్టలను ఎప్పటికప్పుడు పరిశీలించాల్సి ఉంది. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లేకపోవడంతో చెరువు కట్టలు పటిష్టత గాలిలో దీపంలా మారింది.

చిట్టేడులోని తాటి చెరువు తూము వద్ద పడిన గండి

చేనేత కుటుంబాలకు సాయం

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని మన్నారుపోలూరులో మొంథా తుపాన్ ప్రభావితమైన 54 చేనేత కుటుంబాలకు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. శుక్రవారం ఆరు రకాల నిత్యావసర సరకులతో పాటు ప్రతి కుటుంబానికి యాభై కిలోల బియ్యం అందించారు.

పెళ్లకూరు: మండలంలో పాలచ్చూరు గ్రామ పంచాయతీకి చెందిన వైకాపా సర్పంచ్ పెళ్లూరు షర్మిలారెడ్డి, ఆమె భర్త పెళ్లూరు అనిల్‌రెడ్డి, మరో యాభై మంది శుక్రవారం కప్పగుంటకండ్రిగ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ సమక్షంలో తెదేపాలో చేరారు.

అండగా కూటమి ప్రభుత్వం

వెంకటగిరి, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో నష్టపోయిన చేనేత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. శుక్రవారం బంగారుపేటలోని 1వ వార్డులో చేనేత కుటుంబాలకు నిత్యావసర సరకులు అందించారు.

ప్రజాదర్బార్

తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే రామకృష్ణ ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో పలువురు అర్జీదారులు తమ సమస్యలను వివరించారు. సమస్యలపై సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి తగు సూచనలు చేశారు.

విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు

కోట, న్యూస్‌టుడే: స్థానిక ఎస్సీ గురుకుల కళాశాలలో శుక్రవారం ఎంవీరావ్ ఫౌండేషన్, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం 600 మంది విద్యార్థులకు నెల్లూరులోని చాణుక్య మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల వైద్య నిపుణులచే ఉచిత దంతవైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య నిపుణులు వేణుగోపాల్, మోహన్‌చంద్రా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఫౌండేషన్ ఛైర్మన్ లీలామోహన్‌కృష్ణ, కార్యదర్శి విజయలక్ష్మి, ప్రిన్సిపల్ ఏవీఎల్, జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు వేణుగోపాల్, పీవీకృష్ణయ్య, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వెంకటాచలం, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

వెంకటగిరి, న్యూస్‌టుడే: మారుతున్న చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ న్యాయమూర్తి విష్ణువర్మ అన్నారు. శుక్రవారం న్యాయస్థానం ప్రాంగణంలో న్యాయ సేవా సదస్సులో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న చట్టాల స్థానంలో నూతనంగా బీఎన్ఎస్, బీఎన్ఎస్ఎస్ చట్టాలు అమల్లోకి వచ్చాయన్నారు. ప్రజలు కూడా క్షణికావేశాలను తగ్గించుకుని సమన్వయంతో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదులు రాజారావు, బాలసుబ్రమణ్యం, న్యాయస్థానం సూపరిండెంట్ ప్రసన్న పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి విష్ణువర్మ

జిల్లాస్థాయి పోటీల్లో ద్వితీయ స్థానం

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: బిరదవాడ వద్దనున్న అంబేడ్కర్ బాలికల గురుకులం విద్యార్థినులు శుక్రవారం తిరుపతిలో జరిగిన ప్రతిభా పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచారు. 9, 10వ తరగతి విద్యార్థులు కె.కవిత, పవిత్ర, లహరి, వర్షిత, మునిలక్ష్మి, శ్రావణి, హవీల, అను, రసజ్ఞ, మైథిలి, ప్రియ, జెస్సీ, నందప్రియ, తేజన్య, శ్వేత, ముకుందరోషిణిలు పలు విభాగాల్లో ప్రతిభ చూపి బహుమతులు పొందారు.

లోతట్టులో ప్రభుత్వ భవనం

పెళ్లకూరు మండలం తాళ్వాయిపాడు వద్ద ప్రభుత్వ భవనం కనిపించని విధంగా జాతీయ రహదారిని ఎత్తులో నిర్మించారు. 25 ఏళ్ల క్రితం ఇక్కడ ప్రభుత్వ నిధులు రూ.4.50 లక్షలతో కళంకారి భవనం కట్టారు. అప్పట్లో రోడ్డు కిందకు ఉండటంతో సమాంతరంగా భవనం నిర్మించారు. ఇటీవల 71వ జాతీయ రహదారి పనులను భవనం కంటే ఎత్తులో చేపట్టారు. రహదారి నుంచి చూస్తే భవనం లోతులో ఉంది. జాతీయ రహదారిని గ్రామాల వద్ద ఇళ్లు మునిగిపోయేలా కనిపించని రీతిలో వంతెనలు, రోడ్డు వేశారు. రహదారిని అంత ఎత్తులో నిర్మించడంతో పొలాలు, ఇళ్లకు నష్టం జరుగుతోంది. దారి వసతి లేక తిప్పలు పడుతున్నారు.
- న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం

రూ.30 లక్షలు వృథా

పూడేరు సమీపంలో ఏర్పాటు చేసిన పురపాలిక డంపింగ్ యార్డుకు రోడ్డు నిర్మాణానికి వైకాపా ప్రభుత్వం ఎన్నికలకు ముందు సాధారణ నిధులు రూ.30 లక్షలు మూడు విడతలుగా ఖర్చుచేసి గ్రావెల్ రోడ్డు నిర్మించారు. అప్పట్లో పనులన్నీ వైకాపాకు చెందిన ఓ ప్రజాప్రతినిధి దక్కించుకుని అటవీ ప్రాంతంలో ఉన్న గ్రావెల్‌ను జేసీబీ తీసి రోడ్డుకు నింపి చేతులు దులుపుకున్నారు. పనులు నాణ్యత లేకుండా చేయడంతో చిన్నపాటి వర్షం కురిసిన రోడ్డు బురదగా మారుతోంది. ఇటీవల కలప మొక్కలు కొనుగోలు చేసిన గుత్తేదారులు వాహనాలు రాకపోకలు కోసం యంత్రాలతో రోడ్డు చదును చేసినప్పటికీ చెత్త వాహనాలు ఇందులో కూరుకుపోతున్నాయి. - న్యూస్‌టుడే, నాయుడుపేట

పొదల్లో నీటి పథకం

చిట్టమూరు మండలం ఎల్లసిరి ఎస్సీకాలనీలో తాగునీటి పథకం చుట్టూ చెట్లు, పొదలు పెరిగిపోయి అపరిశుభ్రత తాండవిస్తోంది. దీని ద్వారా రోజులో ఒక పూట మాత్రమే తాగునీరు విడుదల చేస్తున్నారు. పథకం నిర్మించిన తరువాత ఇంతవరకు శుభ్రం చేయలేదని ప్రజలు వాపోతున్నారు. తాగునీటి పథకం వద్ద పెరిగిన చెట్లను తొలగించి శుభ్రంగా ఉంచాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. - నాయుడుపేట, న్యూస్‌టుడే

పథకం మారినా.. బోర్డు మారలే

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు దాటింది. కొత్త పథకాలను అమల్లోకి తెచ్చింది. కానీ ఇంకా గత ప్రభుత్వ పథకాల ప్రచార బోర్డులు తొలగించడంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. పెరియవట్టు గ్రామ సచివాలయం ముందు ఇప్పటికీ గత ప్రభుత్వ పథకం ప్రచార బోర్డు దర్శనమిస్తోంది. ఆ పథకం పేరు తొలగించి కూటమి ప్రభుత్వం 'ఎన్టీఆర్ వైద్యసేవ' పేరును అమల్లోకి తెచ్చింది. అధికారులు ఇకనైనా స్పందించి గత ప్రచార బోర్డులు తొలగించాలని పలువురు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, తడ

స్కౌట్ దినోత్సవ ర్యాలీ

చిట్టమూరు, న్యూస్‌టుడే: గునపాడులోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్కౌట్ ఆవిర్భావ దినోత్సవం ఫ్లాగ్‌డేని పురస్కరించుకొని స్కౌట్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పతాకాన్ని డాక్టర్ దుర్గాసౌజన్య ఎగరవేశారు. వ్యక్తిగత పరిశుభ్రతపై ఆమె విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు సీతారామయ్య, స్కౌట్ మాస్టర్ భరత్ మహీపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న స్కౌట్ విద్యార్థులు

బ్యారేజీపై నిఘా కెమెరాలు

✦ 17 ఏళ్లకు ఏర్పాటు

వాకాడు, న్యూస్‌టుడే: వాకాడులోని స్వర్ణముఖి బ్యారేజీపై నిఘా కెమెరాలను శుక్రవారం ఏర్పాటు చేశారు. బ్యారేజీ నిర్మాణం పూర్తైన 17 ఏళ్లకు కెమెరాలు అమర్చడం ఎంతో ఉపయోగకరంగా ఉంది. ఇటీవల బ్యారేజీ వద్ద గేట్లు విద్యుత్తు వైర్లు చోరీ కావడంతో స్పందించిన జలవనరుల శాఖ ఈఈ బాబు ఆదేశాల మేరకు ఏఈ శ్రీనివాసరావు బ్యారేజీ వంతెనపై మూడు చోట్ల సిబ్బందితో కెమెరాలను అమర్చారు. కెమెరాల్లోని సమాచారాన్ని కార్యాలయం వద్ద రికార్డు చేసి ఉంచుతామని ఏఈ శ్రీనివాసరావు చెప్పారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ రూ.60 వేలు నిధులు మంజూరు చేశారని ఈ నిధులతో కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. బ్యారేజీ వద్ద నీటి సామర్థ్యం.. గేట్లు వద్ద ఏదైనా జరిగినా తెలుసుకోవచ్చని ఆయన చెప్పారు.

వేలంలో రూ.8.87 లక్షలు హెచ్చుపాట..

చిల్లకూరు, న్యూస్‌టుడే: మండలంలోని ఏరూరు గ్రామంలో వెలిసిన శ్రీచెన్నకేశవ, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయాలకు సంబంధించిన భూములను కౌలుకు ఇచ్చేందుకు ఈవో నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం బహిరంగ వేలం నిర్వహించారు. రెండు ఆలయాలకు సంబంధించి 44.43 ఎకరాలను రూ.8.87 లక్షలకు హెచ్చు పాటదారులు దక్కించుకున్నారు. ఆలయ ఛైర్మన్ ఉడతా శ్రీనివాసులు, స్థానిక నేతలు చేవూరు నాగరాజు, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎరువుల దుకాణంపై కేసు

వెంకటగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఓ ఎరువుల దుకాణంపై 6ఎ కేసు నమోదు చేసినట్లు వ్యవసాయశాఖ ఏడీఏ అనసూయ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పలు ఎరువులు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలోని ప్రయివేటు ఎరువుల దుకాణదారులు యూరియాను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు అందడంతో వారి ఆదేశాలు మేరకు విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టారన్నారు. ఈ క్రమంలో ఓ దుకాణంలో స్టాక్ రికార్డులో 89 బస్తాలు తేడా రావడంతో వారిపై కేసు నమోదు చేసి విక్రయాలు నిలుపుదల చేశామన్నారు. కార్యక్రమంలో విజిలెన్స్ ఏడీఏ ప్రసాద్‌రెడ్డి, ఏవో రాముురెడ్డి, వ్యవసాయాధికారులు విజయ్, సునీల్, సుజాత పాల్గొన్నారు.

దుకాణంలో రికార్డులు పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు



పేదింటి పిల్లలు... క్రీడల్లో ఆణిముత్యాలు

❖ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

కోట, న్యూస్‌టుడే: కోట, చిట్టమూరు మండలాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదివే విద్యార్థినీ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తూ పతకాలు సాధిస్తున్నారు. మండల, జిల్లా స్థాయి పోటీల్లో సత్తా చాటి త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై మేము సైతం అంటూ సాధన చేస్తున్నారు.

డిస్క్‌త్రోలో గౌతమ్ ప్రావీణ్యం

కోట మండలం శ్యాంసుందరపురానికి చెందిన గౌతమ్ స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. చదువుతో పాటు క్రీడలపై మక్కువతో ఖాళీ సమయాల్లో డిస్క్‌త్రోలో సాధన చేశాడు. తల్లిదండ్రులు, గురువులు పూర్తిగా సహకారం అందించారు. దీంతో నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి త్రోబాల్ పోటీల్లో ప్రతిభ చూపి ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యాడు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపేందుకు శిక్షణ పొందుతున్నాడు.

పరుగు తీస్తే పతకమే

కోటకు చెందిన భవ్యశ్రీ స్థానిక ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. చిన్నతనం నుంచి పరుగు పందెం అంటే ఇష్టం. పాఠశాల క్రీడ మైదానంలో ఖాళీ సమయాల్లో సాధన చేసింది. గుర్తించిన గురువులు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. దీంతో అథ్లెటిక్స్‌లో సత్తా చాటుతూ పతకాల పంట పండిస్తోంది. ఇటీవల నెల్లూరులో జరిగిన 100 మీటర్ల పరుగు పందెం, 800 మీటర్ల హర్డిల్స్‌లో ప్రథమ స్థానం, 200 మీటర్ల పరుగులో మూడో స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై ప్రశంసలు అందుకుంటోంది.

హ్యామర్‌త్రోలో కావ్య ప్రతిభ

చిట్టమూరు మండలం గునపాటిపాళెంకు చెందిన కావ్య గునపాడు ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. చదువులో ప్రతిభ చూపుతూనే క్రీడల్లోను ముందుండేది. దీంతో గురువులు హ్యామర్ త్రోలో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఎక్కడ పోటీ పడిన పతకాలు పండిస్తోంది. ఇటీవల నెల్లూరులో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో రాణించి ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర పోటీలకు ఎంపికైంది.

వాలీబాల్‌లో శ్రావ్య సత్తా

చిట్టమూరు మండలం గునపాటిపాళెంకు చెందిన శ్రావ్య స్థానిక ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. వాలీబాల్‌లో గురువులు వద్ద శిక్షణ పొంది ఎక్కడ పోటీలు జరిగిన నేను సైతం అంటూ పోటీ పడేది. ఈ క్రమంలోనే మండల స్థాయి నుంచి జిల్లా స్థాయిలో జరిగే వాలీబాల్ పోటీల్లో సత్తా చాటింది, ఇటీవల నెల్లూరులో జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రతిభ చూపి ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది.

గాయపడిన చిన్నారి మృతి

కావ్య (పాతచిత్రం)

చిట్టమూరు: మన్నెమాలకు చెందిన భగవాన్ కుమార్తె కావ్య(4) దీపం మంటలు అంటుకొని గాయపడి చెన్నైలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఎస్సై చినబలరామయ్య తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. గత శనివారం ఇంటి వద్ద కార్తిక దీపాలు వెలిగించారు. ఆ సమయంలో నాలుగేళ్ల కావ్య ఆడుకొంటున్న సమయంలో ప్రమాదవశాత్తు దీపం మంటలు అంటుకొని గాయపడింది. వైద్య చికిత్సల నిమిత్తం చెన్నైలోని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.

చోరీ కేసు నిందితుడికి ఏడాది జైలు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: చోరీ కేసులో ముద్దాయికి ఏడాది జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సులోచనరాణి శుక్రవారం తీర్పు వెల్లడించారు. గ్రామీణ పోలీసులు వివరాల మేరకు... గూడూరు పట్టణ సమీపంలోని ఇందిరమ్మకాలనీలో ఉంటున్న వెంకటేశు, శ్యామ్ ఇళ్లలో తాళ్లూరు సునీల్ 2024లో చోరీకి పాల్పడ్డాడు. బాధితుల ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై మనోజ్‌కుమార్ కేసు నమోదు చేసి నిందితుడు సునీల్ అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చారు. నిందితుడిపై నేరం రుజువు కావడంతో ఏడాది జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

ఏఎస్పీ టీమ్ దాడులు.. చిట్టమూరు, న్యూస్‌టుడే: కలిగుర్తిపాడు సమీపంలోని అటవీ ప్రాంతంలో జూదం ఆడుతున్న ఎనిమిది మందిని ఏఎస్పీ టీమ్ డ్రోన్ ద్వారా గుర్తించి అదుపులోకి తీసుకొన్నారు. రూ.31 వేలు నగదు, వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై చినబలరామయ్య తెలిపారు.

బహిరంగ నోటీసు

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా: నా క్లయింట్ శ్రీ గూడూరు వెంకటేశ్వర్లు (తండ్రి: పోలయ్య), దక్షిణపు వీధి, వెంకటగిరి టౌన్, తిరుపతి జిల్లా పక్షాన ఈ పబ్లిక్ నోటీసు జారీ చేస్తున్నాను. విక్రేతలు శ్రీ మల్లపరపు అజేంద్రబాబు (ఫ్లాట్ 301, వెంగమాంబ అపార్ట్మెంట్స్, నందిగామ) మరియు శ్రీ మహమ్మద్ అబ్దుల్ వాహిద్ (డోర్ 21, రామచంద్రా లేఅవుట్, బెంగళూరు) 01-10-2014న నా క్లయింట్‌కు రూ.21,30,000/- ధరకు 92.57 అంకణాల (740.61 చ.గ.) ఖాళీ ప్లాటు (వెంకటగిరి మున్సిపాలిటీ, సర్వే నెం.267, పాళెంకోట రోడ్డు సమీపం, హద్దులు: తూ-పాళెంకోట రోడ్డు, ప-బలిజపాళెం రోడ్డు, ఉ-బలిజపాళెం రోడ్డు, ద-కాలనీ) విక్రయ అగ్రిమెంటు రాసి, అడ్వాన్సుగా రూ.12 లక్షలు తీసుకొని, మున్సిపల్ ప్లాన్ అప్రూవల్ మరియు ల్యాండ్ కన్వర్షన్ వచ్చిన వెంటనే మిగిలిన రూ.9,30,000/- తీసుకొని రిజిస్టర్ చేస్తామని ఒప్పుకున్నారు. అప్రూవల్స్ అన్నీ సమకూరినా 11 సంవత్సరాలుగా కాలయాపన చేస్తూ రిజిస్ట్రేషన్ చేయించడం లేదు, పదేపదే సంప్రదించినా స్పందన లేదు. మీలో రెండవ వారు అయినా మహమ్మద్ అబ్దుల్ వాహిద్ అనువారు ఉద్దేశపూర్వకంగా మా క్లైంట్‌కు రిజిస్టర్ చేయకూడదని నెపంతో ఉన్నారు గనుక ఈ నోటీసు జారీ చేస్తున్నాము. ఈ నోటీసు జారీ చేసిన రోజు నుంచి 15 రోజుల లోపు మిగిలిన మొత్తం తీసుకొని నా క్లయింట్ పేరున రిజిస్టర్ చేసి స్వాధీనం చేయాలి, లేనిచో స్పెసిఫిక్ పెర్ఫార్మెన్స్ సివిల్ సూట్, మరియు IPC 420 క్రిమినల్ కేసుతో పాటూ 11 ఏళ్ల వడ్డీ-నష్ట పరిహారం-కోర్టు ఖర్చులు వసూలు చేస్తాం. నా క్లయింట్ ఇప్పటికీ పూర్తి మొత్తం చెల్లించి రిజిస్టర్ చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ షెడ్యూల్ ఆస్తి పై ఎవరూ క్రయ విక్రయాలు జరపరాదు, జరిపితే చట్టపరమైన చర్యలకు బాధ్యులు.

PETLURU RAMAPRASAD, B.A., B.L., **ADVOCATE**
Venkatagiri Town, Tirupati Dist PH: 9441108296

(c) eenadu

ఈనాడు
విశాఖపట్నం
శనివారం 8 నవంబరు 2025

పెండింగ్ బిల్లులు చెల్లించాలని గుత్తేదారుల నిరసన

కార్పొరేషన్, న్యూస్‌టుడే: గుత్తేదారులకు జీవీఎంసీ బకాయిపడ్డ రూ.400 కోట్లు విడుదల చేయాలని గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పీవీవీ నాగరాజు డిమాండ్ చేశారు. బిల్లులు చెల్లించకపోతే, పనులు నిలిపివేయాల్సిన పరిస్థితులు వచ్చాయని పేర్కొన్నారు. జీవీఎంసీ సమీప గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం గుత్తేదారులు నిరసన వ్యక్తం చేశారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నాగరాజు మాట్లాడుతూ 13 నెలలుగా బిల్లులు చెల్లించలేదని, ఎస్‌డీఎఫ్, జీవీఎంసీకి సంబంధించి పనులు పూర్తయి ఆరేళ్లవుతున్నా నిధులు చెల్లించలేదన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి కె.సంజీవరెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.రమేశ్ మాట్లాడుతూ ప్రాధాన్యత క్రమంలో కాకుండా అడ్డదారుల్లో బిల్లులు ఇచ్చే విధానాన్ని నిలిపివేయాలన్నారు. బడ్జెట్ ఉన్న పనులకు మాత్రమే టెండర్లు ఆహ్వానించాలని కోరారు. అధికారులు స్పందించకపోతే, ప్రస్తుతం జరుగుతున్న భాగస్వామ్య సదస్సు అభివృద్ధి పనులను నిలిపి వేస్తామన్నారు. ఆందోళనలో సంఘం నాయకులు వీరారెడ్డి, చంద్రమౌళి, సాధూరావు, శ్రీనివాస రావు, అప్పలనాయుడు, కృష్ణ, కొన్న అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనలో భాగంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న గుత్తేదారులు

WANTED
ISO Co. needs for Vizag Branch.
OFFICE MANAGER (Retd. / Gulf Return)
ADMN. MANAGER: 5 yrs Exp.
GOOD PACKAGE
Con: I. SRINIVASA RAJU
SEETHAMMADHARA, VSP
Ph: 9848551846

SCHOLARSHIP TEST
Date: 9th Nov. 2025 (Sunday)
COACHING FOR IIT-JEE & NEET
TEST CENTRES
ASCENT CLASSES
1. Beside K A Paul Auditorium, CBM Compound, Asilmetta, Visakhapatnam.
2. Opp. NSTL Family Gate, NAD Kotha Road, Visakhapatnam.
3. Opp. Cricket Stadium, Opp. MVV City 3rd Gate, P M Palem, Visakhapatnam.
Exam Timings: 10:00 a.m. to 12:15 p.m
DAV PUBLIC SCHOOL
STEEL PLANT
Sector-3, Ukkunagaram, Vizag.
Exam Timings: 10:00 a.m. to 12:15 p.m
SPRING DALES HIGH SCHOOL
NEW GAJUWAKA
Near Pantulugari meda, Gajuwaka, Vizag.
Exam Timings: 2:30 p.m. to 4:45 p.m
For Registration Contact Office
Asilmetta Campus
0891-2556015, 8897342167, 9704004847
NSTL Campus:
8977939346, 7969866197, 9948274565, 6303213908
P.M. Palem Campus:
8341064067, 8977792062
www.ascentclasses.edu.in
ascent CLASSES
Focusing on IIT-JEE & NEET
Registration Fee ₹100/- (1 PP Photo)
Those Studying CLASS 10th are eligible to apply

మహిళా శాస్త్రవేత్తలూ.. మీ కోసమే!

ఐఐఎంలో అయిదు రోజుల శిక్షణ

ఈనాడు, విశాఖపట్నం

దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ఆవిష్కరణలు పెరగడానికి మహిళలు కృషి చేస్తున్నారు. తమకు ఎదురవుతున్న అడ్డంకులు అధిగమిస్తూ మార్పు తీసుకొస్తున్నారు. కానీ శాస్త్ర, సాంకేతికత రంగాల్లో వ్యవస్థాగత అడ్డంకులు, వ్యక్తిగత సమస్యలు తదితర కారణాలతో ఇప్పటికీ సవాళ్లు ఎదురవుతున్నాయి. వీటిని సమర్థమంతంగా ఎదుర్కొనేందుకు ఆత్మవిశ్వాసం, వ్యూహాత్మక నాయకత్వ నైపుణ్యాలు అవసరం. ఈ నేపథ్యంలో ఆయా రంగాల్లో మహిళలను ప్రోత్సహించేందుకు కేంద్ర శాస్త్ర, సాంకేతికత మంత్రిత్వ శాఖ (డీఎస్టీ) కృషి చేస్తోంది. అందులో భాగంగా విశాఖ శివారులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)లో డిసెంబరులో రెసిడెన్షియల్ కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం నిర్వహించనున్నారు.

ఐఐఎం ప్రాంగణం

ఎప్పుడు: డిసెంబరు 8 నుంచి 12 వరకు

ఎక్కడ: ఐఐఎం విశాఖపట్నం, గంభీరం

దరఖాస్తు ఎలా..?: training.dst.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

ఎంత చెల్లించాలి..? శిక్షణ ఖర్చును డీఎస్టీ భరిస్తుంది. పాల్గొనేవారికి ఐఐఎం ప్రాంగణంలో భోజనం, వసతి సదుపాయం కల్పిస్తారు. ప్రయాణ ఖర్చులను మాత్రం అభ్యర్థులే భరించాలి.

ఎవరు అర్హులు: పీహెచ్‌డీ లేదా ఎంటెక్ చదివి, పరిశోధన, అభివృద్ధి (ఆర్‌అండ్‌డీ)లో చురుగ్గా పాల్గొంటున్న మహిళా విద్యావేత్తలు, ప్రొఫెసర్లు అర్హులు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, స్వయం ప్రతిపత్తి, పరిశోధన, డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూషన్స్, పరిశోధన ప్రయోగశాలల్లోని శాస్త్రీయ విభాగాల్లో పనిచేస్తున్న మహిళా శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఏం చెబుతారు?

- మహిళా శాస్త్రవేత్తలు, సాంకేతికత నిపుణులను కీలకమైన నాయకత్వ సామర్థ్యాలతో సన్నద్ధం చేయడం, స్వీయ అవగాహన, విశ్వాసం పెంపొందించడం ద్వారా వారికి సాధికారత కల్పించనున్నారు. వీటిపై బృంద చర్చలు నిర్వహిస్తారు.
- సవాళ్లతో కూడిన పరిస్థితులు, పరిపాలన బాధ్యతలు, వృత్తిపరమైన అడ్డంకులను అభివృద్ధికి అవకాశాలుగా ఎలా మార్చుకోవచ్చో నేర్పిస్తారు.
- లింగ భేదాలు, పక్షపాతాలను అధిగమించడానికి వ్యూహాలను అందించడం, పరిశోధనల్లో బృందాలను శక్తిమంతం చేయడానికి అవసరమైన నాయకత్వ లక్షణాలపై అవగాహన కల్పిస్తారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు, రేపు క్షత్రియ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

- తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' క్షత్రియ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. విశాఖ నగరం అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది.
- వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, నవంబరు 08న), రేపు(ఆదివారం, నవంబరు 09న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.
- మరిన్ని వివరాలకు 9154918858, 8008001616 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. – న్యూస్‌టుడే, అక్కయ్యపాలెం

ఖజానా శాఖ ఉద్యోగులకు నోటీసులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: విశాఖ జిల్లా ఖజానా శాఖలో పని చేస్తున్న 11 మంది ఉద్యోగులకు ఆ శాఖ సంచాలకులు నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందుకున్న వారంతా వారం రోజుల వ్యవధిలో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. సీతమ్మధార 'ఉప ఖజానా'లో 2011లో దాదాపు రూ.6 కోట్ల మేర పింఛన్ల కుంభకోణం జరిగింది. పింఛనుదారుల పేరుతో ఆయా నిధులను ఉద్యోగులు స్వాహా చేశారు. ఒక ఉద్యోగి ఏకంగా రూ.కోటి తన ఖాతాకు మళ్లించుకున్నారు. అప్పట్లో ఈ వ్యవహారం పెద్ద దుమారం రేపింది. వీరిని సస్పెండ్ చేశారు. కొంతకాలం తర్వాత సస్పెన్షన్ ఎత్తివేసి విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశించింది విజిలెన్స్ విచారణలో 11 మంది ఉద్యోగులు రూ.6 కోట్ల మేర స్వాహా చేసినట్లు తేలింది. అప్పట్లో అక్కడ పనిచేసిన ఉద్యోగులకు ఇప్పుడు నోటీసులు ఇచ్చారు. వీరిలో ఎక్కువ మంది ప్రస్తుతం జిల్లా ఖజానా శాఖలో పని చేస్తున్నారు. ప్రస్తుతం వీరికి నోటీసులు జారీ చేసి వివరణ ఇవ్వాలని ఖజానా శాఖ సంచాలకులు ఆదేశించారు. వీరిచ్చే వివరణ ఆధారంగా తదుపరి శాఖా పరమైన చర్యలను ఆయా ఉద్యోగులపై తీసుకోనున్నారు.

వందేమాతరం ఆలపించి.. స్వాతంత్ర్య స్ఫూర్తి నింపి..

వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్, అధికారులు, విద్యార్థులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: వందేమాతరం గేయం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం ప్రత్యేక ఆలాపన కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ హరేంధిర ప్రసాద్, కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులు, పాఠశాలలకు చెందిన విద్యార్థులతో కలిసి గేయాన్ని ఆలపించి స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపారు.



నిరంతరం లోక్ అదాలత్ సేవలు

జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్.రాజు

విశాఖ లీగల్, న్యూస్‌టుడే: సత్వర న్యాయంతో పాటు ప్రజలకు చట్ట పరిజ్ఞానాన్ని అందించటంలో న్యాయసేవల సాధికార సంస్థ విజయం సాధించిందని, లోక్ అదాలత్‌ల సేవలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్.రాజు పేర్కొన్నారు. న్యాయ సేవల సాధికార సంస్థ ఆవిర్భవించి మూడు దశాబ్దాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవా సదన్‌లో సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి ఆర్.సన్యాసినాయుడు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రధాన కుటుంబ న్యాయస్థానం న్యాయమూర్తి కె.రాధారత్నం మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించే సమస్యలలో ఎటువంటి ఇబ్బందులు పునరావృతం కావని, తీర్పులు శాశ్వతమైనవన్నారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎం.కె.శ్రీనివాస్ మాట్లాడుతూ లోక్ అదాలత్ నిర్వహణలో తమ సహకారం కొనసాగుతుందన్నారు. లోక్ అదాలత్ జాతీయ శిక్షకులు ఆర్. శ్రీనివాసరావు, పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు, వివిధ ప్రజా సంఘాలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు.

ప్రసంగిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్.రాజు, చిత్రంలో న్యాయమూర్తులు కె.రాధారత్నం, ఆర్.సన్యాసినాయుడు తదితరులు

58 ఏళ్ల వయసులో ఎవరెస్టు బేస్ క్యాంపు అధిరోహణ


మున్నీ కైజరే

ఈనాడు, విశాఖపట్నం: క్యాన్సర్‌తో పోరాడి గెలిచిన విశాఖ మహిళ 58 ఏళ్ల వయసులో సాహస యాత్ర చేశారు. ఎండాడకు చెందిన మున్నీ కైజరే అక్టోబరులో 18 వేల అడుగుల ఎత్తులో ఉన్న ఎవరెస్టు బేస్ క్యాంపును అధిరోహించారు. ప్రతికూల వాతావరణం, కఠిన పరిస్థితులను ఎదుర్కొని ధైర్యంగా ట్రెక్కింగ్ పూర్తి చేసి, తిరిగి నగరానికి చేరుకున్నారు. ఆమె టింపనీ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు.

ఉత్సాహంగా రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు
6లో

(c) eenadu

ఘనంగా ఎన్టీపీసీ వ్యవస్థాపక దినోత్సవం

బెలూన్లను గాల్లోకి విడిచి పెడుతున్న ఈడీ సమీర్‌శర్మ, తదితరులు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ సింహాద్రి జాతీయ థర్మల్ విద్యుత్తు కేంద్రంలో శుక్రవారం ఎన్టీపీసీ 51వ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సంస్థ ఈడీ సమీర్‌శర్మ ముఖ్య అతిథిగా విచ్చేసి సంస్థ పరిపాలనా భవనం వద్ద ఎన్టీపీసీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎన్టీపీసీ రంగులతో కూడిన బెలూన్లను గాల్లో విడిచిపెట్టారు. కేక్ కట్ చేసి సంస్థ ఉద్యోగులకు పంచిపెట్టారు. సీఐఎస్ఎఫ్ జవాన్లతో గౌరవవందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఈడీ సమీర్‌శర్మ మాట్లాడుతూ ఎన్టీపీసీ 51 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణాన్ని, విజయాలను, లక్ష్యాలను వివరించారు. ఉద్యోగులు, కార్మికుల సమష్టి కృషితో నాణ్యమైన విద్యుత్తును అందిస్తున్నామన్నారు. అనంతరం స్వచ్ఛతాహీ సేవలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం దిల్లీలో జరిగిన ఎన్టీపీసీ వ్యవస్థాపక వేడుకలను లైవ్‌ద్వారా ఇక్కడి అధికారులు, ఉద్యోగులు వీక్షించారు. వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు సుమారు 4850కి పైగా మొక్కలను నాటి నీరు పోశారు. ఎన్టీపీసీ దీపాంజలినగర్ సాధన క్రీడా మైదానంలో రాత్రి 9 గంటల నుంచి ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు, సంగీత విభావరి ఆకట్టుకుంది. కార్యక్రమంలో సంస్థ జీఎంలు, హెచ్ఆర్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు

కవాతులో పాల్గొన్న విశాఖ జట్టు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: ఏపీ 11వ రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు విశాఖ నగర పరిధి విశాలాక్షినగర్‌లోని భారతీయ విద్యా కేంద్రం(బీవీకే) పాఠశాల మైదానంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పోటీలను ఏయూ మాజీ వీసీ, బీవీకే ఛైర్మన్ ఆచార్య జి.నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం ఛైర్మన్ టీఎస్ఆర్ ప్రసాద్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు గెలుపొందితే ఉద్యోగాలు, ఉన్నత చదువులకు అవకాశం కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారుల నుంచి క్రీడా వందనం స్వీకరించారు. పురుషుల విభాగంలో జరిగిన ప్రారంభం మ్యాచ్‌లో విశాఖ జట్టు 66-20తో శ్రీకాకుళం జట్టుపై విజయం సాధించింది. కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్య సేవ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్, బీవీకే కార్యదర్శి వి.సత్యనారాయణ, రాష్ట్ర బాస్కెట్ బాల్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు టి.చెంగలరాయ నాయుడు, జి.చక్రవర్తి, భూషణరావు, జిల్లా సంఘం అధ్యక్షుడు సునీల్ మహంతి, శ్రీప్రకాష్ విద్యాసంస్థల అధినేత వాసుప్రకాశ్, జిల్లా ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి కంచరాన సూర్యనారాయణ, కోచ్‌లు పాల్గొన్నారు.

క్రీడాకారిణులకు జెర్సీలు అందజేసిన ఆచార్య జి.నాగేశ్వరరావు, టీఎస్ఆర్ ప్రసాద్, సునీల్ మహంతి తదితరులు

కేజీహెచ్‌లో విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ

గురుద్వారా, న్యూస్‌టుడే: కేజీహెచ్‌లోని పలు బ్లాకుల్లో గురువారం తలెత్తిన విద్యుత్తు సరఫరాలో అంతరాయాన్ని సరిచేసి... పునరుద్ధరించినట్లు ఈపీడీసీఎల్ విశాఖ సర్కిల్ ఎస్ఈ జి.శ్యాంబాబు ఓ ప్రకటనలో తెలిపారు. అత్యవసర సేవల బ్లాక్ దరి మంచినీటి పైపులైన్లు నిర్వహణ కోసం తవ్వడంతో అక్కడున్న భూగర్భ విద్యుత్తు తీగలకు తగిలి సరఫరా నిలిచిపోయిందని పేర్కొన్నారు. సమాచారం తెలుసుకున్న సంస్థ సిబ్బంది అక్కడకు చేరుకొని శ్రమించి రాత్రి 11.30 గంటలకు సరఫరా పునరుద్ధరించారన్నారు.

Bank of Maharashtra

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, విజయవాడ జోనల్ ఆఫీస్, 1వ అంతస్తు, ఇన్ఫినిటీ ప్లాజా, డి.నెం.59ఎ-21-7/3, హైస్కూల్ రోడ్డు, పటమట, విజయవాడ, ఎపి-520007.

అద్దె ప్రాతిపదికన ఆవరణ కావలెను

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, విశాఖపట్నం జిల్లాలో తమ నూతన శాఖల కోసం అద్దె ప్రాతిపదికన స్థానిక / మున్సిపల్ అధికారుల నుండి ఖచ్చితంగా వాణిజ్య అనుమతులు కలిగి ఉన్న ప్రాంగణానికై బిడ్‌లను ఆహ్వానిస్తుంది.

వ.నెం.	బ్రాంచ్ తరహా	ప్రాధాన్యతగల ప్రదేశం (పిన్‌కోడ్)	సుమారు కార్పెట్ ఏరియా (చ.అ.)
1	రెగ్యులర్ బ్రాంచి ATMతో	గోపాలపట్నం-530027	1200-1400 చ.అ.
2	రెగ్యులర్ బ్రాంచి ATMతో	వేపగుంట జంక్షన్-530047	1200-1400 చ.అ.
3	రెగ్యులర్ బ్రాంచి ATMతో	మల్కాపురం-530011	1200-1400 చ.అ.
4	రెగ్యులర్ బ్రాంచి ATMతో	కొమ్మాది-530048	1200-1400 చ.అ.

ప్రతిపాదిత ఆవరణము ఏటియమ్ గదితో విడివిడిగా ప్రవేశం కలిగి ఉండి క్రింద అంతస్థులో (తగినంత పార్కింగ్ స్థలముతో) అద్దె ప్రాతిపదికపై నూతన శాఖను ఏర్పాటు చేయుటకు వీలుగా ఉండవలెను. ఈ ఆవరణము చాలినంత విద్యుత్ సామర్థ్యము, బ్యాంక్ వారి యొక్క అవసరములు మరియు ప్రమాణములు అనుసరించి ఇతర మౌలిక సదుపాయములు కూడా కలిగి ఉండవలెను. ఆవరణము వెంటనే స్వాధీనం చేసేకొనుటకు సిద్ధముగానూ లేదా బ్యాంక్ యొక్క అవసరములకు లోబడి 10 నుండి 15 రోజులలోగా సిద్ధముగా ఉండవలెను. కావున ఆసక్తి కలిగియున్న పార్టీలు / వ్యక్తులు బ్యాంక్ యొక్క సంబంధిత నమూన దరఖాస్తు ద్వారా వారి ఆఫర్లను "టెక్నికల్ బిడ్" మరియు "కమర్షియల్ బిడ్"గా తెలియజేసి రెండు విడివిడిగా కవర్ల యందు ఉంచి, కవరుపై "టెక్నికల్ బిడ్" / కమర్షియల్ బిడ్‌గా పేర్కొని, **జోనల్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, 1వ అంతస్తు, ఇన్ఫినిటీ ప్లాజా, డి.నెం. 59ఎ-21-7/3, హైస్కూల్ రోడ్డు, పటమట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007** వారి కార్యాలయము నందు **తేది.15.11.2025, సాయంత్రం గం. 5.00 లోగా** సమర్పించవలసినదిగా కోరుచున్నాము.

ఈ సంబంధిత దరఖాస్తులు పై చిరునామా వద్ద కార్యాలయము పనివేళలయందు వ్యక్తిగతముగా పొందవచ్చును. మరియు మా బ్యాంక్ యొక్క వెబ్‌సైట్: **www.bankofmaharashtra.bank.in** లో "టెండరు" విభాగము క్రింద ఈ టెండరు ప్రకటనతో పాటుగా డౌన్‌లోడ్ చేసుకొనగలరు. కారణం ఏదైనప్పటికీ తెలియచేయు అవసరం లేకుండా ఏ ఆఫరునైనా రద్దు/ తిరస్కరించు పూర్తి అధికారము / హక్కు బ్యాంక్ వారు కలిగియున్నారు. ఏవిధమైన బ్రోకరేజీ చెల్లించబడదు. అసంపూర్తిగా ఉన్న మరియు ఆలస్యముగా అందిన అనగా **తేది.15.11.2025** తరువాత వచ్చిన ప్రతిపాదనలు పరిశీలించబడవు. **అదనపు వివరముల కొరకు pln_vjd@mahabank.co.in, gad_vjd@mahabank.co.in, ఫోన్: 7013388468** సంప్రదించగలరు.

బెట్టింగ్ వ్యసనం.. దొంగగా మారిన మాజీ సైనికుడు!

వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ నరసింహమూర్తి

గురుద్వారా, న్యూస్‌టుడే: ఆన్‌లైన్‌లో బెట్టింగులకు పాల్పడి, అందుకు చేసిన అప్పులు తీర్చలేక మాజీ సైనికుడు దొంగగా మారిన ఉదంతమిది. పోలీసుల కళ్లు కప్పి దొంగతనాలకు పాల్పడుతున్న ఆర్మీ మాజీ జవాన్‌ను విశాఖ సిటీ ద్వారకా పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ద్వారకా పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి వివరాలు వెల్లడించారు. శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టి మండలం గొప్పిలికి చెందిన కిరణ్(33) నగరంలోని జ్ఞానాపురం ప్రాంతంలో నివాసముంటున్నాడు. ఇతను ఆర్మీలో సైనికుడిగా పనిచేశాడు. ఆన్‌లైన్‌లో బెట్టింగ్ ఆడుతూ రూ.కోటి వరకు పోగొట్టుకున్నాడు. ఈ క్రమంలో భారీగా అప్పులు చేశాడు. తనకున్న ఇళ్లు, ఆస్తులు సైతం అమ్మేశాడు. అయినా అప్పులు తీరలేదు. వాటిని తీర్చేందుకు ఉద్యోగానికి రాజీనామా చేసి దొంగగా మారాడు. సీతమ్మధార ఏఎస్సార్‌నగర్ ప్రాంతానికి చెందిన గుంటూరు విక్రమాదిత్య వర్మ జులై 17న కుటుంబంతో కలిసి తూర్పుగోదావరి జిల్లాకు వెళ్లాడు. ఇంట్లో ఎవరూ లేకపోవడాన్ని గమనించిన కిరణ్ ఇంటి తాళం పగులగొట్టి బీరువాలోని డైమండ్, బంగారు ఆభరణాలు దొంగిలించాడు. యజమాని 20వ తేదీ సాయంత్రం ఇంటికొచ్చి.. బీరువాలో పెట్టిన ఆభరణాలు లేకపోవడాన్ని గమనించి ద్వారకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై రాజు తమ సిబ్బందితో చుట్టుపక్కల సీసీ కెమెరాల్లో పరిశీలించి కిరణ్‌ను చాకచక్యంగా పట్టుకున్నారు. దొంగిలించిన 130 గ్రాముల ఆభరణాలు విలువ రూ.2,12,500 ఉంటుందని ఆ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. కిరణ్ గతంలో మూడు దొంగతనం కేసుల్లో శిక్ష అనుభవించి వచ్చాడని, ఈ కేసులో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని ఏసీపీ చెప్పారు. సమావేశంలో సీఐలు చక్రధర్, డి.వి.రమణ, ఎస్సైలు రాజు, అసిరితాత, ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వెంటాడిన మృత్యువు

- రహదారి ప్రమాదంలో ఇద్దరి దుర్మరణం
- ఘటనా స్థలంలో ఒకరు, ఆసుపత్రిలో మరొకరు

రమణమ్మ, నాగరాజు (పాతచిత్రాలు)

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: దువ్వాడ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే ఒకరు, ఆసుపత్రిలో మరొకరు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా.. గాజువాక పైడిమాంబ కాలనీకి చెందిన పాల వ్యాపారి శ్రీనివాసరావు.. భార్య రమణమ్మ, కుమారుడు తారక్‌లతో కలిసి అగనంపూడిలో నివాసముంటున్నారు. రమణమ్మ (58) శుక్రవారం మార్కెట్ పని మీద కూర్మన్నపాలెం వచ్చి తిరిగి ఆటోలో ఇంటికి బయలుదేరారు. అగనంపూడి కూడలిలో ఆటో దిగి రహదారి దాటుతుండగా... మునగపాక మండలం చూచుకొండకు చెందిన సారిక నాగరాజు తన కుమారుడు జవహర్‌తో కలిసి బైకుపై వచ్చి ఢీకొన్నారు. ఆమె ఘటనా స్థలంలోనే మృతి చెందగా తీవ్రంగా గాయపడిన నాగరాజు, జవహర్ లను కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ నాగరాజు (48) ప్రాణాలు కోల్పోయారు. డిగ్రీ పూర్తి చేసిన దివ్యాంగుడు జవహర్. ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నాడు. ఇతడి కుడి కాలు, చేతులకు బలమైన గాయాలయ్యాయి. రమణమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

మంటల్లో చిక్కుకుని వృద్ధురాలి మృతి

జయంతి కనకమహాలక్ష్మి (పాతచిత్రం)

వేపగుంట, న్యూస్‌టుడే : 98వ వార్డు అప్పన్నపాలెంలోని ఓ అపార్టుమెంట్‌లో వృద్ధురాలు మంటల్లో చిక్కుకుని అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. పెందుర్తి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జయంతి కనకమహాలక్ష్మి(66) తన కుమారుడు సుబ్రహ్మణ్యశర్మ, కోడలు లలిత, మనవడు, మనవరాలితో కలసి వర్షిణి అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నారు. శుక్రవారం ఉదయం ఆమె పూజ పూర్తి చేసుకుని మనవరాలు శ్రీనయనతో కలసి టీవీ చూస్తున్నారు. కుమారుడు బయటకు వెళ్లగా, కోడలు వంటగదిలో టిఫిన్ తయారు చేస్తున్నారు. ఇంతలో ఏమైందో ఒక్కసారిగా కనకమహాలక్ష్మి మంటల్లో చిక్కుకుని దేవుడి గది దగ్గరలో పడిపోయారు. ఆమెతో ఉన్న మనవరాలి చేతులు, కాళ్లకు కాలిన గాయాలయ్యాయి. ఈ దృశ్యాన్ని చూసిన కోడలు పెద్దగా కేకలు వేయడంతో స్థానికులు వచ్చి మంటలు ఆర్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. పెందుర్తి సీఐ సతీశ్‌కుమార్, సిబ్బంది అక్కడికి చేరుకుని విద్యుత్తు సరఫరాను నిలిపివేయించారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకునేలోగా ఆమె మృతి చెందింది.

★ టీవీ చూస్తున్న కనకమహాలక్ష్మి దేవుడి గది వద్దకు ఎందుకు వెళ్లారు. ఆమెతోపాటు మనవరాలు ఎందుకు వెళ్లింది. అసలు ఏవిధంగా మంటలు చెలరేగాయి అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కొందరు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు వచ్చాయని పోలీసులకు చెప్పారు. అయితే అక్కడ అటువంటి ఆనవాళ్లు కనిపించలేదని పోలీసులు చెబుతున్నారు. దేవుడి గదిలోని దీపం ఆరిపోయి నూనె చెల్లాచెదురుగా ఉండటాన్ని పోలీసులు గమనించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. గాయపడిన శ్రీనయనను చికిత్స నిమిత్తం నగరంలోని ప్రయివేటు ఆసుపత్రిలో చేర్పించారు.

కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకు 38వ శాఖ ప్రారంభం

రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, బ్యాంకు ప్రతినిధులు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకు 38వ శాఖను టౌన్ కొత్తరోడ్డులో శుక్రవారం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. బ్యాంకు ఛైర్మన్ కొమ్మారెడ్డి రాంబాబు మాట్లాడుతూ అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కార్పొరేట్ బ్యాంకులకు దీటుగా తమ బ్యాంకు అన్నిరకాల సేవలు మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ వంటి సదుపాయాలతో ఖాతాదారులకు సేవలు అందిస్తున్నామన్నారు. జిల్లా రిజిస్ట్రార్ కిరణకుమారి, పైడా విద్యా సంస్థల ఛైర్మన్ పైడా కృష్ణప్రసాద్, వ్యాపారవేత్త ఆరిశెట్టి దినకర్, వీసీబీ వైస్ ఛైర్మన్ చలసాని రాఘవేంద్రరావు, విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్ జామిశెట్టి వెంకట సత్యనారాయణమూర్తి, మహారాజా కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ ఎం.మురళీకృష్ణ వర్మ, ఏయూ రిజిస్ట్రార్ వెలగపూడి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	108	105
లైవ్	135	125
డ్రెస్డ్	196	220
స్కిన్‌లెస్	223	230

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

FINANCIAL SERVICES

స్థలాలు, ఇళ్ళు, ప్లాట్స్ డెవలప్‌మెంట్‌కు ఇవ్వాలన్నా, అమ్మాలన్నా, కనస్ట్రక్షన్ చెయ్యాలన్నా లేదా వాటిపై లోన్ వెంటనే ఇవ్వబడును. నో బ్రోకర్స్ & నో సిబిల్. MSR GROUP. VIZAG ✆ 9121314141

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్, సిబిల్ అవసరం లేదు. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ, ✆ 93969 99669.

PROFESSIONAL SERVICES

VAASTU

INDS., RESI. & Sites Vaastu. Industries, Mills, Factories, Sites, Houses Facing Problems. 1. Business Running with Loss, 2. Fire Accidents, 3. Workers Problems, 4. Frequent Repairs can rectify with Vaastu corrections. Cont: Bhaskara Kumar, B.Sc., 9492249214, 73866 34522.

PEOPLE CARE

OLD AGE HOME

ఆధునిక వసతులతో AC మరియు నాన్ AC రూమ్స్ మరియు డాక్టర్ పర్యవేక్షణలో రిటైర్మెంట్ హోమ్, అక్కయ్యపాలెం, హైవే బస్టాప్ దగ్గర. 7794948777.

REAL ESTATE

FLAT FOR SALE

DWARAKANAGAR

2 BHK 1228 Sft. Premium Flats North Facing Ready to Occupy (No GST) Nr. BVK College, Dwarakanagar. ✆ 9542794669, 9492458777

KOMMADI

FLATS FOR SALE READY TO MOVE IN 2&3 BHK FLATS FOR SALE @ KOMMADI, MARIKAVALASA NO GST ✆ 9676854545

KURMANNAPALEM

3 BHK 1223 Sft S/W Facing with Cupboards Lift Car Parking 3 Yrs old Vadlapudi Nr. Sivalayam VEPZ Road. ✆ 9949701827.

MADHURAWADA

3 BHK - E/FACING 3 BHK, New, East Facing, 1640 Sft. FLAT FOR SALE (NO OPPOSITE ROW FLATS) 3rd Floor, West Winds (Gated Community), Madhurawada, Club House, Gym, Generator. 9441072750, 8886718428

MVP COLONY

RUSHIKONDA

2625 Sft, E/F, 3 BHK, Each Floor Single Flat, Opp. Radison Blue Hotel, Beach Road, Rushikonda. Cont: 8977810236.

GENERAL

2BHK 1125 Sft East & West Facing Flats for sale at Pineapalle Colony Arilova, with Car park. ✆ 9866909622, 7396663627.

Prime area Maddipalem, behind CMR, 2BHK 738 Sft, 47 Sq.yds, East facing, car parking100Sft, flat sale. 9849469641/ 9848133304

HOUSE FOR SALE

ATCHYUTAPURAM

North East Corner House for Sale (Cellar+ G+1) Very Good Rental Property. Immediate Sale. Good Location ✆ 9885824528.

DWARAKANAGAR

HOUSE FOR SALE Independent 3 Floor House for Sale at DWARAKANAGAR 1st Lane extension 80x48=426 Sqyds. North facing. Getting Rents> 1.5 Lakhs/M. Ph: 7981324370

GAJUWAKA

Gajuwaka Property for Sale: VUDA Colony, Vinayakanagar 442 Sq.Yards G+2 House (2.50 Cr.) Contact: 9392478947, 9100682263.

PENDURTHI

పెందుర్తి సాధుమఠంలో 180 గజాల్లో N/F & 180 గజాల్లో E/F, G+1, 3BHK హౌస్ రెడీటు ఆక్యుపైతో కలదు. వెంటనే సంప్రదించండి ✆ 9052397455.

LAND FOR SALE

ANANDAPURAM

ఆనందపురం హైవేకి 4KM దూరంలో Google Data Centre కి దగ్గరలో చందక విలేజ్లో 17 ఎకరాలు అమ్మకానికి ఉంది. Cont.: 9392478947, 9100682263.

GAJUWAKA

Gajuwaka Pedagantyada Industrial Land 3600 Sq.Yds. for Sale with Power & 10 Feet wall. Contact: 9392478947, 9100682263.

SIMHACHALAM

Fast appreciating Sontyam Regd layout plot 267 sqyd West facing NE corner Ex - HPCL. ✆ 9985509640

GENERAL

విజయనగరం జిల్లా జామి మండలం జి.సింగవరం గ్రామంలో 1.39 ఎకరాలు సపోటా తోట, ఒక్క సెంటు: 3,00,000/- అమ్మకానికి కలదు. సంప్ర॥ 9063890162, 8106234196.

PLOT FOR SALE

ANANDAPURAM

అతివేగంగా అభివృద్ధి చెందుతున్న గ్రీన్ విశాఖలో ఉడా ప్లాట్స్ అన్ని డెవలప్మెంట్స్‌తో బ్యాంక్ లోన్ సదుపాయంతో తక్కువ ధరకే అమ్మకం స్పాట్ రి. & భోగాపురం దగ్గర ప్లాంటేషన్‌తో కేవలం 6 లక్షలకే ప్లాట్ 9398216663.

BEACH ROAD

167, 183, 200 Sqyds, E/F in New Layout VUDA Approved the Golden Beach Phase-II, Very Near to Beach Road. ✆ 9949717045.

BHOGAPURAM

200 Sq.Yards N/E Corner Vuda Plot at Savaravalli 500 Mts From Highway Nr. Bhoghapuram Airport. ✆ 9704910838

Bhomata Talluri Township, Polipalli, Bhogapuram Highway Facing 200 S.Y. VUDA Plot # 146 E/F Ct : 9908483664, 9393101741.

VMRDA అప్రూవ్డ్ Plots భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ దగ్గర & VSP-VZM రోడ్ ఐనాడ జం॥ దగ్గర రెసిడెన్షియల్ ఏరియాలో స్పాట్ రిజిస్ట్రేషన్ / బ్యాంక్‌లోన్ ఫెసిలిటితో సేల్ ✆ 7995105369.

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గర్లో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, బ్యాంక్‌లోన్ సదుపాయంతో VUDA అప్రూవల్ ప్లాట్లు అమ్మకం. ✆ 8686997700.

భోగాపురం NH-16కి 400మీ॥లో భూమి & ఎర్రచందనం మొక్కలు రెండింటి మీద ఆదాయం సంపాదించుకొనే గొప్ప అవకాశం తక్కువ ధరలో. 8374373299.

Rs.15999/- చ॥గ॥ భోగాపురం ఎయిర్‌పోర్ట్, గమ్ సిటీ ఎదురుగా హైవే ఫేసింగ్ లేఔట్లో 208 చ॥గ॥లు N/W కార్నర్, అప్రూవ్డ్ ప్లాట్ (నో మీడియేటర్స్). ఫోన్: 7893653636

విశాఖపట్నం భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కి దగ్గరలో VMRDA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీ ఓపెన్ ప్లాట్స్ కలవు. సంప్రదించండి ✆ 7702923335.

KOTHAVALASA

NAD కి 22KM కొత్తవలస జం॥కి 4KM & రాయపూర్ హైవేకి 1KM లో B.T. రోడ్డుని అనుకుని VMRDA లేఅవుట్లో గజం 10,999/- కే. 9885186146, 7093317983.

KAPULUPPADA

Kapuluppada Chepaluppada Nr. Blue Marino Villas 400 & 534 VUDA, Nidigattu Harbrcity Layout Nr. 500&580 Pvt. ✆ 8822909999.

SABBAVARAM

సబ్బవరం 'లా' యూనివర్శిటీ దగ్గర NADజం॥కు 23కి.మీ. పంచాయితీ అప్రూవ్డ్ ల్యాండ్ కన్వర్షన్ బిట్టు E&W/F స్పాట్ రి.జి॥ స్పెషల్ ఆఫర్‌తో 9550666109.

TAGARAPUVALASA

భీమిలి రోడ్డులో 50ఎ. VMRDA Duplex Villas/Plots(33x50) Year Ending Offer:1రూ. Down Payment 9701519395.

GENERAL

584 Sq. Yds Site Main Road Facing (East Facing) Padmanabham mandalam Visakhapatnam. 9440210525, 8919005758.

306 yds East facing plot Lane 5 Viman nagar Visakhapatnam near national highway. Contact: 8800990254.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

KP Infra Comml. Complex 1065 Sft. E/F 2Flr. Shop.306, Opp. M.K. Gold Coast, Yendada Main Road. Sale Ct: 9393923672, 9394639097.

LEASE

GENERAL

2BHK 6 ఫ్లాట్స్ ఒకే బిల్డింగ్ లీజుకు ఇవ్వబడును. అచ్యుతాపురంలో కంపెనీ ఎంప్లాయిస్ మాత్రమే సంప్రదించండి. ✆ 8341884889, 8555949005.

TO LET

JAGADAMBA

4500sft for rent/lease for just 75k p.m, at jagadamba. Call: 8374816236

KURMANNAPALEM

3BHK Spacious flat, fully furnished Acs, Beds, Fridge, close to K'palem main road. ✆ 9866182944

RAMATALKIES

1425 SFt, Pent House 3B/R, 4th Floor Lift, Car Parking with Cup Boards. Srinagar, Nr. Ramatakies, VSP. Cont: 9710947109.

GENERAL

Ramnagar Near Care Hospital 1900 Sft 3B/R Furnished with Fall Ceiling 1st & 3rd FLR @36000/- ✆ 9246212671/ 9866735212.

COMMERCIAL

GAJUWAKA

To-Let East Facing 80'x30' Size Indl. Shed for Godown Purpose at Autonagar 'D' Expansion, Gajuwaka. Cont: 9346456369.

MADHURAWADA

2600Sft- 8Rooms 2Flr. (Lift) individual/ Total Office/ Clinic/ Beauty Spas/ Any Comml. Madhurawada ✆ 9393101741, 9393923672.

RLY. NEW COLONY

Commercial Space for Rent 2000 Sft. N/F 1st Flr. S.S.Towers Srikanya Rd, Sharing/ IT, Offices Ph: 9177747003, 9490184140.

GENERAL

42000 Sq.Ft Godown available for Rent in Telaprolu, 10kms from Vijayawada Airport Rs: 12 Per Sq.Ft. ✆ 63013 39091.

SECOND SALE

మిదున్ ఏజన్సీ కొనబడును: పాత A/Cలు, సెంట్రల్ A/Cలు, ఇన్వర్టర్, బ్యాటరీలు, ఫ్రిజ్, వాషింగ్‌మిషన్స్, ఫర్నిచర్, ఆన్‌లైన్ UPSలు కొనబడును. Cont:6309745364

JOBS

Kotak Life Insurance (Life Advisor) NAD Branch, VSP Hiring Rtd./ VRS/ Employees of PSU/ Govt/ Pvt. Sector & also Educated Housewives. Sal: 20 K - 70 K. ✆ 8790189686.

WANTED Male marketing vice Principals, Computer operators and female telecallers qualification any Degree: Age limit: 25 to 45 years. Salary: 12000/- to 20000/-, working location: Master Minds College Vizag. Contact: 8008557071, 9248722267.

Wanted for Food Court Asst. Restaurant Manager Captains, Stewards Kitchen, Chefs VMR Central Aganampudi. 9045399799.

Need Teaching Staff for ITI Electrician / Fitter Trades Anakapalli / Atchutapuram Salary: 15K Contact: 7032015042.

Wanted Accountant Cum Computer Operator (Word, Excel, Internet, Speed Typing) to join immediately 8:30 AM to 6 PM 18K apx. WONWORLD SCHOOL, Behind Baba Bazar, Lawsonsbay, Pedawaltair. ✆ 8235123123.

Wanted Marketing managers -15 (Fixed salary+ incentive), Reception-4, Servent-3, Drivers-2. Ph: 9030769276, 9533232559

Earn Extra Income Part/Full Time Looking for young & Dynamic People. Contact ✆ 81062 82856.

గృహిణులకు మంచి అవకాశం
అధిక ఆదాయం సంపాదించుకునే మంచి అవకాశం, ఇంటి వద్దనుండే తప్పక అధికంగా విజయాన్ని సాధించవచ్చు. పెట్టుబడి లేకుండా 80,000 నుండి 1,60,000 అంతకు మించి. 18 నుండి 60 సం॥లు వయస్సు, విద్యా అర్హత అవసరం లేదు. ఇంటర్వ్యూ: 8-11-2025, 9-11-2025 MEGHANATH DEPUTY GENERAL MANAGER SEETHAMMADHARA, VSP 9110762087 9652834999

WALK-IN-INTERVIEW
A Fast Growing ORG. Functioning 2 states. Opening New Branches at Vizag. Wanted the following candidates.
- MANAGER/ MANAGER TRAINEES: M/F
- Qlf: Retd; Would be Retired/ VRS State and Central any Department.
- Monthly Package: 1 Lakh and above negotible.
- RESIDENTIAL MANAGERS: M/F
- Qlf: Part time Job Holders and work from home are eligible.
- Age: 30 Years and above.
- Monthly Package: 50,000/- and above negotible.

INTERVIEWS ON : 8th & 9th - Nov-25
Con: N. SRINIVASA RAO DOCTORS COLONY, VSP ✆ 9290441547 7995105369

ఆఫీస్ అసిస్టెంట్స్ (ఫీమేల్) డిగ్రీపాస్, 30సం॥లు దాటిన వారు హౌస్‌కీపింగ్ స్టాఫ్, జగదాంబ జం॥కి దగ్గరగా ఉన్నవారు మాత్రమే కావలెను. ✆ 9393938358.

లారీ మెకానిక్స్ *మెకానిక్ హెల్పర్స్ *లారీ ఎలక్ట్రీషియన్స్ *రిసెప్షనిస్ట్ *సూపర్‌వైజర్స్. 3-4సం॥ Exp టాటామోటార్స్ కమర్షియల్ వెహికల్ వర్క్‌షాప్ ఆనందపురం. 8977112399, 8121443704

రైల్వేన్యూకాలనీలో టూవీలర్ సర్వీస్ సెంటర్ నందు పనిచేయుటకు 3 నుండి 5 సం॥ అనుభవం గల టూవీలర్ మెకానిక్స్ కావలెను. సెల్ ✆ 9393107888.

ఉచిత శిక్షణ, భోజనం& వసతి సౌకర్యం & ఉద్యోగావకాశాలు గాజువాకలో, అర్హత: ITI, డిప్లమో పాస్ (పురుషులు మాత్రమే) ✆ 9573366611, 9959617457.

స్కూల్, కాలేజీస్, వర్క్ ఫ్రం హోమ్ వర్క్ చేయుటకు 10th/ ఇంటర్/ డిగ్రీ విద్యార్హత కలిగిన స్త్రీ/పు అభ్యర్థులు కావలెను. వయస్సు 20-40 సం॥ SSR సర్వీసెస్, పెందుర్తి ✆ 9666340321.

ఫ్యాబ్రికేటర్-1 & డ్రాయింగ్ ఫిట్టర్-1, 4-6 సం అనుభవం కలిగినవారు కావలెను సంప్రదించండి ఫోన్: 9963198351, 9515917372

మహిళలకు సువర్ణావకాశం 35 సం॥లు పైబడిన గ్రాడ్యుయేట్స్ వైజాగ్‌లో ప్రముఖ గ్రూప్ ఆఫ్ కంపెనీలో మేనేజర్స్‌గా పనిచేయుటకు కావలెను. మహిళలకు ప్రత్యేకంగా మహిళా మేనేజర్‌చే ట్రైనింగ్ ఇవ్వబడును. రిటైర్డ్/ VRS, Govt. ఎంప్లాయిస్‌కు ఫుల్/పార్ట్‌టైమ్ అవకాశం కలదు. శాలరీ, ఇన్సెంటివ్స్ & పీడ్ అలవెన్స్‌లు తగిన కేడర్‌లో పొందగలరు. (కంపెనీ నార్మ్స్ ప్రకారం) ✆ 9393493936.

అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ, వైజాగ్‌లో పనిచేయుటకు ★ సేల్స్ మేనేజర్స్ కావలెను. నో టార్గెట్స్, జీతం: 18,000 to 25,000 + ఇన్సెంటివ్. Contact Cell: 70932 67891.

Ola EV Autos నందు డ్రైవర్లకు ఉద్యోగ అవకాశం (స్త్రీ/ పు) కావలెను. జీతం:21,000, వయస్సు: 20-50, సం॥ ✆ 6301138641, 8919037247

FACULTY/ TEACHERS

స్కూల్ స్థాపించాలని ఆశయం ఉన్న 25-45సం॥ మహిళలకు స్కూల్లో వర్కింగ్ పార్టనర్‌షిప్ ఇవ్వబడును నోఇన్వెస్ట్‌మెంట్, నోరిస్క్, నోటెన్షన్ గాజువాక 8096767935.

SECURITY GUARDS

వైజాగ్, విజయనగరంలో పనికొరకు ఆఫీస్‌స్టాఫ్, ఫైర్‌మెన్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, గార్డ్స్ (M/F), జీతం: 20వేలు, 36 వేలు, రూమ్, భోజనం. ✆ 6300071128.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పెందుర్తి

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ స్క్రీన్-1
మాస్ జాతర
స్క్రీన్-2
గర్ల్‌ఫ్రెండ్

యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ

పరవాడ, న్యూస్‌టుడే: ఎన్టీపీసీ అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సిపెట్ జాయింట్ డైరెక్టర్ శేఖర్ అన్నారు. ఎన్టీపీసీ సీఎస్ఆర్ నిధులతో విజయవాడ సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ(సీపెట్)లో ఏర్పాటు చేసిన నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. బ్యాచ్‌లో 30 మందికి ఆరు నెలల పాటు శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు. శిక్షణ కాలంలో ఉపకారవేతనంతో పాటు ఉచిత భోజనం, వసతి కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో సీపెట్ సిబ్బంది పాల్గొన్నారు.

గానప్రియకు సత్కారం

పెందుర్తి, న్యూస్‌టుడే: సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా జీవీఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రసంగించిన పెందుర్తికి చెందిన ఎం. గానప్రియను నగర మేయర్ పీలా శ్రీనివాసరావు శుక్రవారం ఘనంగా సత్కరించారు. స్థానిక లిటిల్ ఫ్లవర్స్ పాఠశాల ప్రిన్సిపల్ కేఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మేయర్ గానప్రియకు శాలువా కప్పి అభినందించారు. పాఠశాల పూర్వ విద్యార్థిని ఇంతటి ఘనత సాధించడం ఆనందదాయకమని రాజు పేర్కొన్నారు.

గానప్రియను సత్కరిస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు, తదితరులు

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే: ?: 95వ వార్డు వరలక్ష్మీనగర్ ప్రధాన రహదారిలో యూజీడీ సంప్‌ల వద్ద గోతులు పడి ప్రమాదకరంగా మారాయి. - మూర్తి, వరలక్ష్మీనగర్. ✓: ప్రాజెక్టు గుత్తేదారునితో మాట్లాడి గోతులను పూడ్చిస్తాం. - శంకర్రావు, ఇన్‌ఛార్జి జేడీ్

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ మండలం పి.భోనంగి నుంచి వీఎల్ఎన్ పురం వెళ్లే మార్గంలో గుంతలతో అవస్థలు పడుతున్నాం. - నాయుడు, స్థానికుడు ✓: రహదారి గుంతలకు మరమ్మతులు చేయిస్తాం. - లలిత, ఏఈ, ఆర్అండ్‌బీ.

ఎట్టకేలకు చెత్తను తొలగించారు

స్పందనకు వందనం

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట గంగిరెడ్ల కాలనీ పాఠశాల ముందు చెత్త పేరుకుపోయిందని ఈనెల 7న 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి ఏఎంహెచ్‌వో అప్పలనాయుడు స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు శానిటరీ సెక్రటరీ భార్గవి పర్యవేక్షణలో సిబ్బంది వ్యర్థాలను తొలగించారు. కాలనీల్లో బహిరంగం ప్రదేశాల్లో చెత్తను వేస్తే చర్యలు తప్పవని భార్గవి హెచ్చరించారు.

'కంకర' దారులు.. అడుగేయలేక అవస్థలు..!

ఎన్‌ఏడీ లేఅవుట్‌లో కంకరతో నిండిన రోడ్డు

పెందుర్తి, న్యూస్‌టుడే: జోన్-8 పరిధిలోని పలు కాలనీల్లో చేపట్టిన అభివృద్ధి పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారాయి. రెండు నెలల క్రితం రూ.కోట్ల నిధులతో రహదారులు, పార్కులు, కాలువల నిర్మాణానికి ఆయా ప్రాంతాల్లోని ప్రజా ప్రతినిధులు శంకుస్థాపనలు చేశారు. పనులు ప్రారంభించిన గుత్తేదారులు నత్తనడకన కొనసాగిస్తున్నారు. నెలలైనా సగం కూడా పూర్తి చేయలేదు. దీంతో ప్రజలు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

97వ వార్డు సుజాతనగర్‌లో..

★ జీవీఎంసీ 95, 97 వార్డుల పరిధి లోని వివిధ కాలనీల్లో రహదారుల నిర్మాణం ప్రారంభమై నెలన్నర దాటినా పూర్తి కాలేదు. 95వ వార్డు ఎన్‌ఏడీ లేఅవుట్, ఎల్ఎన్‌నగర్, లక్ష్మీనరసయ్యమ్మ కాలనీలు, 97వ వార్డు సుజాతనగర్, చినముషిడివాడ వుడా కాలనీ, తదితర ప్రాంతాల్లో రహదారి పనులు ప్రాథమిక దశలోనే నిలిచిపోయాయి. కంకర వేసి చదును చేసి వదిలేశారు. ఆయా ప్రాంతాల్లో రోడ్లపై కంకర తేలి పాదచారులు నడవలేని దుస్థితి నెలకొంది. ద్విచక్ర వాహనాల టైర్లు జారిపోయి అదుపు తప్పుతున్నాయి. సప్తగిరినగర్ గౌరీ భవనం రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి నెల పూర్తయినా కనీసం ప్రాథమిక దశను కూడా దాటలేదు. పనులు ఆగిపోయిన విషయాన్ని కాలనీల్లోని ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్తే వర్షాల కారణంగా నిలిచిపోయినట్లు చెబుతున్నారు. మొంథా తుపాను వెళ్లిపోయి వారం దాటినా ఇప్పటికీ అధికారులు, గుత్తేదారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా స్పందించి రహదార్ల పనులను సత్వరమే పూర్తి చేయాలని కోరుతున్నారు.

వేంకటాద్రి ఘాట్‌రోడ్డుకు రక్షణ గోడ నిర్మాణం

స్పందనకు వందనం

రక్షణ గోడను నిర్మిస్తున్న దృశ్యం

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి వేంకటాద్రి ఘాట్‌రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. భక్తుల రద్దీ నేపథ్యంలో రెండేళ్ల క్రితం దేవాదాయశాఖ ఆధ్వర్యంలో వేంకటాద్రికి రెండవ ఘాట్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. నిధుల కొరతతో పనులు నిలిచిపోయాయి. దీనికి తోడు రక్షణ గోడ లేక పోవడంతో కొండరాళ్లు జారిపోతుండడంతో రోడ్డుపై పగుళ్లు ఏర్పడ్డాయి. ఆయా సమస్యపై గత ఏడాది ఆగస్టు 13న 'ఈనాడు'లో 'కానరాని రక్షణ గోడ.. పొంచి వున్న ప్రమాదం' శీర్షికన ప్రచురితమైన కథనానికి పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు స్పందించారు. రక్షణ గోడ నిర్మాణానికి అప్పట్లోనే రూ.50లక్షల జీవీఎంసీ నిధులు కేటాయించారు. ఎట్టకేలకు నిధులు మంజూరు కావడంతో పనులు ప్రారంభమయ్యాయి. త్వరలోనే పూర్తి చేసి ఘాట్‌రోడ్డును వినియోగంలోకి తేనున్నట్లు 96వ వార్డు ఏఈ శివరామ్‌ప్రసాద్ తెలిపారు.

'ఈనాడు'లో ప్రచురితమైన కథనం

తవ్వేసి.. నిర్లక్ష్యంగా వదిలేసి..!

పెందుర్తి, న్యూస్‌టుడే: భూగర్భ మురుగు నీటి వ్యవస్థ పనులతో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. 96వ వార్డు పెందుర్తి దొగ్గవానిపాలెంలో ఇటీవల బీటీ, సీసీ రహదారులు నిర్మించారు. ఆయా రోడ్లను యూజీడీ సిబ్బంది తవ్వేసి ఇళ్లకు గొట్టాల కనెక్షన్లు ఇస్తున్నారు. తవ్విన గోతులను తిరిగి సక్రమంగా పూడ్చకుండా వదిలేయడంతో రోడ్లు దెబ్బతిని ప్రమాదకరంగా మారాయి. సంబంధిత అధికారులు ఆయా పనులను పర్యవేక్షించి సక్రమంగా జరిగేలా చూడాలని నివాసితులు కోరారు.

ఎక్కడి చెట్ల కొమ్మలు అక్కడే..!

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: మొంథా తుపాను సమయంలో నాయుడుతోట సమీపంలోని రహదారులలో అడ్డంగా పడిన చెట్లకొమ్మలను తొలగించిన సిబ్బంది వాటిని పక్కకు లాగేసి వదిలేశారు. అవిక్కడ కుళ్లిపోయి తీవ్ర దుర్గంధం వ్యాపించడంతోపాటు దోమలకు నిలయాలుగా మారాయి. కొన్నిచోట్ల వాహనదారుల రాకపోకలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. ప్రజారోగ్యవిభాగ అధికారులు స్పందించి కొమ్మలను తొలగించి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

చేతిపంపులు కనిపించడం లేదు..!

చీమలాపల్లి(వేపగుంట), న్యూస్‌టుడే: జీవీఎంసీ ఏర్పాటు చేసిన చేతిపంపులను గుర్తుతెలియని వ్యక్తులు తొలగించి వాటిని ఆనుకుని ఉన్న స్థలాలను ఆక్రమిస్తున్నారు. 95వ వార్డు చీమలాపల్లిలోని విద్యుత్తు స్తంభం పక్కనున్న ప్రభుత్వ స్థలంలో జీవీఎంసీ చేతి పంపును ఏర్పాటు చేసింది. అది కొంతకాలంగా పనిచేయడం లేదు. ఓవ్యక్తి జేసీబీతో ఏకంగా దాన్ని తొలగించి ప్రహరీ నిర్మించడంతో స్థానికులు జీవీఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. అదే విధంగా పురుషోత్తపురం, శ్రీనివాసనగర్, గొల్లనారాయణపురం, పొర్లుపాలెం ప్రాంతాల్లో కూడా పాడైన బోర్లను తొలగించేసి ఆయా స్థలాలను ఆక్రమిస్తున్నారు. ఫిర్యాదులు వస్తున్నా మంచినీటి విభాగ అధికారులు పట్టించుకోవడంలేదు. ఇప్పటికైనా స్పందించి మిగిలిన చేతిపంపులను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

చేతిపంపు తొలగించగా మిగిలిన భాగం ఇలా..

మాక్ అసెంబ్లీకి విద్యార్థిని ఎంపిక

పరవాడ, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈనెల 26న అమరావతిలో నిర్వహించనున్న మాక్ అసెంబ్లీకి పరవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీఈసీ చదువుతున్న పాడి హర్షిత ఎంపికైనట్లు అధ్యాపక సిబ్బంది తెలిపారు. పెందుర్తి నియోజకవర్గం తరఫున పరవాడ కళాశాలకు చెందిన విద్యార్థిని ఈనెల 6న అనకాపల్లిలో నిర్వహించిన వక్తృత్వం, వ్యాసరచన, క్విజ్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించడంతో అసెంబ్లీకి వెళ్లే అవకాశం లభించిందన్నారు. హర్షితను ప్రిన్సిపల్, డీఈవో వినోద్‌బాబు అభినందించారు.

హర్షితను అభినందిస్తున్న ప్రిన్సిపల్, జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి వినోద్‌బాబు

రోడ్డు ప్రమాదంలో పోర్టు ఉద్యోగి దుర్మరణం

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై షీలానగర్ రెండో వంతెన సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఆ వివరాలిలా.. విశాఖ పోర్టు ప్రాంతానికి చెందిన తోటకూర శేషు (33) గంగవరం పోర్టులో పని చేస్తున్నారు. ఎప్పటి మాదిరిగానే శుక్రవారం ఉదయం ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై విధులకు వస్తుండగా కొత్తగా నిర్మించిన వంతెన వద్ద టిప్పర్ లారీ బలంగా ఢీకొనడంతో శేషు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈయనకు భార్య, కుమార్తె ఉన్నారు. గాజువాక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

నవ వధువు అదృశ్యం

పెందుర్తి, న్యూస్‌టుడే: నవ వధువు అదృశ్యమైనట్లు పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు అందింది. సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పెందుర్తి మండలం అక్కిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన అక్కిరెడ్డి గణేశ్‌కు ఈ ఏడాది సెప్టెంబర్ 28న అనకాపల్లి జిల్లాకు చెందిన యువతి(25)తో వివాహమైంది. ఇదిలా ఉండగా ఈనెల 6వ తేదీ సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె తిరిగి రాలేదు. తనతోపాటు ల్యాప్‌టాప్, చరవాణి, రూ.10వేల నగదు తీసుకెళ్లింది. బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో భర్త గణేశ్ పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ సతీశ్‌కుమార్ అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు బాధ్యతలను హెచ్‌సీ సుమిత్‌కు అప్పగించారు.

కీలక దస్త్రాలపై లోతుగా పరిశీలన

ఈనాడు, విశాఖపట్నం: మధురవాడ, సూపర్‌బజార్, పెదగంట్యాడ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రెండు రోజులపాటు సాగిన అవినీతి నిరోధక శాఖ(అనిశా) తనిఖీలు శుక్రవారం తెల్లవారుజామునతో ముగిశాయి. కీలకమైన రికార్డులు, పెండింగు దస్త్రాలు, కంప్యూటర్లలోని వివరాలను పరిశీలించారు. '22ఏ' భూముల రిజిస్ట్రేషన్లకు సంబంధించి లోతుగా తనిఖీలు నిర్వహించారు. వాటిపై జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి కొన్ని వివరాలు తెప్పించుకున్నట్లు తెలిసింది. ఇటీవల సాగిన రిజిస్ట్రేషన్లలో 1,500లకుపైగా డాక్యుమెంట్లను డౌన్‌లోడ్ చేశారు. వాటిల్లో కొన్నింటిని సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా వందేమాతరం 150ఏళ్ల వేడుక

పెందుర్తి కూడలిలో జాతీయ జెండాతో ర్యాలీ

పెందుర్తి పాలిటెక్నిక్ కళాశాలలో ..

పెందుర్తి, న్యూస్‌టుడే: వందేమాతరం గేయం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో పెందుర్తి మండలంలోని పలు విద్యా సంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులు, స్కిల్‌హబ్ మహిళలు వందేమాతర గేయం ఆలపించారు. జెడ్పీ మాజీ ఫ్లోర్‌లీడర్ రెడ్డి నారాయణ రావు, తదితరులు పాల్గొన్నారు. ★ పెందుర్తి యూనిక్ పాఠశాల ప్రిన్సిపల్ కోనేటి ఆదినారాయణ ఆధ్వర్యంలో 150మీటర్ల జాతీయ జెండాతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పెందుర్తి అప్స అధ్యక్షుడు బీఎస్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: నరవ విశాఖ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన వేడుకలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ బి.జీవనరావు మాట్లాడుతూ కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు స్వాతంత్ర్య ఉద్యమానికి వందేమాతర గేయం ప్రేరణగా నిలిచిందన్నారు. జాతి సమైక్యత, స్వాతంత్ర్య సాధనకు ఈ గేయం ఎంతగానో ఉపకరించిందని డీన్ అకడమిక్స్ డి.శాంతారావు తెలిపారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు వందేమాతర గేయం ఆలపించారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: గొట్టివాడ ప్రాథమిక పాఠశాలలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు బొండా సత్యారావు ఆధ్వర్యంలో విజయోత్సవం నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు వందేమాతరం గేయం ఆలపించారు. ఎంఈవో ఎస్.లక్ష్మణరావు, పాఠశాల కమిటీ ఛైర్మన్ నూకరాజు, ప్రధానోపాధ్యాయుడు ఆనంద్, పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం అమృతపురం ప్రాథమిక పాఠశాలలో భాజపా సీనియర్ నాయకులు గొట్టివాడ సామ్రాట్ కుమార్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ రెడ్డి రామునాయుడు, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, భూపతి అప్పారావు, లావణ్య, ఈశ్వరరావు, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ గేయాలాపన చేస్తున్న అధ్యాపకులు

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న సామ్రాట్‌కుమార్

ప్రణాళికతో చదివితేనే పరీక్షల్లో విజయం

అప్పన్నపాలెం (వేపగుంట), న్యూస్‌టుడే: రానున్న పదోతరగతి పరీక్షల్లో మంచిమార్కులతో ఉత్తీర్ణులు కావాలంటే విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రణాళికతో చదవాలని డీఈవో ఎన్.ప్రేమకుమార్ సూచించారు. చదువులో వెనుకబడ్డ విద్యార్థుల ఇళ్లను సందర్శించే కార్యక్రమంలో భాగంగా డీఈవో శుక్రవారం అప్పన్నపాలెం జీవీఎంసీ ఉన్నత పాఠశాల పలువురు విద్యార్థుల ఇళ్లకు వెళ్లారు. తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థుల విద్యా ప్రగతి గురించి తెలుసుకున్నారు. చదువుపై నిర్లక్ష్యం వహిస్తే కలిగే నష్టాలను వివరించారు. ప్రతి విద్యార్థి చదువుపై దృష్టి సారించేలా చేసి శతశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఎంఈవో-1 సువర్ణ, ఎంఈవో-2 మధుమూర్తి, ప్రధానోపాధ్యాయులు కమలకుమారి, చిన్నమ్మ, అప్పలనాయుడు, వెంకటేశ్వరరావు, సువర్ణల, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు, తల్లిదండ్రులతో డీఈవో ప్రేమకుమార్, ఉపాధ్యాయులు

వృత్తివిద్యకు మెండుగా ఆదరణ

సబ్బవరం, న్యూస్‌టుడే: మారుతున్న సమాజంలో వృత్తివిద్యకు ఆదరణ పెరుగుతోందని ఒకేషనల్ ఎడ్యుకేషన్ ప్రాజెక్టు జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ ఆర్.జయప్రకాష్ అన్నారు. శుక్రవారం సబ్బవరం మండలం ఇరువాడ జీఎస్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన జిల్లా స్థాయి స్కిల్ కాంపిటేషన్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలో 68 పాఠశాలల నుంచి 117 వృత్తి విద్యాకోర్సుల్లో శిక్షణ పొందిన బాలబాలికలు తమ ప్రతిభా పాటవాలను, 200కు పైగా నమూనాలను ప్రదర్శించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన 10 మంది విజేతలను నవంబరు 14న జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా జీసీడీవో ఏఎస్‌డీ జమీమ, సబ్బవరం మండల విద్యాశాఖాధికారి ఎం.జే రవీంద్రబాబు, జిల్లా ఒకేషనల్ కో-ఆర్డినేటర్లు ఎం.సుధాకర్, ఎస్.రమేష్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి విజేతలు వీరే:

అపెరల్ విభాగంలో ఏజేపీఏపీబీ తానాం పాఠశాల ★ అగ్రికల్చరల్ విభాగంలో జెడ్పీహెచ్ఎస్ లంకెలపాలెం, ★ బ్యూటీ అండ్ వెల్‌నెస్ విభాగంలో జెడ్పీహెచ్ఎస్ పరవాడ, ★ హెల్త్ కేర్ విభాగంలో జెడ్పీహెచ్ఎస్ చినపాచిలి, ★ ఎలక్ట్రానిక్స్ విభాగంలో జెడ్పీహెచ్ఎస్ వడ్డాది, ★ ఫుడ్ ప్రాసెసింగ్ విభాగంలో కేజీబీవీ గొలుగొండ, ★ ఆటోమోటివ్ విభాగంలో ఏపీఎంఎస్ పాటిపల్లి, ★ బీఎస్ఎఫ్ ఎస్సై విభాగంలో జెడ్పీహెచ్ఎస్ రాంబిల్లి, ★ పేటైల్ (పీఈటీఎఐఎల్): జెడ్పీహెచ్ఎస్ వేంపాడు, ★ ఐటీ అండ్ ఐటీఈస్, ఎంజెపీఏపీబిడబ్ల్యూ విభాగాల్లో తానాం పాఠశాల విజేతలుగా నిలిచాయి.

విజేతలకు జ్ఞాపికలు అందిస్తున్న ఒకేషనల్ ఎడ్యుకేషన్ జిల్లా-కోఆర్డినేటర్ ఆర్.జయప్రకాష్

మేడమ్ క్యూరీ, సీవీ రామన్‌లకు నివాళి

పెందుర్తి, న్యూస్‌టుడే: ప్రఖ్యాత శాస్త్రవేత్తలు మేడమ్ క్యూరీ, సర్ సీవీ రామన్ జయంతి కార్యక్రమాలను శుక్రవారం పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శాస్త్రవేత్తల చిత్రపటాలకు విద్యార్థులు నివాళులర్పించారు. అనంతరం పలువురు విద్యార్థులు మేడమ్ క్యూరీ, సీవీ రామన్ చేసిన పరిశోధనలు, ఆవిష్కరణలపై ప్రసంగించారు.

శాస్త్రవేత్తల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న ప్రిన్సిపల్ చంద్రశేఖర్, విద్యార్థులు

దిల్లీ విమానాలు ఆలస్యం

ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే: దిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో అక్కడి నుంచి దేశ, విదేశాలకు రాకపోకలు సాగించాల్సిన పలు విమానాలు ఆలస్యంగా నడుస్తున్నట్లు విశాఖ విమానాశ్రయం డైరెక్టర్ పురుషోత్తం పేర్కొన్నారు. ఈ క్రమంలో విశాఖ విమానాశ్రయానికి శుక్రవారం రాత్రి 8.35 గంటలకు రావాల్సిన విమానం మూడు గంటలు, 9.35 గంటలకు చేరుకోవాల్సిన మరో విమానం గంట ఆలస్యమయ్యామని ఆయన తెలిపారు. ఈ మేరకు ఆయా విమానాల్లో వెళ్లాల్సిన ప్రయాణికులకు సంబంధిత ఎయిర్‌లైన్ సంస్థ ప్రతినిధులు ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

మనసు ఆశ్రమంలో జాతీయ దత్తత మాసోత్సవం

శ్రీనివాసనగర్ (వేపగుంట), న్యూస్‌టుడే: శ్రీనివాసనగర్‌లోని మనసు అనాథ బాలికల ఆశ్రమంలో శుక్రవారం జాతీయ దత్తత మాసోత్సవం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీడబ్ల్యూసీ ఛైర్‌పర్సన్ ఎంఆర్ఎల్ రాధ మాట్లాడుతూ జిల్లా బాలల సంరక్షణ విభాగ అధికారులు ఆశ్రమాలను సందర్శించి దత్తతకు అర్హులైన పిల్లలను గుర్తిస్తారన్నారు. అనంతరం ఇక్కడి ఆశ్రమంలోని పిల్లల వివరాలను సేకరించారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి కె.హరికృష్ణ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కె.వి.లక్ష్మీ, ఎం.రజని, ప్రొటెక్షన్ అధికారి దాసరి చంద్రశేఖర్ బాలికలతో మాట్లాడి వసతి, సంరక్షణ గురించి తెలుసుకున్నారు. ఇబ్బందులు ఉంటే తమకు తెలియజేయాలని నిర్వాహకులకు సూచించారు. హోం ఇన్‌ఛార్జి పార్వతి తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమంలో బాలికలతో మాట్లాడుతున్న అధికారులు

కలియుగ దైవానికి వేడుకగా తిరుమంజనం

శ్రీనివాసుడికి తిరుమంజనం నిర్వహిస్తున్న అర్చక స్వామి

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువుదీరిన కలియుగ దైవానికి శుక్రవారం విశేష స్నపన తిరుమంజనం వైభవోపేతంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు శ్రీనివాసుడి సన్నిధిలో ప్రాతఃకాల పూజలు జరిపారు. వేదమంత్రాల నడుమ పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో శ్రీవారికి తిరుమంజనం నిర్వహించారు. నూతన వస్త్రాలతో అలంకరించి ధూపదీప సేవలు చేశారు.

9న సూర్యానగర్‌లో శివపార్వతుల కల్యాణం

పెందుర్తి, న్యూస్‌టుడే: కార్తికమాసం పురస్కరించుకుని ఈ నెల 9న సూర్యానగర్‌లోని సంపత్ వినాయక ఆలయంలో శివపార్వతుల కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఆ మేరకు శుక్రవారం మేయర్ పీలా శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రచార గోడపత్రికలను ఆవిష్కరించారు. ఉదయం 9గంటల నుంచి కల్యాణోత్సవం జరుగుతుందని నిర్వాహకులు వేంపరాల వెంకటేశ్వర్లు, రామకృష్ణ, సంతోష్ తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి భారీ అన్నసమారాధన జరుగుతుందన్నారు.

అన్నప్రసాద పథకానికి విరాళాలు

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి విజయనగరం దరి ప్రదీప్‌నగర్‌కు చెందిన తాడి శ్రీధర్, చాందిని దంపతులు శుక్రవారం రూ.లక్ష విరాళంగా సమర్పించారు. విరాళాన్ని నగదు రూపంలో అన్నప్రసాద విభాగం పర్యవేక్షకుడు పాలూరి నరసింగరావుకు అందజేశారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి ఒంగోలుకు చెందిన చంద్రశేఖర్ రెడ్డి, సంధ్యారాణి దంపతులు రూ.1,00,009 విరాళంగా సమర్పించారు. విరాళాన్ని చెక్కు రూపంలో ప్రోటోకాల్ విభాగం సీనియర్ సహాయకుడు పి.సూర్యనారాయణకు అందజేశారు.

జగన్మాతకు విశేష పూజలు

ఎస్ఆర్‌పురం (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం ఎస్ఆర్ పురం గ్రామంలో కొలువైన కనకదుర్గ అమ్మవారికి శుక్రవారం విశేష కుంకుమార్చన జరిగింది. ఆలయ ధర్మకర్త కాయితి ఎర్రిబాబు ఆధ్వర్యంలో అర్చకులు జగన్మాతను పూలమాలలతో విశేషంగా అలంకరించారు. సహస్రనామాలతో కుంకుమార్చన జరిపారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ప్రత్యేక అలంకరణలో కనకదుర్గ అమ్మవారు

రామలింగేశ్వరుడి సన్నిధిలో ప్రవచనం

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: కార్తికమాసం సందర్భంగా చినముషిడివాడ శ్రమశక్తినగర్ పోర్టు కాలనీలో కొలువైన పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఆధ్యాత్మిక ప్రవచనం ఏర్పాటు చేశారు. తితిదే ధర్మప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రవచనకర్త స్వాతి పాల్గొని కార్తికమాసం విశిష్టతను వివరించారు. అనంతరం కాలనీ మహిళలు ఆమెను శాలువాతో సత్కరించారు. శనివారం సాయంత్రం 6గంటల నుంచి ఈ కార్యక్రమం జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపింది.

ప్రవచనకర్త స్వాతిని సత్కరిస్తున్న మహిళలు

అయ్యప్ప ఆలయంలో అరవణ ప్రసాద విక్రయాలు

పెందుర్తి, న్యూస్‌టుడే: అయ్యప్ప భక్తులు ఎంతో పవిత్రంగా భావించే అరవణ ప్రసాద విక్రయాలను పెందుర్తి ఉత్తరాంధ్ర శబరిమల క్షేత్రంలో శుక్రవారం నుంచి ప్రారంభించారు. కార్యక్రమానికి మేయర్ పీలా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసాదాల విక్రయాన్ని ప్రారంభించారు. శబరిమల ఆలయం తరహాలోనే సీల్ చేసిన డబ్బాలతో ప్రసాదాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ట్రస్టు ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ వేగి పరమేశ్వరరావు, గురుస్వామి రాము, శరగడం బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.


ప్రసాద విక్రయాలను ప్రారంభిస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు, ట్రస్టు ప్రతినిధులు

సైబర్ నేరం.. పది మందికి రిమాండ్

ఎండాడ, న్యూస్‌టుడే: అంతర్జాతీయ సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతాలు ఇచ్చి ప్రత్యక్ష, పరోక్షంగా సహకరిస్తున్న పది మంది వ్యక్తులను సైబర్ క్రైం పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఎండాడకు చెందిన జైబీ అహ్మద్‌కు వ్యాపార పెట్టుబడి పేరుతో ఇటీవల సైబర్ నేరస్థులు వల పన్ని సుమారు రూ.89 లక్షలు కాజేశారు. దీనిపై బాధితుడు 1930 నెంబర్‌కు కాల్ చేయడంతో పాటు ఎన్‌సీఆర్‌పీ పోర్టల్‌లో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆపై అతను అందించిన డేటా ఆధారంగా నగదు మొత్తం తూర్పు, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాలకు చెందిన కొందరు వ్యక్తుల నుంచి ఇతర రాష్ట్రాల్లో ఉన్న కొంత మంది కరెంట్ ఖాతాలకు చేరింది. ఆపై క్రిప్టో కరెన్సీలోకి మారి నేరగాళ్లకు చేరుతోంది. ఈ కేసులో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో దర్యాప్తు చేసిన పోలీసులు మొత్తం పది మందిని గుర్తించారు. వీరిలో ఏలూరు జిల్లా కొవ్వలి వాసి కోదండ రామాంజనేయులు, పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన తోటకూర రాజ్‌కుమార్, నరసాపురానికి చెందిన మహమ్మద్ గౌష్‌షరీఫ్, మొగల్తూరు మండలం రామన్నపాలెం వాసి మైలా బత్తుల పవన్, కాళ్ల మండలం పెద అమీరానికి చెందిన పెనుమత్స ప్రసాద రాజు, విశాఖకు చెందిన నరేష్, తూర్పు గోదావరి జిల్లా వాసి కె.శివవర్మలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని సైబర్ క్రైం సీఐ తెలిపారు. ఈ కేసులో చొరవ చూపి పెద్ద సంఖ్యలో నేరస్థులను అరెస్టు చేసిన పోలీసులను సీపీ శంఖబ్రతబాగ్చీ అభినందించారు.

CHANGE OF NAME

I, VADISALA HARIKA (New Name) D/O. VADISALA SRINU, Previously called HARIKA RADI (Old Name), Residing of 16-44/1, Doggavanipalem Colony, Near Govinda Rajulu Swamy Temple, Pendurthi - 531173, Visakhapatnam District, now changed my name from HARIKA RADI, (Old Name) to VADISALA HARIKA (New Name) Henceforth, i will be called as VADISALA HARIKA (New Name) for all purposes

(c) eenadu

భీమిలి

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గణేశ్- బైసన్ కాలామదన్
రాములమ్మ- బాహుబలి ది ఎపిక్
తాతా- కె-ర్యాంప్
సప్తగిరి- మాస్ జాతర

సోమశంకర్‌ను అభినందిస్తున్న కళాశాల ఛైర్మన్ రమేశ్, ప్రిన్సిపల్ సురేశ్

పవర్‌లిఫ్టింగ్‌లో రజత పతకం

తగరపువలస, న్యూస్‌టుడే: ఏయూలో రెండ్రోజుల కిందట జరిగిన అంతర కళాశాలలల క్రీడాపోటీల్లో తగరపువలస శ్రీ బాసర డిగ్రీ కళాశాల విద్యార్థి ఎం.సోమశంకర్ ప్రతిభ చూపారు. పవర్ లిఫ్టింగ్‌లో రజత పతకం సాధించారు. కళాశాల ఛైర్మన్ పూడి రమేశ్, ప్రిన్సిపల్ చప్పా సురేశ్‌లు సోమశంకర్‌ను శుక్రవారం అభినందించారు.

కీలక దస్త్రాలపై లోతుగా పరిశీలన

ఈనాడు, విశాఖపట్నం: మధురవాడ, సూపర్‌బజార్, పెదగంట్యాడ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రెండు రోజులపాటు సాగిన అవినీతి నిరోధక శాఖ(అనిశా) తనిఖీలు శుక్రవారం తెల్లవారుజామున ముగిశాయి. కీలకమైన రికార్డులు, పెండింగు దస్త్రాలు, కంప్యూటర్లలోని వివరాలను పరిశీలించారు. '22ఏ' భూముల రిజిస్ట్రేషన్లకు సంబంధించి లోతుగా తనిఖీలు నిర్వహించారు. వాటిపై జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి కొన్ని వివరాలు తెప్పించుకున్నట్లు తెలిసింది. ఇటీవల సాగిన రిజిస్ట్రేషన్లలో 1,500లకుపైగా డాక్యుమెంట్లను డౌన్‌లోడ్ చేశారు. వాటిల్లో కొన్నింటిని సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: న్యాయ కళాశాల(ఎండాడ) నుంచి రుషికొండ ఐటీ సెజ్‌కు వెళ్లే దారిలో చెత్తను గుట్టలుగా పోస్తున్నారు. – ఎన్.శ్రీనివాస్, రుషికొండ ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – కనకమహాలక్ష్మి, జెడ్సీ

?: కొమ్మాది(మధురవాడ) చెరువు ప్రాంతంలో రాత్రివేళ మందుబాబుల బెడద తీవ్రంగా ఉంది. – కె.నర్సింగ్‌రావు ✓: గస్తీ నిర్వహించి కేసులు నమోదు చేస్తాం. – పీఎంపాలెం పోలీసులు

?: బక్కనపాలెం (మధురవాడ) పోలీస్‌స్టేషన్ పరిధిలో 521/ఏ2/1ఏ గల విద్యుద్దీపం వెలగడం లేదు. – స్థానికులు. ✓: వీధి దీపానికి మరమ్మతులు చేపడతాం. - గాయత్రీ, విద్యుత్ ఏఈ

గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

చిప్పాడ (తగరపువలస), న్యూస్‌టుడే

భీమిలి మండలం చిప్పాడ పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో సమస్యలు తిష్ఠ వేశాయి. కనీస సదుపాయాలు కరవై ప్రజలు అవస్థలు పడుతున్నారు. అపారిశుద్ధ్యం పట్టిపీడిస్తోంది. మరోవైపు రక్షిత మంచినీరు లేక వీధి దీపాలు సక్రమంగా వెలగక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.

★ చిప్పాడ గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్వహణ లోపంతో పూడికపోవడంతో మురుగునీరు రోడ్డుపైకి వస్తోంది. ★ మరోవైపు జలజీవన్ మిషన్ కింద ఇంటింటి కొళాయిల ఏర్పాటు కోసం తవ్విన గోతులను గుత్తేదారు పూడ్చకపోవడంతో సీసీ రోడ్లన్నీ అధ్వానంగా ఉన్నాయి. ★ గ్రామంలోని ఆర్వోప్లాంట్ నుంచి కాలనీకి వెళ్లేమార్గంలో చెత్త గుట్టలు దర్శనమిస్తున్నాయి. ఈ మార్గంలో ఎక్కడ చూసినా బహిరంగ మలవిసర్జనతో దుర్వాసన వస్తోంది.

★ ఈ పంచాయతీలో మరో ప్రధాన గ్రామమైన సిటీనగర్‌లో రెండ్రోజులకొకసారి కొళాయిలు రావడంతో ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతంలో ఎక్కడి చెత్త అక్కడే ఉంది. కాలువలు పూడికపోయాయి. వీధి దీపాలు పలుచోట్ల వెలగడం లేదు. ★ ఇక నమ్మివానిపాలెం గ్రామంలో తాగునీరు సరిగా రావడం లేదు. ఆశిపాలెంలో పైపులైన్లు లీకై ప్రధానరోడ్డు మీదకు ఆ నీరు రావడంతో వాహనదారులు జారి పడుతున్నారు. ★ కొసనవానిపాలెం, పండవానిపాలెం లోనూ అపారిశుద్ధ్యం నెలకొంది. ★ చిప్పాడ కొండవాలులోని ప్రభుత్వ హౌసింగ్ కాలనీలోనూ ఎలాంటి వసతులు లేవు.

ఇళ్ల వద్ద స్తంభించిన మురుగు

చిప్పాడలో నివాసాల వద్ద పేరుకుపోయిన చెత్త

బొమ్మలు వేశారు.. పండగ వైభవం చాటారు

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

మధురవాడ, న్యూస్‌టుడే: విద్యార్థులు 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిభా పాటవ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని సత్తా చాటుతున్నారు. పీఎంపాలెం ఆఖరిబస్టాప్ దరి సృజన పాఠశాలలో ఏడు నుంచి పదో తరగతి విద్యార్థులకు 'మీకు ఇష్టమైన పండగ' అంశంపై శుక్రవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విద్యార్థులు తమ ఆలోచనలకు రూపమిచ్చి సంప్రదాయ పండగల విశిష్టతను చిత్ర వైభవంతో ప్రతిభ చూపారు. ఎస్.గోవర్ధిని (తొమ్మిదో తరగతి), ఎస్.హర్షిత (ఎనిమిదో తరగతి), టి.ఎ.సాయిప్రీతమ్ (ఎనిమిదో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల హెచ్‌ఎం సీహెచ్.నాగమణి, ప్రిన్సిపల్ సీహెచ్.ప్రసాద్, ఉపాధ్యాయుల చేతులమీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు, విజేతలతో ప్రిన్సిపల్ ప్రసాద్, హెచ్‌ఎం నాగమణి తదితరులు

మర్యాదపూర్వక కలయిక

ఆనందపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుని భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కురిమిన రామస్వామినాయుడు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. భీమిలి మార్కెట్ కమిటీలోని ఆనందపురం, భీమిలి మార్కెట్‌యార్డు భవనాలు, పద్మనాభం గోదాములు వినియోగంలోకి తీసుకురావాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. జనసేన నాయకులు రౌతు నాగరాజు, వెన్నె బంగారునాయుడు, గోవర్ధన్, మణికుమార్ పాల్గొన్నారు.

ఉత్సాహభరితంగా పోటీలు

భీమునిపట్నం: భీమిలి సెడార్ పాఠశాలలో శుక్రవారం మండల స్థాయిలో చిత్రలేఖనం, క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సెడార్ స్కూల్ డైరెక్టర్ సెరీనా వివేకా కంటిమహంతి, డైరెక్టర్ సునీత్‌కొమాన్ వీటిని ప్రారంభించారు. విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందించారు.

'ఐటీవో' పరీక్షలకు అర్హత

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: మహాసముద్ర జల క్రీడల అంతర్జాతీయ సాంకేతిక అధికారి (ఐటీవో) పరీక్షలకు ఏపీ కెనోయింగ్, కయాకింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.బలరామ్‌నాయుడు అర్హత సాధించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. హాంకాంగ్‌లో ఈ నెల 19 నుంచి 24వ తేదీ వరకు ఐటీవో పరీక్షలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు.

పీఎఫ్ పింఛనుదారుల సమావేశం

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: చిట్టివలస ప్రాంత ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ పింఛనుదారుల సంఘం సమావేశం తగరపువలస జీఆర్ భవన్‌లో శుక్రవారం జరిగింది. సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కానూరి రాంబాబు, దామోదర బాబ్జీ మాట్లాడుతూ ఈనెల 17న పింఛనుదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖ పీఎఫ్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించనున్నామన్నారు.

మనస్తాపంతో బస్సు కింద పడి ఆత్మహత్య

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే: మనస్తాపానికి గురై ఓ వ్యక్తి తగరపువలస ప్రధానరోడ్డులో వెళ్తున్న బస్సు కింద పడి ఆత్మహత్యకు పాల్పడినట్లు భీమిలి సీఐ తిరుమలరావు తెలిపారు. విజయనగరం జిల్లా రాజాం చెరువుగట్టు ప్రాంతానికి చెందిన జంపా అచ్యుతరావు (32) భార్య దుర్గతో కలిసి చిట్టివలసలో నివాసముంటున్నారు. ఓ మిఠాయిల తయారీ కేంద్రంలో పని చేస్తున్న ఆయన గురువారం రాత్రి విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వస్తుండగా వేగంగా పరిగెత్తుకుంటూ డివైడర్ అవతల వెళ్తున్న ఓ ప్రైవేటు పాఠశాల బస్సు కింద పడ్డారు. ఆస్పత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. పెళ్లై ఏడేళ్లయినా సఖ్యత లేకపోవడంతో రెండేళ్ల పాటు వేర్వేరుగా ఉంటున్న వీరి మధ్య పెద్దలు ఇటీవల రాజీ కుదిర్చారు. ఆరేళ్ల కుమారుడ్ని రాజాంలో ఉంచి వీరు తగరపువలసలో ఉంటున్నారు. రెండ్రోజులుగా వీరిద్దరూ ఘర్షణ పడినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. మృతుని తండ్రి అప్పన్న కూడా గతనెలలో కన్నుమూశారు. భీమిలి ప్రభుత్వ ఆస్పత్రిలో మృతదేహానికి శుక్రవారం పంచనామా చేసి స్వస్థలానికి తరలించి అంత్యక్రియలు జరిపారు.

కార్పెంటర్ మృతిపై ఫిర్యాదు

ఆనందపురం: లొడగలవానిపాలెం పంచాయతీ పరిధిలోని నేల్తేరు గ్రామానికి చెందిన కడియం కనకరాజు (52) కార్పెంటర్‌గా జీవనం సాగిస్తున్నారు. గురువారం ఆనందపురం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కోళ్లఫారం స్థలంలో ఆవుల షెడ్ నిర్మించేందుకు వెళ్లగా సాయంత్రం పని చేస్తూ ప్రాణాలు విడిచిపెట్టాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడి భార్య రమణమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సంతోష్ వెల్లడించారు.

దర్జాగా రోడ్డు ఆక్రమణ

మధురవాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 8వ వార్డు పరిధి సినీ పోలీస్ సమీపంలోని ది అడ్రస్ గేటెడ్ కమ్యూనిటీకి వెళ్లే ప్రధాన రోడ్డు ఆక్రమణలకు అడ్డాగా మారింది. కొందరు భవన నిర్మాణదారులు ఏకంగా రోడ్డును ఆక్రమించి దర్జాగా రేకుల షెడ్డు నిర్మించారు. ఇదే క్రమంలో రోడ్డుపై మట్టి కుప్పలుగా వేయడంతో నివాసితులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. ఇష్టారీతిన రోడ్డుపై షెడ్డు నిర్మించినా జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని పలువురు నివాసితులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని రోడ్డుకు అడ్డుగా ఉన్న ఆక్రమణలు తొలగించాలని కోరుతున్నారు.

రోడ్డు మధ్యలో కుప్పలుగా వేసిన మట్టి; ది అడ్రస్ అపార్టుమెంట్లకు వెళ్లే మార్గంలో నిర్మించిన రేకుల షెడ్డు

ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యం

కొమ్మాది, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)' నిర్వహిస్తోందని, వచ్చే అర్జీలు బుట్టదాఖలు కాకుండా అన్ని సమస్యలను పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ప్రతి శుక్రవారం చేపడుతున్నామని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ జోన్-2 కార్యాలయంలో శుక్రవారం ఆయన గ్రీవెన్స్‌కు ఫిర్యాదుదారులు బారులు తీరారు. జడ్సీ కె.కనకమహాలక్ష్మి, అన్ని విభాగాల అధికారులతో కలిసి 25 వినతిపత్రాలు స్వీకరించారు. ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారమార్గాలు సూచించారు. అంతకుముందు కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి ఇప్పటి వరకు వచ్చిన అర్జీలపై ఆరా తీశారు. కొన్ని ఫిర్యాదులు పరిష్కారం కాకుండానే అయినట్లు జాబితాలో చూపించడంపై అసహనం వ్యక్తం చేశారు. ప్రధానంగా వీధిదీపాలు, టౌన్‌ప్లానింగ్, ఇంజినీరింగ్, రెవెన్యూ తదితర విభాగాల పని తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రీవెన్స్ మొక్కుబడిగా కాకుండా నివేదికల ఫార్మాట్ మార్చాలని అధికారులను ఆదేశించారు. స్థానిక నాయకులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా కలెక్టర్, కమిషనర్‌లతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రధానంగా అనధికార కట్టడాలు, గెడ్డవాగులు, పార్కులు, ఖాళీస్థలాల అక్రమణలపై స్పందిస్తూ గ్రీవెన్స్‌కు ఒక్కరోజు ముందే క్షేత్రస్థాయిలో వార్డుల్లో పర్యటించి వాటి న్నంటినీ అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని గంటా తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ పాల్‌కిరణ్, కార్పొరేటర్లు మొల్లి హేమలత, గాడు చిన్నికుమారిలక్ష్మి, లొడగల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ప్రణాళిక విభాగంలో వచ్చిన ఫిర్యాదులపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

ప్రమాదకరంగా జీవీఎంసీ భవన ప్రహరీ

సాగర్‌నగర్‌లోని జీవీఎంసీ భవన సముదాయ ప్రహరీ మరమ్మతులకు గురై ప్రమాదకరంగా మారింది. ఇక్కడ రెండంతస్తుల భవన సముదాయంలో ప్రభుత్వ ఆసుపత్రి, సచివాలయాలు, జీవీఎంసీ పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ విభాగాల కార్యాలయాలను నిర్వర్తిస్తున్నారు. ఈ క్రమంలో నిత్యం అధికసంఖ్యలో రోగులతో పాటు కార్యాలయాలకు పనుల నిమిత్తం జనం వస్తుంటారు. అలాగే ఆ గోడ అవతలవైపు చేదోడుగా ఉంది చిల్లర దుకాణాల నిర్వాహకులు, ఇటువైపు రాకపోకలు సాగించేవారు ఎక్కువగా తాగునీటి కోసం బోరునే ఆశ్రయిస్తారు. ఈ తరుణంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. భవన సముదాయం ప్రాధాన్యత దృష్ట్యా ఉన్నతాధికారులు స్పందించి త్వరితగతిన తగు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. –న్యూస్‌టుడే, సాగర్‌నగర్

దెబ్బతిన్న గోడ

తొలగించని వ్యర్థాలు.. తప్పని ఇక్కట్లు

వార్డుల్లో చెత్త నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ఇంటింటి చెత్త సేకరణ సక్రమంగా జరగకపోగా రహదారులపై వ్యర్థాల తొలగింపు అంతంతమాత్రమేనని పలువురు ఆరోపిస్తున్నారు. ఇక కాలనీల్లో ఉన్న కాలువల శుభ్రత కనీసం పట్టించుకోవడం లేదు. ఇందుకు నిదర్శనం జీవీఎంసీ జోన్-2 కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న వల్లీనగర్ ప్రాంతమేనని, కనీసం అటువైపు కన్నెత్తి చూడరని, కాలువల్లో మురుగునిల్వలు పేరుకుపోయి ఉన్నాయని స్థానికులు వాపోతున్నారు. సాయిరాంకాలనీ ఫేజ్-1, 2, 3 కాలనీలు, శ్రీనివాస్‌నగర్, కొమ్మాది వైఎస్‌ఆర్‌నగర్, మారికవలస రాజీవ్‌గృహకల్ప తదితర ప్రాంతాల్లోనూ ఇదే దుస్థితి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కొమ్మాది

వల్లీనగర్‌లోని కాలువలో స్తంభించిన మురుగు

అభివృద్ధి పనులకు భూమిపూజ

కొమ్మాది, న్యూస్‌టుడే: జీవీఎంసీ 5వ వార్డులో పలు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని, ఇందులో భాగంగానే రూ.12 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని కార్పొరేటర్ మొల్లి హేమలత పేర్కొన్నారు. సాయిరాంకాలనీ, డ్రైవర్స్‌కాలనీలో అంతర్గత రహదారులు, కాలువలు, మెట్లమార్గాలు నిర్మించేందుకు శుక్రవారం ఆమె భూమిపూజ చేశారు. తెదేపా రాష్ట్ర బీసీసెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణ్‌రావు, ఏఈ తిరుమలరావు, నాయకులు బొడ్డేపల్లిరంగారావు, ఆవాల నీలయ్య, కర్రి సన్యాసిరావు, రోణంకి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న కార్పొరేటర్ హేమలత

చండీశ్వరుని విగ్రహ ప్రతిష్ఠ

కొమ్మాది, న్యూస్‌టుడే: మధురవాడ కూడలిలో వెలిసిన శ్రీసిద్ధేశ్వరస్వామి పీఠంలో శ్రీచండీశ్వరుని విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు దూసి రామలింగస్వామిశర్మ నేతృత్వంలో వేదపండితులు ఆనందశర్మ వేద మంత్రాలతో హోమాలు, విగ్రహప్రతిష్ఠను చేపట్టారు. ఆలయ ధర్మకర్త ఎ.నరసింహమూర్తి దంపతులతో పాటు పలువురు ప్రముఖులకు వేద ఆశీర్వచనం, పండిత సత్కారం చేశారు.

గీతంలో సీవీ రామన్ జయంతి

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం డీమ్డ్ వర్సిటీ స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రాంగణంలో ప్రముఖ శాస్త్రవేత్త సీవీ రామన్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహం వద్ద శుక్రవారం వీసీ ప్రొఫెసర్ ఎరోల్ డిసౌజా, ప్రొ-వీసీ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, డీన్ ప్రొఫెసర్ అనంతరామకృష్ణ పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. రామన్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నతస్థానాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఐఐటీ (భువనేశ్వర్) స్కూల్ ఆఫ్ బేసిక్ సైన్సెస్ ప్రొఫెసర్ రాజన్‌ఝా, విశిష్ట ప్రొఫెసర్ టాటా మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ కళాశాలల విద్యార్థులకు గీతంలోని సైన్స్, ఇంజినీరింగ్ ప్రయోగశాలలను సందర్శించే అవకాశం కల్పించారు. అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఆరోగ్య శిబిరాలు

చిప్పాడ (తగరపువలస), న్యూస్‌టుడే: చిప్పాడ దివీస్ లేబొరేటరీస్ ఆధ్వర్యంలో గుడివాడ, తూడెం పంచాయతీల్లోని పలు ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఉచిత ఆరోగ్య శిబిరాలను శుక్రవారం నిర్వహించారు. పోలిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ లక్ష్మి, డాక్టర్ మనస్విలు విద్యార్థులను పరీక్షించి అవసరమైన మందులను ఉచితంగా అందించారు. దివీస్ సీఎస్ఆర్ మేనేజరు సురేశ్‌కుమార్ దేవెళ్ల, అధికారులు కె.నర్సింహ, ఎ.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరం.. పది మందికి రిమాండ్

ఎండాడ, న్యూస్‌టుడే: అంతర్జాతీయ సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతాలు ఇచ్చి ప్రత్యక్ష, పరోక్షంగా సహకరిస్తున్న పది మంది వ్యక్తులను సైబర్ క్రైం పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఎండాడకు చెందిన జైబీ అహ్మద్‌కు వ్యాపార పెట్టుబడి పేరుతో ఇటీవల సైబర్ నేరస్థులు వలపన్ని సుమారు రూ.89 లక్షలు కాజేశారు. దీనిపై బాధితుడు 1930 నెంబర్‌కు కాల్ చేయడంతో పాటు ఎన్‌సీఆర్‌పీ పోర్టల్‌లో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆపై అతను అందించిన డేటా ఆధారంగా నగదు మొత్తం తూర్పు, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాలకు చెందిన కొందరు వ్యక్తుల నుంచి ఇతర రాష్ట్రాల్లో ఉన్న కొంత మంది కరెంట్ ఖాతాలకు చేరింది. ఆపై క్రిప్టో కరెన్సీలోకి మారి నేరగాళ్లకు చేరుతోంది. ఈ కేసులో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో దర్యాప్తు చేసిన పోలీసులు మొత్తం పది మందిని గుర్తించారు. వీరిలో ఏలూరు జిల్లా కొవ్వలి వాసి కోదండ రామాంజనేయులు, భీమవరానికి చెందిన తోటకూర రాజ్‌కుమార్, నరసాపురానికి చెందిన మహమ్మద్ గౌస్‌షరీఫ్, మొగల్తూరు మండలం రామన్నపాలెం వాసి మైలాబత్తుల పవన్, కాళ్ల మండలం పెదమిరానికి చెందిన పెనుమత్స ప్రసాదరాజు, విశాఖకు చెందిన కె.వి.వి.నరేష్, తూర్పు గోదావరి జిల్లా వాసి కె.శివవర్మలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని సైబర్ క్రైం సీఐ తెలిపారు. ఈ కేసులో చొరవ చూపి పెద్ద సంఖ్యలో నేరస్థులను అరెస్టు చేసిన పోలీసులను సీపీ శంఖబ్రతబాగ్చీ అభినందించారు.

సేవలకు సత్కారం

ప్రేమానందరావు దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, గ్రామస్థులు

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడిగా సేవలందించిన కూర్మాన ప్రేమానందరావును ఆనందపురం గ్రామ పెద్దలు, విద్యార్థులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఎంఈవోలు జి.గంగరాజు, యోగేంద్ర, బాబులాల్, ఉపాధ్యాయులు కె.కామేశ్వరరావు, అంబేద్కర్, వై.భాస్కరరావు, శంకరరావు, మహేష్, ప్రజాప్రతినిధులు కొట్యాడ సత్యమూర్తి, చందక అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభం క్షేత్రంలో దీపోత్సవం ఏర్పాట్లు

ఆనందపురం, పద్మనాభం, న్యూస్‌టుడే: అనంతపద్మనాభం స్వామి క్షేత్రంలో ఈ 19న జరగనున్న దీపోత్సవం ఏర్పాట్లను శుక్రవారం మండల ప్రత్యేకాధికారిణి జ్ఞానవేణి, ఎంపీడీవో కె.రూపేష్ పరిశీలించారు. క్షేత్రస్థాయి సిబ్బందికి ఆమె పలు సూచనలు చేశారు. * ఆనందపురం మండలం వెల్లంకి పంచాయతీలో చెత్తతో సంపద సృష్టిపై ఆసక్తి కలిగిన స్వయం సహాయ సంఘాల సభ్యులకు గ్రామంలో తడిపొడి చెత్త సేకరణపై అవగాహన కల్పించారు. చెత్తసేకరణతో వచ్చే ఆదాయం, ఉపాధిపై భీమిలి డీఎల్‌డీవో నిర్మలాదేవి వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

కొండపై పరిసరాలను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి

బీమా సాయం అందజేత

కార్యకర్త కుటుంబానికి ధ్రువపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే గంటా, కార్పొరేటర్ పీవీ.నరసింహం

అడివివరం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 98వ వార్డు అడివివరం పరిధిలోని విజినిగిరిపాలెం గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం బీమా సాయం అందజేశారు. బాడితబోయిన అప్పలస్వామి అనే కార్యకర్త ఆరు నెలల క్రితం తాటిచెట్టుపై నుంచి జారిపడి మృతి చెందాడు. ఆయనకు పార్టీ సమకూర్చిన ప్రమాద బీమా మంజూరైన నేపథ్యంలో రూ.5 లక్షలు మొత్తానికి సంబంధించిన ధ్రువపత్రాలను మృతుడి భార్య వెంకటలక్ష్మికి అందజేశారు. 98వ వార్డు కార్పొరేటర్ పీవీ.నరసింహం, వార్డు తెదేపా అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

అడివివరం (సింహాచలం), న్యూస్‌టుడే: ఎస్‌జీఎఫ్ క్రీడల్లో ప్రతిభ చూపిన అడివివరం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు ఇమంది పైడిరాజు తెలిపారు. ఇటీవల ఏలూరులో జరిగిన రాష్ట్రస్థాయి క్రీడల్లో పదో తరగతి విద్యార్థి నెక్కల వంశీ తైక్వాండో 50 కిలోల విభాగంలో సత్తాచాటి బంగారు పతకం సాధించినట్లు వివరించారు. త్వరలో అరుణాచల్‌ప్రదేశ్‌లో జరిగే జాతీయ పోటీల్లో పాల్గొననున్నట్లు వివరించారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వంశీని అభినందించారు. ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వంశీని అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు పైడిరాజు

అంతటా వందేమాతరం

వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం భీమిలిలో పలు విద్యాసంస్థలు, కార్యాలయాల్లో వేడుకలు నిర్వహించి దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా విద్యార్థులు గేయాన్ని ఆలపించారు. పలుచోట్ల జాతీయ జెండాలు ప్రదర్శించారు. నిర్వాహకులు విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, భాజపా నాయకులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే బృందం

చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్న ఉపాధ్యాయులు, భాజపా నాయకులు

భీమిలి వెలుగు కార్యాలయంలో వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్న డీఆర్‌డీఏ పీడీ లక్ష్మీపతి, తదితరులు

ఎండాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..

తర్లువాడ ఉన్నత పాఠశాలలో...

తగరపువలస అవంతి కళాశాలలో 1000 అడుగుల జాతీయ జెండా ప్రదర్శన

అన్నప్రసాద పథకానికి విరాళాలు

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి విజయనగరం దరి ప్రదీప్‌నగర్‌కు చెందిన తాడి శ్రీధర్, చాందిని దంపతులు శుక్రవారం రూ.లక్ష విరాళంగా సమర్పించారు. విరాళాన్ని నగదు రూపంలో అన్నప్రసాద విభాగం పర్యవేక్షకుడు పాలూరి నరసింగరావుకు అందజేశారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి ఒంగోలుకు చెందిన చంద్రశేఖర్ రెడ్డి, సంధ్యారాణి దంపతులు రూ.1,00,009 విరాళంగా సమర్పించారు. విరాళాన్ని చెక్కురూపంలో ప్రోటోకాల్ విభాగం సీనియర్ సహాయకుడు పి.సూర్యనారాయణకు అందజేశారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

దాతలకు విరాళం ధ్రువపత్రం అందిస్తున్న పర్యవేక్షకుడు నరసింగరావు

ఉద్యోగి సూర్యనారాయణకు విరాళం చెక్కు అందిస్తున్న దాత చంద్రశేఖర్‌రెడ్డి

డీఈవో ఆకస్మిక సందర్శన

భీమునిపట్నం, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో భీమిలి కేజీబీవీలో విద్యార్థినులు శతశాతం ఉత్తీర్ణత సాధించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని విశాఖ జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమకుమార్ పేర్కొన్నారు. భీమిలి కేజీబీవీ పాఠశాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. అసెస్‌మెంట్ పుస్తకాలు, లేబొరేటరీ, స్టోర్‌రూమ్‌ను పరిశీలించారు.

CHANGE OF MY SON NAME
I, Koraganji Kumar Father of **KORAGANJI ROHIT SARVAJIT SAI** (old name), resident of Flat No. 106, Venu Dharani Apartment, opp. Vijetha Super Market, P.M.Palem 1st Bus Stop, Visakhapatnam. Changed my son name as **KORAGANJI ROHITH** (new name). Henceforth my son name is known as **KORAGANJI ROHITH** (new name).

(c) eenadu

విశాఖ తూర్పు

కీలక దస్త్రాలపై లోతుగా పరిశీలన

ఈనాడు, విశాఖపట్నం: మధురవాడ, సూపర్‌బజార్, పెదగంట్యాడ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రెండు రోజులపాటు సాగిన అవినీతి నిరోధక శాఖ(అనిశా) తనిఖీలు శుక్రవారం తెల్లవారుజామున ముగిశాయి. కీలకమైన రికార్డులు, పెండింగు దస్త్రాలు, కంప్యూటర్లలోని వివరాలను పరిశీలించారు. '22ఏ' భూముల రిజిస్ట్రేషన్లకు సంబంధించి లోతుగా తనిఖీలు నిర్వహించారు. వాటిపై జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి కొన్ని వివరాలు తెప్పించుకున్నట్లు తెలిసింది. ఇటీవల సాగిన రిజిస్ట్రేషన్లలో 1,500లకుపైగా డాక్యుమెంట్లను డౌన్‌లోడ్ చేశారు. వాటిల్లో కొన్నింటిని సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769
మద్దిలపాలెం: 9912120229

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ?: 19వ వార్డు లాసన్స్‌బేకాలనీ వీధుల్లో చెత్త పేరుకుపోయింది. పరిసరాలు దుర్వాసనతో నిండి దోమలు, ఈగలు వృద్ధి చెందుతున్నాయి. – **రంగారావు, లాసన్స్‌బే కాలనీ** ✓: వెంటనే సిబ్బందిని పంపించి చెత్తను తొలగిస్తాం. – **శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

?: 18వ వార్డు ఎంవీపీ సెక్టార్-10లో నాలుగు నెలలుగా వ్యర్థాలు సరిగా తొలగించడం లేదు. సిబ్బందికి చెప్పినా పట్టించుకోవడం లేదు. – **స్వాతి, ఎంవీపీ సెక్టార్–10** ✓: సిబ్బందితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాం. – **రవి, వార్డు సచివాలయ కార్యదర్శి**

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: 12, 13 వార్డుల పరిధి కొండవాలు ప్రాంతాల్లో దోమలు విపరీతంగా వృద్ధి చెందాయి. రాత్రుళ్లు కంటిమీద కునుకు ఉండటం లేదు. – **రామారావు, పెదగదిలి** ✓: మీ ప్రాంతాల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తాం. – **మంగరాజు, ఇన్‌స్పెక్టర్, మలేరియా విభాగం.**

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: 15వ వార్డు ఎంఎంటీసీకాలనీలో చెత్తను సరిగా తరలించడంలేదు. – **సురేష్, ఎంఎంటీసీకాలనీ.** ✓: సిబ్బందితో మాట్లాడి చెత్తను తొలగించేలా చర్యలు తీసుకుంటాం. – **కిషోర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

స్పందనకు వందన

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 22వ వార్డు న్యూరేసపువానిపాలెం జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల సమీపంలో వ్యర్థాలు పేరుకుపోతున్నాయని శుక్రవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ స్పందించారు. వెంటనే సిబ్బందితో వ్యర్థాలను తీయించి పరిసరాలను శుభ్రం చేయించారు.

దిల్లీ విమానాలు ఆలస్యం

ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే: దిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో అక్కడి నుంచి దేశ, విదేశాలకు రాకపోకలు సాగించాల్సిన పలు విమానాలు ఆలస్యంగా నడుస్తున్నట్లు విశాఖ విమానాశ్రయం డైరెక్టర్ పురుషోత్తం పేర్కొన్నారు. ఈ క్రమంలో విశాఖ విమానాశ్రయానికి శుక్రవారం రాత్రి 8.35 గంటలకు రావాల్సిన విమానం మూడు గంటలు, 9.35 గంటలకు చేరుకోవాల్సిన మరో విమానం గంట ఆలస్యమయ్యామని ఆయన తెలిపారు. ఈ మేరకు ఆయా విమానాల్లో వెళ్లాల్సిన ప్రయాణికులకు సంబంధిత ఎయిర్‌లైన్ సంస్థ ప్రతినిధులు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

అయ్యప్ప ఆలయంలో అన్నసమారాధన

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: కొత్తవెంకోజీపాలెం అయ్యప్పస్వామి ఆలయంలో శుక్రవారం అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ఆయన సతీమణి సుజనా పెళ్లిరోజు సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. అనంతరం కేక్ కోశారు. కార్యక్రమంలో నాయకులు వెలగపూడి ప్రతాప్ రుద్ర, బోరధనరెడ్డి, అప్పారి శ్రీవిద్య, కాళ్ల శంకర్, బొట్టా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళిక విభాగానికి 22 ఫిర్యాదులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: జీవీఎంసీ పరిధిలో అక్రమ నిర్మాణాలు అరికట్టాలని ప్రధాన పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకరరావు అధికారులను ఆదేశించారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న తగాదాలకు ఫిర్యాదులు చేస్తున్నారని వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. జోన్-2కు 7, జోన్-5కు 3, జోన్-5కు 5, జోన్-6కు 4, జోన్-8కు 3 వినతులు వచ్చాయి. సకాలంలో ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలకు సంబంధించి నివేదిక సమర్పించాలన్నారు.

సౌర పలకలతో ప్రయోజనాలెన్నో..!

● రాయితీలు అందజేస్తున్న ప్రభుత్వాలు ● నగరంలో పెరుగుతున్న వినియోగం

హెచ్‌బీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే

ప్రజలపై విద్యుత్తు బిల్లుల భారం తగ్గించడానికి, వాతావరణంలో కాలుష్యం నివారణకు సౌర విద్యుత్తుపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ మేరకు ఇళ్లపై సౌర పలకలు ఏర్పాటు చేసుకుంటే ఉచితంగా విద్యుత్తు ఉత్పత్తి చేసుకోవచ్చునని ఈపీడీసీఎల్ అధికారులు, సిబ్బంది నగరవాసులకు అవగాహన కల్పిస్తున్నారు. అంతేకాకుండా ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజన పథకం ద్వారా సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేసుకుంటే అధిక మొత్తంలో రాయితీలు ఇస్తున్నారు. ఫలితంగా సౌర విద్యుత్తు యూనిట్ల ఏర్పాటుకు పలువురు ముందుకు వస్తున్నారు.

హెచ్‌బీకాలనీలోని ఓ ఇంటిపై ఏర్పాటు చేసిన సౌర పలకలు

★ సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద ఎస్సీ, ఎస్టీలకు చెందిన ఒక్కో ఇంటిపై రెండుకిలో వాట్ల సౌర విద్యుత్తు పలకలు ఏర్పాటు చేస్తారు. దీని కోసం అయ్యే పెట్టే వ్యయంలో కేంద్రం 65శాతం, రాష్ట్ర ప్రభుత్వం 35 శాతం భరిస్తాయి. సౌర పలకల ద్వారా నెలకు 200 యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి అయితే అందులో 100 యూనిట్లు సొంతానికి వాడుకోగా మిగిలిన 100యూనిట్లను ప్రభుత్వానికి అమ్మవచ్చు. ఒక్కో యూనిట్‌కు రూ.2.90 చొప్పున అందజేస్తోంది.

146 దరఖాస్తులు...52 కనెక్షన్లు

పాతవెంకోజీపాలెం, కొత్త వెంకోజీపాలెం, సింహగిరిపురం, హెచ్‌బీకాలనీ, కేఆర్ఎంకాలనీ, రామాలయం, ఎంఎంటీసీకాలనీ, దుర్గానగర్, ఏపీఈపీడీసీఎల్‌కాలనీ, నక్కవానిపాలెం, నక్కవానిపాలెం 60 అడుగులరోడ్డు, నక్కవానిపాలెం శివాలయం, సత్యంకూడలి, జయభేరి షోరూం, పాత ఈనాడు, పాతఈనాడు వెనుకభాగం, ప్రియదర్శినికాలనీ, నాణ్యత సూపర్‌మార్కెట్ ప్రాంతాలు హెచ్‌బీకాలనీ సెక్షన్ పరిధిలోకి వస్తాయి. ఆయా ప్రాంతాల్లో సుమారు లక్షకు పైబడి జనాభా ఉన్నారు. గృహ విద్యుత్తు సర్వీసులు 18,195 వరకు ఉన్నాయి. సౌర విద్యుత్తు కోసం ప్రస్తుతానికి 146 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఇప్పటి వరకు 52 సౌర పలకలు ఏర్పాటు చేసుకున్నారు.

పథకంపై అవగాహన కల్పిస్తున్నాం

హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని వినియోగదారులకు సౌర విద్యుత్తుపై నిత్యం అవగాహన కల్పిస్తున్నాం. వినియోగదారుల సందేహాలను నివృత్తి చేస్తున్నాం. ఆసక్తి ఉన్నవారు హెచ్‌బీకాలనీలోని విద్యుత్తు కార్యాలయాన్ని లేదా 94408 17646 ఫోన్ నెంబరులో సంప్రదించవచ్చు.
– యజ్జల కుసుమ, హెచ్‌బీకాలనీ విద్యుత్తు విభాగ ఏఈ

★ **ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఇలా..:** పీఎం సూర్యఘర్ యోజన పథకం ద్వారా సోలార్ రూఫ్‌టాప్‌లు ఏర్పాటు చేసుకునే వినియోగదారులకు ప్రభుత్వం పెద్దఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తోంది. ఒక కిలో వాట్‌కు రూ.30వేలు, రెండు కిలోవాట్లకు రూ.60వేలు, మూడు కిలోవాట్లకుపైగా సామర్థ్యం గల సౌర పలకలు ఏర్పాటు చేసుకుంటే రూ.78వేల చొప్పున రాయితీ ఇస్తోంది. బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు సమకూర్చుతోంది.

ఉద్యోగ మేళాకు స్పందన

జ్యోతి వెలిగిస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు, చిత్రంలో ఎమ్మెల్యే వెలగపూడి

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు అన్నారు. సిరిపురం గురజాడ కళాక్షేత్రంలో శుక్రవారం యూసీడీ పీడీ సత్యవేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉద్యోగమేళాను మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రారంభించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో విశాఖ ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఈనెల 14, 15 తేదీల్లో భాగస్వామ్య సదస్సు నిర్వహించి పలు పరిశ్రమలతో ఒప్పందాలు చేసుకుంటారన్నారు. తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఎమ్మెల్యే వెలగపూడి మాట్లాడుతూ ఉద్యోగ మేళాకు 21 కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారన్నారు. 282 మంది యువత ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. యూసీడీ ప్రాజెక్టు అధికారిణి సూర్యకళ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణాపురం గురుకుల విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

ఆరిలోవ, న్యూస్‌టుడే: సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి వృత్తివిద్యా కోర్సు 'అందం ఆరోగ్యం' అంశంలో శ్రీకృష్ణాపురం గురుకుల పాఠశాల విద్యార్థులు మొదటి బహుమతి సాధించారు. శుక్రవారం పాఠశాలలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఇందులో వీరు ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎలక్ట్రానిక్ అండ్ హార్డ్‌వేర్ అంశంపై జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారని గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపల్ వి.రత్నవల్లి తెలిపారు. గురుకుల పాఠశాల జిల్లా సమన్వయకర్తలు విజేతలను బహుమతులు అందజేసి అభినందించారు.

పెండింగ్ రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాల క్లియరెన్స్

మధురవాడ, న్యూస్‌టుడే: రవాణా శాఖలో పెండింగ్‌లో ఉన్న ఆన్‌లైన్ వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను క్లియర్ చేసేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించి వాహనాలన్నింటికీ శాశ్వత రిజిస్ట్రేషన్ చేసి నెంబర్ కేటాయించినట్లు డీటీసీ ఆర్.సి.హెచ్.శ్రీనివాస్ తెలియజేశారు. జీఎస్టీ తగ్గింపుతో పాటు దసరా, దీపావళి పండగలు ఒకే నెలలో రావడంతో నగరంలో భారీగా వాహనాలు కొనుగోళ్లు జరిగాయి. దీంతో పెద్ద ఎత్తున వాహనాల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ దరఖాస్తులు నమోదు కావడంతో చాలావరకు పెండింగ్‌లో ఉండిపోయాయి. దీంతో అధికారులు ప్రత్యేకంగా సిబ్బందిని నియమించడంతో పాటు అదనపు సమయం కేటాయించి 06.11.2025 వరకు వచ్చిన దరఖాస్తులన్నింటినీ పూర్తి చేసినట్లు తెలిపారు. ఫైనాన్స్‌తో కొనుగోలు చేసిన వాహనాల రిజిస్ట్రేషన్ ఫైనాన్స్ పూర్తయిన వాహన యజమానులు, ఫైనాన్స్ ధ్రువపత్రాలను కార్యాలయంలో సమర్పిస్తే వెంటనే వారికి క్లియరెన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు.

గిరిజనులకు నిత్యావసరాలు అందజేత

గిరిజనులకు దుప్పట్లు అందజేస్తున్న సంస్థ సభ్యులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: సత్యసాయిబాబా శత జయంతి వేడుకల్లో భాగంగా జిల్లా సత్యసాయి సేవా సంస్థలు, సత్యసాయి బాలయ్య శాస్త్రి లేఅవుట్ భజన మండలి సభ్యులు శుక్రవారం అల్లూరి జిల్లా హుకుంపేట మండలంలోని సత్యసాయి మందిరంలో సత్యసాయి దివ్య వ్రతాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులకు దుప్పట్లు, నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సభ్యులు పి.ఆర్.ఎస్.ఎన్.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ అభివృద్ధిలో వీఎంఆర్డీఏ భాగస్వామ్యం

సదస్సులో వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్, జేసీ రమేష్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ గృహ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దిల్లీలో నిర్వహిస్తున్న అర్బన్ మొబిలిటీ ఇండియా సదస్సుకు వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్, జాయింట్ కమిషనర్ కె.రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ అభివృద్ధికి వీఎంఆర్డీఏ చేపట్టిన పలు ప్రాజెక్టుల గురించి వివరించారు. మెట్రో రైలు ప్రాజెక్టుతో నగర రూపురేఖలు ఎలా మారుతాయో తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో చేపట్టిన ఈ ప్రాజెక్టుకు పూర్తిస్థాయి డీపీఆర్ సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు.

వందేమాతరం.. ఉప్పొంగిన నవతరం..!

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: వందేమాతరం గేయం 150 ఏళ్ల వేడుకలు శుక్రవారం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. మద్దిలపాలెం డాక్టర్ వీఎస్‌కృష్ణా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు వందేమాతరం ఆకారంలో కూర్చుని ఇచ్చిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ బి.ఆర్.వేదవ్యాస్, ఎన్‌సీసీ అధికారి బి.సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా జూనియర్ కళాశాలలో వందేమాతరం అక్షరాకృతిలో కూర్చున్న విద్యార్థులు

★ డాక్టర్ వీఎస్‌కృష్ణా డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయబాబు వందేమాతం గేయం గొప్పదనాన్ని విద్యార్థులకు వివరించారు. అధ్యాపకులు పి.ఉమామహేశ్వరరావు, కె.రవిబాబు, డి.శ్రావణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

★ ఎంవీపీకాలనీ సత్యసాయి విద్యావిహార్ పాఠశాలలో ఉపాధ్యాయులు వందేమాతరం గేయం అర్థాన్ని హిందీ, ఆంగ్లం, తెలుగుభాషల్లో వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గేయాన్ని ఆలపించి ఆకట్టుకున్నారు.

★ ఎంవీపీరైతుబజారులో జరిగిన కార్యక్రమంలో ఎస్టేట్ అధికారి వరహాలు.
., కైలాసగిరి వుడా హెల్త్ ఎరినాలో జరిగిన వేడుకలో ప్రజా గాయకుడు మజ్జి దేవిశ్రీ, సుందరరామరాజు, జీఎస్ఎన్ రాజు, మురళీప్రభాకర్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పెదవాల్తేరు ఆర్సీడీ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ సి.హెచ్.వి మురళీకృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది వందేమాతరం గేయాన్ని ఆలపించారు. జీవవైవిధ్య ఉద్యానవనం నిర్వాహకులు డాక్టర్ రామమూర్తి, మంగతాయి, తదితరులు పాల్గొన్నారు.

★ లాసన్స్‌బేకాలనీ భాజపా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు పరశురామరాజు, రాష్ట్ర కార్యదర్శి సుజాత రాజ్, రాష్ట్ర కోశాధికారి ఎం.నాగేంద్ర, సోషల్ మీడియా కన్వీనర్ కేశవకాంత్, జిల్లా పదాధికారులు, నాయకులు వందేమాతరం గేయాన్ని ఆలపించారు.

ఆరిలోవ, న్యూస్‌టుడే: ఆరిలోవ తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీకృష్ణాపురం గురుకుల పాఠశాలలో విద్యార్థులు ప్రార్థన సమయంలో వందేమాతం గేయం సామూహికంగా ఆలపించారు. తోటగరువు పాఠశాల హెచ్ఎం గరిమెళ్ల కనక దుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు.

వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్న భాజపా నాయకులు

సత్యసాయి విద్యావిహార్‌లో విద్యార్థుల గేయాలాపన

పెదవాల్తేరు ఆర్సీడీ ఆసుపత్రిలో..

ఎమ్మెల్యే కార్యాలయంలో వినతుల స్వీకరణ

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం ఎంవీపీకాలనీలోని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించారు. ఉదయం 10గంటలకే ఎమ్మెల్యే కార్యాలయానికి చేరుకుని వినతులను స్వీకరించారు. ఇక నుంచి ప్రతి శుక్రవారం వినతులు స్వీకరిస్తానని, ప్రజలు తమ సమస్యలను తెలపవచ్చని సూచించారు. 22ఏ నుంచి తమ స్థలాలను తొలగించాలని పలువురు కోరారు. తమ సమస్యలు పరిష్కరించాలని జీవీఎంసీ ఈతగాళ్ల అర్జీలు అందజేశారు.

వినతులు తీసుకుంటున్న ఎమ్మెల్యే వెలగపూడి

రోడ్డు ప్రమాదంలో పోర్టు ఉద్యోగి దుర్మరణం

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై షీలానగర్ రెండో వంతెన సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఆ వివరాలిలా.. విశాఖ పోర్టు ప్రాంతానికి చెందిన తోటకూర శేషు(33) గంగవరం పోర్టులో పని చేస్తున్నారు. ఎప్పటి మాదిరిగానే శుక్రవారం ఉదయం ఇంటి నుంచి ద్విచక్రవాహనంపై విధులకు వస్తుండగా కొత్తగా నిర్మించిన వంతెన వద్ద టిప్పర్ లారీ బలంగా ఢీకొనడంతో శేషు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈయనకు భార్య, కుమార్తె ఉన్నారు. గాజువాక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

క్యాన్సర్‌పై విజయం.. వడబోతతో సాధ్యం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: వడబోత(స్క్రీనింగ్)తో క్యాన్సర్‌పై విజయం సాధ్యమని వైద్య నిపుణులు పేర్కొన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా శుక్రవారం కేజీహెచ్‌లో ర్యాలీ నిర్వహించారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి, ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి, డీఎంహెచ్‌వో డాక్టర్ జగదీశ్వరరావు, మెడికల్ అంకాలజీ విభాగాధిపతి డాక్టర్ కె.శిల్ప మాట్లాడుతూ ప్రజల జీవన శైలిలో మార్పులు రావడంతో అసంక్రమిత, దీర్ఘకాలిక వ్యాధులు పెరుగుతున్నాయన్నారు. రక్తపోటు, మధుమేహంతో పాటు ఈ మధ్య కాలంలో క్యాన్సర్ కేసులు అధికమవుతున్నాయన్నారు. సకాలంలో గుర్తించి వైద్యం తీసుకుంటే క్యాన్సర్‌ను సైతం జయించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది ఇళ్లకు వచ్చి చేపడుతున్న స్క్రీనింగ్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇతర వైద్యాధికారులు సాయిసుష్మ, హారిక తదితరులు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ ప్రారంభంలో పాల్గొన్న వైద్యాధికారులు డాక్టర్ వాణి, డాక్టర్ సంధ్యాదేవి, డాక్టర్ శిల్ప తదితరులు

దర్పణం

ఆదమరిస్తే గతుక్కుమనాల్సిందే..!

జీవీఎంసీ 15వ వార్డు హెచ్‌బీకాలనీ జీవీఎంసీ సీఎంఆర్ ప్రాథమిక పాఠశాలకు వెళ్లే మార్గంలో కల్వర్టుకు రంధ్రం పడింది. అక్కడ ప్రమాదాలు జరగకుండా కాలనీవాసులు కల్వర్టు రంధ్రలో చెక్కముక్కలు ఏర్పాటు చేశారు. అయితే రాత్రి వేళల్లో అవి కనిపించకపోవడంతో వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టుకు మరమ్మతులు చేయించాలని కాలనీవాసులు కోరుతున్నారు.
– మద్దిలపాలెం, న్యూస్‌టుడే

శివారు కాలనీ.. మట్టి రోడ్డే గతి..

జీవీఎంసీ 13వ వార్డు పైనాపిల్ కాలనీ ఎదురుగా కొండవాలు ప్రాంతంలోని కామాక్షినగర్‌కు వెళ్లేందుకు రోడ్డు లేదు. వీధి కాలువలు తవ్వలేదు. మంచి నీటి సౌకర్యం లేదు. ట్యాంకరుతో నీళ్లు వచ్చేవని, మొంథా తుపాను తరువాత నీళ్ల టాంకరు రావడంలేదని స్థానికులు వాపోతున్నారు. దీంతో ధారపాలెం వెళ్లి నీళ్లు తెచ్చుకుంటున్నామని మహిళలు తెలిపారు. అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. – **ఆరిలోవ, న్యూస్‌టుడే**

13వ వార్డు తెదేపా నూతన కమిటీ ఎన్నిక

ఎమ్మెల్యే వెలగపూడితో నూతన కమిటీ సభ్యులు

ఆరిలోవ, న్యూస్‌టుడే: 13వ వార్డు తెదేపా నూతన అధ్యక్షుడిగా ఏడువాక సన్యాసిరావు ఎన్నికయ్యారు. తూర్పు ఎమ్మెల్యే రామకృష్ణబాబు సూచనల మేరకు వార్డు కమిటీని ఎన్నుకున్నామని సన్యాసిరావు తెలిపారు. ఉపాధ్యక్షుడిగా మారిక జగన్నాథరావు, కార్యదర్శిగా తురకపూడి బాలస్వామి, సహాయ కార్యదర్శులుగా ఎస్.సుధాకర్, జి.శ్రీనివాసరావు, కోశాధికారిగా నెల్లి అప్పారావు, ప్రచార కార్యదర్శిగా వి.అప్పారావు, అధికార ప్రతినిధిగా వంగా రాధమ్మ, కార్యనిర్వాహక కార్యదర్శులుగా మంగరాజు, గణపతిరావు, రమణమూర్తిని ఎన్నుకున్నట్లు చెప్పారు.

ఏయూ సమాచారం

నాడు తుంచగా..నేడు పెంచగా..!

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో గత ఏడాది ఆగస్టు 21న ఎంపీ శ్రీ భరత్ చేతుల మీదుగా నాటిన మొక్కలు పచ్చదనంతో కళకళలాడుతున్నాయి. వైకాపా హయాంలో ఇక్కడ భారీ బహిరంగ సభ నిర్వహణ సందర్భంగా అప్పటి ఉపకులపతి ఆచార్య ప్రసాదరెడ్డి భారీ వృక్షాలను తొలగించారు. వాటి స్థానంలో గత ఏడాది, నాటి ఇన్‌ఛార్జి ఉపకులపతి ఆచార్య జి.శశిభూషణరావు మొక్కలు నాటించారు. వీటికి నీటి సౌకర్యంతోపాటు రక్షణగా కంచె ఏర్పాటు చేశారు. ఈ ఏడాది కాలంలో మొక్కలు ఏపుగా పెరగడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో మొక్కలు

వర్సిటీ జూడో జట్ల ఎంపిక

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: సౌత్ వెస్ట్ జోన్ జూడో పోటీల్లో పాల్గొనే ఆంధ్ర విశ్వవిద్యాలయం పురుషుల, మహిళల జూడో జట్లను శుక్రవారం ఎంపిక చేశారు. భోపాల్‌లోని ఎస్.ఎ.జి.ఇ. విశ్వవిద్యాలయంలో ఈ నెల 9నుంచి 11వరకు మహిళల జూడో పోటీలు, 11 నుంచి 13 వరకు పురుషుల పోటీలు జరుగుతాయని ఏయూ వ్యాయామ, క్రీడా విద్య సంచాలకులు ఆచార్య ఎన్.విజయమోహన్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ అభినందించారు. రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, వ్యాయామ విద్యా విభాగాధిపతి ఆచార్య ఎ.పల్లవి, ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎ.నరసింహరావు, న్యాయ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సీతామాణిక్యం, విద్యా విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారిణులతో వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్

ఆకుపచ్చ ప్రాంగణంపై విద్యార్థులకు అవగాహన

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ వృక్షశాస్త్ర విభాగంలో శుక్రవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విభాగాధిపతి ఆచార్య డి.సంధ్యా దీపిక పాల్గొని వృక్షశాస్త్రంలో ఆచరణాత్మక జ్ఞానాన్ని నేర్చుకోవడం, ఆకుపచ్చ ప్రాంగణం నిర్వహణ, విద్యార్థుల చురుకైన భాగస్వామ్యం తదితర అంశాలను వివరించారు. ప్రాంగణాన్ని పచ్చదనం, శుభ్రతతో ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో క్యూరేటర్ డాక్టర్ జె.ప్రకాశరావు పాల్గొన్నారు. అనంతరం వందేమాతరం 150 ఏళ్ల వేడుకలు ఘనంగా నిర్వహించారు.

తొలగని వ్యర్థాలు.. కనిపించకుండా పరదాలు!

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానం మీదుగా వెళుతున్న రహదారిలో గతంలో చిన్న ఇళ్లు, దుకాణాలు ఉండేవి. రాజకీయాలు, ఇతర కార్యకలాపాలు జరుగుతున్నాయని అప్పటి ఉపకులపతి ఆచార్య ప్రసాదరెడ్డి వాటిని యంత్రాల సహాయంతో తొలగించారు. అప్పటి ప్రతిపక్ష నాయకులు అడ్డుతగలడంతో రెండు ఇళ్లను మాత్రమే విడిచిపెట్టారు. నాడు తొలగించిన దుకాణాల వ్యర్థాలు ఇప్పటికీ తరలించలేదు. ఈ మైదానంలో ఏటా వివిధ కార్యక్రమాలు జరుగుతుంటాయి. ఆ సమయంలో వ్యర్థాలు తొలగించకుండా పరదాలు కప్పుతున్నారు. ఇప్పటికైనా ఏయూ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఇంజినీరింగ్ కళాశాల రహదారిలో వ్యర్థాలు

సివిల్ సర్వీస్ ఉద్యోగులకు క్రీడా పోటీలు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: ప్రభుత్వ సివిల్ సర్వీస్ ఉద్యోగులకు వివిధ క్రీడల్లో ఈనెల 11 నుంచి 13 వరకు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారిణి జూన్ గాల్లోయట్ తెలిపారు. మహిళలు, పురుషుల విభాగాల్లో ఎంపికలు జరుపుతామన్నారు. 11న పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్, బెస్ట్ ఫిజిక్ ఏయూలో, జిమ్నాయిజం, స్విమ్మింగ్ ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్సు, టెన్నిస్ ఆఫీసర్స్ క్లబ్‌లో, 12న బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, క్యారమ్స్, చదరంగం గోపాలపట్నం ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో 13న అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, క్రికెట్, ఫుట్‌బాల్, ఖోఖో, హాకీ, కబడ్డీ, వాలీబాల్, యోగా, రెజ్లింగ్, మ్యూజిక్, డాన్స్ అండ్ షార్ట్‌ప్లే కొమ్మాదిలోని శాప్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్సు వద్ద జరుగుతాయన్నారు. జిల్లా స్థాయిలో రాణించిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని పేర్కొన్నారు.

MEN's HEALTH & PROSTATE AWARENESS MONTH సందర్భంగా
ఉచిత యూరాలజీ శిబిరం
మీరు ఈ క్రింది ఇబ్బందులతో బాధపడుతున్నట్లైతే....
★ కిడ్నీలో రాళ్ళు, ప్రోస్టేటు గ్రంథి సమస్యలు ★ మూత్రం పోయడంలో మంట గాని
★ అత్యవసరంగా మూత్రం పోయాలని అనిపించడం ★ ఎక్కువసార్లు మూత్రం పోయడం
★ మూత్ర విసర్జనలో వేగం తగ్గడం ★ మూత్రంలో ఎరుపుగా గాని తెల్లగా గాని ఉండుట
★ మూత్రం ఆగిఆగి పోయడం, లీక్ అవడం ★ ఎక్కువసార్లు యూరిన్ ఇన్‌ఫెక్షన్ రావడం
ఉచిత కన్సల్టేషన్, రాయితీ రేట్లతో అవసరమైన రక్త పరీక్షలు చేయబడును
★ 700/- గల ప్రోస్టేట్ కేన్సర్ (PSA) పరీక్ష అర్హులైన వారికి ఉచితం (మొదటి 20 మందికి మాత్రమే)
డా॥ ఎమ్. ప్రసాదరావు, MS. M.Ch. సీనియర్ యూరాలజిస్ట్
వైజాగ్ కిడ్నీ మరియు యూరాలజీ సెంటర్
MVP కాలనీ డబుల్ రోడ్, Fresh Choice పైన, VSP - 530017
రిజిస్ట్రేషన్ కొరకు (8977572572, 9059005653)కి ముందుగా అపాయింట్‌మెంట్ తీసుకోగలరు.
తేది. 9-11-2025 ఆదివారం ఉ॥ 11.00 గం॥ నుండి మ॥ 2.00 గం॥ వరకు

(c) eenadu

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

సివిల్ సర్వీస్ ఉద్యోగులకు ఎంపిక పోటీలు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: ప్రభుత్వ సివిల్ సర్వీస్ ఉద్యోగులకు వివిధ క్రీడల్లో ఈనెల 11 నుంచి 13 వరకు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారిణి జూన్ గాల్లోయట్ తెలిపారు. మహిళలు, పురుషుల విభాగాల్లో ఎంపికలు జరుపుతామన్నారు. 11న పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్, బెస్ట్ ఫిజిక్ ఏయూలో, జిమ్నాయిజం, స్విమ్మింగ్ ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్సు, టెన్నిస్ ఆఫీసర్స్ క్లబ్‌లో, 12న బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, క్యారమ్స్, చదరంగం గోపాలపట్నం ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో 13న అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, క్రికెట్, ఫుట్‌బాల్, ఖోఖో, హాకీ, కబడ్డీ, వాలీబాల్, యోగా, రెజ్లింగ్, మ్యూజిక్, డాన్స్ అండ్ షార్ట్‌ప్లే కొమ్మాదిలోని శప్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్సు వద్ద జరుగుతాయన్నారు. జిల్లా స్థాయిలో ఎంపికైన వారు 19 నుంచి 22 వరకు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారన్నారు.

ఆదిత్యుడి సేవలో ఉత్తరం ఎమ్మెల్యే

శ్రీకాకుళం జిల్లా అరసవల్లిలో కొలువైన సూర్యనారాయణస్వామిని శుక్రవారం విశాఖ ఉత్తరం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు, సిబ్బంది స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం అనివెట్టి మండపంలో అర్చకులు వేదాశీర్వచనం పలికి ప్రసాదాలు అందజేశారు. ఈవో కేఎన్‌వీ డీవీ ప్రసాద్ ఆదిత్యుడి చిత్రపటాన్ని బహూకరించారు. - న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
విశాఖ ఉత్తరం: 8008574796
విశాఖ దక్షిణం: 8008574977

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 50వ వార్డు సెక్టార్-8లో కాలువల్లో పూడికలు తొలగించకపోవడంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. - పి.శివ ✓: సిబ్బందిని పంపించి సమస్యను పరిష్కరిస్తాం. - బి.సుధాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

మురళీనగర్, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 49వ వార్డు బర్మా క్యాంప్ ప్రధాన రహదారిలోని 75/2/1 స్తంభానికి ఉన్న వీధి దీపం వెలగడం లేదు. - వెంకట్రావు ✓: సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటాం. - అర్చన, వీధిదీపాల ఏఈ

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ?: వైజాగ్ చేపలరేవు సమీపంలో పార్కింగ్ చేసిన వాహనాలు నుంచి గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రుళ్లు పెట్రోల్ దొంగిలిస్తున్నారు. - సుబ్రహ్మణం ✓: గస్తీ ఏర్పాటు చేసి దొంగల ఆట కట్టిస్తాం. - వరప్రసాద్, ఒకటో పట్టణ సీఐ.

దారులు ఛిద్రం.. ప్రజలూ జర భద్రం..

గురుద్వారా, న్యూస్‌టుడే

ఇటీవల కురిసన వర్షాలకు ఉత్తరం నియోజకవర్గంలోని పలు రహదారులు ఛిద్రమయ్యాయి. అసలే అంతంతమాత్రంగా అతుకుల బొంతలా ఉన్న ఈ దారులు వర్షాలకు పూర్తిగా ధ్వంసమయ్యాయి. నగరం నడిబొడ్డున వాణిజ్య ప్రాంతంగా పేరొందిన సీతమ్మధార, బాలయ్యశాస్త్రిలేఅవుట్‌లోని రోడ్లు దారుణంగా తయారయ్యాయి. నిర్మాణం జరిగి సుమారు పదేళ్లు కావడంతో పెద్ద పెద్ద గుంతలు పడి, వర్షాలకు కొట్టుకుపోయి పాదచారులు నడవడానికి సైతం వీలు లేకుండా ఉన్నాయి. దీంతో ఆయా మార్గాల్లో ప్రయాణాలంటే స్థానికులు, వాహనచోదకులు హడలిపోతున్నారు.

ప్రమాదకరంగా ఉన్న అభయాంజనేయస్వామి ఆలయం ఎగువ మార్గం..

➡ బాలయ్యశాస్త్రి లేఅవుట్ మోర్ దుకాణం ఎదురుగా, అభయాంజనేయ స్వామి ఆలయం ఎగువ మార్గం, రాకెట్ పార్కుల సమీప ప్రాంతాల్లోని రోడ్ల గురించి ఇక చెప్పనక్కర్లేదు. స్థానికులు ఇళ్లలోంచి అడుగు బయట పెట్టేందుకు సంకోచిస్తున్నారు. ఈ ప్రాంతాల్లో పాఠశాలలు, బ్యాంకులు, ఆసుపత్రులు ఎక్కువగా ఉండటంతో నిత్యం అధిక సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు.

➡ ఓ చోట చిన్నపాటి వర్షానికే గుంతల్లో నీరు నిలిచిపోతే. మరోచోట తారు, కంకర కొతకు గురై బురదమయంగా మారుతున్నాయి. సాధారణంగా అటుగా ప్రయాణాలు సాగించే వాహనదారులకు వెన్నెముక అదురుతుంటే ఇక అంబులెన్స్‌లో వెళ్లే రోగులు, గర్భిణులు గుంతల కారణంగా ఏర్పడే కుదుపులకు ఆసుపత్రికి చేరేలోపే ప్రాణాపాయ స్థితికి చేరుకుంటున్నారు.

➡ గత వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించినా.. కూటమి ప్రభుత్వంలోనైనా వీటికి మోక్షం కలుగుతుందనే ఆశించిన ఆ ప్రాంతవాసులకు కష్టాలు తప్పడం లేదు. ఏడాదిన్నర పూర్తయినా మరమ్మతులకు నోచుకోకపోవడంపై వారంతా గగ్గోలు పెడుతున్నారు.

మోర్ దుకాణం ఎదురుగా కోతకు గురైన రహదారి

➡ సాక్షాత్తు నియోజకవర్గం ఎమ్మెల్యే నివాసముంటున్న ప్రాంతంలోనే రహదారులు ఇలా ఉంటే తమ గోడు ఎవరికి చెప్పుకోవాలంటూ ప్రశ్నిస్తున్నారు. వీలైనంత త్వరగా రహదారులు నిర్మాణం జరిపి ఈ కష్టాల నుంచి గట్టెక్కించాలని కోరుతున్నారు.

క్యాన్సర్‌పై విజయం.. వడబోతతో సాధ్యం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: వడబోత(స్క్రీనింగ్)తో క్యాన్సర్‌పై విజయం సాధ్యమని వైద్య నిపుణులు పేర్కొన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా శుక్రవారం కేజీహెచ్‌లో ర్యాలీ నిర్వహించారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి, ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి, డీఎంహెచ్‌వో డాక్టర్ జగదీశ్వరరావు, మెడికల్ అంకాలజీ విభాగాధిపతి డాక్టర్ కె.శిల్ప మాట్లాడుతూ ప్రజల జీవన శైలిలో మార్పులు రావడంతో అసంక్రమిత, దీర్ఘకాలిక వ్యాధులు పెరుగుతున్నాయన్నారు. రక్తపోటు, మధుమేహంతో పాటు ఈ మధ్య కాలంలో క్యాన్సర్ కేసులు అధికమవుతున్నాయన్నారు. సకాలంలో గుర్తించి వైద్యం తీసుకుంటే క్యాన్సర్‌ను సైతం జయించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది ఇళ్లకు వచ్చి చేపడుతున్న స్క్రీనింగ్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇతర వైద్యాధికారులు సాయిసుష్మ, హారిక తదితరులు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీలో పాల్గొన్న డీఎంహెచ్‌వో జగదీశ్వరరావు, వైద్యాధికారులు వాణి, సంధ్యాదేవి, శిల్ప తదితరులు

10న తెలుగుదండు సత్యాగ్రహం

సీతంపేట, గురుద్వారా, న్యూస్‌టుడే: తెలుగు దండు ఆధ్వర్యంలో సీపీ బ్రౌన్ జయంతిని పురస్కరించుకొని సెంట్రల్ పార్క్ దరి గాంధీ పార్కులో 'టిట్టిభ' పేరుతో సత్యాగ్రహం కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు పరవస్తు ఫణిశయన సూరి పేర్కొన్నారు. శాంతిపురంలోని సంస్థ కార్యాలయంలో కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను శుక్రవారం ఆవిష్కరించి మాట్లాడారు. కూటమి పాలకులు వేదికలపై తెలుగు భాష వైభవం గురించి అద్భుతంగా చెబుతూనే ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు కొమ్ముకాస్తూ తెలుగు భాష భవితవ్యాన్ని తుంగలో తొక్కుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో సాహితీవేత్తలు డి.వి.సూర్యారావు, అడపా రామకృష్ణ, కొచెర్లకోట చిన సూర్యనారాయణ, ప్రజాకవి దేవిశ్రీ, నాంచారయ్య, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ఫణిశయన సూరి తదితరులు

గ్రంథాలయంలో సౌకర్యాలపై ఆరా

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: సూర్యబాగ్ వద్దనున్న జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ డైరెక్టర్ ఎ.కృష్ణమోహన్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో అందుతున్న సౌకర్యాలను విద్యార్థులు, పాఠకులను అడిగి తెలుసుకున్నారు. డిప్యూటీ డైరెక్టర్ షేక్‌పీర్ అహ్మద్, కార్యదర్శి బి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాన్ని సందర్శించిన కృష్ణమోహన్

అయ్యప్ప భక్తులకు అన్నసమారాధన

గురుద్వారా, న్యూస్‌టుడే: నక్కవానిపాలెం అభయ దుర్గా ఆలయ కమిటీ, దాత డీవీఎస్ ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప, భవానీ మాల ధారణ భక్తులకు శుక్రవారం అన్నసమారాధన నిర్వహించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ ఛైర్మన్ సత్తి రామకృష్ణారెడ్డి, వార్డు భాజపా నాయకుడు మజ్జి ఉమామహేశ్వరరెడ్డి భక్తులకు వడ్డన చేశారు. కార్యక్రమంలో ఎం.రామకృష్ణారెడ్డి, త్రినాథ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న సత్తిరామకృష్ణారెడ్డి, ప్రసాద్‌రెడ్డి

దక్షిణ కోస్తా జోన్‌కు గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వాలి

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: విశాఖ కేంద్రంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు సాగించడానికి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని దక్షిణ కోస్తా రైల్వే మజ్దూర్ యూనియన్ కోరింది. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి సీహెచ్ శంకరరావు సీఎం చంద్రబాబుకు ఈ నెల 6న లేఖ రాశారు. జోన్‌కు జీఎంను నియమించి దాదాపు 6 నెలలు గడిచినప్పటికీ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయకపోవడంతో పరిపాలన సాగడం లేదన్నారు.

కార్మిక రాజ్య స్థాపనకు కృషి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: అక్టోబరు మాసం విప్లవ స్ఫూర్తితో కార్మిక రాజ్య స్థాపన కోసం పోరాడాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నరసింగరావు పిలుపునిచ్చారు. అక్టోబరు విప్లవ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం సరస్వతి పార్కు నుంచి జీవీఎంసీ వరకు నాయకులు, కార్మికులు ర్యాలీ నిర్వహించారు. కార్మిక హక్కులపై జరుగుతున్న దాడిని ఎదుర్కొనేందుకు కార్మికులు పెద్దఎత్తున పోరాడాలని పిలుపునిచ్చారు. సిటూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కేఎస్‌వీ కుమార్, నాయకులు ఎం.జగ్గనాయుడు, బి.జగన్, పి.మణి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాల క్లియరెన్స్

మాధవధార, న్యూస్‌టుడే: రవాణా శాఖలో పెండింగ్‌లో ఉన్న ఆన్‌లైన్ వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను శుక్రవారం ప్రత్యేక సిబ్బందిని నియమించి వాహనాలన్నింటికీ శాశ్వత రిజిస్ట్రేషన్ చేసి నెంబర్లు కేటాయించినట్లు డీటీసీ ఆర్.సి.హెచ్.శ్రీనివాస్ తెలియజేశారు. జీఎస్టీ తగ్గింపుతో పాటు దసరా, దీపావళి పండగలు ఒకే నెలలో రావడంతో నగరంలో భారీగా వాహనాలు కొనుగోళ్లు జరిగాయి. దీంతో పెద్ద ఎత్తున వాహనాల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ దరఖాస్తులు నమోదు కావడంతో చాలావరకు పెండింగ్‌లో ఉండిపోయాయి. దీంతో అధికారులు ప్రత్యేకంగా సిబ్బందిని నియమించడంతో పాటు అదనపు సమయం కేటాయించి 06.11.2025 వరకు వచ్చిన దరఖాస్తులన్నింటినీ పూర్తి చేసినట్లు తెలిపారు. ఫైనాన్స్‌తో కొనుగోలు చేసిన వాహనాల రిజిస్ట్రేషన్ ఫైనాన్స్ పూర్తయిన వాహన యజమానులు, ఫైనాన్స్ ధ్రువపత్రాలను కార్యాలయంలో సమర్పిస్తే వెంటనే వారికి క్లియరెన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు.

ఆన్‌లైన్‌లో ధ్రువపత్రాలను క్లియర్ చేస్తున్న సిబ్బంది

అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

అమ్మవారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతనగరంలోని బురుజుపేటలో కొలువైన కనకమహాలక్ష్మీ అమ్మవారిని శుక్రవారం దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దర్శించుకుని పూజలు చేశారు. ఈఓ శోభారాణి నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి వచ్చిన ఆయన అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రసాదాలను అందజేశారు.

దిల్లీ విమానాలు ఆలస్యం

ఎన్‌ఏడీకూడలి, న్యూస్‌టుడే: దిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో అక్కడి నుంచి దేశ, విదేశాలకు రాకపోకలు సాగించాల్సిన పలు విమానాలు ఆలస్యంగా నడుస్తున్నట్లు విశాఖ విమానాశ్రయ డైరెక్టర్ పురుషోత్తం పేర్కొన్నారు. ఈ క్రమంలో విశాఖ విమానాశ్రయానికి శుక్రవారం రాత్రి 8.35 గంటలకు రావాల్సిన విమానం మూడు గంటలు, 9.35 గంటలకు చేరుకోవాల్సిన మరో విమానం గంట ఆలస్యమయ్యామని ఆయన తెలిపారు. ఈ మేరకు ఆయా విమానాల్లో వెళ్లాల్సిన ప్రయాణికులకు సంబంధిత ఎయిర్ లైన్ సంస్థ ప్రతినిధులు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

ప్రణాళిక విభాగానికి 22 ఫిర్యాదులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: జీవీఎంసీ పరిధిలో అక్రమ నిర్మాణాలు అరికట్టడమే ప్రధాన పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకరరావు అధికారులను ఆదేశించారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న తగాదాలకు ఫిర్యాదులు చేస్తున్నారని వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. జోన్-2కు 7, జోన్-3కు 3, జోన్-4కు 5, జోన్-6కు 4, జోన్-8కు 3 వినతులు వచ్చాయి. ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలకు సంబంధించి నివేదిక సమర్పించాలన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ప్రధాన పట్టణ ప్రణాళిక అధికారి

ఆకట్టుకున్న భక్తి రంజిని

మురళీనగర్, న్యూస్‌టుడే: జీవీఎంసీ 49వ వార్డు బర్మాక్యాంప్‌లో జైలాల్ అల్లూరి గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గౌరీ పరమేశ్వరుల నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం మహా అన్న సమారాధన నిర్వహించారు. పరిసర ప్రాంతీయులు వేలసంఖ్యలో హాజరై ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం పశ్చిమం ఎమ్మెల్యే గణబాబు స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం ఎ.సత్యమాధవి ఆధ్వర్యంలో జరిపిన సర్వే జనా సుఖినోభవంతు భక్తిరంజిని కార్యక్రమంలో కళాకారులు ఆలపించిన భక్తి గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

భజనలు చేస్తున్న కళాకారులు

32వ వార్డులో మెగా వైద్య శిబిరం

అల్లిపురం, న్యూస్‌టుడే: ప్రతిఒక్కరూ తమ ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు పేర్కొన్నారు. నేరెళ్లకోనేరులోని 32వ వార్డు జనసేన కార్యాలయంలో మెగా వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్పొరేటర్ కందుల నాగరాజు మాట్లాడుతూ కె.ఎన్.ఆర్ ట్రస్ట్ తరఫున కంటి పరీక్షలు నిర్వహించామని అవసరమైన వారికి కంటి అద్దాలు అందించనున్నట్లు చెప్పారు. క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మహాత్మా గాంధీ క్యాన్సర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సుభద్ర, డాక్టర్ సౌజన్య, కేర్ ఆసుపత్రి వైద్య బృందం పాల్గొన్నారు.

కీలక దస్త్రాలపై లోతుగా పరిశీలన

ఈనాడు, విశాఖపట్నం: మధురవాడ, సూపర్‌బజార్, పెదగంట్యాడ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రెండు రోజులపాటు సాగిన అవినీతి నిరోధక శాఖ(అనిశా) తనిఖీలు శుక్రవారం తెల్లవారుజామునతో ముగిశాయి. కీలకమైన రికార్డులు, పెండింగు దస్త్రాలు, కంప్యూటర్లలోని వివరాలను పరిశీలించారు. '22ఏ' భూముల రిజిస్ట్రేషన్లకు సంబంధించి లోతుగా తనిఖీలు నిర్వహించారు. వాటిపై జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి కొన్ని వివరాలు తెప్పించుకున్నట్లు తెలిసింది. ఇటీవల సాగిన రిజిస్ట్రేషన్లలో 1,500లకుపైగా డాక్యుమెంట్లను డౌన్‌లోడ్ చేశారు. వాటిల్లో కొన్నింటిని సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి స్వాధీనం

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: విశాఖ మీదుగా ముంబయికి గంజాయిని అక్రమంగా రవాణా చేసేందుకు యత్నించిన మహిళను విశాఖలో రైల్వే పోలీసులు అరెస్టు చేసినట్లు జీఆర్పీ సీఐ ధనుంజయనాయుడు తెలిపారు. ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ కె.రామకృష్ణ బృందం స్టేషన్‌లో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తుండగా మహారాష్ట్రలోని సోలాపూర్ జిల్లాకు చెందిన పూనమ్ అశోక కాలే ఒడిశా నుంచి గంజాయితో విశాఖకు చేరుకొని ముంబయి వెళ్లేందుకు రైలు కోసం స్టేషన్‌లో ఎదురు చూస్తున్న సమయంలో నిఘా బృందానికి చిక్కాడు. విచారణ అనంతరం 26 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

వైద్య కళాశాలలు ప్రభుత్వమే నిర్మించాలి

కార్పొరేషన్, న్యూస్‌టుడే: రాష్ట్రానికి కేటాయించిన వైద్య కళాశాలలను రాష్ట్ర ప్రభుత్వమే నిర్మించి నిర్వహించాలని ఏఐడీఎస్‌ఓ(ఆలిండియా డెమొక్రటిక్ స్టూడెంట్ ఆర్గనైజేషన్) జిల్లా అధ్యక్షుడు అభిలాష్ అన్నారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద పీపీపీ పద్ధతిని ప్రభుత్వం విస్మరించాలని కోరుతూ శుక్రవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీపీపీ ద్వారా పేదలకు వైద్యం దూరమయ్యే అవకాశాలున్నాయన్నారు. పేదలు, అణగారిన వర్గాల విద్యార్థులు వైద్య విద్యకు దూరమవుతారన్నారు.

ఏపీ వాలీబాల్ జట్టుకు శిక్షణ

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో పాల్గొనే ఆంధ్రా వాలీబాల్ జట్టు శిక్షణ శిబిరాన్ని శుక్రవారం పోర్టు స్టేడియంలో ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అండర్-17 విభాగంలో మహిళల జట్టు ఈనెల 11 నుంచి 15 వరకు ఉత్తరప్రదేశ్‌లో జరగనున్న పోటీల్లో పాల్గొననున్నారు. ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ పోటీల్లో సత్తాచాటుతూ రాష్ట్రానికి పేరు తీసుకురావాలన్నారు. కోచ్‌లు సత్యనారాయణ, సూరిబాబు, మోహన్‌బాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తి వందేమాతర గేయం..

గీతాలాపనలో పాల్గొన్న దక్షిణ కోస్తా రైల్వే జి.ఎం సందీప్ మాథుర్, రైల్వే ఉన్నతాధికారులు

మాధవధార జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో..

ఆర్టీసీ ఆర్ఎం అప్పల నాయుడు ఆధ్వర్యంలో..

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: భారత స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి దేశ ఐక్యతను వందేమాతర గేయం చాటిచెప్పిందని వాల్తేరు డీఆర్ఎం లలిత్ బోహ్రా పేర్కొన్నారు. వందేమాతర గేయం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని డివిజనల్ కార్యాలయంలో సామూహిక గీతాన్ని ఆలపించారు. దక్షిణ కోస్తా రైల్వే ఆధ్వర్యంలో ఈస్ట్ పాయింట్ కాలనీలో నిర్వహించిన వేడుకల్లో జీఎం సందీప్ మాథుర్ పాల్గొన్నారు.

విశాఖ ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో..

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: విశాఖ ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో ప్రిన్సిపల్ ఆర్. మంజుల ఆధ్వర్యంలో విద్యార్థులు సామూహిక గీతాలాపన చేశారు. అధ్యాపకులు వై.లక్ష్మి, ఆర్.కిరణ్మయి, టి.నివేదిత, గీతాంజలి పాల్గొన్నారు.

కార్పొరేషన్, న్యూస్‌టుడే: ద్వారకా బస్టేషన్‌లో కార్మికులు, సిబ్బందితో కలిసి ఆర్ఎం బి.అప్పలనాయుడు గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీటీఎం పద్మావతి, ఏటీఎం గంగాధర్, పీఓ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మురళీనగర్, న్యూస్‌టుడే: జీవీఎంసీ ఉన్నత పాఠశాల మాధవధార ప్రధానోపాధ్యాయులు బి.హేమలత వందేమాతరం గేయం రచయిత బంకించంద్ర ఛటర్జీ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. భాజపా నాయకుడు ఎన్.గజపతిరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బర్మాక్యాంప్ జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో వందేమాతరం గేయాన్ని విద్యార్థులంతా మాధుర్యంగా ఆలపించి ఆకట్టుకున్నారు.

వన్‌టౌన్, న్యూస్‌టుడే: జెడ్పీ కార్యాలయ ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, సీఈఓ నారాయణమూర్తి, డిప్యూటీ సీఈఓ రాజ్‌కుమార్ తదితరులు వందేమాతరం గేయాన్ని పాడారు. 29వ వార్డు ఎంవీడీ పాఠశాలలో భాజపా వైద్య విభాగం కన్వీనర్ ఆర్.రవికుమార్, కేజీహెచ్‌లో సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి, ఏఎంసీలో ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైద్యులు, వైద్య విద్యార్థులు వందేమాతరం గీతాన్ని ఆలపించారు.

గురుద్వారా, న్యూస్‌టుడే: గురుద్వారా దరి ఏపీఈపీడీసీఎల్ కార్యాలయంలో సంస్థ డైరెక్టర్లు డి.చంద్రం, టి.వి.సూర్యప్రకాశ్, పలువురు ఉద్యోగులు పాల్గొని సామూహికంగా గేయాన్ని ఆలపించారు.

ఏపీఈపీడీసీఎల్ కార్యాలయంలో..

ఎంవీడీ పాఠశాల ఆవరణలో..

కోర్టు సినిమా దర్శకుడు రామ్ జగదీశ్‌ను సత్కరిస్తున్న వీఎఫ్ఎస్ ప్రతినిధులు

సమాజాన్ని జాగృతం చేసే చిత్రాలు అవసరం

సీతంపేట, న్యూస్‌టుడే: సమాజాన్ని జాగృతం చేసే చిత్రాలు అవసరమని 'కోర్టు' చిత్ర దర్శకుడు రామ్ జగదీశ్ అన్నారు. వినోదంతో పాటు సమాజాన్ని చైతన్యం చేసే చిత్రాలను ప్రజలు తప్పకుండా ఆదరిస్తారని తాను కూడా అదే కోవలో పయనిస్తానని పేర్కొన్నారు. వైజాగ్ ఫిలిం సొసైటీ(వీఎఫ్ఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం పౌర గ్రంథాలయంలో కోర్టు సినిమా ఉచితంగా ప్రదర్శించారు. సొసైటీ గౌరవ కార్యదర్శి నరవ ప్రకాశరావు మాట్లాడుతూ మంచి సినిమాలను ప్రజలకు చూపించడమే వీఎఫ్ఎస్ ముఖ్య ఉద్దేశమన్నారు. సొసైటీ అధ్యక్షుడు కాశీ విశ్వేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రామ్ జగదీశ్‌ను సత్కరించి జ్ఞాపిక అందించారు. సొసైటీ సభ్యులు, డీవీ సూర్యారావు, డీఎస్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్ పార్వతీకుమార్ సేవలు మరువలేనివి

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: సమాజానికి సేవ చేస్తే ఆత్మ సంతృప్తితో పాటు సంఘ శ్రేయస్సుకు తోడ్పడినవారమవుతామని మాస్టర్ పార్వతీకుమార్ చెప్పిన మాటలు అక్షర సత్యమని జగద్గురు పీఠం డైరెక్టర్ చింతలపాటి సత్యదేవ్ పేర్కొన్నారు. తాటిచెట్లపాలెంలోని మాస్టర్ ఇ.కె.సంస్కృతి సదన్‌లో పార్వతీకుమార్ జయంతిని నిర్వహించారు. అతిథులుగా బాలభాను విద్యాలయం పూర్వ ప్రిన్సిపల్ వారణాసి పార్వతి, ఎన్.సత్యసీతారం పాల్గొన్నారు. టైలరింగ్ కోర్సులో ఉత్తీర్ణులైన మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. మహాత్మాగాంధీ బాలవికాస్ చిన్నారులకు వస్త్రాలు అందజేశారు.

మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తున్న చింతలపాటి సత్యదేవ్, వారణాసి పార్వతి, రాము

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర

పీఆర్ ఉద్యోగులకు ఆరోగ్య పరీక్షలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: జెడ్పీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. మెడికవర్, వాసన్ ఐకేర్, వీ డెంటల్ ఆసుపత్రుల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరాన్ని జెడ్పీ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర ప్రారంభించారు. పంచాయతీరాజ్, జిల్లా పరిషత్, గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖలకు చెందిన ఉద్యోగులకు వైద్య పరీక్షలు చేశారు. వివిధ రకాల వ్యాధులు, వాటి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై వైద్యులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ నారాయణమూర్తి, ఇతర అధికారులు కె.శ్రీనివాస్, ప్రసాద్, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళాలు

అన్నవరం, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా అన్నవరం దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి విశాఖపట్నం కంచరపాలెంకు చెందిన జి.గురునందరావు శుక్రవారం రూ.1,01,116, విరాళాన్ని ఈవో సుబ్బారావుకు అందజేశారు. దాతకు నిత్యాన్నదాన పత్రాన్ని అందించి సత్యదేవుని ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.

'గుండెపోటుతోనే ఆ మహిళ మృతి'

వన్‌టౌన్, న్యూస్‌టుడే: కేజీహెచ్ మెడికల్ వార్డులో చికిత్స పొందుతూ వి.దేవి అనే మహిళ ఆక్సిజన్ అందక మృతి చెందిందంటూ సామాజిక మాధ్యమాలు, కొన్ని టీవీ ఛానెళ్లలో వచ్చిన వార్తల్లో వాస్తవం లేదని సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి తెలిపారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌లోని ధూమకొండ ప్రాంతానికి చెందిన వి.దేవి మర్రిపాలెంలోని తమ బంధువుల ఇంటికి వచ్చి అనారోగ్య బారినపడటంతో 6వ తేదీ తెల్లవారుజామున 2.45 గంటలకు కేజీహెచ్‌లో చేర్పించారన్నారు. ఆక్సిజన్ స్థాయిలు మెరుగ్గా ఉండడంతో సాధారణ వార్డులో ఉంచుతూ చికిత్స అందించామని గురువారం ఉదయం నిర్వహించిన వైద్యపరీక్షల్లో కాలేయ సమస్య ఉందని గుర్తించినట్లు తెలిపారు. రాత్రి 11 గంటల ప్రాంతంలో మృతి చెందారన్నారు. ఆమె చనిపోవడానికి ఆక్సిజన్ లేకపోవడడం కారణం కాదన్నారు. ఆమె గుండెపోటుతో మృతి చెందారని సహాయ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.శ్రీకాంత్ తెలిపారు.

IN THE HONOURABLE COURT OF I ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM

E.P.No.109 / 2024 IN O.S. No. 1318/2017

Between:
Siripurapu Chandra Sekhar ...DHR
And:
1.Siriki Parameswara Rao
2.Siriki Jaya Lakshmi ...JDR's

వేలం ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని పై నెంబరు అవార్డు అమలులో సొమ్ము రాబట్టే నిమిత్తం పైన ఉదహరించిన న్యాయస్థానంలో **తేదీ. 28-11-2025 ఉదయం 10:30 ని॥ల నుండి సా॥ 5:00 గం॥ల** మధ్య కాలంలో బహిరంగంగా వేలం చేయబడును. కావున కావలసినవారు ఆ సమయములో వేలములో పాల్గొనవచ్చునని ఇందుమూలంగా తెలియపరచడమైనది.

AUCTION SALE

JDR 1 & 2 SCHEDULE IMMOVABLE PROPERTY

The property is a slab house consisted with two floors block No.10, D.No. 26-22-18 land is an extent 30.5 Sq.yards covered under T.S.No. 314, Assessment No.6663, Siriki Veedhi, Velampeta, within the limits of GVMC, Visakhapatnam-530001 Bounded as follows: **East:** House D.No.26-22-17; **West:** C.C. Road; **South:** House D.No.26-20-7; **North:** C.C. Road.

♦ **DHR Value:** Rs. 19,74,108/- ♦ **Amin Value:** Rs.14,00,000/-
♦ **Hearing Date:** 28-11-2025 ♦ **Further Hearing:** 05-12-2025

B.S.S.N. RAJU, S.P. PRABHU RAJU
Advocates
Office: D.No. 11-4-6/1, Rockdale Layout, St. Stephens Orthodox Church, VSKP-02. **Cell: 9440675454, 9182851131**

(c) eenadu

గాజువాక

• గాజువాక • విశాఖ పశ్చిమం

గోపాలపట్నంలో సినిమాలు
శ్రీనరసింహ: బాహుబలి ఎపిక్
నరసింహ: మాస్ జాతర
మౌర్య: ది గర్ల్‌ఫ్రెండ్
గాజువాక ఎస్జీఎస్‌లో
స్క్రీన్-1: మాస్ జాతర
స్క్రీన్-2: ది గర్ల్‌ఫ్రెండ్
స్క్రీన్-3: ఆర్యన్
స్క్రీన్-4: జటాధర

హుండీ చోరీ

అక్కిరెడ్డిపాలెం (షీలానగర్), న్యూస్‌టుడే: వెంకటేశ్వర కాలనీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన హుండీ గురువారం రాత్రి చోరీకి గురైనట్లు ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఎప్పటి మాదిరి గానే శుక్రవారం ఉదయం పూజా మండపానికి వచ్చిన మందిరం ప్రతినిధులకు హుండీ కనిపించక పోవడంతో చోరీ అయినట్లు గుర్తించి గాజువాక క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. ఈ వేడుకలు చేపట్టి దాదాపు 20 రోజులు గడిచినందున హుండీలో అధిక మొత్తమే ఉండొచ్చునని నిర్వాహకులు అంటున్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

శిలాఫలకం ఆవిష్కరించిన ఎమ్మెల్యే పల్లా, తదితరులు

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే: 66వ వార్డు సీతారాంనగర్‌లో రూ.2.50 కోట్లతో నిర్మించనున్న గెడ్డలు, సీసీరోడ్లు, డ్రైనేజీ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ వార్డులో రూ.6కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. కార్పొరేటర్ ఇమ్రాన్, మాజీ కార్పొరేటర్ ఎండీ రఫీ, నాయకులు గోమాడ వాసు, గంధం వెంకటరావు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ★ గాజువాక 76వవార్డు ఎస్టీకాలనీలో రూ.50లక్షలతో శ్మశానవాటిక పనులు చేపట్టారు. వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాస్ భూమి పూజ చేశారు. పలువురు జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ.10 నుంచి మ.ఒంటి గంట మధ్య
గాజువాక: 98494 65088
పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ?: 89వ వార్డు ఎల్లపువానిపాలెం పాఠశాల ప్రాంత కాలువల్లో పూడికలు తీయడం లేదు. -సంతోష్, ఎల్లపువానిపాలెం ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపడతాం. -రామకృష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్
?: 91వ వార్డు రామకృష్ణనగర్ కొండవాలు ప్రాంతంలో వీధిదీపాలు వెలగడం లేదు. -జోగారావు, రామకృష్ణనగర్ ✓: వెంటనే ఆ ప్రాంతంలో వీధిదీపాలు మరమ్మతులు చేపడతాం. -గోవిందరావు, వీధిదీపాల నిర్వాహకులు

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ?: పూడిమడకలోని ఆదర్శ గ్రౌండ్‌లో ఎక్కడికక్కడ వ్యర్థాలు పేరుకుపోయి క్రీడాకారులు ఇబ్బందులకు గురవుతున్నారు. భానోజీతోట రోడ్డు నెంబరు 3, 4లలో వీధి కాలువల్లో గత కొంత కాలంగా శుభ్రత పనులు చేపట్టడం లేదు. -సీహెచ్ అప్పారావు, పూడిమడక, -వసంతరావు, బీసీరోడ్డు ✓: వెంటనే పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి శుభ్రత పనులు చేపడతాం. -కిరణ్‌కుమార్, ఏఎంఓహెచ్

స్పందనకు వందనం

ఎట్టకేలకు శుభ్రత పనులు

శ్రామికనగర్ (పెదగంట్యాడ), న్యూస్‌టుడే: పట్టణ శివారు ప్రాంత వీధి కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసనతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యపై 'ఈనాడు'లో వెలువడిన కథనానికి జీవీఎంసీ జోన్-6 ప్రజారోగ్య విభాగం సిబ్బంది స్పందించి శ్రామికనగర్, దువ్వాడ, మంగళపాలెంలో ప్రత్యేక శుభ్రత పనులు చేపట్టారు.

అసంపూర్తి పనులు.. తప్పని ఇక్కట్లు

గాజువాక, న్యూస్‌టుడే

భూగర్భ విద్యుత్తు లైన్ల పనుల కోసం గోతులు తవ్వి వదిలేయడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గాజువాక బీసీ రోడ్డు వికాస్‌నగర్ నుంచి కేఎల్‌రావు నగర్, టిడ్కో గృహ సముదాయం మీదుగా పెదగంట్యాడ ఫైర్‌స్టేషన్ సెంటర్‌కు వెళ్లేంతవరకూ ఇదే పరిస్థితి నెలకొనడంతో ఇళ్ల నుంచి బయటకు రాలేకపోతున్నామని నివాసితులు వాపోతున్నారు.

బీసీరోడ్డులో తవ్వి వదిలేశారిలా..

★ ఈ మార్గంలోనే వాణిజ్య సముదాయాలు, ప్రైవేటు బ్యాంకులు, మెడికల్ ల్యాబ్‌లు, పాలబూత్‌లు ఉన్నాయి. నెలరోజుల క్రితం ఈ పనులు ఆరంభించాక వర్షాల పేరుతో ఎక్కడి పనులు అక్కడే ఆపేశారు. విరామం తర్వాత కేబుళ్లు వేస్తున్న సమయంలో మొంథా తుపాను కారణంగా సిబ్బంది వారం, 10 రోజులపాటు ఇటు రావడమే మానేశారు. ఏ ముహూర్తాన గోతులు తవ్వారోగానీ నరకం అనుభవిస్తున్నామంటూ నివాసితులు, వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు పలుమార్లు పీజీఆర్ఎస్‌లో, ఆన్‌లైన్లో ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పనుల కారణంగా రద్దీ మార్గంలో నిత్యం ట్రాఫిక్ కష్టాలు ఎదురవుతున్నాయి.

కేఎల్‌రావునగర్‌లో నివాసాల ముందు పరిస్థితి

★ కొద్దిపాటి వర్షాలకే ఈ గుంతల్లో మట్టిగుట్టలు కరిగి నేరుగా ఇళ్ల ఆవరణలోకి బురదనీరు చేరుకుంటోంది. వర్షాల సమయంలో రోడ్డు పక్కన భారీ వృక్షం కుప్పకూలింది. పాఠశాలకు వెళ్లే చిన్నారులు, పనుల మీద బయటకు వెళ్లాల్సినవారు బితుకు బితుకు మంటున్నారు. ఇప్పుడిప్పుడే పనులు మొదలు పెట్టినా అవి టెస్టింగ్, థర్డ్‌పార్టీ ఎంక్వయిరీ పేరుతో జాప్యం జరిగే అవకాశాలు ఉన్నాయంటున్నారు. గాజువాక పట్టణంలో 74వవార్డు వెంపల్లినగర్, అంబేద్కర్‌కాలనీ, 76వవార్డు సనత్‌నగర్ మార్గాల్లోనూ కేబుల్ పనులు గుబులు పుట్టిస్తున్నాయి. ఏపీఈపీడీసీ జోన్-2 అధికారుల వద్ద ఈ విషయం ప్రస్తావించగా త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

యుద్ధ ప్రాతిపదికన ఘాట్‌రోడ్డు పనులు: ఎమ్మెల్యే

వర్క్స్ విభాగం అధికారులతో మాట్లాడుతున్న గణబాబు

యారాడ (మల్కాపురం), న్యూస్‌టుడే: రోడ్డు నిర్మించి ఏడాది కాకుండానే యారాడ ఘాట్ మార్గం పగుళ్లిచ్చిందని శుక్రవారం 'ఈనాడు'లో వెలువడిన కథనానికి అధికార యంత్రాంగం స్పందించింది. వర్క్స్ విభాగం ఈఈ ప్రసన్న, డీఈలు రామసుబ్బారావు, సంతోష్‌కుమార్‌తో కలిసి ప్రభుత్వ విప్, పశ్చిమం ఎమ్మెల్యే పి.గణబాబు, జనసేన పశ్చిమ సమన్వయకర్త దుర్గాప్రశాంతితో పాటు నగర డిప్యూటీ మేయర్ డి.గోవిందరెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ ఎంఈఎస్ (మిలటరీ ఇంజినీర్ సర్వీసెస్) తాగునీటి పైపులైను లీకుల వల్ల ఘాట్ రోడ్డు అడుగు భాగంలో మట్టి కోరుకుపోయి ఆ మేరకు రోడ్డు కుంగిందన్నారు. యుద్ధప్రాతిపదికన పునర్నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దెబ్బతిన్న చోట వాహనాలు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ మేయర్ డి.గోవిందరెడ్డి అధికారులకు సూచించారు. ఎంఈఎస్ అధికారులు, జోనల్-5 జీవీఎంసీ కమిషనర్ బి.రాము, ఇన్‌ఛార్జి ఏఈ ప్రవీణ్‌కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, 63వ వార్డు కార్పొరేటర్ గల్లా చిన్నా, కూటమి నాయకులు ఆర్.ఆర్.రాజు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి అందజేత

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయనిధిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని తొమ్మిది కుటుంబాలకు మంజూరైన రూ.2,80,860 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు. ★ అంతకుముందు గోపాలపట్నంలోని ఆయన కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించి వినతులు స్వీకరించారు. ఆయా సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

భెల్‌లో ఎన్నికలు జరిపించండి

డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ విశ్వభూషణ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న భెల్ సీటూ నాయకులు

అక్కిరెడ్డిపాలెం(బీహెచ్‌పీవీ), న్యూస్‌టుడే: భెల్ కర్మాగారంలో ప్రస్తుత గుర్తింపు యూనియన్ పదవీ కాలం ముగిసినందున వెంటనే గుర్తింపు సంఘ ఎన్నికలు నిర్వహించాలని భెల్ సిటూ నాయకులు డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్(సెంట్రల్) విశ్వభూషణ్‌ను కోరారు. ఈ మేరకు శుక్రవారం విశాఖ వచ్చిన ఆయనను పలువురు నాయకులు కలిసి విన్నవించారు. భెల్ సిటూ కార్యదర్శి జీటీపీ ప్రకాశ్, కోశాధికారి నారపురెడ్డి, ప్రచార కార్యదర్శి ఎస్.జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

అక్కిరెడ్డిపాలెం(ఆటోనగర్), న్యూస్‌టుడే: ఆటోనగర్ ప్లాస్టిక్ ఇండస్ట్రీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆటోనగర్ వాసీ (విశాఖ ఆటోనగర్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రియలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్) కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులుగా బి.నాగిరెడ్డి, అధ్యక్షులుగా ఎస్.శ్రీనివాసరావు, కార్యదర్శిగా పి.ధర్మేందర్ మంగళ్, కోశాధికారిగా ఎల్.గాంధీ, ఉపాధ్యక్షులుగా మోహన్‌రెడ్డితో పాటు పలువురిని కార్యవర్గ సభ్యులుగా నియమించారు. వీరిని వాసీ అధ్యక్షుడు పాండురంగ ప్రసాద్, కోశాధికారి ప్రభాకర్ తదితరులు అభినందించారు.

కార్యవర్గ సభ్యులను అభినందిస్తున్న వాసీ ప్రతినిధులు

ఆకట్టుకున్న రైల్వే మాక్‌డ్రిల్

సహాయక చర్యలు చేపడుతున్న రైల్వే పోలీసులు, సిబ్బంది

గోపాలపట్నం, న్యూస్‌టుడే: సింహాచలం(గోపాలపట్నం) రైల్వేస్టేషన్‌కు ఆనుకుని ఉన్న గూడ్సు ట్రాక్‌పై వాల్తేరు రైల్వే డివిజన్ ఆధ్వర్యంలో శుక్రవారం మాక్‌డ్రిల్ నిర్వహించారు. యాత్రిక్ స్పెషల్ రైలుకు చెందిన మూడు బోగీలు రైల్వేస్టేషన్‌కు సమీపంలో పట్టాలు తప్పితే.. ఆ సమయంలో క్షతగాత్రులు, ప్రయాణికులను ప్రమాదం నుంచి ఏవిధంగా రక్షించాలి, ఇతర సహాయక చర్యలు ఏవిధంగా చేపట్టాలనే దానిపై వేర్వేరు విభాగాల సిబ్బంది స్పందించిన విధానం చూపరులను ఆకట్టుకుంది. రైల్వే డీఆర్ఎం

తిరుమలనగర్ కాలనీ నగరానికి గర్వకారణం

గాజువాక, న్యూస్‌టుడే: స్వచ్ఛ కాలనీ అవార్డు అందుకున్న తిరుమలనగర్ కాలనీ నివాసితులను జీవీఎంసీ జోన్-6 ఏఎంఓహెచ్ డాక్టర్ కిరణ్‌కుమార్ అభినందించారు. ఈ మేరకు శుక్రవారం జోనల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తిరుమలనగర్ రాష్ట్రంలో ఆదర్శకాలనీగా నిలవడం నగరానికి గర్వకారణమన్నారు. ఈ స్ఫూర్తిని కొనసాగించాలని ఆయన కోరారు. కాలనీ ప్రతినిధులు విశ్వేశ్వరరావు, పరమానందం, చంద్రశేఖర్, సన్యాసిరావు, శ్రీరాములు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ అవార్డు గ్రహీతలను అభినందిస్తున్న ఏఎంఓహెచ్ డాక్టర్ కిరణ్‌కుమార్

ఆలిండియా పోస్టల్ కబడ్డీ పోటీలకు ఎంపిక

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ఈనెల 10 నుంచి 14వ తేదీ వరకూ కురుక్షేత్రలో జరగనున్న 36వ ఆలిండియా పోస్టల్ కబడ్డీ పోటీలకు గాజువాక ప్రాంత తపాలా ఉద్యోగులు కె.లక్ష్మణరావు, వి.వి.సత్యనారాయణ, కె.నూకరాజు ఎంపికయ్యారు. ఈ మేరకు శుక్రవారం పోటీలకు బయలుదేరిన సంబంధిత క్రీడాకారులను విశాఖ పోస్టల్ డివిజన్ సూరింటెండెంట్ ప్రసాద్, డిప్యూటీ సూపరింటెండెంట్ కోమల్ కుమార్, ఏఎస్పీ ప్రసాద్, ఉక్కునగరం, నావెల్‌బేస్, గాజువాక పోస్టుమాస్టర్లు సుదర్శన్, తిరుపతిరావు అభినందించారు. కోచ్ మేనేజర్ చంద్రరావు, కోచ్ శ్రీనివాస్ క్రీడాకారులతో తరలివెళ్లారు. ఈ పోటీలకు దేశ వ్యాప్తంగా ఎందరో తపాలా ఉద్యోగులు హాజరవుతారని పేర్కొన్నారు.

లక్ష్మణరావు

సత్యనారాయణ


నూకరాజు

ఉక్కులో ప్రమాదాల నివారణకు అధిక ప్రాధాన్యమివ్వండి

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే: విశాఖ ఉక్కులో భద్రతా ప్రమాణాలు పరిశీలించేందుకు కర్మాగారాల రాష్ట్ర చీఫ్ జాయింట్ ఇన్‌స్పెక్టర్ జె.శివశంకరరెడ్డి ఆధ్వర్యంలో విశాఖ ఉక్కుకు వచ్చిన ఏడుగురు అధికారుల బృందం ఉక్కు కర్మాగారంలో నాలుగు రోజులపాటు ప్రతి విభాగాన్ని నిశితంగా పరిశీలించారు. దీనిపై నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నారు. ఈ సందర్భంగా గుర్తింపు సంఘం (ఏఐటీయూసీ) నాయకులు శివశంకర్‌రెడ్డిని కలసి వివిధ అంశాలపై విన్నవించారు. ప్రధానంగా కర్మాగారంలో ప్రమాదాల నివారణకు అధిక ప్రాధాన్యమివ్వాలని కోరారు. కె.ఎస్.ఎన్.రావు, టి.ఎస్.ఎన్.రావు, నాయుడు, జి.రాజు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

దిల్లీ విమానాలు ఆలస్యం

ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే: దిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో అక్కడి నుంచి దేశ, విదేశాలకు రాకపోకలు సాగించాల్సిన పలు విమానాలు ఆలస్యంగా నడుస్తున్నట్లు విశాఖ విమానాశ్రయం డైరెక్టర్ పురుషోత్తం పేర్కొన్నారు. ఈ క్రమంలో విశాఖ విమానాశ్రయానికి శుక్రవారం రాత్రి 8.35 గంటలకు రావాల్సిన విమానం మూడు గంటలు, 9.35 గంటలకు చేరుకోవాల్సిన మరో విమానం గంట ఆలస్యమయ్యామని ఆయన తెలిపారు. ఈ మేరకు ఆయా విమానాల్లో వెళ్లాల్సిన ప్రయాణికులకు సంబంధిత ఎయిర్‌లైన్ సంస్థ ప్రతినిధులు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ఎన్ఏడీకూడలి (బుచ్చిరాజుపాలెం), న్యూస్‌టుడే: దశలవారీగా వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జీవీఎంసీ 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ అన్నారు. లక్ష్మీనగర్ ఎఫ్‌బ్లాక్‌లో సుమారు రూ.17.10 లక్షల జీవీఎంసీ నిధులతో చేపట్టిన పనులకు ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు. వార్డు తెదేపా అధ్యక్షుడు ఎస్.అరుణ్‌కుమార్, నాయకులు పి.మాణిక్యం, పైడిరాజు, జ్యోతి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కుంకుమ పూజల్లో పాల్గొన్న భక్తులు

సామూహిక కుంకుమ పూజలు

అక్కిరెడ్డిపాలెం(నాతయ్యపాలెం), న్యూస్‌టుడే: నాతయ్యపాలెం-అక్కిరెడ్డిపాలెం గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక కుంకుమ పూజలు జరిగాయి. సీఎస్ఆర్ కల్యాణ మండపం ఆవరణలో గౌరీ పరమేశ్వరుల ఉత్సవాల్లో భాగంగా స్థానిక మహిళలతో ఈ పూజలు చేపట్టినట్లు సంఘాధ్యక్షులు దాడి వెంకట రమేశ్ పేర్కొన్నారు. అనంతరం భక్తులకు భోజనాలు, సాయంత్రం లలితా సహస్ర పారాయణం, భజనలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సాయి నామ సంకీర్తన

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో పెదమడకలో సత్యసాయిబాబా శత జయంత్యుత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 100 పాటల సాయి నామ సంకీర్తన ప్రక్రియ చేపట్టారు. పేదలకు నిస్వార్థ సేవలు అందిస్తున్న గజేంద్రరావు దంపతులను సత్కరించారు. భజన మండలి ప్రతినిధులు జాజుల కళావతి, మోహన్‌రావు, పైడినాయుడు, బి.వి.సుబ్బారావు, వి.వరహాలు, ఎ.శ్రీనివాస్, వి.రామారావు, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

గజేంద్రరావు దంపతులను సత్కరిస్తున్న సత్యసాయి భజన మండలి ప్రతినిధులు

సైబర్ నేరం.. పది మందికి రిమాండ్

ఎండాడ, న్యూస్‌టుడే: అంతర్జాతీయ సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతాలు ఇచ్చి ప్రత్యక్ష, పరోక్షంగా సహకరిస్తున్న పది మంది వ్యక్తులను సైబర్ క్రైం పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఎండాడకు చెందిన జైబీ అహ్మద్‌కు వ్యాపార పెట్టుబడి పేరుతో ఇటీవల సైబర్ నేరస్థులు వల పన్ని సుమారు రూ.89 లక్షలు కాజేశారు. దీనిపై బాధితుడు 1930 నెంబర్‌కు కాల్ చేయడంతో పాటు ఎన్‌సీఆర్‌పీ పోర్టల్‌లో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆపై అతను అందించిన డేటా ఆధారంగా నగదు మొత్తం తూర్పు, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాలకు చెందిన కొందరు వ్యక్తుల నుంచి ఇతర రాష్ట్రాల్లో ఉన్న కొంత మంది కరెంట్ ఖాతాలకు చేరింది. ఆపై క్రిప్టో కరెన్సీలోకి మారి నేరగాళ్లకు చేరుతోంది. ఈ కేసులో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో దర్యాప్తు చేసిన పోలీసులు మొత్తం పది మందిని గుర్తించారు. వీరిలో ఏలూరు జిల్లా కొవ్వలి వాసి కోదండ రామాంజనేయులు, భీమవరానికి చెందిన తోట కూర రాజ్‌కుమార్, నరసాపురానికి చెందిన మహమ్మద్ గౌస్‌షరీఫ్, మొగల్తూరు మండలం రామన్నపాలెం వాసి మైలాబత్తుల పవన్, కాళ్ల మండలం పెదమిరానికి చెందిన పెనుమత్స ప్రసాదరాజు, విశాఖకు చెందిన కె.వి.వి.నరేష్, తూర్పు గోదావరి జిల్లా వాసి కె.శివవర్మలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని సైబర్ క్రైం సీఐ తెలిపారు. ఈ కేసులో చొరవ చూపి పెద్ద సంఖ్యలో నేరస్థులను అరెస్టు చేసిన పోలీసులను సీపీ శంఖబ్రత బాగ్చీ అభినందించారు.

డాక్‌యార్డు వంతెన వెంటనే ప్రారంభించాలి

సింధియా, న్యూస్‌టుడే: ఇప్పటికే జాప్యం జరిగినందున డాక్‌యార్డు వంతెనను వెంటనే ప్రారంభించాలని మల్కాపురం సీపీఎం జోన్ కార్యదర్శి పూడి పైడిరాజు అన్నారు. మల్కాపురం బస్‌స్టాపు వద్ద శుక్రవారం చేపట్టిన నిరసనలో ఆయన మాట్లాడారు. నిత్యం వేలాది వాహనాలు, పెద్ద సంఖ్యలో ప్రజలు నగరానికి రాకపోకలు సాగించే ఈ వంతెన విషయంలో మరింత కాలయాపన చేయవద్దని కోరారు. పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: జాతీయ క్యాన్సర్ అవగాహన దినం సందర్భంగా పెదగంట్యాడ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సంపత్‌బాబు, ఆరోగ్య విస్తరణాధికారి తనకాల సత్యనారాయణ మాట్లాడుతూ తగిన ఆహారపు అలవాట్లు, ఆరోగ్య జాగ్రత్తలు తీసుకుంటే క్యాన్సర్‌ను జయించవచ్చన్నారు..

బోధన తీరుతెన్నులపై ఆరా..

సింధియా(ములగాడ కాలనీ), న్యూస్‌టుడే: 59వ వార్డు ములగాడ హౌసింగ్ కాలనీ జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం భీమునిపట్నం డైట్ కళాశాల అధ్యాపకులు ఉదయ శేఖర్ తదితరులు పరిశీలించారు. ఈ ఏడాది జరిగిన అడ్మిషన్ల వివరాలు తెలుసుకున్నారు. బోధన తీరుతెన్నులపై ఆరా తీశారు.

సందడిగా 'వందేమాతరం'

గాజువాక, న్యూస్‌టుడే: జాతీయగేయం వందేమాతరం 150ఏళ్ల వేడుక శుక్రవారం గాజువాక బీవీకే ఉన్నత పాఠశాలలో సందడిగా సాగింది. సామూహిక గేయాలాపన, అవగాహన కార్యక్రమంలో భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు మాట్లాడుతూ బ్రిటిష్ వాళ్లకు వ్యతిరేకంగా ఈ గేయం అందరిలోనూ గొప్ప స్ఫూర్తిని నింపిందని కొనియాడారు.

గాజువాక బీవీకే ఉన్నత పాఠశాలలో..

★ విజ్ఞాన్ హైస్కూలు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. స్కౌట్ విద్యార్థులు, ఎన్‌సీసీ కేడెట్లు నినాదాలు చేశారు.

ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే: గోపాలపట్నం, ఎన్ఏడీకూడలిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతోపాటు గోపాలపట్నం, మర్రిపాలెం రైతుబజార్లలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశాఖ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద ఛైర్మన్ ఎలమంచిలి అపర్ణ ఆధ్వర్యంలో వందేమాతరం గేయాన్ని ఆలపించారు. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెం (షీలానగర్), న్యూస్‌టుడే: వెంకటేశ్వర కాలనీ బీవీకే పాఠశాలలోనూ ఈ వేడుకలు జరిగాయి. ఆర్ఎస్ఎస్ నాయకులు సుబ్రహ్మణ్యం, విశాఖ జిల్లా ఓబీసీ మోర్చా నాయకురాలు యువశ్రీ, ప్రిన్సిపల్ జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

సింధియా, న్యూస్‌టుడే: శ్రీహరిపురం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గణబాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నాటి స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాలని, అందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, కూటమి పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణబాబు

సింధియా: మల్కాపురం పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసర్ గొలగాని అప్పారావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.

కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్

సింధియా, న్యూస్‌టుడే: హెచ్‌పీసీఎల్‌లో ఒప్పంద కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని ఇంటక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నాగభూషణం డిమాండు చేశారు. రిఫైనరీ లేబర్ గేటు వద్ద శుక్రవారం చేపట్టిన ధర్నాలో ఆయన మాట్లాడారు. కార్మిక చట్టం ప్రకారం ఈ ఏడాది అక్టోబరు ఒకటి నుంచి వేతనాలు ఇవ్వాలని కోరారు.

ధర్నాలో మాట్లాడుతున్న ఇంటక్ నాయకుడు నాగభూషణం

సిమెంటు కంపెనీ వద్దు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: అదానీ గంగవరం పోర్టు ఆధ్వర్యంలో అంబుజా సిమెంటు కంపెనీ ఏర్పాటు చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఉద్యమ కమిటీ నాయకులు హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం పెదగంట్యాడ, నెల్లిముక్కు, నడుపూరు కాలనీల్లో నిరసన ర్యాలీ చేపట్టారు. అఖిలపక్ష నాయకులు పులి వెంకటరమణారెడ్డి, మంత్రి శంకరనారాయణ, శివగణేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోండి

గాజువాక, న్యూస్‌టుడే: బాల్యం నుంచే క్రీడల పట్ల విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక హైస్కూల్లో శుక్రవారం స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-14 జిల్లా కబడ్డీ పోటీల ఎంపిక ప్రక్రియ చేపట్టారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్య, క్రీడలకు తగిన ప్రాధాన్యమిస్తోందని గుర్తు చేశారు. ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్, కార్పొరేటర్ పల్లా శ్రీనివాస్, ఎంఈఓ సునీత, హెచ్ఎం విజయప్రశాంతి మాట్లాడారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 22 నుంచి మచిలీపట్నంలో జరగనున్న ఇంటర్ డిస్ట్రిక్ట్ పోటీలకు హాజరవుతారని పేర్కొన్నారు. తెదేపా నాయకులు బలగా బాలునాయుడు, గణపతి తదితరులు పాల్గొన్నారు.

పోటీలకు ఎంపికైన కబడ్డీ జట్టుతో నిర్వాహకులు

ట్రాఫిక్ అంతరాయం.. రాకపోకలకు ఇక్కట్లు

దువ్వాడ పైవంతెన వద్ద నిలిచిపోయిన వాహనాలు

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: నిత్యం రద్దీగా ఉండే దువ్వాడ పైవంతెన వద్ద తరచూ ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం కూడా ట్రాఫిక్ నిలిచిపోయి రాకపోకలకు వాహనదారులు అవస్థలకు గురయ్యారు. ఈ సమస్య పరిష్కారానికి ఉన్నతాధికారులు తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రత పాటించినపుడే అనారోగ్యం దరి చేరదని 87వ వార్డు కార్పొరేటర్ బి.జగన్ అన్నారు. లక్ష్మీపురంకాలనీ త్రిశక్తి ఆలయం వద్ద శుక్రవారం నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇళ్ల పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. వార్డు నాయకులు అప్పారావు, పరమానందం, సన్యాసిరావు, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ జగన్

తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్న జెడ్సీ రాము

సింధియా, న్యూస్‌టుడే: 58వ వార్డు శ్రీహరిపురంలో నిర్వహించిన ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని జీవీఎంసీ అయిదో జోన్ కమిషనర్ బి.రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా మలేరియా ఇన్‌స్పెక్టర్ డి.రవికుమార్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన ర్యాలీలో స్థానిక కూటమి కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో పోర్టు ఉద్యోగి దుర్మరణం

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై షీలానగర్ రెండో వంతెన సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఆ వివరాలిలా.. విశాఖ పోర్టు ప్రాంతానికి చెందిన తోటకూర శేషు(33) గంగవరం పోర్టులో పని చేస్తున్నారు. ఎప్పటి మాదిరిగానే శుక్రవారం ఉదయం ఇంటి నుంచి ద్విచక్రవాహనంపై విధులకు వస్తుండగా కొత్తగా నిర్మించిన వంతెన వద్ద టిప్పర్ లారీ బలంగా ఢీకొనడంతో శేషు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈయనకు భార్య, కుమార్తె ఉన్నారు. గాజువాక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

గౌరీపరమేశ్వరులకు నీరాజనం

గోపాలపట్నం, న్యూస్‌టుడే: గోపాలపట్నంలో శ్రీగౌరీపరమేశ్వరుల ఉత్సవంలో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా చేపట్టిన కుంకుమ పూజల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి
పెద్దాడ పద్మరాజు S/o అప్పారావు
FNo.202, D.No.5-151/1/7/4
చినముషిడివాడ, పెందుర్తి, గాజువాక నుండి కలెక్టర్ ఆఫీసు వెళుచుండగా మార్గ మధ్యలో ఒరిజినల్ GPA డాక్యుమెంట్ నం.2026/2025 పోయినది. ఎవరికైన దొరికిన ఎడల క్రింది ఫోన్ నంబరుకు తెలుపగలరు.
9392194747

(c) eenadu

శ్రీలత.. ఒక్కసారి లే..

★ భర్త కళ్లెదుటే భార్య దుర్మరణం
★ నడిరోడ్డుపై బోరుమన్న బాధితుడు

భార్య మృతదేహాన్ని పట్టుకుని రోదిస్తున్న సంగం నాయుడు

శ్రీలత(పాతచిత్రం)

గరివిడి, తెర్లాం, న్యూస్‌టుడే: ఇష్టదైవానికి మొక్కు తీర్చుకునేందుకు వెళ్తుండగా బస్సు మృత్యు శకటంలా దూసుకొచ్చింది. భర్త కళ్లెదుటే భార్య ప్రాణాలు తీసింది. ఆమె మృతదేహాన్ని పట్టుకుని భర్త రోదించిన తీరు అక్కడి వారిని కంటతడి పెట్టించింది. ఈ విషాదకర ఘటన గరివిడి మండలంలో జరిగింది. ఎస్సై లోకేశ్వరరావు వివరాల ప్రకారం.. తెర్లాం మండలం పెరుమాలికి చెందిన కె.సంగం నాయుడు తన భార్య శ్రీలత(43)తో కలిసి శుక్రవారం ద్విచక్రవాహనంపై రామలింగాపురంలోని మానసాదేవి దర్శనానికి బయల్దేరారు. చిన ఐతాంవలస సమీపంలో మలుపు దాటగానే.. చీపురుపల్లి నుంచి బొండపల్లి మీదుగా మెరకముడిదాం వెళ్లే ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ద్విచక్రవాహనం వెనుక కూర్చున్న శ్రీలత తుళ్లిపడిపోవడంతో తలపై నుంచి బస్సు చక్రాలు వెళ్లాయి. దీంతో ఘటనా స్థలంలోనే మృతి చెందింది. సంగం నాయుడుకు గాయాలయ్యాయి. మృతదేహం వద్ద ఆయన బోరున విలపించారు. పోలీసులు చేరుకుని మృతదేహాన్ని చీపురుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నాయుడును ఆసుపత్రిలో చేర్చారు. ఆయన రాజాంలోని ఓ ప్రైవేటు పరిశ్రమలో పనిచేస్తున్నారు. పెద్ద కుమార్తె మానస శ్రీకాకుళంలో నర్సింగ్ చదువుతోంది. చిన్న కుమార్తె సంధ్య సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. ఇద్దరికీ వివాహాలు కాలేదు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

10 నుంచి దివ్యాంగ విద్యార్థులకు వైద్య శిబిరాలు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ప్రభుత్వ విద్యాలయాల్లో ఒకటి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న 18 ఏళ్లలోపు దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ చేయనున్నట్లు సమగ్ర శిక్షా ఏపీసీ రామారావు ఓ ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారిని గుర్తించేందుకు ఈనెల 10 నుంచి 15 వరకు నియోజకవర్గ స్థాయిలో వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 10న గజపతినగరం, 11న బొబ్బిలి, 12న రాజాం, 13న చీపురుపల్లి, 14న విజయనగరం, నెల్లిమర్ల, 15న ఎస్.కోట నియోజకవర్గాల్లో ఎంపికలు ఉంటాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల అర్హత నిర్ధారణ కోసం తగిన ధ్రువపత్రాలతో హాజరుకావాలని కోరారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

శిష్టకరణం(పట్నాయక్) అవివాహితులకు సువర్ణావకాశం
నేడు, రేపు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక ఈనాడు పెళ్లిపందిరి. శిష్టకరణం(పట్నాయక్) అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం ఈనాడు వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (08 నవంబరు 2025 శనివారం), రేపు (09 నవంబరు 2025 ఆదివారం) ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ వివరాలకు 91549 18858, 80080 01686ను సంప్రదించవచ్చు. ఫోన్/యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలనుకున్నవారు వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.



చట్టాన్ని మరిచారు.. చుట్టంగా మారారు

కబ్జాదారులకు అధికారులే అండ ● గ్రేహౌండ్స్ భూముల ఆక్రమణకు యత్నం

– ఈనాడు, విజయనగరం

కంచే చేను మేసిన చందంగా మారింది జిల్లాలోని పలువురు అధికారుల తీరు. కబ్జాదారులకు అండగా నిలుస్తూ, భూ ఆక్రమణలకు సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే పలువురిపై ఫిర్యాదులు సైతం వచ్చాయి. అయినా తీరు మారడం లేదు. తాజాగా కొత్తవలస మండలం రెల్లిలో పోలీసు శాఖలోని గ్రేహౌండ్స్ విభాగానికి ప్రభుత్వం కేటాయించిన భూములపై పలువురు కన్నేశారు. రూ.వందల కోట్ల విలువైన వాటిని కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారు. వీరి వెనుక రెవెన్యూ అధికారులు ఉన్నట్లు సమాచారం.

కేటాయింపు ఇలా..

రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ఏపీకి కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం(సీటీయూ) మంజూరైంది. తొలుత రెల్లి రెవెన్యూలో పనులు చేపట్టాలని భావించారు. 516.58 ఎకరాల భూములను సేకరించారు. ఇందులో 179.13 ఎకరాలు ఏళ్ల నుంచి సమీప గ్రామాల్లోని పలువురి ఆక్రమణలో ఉన్నాయి. వీరికి మరో చోట కేటాయించాలని, ప్రత్యామ్నాయం చూపకపోతే ఎకరాకు రూ.27 లక్షల చొప్పున పరిహారం చెల్లింపునకు రూ.139.47 కోట్లు వ్యయం అవుతుందని భావించారు. ఈక్రమంలోనే రూ.10 కోట్లతో చుట్టూ ప్రహరీ నిర్మించారు. వైకాపా వచ్చాక కుంటినవలసకు మార్చింది. దీంతో రెల్లి భూములను గ్రేహౌండ్స్ శిక్షణ కేంద్రానికి బదిలీ చేశారు. గతనెల 21న ఉత్తర్వులు సైతం జారీ అయ్యాయి. పరిహారం కింద రూ.139.47 కోట్లు ఇస్తామని అందులో పేర్కొన్నారు.

రెల్లిలో గ్రేహౌండ్స్ శిక్షణ కేంద్రానికి కేటాయించిన భూములు

అసలు ఉన్నాయా?

ఇప్పటికే కొందరు అక్రమార్కుల కళ్లు రెల్లి భూములపై పడ్డాయి. ఇందులోనే సర్వే నం.298 సృష్టించారు. అందులో 104.64 ఎకరాల జిరాయితీ భూములున్నాయని పేర్కొంటూ రెవెన్యూ అధికారులకు దరఖాస్తు అందించారు. దీంతో రెవెన్యూ మాన్యువల్‌లో లేని సర్వే నం. 298లో భూములు సేకరించాల్సి ఉంటుందని వారు ప్రభుత్వానికి నివేదించినట్లు సమాచారం. సర్వే నం.289-1లో 21.60 ఎకరాలు, సర్వే నం.289-2లో 74.53 ఎకరాలున్నట్లు 8ఎ రిజిస్టర్‌లో నమోదు చేయడాన్ని అప్పటి జిల్లా కలెక్టర్ తప్పుబట్టారు. బాధ్యులను గుర్తించి నోటీసులు జారీ చేశారు. ఇద్దరు అధికారులపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు సిఫార్సు చేశారు. ఈ లేఖతో అసలు విషయం బయటపడింది.

మా దృష్టికి రాలేదు..

అధికారులపై చర్యలు తీసుకోవాలని పాత కలెక్టర్ రాసిన లేఖ విషయాన్ని ఓ అధికారి వద్ద 'ఈనాడు' ప్రస్తావించగా గ్రేహౌండ్స్ భూముల్లో కొత్త సర్వే నంబరుతో భూముల విలీనాంశం తమ దృష్టికి రాలేదన్నారు. గతంలో విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూములే ఇప్పుడు గ్రేహౌండ్స్‌కు మార్చేలా ప్రతిపాదించామన్నారు.

సుఖదాం.. వరదాం.. మాతరం

విజయనగరంలోని కోట, పోలీస్ పరేడ్ మైదానం వద్ద శుక్రవారం పోలీసులు, విద్యార్థులు, యువతీ, యువకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వందేమాతరం గీతాన్ని ఆలపించారు. గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎస్పీ దామోదర్ తెలిపారు. ఏఎస్పీలు సౌమ్యలత, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, విజయనగరం రింగురోడ్డు

పనుల్లో వేగం.. త్వరలోనే గృహయోగం

– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం, బొబ్బిలి

టిడ్కో గృహ నిర్మాణాలు, మౌలిక సదుపాయాల కల్పనలో కదలిక రానుంది. ఈమేరకు ప్రభుత్వం ఆమోదం తెలపడంతో పనులు చకాచకా సాగనున్నాయి. ఇప్పటికే పూర్తయిన ఇళ్లను వచ్చే నెల తొలి విడతలో కొందరికి అందజేయనున్నారు. మార్చి నాటికి మరికొన్ని పూర్తి చేయనున్నారు. గతంలో తెదేపా హయాంలో లబ్ధిదారులను గుర్తించారు. వైకాపా వచ్చాక తాత్సారం చేసింది. కూటమి ప్రభుత్వం రాకతో వీటికి మోక్షం కలగడంతో లబ్ధిదారుల నిరీక్షణకు తెరపడనుంది.

కేటాయించిన నిధులు(రూ.కోట్లలో)

పట్టణం	మంజూరు	ఖర్చు
విజయనగరం	40.19	25.15
బొబ్బిలి	8.25	0.40
సాలూరు	8.66	4.39
నెల్లిమర్ల	6.63	1.35
పార్వతీపురం	19.02	3.63
రాజాం	7.58	0

సదుపాయాలకు పెద్దపీట..

ఇళ్ల నిర్మాణాలు 80 శాతం మేర పూర్తయినా రహదారులు, తాగునీరు, విద్యుత్తు, డ్రైన్ల వంటి మౌలిక సదుపాయాలు లేకపోవడంతో లబ్ధిదారులు అక్కడకు వెళ్లలేకపోతున్నారు. గత ప్రభుత్వం నిర్వాకంతో ఈ పరిస్థితి ఏర్పడింది. ఆయా పనులన్నింటినీ వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే రూ.85 కోట్లు కేటాయించారు. తాజాగా రూ.90 కోట్లకు పెంచారు. ఈ నిధులతో పూర్తిస్థాయిలో పనులు చేయనున్నట్లు టిడ్కో ఇన్‌ఛార్జి ఈఈ ఎస్.శశిధర్ తెలిపారు. గుత్తేదారులకు రూ.5 కోట్ల వరకు బిల్లులు రావాలన్నారు. సోనియానగర్ వద్ద నీళ్ల ట్యాంకు, చంపావతి నది వద్ద 250 కిలోవాట్ల విద్యుత్తు ఉపకేంద్రం నిర్మించాల్సి ఉందన్నారు.

బొబ్బిలిలోని టిడ్కో ఇళ్ల వద్ద రోడ్డు, కాలువ నిర్మాణం కోసం తవ్వకాలు

పట్టణాల్లో ఇలా..

★ నెల్లిమర్ల, రాజాంలో సాంకేతిక కారణాలతో పూర్తి కాలేదు. త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. ★ బొబ్బిలిలో ఇంకా కొన్ని నిర్మాణాలు జరగాలి. ఇళ్లను మార్చి లోపు అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ★ విజయనగరంలో తాళాలు అందజేసినా సదుపాయాల్లేక రావడం లేదు. పార్వతీపురంలోనూ ఇదే పరిస్థితి.

ఉమ్మడి జిల్లాలో పరిస్థితి..

మంజూరైన ఇళ్లు: 12,962 గ్రౌండింగ్ అయినవి: 10,848 పనుల ప్రారంభం: 8,384 ఇప్పటివరకు పూర్తి: 6,848
వైకాపా హయాంలో రద్దు: 2,464 లబ్ధిదారులకు ఇచ్చినవి: 4,832 గృహ ప్రవేశాలు: 258

నియోజకవర్గానికో నగరవనం

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ప్రతి నియోజకవర్గంలో ఒక నగరవనాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. సారిపల్లి, బేతనాపల్లిలో ఇప్పటికే పూర్తయ్యాయని, వెలగాడలో ప్రగతిలో ఉందన్నారు. డిమాండుకు అనుగుణంగా కూరగాయల పెంపకం చేట్టాలని, పూల తోటలు, అరటి, బొప్పాయి, ఆకుకూరలు తదితర పంటల విస్తీర్ణం పెరగాలన్నారు. ప్రతి మండలంలో కనీసం 500 ఎకరాల్లో ఉద్యాన సాగు జరగాలని స్పష్టం చేశారు. క్యాన్సర్‌పై అవగాహన, ఉపాధి పనుల కల్పనపై సూచనలు చేశారు.



పేదరికాన్ని బౌల్డ్ చేశాడు.. ప్రతిభతో సిక్స్ కొట్టాడు!

- క్రికెట్‌లో సత్తా చాటిన జగదీష్
- జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

బౌలింగ్ సాధనలో జగదీష్

న్యూస్‌టుడే- రాజాం: క్రికెట్ అంటే ఆ అబ్బాయికి మక్కువ. పాఠశాల స్థాయి నుంచే సాధన మొదలు పెట్టాడు. రాష్ట్ర జట్టుకు ఎంపికై జూనియర్ పోటీల్లో తనదైనశైలి కనబర్చాడు. ప్రతిభకు పదును పెట్టి ఆల్ రౌండర్‌గా ఎదిగాడు. మూడు సార్లు విఫలమైనా నాలుగోసారి సఫలమయ్యాడు. రాజాం పురపాలికలోని డోలపేటకు చెందిన బొంపల జగదీష్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్)లో సత్తా చాటాడు. శ్రీకాకుళంలో ఈనెల 5 వరకు జరిగిన పోటీల్లో 13 ఉమ్మడి జిల్లాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. వీరిలో 16 మందిని రాష్ట్ర జట్టుకు ఎంపిక చేశారు. ఇందులో జగదీష్ ఆల్ రౌండర్ ప్రతిభతో స్థానం దక్కించుకున్నాడు.

తండ్రి ఆటో డ్రైవర్..

తండ్రి వెంకటరమణ ఆటో డ్రైవర్ కాగా, తల్లి సీత గృహిణి. ఏడోతరగతి వరకు డోలపేట జడ్పీ పాఠశాలలో చదివాడు. స్థానిక ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ రెండో ఏడాది చదువుతున్నాడు. ఓ వైపు చదువు, మరో వైపు క్రికెట్‌లో రాణిస్తున్నాడు. రాష్ట్ర జట్టులో చోటు కోసం తొమ్మిదో తరగతి నుంచి సాధన చేస్తున్నాడు. వర్షం కారణంగా జిల్లా పోటీలు ఎనిమిదేసి ఓవర్లకు కుదించారు. బౌలింగ్, బ్యాటింగ్‌కు తక్కువ అవకాశం వచ్చినా 8 వికెట్లు పడగొట్టడంతో పాటు 85 పరుగులు చేసి ప్రతిభ కనబరిచి సెలక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. హరియాణా రాష్ట్రంలో డిసెంబరు 3 నుంచి జాతీయ పోటీలు జరగనున్నాయి. ఈ సందర్భంగా జగదీష్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ చిన్నతనం నుంచి క్రికెట్ అంటే ప్రాణం. తల్లిదండ్రులు, శిక్షకుల ప్రోత్సాహంతో రాణిస్తున్నా. జాతీయ స్థాయిలోనూ విజయం సాధిస్తానని చెబుతున్నాడు.

15 నుంచి ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల్లో మానసిక, సమాజ చైతన్య భావాలు మెరుగు పరిచేందుకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి యు.మాణిక్యం నాయుడు తెలిపారు. శుక్రవారం ఎల్.కోట ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. డీఈవో మాట్లాడుతూ ఈ నెల 15న మండల స్థాయి, 21, 22న డివిజన్ స్థాయిలో పోటీలు ఉంటాయన్నారు. ఉపాధ్యాయులకు త్రోబాల్, పురుషులకు క్రికెట్ పోటీలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించాలని, వారికి 3 శాతం రిజర్వేషన్లు ఉంటాయని ఆయన వివరించారు. బాల బాలికల అండర్ -17, అండర్-19 ఖోఖో పోటీలు రాష్ట్ర స్థాయిలో చేపడుతున్నామని తెలిపారు.

రాష్ట్రస్థాయికి పది బృందాలు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: వృత్తివిద్యా కోర్సుల విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన జిల్లాస్థాయి నైపుణ్య పోటీల్లో ప్రతిభ చాటిన పది బృందాలు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయి. విద్యాశాఖ, సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో జిల్లా వ్యాప్తంగా 70 పాఠశాలల నుంచి 247 మంది విద్యార్థులు పాల్గొని 94 ప్రాజెక్టులను ప్రదర్శించారు. పది విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన బృందాలకు బహుమతులు అందజేశారు. మొదటి స్థానాల్లో నిలిచిన బృందాలను రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. ఈనెల 14న విజయవాడలో జరిగే పోటీల్లో పాల్గొంటారని సమగ్ర శిక్షా ఏపీసీ ఎ.రామారావు తెలిపారు.

12 మెగా అప్రెంటిస్ మేళా

రాజాం, న్యూస్‌టుడే: రాజాం పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐలో ఈనెల 12న మెగా అప్రెంటిస్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ బి.భాస్కరరావు శుక్రవారం తెలిపారు. ఈఐడీ పారీస్ ప్రైవేట్ లిమిటెడ్ 200 అప్రెంటిస్‌షిప్ ఖాళీలు భర్తీ చేస్తుందని, apprenticeshipindia.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఐటీఐ ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్ మెకానిక్, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్, వెల్డర్ ట్రేడుల్లో ఉత్తీర్ణులైనవారు అర్హులని, 12న ఉదయం 9 గంటలకు రెజ్యూమ్, ధ్రువపత్రాలు, ఆధార్, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో హాజరుకావాలన్నారు. 12 నెలలు రేగిడి మండలం సంకిలిలోని కర్మాగారంలో అప్రెంటిస్ చేయాల్సి ఉంటుందని, పరిశ్రమ యాజమాన్యం నెలకు రూ.11,500, కేంద్రప్రభుత్వం రూ.1,500 కలిపి రూ.13 వేలు ఇస్తారన్నారు.

SHRIRAM శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
వేలం
తేదీ: 07-11-2025

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీకు మీరే బాస్! ఎలాంటి ఇన్వెస్ట్‌మెంట్ లేకుండా ఖాళీ సమయంలో వెల్‌నెస్ ఇండస్ట్రీలో బిజినెస్ చేస్తూ మంచి ఆదాయం అవకాశం మేము ఇస్తాము 9014039992

REAL ESTATE

FLAT FOR SALE

Prime area Maddipalem, behind CMR, 2BHK 738 Sft, 47 Sq.yds, East facing, car parking100Sft, flat sale. 9849469641/ 9848133304

LAND FOR SALE

విజయనగరం జిల్లా జామి మండలం జి.సింగవరం గ్రామంలో 1.39 ఎకరాలు సపోటా తోట, ఒక్క సెంటు: 3,00,000/- అమ్మకానికి కలదు. సంప్ర॥ 9063890162, 8106234196.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

PLOT FOR SALE

విజయనగరం దగ్గర్లో చెల్లూరు జంక్షన్‌కు ప్రక్కన VMRDA గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్‌లో Open ప్లాట్లు అమ్మబడును. RTC కాంప్లెక్స్ నుండి 6KM మాత్రమే. NH-26 కు ప్రక్కన. సంప్ర॥ 8522811566.

280Sq.y. Plot No. 186 S.V.N.Nagar Layout Nr. Sarswati Temple, Vijianagaram W/F Plot Sale Ct : 9908483664, 9393101741.

పంచాయితీ అప్రూవల్ 30x50 సైజ్ బిట్స్ చ॥గ॥ 5500 పార్వతీపురం మం॥ నర్సిపురం గ్రామ పంచాయితీ కారాడవలసలో సైట్స్ సేల్ ✆ 8331852489.

VMRDA & RERA అప్రూవల్‌తో భోగాపురం ఎయిర్‌పోర్ట్ & IT పార్క్ దగ్గర్లో అన్నివసతులు పూర్తి చేసుకుని బ్యాంక్‌లోన్‌తో కొత్త వెంచర్లో ప్లాట్లు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. 9640429549.

విశాఖపట్నం భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌కి దగ్గరలో VMRDA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీ ఓపెన్ ప్లాట్స్ కలవు. ✆ 7207883335

TO LET

COMMERCIAL

To-Let East Facing 80'x30' Size Indl. Shed for Godown Purpose at Autonagar 'D' Expansion, Gajuwaka. Cont: 9346456369.

JOBS

ఉచిత శిక్షణ, భోజనం& వసతి సౌకర్యం & ఉద్యోగావకాశాలు గాజువాకలో, అర్హత: ITI, డిప్లమో పాస్ (పురుషులు మాత్రమే) ✆ 9573366611, 9959617457.

Tea Juices Soda చేయుటకు Boys కావలెను. వసతి, భోజనము, మంచి జీతము కలదు. ద్వారకానగర్. Ct: 8500711637.

కావలెను

ఆఫీసు అకౌంటెంట్ (మహిళ): B.Com పాస్ అయ్యి అనుభవం గల రాజాం పరిసర ప్రాంత స్థానిక మహిళ కావలెను. జీతం: 15000 నుండి 20,000 వరకు సంప్రదించండి: K.R.K. BUILDERS & DEVELOPERS శ్రీవారి టౌన్‌షిప్ సారధి రోడ్, రాజాం సెల్: 9666151133, 9440706846

SECURITY GUARDS

విజయనగరంలో ప్రముఖ షాపింగ్‌మాల్ కొరకు సెక్యూరిటీ గార్డ్స్ (పురుషులు/స్త్రీలు) కావలెను. వయస్సు: 45 సం॥లోపు. అర్హత: 10 క్లాస్, డ్యూటీ 12గం॥ 30/31 రో॥ జీతం: 16,500/- 9666191108, 9398638065.

వైజాగ్ సిటీ, పైడిభీమవరం, తగరపువలస పనికొరకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ & గార్డ్స్ రూమ్, భోజనం. జీతం: 20వేలు, 36 వేలు, ✆ 9014709272.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

ఐక్యతకు ప్రతీక వందేమాతరం

డెంకాడ, న్యూస్‌టుడే: ఐక్యతకు, దేశభక్తికి వందేమాతరం ప్రతీక అని కమాండెంట్ వై.రవిశంకర్ రెడ్డి అన్నారు. గీతం 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చింతలవలస అయిదో పోలీస్ బెటాలియన్‌లో శుక్రవారం సామూహిక గీతాలాపన నిర్వహించారు. అదనపు కమాండెంట్ సి.రాజారెడ్డి, అధికారులు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పాకల్లో పాఠాలు.. షెడ్డుల్లో తలరాతలు

పరంజాలే గోడలు.. రేకులే శ్లాబులు.. మట్టి నేలపైనే సీట్లు.. షెడ్లే తరగతి గదులు.. ఇదీ పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలంలోని గిరిజన గ్రామాలైన బొడ్డపాడు, వై.గొట్టూరుల్లోని పాఠశాలల దుస్థితికి ఈ చిత్రాలే నిదర్శనం. బొడ్డపాడు జీపీఎస్ పాఠశాలలో 16మంది విద్యార్థులు చదువుతున్నారు. భవనం లేదు. గ్రామస్థులు నిర్మించిన పాకలో కొనసాగిస్తున్నారు. వై.గొట్టూరు గ్రామంలోని మండల పరిషత్తు పాఠశాలలో 32 మంది చదువుతున్నారు. వైకాపా హయాంలో నాడు-నేడులో భాగంగా పనులు ప్రారంభించి, గోడలు వరకు నిర్మించి వదిలేశారు. చేసేదిలేక గ్రామస్థుల సహకారంతో రేకుల షెడ్డు ఏర్పాటు చేసుకున్నారు. రిట్లపాడు, రావివలస, మెట్టవలస, తాండివలస, మూటకూడు, గలపాడు, తుమరావల్లిలోనూ ఇదే పరిస్థితి. ఎంఈవో సతీష్ కుమార్ మాట్లాడుతూ వై.గొట్టూరులో స్లాబ్‌కు నిధులు విడుదల కావాల్సి ఉందని, మిగతా చోట్ల కొత్త భవనాల కోసం ప్రతిపాదనలు పంపించామన్నారు.

– న్యూస్‌టుడే, పాచిపెంట

బొడ్డపాడులో పాకలో పాఠశాల

వై.గొట్టూరులో రేకుల షెడ్డులో..

వరి అమ్మకానికి వర్రీ

- ధాన్యం నిల్వ చేయలేక రైతుల అవస్థలు
- గోదావరి జిల్లాలకు తరలింపు

ప్రతికూల వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటూ రైతులు ఆరుగాలం కష్టించి పండించిన వరిని అమ్ముకొనేందుకు అవస్థలు పడుతున్నారు. పంట చేతికి వచ్చినా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో నిల్వకు వీలులేక.. కొందరు తక్కువ ధరకే అమ్మేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి వేగంగా కేంద్రాలు తెరవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బలిజిపేట, పార్వతీపురం

జిల్లాలో..
ఖరీఫ్ వరి పంట విస్తీర్ణం: 1,78,000 ఎకరాలు
ధాన్యం కొనుగోలు లక్ష్యం: 2,52,000 మెట్రిక్ టన్నులు
సిద్ధం అవుతున్న కొనుగోలు కేంద్రాలు: 190

బస్తాకు రూ.246 నష్టంతో..

ఖరీఫ్ సీజనులో రైతులు పండించిన వరి ఎద పంట కోతలు చాలా గ్రామాల్లో ఇప్పటికే పూర్తి చేశారు. ఈ ధాన్యాన్ని దాచుకునేందుకు ఎలాంటి అవకాశం లేకపోవడం, ఎప్పటికప్పుడు ప్రకృతి వైపరీత్యాల వల్ల తుపాను ప్రకటనలతో ఆందోళనకు గురవుతున్న అన్నదాతలు ఇతర ప్రాంతాల వ్యాపారులకు విక్రయిస్తున్నారు. ఈ ఏడాది ప్రభుత్వం క్వింటాకు మద్దతు ధర రూ.2,369గా ప్రకటించింది. కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తే.. రైతులు 42 కిలోల ధాన్యాన్ని రూ.946కు విక్రయించాల్సి ఉంది. కానీ రైతుల ఇబ్బందే అదునుగా చూసుకుని ఉభయ గోదావరి జిల్లాల వ్యాపారులు 42 కిలోల బస్తాను కేవలం రూ.700కు కొనుగోలు చేస్తున్నారు. ఈ ప్రకారం 42 కిలోల బస్తాకు రూ.246 నష్టాన్ని చూడాల్సిన దుస్థితి. ఒక్క బలిజిపేట మండలం నుంచి సుమారు 15 లారీల వరకు ధాన్యం ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిపోయింది.

బలిజిపేట: బస్తాలు తరలించేందుకు రోడ్డుపై ఉంచిన రైతులు

ఒక్క బలిజిపేట మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో 19,000 ఎకరాల్లో రైతులు ఖరీఫ్ వరి పండించారు. వంతరాం, చిలకలపల్లి, బలిజిపేట, అంపావల్లి, బర్లి, పలగర గ్రామాల పరిధిలో కోతలు పూర్తయ్యాయి. సుమారు 700 ఎకరాల ధాన్యాన్ని ఇప్పటికే తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల వ్యాపారులకు విక్రయించేశారు.

ఈనెల 15వ తేదీ లోపు..

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నాణ్యత, తూకానికి సంబంధించిన అన్ని పరికరాలు సిద్ధం చేస్తున్నాం. సిబ్బందికి శిక్షణ పూర్తయింది. రైతులకు ధాన్యం నాణ్యతపై అవగాహన కల్పించాం. సోమవారం నాటికి ఎప్పుడు కేంద్రాలు ప్రారంభిస్తారనే దానిపై స్పష్టత వస్తుంది. ఏదేమైనా ఈనెల 15 లోపు కేంద్రాలు ప్రారంభిస్తాం.

– శ్రీనివాస్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్

సంతోషిమాత మహా కుంభాభిషేకం

బిందెలతో నీరు తీసుకువెళ్తున్న భక్తులు

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస మండలం తుమ్మికాపల్లి ఓంకార ఆశ్రమం ప్రాంగణంలోని సంతోషిమాత ఆలయంలో 30వ మహా కుంభాభిషేకాన్ని శుక్రవారం తెల్లవారుజామున నిర్వహించారు. ఇందుకోసం భక్తులు 4 గంటల నుంచే బిందెలతో నీటితో బారులుతీరారు. ఆలయ ధర్మకర్త పూడి సన్యాసమ్మ ఆధ్వర్యంలో అర్చకుడు కావలి రాజకుమార్‌శర్మ క్రతువు చేపట్టారు. వెయ్యి మంది భక్తులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, దర్శనం కల్పించారు.

అంగన్‌వాడీ వసూళ్లపై దర్యాప్తు

గజపతినగరం, న్యూస్‌టుడే: మహా పోషణ్ ముగింపు కార్యక్రమం పేరిట 213 కేంద్రాల కార్యకర్తల నుంచి రూ.1,06,500 వసూలు చేశారు. దీనిపై ఈనాడులో వార్త ప్రచురించగా ఖర్చు రూ.33,015 అయిందని, మిగిలిన మొత్తం రూ.73,485 నగదును కార్యకర్తలకు ఫోన్‌పే ద్వారా చెల్లించామని ప్రాజెక్టు ప్రతినిధులు వివరణ ఇచ్చారు. ఈ వ్యవహారంపై వార్త ప్రచురితమవడంతో శుక్రవారం పీడీ విమలారాణి దర్యాప్తు చేశారు. విచారణలో పూర్తి సమాచారం ఆధారంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. దర్యాప్తు అనంతరం ప్రాజెక్టు పనితీరుపై పీడీ విమలారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలా మంది కార్యకర్తలు కేంద్రాలకు సకాలంలో వెళ్లడం లేదని, పర్యవేక్షకులు సక్రమంగా విధులు నిర్వర్తించడం లేదని ఇలాగైతే చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు. కార్యక్రమంలో సీడీపీవో రాజేశ్వరి, పర్యవేక్షకులు పాల్గొన్నారు.

దర్యాప్తు చేస్తున్న పీడీ

ఈనాడు కథనానికి స్పందన

నైపుణ్యాలతో ఉద్యోగ అవకాశాలు

విజయనగరం విద్యావిభాగం: ఉద్యోగ అవకాశాలు పెరగాలంటే నైపుణ్యాలు అవసరమని జేఎన్‌టీయూ గురజాడ విద్యాలయం ఉప కులపతి డా.వి.వి.సుబ్బారావు అన్నారు. శుక్రవారం విద్యాలయంలో సీఎస్ఈ ఇండియా, ఎన్ఐఈఎల్ఐటీ సహకారంతో రెండు వారాలుగా జరుగుతున్న ప్రభుత్వ అధికారుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో మాట్లాడారు. శిక్షణ పూర్తిచేసిన 74 మంది అధికారులకు ధ్రువపత్రాలను ప్రదానం చేశారు. రిజిస్ట్రార్ జి.జయసుమ, ప్రధానాచార్యుడు ఆర్.రాజేశ్వరరావు, శిక్షణ కార్యక్రమం కన్వీనర్ టి.ఎస్.ఎన్.మూర్తి, సమన్వయకర్త డబ్ల్యూ.అనిల్, సంస్థల ప్రతినిధులు ఇశాంత్‌కుమార్, ప్రశాంత్, రామ్మోహనరావు పాల్గొన్నారు.

రాష్ట్ర పోటీలకు ఎంపిక నేడు

పార్వతీపురం: జనజాగృతి గౌరవ్ దివస్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 9న విశాఖలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరఫున వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీల్లో పాల్గొనేందుకు విద్యార్థుల ఎంపిక శనివారం నిర్వహిస్తున్నట్లు గిరిజన సంక్షేమ ఇన్‌ఛార్జి డీడీ ఆర్.కృష్ణవేణి చెప్పారు.

అలరించిన 'గేమ్'.. ఆకట్టుకున్న 'కిడ్నాప్'

అభినయ, నాటకశాల సంస్థల ఆధ్వర్యంలో విజయనగరంలోని గురజాడ కళాభారతిలో జరుగుతున్న నాటిక పోటీలు ఆకట్టుకుంటున్నాయి. రెండో రోజు శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన సిరిమువ్వ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు 'గేమ్' నాటికతో మెరిశారు. గుంటూరు జిల్లా కర్రపాడు ఉషోదయ కళానికేతన్ బృందం 'కిడ్నాప్' పేరిట ఇచ్చిన ప్రదర్శన అలరించింది. నాటక పరిషత్తు అధ్యక్ష, కార్యదర్శులు అభినయ శ్రీనివాస్, గెద్ద వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, విజయనగరం కంటోన్మెంట్

నమ్మించి నట్టేట ముంచేశాడు

విజయనగరం నేరవార్తా విభాగం: 'సార్... మా అమ్మమ్మ చదువుకోలేదు.. ఆమెకు ఫోన్ పే వాడటం రాదు.. నేను ఊరు వెళ్లాల్సి ఉంది.. ఆమెకు కొంత డబ్బులు చేతిలో పెట్టాలి. మీ దగ్గర నగదు ఉంటే.. నేను ఫోన్‌పే చేస్తాను సహాయం చేయరా' అంటూ ఏటీఎం కేంద్రం వద్ద నిలబడిన జీఏ నాయుడు అనే వ్యక్తిని గుర్తు తెలియని యువకుడు బతిమిలాడాడు. అతని పరిస్థితిని చూసిన నాయుడు రూ.13వేలు నగదు ఇవ్వగా ఫోన్ పే వెంటనే కొట్టేశాడు. ఎవరి దారిలో వారు వెళ్లిపోయారు. ఈ ఘటన రెండు నెలల కిందట ఎన్‌సీఎస్ రోడ్డులో ఓ బ్యాంకు ఏటీఎం కేంద్రం వద్ద చోటు చేసుకుంది.

రెండు నెలల తర్వాత చూస్తే జీఏ నాయుడు బ్యాంక్ ఖాతా ఫ్రీజ్ అయ్యింది. విషయం తెలుసుకోవడానికి అతను బ్యాంకుకు వెళ్లగా సెప్టెంబర్‌లో మీ ఖాతాకు ఓ వ్యక్తి నుంచి రూ. 13వేలు పంపించినప్పటి నుంచి మీ ఖాతా ఫ్రీజ్ అయ్యిందన్నారు. దీంతోపాటు నాయుడు నగదు పంపిన, ఇతనికి డబ్బులు పంపిన వారందరి ఖాతాలూ ఫ్రీజ్ అయ్యాయని బ్యాంకు సిబ్బంది చెప్పారు. దీనిపై బాధితుడు ప్రశ్నించగా మాకు సంబంధం లేదని, పోలీసులకు ఫిర్యాదు చేయాలన్న సూచనలతో శుక్రవారం ఆయన రెండో పట్టణ పోలీసులను కలిసి న్యాయం చేయాలని కోరాడు. నగరంలోని 50వ డివిజన్‌కు చెందిన దమయంతి అనే వృద్ధురాలు తన బ్యాంకు ఖాతా నుంచి సెప్టెంబర్‌లో రూ.60వేలు పోయాయన్న ఫిర్యాదుపై రెండో పట్టణ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. సైబర్ నేరస్థుడుపై విచారణ చేయగా, వివిధ చోట్ల నగదు ఖర్చు చేసినట్లు గుర్తించారు. అందులో మిగిలిన రూ.13వేలును నాయుడుకు ఇచ్చినట్లుగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై సీఐ టి.శ్రీనివాసరావు వివరణ కోరగా, పరిశీలించి, న్యాయపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

అడవిపంది దాడిలో యువకుడికి గాయాలు

మెంటాడ: మండలంలోని లోతుగెడ్డ పంచాయతీ మధుర కొండ ఇప్పలవలసకు చెందిన కోటపర్తి పల్లన్నదొర గురువారం కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లారు. సమీపంలో నక్కి ఉన్న అడవిపంది దాడి చేయడంతో అతను గాయాలపాలయ్యారు. 108 వాహనంలో గజపతినగరంలోని సీహెచ్‌సీకి తరలించారు.

వ్యక్తిపై హత్యాయత్నం

విజయనగరం నేరవార్తా విభాగం: నగరంలోని మూడులాంతర్లు సమీపంలో ఓ వ్యక్తిపై కొందరు హత్యాయత్నానికి పాల్పడిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన ఓ వ్యక్తి(30) తన పదేళ్ల కుమారుడిని వెంటబెట్టుకుని 4 గంటల సమయంలో నడుచుకుని వెళ్తుండగా, నలుగురు వ్యక్తులు అతన్ని అడ్డుకుని రూ.20 వేల వ్యాపార లావాదేవీల విషయమై వాగ్వాదానికి దిగారు. రక్తం వచ్చేలా దాడిచేశారు. పక్కనే ఉన్న కుమారుడు చరవాణి నుంచి కుటుంబ సభ్యులకు విషయం తెలిపాడు. వెంటనే వారు రావడంతో దుండగులు పరారయ్యారు. వెంటనే బాధితుడిని మహారాజ ఆసుపత్రికి తరలించి, రెండో పట్టణ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. స్థానిక రాజకీయ నాయకుడి అనుచరులని ఆయన ఆరోపించారు. దీనిపై ఫిర్యాదు వచ్చిందని, చర్యలు తీసుకుంటామని పోలీసులు పేర్కొన్నారు.

గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్టు

గండేపల్లి: కారులో 21.7 కిలోల గంజాయిని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు జగ్గంపేట సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలివీ.. కాకినాడ జిల్లా గండేపల్లి నుంచి ఎన్టీ.రాజపురం వెళ్లే రహదారి వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా కారులో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని గుర్తించాం. ఈ సరకును తరలిస్తున్న జిల్లాకు చెందిన టి.నరసింహసింగ్(29), పి.తేజ(26), మహీందర్ సింగ్(25)లను పట్టుకుని, 11 ప్యాకెట్లలో ఉన్న 21.7 కిలోల గంజాయిని, కారును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మొత్తం సొత్తు విలువ రూ.3.73 లక్షలుగా పేర్కొన్నారు. నరసింహసింగ్‌పై 4, తేజపై 8, మహీందర్‌సింగ్‌పై 3 చోరీ కేసులు ఉన్నట్లు విచారణలో తేలిసిందన్నారు. వీరిని పెద్దాపురం కోర్టులో హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు సీఐ తెలిపారు.

నిందితులను చూపుతున్న సీఐ, ఎస్సైలు

ఉద్యమ స్ఫూర్తిని అక్షరమాలలో చూపారు...

అభినందించిన మంత్రి నారా లోకేశ్

సీతంపేట, న్యూస్‌టుడే: వందేమాతరం గేయానికి 150 ఏళ్లు అయిన సందర్భంగా సీతంపేటలోని గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు వినూత్నంగా కూర్చుని చేపట్టిన ప్రదర్శన ఆకట్టుకుంది. పాఠశాల ప్రిన్సిపల్ జి.నీలంనాయుడు, ఉపాధ్యాయ సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పాఠశాలలో చేసిన కార్యక్రమ వీడియోను ఇక్కడి ఉపాధ్యాయుడు ఫేస్‌బుక్‌లో పెట్టారు. ఆ వీడియోను చూసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఫేస్‌బుక్, ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారని ఉపాధ్యాయులు చెప్పారు.

ముగ్గురు కార్యదర్శుల సస్పెన్షన్

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: రామభద్రపురం మండలం ముచ్చర్లవలస, కొండకెంగువ, ఇట్లా మామిడిపల్లి పంచాయతీల్లో డయేరియా కేసుల నేపథ్యంలో ముగ్గురు కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. డిప్యూటీ ఎంపీడీవోపై చర్యలకు కమిషనర్‌కు రాసినట్లు డీపీవో మల్లిఖార్జునరావు తెలిపారు.

క్యాన్సర్ బాధితుల్లో మహిళలే అధికం

విజయనగరం వైద్య విభాగం: క్యాన్సర్ మహమ్మారి బాధితుల్లో మహిళలే అధికమని డీఎంహెచ్‌వో ఎస్.జీవనరాణి అన్నారు. ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా శుక్రవారం డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి సర్వజన ఆసుపత్రి వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నోటి, గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ బాధితులు పెరుగుతున్నారని చెప్పారు. వైద్యాధికారి కె.రాణి పాల్గొన్నారు.

ర్యాలీగా వెళ్తున్న డీఎంహెచ్‌వో ఎస్.జీవనరాణి తదితరులు

పింఛన్ల సొమ్ము స్వాహా

మెంటాడ: జయతిలో 15 మంది లబ్ధిదారులతో వేలిముద్రలు వేయించుకుని నగదు ఇవ్వలేదని ఇన్‌ఛార్జి ఎంపీడీవో విమలకుమారికి శుక్రవారం ఫిర్యాదు అందజేశారు. సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ ఈనెల 1న పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారుల వేలిముద్రలు వేయించుకున్నాడు. డబ్బులు అడగ్గా కార్యాలయంలో ఉన్నాయని, తీసుకొచ్చి ఇస్తానని చెప్పి వెళ్లిపోయాడు. లబ్ధిదారులు కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. దీనిపై మాజీ ఎంపీటీసీ సభ్యులు ఎం.రామచంద్రుడు, సతివాడ నారంనాయుడు శుక్రవారం ఇన్‌ఛార్జి ఎంపీడీవోకి ఫిర్యాదు చేశారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	125	220	230

ఈనాడు దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి Cell: 80081 11237

మీ విద్యుత్తు బిల్లు లెక్క సరిపోయిందా..!

వినియోగ యూనిట్లే ఆధారం

న్యూస్‌టుడే- రాజాం : విజయనగరానికి చెందిన ఓ వ్యక్తి అక్టోబరు నెలలో ఇంటికి 135 యూనిట్ల విద్యుత్తును వినియోగించారు. దానికి ఛార్జీల కింద రూ.బిల్లులో రూ.477 వచ్చింది. రాజాం పట్టణానికి చెందిన వ్యక్తి తన దుకాణానికి 141 యూనిట్లు వినియోగించాడు. బిల్లులో రూ.1,048.15 వచ్చింది. ఈ రెండింటిలో ఒకటి గృహ, మరొకటి వాణిజ్య వినియోగ కనెక్షన్లు. వినియోగించిన యూనిట్ల ఆధారంగా విద్యుత్తు ఛార్జీలు లెక్కిస్తారు. ప్రజలకూ వీటిపై అవగాహన ఉండాలి. బిల్లులు ఎలా లెక్కిస్తారనేది తెలుసుకుంటే ఎక్కడ తేడా జరిగినా ప్రశ్నించేందుకు అవకాశం ఉంటుంది. ప్రభుత్వం తాజాగా ట్రూఅప్ ఛార్జీలు విధించకపోగా.. ట్రూడౌన్ పేరుతో ఛార్జీలు తగ్గించింది. బిల్లులో తేడా ఉంటే ఈపీడీసీఎల్ దృష్టికి తీసుకురావచ్చని ఎస్ఈ లక్ష్మణరావు చెప్పారు.

మీటరు రీడింగ్ నమోదు

- గృహ విద్యుత్తు వినియోగదారుల నుంచి తొలి 30 యూనిట్లకు రూ.1.90పైసలు.. 31 నుంచి 75 వరకు యూనిట్‌కు రూ.3 అలా వినియోగం పెరిగేకొద్దీ ధర మారుతూ ఉండటంతో అక్టోబరులో 135 యూనిట్లు వినియోగించిన వ్యక్తికి రూ.477 బిల్లు వచ్చింది.
- అదే వీధిలో మరో వ్యక్తి 75 యూనిట్లు వినియోగించగా రూ.192గా లెక్కించారు.

వాణిజ్య విద్యుత్తు

యూనిట్లు	ఒక్కో యూనిట్‌కు (రూ.లలో)
0- 50	5.40
51- 100	7.65
101- 300	9.05
301- 500	9.60
500 పైన	10.15

గృహఛార్జీలు ఇలా..

యూనిట్లు	ధర (రూ.లలో)
0- 30	1.90
31- 75	3.00
76- 125	4.50
126- 225	6.00
226- 400	8.75
400పైన	9.75

ఉమ్మడి జిల్లాలో వివరాలు ఇలా...

జిల్లా	కనెక్షన్లు (లక్షల్లో)	ఆదాయం (రూ.కోట్లలో)
విజయనగరం	7.16	48.23
పార్వతీపురం మన్యం	2.60	8.58

బొబ్బిలి

●బొబ్బిలి ●రాజాం ●గజపతినగరం ●చీపురుపల్లి

ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రదర్శన

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చీపురుపల్లి బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో శుక్రవారం రామలింగాపురంలో ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రదర్శన, అనంతరం భక్తులతో దీపోత్సవం నిర్వహించారు. బ్రహ్మకుమారీ బాధ్యులు బీకే శాంతి మాట్లాడుతూ.. శివపరమాత్మ అవతారానికి గుర్తుగా ఏటా కార్తికమాసం పూజలు చేస్తారన్నారు. వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

శివుడు, పార్వతి, వినాయక వేషధారణలు

కూరగాయల ధరలు

రాజాం రైతుబజారులో శుక్రవారం కూరగాయల ధరలు (కిలో రూ.లలో) ●టమాటా: 40 ●వంకాయలు: 50 ●దొండ: 40 ●బీర: 50 ●బెండ: 50 ●కాకర: 40 ●చిక్కుడు: 40 ●ఆనపకాయ (ఒకటి): 25 ●అరటి (జత): 20 ●మునగ: 70 ●ఉల్లి: 30 ●బంగాళదుంపలు: 30 ●అల్లం: 80 ●వెల్లుల్లి: 80 ●పచ్చిమిర్చి: 50 ●క్యాబేజీ: 40 - న్యూస్‌టుడే, రాజాం

తెరపై ఈనాడు

★ ఎస్వీసీ సీతారామా: **మాస్ జాతర** ★ ఎస్వీసీ సీతారామా మినీ: **జటాదర** ★ ఎస్వీసీ అప్సర: **ది గర్ల్ ఫ్రెండ్** - న్యూస్‌టుడే, రాజాం

★ లక్ష్మీ: **జటాదర** ★ వాసవి: **మాస్ జాతర** ★ టీబీఆర్ స్క్రీన్-1: **ది గర్ల్ ఫ్రెండ్** - న్యూస్‌టుడే, బొబ్బిలి

బొబ్బిలిలో రైల్వే క్యాంప్ కోర్టు

న్యాయమూర్తికి స్వాగతం పలుకుతున్న ఆర్పీఎఫ్ సిబ్బంది

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి రైల్వే గెస్ట్‌హౌస్‌లో శుక్రవారం రైల్వేశాఖ క్యాంపు కోర్టును నిర్వహించింది. నిబంధనలకు విరుద్ధంగా ట్రాకులు దాటడం, స్టేషన్ పరిధిలోని నిషేధిత ప్రాంతాల్లో వాహనాలు పార్కింగ్ చేసినవారిపై ఆర్పీఎఫ్ సిబ్బంది పలు సెక్షన్ల కింద 256 కేసులను నమోదు చేశారు. విశాఖ నుంచి రైల్వే అడిషినల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ జి.కార్తిక్ హాజరై కేసులను పరిష్కరించారు. సంబంధిత వ్యక్తులకు అపరాధ రుసుము విధించారు. అనంతరం అవగాహన కల్పించారు. ఆర్పీఎఫ్ సిబ్బంది పండా తదితరులు న్యాయమూర్తికి స్వాగతం పలికారు.

10న వైద్య పరీక్షలు.. గజపతినగరం: గజపతినగరం, దత్తిరాజేరు, బొండపల్లి, గంట్యాడ, మెంటాడ మండలాల ప్రత్యేకావసరాలు గల పిల్లలకు ఉచిత ఉపకరణాలు అందించేందుకు ఈనెల 10న గజపతినగరం భవిత కేంద్రం వద్ద శిబిరం నిర్వహించనున్నట్లు ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు తెలిపారు. చేతికర్రలు, వినికిడి యంత్రాలు, ట్రైసైకిళ్లు అవసరమైన వారు హాజరుకావాలన్నారు.

శుద్ధజల యంత్రం.. దిష్టిబొమ్మ చందం

న్యూస్‌టుడే- సంతకవిటి

అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలు, బాలింతలు, గర్భిణులకు పోషకాహారంతో పాటు, తాగునీరు అందించేందుకు నాలుగేళ్ల కిందట కొన్ని కేంద్రాలకు శుద్ధజల యంత్రాలు అందించారు. కొన్నిచోట్ల తాగునీటి సరఫరా లేకపోవడం, మరి కొన్నిచోట్ల వాడకపోవడంతో యంత్రాలు గోడలకు దిష్టిబొమ్మల్లా మారాయి. రూ.కోట్లు వెచ్చించి ఏర్పాటు చేసిన ప్లాంట్లు నిరుపయోగంగా ఉన్నాయి.

అంగన్‌వాడీల్లో సురక్షిత తాగు నీరు గగనం

సంతకవిటి మండలం కాకరాపల్లిలోని కేంద్రం- 1, 2లకు అందించిన శుద్ధజల యంత్రాలు గోడలకే పరిమితమయ్యాయి. 2022లో గత ప్రభుత్వం అందజేసిందని, ఇచ్చిన ఆరు నెలలు మాత్రమే పనిచేశాయని, తరువాత లీకై పనిచేయడం మానేశాయని నిర్వాహకులు చెబుతున్నారు. నియోజకవర్గంలో దాదాపు అన్నింటి పరిస్థితి ఇంతే.



సంతకవిటి: కాకరాపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గోడకే పరిమితమైన శుద్ధజల యంత్రం

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం..

అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసిన శుద్ధజల యంత్రాలు సక్రమంగా పనిచేయడం లేదు. విషయాన్ని పలుమార్లు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. మరోసారి తెలియజేస్తాం.

- టి.కనకదుర్గ, ఐసీడీఎస్ సీడీపీవో, రాజాం

మండలం	కేంద్రాలు	పనిచేయని పరికరాలు
సంతకవిటి	89	18
రాజాం	96	32
రేగిడి	85	23
వంగర	69	15

రాజాం నియోజకవర్గంలో మొత్తం కేంద్రాలు: 339 | ఏడు నెలలలోపు చిన్నారులు: 4,203 మంది | మూడేళ్లలోపు: 2,280 | బాలింతలు: 827 | గర్భిణులు: 847

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విద్యార్థులను అభినందిస్తున్న న్యాయమూర్తులు

రాజాం, న్యూస్‌టుడే: మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో రాజాంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జాతీయ న్యాయసేవా దినోత్సవం సందర్భంగా పోటీలు నిర్వహించినట్లు సీనియర్ సివిల్ జడ్జి కె.శారదాంబ తెలిపారు. సన్ స్కూల్ విద్యార్థులు బి.జోషిక, డి.వేదహర్షిత, విద్యానికేతన్ విద్యార్థిని బి.స్వప్నప్రియ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు సీనియర్ సివిల్ జడ్జి శారదాంబ, జూనియర్ సివిల్ జడ్జి కె.నైమిష శుక్రవారం బహుమతులు అందజేశారు.

ఎకరాకు 29 క్వింటాళ్ల దిగుబడి.. గజపతినగరం: గజపతినగరం రైతుసేవా కేంద్రం పరిధిలో శుక్రవారం వ్యవసాయాధికారులు పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. ఎకరాకు 29 క్వింటాళ్ల ధాన్యం వచ్చాయని, గతంలో కన్నా 4 క్వింటాళ్లు పెరిగాయని ఏవో కిరణ్‌కుమార్, గణాంక అధికారి ధనలక్ష్మి తెలిపారు. రెండు ప్రయోగాల సరాసరి 18.030 గ్రాములుగా ఉందని, ఈ లెక్కన ఎకరాకు 29-30 క్వింటాళ్ల మధ్య ఉంటుందన్నారు. బీమా కంపెనీ ప్రతినిధి గోపి, వ్యవసాయ సహాయకుడు అప్పలనాయుడు, రైతులు పాల్గొన్నారు.

కాలువ లేదు.. మురుగు పోదు

బొండపల్లి మండలంలోని దేవుపల్లి పద్మశాలి వీధిలో కాలువ అధ్వానంగా మారింది. వర్షం వస్తే నీరు ఇళ్లల్లోకి చేరుతోంది. తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి, పక్కా సీసీ కాలువ నిర్మించాలని కోరుతున్నారు. ఈ విషయం డిప్యూటీ ఎంపీడీవో రఘుపతిరావు వద్ద ప్రస్తావించగా.. కాలువ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, బొండపల్లి

అత్యవసరం.. అవస్థలమయం

గంట్యాడ మండలంలోని 108 వాహనాలకు నీడ కరవవుతోంది. ఉంచడానికి షెడ్లు లేక చెట్ల కింద ఉంచాల్సిన దుస్థితి. మరమ్మతులకు గురై మూలకు చేరుతున్నాయి. ఒక వాహనం తుప్పుపట్టగా.. ప్రస్తుతం మరొకటి పాడైంది. ఇప్పటికే రెండుసార్లు మరమ్మతులు చేశారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని, లేకుంటే అత్యవసరానికే ఇబ్బంది ఎదురవుతుందని ప్రజలు వాపోతున్నారు. విషయం ఉన్నతాధికారులకు నివేదించామని జిల్లా అంబులెన్స్‌ల మేనేజర్ మన్మథనాయుడు తెలిపారు. - న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

దుమ్ము రేగుతోంది సారూ..!

బొబ్బిలి మండలం పారాది వద్ద కాజ్‌వే పాడవడంతో భారీ వాహనాలు తెర్లాం గ్రామంలో నుంచి వెళ్తున్నాయి. దీంతో పలుచోట్ల గోతులు ఏర్పడి చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. తెర్లాం రామమందిరం దగ్గర గోతుల్లోని ఇసుక, దుమ్ము దుకాణాలు, ఇళ్లల్లోకి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికప్పుడు నీటితో తడుపుతున్నా.. ఇబ్బందులు తప్పడంలేదంటున్నారు. ఇబ్బందులు లేకుండా చూస్తామని ఆర్‌అండ్‌బీ ఏఈ అప్పలరాజు అన్నారు. - న్యూస్‌టుడే, తెర్లాం

20 ఏళ్లుగా అసంపూర్ణం..!

బొబ్బిలి పట్టణంలోని భైరవసాగరం వద్ద రజకుల కోసం దోబీఖానాలు నిర్మించేందుకు 20 ఏళ్ల కిందట పనులు ప్రారంభించారు. అప్పట్లో షెడ్లు వేసి వదిలేశారు. పైన రేకులు దొంగలు ఎత్తుకుపోయారు. ఇనుప ఊచలు ఉన్నాయి. అప్పట్లో రూ.5 లక్షల వరకు ఖర్చు చేసి వదిలేశారు. మిగులు పనులు చేసేందుకు నిధులు కేటాయించకపోవడంతో ఉన్నవి పాడయ్యాయి. దుస్తులు శుభ్రం చేసుకునేందుకు ప్రత్యామ్నాయం లేక ఇబ్బందులు పడుతున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని పుర కమిషనర్ రామలక్ష్మి తెలిపారు. - న్యూస్‌టుడే, బొబ్బిలి

రాళ్లువేసి వదిలేశారు..!

బొబ్బిలి- బలిజిపేట రహదారి నుంచి అన్నంనాయుడువలసకు వెళ్లే దారి అధ్వానంగా ఉంది. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. 2018లో ఏపీఆర్ఆర్‌పీ పథకంలో సుమారు రూ.80 లక్షలు మంజూరు చేశారు. కొంతవరకు పనులు చేసిన తర్వాత సార్వత్రిక ఎన్నికలు రావడంతో పనులు ఆగిపోయాయి. రాళ్లు వేసి వదిలేశారు. తర్వాత వచ్చిన వైకాపా పట్టించుకోలేదు. విషయం ప్రభుత్వానికి నివేదించామని, నిధులు మంజూరైతే పూర్తిచేస్తామని ఏఈ నాయుడు తెలిపారు. - న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)

బొబ్బిలి	80085 74367
గజపతినగరం	80085 74332
రాజాం	80085 74308
గరివిడి	80085 74348

? కె.వెలగాడ న్యూకాలనీకి వెళ్లే రోడ్డులో రాళ్లు తేలడంతో నడవలేకపోతున్నాం. - **స్థానికులు** ★ రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. - **కృష్ణమూర్తి, పీఆర్ ఏఈ** - న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

? రాజాం పట్టణంలోని గాయత్రీ కాలనీలో రాజాం- చీపురుపల్లి ప్రధాన రహదారి పక్కన చెత్త వేస్తున్నారు. దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. - **స్థానికులు** ★ పరిశీలించి, పరిష్కరిస్తాం. - **ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్** - న్యూస్‌టుడే, రాజాం పట్టణం

? ఆర్జీపేట ప్రాథమిక పాఠశాలకు విద్యుత్తు సరఫరా చేసే తీగలను చెట్ల మీదుగా వేయడంతో ప్రమాదకరంగా ఉంది. స్తంభాన్ని ఏర్పాటు చేయాలి. - **విద్యార్థుల తల్లిదండ్రులు** ★ పరిశీలించి, చర్యలు తీసుకుంటాం. - **ఎస్.విశ్వేశ్వరరావు, ట్రాన్స్‌కో ఏఈఈ** - న్యూస్‌టుడే, చీపురుపల్లి గ్రామీణం

సంక్షేమాధికారి కార్యాలయం మార్పు

స్పందన వందనం

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలిలోని సహాయ సాంఘిక సంక్షేమాధికారి కార్యాలయం కూలడానికి సిద్ధంగా ఉంది. దీనిపై ఈనెల 1న 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. అధికారులు స్పందించారు. ఇటీవల డీడీ అన్నపూర్ణమ్మ కార్యాలయాన్ని సందర్శించి, వెంటనే ఖాళీ చేయాలని ఆదేశించారు. శుక్రవారం ఐటీఐ కాలనీ సమీపంలో ఉన్న కళాశాల వసతిగృహంలోకి కార్యాలయాన్ని మార్చారు.

విచ్చలవిడి సంచారం.. ప్రమాదాలకు నిలయం

రాజాం పట్టణంలో రాత్రివేళల్లో పశువులు విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. పట్టణంలోని ప్రధాన కూడళ్లు, రహదారులపై పాగా వేస్తున్నాయి. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయాల్లో ప్రమాదాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో గాయాలపాలైన ఘటనలూ ఉన్నాయి. పశువులు గుంపులుగా ఉండడంతో సాయంత్రం వేళల్లో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోందని వాపోతున్నారు. యజమానులు పట్టించుకోకపోవడంతోనే ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయని చెబుతున్నారు. రహదారి మధ్యలో పాగా వేస్తుండడంతో పెద్ద వాహనాల కింద పడి మూగజీవులు కూడా మృత్యువాత పడుతున్నాయని వాపోతున్నారు. రాజాం- చీపురుపల్లి రహదారిలో సమస్య అధికంగా ఉందని, చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. విషయం కమిషనర్ శ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా.. సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. - న్యూస్‌టుడే, రాజాం పట్టణం

తహసీల్దారు కార్యాలయం ప్రారంభమెప్పుడో?

రేగిడి మండలం కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయ భవనం 2018లో రూ.90 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణం చేపట్టారు. ఏడేళ్ల పాటు పనులు నత్తనడకన సాగాయి. ఆరు నెలల క్రితమే భవనం పూర్తయింది. ప్రస్తుతం ఉన్న తహసీల్దారు కార్యాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వర్తిస్తున్నారు. కొత్త కార్యాలయం ఎప్పుడు పూర్తవుతుందా అని ఎదురు చూశారు. ఎట్టకేలకు పూర్తయినా ప్రారంభానికి నోచుకోవడంలేదు. అందుబాటులో భవనం ఉన్నా.. వినియోగించలేని దుస్థితి. శిథిల భవనంలోనే ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా వినియోగంలోకి తీసుకొచ్చి, ఇక్కట్లు తీర్చాలని కోరుతున్నారు. విషయం తహసీల్దారు జేతు నాగభూషణం వద్ద ప్రస్తావించగా.. భవనాన్ని అప్పగించేందుకు సిద్ధంగా ఉన్నామని, ఉన్నతాధికారులకు పలుమార్లు చెప్పామని తెలిపారు. - న్యూస్‌టుడే, రేగిడి

రహదారి ప్రమాదంలో రాజాంవాసి మృతి

రాజాం: రాజాం పట్టణంలోని చినరెల్లి వీధి ప్రాంతానికి చెందిన యువకుడు జంపా అయ్యతరావు(32) తగరపువలస వద్ద జరిగిన రహదారి ప్రమాదంలో గురువారం మృతిచెందారు. సైకిల్‌పై వస్తుండగా.. పారిశ్రామిక బస్సు ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతదేహాన్ని శుక్రవారం రాజాం తీసుకొచ్చారు. తల్లి మంగమ్మ, కుటుంబ సభ్యులు బోరున విలపించారు.

హత్యకేసులో నిందితుడి అరెస్టు

మెంటాడ: కొండలింగాలవలస పంచాయతీ పోడవలస నివాసంలో ఈనెల 3న జరిగిన పెదరాపు పైడిరాజు హత్యకు సంబంధించి అదే గ్రామానికి చెందిన పోయిని మహేష్‌ను గురువారం రాత్రి అరెస్టు చేసినట్లు ఆండ్ర ఎస్సై కె.సీతారాం తెలిపారు. తన తల్లితో కలిసి ఉండటాన్ని చూసి ఆగ్రహంతో పైడిరాజుని కొట్టి చంపినట్లు నిందితుడు తెలిపినట్లు పేర్కొన్నారు.

అతివేగంతో అదుపుతప్పిన వ్యాను

రేగిడి: రేగిడి మండలం శిర్లాం సమీపంలో శుక్రవారం పాలకొండ నుంచి విజయనగరం వెళ్తున్న ఖాళీ వ్యాను అదుపుతప్పి రహదారి పక్కకు దూసుకుపోయింది. అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. చోదకుడు సురక్షితంగా బయటపడ్డారు. రహదారి పక్కన కూరుకుపోయిన వ్యానును ట్రాక్టరు, పొక్లెయిన్ సాయంతో రహదారిపైకి తెచ్చారు. ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై బాలకృష్ణ తెలిపారు.

16న మహా సమ్మేళనం

చీపురుపల్లి గ్రామీణం: శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలం కృష్ణాపురంలో ఈ నెల 16న జరిగే 20వ హిందూ ధార్మిక మహా సమ్మేళనానికి అంతా ఆహ్వానితులేనని ఆనందాశ్రమ పీఠాధిపతి శ్రీనివాసానంద సరస్వతి తెలిపారు. సంబంధిత ఆహ్వాన పత్రికలను కర్లాం రమణ మహర్షి ఆశ్రమంలో పలువురికి అందజేశారు.

వ్యవసాయ సహాయకుడికి నోటీసులు

రేగిడి: రేగిడి మండలం అంబాడ వ్యవసాయ సహాయకుడు ప్రశాంత్‌కు శుక్రవారం షోకాజ్ నోటీసు ఇచ్చినట్లు మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరావు తెలిపారు. విధుల్లో బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నారని, రైతులకు అందుబాటులో ఉండడంలేదనే కారణంతో షోకాజ్ ఇచ్చామన్నారు.

పాఠశాలకు సాయం

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: పెంట గ్రామానికి చెందిన అవాల నారాయణరావు కుమారుడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి సాయికుమార్ ఉన్నత పాఠశాలకు తనవంతు సాయం అందించారు. ఆవరణలో ఏర్పాటు చేయడానికి దీపాలు, విద్యార్థుల సైకిల్ షెడ్డు నిర్మాణానికి రూ.20 వేలు ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాలరావుకు అందజేశారు.

పోటీలతోనే నైపుణ్యాలు మెరుగు

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: పోటీలతోనే విద్యార్థుల్లో నైపుణ్యాలు మెరుగుపడతాయని గోసం రక్షణ సమాఖ్య కార్యవర్గ సభ్యుడు లోగిశ రామకృష్ణ అన్నారు. శుక్రవారం లక్కిడాం రావివలస కూడలిలోని దేదిప్య ఆంగ్లమాధ్యమ పాఠశాలలో వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శులు కీలక పాత్ర పోషించాలి

మాట్లాడుతున్న డీపీవో హేమసుందరరావు

రాజాం గ్రామీణం, న్యూస్‌టుడే: పంచాయతీల అభివృద్ధిలో కార్యదర్శులు కీలకపాత్ర పోషించాలని డీపీవో కె.హేమసుందరరావు అన్నారు. రాజాం మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. పంచాయతీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషిచేయాలన్నారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం తదితర సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. స్వర్ణ పంచాయతీ, స్వామిత్వ తదితర సర్వేలు పక్కాగా చేపట్టాలన్నారు. ఎంపీడీవో శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్ అమలు తీరు పరిశీలన

ఎంఆర్ అగ్రహారంలో దరఖాస్తులు పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి వీటీ రామారావు

తెర్లాం, న్యూస్‌టుడే: కలెక్టర్ ఆదేశాలతో ప్రత్యేకాధికారి వీటీ రామారావు ఎంఆర్ అగ్రహారం, తెర్లాం, ఆమిటి సచివాలయాల్లో పీజీఆర్ఎస్ అమలు తీరును శుక్రవారం పరిశీలించారు. పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా సచివాయాల పరిధిలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, పరిష్కరించిన వివరాలు సిబ్బందిని అడిగారు. తహసీల్దారు జి.హేమంత్‌కుమార్, ఎంపీడీవో రేగి రాంబాబు, ఎస్సై సాగర్‌బాబు తదితరులు ఉన్నారు.

మెంటాడను విజయనగరంలో కొనసాగించాలి

మెంటాడ, న్యూస్‌టుడే: మెంటాడ మండలాన్ని ప్రస్తుతం ఉన్న విజయనగరం జిల్లాలోనే కొనసాగించేందుకు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. మెంటాడను పార్వతీపురం మన్యంలో కలిపితే ఎదురయ్యే ఇబ్బందులను శుక్రవారం రాత్రి జేఏసీ సమావేశంలో మాట్లాడారు. అన్ని పార్టీలకు చెందిన నాయకులు అమరావతిలో మంత్రి సంధ్యారాణిని, ఉపసంఘంలోని మంత్రులు, ముఖ్యమంత్రిని కలిసేందుకు నిర్ణయించారు. ఈ సమావేశంలో తెదేపా, భాజపా, వైకాపా, జనసేన నాయకులు, పలు గ్రామాలకు చెందిన యువత పాల్గొన్నారు.

భాస్కరనాయుడు పుట్టినరోజు వేడుకలు

విజయనగరం అర్బన్: తెదేపా గంట్యాడ మండలాధ్యక్షుడు కొండపల్లి భాస్కరనాయుడు పుట్టినరోజు వేడుకలు శుక్రవారం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. మంత్రి కేకు కోసి భాస్కరనాయుడుకు తినిపించారు. అనంతరం పార్టీ నాయకులు గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండపల్లి కొండలరావు, అల్లు విజయకుమార్, కళ్లెంపూడి జగన్నాథరావు, చిన రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లపై శిక్షణ

వంగర: మండలంలో 12 ఆర్ఎస్‌కేల ద్వారా ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించనున్నట్లు తహసీల్దారు పి.రామారావు తెలిపారు. శుక్రవారం మండల పరిషత్తు కార్యాలయంలో సాంకేతిక సహాయకులు, డేటాఎంట్రీ ఆపరేటర్లు, వీఏఏలకు శిక్షణ నిర్వహించారు. రైతులకు సమస్యలుంటే జిల్లా కంట్రోల్ రూం నంబరు 89789 75284కు సంప్రదించవచ్చాన్నారు.

వందేమాతరం.. పలికే అందరం

న్యూస్‌టుడే బృందం: వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బొబ్బిలి, రాజాం, గజపతినగరం, చీపురుపల్లి నియోజకవర్గాల్లో శుక్రవారం పాఠశాలలు, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని వందేమాతరం ఆలపించారు. వందేమాతరం, దేశపటం రూపాల్లో కూర్చొని దేశభక్తి చాటారు.

వందేమాతరం రూపంలో పెదనడిపల్లి విద్యార్థులు

చీపురుపల్లిలో మానవహారంగా విద్యార్థులు, పోలీసులు

స్కౌట్స్ అండ్ గైడ్స్ దినోత్సవం

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: పిరిడి ఉన్నత పాఠశాలలో భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ 75వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. స్కౌట్ మాస్టర్ జయ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. 75 నంబరు రూపంలో విద్యార్థులు కూర్చున్నారు. స్కౌట్స్ విద్యార్థులకు ఏకరూప దుస్తులను సర్పంచి వరలక్ష్మి చేతులమీదుగా అందజేశారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పరిసరాలు శుభ్రం చేశారు. హెచ్‌ఎం మధుసూదనరావు పాల్గొన్నారు.

రైతులకు ఉపయోగపడేలా పనులు

బాడంగి: ఉపాధిహామీ క్లస్టర్ ఏపీడీ చంద్రకుమారి శుక్రవారం బాడంగి మండలం ముగడ, భీమవరంలో పర్యటించారు. కంపోస్ట్ పిట్స్, మినీ గోకులం పనులను పరిశీలించారు. అనంతరం సాంకేతిక సహాయకులతో సమావేశం నిర్వహించారు. అన్ని గ్రామాల రైతులకు ఉపయోగపడేలా పనులు చేపట్టాలని సూచించారు. ఏపీవో సాయిరాం, జేఈ హరినారాయణ పాల్గొన్నారు.

మహిళలకు అవగాహన అవసరం

కొటారుబిల్లికూడలి (గంట్యాడ), న్యూస్‌టుడే: ఆదాయ, వ్యయాలపై ప్రతి మహిళ అవగాహనతో ఉండాలని, అందులో భాగంగానే 'మన డబ్బులు- మన లెక్కలు' అంశంపై శిక్షణ ఇస్తున్నామని డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కొటారుబిల్లి కూడలిలోని మండల సమాఖ్య భవనంలో శిక్షణ నిర్వహించారు. ★ **సంతకవిటి, గరివిడి:** సంతకవిటి ఏపీఎం దదికుమార్, గరివిడి ఏపీఎం ధనలక్ష్మి వీఓఏ, సంఘ సభ్యులకు యాప్‌పై శిక్షణ ఇచ్చారు. ★ **మెంటాడ, రేగిడి:** డీఆర్‌డీఏ డీపీఎం ఎ.చిరంజీవి మహిళా సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. సభ్యులు 20 సంఖ్యల ఐడీ నంబరుతో తమ లెక్కలు తెలుసుకొనే వీలుంటుందన్నారు.

రేగిడి: డౌన్‌లోడ్ చేసిన యాప్ చూపుతున్న మహిళలు

క్యాన్సర్‌పై అవగాహన

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి సామాజిక ఆసుపత్రిలో వైద్య సిబ్బంది శుక్రవారం క్యాన్సర్‌పై అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. క్యాన్సర్ లక్షణాలు ప్రాథమికంగా ఎలా గుర్తించాలో సీహెచ్‌సీ ఇన్‌ఛార్జి శశిభూషణరావు వివరించారు. అధునాతన వైద్యం అందుబాటులోకి వచ్చిందని, భయపడాల్సిన పని లేదన్నారు. సిబ్బంది పాల్గొన్నారు. ★ **రామభద్రపురం:** నాయుడువలస గ్రామంలో సర్పంచి ఎన్.లక్ష్మి, రోటరీ జిల్లా అధ్యక్షుడు జేసీ రాజు ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

విధుల్లో అలసత్వం తగదు.. గజపతినగరం: ప్రభుత్వం సూచించిన పనుల్లో అలసత్వం ఉండకూడదని ఇన్‌ఛార్జి తహసీల్దారు శోభారాణి శుక్రవారం వీర్వోలకు సూచించారు. నిర్ణీత గడువు దాటిన దస్త్రాలను వెంటనే పరిష్కరించాలన్నారు.

పనుల్లో నాణ్యత ఉంటేనే బిల్లులు

కొలతలు వేస్తున్న అధికారులు

గజపతినగరం, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పథకం నిధులతో గ్రామాల్లో చేసిన సీసీ రోడ్లు, డ్రైన్‌ల పనుల నాణ్యతను అధికారులు గురువారం తనిఖీ చేశారు. క్వాలిటీ కంట్రోల్ డీఈఈ రమణమోహన్, మండల ఇంజినీరింగ్ అధికారి, సచివాలయ ఇంజినీరింగ్ సహాయకుడు సంతకవిటిలో వేసిన రోడ్డుకు కొలతలు వేశారు. 90 శాతం బిల్లులు ఇప్పటికే చెల్లించామని, మిగతావి పనుల నాణ్యతా ప్రమాణాల పరిశీలన ఫలితాల ఆధారంగా చెల్లిస్తామన్నారు. మండలంలో రూ.5 కోట్ల విలువైన పనులు జరిగాయని, అన్నింటినీ పరిశీలిస్తామన్నారు. మండల ఇంజినీరింగ్ అధికారి అప్పలనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

బంగారమ్మ ఆలయ ప్రారంభోత్సవం

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: గడసాం గ్రామంలో నిర్మించిన బంగారమ్మతల్లి ఆలయ ప్రారంభోత్సవం మూడు రోజుల పాటు నిర్వహించారు. శుక్రవారం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పాల్గొని వేద పండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, జనసేన పీఏసీ సభ్యురాలు పడాల అరుణ, పి.రఘువర్మ అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. పెదమానాపురం, ఎస్.బూర్జవలస ఎస్సైలు జయంతి, రాజేష్ బందోబస్తు నిర్వహించారు.

రహదారి పనులకు మోక్షం.. దత్తిరాజేరు: పోరలి నుంచి గడసాం, జిన్నాం మీదుగా గజపతినగరం వరకు తారు రోడ్డు పనులకు మోక్షం లభించింది. మూడేళ్ల కిందట ప్రారంభించిన 20 కి.మీల పనులు గజపతినగరం నుంచి ఆరు కి.మీల దూరంలో ఉన్న ఎస్.లింగాలవలస వరకు చేసి వదిలేశారు. ఎట్టకేలకు వారం నుంచి పోరలి వద్ద రోడ్డుకు ఇరువైపులా సిమెంటు కాలువ పనులు చేపడుతున్నారు.

(c) eenadu

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

ప్రాధాన్యక్రమంలో పనులు చేయాలి

రంగులతో రూపొందించిన మ్యాప్‌లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: గ్రామ సభల్లో తీర్మానించిన ఉపాధి పనులను ప్రాధాన్యక్రమంలో చేపట్టాలని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి సూచించారు. ఖాసాపేటలో ఏపీవో విజయలక్ష్మి, ఈసీ వరలక్ష్మి ఆధ్వర్యంలో రూపొందించిన సీజనల్ మ్యాప్, సోషల్, రిసోర్స్, క్యాలెండర్‌ను పరిశీలించారు. 2026-27 ఏడాదిలో చేపడుతున్న పనులను వివరించారు. గ్రామానికి రూ.2 కోట్లు పైబడి ఖర్చు చేస్తామన్నారు.

పాఠశాల వార్షిక తనిఖీ

వేపాడ, న్యూస్‌టుడే: మండలం పరిధిలోని జాకేరు ప్రాథమిక పాఠశాలను ఎంఈవో పి.బాల భాస్కరరావు శుక్రవారం తనిఖీ చేశారు. బడి పరిసరాలు, తరగతి గదులు, పెరటి తోట, మరుగుదొడ్లను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. మధ్యాహ్న భోజనం అమలు తీరు పర్యవేక్షించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. సీఆర్‌పీ రాంప్రసాద్, ఉపాధ్యాయులు తాతంనాయుడు, రమణమూర్తి పాల్గొన్నారు.

వక్తృత్వంలో లాస్య ప్రతిభ

జరజాపుపేట(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: గురజాడ అప్పారావు వర్ధంతి సందర్భంగా గురజాడ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో విజయనగరంలో శుక్రవారం జిల్లాస్థాయి వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న జరజాపుపేట ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎం.లాస్య ప్రతిబ చూపి ప్రథమ స్థానంలో నిలిచింది. విద్యార్థిని హెచ్‌ఎం కామేశ్వరి, ఉపాధ్యాయులు అభినందించారు.

నల్ల జెండాలతో నిరసన

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: రెవెన్యూ అధికారులు జిందాల్ యాజమాన్యంతో కలిసి తమను మోసం చేసేందుకు యత్నిస్తున్నారని నిర్వాసితులు ఆరోపించారు. శుక్రవారం బొడ్డవరలో నల్ల జెండాలు చేతబట్టి నిరసన తెలిపారు. భూములు కోల్పోయిన రైతులకు 18ఏళ్ల తర్వాత పరిహారం తీసుకోవాలని ఒత్తిడి తెస్తున్నారన్నారు. కిల్తంపాలెం పంచాయతీలో భూములు కోల్పోతే పెదఖండేపల్లిలో రహస్య సమావేశం ఏర్పాటు చేయడంపై అనుమానాలకు తావిస్తోందన్నారు.







వారధి రాదు.. వెతలు తీరవు.!

జామి మండలం తానవరం, విజినిగిరి గ్రామాల మధ్య గోస్తనీ నదిపై వంతెన లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాలకు నది పొంగుతూ రాకపోకలకు అడ్డంకి ఏర్పడుతోంది. తానవరం గ్రామస్థులు వివిధ పనుల కోసం విజినిగిరిలోని సచివాలయానికి వెళ్తుంటారు. 10 కి.మీ. ప్రయాణించి వెళ్లాల్సి వస్తోంది. వంతెన ఉంటే 250 మీటర్లు ప్రయాణిస్తే చేరుకోవచ్చు. దీనివల్ల ఎస్.కోట, గంట్యాడ మండలాలకు ప్రయోజనం ఉందని, నిర్మించాలని కోరుతున్నారు. పీఆర్ డీఈ స్వామినాయుడు మాట్లాడుతూ నీటి ప్రవాహం తగ్గితే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. –న్యూస్‌టుడే, జామి

విరిగిన పలకలు.. రాకపోకలకు ఇక్కట్లు

ఎస్.కోట పట్టణంలోని బర్మాకాలనీలో సామాజిక భవనం పక్కన కల్వర్టుపై ఉన్న పలకలు విరిగిపోయాయి. రంధ్రాలు కావడంతో పలకల మధ్య ఖాళీలు ఏర్పడ్డాయి. దీంతో రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. రాత్రిళ్లు ద్విచక్ర వాహనాలు వీటిల్లో చిక్కుకుని ప్రమాదానికి గురవుతున్నాయి. పరిశీలించి చర్యలు తీసుకుంటామని పంచాయతీ ఈవో అనురాధ తెలిపారు. – న్యూస్‌టుడే, ఎస్.కోట

లెక్కచేయరు.. ఆక్రమణలు ఆపరు

శృంగవరపుకోట పట్టణంలోని జాతీయ రహదారిలో ఆక్రమణలు ఆగడం లేదు. గతంలో ఆక్రమణల కారణంగా వర్షం కురిస్తే రోడ్డు జలమయమయ్యేది. దీంతో వాటిని తొలగించి కాలువ నిర్మాణం చేపట్టారు. కానీ కొందరు నిబంధనలు బేఖాతరు చేస్తూ మళ్లీ ఆక్రమణలకు తెరలేపారు. కాలువ కనిపించకుండా చదును చేసి దిమ్మలు వేస్తున్నారు. దీనివల్ల పూడికతీతకు ఇబ్బందులు తప్పవు. దీనిపై పంచాయతీ ఈవో అనురాధ వద్ద ప్రస్తావించగా రోడ్డుపై మెట్లు నిర్మించిన వారిని గుర్తించామని, నోటీసులు ఇస్తున్నామన్నారు. ఆపకుంటే తొలగిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, ఎస్.కోట

ఈ రహదారులపై ప్రయాణమెలా?

విజయనగరం మండలం చిల్లపేట నుంచి దుప్పాడ, ఉడా కాలనీ, పాలనగర్‌కు వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతలమయం కావడంతో ప్రజలు, వాహన చోదకులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వం ఈ రోడ్డును పూర్తిగా విస్మరించింది. రహదారి నిర్మించి, సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నా ప్రయోజనం కనిపించట్లేదు. సమస్యను ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్తామని ఎంపీడీవో జి.వెంకటరావు తెలిపారు.

– న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

మరుగున పడేశారు!

నగరపాలక సంస్థలో 79 మురికివాడల్లో ఎక్కువ మంది సామాజిక మరుగుదొడ్లపైనే ఆధారపడుతున్నారు. నిర్వహణలేక పాడైనా పట్టించుకోవడం లేదు. దీంతో నిరుపయోగంగా మారాయి. రెండేళ్ల కిందట రూ.కోటితో 48 వరకు బాగు చేసినా ప్రారంభించక ఇబ్బంది కలుగుతున్నాయి. 50వ డివిజన్ పరిధిలోని రాళ్లమాలపల్లిలో ఈ పరిస్థితి ఉంది. ప్రస్తుతం పనులు చేస్తున్నామని, పూర్తయ్యాక వినియోగంలోకి తెస్తామని కమిషనరు పి.నల్లనయ్య తెలిపారు. – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపక దినోత్సవం

భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పూల్‌బాగ్‌లోని ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో వ్యవస్థాపకులు బేడన్ పావెల్, ఆలివ్ క్లారా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిన్నంనాయుడు, కమిషనర్ విజయకుమార్, నాగేశ్వరరావు, ప్రవీణ్‌కుమార్, ఎస్ఎస్ దొర పాల్గొన్నారు. –న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్

శిరస్త్రాణం లేని ప్రయాణం ప్రమాదకరం

ర్యాలీలో పాల్గొన్న న్యాయమూర్తి విజయ చందర్

కొత్తవలస, న్యూస్‌టుడే: శిరస్త్రాణం లేని ప్రయాణం ప్రమాదకరమని, చట్టరీత్యా నేరమని జూనియర్ సివిల్ జడ్జి డా.ఎస్.విజయ చందర్ అన్నారు. శుక్రవారం కొత్తవలసలో న్యాయవాదులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మద్యం తాగి, లైసెన్సు లేకుండా వాహనాలు నడపొద్దన్నారు. ఏజీపీ ఎం.వి.ఎస్.గిరిబాబు, సీనియర్ న్యాయవాదులు ఎన్.శ్రీరామమూర్తి, సీహెచ్.ఆర్.ప్రసాద్, డి.శ్రీనివాస్, నాయుడు, సీఐ సీహెచ్.షణ్ముఖరావు పాల్గొన్నారు.

తుపాను గాయాలు.. చీకట్లో బతుకులు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే

మొంథా తుపాను ప్రజలతోపాటు ప్రభుత్వానికీ తీవ్ర నష్టం మిగిల్చింది. నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధి జరజాపుపేట, నెల్లిమర్ల ప్రాంతాల్లో విద్యుద్దీపాలు మరమ్మతులకు గురయ్యాయి. అంధకారం నెలకొనడంతో గ్రామీణ ప్రాంతాలతోపాటు నగరవాసులూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

మరమ్మతులకు గురైన 200 విద్యుద్దీపాలు

థామస్‌పేటలో స్తంభానికి వేలాడుతున్న దీపం

రూ.3 లక్షలతో టెండర్లు

ఈ రెండు ప్రాంతాల్లో 1400 వరకు దీపాలు ఉన్నాయి. ఇందులో 200 వరకు పాడయ్యాయి. వీటితోపాటు కొత్తగా 300 వరకు కొనుగోలు చేసేందుకు రూ.3 లక్షలతో టెండర్లకు ప్రతిపాదనలు చేస్తున్నారు. స్తంభాలకు అమర్చే సామగ్రి కొనుగోలుకు ప్రణాళికలు రూపొందించారు. టెండర్లు సాంకేతిక ఆమోదానికి ఉన్నతాధికారులకు పంపించినట్లు అధికారులు చెప్పారు. వార్డుకు 20 చొప్పున కేటాయిస్తున్నారు. నెల్లిమర్ల ప్రధాన రహదారి, గాంధీనగర్ కాలనీ, బైరెడ్డివీధి, థామస్‌పేట, లక్ష్మీదేవిపేట, బీసీ కాలనీ, జరజాపుపేట ప్రధాన రహదారి, జగనన్న కాలనీ ప్రాంతాల్లో విద్యుత్తు దీపాలు మరమ్మతులయ్యాయి.

బాగు చేస్తున్నాం..

పాడైనవి గుర్తించి మరమ్మతులు చేపడుతున్నాం. అన్ని ప్రాంతాల్లోనూ కొత్తవి ఏర్పాటు చేసేందుకు టెండర్లు పిలిచాం. పూర్తయితే దీపాలు వేస్తాం. నగరవాసులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం.

- పి.జయరాం (కమిషనర్), శివకుమార్ (ఏఈ), నగర పంచాయతీ

పోలీసు కుటుంబానికి 'చేయూత'

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: పోలీసు శాఖలో పోలీసు కంట్రోల్ రూమ్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేసి, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎస్.సత్యనారాయణ కుటుంబానికి 'చేయూత' అందించేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది అందించిన రూ.1,48,000 చెక్కును అతని సతీమణి ఎస్.త్రివేణికి శుక్రవారం పోలీసు కార్యాలయంలో ఎస్పీ ఏఆర్ దామోదర్ అందజేశారు. పోలీసు ఉద్యోగుల కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సభ్యత్వం ఉన్నందుకు ఖర్చుల నిమిత్తం రూ.30వేల చెక్కు, సొసైటీలో దాచుకున్న రూ.1,05,906 చెక్కులను కూడా ఇచ్చారు. ఏవో శ్రీనివాసరావు, సూపరింటెండెంటు రామకృష్ణ, అడ్‌హక్ కమిటీ అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న ఎస్పీ ఏఆర్ దామోదర్

ప్రజాదర్బార్‌కు వినతుల వెల్లువ

భోగాపురం/డెంకాడ, న్యూస్‌టుడే: భోగాపురం మండలం పోలిపల్లిలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు తన ఇంటి వద్ద ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. భూ సమస్యలు, ఎయిర్‌పోర్టు నిర్వాసితుల ఫిర్యాదులు, సీసీ రోడ్లు, కాలువలు తదితర సమస్యలు వచ్చాయన్నారు. ఉన్నతాధికారులకు తెలియజేసి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. * వేపాడ: తహసీల్దారు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే లలిత కుమారి వినతులు స్వీకరించారు. మొత్తంగా 198 అర్జీలు వచ్చినట్లు ఆమె తెలిపారు. ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, జడ్పీటీసీ సభ్యుడు శానాపతి అప్పలనాయుడు, తహసీల్దారు రాములమ్మ, ఎంపీడీవో సూర్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజా దర్బార్‌లో సమస్యలు తెలుసుకుంటున్న బంగార్రాజు

చెత్త తొలగింది

నగరంలోని జొన్నగుడ్డి పాఠశాల వద్ద పేరుకుపోయిన చెత్తను పారిశుద్ధ్య సిబ్బంది తొలగించారు. విద్యార్థులు ఉండే పాఠశాల కావడంతో చెత్త వల్ల అపరిశుభ్రత నెలకొందనే ఫిర్యాదులు వచ్చాయి. 'ఈనాడు'లో ఈనెల 6వ తేదీన 'ఖర్చు రూ.28 కోట్లు.. చెత్తకదలితే ఒట్టు' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి చర్యలు తీసుకున్నారు. – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

స్పందనకు వందనం

దీపాలు వెలిగాయ్

స్థానిక పూల్‌బాగ్ హనుమాన్‌నగర్, బాబామెట్ట ద్వారకానగర్‌లలో వీధి దీపాలను సిబ్బంది వెలిగే విధంగా చర్యలు తీసుకున్నారు. ఏఈ ప్రవంతి దృష్టికి సమస్యను తీసుకెళ్లగా స్పందించి చర్యలు తీసుకున్నారు.

– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

అయ్యప్పకు పూజలు..

వేపాడ, న్యూస్‌టుడే: మండలంలోని అరిగిపాలెంలో అయ్యప్ప సన్నిధానం పూజ గురువారం రాత్రి వైభవంగా నిర్వహించారు. విశాఖ, విజయనగరం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో గురుస్వాములు దమ్ములూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ఎంపీ జన్మదిన వేడుకలు

కలిశెట్టికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ బంగార్రాజు

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: విజయనగరం పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు జన్మదిన వేడుకలు శుక్రవారం కొప్పెర్ల అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో నిర్వహించారు. కేకు కోసి విద్యార్థులకు పంచి పెట్టారు. రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు, విశాఖ ఉత్తర తెదేపా పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులంతా లక్ష్యం వైపు అడుగులు వేయాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. తెదేపా సీనియర్ నాయకులు మహంతి చిన్నంనాయుడు, కంది చంద్రశేఖర్, మహంతి శంకరరావు, కర్రోతు సత్యనారాయణ, ఆకిరి ప్రసాద్, పల్లె భాస్కరరావు, గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సేవా భావంతో ముందుకెళ్లాలి

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: విద్యార్థులు సేవాభావంతో ముందుకెళ్లాలని ఎంపీడీవో సతీష్ అన్నారు. డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2 వారోత్సవాలు శుక్రవారం ముగిశాయి. వారం పాటు నిర్వహించిన కార్యక్రమాలపై సమీక్షించారు. హెచ్ఎం జగదీశ్వరరావు, ప్రిన్సిపల్ సీహెచ్ కేశవరావు, పీవో చల్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దుర్గమ్మకు గజమాల అలంకరణ

కొత్తవలస, న్యూస్‌టుడే: దేవాడకి సమీపంలోని తోటలో కొలువైన దుర్గమ్మను శుక్రవారం రూ.10 వేల విలువైన భారీ గజమాలతో అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. మహాలక్ష్మిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

సహస్ర దీపాలంకరణ

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలో శుక్రవారం సహస్ర దీపాలంకరణ చేపట్టారు. స్వామివారికి ప్రాతఃకాలార్చన, బాలభోగం నిర్వహించారు. సాయంత్రం ఉత్సవమూర్తులను పల్లకీలో ఊరేగించి, కాలక్షేప మండపంలో ఉంచి దీపాలంకరణ చేశారు. – న్యూస్‌టుడే, నెల్లిమర్ల

'ఈ-నారీ'లకు శిక్షణ

కొత్తవలస, న్యూస్‌టుడే: మొబైల్ బుక్ కీపింగ్ విధానంపై మండలంలో ఎంపికచేసిన ఈ నారీలకు శిక్షణ చేపట్టినట్లు వెలుగు ఏపీఎం వెంకరమణ తెలిపారు. గురు, శుక్రవారాల్లో 183 మందికి 'మన డబ్బులు - మన లెక్కలు'పై శిక్షణ ఇచ్చామన్నారు. సమావేశాల నిర్వహణ, పుస్తకాలు రాయడం, యాప్ డౌన్లోడ్, రుణాలు, చెల్లింపులు తదితరాలపై అవగాహన కల్పించారు. మండల సమాఖ్య కోశాధికారి వై.అశ్విని, సీసీలు అప్పలనాయుడు, భారతి, అప్పలస్వామి, పద్మావతి పాల్గొన్నారు.

అభివృద్ధిలోనూ శివారే.!

– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

విజయనగరం నగరపాల సంస్థ పరిధిలోని శివారు కరకవలస కాలనీలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. కనీస మౌలిక సదుపాయాలేక నివాసితులు అష్టకష్టాలు పడుతున్నారు. సుమారు 500 కుటుంబాలు నివసిస్తున్న ఈ కాలనీ ఏర్పడి ఏళ్లు గడిచినా అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోయింది.

అధ్వానంగా ఉన్న కరకవలస కాలనీ రహదారి

దోమలతో సావాసం..

కాలనీలో ఏ ఒక్క వీధిలోనూ కాలువలు, రహదారులు నిర్మించలేదు. మురుగు ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. దోమలు, దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. రోగాలబారిన పడుతున్నామని వాపోతున్నారు. కనీసం వాడుక నీరు పోయేందుకు మార్గం లేదు. దీనికితోడు తుప్పలు, పనికిరాని మొక్కలు పెరిగిపోయాయి. దీంతో విష సర్పాలు, కీటకాలు ఆవాసాల్లోకి వచ్చేస్తున్నాయి. వీధిలైట్లు పాడై కాలనీలో చిమ్మ చీకట్లు అలముకున్నాయి. తాగునీటి సదుపాయం లేదు. అయ్యన్నపేట నుంచి క్యాన్ల ద్వారా తెచ్చుకుంటున్నారు. మట్టి రోడ్లు కావడంతో వర్షాలకు బురదగా మారుతున్నాయి. వాహనదారులు, పాదచారులు ఇక్కట్లు పడుతున్నారు.

వాహనాలు రావడం లేదు..

కళాశాల నుంచి ఇంటికి వచ్చే సమయంలో రోడ్డు లేక కాలనీ వరకు ఆటోలు రావడం లేదు. రెండు కిలోమీటర్లు నడవాల్సిన పరిస్థితి. వీధి దీపాలు లేకపోవడంతో చీకట్లో ఇబ్బందులు పడుతున్నాం. – రాజేశ్వరి, విద్యార్థిని

ఉత్తమ ఫలితాలు సాధించాలి

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులంతా పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని డిప్యూటీ డీఈవో కె.వెంకటరమణ సూచించారు. శుక్రవారం పారసాం ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఏయే సదుపాయాలు ఉన్నాయో పరిశీలించారు. అనంతరం దస్త్రాలను తనిఖీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు సిద్ధాంతం త్రినాథరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

24 మందిపై బైండోవర్ కేసులు

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: మద్యం విక్రయాలు చేస్తున్న 24 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసి న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టినట్లు ఆబ్కారీ శాఖ సర్కిల్-1 సీఐ కె.మన్మథరావు శుక్రవారం తెలిపారు. ఒక్కొక్కరికి రూ.2 లక్షలు చొప్పున బైండోవరు చేసి విడిచిపెట్టామని, మళ్లీ వారు మద్యం విక్రయిస్తే తదుపరి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

విజయనగరం పట్టణం	80089 02900
విజయనగరం గ్రామీణం	80085 74317
ఎస్.కోట	8008574326
భోగాపురం	70959 54646

?: పైడిమాంబ కాలనీలో మూడు నెలలు, లక్ష్మీగణపతికాలనీ-3 పవన పుత్ర రెసిడెన్సీ వద్ద 15 రోజుల నుంచి వీధి దీపాలు వెలగడం లేదు. **- స్థానికులు** ★ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. **- ప్రవంతి, ఏఈ, నగరపాలక సంస్థ**

?: బాబామెట్ట ద్వారకానగర్-1లో చెట్ల కొమ్మలు విద్యుత్తు తీగలను తాకుతున్నాయి. **- స్థానికులు** ★ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- త్రినాథరావు, ఈఈ, విద్యుత్తు శాఖ**

?: స్థానిక సింహాద్రినగర్‌లో నెలరోజుల నుంచి పైడిమాంబ కాలనీలో మూడు నెలలు, లక్ష్మీగణపతికాలనీ-3 పవన పుత్ర రెసిడెన్సీ వద్ద 15 రోజుల నుంచి వీధి దీపాలు వెలగడం లేదు. **- స్థానికులు**

★ అక్కడ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. **- ప్రవంతి, ఏఈ, నగరపాలక సంస్థ**

?: అలకనందకాలనీలో పందుల సంచారం ఎక్కువగా ఉంది. **- స్థానికులు** ★ నియంత్రణ చర్యలు తీసుకుంటాం. **- పి.నల్లనయ్య, కమిషనరు**

– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

పింఛను ఇప్పించరూ..

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: నగరంలో మంచినీటి సమస్యలు, మౌలిక సదుపాయాలు, ఇంటిపట్టాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలువురు ఎమ్మెల్యే అదితి గజపతిరాజును కలిసి వినతిపత్రాలు అందజేశారు. అశోక్‌బంగ్లాలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆమెను కలిసి సమస్యలు వివరించారు. దివ్యాంగులపైన తన ఇద్దరు పిల్లలకు పింఛను ఇప్పించాలని 50వ వార్డు రాళ్లవీధికి చెందిన అప్పారావు కోరారు. దివ్యాంగుల పాఠశాలలో చదువుతున్న వారిని సదరంలో వైద్యులు పరీక్షించి 75 శాతం వైకల్యం నిర్ధారించినా పింఛను రావడం లేదని వాపోయారు. తానూ దివ్యాంగుడినని, అనారోగ్యం కారణంగా భార్యకు నెలకు రూ.4వేలు ఖర్చుచేస్తున్నానని, ఉపాధి కల్పించి ఆదుకోవాలన్నారు.

ఎమ్మెల్యేకు సమస్య వివరిస్తున్న అప్పారావు

హత్యాయత్నం కేసులో నిందితుడికి రిమాండు

డెంకాడ, న్యూస్‌టుడే: డెంకాడ మండలంలోని మోదవలస సమీపంలోని టీస్టాల్ వద్ద ఈనెల 5వతేదీ రాత్రి ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో విజయనగరం పట్టణానికి చెందిన యువకుడు వికాస్‌సింగ్ తలకు తీవ్రగాయాలై అపస్మారక స్థితికి చేరుకుని ఆసుపత్రిలో పొందుతున్నాడు. యువకుడిపై దాడి చేసిన ఘటనలో అయినాడ గ్రామానికి చెందిన జనార్దన్‌ను హత్యా ప్రయత్నం కింద శుక్రవారం కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ సన్యాసినాయుడు తెలిపారు.

బంగారం చోరీ

వేపాడ, న్యూస్‌టుడే: వల్లంపూడిలోని నమ్మి వెంకటరావు ఇంట్లో శుక్రవారం చోరీ జరిగింది. ఆయన తెల్లవారుజామున 5.30 గంటలకు కళ్లానికి వెళ్లిపోయారు. ఎవరూ లేకపోవడంతో ఇంట్లోకి చొరబడిన దొంగలు బీరువాలోని పావున్నర బంగారు గొలుసు, 2 జతల చెవి బుట్టాలు, ఒక జత వెండి పట్టీలు దొంగిలించారు. ఆయన కుమారుడు 11 గంటల ప్రాంతంలో వచ్చే సరికి ఇళ్లంతా చిందరవందరగా ఉండడంతో తండ్రికి చెప్పాడు. చోరీ జరిగినట్లు గుర్తించిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్.సుదర్శన్ తెలిపారు.

దేశ గౌరవం.. వందేమాతరం

డెంకాడ మండలం గునుపూరుపేటలో

వందేమాతరం గేయం స్ఫూర్తిని ప్రతీ ఒక్కరూ నిలబెట్టేందుకు కృషిచేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి పిలుపునిచ్చారు. బాబామెట్ట పీఎంశ్రీ కేంద్రీయ విద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించారు. బంకించంద్ర ఛటర్జీ చిత్రపటానికి నివాళులర్పించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాల వద్ద అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు సామూహికంగా గీతాలాపన చేశారు. వేపాడలో ఎమ్మెల్యే లలిత కుమారి పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, బృందం

గురజాడ పాఠశాలలో వందేమాతరం గీతం 150 ఏళ్ల పండగ

గుత్తేదారులు ధర్నా కొనసాగించాలని నిర్ణయం

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: విజయనగరం మున్సిపల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో ఇంజినీరింగ్ విభాగం ఈఈ ప్రసాద్, డీఈఈ శ్రీనివాసరావు శుక్రవారం తమ ఛాంబర్‌లో సమావేశమయ్యారు. అకౌంట్స్ విభాగం అధికారులు రోజావెంకటరమణి, నరసింహరాజు, జూనియర్ అకౌంట్స్ అధికారిణి హేమ పాల్గొన్నారు. గుత్తేదారుల డిమాండ్లపై అధికారుల నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో ధర్నా కొనసాగిస్తామని అధ్యక్ష, గౌరవాధ్యక్షులు బంగారురాజు, అశోక్‌లు తెలిపారు.

ఇంజినీరింగ్ ఈఈ ప్రసాద్, అకౌంట్స్ విభాగం అధికారులతో సమావేశమైన గుత్తేదారుల అసోసియేషన్

యువతకు ఉపాధి అవకాశాలు

ఉద్యోగ మేళాకు హాజరైన యువత

విజయనగరం బాబామెట్ట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు మెగా ఉద్యోగ మేళాను శుక్రవారం ఏజీఎల్ డిగ్రీ కళాశాలలో నిర్వహించినట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి జి.ప్రశాంతకుమార్ తెలిపారు. దీనిలో 13 బహుళ జాతి కంపెనీలకు 742 మంది అభ్యర్థులు హాజరుకాగా వీరిలో 286 మంది ఎంకయ్యారన్నారు. కార్యక్రమంలో ఏజీఎల్ కళాశాల ప్రిన్సిపల్ నీలిమ, డైరెక్టరు రవికిరణ్, ప్లేస్‌మెంట్ అధికారి భాస్కర్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు సిద్ధంకండి

ఎల్.కోట సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దారు కోరాడ శ్రీనివాసరావు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు అధికారులు సిద్ధం కావాలని తహసీల్దారు కోరాడ శ్రీనివాసరావు, వ్యవసాయాధికారి హరికృష్ణ కోరారు. శుక్రవారం మిల్లర్లు, పంచాయతీ కార్యదర్శులు, పౌరసరఫరాల ఉప తహసీల్దారు, వ్యవసాయ, సాంకేతిక సహాయకులు, ఇతర అధికారులతో సమావేశమయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా శనివారం నుంచి ప్రారంభం కానుండగా, జిల్లాలో రెండు వారాల్లో మొదలవుతుందన్నారు. సాధారణ రకం క్వింటా రూ.2,369, గ్రేడ్-ఏ రూ.2,389 ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ట్రాన్స్‌పోర్టు, ఇతరత్రా చెల్లింపులూ ఉంటాయన్నారు.

జీఆర్‌పీ-ఆర్‌పీఎఫ్ సమన్వయంతోనే మేలు

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: రైల్వే ప్రయాణికుల భద్రత... ఆస్తుల రక్షణ కోసం, చోరీలు, గంజాయి రవాణా నియంత్రణ కోసం జీఆర్‌పీ, ఆర్‌పీఎఫ్ విభాగాలు సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలు రాబట్టవచ్చని రైల్వే డీఎస్పీ పి.రామచంద్రరావు సూచించారు. శుక్రవారం ఆయన విజయనగరం రైల్వే స్టేషన్‌లోని జీఆర్‌పీ స్టేషన్‌ను తనిఖీ చేశారు. దస్త్రాలు పరిశీలించారు. నమోదవుతున్న కేసుల ఛేదనపై జవాబుదారీతనం పాటించాలన్నారు. ఇందులో విశాఖపట్నం లైన్సు సీఐ ఎ.రవికుమార్, ఎస్సై వి.బాలాజీరావు, సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న రైల్వే డీఎస్పీ రామచంద్రరావు

క్యాన్సర్ లక్షణాలు కనిపిస్తే అప్రమత్తంకండి

ర్యాలీగా వెళ్తున్న వైద్య నిపుణులు

విజయనగరం వైద్య విభాగం, న్యూస్‌టుడే: అనారోగ్య సమస్యలు ఎదురైతే కచ్చితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ముఖ్యంగా క్యాన్సర్ లక్షణాలు కనిపిస్తే వెంటనే అప్రమత్తం కావాలని మహారాజ కళాశాల ఉప ప్రధానాచార్యులు కె.సరోజనీదేవి సూచించారు. ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా వైద్య కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం మహారాజ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సూపరింటెండెంటు అల్లు పద్మజ, వైద్యులు టి.శివకుమార్ పాల్గొన్నారు.

జనసేనలో పలువురి చేరిక

పూసపాటిరేగ/డెంకాడ: మండలం కనిమెల్లకు చెందిన 20 కుటుంబాలు వైకాపాను వీడి జనసేనలో చేరారు. వీరికి ఎమ్మెల్యే లోకం నాగమాధవి, జనసేన నాయకుడు శ్రావణ్ కుమార్ కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. మైలపల్లి నర్సమ్మ, సూరీడు, అప్పలనర్సమ్మ, బంగారమ్మ, జీనపాటి పైడిరాజు, అనురాధ, గణ తదితరులు ఉన్నారు.

క్రీడా దుస్తుల పంపిణీ

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: ఆదర్శ పాఠశాల్లో 20 మంది విద్యార్థులకు ప్రిన్సిపల్ ఓలేటి ప్రకాశరావు సూచనల మేరకు ఓటరు అక్షరాస్యత వేదిక వ్యవస్థాపకులు డి.సూర్యారావు క్రీడా దుస్తులు శుక్రవారం అందజేశారు. విద్యార్థులు క్రీడల్లో సత్తా చాటి, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. సంస్థ ముఖ్య సలహాదారు ఎంఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

సమసమాజ స్థాపనకు కృషి

విజయనగరం అయ్యన్నపేట, మయూరి కూడలి: రష్యా విప్లవం స్ఫూర్తితో సమ సమాజ స్థాపన, సోషలిస్టు వ్యవస్థ కోసం కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ పిలుపునిచ్చారు. ఇది విజయవంతమై 108 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం ఎల్బీజీ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అనంతరం పోరాట వీరుడు లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. రెడ్డి శంకరరావు, ఎం.శ్రీనివాస్, బి.రమణ, వెంకటేష్ పాల్గొన్నారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ విజయనగరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 341 of 2007 E.P. 119 of 2017

Between:
అప్పికొండ గౌరి ... డిక్రీ హోల్డర్
And:
శింహాదాడి కుంచమ్మ వగైరా... జడ్జిమెంటు డెటార్సు

పై నెంబరు అమలు బకాయి రాబట్టే నిమిత్తం యీ దిగువ విపులముగా ఉదహరించిన షెడ్యూలు ఆస్థిని పై కోర్టు వారి ఎదుట తే 01-12-2025 దీని ఉదయం 10-30 గంటల నుండి సాయంత్రం 5-00 గంటల వరకు బహిరంగముగా వేలము వేయబడును. కావున కావలసినవారు సదరు వేలములో పాల్గొనవలసినదిగా యిందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూల్

Item No.1 : విజయనగరం జిల్లా, విజయనగరం సబు రిజిస్ట్రారు యిలాకా విజయనగరం మున్సిపాలిటీ, విజయనగరం పటణములో గల యింటి వివరములు.
Tiled House Situated on the Southern Row of Konisi Veedhi Lane leading to the Door No.15-8-16, Block No.19. T.S.No.1022, Old Door No.15-8-15/1, and New door No. 15-8-16, Part Assesment No.5612 (old) 1093020907(New) having the following measurements and boundaries:
Measurements: East to West : 13.4.Feet (4.06 Mtrs.) North to South: 23 Feet (7.01 Mtrs), towards South of that property: East to West : 6.8 Feet (2.03 Mtrs) North to South: 26 Feet Total Extent : 53.30 Sq.Yards (7.93 Mtrs) (45.36 Sq.Mtrs)
Slabbed Building East to West: 13 Feet (3.96 Mtrs), North to South : 18 Feet (5.49 Mtrs.) Total Areas 234 Sq.Feet (21.74 Sq.Mtrs)
Bounded by: East : Municipal Road, **South:** House of Smt. Bompada Aruna Latha to some extent and Smt. Maddugari Hyma to some extent. **West:** Property belongs to Smt. Saluru Parimala Etc., **North:** Municipal Road.
డిక్రీ హోల్డరు విలువ రూ॥ 90,000/- అమీను విలువ రూ.1,25,000/-
Item No.2 : Tiled House situated on the Northern Row of Yatha veedhi Lane leading to the Door no. 15-13-1/6, M.C.Ward No.15, T.S.No.838 having the following measurements and boundaries: **Measurements: East to West:** 12 Feet (3.66 Mtrs) **North to South** 27.6 Feet (8.38 Mtrs). Total Extent : 36.66 Sq.Yards (30.67 Sq.Mtrs) Tiled House: East to West: 12 Feet (3.66 Mtrs), North to South: 25 Feet (7.62 Mtrs) Total Extent : 300 Sq.Feet (27.86 Sq.Mtrs) **Boundaries: East:** Channel in between this property and the property of Shaik Satyavathi **South:** Rastha, **West:** House belongs to Barri Thatayyalu, **North:** Municipal Vacant Site.
డిక్రీ హోల్డరు విలువ రూ॥ 90,000/- అమీను విలువ రూ.1,25,000/-

K.V.N.Thammanna Setty, MA,LLB.,
Advocate for Decreeholder,
Plot No. 23, Mahalakshmi Nagar, Vizianagaram

నోటీసు

ఇందుమూలముగా నా క్లయింట్లు 1. శ్రీ సాయి ఉమామహేశ్వర పీఠం, మేనేజింగ్ ధర్మకర్త, నముడూరు సత్యవతి, W/o. Late. కృష్ణమూర్తి, మరియు వీరి కుమారుడు నముడూరు వేంకట సీతారామమూర్తి, D.No. 23-6-4, ఓరుగంటి వారి వీధి, విజయనగరం (జిల్లా). నాకు ఇచ్చిన భోగట్టాపై యావన్మందికి తెలియచేయునది ఏమనగా.

ది. 23-12-2016వ తేదీన నా క్లయింట్లు, వీర్ల శివనాగేశ్వర రావు గారు, S/o. సత్యనారాయణ, చైతన్య టెక్నో స్కూల్ వెనుక, CWC గోడౌన్స్ దగ్గర, తాడేపల్లిగూడెం-534101, పశ్చిమ గోదావరి జిల్లా. అను వాని పేరున జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ No. 1/2017 Book IV గా విజయనగరం సబ్ రిజిస్ట్రీ ఆఫీసునందు రిజిస్టర్ చేయించినారు. దర్మిలా నా క్లయింట్లు తరపున జనరల్ పవర్ ఆఫ్ అటార్నీగా సదరు వీర్ల శివనాగేశ్వరరావు గారిని కొనసాగించుటకు ఇష్టపడక ది. 22-09-2025వ తేదీన సదరు జిపిఏను నెం. 33/2025గా జరిపిన రద్దు దస్తావేజు ద్వారా రద్దు చేయడమైనది. కావున నా క్లయింట్లు చేసిన జిపిఏ రద్దు అయినది. కాబట్టి సదరు జిపిఏ అడ్డుపెట్టుకొని వీర్ల శివనాగేశ్వరరావు గారు చేసే ఏ వ్యవహారములు నా క్లయింట్లును బైండ్ చేయనేరవు అని, అట్లు చేసిన ఎడల జరిగే లావాదేవీలకు నా క్లయింట్లుకు ఎట్టి బాధ్యతలేదనియు ఇందుమూలముగా తెలియచేయడమైనది.

సం/- **ముద్దన గణపతిరావు,** న్యాయవాది,
శ్రీనివాసనగర్
ఓం మందిరం వద్ద విజయనగరం (జిల్లా),
సెల్: 94403 06424.

విజయనగరం
తేదీ: 05-11-2025

జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో సత్తా

విద్యార్థులను అభినందిస్తున్న ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్

వేపాడ, న్యూస్‌టుడే: బక్కునాయుడుపేట ఆదర్శ పాఠశాలకు చెందిన ఇంటర్ విద్యార్థిని ఎస్.హేమశ్రీ అండర్-19 వాలీబాల్ పోటీలకు, 9వ తరగతి విద్యార్థిని బి.జనార్దిని స్టాండింగ్ లాంగ్‌జంప్‌లో జాతీయస్థాయికి, జి.మధు పరుగులో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రావాడ ఈశ్వరరావు తెలిపారు. శుక్రవారం వారిని అభినందించారు. ★ డెంకాడ: జొన్నాడ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్-14 హైజంప్‌లో జి.మానస, అండర్-17 హార్డిల్స్‌కు ఎ.సాత్విక్, జి.సాయివర్ధిని రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు పి.లీలాకృష్ణ తెలిపారు. హెచ్ఎం జి.లక్ష్మి అభినందించారు. ★ లక్కవరపుకోట: మండలంలోని కళ్లేపల్లిరేగ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు బాస్కెట్‌బాల్ అండర్-17లో ఎస్.కల్యాణలహరి, ఆర్.యోగేంద్రకుమార్ రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు హెచ్ఎం జి.సాంబశివరావు, వ్యాయామ ఉపాధ్యాయురాలు దేవుడమ్మ తెలిపారు. చందులూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్.సాయి కుమార్, కె.కిరణ్, డి.సతీష్, ఎం.హేమంత్ రాష్ట్రస్థాయికి అర్హత సాధించినట్లు హెచ్ఎం ఎస్.శివరామకృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయుడు పి.శ్రీరాములు తెలిపారు.

ఖోఖోలో విద్యార్థుల ప్రతిభ

ఎంపికైన క్రీడాకారులతో హెచ్ఎం రఘురామరాజు తదితరులు

విజయనగరం బాబామెట్ట న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో అండర్-14, 17 విభాగాల్లో పూల్‌బాగ్ జడ్పీ హైస్కూలు చదువుతున్న విద్యార్థులు నలుగురు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం వి.రఘురామరాజు తెలిపారు. వీరిలో వి.కృష్ణవేణి, వి.నర్సింగ్, ఎం.అనిత, వి.ధనరాజు ఉన్నారన్నారు. వీరిని పీఈటీలు షేక్‌జైనాబి, సత్యప్రసాద్ అభినందించారు.

ఇళ్ల నిర్మాణాలకు సర్వే

మాట్లాడుతున్న గృహ నిర్మాణ శాఖ ఏఈ పవన్‌కుమార్

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: మండలంలోని అన్ని గ్రామాల్లో గృహ నిర్మాణాల సర్వే నిర్వహిస్తామని ఆ శాఖ ఏఈ పవన్‌కుమార్ పేర్కొన్నారు. ఎంపీపీ అంబళ్ల సుధారాణి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. అభివృద్ధి పనులకు చర్యలు చేపట్టాలని ఎంపీపీ చెప్పారు. పలువురు అధికారులు నివేదికలను వినిపించారు. కొత్తగా ఎంపికైన పూసపాటిరేగ ఏఎంసీ చైర్మన్ జి.గాయత్రిని సన్మానించారు. ఎమ్మెల్సీ పెనుమత్స సూర్యనారాయణరాజు, ఎంపీడీవో కె.రామకృష్ణరాజు, ఉప తహసీల్దార్ జగన్నాథరావు, అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

న్యాయ సేవలపై అవగాహన

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

విజయనగరం బాబామెట్ట: జాతీయ న్యాయసేవా దినోత్సవం సందర్భంగా బాబామెట్ట బాలికల పాఠశాలలో శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎ.కృష్ణప్రసాద్ పాల్గొని విద్యార్థులకు న్యాయసేవ, కథలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. వ్యాసరచన పోటీలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేయనున్నారు. కార్యక్రమంలో ఎంఈవో పి.సత్యవతి, హెచ్.ఎం. రమణమ్మ పాల్గొన్నారు.

గ్రేడ్-3 ఏఎన్ఎంలకు పదోన్నతులు

విజయనగరం వైద్య విభాగం, న్యూస్‌టుడే: వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో పనిచేస్తున్న 159 మంది గ్రేడ్-3 ఏఎన్ఎంలకు వెబ్ కౌన్సెలింగ్ ద్వారా ఎంపీహెచ్ఏ(ఫిమేల్)గా శాశ్వత ప్రాతిపదికన నియమించినట్లు డీఎంహెచ్‌వో ఎస్.జీవనరాణి శుక్రవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కౌన్సెలింగ్‌ను పారదర్శకంగా నిర్వహించామని పేర్కొన్నారు.

వైద్యశాఖలో 143 జీవోను రద్దు చేయాలి

భోగాపురం, న్యూస్‌టుడే: వైద్యశాఖలో 143 జీవోను రద్దు చేయాలని ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు కె.దుర్గారావు డిమాండ్ చేశారు. శుక్రవారం తాలూకా యూనిట్ కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన బకాయిలపై పీఆర్సీ కమిటీ నియమించాలని, ఐఆర్ మంజూరు చేయాలని కోరారు. పంచాయతీరాజ్ ఉద్యోగుల పనిభారాన్ని తగ్గించాలని, సచివాలయాల ఉద్యోగులకు పదోన్నతుల కల్పించాలన్నారు. యూనిట్ కోశాధికారి కె.చిన్నారావు, ఉపాధ్యక్షుడు సీహెచ్.సత్యనారాయణ, ఉమాపతి, మహిళా కార్యదర్శి పి.కృష్ణవేణి, ప్రతినిధి ప్రసన్న పాల్గొన్నారు.







(c) eenadu

ఈనాడు
పశ్చిమగోదావరి
శనివారం నవంబరు 8, 2025

దేదీప్యం.. భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భీమవరం ఇలవేల్పు మావుళ్లమ్మ ఆలయ ప్రాంగణంలో లక్ష ఒత్తుల దీపోత్సవం నేత్రపర్వంగా శుక్రవారం రాత్రి నిర్వహించారు. కార్తీకపౌర్ణమి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అమ్మవారి ప్రతిమ వద్ద ప్రధానార్చకుడు మద్దిరాల మల్లికార్జునశర్మ, పండితులు భక్తులతో పూజలు చేయించారు.

ప్రాజెక్టు వివరాలు తెలుసుకుంటున్న డీఈవో, సమగ్రశిక్షా ఏపీసీ

35 బడుల్లో వృత్తి పాఠాలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని 35 పాఠశాలల్లో వృత్తి విద్యాకోర్సులు నిర్వహిస్తున్నామని సమగ్రశిక్షా ఏపీసీ పి.శ్యాంసుందర్, డీఈవో ఇ.నారాయణ అన్నారు. జిల్లాస్థాయి వృత్తి విద్య నైపుణ్య పోటీలను భీమవరం చింతలపాటి బాపిరాజు పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. వృత్తి విద్యతోనే విద్యార్థుల్లో సర్వతోముఖాభివృద్ధి సాధ్యమన్నారు. ప్రాజెక్టుల గురించి విద్యార్థులు వివరించారు. ఎనిమిది విభాగాల్లో పోటీ నిర్వహించారు. ఒక్కో విభాగంలో ప్రథమస్థానంలో నిలిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని చెప్పారు.

స్వాములు ప్రత్యేక రైళ్లన్నాయ్

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: శబరిమలకు ప్రత్యేక రైళ్లు నడపనున్నారు. నరసాపురం-కొల్లాం (07105) రైలు ఈ నెల 16, 23, 30; డిసెంబరు 7, 14, 21; జనవరి 4, 11, 18 తేదీల్లో, కొల్లాం-నరసాపురం (07106) రైలు ఈ నెల 18, 25; డిసెంబరు 2, 9, 16, 23, 30; జనవరి 6, 13, 20 తేదీల్లో తిరగనుందని అధికారులు తెలిపారు.

మండువా లోగిలిలో సెట్టు.. సినిమా సూపర్ హిట్టు

ఓ సినిమా చిత్రీకరణకు పదిహేను గదులున్న పూర్వపు లోగిలి కావాలని ఒక తెలుగు సినిమా ప్రొడక్షన్ మేనేజర్ ఆరా తీశారు. ఇది విన్న స్థానికుడొకరు అయ్య బాబోయ్ ఎక్కడి వరకో ఎందుకండి నాతో రండి. ఆయే.. మాతరి పెద్దయన ఇల్లు ఒకటుంది. వచ్చి చూసుకోండి. నచ్చితే తీసుకోండంటూ తీసుకెళ్లారు. కట్ చేస్తే ఆ సినిమానే శతదినోత్సవ వేడుకలు జరుపుకొన్న కుటుంబ కథాచిత్రం 'శతమానం భవతి'. ఆ సినిమాలో హీరో శర్వానంద్ కుటుంబం ఉన్న లోగిలి పెనుగొండ మండలం ఇలపర్రులోనిది.

పాలకొల్లు, న్యూస్‌టుడే: కేరళ సొగసులకు ఏమాత్రం తీసిపోని లొకేషన్ల పుట్టినిల్లు ఉమ్మడి పశ్చిమ. ఇక్కడ సినిమాల చిత్రీకరణకు అనువైన ప్రాంతాలైతే ఊరూరా కోకొల్లలు. కథకు సంబంధించిన వివిధ సన్నివేశాలు తీయడానికి. ఆకర్షణీయంగా పాటలు తెరకెక్కించడానికి కనువిందు చేసే స్థలాలకు కరవే లేదు. నిర్మాతలకు తక్కువ ఖర్చుతో అవసరమైతే ఉచితంగా ఆతిథ్యమిచ్చే దొడ్డ మనసులకు కొదవే లేదు. అలనాడు ఏఎన్నార్ 'మూగమనసులు' నుంచి నేడు నవీన్ పోలిశెట్టి హీరోగా 'అనగనగా ఒక రాజు' చిత్రం వరకు ఉమ్మడి జిల్లాలో ఎన్నో చిత్రీకరణలు జరిగాయి. తాజాగా పాలకొల్లులో జాతీయ స్థాయి ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ ప్రారంభించ డంతో ఎందరో నటీనటులకు జిల్లా చక్కని వేదిక కాబోతుంది.

చిత్రీకరణకు అనువుగా ఉమ్మడి జిల్లా
ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ రాకతో మరిన్ని అవకాశాలు

సమీపంలోనే అన్నీ.. ఉమ్మడి జిల్లాలో ఒక లొకేషన్ నుంచి మరో లొకేషన్‌కు చిత్ర యూనిట్ వెళ్లాలన్నా.. అన్నీ సమీపంలోనే ఉండటం కలిసొచ్చే అంశం. ఉదాహరణకు కొంత పార్ట్ గోదావరి తీరంలో.. మరికొంత సముద్ర తీరంలో తీయాల్సి వస్తే యలమంచిలి, నరసాపురం ప్రాంతంలో గోదావరి తీరం, మధ్యలంకలు న్నాయి. అక్కడి నుంచి 20 కిలోమీటర్లు వెళ్తే పేరుపాలెం బీచ్ అందుబాటులో ఉంది. పుణ్యక్షేత్రాలు కావాలంటే ద్వారకాతిరుమల నుంచి పంచారామాల వరకు అనేకం ఉన్నాయి. అఖండ గోదావరి మధ్యలో ఉండే పట్టిసీమ క్షేత్రంలో వందలాది సినిమాలు రూపుదిద్దుకున్నాయి. కళాశాలలు, జన రద్దీ లేని రైల్వేస్టేషన్లు మరెన్నో.

తాజా షూటింగ్‌లు ఇవీ

జగపతిబాబు ప్రధాన పాత్రలో నటించిన 'గోదారి గట్టు మీద' సినిమా ఇరగవరం మండలం రేలంగిలో ఇటీవల చిత్రీకరించారు. నవీన్ పోలిశెట్టి, మీనాక్షిచౌదరి హీరో హీరోయిన్లుగా తెరకెక్కిన 'అనగనగా ఒక రాజు' ఈ ఏడాది మార్చిలో పాలకొల్లులో చిత్రీకరించారు. సునీల్ ప్రధాన పాత్రలో వస్తున్న 'కొక్కొరొక్కో' నరసాపురం-సఖినేటిపల్లి మధ్యలో ఉన్న గోదావరిపై పంటులో పలు సన్నివేశాలు చిత్రీకరించారు. యలమంచిలి మండలం బూరుగుపల్లిలో మరో పెద్ద సినిమాను త్వరలో తీయనున్నారు. కార్తికేయ ఆర్టిస్టు ప్రవీణ్ హీరోగా ఇటీవల విడుదలైన 'బకాసుర రెస్టారెంట్' పేరుపాలెం బీచ్‌లో 2025 మార్చి, ఏప్రిల్‌లో చిత్రీకరించారు. గతంలో నాని హీరోగా వచ్చిన 'టక్ జగదీష్', వెంకటేష్, నాగచైతన్య కలయికలో 'వెంకీ మామ' సినిమాల్లోని పలు సన్నివేశాలు పాలకొల్లు మండలం వెంకటాపురంలోని పెంకుటిళ్లలో తీశారు.

నూజివీడు, న్యూస్‌టుడే: ప్రపంచమంతా కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఏఐ) దిశగా పరుగెడుతోంది. ఈ నేపథ్యంలో యువతను ప్రోత్సహించేందుకు కేంద్రం యువ ఏఐ గ్లోబల్ యూత్ ఛాలెంజ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

మేధో వికాసం.. ఏఐ ఆహ్వానం

ఈ నెల 30 వరకు దరఖాస్తుకు గడువు

ఇవి రూపొందించాలి.. టెక్నాలజీ, ఓపెన్ ఇన్నోవేషన్, పర్యావరణ పరిరక్షణ, ప్రజలు, సామాజిక సాధికారత, ప్రాథమిక రంగాలు (వ్యవసాయం, పరిశ్రమలు, రవాణా), గ్రీన్ ఎనర్జీ, స్మార్ట్ ఎకో సిస్టమ్స్, సుస్థిర నగరాలు వంటి అంశాలపై ప్రాజెక్టులు రూపొందించాల్సి ఉంటుంది.

అర్హులెవరంటే.. 13 నుంచి 21 ఏళ్ల లోపు 8వ తరగతి నుంచి పది, ఇంటర్, డిగ్రీ, బీటెక్ విద్యార్థులు, యువతీ యువకులు.

ఎంపిక ఇలా.. ప్రాథమిక ఎంపిక, ప్రాజెక్టు మెరుగుదల, ఇంటర్వ్యూ ద్వారా విజేతలను ఎంపిక చేస్తారు. 2026 ఫిబ్రవరిలో జరిగే గ్లోబల్ ఏఐ సమ్మిట్‌లో ప్రదర్శించేందుకు అవకాశం కల్పిస్తారు.

నగదు బహుమతులు
ప్రథమంలో నిలిచిన 3 బృందాలకు రూ. 15 లక్షలు, ద్వితీయ స్థానంలో 3 బృందాలకు రూ. 10 లక్షలు, ప్రత్యేక బహుమతి కింద 2 బృందాలకు రూ. 5 లక్షల చొప్పున మొత్తం రూ. 85 లక్షలు అందజేస్తారు.

దరఖాస్తు విధానం..
యువ ఏఐ గ్లోబల్ యూత్ ఛాలెంజ్‌పై ఆసక్తి ఉన్న విద్యార్థులు, యువతీ యువకులు ఈ నెల 30వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో https://impact.indiaai.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో చేతివాటాం

ఈనాడు డిజిటల్, భీమవరం, మొగల్తూరు, తణుకు, న్యూస్‌టుడే: జిల్లాలోని కొన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు వసూళ్లకు నిలయాలుగా మారాయి. పత్రాలు సక్రమంగా ఉన్నా చేయి తడిపితే కానీ పనికావడం లేదు. కొందరి అధికారులకు వాటాతో పాటు దస్త్రం తయారీ ఖర్చుల కింద పెద్దఎత్తున చేతులు మారుతున్నాయి. ఇటీవల ఫిర్యాదులు రావడంతో రాష్ట్రంలో రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిర్వహించిన అనిశా సోదాలతో జిల్లాలోని పలువురు అధికారులు, సిబ్బంది ఉలిక్కిపడుతున్నారు.

- నరసాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో భూవిలువ సుమారు రూ. 90 లక్షలుంటే దాని విలువను 70 శాతానికి పైగా తగ్గించి రిజిస్ట్రేషన్ చేశారు. ఇందులో పెద్ద మొత్తం చేతులు మారిందని వినికిడి.
- కలిదిండి మండలం పడమటిపాలెంలో 9 సెంట్ల స్థలాన్ని మా ప్రమేయం లేకుండా ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎనీవేర్ ద్వారా ఇతరుల పేరుమీద రిజిస్ట్రేషన్ చేశారు. జిల్లా రిజిస్ట్రారు పరిశీలించి తప్పుడు రిజిస్ట్రేషన్ జరిగినట్లు ధ్రువీకరించి, ప్రభుత్వానికి నివేదించినట్లు బాధితుడు కురెళ్ల రాజకుమార్ వాపోయారు.

భూములు, స్థలాల క్రయ విక్రయదారులు ఇబ్బంది పడకుండా ఎక్కడైనా రిజిస్ట్రేషన్ చేసుకునే సౌలభ్యం 'ఎనీవేర్' ద్వారా ప్రభుత్వం కల్పించింది. ఒక ప్రాంతంలో ఉన్న ఆస్తులకు మరో ప్రాంతంలో రిజిస్ట్రేషన్ చేయిస్తే, అక్కడి నుంచి డాక్యుమెంట్ ఆమోదానికి పంపుతారు. సబ్‌రిజిస్ట్రార్ సదరు ఆస్తుల మార్కెట్ ధర ప్రకారం ఫీజు చెల్లించారా? నిషేధిత జాబితాలో ఉందా? అని పరిశీలించి ఆమోదం తెలపాలి.

ఇలా చేస్తున్నారు.. రిజిస్ట్రేషన్లకు సంబంధించిన అన్ని పత్రాలు నకిలీవి తయారు చేస్తున్నారు. ఆపై కొందరు లేఖర్ల వద్ద దస్తావేజులు రాయించి, చలానాలను తీయించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సమర్పిస్తున్నారు. వారు సబ్ రిజిస్ట్రార్‌తో చర్చలు జరిపి, ముడుపులు చెల్లించి తప్పుడు రిజిస్ట్రేషన్ చేసేలా ఒప్పిస్తున్నారు. సమర్పించిన పత్రాలు నిజమైనవో కావో పరిశీలించకుండా కొందరు రిజిస్ట్రార్లు రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు.

ఎంత అంటే.. రిజిస్ట్రేషన్‌కు స్టాంప్ డ్యూటీ 7.5 శాతం, అది కాకుండా ఒకటి నుంచి రెండు శాతం ఎక్కువ వసూళ్లు చేస్తున్నారు. భవనాలున్నా ఖాళీ స్థలాలుగా, భూవిలువ తగ్గించి రిజిస్ట్రేషన్ చేయడం, పూర్వార్జిత హక్కుల బదలాయింపులకు రూ. 10 వేల నుంచి రూ. లక్ష వరకు తీసుకుంటున్నారు.

జిల్లాలో కార్యాలయాలు- 15
వార్షిక ఆదాయం రూ.450 కోట్లు

అసభ్యంగా ప్రవర్తించారో.. హూ..హా..

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆడబిడ్డ క్షేమంగా వచ్చే వరకు తల్లిదండ్రులకు ఆందోళన తప్పదు. ఈ నేపథ్యంలో బాలికలపై దాడులకు అవకాశం లేకుండా, అఘాయిత్యాలు అడ్డుకునేలా కూటమి ప్రభుత్వం రాణి లక్ష్మీబాయి ఆత్మరక్షణ శిక్షణ అమలుకు శ్రీకారం చుట్టింది. గత విద్యా సంవత్సరం నుంచి శిక్షణను ప్రారంభించగా జిల్లాలోని విద్యార్థినులు సద్వినియోగం చేసుకుంటున్నారు.

జిల్లాలోని 206 పాఠశాలల్లో శిక్షణ ఇస్తున్నారు. 34,634 మంది బాలికలు సద్వినియోగం చేసుకుంటున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి డిసెంబరు 21 లోపు 20 తరగతులు నిర్వహించాలి. ఒక్కో తరగతి 90 నిమిషాలు ఉంటుంది.

శిక్షణ ఇదీ.. ఎంపికైన పాఠశాలకు శిక్షణ ఇచ్చే సంబంధిత ఏజెన్సీ నుంచి శిక్షకులను నియమించారు. స్వీయ రక్షణ పద్ధతులు, అత్యవసర సమయంలో ప్రతిస్పందించేలా, దాడులను దీటుగా ఎదుర్కొని స్వీయ రక్షణ పొందేలా మెలకువలు నేర్పిస్తారు.

ఇంటర్ వరకు.. ఆత్మరక్షణ విద్యను సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. 6 నుంచి ఇంటర్ వరకు బాలికలకు నేర్పిస్తున్నట్లు సమగ్ర శిక్షా ఏపీసీ పి. శ్యాంసుందర్ తెలిపారు.

10న ఏలూరుకు కేంద్ర బృందం

ఈనాడు-ఏలూరు: మొంథా తుపాను ప్రభావంతో ఉమ్మడి జిల్లాలో వేలాది ఎకరాల్లో పంట నష్టపోయింది. అది క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ఈ నెల 10న కేంద్ర బృందం రానుంది. తొలుత ఏలూరులో జిల్లా యంత్రాంగంతో సమావేశమవుతుంది. అనంతరం దెబ్బతిన్న పంటలకు సంబంధించి జిల్లా వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ తిలకించి క్షేత్ర పరిశీలనకు వెళ్లనుంది. అదే రోజు మధ్యాహ్నం నుంచి పశ్చిమ గోదావరి జిల్లాలో పరిశీలనకు బృందం వెళ్లే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ వర్గాల సమాచారం.

దివ్యాంగులకు భరోసా

- ఉచితంగా మూడు చక్రాల మోటార్ వాహనాలు
- ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

భీమవరం టూటౌన్, పాలకోడేరు, న్యూస్‌టుడే: పదో తరగతి ఉత్తీర్ణులై స్వయం ఉపాధి లేదా ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం భరోసాగా నిలుస్తోంది. రెండు కాళ్లు సహకరించక వారు పడుతున్న బాధను తొలగించి నూతనోత్సాహం నింపేందుకు అర్హులైన దివ్యాంగులకు మూడు చక్రాల మోటారు సైకిళ్లను ఉచితంగా అందజేయనుంది. డిగ్రీ, పీజీ చదువుతున్న దివ్యాంగులు కూడా వీటిని పొందొచ్చు. ఈ నెల 25లోగా www.apdascac.ap.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

అర్హతలు.. ● ఒకటి లేదా రెండు కాళ్లు ప్రభావితమై 70 శాతం వైకల్యం ఉన్నవారు. ● రెండు చేతులు సక్రమంగా ఉండాలి. ● 18 ఏళ్లు నిండి 45 ఏళ్ల లోపు వయసు ఉండాలి. ● తెల్ల రేషన్‌కార్డు తప్పనిసరి. ● ఆధార్, రేషన్‌కార్డు, పదో తరగతి మార్కుల జాబితా, వైకల్యానికి సంబంధించిన సదరం ధ్రువపత్రం, కుల, ఆదాయ ధ్రువపత్రం లేదా పింఛను పుస్తకం, డ్రైవింగ్ లైసెన్సు జిరాక్స్, స్వయం ఉపాధి లేదా ప్రైవేటు ఉద్యోగానికి సంబంధించిన అనుభవ ధ్రువపత్రం, అంగవైకల్యం చూపే విధంగా ఫొటో జత చేయాలి.

సద్వినియోగం చేసుకోవాలి.. అర్హులైన విభిన్న ప్రతిభావంతులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. నియోజకవర్గాల వారీగా ఎంపిక ప్రక్రియ జరుగుతుంది. **-బి.రామ్‌కుమార్, ఏడీ, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ**

75 శాతం పైబడి అంగ వైకల్యం కలిగిన దివ్యాంగులు 33,850
డిగ్రీ, పీజీ చదువుతున్న దివ్యాంగులు 2500 (సుమారు)

మీరిస్తే.. తిరిగిస్తారు

- ప్రజల నుంచి పాత దుస్తులు, వస్తువుల సేకరణ
- పేదలకు అందజేస్తున్న స్వచ్ఛంద సంస్థ

'ప్రార్థించే పెదవుల కన్నా.. సాయం చేసే చేతులు మిన్న' స్ఫూర్తితో ఏలూరు నగరంలోని వాల్ ఆఫ్ కైండ్‌నెస్ స్వచ్ఛంద సంస్థ ముందుకు సాగుతోంది. ఏలూరు ఆర్ఎంఎస్ కాలనీకి చెందిన బీఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగి పునుగుపాటి వెంకటరమణ విదేశాల్లో వాల్ ఆఫ్ కైండ్‌నెస్ సంస్థ చేస్తున్న సేవలను ఓ ఆంగ్ల పత్రికలో చదివి స్ఫూర్తి పొందారు. ఆ తరహాలో మనమూ ఎందుకు చేయకూడదన్న ప్రశ్న ఆయనలో ఉద్భవించగా.. తమ సహచర విశ్రాంత ఉద్యోగులతో ఆలోచన పంచుకున్నారు. వారితో కలిసి 2021లో వాల్ ఆఫ్ కైండ్‌నెస్ సంస్థను నెలకొల్పి.. నగరంలో కార్యాలయమూ ప్రారంభించారు. అప్పట్నుంచి ప్రతి ఆదివారం దాతలు నుంచి నివాసాల్లోని పాత వస్తువులు, దుస్తులు, పెన్నులు, పుస్తకాలు సేకరిస్తున్నారు.

వేలాది మంది ముందుకొచ్చి.. నాలుగేళ్లలో 6 వేల మందికి పైగా స్వచ్ఛందంగా ముందుకొచ్చి పాత వస్తువులు అందజేశారు. వాటిని స్థానికంగానే కొందరు పేదలు తీసుకెళ్తుండగా.. మిగతా వాటిని సంస్థ సభ్యులు మన్యం ప్రాంతాల్లోని గిరిజనులకు పంపిణీ చేస్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో రంపచోడవరం ప్రాంతంలోని సుమారు 2 వేల మంది గిరిజనులకు వివిధ రకాల పాత వస్తువులు, దుస్తులు అందజేశారు. **- న్యూస్‌టుడే, ఏలూరు నగరం**

విద్యార్థులు వితరణ చేసిన పుస్తకాలు

మాతరం.. వందేమాతరం

స్వాతంత్ర్య సమరంలో వందేమాతరం ఉద్యమానికి ప్రత్యేక స్థానం ఉందని కలెక్టర్ నాగరాణి అన్నారు. ఇది రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా భీమవరంలోని అంబేడ్కర్ కూడలిలో గీతాలాపన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ జాతీయ సమైక్యతను దేశప్రజల్లో పురిగొల్పిన గీతం వందేమాతరమన్నారు. ఎస్పీ అద్నాన్ నయిం అస్మి, ఆర్డీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, డీఈవో ఇ.నారాయణ, డీఎంహెచ్‌వో జి.గీతాబాయి, పరిశ్రమల అధికారి యు.మంగపతిరావు, కార్మికశాఖ అధికారి ఎ.లక్ష్మి పాల్గొన్నారు.

గీతాలాపనలో కలెక్టర్ నాగరాణి, ఎస్పీ నయిం అస్మి, ఎమ్మెల్యే రామాంజనేయులు

రాయకుదురులో వందేమాతరం అక్షర రూపంలో కూర్చొన్న విద్యార్థులు

పునఃప్రారంభం.. ఐన పరీక్షలు

'ఈనాడు' కథనానికి స్పందన

జీజీహెచ్‌లో ఏ స్కాన్ యంత్రంతో పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఈనాడు-ఏలూరు: ఏలూరు ప్రభుత్వ బోధనాసుపత్రిలో రెండు మాసాలుగా నిలిచిపోయిన కంటి పరీక్షలు తిరిగి ప్రారంభమయ్యాయి. అక్టోబరు 15న 'ఈనాడు'లో 'రోగుల కష్టం కనిపించదా' శీర్షికన ప్రచురితమైన కథనానికి ఆసుపత్రి ఉన్నతాధికారులు, కలెక్టర్ స్పందించారు. రూ. 3.20 లక్షలతో ఏ స్కాన్ యంత్రం కొనుగోలు చేయడంతో శుక్రవారం నుంచి శుక్లాల పరీక్షలు, శస్త్రచికిత్సలు ప్రారంభమయ్యాయి.

శుక్లాల సమస్యతో బాధపడుతూ వచ్చేవారికి దాన్ని నిర్ధారణ చేయాలంటే 'ఏ స్కాన్' యంత్రం అవసరం. అది రెండు మాసాల నుంచి పనిచేయడం లేదు. కొత్త యంత్రం వస్తుందని, అప్పటి వరకు వేచి ఉండాలని ఎప్పటికప్పుడు రోగులకు నచ్చజెప్పి పంపటమే తప్ప కొనేవారు కాదు. ఆసుపత్రి స్థాయిలో నిర్ణయం తీసుకుని హెచ్‌డీఎస్ లేదా, ఎన్టీఆర్ వైద్యసేవ నిధులతో కొనుగోలు చేసుకునే అవకాశం ఉన్నా పట్టించుకోలేదు. ఈ సమస్యపై 'ఈనాడు'లో కథనం ప్రచురితం కాగానే ఆగమేఘాలపై డీఎంఈ అనుమతి తీసుకుని కొత్త యంత్రం కొనుగోలు చేశారు. అన్ని పరీక్షలు అందుబాటులో ఉన్నాయని కంటి విభాగాధిపతి ఆచార్య కిరణ్మయి తెలిపారు.

ఆయుధాభరణాలు!

పూర్వం రాజుల కాలం నాటి ఆయుధాలను పోలి ఉన్న వీటిని పూర్తిగా వెండితో రూపొందించారు. దాదాపు 15 కిలోల బరువున్న ఈ కత్తి, డాలును పోడూరు మండలంలోని ఓ ఆలయంలో స్వామి అలంకరణ నిమిత్తం దాదాపు 20 ఏళ్ల కిందట తయారు చేయించారు. పాలకొల్లుకు చెందిన స్వర్ణకారులు వీటికి మెరుగుపెట్టిన సమయంలో 'న్యూస్‌టుడే' క్లిక్‌ మనిపించింది. **- న్యూస్‌టుడే, పాలకొల్లు**

అండగా నిలుస్తారు.. కష్టమొస్తే కాస్తారు!

అతివల కోసం జీఆర్‌సీలు

పాలకొల్లు, న్యూస్‌టుడే: అతివలు ఎదుర్కొనే వివిధ సమస్యలకు పరిష్కారం చూపే దిశగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో జెండర్ రీసోర్స్ సెంటర్స్ (జీఆర్‌సీ) ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. జిల్లాలో తొలి విడతగా నాలుగు మండలాల్లో ఈ కేంద్రాల ఏర్పాటుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులే ఈ కేంద్రాల ప్రతినిధులుగా వ్యవహరించనున్నారు. మహిళా సాధికారత కోసం అమలు చేస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఈ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు డీఆర్‌డీఏ అధికారులు చెబుతున్నారు.

జిల్లాలో తొలి విడతలో ఆచంట, తణుకు, నరసాపురం, తాడేపల్లిగూడెంలలో ఈ నెల 24వ తేదీ లోపు ఈ కేంద్రాలను ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. తణుకులో ఇప్పటికే సభ్యులను గుర్తించగా ఆచంటలో ఎంపిక ప్రక్రియ జరుగుతోంది. రెండో విడతలో అత్తిలి, కాళ్ల, పాలకోడేరు, యలమంచిలి మండలాల్లో ఈ కేంద్రాలను ప్రారంభిస్తారు.

వీరవాసరం మండలం జొన్నలగరువు ప్రాంతానికి చెందిన ఓ మహిళను కొందరు స్థానికులు ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇరుగు పొరుగు వారితో చెప్పినా ప్రయోజనం లేదు. ఏం చేయాలో పాలుపోని స్థితిలో ఆమె కొన్ని నెలల పాటు ఆ ఇబ్బందులను భరించాల్సి వచ్చింది. ఇలాంటి మహిళలకు బాసటగా నిలిచి తగు సూచనలు, అవసరమైన చేయూత ఇచ్చి భరోసా కల్పించేందుకు కూటమి ప్రభుత్వం జెండర్ రీసోర్స్ సెంటర్లు ఏర్పాటు చేస్తోంది. ఇవి అందుబాటులోకి వస్తే అతివలు ఎదుర్కొనే పలు సమస్యలపై సంఘటితంగా పోరాడే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

ఏర్పాటు ఇలా.. ప్రతి మండలంలో గ్రామ సమాఖ్యల నుంచి ఇద్దరు చొప్పున సభ్యులను ఎంపిక చేసి గ్రామస్థాయి కమిటీలను నియమిస్తారు. ఈ కమిటీల నుంచి ముగ్గురు లేదా అయిదుగురు సభ్యులతో మండల కమిటీని ఎంపిక చేస్తారు. వీరే జీఆర్‌సీల ప్రతినిధులుగా కొనసాగుతారు. మండల కమిటీ వారానికోసారి సమావేశమై గ్రామ కమిటీల ద్వారా గుర్తించిన బాధితుల ఆర్థిక, సామాజిక, చట్టపరమైన సమస్యలపై దృష్టి సారించి పరిష్కారానికి తగు చేయూత అందించాల్సి ఉంటుంది. అవసరమైతే బాధితులతో కలిసి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయడం, న్యాయవాదిని నియమించుకోవడం వంటి పనులు జీఆర్‌సీల ప్రతినిధులు చేయాల్సి ఉంటుంది.

రూ. 5 లక్షల కేటాయింపు.. ఒక్కో కేంద్రం ఏర్పాటు, నిర్వహణకు ప్రభుత్వం రూ. 5 లక్షలు విడుదల చేయనుంది. వెలుగు కార్యాలయాల్లో సరిపడా గదులు, సదుపాయాలు ఉంటే అక్కడే ఈ కేంద్రాలు ఏర్పాటు చేస్తారు. లేకుండా భవనాలను అద్దెకు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ నెలాఖరు లోపు తొలివిడత కేంద్రాలను ప్రారంభిస్తామని డీఆర్‌డీఏ పీడీ వేణుగోపాల్ తెలిపారు.

(c) eenadu

గవర కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు గవర కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, **గవర కుల** అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (08 నవంబరు 2025, శనివారం), రేపు (09 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **80086 21414 & 91549 18858** ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా **చేసుకోవచ్చు.** రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మన రోడ్లపైనా తిరుగుతున్నాయ్..
మృత్యు శకటాలు
భారీ వాహనాలతో ప్రమాద ఘంటికలు

ముదినేపల్లి, మండవల్లి, చాట్రాయి, న్యూస్‌టుడే

వాహన చోదకుల నిర్లక్ష్యం కారణంగా తరచూ రహదారులు రక్తసిక్తమవుతున్నాయి. నిబంధనలు ఉల్లంఘిస్తూ పగలూ రాత్రీ తేడా లేకుండా దూసుకుపోతున్నా నియంత్రించేవారే లేరు. ప్రమాదం జరిగిన రెండుమూడు రోజులు అధికారులు హడావుడి చేస్తున్నారు కానీ నివారణకు ముందుస్తు చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కొవ్వాడలంకలో టిప్పరు, బస్సు ప్రమాదం

బస్సులు అదేబాట.. ప్రైవేటు బస్సులే కాదు.. ఆర్టీసీలో అద్దె బస్సులను నడిపేది ప్రైవేటు డ్రైవర్లే. వారి మితిమీరిన వేగంవల్ల కూడా ప్రమాదాలు సంభవిస్తున్నాయి. సామర్థ్యం లేని, కాలం చెల్లిన బస్సులు సైతం ప్రమాదాలకు కారణమవుతున్నాయి.

అధికలోడుతో ముప్పు.. అధికలోడు, వేగంతో బ్రేకులు సక్రమంగా పనిచేయక పోవడం, మలుపుల వద్ద బోల్తా పడటం వంటి ఘటనలు సంభవిస్తున్నాయి. పరిమితికి మించిన బరువుతో భారీ వాహనాలు రోడ్లను నాశనం చేస్తున్నాయని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అసెంబ్లీలో ప్రస్తావించడం గమనార్హం.

మచ్చుకు కొన్ని

- గతేడాది ముదినేపల్లి శివారులో టిప్పరు లారీ ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడగా డ్రైవరు క్యాబిన్‌లో ఇరుక్కుపోవడంతో పగులగొట్టి బయకు తీశారు.
- ముదినేపల్లి మండలం వడాలిలో, మండవల్లి మండలం దెయ్యంపాడులో టిప్పరు లారీలు అతివేగంతో అదుపు తప్పి ఉన్న దుకాణాల్లోకి, పశువుల కొట్టంలోకి దూసుకువెళ్లడంతో అవి పూర్తిగా ధ్వంసమయ్యాయి. అదృష్టవశాత్తు ప్రాణనష్టం జరగలేదు.
- గత సంవత్సరం కొవ్వాడలంక వద్ద ఆరీసీ బస్సును ఎదురుగా ఢీకొనడంతో డ్రైవర్‌తో పాటు ప్రయాణికులకు గాయాలయ్యాయి.
- ఎంవీఐ సురేశ్‌ను వివరణ కోరగా తరచూ తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా పయనిస్తున్న టిప్పర్లపై అపరాధ రుసుమును విధిస్తున్నామన్నారు. ప్రమాదాలు జరగకుండా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

నిబంధనలు ఇలా..

వాహనరకం	బరువు పరిమితి (టన్నుల్లో)	వాస్తవ తరలింపు
10 టైర్ల లారీ	20	30–35
12 ,, ,,	28	40–45

జీవనోపాధులకు రుణాలు మంజూరు చేయాలి : కలెక్టర్

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: పీఎం స్వనిధి, వీవర్స్ ముద్ర, ఎస్‌హెచ్‌జీ బృంద రుణాల మంజూరుపై కలెక్టర్ చదలవాడ నాగరాణి వివిధ బ్యాంకు మేనేజర్లు, మెప్మా, డీఆర్డీఏ అధికారులతో జూమ్ సమావేశం ద్వారా శుక్రవారం సమీక్ష నిర్వహించారు. పీఎం స్వనిధి కింద రుణాల మంజూరుకు కొన్ని బ్యాంకుల అధికారులు తాత్సారం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వీధి వ్యాపారుల రుణాల మంజూరులో లబ్ధిదారులకు సిబిల్ పరిశీలన మినహాయించి సొమ్ము విడుదల చేయాలన్నారు. వీవర్స్ ముద్ర రుణాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. 60 ఏళ్లు దాటి జీవనోపాధులు చేస్తున్నవారికి రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ నాగేంద్రప్రసాద్, మెప్మా పీడీ హెబ్సిబా, డీఆర్డీఏ పీడీ ఎంఎస్ఎస్. వేణుగోపాల్, జిల్లా చేనేత శాఖ అధికారి కె.అప్పారావు పాల్గొన్నారు.

25 వరకు జాతీయ సమైక్యత ప్రచార యాత్రలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జాతీయ సమైక్యతకు స్ఫూర్తి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అని కేంద్ర క్రీడలు, యువజన సంక్షేమం, మై భారత్ పశ్చిమగోదావరి జిల్లా యువజన అధికారి సుంకర రాము అన్నారు. జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని అతిపెద్ద ప్రచార యాత్ర డిజిటల్ దశను ప్రారంభించడం గర్వంగా ఉందన్నారు. ఈ మేరకు భీమవరంలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో విలేకరులతో మాట్లాడారు. పటేల్ జయంతి రోజైన అక్టోబరు 31 నుంచి నవంబరు 25 వరకు ప్రచారయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వినోద్‌వర్మ, ఉపాధ్యక్షుడు కాయిత సురేంద్ర, ఛాంబర్ అధ్యక్షుడు పి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రేపు తణుకులో దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం

తణుకు, న్యూస్‌టుడే: పీఎన్ఎస్ కిరణ్ ఛారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంకల్పం-2025 పేరిట ఈ నెల 9న దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ ఛైర్మన్ బొల్లా సతీశ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక షర్మిష్ట కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీభోగవల్లి బాపయ్య, అన్నపూర్ణమ్మ కమ్మ కల్యాణ మండపంలో ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ జిల్లాల నుంచి 8 వేల మందికిపైగా హాజరవుతారని పేర్కొన్నారు. 20 మంది వైద్యులతో వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని చెప్పారు. ఫౌండేషన్ ప్రతినిధులు షర్మిష్ట వీరన్న, సింహాద్రి కాశీ, గమని మహిపాల్, వేంద్ర లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

10న కలెక్టరేట్ వద్ద ధర్నా

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: వైద్య ఆరోగ్య శాఖలో ఒప్పంద పద్ధతిలో పని చేస్తున్న రెండో ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలంటూ ఈనెల 10న కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఏపీ కాంట్రాక్ట్ సెకండ్ ఏఎన్ఎం యూనియన్ జిల్లా సంఘ సభ్యులు వెల్లడించారు. భీమవరం సీఐటీయూ కార్యాలయంలో పి.లక్ష్మీప్రసన్న అధ్యక్షతన జరిగిన జిల్లా సమావేశంలో సెకండ్ ఏఎన్ఎంల సమస్యలపై చర్చించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో విజయవాడలో రిలే దీక్షలు చేయనున్నట్లు వెల్లడించారు. ఆందోళనకు సీఐటీయూ పూర్తి మద్దతు తెలియజేస్తుందని జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారామ్మోహన్‌రాయ్ తెలిపారు.

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పంచారామ క్షేత్రాల్లో ఒకటైన గునుపూడి సోమేశ్వరజనార్దనస్వామి ఆలయాన్ని సోమారామం అని పిలుస్తారు. సోమేశ్వరస్వామి దర్శనానికి కార్తిక మాసంతో పాటు మహా శివరాత్రి, ప్రతి సోమవారం, దేవీ నవరాత్రులు వంటి పర్వదినాల్లో భక్తులు పోటెత్తుతారు. మహా శివరాత్రి రథోత్సవం, తెప్పోత్సవానికి అధిక సంఖ్యలో తరలిరావడం విశేషం. క్షేత్రపాలకుడు జనార్దనస్వామి కావడంతో ఈ ఆలయంలో వివాహం చేసుకుంటే వైవాహిక జీవితం ఎంతో శుభమయంగా సాగుతుందని భక్తులకు నమ్మకం. ఆలయప్రాంగణంలో ఆంజనేయస్వామి, కుమారస్వామి, నవగ్రహ మండపాలతోపాటు గాలి గోపురం ఇరువైపులా సూర్యనారాయణస్వామి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఉపాలయాలు ఉన్నాయి. ఆలయం ఎదుట తూర్పువైపున చంద్ర పుష్కరిణి ఉంది. దీనిని సోమగుండం అని పిలుస్తారు.

శుభాలిచ్చు సోమేశ్వరుడు

సోమేశ్వర జనార్దనస్వామి ఆలయ ప్రాంగణం

నాగాభరణం, స్వర్ణ శిరస్సుతో స్వామివారు

కార్తికం.. దర్శనీయం

ఇదీ చరిత్ర.. భీమవరంలో అతి ప్రాచీన దేవాలయాల్లో గునుపూడి సోమేశ్వర జనార్దనస్వామి ఆలయం ఒకటి. తూర్పు చాళుక్య రాజులలో ప్రసిద్ధుడైన చాళుక్యభీముడు ఏడో శతాబ్దంలో ఈ దేవాలయానికి గోపురం, ప్రాకారం నిర్మించినట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి.

ప్రత్యేకతలు.. ఆలయంలో లింగ భాగాన్ని చంద్రుడే స్వయంగా ప్రతిష్ఠ చేయడంతో ఆ లింగం అమావాస్య నాడు గోధుమ, నలుపు వర్ణంలో, పౌర్ణమి రోజు శ్వేతవర్ణంలో కనిపిస్తుందని చెబుతారు. ఈశ్వరలింగం పైభాగాన అన్నపూర్ణమ్మ విగ్రహం ఉండటం మరో ప్రత్యేకత. ఈ విధమైన నిర్మాణం దేశంలో మరెక్కడా కనిపించదు. ఈశ్వరుడు గంగను శిరస్సుపై ధరించడానికి ప్రతీకగా ఈ ఆలయం నిర్మితమైందని ప్రజల నమ్మకం.

దర్శన సమయాలు.. ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 8.30 గంటల వరకు.

ఇలా చేరుకోవచ్చు.. భీమవరం నుంచి నరసాపురం వయా మత్స్యపురి మార్గంలో గునుపూడి చేరుకోవచ్చు. భీమవరం జంక్షన్ రైల్వే స్టేషన్ నుంచి 1.5 కిలోమీటర్లు, కొత్త బస్టాండ్ నుంచి 1.5 కిలో మీటర్ల దూరంలో ఈ ఆలయం ఉంది.

నేడు పీపీఏ సీఈవో సందర్శన

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు అథారిటీ ముఖ్యకార్యనిర్వహణాధికారి అతుల్‌జైన్ పనుల పరిశీలన కోసం శనివారం వస్తున్నట్లు జలవనరులశాఖాధికారులు తెలిపారు. ఉదయం ప్రాజెక్టుకు చేరుకుని డయాఫ్రంవాల్ ప్రాంతంలో పనులతో పాటు గ్యాప్-1లో జరుగుతున్న ఈసీఆర్ఎఫ్ డ్యాం పనుల పరిశీలిస్తారన్నారు. ఆతర్వాత గ్యాప్-2లో డయాఫ్రంవాల్ కటింగ్‌తోపాటు త్వరలో 490వ మీటర్ నుంచి ప్రారంభించనున్న ఈసీఆర్ఎఫ్ డ్యాం కోసం చేపట్టిన పనులను సీఈవో పరిశీలిస్తారు. సంబంధిత విభాగాల సిబ్బంది, ఏజెన్సీల ప్రతినిధులతో సమీక్షించి వెళ్లారని తెలిపారు. ఆయన వెంట పీపీఏ సభ్యకార్యదర్శి రఘురామ్, సీఈ రమేష్‌బాబు పాల్గొంటారు.

ఆరోగ్యకర జీవనానికి సేంద్రియ ఉత్పత్తులు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఆరోగ్యవంతమైన జీవనానికి సేంద్రియ ఉత్పత్తులు వినియోగించడం మేలని ఉపసభాపతి రఘురామకృష్ణరాజు అన్నారు. డీఆర్డీఏ ఆధ్వర్యంలో విస్సాకోడేరు వంతెన సమీపంలో ఏర్పాటు చేసిన సేంద్రియ ఉత్పత్తుల అంగడిని రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, కలెక్టర్ నాగరాణి శుక్రవారం ప్రారంభించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సేంద్రియ ఉత్పత్తుల అంగడిని నిర్వహించడం మంచి పరిణామమని వారు అన్నారు. డీఆర్డీఏ పీడీ వేణుగోపాల్, జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వరరావు, లైవ్లీ హుడ్స్ డీపీఎం కుసుమకుమారి, డీపీఎం నూకరాజు, జిల్లా పరిశ్రమలశాఖ అధికారి మంగపతిరావు తదితరులు పాల్గొన్నారు.

అంగడి ప్రారంభోత్సవంలో ఉపసభాపతి, ఎమ్మెల్యే, కలెక్టర్, అధికారులు

ఆక్వా రైతుల అభివృద్ధికి కృషి.. భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: దిల్లీ నుంచి శుక్రవారం మత్స్య మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి నీతుకుమారి ప్రసాద్ నిర్వహించిన వీడియో సమావేశంలో కలెక్టర్ నాగరాణి కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి హాజరయ్యారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పశ్చిమ గోదావరిని బ్రాకిశ్ వాటర్ ఆక్వా క్లస్టర్‌గా ప్రకటించిదన్నారు. సమావేశంలో మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎల్ఎల్ రాజు, ఏడీ రాంబాబు పాల్గొన్నారు.

స్కాట్ శిబిరాల నిర్వహణపై శిక్షణ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: స్కాట్ ఉపాధ్యాయులకు బేసిక్, అడ్వాన్స్‌డ్ కోర్సుపై శిక్షణను భీమవరంలోని చింతల పాటి బాపిరాజు పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నారు. క్యాంప్ సమయాల్లో ఎలా వ్యవహరించాలి, శిబిరాలు ఏర్పాటు, గుడారాలను స్థానికంగా దొరికే వస్తువులతో ఎలా నిర్మించుకోవచ్చో నేర్పించారు. సామగ్రి భద్రపరచుకునేందుకు ఏర్పాట్లుపై స్కాట్ జిల్లా కార్యదర్శి ఉంగరాల నాగేశ్వరరావు పర్యవేక్షణలో శిక్షకులు డి.ఎల్ నారాయణ, జె.ఎన్.ఎస్ గోపాలకృష్ణ. బి.శ్రీనివాసరావు, డి.ప్రసాద్, గణపతిరావు తదితరులు మెలకువలు నేర్పించారు.

శిక్షణలో పాల్గొన్న శిక్షకులు

గ్రామ గ్రామాన బీసీ జెండాలు ఎగరాలి

తణుకు, న్యూస్‌టుడే: జిల్లాలో గ్రామ గ్రామాన ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం జెండాలు ఎగిరేలా కృషి చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు సంఘ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం తణుకులో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 139 బీసీ కులాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సంఘం విద్యార్థుల వసతి గృహాల సమస్యల నుంచి జాతీయ స్థాయిలో జనగణనతో పాటు కుల గణన చేయాలనే వరకు అనేక సమరశీల పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిందన్నారు. ఆ ఉద్యమ పోరాట స్ఫూర్తిని అందిపుచ్చుకొని సంఘ బలోపేతానికి కృషి చేయాలన్నారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ దొమ్మేటి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో చేనేత కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ వావిలాల సరళాదేవి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వర్తనపల్లి కాశీ, జిల్లా ఉపాధ్యక్షుడు తమరపు సత్యనారాయణ పాల్గొన్నారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ భీమవరం 3rd Additional District Judge వారి కోర్టులో E.P. No.775/2021 in A.C.No.35/2021
M/s.Shriram Transport Finance Co.Ltd., Bhimavaram Branch, Bhimavaram ...DHR/Plaintiff
Galidevara Srinu & Other ...JDR/Dependant
2వ ప్రతివాది ఆస్తులు:
Galidevara Ramadevi, W/o. Srinu, Business & Properties, R/o.D.No.4-48, Gollavari Street, Near Panchayati Office, Akividu, W.G.Dt.,
పై నెంబరు EP గుర్తులో ఈ దిగువ షెడ్యూల్ దాఖలు ఆస్తిని ది.25-11-2025 తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 గంటలకు వేలం వేయబడును.
1st Item of the Schedule Property Schedule belongs to 2nd JDR: West Godavari District, Akividu SRO, Akividu Major Grama Panchayati Area, Akividu Mandal, Akividu Village, Pedamala Palli Street, D.No.2-97(1) an extent of Sq.yds.48.4 of site on the western side in an extent of Sq.yds.227 of site in R.S.No.470/4 with all Constructions attached herewith doors, fixtures, water rights, passage rightsand with all easement rights within the following boundaries: East: Remaining site of Ganta Ramarao (3rd Respondent) 27'0" South: Site of Kancharla Nageswara Rao and Somala Nagabhushanam, 18'0" West: Site of Vajram Durga 21'5" North: 2 Yards width of Joint Lane Passage 18'0"
DHR Value: Rs.8,00,000/- Amin Value: Rs.12,00,000/-
తమ్మన వెంకట లక్ష్మి, అడ్వకేట్, (DHR తరపు న్యాయవాది)
భీమవరం
ది.07-11-2025 భీమవరం, ఫోన్: 99120 48188

వ్యాను బోల్తా... 14 మందికి గాయాలు
డ్రైవర్ నిద్ర మత్తే ప్రమాదానికి కారణం

పెదతాడేపల్లి(తాడేపల్లిగూడెం పట్టణం), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లి వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో కోనసీమ జిల్లాకు చెందిన 14 మంది స్వల్ప గాయాలయ్యాయి. బాధితుల కథనం మేరకు.. కోనసీమ జిల్లా ముమ్మిడివరానికి చెందిన 14 మంది జీవనోపాధి నిమిత్తం ఏలూరు జిల్లా నారాయణపురం పేపర్ చెరువుల మీదుగా వ్యానులో వస్తుండగా.. ఈ క్రమంలో శుక్రవారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో కమ్మ కల్యాణ మండపం సమీపంలోకి వచ్చేసరికి డ్రైవర్ నిద్రలోకి జారడంతో వ్యాన్ అదుపు తప్పి పక్కనే ఉన్న రాయిని ఢీకొంది. ఈ ఘటనలో వ్యాను పక్కకు పడిపోగా అందులో ఉన్నవారందరూ బయటకు ఎగిరి పడటంతో గాయాలయ్యాయి. వీరిని తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించగా.. ప్రథమ చికిత్స అనంతరం స్వగ్రామానికి తరలి వెళ్లారు. కొక్కిరిగడ్డ శ్రీహర్ష ఫిర్యాదు మేరకు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని తాడేపల్లిగూడెం గ్రామీణ ఎస్సై జేవీఎన్ ప్రసాద్ తెలిపారు.

పల్టీకొట్టిన వ్యాను

బాధితులకు ప్రథమ చికిత్స చేస్తున్న అంబులెన్స్ సిబ్బంది

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530001, ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank

APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదవే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

[illegible]

ఇ-వేలం తేది & సమయం: 28.11.2025, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు

[illegible]

రిజర్వు ధర: రూ. 1,40,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 14,00,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,40,000/-

[illegible]

రిజర్వు ధర: రూ. 1,66,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 16,60,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,66,000/-

[illegible]

రిజర్వు ధర: రూ. 1,30,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 13,00,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,30,000/-

[illegible]

రిజర్వు ధర: రూ. 4,25,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 42,50,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 4,25,000/-

[illegible]

రిజర్వు ధర: రూ. 4,30,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 43,00,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 4,30,000/-

[illegible] https://baanknet.com [illegible] www.unionbankofindia.co.in [illegible]

తేది: 05.11.2025, స్థలం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: వారంతా మైనర్లు.. వ్యసనాలకు అలవాటు పడి జులాయిలుగా మారారు. పద్దెనిమిదేళ్లు నిండకుండానే నేరాలకు అలవాటు పడ్డారు. గత నెల 28న లింగపాలెం మండలం కల్లచెరువులోని ఓ మద్యం దుకాణంలో పని చేస్తున్న గుమస్తా విక్రయాల ద్వారా వచ్చిన సొమ్ము రూ.40 వేలు తీసుకొని ద్విచక్ర వాహనంపై ఏలూరు వస్తున్నారు. మార్గం మధ్యలోని దెందులూరు మండలం గంగన్నగూడెం వద్ద ఆయనపై కొందరు కర్రలతో దాడి చేసి సొమ్ము దోచుకున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు దెందులూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఏలూరు నగర శివారు జంగారెడ్డిగూడెం రోడ్డులోని వంతెన కింద పెదవేగి సీఐ రాజశేఖర్ అయిదుగురు నిందితులను అరెస్టు చేశారు. ఏలూరు మండలం వెంకటాపురానికి చెందిన బంగారు సుబ్రహ్మణ్యం మినహా మిగతా నలుగురూ మైనర్లే. వీరంతా ఏలూరు నగరానికి చెందినవారే. గతంలోనూ ఓ మద్యం దుకాణంలో చోరీకి పాల్పడ్డారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, డీఎస్పీ శ్రావణ్ కుమార్‌తో కలిసి ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ శుక్రవారం వివరాలు వెల్లడించారు. ఈ కేసులో రూ.10 వేల సొత్తు రికవరీ చేశామని.. వీరు చోరీ చేసిన రూ.7.10 లక్షల విలువైన 9 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గతంలోనూ దెందులూరు, పెదవేగి, ద్వారకాతిరుమల, ఏలూరులో 12 ద్విచక్ర వాహనాలను దొంగిలించిన కేసులున్నాయని ఎస్పీ పేర్కొన్నారు.

దోచేస్తూ.. జల్సా చేస్తూ!

- చోరీ కేసులో మైనర్ల అరెస్టు
- సొమ్ము, ద్విచక్ర వాహనాలు స్వాధీనం

ఆటో బోల్తా.. యువకుడి మృతి

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ఆటో బోల్తా కొట్టిన ఘటనలో యలమంచిలి మండలం కొంతేరుకు చెందిన యు.హరీశ్‌బాబు (26) మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం.. హరీశ్‌బాబు కొద్దికాలం నుంచి ఆటో నడుపుతూ జీవనోపాధి పొందుతున్నారు. గురువారం రాత్రి ఆటోలో ఇంటికి వెళ్తుండగా పాలకొల్లు మండలం యాళ్లవానిగరువు సమీపాన ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ఈ ఘటనలో గాయాలపాలైన హరీశ్‌ను స్థానికులు పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. దీనిపై అతడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై మార్లింగం తెలిపారు.

హరీశ్‌బాబు (పాత చిత్రం)

కొనసాగుతున్న ప్రత్యేక తనిఖీలు

ఉండి, న్యూస్‌టుడే: ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నకిలీ ధ్రువ పత్రాలతో కొందరు అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారనే అభియోగాలపై జిల్లా అధికారులు నియమించిన ప్రత్యేక ఆడిట్ బృందం తనిఖీలు శుక్రవారం కొనసాగాయి. అత్తిలి సబ్ రిజిస్ట్రార్ ఎంవీవీ సత్యనారాయణ, గునుపూడి, ఆకివీడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సీనియర్ అసిస్టెంట్లు షేక్ అలీ, కిరణ్‌కుమార్‌లతో కూడిన బృందం రిజిస్ట్రేషన్లకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. అక్రమ రిజిస్ట్రేషన్ల అభియోగాలపై ఫిర్యాదులిచ్చిన ఇద్దరు కార్యాలయ ప్రాంగణంలో వేచియున్నారు. శుక్రవారం కొత్తగా గణపవరానికి చెందిన మరో బాధితుడొచ్చి తన గోడు వెల్లబుచ్చుకున్నారన్నారు. మరికొన్ని రోజులు ఈ తనిఖీలు జరుగుతాయని అధికారులు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -106 రిటైల్ ధర 133 చికెన్ విత్ స్కిన్ - 193, చికెన్ స్కిన్‌లెస్ - 219.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, 134, 145 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

కౌలు రైతు ఆత్మహత్య

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట వేమవరం గ్రామానికి చెందిన కౌలు రైతు బొర్రా నాగరాజు(40) శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై కె.వెంకటరమణ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. నాగరాజు కౌలు వ్యవసాయం చేస్తూ జీవించేవారు. అతడి తల్లి ఆరు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. కౌలుకు చేస్తున్న పొలం దెబ్బతినడం, తల్లి మృతితో మనస్తాపానికి గురైన ఆయన పురుగుల మందు తాగారు. అతడిని పాలకొల్లు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ మేరకు అతడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద స్థితిలో మృతిగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

సైబర్ నేరం.. పది మందికి రిమాండ్

ఎండాడ, న్యూస్‌టుడే: అంతర్జాతీయ సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతాలు ఇచ్చి ప్రత్యక్ష, పరోక్షంగా సహకరిస్తున్న పది మంది వ్యక్తులను సైబర్ క్రైం పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఎండాడకు చెందిన జైబీ అహ్మద్‌కు వ్యాపార పెట్టుబడి పేరుతో ఇటీవల సైబర్ నేరస్థులు వలపన్ని సుమారు రూ.89 లక్షలు కాజేశారు. దీనిపై బాధితుడు 1930 నెంబర్‌కు కాల్ చేయడంతో పాటు ఎన్‌సీఆర్‌పీ పోర్టల్‌లో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆపై అతను అందించిన డేటా ఆధారంగా నగదు మొత్తం తూర్పు, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా జిల్లాలకు చెందిన కొందరు వ్యక్తుల నుంచి ఇతర రాష్ట్రాల్లో ఉన్న కొంత మంది కరెంట్ ఖాతాలకు చేరింది. ఆపై క్రిప్టో కరెన్సీలోకి మారి నేరగాళ్లకు చేరుతోంది. ఈ కేసులో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో దర్యాప్తు చేసిన పోలీసులు మొత్తం పది మందిని గుర్తించారు. వీరిలో కొవ్వలి వాసి కోదండ రామాంజనేయులు, భీమవరానికి చెందిన తోటకూర రాజ్‌కుమార్, నరసాపురానికి చెందిన మొహమ్మద్ గౌస్‌షరీఫ్, మొగల్తూరు మండలం రామన్నపాలెం వాసి మైలాబత్తుల పవన్, కాళ్ల మండలం పెదఅమిరానికి చెందిన పెనుమత్స ప్రసాదరాజు, విశాఖకు చెందిన కె.వి.వి.నరేష్, తూర్పుగోదావరి జిల్లావాసి కె.శివవర్మలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని సైబర్ క్రైం సీఐ తెలిపారు.

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థల్లో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (ఓరియంట్ క్యాష్). Ph: 81422 92071.

REAL ESTATE

PLOT FOR SALE

2700 yds p/yd: 60,000 eluru main road before kamineni hospital & Guntur main rd highway 1200 sqyd p/yd: 40000/-. 9849055557

ఏలూరు హైవేకు ఆనుకొని, రామచంద్ర రావుపేట జంక్షన్ నందు మా స్వంత & కార్నర్ ప్లాట్స్ 180 చ॥గజాలు అమ్మబడును. 98858 97799.

భీమవరం పెదఅమిరంలో అల్లూరి స్కూల్ ఎదురుగా రోడ్డుకు ఆనుకొని రెండు లేన్లు ప్లాట్లు 66 సెం॥ ముద్దుగుండి బిట్టు అమ్మబడును. సం॥: 90305 26489.

JOBS

శ్రీనివాస గ్రూప్ VJA ఇంట్లో వృద్ధుల సంరక్షణ, పేషెంట్ కేర్, ఇంటి/హోటల్ వంట కొరకు వర్కర్లు కావలెను. భోజనం+వసతి. 92814 52843, 92814 52827

రామకృష్ణ గ్రూప్ Hyd. శ్రీకాకుళంలో ఇంట్లో వృద్ధుల/పేషెంట్ కేర్, ఇంటి పని, వంటపని, సెక్యూరిటీ కొరకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం 16- 18K 9705297788, 9515108830.

"యువత" లీడింగ్ ప్రైవేట్ సంస్థ నందు పని చేయుటకు స్త్రీ మరియు పురుషులు కావలెను. కంప్యూటర్ అవసరం లేదు. సంప్రదించండి: 92466 77388, 79977 94005.

WANTED DISTRIBUTORS

Milk Bread, Cream Buns, Sweet Buns, Biscuits, Plain Puffs, Cup Cakes, Instant Foods etc. Attractive Margins upto 30%.

QUALIFICATION
Already having Line Distribution.

AREAS
West Godavari, Krishna & Guntur Districts.

MODEL DAIRY
VIJAYAWADA.
95534 65896
95421 51122

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలలో వచ్చే విషయాలపై పాఠకులు తగిన విచారణ చేసిన మీదట వ్యవహరించవలెను. ప్రకటనల విషయంలో ఈనాడు ఎలాంటి బాధ్యత వహించదు. [illegible]

నెక్ సూచించిన కోడ్ల గుర్తు ధర
For the Information of Trade & Industry [illegible] 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతిపెద్దం
CLASSIFIEDS

స్ఫూర్తి రగిలించిన 'వందేమాతరం'

ఆకివీడు, కాళ్ల, న్యూస్‌టుడే: వందేమాతరం రచించి 150 ఏళ్ల పూర్తయిన నేపథ్యంలో పలు చోట్ల సామూహికంగా గీతాలాపన చేశారు. ఆకివీడు బాలుర ఉన్నత పాఠశాలలో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సామూహికంగా 'వందేమాతరం' గీతాన్ని ఆలపించారు. అనంతరం సీఐ జగదీశ్వరరావు, తహసీల్దార్ వరాక్, ఎంఈవో రవీంద్ర తదితర అధికారులు, ఉపాధ్యాయులు మాట్లాడారు. ప్రధానోపాధ్యాయుడు నాయుడు, బాలికల పాఠశాల ఉపాధ్యాయులు నాగమణి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రాజరాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

భీమవరం పట్టణం: విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో 750 మంది విద్యార్థులు ముక్తకంఠంతో గీతాలాపన చేశారు. ప్రిన్సిపల్ మంగం వేణు, వైస్ ప్రిన్సిపల్ ఎం.శ్రీలక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు.

భీమవరం

•భీమవరం •ఉండి

నేడు వేంకటేశ్వరస్వామి కల్యాణం

కాళంగగూడెం (ఆకివీడు), న్యూస్‌టుడే: కాళంగగూడెం నుంచి సుమారు 200 మంది భక్తులు 18 ఏళ్లగా తిరుమల తిరుపతి శ్రీవారి సేవకు ఏటా వెళ్తుంటారు. ఈ సందర్భంగా శ్రీవారి సేవకుల ఆధ్వర్యంలో శనివారం స్థానిక శివాలయం కూడలి వద్ద వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: భీమవరం 33/11 కేవీ విద్యుత్తు ఉపకేంద్రంలో నిర్వహణ నిమిత్తం శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు చిన మసీదు వీధి, మావుళ్ళమ్మ గుడివీధి, సర్రాజు వీధి, గంధం వెంకయ్యనాయుడు వీధి, రెస్టుహౌస్ రోడ్డు, ఆదివారం బజార్, భీమేశ్వరస్వామి ఆలయ ప్రాంతం, సుంకర పద్దయ్య వీధి, బుధవారం మార్కెట్ ప్రాంతాల్లో సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ వెంకటేశ్వరరావు తెలిపారు.

ఉండి, న్యూస్‌టుడే: ఉండి ఉపకేంద్రంలో ఆర్‌డీఎస్ఎస్ పనుల నిమిత్తం శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉండి, ఎన్నార్పీఅగ్రహారం, పెదపుల్లేరు, చినపుల్లేరు, కలిసిపూడి, చెరుకువాడ, మహదేవపట్నం, చిలుకూరు, వెలివర్రు, వెలివర్రు గరువు ప్రాంతాలు, ఆక్వా చెరువులు, ఇండస్ట్రియల్ ఫీడర్లకు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

ఆకివీడు: కుప్పనపూడి ఉప కేంద్రంలో మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కుప్పనపూడి, అయిభీమవరం గ్రామాల్లో సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ వెంకటేశ్వరరావు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

భీమవరం పట్టణం:	80085 74471	ఆకివీడు:	800085 74525
భీమవరం గ్రామీణం:	80085 74533	ఉండి:	800085 74526
పాలకోడేరు:	80085 74467	కాళ్ల:	94401 04042
వీరవాసరం:	80085 74475		

ఉండి, న్యూస్‌టుడే: ? పెదపుల్లేరులో సంపద కేంద్రానికి చేర్చే వాహనం రహదారి అంచుల్లో చెత్త చెదారం పడేస్తున్నారు. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. **- రామకృష్ణ, పెదపుల్లేరు**

✔ వ్యర్థాలు వేయకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- శివాజీ, గ్రామ కార్యదర్శి**

ఆకివీడు, న్యూస్‌టుడే: ? ఆకివీడు ప్రధాన రహదారి వెంబడి ఉన్న డ్రైనేజీలో పలు చోట్ల వ్యర్థాలు పేరుకుపోవడంతో మురుగు పారడం లేదు. **- శ్రీనివాసరావు, స్థానికుడు**

✔ పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. **- [illegible]**

వెలసిన వీధి దీపాలు.. ఉండి, న్యూస్‌టుడే: పెద వంతెన కాలువ నుంచి బాలాజీరావుపేట వరకు జాతీయ రహదారి వెంబడి వీధి దీపాలు వెలిగేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈనాడు 'మేమున్నాం..మీకు తోడుగా' శీర్షికన శుక్రవారం ఈనాడులో ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించారు.

రూ. కోట్లలో బకాయిలు.. సంఘాలు కుదేలు

● వీరవాసరం మండలంలోని మత్స్యపురి, అండలూరు సహకార సంఘాలకు రూ.3.21 కోట్ల మేర ధాన్యం కమిషన్ నగదు పౌర సరఫరాల శాఖ జమ చేయాల్సి ఉంది. మత్స్యపురి సొసైటీ రూ.4 లక్షలు, అండలూరు సొసైటీ రూ.15 లక్షల చొప్పున ఒక్కో సీజన్‌కు ధాన్యం కొనుగోలు కోసం ఖర్చు చేస్తున్నాయి.

వీరవాసరం, ఉండి, పాలకోడేరు, న్యూస్‌టుడే

రైతు శ్రేయస్సు కోసం పని చేసే సహకార సంఘాలు వైకాపా హయాంలో వృద్ధిలో వెనుకబడ్డాయి. 2019కి ముందు ద్వారా, సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యానికి ప్రభుత్వాలు విధిగా కమిషన్లు జమ చేసేవి. వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యానికి కమిషన్లు చెల్లించకపోవడంతో రూ.కోట్లలో బకాయిలు పేరుకుపోయాయి.

ఇదీ పరిస్థితి: భీమవరం, ఉండి నియోజకవర్గాల్లో భీమవరం, ఆకివీడు, వీరవాసరం, నరసాపురం డీసీసీబీ బ్రాంచ్ బ్యాంకుల పరిధిలో మొత్తం 22 సహకార సంఘాలు ఉన్నాయి. వీటి పరిధిలోని రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నాయి. ఇందుకు పౌర సరఫరాల శాఖ క్వింటాకు ఏ గ్రేడ్ రూ.33, సాధారణ రకం రూ.31.25 కమిషన్ రూపంలో చెల్లించాల్సి ఉంది. 2020-21 నుంచి 2024-25 రబీ సీజన్ వరకు కొనుగోలు చేసిన ధాన్యానికి కమిషన్లు చెల్లింపులో జాప్యం జరుగుతోంది. కొంతమేర సహకార సంఘాల్లోని కొనుగోళ్లు కేంద్రాలకు రెండు నెలల సీజన్‌కు రూ.4 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు ఖర్చవుతుంటాయని కార్యదర్శులు చెబుతున్నారు. ఒక్కో సంఘం ఎన్ని రైతు సేవా కేంద్రాలు ఉంటే అందుకు తగిన విధంగా సిబ్బంది సంఖ్య పెరుగుతుంటుంది. ఇవి కాకుండా గోనె సంచుల రవాణా, మరమ్మతులు, హమాలీ ఖర్చులు, స్టేషనరీ వంటి వాటికి రూ.50 వేల నుంచి రూ.లక్షలు ఖర్చు చేస్తున్నామని చెబుతున్నారు.

త్వరలో జమ చేసే అవకాశం

రెండు నియోజకవర్గాల్లోని 22 సహకార సంఘాలకు మొత్తం రూ.14.31 కోట్ల మేర బకాయిలు చెల్లించాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు. జిల్లాలో ధాన్యం కమిషన్ నగదు చెల్లింపుల కోసం ప్రభుత్వం రూ.4.96 కోట్లు విడుదల చేసిందని జిల్లా సహకార అధికారి సంకు మురళీకృష్ణ తెలిపారు. త్వరలోనే మరో రూ.5 కోట్లు జమ చేసే అవకాశం ఉందన్నారు.

ఎల్‌వోసీని అందజేస్తున్న సీతారామలక్ష్మి, తదితరులు

చిత్తశుద్ధితో సమస్యల పరిష్కారం

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో చిత్తశుద్ధితో పని చేస్తుందని తెదేపా భీమవరం నియోజకవర్గ సమన్వయకర్త, పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. స్థానిక తెదేపా నియోజకవర్గ కార్యాలయంలో శుక్రవారం ప్రజా వేదిక నిర్వహించి, వినతులు స్వీకరించారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు మాట్లాడుతూ.. అనారోగ్య సమస్యలతో వైద్యం చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం వీరవాసరానికి చెందిన కట్టా స్వాతి క్యాన్సర్ వ్యాధి చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.2.30 లక్షల ఎల్‌వోసీని అందజేశారు. తెదేపా పట్టణ అధ్యక్షుడు రాము, నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి బైబిల్ ఎగ్జిబిషన్

బొండాడలంక(కాళ్ల), న్యూస్‌టుడే: నవంబర్ 8, 9 తేదీల్లో ఆకివీడులో బైబిల్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు ఆకివీడు బైబిల్ సొసైటీ అధ్యక్షుడు డేవిడ్ మార్కు తెలిపారు. శుక్రవారం బొండాడలంక క్రీస్తు ప్రార్థన మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆకివీడు సీబీసీఎన్‌సీ సెంట్రల్ బాప్టిస్టు చర్చిలో రెండ్రోజుల పాటు ఎగ్జిబిషన్ ఉంటుందన్నారు. పాస్టర్లు జ్ఞానప్రకాశ్, జార్జ్‌ముల్లర్, రత్నకుమార్ పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

జువ్వలపాలెం(కాళ్ల), న్యూస్‌టుడే: ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఉప సభాపతి రఘురామకృష్ణరాజు అన్నారు. జువ్వలపాలెంలో దాత గోకరాజు వెంకట శివరామరాజు సహకారంతో నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ నిధులతో పాటు దాతల సహకారం అభినందనీయమన్నారు. నియోజకవర్గానికి 15 విలేజ్ హెల్త్ క్లినిక్‌లు మంజూరయ్యాయని తెలిపారు. అనంతరం వందేమాతరం గీతం రచించి 150 ఏళ్ల పూర్తయిన సందర్భంగా గీతాలాపన చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో జాతీయ క్యాన్సర్ దినోత్సవం పురస్కరించుకుని క్యాన్సర్‌పై విజయం- స్క్రీనింగ్‌తో సాధ్యం అనే నినాదంతో చేపట్టిన ర్యాలీలో రఘురామకృష్ణరాజు పాల్గొన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు వెంకట రత్నప్రసాద్, విశ్వనాథరాజు, పెదనరసింహరాజు, ఎంపీడీవో స్వాతి, తహసీల్దార్ సుందర్‌సింగ్, వైద్యులు పాల్గొన్నారు.

ఆరోగ్య మందిర్ ప్రారంభిస్తున్న రఘురామకృష్ణరాజు

ముందస్తు పరీక్షలతో క్యాన్సర్ నివారణ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ముందస్తు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలతో నూరుశాతం నివారించొచ్చని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, పట్టణ ప్రముఖులు, విద్యార్థులతో భీమవరం అంబేడ్కర్ కూడలి నుంచి ప్రకాశం చౌక్ వరకు అవగాహన ప్రదర్శన శుక్రవారం నిర్వహించారు. క్యాన్సర్ ప్రపంచ వ్యాప్తంగా అనేక మంది జీవితాలను ప్రభావితం చేస్తుందన్నారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే వ్యాధి నుంచి కోలుకునే అవకాశం గణనీయంగా పెరుగుతుందని కలెక్టర్ నాగరాణి వివరించారు. ఆరోగ్యకర జీవనశైలి- క్యాన్సర్ రహిత జీవితానికి రహదారి, ముందస్తు పరీక్ష- క్యాన్సర్ నుంచి రక్ష, క్యాన్సర్‌పై విజయం- స్క్రీనింగ్‌తో సాధ్యం, ఆహారమే ఔషధం, వంట గదియే ఔషధశాల, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి- ఔషధాల అవసరం లేకుండా తగ్గించుకోండి అంటూ నినాదాలతో ప్రదర్శన సాగింది. ఎస్పీ అద్నాన్ నయీం అస్మీ, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, డీఎంహెచ్‌వో జి.గీతాబాయి, ఆర్డీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, సహాయ కమిషనర్ ఎ.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన ప్రదర్శనలో కలెక్టర్ నాగరాణి, ఎస్పీ నయీం అస్మీ, ఎమ్మెల్యే రామాంజనేయులు తదితరులు

పల్లెల ప్రగతికి కృషి చేయండి

పెదకాపవరం(ఆకివీడు), న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి.. పల్లెల ప్రగతికి కృషి చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఓఎస్డీ కరిరి వెంకటకృష్ణ అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన పెదకాపవరంలో పర్యటించారు. తొలుత ఉపాధి హామీ పథకంలో భాగంగా కొబ్బరి మొక్కలు నాటారు. రక్షిత నీటి పథకం నిర్వహణ తీరును పరిశీలించారు. అనంతరం గ్రామ సచివాలయంలో స్వామిత్వ సర్వే, ఇంటి, కుళాయి పన్నుల వసూళ్లు, ఉపాధి హామీ పనులు తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో సమావేశమై విద్యా, క్రీడల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని తెలిపారు. ఆయన వెంట డ్వామా పీడీ అప్పారావు, డీపీవో రామనాథరెడ్డి, డీఎల్‌డీవో దోసిరెడ్డి, డ్వామా ఏపీడీ మల్లికార్జునరావు, ఎంపీడీవో బాబూరావు, సర్పంచి తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరి మొక్క నాటుతున్న వెంకటకృష్ణ

జీవనశైలి మార్పులే వ్యాధులకు కారణం

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం, కొణితివాడ పీహెచ్‌సీల ఆధ్వర్యంలో శుక్రవారం క్యాన్సర్‌పై అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఎంపీపీ దుర్గాభవాని, జడ్పీటీసీ సభ్యుడు జయప్రకాశ్‌నాయుడు మాట్లాడుతూ జీవన శైలిలో మార్పులతో చాలా మంది క్యాన్సర్ బారిన పడుతున్నారన్నారు. మహిళలు విధిగా క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సర్పంచి మంగతాయారు, పీహెచ్‌సీ వైద్యులు శిరీష, కొల్లు ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి నిధుల మంజూరు

రాయకుదురు (వీరవాసరం), న్యూస్‌టుడే: మండలంలో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్ర భవనాల నిర్మాణానికి ఉపాధి హామీ, జిల్లా పరిషత్తు 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరయినట్లు జడ్పీటీసీ సభ్యుడు జయప్రకాశ్‌నాయుడు, ఎంపీపీ వీరవల్లి దుర్గాభవానిలు తెలిపారు. రాయకుదురులో మొంథా బాధిత కుటుంబాలకు శుక్రవారం నిత్యావసర సరకుల పంపిణీ చేశారు. జయప్రకాశ్‌నాయుడు, దుర్గాభవాని మాట్లాడుతూ.. రాయకుదురు, కొణితివాడ, నందమూరు గరువు, తోకలపూడి, బలుసుపల్లి, నవుదూరు, చింతలకోటిపర్రు, వడ్డిగూడెంలోని ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ పనులు త్వరలోనే పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఉప ఎంపీపీ శ్రీరామచంద్రమూర్తి, సొసైటీ అధ్యక్షుడు విజయ్‌కుమార్, తెదేపా జిల్లా నాయకుడు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అప్పారావును సన్మానిస్తున్న హాకీ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు

హాకీ వందేళ్ల పోటీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జాతీయ క్రీడ హాకీ దేశంలో ఉద్భవించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా హాకీ ఇండియా ఉత్సవాలను జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భీమవరంలోని భారతీయ విద్యాభవన్స్ ఆవరణలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో క్రీడా శిక్షకుడు అల్లు అప్పారావును సన్మానించారు. జిల్లాకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. పురుషులు, మహిళల మ్యాచ్‌లను ఆడారు. అసోసియేషన్ అధ్యక్షుడు కలిదిండి ఆనందరాజు, కార్యదర్శి వివేక సత్యభరత్, భారతీయ విద్యాభవన్స్ పాఠశాల డైరెక్టర్ ఎం.వి రఘుపతిరాజు, వైస్ ప్రిన్సిపల్ పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు మోగల్లు విద్యార్థిని

పాలకోడేరు, న్యూస్‌టుడే: మోగల్లు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని ధరణి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు త్రినాధులు తెలిపారు. పెదవేగిలో శుక్రవారం జరిగిన మూడు కిలోమీటర్ల పరుగు పందెం పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. పీడీ సూర్య, కోచ్ వెంకటేశ్ తదితరులు ధరణిని అభినందించారు.

చూస్తూ ఉండలేక...చూసి వెళ్లమని

భీమవరం పట్టణం, పాలకోడేరు, న్యూస్‌టుడే: ప్రధాన రహదారులపై గుంతలు ప్రమాదకరంగా మారాయి. భీమవరం పట్టణంలోని విస్సాకోడేరు వంతెన సమీపంలో గుంతను తప్పించే క్రమంలో లారీ ఎదురుగా వచ్చిన ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో యువకుడు దుర్మరణం చెందాడు. ఇలాంటి ప్రమాదాలను చూస్తూ ఉండలేక స్థానికులు వాహన చోదకులను అప్రమత్తం చేశారు. తాడేపల్లిగూడెం- భీమవరం రోడ్డులో గొల్లలకోడేరు దగ్గర గుంత ప్రమాదకరంగా ఉంది. వేగంగా వచ్చిన వాహన చోదకులను అప్రమత్తం చేసేలా అక్కడ ఎర్రని వస్త్రంతో కర్రను గుచ్చారు. జాతీయ రహదారి నంబరు 165పై బస్‌డిపో ఎదురుగా గుంత ఉందని తెలుపుతూ కర్రకో డబ్బా తగిలించారు. సంబంధిత అధికారులు పరిశీలించి గుంతలు పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.

గొల్లలకోడేరు దగ్గర..

భీమవరం బస్‌డిపో ఎదురుగా..

రోడ్డంతా గోతులు.. ఎన్నాళ్లీ అవస్థలు!

ఉండి, న్యూస్‌టుడే: ఉండి-చేబ్రోలు రాష్ట్రీయ మార్గంలో రోడ్డెక్కుదుందో వెతుక్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఉండి, రామాపురం, పాములపర్రు, కోలమూరు, ఆరేడు తదితర ప్రాంతాల్లో రహదారి పూర్తిగా ఛిద్రమైంది. వాహనదారులు ఇటుగా ప్రయాణించేందుకు భయాందోళనలు చెందుతున్నారు. రాత్రిళ్లు గుంతల్లో వాహనాలు అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నామని వాపోతున్నారు. మరమ్మతులైనా చేయించాలని కోరుతున్నారు. దీనిపై ఆర్అండ్‌బీ ఏఈ శ్రీహరిరాజును సంప్రదించగా మరమ్మతులకు ప్రతిపాదనలు పంపామన్నారు.



కాలువ గట్టు మార్గం ఎప్పటికి బాగు?

ఉండి, న్యూస్‌టుడే: ఉండి నుంచి ఎన్నార్పీఅగ్రహారం మీదుగా మహదేవపట్నం వెళ్లే కాలువ గట్టు మార్గంలో పిచ్చి మొక్కలు దట్టంగా అల్లుకుపోతున్నాయి. దీంతో రాకపోకలు సాగించేందుకు వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై జల వనరులశాఖ ఏఈ ఫణిశంకర్‌ను సంప్రదించగా పరిశీలించి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు.

విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

వాలీబాల్ పోటీల్లో ప్రతిభ.. భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: అణాకోడేరు డీఎన్ఆర్ జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి 10వ తరగతి విద్యార్థి నెహెమ్యా రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచినట్లు శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు శ్రీసూర్య భగవాన్‌రాజు తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల కొవ్వూరులో జరిగిన అండర్ 17 రాష్ట్ర స్థాయిలో పోటీల్లో నెహెమ్యా గెలుపొందినట్లు పేర్కొన్నారు. వ్యాయామోపాధ్యాయురాలు అరుణకుమారి, ఉపాధ్యాయులు తదితరులు విద్యార్థిని అభినందించారు.

నెట్ బాల్.. భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ అండర్-17 నెట్‌బాల్ పోటీలకు భీమవరం సీఎస్ఎన్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ ఎండీ సలీంఖాన్ తెలిపారు. విజయవాడలో ఈ నెల 8 నుంచి జరగనున్న పోటీలకు వెళ్తున్న క్రీడాకారులను కరస్పాండెంట్ చీడే సత్యనారాయణ శుక్రవారం అభినందించారు. బాలుర విభాగంలో ఎన్.విలియం, జి.త్రినాథ్, స్టాండ్‌బై డి.దేవ్, బాలికల విభాగంలో ఎం.ఎస్తేరు, పి.స్వాతి, స్టాండ్‌బై జీవన లక్ష్మీతులసీ ఎంపికయ్యారని శిక్షకుడు దావుద్ ఖాన్ తెలిపారు.

శ్మశానంలో షెడ్డు నిర్మాణం

వాండ్రం (ఉండి), న్యూస్‌టుడే: వాండ్రంలో హిందు కుటుంబాల్లో ఎవరైనా మరణిస్తే అంతిమ సంస్కారాలకు కుటుంబ సభ్యులు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. శ్మశాన వాటికలో వేచి ఉండటానికి వసతులు లేకపోవడంతో అవస్థలు పడేవారు. సమస్యను గుర్తించిన సర్పంచి దాసరి వెంకటకృష్ణ షెడ్డు నిర్మాణానికి ముందు కొచ్చి తన తల్లి దాసరి లక్ష్మీనరసమ్మ పేరిట రూ.3 లక్షలతో శ్మశానవాటిక సమీపంలో రేకుల షెడ్డు నిర్మించారు. కూర్చోనేందుకు వీలుగా సిమెంట్ బల్లలు నిర్మించారు.

విప్లవ స్ఫూర్తితో పోరాటాలు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: దోపిడీ వ్యవస్థకు సోషలిజమే ప్రత్యామ్నాయమని, అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో పోరాడాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మంతెన సీతారాం పిలుపునిచ్చారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో అక్టోబర్ విప్లవ దినోత్సవ సభను ఆ పార్టీ పట్టణ కార్యదర్శి వాసుదేవరావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి గోపాలన్, నాయకులు వైకుంఠరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆకివీడు, న్యూస్‌టుడే: శ్రామికవర్గ పోరాటాలతోనే పీడిత ప్రజలకు విముక్తి అని సీపీఎం సీనియర్ నాయకుడు సత్యనారాయణ అన్నారు. విప్లవ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆయన ఆకివీడులో సీపీఎం జెండా ఆవిష్కరించి మాట్లాడారు. తవిటినాయుడు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి సాగు సిబ్బందికి శిక్షణ

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయ విభాగం టి-ఐసీఆర్‌పీల శిక్షణ కార్యక్రమాన్ని భీమవరంలోని ఒక ప్రైవేటు కల్యాణ మండలంలో శుక్రవారం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా సమన్వయకర్త నూకరాజు, వెంకటరామయ్య, మహేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధిలో భాగస్వాములు కావాలి: ఎమ్మెల్యే

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భక్తులకు సేవలు అందించడంతో పాటు ఆలయ అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు శుక్రవారం అన్నారు. జువ్వలపాలెం రోడ్డులోని డీజేఆర్ సత్రం అనుబంధ సంస్థ పద్మావతీ వేంకటేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారోత్సవంలో ఆయన మాట్లాడారు. వంశ పారంపర్య ధర్మకర్త, ఛైర్మన్‌గా మంతెన రామ్‌కుమార్‌రాజు, సభ్యులుగా వేలూరి సుబ్రహ్మణ్యంశర్మ, వీరమల్లు శ్యామలావతి, కొలిపాకుల దుర్గాప్రసాద్, మల్లువలస వెంకటలక్ష్మి, ఇంటి నాగలక్ష్మి, మేడూరి సత్యనారాయణ, ఉప్పలపాటి వెంకట సత్యనారాయణరాజు, గంధారపు వెంకటరమణ, ముదుండి కాశీవిశ్వనాథరాజు, బండి రాణిలతో ఈవో తోట శ్రీనివాసరావు, ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణరాజు ప్రమాణస్వీకారం చేయించారు. తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, బలిజ కార్పొరేషన్ ఛైర్మన్ గంటా త్రిమూర్తులు, జనసేన జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు, తెదేపా రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న సభ్యులతో రామాంజనేయులు తదితరులు

సేవా కార్యక్రమాలు అభినందనీయం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: సమాజ సేవ చేయడం భగవత్ సేవతో సమానమని రజక సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పులూరి చంద్రశేఖర్ అన్నారు. గంగారామ్ సేవాట్రస్ట్, జాతీయ బీసీ సమాఖ్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నరమామిడి గంగారామ్ ఆధ్వర్యంలో కార్తిక మాసంలో నిర్వహిస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వృద్ధులకు వస్త్రాలు, పండ్లను కొమ్మోజు వాసు, కోరిపల్లి శ్రీనివాస్, నారాయణ తదితరులు అందజేశారు.

వస్త్రాలు, పండ్లు అందజేస్తున్న ట్రస్ట్ ప్రతినిధులు

మనోహర్‌కు పురస్కారం

పాలకోడేరు, న్యూస్‌టుడే: పెన్నాడ బైట్ ఇంజినీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి ఏబీఎస్ఆర్ మనోహర్‌కు జాతీయ స్థాయి జేష్ఠ ఆచార్య పురస్కారం దక్కిందని ప్రిన్సిపల్ కొప్పర్తి సురేశ్ తెలిపారు. బ్రెయినో విజన్ సంస్థ జాతీయ స్థాయిలో భారత్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డులు ప్రకటించారని, దీనిలో భాగంగా టీచింగ్ ఇన్నోవేషన్, విద్యార్థులను సమాజానికి ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడంలో కృషి చేసినందుకు ఈ అవార్డు లభించినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా మనోహర్‌ను అధ్యాపకులు, యాజమాన్యం అభినందించారు.

జాగ్రత్తలతో అధిక దిగుబడి

జువ్వలపాలెం(కాళ్ల), న్యూస్‌టుడే: అన్ని పశు వైద్యశాలల్లో పెయ్య దూడ పుట్టించే వీర్యం అందుబాటులో ఉందని పశు గణాభివృద్ధి సంస్థ ఈవో డాక్టర్ సుధాకర్ అన్నారు. శుక్రవారం జువ్వలపాలెంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పశువుల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకుంటే పాల దిగుబడి పెంచుకోవచ్చన్నారు. రైతులకు నట్టల నివారణ మందులు అందించారు. జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి జాఫర్ హుస్సేన్, సహాయ సంచాలకులు మల్లేశ్వరరావు, పశువైద్యాధికారి భార్గవి సత్య, అభ్యుదయ రైతు రవివర్మ పాల్గొన్నారు.

నగదు అందజేత

ఆకివీడు, న్యూస్‌టుడే: స్థానిక తీగలదొడ్డి ప్రాంతానికి చెందిన తెదేపా కార్యకర్త బొక్కిన అప్పారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన భార్య సూర్యకాంతానికి తెదేపా ఆకివీడు పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం ఉమా రూ.4 వేలు నగదు, బియ్యం, నిత్యావసర సరకులు అందజేశారు. ఆమెకు ఫించను మంజూరయ్యే వరకు ప్రతి నెలా రూ.4 వేల నగదు అందజేస్తానని ఉమా తెలిపారు. ఊడిగ శ్రీనివాసరావు, కేవీఆర్ బాబు, వెంకన్నబాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పాలిథిన్ సంచుల వినియోగాన్ని అరికట్టండి

ఉండి, న్యూస్‌టుడే: పాలిథిన్ సంచుల వినియోగాన్ని పూర్తి స్థాయిలో నిషేదించాలని ఎంపీడీవో ఎంవీఎస్ఎస్ శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలోని దుకాణదారులు, పండ్లు, కూరగాయలు విక్రయించే వారికి ప్లాస్టిక్ కవర్లు, సంచులను ప్రోత్సహించొద్దని నోటీసులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు, సంచుల వినియోగంతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవో సీఎస్వీ రెడ్డి మాట్లాడుతూ త్వరలో వాణిజ్య, వర్తక సంఘాల ప్రతినిధులతో ఉండిలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని, ఆ తరువాత కూడా ప్లాస్టిక్ వినియోగిస్తున్నారని తెలిస్తే జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు. గ్రామ కార్యదర్శి అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.

దుకాణదారుకు నోటీసు ఇస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్

గీత కార్మికుల ధర్నా

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్రాన్ని మద్యం ఆంధ్రప్రదేశ్‌గా మార్చాలనుకుంటే చూస్తూ ఊరుకోమని ఏపీ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుత్తిగ నరసింహమూర్తి హెచ్చరించారు. ఏపీ కల్లుగీత కార్మిక సంఘం పిలుపు మేరకు శుక్రవారం భీమవరం ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం వద్ద గీత కార్మికులు ధర్నా నిర్వహించారు. జిల్లా సంఘం ఉపాధ్యక్షుడు కడలి పాండు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో నరసింహమూర్తి మాట్లాడుతూ గీత వృత్తిని ఆధునికీకరించి ఆదరణ పథకానికి రూ.5 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. అనంతరం ఎక్సైజ్ ఎస్సై సునీల్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు బొక్కా చంటి, తుంగా సాయిబాబు, చింపల్లి చిన వీరాస్వామి, దొంగ సత్యనారాయణ, కపురు వెంకటేశ్వరరావు, అంగర రంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ కార్యాలయం వద్ద నినదిస్తున్న నాయకులు

16న బ్రాహ్మణ సమాఖ్య కార్తిక వన సమారాధన

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఈనెల 16న ఉమాసోమేశ్వర గునుపూడి భీమవరం బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో కార్తిక వన సమారాధన నిర్వహించనున్నట్లు సమాఖ్య అధ్యక్షుడు వేలూరి హనుమకిరణ్, కార్యదర్శి మారెళ్ల అఖిలేష్ తెలిపారు. సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం కార్యక్రమం కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడుతూ భీమవరం ప్రకృతి ఆశ్రమంలో వేగిరాజు లక్ష్మీకమలాదేవి తోటలో నిర్వహించే ఈ కార్యక్రమాల్లో భీమవరం పరిసర ప్రాంత బ్రాహ్మణులందరూ హాజరుకావాలని కోరారు.

శరవేగంగా రహదారి పనులు

జక్కరం(కాళ్ల), న్యూస్‌టుడే: వర్షాల కారణంగా భారీ గుంతలు ఏర్పడిన పెదఅమిరం-ఏలూరుపాడు మధ్యలో సుమారు 15 కి.మీ. మేర జరుగుతున్న రాష్ట్రీయ రహదారి పనులను శుక్రవారం రఘురామకృష్ణరాజు పరిశీలించారు. పీ4 స్ఫూర్తి పబ్లిక్, ప్రభుత్వ సహకారంతో మరమ్మతులు చేపట్టామన్నారు. ప్రజలు పడే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తాత్కాలికంగా చేయిస్తున్నామని ఆయన తెలిపారు.

దస్తావేజు పోయినది.

వేగేశ్న అచ్యుతరామరాజు S/o.వేగేశ్న సూర్యనారాయణరాజు , డోర్‌నెం. 25-2-3 (1,4) ప్లాట్‌నెం.2, మంతెన మేన్షన్ అపార్ట్‌మెంట్, భీమవరం పట్టణం ,భీమవరం మండలం, పశ్చిమగోదావరిజిల్లా నాకు చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ మరియు లింకు డాక్యుమెంట్స్ నెంబర్లు 3867/1990, 2624/2010, 6015/2015,6014/2015, 6013/2015 ఒక కవర్‌లో పెట్టుకుని మా ఇంటి వద్ద నుండి మోటార్ బైక్ మీద భీమవరం డీ - మార్ట్ కి వెళ్తుండగా మార్గ మధ్యంలో పడిపోయినది.

ఎంత వెదికిననూ దొరకలేదు. దొరికినవారు పై అడ్రస్సులో అంద చేయగలరు.

వేగేశ్న అచ్యుతరామరాజు
S/o సూర్యనారాయణరాజు
భీమవరం

(c) eenadu

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

దత్తతకు చట్టబద్ధత అవసరం

అవగాహన ప్రదర్శనలో సిబ్బంది

మొగల్తూరు, న్యూస్‌టుడే: బాలల దత్తత ప్రక్రియకు చట్టబద్ధత తప్పనిసరని బాలల హక్కుల అధికారి బి. నెతన్యాహు సూచించారు. మొగల్తూరులోని సెర్ప్ కార్యాలయంలో శుక్రవారం స్వయం సహాయక సంఘాల సభ్యులకు బాలల హక్కులు, బాల్య వివాహాల నిషేధంపై సీడీపీవో బి.ఊర్మిళ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నెతన్యాహు గోడపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం అవగాహన ప్రదర్శనలో పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

నరసాపురం, గ్రామీణ, పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: నిర్వహణ పనుల నిమిత్తం పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ కె.మధుకుమార్ తెలిపారు. ఆగర్తిపాలెం, తూర్పుతాళ్లు ఉప కేంద్రాల పరిధిలో గ్రామాలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉండదని పేర్కొన్నారు.

పెనుగొండ, పోడూరు, న్యూస్‌టుడే: పెనుగొండ, వెంకట్రామపురం, చిన్నంవారిపాలెం ప్రాంతాల్లో, పోడూరు ఉప కేంద్రం పరిధిలో పండితవిల్లూరు, తూర్పుపాలెం, కుమ్మరిపాలెం, కవిటం లాకులు, జగన్నాథపురం, కవిటం, వేడంగి, వేడంగిపాలెం, మట్టపర్రు, జిన్నూరు గ్రామాలతో పాటు ఇండస్ట్రియల్ ఫీడర్ పరిధిలో ఉన్న చేపల చెరువులకు శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఈఈ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం: 80085 74504	ఆచంట : 90631 44737
పాలకొల్లు : 80085 74510	పెనుగొండ : 80085 74469
పోడూరు : 90631 44741	పెనుమంట్ర: 91212 29087

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? టేలర్ హైస్కూలు రోడ్డులో చెత్తను సక్రమంగా తొలగించటం లేదు. వ్యర్థాలు చెల్లాచెదురై పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. - ఎం.మధుసూదనరావు, నరసాపురం

✔ చర్యలు తీసుకుంటాం. - ఎం.అంజయ్య, పురపాలక కమిషనర్

పెనుగొండ, న్యూస్‌టుడే: ? పెనుగొండ సంత మార్కెట్ ఆవరణలో చెత్త పేరుకుపోయింది. - మల్లుల అప్పారావు, చెరుకువాడ

✔ పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. - సూర్యనారాయణ మూర్తి, ఎంపీడీవో

నరసాపురం, న్యూస్‌టుడే: ? పొన్నపల్లిలో అంతర్గత రహదారుల వెంబడి చెత్తను సక్రమంగా తరలించడం లేదు. పారిశుద్ధ్యం క్షీణించి ఇబ్బంది పడుతున్నాం. - సత్యనారాయణ, స్థానికుడు

✔ చెత్త తొలగింపునకు చర్యలు చేపడతాం. - జీవీఎస్ పాత్రుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? మొగల్తూరు-కోట రోడ్డులోని పైపులైను వాల్వు లీకేజీ కారణంగా తాగునీరు వృథాగా పోతోంది.- బాలాజీ,

✔ వాల్వుకు మరమ్మతులు చేయిస్తాం. - మోహనరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

కుళాయికి మరమ్మతులు

స్పందనకు వందనం

పెనుగొండ, న్యూస్‌టుడే: చెరుకువాడ పరిధి చిన కరణంగారి వీధిలో పది రోజులుగా కుళాయి నుంచి నీరు లీకై వృథాగా పోతున్న తీరుపై ఈ నెల 5న 'ఈనాడు- మేమున్నాం..మీకు తోడు'గాలో ప్రచురితమైన వార్తకు సర్పంచి శ్యామలాసోని, ఎంపీడీవో టి.సూర్యనారాయణ మూర్తి స్పందించారు. పంచాయతీ సిబ్బందితో కుళాయికి శుక్రవారం మరమ్మతులు చేయించారు.

రోగమేదైనా.. మాత్రలిచ్చి పంపేస్తారు!

గ్రామీణ ఆసుపత్రుల్లో అరకొర వైద్యమే

ఆచంట, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక, సామాజిక ఆసుపత్రులు వైద్యులు, సిబ్బంది కొరతతో అరకొర సేవలకే పరిమితమవుతున్నాయి. నరసాపురం డివిజన్‌లో ఆచంట, పాలకొల్లు, నరసాపురం నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో వైద్యులతో పాటు నర్సులు, స్థాయి క్షేత్ర సిబ్బంది కొందరు గతంలో బదిలీ అయ్యారు. కొన్ని చోట్ల దీర్ఘకాలం నుంచి సాంకేతిక సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో పల్లె వైద్యం పడకేసింది.

ఇన్‌ఛార్జులే.. దిక్కు..

నరసాపురం డివిజన్‌లో ఇలా..	
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు	23
ఖాళీగా ఉన్న వైద్య కొలువులు	16

కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఒక వైద్యుడు కూడా లేరు. ఆచంట నియోజకవర్గ పరిధిలో ఎ.వేమవరం, ఆలమూరు పీహెచ్‌సీలు ఇన్‌ఛార్జి వైద్యులతో నడుస్తున్నాయి. పీహెచ్‌సీల్లో 24 గంటల వైద్య సేవల సంగతి దేవుడెరుగు.. వచ్చిన వారికి మొక్కుబడిగా మందులిచ్చి పంపేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. మరోపక్క ప్రసూతి వైద్యులు లేకపోవడంతో పేద కుటుంబాలకు చెందిన గర్భిణులు కూడా తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోంది. పీహెచ్‌సీల్లో ఓపీ నిత్యం 80 నుంచి 100 వరకు ఉంటుంది. వీరిని పరీక్షించి వైద్య సేవలు అందించాలంటే కనీసం ముగ్గురు వైద్యులు అవసరం. డివిజన్‌లో నాలుగైదు పీహెచ్‌సీల్లో పూర్తి స్థాయిలో ఒక్క వైద్యుడు కూడా లేరు. సమీప ఆసుపత్రుల వైద్యుల ద్వారా అదనపు సేవలతో నెట్టుకొస్తున్నారు. నర్సులు, సాంకేతిక సిబ్బంది తదితర ఖాళీలు కూడా 18 వరకు ఉన్నాయి. ఈ అంశంపై డిప్యూటీ డీఎంహెచ్‌వో వి.ప్రసాద్‌ను సంప్రదించగా ఖాళీల భర్తీ అంశం ఉన్నతాధికారుల దృష్టిలో ఉందన్నారు.

నియోజకవర్గ కేంద్రం ఆచంటలోని సామాజిక ఆరోగ్యం కేంద్రం (సీహెచ్‌సీ)లో ఖాళీగా ఉన్న పడకలు ఇవి. ఈ ఆసుపత్రిలో 8 మంది వైద్యులకు గాను ప్రస్తుతం ముగ్గురు మాత్రమే ఉన్నారు. వీరు ఓపీ విధులకే పరిమితం కావడంతో రోగులను ఆసుపత్రిలో ఉంచి చికిత్స చేసే పరిస్థితి లేకుండా పోయింది.

సీహెచ్‌సీల్లో ఖాళీ పడకలు

ఆచంట, పెనుగొండలలో సామాజిక కేంద్రాలు ఉండగా వీటిలో ఇన్ పేషెంట్లను చేర్చుకొనే పరిస్థితి లేదు. వీటిలో కీలకమైన జనరల్ మెడిసిన్, ప్రసూతి వైద్యులు లేరు. నిత్యం 100 నుంచి 150 వరకు ఓపీ ఉంటుంది. ఉన్న సిబ్బందిలో ఒకరు సెలవు పెట్టినా వైద్యులకు రెండు పూట్లా ఓపీ చూసేందుకు కూడా సమయం సరిపడని పరిస్థితి. ఈ అంశంపై ఆచంట సీహెచ్‌సీ వైద్యాధికారిణి అనూష స్పందిస్తూ త్వరలో నిర్వహించే కౌన్సెలింగ్‌లో ఖాళీలు భర్తీ అయ్యే అవకాశం ఉందన్నారు.

చిత్ర కళ.. సృజన విరిసేలా!

'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

విజేతలకు బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, కళల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. పాలకొల్లు ఎల్ఆర్‌పేట మాంటిస్సోరీస్ ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండుగ' అనే అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని చక్కటి చిత్రాలు గీసి ఆకట్టుకున్నారు. ఈ పోటీల్లో డి.దేవి ప్రహర్షి (9వ తరగతి), పి.శాంభవి (8వ తరగతి), కె.నవ్యశ్రీ (10వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు కె.కిశోర్, ఉపాధ్యాయులు పద్మ, దేవేంద్ర బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

మాంటిస్సోరీ కళాశాలలో.. పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు ఎల్ఆర్‌పేటలోని మాంటిస్సోరీస్ జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు.

ప్రకృతి అందాలు (పర్వతాలు, నదులు, చెట్లు, జంతువులు, పక్షులు) అంశంపై చిత్రలేఖన పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో జి.సాయి శిరీష్ (ఎంపీసీ), సీహెచ్ సుష్మ నాగశ్రీ (ఎంపీసీ), ఎం.తనుజకుమార్ (ఎంపీసీ) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు అధ్యాపకులు ఎస్.షణ్ముఖసాయి, యు.శైలజ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

తప్పిన పెనుముప్పు

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణంలో చెత్త సేకరణ ట్రాక్టరు ట్రక్కు శుక్రవారం బోల్తా పడిన ఘటనలో పెనుముప్పు తప్పింది. చెత్త సేకరణ వాహనం జంగుసాహెబ్ వీధి నుంచి వెళ్తుండగా ప్రమాదానికి గురైంది. ఆ ప్రాంతం నిత్యం రద్దీగా ఉంటుంది. కానీ ప్రమాద సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ముప్పు తప్పింది. కొద్ది సేపటి తర్వాత పురపాలక సిబ్బంది వచ్చి వాహనాన్ని యంత్రంతో పైకిలేపి తరలించారు.

డ్రోన్ సాంకేతికతపై కార్యశాల

పాలకొల్లు, న్యూస్‌టుడే: పాలకొల్లులోని దాసరి నారాయణరావు మహిళా డిగ్రీ కళాశాలలో డ్రోన్ సాంకేతికతపై హైదరాబాద్‌కు చెందిన డానోస్ టెక్నాలజీ ఆధ్వర్యంలో శుక్రవారం కార్యశాల నిర్వహించారు. నిపుణ, వృత్తిపరమైన అవకాశాలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో డ్రోన్లను ఏ విధంగా ఉపయోగించుకుంటున్నారనే అంశంపై అవగాహన కల్పించారు. భవిష్యత్తులో డ్రోన్ల పాత్ర, ఉపాధి అవకాశాలు, క్షేత్ర స్థాయిలో వాటి నిర్వహణపై నిపుణుల పర్యవేక్షణలో శిక్షణ ఇచ్చారు. సంస్థ మేనేజర్ వెంకటరాజు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రిన్సిపల్ శోభారాణి మాట్లాడుతూ కళాశాలలో ఉన్న నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఉపయోగించుకుని ఈ రంగంలో శిక్షణ పొందవచ్చని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ రవిశంకర్, ఫిజిక్స్ అధ్యాపకుడు వి.వెంకటరమణ పాల్గొన్నారు.

ఆక్వా రైతులకు న్యాయం చేయండి

మాట్లాడుతున్న గాంధీ భగవాన్‌రాజు

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: చేపలు, రొయ్యల మేత ధర తగ్గింపు ప్రయోజనాలు రైతులకు చేరడం లేదని జై భారత్ క్షీరారామ ఆక్వా రైతుల సంఘం అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్‌రాజు పేర్కొన్నారు. పాలకొల్లు మండలం పూలపల్లిలో శుక్రవారం జరిగిన ఆక్వా రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మేతపై కిలోకు రూ.6 వరకు రాయితీ వర్తింపుపై ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని తయారీ సంస్థలు చెబుతున్నాయని పేర్కొన్నారు. దీంతో పాటు ఇతర సమస్యలపై గత నాలుగు పోరాడుతున్నామని.. రాయితీపై స్పష్టత ఇచ్చి ఆక్వా రైతులకు న్యాయం చేయాలని కోరారు. మరోపక్క ఆక్వా సాగు చెరువుల ఆన్‌లైన్ ప్రక్రియ సాంకేతిక లోపాలతో సక్రమంగా జరగలేదన్నారు. వీటిపై ప్రభుత్వం స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. సంఘం కార్యదర్శి బోణం చినబాబు, మేడిది జాన్‌రాజు, పలువురు రైతులు పాల్గొన్నారు.

నిత్యావసర సరకుల పంపిణీ

పోడూరు, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన జిన్నూరుకు చెందిన చేనేత, మత్స్యకార కుటుంబాలకు శుక్రవారం కూటమి నాయకులు నిత్యావసర సరకులు అందజేశారు. ఒక్కో కుటుంబానికి 50 కిలోల బియ్యం, 5 రకాల నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. నాయకులు శ్రీనివాస్, గోపాలకృష్ణ, కాశీరాజు, అర్వరాంబాబు, వీఆర్వో నాగరాజు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

ఉపాధ్యాయులతో గీతిక

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు తమ పాఠశాల విద్యార్థిని కాకా విజయ గీతిక ఎంపికైనట్లు పాలకొల్లులోని ఆదిత్య పాఠశాల సంస్థ డైరెక్టర్ ఎన్వీ రామిరెడ్డి తెలిపారు. ఏలూరు జిల్లా పెదవేగిలో ఈ నెల 4న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో బాలికల అండర్ -17 200 మీటర్ల పరుగు పోటీలో ఆమె ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

ఉద్యమ కెరటం.. వందేమాతరం

పాలకొల్లులో ప్రదర్శన

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: వందేమాతరం గీతం 150 ఏళ్ల వేడుకలను అన్ని ప్రాంతాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నరసాపురం పట్టణంలోని ఎస్డీపీవో కార్యాలయం వద్ద డీఎస్పీ జి.శ్రీవేదకుమార్ ఆధ్వర్యంలో, ఆర్డీవో, మండల కార్యాలయాల వద్ద అధికారులు, ఉద్యోగులు వందేమాతర గీతాలాపన చేశారు.

నరసాపురం: గీతాలాపన చేస్తున్న డీఎస్పీ, పోలీసులు, విద్యార్థులు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: స్థానిక జీవీఎస్ఆర్ఎం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు వీవర్స్ కాలనీలో చైతన్య ప్రదర్శన నిర్వహించారు. రూరల్ లయన్స్ క్లబ్ సభ్యులు సంగిరెడ్డి వెంకట రంగారావు ప్రారంభించి మాట్లాడారు. 'వందేమాతరం' దేశ ప్రజల్లో చైతన్యం నింపి స్వాతంత్ర్య పోరాటం వైపు నడిపించిందని పేర్కొన్నారు. హెచ్ఎం ఆర్.భవానీప్రసాద్, క్లబ్ అధ్యక్షుడు సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే: భాజపా ఆధ్వర్యంలో నాయకులు స్థానిక ఏవీఎస్ పురపాలక పాఠశాల వద్ద విద్యార్థులతో కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించారు.

పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండలోని ఎస్వీకేపీ పీతాని వెంకన్న జూనియర్ కళాశాల వద్ద 800 మంది విద్యార్థులు, అధ్యాపకులు వందేమాతర గీతాన్ని ఆలపించారు.

పాలకొల్లు, యలమంచిలి, న్యూస్‌టుడే: పాలకొల్లు ఛాంబర్స్ కళాశాలలో ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో విద్యార్థులు వందేమాతరం ఆలపించి జాతీయ పతాకానికి వందనం చేశారు. యలమంచిలి మండల పీఎంపీ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో కట్టుకాల్వలో వేడుక నిర్వహించారు.

తెదేపా కార్యాలయంలో వినతుల స్వీకరణ

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణంలోని తెదేపా కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు శనివారం ప్రజా సమస్యపై వినతులు స్వీకరిస్తారని ఏఎంసీ ఛైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ తెలిపారు. ప్రజల నుంచి అందే వినతులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని పేర్కొన్నారు.

ఎక్కడి మురుగు అక్కడే!

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: మేజర్ పంచాయతీల్లో ఒకటైన కొప్పర్రులో ప్రధాన, అంతర్గత మార్గాల్లో ఇలా మురుగు నిలిచి స్థానికులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ సచివాలయం నుంచి అంగన్వాడీ కేంద్రం మీదుగా వెళ్లే అంతర్గత మార్గం, పెదపేట, ఆరోగ్య ఉప కేంద్రం సమీపాన, పెదవీధితో పాటు సచివాలయం ఎదురుగా ఉన్న అంతర్గత మార్గాల్లో మురుగు ముందుకు సాగడం లేదు. పంచాయతీ పాలకవర్గం, సిబ్బంది నిర్లక్ష్యమే దీనికి కారణమని స్థానికులు వాపోతున్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాల్సిందిగా గ్రామ కార్యదర్శికి సూచిస్తామని ఈవోపీఆర్డీ నాగేంద్రకుమార్ తెలిపారు.

చుట్టూ తుప్పలు.. తప్పని తిప్పలు

పాలకొల్లు, న్యూస్‌టుడే: సామాన్య ప్రజలు వివాహ వేడుకలు నిర్వహించుకొనేందుకు అనువుగా పాలకొల్లు హౌసింగ్ బోర్డులో నిర్మించిన తి.తి.దే. కల్యాణ మండపం నిర్వహణ లేక నిరుపయోగంగా మారింది. సువిశాలమైన ప్రదేశంలో నిర్మించిన ఈ భవనాన్ని పట్టించుకునేవారు లేక చుట్టూ తుప్పలు పెరిగి చిట్టడవిని తలపిస్తున్నాయి. భవనం కూడా క్రమంలో శిథిలావస్థకు చేరుతోంది.

వెతక్కపోతే దారి.. పడాల్సిందే జారి!

యలమంచిలి, న్యూస్‌టుడే: యలమంచిలి- మేడపాడు ప్రధాన రహదారిలో అడుగుకో గుంత ఏర్పడటంతో ప్రయాణానికి దారి ఎక్కడుందో వెతుక్కోవాల్సిన దుస్థితి నెలకొంది. ఆదమరిస్తే జారి పడిపోవడం తప్ప మరో మార్గం కనిపించడం లేదని వాహన చోదకులు వాపోతున్నారు. ఎన్‌డీబీ నిధులతో ఈ రహదారి అభివృద్ధి పనులు ప్రారంభించగా గత వైకాపా సర్కారు రాష్ట్ర వాటా విడుదల చేయకపోవడంతో పనులు పూర్తికాలేదు. అప్పట్నుంచి ఈ ప్రాంత ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదు. కూటమి ప్రభుత్వం దృష్టి సారించి రోడ్డు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

వంతెనలకు సామర్థ్య పరీక్షలు

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: జిల్లాలో 216వ నంబరు జాతీయ రహదారికి ఉన్న వంతెనలకు ఆ శాఖ అధికారులు సామర్థ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ రహదారి గతంలో ఆర్అండ్‌బీ శాఖ పరిధిలో ఉండేది. అప్పట్లో మొగల్తూరు- ముత్యాలపల్లి, ముత్యాలపల్లి- కొత్తోట, నాగిడిపాలెం, లోసరి- కృష్ణా జిల్లా లక్ష్మీపురం గ్రామాల మధ్య ఉప్పుటేరుపై వంతెనలు నిర్మించారు. త్వరలో ఈ మార్గాన్ని నాలుగు వరుసలుగా అభివృద్ధి చేయనున్నారు. ఇప్పటికే ఈ మార్గంలో భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. నాలుగు వరుసలుగా అభివృద్ధి చేస్తే రద్దీ మరింత పెరగనుంది. దీనికి అనుగుణంగా వంతెనలు ఉన్నాయో లేదో గుర్తించేందుకు సామర్థ్య పరీక్షలు చేస్తున్నారని జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ మచిలీపట్నం ప్రాజెక్టు ఏఈ వెంకటరమణ 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

అన్న ప్రసాదం వడ్డిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

పుంతలో ముసలమ్మకు నైవేద్యాల సమర్పణ

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: నరసాపురం ఏడో వార్డులో కొలువైన పుంతలో ముసలమ్మ జాతర ముగింపు సందర్భంగా శుక్రవారం అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. కొవ్వలి ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు నిమ్మకాయల గోపాలరావు నీలిమ, కొండ శ్రీధర్ జయలక్ష్మి దంపతులు అన్న సమారాధన ప్రారంభించారు. జనసేన పట్టణ అధ్యక్షుడు కోటిపల్లి వెంకటేశ్వరరావు, సంకు భాస్కరనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉపాలయాల నిర్మాణానికి శంకుస్థాపన

పెనుగొండ, న్యూస్‌టుడే: కొఠాలపర్రులోని నీలకంఠేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో పలు ఉపాలయాల నిర్మాణానికి సర్పంచి గంధం శ్రీదేవి, తెదేపా యువ నాయకుడు పితాని వెంకట్, పలువురు నాయకులు శుక్రవారం భూమి పూజ చేశారు. అనంతరం భక్తులకు అన్న సమారాధన జరిగింది.

భూమి పూజ చేస్తున్న తెదేపా నాయకుడు వెంకట్

శివయ్యకు రుద్రాభిషేకాలు.. బిల్వార్చనలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: కార్తిక మాసోత్సవాల్లో భాగంగా నరసాపురం పట్టణంలో కపిల మల్లేశ్వర, పార్వతీ బసవేశ్వర, కామాక్షీ సమేత ఏకాంబరేశ్వర, అమరేశ్వర, విశ్వేశ్వర స్వామి ఆలయాల్లో శుక్రవారం రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు నిర్వహించారు.

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లులోని క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో ఉదయం పంచామృతాలతో అభిషేకాలు చేశారు. ఉపాలయాల్లో కొలువైన పార్వతి, లక్ష్మీదేవి అమ్మవార్లకు కుంకుమ పూజలు నిర్వహించారు.

యలమంచిలి, న్యూస్‌టుడే: యలమంచిలిలోని ఉమా సోమేశ్వరస్వామి ఆలయంలో శివలింగాన్ని పసుపు, గంధంతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం ప్రధానార్చకుడు నరేంద్ర శర్మ ఆధ్వర్యంలో కార్తిక పూజలు నిర్వహించారు.

యలమంచిలి: సోమేశ్వర స్వామి

నరసాపురం: ఏకాంబరేశ్వరుడు

తహసీల్దారుకు వినతిపత్రం అందిస్తున్న భీమారావు

చేనేత కార్మికులను ఆదుకోండి: సీపీఐ

ఆచంట, న్యూస్‌టుడే: తుపాను కారణంగా ఉపాధి కోల్పోయిన ఆచంటకు చెందిన చేనేత కార్మికులను ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల బాబూరావు కోరారు. ఆయన ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు, చేనేత కార్మికులు స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా చేశారు. అనంతరం తహసీల్దారుకు వినతిపత్రం అందించారు. సీపీఐ మండల కార్యదర్శి పీసీ జోషి, చేనేత కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

కాలనీల్లో కనీస వసతులు కరవు

పెనుమంట్ర, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన పేదల కాలనీల్లో కనీస వసతులు లేక నివాసితులు నిత్యం అవస్థలు ఎదుర్కొంటున్నారని సీపీఎం నాయకుడు కూసంపూడి సుబ్బరాజు పేర్కొన్నారు. పెనుమంట్ర మండలం సూర్యారావుపేట వద్ద కాలనీలో పరిస్థితి ఘోరంగా ఉందన్నారు. ఈ కాలనీలో విద్యుత్తు సౌకర్యం కూడా కల్పించలేదని పేర్కొన్నారు. అధికారులు స్పందించి సమస్యలకు పరిష్కారం చూపాలని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు.

శీతలమాతకు కుంకుమ పూజలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం రాయపేటలో కొలువైన పుంతల ముసలమ్మ (శీతలమాత) ఆలయంలో శుక్రవారం సహస్ర నామార్చనలు, కుంకుమ పూజలు నిర్వహించారు. వేకువ జాము నుంచి మహిళా భక్తులు తరలివచ్చి అమ్మవారిన దర్శించుకున్నారు.

వారాహిమాతకు అభిషేకాలు.. పెనుమంట్ర, న్యూస్‌టుడే: కార్తికమాస శుక్రవారం సందర్భంగా మల్లిపూడిలోని శ్రీ వారాహిమాత ఆలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. మహిళా భక్తులు అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు.

స్వర్ణ కిరీట అలంకరణలో పార్వతీ దేవి.. పెనుమంట్ర, న్యూస్‌టుడే: జుత్తిగలోని శ్రీ ఉమావాసుకీ రవి సోమేశ్వరస్వామి ఆలయంలో పార్వతీదేవి శుక్రవారం స్వర్ణ కిరీట అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. తొలుత అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. మహిళలు ఆలయ ప్రాంగణంలో కార్తిక దీపాలు వెలిగించి పూజలు చేశారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లు క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద నిత్యాన్నదాన పథకానికి అమెరికాలో స్థిరపడిన భక్తులు రూ. లక్ష విరాళం ఇచ్చినట్లు ఈవో ముచ్చర్ల శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. దాత పాలకవర్గ సభ్యురాలు నాళం సురేఖ, బాబి దంపతుల ద్వారా ఈ మొత్తాన్ని అందజేశారు.

పొరపాటున కలుపు మందు తాగి మృతి

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు పట్టణానికి చెందిన పాలూరి రమేష్ (46) ఆర్టీసీ చోదకుడిగా పని చేస్తున్నారు. ఆయన ఈ నెల 4న విధులకు వెళ్లేందుకు ఇంటి నుంచి బయల్దేరి మంచినీళ్ల సీసాకు బదులు పొరపాటున కలుపు మందు కలిపిన సీసాను వెంట తీసుకెళ్లారు. దిగమర్రు కూడలి వద్దకు వెళ్లాక ఆ సీసాలో ఉన్నవి నీళ్లుగా భావించి తాగారు. ఆయన అపస్మారక స్థితికి చేరినట్లు గుర్తించిన స్థానికులు రమేశ్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఆయన ఘటనా స్థలానికి చేరుకొని రమేశ్‌ను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం విశాఖపట్నంలో ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందారు. ఈ ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో మరొకరు..

మొగల్తూరు, న్యూస్‌టుడే: మద్యం దుకాణం వద్ద ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటనపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు మొగల్తూరు ఎస్సై జి.వాసు తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. తూర్పుతాళ్లు గ్రామానికి చెందిన దివ్యాంగుడు మాదాసు శివన్నారాయణ (65) భార్య, కుమారుడు గతంలో అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కృష్ణా జిల్లా మచిలీపట్నం మండలం మాచవరంలో కుమార్తె వద్ద ఉంటున్నారు. ఇటీవల సామాజిక పింఛను కోసం గ్రామానికి వచ్చిన ఆయన మద్యం తాగుతూ ఇక్కడే ఉన్నారు. కేపీపాలెం సౌత్ కూడలిలో శివన్నారాయణ మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు ఆయన కుమార్తెకు సమాచారం ఇచ్చారు. దీనిపై అనుమానాస్పద స్థితిలో మృతిగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

29న మాలల ఆత్మీయ సదస్సు

మొగల్తూరు, న్యూస్‌టుడే: మాలల ఆత్మీయ సదస్సును ఈ నెల 29న సీతారామపురంలో నిర్వహించనున్నారు. ఈ సదస్సు కరపత్రాలను సర్పంచి పడవల మేరీ సత్యనారాయణ మొగల్తూరులో శుక్రవారం ఆవిష్కరించారు. సామాజిక వర్గీయులంతా సదస్సుకు హాజరుకావాలని కోరారు.

పోషకాహారం పంపిణీ

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లు పట్టణంలో ఎయిడ్స్ బాధితులకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పోషకాహారం పంపిణీ చేశారు. సంస్థ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు రమాకాంత్, ముత్యాల శ్రీవాత్సవ ప్రదీప్ పాల్గొన్నారు.

11, 12 తేదీల్లో ఉద్యోగులకు శిక్షణ

పెనుమంట్ర, న్యూస్‌టుడే: పంచాయతీల్లో ఆదాయ వనరుల పెంపుపై ఈ నెల 11, 12 తేదీల్లో ఉద్యోగులు, ప్రజాప్రతినిధులకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కృష్ణమూర్తి తెలిపారు. మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో జరిగే ఈ తరగతులకు సర్పంచులు, కార్యదర్శులు, డిజిటల్ సహాయకులు హాజరు కావాలని సూచించారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ శ్రీ కొక్కిరాల షణ్ముక వెంకట గణేష్ కుమార్, S/o. కొక్కిరాల సత్యనారాయణ తరఫున నోటీసు ఇవ్వబడింది, నోటీసు షెడ్యూల్ ఆస్తి నెం: 699/1968 మరియు 02.11.2023లో కొనుగోలు చేయబడిన క్లయింట్ ఆస్తికి సంబంధించిన 16.03.1968 నాటి ఆ పత్రం లింక్ డాక్యుమెంట్ గురించి. పైన పేర్కొన్న లింక్ డాక్యుమెంట్ నెం. 699/1968 06.10.2025న అంటే సోమవారం మధ్యాహ్నం 01:30 గంటలకు కనిపించకుండా పోయింది. నత్తరామేశ్వరంలోని తన నివాసం నుండి అదే ప్రాంతంలో ఉన్న సమీపంలోని జిరాక్స్ దుకాణానికి వెళ్లే మార్గంలో ఆ పత్రం కనిపించకుండా పోయింది. క్షుణ్ణంగా శోధించి, విచారించినప్పటికీ, ఆ పత్రం జాడ తెలియలేదు.

ఈ పత్రాన్ని ఎవరైనా కనుగొన్నా లేదా చూసినా, దానిని కింద సంతకం చేసిన వ్యక్తికి లేదా ఆస్తి యజమానికి లేదా క్రింద సూచించబడిన షెడ్యూల్ చిరునామాకు తిరిగి ఇవ్వమని అభ్యర్థించబడింది. ఈ పత్రంపై ఎవరైనా క్లెయిమ్, అభ్యంతరం లేదా ఆసక్తి కలిగి ఉంటే, ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి ఏడు రోజుల్లోపు కింద సంతకం చేసిన వ్యక్తికి లిఖితపూర్వకంగా తెలియజేయాలని ఇందుమూలంగా కోరుతున్నాము.

పైన పేర్కొన్న షెడ్యూల్: పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం జిల్లా రిజిస్ట్రార్, అత్తిలి సబ్-రిజిస్టర్ కార్యాలయం, పెనుమంట్ర మండలం, నత్త రామేశ్వరం గ్రామ పంచాయతీ ప్రాంతం, నత్త రామేశ్వరం గ్రామం, 242 చదరపు గజాల విస్తీర్ణంలో లేదా R.S.లో Ac. 0-05 సెంట్ల పూర్తి విస్తీర్ణంలో ఉన్న ఇంటి స్థలం. నం. 115-2, గ్రౌండ్లో RCC భవనం మరియు 1వ అంతస్తు మరియు RCC కార్ షెడ్ D. నం. 3-74, అసిస్మెంట్ నెం. 504, సరిహద్దులు:

తూర్పు : పోతంశెట్టి సూర్యచంద్ర భాస్కర రెడ్డి గోడ 46'03" - 70 లింకులు, పశ్చిమ : కెనాల్ బండ్ రోడ్ 47'6" - 72 లింకులు

ఉత్తరం : పంచాయతీ సిమెంట్ రోడ్ 44'11" - 68 లింకులు -

దక్షిణం : పడల కనికి రెడ్డి గోడ - 48'03" - 70 లింకులు

పైన పేర్కొన్న సరిహద్దులతో A.C. 0-05 సెంట్లు (లేదా) 242 చదరపు గజాలు (లేదా) 202.34 చదరపు మీటర్ల స్థలం, గ్రౌండ్ ఫ్లోర్లో 1009 చదరపు అడుగుల RCC భవనం మరియు 1326 చదరపు అడుగుల RCC భవనంతో కలిపి, 1వ అంతస్తులో అడుగు, 122 చదరపు అడుగుల కార్ షెడ్, ఎలక్ట్రికల్ సర్వీస్ నెం. 1525572912000469తో పాటు, అన్ని హక్కులతో మరియు అందరితో.

వాస్తవాలను రికార్డులో ఉంచడానికి నా క్లయింట్ తరఫున ఈ నోటీసు జారీ చేయబడింది.

స్థలం: అత్తిలి సం/- రాజేష్ కుమార్ గుండపు, న్యాయవాది

తేది: 07.11.2025 Tadepalli, Cell: 9246470144

తాడేపల్లిగూడెం
•తాడేపల్లిగూడెం •తణుకు

వరాల వేంకన్నకు సహస్ర దీపాలంకరణ

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి మండలం ఈడూరులో కొలువైన వరాల వేంకన్న ఆలయంలో కార్తిక శుక్రవారం పురస్కరించుకుని స్వామికి సహస్ర దీపాలంకరణ సేవ నిర్వహించారు. ఆలయ అర్చకులు వాడపల్లి శేఖరాచార్యులు స్వామికి విశేష అలంకరణ చేసి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు దీపాలంకరణలో పాల్గొన్నారు.

సహాయ నిధి చెక్కు అందజేత

తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని 3, 25వ వార్డులకు చెందిన సింధూరి, ఎస్.శ్రీనివాస్‌లకు శస్త్ర చికిత్సల నిమిత్తం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.1.25 లక్షల విలువైన చెక్కును శుక్రవారం కుటుంబ సభ్యులకు అందజేశారు.

అమ్మవార్లకు విశేష పూజలు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం పట్టణ పురదేవత బలుసులు అమ్మవారిని శుక్రవారం ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ఆలయ అర్చకులు ప్రదీప్‌శర్మ అందజేసిన తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ● ఏపీనిట్ సమీపంలోని కొండాలమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయంలో అందజేసిన తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

అలంకరణలో బలుసులమ్మ

ఘనంగా రుక్మిణీ కల్యాణం

తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే : కార్తిక బహుళ విదియ పురస్కరించుకుని శుక్రవారం స్థానిక రామచంద్రరావుపేటలో శ్రీసత్యదేవ భజన మందిరంలో రుక్మిణీ కల్యాణం, సౌందర్యలహరి పారాయణ చేశారు. రోహిణి నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీకృష్ణ పరమాత్మకు ముత్యాల హారతి సమర్పించారు.

దోమ కాటుతో అనర్థాలు

తణుకు, న్యూస్‌టుడే: దోమ చిన్నదైనా ముప్పు పెద్దదేనని తణుకు సబ్ యూనిట్ అధికారి జి.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. డ్రై డే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక చాకలిపేట రువు, ఇరగవరం రోడ్డులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకుంటే దోమ పుట్టుకను నివారించవచ్చని పేర్కొన్నారు. దోమ కాటుతో కలిగే అనర్థాలు, నివారించే విధానాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యదర్శులు కె.ప్రసన్నరాణి, ఏఎన్ఎం జి.మోహిని కనక దుర్గ, ఆరోగ్య సహాయకుడు వి.కిశోర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రదర్శనలో వెంకటేశ్వరరావు, సిబ్బంది

మాక్ అసెంబ్లీ పోటీల విజేత శ్రీమహాలక్ష్మి

రేలంగి(ఇరగవరం), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా నిర్వహించిన మాక్ అసెంబ్లీ పోటీల్లో తణుకు అసెంబ్లీ నియోజకవర్గ ప్రతినిధిగా రేలంగి తుమ్మలపల్లి మాణిక్యం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని మారిశెట్టి శ్రీమహాలక్ష్మి ఎంపికైంది. తణుకు బాలుర ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ స్థాయిలో ఈ పోటీలు నిర్వహించారు. ప్రతీ నియోజకవర్గం నుంచి విజేతగా నిలిచినవారు. అమరావతిలో జరిగే నమూనా అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ మేరకు శ్రీమహాలక్ష్మిని ప్రధానోపాధ్యాయిని ఆర్ మణి భారతి, ఉపాధ్యాయులు అభినందించారు.

లెక్క తేలింది
తుపాను నష్టం యాప్‌లో నమోదు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా కురిసిన వర్షాలకు, గాలులకు తాడేపల్లిగూడెం, తణుకు నియోజకవర్గాల్లో వరి పంటకు నష్టం వాటిల్లింది. ప్రాథమికంగా పంట నష్టాన్ని అంచనా వేసిన అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన చేసి తుది లెక్కను పక్కాగా తేల్చారు. వ్యవసాయ, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా క్షేత్ర స్థాయిలో సర్వే జరిపాయి. డివిజనల్ సహాయ, మండల వ్యవసాయ అధికారులు, వీఏఏలు, సచివాలయ సిబ్బంది గ్రామ స్థాయిలో పర్యటించి యాప్‌లో వివరాలు నమోదు చేశారు.

పెట్టుబడి రాయితీ ఇలా..

తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో 4,417 ఎకరాల్లో 4,032 మంది, తణుకు నియోజకవర్గంలో 3321 ఎకరాల్లో 3408 మంది రైతులకు పంటనష్టం వాటిల్లినట్లు అధికారులు తుదినివేదిక రూపొందించారు. నష్టపోయిన రైతులకిచ్చే పెట్టుబడి రాయితీ సొమ్మును కూటమి ప్రభుత్వం పెంచింది. గతంలో వరికి హెక్టారుకు రూ.17 వేలు, ఉద్యాన పంటలకు రూ.25 వేలు ఇవ్వగా.. ప్రస్తుతం వరుసగా 25 వేలు, రూ.35 వేలు అందజేస్తామని ప్రకటించింది.

కృష్ణాయపాలెం వద్ద నేలకొరిగిన వరిచేలు

సామాజిక తనిఖీ పూర్తి

సచివాలయాల్లో రైతుల జాబితా ప్రదర్శించి సామాజిక తనిఖీ పూర్తిచేశాం. అభ్యంతరాలు స్వీకరించాం, చేర్పులు, మార్పులు అనంతరం ప్రభుత్వానికి తుది నివేదిక అందించాం. త్వరలో పెట్టుబడి రాయితీ సొమ్ము రైతుల ఖాతాల్లో జమవుతుంది.
-ఆర్.గంగాధర్, వ్యవసాయ సహాయ సంచాలకుడు, తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం, తణుకు నియోజకవర్గాల్లో నష్టం ఎకరాల్లో ఇలా..

మండలం	రైతులు	నష్టం
తాడేపల్లిగూడెం	1656	1710
పెంటపాడు	2376	2707
తణుకు	1629	1732
అత్తిలి	910	750
ఇరగవరం	869	839

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	99488 53114
తణుకు	85558 50851
తణుకు గ్రామీణం	63005 79402
అత్తిలి	91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? నరసింహారావుపేటలోని విశ్వబ్రాహ్మణ ఆలయం వెనుక రోడ్డులో మురుగు బోదెలో వ్యర్థాలు తొలగించక దుర్గంధం వస్తోంది. -చంద్రయ్య
✔ వ్యర్థాలు తొలగించి నీరు సాఫీగా ముందుకు సాగించేలా చర్యలు చేపడతాం. -సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్
? భాగ్యలక్ష్మిపేట పార్కు వెనుక రోడ్డులో అంతర్గత రహదారులు లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. -నారాయణ
✔ చర్యలు చేపడతాం. -ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్

దేశభక్తి, ధైర్యానికి ప్రతీక వందేమాతరం

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, టూటౌన్, తణుకు, గ్రామీణం, ఇరగవరం, అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుకు నడిపించి యావత్ భారత దేశాన్ని ఏక తాటిపైకి తీసుకురావడంలో వందేమాతరం గీతానిది కీలక పాత్ర అని ఏపీ నిట్ రిజిస్ట్రార్ దినేష్‌శంకర్ రెడ్డి తెలిపారు. బంకించంద్ర ఛటోపాధ్యాయ జాతీయ గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఏపీ నిట్‌లోని పరిపాలనా భవనం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. వందే మాతరం అంటే దేశభక్తి, ధైర్యానికి ప్రతీక అని ప్రసంగించారు. ముందుగా వందేమాతరం గీతాన్ని బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఆలపించారు. డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ కె.హిమబిందు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆచార్యులు రాజేశ్వరరెడ్డి, శారద ప్రసన్న మాలిక్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ● తాడేపల్లిగూడెం మార్కెట్ యార్డ్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొర్లేపల్లి రాము ఆధ్వర్యంలో వందేమాతరం గీతాన్ని ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఆలపించారు. ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెనుగొండ శ్రీనివాస్ పాల్గొన్నారు. ● తణుకు మండల పరిషత్తు కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో లోకేశ్ సాగర్, తణుకు స్వాతంత్ర్య సమర యోధుల పార్కు వద్ద తారకాపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వందేమాతర గీతం ఆలపించి బంకించంద్ర ఛటర్జీకి నివాళులర్పించారు. కార్యక్రమంలో తారకాపురి లయన్స్‌క్లబ్ గేట్ మెంబర్ వావిలాల సరోజదేవి, క్లబ్ అధ్యక్షుడు పవన్, సభ్యులు పాల్గొన్నారు. ● తేతలి జడ్పీ ఉన్నత పాఠశాలలో 250 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ● వందేమాతరం 150 ఏళ్ల వేడుకతో పాటు, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆవిర్భావ దినోత్సవం, ఫ్లాగ్ డే వేడుకలను తణుకు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని కె.పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో డీవైఈవో మురళీ సత్యనారాయణ, ఎంఈవో ఆంజనేయులు పాల్గొన్నారు. ● ఇరగవరం మండలంలోని మండల పరిషత్తు కార్యాలయంలో [illegible] ఎన్ఎస్ఎస్ కాడెట్లు జాతీయ గీతం ఆలపించారు. ● బాజాపల్ [illegible] అత్తిలి జడ్పీ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులతో గీతాలాపన చేశారు. బాజాపల్ మండల అధ్యక్షుడు మామిడిశెట్టి నాగబాబు తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దశిక వంశీ విద్యార్థినులతో గీతాలాపన చేయించారు.

గీతాలాపనలో పాల్గొన్న నిట్ ఆచార్యులు, డీన్‌లు, విద్యార్థులు

తణుకు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో..

11, 12 తేదీల్లో శిక్షణ తరగతులు

ఇరగవరం, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో సొంత ఆదాయ వనరులు పెంపొందించుకునేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు ఈ నెల 11, 12 తేదీల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఇరగవరం మండల ఇన్‌ఛార్జి ఎంపీడీవో వి.రంగమ్మారెడ్డి శుక్రవారం తెలిపారు. మండలంలోని సర్పంచులు, కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు ఈ కార్యక్రమానికి హాజరు కావాలన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకరరావు

పారిశుద్ధ్యంపై సమీక్ష

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం గ్రామ కార్యదర్శులతో స్వమిత్వ, పన్నులు, పారిశుద్ధ్యంపై తాడేపల్లిగూడెం డివిజనల్ అభివృద్ధి అధికారి ప్రభాకరరావు సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఈవోఆర్‌డీ జీఎస్ ఏపీఓ ప్రసాద్, ఇన్‌ఛార్జి డిప్యూటీ ఎంపీడీవో జి.భాస్కర్, పంచాయతీ, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

అపరాధ రుసుము లేకుండా నమోదుకు అవకాశం

తణుకు, న్యూస్‌టుడే: పది, అంతకంటే ఎక్కువ మంది కార్మికులు కలిగిన సంస్థలు ప్రభుత్వం కల్పిస్తున్న స్కీం ఫర్ ప్రమోషన్ ఆఫ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎంప్లాయర్స్, ఎంప్లాయిస్ (ఎస్పీఆర్ఈఈ) 2025 ఒన్ టైం అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజయవాడకు చెందిన ఈఎస్ఐసీ జాయింట్ డైరెక్టర్ పవన్‌కుమార్ కోరారు. శుక్రవారం స్థానిక మాంటిస్సోరి పాఠశాలలో జిల్లాలోని ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల యాజమాన్యాలతో ఎస్పీఆర్ఈఈ పథకంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అర్హులై నమోదు కాని సంస్థలు ఎలాంటి జరిమానాలు చెల్లించకుండా నమోదు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ ఏడాది డిసెంబరు 31లోపు నమోదు చేసుకుని ఈఎస్ఐ కల్పించే సామాజిక భద్రత ప్రయోజనాలు పొందొచ్చన్నారు. కార్యక్రమంలో తణుకు ఈఎస్ఐసీ బ్రాంచ్ మేనేజర్ పి.ఆనంద్‌పాల్, ఈఎస్ఐ డిస్పెన్సరీ వైద్యుడు దొంతురావు, పాఠశాల, కళాశాల సంస్థల యాజమాన్యాలు పాల్గొన్నాయి.

మాట్లాడుతున్న పవన్‌కుమార్

తెలుగు సంఘాల ముఖ్య సమన్వయకర్తగా రమాదేవి

తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే: ప్రపంచ తెలుగు మహాసభలకు తెలుగు సంఘాల ముఖ్య సమన్వయకర్తగా కొల్లి రమాదేవిని నియమించారు. వచ్చే జనవరి 3 నుంచి గుంటూరులో ఈ మహాసభలు నిర్వహిస్తామని ఆమె తెలిపారు.

దస్తావేజు పోయినది
[illegible] M.నాగులపల్లి గ్రామ నివాసి కొండపల్లి వీరాంజనేయులు [illegible] పరమాచార్యులుకి చెందిన ఒరిజినల్ డాక్యుమెంటు నెం. 1794/1998, M.నాగులపల్లి నుండి భీమడోలు జంక్షన్‌కు వస్తుండగా మార్గమధ్యలో పడిపోయినది. కావున దొరికిన వారు క్రింది అడ్రస్‌కు సంప్రదించగలరు.
కొండపల్లి వీరాంజనేయులు
97045 45520

ఉపాధ్యాయులతో విద్యార్థులు

పరిశ్రమ సందర్శన

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: వేల్పూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల 9, 10 తరగతుల విద్యార్థులు సుమారు 30 మంది పంగిడి గ్రామంలో ఉన్న లోటస్ బయోటెక్ పరిశ్రమను శుక్రవారం సందర్శించారు. పరిశ్రమ గురించిన వివరాలను విద్యార్థులకు సాంకేతిక సిబ్బంది, ఉపాధ్యాయులు వివరించారు. క్షేత్రస్థాయి సందర్శన ద్వారా కొత్త విషయాలు తెలుసుకున్నామని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.రాధాకృష్ణ, సైన్స్ కో ఆర్డినేటర్ ఆర్‌వీ సూర్యనారాయణ పాల్గొన్నారు.

స్కిల్ కాంపిటీషన్‌లో ప్రతిభ

తణుకు, న్యూస్‌టుడే: జిల్లా స్థాయి స్కిల్ కాంపిటీషన్-2025-26 పోటీల్లో తమ పాఠశాల విద్యార్థి టి.మణిదీప్ ప్రతిభ కనబరిచినట్లు స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె.పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం భీమవరంలో జరిగిన పోటీల్లో ఎకో ఫ్రెండ్లీ ఛార్జింగ్ స్టేషన్‌పై ఇచ్చిన ప్రదర్శనకు ద్వితీయ స్థానం లభించిందన్నారు. ఈ సందర్భంగా మణిదీప్‌కు జిల్లా విద్యాశాఖాధికారి నారాయణ, సర్వశిక్షా అభియాన్ పీడీ శ్యామ్ ప్రశంసా పత్రాన్ని అందజేశారని చెప్పారు. మణిదీప్‌తో పాటు శిక్షణ ఇచ్చిన ఆటోమోటివ్ ట్రేడ్ ట్రైనర్ బి.దిశేంద్రను పద్మావతి, ఉపాధ్యాయులు అభినందించారు.

వ్యవసాయ విభాగంలో ప్రథమ స్థానం

తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే : స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ స్కిల్ డెవలప్‌మెంట్ జాబితాలో జిల్లాలో ప్రథమ స్థానం సాధించారని ప్రధానోపాధ్యాయులు మైనం సత్యనారాయణ శుక్రవారం తెలిపారు. వారు రూపొందించిన సోలార్, బ్యాటరీ గ్యాస్ కట్టర్ ప్రాజెక్ట్ ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. డీఈవో శ్రీనారాయణ చేతుల మీదుగా విద్యార్థులు బహుమతులు తీసుకున్నారని చెప్పారు. ఈ మేరకు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

రహదారులపైనే డంపర్ బిన్లు

తితిదే కల్యాణ మండపం వద్ద దారిలో అడ్డంగా..

తణుకు, న్యూస్‌టుడే: తణుకులో డంపర్ బిన్నులను సక్రమంగా ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. పట్టణంలో మొత్తం 40 వరకు డంపర్ బిన్నులు ఉన్నాయి. రైల్వేస్టేషన్‌కు వెళ్లే దారిలో గ్రంథాలయం వద్ద, ఆచార్యరంగా వీధి, సజ్జాపురం జూనియర్ కళాశాల సమీపంలో, తాగునీటి ట్యాంకు వద్ద, ర.భ శాఖ కార్యాలయం సమీపంలో, తితిదే కల్యాణ మండపం తదితర ప్రాంతాలతో పాటు చాలా చోట్ల దారులకు అడ్డంగా వీటిని పెట్టడంతో ప్రమాదకరంగా మారాయి. ఇవి నిండిపోయిన ప్రతిసారీ వ్యర్థాలు దానిచుట్టూ పేరుకుపోయి పరిసరాలు కంపు కొడుతున్నాయి. ఈగలు, దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. తుప్పు పట్టిన బిన్నుల నుంచి నీరు బయటకు వచ్చి ద్విచక్ర వాహనాలు జారిపోతున్నాయి. సిబ్బంది నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ కరవై ఫలితంగా వాహన చోదకులు, పాదచారులకు అవస్థలు తప్పడంలేదు. దీనిపై కమిషనర్ టి.రామ్‌కుమార్ మాట్లాడుతూ డంపర్ బిన్నులను ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బంది కల్గించే విధంగా పెట్టకూడదని సిబ్బందికి సూచించామని తెలిపారు.

ఆరోగ్యకర జీవన విధానం అవసరం

అవగాహన ర్యాలీలో ఆరోగ్య కేంద్ర సిబ్బంది

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా శుక్రవారం తణుకు మండలం వేల్పూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి సాయి భవానీ ఆధ్వర్యంలో గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముందస్తు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల ద్వారా వ్యాధిని నూరు శాతం నిరోధించవచ్చన్నారు. ప్రజలందరూ ఆరోగ్య కరమైన జీవన విధానాన్ని అలవర్చుకుని, క్రమం తప్పకుండా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్‌ను నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో వైద్యుడు గిరి రెడ్డి, సీహెచ్‌వో ఉదయలక్ష్మి, హెచ్ఎస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నోటీసు

ఇందుమూలముగా నా క్లయింట్లు 1. శ్రీ సాయి ఉమామహేశ్వర పీఠం, మేనేజింగ్ ధర్మకర్త, నముదూరు సత్యవతి, W/o. Late. కృష్ణమూర్తి, మరియు వీరి కుమారుడు నముదూరు వేంకట సీతారామమూర్తి, D.No. 23-6-4, ఓరుగంటి వారి వీధి, విజయనగరం (జిల్లా). నాకు ఇచ్చిన భోగట్టాపై యావన్మందికి తెలియచేయునది ఏమనగా.

ది. 23-12-2016వ తేదీన నా క్లయింట్లు, వీర్ల శివనాగేశ్వర రావు గారు, S/o. సత్యనారాయణ, చైతన్య టెక్నో స్కూల్ వెనుక, CWC గోడౌన్స్ దగ్గర, తాడేపల్లిగూడెం-534101, పశ్చిమ గోదావరి జిల్లా. అను వాని పేరున జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ No. 1/2017 Book IV గా విజయనగరం సబ్ రిజిస్ట్రీ ఆఫీసునందు రిజిస్టర్ చేయించినారు. దర్మిలా నా క్లయింట్లు తరపున జనరల్ పవర్ ఆఫ్ అటార్నీగా సదరు వీర్ల శివనాగేశ్వరరావు గారిని కొనసాగించుటకు ఇష్టపడక ది. 22-09-2025వ తేదీన సదరు జిపిఏను నెం. 33/2025గా జరిపిన రద్దు దస్తావేజు ద్వారా రద్దు చేయడమైనది. కావున నా క్లయింట్లు చేసిన జిపిఏ రద్దు అయినది. కాబట్టి సదరు జిపిఏ అడ్డుపెట్టుకొని వీర్ల శివనాగేశ్వరరావు గారు చేసే ఏ వ్యవహారములు నా క్లయింట్లను బైండ్ చేయనేరవు అని, అట్లు చేసిన ఎడల జరిగే లావాదేవీలకు నా క్లయింట్లుకు ఎట్టి బాధ్యతలేదనియు ఇందుమూలముగా తెలియచేయడమైనది.

సం/- ముద్దన గణపతిరావు, న్యాయవాది,
విజయనగరం శ్రీనివాసనగర్
తేదీ: 05-11-2025 ఓం మందిరం వద్ద విజయనగరం (జిల్లా),
సెల్: 94403 06424.



విద్యార్థులకు, గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ రవికుమార్

మత్తు పదార్థాల వినియోగంతో భవిష్యత్తు శూన్యం

కొమ్ముగూడెం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: మండలంలోని కొమ్ముగూడెం గ్రామంలో శశి ఎన్ఎస్ఎస్ జాతీయ సేవాపథకంలో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఐదోరోజుకు చేరుకున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం గ్రామీణ సీఐ బీబీ రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని సామాజిక దుష్ప్రవర్తనలు, బాల్యవివాహాలు, మత్తు పదార్థాల వినియోగం, సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం విద్యార్థులతో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. తాడేపల్లి సర్పంచి బేబీ తదితరులు పాల్గొన్నారు.

రష్యా విప్లవ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి

తణుకు, న్యూస్‌టుడే: స్థానిక అమరవీరుల భవనంలో సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం రష్యా విప్లవ వార్షికోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా భారత దేశంలో మెజార్టీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే రష్యా విప్లవ పోరాట స్ఫూర్తితో పోరాటం సాగించాలని డీవీవీఎస్ వర్మ అన్నారు. రమేష్ చంద్రబాబు, డి.సీతారామయ్య సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు పీవీ ప్రతాప్ మాట్లాడారు. తొలుత కామ్రేడ్ చింతకాయల బాబూరావు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: సోషలిజమే మానవజాతి మనుగడకు సరైన మార్గమని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కర్రి నాగేశ్వర రావు అన్నారు. తాడేపల్లిగూడెంలో సీపీఎం ఆధ్వర్యంలో రష్యా విప్లవ దినోత్సవాన్ని శుక్రవారం పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో జవ్వాది శ్రీను అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగేశ్వర రావు మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు గోవింద్, పట్టణ కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ, జవ్వాది శ్రీను, సత్తి కోదండ రామిరెడ్డి, చల్లా చంద్రరావు, కరక వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | SME తాడేపల్లిగూడెం బ్రాంచ్
గాంధి రెడ్డి కాంప్లెక్స్, భీమవరం రోడ్డు, తాడేపల్లిగూడెం, ప.గో.జిల్లా.-534102

ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం

ఈ దిగువ ఉదహరించిన ఖాతాదారుడు మా బ్యాంక్ నుండి వాహనము కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యంను పొంది వున్నారు. బ్యాంకునకు చెల్లించవలసిన వాయిదాలను సక్రముగా చెల్లించనందున బ్యాంకు వారు వాహనమును స్వాధీనము చేసుకొని "యథాతథ స్థితిలో" ఈ వేలం ద్వారా తేది.27.11.2025 న అమ్ముటకు నిర్ణయించినారు. వాహనము లోను తాలూకా అసలు బకాయి సొమ్ము మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనుటకై ఈ క్రింది తెలిపిన వాహనమును ఇ-వేలమునకు బిడ్స్ ఆహ్వానించడమైనది.

ఖాతా నెం. & ఋణగ్రహీత పేరు	వాహనము & మోడల్	వాహనము నెం. & కలర్	రిజర్వు ధర & ధరావత్తు
ఖాతా నెం. 41251565797 బొల్లిపో తరుణ్ తేజ	Super Luxury Bus's EICHER 6016 NCWC Km-... Model : 2022	AP 39 UK 2001 Colour : White & Orange	రూ.10,00,000/- రూ.1,00,000/-
	Super Luxury Bus's EICHER 6016 CWC Km-...262977	AP 39 UK 1997 Colour : White & Orange	రూ.18,00,000/- రూ.1,80,000/-

ఇ-వేలం తేది మరియు సమయం : ది.27-11-2025 ,ఉ॥ గం॥ 11.00 నుండి 02.00 గం॥ల వరకు (అపరిమిత పొడిగింపు)
వాహనము తనిఖీ కొరకు బ్యాంక్ పని దినములలో సంప్రదించగలరు.
బిడ్స్ సమర్పించు కొనుటకు ఆఖరు తేది మరియు సమయం ది.25-11-2025 న మ॥ 1.00 గం॥లలోపు.
ఆ తరువాత వచ్చిన బిడ్స్ అంగీకరించబడవు.
కనీస బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-
ఇయం.డి అమౌంట్ డిపాజిట్ చేయుటకు ఖాతా నెం.37608378311 (IFSC:SBIN0020342).
Branch Parking with INB, రాజమండ్రి
ధరావత్తు సొమ్మును RTGS / NEFT ద్వారా చెల్లించిన పాటదారులు సాంకేతిక సమస్యలు తలెత్తినచో బ్యాంకు వారు బాధ్యత వహించరు.

నియమ నిబంధనలు: (1) రిజర్వ్ ధర కన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడవు. (2) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకం ధరలో కనీసం 25% (10+15%) తక్షణమే చెల్లించవలెను. మిగిలిన సొమ్ము 15 రోజులలోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసులు లేకుండా అప్పటి వరకు చెల్లించిన సొమ్మును కోల్పోవుదురు. (3) వేలం వాయిదా వేయుటకు, రద్దుపరుచుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. (4) వాహనమును బ్యాంక్ పనిదినములలో తనిఖీ చేసుకోగలరు. వాహనము తనిఖీ కొరకు సంప్రదించవలసిన ఫోన్ రికవరీ ఏజెంట్ (సూర్యాన్ష్ అసోసియేట్స్), ఫోన్ : 80966 96191 (5) వాహనములు రిజిస్ట్రేషన్ (FRC) బాధ్యత విజయవంతమైన బిడ్డర్‌దే మాత్రమే మరియు రిజిస్ట్రేషన్ పేరు మారిన తరువాత మాత్రమే వాహనములు ఇవ్వబడును. (6) మరిన్ని వివరాలకొరకు అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME తాడేపల్లిగూడెం బ్రాంచ్, తాడేపల్లిగూడెం, మొబైల్ నెం.90000 94888, 76610 351533 [illegible] https://www.bankeauctions.com [illegible] మొబైల్ నెం.99481 82222 నందు సంప్రదించగలరు. [illegible]
తేది: 07.11.2025 సం/- చీఫ్ మేనేజర్,
ప్రదేశం : తాడేపల్లిగూడెం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME తాడేపల్లిగూడెం బ్రాంచ్

తుపానులో నష్టపోయిన రైతులను ఆదుకుందాం.. అలంపురం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తుపానులో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకుడు ఆర్.గంగాధర్, వ్యవసాయ అధికారులు గత రెండు రోజులుగా కోతయంత్రాల నిర్వాహకులతో జరిపిన చర్చలు ఫలించాయి. తుపాను కారణంగా కోత యంత్రాలకు అధికమొత్తంలో చెల్లించాల్సి రావడంతో నష్టపోతున్నామని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే సూచనల మేరకు అధికారులు యంత్ర నిర్వాహకులతో అలంపురంలోని సహకార సంఘంలో సమావేశం నిర్వహించారు. గంటకు రూ.2500 కోత కోసేలా వారిని ఒప్పించారు. కార్యక్రమంలో పెంటపాడు వ్యవసాయ అధికారి సీహెచ్ రవికుమార్, అలంపురం, రావిపాడు సొసైటీల ఛైర్మన్‌లు పాలచర్ల ప్రసాద్, ములగాల శివకేశవ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అవి ఇవి అన్నీ

విద్యతోనే ఉన్నతి.. తణుకు, న్యూస్‌టుడే: విద్యతోనే ఉన్నతి సాధ్యమని ఉందుర్తిపాల్ ఫౌండేషన్ ఛైర్మన్ యు.ప్రసన్న కుమార్ పేర్కొన్నారు. పట్టణంలో పేదరికం కారణంగా చదువు మధ్యలో మానేసిన 16 మంది చిన్నారులను శుక్రవారం జిల్లా బాలల సంరక్షణ విభాగం, ఉందుర్తిపాల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గుర్తించి ఏకేటీపీ, పురపాలక పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించారు. జీవితంలో మొదటి మార్పు చదువుతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం కౌన్సిలర్ సత్యనారాయణ, సామాజిక కార్యకర్త జేమ్స్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

గీత వృత్తి రక్షణకు చట్టం చేయాలి.. తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: గీత వృత్తి రక్షణకు సమగ్రచట్టం చేయాలని ఏపీ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కామన మునిస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గీత కార్మికుల వృత్తి రక్షణ కార్యక్రమంలో భాగంగా తాడేపల్లిగూడెం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మునిస్వామి మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గీత కార్మికులకు రక్షణ లేకుండా పోయిందని వాపోయారు. కార్యక్రమంలో గీత కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి దాసరి సూరిబాబు, సభ్యులు పెచ్చేటి నాగమల్లేశ్వరరావు, బొల్లా విష్ణుమూర్తి, రాజులపాటి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత.. తణుకు, న్యూస్‌టుడే: తణుకు, ఇరగవరం, అత్తిలి విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో లైన్ల మరమ్మతుల నిమిత్తం శనివారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు డివిజినల్ ఇంజినీర్ కె.నరసింహమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తణుకు పట్టణ పరిధిలోని డీఎల్‌కే రోడ్డు, మహిళా కళాశాల ఏరియా, సాయి ఆసుపత్రి, ఉండ్రాజవరం బైపాస్, పాతవూరు, మున్సిపల్ కార్యాలయం రోడ్డు, కొమ్మాయిచెరువు గట్టు, మండలంలో తేతలి, పైడిపర్రు, వడ్లూరు, అత్తిలి మండలంలో కొమ్మర, ఈడూరు, స్కిన్నెరపురం, కంచుమర్రు గ్రామాలతో పాటు ఇరగవరం మండలంలోని అన్ని గ్రామాలకు సరఫరా ఉండదని వివరించారు.

ఈనాడు
వైఎస్సార్ కడప
శనివారం నవంబరు 8, 2025 5

శ్రీచరణి.. పులకించె క్రీడావని

కడప ధరణిన పలికెను నీరాజనం

ఊరేగింపులో పాల్గొన్న జన సందోహం.. తల్లిదండ్రులు రేణుక, చంద్రశేఖర్‌రెడ్డిలతో శ్రీచరణి

ఈనాడు, కడప- కడప క్రీడలు, న్యూస్‌టుడే: ప్రపంచ కప్ గెలుపు తర్వాత తొలిసారిగా కడప వచ్చిన అంతర్జాతీయ మహిళా క్రికెటర్, తెలుగు తేజం నల్లపురెడ్డి శ్రీచరణికి నగరంలో శుక్రవారం రాత్రి ఘన స్వాగతం లభించింది. వందలాది మంది క్రీడాభిమానుల మధ్య జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కనులపండువగా ఊరేగింపు సాగింది. యువత, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఘన నీరాజనం పలికారు. తొలుత అలంకరించిన గుర్రపు బండిలో తల్లిదండ్రులు రేణుక, చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి శ్రీచరణి కూర్చొని ఊరేగింపుగా రాజీవ్ మార్గ్ వరకు ర్యాలీ సాగింది. రోడ్డు పొడవునా పెద్దఎత్తున బాణసంచా కాలుస్తూ... వాయిద్యాలు మోగిస్తూ సందడి చేశారు. అనంతరం వైఎస్సార్-ఏసీఏ స్టేడియానికి వాహనాల్లో చేరుకున్నారు. అక్కడ శ్రీచరణిని జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కడప, కమలాపురం ఎమ్మెల్యేలు మాధవిరెడ్డి, పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. శ్రీచరణి మాట్లాడుతూ... కడపలో లభించిన ఘన స్వాగతం ఎన్నటికీ మరచిపోలేనని అన్నారు. క్రికెట్‌పై నిత్యం దృష్టి సారిస్తానని తెలిపారు. ఏ క్రీడలో అయినా తమపై తాము నమ్మకం ఉంచుకోవాలని... అప్పుడే రాణించగలరని అన్నారు. ప్రపంచ కప్ సాధించడం చాలా సంతోషకరమని చెప్పారు. కార్యక్రమంలో కడప మేయర్ ముంతాజ్‌బేగం, జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడు భరత్‌రెడ్డి, స్టేడియం కమిటీ ఛైర్మన్ శ్రావణ్‌రాజ్ రెడ్డి, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి రెడ్డి ప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు.

ఫొటోలు తీస్తున్న ఔత్సాహికులు

క్రీడాకారిణి శ్రీచరణిని సన్మానించిన కార్యక్రమంలో పాల్గొన్న చంద్రశేఖర్‌రెడ్డి, రేణుక దంపతులు, మేయర్ ముంతాజ్ బేగం, ఎమ్మెల్యేలు మాధవి, కృష్ణచైతన్య రెడ్డి, తెదేపా నేతలు శ్రీనివాసరెడ్డి, శ్రవణ్‌రాజ్‌రెడ్డి

72 ప్రైవేట్ బస్సులపై కేసులు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ప్రైవేట్ బస్సుల తనిఖీల్లో ఇప్పటి వరకు 72 కేసులు నమోదు చేసినట్లు ఇన్‌ఛార్జి డీటీసీ వీర్రాజు తెలిపారు. కడపలో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న మూడు బస్సులను జప్తు చేశామని, 20 వాహనాల్లో సీటింగ్ విధానం లేదని గుర్తించి యజమానులకు నోటీసులు ఇచ్చినట్లు చెప్పారు. తనిఖీలు నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు. సమావేశంలో బ్రేక్ ఇన్‌స్పెక్టర్ విజయభాస్కర్, అదనపు బ్రేక్ ఇన్‌స్పెక్టర్లు అస్లాం, లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన సీటింగ్

కోడూరు పంచాయతీలో కేటుగాళ్లు

ఈనాడు, కడప

ఐదేళ్ల పదవీకాలం ముగుస్తుండటంతో పంచాయతీల్లో కొందరు ప్రజాప్రతినిధులు, అధికారులు బరితెగిస్తున్నారు. అందిన కాడికి నిధులు కాజేస్తున్నారు. ఈ తరహా వ్యవహారం రైల్వేకోడూరు గ్రామ పంచాయతీలో తాజాగా వెలుగు చూసింది. డివిజనల్ పంచాయతీ అధికారి మస్తాన్‌వలీ బృందం చేపట్టిన విచారణలో రూ.2.50 కోట్ల మేర అక్రమాలకు పాల్పడినట్లు తేల్చారు. నివేదికను కలెక్టర్ నిశాంత్‌కుమార్‌కు జిల్లా పంచాయతీ అధికారిణి రాధమ్మ సమర్పించారు.

రైల్వేకోడూరు పంచాయతీ కార్యాలయం

కన్నేసి.. ఆపై నిధులు మింగేసి

గ్రేడ్-1 పంచాయతీ అయిన రైల్వేకోడూరుకు భారీగా పన్ను వసూళ్లు, ఇతరత్రా ఆదాయం సమకూరుతుంది. ఇటీవలే 15వ ఆర్థిక సంఘం నిధులు కూడా విడుదలయ్యాయి. వీటిపై ఇద్దరు వార్డు సభ్యులు కన్నేశారు. కుర్చీ దిగేలోపు కాజేయాలని కుయుక్తులు పన్నారు. పంచాయతీ సర్పంచిని పక్కన పెట్టి పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ సాయంతో రూ.2 కోట్ల వరకు నిధులు కాజేశారు. నిబంధనలకు విరుద్ధంగా 15వ ఆర్థిక సంఘం నిధులను డీజిల్ ఖర్చులకు వినియోగించారు. పనులు చేయకుండానే, రికార్డులు లేకుండానే నిధులు ఖాతా నుంచి విడుదల చేశారు. పంచాయతీ కార్యదర్శి, అకౌంటెంట్‌గా పని చేసిన వ్యక్తి సహకారంతో ఈ అక్రమాలకు పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. ఇది వరకు కార్యదర్శిగా పని చేసిన రామసుబ్బారెడ్డి కూడా రూ.50 లక్షలు కాజేసినట్లు తేల్చారు.

చక్రం తిప్పిన ఇద్దరు వార్డు సభ్యులు

సానిపాయిలోనూ మెక్కారు

వీరబల్లి మండలం సానిపాయి గ్రామ పంచాయతీలో రూ.లక్షల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయి. రాజంపేట డీఎల్‌పీవో మస్తాన్‌వలీ, జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. దుర్వినియోగం చేసిన మొత్తం దాదాపు రూ.70 లక్షలు వరకు ఉంటుందని అంచనా. 14, 15వ ఆర్థిక సంఘం నిధులు, జనరల్ ఫండ్స్ నుంచి నిధులను ఇష్టారీతిన మెక్కినట్లు గుర్తించారు. ఇందుకు పంచాయతీ కార్యదర్శి పి.బాలస్వామి బాధ్యుడిగా గుర్తించారు. ప్రస్తుతం ఆయన వైఎస్సార్ కడప జిల్లా దువ్వూరు మండలంలో పని చేస్తున్నారు. ఇతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీపీవో రాధమ్మ కడప జిల్లా పంచాయతీ అధికారికి లేఖ రాశారు.

కొండాపురం మండలం చౌటిపల్లె జడ్పీ పాఠశాలలో విద్యార్థుల ప్రదర్శన

వందేమాతరం.. స్ఫూర్తి తరంగం

స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన గేయం 'వందేమాతరం'. ఈ గేయాన్ని రచించి శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తవ్వడాన్ని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా వేడుకలు నిర్వహించారు. భారీ ప్రదర్శనలు చేశారు. సామూహికంగా గీతాలాపన సాగించారు. కొండాపురం మండలం చౌటిపల్లె జడ్పీ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన 'వందేమాతరం' అక్షరమాల అందరినీ ఆకట్టుకుంది. - న్యూస్‌టుడే, కొండాపురం, మారుతీనగర్(కడప)

ఇంజినీరింగ్ కళాశాలలో వందేమాతరం గేయాలాపన చేస్తున్న విద్యార్థులు, కళాశాల సిబ్బంది

భక్తిశ్రద్ధలతో గౌరీదేవి నిమజ్జనం

నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

వేంపల్లె, న్యూస్‌టుడే: కార్తిక మాసాన్ని పురస్కరించుకుని వేంపల్లెలో ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో గౌరీదేవి నిమజ్జన వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఏటా కార్తిక మాసంలో ఇక్కడి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఐదురోజుల పాటు గౌరమ్మ ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా పసుపు ముద్దతో తయారు చేసిన గౌరీదేవి ప్రతిమను ఊరేగింపుగా తీసుకెళ్లి పాపఘ్ని నదిలో నిమజ్జనం చేశారు.

గ్యాస్ డీలరును మార్చుకోవచ్చు

గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తున్న ఏజెన్సీలపై అసంతృప్తిగా ఉన్నారా! అయితే మార్చుకునే వెసులుబాటును కేంద్రం కల్పిస్తోంది. ఏ కంపెనీ గ్యాస్ సిలిండరైనా ధర ఒకటే కావడంతో పోర్టబిలిటీ విధానానికి ఇంధన నియంత్రణ సంస్థ సంకల్పించింది. దీంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న 2,04,500 దీపం వినియోగదారులతో పాటు మరో సుమారు నాలుగు లక్షల ఇతర వినియోగదారులకు ఈ విధానం ఉపయుక్తం కానుంది. 2013లో ఒకే కంపెనీ పరిధిలోని డీలరును మార్చుకునేందుకు అనుమతించింది. తాజాగా ఏ కంపెనీల సిలిండర్లయినా మార్చుకునే సౌలభ్యాన్ని వినియోగదారులకు ఇవ్వనుంది. కేంద్రం, ఇతర సంస్థలు ఈ విధానాన్ని డిసెంబరు నాటికి అమలు చేసేలా రూపకల్పన చేస్తున్నాయి. - న్యూస్‌టుడే, కమలాపురం

ఉల్లి రైతులకు ఊరట

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: ఖరీఫ్‌లో సాగు చేసిన ఉల్లి పంట ధరల్లేక కుదేలవుతున్న అన్నదాతకు కూటమి ప్రభుత్వం ఊరటనిచ్చే ప్రకటన చేసింది. కర్నూలు జిల్లాలో ఇటీవల హెక్టారుకు రూ. 50 వేలు ఇస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ నేపథ్యంలో జిల్లాలోనూ రైతులు ఉల్లి పంట సాగు చేశారని.. ఇక్కడి రైతులకూ కర్నూలు తరహాలో ప్యాకేజీ ఇవ్వాలని కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించారు. ఈ మేరకు జిల్లాకూ వర్తించేలా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటన చేశారు.

● 6,400 మంది రైతులకు ప్రయోజనం: జిల్లాలో 6,400 మంది రైతులు 5,681 ఎకరాల్లో సాగు చేసిన ఉల్లి పంటకు సాయం చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ మేరకు మన జిల్లా రైతులు రూ. 28.41 కోట్ల లబ్ధి పొందనున్నారు. ఈ విషయమై ఉద్యాన శాఖ జిల్లా అధికారి సతీష్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి ఇంకా అధికారిక ఆదేశాలు రాలేదని రాగానే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఘనంగా హాకీ ఇండియా ఉత్సవాలు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: హాకీ ఇండియా ఉత్సవాలను కడప నగరంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీగా మహావీర్ సర్కిల్‌కు చేరుకున్నారు. పలువురు క్రీడాకారులు హాకీ ఆడుతూ... స్కేటింగ్ చేస్తూ ఇందులో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా డీఎస్‌డీవో షేక్ గౌస్‌బాషా, క్రీడా పాఠశాల ప్రత్యేకాధికారి జగన్నాథరెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో హాకీ క్రీడకు పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కడప హాకీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రవిచంద్ర, శేఖర్, మాజీ కార్యదర్శి సుధాకర్, ఏపీపీఈటీ-ఎస్‌ఏపీఈ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కిరణ్, జిల్లా అధ్యక్షుడు శివశంకర్‌రెడ్డి, కోశాధికారి శివకృష్ణ, క్రీడాపాఠశాల, డీఎస్ఏ శిక్షకులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్కేటింగ్ చేస్తూ.. హాకీ ఆడుతూ ర్యాలీలో చిన్నారులు

యోధులూ! ఆలస్యమెందుకు!!

యువ ఏఐ యూత్ గ్లోబల్ ఛాలెంజ్‌కు ఆహ్వానం

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: కృత్రిమ మేధ(ఏఐ) ఇప్పుడు అన్ని రంగాల్లో శరవేగంగా విస్తరిస్తోంది. ఈ నేపథ్యంలో అవకాశాలను అందిపుచ్చుకునేందుకు కేంద్ర ప్రభుత్వం విద్యార్థులను ఆ దిశగా ప్రోత్సహిస్తోంది. ఇందుకుగాను మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రాన్ అండ్ ఐటీ మై భారత్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రాన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంయుక్త భాగస్వామ్యంలో యువ ఏఐ యూత్ గ్లోబల్ ఛాలెంజ్ పేరుతో పోటీల నిర్వహణకు శ్రీకారం చుట్టింది. జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఏఐ ఆధారంగా ఎలా పరిష్కరించవచ్చో తెలిపితే బహుమతులు అందించనుంది.

● ఇవీ ప్రాధాన్య అంశాలు: కృత్రిమ మేధ, పరిజ్ఞానం, సృజనాత్మక ఆలోచనలు, బాధ్యతాయుత వినియోగ పద్ధతులకు ప్రాధాన్యం ఇస్తారు. సామాజిక, సాధికారత, వ్యవసాయ, పరిశ్రమలు, రవాణా రంగాలు, స్మార్ట్ ఎకో సిస్టమ్, గ్రీన్ ఎనర్జీ, సుస్థిర నగరాలు, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాల్లో విద్యార్థులు ప్రాజెక్టులు రూపొందించాల్సి ఉంటుంది.

యువ గ్లోబల్ యూత్ చాలెంజ్ చిత్రం

● వీరు అర్హులు: పోటీల్లో పాల్గొనేందుకు 13- 21 ఏళ్ల లోపు వారు అర్హులు. 8వ తరగతి నుంచి పది, ఇంటర్, డిగ్రీ, బీటెక్ చదువుతున్న విద్యార్థులు విడిగా, ఇద్దరు బృందంగా దరఖాస్తు చేసుకోవచ్చు. విజేతల ప్రాజెక్టులను వచ్చే ఏడాది ఫిబ్రవరి 19, 20 తేదీల్లో దిల్లీ వేదికగా నిర్వహించే గ్లోబల్ ఏఐ సమ్మిట్‌లో ప్రదర్శిస్తారు.

● రూ. లక్షల్లో బహుమతులు: ప్రథమ స్థానంలో నిలిచిన ప్రాజెక్ట్‌కు రూ. 15 లక్షలు, ద్వితీయంలో నిలిస్తే రూ. 10 లక్షలు, ప్రత్యేక గుర్తింపు అవార్డుల కింద రూ. 5 లక్షలు అందిస్తారు. దిల్లీలో నిర్వహించే కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఉచిత ప్రయాణం, వసతి సౌకర్యాలు కల్పిస్తారు. మైనర్లతో పాటూ ఒక గార్డియన్‌కూ అవకాశం ఉంటుంది.

● దరఖాస్తు ఇలా చేయొచ్చు: ఈ నెల 30 లోపు https://impart.inindiaai.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఆన్‌లైన్‌లో ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు ఉంది. దరఖాస్తు పత్రంలో ప్రాజెక్ట్ వివరాలు తెలపాలి. అర్హతలకు సంబంధించిన సమాచారం కచ్చితంగా ఉంటేనే దరఖాస్తు స్వీకరిస్తారు.

వివేకా హత్యోదంతం: తప్పుడు కేసులు పెట్టిన వారిపై చర్యల పర్వం

ఈనాడు, కడప: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో న్యాయం కోసం పోరాడుతున్న ఆయన కుమార్తె సునీత, అల్లుడు నర్రెడ్డి రాజశేఖరరెడ్డితో పాటు అప్పటి సీబీఐ ఎస్పీ రాంసింగ్‌పై తప్పుడు కేసు నమోదు చేసిన ఇద్దరిపై పులివెందుల పోలీసులు శుక్రవారం రాత్రి కేసు నమోదు చేశారు. ప్రస్తుతం రాజుపాళెం ఏఎస్సైగా ఉన్న రామకృష్ణారెడ్డి, విశ్రాంత ఏఎస్పీ రాజేశ్వర్‌రెడ్డిపై కేసు నమోదైంది. వైకాపా హయాంలో సునీత తదితరులపై తప్పుడు కేసులు నమోదు చేయడంపై సుప్రీంకోర్టు ఇటీవల తీవ్రంగా ఆక్షేపిస్తూ ఆ కేసులను క్వాష్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో అప్పట్లో తప్పుడు కేసులు పెట్టిన వారిపై విచారించాలని రాష్ట్ర ప్రభుత్వం పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్‌ను ఆదేశించింది. ఎనిమిది నెలల పాటు దర్యాప్తు చేసి.. మొత్తం 22 మంది సాక్షులు, అనుమానితులు, పోలీసు అధికారులను బృందం విచారించింది. వైఎస్ కుటుంబానికి సన్నిహితంగా ఉండే ఏఎస్ఐ రామకృష్ణారెడ్డి ఆ సమయంలో విధులకు గైర్హాజరై, పోలీసు అధికారులను తన ఇంటికి పిలిపించుకుని తప్పుడు కేసులు నమోదు చేసేలా వ్యవహరించారు. అప్పటి ఏఎస్పీ రాజేశ్వర్‌రెడ్డిని(ప్రస్తుతం ఉద్యోగ విరమణ చేశారు) కూడా రంగంలోకి దింపారని పోలీసులు గుర్తించారు. ఈ విషయమై పులివెందుల కోర్టులో క్లోజర్ రిపోర్ట్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత వీరిద్దరిపై కేసు నమోదుచేశారు.

కవి సమ్మేళనంలో పాల్గొన్న పీఠాధిపతి, జావీద్ ఆఫ్రిద్ తదితరులు

అలరించిన అఖిల భారత ముషాయిరా

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: పెద్ద దర్గా ఉరుసు ఉత్సవాల్లో భాగంగా పీఠాధిపతి ఆరిఫుల్లా హుస్సేనీ ఆధ్వర్యంలో ముషాయిరా హాల్‌లో అఖిల భారత ఉర్దూ ముషాయిరాను శుక్రవారం నిర్వహించారు. ముషాయిరాకు బాలీవుడ్ నటుడు జావెద్ ఆఫ్రిది, బాలీవుడ్ డైరెక్టర్ ఆనంద్ హాజరయ్యారు. తొలుత వీరికి దర్గా పీఠాధిపతి స్వాగతం పలికారు. దర్గాలో తలపాగా చుట్టారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పెద్ద దర్గా విశిష్టతను వివరించారు. అనంతరం నిర్వహించిన ముషాయిరాలో ప్రముఖ సూఫీ కవులతో నిర్వహించిన ముషాయిరా వీనులవిందుగా సాగింది. ఉరుసు సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు.

భక్తులతో కిటకిటలాడుతున్న పెద్ద దర్గా పరిసర ప్రాంతం

విద్యార్థికి అపార్ కష్టాలు

రాచపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: నూతన విద్యా విధానం అమలుకు కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. దేశవ్యాప్తంగా ఒక విద్యార్థికి ఒకే గుర్తింపు సంఖ్య ఇవ్వాలని రెండేళ్ల కిందట నిర్ణయించింది. ఆటోమేటిక్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ(అపార్) కోసం ఆధార్ తరహాలో 12 అంకెల గుర్తింపు సంఖ్యను జారీ చేయాలని ఆదేశించింది. ఆ మేరకు అన్ని పాఠశాలల్లో విద్యార్థుల వివరాలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నమోదు చేయాలని సూచించింది. అయితే ఆధార్ సంఖ్య కోసం నమోదు చేసిన సమాచారంలో దొర్లిన తప్పులు ఇప్పుడు విద్యార్థుల పాలిట శాపంగా మారాయి.

● జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ ఉన్నత పాఠశాలలు 474 ఉన్నాయి.

● ఇందులో 24,369 మంది విద్యార్థులు పదవ తరగతి అభ్యసిస్తున్నారు.

● అపార్ గుర్తింపు సంఖ్యకు 21 వేల మంది వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు.

● మరో 3,369 మందికి ఇంకా ఈ ప్రక్రియను పూర్తి చేయలేదు.

శాపంగా మారిన వ్యత్యాసం

బడిలో ప్రవేశం పొందే సమయంలో రాయించిన సమాచారానికి, ఆధార్‌లో ఉన్న వాటికి వ్యత్యాసాలు కనిపిస్తున్నాయి. ఎక్కువగా ఇంటి, పూర్తి పేరు, జనన తేదీ, నెల, సంవత్సరం, లింగం, చిత్రంలో తప్పులు కనిపిస్తున్నాయి. వీటిని సరిదిద్దుకోవాలని విద్యార్థులకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చెబుతున్నారు.

ఎలా పొందాలి కచ్చితత్వం!:

పుట్టిన తేదీ మార్పు చేయాలంటే జనన ధ్రువీకరణ వాస్తవ పత్రం కచ్చితంగా అవసరం. గ్రామీణులకు సరైన అవగాహన లేకపోవడంతో ఈ పత్రాన్ని తీసుకోలేదు. ఇప్పుడు కావాలంటే ఇవ్వడం లేదు. పైగా కొంత సమయం కావాలని అధికారులు చెబుతున్నారు. గతంలో ఎందుకు తీసుకోలేదని ప్రశ్నిస్తున్నారు. కొన్ని మండలాల్లో ఆధార్ సేవలు లేకపోవడంతో సవరణకు నానా తిప్పలు పడుతున్నారు.

పట్టించుకుంటేనే పరిష్కారం

పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లించడానికి అపార్ గుర్తింపు సంఖ్య కావాలని హెచ్ఎంలు అడుగుతున్నారు. లేని కార్డును ఎక్కడి నుంచి తెచ్చి ఇవ్వాలని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాల్సిన మండల, డివిజన్, జిల్లా స్థాయి విద్యాశాఖ అధికారులు ఈ సమస్యపై పెద్దగా దృష్టి సారించడం లేదు. రాష్ట్ర ఉన్నతాధికారులు అడిగిన రోజు హడావిడి చేసి ఆనక పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా స్పందించి సమస్య పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాల్సి ఉంది.

శబరిమలకు ప్రత్యేక రైలు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: అయ్యప్ప స్వామి భక్తుల సౌకర్యార్థం శబరిమలకు డిసెంబరు, జనవరి మాసాల్లో ప్రత్యేక రైలు నడుపుతున్నట్లు కడప రైల్వే సీనియర్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ జనార్దన్ తెలిపారు. ఈ అవకాశాన్ని అయ్యప్ప స్వామి భక్తులు, ఆ ప్రాంతాల మీదుగా వెళ్లే ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

◆ ఎక్కడి నుంచి ఎక్కడికి: మచిలీపట్నం నుంచి కొల్లాంకు కడప మీదుగా శబరిమలకు...

◆ ఎప్పుడెప్పుడు: పోక: డిసెంబరు 5, 12, 19., జనవరి 9, 16 తేదీల్లో...

◆ తిరిగి రాక: డిసెంబరు 7, 14, 21 జనవరి 11, 18 తేదీల్లో...

◆ ఎక్కడెక్కడ ఆగుతుందంటే: ఉదయం 11 గంటలకు మచిలీపట్నంలో(రైలు నంబరు 07103) బయలుదేరుతుంది. విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం రోడ్, గిద్దలూరు, నంద్యాల, బనగానపల్లె మీదుగా అదేరోజు రాత్రి 11 గంటలకు ప్రొద్దుటూరుకు, 11.30కు ఎర్రగుంట్ల, 12.10 గంటలకు కడప, అర్ధరాత్రి ఒంటిగంటకు రాజంపేట చేరుకుంటుంది. రేణిగుంట, కాట్పాడి, తిరుపూర్, ఎర్నాకులం, కొట్టాయం మీదుగా కొల్లాంకు శనివారం రాత్రి 10 గంటలకు వెళ్తుంది.

(c) eenadu

వందేమాతరానికి 150 ఏళ్లు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: మహాకవి బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం కొన్ని కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిందని ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ అన్నారు. వందేమాతరం గేయం రచించి 150 ఏళ్లు పూర్తైన సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో ఎస్పీతో పాటు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపించారు. అదనపు ఎస్పీ ప్రకాష్‌బాబు, ఏఆర్ అదనపు ఎస్పీ రమణయ్య, ఆర్ఐలు సిబ్బంది ఉన్నారు.

వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్న ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, చిత్రంలో అదనపు ఎస్పీ ప్రకాష్‌బాబు తదితరులు

'ఎన్నికల మాదిరిగా మఠాధిపతి ఎంపిక'

విజయవాడ, న్యూస్‌టుడే: పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం నూతన మఠాధిపతి ఎంపిక రాజకీయ ఎన్నికల మాదిరిగా జరిగిందని మఠం గురుపత్ని మారుతి మహాలక్ష్మి, వీబీఎస్ఎస్‌పీ వ్యవస్థాపకుడు శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో వారు విలేకరులతో మాట్లాడుతూ రాజకీయ బలప్రదర్శన వేదికగా ఎంపిక జరిగిందని మండిపడ్డారు. ధర్మ సంస్థాపన కోసం ఏర్పడిన ధార్మిక పరిషత్ ధర్మాన్ని కాపాడడంలో నిర్లక్ష్యం వహించిందన్నారు. ఈ ప్రక్రియను రద్దు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ చిచ్చర పిడుగులు.. పతకాల సాధనకు సిద్ధం

● నేటి నుంచి అండర్-11 రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: వారంతా పదకొండేళ్లలోపు చిన్నారులు. అయితేనేమీ షటిల్ రాకెట్ చేతపట్టి సత్తా చాటేందుకు వివిధ జిల్లాల నుంచి కడపకు విచ్చేశారు. ఈ పోటీలకు కడప ఇండోర్ స్టేడియం వేదిక కానుంది. జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. నిర్వాహకులు ఇప్పటికే ఏర్పాట్లను పూర్తి చేశారు. తల్లిదండ్రులు, కోచ్‌లతో చిన్నారులు శుక్రవారమే విచ్చేశారు. సాయంత్రం ప్రాక్టీస్ మొదలు పెట్టారు. ఈ నెల 8వ తేదీ శనివారం క్వాలిఫైయింగ్ రౌండ్లు నిర్వహించి అందులో ప్రతిభ కనబరిచిన వారిని మెయిన్‌డ్రాకు ఎంపిక చేయనున్నారు.

400 మందికిపైగా క్రీడాకారుల రాక

కడపలో జరగనున్న అండర్-11 రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్‌షిప్ ఛాంపియన్‌షిప్‌లో సత్తా చాటేందుకు వివిధ జిల్లాల నుంచి 400 మందికి పైగా బ్యాడ్మింటన్ క్రీడాకారులు వచ్చారు. క్రీడాకారులకు కావాల్సిన ఏర్పాట్లను జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఇప్పటికే పూర్తి చేసింది. రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ద్వారకనాథ్, అంకమ్మ చౌదరి ఈ నెల 9న మెయిన్ డ్రా పోటీలు ప్రారంభించనున్నారు. ఈ ఛాంపియన్‌షిప్ 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరగనుంది.

వచ్చే నెలలో జాతీయ స్థాయి పోటీలు

రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచిన వారిని జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారు. ఈ ఏడాది అండర్-11 జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు డిసెంబర్ 8 నుంచి 14వ తేదీ వరకు గుజరాత్‌లోని వడోదరాలో జరగనున్నాయి. అక్కడికి చేరుకోవాలంటే కడప వేదికగా జరుగుతున్న రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటాల్సి ఉంది.

వివిధ జిల్లాల నుంచి కడపకు వచ్చిన బ్యాడ్మింటన్ క్రీడాకారులు

ఏర్పాట్లు పూర్తి చేశాం

ఉమ్మడి ఏపీలోని 13 జిల్లాల నుంచి ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు బ్యాడ్మింటన్ క్రీడాకారులు కడపకు విచ్చేశారు. వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశాం. ఏమైనా సమస్యలున్నా అసోసియేషన్ దృష్టికి తీసుకొచ్చి ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి.

- నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్

క్రీడా నైపుణ్యాలు వెలుగులోకి తేవొచ్చు

బ్యాడ్మింటన్‌లో సబ్‌జూనియర్స్, సీనియర్స్, మాస్టర్ల వరకు అన్ని వయసు విభాగాలకు సంబంధించి పోటీలను ఇది వరకే నిర్వహించాం. దానికి ప్రతిఫలంగా జిల్లాకు చెందిన పలువురు క్రీడాకారులు జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా మెరిశారు. ఇప్పుడు అండర్-11 రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌ను నిర్వహించనున్నాం. ఈ టోర్నీలో సత్తా చాటేందుకు చిన్నారులు ఎదురు చూస్తున్నారు.

- షేక్ జిలానీబాషా, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఛైర్మన్

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

బ్రాహ్మణ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు బ్రాహ్మణ అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' బ్రాహ్మణ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, నవంబర్ 08న), రేపు (ఆదివారం, నవంబర్ 09న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 9154366099 & 9154772006 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

శ్రీచరణికి ప్రోత్సాహకాల వెల్లువ

కడప, న్యూస్‌టుడే: భారత మహిళా క్రికెటర్ నల్లపురెడ్డి శ్రీచరణికి నగరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కడప, కమలాపురం ఎమ్మెల్యేలు మాధవిరెడ్డి, పుత్తా చైతన్యరెడ్డి రూ.5 లక్షల చొప్పున విరాళాన్ని ప్రకటించారు. జడ్పీ ఛైర్మన్ రామగోవింద్‌రెడ్డి సైతం రూ.5 లక్షలు ఇస్తున్నట్లు వెల్లడించారు. ఆమె భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. వారికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లాలో మూడు రోజులు... : జిల్లాలో మూడు రోజుల పాటు శ్రీచరణి గడపనున్నారు. కడప నుంచి శుక్రవారం రాత్రికి ఎర్రగుంట్లలోని తమ నివాసానికి చేరుకున్నారు. అక్కడ శనివారం జరిగే ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆమె పాల్గొంటారు. ఆది, సోమవారం కుటుంబ సభ్యులతో గడిపిన అనంతరం హైదరాబాద్ వెళ్లనున్నట్లు తెలిసింది.

శ్రీచరణితో పాటు తల్లిదండ్రులు చంద్రశేఖర్‌రెడ్డి, రేణుకలను సత్కరిస్తున్న నిర్వాహకులు

రిమ్స్‌లో క్యాన్సర్ బాధితురాలికి అరుదైన శస్త్రచికిత్స

సర్వజన ఆసుపత్రి, న్యూస్‌టుడే: రిమ్స్ ఆసుపత్రిలోని వైద్యులు క్లిష్టతరమైన శస్త్రచికిత్సలు విజయవంతంగా చేసి రోగుల ప్రాణాలు కాపాడుతున్నారని సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు అన్నారు. పులివెందులకు చెందిన వృద్ధురాలు (60) దీర్ఘకాలిక వ్యాధితో బాధ పడుతుండగా ఆమెకు అత్యాధునిక పద్ధతులతో శస్త్ర చికిత్స చేసి ఆమె ప్రాణాలు కాపాడినట్లు వివరించారు. ఈ సందర్భంగా శస్త్ర చికిత్స చేసిన వైద్యులతో కలిసి శుక్రవారం బాధితురాలి ఆరోగ్యంపై ఆయన ఆరా తీశారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ.. పులివెందులకు చెందిన వృద్ధురాలు తీవ్ర అనారోగ్యంతో రిమ్స్‌కు వచ్చారన్నారు. అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి కుడి భుజం ఎముకకు కాండ్రోసార్కోమా క్యాన్సర్‌గా నిర్ధారించామన్నారు. దీంతో సాధారణంగా ఆమె చేతిని పూర్తిగా తొలగించాల్సి ఉండగా లింబ్ సాల్వేజ్ శస్త్ర చికిత్సగా మార్చుకుని అత్యాధునిక పద్ధతులతో ఎంతో శ్రమించి శస్త్రచికిత్స చేసి క్యాన్సర్ గడ్డతో పాటు స్కాపులా ఎముక, డిస్టల్ క్లావికిల్ (మెడ ఎముక కొంత భాగం, చేతి ఎముక కొంత భాగం తొలగించి) ప్రోక్సిమల్ హ్యూమరస్ ద్వారా ఆమె చేతిని, భుజం పనితీరును కాపాడామని వివరించారు. ప్రస్తుతం ఆమె పూర్తిగా కోలుకున్నారని చెప్పారు.

శస్త్ర చికిత్స అనంతరం కోలుకున్న మహిళతో వైద్యులు

రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి

ముద్దనూరు, న్యూస్‌టుడే: రసాయక ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగంపై రైతులు ఆసక్తి చూపాలని ఏడీఏ రామమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డివిజన్ మండల వ్యవసాయాధికారులు ముద్దనూరు, తొండూరు, కొండాపురం మండలాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న సర్జికల్ ఆంకాలజిస్ట్ అమానుల్లా

రిమ్స్‌లో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

మారుతీనగర్, న్యూస్‌టుడే: క్యాన్సర్‌ను మొదటి దశలో గుర్తిస్తే పూర్తి స్థాయిలో చికిత్స అందించి నయం చేయవచ్చని క్యాన్సర్ కేర్ కేంద్రంలోని సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ అమానుల్లా, మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ పవన్‌విహారి, రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ పవన్‌లు అన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక రిమ్స్ ఆసుపత్రిలోని జిల్లా బాల భవిత కేంద్రంలో పీజీ వైద్య విద్యార్థులు, ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులకు అవగాహన సదస్సు నిర్వహించారు. క్యాన్సర్‌కు సంబంధించి ప్రారంభ లక్షణాలు, నిర్ధారణ విధానాలు, నిరోధక చర్యలు ఎలా తీసుకోవాలనే అంశంపై వైద్యులు వివరించారు. ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. ఋకార్యక్రమంలో పీజీలు, ఏఎన్ఎంలు, స్టాఫ్‌నర్సులు, తదితరులు పాల్గొన్నారు.

బకాయిల చెల్లింపులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: సహకార సంఘాలు ఇచ్చిన రుణం సకాలంలో చెల్లించకపోతే చర్యలు తప్పవని జిల్లా సహకార శాఖ అధికారి వెంకటసుబ్బయ్య అన్నారు. డీసీసీబీ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా సహకార శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో సహకార సంఘాల కార్యదర్శులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అప్పు తీసుకుని సకాలంలో చెల్లించని వారికి నోటీసులు జారీ చేయాలన్నారు. నిబంధనల ప్రకారం తీసుకున్న అప్పు చెల్లించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. సహకార చట్టం నిబంధనలను బ్యాంకు ఓఎస్‌డీ గురప్ప వివరించారు. కార్యక్రమంలో బ్యాంకు ఇన్‌ఛార్జి సీఈవో రాజామణి, జిల్లా సహకార శిక్షణ కేంద్రం అధ్యాపకుడు సాయినాథ్, సంఘాల సీఈవోలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీసీవో వెంకటసుబ్బయ్య

ఏపీఐఐసీ డైరెక్టర్‌గా ప్రసాదరెడ్డి

బద్వేలు, న్యూస్‌టుడే: ఏపీఐఐసీ డైరెక్టర్‌గా బద్వేలుకు చెందిన వి.ప్రసాదరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. కొన్నేళ్లుగా తెదేపాలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. గోపవరం మండలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేశారు.

బీవోఎస్ సభ్యుడిగా మృత్యుంజయరావు

మారుతీనగర్, న్యూస్‌టుడే: వైవీయూ లలిత కళల విభాగాధిపతి డాక్టర్ కోట మృత్యుంజయరావు తెలంగాణలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని లలిత కళా విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ (బీవోఎస్) సభ్యులుగా నియమితుయ్యారు. ఈ మేరకు ఆ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య నిత్యానందరావు ఆదేశాలతో నామినేట్ చేసినట్లు రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన సభ్యులుగా మూడేళ్ల సిలబస్, విధి విధానాల రూపకల్పనలో సేవలందించనున్నట్లు వివరించారు.

గోమాతకు సీమంతం

గోమాతకు సీమంతం చేసి భక్తిని చాటుకున్న ఘటన పాత కొండాపురం గ్రామంలో శుక్రవారం జరిగింది. చింతా ప్రతాప్‌రెడ్డి, రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా ఆవుకు సీమంతం చేశారు. గోమాతకు పసుపు, కుంకుమ రాసి.. కొత్త వస్త్రాలు సమర్పించారు. గోప్రదక్షిణలు చేశారు. రకరకాల పిండి వంటలను సిద్ధం చేశారు. కార్యక్రమంలో మహిళలు పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు. **- న్యూస్‌టుడే, కొండాపురం**

గోమాత సీమంతంతో పాల్గొన్న మహిళలు

గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే పనుల అడ్డగింత

మైదుకూరు, న్యూస్‌టుడే : పంట ఉత్పత్తులు తరలించేందుకు వీలుగా బెంగుళూరు-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేపై దారి సౌకర్యం కల్పించాలని డిమాండు చేస్తూ మైదుకూరు మండలం లింగాలదిన్నె సమీపంలో జరుగుతున్న పనులను శుక్రవారం రైతులు అడ్డుకున్నారు. భాజపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాచనూరు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో లింగాలదిన్నె, ఉత్సలవరం, కోనాయపల్లెకు చెందిన రైతులు పనులు అడ్డుకున్నారు. రహదారి నిర్మాణంతో ఒకవైపు నుంచి మరో వైపునకు అరటి, బొప్పాయి, ఉల్లి, వేరుసెనగ వంటి పంట ఉత్పత్తులు తరలించలేని పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. లారీ, ట్రాక్టర్లు రాకపోకలు సాగించేలా దారి ఏర్పాటు చేయాలని కోరారు. పనులు అడ్డుకుంటే పోలీసులకు ఫిర్యాదు చేస్తామని గుత్తేదారు బెదిరిస్తున్నారని ఆరోపించారు. గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే అధికారులు రైతుల గోడును ఆలకించి దారి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు మండలం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎస్‌జీఎఫ్ఐ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఈ విషయమై శుక్రవారం హెచ్‌ఎం రోజమ్మ మాట్లాడుతూ కడప డీఎస్ఏ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ పోటీల్లో అండర్-17 విభాగంలో కె.కరిముల్లా (పదో తరగతి), రాయచోటి మాసాపేటలో జరిగిన జిల్లా స్థాయి బేస్ బాల్ క్రీడా పోటీల్లో అండర్-14 విభాగంలో కె.రాజశ్రీ (9వ తరగతి) ఉత్తమ ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు శివశంకర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా స్కౌట్స్, గైడ్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం

కడప విద్య, న్యూస్‌టుడే: కడప నగరం శంకరాపురంలోని భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా ప్రధాన కార్యాలయంలో జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ రమణయ్య, స్కౌట్ కమిషనర్ గునిశెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ అనే సేవా సంస్థ విశిష్టత పొందిందన్నారు. జిల్లా అసిస్టెంట్ సెక్రటరీ ఖాదర్‌బాషా సభ్యులందరితో వందేమాతరం గేయాన్ని పాడించి వందేమాతరం గొప్పతనాన్ని తెలియజేశారు. అనంతరం అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర్ యూనిట్ లీడర్ల వద్ద నుంచి తృతీయ సోపాన, రాజ్య పురస్కార్ క్యాంపునకు సంబంధించిన అప్లికేషన్లు స్వీకరించారు. కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ సగినాల అహమ్మద్, జిల్లా జాయింట్ సెక్రటరీ వెంకటసుబ్బయ్య, జిల్లా కమిటీ సభ్యులు శివప్రసాద్, అమర్నాథ్‌బాబు, సీనియర్ స్కౌట్ మాస్టర్ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆవిర్భావ వేడుకల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ సభ్యులు

డ్రైవింగ్ శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు గడువు పొడిగింపు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజనలో భాగంగా జిల్లాలో డ్రైవింగ్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగల వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జి డీటీసీ వీర్రాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13వ తేదీ వరకు గడువు పొడిగించామన్నారు. యువకులకు నైపుణ్యంతో కూడిన డ్రైవింగ్‌ను నేర్పించేందుకు కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో డ్రైవింగ్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారన్నారు. పది లక్షల జనాభా ఉన్న చోట ఒక డ్రైవింగ్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారని వివరించారు. డ్రైవింగ్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 13వ తేదీ సాయంత్రం 5 గంటలకల్లా డీపీఆర్ పత్రాలను కడప ఉప రవాణా కమిషనర్ కార్యాలయంలో అందజేయాలన్నారు.

ప్రజా సమస్యలపై కళారూపాలు ప్రదర్శించాలి

మారుతీనగర్, న్యూస్‌టుడే: మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రజా సమస్యలపై కళారూపాలను ప్రదర్శించాలని ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్‌కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక యూటీఎఫ్ భవన్‌లో ప్రజానాట్యమండలి రాష్ట్ర స్థాయి శిక్షణ శిబిరం శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సమస్యలకు కారకులైన పాలకుల విధానాలను తేటతెల్లం చేస్తూ ప్రజలను చైతన్య పరిచే కళారూపాలను ప్రజానాట్యమండలి రూపొందిస్తుందన్నారు. శిక్షణ కార్యక్రమానికి 13 జిల్లాల నుంచి కళాకారులు హాజరయ్యారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, రచయిత బాలచెన్నయ్య, ప్రజానాట్యమండలి నాయకులు సీపీ రమణ, హరికృష్ణ, అన్వేష్, నరసింహ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్‌కుమార్

అప్పుల బాధతో కౌలు రైతు బలవన్మరణం

వెంకట నరసారెడ్డి (పాత చిత్రం)

సిద్దవటం, న్యూస్‌టుడే: అప్పుల బాధ తాళలేక ఓ రైతు బలవన్మరణానికి పాల్పడ్డారని ఎస్.ఐ.మహమ్మద్ రఫీ తెలిపారు. ఒంటిమిట్ట మండలం తప్పెటవారిపల్లెకు చెందిన రైతు వెంకటనరసారెడ్డి (65) కొన్నేళ్ల కిందట సిద్దవటం మండలం మాధవరం-1కు భార్య కుమారితో కలిసి నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో ఒంటిమిట్ట, సిద్దవటం, అట్లూరు మండలాల్లోని పలు ప్రాంతాల్లో 20 ఎకరాలు కౌలుకు తీసుకుని మూడేళ్లుగా దోస పంట సాగు చేశారు. పెట్టుబడికి ఏటా రూ.లక్షల్లో అప్పులు చేశారు. మంచి దిగుబడులొచ్చినా సరైన ధరల్లేక తీవ్రంగా నష్టపోయారు. ఈ క్రమంలో రుణదాతల నుంచి ఒత్తిళ్లు ఎక్కువయ్యాయి. దీంతో మనస్తాపానికి గురైన ఆయన భాకరాపేట సమీపంలో శుక్రవారం విష ద్రావణం తాగారు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్.ఐ అక్కడికి చేరుకుని పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించి ఆసుపత్రికి తరలించారు.

వేర్వేరు ఘటనల్లో రైలు కిందపడి ఇద్దరు ఆత్మహత్య

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల-ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్‌ల మధ్యలో రైలు కిందపడి కె.సమర(24) మృతి చెందినట్లు శుక్రవారం జీఆర్పీ ఎస్సై భాస్కర్‌రెడ్డి తెలిపారు. జమ్మలమడుగు మండలం పెద్దదండ్లూరుకు చెందిన సమర, చంద్రకళ దంపతులు ప్రొద్దుటూరు నివాసం ఉంటున్నారు. అతను చేపలు పట్టి జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ సమస్యల నేపథ్యంలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై వివరించారు. ★ ఎర్రగుంట్ల రైల్వేస్టేషన్ సమీపంలో రైలు కిందపడి నందిమండలం జగన్‌మోహన్ (65) అనే వ్యక్తి మృతి చెందినట్లు శుక్రవారం జీఆర్పీ ఎస్సై భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన జగన్‌మోహన్ రైలు కిందపడి ఆత్మహత్మ చేసుకున్నట్లు వివరించారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడిన చిలమకూరు గ్రామానికి పసుపులేటి సుబ్బరాయుడు(70) చికిత్స పొందుతూ మృతి చెందినట్లు శుక్రవారం ఎర్రగుంట్ల పోలీసులు తెలిపారు. గత నెల 24న చిలమకూరు నాలుగు రోడ్ల కూడలి వద్ద ద్విచక్రవాహనంపై సుబ్బరాయుడు రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొంది. ప్రమాదంలో గాయపడిన ఆయన్ను వేలూరు ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం చెన్నైకు తరలిస్తుండగా మృతి చెందినట్లు వివరించారు

మహిళా రేషన్ డీలర్‌పై కేసు నమోదు

● పోలీసుల అదుపులో ఆమె భర్త

బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలు పురపాలక అబ్బరాతి వీధిలోని రేషన్ డీలర్ రిజ్వానా బేగం, ఆమె భర్త హరీఫ్ బాషాపై కేసు నమోదైంది. కడప విజిలెన్స్ అధికారిణి గీతావాణి, బద్వేలు రెవెన్యూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ శివశంకర్ వివరాలు వెల్లడించారు. బద్వేలులోని అబ్బరాతి వీధిలోని రేషన్ డీలర్‌గా రిజ్వానా బేగం ఉన్నారు. అయితే ఆమె భర్త హరీఫ్ బాషా నిర్వహిస్తుంటాడు. కార్డుదారులకు నిత్యావసర సరకులను సక్రమంగా ఇవ్వడం లేదని వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా విజిలెన్స్ అధికారులు, శివశంకర్ రేషన్ దుకాణంలో గురువారం రాత్రి తనిఖీలు చేపట్టారు. ఉండాల్సిన రేషన్ కంటే అదనంగా 16 బియ్యం బస్తాలున్నట్లు గుర్తించి చౌకధరల దుకాణాన్ని సీజ్ చేశారు. శుక్రవారం విజిలెన్స్ అధికారులు రాగా బియ్యం బస్తాలు కనిపించలేదు. కిటికీ తలుపు తీసి పక్కకు తరలించినట్లు గుర్తించారు. దీంతో డీలర్, ఆమె భర్తపై కేసు నమోదు చేశారు. హరీఫ్ బాషాను బద్వేలు పట్టణ పోలీసులకు అప్పజెప్పారు.

భార్యపై భర్త హత్యాయత్నం

కొండాపురం, న్యూస్‌టుడే: భార్యను భర్త రోకలితో దాడిచేసిన ఘటన ఉస్తికాయపల్లె గ్రామంలో చోటు చేసుకుంది. తాళ్లప్రొద్దుటూరు ఎస్సై శివనాగిరెడ్డి శుక్రవారం వివరాలు వెల్లడించారు. గ్రామానికి చెందిన శివరంగారెడ్డి, ఈరమ్మ దంపతులు. కొన్నేళ్లుగా ఇద్దరు వేర్వేరుగా ఉంటున్నారు. శివరంగారెడ్డి అన్నదమ్ములకు చెందిన భూమిలో ఈరమ్మ సేద్యం చేయించడంతో గొడవ జరిగింది. ఈ ఘటనపై శివరంగారెడ్డి రోకలితో ఆమెపై దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన ఆమెను కర్నూలు వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై హత్యాయత్నం కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

పోలీసుల అదుపులో క్రికెట్ బెట్టింగ్ నిందితుడు?

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: యాప్‌ల ద్వారా క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న ప్రొద్దుటూరుకు చెందిన ఓ యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం అందింది. గత ఆరు నెలల్లో రూ.30 లక్షలకుపైగా లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. బీటెక్ పూర్తి చేసి ఇటీవల సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో చేరిన 25 ఏళ్ల యువకుడు ఏకంగా అంత పెద్ద మొత్తంలో బెట్టింగ్ ఆడటంతో పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నారు. అతను చాలా రోజులుగా మట్కా ఆడుతున్నట్లు గుర్తించారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో జైలు శిక్ష

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: కులం పేరుతో తిట్టి, వ్యక్తిని గాయపరిచిన కేసులో ఎర్రగుంట్లకు చెందిన షేక్ మహమ్మద్ గౌస్, షేక్ ఖాసీంలకు జైలు విధించినట్లు శుక్రవారం సీఐ విశ్వనాథ్‌రెడ్డి తెలిపారు. ఎర్రగుంట్లకు చెందిన బంగ్లా రమేష్.. ట్రాక్టర్ డ్రైవర్‌గా షేక్ మహమ్మద్ గౌస్ వద్ద పనిచేస్తూ ఉండేవారు. ఈ నేపథ్యంలో 2019 అక్టోబర్ 11న షేక్ మహమ్మద్ గౌస్, షేక్ ఖాసీంలు బంగ్లా రమేష్ ఇంటి వద్దకు వెళ్లి తమ వద్ద అడ్వాన్స్ డబ్బులు తీసుకుని ఎందుకు పనికి రాలేదని కులం పేరుతో తిట్టి గాయపరిచారు. అప్పట్లో ఈ ఘటనపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. కేసును విచారించిన ప్రత్యేక కోర్టు ఒక్కొక్కరికి మూడేళ్ల జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధించినట్లు తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

JOBS

WANTED DEALERS/AGENTS

EDUCATION

గమనిక

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ. 350/- మాత్రమే

Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620

AUTO వాహనాల అమ్మకం

REAL ESTATE ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాలు అమ్మకాలు.. కొనుగోళ్లు..

JOBS ఉద్యోగాల భర్తీ...

TO LET ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు

PERSONAL CLASSIFIEDS మిత్రులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు

BUSINESS SERVICES బ్యూటీ పార్లర్, ఫొటోగ్రఫీ, బిజినెస్ వ్యవహారాలు..

5 లైన్ల బ్లాక్ & వైట్ ప్రకటన రూ.350/- B/W రూ.410/- Col మాత్రమే

*GST 5% అదనం

THE EENADU WAY CLASSIFIEDS

ఈనాడు క్లాసిఫైడ్స్

వివరాలకు సంప్రదించండి:

కడప: 9989997626 8008514248

ప్రొద్దుటూరు: 8008597620

(c) eenadu

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • బద్వేలు • మైదుకూరు

బద్వేలులో కనకదుర్గమ్మ

కన్యతీర్థంలో బాలాత్రిపుర సుందరీదేవి

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

జమ్మలమడుగు గ్రామీణ, బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: కార్తిక మాసం సందర్భంగా శుక్రవారం ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. జమ్మలమడుగు మండలం కన్యతీర్థంలో బాలాత్రిపుర సుందరీదేవిని ప్రత్యేకంగా అలంకరించారు. బద్వేలులోని కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారిని పూలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.

రైతులకు న్యాయం చేసే వరకు పోరాటం

దుగ్గనపల్లె గ్రామస్థులతో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

మైలవరం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చిన్నకొమెర్ల గ్రామ సమీపంలోని ఓ సిమెంటు పరిశ్రమతో చుట్టుపక్కల పొలాలున్న దుగ్గనపల్లె, నవాబుపేట గ్రామ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని సీపీఎం నియోజకవర్గ బాధ్యుడు ప్రసాద్, చేనేత సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. దుగ్గనపల్లె, నవాబుపేట గ్రామాలలో వారు పర్యటించారు. బాధిత రైతులు అధికారులకు పలుమార్లు సమస్యను విన్నవించినా పట్టించుకోవడం లేదని, రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడతామన్నారు. పరిశ్రమ పేలుళ్లతో ఇళ్లు, పొలాలు దెబ్బతింటున్నాయని వాపోయారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు వెంకటరమణ, మునిరెడ్డి, మధు, శ్రీనివాసులు, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభకు పట్టం

ప్రొద్దుటూరు విద్య, న్యూస్‌టుడే: ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు శ్రీచక్ర పాఠశాలలో 'మీకు ఇష్టమైన పండుగ' అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఫనీశ్వర్ (8వ తరగతి), గురు హర్షవర్ధన్ (7వ తరగతి), నాగచైతన్య (7వ తరగతి) విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వారికి పాఠశాల ఛైర్‌పర్సన్ ప్రశాంతి, ప్రిన్సిపల్ సంజయ్‌లు బహుమతులు అందించారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న శ్రీచక్ర పాఠశాల ఛైర్‌పర్సన్ ప్రశాంతి, ప్రిన్సిపల్ సంజయ్

శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

జమ్మలమడుగు: కార్తిక మాసం పురస్కరించుకుని ప్రతి సోమవారం జమ్మలమడుగు డిపో నుంచి జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రాలకు ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నట్లు డిపో మేనేజరు సుబ్బమ్మ శుక్రవారం పేర్కొన్నారు. పొలతల, నిత్యపూజకోన, పుష్పగిరి, కన్యతీర్థం, అగస్త్యేశ్వర కోనకు సర్వీసులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

అలా మొదలు పెట్టారు.. ఇలా వదిలేశారు..!

• ముందుకు సాగని మోడంపల్లె బైపాస్ విస్తరణ పనులు

మోడంపల్లె బైపాస్‌రోడ్డులో తొలగించని విద్యుత్తు స్తంభాలు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే : ప్రొద్దుటూరు మోడంపల్లె బైపాస్‌రోడ్డు విస్తరణ పనులు ముందుకు సాగడం లేదు. విస్తరణ పనులకు జిల్లా మినరల్ ఫండ్ నిధుల (డీఎంఎఫ్) కింద రూ.5 కోట్లు, విద్యుత్తు స్తంభాల తొలగింపునకు రూ.26 లక్షల నిధులను కలెక్టర్ మంజూరు చేశారు. పనులు చేపట్టేందుకు అధికారులు అనుమతిచ్చినా విస్తరణ జరగడం లేదు.

• స్థానిక రిలయన్స్ పెట్రోల్ బంకు నుంచి యర్రగుంట్ల బైపాస్‌రోడ్డు కూడలి వరకు సుమారు రెండు కిలోమీటర్ల దూరం ఉంది. ప్రస్తుతం రెండు వరుసల రహదారి ఉంది. కొన్ని ప్రాంతాల్లో ఇరుకుగా ఉంది. భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రద్దీకి అనుగుణంగా రహదారి లేకపోవడంతో ద్విచక్రవాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారు. గత అయిదేళ్లలో 50 ప్రమాదాలు జరిగాయి. కొందరు మృతిచెందగా, మరికొందరు గాయాలపాలయ్యారు. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆందోళన చేపట్టిన సందర్భాలున్నాయి. దీంతో ప్రమాదాల నివారణకు మొదటి దశలో రిలయన్స్ పెట్రోల్ బంకు నుంచి విద్యుత్తు ఉపకేంద్రం వరకు విస్తరణ పనులకు కలెక్టర్ నిధులు మంజూరు చేశారు.

• గతేడాది డిసెంబరులో రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని అధికారులు గుత్తేదారులకు అనుమతిచ్చారు. రెండు మాసాల కిందట విద్యుత్తు స్తంభాల తొలగింపు పనులు, కల్వర్టు పనులు ప్రారంభమయ్యాయి. మిగిలిన స్తంభాల తొలగింపు పనులపై విద్యుత్తు అధికారులు దృష్టి సారించలేదు. • విద్యుత్తు స్తంభాల తొలగింపు పనులు పంచాయతీ, పురపాలక పరిధిలో రెండు విధాలుగా జరుగుతున్నాయి. పంచాయతీ పరిధిలో గుత్తేదారులకు బిల్లులు సకాలంలో మంజూరు కాకపోవడంతో పనుల్లో జాప్యం జరుగుతోంది.

నూతన స్తంభాలకు ఏర్పాటు చేయని విద్యుత్తు తీగలు

అధికారుల వాదన ఇది

స్తంభాల తొలగింపు పనుల జాప్యంతో విస్తరణ పనులు చేపట్టలేకపోతున్నామని ఆర్‌అండ్‌బీ డీఈ లక్ష్మీనరసింహులు తెలిపారు. నూతన స్తంభాలకు విద్యుత్తు తీగలు ఏర్పాటు చేయాలంటే భవనాలు అడ్డువస్తున్నాయని విద్యుత్తు శాఖ ఏడీ శ్రీనివాసులరెడ్డి వివరించారు.

జాగృతి గీతం.. వందేమాతరం

మైదుకూరులో గీతం ఆలపిస్తున్న అధికారులు, నాయకులు

ప్రొద్దుటూరులో విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ గంగయ్య, కిరణ్ కుమార్

ఆర్టీపీపీలో వందేమాతరం పాడుతున్న సీఈ వాసుదేవరావు, తదితరులు

ప్రొద్దుటూరు విద్య, జమ్మలమడుగు, జమ్మలమడుగు గ్రామీణ, ఎర్రగుంట్ల, మైదుకూరు, న్యూస్‌టుడే : స్వరాజ్య ఉద్యమంలో బంకించంద్ర ఛటర్జీ రాసిన వందేమాతరం వెలుగులోకి వచ్చి 150 ఏళ్లు అయిన సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఆర్టీపీపీలో సీఈ వాసుదేవరావు ఆధ్వర్యంలో వందేమాతరం గీతాన్ని ఆలపించారు. మైదుకూరులో కృష్ణదేవరాయలు కూడలిలో విద్యార్థులు మానవహారంగా ఏర్పడ్డారు. ప్రొద్దుటూరు వైవీఎస్ పురపాలిక బాలికల ఉన్నత పాఠశాలలో భాజపా పట్టణ అధ్యక్షుడు పాళెం కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు 200 మొక్కలు అందజేశారు. కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పీఎం స్వానిధి చిరు వ్యాపారులకు వరం

మెగా చెక్కు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

మైదుకూరు, న్యూస్‌టుడే : పీఎం స్వానిధి యోజన కింద మైదుకూరు పురపాలకలోని 772 మంది చిరు వ్యాపారులకు శుక్రవారం రూ.2,00,15,000 మొత్తాన్ని పంపిణీ చేశారు. స్థానిక పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ సభా భవనంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చేతుల మీదుగా చిరు వ్యాపారులకు మెగా చెక్కు అందజేశారు. కార్యక్రమంలో మెప్మా పీడీ ఎం.కిరణ్‌కుమార్, పురపాలక కమిషనర్ వై.రంగస్వామి, సిటీ మిషన్ మేనేజర్ కెజియా, కౌన్సిల్ సభ్యుడు కుర్రా రాధాకృష్ణ, ఏఎంసీ ఛైర్మన్ ఏపీ రవీంద్ర, తెదేపా నాయకులు దాసరి బాబు, బీఎన్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదు

ప్రొద్దుటూరు విద్య, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వలరాజు, నాసర్ పేర్కొన్నారు. విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం గత నెల 22న ఇచ్ఛాపురం నుంచి ప్రారంభమైన బస్సు జాత శుక్రవారం ప్రొద్దుటూరుకు చేరుకుంది. స్థానిక శివాలయం కూడలిలో వారు మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. నాయకులు సుబ్బరాయుడు, మస్తాన్ షరీఫ్, కోటేశ్వరరావు, నాగభూషణం పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

జమ్మలమడుగులో బాధితులకు చెక్కు అందజేస్తున్న తెదేపా ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు, న్యూస్‌టుడే : సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెదేపా జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఇటీవల మైలవరం మండలం ధన్నవాడ గ్రామానికి చెందిన పెద్ద పాపిరెడ్డి మృతిచెందారు. ఆయన కుటుంబానికి రూ.5 లక్షల చెక్కును అందజేశారు. జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

బద్వేలులో వినతులు స్వీకరిస్తున్న రితేష్‌రెడ్డి

బద్వేలు : ప్రజల నుంచి వచ్చిన వినతులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కారం చూపుతామని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, తెదేపా బద్వేలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి రితేష్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. కూటమి నాయకుడు బొజ్జా రోషన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల: స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహంలో కమ్మవారిపల్లె ఎంపీటీసీ సభ్యుడు కలవకూరి రమణ ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన నీటిశుద్ధి యంత్రాన్ని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ప్రారంభించారు.

అప్రమత్తతతోనే క్యాన్సర్‌కు అడ్డుకట్ట

మైదుకూరులో అవగాహన కల్పిస్తున్న వైద్యురాలు గాయత్రి

ప్రొద్దుటూరు వైద్యం, మైదుకూరు, న్యూస్‌టుడే: అప్రమత్తతతో క్యాన్సర్‌కు అడ్డుకట్ట వేయవచ్చని వైద్యులు సూచించారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆయా ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రొద్దుటూరు వైఎంఆర్‌కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రంలో గైనకాలజిస్టు వల్లంకొండు అనూష, వైద్యాధికారి హిమబిందులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. మైదుకూరు ఎస్వీ డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ ఓబులరెడ్డి ఆధ్వర్యంలో సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు గాయత్రి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు

డీఎస్పీ ఆకస్మిక తనిఖీ

ముద్దనూరు, న్యూస్‌టుడే: ముద్దనూరు పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వరరావు ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లోని కేసుల నమోదు, రికార్డులను పరిశీలించారు. ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సీఐ దస్తగిరిని ఆదేశించారు. అక్రమ మద్యం, ఇసుక, మట్కా, జూదం తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నియంత్రించాలన్నారు.

వాతావరణ మార్పులపై పరిశోధన

అధ్యాపకుడు సందీప్‌కుమార్‌తో విద్యార్థులు

చాపాడు, న్యూస్‌టుడే: సీబీఐటీ కళాశాలలోని ఈసీఈ, ఈఈఈ, సివిల్ విభాగాలకు చెందిన 35 మంది విద్యార్థులు గత 8 నెలలుగా వాతావరణంపై ఇంజినీరింగ్ విద్యార్థులు పరిశోధన చేశారు. 25 కిలోమీటర్లు ఎత్తులోకి ప్రవేశించే గాలిబుడగల సాయంతో స్ట్రాటో ఎక్స్‌ను రూపొందించినట్లు ప్రిన్సిపల్ శృతి, మెంటర్ సందీప్‌కుమార్, కోఆర్డినేటర్ సాయికార్తికేయ తెలిపారు. దీనిని శనివారం కళాశాలలో ఆవిష్కరిస్తున్నట్లు కళాశాల ఛైర్మన్ జయచంద్రారెడ్డి చెప్పారు.

జ్వరాలు, కీళ్లనొప్పులతో ఉక్కిరిబిక్కిరి

మైదుకూరు, న్యూస్‌టుడే : మైదుకూరు మండలం టి.కొత్తపల్లె వాసులు జ్వరాలు, కీళ్లనొప్పులతో బాధపడుతున్నారు. దాదాపు 50మంది బాధితులు ఉన్నట్లు గ్రామస్థులు తెలిపారు. వారం రోజులుగా మైదుకూరు, ప్రొద్దుటూరు పట్టణాల్లోని ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి రూ.వేలు ఖర్చు చేసి చికిత్స చేయించుకుని ఇంటికి చేరినా కీళ్లనొప్పులు తగ్గలేదని చెబుతున్నారు. ఈ విషయమై డిప్యూటీ డీఎంహెచ్‌వో మల్లేష్ మాట్లాడుతూ శనివారం గ్రామంలో శిబిరం ఏర్పాటు చేస్తామన్నారు.

రూ.2.40 కోట్లతో నియంత్రికల ఏర్పాటు

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక కొర్రపాడు రహదారిలోని ఐడీఏ ఉప కేంద్రానికి లోడు పెరగడంతో రూ.2.40 కోట్లతో ఏర్పాటు చేసిన 8 ఎంవీఏ సామర్థ్యం కలిగిన రెండు నియంత్రికలను ఎస్పీడీసీఎల్ ఈఈ కేవీవీ రమణారెడ్డి, ఎమ్మార్టీ విభాగం డీఈ నీలం రమణారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. డీఈలు నీలం రమణారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ఆడపిల్లను కాపాడుదాం.. చదివిద్దాం

యనమలచింతలలో ప్రతిజ్ఞ చేస్తున్న న్యాయవాది మాధవీలత, అంగన్‌వాడీ సిబ్బంది

బి.కోడూరులో బహుమతులు అందుకున్న విద్యార్థినులతో అంగన్‌వాడీ సిబ్బంది

జమ్మలమడుగు గ్రామీణ, కొండాపురం, కలసపాడు, బి.కోడూరు, న్యూస్‌టుడే : ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు, బద్వేలు నియోజకవర్గాల వ్యాప్తంగా శుక్రవారం బాలికలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బాలికల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిర్మూలకు అందరూ సహకరించాలన్నారు.

బూడిద ట్యాంకర్.. లారీ ఢీ

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు రోడ్డు ఎస్వీ కల్యాణ మండపం సమీపంలో బూడిద ట్యాంకర్, లారీ ఢీకొన్న ఘటన శుక్రవారం జరిగింది. ప్రమాదంలో ట్యాంకర్ డ్రైవర్ మృత్యుంజయుడు క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. కర్ణాటక రాష్ట్రం హొస్పెట నుంచి నెల్లూరు కృష్ణపట్నం పోర్ట్‌కు ఎర్రగుంట్ల మీదుగా లారీ వెళ్తుండగా.. ఆర్టీపీపీ నుంచి పొట్లదుర్తి మీదుగా వస్తున్న ట్యాంకర్ ఢీకొంది. ఈ ఘటనలో రెండు వాహనాలు దెబ్బతిన్నాయి. బూడిద తరలించే ట్యాంకర్ క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్‌ను బయటకు తీసి ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.









(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

ఘనంగా కన్యకా మాత ప్రాకారోత్సవం

వేంపల్లె, న్యూస్‌టుడే: వేంపల్లెలో శుక్రవారం రాత్రి కన్యకాపరమేశ్వరి ప్రాకారోత్సవం ఘనంగా నిర్వహించారు. అర్చకుడు ఇంద్రకంటి ప్రసాదశర్మ ఆధ్వర్యంలో మెయిన్ బజారులోని వెలసిన కన్యకాపరమేశ్వరి అమ్మవారికి పాలాభిషేకం, ఇతర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భుజాలపై ఆ పల్లకీని మోస్తూ ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం నేతలు పాల్గొన్నారు.

కన్యకా పరమేశ్వరి అమ్మవారి పల్లకీ మోస్తున్న భక్తులు

సైన్స్ పోటీల్లో విద్యార్థుల సత్తా

కడప విద్య, న్యూస్‌టుడే: కడప నగరం శంకరాపురంలోని స్కౌట్ హాలులో శుక్రవారం జిల్లా స్థాయి సైన్స్ డ్రామా పోటీలు నిర్వహించారు. స్థానిక విద్యామందిర్ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారని జిల్లా సైన్స్ అధికారి ఎబినేజర్ ప్రకటించారు. విజయవాడలో రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా స్థాయి విజేతలు హాజరుకావాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగాధర్, సరస్వతి, సువర్ణ, సుష్మ, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో జిల్లా సైన్స్ అధికారి ఎబినేజర్, ఉపాధ్యాయులు

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM to 1 PM)
కడప: 8008573428, 8074174832
పులివెందుల : 8008573466
కమలాపురం: 8008573475

?: పులివెందులలోని నగరిగుట్ట మంగళ కాలనీలో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్ నుంచి మురుగు పొంగి పొర్లుతోంది. దీంతో పరిసరాల్లో దుర్వాసన వెదజల్లుతోంది. - శివకుమార్, పులివెందుల

✓: వెంటనే పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి సమస్యను పరిష్కరిస్తాం. - రాముడు, పురపాలక కమిషనర్, పులివెందుల

?: పులివెందుల ప్రధాన రహదారి నుంచి యర్రగుడిపల్లెకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు లేవు. విష పురుగులు రోడ్లపైకి వస్తున్నాయి. చీకటి పడితే బయటకు రావాలంటే ఆందోళనగా ఉంది. - రేష్మ, స్థానికురాలు

✓: వీధి దీపాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. - రాముడు, పురపాలక కమిషనర్, పులివెందుల - న్యూస్‌టుడే, పులివెందుల

?: కో ఆపరేటివ్ కాలనీలోని రత్న సభాపతి రోడ్డులో ఇటీవల కాలువలు నిర్మించారు. మట్టి, రాళ్లు అక్కడే ఉంచారు. దీంతో ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి కిందపడిపోతున్నాయి. - మంజుల, స్థానికురాలు

✓: కార్మికులను పంపించి రహదారిని శుభ్రం చేయిస్తాం. - రాకేష్ చంద్ర, అదనపు కమిషనర్, నగరపాలక సంస్థ - న్యూస్‌టుడే, అరవింద్ నగర్

మురుగు మడుగులు.. వేసేదెలా అడుగులు!

కమలాపురం, తొండూరు, న్యూస్‌టుడే: కమలాపురం, తొండూరు ప్రాంతాల్లో పారిశుద్ధ్యం పడకేసింది. కాలువలు లేకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ప్రధానంగా తొండూరు మండలంలోని మల్లేలలో మురుగు పారుదల వ్యవస్థ అధ్వానంగా తయారైంది. చిన్న పాటి వర్షానికి నీరంతా రోడ్లపైకి వచ్చి చేరుతోంది. దీంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుమార్లు సమస్యలపై పంచాయతీ శాఖ అధికారులకు విన్నవించినా ఇప్పటి వరకు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు వాపోతున్నారు. ఇళ్ల ఎదుట కాలువలు లేక సమస్య తీవ్రమవుతుండటంతో వ్యాధులు ప్రబలుతున్నాయని వాపోతున్నారు. ఈ సమస్యను అధికారులు స్పందించి పరిష్కరించాలని ప్రజలు వాపోతున్నారు.

దోమలతో బేజారు : కమలాపురం మండలం ఎర్రగుడిపాడులో కాలనీకి వెళ్లే మార్గంలో కాలువలు లేకపోవడంతో మురుగంతా సీసీ రహదారిపైనే రోజుల తరబడి దర్శనమిస్తోంది. దీంతో దోమల బెడద ఎక్కువై రోగాల బారినపడుతున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బీసీ కాలనీకి వెళ్లే మార్గాన్ని కొందరు ఆక్రమించుకోవడంతో ఈ దుస్థితి నెలకొంది. గ్రామ సచివాలయ సిబ్బందికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం స్థానికులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

రోడ్డుపై పారుతున్న మురుగు నీరు

రాకపోకలకు ఇబ్బంది పడుతున్న స్థానికులు

భూమాత రక్షణలో భాగస్వాములు కావాలి

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: భూమాత రక్షణలో అందరి భాగస్వామ్యం ఉండాలని కడప రెవెన్యూ డివిజనల్ అధికారి జాన్ ఇర్విన్ సూచించారు. కడప నగరంలోని ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం భూ మాత రక్షణపై కార్యశాల జరిగింది. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ భూమాతను కాపాడుకుంటే మానవాళి మనుగడ సులువుగా ఉంటుందన్నారు. ఎరువులు, పురుగుమందుల వాడకంలో అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయశాఖ ఏడీఈ లక్ష్మీదేవి మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలని, ఇందులో అధిక మొత్తంలో ఎరువులు, మందులు వాడకూడదంటూ తెలపాలన్నారు. కార్యక్రమంలో డీఎల్‌సీఎం గోపీకృష్ణ, కడప డివిజన్ వ్యవసాయ అధికారులు, ప్రకృతి వ్యవసాయ అధికారులు, డీలర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, చిత్రంలో వ్యవసాయాధికారులు

ఫార్మసీ రంగంలో మార్పులపై పుస్తకం

పరిశోధన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రధానాచార్యులు డాక్టర్ రవీంద్రనాథ్, అధ్యాపకులు

కడప విద్య, న్యూస్‌టుడే: నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవీంద్రనాథ్ శుక్రవారం ఆయన ఛాంబర్‌లో జంతుశాస్త్ర విభాగం అధ్యాపకుడు డాక్టర్ వీరనాగేంద్రకుమార్ రచించిన 'సింపోని ఆఫ్ ఇంటిగ్రేటెడ్ బయాలజీ అండ్ ఫార్మసిటికల్స్ సైన్సెస్' పరిశోధక పుస్తకాన్ని అధ్యాపకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యులు మాట్లాడుతూ.. ఆధునిక జీవశాస్త్రంలో జరిగే గొప్ప ఆవిష్కరణలు, ఫార్మసీ రంగంలో వస్తున్న మార్పుల గురించి రచించారన్నారు. ఈ పుస్తకం పరిశోధకులకు, విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రమేష్, అధ్యాపకులు నాగేశ్వర్‌రెడ్డి, మహేష్, సావిత్రి, నవనీశ్వర్‌రెడ్డి, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

గౌరీదేవి ఆలయానికి పల్లకీ వితరణ

వేంపల్లె : వేంపల్లెలోని సంఘం వీధిలో వెలసిన గౌరీదేవి ఆలయానికి పట్టణానికి చెందిన దాతలు రూ.50 వేలు విలువైన టేకుతో చేయించిన పల్లకీని వితరణగా అందించారు. స్థానిక ప్రియాతోటకు చెందిన బలిజ సంఘం నేత సింగంశెట్టి సిద్దయ్య, త్రివిక్రమ్‌లు తయారు చేయించారని అమ్మవారి ఉత్సవాలకు దాతలు ఇచ్చిన పల్లకీని వినియోగిస్తామని నిర్వాహకులు తెలియజేశారు.

చిత్రలేఖనంతో మనో వికాసం

విజేతలతో శ్రీసాయివిజ్ఞాన్ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాల డైరెక్టర్ భూపతి రాయల్, కరస్పాండెంట్ మైథిలి

విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న న్యూహొరైజన్ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ రమేష్‌రెడ్డి

కడప విద్య, న్యూస్‌టుడే: కడప నగరం వివేకానంద నగర్‌లోని శ్రీసాయివిజ్ఞాన్ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఈనాడు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండుగ' అంశంపై చిత్రలేఖనం పోటీలు ఏర్పాటు చేయగా పలువురు విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో ఎం.శ్వేత (9వ తరగతి), ఎన్.సంహిత (9వ తరగతి), ఎల్.తేజస్విని (8వ తరగతి) నిలిచారు. విజేతలకు డైరెక్టర్ భూపతిరాయల్, కరస్పాండెంట్ మైథిలి, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు : కడప విద్య : కడప నగరంలోని న్యూహొరైజన్ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఈనాడు ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 'మీకు ఇష్టమైన పండుగ' అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో ఎస్.ఇమామ్ హుస్సేన్ (9వ తరగతి), పి.లక్ష్మీఇక్షిత (9వ తరగతి), వి.హర్షిత (7వ తరగతి) నిలిచారు. విజేతలకు కరస్పాండెంట్ రమేష్‌రెడ్డి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

ఓటరు నమోదుపై అవగాహన ర్యాలీ

ధ్రువపత్రాలు అందుకున్న విద్యార్థినులతో ప్రిన్సిపల్ సలీంబాషా, అధ్యాపకులు

కడప విద్య, న్యూస్‌టుడే: అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సలీంబాషా అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ప్రోగ్రాం అధికారి శచీదేవి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమం చేపట్టారు. అంతకు ముందు స్థానిక నాగరాజుపేటలో విద్యార్థినులు ఓటరు నమోదుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థినులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో యోగి వేమన విశ్వవిద్యాలయం ఎంఎస్ఎస్ కోఆర్డినేటర్ వెంకటరామిరెడ్డి, కళాశాల అకడమిక్ కోఆర్డినేటర్ నాగమునిరెడ్డి, గురుమోహన్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం అధికారి విజయలక్ష్మీదేవి పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలి

కడప విద్య : పబ్లిక్, ప్రైవేట్, పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) పేరిట ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలని పీఆర్ఎస్‌వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సంఘం కార్యాలయంలో శుక్రవారం మెడికల్ కళాశాలలకు సంబంధించి రూపొందించిన గోడపత్రాలను ఆవిష్కరించారు. పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాలల నిర్మాణాలను పూర్తిచేసి కొనసాగించాలని లేనిపక్షంలో ఆందోళనలను తీవ్రస్థాయికి తీసుకెళ్తామన్నారు.

వాడవాడలా వందేమాతరం

గీతాలాపనలో ఎన్జీ రంగా ఆహార విజ్ఞానశాస్త్ర కళాశాల సిబ్బంది, విద్యార్థులు

కడప: గాంధీనగర్ నగరపాలక ఉన్నత పాఠశాలలో వేదికపై ఆర్‌జేడీ శామ్యూల్, డీఈవో షంషుద్దీన్, సిబ్బంది

కడప, పులివెందుల, కమలాపురం నియోజకవర్గాల్లో శుక్రవారం వందేమాతరం 150వ స్మారకోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో విద్యార్థులు, సిబ్బంది పాల్గొని వందేమాతరం గేయాన్ని ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో నాయకులు విద్యార్థులతో కలిసి ర్యాలీ చేశారు. - న్యూస్‌టుడే, బృందం

వేంపల్లె: జాతీయ జెండాలతో గీతాలాపనలో పాల్గొన్న విద్యార్థులు, భాజపా నేతలు

శ్రీచరణికి ఘన సన్మానం

రాజీవ్‌మార్గ్ వద్ద శ్రీచరణికి స్వాగతం పలికేందుకు వేచిఉన్న పుర ప్రముఖులు

కడప, న్యూస్‌టుడే: మహిళా క్రికెట్‌లో విశ్వవిజేతగా నిలిచిన భారత జట్టులో జిల్లా బిడ్డ శ్రీచరణి ఉండడం అందరికీ గర్వకారణమని కడప జనమద్ది సాహితీ పీఠం మేనేజింగ్ ట్రస్టీ జనమద్ది విజయ భాస్కర్ ప్రశంసించారు. శుక్రవారం రాజీవ్‌మార్గ్ వద్ద శ్రీచరణికి స్వాగతం పలకడంతో పాటు ఘనంగా సన్మానించారు. సాహితీ పీఠం కోశాధికారి విజయలక్ష్మి, ఆపీస్ క్లబ్ కోశాధికారి వీరభద్రయ్య, జి.శేషయ్య, హబీబ్, షఫీ, నారాయణ, తిలక్, రెడ్డి సేవాసమితి ప్రతినిధులు, అధికారులు ఆమె కృషిని కొనియాడారు. కార్యక్రమంలో పలువురు బ్యాంకు అధికారులు, క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

అవగాహనతోనే క్యాన్సర్ దూరం

మారుతీనగర్, వేంపల్లె, న్యూస్‌టుడే: చక్కని జీవనశైలితో క్యాన్సర్‌ను దూరం చేయవచ్చని యోగివేమన విశ్వవిద్యాలయం సైకాలజీ శాస్త్ర శాఖ సహ ఆచార్యులు లలిత అన్నారు. జాతీయ సేవా పథకం యూనిట్-4, 7 ఆధ్వర్యంలో స్థానిక వైవీయూలో శుక్రవారం క్యాన్సర్ అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ పోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సునీత ఆధ్వర్యంలో ఆన్సర్ ప్రెవెంటీవ్‌పై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. వేంపల్లె మండలం తాళ్లపల్లె పీహెచ్‌సీలో వైద్యాధికారులు నిహారిక, శాంతిలు అవగాహన కల్పించారు.

క్యాన్సర్‌పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సైకాలజీ శాస్త్ర శాఖ సహ ఆచార్యులు డాక్టర్ లలిత

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యుత్తు ఉప కేంద్రాల్లో మరమ్మతుల కారణంగా నేడు (శనివారం) పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా ఉండదని ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ హరిసేవ్యానాయక్ తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. కడప నగరం, చింతకొమ్మదిన్నె మండలం, చెన్నూరు, వల్లూరు, పెండ్లిమర్రి, సిద్దవటం, పెండ్లిమర్రి మండలాల్లో విద్యుత్తు ఉండదన్నారు.

పులివెందుల: పులివెందుల పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఏఈ జగదీశ్వర్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణానికి చెందిన 33/11కేవీ సబ్‌స్టేషన్, కోరుసాయి సమీపంలోని 33/11కేవీ సబ్‌స్టేషన్, పాత ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఉన్న 33/11కేవీ సబ్‌స్టేషన్లో మరమ్మతుల కారణంగా శనివారం ఆయా ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఒంటిమిట్ట: మండలంలోని ఒంటిమిట్ట, ఎస్‌కేఆర్‌నగర్, సాలాబాదు, మంటపంపల్లె 33/11 కేవీ విద్యుత్తు ఉప కేంద్రాల్లో సాధారణ మరమ్మతులు చేస్తుండటంతో నేడు (శనివారం) ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నట్లు డీఈ సుబ్రహ్మణ్యం, ఏఈ ఉదయ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.

ప్రకృతి వ్యవసాయానిదే భవిష్యత్తు

పులివెందుల, న్యూస్‌టుడే: భవిష్యత్తు ఇక ప్రకృతి వ్యవసాయందేనని ఏపీ కార్ల్ ఏవో శివారెడ్డి, ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజరు ప్రవీణ్‌కుమార్ అన్నారు. పులివెందుల ఏపీ కార్ల్‌లో ఉన్న ప్రకృతి వ్యవసాయం కళాశాలలో శుక్రవారం గత అయిదు రోజులుగా శిక్షణ పూర్తి చేసుకున్న టీఐసీఆర్పీలకు ధ్రువపత్రాలను పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. సేంద్రియ వ్యవసాయంలో పండించిన కూరగాయలు, పండ్లను అంగన్‌వాడీ కేంద్రాలకు మధ్యాహ్న భోజనానికి ఎలా సరఫరా చేసుకోవాలి అనే దానిపైన ప్రయోగాత్మకంగా చేసి చూపించామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బృందం సురేష్, ఉషారాణి, మనోజ్, అడిషనల్ డీపీఎం వసంతకుమారి, డీఆర్‌డీఏ ఏపీఎంలు గురురాజ్, ఆంజనేయుల, టీఐసీఆర్పీలు పాల్గొన్నారు.

విద్యుత్తు తీగల చోరీపై కేసు నమోదు

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందుల పురపాలక పరిధిలోని కె.వెలమవారిపల్లె వ్యవసాయ పొలాల్లో ఉన్న తమ పొలంలోని బోరు మోటారుకు సంబంధించిన విద్యుత్తు తీగలను దొంగలు ఎత్తుకెళ్లారని మధుసూదన్‌రెడ్డి అనే రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పులివెందుల పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. బుధవారం రాత్రి తన పొలంలోని మోటరుకు ఉన్న కేబుల్ వైరును తెంచుకుని వెళ్లడంతో బాధితుడు పులివెందుల పోలీసులను ఆశ్రయించారు.

ఎన్జీ రంగా సేవలు ఎనలేనివి

ఆచార్య ఎన్జీరంగా చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు, విద్యార్థులు

పులివెందుల, న్యూస్‌టుడే: రైతును రాజు చేసిన వ్యక్తి ఆచార్య ఎన్జీ రంగా అని పులివెందుల ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల డీన్ డాక్టర్ మాధవ్ అన్నారు. పులివెందులలోని పార్నపల్లె రోడ్డులో ఉన్న పులివెందుల ఆహార విజ్ఞానశాస్త్ర సాంకేతిక కళాశాలలో ఆచార్య ఎన్జీ రంగా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

చింతకొమ్మదిన్నె: రైతులకు ఆచార్య ఎన్జీ రంగా చేసిన సేవలు ఎనలేనివని ఊటుకూరు వ్యవసాయ పరిశోధన కేంద్రం కీటక శాస్త్రవేత్త సునీల్‌కుమార్ అన్నారు. మండలంలోని ఊటుకూరు వ్యవసాయ పరిశోధన కేంద్రం, కృషి విజ్ఞాన కేంద్రం, ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో ఆచార్య ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కేవీకే సమన్వయకర్త అంకయ్యకుమార్, ఏరువాక కేంద్రం సమన్వయకర్త కృష్ణప్రియ, శాస్త్రవేత్తలు మానస, గిరీష్‌కుమార్, సురేష్‌కుమార్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

మాట్లాడుతున్న ట్రాఫిక్ సీఐ జావెద్, చిత్రంలో ఆర్టీసీ ఆర్ఎం గోపాల్‌రెడ్డి, డీఎం శ్రీలత

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని కడప ట్రాఫిక్ సీఐ జావెద్ అన్నారు. కడప ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయంలో శుక్రవారం ప్రమాదాలు చేసే డ్రైవర్లకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సు ప్రయాణమంటే సురక్షితమన్నారు. ఒక బస్సులో 40 మంది ప్రయాణికుల ప్రాణాలు ఒక్క డ్రైవర్ చేతిలో ఉంటాయన్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. డ్రైవర్లు సురక్షితంగా ప్రయాణికులను గమ్యస్థానం చేర్చాలన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం గోపాల్‌రెడ్డి, మైదుకూరు డీఎం శ్రీలత తదితరులు ఉన్నారు.

రహదారి నిర్మాణంపై ఇరు వర్గాల వాగ్వాదం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: మండలంలోని కొత్తమాధవరం-కొండమాచుపల్లె గ్రామాల నడుమ అసంపూర్తిగా ఉన్న మట్టి దారిలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులపై రెండు గ్రామాలకు చెందిన తెదేపా నాయకుల మధ్య శుక్రవారం వాగ్వాదం జరిగింది. కొండమాచుపల్లెకు చెందిన మండల ప్రధాన కార్యదర్శి ఆలూరి వెంకటసుబ్బయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు సాధు శ్రీనివాసులు ఆధ్వర్యంలో మట్టి మార్గాన్ని పొక్లెయిన్‌తో చదును చేస్తుండగా కొత్తమాధవరం అధికార పార్టీ నాయకుడు శ్రీనివాసులు వచ్చి తమ గ్రామ పరిధిలో మీరెలా చేస్తారని అభ్యంతరం తెలిపారు. పనులు జరగకుండా అడ్డుకోవడంతో వాగ్వాదం జరిగింది.

విద్యుత్తు చౌర్యాన్ని అరికట్టండి

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలో విద్యుత్తు చౌర్యాన్ని అరికట్టాలని విద్యుత్తు విజిలెన్స్ చీఫ్ ఆఫీసర్ (తిరుపతి) జనార్దన్‌నాయుడు అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆయన శుక్రవారం జిల్లా విద్యుత్తు ఎస్ఈ ఆవరణలో ఉన్న విజిలెన్స్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడారు. విద్యుత్తును చౌర్యం చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. విద్యుత్తు ప్రమాదాల నివారణకు ప్రజలు, సంస్థలో పనిచేసే సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో సీఐ నరసింహారెడ్డి, ఎస్ఐలు మధుసూదనరెడ్డి, హుస్సేన్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మహిళల పక్షపాతి చంద్రబాబు

అరవిందనగర్ (కడప) : వైకాపా నాయకులు గుర్తింపు కోసం ఆరాటపడుతున్నారని.. ఓ నాయకుడు తెలుగుదేశం పార్టీ నుంచి వైకాపాలోకి వెళ్లి అక్కడ గుర్తింపు కోసం యత్నిస్తున్నారని ఎమ్మెల్యే మాధవి ఆరోపించారు. కడపలోని ఆమె కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కడప బిడ్డ శ్రీచరణి ప్రపంచ మహిళా క్రికెట్ పోటీల్లో విజయం సాధించడంలో కీలకపాత్ర పోషిస్తే.. తెదేపా నుంచి వెళ్లిన ఓ నేత మంత్రి లోకేశ్‌ను ఎద్దేవా చేస్తూ మాట్లాడటం సరి కాదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు మహిళలంటే ఎంతో గౌరవం ఉందన్నారు. నాయకులు మన్సూర్ అలీ ఖాన్, సిలాస్, అమరనాథరెడ్డి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

29, 30 తేదీల్లో కడప బాలోత్సవం

కడప విద్య : కడప బాలోత్సవం ఈ నెల 29, 30 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే మాధవరెడ్డి అన్నారు. కడప నగరంలో బాలోత్సవం నాయకులతో కలిసి శుక్రవారం ఆమె గోడపత్రాలను ఆవిష్కరించారు. జిల్లావ్యాప్తంగా మూడు సంవత్సరాలుగా బాలోత్సవ కార్యక్రమంలో భాగంగా పలువురు విద్యార్థులు వైఎస్ఆర్ క్రికెట్ స్టేడియం ఛైర్మన్ రెడ్డప్పగారి శ్రవణ్‌రాజ్‌రెడ్డి, పాల్గొన్నారు.


6వ వర్ధంతి
మంచికి మారుపేరుగా నిలిచి అందరినీ ఆప్యాయంగా పలుకరించే కీ॥శే॥ సాంబమూర్తి గారు మా నుండి దూరమై నేటికి 6 సం॥ గడిచినను మీ జ్ఞాపకాలు మా మదిలో పదిలం. మీ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కీ॥శే॥ సాంబమూర్తి గారు
Rtd. Head Master
జననం : 01-07-1953 మరణం : 08-11-2019
భార్య : జి.నాగసుబ్బమ్మ
మరియు కుటుంబ సభ్యులు

16న హిందూ కార్తిక వన భోజనం

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న చిన్మయ మిషన్ కడప అధ్యక్షుడు తురియానంద సరస్వతి, కమిటీ సభ్యులు

మారుతీనగర్, న్యూస్‌టుడే: హిందూ బంధువులందరూ సమష్టిగా ఒక్కచోట కలిసి భోజనం చేయాలనే తలంపుతో కడప చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో లలిత పంచాయతన ఆలయంలో 16వ తేదీన జరిగే మన హిందూ కార్తిక వన భోజన కార్యక్రమాన్ని హిందూ బంధువులంతా జయప్రదం చేయాలని చిన్మయ మిషన్ కడప అధ్యక్షులు తురియానంద సరస్వతీ కోరారు. స్థానిక లలితాంబ ఆలయంలో శుక్రవారం హిందూ కార్తిక వనభోజన కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్వరూపానందస్వామి, విరజానందస్వామి, వైష్ణవ కృపదాస్, చలసాని ఆంజనేయులు, పాకాల త్రినాథ్ హాజరవుతారన్నారు.

(c) eenadu